'ఫల'ప్రదమయ్యేలా!

మన్యంలో కాఫీ తోటల నుంచి పండ్ల సేకరణ ప్రారంభమైంది. దీనికోసం గొడిచింత గిరిజనులు ఏకంగా కాలువపై కర్రెల వంతెన నిర్మిస్తున్నారు. గూడెంకొత్తవీధి మండలం రింతాడ పంచాయతీలో కాలువకు ఒక పక్క ఈ ఊరు.. మరో వైపు కాఫీ తోటలు ఉన్నాయి. భారీ వర్షాలతో ఈ కాలువ పొంగి ప్రవహిస్తోంది. కాఫీ తోటలకు వెళ్లేందుకు దగ్గరి మార్గం లేదు. దీంతో కాలువపై కర్రలతో వంతెన నిర్మించాలని అక్కడి ప్రజలు నిర్ణయించారు. ఊరంతా కలసి బుధవారం కర్రలతో వంతెన నిర్మాణ పనులు ప్రారంభించారు. రెండు రోజుల్లో ఈ వంతెన పూర్తవుతుందని రైతులు తెలిపారు. – గూడెంకొత్తవీధి, న్యూస్‌టుడే

కాజ్‌వేపై రాకపోకలకు రైట్‌రైట్

బుచ్చెయ్యపేట, న్యూస్‌టుడే: బీఎన్ రోడ్డులో విజయరామరాజుపేట దగ్గర తాచేరు కాజ్‌వేపై బుధవారం నుంచి రాకపోకలు ప్రారంభమయ్యాయి. మొంథా తుపాను ప్రభావంతో కురిసిన భారీ వర్షాలకు మూడోసారి కాజ్‌వే కొట్టుకుపోయింది. వారంరోజుల పాటు రాకపోకలు నిలిచిపోయాయి. ఈసారి వెంటనే మరమ్మతులు చేయించి గండిని పూడ్పించారు. గొట్టాలపై గ్రావెల్ వేసి రోడ్డును చదును చేయించడంతో మార్గం సిద్ధమైంది.

వణికించే చలి.. లేకపోయే జాలి!

● ఆశ్రమ పాఠశాలల్లో మూలనచేరిన వాటర్ హీటర్లు ● పంపిణీ కాని దుప్పట్లు

■ జి.మాడుగుల మండలంలో 10 గిరిజన ఆశ్రమ పాఠశాలల్లో సుమారు 1800 మందికి పైగా విద్యార్థులు చదువుతున్నారు. ఈ పాఠశాలలన్నింటిలో గతంలో వాటర్ హీటర్లు పెట్టారు. అవన్నీ పనిచేయకుండా మూలనపడి ఉన్నాయి.
■ ముంచంగిపుట్టు మండలంలో 11 ఆశ్రమ పాఠశాలలున్నాయి. రెండు వేల మందికి పైగా విద్యార్థులున్నారు. వీరంతా గత ఐదేళ్లుగా శీతాకాలంలో చన్నీళ్లతోనే స్నానాలు చేస్తున్నారు.

ఈనాడు డిజిటల్, పాడేరు

జిల్లాలో 178 వరకు గిరిజన సంక్షేమ శాఖ ఆశ్రమ పాఠశాలలున్నాయి. ఇందులో సుమారు 45 వేల మందికి పైగా విద్యార్థులు చదువుతున్నారు. గిరిజన విద్యార్థులకు గత తెదేపా ప్రభుత్వంలో 105 పాఠశాలల్లో రూ. 1.5 కోట్లు వెచ్చించి సోలార్ వాటర్ హీటర్లు ఏర్పాటు చేశారు. ఇవి కొన్నేళ్లు బాగానే పనిచేసినా.. తర్వాత సగానికి పైగా మరమ్మతులకు గురయ్యాయి. వైకాపా ప్రభుత్వంలో వీటి నిర్వహణను కనీసం పట్టించుకోలేదు. మరమ్మతులకు గురైనా బాగుచేయడానికి నిధులు కేటాయించలేదు. ప్రస్తుతం 85 శాతంపైగా పాఠశాలల్లో వాటర్ హీటర్లు పనిచేయడంలేదు. దీంతో అవన్నీ కాలక్రమంలో నిరుపయోగంగా మారాయి. కొన్ని చోట్ల దొంగతనానికి గురయ్యాయి. ఇంకొన్ని తుప్పుపట్టి మూలకు చేరాయి. సోలార్ వాటర్ హీటర్లున్నా ఆశ్రమ పాఠశాలల విద్యార్థులు చన్నీటి స్నానాలు చేయాల్సి వస్తోంది. ముఖ్యంగా పదేళ్లలోపు పిల్లలు ఇబ్బందులు పడాల్సి వస్తోంది. అన్ని పాఠశాలల్లోనూ ఇవే పరిస్థితులు ఉన్నాయని గిరిజన సంఘాల నేతలు ఆరోపిస్తున్నారు.

కొత్తవలస బాలుర ఆశ్రమపాఠశాలలో పనిచేయని వాటర్ హీటర్

● మన్యంలో చలి ప్రారంభమైంది. ఉష్ణోగ్రతలు తగ్గుముఖం పడుతున్నాయి. ఒకటి రెండు వారాల్లో చలితీవ్రత మరింత పెరగనుంది. డిసెంబరు, జనవరి నెలల్లో 10 డిగ్రీల కనిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశం ఉంది. వెంటనే సోలార్ వాటర్ హీటర్లు బాగు చేయించకపోతే ఈ ఏడాదీ గిరిజన సంక్షేమశాఖ ఆశ్రమ పాఠశాలల విద్యార్థులకు చన్నీటి స్నానాలు తప్పవు.

● ఏజెన్సీ ప్రాంతంలో ఆశ్రమ పాఠశాలలు, వసతిగృహాల్లో విద్యార్థులకు ఇప్పటికే దుప్పట్లు పంపిణీ చేయాల్సి ఉన్నా.. ఇంకా పంపిణీ చేయలేదు. కొంత మంది విద్యార్థులు చలికి తట్టుకోలేక ఇంటి నుంచి తెచ్చుకున్నారు. జిల్లాలోని గిరిజన సంక్షేమ బాలుర జూనియర్, డిగ్రీ వసతి గృహాల్లోనూ ఇదే పరిస్థితి ఉంది. కొన్ని వసతిగృహాల్లో కిటికీలు లేకపోవడంతో రాత్రుళ్లు చలిగాలులకు తట్టుకోలేకపోతున్నామని విద్యార్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

మరమ్మతులు చేయిస్తాం..

కొన్ని గిరిజన పాఠశాలల్లో వాటర్ హీటర్లు మరమ్మతులకు గురైన మాట వాస్తవమే. వాటి వివరాలు సేకరిస్తున్నాం. అతి త్వరలో వాటిని బాగుచేయిస్తాం. విద్యార్థులకు దుప్పట్లు పంపిణీ చేసేందుకు ప్రభుత్వానికి నివేదిక పెట్టాం. వచ్చిన వెంటనే విద్యార్థులకు పంపిణీ చేస్తాం. – పరిమళ, గిరిజన సంక్షేమశాఖ ఉపసంచాలకులు, పాడేరు

హరోంహర!

మత్స్య గుండంలో పూజలు చేస్తున్న ఐటీడీఏ పీవో శ్రీపూజ ←

కార్తికపౌర్ణమి సందర్భంగా బుధవారం జిల్లావ్యాప్తంగా శైవక్షేత్రాలకు భక్తులు పోటెత్తారు. అనంతగిరి మండలంలో ప్రసిద్ధిచెందిన కాశీపట్నం ఉమారామలింగేశ్వర దేవాలయానికి అధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చారు. నందీశ్వరుని వద్ద పూజలు చేశారు. గోస్తనీనదిలో పుణ్యస్నానాలు చేసి.. దీపాలు వదిలారు. ఎటువంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా అనంతగిరి ఎస్సై శ్రీనివాసరావు ఆధ్వర్యంలో సిబ్బంది బందోబస్తు నిర్వహించారు. ✦ హుకుంపేట మండలంలోని మత్స్యగుండంలో పౌర్ణమి సందడి నెలకొంది. భక్తులతో ఈ పుణ్యక్షేత్రం కళకళలాడింది. మత్స్యలింగేశ్వర స్వామిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. పాడేరు ఐటీడీఏ పీవో శ్రీపూజ ఈ క్షేత్రాన్ని సందర్శించి పూజల్లో పాల్గొన్నారు. – అనంతగిరి గ్రామీణం, హుకుంపేట, న్యూస్‌టుడే

తెలవారే సూరీడు.. మబ్బుల్లో దాగాడు

అరకులోయ సమీపంలోని మాడగడ కొండపై సూర్యోదయ సోయగాలను తిలకించేందుకు పర్యాటకులు తరలివస్తున్నారు. ఇక్కడ పొగమంచును చీల్చుకుంటూ భానుడు ఉదయిస్తున్న దృశ్యాన్ని చూసి తన్మయత్వం పొందుతున్నారు. –అరకులోయ, న్యూస్‌టుడే

పున్నమి చంద్రుడు... కొమ్మకు చిక్కాడు

కార్తిక మాసంలో పౌర్ణమి ప్రత్యేకమైంది. తమ జీవితాల్లో వెలుగులు నిండాలని దీప కాంతులతో పూజలు చేస్తారు. పౌర్ణమి వేళ చంద్రుడు ప్రకాశవంతంగా అలరిస్తాడు. గూడెంకొత్తవీధి మండలం రింతాడ సమీపంలో బుధవారం సంధ్యా సమయంలో చంద్రుడు కొమ్మను చిక్కుకున్నట్లు కనిపించిన దృశ్యమిది. -న్యూస్‌టుడే, గూడెంకొత్తవీధి

అతి వేగం.. తీస్తోంది ప్రాణం!

పెరుగుతున్న రోడ్డు ప్రమాదాలు

చింతపల్లి, న్యూస్‌టుడే

✦ అక్టోబరు 22న చింతపల్లి సమీపంలోని రింతాడ వద్ద 516-ఇ జాతీయ రహదారిపై వేగంగా వచ్చిన ఒక జీపు అక్కడ రహదారి పక్కన కాయగూరలు విక్రయిస్తున్న వారిపై దూసుకు వెళ్లింది. ఈ ఘటనలో ఒక గిరిజన మహిళ ప్రాణాలు కోల్పోయింది.

✦ అక్టోబరు 25న చింతపల్లికి సమీపంలోని పెంటపాడు వంతెన వద్ద ద్విచక్రవాహనం రెయిలింగ్‌కు ఢీకొని ఓ గిరిజనుడు మృత్యువాత పడ్డాడు.

ప్రైవేటు జీపుపై వేలాడుతూ వెళుతున్న గిరిజనులు

జిల్లామీదుగా వెళ్లే 516-ఇ జాతీయ రహదారిపై తరచూ రోడ్డు ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి. జాతీయ రహదారి సువిశాలంగా ఉండటంతో వాహన చోదకులు వేగంగా వాహనాలు నడిపి ప్రమాదాలకు గురవుతున్నారు. ఎదురుగా వచ్చే వాహనాలు ఢీకొనడంతో కొన్నిసార్లు ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి. ముఖ్యంగా వర్షాలు, మంచు కమ్ముకునే సమయంలో ఎక్కువ దుర్ఘటనలు సంభవిస్తున్నాయి. ఇలాంటి సమయాల్లో వాహన చోదకులు ఆచితూచి రాకపోకలు సాగించాలని... రహదారి భద్రత నియమాలను పాటించాలని రవాణా, పోలీసు అధికారులు సూచిస్తున్నారు

● జాతీయ రహదారిపై రాత్రివేళల్లో ద్విచక్రవాహన దారులు అదుపుతప్పి ప్రమాదాలకు గురవుతున్నారు. వర్షం పడినప్పుడు రహదారిపై వేగంగా వాహనాలు నడపడం ఉన్నట్టుండి అకస్మాత్తుగా బ్రేకులు వేయడం వల్ల వాహనం అదుపుతప్పి ప్రమాదాలు జరుగుతున్నాయి. మరికొన్ని సందర్భాల్లో వాహన చోదకులు మద్యం తాగి వాహనాలు నడుపుతున్నారు. ద్విచక్రవాహనదారులు శిరస్త్రాణం ధరించడం లేదు. ఇవన్నీ ప్రమాదాలకు కారణం అవుతున్నట్టు అధికారుల పరిశీలనలో గుర్తించారు.

చింతపల్లిలో ఈ ఏడాది రోడ్డు ప్రమాదాలివీ

నెల	దుర్ఘటనలు
జనవరి	50
ఫిబ్రవరి	42
మార్చి	37
ఏప్రిల్	39
మే	36
జూన్	22
జులై	35
ఆగస్టు	26
సెప్టెంబరు	27
అక్టోబరు	40

అవగాహన కల్పిస్తున్నాం..

జాగ్రత్తగా వాహనాలు నడిపితే చాలావరకూ రోడ్డు ప్రమాదాలను నివారించవచ్చు. ఈ విషయంపై తరచూ వాహన చోదకులకు అవగాహన కల్పిస్తున్నాం. ప్రధాన కూడళ్లలో నిత్యం వాహన తనిఖీల సమయంలో విధిగా శిరస్త్రాణం ధరించాలని వాహన చోదకులను సూచిస్తున్నాం. మితిమీరిన వేగంతో వెళ్లడం, మద్యం తాగి వాహనాలు నడపడం వంటివి ప్రమాదాలకు కారణం అవుతున్నట్టు గుర్తించి వాహన చోదకులకు కౌన్సెలింగ్ ఇస్తున్నాం. వర్షం, మంచు పడేసమయాల్లో వాహన చోదకులు తగిన జాగ్రత్తలు పాటించాలి. – వినోద్‌బాబు సీఐ చింతపల్లి

చింతపల్లిలో ఇండస్ట్రియల్ పార్క్!

ఓం శాంతి ఆధ్వర్యంలో 15 ఎకరాల్లో ఆధ్యాత్మిక కేంద్రం

చింతపల్లి గ్రామీణం, న్యూస్‌టుడే: చింతపల్లిలో ఇండస్ట్రియల్ పార్క్ (పారిశ్రామిక వాడ) నిర్మాణం చేపడతామని కలెక్టర్ దినేష్‌కుమార్ తెలిపారు. చింతపల్లి మండలంలో బుధవారం ఆయన సుడిగాలి పర్యటన చేశారు. ముందుగా పంచాయతీరాజ్ శాఖ ఆధ్వర్యంలో నిర్మిస్తున్న రహదారిని పరిశీలించారు. నిర్మాణంలో నాణ్యత పాటించాలని సూచించారు. అనంతరం చింతపల్లిలో ఆయన మాట్లాడుతూ.. ఏపీఐఐసీ ఆధ్వర్యంలో ఇండస్ట్రియల్ పార్క్ ఏర్పాటుకు స్థలాన్ని పరిశీలించామని పేర్కొన్నారు. చింతపల్లిలో ఓం శాంతి ఆధ్యాత్మిక కేంద్రం ఏర్పాటుకు 15 ఎకరాల స్థలం కేటాయించడం జరిగిందన్నారు. అనంతరం ఏకలవ్య పాఠశాలను సందర్శించి మాట్లాడారు. విద్యార్థుల స్థాయిని పెంచేందుకు బేస్‌లైన్ పరీక్షలు నిర్వహిస్తున్నారు. ఈ ఏడాది కాఫీ పండ్ల ధరలను త్వరలో ప్రకటిస్తామని పేర్కొన్నారు. అనంతరం తాజంగిలోని స్వాతంత్ర్య సమరయోధుల మ్యూజియంను పరిశీలించి పనులు వేగవంతం చేయాలని ఆదేశించారు. తహసీల్దారు శంకరరావు, ఎంపీడీవో సీతామహాలక్ష్మి, గ్రామీణ నీటి సరఫరా, పంచాయతీరాజ్ జేఈలు బాలకిషోర్, స్వర్ణలత తదితరులు పాల్గొన్నారు.

ముందుకు నడిచేలా.. ఎత్తుకు ఎదిగేలా!

దివ్యాంగ యువతకు వెన్నుదన్ను

కలెక్టరేట్, న్యూస్‌టుడే

దివ్యాంగులకు మూడు చక్రాల వాహనాలిచ్చి ప్రోత్సహించాలని కూటమి ప్రభుత్వం నిర్ణయించింది. రెగ్యులర్ గ్రాడ్యుయేషన్ లేదా అంతకంటే పైస్థాయి కోర్సులు చదువుతున్న విద్యార్థులు, స్వయం ఉపాధి, వ్యవసాయం, అనుబంధ రంగాలు లేదా పదో తరగతి పాసై స్వయం ఉపాధితో జీవించే దివ్యాంగులు అర్హులు. ఈ వాహనాలను 100 శాతం సబ్సిడీతో అందించనున్నారు. 70 శాతం వైకల్యంతో ఉన్న దివ్యాంగులకు ఈ వాహనాలు వెన్నుదన్నుగా నిలవనున్నాయి.

గత వైకాపా ప్రభుత్వంలో నియోజకవర్గానికి పది చొప్పున వాహనాలను దివ్యాంగులకు అందించారు. అనర్హులకే వీటిని ఇచ్చారని పలువురు అసహనం వ్యక్తం చేయడంతో పూర్తిస్థాయిలో పంపిణీ చేపట్టలేదు. చాలా దరఖాస్తులు పెండింగ్‌లో ఉండగా... వాటికి కాలం చెల్లాయని మొండిచెయ్యి చూపారు. కూటమి ప్రభుత్వం వచ్చాక అర్హులు దరఖాస్తు చేసుకునేందుకు అవకాశం కల్పించింది. ఈనెల 25లోగా https://apdascac.ap.gov.in ఏపీ డీఏఎస్‌సీఏసీ వెబ్‌సైట్‌లో నేరుగా దరఖాస్తు చేసుకోవాలని అధికారులు చెబుతున్నారు. ర్యంలో దరఖాస్తులను పరిశీలించి అర్హులను ఎంపిక చేయనున్నారు.

↑ గతంలో అందించిన త్రిచక్ర వాహనాలతో దివ్యాంగులు

ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలి: దివ్యాంగులు మూడు చక్రాల వాహనాలకు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకునేందుకు ఈనెల 25 వరకు ప్రభుత్వం అవకాశం కల్పించింది. అర్హులకు ఉచితంగా అందిస్తాం. - బి.ఆశయ్య, ఏడీ, దివ్యాంగుల సంక్షేమ శాఖ

అర్హులెవరంటే...

➤ పదో తరగతి పూర్తి చేసి స్వయం ఉపాధి రంగంలో ఉన్నవారు. డిగ్రీ ఆపైన తరగతులు రెగ్యులర్‌గా చదువుతూ శారీరక వైకల్యం ఉన్నవారు.

➤ 18 నుంచి 45 ఏళ్ల వయసు ఉండి 70 శాతం పైగా వైకల్యం ఉన్నవారు అర్హులు. కుటుంబ వార్షిక ఆదాయం రూ. 3 లక్షల కంటే ఎక్కువ ఉండకూడదు.

➤ ఎంపిక చేసిన తేదీ నుంచి వాహనం నడిపేందుకు డ్రైవింగ్ లైసెన్సు ఉండాలి.

➤ జీవిత కాలంలో ఒకసారి మాత్రమే ఈ వాహనం మంజూరు చేస్తారు.

వీటిని జత చేయాలి: ★ దివ్యాంగుల ధ్రువపత్రం ★ ఆధార్ కార్డు ★ పదోతరగతి, కుల, ఆదాయ ధ్రువపత్రాలు, పాస్‌పోర్టు సైజు ఫొటో ★ గతంలో వాహనం పొందలేదని స్వీయ ధ్రువీకరణ జత చేయాలి.

గిరిజన గూడెంలో కొత్త వెలుగు

ఉపముఖ్యమంత్రి చొరవతో గ్రామానికి విద్యుత్తు

ఈనాడు డిజిటల్, పాడేరు – అనంతగిరి గ్రామీణం, న్యూస్‌టుడే: కొన్నేళ్లుగా విద్యుత్తు సదుపాయంలేక చీకటిలో కాలం వెళ్లదీస్తున్న గిరిపుత్రులకు.. ఉపముఖ్యమంత్రి చొరవతో విద్యుత్తు కష్టాలు గట్టెక్కాయి. అడవితల్లిబాట కార్యక్రమంలో భాగంగా.. అనంతగిరి మండలం రొంపల్లి పంచాయతీలోని గూడెం గ్రామస్థులకు బుధవారం విద్యుత్తు కనెక్షన్లు ఇచ్చారు. కొన్నాళ్ల కిందట ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ అరకు వచ్చినప్పుడు.. గ్రామస్థులు విద్యుత్తు సదుపాయం కల్పించాలని ఉప ముఖ్యమంత్రికి విన్నవించుకున్నారు. దీంతో ఐదు నెలల వ్యవధిలో ఆ గ్రామానికి విద్యుత్తు కనెక్షన్లు ఇచ్చారు. ఆ గ్రామంలోని 17 ఆవాసాల కోసం 9.6 కి.మీ పొడవున రూ. 80 లక్షలతో విద్యుత్తు లైను వేసి కరెంట్ అందించారు. ప్రత్యామ్నాయంగా.. సోలార్ ప్యానళ్లు కూడా ఏర్పాటు చేశారు. గ్రామంలోని ప్రతి ఇంటికీ.. 5 బల్బులు, ఒక ఫ్యాను ఉచితంగా అందించారు. దీంతో గూడెం గ్రామస్థులు పవన్ కల్యాణ్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఎలమంచిలి ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్, అరకులోయ నియోజకవర్గ జనసేన నేతలు గ్రామాన్ని సందర్శించి పాలాభిషేకంలో పాల్గొన్నారు.

విద్యుత్తు కనెక్షన్, ఫ్యాన్‌తో గిరిజన మహిళ

వన్‘ధన’మెప్పుడు?

వీడీవీకేల నిర్వహణలో నిర్లక్ష్యం

డుంబ్రిగుడ, న్యూస్‌టుడే: గిరిజన మహిళల ఆర్థిక స్వావలంబనకు సమగ్ర గిరిజనాభివృద్ధి సంస్థ (ఐటీడీఏ) ఏర్పాటు చేసిన వన్‌ధన్ వికాస కేంద్రాల నిర్వహణపై అధికారుల నిర్లక్ష్యం విమర్శలకు తావిస్తోంది. ఈ కేంద్రాల నిర్వహణకు రూ. లక్షల నిధులు వెచ్చించినా ఆశించిన ఫలితాలు రావడం లేదు. అయిదేళ్ల క్రితం పాడేరు డివిజన్‌వ్యాప్తంగా 10 కేంద్రాలను డీఆర్‌డీఏ(వెలుగు) సహకారంతో ఏర్పాటు చేశారు. అటవీ ఉత్పత్తులు, చిరుధాన్యాల బిస్కెట్ల తయారీ, చింతపండు, కొండచీపుర్లు, అడ్డాకుల ప్లేట్ల తయారీతోపాటు మరికొన్ని యూనిట్లను నెలకొల్పారు. ఆయా రంగాల్లో స్థానికంగా ఉండే గిరిజన మహిళలకు శిక్షణ ఇచ్చారు. ఒక్కో కేంద్రానికి రూ. 15లక్షలకు పైగా ఖర్చు చేశారు. వీటి నిర్వహణలో ప్రణాళిక లేకపోవడంతో యంత్రాలు మూలకు చేరాయి. జిల్లా కలెక్టర్ దినేష్‌కుమార్ డుంబ్రిగుడ మండలంలో స్వయంగా ఈ కేంద్రాలను పరిశీలించి అసంతృప్తి వ్యక్తం చేయడంతో అధికారుల తీరు చర్చనీయాంశంగా మారింది.

అరుకులో ఏర్పాటు చేసిన కొర్రాయి వన్‌ధన్ వికాస కేంద్రం

గండిపోశమ్మ ఆలయానికి దారిమళ్లింపు

దేవీపట్నం, న్యూస్‌టుడే: అంగుళూరు కొండవద్ద పోలవరం ప్రాజెక్టు ప్రధాన డ్యామ్ పనులు వేగంగా జరుగుతున్న నేపథ్యంలో గోదావరి ఒడ్డున ఉన్న గండిపోశమ్మ ఆలయానికి వెళ్లే దారిని ప్రాజెక్టు అధికారులు తాత్కాలికంగా మళ్లించారు. గతంలో కొత్త అంగుళూరు పునరావాస కాలనీ వద్ద ప్రారంభమై అంగుళూరు జల విద్యుత్తు కేంద్రం సమీపం నుంచి పోశమ్మ గండి వైపునకు చేరుకునేవారు. ప్రాజెక్టు ప్రధాన డ్యామ్ పనులు జరుగుతున్న క్రమంలో పాత అంగుళూరు కోతులమెట్ట, ఎగువ కాఫర్ డ్యామ్ సమీపం నుంచి పోశమ్మగండి వైపునకు వాహనాలు వెళ్లే రోడ్డు ఏర్పాటు చేశారు. ప్రస్తుతం అమ్మవారి ఆలయానికి వెళ్లే వాహనాలతో పాటు మన్యం నుంచి మైదాన ప్రాంతాలకు వెళ్లే వాహనాలు సైతం ఈ మార్గం గుండానే మైదాన ప్రాంతాలకు వెళ్తున్నాయి. ఎదురెదురుగా వచ్చే వాహనాలు తప్పించుకోవడానికి ఏవిధమైన ఇబ్బందులు లేకుండా రోడ్డు వేశారు.

పాత అంగుళూరు కోతుల మెట్ట నుంచి ఎగువ కాఫర్ డ్యాం వైపునకు వేసిన రోడ్డు

విద్యార్థినుల రక్షణలో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు

ఎమ్మెల్యే శిరీషాదేవి

మారేడుమిల్లి, న్యూస్‌టుడే: గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలల్లోని విద్యార్థినుల రక్షణ బాధ్యత యాజమాన్యాలదేనని, నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు ఎదుర్కోవలసి వస్తుందని ఎమ్మెల్యే శిరీషాదేవి హెచ్చరించారు. మారేడుమిల్లి గిరిజన సంక్షేమ ఆశ్రమ బాలికోన్నత పాఠశాలలో ఎనిమిదో తరగతి విద్యార్థిని అదృశ్యమైందన్న సమాచారం తెలుసుకున్న ఆమె బుధవారం పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ప్రధానోపాధ్యాయురాలు జ్యోతిలక్ష్మి, కాపలాదారు నుంచి వివరాలు అడిగి తెలుసుకున్నారు. బాలిక ఆధార్ నవీకరణ కోసం ఇంటికి వెళ్లిందని, క్షేమంగానే ఉందని తెలుసుకున్నారు. విద్యార్థినులతో మాట్లాడారు. వారితో కలిసి భోజనం చేశారు. ఆహార పదార్థాల నాణ్యతపై అసంతృప్తి వ్యక్తం చేశారు. చక్కగా చదువుకుంటూ ఉన్నత శిఖరాలు అధిరోహించాలని, మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించాలని సూచించారు. గత వైకాపా ప్రభుత్వం ఆశ్రమ పాఠశాలల్లోని ఏఎన్‌ఎం పోస్టులను తీసేసిందని, వాటిని పునరుద్ధరించడానికి చర్యలు చేపడుతున్నామన్నారు. జూనియర్ కళాశాల విద్యార్థినులు ఇక్కడే ఉండటంతో వసతి సమస్య ఎదురవుతోందని సిబ్బంది తెలిపారు. ఆధార్ సేవలకు ఇబ్బందులు లేకుండా చర్యలు చేపట్టాలని ఎంపీడీఓ రవికిశోర్‌ను ఆదేశించారు. ఎంఈఓ ముత్యాలరావు పాల్గొన్నారు.

విద్యార్థినులతో కలిసి భోజనం చేస్తున్న ఎమ్మెల్యే శిరీషాదేవి

40 వేల హోంస్టేల ఏర్పాటుకు ప్రణాళిక

పాడేరు, న్యూస్‌టుడే: జిల్లాలో హోం టూరిజం ప్రాజెక్టును విజయవంతం చేయడానికి అధికారులు, సిబ్బంది కృషిచేయాలని కలెక్టర్ దినేష్‌కుమార్ పిలుపునిచ్చారు. స్థానిక ఐటీడీఏ సమావేశ మందిరంలో బుధవారం హోం స్టే నిర్వాహకులతో జరిగిన సమన్వయ సమావేశంలో ఆయన మాట్లాడారు. గిరిజన సంక్షేమ శాఖ, ప్రధానమంత్రి జనజాతీయ ఉన్నత్ గ్రామ అభియాన్‌లో (పీఎం జుగా) భాగంగా జిల్లాలో ఇప్పటికే 150 గృహాలకు హోంస్టే ఏర్పాటుకు అనుమతులు లభించాయని తెలిపారు. జిల్లాలో 40 వేల హోం స్టేల ఏర్పాటుకు ప్రణాళికలు రూపొందిస్తున్నట్లు చెప్పారు. అరకు రీజియన్‌లో పర్యాటకాన్ని ప్రోత్సహించి ఈ ప్రాంత ప్రజలకు జీవనోపాధి కల్పించేందుకు సీఎం చంద్రబాబునాయుడు ఒక పాలసీ రూపొందించారన్నారు. హోంస్టేల ఏర్పాటులో ఎదురయ్యే ఆర్థిక సమస్యలను అధిగమించడానికి ప్రభుత్వం పలు రాయితీలు కల్పిస్తోందని, జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ ద్వారా రాయితీపై రుణాలు ఇప్పించనున్నట్లు పేర్కొన్నారు. ప్రధానమంత్రి ఎంప్లాయ్‌మెంట్ గ్యారంటీ స్కీం కింద 35 శాతం రాయితీ కల్పించనున్నట్లు వివరించారు. ఇన్‌ఛార్జి జేసీ శ్రీపూజ మాట్లాడుతూ హోంస్టేల ద్వారా ఈ ప్రాంత గిరిజన ప్రజల ఆచార వ్యవహారాలు, జీవన విధానాలు, ఆహార పద్ధతులు పర్యాటకులకు తెలుస్తాయని పేర్కొన్నారు. హోంస్టే నోడల్ అధికారి వై.ప్రసన్నలక్ష్మి మాట్లాడుతూ.. హోంస్టే మంజూరు కోసం ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలన్నారు. జిల్లా పర్యాటక శాఖ అధికారి దాసు, డీఆర్‌డీఏ పీడీ మురళి తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న కలెక్టర్ దినేష్‌కుమార్, చిత్రంలో ఇన్‌ఛార్జి జేసీ, ఐటీడీఏ పీఓ తిరుమణి శ్రీపూజ, హోంస్టేల నోడల్ అధికారి ప్రసన్నలక్ష్మి

రేపటి నుంచి భద్రాచలం బస్సు పునరుద్ధరణ

పాడేరు, న్యూస్‌టుడే: పాడేరు- భద్రాచలం ఎక్స్‌ప్రెస్ సర్వీస్‌ను ఈనెల 7 నుంచి పునరుద్ధరించనున్నట్లు పాడేరు ఆర్టీసీ డిపో మేనేజర్ శ్రీనివాసరావు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ బస్సు వేళల్లో మార్పులు చేసినట్లు పేర్కొన్నారు. గతంలో సాయంత్రం 4 గంటలకు పాడేరు నుంచి బస్సు బయలుదేరేది. ఇప్పుడు మధ్యాహ్నం రెండు గంటలకు బయలుదేరి.. భద్రాచలానికి రాత్రి 11 గంటలకు చేరుతుంది. మరుసటి రోజు ఉదయం 7 గంటలకు అదే బస్సు భద్రాచలం నుంచి బయల్దేరి సాయంత్రానికి పాడేరు డిపోకు చేరుకుంటుందని పేర్కొన్నారు. దీనికి ఆన్‌లైన్ రిజర్వేషన్ అవకాశం ఉందని చెప్పారు.

సందర్భమేదైనా ఈనాడు ను చేసుకోండి వేదిక
మీ బంధుమిత్రులు, కుటుంబ సభ్యులు, శ్రేయోభిలాషులకు
ఈనాడు లో ప్రకటనల ద్వారా తెలియజేయండి

ఈనాడు యాడ్స్ ద్వారా తెలియజేయండి
ప్రకటనల కొరకు సంప్రదించండి
80087 09638

రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక

పెదబయలు (గ్రామీణం), న్యూస్‌టుడే: రాష్ట్ర స్థాయి అథ్లెటిక్ పోటీలకు పెదబయలు గురుకుల పాఠశాల విద్యార్థి పాతుని చంటిబాబు ఎంపికయ్యాడు. ఈనెల 3వ తేదీన జరిగిన అండర్- 17 విభాగం 800 మీటర్ల పరుగు పందెంలో చంటిబాబు పాల్గొని ద్వితీయ స్థానంలో నిలిచాడు. ఈ నెల 8, 9 తేదీల్లో పలాసలో జరగనున్న పోటీల్లో పాల్గొననున్నట్లు ప్రిన్సిపల్ శంకర్‌రావు తెలిపారు. విద్యార్థిని ఉపాధ్యాయులు అభినందించారు.

హుకుంపేట, న్యూస్‌టుడే: స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో జరిగిన జిల్లాస్థాయి పోటీల్లో సూకూరు ఆశ్రమ పాఠశాల విద్యార్థులు సత్తా చాటి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. నిశాంత్ 200, 400 మీటర్ల పరుగు పందెంలో ప్రథమ స్థానం, ఎస్. బానుప్రసాద్ హైజంప్‌లో ద్వితీయ, కె.రామదాసు 'హ్యామర్ త్రో'లో ప్రథమ, కె.బాబూజి ద్వితీయ, డి.అరవింద్ జావెలిన్ త్రోలో తృతీయ స్థానాలు సాధించి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. వీరిని ప్రధానోపాధ్యాయులు రాధాకృష్ణన్, పీడీ శివకృష్ణ, ఉపాధ్యాయులు అభినందించారు.

పెదబయలులో విద్యార్థిని అభినందిస్తున్న ఉపాధ్యాయులు

సూకూరులో విద్యార్థులతో ఉపాధ్యాయులు

వీగిన అవిశ్వాస తీర్మానం

హుకుంపేట, న్యూస్‌టుడే: హుకుంపేట ఎంపీపీ రాజుబాబుపై అవిశ్వాస తీర్మానం వీగిపోయిందని ఆర్డీవో లోకేశ్వరరావు పేర్కొన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం సమావేశం ఏర్పాటు చేశారు. గతనెల 10 తేదీన తీర్మానం ఇచ్చిన తొమ్మిది మంది ఎంపీటీసీ సభ్యులు రాకపోవడంతో తీర్మానం రద్దు చేస్తున్నట్లు ప్రకటించారు. నిబంధనల ప్రకారం ఒక టర్మ్‌లో ఒకసారి మాత్రమే అవిశ్వాస తీర్మానం పెట్టే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు.

సమావేశానికి ఎంపీటీసీ సభ్యులు రాకపోవడంతో ఖాళీగా ఉన్న కుర్చీలు

కృత్రిమ మేధలో యోధులా.. ఆలస్యమెందుకు..?

'యువ ఏఐ యూత్ గ్లోబల్ ఛాలెంజ్'కు ఆహ్వానం

దరఖాస్తుకు ఈనెల 30వ తేదీ వరకు గడువు

విశాఖపట్నం, న్యూస్‌టుడే: ప్రపంచ వ్యాప్తంగా అన్ని రంగాల్లో కృత్రిమ మేధ(ఏఐ) శరవేగంగా విస్తరిస్తోంది. విద్యార్థులను ఆ దిశగా ప్రోత్సహించేందుకు కేంద్ర ప్రభుత్వం అడుగులు వేస్తోంది. మినిస్ట్రీ ఆఫ్ ఎలక్ట్రానిక్స్ అండ్ ఐటీ, మై భారత్, నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఎలక్ట్రానిక్స్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ సంయుక్త భాగస్వామ్యంతో 'యువ ఏఐ యూత్ గ్లోబల్ ఛాలెంజ్' పేరుతో పోటీల నిర్వహణకు శ్రీకారం చుట్టి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నారు. నిజ జీవితంలో ఎదురయ్యే పలు సమస్యలకు ఏఐ ఆధారిత పరిష్కారాలను చూపే విద్యార్థులకు బహుమతులతోపాటు ప్రోత్సాహం కల్పించనున్నారు. ఈనెల 30 వరకు దరఖాస్తు గడువు విధించారు.

అర్హులు ఎవరంటే: ఈ పోటీల్లో పాల్గొనేందుకు 13 నుంచి 21 ఏళ్లలోపు యువత అర్హులు. 8వ తరగతి నుంచి పది, ఇంటర్, డిగ్రీ, బీటెక్ చదువుతున్న విద్యార్థులు ఒకరు, ఇద్దరు బృందంగా దరఖాస్తు చేసుకోవాలి. విజేతల ప్రాజెక్టులను వచ్చే ఏడాది ఫిబ్రవరి 19, 20 తేదీల్లో దిల్లీ వేదికగా జరిగే గ్లోబల్ ఏఐ సమ్మిట్‌లో ప్రదర్శిస్తారు.

దరఖాస్తు ఇలా..: ఈనెల 30 లోపు https://impact.inidiaai.gov.in వెబ్‌సైట్‌లో దరఖాస్తు చేసుకోవాలి. ఆన్‌లైన్‌లో ఉచితంగా రిజిస్ట్రేషన్ చేసుకునే వెసులుబాటు కల్పించారు. దరఖాస్తు పత్రంలో ప్రాజెక్టు వివరాలను పొందుపరచాలి. అర్హతలకు సంబంధించిన సమాచారం కచ్చితంగా ఉంటేనే దరఖాస్తు స్వీకరిస్తారు.

సృజనాత్మక ఆలోచనలకు ప్రాధాన్యం: కృత్రిమ మేధ, పరిజ్ఞానం, సృజనాత్మక ఆలోచనలు, బాధ్యతాయుత వినియోగ పద్ధతులకు సంబంధించిన ఆలోచనలకు అధిక ప్రాధాన్యం ఇస్తారు. సామాజిక సాధికారత, వ్యవసాయం, పరిశ్రమలు, రవాణా రంగాలు, స్మార్ట్ వాట్ సిస్టమ్, గ్రీన్ ఎనర్జీ, సుస్థిర నగరాలు, పర్యావరణ పరిరక్షణ, ఓపెన్ ఇన్నోవేషన్ తదితర అంశాల్లో విద్యార్థులు ప్రాజెక్టు రూపొందించాల్సి ఉంటుంది.

రూ.85 లక్షల బహుమతులు: ప్రథమ స్థానంలో నిలిచిన ప్రాజెక్టుకు రూ.15 లక్షలు, ద్వితీయంలో నిలిస్తే రూ.10 లక్షలు, ప్రత్యేక గుర్తింపు అవార్డుల కింద రూ.5 లక్షలు అందిస్తారు. మొత్తంగా రూ.85 లక్షలు బహుమతుల రూపంలో విజేతలకు ఇవ్వనున్నారు. దిల్లీలో జరిగే కార్యక్రమానికి హాజరయ్యే వారికి ఉచిత ప్రయాణం, వసతి సౌకర్యాలు కల్పిస్తారు. మైనర్లతో పాటు ఒక గార్డియన్‌కు అవకాశం కల్పిస్తున్నారు. నిపుణుల పరిశీలనలో ప్రాజెక్టు ఎంపికైతే ప్రభుత్వం దాన్ని దత్తత తీసుకునే అవకాశం ఉంది.

ఉత్సాహంగా ఎంపిక పోటీలు

పాడేరు, న్యూస్‌టుడే: జన జాతీయ గౌరవ దివస్, భగవాన్ బిర్సా ముండా జయంతి సందర్భంగా రాష్ట్రస్థాయి క్రీడా పోటీల్లో పాల్గొనేందుకు పాడేరు ఐటీడీఏ జట్టు ఎంపికలు బుధవారం తలారిసింగి గిరిజన సంక్షేమ బాలుర ఆశ్రమ పాఠశాల క్రీడా మైదానంలో ఉత్సాహంగా జరిగాయి. 11 మండలాల్లోని ఆశ్రమ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులు హాజరయ్యారు. ముఖ్య అతిథిగా గిరిజన సంక్షేమ ఉప సంచాలకులు పరిమళ హాజరై ఈ పోటీలను ప్రారంభించారు. వాలీబాల్, కబడ్డీ, జావెలిన్‌త్రోలో ఎంపికలు నిర్వహించారు. మొత్తం 160 మంది క్రీడాకారులు పాల్గొన్నారు.. 50 మంది ఎంపికయ్యారు. ప్రధానోపాధ్యాయుడు నాగేశ్వరరావు, పీడీలు, సహాయ గిరిజన సంక్షేమాధికారులు పాల్గొన్నారు.

వాలీబాల్ పోటీలు ప్రారంభిస్తున్న డీడీ పరిమళ, ప్రధానోపాధ్యాయుడు నాగేశ్వరరావు

విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించాలి

రాజవొమ్మంగి, న్యూస్‌టుడే: విద్యార్థులు చదువుతో పాటు అన్ని రంగాల్లో రాణించాలని జడ్పీ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయిని అదిలక్ష్మి అన్నారు. రంపచోడవరంలో మంగళవారం జరిగిన డివిజన్ స్థాయి వ్యాస రచన, వక్తృత్వం, క్విజ్ తదితర పోటీల్లో పాఠశాల విద్యార్థులు ప్రథమ, ద్వితీయ స్థానాలు సాధించి ప్రతిభ చాటారు. ప్రధానోపాధ్యాయిని అదిలక్ష్మి, ఎంపీసీ చైర్మన్ శ్రీనివాస్ బహుమతులతో విజేతలను పాఠశాలలో బుధవారం అభినందన సభ జరిగింది. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయిని మాట్లాడుతూ కాంచన సిరి, మౌళి, తనుశ్రీ, భాను, శివశంకర్‌లు డివిజన్ స్థాయి పోటీల్లో విజేతలుగా నిలవడంతో పాటు దుర్గాతేజ, గిరిసాయి చరణ్, వినయ్ ఆదిత్యలు చెకుముకి పరీక్షల్లో సత్తాచాటడం అభినందనీయమన్నారు.

విజేతలకు బహుమతులు అందజేస్తున్న ప్రధానోపాధ్యాయిని, పీఎంసీ చైర్మన్

JOBS
ఉచిత శిక్షణ, భోజనం& వసతి సౌకర్యం & ఉద్యోగావకాశాలు గాజువాకలో, అర్హత: ITI, డిప్లమో పాస్ (పురుషులు మాత్రమే) ✆ 9573366611, 9959617457.

వంతాలలో శాంతి పూజలు

జి.మాడుగుల, న్యూస్‌టుడే: జి.మాడుగుల మండలం వంతాలలో గ్రామ శాంతి కోసం బుధవారం ప్రత్యేక పూజలు చేశారు. గ్రామంలో దుర్గమ్మ విగ్రహాన్ని భక్తులు ఊరేగించారు. అనంతరం విగ్రహాన్ని ప్రతిష్ఠించారు. గ్రామంలో ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని, పంటలు బాగా పండాలని పూజలు నిర్వహించినట్లు గ్రామస్థులు తెలిపారు.

వంతాలలో దుర్గమ్మ విగ్రహాన్ని ఊరేగిస్తున్న భక్తులు

ఘనంగా ఉసిరిపోలు పండగ

గూడెంకొత్తవీధి, న్యూస్‌టుడే: వంచులలో ఉసిరిపోలు పండగ బుధవారం ఘనంగా జరుపుకొన్నారు. గ్రామ క్షేమం కోసం ఏటా కార్తిక పౌర్ణమి రోజు ఉసిరి చెట్టువద్ద సీతారామలక్ష్మణుల చిత్రపటాలు ప్రతిష్ఠించి ప్రత్యేక పూజలు నిర్వహించడం ఆనవాయితీగా వస్తోంది. గ్రామ పూజారి రామకృష్ణ, గ్రామపెద్దలు గణపత్తి, నారాయణరావు, సింహాద్రి, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

వంచులలో ఉసిరి చెట్టుకు పూజలు చేస్తున్న గిరిజనులు

సేంద్రియ ఎరువులతో మేలు

జి.మాడుగుల, న్యూస్‌టుడే: ప్రకృతిసిద్ధంగా తయారుచేసిన ఎరువులను మాత్రమే వాడాలని రైతు సాధికార సంస్థ యూనిట్ ఇన్‌ఛార్జ్ ఎం.ప్రసాద్ తెలిపారు. కోరాపల్లిలో ప్రకృతి వ్యవసాయ సేంద్రియ ఎరువుల తయారీ కేంద్రాన్ని బుధవారం ప్రారంభించారు. తయారు చేసిన జీవామృతాలు, కషాయాలను వినియోగిస్తే పంటలకు మేలు జరుగుతుందని పేర్కొన్నారు. ఎంపీటీసీ సభ్యురాలు నానాజీ, మాజీ ఎంపీపీ సత్యనారాయణ, ఐసీఆర్పీలు పాల్గొన్నారు.

ఎరువుల తయారీ కేంద్రాన్ని ప్రారంభిస్తున్న రైతు సాధికార సంస్థ సభ్యులు

పంట కోత ప్రయోగాలపై శిక్షణ

గంగవరం, న్యూస్‌టుడే: పంటకోత ప్రయోగాలపై స్థానిక వ్యవసాయ కార్యాలయంలో వ్యవసాయ, ఉద్యాన సిబ్బందికి ఒక్కరోజు శిక్షణ నిర్వహించారు. మండల వ్యవసాయ అధికారి విశ్వనాథ్, ఏఎస్‌వో పవన్‌తేజ పంటకోత ప్రయోగ విధానాలను వివరించారు. సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సిబ్బందికి శిక్షణ ఇస్తున్న ఏవో

చింతూరులో సెమినార్ జయప్రదం చేయండి

ఎటపాక, న్యూస్‌టుడే: బిర్సాముండా జయంతి ఉత్సవాల్లో భాగంగా ఆదివాసీ సంక్షేమ పరిషత్, టూరిజం జేఏసీ ఆధ్వర్యంలో ఈ నెల 8న చింతూరులో నిర్వహించే సెమినార్‌ను విజయవంతం చేయాలని ఆ సంఘ నాయకుడు వెంకటేష్ పిలుపునిచ్చారు. ఎటపాకలో బుధవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ రంపచోడవరంలో ప్రత్యేక జిల్లా చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కోటేశ్వరరావు, పవన్, ప్రసాద్, అర్జున్, లక్ష్మణ్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

కరపత్రాలు ఆవిష్కరిస్తున్న ఆదివాసీ నాయకులు

SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

నర్సీపట్నం మెయిన్ బ్రాంచ్ (00886), మెయిన్ రోడ్డు నర్సీపట్నం, నర్సీపట్నం గ్రామం, నర్సీపట్నం మండలం, అనకాపల్లి జిల్లా - 531116.

డిమాండ్ నోటీసు

(సెక్యూరిటైజేషన్ అండ్ రీకనస్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం 2002 సెక్షన్ 13(2) క్రింద - జారీ చేయబడిన నోటీసు)

I) **ఋణగ్రహీతల పేర్లు మరియు చిరునామా:** మెస్సర్స్ శ్రీ శ్రీ అనిత స్టోన్ క్రషర్స్, ఎస్.నెం.244-1/3-26/0-61, చోడవరం రోడ్డు, ఆర్ & బి రోడ్డు, రోలుగుంట గ్రామం & మండలం, అనకాపల్లి జిల్లా - 531114. **మేనేజింగ్ పార్ట్‌నర్స్ మరియు / హామీదారులు: మెస్సర్స్ శ్రీ శ్రీ అనిత స్టోన్ క్రషర్స్, ప్రాతినిధ్యం వహిస్తున్న వారు 1వ మేనేజింగ్ పార్ట్‌నర్ మరియు హామీదారు : శ్రీ జన్ని వెంకట నరసింహారావు,** తండ్రి: జన్ని కృష్ణమూర్తి, డి.నెం.1-162, శాంతి నగర్, బలిఘట్టం, నర్సీపట్నం గ్రామం & మండలం, అనకాపల్లి జిల్లా - 531116. **వేరొక చిరునామా: శ్రీ జన్ని వెంకట నరసింహారావు,** తండ్రి : జన్ని కృష్ణమూర్తి, సమీప డోర్ నెం. 3-3-138, ఫ్లాట్ నెం.ఎఫ్-102, 1వ ఫ్లోర్, అన్నపూర్ణ రెసిడెన్సీ, శారద నగర్, వార్డు నెం.20, నర్సీపట్నం గ్రామం & మండలం, అనకాపల్లి జిల్లా - 531116. **2వ మేనేజింగ్ పార్ట్‌నర్ మరియు హామీదారు : శ్రీ యర్రపాటి రమేష్ బాబు,** తండ్రి : శ్రీ యర్రపాటి బాలకృష్ణ, డి.నెం. 10-146/2, శ్రీ శివ గాయత్రి నగర్, సుజాత నగర్, విశాఖపట్నం - 530051. **3వ మేనేజింగ్ పార్ట్‌నర్ మరియు హామీదారు: శ్రీ రుత్తల పైడియ్య నాయుడు,** తండ్రి : రుత్తల సాంబమూర్తి, డి.నెం. 25-38, వెలమ వీధి, రామాలయం దగ్గర, నర్సీపట్నం గ్రామం & మండలం, అనకాపల్లి జిల్లా - 531116. **4వ మేనేజింగ్ పార్ట్‌నర్ మరియు హామీదారు : శ్రీమతి సబ్బవరపు లక్ష్మి,** భర్త : శ్రీ సర్వసిద్ధి శంకర చారి, డి.నెం.సి-102, రఘునాథ్ విహార్, సెక్టార్-14, ఖర్‌ఘర్, సిటీ, రాయఘర్ - 410210, మహారాష్ట్ర. **5వ హామీదారు : శ్రీ నిమ్మల యోగేంద్ర అజయ్ కుమార్,** తండ్రి : నిమ్మల సూర్యనారాయణ, ఫ్లాట్ నెం.102, సత్యం బజారు, 3వ లైన్, మహారాజ బ్యాంక్ ఎదురుగా, ద్వారకా నగర్, విశాఖపట్నం - 530013. **6వ హామీదారు : శ్రీమతి రుత్తల లక్ష్మి,** భర్త : రుత్తల పైడియ్య నాయుడు, డి.నెం. 14-39, వెలమ వీధి, రామాలయం దగ్గర, నర్సీపట్నం గ్రామం & మండలం, అనకాపల్లి జిల్లా - 531116. **వేరొక చిరునామా: శ్రీమతి రుత్తల లక్ష్మి,** భర్త : రుత్తల పైడియ్య నాయుడు, డి.నెం.7-25-63, మున్సిపాలిటీ వార్డు నెం.25, వెలమ వీధి, నర్సీపట్నం గ్రామం & మండలం, అనకాపల్లి జిల్లా - 531116.

II) లోన్ ఖాతా మరియు అకౌంట్ నెం: **SME Cash Credit Loan A/c No. 39010840927 & SME Term Loan A/c No.39010850378 and SME-2 Term Loan A/c No.39011787789**

III) **చెల్లించవలసిన బాకీ మొత్తము : తేది.24.09.2025 నాటికి రూ.5,05,57,788/-** (అక్షరాల ఐదు కోట్ల ఐదు లక్షల యాభై ఏడు వేల ఏడు వందల ఎనభై ఎనిమిది రూపాయలు మాత్రమే) **తేది:25-09-2025** నుండి + కాంట్రాక్చువల్ రేటు ప్రకారం వడ్డీ, వ్యయాలు, కాస్ట్స్ ఛార్జీలు, ఇతరఖర్చులు మొదలైనవి.

IV) డిమాండ్ నోటీసు తేది : **24-09-2025.** ఎన్‌పిఏ తేది: **23-09-2025.**

V) **చర మరియు స్థిరాస్తుల వివరములు :** (షెడ్యూలు బి) నందు చెప్పబడిన అన్ని తనఖాలో గల అన్నీ హైపోథికేషన్‌లో ఉన్న ఆస్తులు అనగా నిల్వలతో గల ప్రస్తుత ఆస్తులు, బుక్ డెట్స్, రిసీవబుల్స్, కన్స్యూమబుల్ స్టోర్స్, స్పేర్స్ మరియు హైపోథికేటెడ్ చర ప్లాంట్ & మెషినరీ మొ॥నవి., బ్యాంక్ ఫైనాన్స్ నుండి కొనుగోలు చేసిన స్టాక్స్ మరియు హైపోథికేటెడ్ చర ప్లాంట్ & స్టోన్ క్రషర్ మెషినరీ మొ॥ వాటి యొక్క హైపోథికేషన్.

1. GMMCO Loader - 1 Set, **2.** Nizam Weigh Bridge - 1 set, **3.** Puzzolona Crusher plant Machinery- 1 Set, **4.** GMMCO Medium Excavator -1 set, **5.** 16 cum BOX TIP LPK2518HD CRE BS4/G1150 –Lorry From Sri Ramdas Motor - 1 set.

(షెడ్యూలు బి) నందు చెప్పబడిన అన్ని తనఖా దస్తావేజులు/డీడ్(లు)లో గల అన్ని బ్యాంకు వారికి తనఖా ఉంచబడిన స్థిరాస్తి యొక్క పూర్తి వివరములు.

ఐటమ్ నెం.1 (షెడ్యూలు-ఎ): విశాఖపట్నం జిల్లా & నర్సీపట్నం ఎస్ఆర్‌ఓ, రోలుగుంట మండలం, రోలుగుంట గ్రామం & పంచాయితీ వద్ద సర్వే నెం.244-1 లోని ఎ.0-61 ½ సెంట్లు లేదా 0.249 హెక్టార్లు విస్తీర్ణం గల ఖాళీ స్థలం యావత్తు ఆస్తి మెస్సర్స్ శ్రీ శ్రీ అనిత స్టోన్ క్రషర్స్, ప్రాతినిధ్యం వహిస్తున్న మేనేజింగ్ పార్ట్‌నర్స్ : 1.జన్ని వెంకట నరసింహారావు, తండ్రి : (లేటు) కృష్ణమూర్తి, 2. శ్రీ చింతకాయల వరుణ్, తండ్రి : శ్రీ చింతకాయల సన్యాసి పాత్రుడు, 3. శ్రీ చింతకాయల ఉదయ్ కిరణ్, తండ్రి : శ్రీ చింతకాయల సన్యాసి పాత్రుడు, 4. శ్రీ రుత్తల పైడియ్య నాయుడు, తండ్రి : సాంబమూర్తి వారికి చెందినది. **(రిజిష్టర్డు సేల్ డీడ్ దాక్యుమెంట్ నెం.502/2019, తేది.06.02.2019** ప్రకారం). **హద్దులు: తూర్పు :** శ్రీ శ్రీ అనిత స్టోన్ క్రషర్స్‌కు చెందిన భూమి, **దక్షిణం :** శ్రీ శ్రీ అనిత స్టోన్ క్రషర్స్‌కు చెందిన భూమి, **పడమర :** మద్దు సత్యం మరియు అల్లూరి వెంకట సత్య సూర్య రామరాజు గారికి చెందిన భూమి, **ఉత్తరం :** గోర్జు.

ఐటమ్ నెం.1 (షెడ్యూలు-బి): విశాఖపట్నం జిల్లా & నర్సీపట్నం ఎస్ఆర్‌ఓ, రోలుగుంట మండలం, రోలుగుంట గ్రామం & పంచాయితీ వద్ద సర్వే నెం.244-1 లోని ఎ.3-26 ½ సెంట్లు లేదా 1-322 హెక్టార్లు విస్తీర్ణం గల ఖాళీ స్థలం యావత్తు ఆస్తి మెస్సర్స్ శ్రీ శ్రీ అనిత స్టోన్ క్రషర్స్, ప్రాతినిధ్యం వహిస్తున్న మేనేజింగ్ పార్ట్‌నర్స్ : 1. జన్ని వెంకట నరసింహారావు, తండ్రి : (లేటు) కృష్ణమూర్తి, 2. శ్రీ చింతకాయల వరుణ్, తండ్రి : శ్రీ చింతకాయల సన్యాసి పాత్రుడు, 3. శ్రీ చింతకాయల ఉదయ్ కిరణ్, తండ్రి: శ్రీ చింతకాయల సన్యాసి పాత్రుడు, 4. శ్రీ రుత్తల పైడియ్య నాయుడు, తండ్రి : సాంబమూర్తి వారికి చెందినది. **(రిజిష్టర్డు సేల్ డీడ్ దాక్యుమెంట్ నెం.5552/2018, తేది.02.11.2018** ప్రకారం). **హద్దులు: తూర్పు :** ఆర్ & బి రోడ్డు, **దక్షిణం :** మండపాటి శ్రీరామ భాస్కర వర్మ గారు జన్ని వెంకట నరసింహారావు గారికి అమ్మిన భూమి మరియు జన్ని పావని గారి మెట్ట భూమి, **పడమర:** పెన్మత్స పెద్దిరాజు మరియు మద్దు బంగారు రాజు మొ॥ వారికి చెందిన మెట్ట భూములు, **ఉత్తరం :** గోర్జు.

ఐటమ్ నెం.2: అనకాపల్లి జిల్లా, నర్సీపట్నం ఎస్ఆర్‌ఓ, రోలుగుంట మండలం, రోలుగుంట గ్రామం & పంచాయితీ వద్ద సర్వే నెం.251-1 లోని ఎ.1.06 సెంట్లు లేదా 0.429 హెక్టార్లు విస్తీర్ణం గల ఖాళీ కమర్షియల్ స్థలం యావత్తు ఆస్తి శ్రీ జన్ని వెంకట నరసింహారావు గారికి చెందినది. **(రిజిష్టర్డు సేల్ డీడ్ దాక్యుమెంట్ నెం.5551/2018, తేది.02.11.2018** ప్రకారం). **హద్దులు: తూర్పు :** ఆర్ & బి రోడ్డు, **దక్షిణం :** రొంగల కన్నబాబు గారి మెట్ట భూమి, **పడమర :** జన్ని పావని గారి మెట్ట భూమి, **ఉత్తరం:** శ్రీ శ్రీ అనిత స్టోన్ క్రషర్స్, నర్సీపట్నంకు చెందిన మెట్ట భూమి.

ఐటమ్ నెం.3: విశాఖపట్నం జిల్లా & నర్సీపట్నం ఎస్ఆర్‌ఓ, నర్సీపట్నం మండలం, నర్సీపట్నం గ్రామం & పంచాయితీ, వెలమ వీధి, రాయశెట్టి వారి వీధి, ప్రస్తుత 5వ వార్డు, పాత 7వ వార్డు, బ్లాక్ నెం.25, ప్రస్తుత డి.నెం.5-3-30/1, పాత డి.నెం.25-38 వద్ద సర్వే నెం.132/2 లోని 122 చ॥గ॥లు లేదా 101.712 చ॥మీ॥లు = ఐటమ్ నెం.1). 112 చ॥గ॥లు లేదా 93.64 చ॥మీ॥లు మరియు ఐటమ్ నెం.2) 10 చ॥గ॥లు లేదా 8.072 చ॥మీ॥లు) స్థల విస్తీర్ణంలో క్రింది మరియు మొదటి మరియు 2వ అంతస్తులతో, 3,286 చ॥అ॥ల ప్లింత్ ఏరియాతో గల నివాస భవనం యావత్తు ఆస్తి శ్రీమతి రుత్తల లక్ష్మి @ పద్మ, భర్త: శ్రీ రుత్తల పైడియ్య నాయుడు గారికి చెందినది. **(రిజిష్టర్డు సేల్ డీడ్ దాక్యుమెంట్ నెం.1682/2014, తేది.06.06.2014** ప్రకారం). **హద్దులు: తూర్పు :** ఉమ్మడి లేన్ (పార్టీషన్ డీడ్ లోని సి-షెడ్యూలు), **దక్షిణం :** వంటాకుల శ్రీనివాస గారి స్థలం మరియు భవనం (పార్టీషన్ డీడ్ లోని ఎ-షెడ్యూలు), **పడమర :** లేన్ దారి, **ఉత్తరం :** యర్రంశెట్టి రాములు & ఇతరుల ఇల్లు. **కొలతలు : తూర్పు :** 38.3 అ॥లు లేదా 11.68 మీ॥లు, **దక్షిణం:** 26.9 అ॥లు లేదా 8.20 మీ॥లు, **పడమర :** 36.9 అ॥లు లేదా 11.25 మీ॥లు, **ఉత్తరం :** 26.9 అ॥లు లేదా 8.20 మీ॥లు.,

ఐటమ్ నెం.4: విశాఖపట్నం సబ్ డిస్ట్రిక్ట్ మరియు విశాఖపట్నం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో, కెఆర్‌ఎమ్ కాలనీ వద్ద మద్దిలపాలెం గ్రామం, సర్వే నెం.8/1 లోని 1066.66 చ॥గ॥లు లేదా 891.73 చ॥మీ॥లు (ప్లాట్ నెం.లు 16 & 22 లుగా) విస్తీర్ణం గల స్థలం యావత్తు ఆస్తి.

షెడ్యూలు-"ఏ" : పైన తెలిపిన మొత్తం 1066.66 చ॥గ॥లు విస్తీర్ణంలో 44.50 చ॥గ॥లు లేదా 37.20 చ॥మీ॥ల అవిభాజ్యపు మరియు అనిర్దేశ్యపు వాటా విస్తీర్ణంతో "సాయి లీల రెసిడెన్సీ" నాల్గవ అంతస్తు నందు 1350 చ॥అ॥ల ప్లింత్ ఏరియా, డోర్ నెం.53-41-49/5/26, 4ఎఫ్-506, మున్సిపల్ అసెస్మెంట్ నెం.100002/80455, ఎలక్ట్రిసిటీ కనెక్షన్ నెం.306221 మరియు సెల్లార్ ఫ్లోర్ నందు 80 చ॥అ॥ల కార్ పార్కింగ్ ప్రదేశంతో గల ఫ్లాట్ నెం.506 ఆస్తి రిజిష్టర్డు సేల్ డీడ్ నెం.645/2014, తేది.01.02.2014 ప్రకారం నిమ్మల యోగేంద్ర అజయ్ కుమార్, తండ్రి : నిమ్మల సూర్యనారాయణ గారికి చెందినది. **స్థలమునకు హద్దులు: తూర్పు :** శ్రీ కె. రామానుజం మరియు శ్రీ వివి నాయుడు గార్లకు చెందిన ప్లాట్ నెం.లు 17 & 23, **దక్షిణం :** 30 అ॥ల వెడల్పు రోడ్డు, **పడమర :** శ్రీ వేగి నరసింగ రావు గారికి చెందిన ప్లాట్ నెం.15 & 21, **ఉత్తరం :** 30 అ॥ల వెడల్పు రోడ్డు. **కొలతలు: తూర్పు నుండి పడమర :** 60.00 అ॥లు లేదా 18.29 మీ॥లు, **ఉత్తరం నుండి దక్షిణం :** 160 అ॥లు లేదా 48.77 మీ॥లు., **ఫ్లాట్‌కు హద్దులు: తూర్పు :** ఓపెన్ టు స్కై, **దక్షిణం :** ఓపెన్ టు స్కై / రోడ్డు, **పడమర :** ఓపెన్ టు స్కై, **ఉత్తరం :** కారిడార్.

ఐటమ్ నెం.5: విశాఖపట్నం జిల్లా, నర్సీపట్నం, నర్సీపట్నం సబ్ రిజిస్ట్రార్ మరియు మున్సిపాలిటీ, నర్సీపట్నం మండలం, నర్సీపట్నం గ్రామం, శారద నగర్, బ్లాక్ నెం.3, వార్డు నెం.3, సమీప డి.నెం.3-3-138 వద్ద సర్వే నెం.15/1 లోని 1825 చ॥గ॥లు లేదా 1525.937 మొత్తం స్థల విస్తీర్ణంలో 1/54వ వంతు వాటా 33.80 చ॥గ॥లు లేదా 28.261 చ॥మీ॥ల అవిభాజ్యపు మరియు అనిర్దేశ్యపు వాటా విస్తీర్ణంతో "అన్నపూర్ణ రెసిడెన్సీ" అను పేరు గల నివాస భవనం రెండవ అంతస్తు నందు గల ఫ్లాట్ నెం.203 యావత్తు ఆస్తి జన్ని వెంకట నరసింహారావు, తండ్రి : (లేటు) కృష్ణమూర్తి గారికి చెందినది. (రిజిష్టర్డు సేల్ డీడ్ దాక్యుమెంట్ నెం.3987/2015, తేది.28.12.2015 ప్రకారం). **స్థలమునకు హద్దులు: తూర్పు :** అమ్మకందారునికి (ఎమ్. శ్రీరామరాజు) చెందిన మిగిలిన స్థలం మరియు కొనుగోలు దారులకు చెందిన ఆగ్నేయ మరియు ఈశాన్య మార్గాలు, **పడమర :** శ్రీమతి పత్తి సూకరత్నం గారికి చెందిన స్థలం మరియు ఇల్లు, **దక్షిణం :** శ్రీ గణపతిరాజు వర్మరాజు మరియు ఇతరులకు చెందిన స్థలం మరియు ఇల్లు, **ఉత్తరం :** శ్రీ కిలపర్తి సూకరాజు గారికి చెందిన ఇల్లు మరియు స్థలం. **కొలతలు : తూర్పు:** 118.00 అ॥లు లేదా 35.99 మీ॥లు, **పడమర :** 118.00 అ॥లు లేదా 35.99 మీ॥లు, **దక్షిణం :** 130.00 అ॥లు లేదా 39.65 మీ॥లు, **ఉత్తరం :** 130.00 అ॥లు లేదా 39.65 మీ॥లు, **ఫ్లాట్‌కు హద్దులు: తూర్పు :** అపార్ట్‌మెంట్‌కు చెందిన ఖాళీ ప్రదేశం, **పడమర :** ఓపెన్ ప్లేస్ మరియు కామన్ కారిడార్, **దక్షిణం :** అపార్ట్‌మెంట్‌కు చెందిన ఖాళీ ప్రదేశం, **ఉత్తరం :** అపార్ట్‌మెంట్‌కు చెందిన ఖాళీ ప్రదేశం.

(ఛార్జ్ కోసం టైటిల్ డీడ్‌ల డిపాజిట్‌కు సంబంధించిన మెమోరాండం దాక్యుమెంట్ నెం.6633/2019, తేది.17.12.2019 ప్రకారం).

పైన చెప్పబడిన ఋణ గ్రహీత / సహ ఋణగ్రహీత / హామీదార్లు **స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, నర్సీపట్నం మెయిన్ బ్రాంచ్ (00886), మెయిన్ రోడ్డు నర్సీపట్నం, నర్సీపట్నం గ్రామం & మండలం, అనకాపల్లి జిల్లా** వారి నుండి ఋణం పొంది ఉన్నారు. సదరు ఋణమునకు పైన పేర్కొన్న ఆస్తిని హామీగా ఇచ్చియున్నారు. ఋణము యొక్క నియమనిబంధనలననుసరించి సకాలంలో చెల్లించకపోవుటచే సదరు ఖాతాను రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వారి నియమనిబంధనల ప్రకారము నిరర్ధక ఖాతాగా పరిగణింపబడినది. బ్యాంకు వారు రిజిష్టర్ పోస్టుద్వారా పంపించిన డిమాండు నోటీసు తిరిగి వచ్చినందున/ తిరుగు రశీదులు/ ఋణగ్రహీత/హామీదారు సంతకములు సరిగా లేనందున పత్రికా మూలకముగా మీకు మరల నోటీసు జారీ చేయడమగుచున్నది. కావున సదరు ఋణగ్రహీత / సహ ఋణగ్రహీత / హామీదార్లు పైన పేర్కొన్న మొత్తములను ఇప్పటి నుండి 60 రోజులలోగా, వడ్డీ మరియు ఇతర ఖర్చులతో సహా చెల్లించవలసినదిగా కోరడమైనది. లేని పక్షంలో పైన పేర్కొన్న చట్టము ప్రకారము బ్యాంకు బకాయిని రాబట్టుకొను నిమిత్తం తదుపరి చర్యలు గైకొనుట దిగువ సంతకందారునికి అనివార్యమవుతుంది.

తేది : 24-09-2025, ప్రదేశం : నర్సీపట్నం — సం/- అధీకృత అధికారి, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

అగ్ని ప్రమాదంలో రెండిళ్లు దగ్ధం

లోచలిపుట్టు వీధిలో షార్ట్‌సర్క్యూట్‌కు కారణమైన వాటర్ హీటర్

సీతంపేటలో కాలుతున్న ఇళ్లు

వరరామచంద్రాపురం, న్యూస్‌టుడే: సీతంపేటలో బుధవారం ఉదయం విద్యుత్తు షార్ట్ సర్క్యూట్‌తో జరిగిన అగ్ని ప్రమాదంలో రెండిళ్లు కాలిపోయి, రూ. అయిదు లక్షల ఆస్తి నష్టం వాటిల్లిందని ఆర్ఐ రామకృష్ణ తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం.. కార్తిక పౌర్ణమి కావడంతో పూజల కోసం గ్రామస్థులతో కలిసి ముత్యాల జయలక్ష్మి, కోట్ల రమణయ్య కుటుంబాల సభ్యులు వెళ్లారు. ఈ రెండు కుటుంబాల వారు తిరిగి వచ్చేలోపు ఈ అగ్నిప్రమాదం జరిగింది. గ్రామస్థులు స్పందించి వెంటనే మంటలను అదుపు చేశారు. అప్పటికే ఆ రెండు ఇళ్లలోని సామగ్రితోపాటు, విద్యార్థుల ధ్రువపత్రాలు, కొంత ధనం, బంగారం, టీవీ, ఫ్రిజ్ తదితర విద్యుత్ పరికరాలు కాలిపోయాయి. తక్షణ ప్రభుత్వ సాయంగాం చెరొక 25 కేజీల బియ్యం అందించారు.

లోచలిపుట్టులో..

పాడేరు, న్యూస్‌టుడే: పాడేరు పట్టణంలోని లోచలిపుట్టులో మంగళవారం రాత్రి ఓ ఇంట్లో వాటర్ హీటర్ షార్ట్ సర్క్యూట్ కారణంగా అగ్నిప్రమాదం సంభవించింది. శెట్టి శ్రీను ఇంట్లో ఈ ప్రమాదం జరిగి విలువైన సామగ్రి కాలి బూడిదయ్యాయి. వాటర్ హీటర్ ఉండే ప్రాంతం నుంచి ఒక సారిగా మంటలు రావడంతో అగ్నిమాపక కేంద్రానికి సమాచారం అందించారు. వాహనంతో సిబ్బంది అక్కడకు చేరుకుని మంటలు అదుపు చేశారు. సుమారు రూ. 50 వేలకు పైగా నష్టం జరిగి ఉండొచ్చని అంచనా వేశారు.

వీవోఏ తొలగింపు అక్రమం

గంగవరం, న్యూస్‌టుడే: మండలంలోని పిడతమామిడి వీవోఏ నాగలక్ష్మి తొలగింపు అక్రమమని, దీన్ని నిలుపుచేయాలని సీఐటీయూ అనుబంధ వీవోఏల జిల్లా కమిటీ డిమాండ్ చేసింది. స్థానిక వెలుగు కార్యాలయం ఆవరణలో బుధవారం సంఘ ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఆమెను అక్రమంగా తొలగించారని ఆరోపించారు. సంఘం జిల్లా అధ్యక్షురాలు మట్లా శ్రీవాణి మాట్లాడుతూ నాగలక్ష్మి 2018 నుంచి వీవోఏగా సేవలందిస్తుంటే, ప్రస్తుతం కొందరు రాజకీయనాయకులు ఆమెపై తప్పుడు ఆరోపణలు చేస్తూ వేధింపులకు పాల్పడుతున్నారన్నారు. ఆమెకు న్యాయం చేయకుంటే పెద్దఎత్తున ఉద్యమం చేయడానికి తాము సిద్ధంగా ఉన్నామన్నారు. వీవోఏల మండల కమిటీ నాయకులు, వీవోఏలు తదితరులు పాల్గొన్నారు.

పోరాటాలతోనే లక్ష్యాల సాధన

వరరామచంద్రాపురం, న్యూస్‌టుడే: పోరాటాలతోనే నిర్దేశిత లక్ష్యాలు సాధించుకోవాలని సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి పల్లపు వెంకట్ సూచించారు. రేఖపల్లిలో బుధవారం నిర్వహించిన ఆ సంఘం తొమ్మిదో మండల మహాసభలో ఆయన మాట్లాడారు. అన్నిరంగాల ప్రభుత్వ సంస్థల్లో పనిచేస్తున్న కార్మికులకు కనీస వేతనం రూ.26 వేలు ఉండాలన్నారు. తొలుత ఆ సంఘం పతాకాన్ని సున్నం రంగమ్మ ఆవిష్కరించారు. సంఘం మండల కన్వీనర్‌గా గొర్రె రాజు, కో కన్వీనర్‌గా రాజేశ్వరితోపాటు మరికొంత మంది సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అంగన్‌వాడీ, ఆశా వర్కర్లు, మధ్యాహ్న భోజన పథకం నిర్వాహకులు, పారిశుద్ధ్య కార్మికులు పాల్గొన్నారు.

పతాకాన్ని ఆవిష్కరిస్తున్న రంగమ్మ

చింతూరులో నెలకోసారి కిడ్నీ రోగులకు పరీక్షలు

చింతూరు, న్యూస్‌టుడే: స్థానిక సామాజిక ఆరోగ్య కేంద్రంలో నెలలో ఒకసారి కిడ్నీ రోగులకు పరీక్షలు నిర్వహించనున్నట్లు స్థానిక సీహెచ్‌సీ సూపరింటెండెంట్ కోటిరెడ్డి చెప్పారు. కిడ్నీ వ్యాధుల నిపుణురాలు గీతాపావని బుధవారం ఆసుపత్రిలో ఈ రోగులకు పరీక్షలు నిర్వహించారని పేర్కొన్నారు. దీర్ఘకాలికంగా మూత్ర పిండాల వ్యాధితో బాధపడుతున్న రోగులకు ప్రతినెలా ఆమె పరీక్షలు నిర్వహిస్తారని చెప్పారు. గత కొంతకాలంగా డయాలసిస్ చేయించుకునే కిడ్నీ రోగులకు చింతూరులో పరీక్ష చేసే అవకాశం లేకపోవడంతో ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి అపోలో ఆసుపత్రికి లేఖ రాశారు. ఈ వైద్యురాలిని నెలకోసారి పంపేలా ఏర్పాటు చేశారని పేర్కొన్నారు.

కిడ్నీ రోగిని పరీక్షిస్తున్న వైద్యురాలు

బాలల ఆరోగ్యంపై శ్రద్ధ

గంగవరం, న్యూస్‌టుడే: బాలల ఆరోగ్యంపై తగిన శ్రద్ధ చూపాలని అంగన్‌వాడీ సిబ్బందికి, ఉపాధ్యాయులకు, తల్లిదండ్రులకు గంగవరం వైద్యాధికారిణి శ్వేత సూచించారు. కురమగొందిలో 104 వాహనం ద్వారా గురువారం ప్రత్యేక వైద్య శిబిరం నిర్వహించారు. స్థానిక పాఠశాల, అంగన్‌వాడీ కేంద్రాన్ని సిబ్బందితో సందర్శించి వైద్య సేవలందించారు. బాలల ఆరోగ్యంపై తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. వైద్య శిబిరంలో మొత్తం 72 మందికి వైద్యసేవలందించామని చెప్పారు. సీజనల్ వ్యాధులపై కూడా అప్రమతంగా ఉండాలన్నారు. సూపర్‌వైజర్ విజయలక్ష్మి, ఏఎన్ఎం రత్నకుమారి, ఆశా కార్యకర్తలు, 104 సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

బాలల ఆరోగ్యంపై ఆరాతీస్తున్న వైద్యాధికారిణి శ్వేత

12 కేజీల గంజాయి స్వాధీనం

విశాఖపట్నం, న్యూస్‌టుడే: మర్రిపాలెం రైల్వేస్టేషన్ మీదుగా గంజాయిని అక్రమంగా రవాణా చేసేందుకు యత్నించిన ఇద్దరు యువకులు, ఒక మహిళను టాస్క్‌ఫోర్స్ పోలీసులు పట్టుకొని ఎయిర్‌పోర్టు పోలీసులకు అప్పగించారు. వీరి నుంచి 12 కేజీల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. ఎయిర్‌పోర్టు పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. జి.మాడుగులకు చెందిన బోయి బంగారు దొర(26), సిరికి శివశంకర్(25) ఏజెన్సీ ప్రాంతంలో గంజాయి కొనుగోలు చేసి పలువురికి విక్రయిస్తుంటారు. బెంగుళూరుకు చెందిన మరగతం(33) అనే మహిళకు గంజాయి కావాలని చెప్పడంతో వీరు జి.మాడుగుల నుంచి గంజాయిని కొనుగోలు చేసి ద్విచక్రవాహనంపై మర్రిపాలెం రైల్వేస్టేషన్ వద్దకు వచ్చి, అక్కడ వేచి ఉన్న మరగతానికి ఇస్తుండగా అప్పటికే అక్కడ ఉన్న టాస్క్‌ఫోర్స్ పోలీసులు వీరిని పట్టుకున్నారు. బ్యాగును పరిశీలించగా అందులో గంజాయి ఉన్నట్లుగా గుర్తించారు. వెంటనే ముగ్గురిని అదుపులోకి తీసుకొని ఎయిర్‌పోర్టు పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. వీరు గతంలో కూడా ఆ మహిళకు 6 కిలోల గంజాయి విక్రయించారని ఈసారి 12 కేజీలు అడగడంతో తీసుకొచ్చినట్లు పోలీసులు తెలిపారు. ముగ్గురిపై కేసు నమోదు చేసి న్యాయస్థానంలో హాజరుపరిచి రిమాండ్‌కు తరలించారు.

విద్యార్థుల వనసమారాధన

అరకులోయ పట్టణం, న్యూస్‌టుడే: ప్రకృతితో మమేకమయ్యేందుకే కార్తిక వనసమారాధనలు నిర్వహిస్తున్నట్లు అరకులోయ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ చలపతిరావు అన్నారు. కళాశాల ఆవరణలో బుధవారం విద్యార్థులతో కార్తిక వనసమారాధన కార్యక్రమం నిర్వహించారు. బోటనీ విభాగం అధ్యాపకులు మురళీకృష్ణ.. మనుషులు, మొక్కలకు మధ్య ఉన్న సంబంధాలను వివరించారు. అధ్యాపకులు పాల్గొన్నారు.

వైద్యుల పాత్ర కీలకం

సాగర్‌నగర్, న్యూస్‌టుడే: గిరిజన స్వాతంత్ర్య సమరయోధుడు భగవాన్ బిర్సా ముండా జయంత్యుత్సవాల్లో భాగంగా ఏపీలో గిరిజన సంప్రదాయ వైద్య విధానాలు వంటి అంశాలపై బుధవారం నుంచి రుషికొండ గిరిజన సాంస్కృతిక పరిశోధన, శిక్షణ మిషన్ కార్యాలయంలో చేపట్టిన రెండు రోజుల కార్యశాలను సంబంధిత సంస్థ ఎండీ ఎం.రాణి ప్రారంభించారు. గిరిజనులు సంపూర్ణ ఆరోగ్యవంతులుగా ఉండడంలో వైద్యుల పాత్ర కీలకమని కొనియాడారు. ప్రొఫెసర్ అనిల్‌కుమార్, వైద్యులు అక్కమ్మ, ఆర్.వి. శాంతికుమారి, వేణుగోపాల్ కూడా మాట్లాడారు. కార్యశాల కో-ఆర్డినేటర్ డాక్టర్ సీహెచ్.నాగరాజు మాట్లాడుతూ గిరిజన సమాజాలు, సాధారణ ప్రజలకు దోహదపడేలా ఈ కార్యక్రమం నిర్వహణలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందించిన ప్రోత్సాహం ప్రశంసనీయమన్నారు. పలు ఐటీడీఏలకు చెందిన వైద్యులు, ఎన్జీవో ప్రతినిధులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఈడీ డాక్టర్ ఎం.రాణి

ఆలయాల వద్ద ప్రత్యేక బందోబస్తు

రాజవొమ్మంగి, న్యూస్‌టుడే: రంపచోడవరం పోలీస్ సబ్ డివిజన్ పరిధిలోని ఎనిమిది ప్రధాన ఆలయాల వద్ద ప్రత్యేక బందోబస్తు ఏర్పాటు చేసినట్లు డీఎస్పీ సాయి ప్రశాంత్ తెలిపారు. రాజవొమ్మంగిలోని రామలింగేశ్వర స్వామి, నూకాలమ్మ తల్లి, జడ్డంగి మల్లికార్జున స్వామి ఆలయాలను బుధవారం డీఎస్పీ దంపతులు దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం డీఎస్పీ విలేకరులతో మాట్లాడుతూ కార్తికమాసంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఎస్సై శివకుమార్, సిబ్బంది పాల్గొన్నారు.

జడ్డంగిలో శివయ్యకు పూజలు చేస్తున్న డీఎస్పీ దంపతులు

గ్రామాలు పరిశుభ్రంగా ఉంచాలి

రాజవొమ్మంగి: గ్రామాలన్నీ పరిశుభ్రంగా ఉంచాలని జిల్లా పంచాయతీ అధికారి చంద్రశేఖర్ అన్నారు. కొండపల్లి గ్రామాన్ని బుధవారం ఆయన సందర్శించి సిబ్బందికి పలు సూచనలు చేశారు. ప్రత్యేక పారిశుద్ధ్యం, సంపద కేంద్రాల నిర్వహణ, ప్రత్యేక అభివృద్ధిపై సూచనలు చేశారు. ఉత్తమ గ్రామంగా తీర్చిదిద్దాలన్నారు. ప్రజలకు ఐవీఆర్ఎస్ కాల్స్‌పై అవగాహన కల్పించాలన్నారు. కార్యక్రమంలో సర్పంచి జగన్నాథం, డిప్యూటీ ఎంపీడీవో విజయ్ కుమార్, సిబ్బంది పాల్గొన్నారు.

జిల్లా జాతీయ మానవ హక్కుల రక్షణ కమిషన్ అధ్యక్షుడిగా బాబాగౌడ్

దేవీపట్నం, న్యూస్‌టుడే: జాతీయ మానవ హక్కుల రక్షణ కమిషన్ జిల్లా అధ్యక్షుడిగా మట్టా మెహర్‌బాబా గౌడ్ నియమితులయ్యారు. ఎస్టీ కమిషన్ ఛైర్మన్ చోళ్ల బొజ్జిరెడ్డి, జాతీయ మానవ హక్కుల ప్రొటెక్షన్ ఏపీ కో ఆర్డినేటర్ పల్లా రాము చేతుల మీదగా బుధవారం రంపచోడవరంలో బాబాగౌడ్‌కి అధికార పత్రంతో పాటు రిజిస్ట్రేషన్ కార్డును వారు అందజేశారు. బాబాగౌడ్ మాట్లాడుతూ ప్రజల హక్కుల కోసం నిత్యం న్యాయపరంగా పోరాడతానన్నారు. కార్యక్రమంలో కోనా సురేష్ పాల్గొన్నారు.

చికెన్ ధరలు

(కిలోకి - రూ.లలో)

	వెన్‌కాబ్	బ్యాగ్
ఫారం గేటు	108	105
లైవ్	135	125
డ్రెస్డ్	196	220
స్కిన్‌లెస్	223	230

మేమున్నాం.. మీకు తోడుగా
పాడేరు 89853 66570 | అరకులోయ: 63034 86346 | రంపచోడవరం: 94908 77172

ముంచంగిపుట్టు, న్యూస్‌టుడే: ముంచంగిపుట్టులో గ్యాస్ గోదాం పక్కన చెత్త నుంచి సంపద కేంద్రం నిర్మాణం అసంపూర్తిగా ఉండిపోయింది. ఈ పనులు పూర్తిచేసి వినియోగంలోకి తీసుకురావాలి. – కృష్ణ, స్థానికుడు, ✓: ఈ కేంద్రం నిర్మాణాన్ని పూర్తి చేయాలని మండల పరిషత్ అధికారులకు ప్రతిపాదించాం. నిధులు విడుదలైతే పనులు చేపడతాం. – సింహాచలం, పంచాయతీ కార్యదర్శి, ముంచంగిపుట్టు

రంపచోడవరం, న్యూస్‌టుడే: రంపచోడవరం మండలం వేములకొండ నుంచి దేవీపట్నం మండలం తున్నూరు గ్రామానికి వెళ్లే రహదారి గోతులుపడింది. రాకపోకలకు ఇబ్బందులు పడుతున్నాం. – విజయభాస్కర్‌రెడ్డి, సర్పంచి, తున్నూరు, ✓: రోడ్డు నిర్మాణానికి ప్రతిపాదనలు పంపించాం. మంజూరైన వెంటనే పనులు మొదలుపెడతాం. – శ్రీనివాసరావు, ఈఈ, ఐటీడీఏ, రంపచోడవరం

మారేడుమిల్లి, న్యూస్‌టుడే: మారేడుమిల్లిలోని ఎంపీపీ, గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రంతోపాటు, మండల రెవెన్యూ కార్యాలయానికి వెళ్లే దారిలో తుప్పలు పెరిగిపోవడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. – శివరాజ్, మారేడుమిల్లి, ✓: తుప్పలు తొలగించడానికి చర్యలు చేపడతాం.– శ్రీనివాసరావు, గ్రామ కార్యదర్శి

విశాఖ ప్రయాణమంటే విసుగు!

ముంచంగిపుట్టు, న్యూస్‌టుడే

మొంథా తుపాను అనంతరం ప్రజారవాణా వ్యవస్థ అస్తవ్యస్తంగా మారింది. మన్యం నుంచి మైదానానికి రాకపోకలు సాగించేందుకు ప్రజలు తీవ్ర అవస్థలకు గురవుతున్నారు. విశాఖపట్నం, అనకాపల్లి, నర్సీపట్నం ప్రాంతాలకు వెళ్లేందుకు ఇబ్బందులు తప్పడం లేదు. పాడేరు ఘాట్‌రోడ్డులో వంజంగి కాంతమ్మ వ్యూపాయింట్ సమీపంలో తుపాను ప్రభావానికి కొండచరియలు విరిగిపడి రోడ్డు కొట్టుకుపోయింది. పోలీసు, రెవెన్యూ, రహదారులశాఖ అధికారులు యుద్ధప్రాతిపదికన రోడ్డుకు మరమ్మతులు చేపట్టారు. బుధవారం నుంచి ఈ మార్గంలో బస్సులు రాకపోకలు సాగిస్తున్నాయి. దాదాపు వారం రోజులపాటు ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారు.

వంజంగి వ్యూపాయింట్ వద్ద విరిగిపడిన కొండచరియలు

✦ వడ్డాది, చోడవరం మధ్య విజయరామరాజుపేట సమీపంలో డైవర్షన్ వంతెన సైతం కూలిపోవడంతో విశాఖ- పాడేరు మార్గంలో ప్రయాణానికి ఇబ్బందులు ఎదురవుతున్నాయి.

ప్రాణాలతో చెలగాటం

పాడేరు- చోడవరం మార్గంలో ప్రైవేటు జీపులపై ఎక్కువమంది ఆధారపడుతున్నారు. ప్రజల అవసరాన్ని ఆసరాగా చేసుకుని అధిక మొత్తంలో ఛార్జీలు వసూలు చేస్తున్నారు. నిబంధనలకు విరుద్ధంగా ఎక్కువ మందిని వాహనంలో ఎక్కిస్తున్నారు. ఘాట్‌రోడ్లలోని మలుపుల్లో గతంలో ఎన్నో ప్రమాదాలు జరిగినప్పటికీ.. అధికారుల పర్యవేక్షణ లేక ఇష్టానుసారంగా జీపులు నడిపి ప్రయాణికుల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారు.

జోలాపుట్టు సర్వీసులూ బంద్

విశాఖపట్నం(మధురవాడ) నుంచి జోలాపుట్టు వెళ్లే ఆర్టీసీ సర్వీసును తుపాను నుంచి నిలిపివేయడంతో ముంచంగిపుట్టు, పెదబయలు మండలాలకు చెందిన ప్రయాణికులకు అవస్థలు తప్పడం లేదు. జోలాపుట్టులో ఉదయం ఐదు గంటలకు బయలుదేరే బస్సుల్లో ప్రతి రోజు దాదాపు 80 మంది ప్రయాణికులు ప్రయాణం సాగిస్తుంటారు. విశాఖలో మధ్యాహ్నం రెండు గంటలకు ప్రారంభమయ్యే సర్వీసులో తిరిగి వస్తుంటారు. ఈ బస్సు రాకపోవడంతో వారందరికీ అవస్థలు తప్పడం లేదు. అనకాపల్లి- జోలాపుట్టు సర్వీసులు సైతం నిలిచిపోయాయి. వీటిని పునరుద్ధరించాలని ప్రజలు కోరుతున్నారు.

నేటి నుంచి కాఫీ కార్మికుల సమ్మె

పాడేరు: గతేడాది ఏపీఎఫ్‌డీసీ కుదుర్చుకున్న ఒప్పందాన్ని అమలు చేయాలని కోరుతూ ఈనెల 6వ తేదీ నుంచి సమ్మె చేపట్టనున్నట్లు సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి ఎల్.సుందరరావు బుధవారం తెలిపారు. కార్మికుల సమస్యలు తక్షణమే ఏపీఎఫ్‌డీసీ అధికారులు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. పండ్ల సేకరణ ధరలు పెంచాలన్నారు. గురువారం కాఫీ డీఎం కార్యాలయం ముట్టడిని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

దరఖాస్తుల ఆహ్వానం

చింతపల్లి గ్రామీణం, న్యూస్‌టుడే: ప్రధానమంత్రి ఉజ్వల యోజన ద్వారా ఉచిత గ్యాస్ కనెక్షన్‌కు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నామని గిరిజన సహకార సంస్థ డివిజనల్ మేనేజర్ (డీఎం) బుక్కా వెంకటేష్ తెలిపారు. జీసీసీ డీఎం కార్యాలయంలో బుధవారం ఆయన మాట్లాడుతూ.. పీఎంయూవై 3.0 పథకంలో భాగంగా ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఓసీ కులాలకు చెందిన ఎవరైనా ఉచితంగా గ్యాస్ కనెక్షన్ పొందవచ్చునన్నారు. గతంలో గ్యాస్ కనెక్షన్ ఉన్నవారు ఈ పథకానికి అనర్హులని పేర్కొన్నారు.

సమాచార వ్యవస్థ అస్తవ్యస్తం

సప్పర్లలో అలంకారప్రాయంగా టవర్

గూడెంకొత్తవీధి మండలం గాలికొండ పంచాయతీ సప్పర్లలోని బీఎస్ఎన్ఎల్ టవర్ నుంచి సంకేతాలు సక్రమంగా రాకపోవడంతో ఇబ్బందులు పడుతున్నామని స్థానికులు చెబుతున్నారు. ఈ టవర్‌పై సప్పర్లతోపాటు వల్లాయపల్లి, ఎస్.కొత్తూరు, సువ్వాపల్లి, పససబంద, ధర్మపురం, సూతిబంద గ్రామాల వినియోగదారులు ఆధారపడి ఉన్నారు. సంకేతాలు సక్రమంగా రాకపోవడంతో ఈ ప్రాంతంలో సమాచార వ్యవస్థ పూర్తిగా దెబ్బతింటున్నారు. కార్యాలయాల్లో కార్యకలాపాలకు ఆటంకం ఏర్పడుతోంది. తక్షణమే బీఎస్ఎన్ఎల్ అధికారులు స్పందించి తగు చర్యలు చేపట్టాలని వినియోగదారులు కోరుతున్నారు. – న్యూస్‌టుడే, సీలేరు

రహ'దారుణం'

కొరవంగి నుంచి బొడ్డగొంది రహదారి దుస్థితి చూపుతున్న గ్రామస్థులు

పెదబయలు, ముంచంగిపుట్టు మండలాల్లోని తొమ్మిది గ్రామాల ప్రజలు రాకపోకలు సాగించే కొరవంగి- బొడ్డగొంది మార్గాన్ని తారురోడ్డుగా అభివృద్ధి చేయాలని గ్రామస్థులు కోరుతున్నారు. ఈ మార్గం ప్రస్తుతం రాళ్లు తేలి.. చినుకుపడితే బురదమయమై నానా ఇబ్బందులు పడుతున్నామని వాహనదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఆసుపత్రికి వెళ్లాలన్నా అవస్థలు తప్పడం లేదంటున్నారు. అధికారులు స్పందించి కొరవంగి పంచాయతీలోని నాలుగు, గిన్నెలకోట పంచాయతీలోని మూడు, బూసిపుట్టులో రెండు గ్రామాలకు రవాణా కష్టాలు తీర్చాలని అక్కడి ప్రజలు కోరుతున్నారు. – న్యూస్‌టుడే, పెదబయలు

భవనాల్లో భయంభయం

ముంచంగిపుట్టులో ఉద్యోగులు నివాసం ఉండేందుకు నిర్మించిన ఐటీడీఏ అద్దె భవనాలు శిథిలావస్థకు చేరుకున్నాయి. గోడలు బీటలు వారి, స్లాబులు పెచ్చులూడి నేలరాలుతున్నాయి. వర్షాలకు నీరు గారుతున్నాయి. ఇందులో నివాసం ఉంటున్న ఉద్యోగులు టార్పాలిన్లు కట్టుకుని కాలం వెళ్లదీస్తున్నారు. శిథిల భవనాల్లో ఉండలేక, అద్దెకు ప్రైవేటు గృహాలు అందుబాటులో లేక ఇబ్బందులు పడుతున్నారు. మెగా డీఎస్సీ ద్వారా విధుల్లోకి చేరిన ఉపాధ్యాయులకు వసతి సమస్య ఎదురవుతోంది. వీటికి మరమ్మతులు చేపడితే ఐటీడీఏకు ఆదాయంతోపాటు ఉద్యోగులకు వసతి సమకూరుతుంది. – న్యూస్‌టుడే, ముంచంగిపుట్టు

శిథిలావస్థలో ఉద్యోగుల నివాసగృహాలు

నాడు-నేడు.. అవస్థలు చూడు!

పెదబయలు మండలం జామిగుడ పంచాయతీ తారాబు గ్రామంలో ప్రాథమిక పాఠశాల అదనపు భవనానికి గత ప్రభుత్వంలో నాడు-నేడులో భాగంగా నిధులు మంజూరయ్యాయి. ఈ పనులు అసంపూర్తిగా వదిలేయడంతో విద్యార్థులకు ఇబ్బందులు తప్పడం లేదు. ఇక్కడ సుమారు 30 మంది విద్యార్థులు చదువుతున్నారు. పలుమార్లు అధికారులకు విన్నవించినా పట్టించుకోవడం లేదని తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించాలని గిరిజన విద్యార్థి సంఘ నాయకులు మాధవరావు, బాబూజీ, కిషోర్, సురేష్ తదితరులు కోరుతున్నారు. – న్యూస్‌టుడే, పెదబయలు

అసంపూర్తి భవనం వద్ద గిరిజన విద్యార్థి సంఘ నేతలు, గ్రామస్థులు

అ వీ ఇ వీ

జూద శిబిరంపై దాడి

కొయ్యూరు, న్యూస్‌టుడే: మర్రివాడ పంచాయతీ దొడ్డవరం గ్రామంలో నిర్వహిస్తున్న జూద శిబిరంపై కొయ్యూరు ఎస్సై కిశోర్‌వర్మ ఆధ్వర్యంలో పోలీసులు మంగళవారం రాత్రి దాడి చేశారు. జూదం ఆడుతున్న తొమ్మిది మందిని అదుపులోకి తీసుకొన్నారు. వారి వద్ద నుంచి రూ.11,300 నగదు స్వాధీనం చేసుకున్నారు. కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

పరిహారం అందరికీ జమచేయండి

వరరామచంద్రాపురం, న్యూస్‌టుడే: ముంపు గ్రామాల్లో నిర్వాసితులందరికి పరిహారం వారి ఖాతాల్లో జమ చేయాలని చిన్నమట్టపల్లి సర్పంచి పిట్టా రామారామారావు, కొండరెడ్ల చింతూరు డివిజన్ అధ్యక్షులు ముర్ల కనకారెడ్డి బుధవారం వేర్వేరు సమావేశాల్లో అధికారులకు విజ్ఞప్తి చేశారు. కొండరెడ్డి గ్రామాల్లో కొంత మందికి వ్యక్తిగత పరిహారం రావాల్సి ఉందన్నారు. చిన్నమట్టపల్లి పంచాయతీలోని గ్రామాల్లో కొందరికి పరిహారం ఖాతాల్లో జమయ్యాయి, మిగిలిన వారికి పరిహారం అందకపోవడంతో, నిర్వాసితులు ఆందోళన చెందుతున్నారన్నారు. ఐటీడీఏ అధికారులు ఈ విషయంపై దృష్టిసారించాలని కోరారు.

చెరువుపాలెంలో రేషన్‌డిపో ఏర్పాటుకు వినతి

రంపచోడవరం, న్యూస్‌టుడే: పెదగెద్దాడ పంచాయతీ చెరువుపాలెంలో రేషన్ డిపోను ఏర్పాటు చేయాలని గ్రామస్థులు అన్నిక పాపారావు, భాస్కర్‌రెడ్డి, అబ్బులు తదితరులు డిమాండ్ చేశారు. ఈమేరకు ఐటీడీఏ పీవో స్మరణ్‌రాజ్‌కు గిరిజనులకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గతంలో చెరువుపాలెం రేషన్ డిపో నుంచి చెరువుపాలెంతోపాటు డోకులపాడు, పెదపాడు గ్రామాలకు చెందిన 400 మంది కార్డుదారులు ప్రతినెలా నిత్యావసర సరకులు తీసుకెళ్లావారన్నారు. కొంతకాలంగా ఈ డిపోను రద్దు చేసి పెదగెద్దాడలోని రేషన్ డిపోకు వెళ్లి సరకులు తెచ్చుకోవాలని అధికారులు చెప్పడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నామన్నారు. పెదగెద్దాడకు నాలుగు కిలోమీటర్ల దూరం ప్రయాణం చేయాల్సి ఉందన్నారు. ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని యధావిధిగా చెరువుపాలెంలో డిపోను ఏర్పాటు చేయాలని పీవోను కోరారు. పీవోను కలిసిన వారిలో జనసేన నాయకుడు కోడె రవికుమార్ తదితరులు ఉన్నారు.

పేదల పక్షాన భీష్మారావు పోరాటం

చింతూరు, న్యూస్‌టుడే: మన్యంలో పేదల పక్షాన సీపీఎం నాయకుడు భీష్మారావు చేసిన పోరాటాలు మరువలేనివని పలువురు నాయకులు పేర్కొన్నారు. సీపీఎం చేస్తున్న పోరాటాలను ఓర్వలేని మావోయిస్టులు 1985లో ఆయన్ను హత్య చేశారన్నారు. భీష్మారావు వర్ధంతి కార్యక్రమాన్ని బుధవారం చింతూరు సీపీఎం కార్యాలయంలో నిర్వహించారు. ఆయన స్తూపం వద్ద చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. నాయకులు శ్రీనివాసరావు, రంగమ్మ, వెంకట్, సుబ్బారావు, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

కూనవరం, న్యూస్‌టుడే: ముందుతరం నాయకులు చూపిన బాటలో ముందుకు సాగుదామని సీపీఎం మండల కార్యదర్శి బాబు బొర్రయ్య, తలగాని నాగరాజు కార్యకర్తలకు సూచించారు. కూనవరంలోని ఆ పార్టీ కార్యాలయంలో బుధవారం బత్తుల భీష్మారావు, ఆవుల నాగమయ్యల వర్ధంతి సభ నిర్వహించారు. వారి చిత్ర పటాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. మేకల నాగేశ్వరరావు, సీతారామయ్య, నాగమణి, షణ్ముకేశ్వరరావు, తమ్మయ్య, శ్రీను, రమేశ్, సీతయ్య తదితరులు పాల్గొన్నారు.

భీష్మారావు స్తూపం వద్ద నివాళులు అర్పిస్తున్న సీపీఎం నాయకులు

కార్తిక వైభోగం

పాడేరు ఉమానీలకంఠేశ్వర స్వామి ఆలయంలో..

బౌద శివాలయంలో పూజలు

పొల్లూరు శివాలయంలో..

అరకులోయ పట్టణం, ముంచంగిపుట్టు గ్రామీణం, గూడెంకొత్తవీధి, పాడేరు, న్యూస్‌టుడే: కార్తిక పౌర్ణమి పర్వదినాన్ని బుధవారం జిల్లావ్యాప్తంగా భక్తిశ్రద్ధలతో జరుపుకొన్నారు. అరకులోయ భ్రమరాంబ సహిత మల్లికార్జున ఆలయం, యండపల్లివలస ఆలయాల్లో తెల్లవారుజామున, సాయంత్రం సమయంలో దీపారాధనలు నిర్వహించారు. ఒనకఢిల్లీ సీతారాముల ఆలయంలో కార్తిక దీపోత్సవం వైభవంగా జరిగింది. ఆర్వీనగర్, మంగళపాలెం, జి.అద్దరవీధి, రింతాడ, జర్రెల, పెదవలస శివాలయాలు కిటకిటలాడాయి. పాడేరు మోదకొండమ్మ, ఉమానీలకంఠేశ్వర స్వామి ఆలయాలు, సంగోడి శివాలయానికి భక్తులు పోటెత్తారు. ఉమానీలకంఠేశ్వర స్వామి ఆలయంలో హోమం జరిగింది.

సీలేరులో దీపారాధన

చింతపల్లి గ్రామీణం, పెదబయలు, సీలేరు, న్యూస్‌టుడే: కిటుముల పంచాయతీ బౌద శివాలయంలో వేద పండితులు నాగేషకుమార్ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు, అభిషేకాలు జరిగాయి. పెదబయలు భీమలింగేశ్వరస్వామి ఆలయంతోపాటు అరడకోట, గలగండ, పర్రెడ తదితర గ్రామాల్లోని శివాలయాల్లో నోములు నిర్వహించారు. సీలేరు శివాలయానికి వేకువజాము నుంచి భక్తులు తరలివెళ్లారు. పక్కనే ఉన్న నదిలో పుణ్యస్నానాలు ఆచరించి శివుడికి పూజలు చేశారు. సాయంత్రం సహస్ర దీపాలంకరణ, జ్వాలా తోరణం జరిగింది.

ఒనకఢిల్లీ రామాలయంలో కార్తిక దీపోత్సవం

వరరామచంద్రాపురం, మోతుగూడెం, రాజవొమ్మంగి, న్యూస్‌టుడే: వడ్డిగూడెం శివాలయం భక్తులతో కిటకిటలాడింది. లోయర్ సీలేరు ప్రాజెక్టు పరిధిలోని గ్రామాల్లో భక్తిశ్రద్ధలతో నోములు నిర్వహించారు. రాజవొమ్మంగి రాజరాజేశ్వరి సమేత రామలింగేశ్వర స్వామి, జడ్డంగి మల్లికార్జున స్వామి, అమ్మిరేకుల మల్లీశ్వరి సమేత ధార రామలింగేశ్వర స్వామి, లబ్బర్తి, వాతంగి శివాలయాల్లో భక్తులు ప్రత్యేక పూజలు చేశారు.

మాతాశిశు మరణాలపై అప్రమత్తం

పాడేరు, న్యూస్‌టుడే: మాతాశిశు మరణాలు సంభవించకుండా జిల్లా ఆరోగ్య శాఖ అధికారులు అత్యంత అప్రమత్తంగా ఉండాలని ఐటీడీఏ పీఓ తిరుమణి శ్రీపూజ ఆదేశించారు. స్థానిక ఐటీడీఏ కార్యాలయం నుంచి బుధవారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ.. సికెల్‌సెల్ ఎనీమియా స్క్రీనింగ్ పరీక్షలను పెంచాలన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పోర్టల్‌లో గర్భిణుల రిజిస్ట్రేషన్లు పూర్తి చేసి ప్రభుత్వం కల్పించిన వైద్య సదుపాయాలు తప్పనిసరిగా అందించాలన్నారు. మలేరియా రహిత జిల్లాగా మార్చడానికి ఫాగింగ్, పిచికారీ నిరంతరం చేపట్టాలన్నారు. ఐటీడీఏ ఏపీఓ వెంటేశ్వరరావు, డీఎంహెచ్‌ఓ కృష్ణమూర్తినాయక్, ఐసీడీఎస్ పీడీ ఝాన్సీరామ్‌పడాల్, జిల్లా మలేరియా అధికారి తులసి పాల్గొన్నారు.

జూమ్ కాన్ఫరెన్స్‌లో మాట్లాడుతున్న ఐటీడీఏ పీఓ తిరుమణి శ్రీపూజ

దాతలు బహూకరించిన ఆభరణాలు

ఆభరణాల బహూకరణ

పాడేరు పట్టణం, న్యూస్‌టుడే: పాడేరు గిరి కైలాస క్షేత్రంలో కొలువుదీరిన ఉమానీలకంఠేశ్వరునికి దాతలు అలంకరణ ఆభరణాలను బహూకరించారు. కార్తిక పౌర్ణమిని పురస్కరించుకుని బుధవారం నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో దాతలు కొట్టగుళ్లి సింహాచలంనాయుడు, సీహెచ్ రమాదేవి దంపతులు, సున్నం నానిబాబు, హర్షవర్ధిని దంపతులు, బొడ్డు శీను, శ్రీలత దంపతులు సుమారు రూ.75 వేలు వెచ్చించి విశ్వరూప అలంకరణ, ఇత్తడి త్రిశూల ఆభరణాలను అందించారు.

విద్యార్థుల ఆరోగ్య పరిరక్షణే ధ్యేయం

మారేడుమిల్లి, న్యూస్‌టుడే: విద్యార్థుల ఆరోగ్య పరిరక్షణే ధ్యేయంగా ఆయా పాఠశాలల యాజమాన్యాలు పనిచేయాలని జిల్లా గిరిజన సంక్షేమశాఖాధికారి రుక్మంగదయ్య ఆదేశించారు. వేటుకూరులోని ఆశ్రమ పాఠశాలను ఆయన బుధవారం తనిఖీ చేశారు. పాఠశాల నిర్వహణ, వసతులను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. విద్యార్థులు అనారోగ్యానికి గురైతే తక్షణమే స్పందించి, సమీపంలోని ఆసుపత్రులు తరలించి, వైద్య సేవలను అందించాలన్నారు. ప్రధానోపాధ్యాయిని లక్కొండ దయామణి, సిబ్బంది పాల్గొన్నారు.

పాఠశాలను పరిశీలిస్తున్న డీడీ రుక్మంగదయ్య

పాడేరు పరిసరాల్లో కురుస్తున్న పొగమంచు

పెరుగుతున్న చలి

శీతాకాలం ప్రారంభమవ్వడంతో ఏజెన్సీలో చలిగాలులు పెరుగుతున్నాయి. సాయంత్రం 5 గంటలు దాటిన తర్వాత చీకటి పడుతోంది. ఉష్ణోగ్రతలు తగ్గుముఖం పడుతుండటంతో స్థానికులు చలి నుంచి రక్షణ పొందేందుకు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసుకుంటున్నారు. – న్యూస్‌టుడే, పాడేరు పట్టణం

బాల్య వివాహాలతో అనర్థాలు

చింతపల్లి గ్రామీణం: బాల్య వివాహాలు, గంజాయి, నాటుసారాతో అనర్థాలపై జిల్లా బాలల సంరక్షణ విభాగం ఆధ్వర్యంలో స్థానిక పాతబస్టాండు వద్ద కళాజాత నిర్వహించారు. బుర్రకథ రూపంలో గిరిజనులకు వివరించారు. బాల్య వివాహాలను అరికడదామని పేర్కొన్నారు. సూపర్‌వైజర్ భారతి, అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

కళాజాత నిర్వహిస్తున్న కళాకారులు

విస్తృతంగా జాతీయ గౌరవ్ దివస్

చింతూరు, న్యూస్‌టుడే: జాతీయ గౌరవ్ దివస్‌ను విస్తృతంగా నిర్వహించాలని రంపచోడవరం ఐటీడీఏ పీవో స్మరణ్ రాజ్ పేర్కొన్నారు. బిర్సా ముండా 150వ జయంతి ఉత్సవాలను పురస్కరించుకుని నిర్వహిస్తున్న జాతీయ గౌరవ్ ఉత్సవాలను ఈ నెల 15 వరకు అన్ని చోట్ల నిర్వహించాలని వివరించారు. గిరిజన సహకార సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్టాళ్లను ఆయన పరిశీలించారు. అడవుల్లో లభ్యమయ్యే అటవీ ఉత్పత్తులు సహజసిద్ధమైనవని చెప్పారు. గర్భిణులు బాలింతలు తీసుకోవల్సి పౌష్టికాహారం సంబంధించిన జొన్నలు, రాగులు, సజ్జలను స్టాళ్లులో ప్రదర్శించారు. అనంతరం ఐటీడీఏలో జరిగి కార్యక్రమంలో యూనియన్ బ్యాంకు అధికారులు 500 దోమల తెరలను పీవోకి అందజేశారు. రీజనల్ అధికారి విశ్వేరరావు పాల్గొన్నారు.

జీసీసీ ఏర్పాటు చేసిన స్టాల్‌ను పరిశీలిస్తున్న పీవో స్మరణ్‌రాజ్

✦ ఐటీడీఏ సమావేశ మందిరంలో మీకోసం నిర్వహించిన కార్యక్రమంలో పలు గ్రామాల ప్రజల నుంచి సమస్యలపై వినతిపత్రాలు తీసుకున్నారు. భూసమస్యలు అధికంగా వస్తున్నాయని వీటిని పరిష్కరించే దిశగా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఏపీవో తులసి, ఏవో రాజ్ కుమార్ నాలుగు మండలాల అధికారులు పాల్గొన్నారు.

కరాటేతో ఆత్మరక్షణ

కొయ్యూరు, న్యూస్‌టుడే: మర్రిపాలెం ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో కరాటే నేర్చుకుంటున్న 50 మంది విద్యార్థినులకు కరాటే దుస్తులను ప్రిన్సిపల్ కె.సుధ, శిక్షకుడు పాండురాజు బుధవారం పంపిణీ చేశారు. వారు మాట్లాడుతూ.. ప్రస్తుత పరిస్థితుల్లో విద్యార్థినులు ఆత్మరక్షణ కోసం కరాటే నేర్చుకోవడం చాలా ఉపయోగకరమన్నారు. కరాటే ద్వారా శారీరక దారుఢ్యం పెంపొందుతుందని పేర్కొన్నారు. వైస్ ప్రిన్సిపల్ మహాలక్ష్మి, పీడీ ఎల్.రమణమ్మ, అధ్యాపకులు, విద్యార్థినులు పాల్గొన్నారు.

దుస్తులు పంపిణీ చేస్తున్న ప్రిన్సిపల్ సుధ

గిట్టుబాటు ధరల కల్పనకు కృషి

చింతపల్లి గ్రామీణం, న్యూస్‌టుడే: గిరిజన రైతులు పండిస్తున్న వ్యవసాయ ఉత్పత్తులకు గిట్టుబాటు ధరలు దక్కేలా ఎఫ్‌పీవోలు కృషి చేయాలని ఏజీఎం గౌరీశంకర్ సూచించారు. చింతపల్లిలో మాతోట ఎఫ్‌పీవో కార్యక్రమాలను బుధవారం ఆయన పరిశీలించారు. కాఫీపండ్ల ప్రాసెసింగ్ యూనిట్‌ను ప్రారంభించారు. అనంతరం బోర్డ్ డైరెక్టర్లతో సమావేశమయ్యారు. మాతోట ఎఫ్‌పీవో చిన్నారావు, అధ్యక్షురాలు ఈశ్వరమ్మ మాట్లాడుతూ.. ఈ ఏడాది కూడా కాఫీపండ్లు కొనుగోలు చేయాలని బోర్డు తీర్మానం చేసిందని పేర్కొన్నారు. సభ్యులు గంటన్నదొర, శ్రీధర తదితరులు పాల్గొన్నారు.

యూనిట్‌ను ప్రారంభిస్తున్న ఏజీఎం గౌరీశంకర్

వ్యవసాయ సహాయకుడికి అభినందన

గూడెంకొత్తవీధి, న్యూస్‌టుడే: ఉపాధ్యాయుడికి సీపీఆర్ చేసి ప్రాణాలు కాపాడిన సచివాలయ వ్యవసాయ సహాయకుడిని అధికారులు అభినందించారు. కొత్తవెదురుపల్లి పాఠశాల ఉపాధ్యాయుడిని సచివాలయ సిబ్బంది కాపాడిన విషయం తెలిసిందే. ఆ బృందంలో ఉన్న వ్యవసాయ సహాయకుడు సాగిన కృష్ణను వ్యవసాయ శాఖ చింతపల్లి ఏడీఏ మధుసూదన్‌రావు, ఏవో గిరిబాబు బుధవారం శాలువాతో సత్కరించారు.

విద్యార్థులకు వ్యాసరచన, వక్తృత్వ పోటీలు

రంపచోడవరంలో విజేతలతో ప్రిన్సిపల్, ఓఎన్‌జీసీ ప్రతినిధులు

రంపచోడవరం, న్యూస్‌టుడే: స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో రాజమహేంద్రవరం ఓఎన్‌జీసీ, కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ సంయుక్తంగా విజిలెన్స్ అవేర్‌నెస్ కార్యక్రమం జరిగింది. విద్యార్థులకు వ్యాసరచన, వక్తృత్వ పోటీలు నిర్వహించారు. విజేతలైన విద్యార్థులు సుమంత్, సరళ, బుల్లబ్బాయిరెడ్డి, స్టీవెన్‌సన్, ప్రియారాణి, కార్తీక్, సుమంత్‌లకు ప్రిన్సిపల్ డాక్టరు వసుధ సమక్షంలో ఓఎన్‌జీసీ ప్రతినిధులు బహుమతులు అందజేశారు. వైస్ ప్రిన్సిపల్ రవికుమార్ పాల్గొన్నారు.

మోతుగూడెం, న్యూస్‌టుడే: మోతుగూడెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు ఏపీ జెన్‌కో సెక్యూరిటీ విభాగం ఇన్‌ఛార్జి ప్రసాద్‌బాబు ఆధ్వర్యంలో విజిలెన్స్ అవగాహనపై వ్యాస రచన పోటీలు నిర్వహించారు. విజేతలకు సీఈ రాజారావు బహుమతులు, క్రీడా సామగ్రి అందజేశారు. ప్లాంట్ మేనేజర్ బాలకృష్ణ, టెక్నికల్ డీఈ వరప్రసాద్, పాల్గొన్నారు.

ప్రత్యామ్నాయ పంటలకు ప్రోత్సాహం

డుంబ్రిగుడ, న్యూస్‌టుడే: గంజాయికి బదులు ప్రత్యామ్నాయ పంటలు సాగు చేయాలని, దీనికి ప్రభుత్వం ప్రోత్సాహం అందిస్తోందని అరకులోయ సీఐ హిమగిరి అన్నారు. కండ్రుం పంచాయతీ కేంద్రంలో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో బుధవారం పరివర్తన కార్యక్రమం నిర్వహించారు. సీఐ మాట్లాడుతూ.. విద్యార్థులు వ్యసనాలకు దూరంగా ఉండాలని పేర్కొన్నారు. యువత గ్రామాభివృద్ధిలో పాలుపంచుకోవాలన్నారు. ఎస్సై కె.పాపినాయుడు, సర్పంచి కె.హరి, ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న అరకులోయ సీఐ హిమగిరి

కేంద్ర ప్రభుత్వ పథకాలపై ప్రచారం

మారేడుమిల్లి, న్యూస్‌టుడే: కేంద్ర ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలపై గ్రామాల్లో విస్తృత ప్రచారం చేయాల్సిన అవసరం ఉందని భాజపా జిల్లా కార్యదర్శి కేఎల్ఎన్ గురుప్రసాద్ అన్నారు. మారేడుమిల్లి మండలం కూడూరులో బుధవారం ఆత్మనిర్భర్ భారత్ కార్యక్రమాన్ని నిర్వహించారు. గిరిజనుల అభివృద్ధి కోసం గృహ నిర్మాణాలు, జల్‌జీవన్ మిషన్ ద్వారా తాగునీరు, ఉచిత బియ్యం పంపిణీ, సీసీ, బీటీ రహదారుల నిర్మాణం చేపడుతుందన్నారు. మండల భాజపా అధ్యక్షుడు రేవులు రామకృష్ణారెడ్డి, బీజేవైఎం మండల అధ్యక్షుడు కుండ్ల రామిరెడ్డి, బాలమ్మ, వాహిని తదితరులు పాల్గొన్నారు.

డుంబ్రిగుడలో మాట్లాడుతున్న భాజపా నేతలు

భాజపా బలోపేతానికి కృషి

డుంబ్రిగుడ, న్యూస్‌టుడే: భాజపా బలోపేతానికి పాటుపడాలని పార్టీ ఆత్మనిర్భర్ జిల్లా కన్వీనర్ రామకృష్ణ పిలుపునిచ్చారు. స్థానిక కిడారి సామాజిక భవనంలో నాయకులు, కార్యకర్తలతో సమావేశమయ్యారు. రానున్న స్థానిక ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పనిచేయాలని పిలుపునిచ్చారు. నాయకులు కామేష్, ఉమామహేష్, సుబ్బారావు, జగన్నాథం పాల్గొన్నారు.

కూడూరులో పథకాలను వివరిస్తున్న భాజపా నాయకులు

(c) eenadu

7న లాంఫాంకు సీఎం చంద్రబాబు రాక

ఏర్పాట్లు పరిశీలిస్తున్న కలెక్టర్ తమీమ్ అన్సారియా, ఎస్పీ వకుల్ జిందాల్

జిల్లాపరిషత్తు, న్యూస్‌టుడే: రైతు బాంధవుడు, సుప్రసిద్ధ పార్లమెంటేరియన్ ఆచార్య ఎన్.జి.రంగా 125వ జయంత్యుత్సవాల్లో పాల్గొనేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు ఈ నెల 7న ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానం లాంఫాంకు రానున్నారు. ఆచార్య ఎన్జీ రంగా ట్రస్టు ఆధ్వర్యంలో లాంఫాం ఆడిటోరియంలో వేడుకలు జరుగనున్నాయి. కలెక్టర్ ఎ.తమీమ్ అన్సారియా, ఎస్పీ వకుల్ జిందాల్‌తో కలిసి ఆడిటోరియాన్ని పరిశీలించి ఆంగ్రూ అధికారులకు సూచనలు చేశారు. ఈ నెల 9న పెదకాకానిలోని శంకర నేత్రాలయంలో సీఎం పర్యటన ఏర్పాట్లను అధికారులు పరిశీలించారు. కార్యక్రమంలో ఆర్డీవో శ్రీనివాసరావు, డీపీవో బి.వి.నాగసాయికుమార్, ఆంగ్రూ పరిశోధన సంచాలకుడు పి.వి.సత్యనారాయణ, లాంఫాం ఏడీఆర్ దుర్గాప్రసాద్ పాల్గొన్నారు.

ఈనాడు
అమరావతి
గుంటూరు
గురువారం నవంబరు 6, 2025

మొండి బకాయి... ఏటా లడాయి
ఆస్తిపన్ను వసూళ్లలో అనేక ఇబ్బందులు

ఈనాడు - అమరావతి

ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో గుంటూరు నగరంలో వసూలు కావాల్సిన ఆస్తిపన్ను రూ.343.55 కోట్లు
ఇంతవరకు వసూలైంది కేవలం రూ.86.35 కోట్లు. అంటే 25.14 శాతం.

నగరాభివృద్ధిలో కీలకమైన ఆస్తి పన్ను వసూళ్లలో ఏటా ఇదే పరిస్థితి. 2023-24లో మొత్తం డిమాండ్‌లో వసూలైంది కేవలం 41.59 శాతమే. 2024-24లో 48.58%గా నమోదైంది. సామాన్య, మధ్యతరగతి ప్రజలు ఠంచనుగా చెల్లిస్తుండగా.. బడాబాబులు, వాణిజ్య సముదాయాల నిర్వాహకులు ఎగవేతదారుల్లో ఉన్నారు. కొన్ని ప్రభుత్వ కార్యాలయాలు సైతం ఈ జాబితాలో ఉన్నాయి. కొన్ని భవనాలకు సంబంధించి కేసులు కోర్టుల్లో ఉండడం, మరికొన్నింటికి నోటీసులిచ్చినా స్పందన రాకపోవడం జీఎంసీకి ఇబ్బందిగా పరిణమించింది. ప్రభుత్వ కార్యాలయాలకు బడ్జెట్ లేదన్న కారణంతో పెండింగ్‌లో పెడుతుండడం పరిపాటిగా మారింది.

సిబ్బంది చొరవేదీ?

ఆస్తిపన్ను వసూళ్లు పక్కాగా ఉండాలని ఎప్పటికప్పుడు అధికారులు లక్ష్యాలు నిర్దేశిస్తున్నారు. అదనపు కమిషనర్ చల్లా ఓబులేసు ఆధ్వర్యంలో పలుమార్లు సమీక్ష సమావేశాలు నిర్వహించారు. కిందిస్థాయి సిబ్బంది చొరవ చూపకపోవడంతో బకాయిలు పేరుకుపోతున్నాయి. వసూళ్లలో జీరోశాతంగా ఉన్న 25 మంది అడ్మిన్ కార్యదర్శులకు ఇటీవల మేయర్, కమిషనర్ షోకాజ్ నోటీసులు జారీ చేశారంటే పరిస్థితి అర్థం చేసుకోవచ్చు.

జీఎంసీలో ఆస్తిపన్ను వసూలు తీరుతెన్నులు

సంవత్సరం	డిమాండ్	వసూలు
	(రూపాయలు కోట్లలో)	
2022-23	277.22	146.58
2023-24	275.05	114.38
2024-25	313.61	152.34
2025-26 (ఇప్పటివరకు)	343.55	86.35

అన్‌కలెక్టబుల్ రూ.88 కోట్లు

నగరంలో ప్రస్తుతం అన్‌కలెక్టబుల్ డిమాండ్ రూ.88 కోట్లని అధికారులు చెబుతున్నారు. ఇందులో కొన్ని డబుల్ ఎంట్రీలు ఉండడం, మరికొన్ని ఆస్తులను గుర్తించకపోవడం వంటి కారణాలతో లెక్క కాగితాలకే పరిమితమైంది. వీటిపైనా దృష్టి పెట్టాలని ఇటీవల కమిషనర్ శ్రీనివాసులు ఆదేశించారు. ఈ విషయంలో కొన్ని ప్రతిబంధకాలున్నాయని తెలుస్తోంది.

నేడు 'ఈటీవీ' కార్తిక దీపోత్సవం

శివకేశవులు ఇద్దరికీ ఎంతో ప్రీతికరమైనది కార్తిక మాసం. కార్తికంతో సమానమైన మాసం, గంగతో సమానమైన తీర్థం లేదని పురాణాలు చెబుతున్నాయి. విశేష పుణ్య సంపదను ప్రసాదించే ఈ మాసంలో దీపారాధనకు ఉన్న ప్రాధాన్యం అసమానమైనది. ఇంతటి ప్రాధాన్యం దృష్ట్యా 'ఈటీవీ ఆంధ్రప్రదేశ్, ఈటీవీ తెలంగాణ, ఈటీవీ లైఫ్' చానళ్ల ఆధ్వర్యంలో గుంటూరులో కార్తిక దీపోత్సవం నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొనే మహిళలకు పూజా సామగ్రి నిర్వాహకులే సమకూరుస్తారు. చిన్నపిల్లలకు అనుమతి లేదు. నేలపై కూర్చోగలిగే వారు మాత్రమే హాజరు కావాలని మనవి. పరిమిత సంఖ్యలోనే పాస్‌లు ఉంటాయి.

ఎంట్రీ పాసులు నేటి ఉదయం 9 గంటల నుంచి 10 గంటల మధ్యలో బృందావన్ గార్డెన్స్‌లోని ఎన్టీఆర్ స్టేడియంలో పంపిణీ చేస్తారు. -ఈటీవీ, గుంటూరు

సమయం: నేడు (గురువారం) సాయంత్రం 5 గంటలకు
స్థలం: ఎన్టీఆర్ స్టేడియం, బృందావన్ గార్డెన్స్, గుంటూరు

ఈ ఛానళ్లలో ప్రత్యక్ష ప్రసారం 6న సాయంత్రం ఆరు గంటల నుంచి రాత్రి ఎనిమిది గంటల వరకు.

ని'బంధనా'ల్లో పత్తి

ఈనాడు - అమరావతి

పత్తిని భారత పత్తి సంస్థ (సీసీఐ)కు అమ్ముకునేందుకు రైతులకు నిబంధనలు అడ్డంకిగా మారాయి. గుంటూరు, ప్రత్తిపాడు, ఫిరంగిపురం, తాడికొండ వ్యవసాయ మార్కెట్ యార్డుల పరిధిలో 12 జిన్నింగ్ కేంద్రాల్లో కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేశారు. నవంబరు మొదటివారం తరువాత రైతుల పత్తిని తెచ్చే అవకాశం ఉంది. ఆలోగానే నిబంధనలు మార్చాలని వారు కోరుతున్నారు.

జిల్లాలో పత్తి విస్తీర్ణం, దిగుబడులు ఇలా...

సంవత్సరం	విస్తీర్ణం (ఎకరాల్లో)	ఉత్పత్తి (టన్నుల్లో)
2023-24	18,031	42,373
2024-25	21,574	83,958
2025-26	25,025	94,290

1 **ఏ జిల్లా రైతులు అదే జిల్లాలో అమ్మాలన్న నిబంధన:** గుంటూరు పరిసర ప్రాంతాల్లో జిన్నింగ్ మిల్లులు ఎక్కువ. పల్నాడు, బాపట్ల, కృష్ణా జిల్లా రైతులు పత్తిని ఇక్కడికి తీసుకొచ్చేవారు. ఈ నిబంధన ఆ జిల్లాల రైతులకు అడ్డుగా మారింది.

2 **స్లాట్ బుకింగ్ పేరుతో:** కొనుగోలు కేంద్రం పరిధిలో నాలుగు జిన్నింగ్ మిల్లులుంటే ఎల్-1, ఎల్-2, ఎల్-3, ఎల్-4గా సీసీఐ విభజించింది. ఒక్కో మిల్లుకు కొంత పరిమాణం కేటాయించి అందుకనుగుణంగా రైతులు స్లాట్ బుక్ చేసుకోవాలని చెప్పింది. ఎల్-4 మిల్లు రైతుకు సమీపంలోనే ఉన్నా.. ఎల్-1లో స్లాట్ వస్తే అక్కడికి తీసుకెళ్లడం రైతులకు దూరాభారమవుతుంది.

3 **తేమశాతంపై:** తుపానుకు పత్తిలో తేమశాతం 20 వరకు ఉంటోంది. నాణ్యత దెబ్బతింది. తేమ 8 నుంచి 12 శాతం ఉంటే కొనుగోలు చేస్తామని సీసీఐ ప్రకటించింది. నాణ్యత లేని, 12 శాతానికి మించి తేమ ఉంటే తిరస్కరిస్తామని స్పష్టం చేసింది.

4 **సాంకేతిక సమస్యలు:** సాగుదారులు రైతుసేవా కేంద్రానికి వెళ్లి సీఎం యాప్‌లో వివరాలు నమోదు చేసుకోవాలి. కపాస్ కిసాన్ యాప్‌లో స్లాట్ బుక్ చేసుకోవాలి. తర్వాత సీఎం యాప్‌లో తక్‌పట్టీ, ధర నిర్ణయం వంటి వివరాలు నమోదు చేయాలి. సాంకేతిక లోపాలొస్తే ఒక యాప్ నుంచి మరో యాప్‌నకు సమాచారం అనుసంధాన చేయడం జాప్యమవుతోంది. కర్నూలు జిల్లాలో ఇలాంటి సమస్యే ఏర్పడింది.

కనీస మద్దతు ధర క్వింటాలుకు రూపాయల్లో...

2023-24	7,020
2024-25	7,521
2025-26	8,110

కేంద్రానికి లేఖ: తుపానుకు పత్తి నాణ్యత దెబ్బతిని, తేమశాతం 20 శాతం వరకు ఉన్నందున మినహాయింపు ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వం కేంద్రానికి లేఖ రాసింది. జిల్లా పరిధిలోనే కొనుగోలు చేయాలన్న నిబంధన తొలగించాలని మార్కెటింగ్‌శాఖ అధికారులు సీసీఐ అధికారులతో చర్చిస్తున్నారు.

ఇంతింతై... మిర్చింతై

న్యూస్‌టుడే - మిర్చియార్డు

ఆసియా ఖండంలోనే పేరెన్నికగన్న మిర్చియార్డు అత్యధిక టర్నోవర్ నమోదైన ఆర్థిక సంవత్సరం 2023-24. గత ఏడేళ్లలో అత్యధికస్థాయిలో బస్తాలు వచ్చిన సంవత్సరంగా 2024-25 నిలిచింది. ఏటా కోటికిపైగానే బస్తాలు వస్తున్నా.. కరోనా కారణంగా ఒక్క 2020-21లో మాత్రం 93 లక్షల పైచిలుకే వచ్చాయి. విదేశీ ఎగుమతులూ పెరుగుతున్నాయి.

2018-19 నుంచి యార్డుకు వచ్చిన మిర్చి పరిమాణం, టర్నోవర్ వివరాలు....

ఏడాది	వచ్చిన బస్తాలు	క్వింటాళ్లు	టర్నోవర్ (రూ.కోట్లల్లో)
2018-19	1,39,03,851	55,61,540	4,848
2019-20	1,26,32,038	50,52,815	3,865
2020-21	93,39,978	37,35,991	2,225
2021-22	1,40,97,810	56,39,124	5,994
2022-23	1,34,77,936	53,91,174	8,335
2023-24	1,49,20,772	59,68,308	9,709
2024-25	1,51,77,861	60,71,144	8,536

బాలోత్సవ్... వచ్చేసింది!
వీవీఐటీయూలో 7 నుంచి ప్రారంభం

పెదకాకాని, న్యూస్‌టుడే

గతేడాది బాలల సందడి (పాతచిత్రం)

ప్రతి ఏడాది వీవీఐటీయూ నిర్వహిస్తున్న ప్రపంచ తెలుగు బాలల పండగ 'వీవీఐటీయూ బాలోత్సవ్-2025' ఈ నెల 7న ప్రారంభంకానుంది. మూడు రోజుల పాటు జరగనున్న వేడుకలకు ఇప్పటికే 9 వేల మంది పేర్లు నమోదు చేసుకున్నారు. పిల్లల్లో దాగున్న సృజనాత్మకత వెలికి తీయడం, కళలను ప్రోత్సహించడంతో పాటు వారిని దేశం గర్వించదగ్గ కళాకారులుగా తయారు చేయాలని ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు వీవీఐటీయూ ఛాన్సలర్ వాసిరెడ్డి విద్యాసాగర్ తెలిపారు.
- మూడు రోజుల పాటు 20 అంశాల్లో 61 విభాగాల్లో నిర్వాహకులు పోటీలు నిర్వహించనున్నారు. 2016 నుంచి జరుగుతున్న బాలోత్సవ్‌లో రోజుకు 6 వేల మంది విద్యార్థులు విభిన్న రీతిలో పాల్గొంటారు.
- రెండు తెలుగు రాష్ట్రాల నుంచి వచ్చే విద్యార్థులకు వీవీఐటీయూ ఉచిత వసతి సౌకర్యం అందిస్తుంది. అలాగే ముందు రోజు నుంచి బాలోత్సవ్ ప్రాంగణానికి పిల్లలను తీసుకొచ్చేందుకు విజయవాడ, గుంటూరులోని బస్, రైల్వేస్టేషన్ల వద్ద ప్రతి గంటకు ఒక బస్సు ఏర్పాటు చేశారు. 20 నుంచి 30 వేల మందికి భోజన సదుపాయం కల్పించనున్నారు. విశ్వవిద్యాలయానికి చెందిన ఎన్‌సీసీ, ఎన్ఎస్ఎస్, శక్ విభాగం విద్యార్థులు పోటీల్లో పాల్గొనే చిన్నారులకు అన్ని వసతులు, సంరక్షణ పర్యవేక్షించనున్నారు.

పర్యవేక్షణ బాధ్యత మాదే..

ఈ వేడుకలను వీవీఐటీయూ విద్యార్థులే పర్యవేక్షిస్తారు. ఇప్పటికే పలు బృందాలుగా విభజించి..వేదికలు కేటాయించారు. ఇందులో పాల్గొనే పిల్లలకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా మా పర్యవేక్షణ ఉంటుంది. **- గోపాలం విద్యశ్రీ, వీవీఐటీయూ శక్ అధ్యక్షురాలు**

సందేశాత్మక ప్రదర్శనలు

ఇందులో పాల్గొనే పిల్లలతో పాటు నిర్వహణ బాధ్యత చూస్తున్న మాకు ఓ పండగ చేసుకుంటున్నట్లు ఉంటుంది. ప్రాచీన కళలు, పల్లెటూరి వాతావరణం ఇక్కడ చూడొచ్చు. విభిన్న వేషధారణలతో సందేశాత్మక ప్రదర్శనలు ఇందులో ఉండనున్నాయి. **- జక్కిరెడ్డి సతీష్‌రెడ్డి, వీవీఐటీయూ శక్ ఉపాధ్యక్షుడు**

ఏఐ వీడియోలతో బురిడీ

తెనాలి టౌన్, న్యూస్‌టుడే : తెనాలికి చెందిన విశ్రాంత అధ్యాపకుడు ఈ నెల 3న సామాజిక మాధ్యమాల్లో కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టిన కొత్త పథకం అంటూ ఒక లింక్ కనిపిస్తే క్లిక్ చేశారు. క్వాంటమ్ ఏఐలో పెట్టుబడుల ద్వారా మన దేశీయుల సంపదను వందల, వేల రెట్లు పెంచేలా ఈ పథకం ఉంటుందని, తొలిగా రూ.24,413 చెల్లించడం ద్వారా నెల రోజుల్లోనే రూ.24 లక్షలు పొందొచ్చని కేంద్ర మంత్రే మాట్లాడినట్లు వీడియో ఉంది. తదుపరి ఇది చాలా అద్భుతమైందంటూ ప్రముఖ పారిశ్రామికవేత్తలు మాట్లాడిన వీడియోలూ వచ్చాయి. దీంతో విశ్రాంత అధ్యాపకుడు తన పేరు, చరవాణి నంబరు రిజిస్టర్ చేసుకుని తదుపరి వారు ఫోన్ ద్వారా చెప్పినట్లే రూ.22,413 ఆన్‌లైన్‌లో చెల్లించారు. కొన్ని గంటలకు సంబంధిత సైట్లు ఇతర సమాచారం విశ్లేషించిన తర్వాత ఆ పాత్రలన్నీ ఏఐ సృష్టి అని, తాను మోసపోయానని గుర్తించి తొలుత సైబర్ విభాగానికి అటుపై తెనాలి పోలీసులకు బుధవారం ఫిర్యాదు చేశారు.

పరిమళభరితం.. పూజకు ప్రత్యేకం

శివలింగపూల చెట్టు

సహస్ర ఫణి ఆకారంలో విరాజిల్లుతున్న పూలు

సహస్ర ఫణి నీడలో శివలింగం కొలువైనట్లుగా సహజసిద్ధంగా పూసే ఈ పుష్పాలు శివపూజకు ప్రీతికరమైనవిగా భావిస్తారు. వీటిని నాగలింగం, శివలింగం పూలని పిలుస్తారు. సుగంధం వెదజల్లుతూ పరిసరాలను పరిమళభరితంగా మార్చుతాయి. కార్తిక మాసంలో శివుడి పూజలో వీటి ప్రత్యేకతే వేరు. ఈ చెట్టును ఆంగ్లంలో కానన్‌బాల్‌గా పిలుస్తారు. గుంటూరులోని పురావస్తు మ్యూజియం పక్కనున్న అంబేడ్కర్ భవన్ ఆవరణలో ఈ మొక్క కనువిందు చేస్తోంది. అపారమైన ఔషధ విలువలు ఉన్నాయని, యాంటీ ఆక్సిడెంట్‌గా, యాంటీ బ్యాక్టీరియల్‌గా ఉపయోగపడుతుందని వృక్షశాస్త్రం అసోసియేట్ ప్రొఫెసర్ దుర్గాప్రసాద్ తెలిపారు. **- న్యూస్‌టుడే, నగరంపాలెం**

ఏపీ ఎస్ఆర్ఎంలో విద్యార్థుల ఆందోళన

- ఆహారం కలుషితమై అస్వస్థతకు గురైన విద్యార్థులు
- నాణ్యత, రుచి లేని భోజనం వడ్డిస్తున్నారని నిరసన

మంగళగిరి, తుళ్లూరు, న్యూస్‌టుడే: మంగళగిరి మండలం నీరుకొండ సమీపంలో ఉన్న ఏపీ ఎస్ఆర్ఎం యూనివర్సిటీలో బుధవారం రాత్రి విద్యార్థులు ఆందోళనకు దిగారు. వసతిగృహం విద్యార్థులకు వడ్డించే ఆహార నాణ్యత సరిగా లేదంటూ ప్రాంగణంలోని ఎక్స్ ల్యాబ్ వద్దకు పెద్ద సంఖ్యలో చేరుకుని న్యాయం కావాలంటూ నినాదాలు చేశారు. యూనివర్సిటీ ప్రతినిధులు వచ్చి విద్యార్థులతో చర్చించి క్యాటరింగ్ సంస్థను మార్చడంతోపాటు నాణ్యమైన ఆహారాన్ని అందిస్తామని హామీ ఇవ్వడంతో ఆందోళన విరమించారు.

మూడు రోజుల్లో దఫదఫాలుగా..

వర్సిటీలో మూడు రోజుల కిందట వసతిగృహ విద్యార్థులు కొందరు అస్వస్థతకు గురయ్యారు. కలుషిత ఆహారం తినడం వల్లే కడుపునొప్పి, వాంతులు, విరేచనాలతో ఇబ్బంది పడ్డామని విద్యార్థులు చెబుతున్నారు. వర్సిటీలోని ఆరోగ్య కేంద్రంలోనే అందరూ చికిత్స పొందారు. కొందరికి కడుపునొప్పి తీవ్రంగా ఉండటంతో మంగళగిరిలోని ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందారు. మూడు రోజుల్లో సుమారు 200 మంది అస్వస్థతకు గురయ్యారు. ఈ అంశాలు సామాజిక మాధ్యమాల్లో వెలుగులోకి రావడంతో విషయం బహిర్గతమైంది. తాగునీరు, ఆహారం నమూనాలు సేకరించిన అధికారులు వాటిని పరీక్షలకు పంపారు.

వర్సిటీలోని ఎక్స్ ల్యాబ్ వద్ద గుమిగూడిన విద్యార్థులు

ప్రభుత్వానికి వర్సిటీ అధికారుల నివేదిక

ఆహారం కలుషితమై విద్యార్థులకు అస్వస్థత విషయమై గుంటూరు జిల్లా యంత్రాంగం ఆరా తీయడంతో వర్సిటీ యంత్రాంగం నివేదిక ఇచ్చింది. అక్టోబరు 29వ తేదీ రాత్రి నుంచి కొందరు విద్యార్థులు కడుపు నొప్పితో ఇబ్బంది పడ్డారని, వారికి వర్సిటీ ఆరోగ్య కేంద్రంలో చికిత్స అందిస్తే వెంటనే కోలుకున్నారని నివేదికలో పేర్కొన్నారు. తుపాను తర్వాత తీసుకువచ్చిన కొన్ని కోళ్ల మాంసం, సంబంధిత ఉత్పత్తుల్లో కొంత నాణ్యత తగ్గడం వల్ల కడుపు నొప్పి సంబంధిత ఇబ్బందులకు కారణమై ఉండవచ్చని భావిస్తున్నామన్నారు. థర్డ్‌పార్టీ ఆహార నాణ్యతను తనిఖీ చేసేలా ఏర్పాట్లు చేసుకుంటామని, విద్యార్థులు బయటి నుంచి ఆహారపదార్థాలు తీసుకురాకుండా చూడటంతోపాటు మెరుగైన వైద్య సౌకర్యాలు అందిస్తామని నివేదికలో పేర్కొన్నారు. కలెక్టర్ తమీమ్ అన్సారియా ఆదేశాలతో జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి, ఎపిడెమియాలజిస్టులు వర్సిటీని పరిశీలించి వివరాలు సేకరించారు. ఇక్కడి పరిస్థితులపై నివేదిక ఇవ్వనున్నారు.
- వర్సిటీ వసతిగృహంలో ఆహారం తిని విద్యార్థులు అస్వస్థతకు గురయ్యారంటూ మీడియాలో వస్తున్న వార్తలు సత్యదూరమని, నాణ్యమైన ఆహారం అందించేందుకు చర్యలు తీసుకుంటున్నామని, తల్లిదండ్రులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని వర్సిటీ యాజమాన్యం బుధవారం రాత్రి ఓ ప్రకటనలో పేర్కొంది.

పెరిగిన కృష్ణా వరద ప్రవాహం

ఎన్టీఆర్ కలెక్టరేట్, న్యూస్‌టుడే : ప్రకాశం బ్యారేజీ వద్ద కృష్ణా నది వరద ప్రవాహం బుధవారం పెరిగింది. ఉదయం ఆరు గంటలకు 43,500 క్యూసెక్కుల నీటిని సముద్రంలోకి విడుదల చేయగా, సాయంత్రం 5 గంటలకు మరింత పెరిగింది. 15 గేట్లను రెండు అడుగులు, 54 గేట్లను ఒక అడుగు మేర ఎత్తారు. సముద్రంలోకి 60,150 క్యూసెక్కులు విడుదల చేశారు.
- కృష్ణా డెల్టాలోని పంట కాల్వలకు 5,199 క్యూసెక్కులు విడుదల చేశారు. కృష్ణా తూర్పు ప్రధాన కాల్వకు 2,011, కృష్ణా పశ్చిమ ప్రధాన కాల్వకు 3,007, గుంటూరు ఛానల్‌కు 181 క్యూసెక్కులు ఇస్తున్నారు. కృష్ణా తూర్పు ప్రధాన కాల్వ నుంచి రైవస్ 1,000, కేఈబీ 500, ఏలూరు కాల్వలకు 511 క్యూసెక్కుల చొప్పున విడుదల చేశారు. బందరు కాల్వకు నీటి విడుదల లేదు.
- బ్యారేజీలో 67వ గేటును బాగు చేసేందుకు రూ.9.94 లక్షల మంజూరుకు బుధవారం పాలనాపరమైన అనుమతులు వచ్చాయి.

ఆంగ్రూలో ఆధిపత్య పోరు

జిల్లాపరిషత్తు(గుంటూరు), న్యూస్‌టుడే: ఆచార్య ఎన్.జి.రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయంలో ఆధిపత్య పోరు వీధికెక్కింది. ఉపకులపతి డాక్టర్ ఆర్.శారద జయలక్ష్మీదేవి అనుకూల, వ్యతిరేక వర్గాలుగా వ్యవహరిస్తూ.. పరస్పరం ఫిర్యాదులు చేసుకుంటున్నారనే విమర్శలున్నాయి. యూనివర్సిటీలో కొందరు తమ మాటే చెల్లుబాటు కావాలన్నట్లుగా ఆధిపత్య పోరుకు తెర తీశారు. ఈ క్రమంలోనే గవర్నర్, రాష్ట్ర ప్రభుత్వానికి ఫిర్యాదులు చేశారు.
- పాలకమండలి సభ్యులను ప్రభుత్వం నియమించకపోవడంతో వ్యవసాయ, అనుబంధ శాఖల రాష్ట్ర అధికారులతో కూడిన ఎక్స్-అఫీషియో పాలకమండలి అమలులో ఉంది. దాంతో వారితోనే సమావేశాలు నిర్వహించడం, ఆర్థిక కమిటీని ఏర్పాటు చేసి నిధులు విడుదలకు ఆమోదం తీసుకుంటున్నారు. దీనిపై లాంఫాంకు చెందిన ఒక శాస్త్రవేత్త రాష్ట్ర గవర్నర్, ప్రభుత్వానికి ఫిర్యాదు చేసిన విషయం విదితమే. రిజిస్ట్రార్ ఏర్పాటు చేసిన కమిటీ సభ్యులు సదరు ప్రధాన శాస్త్రవేత్తను ఫిర్యాదులకు సంబంధించి ఆధారాలు సమర్పించాలని కోరగా.. పత్రికల్లో వచ్చిన అంశాల ఆధారంగా చెప్పినట్లు వర్సిటీ వర్గాలు తెలిపాయి. వర్సిటీకి చెందిన మూడు విభాగాల అధిపతులు వీసీకి వ్యతిరేకంగా పావులు కదుపుతుంటే.. మరికొందరు ఆమెకు అనుకూలంగా వ్యవహరిస్తున్నారన్న వాదనలు వినిపిస్తున్నాయి. వీసీ పోస్టుపై కన్నేసినవారు అసత్య ఆరోపణలు చేస్తూ.. వర్సిటీ ప్రతిష్ఠను దెబ్బ తీస్తున్నారని శారద జయలక్ష్మీదేవి అనుకూల వర్గం వాదిస్తోంది. పాలకమండలి లేకుండా ఆమె తీసుకుంటున్న నిర్ణయాలతో విశ్వవిద్యాలయం పరపతి పడిపోతుందని వైరి వర్గం వారు వాదిస్తున్నారు. బోధనేతర సిబ్బంది బదిలీలు, పదోన్నతుల్లో అక్రమాలు జరిగాయని ఓ వర్గం ఫిర్యాదు చేస్తే.. నిబంధనలకు లోబడి చేసినట్లు వీసీ తన నిర్ణయాలను సమర్థించుకుంటున్నారు. రైతులకు మేలు చేయాల్సిన వర్సిటీ అధికారులు వైరి వర్గాలుగా మారిపోవడం విమర్శలకు తావిస్తోంది.

వైరి వర్గాలుగా మారి ఫిర్యాదుల పరంపర

సీడీఈలో సూపరింటెండెంట్‌పై విచారణకు కమిటీ

ఈనాడు కథనానికి స్పందన

ఏఎన్‌యూ, న్యూస్‌టుడే : ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలోని దూరవిద్యా కేంద్రంలో సూపరింటెండెంట్ ఇష్టారాజ్యంపై 'ఈనాడు'లో వచ్చిన కథనానికి ఉన్నతాధికారులు స్పందించారు. విచారణకు సీడీసీ డీన్ ఆచార్య రవికుమార్, బాబు జగజ్జీవన్ రామ్ అధ్యయన కేంద్రం సంచాలకుడు ఆచార్య రత్నాకర్‌తో కమిటీ వేశారు. సూపరింటెండెంట్‌పై పూర్తి స్థాయిలో విచారణ చేసి నివేదిక ఇవ్వాలని రిజిస్ట్రార్ సింహాచలం ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో కమిటీ బుధవారం దాదాపు రెండు గంటలకు పైగా సూపరింటెండెంట్‌ను విచారించినట్లు తెలిసింది. అసలు ఉద్యోగం ఎలా వచ్చింది? అనే కోణంలో విచారించినట్లు సమాచారం. ఆధారాలు సమర్పించాలని కోరగా గురువారం ఇస్తానని చెప్పినట్లు తెలిసింది. గురువారం లోతైన విచారణ చేసి రెండు రోజుల్లో నివేదిక ఇచ్చే అవకాశముందని విశ్వవిద్యాలయ వర్గాలు వెల్లడించాయి.

గండాలు గట్టెక్కించే దీపం

తాడేపల్లి, మంగళగిరి, న్యూస్‌టుడే: కార్తిక పౌర్ణమి సందర్భంగా మంగళగిరి పానకాల లక్ష్మీనృసింహస్వామివారి కొండ శిఖరంపై ఉన్న గండాలయ స్వామికి గండ భేరుండ జ్వాలా దీపం వెలిగించారు. వందలాది మంది భక్తుల సమక్షంలో సనాతన ధర్మ రక్షా సేన ఆధ్వర్యాన బుధవారం రాత్రి ఈ క్రతువు నిర్వహించారు. 700 మీటర్ల పొడవైన చేనేత వస్త్రాన్ని ఒత్తుగా తయారు చేసి 250 కిలోల ఆవు నేతిలో నానబెట్టి.. పాత మంగళగిరి సీతారామ కోవెల నుంచి ఊరేగింపుగా నృసింహ ఆలయానికి తీసుకొచ్చారు. ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని, గండాలన్నింటినీ గట్టెక్కించాలని వేడుకుంటూ ఈ కార్యక్రమం నిర్వహించారు. సనాతన ధర్మ రక్ష సేన ప్రతినిధి ఆకురాతి నాగేంద్రం, తితిదే పాలక మండలి సభ్యురాలు తమ్మిశెట్టి జానకీదేవి, తెదేపా పట్టణ అధ్యక్షులు పడవల మహేష్, తెదేపా బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి గుత్తికొండ ధనుంజయరావు పాల్గొన్నారు.

ఎన్‌హెచ్‌16 నుంచి నేరుగా రాజధానికి రహదారి

తాడేపల్లి, మంగళగిరి, న్యూస్‌టుడే: అమరావతి రాజధాని నుంచి మంగళగిరి మీదుగా ఎన్‌హెచ్-16ను కలుపుతూ నిర్మించ తలపెట్టిన రహదారి నిర్మాణానికి అవసరమైన భూములు సమకూరాయి. ఇందుకోసం అవసరమైన సుమారు 25 ఎకరాల అటవీ భూమి ఇచ్చేందుకు ఆ శాఖ నుంచి అనుమతి వచ్చింది. దీంతో ఆయా భూముల్లో ఎన్ని చెట్లు ఉన్నాయో లెక్కించనున్నారు. ఆ సంఖ్య ప్రకారం ఏడీసీఎల్ నుంచి నగదు వసూలు చేయనున్నారు. దీంతో అమరావతి డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చేపట్టిన రోడ్డు నిర్మాణానికి అడ్డంకులు తొలగిపోయాయి. దీంతో పాటు మంగళగిరి వద్ద పాత జాతీయ రహదారి, మంగళగిరి, తాడేపల్లి మధ్య ఉన్న రైల్వేలైనుపై వంతెన నిర్మించాల్సి ఉంది. ఇందుకు ఆ శాఖ అనుమతులతోపాటు రూ.112 కోట్లు నిధులు మంజూరు చేసింది. మట్టి నమూనాల సేకరణ కూడా పూర్తి చేశారు. ఈ నేపథ్యంలో డీజీపీ కార్యాలయం సమీపం నుంచి ఎయిమ్స్ వద్ద ఉన్న కొండ ప్రాంతం గుండా మంగళగిరి పాత జాతీయ రహదారిపై పైవంతెన ఏర్పాటు చేసి రాజధాని రోడ్డుకు అనుసంధానం చేయనున్నారు. దీన్ని ఈ-13గా ఏడీసీఎల్ నామకరణం చేసింది. అటవీ, రైల్వే శాఖల నుంచి పూర్తిస్థాయిలో అనుమతులు రావడంతో నిర్మాణానికి ఆటంకాలు తొలగిపోయాయి.

అటవీ భూములు ఇచ్చేందుకు అనుమతులు

దిల్లీలో సైన్స్ ఎక్స్‌పో టూర్‌కు నారాకోడూరు విద్యార్థులు
విమానంలో ఉచిత ప్రయాణ అవకాశం

ప్రధానోపాధ్యాయులు ఏడుకొండలుతో విద్యార్థులు అవినాష్, రవిశంకర్

నగరపాలక సంస్థ (గుంటూరు), న్యూస్‌టుడే: సైన్స్ ప్రయోగాలు.. పరిశోధనలపై ఆసక్తితో వివిధ ప్రదర్శనల్లో పాల్గొని ప్రతిభ చాటిన నారాకోడూరు జడ్పీ హైస్కూల్‌కు చెందిన తొమ్మిదో తరగతి విద్యార్థులు వెలగా అవినాష్, తుపాకుల రవిశంకర్ దిల్లీ విద్యా, వైజ్ఞానిక పర్యటనకు ఎంపికయ్యారు. ఈ నెల 6 నుంచి 8 వరకు ఇస్రో ఆధ్వర్యంలో నిర్వహించనున్న స్పేస్ వర్క్‌షాప్‌లో పాల్గొంటారు. జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో వీరిద్దరినీ బుధవారం దిల్లీకి తీసుకెళ్లారు. జిల్లా సైన్స్ కాంగ్రెస్, ఇన్‌స్పైర్ మనక్‌లలో ప్రదర్శనలతోపాటు అటల్ టింకరింగ్ ల్యాబ్‌లు ఉపయోగించి ఆవిష్కరణలకు కృషి చేస్తున్నందున వీరికి ఈ అవకాశం కల్పించినట్టు అధికారులు తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులను పైసా ఖర్చు లేకుండా దిల్లీకి విమానంలో తీసుకెళ్లడం వారికి మరపురాని అనుభూతినిస్తుందని చెప్పారు. దిల్లీలో రష్యన్ సెంటర్ ఫర్ సైన్స్ అండ్ కల్చర్, నేషనల్ మ్యూజియం, నెహ్రూ ప్లానిటోరియం సందర్శిస్తారు. దిల్లీ టూర్‌కు ఎంపికైన విద్యార్థులను డీఈవో సీవీ రేణుక, జిల్లా సైన్స్ అధికారి గౌస్‌మీరా, హెచ్ఎం ఎం.ఏడుకొండలు ప్రత్యేకంగా అభినందించారు.

తప్పు చేస్తే తప్పించుకోలేరు
నేరాల కట్టడికి ప్రత్యేక బృందాలు

ఈనాడు - అమరావతి

జిల్లాలో అసాంఘిక కార్యకలాపాలు, మత్తు పదార్థాలు, రేషన్ బియ్యం అక్రమ రవాణా, జూద శిబిరాల కట్టడికి ప్రత్యేక పోలీసు బృందాలు ఆకస్మిక దాడులు చేస్తున్నాయి. గతంలో ఇంటెలిజెన్స్, స్పెషల్ బ్రాంచి, సీఐడీ, అనిశా తదితర విభాగాల్లో పని చేసిన సిబ్బందిలో కొంతమందిని ఎంపిక చేసిన ఎస్పీ వకుల్ జిందాల్ బృందాలుగా ఏర్పాటు చేశారు. ఆయా నియోజకవర్గాల్లో ఎంపిక చేసిన సిబ్బంది సహా వివిధ మార్గాల ద్వారా సమాచారం సేకరించి, నిర్ధారించుకున్నాక గుంటూరు నుంచి క్షేత్రస్థాయికి వెళ్తున్నాయి. స్థానిక పోలీసుల సహకారంతో దాడులు చేస్తున్నాయి. గుంటూరు నగరంలో పోలీసులు ప్రతిరోజూ రాత్రివేళల్లో చెక్‌పోస్టులు పెట్టి తనిఖీలు చేస్తున్నారు. అసాంఘిక కార్యకలాపాలు, మత్తు పదార్థాల సంబంధిత సమాచారం సేకరణపై కూడా దృష్టి సారించారు. మత్తు పదార్థాలు జిల్లాకు ఎక్కడ నుంచి సరఫరా అవుతున్నాయి? వెనుక ఎవరెవరు ఉన్నారు? జూదం ఆడిస్తున్నదెవరో వివరాలు సేకరించే పనిలో నిమగ్నమయ్యారు. మత్తు పదార్థాల కొనుగోలుదారులను అడ్డుకుంటే సరఫరా, రవాణా ఆగిపోతాయని ఆ దిశగా అడుగులు వేస్తున్నామని ఎస్పీ వకుల్ జిందాల్ తెలిపారు.
- నెల రోజుల వ్యవధిలో జూద శిబిరాలపై ఆరు, వ్యభిచార ముఠాలపై ఐదు, సింగిల్ నంబర్ లాటరీలపై 4, కోడిపందేలపై మూడు, నిషేధిత డ్రగ్స్, గంజాయిపై మూడు దాడులు చేశారు.

MARGADARSI CHIT FUND PVT LTD.
Chit Groups are available at our NARASARAOPET Branch.

Chit Group	Duration In Months	Monthly Installment	Chit Value
LT V	50	1,00,000	50,00,000
LT T	50	10,000	5,00,000
LT S	50	6,000	3,00,000
FT VV	40	2,00,000	80,00,000
FT D	40	50,000	20,00,000
FT B	40	5,000	2,00,000

Please Contact Branch Manager Mr. M.ADISESHA RAO, for further details.
Mobile No. 8008229506, Landline: 08647-222674, 227161.

(c) eenadu

ఎల్వీఆర్ సన్స్ క్లబ్ క్రీడాకారులే విజేతలు

విజేతగా నిలిచిన శంకరరావుకు ట్రోఫీ అందజేస్తున్న మైనేని బ్రహ్మేశ్వరరావు, యాగంటి దుర్గారావు

గుంటూరు క్రీడలు, న్యూస్‌టుడే: జాతీయ స్థాయి బిలియర్డ్స్ పోటీల్లోనూ సత్తా చాటాలని ఎల్వీఆర్ సన్స్ క్లబ్ అధ్యక్షుడు మైనేని బ్రహ్మేశ్వరరావు, కార్యదర్శి యాగంటి దుర్గారావు సూచించారు. గుంటూరులోని ఎల్వీఆర్ సన్స్ క్లబ్‌లో జరుగుతున్న రాష్ట్ర స్థాయి బిలియర్డ్స్, స్నూకర్ ర్యాంకింగ్ పోటీలు బుధవారంతో ముగిశాయి. ఎల్వీఆర్ సన్స్ క్లబ్ క్రీడాకారులు శంకరరావు విన్నర్, శ్రీనివాసరావు రన్నర్‌గా నిలిచారు. రాజమండ్రికి చెందిన గోవింద రాజిరెడ్డి తృతీయ స్థానం సాధించారు. విజేతలకు ట్రోఫీలతో పాటు నగదు బహుమతులు అందజేశారు. బ్రహ్మేశ్వరరావు మాట్లాడుతూ బిలియర్డ్స్, స్నూకర్ క్రీడకు ఎంతో ప్రాధాన్యం ఉన్నదన్నారు. ఈ ర్యాంకింగ్ టోర్నమెంట్ పోటీలు నిర్వహిస్తున్నామన్నారు. దుర్గారావు మాట్లాడుతూ పోటీలకు రాష్ట్రం నలుమూలల నుంచి 270 మంది క్రీడాకారులు హాజరయ్యారన్నారు. విజేతలకు రూ. 1.35 లక్షల నగదు బహుమతులతో పాటు ట్రోఫీలు అందజేశామన్నారు. విజేతలుగా నిలిచిన వారు వచ్చే ఏడాది జనవరిలో హరియాణాలో జరిగే జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొంటారన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు మణుకొండ శ్రీనివాసరెడ్డి, టోర్నమెంట్ కార్యనిర్వాహక కార్యదర్శి వర్రి అజార్, పొందురంగారావు, శివాజీ, స్వరాజ్ రావు, అనిల్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

యువతా.. అందుకో చేయూత

శ్రీకాకతీయ విద్యార్థి సంక్షేమ సంఘం ఉపకార వేతనాలు

2025లో కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న రాష్ట్ర పూర్వ ఈసీ నిమ్మగడ్డ

న్యూస్‌టుడే-నవభారత్‌నగర్(గుంటూరు)

ఈనెల 16 దరఖాస్తుకు తుది గడువు

వారు చదువుకునేందుకు ఎన్నో వ్యయ, ప్రయాసలు పడ్డారు. అయినా ఇష్టంగా చదివి ఉన్నత స్థాయికి ఎదిగారు. చదువు కోసం తాము పడిన అవస్థలు నేటి యువత పడకూడదన్న సదాలోచనతో శ్రీకాకతీయ విద్యార్థి సంక్షేమ సంఘాన్ని 2009లో ఏర్పాటు చేశారు. 2004 నుంచి క్రమం తప్పకుండా విద్యార్థులకు ఉపకార వేతనాలు అందిస్తూ సమాజాభివృద్ధికి బాటలు వేస్తూ.. ముందుకు సాగుతున్నారు. శ్రీకాకతీయ విద్యార్థి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఈ ఏడాది ఉపకార వేతనాల దరఖాస్తుకు ప్రకటన విడుదల చేసిన సందర్భంగా ప్రత్యేక కథనం.

వీరే మూల దాతలు

డాక్టర్ జాస్తి వెంకటేశ్వర్లు(అమెరికా), డాక్టర్ పుట్టగుంట వేణుగోపాలరావు(కెనడా), డాక్టర్ కొండబోలు బసవపున్నయ్య సంయుక్త ఆధ్వర్యంలో సంఘాన్ని ఏర్పాటు చేశారు. 2004 నుంచి విద్యార్థులకు ఉపకార వేతనాలు ఇస్తున్నారు. 22 ఏళ్లలో 6,900 మందికి రూ.6.5 కోట్లు అందజేశారు. నాట్కో ఫార్మా, జాస్తి వెంకటేశ్వర్లు, పుట్టగుంట వేణుగోపాలరావు, కొండబోలు బసవపున్నయ్య ముఖ్య దాతలు కాగా.. జాస్తి వెంకటేశ్వర్లు, పుట్టగుంట వేణుగోపాలరావులు మరణించినా.. వారి కుటుంబ సభ్యులు ఉపకార వేతనాలకు నగదు సాయం అందిస్తూ.. అండగా నిలుస్తున్నారు.

పేదరికం, ప్రతిభే కొలమానం

పేదరికం, ప్రతిభ కొలమానంగా ఉపకార వేతనాలను 2026, జనవరిలో ఇవ్వనున్న నేపథ్యంలో సంఘం గత నెలలో ప్రకటన వెలువరించింది. ఈనెల 16న దరఖాస్తుకు తుది గడువు. ప్రభుత్వ/ఏ ఇతర సంస్థల నుంచి ఉపకార వేతనాలు పొందనివారు అర్హులు. గుంటూరు జేకేసీ కళాశాల రోడ్డులోని డాక్టర్ కేఎల్‌పీ పాఠశాల ఆవరణలోని సంఘ కార్యాలయంలో దరఖాస్తులు పొందవచ్చు. బీటెక్ 2, 3, 4 సంవత్సరాల విద్యార్థులు గత ఏడాది 80 శాతం, ఈఏపీసెట్‌లో 20,000 లోపు, నీట్‌లో రాష్ట్ర స్థాయిలో 1500 లోపు ర్యాంకు, ఎంబీబీఎస్/ఎంసీఏ ఇతర పీజీ విద్యార్థులు 75 శాతం (ప్రవేశ పరీక్షలో 1000 లోపు ర్యాంకు), ఎంబీబీఎస్‌లో గత ఏడాది 65 శాతం (ప్రభుత్వ కళాశాలల్లో మాత్రమే) మార్కులు వచ్చి ఉండాలి. వివరాలకు www.srikakatiyaswsgnt.com సంప్రదించవచ్చు.

☛ ఆయా కోర్సులను బట్టి ఉపకార వేతనం రూ.వేలల్లో ఉంటుంది. ఏటా 300 మందికి పైగా విద్యార్థులకు సుమారు రూ. 50 లక్షల నగదు చెక్కుల రూపంలో అందజేస్తారు.

రాజధాని రైతుల త్యాగం వెలకట్టలేనిది

అన్నదాతలకు పాద పూజ చేస్తున్న ఆధ్యాత్మికవేత్త గురు కొండవీటి జ్యోతిర్మయి

తుళ్లూరు: అమరావతి నిర్మాణానికి తమకు జీవనాధారమైన భూములిచ్చిన రైతుల త్యాగం వెలకట్టలేనిది. అన్నదాతలు కూడా బ్రహ్మ స్వరూపులే... దేవుని ప్రతినిధులు లాంటి వారే అని ప్రముఖ ఆధ్యాత్మికవేత్త కొండవీటి జ్యోతిర్మయి పేర్కొన్నారు. బుధవారం కార్తిక పౌర్ణమి సందర్భంగా గుంటూరు జిల్లా తాళ్లాయపాలెం శైవక్షేత్రంలో కృష్ణానది ఒడ్డున ఆమె ఆధ్వర్యంలో 'విష్ణు హారతి'.. అమరావతి తల్లికి హారతి' కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇందులో భాగంగా రాజధాని నిర్మాణానికి భూసమీకరణలో ఆ ఎకరం లోపు భూములు ఇచ్చిన 22 మంది రైతు దంపతులకు ఆమె పాద పూజ చేశారు. అనంతరం నూతన వస్త్రాలు బహూకరించారు. ఈ సందర్భంగా గురు జ్యోతిర్మయి మాట్లాడుతూ రైతుల త్యాగ నిరతిని చాటిచెప్పడమే ఈ కార్యక్రమం ముఖ్యఉద్దేశమన్నారు. అమరావతికి భూములిచ్చి ఇప్పుడు సజీవంగా లేని వారి ఆత్మకు శాంతి చేకూరాలని ఆమె ఆకాంక్షించారు. కార్యక్రమానికి హాజరైన రాజధాని రైతులు, మహిళలు, భక్తులకు ధన్యవాదాలు తెలిపారు.

జగన్నాథ సేవలో హైకోర్టు న్యాయమూర్తి

ఇంద్రకీలాద్రి, న్యూస్‌టుడే: ఇంద్రకీలాద్రిపై కొలువైన దుర్గమ్మను రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ శ్రీనివాసరెడ్డి కుటుంబ సభ్యులతో కలిసి బుధవారం దర్శించుకున్నారు. దేవస్థానం అధికారులు వారికి ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. అనంతరం ఊంజల్ సేవలో పాల్గొన్నారు. దేవస్థానం ఏఈవో వెంకటరెడ్డి వారికి అమ్మవారి చిత్రపటం, శేషవస్త్రాలు, ప్రసాదాలు అందజేశారు.

జస్టిస్ శ్రీనివాసరెడ్డికి అమ్మవారి చిత్రపటం అందజేస్తున్న ఏఈవో వెంకటరెడ్డి

సీడీఈ యూజీ, పీజీ పరీక్షల ఫలితాలు విడుదల

ఏఎన్‌యూ, న్యూస్‌టుడే : ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలోని దూర విద్యా కేంద్రం ఆధ్వర్యంలో ఈ ఏడాది జులైలో నిర్వహించిన పీజీ, యూజీ రెగ్యులర్, సప్లిమెంటరీ పరీక్షల ఫలితాలను సంచాలకుడు ఆచార్య వెంకటేశ్వర్లు బుధవారం విడుదల చేశారు. బీబీఎం, బీహెచ్‌ఎం, బీబీఏ, ఎంఏ ఇంగ్లీష్, సోషల్ వర్క్, జర్నలిజం, సోషయాలజీ, ఎమ్మెస్సీ ఫిజిక్స్, గణంకాల ఫలితాలను విడుదల చేసినట్లు వెల్లడించారు. జవాబు పత్రాల పునఃమూల్యాంకన కోసం ఈ నెల 18లోపు యూజీకి రూ. 770, పీజీకి రూ. 960 చెల్లించాలని సూచించారు. మరిన్ని వివరాలను విశ్వవిద్యాలయం వెబ్‌సైట్‌లో ఉంచామన్నారు.

☛ ఏఎన్‌యూలోని ఇంజినీరింగ్ కళాశాలలో ఈ ఏడాది జులైలో నిర్వహించిన బీటెక్ రెండో ఏడాది మొదటి సెమిస్టర్ ఫలితాలను సీఈ ఆలపాటి శివప్రసాద్ విడుదల చేశారు. మొత్తం 179 మంది విద్యార్థులు పరీక్ష రాయగా 100 మంది ఉత్తీర్ణత సాధించారని తెలిపారు. జవాబు పత్రాల పునఃమూల్యాంకన కోసం ఈ నెల 17లోపు ఒక్కో పేపర్‌కు రూ. 2070 చెల్లించాలని కోరారు.

మల్లన్న సన్నిధిలో ప్రముఖులు

హరి జవహర్‌లాల్ దంపతులకు స్వామి వారి చిత్రపటం అందిస్తున్న ఈవో లీలాకుమార్

డాక్టర్ రాయపాటి శైలజతో మురళీకృష్ణ, రుక్మిణి

పెదకాకాని, న్యూస్‌టుడే : స్థానిక శ్రీభ్రమరాంబ సమేత మల్లేశ్వర స్వామిని దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ హరి జవహర్‌లాల్ దంపతులు, రాష్ట్ర మహిళా కమిషన్ ఛైర్‌పర్సన్ డాక్టర్ రాయపాటి శైలజ వేర్వేరుగా దర్శించుకున్నారు. స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఈవో లీలాకుమార్ వారిని శేషవస్త్రంతో సత్కరించి స్వామి వారి చిత్రపటం అందించారు. తెదేపా మండల అధ్యక్షుడు వలివేటి మురళీకృష్ణ, నాయకురాలు రుక్మిణి పాల్గొన్నారు.

శ్రీ లక్ష్మీ పద్మావతి సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి వారి దేవస్థానము
వైకుంఠపురము - తెనాలి, గుంటూరు జిల్లా

సీల్డు టెండరు నోటీసు, తేది. 05.11.2025

దేవస్థానము నందు ది.30.12.2025 మంగళవారము నాడు ముక్కోటి ఏకాదశి (వైకుంఠ ఏకాదశి ఉత్తర ద్వార దర్శనము) సందర్భముగా 1) ప్రత్యేక పచ్చిపూల అలంకారము, 2) ప్రత్యేక విద్యుత్ అలంకరణ మరియు సౌండు సిస్టం ఏర్పాటు, 3) షామియానా పెండ్యాల్సు, బ్యారికేడ్సు సరఫరా, 4) కోర్ కటింగు మిషన్‌తో బెజ్జాలు వేయుట క్యూలైన్సు ఏర్పాటు కొరకు సీల్డు టెండర్లు కోరబడుచున్నవి. ది.15.11.2025 సా॥ గం॥ 04.00 లోగా టెండర్లు దాఖలు పరచవలెను. టెండరు షెడ్యూలు కొరకు మరియు ఇతర వివరములకు దేవస్థాన కార్యాలయము నందు ఉ॥ గం॥ 09.00ల నుండి సా॥ గం॥ 06.00ల వరకు సంప్రదించవచ్చును.

ఇట్లు: సహాయ కమీషనర్ మరియు కార్యనిర్వహణాధికారి

ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రసవాలు పెంచాలి

మాట్లాడుతున్న డీఎంహెచ్‌వో విజయలక్ష్మి

నగరంపాలెం, న్యూస్‌టుడే: ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రసవాల సంఖ్య పెంచాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిణి డాక్టర్ కె.విజయలక్ష్మి అన్నారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయంలో కలెక్టర్ తమీమ్ అన్సారియా ఆదేశాల మేరకు ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రసవాల సంఖ్య పెంచేందుకు జిల్లా సమన్వయ కమిటీ సమావేశం బుధవారం జరిగింది. ఈ సందర్భంగా డీఎంహెచ్‌వో విజయలక్ష్మి మాట్లాడుతూ ప్రస్తుతం ఆసుపత్రుల వారీగా జరుగుతున్న ప్రసవాలను సమీక్షించి, వాటిని పెంచేందుకు సభ్యులు వారి పరిధిలోని గర్భిణులను సమీపంలోని పీహెచ్‌సీ, సీహెచ్‌సీ, తెనాలి జిల్లా ఆసుపత్రి, జీజీహెచ్‌లకు అనుసంధానం చేస్తూ ప్రణాళిక తయారుచేసుకోవాలన్నారు. ప్రోగ్రాం అధికారుల వారీగా సమీక్షించి, ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రసవాలు సంఖ్య పెంచేందుకు కృషి చేయాలన్నారు. ప్రతి పట్టణ, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు ప్రసవ తేదీల పట్టికలు తయారుచేసుకోవాలని, వారిని ఏ ప్రభుత్వ ఆసుపత్రికి మ్యాపింగ్ చేశారో అక్కడికి వెళ్లి సుఖప్రసవం అయ్యేలా బాధ్యత వహించాలన్నారు. డీసీహెచ్‌ఎస్ డాక్టర్ రంగారావు మాట్లాడుతూ వైద్య విధాన పరిషత్ పరిధిలోని సామాజిక ఆరోగ్య కేంద్రాలైన ప్రత్తిపాడు, కొల్లిపర, పొన్నూరుల్లో నెలకు 50కి తగ్గకుండా ప్రసవాలు నిర్వహించాలని సంబంధిత సూపరింటెండెంట్‌లకు ఆదేశాలు జారీ చేసినట్లు చెప్పారు. జీజీహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ ఎస్ఎస్‌వీ రమణ మాట్లాడుతూ పట్టణంలోని ప్రతి పట్టణ ఆరోగ్య కేంద్రం వైద్యులు ప్రసవ తేదీల పట్టిక ప్రకారం గర్భిణులను జీజీహెచ్‌కు పంపాలన్నారు. అవసరమైతే పట్టణ ఆరోగ్య కేంద్రాలకు వచ్చే గర్భిణుల పరీక్షల కోసం జీజీహెచ్‌లోని గర్భకోశ వైద్య నిపుణులను అందుబాటులో ఉంచుతామన్నారు. ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు. కార్యక్రమంలో వివిధ విభాగాల వైద్యాధికారులు ఎ.శ్రావణ్‌బాబు, ఇ.అన్నపూర్ణ, రోహిణి రత్నశ్రీ, సౌభాగ్యవాణి, ప్రవీణ్‌కుమార్, ఫిరోజ్‌ఖాన్, రెహమత్, ప్రియాంక, డీపీహెచ్‌ఎన్‌వో ఇన్‌ఛార్జి శ్రీధర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

తుపాను బాధితులకు భరోసా

తాడేపల్లి, మంగళగిరి, న్యూస్‌టుడే: తుపాను ప్రభావిత ప్రాంతాల్లోని కుటుంబాలకు రూ.5 లక్షలు విలువైన నిత్యావసర సరకులను హరేకృష్ణ మూవ్‌మెంట్ ఛారిటబుల్ ఫౌండేషన్ బుధవారం పంపిణీ చేసింది. కృష్ణా జిల్లా తోట్లవల్లూరు మండలం, రొయ్యూరు గ్రామం, పరిసర లంక గ్రామాల్లో బాధిత కుటుంబాలకు 15 రోజులకు సరిపడా సరకులు అందజేశారు. ఆ ఫౌండేషన్ ఏపీ అధ్యక్షుడు వంశీధరదాస మాట్లాడుతూ బాధితులకు సాయం అందించేందుకు ముందుకొచ్చిన దాతలకు కృతజ్ఞతలు తెలిపారు. ఉపాధ్యక్షుడు విలాసదాస, రఘునందనదాస తదితరులు పాల్గొన్నారు.

నిత్యావసర కిట్లు పంపిణీ చేస్తున్న వంశీధరదాస తదితరులు

పత్తి కొనుగోళ్లకు పటిష్ఠ చర్యలు

ఫిరంగిపురంలో మాట్లాడుతున్న కలెక్టర్ తమీమ్ అన్సారియా, పక్కన సీసీఐ, వ్యవసాయ శాఖ అధికారులు

ఫిరంగిపురం గ్రామీణం, న్యూస్‌టుడే: రాష్ట్ర ప్రభుత్వం పత్తి మొత్తం కొనుగోలు చేసేందుకు చర్యలు చేపట్టిందని జిల్లా పరిపాలనాధికారి తమీమ్ అన్సారియా పేర్కొన్నారు. ఫిరంగిపురం సెయింట్ ఆన్స్ పాఠశాలలో బుధవారం భారతీయ పత్తి సంస్థ (సీసీఐ), వ్యవసాయ మార్కెటింగ్ శాఖ సంయుక్త ఆధ్వర్యంలో పత్తి రైతులకు మద్దతు ధరపై అవగాహన సదస్సు జరిగింది. కలెక్టర్ మాట్లాడుతూ.. జిల్లా పరిధిలో సుమారు 70వేల మంది రైతులకు పైగా 25 వేల హెక్టార్లలో పత్తి సాగు చేస్తున్నారన్నారు. జిల్లాలో పత్తి కొనుగోలు చేసేందుకు నాలుగు కేంద్రాల్లో మొత్తం 12 జిన్నింగ్ మిల్లులు అనుసంధానం చేశామన్నారు. సీఎం యాప్ లేదా కపాస్ కిసాన్ యాప్‌ల ద్వారా రైతులు ముందుగానే స్లాట్ బుక్ చేసుకోవాలన్నారు. అనివార్య కారణాల వల్ల ఆయా తేదీల్లో రైతులు కేంద్రానికి వెళ్లలేకపోతే రద్దు చేసుకుని.. మరోసారి స్లాట్ బుక్ చేసుకునే వెసులుబాటు ఉందన్నారు. ప్రత్యేకంగా కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసి కొనుగోళ్లలో ఇబ్బందులు తలెత్తకుండా చూస్తామని చెప్పారు. జిల్లా పరిధిలో ఎరువులు అందుబాటులో ఉన్నాయన్నారు. జిల్లా వ్యవసాయాధికారి అయితా నాగేశ్వరరావు, మార్కెటింగ్ శాఖ ఏడీ సత్యనారాయణ చౌదరి మాట్లాడుతూ యాప్‌లలో నమోదు చేసుకునే విధానాన్ని ప్రత్యక్షంగా తెరపై సూచించారు. గ్రామాల్లోనే పత్తి తేమ శాతం తెలుసుకునేందుకు ఆయా పరికరాలు అందుబాటులో ఉంచాలని అధికారులను కోరారు. కార్యక్రమంలో ఆర్డీవో శ్రీనివాసరావు, తహసీల్దారు ప్రసాదరావు, సీసీఐ, వ్యవసాయ శాఖ అధికారులు, సిబ్బంది, నాయకులు పాల్గొన్నారు.

EENADU e Classifieds

BUSINESS SERVICES

బంగారం బ్యాంకులలో/ ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈరోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్). Ph: 8142292071.

బంగారం కొనబడును. బ్యాంకులలో ఇతర ప్రైవేట్ సంస్థలలో తాకట్టులో ఉన్న మీ బంగారం విడిపించి అధిక ధరకు కొనబడును(స్పాట్ క్యాష్) ✆ 87907 41166.

PEOPLE CARE

OLD AGE HOME

శ్రీనివాస గ్రూప్, VJA, వృద్ధులకు, పేషెంట్లసేవకు, ఇంటి/ వంట, బేబీకేర్‌కు వర్కర్లను భారతదేశం అంతటా పంపగలము. ✆ 9553786677/9640496677.

REAL ESTATE

LAND FOR SALE

GENERAL

450ఎకరాల్లో ★అవకాడో ★ పామ్‌ల్యాండ్‌లో 11సెంట్లు ★6 లక్షలకే ★5వసంవత్సరం నుండి సంవత్సరానికి 2 లక్షలు ఆదాయం పొందండి ✆ 9133574455.

PLOT FOR SALE

GENERAL

గుంటూరు: మా సంస్థలో CRDA అప్రూవ్డ్ ప్లాట్లు మార్కెటింగ్ చేయుటకు టీం లీడర్, ఎగ్జిక్యూటివ్ కావలెను. కమీషన్ + ఇన్సెంటివ్స్ ఇవ్వబడును. 98498 86249.

JOBS

WANTED Teachers qual: B.Sc, B.A, Hindi, B.E.D, D.E.D Sal: 10k to 15k NTR U.R Vidya mission Guntur. Ph: 99859 96591, 96423 94248.

WANTED Hindi Teacher for High School. C.R English Medium School, Guntur. Contact: 9948999838.

EXCELLANT English Speaking Professionals for us Tax filing Co.Knowledge in MS office, Excel, emails & ability to speak with USA Clients over phone. Shifts: 4AM-12PM or 11PM-7AM 1st. Salary: 13K PM Also Monthly bonus 5K-10K. Job: Lakshmipuram, Guntur. Send resumes to taxfiling@taxcooler.com. ✆ 7416532696/8977014334.

WANTED HDFC BANK కొరకు మంగళగిరి పరిసర ప్రాంతాల నందు పనిచేయుటకు కలెక్షన్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. DRA సర్టిఫికెట్ కలిగినవారికి తొలి ప్రాధాన్యత. వెంటనే సంప్రదించండి. లలితా ఫైనాన్స్ లింక్స్ కాంగ్రెస్ ఆఫీస్ రోడ్, విజయవాడ. ✆9381936093

రాఘవ ఆటో ఫైనాన్సియర్స్, తెనాలి, బాపట్ల, చిలకలూరిపేట, నరసరావుపేటలో కలెక్షన్ చేయుటకు కలెక్షన్ ఎగ్జిక్యూటివ్ కావలెను. శాలరీ: 15K-16K, TA, ఇన్సెంటివ్స్. వ: 21-35 సం||. అర్హత: ఇంటర్ ఆపైన. టూ వీలర్ తప్పనిసరి. 91009 27415, 91547 46824.

WALK - IN - INTERVIEW విజన్ ఆటో మోటివ్స్ అపె ఆటో షోరూమ్ గుంటూరు, తెనాలి, నరసరావుపేట, మంగళగిరి, పిడుగురాళ్ళ నందు పనిచేయుటకు ★సేల్స్ మేనేజర్స్- 4 ★ సేల్స్ ఎగ్జిక్యూటివ్స్ - 15 ★ అకౌంటెంట్స్ -2 ★సర్వీసు మేనేజర్ -1 ★సర్వీసు సూపర్‌వైజర్స్- 4 ★ మెకానిక్స్- 6 కావలెను. విజన్ఆటో మోటివ్స్, D.No. 18-4-23. బ్రహ్మానందరెడ్డి స్టేడియం దగ్గర గుంటూరు. ఇంటర్వ్యూ తేది: 04-11-25 నుండి 07-11-2025 వరకు. ఫోన్/వాట్సప్: 77999 09045, 77999 09055. ఇమెయిల్: visionauto.guntur@gmail.com

ప్రముఖ ఐస్‌క్రీమ్ కంపెనీ నందు పనిచేయుటకు లేడీ రిసెప్షనిస్ట్ కం కంప్యూటర్ ఆపరేటర్ కావలెను. అః డిగ్రీ, ట్యాలీ. జీః 15 - 20K. నల్లపాడు, గుంటూరు. 70323 51666.

మాచర్లలోని ఫైనాన్షియల్ ఆర్గనైజేషన్ నందు పని చేయుటకు బ్రాంచ్ మేనేజర్, లోన్ ఆఫీసర్స్ కావలెను. అర్హతః డిగ్రీ/ పిజి రిటైర్డ్ బ్యాంకింగ్/ NBFC ఎంప్లాయిస్‌కి మరియు లోకల్ వారికి ప్రాధాన్యత. Ph: 78937 94796, 72074 94496, 81212 94296, 73373 94936.

ప్రముఖ కంపెనీలో స్కానింగ్ కోసం అభ్యర్థులు అవసరం. అర్హత: ఇంటర్/ ఏదైనా డిగ్రీ, నరసరావుపేట. Ph: 9710545017.

గుంటూరు మాస్టర్‌మైండ్స్ కాలేజి నందు SR Construction Site Inchargesగా పనిచేయుటకు పురుషులు కావలెను. జీతము: 35000/- నుండి 45000/- వరకు ఇవ్వబడును. విద్యా అర్హతలు: Civil Diploma మరియు Civil Engineering వయస్సు: 30 సం||ల పైన ఉండవలెను. వివరములకు సంప్ర. ✆ 89784 80429.

గుంటూరు సిటీలోని ప్రముఖ బార్ నందు పనిచేయుటకు వెయిటర్లు కావలెను. రూం + భోజన వసతి కలదు. సంప్ర: 81431 98968.

గుంటూరులో గల నర్సింగ్ కాలేజి హాస్టల్‌నందు పనిచేయుటకు ఇంటర్, డిగ్రీ చదివిన 35 సంవత్సరాల పైబడిన రెసిడెన్షియల్ హాస్టల్ నందు లేడీ వార్డెన్స్ కావలెను. సంప్రదించవలసిన ఫోన్ నెంబర్: 8122461164.

Book your 5 lines Classified Colour Rs.770/- 3Ads Package Rs.1945/-
5 lines Classified B/W Rs.650/- 3Ads Package Rs.1625/-
ప్రకటనపై 5 % జి.ఎస్.టి. అదనం

గుంటూరు చౌడవరంలో వెంచర్లకు సెక్యూరిటి గార్డ్స్ కావలెను. 12H డ్యూటి 14 వేలు వయస్సు: 20-50Y ✆ 85209 77729, 85209 77759.

DRIVERS

లగ్జరీ కార్లు నడిపించగల డ్రైవర్లకు గోల్డెన్ ఛాన్స్! ప్రముఖ సంస్థలో స్థిరమైన ఉద్యోగం, 40 లోపు వయస్సు, గుంటూరు పరిసర ప్రాంతాల వారికి ప్రాధాన్యత. ఆకర్షణీయమైన జీతం. ✆ 7075476853.

TOURS AND TRAVELS

కేరళ దివ్యదేశయాత్ర. హరే కృష్ణ గోకుల క్షేత్రం కొలనుకొండ ఆధ్వర్యములో 13 దివ్యదేశ ఆలయాలతో పాటు 35 టెంపుల్స్ చూపిస్తాం. ★ హరేకృష్ణ గోకుల క్షేత్రం. ★ విజయవాడ To గుంటూరు హైవే. విరాళం 28 వేలు+ రైలు చార్జీలు అదనం. ✆ 73373 62262, 92463 65129.

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

తక్కువ బడ్జెట్‌లో మీ అవసరాలు తీర్చే ఏకైక మార్గం.. ఈనాడు లో ప్రకటన ఇవ్వటం పూర్తి వివరాలకు సంప్రదించండి: 8008510541

కొట్టేస్తారు.. 'గొలుసు'లా జారిపోతారు!

★ ఎట్టకేలకు కరుడుగట్టిన దొంగల అరెస్టు ★ రూ. 10.20 లక్షల సొత్తు స్వాధీనం

కేసు వివరాలు వెల్లడిస్తున్న ఎస్పీ ప్రతాప్ శివకిశోర్, పక్కన ఏఎస్పీ సూర్యచంద్రరావు, డీఎస్పీ శ్రావణ్ కుమార్, రవిచంద్ర తదితరులు

ఏలూరు నేరవార్తలు, న్యూస్‌టుడే: మహిళల మెడలోని గొలుసులు కొట్టేస్తారు.. క్షణ కాలంలోనే అక్కణ్నుంచి జారిపోతారు.. ద్విచక్ర వాహనాలు దొంగలిస్తారు.. రయ్‌మంటూ పారిపోతారు. ఎట్టకేలకు కరుడుగట్టిన అయిదుగురు దొంగల ముఠాను పోలీసులు అరెస్టు చేశారు. వారి వద్ద నుంచి సుమారు రూ. 10.20 లక్షలు విలువైన 4 ద్విచక్ర వాహనాలు, 65 గ్రాముల బంగారు గొలుసులు స్వాధీనం చేసుకున్నారు. స్థానిక జిల్లా పోలీసు కార్యాలయంలో ఏఎస్పీ నక్కా సూర్యచంద్రరావు, ఏలూరు డీఎస్పీ శ్రావణ్ కుమార్, జంగారెడ్డిగూడెం పూర్వ డీఎస్పీ రవిచంద్రతో కలిసి ఎస్పీ ప్రతాప్ శివకిశోర్ బుధవారం వివరాలు వెల్లడించారు.

వ్యసనాలకు అలవాటు పడి.. ఉమ్మడి జిల్లాలోని ఆకివీడు మండలం కోళ్లపర్రుకు చెందిన తాటిపత్తి రాముడు, నక్కా వెంకటేశ్, తాటిపత్తి దుర్గారావు, ఉండి మండలం అర్తమూరుకు చెందిన గండికోట నాగరాజు, అత్తిలి మండలం ఎర్రనేటగుంటకు చెందిన ఆసెట్టి నాగేశ్ కరుడుగట్టిన దొంగలు. వ్యసనాలకు అలవాటు పడి నిడమర్రు, గణపవరం, చేబ్రోలు, భీమడోలు, తణుకు తదితర ప్రాంతాల్లోని మహిళల మెడల్లో బంగారు గొలుసులు.. ద్విచక్ర వాహనాలు అపహరిస్తూ పోలీసులకు సవాల్‌గా మారారు. వీరిని నారాయణపురం శివారు మురుక్కోడు వంతెన వద్ద పోలీసులు అరెస్టు చేశారు.

పదుల సంఖ్యలో కేసులు.. ఈ అయిదుగురిపై ద్వారకా తిరుమల, గణపవరం, పెరవలి, భీమడోలు, సమిశ్రగూడెం, భీమవరం గ్రామీణం, అత్తిలి, దెందులూరు, నిడమర్రు, రావులపాలెం, తాడేపల్లిగూడెం, హనుమాన్ జంక్షన్, ఇరగవరం, విజయవాడ నగరం, గుంటూరు, తణుకు, ఆత్రేయపురం, మొగల్తూరు, గుడివాడ, మండపేట, పెంటపాడు తదితర పోలీసుస్టేషన్లలో చోరీ కేసులున్నాయి. నిందితులను చాకచక్యంగా పట్టుకున్న నిడమర్రు సీఐ రజినీకుమార్, ఎస్సైలు సూర్యభగవాన్, మణికుమార్, మదీనా బాషా, సిబ్బందిని ఎస్పీ అభినందించారు.

వైద్యుల ఇంట్లో చోరీ కుటుంబ సభ్యుడి పనే..

సొత్తు రికవరీ, కొనసాగుతున్న విచారణ

తెనాలి టౌన్, న్యూస్‌టుడే : వైద్య దంపతుల ఇంట్లో దొంగతనానికి సంబంధించి పోలీసుల విచారణలో పలు విషయాలు వెలుగులోకి వచ్చాయి. తెనాలి త్రీ టౌన్ పోలీసులు తెలిపిన వివరాల మేరకు.. పట్టణంలో ప్రైవేటు వైద్యశాలను నిర్వహిస్తున్న దంపతుల ఇంట్లో ఈ ఏడాది మేలో రూ.5 లక్షలు, అక్టోబరులో రూ.8 లక్షలు చోరీకి గురయ్యాయి. ఈ నేపథ్యంలో వారి ఫిర్యాదు మేరకు పోలీసుల విచారణ కొనసాగుతోంది. ఈ క్రమంలో ఈ నెల ఒకటో తేదీన దంపతులు గుంటూరులోని తమ బంధువుల ఇంటికెళ్లారు. ఆ సమయంలో వైద్యురాలి తల్లి, 8వ తరగతి చదువుతున్న కుమారుడు ఇంట్లో ఉన్నారు. 3వ తేదీ ఇంటికొచ్చిన దంపతులు లాకర్‌ను తెరచి చూడగా అందులో ఉండాల్సిన 5 బంగారపు బిస్కెట్లు(500 గ్రాములు), రూ.5.50 లక్షల నగదు చోరీకి గురి అయ్యాయని గుర్తించి పోలీసులకు మంగళవారం ఫిర్యాదు చేశారు. డీఎస్పీ జనార్దనరావు, సీఐ సాంబశివరావు, క్లూస్ బృందం అక్కడికి వెళ్లి విచారణ చేస్తూ కుటుంబ సభ్యుడి ఫోన్ తీసుకుని విశ్లేషణ చేయగా ఆ సొత్తును అతనే తీసినట్లు గుర్తించారు. దుస్తుల్లో దాచుకున్న బంగారపు బిస్కెట్లు, బాత్ రూం గోడపై ఉంచిన నగదును గుర్తించారు. గతంలో దొంగతనానికి గురైన రూ.13 లక్షలు ఏమయ్యాయి అని విచారిస్తే కొంత నగదు మిత్రులకు, మరి కొంత ఇన్‌స్టా ద్వారా పరిచయమైన వ్యక్తికి పంపినట్లు తెలిసింది. దీనిపై ఇంకా పలు అంశాలపై విచారణ కొనసాగుతుందని పోలీసులు తెలిపారు.

ఎన్‌హెచ్ నిర్మాణం వేగంగా పూర్తి చేయండి

బాపట్ల, న్యూస్‌టుడే: వాడరేవు - పిడుగురాళ్ల 167ఏ ఎన్‌హెచ్ నిర్మాణాన్ని వేగంగా పూర్తి చేయాలని కలెక్టర్ వినోద్‌కుమార్ అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్లో బుధవారం రాత్రి నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. నిజాంపట్నం హార్బర్, సమీకృత ఆక్వా పార్కు నిర్మాణాలు సత్వరమే చేపట్టాలన్నారు. హార్బర్ విస్తరణ రెండో దశ పనులు 2026 మార్చి నాటికి పూర్తి చేయాలన్నారు. ఎన్‌హెచ్ నిర్మాణానికి రెండు హెక్టార్ల భూసేకరణను వెంటనే చేపట్టాలన్నారు. కలెక్టరేట్లోని పీజీఆర్ఎస్ కేంద్రాన్ని కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. వేటపాలెం తహసీల్దారుతో మాట్లాడి అర్జీల పరిష్కారానికి తీసుకున్న చర్యలపై చర్చించారు. ప్రజా సమస్యలను వేగంగా పరిష్కరించాలని ఆదేశించారు.

మిర్చి యార్డు సమాచారం (నిన్నటి ధరలు)

వచ్చిన బస్తాలు:	50,635
అమ్మకాలు:	48,543
నిల్వలు:	11,450

నాన్ ఏసీ కామన్ వెరైటీ (క్వింటా రూ..ల్లో)

334	10,000-15,500
నంబర్ 5	10,000-14,300
341	10,000-16,100

నాన్ ఏసీ స్పెషల్ వెరైటీ

తేజ	10,000-15,400
బాడిగ	10,500-16,000
దేవనూరు డీలక్స్	10,000-15,300
ఆర్మూర్	10,000-13,000

ఏసీ కామన్ వెరైటీ

334	10,500-15,200
నంబర్ 5	10,000-14,200
341	10,000-16,300
సూపర్ 10	11,000-13,800

ఏసీ స్పెషల్ వెరైటీ

తేజ	10,000-15,300
బాడిగ	10,000-16,000
దేవనూరు డీలక్స్	10,500-15,500
తాలు	5,300-8,000

- న్యూస్‌టుడే, మిర్చియార్డు

మూడు మండలాల్లో స్వల్ప వర్షపాతం

కలెక్టరేట్(గుంటూరు), న్యూస్‌టుడే: జిల్లాలో మంగళవారం ఉదయం నుంచి బుధవారం ఉదయం వరకు మూడు మండలాల్లో స్వల్ప వర్షపాతం నమోదైంది. వట్టిచెరుకూరు 15.2, కొల్లిపర 8.6, కాకుమాను 3.6 మిల్లీ మీటర్ల వర్షపాతం నమోదైంది.

అత్తోటలో దోపిడీకి విఫలయత్నం

వివరాలు నమోదు చేసున్న ఎస్సై కోటేశ్వరరావు

కొల్లిపర, న్యూస్‌టుడే : ఇంట్లో దోపిడీకి ప్రయత్నం చేసి విఫలమైన సంఘటన ఇది. పోలీసులు తెలిపిన వివరాల మేరకు.. మండలంలోని అత్తోటకు చెందిన యర్రు కృష్ణార్జున ఇంట్లోకి నలుగురు దొంగలు మంగళవారం అర్ధరాత్రి సమయంలో చొరబడ్డారు. కృష్ణ, అతని భార్య వీరకుమారి, ఇద్దరు పిల్లలపై దాడికి పాల్పడ్డారు. ఇంట్లోని బీరువా పగలకొట్టి అందినంత డబ్బులు, బంగారు నగలు చేతపట్టుకున్నారు. ఈ క్రమంలో గాయపడిన వీరకుమారి, పిల్లల అరుపులతో గ్రామస్థులు అప్రమత్తమయ్యారు. దోపిడీకి పాల్పడింది అత్తోట శివారు యాదవపాలేనికి చెందిన దేశబోయిన అయ్యప్ప, కార్తీక్‌గా గుర్తించారు. వీరితో పాటు మరో ఇద్దరి పాత్ర ఇందులో ఉన్నట్లు పోలీసులు తెలిపారు. దోచుకున్న బంగారు నగలు, నగదు వదిలివెళ్లారని, దొంగలు దొరకలేదని, బాధితుని ఫిర్యాదు మేరకు బుధవారం కేసు నమోదు చేసి విచారణ చేస్తున్నట్లు కొల్లిపర ఎస్సై కోటేశ్వరరావు తెలిపారు.

బ్రాయిలర్ ధరలు (కిలో కి రూ.లలో)

వెన్‌కాబ్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర - 113, రిటైల్ ధర - 140, చికెన్ విత్‌స్కిన్ - 203, చికెన్ స్కిన్‌లెస్ - 231.

కృష్ణా జిల్లాలో: వెన్‌కాబ్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర -109 రిటైల్ ధర 134 చికెన్ విత్ స్కిన్ - 197, చికెన్ స్కిన్‌లెస్ - 224.

అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ & ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర - 132, 141, 152 చికెన్ విత్ స్కిన్ - 252 చికెన్ స్కిన్‌లెస్ - 262.

నెక్ సూచించిన కోడిగుడ్లు ధర

ఈరోజు నెక్ విజయవాడ జోన్ సూచించే ప్లాస్టిక్ ట్రే ఫారం- గేటు గుడ్డు ధర 100 గుడ్లకు రూ. 585 (వాణిజ్య & పరిశ్రమల సమాచారం కోసం) ★ నెక్ విజయవాడ. ఈరోజు ఫారం కోడి ధర కిలో రూ.96/-.

91.9FM Vijayawada ఈఎఫ్ఎమ్ కార్యక్రమాలు

సోమవారం నుంచి శుక్రవారం

కార్యక్రమము	ప్రసార వేళలు
ఉషోదయం	ఉ. 5 - ఉ. 7
ఈ-మార్నింగ్స్	ఉ. 7 - ఉ. 11
నువ్వా నేనా	ఉ. 11 - మ. 2
సత్యభామ	మ. 2 - సా. 5
లైట్ తీస్కో	సా. 5 - రా. 9
సరదాగా కాసేపు	రా. 9 - రా. 12
బ్యాక్ టు బ్యాక్ సాంగ్స్	రా. 12 - తె. 5

/Eenadufm
For Advertising on Eenadu FM Contact 80080 03297

ఈనాడు దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు
Cell: 80085 10541
ఈనాడు పత్రిక కోసం సంప్రదించండి
Cell: 80085 14589

తెనాలి

•తెనాలి •పొన్నూరు

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM

తెనాలి : 80085 73125 పొన్నూరు : 80085 73144

? తెనాలిలోని రెండు గేట్ల నడుమ పరిమిడొంక రోడ్డు, నందుల పేట పబ్లిక్ స్కూల్ రోడ్డులో వీధి దీపాలు వెలగడం లేదు. - **స్థానికులు** ✔ సత్వరం మరమ్మతులు చేయిస్తాం. - **రామ అప్పలనాయుడు, మున్సిపల్ కమిషనర్** ? పొన్నూరు పరిధిలోని నిడుబ్రోలులో రహదారిపై గొయ్యి పడింది. - **ఎస్.రాంబాబు, నిడుబ్రోలు** ✔ మరమ్మతులు చేసే విధంగా చర్యలు తీసుకుంటాం. - **షేక్ హసీనా, పురపాలక సంఘం సహాయ ఇంజినీరు** ? పొన్నూరు పరిధి ముబారక్ నగర్‌లోని మురుగు కాలువలో వ్యర్థాలు పేరుకున్నాయి. - **షేక్ పర్వీన్** ✔ వ్యర్థాలను తొలగించే విధంగా చర్యలు తీసుకుంటాం. - **శ్రీనివాసులు, ప్రజారోగ్యశాఖాధికారి**

స్పందనకు వందనం

తెనాలి మండలంలోని పెదరావూరు పశువుల వైద్యశాల రోడ్డులో వీధి దీపాలు వెలగడం లేదని స్థానికులు ఈ నెల 5న 'ఈనాడు' మేమున్నాం...మీకు తోడుగా ద్వారా అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. స్పందించిన పంచాయతీ సిబ్బంది దీపాలకు మరమ్మతులు చేయించారు. **- న్యూస్‌టుడే, తెనాలి టౌన్**

★ 'మేమున్నాం...మీకు తోడుగా' శీర్షికన 'ఈనాడు'లో ప్రచురితమైన కథనానికి అధికారులు స్పందించారు. పట్టణ పరిధిలోని పాత పొన్నూరు శివారులో పేరుకుపోయిన చెత్తను పారిశుద్ధ్య కార్మికులతో తొలగించి సమస్య పరిష్కరించారు.

★ వెంకటేశ్వర నగర్ శివారులో పాడైపోయిన నాలుగు వీధి దీపాలను బాగు చేయించారు. **- న్యూస్‌టుడే, పొన్నూరు**

బాధ్యతల స్వీకరణ

పొన్నూరు మెప్మా విభాగం సీఎంఎంగా **సజ్జ వెంకట శివ నాగేశ్వరమ్మ** బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఆమె పల్నాడు జిల్లా మాచర్ల సీఎంఎంగా విధులు నిర్వహిస్తూ బదిలీపై ఇక్కడికి వచ్చారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ ఎం. రమేష్ బాబును మర్యాద పూర్వకంగా కలిసి మాట్లాడారు. పొదుపు సంఘాల బలోపేతానికి తన వంతు కృషి చేస్తానని తెలిపారు. **- న్యూస్‌టుడే, పొన్నూరు**

క్రీడాకారుల ఎంపిక

తెనాలి టౌన్: వెయిట్ లిఫ్టింగ్ సబ్ జూనియర్, జూనియర్, సీనియర్ రాష్ట్ర స్థాయి పోటీలకు క్రీడాకారుల ఎంపిక 8న తెనాలిలో నిర్వహించనున్నామని ఉమ్మడి గుంటూరు జిల్లా వెయిట్ లిఫ్టింగ్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి మల్లికార్జునరావు తెలిపారు. చెంచుపేటలోని క్రీడా మైదానంలో ప్రారంభమయ్యే ఎంపికలకు ఆసక్తి ఉన్న క్రీడాకారులు తమ ధ్రువపత్రాలతో హాజరుకావాలని సూచించారు.

రూర్బన్‌గా రూపాంతరం.. సేవలు సులభం

కొల్లిపర, న్యూస్‌టుడే

పంచాయతీలకు పట్టణీకరణ సేవలు అందుబాటులోకి రానున్నాయి. ఇందులో భాగంగా తెనాలి నియోజకవర్గంలోని కొల్లిపర, కొలకలూరు మేజరు పంచాయతీలు రూర్బన్‌గా రూపాంతరం చెందాయి. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక పంచాయతీరాజ్ వ్యవస్థలో కీలక మార్పు చోటు చేసుకుంది. నూతన వనరులు, యంత్రాంగంతో మరింత సేవందించేందుకు కార్యాచరణ సిద్ధమైంది. ఈ నేపథ్యంలో వీటికి పంచాయతీ డెవలప్‌మెంట్ అధికారుల నియామకం జరుగుతోంది. పారిశుద్ధ్యం, తాగునీరు, ప్రణాళిక (గృహ, వ్యాపార సంస్థల నిర్మాణాల) విభాగం, వీధి దీపాలు, ఆదాయ వ్యయాలు (రెవెన్యూ) విభాగాలకు ప్రత్యేక అధికారులు, అదనపు సేవలు గ్రామీణ ప్రజలకు చేరువ కానున్నాయి.

మార్పు ఇలా.. : కొల్లిపర మండల పరిధిలో 20 గ్రామ పంచాయతీలు ఉన్నాయి. ఇప్పటి వరకు మైనర్ పంచాయతీగా కొనసాగిన తూములూరు మేజరు పంచాయతీ అయ్యింది. వల్లభాపురం, మున్నంగి, అత్తోట, తూములూరు గ్రేడ్- 1, దావులూరు, చక్రాయపాలెం గ్రేడ్- 2, మరో 13 పంచాయతీలు గ్రేడ్-3లో కొనసాగుతాయి. తెనాలి రూరల్ పరిధిలో 18 పంచాయతీలు ఉండగా కొలకలూరు రూర్బన్ పంచాయతీగా మారింది. అంగలకుదురు, జంగడిగుంటపాలెం, కటెవరం, నందివెలుగు, పెదరావూరు, సోమసుందరపాలెం, తేలప్రోలు గ్రేడ్- 1, మల్లెపాడు, సంగంజాగర్లమూడి గ్రేడ్- 2 పంచాయతీలుగా మారాయి.

ప్రభుత్వం జీవోను అనుసరించి..

ప్రభుత్వ జీవోను అనుసరించి నూతన విధానం అమలు కానుంది. కార్యాచరణపై సమగ్ర సమాచారం రావాల్సి ఉంది. సిబ్బంది నియామకం ప్రక్రియ కొనసాగుతోంది.

- వి.విజయలక్ష్మి, కొల్లిపర ఎంపీడీవో

ముగిసిన హ్యాండ్‌బాల్ పోటీలు

తెనాలి టౌన్, న్యూస్‌టుడే : స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో తెనాలిలోని క్రీడా మైదానంలో ఈ నెల 3 నుంచి జరుగుతున్న రాష్ట్ర స్థాయి హ్యాండ్‌బాల్ పోటీలు బుధవారం ముగిశాయి. సత్తా చాటిన జిల్లా జట్టుతో పాటు ఇతర జట్లను నిర్వాహక ప్రతినిధులు అభినందించారు.

తెనాలి మార్కెట్ యార్డులో..

నిమ్మకాయల ధరలు రూ.. (క్వింటా)



అత్యధికం : 1000
అత్యల్పం : 600
సగటు : 800

– న్యూస్‌టుడే, తెనాలి టౌన్

మున్సిపల్ కార్యాలయం మార్పు

ఛాంబర్లో ఛైర్‌పర్సన్ రాధిక, కమిషనర్ రామ అప్పలనాయుడు

తెనాలి (కొత్తపేట), న్యూస్‌టుడే : మహాత్మా గాంధీ మున్సిపల్ మార్కెట్ కాంప్లెక్స్‌లోకి మార్పు చేసిన మున్సిపల్ కార్యాలయంలో బుధవారం ఛైర్‌పర్సన్ తాడిబోయిన రాధిక, కమిషనర్ రామ అప్పలనాయుడు ప్రత్యేక పూజలు చేశారు. ఇక్కడి నుంచే పుర ప్రజలకు సేవలందించనున్నట్లు తెలిపారు.

స్వదేశీ వస్తువులను ప్రోత్సహిద్దాం

తెనాలి టౌన్, న్యూస్‌టుడే : మన దేశంలో తయారైన వస్తువులను ప్రోత్సహిద్దామంటూ భాజపా నాయకులు అన్నారు. పార్టీ పిలుపు మేరకు శక్తి కేంద్ర కార్యక్రమాన్ని పట్టణ పరిధి చినరావూరులో బుధవారం నిర్వహించి కరపత్రాలను ఆవిష్కరించారు.

'జగన్ వేషాలు ప్రజలు నమ్మరు'

తెనాలి టౌన్, న్యూస్‌టుడే : పర్యటనల పేరిట జగన్ వేస్తున్న వేషాలను ప్రజలు నమ్మరని, వైకాపా పాలనలో రైతుల పట్ల ఆయన వ్యవహార శైలి ఎలా సాగిందో? అందరికీ తెలుసని ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్రప్రసాద్ పేర్కొన్నారు. తెనాలిలోని తెదేపా కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కూటమి ప్రభుత్వం రైతులను అన్ని విధాలుగా ఆదుకుంటుందని స్పష్టం చేశారు. అనంతరం 13 మంది లబ్ధిదారులకు రూ.8.41 లక్షల విలువైన ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను అందించారు. పార్టీ నాయకులు పాల్గొన్నారు.

లబ్ధిదారుకు చెక్కు అందిస్తున్న ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్రప్రసాద్

ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్ల పరిశీలన

పెదకాకాని శంకర కంటి ఆసుపత్రిలో నిర్మించిన అదనపు భవన సముదాయాన్ని సీఎం చంద్రబాబు నాయుడు ఈ నెల 9న ప్రారంభించనున్నారు. ఈ నేపథ్యంలో కలెక్టర్ తమీమ్ అన్సారియా, ఎస్పీ వకుల్ జిందాల్ ఆసుపత్రిలో జరుగుతున్న ఏర్పాట్లను బుధవారం పరిశీలించారు. భద్రతా ఏర్పాట్లకు సంబంధించి నిర్వాహకులకు పలు సూచనలు చేశారు. పెదకాకాని తహసీల్దార్ కృష్ణకాంత్, సీఐ నారాయణ స్వామి తదితరులు పాల్గొన్నారు. **- న్యూస్‌టుడే, పెదకాకాని**

అలరించిన సంగీత విభావరి

తెనాలి(కొత్తపేట), న్యూస్‌టుడే : తెనాలి కల్చరల్ ఫిలిం సొసైటీ ఆధ్వర్యంలో సినీ సంగీత దర్శకుడు సాలూరి వాసు సారథ్యంలో బుధవారం తెనాలి రామకృష్ణ కవి కళాక్షేత్రంలో నిర్వహించిన సినీ సంగీత విభావరి ఆకట్టుకుంది. ప్రముఖ సినీ సంగీత దర్శకుడు సాలూరి రాజేశ్వరరావు జయంతి సందర్భంగా ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమానికి సొసైటీ ఛైర్మన్ రావిపాటి వీరనారాయణరావు అధ్యక్షత వహించారు. అతిథులు వాసు, నరేంద్ర రామానుజ దాస స్వామి, ప్రముఖ సినీ నేపథ్య గాయని కుమారి చాగంటి సాహితికి సాలూరి రాజేశ్వరరావు స్మారక అవార్డును అందించారు. అలాగే ఆమెకు గాన కోకిల బిరుదును ప్రదానం చేశారు. సొసైటీ కార్యదర్శి బొల్లిముంత కృష్ణ, కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

కుమారి సాహితికి రాజేశ్వరరావు స్మారక అవార్డును ఇస్తున్న అతిథులు

సేవలతో పేదలకు భరోసా

వెనిగండ్ల(పెదకాకాని), న్యూస్‌టుడే : కౌండిన్య ఐఏఎస్ అకాడమి చేస్తున్న సేవలు పేద విద్యార్థులకు భరోసా ఇస్తున్నాయని జన చైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షుడు వల్లంరెడ్డి లక్ష్మణరెడ్డి కొనియాడారు. వైద్య రంగంలో సేవలు అందిస్తున్న డాక్టర్ టి. సేవకుమార్‌తో పాటు పలు రంగాల్లో పేదలకు అండగా నిలుస్తున్న వారిని కౌండిన్య ఐఏఎస్ అకాడమిలో బుధవారం ఏర్పాటు చేసిన సన్మాన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. అకాడమి వ్యవస్థాపకుడు డాక్టర్ ఈవీ నారాయణరావు సభకు అధ్యక్షత వహించారు.

మాట్లాడుతున్న నారాయణరావు, పక్కన లక్ష్మణరెడ్డి

విద్యార్థులకు నైపుణ్యాలపై శిక్షణ

ఏఎన్‌యూ, న్యూస్‌టుడే : ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలోని ఎంబీఏ విద్యార్థులకు బుధవారం నైపుణ్యాలపై శిక్షణ ఇచ్చారు. హైదరాబాద్‌కు చెందిన కనెక్టెక్ ప్రతినిధులు రమణ, మోహనకృష్ణ పలు అంశాలను వారికి తెలిపారు. ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపల్ ఆచార్య సురేష్ కుమార్, అధ్యాపకులు అంజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ప్రసంగిస్తున్న ఆచార్య సురేష్ కుమార్

నిబంధనల మేరకు పోలింగ్ కేంద్రాల మార్పు

పొన్నూరు, న్యూస్‌టుడే : ఎన్నికల కమిషన్ నిబంధనల మేరకు పోలింగ్ కేంద్రాల మార్పును నిర్వహిస్తామని డీఆర్‌డీఏ పీడీ విజయలక్ష్మి పేర్కొన్నారు. మండల పరిధి వెల్లలూరులోని పోలింగ్ కేంద్రాన్ని ఆమె బుధవారం పరిశీలించి మాట్లాడారు. కొందరు పోలింగ్ కేంద్రాన్ని జడ్పీ ఉన్నత పాఠశాలలో కొనసాగించాలని రెవెన్యూ అధికారులకు ఫిర్యాదు చేశారని, ఈ మేరకు క్షేత్ర స్థాయిలో విచారణ చేసి నివేదికను ఉన్నతాధికారులకు పంపుతామన్నారు. తహసీల్దారు మహమ్మద్ జియావుల్ హక్, రెవెన్యూ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

పోలింగ్ కేంద్రాన్ని పరిశీలిస్తున్న విజయలక్ష్మి

రాజకీయాలకు అతీతంగా అభివృద్ధి పనులు

మాట్లాడుతున్న ఎంపీపీ భీమవరపు పద్మావతి

కొల్లిపర, న్యూస్‌టుడే : రాజకీయాలకు అతీతంగా అభివృద్ధి పనుల్లో భాగస్వామ్యులు కావాలని ఎంపీపీ భీమవరపు పద్మావతి సంజీవరెడ్డి అన్నారు. కొల్లిపర మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం నిర్వహించిన సర్వసభ్య సమావేశంలో ఆమె మాట్లాడారు. ఎంపీడీవో వి. విజయలక్ష్మి, తహసీల్దార్ సిద్ధార్థ, ఎంపీటీసీ సభ్యులు, సర్పంచులు పాల్గొన్నారు.

కొల్లిపర, న్యూస్‌టుడే : మొంథా తుపానులో అందించిన ఉత్తమ సేవలకు సీఎం చంద్రబాబు నుంచి ప్రశంసా పత్రం అందుకున్న ఉద్యాన శాఖ గ్రామ సహాయకురాలు వి. శిరీషను ఎంపీడీవో వి. విజయలక్ష్మి అభినందించారు. మండల పరిషత్ కార్యాలయంలో డెమోక్రటిక్ ఏపీజీఎస్‌డబ్ల్యూ ఎస్ ఎంప్లాయిస్ సంఘం నేతృత్వంలో జరిగిన కార్యక్రమంలో ఆమె మాట్లాడారు.

ఇట్లా ఉంటే నడిచేది ఎలా...?

మండల పరిధి నారాకోడూరులోని కొత్త ఎస్సీ కాలనీలో డ్రెయిన్లు, అంతర్గత రోడ్లు లేక స్థానికులు ఇబ్బందులు పడుతున్నారు. వాన కురిసిన ప్రతిసారి వర్షపు నీరు మురుగు ఏకమై రోజుల తరబడి రహదారులపైనే ఉంటున్నాయి. దీంతో ఆ మురుగులోనే రాకపోకలు సాగించాల్సి వస్తోందని ఆ ప్రాంతవాసులు వాపోతున్నారు. సమస్యను ప్రజాప్రతినిధులు, అధికారుల దృష్టికి తీసుకెళ్లినా పరిష్కరించడం లేదని ఆవేదన చెందుతున్నారు. **- న్యూస్‌టుడే, చేబ్రోలు**

నయనానందకరం.. కార్తిక దీపోత్సవం

పెదకాకాని: జ్వాలా తోరణం వెలిగిస్తూ..

పొన్నూరులోని శివాలయంలో..

వడ్లమూడి క్వారీ బాల కోటేశ్వరాలయం వద్ద..

కార్తిక పౌర్ణమి సందర్భంగా తెనాలి, పొన్నూరు నియోజకవర్గాల్లోని పలు ఆలయాలు భక్తులతో బుధవారం కిటకిటలాడాయి. మహిళా భక్తులు కార్తిక దీపాలు వెలిగించారు. **- న్యూస్‌టుడే, బృందం**

పెదకాకాని మల్లేశ్వర స్వామి

కొల్లిపర: అర్ధనారీశ్వరునిగా..

తెనాలి కాళీమాత ఆలయం వద్ద దీపాలు

తెనాలి మారీసుపేటలో..

ఘనంగా నాగారపమ్మ తల్లి తిరునాళ్ల

పొన్నూరు, న్యూస్‌టుడే : బ్రాహ్మణ కోడూరులోని నాగారపమ్మ తల్లి తిరునాళ్ల బుధవారం రాత్రి ఘనంగా నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు. విద్యుత్తు ప్రభలు ఆకట్టుకున్నాయి.

ప్రత్యేక అలంకరణలో అమ్మవారు

పబ్లిక్ నోటీసు

నా క్లయింట్ అయిన కాసరనేని ప్రతాప్ కుమార్, తండ్రి బుచ్చి రామయ్య రేవేంద్రపాడు గ్రామం, దుగ్గిరాల మండలం, 16-09-2025 తేదీన జనరల్ పవర్ ఆఫ్ అటార్నీని, పచ్చలచైతన్య, తండ్రి పున్నారావు, ఉప్పలపాడు, పెదకాకాని మండలం, పేరిట మార్కాపురంలో S.No.1308/e య.0.63 సెంట్లుఏ మేనేజ్ చేయుటకు ఇచ్చియున్నారు. సదరు జనరల్ ఏ పవర్ ఆఫ్ అటార్నీని రద్దు పరచి యున్నారు. రద్దు దస్తావేజు వగైరాల, పరిహారముల నిమిత్తము W.P.No. 29527/2025, A.P.లో దాఖలు చేయుట జరిగినది. సదరు భూమికి సంబంధించి అన్యాక్రాంతములు చెల్లవు.

కంచర్ల వసంతకుమార్, న్యాయవాది గుంటూరు. సెల్. 9246483666

నూరు శాతం ఆధార్ నమోదు లక్ష్యం

అధికారులతో చర్చిస్తున్న కృష్ణ

కొల్లిపర, న్యూస్‌టుడే : అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలులో గ్రామ సచివాలయాల పాత్రపై డిప్యూటీ సీఈవో చొప్పర కృష్ణ క్షేత్ర స్థాయి అధికారులతో సమీక్షించారు. బుధవారం కొల్లిపరలోని పాఠశాలల్లో జరుగుతున్న ఆధార్ నమోదు పనితీరును పరిశీలించిన అనంతరం మండల పరిషత్ కార్యాలయంలోని సిబ్బందితో ఆయన సమావేశమయ్యారు. తెనాలి డివిజన్ అధికారి కె. శ్రీదేవి, కోఆర్డినేటర్ మోహనరెడ్డి ఎంపీడీవో వి. విజయలక్ష్మి, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

క్రైం కార్నర్

కారు ఢీకొని వృద్ధుడి మృతి

తెనాలి టౌన్, న్యూస్‌టుడే : తెనాలి మండలంలోని కొలకలూరులో బుధవారం సాయంత్రం సైకిల్‌పై పయనిస్తున్న అదే గ్రామానికి చెందిన వృద్ధుడు(70)ను కారు ఢీకొనగా ఆయన మృతి చెందారు. ఆ కారు గుంటూరుకు చెందినదిగా భావిస్తున్నారు. కాగా ఈ విషయంపై ఇంకా ఫిర్యాదు అందలేదని గ్రామీణ పోలీసులు తెలిపారు.

తెనాలి టౌన్, న్యూస్‌టుడే : మండలంలోని ఓ గ్రామంలో బుధవారం విషాదం నెలకొంది. గ్రామీణ పోలీసులు తెలిపిన వివరాల మేరకు.. గ్రామానికి చెందిన యువతి(20) ఉరేసుకుని మృతి చెందిందని పోలీసులకు సమాచారం వచ్చింది. కానీ కుటుంబ సభ్యులు ఆరోగ్య సమస్య(గ్యాస్) వల్ల చనిపోయిందని వారికి తెలిపారు. గంటల వ్యవధిలో అదే గ్రామానికి చెందిన యువకుడు(22) కొమ్మమూరు కెనాల్‌లో దూకి గల్లంతయ్యాడు. ఒకే సామాజిక వర్గానికి చెందిన యువతీ, యువకుడు కలిసి చదువుకున్నారని, ప్రేమ నేపథ్యంగా జరిగిన స్పర్థల వల్లే ఈ ఘటనలు జరిగాయని ప్రచారం జరిగింది. అదేమి లేదని రెండు వేర్వేరు ఘటనలని కుటుంబ సభ్యులు చెబుతున్నారు. ఫిర్యాదులు ఇంకా అందలేదని, తమకు అందిన సమాచారాలపై విచారణ చేస్తున్నామని పోలీసులు వివరించారు.

తెనాలి టౌన్: తెనాలి రైల్వేస్టేషన్‌లోని ఒకటో నంబరు ప్లాట్‌ఫాంపై గుర్తు తెలియని వ్యక్తి(40) మృతి చెంది ఉన్నారని రైల్వే పోలీసులు బుధవారం తెలిపారు. మృతుని ఛాతిపై ఒక వైపు బుజ్జి అని, మరో వైపు ప్రేమ గుర్తులో ఆర్‌బీ అక్షరాలు ఉన్నాయని చెప్పారు. మృతదేహాన్ని వైద్యశాలకు తరలించి దర్యాప్తు చేస్తున్నామన్నారు.

రౌడీషీటర్ల ఇళ్లకు వెళ్లి కౌన్సెలింగ్

తెనాలి టౌన్, న్యూస్‌టుడే : తెనాలి త్రీ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని పలువురు రౌడీషీటర్ల ఇళ్లకు బుధవారం వెళ్లిన సీఐ సాంబశివరావు వారికి కౌన్సెలింగ్ ఇచ్చారు. ప్రవర్తనపై కుటుంబ సభ్యులు, స్థానికులతో ఆరా తీశారు. హడావుడి చేస్తే సమాచారం ఇవ్వాలని కోరారు.

తెనాలి టౌన్, న్యూస్‌టుడే : తెనాలి రైల్వేస్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్న కానిస్టేబుల్‌కు ఒక యువకుడు అనుమానాస్పదంగా కనిపించడంతో అతడిని నిలిపి ప్రశ్నించారు. దాంతో అతను తన దగ్గర ఉన్న బ్యాగును పడేసి పారిపోయాడు. ఆ సంచిలో రెండు చరవాణులు ఉన్నాయి. పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

తెనాలి టౌన్, న్యూస్‌టుడే : అల్లుడు నవీన్, అతని మిత్రుడు జీవన్ తన వద్ద ఉన్న 30 గ్రాముల బంగారాన్ని తాకట్టు పెట్టి డబ్బులు తెస్తామని చెప్పి తీసుకెళ్లి నగదు ఇవ్వలేదని స్థానిక జయప్రకాష్‌నగర్‌కు చెందిన పద్మావతి(60) ఫిర్యాదు చేసినట్లు రెండో పట్టణ పోలీసులు బుధవారం తెలిపారు. అదే విధంగా కుటుంబ స్నేహితుడైన శ్రీనివాసరావు ద్విచక్ర వాహనం తీసుకెళ్లి తీసుకురాలేదని ఫిర్యాదులో పేర్కొన్నారు.

(c) eenadu

మంగళగిరి

• మంగళగిరి • తాడికొండ • ప్రత్తిపాడు

స్విమ్మింగ్ పోటీల్లో బంగారు పతకం

భవ్యశ్రీని అభినందిస్తున్న చిల్లపల్లి శ్రీనివాసరావు తదితరులు

తాడేపల్లి, మంగళగిరి, న్యూస్‌టుడే: చిన్నతనం నుంచే క్రీడలపై విద్యార్థుల్లో ఆసక్తిని పెంపొందించాలని ఏపీఎంఎస్ఐడీసీ ఛైర్మన్ చిల్లపల్లి శ్రీనివాసరావు అన్నారు. ఏపీ రాష్ట్ర క్రీడల సమాఖ్య నిర్వహించిన అండర్ -17 అంతర్ జిల్లాల ఈత పోటీల్లో ప్రతిభ చాటిన పెదవడ్లపూడి ఉన్నత పాఠశాల విద్యార్థిని బట్టు భవ్యశ్రీని ఆయన బుధవారం సత్కరించారు. పాఠశాల ఆవరణలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో స్కూల్ డైరెక్టర్ ఉమామహేశ్వరరావు, ప్రిన్సిపల్ ఇందిరాదేవి, దుగ్గిరాల ఎంఈవో శ్రీనివాసరావు పాల్గొన్నారు. వచ్చే నెలలో దిల్లీలో జరిగే జాతీయ స్థాయి పోటీల్లో బాలిక ప్రాతినిధ్యం వహిస్తుందని కోచ్ నాగేశ్వరరావు తెలిపారు.

ట్రంప్ సుంకాలను వ్యతిరేకించండి

మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్సీ లక్ష్మణరావు

తాడేపల్లి, మంగళగిరి, న్యూస్‌టుడే: అమెరికా అధ్యక్షుడు ట్రంప్ భారత్‌పై మోపిన సుంకాలను వ్యతిరేకించాలని మాజీ ఎమ్మెల్సీ కేఎస్ లక్ష్మణరావు పిలుపునిచ్చారు. కాజలో సీపీఎం నాయకులు సింహాద్రి మహేశ్వరరెడ్డి వర్ధంతి కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. తొలుత నాయకులంతా నివాళులర్పించారు. సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఈమని అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్తు సరఫరాకు అంతరాయం నేడు

తాడేపల్లి, న్యూస్‌టుడే: ఉండవల్లి కరకట్ట, కొండవీటివాగు నుంచి ప్రకృతి ఆశ్రమం వరకు గురువారం ఉదయం 10 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు విద్యుత్తు సరఫరా ఉండదని ఆ శాఖ డీఈఈ సురేష్‌బాబు బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. విద్యుత్ తీగలకు అడ్డుగా ఉన్న చెట్ల కొమ్మలు తొలగించే క్రమంలో సరఫరా నిలిపివేస్తున్నట్లు పేర్కొన్నారు.

తాడేపల్లి, న్యూస్‌టుడే: నవులూరు ప్రాంతంలోని గోలివారితోట, పశువైద్యశాల రోడ్డు, ఆర్టీవో కార్యాలయ ప్రాంతం, బాపనయ్యనగర్ ప్రాంతం, ఈఎస్ఆర్ గార్డెన్, టిడ్కో గృహసముదాయంలో బుధవారం ఉదయం ఎనిమిది గంటల నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగుతుందని ఆ శాఖ డీఈఈ సురేష్‌బాబు బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు.

ధాన్యం కొనుగోలు ప్రక్రియపై శిక్షణ

తాడేపల్లి, మంగళగిరి, న్యూస్‌టుడే: మంగళగిరి వ్యవసాయ సబ్ డివిజన్ పరిధిలోని ఆరు మండలాల వ్యవసాయ సిబ్బందికి ధాన్యం కొనుగోలుకు సంబంధించి బుధవారం శిక్షణ తరగతి నిర్వహించారు. మంగళగిరి యార్డులో జరిగిన ఈ కార్యక్రమంలో జీడీసీఎంఎస్ బీఎం హరిగోపాల్, పౌరసరఫరాల శాఖ డీఎం తులసి, డీఎస్‌వో కోమలి పద్మ, ఏవో శైలజరాణి పాల్గొని పలు అంశాలను వివరించారు.

ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంక్
(ప్రభుత్వ రంగ షెడ్యూల్డ్ బ్యాంక్)
కాకుమాను బ్రాంచి, కాకుమాను గ్రామం & మండలం, గుంటూరు జిల్లా, ఎ.పి.-522112,
ఫోన్: 9390478367, ఇ-మెయిల్ : bm0067@apgb.bank.in

స్వాధీనత ప్రకటన
{సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూలు 8(1)} (స్థిరాస్తి కొరకు)

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 ప్రకారం **ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంక్ (పూర్వం చైతన్య గోదావరి గ్రామీణ బ్యాంకు), కాకుమాను బ్రాంచ్** యొక్క అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారు సదరు చట్టంలోని సెక్షన్ 13(2)కు అనుబంధమైన సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 నందలి రూలు 3 ప్రకారం సంక్రమించిన అధికారాలను వినియోగిస్తూ **ఋణగ్రహీత/లు : తలసిల అన్నపూర్ణ, భర్త: శ్రీమన్నారాయణ,** డి.నెం.6-171, కొండపాటూరు, గుంటూరు జిల్లా-522112, **సహ-పూచీదారు/హామీదారు: రావి హనుమంతరావు, తండ్రి: అంకమ్మ,** డి.నెం.6-61, గరికపాడు, గుంటూరు జిల్లా-522112, **తనఖాదారు : తలసిల అన్నపూర్ణ, భర్త: శ్రీమన్నారాయణ,** డి.నెం.6-171, కొండపాటూరు, గుంటూరు జిల్లా-522112, వారికి నోటీసులో తెలిపిన ప్రకారం చెల్లించవలసిన బకాయిసొమ్ము **రూ.9,22,510.70 పై॥ (అక్షరాల తొమ్మిది లక్షల ఇరవై రెండు వేల ఐదు వందల పది రూపాయలు మరియు డెబ్బై పైసలు మాత్రమే)** నోటీసు అందిన 60 రోజులలోగా చెల్లించవలసినదిగా **ది.20-08-2025 న డిమాండు నోటీసు జారీ చేయడమైనది.**
బకాయిసొమ్ము చెల్లించడంలో ఋణగ్రహీత విఫలమైనందున సదరు చట్టంలోని సెక్షన్ 13(4)తో అనుబంధమైన సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 నందలి రూలు 8 ప్రకారం సంక్రమించిన అధికారాలను వినియోగిస్తూ దిగువ సంతకందారు దిగువన పేర్కొన్న ఆస్తిని **ది.05-11-2025న స్వాధీనత తీసుకోవడమైనదని** ఋణగ్రహీతకు, హామీదారుకు మరియు సాధారణ ప్రజానీకానికి ఇందుమూలముగా నోటీసు ఇచ్చి తెలియజేయడమైనది.
సదరు ఆస్తికి సంబంధించి ఎటువంటి లావాదేవీలు జరుపరాదనీ, ఎటువంటి లావాదేవీలైనా **రూ.9,22,510.70 పై॥ (అక్షరాల తొమ్మిది లక్షల ఇరవై రెండు వేల ఐదు వందల పది రూపాయలు మరియు డెబ్బై పైసలు మాత్రమే)** మరియు తదుపరి జమకూడు వడ్డీ మరియు ఇతర ఖర్చులు **తేది.11-07-2025** నుండి **ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంక్(పూర్వం చైతన్య గోదావరి గ్రామీణ బ్యాంకు), కాకుమాను బ్రాంచ్** వారి ఛార్జికి లోబడి ఉంటాయని ఇందుమూలముగా ముఖ్యముగా ఋణగ్రహీతలు మరియు సాధారణ ప్రజానీకాన్ని హెచ్చరించడమైనది.
సదరు చట్టంలో సెక్షన్ 13 యొక్క సబ్ సెక్షన్ (8) ప్రకారం ఋణగ్రహీత తనఖా ఆస్తులను గడువులోపల విడిపించుకొనుటకు గాను దృష్టిసారించవలసి ఉన్నది.

స్థిరాస్తి వివరములు :
ఆస్తి వివరములు : కొండపాటూరు సర్వే నెం.296 నందలి **శ్రీ తలసిల అన్నపూర్ణ** పేరుతోగల 290 చ॥గ॥ల విస్తీర్ణములోని ఆర్‌సిసి రూఫ్డ్ రెసిడెన్షియల్ గ్రౌండ్ ఫ్లోర్ గల భవనమునకు సంబంధించిన యావదాస్తి. **దీనికి హద్దులు: తూర్పు:** పంచాయతి బజార్, **దక్షిణం:** పాతూరి రఘుబాబు; **పడమర:** పంచాయతి బజార్, **ఉత్తరం:** గుంటుపల్లి అప్పారావు.

తేది : 05-11-2025 సం/- చీఫ్ మేనేజర్ & అధీకృత అధికారి,
స్థలము : కాకుమాను ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంక్, కాకుమాను బ్రాంచ్.

తాడికొండ.. సమస్యలే నిండా..

కొద్దిపాటి వర్షానికే రోడ్లు, కాలనీలు జలమయం ★ ఏళ్లుగా జనం అవస్థలు

నియోజకవర్గం	: తాడికొండ
వార్డులు	: 18
ఇళ్లు	: 5,034
జనాభా	: 18,400

వర్షం కురిసినప్పుడు తాడికొండ- కంతేరు రోడ్డు దుస్థితి

తాడికొండ, న్యూస్‌టుడే: తాడికొండ.. నియోజకవర్గానికే కాదు సమస్యలకూ కేంద్రంగానే ఉంది. వానొస్తే వీధులన్నీ జలమయమవుతూ జనం కష్టాలు పడుతున్నారు. ఏళ్లుగా ఈ పరిస్థితి కొనసాగుతూనే ఉన్నా పరిష్కారానికి నోచుకోవడం లేదు. కంతేరు రహదారి, జెండా చెట్టు సెంటర్, ముస్లిం కాలనీల వద్ద రోడ్లు కొద్దిపాటి వర్షానికే నీట మునుగుతున్నాయి. వర్షపు నీటిలో ప్రయాణిస్తూ వాహన చోదకులు ఇబ్బంది పడుతున్నారు.

అస్తవ్యస్తంగా డ్రెయిన్లు.. డ్రెయిన్ల నిర్వహణ సరిగా లేకపోవడమే ముంపునకు ప్రధాన కారణం. రహదారుల వెంట ఉన్న మురుగు కాలువల్లోని వ్యర్థాలను తీసి.. వాటిని డంపింగ్ యార్డుకు తరలించడంలో జాప్యం జరుగుతోంది. ఈ లోగా వాహనాలు తిరగడం, వర్షాలు కురవడంతో మళ్లీ వ్యర్థాలన్నీ డ్రెయిన్లలోకే చేరుతున్నాయి. దీనికి తోడు పలుచోట్ల కాలువల్లో విద్యుత్తు స్తంభాలు ఉన్నాయి. ఇవి మురుగు ప్రవాహానికి అడ్డంకిగా మారాయి.

★ శివారులోని జగనన్న కాలనీ, ముస్లిం కాలనీ, చెంచుకాలనీలు చెరువులను తలపిస్తున్నాయి. వర్షం పడితే కాలనీల్లో అంతర్గత రోడ్లు మొత్తం జలమయం అవుతున్నాయి. దీనికి తోడు గుంతలు, బురదలో ప్రజలు నరకయాతన అనుభవిస్తున్నారు. 40 ఏళ్ల తరబడి ప్రభుత్వాలు మారుతున్నాయి గానీ కాలనీల్లో మాత్రం అరకొరగా పనులు చేసి వదిలేస్తున్నారని ప్రజలు ఆవేదన చెందుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి మురుగు కాలువల్లో పూడిక తీసి సీసీ డ్రెయిన్లు నిర్మించాలని కోరుతున్నారు. దీనిపై ఈవోపీఆర్డీ రమణ మాట్లాడుతూ కాలనీలో అంతర్గత రహదారుల అభివృద్ధికి, డ్రెయిన్ల నిర్మాణానికి ప్రతిపాదనలు పంపామని, నిధులు మంజూరుకాగానే ప్రాధాన్య క్రమంలో పనులు చేపడతామని చెప్పారు.

కలెక్టర్లు చెప్పినా కదలిక లేదు..

తాడికొండ అడ్డరోడ్డుకు సమీపంలోని గురుకుల పాఠశాల ప్రధాన గేటు వద్ద ప్రధాన పంట కాలువపై ఓ వంతెన ఉంది. పాఠశాలకు వెళ్లేందుకు ఇది ఒక్కటే దారి. వర్షాలకు వంతెన నీట మునిగి రాకపోకలు నిలిచిపోతున్నాయి. ఆవరణ సైతం ముంపునకు గురై దోమలు, దుర్వాసనతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఇక్కడి వంతెన ఎత్తు పెంచాలని గతంలో కలెక్టర్లుగా పనిచేసిన ఎం.వేణుగోపాలరెడ్డి, నాగలక్ష్మిలు అధికారులను ఆదేశించినా ఇంతవరకు పట్టించుకున్న పాపాన పోలేదు. తల్లిదండ్రులు తమ పిల్లలను కలిసేందుకు ప్రతి వారం పాఠశాల గేటు ముందే వేచి ఉంటారు. వర్షాలు కురిసినప్పుడు తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని వారు చెబుతున్నారు. సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు చొరవ చూపి తగు చర్యలు తీసుకోవాలని వారు కోరుతున్నారు.

రైతులకు నష్ట పరిహారం ఇవ్వాలి

సమావేశంలో మాట్లాడుతున్న రామారావు

పెదనందిపాడు, న్యూస్‌టుడే: తుపాను కారణంగా పంటలు నష్టపోయిన రైతులకు వెంటనే నష్టపరిహారం ఇవ్వాలని లేకపోతే ఆందోళన తప్పదని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు పి. రామారావు అన్నారు. స్థానిక తేళ్ల నారాయణ విజ్ఞాన కేంద్రంలో బుధవారం జరిగిన సీపీఎం మండల కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. 33 శాతం పంట దెబ్బతింటేనే నష్టపరిహారం ఇస్తామనడం సబబు కాదన్నారు. సీపీఎం మండల కార్యదర్శి రమేష్ మాట్లాడుతూ కౌలురైతులకు అన్నదాత సుఖీభవ కింద రూ. 20వేలు ఇవ్వాలని పంటల నష్టపరిహారం కూడా వారికే ఇవ్వాలన్నారు. రైతు సంఘం నాయకులు రాజేంద్ర, వెంకటేశ్వర్లు, భువనేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

యూరియా పంపిణీలో వివాదంపై ఆరా

వింజనంపాడు(వట్టిచెరుకూరు), న్యూస్‌టుడే: వింజనంపాడులో గుంటూరు ఏడీఏ మోహన్‌రావు బుధవారం పర్యటించారు. మంగళవారం ఓ వ్యక్తి వాగ్వాదానికి దిగి కంప్యూటర్లను ధ్వంసం చేయడంతో పంపిణీ నిలిచిపోయింది. ఈ నేపథ్యంలో గ్రామాన్ని సందర్శించిన ఏడీఏ..యూరియా నిల్వలను రైతులందరికీ సక్రమంగా పంపిణీ చేయాలని ఏవో సునీతకు సూచించారు. అవసరమైతే పోలీసుల సహకారం తీసుకోవాలన్నారు. ఈ గొడవ ఘటనపై పలువురు గ్రామస్థులతో ఆయన మాట్లాడి వివరాలు సేకరించారు.

తుళ్లూరు-2 సీఐ, విలేకరిపై కేసులు

పట్టాభిపురం, న్యూస్‌టుడే: తుళ్లూరు-2 సీఐ, ఓ దినపత్రిక విలేకరి(ఈనాడు కాదు)పై పట్టాభిపురం ఠాణాలో కేసులు నమోదయ్యాయి. పోలీసుల కథనం ప్రకారం.. సీఐ శ్రీనివాసరావు.. తన అధికారాన్ని అడ్డుపెట్టుకుని అసభ్య పదజాలంతో దూషిస్తూ బెదిరిస్తున్నారని, ఆయన అరాచకాలను విలేకరిగా బయటపెట్టినందుకు బెదిరిస్తున్నారని, కొందరిని తన ఇంటి పైకి పంపి కారును ధ్వంసం చేయించారని విలేకరి పట్టాభిపురం పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు. అయితే సీఐ శ్రీనివాసరావు భార్య సుధ ఫిర్యాదు మేరకు పట్టాభిపురం పోలీసులు విలేకరి అరుణ్‌కుమార్‌పై కేసు నమోదు చేశారు. 2023లో రూ.2 లక్షలు డబ్బు ఇవ్వాలని అరుణ్‌కుమార్ బెదిరించాడని, ఇవ్వనందుకు తన భర్త శ్రీనివాసరావు విధులకు ఆటంకం కలిగిస్తూ.. ఇష్టం వచ్చినట్లు నిరాధార వార్తలు రాయడంతో మానసిక క్షోభకు గురవుతున్నారన్నారు. డబ్బు ఇవ్వకపోతే ఇచ్చే వరకు రాస్తానని బెదిరించాడని, కులం పేరుతో దూషించాడని ఆమె పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

బహిరంగ ప్రకటన

నాక్లయింటు గుంటూరు జిల్లా, తాడేపల్లి, ఎబిసి టవర్స్ దగ్గర, డోర్ నెం.12-455/24/1/1 నందు కార్యాలయం కలిగియుండి (PAN:ADRFS3614C) కలిగియున్న మెస్సర్స్. ఎస్కేటెక్ & హంస ప్రైమ్ వెంచర్స్ అను రిజిస్టర్ పార్టనర్‌షిప్ సంస్థ తరుపున మేనేజింగ్ పార్టనర్ వై. రతయ్యగారి కుమారుడు వాసు బాబు (ఆధార్ నెం.7810 6628 0944) గారి సంజాయిషీ పొంది యావన్మందికి ఈ బహిరంగ ప్రకటన ద్వారా తెలియజేయునది ఏమనగా:-

నాక్లయింటు దిగువ షెడ్యూలు దాఖలా అస్తులకు యజమానులు అయిన (1) మన్నే వెంకటరామయ్య గారి కుమారుడు మధుసూధనరావు, (2) మన్నే మధుసూధనరావు గారి భార్య సులోచన రాణి, (3) మన్నే మధుసూధనరావు గారి కుమారుడు మురళీకృష్ణ, (4) కంకణాల సురేష్ బాబు గారి భార్య మన్నే స్మిత 3,4 గార్ల తరుపున జి.పి.ఎ. ఏజెంటు అయిన మన్నే మధుసూధనరావు గార్ల నుండి డెవలప్మెంట్ నిమిత్తం ఒప్పందం చేసుకొని డెవలప్మెంట్ అగ్రిమెంట్ కమ్ జనరల్ పవర్ ఆఫ్ అటార్నీ ద.నెం.7823/2025, తేది.28-03-2025, యస్.ఆర్.ఓ., మంగళగిరి ద్వారా రిజిష్టరు చేయించియున్నారు. సదరు అస్తులకు లింకు విక్రయ దస్తావేజులు (1) 4926/2007, (2) 3043/2007, (3) 883/1938, (4) 164/2010, (5) 6597/2009, (6) 6598/2009, (7) 480/1953, (8) 3041/2007, (9) 3042/2007, మరియు దఖలు దస్తావేజులు (10) 15035/2018, (11) 6599/2009, అన్నియు యస్.ఆర్.ఓ., మంగళగిరి అయివున్నవి.

మొదటగా షెడ్యూలు దాఖలా అస్తులను (డిజిపిఎ దస్తావేజ నెం.7823/2025 నందు ఐటం నెం.3, 4,7,8,9,10,11) అనుమోలు వెంకటప్పయ్య గారి భార్య నాగరత్నమ్మ విక్రయ ద.నెం.883/1938, తేది. 05-04-1938, యస్.ఆర్.ఓ., మంగళగిరి ద్వారా విక్రయం పొంది యున్నారు. తదుపరి వారు 1960లో ఇంటెస్టేటుగా మరణించినారు. వారి మరణానంతరం వారి కుమారుడైన అనుమోలు వెంకటేశ్వరరావు (వివాహితుడు) గారు ఇంటెస్టేటుగా 1982లో మరణించినారు. వారి కుటుంబ సభ్యులు సదరు నాగ రత్నమ్మ, వెంకటేశ్వరరావు గార్ల మరణ ధృవీకరణ పత్రం మరియు కుటుంబసభ్యుల ధృవీకరణ పత్రం సంబంధిత అధికారుల నుండి తీసుకొనియుండలేదు. తదుపరి 1983వ సంవత్సరములో అనుమోలు వెంకటప్పయ్య గారు మరియు వారి కుమారులైన రాఘవరావు, వర్ధనరావు మరియు వెంకటప్పయ్య గారి మనవడు లేటు వెంకటేశ్వరరావు గారి కుమారుడైన గౌరి ప్రభాకర్ గార్లు వారి తాలూకు జాయింటు కుటుంబ అస్తులను మౌఖిక ఒప్పందం చేసుకొనియున్నారు. సదరు మౌఖిక ఒప్పందం ప్రకారం సదరు గౌరి ప్రభాకర్ గారికి గుండిమెడ గ్రామం తాలూకు సర్వే నెం. 231/1 నందు య.3.76 సెంట్లు మరియు సర్వే నెం.229 నందు య.2.24 1/3 సెంట్లు చెందియున్నవి. సదరు మౌఖిక భాగ పంపిణీని రెవెన్యూ రికార్డులైన పట్టాదారు పాసు పుస్తకము, టైటిల్ డీడ్ పాసు పుస్తకములు మరియు అడంగలు ద్వారా ధృవీకరించడమైనది. తదుపరి గౌరి ప్రభాకర్ గారు విక్రయ దస్తావేజ నెం.3241/2007 ద్వారా మన్నే మధుసూధనరావు గారి కుమారుడైన మురళీకృష్ణ గారికి కొంత, విక్రయ దస్తావేజ నెం.3042/2007 ద్వారా కంకణాల సురేష్ గారి భార్య మన్నే స్మిత గారికి కొంత, మరియు విక్రయ దస్తావేజ నెం.3043/2007 ద్వారా గవిని శివరామ కృష్ణ ప్రసాద్ గారి భార్య రాజేశ్వరి సాయి కుమారి గారికి కొంత విక్రయించియున్నారు. తదుపరి సదరు రాజేశ్వరి సాయి కుమారి గారు దఖలు దస్తావేజు నెం.6599/2009 ద్వారా గవిని ఉదయ గారికి దఖలుపరచియున్నారు. తదుపరి సదరు గవిని ఉదయ గారు దఖలు దస్తావేజు నెం. 15035 /2018 ద్వారా మన్నే మధుసూధనరావు గారికి దఖలు పరచియున్నారు. ఆ విధముగా సదరు అస్తుల యజమానులు సదరు విషయములు వాస్తవములని, సదరు అస్తులు నిర్వివాద అస్తులు అని, షెడ్యూలు దాఖలా అస్తులు తమ సంపూర్ణ, స్వాధీన హక్కు భుక్తములలో ఉన్నవని నాక్లయింటును నమ్మించి యున్నారు.

సదరు విషయములను నమ్మి అవిభక్తంగా నాక్లయింటు సదరు అస్తులను అభివృద్ధి చేసి, ప్లాట్లుగా విభజించి, విక్రయం లేదా ఏదైనా నేషనలైజ్ బ్యాంకు, ప్రైవేటుబ్యాంకు, ఇతర ఋణసంస్థల నుండి గానీ, వ్యక్తులనుండిగానీ ఋణమును పొందగోరు చున్నారు. సదరు అస్తుల యొక్క విక్రయం, తనఖాపైన ఎవరికైనా ఎటువంటి అభ్యంతరములు ఉన్ననూ ఈబహిరంగ ప్రకటన తేది నుంచి వారంరోజులలోగా నాకు లిఖిత పూర్వకంగా తెలియ జేయవలెను. తదుపరి క్లయింటులు నాక్లయింటునుగానీ, సదరు ఋణదాతలైన నేషనలైజ్ బ్యాంకు, ప్రైవేటు బ్యాంకు, ఇతర ఋణసంస్థలనుగానీ, వ్యక్తులనుగానీ బైండుచేయజాలవు.

షెడ్యూలు : గుంటూరు జిల్లా, మంగళగిరి సబ్-డిస్ట్రిక్ట్, తాడేపల్లి మండలం, గుండిమెడ గ్రామ పంచాయితీ ఏరియా, గుండిమెడ గ్రామం తాలూకు డెవలప్మెంట్ అగ్రిమెంట్ కమ్ జనరల్ పవర్ ఆఫ్ అటార్నీ ద.నెం.7823/ 2025 లో యున్నట్లన్నీ,

3వ అయిటం: సర్వే నెం. 229/డి రు, లో య. 0.76 సెంట్లు భూమికి హద్దులు: తూర్పు:- మన్నం కోటేశ్వరరావు మరియు ఆరుమల్ల నారాయణ రెడ్డి గార్ల భూమి. దక్షిణం:- జాయింటు బోదె కాలువ. పడమర:- మన్నే మురళీకృష్ణ గారి భూమి. ఉత్తరం:- ఆలూరి వెంకటేశ్వరరావు గారి భూమి.

4వ అయిటం: సర్వే నెం.231-1 రు దాఖలా య.0.17 సెంట్లు నందు అనిర్ధిష్టపు భాగమైన య.0.01 సెంట్ల భూమికి హద్దులు: తూర్పు:- మన్నే స్మిత గారి భూమి దక్షిణం:- జాయింటు బోదె కాలువ, పడమర:- జాయింటు బోదె కాలువ. ఉత్తరం:- మన్నే స్మిత గారి భూమి.

7వ అయిటం: సర్వే నెం.231-1 రు దాఖలా య.1.69 సెంట్లు భూమికి హద్దులు: తూర్పు:- మెల్లంపూడి వెంకట సుబ్బయ్య గారి భూమి. దక్షిణం:- మునుసూరి బాల కృష్ణ గారి భూమి. పడమర:- అనుమోలు శాంతా దేవి గారి భూమి. ఉత్తరం:- ఆర్ & బి రోడ్డు.

8వ అయిటం: సర్వే నెం.229 రు దాఖలా య.0.76 సెంట్లు భూమికి హద్దులు: తూర్పు:- గవిని రాజేశ్వరి సాయి కుమారి గారి భూమి. దక్షిణం:- జాయింటు బోదె కాలువ. పడమర:- మన్నే స్మిత గారి భూమి. ఉత్తరం:- ఆలూరి వెంకటేశ్వరరావు గారి భూమి.

9వ అయిటం: సర్వే నెం.231-1 రు దాఖలా య.0.17 సెంట్లు నందు అనిర్ధిష్టపు భాగమైన య. 0.03 సెంట్ల భూమి కి హద్దులు: తూర్పు:- మన్నే స్మిత గారి భూమి. దక్షిణం:- జాయింటు బోదె కాలువ, పడమర:- జాయింటు బోదె కాలువ. ఉత్తరం:- మన్నే స్మిత గారి భూమి.

10వ అయిటం: సర్వే నెం. 231-1, 229 రు దాఖలా య.2.28 1/3 సెంట్లు భూమికి హద్దులు: తూర్పు:- మన్నే మురళీకృష్ణ గారి భూమి. దక్షిణం:- జాయింటు బోదె కాలువ. పడమర:- జాయింటు బావి. ఉత్తరం:- జాయింటు బావి. తిరిగి పడమర:- జాయింటు బోదె కాలువ. తిరిగి ఉత్తరం:- మునుసూరి బాలకృష్ణ గారి భూమి. తిరిగి తూర్పు:- మునుసూరి బాలకృష్ణ మరియు వగిరాల భూమి. తిరిగి ఉత్తరం:- మునుసూరి బాలకృష్ణ గారి భూమి.

11వ అయిటం: సర్వే నెం.231-1, రు దాఖలా య.0.17 సెంట్లు నందు అనిర్ధిష్టపు భాగమైన య.0.03 సెంట్ల భూమికి హద్దులు: తూర్పు:- మన్నే స్మిత గారి భూమి. దక్షిణం:- జాయింటు బోదె కాలువ. పడమర:- జాయింటు బోదె కాలువ. ఉత్తరం:- మన్నే స్మిత గారి భూమి.

మంగళగిరి, ఇట్లు : వాకా రామగోపాల్ గౌడ్, న్యాయవాది, డోర్ నెం. 1-443,
ది.6-11-2025. కొత్తపేట, మంగళగిరి - 522503, సెల్ నెం: 9848116475



(c) eenadu

గ్రూప్-1 జవాబుపత్రాలున్న బాక్స్‌లకు సీల్ వేసి.. భద్రత కల్పించండి

రిజిస్ట్రార్ జ్యుడీషియల్‌కు హైకోర్టు ఆదేశం

ఈనాడు, అమరావతి: గ్రూప్-1 జవాబుపత్రాలను అందజేసేందుకు సిద్ధంగా ఉన్నామని ఏపీపీఎస్సీ తరఫున ఏజీ దమ్మాలపాటి శ్రీనివాస్ బుధవారం హైకోర్టుకు నివేదించారు. 325 మంది అభ్యర్థుల జవాబుపత్రాలు 21 బాక్స్‌ల్లో ఉన్నాయని తెలిపారు. ఈ వివరాలను పరిగణనలోకి తీసుకున్న ధర్మాసనం.. జవాబుపత్రాలను రిజిస్ట్రార్ జ్యుడీషియల్‌కు అందజేయాలని ఏపీపీఎస్సీ అధికారులను ఆదేశించింది. ఏపీపీఎస్సీ అధికారులిచ్చే.. మాన్యువల్ మూల్యాంకనం(చేతితో దిద్దిన) జవాబుపత్రాలు, డిజిటల్ మూల్యాంకన పత్రాల సీడీలకు సీల్ వేసి, భద్రరవాలని రిజిస్ట్రార్ జ్యుడీషియల్‌ను ఆదేశించింది. 24 గంటల పోలీసు భద్రత, సీసీ కెమెరాల పర్యవేక్షణలో వాటిని ఉంచాలని స్పష్టంచేసింది. తదుపరి విచారణను ఈనెల 11కు వాయిదా వేసింది. హైకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ బట్టు దేవానంద్, జస్టిస్ హరిహరనాథ శర్మతో కూడిన ధర్మాసనం బుధవారం ఈ ఉత్తర్వులిచ్చింది. గ్రూప్-1 జవాబుపత్రాల మాన్యువల్ మూల్యాంకనంలో అక్రమాలు చోటుచేసుకున్నాయన్న కారణంతో పరీక్షను రద్దుచేసి, మళ్లీ నిర్వహించాలని హైకోర్టు సింగిల్ జడ్జి 2024 మార్చి 13న కీలక తీర్పు ఇచ్చిన విషయం తెలిసిందే. దీన్ని సవాలు చేస్తూ దాఖలైన అప్పీళ్లపై ఇటీవల తుది విచారణ జరిగింది. సందేహాల నివృత్తి కోసం సోమవారం విచారణ జరిపిన ధర్మాసనం పలు ఆదేశాలు జారీచేసింది. ఈ నేపథ్యంలో బుధవారం జరిగిన విచారణలో జవాబుపత్రాలను అందజేసేందుకు సిద్ధమని ఏజీ హైకోర్టుకు నివేదించారు.

భాగస్వామ్య సదస్సుకు విశాఖ ముస్తాబు!

- ఏయూ ఇంజినీరింగ్ మైదానంలో భారీగా ఏర్పాట్లు
- నగరంలో రూ.42 కోట్లతో అభివృద్ధి, సుందరీకరణ పనులు

ద్రోణంరాజు కూడలి సుందరీకరణ

తెలుగుతల్లి వంతెనపై ఏర్పాటుచేసిన ప్రతిమ

ఈనాడు, విశాఖపట్నం: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న ప్రపంచస్థాయి సీఐఐ భాగస్వామ్య సదస్సుకు విశాఖపట్నం ముస్తాబవుతోంది. ఈ నెల 14, 15 తేదీల్లో ఆంధ్ర విశ్వవిద్యాలయం ఇంజినీరింగ్ మైదానంలో జరగనున్న ఈ సదస్సుకు ఏర్పాట్లు వేగంగా జరుగుతున్నాయి. 40 దేశాల నుంచి 3వేల మంది ప్రతినిధులు హాజరవుతారని అంచనా వేస్తున్నారు. అందుకు తగ్గట్టుగా ప్రధాన వేదికతో పాటు, ప్రత్యేక ప్రాంగణాలు సిద్ధం చేస్తున్నారు. సీఎం తోపాటు గవర్నర్, ఉప రాష్ట్రపతి ఆయా కార్యక్రమాల్లో పాల్గొనే అవకాశాలు ఉండడంతో భద్రతాపరమైన చర్యలు తీసుకుంటున్నారు.

ఒప్పందాలు.. శంకుస్థాపనలు ఇక్కడే

ఏయూ ఇంజినీరింగ్ మైదానంలో 13 ఎకరాల్లో సదస్సుకు ఏర్పాట్లు చేస్తున్నారు. ఇక్కడే దేశ, విదేశాల నుంచి వచ్చే ప్రతినిధులు ప్రభుత్వంతో 410 ఒప్పందాలు చేసుకోనున్నట్లు ఉన్నతాధికారులు తెలిపారు. ఈ మేరకు సుమారు రూ.9.80 లక్షల కోట్ల పెట్టుబడులు వస్తాయని ప్రభుత్వం అంచనా వేస్తోంది. అదే సమయంలో రూ.2.70 లక్షల కోట్లతో చేపట్టనున్న ప్రాజెక్టులకు ముఖ్యమంత్రి చంద్రబాబు శంకుస్థాపనలు చేయనున్నారు.

అతిథులకు చంద్రబాబు విందు

సదస్సు నేపథ్యంలో నవంబరు 13వ తేదీనే ముఖ్యమంత్రి చంద్రబాబు విశాఖ చేరుకోనున్నారు. అతిథులకు ఆ రోజు రాత్రి సీఎం నోవొటెల్ హోటల్‌లో విందు ఇవ్వనున్నట్లు తెలుస్తోంది. దేశ, విదేశాలకు చెందిన రాయబారులు, కాన్సుల్ జనరళ్లు, కేంద్ర, రాష్ట్ర మంత్రులు, పారిశ్రామిక దిగ్గజాలు, వ్యాపార రంగ ప్రముఖులు, అతిథుల కోసం నగరంలోని 26 హోటళ్లలో 1,200 గదులు సిద్ధం చేశారు. దేశ, విదేశాల నుంచి వచ్చే ప్రతినిధులు పర్యాటక ప్రదేశాలను వీక్షించే అవకాశం ఉండడంతో విందు ఏర్పాటుచేసి, అక్కడ వివిధ సాంస్కృతిక ప్రదర్శనలు ఏర్పాటు చేయనున్నారు.

వేగంగా సుందరీకరణ పనులు

సదస్సు నేపథ్యంలో విశాఖ నగరంలో ప్రధాన కూడళ్లు, పర్యాటక ప్రాంతాలను అందంగా తీర్చిదిద్దుతున్నారు. నగర సుందరీకరణకు పురపాలక శాఖ ముఖ్య కార్యదర్శి సురేష్‌కుమార్ ఆధ్వర్యంలో ఒక కమిటీని సైతం ఏర్పాటు చేశారు. రూ.42 కోట్లతో మొత్తం 212 అభివృద్ధి పనులు చకచకా జరుగుతున్నాయి. ప్రతినిధులు పర్యటించే అవకాశం ఉన్న 17 రహదారుల్లో 64 కి.మీ. మేర తారు లేయర్లు, డివైడర్లకు రంగులు, సూచికలు, ఫుట్‌పాత్‌లకు టైల్స్ మార్పు, ఇనుప గ్రిల్స్ ఏర్పాటు చేస్తున్నారు. పచ్చదనానికే రూ.8.80 కోట్లు ఖర్చు చేస్తున్నారు. రహదారుల వెంబడి ఉండే గోడలపై సదస్సు ఉద్దేశం, విశాఖ ప్రత్యేకత తెలిపేలా కుడ్య చిత్రాలు ఏర్పాటు చేస్తున్నారు.

క్యూఆర్ కోడ్‌లతో గుర్తింపుకార్డులు

సదస్సుకు ఈనెల 9వ తేదీలోగా పోర్టల్ ద్వారా రిజిస్ట్రేషన్ల ప్రక్రియ పూర్తయ్యేలా చూస్తున్నారు. హాజరయ్యే ప్రతినిధులకు ఇచ్చిన గుర్తింపు కార్డులపై ప్రత్యేక క్యూఆర్ కోడ్ ఉంటుంది. దానినే సెక్యూరిటీ తనిఖీలకు ఉపయోగించనున్నారు. ఏయూలోని ప్రధాన ప్రాంగణానికి మూడు వైపులా ప్రవేశ, నిష్క్రమణ మార్గాలు ఏర్పాటు చేస్తున్నారు. ప్రముఖులు నేరుగా సదస్సు వద్దకు చేరుకునేలా మూడు హెలిప్యాడ్‌లు సిద్ధం చేశారు. సదస్సు జరిగే సమీపంలో 1,100 కార్లు నిలిపేలా పార్కింగ్ ఏర్పాట్లు చేస్తున్నారు.

గవర్నర్ అబ్దుల్ నజీర్‌కు గౌరవ డాక్టరేట్

ఏపీ గవర్నర్ అబ్దుల్ నజీర్‌కు గౌరవ డాక్టరేట్ ప్రదానం చేస్తున్న కర్ణాటక గవర్నర్, థావర్‌చంద్ గహ్లోత్, కర్ణాటక న్యాయశాఖ మంత్రి హెచ్‌కే పాటిల్

ఈనాడు, అమరావతి: రాష్ట్ర గవర్నర్ ఎస్.అబ్దుల్ నజీర్‌కు కర్ణాటక రాష్ట్ర న్యాయ విశ్వవిద్యాలయం (కేఎస్ఎల్‌యూ) గౌరవ డాక్టరేట్ ప్రదానం చేసింది. కర్ణాటకలోని ధార్వాడలో బుధవారం నిర్వహించిన యూనివర్సిటీ ఏడో స్నాతకోత్సవంలో ఆ రాష్ట్ర గవర్నర్ థావర్‌చంద్ గహ్లోత్ గౌరవ డాక్టరేట్‌ను గవర్నర్ అబ్దుల్ నజీర్‌కు ప్రదానం చేసి సత్కరించారు. తనకు గౌరవ డాక్టరేట్‌ను ఇచ్చినందుకు కర్ణాటక న్యాయ విశ్వవిద్యాలయానికి గవర్నర్ ధన్యవాదాలు తెలిపారు. యూనివర్సిటీ ఉపకులపతి డాక్టర్ సి.బసవరాజు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో కర్ణాటక న్యాయ శాఖ మంత్రి డాక్టర్ హెచ్‌కే పాటిల్ కర్ణాటక రాష్ట్ర సరిహద్దు-నదీ భద్రత కమిషన్ ఛైర్మన్ జస్టిస్ శివరాజ్ వి.పాటిల్ పాల్గొన్నారు.

రాష్ట్రంలో ఎస్ఏఈఎల్ రూ.22వేల కోట్ల పెట్టుబడులు

భాగస్వామ్య సదస్సులో ఎంవోయూ కుదుర్చుకోనున్నట్లు వెల్లడి

ఈనాడు, అమరావతి: రాష్ట్రంలో పునరుత్పాదక విద్యుత్తు, బయోమాస్, డేటా సెంటర్లు, పోర్టుల రంగాల్లో రూ.22 వేల కోట్ల పెట్టుబడులు పెట్టనున్నట్లు ఎస్ఏఈఎల్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ ఒక ప్రకటనలో తెలిపింది. ప్రత్యక్షంగా 7వేల మందికి, పరోక్షంగా 70వేల మందికి ఉపాధి అవకాశాలు లభిస్తాయని పేర్కొంది. విశాఖలో ఈ నెల 14, 15 తేదీల్లో జరగనున్న భాగస్వామ్య సదస్సులో ప్రభుత్వంతో పెట్టుబడుల ప్రతిపాదనలపై ఒప్పందాన్ని కుదుర్చుకోనున్నట్లు తెలిపింది.

పెట్టుబడుల ప్రతిపాదనలు..

✦ కడప, కర్నూలు జిల్లాల్లో 1,750 మెగావాట్ల బ్యాటరీ ఎనర్జీ స్టోరేజ్ సిస్టం(బెస్) ప్రాజెక్టుల ఏర్పాటుకు ప్రతిపాదన ఉంది. ఎన్‌హెచ్‌పీసీ, సెకి లింక్డ్ టెండర్లలో వాటిని సంస్థ దక్కించుకుంది.
✦ ఒక్కొక్కటి 25 మెగావాట్ల సామర్థ్యంతో 8 బయోమాస్ ప్లాంట్లు ఏర్పాటు. వాటిద్వారా గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి అవకాశాలు.
✦ రాష్ట్రంలో అభివృద్ధి చెందుతున్న డిజిటల్ అవకాశాలు వినియోగించుకుని రూ.9వేల కోట్ల పెట్టుబడితో డేటా సెంటర్ ఏర్పాటు.
✦ మారిటైం రంగంలో లాజిస్టిక్స్‌ను బలోపేతం చేసేందుకు రూ.4వేల కోట్ల పెట్టుబడితో పోర్టు ఆధారిత మౌలిక సదుపాయాల అభివృద్ధి.

20 మంది బృందంతో పరకామణి కేసు దర్యాప్తు

- నిందితుడు రవికుమార్‌కు ఇతర రాష్ట్రాల్లోనూ ఆస్తులు
- కొన్నేళ్లలోనే ఇంత కూడబెట్టడం అసాధ్యం
- సీఐడీ డీజీ రవిశంకర్ అయ్యన్నార్

సమాచారం తెలిపేందుకు ఫోన్ నంబరు, మెయిల్ ఐడీ చూపుతున్న రవిశంకర్ అయ్యన్నార్

ఈనాడు డిజిటల్- తిరుపతి; న్యూస్‌టుడే- తిరుపతి (నేరవిభాగం): తిరుమలలో జరిగిన పరకామణి కుంభకోణం కేసు దర్యాప్తును 20 మంది సభ్యులతో ఐదు బృందాలుగా బుధవారం ప్రారంభించామని సీఐడీ డీజీ రవిశంకర్ అయ్యన్నార్ తెలిపారు. ప్రధాన కార్యాలయంలో మరో 10 మంది సాంకేతిక సిబ్బంది దర్యాప్తులో పాలుపంచుకుంటున్నారన్నారు. ఈ కేసులో నిందితుడు రవికుమార్‌కు తమిళనాడు, కర్ణాటక, హైదరాబాద్, తిరుపతిల్లో ఆస్తులున్నాయని చెప్పారు. ఇంకా ఎక్కడెక్కడ ఉన్నాయన్నదానిపై సమగ్రంగా విచారించి డిసెంబర్ రెండో తేదీ నాటికి హైకోర్టుకు నివేదిక సమర్పిస్తామని పేర్కొన్నారు. తిరుపతిలోని పద్మావతి అతిథిగృహంలో బుధవారం సాయంత్రం ఆయన విలేకర్లతో మాట్లాడారు. 'తిరుమల శ్రీవారి ఆలయ పరకామణి చోరీ కేసు నమోదు, విచారణలో అనేక అవకతవకలు చోటుచేసుకున్నాయి. హైకోర్టు ఆదేశాల మేరకు బృందాలుగా దర్యాప్తు ప్రారంభించాం. అప్పటి తితిదే పాలకమండలి సభ్యులు, అధికారులు, పోలీసు దర్యాప్తు అధికారులను విచారించనున్నాం. 1985లో మఠంలో చేరిన రోజు నుంచి రవికుమార్ వ్యవహార శైలి, సహకరించిన అధికారుల పాత్రపైనా విచారణ జరుగుతుంది. రవికుమార్ స్థిరచరాస్తులు, బ్యాంకు లావాదేవీలు, ఆస్తుల క్రయవిక్రయాలు, బహుమానంగా ఇచ్చిన ఆస్తుల రిజిస్ట్రేషన్, ఇతర అంశాలపై సమగ్రంగా విచారణ చేపట్టనున్నాం. కొన్నేళ్లలో ఇంత ఆస్తులు కూడబెట్టడం సాధారణ ఉద్యోగికి సాధ్యం కాకపోవచ్చు' అని డీజీ పేర్కొన్నారు.

అనుబంధ విషయాలపైనా విచారణ

పరకామణి చోరీ కేసుతోపాటు సంబంధిత ఇతర అంశాలపైనా విచారణ చేపడతామని డీజీ తెలిపారు. నిందితుడి నుంచి తితిదేకు అందిన ఆస్తి పుస్తక విలువ రూ.14 కోట్లుగా చెప్పారు. మార్కెట్‌లో దాని విలువ రూ.40-50 కోట్ల మధ్య ఉంటుందని గుర్తించామన్నారు. మఠం నుంచి పరకామణి విధులకు వచ్చిన సిబ్బందిని విజిలెన్స్ అధికారులు తనిఖీ చేయలేదని తెలిపారు. రవికుమార్ ప్రస్తుతం హైదరాబాద్‌లో ఉన్నట్లు తెలిసిందన్నారు. ఈ కేసులో ఇప్పటికే కొంతమందికి నోటీసులు జారీ చేశామన్నారు.

ప్రజలు సహకరించాలి

పరకామణి చోరీ కేసు సమగ్ర దర్యాప్తునకు ప్రజల సహకారం అవసరమని, నిందితుడి వివరాలు తెలిసినవారు 94407 00921 ఫోన్ నంబరుకు లేదా adgcid@ap.gov.in మెయిల్‌కు సమాచారం ఇవ్వాలని కోరారు. సమాచారమిచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామన్నారు.

రాజధాని నిర్మాణంలో భాగస్వాములుకండి: మంత్రి నారాయణ

ఈనాడు, అమరావతి: రాజధాని అమరావతి నిర్మాణంలో భాగస్వాములు కావాలని దుబాయ్‌కి చెందిన ప్రభుత్వ సంస్థల ప్రతినిధులను పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి నారాయణ విజ్ఞప్తి చేశారు. ఏపీలో పెట్టుబడులు పెట్టేందుకు అనుకూల వాతావరణం ఉందని తెలిపారు. దుబాయ్ పర్యటనలో భాగంగా చివరి రోజు బుధవారం అజ్మాన్‌లో బెక్టాల్ ఇంజినీరింగ్, కన్‌స్ట్రక్షన్ కంపెనీ ఎండీ ఎస్.లక్ష్మణ్‌తో మంత్రి భేటీ అయ్యారు. విద్యుత్తు, ఆయిల్, గ్యాస్‌తో పాటు భారీ నిర్మాణ ప్రాజెక్టుల్లో బెక్టాల్‌కు 22 ఏళ్ల అనుభవం ఉంది. రిజర్వాయర్లు, పంపింగ్ స్టేషన్లు, ఎలక్ట్రికల్ సబ్‌స్టేషన్ల నిర్మాణానికి అనేక దేశాల్లో ప్రాజెక్టులు చేపట్టింది. ఏపీలో జరుగుతున్న అభివృద్ధి, గత 17 నెలల కాలంలో రాష్ట్రానికి వచ్చిన ప్రాజెక్టుల వివరాలతో పాటు అమరావతి నిర్మాణంపై ఆ కంపెనీ ప్రతినిధులకు మంత్రి వివరించారు. ఆ సంస్థ రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు ఆసక్తి కనబరిచిందని నారాయణ తెలిపారు. కార్పొరేట్ కంపెనీ ప్రతినిధులతోనూ మంత్రి సమావేశమై [illegible] పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు రావాలని ఆహ్వానించారు. బియా కంపెనీ ప్రతినిధులతో మంత్రి సమావేశమై ఏపీలో ఘన వ్యర్థాల నిర్వహణ ప్లాంట్ ఏర్పాటు చేయాలని కోరారు. రాష్ట్రంలో పురపాలక సంఘాలను డంపింగ్ యార్డుల రహితంగా మార్చాలనే లక్ష్యంతో ప్రభుత్వం పని చేస్తున్నట్లుగా వివరించారు.

టీసీఎస్‌కు భూ కేటాయింపుపై కౌంటర్ వేయండి

ప్రభుత్వానికి హైకోర్టు ఆదేశం

ఈనాడు, అమరావతి: టీసీఎస్ సంస్థకు విశాఖపట్నంలో 21.16 ఎకరాల భూమి కేటాయింపును సవాలు చేస్తూ మాజీమంత్రి వడ్డే శోభనాద్రీశ్వరరావు దాఖలుచేసిన పిల్‌పై బుధవారం హైకోర్టు విచారణ జరిపింది. పూర్తి వివరాలతో కౌంటర్ దాఖలు చేయాలని ప్రభుత్వాన్ని ఆదేశిస్తూ, విచారణను ఈ నెల 26కు వాయిదా వేసింది. హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ధీరజ్‌సింగ్ ఠాకూర్, జస్టిస్ చల్లా గుణరంజన్‌తో కూడిన ధర్మాసనం బుధవారం ఈ ఉత్తర్వులిచ్చింది. శోభనాద్రీశ్వరరావు హైకోర్టులో వేసిన పిల్‌పై బుధవారం జరిగిన విచారణలో సీనియర్ న్యాయవాది ఎ.సత్యప్రసాద్ వాదనలు వినిపించారు. భూములను విక్రయించడం లేదని ప్రభుత్వ ప్రత్యేక న్యాయవాది(ఎస్‌జీపీ)గతంలో హైకోర్టుకు తెలిపారన్నారు. ఆ తర్వాత విక్రయించేందుకు జీవో వచ్చిందన్నారు. ఎస్‌జీపీ ఎస్.ప్రణతి వాదనలు వినిపిస్తూ.. ఒప్పందాన్ని టీసీఎస్ అమలుచేస్తేనే భూమిని విక్రయించే అవకాశం ఉందన్నారు. కౌంటర్ వేసేందుకు సమయం కావాలన్నారు.

ద్వాక్రా మహిళల ఆర్థికాభివృద్ధికి కృషి

అమీనాబాద్‌లో మాట్లాడుతున్న తమీమ్ అన్సారియా

ఫిరంగిపురం గ్రామీణం, న్యూస్‌టుడే: రాష్ట్ర ప్రభుత్వం మహిళల ఆర్థికాభివృద్ధికి కృషి చేస్తోందని కలెక్టర్ తమీమ్ అన్సారియా పేర్కొన్నారు. అమీనాబాద్‌లో బుధవారం కలెక్టర్ పర్యటించారు. గ్రామ సచివాలయంలో జరిగిన డ్వాక్రా మహిళల సమావేశంలో ఆమె పాల్గొని ప్రసంగించారు. సీఎం చంద్రబాబు మహిళలను పారిశ్రామికవేత్తలుగా తయారు చేసి ఆయా కుటుంబం ఏడాదికి రూ.లక్ష ఆదాయం పొందే విధంగా కార్యాచరణ చేపట్టారన్నారు. అనంతరం రైతులకు మునగ విత్తనాలు పంపిణీ చేశారు. డీఆర్‌డీఏ ప్రాజెక్టు డైరెక్టర్ విజయలక్ష్మి పాల్గొన్నారు. తొలుత కలెక్టర్ గ్రామంలో తుపాను ప్రభావంతో దెబ్బతిన్న పత్తి పంటలను పరిశీలించారు. వేగంగా భూసేకరణ చేపట్టి అమీనాబాద్ నుంచి కొండవీటి కొండ వరకు తారు రోడ్డును పూర్తి చేయాలని రెవెన్యూ అధికారులకు సూచించారు. మండల ప్రత్యేకాధికారి డ్వామా పీడీ శంకర్, జిల్లా పంచాయతీ అధికారి నాగ సాయికుమార్, ఆర్‌డబ్ల్యూఎస్ ఎస్ఈ కల్యాణ్‌చక్రవర్తి తదితరులు పాల్గొన్నారు.

IN THE COURT OF THE PRL. CIVIL JUDGE (JUNIOR DIVISION) COURT AT NARASARAOPET
E.P.No.175/2024 IN DIS. NO.157/2023

Between:
M/s. Margadarsi Chit Fund (P) Ltd., Narasaraopet Rep. by its foreman/Manager
...Petitioner/ Decree Holder
and
Mr. Pallapu Durga and Others ...Respondents/Jdr's
To,
JDR No. 4) Mrs. Pittu Vijayalakshmi, W/o. Nandam Charles Wesly, W/As. Women Head Constable, WHC-1224. Prathipadu Police Station, Prathipadu (P&M), Guntur Dist.

పై నెంబరు పిటీషన్ నందు మీరు JDR No.4 అయి వున్నారు. పై నెంబరులో కోర్టు వారు మీకు నోటీసులు ఎన్నిసార్లు పంపినను తీసుకొనునందున ఈ ప్రకటన ద్వారా తెలియజేయటము ఏమనగా పై నెంబరు E.P. నందు మీకు ఏమైనా ఆక్షేపణలు ఉన్న ఎడల ది:13-11-2025, ఉ.10.30 ని॥ పై కోర్టు వారి ఎదుట మీరు స్వయంగా గాని లేదా మీ వకీలు గారి ద్వారా గాని హాజరు అయి మీ ఆక్షేపణలు ఉంటె తెలుపుకొనగలరు. లేనిచో మీ పరోక్షమున తీర్మానించబడును.
(శ్రీ కోర్టు వారు ఉత్తర్వులు మేరకు)
వాయిదా తేది: 13-11-2025

G.V. Subramanyam
Advocate for DHR

బహిరంగ ప్రకటన

మా క్లయింట్సు అయిన గుంటూరు జిల్లా, మంగళగిరి మండలం, ఆత్మకూరు గ్రామం, కొత్తపేట, డోరు నెం.3-139రు కాపురస్తుడు యలమద్ది వెంకటకృష్ణారావు గారి కుమారుడు 1) యలమద్ది రామారావు, మరియు గుంటూరు జిల్లా, మంగళగిరి మండలం, ఆత్మకూరు గ్రామం, డోరు నెం.3-72రు కాపురస్తుడు జల్లా కృష్ణమూర్తి గారి కుమారుడు 2) జల్లా శ్రీనివాసరావు, (సెల్ నెం: 9948400760) మరియు గుంటూరు జిల్లా, గుంటూరు టౌన్, గోరంట్ల, 4వ లైను, హిమని నగర్, డోరు నెం. 133-12-3401రు కాపురస్తురాలు అడిగోపుల మల్లిఖార్జునరావు గారి భార్య 3) అడిగోపుల సౌజన్య (సెల్ నెం: 9291501452) గార్ల వలన సంజాయిషీ పొంది యావన్మందికి తెలియజేయునది ఏమనగా.

మా క్లయింట్సు పల్నాడు జిల్లా, సత్తెనపల్లి టౌన్, తుళ్ళూరువారి వీధి, డోరు నెం. 19-10-25/9రు కాపురస్తుడు అంచుల పుల్లారావు గారి కుమారుడు అంచుల వెంకట మురళీ కృష్ణ గారు స్వార్జితముగా ది.18-09-2025వ తేదీన గుంటూరు జిల్లా, తెనాలి టౌన్, చినరావూరు, గౌడ కాలనీ, డోరు నెం.3-447రు కాపురస్తుడు జంజనం శివరామమూర్తి గారి కుమారుడు జంజనం మురళీ గారి వలన క్రయం పొంది శ్రీ మంగళగిరి సబ్ రిజిష్ట్రార్ వారి ఆఫీసులో 1వ పుస్తకం, ద.నెం.21538/2025రుగా రిజిష్టర్ కాబడిన విక్రయ దస్తావేజు (ఈ ఆస్తికి సంబంధించిన లింకులు ద.నెం. 261/2018 విక్రయ దస్తావేజు తెనాలి SRO, ద.నెం. 197/ 2017 పార్టీషన్ దస్తావేజు తెనాలి SRO, ద. నెం.1257/1956 దఖలు దస్తావేజు మంగళగిరి SRO) రీత్యా ఆత్మకూరు గ్రామం తాలూకు డి.నెం.13-3రులో య.0-16.66 సెంట్లు శేరి మాగాణి భూమి అంచుల వెంకట మురళీ కృష్ణ గారికి సంక్రమించిన ఆస్తికి, వారి పేరిటకు మంగళగిరి మండల రెవెన్యూ అధికారి వారు మంజూరు చేసిన అడంగళ్, ఆర్.ఓ.ఆర్. (1బి-రికార్డు), ఖాతా నెం.5110 రుగా పొందియున్నారు. సదరాస్తి ఆ తదాది నేటివరకు వారి పూర్తి స్వాధీన సంపూర్ణ అనుభవ హక్కు భుక్తములలో కలదు. సదరు అంచుల వెంకట మురళీ కృష్ణ గారి వద్ద నుండి సదరు భూమికి మా క్లయింట్సు విక్రయ అగ్రిమెంటును పొందియున్నారు. సదరాస్తిని అంచుల వెంకట మురళీ కృష్ణ గారి చేత మాక్లయింట్సు రిజిష్టరు విక్రయ దస్తావేజును పొందుటలో ఎవ్వరికైనను, ఏవిధమైన చట్ట బద్దమైన అభ్యంతరములు గాని, తనఖాలు గాని, జాయింటు భాగ లబ్దములు గాని, సెక్యూరిటీలు, మనోవర్తి హామీలు, కోర్టు జప్తులు గాని, మరియేమైన చెల్లదగు క్లయిములు గాని, ఉన్న యెడల ఈ ప్రకటన వెలువడిన తేదీ లగాయతు వారం (7) రోజుల లోపు అభ్యంతరములు ఏమైన ఉన్న యెడల తగు ఆధారములతో లిఖిత పూర్వకంగా న్యాయవాదినైన మాకు తెలియజేయగలరు. తదుపరి వచ్చు క్లయిములు ఏమైననూ మా క్లయింట్సును గాని, వారి స్థిరాస్తి గాని, బైండు చేయజాలవని మరియు సదరాస్తి నిర్వివాదమైన ఆస్తిగా భావించి, మా క్లయింట్సు వారి పేరగాని, వారు కోరినవారి పేరున గాని, రిజిష్టరు విక్రయ దస్తావేజు గాని పలు దస్తావేజులు గానీ వ్రాయించుకొనగలరని యిందు మూలముగా యావన్మందికి తెలియ జేయడమైనది.

షెడ్యూలు :- గుంటూరు జిల్లా, మంగళగిరి సబ్.డి.యిలాకా, మంగళగిరి మండలం, ఆత్మకూరు గ్రామ పంచాయితీ ఏరియాలో చేరిన ఆత్మకూరు గ్రామం తాలూకు డి.నెం. 13 - 3రు దాఖలా య. 13-68సెంట్లు మింజుమలే, విక్రయ ఖరారుపడిన య.0-16.66 సెంట్లు శేరి మాగాణి భూమికి హద్దులు: తూర్పు : గోలి కోటయ్య వగైరాల శేరి మాగాణి భూమి హద్దు. దక్షిణం: వళ్ళ సుబ్బయ్య గారి శేరి మాగాణి భూమి హద్దు. పడమర : తాడిపర్తి విమలాదేవి గారి శేరి మాగాణి భూమి హద్దు . ఉత్తరం : పంట కాలువ హద్దు. ఈ హద్దుల మధ్య య.0-16.66 సెంట్లు లేక హె.0-067ర్లు శేరి మాగాణి భూమి.

మంగళగిరి
ది.06.11.2025.

మంచికలపూడి బాలయ్య, M.A, L.L.B., BLISc, ADVOCATE, స్వశక్తి కాంప్లెక్స్, షాపు నెం.3, నియర్ అంబేత్కర్ సెంటర్, మంగళగిరి సెల్ :9396593829.

తాగునీటి సరఫరాలో నిర్లక్ష్యం తగదు..

ఫిరంగిపురం గ్రామీణం, న్యూస్‌టుడే: ఫిరంగిపురం సమగ్ర రక్షిత మంచి నీటి పథకాన్ని బుధవారం కలెక్టర్ తమీమ్ అన్సారియా ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఓవర్ హెడ్ ట్యాంకు శుభ్రం చేసే విషయంలో నిర్లక్ష్యం వహించిన ఇంజినీరింగ్ అసిస్టెంటుపై శాఖ పరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అనంతరం ఆవరణలో మొక్కలు నాటారు. గ్రామంలోని చెత్త నుంచి సంపద సృష్టి కేంద్రాన్ని కలెక్టర్ తనిఖీ చేశారు. ఆర్డీవో శ్రీనివాసరావు, తహసీల్దారు ప్రసాదరావు, ఎంపీడీవో శివ సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

వక్ఫ్ భూముల పరిశీలన

ప్రత్తిపాడు(కాకుమాను), న్యూస్‌టుడే : మల్లాయపాలెంలో వక్ఫ్ భూములను ఏపీ ఆర్థిక అభివృద్ధి బోర్డు ఉపాధ్యక్షుడు చిల్లా శ్రీహర్ష బుధవారం పరిశీలించారు. సర్వే నంబరు 232లో 50 ఎకరాల భూమిని వారు పరిశీలించారు. సింగపూర్‌కు చెందిన కంపెనీ ప్రాజెక్టుకు సంబంధించిన ఏర్పాటుపై ప్రణాళికలు తయారు చేస్తున్నారు. భూములకు సంబంధించి వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట తహసీల్దారు సుజాత, సిబ్బంది ఉన్నారు.

విద్యుత్తు సరఫరాకు అంతరాయం నేడు

ఫిరంగిపురం గ్రామీణం, న్యూస్‌టుడే: ఫిరంగిపురంలో గురువారం విద్యుత్తు సరఫరాకు అంతరాయం కలుగుతుందని ఆ శాఖ ఏఈ దుర్గా ప్రసాద్ తెలిపారు. ఉప కేంద్రంలో మరమ్మతుల కారణంగా ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు సరఫరా నిలిచిపోతుందన్నారు.

స్కేటింగ్‌లో చిన్నారులకు పతకాలు

తాడేపల్లి, న్యూస్‌టుడే: విశాఖలో ఏపీ రోలర్స్ స్కేటింగ్ అసోసియేషన్, విశాఖ జిల్లా రోలర్స్ స్పోర్ట్స్ అసోసియేషన్ సంయుక్తంగా ఈ నెల 2వ తేదీ నుంచి ఐదు వరకు నిర్వహించిన పోటీల్లో తాడేపల్లికి చెందిన చిన్నారులు ప్రతిభ చాటారు. డోలాస్‌నగర్‌కు చెందిన హశీష్, లిఖిత రజత పతకాలు సాధించినట్లు శిక్షకులు తెలిపారు.

కార్తిక పౌర్ణమి వేళలో.. దీపాల వెలుగులో..

కాకుమాను: కొమ్మూరులో అగస్త్యేశ్వరస్వామి

మంగళగిరి గ్రామీణం: నిడమర్రు శివాలయంలో..

మంగళగిరి అర్బన్: స్వామికి అభిషేకం

పెదనందిపాడులో...

తాళ్ళాయపాలెం శైవ క్షేత్రంలో..

మంగళగిరి: జ్వాలా తోరణంలో భక్తులు

దుగ్గిరాల శివాలయంలో

న్యూస్‌టుడే బృందం: కార్తిక పౌర్ణమి సందర్భంగా బుధవారం ఆలయాలు దీపకాంతులతో మెరిశాయి. భక్తులు తెల్లవారుజాము నుంచే ఆలయాల వద్దకు చేరుకుని ప్రత్యేక పూజలు చేశారు. పుణ్యస్నానాలు ఆచరించి దీపారాధన నిర్వహించారు. పలు చోట్ల అన్నసంతర్పణ, భజన కార్యక్రమాలు జరిగాయి. ఆయా ఆలయాల కమిటీల సభ్యులు ఏర్పాట్లు పర్యవేక్షించారు. * తాళ్ళాయపాలెం శైవ క్షేత్రానికి భక్తులు పోటెత్తారు. పీఠాధిపతి శివస్వామి ఆధ్వర్యంలో ఆలయంలో అతి రుద్ర మహాయాగం నిర్వహించారు. కోటిలింగేశ్వర స్వామి వారికి విశేష హోమాలు, అభిషేకాలు చేశారు. సాయంత్రం కృష్ణా నదికి పంచ హారతులు, జ్వాలా తోరణం సమర్పించారు. అనంతరం శివపార్వతుల శాంతి కల్యాణం కనుల పండువగా జరిగింది.

విజయకీలాద్రిపై పూజలు

జ్వాలా స్తంభాన్ని వెలిగిస్తున్న ఆశ్రమ నిర్వాహకులు వెంకటాచార్యులు, పూజలో ఏపీ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ వై.లక్ష్మణరావు

తాడేపల్లి: సీతానగరం కొండపై విజయకీలాద్రి దివ్యక్షేత్రంలో బుధవారం సాయంత్రం జరిగిన వేడుకల్లో ఏపీ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ వై.లక్ష్మణరావు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. చిన్నజీయర్‌స్వామి ఆశీస్సులతో సాయంత్రం కృత్తిక దీపోత్సవాన్ని అత్యంత వేడుకగా నిర్వహించారు. ఈ సందర్భంగా జ్వాలా స్తంభాన్ని ఆశ్రమ నిర్వాహకులు పురాణం వెంకటాచార్యులు వెలిగించారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని దీపాలను వెలిగించారు.

ఇసుక ట్రాక్టర్ల పట్టివేత

దుగ్గిరాల: మండలంలో అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్న మూడు ట్రాక్టర్లను బుధవారం పోలీసులు పట్టుకున్నారు. వాహనాలను తహసీల్దారు కార్యాలయానికి అప్పగించనున్నట్లు ఎస్సై వెంకటరవి తెలిపారు.

'పొలంబడి' కిట్లు పంపిణీ

చిలువూరు(దుగ్గిరాల), న్యూస్‌టుడే: పురుగుమందుల ప్రభావం మానవ శరీరంపై ఏ విధంగా పడుతుందో తెలిపి దాని కోసం తీసుకోవాల్సిన జాగ్రత్తలను ఏవో విజయ్‌బాబు వివరించారు. బుధవారం చిలువూరులో రైతులతో పొలంబడి కార్యక్రమం నిర్వహించారు. అనంతరం కిట్లు పంపిణీ చేశారు. సర్పంచి చిలువూరు మాణిక్యం, తోట కూర సీతారామయ్య తదితరులున్నారు.

కనకపుట్టలమ్మ మండల దీక్షలు ప్రారంభం

పెదకొండూరు(దుగ్గిరాల), న్యూస్‌టుడే: కనపుట్టలమ్మ మండల దీక్షలు బుధవారం వైభవంగా ప్రారంభమయ్యాయి. ఈ ప్రాంతంలో గత కొన్నేళ్లుగా అమ్మవారి దీక్షలు తీసుకుంటున్నారు. దుగ్గిరాల, మంగళగిరి, తాడేపల్లి తదితర మండలాలకు చెందిన భక్తులు 100 మందికి పైగా అర్చకులు లక్ష్మీపంత్ నుంచి దీక్షలు తీసుకున్నారు.

చేనేత కార్మికులకు పరిహారం ఇవ్వాలి

మంగళగిరి: చేనేత సమస్యలపై గుంటూరు ఏడీ కార్యాలయం వద్ద జరిగే ధర్నాను చేనేత కార్మికులు విజయవంతం చేయాలని ఏపీ చేనేత కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పిల్లలమర్రి బాలకృష్ణ కోరారు. చేనేతకు రావాల్సిన నిధుల కేటాయింపుతో పాటు బడ్జెట్‌లో పరిశ్రమ రక్షణకు చర్యలు తీసుకోవాలని కోరారు. కార్మికులకు మూడు సెంట్ల స్థలంలో మగ్గం షెడ్డుతో కూడిన ఇంటిని నిర్మించి ఇవ్వాలని డిమాండ్ చేశారు. తుపాను ప్రభావానికి గురైన చేనేత కార్మికులకు పరిహారం అందించాలని కోరారు. ఒక్కో కుటుంబానికి రూ.25 వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు.

టేబుల్ టెన్నిస్ టోర్నీలో సత్తా

విజేతలతో అధ్యాపకులు, కళాశాల యాజమాన్య సభ్యులు

చౌడవరం(కాకుమాను), న్యూస్‌టుడే: చౌడవరంలోని ఆర్‌వీఆర్‌జేసీ ఇంజినీరింగ్ కళాశాల విద్యార్థులు టేబుల్ టెన్నిస్ పోటీలలో సత్తా చాటారు. ఆచార్య నాగార్జున యూనివర్సిటీ నిర్వహించిన పోటీలలో విద్యార్థులు బి.రారాజు, ఎన్.నరసింహారావు, వి.విజయేంద్ర, పీజీఎల్ కౌస్తుభలు ప్రతిభ చూపి ప్రశంసాపత్రాలు అందుకున్నారు. త్వరలో చెన్నైలో జరిగే పోటీలలో ఏఎన్‌యూ తరపున విద్యార్థులు పాల్గొంటారని ప్రిన్సిపల్ కొల్లా శ్రీనివాస్ తెలిపారు.

అన్నదాతలను ఆదుకోండి

దుగ్గిరాల, న్యూస్‌టుడే: మొంథా తుపాను కారణంగా నష్టపోయిన రైతులకు ప్రధానంగా క్యాలీఫ్లవర్, క్యాబేజీ, మినుము దెబ్బతిందని వీరందరికీ నష్టపరిహారం అందించాలని రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు జొన్న శివశంకర్ అన్నారు. బుధవారం స్థానిక ప్రజాసంఘాల కార్యాలయంలో విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ అన్ని చోట్ల డ్రైనేజీ వ్యవస్థని పునర్వ్యవస్థీకరించాలని కోరారు. మున్ముంగి నుంచి వ్యవసాయ విద్యుత్తు సరఫరా చేయాలని కోరారు. వ్యకాసం జిల్లా అధ్యక్షుడు జెట్టి బాలరాజు, యార్లగడ్డ బ్రహ్మేశ్వరరావు పాల్గొన్నారు.

పుస్తకావిష్కరణ

పెదనందిపాడు, న్యూస్‌టుడే: పెదనందిపాడు ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల ప్రిన్సిపల్ జి.వీరరాఘవయ్య రచించిన 'ప్రాచీన భరతఖండం నుంచి సామ్రాజ్యామాతీత భారతదేశం' పుస్తకాన్ని బుధవారం ఆ కళాశాలలో జరిగిన కార్యక్రమంలో విశ్రాంత అదనపు ఎస్పీ కాళహస్తి సత్యనారాయణ, కళాశాల సంయుక్త కార్యదర్శి బాలకృష్ణ ఆవిష్కరించారు. సత్యనారాయణ మాట్లాడుతూ ప్రధాని మోదీ, సీఎం చంద్రబాబు సారథ్యంలో అభివృద్ధిపై ఈ పుస్తకంలో వివరించడం అభినందనీయమన్నారు. ఉప ప్రిన్సిపల్ ప్రతాప్‌కుమార్, ఎన్‌సీసీ అధికారి పాతూరి శ్రీనివాస్, అసోసియేట్ ప్రొఫెసర్ రాజేష్‌కుమార్, అధ్యాపకులు పాల్గొన్నారు.

మనస్తాపంతో మహిళ బలవన్మరణం

తాడికొండ, న్యూస్‌టుడే: అనారోగ్య కారణంలో మనస్తాపానికి గురైన మహిళ బలవన్మరణానికి పాల్పడింది. పోలీసులు తెలిపిన కథనం మేరకు.. మండలంలోని పొన్నెకల్లు గ్రామానికి చెందిన అచ్చి వెంకటరమణ(58) కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నారు. తీవ్ర మనోవేదన పడుతూ తనకు చనిపోవాలని ఉందని కుటుంబ సభ్యుల వద్ద వాపోయారు. ఈ నెల 4వ తేదీ ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఆమె విషద్రావకం తాగారు. గుంటూరు సర్వజనాసుపత్రిలో చికిత్స పొందుతూ అదే రోజు సాయంత్రం ఆమె మృతి చెందారు. కుమారుడు నాగశంకర్ ఫిర్యాదు మేరకు బుధవారం కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.

గుంటూరు తూర్పు

లిక్విడ్ గంజాయి పట్టివేత

గుంటూరు నేరవార్తలు, న్యూస్‌టుడే: నగరంలో బుధవారం రాత్రి పోలీసులు లిక్విడ్ గంజాయి పట్టుకున్నారు. విశ్వసనీయ సమాచారం మేరకు.. తూర్పు సబ్‌డివిజన్‌లోని ఓ పోలీస్ స్టేషన్ పరిధిలో అక్రమంగా గంజాయి తరలిస్తున్నారనే సమాచారంతో టాస్క్‌ఫోర్సు బృందం దాడి చేసింది. పది డబ్బాల లిక్విడ్ గంజాయిని జప్తు చేసి నిందితులను సమీపంలోని స్టేషన్‌కు తరలించారు. ఈ ముఠాలో ఇంకా ఎంత మంది ఉన్నారు? వీరికి ఎవరు లిక్విడ్ గంజాయి సరఫరా చేశారనే కోణంలో పోలీసులు లోతుగా దర్యాప్తు చేస్తున్నారు.

10న సీపీ బ్రౌన్ జయంతి సభ

గోరంట్ల, న్యూస్‌టుడే: సీపీ బ్రౌన్ జయంతి సభను ఈనెల 10వ తేదీన విజ్ఞాన్ నిరులా మహిళ ఇంజినీరింగ్ కళాశాలలో నిర్వహిస్తున్నట్లు జనచైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షుడు వి.లక్ష్మణరెడ్డి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. సీపీ బ్రౌన్ బ్రిటిష్ ఉన్నతాధికారిగా కొనసాగుతూ తెలుగు భాష అభివృద్ధికి అత్యున్నత సేవలు అందించారన్నారు. వేమన పద్యాలను సేకరించి, ప్రచురించి ప్రాచుర్యంలోకి తెచ్చారని, మరణించే వరకు తెలుగు భాష వెలుగులను ప్రపంచ వ్యాప్తంగా విస్తరింపజేశారన్నారు. ఈనెల 10న జరిగే సభకు ముఖ్యఅతిథిగా నరసరావుపేట ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు, ప్రధాన వక్తలుగా ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయ పూర్వ ఆచార్యులు జి.కృపాచారి, కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు గ్రహీతలు పాపినేని శివశంకర్, పెనుగొండ లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొని ప్రసంగిస్తారని తెలిపారు.

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM
94406 38515, 80085 73097

స్పందనకు వందనం

● పద్మావతినగర్ ప్రధాన రోడ్డులో చెత్తకుప్పలు రోజులుగా అలాగే ఉండటంతో వీధులు అపరిశుభ్రంగా మారుతున్నాయని స్థానికుడు కిరణ్‌కుమార్ 'మేమున్నాం.. మీకు తోడుగా'కు తెలిపారు. సమస్యను శానిటరీ సూపర్‌వైజర్ అయూబ్‌ఖాన్ దృష్టికి తీసుకెళ్లడంతో ట్రాక్టర్ పంపి చెత్తకుప్పలు తీయించి తరలించారు. ● జాకీర్‌హుస్సేన్‌నగర్ రెండోలైన్‌లో సైడు కాలువల్లో పూడికలు పేరుకునిపోయి మురుగునీరు కదలక దోమల వ్యాప్తి ఎక్కువగా ఉందని స్థానికుడు మౌలాలి 'మేమున్నాం.. మీకు తోడుగా'కు ఫిర్యాదు చేశారు. సమస్యను ప్రజారోగ్య విభాగం అధికారుల దృష్టికి తీసుకెళ్లడంతో కాల్వల్లో పూడికలు తీయించారు. **- న్యూస్‌టుడే, నగరపాలక సంస్థ**

కొత్త పంపు ఏర్పాటు

బుచ్చయ్యతోటలోని చేతి పంపు తుప్పు పట్టి పాడైపోయిన వైనంపై 'ఈనాడు'లో గత నెల 24న 'శిథిలమైన చేతి పంపు' శీర్షికతో ప్రచురితమైన చిత్రవార్తకు అధికారులు స్పందించారు. పాడైపోయిన పంపు తీసేసి కొత్తది ఏర్పాటు చేశారు. **- న్యూస్‌టుడే, నెహ్రూనగర్**

లీకేజీలకు అడ్డుకట్ట పడదా?

సీతానగర్ ప్రధానరోడ్డులో రహదారిపైకి చేరిన నీరు

న్యూస్‌టుడే – నగరపాలక సంస్థ

నగరంలోని అనేక ప్రాంతాల్లో తాగునీటి పైపులైన్లకు లీకులు ఏర్పడి సమస్యలు వస్తున్నా ఇంజినీరింగ్ అధికారులు పట్టించుకోడం లేదు. వాటికి మరమ్మతులు చేయకపోవడంతో తాగునీరు భారీగా లీకై రహదారులు, కాలువల్లోకి చేరుతోంది. దీనివల్ల రిజర్వాయర్ల శివారు ప్రాంతాలకు సరఫరా తగ్గి ఎద్దడి నెలకొంటోంది. తూర్పు పరిధిలోని ఆర్టీసీ కాలనీ పైపులైను రహదారి, సీతానగర్ ప్రధాన రహదారి ప్రాంతాల్లో నెలలుగా లీకేజీలు ఉన్నా అధికారులెవరూ పట్టించుకోవడం లేదని స్థానికులు చెబుతున్నారు. గతంలో ఈ ప్రాంతాల్లో మరమ్మతుల పేరిట రోడ్లను తవ్వి పనులు చేసినా.. తిరిగి అదే ప్రాంతాల్లో లీకేజీల సమస్యలు ఉత్పన్నమవుతున్నాయి.

ఫిర్యాదులు వచ్చినప్పుడే...: నగర పరిధిలోని డివిజన్లలో తాగునీటి పైపులైన్ల పర్యవేక్షణ చేపట్టాల్సిన ఏఈలు, మౌలిక సదుపాయాల కార్యదర్శులు పట్టించుకోవడం లేదు. దీనివల్ల కలుషిత నీరు చేరుతోంది. ప్రజల నుంచి ఫిర్యాదులు వస్తేగాని అధికారులు స్పందించని పరిస్థితి. శ్రీనగర్‌లో ఇటీవల కలుషిత నీటితో పలువురు డయేరియా లక్షణాలతో బాధపడడంతో అధికారులు హడావుడి చేసి, నీటి నమూనాలు సేకరించారు. ఆ తరువాత వదిలేశారు.

ఏళ్లుగా అవే ప్రాంతాల్లో..

లీకేజీలను సరి చేసేందుకు ఒప్పంద కార్మికులతో పాటు లీకేజీ కార్మికులు ఉన్నారు. వీరంతా దశాబ్దాలుగా ఒకే ప్రాంతాల్లో విధులు నిర్వహిస్తున్నారు. ఏఈ, డీఈఈ స్థాయి అధికారులను మంచి చేసుకుని అక్రమాలకు పాల్పడుతున్నారు. అసలు పనులను వదిలేసి గృహ కనెక్షన్లు ఇవ్వడంతోపాటు మరమ్మతుల పేరిట దోపిడీకి పాల్పడుతున్నారు. ఇళ్లలో మరమ్మతులకు ప్రాంతాలను బట్టి రూ.5 వేల నుంచి రూ.10 వేల వరకు వసూలు చేస్తున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి రిజర్వాయర్ల వారీగా పైపులైన్ల పర్యవేక్షణ వ్యవస్థ పక్కాగా ఉండేలా చర్యలు తీసుకోవాల్సి ఉంది.

ఆర్టీసీ కాలనీ రహదారిలో పైపులైను లీకేజీ

THE ELURU CO-OP URBAN BANK
TECU BANK
ది ఏలూరు కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్
Estd : 1914
పరిపాలనా కార్యాలయం: 1వ అంతస్తు, డోర్ నెం. 4-1-14, కెనాల్ రోడ్డు, అగ్రహారం, ఏలూరు-534001, ఏలూరు జిల్లా, సెల్: 91333 72519, ఫోన్: 08812 238143

WALK IN INTERVIEW on 10-11-2025

అనుభవజ్ఞులైన బోర్డు ఆఫ్ డైరెక్టర్లు మరియు ప్రొఫెషనల్స్‌చే నిర్వహించబడుతూ బ్యాంకింగ్ రంగంలో 112 సంవత్సరములుగా సేవలు అందించుచున్న (TECU BANK) టెకు బ్యాంక్ ప్రస్తుతం **"గుంటూరు"** నగరము నందు నూతన శాఖను ప్రారంభించుచున్నాము. ఈ నూతన శాఖలో **మేనేజరు, ఆఫీసర్, క్లర్క్ కమ్ క్యాషియర్ మరియు మార్కెటింగ్ అసోసియేట్** హోదాలో పనిచేయడానికి అర్హత కలిగిన అభ్యర్థులు కావలెను. అర్హత వివరాలు కోసం **www.tecubank.com** notification పేజీని చూడగలరు.

అర్హత కలిగి, ఆసక్తి కలిగిన అభ్యర్థులు **ది. 10-11-2025వ** తేదీ సోమవారం ఉదయం గం. 10.00ల నుండి సాయంత్రం గం. 4.00ల వరకు జరగబోవు ఇంటర్వ్యూలకు తమ ఎడ్యుకేషన్ సర్టిఫికెట్స్, ఎక్స్‌పీరియన్స్ సర్టిఫికెట్స్, ఆధార్ కాపీ, పాన్ కాపీతో బ్యాంకు యొక్క గుంటూరు శాఖ, 3వ ఫ్లోర్, డోర్ నెం. 5-91-10/2, 4వ వీధి, సంజీవని హాస్పటల్ దగ్గర, లక్ష్మీపురం, గుంటూరు చిరునామాకు WALK IN INTERVIEW కొరకు హాజరు కాగలరు.

ప్రదేశం: ఏలూరు
ది. 05-11-2025
సం/- **యం.అచ్యుతరావు**
చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్

ఘనంగా కార్తిక పౌర్ణమి వేడుకలు

దీపారాధన చేస్తున్న భక్తులు

నెహ్రూనగర్, న్యూస్‌టుడే: నగరంలోని ఆలయాల్లో బుధవారం కార్తిక పౌర్ణమి వేడుకలు వైభవంగా నిర్వహించారు. కొత్తపేట, చేనేతకాలనీ, మంగళదాస్‌నగర్, నెహ్రూనగర్, వసంతరాయపురం, రైలుపేట, శ్రీనగర్, పొట్టి శ్రీరాములునగర్, బుచ్చయ్యతోట, ఆర్టీసీ కాలనీ, పరమయ్యకుంట పరిసర ప్రాంతాల్లోని ఆలయాల్లో కార్తిక దీపారాధన చేశారు.

ప్రత్యేక అలంకరణలో శ్రీ కన్యకా పరమేశ్వరి అమ్మవారు

సర్వజన హితానికి దీపోత్సవం: నగరపాలక సంస్థ, న్యూస్‌టుడే: కార్తిక పౌర్ణమి రోజున సర్వజన హితం కోసం దీపోత్సవం చేస్తున్నట్లు ఆలయ ఉత్సవ కమిటీ ఛైర్మన్ కోట శేషగిరి చెప్పారు. బుధవారం ఆర్.అగ్రహారం శ్రీకన్యకా పరమేశ్వరి దేవస్థానంలో కార్తిక దీపోత్సవం వైభవంగా నిర్వహించారు. కార్యక్రమంలో గౌరవ సలహాదారులు కొనకళ్ల సత్యం, వనమా నరేంద్ర, టంగుటూరి అర్జునరావు, కొత్తమాసు శ్రీనివాసరావు పాల్గొన్నారు.

లాలాపేటలో....

ఆంజనేయస్వామి ఆలయంలో....

నెహ్రూనగర్: లాలాపేట వేంకటేశ్వరస్వామి దేవస్థానం, నాజ్‌సెంటర్‌లోని ఆంజనేయ స్వామి ఆలయంలో కార్తిక దీపోత్సవం కనులపండువగా నిర్వహించారు. వేంకటేశ్వరస్వామి ఆలయంలో శంఖు, చక్రాలు, విష్ణునామాల రూపంలో, ఆంజనేయస్వామి ఆలయంలో శివలింగాకారంతో దీపారాధనలు ఆకట్టుకున్నాయి. ఏర్పాట్లను ఈవో, సహాయ కమిషనర్ సుభద్ర పర్యవేక్షించారు.

వేంకటేశ్వరస్వామి ఆలయంలో....

హార్దిక శుభాకాంక్షలు

శ్రీశైలం దేవస్థానం ట్రస్ట్ బోర్డ్ సభ్యులుగా ప్రమాణస్వీకారం చేసి నేడు అభినందన సభ జరుపుకుంటున్న మాకు అత్యంత ఆప్తులు, మిత్రులు, సేవాతత్పరులు, యంగ్ & డైనమిక్ లీడర్, ప్రముఖ పారిశ్రామికవేత్త, మహానాడు మీడియా అధినేత గౌ|| శ్రీ బోడేపూడి వెంకట సుబ్బారావు (BSR) గారికి మా హృదయపూర్వక శుభాకాంక్షలు.

గౌ|| శ్రీ బోడేపూడి వెంకట సుబ్బారావు (BSR) గారు
శ్రీశైలం దేవస్థానం ట్రస్ట్ బోర్డు సభ్యులు

బోడేపూడి వెంకట సుబ్బారావు (BSR) మిత్రమండలి, విజయవాడ

చిక్కాల భవాని శంకర్	చెన్ను శివ శంకర్ బాబు
కొత్త శ్రీరామ కళ్యాణ ప్రతాప్	కనపర్తి వెంకట చలపతిరావు
హరి జయ ప్రకాష్ నారాయణ	ఉప్పల శ్రీనివాసరావు
మండ వెంకట సత్య వర ప్రసాద్	సాలి వేణుగోపాలకృష్ణ కుమార్

సాయి ప్రతీక కన్‌స్ట్రక్షన్స్, విజయవాడ

గుంపులుగా కుక్కలు.. జనానికి ఇబ్బందులు

నెహ్రూనగర్‌లో కుక్కల బెడద తీవ్రంగా ఉందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వీధుల్లో గుంపులుగా తిరుగుతూ జనంపైకి దాడికి దిగుతున్నాయి. నాలుగు రోజుల కిందట న్యూగుంటూరు రైల్వే స్టేషన్‌కు వెళ్లే రహదారిలో అటుగా వెళుతున్నవారిని వీధికుక్క కరిచింది. వాటి నుంచి తప్పించుకునే క్రమంలో వాహనదారులు ప్రమాదాలబారిన పడుతున్నారు. **- న్యూస్‌టుడే, గుంటూరు నేరవార్తలు**

మార్కెట్లోకి హ్యుందాయ్ వెన్యూ కొత్త మోడల్

ఆటోనగర్ (పెదకాకాని), న్యూస్‌టుడే: కొత్త హంగులతో హ్యుందాయ్ వెన్యూ కారు మార్కెట్లోకి వచ్చిందని కుశలవ హ్యుందాయ్ సంస్థ ఏండీ చుక్కపల్లి సిద్ధార్థ చెప్పారు. ఆటోనగర్‌లోని కుశలవ హ్యుందాయ్ షోరూంలో బుధవారం ఈ వాహనాన్ని ఆయన ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ అధునాతన సాంకేతిక పరిజ్ఞానంతో తయారైన ఈ కారు ఎక్కువ విశాలంగా ఉందని, సేఫ్టీ ఫీచర్లు అధికంగా ఉన్నాయని చెప్పారు. ప్రారంభ ధర రూ.7.89 లక్షలని తెలిపారు. ఇప్పటి వరకు దేశ వ్యాప్తంగా 7 లక్షల మంది వెన్యూ కారును వినియోగిస్తున్నారని వెల్లడించారు. ఈ కొత్త మోడల్ ఆకర్షణీయంగా రూపొందించినట్లు చెప్పారు. కార్యక్రమంలో హ్యుందాయ్ మోటార్స్ సీనియర్ మేనేజర్ ధీరజ్ స్వరూప్, ఇన్‌స్టిట్యూషనల్ మేనేజర్ అఖండ ప్రతాప్ సింగ్, షోరూం జీఎం శ్రీధర్, మేనేజర్ ఎండీ ఉస్మాన్ తదితరులు పాల్గొన్నారు.

కొత్త వెన్యూ కారును ప్రదర్శిస్తున్న చుక్కపల్లి సిద్ధార్థ. పక్కన ధీరజ్ స్వరూప్, అఖండ ప్రతాప్‌సింగ్, శ్రీధర్, ఉస్మాన్ తదితరులు

ఘనంగా నృత్య కళాశాల వార్షికోత్సవం

గుంటూరు సాంస్కృతికం, న్యూస్‌టుడే: నటరాజు సంగీత నృత్య కళాశాల 20వ వార్షికోత్సవం బుధవారం రాత్రి ఘనంగా నిర్వహించారు. బృందావన్ గార్డెన్స్ వేంకటేశ్వరస్వామి ఆలయంలో జరిగిన ఈ కార్యక్రమాన్ని ఆలయ పాలకమండలి అధ్యక్షుడు సీహెచ్.మస్తానయ్య, ఉపాధ్యక్షుడు లంకా విజయబాబు, శ్రీవిజేత హైస్కూల్ డైరెక్టర్ చెరుకూరి శ్రీహరి, మాంటిస్సోరి ఆంగ్ల మాధ్యమం స్కూల్ డైరెక్టర్ కేవీ సెబాస్టియన్ తదితరులు జ్యోతి వెలిగించి ప్రారంభించారు. శ్రీవిఘ్నరాజం భజే, శివపంచాక్షరీ స్తోత్రం, కాలభైరవాష్టకం తదితర అంశాలను పలువురు చిన్నారులు చూడముచ్చటగా అభినయించి పెద్దల ప్రశంసలు అందుకున్నారు. అంశాలకు నృత్యగురువు అనంతుల విజయకుమారి నృత్య దర్శకత్వం వహించారు. డాక్టర్ అనంతుల ప్రణయనాథరెడ్డి కార్యక్రమాలను పర్యవేక్షించారు.

చిన్నారుల కూచిపూడి నృత్య ప్రదర్శన

శ్రీశైలం దేవస్థానం బోర్డు సభ్యులుగా ప్రమాణ స్వీకారం చేసి, నేడు ఆత్మీయ సమ్మేళన సత్కారానికి విచ్చేయుచున్న మా ఆప్తమిత్రుడు, నిత్యకృషీవలుడు, నిరాడంబరుడు,

ప్రముఖ పారిశ్రామిక వేత్త **శ్రీ బోడేపూడి వెంకట సుబ్బారావు (BSR)** గారికి హృదయపూర్వక శుభాకాంక్షలు...

ఆ సర్వేశ్వరుని ఆశీస్సులతో మీ సేవా కృషి మరింతగా దేవాలయ అభివృద్ధికి దోహదం కావాలని మనసారా కోరుకుంటూ...

	చుక్కపల్లి రమేష్ పయనీర్ గ్రూప్, ఛైర్మన్	దామచర్ల శ్రీనివాసరావు (DSR) ప్రెసిడెంట్, AP ట్యాక్స్ కన్సల్టెంట్స్ అసోసియేషన్	తులబంధుల అర్జున్‌సాయి పయనీర్ గ్రూప్	గోరంట్ల సాంబశివరావు Coco-Cola డిస్ట్రిబ్యూటర్స్	సరిపూడి అనీల్‌కుమార్ సరిపూడి సుజుకి, ఎండీ	
కొల్లి అనీల్‌కుమార్ టి.డి.పి. కార్యనిర్వాహక కార్యదర్శి, గుంటూరు	కొత్తపల్లి నాగేశ్వరరావు Apex Institutes of English	డా॥ మండవ శ్రీనివాసరావు (పోలీస్ డాక్టర్)	అన్నపురెడ్డి సాయిబ్రహ్మరెడ్డి	రాజేష్ బంగారు సాఫ్ట్‌వేర్ ఇంజినీర్	K.Ch. అంకారావు (బిల్డర్)	C.A.పోలినేని బాలశ్రీనివాస్ పోలినేని అసోసియేట్స్
R.బాల గంగాధర తిలక్ మేనేజర్, మార్గదర్శి చిట్స్, మార్కెట్ బ్రాంచి	మాలెంపాటి ఉమామహేశ్వరరావు కన్సల్‌టెంట్, ఇన్సూరెన్స్ & ఇన్వెస్ట్‌మెంట్ సర్వీసెస్	బోడేపూడి హరికృష్ణ హరి ఇంటీరియర్	ముమ్మనేని రాజేంద్రప్రసాద్ గాయత్రి ఎంటర్‌ప్రైజెస్ (VJA)	M.రవికుమార్ ఇంటీరియర్ సొల్యూషన్స్	ప్రశాంత్ Arihanth Laminates	జొన్నాదుల వెంకటేశ్వరరావు (అడ్వకేట్) శ్రీ వెంకటేశ్వర ప్యాకేజెస్
P.గౌతమ్ జైన్ విక్రమ్ ప్లైవుడ్	ప్రొ॥ A.సాయికిరణ్ కళ్యాణ్ ఏజెన్సీస్	సుబ్బనాచారి S.B. Home Zone, నెల్లూరు	T.మనోజ్‌కుమార్ సాయి శుభమ్ ఇండస్ట్రీస్	వజ్జా వీరాంజనేయులు లక్ష్మీదేవి గ్రానైట్	P.శ్రీకాంత్‌రెడ్డి టెక్సా ఇంటీరియర్	సూర్య బత్తుల Elite Homes
A.S.ప్రకాష్ స్టార్ ఇంటీరియర్	A.అజిత్‌కుమార్ వర్ష ఇంటీరియర్	Y.శ్రీనివాస్ ఆకృతి మాడ్యూలర్ కాన్సెప్ట్	రెడ్డి హనుమంతరావు ఇంటీరియర్ కాంట్రాక్టర్, హైదరాబాదు	కట్టెపోగు అశోక్‌కుమార్ D-Cube ఇంటీరియర్, విజయవాడ	భానుమూర్తి గుండాల చరణ్ ఫైర్ ఎక్విప్‌మెంట్	D.చంద్రశేఖర్‌రెడ్డి DRK కన్‌స్ట్రక్షన్స్
మొక్కపాటి రవీంద్రబాబు శ్రీ మహాలక్ష్మి గ్రానైట్స్, శ్రీ ప్రసన్నాంజనేయ గ్రానైట్స్	SLI Polymers LLP D9 PVC Edge band Tape	ఆచారి మాడ్యులార్స్ ప్రొ: P.V.లక్ష్మణాచారి, ఛైర్మన్ : PACS రెడ్డిపాలెం	Dr.CH.SAI SURYA SURYA MODULAR INDUSTRIES (VJA)	లాం రమేష్, పెమ్మసాని రామకృష్ణ హరి సహస్ర గ్రానైట్స్	లాం శ్రీధర్ స్వర్గ ఫైనాన్షియర్స్ & టిడిపి నాయకులు	గుర్రం ఫణికుమార్ ఓంకార్ షామియానా, గుంటూరు

గ్రూప్-1 జవాబుపత్రాలున్న బాక్సులకు సీల్ వేసి.. భద్రత కల్పించండి

రిజిస్ట్రార్ జ్యుడీషియల్‌కు హైకోర్టు ఆదేశం

ఈనాడు, అమరావతి: గ్రూప్-1 జవాబుపత్రాలను అందజేసేందుకు సిద్ధంగా ఉన్నామని ఏపీపీఎస్సీ తరఫున ఏజీ దమ్మాలపాటి శ్రీనివాస్ బుధవారం హైకోర్టుకు నివేదించారు. 325 మంది అభ్యర్థుల జవాబుపత్రాలు 21 బాక్సులలో ఉన్నాయని తెలిపారు. ఈ వివరాలను పరిగణనలోకి తీసుకున్న ధర్మాసనం.. జవాబుపత్రాలను రిజిస్ట్రార్ జ్యుడీషియల్‌కు అందజేయాలని ఏపీపీఎస్సీ అధికారులను ఆదేశించింది. ఏపీపీఎస్సీ అధికారులిచ్చే.. మాన్యువల్ మూల్యాంకనం(చేతితో దిద్దిన) జవాబుపత్రాలు, డిజిటల్ మూల్యాంకన పత్రాల సీడీలకు సీల్ వేసి, భద్రరచాలని రిజిస్ట్రార్ జ్యుడీషియల్‌ను ఆదేశించింది. 24 గంటల పోలీసు భద్రత, సీసీ కెమెరాల పర్యవేక్షణలో వాటిని ఉంచాలని స్పష్టంచేసింది. తదుపరి విచారణను ఈనెల 11కు వాయిదా వేసింది. హైకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ బట్టు దేవానంద్, జస్టిస్ హరిహరనాథ శర్మతో కూడిన ధర్మాసనం బుధవారం ఈ ఉత్తర్వులిచ్చింది. గ్రూప్-1 జవాబుపత్రాల మాన్యువల్ మూల్యాకనంలో అక్రమాలు చోటుచేసుకున్నాయన్న కారణంతో పరీక్షను రద్దుచేసి, మళ్లీ నిర్వహించాలని హైకోర్టు సింగిల్ జడ్జి 2024 మార్చి 13న కీలక తీర్పు ఇచ్చిన విషయం తెలిసిందే. దీన్ని సవాలు చేస్తూ దాఖలైన అప్పీళ్లపై ఇటీవల తుది విచారణ జరిగింది. సందేహాల నివృత్తి కోసం సోమవారం విచారణ జరిపిన ధర్మాసనం పలు ఆదేశాలు జారీచేసింది. ఈ నేపథ్యంలో బుధవారం జరిగిన విచారణలో జవాబుపత్రాలను అందజేసేందుకు సిద్ధమని ఏజీ హైకోర్టుకు నివేదించారు.

భాగస్వామ్య సదస్సుకు విశాఖ ముస్తాబు!

- ఏయూ ఇంజినీరింగ్ మైదానంలో భారీగా ఏర్పాట్లు
- నగరంలో రూ.42 కోట్లతో అభివృద్ధి, సుందరీకరణ పనులు

ద్రోణంరాజు కూడలి సుందరీకరణ

తెలుగుతల్లి వంతెనపై ఏర్పాటుచేసిన ప్రతిమ

ఈనాడు, విశాఖపట్నం: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న ప్రపంచస్థాయి సీఐఐ భాగస్వామ్య సదస్సుకు విశాఖపట్నం ముస్తాబవుతోంది. ఈ నెల 14, 15 తేదీల్లో ఆంధ్ర విశ్వవిద్యాలయం ఇంజినీరింగ్ మైదానంలో జరగనున్న ఈ సదస్సుకు ఏర్పాట్లు వేగంగా జరుగుతున్నాయి. 40 దేశాల నుంచి 3వేల మంది ప్రతినిధులు హాజరవుతారని అంచనా వేస్తున్నారు. అందుకు తగ్గట్టుగా ప్రధాన వేదికతో పాటు, ప్రత్యేక ప్రాంగణాలు సిద్ధం చేస్తున్నారు. సీఎంతోపాటు గవర్నర్, ఉప రాష్ట్రపతి ఆయా కార్యక్రమాల్లో పాల్గొనే అవకాశాలు ఉండడంతో భద్రతాపరమైన చర్యలు తీసుకుంటున్నారు.

ఒప్పందాలు.. శంకుస్థాపనలు ఇక్కడే

ఏయూ ఇంజినీరింగ్ మైదానంలో 13 ఎకరాల్లో సదస్సుకు ఏర్పాట్లు చేస్తున్నారు. ఇక్కడే దేశ, విదేశాల నుంచి వచ్చే ప్రతినిధులు ప్రభుత్వంతో 410 ఒప్పందాలు చేసుకోనున్నట్లు ఉన్నతాధికారులు తెలిపారు. ఈ మేరకు సుమారు రూ.9.80 లక్షల కోట్ల పెట్టుబడులు వస్తాయని ప్రభుత్వం అంచనా వేస్తోంది. అదే సమయంలో రూ.2.70 లక్షల కోట్లతో చేపట్టనున్న ప్రాజెక్టులకు ముఖ్యమంత్రి చంద్రబాబు శంకుస్థాపనలు చేయనున్నారు.

అతిథులకు చంద్రబాబు విందు

సదస్సు నేపథ్యంలో నవంబరు 13వ తేదీనే ముఖ్యమంత్రి చంద్రబాబు విశాఖ చేరుకోనున్నారు. అతిథులకు ఆ రోజు రాత్రి సీఎం నోవోటెల్ హోటల్‌లో విందు ఇవ్వనున్నట్లు తెలుస్తోంది. దేశ, విదేశాలకు చెందిన రాయబారులు, కాన్సుల్ జనరళ్లు, కేంద్ర, రాష్ట్ర మంత్రులు, పారిశ్రామిక దిగ్గజాలు, వ్యాపార రంగ ప్రముఖులు, అతిథుల కోసం నగరంలోని 26 హోటళ్లలో 1,200 గదులు సిద్ధం చేశారు. దేశ, విదేశాల నుంచి వచ్చే ప్రతినిధులు పర్యాటక ప్రదేశాలను వీక్షించే అవకాశం ఉండడంతో విందు ఏర్పాటుచేసి, అక్కడ వివిధ సాంస్కృతిక ప్రదర్శనలు ఏర్పాటు చేయనున్నారు.

వేగంగా సుందరీకరణ పనులు

సదస్సు నేపథ్యంలో విశాఖ నగరంలో ప్రధాన కూడళ్లు, పర్యాటక ప్రాంతాలను అందంగా తీర్చిదిద్దుతున్నారు. నగర సుందరీకరణకు పురపాలక శాఖ ముఖ్య కార్యదర్శి సురేష్‌కుమార్ ఆధ్వర్యంలో ఒక కమిటీని సైతం ఏర్పాటు చేశారు. రూ.42 కోట్లతో మొత్తం 212 అభివృద్ధి పనులు చకచకా జరుగుతున్నాయి. ప్రతినిధులు పర్యటించే అవకాశం ఉన్న 17 రహదారుల్లో 64 కి.మీ. మేర తారు లేయర్లు, డివైడర్లకు రంగులు, సూచికలు, ఫుట్‌పాత్‌లకు టైల్స్ మార్పు, ఇనుప గ్రిల్స్ ఏర్పాటు చేస్తున్నారు. పచ్చదనానికే రూ.8.80 కోట్లు ఖర్చు చేస్తున్నారు. రహదారుల వెంబడి ఉండే గోడలపై సదస్సు ఉద్దేశం, విశాఖ ప్రత్యేకత తెలిపేలా కుడ్య చిత్రాలు ఏర్పాటు చేస్తున్నారు.

క్యూఆర్ కోడ్‌లతో గుర్తింపుకార్డులు

సదస్సుకు ఈనెల 9వ తేదీలోగా పోర్టల్ ద్వారా రిజిస్ట్రేషన్ల ప్రక్రియ పూర్తయ్యేలా చూస్తున్నారు. హాజరయ్యే ప్రతినిధులకు ఇచ్చిన గుర్తింపు కార్డులపై ప్రత్యేక క్యూఆర్ కోడ్ ఉంటుంది. దానినే సెక్యూరిటీ తనిఖీలకు ఉపయోగించనున్నారు. ఏయూలోని ప్రధాన ప్రాంగణానికి మూడు వైపులా ప్రవేశ, నిష్క్రమణ మార్గాలు ఏర్పాటు చేస్తున్నారు. ప్రముఖులు నేరుగా సదస్సు వద్దకు చేరుకునేలా మూడు హెలిప్యాడ్‌లు సిద్ధం చేశారు. సదస్సు జరిగే సమీపంలో 1,100 కార్లు నిలిపేలా పార్కింగ్ ఏర్పాట్లు చేస్తున్నారు.

గవర్నర్ అబ్దుల్ నజీర్‌కు గౌరవ డాక్టరేట్

ఏపీ గవర్నర్ అబ్దుల్ నజీర్‌కు గౌరవ డాక్టరేట్ ప్రదానం చేస్తున్న కర్ణాటక గవర్నర్, థావర్‌చంద్ గహ్లోత్, కర్ణాటక న్యాయశాఖ మంత్రి హెచ్‌కే పాటిల్

ఈనాడు, అమరావతి: రాష్ట్ర గవర్నర్ ఎస్.అబ్దుల్ నజీర్‌కు కర్ణాటక రాష్ట్ర న్యాయ విశ్వవిద్యాలయం (కేఎస్‌ఎల్‌యూ) గౌరవ డాక్టరేట్ ప్రదానం చేసింది. కర్ణాటకలోని ధార్వాడ్‌లో బుధవారం నిర్వహించిన యూనివర్సిటీ ఏడో స్నాతకోత్సవంలో ఆ రాష్ట్ర గవర్నర్ థావర్‌చంద్ గహ్లోత్ గౌరవ డాక్టరేట్‌ను గవర్నర్ అబ్దుల్ నజీర్‌కు ప్రదానం చేసి సత్కరించారు. తనకు గౌరవ డాక్టరేట్‌ను ఇచ్చినందుకు కర్ణాటక న్యాయ విశ్వవిద్యాలయానికి గవర్నర్ ధన్యవాదాలు తెలిపారు. యూనివర్సిటీ ఉపకులపతి డాక్టర్ సి.బసవరాజు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో కర్ణాటక న్యాయ శాఖ మంత్రి డాక్టర్ హెచ్‌కే పాటిల్ కర్ణాటక రాష్ట్ర సరిహద్దు-నదీ భద్రత కమిషన్ ఛైర్మన్ జస్టిస్ శివరాజ్ వి.పాటిల్ పాల్గొన్నారు.

రాష్ట్రంలో ఎస్ఏఈఎల్ రూ.22వేల కోట్ల పెట్టుబడులు

భాగస్వామ్య సదస్సులో ఎంఓయూ కుదుర్చుకోనున్నట్లు వెల్లడి

ఈనాడు, అమరావతి: రాష్ట్రంలో పునరుత్పాదక విద్యుత్తు, బయోమాస్, డేటా సెంటర్లు, పోర్టుల రంగాల్లో రూ.22 వేల కోట్ల పెట్టుబడులు పెట్టనున్నట్లు ఎస్ఏఈఎల్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ ఒక ప్రకటనలో తెలిపింది. ప్రత్యక్షంగా 7వేల మందికి, పరోక్షంగా 70వేల మందికి ఉపాధి అవకాశాలు లభిస్తాయని పేర్కొంది. విశాఖలో ఈ నెల 14, 15 తేదీల్లో జరగనున్న భాగస్వామ్య సదస్సులో ప్రభుత్వంతో పెట్టుబడుల ప్రతిపాదనలపై ఒప్పందాన్ని కుదుర్చుకోనున్నట్లు తెలిపింది.

పెట్టుబడుల ప్రతిపాదనలు..

- ✦ కడప, కర్నూలు జిల్లాల్లో 1,750 మెగావాట్ల బ్యాటరీ ఎనర్జీ స్టోరేజ్ సిస్టం(బెస్) ప్రాజెక్టుల ఏర్పాటుకు ప్రతిపాదన ఉంది. ఎన్‌హెచ్‌పీసీ, సెకి లింక్డ్ టెండర్లలో వాటిని సంస్థ దక్కించుకుంది.
- ✦ ఒక్కొక్కటి 25 మెగావాట్ల సామర్థ్యంతో 8 బయోమాస్ ప్లాంట్ల ఏర్పాటు. వాటిద్వారా గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి అవకాశాలు.
- ✦ రాష్ట్రంలో అభివృద్ధి చెందుతున్న డిజిటల్ అవకాశాలు వినియోగించుకుని రూ.3వేల కోట్ల పెట్టుబడితో డేటా సెంటర్ ఏర్పాటు.
- ✦ మారిటైం రంగంలో లాజిస్టిక్స్‌ను బలోపేతం చేసేందుకు రూ.4వేల కోట్ల పెట్టుబడితో పోర్టు ఆధారిత మౌలిక సదుపాయాల అభివృద్ధి.

20 మంది బృందంతో పరకామణి కేసు దర్యాప్తు

- నిందితుడు రవికుమార్‌కు ఇతర రాష్ట్రాల్లోనూ ఆస్తులు
- కొన్నేళ్లలోనే ఇంత కూడబెట్టడం అసాధ్యం
- సీఐడీ డీజీ రవిశంకర్ అయ్యన్నార్

సమాచారం తెలపాల్సిన ఫోన్ నంబరు, మెయిల్ ఐడీ చూపుతున్న రవిశంకర్ అయ్యన్నార్

ఈనాడు డిజిటల్- తిరుపతి; న్యూస్‌టుడే- తిరుపతి (నేరవిభాగం): తిరుమలలో జరిగిన పరకామణి కుంభకోణం కేసు దర్యాప్తును 20 మంది సభ్యులతో ఐదు బృందాలుగా బుధవారం ప్రారంభించామని సీఐడీ డీజీ రవిశంకర్ అయ్యన్నార్ తెలిపారు. ప్రధాన కార్యాలయంలో మరో 10 మంది సాంకేతిక సిబ్బంది దర్యాప్తులో పాలుపంచుకుంటున్నారు. ఈ కేసులో నిందితుడు రవికుమార్‌కు తమిళనాడు, కర్ణాటక, హైదరాబాద్, తిరుపతిలో ఆస్తులున్నాయని చెప్పారు. ఇంకా ఎక్కడెక్కడ ఆస్తులున్నాయో సమగ్రంగా విచారించి డిసెంబరు రెండో తేదీ నాటికి హైకోర్టుకు నివేదిక సమర్పిస్తామని పేర్కొన్నారు. తిరుపతిలోని పద్మావతి అతిథిగృహంలో బుధవారం సాయంత్రం ఆయన విలేకర్లతో మాట్లాడారు. 'తిరుమల శ్రీవారి ఆలయ పరకామణి చోరీ కేసు నమోదు, విచారణలో అనేక అవకతవకలు చోటుచేసుకున్నాయి. హైకోర్టు ఆదేశాల మేరకు బృందాలుగా దర్యాప్తు ప్రారంభించాం. అప్పటి తితిదే పాలకమండలి సభ్యులు, అధికారులు, పోలీసు దర్యాప్తు అధికారులను విచారించనున్నాం. 1985లో చేరిన రోజు నుంచి రవికుమార్ వ్యవహార శైలి, సహకరించిన అధికారుల పాత్రపైనా విచారణ జరుగుతుంది. రవికుమార్ స్థిరచరాస్తులు, బ్యాంకు లావాదేవీలు, ఆస్తుల క్రయవిక్రయాలు, బహుమానంగా ఇచ్చిన ఆస్తుల రిజిస్ట్రేషన్, ఇతర అంశాలపై సమగ్రంగా విచారణ చేపట్టనున్నాం. కొన్నేళ్లలో ఇంత ఆస్తులు కూడబెట్టడం సాధారణ ఉద్యోగికి సాధ్యం కాకపోవచ్చు' అని డీజీ పేర్కొన్నారు.

అనుబంధ విషయాలపైనా విచారణ

పరకామణి చోరీ కేసుతోపాటు సంబంధిత ఇతర అంశాలపైనా విచారణ చేపడతామని డీజీ తెలిపారు. నిందితుడి నుంచి తితిదేకు అందిన ఆస్తి పుస్తక విలువ రూ.14 కోట్లుగా చెప్పారు. మార్కెట్‌లో దాని విలువ రూ.40-50 కోట్ల వరకు ఉంటుందని గుర్తించామన్నారు. మరో నుంచి పరకామణి విధులకు వచ్చిన సిబ్బందిని విజిలెన్స్ అధికారులు తనిఖీ చేయలేదని తెలిపారు. రవికుమార్ ప్రస్తుతం హైదరాబాద్‌లో ఉన్నట్లు తెలిసిందన్నారు. ఈ కేసులో ఇప్పటికే కొందరికి నోటీసులు జారీ చేశామన్నారు.

ప్రజలు సహకరించాలి

పరకామణి చోరీ కేసు సమగ్ర దర్యాప్తునకు ప్రజల సహకారం అవసరమని, నిందితుడి వివరాలు తెలిసినవారు 94407 00921 ఫోన్ నంబరుకు లేదా adgcid@ap.gov.in మెయిల్‌కు సమాచారం ఇవ్వాలని కోరారు. సమాచారమిచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామన్నారు.

రాజధాని నిర్మాణంలో భాగస్వాములుకండి: మంత్రి నారాయణ

ఈనాడు, అమరావతి: రాజధాని అమరావతి నిర్మాణంలో భాగస్వాములు కావాలని దుబాయ్‌కి చెందిన ప్రఖ్యాత సంస్థల ప్రతినిధులకు పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి నారాయణ విజ్ఞప్తి చేశారు. ఏపీలో పెట్టుబడులు పెట్టేందుకు అనుకూల వాతావరణం ఉందని తెలిపారు. దుబాయ్ పర్యటనలో భాగంగా చివరి రోజు బుధవారం అజ్మాన్‌లో టెక్టాన్ ఇంజినీరింగ్, కన్‌స్ట్రక్షన్ కంపెనీ ఎండీ ఎస్.లక్ష్మణ్‌తో మంత్రి భేటీ అయ్యారు. విద్యుత్తు, ఆయిల్, గ్యాస్‌తో పాటు భారీ నిర్మాణ ప్రాజెక్టుల్లో టెక్టాన్‌కు 22 ఏళ్ల అనుభవం ఉంది. రిజర్వాయర్లు, పంపింగ్ స్టేషన్లు, ఎలక్ట్రికల్ సబ్‌స్టేషన్ల నిర్మాణానికి అనేక దేశాల్లో ప్రాజెక్టులు చేపట్టింది. ఏపీలో జరుగుతున్న అభివృద్ధి, గత 17 నెలల కాలంలో రాష్ట్రానికి వచ్చిన ప్రాజెక్టుల వివరాలతో పాటు అమరావతి నిర్మాణంపై ఆ కంపెనీ ప్రతినిధులకు మంత్రి వివరించారు. ఆ సంస్థ రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు ఆసక్తి కనబరిచిందని నారాయణ తెలిపారు. కార్బోనాటిక్ కంపెనీ ప్రతినిధులతోనూ మంత్రి సమావేశమై ఏపీలో నౌకా నిర్మాణం, ఏవియేషన్ రంగాల్లో పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు రావాలని ఆహ్వానించారు. బియా కంపెనీ ప్రతినిధులతో మంత్రి సమావేశమై ఏపీలో ఘన వ్యర్థాల నిర్వహణ ప్లాంట్ ఏర్పాటు చేయాలని కోరారు. రాష్ట్రంలో పురపాలక సంఘాలను డంపింగ్ యార్డుల రహితంగా మార్చాలనే లక్ష్యంతో ప్రభుత్వం పని చేస్తున్నట్లుగా వివరించారు.

టీసీఎస్‌కు భూ కేటాయింపుపై కౌంటర్ వేయండి

ప్రభుత్వానికి హైకోర్టు ఆదేశం

ఈనాడు, అమరావతి: టీసీఎస్ సంస్థకు విశాఖపట్నంలో 21.16 ఎకరాల భూమి కేటాయింపును సవాలు చేస్తూ మాజీమంత్రి వడ్డే శోభనాద్రీశ్వరరావు దాఖలుచేసిన పిల్‌పై బుధవారం హైకోర్టు విచారణ జరిపింది. పూర్తి వివరాలతో కౌంటర్ దాఖలు చేయాలని ప్రభుత్వాన్ని ఆదేశిస్తూ, విచారణను ఈ నెల 26కు వాయిదా వేసింది. హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ధీరజ్‌సింగ్ ఠాకూర్, జస్టిస్ చల్లా గుణరంజన్‌తో కూడిన ధర్మాసనం బుధవారం ఈ ఉత్తర్వులిచ్చింది. శోభనాద్రీశ్వరరావు హైకోర్టులో వేసిన పిల్‌పై బుధవారం జరిగిన విచారణలో సీనియర్ న్యాయవాది ఎ.సత్యప్రసాద్ వాదనలు వినిపించారు. భూములను విక్రయించడం లేదని ప్రభుత్వ ప్రత్యేక న్యాయవాది(ఎస్‌జీపీ)గతంలో హైకోర్టుకు తెలిపారన్నారు. ఆ తర్వాత విక్రయించేందుకు జీవో వచ్చిందన్నారు. ఎస్‌జీపీ ఎస్.ప్రణతి వాదనలు వినిపిస్తూ.. ఒప్పందాన్ని టీసీఎస్ అమలుచేస్తేనే భూమిని విక్రయించే అవకాశం ఉందన్నారు. కౌంటర్ వేసేందుకు సమయం కావాలన్నారు.

కాలువల పనులతో అవస్థలు

ఏలూరు బజారులో కాలువపై బల్లలు

కాలువల నిర్మాణాలు ప్రారంభమైనప్పటి నుంచి కొత్త సమస్యలు మొదలయ్యాయి. ప్రత్యేకించి దుకాణాల ఎదుట తవ్వేయడంతో రాకపోకలకు వీల్లేక ఇబ్బంది పడుతున్నారు. కొంతమంది బల్లలు ఏర్పాటు చేసుకున్నారు. కాలువ సైడుగోడల పనులు పూర్తయినందున పైన మూతలు ఏర్పాటు చేస్తే ర్యాంపుల నిర్మాణాలు చేపడతామని స్థానికులు కోరుతున్నారు. **- న్యూస్‌టుడే, నగరపాలక సంస్థ**

ట్రాఫిక్ కష్టాలు తీర్చండి

పూలమార్కెట్ వద్ద వాహనాల రద్దీ

పట్నంబజారు పూలమార్కెట్ కూడలి వద్ద నిత్యం ఉదయం 10 గంటల నుంచి రాత్రి 9 గంటల వరకు విపరీతమైన రద్దీ ఉంటోంది. రహదారి మార్జిన్లను కొంతమంది ఆక్రమించేయడంతో వాహనాలు ముందుకు కదలడం లేదు. వన్‌వే కావడంతో ఇక్కడ నిరంతరం పోలీస్ సిబ్బందిని ఉంచడంతోపాటు ఆక్రమణలు జరగకుండా చర్యలు తీసుకుంటే ట్రాఫిక్ కష్టాలు తప్పుతాయని వాహనదార్లు కోరుతున్నారు. . **- న్యూస్‌టుడే, నగరపాలక సంస్థ**

ఆహార కలుషితంపై చర్యలు తీసుకోండి

గుంటూరు నేరవార్తలు, న్యూస్‌టుడే: అమరావతిలోని ఓ విశ్వవిద్యాలయంలో ఆహారం కలుషితమై విద్యార్థులు అస్వస్థతకు గురైన ఘటనపై కలెక్టర్ ప్రత్యేక విచారణ చేయించి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని సీపీఐ రాష్ట్ర నాయకుడు ముప్పాళ్ల నాగేశ్వరరావు బుధవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. ప్రభుత్వం తక్షణమే జోక్యం చేసుకొని విద్యార్థులకు న్యాయం చేయాలని కోరారు.

బురద రోడ్లకు త్వరలో స్వస్తి

ఆటోనగర్‌లో రూ.1.20 కోట్లతో అభివృద్ధికి అడుగులు

న్యూస్‌టుడే - ఆటోనగర్ (పెదకాకాని)

ఫేజ్-1లో మట్టి రహదారి

ఆటోనగర్‌లో రహదారుల అభివృద్ధికి ఏపీఐఐసీ-ఐలా శ్రీకారం చుట్టింది. ఇందుకోసం రూ.1.20 కోట్లతో తయారు చేసిన అంచనాలకు ఆమోదం లభించడంతో అధికారులు టెండర్లు పిలిచారు. గత కొన్నేళ్లుగా ఆటోనగర్‌లోని ఫేజ్-1, ఫేజ్-2లో రోడ్లు దారుణంగా ఉన్నాయి. వర్షాలు కురిసినప్పుడు బురదమయంగా మారి.. జనం రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. ఇటీవల ఎమ్మెల్యే నసీర్ ఆటోనగర్‌లో పర్యటించినప్పుడు స్థానికులు రోడ్ల సమస్యను ఆయన దృష్టికి తీసుకెళ్లారు. రాజధాని అమరావతికి సమీపంలో ఉన్న పారిశ్రామికవాడలో ఇలాంటి కష్టాలు ఎన్నాళ్లు పడాలని ఆవేదన వ్యక్తం చేశారు. స్పందించిన ఎమ్మెల్యే మట్టి రోడ్లను బీటీ రోడ్లుగా మార్చేందుకు అంచనాలు సిద్ధం చేయాలని ఐలా కమిషనర్ డాక్టర్ నరసింహారావును ఆదేశించారు. ఫేజ్-1, 2, 3, 4లో ధ్వంసమైన రోడ్లను గుర్తించారు. సుమారు 10 రహదారులను అభివృద్ధి చేయాల్సి ఉందని ఐలా ఒక దస్త్రం సిద్ధం చేసి ఉన్నతాధికారులకు పంపింది. ఎమ్మెల్యే నసీర్ చొరవతో ఆమోదం లభించినట్లు ఐలా కమిషనర్ చెప్పారు.

- ఫేజ్ 1, 2ల్లో మట్టి రోడ్లు ఎక్కువగా ఉన్నాయని, గతంలో ఎవరూ పట్టించుకోలేదని స్థానిక వ్యాపారి ఉమామహేశ్వరరావు చెప్పారు.

రెజ్లింగ్ పోటీల్లో తలపడుతున్న క్రీడాకారులు

రెజ్లింగ్ బాలుర ఓవరాల్ ఛాంపియన్ గుంటూరు

నున్న, న్యూస్‌టుడే: స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ (ఎస్‌జీఎఫ్ఏపీ) అండర్-17 బాలుర గ్రీకో-రోమన్ రెజ్లింగ్ ఈవెంట్‌లో గుంటూరు జిల్లా ఓవరాల్ ఛాంపియన్‌షిప్ టైటిల్ కైవసం చేసుకుంది. అండర్-14, 17 అంతర్ జిల్లా బాలబాలికల రెజ్లింగ్ ఛాంపియన్‌షిప్‌ను నున్నలోని అశోక ఫంక్షన్ హాల్‌లో నిర్వహిస్తున్నారు. రెండో రోజు బుధవారం అండర్-17 గ్రీకో-రోమన్ బాలుర విభాగం ముగిసింది. ఏపీ రెజ్లింగ్ అసోసియేషన్ అధ్యక్షుడు కె.భూషణంతో కలిసి ఇన్‌స్పెక్టర్ ఆఫ్ ఫిజికల్ ఎడ్యుకేషన్ మహబూబ్ బాషా, గుంటూరు జిల్లా జట్టుకు ఓవరాల్ ఛాంపియన్‌షిప్ ట్రోఫీ అందజేశారు.

జగన్ తీరు నవ్వులపాలవుతోంది

ఎన్టీఆర్ సర్కిల్, న్యూస్‌టుడే: ప్రతిపక్ష హోదా కూడా లేని జగన్ తీరు నవ్వుల పాలవుతోందని ఎమ్మెల్యే మహమ్మద్ నసీర్ ఎద్దేవా చేశారు. సీఎంఆర్ఎఫ్ లబ్ధిదారులకు రూ.6.01 లక్షల విలువైన చెక్కుల్ని బుధవారం క్యాంప్ కార్యాలయంలో ఆయన అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పీపీపీ విధానంలో మెడికల్ కళాశాలల నిర్మాణం ద్వారా వైద్య విద్యార్థులకు బంగారు భవిష్యత్తు అందించాలని కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుంటే జగన్ విమర్శలు చేయడం హాస్యాస్పదంగా ఉందన్నారు. ఇప్పటికే రాష్ట్ర వ్యాప్తంగా రూ.500 కోట్ల సీఎంఆర్ఎఫ్ నిధులు విడుదల చేసి బాధితులను ఆదుకున్నామన్నారు.

లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేసిన ఎమ్మెల్యే మహమ్మద్ నసీర్

తుళ్లూరు-2 సీఐ, విలేకరిపై కేసులు

పట్టాభిపురం, న్యూస్‌టుడే: తుళ్లూరు-2 సీఐ, ఓ దినపత్రిక విలేకరి(ఈనాడు కాదు)పై పట్టాభిపురం ఠాణాలో కేసులు నమోదయ్యాయి. పోలీసుల కథనం ప్రకారం.. సీఐ శ్రీనివాసరావు.. తన అధికారాన్ని అడ్డుపెట్టుకుని అసభ్య పదజాలంతో దూషిస్తూ బెదిరిస్తున్నారని, ఆయన అరాచకాలను విలేకరిగా బయటపెట్టినందుకు బెదిరిస్తున్నారని, కొందరిని తన ఇంటి పైకి పంపి కారును ధ్వంసం చేయించారని విలేకరి పట్టాభిపురం పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు. అయితే సీఐ శ్రీనివాసరావు భార్య సుధ ఫిర్యాదు మేరకు పట్టాభిపురం పోలీసులు విలేకరి అరుణ్‌కుమార్‌పై కేసు నమోదు చేశారు. 2023లో రూ.2 లక్షలు డబ్బు ఇవ్వాలని అరుణ్‌కుమార్ బెదిరించాడని, ఇవ్వనందుకు తన భర్త శ్రీనివాసరావు విధులకు ఆటంకం కలిగిస్తూ.. ఇష్టం వచ్చినట్లు నిరాధార వార్తలు రాయడంతో మానసిక క్షోభకు గురవుతున్నారన్నారు. డబ్బు ఇవ్వకపోతే ఇచ్చే వరకు రాస్తానని బెదిరించాడని, కులం పేరుతో దూషించాడని ఆమె పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

కాలువలు పరిశీలిస్తున్న కమిషనర్ శ్రీనివాసులు

చెత్త సేకరణలో నిర్లక్ష్యం వద్దు

నగరపాలక సంస్థ, న్యూస్‌టుడే: నగరంలో స్వచ్ఛత కోసం ప్రతి పౌరుడు భాగస్వామి కావాలని, ప్రతి ఇంటి నుంచి వచ్చే వ్యర్థాలను తడి, పొడి చెత్తగా వేరు చేసి పారిశుద్ధ్య కార్మికులకు ఇవ్వాలని కమిషనర్ పులి శ్రీనివాసులు చెప్పారు. బుధవారం కమిషనర్ రెడ్డిపాలెం, విజయపురికాలనీ, అన్నపూర్ణ నగర్, హిమనీనగర్, టెలికం నగర్, అరండల్‌పేట ప్రాంతాల్లో పారిశుద్ధ్యం, అభివృద్ధి పనులు పరిశీలించి, సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. కమిషనర్ మాట్లాడుతూ వ్యర్థాలను వేరు చేయడం ద్వారా రీసైక్లింగ్, కంపోస్ట్ తయారు చేసేందుకు ఆలోచన చేయాలన్నారు. చెత్త సేకరణ విధుల్లో నిర్లక్ష్యంతో ఉంటే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కమిషనర్ వెంట డీఈఈ రమేష్‌బాబు, ఎస్ఎస్ ప్రసాద్, ఐజాక్ పాల్గొన్నారు.

ఉచిత శిక్షణ సద్వినియోగం చేసుకోండి

గోరంట్ల: మైనార్టీ అభ్యర్థులకు పోటీ పరీక్షలకు ఉచిత శిక్షణ ఇస్తున్నామని మైనార్టీస్ ఆర్థిక సంస్థ ఈడీ షేక్ ఫైజుద్దీన్ బుధవారం ఒక ప్రకటన విడుదల చేశారు. మైనార్టీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో సెంటర్ ఫర్ ఎడ్యుకేషనల్ డెవలప్‌మెంట్ ఆఫ్ మైనార్టీస్ సంస్థ సౌజన్యంతో నిరుద్యోగ మైనార్టీ యువతకు పోటీ పరీక్షలకు శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. ఎస్ఐ, కానిస్టేబుల్, టెట్, డీఎస్సీ పోటీ పరీక్షలకు ఆన్‌లైన్, ఆఫ్‌లైన్ ద్వారా ఉచిత శిక్షణ ఇస్తారన్నారు. అర్హత, ఆసక్తి ఉన్న మైనార్టీ యువత దరఖాస్తులను ఆన్‌లైన్ పోర్టల్ https://apcedmmwd.org లో నమోదు చేసుకోవాలని కోరారు. 0866-2970567 నంబరును సంప్రదించవచ్చన్నారు.

రూ.లక్షలతో కొన్నారు... మూలకు చేర్చారు

వెండింగ్ మిషన్

నగరపాలక సంస్థ, న్యూస్‌టుడే: ప్లాస్టిక్, పాలిథిన్ సంచులను నిషేధించినందున వస్త్రం, జూట్, కాగితం సంచుల వినియోగంపై అధికారులు ప్రజలకు అవగాహన కల్పించడంలో విఫలమయ్యారు. వస్త్ర సంచిని ప్రజలకు అందుబాటులో ఉంచేందుకు జీఎంసీ చేపట్టిన విధానం తుస్సుమంది. రూ. లక్షల వ్యయంతో చెన్నై నుంచి రెండు వస్త్రం సంచులను ఇచ్చే క్లాత్ వెండింగ్ మిషన్లను జీఎంసీ కొనుగోలు చేసింది. ఇందులో రూ.20 నోటుగానీ, రెండు రూ.10 నోట్లుగానీ, కాయిన్స్‌గానీ నాలుగు రూ.5 కాయిన్స్ వేసినా వస్త్ర సంచి బయటకు వచ్చేలా ఏర్పాటు చేశారు. గాంధీపార్కు, బృందావన్‌గార్డెన్స్ ఎన్టీఆర్ స్టేడియం వద్ద ప్రజలకు అందుబాటులో ఉంచారు. వీటికి ఆదరణ లేకపోవడంతో ఎన్టీఆర్ స్టేడియం వద్ద మిషన్‌ను తెచ్చి జీఎంసీలో మూలకు చేర్చారు. మరో మిషన్ గాంధీ పార్కు ద్వారం వద్ద ఉన్నా ఎవరూ వినియోగించడం లేదు. ఇలాంటి ఆలోచనలను అమల్లోకి తెచ్చేముందు అవి విజయవంతమవుతాయా? లేదా? అన్నది పరిశీలించి నిర్ణయాలు తీసుకుంటే ప్రజాధనం వృథా కాకుండా ఉంటుంది.

బస్టాండు మార్గం.. అపరిశుభ్రతకు నిలయం

లోపలికి వెళ్లే మార్గంలో చెత్త, వ్యర్థాలు

నందివెలుగురోడ్డు వైపు నుంచి బస్టాండ్‌లోకి వచ్చేచోట అపరిశుభ్రత నెలకొంది. దుర్గంధం భరించలేకపోతున్నామని స్థానికంగా వ్యాపారాలు చేసేవారు చెబుతున్నారు. బస్టాండ్‌లోకి రాకపోకలు సాగించే మార్గాలను కూడా శుభ్రం చేయించేలా అధికారులు దృష్టి సారించాలని ప్రయాణికులు కోరుతున్నారు. **- న్యూస్‌టుడే, నగరపాలక సంస్థ**

రూ.2.66 కోట్ల అభివృద్ధి పనులకు శ్రీకారం

భూమి పూజ చేస్తున్న ఎమ్మెల్యే మాధవి, కోవెలమూడి రవీంద్ర

పట్టాభిపురం, న్యూస్‌టుడే: గుంటూరు పశ్చిమ నియోజకవర్గంలో ఒక్కరోజే రూ.2.66 కోట్ల అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టామని ఎమ్మెల్యే గళ్లా మాధవి పేర్కొన్నారు. భాగ్యనగర్, వికాస్‌నగర్, ఎస్వీఎన్ కాలనీ, జేకేసీ కళాశాల రోడ్డు ప్రాంతాల్లో బుధవారం పలు అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే మాధవితో పాటు మేయర్ కోవెలమూడి రవీంద్ర భూమి పూజ నిర్వహించారు. ఎమ్మెల్యే మాధవి మాట్లాడుతూ రూ.2.66 కోట్ల విలువైన రోడ్లు, డ్రెయినేజీ, లైటింగ్ వంటి అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టామన్నారు. అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లుగా ముఖ్యమంత్రి చంద్రబాబు పాలన సాగిస్తున్నారన్నారు. ఎస్వీఎన్ కాలనీ, జేకేసీ రోడ్డు పరిసరాల్లో హెవీలోడ్ టిప్పర్ల రాకపోకలతో విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని, సమస్య పరిష్కారానికి ట్రాఫిక్ డీఎస్పీ, సీఐతో చర్చించి కానిస్టేబుల్ ఉండేలా చూస్తామన్నారు. మేయర్ రవీంద్ర మాట్లాడుతూ నగర పరిధిలోని అన్ని డివిజన్లలో అభివృద్ధి పనులు ముమ్మరంగా సాగుతున్నాయన్నారు. శివారు ప్రాంతాల్లోనూ మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యం ఇస్తున్నామన్నారు. కార్యక్రమంలో కార్పొరేటర్ వేములపల్లి శ్రీరాంప్రసాద్, తెదేపా నాయకులు కనపర్తి శ్రీనివాసరావు, కసుకుర్తి హనుమంతరావు, సింగంశెట్టి వీరయ్య పాల్గొన్నారు.

వేలం ప్రకటన

In The Court of the Hon'ble III Addl. Junior Civil Judge, Guntur

EP No. 264/2023 In A.C./C.F. No. 994/2021

Between:
M/s. Margadarsi Chit Fund Pvt. Ltd. ...Decree Holder
and
Mr. M.Sivaramakrishna Reddy ...Judgement Debtor-1

పై నెంబరు E.P.లో Decree Holderకు రావలసిన బాకీ నిమిత్తము Mr. M.Siva Rama Krishna Reddy, S/o. M.Sambasiva Reddy, JDR1కి చెందిన ఈ దిగువ షెడ్యూల్ దాఖలా స్థిరాస్థి ది. 24-11-2025 తేదిన పై కోర్టు ఉత్తర్వుల మేరకు వేలం జరిపించుటకు ఉత్తర్వులు పొందియున్నారు. ది.24-11-2025 తేదిన శ్రీ కోర్టు వారి ఎదుట వేలం జరుగునని వేలంలో పాల్గొనదలచినవారు పై కోర్టు ఎదుట హాజరు అయి వేలపు షరతులకు లోబడి పాల్గొనవచ్చునని ఇందు మూలముగా తెలియజేయడమైనది.

Document No. 3831/2015, Dated: 22-06-2015, SRO: Koretipadu.

షెడ్యూలు: All That Dilapitated (Condition) House No. 4-5-60/14 Assesment No. 5261/B/2 admeasuring 195.44 Sq. Yards in D.No. 34/1, Situated at Sai Baba Road Area, Koretipadu Village & Mandal, Guntur Sub-Urban, Guntur Town, Guntur Dist., and bounded as follows: North: Property of N. Govindaiah, South: 20' Wide Road left by M.Sambi Reddy, East: Boundary of Property of A. Sambaiah, West: Property of A Uday Kumari.

DHR Value Rs. 40,00,00/-
Amin Value Rs. 58,00,000/-
వేలం వాయిదా Date: 24-11-2025
Further Hearing Date: 01-12-2025
(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)

ఇట్లు
Smt. D.S.K. Kumari, M.R.K. Srinivas, M.R.K. Seetha Ramaiah,
Advocate for DHR, 1/5, Brodipet, Guntur
Mobile No's: 96039 11172, 80085 36566

గుంటూరు పశ్చిమ

చిత్రలేఖనంలో మెరిసిన బాలికలు

ఏటీ అగ్రహారం, న్యూస్‌టుడే: ఏటీ అగ్రహారంలోని ది సెంట్రల్ హైస్కూల్‌లో 'ఈనాడు' ఆధ్వర్యంలో ప్రతిభా పాటవ పోటీలు బుధవారం జరిగాయి. పోటీల్లో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. 'మీకు ఇష్టమైన పండగ' అనే అంశంపై నిర్వహించిన చిత్రలేఖనం పోటీల్లో పలువురు చక్కని చిత్రాలు తీర్చిదిద్దారు. కె.జాహ్నవిరెడ్డి (9వ తరగతి), కె.శ్రావ్య(7వ తరగతి), సీహెచ్.రోహిత్ (8వ తరగతి) ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచారు. పాఠశాల డైరెక్టర్ రామచంద్రరావు, ఉపాధ్యాయులు దుర్గాదేవి, హిమబిందు, తులసీదుర్గ విజేతలకు బహుమతులు, ప్రశంసాపత్రాలు అందజేశారు.

విజేతలకు బహుమతులు అందజేసిన పాఠశాల ఉపాధ్యాయులు

తుళ్లూరు-2 సీఐ, విలేకరిపై కేసులు

పట్టాభిపురం, న్యూస్‌టుడే: తుళ్లూరు-2 సీఐ, ఓ దినపత్రిక విలేకరి(ఈనాడు కాదు)పై పట్టాభిపురం ఠాణాలో కేసులు నమోదయ్యాయి. పోలీసుల కథనం ప్రకారం.. సీఐ శ్రీనివాసరావు.. తన అధికారాన్ని అడ్డుపెట్టుకుని అసభ్య పదజాలంతో దూషిస్తూ బెదిరిస్తున్నారని, ఆయన అరాచకాలను విలేకరిగా బయటపెట్టినందుకు బెదిరిస్తున్నారని, కొందరిని తన ఇంటి పైకి పంపి కారును ధ్వంసం చేయించారని విలేకరి పట్టాభిపురం పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు. అయితే సీఐ శ్రీనివాసరావు భార్య సుధ ఫిర్యాదు మేరకు పట్టాభిపురం పోలీసులు విలేకరి అరుణ్‌కుమార్‌పై కేసు నమోదు చేశారు. 2023లో రూ.2 లక్షలు డబ్బు ఇవ్వాలని అరుణ్‌కుమార్ బెదిరించాడని, ఇవ్వనందుకు తన భర్త శ్రీనివాసరావు విధులకు ఆటంకం కలిగిస్తూ. . ఇష్టం వచ్చినట్లు నిరాధార వార్తలు రాయడంతో మానసిక క్షోభకు గురవుతున్నారన్నారు. డబ్బు ఇవ్వకపోతే ఇచ్చే వరకు రాస్తానని బెదిరించాడని, కులం పేరుతో దూషించాడని ఆమె పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

చెత్త సేకరణలో నిర్లక్ష్యం వద్దు

నగరపాలక సంస్థ: ప్రతి ఇంటి నుంచి వచ్చే వ్యర్థాలను తడి, పొడి చెత్తగా వేరు చేసి పారిశుద్ధ్య కార్మికులకు ఇవ్వాలని కమిషనర్ పులి శ్రీనివాసులు చెప్పారు. బుధవారం కమిషనర్ రెడ్డిపాలెం, విజయపురి కాలనీ, అన్నపూర్ణనగర్, హిమనీనగర్, టెలికం నగర్, అరండల్‌పేట ప్రాంతాల్లో పారిశుద్ధ్యం, అభివృద్ధి పనులు పరిశీలించారు.

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM

80086 22566, 97042 53525, 80085 74897

? పండరీపురం ఒకటో లైను రామాలయం ప్రాంతంలో రెండు నెలలుగా కాలువల్లో మురుగు తొలగించకపోవడం, రహదారులను శుభ్రపర్చకపోవడంతో అటుగా రాకపోకలు సాగించాలంటే ముక్కు మూసుకోవాల్సి వస్తోంది. పారిశుద్ధ్య కార్మికులకు చెప్పినా పట్టించుకోవడం లేదు. **- స్థానికులు** ✔ వెంటనే పారిశుద్ధ్య సిబ్బందిని పంపి కాలువల్లో పేరుకుపోయిన చెత్త తొలగిస్తాం.

-ఎన్‌వీఎస్ ప్రసాద్, శానిటరీ సూపర్‌వైజర్

కాలువల్లో మురుగు తొలగింపు: అరండల్‌పేట ప్రధాన వీధుల్లోని కాలువల్లో మురుగు పేరుకుపోయి పారుదలకు ఆటంకం ఏర్పడింది. సమస్యను 'మేమున్నాం మీకు తోడుగా' ద్వారా శానిటరీ ఇన్‌స్పెక్టర్ మనోహర్ దృష్టికి తీసుకెళ్లాం. ఆయన పారిశుద్ధ్య సిబ్బందిని పంపి కాలువల్లో పేరుకుపోయిన మురుగు తొలగించారు. **-న్యూస్‌టుడే, నగరంపాలెం**

స్పందనకు వందనం

ధర వరలు

కృష్ణనగర్ రైతుబజార్‌లో నిన్నటి ధరలు(కేజీ రూ.ల్లో): టమాట 28, వంగ 63, బెండ 43, పచ్చిమిర్చి 25, కాకర 62, బీర 54, క్యాబేజి 28, క్యారెట్ 78, దొండ 42, బంగాళదుంప 27, ఉల్లిపాయలు 24, గోరుచిక్కుళ్లు 53, దోస 25, సొర 38, పొట్ల 38, అరటికాయ 7, పెద్దచిక్కుళ్లు 75, చామదుంప 24, మునగ 10, బీట్‌రూట్ 43, కీరదోసకాయ 34, బీన్స్ 78, క్యాప్సికమ్ 64, కొత్తిమీర 30, ఆకుకూరలు 18, నిమ్మకాయలు 28, అల్లం 80, వెల్లుల్లి 110. - **న్యూస్‌టుడే, పట్టాభిపురం**

కళ్లకు గంతలు.. మూడేళ్లకే గుంతలు

గత ప్రభుత్వంలో పనుల తీరిదీ

పట్టాభిపురం, న్యూస్‌టుడే

గత వైకాపా ప్రభుత్వంలో జరిగిన అభివృద్ధే అరకొర.. అందులోనూ నాణ్యత, ప్రమాణాలు పాటించకుండా నేతలు, అధికారులు, గుత్తేదారులు కుమ్మక్కై కూడబలుక్కుని దోచుకున్నారనే దానికి ఈ రహదారే నిదర్శనం. నిత్యం రద్దీగా ఉండే ఆ రోడ్డు అప్పట్లో అధ్వానంగా ఉండడంతో పాటు ఆక్రమణలకు గురై కుచించుకుపోయింది. దీనిని విస్తరించి అభివృద్ధి చేసేందుకు 2022లో వైకాపా ప్రభుత్వం నిధులు మంజూరు చేసింది. ఆ ఏడాది మార్చిలో రహదారి అభివృద్ధి పనులకు అప్పట్లో అధికారంలో ఉన్న వైకాపా నేతలు శంకుస్థాపన చేశారు. భూమి పూజ చేసిన వెంటనే పనులు ప్రారంభించలేదు. ఆరేడు నెలలు జాప్యం జరిగింది. హాట్‌మిక్స్ బీటీ రోడ్డు నిర్మాణం చేపట్టారు. గుత్తేదారు నాణ్యత, ప్రమాణాలు పాటించక పోవడంతో మూడేళ్లకే గుంతలమయమై అధ్వాన స్థితికి చేరుకుంది.

రోడ్డు అంతా ఇలా గుంతలమయం..

నిధులు: రూ.72 లక్షలు
రోడ్డు: బృందావన్ గార్డెన్స్ సెంటర్ నుంచి దేవాపురం రెండో లైను వరకు
నిర్మాణం: 2022

అడుగడుగునా గుంతలే.. బృందావన్ గార్డెన్స్ సెంటర్, ఎన్టీఆర్ స్టేడియం పక్క నుంచి పట్టాభిపురం ఠాణా మీదుగా కంకరగుంట ఓవర్‌బ్రిడ్జికి చేరుకునేందుకు ఇదే ప్రధాన రహదారి. గత ప్రభుత్వంలో ఈ రోడ్డును పూర్తిగా అభివృద్ధి చేయలేదు. రూ.72 లక్షలు సాధారణ నిధులతో బృందావన్ గార్డెన్స్ సెంటర్ నుంచి దేవాపురం రెండో లైను వరకు మాత్రమే రోడ్డును విస్తరించి హాట్‌మిక్స్ బీటీ రోడ్డు నిర్మాణం చేపట్టారు. గుత్తేదారు నెలలుగా పనులు నిలిపివేసి.. తర్వాత ప్రారంభించాక హడావుడిగా చేయడంతో పాటు నాణ్యత, ప్రమాణాలు పాటించకుండా నిర్మించడంతో ఈ పరిస్థితి దాపురించిందని స్థానికులు విమర్శిస్తున్నారు. అధికారులు సైతం పనులు పర్యవేక్షణలో నిర్లక్ష్యంగా వ్యవహరించారు. రోడ్డంతా కోతకు గురై గుంతలు పడి అధ్వానంగా తయారైందని వాహనచోదకులు విమర్శిస్తున్నారు. 12, 20, 40 ఎం.ఎం కంకర, డస్ట్ మిక్స్ చేసి ఆరు అంగుళాల మేరకు వేసి రోలింగ్ తిప్పి చదును చేయాల్సి ఉన్నా నాణ్యత పాటించలేదన్న ఆరోపణలున్నాయి. రెండు లేయర్లుగా బీటీ రోడ్డు వేయాల్సి ఉండగా.. హడావుడిగా పనులు చేసి మమ అనిపించారు. దీంతో పది కాలాలు మన్నికగా ఉండాల్సిన రోడ్డు మూడేళ్లకే అధ్వానంగా తయారైంది.

10న సీపీ బ్రౌన్ జయంతి సభ

గోరంట్ల, న్యూస్‌టుడే: సీపీ బ్రౌన్ జయంతి సభను ఈనెల 10వ తేదీన విజ్ఞాన్ నిరులా మహిళ ఇంజినీరింగ్ కళాశాలలో నిర్వహిస్తున్నట్లు జనచైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షుడు వి.లక్ష్మణరెడ్డి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. సీపీ బ్రౌన్ బ్రిటిష్ ఉన్నతాధికారిగా కొనసాగుతూ తెలుగు భాష అభివృద్ధికి అత్యున్నత సేవలు అందించారన్నారు. వేమన పద్యాలను సేకరించి, ప్రచురించి ప్రాచుర్యంలోకి తెచ్చారని, మరణించే వరకు తెలుగు భాష వెలుగులను ప్రపంచ వ్యాప్తంగా విస్తరింపజేశారన్నారు. ఈనెల 10న జరిగే సభకు ముఖ్యఅతిథిగా నరసరావుపేట ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు, ప్రధాన వక్తలుగా ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయ పూర్వ ఆచార్యులు జి.కృపాచారి, కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు గ్రహీతలు పాపినేని శివశంకర్, పెనుగొండ లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొని ప్రసంగిస్తారని తెలిపారు.

రూ.2.66 కోట్ల అభివృద్ధి పనులకు శ్రీకారం

పట్టాభిపురం: గుంటూరు పశ్చిమ నియోజకవర్గంలో ఒక్కరోజే రూ.2.66 కోట్ల అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టామని ఎమ్మెల్యే గళ్లా మాధవి పేర్కొన్నారు. భాగ్యనగర్, వికాస్‌నగర్, ఎస్వీఎన్ కాలనీ, జేకేసీ కళాశాల రోడ్డు ప్రాంతాల్లో బుధవారం పలు అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే మాధవితో పాటు మేయర్ కోవెలమూడి రవీంద్ర భూమి పూజ నిర్వహించారు. ఎమ్మెల్యే మాధవి మాట్లాడుతూ రూ.2.66 కోట్ల విలువైన రోడ్లు, డ్రెయినేజీ, లైటింగ్ వంటి అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టామన్నారు. అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లుగా ముఖ్యమంత్రి చంద్రబాబు పాలన సాగిస్తున్నారన్నారు. ఎస్వీఎన్ కాలనీ, జేకేసీ రోడ్డు పరిసరాల్లో హెవీలోడ్ టిప్పర్ల రాకపోకలతో విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని, సమస్య పరిష్కారానికి ట్రాఫిక్ డీఎస్పీ, సీఐతో చర్చించి కానిస్టేబుల్ ఉండేలా చూస్తామన్నారు. మేయర్ రవీంద్ర మాట్లాడుతూ నగర పరిధిలోని అన్ని డివిజన్లలో అభివృద్ధి పనులు ముమ్మరంగా సాగుతున్నాయన్నారు. శివారు ప్రాంతాల్లోనూ మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యం ఇస్తున్నామన్నారు. కార్యక్రమంలో కార్పొరేటర్ శ్రీరాంప్రసాద్, తెదేపా నాయకులు కనపర్తి శ్రీనివాసరావు, కసుకుర్తి హనుమంతరావు, సింగంశెట్టి వీరయ్య పాల్గొన్నారు.

భూమి పూజ చేస్తున్న ఎమ్మెల్యే మాధవి, మేయర్ రవీంద్ర

Estd : 1914 THE ELURU CO-OP URBAN BANK
TECU BANK
ది ఏలూరు కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్
పరిపాలనా కార్యాలయం: 1వ అంతస్తు, డోర్ నెం. 4-1-14, కెనాల్ రోడ్డు, అగ్రహారం, ఏలూరు-534001, ఏలూరు జిల్లా, సెల్: 91333 72519, ఫోన్: 08812 238143

WALK IN INTERVIEW on 10-11-2025

అనుభవజ్ఞులైన బోర్డు ఆఫ్ డైరెక్టర్లు మరియు ప్రొఫెషనల్స్‌చే నిర్వహించబడుతూ బ్యాంకింగ్ రంగంలో 112 సంవత్సరములుగా సేవలు అందించుచున్న (TECU BANK) టెకు బ్యాంక్ ప్రస్తుతం **"గుంటూరు"** నగరము నందు నూతన శాఖను ప్రారంభించుచున్నాము. ఈ నూతన శాఖలో **మేనేజరు, ఆఫీసర్, క్లర్క్ కమ్ క్యాషియర్ మరియు మార్కెటింగ్ అసోసియేట్** హోదాలో పనిచేయడానికి అర్హత కలిగిన అభ్యర్థులు కావలెను. అర్హత వివరాలు కోసం **www.tecubank.com** notification పేజీని చూడగలరు.

అర్హత కలిగి, ఆసక్తి కలిగిన అభ్యర్థులు **ది. 10-11-2025వ** తేదీ సోమవారం ఉదయం గం. 10.00ల నుండి సాయంత్రం గం. 4.00ల వరకు జరగబోవు ఇంటర్వ్యూలకు తమ ఎడ్యుకేషన్ సర్టిఫికెట్స్, ఎక్స్‌పీరియన్స్ సర్టిఫికెట్స్, ఆధార్ కాపీ, పాన్ కాపీతో బ్యాంకు యొక్క గుంటూరు శాఖ, 3వ ఫ్లోర్, డోర్ నెం. 5-91-10/2, 4వ వీధి, సంజీవని హాస్పటల్ దగ్గర, లక్ష్మీపురం, గుంటూరు చిరునామాకు WALK IN INTERVIEW కొరకు హాజరు కాగలరు.

ప్రదేశం: ఏలూరు
ది. 05-11-2025
సం/- **యం.అచ్యుతరావు**
చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్



హార్దిక శుభాకాంక్షలు

శ్రీశైలం దేవస్థానం ట్రస్ట్ బోర్డ్ సభ్యులుగా ప్రమాణస్వీకారం చేసి నేడు అభినందన సభ జరుపుకుంటున్న మాకు అత్యంత ఆప్తులు, మిత్రులు, సేవాతత్పరులు, యంగ్ & డైనమిక్ లీడర్, ప్రముఖ పారిశ్రామికవేత్త, మహానాడు మీడియా అధినేత గౌ॥ శ్రీ బోడేపూడి వెంకట సుబ్బారావు (BSR) గారికి మా హృదయపూర్వక శుభాకాంక్షలు.

గౌ॥ శ్రీ బోడేపూడి వెంకట సుబ్బారావు (BSR) గారు
శ్రీశైలం దేవస్థానం ట్రస్ట్ బోర్డు సభ్యులు

బోడేపూడి వెంకట సుబ్బారావు (BSR) మిత్రమండలి, విజయవాడ

చిక్కాల భవాని శంకర్	చెన్ను శివ శంకర్ బాబు
కొత్త శ్రీరామ కళ్యాణ ప్రతాప్	కనపర్తి వెంకట చలపతిరావు
హరి జయ ప్రకాశ్ నారాయణ	ఉప్పాల శ్రీనివాసరావు
మండ వెంకట సత్య వర ప్రసాద్	సాలి వేణుగోపాలకృష్ణ కుమార్

సాయి ప్రీతిక కన్‌స్ట్రక్షన్స్, విజయవాడ



జన్మదిన శుభాకాంక్షలు

ప్రేమ, అభిమానం, స్నేహం కలబోసిన నిస్వార్థ ప్రజానాయకుడు... మచ్చలేని చంద్రుడు... మన శ్రీధరన్నకు జన్మదిన శుభాకాంక్షలు...

డా॥ కొమ్మాలపాటి శ్రీధర్ గారు
పల్నాడు జిల్లా TDP అధ్యక్షులు

	అర్తిమళ్ళ రమేష్ - పల్నాడు జిల్లా టి.డి.పి. ప్రధాన కార్యదర్శి
	వడ్లమూడి కిషోర్ - టి.డి.పి నాయకులు, పెదకూరపాడు
క్రిష్ణమనేని లక్ష్మణ్ (చిన్న) - పెదకూరపాడు నియోజకవర్గ టి.డి.పి నాయకులు	రామినేని రాజా - టిడిపి నాయకులు, పెదకూరపాడు
ఏటుకూరి గంగా - టి.డి.పి నాయకులు, పెదకూరపాడు	క్రిష్ణమనేని లలితబాబు - టిడిపి నాయకులు, పెదకూరపాడు

SRISAILA DEVASTHANAM SARVAM - SIVAM - SATYAM

అభినందన సభ

శ్రీశైలం దేవస్థానం బోర్డు సభ్యులుగా ప్రమాణ స్వీకారం చేసి, నేడు ఆత్మీయ సమ్మేళన సత్కారానికి విచ్చేయుచున్న మా ఆప్తమిత్రుడు, నిత్యకృషివలుడు, నిరాడంబరుడు, ప్రముఖ పారిశ్రామిక వేత్త శ్రీ బోడేపూడి వెంకట సుబ్బారావు (BSR) గారికి హృదయపూర్వక శుభాకాంక్షలు...
ఆ సర్వేశ్వరుని ఆశీస్సులతో మీ సేవా కృషి మరింతగా దేవాలయ అభివృద్ధికి దోహదం కావాలని మనసారా కోరుకుంటూ...

	చుక్కపల్లి రమేష్ - పయనీర్ గ్రూప్, ఛైర్మన్	దామచర్ల శ్రీనివాసరావు (DSR) - ప్రెసిడెంట్, AP ట్యాక్స్ కన్సల్టెంట్స్ అసోసియేషన్	తులబంధుల అర్జున్‌సాయి - పయనీర్ గ్రూప్	గోరంట్ల సాంబశివరావు - Coco-Cola డిస్ట్రిబ్యూటర్స్	సరిపూడి అనీల్‌కుమార్ - సరిపూడి సుజుకి, ఎండీ	
కొల్లి అనీల్‌కుమార్ - టి.డి.పి. కార్యనిర్వాహక కార్యదర్శి, గుంటూరు	కొత్తపల్లి నాగేశ్వరరావు - Apex Institutes of English	డా॥ మండవ శ్రీనివాసరావు - (పోలీస్ డాక్టర్)	అన్నపురెడ్డి సాయిబ్రహ్మారెడ్డి	రాజేష్ బంగారు - సాఫ్ట్‌వేర్ ఇంజనీర్	K.Ch. అంకారావు - (బిల్డర్)	C.A.పోలినేని బాలశ్రీనివాస్ - పోలినేని అసోసియేట్స్
R.బాల గంగాధర తిలక్ - మేనేజర్, మార్గదర్శి చిట్స్, మార్కెట్ బ్రాంచి	మాలెంపాటి ఉమామహేశ్వరరావు - కన్సల్‌టెంట్, ఇన్స్యూరెన్స్ & ఇన్వెస్ట్‌మెంట్ సర్వీసెస్	బోడేపూడి హరికృష్ణ - హరి ఇంటీరియర్	ముమ్మనేని రాజేంద్రప్రసాద్ - గాయత్రి ఎంటర్‌ప్రైజెస్ (VJA)	M.రవికుమార్ - ఇంటీరియర్ సొల్యూషన్స్	ప్రశాంత్ - Arihanth Laminates	జొన్నాదుల వెంకటేశ్వరరావు (అడ్వకేట్) - శ్రీ వెంకటేశ్వర ప్యాకేజెస్
P.గౌతమ్ జైన్ - విక్రమ్ ప్లైవుడ్	ప్రొ॥ A.సాయికిరణ్ - కళ్యాణ్ ఏజెన్సీస్	సుబ్బనాచారి - S.B. Home Zone, నెల్లూరు	T.మనోజ్‌కుమార్ - సాయి శుభమ్ ఇండస్ట్రీస్	వజ్జా వీరాంజనేయులు - లక్ష్మీదేవి గ్రానైట్	P.శ్రీకాంత్‌రెడ్డి - టెక్సా ఇంటీరియర్	సూర్య బత్తుల - Elite Homes
A.S.ప్రకాష్ - స్టార్ ఇంటీరియర్	A.అజిత్‌కుమార్ - వర్షి ఇంటీరియర్	Y.శ్రీనివాస్ - ఆకృతి మాడ్యూలర్ కాన్సెప్ట్	రెడ్డి హనుమంతరావు - ఇంటీరియర్ కాంట్రాక్టర్, హైదరాబాదు	కట్టెపోగు అశోక్‌కుమార్ - D-Cube ఇంటీరియర్, విజయవాడ	భానుమూర్తి గుండాల - చరణ్ ఫైర్ ఎక్విప్‌మెంట్	D.చంద్రశేఖర్‌రెడ్డి - DRK కన్‌స్ట్రక్షన్స్
మొక్కపాటి రవీంద్రబాబు - శ్రీ మహాలక్ష్మీ గ్రానైట్స్, శ్రీ ప్రసన్నాంజనేయ గ్రానైట్స్	SLI Polymers LLP D9 PVC Edge band Tape	ఆచారి మాడ్యులార్స్ - ప్రొ: P.V.లక్ష్మణాచారి, ఛైర్మన్ : PACS రెడ్డిపాలెం	Dr.CH.SAI SURYA - SURYA MODULAR INDUSTRIES (VJA)	లాం రమేష్, పెమ్మసాని రామకృష్ణ - హరి సహస్ర గ్రానైట్స్	లాం శ్రీధర్ - స్వర్గ ఫైనాన్షియర్స్ & టిడిపి నాయకులు	గుర్రం ఫణికుమార్ - ఓంకార్ షామియానా, గుంటూరు

(c) eenadu

గ్రూప్‌-1 జవాబుపత్రాలున్న బాక్స్‌లకు సీల్‌ వేసి.. భద్రత కల్పించండి

రిజిస్ట్రార్‌ జ్యుడీషియల్‌కు హైకోర్టు ఆదేశం

ఈనాడు, అమరావతి: గ్రూప్‌-1 జవాబుపత్రాలను అందజేసేందుకు సిద్ధంగా ఉన్నామని ఏపీపీఎస్సీ తరఫున ఏజీ దమ్మాలపాటి శ్రీనివాస్‌ బుధవారం హైకోర్టుకు నివేదించారు. 325 మంది అభ్యర్థుల జవాబుపత్రాలు 21 బాక్స్‌లలో ఉన్నాయని తెలిపారు. ఈ వివరాలను పరిగణనలోకి తీసుకున్న ధర్మాసనం.. జవాబుపత్రాలను రిజిస్ట్రార్‌ జ్యుడీషియల్‌కు అందజేయాలని ఏపీపీఎస్సీ అధికారులను ఆదేశించింది. ఏపీపీఎస్సీ అధికారులిచ్చే.. మాన్యువల్‌ మూల్యాంకనం(చేతితో దిద్దిన) జవాబుపత్రాలు, డిజిటల్‌ మూల్యాంకన పత్రాల సీడీలకు సీల్‌ వేసి, భద్రపరచాలని రిజిస్ట్రార్‌ జ్యుడీషియల్‌ను ఆదేశించింది. 24 గంటల పోలీసు భద్రత, సీసీ కెమెరాల పర్యవేక్షణలో వాటిని ఉంచాలని స్పష్టంచేసింది. తదుపరి విచారణను ఈనెల 11కు వాయిదా వేసింది. హైకోర్టు న్యాయమూర్తులు జస్టిస్‌ బట్టు దేవానంద్‌, జస్టిస్‌ హరిహరనాథ శర్మతో కూడిన ధర్మాసనం బుధవారం ఈ ఉత్తర్వులిచ్చింది. గ్రూప్‌-1 జవాబుపత్రాల మాన్యువల్‌ మూల్యాకనంలో అక్రమాలు చోటుచేసుకున్నాయన్న కారణంతో పరీక్షను రద్దుచేసి, మళ్లీ నిర్వహించాలని హైకోర్టు సింగిల్‌ జడ్జి 2024 మార్చి 13న కీలక తీర్పు ఇచ్చిన విషయం తెలిసిందే. దీన్ని సవాలు చేస్తూ దాఖలైన అప్పీళ్లపై ఇటీవల తుది విచారణ జరిగింది. సందేహాల నివృత్తి కోసం సోమవారం విచారణ జరిపిన ధర్మాసనం పలు ఆదేశాలు జారీచేసింది. ఈ నేపథ్యంలో బుధవారం జరిగిన విచారణలో జవాబుపత్రాలను అందజేసేందుకు సిద్ధమని ఏజీ హైకోర్టుకు నివేదించారు.

భాగస్వామ్య సదస్సుకు విశాఖ ముస్తాబు!

- ఏయూ ఇంజినీరింగ్‌ మైదానంలో భారీగా ఏర్పాట్లు
- నగరంలో రూ.42 కోట్లతో అభివృద్ధి, సుందరీకరణ పనులు

ద్రోణంరాజు కూడలి సుందరీకరణ

తెలుగుతల్లి వంతెనపై ఏర్పాటుచేసిన ప్రతిమ

ఈనాడు, విశాఖపట్నం: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న ప్రపంచస్థాయి సీఐఐ భాగస్వామ్య సదస్సుకు విశాఖపట్నం ముస్తాబవుతోంది. ఈ నెల 14, 15 తేదీల్లో ఆంధ్ర విశ్వవిద్యాలయం ఇంజినీరింగ్‌ మైదానంలో జరగనున్న ఈ సదస్సుకు ఏర్పాట్లు వేగంగా జరుగుతున్నాయి. 40 దేశాల నుంచి 3వేల మంది ప్రతినిధులు హాజరవుతారని అంచనా వేస్తున్నారు. అందుకు తగ్గట్టుగా ప్రధాన వేదికతో పాటు, ప్రత్యేక ప్రాంగణాలు సిద్ధం చేస్తున్నారు. సీఎంతోపాటు గవర్నర్‌, ఉప రాష్ట్రపతి ఆయా కార్యక్రమాల్లో పాల్గొనే అవకాశాలు ఉండడంతో భద్రతాపరమైన చర్యలు తీసుకుంటున్నారు.

ఒప్పందాలు.. శంకుస్థాపనలు ఇక్కడే

ఏయూ ఇంజినీరింగ్‌ మైదానంలో 13 ఎకరాల్లో సదస్సుకు ఏర్పాట్లు చేస్తున్నారు. ఇక్కడే దేశ, విదేశాల నుంచి వచ్చే ప్రతినిధులు ప్రభుత్వంతో 410 ఒప్పందాలు చేసుకోనున్నట్లు ఉన్నతాధికారులు తెలిపారు. ఈ మేరకు సుమారు రూ.9.80 లక్షల కోట్ల పెట్టుబడులు వస్తాయని ప్రభుత్వం అంచనా వేస్తోంది. అదే సమయంలో రూ.2.70 లక్షల కోట్లతో చేపట్టనున్న ప్రాజెక్టులకు ముఖ్యమంత్రి చంద్రబాబు శంకుస్థాపనలు చేయనున్నారు.

అతిథులకు చంద్రబాబు విందు

సదస్సు నేపథ్యంలో నవంబరు 13వ తేదీనే ముఖ్యమంత్రి చంద్రబాబు విశాఖ చేరుకోనున్నారు. అతిథులకు ఆ రోజు రాత్రి సీఎం నోవోటెల్‌ హోటల్‌లో విందు ఇవ్వనున్నట్లు తెలుస్తోంది. దేశ, విదేశాలకు చెందిన రాయబారులు, కాన్సుల్‌ జనరళ్లు, కేంద్ర, రాష్ట్ర మంత్రులు, పారిశ్రామిక దిగ్గజాలు, వ్యాపార రంగ ప్రముఖులు, అతిథుల కోసం నగరంలోని 26 హోటళ్లలో 1,200 గదులు సిద్ధం చేశారు. దేశ, విదేశాల నుంచి వచ్చే ప్రతినిధులు పర్యాటక ప్రదేశాలను వీక్షించే అవకాశం ఉండడంతో విందు ఏర్పాటుచేసి, అక్కడ వివిధ సాంస్కృతిక ప్రదర్శనలు ఏర్పాటు చేయనున్నారు.

వేగంగా సుందరీకరణ పనులు

సదస్సు నేపథ్యంలో విశాఖ నగరంలో ప్రధాన కూడళ్లు, పర్యాటక ప్రాంతాలను అందంగా తీర్చిదిద్దుతున్నారు. నగర సుందరీకరణకు పురపాలక శాఖ ముఖ్య కార్యదర్శి సురేష్‌కుమార్‌ ఆధ్వర్యంలో ఒక కమిటీని సైతం ఏర్పాటు చేశారు. రూ.42 కోట్లతో మొత్తం 212 అభివృద్ధి పనులు చకచకా జరుగుతున్నాయి. ప్రతినిధులు పర్యటించే అవకాశం ఉన్న 17 రహదారుల్లో 64 కి.మీ. మేర తారు లేయర్లు, డివైడర్లకు రంగులు, సూచికలు, ఫుట్‌పాత్‌లకు టైల్స్‌ మార్పు, ఇనుప గ్రిల్స్‌ ఏర్పాటు చేస్తున్నారు. పచ్చదనానికే రూ.8.80 కోట్లు ఖర్చు చేస్తున్నారు. రహదారుల వెంబడి ఉండే గోడలపై సదస్సు ఉద్దేశం, విశాఖ ప్రత్యేకత తెలిపేలా కుడ్య చిత్రాలు ఏర్పాటు చేస్తున్నారు.

క్యూఆర్‌ కోడ్‌లతో గుర్తింపుకార్డులు

సదస్సుకు ఈనెల 9వ తేదీలోగా పోర్టల్‌ ద్వారా రిజిస్ట్రేషన్ల ప్రక్రియ పూర్తయ్యేలా చూస్తున్నారు. హాజరయ్యే ప్రతినిధులకు ఇచ్చిన గుర్తింపు కార్డులపై ప్రత్యేక క్యూఆర్‌ కోడ్‌ ఉంటుంది. దానినే సెక్యూరిటీ తనిఖీలకు ఉపయోగించనున్నారు. ఏయూలోని ప్రధాన ప్రాంగణానికి మూడు వైపులా ప్రవేశ, నిష్క్రమణ మార్గాలు ఏర్పాటు చేస్తున్నారు. ప్రముఖులు నేరుగా సదస్సు వద్దకు చేరుకునేలా మూడు హెలిప్యాడ్‌లు సిద్ధం చేశారు. సదస్సు జరిగే సమీపంలో 1,100 కార్లు నిలిపేలా పార్కింగ్‌ ఏర్పాట్లు చేస్తున్నారు.

గవర్నర్‌ అబ్దుల్‌ నజీర్‌కు గౌరవ డాక్టరేట్‌

ఏపీ గవర్నర్‌ అబ్దుల్‌ నజీర్‌కు గౌరవ డాక్టరేట్‌ ప్రదానం చేస్తున్న కర్ణాటక గవర్నర్‌, థావర్‌చంద్‌ గహ్లోత్‌, కర్ణాటక న్యాయశాఖ మంత్రి హెచ్‌కే పాటిల్‌

ఈనాడు, అమరావతి: రాష్ట్ర గవర్నర్‌ ఎస్‌.అబ్దుల్‌ నజీర్‌కు కర్ణాటక రాష్ట్ర న్యాయ విశ్వవిద్యాలయం (కేఎస్‌ఎల్‌యూ) గౌరవ డాక్టరేట్‌ ప్రదానం చేసింది. కర్ణాటకలోని ధార్వాడలో బుధవారం నిర్వహించిన యూనివర్సిటీ ఏడో స్నాతకోత్సవంలో ఆ రాష్ట్ర గవర్నర్‌ థావర్‌చంద్‌ గహ్లోత్‌ గౌరవ డాక్టరేట్‌ను గవర్నర్‌ అబ్దుల్‌ నజీర్‌కు ప్రదానం చేసి సత్కరించారు. తనకు గౌరవ డాక్టరేట్‌ను ఇచ్చినందుకు కర్ణాటక న్యాయ విశ్వవిద్యాలయానికి గవర్నర్‌ ధన్యవాదాలు తెలిపారు. యూనివర్సిటీ ఉపకులపతి డాక్టర్‌ సి.బసవరాజు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో కర్ణాటక న్యాయ శాఖ మంత్రి డాక్టర్‌ హెచ్‌కే పాటిల్‌ కర్ణాటక రాష్ట్ర సరిహద్దు-నదీ భద్రత కమిషన్‌ ఛైర్మన్‌ జస్టిస్‌ శివరాజ్‌ వి.పాటిల్‌ పాల్గొన్నారు.

రాష్ట్రంలో ఎస్‌ఏఈఎల్‌ రూ.22వేల కోట్ల పెట్టుబడులు

భాగస్వామ్య సదస్సులో ఎంఓయూ కుదుర్చుకోనున్నట్లు వెల్లడి

ఈనాడు, అమరావతి: రాష్ట్రంలో పునరుత్పాదక విద్యుత్తు, బయోమాస్‌, డేటా సెంటర్లు, పోర్టుల రంగాల్లో రూ.22 వేల కోట్ల పెట్టుబడులు పెట్టనున్నట్లు ఎస్‌ఏఈఎల్‌ ఇండస్ట్రీస్‌ లిమిటెడ్‌ ఒక ప్రకటనలో తెలిపింది. ప్రత్యక్షంగా 7వేల మందికి, పరోక్షంగా 70వేల మందికి ఉపాధి అవకాశాలు లభిస్తాయని పేర్కొంది. విశాఖలో ఈ నెల 14, 15 తేదీల్లో జరగనున్న భాగస్వామ్య సదస్సులో ప్రభుత్వంతో పెట్టుబడుల ప్రతిపాదనలపై ఒప్పందాన్ని కుదుర్చుకోనున్నట్లు తెలిపింది.

పెట్టుబడుల ప్రతిపాదనలు..

✦ కడప, కర్నూలు జిల్లాల్లో 1,750 మెగావాట్ల బ్యాటరీ ఎనర్జీ స్టోరేజ్‌ సిస్టం(బెస్‌) ప్రాజెక్టుల ఏర్పాటుకు ప్రతిపాదన ఉంది. ఎన్‌హెచ్‌పీసీ, సెకి లింక్డ్‌ టెండర్లలో వాటిని సంస్థ దక్కించుకుంది.

✦ ఒక్కొక్కటి 25 మెగావాట్ల సామర్థ్యంతో 8 బయోమాస్‌ ప్లాంట్ల ఏర్పాటు. వాటిద్వారా గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి అవకాశాలు.

✦ రాష్ట్రంలో అభివృద్ధి చెందుతున్న డిజిటల్‌ అవకాశాలు వినియోగించుకుని రూ.3వేల కోట్ల పెట్టుబడితో డేటా సెంటర్‌ ఏర్పాటు.

✦ మారిటైం రంగంలో లాజిస్టిక్స్‌ను బలోపేతం చేసేందుకు రూ.4వేల కోట్ల పెట్టుబడితో పోర్టు ఆధారిత మౌలిక సదుపాయాల అభివృద్ధి.

20 మంది బృందంతో పరకామణి కేసు దర్యాప్తు

- నిందితుడు రవికుమార్‌కు ఇతర రాష్ట్రాల్లోనూ ఆస్తులు
- కొన్నేళ్లలోనే ఇంత కూడబెట్టడం అసాధ్యం
- సీఐడీ డీజీ రవిశంకర్‌ అయ్యన్నార్‌

సమాచారం తెలపాల్సిన ఫోన్‌ నంబరు, మెయిల్‌ ఐడీ చూపుతున్న రవిశంకర్‌ అయ్యన్నార్‌

ఈనాడు డిజిటల్‌- తిరుపతి; న్యూస్‌టుడే- తిరుపతి (నేరవిభాగం): తిరుమలలో జరిగిన పరకామణి కుంభకోణం కేసు దర్యాప్తును 20 మంది సభ్యులతో ఐదు బృందాలుగా బుధవారం ప్రారంభించామని సీఐడీ డీజీ రవిశంకర్‌ అయ్యన్నార్‌ తెలిపారు. ప్రధాన కార్యాలయంలో మరో 10 మంది సాంకేతిక సిబ్బంది దర్యాప్తులో పాలుపంచుకుంటున్నారన్నారు. ఈ కేసులో నిందితుడు రవికుమార్‌కు తమిళనాడు, కర్ణాటక, హైదరాబాద్‌, తిరుపతిల్లో ఆస్తులున్నాయని చెప్పారు. ఇంకా ఎక్కడెక్కడ ఆస్తులున్నాయో సమగ్రంగా విచారించి డిసెంబర్‌ రెండో తేదీ నాటికి హైకోర్టుకు నివేదిక సమర్పిస్తామని పేర్కొన్నారు. తిరుపతిలోని పద్మావతి అతిథిగృహంలో బుధవారం సాయంత్రం ఆయన విలేకర్లతో మాట్లాడారు. ‘తిరుమల శ్రీవారి ఆలయ పరకామణి చోరీ కేసు నమోదు, విచారణలో అనేక అవకతవకలు చోటుచేసుకున్నాయి. హైకోర్టు ఆదేశాల మేరకు బృందాలుగా దర్యాప్తు ప్రారంభించాం. అప్పటి తితిదే పాలకమండలి సభ్యులు, అధికారులు, పోలీసు దర్యాప్తు అధికారులను విచారించనున్నాం. 1985లో మఠంలో చేరిన రోజు నుంచి రవికుమార్‌ వ్యవహార శైలి, సహకరించిన అధికారుల పాత్రపైనా విచారణ జరుగుతుంది. రవికుమార్‌ స్థిరచరాస్తులు, బ్యాంకు లావాదేవీలు, ఆస్తుల క్రయవిక్రయాలు, బహుమానంగా ఇచ్చిన ఆస్తుల రిజిస్ట్రేషన్‌, ఇతర అంశాలపై సమగ్రంగా విచారణ చేపట్టనున్నాం. కొన్నేళ్లలో ఇంత ఆస్తులు కూడబెట్టడం సాధారణ ఉద్యోగికి సాధ్యం కాకపోవచ్చు’ అని డీజీ పేర్కొన్నారు.

అనుబంధ విషయాలపైనా విచారణ

పరకామణి చోరీ కేసుతోపాటు సంబంధిత ఇతర అంశాలపైనా విచారణ చేపడతామని డీజీ తెలిపారు. నిందితుడి నుంచి తితిదేకు అందిన ఆస్తి పుస్తక విలువ రూ.14 కోట్లుగా చెప్పారు. మార్కెట్‌లో దాని విలువ రూ.40-50 కోట్ల మధ్య ఉంటుందని గుర్తించామన్నారు. మఠం నుంచి పరకామణి విధులకు వచ్చిన సిబ్బందిని విజిలెన్స్‌ అధికారులు తనిఖీ చేయలేదని తెలిపారు. రవికుమార్‌ ప్రస్తుతం హైదరాబాద్‌లో ఉన్నట్లు తెలిసిందన్నారు. ఈ కేసులో ఇప్పటికే కొంతమందికి నోటీసులు జారీ చేశామన్నారు.

ప్రజలు సహకరించాలి

పరకామణి చోరీ కేసు సమగ్ర దర్యాప్తునకు ప్రజల సహకారం అవసరమని, నిందితుడి వివరాలు తెలిసినవారు 94407 00921 ఫోన్‌ నంబరుకు లేదా adgcid@ap.gov.in మెయిల్‌కు సమాచారం ఇవ్వాలని కోరారు. సమాచారమిచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామన్నారు.

రాజధాని నిర్మాణంలో భాగస్వాములుకండి: మంత్రి నారాయణ

ఈనాడు, అమరావతి: రాజధాని అమరావతి నిర్మాణంలో భాగస్వాములు కావాలని దుబాయ్‌కి చెందిన ప్రఖ్యాత సంస్థల ప్రతినిధులకు పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి నారాయణ విజ్ఞప్తి చేశారు. ఏపీలో పెట్టుబడులు పెట్టేందుకు అనుకూల వాతావరణం ఉందని తెలిపారు. దుబాయ్‌ పర్యటనలో భాగంగా చివరి రోజు బుధవారం అజ్మాన్‌లో టెక్టాన్‌ ఇంజినీరింగ్‌, కనస్ట్రక్షన్‌ కంపెనీ ఎండీ ఎస్‌.లక్ష్మణ్‌తో మంత్రి భేటీ అయ్యారు. విద్యుత్తు, ఆయిల్‌, గ్యాస్‌తో పాటు భారీ నిర్మాణ ప్రాజెక్టుల్లో టెక్టాన్‌కు 22 ఏళ్ల అనుభవం ఉంది. రిజర్వాయర్లు, పంపింగ్‌ స్టేషన్లు, ఎలక్ట్రికల్‌ సబ్‌స్టేషన్ల నిర్మాణానికి అనేక దేశాల్లో ప్రాజెక్టులు చేపట్టింది. ఏపీలో జరుగుతున్న అభివృద్ధి, గత 17 నెలల కాలంలో రాష్ట్రానికి వచ్చిన ప్రాజెక్టుల వివరాలతో పాటు అమరావతి నిర్మాణంపై ఆ కంపెనీ ప్రతినిధులకు మంత్రి వివరించారు. ఆ సంస్థ రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు ఆసక్తి కనబరిచిందని నారాయణ తెలిపారు. కార్బోనాటిక్‌ కంపెనీ ప్రతినిధులతోనూ మంత్రి సమావేశమై ఏపీలో నౌకా నిర్మాణం, ఏవియేషన్‌ రంగాల్లో పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు రావాలని ఆహ్వానించారు. బియా కంపెనీ ప్రతినిధులతో మంత్రి సమావేశమై ఏపీలో ఘన వ్యర్థాల నిర్వహణ ప్లాంట్‌ ఏర్పాటు చేయాలని కోరారు. రాష్ట్రంలో పురపాలక సంఘాలను డంపింగ్‌ యార్డుల రహితంగా మార్చాలనే లక్ష్యంతో ప్రభుత్వం పని చేస్తున్నట్లుగా వివరించారు.

టీసీఎస్‌కు భూ కేటాయింపుపై కౌంటర్‌ వేయండి

ప్రభుత్వానికి హైకోర్టు ఆదేశం

ఈనాడు, అమరావతి: టీసీఎస్‌ సంస్థకు విశాఖపట్నంలో 21.16 ఎకరాల భూమి కేటాయింపును సవాలు చేస్తూ మాజీమంత్రి వడ్డే శోభనాద్రీశ్వరరావు దాఖలుచేసిన పిల్‌పై బుధవారం హైకోర్టు విచారణ జరిపింది. పూర్తి వివరాలతో కౌంటర్‌ దాఖలు చేయాలని ప్రభుత్వాన్ని ఆదేశిస్తూ, విచారణను ఈ నెల 26కు వాయిదా వేసింది. హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్‌ ధీరజ్‌సింగ్‌ ఠాకుర్‌, జస్టిస్‌ చల్లా గుణరంజన్‌తో కూడిన ధర్మాసనం బుధవారం ఈ ఉత్తర్వులిచ్చింది. శోభనాద్రీశ్వరరావు హైకోర్టులో వేసిన పిల్‌పై బుధవారం జరిగిన విచారణలో సీనియర్‌ న్యాయవాది ఎ.సత్యప్రసాద్‌ వాదనలు వినిపించారు. భూములను విక్రయించడం లేదని ప్రభుత్వ ప్రత్యేక న్యాయవాది(ఎస్‌జీపీ)గతంలో హైకోర్టుకు తెలిపారన్నారు. ఆ తర్వాత విక్రయించేందుకు జీవో వచ్చిందన్నారు. ఎస్‌జీపీ ఎస్‌.ప్రణతి వాదనలు వినిపిస్తూ.. ఒప్పందాన్ని టీసీఎస్‌ అమలుచేస్తేనే భూమిని విక్రయించే అవకాశం ఉందన్నారు. కౌంటర్‌ వేసేందుకు సమయం కావాలన్నారు.

జ్వాలాతోరణాన్ని ప్రారంభిస్తున్న సత్యనారాయణ, లలితాంబ దంపతులు

మారుతి దేవాలయంలో కోటి దీపోత్సవ జ్యోతిర్లింగం

వెంకటరమణ కాలనీ కోదండ రామాలయంలో..

వైభవంగా కార్తిక దీపోత్సవం

గుంటూరు సాంస్కృతికం, న్యూస్‌టుడే: కార్తిక మాస పౌర్ణమి సందర్భంగా నగరంలోని పలు దేవాలయాలు, గృహ సముదాయాల్లో కార్తిక దీపోత్సవాలు, జ్వాలాతోరణ మహోత్సవాలు భక్తిప్రపత్తులతో జరిగాయి. బృందావన్‌ గార్డెన్స్‌ వేంకటేశ్వరస్వామి దేవాలయంలో సామూహిక సత్యనారాయణస్వామి వ్రతాలు నిర్వహించారు. సాయంత్రం ధార్మిక ప్రాంగణంలో భారతీ ధార్మిక విజ్ఞాన పరిషత్‌ వ్యవస్థాపకులు బొల్లేపల్లి సత్యనారాయణ, లలితాంబ దంపతుల నిర్వహణలో జ్వాలాతోరణోత్సవం, సామూహిక మృత్యుంజయ మహాశివలింగాభిషేకాలు, చండీ, గణపతి, రుద్ర హోమాలు ఆలయ ప్రధాన అర్చకుడు మాధవస్వామి బృందం ఆధ్వర్యంలో జరిగాయి. కార్యక్రమంలో ఆలయ పాలకమండలి అధ్యక్ష, కార్యదర్శులు, సభ్యులు, శ్రీశైలం దేవస్థానం పాలకమండలి సభ్యుడు బోడేపూడి సుబ్బారావు, డాక్టర్‌ కొండబోలు బసవపున్నయ్య తదితరులు పాల్గొన్నారు. మారుతీ దేవాలయంలో పాలకమండలి కార్యదర్శి తంగిరాల శ్రీనివాస్‌, సభ్యులు కొర్రపాటి రామారావు తదితరుల నిర్వహణలో జ్వాలాతోరణోత్సవం, కోటి దీపోత్సవం, దీపదానాలు కనులపండువగా సాగాయి.

జూట్‌మిల్లు ప్రాంతంలోని చంద్రమౌళీశ్వరస్వామి దేవాలయంలో ..

పట్టాభిపురం రామలింగేశ్వరస్వామి దేవాలయంలో పంచామృతాభిషేకాలు

పట్టాభిపురం: మారుతీనగర్‌లోని గౌరీశంకర స్వామి దేవాలయంలో సహస్ర జ్యోతిర్లింగార్చన, జ్వాలాతోరణ మహోత్సవం, సహస్ర మృత్తికా లింగాభిషేక అర్చనలు చేశారు.

పట్టాభిపురం, న్యూస్‌టుడే: పట్టాభిపురంలోని గంగా పార్వతి సమేత రామలింగేశ్వరస్వామి దేవాలయంలో మహిళలు దీపారాధన చేశారు. రమా సహిత సత్యనారాయణ స్వామి దేవాలయంలో సత్యనారాయణ స్వామి వ్రతాలు చేశారు. మారుతీనగర్‌లోని గౌరీ శంకరస్వామి దేవాలయంలో స్వామి వారికి, ఆంజనేయస్వామికి ఏకకాలంలో మహాన్యాసపూర్వక రుద్రాభిషేకాలు నిర్వహించారు. వెంకటరమణ కాలనీలోకి కోదండ రామాలయం, జూట్‌మిల్లు ప్రాంతంలోని చంద్రమౌళీశ్వరస్వామి ఆలయంలో కార్తిక దీపోత్సవం కనులపండువగా సాగింది. ఎస్వీఎన్‌ కాలనీ మ్యాంగో వీధిలో కార్తిక పౌర్ణమి వేడుకల్లో ఎమ్మెల్యే మాధవి పాల్గొని పూజలు చేశారు.

కనులపండువగా అయ్యప్పస్వామి పడిపూజ

పట్టాభిపురం, న్యూస్‌టుడే: కార్తిక పౌర్ణమి పర్వదినాన స్వామియే శరణం అయ్యప్ప.. అంటూ దీక్షాపరుల శరణుఘోష నగరంలో మిన్నంటింది. గుంటూరు పశ్చిమ ఎమ్మెల్యే గళ్లా మాధవి, రామచంద్రరావు దంపతుల ఆధ్వర్యంలో శ్రీనివాసరావుపేటలోని జ్యోతిర్మయి మైదానంలో బుధవారం నిర్వహించిన అయ్యప్ప పడిపూజ మహోత్సవం కనులపండువగా జరిగింది. అయ్యప్ప స్వామికి పంచామృతాలు, పుష్పాలు, పండ్లు, గంధం, విబూధితో అభిషేకాలు చేశారు. గుంటుపల్లి శ్రీనివాసరావు గురుస్వామి నేతృత్వంలో పడిపూజ భక్తి శ్రద్ధలతో నిర్వహించగా.. వేలాది మంది భక్తులు తిలకించారు. కుమార్‌ గురుస్వామి, కుమారస్వామి.. అయ్యప్ప భజనతో ఆధ్యాత్మిక శోభను చేకూర్చారు. కార్యక్రమంలో ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు, మహిళా కమిషన్‌ ఛైర్‌పర్సన్‌ రాయపాటి శైలజ, ఎమ్మెల్యేలు నక్కా ఆనంద బాబు, తెనాలి శ్రావణ్‌కుమార్‌, ఏపీ టెక్నాలజీ సర్వీసెస్‌ ఛైర్మన్‌ మన్నవ మోహనకృష్ణ, మేయర్‌ కోవెలమూడి రవీంద్ర, తితిదే బోర్డు సభ్యుడు జంగా కృష్ణమూర్తి, కమిషనర్‌ పులి శ్రీనివాసులు, మన్నెం శివనాగ మల్లేశ్వరరావు, చిట్టాబత్తిన చిట్టిబాబు తదితరులు పాల్గొన్నారు. అనంతరం దీక్షాపరులకు భిక్ష జరిగింది.

స్వామికి అభిషేకం చేస్తున్న ఎమ్మెల్యే మాధవి, రామచంద్రరావు దంపతులు

ఉచిత శిక్షణ సద్వినియోగం చేసుకోండి

గోరంట్ల, న్యూస్‌టుడే: మైనార్టీ అభ్యర్థులకు పోటీ పరీక్షలకు ఉచిత శిక్షణ ఇస్తున్నామని మైనార్టీస్‌ ఆర్థిక సంస్థ ఈడీ షేక్‌ ఫైజుద్దీన్‌ బుధవారం ఒక ప్రకటన విడుదల చేశారు. రాష్ట్ర ప్రభుత్వం మైనార్టీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో సెంటర్‌ ఫర్‌ ఎడ్యుకేషనల్‌ డెవలప్‌మెంట్‌ ఆఫ్‌ మైనార్టీస్‌ సంస్థ సౌజన్యంతో నిరుద్యోగ మైనార్టీ యువతకు పోటీ పరీక్షలకు శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. ఎస్‌ఐ, కానిస్టేబుల్‌, టెట్‌, డీఎస్సీ పోటీ పరీక్షలకు ఆన్‌లైన్‌, ఆఫ్‌లైన్‌ ద్వారా ఉచిత శిక్షణ ఇస్తారన్నారు. అర్హత, ఆసక్తి ఉన్న మైనార్టీ యువత దరఖాస్తులను ఆన్‌లైన్‌ పోర్టల్‌ https:///apced-mmwd.org లో నమోదు చేసుకోవాలని కోరారు. గుంటూరు, పల్నాడు, బాపట్ల జిల్లాల్లోని అర్హత గల మైనార్టీ నిరుద్యోగులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. వివరాలకు 0866-2970567 నంబరును సంప్రదించవచ్చన్నారు.

ఘనంగా నృత్య కళాశాల వార్షికోత్సవం

చిన్నారుల కూచిపూడి నృత్య ప్రదర్శన

గుంటూరు సాంస్కృతికం, న్యూస్‌టుడే: నటరాజు సంగీత నృత్య కళాశాల 20వ వార్షికోత్సవం బుధవారం రాత్రి ఘనంగా నిర్వహించారు. బృందావన్‌ గార్డెన్స్‌ వేంకటేశ్వరస్వామి ఆలయంలో జరిగిన ఈ కార్యక్రమాన్ని ఆలయ పాలకమండలి అధ్యక్షుడు సీహెచ్‌.మస్తానయ్య, ఉపాధ్యక్షుడు లంకా విజయబాబు, శ్రీవిజేత హైస్కూల్‌ డైరెక్టర్‌ చెరుకూరి శ్రీహరి, మాంటిస్సోరి ఆంగ్ల మాధ్యమం స్కూల్‌ డైరెక్టర్‌ కేవీ సెబాస్టియన్‌ తదితరులు జ్యోతి వెలిగించి ప్రారంభించారు. శ్రీవిఘ్నరాజం భజే, శివ పంచాక్షరీ స్తోత్రం, కాలభైరవాష్టకం తదితర అంశాలను పలువురు చిన్నారులు చూడముచ్చటగా అభినయించి పెద్దల ప్రశంసలు అందుకున్నారు. అంశాలకు నృత్యగురువు అనంతుల విజయకుమారి నృత్య దర్శకత్వం వహించారు. డాక్టర్‌ అనంతుల ప్రణయనాథరెడ్డి కార్యక్రమాలను పర్యవేక్షించారు.

లిక్విడ్‌ గంజాయి పట్టివేత

గుంటూరు నేరవార్తలు, న్యూస్‌టుడే: నగరంలో బుధవారం రాత్రి పోలీసులు లిక్విడ్‌ గంజాయి పట్టుకున్నారు. విశ్వసనీయ సమాచారం మేరకు.. తూర్పు సబ్‌డివిజన్‌లోని ఓ పోలీస్‌ స్టేషన్‌ పరిధిలో అక్రమంగా గంజాయి తరలిస్తున్నారనే సమాచారంతో టాస్క్‌ఫోర్సు బృందం దాడి చేసింది. పది డబ్బాల లిక్విడ్‌ గంజాయిని జప్తు చేసి నిందితులను సమీపంలోని స్టేషన్‌కు తరలించారు. ఈ ముఠాలో ఇంకా ఎంతమంది ఉన్నారు? వీరికి ఎవరు లిక్విడ్‌ గంజాయి సరఫరా చేశారనే కోణంలో పోలీసులు లోతుగా దర్యాప్తు చేస్తున్నారు.

ప్రథమ వర్ధంతి



జననం: 22-6-1961
శివైక్యం: 16-11-2024

కీ॥శే॥ శ్రీ కావటి వెంకటేశ్వరరావు గారు
Retd. Divisional Manager, New India Assurance Co. Ltd., Guntur

మంచి మనస్సు, నిండైన మనస్తత్వం, అనురాగ ఆప్యాయతలు పంచి మమ్మలను ఉన్నత స్థానాలలో నిలిపిన మార్గదర్శకులు మీరు. భౌతికంగా మా నుండి దూరమై సంవత్సర కాలం గడచినప్పటికీ మీ అనురాగ స్మృతులను ఎన్నటికీ మరువలేము. మీ పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని భగవంతుని ప్రార్థిస్తూ...

భార్య: కావటి ధనలక్ష్మి
కుమారుడు-కోడలు: రవితేజ-దివ్య; కుమార్తె-అల్లుడు: శ్రావణి-శ్రీకాంత్‌;
మనుమడు-మనుమరాండ్రు: సహస్ర నయన, అశ్రిత్‌రామ్‌, స్కంద, అమిత్‌శౌర్య

సంవత్సరీకము: ది.6-11-2025 గురువారం ఉ॥ 11-30 గం. నుండి సిద్ధార్థ గార్డెన్స్‌, చంద్రమౌళినగర్‌, గుంటూరు నందు జరుగును. కావున తెలియజేయడమైనది.

కాస్త వానకే కష్టాలు

అమరావతి రోడ్డు ఆంజనేయస్వామి ఆలయం సమీపంలో వర్షపు నీటిలో ఇక్కట్లు పడుతూ రాకపోకలు

బ్రాడీపేట 6వ లైనులో రోడ్డుపై నిలిచిన మురుగునీరు

గోరంట్ల, న్యూస్‌టుడే: నగరంలో బుధవారం మధ్యాహ్నం కొద్ది సమయం పాటు కురిసిన వర్షానికి నగరవాసులు కష్టాలు పడాల్సి వచ్చింది. ఉదయం నుంచి ఎండ తీవ్రత ఎక్కువగా ఉండడంతో ఉక్కపోతతో ప్రజలు ఉక్కిరిబిక్కిరి గురయ్యారు. మధ్యాహ్నం తర్వాత పరిస్థితి పూర్తిగా మారిపోయింది. ఒక్కసారిగా కురిసిన వర్షంతో ప్రజలు ఇబ్బందులకు గురికావాల్సి వచ్చింది. నగరంలోని ప్రధాన రహదారులు జలమయమయ్యాయి. ప్రజలు రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. ✦ అమరావతి రోడ్డులోని ఆంజనేయపేట సమీపంలో ప్రధాన రోడ్డుపై వర్షపునీటితో మురుగునీరు కలిసి రోడ్డుపైకి చేరింది. కాలువల్లో నుంచి మురుగునీటి పారుదల సక్రమంగా లేకపోవడంతో ప్రధాన రోడ్డు పైనుంచి మురుగునీరు ప్రవహించింది. మురుగునీటిలో ప్రయాణించేందుకు ప్రజలు, పాఠశాలల నుంచి వెళ్లే చిన్నారులు సైతం తీవ్ర ఇబ్బందులు పడ్డారు. ✦ బ్రాడీపేట 6వ లైనులో మురుగునీటి కాలువలు కనిపించకుండా ఎక్కడికక్కడ నిర్మాణాలు చేపట్టారు. దీంతో రోడ్డుపై పడిన వర్షపునీరు కాలువల్లోకి పోయే మార్గం లేదు. ఫలితంగా రోడ్డుపైనే వర్షపునీరు నిలుస్తోంది. ✦ అరండల్‌పేట పోలీస్‌ స్టేషన్‌ పక్క వీధిలోనూ ఇదే పరిస్థితి నెలకొంది. స్థానికంగా పోలీస్‌ స్టేషన్‌, తహసీల్దార్‌ కార్యాలయం, ఎక్సైజ్‌ కార్యాలయం ఉన్నప్పటికీ ఎవరూ పట్టించుకోవడంలేదు. దీంతో వర్షం పడిన ప్రతిసారీ రోడ్డుపైనే వర్షపునీరు నిలిచి పాదచారులు, వాహనచోదకులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.

గంజాయి విక్రేతల అరెస్టు

పట్టాభిపురం, న్యూస్‌టుడే: ఇద్దరు గంజాయి విక్రేతల్ని అరండల్‌పేట పోలీసులు అరెస్టు చేశారు. శారదాకాలనీకి చెందిన వెంకటేశ్వర్లు అలియాస్‌ వెంకటేష్‌, ఏటీ అగ్రహారానికి చెందిన చంద్రరాజేష్‌లు. దురలవాట్లకు బానిసై గంజాయి తాగడానికి అలవాటు పడ్డారు. వారి జల్సాల కోసం గంజాయిని చిన్న పొట్లాలుగా కట్టి విక్రయిస్తూ డబ్బు సంపాదిస్తున్నారు. బ్రాడీపేటలో గంజాయి విక్రయిస్తూ పోలీసులకు పట్టుబడ్డారు. 1.120 కిలోల గంజాయిని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.

రెజ్లింగ్‌ బాలుర ఓవరాల్‌ ఛాంపియన్‌ గుంటూరు

నున్న, న్యూస్‌టుడే: స్కూల్‌ గేమ్స్‌ ఫెడరేషన్‌ ఆఫ్‌ ఆంధ్రప్రదేశ్‌ (ఎస్‌జీఎఫ్‌ఏపీ) అండర్‌-17 బాలుర గ్రీకో-రోమన్‌ రెజ్లింగ్‌ ఈవెంట్‌లో గుంటూరు జిల్లా ఓవరాల్‌ ఛాంపియన్‌షిప్‌ టైటిల్‌ కైవసం చేసుకుంది. రెండో స్థానంలో నెల్లూరు జిల్లా, మూడో స్థానంలో విశాఖపట్నం నిలిచింది. అండర్‌-14, 17 అంతర్‌ జిల్లా బాలబాలికల రెజ్లింగ్‌ ఛాంపియన్‌షిప్‌ను నున్నలోని అశోక ఫంక్షన్‌ హాల్‌లో నిర్వహిస్తున్నారు. రెండో రోజు బుధవారం అండర్‌-17 గ్రీకో-రోమన్‌ బాలుర విభాగం ముగిసింది. ఏపీ రెజ్లింగ్‌ అసోసియేషన్‌ అధ్యక్షుడు కె.భూషణంతో కలిసి ఇన్‌స్పెక్టర్‌ ఆఫ్‌ ఫిజికల్‌ ఎడ్యుకేషన్‌ మహబూబ్‌ బాషా, గుంటూరు జిల్లా జట్టుకు ఓవరాల్‌ ఛాంపియన్‌షిప్‌ ట్రోఫీ అందజేశారు. టోర్నమెంట్‌ గురువారం సాయంత్రం ముగుస్తుందని ఎన్టీఆర్‌ జిల్లా స్కూల్‌ గేమ్స్‌ కార్యదర్శి టి.శ్రీలత తెలిపారు. ఎల్‌ఈడీ తెరలు ఉపయోగించడం ఇదే మొదటిసారి అని ఆమె తెలిపారు.

భార్య, బంధువులపై కేసు

పట్టాభిపురం, న్యూస్‌టుడే: భర్తపై దాడి చేసిన భార్య, బంధువులపై అరండల్‌పేట ఠాణాలో కేసు నమోదైంది. పోలీసుల కథనం ప్రకారం.. శివనాగరాజకాలనీకి చెందిన మహేష్‌కు, యనమలకుదురుకు చెందిన భానుతో ఏడాది క్రితం వివాహమైంది. విభేదాలు రావడంతో కొన్ని నెలలుగా వేర్వేరుగా ఉంటున్నారు. ఈ నేపథ్యంలో గత నెల 30న భార్యతో పాటు బంధువులు కలిసి ఆయన ఇంటికి వచ్చి దాడి చేసి.. చంపుతామని బెదిరించారు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

వేలం ప్రకటన

In The Court of the Hon'ble III Addl. Junior Civil Judge, Guntur
EP No. 264/2023 In A.C./C.F. No. 994/2021

Between:
M/s. Margadarsi Chit Fund Pvt. Ltd. ...Decree Holder
and
Mr. M.Sivaramakrishna Reddy ...Judgement Debtor-1

పై నెంబరు E.P.లో Decree Holder కు రావలసిన బాకీ నిమిత్తము Mr. M.Siva Rama Krishna Reddy, S/o. M.Sambasiva Reddy, JDR1 కి చెందిన ఈ దిగువ షెడ్యూల్‌ దాఖలా స్థిరాస్థి ది. 24-11-2025 తేదిన పై కోర్టు ఉత్తర్వుల మేరకు వేలం జరిపించుటకు ఉత్తర్వులు పొందియున్నారు. ది.24-11-2025 తేదిన శ్రీ కోర్టు వారి ఎదుట వేలం జరుగునని వేలంలో పాల్గొనదలచినవారు పై కోర్టు ఎదుట హాజరు అయి వేలపు షరతులకు లోబడి పాల్గొనవచ్చునని ఇందు మూలముగా తెలియజేయడమైనది.

Document No. 3831/2015, Dated: 22-06-2015, SRO: Koretipadu.

షెడ్యూలు: All That Dilapitated (Condition) House No. 4-5-60/14 Assesment No. 5261/B/2 admeasuring 195.44 Sq. Yards in D.No. 34/1, Situated at Sai Baba Road Area, Koretipadu Village & Mandal, Guntur Sub-Urban, Guntur Town, Guntur Dist., and bounded as follows: North: Property of N. Govindaiah, South: 20' Wide Road left by M.Sambi Reddy, East: Boundary of Property of A. Sambaiah, West: Property of A Uday Kumari.

DHR Value Rs. 40,00,00/-
Amin Value Rs. 58,00,000/-
వేలం వాయిదా Date: 24-11-2025
Further Hearing Date: 01-12-2025
(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)

ఇట్లు
Smt. D.S.K. Kumari, M.R.K. Srinivas, M.R.K. Seetha Ramaiah,
Advocate for DHR, 1/5, Brodipet, Guntur
Mobile No's: 96039 11172, 80085 36566

(c) eenadu

'ఈటీవీ' కార్తిక దీపోత్సవం వాయిదా

'ఈటీవీ ఆంధ్రప్రదేశ్, ఈటీవీ తెలంగాణ, ఈటీవీ లైఫ్' ఛానళ్ల ఆధ్వర్యంలో బుధవారం సాయంత్రం విజయవాడ పిన్నమనేని పాలీక్లినిక్ రోడ్డులోని సిద్ధార్థ హోటల్ మేనేజ్‌మెంట్ కళాశాల మైదానంలో నిర్వహించాల్సిన కార్తిక దీపోత్సవం వాయిదా పడింది. భారీ వర్షం కారణంగా రద్దు చేశామని నిర్వాహకులు ప్రకటించారు. తదుపరి నిర్వహించే తేదీని త్వరలో ప్రకటిస్తామని వెల్లడించారు.

-విజయవాడ సిటీ, న్యూస్‌టుడే

పెరిగిన కృష్ణా వరద ప్రవాహం

ఎన్టీఆర్ కలెక్టరేట్, న్యూస్‌టుడే : నగరంలోని ప్రకాశం బ్యారేజీ వద్ద కృష్ణా నది వరద ప్రవాహం బుధవారం పెరిగింది. ఉదయం ఆరు గంటలకు 43,500 క్యూసెక్కుల నీటిని సముద్రంలోకి విడుదల చేయగా, సాయంత్రం 5 గంటలకు మరింత పెరిగింది. 15 గేట్లను రెండు అడుగులు, 54 గేట్లను ఒక అడుగు మేర ఎత్తారు. సముద్రంలోకి 60,150 క్యూసెక్కులు విడుదల చేశారు.

పంట కాల్వలకు 5,199 క్యూసెక్కుల విడుదల

కృష్ణా డెల్టాలోని పంట కాల్వలకు 5,199 క్యూసెక్కులు విడుదల చేశారు. కృష్ణా తూర్పు ప్రధాన కాల్వకు 2,011, కృష్ణా పశ్చిమ ప్రధాన కాల్వకు 3,007, గుంటూరు ఛానల్‌కు 181 క్యూసెక్కులు ఇస్తున్నారు. కృష్ణా తూర్పు ప్రధాన కాల్వ నుంచి రైవస్ 1,000, కేఈబీ 500, ఏలూరు కాల్వలకు 511 క్యూసెక్కుల చొప్పున విడుదల చేశారు. బందరు కాల్వకు నీటి విడుదల లేదు.

ప్రకాశం బ్యారేజీ గేటు మరమ్మతులకు నిధులు

ఈనాడు, అమరావతి: ప్రకాశం బ్యారేజీలో కొంతకాలం కిందట మరమ్మతులకు గురైన 67వ గేటు బాగు చేసేందుకు రూ. 9.94 లక్షల మంజూరుకు బుధవారం పాలనాపరమైన అనుమతులు వచ్చాయి. తదుపరి చర్యలు తీసుకోవాలని కృష్ణా డెల్టా సిస్టమ్ చీఫ్ ఇంజినీర్‌కు ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. జలవనరుల శాఖ ప్రత్యేక కార్యదర్శి సాయిప్రసాద్ ఈమేరకు ఉత్తర్వులు విడుదల చేశారు.

ప్రణతులివే.. పరమేశ్వరా..

ఇంద్రకీలాద్రిపై..

కార్తిక పౌర్ణమి సందర్భంగా బుధవారం జిల్లాలో ఆధ్యాత్మికత పరిఢవిల్లింది. భక్తులు వేకువ జామునే పుణ్యస్నానాలు ఆచరించి పూజలు చేశారు. విజయవాడ ఇంద్రకీలాద్రి, యనమలకుదురు రామలింగేశ్వరస్వామి ఆలయాలకు భక్తులు పోటెత్తారు. దీపాల వెలుగులతో ఆలయాలు కాంతులీనాయి.

- ఈనాడు, కృష్ణా

ఎదురుమొండి వంతెనకు.. మోక్షమండి..!

రూ.170 కోట్లతో నిర్మాణం ✦ ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ చొరవతో నెరవేరనున్న కల

ఈనాడు డిజిటల్, మచిలీపట్నం

దివిసీమ ప్రజల ఏళ్ల నాటి సమస్యకు ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ చొరవతో పరిష్కారం లభించనుంది. నాగాయలంక నుంచి ఎదురుమొండి దీవుల్లోని గ్రామాల రాకపోకలకు పంటే దిక్కు. వరదలు వస్తే దాన్నీ నిలిపేస్తారు. దీంతో ప్రజలకు బయటి ప్రపంచంతో సంబంధాలు తెగిపోతాయి. ఈ సమస్యను పరిష్కరించాలని గ్రామస్థులు.. ప్రజాప్రతినిధులు పెద్ద ఎత్తున అర్జీలు పెట్టారు. వంతెన నిర్మాణానికి గతంలో నాబార్డు నిధులు మంజూరు చేసినా పనులు మొదలు కాలేదు. ఇటీవల ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ అవనిగడ్డ నియోజకవర్గంలో తుపాను ప్రభావంతో దెబ్బతిన్న పంటలను పరిశీలించి రైతులను పరామర్శించేందుకు వచ్చారు. ఈ సందర్భంగా ఆయనకు ప్రజలు, ఎంపీ బాలశౌరి, ఎమ్మెల్యే బుద్ధప్రసాద్, అధికారులు సమస్యను వివరించగా సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు. వంతెన నిర్మాణంపై బుధవారం ఉపముఖ్యమంత్రి అధ్యక్షతన ఆయన కార్యాలయంలో ఎంపీ బాలశౌరి, ఎమ్మెల్యే బుద్ధప్రసాద్, కలెక్టర్ బాలాజీ, ఆర్‌అండ్‌బీ అధికారులతో సమావేశం నిర్వహించి సమస్య పరిష్కారంపై చర్చించారు.

అదనంగా రూ.60కోట్లు: ఎదురుమొండి వంతెన నిర్మాణానికి గతంలో రూ.110కోట్లు మంజూరయ్యాయి. నిధులు చాలకో.. ఇతర కారణాలతో పనులు కార్యరూపం దాల్చలేదు. మరో రూ.60కోట్లు అవసరమని అధికారులు, ఎంపీ బాలశౌరి ఉపముఖ్యమంత్రి దృష్టికి తెచ్చారు. దీంతో అదనపు నిధులను రాష్ట్ర మూలధన పెట్టుబడులపై ప్రత్యేక సహాయం (సాస్కి) ద్వారా మంజూరు చేయడానికి ఆయన అంగీకరించారు.

తీరనున్న అవస్థలు: ఎదురుమొండి దీవుల్లోని సుమారు పది గ్రామాల ప్రజలకు పంటు తప్ప మరో ప్రత్యామ్నాయం లేదు. గర్భిణులకు ప్రసవాల సమయంలోనూ.. ఎవరికైనా అత్యవసరంగా చికిత్స అందించేందుకు నాగాయలంక ఆసుపత్రికి తీసుకురావాలంటే నరకయాతన పడుతున్నారు. రాత్రి సమయాల్లో పరిస్థితి మరీ దారుణంగా ఉంటుంది. విపత్తుల సమయంలో దీవుల్లోని గ్రామస్థులకు సహాయక చర్యలు కష్టతరంగా ఉంటున్నాయి. సమస్యలన్నింటికి త్వరలో నిర్మించబోయే వంతెనతో పరిష్కారం లభించనుంది.

త్వరలో పనులు ప్రారంభం: పర్యావరణ శాఖ ఉపముఖ్యమంత్రి పరిధిలోనే ఉండడంతో వంతెన నిర్మాణానికి సంబంధించి ఎలాంటి అవరోధాలు లేకుండా వెంటనే అనుమతులు రానున్నాయి. నిధులు మంజూరవగానే అంచనాలు తయారు చేసి పనులు ప్రారంభిస్తారు. ఎదురుమొండి ప్రజల ఏళ్లనాటి సమస్యకు పరిష్కారం లభించనుంది' అని ఎంపీ బాలశౌరి పేర్కొన్నారు. సాస్కి నిధులు మంజూరు చేసినందుకు ఉపముఖ్యమంత్రికి ఎంపీ, ఎమ్మెల్యే బుద్ధప్రసాద్ కృతజ్ఞతలు తెలిపారు.

ఎదురుమొండి దీవులకు పంటులో ప్రయాణం ఇలా..

సముద్ర హారతి

కార్తిక పౌర్ణమి సందర్భంగా బుధవారం మచిలీపట్నంలోని మంగినపూడి బీచ్ కళకళలాడింది. భక్తులు సముద్రహారతి ఇచ్చారు. మంత్రి కొల్లు రవీంద్ర పాల్గొన్నారు. సముద్ర స్నానాలు ఆచరించిన భక్తులు ప్రత్యేక పూజలు చేశారు.

- న్యూస్‌టుడే, గొడుగుపేట (మచిలీపట్నం)

కాసులు ఒడిసిపట్టు.. కేసులు విడిచిపెట్టు

✦ నకిలీ మద్యం వ్యవహారంలో చూసినా చూడనట్లే
✦ ఎక్సైజ్, పోలీసుశాఖలో ముగ్గురి వైఖరిపై విచారణ

ఈనాడు, అమరావతి

ఎక్సైజ్, పోలీసు శాఖల్లో కొందరు అధికారులకు తెలిసే నకిలీ మద్యం వ్యవహారం సాగింది. వీరికి ప్రతి నెల మామూళ్లు అందడంతోనే కళ్లు మూసుకున్నట్లు తెలుస్తోంది. గత నెల 6న ఇబ్రహీంపట్నంలో నకిలీ మద్యం డంప్ వెలుగుచూసింది. ఎన్నికల వేళ తయారీ ఆపేసి.. మళ్లీ ఈ ఏడాది ఇబ్రహీంపట్నంలో ప్రారంభించినట్లు ఏ1 జనార్దనరావు వెల్లడించారు. నాటి నుంచి నిరాటంకంగా సాగుతున్నా ఎక్సైజ్ చూడలేదు. ముఖ్యంగా ఎక్సైజ్ శాఖలో ఇద్దరు, పోలీసు శాఖలో ఓ అధికారి స్పష్టమైన సమాచారం ఉన్నా.. మామూళ్ల మత్తులో పట్టించుకోలేదు. వీరి పాత్రపై గుట్టుగా విచారణ చేపట్టారు. తర్వాత వీరిపై క్రమశిక్షణ చర్యలు తీసుకునే వీలుంది.

ప్రతి నెలా ముడుపులు.. ఇబ్రహీంపట్నం నడిబొడ్డున రెండు గోదాముల్లో నకిలీ మద్యం బాట్లింగ్ చేస్తున్నా పసిగట్టడంలో పోలీసులు విఫలమయ్యారు. జనార్దనరావుకు చెందిన ఏఎన్ఆర్ బార్‌లో వీటి అమ్మకాలు సాగించారు. అక్కడి నుంచి బెల్టుషాపులు, విజయవాడలోని దుకాణాలకు సరకు సరఫరా చేసినా పట్టించుకోలేదు. వేల లీటర్ల నకిలీ మద్యాన్ని అక్రమంగా నిల్వ ఉంచి.. రాత్రుళ్లు సీసాల్లో నింపుతున్నా రెండేళ్లుగా జనార్దనరావు నుంచి భారీగా అందే ముడుపులతోనే తెలియనట్లే నటించారనే విమర్శలున్నాయి. స్థానిక పోలీసులతో జనార్దనరావుకు సన్నిహిత సంబంధాలు ఉన్నాయనే ఆరోపణలు వస్తున్నాయి. ఎక్సైజ్ అధికారులను మేనేజ్ చేసినట్లు సమాచారం. వారి అండతో నకిలీ మద్యం దందా పెట్టారు.

తూతూమంత్రంగా తనిఖీలు..

ఏఎన్ఆర్ బార్‌లో నకిలీ మద్యం అమ్మకాలతో భారీగా ఇండెంట్ తగ్గినా ఎక్సైజ్ అధికారులకు అనుమానం రాలేదు. స్టాక్, అమ్మకాల రిజిస్టర్లనూ తనిఖీ చేయలేదు. బార్‌లో నకిలీ మద్యం లూజుగా భారీగా అమ్మినట్లు తెలిసింది. విద్యాధరపురంలో శ్రీనివాస వైన్స్ లోనూ వేల కేసుల నకిలీ సరకు అమ్ముతున్నా ఏనాడూ ఎక్సైజ్ అధికారులు తనిఖీ చేయలేదు. అమ్మకాలు ప్రత్యేకంగా ఒక షీట్‌లో నమోదు చేశారు. అయినా ఎక్సైజ్ అధికారులకు కనిపించక పోవడం ముడుపుల బంధాన్ని చాటుతోంది. ములకలచెరువులో బయటపడిన తర్వాత ఇక్కడా సోదాలు చేశారు. ముందు రోజే 60 కార్టన్ల నకిలీ మద్యం సీసాలు పారబోశారు. సోదాలపై ముందే సమాచారం ఉండటంతోనే నిందితులు పారబోసినట్లు అనుమానిస్తున్నారు. ఇక్కడా పెద్దఎత్తున నకిలీ సరకును అమ్మినట్లు వెలుగుచూసింది.

సమాచార కేంద్రాన్ని వినియోగించుకోవాలి

ఇంద్రకీలాద్రి, న్యూస్‌టుడే: కనకదుర్గానగర్‌లో ఏర్పాటు చేసిన సమాచార కేంద్రాన్ని భక్తులు పూర్తిస్థాయిలో వినియోగించుకోవాలని దుర్గగుడి పాలకమండలి ఛైర్మన్ బొర్రా రాధాకృష్ణ, ఈవో శీనానాయక్ తెలిపారు. కార్తిక పౌర్ణమి పురస్కరించుకొని బుధవారం కనకదుర్గానగర్‌లో నూతనంగా నిర్మించిన సమాచార కేంద్రాన్ని వారు ప్రారంభించి మాట్లాడారు. ఆర్జిత సేవలు, దర్శనం, విరాళాల చెల్లింపుల కోసం ఈ కేంద్రంలోకి సేవలు తీసుకొచ్చామన్నారు. తాత్కాలికంగా ప్రసాదం కౌంటరు కూడా ఏర్పాటు చేయనున్నట్లు చెప్పారు. స్థానాచార్య శివప్రసాద శర్మ, ఏఈవోలు చంద్రశేఖర్, శ్రీనివాస్, ఈఈ రాంబాబు పాల్గొన్నారు.

చినుకొస్తే చెరువే..!

కాసేపటి వానకే మునిగిన ఆటోనగర్ ✧ చెరువులా పెద్ద రహదారి...

ఐలా కార్యాలయంలోనే పరిస్థితి ఇదీ..

'విజయవాడలో బుధవారం మధ్యాహ్నం కాసేపు వర్షం కురిసింది. ఆటోనగర్‌లో ప్రధానమైన వంద అడుగుల రహదారిపై ఆ చివర బందరు రోడ్డు నుంచి ఈ చివర మహానాడు వరకు కనీసం ఓ పది ప్రాంతాల్లో నీళ్లు మోకాళ్ల లోతున నిలిచిపోయాయి. వందడుగుల రహదారి ఒక్కటే ఆటోనగర్‌లో అన్ని ప్రాంతాలనూ కలిపేది. అలాంటి రోడ్డు దారుణ పరిస్థితికి ప్రత్యక్ష నిదర్శనమిది.'

'చాలాచోట్ల వందడుగుల రోడ్డుపై భారీ గుంతలున్నాయి. వర్షానికి గుంతల్లో నీళ్లు చేరి.. వాహనదారులకు కనిపించక వాటిలో దిగుతూ ప్రమాదాల బారిన పడుతున్నారు. కనీసం ఆటోనగర్‌లో రహదారులకు మరమ్మతులు చేసి ఎన్నేళ్లయిందనేది అధికారులకే తెలియదు. ఆసియాలో అతిపెద్ద ఆటోనగర్‌లలో ఒకటని గొప్పగా చెప్పుకోవడమే తప్ప.. కనీసం గుంతలు కూడా పూడ్చని దారుణమిది.'

అగ్నిమాపక శాఖ కార్యాలయానికి వెళ్లే దారి..

పంటకాలువ రోడ్డు జంక్షన్ వద్ద..

ఆటోనగర్‌లో వాన నీళ్లు వెళ్లేందుకు ఒక్క కాలువ కూడా సరిగా లేదు. ఉన్న కాలువల్లో వేసవిలో పూడికతీత తీస్తే.. కొంతైనా బాగుండేది. కానీ ఏళ్లుగా వీటిని శుభ్రం చేయలేదు. డ్రెయిన్లలో చెత్త పేరుకుని.. నీళ్లు పారే దారేలేదు. చిన్న వర్షం పడితేనే... అన్ని దారుల్లోనూ మోకాలి లోతు నీళ్లు నిలుస్తున్నాయి. ఇక రోజంతా గట్టిగా కురిస్తే.. ఆటోనగర్‌లో అన్ని కార్యకలాపాలు ఆగాల్సిందే. ఎటునుంచి ఎటు వెళ్లాలన్నా.. పడవలను తెచ్చుకోవాల్సిందే.

ఈనాడు, అమరావతి - ఆటోనగర్, న్యూస్‌టుడే

ఆటోనగర్‌ను వదిలేశారు..

ఆటోనగర్.. కార్పొరేషన్‌లో ఉన్నా వాళ్లు పట్టించుకోరు. అదే మిగతా ప్రాంతాల్లో వాన నీరు నిలిస్తే.. నగరపాలక సంస్థ క్విక్ రెస్పాన్స్ బృందాలు రంగంలోకి దిగి తోడేస్తున్నాయి. ఆటోనగర్‌లో ఎలా ఈ పనులన్నీ చేయాలి. కానీ.. ఎలా పాలకవర్గం లేదు. కమిషనర్ లేరు. సమస్య వస్తే ఎవరికి చెప్పాలో తెలియదు. ఆటోనగర్ బాధ్యతలు ఏపీఐఐసీ జోనల్ మేనేజర్‌కు అప్పగించినా.. కనీసం పట్టించుకోవడం లేదు.

ఆటోనగర్ వందడుగుల రహదారిపై..

ఆహ్లాద మడిలో.. ఆనంద క్రీడ

ఇటీవల కాలంలో నగరాల్లో బాక్స్ క్రికెట్‌కు ఆదరణ పెరుగుతోంది. వారాంతాల్లో ఉద్యోగులు, విద్యార్థులు కొంత రుసుము చెల్లించి మరీ ఈ బాక్స్ క్రికెట్ ఆడేందుకు మొగ్గు చూపుతున్నారు. విజయవాడ నగరం నుంచి కరకట్ట మార్గంలో పెనమలూరు మండలం పెదపులిపాక గ్రామం వద్ద పొలాల మధ్యలో ఉన్న బాక్స్ క్రికెట్ గ్రౌండ్ ప్రత్యేక ఆకర్షణగా కనిపిస్తోంది.

-ఈనాడు, అమరావతి

ఫేక్ రైతులను తెచ్చారు.. స్క్రిప్టు చదివేసి వెళ్లారు

జగన్‌పై ఎమ్మెల్యే కాగిత విమర్శలు

గూడూరు, న్యూస్‌టుడే: స్క్రిప్టు ఎవరు రాసిచ్చారు.... ఆ రైతులు స్థానికులేనా..ఎక్కడి నుంచైనా తీసుకొచ్చారా అని కూడా ఆరా తీయకుండా స్క్రిప్టు చదివేసి వెళ్లిపోయిన మాజీ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి పాలన ఎలా చేశారో అర్థం చేసుకోవచ్చని ఎమ్మెల్యే కాగిత కృష్ణప్రసాద్ విమర్శించారు. బుధవారం గూడూరులో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన జగన్ తీరుపై దుయ్యబట్టారు. సమావేశంలో డీసీఛైర్మన్ పోతన లక్ష్మీనరసింహస్వామి, జనసేన, భాజపా మండల అధ్యక్షులు దాసరి ఉమాసాయిరామ్, కోలపల్లి రజనీకుమార్, జనసేన నాయకులు కొరియర్ శ్రీను తదితరులు పాల్గొన్నారు.

సమావేశంలో ఫేక్ రైతులను తీసుకొచ్చారంటూ చిత్రాలు చూపిస్తున్న ఎమ్మెల్యే కృష్ణప్రసాద్

ఇవిగో నిదర్శనాలు.. 'రామరాజుపాలెంలో జగన్ పరామర్శించిన రైతుల్లో ఓడుబోయిన బ్రహ్మకృష్ణ కౌలు రైతు. ఆకుమర్రులో పొలం కౌలుకు సాగు చేస్తారు. కౌలు గుర్తింపు కార్డు ఇవ్వలేదని జగన్ ప్రస్తావించారు. కానీ ఇప్పటికే కార్డు మంజూరైందని, ఆ కార్డు సంఖ్య 063802187241 అని' ఎమ్మెల్యే స్పష్టం చేయడంతో పాటు మంజూరు చేసిన కార్డును విలేకరుల ముందు ప్రదర్శించారు. ★ 'మరో రైతు కోమటి సాయిబాబు పొలం దెబ్బతిన్నా పంట నమోదు చేయలేదని ఆరోపించారు. ఆయనకు ఆకుమర్రులో పొలం ఉంది. ఇప్పటికే జరిగిన పంట నష్టాన్ని స్థానిక రెవెన్యూ, వ్యవసాయశాఖ సిబ్బంది నమోదు చేశారు. వైకాపా నాయకులు పరిశీలించుకోవచ్చన్నారు. ★ బందరు మండలం ఎస్ఎన్‌గొల్లపాలెం నుంచి ధాన్యం వ్యాపారం చేసే వ్యక్తిని తీసుకొచ్చి పంట దెబ్బతింది మీరే ఆదుకోవాలని చెప్పించడం విడ్డూరంగా ఉందన్నారు.

ప్రధాన కూడళ్లలో.. ఒక్క పైవంతెన లేదేం?

☛ లోపభూయిష్టంగా విజయవాడ-బందరు ఎన్‌హెచ్ విస్తరణ డీపీఆర్
☛ ఎలివేటెడ్ కారిడార్ లేదా వీయూపీలు నిర్మించాలని నేతల వాణి...



సమావేశంలో కలెక్టర్ లక్ష్మీశ. పక్కన కృష్ణాజిల్లా కలెక్టర్ బాలాజీ, ఎమ్మెల్యేలు గద్దె రామ్మోహన్, బోడే ప్రసాద్, వర్లకుమార్ రాజా, జేసీలు నవీన్, ఇలక్కియా తదితరులు

ఈనాడు - అమరావతి: విజయవాడ-మచిలీపట్నం ఎన్‌హెచ్-65 విస్తరణకు కన్సల్టెన్సీ తయారుచేసిన డీపీఆర్ లోపభూయిష్టంగా ఉంది. పేరుకే విస్తరణ తప్ప ప్రజలకు ఉపయోగపడే ప్రతిపాదనల్లేవు. అవసరమైన చోట పైవంతెనలు, అండర్‌పాస్‌లు లేకుండా అనవసరచోట ఏర్పాటుకు సిద్ధమయ్యారు. విస్తరణ నేపథ్యంలో విజయవాడ కలెక్టరేట్‌లో బుధవారం జరిగిన భాగస్వాముల సమావేశంలో కన్సల్టెన్సీ డీపీఆర్ గురించి వివరించింది. జిల్లా ప్రజాప్రతినిధులు, అధికారులు సదరు డీపీఆర్‌పై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. ప్రజావసరాలకు తగినట్లు మార్చాలని గట్టిగా చెప్పారు.

ఈ విస్తరణతో లాభమేంటి?: కానూరు సిద్ధార్థ కళాశాల నుంచి దావులూరు ఔటర్ రింగ్‌రోడ్డు వరకు 14 కి.మీ. నాలుగు లైన్లకు రెండు వైపులా సర్వీస్ రోడ్లు నిర్మిస్తారు. అక్కడ నుంచి మచిలీపట్నం వరకు 44 కి.మీ ఆరు వరుసలుగా విస్తరిస్తారు. ✪ డీపీఆర్‌లో బెంజ్ సర్కిల్ నుంచి ఓఆర్ఆర్ మొదలయ్యే చినఓగిరాల వరకు ఒక్క అండర్‌పాస్ లేదా పైవంతెన లేవు. ✪ ఎన్టీఆర్ సర్కిల్ మొదలు ఆటోనగర్, తాడిగడప, పోరంకి, పెనమలూరు, గంగూరు, ఈడుపుగల్లు కూడళ్లలో ట్రాఫిక్ సమస్యతో జనానికి నిత్యం నరకమే. ట్రాఫిక్ ఇబ్బంది లేని ఓఆర్ఆర్ అవతల 11 వెహికల్ అండర్‌పాసులు ప్రతిపాదించారు. దీంతో ఎలాంటి లాభం లేదని సభ్యులు వ్యతిరేకించారు. ✪ రద్దీ ఎక్కువ ఉన్న ఆ ఏడు కూడళ్లలో అండర్‌పాస్‌లు నిర్మించాలని లేదంటే ఎలివేటెడ్ కారిడార్ నిర్మించాలని సూచించారు. ఆ ప్రాంతంలో మెట్రో ప్రతిపాదనలు ఉన్నాయని కన్సల్టెన్సీ చెప్పగా ఎన్‌హెచ్ 65కి.. మెట్రోను ముడిపెట్టవద్దని అవి నిర్మించేలోగా ప్రజల ఇబ్బందులు పెరుగుతాయన్నారు. ✪ ఒక వేళ మెట్రో వచ్చినా సమస్య లేకుండా డబుల్ డెక్కర్ నిర్మించాలని సూచించారు. మార్పులు చేసిన ప్రతిపాదనలతో మళ్లీ డీపీఆర్‌ను రివైజ్ చేయాలని సూచించారు. ✪ వాస్తవానికి ఈ ప్రాజెక్టుకు కేంద్రం రూ. 2,600 కోట్లు కేటాయించింది. ఈ డీపీఆర్ ప్రకారం ప్రాజెక్టు వ్యయం రూ. 900 కోట్లు అవుతోంది. ప్రజాప్రతినిధులు అడిగినవన్నీ చేపట్టేందుకు బడ్జెట్ సమస్య కూడా లేనందున అన్నీ సాకారమయ్యే వీలుంది.

ఎన్‌హెచ్‌ల అనుసంధానంపై దృష్టి..

✦ ఎన్‌హెచ్65ను ఎన్‌హెచ్ 16ని అనుసంధానించేలా తాడిగడప-ఎనికేపాడు వరకు 4 కిమీ, పోరంకి-నిడమానూరు వరకు 6 కి.మీ, కంకిపాడు-కేసరపల్లి మధ్య 10 కి.మీ మేర మొత్తం 20 కిమీ దారులు నిర్మించాలని, నిర్వహణ బాధ్యత ఎన్‌హెచ్ఏఐ తీసుకుంటే విమానాశ్రయానికి సులువుగా వెళ్లవచ్చని సూచించారు. ప్రస్తుతం ఎన్‌హెచ్‌పై డ్రెయినేజీ వ్యవస్థ బాగోలేదనీ, వాన పడితే అండర్‌పాస్‌ల దగ్గర నీరు నిలుస్తోందన్నారు. ఎన్‌హెచ్‌పై సెంట్రల్ లైటింగ్ సరిచేయాలని తెలిపారు. ఎమ్మెల్యేలు బోడే ప్రసాద్, గద్దె రామ్మోహన్, వర్లకుమార్ రాజా, కలెక్టర్లు లక్ష్మీశ, బాలాజీ, ఎన్‌హెచ్ పీడీ విద్యాసాగర్ తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

జగన్‌కు బీసీలు ఇప్పుడు గుర్తొచ్చారా : మంత్రి సవిత

గొల్లపూడి, న్యూస్‌టుడే: కల్తీ మద్యం తయారీ, అమ్మకం కేసులో మాజీ మంత్రి జోగి రమేష్ అరెస్టయినప్పుడు మాత్రమే జగన్‌కు బీసీలు గుర్తొచ్చారా అని బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత పేర్కొన్నారు. రాష్ట్రంలోని వివిధ బీసీ కార్పొరేషన్‌ల ఛైర్మన్లు, డైరెక్టర్లతో గొల్లపూడిలోని బీసీ సంక్షేమ భవన్‌లో మూడు రోజులుగా జరుగుతున్న సమావేశాలు బుధవారంతో ముగిశాయి. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. వైకాపా పాలనలో బీసీలపై తప్పుడు కేసులు బనాయించి, అక్రమ అరెస్టులు చేసినప్పుడు ఎందుకు గుర్తుకు రాలేదని, ఇప్పుడు జగన్ మొసలి కన్నీరు కారుస్తున్నారని విమర్శించారు. నా బీసీలంటూ జగన్ ఓట్లు వేయించుకుని, అయిదేళ్ల పాటు అన్ని విధాలుగా వెనుకబడిన వర్గాలను అణగదొక్కారని ఆరోపించారు. స్వార్థపూరిత రాజకీయాలకు జగన్ కేరాఫ్ అడ్రస్ అని మండిపడ్డారు. బీసీ సబ్‌ప్లాన్ నిధులను పక్కదారి పట్టించారని, ప్రశ్నించిన వారిపై తప్పుడు కేసులు పెట్టి అక్రమ అరెస్టు చేయించిన చరిత్ర జగన్‌దేనన్నారు. జోగి రమేష్‌పై ఉన్న ప్రేమ బీసీలపై లేదన్నారు. కల్తీ మద్యం తయారీలో ఎంతటి వారున్నా ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. తెదేపా ఆవిర్భావం నుంచి బీసీల అభ్యున్నతికి అధిక ప్రాధాన్యం ఇస్తోందన్నారు. కుల, చేతి వృత్తుల వారికి ఆధునిక పరికరాలను అందజేసి శాశ్వత ఉపాధి కల్పించాలనే ఉద్దేశంతో రూ. వెయ్యి కోట్ల నిధులతో ఆదరణ-3 పథకానికి శ్రీకారం చుట్టనున్నామని తెలిపారు. సమావేశంలో బీసీ సంక్షేమశాఖ కార్యదర్శి ఎస్. సత్యనారాయణ, వివిధ కార్పొరేషన్‌ల ఛైర్మన్, డైరెక్టర్లు పాల్గొన్నారు.

(c) eenadu

దీపాలంకరణ ప్రారంభిస్తున్న దుర్గమ్మ ఆలయ ఈవో శీనానాయక్, చైర్మన్ రాధాకృష్ణ

మంగినపూడి: బీచ్ ఒడ్డున పూజలు చేస్తున్న మహిళలు

మోపిదేవిలో జ్వాలాతోరణం

నాగాయలంక శ్రీరామపాదక్షేత్రంలో..

కార్తికదీపం.. పుణ్య ప్రదం

నిమ్మకూరు బుద్ధేశ్వరస్వామి ఆలయంలో అభిషేకం చేస్తుండగా జాతీయ జెండా వర్ణాల్లో దర్శనమిస్తున్న శివలింగం

నాగాయలంక: రామలింగేశ్వరుడికి దానిమ్మ గింజలతో అభిషేకం

మచిలీపట్నం, నాగాయలంక, అవనిగడ్డ, మోపిదేవి, పామర్రు గ్రామీణం, న్యూస్‌టుడే: కార్తిక పౌర్ణమి సందర్భంగా బుధవారం వివిధ శివాలయాల్లో ప్రత్యేక పూజలు జరిగాయి. మహిళా భక్తులు దీపారాధన చేశారు. మంగినపూడి బీచ్ భక్తులతో పోటెత్తింది. పాలకాయతిప్ప వద్ద కూడా భక్తులు స్నానాలు ఆచరించారు. మంత్రి కొల్లు రవీంద్ర తెల్లవారుజామునే బందరు బీచ్ వద్ద వేదపండితుల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. నాగాయలంక శ్రీరామపాదక్షేత్రంలో స్వామిని దానిమ్మ గింజలతో అభిషేకించారు.

పాలకాయతిప్ప వద్ద సముద్రంలో భక్తుల స్నానాలు

మచిలీపట్నం: పాండురంగస్వామి ఆలయం వద్ద భక్తులు

నాగాయలంక: స్వామిని దర్శించుకునేందుకు వచ్చిన భక్త సందోహం

నాగాయలంక: పుష్కర్ ఘాట్ ఆవరణలో మంచు శివలింగాన్ని దర్శించుకుంటూ..

మూలకణ దానానికి యువత సిద్ధం కావాలి

గుడివాడ, న్యూస్‌టుడే: దేశంలో ప్రజలను పీడిస్తున్న పలు రకాల మహమ్మారిల నుంచి ప్రజలను రక్షించు కోవాలంటే అందరూ మూలకణ దానం చేయడానికి సిద్ధం కావాలని గుడివాడ ఐఎంఏ అధ్యక్షుడు మాగంటి శ్రీనివాస్ సూచించారు. గుడివాడలోని అక్కినేని నాగేశ్వరరావు కళాశాలలో బుధవారం ఐఎంఏ ప్రతినిధులు విలేకరులతో మాట్లాడారు. రక్త క్యాన్సర్ బాధితులను రక్షించాలంటే ఈ మూలకణ దానం అవసరం ఎంతైనా ఉందన్నారు. అందుకే ఏఎన్నార్ కళాశాల పాలక వర్గం ప్రతినిధి దివంగత డాక్టర్ సూరపనేని బలరామకృష్ణ స్మృత్యర్థం కళాశాల వజ్రోత్సవాల సందర్భంగా డిసెంబరు 16, 17 తేదీల్లో రక్త, మూలకణ దాన ప్రత్యేక డ్రైవ్‌ను ధాత్రి ఫౌండేషన్ సహకారంతో నిర్వహిస్తున్నామన్నారు. ప్రముఖ వైద్యుడు పొట్లూరి వంశీధర్ మాట్లాడుతూ రక్తదానంపై అవగాహన బాగానే పెరిగిందని..కానీ దేశంలో మూలకణ దానం చేస్తామని రిజిస్ట్రేషన్ చేయించుకున్న వారు 0.09 శాతం మాత్రమే ఉన్నారన్నారు. దీని రిజిస్ట్రేషన్‌కు 18 నుంచి 50 ఏళ్ల లోపు వయస్సు గల వారి బుగ్గ పక్కన లాలాజల కణాల సేకరణ ద్వారా డీఎన్ఏ గుర్తించొచ్చన్నారు. ఎవరికైనా అవసరమైతే వారి మూలకణాలను దానం చేయొచ్చన్నారు. ధాత్రి ఫౌండేషన్ వారు ఈ లాలాజల కణాలను సేకరించి రిజిస్టర్ చేస్తారన్నారు. యువత ముందుకొచ్చి మూలకణ దానానికి వారి పేర్లు నమోదు చేసుకోవాలని, రాష్ట్రాన్ని దేశంలో ఆదర్శంగా నిలపాలన్నారు. మూలకణ దానం ప్రత్యేక డ్రైవ్ గురించి డాక్టర్ సూరపనేని శ్రీనివాస్ వివరించారు. కార్యక్రమంలో వైద్యులు మన్నెం భవానీశంకర్, పాలడుగు వెంకట్రావు, దేవరపల్లి సూరజ్ తదితరులు పాల్గొన్నారు.

జిల్లా టీటీ జట్ల ఎంపిక నేడు

విజయవాడ క్రీడలు: స్థానిక ఇందిరాగాంధీ నగరపాలక సంస్థ(ఐజీఎంసీ) స్టేడియంలోని జిల్లా టేబుల్ టెన్నిస్ సంఘం హాలులో ఈ నెల 6వ తేదీన జిల్లా అండర్-15 బాలబాలికల, సీనియర్(స్త్రీ, పురుషుల) టేబుల్ టెన్నిస్ జట్ల ఎంపిక పోటీలు నిర్వహిస్తామని జిల్లా టేబుల్ టెన్నిస్ సంఘం సంయుక్త కార్యదర్శి బి.శ్రీనివాస్ తెలిపారు.

రెజ్లింగ్ బాలుర ఓవరాల్ ఛాంపియన్ గుంటూరు

నున్న, న్యూస్‌టుడే: స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ (ఎస్‌జీఎఫ్ఏపీ) అండర్-17 బాలుర గ్రీకో-రోమన్ రెజ్లింగ్ ఈవెంట్‌లో గుంటూరు జిల్లా ఓవరాల్ ఛాంపియన్‌షిప్ టైటిల్ కైవసం చేసుకుంది. రెండో స్థానంలో నెల్లూరు జిల్లా, మూడో స్థానంలో విశాఖపట్నం నిలిచింది. అండర్-14, 17 అంతర్ జిల్లా బాలబాలికల రెజ్లింగ్ ఛాంపియన్‌షిప్‌ను నున్నలోని అశోక ఫంక్షన్ హాల్‌లో నిర్వహిస్తున్నారు. రెండో రోజు బుధవారం అండర్-17 గ్రీకో-రోమన్ బాలుర విభాగం ముగిసింది. ఏపీ రెజ్లింగ్ అసోసియేషన్ అధ్యక్షుడు కె.భూషణంతో కలిసి ఇన్‌స్పెక్టర్ ఆఫ్ ఫిజికల్ ఎడ్యుకేషన్ మహబూబ్ బాషా, గుంటూరు జిల్లా జట్టుకు ఓవరాల్ ఛాంపియన్‌షిప్ ట్రోఫీ అందజేశారు. టోర్నమెంట్ గురువారం సాయంత్రం ముగుస్తుందని ఎన్‌టీఆర్ జిల్లా స్కూల్ గేమ్స్ కార్యదర్శి టి.శ్రీలత తెలిపారు. ఎల్ఈడీ తెరలు ఉపయోగించడం ఇదే మొదటిసారి అని ఆమె తెలిపారు.

తలపడుతున్న క్రీడాకారులు

తుపాను బాధితులకు భరోసా

తాడేపల్లి, మంగళగిరి, న్యూస్‌టుడే: తుపాను ప్రభావిత ప్రాంతాల్లోని కుటుంబాలకు రూ.5 లక్షలు విలువైన నిత్యావసర సరకులను హరేకృష్ణ మూవ్‌మెంట్ ఛారిటబుల్ ఫౌండేషన్ బుధవారం పంపిణీ చేసింది. కృష్ణా జిల్లా తోట్లవల్లూరు మండలం, రొయ్యూరు గ్రామం, పరిసర లంక గ్రామాల్లో బాధిత కుటుంబాలకు 15 రోజులకు సరిపడా సరకులు అందజేశారు. ఆ ఫౌండేషన్ ఏపీ అధ్యక్షుడు వంశీధరదాస మాట్లాడుతూ బాధితులకు సాయం అందించేందుకు ముందుకొచ్చిన దాతలకు కృతజ్ఞతలు తెలిపారు. ఉపాధ్యక్షుడు విలాసదాస, రఘునందనదాస తదితరులు పాల్గొన్నారు.

నిత్యావసర కిట్లు పంపిణీ చేస్తున్న వంశీధరదాస తదితరులు

పంట నష్టం నమోదు.. కొనుగోలుకు సంబంధం లేదు

అందరి నుంచి ధాన్యం సేకరిస్తాం: కలెక్టర్ బాలాజీ

ఈనాడు డిజిటల్, మచిలీపట్నం: 'మొంథా తుపాను కారణంగా జిల్లాలో పంటలకు వాటిల్లిన నష్టం నమోదు చేస్తే ధాన్యం కొనుగోలు జరగదని వస్తున్న వదంతులు నమ్మొద్దు. పంట నష్టం లెక్కింపునకు, ధాన్యం సేకరణకు సంబంధం లేదు. ప్రతి రైతు నుంచి ప్రభుత్వం ధాన్యం కొనుగోలు చేస్తుంది' అని కలెక్టర్ బాలాజీ బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. 'జిల్లాలో పంట నష్టం లెక్కింపు ప్రక్రియ ఏడు రోజులుగా నిరంతరంగా జరుగుతోంది. అక్టోబరు 29న తుపాను తీరం దాటిన వెంటనే, పంట నష్టం ప్రాథమిక అంచనాలు ప్రారంభించాం. అన్ని గ్రామాల్లో దెబ్బతిన్న ప్రతి పంటను పరిశీలించాకే నష్టం నమోదు జరుగుతోంది. గ్రామ, మండల, జిల్లా స్థాయిలో అధికారులు, సిబ్బంది ఈ ప్రక్రియను పకడ్బందీగా నిర్వహిస్తున్నారు. ఈ నెల 5 వరకు కొన్ని మండలాల్లో నష్టం అంచనా వివరాల సేకరణ జరిగింది. ప్రభుత్వ ఆదేశాల ప్రకారం ఈ-క్రాప్‌నకు అనుసంధానమైన ఏపీఏఐఎంఎస్ యాప్ ద్వారా నమోదు చేస్తున్నారు. దీంట్లో ముందుగానే వివరాలు ఉండడంతో రైతులు ఎలాంటి పత్రాలు చూపించాల్సిన అవసరం లేదు. ఈ-క్రాప్ నమోదు కాని పొలాల లెక్కింపు కూడా జరుగుతోంది. ఈ ప్రక్రియపై సామాజిక తనిఖీలు చేస్తున్నాం. రైతుల నుంచి ఫిర్యాదులు తీసుకొని పరిష్కారం చూపిస్తున్నాం. ఎలాంటి తప్పిదాలకు తావులేకుండా చర్యలు చేపట్టాం. ఇన్‌పుట్ సబ్సిడీ అర్హత నిర్ణయానికి మాత్రమే నష్టం అంచనా. రైతుల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉంది' అని కలెక్టర్ పేర్కొన్నారు.

గంగాహారతి తరహాలో సముద్రహారతి: మంత్రి కొల్లు

మచిలీపట్నం (గొడుగుపేట), న్యూస్‌టుడే: కాశీలో గంగా నదికి ప్రతి రోజూ హారతి కార్యక్రమం నిర్వహిస్తారని, అదే తరహాలో కార్తిక పౌర్ణమికి సముద్ర హారతి ఇచ్చేలా ఏర్పాట్లు చేశామని మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు. కార్తిక పౌర్ణమి సందర్భంగా బుధవారం మంగినపూడి బీచ్‌లో తెల్లవారుజామున విష్ణుభట్ల సూర్యనారాయణశర్మ ఘనాపాఠితో పాటు పలువురు వేద పండితులతో కలిసి సముద్ర హారతి ఇచ్చారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ కార్తికమాసం ఎంతో పవిత్రమైందన్నారు. కార్తిక పౌర్ణమికి సముద్ర స్నానాలు ఆచరించి, దీపారాధన చేయడం ఆనవాయితీగా వస్తోందని తెలిపారు.

☛ ఏటా భక్తులు అధిక సంఖ్యలో తరలిరావడంతో ఎలాంటి ప్రమాదాలు చోటుచేసుకోకుండా ప్రత్యేక పడవలు, లైఫ్‌జాకెట్లతో గజ ఈతగాళ్లను సిద్ధంగా ఉంచారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులతో మాట్లాడి వసతులపై ఆరా తీశారు. భక్తుల శివనామస్మరణతో బీచ్ పరిసరాలు ప్రతిధ్వనించాయి.

కువైట్ నుంచి క్షేమంగా తిరిగొచ్చిన జింజేరు మహిళ

ఎమ్మెల్యే చొరవతో స్వదేశానికి..

పెడన, న్యూస్‌టుడే: కువైట్‌లో వేధింపులకు గురైన పెడన మండలం జింజేరు గ్రామ మహిళ దాసి శాంతి స్వదేశానికి క్షేమంగా తిరిగొచ్చారు. తాను పని ఒత్తిడి, యజమాని కుటుంబ సభ్యుల వేధింపులు భరించలేకున్నానని, ఎమ్మెల్యే కృష్ణప్రసాద్‌తో పాటు మంత్రి లోకేశ్ సాయం చేయాలని గత నెలలో సామాజిక మాధ్యమాల్లో శాంతి ఒక వీడియో పోస్ట్ చేశారు. కువైట్‌లో జింజేరు మహిళకు వేధింపులు శీర్షికన ఈనాడులో కథనం ప్రచురితమైంది. దీనికి స్పందించిన ఎమ్మెల్యే కాగిత కృష్ణప్రసాద్ బాధిత మహిళను త్వరితగతిన స్వదేశానికి తీసుకొచ్చేలా చర్యలు చేపట్టాలని పెడన రూరల్ సీఐ నాగేంద్రప్రసాద్‌ను ఆదేశించారు. మహిళను ట్రావెల్ ఏజెన్సీ ద్వారా కువైట్ పంపించిన కృత్తివెన్ను మండలం పడతడిక వాసి నవీన్‌తో కృత్తివెన్ను ఎస్సై పైడిబాబు మాట్లాడి శాంతి తిరిగొచ్చేందుకు అవసరమైన టికెట్ సిద్ధం చేయాలని సూచించారు. ఈ నేపథ్యంలో శాంతికి టికెట్ బుక్ చేయగా ఈ నెల 1న హైదరాబాద్‌కు చేరుకున్నారు. అక్కడి నుంచి విజయవాడలోని కుమార్తె ఇంటికెళ్లి బుధవారం స్వగ్రామానికి వచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాగిత కృష్ణప్రసాద్‌ను నాగేశ్వరరావుపేటలోని ఆయన నివాసంలో శాంతి దంపతులు మర్యాదపూర్వకంగా కలిశారు. తమకు చేసిన సహాయానికి కృతజ్ఞతలు తెలిపారు.

ఎమ్మెల్యేను కలిసిన దాసి శాంతి దంపతులు

వంశీ బెయిల్ షరతుల సడలింపులపై ముగిసిన విచారణ

ఈనెల 10న తీర్పు వెల్లడించనున్న ఎస్సీ, ఎస్టీ కోర్టు...

ఈనాడు - అమరావతి: సత్యవర్ధన్‌పై దాడి, అపహరణ కేసులో వైకాపా నేత వంశీ దాఖలు చేసుకున్న బెయిల్ షరతుల సడలింపు పిటిషన్‌పై వాదనలు ముగిశాయి. బుధవారం విజయవాడలోని ఎస్సీ, ఎస్టీ కోర్టులో ఈ పిటిషన్ విచారణకు వచ్చింది. దీనిపై ఇరువర్గాల వాదనలు ముగిశాయి. ప్రస్తుతం బెయిల్‌లో ఉన్న వంశీ, రెండో, నాలుగో శనివారాల్లో పటమట స్టేషన్‌లో ఎస్‌హెచ్‌వో ఎదుట హాజరుకావాల్సిన షరతులు ఉన్నాయి. ఆరోగ్య కారణాల రీత్యా సడలించాలని ఆయన పిటిషన్ వేశారు. తీర్పు నిమిత్తం ఈనెల 10వ తేదీకి న్యాయాధికారి వాయిదా వేశారు.

ముందస్తు బెయిల్ పిటిషన్లపై..: ఇదే కేసులో పరారీలో ఉన్న నిందితులు యతేంద్ర రామకృష్ణ, తేల్పోలు రాములు వేసిన ముందస్తు బెయిల్ పిటిషన్లపై పోలీసులు కౌంటర్లు దాఖలు చేశారు. కేసు ఇంకా విచారణలో ఉందని, వీరికి ముందస్తు బెయిల్ ఇవ్వొద్దని పేర్కొన్నారు. వీటిపై వాదనల కోసం 10వ తేదీకి కోర్టు వాయిదా వేసింది. మరో నిందితుడు వజ్రకుమార్ ముందస్తు బెయిల్ కోసం బుధవారం పిటిషన్ దాఖలు చేశారు. కౌంటరు దాఖలు కోసం ఈనెల 10వ తేదీకి వాయిదా పడింది.

సురేంద్రనాథ్ మృతి బాధాకరం

మచిలీపట్నం కార్పొరేషన్, న్యూస్‌టుడే: సురేంద్రనాథ్ మృతి బాధాకరమని పలువురు ప్రముఖులు పేర్కొన్నారు. గ్రీన్‌కో సంస్థ చీఫ్ ఎగ్జిక్యూటివ్, ఎండీ చలమలశెట్టి అనిల్‌కుమార్ తండ్రి డా. చలమలశెట్టి సురేంద్రనాథ్ (88) హైదరాబాద్‌లో మంగళవారం మృతి చెందారు. బుధవారం ఆయన స్వస్థలమైన మచిలీపట్నానికి పార్థివదేహాన్ని తీసుకొచ్చి ఇంటి వద్ద సందర్శనకు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మంత్రి కొల్లు రవీంద్ర, ఎంపీలు బాలశౌరి, సీఎం రమేష్, ఎమ్మెల్యేలు గంటా శ్రీనివాసరావు, పంచకర్ల రమేష్, ఆర్టీసీ ఛైర్మన్ కొనకళ్ల నారాయణరావు తదితరులతో పాటు తెలుగు రాష్ట్రాలకు చెందిన పలువురు పారిశ్రామికవేత్తలు, వివిధ రంగాల ప్రముఖులు సురేంద్రనాథ్ పార్థివదేహాన్ని సందర్శించి ఘన నివాళులు అర్పించారు. పలువురు ప్రముఖులు మాట్లాడుతూ సురేంద్రనాథ్ అనేక అవకాశాలు ఉన్నా ప్రభుత్వ వైద్యుడిగానే పనిచేసిన విషయాన్ని గుర్తు చేసుకున్నారు. సురేంద్రనాథ్ భార్య చలమలశెట్టి వెంకటలక్ష్మి మచిలీపట్నం మొదటి మహిళా మున్సిపల్ ఛైర్‌పర్సన్‌ (1995-2000) బాధ్యతలు నిర్వహించి నగర అభివృద్ధికి కృషి చేశారని, ఆమెకు భగవంతుడు మనోధైర్యాన్ని ప్రసాదించాలని నగరపాలకసంస్థ ఉద్యోగుల తరఫున రెవెన్యూ అధికారి సమ్మెట వెంకటేష్ ఆకాంక్షించారు. అంతిమయాత్రలో మంత్రి కొల్లు రవీంద్ర పాడె మోయగా నగరానికి చెందిన వివిధ పక్షాల నేతలు పాల్గొన్నారు.

కుటుంబ సభ్యులను పరామర్శిస్తున్న ఎంపీలు బాలశౌరి, సీఎం రమేష్, ఎమ్మెల్యే గంటా తదితరులు

సురేంద్రనాథ్ (పాత చిత్రం)

దౌర్జన్యం కేసులో 20 మంది జోగి అనుచరుల గుర్తింపు

పటమట, న్యూస్‌టుడే: కల్తీ మద్యం కేసులో వైకాపా నేత జోగి రమేష్, ఆయన సోదరుడు రాముకు వైద్య పరీక్షలు నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్లిన సమయంలో పోలీసులను దౌర్జన్యంగా నెట్టేసి అద్దాలు పగలగొట్టిన ఘటనపై 20 మంది నిందితులను వీడియోల ఆధారంగా మాచవరం పోలీసులు గుర్తించారు. వారందరూ మైలవరం, ఇబ్రహీంపట్నంకు చెందిన జోగి అనుచరులని తేలింది. ఇంకా మరికొంతమందిని గుర్తించే పనిలో పోలీసులు ఉన్నారు. మరో 50 మందికి పైగా దాడిలో ఉన్నట్లు సమాచారం. పథకం ప్రకారమే దౌర్జన్యానికి పాల్పడినట్లుగా పోలీసులు భావిస్తున్నారు. నేరపూరితంగానే దాడికి పాల్పడంపై అదనపు సెక్షన్లను చేర్చే ఆలోచనలో పోలీసులు ఉన్నారు. ప్రభుత్వాసుపత్రిలో వైకాపా శ్రేణులు వీరంగం చేయడంపై సీపీ రాజశేఖర బాబు గతంలోనే పోలీసులపై ఆగ్రహం వ్యక్తం చేసిన సంగతి తెలిసిందే.

91.9 FM Vijayawada ఈ FM 91.9 Mee FM
ఈఎఫ్ఎమ్ కార్యక్రమాలు
సోమవారం నుంచి శుక్రవారం

కార్యక్రమము	ప్రసార వేళలు
ఉషోదయం	ఉ. 5 - ఉ. 7
ఈ-మార్నింగ్స్	ఉ. 7 - ఉ. 11
నువ్వా నేనా	ఉ. 11 - మ. 2
సత్యభామ	మ. 2 - సా. 5
లైట్ తీస్కో	సా. 5 - రా. 9
సరదాగా కాసేపు	రా. 9 - రా. 12
బ్యాక్ టు బ్యాక్ సాంగ్స్	రా. 12 - తె. 5

/Eenadufm
For Advertising on Eenadu FM Contact
8008003297

ఎస్సైనని వైకాపా నేత బెదిరింపులు

అరెస్టు చేసిన గుడివాడ రూరల్ పోలీసులు

గుడివాడ, న్యూస్‌టుడే: కృష్ణాజిల్లా గుడివాడ మండలం మోటూరు గ్రామానికి చెందిన వైకాపా నాయకుడు, జగన్ ప్రచార కమిటీ అధ్యక్షుడు, మాజీ మంత్రి కొడాలి నాని అనుచరుడు గంటా హేమ శ్రీనివాసరావు అలియాస్ గంటా శ్రీను తాను పోలీసు సబ్‌ఇన్‌స్పెక్టర్‌నంటూ బెదిరించిన సంఘటనలో గుడివాడ రూరల్ పోలీసులు బుధవారం అతడిని అరెస్టు చేశారు. అనంతరం కోర్టులో హాజరుపరచగా న్యాయమూర్తి రిమాండ్ విధించారు. పోలీసుల కథనం ప్రకారం శ్రీనివాసరావుకు గ్రామంలోని గంగానమ్మ దేవాలయ కమిటీ వారికి గతం నుంచి వివాదాలు ఉన్నాయి. ఈక్రమంలో అతను ఇటీవల గంగానమ్మ ఆలయానికి పోలీసు వేషధారణలో వెళ్లి తాను సబ్‌ఇన్‌స్పెక్టర్‌నని పూజారి, కమిటీ సభ్యులను బెదిరించాడు. అంతటితో ఆగక దేవాలయ తాళాలు, హుండీ తాళాలు బలవంతంగా లాక్కున్నాడు. దీంతో ఆలయ కమిటీ ఛైర్మన్ ఆనందాసు వెంకటరామయ్యనాయుడు ఫిర్యాదు మేరకు పోలీసులు వివిధ సెక్షన్ల కింద కేసు నమోదు చేసి నిందితుడిని అరెస్టు చేశారు.

పలు కేసుల్లో నిందితుడు.. శ్రీనివాసరావు ఇప్పటికే పలు కేసుల్లో నిందితుడిగా ఉన్నాడు. గత నెలలో గుడివాడ మండలం శ్రీకాకుళానికి చెందిన ఓ మహిళ తనను శ్రీనివాసరావు వేధిస్తున్నాడని సెల్ఫీ వీడియో తీసుకుని సామాజిక మాధ్యమాల్లో పోస్టు చేయగా.ఆ విషయంలో కూడా రూరల్ పోలీసులు కేసు నమోదు చేసి విచారణ చేస్తున్నారు.

కొడాలి నాని ఇటీవల కోర్టుకు రాగా ఆయన వెంట శ్రీనివాసరావు (వలయంలో)

కొట్టేస్తారు.. 'గొలుసు'లా జారిపోతారు!

★ ఎట్టకేలకు కరుడుగట్టిన దొంగల అరెస్టు ★ రూ. 10.20 లక్షల సొత్తు స్వాధీనం

ఏలూరు నేరవార్తలు: మహిళల మెడలోని గొలుసులు కొట్టేస్తారు.. క్షణ కాలంలోనే అక్కణ్నుంచి జారిపోతారు.. ద్విచక్ర వాహనాలు దొంగిలిస్తారు.. రయ్‌మంటూ పారిపోతారు. ఎట్టకేలకు కరుడుగట్టిన అయిదుగురు దొంగల ముఠాను పోలీసులు అరెస్టు చేశారు. వారి వద్ద నుంచి సుమారు రూ.10.20 లక్షలు విలువైన 4 ద్విచక్ర వాహనాలు, 65 గ్రాముల బంగారు గొలుసులు స్వాధీనం చేసుకున్నారు. స్థానిక జిల్లా పోలీసు కార్యాలయంలో ఏఎస్పీ నక్కా సూర్యచంద్రరావు, ఏలూరు డీఎస్పీ శ్రావణ్ కుమార్, జంగారెడ్డిగూడెం పూర్వ డీఎస్పీ రవిచంద్రతో కలిసి ఎస్పీ ప్రతాప్ శివకిశోర్ బుధవారం వివరాలు వెల్లడించారు.

వ్యసనాలకు అలవాటు పడి.. ఉమ్మడి జిల్లాలోని ఆకివీడు మండలం కోళ్లపర్రుకు చెందిన తాటిపత్తి రాముడు, నక్కా వెంకటేశ్, తాటిపత్తి దుర్గారావు, ఉండి మండలం అర్తమూరుకు చెందిన గండికోట నాగరాజు, అత్తిలి మండలం ఎర్రనేటగుంటకు చెందిన ఆసెట్టి నాగేశ్ కరుడుగట్టిన దొంగలు. వ్యసనాలకు అలవాటు పడి నిడమర్రు, గణపవరం, చేబ్రోలు, భీమడోలు, తణుకు తదితర ప్రాంతాల్లోని మహిళల మెడల్లో బంగారు గొలుసులు.. ద్విచక్ర వాహనాలు దొంగలిస్తూ పోలీసులకు సవాల్‌గా మారారు. వీరిని నారాయణపురం శివారు మురుక్కోడు వంతెన వద్ద పోలీసులు అరెస్టు చేశారు.

పదుల సంఖ్యలో కేసులు.. ఈ అయిదుగురిపై ద్వారకాతిరుమల, గణపవరం, పెరవలి, భీమడోలు, సమిశ్రగూడెం, భీమవరం గ్రామీణం, అత్తిలి, దెందులూరు, నిడమర్రు, రావులపాలెం, తాడేపల్లిగూడెం, హనుమాన్ జంక్షన్, ఇరగవరం, విజయవాడ నగరం, గుంటూరు, తణుకు, ఆత్రేయపురం, మొగల్తూరు, గుడివాడ, మండపేట, పెంటపాడు తదితర పోలీసుస్టేషన్లలో చోరీ కేసులున్నాయి. నిందితులను చాకచక్యంగా పట్టుకున్న నిడమర్రు సీఐ రజినీకుమార్, ఎస్సైలు సూర్యభగవాన్, మణికుమార్, మదీనాబాషా, సిబ్బందిని ఎస్పీ అభినందించారు.

కేసు వివరాలు వెల్లడిస్తున్న ఎస్పీ ప్రతాప్ శివకిశోర్, చిత్రంలో ఏఎస్పీ సూర్యచంద్రరావు తదితరులు

బ్రాయిలర్ ధరలు (కిలో 1కి రూ.లలో)

వెన్‌కాబ్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర -109 రిటైల్ ధర 134 చికెన్ విత్ స్కిన్ -197, చికెన్ స్కిన్‌లెస్ - 224.
అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ & ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర - 130, 139, 150 చికెన్ విత్ స్కిన్ - 250 చికెన్ స్కిన్‌లెస్ - 260.

నెక్ సూచించిన కోడిగ్రుడ్లు ధర

ఈరోజు నెక్ విజయవాడ జోన్ సూచించే ప్లాస్టిక్ ట్రే ఫారం- గేటు గుడ్డు ధర 100 గుడ్లకు రూ. 585 (వాణిజ్యం & పరిశ్రమల సమాచారం కోసం) ★ నెక్ విజయవాడ. ఈరోజు ఫారం కోడి ధర కిలో రూ.96/-.

నూతన అంబులెన్సు బహూకరణ

ఇంద్రకీలాద్రి, న్యూస్‌టుడే: భక్తులకు అత్యవసర వైద్య సేవలు అందించే విధంగా నూతన అంబులెన్సును హైదరాబాద్‌కు చెందిన ఓ ఫార్మా కంపెనీ ప్రతినిధులు బుధవారం దుర్గగుడి అధికారులకు అందజేశారు. పాలకమండలి ఛైర్మన్ రాధాకృష్ణ, ఈవో శీనానాయక్ అంబులెన్సును పరిశీలించారు. భక్తుల సేవకు ఇటీవలలో దాతలు ఇచ్చిన అంబులెన్సును ఘాట్ రోడ్డు మార్గంలో వినియోగిస్తున్నామన్నారు. ఈ అంబులెన్సును కనకదుర్గానగర్ మెట్ల మార్గం వద్ద ఉంచి అత్యవసర వైద్య సేవలకు వినియోగిస్తామని అధికారులు తెలిపారు.

దాత అందజేసిన నూతన అంబులెన్సు పరిశీలిస్తున్న ఈవో శీనానాయక్, చైర్మన్ రాధాకృష్ణ

ఆ ప్రదర్శన పరామర్శకా.. రౌడీయిజానికా: ఎమ్మెల్యే వర్ల

పమిడిముక్కల: మాజీ ఎమ్మెల్యే కైలే సౌమ్యుడనుకున్నా..గోపువానిపాలెం వద్ద విశ్వరూపం చూపించాడని పామర్రు ఎమ్మెల్యే వర్ల కుమార్‌రాజ అన్నారు. బుధవారం ఆయన చోరగుడిలో మాట్లాడుతూ అసలు ఆ ప్రదర్శన పరామర్శ కోసమా..రౌడీయిజం కోసమా అని ప్రశ్నించారు. నా కార్యకర్తలను నేను కంట్రోలు చేయలేనని ఆయన చెప్పడం విడ్డూరమని..కొంతమంది అగ్రవర్ణ నాయకులతో ఒక దళిత పోలీసు అధికారిపై జులుం చూపిస్తే ఇక్కడ భయపడేవారు ఎవరూ లేరన్నారు. రైతులను పరామర్శించే విధానం ఇదికాదని తెలిపారు.

EENADU Classifieds

BUSINESS SERVICES

బంగారం కొనబడును. బ్యాంకులలో, ఇతర ప్రైవేట్ సంస్థలలో తాకట్టులో ఉన్న మీబంగారం విడిపించి అధికధరకు కొనబడును (స్పాట్ క్యాష్). ✆ 87907 41166

బంగారం కొనబడును. బ్యాంకులలో ప్రైవేట్ సంస్థలలో తాకట్టులో ఉన్న మీబంగారం విడిపించి ఈ రోజు మార్కెట్ ధరకు కొనబడును. స్పాట్ క్యాష్ ✆ 81422 92071

PEOPLE CARE

OLD AGE HOME

శ్రీనివాస గ్రూప్, VJA, వృద్ధులకు, పేషెంట్లసేవకు, ఇంటి/ వంట, బేబీకేర్‌కు వర్కర్లను భారతదేశం అంతటా పంపగలము. ✆ 95537 86677/96404 96677

REAL ESTATE

HOUSE FOR SALE

విజయవాడ బస్టాండ్ దగ్గరలో, కృష్ణలంక గుంటూరివారి వీధిలో 122 చ||గ||లలో West Facing డాబా ఇల్లు అమ్మబడును. Contact Cell: 94920 55067.

LAND FOR SALE

1100 Sq.Yds VUDA Plot 50% for Joint Development & 50% for Sale in Guntupalli Vijayawada. Ph: 70757 49377

450 ఎకరాల్లో ★ అవకాడో ★ ఫామ్‌ల్యాండ్‌లో 11 సెంట్లు ★ 6 లక్షలకే ★ 5వ సంవత్సరం నుండి సంవత్సరానికి 2 లక్షలు ఆదాయం పొందండి ✆ 9133574455

JOBS

Wanted Teachers to Teach Hindi For Classes 1-5 ICSE Syllabus Contact Seventh Day Adventist High School, MG Road, Vijayawada. ✆ 73967 51116, 94408 42246.

ప్రముఖ దినపత్రిక నందు పనిచేయుటకు యువతీ, యువకులు కావలెను. అర్హత: 10 పాస్, వయస్సు: 19 నుండి 30 సం||లోపు, జీతము మరియు టీఏ, డీఏ సదుపాయం కలదు. సంప్రదించవలసిన నెం: 91543 32118.

మీకు లైఫ్ ఇన్సూరెన్స్ రంగంలో ఆసక్తి ఉందా? ఇన్సూరెన్స్ అమ్మకాలు మీరు స్వయంగా చేయకుండానే స్థిరమైన ఆదాయం పొందవచ్చు. ✆ 90305 12580, 95731 42460

రిటైర్డ్, VRS, గృహిణులకు పెట్టుబడి లేని గొప్ప వ్యాపారావకాశం. P/F టైం. జీతం + Inc +PF కలవు. ప్రముఖ MNC కంపెనీలో ✆ 94905 03345.

విజన్ ఆటో మొబైల్స్ అపె ఆటో షోరూము NTR జిల్లా, విజయవాడ, నందిగామ, నూజివీడు నందు పనిచేయుటకు 3 వీలర్ మార్కెట్ నందు కనీసము 5సం|| అనుభవము ఉన్న ★ 1. సేల్స్ మేనేజరు- 5 ★ 2. సేల్స్ ఎగ్జిక్యూటివ్స్ - 18 ★ 3.సేల్స్ టీం లీడర్స్ -10 ★ 4. అకౌంటెంట్లు -5 టాలి అకౌంటింగ్ ప్యాకేజీలో అనుభవము, అకౌంటింగ్ రంగములో 4సం||ల అనుభవము ఉన్న అకౌంటెంట్‌లు కావలెను.★ 5.కంప్యూటర్ ఆపరేటర్లు-5 (పైన తెలిపిన పోస్టులకు అభ్యర్థి అనుభవమును బట్టి జీతము నిర్ణయించబడును) సం/- మొబైల్/ వాట్సప్: నెం.77999 09050,77999 10114 ఇమెయిల్: visionauto.jobs@gmail.com

ఆటోడ్రైవరు (కారు కూడా నడిపే వారికి ప్రాధాన్యత), గోడౌన్ వర్కర్స్ ఆఫీస్ బాయ్స్ (35 సం||లలోపు) విజయవాడలో పని చేయవలెను. సంప్రదించండి: 93900 83900

Excelలో అనుభవం గల కాల్స్ కోఆర్డినేషన్ & ఆపరేషన్ మేనేజర్ & స్టాక్ కోఆర్డినేటర్ కావలెను.
శ్రీ బాలాజీ టెక్నాలజీస్ విజయవాడ
✆ 99084 59426 70753 98213

TOURS AND TRAVELS

కేరళ దివ్యదేశయాత్ర. హరే కృష్ణ గోకుల క్షేత్రం కొలనుకొండ ఆధ్వర్యములో 13 దివ్యదేశ ఆలయాలతో పాటు 35 టెంపుల్స్ చూపిస్తాం. ★ హరేకృష్ణ గోకుల క్షేత్రం. ★ విజయవాడ To గుంటూరు హైవే. విరాళం 28 వేలు+ రైలు చార్జీలు అధనం. ✆ 73373 62262, 92463 65129

BOOK YOUR COLOUR CLASSIFIED ₹1200/- (5 Lines) PH: 98496 97616
ప్రకటనలపై జి.ఎస్.టి. 5% అదనం

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతి స్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్పు. ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

మచిలీపట్నం

•మచిలీపట్నం •పెడన

పట్టించుకోరు..సమస్య తీర్చరు

డ్రెయిన్ పొంగి రహదారిపైకి వస్తున్న మురుగు

స్థానిక మఠంవీధి నుంచి జగపతి థియేటర్ మీదుగా 216 జాతీయ రహదారికి వెళ్లే రహదారిపైకి మురుగు రావడంతో రాకపోకలకు ఇబ్బందిగా మారింది. ఇటీవల కురిసిన వర్షాలకు సిల్ట్‌తో నిండిన డ్రెయిన్ పొంగి రోడ్డు మీదకు మురుగు వచ్చింది. ఈ డ్రెయిన్ చివరన జాతీయ రహదారి ఉంటుంది. ఈ రోడ్డు మీదుగా రాకపోకలు సాగించే విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారు. –న్యూస్‌టుడే, పెడన

ధర వరలు

టమాట 29, వంగ 52, బెండ 44, పచ్చిమిర్చి 26, కాకర 42, క్యాబేజీ 28, క్యారెట్ 84, దొండ 37, బంగాళ దుంప 29, ఉల్లిపాయలు 24, గోరుచిక్కుడు 44, దోస 22, సొర 25, అరటికాయ 5, 6, చిక్కుళ్లు 90, బీర 44, చామదుంప 30, మునగ 10/08, కంద 50, బీట్‌రూట్ 50, కీరదోస 40, బీన్స్ 95, క్యాప్సికం 80, అలసందలు 50, చిలకడదుంప 44, కొత్తిమీర 28/14, పుదీనా 20/5. గురువారం ఉదయం 7 గంటల వరకు ఈ ధరలు వర్తిస్తాయి. –న్యూస్‌టుడే, మచిలీపట్నం (గొడుగుపేట)

సినిమాలు

రేవతి: బైసన్
సిరికృష్ణ: బాహుబలి
సిరివెంకట్: మాస్‌జాతర
-న్యూస్‌టుడే, మచిలీపట్నం (గొడుగుపేట)

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM

మచిలీపట్నం : 80089 02911, పెడన : 63099 94687

స్పందనకు వందనం

✦ నగరంలో పరాసుపేట ప్రాంతంలో చెట్లకొమ్మల వ్యర్థాలను రోడ్ల పక్కన గుట్టలుగా వేసి వదిలేశారు. దీంతో స్థానికులతో పాటు రాకపోకలు సాగించే ప్రయాణికులు అసౌకర్యానికి గురవుతున్నారు. సమస్యను స్థానికులు మేమున్నాం మీకు తోడుగా దృష్టికి తీసుకురాగా అధికారులకు వివరించడంతో సిబ్బందిని పంపగా వ్యర్థాలను ట్రాక్టరులో తరలించి ఆ ప్రాంతాన్ని శుభ్రం చేశారు. ✦ నగరంలోని కొబ్బరితోటకు వెళ్లే దారిలో రోడ్డు పక్కన చెత్తమేట తొలగించకపోవడంతో స్థానికులు అసౌకర్యానికి గురవుతున్నారు. ఈ సమస్యను ఆ ప్రాంత వాసులు మేమున్నాం మీకు తోడుగా దృష్టికి తీసుకురాగా అధికారులకు వివరించడంతో సిబ్బందిని పంపి చెత్త తొలగించేలా చర్యలు తీసుకున్నారు. **-న్యూస్‌టుడే, మచిలీపట్నం కార్పొరేషన్**

? 15వ వార్డు బైపాస్ రోడ్డు ప్రాంతంలో వీధి దీపాలు లేక ఇబ్బందిగా ఉంది. **-మురళి** ✔ విద్యుత్తు శాఖకు డిపాజిట్ చెల్లించాం. త్వరలో స్తంభాల ఏర్పాటు జరుగుతుంది.

? నేలకొండపల్లి-ఉరివి రహదారి అధ్వానంగా ఉంది. రాకపోకలకు ఇబ్బందిగా మారింది. **-కట్టా సతీశ్**

✔ ఈ రహదారి పునర్నిర్మాణానికి రూ.5కోట్లు విడుదలవుతున్నాయి. త్వరలో సమస్య పరిష్కారమవుతుంది. **-సీహెచ్.కిశోర్, ఆర్అండ్‌బీ జేఈఈ** –న్యూస్‌టుడే, పెడన

సంఘ సేవలు ప్రశంసనీయం

మచిలీపట్నం (గొడుగుపేట): సంఘ సేవలు ప్రశంసనీయమని పలువురు వక్తలు పేర్కొన్నారు. బందరు మండలంలోని మేకావానిపాలెం గ్రామంలో తుపాను కారణంగా ఇల్లు దెబ్బతిని ఇబ్బందులు పడుతున్న కొల్లు వీరబాబు కుటుంబానికి ఎల్ఐసీ ఉద్యోగుల సంఘం(ఐసీఈయూ) ఆధ్వర్యంలో వితరణ నిర్వహించారు. ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఎంప్లాయీస్ యూనియన్ ఆధ్వర్యంలో నిత్యావసర సరకులు, వివిధ సామగ్రి, బియ్యం, దుప్పట్లు, దుస్తులు, టవల్స్ తదితరాలతో నగదు సాయం అందించారు. ఎల్ఐసీ మచిలీపట్నం డివిజన్ సీనియర్ డివిజనల్ మేనేజర్ డా.జి.సుధాకర్‌బాబు ముఖ్యఅతిథిగా పాల్గొని బాధితులకు వస్తువులు పంపిణీ చేశారు.

సర్వర్ పనిచేయక.. సేవలు అందక..

న్యూస్‌టుడే, మచిలీపట్నం (గొడుగుపేట)

ప్రభుత్వం స్వర్ణ పంచాయతీల పేరిట గ్రామీణ ప్రజలకు ఆన్‌లైన్ సేవలు అందుబాటులోకి తెచ్చింది. దీనిలో భాగంగానే పంచాయతీల వారీగా ఉన్న అసెస్‌మెంట్‌లను ఆన్‌లైన్ చేశారు. దీనిపై ప్రజలకు అవగాహన లేక ఇబ్బందులు పడుతున్న తరుణంలో సాంకేతిక సమస్యలు కూడా తలెత్తడంతో పన్నులు చెల్లించడానికి ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు.

సాంకేతిక సమస్యలతో అవస్థలు

పన్నుల వసూళ్లు మాన్యువల్‌గా వసూలు చేయడం ద్వారా అనేకచోట్ల అక్రమాలు చోటు చేసుకున్నాయి. దీంతో పారదర్శక సేవలు అందించాలన్న లక్ష్యంతో ఆన్‌లైన్ విధానాన్ని అందుబాటులోకి తెచ్చారు. దీనిలో భాగంగా గ్రామాల్లోని ప్రతి ఇంటి నంబరు వారీగా వివరాలను ఆన్‌లైన్‌లో పొందుపరిచారు. 2025-26 సంవత్సరానికి సంబంధించిన పన్నులు పూర్తిగా ఆన్‌లైన్ విధానంలోనే వసూలు చేయాలని ప్రభుత్వం ఆదేశించింది. ప్రస్తుతం ఆ దిశగా అధికారులు కార్యాచరణ చేపట్టారు. ప్రస్తుతం సాంకేతిక సమస్యలతో పన్నులు చెల్లించలేకపోతున్నామని ప్రజలు వాపోతున్నారు. బందరు మండలంలోని సుల్తానగరం, చిన్నాపురం, అరిశేపల్లి తదితర గ్రామాల ప్రజలు అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. డివిజన్ పరిధిలోని అన్ని పంచాయతీల్లో ఇదే సమస్య నెలకొందని ప్రజలు ఆందోళన చెందుతున్నారు.

పన్నుల వసూళ్లపై ప్రభావం

బందరు, పెడన నియోజకవర్గాల పరిధిలో రూ.5.62కోట్లు డిమాండ్ ఉంది. అత్యధికంగా బందరు మండలంలో రూ.1.66కోట్లు, బంటుమిల్లి మండలంలో రూ.1.18కోట్లు పన్నులు వసూలు చేయాల్సి ఉంది. యాప్‌లో అన్ని వివరాలు ప్రదర్శితం కాకపోవడంతో వివరాలు నమోదు చేయడానికి ముందుకు వెళ్లకుండా ఆగిపోతోందని పలువురు చెబుతున్నారు. క్షేత్రస్థాయిలో ఆరా తీస్తే పంచాయతీ సిబ్బంది కూడా ఇదే విషయాన్ని స్పష్టం చేస్తున్నారు. గతంలోనూ ఇలాంటి సమస్యలు తలెత్తడంతో మాన్యువల్ కూడా వసూలు చేసేలా అవకాశం ఇచ్చారు. ప్రస్తుతం అలాంటి అవకాశం లేదు. అందరూ ఆన్‌లైన్‌లో చెల్లించాల్సి రావడంతో గ్రామీణ ప్రాంతాల్లో చాలామంది అవగాహన ఉండడం లేదని వాపోతున్నారు. తెలిసిన వారి ద్వారా అయినా పన్నులు చెల్లిద్దామంటే సాంకేతిక సమస్యలు ఆటంకంగా మారాయని అంటున్నారు. ఇది పన్నుల వసూళ్లపై ప్రభావం చూపుతోంది. దీనిపై ఉన్నతాధికారులు చొరవ తీసుకుని సాంకేతిక సమస్యలు పరిష్కరించడంతో పాటు ప్రజలకు చెల్లింపులపై అవగాహన కల్పించాల్సి ఉంది.

పది పరీక్షా కేంద్రాల ఎంపికకు కసరత్తు

పెడన గ్రామీణం, న్యూస్‌టుడే: మండలంలో 2026 మార్చిలో జరగబోయే పది పరీక్షల కేంద్రాలకు సంబంధించిన ప్రతిపాదనలు పంపినట్లు ఎంఈవో-1 సలోమి తెలిపారు. పది, ఇంటర్ పరీక్షలు ఒకే సమయంలో జరుగుతున్న కారణంగా ఈసారి పట్టణ బొడ్డు నాగయ్య ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పరీక్ష కేంద్రం నిర్వహణకు అవకాశం లేదని పేర్కొన్నారు. ఇటీవల పట్టణ, మండల పరీక్షా కేంద్రాల పరిశీలన చేసినట్లు తెలిపారు. పట్టణ బీజీకే ఉన్నత పాఠశాలలో రెండు పరీక్షా కేంద్రాలతో పాటుగా పట్టణ తోటమూల ఉన్నత పాఠశాలను పరీక్షా కేంద్రంగా ప్రతిపాదన చేస్తూ ఉన్నతాధికారులకు నివేదిక పంపినట్లు పేర్కొన్నారు. బీజీకే ఉన్నత పాఠశాలలో రెండు కేంద్రాలు, పట్టణ మదర్సాలో ఒక కేంద్రం, చెన్నూరులో ఒక పరీక్షా కేంద్రం, పట్టణ తోటమూలలో ఒక పరీక్షా కేంద్రం ఉండే అవకాశం ఉందని తెలిపారు. మండలంలో ప్రభుత్వ, ప్రైవేటు విద్యార్థులు 500 మంది విద్యార్థులు పది పరీక్షలు రాయనున్నట్లు పేర్కొన్నారు.

నేడు, రేపు రాష్ట్ర స్థాయి సైన్సు డ్రామా పోటీలు

పెడన గ్రామీణం, న్యూస్‌టుడే: రాష్ట్ర స్థాయి సైన్సు డ్రామా పోటీలు ఈ నెల 6, 7 తేదీల్లో విజయవాడ స్టెల్లా కళాశాలలో జరుగుతాయని జిల్లా సైన్స్ అధికారి జాకీర్‌అహ్మద్ తెలిపారు. 26 జిల్లాల నుంచి ఎంపికైన ఒక్కొక్క బృందం రాష్ట్ర స్థాయిలో పోటీ పడతాయని పేర్కొన్నారు. కృష్ణా జిల్లాకు సంబంధించి 10 బృందాలు జిల్లా స్థాయిలో పోటీ పడగా గుడివాడకు చెందిన ఆంధ్ర నలందా పురపాలక సంఘం ఉన్నత పాఠశాల జట్టు ప్రథమ స్థానంలో నిలిచిందని తెలిపారు. ఈ జట్టు రాష్ట్ర స్థాయిలో పోటీ పడుతుందని తెలిపారు.

సైబర్ పోలీసుల అదుపులో భార్యాభర్తలు

పెడన, న్యూస్‌టుడే: పెడన మండలం బల్లిపర్రుకు చెందిన భార్యాభర్తల్ని విశాఖ సైబర్ క్రైం పోలీసులు బుధవారం అదుపులోకి తీసుకున్నారు. ఈ దంపతులకు చెందిన ఫోన్ నుంచి సైబర్ నేరం జరిగినట్లు గుర్తించిన పోలీసులు పెడనలో ఇరువురిని అదుపులోకి తీసుకుని స్థానిక పోలీసుస్టేషన్‌కు తరలించి విచారిస్తున్నారు. తాము సెల్ రిపేర్‌కు ఇచ్చిన సమయంలో జరిగి ఉంటుందని దంపతులు వెల్లడించడంతో సెల్ షాపు యజమానిని కూడా అదుపులోకి తీసుకున్నారు. దీనికి సంబంధించి పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది. విశాఖ నుంచి ఎస్సై, ఇరువురు సిబ్బంది పెడన వచ్చారు.

చిత్రాలు గీశారు..బహుమతులు గెలిచారు

విజేతలతో కరస్పాండెంట్, ప్రిన్సిపల్, ఉపాధ్యాయులు

పోటీల్లో పాల్గొన్న విద్యార్థులు

మచిలీపట్నం (గొడుగుపేట), న్యూస్‌టుడే: ఈనాడు, ఈటీవీ ఆధ్వర్యంలో మీకు ఇష్టమైన పండగ అనే అంశంపై నగరంలోని సెయింట్ జాన్స్ ఇంగ్లీషు మీడియం పాఠశాలలో విద్యార్థులకు బుధవారం చిత్రలేఖన పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొని పలు పండగలు, వాటి ప్రత్యేకత తెలియజేసేలా చిత్రాలు గీయడంతో పాటు వాటికి వివిధ రకాల రంగులు అద్ది ఆకట్టుకునేలా తీర్చిదిద్దారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ కేవీ జాన్, కె.రెమీ జాన్‌లు మాట్లాడుతూ విద్యార్థులు సృజనాత్మకతను చాటుకోవడానికి పోటీలు ఎంతగానో దోహదపడతాయని అన్నారు. విద్యార్థులు ఇలాంటి పోటీలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. 'ఈనాడు' సంస్థలు విద్యార్థులను ప్రోత్సహించేలా పోటీలు నిర్వహించడం ప్రశంసనీయమన్నారు. పోటీల్లో జి.వేదాంత్(7వ తరగతి), పి.వంశీమణికంఠ(7వ తరగతి), వి.యోగనాగదుర్గ అమృత (9వతరగతి) వరుసగా ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలు సాధించారు. పోటీల్లో గెలుపొందిన విజేతలకు కరస్పాండెంట్, ప్రిన్సిపల్‌తో పాటు ఉపాధ్యాయులు కె.పూజ, పి.రమ్య, ఎంపీఎల్ ప్రసన్న తదితరులు బహుమతులు అందించి అభినందనలు తెలిపారు.

ఫణికుమార్‌కు నియామకపత్రం అందజేస్తున్న మంత్రి రవీంద్ర

కష్టించి పనిచేసిన వారికి పదవులు

మచిలీపట్నం (కోనేరుసెంటరు), న్యూస్‌టుడే: రాష్ట్ర బ్రాహ్మణ సంక్షేమ కార్పొరేషన్ డైరెక్టర్‌గా నియమితులైన పీవీ ఫణికుమార్‌కు మంత్రి కొల్లు రవీంద్ర, కూటమి నాయకులు, స్థానిక ప్రముఖులు అభినందనలు తెలిపారు. రహదారులు, భవనాలశాఖ అతిథిగృహంలో బుధవారం ఫణికుమార్‌కు నియామక ఉత్తర్వులను మంత్రి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీలో కష్టించి పనిచేసే వారికి పదవులు దక్కుతాయనడానికి ఫణికుమార్ నిదర్శనమన్నారు. ఫణికుమార్ మాట్లాడుతూ చంద్రబాబు తనపై ఉంచిన బాధ్యతను సక్రమంగా నెరవేరుస్తూ బ్రాహ్మణుల సంక్షేమం కోసం కృషి చేస్తానన్నారు. మంత్రి కొల్లు రవీంద్ర, పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కొనకళ్ల జగన్నాథరావులను గజమాల, శాలువాలతో సత్కరించారు. డా.ధన్వంతరి ఆచార్య, ఎంఎంసీ ఛైర్మన్ కుంచె నాని, స్థానిక ప్రముఖులు, కార్యక్రమంలో పాల్గొన్నారు.

ఎస్టీపీల నిర్మాణానికి రూ.3కోట్ల సీఎస్ఆర్ నిధులు

డీటీపాలెంలో ప్రతిపాదిత ప్లాంట్ ప్రాంతాన్ని పరిశీలిస్తున్న ఏరోనాటిక్స్ సంస్థ ప్రతినిధులు

పెడన, న్యూస్‌టుడే: పెడనలో తీవ్రంగా ఉన్న డ్రెయినేజీ సమస్య పరిష్కారానికి హిందుస్థాన్ ఏరోనాటిక్స్ లిమిటెడ్(హెచ్ఏఎల్) సంస్థ ముందుకొచ్చింది. ఈ సంస్థ కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ(సీఎస్ఆర్) కింద రూ.3కోట్లు ఇచ్చేందుకు అంగీకరించింది. పట్టణంలో గతంలో ప్రతిపాదించిన సీవేజ్ ట్రీట్‌మెంట్ ప్లాంట్ల(ఎస్టీపీ) ఏర్పాటుకు సంస్థ ముందుకు రావడంతో త్వరలో నిర్మాణాలు పూర్తిచేసుకుని తీవ్రంగా ఉన్న ఈ సమస్య పరిష్కారం కానుంది. సంస్థ ప్రతినిధులు బుధవారం పట్టణంలో పర్యటించి ప్రతిపాదిత ఎస్టీపీల ప్రాంతాలను పరిశీలించారు. స్థానిక బ్రహ్మపురం, దక్షిణ తెలుగుపాలెం, జగపతి థియేటర్ ప్రాంతాల్లో ఒక్కొక్కటి 0.5 ఎంఎల్‌డీ సామర్థ్యం ఉన్న ఎస్టీపీల నిర్మాణాలు జరగనున్న నేపథ్యంలో స్థానికంగా అందుబాటులో ఉన్న స్థలాలు, ఇతర మౌలిక వసతుల్ని అధ్యయనం చేశారు. గతంలో ఎంపీ బాలశౌరి, ఎమ్మెల్యే కాగిత కృష్ణప్రసాద్‌లకు పుర ప్రజలు డ్రెయినేజి సమస్యను పలుమార్లు తీసుకువెళ్లగా సీఎస్ఆర్ నిధులు మంజూరు చేయిస్తామని హామీ ఇచ్చారు. ఈ ఇరువురి కృషితో హెచ్ఏఎల్ ముందుకొచ్చిందని తెదేపా రాష్ట్ర నేత బొడ్డు వేణుగోపాలరావు చెప్పారు. పట్టణంలో ప్రధానంగా మారిన ఈ సమస్యను హెచ్ఏఎల్ అధికారులకు వేణుగోపాలరావు వివరించారు. ఎస్టీపీలు మురుగునీటిని శుద్ధి చేస్తాయి. అనంతరం ఈ నీటిని పంట కాలువల్లోకి విడుదల చేస్తారు.

కృత్తివెన్నులో కొయ్య సుబ్బారావు కుటుంబ సభ్యులకు చెక్కు అందిస్తున్న ఎమ్మెల్యే కాగిత కృష్ణప్రసాద్ తదితరులు

బాధితులకు అండగా కూటమి ప్రభుత్వం

కృత్తివెన్ను (బంటుమిల్లి): ప్రజలు, బాధితులకు కూటమి ప్రభుత్వం ఎప్పుడూ అండగా ఉంటుందని పెడన ఎమ్మెల్యే కాగిత కృష్ణప్రసాద్ అన్నారు. కృత్తివెన్నుకు చెందిన కొయ్య సుబ్బారావు తుపాను కారణంగా చెట్టు మీద పడడంతో చికిత్స పొందుతూ మరణించారు. ఆయన కుటుంబ సభ్యులకు ప్రభుత్వం తరపున ఆర్థిక సహాయంగా రూ.5లక్షలు విడుదలయ్యాయి. ఆ చెక్కును ఎమ్మెల్యే కృష్ణప్రసాద్ సుబ్బారావు కుటుంబీకులకు బుధవారం అందించారు. మల్లేశ్వరం మార్కెట్ కమిటీ ఛైర్మన్ ఒడుగు తులసీరావు, తహసీల్దార్ శశికుమార్, తెదేపా మండల కన్వీనర్ నాగిడి చెన్నకేశవరావు తదితరులు పాల్గొన్నారు.

పండిన ప్రతిగింజా కొంటాం

గూడూరు, న్యూస్‌టుడే: పండిన ప్రతి గింజా కొనుగోలు చేస్తామని ఎమ్మెల్యే కాగిత కృష్ణప్రసాద్ అన్నారు. బుధవారం గూడూరులో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. ప్రభుత్వం నిర్దేశించిన మద్దతు ధరతో ధాన్యం కొనుగోలు చేస్తామని, అందరూ కేంద్రాలను వినియోగించుకోవాలన్నారు. ధాన్యం విక్రయించిన 48గంటల్లో రైతుల ఖాతాలో నగదు జమచేయనున్నట్లు తెలిపారు. డీసీఛైర్మన్ పోతన లక్ష్మీనరసింహస్వామి మాట్లాడుతూ కొనుగోలు కేంద్రాల్లో ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర సాధారణ రకం బస్తా రూ.1,777, ఏ గ్రేడ్ రకం రూ.1,792కు కొనుగోలు చేయనున్నట్లు పేర్కొన్నారు. తహసీల్దారు రాజ్యలక్ష్మి, ఏవో జి.శివరామకృష్ణ, కూటమి నాయకులు పాల్గొన్నారు.

పంట నష్టం జాబితా ప్రదర్శన

నష్టపోయిన రైతుల జాబితాతో అధికారులు, నాయకులు

చిన్నాపురం (మచిలీపట్నం రూరల్): మచిలీపట్నం మండలం చిన్నాపురం పరిధిలో తుపాను కారణంగా నష్టపోయిన రైతుల జాబితాను బుధవారం రైతు భరోసా కేంద్రంలో ప్రదర్శించారు. చిన్నాపురం పరిధిలో 430 ఎకరాలకు సంబంధించి పంట నష్టం జరగ్గా 401 మంది రైతులు నష్టపోయినట్లు అధికారులు నిర్ధారించారు. కార్యక్రమంలో మచిలీపట్నం మండలం తెదేపా నాయకుడు కాగిత వెంకటేశ్వరరావు, మండల వ్యవసాయ అధికారి ఎం.రామ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

పేదలకు రగ్గుల పంపిణీ

పెడన, న్యూస్‌టుడే: దావోజీపాలేనికి చెందిన అన్నా చెల్లెళ్లు అంకెం మురళీధర్, అమలేశ్ కుమారిలు బుధవారం నందిగామలో పేదలకు రగ్గులు పంపిణీ చేశారు. తమ పూర్వీకుల జ్ఞాపకార్థం ఈ సామాజిక కార్యక్రమాన్ని చేపట్టామని చెప్పారు. అనంతరం బాలలకు అవసరమైన స్టడీ మెటీరియల్ అందజేశారు. గ్రామ సచివాలయంలో జరిగిన కార్యక్రమంలో సర్పంచి బొడ్డు చినబాబు, తెదేపా నేత పామర్తి వెంకటేశ్వరరావు, అనగాని అంకాలరావు, అంకెం శివాజీ పాత్రికేయుడు పుట్టి కృష్ణప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

ఆర్‌పేటలోని రామలింగేశ్వరస్వామి

బచ్చుపేట మల్లేశ్వరస్వామి

బలరామునిపేటలో విశ్వేశ్వరస్వామి

నిజాంపేట విజయవనవలమ్మ ఆలయంలో స్వామివారు

బందరుకోట లక్ష్మీనరసింహస్వామి

ఐదుగుళ్లపల్లిలో సోమేశ్వరస్వామి

బంటుమిల్లిలో గంగాపార్వతి సమేత చంద్ర మౌళేశ్వరస్వామి

శివోహం

పెదతుమ్మిడిలో గంగా పార్వతి సమేత అగస్త్యేశ్వరస్వామి

అర్తమూరులో గంగాపార్వతి సమేత రామేశ్వరస్వామి

మచిలీపట్నం(గొడుగుపేట),గూడూరు,న్యూస్‌టుడే: కార్తిక పౌర్ణమి సందర్భంగా బుధవారం నగరంలోని పలు దేవాలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. రామలింగేశ్వరస్వామి, బలరామునిపేట అన్నపూర్ణా సమేత విశ్వేశ్వరస్వామి ఆలయం, ఖొజ్జిల్లిపేట నాగేశ్వరస్వామి, బచ్చుపేట మల్లేశ్వరస్వామి, చింతగుంటపాలెం నాగేశ్వరస్వామి తదితర ఆలయాల్లో పూజాక్రతువులతో పాటు సాయంత్రం జ్వాలా తోరణం తదితర కార్యక్రమాలు చేపట్టారు. బందరు, జలాల్‌పేట నరసింహస్వామి ఆలయాల్లో దీపారాధనలు చేశారు.

బంటుమిల్లి, న్యూస్‌టుడే : బంటుమిల్లిలోని గంగా పార్వతి సమేత చంద్రమౌళేశ్వరస్వామి వారి ఆలయంలో స్వామివారికి పంచామృతాలతో అభిషేకాలు నిర్వహించారు. పెదతుమ్మిడి, చిన్నతుమ్మిడి, మల్లపరాజుగూడెం, అర్తమూరు, కంచడం, ముల్లపర్రులోని శివాలయాలు కార్తిక పౌర్ణమి సందర్భంగా శివనామస్మరణతో కిటకిటలాడాయి. భక్తులు ఆలయ ప్రాంగణంలో దీపాలు వెలిగించి స్వామి, అమ్మవార్లను దర్శించుకొన్నారు. పలుచోట్ల జ్వాలా తోరణం కార్యక్రమాలు నిర్వహించారు.

మచిలీపట్నంరూరల్, న్యూస్‌టుడే: కార్తిక పౌర్ణమి పర్వదినాన్ని పురస్కరించుకొని శివాలయాలు భక్తజన సందోహంతో కిటకిటలాడాయి. ఎస్.ఎన్.గొల్లపాలెంలోని ఉమా సమేత సోమేశ్వరస్వామికి ఉదయాన్నే మహాన్యాస పూర్వక ఏకరుద్ర అభిషేకాన్ని,

చిలకలపూడి పాండురంగస్వామి ఆలయంలో దీపారాధన చేస్తున్న భక్తులు

అర్చనలను నిర్వహించారు. మంగినపూడిలో నగరేశ్వరస్వామి ఆలయానికి భక్తులు పోటెత్తారు. పోతేపల్లిలో విజయ కనకదుర్గ మల్లేశ్వరస్వామికి భక్తులు ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు.

పెడన: కార్తిక పౌర్ణమి సందర్భంగా బుధవారం పెడనలో శైవాలయాలకు భక్తులు భారీగా తరలివెళ్లారు. సామూహిక దీపారాధనలు, అభిషేకాలు నిర్వహించారు. స్థానిక అగస్త్యేశ్వరస్వామి ఆలయంలో ఏకాదశ రుద్రాభిషేకం కన్నుల పండువగా జరిగింది. తెల్లవారుజామున 3గంటల నుంచి భక్తుల తరలి వచ్చి స్వామివార్లను దర్శించుకున్నారు. ఆలయ ట్రస్ట్‌బోర్డ్ ఛైర్మన్ బళ్ల ప్రసాద్, సభ్యులు ఏర్పాట్లను ప్రవేక్షించారు. సాయంత్రం ఆకాశ దీపారాధన వైభవంగా జరిగింది. ✦ స్థానిక పాతపేటలోని ముత్యాలమ్మ ఆలయంలో భారీగా అన్న సమారాధన నిర్వహించారు. ధర్మకర్త తోట పైడేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు. ✦ కార్తిక పౌర్ణమి సందర్భంగా చేనేత, కలంకారీ పరిశ్రమలకు బుధవారం సెలవు ప్రకటించారు.

అర్తమూరులో అన్నపూర్ణ సమేత కాశీ విశ్వేశ్వరస్వామి

ఎస్.ఎన్.గొల్లపాలెంలో ఉమాసమేత సోమేశ్వరస్వామి

ఏజీపీగా అంగర రమ

బంటుమిల్లి, న్యూస్‌టుడే: స్థానిక జూనియర్ సివిల్ కోర్టుకు అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడర్‌గా బంటుమిల్లికి చెందిన అంగర రమను ప్రభుత్వం నియమించింది. ఈ మేరకు ఉత్తర్వులు విడుదలయ్యాయి.

అంజనాదేవి మృతి బాధాకరం

గూడూరు: అంజనాదేవి మృతి బాధాకరమని ఎమ్మెల్యే కాగిత కృష్ణప్రసాద్ అన్నారు. కేడీసీసీ బ్యాంకు మాజీ డైరెక్టర్, జనసేన నాయకులు తలుపుల వెంకటకృష్ణారావు తల్లి అంజనాదేవి(80) ఇటీవల మృతి చెందగా బుధవారం ఎమ్మెల్యే పలువురు నాయకులతో కలిసి వారి ఇంటికి వెళ్లి పరామర్శించారు. డీసీ ఛైర్మన్ పోతన లక్ష్మీనరసింహస్వామి, కూటమి నాయకులు ఎన్ఏబేగ్, కొరియర్ శ్రీను, పుప్పాల సురేష్ తదితరులు పాల్గొన్నారు.

నీటి ప్లాంట్ ప్రారంభం అనంతరం విద్యార్థులతో మాజీ సర్పంచి తదితరులు

గ్రామాభివృద్ధిలో భాగస్వాములు కావాలి

మచిలీపట్నం (గొడుగుపేట): ప్రతి ఒక్కరూ తాము పుట్టిన గ్రామ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని పలువురు వక్తలు పేర్కొన్నారు. మదర్‌థెరెసా ట్రస్టు ఆధ్వర్యంలో డా.జగదీష్, తన సోదరుడు సాయిమనోజ్‌లు గరాలదిబ్బ ప్రాథమిక పాఠశాలల విద్యార్థుల తాగు నీటి సౌకర్యార్థం నీటి ప్లాంట్ బహూకరించారు. ఆ ప్లాంట్‌ను గ్రామ మాజీ సర్పంచి బొడ్డు బాలకోటేశ్వరరావు ప్రారంభించి మాట్లాడారు.

ప్రారంభమైన నిత్య అన్నసమారాధన

బంటుమిల్లి: బంటుమిల్లిలోని శ్రీ అయ్యప్పస్వామివారి దేవస్థానంలో అయ్యప్పలు, భవానీలు, ఇతర మాలధారులకు నిత్య అన్నసమారాధన కార్యక్రమం బుధవారం ప్రారంభమైంది. వచ్చే ఏడాది జనవరి 8వ తేది వరకు రోజూ మధ్యాహ్నం 12 గంటల నుంచి 2 గంటల వరకు జరిగే అన్న సమారాధన జరుగుతుందని నిర్వాహకులు తెలిపారు. బంటుమిల్లి పీఏసీఎస్ ఛైర్మన్ ఇల్లూరి లీలాకృష్ణ, మల్లేశ్వరం మార్కెట్ కమిటీ డైరెక్టర్లు వక్కలగడ్డ కరుణ్‌కుమార్, బండ్రెడ్డి రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

ఫ్లైఓవర్ నిర్మాణం.. ట్రాఫిక్‌కు పరిష్కారం

216 జాతీయ రహదారిపై చివరిదశలో పనులు

న్యూస్‌టుడే, పెడన

పూర్తి కావొస్తున్న వంతెన నిర్మాణం

పెడన పట్టణంలో ట్రాఫిక్ సమస్యకు త్వరలో కొంతమేర పరిష్కారం లభించనుంది. ఒంగోలు-కత్తిపూడి 216 జాతీయ రహదారిపై మచిలీపట్నం-విజయవాడ రైల్వే ట్రాక్‌పై 2018లో పెడనలో చేపట్టిన ఈ ఫ్లైఓవర్ నిర్మాణ పనులు దాదాపు ఏడేళ్లు కొనసాగి చివరి దశకు చేరుకున్నాయి. 2026 మార్చిలో ఫ్లై ఓవర్ పై నుంచి ట్రాఫిక్ అనుమతించేందుకు రోడ్డు రవాణా, జాతీయ రహదారుల అభివృద్ధి సంస్థ చర్యలు చేపడుతోంది.

✦ ఒంగోలు నుంచి కత్తిపూడి వరకు వివిధ ప్రాంతాల్లో ఫ్లై ఓవర్ల నిర్మాణం పూర్తయి అందుబాటులోకి రాగా పెడనలో ఇసుక కొరత, గుత్తేదారుల అనాసక్తి తదితర కారణాలతో తీవ్ర జాప్యం జరిగింది. ఇప్పటికే ఇద్దరు కాంట్రాక్టర్లు మారి మూడో కాంట్రాక్టర్ పనులు చేపట్టారు. ఫ్లై ఓవర్‌కు రెండు వైపులా రహదార్ల నిర్మాణం పూర్తయింది. రైల్వే ట్రాక్ వద్ద ఇరువైపులా అప్రోచ్ రోడ్ల పనులు మిగిలాయి. రానున్న ఐదు నెలల్లో ఈ పనులు పూర్తవుతాయని అధికారులు వెల్లడించారు.

నిరీక్షణలకు తెర.. రైల్వే గేటు పడితే జాతీయ రహదారిపై వాహనాలు బారులు తీరుతున్నాయి. దీర్ఘకాలంగా విస్తరణకు నోచని మున్సిపల్ పరిధిలోని ప్రధాన రహదార్లపై వాహనాల రాకపోకలు క్లిష్టంగా మారాయి. పట్టణంలో ప్రతి రోజూ ట్రాఫిక్ ప్రధాన సమస్యగా మారుతోంది. ఫ్లై ఓవర్ నిర్మాణంతో మచిలీపట్నం నుంచి గుడివాడ వైపు వాహనాలు పట్టణంలోకి ప్రవేశించాల్సిన అవసరం లేకుండా జాతీయ రహదారిపై వెళ్లనున్నాయి. అలాగే బైక్‌లు ఇతర వాహనాలు ఫ్లైఓవర్ మీదుగా రాకపోకలు సాగించనున్నాయి. ఫలితంగా పట్టణంలో ట్రాఫిక్ గణనీయంగా తగ్గనుంది.

రోగులకు మెరుగైన సేవలు అందించాలి

మచిలీపట్నం (గొడుగుపేట),న్యూస్‌టుడే: రోగులకు మెరుగైన వైద్యసేవలు అందించాలని జిల్లా వైద్యఆరోగ్యశాఖాధికారి యుగంధర్ అన్నారు. బుధవారం ఆయన బందరు మండలంలోని చిన్నాపురం పీహెచ్‌సీని సందర్శించారు. ఈ సందర్భంగా రికార్డులు తనిఖీ చేయడంతో పాటు కేంద్రంలో నమోదవుతున్న ఓపీ తదితర వివరాలు సేకరించారు. అక్కడున్న రోగులకు అందుతున్న సేవలపై ఆరా తీశారు. కేంద్రంలో అందిస్తున్న సేవలను వైద్యురాలు గాయత్రి వివరించారు.

సిబ్బందితో మాట్లాడుతున్న డీఎంహెచ్‌వో

IN THE HIGH COURT OF ANDHRA PRADESH AT AMARAVATHI
CMA No. 484 OF 2024

Between:
Kondapalli Somayya (Died) & Others. **... Appellants**
AND
Thota Ramachandra Rao & Others
TO: 8. Thota Nagamalleswara Rao, S/o. Krishna Murthy, aged about 55 years, Lands R/o. Chilakalapudi, MACHILIPATNAM. 14. Katragadda Ramesh, S/o. (Late) Subramanyam, Lands, R/o. Tarakaturu, Guduru Mandal. 17. Vaddi Lakshmi Surya Kumari, W/o. Venkata Seshagiri Rao, aged about 36 Years, Husband's protection, R/o D.No. 2/78, Seethaiah Nagar, Mekavani Palem, Bandar Mandal. 18. Thota Jhansilakshmi, W/o. (Late) Nagabhushanam aged about 48 Years, Housewife, R/o. D.No. 2-79/1, Seethaiah Nagar Colony, Mekavanipalem, MACHILIPATNAM, Bandar Mandal. 30. Thota Sai Venkata Kishore, S/o. (Late) Rama Swamy, aged about 27 Years, Hindu, R/o. D.No. 20/499, Chilakalapudi, MACHILIPATNAM, Bandar Mandal. 31. Thota Sridevi, W/o. (Late) Ramana, Housewife, R/o. Chilakalapudi, MACHILIPATNAM, Bandar Mandal. **... Respondents**
Take Notice that the Appellants Kondapalli Somayya (died) and his legal heirs filed appeal (CMA No. 484 of 2024) aggrieved by the order in I.A.No. 762 of 2017 in O.S.No. 16 of 1999 passed by the IX Additional District and Sessions Judge, Krishna at Machilipatnam dated 26-03-2024. In the above appeal, you are required to appear either in person or through Advocate to defend yourself. In the event of your failure to appear, the appeal will be decided in your absence.
(By Order of the Court)
Mallavolu Nikitha
Advocate

(c) eenadu

పెనమలూరు

• పెనమలూరు • గన్నవరం

అవినీతి రహిత సమాజ స్థాపనకు కృషి

పోరంకిలో యూనియన్ బ్యాంకు ఉద్యోగుల ర్యాలీ

పోరంకి, న్యూస్‌టుడే : అవినీతి రహిత సమాజానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని ప్రాంతీయ విజిలెన్సు అధికారి కె.వెంకటరాజు సూచించారు. బుధవారం పోరంకి యూనియన్ బ్యాంకు ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో విజిలెన్సు వారోత్సవాల కార్యక్రమం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ సైబర్ నేరాలపై అందరం అప్రమత్తంగా ఉండాలన్నారు. పారదర్శకత, నైతిక విలువలు ప్రతి ఒక్కరి జీవితంలో చాలా ముఖ్యమన్నారు. అనంతరం విజిలెన్సు అవగాహన ర్యాలీ చేపట్టారు. కార్యక్రమంలో స్థానిక శాఖ చీఫ్ మేనేజర్ గోపీనాథ్, బ్యాంకు సిబ్బంది, డ్వాక్రా మహిళలు పాల్గొన్నారు.

కాణిపాకం వినాయకుడిని దర్శించుకున్న యార్లగడ్డ

మాట్లాడుతున్న వెంకట్రావు

రామవరప్పాడు, న్యూస్‌టుడే: ప్రభుత్వ విప్, గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు.. చిత్తూరు ఎమ్మెల్యే జగన్‌మోహన్‌తో కలిసి కాణిపాకం వరసిద్ధి వినాయకుడిని బుధవారం దర్శించుకున్నారు. కూటమి ప్రభుత్వ పాలనలో రాష్ట్రం మరింత అభివృద్ధి చెందాలని, సీఎం చంద్రబాబు, మంత్రి లోకేశ్‌లకు మంచి ఆరోగ్యాన్ని ప్రసాదించాలని స్వామివారిని కోరుకున్నట్లు తెలిపారు. ఆలయంలో భక్తుల కోసం చేసిన ఏర్పాట్లు బాగున్నాయని కితాబిచ్చారు.

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM

కానూరు : 80085 74647 హనుమాన్‌జంక్షన్, 98486 27585

స్పందనకు వందనం

● పెదపులిపాక గ్రామ పరిధిలోని కరకట్టపై ఇసుక, బుసుక, చెత్త కుప్పలు పేరుకుని.. రహదారి ప్రమాదాలు జరుగుతున్నాయని ప్రయాణికులు 'మేమున్నాం మీకు తోడుగా' ద్వారా పంచాయతీ కార్యదర్శి వెంకటరత్నానికి ఆదివారం ఫిర్యాదు చేశారు. సోమవారం ఆయన కరకట్టపై పారిశుద్ధ్య పనులు చేయించారు. ● గంగూరు ఇందిరమ్మ కాలనీ, ఎస్ఎల్‌వీ గార్డెన్స్ కాలనీల్లో కొన్ని వీధి దీపాలు వెలగడం లేదని ఆయా కాలనీల వాసులు ఆదివారం పంచాయతీ కార్యదర్శి ప్రకాష్‌నాథ్‌కు ఫిర్యాదు చేశారు. స్పందించిన ఆయన సోమవారం ఆయా కాలనీల్లో ఆరు కొత్త వీధి దీపాలు ఏర్పాటు చేయించారు. ● గంగూరు మసీదు ప్రాంతం, కాల్వకట్టలపై అపరిశుభ్రత ఏర్పడిందని ఆయా ప్రాంతాల నివాసితులు పంచాయతీ కార్యదర్శి ప్రకాష్‌నాథ్‌కు ఫిర్యాదు చేశారు. ఆయన పారిశుద్ధ్య కార్మికులను పంపి చెత్త తొలగించే చర్యలు తీసుకున్నారు. ● కానూరు పంటకాలువ రోడ్డులో కొన్ని రోజులుగా చెత్త తీయటం లేదని స్థానికులు మేమున్నాం తోడుగా దృష్టికి తీసుకువచ్చారు. స్పందించిన కమిషనర్ షేక్ నజీర్ సిబ్బందిని పంపి సమస్య పరిష్కరించారు. ● యనమలకుదురు వినాయకనగర్‌లో కొన్ని రోజులుగా మురుగు కాలువల్లో పూడికతీత పనులు చేపట్టాక ఇబ్బందులు పడుతున్నామని స్థానికులు మేమున్నాం మీకు తోడుగా దృష్టికి తీసుకొచ్చారు. ఈ విషయంపై స్పందించిన కమిషనర్ షేక్ నజీర్ సిబ్బందిని పంపి సమస్య పరిష్కరించారు. ● కానూరు టైమ్ ఆస్పత్రి పక్క వీధిలో కొన్ని రోజులుగా మురుగు కాలువలో పూడిక తీయడం లేదని స్థానికులు మేమున్నాం మీకు తోడుగా దృష్టికి తీసుకొచ్చారు. విషయంపై స్పందించిన కమిషనర్ షేక్ నజీర్ సిబ్బందిని పంపి పూడిక తీయించారు. ● కానూరు కామయ్యతోపు సెంటర్లో కొన్ని రోజులుగా చెత్త తీయడం లేదని స్థానికులు మేమున్నాం మీకు తోడుగా దృష్టికి తీసుకొచ్చారు. ఈ విషయంపై స్పందించిన శానిటరీ అధికారి సుధాకర్ సిబ్బందిని పంపి సమస్య పరిష్కరించారు.

- న్యూస్‌టుడే కానూరు, యనమలకుదురు

కష్టించి పనిచేసిన వారికి పదవులు

మచిలీపట్నం (కోనేరు సెంటరు), న్యూస్‌టుడే: రాష్ట్ర బ్రాహ్మణ సంక్షేమ కార్పొరేషన్ డైరెక్టర్‌గా నియమితులైన పీవీ ఫణికుమార్‌కు మంత్రి కొల్లు రవీంద్ర, కూటమి నాయకులు, స్థానిక ప్రముఖులు అభినందనలు తెలిపారు. రహదారులు, భవనాలశాఖ అతిథిగృహంలో బుధవారం ఫణికుమార్‌కు నియామక ఉత్తర్వులను మంత్రి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీలో కష్టించి పని చేసే వారికి పదవులు దక్కుతాయనడానికి ఫణికుమార్ నిదర్శనమన్నారు. ఫణికుమార్ మాట్లాడుతూ చంద్రబాబు తనపై ఉంచిన బాధ్యత తను సక్రమంగా నెరవేరుస్తూ బ్రాహ్మణుల సంక్షేమం కోసం కృషి చేస్తానన్నారు. మంత్రి కొల్లు రవీంద్ర, పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కొనకళ్ల జగన్నాథరావులను గజమాల, శాలువాలతో సత్కరించారు. డా.ధన్వంతరి ఆచార్య, ఎంఎంసీ ఛైర్మన్ కుంచె నాని, స్థానిక ప్రముఖులు, కార్యక్రమంలో పాల్గొన్నారు.

వనం.. కళావిహీనం..

కానూరు, తాడిగడప, పోరంకి, న్యూస్‌టుడే

తాడిగడప వందడుగుల రోడ్డుకు ఎదురుగా బందరు కాలువ వెంట నీటి పారుదల స్థలంలో ఎన్టీఆర్, వంగవీటి మోహనరంగా, బాబూజగ్జీవన్‌రామ్, అంబేడ్కర్, జ్యోతిరావు పూలే, అబ్దుల్ కలాం విగ్రహాలు ఏర్పాటు చేశారు. వీటిని గతంలో ఇక్కడ ఎమ్మెల్యే పని చేసిన ప్రస్తుతం మంత్రిగా ఉన్న కొలుసు పార్థసారథి, మరి కొన్ని ఎమ్మెల్యే బోడే ప్రసాద్ ఏర్పాటు చేయించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఒక్కో విగ్రహాన్ని ఆవిష్కరించారు. వీటి చుట్టూ గేట్లు ఏర్పాటు చేసి, చక్కగా ఈ ప్రాంతాన్ని కూడలిగా తీర్చిదిద్దారు. ఆయా నాయకుల జయంతులు, వర్ధంతులకు విగ్రహాలకు పూలమాలలు వేసి కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. తర్వాత వదిలేస్తున్నారు. దీంతో ఆ ప్రాంతంలో పిచ్చిమొక్కలు మొలిచి అధ్వానంగా తయారవుతుందని స్థానికులు వాపోతున్నారు.

★ దాదాపుగా 10 సెంట్లకు పైగా ఉన్న ఈ స్థలంలో చక్కని స్మృతి వనంలా పార్కు ఏర్పాటు చేస్తే బాగుంటుందని పురపాలిక వాసులు విజ్ఞప్తి చేస్తున్నారు. గేట్లు ఏర్పాటు చేసి ఇతరులు వెళ్లకుండా మూసి వేస్తున్నారని వాపోతున్నారు. విగ్రహాలు ఉన్న ప్రాంతంలో ప్రస్తుతం పిచ్చిమొక్కలు పెరిగిపోయాయి. దీంతో విష పురుగులు, పాములు చేరే అవకాశం ఉంది. కార్యక్రమాలు జరిగినప్పుడే పురపాలిక సిబ్బంది తప్ప మిగిలిన సమయంలో పట్టించుకోవడం లేదనే విమర్శలు వస్తున్నాయి.

ప్రముఖుల విగ్రహాల మధ్య పిచ్చిమొక్కలు మొలిచి

అసాంఘిక కార్యక్రమాలకు అడ్డాగా..

లైటింగ్ లేకపోవటం వల్ల అసాంఘిక కార్యక్రమాలు జరుగుతున్నాయని పురపాలిక కమిషనర్ షేక్ నజీర్‌కు అనేక ఫిర్యాదులు అందాయి. దీంతో ఆయన గేట్లకు తాళాలు వేసి మూసి వేశారు. దీని పక్కనే పెనమలూరు ట్రాఫిక్ పోలీసుస్టేషన్ ఔట్‌పోస్టు ఉన్న ఇలాంటి ఘటనలు జరగడంపై ప్రజలు ప్రశ్నిస్తున్నారు.

గేట్లు తెరవాలి

ఈ ప్రాంతంలో సాయంత్రం వాకింగ్ అనంతరం విశ్రాంత ఉద్యోగులు, వయస్సులో వృద్ధులతో కలిసి కూర్చొని సేద తీరుతాం. కాని కొన్ని రోజులుగా గేట్లకు తాళాలు వేశారు. అసాంఘిక కార్యక్రమాలపై నిఘా పెట్టి వారిపై చర్యలు తీసుకోవాలి. పార్కును అభివృద్ధి చేయాలి.

- త్రిపురనేని రాధాకృష్ణమూర్తి, కానూరు

దీపాలు ఏర్పాటు చేస్తాం

లైటింగ్ లేకపోవటం వల్ల అసాంఘిక కార్యక్రమాలు జరుగుతున్నాయన్న ఫిర్యాదులు రావడంతో గేట్లు వేశాం. రానున్న రోజుల్లో ఇక్కడ లైటింగ్ ఏర్పాటు చేస్తాం. పిచ్చి మొక్కలు తొలగిస్తాం. కొంత సమయం పడుతుంది. ప్రజలు సహకరించాలి. - షేక్ నజీర్, కమిషనర్, తాడిగడప పురపాలక సంఘం

'అసెంబ్లీకి రాకుండా జీతాలు తీసుకోవడమూ దొంగతనమే..'

రామవరప్పాడు, న్యూస్‌టుడే: వైకాపా ఎమ్మెల్యేలు శాసనసభకు రాకుండా జీతాలు తీసుకోవడమంటే దొంగతనం చేసినట్లుగా భావించాలని ప్రభుత్వ విప్, గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. వైకాపా ఎమ్మెల్యేల్లో జగన్‌మోహన్‌రెడ్డి మినహా మిగిలిన పది మంది ఎమ్మెల్యేలు ప్రతి నెలా జీతాలు తీసుకుంటున్నట్లు స్పీకర్ అయ్యన్నపాత్రుడు ప్రకటించిన నేపథ్యంలో యార్లగడ్డ ఈవిధంగా స్పందించారు. తుపాను వెళ్లిపోయిన 11 రోజుల తర్వాత రైతుల పరామర్శ పేరుతో బల ప్రదర్శన చేయడం సిగ్గుచేటని విమర్శించారు. తుపాను సమయంలో ప్రభుత్వ యంత్రాంగం అన్ని రకాల ముందస్తు ఏర్పాట్లు చేసి ప్రాణ నష్టాన్ని నివారించడంతో పాటు ఆస్తి నష్టాన్ని గణనీయంగా తగ్గించిందని పేర్కొన్నారు.

ఉచిత వైద్య శిబిరం నేడు

కంకిపాడు, న్యూస్‌టుడే : ఎన్ఎస్ఎస్ సామాజిక సేవల్లో భాగంగా గురువారం ఉదయం 9 గంటల నుంచి కంకిపాడులోని డాక్టర్ గోపాలాచార్యులు ఆసుపత్రి ప్రాంగణంలో ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహిస్తున్న కార్యక్రమ అధికారి పాండురంగ, నిర్వాహకుడు వై.రామకృష్ణ ఒక ప్రకటనలో తెలిపారు. వివిధ వైద్య విభాగాలకు చెందిన 25 మంది నిపుణులు సేవలు అందిస్తారని పేర్కొన్నారు.

ఎస్సీ మహిళలకు నైపుణ్యాభివృద్ధి శిక్షణ

ఉయ్యూరు, న్యూస్‌టుడే: ఉయ్యూరులోని నేషనల్ అకాడమీ ఆఫ్ కన్‌స్ట్రక్షన్(ఎన్ఏసీ) కేంద్రంలో ఈ నెల 10 తేదీ నుంచి ఎస్సీ మహిళలకు కుట్టు శిక్షణ కార్యక్రమం ప్రారంభిస్తున్నట్లు కేంద్రం ప్రధాన పర్యవేక్షకుడు రవి కుమార్ తెలిపారు. శిక్షణ 16 నుంచి 45 ఏళ్ల ఎస్సీ మహిళలు అర్హులని తెలిపారు. శిక్షణ సమయంలో మధ్యాహ్న భోజనం ఉచితమని చెప్పారు. ఆసక్తి ఉన్న వారు ఆధార్, కుల ధ్రువీకరణ, రెండు పాస్‌పోర్టు చిత్రాలతో శ్రీలంక కాలనీలోని నాక్ కేంద్రాన్ని సంప్రదించాలన్నారు.

అధికారులు ప్రజలకు అందుబాటులో ఉండాలి

పెదపారుపూడి: గ్రామ, మండల స్థాయి అధికారులు ప్రజలకు అందుబాటులో ఉండి సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిప్యూటీ కలెక్టర్ ఎస్.పోతురాజు సూచించారు. మండలంలోని తహసీల్దారు కార్యాలయంలో బుధవారం రికార్డులను పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన అక్టోబరు నెలలో ప్రజల నుంచి వచ్చిన దరఖాస్తులను పరిశీలించారు. నేరుగా అర్జీదారులు, రైతులకు ఫోన్ చేసి అధికారుల పనితీరును అడిగి తెలుసుకున్నారు. తహసీల్దారు శ్రీనునాయక్, ఆర్ఐ శ్రీనివాసరావు, వీఆర్వోలు పాల్గొన్నారు.

అభయాంజనేయుడి హుండీ ఆదాయం లెక్కింపు

హనుమాన్‌జంక్షన్, న్యూస్‌టుడే: హనుమాన్‌జంక్షన్ అభయాంజనేయస్వామి ఆలయంలో హుండీ ఆదాయం లెక్కింపు కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. ఆలయ ఛైర్మన్ వేమూరి శ్రీనివాసరావు, ఈవో పి.తారకేశ్వరరావు ఆధ్వర్యంలో ఉదయం 10 గంటలకు హుండీలు తెరిచి, భక్తులు కానుకగా సమర్పించిన నగదు లెక్కించారు. 85 రోజులకు గాను స్వామివారికి రూ.12,11,710 ఆదాయం వచ్చినట్లు అధికారులు తెలిపారు. పాలకమండలి సభ్యులు, అర్చకులు, సిబ్బంది పాల్గొన్నారు.

కానుకలు లెక్కిస్తున్న సిబ్బంది

ఆలయ పాలకవర్గం ప్రమాణ స్వీకారం

పామర్రు(గ్రామీణం: పామర్రు మండలం ఉండ్రపూడి-పోలవరం అడ్డరోడ్డు వద్ద వేంచేసియున్న శ్రీవీరాంజనేయస్వామి ఆలయ నూతన పాలకవర్గ ప్రమాణస్వీకారం బుధవారం జరిగింది. ఎమ్మెల్యే వర్ల కుమార్‌రాజా ముఖ్యఅతిథిగా హాజరవ్వగా, దేవాదాయ శాఖ తనిఖీ అధికారి వి.సుధాకర్ ధర్మకర్తలతో ప్రమాణస్వీకారం చేయించారు. ఈ సందర్భంగా ఆలయ ట్రస్టుబోర్డు ఛైర్మన్‌గా తాడిశెట్టి వెంకటేశ్వరరావు ఎన్నికవ్వగా, ధర్మకర్తల మండలి సభ్యులుగా చిల్లర వీర సాంబశివరావు, యార్లగడ్డ రమేష్‌బాబు, ఈడే గంటేశ్వరరావు, దేవరపల్లి పద్మ, కె.అంకమ్మ, వి.శివరామకృష్ణ, అగ్నిహోత్రం రామాచార్యులు, ఎన్.నాంచారమ్మ, మట్టా నీరజ్, శీలం తిరుపతమ్మలు ప్రమాణ స్వీకారం చేశారు.

వైభవంగా అయ్యప్ప పడిపూజ

కంకిపాడు, న్యూస్‌టుడే : కంకిపాడులోని కప్పగంతులవారి వీధిలో బుధవారం రాత్రి వైభవంగా అయ్యప్ప పడి పూజ నిర్వహించారు. గత 38 ఏళ్లుగా దీక్ష ధారణ చేస్తున్న గురుస్వామి ఐనాల విశ్వేశ్వరరావు (చిన్నా గురుస్వామి) ఆధ్వర్యంలో భజన, విశేష పూజలు చేశారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

పూజలు చేస్తున్న రుత్విక్కులు

పోరంకిలో విద్యుత్తు కోతలు నేడు

పోరంకి, న్యూస్‌టుడే: పోరంకి పరిధిలోని ఏవీఎం గార్డెన్స్, సిద్ధిఖ్ కట్టరోడ్డు, చేపల కుండి, బందరు రోడ్డు ప్రాంతాల్లో ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్తు కోతలు ఉంటాయని ఆ శాఖ ఈఈ హరిబాబు ఒక ప్రకటనలో తెలిపారు. వినియోగదారులు సహకరించాలని కోరారు.

రెవెన్యూ అధికారుల ఔదార్యం

హనుమాన్‌జంక్షన్, న్యూస్‌టుడే: బాపులపాడు మండల రెవెన్యూ అధికారులు ఔదార్యం చాటుకున్నారు. వీరవల్లిలో ఏలూరు కాల్వ గట్టుపై డేరాలు వేసుకుని నివసిస్తున్న పలువురి దీన స్థితి గమనించి వారికి దుస్తులు సమకూర్చారు. తుపాను సమయంలో వీరిని పునరావాస శిబిరానికి తరలించే క్రమంలో ఎలాంటి గుర్తింపు కార్డులు లేవని తెలుసుకుని ఆధార్ కార్డులు జారీ చేయించిన తహసీల్దార్ బి.మురళీకృష్ణ, వీఆర్వో సునీల్, బుధవారం నాలుగు కుటుంబాల్లోని మొత్తం 14 మందికి సొంత నిధులతో దుస్తులు, నిత్యావసర సామగ్రి అందజేశారు. సర్పంచి పిల్లా అనిత, ఎంపీటీసీ సభ్యుడు అమృతపల్లి సూర్యనారాయణ, సహకార సంఘం ఛైర్మన్ కలపాల నాని, నాయకులు గుండపనేని ఉమాప్రసాద్, కలపాల శ్రీధర్, మండాది రవీంద్ర, ఈవో హరికృష్ణ, వీఆర్ఏ కోటేశ్వరరావు వీటిని పంపిణీ చేశారు.

దుస్తులు అందజేస్తున్న సర్పంచి, నాయకులు

కార్తిక పూర్ణిమ ప్రత్యేక పూజలు

పెనమలూరు, గన్నవరం నియోజక వర్గాల వ్యాప్తంగా పలు శివాలయాలు భక్తులతో కిటకిటలాడాయి. బుధవారం వేకువజాము నుంచే పెద్దసంఖ్యలో భక్తులు ఆయా గ్రామాల పరిధిలోని శైవ క్షేత్రాలకు పోటెత్తారు. అభిషేకాదులు, దీపారాధనలు, దీపదానాలు, ఉపవాసదీక్షలు, కార్తీకపురాణ శ్రవణం తదితర ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహించారు. సాయంత్రం చంద్ర, ఆకాశ దీప దర్శనం, జ్వాలాతోరణం తదితర వాటిని పూర్తి చేసి పూజలు చేశారు.

✦ గండిగుంట బైపాస్‌రోడ్డులోని అయ్యప్ప స్వామి దేవాలయంలోని ఓంకారేశ్వరస్వామి ఆలయంలో కోటీ దీపోత్సవాన్ని నిర్వహించారు. ✦ రామవరప్పాడులోని శ్రీవెంకమ్మ పేరంటాలమ్మ ఆలయ ఆవరణలోని శ్రీరామలింగేశ్వరస్వామి ఆలయంలో దీపాలు వెలిగించారు. ఆలయ ఈవో ప్రియాంక ఏర్పాట్లు పరిశీలించారు. ✦ గన్నవరం పట్టణ శివారు కోనాయి చెరువు సమీపంలోని శ్రీకాశీవిశాలాక్షి అన్నపూర్ణ సహిత విశ్వేశ్వరస్వామి ఆలయంలో బుధవారం కార్తిక పౌర్ణమి సందర్భంగా జ్వాలాతోరణ మహోత్సవం నిర్వహించారు. తొలుత స్వామివారికి ప్రత్యేక అభిషేకాలు, చందనం, 108 రజత బిల్వ దళాలతో, అమ్మవార్లను గాజులతో అలంకరించారు. - న్యూస్‌టుడే బృందం

పెరికీడు ముక్తేశ్వరస్వామి ఆలయంలో జ్వాలాతోరణం

పెనమలూరులో..

ముస్తాబాదలో..

మడిచర్లలో ప్రత్యేక అలంకారంలో మల్లికార్జునస్వామి

రామవరప్పాడులో..

దావాజీగూడెంలో..

కార్తికదీపాలు వెలిగిస్తున్న భక్తులు

జ్వాలాతోరణం వద్ద భక్తులు

గండిగుంట ఓంకారేశ్వరస్వామి ఆలయంలో..

గన్నవరం శివాలయంలో..

ఎట్టకేలకు రహదారికి మోక్షం

హనుమాన్‌జంక్షన్, న్యూస్‌టుడే: ఉంగుటూరు మండలం తేలప్రోలు శివారు నుంచి బాపులపాడు మండలం చిరివాడ, తిప్పనగుంట మీదుగా ఆరుగొలను వద్ద 216 హెచ్ జాతీయ రహదారిని అనుసంధానించే రహదారికి ఎట్టకేలకు మోక్షం లభించింది. ఈ రహదారి పలు చోట్ల దెబ్బతిని రాకపోకలకు తీవ్ర ఇబ్బందికరంగా మారిందంటూ స్థానికులు ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు, ఆర్అండ్‌బీ ముఖ్య కార్యదర్శి ఎంటీ కృష్ణబాబు దృష్టికి తీసుకెళ్లారు. దీంతో వారు స్పందించి సత్వరమే మరమ్మతులు చేపట్టాల్సిందిగా ఆర్అండ్‌బీ అధికారులను ఆదేశించారు. ఈ క్రమంలో మెత్తం 8.4 కి.మీ పొడవున్న ఈ మార్గాన్ని రెండు ప్యాకేజీలుగా విభజించి రూ.70 లక్షల వ్యయంతో పనులు నిర్వహిస్తున్నారు.

మరమ్మతులు నిర్వహిస్తూ..

జిల్లా స్థాయి యోగాసన ఎంపికలు

కృష్ణా జిల్లా పాఠశాల క్రీడా సమాఖ్య ఆధ్వర్యంలో గన్నవరం బాలికల జడ్పీ ఉన్నత పాఠశాల ఆవరణలో అండర్-14, 17 యోగాసన బాలబాలికల ఎంపికలు బుధవారం నిర్వహించారు. జిల్లా నలుమూలల నుంచి వచ్చిన విద్యార్థులతో క్రీడా ప్రాధికార సంస్థ ప్రతినిధులు యోగా చేయించారు. ఎంపికల అనంతరం విద్యార్థులకు పలు సూచనలు, సలహాలు చేశారు.

- గన్నవరం గ్రామీణం, న్యూస్‌టుడే

ప్లాస్టిక్ వాడకం తగ్గిద్దాం

సేకరించిన వ్యర్థాలతో ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు

కంకిపాడు, న్యూస్‌టుడే : కానూరులోని వెలగపూడి దుర్గాంబ సిద్ధార్థ న్యాయ కళాశాలకు చెందిన 50 మంది ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు బుధవారం కంకిపాడులోని ప్రభుత్వ ఖాళీ ప్రదేశాలు, రహదారి అంచుల్లో పేరుకుపోయిన ప్లాస్టిక్ వ్యర్థాలను తొలగించారు. క్యాన్సర్ వంటి ప్రమాదకర రోగాలకు ప్రధాన కారణమైన ప్లాస్టిక్‌ల వాడకాన్ని తగ్గించాలనే నినాదాలతో ప్రదర్శన నిర్వహించారు.

3 కిలోమీటర్లు.. 30 గుంతలు

రోజూ మూడు వేలకుపైగా వాహనాలు రాకపోకలు సాగించే ఈడుపుగల్లు-ఉప్పులూరు రహదారి పేరు వింటేనే వాహనదారులు బెంబేలెత్తిపోతున్నారు. మూడు కిలోమీటర్ల మేర గుంతలతో వాహనదారుల సహనానికి పరీక్షలు పెడుతున్నాయి. బుధవారం సాయంత్రం ఉప్పులూరు వైపు వెళ్తున్న ద్విచక్రవాహనం గుంతలో పడడంతో ఇద్దరు గాయపడ్డారని స్థానికులు చెబుతున్నారు. ఆర్టీసీ సర్వీసులు 50 శాతానికి పైగా రద్దు, ఆటోలు తిరగక వేలాది మంది నిత్యం అవస్థలు పడుతున్నామని రాకపోకలు సాగిస్తున్న ప్రయాణికులు చెబుతున్నారు. రహదారి అభివృద్ధికి రూ.3 కోట్లు కేటాయించినట్లు రోడ్లు, భవనాలశాఖ అధికారులు ప్రకటించి నెల దాటినా పనులు ఇంకా చేపట్టడం లేదని స్థానికులు చెబుతున్నారు. - న్యూస్‌టుడే, కంకిపాడు

ఘనంగా కౌండిన్య మహర్షి జయంతి

వేడుకల్లో గౌడ కార్పొరేషన్ డైరెక్టర్ శివరామప్రసాద్ తదితరులు

యనమలకుదురు, న్యూస్‌టుడే : గౌడ వంశస్థుల మూల పురుషుడు కౌండిన్య మహర్షి జయంతిని గౌడ కార్పొరేషన్ డైరెక్టర్ శొంఠి శివరామప్రసాద్ నేతృత్వంలో నిర్వహించారు. బుధవారం యనమలకుదురులో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయన జయంతిని రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించేలా గౌడ నాయకులు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలన్నారు. కార్యక్రమంలో వీరంకి కుటుంబరావు, నాగరాజు, దాసు, శ్రీనివాసరావు, కొండలరావు, బలగం కొండ తదితరులు పాల్గొన్నారు.

ధాన్యం నగదు ఖాతాల్లో జమ

కేంద్రాన్ని ప్రారంభిస్తున్న కుటుంబరావు, పక్కన రామకృష్ణ, దుర్గారావు

చిన ఓగిరాల(ఉయ్యూరు గ్రామీణం), న్యూస్‌టుడే: ధాన్యం తోలిన రైతులకు రెండు రోజుల్లో ఖాతాల్లో నగదు జమ చేసేలా కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెదేపా మండల అధ్యక్షుడు యెనిగళ్ల వెంకట కుటుంబరావు అన్నారు. చిన ఓగిరాల ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఏపీసీఎస్ ఛైర్మన్ పాలడుగు రామకృష్ణతో కలిసి బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వైకాపా ప్రభుత్వం రైతులకు చెల్లించాల్సిన బకాయిలను ఆరు నుంచి తొమ్మిది నెలల వరకు ఇవ్వలేదని గుర్తు చేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే 48 గంటల్లో రైతుల ఖాతాల్లో జమ చేశారని తెలియజేశారు. పీఏసీఎస్ డైరెక్టర్ కఠారి దుర్గారావు పాల్గొన్నారు.

బైండోవర్ కేసు

పెనమలూరు: తాడిగడప మున్సిపాలిటీ, పెనమలూరు పరిధిలో బెల్టు దుకాణాలు నిర్వహిస్తూ అక్రమంగా మద్యం విక్రయిస్తున్న ఏడుగురిని ఉయ్యూరు ఎక్సైజ్ అధికారులు బైండోవర్ కేసు నమోదు చేశారు. వీరి నుంచి 50 మద్యం సీసాలను స్వాధీనం చేసుకొని బుధవారం పెనమలూరు తహసీల్దారు గోపాలకృష్ణ వద్ద హాజరు పరిచారు.

ఉయ్యూరు డివిజన్ స్థాయి కబడ్డీ జట్ల ఎంపికలు

జిల్లా జట్టుకు ఎంపికైన క్రీడాకారులు

ఉయ్యూరు, న్యూస్‌టుడే: పెనమలూరు జడ్పీ పాఠశాల ప్రాంగణంలో బుధవారం ఉయ్యూరు డివిజన్ స్థాయి అండర్-14, అండర్-17 బాలుర కబడ్డీ క్రీడాకారుల ఎంపిక పోటీలు నిర్వహించారు. కార్యక్రమంలో శాప్ పరిశీలకులు పి.రాజు, ఎం.శేషగిరి పాల్గొన్నారు. ఇక్కడ విజేతలైన క్రీడాకారులు ఈ నెల 7న గూడూరు జడ్పీ ఉన్నత పాఠశాలలో నిర్వహించే జిల్లా స్థాయి కబడ్డీ జట్ల ఎంపిక పోటీల్లో పాల్గొంటారని క్రీడల విభాగం డివిజన్ కోఆర్డినేటర్ కె.బాలు తెలిపారు.

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల
(అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు
Cell: 98496 97616

కరకట్టపై పెరుగుతున్న ఆక్రమణలు

నీటిపారుదల శాఖ స్థలాలు ఆక్రమణదారులకు వరంగా మారుతున్నాయి. యనమలకుదురు-అవనిగడ్డ కరకట్టపై ఈ ఆక్రమణల పర్వం నానాటికీ పెరిగిపోతుందని స్థానికులు ఆరోపిస్తున్నారు. యనమలకుదురు నుంచి ఆరంభమై చోడవరం వరకూ కరకట్ట వెంట ఉన్న స్థలాలను యథేచ్ఛగా ఆక్రమిస్తున్నారు. పెదపులిపాక వద్ద ఆక్రమణలు ప్రమాదకరంగా తయారయ్యాయి. హోటళ్లు, బడ్డీ కొట్లు, మాంసం, వ్యాపార దుకాణాలు కరకట్ట రహదారిపైకి చేరుతున్నాయి. దీంతో ఆ మార్గంలో ప్రయాణం చేయాలంటే వాహనదారులు భయ పడిపోతున్నారు. ఆక్రమణల ప్రాంతాల వద్దకు వచ్చేసరికి రహదారి కుచించుకుపోవడంతో వేగాన్ని నియంత్రించుకోలేక ప్రమాదాలు జరుగుతున్నాయి. పెదపులిపాక-యనమలకుదురు, చోడవరం-పెదపులిపాక మధ్య అధికంగా జరుగుతున్నాయని స్థానికులు వాపోతున్నారు. - పెనమలూరు, న్యూస్‌టుడే

గుడివాడ

● గుడివాడ ● పామర్రు ● అవనిగడ్డ

మంచినీటి పునరుద్ధరణ

గుడ్లవల్లేరు: కుచికాయలపూడిలో బుధవారం పంచాయతీ కుళాయిల ద్వారా నీటి సరఫరా చేశారు. ఈ గ్రామంలో ఆదివారం నుంచి నీటి సరఫరా నిలిచిపోగా ప్రజలు పడుతున్న ఇబ్బందులపై 'ఈనాడు'లో బుధవారం 'కుచికాయలపూడిలో నిలిచిన నీటి సరఫరా' శీర్షికన కథనం ప్రచురితమైంది. దీంతో కార్యదర్శి రఘు మోటార్‌కు మరమ్మతులు నిర్వహించారు.

తాగునీటి సరఫరాకు అంతరాయం నేడు

సత్యనారాయణపురం: గుడివాడలో తాగునీటి ప్రధాన పైపులైన్లు దెబ్బతినడంతో గురువారం మంచినీటి సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందని కమిషనర్ మనోహర్ తెలిపారు. బంటుమిల్లి రోడ్డు, ఎన్టీఆర్ కాలనీ, ముబాకర్ సెంటర్, గుడ్‌మెన్ పేట, బాపూజీనగర్, శాంతి నగర్, ఆర్టీసీ కాలనీ, బ్యాంకు కాలనీ, రాజేంద్రనగర్, పెద్ద వీధి, కాకర్ల వీధి, చౌదరిపేట, సత్యనారాయణపురం ప్రాంతాలకు అంతరాయం ఏర్పడుతుందని వెల్లడించారు.

రూ.2.5 కోట్లతో రహదారి పనులకు శంకుస్థాపన

పమిడిముక్కల: కొన్ని దశాబ్దాలుగా అధ్వానంగా ఉన్న రోడ్డు ఇప్పుడు కూటమి పాలనలో రూ.2.5 కోట్ల నాబార్డు నిధులతో ప్రజోపయోగంగా రూపుదిద్దుకుంటోందని ఎమ్మెల్యే వర్ల కుమార్ రాజ అన్నారు. చోరగుడి నుంచి గోపాలకృష్ణాపురం మీదుగా గూడపాడు వెళ్లే పంచాయతీరాజ్ రోడ్డు నిర్మాణానికి చోరగుడిలో ఎమ్మెల్యే బుధవారం శంకుస్థాపన చేశారు. అనంతరం సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ తన 16 నెలల పాలనలో పామర్రు నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధిని వివరించారు. సర్పంచి కందిమళ్ల పూర్ణకుమారి మాట్లాడుతూ రహదారి అభివృద్ధికి నిధుల విడుదలలో ఎంపీ బాలశౌరి, ఎమ్మెల్యే వర్ల కృషి ప్రశంసనీయమన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM

గుడివాడ: 89775 35999 పామర్రు : 80085 74684 అవనిగడ్డ: 80085 74679

? అవనిగడ్డ హెడ్ పోస్టాఫీసు సమీపంలో చెత్త పేరుకుపోయి దుర్వాసన వస్తోంది. వెంటనే తొలగించి, శుభ్రం చేయాలి.- **కిషోర్, అవనిగడ్డ** ✔ గురువారం సిబ్బందిని పంపించి చెత్త తొలగిస్తాం. - **తోట శ్రీనివాసరావు, పంచాయతీ కార్యదర్శి, అవనిగడ్డ**

? అవనిగడ్డ రెండో వార్డు పాత కరెంటు ఆఫీసు వద్ద చెత్త పేరుకుపోయింది. - **ఎ.శ్రీనివాసరావు, అవనిగడ్డ** ✔ సిబ్బందిని పంపి చెత్త తొలగిస్తాం - **తోట శ్రీనివాసరావు, పంచాయతీ కార్యదర్శి, అవనిగడ్డ.** - న్యూస్‌టుడే, అవనిగడ్డ

వంతెన నిర్మించారు.. అనుసంధానం విస్మరించారు..!

అవనిగడ్డ, న్యూస్‌టుడే: స్థానిక ప్రధాన పంటకాలువపై 2016 నవంబరులో నూతన వంతెన నిర్మించారు.. ఇది జరిగి ఇప్పటికి తొమ్మిదేళ్లు గడిచాయి. నేటికీ వంతెనకు అనుసంధాన రహదారి లేదు. దాన్ని నిర్మిస్తే ఇది బైపాస్ రహదారిగా ఉపయోగపడుతుంది.. దీన్ని ప్రజాప్రతినిధులు అధికారులు విస్మరించారు. దీంతో ప్రజలకు అవస్థలు తప్పడం లేదు.

గత తెదేపా ప్రభుత్వ హయాంలో రూ.135 లక్షల అంచనాతో వంతెన, బైపాస్ రహదారి సుమారు 150 మీటర్ల పొడవున పనులు చేపట్టారు. అలా అప్పట్లో వంతెన రూ.75 లక్షలతో నిర్మించారు. బైపాస్ రహదారి కాలేదు. ఆతర్వాత అధికారంలోకి వచ్చిన వైకాపా ప్రభుత్వం బైపాస్ రహదారిని పట్టించుకోలేదు. ఇది పూర్తయితే ప్రధాన రహదారికి ప్రత్యామ్నాయంగా ఉపయోగపడుతుంది. ఇది పూర్తికాకపోవడంతో ప్రజలు తీవ్ర ఇక్కట్లు ఎదుర్కొంటున్నారు. ప్రధాన రహదారిపై ట్రాఫిక్ రద్దీ బాగా పెరిగిన నేపథ్యంలో బైపాస్ రహదారిని వెంటనే పూర్తిచేయాలని గ్రామస్థులు కోరుతున్నారు.

అప్రోచ్ లేని వంతెన ఇదే..

గుంతలమయంగా డీఎస్పీ కార్యాలయ రహదారి

రాకపోకలకు ఇబ్బంది పడుతున్నాం
-ఎం.రాజశేఖర్, అవనిగడ్డ

బైపాస్ రహదారి లేకపోవడం, డీఎస్పీ కార్యాలయం ఎదురుగా ఉన్న రోడ్డు గుంతలమయంగా తయారుకావడంతో రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నాం. వెంటనే వంతెనకు అప్రోచ్, బైపాస్ రహదారి నిర్మించి.. ట్రాఫిక్ ఇబ్బందులు తొలగించాలి.

పనులు పూర్తి చేయాలి
-కె.రాజేశ్వరరావు, అవనిగడ్డ

రెండో వంతెన నిర్మించి, అప్రోచ్, ప్రత్యామ్నాయ రహదారిని వదిలేశారు. అది పూర్తయితే ట్రాఫిక్ సమస్యలు పరిష్కారం అవుతాయి. పనులు పూర్తి చేయడానికి చర్యలు తీసుకోవాలి.

వీరాంజనేయస్వామి ఆలయ పాలకవర్గం ప్రమాణస్వీకారం

పామర్రుగ్రామీణం, న్యూస్‌టుడే: పామర్రు మండలం ఉండ్రపూడి- పోలవరం అడ్డరోడ్డు వద్ద వేంచేసియున్న శ్రీవీరాంజనేయస్వామి ఆలయ నూతన పాలకవర్గ ప్రమాణస్వీకారం బుధవారం జరిగింది. ఎమ్మెల్యే వర్ల కుమార్ రాజా ముఖ్యఅతిథిగా హాజరవ్వగా, దేవాదాయ శాఖ తనిఖీ అధికారి వి.సుధాకర్ ధర్మకర్తలతో ప్రమాణస్వీకారం చేయించారు. ఈ సందర్భంగా ఆలయ ట్రస్టుబోర్డు ఛైర్మన్‌గా తాడిశెట్టి వెంకటేశ్వరరావు ఎన్నికవ్వగా, ధర్మకర్తల మండలి సభ్యులుగా చిల్లర వీర సాంబశివరావు, యార్లగడ్డ రమేష్‌బాబు, ఈడే గంటేశ్వరరావు, దేవరపల్లి పద్మ, కె.అంకమ్మ, వి.శివరామకృష్ణ, అగ్నిహోత్రం రామాచార్యులు, ఎన్.నాంచారమ్మ, మట్టా నీరజ్, శీలం తిరుపతమ్మలు ప్రమాణస్వీకారం చేశారు. ప్రాజెక్టు కమిటీ వైస్ ఛైర్మన్ వల్లూరుపల్లి గణేష్, ఏఎంసీ ఛైర్మన్ జన్ను శోభన్‌బాబు, నాయకులు తాడిశెట్టి నరేష్, గొట్టిపాటి లక్ష్మీదాస్, కుదురవల్లి ప్రవీణ్‌చంద్ర, మండపాక శంకరబాబు, ఈవో ప్రసాదరావు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎమ్మెల్యే కుమార్‌రాజా

వసతిగృహం ఆకస్మిక తనిఖీ

పామర్రు, న్యూస్‌టుడే: స్థానిక గుడివాడ రోడ్డులోని బీసీ బాలికల వసతిగృహాన్ని ఎమ్మెల్యే వర్ల కుమార్‌రాజా బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. వసతిగృహంలో సౌకర్యాలు, భోజనం నాణ్యత, కాస్మోటిక్స్ చెల్లింపులపై బాలికలను ఆరాతీశారు. అనంతరం బాలికలతో పాటు ఎమ్మెల్యే వసతి గృహంలోనే భోజనం చేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం విద్యారంగాన్ని ఎంతగానో ప్రోత్సహిస్తోందని, విద్యార్థులు ఉపయోగించుకుని రాణించాలని బాలికలకు సూచించారు. రికార్డులు పరిశీలించి వసతిగృహ పనితీరుపై సంతృప్తి వ్యక్తం చేశారు.

పర్యావరణ పరిరక్షణకు మొక్కలు దోహదం

పామర్రు, న్యూస్‌టుడే: ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి పోషించాలని ఎమ్మెల్యే కుమార్‌రాజా అన్నారు. బుధవారం వన మహోత్సవంలో భాగంగా స్థానిక బల్లిపర్రు లాకు వద్ద పార్టీ నాయకులతో కలిసి మొక్కలు నాటి మాట్లాడారు. మొక్కలు పర్యావరణ పరిరక్షణకు మేలు చేయడమే కాకుండా ప్రజారోగ్యానికి సహకరిస్తాయన్నారు. ఏఎంసీ ఛైర్మన్ జన్ను శోభన్‌బాబు, డీసీ ఛైర్మన్ కొసరాజు వెంకటేశ్వరరావు, అధికారులు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేకు ధన్యవాదాలు

పామర్రు, న్యూస్‌టుడే: పామర్రుకు చెందిన యార్లగడ్డ చిన వెంకట నరసమ్మ జబీవల ఓపెన్ హార్ట్ సర్జరీ నిమిత్తం ఎమ్మెల్యే వర్ల కుమార్‌రాజా ఎల్ఓసీ ద్వారా రూ.2.5 లక్షలు మంజూరు చేయించారు. ఫలితంగా సర్జరీ విజయవంతం కావడంతో ఆమె కుటుంబ సభ్యులు ఎమ్మెల్యేని కలిసి ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇది మన ప్రభుత్వం..ప్రజల కోసం పనిచేసే ప్రభుత్వం అని వారికి భరోసా ఇచ్చారు.

మండలంలో 8 ధాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాటు

పెదపారుపూడి, న్యూస్‌టుడే: రైతులు దళారుల చేతిలో మోసపోకుండా ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యాన్ని అమ్ముకోవాలని తహసీల్దారు శ్రీనునాయక్ సూచించారు. వెంట్రప్రగడ గ్రామంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాన్ని బుధవారం ఆయన పరిశీలించారు. ఈసందర్భంగా సిబ్బందికి నమూనాలు, తేమశాతం ఎలా చూడాలో అవగాహన కల్పించారు. మండలంలో 8 ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేశామన్నారు. కార్యక్రమంలో ఆర్ఐ శ్రీనివాసరావు పాల్గొన్నారు.

నియోజకవర్గ పరిధిలో ఏడు కొత్త అండర్‌పాస్‌లు

– ఎమ్మెల్యే వర్ల కుమార్‌రాజా

పామర్రుగ్రామీణం, న్యూస్‌టుడే: విజయవాడ-మచిలీపట్నం జాతీయ రహదారిపై పామర్రు నియోజకవర్గ పరిధిలో ఏడు కొత్త అండర్‌పాస్‌లు రానున్నాయని స్థానిక ఎమ్మెల్యే వర్ల కుమార్‌రాజా బుధవారం తెలిపారు. విజయవాడ కలెక్టరేట్‌లో ఉమ్మడి కృష్ణా జిల్లా కలెక్టర్లు, ఎన్‌హెచ్, ప్రజాప్రతినిధుల సమావేశం జరిగిందన్నారు. ఈ సమావేశంలో ప్రస్తుతం నాలుగు వరుసలుగా ఉన్న విజయవాడ- మచిలీపట్నం జాతీయ రహదారి త్వరలో ఆరు వరుసలుగా రూపాంతరం చెందే విషయమై చర్చలు జరిగాయన్నారు. ఈ క్రమంలో పమిడిముక్కల మండలం తాడంకి, కురుమద్దాలి, పామర్రులోని అండర్‌పాస్‌ల వద్ద నీరు నిలబడి రాకపోకలకు తీవ్ర ఇబ్బంది కలుగుతుందని, జురుపువరం, నిడుమోలు తదితర ప్రాంతాల్లో విద్యుత్తు లైట్లు వెలగడం లేదని, పలు ప్రాంతాలు ప్రమాదాలకు నెలవై ప్రాణాలను హరిస్తున్నాయని..వీటిపై ఆరు నెలలుగా మొత్తుకుంటున్నా పట్టించుకోకపోవడంపై సంబంధిత ఉన్నతాధికారులను నిలదీశామన్నారు. నియోజకవర్గ పరిధిలో ఈ జాతీయ రహదారిపై ఉన్న సమస్యలు పరిష్కరించాకే కొత్త డిజైన్ మొదలెట్టాలంటూ పట్టుబట్టామన్నారు. స్పందించిన వారు ఎన్‌హెచ్ 65 కొత్త డిజైన్‌లో కనుమూరు, సంధ్యా ఆక్వా, బల్లిపర్రు క్రాస్ రోడ్డు, జురుపువరం జంక్షన్, నిభానుపూడి జంక్షన్, నిమ్మకూరు క్రాస్ రోడ్డు, నెమ్మలూరు బెల్ క్రాస్ వద్ద వెహికల్ అండర్ పాస్ లకు కొత్త డిజైన్‌లో నమోదు చేశారన్నారు. ఇదేవిధంగా నియోజకవర్గం పరిధిలో ఆరు వరుసల రోడ్డుకు ఇరువైపులా సర్వీసు రోడ్డులు ఏర్పాటుకు ప్రతిపాదించగా అవి సమకూరుతున్నాయన్నారు. దీంతో రానున్న రోజుల్లో ఎన్‌హెచ్-65పై ప్రమాదాలకు చెక్‌పడే అవకాశం ఉందని ఎమ్మెల్యే సంతోషం వ్యక్తం చేశారు.

మాట్లాడుతున్న సుధారాణి, వేదికపై శాస్త్రవేత్తలు

విత్తనశుద్ధితో చీడపీడలు దూరం

ఘంటసాల, న్యూస్‌టుడే: అపరాలలో యాజమాన్య పద్ధతులు పాటించాలని ఘంటసాల కృషివిజ్ఞాన కేంద్రం సమన్వయకర్త డి.సుధారాణి సూచించారు. బుధవారం స్థానిక కేవీకే, ఫర్టిలైజర్ అండ్ కెమికల్ ట్రావంకోర్ సంస్థ సంయుక్త ఆధ్వర్యంలో 'మినుము పంటలో మేలైన యాజమాన్య పద్ధతులు' అంశంపై రైతులకు శిక్షణ ఇచ్చారు. డాక్టర్ సుధారాణి మాట్లాడుతూ మినుముకు విత్తనశుద్ధి చేయడం ద్వారా చీడపీడలు దూరమవుతాయన్నారు. భూసారాన్ని పెంపొందించేందుకు సేంద్రియ ఎరువులపై దృష్టి సారించాలన్నారు. కార్యక్రమంలో శాస్త్రవేత్తలు వెంకటలక్ష్మి, రేవతి, మంజువాణి, నవీన్, యశ్వంత్‌కుమార్, ఫాక్ట్ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

నియోజకవర్గ సమస్యలపై ఉన్నత స్థాయి సమావేశం

అవనిగడ్డ, న్యూస్‌టుడే: అవనిగడ్డ నియోజకవర్గ అపరిష్కృత సమస్యలపై బుధవారం ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ క్యాంపు కార్యాలయంలో ఉన్నత స్థాయి సమావేశం నిర్వహించినట్లు ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ చెప్పారు. బుధవారం సాయంత్రం ఆయన విలేకరులతో మాట్లాడారు. ప్రధానంగా కోడూరు, నాగాయలంక మండలాల్లో 5 వేల ఎకరాల్లో పంట ముంపు సమస్యపై ఉపముఖ్యమంత్రి అధికారులకు సూచనలు చేసినట్లు చెప్పారు. అవుట్‌ఫాల్ స్లూయిస్ నిర్మాణానికి తాను దిల్లీ వెళ్లి జాతీయ విపత్తుల నిర్వహణ సంస్థ ద్వారా నిధుల కోసం ప్రయత్నిస్తానని, ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఆయన సూచించారన్నారు. వివిధ రహదారుల నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారన్నారు. సాగర సంగమం అభివృద్ధి, తదితర అంశాలకు ఉపముఖ్యమంత్రి సానుకూలంగా స్పందించినట్లు చెప్పారు.

జూదాలు నిర్వహిస్తే కఠిన చర్యలు

పెదపారుపూడి, న్యూస్‌టుడే: గ్రామాల్లో జరిగే చిన్నచిన్న తగాదాలను ఆగ్రామ పెద్దల సమక్షంలోనే పరిష్కరించుకోవాలని డీఎస్పీ ధీరజ్‌వినీల్ అన్నారు. పెదపారుపూడి పోలీస్టేషన్‌ను బుధవారం ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈసందర్భంగా స్టేషన్‌లోని క్రైమ్ రికార్డులను పరిశీలించారు. సిబ్బందికి పలు సూచనలు, సలహాలు అందజేశారు. అనంతరం డీఎస్పీ మాట్లాడుతూ గ్రామాల్లో జూదాలు నిర్వహించినా, ప్రోత్సహించినా కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. కార్యక్రమంలో సీఐ శుభాకర్, ఎస్సై ప్రవీణ్‌కుమార్ రెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

రికార్డులు పరిశీలిస్తున్న డీఎస్పీ ధీరజ్‌వినీల్

రాష్ట్ర పోటీలకు విద్యార్థిని ఎంపిక

అవనిగడ్డ, న్యూస్‌టుడే: స్థానిక జడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థిని షేక్ సల్మా రాష్ట్ర స్థాయి అథ్లెటిక్స్ పోటీలకు ఎంపికైనట్లు ప్రధానోపాధ్యాయుడు ఎం.నాగమల్లేశ్వరరావు తెలిపారు. ఈనెల 4వ తేదీన గుడివాడలో జరిగిన ఉమ్మడి కృష్ణాజిల్లా పోటీల్లో జూనియర్ విభాగంలో 400 మీటర్ల పరుగు పందెంలో ద్వితీయ స్థానం సాధించి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైనట్లు తెలిపారు. విద్యార్థిని సల్మా, పీడీ ఉదయ్‌కుమార్‌లను ప్రధానోపాధ్యాయుడు, ఉపాధ్యాయులు అభినందించారు.

విద్యార్థినితో ప్రధానోపాధ్యాయుడు, వ్యాయామోపాధ్యాయుడు

పంట నష్టం జాబితాల ప్రదర్శన

గుడ్లవల్లేరు: మొంథా తుపాన్ కారణంగా మండలంలో నష్టపోయిన పంటల వివరాలను గ్రామాల వారీగా బుధవారం రైతుసేవా కేంద్రాల వద్ద ప్రదర్శించారు. అందులో ఎవైనా అభ్యంతరాలు ఉంటే రైతులు గ్రీవెన్స్ ద్వారా స్థానిక గ్రామ వ్యవసాయ సహాయకులకు తెలియపర్చి సరిచేసుకోవాలని అధికారులు సూచించారు.

మెలకువలతో వరిలో దిగుబడులు మెరుగు

పెనమకూరు(తోట్లవల్లూరు), న్యూస్‌టుడే : వరిసాగులో మెలకువలు పాటిస్తే మంచి దిగుబడులు వస్తాయని డీఆర్‌సీ ఏడీఏ కె.శ్రీనివాసరావు పేర్కొన్నారు. పెనమకూరు గ్రామంలో పొలం పిలుస్తోంది కార్యక్రమంలో భాగంగా బుధవారం వరి పంటలను శ్రీనివాసరావు, వ్యవసాయశాఖ సిబ్బందితో కలిసి పరిశీలించి రైతులకు పలు సూచనలు తెలియజేశారు. గ్రామంలో రైతు వేములపల్లి రామకృష్ణ 15 ఎకరాల్లో 15 రకాల వరి వంగడాలు సాగు చేశారు. ఆ వంగడాలను వ్యవసాయాధికారులు పరిశీలించారు. ఏడీఏ బి.స్వర్ణలత, ఏవోలు పద్మజ, శ్రీదేవి పాల్గొన్నారు.

డైట్‌లో కంటి పరీక్షలు

అంగలూరు(గుడ్లవల్లేరు): అంగలూరు డైట్ కళాశాలలో బుధవారం గుడివాడ లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో విద్యార్థులు, సిబ్బందికి నేత్ర పరీక్షలు నిర్వహించారు. 116 మంది విద్యార్థులు, 30 మంది సిబ్బందికి పరీక్షలు చేశారు. క్యాన్సర్, మధుమేహం నివారణపై అవగాహన కల్పించారు. ఇన్‌ఛార్జి ప్రిన్సిపల్ కె.లక్ష్మీనారాయణ, సీనియర్ అధ్యాపకులు పి.వినయ్ కుమార్, లయన్స్ ప్రతినిధులు పాల్గొన్నారు.

రెడ్‌క్రాస్ చేయూత

కోడూరు(అవనిగడ్డ): పిట్టల్లంక గ్రామానికి చెందిన కైలా శరత్‌బాబుకు చెందిన పూరిల్లు మంగళవారం రాత్రి అగ్నిప్రమాదంలో పూర్తిగా కాలిపోయింది. దీంతో కుటుంబ సభ్యులు నిరాశ్రయులయ్యారు. బుధవారం ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ మండల శాఖ ఆధ్వర్యంలో బాధిత కుటుంబానికి వంట సామగ్రి, పట్టా, 25 కిలోల బియ్యం, కూరగాయలు, తదితరాలు అందించారు.

మహిళ బలవన్మరణం

కోడూరు (అవనిగడ్డ), న్యూస్‌టుడే: మాచవరానికి చెందిన బలుసుపల్లి స్వరూపరాణి(39) బలవన్మరణానికి పాల్పడినట్లు ఎస్ఐ చాణక్య చెప్పారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం మంగళవారం స్వరూపరాణి ఇంటి నుంచి ఎంతసేపటికీ బయటకు రాకపోవడంతో పరిసరాల వారు గమనించి కుటుంబ సభ్యులకు సమాచారం ఇచ్చారు. వారు వచ్చి ఉరేసుకుని ఉన్న ఆమెను అవనిగడ్డ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారన్నారు. అనంతరం మెరుగైన వైద్యం కోసం మచిలీపట్నం తరలించగా, మార్గ మధ్యలో స్వరూపరాణి మృతి చెందినట్లు చెప్పారు. ఆమె కుమారుడు నాగఫణీంద్రకుమార్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ చెప్పారు. మృతదేహానికి పోస్టుమార్టం నిర్వహించి బుధవారం కుటుంబసభ్యులకు అప్పగించినట్లు ఎస్సై తెలిపారు.

చల్లపల్లి: నడకుదురులో దీపం వెలిగిస్తున్న ఎమ్మెల్యే బుద్ధప్రసాద్ దంపతులు

అవనిగడ్డ శివాలయంలో అభిషేకాలు చేస్తున్న పండితులు

పామర్రు: రేణుకాపరమేశ్వరునికి పసుపుతో..

అవనిగడ్డ: అర్ధనారీశ్వర అలంకారం

లక్ష్మీపురంలో విశేష అలంకరణలో శ్రీసోమేశ్వరస్వామి

కొండిపర్రులో మల్లేశ్వరస్వామి..

దోకిపర్రులో కోటి ఒత్తులు వెలిగించిన ఆలయ నిర్వాహకులు

నిమ్మకూరు: దీపోత్సవం

పాలకాయతిప్పలో అల్పాహారం పంపిణీ చేస్తున్న జనసైనికులు

కె.కొత్తపాలెం శివాలయంలో వ్రతాలు

వైభవంగా కార్తిక పూజలు

న్యూస్‌టుడే బృందం: గుడివాడ, పామర్రు, అవనిగడ్డ నియోజకవర్గాల్లోని వివిధ ఆలయాల్లో బుధవారం కార్తిక పౌర్ణమి పూజలను వైభవంగా నిర్వహించారు. శివాలయాల్లో తెల్లవారుజాము నుంచే భక్తులు అధిక సంఖ్యలో స్వామివార్లను దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ప్రమిదల్లో నూనెవేసి దీపారాధన చేశారు. వివిధ ఆకృతుల్లో దీపోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అధికారులు ఏర్పాట్లను పర్యవేక్షించారు.

పెదపూడిలో..

కాపవరంలో..

పామర్రు: శిర్డీ సాయిబాబా ఆలయంలో

కొండలమ్మ ఆలయంలో పూర్ణాహుతి

వేకనూరులో..

దక్షిణచిరువోల్లంకలో..

గుడ్లవల్లేరు సిద్ధేశ్వరాలయంలో..

శ్రీపృథ్వీశ్వరాలయానికి వితరణ

చల్లపల్లి, న్యూస్‌టుడే: చల్లపల్లి మండలం నడకుదురులోని పృథ్వీశ్వరాలయానికి చెన్నైకి చెందిన భక్తురాలు యార్లగడ్డ విజయకుమారి-శివరామప్రసాద్ దంపతులు రూ.75 వేల విలువైన భారీ కంచు గంట, పూజకు ఉపయోగించే రెండు దీపపు కుందులను అందించారు. కార్తిక మాసం కావడంతో స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో ఆలయ అభివృద్ధి దాత మండవ రవీంద్ర-రమణకుమారి దంపతులు పాల్గొన్నారు.

దీపపు కుందులు, గంట అందించిన విజయకుమారి, చిత్రంలో ఆలయ దాత మండవ రమణకుమారి

అధికారులు ప్రజలకు అందుబాటులో ఉండాలి

పెదపారుపూడి, న్యూస్‌టుడే: గ్రామ, మండల స్థాయి అధికారులు ప్రజలకు అందుబాటులో ఉండి సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిప్యూటీ కలెక్టర్ ఎస్.పోతురాజు సూచించారు. మండలంలోని తహసీల్దారు కార్యాలయంలో బుధవారం రికార్డులను పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన అక్టోబరు నెలలో ప్రజల నుంచి వచ్చిన దరఖాస్తులను పరిశీలించారు. నేరుగా అర్జీదారులు, రైతులకు ఫోన్ చేసి అధికారుల పనితీరును అడిగి తెలుసుకున్నారు. తహసీల్దారు శ్రీనునాయక్, ఆర్ఐ శ్రీనివాసరావు, వీఆర్వోలు పాల్గొన్నారు.

ఒకేషనల్ విద్యార్థులకు శిక్షణ ప్రారంభం

అవనిగడ్డ, న్యూస్‌టుడే: స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల ఒకేషనల్ విద్యార్థులకు బుధవారం నుంచి అకౌంటింగ్ అండ్ టాక్సేషన్(ఎ అండ్ టి), సివిల్ ఇంజినీరింగ్ టెక్నాలజీ (సిఈటి)పై విద్యార్థులకు రెండు నెలలపాటు జరిగే ఆన్ జాబ్ శిక్షణ ప్రారంభమైంది. గృహనిర్మాణ శాఖ, ఎంపీడీవో, ఉప ఖజానా, పీఆర్ (ఇంజినీరింగ్) కార్యాలయాల్లో జరిగిన శిక్షణలో 55 మంది విద్యార్థులు పాల్గొన్నారు. కార్యక్రమంలో అధ్యాపకులు దుడ్డు కృష్ణారావు, సింగం దిలీప్‌కుమార్, ఐ.రవిశంకర్, సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు.

కరాటేలో ప్రతిభ

గుడివాడ, న్యూస్‌టుడే: జాతీయ స్థాయి కరాటేలో గుడివాడ గౌతమ్ విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరిచారని పాఠశాల ప్రిన్సిపల్ పి.లక్ష్మీ ప్రసాద్ తెలిపారు. పాఠశాలలో బుధవారం విజేతలను అభినందించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ నవంబరు 2న గుంటుపల్లిలోని రైల్వే స్టేడియంలో నిర్వహించిన పోటీల్లో 14 సంవత్సరాల బాలుర వ్యక్తిగత కుమితే విభాగంలో ఎ.ప్రణీత్‌కు ద్వితీయ స్థానం, కె.జివితేష్, డి.అభిరామ్, వై.గిరీష్‌లు తృతీయ స్థానం సాధించారన్నారు.

తరగని చెత్త.. తీరని వ్యథ..!

అవనిగడ్డ గ్రామీణం, న్యూస్‌టుడే: అవనిగడ్డ-నాగాయలంక ప్రధాన రహదారిపై డంపింగ్ యార్డుతో ప్రజలు తీవ్ర అవస్థలు ఎదుర్కొంటున్నారు. ఆ మార్గంలో రాకపోకలు చేసే వారి పాలిట ఇది శాపంగా మారింది. ఈ వ్యథ ఎప్పుడు తీరుతుందో అని ప్రజలు ఆవేదన చెందుతున్నారు. అవనిగడ్డ శివారులోని డంపింగ్ యార్డులో చెత్త రహదారిపైకి చొచ్చుకువస్తోంది. ఇటీవల కురిసిన వర్షాలకు మురుగు నీరు ఆప్రాంతంలో చేరి దుర్గంధం వెదజల్లుతోంది. దీంతోపాటు ఆప్రాంతంలో చెత్తకు నిప్పు పెడుతున్నారు. ఫలితంగా అటుగా రాకపోకలు చేసేవారు ముక్కులు మూసుకుని వెళ్లాల్సి వస్తోంది. రద్దీగా ఉండే రహదారిలో పొగతో వాహనచోదకులు తీవ్ర ఇబ్బంది పడుతున్నారు. డంపింగ్ యార్డులో వేసిన జంతు కళేబరాల కోసం వీధి కుక్కలు అక్కడ గుంపులుగా చేరుతున్నాయి. ఇవి ద్విచక్ర వాహనాలకు అడ్డుపడడం, వాహన చోదకులపై దాడి చేసిన సంఘటనలు ఉన్నాయి. డంపింగ్ యార్డు తరలింపునకు ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ చొరవ తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

అవనిగడ్డ-నాగాయలంక ప్రధాన రహదారిలో ఇలా..

ఈ దారిని పట్టించుకోండి..!

అవనిగడ్డ, న్యూస్‌టుడే

స్థానిక అయిదో వార్డు ఎన్నారై వికాస్ పాఠశాల వెనుక నుంచి కాంట్రేకుల జమిందార్ దివాణంలోకి సిమెంటు రహదారి నిర్మించినప్పటికీ..ఆ మార్గంలో పారిశుద్ధ్య సిబ్బంది చెత్త తొలగించడం లేదని ఆప్రాంత వాసులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇటీవల వచ్చిన మొంథా తుపాను ప్రభావంతో ఆప్రాంతంలో పడిపోయిన చెట్ల కొమ్మలను దారికి ఇరువైపులా వదిలేశారు. దీంతో ఆమార్గం మూసుకుపోయింది. దీంతోపాటు చెత్త కింద భవన నిర్మాణ వ్యర్థాలు కూడా గుట్టగా పోశారని, దీంతో రాకపోకలకు తీవ్ర ఇబ్బందిగా ఉందని స్థానికులు వాపోతున్నారు. సమస్యను పంచాయతీ కార్యదర్శి దృష్టికి తీసుకువెళ్లగా చెత్త తొలగించి రహదారి శుభ్రం చేయిస్తామన్నారు.

చెట్ల కొమ్మలు, వ్యర్థాలు వదిలేశారిలా..

(c) eenadu

'ఈటీవీ ఆంధ్రప్రదేశ్, ఈటీవీ తెలంగాణ, ఈటీవీ లైఫ్' ఛానళ్ల ఆధ్వర్యంలో బుధవారం సాయంత్రం విజయవాడ పిన్నమనేని పాలీక్లినిక్ రోడ్డులోని సిద్ధార్థ హోటల్ మేనేజ్‌మెంట్ కళాశాల మైదానంలో నిర్వహించాల్సిన కార్తిక దీపోత్సవం వాయిదా పడింది. భారీ వర్షం కారణంగా రద్దు చేశామని నిర్వాహకులు ప్రకటించారు. తదుపరి నిర్వహించే తేదీని త్వరలో ప్రకటిస్తామని వెల్లడించారు.

-విజయవాడ సిటీ, న్యూస్‌టుడే

పెరిగిన కృష్ణా వరద ప్రవాహం

ఎన్టీఆర్ కలెక్టరేట్, న్యూస్‌టుడే : నగరంలోని ప్రకాశం బ్యారేజీ వద్ద కృష్ణా నది వరద ప్రవాహం బుధవారం పెరిగింది. ఉదయం ఆరు గంటలకు 43,500 క్యూసెక్కుల నీటిని సముద్రంలోకి విడుదల చేయగా, సాయంత్రం 5 గంటలకు మరింత పెరిగింది. 15 గేట్లను రెండు అడుగులు, 54 గేట్లను ఒక అడుగు మేర ఎత్తారు. సముద్రంలోకి 60,150 క్యూసెక్కులు విడుదల చేశారు.

పంట కాల్వలకు 5,199 క్యూసెక్కుల విడుదల

కృష్ణా డెల్టాలోని పంట కాల్వలకు 5,199 క్యూసెక్కులు విడుదల చేశారు. కృష్ణా తూర్పు ప్రధాన కాల్వకు 2,011, కృష్ణా పశ్చిమ ప్రధాన కాల్వకు 3,007, గుంటూరు ఛానల్‌కు 181 క్యూసెక్కులు ఇస్తున్నారు. కృష్ణా తూర్పు ప్రధాన కాల్వ నుంచి రైవస్ 1,000, కేఈబీ 500, ఏలూరు కాల్వలకు 511 క్యూసెక్కుల చొప్పున విడుదల చేశారు. బందరు కాల్వకు నీటి విడుదల లేదు.

ప్రకాశం బ్యారేజీ గేటు మరమ్మతులకు నిధులు

ఈనాడు, అమరావతి: ప్రకాశం బ్యారేజీలో కొంతకాలం కిందట మరమ్మతులకు గురైన 67వ గేటు బాగు చేసేందుకు రూ.9.94 లక్షల మంజూరుకు బుధవారం పాలనాపరమైన అనుమతులు వచ్చాయి. తదుపరి చర్యలు తీసుకోవాలని కృష్ణా డెల్టా సిస్టమ్ చీఫ్ ఇంజినీర్‌కు ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. జలవనరుల శాఖ ప్రత్యేక కార్యదర్శి సాయిప్రసాద్ ఈమేరకు ఉత్తర్వులు విడుదల చేశారు.

చినుకొస్తే చెరువే..!

కాసేపటి వానకే మునిగిన ఆటోనగర్ ✧ చెరువులా పెద్ద రహదారి...

ఐలా కార్యాలయంలోనే పరిస్థితి ఇదీ..

విజయవాడలో బుధవారం మధ్యాహ్నం కాసేపు వర్షం కురిసింది. ఆటోనగర్‌లో ప్రధానమైన వంద అడుగుల రహదారిపై ఆ చివర బందరు రోడ్డు నుంచి ఈ చివర మహానాడు వరకు కనీసం ఓ పది ప్రాంతాల్లో నీళ్లు మోకాళ్ల లోతున నిలిచిపోయాయి. వందడుగుల రహదారి ఒక్కటే ఆటోనగర్‌లో అన్ని ప్రాంతాలనూ కలిపేది. అలాంటి రోడ్డు దారుణ పరిస్థితికి ప్రత్యక్ష నిదర్శనమిది.

చాలాచోట్ల వందడుగుల రోడ్డుపై భారీ గుంతలున్నాయి. వర్షానికి గుంతల్లో నీళ్లు చేరి.. వాహనదారులకు కనిపించక వాటిలో దిగుతూ ప్రమాదాల బారిన పడుతున్నారు. కనీసం ఆటోనగర్‌లో రహదారులకు మరమ్మతులు చేసి ఎన్నేళ్లయిందనేది అధికారులకే తెలియదు. ఆసియాలో అతిపెద్ద ఆటోనగర్‌లలో ఒకటని గొప్పగా చెప్పుకోవడమే తప్ప.. కనీసం గుంతలు కూడా పూడ్చని దారుణమిది.

అగ్నిమాపక శాఖ కార్యాలయానికి వెళ్లే దారి..

పంటకాలువ రోడ్డు జంక్షన్ వద్ద..

ఆటోనగర్‌లో వాన నీళ్లు వెళ్లేందుకు ఒక్క కాలువ కూడా సరిగా లేదు. ఉన్న కాలువల్లో వేసవిలో పూడికతీత తీస్తే.. కొంతైనా బాగుండేది. కానీ ఏళ్లుగా వీటిని శుభ్రం చేయలేదు. డ్రెయిన్లలో చెత్త పేరుకుని.. నీళ్లు పారే దారేలేదు. చిన్న వర్షం పడితేనే... అన్ని దారుల్లోనూ మోకాలి లోతు నీళ్లు నిలుస్తున్నాయి. ఇక రోజంతా గట్టిగా కురిస్తే.. ఆటోనగర్‌లో అన్ని కార్యకలాపాలు ఆగాల్సిందే. ఎటునుంచి ఎటు వెళ్లాలన్నా.. పడవలను తెచ్చుకోవాల్సిందే.

ఈనాడు, అమరావతి – ఆటోనగర్, న్యూస్‌టుడే

ఆటోనగర్‌ను వదిలేశారు.. ఆటోనగర్.. కార్పొరేషన్‌లోనే ఉన్నా వాళ్లు పట్టించుకోరు. అదే మిగతా ప్రాంతాల్లో వాన నీరు నిలిస్తే.. నగరపాలక సంస్థ క్విక్ రెస్పాన్స్ బృందాలు రంగంలోకి దిగి తొలగిస్తున్నాయి. ఆటోనగర్‌లో ఐలా ఈ పనులన్నీ చేయాలి. కానీ.. ఐలా పాలకవర్గం లేదు. కమిషనర్ లేరు. సమస్య వస్తే ఎవరికి చెప్పాలో తెలియదు. ఆటోనగర్ బాధ్యతలు ఏపీఐఐసీ జోనల్ మేనేజర్‌కు అప్పగించినా.. కనీసం పట్టించుకోవడం లేదు.

ఆటోనగర్ వందడుగుల రహదారిపై..

తేలిన వారధి.. కూల్చిన తీరిది..

ఎన్టీఆర్- గుంటూరు జిల్లాలను కలుపుతూ కృష్ణానదిపై ఉన్న కనకదుర్గా వారధిపై ఎక్కడ చూసినా గుంతలే కనిపిస్తున్నాయి. అతుకులు సరిగా లేక వాటిమధ్య ఖాళీల్లో పడి టైర్లు దెబ్బతింటున్నాయి. ఇనుప చువ్వలు బయటకు చొచ్చుకొచ్చి వాహనాల టైర్లలో దిగిపోవడంతో నిత్యం ప్రమాదాలు జరుగుతున్నాయి.

- ఈనాడు అమరావతి

చువ్వలు గుచ్చుకుని ట్రాక్టర్ టైరు పాడైందిలా..

ప్రణతులివే.. పరమేశ్వరా..

కార్తిక పౌర్ణమి సందర్భంగా బుధవారం జిల్లాలో ఆధ్యాత్మికత పరిఢవిల్లింది. భక్తులు వేకువ జామునే పుణ్యస్నానాలు ఆచరించి ఆలయాలకు పోటెత్తారు. విజయవాడ ఇంద్రకీలాద్రి దిగువన దుర్గాఘాట్‌లో భారీసంఖ్యలో స్నానాలు చేసి దీపాలు వెలిగించారు. దీపాల వెలుగులతో శివాలయాలు కాంతులీనాయి.

- ఈనాడు, అమరావతి

కాసులు ఒడిసిపట్టు.. కేసులు విడిచిపెట్టు

ఈనాడు, అమరావతి

- ✦ నకిలీ మద్యం వ్యవహారంలో చూసినా చూడనట్లే
- ✦ ఎక్సైజ్, పోలీసుశాఖలో ముగ్గురి వైఖరిపై విచారణ

ఎక్సైజ్, పోలీసు శాఖల్లో కొందరు అధికారులకు తెలిసే నకిలీ మద్యం దందా సాగింది. ప్రతి నెలా మామూళ్లు అందడంతోనే మిన్నకున్నట్లు తెలుస్తోంది. గత నెల 6న ఇబ్రహీంపట్నంలో దందా వెలుగుచూసింది. ఎన్నికల వేళ తయారీ ఆపేసి.. మళ్లీ ఈ ఏడాది ఇబ్రహీంపట్నంలో ప్రారంభించినట్లు ఏ1 జనార్దనరావు వెల్లడించాడు. నాటి నుంచి దందా సాగినా కన్నెత్తి చూడలేదు. ముఖ్యంగా ఎక్సైజ్ శాఖలో ఇద్దరు, పోలీసు శాఖలో ఓ అధికారి మామూళ్ల మత్తులో పట్టించుకోలేదు. వీరి పాత్రపై గుట్టుగా విచారణ చేపట్టారు. తర్వాత వీరిపై క్రమశిక్షణ చర్యలు తీసుకునే వీలుంది.

* **ప్రతి నెలా ముడుపులు...** ఇబ్రహీంపట్నం నడిబొడ్డున రెండు గోదాముల్లో నకిలీ మద్యం బాట్లింగ్ చేస్తున్నా పసిగట్టడంలో పోలీసులు విఫలమయ్యారు. జనార్దనరావుకు చెందిన ఏఎన్ఆర్ బార్‌లో వీటి అమ్మకాలు సాగించారు. అక్కడి నుంచి బెల్టుషాపులు, విజయవాడలో దుకాణాలకు సరకు తరలించినా పట్టించుకోలేదు. వేల లీటర్ల నకిలీ మద్యాన్ని అక్రమంగా నిల్వ ఉంచి.. రాత్రుళ్లు సీసాల్లోకి నింపుతున్నా ఠంచనుగా జనార్దనరావు నుంచి భారీగా అందే ముడుపులతోనే తెలియనట్లే నటించారనే విమర్శలున్నాయి. స్థానిక పోలీసులతో జనార్దనరావుకు సన్నిహిత సంబంధాలు ఉన్నాయి. ఎక్సైజ్ అధికారులనూ మేనేజ్ చేశారు.

తూతూమంత్రంగా తనిఖీలు..: ఏఎన్ఆర్ బార్‌లో నకిలీ మద్యం అమ్మకాలతో భారీగా ఇండెంట్ తగ్గినా ఎక్సైజ్ అధికారులకు అనుమానం రాలేదు. స్టాక్, అమ్మకాల రిజిస్టర్లనూ తనిఖీ చేయలేదు. బార్‌లో నకిలీ మద్యం లూజుగా భారీగా అమ్మినట్లు తెలిసింది. విద్యాధరపురంలో శ్రీనివాస వైన్స్‌లోనూ వేల కేసుల నకిలీ సరకు అమ్ముతున్నా ఏనాడూ ఎక్సైజ్ అధికారులు తనిఖీ చేయలేదు. అమ్మకాలను ప్రత్యేకంగా ఒక షీట్‌లో నమోదు చేశారు. అయినా ఎక్సైజ్ అధికారులకు కనిపించకపోవడం ముడుపుల బంధాన్ని చాటుతోంది. ములకలచెరువులో బయటపడిన తర్వాత ఇక్కడా సోదాలు చేశారు. ముందు రోజే 60 కార్టన్ల నకిలీ మద్యం సీసాలు పారబోశారు. సోదాలపై ముందే సమాచారం ఉండడంతోనే నిందితులు పారబోసినట్లు అనుమానిస్తున్నారు. ఇక్కడా పెద్దఎత్తున నకిలీ సరకును అమ్మినట్లు వెలుగుచూసింది.

ఆహ్లాద మడిలో.. ఆనంద క్రీడ

ఇటీవల కాలంలో నగరాల్లో బాక్స్ క్రికెట్‌కు ఆదరణ పెరుగుతోంది. వారాంతాల్లో ఉద్యోగులు, విద్యార్థులు కొంత రుసుము చెల్లించి మరీ ఈ బాక్స్ క్రికెట్ ఆడేందుకు మొగ్గు చూపుతున్నారు. విజయవాడ నగరం నుంచి కరకట్ట మార్గంలో పెనమలూరు మండలం పెదపులిపాక గ్రామం వద్ద పొలాల మధ్యలో ఉన్న బాక్స్ క్రికెట్ గ్రౌండ్ ప్రత్యేక ఆకర్షణగా కనిపిస్తోంది.

-ఈనాడు, అమరావతి

ప్రధాన కూడళ్లలో.. ఒక్క పైవంతెన లేదేం?

- ☛ లోపభూయిష్టంగా విజయవాడ-బందరు ఎన్‌హెచ్ విస్తరణ డీపీఆర్
- ☛ ఎలివేటెడ్ కారిడార్ లేదా వీయూపీలు నిర్మించాలని నేతల వాణి...

సమావేశంలో కలెక్టర్ లక్ష్మీశ. పక్కన కృష్ణాజిల్లా కలెక్టర్ బాలాజీ, ఎమ్మెల్యేలు గద్దె రామ్మోహన్, బోడే ప్రసాద్, వర్లకుమార్ రాజా, జేసీలు నవీన్, ఇలక్కియా తదితరులు

ఈనాడు - అమరావతి: విజయవాడ-మచిలీపట్నం ఎన్‌హెచ్-65 విస్తరణకు కన్సల్టెన్సీ తయారుచేసిన డీపీఆర్ లోపభూయిష్టంగా ఉంది. పేరుకే విస్తరణ తప్ప ప్రజలకు ఉపయోగపడే ప్రతిపాదనల్లేవు. అవసరమైన చోట పైవంతనలు, అండర్‌పాస్‌లు లేకుండా అనవసరచోట ఏర్పాటుకు సిద్ధమయ్యారు. విస్తరణ నేపథ్యంలో విజయవాడ కలెక్టరేట్‌లో బుధవారం జరిగిన భాగస్వాముల సమావేశంలో కన్సల్టెన్సీ డీపీఆర్ గురించి వివరించింది. జిల్లా ప్రజాప్రతినిధులు, అధికారులు సదరు డీపీఆర్‌పై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. ప్రజావసరాలకు తగినట్లు మార్చాలని గట్టిగా చెప్పారు.

ఈ విస్తరణతో లాభమేంటి?: కానూరు సిద్ధార్థ కళాశాల నుంచి దావులూరు ఔటర్ రింగ్‌రోడ్డు వరకు 14 కి.మీ. నాలుగు లైన్లకు రెండు వైపులా సర్వీస్ రోడ్లు నిర్మిస్తారు. అక్కడ నుంచి మచిలీపట్నం వరకు 44 కి.మీ ఆరు వరుసలుగా విస్తరిస్తారు. ✪ డీపీఆర్‌లో బెంజ్ సర్కిల్ నుంచి ఓఆర్ఆర్ మొదలయ్యే చినఓగిరాల వరకు ఒక్క అండర్‌పాస్ లేదా పైవంతెన లేవు. ✪ ఎన్టీఆర్ సర్కిల్ మొదలు ఆటోనగర్, తాడిగడప, పోరంకి, పెనమలూరు, గంగూరు, ఈడుపుగల్లు కూడళ్లలో ట్రాఫిక్ సమస్యతో జనానికి నిత్యం నరకమే. ట్రాఫిక్ ఇబ్బంది లేని ఓఆర్ఆర్ అవతల 11 వెహికల్ అండర్‌పాసులు ప్రతిపాదించారు. దీంతో ఎలాంటి లాభం లేదని సభ్యులు వ్యతిరేకించారు. ✪ రద్దీ ఎక్కువ ఉన్న ఆ ఏడు కూడళ్లలో అండర్‌పాస్‌లు నిర్మించాలని లేదంటే ఎలివేటెడ్ కారిడార్ నిర్మించాలని సూచించారు. ఆ ప్రాంతంలో మెట్రో ప్రతిపాదనలు ఉన్నాయని కన్సల్టెన్సీ చెప్పగా ఎన్‌హెచ్ 65కి.. మెట్రోను ముడిపెట్టవద్దని అవి నిర్మించేలోగా ప్రజల ఇబ్బందులు పెరుగుతాయన్నారు. ✪ ఒక వేళ మెట్రో వచ్చినా సమస్య లేకుండా డబుల్ డెక్కర్ నిర్మించాలని సూచించారు. మార్పులు చేసిన ప్రతిపాదనలతో మళ్లీ డీపీఆర్‌ను రివైజ్ చేయాలని సూచించారు. ✪ వాస్తవానికి ఈ ప్రాజెక్టుకు కేంద్రం రూ.2,600 కోట్లు కేటాయించింది. ఈ డీపీఆర్ ప్రకారం ప్రాజెక్టు వ్యయం రూ.900 కోట్లు అవుతోంది. ప్రజాప్రతినిధులు అడిగినవన్నీ చేపట్టేందుకు బడ్జెట్ సమస్య కూడా లేనందున అన్నీ సాకారమయ్యే వీలుంది.

ఎన్‌హెచ్‌ల అనుసంధానంపై దృష్టి..

✦ ఎన్‌హెచ్65ను ఎన్‌హెచ్ 16ని అనుసంధానించేలా తాడిగడప-ఎనికేపాడు వరకు 4 కిమీ, పోరంకి-నిడమానూరు వరకు 6 కి.మీ, కంకిపాడు-కేసరపల్లి మధ్య 10 కి.మీ మేర మొత్తం 20 కిమీ దారులు నిర్మించాలని, నిర్వహణ బాధ్యత ఎన్‌హెచ్ఏఐ తీసుకుంటే విమానాశ్రయానికి సులువుగా వెళ్లవచ్చని సూచించారు. ప్రస్తుతం ఎన్‌హెచ్‌పై డ్రెయినేజీ వ్యవస్థ బాగోలేదనీ, వాన పడితే అండర్‌పాస్‌ల దగ్గర నీరు నిలుస్తోందన్నారు. ఎన్‌హెచ్‌పై సెంట్రల్ లైటింగ్ సరిచేయాలని తెలిపారు. ఎమ్మెల్యేలు బోడే ప్రసాద్, గద్దె రామ్మోహన్, వర్లకుమార్ రాజా, కలెక్టర్లు లక్ష్మీశ, బాలాజీ, ఎన్‌హెచ్ పీడీ విద్యాసాగర్ తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

ఆ నగదు ఖజానాకు జమ చేయండి: కమిషనర్

విజయవాడ నగరపాలక సంస్థ, న్యూస్‌టుడే: కార్పొరేటర్ల విజ్ఞాన యాత్రను రద్దు చేసినందున నగరపాలక సంస్థ అధికారులు అడ్వాన్సు కింద ముందుగా చెల్లించిన రూ.25 లక్షలను వెంటనే ఖజానాకు తిరిగి జమ చేయాలని నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర పాలకపక్షానికి సూచించారు. ఇప్పటికే యాత్రకు సంబంధించి దాదాపు 48 మంది కార్పొరేటర్లు, అధికారులు, సిబ్బందికి గన్నవరం, రాజమండ్రి నుంచి ముంబయి వరకు విమాన టిక్కెట్లు బుక్ చేయగా.. వెంటనే వాటిని రద్దు చేయించి సంబంధిత ట్రావెల్ ఏజెన్సీ నుంచి సొమ్మును వాపస్ తీసుకోవాలని సూచించారు. కార్పొరేషన్ ఖజానా నుంచి విడ్‌డ్రా చేయించిన మొత్తం సొమ్మునకు సంబంధించి అడ్వాన్సులు, ఇతర రూపంలోని చెల్లింపులు, వాపస్ తీసుకున్న సొమ్ము లెక్కల నివేదిక సమర్పించాలని, ఆయా వివరాలతో కూడిన దస్త్రాలను సమర్పించాలని కమిషనర్ ఆదేశించారు. ఈ నేపథ్యంలో దొడ్ల ట్రావెల్ వారితో పాలకపక్షం సభ్యులు, బాధ్యులైన అధికారులు బుధవారం ఉదయం నుంచి ప్రధాన కార్యాలయంలో కూర్చుని చర్చించారు.

ముడుపుల సొమ్ము స్వాధీనం!

- ● అదనంగా ఉన్న రూ.74 వేలు గుర్తింపు
- ● అనధికారిక ఉద్యోగులతో అడ్డగోలు వసూళ్లు

ఈనాడు - అమరావతి, న్యూస్‌టుడే, ఇబ్రహీంపట్నం: అనధికారిక ఉద్యోగులతో విధులు.. అదనంగా ఉన్న నగదు.. ప్రైవేటు వ్యక్తుల హవా.. ఇదీ ఇబ్రహీంపట్నం సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయంలో అవినీతి నిరోధక శాఖ సోదాల్లో బయటపడింది. రాష్ట్రంలో ఎంపిక చేసిన సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయాల్లో సోదాల్లో భాగంగా బుధవారం మధ్యాహ్నం నుంచి ఇబ్రహీంపట్నంలోనూ మొదలయ్యాయి. అనిశా డీఎస్పీ సుబ్బారావు ఆధ్వర్యంలో తనిఖీలు బుధవారం అర్ధరాత్రి వరకూ కొనసాగాయి. పలు లొసుగులు వెలుగు చూశాయి. ఇటీవల ఇబ్రహీంపట్నం సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయంపై పలు అవినీతి ఆరోపణలు ఏసీబీకి అందగా దీనిని ఎంచుకున్నారు.

అదనపు సొమ్ము గుర్తింపు... వాస్తవ లావాదేవీల కన్నా అధిక సొమ్మును తనిఖీల్లో గుర్తించారు. రూ.74,600 ఎక్కువగా ఉన్నట్లు తేలింది. ఈ డబ్బు ఎక్కడి నుంచి వచ్చింది? ఎవరి నుంచి వసూలు చేశారనే... విషయాలను అధికారులు, సిబ్బందిని అడిగి వివరాలు రాబట్టారు. ముడుపుల రూపంలో వసూలు చేసిన సొమ్ముగా గుర్తించారు. కూటమి ప్రభుత్వం వచ్చాక రాజధాని పనులు ఊపందుకోగా.. విజయవాడ - హైదరాబాద్ జాతీయ రహదారి వెంట భూముల ధరలు పెరిగాయి. సబ్‌రిజిస్ట్రార్ పోస్టు ఖాళీగా ఉంది. ఎవరూ లేకపోవడంతో ప్రస్తుతం సీనియర్ ఎకౌంటెంట్.. ఇన్‌ఛార్జిగా ఉన్నారు. పూర్తిస్థాయి అధికారి లేక పలు అక్రమ రిజిస్ట్రేషన్లు జరిగినట్లు ఫిర్యాదులు అందాయి. వీటిని తేల్చేందుకు ఏసీబీ అధికారులు దస్తావేజులను క్షుణ్నంగా పరిశీలిస్తున్నారు.

అనధికార ఉద్యోగులు... కార్యాలయంలో పలువురు ప్రైవేటు వ్యక్తులు పెత్తనం చేస్తున్నట్లు గుర్తించారు. వీరితోపాటు ముగ్గురు అనధికారికంగా విధులు నిర్వహిస్తున్నట్లు తేలింది. వీరు ఎవరని? ప్రశ్నిస్తే.. సిబ్బంది కొరత ఎక్కువగా ఉందని.. దీంతో ప్రైవేటుగా ముగ్గురిని నియమించుకున్నట్లు అక్కడి అధికారులు సమాధానమిచ్చారు. ఈ ముగ్గురు డేటా ఎంట్రీ ఆపరేటర్లుగా పనిచేస్తున్నారు. ఇటీవల రిజిస్ట్రేషన్లలో అక్రమాలు జరిగాయా? అడ్డగోలుగా రిజిస్ట్రేషన్ చేశారా? అని క్షుణ్నంగా చూస్తున్నారు. అదనంగా దొరికిన సొమ్ముపై కేసు నమోదు చేసే వీలుండగా.. సోదాలు గురువారమూ జరగనున్నాయి.

(c) eenadu

ఇంద్రకీలాద్రిపై దీపాలు వెలిగిస్తూ..

కోటి దీపాలంకరణ ప్రారంభిస్తున్న ఈవో శీనానాయక్, ఆలయ ఛైర్మన్ రాధాకృష్ణ, స్థానాచార్యులు తదితరులు

జ్వాలాతోరణం..

కళాకారుల నృత్య ప్రదర్శన

వన్‌టౌన్ పాత శివాలయంలో రద్దీ

యనమల కుదురు కొండపై స్వామివారి దర్శనానికి బారులుతీరి..

కార్తిక దీపం.. ఆధ్యాత్మిక సౌరభం..

కార్తిక పౌర్ణమి నేపథ్యంలో ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి. బుధవారం తెల్లవారుజామునే భక్తులు భారీ సంఖ్యలో తరలివచ్చి.. భక్తిశ్రద్ధలతో కార్తిక దీపాలు వెలిగించారు. మా ఇంట నిత్య వెలుగులు నింపాలని వేడుకున్నారు. స్వామి వారికి అభిషేక పూజలు చేశారు. ఇంద్రకీలాద్రిపైన దుర్గగుడి, కృష్ణా నదీ తీరం భక్తులతో నిండిపోయింది. ఆధ్యాత్మికత వెల్లివిరిసింది. - ఈనాడు, అమరావతి

దుర్గా ఘాట్‌లో...

యనమలకుదురులో శివలింగానికి అభిషేకాలు

సమాచార కేంద్రాన్ని వినియోగించుకోవాలి

ఇంద్రకీలాద్రి, న్యూస్‌టుడే: కనకదుర్గానగర్‌లో ఏర్పాటు చేసిన సమాచార కేంద్రాన్ని భక్తులు పూర్తి స్థాయిలో వినియోగించుకోవాలని దుర్గగుడి పాలకమండలి ఛైర్మన్ బొర్రా రాధాకృష్ణ, ఈవో శీనానాయక్ తెలిపారు. కార్తిక పౌర్ణమిని పురస్కరించుకొని బుధవారం కనకదుర్గానగర్‌లో నూతనంగా నిర్మించిన సమాచార కేంద్రాన్ని వారు ప్రారంభించి మాట్లాడారు. ఆర్జిత సేవలు, దర్శనం, విరాళాల చెల్లింపుల కోసం కొండపైకి రాకుండా ఈ కేంద్రంలోకి సేవలు తీసుకొచ్చామన్నారు. ఆక్రమణదారుల గుప్పెట్లో ఉన్న దేవస్థానం స్థలంలో భక్తులకు ఉపయోగ పడే విధంగా సమాచార కేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. తాత్కాలికంగా ప్రసాదాల కౌంటరు కూడా ఏర్పాటు చేశామని చెప్పారు. కార్యక్రమంలో దేవస్థానం స్థానాచార్య శివప్రసాద శర్మ, ఏఈవోలు చంద్రశేఖర్, శ్రీనివాస్, ఈఈ రాంబాబు పాల్గొన్నారు.

జిల్లా టీటీ జట్ల ఎంపిక నేడు

విజయవాడ క్రీడలు, న్యూస్‌టుడే: స్థానిక ఇందిరాగాంధీ నగరపాలక సంస్థ(ఐజీఎంసీ) స్టేడియంలోని జిల్లా టేబుల్ టెన్నిస్ సంఘం హాలులో ఈ నెల 6వ తేదీన జిల్లా అండర్-15 బాలబాలికల, సీనియర్(స్త్రీ, పురుషుల) టేబుల్ టెన్నిస్ జట్ల ఎంపిక పోటీలు నిర్వహిస్తామని జిల్లా టేబుల్ టెన్నిస్ సంఘం సంయుక్త కార్యదర్శి బి.శ్రీనివాస్ తెలిపారు. ఆసక్తిగల క్రీడాకారులు ఉదయం 8 గంటలకు స్టేడియంలో శిక్షకులు ఎస్కే షారుక్, అక్రమ్‌లకు రిపోర్టు చేయాలన్నారు. ఎంపికైన క్రీడాకారులు ఈ నెల 17 నుంచి మూడు రోజులు విశాఖలో జరిగే రాష్ట్ర స్థాయి అంతర్ జిల్లాల టేబుల్ టెన్నిస్ ఛాంపియన్‌షిప్‌లో ఎన్టీఆర్ జిల్లా జట్టుకు ప్రాతినిధ్యం వహిస్తారని తెలిపారు.

పటమట సచ్చిదానంద ఆశ్రమం సమీపంలో మూడు రోడ్లు జలమయం

మోకాలి లోతు నీళ్లల్లో గ్యాస్ బండ తీసుకొస్తూ..

అవస్థలు పడుతూ ..

గంట వాన.. అదిరే గుండెలోన..

గంటపాటు ఏకధాటిగా కురిసిన వర్షానికి నగరం జలమయమైంది. బెంజిసర్కిల్ నుంచి ఆటోనగర్ వరకు రోడ్లన్నీ నీటమునిగాయి. గణపతి సచ్చిదానంద ఆశ్రమం వద్ద నీరు పారేందుకు దారిలేక నాలుగు వీధులు మోకాలి లోతు నీరు నిలిచి స్థానికులు తీవ్ర అవస్థలు పడుతున్నారు. ఇటీవల కురిసిన వర్షానికి ఇళ్లల్లోకి నీరు చేరడంతో ఇక్కట్లు ఎదుర్కొన్నారు. ఇప్పుడు మళ్లీ వర్షపునీరు నిలిచిపోవడంతో కాలువలు శుభ్రం చేయడం లేదని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఆటోనగర్‌లోనూ పలు వీధుల్లో వర్షపు నీరు నిలిచిపోయి ఎక్కడ కాలువల్లో పడిపోతామేమోనని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మోటార్లు పెట్టి నీళ్లు తోడుతున్నా, ఎన్ని రోజులని ఇలా నెట్టుకొస్తారు.. శాశ్వత పరిష్కారం చూపాలని అధికారులపై స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. - ఈనాడు, అమరావతి

బందరు రోడ్డులో చోదకుల ఇక్కట్లు

రాష్ట్రం సర్వనాశనం కావాలన్నదే జగన్ ఆకాంక్ష

భారతీరెడ్డి రూ. 400 కోట్ల విలువైన బంగారం కొన్నారు

భాజపా ఎమ్మెల్యే ఆదినారాయణరెడ్డి వ్యాఖ్యలు

భవానీపురం - న్యూస్‌టుడే

'రాష్ట్రం సర్వనాశనం కావాలన్నదే జగన్ ఆకాంక్ష. అతనికి పదవి, డబ్బులు ఉంటే చాలు.. ధర్మం, న్యాయం అవసరం లేదు. రాష్ట్రంలో కూటమి బలం క్రమంగా పెరుగుతోంది. జగన్ బలం తగ్గుతోంది. పులివెందుల జడ్పీటీసీ ఎన్నికల్లో వైకాపాను ప్రజలు తరిమికొట్టారు.' అని భాజపా ఎమ్మెల్యే ఆదినారాయణ రెడ్డి విమర్శించారు. బుధవారం విజయవాడలోని భాజపా రాష్ట్ర కార్యాలయంలో ఆయన మీడియా సమావేశంలో మాట్లాడారు. 'మద్యం, వివేకానందరెడ్డి హత్య కేసుల్లో జగన్ పాత్ర త్వరలో బయటపడుతుంది. అరెస్టు కావడం ఖాయం. పులివెందుల జడ్పీటీసీ ఎన్నికల్లో వైకాపాను ప్రజలు తరిమికొట్టారు. జగన్, భారతీరెడ్డిలు ఏ దారుణానికైనా పాల్పడతారు. ఆమె రూ. 400 కోట్లు విలువైన బంగారాన్ని కొనుగోలు చేశారు. వివేకానందరెడ్డిని చంపించింది వీళ్లే. అసలు దోషులు త్వరలో బయటకు వస్తార'ని వ్యాఖ్యానించారు. కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సూపర్ సిక్స్.. సూపర్ హిట్ అయిందన్నారు. త్వరలో జగన్‌కు సూపర్ చెక్ పెట్టబోతున్నామని, అధోగతి తప్పదని హెచ్చరించారు. ప్రజలు ఛీకొట్టే రోజులు దగ్గర్లోనే ఉన్నాయన్నారు. డైనోసార్ మాదిరిగా జగన్ అంతరించిపోవడం ఖాయమన్నారు.

మాట్లాడుతున్న ఎమ్మెల్యే ఆదినారాయణరెడ్డి

అధికారంలో ఉన్నప్పుడు భారతీరెడ్డి రాజ్యాంగం

'జగన్ అధికారంలో ఉన్నప్పుడు భారతీ రాజ్యాంగాన్ని అమలు చేశారు. నాదే రాజ్యాంగం, నాదే రాజ్యం అన్నట్లు ప్రవర్తించారు. కాశీబుగ్గ, సింహాచలంలో భక్తులు చనిపోతే ప్రభుత్వ వైఫల్యంగా సాక్షిలో ప్రచురించి బురదజల్లారు. జగన్ లాంటి వ్యక్తి రాజకీయాల్లో ఉండకూడదు. పూర్తిగా తరిమికొట్టాలి. మేకపాటి రాజమోహన్‌రెడ్డి వ్యాఖ్యలు చూసైనా వైకాపా నాయకులు సిగ్గు తెచ్చుకోవాలి. రానున్న రోజుల్లో అమరావతి, పోలవరం ప్రాజెక్టుల నిర్మాణం పూర్తవుతాయి.' అని వివరించారు. కేంద్రం ఎంపిక చేసిన ఆరు రాష్ట్రాల్లో ఏపీ కూడా ఉందని, రాష్ట్రంలోని ప్రాజెక్టులకు రూ.65 వేల కోట్లు నిధులు కేటాయించనున్నారని తెలిపారు. రాష్ట్రంలో నాలుగు విమానాశ్రయాలు, సాగరమాల కింద నాలుగు పోర్టులు రానున్నాయని వెల్లడించారు. మిగతా రాష్ట్రాల కంటే ఎక్కువగా గృహాలను మంజూరు చేశారన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కలసికట్టుగా పోటీ చేసి సత్తాచాటుతామని తెలిపారు.

జగన్మాత సేవలో హైకోర్టు న్యాయమూర్తి

ఇంద్రకీలాద్రి, న్యూస్‌టుడే: ఇంద్రకీలాద్రిపై కొలువైన దుర్గమ్మను రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ శ్రీనివాసరెడ్డి కుటుంబ సభ్యులతో కలిసి బుధవారం దర్శించుకున్నారు. దేవస్థానం అధికారులు వారికి ఆలయమర్యాదలతో స్వాగతం పలికారు. అనంతరం ఊంజల్ సేవలో పాల్గొన్నారు. దేవస్థానం ఏఈవో వెంకటరెడ్డి వారికి అమ్మవారి చిత్రపటం, శేషవస్త్రాలు, ప్రసాదాలు అందజేశారు.

జస్టిస్ శ్రీనివాసరెడ్డికి అమ్మవారి చిత్రపటం అందజేస్తున్న ఏఈవో వెంకటరెడ్డి

రసాయన ఎరువుల వాడకంతో నష్టాలు

పాయకాపురం, న్యూస్‌టుడే : రసాయన ఎరువుల వినియోగం వల్ల పంటకు, భూమికి నష్టం అధిక నష్టం వాటిల్లుతుందని కలెక్టర్ జి.లక్ష్మీశ అన్నారు. బుధవారం నగరంలోని కలెక్టరేట్‌లో జిల్లా స్థాయి భూమాత రక్షణ కమిటీ (మదర్ ఎర్త్ ప్రొటెక్షన్ కమిటీ) సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ.. రసాయన ఎరువుల స్థానంలో జీవ ఎరువుల(బయో ఫెర్టిలైజర్స్)ను ప్రోత్సహించాలని కోరారు. రైతులను చైతన్యపరచాలని అధికారులకు సూచించారు. నేల ఆరోగ్యాన్ని కాపాడేందుకు.. సుస్థిర వ్యవసాయ పద్ధతులు ప్రోత్సహించేందుకు కేంద్ర ప్రభుత్వం భూమాత రక్షణ కార్యక్రమం చేపట్టిందని తెలిపారు. ఇందులో భాగంగా జిల్లా సబ్ డివిజన్, గ్రామ స్థాయిలో వివిధ శాఖల అధికారులతో కమిటీలు ఏర్పాటు చేయాలని, 12వ తేదీ నాటికి గ్రామ సభలు నిర్వహించాలని సూచించారు. గ్రామాలు, సొసైటీల వారీగా ఎరువుల వినియోగాన్ని పరిశీలించాలని చెప్పారు. డ్రోన్‌లు ఉన్న గ్రామాల్లో లిక్విడ్/ నానో యూరియా వినియోగించాలని పేర్కొన్నారు. ఎరువులు పక్కదారి పట్టకుండా ఈ కమిటీలు చర్యలు తీసుకోవాలని సూచించారు. గతంలో కేసులు నమోదైన గ్రామాలు, సరిహద్దు గ్రామాల్లో సభ్యులు పర్యటించాలన్నారు. కార్యక్రమంలో జిల్లా స్థాయి భూమాత రక్షణ కమిటీ సభ్యులైన జడ్పీ సీఈవో కె.కన్నమనాయుడు, జిల్లా వ్యవసాయ శాఖాధికారి డి.ఎం.ఎఫ్.విజయకుమారి, పోలీస్ అధికారి తిరుమలేశ్వరరెడ్డి, జిల్లా సహకార శాఖ అధికారి త్రినాథ్, ప్రోగ్రాం కోఆర్డినేటర్ రవికిషోర్, ఏడీ అనిత, ఎరువుల కంపెనీల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

భూమాత రక్షణ కమిటీ సభ్యులతో సమావేశమైన కలెక్టర్ లక్ష్మీశ

డీసీపీ బాధ్యతల స్వీకరణ

విజయవాడ నేరవార్తలు, న్యూస్‌టుడే : ఎన్టీఆర్ జిల్లా పోలీస్ కమిషనరేట్ శాంతి భద్రతల విభాగం డీసీపీ-1గా కృష్ణకాంత్ పాటిల్ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఇటీవల రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించిన సాధారణ బదిలీల్లో భాగంగా విశాఖపట్నం శాంతిభద్రతల విభాగం డీసీపీ కృష్ణకాంత్ పాటిల్‌ను ఎన్టీఆర్ జిల్లాకు కేటాయించారు. బుధవారం ఆయన బాధ్యతలు స్వీకరించారు. అనంతరం పోలీస్ కమిషనర్ ఎస్.వి.రాజశేఖరబాబును మర్యాదపూర్వకంగా కలిశారు.

సీపీ రాజశేఖరబాబుకు మొక్క అందిస్తున్న కృష్ణకాంత్ పాటిల్

ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలి

విజయవాడ సిటీ, న్యూస్‌టుడే: నగరంలోని బిషప్ అజరయ్య బాలికోన్నత పాఠశాలలో బుధవారం ఉపాధ్యాయ సంఘాల సమన్వయ సమావేశం నిర్వహించారు. డీఈవో యూవీ సుబ్బారావు హాజరయ్యారు. విజయవాడ కార్పొరేషన్‌లో ఖాళీగా ఉన్న సబ్జెక్ట్ ఉపాధ్యాయ పోస్టులు భర్తీ చేయాలని, గత సంవత్సరం పదో తరగతి విద్యార్థుల కోసం వంద రోజుల కార్యాచరణ కార్యక్రమంలో సెలవు దినాల్లో విధులు నిర్వహించిన ఉపాధ్యాయులకు పది రోజులు సీసీఎల్ సెలవులు ఇవ్వడంతో పాటు తదితర సమస్యలను పరిష్కరించాలని యూటీఎఫ్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కె.శ్రీనివాసరావు, సుందరయ్యలు డీఈవోకు వినతి పత్రం అందజేశారు. వివిధ ఉపాధ్యాయ సంఘాల నాయకులు, మండల విద్యాశాఖాధికారులు, ఉప విద్యాశాఖాధికారులు పాల్గొన్నారు.

డీఈవో సుబ్బారావుకు వినతి పత్రం అందజేస్తున్న శ్రీనివాసరావు, సుందరయ్య తదితరులు

నూతన అంబులెన్సు బహూకరణ

ఇంద్రకీలాద్రి, న్యూస్‌టుడే: భక్తులకు అత్యవసర వైద్య సేవలు అందించే విధంగా నూతన అంబున్సును హైదరాబాద్‌కు చెందిన ఓ ఫార్మా కంపెనీ ప్రతినిధులు బుధవారం దుర్గగుడి అధికారులకు అందజేశారు. పాలకమండలి ఛైర్మన్ రాధాకృష్ణ, ఈవో శీనానాయక్ అంబులెన్సును పరిశీలించారు. భక్తుల సేవకు ఇటీవలలో దాతలు ఇచ్చిన అంబులెన్సును ఘాట్ రోడ్డు మార్గంలో వినియోగిస్తున్నామన్నారు. ఈ అంబులెన్సును కనకదుర్గానగర్ మెట్ల మార్గం వద్ద ఉంచి అత్యవసర వైద్య సేవలకు వినియోగిస్తామని అధికారులు తెలిపారు.

దాత అందజేసిన నూతన అంబులెన్సు పరిశీలిస్తున్న ఈవో శీనానాయక్, ఛైర్మన్ రాధాకృష్ణ

వత్సవాయిలో 26.2 మి.మీ. వర్షం

ఎన్టీఆర్ కలెక్టరేట్, న్యూస్‌టుడే : జిల్లాలోని 5 మండలాల్లో వర్షాలు కురిశాయి. మంగళవారం ఉదయం 8.30 గంటల నుంచి బుధవారం ఉదయం 8.30 గంటల వరకు నమోదైన వివరాలు ఇలా ఉన్నాయి. వత్సవాయి 26.2 మి.మీ., నందిగామ 8.2, పెనుగంచిప్రోలు 3.2, జగ్గయ్యపేట 2.2, గంపలగూడెంలో 1.6 మిల్లీ మీటర్ల మేర వర్షం పడింది.

జగన్‌కు బీసీలు ఇప్పుడు గుర్తొచ్చారా : మంత్రి సవిత

గొల్లపూడి, న్యూస్‌టుడే: కల్తీ మద్యం తయారీ, అమ్మకం కేసులో మాజీ మంత్రి జోగి రమేష్ అరెస్టయినప్పుడు మాత్రమే జగన్‌కు బీసీలు గుర్తొచ్చారా అని బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత పేర్కొన్నారు. రాష్ట్రంలోని వివిధ బీసీ కార్పొరేషన్‌ల ఛైర్మన్లు, డైరెక్టర్లతో గొల్లపూడిలోని బీసీ సంక్షేమ భవన్‌లో మూడు రోజులుగా జరుగుతున్న సమావేశాలు బుధవారంతో ముగిశాయి. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. వైకాపా పాలనలో బీసీలపై తప్పుడు కేసులు బనాయించి, అక్రమ అరెస్టులు చేసినప్పుడు ఎందుకు గుర్తుకు రాలేదని, ఇప్పుడు జగన్ మొసలి కన్నీరు కారుస్తున్నారని విమర్శించారు. నా బీసీలంటూ జగన్ ఓట్లు వేయించుకుని, అయిదేళ్ల పాటు అన్ని విధాలుగా వెనుకబడిన వర్గాలను అణగదొక్కారని ఆరోపించారు. స్వార్థపూరిత రాజకీయాలకు జగన్ కేరాఫ్ అడ్రస్ అని మండిపడ్డారు. బీసీ సబ్‌ప్లాన్ నిధులను పక్కదారి పట్టించారని, ప్రశ్నించిన వారిపై తప్పుడు కేసులు పెట్టి అక్రమ అరెస్టు చేయించిన చరిత్ర జగన్‌దేనన్నారు. జోగి రమేష్‌పై ఉన్న ప్రేమ బీసీలపై లేదన్నారు. కల్తీమద్యం తయారీలో ఎంతటి వారున్నా ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. తెదేపా ఆవిర్భావం నుంచి బీసీల అభ్యున్నతికి అధిక ప్రాధాన్యం ఇస్తోందన్నారు. కుల, చేతి వృత్తుల వారికి ఆధునిక పరికరాలను అందజేసి శాశ్వత ఉపాధి కల్పించాలనే ఉద్దేశంతో రూ.వెయ్యి కోట్ల నిధులతో ఆదరణ-3 పథకానికి శ్రీకారం చుట్టనున్నామని తెలిపారు. సమావేశంలో బీసీ సంక్షేమశాఖ కార్యదర్శి ఎస్.సత్యనారాయణ, వివిధ కార్పొరేషన్‌ల ఛైర్మన్, డైరెక్టర్లు పాల్గొన్నారు.

ఛైర్మన్‌లతో మాట్లాడుతున్న మంత్రి సవిత

రెడ్‌క్రాస్.. మనోబంధు సేవలు ప్రశంసనీయం

పాయకాపురం, న్యూస్‌టుడే: ఏ ఒక్క మానసిక రోగి నిరాశ్రయులుగా రోడ్లపై ఉండకూడదని, అందరూ సురక్షితంగా ఆసుపత్రులు, లేదా షెల్టర్ భవనాల్లో ఉండాలనే లక్ష్యంతో రెడ్‌క్రాస్ సొసైటీ, మనోబంధు సంస్థలు చేస్తున్న కృషి ప్రశంసనీయమని కలెక్టర్ జి.లక్ష్మీశ అన్నారు. దీనికి సంబంధించిన గోడ పత్రాలను బుధవారం కలెక్టరేట్‌లో ఆయా సంస్థల ప్రతినిధులు, అధికారులతో కలిసి ఆయన ఆవిష్కరించారు. మానసిక ఆరోగ్య పరిరక్షణ చర్యలు, సేవలను కొనసాగించాలని కోరారు. ఒత్తిడి, ఆందోళన, నిరాశ వంటి సమస్యలను సమాజం సానుకూల దృక్పథంతో చూడాలని, బాధితులను ఆదరించడం, సమస్యలు వినడం, ప్రోత్సహించడం చేయాలని పేర్కొన్నారు. ఇది ప్రతి ఒక్కరి బాధ్యత అని పిలుపునిచ్చారు. విజయవాడ ఆర్డీవో కావూరి చైతన్య, మనోబంధు ఫౌండేషన్ మేనేజింగ్ ట్రస్టీ భూపతిరాజు రామకృష్ణ రాజు, రెడ్‌క్రాస్ జిల్లా ఛైర్మన్ వెలగా జోషి పాల్గొన్నారు.

దౌర్జన్యం కేసులో 20 మంది జోగి అనుచరుల గుర్తింపు

పటమట: కల్తీ మద్యం కేసులో వైకాపా నేత జోగి రమేష్, ఆయన సోదరుడు రాముకు వైద్య పరీక్షలు నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్లిన సమయంలో పోలీసులను దౌర్జన్యంగా నెట్టేసి అద్దాలు పగలగొట్టిన ఘటనపై 20 మంది నిందితులను వీడియోల ఆధారంగా మాచవరం పోలీసులు గుర్తించారు. వారందరూ మైలవరం, ఇబ్రహీంపట్నంకు చెందిన జోగి అనుచరులని తేలింది. ఇంకా మరికొంత మందిని గుర్తించే పనిలో పోలీసులు ఉన్నారు. మరో 50 మందికి పైగా దాడిలో ఉన్నట్లు సమాచారం. పథకం ప్రకారమే దౌర్జన్యానికి పాల్పడినట్లుగా పోలీసులు భావిస్తున్నారు. నేరపూరితంగానే దాడికి పాల్పడంపై అదనపు సెక్షన్లను చేర్చే ఆలోచనలో పోలీసులు ఉన్నారు. ప్రభుత్వాసుపత్రిలో వైకాపా శ్రేణులు వీరంగం చేయడంపై సీపీ రాజశేఖరబాబు గతంలోనే పోలీసులపై ఆగ్రహం వ్యక్తం చేసిన సంగతి తెలిసిందే.

91.9 FM Vijayawada Mee FM

ఈఎఫ్‌ఎమ్ కార్యక్రమాలు

సోమవారం నుంచి శుక్రవారం

కార్యక్రమము	ప్రసార వేళలు
ఉషోదయం	ఉ. 5 - ఉ. 7
ఈ-మార్నింగ్స్	ఉ. 7 - ఉ. 11
నువ్వా నేనా	ఉ. 11 - మ. 2
సత్యభామ	మ. 2 - సా. 5
లైట్ తీస్కో	సా. 5 - రా. 9
సరదాగా కాసేపు	రా. 9 - రా. 12
బ్యాక్ టు బ్యాక్ సాంగ్స్	రా. 12 - తె. 5

/Eenadufm

For Advertising on Eenadu FM Contact 8008003297

వంశీ బెయిల్ షరతుల సడలింపులపై ముగిసిన విచారణ

ఈనెల 10న తీర్పు వెల్లడించనున్న ఎస్సీ, ఎస్టీ కోర్టు...

ఈనాడు - అమరావతి: సత్యవర్ధన్‌పై దాడి, అపహరణ కేసులో వైకాపా నేత వంశీ దాఖలు చేసుకున్న బెయిల్ షరతులు సడలింపు పిటిషన్‌పై వాదనలు ముగిశాయి. బుధవారం విజయవాడలోని ఎస్సీ, ఎస్టీ కోర్టులో ఈ పిటిషన్ విచారణకు వచ్చింది. దీనిపై ఇరువర్గాల వాదనలు ముగిశాయి. ప్రస్తుతం అమలులో ఉన్న రెండో, నాలుగో శనివారాలు పటమట స్టేషన్‌లో ఎస్‌హెచ్‌వో ఎదుట హాజరుకావాలన్న షరతులు ఉన్నాయి. అనారోగ్య కారణాల రీత్యా సడలించాలని ఇటీవల పిటిషన్ దాఖలు చేసిన సంగతి తెలిసిందే. తీర్పు నిమిత్తం ఈనెల 10వ తేదీకి న్యాయాధికారి వాయిదా వేశారు.

ముందస్తు బెయిల్ పిటిషన్లపై.. ఇదే కేసులో పరారీలో ఉన్న నిందితులు యతీంద్ర రామకృష్ణ, తేలప్రోలు రాములు వేసిన ముందస్తు బెయిల్ పిటిషన్లపై పోలీసులు కౌంటర్లు దాఖలు చేశారు. కేసు ఇంకా విచారణలో ఉందని, వీరికి ముందస్తు బెయిల్ ఇవ్వొద్దని వాటిల్లో పేర్కొన్నారు. వీటిపై వాదనల కోసం 10వ తేదీకి కోర్టు వాయిదా వేసింది. మరో నిందితుడు వజ్రకుమార్.. ముందస్తు బెయిల్ కోసం బుధవారం పిటిషన్ దాఖలు చేశాడు. కౌంటరు దాఖలు కోసం ఈనెల 10వ తేదీకి వాయిదా పడింది.

బ్రాయిలర్ ధరలు (కిలో ₹కి రూ.లలో)

వెన్‌కాబ్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర -109 రిటైల్ ధర 134 చికెన్ విత్ స్కిన్ - 197, చికెన్ స్కిన్‌లెస్ - 224.
అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ & ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర - 130, 139, 150 చికెన్ విత్ స్కిన్ - 250 చికెన్ స్కిన్‌లెస్ - 260.

నెక్ సూచించిన కోడిగ్రుడ్ల ధర

ఈరోజు నెక్ విజయవాడ జోన్ సూచించే ప్లాస్టిక్ ట్రే ఫారం- గేటు గుడ్డు ధర 100 గుడ్లకు రూ. 585 (వాణిజ్యం & పరిశ్రమల సమాచారం కోసం) ★ నెక్ విజయవాడ. ఈరోజు ఫారం కోడి ధర కిలో రూ.96/-.

ప్రకటన నా క్లయింటు, శ్రీ దాసరి (లేటు) కృష్ణమూర్తి గారి కుమారుడు శ్రీ దాసరి చిరంజీవిరావు, నివాసం: డోరు నెం. 29-9-38/1ర, గోవిందరాజులు నాయుడు వీధి, సూర్యారావుపేట, విజయవాడ-2 వాస్తవ్యుల నుండి సంజాయిషీ పొంది యావన్మందికి తెలియచేయునది ఏమనగా.. నా క్లయింటు, వారి తండ్రిగారైన శ్రీ దాసరి కృష్ణమూర్తి, తండ్రి చిన్నంనాయుడు గారు ది. 21-11-2002న నెం. 483/2022రుగా సబ్ రిజిస్ట్రీ, విజయవాడగా వ్రాసి రిజిస్ట్రీ చేయబడిన వీలునామా మరియు సదరు వీలునామాలోని అంశములు మార్పులు చేయుచూ వ్రాయబడిన అన్‌రిజిస్టర్డ్ వీలునామా తేది. 05-08-2010గా గల ఒరిజినల్ దస్తావేజులు ఫొటోస్టాట్ తీయించుట కొరకు ది. 29-10-2025, ఉదయం గం. 11.30 నిఃలకు పంచాయతీ ఆఫీసు, గుణదల, విజయవాడ వద్ద గల ఫొటోస్టాట్ సెంటర్‌కు వెళ్ళగా, సదరు ఒరిజినల్ దస్తావేజులు పోయినట్లుగా గమనించి, ఆ చుట్టు ప్రక్కల విచారించినప్పటికినీ మరియు ఎంత వెదికిననూ సదరు ఒరిజినల్ దస్తావేజులు ఆచూకీ లభించియుండలేదు. కావున, ఎవరికైననూ సదరు దస్తావేజులు దొరికిన యెడల పై తెలిపిన అడ్రసుకు గాని, ఈ దిగువ తెలిపిన అడ్రసునకు గాని స్వయంగా గానీ, పోస్టు ద్వారా గాని అందచేయ మనవి. పై తెలిపిన దస్తావేజులలో ఉదహరించిన ఆస్తిపై ఎటువంటి క్రయ, విక్రయాదులు చేసిన యెడల, నా క్లయింటు తీసుకొనను చట్టపరమైన చర్యలకు ఆబ్డివారు పూర్తి బాధ్యులగుదురని యిందుమూలంగా తెలియచేయడమైనది.

K.VENKATARAMULU, S.VIJAYA LAKSHMI
Advocates, Door No.11-267/10, Beeruvala Street, Polakampadu Village, Tadepalli Mandal, Guntur District - 522 501. Cell No. 63025 04564.
విజయవాడ, తేది: 05-11-2025

'పరామర్శ పేరుతో జగన్ దండయాత్ర'

పటమట, న్యూస్‌టుడే: కృష్ణా జిల్లాలో రైతుల పరామర్శకని వెళ్లి పూలవర్షం కురిపించుకున్న నాయకుడు జగన్‌మోహన్‌రెడ్డి అని మాజీ ఎమ్మెల్సీ, తెదేపా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బుద్ధా వెంకన్న విమర్శించారు. రైతులు ఓట్లు వేయలేదనే అక్కసుతో పరామర్శ పేరుతో దండయాత్రలా వెళ్లారని మండిపడ్డారు. బుధవారం గురునానక్ కాలనీలోని ఎన్టీఆర్ భవన్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ సీఎం చంద్రబాబుకు వార్నింగ్ ఇచ్చే స్థాయి జగన్‌కు లేదన్నారు. జగన్‌ది మైనింగ్, ఫ్యాక్షన్ కుటుంబమైతే.. చంద్రబాబుది రైతు కుటుంబమని పేర్కొన్నారు. జగన్ తన పాలనలో మూడేళ్లు ఫసల్ బీమా యోజనకు రాష్ట్ర ప్రభుత్వం ఇవ్వాల్సిన సొమ్ము చెల్లించలేదన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత 92 శాతం మంది రైతులకు బీమా అందేలా చర్యలు తీసుకున్నారన్నారు. 5 లక్షల ఎకరాల్లో పంట నష్టం జరిగితే.. 15 లక్షల ఎకరాల్లో జరిగిందని చెప్పడం జగన్ అబద్ధాలకు పరాకాష్ట అని బుద్ధా మండిపడ్డారు. రైతులను పరామర్శించడానికి వెళ్తే పెయిడ్ ఆర్టిస్టులతో ర్యాలీ చేయడం ఎందుకని ప్రశ్నించారు. తుపానుకు వారం ముందు బెంగళూరు వెళ్లి.. తగ్గిన వారానికి రాష్ట్రానికి వచ్చిన జగన్‌కు రైతుల గురించి మాట్లాడే నైతిక హక్కు లేదన్నారు.

మాట్లాడుతున్న బుద్ధా వెంకన్న

EENADU Classifieds

BUSINESS SERVICES

బంగారం కొనబడును. బ్యాంకులలో, ఇతర ప్రైవేట్ సంస్థలలో తాకట్టులో ఉన్న మీబంగారం విడిపించి అధికధరకు కొనబడును (స్పాట్ క్యాష్). ✆ 87907 41166

బంగారం కొనబడును. బ్యాంకులలో ప్రైవేట్ సంస్థలలో తాకట్టులో ఉన్న మీబంగారం విడిపించి ఈ రోజు మార్కెట్ ధరకు కొనబడును. స్పాట్ క్యాష్ ✆ 81422 92071

PEOPLE CARE

OLD AGE HOME

శ్రీనివాస గ్రూప్, VJA, వృద్ధులకు, పేషెంట్లసేవకు, ఇంటి/ వంట, బేబికేర్‌కు వర్కర్లను భారతదేశం అంతటా పంపగలము. ✆ 95537 86677/96404 96677

REAL ESTATE

HOUSE FOR SALE

విజయవాడ బస్టాండ్ దగ్గరలో, కృష్ణలంక గుంటూరివారి వీధిలో 122 చ||గ||లలో West Facing డాబా ఇల్లు అమ్మబడును. Contact Cell: 94920 55067.

LAND FOR SALE

1100 Sq.Yds VUDA Plot 50% for Joint Development & 50% for Sale in Guntupalli Vijayawada. Ph: 70757 49377

450 ఎకరాల్లో ★ అవకాడో ★ ఫామ్‌ల్యాండ్‌లో 11 సెంట్లు ★ 6 లక్షలకే ★ 5వ సంవత్సరం నుండి సంవత్సరానికి 2 లక్షలు ఆదాయం పొందండి ✆ 9133574455

JOBS

Wanted Teachers to Teach Hindi For Classes 1-5 ICSE Syllabus Contact Seventh Day Adventist High School, MG Road, Vijayawada. ✆ 73967 51116, 94408 42246.

ప్రముఖ దినపత్రిక నందు పనిచేయుటకు యువతీ, యువకులు కావలెను. అర్హత: 10 పాస్, వయస్సు: 19 నుండి 30 సం||లోపు, జీతము మరియు టీఏ, డీఏ సదుపాయం కలదు. సంప్రదించవలసిన నెం: 91543 32118.

మీకు లైఫ్ ఇన్సూరెన్స్ రంగంలో ఆసక్తి ఉందా? ఇన్సూరెన్స్ అమ్మకాలు మీరు స్వయంగా చేయకుండానే స్థిరమైన ఆదాయం పొందవచ్చు. ✆ 90305 12580, 95731 42460

రిటైర్డ్, VRS, గృహిణులకు పెట్టుబడి లేని గొప్ప వ్యాపారావకాశం. P/F టైం. జీతం + Inc +PF కలదు. ప్రముఖ MNC కంపెనీలో ✆ 94905 03345.

విజన్ ఆటో మొబైల్స్ అపె ఆటో షోరూము NTR జిల్లా, విజయవాడ, నందిగామ, నూజివీడు నందు పనిచేయుటకు 3 వీలర్ మార్కెట్ నందు కనీసము 5సం|| అనుభవము ఉన్న ★ 1. సేల్స్ మేనేజరు- 5 ★ 2. సేల్స్ ఎగ్జిక్యూటివ్స్ - 18 ★ 3.సేల్స్ టీం లీడర్స్ -10 ★ 4. అకౌంటెంట్లు -5 టాలి అకౌంటింగ్ ప్యాకేజీలో అనుభవము, అకౌంటింగ్ రంగములో 4సం||ల అనుభవము ఉన్న అకౌంటెంట్‌లు కావలెను.★ 5.కంప్యూటర్ ఆపరేటర్లు-5 (పైన తెలిపిన పోస్టులకు అభ్యర్థి అనుభవమును బట్టి జీతము నిర్ణయించబడును) సం/- మొబైల్/ వాట్సప్: నెం.77999 09050,77999 10114 ఇమెయిల్: visionauto.jobs@gmail.com

ఆటోడ్రైవరు (కారు కూడా నడిపే వారికి ప్రాధాన్యత), గోడౌన్ వర్కర్స్ ఆఫీస్ బాయ్స్ (35 సం||లలోపు) విజయవాడలో పని చేయవలెను. సంప్రదించండి: 93900 83900

Excelలో అనుభవం గల కాల్స్ కోఆర్డినేషన్ & ఆపరేషన్ మేనేజర్ & స్టాక్ కోఆర్డినేటర్ కావలెను.
శ్రీ బాలాజీ టెక్నాలజీస్ విజయవాడ ✆ 99084 59426 70753 98213

TOURS AND TRAVELS

కేరళ దివ్యదేశయాత్ర. హరే కృష్ణ గోకుల క్షేత్రం కొలనుకొండ ఆధ్వర్యములో 13 దివ్యదేశ ఆలయాలతో పాటు 35 టెంపుల్స్ చూపిస్తాం. ★ హరేకృష్ణ గోకుల క్షేత్రం. ★ విజయవాడ To గుంటూరు హైవే. విరాళం 28 వేలు+ రైలు చార్జీలు అదనం. ✆ 73373 62262, 92463 65129

BOOK YOUR COLOUR CLASSIFIED ₹1200/- (5 Lines) PH: 98496 97616 ప్రకటనలపై జి.ఎస్.టి. 5% అదనం

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్పు. ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

(c) eenadu

తిరువూరు

• తిరువూరు • మైలవరం

ఆలయాల్లో కార్తిక శోభ

నెమలి, ఊటుకూరు, పెనుగొలను, మేడూరు(గంపలగూడెం), న్యూస్‌టుడే: మండలంలోని నెమలి వేణుగోపాలస్వామి గుడిలో బుధవారం రుక్మిణి, సత్యభామా సమేత వేణుగోపాలస్వామి మాసకల్యాణం అర్చకులు గోపాలాచార్యుల ఆధ్వర్యంలో రుత్విక బృందం శాస్త్రోక్తంగా నిర్వహించారు. పలువురు దంపతులు పీటలపై ఆశీనులైన కన్యాదాన క్రతువులో పాల్గొన్నారు. ఊటుకూరు కోదండ రామాలయంలో రమా సహిత సత్యనారాయణస్వామి సామూహిక వ్రతం అర్చకులు రామకృష్ణాచార్యుల ఆధ్వర్యంలో నిర్వహించగా పలువురు దంపతులు పాల్గొన్నారు. మెట్టగుట్ట శేషాచల శ్రీనివాస గుడిలో సాయంత్రం అభివృద్ధి కమిటీ సభ్యులు, అర్చకుల ఆధ్వర్యంలో గిరిప్రదక్షిణ, జ్వాలా తోరణం వెలిగించారు. గంపలగూడెం రామాలయం నుంచి మేడూరు వీరాంజనేయస్వామి గుడి వరకు శ్రీరామ సేవకులు ఆధ్వర్యంలో పౌర్ణమి సందర్భంగా పాదయాత్ర చేశారు.

ఆలకిస్తాం.. సమస్యలు అధిగమిస్తాం

మైలవరం, న్యూస్‌టుడే

ప్రజలకు అత్యవసర విభాగంగా ఉన్న విద్యుత్తుశాఖ ద్వారా కలుగుతున్న సమస్యలు, ఇబ్బందులను ఆలకించి, సత్వరమే అధిగమించేలా చర్యలు తీసుకుంటున్నామని విద్యుత్తుశాఖ మైలవరం సబ్ డివిజన్ డీఈఈ ఐ.సుధాకర్ పేర్కొన్నారు. బుధవారం 'ఈనాడు' ఆధ్వర్యంలో నిర్వహించిన డయల్ యువర్ డీఈఈ కార్యక్రమానికి మైలవరం, జి.కొండూరు మండలాల నుంచి పలువురు ఫోన్ చేసి తమ సమస్యలను తెలుపగా.. సత్వరమే స్పందించేలా మండలస్థాయి ఏఈలకు సూచనలిచ్చారు.

ఈనాడు మీతోడు

డయల్ యువర్ డీఈఈలో ప్రజల సమస్యలు నమోదు చేసుకుంటున్న డీఈఈ సుధాకర్

సమస్య: మా గ్రామంలోని రజకసంఘం కమ్యూనిటీ హాలు వద్ద ట్రాన్స్‌ఫార్మర్ ఇబ్బందికరంగా ఉంది. గతంలో ఫిర్యాదు చేసినా చర్యలు లేవు
- వెంకట్రావు, వెలగలేరు, జి.కొండూరు

డీఈఈ: జి.కొండూరు ఏఈతో పాటు, సిబ్బందిని అడిగి తెలుసుకున్నాం. తగినంత ఎత్తులోనే నియంత్రిక ఉంది. కంచె ఏర్పాటుకు చర్యలు చేపడతాం.

? ఇంటిపై సోలార్ ఏర్పాటు చేయాలనుకుంటున్నాం. ఏర్పాటుకు ఏం చేయాలి. **- ఎస్.సత్యనారాయణ, మైలవరం**

✔ పీఎం సూర్యఘర్ పథకం కింద ఆసక్తి ఉన్న ప్రతి ఒక్కరికీ సోలార్ యూనిట్ ఏర్పాటు చేయిస్తాం. ప్రభుత్వ రాయితీతో పాటు, వినియోగదారులు చెల్లించాల్సిన మొత్తాన్ని కూడా బ్యాంకు రుణంగా ఇస్తున్నారు. లబ్ధిదారులు వాటాగా చెల్లించక్కర్లేదు. ఒక కిలోవాట్‌కు నెలకు 120 యూనిట్ల విద్యుత్తు ఉత్పత్తవుతుంది. మిగులు విద్యుత్తుకు, తిరిగి మూడు నెలలకోసారి చెల్లిస్తాం. దాదాపు 100 సంస్థలకు పైగా యూనిట్లను ఏర్పాటు చేస్తున్నారు. వారితో మీరే బేరమాడుకోవచ్చు.

? సర్వీస్ కేబుళ్ల ఇబ్బందితో వ్యవసాయ మోటార్లకు విద్యుత్తు సరఫరా జరగడం లేదు. పది మంది వరకు రైతులు ఇబ్బంది పడుతున్నాం. **-వాసుదేవరావు, గడ్డమణుగు**

✔ పరిశీలించి, కొత్త సర్వీస్ కేబుల్‌ను ఏర్పాటు చేయిస్తాం.

? 5 నెలల కిందట వ్యవసాయ సర్వీస్ నిమిత్తం దరఖాస్తు చేసి..డీడీ చెల్లించాం. ఇంకా సర్వీస్ ఇవ్వలేదు. **-పి.తేరేజమ్మ, కొత్త మంగాపురం, మైలవరం**

✔ దరఖాస్తులను ప్రాధాన్య క్రమంలో వ్యవసాయ సర్వీసులను మంజూరు చేస్తాం. ప్రస్తుతం మైలవరం మండలంలో మే నెల వరకు, జి.కొండూరులో మార్చి వరకు వచ్చిన దరఖాస్తులకు పరిష్కారం జరిగింది. మిగతా వాటికి త్వరలో సర్వీస్ ఇస్తాం.

? మైలవరం దేవునిచెరువులోని 7వ లైనులో లోవోల్టేజీ సమస్యతో ఇబ్బందులు పడుతున్నాం. **- అక్బర్, మైలవరం**

✔ పరిష్కారానికి వెంటనే చర్యలు తీసుకుంటాం.

? మా గ్రామంలో పగలే వీధిదీపాలు వెలుగుతున్నాయి. కొన్ని చోట్ల చెట్లు తీగలపై పడుతుండడంతో, సరఫరాకు అవాంతరం ఏర్పడుతోంది. **- జీడీ నరసింహారావు, మునగపాడు, జి.కొండూరు**

✔ పరిశీలించి సమస్య పరిష్కరిస్తాం.

? ఏ స్తంభానికి చూసినా తీగలు గుట్టలుగా కనిపిస్తున్నాయి. వాటి ద్వారా సరఫరా జరిగితే ప్రాణాపాయం కలుగుతుంది. **-శ్రీనివాస కుమార్, మైలవరం**

✔ విద్యుత్తు స్తంభాలకు కేబుళ్ల ఏర్పాటుకు అనుమతులు లేవు. చర్యలు తీసుకుంటాం.

మేమున్నాం.. మీకు తోడుగా..

10 AM to 1 PM
కొండపల్లి: 8008574656, జి.కొండూరు 9063144762

స్పందనకు వందనం

ధాన్యం కొనుగోలు కేంద్రాల సిబ్బందికి శిక్షణ

తప్పిన ప్రమాదం

భక్తులపై పడిన జ్వాలా తోరణం నిప్పురవ్వలు

బీరువా వితరణ

మైలవరం, న్యూస్‌టుడే: స్థానిక బాలికోన్నత పాఠశాల ప్లస్‌లో ఉపయోగార్థం జీఎస్ఆర్ వెంచర్స్ నిర్వాహకులు బీరువాను, ప్రధానోపాధ్యాయుడు వై.రాజశేఖర్ ద్వారా పాఠశాలకు బుధవారం వితరణ చేశారు. ఈ సందర్భంగా దాతను పాఠశాల సిబ్బంది అభినందించారు.

చెరకు పంటతో లాభాలు

రైతులతో మాట్లాడుతున్న కంపెనీ అధికారులు

కొండపల్లి, న్యూస్‌టుడే: మెట్ట, మాగాణి భూములకు అనుకూలంగా చెరకు వంగడాలు ఉన్నాయని వాటిని పండించి రైతులు లబ్ధి పొందాలని కేసీపీ షుగర్ కంపెనీ అధికారులు పేర్కొన్నారు. చెరకు వ్యవసాయ విధానం, లాభాలపై అవగాహన కార్యక్రమాన్ని ఈలప్రోలులో బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా కంపెనీ డీజీఎం వెంకటేశ్వరరావు మాట్లాడుతూ..చెరకు సాగు చేసిన రైతుకు టన్నుకు రూ.3690 కంపెనీ చెల్లిస్తుందన్నారు. ముందుగా రైతులను ప్రోత్సహించడానికి ఎకరాకు 10 వేల మొక్కలు అప్పుగా ఇస్తామన్నారు. లంక భూముల నుంచి రవాణా నిమిత్తం కంపెనీ ఆర్థిక సాయం అందిస్తుందని చెప్పారు. ఎకరా పంటకు స్వల్ప వడ్డీతో రైతుకు రూ.20వేలు అందిస్తున్నామని పేర్కొన్నారు. ఈ అవకాశాలను రైతులు సద్వినియోగం చేసుకుని చెరకు పంట సాగు చేయాలని కోరారు. ఇందుకు గ్రామ రైతులు కొందరు ముందుకు రావడంతో 150 ఎకరాల్లో చెరకు పంట సాగు చేస్తామని అంగీకరించారు. కార్యక్రమంలో సర్పంచి రంగయ్య, వెంకటరావు, భాస్కరరావు, మాజీ సర్పంచి లక్ష్మణరావు, రామకృష్ణ, రైతులు పాల్గొన్నారు.

హామీలు నెరవేర్చాలని వినతి

ఇబ్రహీంపట్నం, న్యూస్‌టుడే: ఎన్టీటీపీఎస్ కాలుష్యం వల్ల సంస్థ పరిసర ప్రాంత ప్రజలు అనేక ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని, సంస్థ గతంలో చేసిన హామీలను వెంటనే నెరవేర్చాలని జనసేన నాయకులు అక్కల రామ్మోహనరావు తదితరులు జెన్‌కో ఎండీ నాగలక్ష్మికి విన్నవించారు. బుధవారం సంస్థ పరిశీలనకు వచ్చిన ఆమెకు వినతి పత్రం అందజేశారు. సంస్థలోని కొన్ని యూనిట్లకు ఈఎస్‌పీలు మరమ్మతులు వచ్చాయని అందువల్ల ఏడాదిగా బూడిద వాతావరణంలో కలిసి ఈ ప్రాంత ప్రజలు తీవ్ర ఆరోగ్య సమస్యలకు గురయ్యారని తెలిపారు. వాటికి యుద్ధప్రాతిపదికన మరమ్మతులు నిర్వహించాలని కోరారు. సూపర్‌స్పెషాలిటీ ఆసుపత్రి నిర్మించి ప్రజలకు ఉచిత వైద్యం అందిస్తామని గతంలో ఉన్నతాధికారులు చేసిన ప్రకటన ఆచరణలోకి రాలేదన్నారు. తుమ్మలపాలెంలో వంతెన నిర్మాణం చేయాల్సి ఉన్నా దానిని పట్టించుకోవడం లేదని వాపోయారు. తక్షణం వీటిపై చర్యలు తీసుకోవాలని కోరారు.

జెన్‌కో ఎండీ నాగలక్ష్మికి వినతిపత్రం అందజేస్తున్న జనసేన నాయకులు

సమన్వయంతో పనిచేద్దాం

సమావేశంలో పాల్గొన్న తెదేపా నాయకులు, కార్యకర్తలు

తిరువూరు టౌన్, న్యూస్‌టుడే: రానున్న స్థానిక సంస్థల ఎన్నికలను సమర్థవంతంగా ఎదుర్కోవాలని తెదేపా పట్టణ అధ్యక్షుడు ఎం.శ్రీనివాసరావు మండలంలోని నాయకులు, కార్యకర్తలకు సూచించారు. బుధవారం తిరువూరు పట్టణ షాదీఖానలో జరిగిన తెదేపా మండలస్థాయి సర్వసభ్య సమావేశంలో మాట్లాడారు. ప్రతీ బూత్‌స్థాయిలోనూ అందరూ సమన్వయంతో కలసి పనిచేయాలన్నారు. ప్రజల సమస్యలను పరిష్కరించడమే పార్టీ బలమని.. ఎన్నికల్లో నిలిచిన అభ్యర్థుల విజయానికి కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో మండల, పట్టణ పార్టీ సీనియర్ నాయకులు, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

60 మందికి కంటి వైద్య పరీక్షలు

రెడ్డిగూడెం, న్యూస్‌టుడే: అభ్యుదయ యువశక్తి సంఘం ఆధ్వర్యంలో బుధవారం కొత్తరెడ్డిగూడెం గ్రామంలోని కమ్యూనిటీ హాలులో నిర్వహించిన ఉచిత కంటివైద్య శిబిరంలో 60 మందికి పరీక్షలు చేసి ఉచితంగా మందులు పంపిణీ చేసినట్లు ఆ సంఘం అధ్యక్షుడు సిహెచ్.వెంకటేశ్వరరావు తెలిపారు. శిబిరాన్ని మండల పరిషత్తు ఉపాధ్యక్షుడు సిహెచ్.రాబర్టు ప్రారంభించారు. వైద్యనిపుణులు పి.లక్ష్మీకుమారి వైద్యసేవలు అందజేశారు.

లెక్కలేని మొక్కలొచ్చాయి..

రాలిన పత్తి నుంచి మొలిచిన మొక్కలు

విత్తనం నాటింది లేదు.. రైతు సాగు చేసిందీ కాదు. కానీ ఏ చేలో చూసినా నాలుగు అంగుళాల పరిమాణంలో పత్తి మొక్కలు కన్పిస్తున్నాయి. అదెలా సాధ్యమని ఆశ్చర్యపోకండీ.. అంతా మొంథా తుపాను ప్రభావం. నాలుగురోజుల పాటు వదలని ముసురుతో చెట్లకున్న పత్తి పూర్తిగా నానగా, విచ్చుకున్న పత్తికాయల నుంచి కొంత కిందకు రాలింది. వాటి నుంచి, తేమతో మొక్కలొచ్చాయి. మైలవరం ప్రాంతంలో ప్రస్తుతం ఏ పత్తి చేను చూసినా ఇదే పరిస్థితి. ఫలితంగా ఒక్కో ఎకరానికి సుమారు 2 క్వింటాళ్లకు పైగా నష్టపోయామని కర్షకులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. **- న్యూస్‌టుడే, మైలవరం**

ఇనుప డ్రమ్ములు..ప్రమాదాన్ని ఆపునా..

ఎంటీ రోడ్డుకు అడ్డంగా ఇనుప డ్రమ్ములు పెట్టారు అనుకుంటున్నారా. . అడ్డు కాదండీ ఆపద ఆపడానికి..కందులపాడు అడ్డరోడ్డు వెలగలేరు గ్రామాల మధ్యలో ఆర్అండ్‌బీ ప్రధాన రహదారి గుంతలతో అధ్వానంగా మారింది. ఈ మార్గం విజయవాడ-విసన్నపేట రహదారిలో భాగంగా ఉండి నిత్యం భారీ వాహనాలు విజయవాడ వైపు ప్రయాణిస్తుండడంతో భారీ గోతులు ఏర్పడ్డాయి. ఈ క్రమంలో ప్రమాదాల నివారణ అంటూ అధికారులు డ్రమ్ములను అడ్డుగా పెట్టారు. గుంతలకంటే వాటిని ఢీకొట్టే ప్రజలు ప్రమాదాలకు గురవుతున్నారు. **- న్యూస్‌టుడే, జి.కొండూరు**

దారంతా గుంతలే..రోజంతా చింతలే

గొల్లపూడి వద్ద విజయవాడ పశ్చిమ బైపాస్ రహదారి అధ్వానంగా మారింది. ప్రస్తుతం ఎన్‌హెచ్-65 నుంచి విజయవాడ పశ్చిమ బైపాస్ మీదకు వాహనాలను మళ్లిస్తున్నారు. వందలాది వాహనాలు ఆ మార్గంలో వెళ్తున్నాయి. దీంతో రహదారిపై పడిన గోతులు కారణంగా ప్రయాణికులు అవస్థలు పడుతున్నారు. రాత్రుళ్లు ప్రమాదాలు జరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మరమ్మతులు చేయాలని వాహనచోదకులు విజ్ఞప్తి చేస్తున్నారు. **- న్యూస్‌టుడే, గొల్లపూడి**

హమ్మయ్యా.. మరమ్మతులు చేశారు

ఈనాడు కథనానికి స్పందన

మండలంలోని పెనుగొలను బొడ్డురాయి కూడలి వద్ద ఆర్అండ్‌బీ రహదారిపై ఏర్పడిన గుంతకు ఆ శాఖ ఏఈ అచ్చారావు మరమ్మతులు చేయించారు. రహదారి మధ్యలో భారీగా ఏర్పడిన గుంతలతో వాహనదారులు తరుచూ ప్రమాదాలకు గురవుతున్నారు. దీనిపై ఈ నెల 1న ఈనాడులో 'గుంతనైనా..పూడ్చించరూ' శీర్షికతో ప్రచురించిన కథనానికి ఏఈ స్పందించారు. **- న్యూస్‌టుడే, పెనుగొలను(గంపలగూడెం)**

త్రినేత్రధారీ.. నమఃశివాయ

న్యూస్‌టుడే బృందం: కార్తిక పౌర్ణమి సందర్భంగా బుధవారం తిరువూరు, మైలవరం నియోజకవర్గాల్లోని వైష్ణవ, శివాలయాల్లో భక్తులు భారీగా పాల్గొని దీపోత్సవం చేశారు. శివనామస్మరణతో ఆలయాలు మార్మోమోగాయి. అధికారులు సందర్శించి నిర్వాహకులు భక్తులకు కల్పించిన ఏర్పాట్లు తనిఖీ చేశారు.

కొండపర్వలో భక్తుల రద్దీ

కొండపల్లి వీరభద్రస్వామి ఆలయంలో..

పెనుగొలనులో పుష్పాలంకరణలో పార్వతీదేవి

మైలవరం: ప్రత్యేక అలంకరణలో అనంతేశ్వర స్వామి

విద్యుద్దీపకాంతుల్లో వెల్వడం పరమేశ్వర ఆలయం

గొల్లపూడిలోని ఆలయంలో..

జి.కొండూరులో అఖండ జ్యోతి

తిరువూరు వేంకటాచలస్వామి గరుడ సేవ

నెమలి కృష్ణాలయంలో..

గుంటుపల్లి శివాలయంలో..

ఊటుకూరు రామాలయంలో..

తిరువూరు రామలింగేశ్వరస్వామి గుడిలో

నూతన కార్యవర్గం ఎంపిక

రెడ్డిగూడెం, న్యూస్‌టుడే: ఎస్టీయూ మండల శాఖ అధ్యక్షుడిగా బి.అనిల్‌కుమార్ ఎన్నికయ్యారు. మంగళవారం రాత్రి రెడ్డిగూడెం జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల్లో ఆశాఖ నూతన కార్యవర్గ ఎన్నిక కార్యక్రమం నిర్వహించారు. ప్రధాన కార్యదర్శిగా వై.మోహన్‌కృష్ణ, ఆర్థిక కార్యదర్శిగా వై.పిచ్చియ్య, జిల్లా కౌన్సిలర్లుగా పి.ప్రేమ్ కుమార్, డి.వెంకటేశ్వర్లు, ఉపాధ్యక్షుడి గా బి.రవిశంకర్‌ను ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఎన్నికల పరిశీలకులుగా జిల్లా ప్రధాన కార్యదర్శి జి.అనుగ్రహప్రసాద్ వ్యవహరించారు. నాయకులు ఎన్.రామకోటయ్య, ఎల్.అంకరాజులు పాల్గొన్నారు.

శ్రీ చెన్నకేశవ రామాలయం, కొండపల్లి, ఇబ్రహీంపట్నం (మం), ఎన్.టి.ఆర్ జిల్లా

టెండర్ కమ్ బహిరంగ వేలము పాట

దేవస్థానమునకు చెందిన కొండపల్లి గ్రామములో వున్న సర్వ సంపూర్ణ హక్కు భుక్తములు కలిగియున్నటువంటి డోర్.నెం.13/4 లోని 15 గజాలు షాపుకి 3 సంవత్సరములు కాల పరిమితికి అద్దె తీసుకొను హక్కుకు దేవస్థానము ఆవరణలో దేవదాయశాఖ అధికారులు పర్యవేక్షణలో ది. 07.11.2025 శుక్రవారం తేదీన ఉదయం 11.00 గం॥లకు దేవస్థానములో జరుపబడును. ఆసక్తి గల వారు దరావత్తు చెల్లించి టెండర్-కమ్-కౌలు బహిరంగ వేలము పాటలో పాల్గొనవలసినదిగా కోరుచున్నాము.

ఇట్లు: **P.Lakshmi,** కార్యనిర్వహణాధికారిణి

ఆగని మూత్రపిండాల వ్యాధి మరణాలు



భరోతు ధర్మ (పాత చిత్రం)

కృష్ణారావుపాలెం (ఎ.కొండూరు): మండలంలోని కృష్ణారావుపాలెం శివారు దీప్లానగర్ తండాకు చెందిన భరోతు ధర్మ(40) మూత్రపిండాల వ్యాధితో మంగళవారం రాత్రి మృతి చెందారు. కొంత కాలంగా డయాలసిస్ కూడా చేయించుకుంటున్నారని, వ్యాధి తీవ్రతతో మరణించారని కుటుంబ సభ్యులు తెలిపారు. వైద్యం కోసం ఆర్థిక స్తోమతకు మించి ఖర్చు చేసినా తగ్గలేదని వాపోయారు. ధర్మకు భార్య ఇద్దరు పిల్లలు ఉన్నారు. బుధవారం వీఆర్వో రాణి మృతుని కుటుంబానికి మట్టి ఖర్చులకు ప్రభుత్వ సాయంగా రూ.10వేలు అందించారు.

ప్రకటన

నా క్లయింటు అయిన కెనరా బ్యాంక్, ఇబ్రహీంపట్నం బ్రాంచ్, రిప్రజెంటెడ్‌బై బ్యాంక్ మేనేజర్ గారి సంజాయిషీ పొంది యావన్మందికీ తెలియజేయునది ఏమనగా, యన్.టి.ఆర్. జిల్లా, ఇబ్రహీంపట్నం మండలం, త్రిలోచనపురం గ్రామం, డోర్ నెం.7-208 కాపురస్తులు అంగడాల రామకృష్ణ గారి భార్య అయిన అంగడాల సునీత గారు ఈ దిగువ షెడ్యూల్ దాఖలాస్తిని హామీగా వుంచి నా క్లయింటు బ్యాంకును రుణ సదుపాయం కోరియున్నారు. సదరు అంగడాల సునీత గారు ఈ దిగువ షెడ్యూల్ దాఖలా ఆస్తిని యన్.టి.ఆర్. జిల్లా, విజయవాడ అర్బన్, యల్.ఐ.సి కాలనీ, డోర్ నెం. 54-19-26బి కాపురస్తులు నిమ్మగడ్డ వెంకటసుబ్బయ్య గారి దత్తత కుమారుడు 1) నిమ్మగడ్డ సత్యనారాయణ 2) యన్. టి. ఆర్. జిల్లా, విజయవాడ అర్బన్, డోర్ నెం.59-5/1-2 కాపురస్తులు ముసునూరు శివరామకృష్ణ గారి కుమారుడు ముసునూరు రాజీవ్ కృష్ణ. 3) ముసునూరు శివరామకృష్ణ గారి కుమారుడు ముసునూరు తేజ కృష్ణ అను వార్ల నుండి క్రయము పొంది ఇబ్రహీంపట్నం సబ్ రిజిస్ట్రారు ఆఫీసులో రిజిష్టర్ కాబడిన 3926/2025 ద్వారా సంక్రమించిన నాటి నుండి సదరు ఆస్తిని సర్వసంపూర్ణ స్వాధీన హక్కు భుక్తములలో నిర్వివాద ఆస్తిగా అనుభవించుచున్నారని తెలిపియున్నారు. అంతకు పూర్వము ఈ దిగువ షెడ్యూలు దాఖలా ఆస్తి నిమ్మగడ్డ శేషారత్నమ్మ గారు వారి స్వంత సొమ్ముతో ది.07-10-1965వ తేదీన క్రయము పొంది విజయవాడ సబ్ రిజిస్ట్రారులో దస్తావేజు నెం. 3761/1965గా రిజిష్టరు కాబడిన విక్రయ దస్తావేజు రీత్యా సంక్రమించి నిర్వివాద ఆస్తిగా అనుభవించుచూ ది.15-08-1971వ తేదీన ఒక అన్ రిజిస్టర్ వీలునామాను వ్రాయించి ఏవిధమైన మార్పులు చేర్పులు చేయకుండా ది. 27-01-1975వ తేదీన పరమపదించినారు. ది.24-11-1976వ తేదీన నిమ్మగడ్డ వెంకట సుబ్బయ్య గారు నిమ్మగడ్డ సత్యనారాయణ అను వారిని దత్తత స్వీకారపత్రము ద్వారా దత్తత పొందియున్నాడు. సదరు వీలునామా రీత్యా ఈ దిగువ షెడ్యూలు దాఖలా ఆస్తిని నిమ్మగడ్డ వెంకట సుబ్బయ్య గారి దత్తత కుమారుడు నిమ్మగడ్డ సత్యనారాయణ మరియు ముసునూరు శివరామకృష్ణ గార్లకు జాయింటుగా సంక్రమించిన దర్మిలా దత్తత కుమారుడు అయిన నిమ్మగడ్డ సత్యనారాయణ మరియు ముసునూరు [illegible]

పార్టీ బలోపేతానికి కృషి చేయాలి

ఎ.కొండూరు, న్యూస్‌టుడే: మండల కేంద్రంలో బుధవారం భాజపా నాయకుల ఆధ్వర్యంలో మండల ప్రవాస్ యోజన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా భాజపా బూత్‌స్థాయి కమిటీలు, శక్తి కేంద్రాల నియామకాలపై సీనియర్ కార్యకర్తలతో చర్చించారు. [illegible]

సత్తా చాటి.. రాష్ట్ర స్థాయికి ఎంపికై..

జి.కొండూరు, న్యూస్‌టుడే: కవులూరు బోగినేని రాజగోపాలరావు పుష్పావతి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల [illegible] జరిగే రాష్ట్ర స్థాయి ఖోఖో బాలికల విభాగంలో జిల్లా జట్టుకు ప్రాతినిధ్యం వహిస్తుందని ఎస్జీఎఫ్ మండల [illegible]

మద్యం తరలించిన కేసులో జైలు

[illegible]

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు
Cell: 98496 97616

నందిగామ

• నందిగామ • జగ్గయ్యపేట

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM
జగ్గయ్యపేట: 8008 574714, నందిగామ: 8008 574713

? తక్కెళ్లపాడులో రోడ్డుకు ఇరువైపులా చెత్తా, చెదారం పేరుకు పోతుండడంతో ఇబ్బందిగా ఉంది. - రఘు, వాహనదారుడు ✔ వెంటనే పంచాయతీ సిబ్బందితో చెత్త తొలగింపజేస్తాం. -చంద్రశేఖర్, పంచాయతీ కార్యదర్శి

★ పట్టణంలోని యాదవ్‌బజార్‌లో వీధిలైట్లు సరిగా వెలగడంలేదు. రాత్రుళ్లు బయటకు రావడానికి ఇబ్బందులు పడుతున్నామని స్థానికుడు రమేష్ మేమున్నాం మీకు తోడుగాకు తెలిపిన సమస్యపై మున్సిపల్ కమిషనర్ వెంకట కృష్ణారావు స్పందించారు. మున్సిపల్ సిబ్బందితో మరమ్మతులు చేయించారు. - న్యూస్‌టుడే, జగ్గయ్యపేట గ్రామీణం

స్పందనకు వందనం

ఘనంగా గురునానక్ జయంతి

నందిగామ: నందిగామలో గురునానక్ జయంతిని బుధవారం పట్టణంలో తెదేపా ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. గురునానక్ చిత్రపటానికి తెదేపా నాయకులు పూలమాల వేసి నివాళులర్పించారు. మండల తెదేపా అధ్యక్షుడు వీరంకి వీరాస్వామి, పార్టీ నాయకులు గర్మిడి సురేష్, దుగ్గినేని గోపీకృష్ణ, నాగుల్ మీరా, నాగకృష్ణ పాల్గొన్నారు.

గోవిందా.. గోవిందా..

నందిగామ గ్రామీణం: పల్లగిరిపై కల్యాణ వేంకటేశ్వరస్వామి దేవాలయంలో శ్రీవారికి పున్నమి గరుడ వాహనసేవ వైభవంగా నిర్వహించారు. ఉత్సవమూర్తులను గరుడ వాహనంపై దేవాలయం చుట్టూ ఊరేగించారు. ఆలయ ప్రాంగణం గోవిందనామస్మరణతో మార్మోగింది. దేవాలయ కమిటీ ఛైర్మన్ కొత్త హనుమేశ్వరరావు, చల్లా సంగమేశ్వరరావు, బ్రహ్మేశ్వరరావు, అనురాధ తదితరులు పాల్గొన్నారు.

పల్లగిరిపై కల్యాణ వేంకటేశ్వరస్వామి

ఐతవరం రోడ్డు అభివృద్ధికి రూ.50 లక్షలు మంజూరు

నందిగామ గ్రామీణం, న్యూస్‌టుడే: ఐతవరం ఎత్తిపోతల రహదారి అభివృద్ధికి రాజ్యసభ సభ్యుడు ఆర్.కృష్ణయ్య రూ.50 లక్షలు మంజూరు చేశారు. బుధవారం నిధుల మంజూరు పత్రాన్ని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఇన్‌ఛార్జి యనగాల నూకానమ్మ.. మాజీ మంత్రి వసంత నాగేశ్వరరావుకు అందజేశారు. ఆమెను మాజీ మంత్రి వసంత, ఆయన కుమార్తె డాక్టర్ యూన్నీలక్ష్మీనాయుడులు సత్కరించారు. ఎంపీ కృష్ణయ్యకు కృతజ్ఞతలు తెలిపారు. తెదేపా మండల అధ్యక్షుడు వీరంకి వీరాస్వామి, సొసైటీ అధ్యక్షుడు మద్దుకూరు రామారావు, మద్దాలి అనిల్ పాల్గొన్నారు.

నూకానమ్మను సన్మానిస్తున్న మాజీ మంత్రి నాగేశ్వరరావు, యూన్నీలక్ష్మీనాయుడు, వీరాస్వామి

నందిగామ: ఐతవరంలో సిమెంట్ రోడ్డు నిర్మాణానికి రాజ్యసభ సభ్యుడు ఆర్.కృష్ణయ్య తన కోటా నుంచి రూ.44 లక్షలు మంజూరు చేయడంపై ప్రభుత్వ విప్ తంగిరాల సౌమ్య కృతజ్ఞతలు తెలిపారు. మాజీ హోం మంత్రి వసంత నాగేశ్వరరావు విజ్ఞప్తి మేరకు తన సిఫార్సు మేరకు గ్రామంలోని మీసం నాగమణి ఇంటి వద్ద నుంచి ఐతవరం పంపింగ్ స్కీమ్ వరకు సిమెంట్ రోడ్డు నిర్మాణానికి నిధులు కేటాయించారని చెప్పారు.

తాగునీటి భాగ్యం!

●● రూ.106 కోట్లతో టెండర్లు
●● నందిగామ పట్టణవాసులకు శాశ్వత పథకం

నందిగామ, న్యూస్‌టుడే

నందిగామ పురపాలక ప్రజలకు తాగునీటి కష్టాలు శాశ్వతంగా తొలగనున్నాయి. కూటమి ప్రభుత్వం ఈ సమస్య పరిష్కారానికి ప్రత్యేక చర్యలు చేపట్టింది. 2050 నాటికి పెరిగే జనాభాను దృష్టిలో ఉంచుకుని శాశ్వత మంచినీటి పథకం ఏర్పాటుకు చర్యలు తీసుకుంది. గత వైకాపా ప్రభుత్వ నిర్లక్ష్యంతో నిలిచిపోయిన ఈ పథకానికి ఇప్పుడు మళ్లీ టెండర్లు పిలిచి పట్టాలెక్కిస్తోంది. ఈ పనులు పూర్తయితే పట్టణ వాసులకు తాగునీటి సమస్యే ఉత్పన్నం కాదని అధికార వర్గాలు పేర్కొంటున్నాయి.

కుళాయి వద్ద నీళ్లు పట్టుకుంటూ..

2019లో శంకుస్థాపన : గత తెదేపా ప్రభుత్వంలో చందర్లపాడు మండలం గుడిమెట్ల వద్ద నుంచి నందిగామకు కృష్ణా నది నీరు తీసుకొచ్చేందుకు శాశ్వత మంచినీటి పథకాన్ని మంజూరు చేశారు. దీనికి రూ.86 కోట్లు మంజూరు చేయగా.. 2019 ఫిబ్రవరిలో శంకుస్థాపన చేశారు. అనంతరం వైకాపా ప్రభుత్వం వచ్చి టెండర్లు రద్దు చేసి మళ్లీ పిలిచి రెండోసారి శంకుస్థాపన చేసింది. తర్వాత ఒక వార్డులో పైపులైన్ వేశారు. బిల్లులు ఇవ్వకపోవడంతో గుత్తేదారుడు ముఖం చాటేశాడు.

పెరిగిన అంచనా వ్యయం : కూటమి ప్రభుత్వం రాగానే ఎంపీ కేశినేని శివనాథ్, ప్రభుత్వ విప్ తంగిరాల సౌమ్య కృషితో ఈ పథకానికి మళ్లీ అంచనాలు తయారు చేశారు. గతంలో రూ.86 కోట్లు కేటాయించగా ఏడేళ్లలో అంచనాలు పెరగడంతో రూ.106 కోట్లకు చేరింది. ఈ నిధులను ఆసియా మౌలిక వనరుల అభివృద్ధి బ్యాంకు సమకూర్చనుంది. ప్రభుత్వం అంతర్జాతీయ స్థాయిలో ఓపెన్ కాంపిటేటివ్ టెండర్లు పిలవగా నాలుగు గుత్తేదారు సంస్థలు టెండర్లు దాఖలు చేశాయి. వీటిని పరిశీలించి ప్రభుత్వానికి పంపించారు. ఇంకా ఖరారు కావాల్సి ఉంది.

పూర్తయితే 24 గంటలూ సరఫరా

శాశ్వత మంచినీటి పథకం పూర్తయితే 24 గంటలూ తాగునీరు సరఫరా అవుతుంది. రోజూ ఒక్కో వ్యక్తికి 135 లీటర్ల నీటిని సరఫరా చేస్తాం. దీనివల్ల పట్టణవాసులకు తాగునీరు సమస్య ఉండదు. టెండర్ల పరిశీలన అనంతరం పనులు చేపడతాం. - ఫణిశ్రీనివాసరావు, ఏఈ

మునేరు చెంతనే ఉన్నా.. తీరని దాహార్తి

మునేరు చెంతనే ఉన్నా పట్టణ వాసులు తాగునీటికి ఇబ్బందిపడుతున్నారు. ప్రస్తుతం మునేరు ఆధారంగా నందిగామ, కీసర వద్ద నుంచి నీటిని సరఫరా చేస్తున్నారు. కాట్రేనిపాడు నుంచి కృష్ణా నది నీరు వస్తుంది. కృష్ణా నీరు రెండు మండలాలకు సరఫరా అవుతుండడం వల్ల నందిగామకు చాలా తక్కువగా కేటాయించారు. ఈ పరిస్థితుల్లో పట్టణంలో మూడు, నాలుగు రోజులకోసారి తాగునీటిని సరఫరా చేస్తున్నారు. వేసవిలో తాగునీటి ఎద్దడి తీవ్రంగా ఉంటుంది. శాశ్వత పథకం పూర్తయితే 10 ఎంఎల్‌డీ తాగునీరు సరఫరా అవుతుంది. ప్రస్తుతం 3 ఎంఎల్‌డీ నీరు మాత్రమే వస్తోంది.

డీఎల్‌పీవో విచారణ

పెనుగంచిప్రోలు: స్థానిక పంచాయతీ కార్యాలయంలో బుధవారం డీఎల్‌పీవో రాఘవన్ విచారణ చేశారు. స్థానిక శ్రీ తిరుపతమ్మ అమ్మవారి ఆలయాన్ని సందర్శించారు. అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. పంచాయతీలో నిధులు దుర్వినియోగం జరిగిందని గ్రామానికి చెందిన లగడపాటి ప్రవీణ్‌కుమార్ అధికారులకు ఫిర్యాదు చేయగా. దీనిపై ప్రత్యేకంగా విచారణ చేశారు. పంచాయతీ ఈవో శ్యాంకుమార్, సర్పంచి పద్మకుమారి, ఫిర్యాదుదారుడు వద్ద నుంచి వివరాలు అడిగి తెలుసుకున్నారు.

రెండు ప్రాంతాల్లో దాహం కేకలు

నందిగామ, న్యూస్‌టుడే: పురపాలిక పరిధిలోని అనాసాగరం, హనుమంతుపాలెం ప్రాంతాలకు గత 15 రోజులుగా తాగునీరు సరఫరా నిలిచిపోయింది. దీంతో ఆయా గ్రామస్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. నందిగామలో రామన్నపేట రోడ్డులో డ్రెయిన్ నిర్మాణ పనులు చేస్తుండగా పైపులైన్ పగిలిపోయింది. అలాగే అనాసాగరం వద్ద పైపులైన్ లీకులు ఏర్పడ్డాయి. మునేరుకు వరదలు రావడంతో నందిగామ వద్ద మునేరు మంచినీటి పథకం బోర్లు నుంచి సరఫరా నిలిచిపోయింది. దీంతో ఈ రెండు గ్రామాలకు నందిగామలో ప్రధాన రక్షిత మంచినీటి పథకం నుంచి సరఫరా చేయాల్సి వస్తోంది. పైపులైన్ పగిలిపోవడం వల్ల ప్రధాన పథకం నుంచి తాగునీరు రావట్లేదు. దీనివల్ల తాగునీటికి తీవ్ర ఇబ్బందులు పడుతున్నట్లు మాజీ కౌన్సిలర్ దాశరి శ్రీనివాసరావు తెలిపారు. వెంటనే సరఫరా పునరుద్ధరించాలని కోరారు. ఆయా గ్రామాల ప్రజలు నందిగామ వచ్చి క్యాన్లతో నీటిని తీసుకెళుతున్నారు. ఈ సమస్యపై మున్సిపల్ ఏఈ ఫణిశ్రీనివాసరావును సంప్రదించగా పైపులైన్లకు మరమ్మతులు నిర్వహిస్తున్నామన్నారు. గురువారం సాయంత్రానికి సరఫరా పునరుద్ధరిస్తామన్నారు.

అనాసాగరం వద్ద పైపులైన్‌కు మరమ్మతు పనులు

జుజ్జూరులో జ్వాలాతోరణ ఉత్సవం..

ముక్త్యాల తీరంలో దీపాలు వెలిగిస్తున్న భక్తులు

అంబారుపేటలో సత్యమ్మతల్లి

నందిగామ వీరభద్రేశ్వరస్వామి దేవాలయంలో జ్యోతిర్లింగార్చన

మార్మోగిన శివనామస్మరణ

కార్తిక పౌర్ణమిని పురస్కరించుకుని బుధవారం నందిగామ, జగ్గయ్యపేట నియోజకవర్గాల్లోని శివాలయాలు భక్తులతో పోటెత్తాయి. తెల్లవారుజాము నుంచే భక్తులు పుణ్యస్నానాలు చేసి స్వామిని దర్శించుకున్నారు. మహిళలు దీపాలు వెలిగించారు. నందిగామలో పంచలింగ క్షేత్రంలో రామలింగేశ్వరస్వామికి మహాన్యాసపూర్వక రుద్రాభిషేకం చేశారు. దాములూరు శివారు కూడలి శివాలయం శివనామ స్మరణతో మార్మోగింది. వైరా, కట్టలేరులో భక్తులు పుణ్య స్నానాలు చేసి స్వామివారిని దర్శించుకున్నారు. చందర్లపాడు గీతా మందిరంలో సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతం, దీపోత్సవం నిర్వహించి అన్నదానం చేశారు. రాత్రి పలుచోట్ల జ్వాలా తోరణం వేడుక వైభవంగా నిర్వహించారు. - న్యూస్‌టుడే బృందం

శ్రీగురుధామ్ ధర్మక్షేత్రంలో జ్వాలాతోరణం కింద పల్లకీ సేవ

పల్లగిరిపై వాయులింగాన్ని దర్శించుకున్న భక్తులు

చంద్రమౌళీశ్వరాలయంలో..

పెనుగంచిప్రోలు: నదీ హారతి పూజల్లో ఛైర్మన్ శ్రీనివాసరావు, ఈవో కిషోర్‌కుమార్

భక్త జనసందోహం..

గోళ్లమూడి శివాలయంలో..

సరైన సమయంలో సస్యరక్షణ చర్యలు

రైతులకు సూచనలు ఇస్తున్న శాస్త్రవేత్తలు

అల్లూరు(వీరులపాడు): పత్తి పంటను ఆశిస్తున్న తెగుళ్ల నివారణకు సరైన సమయంలో సస్యరక్షణ చర్యలు చేపట్టాలని గరికపాడు కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్త డాక్టర్ రాజశేఖర్ రైతులకు సూచించారు. మండల పరిధిలోని అల్లూరులో శాస్త్రవేత్తలు, వ్యవసాయ అధికారులు బుధవారం పత్తి పంటను పరిశీలించారు. పత్తి పంటను ఆశిస్తున్న కాయ, ఆకుపచ్చ తెగుళ్లు, గులాబీ పురుగు ఉద్ధృతి నివారించడానికి తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్తలు, నందిగామ ఏడీఏ జె శ్రీనివాస్, మండల వ్యవసాయ అధికారి జోగేంద్రప్రసాద్, రైతులు పాల్గొన్నారు.

వైకాపా సంతకాల సేకరణ

వీరులపాడు: ప్రభుత్వ వైద్య కళాశాలల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా వైకాపా నాయకులు బుధవారం మండల పరిధిలో సంతకాల సేకరణ చేపట్టారు. అల్లూరు, పెద్దాపురం, జయంతి గ్రామాల్లో పర్యటించి ప్రజల నుంచి సంతకాలు సేకరించారు. మాజీ ఎమ్మెల్యే మొండితోక జగన్మోహనరావు, నాయకులు పాల్గొన్నారు.

పంటంతా పోయింది.. కంటతడే మిగిలింది

కంచికచర్ల, వీరులపాడు, న్యూస్‌టుడే

మొంథా తుపాను.. కంచికచర్ల, వీరులపాడు మండలాల్లో రైతులకు తీవ్ర నష్టం మిగిల్చింది. ఆయా ప్రాంతాల్లో కర్షకులు అత్యధికంగా పత్తి, మొక్కజొన్న సాగు చేస్తారు. సీజన్ ప్రారంభం నుంచి భారీ వర్షాలతో రైతులు అవస్థలు పడుతూనే ఉన్నారు. ఇటీవల తుపాను కారణంగా కురిసిన వర్షాలు కోలుకోలేని దెబ్బ తీశాయి. కోత కొచ్చిన మొక్కజొన్నకు చేలల్లోనే మొలకలు వచ్చే పరిస్థితి నెలకొంది. తీత దశలో ఉన్న పత్తి రాలిపోతోంది. పక్వ దశలో ఉన్న కాయలు అధిక వర్షాలకు పగలకపోవడంతో రైతులు అయోమయంలో పడ్డారు. కాయలను కూలీలతో కోయించి రహదారిపై కుప్పలుగా పోసి ఒలిపిస్తున్నారు. ఇలా చేయడం వల్ల కిలో పత్తికి రూ.30లకు పైగా రైతులపై అదనపు భారం పడుతోంది.

పత్తి కాయలను ఒలుస్తున్న రైతులు, కూలీలు

దిగుబడిపై తీవ్ర ప్రభావం

నేను 10 ఎకరాల్లో పత్తి వేశా. గతంలో ఎకరాకు 10 క్వింటాళ్ల దిగుబడి వచ్చేది. ప్రస్తుత వాతావరణంలో ఈ ఏడాది 5-6 క్వింటాళ్లు కూడా వచ్చే పరిస్థితి లేదు. పెట్టుబడి భారంగా మారింది. అప్పులు మిగిలేలా ఉన్నాయి. ప్రభుత్వం సీసీఐ కేంద్రాల ద్వారా పత్తిని పూర్తిగా కొనుగోలు చేసి ఆదుకోవాలి. - సర్దార్, మోగులూరు

ప్రభుత్వం ఆదుకోవాలి

10 ఎకరాల్లో పత్తి సాగు చేశా. అందులో ఎకరాలకు రూ.18వేలు చొప్పున కొంత కౌలుకు తీసుకున్నా. తుపానుతో మొత్తం కోల్పోయా. కూలీ ఖర్చులు కూడా మిగిలేలా లేవు. ప్రభుత్వం ఆదుకోవాలి. -షేక్ బాజి

ఉచిత వైద్య శిబిరం నేడు

పెనుగంచిప్రోలు, న్యూస్‌టుడే: మండలంలోని వెంకటాపురం సచివాలయం వద్ద బుధవారం ఉదయం 9 గంటలకు జయప్రద ఫౌండేషన్ ఛైర్మన్ తొండపు దశరథ జనార్దన్ ఆధ్వర్యంలో ఉచిత వైద్యశిబిరం నిర్వహిస్తున్నట్లు కన్వీనర్ కట్టా వెంకటనరసింహారావు తెలిపారు. వెంకటాపురం, పొన్నవరం గ్రామస్థులు వినియోగించుకోవాలని కోరారు. నేత్ర, ఇతర సాధారణ వైద్య పరీక్షలు నిర్వహించి.. అవసరమైన వారికి ఉచితంగా మందులు, కళ్లజోళ్లు పంపిణీ చేస్తారని చెప్పారు. కంటి శస్త్రచికిత్సలు చేయాల్సివస్తే ఉచితంగా చేస్తారన్నారు.

శతాధిక వృద్ధుడి మృతి



సీయోను (పాత చిత్రం)

జగన్నాథపురం(వీరులపాడు): మండల పరిధి జగన్నాథపురంలో శతాధిక వృద్ధుడు మెరుగుమాల శ్రీనివాసరావు(సీయోను) వయోభారంతో బుధవారం మృతి చెందారు. 104 ఏళ్ల వయసులో కూడా ఎటువంటి అనారోగ్య సమస్యలు లేవని, ఇంతవరకు ఎవరిపైనా ఆధారపడకుండా తన తండ్రి జీవించారని చిన్నకుమార్తె మేరి తెలిపింది.

తృతీయ వర్ధంతి



ప్రభువునందు మృతినొందు మృతులు ధన్యులు... ప్రకటన 14:13
నీపైన ఎనలేని ప్రేమను స్మరించుకుంటూ నేడు తృతీయ వర్ధంతి సందర్భంగా ఘన నివాళులు అర్పిస్తూ...
కీ॥శే॥ అన్నెపాగ రాహుల్
జననం : 03-05-1996
మరణం : 06-11-2022
నాన్న: అన్నెపాగ కాంతారావు అడ్వకేట్ & నోటరి 75697 19339
అమ్మ: అన్నెపాగ విజయనిర్మల
చెల్లెలు: అన్నెపాగ పూజ టీచర్ (Govt)
నాయనమ్మ: అన్నెపాగ వెంకట్రావమ్మ - పున్నయ్య (లేటు)

విద్యార్థికి సన్మానం

బాలుడు, తల్లిదండ్రులతో గ్రామస్థులు

చందర్లపాడు, న్యూస్‌టుడే: కోనాయపాలెం ఉన్నత పాఠశాలలో 10వ తరగతి విద్యార్థి వల్లెపు అరవిందు వివిధ పోటీల్లో నియోజకవర్గ స్థాయిలో ప్రథమ స్థానం సాధించి మాక్ అసెంబ్లీలో పాల్గొనడానికి అర్హత సాధించడంతో వ్యవసాయ సహకార సంఘ అధ్యక్షుడు వాసిరెడ్డి ప్రసాద్, గ్రామస్థులు బుధవారం అభినందించారు. పాఠశాల ఆవరణలో జరిగిన కార్యక్రమంలో విద్యార్థిని, బాలుడి తల్లిదండ్రులను సత్కరించి నగదు బహుమతి అందజేశారు. ప్రోత్సహించిన సాంఘికశాస్త్ర ఉపాధ్యాయులు శ్రీలక్ష్మి, పాల్‌లను అభినందించారు. నవంబరు 26 భారత రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా ప్రభుత్వ ఆదేశాల మేరకు నిర్వహించిన పోటీల్లో ప్రతిభ కనబర్చినట్లు హెచ్‌ఎం నారాయణ తెలిపారు. పాఠశాల ఛైర్మన్ జాన్‌కోటయ్య, కొత్తా కామేశ్వరరావు, వెంకటరత్నం, నత్తాని యేల్, షేక్ జమల్షా, రహీమ్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మాక్ అసెంబ్లీకి ఎంపిక

జగ్గయ్యపేట: నవంబర్ 26 భారత రాజ్యాంగ దినోత్సవం రోజు ప్రభుత్వం నిర్వహించనున్న నమూనా శాసనసభలో పాల్గొనేందుకు వత్సవాయి మండలం రామచంద్రాపురం నుంచి ఎంపికైన 9వ తరగతి విద్యార్థి నకిరికంటి వెంకటేష్‌ని ఎమ్మెల్యే శ్రీరాంతాతయ్య తన స్వగృహంలో అభినందించారు. కార్యక్రమంలో సంకా వెంకట్రావ్, అన్నెపాగ కాంతారావు పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఆత్మరక్షణ శిక్షణ ప్రారంభం

జగ్గయ్యపేట, న్యూస్‌టుడే: యువతలో ఆత్మరక్షణ నైపుణ్యాలను పెంపొందించాలన్న ప్రభుత్వ సంకల్పం మేర ఉన్నత పాఠశాలల్లో చేపట్టిన ఆత్మరక్షణ శిక్షణను పట్టణంలోని గెంటేల వెంకట జోగయ్య జిల్లా పరిషత్ (బాలుర) హైస్కూల్, బాలికల హైస్కూళ్లలో బుధవారం ప్రారంభించారు. ప్రధానోపాధ్యాయులు పి.వి.నాగేశ్వరరావు, హేమమాధవిలు శిక్షణను పర్యవేక్షించారు.

బీటీ రోడ్డు ప్రారంభం

జగ్గయ్యపేట గ్రామీణం: ప్రభుత్వం పంచాయతీరాజ్ శాఖ ఆధ్వర్యంలో తిరుమలగిరి నుంచి గోపినేనిపాలెం ఆర్‌అండ్‌బీ రోడ్డు వరకు డీఎంఎఫ్‌టీ నిధులతో బీటీ రోడ్డు నిర్మించగా బుధవారం ఎమ్మెల్యే శ్రీరాం తాతయ్య, కేడీసీసీబీ ఛైర్మన్ నెట్టెం రఘురాం ప్రారంభించారు. కార్యక్రమంలో నాయకులు, ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

రిబ్బను కత్తిరిస్తున్న ఎమ్మెల్యే శ్రీరాం తాతయ్య, నెట్టెం రఘురాం

7వ తేదీన రెడ్ వాలంటీర్ల కవాతు

నందిగామ, న్యూస్‌టుడే: తొలి సోషలిస్ట్ విప్లవ దినోత్సవాన్ని పురస్కరించుకుని విజయవాడలో ఈ నెల 7వ తేదీన రెడ్ వాలంటీర్ల కవాతు నిర్వహిస్తున్నట్లు సీపీఎం జిల్లా కార్యవర్గ సభ్యుడు కోట కల్యాణ్ తెలిపారు. స్థానిక పార్టీ కార్యాలయంలో బుధవారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ విజయవాడ తుమ్మలపల్లి కళాక్షేత్రం నుంచి ఉదయం 10 గంటలకు కవాతు ప్రారంభమవుతుందన్నారు. దీనిలో పొలిట్‌బ్యూరో సభ్యుడు బీవీ రాఘవులు, రాష్ట్ర, జిల్లా నాయకులు పాల్గొంటారని తెలిపారు. అందరికీ విద్య, వైద్యం, ఉపాధి కల్పించడం, కార్మికులకు 8 గంటల పని దినాలు అమలు చేయాలని విప్లవం జరిగిందన్నారు. దీనివల్లనే ఆయా డిమాండ్లను సాధించుకున్నారని తెలిపారు. చైనా, క్యూబా, వియత్నాం తదితర దేశాల్లో కార్మిక పాలన ప్రారంభమైందని చెప్పారు. పార్టీ పట్టణ కార్యదర్శి కటారపు గోపాల్, నాయకులు సయ్యద్ ఖాసీం, గోపీనాయక్. కర్రి వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

కరాటేలో ప్రతిభ

పెనుగంచిప్రోలు: విజయవాడలో నిర్వహించిన తొమ్మిదో జాతీయ స్కూల్ ఓపెన్ కరాటే-కుంగ్, తైక్వాండో ఛాంపియన్‌షిప్ పోటీల్లో పెనుగంచిప్రోలులోని శ్రీ చైతన్య స్కూలు విద్యార్థి చింతిర్యాల డేవిడ్‌రాజు ప్రతిభ కనపర్చి గోల్డ్ మెడల్ సాధించాడు. ఈ సందర్భంగా బుధవారం పాఠశాలలో విద్యార్థిని ప్రిన్సిపల్ పూర్ణచంద్రరావు, ఉపాధ్యాయులు సత్కరించారు. కరాటే మాస్టర్ షరీఫ్ తదితరులు పాల్గొన్నారు.

పరుగులో బాలిక సత్తా

జగ్గయ్యపేట : జగ్గయ్యపేట పోచంపల్లి గ్రామానికి చెందిన జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 8వ తరగతి విద్యార్థిని ఎస్.జీవన్మయి గుడివాడలో జరిగిన స్కూల్‌గేమ్స్ ఫెడరేషన్ క్రీడల్లో పాల్గొని 400 మీ.ల పరుగుపందెంలో విజయం సాధించి రాష్ట్ర సాయి పోటీలకు ఎంపికైనట్లు హెచ్‌ఎం జి.శివకోటేశ్వరరావు తెలిపారు ఈ సందర్భంగా విద్యార్థినిని ఉపాధ్యాయ బృందం అభినందించింది.

ఇష్టంగా పెంచుకుంటే నరికేశారు

నందిగామ, న్యూస్‌టుడే: నందిగామలో ఓ ఇంటి ఆవరణలో ఎంతో ఇష్టంతో పెంచుకుంటున్న చెట్లను విద్యుత్తు సిబ్బంది ఇష్టానుసారంగా నరికివేయడంపై యజమాని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. స్థానిక 8వ వార్డులో విద్యుత్తు లైన్‌కు అడ్డం వస్తున్నాయనే కారణంలో వాటిని తొలగించారు. స్థానిక శాఖమూరు వంశీధర్ ఇంటి ఆవరణలో వెదురు చెట్టును గత 25 ఏళ్లుగా పెంచుతున్నారు. దీనికి ఏడాదికి రెండు పిలకలు మాత్రమే వస్తాయి. ఏటా చెట్టుకు ట్రిమ్మింగ్ చేయిస్తుంటారు. ఇవి విద్యుత్తు తీగలకు ఏమాత్రం అడ్డం లేకపోయినా విద్యుత్తు సిబ్బంది ఈ చెట్ల తల భాగం నరికివేశారని ఇంటి యజమాని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇదే విధంగా వార్డులో పలువురి ఇళ్ల ముందున్న పలు రకాల చెట్ల కొమ్మలను నరికివేశారు. దీనిపై విద్యుత్తు శాఖ అధికారులు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

జనవరి నుంచి ధ్రువపత్రాల సమర్పణ

కంచికచర్ల, న్యూస్‌టుడే: రాష్ట్ర ప్రభుత్వ పింఛనుదారులు తమ జీవన ప్రమాణ పత్రాలను జనవరి-2026 నుంచి ఆన్‌లైన్‌లో మాత్రమే సమర్పించాలని ఉప ఖజానా అధికారి ఎం.కృష్ణారావు అన్నారు. స్థానిక పెన్షనర్స్ సేవా భవన్‌లో బుధవారం నిర్వహించిన అవగాహన సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అనంతరం పింఛనుదారులకు విజయవాడ మ్యాక్సీ విజన్ కంటి ఆసుపత్రి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. పింఛనుదారుల సంక్షేమ సంఘం అధ్యక్షుడు రామ్మోహనరావు, సంఘం కార్యవర్గం సభ్యులు పాల్గొన్నారు.

అశ్రునివాళి

జననం 01-01-1961
మరణం 24-10-2025
కీ॥శే॥ ఆళ్ళ ప్రభాకరరావు గారు
నవాబుపేట
ఆప్యాయత, అనురాగాలు పంచి, కల్మషమెరుగని మంచి మనిషిగా జీవించి, కుటుంబ ఉన్నతికి అహర్నిశలు శ్రమించిన మీరు భౌతికంగా దూరమైనా మీ మధుర జ్ఞాపకాలు మరువలేకున్నాము. మీ పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థిస్తూ, అశ్రునయనాలతో...
భార్య: ఆళ్ళ రాజ్యలక్ష్మి
కుమారుడు- కోడలు
ఆళ్ళ సురేష్‌బాబు (బాబి) (కెనడా) - అనూష
మనుమరాలు : మోక్షిత (కెనడా)
కుమార్తె - అల్లుడు
దామ రాధికరాణి - విజయకృష్ణ (నాని) (రాజమండ్రి)
మనుమలు : విశ్వక్సేన్‌చౌదరి, దీపాంక్షచౌదరి
కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు
పెద్దకర్మ: ది. 06-11-2025 గురువారం ఈరోజున నందిగామ రామలింగేశ్వరనగర్ కొత్త రెసిడెన్సీ నందు జరుగును. కావున తెలియపరచడమైనది.
మ॥12గం.లకు నందిగామ కమ్మ కళ్యాణ మండపమునందు భోజనాలు ఏర్పాటు చేయడమైనది.
Cell: 8600 600 997, 98665 19999

(c) eenadu

విజయవాడ తూర్పు

విదేశాలకు కమిషనర్ పయనం

విజయవాడ నగరపాలక సంస్థ, న్యూస్‌టుడే: నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర విదేశాలకు వెళుతున్నారు. ఈ మేరకు ఆయన ప్రభుత్వం నుంచి అనుమతి పొందారు. ప్యారిస్ తదితర దేశాల్లో పర్యటించేందుకు వెళుతున్నట్లు చెబుతుండగా అధికారులు మాత్రం ఆయన ఈనెల 10వ తేదీ నుంచి 24వ తేదీ వరకు సెలవు తీసుకున్నారు. ఈ మేరకు ప్రభుత్వం ఆయనకు సెలవు మంజూరు చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. శని, ఆదివారాలు సెలవు దినాలు కావడంతో ముందుగా ఆయన కర్ణాటక వెళ్లి అక్కడ నుంచి విదేశాలకు వెళ్లనున్నారు.

అక్రమ కట్టడాల బాధ్యులకు నోటీసులు

విజయవాడ నగరపాలక సంస్థ, న్యూస్‌టుడే: నగరంలో జీవీల కాలంలో అక్రమ కట్టడాలు మరింతగా పెరిగిపోతుండడంతో ఆగ్రహించిన నగరపాలక సంస్థ ఉన్నతాధికారులు.. ఆరుగురు టౌన్‌ప్లానింగ్ అధికారులు, సూపరింటెండెంట్‌తో పాటు, ఇద్దరు సహాయ సిటీప్లానర్లు, ఒక డిప్యూటీ సిటీప్లానర్‌కు షోకాజ్ నోటీసులు జారీ చేశారు. వారంతా వారం రోజుల్లో సరైన వివరణ ఇవ్వాలని కోరారు. వారి పరిధిలోని అక్రమ కట్టడాలను గుర్తించి వాటిపై తీసుకున్న చర్యలతో కూడిన పూర్తి వివరణ ఇవ్వాలని, లేనిపక్షంలో శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని నోటీసుల్లో హెచ్చరించారు. ఇప్పటి వరకు నలుగురు అధికారులు మాత్రం వివరణ ఇచ్చారు. మిగిలిన వారు గడువులోపు సరైన వివరణ ఇవ్వనిపక్షంలో వారిపై శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని కార్పొరేషన్ ఉన్నతాధికారులు వెల్లడించారు.

మేమున్నాం.. మీకు తోడుగా..

10 AM to 1 PM 80085 74652

స్పందనకు వందనం

❖ రెండో డివిజన్ మాచవరం కార్మికనగర్ కొండ ప్రాంతంలో భగ్గర్స్ డ్రైనేజీ మ్యాన్‌హోల్స్ పొంగుతున్నాయని స్థానిక నివాసి మురళి మేమున్నాం.. మీకు తోడుగా ద్వారా ఏఈ డీఈల దృష్టికి తీసుకెళ్లారు. ఆయన సిబ్బంది సాయంతో పూడిక తీయించారు. ❖ మూడో డివిజన్ గుణదల విష్ణునగర్ ప్రాంతంలో దోమలు ఎక్కువగా ఉన్నాయని స్థానిక నివాసి బాబూరావు మలేరియా అధికారి హెచ్.శ్రీనివాసరావు దృష్టికి తీసుకెళ్లారు. ఆయన సిబ్బందిని పంపి దోమల నివారణ చర్యలు తీసుకున్నారు. ❖ 2వ డివిజన్ మాచవరం కొండ ప్రాంతంలో 2-25/106, 107 విద్యుత్తు స్తంభాలకున్న వీధి దీపాలు వెలగడం లేదని స్థానిక నివాసి గణేష్, ఏఈ ప్రభాకర్ దృష్టికి తీసుకెళ్లారు. ఆయన కొత్త దీపాలు ఏర్పాటు చేయించారు. - న్యూస్‌టుడే, కరెన్సీనగర్

రాష్ట్రాన్ని పెట్టుబడి కేంద్రంగా మార్చడం అభినందనీయం


మంత్రి లోకేశ్‌కు ఆహ్వాన పత్రం అందజేస్తున్న సీఐఐ యంగ్ ఇండియన్స్ ప్రతినిధులు

విజయవాడ సిటీ, న్యూస్‌టుడే: యంగ్ ఇండియన్ అమరావతి చాప్టర్ చైర్ హరికృష్ణ, కోచైర్ బాలకృష్ణ చిట్టినేని బుధవారం సచివాలయంలో ఉన్న రాష్ట్ర విద్య, ఐటీ శాఖ మంత్రి నారా లోకేశ్‌ను కలిశారు. విశాఖలో గూగుల్ డేటా సెంటర్ ఏర్పాటుకు, అలాగే ఎన్నో విదేశీ సంస్థలు రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేలా కృషి చేస్తున్న లోకేశ్‌ను అభినందించారు. అనంతరం డిసెంబరులో దిల్లీలో నిర్వహించే యంగ్ ఇండియన్స్ వార్షిక జాతీయ సమావేశానికి రావాలని కోరుతూ లోకేశ్‌కు ఆహ్వాన పత్రం అందజేశారు.

సృజన... ఆవిష్కరణ

జాతీయ స్థాయి పోటీలకు జిల్లా విద్యార్థుల ప్రాజెక్టులు

విజయవాడ సిటీ, న్యూస్‌టుడే

విద్యార్థులు కేవలం చదువుకే పరిమితం కావడం లేదు. తమలో దాగిన సృజన, నైపుణ్యాలను వెలికి తీస్తున్నారు. నూతన ఆవిష్కరణలకు దిశగా అడుగులు వేస్తున్నారు. ఈ క్రమంలో జిల్లాకు చెందిన విద్యార్థులు రూపొందించిన ప్రాజెక్టులు నవంబరు 18 నుంచి 23 వరకు భోపాల్‌లో జరిగే జాతీయ సైన్స్ ప్రదర్శన- 2025 పోటీలకు ఎంపికైనట్లు జిల్లా విద్యాశాఖాధికారి యూవీ సుబ్బారావు తెలిపారు.

మోయకుండా... బరువులను తీసుకెళుతుంది

ప్రాజెక్టు వద్ద విద్యార్థిని సుదీక్ష, గైడ్ ఉపాధ్యాయుని వెంకటలక్ష్మి

వృద్ధాప్యంలో నరాల్లో సత్తువ తగ్గుతుంది. చేతులకు గాయాలు, పడిపోయినప్పుడు శస్త్రచికిత్సలు చేయించుకున్న వారు చిన్నపాటి బరువును కూడా మోయలేరు. బయటకు వెళ్లి వస్తువులు తెచ్చుకోవాలంటే ఇబ్బందే. కిలోల బరువుండే స్కూల్ బ్యాగు మోయలేక పిల్లలు సతమతమవుతుంటారు. ఇలాంటి వారి కోసం గంపలగూడెం మండలం పెద కొమర ఏపీ ఆదర్శ ఉన్నత పాఠశాల విద్యార్థిని సీహెచ్ సుదీక్ష బ్లూటూత్ కమ్యూనికేషన్, అర్డునో ఆధారిత ఆటోమేషన్ ఉపయోగించి తయారు చేసిన ట్రాలీ రోబోట్ ఉపయోపడుతుంది. ఇది బరువును మోసుకెళుతుంది.

భారీగా వరదొస్తే.. వంతెన విడిపోతుంది

విద్యార్థులు నాగతేజ, భార్గవ ధనుష్, గైడ్ ఉపాధ్యాయుడు చంద్రశేఖర్

చాలా ప్రాంతాల్లో వాగులు, వంకలపై తక్కువ ఎత్తులో వంతెనలు ఉంటాయి. వర్షాలు కురిసినప్పుడు వరద ఉద్ధృతికి వంతెన పై నుంచి కూడా నీరు ప్రవహిస్తుంది. ద్విచక్ర వాహనదారులు, ఇతర వాహనదారులు అలాగే ప్రయాణం సాగిస్తుంటారు. కొన్ని సందర్భాల్లో ప్రవాహ ఉద్ధృతి అంచనా వేయలేక వాహనదారులు కొట్టుకుపోయిన ఘటనలు ఉన్నాయి. ఇలాంటి వాటిని నియంత్రించడానికి జగ్గయ్యపేట జీ.వి.జె. జడ్పీ (బాలుర) ఉన్నత పాఠశాల విద్యార్థులు ఎం.నాగతేజ, వై.భార్గవ ధనుష్ ప్రాజెక్టు రూపొందించారు. వంతెన కింద భాగంలో రెండు సెన్సార్లు, పైన రెండు వైపులా గేట్లు, మోటార్లు ఏర్పాటు చేశారు. మొదటి ప్రమాదకర స్థాయికి నీరు వచ్చినప్పుడు ఒక సెన్సార్‌కు నీరు తగలగానే సర్క్యూట్ పని చేయడం వల్ల వంతెనపై రెండు వైపులా ఉన్న గేట్లు మూసుకుపోతాయి. దీంతో వాహనాల రాకపోకలు నిలిచిపోతాయి. రెండో ప్రమాదకర స్థాయికి నీరు వచ్చినప్పుడు రెండో సెన్సార్ వల్ల మోటార్ల సాయంతో వంతెన పైకి లేస్తుంది. వరద నీరు వెళ్లిపోతుంది. వరద తగ్గాక దానంతట అదే సాధారణ స్థాయికి వస్తుంది. అడ్డంగా ఉన్న గేట్లు తెరుచుకుంటాయి. ఇలా రాకపోకలు కొనసాగించొచ్చని విద్యార్థులు వివరించారు.

12 నుంచి జిల్లా క్రీడా జట్ల ఎంపికలు

విజయవాడ క్రీడలు, న్యూస్‌టుడే: జిల్లా క్రీడాప్రాధికార సంస్థ (డీఎస్ఏ) ఆధ్వర్యంలో ఈ నెల 12, 13వ తేదీల్లో స్థానిక ఐజీఎంసీ స్టేడియంలో ఎన్టీఆర్ జిల్లాలోని సివిల్ సర్వీసెస్ ఉద్యోగులకు జిల్లా క్రీడా జట్ల ఎంపికలు నిర్వహిస్తామని జిల్లా క్రీడాభివృద్ధి అధికారి కాళ్ల కోటేశ్వరరావు తెలిపారు. ఈ నెల 12వ తేదీన స్త్రీ, పురుషులకు అథ్లెటిక్స్, బ్యాడ్మింటన్, టెన్నిస్, పురుషులకు బాస్కెట్‌బాల్, కబడ్డీ, ఖోఖో, క్రికెట్, ఫుట్‌బాల్, హాకీ, వాలీబాల్, 13వ తేదీన స్త్రీ, పురుషులకు క్యారమ్, చెస్, స్విమ్మింగ్, టేబుల్ టెన్నిస్, నృత్యం, సంగీతం, షార్ట్ ఫిల్మ్, పురుషులకు బెస్ట్ ఫిజిక్, రెజ్లింగ్, వెయిట్ లిఫ్టింగ్, పవర్ లిఫ్టింగ్, యోగాలో ఎంపిక పోటీలు నిర్వహిస్తామని పేర్కొన్నారు. ఆసక్తిగల ఉద్యోగులు తమ గుర్తింపు కార్డులతో సంబంధిత తేదీల్లో ఉదయం 10 గంటలకు స్టేడియంలోని డీఎస్ఏ కార్యాలయంలో రిపోర్టు చేయాలన్నారు. మరిన్ని వివరాలకు ఫోన్ 98661 34016 నంబరుకు సంప్రదించాలన్నారు.

నిత్యాన్నదాన పథకానికి విరాళం

దాత సాయిచరణ్‌కు రసీదు అందజేస్తున్న ఛైర్మన్ రాధాకృష్ణ

ఇంద్రకీలాద్రి, న్యూస్‌టుడే: శ్రీదుర్గామల్లేశ్వర స్వామి వార్ల దేవస్థానం నిత్యాన్నదాన పథకానికి విజయవాడ అయ్యప్పనగర్‌కు చెందిన మన్నె సాయిచరణ్ రూ.1,01,116 విరాళాన్ని బుధవారం అందజేశారు. దాత కుటుంబానికి దేవస్థానం సిబ్బంది ఆలయ మర్యాదలతో అమ్మవారి దర్శనం చేయించారు. ఆశీర్వచన మండపంలో వేద పండితులు ఆశీర్వచనం చేశారు. దేవస్థానం ఛైర్మన్ బొర్రా రాధాకృష్ణ వారికి రశీదుతోపాటు అమ్మవారి చిత్రపటం, శేషవస్త్రాలు, ప్రసాదాలు అందజేశారు.

చేనేత వస్త్ర ప్రదర్శన ప్రారంభం

వస్త్రాలు పరిశీలిస్తున్న మంత్రి లోకేశ్

బెంజిసర్కిల్ (విజయవాడ సిటీ): విజయవాడ ఎంజీ రోడ్డులోని శేష సాయి కల్యాణ వేదికలో క్రాఫ్ట్ కౌన్సిల్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ ఆధ్వర్యంలో రెండు రోజులు నిర్వహించే వసంతం-2025 చేనేత వస్త్ర ప్రదర్శనను రాష్ట్ర విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ బుధవారం ప్రారంభించారు. స్టాల్స్‌లో ఏర్పాటు చేసిన వస్త్రాలు, ఇతర ఉత్పత్తులను ఆయన పరిశీలించారు. ప్రకృతి సహజసిద్ధ రంగులతో తయారు చేసిన కొత్తూరు వసంత వర్ణ నూతన చేనేత బ్రాండ్‌ను మంత్రి ఆవిష్కరించారు. క్రాఫ్ట్ కౌన్సిల్ రాష్ట్ర కార్యదర్శి ఎస్.రంజన, ఉపాధ్యక్షురాలు బి.సుజాత పాల్గొన్నారు.

స్నానఘట్ల వద్ద ఇబ్బందులు లేకుండా చర్యలు


అధికారులకు సూచనలిస్తున్న కమిషనర్ ధ్యానచంద్ర

విజయవాడ నగరపాలక సంస్థ, న్యూస్‌టుడే: నగరంలోని స్నానఘాట్లకు వచ్చే భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని కమిషనర్ ధ్యానచంద్ర అధికారులను ఆదేశించారు. కృష్ణవేణి ఘాట్, వినాయగుడి, కెనాల్ రోడ్డు, దుర్గాఘాట్ ప్రాంతాల్లో బుధవారం ఆయన పర్యటించారు. ఆయన మాట్లాడుతూ దుర్గమ్మ దర్శనానికి వచ్చే భక్తుల సంఖ్య ఇటీవల పెరగడంతో పాటు, ఇతర ప్రాంతాల నుంచి వచ్చే భక్తులు అధిక సంఖ్యలో వస్తున్నందున ఈ చర్యలు తీసుకోవాలని అన్నారు. ఘాట్ల వద్ద తాత్కాలిక మరుగుదొడ్లు ఏర్పాట్లు చేసి వాటిని మరింత శుభ్రంగా ఉంచాలని తెలిపారు. భక్తులకు తాగునీరు అందుబాటులో ఉంచాలని, డ్రోన్ల సాయంతో భక్తుల సంఖ్యను లెక్కించి అందుకు అనువుగా సౌకర్యాలు కల్పించాలని సూచించారు.

డంపర్ బిన్ల తొలగింపు

నాలుగో డివిజన్ మహానాడు రోడ్డు నుంచి దీపా నివాస్‌కు వెళ్లే మార్గంలో డంపర్ బిన్లు ఏర్పాటు చేయడంతో తరచూ ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడుతుండడంతో 'నిత్యం ముక్కు మూసుకోవాల్సిందే..' శీర్షికతో బుధవారం ఈనాడులో వచ్చిన కథనానికి అధికారులు స్పందించారు. మూడు డంపర్ బిన్లను తొలగించి మహానాడు రోడ్డుకు తరలించారు. స్థానికులు కృతజ్ఞతలు తెలిపారు. - న్యూస్‌టుడే, కరెన్సీనగర్

త్రుటిలో తప్పిన ప్రమాదం

బెంజిసర్కిల్ సాయినగర్ సూరపనేని కంటి ఆస్పత్రి ఎదురుగా బుధవారం కొమ్మ విరిగి విద్యుత్తు కనెక్షన్లపై పడి నిప్పురవ్వలు వచ్చాయి. ఆ ప్రాంతమంతా సరఫరా నిలిచింది. స్థానికుల సమాచారం మేరకు రింగ్ రోడ్డు సెక్షన్ ఏఈ ఫణీంద్ర స్పందించి సిబ్బందిని పంపి సరఫరా నిలిపి వేయించారు. అనంతరం చెట్ల కొమ్మలను తొలగించి రాకపోకలను పునరుద్ధరించారు. - న్యూస్‌టుడే, కరెన్సీనగర్

వర్షం నీటికి దారేది?

మూడో డివిజన్ హైటెన్షన్ రోడ్డు నుంచి జాతీయ రహదారి సర్వీస్ రోడ్డుకు వెళ్లే బాయన బాబూజీ రహదారి చిన్నపాటి వర్షానికే మునిగిపోతోంది. నీటిని తోడించాలని స్థానికులు కోరుతున్నా అధికారులు పట్టించుకోవడం లేదు. దీంతో పాటు భవన నిర్మాణ సామగ్రి డంపింగ్ చేయడంతో వాహన చోదకులకు, పాదచారులకు ఇబ్బందిగా మారింది. - న్యూస్‌టుడే, కరెన్సీనగర్

విపణిలో అధునాతన వాహనం

కారును ప్రారంభిస్తున్న సిద్ధార్థ, వెంకటరెడ్డి

లబ్బీపేట (విజయవాడ సిటీ): సరికొత్త హ్యుందాయ్ వెన్యూ కారును ఎంజీరోడ్డు లబ్బీపేటలోని కుశలవ హ్యుందాయ్ షోరూమ్‌లో బుధవారం ప్రారంభించారు. సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ చుక్కపల్లి సిద్ధార్థ మాట్లాడుతూ సరికొత్త హ్యుందాయ్ వెన్యూ వెర్షన్ రూ.7.89 లక్షల నుంచి ప్రారంభం అవుతుందన్నారు. అధునాతన సాంకేతికత, భద్రత ఫీచర్లతో అందరికి అందుబాటు ధరల్లో లభిస్తుందని తెలిపారు. సంస్థ డైరెక్టర్ బి.వెంకటరెడ్డి, ఎస్‌బీఐ లబ్బీపేట చీఫ్ మేనేజర్ ఎం.ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

గురుద్వారాలో సయ్యద్ బాషా

కరెన్సీనగర్, న్యూస్‌టుడే: గురునానక్ జయంతి సందర్భంగా బుధవారం భాజపా మైనార్టీ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు సయ్యద్ బాషా గురుద్వారాను సందర్శించారు. ఆయనకు హర్విందర్ సింగ్, పరంజీత్ సింగ్, పింకీ, కుల్దీప్‌కౌర్ స్వాగతం పలికారు. గురుద్వారా సంప్రదాయాలను పాటించారు. అనంతరం నిర్వహించిన విందులో పాల్గొన్నారు.

22 నుంచి ఇంటర్నేషనల్ ఫిడే రేటింగ్ చెస్ టోర్నీ

విజయవాడ క్రీడలు, న్యూస్‌టుడే: స్థానిక మారిస్ స్టెల్లా కళాశాలలో ఈ నెల 22 నుంచి మూడు రోజుల పాటు 'ఎకొరెన్ ఇంటర్నేషనల్ బిలో 1800 ఫిడే రేటింగ్ చెస్ టోర్నీ నిర్వహిస్తామని కళాశాల ప్రిన్సిపల్ సిస్టర్ జి.ఇన్నాసమ్మ తెలిపారు. ఆంధ్రా చెస్ సంఘం, ఎస్సార్ ఛారిటబుల్ ట్రస్ట్ సౌజన్యంతో ఈ టోర్నీ నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. టోర్నీలో విజేతలకు రూ.8లక్షల నగదు బహుమతిని అందజేస్తామన్నారు. బుధవారం కళాశాలలో టోర్నీకి సంబంధించిన గోడ పత్రిక ఆవిష్కరించారు. కళాశాల బాస్కెట్‌బాల్ కోచ్ వి.రాజ్‌కుమార్, ఆంధ్రా చెస్ సంఘం సంయుక్త కార్యదర్శి ఎండీ అక్బర్ బాషా, కార్యనిర్వాహక కార్యదర్శి ఎన్ఎం ఫణికుమార్, ఎకొరెన్ ఇన్‌ఛార్జి ఎం.స్నిగ్ధ పాల్గొన్నారు.

లీగల్ ప్రకటన

మహారాజశ్రీ 7వ అదనపు జిల్లా జడ్జి, విజయవాడ కోర్టు

ఏ.యస్. నెం: 79/2024

బిట్వీన్: చెరుకూరి ఆనందరావు, S/o లేటు నారాయణరావు, హిందు, వయస్సు 72 సం॥లు, వృత్తి- వ్యవసాయం, డి నెం: 6-41, పంచాయితీ ఆఫీసు రోడ్డు, గొల్లపూడి గ్రామము, విజయవాడ రూరల్ మండలం **.. పిటిషనరు/ అప్పిలెంటు**

మరియు

1. చాగర్లమూడి అనిల్ కుమార్, S/o రామారావు, హిందు, వయస్సు 58 సం॥లు, యు.ఎస్.ఎ. ప్రస్తుతము డి.నెం: 32-14-2/2A, కేరాఫ్ చాగర్లమూడి సతీష్ కుమార్, శివాలయం వీధి, మొగల్‌రాజపురం, విజయవాడ.
2. చాగర్లమూడి రామారావు (Died)
3. గొల్లపూడి శోభారాణి, D/o లేటు చాగర్లమూడి రామారావు, హిందు, వయస్సు 39 సం॥ డి.నెం: 32-14-2/2A, కేరాఫ్ చాగర్లమూడి సతీష్ కుమార్, శివాలయం వీధి, మొగల్‌రాజపురం, విజయవాడ.
4. కొడాలి ఉషారాణి, D/o లేటు చాగర్లమూడి రామారావు, వయస్సు 35 సం॥లు, డి.నెం: 32-14-2/2A, కేరాఫ్ చాగర్లమూడి సతీష్ కుమార్, శివాలయం వీధి, మొగల్‌రాజపురం, విజయవాడ. **.. రెస్పాండెంట్లు**

యిందు మూలముగా పై తెలిపిన రెస్పాండెంట్లునకు తెలియజేయుట ఏమనగా.. సదరు పై తెలిపిన కోర్టు వారు జారీ చేసిన ఉత్తర్వులు ప్రకారము పిటిషనరు దాఖలు చేసిన పై తెలిపిన అప్పీలునందు ఇందులోని రెస్పాండెంట్లు 1, 3, 4 అను వారు సదరు కోర్టులో ది. 14-11-2025న ఉదయం 10.30 గం॥లకు స్వయముగా హాజరు అగుట గానీ లేదా తమ వకీలు ద్వారా తమ వాదనలు వినపించుకొనుటకు గాను వాయిదా వేసి ఉన్నందున కోర్టు వారి ఉత్తర్వులు ప్రకారము ఈ నోటీసును జారీ చేయడమైనది.

ఇట్లు: **కొమ్మినేని భావనారాయణ**

న్యాయవాది. Cell No : 94410 14403

లీగల్ ప్రకటన

మహారాజశ్రీ 7వ అదనపు జిల్లా జడ్జి, విజయవాడ కోర్టు

ఐ.ఏ. నెం: 530/2024

ఇన్

ఏ. యస్. నెం: 79/2024

బిట్వీన్: చెరుకూరి ఆనందరావు, S/o లేటు నారాయణరావు, హిందు, వయస్సు 72 సం॥రాలు, వృత్తి: వ్యవసాయము, డి. నెం: 6-41, పంచాయితీ ఆఫీస్ రోడ్డు, గొల్లపూడి గ్రామము, విజయవాడ రూరల్ మండలము **....పిటిషనరు/అప్పిలెంటు**

మరియు

1) చాగర్లమూడి అనిల్ కుమార్, S/o రామారావు, హిందూ, వయస్సు 58 సం॥రాలు, యు.ఎస్.ఎ. ప్రస్తుతము డి.నెం: 32-14-2/2F, కేరాఫ్ చాగర్లమూడి సతీష్ కుమార్, శివాలయం వీధి, మొగల్‌రాజపురం, విజయవాడ

2) చాగర్లమూడి రామారావు (Died)

3) గొల్లపూడి. శోభారాణి, D/o లేటు చాగర్లమూడి రామారావు, హిందు, వయస్సు 39 సం॥లు, డి. నెం. 32-14-2/2A, కేరాఫ్ చాగర్లమూడి సతీష్ కుమార్, శివాలయం వీధి, మొగల్‌రాజపురం, విజయవాడ

4) కొడాలి ఉషారాణి, D/o లేటు చాగర్లమూడి రామారావు, హిందు, వయస్సు 35 సం॥రాలు, డి. నెం: 32-14-2/2A, కేరాఫ్ చాగర్లమూడి సతీష్ కుమార్, శివాలయం వీధి, మొగల్‌రాజపురం, విజయవాడ **....రెస్పాండెంట్లు**

ఇందు మూలముగా పై తెలిపిన రెస్పాండెంట్లునకు తెలియజేయుట ఏమనగా.. సదరు పై తెలిపిన కోర్టు వారు జారీ చేసిన ఉత్తర్వుల ప్రకారం ఈ పై తెలిపిన అప్పీలు నందు ఇందులోని రెస్పాండెంట్లు (1, 3, 4)పై దాఖలు చేసిన ఐ.ఏ. నెం: 530/2024 పిటిషన్‌లో యిందులోని రెస్పాండెంట్లు నేరుగా కోర్టు వారి ముందు హాజరు అవ్వడం వల్ల గానీ, వకీలు ద్వారా గానీ, తమ వాదనలు వినిపించుకొనుటకు గాను సదరు పై తెలిపిన పిటిషను ది. 14-11-2025కు వాయిదా వేయుట జరిగియున్నందున సదరు తేదీనాడు ఉదయం 10.30 గం॥లకు స్వయంగా హాజరు అగుట లేక వారలు నియమించుకున్న వకీలు ద్వారా హాజరు కావలెనని కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం ఈ నోటీసును జారీ చేయడమైనది.

కొమ్మినేని భావనారాయణ

న్యాయవాది

Cell: 94410 14403

గురునానక్ కాలనీ రామమందిరంలో దీపాలు వెలిగిస్తున్న మహిళలు

నాగార్జుననగర్‌లో..

కృష్ణలంక శంకరమఠంలో..

వైభవంగా కార్తిక పౌర్ణమి వేడుకలు

విజయవాడ తూర్పులో కార్తిక పౌర్ణమి వేడుకలు బుధవారం ఘనంగా నిర్వహించారు. ఉదయం నుంచే పలు ఆలయాలు భక్తులతో పోటెత్తాయి. శైవక్షేత్రాలు శివనామస్మరణతో మార్మోగాయి. మహిళలు దీపాలు వెలిగించి పూజలు చేశారు. రాత్రి జ్వాలా తోరణాలు వెలిగించారు. గురునానక్ కాలనీ రామమందిరంలో పెద్ద సంఖ్యలో మహిళలు దీపాలు వెలిగించారు. - న్యూస్‌టుడే బృందం

కాళీమాత ఆలయంలో..

శివగిరిపై..

జాతీయ బాక్సింగ్ పోటీల్లో సత్తా

పతకాలు సాధించిన బాక్సర్లు

విజయవాడ క్రీడలు: అరుణాచల్‌ప్రదేశ్‌లోని ఇటానగర్‌లో గత నెల 28 నుంచి ఈ నెల 3వ తేదీ వరకు జరిగిన 69వ జాతీయ స్కూల్ గేమ్స్ అండర్-17 బాక్సింగ్ ఛాంపియన్‌షిప్‌లో రాష్ట్ర క్రీడాకారులు మూడు కాంస్య పతకాలు కైవసం చేసుకున్నారని రాష్ట్ర స్కూల్ గేమ్స్ సమాఖ్య కార్యదర్శి జి.భానుమూర్తిరాజు తెలిపారు. 46-48 కేజీల కేటగిరీలో కొలుసు సాయి లోహిత్, 57-60 కేజీల కేటగిరీలో వేగి రాహుల్, 80+ కేటగిరీలో బోస ఈశ్వర్ చరణ్‌రెడ్డి కాంస్య పతకాలు గెలుపొందారని పేర్కొన్నారు. ఈ సందర్భంగా పతకాలు సాధించిన బాక్సర్లకు పాఠశాల విద్యాశాఖ సంచాలకుడు వి.విజయ్ రామరాజు, సమగ్రశిక్షణ రాష్ట్ర ప్రాజెక్ట్ సంచాలకుడు బి.శ్రీనివాసరావు అభినందనలు తెలిపారు.

గుత్తేదారుల నుంచి కూలీలకు విముక్తి

ఇతర రాష్ట్రాలకు చెందిన కూలీలు

పెంట్లవెల్లి, న్యూస్‌టుడే: నాగర్‌కర్నూల్ జిల్లా పెంట్లవెల్లి మండలంలోని మంచాలకట్ట, మల్లేశ్వరం వద్ద కృష్ణానదిలో చేపలు పట్టించే గుత్తేదారుల దగ్గర పనిచేస్తున్న ఇతర రాష్ట్రాలకు చెందిన కూలీలకు ఎస్సై రామన్ గౌడ్ విముక్తి కల్పించారు. బాధితులు చరవాణి ద్వారా వారి కుటుంబ సభ్యులకు గుత్తేదారుడు పెడుతున్న ఇబ్బందులు తెలిపారు. బాధిత కుటుంబ సభ్యులు స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. దీంతో సిబ్బందితో కలిసి దాడులు నిర్వహించిన పోలీసులు గుత్తేదారుల చెర నుంచి నలుగురికి విముక్తి కల్పించారు. గురుమూర్తి (శ్రీకాకుళం), శంకర్ (విజయవాడ), దుర్గాప్రసాద్ (ఉత్తరప్రదేశ్), పంచలాలు (ఛత్తీస్‌గఢ్)లకు గుత్తేదారుడి నుంచి రావాల్సిన జీతం డబ్బులను ఇప్పించి, వారి గ్రామాలకు పంపిస్తామన్నారు.

మానవత్వంతోనే దైవత్వం

వేడుకల్లో పాల్గొన్న స్ఫూర్తి కుటుంబం ప్రతినిధులు

మొగల్రాజపురం (విజయవాడ సిటీ): మానవత్వం, సేవా భావం లాంటి సద్గుణాలు ఉంటేనే దైవత్వం ఏర్పడుతోందని సాహితీవేత్త డాక్టర్ జీవీ పూర్ణచందు అన్నారు. ఆధ్యాత్మిక విశ్వ గురువు, సైంటిఫిక్ సెయింట్ విశ్వస్ఫూర్తి దివ్య ఆశీస్సులతో స్ఫూర్తి కుటుంబం ఆధ్వర్యంలో కార్తిక పౌర్ణమి వేడుకలు కేఎల్‌రావు భవన్‌లో బుధవారం నిర్వహించారు. 'మతానికి ఆత్మ- మానవత్వమే' అనే అంశంపై ఆయన ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. సైకాలజిస్ట్ టి.కృష్ణకుమారి మాట్లాడుతూ మనిషి శారీరకంగా, మానసికంగా ప్రశాంతంగా ఉంటేనే ఆరోగ్యంగా ఉంటారని సూచించారు. స్ఫూర్తి కుటుంబ ప్రతినిధులు మాట్లాడుతూ కార్తిక పౌర్ణమి సందర్భంగా ఆన్‌లైన్ ద్వారా ప్రస్థాన సాధన పేరుతో నిర్వహించిన ఆసన, ప్రాణాయామ, ధ్యాన ఉచిత సాధన శిబిరానికి మంచి స్పందన లభించిందన్నారు. సభ ప్రారంభానికి ముందు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి.

నామినేటెడ్ పదవులు ఇవ్వాలి

జోసెఫ్‌కు నియామక పత్రం అందజేస్తున్న మహేశ్‌బాబు

లబ్బీపేట (విజయవాడ సిటీ), న్యూస్‌టుడే: ఆర్థికంగా, సామాజికంగా, రాజకీయంగా వెనుకబడిన వడ్డెరలకు నామినేటెడ్ పదవులు కేటాయించాలని అఖిల భారత వడ్డెర సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు పల్లపు మహేశ్‌బాబు ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. లబ్బీపేటలోని కార్యాలయంలో సంక్షేమ సంఘం సమావేశాన్ని బుధవారం నిర్వహించారు. జిల్లా కార్యదర్శి జోసెఫ్ మాట్లాడుతూ సంఘం బలోపేతానికి తన వంతుగా కృషి చేస్తానని తెలిపారు. సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తన్నీరు శ్రీను, రాష్ట్ర కార్యదర్శి తమ్మిశెట్టి నాగరాజు, మహిళా ప్రధాన కార్యదర్శి బండారు కుమారి తదితరులు పాల్గొన్నారు. తొలుత అఖిల భారత వడ్డెర సంక్షేమ సంఘం జిల్లా కార్యదర్శిగా జోసెఫ్‌ను నియమిస్తూ ఆయన ధ్రువపత్రం అందజేశారు.

ఏకాగ్రత, ఆత్మరక్షణపై శిక్షణ

మొగల్రాజపురం (విజయవాడ సిటీ), న్యూస్‌టుడే: సిద్ధార్థ ఫార్మసీ కళాశాలలో విద్యార్థులకు ఏకాగ్రత, ఆత్మరక్షణపై శిక్షణ కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. శిక్షకుడు విజయ్‌కుమార్, కళాశాల ప్రిన్సిపల్ ఆచంటి సునీత పాల్గొన్నారు.

జాతీయ ఓపెన్ కరాటేలో పతకాలు

ఆదిల్ పాషాను అభినందిస్తున్న వెంకటేశ్వర్లు, మార్కండేయులు

విజయవాడ క్రీడలు, న్యూస్‌టుడే: మొగల్రాజపురంలోని పీబీ సిద్ధార్థ (పీబీఎస్) ఆర్ట్స్ అండ్ సైన్స్ జూనియర్ కళాశాలకు చెందిన విద్యార్థి ఎండీ ఆదిల్ పాషా జాతీయ ఓపెన్ కరాటేలో రెండు కాంస్య పతకాలు కైవసం చేసుకున్నాడని కళాశాల ప్రిన్సిపల్ చుండి వెంకటేశ్వర్లు తెలిపారు. గుంటుపల్లిలోని రాయనపాడు రైల్వే వ్యాగన్ వర్క్ షాప్ ఇనిస్టిట్యూట్‌లో ఈ నెల 2వ తేదీన జరిగిన 24వ జాతీయ ఓపెన్ కరాటే పోటీల్లో అండర్-17 బాలుర విభాగం వ్యక్తిగత కటా, కుమితే (85+ కేజీల కేటగిరీ)ల్లో రెండు కాంస్య పతకాలు సొంతం చేసుకున్నాడని పేర్కొన్నారు. బుధవారం కళాశాలలో పతకాలు సాధించిన విద్యార్థిని కళాశాల పీడీ కె.మార్కండేయులు, పలువురు అధ్యాపకులు, విద్యార్థులు అభినందించారు.

ఆదర్శమూర్తికి అశ్రునివాళి

జననం 25-12-1957

మరణం 27-10-2025

కీ॥శే॥ గాజుల సుబ్బారావు గారు

S/o కీ॥శే॥ గాజుల నారాయణరావు గారు

శ్రీ వేణుగోపాల ఇండస్ట్రీస్

మంచికి, మానవత్వానికి మారుపేరుగా నిలిచిన మీరు మా నుండి దూరమవడం మాకు తీరని లోటు. మీ ఆత్మ శాంతికై భగవంతుని ప్రార్థిస్తూ..

భార్య: **షర్మిల** కుమారుడు: **గణేష్ విష్ణుకుమార్**

మరియు **కుటుంబ సభ్యులు**

పెద్దకర్మ: ది. 6-11-2025 గురువారము నాడు సున్నపు బట్టీల సెంటర్, అమ్మ కళ్యాణమండపము నందు జరుపబడును.

విజయవాడ పశ్చిమ

నారా భువనేశ్వరి సేవలు స్ఫూర్తిదాయకం

భవానీపురం, న్యూస్‌టుడే: ముఖ్యమంత్రి చంద్రబాబు సతీమణి, ఎన్టీఆర్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ నారా భువనేశ్వరి మహిళా లోకానికి స్ఫూర్తిదాయకమని ఎమ్మెల్యే సుజనాచౌదరి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. నారా భువనేశ్వరికి 'డిస్టింగ్విష్డ్ ఫెలోషిప్-2025' అవార్డు లభించడం హర్షణీయమని తెలిపారు. ప్రజాసేవ, సామాజిక, సాధికారత రంగాల్లో చేసిన విశేష కృషికి ఆమెకు అవార్డు లభించిందని పేర్కొన్నారు. ఎన్టీఆర్ ట్రస్ట్ ద్వారా విద్య, వైద్యం, మహిళా సాధికారత దిశగా అడుగులు వేస్తూ మహిళల ఆర్థిక స్వావలంబన కోసం ఆమె కృషి చేస్తున్నారని తెలిపారు.

ఎల్ఓసీ పత్రాల అందజేత

భవానీపురం, న్యూస్‌టుడే: ఎమ్మెల్యే సుజనాచౌదరి సహకారంతో ఇద్దరికి మంజూరైన ఎల్ఓసీ పత్రాలను భవానీపురంలోని కార్యాలయంలో బుధవారం అందజేశారు. అనారోగ్యంతో బాధపడుతున్న 35వ డివిజన్ పీటర్ వీధికి చెందిన మాణిక్యంకు రూ.4.98 లక్షలు, వాగు సెంటర్‌లో నివాసం ఉండే షేక్ మాబుకు మంజూరైన రూ.3.82 లక్షల ఎల్ఓసీ పత్రాలను కార్యాలయ కార్యదర్శి ప్రత్తిపాటి శ్రీధర్ పంపిణీ చేశారు.

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM

విజయవాడ వన్‌టౌన్ : 90320 99986

స్పందనకు వందనం

✤ భవానీపురం రిలయన్స్ మార్ట్ వెనుక వీధిలో కుక్కల బెడద అధికంగా ఉందని స్థానికులు మేమున్నాం మీకు తోడుగాకు సమాచారం ఇచ్చారు. దీనికి స్పందించిన వెటర్నరీ అధికారులు కార్మికులతో కుక్కలను పట్టించారు. ✤ కుమ్మరిపాలెం సెంటర్‌లో రంగుమారిన మంచినీరు సరఫరా అవుతుందని స్థానికులు మేమున్నాం మీకు తోడుగాకు సమాచారం ఇవ్వగా స్పందించిన మంచినీటి విభాగం అధికారులు ఆ ప్రాంతంలో మంచినీటి పరీక్షలు నిర్వహించారు. **- న్యూస్‌టుడే, విజయవాడ వన్‌టౌన్**

? బ్రహ్మంగారి మఠం ప్రాంతంలో కుక్కల బెడద అధికంగా ఉంది. **- రజాక్, స్థానికుడు.** ✔ చర్యలు తీసుకుంటాం. **- సోమశేఖరరెడ్డి, వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్.** ? కలరా ఆసుపత్రి ఎదురు అమ్మవారి ఆలయం వీధిలో రంగుమారిన మంచినీరు సరఫరా అవుతుంది. **- బండారి, స్థానికుడు.** ✔ పరిశీలిస్తాం. **- రామకృష్ణ, ఏఈ, మంచినీటి విభాగం.**

– న్యూస్‌టుడే, విజయవాడ వన్‌టౌన్

విదేశాలకు కమిషనర్

నగరపాలక సంస్థ: నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర విదేశాలకు వెళుతున్నారు. ఈ మేరకు ఆయన ప్రభుత్వం నుంచి అనుమతి పొందారు. ప్యారిస్ తదితర దేశాల్లో పర్యటించేందుకు వెళుతున్నట్టు చెబుతుండగా అధికారికంగా మాత్రం ఆయన ఈనెల 10వ తేదీ నుంచి 24వ తేదీ వరకు సెలవు తీసుకున్నారు. ఈ మేరకు ప్రభుత్వం ఆయనకు సెలవు మంజూరు చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. శని, ఆదివారాలు సెలవు దినాలు కావడంతో ముందుగా ఆయన కర్ణాటక వెళ్లి అక్కడ నుంచి విదేశాలకు వెళ్లనున్నారు.

సేవా తోవలో యువత..!

గ్రామాల్లో సమస్యలు తెలుసుకుంటూ ప్రత్యేక శిబిరాలతో అవగాహన

చిట్టినగర్, న్యూస్‌టుడే

శ్రమదాన కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ విద్యార్థులు

విద్యార్థులకు చదువుతో పాటు సామాజిక బాధ్యత, కష్టపడే తత్వం పెంపొందించేందుకు 1969లో గాంధీ శత జయంతి ఉత్సవాల్లో భాగంగా కేంద్ర ప్రభుత్వం విద్యా సంస్థల్లో ఎన్ఎస్ఎస్ విభాగాన్ని ఏర్పాటు చేసింది. ఈ నేపథ్యంలో కొత్తపేట కేబీఎన్ కళాశాలలో 1972లో ఈ విభాగాన్ని ప్రారంభించింది. నాటి నుంచి నేటి వరకు విద్యార్థులను పలు సేవా కార్యక్రమాల్లో పాల్గొనే విధంగా కళాశాల యాజమాన్యం ప్రోత్సహిస్తుంది. విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలు, కమ్యూనికేషన్ స్కిల్స్ పెంపొందించడం, సమాజంపై అవగాహన కల్పించడం, ఆధ్యాత్మిక సేవలో తరించడం వల్ల వారిలో మానసికస్థైర్యం, దృఢ సంకల్పం పెంపొందించి భవిష్యత్తులో ముందుకు సాగేందుకు దోహదపడుతుంది. ఎన్ఎస్ఎస్‌లో చేరి సేవ చేస్తున్న కేబీఎన్ కళాశాల విద్యార్థుల గురించి తెలుసుకుందాం..!

ప్రజలతో మమేకం

మేము ఒక పక్క చదువుతో పాటు 3 ఏళ్లగా సామాజిక సేవలో భాగస్వామ్యం అవుతున్నాం. సమాజం పట్ల అవగాహన పెంచుకోవడంతో పాటుగా సమాజానికి ఏం అవసరమో తెలుసుకుని వాటిపై ప్రజలకు అవగాహన కల్పిస్తున్నాం. పర్యావరణ హితం కోసం మొక్కలు నాటుతున్నాం. అంబాపురం, పి.నైనవరం గ్రామాల్లో ప్రజల సమస్యలపై సర్వే చేశాం. రక్తదానం గురించి అవగాహన, డయేరియా వంటి వ్యాధి పట్ల ప్రజలను అప్రమత్తం చేయడం, హెల్త్ కిట్లు పంపిణీ చేయడం మాకు ఎంతో ఆత్మ సంతృప్తి కలిగించింది.

- దీప్తి దరహాస్, ఈశ్వర చంద్రిక ఎంబీఏ ద్వితీయ, జయశ్రీ బీఎస్సీ ఫైనలియర్

సెలవులు వృథా కాకుండా..

మేము ముగ్గురం ఎంబీఏ ప్రథమ సంవత్సరం చదువుతున్నాం. కళాశాలలో ఎన్ఎస్ఎస్ విభాగంలో చేరి 5 ఏళ్లుగా సేవలు అందిస్తున్నాం. దసరా ఉత్సవాల్లో సెలవులను వృథా చేయకుండా అమ్మవారి భక్తులకు సేవలు అందించే భాగ్యం కలిగింది. బుడమేరు వరద సమయంలో బాధితులను సురక్షిత ప్రాంతాలకు తరలించడం, వారికి వసతులు కల్పనలో మా వంతు ప్రాత వహిస్తున్నాం. ఎన్నికలు జరిగినప్పుడు వాలంటీర్లుగా పోలింగ్ కేంద్రాలకు వృద్ధులు, దివ్యాంగులను, నడవలేని వారిని తీసుకెళ్లి ఓటు వినియోగించుకునే విధంగా సాయం చేశాం. పర్యావరణ పరిరక్షణకు మొక్కలు నాటడం, సమాజాన్ని జాగృతం చేయడంలో కృషి చేస్తున్నాం.

- వెంకట అజయ్‌సాగర్, వరద్ధన్, గాలిబ్‌షాహెద్

విద్యార్థులు సామాజిక స్పృహ పెంచుకోవాలి

విజేతలకు బహుమతులు అందిస్తున్న సత్యబాబు

చిట్టినగర్, న్యూస్‌టుడే: విద్యార్థులు సామాజిక స్పృహను పెంపొందించుకోవాలని సీపీఎం ఫ్లోర్ లీడర్ బి.సత్యబాబు తెలిపారు. 'మీకు తెలిసిన స్వాతంత్ర్య పోరాట యోధులు' అనే అంశంపై వ్యాస రచన పోటీలు బాలోత్సవ వేదిక నిర్వహించిందన్నారు. బుధవారం విజేతలకు గొల్లపాలెంగట్టు అరుణా కాన్వెంట్‌లో బహుమతులు అందించారని చెప్పారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విద్యార్థులు విద్యతో పాటు సమాజాన్ని అధ్యయనం చేయాలని సూచించారు. కేబీఎన్ కళాశాల క్రీడావిభాగాధిపతి డి.హేమచంద్రరావు, జేవీవీ నాయకులు మోజెస్ మాట్లాడుతూ.. దేశ భవిష్యత్తు నేటి యువత విజ్ఞానంపై ఆధారపడి ఉందన్నారు. అనంతరం విజేతలకు బహుమతులు ప్రశంసాపత్రాలు అందించారు. కార్యక్రమంలో బాలోత్సవ కమిటీ సభ్యులు వరలక్ష్మి, సాంబశివరావు, క్యాంపస్ ఇన్‌ఛార్జి సతీష్ తదితరులు పాల్గొన్నారు.

దుర్గమ్మ సేవలో నారా రోహిత్ దంపతులు

ఇంద్రకీలాద్రి, న్యూస్‌టుడే: కార్తిక పౌర్ణమి సందర్భంగా ఇంద్రకీలాద్రిపై కొలువైన దుర్గమ్మను కథానాయకుడు నారా రోహిత్ దంపతులు బుధవారం దర్శించుకున్నారు. వారికి దేవస్థానం సిబ్బంది ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. అమ్మవారికి ప్రత్యేక పూజలు చేయించిన అనంతరం ఆశీర్వచన మండపంలో వేదపండితులు ఆశీర్వదించారు. ఛైర్మన్ బొర్రా రాధాకృష్ణ వారికి అమ్మవారి చిత్రపటం, శేషవస్త్రాలు, ప్రసాదాలు అందజేశారు.

నారా రోహిత్ దంపతులకు అమ్మవారి చిత్రపటం అందజేస్తున్న ఛైర్మన్ రాధాకృష్ణ

ఇంద్రకీలాద్రిపై వర్షంలోనే పూజలు

ఇంద్రకీలాద్రి, న్యూస్‌టుడే: ఇంద్రకీలాద్రిపై మల్లేశ్వరాలయ ప్రాంగణంలో కార్తిక పౌర్ణమిని పురస్కరించుకొని బుధవారం దీపాలు వెలిగించేందుకు వచ్చిన భక్తులు ఇబ్బందులు పడ్డారు. వర్షం కురవడంతో ఆలయ ప్రాంగణం వాననీటితో నిండిపోయింది. కనీసం నీటిని కూడా తొలగించే వారు కరవయ్యారు. మల్లేశ్వరాలయ ప్రాంగణంలో పూజలు చేసేందుకు భక్తులు తరలి వచ్చారు. పారిశుద్ధ్య సిబ్బంది కూడా స్పందించకపోవడంతో కొందరు అధికారుల తీరుపై భక్తులు అసహనం వ్యక్తం చేశారు. ఇంద్రకీలాద్రిపై పారిశుద్ధ్య పరిస్థితులు మెరుగు పరిచేందుకు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

వాననీటిలోనే పూజ చేస్తున్న భక్తులు

అక్రమ కట్టడాల బాధ్యులకు నోటీసులు

విజయవాడ నగరపాలక సంస్థ, న్యూస్‌టుడే: నగరంలో ఇటీవల కాలంలో అక్రమ కట్టడాలు మరింతగా పెరిగిపోతుండడంతో ఆగ్రహించిన నగరపాలక సంస్థ ఉన్నతాధికారులు.. ఆరుగురు టౌన్‌ప్లానింగ్ అధికారులు, సూపర్‌వైజర్లతో పాటు, ఇద్దరు సహాయ సిటీప్లానర్లు, ఒక డిప్యూటీ సిటీప్లానర్‌కు షోకాజ్ నోటీసులు జారీ చేశారు. వారంతా వారం రోజుల్లో సరైన వివరణ ఇవ్వాలని కోరారు. వారి పరిధిలోని అక్రమ కట్టడాలను గుర్తించి వాటిపై తీసుకున్న చర్యలతో కూడిన పూర్తి వివరణ ఇవ్వాలని, లేనిపక్షంలో శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని నోటీసులో హెచ్చరించారు. ఇప్పటి వరకు నలుగురు అధికారులు మాత్రం వివరణ ఇచ్చారు. మిగిలిన వారు గడువులోపు సరైన వివరణ ఇవ్వని పక్షంలో వారిపై శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని కార్పొరేషన్ ఉన్నతాధికారులు వెల్లడించారు.

శోభాయమానం.. ఆది దంపతుల గిరి ప్రదక్షిణ

ఇంద్రకీలాద్రి, న్యూస్‌టుడే: కార్తిక పౌర్ణమిని పురస్కరించుకొని శ్రీదుర్గామల్లేశ్వర స్వామి వార్ల దేవస్థానం ఆధ్వర్యంలో బుధవారం ఆదిదంపతుల గిరిప్రదక్షిణను శోభాయమానంగా నిర్వహించారు. గంగా, పార్వతీ సమేత దుర్గామల్లేశ్వర స్వామి వార్ల ఉత్సవ మూర్తులకు రుత్వికులు పూజలు చేశారు. దుర్గగుడి టోల్ గేటు వద్ద ఊరేగింపును ఈవో శీనానాయక్ ప్రారంభించారు. కుమ్మరిపాలెం సెంటరు నుంచి రథం సెంటరు మీదుగా తిరిగి ఊరేగింపు ఇంద్రకీలాద్రికి చేరుకుంది. భక్తులు ఆదిదంపతులకు హారతులు ఇచ్చి స్వాగతం పలికారు. సంప్రదాయ ప్రదర్శనలతో కళాకారులు అలరించారు. అమ్మవారిని స్వర్ణ కవచాలంకృత దుర్గాదేవిగా భక్తులకు దర్శనమిచ్చారు.

ప్రారంభోత్సవంలో దుర్గగుడి ఈవో శీనానాయక్, స్థానాచార్య శివప్రసాదశర్మ

నిత్యాన్నదాన పథకానికి విరాళం

ఇంద్రకీలాద్రి, న్యూస్‌టుడే: శ్రీదుర్గామల్లేశ్వర స్వామి వార్ల దేవస్థానం నిత్యాన్నదాన పథకానికి విజయవాడ అయ్యప్పనగర్‌కు చెందిన మన్నె సాయిచరణ్ రూ.1,01,116 విరాళాన్ని బుధవారం అందజేశారు. దాత కుటుంబానికి దేవస్థానం సిబ్బంది ఆలయ మర్యాదలతో అమ్మవారి దర్శనం చేయించారు. ఆశీర్వచన మండపంలో వేద పండితులు ఆశీర్వచనం చేశారు. దేవస్థానం ఛైర్మన్ బొర్రా రాధాకృష్ణ వారికి రసీదుతోపాటు అమ్మవారి చిత్రపటం, శేషవస్త్రాలు, ప్రసాదాలు అందజేశారు.

దాత సాయిచరణ్‌కు విరాళం రసీదు అందజేస్తున్న ఛైర్మన్ రాధాకృష్ణ

స్నానఘాట్ల వద్ద ఇబ్బందులు లేకుండా చర్యలు

నగరపాలక సంస్థ, న్యూస్‌టుడే: నగరంలోని స్నానఘాట్లకు వచ్చే భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని కమిషనర్ ధ్యానచంద్ర అధికారులను ఆదేశించారు. కృష్ణవేణిఘాట్, వినాయగుడి, కెనాల్ రోడ్డు, దుర్గాఘాట్ ప్రాంతాల్లో బుధవారం ఆయన పర్యటించారు. ఆయన మాట్లాడుతూ దుర్గమ్మ దర్శనానికి వచ్చే భక్తుల సంఖ్య ఇటీవల పెరగడంతో పాటు, ఇతర ప్రాంతాల నుంచి వచ్చే భక్తులు అధిక సంఖ్యలో వస్తున్నందున ఈ చర్యలు తీసుకోవాలని అన్నారు.

7న మహిళలకు క్యాన్సర్ పరీక్షలు

విజయవాడ వన్‌టౌన్, న్యూస్‌టుడే: పాతబస్తీలోని మహిళలకు కొత్తపేట షేక్ రాజా సాహెబ్ సామాజిక ఆరోగ్య కేంద్రంలో ఈనెల 7న గర్భాశయ క్యాన్సర్ పరీక్షలు ఉచితంగా నిర్వహించనున్నామని సూపరింటెండెంట్ డా. సారమ్మ బుధవారం చేసిన ఒక ప్రకటనలో తెలిపారు. 25 ఏళ్ల నుంచి 45 ఏళ్ల వారికి పరీక్షలు చేస్తామన్నారు.

మూడు చక్రాల సైకిల్ అందజేత

చిట్టినగర్, న్యూస్‌టుడే: సేవే ప్రధాన లక్ష్యంగా కేశినేని ఫౌండేషన్ ముందుకు సాగుతుందని తెలుగు యువత పశ్చిమ అధ్యక్షుడు ఆర్.మాధవ్ తెలిపారు. విజయవాడ పార్లమెంటు సభ్యుడు కె.శివనాథ్ ఆధ్వర్యంలో కేశినేని ఫౌండేషన్ సౌజన్యంతో 46వ డివిజన్‌కు చెందిన దివ్యాంగురాలు కోరాడ జానకికి మూడు చక్రాల సైకిల్ అందజేశారు. కార్యక్రమంలో నాయకులు గుర్రం కొండ, పి.లోకేష్, శ్రీను నాయక్, ఉప్పాడి రాము, భాజపా నాయకుడు శివకుమార్ పట్నాయక్ తదితరులు పాల్గొన్నారు.

ప్రత్యేక అలంకరణలో స్వామి

పాతశివాలయంలో..

చిట్టినగర్‌లో..

భవానీపురంలో..

ఆంజనేయవాగు వద్ద ఆలయంలో..

మల్లికార్జున స్వామికి భక్తుల అభిషేకం

ఓం.. శివోహం..

భవానీపురం, చిట్టినగర్, విద్యాధరపురం, న్యూస్‌టుడే: కార్తిక పౌర్ణమిని పురస్కరించుకుని పశ్చిమ నియోజక వర్గంలోని పలు శివాలయాలు భక్తులతో కిటకిటలాడాయి. ప్రత్యేక పూజలు చేసి ఆలయ ప్రాంగణంలో దీపాలు వెలిగించారు. ✤ పాలఫ్యాక్టరీ సమీపంలో విజయదుర్గా రామలింగేశ్వర పంచముఖ ఆంజనేయస్వామి వారి దేవస్థానంలో స్వామి వారికి పంచామృతాభిషేకాలు నిర్వహించినట్లు ఆలయ అర్చకులు వేంకట సుబ్రహ్మణ్య శాస్త్రి, పవన్‌కుమార్‌శర్మ తెలిపారు. ✤ ఆంజనేయవాగు సెంటర్‌లోని వీరాంజనేయస్వామి దేవస్థానం ప్రాంగణంలోని భ్రమరాంబ మల్లికార్జునస్వామి ఆలయ అర్చకుడు శ్రీనివాసరావు శర్మ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు చేసినట్లు ఆలయ ఈవో వై.సీతారామయ్య తెలిపారు. ✤ పాతబస్తీలోని శివాలయాల్లో కార్తి పౌర్ణమి వేడుకలు నేత్ర పర్వంగా కొనసాగాయి. ఆయా కార్యక్రమాల్లో ఈవోలు నటరాజన్ షణ్ముఖం, వెంకటరెడ్డి, వసంత మల్లికార్జున స్వామి ఆలయ ట్రస్టుబోర్డు ఛైర్మన్ సుదర్శనరావు పాల్గొన్నారు.

గోతుల రహదారితో ఇబ్బందులు..

పాల ఫ్యాక్టరీ సమీపంలోని వాల్మీకి కల్యాణ మండపం వద్ద రహదారి గోతులతో అధ్వానంగా మారింది. రోడ్డుకు మధ్యలో గోతులు పడటంతో తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయి. రెండు రోజుల కిందట వైఎస్ఆర్ కాలనీకి చెందిన తాపీపని చేసే రామకృష్ణ రాత్రి 10 గంటల సమయంలో చిట్టినగర్ నుంచి కాలనీకి వెళుతూ ఆ గోతుల్లో పడి గాయాల పాలయ్యారు. గోతులకు మరమ్మతులు చేయించి ప్రమాదాలు జరగకుండా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. **- న్యూస్‌టుడే, చిట్టినగర్**

రక్షిత నీరు వృథా

లంబాడీపేట, రాములు వీధిలో తాగునీటి డిస్ట్రిబ్యూషన్ పైపులైను పగిలి నీరు వృథాగా పోతుంది. పగిలిన దానికి ప్లాస్టిక్ సంచులు చుట్టారు. అయినా ఆగకుండా నీరు లీకు కావడంతో ఎగువ ప్రాంతానికి నీరందడం లేదని కొండ ప్రాంతవాసులు వాపోతున్నారు. పైగా నీరు కలుషితం అయ్యే ప్రమాదం ఉందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సంబంధిత అధికారులు వెంటనే స్పందించి మరమ్మతులు చేయాలని ఆ ప్రాంత వాసులు కోరుతున్నారు.

- న్యూస్‌టుడే, చిట్టినగర్

జాతీయ స్కూల్ గేమ్స్ బాక్సింగ్‌లో సత్తా

విజయవాడ క్రీడలు, న్యూస్‌టుడే: అరుణాచల్‌ప్రదేశ్‌లోని ఇటానగర్‌లో గత నెల 28 నుంచి ఈ నెల 3వ తేదీ వరకు జరిగిన 69వ జాతీయ స్కూల్ గేమ్స్ అండర్-17 బాక్సింగ్ ఛాంపియన్‌షిప్‌లో రాష్ట్ర క్రీడాకారులు మూడు కాంస్య పతకాలు కైవసం చేసుకున్నారని రాష్ట్ర స్కూల్ గేమ్స్ సమాఖ్య కార్యదర్శి జి.భానుమూర్తిరాజు తెలిపారు. 46-48 కేజీల కేటగిరీలో కొలుసు సాయి లోహిత్, 57-60 కేజీల కేటగిరీలో వేగి రాహుల్, 80+ కేటగిరీలో బోస ఈశ్వర్ చరణ్‌రెడ్డి కాంస్య పతకాలు గెలుపొందారని పేర్కొన్నారు. ఈ సందర్భంగా పతకాలు సాధించిన బాక్సర్లకు పాఠశాల విద్యాశాఖ సంచాలకుడు వి.విజయ్ రామరాజు, బి.శ్రీనివాసరావు అభినందనలు తెలిపారు.

పతకాలు సాధించిన బాక్సర్లు

వాహనం తగలబెట్టాడని ఫిర్యాదు

భవానీపురం, న్యూస్‌టుడే: స్థానిక శివాలయం వీధిలో సూర సాంబశివరావు కుటుంబసభ్యులతో కలిసి నివాసం ఉంటున్నారు. ఇటీవల ఇంటి ముందు నిలిపిన ద్విచక్రవాహనం నుంచి మంటలు వ్యాపించడంతో బయటకు వచ్చి చూడగా రోహిత్ అనే యువకుడు టపాసులు కాల్చడం వల్లనే ఈ ప్రమాదం జరిగినట్లు గుర్తించి బుధవారం పోలీసులకు ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

యువతిపై అత్యాచారయత్నం

హైదరాబాద్, న్యూస్‌టుడే: ఇన్‌స్టాగ్రామ్‌లో పరిచయమైన యువతిపై ఓ యువకుడు అత్యాచారయత్నానికి పాల్పడ్డాడు. ఎస్సార్‌నగర్ పోలీసుల వివరాల ప్రకారం.. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం విజయవాడకు చెందిన యువతి(29) బంజారాహిల్స్ ప్రాంతంలో నివాసముంటూ ప్రైవేటు సంస్థలో పనిచేస్తోంది. ఆమెకు అమీర్‌పేట ధరంకరం రోడ్డులోని ఓ అపార్ట్‌మెంట్‌లో నివాసముంటున్న అర్జున్‌రెడ్డి(30) గత నెలలో ఇన్‌స్టాగ్రామ్ ద్వారా పరిచయమయ్యాడు. స్నేహం పేరిట ఆమెతో రోజూ మాట్లాడేవాడు. ఈ నెల ఒకటో తేదీన యువతిని తన ఇంటికి పిలిపించుకుని మద్యం మత్తులో అసభ్యంగా ప్రవర్తించడంతో పాటు అత్యాచారయత్నానికి పాల్పడ్డాడు. తీవ్రంగా ప్రతిఘటించిన బాధితురాలు కేకలు వేసి అక్కడి నుంచి తప్పించుకుంది. ఈ విషయాన్ని ఆమె తన తల్లిదండ్రులకు చెప్పారు. వారి సూచన మేరకు ఎస్సార్‌నగర్ పోలీసులకు బుధవారం బాధితురాలు ఫిర్యాదు చేశారు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

రక్తదాన శిబిరం ఏర్పాటు

శిబిరంలో యూబీఐ రీజనల్ హెడ్ తిలక్, డిప్యూటీ జోనల్ హెడ్ రవిశంకర్

విద్యాధరపురం, న్యూస్‌టుడే: యూనియన్ బ్యాంక్ 107వ వ్యవస్థాపక దినోత్సవాన్ని పురస్కరించుకొని సామాజిక బాధ్యతగా బ్యాంకు ఉద్యోగులు బుధవారం రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. ప్రాణాపాయ స్థితిలో ఉన్నవారిని కాపాడేందుకు రక్తదానం ముఖ్యమని యూబీఐ విజయవాడ రీజనల్ హెడ్ తిలక్ అన్నారు. బ్యాంకు ఉద్యోగులు, అధికారులు రక్తదానం చేసేందుకు ముందుకు రావడం శుభపరిణామమన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ జోనల్ హెడ్ రవిశంకర్, డిప్యూటీ రీజనల్ హెడ్స్ రవిరాజు, చందన, శ్రీరూప పాల్గొన్నారు.

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు
Cell: 98496 97616

సహకార బ్యాంకుల పాత్ర ఎనలేనిది

విజయవాడ వన్‌టౌన్, న్యూస్‌టుడే: మెరుగైన సమాజం రూపకల్పనలో సహకార బ్యాంకుల పాత్ర ఎనలేనిదని విశాఖపట్నం కో-ఆపరేటివ్ బ్యాంక్ లిమిటెడ్ డైరెక్టర్ ఎన్.అంజయ్య అన్నారు. బుధవారం విశాఖపట్నం కో-ఆపరేటివ్ బ్యాంక్ విజయవాడ వన్‌టౌన్ బ్రాంచ్ ఆధ్వర్యంలో కొత్తపేటలోని కోరగంజి ఫంక్షన్ హాల్‌లో అంతర్జాతీయ సహకార సంవత్సరం సందర్భంగా సహకార సదస్సు నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన అంజయ్య మాట్లాడుతూ.. సహకార బ్యాంకులు కేవలం ఆర్థిక కార్యకలాపాలకు మాత్రమే పరిమితం కాకుండా సభ్యులు, సమాజ శ్రేయస్సు కోసం కృషి చేస్తాయని చెప్పారు. సమాజాభివృద్ధిలో సహకార బ్యాంకులు కీలక పాత్ర వహిస్తున్నాయని చెప్పారు. విశాఖపట్నం కోపరేటివ్ బ్యాంక్ డైరెక్టర్ సి.కోటేశ్వరరావు మాట్లాడుతూ.. కొంతమంది వ్యక్తులు సమష్టిగా పని చేయడమే సహకార రంగం గొప్పతనమని వివరించారు. కార్యక్రమంలో బ్యాంకు జోనల్ మేనేజర్, విజయవాడ వన్ టౌన్ బ్రాంచ్ మేనేజర్, పలువురు బ్యాంకు ఖాతాదారులు తదితరులు పాల్గొన్నారు.

సినిమాలు

★ **మాస్ జాతర:** శైలజ, ఊర్వశి ఐనాక్స్(గాంధీనగర్), రవీంద్ర సినిమాస్(పాయకాపురం), రామ్ సినిమాస్(గుణదల), రాజకుమారి, సాయిరామ్, సౌమ్య(వన్‌టౌన్), స్వాతి(భవానీపురం), లైలా మాల్, పీవీపీ మాల్, పీవీఆర్ మాల్(బందరు రోడ్డు), ట్రెండ్‌సెట్ మాల్(క్యాపిటల్ సినిమాస్), ఎల్ఈపీఎల్ ఐనాక్స్(పటమట), పవర్ వన్ మాల్(కానూరు). ★ **కర్మణ్యే వాధికారస్తే:** నవరంగ్(గవర్నరుపేట). ★ **తెలుసు కదా:** అలంకార్. ★ **తెలుసు కదా, మిత్ర మండలి, డ్యూడ్:** జీ-3(రాజ్-యువరాజ్), మిరాజ్, ఊర్వశి ఐనాక్స్(గాంధీనగర్), స్వర్ణాకాంప్లెక్స్(గవర్నర్‌పేట), తారా స్క్రీన్స్, రవీంద్ర సినిమాస్(పాయకాపురం), రామ్ సినిమాస్(గుణదల), రాజకుమారి, సాయిరామ్, సౌమ్య(వన్‌టౌన్), స్వాతి(భవానీపురం), లైలా మాల్, పీవీపీ మాల్, పీవీఆర్ మాల్(బందరు రోడ్డు), ట్రెండ్‌సెట్ మాల్(క్యాపిటల్ సినిమాస్), ఎల్ఈపీఎల్ ఐనాక్స్(పటమట), పవర్ వన్ మాల్(కానూరు). ★ **కె-ర్యాంప్:** ఊర్వశి ఐనాక్స్(గాంధీనగర్), రవీంద్ర సినిమాస్(పాయకాపురం), లైలా మాల్, పీవీపీ మాల్, పీవీఆర్ మాల్(బందరు రోడ్డు), ట్రెండ్‌సెట్ మాల్(క్యాపిటల్ సినిమాస్), ఎల్ఈపీఎల్ ఐనాక్స్(పటమట), పవర్ వన్ మాల్(కానూరు). – న్యూస్‌టుడే, విజయవాడ వన్‌టౌన్

గుత్తేదారుల నుంచి కూలీలకు విముక్తి

పెంట్లవెల్లి, న్యూస్‌టుడే: నాగర్‌కర్నూల్ జిల్లా పెంట్లవెల్లి మండలంలోని మంచాలకట్ట, మల్లేశ్వరం వద్ద కృష్ణానదిలో చేపలు పట్టించే గుత్తేదారుల దగ్గర పనిచేస్తున్న ఇతర రాష్ట్రాలకు చెందిన కూలీలకు ఎస్సై రామన్ గౌడ్ విముక్తి కల్పించారు. బాధితులు చరవాణి ద్వారా వారి కుటుంబ సభ్యులకు గుత్తేదారుడు పెడుతున్న ఇబ్బందులు తెలిపారు. బాధిత కుటుంబ సభ్యులు స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. దీంతో సిబ్బందితో కలిసి దాడులు నిర్వహించిన పోలీసులు గుత్తేదారుల చెర నుంచి నలుగురికి విముక్తి కల్పించారు. గురుమూర్తి (శ్రీకాకుళం), శంకర్ (విజయవాడ), దుర్గాప్రసాద్ (ఉత్తరప్రదేశ్), పంచలాలు (ఛత్తీస్‌గఢ్)లకు గుత్తేదారుడి నుంచి రావాల్సిన జీతం డబ్బులను ఇప్పించి, వారి గ్రామాలకు పంపిస్తామన్నారు.

మద్యం తరలించిన కేసులో జైలు

భవానీపురం, న్యూస్‌టుడే: మద్యం తరలిస్తూ పట్టుబడిన ఐదుగురికి ఆరు నెలల జైలు శిక్ష, రూ.2 లక్షలు జరిమానా విధిస్తూ చీఫ్ జ్యుడిషియల్ మెజిస్ట్రేట్ కోర్టు న్యాయమూర్తి బి.రాధారాణి బుధవారం తీర్పు చెప్పారు. వివరాలిలా ఉన్నాయి... గొల్లపూడి ప్రాంతంలో భవానీపురం పోలీసులకు 2 సెప్టెంబరు 2020న వాహన తనిఖీలను చేపడుతున్నారు. పోలీసులను చూసి ఇద్దరు వ్యక్తులు పారి పోవడంతో చూసి అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద తెలంగాణ రాష్ట్రానికి చెందిన రూ.48 వేలు విలువైన 250 క్వార్టర్ సీసాలు లభించాయి. వారిని విచారించగా.. గుంటుపల్లి ప్రాంతానికి చెందిన వెలిసెల శివకుమార్, మాణికొండ రవికుమార్, కిలాడీ నరసయ్య, భూక్యా జమున, విజయవాడ మాచవరం ప్రాంతంలో నివాసం ఉండే గోడె అంకమ్మ తదితరులు మద్యం విక్రయాలు చేస్తున్నట్లు తేలింది. కేసు నమోదు చేసిన పోలీసులు ఆధారాలను కోర్టుకు సమర్పించగా.. విచారించి న్యాయమూర్తి తీర్పు వెలువరించారు.

భర్త అదృశ్యంపై ఫిర్యాదు

భవానీపురం: భర్త కనిపించడం లేదని భార్య భవానీపురం పోలీసులకు బుధవారం ఫిర్యాదు చేశారు. కానూరులోని మురళీనగర్‌లో పెరుమాళ్ల మాధురి, శ్యాం ప్రవీణ్‌కుమార్ దంపతులు నివాసం ఉంటున్నారు. వారికి మూడేళ్ల కిందట వివాహమైంది. మూడు నెలల కుమార్తె ఉంది. విశాఖపట్నంలో ఉంటున్న ప్రవీణ్‌కుమార్ తల్లి వద్ద పాపను పెంచుతున్నారు. ఈ విషయమై దంపతుల మధ్య గొడవలు జరుగుతున్నాయి. ఈనెల 3న పాపను తీసుకు రావాలని తల్లికి ప్రవీణ్‌కుమార్ చెప్పాడు. 4న పాపను తీసుకు రాకుండా ఆమె ఒంటరిగా వచ్చింది. దీంతో ప్రవీణ్‌కుమార్ మనస్తాపానికి గురయ్యాడు. 5వ తేదీ ఉదయం మాధురి చరవాణికి 'మిస్ యూ అమ్మ' అనే సందేశం వచ్చింది. చరవాణి లొకేషన్ ఆధారంగా గొల్లపూడి పశ్చిమ బైపాస్ వద్దకు భార్య వెళ్లగా ద్విచక్రవాహనం కనిపించింది. ప్రవీణ్‌కుమార్ ఆచూకీ తెలియలేదు. దీంతో భార్య పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఎస్‌డీఆర్ఎఫ్ సిబ్బంది నదిలో గాలించినా ఎలాంటి ఆచూకీ తెలియలేదు.

ప్రకటన

మా క్లయింట్ అయిన శ్రీ రాయల అమ్మనాచార్యులు గారి కుమారుడు శ్రీ రాయల జగన్మోహన్‌రావు యావన్మందికీ తెలియజేయునది ఏమనగా..

మా క్లయింట్ తండ్రిగారైన శ్రీ రాయల అమ్మనాచార్యులు గారు ది. 22-04-2002న సేల్ డీడ్‌ను "The Executive Engineer, Housing, APHB, Vijayawada City" వారి నుంచి కొనుగోలు చేసినారు. ఆ డాక్యుమెంటును విజయవాడలోని జిల్లా రిజిస్ట్రార్ వారి ఆఫీస్‌లో నెం. 2915/2002రుగా రిజిస్టర్ చేయబడినది.

నా క్లయింట్ సదరు ఒరిజినల్ డాక్యుమెంట్‌ను ది. 01-11-2025న లోన్‌కోసం బ్యాంకుకు వెళ్లే దారిలో ఈ డాక్యుమెంట్‌ను బైక్ (AP40EX 4784) పై తీసుకువెళ్తుండగా జారి పడిపోయినది. ఎంత వెతికినా దొరకలేదు. కాబట్టి ఈ ఒరిజినల్ డాక్యుమెంట్ నెం. 2915/2002రు ఎవరికైనా దొరికిన యెడల, నాకు గానీ/ నా క్లయింట్‌కు గానీ ఈ దిగువ అడ్రసుకు తెలియపరచగలరు. అట్లు కాక ఈ డాక్యుమెంట్‌ను ఎవరైనా మిస్యూజ్ చేసిన యెడల మేము తీసుకునే సివిల్ మరియు క్రిమినల్ చర్యలకు బాధ్యులు కాగలరు.

Owner : Sri R.Jaganmohan Rao,
Second Floor, MIG 160/3,
HB Colony, Bhavanipuram, Vijayawada.
Phone No: 92919 05031

Sri BVSR Prasad, Advocate
#76-70-17/5, Flat No: 5, MIG,
HB Colony, Police Station Road,
Bhavanipuram, Vijayawada.
Cell: 94401 74693

(c) eenadu

విజయవాడ మధ్య

వంకాయలు-40/52/56, టమాటా-22/28, బెండ-46, పచ్చిమిర్చి-25, కాకర-42, బీర-46/50, క్యాలీ ఫ్లవర్-20/25, క్యాబేజీ-28, క్యారెట్-56/84, దొండ-40, బంగాళదుంప-28, ఉల్లిపాయలు-24, గోరుచిక్కుళ్లు-48, దోస-22, సొర-25, పొట్ల-28/25, అరటికాయ-5/6, చామదుంప-28, అల్లం-80, మునగ-10/8, ఆకు కూరలు (కట్ట)-4/10, కంద-50, బీట్ రూట్-50, కీరదోస-40, బీన్స్-80/90, క్యాప్సికమ్-75, చింతకాయలు-70, నిమ్మ (డజను)-24/30, కొత్తిమీర-14/28, పుదీనా-5/20, ముల్లంగి-10, పచ్చిమామిడి-20/15 (నిన్నటివి). నగరంలోని రైతుబజార్లలో ఈ ధరలు (రూ.ల్లో) వర్తిస్తాయి. - ఎన్టీఆర్ కలెక్టరేట్, విజయవాడ

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM

సీతారాంపురం-63036 11232, పాయకాపురం- 90631 44761

స్పందనకు వందనం

పాయకాపురం, న్యూస్‌టుడే : అజిత్‌సింగ్‌నగర్ కృష్ణాహోటల్ సెంటర్‌లో రంగుమారిన మంచినీరు సరఫరా అవుతోందని స్థానికులు 'మేమున్నాం మీకు తోడుగా'కు సమాచారం ఇచ్చారు. దీనిపై బుధవారం 'ఈనాడు'లో వార్త ప్రచురితమైంది. స్పందించిన మంచినీటి విభాగం అధికారులు కాలువల పక్కనే ఉన్న పైపులైన్లకు మరమ్మతులు నిర్వహించారు.

❖ అజిత్‌సింగ్‌నగర్ గంగానమ్మ ఆలయం రైలు పట్టాల వైపు ఉన్న ప్రాంతంలో చెత్త సేకరణకు సిబ్బంది రావడం లేదు. సమస్యపై 'ఈనాడు'లో వచ్చిన వార్తకు పారిశుద్ధ్య అధికారులు స్పందించారు. కార్మికులతో చెత్త సేకరించారు.

? ఉడాకాలనీ నుంచి కరకట్టకు వెళ్లే రహదారి గుంతలమయంగా మారింది. - చిన్నారావు, స్థానికుడు

✔ పరిశీలించి గుంతలు పూడ్చివేస్తాం. - సతీష్, సర్కిల్-2, ఏఈ

? వాంబేకాలనీ 61వ డివిజన్ వార్డు సచివాలయం ప్రాంతంలో చెత్త సేకరణకు సిబ్బంది రావడం లేదు. - భార్గవి, స్థానికురాలు

✔ తరచూ చెత్త సేకరించేలా చర్యలు తీసుకుంటాం. - శ్రీనివాసరావు, స్థానిక శానిటరీ అధికారి

- న్యూస్‌టుడే, పాయకాపురం

అక్రమ కట్టడాల బాధ్యులకు నోటీసులు

విజయవాడ నగరపాలక సంస్థ: నగరంలో ఇటీవల కాలంలో అక్రమ కట్టడాలు మరింతగా పెరిగిపోతుండడంతో ఆగ్రహించిన నగరపాలక సంస్థ ఉన్నతాధికారులు.. ఆరుగురు టౌన్‌ప్లానింగ్ అధికారులు, సూపర్‌వైజర్లతో పాటు, ఇద్దరు సహాయ సిటీప్లానర్లు, ఒక డిప్యూటీ సిటీప్లానర్‌కు షోకాజ్ నోటీసులు జారీ చేశారు. వారంతా వారం రోజుల్లో సరైన వివరణ ఇవ్వాలని కోరారు. వారి పరిధిలోని అక్రమ కట్టడాలను గుర్తించి వాటిపై తీసుకున్న చర్యలతో కూడిన పూర్తి వివరణ ఇవ్వాలని, లేనిపక్షంలో శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని నోటీసులో హెచ్చరించారు. ఇప్పటి వరకు నలుగురు అధికారులు మాత్రం వివరణ ఇచ్చారు. మిగిలిన వారు గడువులోపు సరైన వివరణ ఇవ్వనిపక్షంలో వారిపై శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని కార్పొరేషన్ ఉన్నతాధికారులు వెల్లడించారు.

రహదారులకు మోక్షం..!

బావాజీపేటలో మెరుగుపడిన డ్రైనేజీ వ్యవస్థ

బావాజీపేట, సత్యనారాయణపురం (గాంధీనగర్), న్యూస్‌టుడే

గత వైకాపా ప్రభుత్వంలో పాలకులు నిర్లక్ష్యంగా వ్యవహరించడంతో బావాజీపేటలో అభివృద్ధి పూర్తిగా కుంటుపడింది. పేద, మధ్య తరగతి ప్రజలు ఎక్కువగా నివసించే ఈ ప్రాంతంలో.. కూటమి ప్రభుత్వం రాకతో అభివృద్ధి పనులు వేగంగా జరుగుతున్నాయి. గతంలో రహదారులు అస్తవ్యస్తంగా ఉండేవి. కాలువల్లో పూడిక తీయకపోవడంతో దోమలు విజృంభించి స్థానికులు వ్యాధుల బారినపడేవారు. పైపులైన్ల మరమ్మతుల కోసం ఎక్కడపడితే అక్కడ గోతులు తవ్వి వదిలేయడంతో రోజుకో ప్రమాదం జరిగేది. ఇరువైపులా కొంత మంది రహదారులను ఆక్రమించి వ్యాపారాలు నిర్వహించడంతో

రహదారి పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు

ట్రాఫిక్ సమస్య తలెత్తేది. తాజాగా ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు ఈ డివిజన్‌పై ప్రత్యేక దృష్టి పెట్టడంతో అభివృద్ధి పనులు ఊపందుకున్నాయి. రూ.లక్షల వ్యయంతో రోడ్లు వేసి అందంగా తీర్చిదిద్దుతున్నారు. డ్రైనేజీ వ్యవస్థ మెరుగుపడింది. నిత్యం రద్దీగా ఉండే సాంబమూర్తి రోడ్డులో అక్రమణలతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. వాహనాల రాకపోకలకు ఇబ్బందిగా మారింది. ఏళ్లతరబడి ఉన్న ఈ సమస్యను పరిష్కరించాలని స్థానికులు కోరుతున్నారు.

సైడు కాలువల అభివృద్ధి

బావాజీపేటలోని సుమారు కోటి రూపాయలతో రహదారులు నిర్మించారు. బావాజీపేట, దుర్గాపురం మధ్య రూ.20లక్షలతో సైడు కాలువలను అభివృద్ధి చేశారు. పసుపులేటి వారి వీధిలో పేవర్ బ్లాక్స్ నిర్మాణానికి రూ.19 లక్షలతో పనులు చేపట్టనున్నారు.

నమూనాగా తీర్చిదిద్దుతాం

గత ప్రభుత్వంలో ఈ ప్రాంత అభివృద్ధిని పూర్తిగా విస్మరించారు. 27వ డివిజన్‌ను ఆదర్శంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నాం. రహదారుల నిర్మాణంపై ప్రత్యేక దృష్టి పెట్టాం. ట్రాఫిక్ సమస్యను పరిష్కరిస్తాం. ఇప్పటికే చాలా వరకు అభివృద్ధి చేశాం. కొన్ని టెండర్ల దశలో ఉన్నాయి. రానున్న రోజుల్లో మరిన్ని పనులు చేస్తాం.

- బొండా ఉమామహేశ్వరరావు, ఎమ్మెల్యే

విదేశాలకు కమిషనర్ పయనం

విజయవాడ నగరపాలక సంస్థ, న్యూస్‌టుడే: నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర విదేశాలకు వెళుతున్నారు. ఈ మేరకు ఆయన ప్రభుత్వం నుంచి అనుమతి పొందారు. ప్యారిస్ తదితర దేశాల్లో పర్యటించేందుకు వెళుతున్నట్టు చెబుతుండగా అధికారికంగా మాత్రం ఆయన ఈనెల 10వ తేదీ నుంచి 24వ తేదీ వరకు సెలవు తీసుకున్నారు. ఈ మేరకు ప్రభుత్వం ఆయనకు సెలవు మంజూరు చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది.

మైనార్టీల సమస్యలు పరిష్కరించండి

అజిత్‌సింగ్‌నగర్, న్యూస్‌టుడే : మైనార్టీల సమస్యలు పరిష్కరించేలా కృషి చేయాలని మధ్య నియోజకవర్గ ప్రభుత్వ ఖాజీ సయ్యద్ షాబాషి(అబ్దుల్లా)కి ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు సూచించారు. బుధవారం అజిత్‌సింగ్‌నగర్‌లోని తెదేపా కార్యాలయంలో అబ్దుల్లాని ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. మైనార్టీల అభ్యున్నతి, సంక్షేమానికి తెదేపా నిరంతరం కృషి చేస్తోందని చెప్పారు. కార్యక్రమంలో విజయవాడ నగర మైనార్టీ మత పెద్దలు, నియోజకవర్గ నాయకులు పాల్గొన్నారు.

స్నానఘాట్ల వద్ద ఇబ్బందులు లేకుండా చర్యలు

అధికారులకు సూచనలిస్తున్న కమిషనర్ ధ్యానచంద్ర

విజయవాడ నగరపాలక సంస్థ, న్యూస్‌టుడే: నగరంలోని స్నానఘాట్లకు వచ్చే భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని కమిషనర్ ధ్యానచంద్ర అధికారులను ఆదేశించారు. కృష్ణవేణిఘాట్, వినాయగుడి, కెనాల్ రోడ్డు, దుర్గాఘాట్ ప్రాంతాల్లో బుధవారం ఆయన పర్యటించారు. ఆయన మాట్లాడుతూ దుర్గమ్మ దర్శనానికి వచ్చే భక్తుల సంఖ్య ఇటీవల పెరగడంతో పాటు, ఇతర ప్రాంతాల నుంచి వచ్చే భక్తులు అధిక సంఖ్యలో వస్తున్నందున ఈ చర్యలు తీసుకోవాలని అన్నారు. ఘాట్ల వద్ద తాత్కాలిక మరుగుదొడ్లు ఏర్పాట్లు చేసి వాటిని మరింత శుభ్రంగా ఉంచాలని తెలిపారు. భక్తులకు తాగునీరు అందుబాటులో ఉంచాలని, డ్రోన్ల సాయంతో భక్తుల సంఖ్యను లెక్కించి అందుకు అనువుగా సౌకర్యాలు కల్పించాలని సూచించారు.

పిల్లల చదువులపై దృష్టిపెట్టండి

అజిత్‌సింగ్‌నగర్ : దళిత బహుజన రిసోర్స్ సెంటర్(డీబీఆర్‌సీ) ఆధ్వర్యంలో తన్నీల్ ఆర్గనైజేషన్, మలబార్ గోల్డ్ సహకారంతో న్యూరాజరాజేశ్వరిపేట జేఎన్‌ఎన్‌యూఆర్‌ఎం బ్లాకుల్లో మైక్రో లెవెల్ సెంటర్‌ను బుధవారం ఏర్పాటు చేశారు. రాష్ట్ర నాగవంశ సంక్షేమ అభివృద్ధి కార్పొరేషన్ ఛైర్మన్ ఎరుబోతు రమణారావు మాట్లాడుతూ.. ప్రభుత్వం నిరుపేదల సంక్షేమానికి అనేక పథకాలు అమలు చేస్తోందని చెప్పారు. పిల్లల విద్యపై తల్లిదండ్రులు శ్రద్ధచూపాలని కోరారు. మలబార్ గోల్డ్ మేనేజర్ అర్జున్ మాట్లాడుతూ.. ఈ సెంటర్ ద్వారా చెత్త ఏరుకుని జీవించే వారి పిల్లల విద్య, ఆరోగ్యం, జీవన ప్రమాణాల్లో మార్పులు తీసుకురావడమే లక్ష్యమని తెలిపారు. ప్రతి రోజు పిల్లలకు పాలు, గుడ్లు వంటి పౌష్టికాహారం అందిస్తామని చెప్పారు. అలాగే పుస్తకాలు, యూనిఫాం, బూట్లు, క్రీడా సామగ్రి ఇస్తామని వివరించారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి ఇమ్మానుయేల్, డీబీఆర్‌సీ కోఆర్డినేటర్లు రమాదేవి, రమేష్, తన్నీల్ సంస్థ ప్రతినిధులు ఆమీన్, మనోహర్, శానిటరీ ఇన్‌స్పెక్టర్ హేమంత్ పాల్గొన్నారు.

మాట్లాడుతున్న రమణారావు

వంట పాత్రల వితరణ

అజిత్‌సింగ్‌నగర్ : డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ పిలుపు మేరకు పేదలకు ఉచితంగా అన్నదానం చేస్తున్నట్లు డొక్కా సీతమ్మ ఛారిటబుల్ ట్రస్టు వ్యవస్థాపకురాలు అవుటుపల్లి విజయ కుమారి తెలిపారు. బుధవారం దాత దాసరి ప్రశాంతి రూ.25 వేల విలువైన వంట సామగ్రిని కృష్ణా హోటల్ సెంటర్‌లోని ట్రస్టు కార్యాలయంలో అందజేశారు. జనసేన పార్టీ మధ్య నియోజకవర్గ పరిశీలకుడు శ్యాంప్రసాద్, ఆల్ ఇండియా చిరంజీవి యువత ప్రతినిధి కృష్ణప్రసాద్ పాల్గొన్నారు.

బోర్డు పునరుద్ధరణకు విజ్ఞప్తి

గవర్నర్‌పేట, న్యూస్‌టుడే : భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డును పునరుద్ధరించి కార్మికులకు ఉన్న సంక్షేమ పథకాలను కొనసాగించాలని ఎన్టీఆర్ జిల్లా బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ (సీఐటీయూ) విజ్ఞప్తి చేసింది. బుధవారం యూనియన్ నాయకులు ఉప కార్మిక కమిషనర్ ధనలక్ష్మిని కలిసి వినతి పత్రం సమర్పించారు. కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కోరారు. సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు ఎ.వెంకటేశ్వరరావు మాట్లాడుతూ.. సంక్షేమ బోర్డును పునరుద్ధరిస్తామని కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీని విస్మరించిందని విమర్శించారు. సమస్యల పరిష్కారం కోరుతూ నవంబరు 20న ధర్నాచౌక్‌లో ధర్నా నిర్వహిస్తామని తెలిపారు. ప్రభుత్వం స్పందించి చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పెద్ది నరసింహారావు, పి.అప్పారావు, ఎం.బాబూరావు, సుధాకర్‌రెడ్డి, సుబ్బారెడ్డి, బి.వి.రాజు తదితరులు పాల్గొన్నారు.

ఉప కార్మిక కమిషనర్‌కు వినతిపత్రం ఇస్తున్న యూనియన్ నాయకులు

దేవాలయ నిర్మాణానికి శంకుస్థాపన

పాయకాపురం, న్యూస్‌టుడే : స్థానిక 61వ డివిజన్, శాంతినగర్‌లో దేవి ఉపాసకురాలు నవ్యభవానీ, సుమ భవానీల సారథ్యంలో ఏర్పాటవుతున్న చంద్రమౌళీశ్వర స్వామి సమేత ధరణి దుర్గమ్మ దేవాలయానికి బుధవారం ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు శంకుస్థాపన చేశారు. కొబ్బరికాయ కొట్టి పూజలు చేశారు. ఆయన మాట్లాడుతూ... శాంతినగర్‌లో ఆధ్యాత్మిక వాతావరణం ఏర్పడుతుందని చెప్పారు. తెదేపా నాయకుడు దాసరి దుర్గారావు తదితరులు పాల్గొన్నారు.

పూజా కార్యక్రమంలో విప్ బొండా

వ్యాపారులకు పూర్తి సహకారం

సత్యనారాయణపురం(గాంధీనగర్), న్యూస్‌టుడే : వ్యాపారులకు పూర్తి సహకారం అందిస్తూ.. వారి సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళతామని ఆంధ్రప్రదేశ్ ఫెడరేషన్ ఆఫ్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీస్ అధ్యక్షుడు వక్కలగడ్డ భాస్కరరావు తెలిపారు. బుధవారం ఛాంబర్ నూతన కార్యాలయాన్ని బీఆర్‌టీఎస్ రోడ్డులోని సాయిఇనగవి టవర్స్ మూడో అంతస్తులో ప్రారంభించారు. వ్యాపారులకు నిత్యం అందుబాటులో ఉంటామని చెప్పారు. ఛాంబర్ ప్రధాన కార్యదర్శి పీఎస్‌ఎన్ వరప్రసాద్, ఉపాధ్యక్షుడు బి.రామకృష్ణ, పి.రామకుమార్, సందీప్ తదితరులు పాల్గొన్నారు.

ప్రారంభోత్సవ కార్యక్రమంలో భాస్కరరావు, ఇతర సభ్యులు

శక్తి యాప్‌పై విస్తృత ప్రచారం

సూర్యారావుపేట, న్యూస్‌టుడే : మహిళలు, బాలికల రక్షణ కోసం రూపొందించిన మహిళా చట్టాలు, అత్యవసర సమయంలో ఉపయోగపడే శక్తియాప్ ఇతర టోల్ ఫ్రీ నంబర్లపై శక్తిటీం బృందాలు ప్రజలకు అవగాహన కల్పిస్తున్నాయి. పోలీస్ కమిషనర్ ఎస్.వి.రాజశేఖరబాబు ఆదేశాల మేరకు పాఠశాలలు, కళాశాలలకు వెళ్లి శక్తి యాప్ విశిష్టతను తెలియజేస్తున్నారు. బహిరంగ ప్రదేశాల్లో మహిళలకు యాప్ ఉపయోగాలను వివరిస్తున్నారు. వారి చరవాణుల్లో యాప్‌ను ఇన్‌స్టాల్ చేయిస్తున్నారు. బుధవారం పలు ప్రాంతాల్లో విద్యార్థినులకు గుడ్ టచ్, బ్యాడ్ టచ్, పోక్సో చట్టం, డయల్ 112 తదితర విషయాలు తెలియజేసి వారి ప్రాధాన్యత తెలియజేశారు.

విద్యార్థినులకు అవగాహన కల్పిస్తున్న సభ్యులు

7న మహిళలకు క్యాన్సర్ పరీక్షలు

విజయవాడ వన్‌టౌన్, న్యూస్‌టుడే: పాత బస్తీలోని మహిళలకు కొత్తపేట షేక్ రాజా సాహెబ్ సామాజిక ఆరోగ్య కేంద్రంలో ఈనెల 7న గర్భాశయ క్యాన్సర్ పరీక్షలు ఉచితంగా నిర్వహించనున్నామని సూపరింటెండెంట్ డా. సారమ్మ బుధవారం చేసిన ఒక ప్రకటనలో తెలిపారు. 25 ఏళ్ల నుంచి 45 ఏళ్ల వారికి పరీక్షలు చేస్తామన్నారు.

గవర్నర్‌పేట శివాలయంలో

కాశీవిశ్వేశ్వరస్వామి

కార్మికపురంలో మల్లేశ్వరస్వామి

మధురానగర్‌లో లింగాకారంలో దీపాలు వెలిగించిన మహిళలు

కార్తిక దీపం.. దేదీప్యమానం..!

భక్తులతో ఆలయాలు కిటకిట

కార్తిక పౌర్ణమి సందర్భంగా నగరంలోని శివాలయాలు భక్తులతో కిటకిటలాడిపోయాయి. వేకువజాము నుంచి వేలాది మంది భక్తులు స్వామివారిని దర్శించుకుని పూజలు చేశారు. అభిషేకాలు నిర్వహించారు. రాత్రి జ్వాలా తోరణం వెలిగించారు. ఆలయాల నిర్వాహకులు, అధికారులు ఏర్పాట్లు చేశారు. - న్యూస్‌టుడే బృందం

కార్మికపురం కూర్మయ్య వంతెన వద్ద దీపాలంకరణ

సత్యనారాయణపురం కాశీవిశ్వేశ్వరస్వామి ఆలయం వద్ద జ్వాలాతోరణం



కస్తూరిబాయిపేటలో వేంకటేశ్వరస్వామి ఆలయం వద్ద..

పార్వతీసమేత రామలింగేశ్వరస్వామి ఆలయంలో..



అయ్యప్పలకు అన్నప్రసాద వితరణ..

ముత్యాలంపాడులోని శిర్డీసాయిబాబా ఆలయంలో..

జాతీయ స్థాయి ఈత పోటీలకు ఎంపిక

రమ్యశ్రీతో ఉమర్‌ఆలీ, మాధవి

మధురానగర్, న్యూస్‌టుడే : సత్యనారాయణపురంలోని ఏకేటీపీఎం నగరపాలక సంస్థ పాఠశాల పదో తరగతి విద్యార్థిని పి.రమ్యశ్రీ జాతీయ స్థాయి ఈత పోటీలకు ఎంపికైంది. గత నెల 31న ఈడ్పుగల్లులో నిర్వహించిన జిల్లా స్థాయి పోటీల్లో.. 50 మీటర్ల ఫ్రీస్టైల్‌లో బంగారుపతకం, 50 మీటర్లు, 100 మీటర్ల బ్రెస్ట్ స్ట్రోక్‌లో రెండు బంగారు పతకాలు సాధించింది. తన ప్రతిభతో రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైంది. నవంబరు 3న పల్నాడు జిల్లా నరసరావుపేటలో నిర్వహించిన రాష్ట్రస్థాయి పోటీల్లో ఉమ్మడి కృష్ణాజిల్లా తరపున పాల్గొని 50 మీటర్ల ఫ్రీస్టైల్, బ్రెస్ట్ స్ట్రోక్‌లో రెండు బంగారు పతకాలు సాధించింది. దిల్లీలో నిర్వహించే జాతీయ స్థాయి పోటీలకు రాష్ట్రం తరపున ఎంపికైంది. రమ్యశ్రీని ప్రధానోపాధ్యాయుడు షేక్ ఉమర్‌ఆలీ, వ్యాయామ ఉపాధ్యాయిని ఎస్.మాధవి, ఎన్‌సీసీ అధికారి కృష్ణప్రసాద్ ఉపాధ్యాయులు, విద్యార్థులు అభినందించారు.

అథ్లెటిక్స్‌లో అదరగొట్టారు..

కార్తిక్‌ని అభినందిస్తున్న నాంచారయ్య

అజిత్‌సింగ్‌నగర్, న్యూస్‌టుడే : స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ అథ్లెటిక్స్ ఆధ్వర్యంలో మంగళవారం గుడివాడలోని ఎన్టీఆర్ స్టేడియంలో అంతర్ జిల్లాల పోటీల నిర్వహించారు. ఇందులో న్యూరాజరాజేశ్వరిపేట కేర్ అండ్ షేర్ మున్సిపల్ పాఠశాల విద్యార్థులు ప్రతిభ కనబరిచి బహుమతులు పొందారు. 7వ తరగతి చదువుతున్న కె.కార్తిక్ అండర్-14.. 100 మీటర్ల పరుగు పందెంలో ప్రథమ, 200 మీటర్ల పరుగు పందెంలో ద్వితీయ స్థానం సాధించాడు. 9వ తరగతి చదువుతున్న వై.సుప్రియ 3 కిలోమీటర్ల నడక పందెంలో ప్రథమ స్థానం సాధించింది. తమ ప్రతిభతో రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. బుధవారం వారిని ప్రధానోపాధ్యాయుడు నాంచారయ్య, ఉపాధ్యాయులు అభినందించారు. రాష్ట్ర స్థాయి పోటీల్లోనూ విజయం సాధించాలని వారు ఆకాంక్షించారు.

దుర్గమ్మ సేవలో నారా రోహిత్ దంపతులు

ఇంద్రకీలాద్రి, న్యూస్‌టుడే: కార్తిక పౌర్ణమి సందర్భంగా ఇంద్రకీలాద్రిపై కొలువైన దుర్గమ్మను కథానాయకుడు నారా రోహిత్ దంపతులు బుధవారం దర్శించుకున్నారు. వారికి దేవస్థానం సిబ్బంది ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. అమ్మవారికి ప్రత్యేక పూజలు చేయించిన అనంతరం ఆశీర్వచన మండపంలో వేదపండితులు ఆశీర్వదించారు. ఛైర్మన్ బొర్రా రాధాకృష్ణ వారికి అమ్మవారి చిత్రపటం, శేషవస్త్రాలు, ప్రసాదాలు అందజేశారు.

ఓట్ చోరీపై సంతకాల సేకరణ

గవర్నర్‌పేట: ఓటర్ల జాబితా అవకతవకలపై కాంగ్రెస్ పార్టీ చేపట్టిన 'ఓట్ చోర్.. గద్దె చోడ్' నినాదంపై ప్రజల నుంచి సంతకాలు సేకరించింది. విజయవాడ నగర వ్యాప్తంగా మూడు నియోజకవర్గాల్లోనూ సంతకాలు సేకరించారు. వీటిని నియోజకవర్గాల బూత్ ఇన్‌ఛార్జ్‌లు బుధవారం కాంగ్రెస్ పార్టీ నగర అధ్యక్షుడికి అప్పగించారు. ఓట్ చోరీపై ప్రజల్లో విశేషమైన స్పందన వచ్చిందని నగర అధ్యక్షుడు నరహరిశెట్టి నరసింహారావు పేర్కొన్నారు.



సంతకాల పత్రాలను నరసింహారావుకు ఇస్తున్న నాయకులు

దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు

Cell: 98496 97616

ఆస్తి లాక్కున్న కుమారుడు, కోడలిపై కేసు

సూర్యారావుపేట, న్యూస్‌టుడే : ఇంటిని స్వాధీనం చేసుకుని.. వృద్ధురాలైన తల్లిని వెళ్లగొట్టిన కుమారుడు, కోడలిపై సూర్యారావుపేట పోలీసులు కేసు నమోదు చేశారు. దుర్గాపురం కరెంట్ ఆఫీస్ సమీపంలో ఉండే ఇందూరి సామ్రాజ్యం (68)కు ఇద్దరు కుమారులు. భర్త సాంబశివరావు ఏడాది క్రితం చనిపోయారు. చిన్న కుమారుడు మహేష్, అతని భార్య కొట్టి ఇంట్లో నుంచి వెళ్లగొట్టారు. దీంతో పెద్ద కుమారుడు ఇంటికి సమీపంలో అద్దెకు ఉంటున్నారు. సొంత ఇంటిపై ఇద్దరు కుమారులకు హక్కు ఉన్నా.. చిన్న కుమారుడు పట్టించుకోకుండా ఇంటిని, దుకాణాన్ని అద్దెకు ఇచ్చి ఆ డబ్బులు వాడుకుంటున్నారు. ఈ విషయాన్ని ప్రశ్నించిన తల్లిని కొట్టటమే కాకుండా దుర్భాషలాడాడు. సూర్యారావుపేట పోలీసులకు ఫిర్యాదు చేయగా.. వారు కేసు నమోదు చేశారు.

అదనపు కట్నం తీసుకురాకపోతే చంపుతా

విజయవాడ నేరవార్తలు, న్యూస్‌టుడే : రూ.50 లక్షలు అదనపు కట్నం తీసుకురమ్మంటూ భార్యను పుట్టింటికి పంపేసిన భర్త, సహకరిస్తున్న అత్తమామలు, మరో బంధువుపై మహిళా పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోదైంది. పున్నమ్మతోటకు చెందిన యువతి (29)కి కర్ణాటక రాష్ట్రం హుబ్బళ్లికి చెందిన సంజయ్ కలిరాతో 2022, ఫిబ్రవరి 14న వివాహమైంది. ఆ సమయంలో రూ.25లక్షలు నగదు, రూ.30లక్షల విలువైన బంగారం.. కట్నం కింద ఇచ్చారు. పెళ్లి ఖర్చుల కింద మరో రూ.25లక్షలు ఇచ్చారు. పెళ్లి తర్వాత కొద్ది రోజులకు అత్తమామలు హారతి కలిరా, శ్రీచంద్ కలిరా బంధువు గీత కలిరా తదితరులు మరో రూ.50లక్షలు అదనపు కట్నం తీసుకురావాలంటూ శారీరకంగా, మానసికంగా వేధించడం ప్రారంభించారు. రూ.10లక్షలు చెల్లించినా.. మిగిలినవి కూడా చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ ఏడాది జూన్ 18న ఆమెను హుబ్బళ్లిలోని ఇంట్లో బంధించారు. జులై 7న విజయవాడలోని పుట్టింటిలో ఆమెను వదిలేశారు. గుర్తు తెలియని నంబర్ల నుంచి భర్త ఫోన్ చేసి డబ్బులు ఇవ్వకపోతే చంపుతానని బెదిరించడంతో.. బాధితురాలు మహిళా పోలీస్‌స్టేషన్‌లో మంగళవారం రాత్రి ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేశారు.

గల్లంతైన యువకుడి మృతదేహం లభ్యం

మధురానగర్, న్యూస్‌టుడే : బాత్‌రూంకు వెళ్లి వస్తూ కాలుజారి ప్రమాదవశాత్తు బుడమేరులో పడి గల్లంతైన పల్లెపోగు రాజేష్ (35) మృతదేహం మంగళవారం అర్ధరాత్రి దాటిన తర్వాత లభ్యమైంది. బుడమేరు మధ్యకట్టపై నివాసం ఉండే రాజేష్ సోమవారం కాలుజారి బుడమేరులో పడిపోయాడు. బంధువులు, స్థానికులు బుడమేరులో దూకి కాపాడేందుకు ప్రయత్నించినా ఉపయోగం లేకపోయింది. బురదలో కూరుకుపోయి మృతి చెందాడు. రెండు రోజుల పాటు పోలీసులు, ఎన్డీఆర్ఎఫ్ బలగాలు, స్థానికులు గాలించారు. మంగళవారం అర్ధరాత్రి దాటిన తర్వాత మృతదేహం పైకి తేలడంతో ఆసుపత్రికి తరలించారు. పోస్ట్‌మార్టం అనంతరం బుధవారం బంధువులకు అప్పగించారు.

మద్యం డబ్బులు చెల్లించే విషయంలో గొడవ

మధురానగర్, న్యూస్‌టుడే : అజిత్‌సింగ్‌నగర్ కృష్ణా హోటల్ సెంటరులోని బార్ వద్ద డబ్బులు చెల్లించే విషయమై స్నేహితుల మధ్య తలెత్తిన వివాదం దాడుల వరకు వెళ్లింది. మల్ల కుమారస్వామి, సయ్యద్ కరీముల్లా స్నేహితులు. మంగళవారం రాత్రి 10.30 గంటల సమయంలో మద్యం తాగారు. డబ్బులు నేను కడతానంటూ.. నేను.. అంటూ గొడవ పడ్డారు. వీరిద్దరి స్నేహితులు జోక్యం చేసుకోవడంతో గొడవ పెద్దదైంది. కుమారస్వామి డొక్కలో పదునైన వస్తువుతో పొడిచారు. తన తలపై బలమైన గాయమైందంటూ సయ్యద్ కరీముల్లా పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఇరువర్గాలు ఒకరిపై ఒకరు ఇచ్చిన ఫిర్యాదులపై అజిత్‌సింగ్‌నగర్ పోలీసులు వేర్వేరు కేసులు నమోదు చేశారు.

ద్విచక్ర వాహనం చోరీ.. సూర్యారావుపేట: సూర్యారావుపేట బాలుర వసతి గృహం ఎదురుగా నిలిపిన ద్విచక్రవాహనం చోరీకి గురైందంటూ సంజయ్ అనే యువకుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు. నూజివీడుకు చెందిన సంజయ్.. పోటీ పరీక్షలకు విజయవాడలో శిక్షణ పొందుతున్నారు. గత నెల 25వ తేదీ రాత్రి వసతిగృహం ఎదురుగా ద్విచక్రవాహనం నిలిపారు. ఉదయం లేచి చూసే సరికి కనిపించలేదు. మంగళవారం రాత్రి పోలీసులకు ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేశారు.

ఆస్తి పత్రాలు కాజేసిన సోదరులపై ఫిర్యాదు

విజయవాడ (మధురానగర్): తల్లి క్యాన్సర్‌తో బాధ పడుతున్నప్పుడు పట్టించుకోలేదు. ఆమె మరణం తర్వాత వచ్చి ఆస్తి పత్రాలు లాక్కున్న సోదరులపై హైదరాబాద్‌కు చెందిన వైద్యుడు చల్లగాలి ప్రభుకుమార్ అజిత్‌సింగ్‌నగర్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. అజిత్‌సింగ్‌నగర్‌కు చెందిన ఎలిజబెత్‌కు ముగ్గురు కుమారులు. మూడో కుమారుడు ప్రభుకుమార్ హైదరాబాద్‌లో వైద్యుడిగా పని చేస్తున్నారు. ఎలిజబెత్‌కు క్యాన్సర్ సోకగా విజయవాడలో ఉంటున్న ఆమె కుమారులు వరప్రసాద్, మోజెస్‌లు పట్టించుకోలేదు. ఈ ఏడాది జనవరిలో కారు కొనేందుకు రుణ పత్రాలపై సంతకాలు పెట్టాలంటూ ఇద్దరు కుమారులు తల్లిపై ఒత్తిడి తెచ్చారని, వేధించారని ప్రభుకుమార్ చెబుతున్నారు. వారి వేధింపులు తట్టుకోలేక హైదరాబాద్ వచ్చారని పేర్కొన్నారు. అక్కడ చికిత్స పొందుతూ మే 26న మృతిచెందారు. ఆమె పేరుతో అజిత్‌సింగ్‌నగర్‌లో ఉన్న ప్లాట్ అమ్మేందుకు ప్రభుకుమార్ విజయవాడకు వచ్చారు. సోదరులు, వారి భార్యలు ఉష, వసంతలు కలుగజేసుకుని ఇంట్లో ఉన్న ఆస్తి పత్రాలు లాక్కున్నారు. విజయవాడ వస్తే చంపుతామని బెదిరించడంతో ప్రభుకుమార్ పోలీసులకు ఫిర్యాదు చేయగా.. వారు కేసు నమోదు చేశారు.

మద్యం తరలించిన కేసులో జైలు

భవానీపురం: మద్యం తరలిస్తూ పట్టుబడిన ఐదుగురికి ఆరు నెలల జైలు శిక్ష, రూ.2 లక్షలు జరిమానా విధిస్తూ చీఫ్ జ్యుడిషియల్ మెజిస్ట్రేట్ కోర్టు న్యాయమూర్తి బి.రాధారాణి బుధవారం తీర్పు చెప్పారు. గొల్లపూడి ప్రాంతంలో భవానీపురం పోలీసులకు 2 సెప్టెంబరు 2020న వాహన తనిఖీలను చేపడుతున్నారు. పోలీసులను చూసి ఇద్దరు వ్యక్తులు పారి పోవడంతో చూసి అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద తెలంగాణ రాష్ట్రానికి చెందిన రూ.48 వేలు విలువైన 250 క్వార్టర్ సీసాలు లభించాయి. వారిని విచారించగా.. గుంటుపల్లి ప్రాంతానికి చెందిన వెలిసెల శివకుమార్, మాణికొండ రవికుమార్, కిలాడీ నరసయ్య, భూక్యా జమున, విజయవాడ మాచవరం ప్రాంతంలో నివాసం ఉండే గోడె అంకమ్మ తదితరులు మద్యం విక్రయాలు చేస్తున్నట్లు తేలింది. పోలీసులు ఆధారాలను కోర్టుకు సమర్పించగా.. న్యాయమూర్తి తీర్పు వెలువరించారు.

(c) eenadu

ఖాళీ పెట్టెలు.. ఏవీ మందులు?

నర్సీపట్నం, కొత్తూరు (అనకాపల్లి), న్యూస్‌టుడే

నర్సీపట్నం బస్సులో కనిపించని ఫస్ట్‌ఎయిడ్ బాక్స్

ఆర్టీసీ బస్సుల్లోని 'ప్రథమ చికిత్స' పేరుకు పరిమితమైంది. వీటి పెట్టెలు ఖాళీగా దర్శనమిస్తూ సంస్థను నవ్వులపాలు చేస్తున్నాయి. వాహనాల్లో ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందో తెలియదు. ఇలాంటి పరిస్థితుల్లో ఇవి అందుబాటులో ఉంచడం ఎంతో ఉపయోగకరం. బస్సుల్లో ఇవి మాత్రం చాలా కాలంగా అలంకారప్రాయంగా ఉన్నాయి..

★ ఆర్టీసీ బస్సుల్లో డ్రైవర్ సీటు వెనుక ఫస్ట్ ఎయిడ్ అనే ఆంగ్ల అక్షరాలతోపాటు ఎరుపు రంగు ప్లస్ గుర్తుతో ఈ పెట్టెలు కనిపిస్తుంటాయి. ఎవరైనా వీటిని తెరిచిచూస్తే బండారం బయట పడుతుంది. అవసరమైన వేళ అన్నీ ఖాళీగానే కనిపించడంతో విస్తుపోతున్నారు. ఇంకొన్ని బస్సుల్లో ఈ బాక్సులే కనిపించడం లేదు.

ప్రతి పెట్టెలో ప్రథమ చికిత్సకు అవసరమైన బ్యాండేజ్, దూది, ఆయింట్‌మెంట్, అయొడిన్ తదితరాలు ఉండేవి. ఎవరైనా గాయపడితే తక్షణం బస్సు సిబ్బంది లేదా తోటి ప్రయాణికులు వీటితో ఉపశమనంగా చికిత్స చేయవచ్చు. వీటిని ఎప్పటికప్పుడు పరిశీలించి కాలంచెల్లిన వాటి స్థానంలో కొత్తవి అందుబాటులో ఉంచాలి. అధికారులు సైతం వీటిని పర్యవేక్షిస్తుండాలి. ఇవి అమలవుతున్న దాఖలా చాలాకాలంగా కానరావడం లేదు. ఆర్టీసీ విలీనం అనంతరం గత అయిదేళ్లుగా ఇవి నిర్లక్ష్యానికి గురవుతున్నాయి.

అనకాపల్లి డిపోలో కొన్ని బస్సుల్లో పెట్టెలున్నా లోపల అంతా ఖాళీగా దుమ్ము, ధూళితో నిండిపోయాయి. దగ్గర ప్రాంతాల సంగతి అటుంచి దూరప్రాంతాల బస్సుల్లో బాక్సులే లేవు. కర్నూలు సూపర్ లగ్జరీ బస్సులో విధి నిర్వహణలో ఉన్న డ్రైవర్‌ను అడిగితే ఫస్ట్ ఎయిడ్ బాక్స్ లేదని సమాధానం ఇచ్చారు. మరి ప్రమాదాలు జరిగే సమయంలో అంటే ఉన్నతాధికారులతో మాట్లాడాలి అని ముగించారు. కొన్ని బస్సుల్లో ఉన్న ప్రథమ చికిత్స పెట్టె ఎవరూ తెరవకుండా గట్టిగా మూత వేయించి ఉంచారు.

అనకాపల్లి బస్సులో ఖాళీగా పెట్టె

▶▶ ప్రథమ చికిత్స పెట్టెలు పూర్తిస్థాయిలో అందరికీ ఉపయోగపడేలా చూడాలని నర్సీపట్నం ఆర్టీసీ డిపో ఎన్‌ఎంయూ కార్యదర్శి జి.నారాయణ కోరారు. దీనిపై జిల్లా ప్రజా రవాణాధికారి ప్రవీణను సంప్రదించగా ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువచ్చి మళ్లీ వీటన్నింటిని వినియోగంలోకి తీసుకువస్తామని తెలిపారు. నర్సీపట్నం డిపో పరిధిలోని కండక్టర్లకు గతంలో చంటి పిల్లల వైద్య నిపుణులు ఒకరు ఉచితంగా చిన్న ప్రథమ చికిత్స కిట్లు ఇచ్చారని తెలిపారు. ఇవి కండక్టర్లందరి నగదుసంచిలో మాత్రం ఉండేలా ఏర్పాటు చేశామన్నారు.

కాజ్‌వేపై రాకపోకలకు రైట్‌రైట్

బుచ్చెయ్యపేట, న్యూస్‌టుడే: బీఎన్ రోడ్డులో విజయరామరాజుపేట దగ్గర తాచేరు కాజ్‌వేపై బుధవారం నుంచి రాకపోకలు ప్రారంభమయ్యాయి. మొంథా తుపాను ప్రభావంతో కురిసిన భారీ వర్షాలకు మూడోసారి కాజ్‌వే కొట్టుకుపోయింది. వారంరోజుల పాటు రాకపోకలు నిలిచిపోయాయి. ఈసారి వెంటనే మరమ్మతులు చేయించి గండిని పూడ్చించారు. గొట్టాలపై గ్రావెల్ వేసి రోడ్డును చదును చేయించడంతో మార్గం సిద్ధమైంది. అన్ని వాహనాలు యథావిధిగా బుధవారం సాయంత్రం నుంచి రాకపోకలు సాగిస్తున్నాయి.

కన్నుపడితే... కంకర కరకర

ఇష్టారాజ్యంగా అక్రమ తవ్వకాలు

ఈనాడు డిజిటల్, అనకాపల్లి - న్యూస్‌టుడే, సబ్బవరం

గంగవరం కొండవాలు ప్రదేశంలో తవ్వకాలు

ప్రకృతి వనరులను దోచుకోవడంలో అధికార పక్ష, విపక్ష నేతలు నేతలు ఒక్కటయ్యారు. అక్రమ తవ్వకాలు చేసే వ్యాపారులతో కలిసిపోయి కొండవాలు ప్రాంతాలు కరిగించేస్తున్నారు. చెరువుల్లో మట్టి మాయం చేస్తున్నారు. పేదల లేఅవుట్లు, ప్రభుత్వ భూములు ఎక్కడ ఖాళీగా ఉంటే అక్కడ రేయింబవళ్లు తవ్వేస్తూ జేబులు నింపుకొంటున్నారు. సబ్బవరం పరిసర ప్రాంతాల్లో విచ్చలవిడిగా సాగుతున్న గ్రావెల్ దందా ఇది.

సబ్బవరం మండలం అసకపల్లి, వెదుళ్లనెరవ, అంతకాపల్లి, గాలిభీమవరం, గొల్లలపాలెం, తంగిరాలపాలెం, గంగవరం, ఒమ్మివానిపాలెం, బాటజంగాలపాలెం గ్రామాల పరిధిలో గ్రావెల్ తవ్వకాలు యథేచ్ఛగా జరుగుతున్నాయి. ఆయా ప్రాంతాలకు సమీపంలో చెరువులు, కొండవాలు ప్రాంతాలు ఉన్నాయి. ఇక్కడ భారీ యంత్రాలతో రాత్రివేళ తవ్వకాలు సాగిస్తున్నారు. ఈ ప్రాంతాల్లో రెవెన్యూ అధికారులు, మైనింగ్ అధికారుల తనిఖీలు అంతంతమాత్రంగానే ఉండటం వీరికి కలిసొస్తోంది. సెలవు రోజులు, అధికారుల దృష్టి అంతగా ఉండని పండగ రోజులను గుర్తించి తమ పని కానిచ్చేస్తున్నారు. రోడ్లు పాడవుతున్నాయని స్థానికులు నియోజకవర్గ నేతలకు ఫిర్యాదులు చేసినా.. పట్టించుకోవడంలేదు.

★ గంగవరం, పైడివాడ అగ్రహారం సమీప కొండలను నిత్యం తవ్వేస్తున్నారు. ఈ గ్రామాలపై అధికారులు నిఘాపెట్టి ఒక్క వాహనాన్ని పట్టుకుని జప్తు చేసిన దాఖలాలు లేవు.

లేఅవుట్లు, పునాదుల పేరు చెప్పి..

సబ్బవరం, పరిసర ప్రాంతాల్లో రియల్ ఎస్టేట్ వ్యాపారం జోరుగా సాగుతోంది. లేఅవుట్లు ఎక్కడికక్కడ వెలుస్తుండటంతో.. నిర్మాణాలు జోరుగా సాగుతున్నాయి. లేఅవుట్ల చదును, ఇంటి పునాదులు ఎత్తు చేసేందుకు అధికంగా గ్రావెల్ అవసరమవుతుంది. ఇదే ఆదాయవనరుగా వైకాపా, జనసేన నేతలు ఎంచుకున్నారు. ఓ ముఠాగా ఏర్పడి.. పైడివాడ అగ్రహారం, గంగవరంలో పేదలకు కేటాయించిన ఇళ్లస్థలాలను తవ్వేసి గ్రావెల్‌ను కూర్మన్నపాలెం, గాజువాక ప్రాంతాలకు రాత్రివేళ భారీగా తరలిస్తున్నారు.

ట్రిప్పునకు రూ. 6 వేల నుంచి రూ. 8 వేల వరకు దూరాన్నిబట్టి వసూలు చేస్తున్నారు.

ప్రభుత్వ స్థలంలో తవ్వితే చర్యలు..

ప్రభుత్వ స్థలాలు, కొండ వాలుల్లో మట్టి తవ్వకాలకు అనుమతులు ఇవ్వలేదు. కొన్ని ప్రాంతాల్లో అక్రమ తవ్వకాలను గుర్తించాం. రెవెన్యూ సిబ్బందిని పంపించి తరచూ తనిఖీలు చేయిస్తున్నాం. ప్రభుత్వ స్థలాల్లో నిబంధనలకు విరుద్ధంగా తవ్వకాలు చేస్తే.. వాహనాలు సీజ్ చేస్తాం. అపరాధరుసుంతో పాటు, కఠిన చర్యలు తీసుకుంటాం. – శ్రీనివాస్, ఏడీ, మైనింగ్, అనకాపల్లి

ముందుకు నడిచేలా.. ఎత్తుకు ఎదిగేలా!

కలెక్టరేట్, న్యూస్‌టుడే

దివ్యాంగ యువతకు వెన్నుదన్ను

గతంలో అందించిన త్రిచక్ర వాహనాలతో దివ్యాంగులు

దివ్యాంగులకు మూడు చక్రాల వాహనాలిచ్చి ప్రోత్సహించాలని కూటమి ప్రభుత్వం నిర్ణయించింది. రెగ్యులర్ గ్రాడ్యుయేషన్ లేదా అంతకంటే పైస్థాయి కోర్సులు చదువుతున్న విద్యార్థులు, స్వయం ఉపాధి, వ్యవసాయం, అనుబంధ రంగాలు లేదా పదో తరగతి పాసై స్వయం ఉపాధితో జీవించే దివ్యాంగులు అర్హులు. ఈ వాహనాలను 100 శాతం సబ్సిడీతో అందించనున్నారు. 70 శాతం వైకల్యంతో ఉన్న దివ్యాంగులకు ఈ వాహనాలు వెన్నుదన్నుగా నిలవనున్నాయి.

గత వైకాపా ప్రభుత్వంలో నియోజకవర్గానికి పది చొప్పున వాహనాలను దివ్యాంగులకు అందించారు. అనర్హులకే వీటిని ఇచ్చారని పలువురు అసహనం వ్యక్తం చేయడంతో పూర్తిస్థాయిలో పంపిణీ చేపట్టలేదు. చాలా దరఖాస్తులు పెండింగ్‌లో ఉంచి.. వాటికి కాలం చెల్లాయంటూ చివరకు మొండిచెయ్యి చూపింది.

కూటమి ప్రభుత్వం వచ్చాక అర్హులు దరఖాస్తు చేసుకునేందుకు అవకాశం కల్పించింది. ఈనెల 25లోగా https://apdascac.ap.gov.in ఏపీడీఏఎస్‌సీఏసీ వెబ్‌సైట్‌లో నేరుగా దరఖాస్తు చేసుకోవాలని అధికారులు చెబుతున్నారు.

ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోండి

దివ్యాంగులు మూడు చక్రాల వాహనాలకు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకునేందుకు ఈనెల 25 వరకు ప్రభుత్వం అవకాశం కల్పించింది. అర్హులకు ఉచితంగా అందిస్తాం. **- బి.ఆశయ్య, ఏడీ, దివ్యాంగుల సంక్షేమ శాఖ**

అర్హులెవరంటే...

➤ పదో తరగతి పూర్తి చేసి స్వయం ఉపాధి రంగంలో ఉన్నవారు. డిగ్రీ ఆపైన తరగతులు రెగ్యులర్‌గా చదువుతూ శారీరక వైకల్యం ఉన్నవారు.

➤ 18 నుంచి 45 ఏళ్ల వయసు ఉండి 70 శాతం పైగా వైకల్యం ఉన్నవారు అర్హులు. కుటుంబ వార్షిక ఆదాయం రూ.3 లక్షల కంటే ఎక్కువ ఉండకూడదు.

➤ ఎంపిక చేసిన తేదీ నుంచి వాహనం నడిపేందుకు డ్రైవింగ్ లైసెన్సు ఉండాలి.

➤ జీవిత కాలంలో ఒకసారి మాత్రమే ఈ వాహనం మంజూరు చేస్తారు.

వీటిని జత చేయాలి: ★ దివ్యాంగుల ధ్రువపత్రం ★ ఆధార్ కార్డు ★ పదోతరగతి, కుల, ఆదాయ ధ్రువపత్రాలు, పాస్‌పోర్టు సైజు ఫొటో ★ గతంలో వాహనం పొందలేదని స్వీయ ధ్రువీకరణ జత చేయాలి.

అవసరంలో అండగా.. ప్రయోజనం మెండుగా

అనకాపల్లి, న్యూస్‌టుడే

పొరుగు సేవల విధానంలో పుర, నగర పాలక సంస్థల్లో పనిచేస్తున్న కార్మికులకు కూటమి ప్రభుత్వం ఆర్థిక భరోసా కల్పించాలని నిర్ణయించింది. ఆంధ్రప్రదేశ్ పొరుగు సేవల సంస్థ పరిధిలో ఉన్నవారికి ప్రయోజనం చేకూర్చే విధంగా ఒక కార్యాచరణ ప్రణాళిక రూపొందించింది. చాలీచాలని వేతనాలతో జీవిస్తున్న కార్మికులకు మరింత మేలు జరిగేలా యాక్సిస్ బ్యాంకు ముందుకు వచ్చింది. ఈ మేరకు పురపాలక శాఖ బ్యాంకుతో ఒప్పందం చేసుకుంది. దీనిలో భాగంగా కార్మికులతో యాక్సిస్ బ్యాంకులో ఖాతాలు తెరిపిస్తారు. అనకాపల్లి జీవీఎంసీ జోన్‌తోపాటు నర్సీపట్నం, ఎలమంచిలి పురపాలక సంఘాలలోని 277 మంది కార్మికులు దీని పరిధిలోకి రానున్నారు. ఇప్పటికే నర్సీపట్నం, ఎలమంచిలిలోని కార్మికులు అందరికీ యాక్సిస్ బ్యాంకులో ఖాతాలు తెరవడమే కాకుండా జీతాలు వాటినుంచే ఇస్తున్నారు. అనకాపల్లి జోన్‌లో సగం మందికి బ్యాంకు ఖాతాలు తెరిచారు. మిగిలిన వారికి తెరవాల్సి ఉంది.

పట్టణం	కార్మికులు	ఖాతాలు
నర్సీపట్నం	100	100
ఎలమంచిలి	90	90
అనకాపల్లి	87	48

▶▶ **ప్రయోజనం ఇలా:** పొరుగు సేవల కార్మికులు, ఉద్యోగులు సహజ మరణానికి గురైతే పురపాలక సంఘం రూ. 2 లక్షలు ఇస్తుంది. ఇప్పుడు మరో రూ.2 లక్షలు అదనంగా అందనుంది. ప్రమాదవశాత్తూ మరణిస్తే రూ. 20 లక్షలు, విమాన ప్రమాదంలో చనిపోతే రూ.కోటి ఇస్తారు. కార్మికులు చనిపోయినపుడు వారి సంతానం చదువుతుంటే ఒక్కొక్కరికి రూ.4 లక్షల చొప్పున చెల్లిస్తారు. రుణంగా రూ. 4 లక్షల వరకు అందిస్తారు.

అవగాహన కల్పిస్తున్నాం: కొత్త ఖాతాలతో కలిగే ప్రయోజనాలను కార్మికులకు వివరిస్తున్నాం. ఇప్పటికే కొందమందితో ఖాతాలు తెరిచాం. వీరందరి జీతాలు యాక్సిస్ బ్యాంకు ద్వారా అందిస్తాం.
– కె.చక్రవర్తి, జోనల్ కమిషనర్

పెరిగిన ఆయిల్‌పామ్ ధర

రోలుగుంట, న్యూస్‌టుడే: ఈ ఏడాది ఏప్రిల్ నెల మొదలుకొని జూలై వరకూ పతనంలోనే పయనించిన ఆయిల్‌పామ్ ధర క్రమంగా మెరుగుపడుతోంది. జూన్ నుంచి మొదలుకుని నవంబరు వరకూ ప్రతినెలా ఆశాజనకంగా పెరుగుతుండటంతో రైతులు ఆనంద పడుతున్నారు. ప్రతినెలా 5న ధరల సవరణలో భాగంగా ఒకేసారి రూ.300 పెరగడంతో సంతోషం వ్యక్తం చేస్తున్నారు. గత నెలతో టన్ను రూ. 19,365 వరకూ ఉండగా.. ప్రస్తుతం రూ.19,665లకు పెరిగింది. ఉమ్మడి విశాఖజిల్లా పరిధిలోని దేవరాపల్లి, పద్మనాభం, భీమునిపట్నం, చోడవరం, అనకాపల్లి, ఎలమంచిలి, పాయకరావుపేట, నర్సీపట్నం, మాడుగుల, చీడికాడ, రావికమతం, రోలుగుంట, నాతవరం, కోటవురట్ల తదితర మండలాల్లో 5 వేల ఎకరాలకుపైగా దాదాపు 2వేల మంది రైతులు ఆయిల్‌పామ్ సాగు చేస్తున్నారు.

సుద్దకొండపై తవ్వకాలకు సన్నాహాలు

చోడవరం, న్యూస్‌టుడే: చోడవరం మండలంలో బెన్నవోలు గ్రామంలో సుద్ద కొండ వద్ద వైట్‌క్లే యూనిట్ ఏర్పాటుకు సన్నాహాలు పూర్తయ్యాయి. యూనిట్ ఏర్పాటుకు సంబంధించి ఈనెల 15న ప్రజాభిప్రాయ జరగనుంది. ఈ మేరకు కాలుష్య నియంత్రణ మండలి నోటిఫికేషన్ విడుదల చేసింది. ఈ కొండ నుంచి ముగ్గు సేకరించి దాన్ని విక్రయిస్తూ ఎన్నో కుటుంబాలు జీవనం సాగిస్తున్నాయి. ఇక్కడ లక్ష్మీ నరసింహా మెటల్స్ అండ్ సాండ్ ఇండస్ట్రీస్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ రూ. 87 లక్షలతో తవ్వకాల యూనిట్ ఏర్పాటుకు ముందుకొచ్చింది. సర్వే నం.157-1లో 17 హెక్టార్లను ఈ ప్రైవేట్ కంపెనీకి కేటాయించారు. ఏటా 3.60 లక్షల టన్నుల వైట్‌క్లే తవ్వుకునేందుకు ఈ యూనిట్‌ను ప్రతిపాదించారు. ప్రస్తుతం ఈ కంపెనీ డైరెక్టర్‌గా దేవరాపల్లి మండలం తెనుగుపూడికి చెందిన చల్లా వెంకట రవిబాబు వ్యవహరిస్తున్నారు. పంచాయతీ అనుమతి లేకుండా ప్రజాభిప్రాయ సేకరణ ఎలా నిర్వహిస్తారని సర్పంచి మూడెడ్ల శంకరరావు ప్రశ్నిస్తున్నారు.

బెన్నవోలులోని సుద్ద కొండ

అంగన్‌వాడీ భవనాల నిర్మాణం పూర్తికి చర్యలు: పీడీ

నర్సీపట్నం అర్బన్, న్యూస్‌టుడే: జిల్లాలో అసంపూర్తిగా ఉన్న 141 అంగన్‌వాడీ భవనాల నిర్మాణ పనులు పూర్తిచేసి వినియోగంలోకి తెచ్చేందుకు రూ. 11.18 కోట్లు అవసరమని అంచనావేసినట్లు ఐసీడీఎస్ జిల్లా పీడీ ఎన్.సూర్యలక్ష్మి తెలిపారు. పిల్లల దత్తతపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించేందుకు నర్సీపట్నం వచ్చిన ఆమె సాయంత్రం ఇక్కడి బీసీ కాలనీలోని ఐసీడీఎస్ బాలసదనాన్ని సందర్శించి పిల్లలతో మాట్లాడారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ నిధుల విడుదల కోరుతూ ఉన్నతాధికారులకు ప్రతిపాదన పంపామని వివరించారు. ఈ నెలాఖరు జాతీయ దత్తత కార్యక్రమంపై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తామని వివరించారు. ప్రత్యేక అవసరాలు కలిగిన పిల్లలను గుర్తించి వారిని దత్తత తీసుకునేలా చూస్తామని వివరించారు. జిల్లా ప్రొబేషనరీ అధికారి శ్రీధర్, సమన్వయకర్త ఎం.రమేష్, సీడీపీఓ రమణి తదితరులు పాల్గొన్నారు.

బాల సదనం బాలికలతో మాట్లాడుతున్న పీడీ సూర్యలక్ష్మి

హరనామ స్మరణం.. ఫణిగిరి ప్రదక్షిణం

రాంబిల్లి, న్యూస్‌టుడే: చారిత్రక పుణ్యక్షేత్రం పంచదార్ల శ్రీఉమాధర్మ లింగేశ్వరస్వామి గిరి ప్రదక్షిణకు బుధవారం భారీగా భక్తజనం తరలి వచ్చారు. స్వామి వెలసిన ఫణిగిరి పర్వతం చుట్టూ సుమారు 31 కిలోమీటర్ల దూరం భక్తులు శివనామస్మరణతో ప్రదక్షిణ చేశారు. ఉదయం ఆరు గంటలకు ఆలయ ప్రాంగణంలో ఎమ్మెల్యే సుందరపు విజయకుమార్, రాష్ట్ర రహదారుల అభివృద్ధి సంస్థ ఛైర్మన్ ప్రగడ నాగేశ్వరరావు అఖండ జ్యోతి ప్రజ్వలనతో గిరి ప్రదక్షిణ రథయాత్రను ప్రారంభించారు. పంచదార్ల, గోకివాడ, మూలజంప, మడకపాలెం, చెర్లోపాలెం, నరేంద్రపురం, మల్లవరం, ఉప్పవరం, ఎర్రవరం, కొండకర్ల, చోడపల్లి, అచ్యుతాపురం, వెదురువాడ, గొర్లెధర్మవరం, వెంకటాపురం మీదుగా తిరిగి రాత్రి ఏడు గంటల తరవాత ఈ గిరి ప్రదక్షిణలో పాల్గొన్న భక్తులు ఆలయానికి చేరుకున్నారు. స్వామి రథం ముందు మహిళల కోలాటం అందరినీ ఆకట్టుకుంది. మార్గమధ్యలో భక్తులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా పలు గ్రామాల దాతలు ప్రసాదాలు, తాగునీరు, మజ్జిగ అందించారు. ఉచిత వైద్య శిబిరాలను ఏర్పాటు చేశారు. ఆలయ కమిటీ ఛైర్మన్ గోవిందరావు, కార్యనిర్వహణాధికారి కె.ఎస్.తేజ, నాయకులు వి.దిన్ను బాబు, పప్పల నూకన్న దొర, అనకాపల్లి ప్రసాద్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

గిరి ప్రదక్షిణలో పాల్గొన్న భక్తజనం

స్వామి రథం ముందు మహిళల కోలాటం

త్రిశూల పర్వతంపై వెలిగించిన అఖండ జ్యోతి

పున్నమి వెలుగులో కాంతులీనిన అఖండజ్యోతి

నర్సీపట్నం అర్బన్, న్యూస్‌టుడే: బ్రహ్మలింగేశ్వస్వామి కొలువై ఉన్న బలిఘట్టంలోని రాజరాజేశ్వరి పర్వతశ్రేణిలోని త్రిశూల పర్వతంపై కార్తిక పౌర్ణమిని పురస్కరించుకుని భక్తులు బుధవారం రాత్రి అఖండ జ్యోతిని వెలిగించారు. ఎత్తయిన ఈ పర్వతంపైకి దాదాపు 200 మంది భక్తులు కాగడాలు తీసుకెళ్లి జ్యోతి వెలిగించారు. పున్నమి వెలుగులో ఆ ప్రాంతం మరింత తేజోవంతమైంది. శివనామస్మరణతో పర్వత ప్రాంతం మార్మోగింది. జ్యోతి స్వరూపంలో ఈశ్వరుడిని దర్శించుకోవడానికి భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చారు. అంతకు ముందు స్వామి, అమ్మవార్ల ఉత్సవ విగ్రహాలను ఊరేగించారు.

మూడు నెలలుగా మూలుగుతున్నాయి

కలెక్టరేట్, న్యూస్‌టుడే

కలెక్టరేట్‌లో రాజముద్రతో ముద్రించి ఉన్న కొత్త పట్టాదారు పాసుపుస్తకాలు నిరుపయోగంగా అట్టపెట్టెల్లో మూలుగుతున్నాయి. జిల్లా కేంద్రానికి ఈ పుస్తకాలు చేరి మూడు నెలలు దాటినా వీటి పంపిణీకి రెవెన్యూ అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోలేదు. వీటిని మండల కేంద్రాలకు పంపించాల్సి ఉంది. సర్వే పూర్తయిన గ్రామాల్లో రైతులకు పంపిణీ చేయడానికి వీటిని ప్రభుత్వం తయారు చేసింది. పంపిణీకి నోచుకోకపోవడంతో రైతులు ఇబ్బంది పడుతున్నారు.

కలెక్టరేట్ కంట్రోల్ రూం వద్ద అట్టపెట్టెల్లో పాసుపుస్తకాలు

గత ప్రభుత్వం హయాంలో పాసు పుస్తకాలపై గ్రామాల్లో రీసర్వే చేపట్టి జగన్ మోహన్‌రెడ్డితో పాటు నవరత్న పథకాల చిత్రాలు ముద్రించారు. దీనిపై రైతుల నుంచి తీవ్ర వ్యతిరేకత వచ్చింది. 2024 ఎన్నికల సమయంలో కూటమి ప్రభుత్వం వాటి స్థానంలో ఎలాంటి ప్రచార ఆర్భాటం, బొమ్మలు లేకుండా రాజముద్రతో కొత్తవి ఇస్తామని ప్రకటించింది. జిల్లాలో రీసర్వే చేసిన గ్రామాలకు సంబంధించి ప్రభుత్వం నుంచి 2,15,800 కొత్త పాసు పుస్తకాలు కలెక్టరేట్‌కు చేరినా వీటిలోనూ ఆధార్, సెల్‌ఫోన్ నంబర్లలో తప్పులు దొర్లాయి. మృతుల పేర్లతోనూ పుస్తకాలు ముద్రితమయ్యాయి. ఇలా పలు రకాలుగా కొత్త పాసు పుస్తకాల్లో తప్పులు నమోదయ్యాయి. దీంతో పంపిణీ జరగకుండా ఆపేశారు. తప్పులు రాకుండా పకడ్బందీగా ఇచ్చేందుకు చర్యలు చేపడతామని రెవెన్యూ అధికారులు చెబుతున్నారు. పాసు పుస్తకాలు పంపిణీ కాకపోవడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. తప్పులు ఉంటే సరిదిద్ది తక్షణమే రాజముద్రతో ఉన్న కొత్త పుస్తకాల పంపిణీకి రెవెన్యూ అధికారులు చర్యలు చేపట్టాలని రైతులు కోరుతున్నారు.

ప్రతి ఇంటికీ నాణ్యమైన విద్యుత్తు సరఫరాయే లక్ష్యం

అనకాపల్లి, మాడుగుల గ్రామీణం, కె.కోటపాడు, న్యూస్‌టుడే: వినియోగదారులకు మెరుగైన సేవలు అందించడమే లక్ష్యమని రాష్ట్ర విద్యుత్తు శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ తెలిపారు. అనకాపల్లి, కె.కోటపాడు, మాడుగుల మండలం కింతలిలో బుధవారం ఆయన పర్యటించారు. తూర్పుప్రాంత విద్యుత్తు పంపిణీ సంస్థ (ఈపీడీసీఎల్) అనకాపల్లిలోని నిదానందొడ్డిలో రూ. 5.5 కోట్లతో నిర్మించే నూతన భవనానికి శంకుస్థాపన చేశారు. కింతలి, కె.కోటపాడులో కొత్తగా ఏర్పాటు చేసిన విద్యుత్తు ఉపకేంద్రాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ జిల్లాలోని వినియోగదారులకు మెరుగైన సేవలు అందించేందుకు వీలుగా కొత్తగా అనకాపల్లి సర్కిల్ ఏర్పాటు చేశామన్నారు. దీని పరిధిలో 6.93 లక్షల మంది వినియోగదారులు ఉన్నారని, నెలకు రూ. 360 కోట్ల విలువైన విద్యుత్తు వినియోగిస్తున్నారని చెప్పారు. ఎమ్మెల్యే బండారు సత్యనారాయణ మూర్తి, ఎమ్మెల్సీ వేపాడ చిరంజీవిరావు మాట్లాడుతూ మాడుగుల మండలంలో మరో ఉపకేంద్రం మంజూరుచేసి గిరిజన గ్రామాలకు విద్యుత్తు సమస్య తీర్చాలని కోరారు. పొంగలిపాక గ్రామానికి ఒమ్మలి నుంచి కాకుండా కింతలి నుంచి లైను ఏర్పాటు చేయాలని సహకార సంఘం ఛైర్‌పర్సన్ ఉండూరు దేముడు మంత్రి దృష్టికి తీసుకెళ్లారు.

కింతలిలో స్థలదాతను సన్మానిస్తున్న మంత్రి, ఎమ్మెల్యే, అధికారులు

సమస్యలు పరిష్కరిస్తాం

ప్రజా ప్రతినిధులు ప్రస్తావించిన సమస్యలపై మంత్రి రవికుమార్ బదులిస్తూ.. సమస్యలు పరిష్కరిస్తామని, ఎమ్మెల్యే బండారు కోరినట్లుగా త్వరలో మరో ఉపకేంద్రం ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. కింతలిలో ఉపకేంద్రం నిర్మాణానికి దాదాపు 40 సెంట్ల స్థలాన్ని ఇచ్చిన దాత శిరిశోళ్ల బోగినాయుడును మంత్రి, ఎమ్మెల్యే సన్మానించారు. కార్యక్రమాల్లో ఎంపీ సి.ఎం.రమేశ్, కలెక్టరు విజయకృష్ణన్, ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ, ఈపీడీసీఎల్ సీఎండీ పృథ్వీతేజ్, ఎస్ఈ జి.ప్రసాద్, కార్పొరేషన్ల ఛైర్మన్లు బత్తుల తాతయ్యబాబు, పీలా గోవింద, బుద్ధ నాగజగదీశ్వరరావు, కింతలి సర్పంచి మైచర్ల భవాని, ఎంపీటీసీ సభ్యుడు సన్యాసిరావు తదితరులు పాల్గొన్నారు.

40 వేల హోంస్టేల ఏర్పాటుకు ప్రణాళిక

పాడేరు, న్యూస్‌టుడే: జిల్లాలో హోం టూరిజం ప్రాజెక్టును విజయవంతం చేయడానికి అధికారులు, సిబ్బంది కృషిచేయాలని కలెక్టర్ దినేష్‌కుమార్ పిలుపునిచ్చారు. స్థానిక ఐటీడీఏ సమావేశ మందిరంలో బుధవారం హోం స్టే నిర్వాహకులతో జరిగిన సమన్వయ సమావేశంలో ఆయన మాట్లాడారు. గిరిజన సంక్షేమశాఖ, ప్రధానమంత్రి జనజాతీయ ఉన్నత్ గ్రామ అభియాన్‌లో (పీఎం జుగా) భాగంగా జిల్లాలో ఇప్పటికే 150 గృహాలకు హోంస్టే ఏర్పాటుకు అనుమతులు లభించాయని తెలిపారు. జిల్లాలో 40 వేల హోం స్టేల ఏర్పాటుకు ప్రణాళికలు రూపొందిస్తున్నట్లు చెప్పారు. అరకు రీజియన్‌లో పర్యాటకాన్ని ప్రోత్సహించి ఈప్రాంత ప్రజలకు జీవనోపాధి కల్పించేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఒక పాలసీ రూపొందించారన్నారు. హోంస్టేల ఏర్పాటులో ఎదురయ్యే ఆర్థిక సమస్యలను అధిగమించడానికి ప్రభుత్వం పలు రాయితీలు కల్పిస్తోందని, జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ ద్వారా రాయితీతో కూడిన రుణాలు ఇప్పించనున్నట్లు పేర్కొన్నారు. ఎంఎస్ఎంఈ పరిశ్రమగా పరిగణించి.. ప్రధానమంత్రి ఎంప్లాయ్‌మెంట్ గ్యారంటీ స్కీం కింద 35 శాతం రాయితీ కల్పించనున్నట్లు వివరించారు. ఇన్‌ఛార్జి జేసీ, ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి శ్రీపూజ మాట్లాడుతూ.. హోంస్టేల ద్వారా ఈ ప్రాంత గిరిజన ప్రజల ఆచార వ్యవహారాలు, జీవన విధానాలు, ఆహార పద్ధతులు పర్యాటకులకు తెలుస్తాయని పేర్కొన్నారు. హోంస్టే నోడల్ అధికారి వై.ప్రసన్నలక్ష్మి మాట్లాడుతూ.. హోంస్టే మంజూరు కోసం ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. జిల్లా పర్యాటక శాఖ అధికారి దాసు, జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ మురళి తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న కలెక్టర్ దినేష్‌కుమార్, చిత్రంలో ఇన్‌ఛార్జి జేసీ, ఐటీడీఏ పీఓ తిరుమణి శ్రీపూజ, హోంస్టేల నోడల్ అధికారి ప్రసన్నలక్ష్మి

(c) eenadu

ఉద్యాన పంటల లెక్క తేలింది

పాయకరావుపేట: మొంథా తుపాను ధాటికి ఉద్యాన పంటలకు నష్టం వాటిల్లింది. సత్యవరం, మాసాహెబ్‌పేట, కొత్తూరు, మంగవరం, అరట్లకోట, శ్రీరాంపురం, గోపాలపట్నం గ్రామాల్లో గెలలతో ఉన్న అరటి చెట్లు విరిగిపోయాయి. తమలపాకు తోటలు నేలమట్టమయ్యాయి. ఉద్యాన, వ్యవసాయ, సచివాలయ సిబ్బంది జరిగిన నష్టాన్ని అంచనా వేశారు.

★ మండల పరిధిలో మొత్తం 69 హెక్టార్లలో తమలపాకు తోటలు పూర్తిగా నేలమట్టమైనట్లు గుర్తించారు. 555 మంది రైతులను బాధితులుగా గుర్తించారు. ఎకరానికి రూ.30 వేల పరిహారం అందించేందుకు లెక్కలు సిద్ధం చేస్తున్నారు. ★ సుమారు 18 ఎకరాల్లో అరటి పంట దెబ్బతింది. ఎకరాకు రూ.35 వేల పరిహారం అందించేందుకు లెక్కలు వేస్తున్నారు. ★ ఉద్యానాధికారి సాయిప్రియ మాట్లాడుతూ తమలపాకు, అరటి పంటలు నష్టపోయిన రైతుల జాబితాలను సేకరించామన్నారు.

నేలవాలిన తమలపాకు తోట

బంగారమ్మపాలెంలో డీజిల్ అక్రమ విక్రయాలు

ఎస్.రాయవరం, న్యూస్‌టుడే: ఎస్.రాయవరం మండలం బంగారమ్మపాలెంలో డీజిల్ అక్రమ విక్రయాలు జోరుగా సాగుతున్నాయి. గ్రామానికి ఆనుకుని జరుగుతున్న నావికా ప్రత్యామ్నాయ స్థావరం పరిధిలో కాంట్రాక్టు పద్ధతిలో పనిచేస్తున్న పెద్ద పడవల ఆపరేటర్ల నుంచి డీజిల్ అక్రమంగా కొనుగోలు చేసి, చేపల వేటకు వెళ్లే మత్స్యకారులకు విక్రయిస్తున్నారు. ఈ డీజిల్ మాఫియా వ్యవహారమంతా రాత్రి తొమ్మిది నుంచి అర్ధరాత్రి 2.30 గంటల మధ్య జరుగుతోంది.

నావికా ప్రత్యామ్నాయ స్థావరంలో శారదా, వరహానదుల పరివాహక ప్రాంతాల్లో డ్రెడ్జింగ్ పనులతోపాటు సముద్రంలో కొంతభాగం హార్బర్ నిర్మిస్తున్నారు. నిత్యం ఇక్కడ డ్రెడ్జింగ్ పనుల వద్ద సుమారు 50 పెద్ద పడవలు పనిచేస్తున్నాయి. ఈ పడవలకు నిత్యం డీజిల్‌ను యజమానులు ఇవ్వగా, సముద్రంలో పడవలు తిరగకపోవడంతో భారీగా ఇంధనం మిగులుతుంది. దీంతో పడవల్లో పనిచేసే ఆపరేటర్లు రోజూ కొంత మొత్తం బయటకు తీసి నిల్వ చేస్తారు. బంగారమ్మపాలెంకు చెందిన నాలుగు బృందాలతో అక్రమ వ్యాపారానికి సిద్ధమయ్యారు. పడవల ఆపరేటర్ల నుంచి లీటరు రూ. 55-60లకు కొనుగోలు చేసి, సముద్రం నుంచి ఒడ్డుకు చేర్చుతున్నారు. బంగారమ్మపాలెం, రేవుపోలవరం గ్రామాలకు చెందిన మత్స్యకారులు బంగారమ్మపాలెం నుంచే వేటకు వెళ్లడంతో వీరికి లీటరు రూ.80 నుంచి రూ.85 చొప్పున విక్రయిస్తున్నారు. మరికొంత డీజిల్‌ను సముద్ర మార్గాన విశాఖపట్నం తరలిస్తున్నారు. నిత్యం సుమారు 1500 వేల లీటర్లు అక్రమంగా తరలిస్తున్నట్లు సమాచారం. నావికా ప్రత్యామ్నాయ స్థావరం ప్రధాన మార్గం వద్ద ఎస్.రాయవరం స్టేషన్ సిబ్బందితోపాటు స్పెషల్ పార్టీ బృందాలు నిత్యం విధులు నిర్వహిస్తుంటాయి. అయినప్పటికీ ఇక్కడ డీజిల్ మాఫియాను అడ్డుకోలేకపోవడంపై పలు విమర్శలు వస్తున్నాయి.

క్యానుల్లో నిల్వ ఉంచిన డీజిల్

రంగు మారిన నీరే గతి

నక్కపల్లి, న్యూస్‌టుడే: నక్కపల్లిలో ప్రజలకు తాగునీటి తిప్పలు తప్పడంలేదు. వారానికి ఒకట్రెండుసార్లు సరఫరా కావడం గగనంగా మారుతుంటే, మరోవైపు కలుషిత నీరే గతవుతుండటంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. నక్కపల్లికి పది కిలోమీటర్ల దూరంలోని దార్లపూడి నుంచి తాగునీరు వస్తుంది. దీంతో తాగునీటి పైపుల్లో తరచూ అవాంతరాలు వస్తున్నాయి. తుపానులోనూ దాదాపు ఆరు రోజుల పాటు నీటి సరఫరా ఆగిపోయింది. నాలుగు రోజుల క్రితం పునరుద్ధరించినా.. తాగునీరు రంగు మారింది. తప్పని పరిస్థితుల్లో ప్రజలు దీన్నే పట్టుకుని తాగుతున్నారు. ప్రస్తుతం వాతావరణ పరిస్థితులు అనుకూలంగా లేకపోవడంతో తరచూ ప్రజలను అనారోగ్య సమస్యలు వెంటాడుతున్నాయి. దీనికి ప్రధాన కారణం కలుషిత తాగునీరే. ఈ విషయంలో బాధ్యతగా వ్యవహరించాల్సిన అధికారులు పట్టనట్లు ఉంటున్నారు. దీంతో స్థానికంగా వనరులు లేక, వస్తున్న నీటిని వద్దనలేక రంగు మారిన నీటినే వినియోగించుకుంటున్నారు. ఈ కష్టాలు ఎప్పటికి తీరతాయంటూ స్థానికులు ఆవేదన చెందుతున్నారు.

బిందెలలో రంగు మారిన నీరు

నెల రోజుల్లో వ్యవసాయ కనెక్షన్లు ఇవ్వకపోతే ధర్నా

అనకాపల్లి, న్యూస్‌టుడే: రైతులకు వ్యవసాయ విద్యుత్తు కనెక్షన్ల జారీలో అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని, నెల రోజుల్లో ఇవ్వకపోతే తానే కార్యాలయం ముందు రైతులతో కలిసి ధర్నా చేస్తానని మాజీ ఎమ్మెల్యే పీలా గోవింద సత్యనారాయణ మంత్రి గొట్టిపాటి రవికుమార్‌కు ఫిర్యాదు చేశారు. అనకాపల్లి విద్యుత్తు కార్యాలయం శంకుస్థాపన చేసేందుకు వచ్చిన మంత్రితో ఆయన మాట్లాడుతూ ఆర్ఈసీఎస్ తూర్పు ప్రాంత విద్యుత్తు పంపిణీ సంస్థలో (ఈపీడీసీఎల్) విలీనం చేసిన తర్వాత నుంచి రైతులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఆర్ఈసీఎస్‌గా ఉన్న సమయంలో సులభంగా రైతులు విద్యుత్తు కనెక్షన్లు పొందేవారని, వైకాపా హయాంలో అప్పటి మంత్రి గుడివాడ అమర్‌నాథ్ చేసిన అవినీతి, అక్రమాలతో సంస్థను ఈపీడీసీఎల్‌లో విలీనం చేశారన్నారు. అనకాపల్లి నియోజకవర్గంలో చిన్న, సన్న కారు రైతులు అధికమని, కేవలం బోర్లు, బావులపై ఆధారపడి వ్యవసాయం చేస్తున్నారని తెలిపారు. వ్యవసాయ కనెక్షన్లు ఇవ్వకుండా రైతులను ఇబ్బంది పెడుతున్నారని ఆరోపించారు. ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువచ్చినా ఫలితం కనిపించలేదని పీలా ఆగ్రహం వ్యక్తం చేశారు.

మంత్రికి వినతిపత్రం అందిస్తున్న పీలా

ప్రజారోగ్యానికి కూటమి ప్రాధాన్యం

మంత్రి డీఎస్‌బీవీ స్వామి

విశాఖపట్నం, న్యూస్‌టుడే: రాష్ట్ర ప్రజలంతా ఆరోగ్యంగా, ఆనందంగా ఉండాలన్నదే కూటమి ప్రభుత్వం లక్ష్యమని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖల మంత్రి డోలా శ్రీబాల వీరాంజనేయ స్వామి అన్నారు. కేజీహెచ్ నెఫ్రాలజీ విభాగంలో ఎన్టీపీసీ సాయం రూ.2 కోట్లతో నవీకరించిన హిమో డయాలసిస్ యూనిట్‌ను మంత్రి బుధవారం పునఃప్రారంభించారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ...'కేజీహెచ్ నెఫ్రాలజీ విభాగంలో 13 సబ్ యూనిట్లు సేవలు అందిస్తుండగా, ఇప్పుడు మరో పది యూనిట్లు అదనంగా చేరాయి. ప్రజలకు మెరుగైన వైద్యసేవలు చేరువ చేయడమే లక్ష్యంగా పని చేస్తున్నాం..” అని మంత్రి పేర్కొన్నారు. కార్యక్రమంలో కలెక్టర్ హరేంధిరప్రసాద్, ఎమ్మెల్యేలు వంశీకృష్ణశ్రీనివాస్, వెలగపూడి రామకృష్ణబాబు, పి.విష్ణుకుమార్ రాజు, మేయర్ పీలా శ్రీనివాసరావు, ఎన్టీఆర్ వైద్య సేవా ట్రస్టు ఎగ్జిక్యూటివ్ వైస్‌ఛైర్మన్ సీతంరాజు సుధాకర్, కేజీహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ ఐ.వాణి, ఏఎంసీ ప్రిన్సిపల్ డాక్టర్ సంధ్యాదేవి తదితరులు పాల్గొన్నారు.

వాలీబాల్ పోటీల్లో విద్యార్థుల ప్రతిభ

పాయకరావుపేట గ్రామీణం, న్యూస్‌టుడే: గుంటపల్లి ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థిని అండర్-14 రాష్ట్రస్థాయి బీచ్ వాలీబాల్ పోటీలకు ఎంపికైంది. ఈ పాఠశాలలో ఎనిమిదో తరగతి చదువుతున్న ద్రాక్షవరపు రాణి ఇటీవల కె.కోటపాడులో నిర్వహించిన జిల్లాస్థాయి స్కూల్ గేమ్స్ వాలీబాల్ పోటీల్లో రాణించింది. దీంతో ఈ విద్యార్థి కడపలో నిర్వహించనున్న రాష్ట్రస్థాయి బీచ్‌వాలీబాల్ పోటీలకు ఎంపికైనట్లు వ్యాయామ ఉపాధ్యాయుడు రవికుమార్ తెలిపారు. రాణిని ప్రధానోపాధ్యాయుడు రామారావు, సిబ్బంది అభినందించారు.

గుంటపల్లి విద్యార్థిని రాణిని అభినందిస్తున్న ఉపాధ్యాయులు

అచ్యుతాపురం: నేషనల్ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో జరిగిన రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీల్లో అచ్యుతాపురానికి చెందిన విద్యార్థి ప్రతిభ చూపించాడు. ఇంటర్ విద్యార్థి ఆడారి కుషన్ భాస్కర్ తూర్పు గోదావరి జిల్లా కొవ్వూరులో ఈనెల 4న జరిగిన రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీల్లో ఇతడు పాల్గొన్న జట్టు ద్వితీయస్థానం సాధించడంలో కుషన్ భాస్కర్ కీలకంగా వ్యవహరించాడు.

కుషన్‌భాస్కర్

రెవెన్యూ ఉద్యోగుల కృషి అభినందనీయం

కలెక్టరేట్, న్యూస్‌టుడే: తుపాను సమయంలో జిల్లాలో రెవెన్యూ ఉద్యోగులు రక్షణ, పునరావాస చర్యలను సమర్థంగా నిర్వహించారని కలెక్టర్ విజయకృష్ణన్ పేర్కొన్నారు. కలెక్టరేట్‌లో బుధవారం రెవెన్యూ ఉద్యోగులతో సమావేశం నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ తుపాను ముందు.. తరవాత ఉద్యోగులు, అధికారుల కృషి అభినందనీయమన్నారు. విపత్కర పరిస్థితుల్లో ప్రజల రక్షణే ప్రభుత్వ ధ్యేయమన్నారు. ముందుగా సన్నద్ధతగా ఉంటూ ప్రజల ప్రాణాలు, ఆస్తులు పరిరక్షించారన్నారు. అనంతరం తుపాను సమయంలో సమర్థంగా విధులు నిర్వహించిన ఉద్యోగులను సత్కరించారు. అనంతరం రెవెన్యూ ఉద్యోగులు అందరూ కలిసి కలెక్టర్, జేసీ సత్కరించారు. జిల్లా ఇన్‌ఛార్జి జిల్లా రెవెన్యూ అధికారి సుబ్బలక్ష్మి, అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

రెవెన్యూ ఉద్యోగులతో కలెక్టర్ విజయకృష్ణన్, జేసీ జాహ్నవి

ఇద్దరి అదృశ్యం

అనకాపల్లి పట్టణం, న్యూస్‌టుడే: ఇష్టం లేని పెళ్లి చేయడంతో వివాహిత ఇంటి నుంచి వెళ్లి అదృశ్యమైంది. సత్యనారాయ...

మూడింటిపై అనిశా గురి.. ఎవరికి మూడేను?

సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయాల్లో తనిఖీలు

అధికారులు, సిబ్బందిలో కలవరం

ఈనాడు, విశాఖపట్నం, మధురవాడ, న్యూస్‌టుడే: ఒకే రోజు.. ఒకే సమయంలో జిల్లాలోని...

మధురవాడ కార్యాలయంలో సోదాలు చేస్తున్న ఏసీబీ అధికారులు

గతంలోనూ సోదాలు..

మధురవాడలో కీలక పత్రాలు స్వాధీనం..?

మాక్ అసెంబ్లీకి విద్యార్థుల ఎంపిక

మణికంఠ, స్నేహ

పింఛను సొమ్ముతో సచివాలయ ఉద్యోగి ఉడాయింపు

డిఫెన్స్ మద్యం స్వాధీనం

గిరిప్రదక్షిణకు వెళ్తున్న భక్తుల ఆటో బోల్తా

రూ. 15 లక్షలు కాజేసిన సైబర్ నేరగాళ్లు

చికెన్ ధరలు

ఫారం గేటు	108	105
లైవ్	135	125
డ్రెస్డ్	196	220
స్కిన్‌లెస్	223	230

SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

నర్సీపట్నం మెయిన్ బ్రాంచ్ (00886), మెయిన్ రోడ్డు నర్సీపట్నం, నర్సీపట్నం గ్రామం, నర్సీపట్నం మండలం, అనకాపల్లి జిల్లా - 531116.

డిమాండ్ నోటీసు

(సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం 2002 సెక్షన్ 13(2) క్రింద - జారీ చేయబడిన నోటీసు)

I) ఋణగ్రహీతల పేర్లు మరియు చిరునామా: మెస్సర్స్ శ్రీ శ్రీ అనిత స్టోన్ క్రషర్స్, ఎస్.నెం.244-1/3-26/0-61, చోడవరం రోడ్డు, ఆర్ & బి రోడ్డు, రోలుగుంట గ్రామం & మండలం, అనకాపల్లి జిల్లా - 531114. మేనేజింగ్ పార్ట్‌నర్స్ మరియు / హామీదారులు: మెస్సర్స్ శ్రీ శ్రీ అనిత స్టోన్ క్రషర్స్, ప్రాతినిధ్యం వహిస్తున్న వారు 1వ మేనేజింగ్ పార్ట్‌నర్ మరియు హామీదారు : శ్రీ జన్ని వెంకట నరసింహారావు, తండ్రి: జన్ని కృష్ణమూర్తి, డి.నెం.1-162, శాంతి నగర్, బలిఘట్టం, నర్సీపట్నం గ్రామం & మండలం, అనకాపల్లి జిల్లా - 531116. వేరొక చిరునామా: శ్రీ జన్ని వెంకట నరసింహారావు, తండ్రి : జన్ని కృష్ణమూర్తి, సమీప డోర్ నెం. 3-3-138, ఫ్లాట్ నెం.ఎఫ్-102, 1వ ఫ్లోర్, అన్నపూర్ణ రెసిడెన్సీ, శారద నగర్, వార్డు నెం.20, నర్సీపట్నం గ్రామం & మండలం, అనకాపల్లి జిల్లా - 531116. 2వ మేనేజింగ్ పార్ట్‌నర్ మరియు హామీదారు : శ్రీ యర్రపాటి రమేష్ బాబు, తండ్రి : శ్రీ యర్రపాటి బాలకృష్ణ, డి.నెం.10-146/2, శ్రీ శివ గాయత్రి నగర్, సుజాత నగర్, విశాఖపట్నం - 530051. 3వ మేనేజింగ్ పార్ట్‌నర్ మరియు హామీదారు: శ్రీ రుత్తల పైడియ్య నాయుడు, తండ్రి : రుత్తల సాంబమూర్తి, డి.నెం. 25-38, వెలమ వీధి, రామాలయం దగ్గర, నర్సీపట్నం గ్రామం & మండలం, అనకాపల్లి జిల్లా - 531116. 4వ మేనేజింగ్ పార్ట్‌నర్ మరియు హామీదారు : శ్రీమతి సబ్బవరపు లక్ష్మి, భర్త : శ్రీ సర్వసిద్ధి శంకర చారి, డి.నెం.సి-102, రఘునాథ్ విహార్, సెక్టార్-14, ఖర్ఘర్, సిటీ, రాయఘర్ - 410210, మహారాష్ట్ర. 5వ హామీదారు : శ్రీ నిమ్మల యోగేంద్ర అజయ్ కుమార్, తండ్రి : నిమ్మల సూర్యనారాయణ, ఫ్లాట్ నెం.102, సత్యం బజారు, 3వ లైన్, మహారాజ బ్యాంక్ ఎదురుగా, ద్వారకా నగర్, విశాఖపట్నం - 530013. 6వ హామీదారు : శ్రీమతి రుత్తల లక్ష్మి, భర్త : రుత్తల పైడియ్యా నాయుడు, డి.నెం. 14-39, వెలమ వీధి, రామాలయం దగ్గర, నర్సీపట్నం గ్రామం & మండలం, అనకాపల్లి జిల్లా - 531116. వేరొక చిరునామా: శ్రీమతి రుత్తల లక్ష్మి, భర్త : రుత్తల పైడియ్యా నాయుడు, డి.నెం.7-25-63, మున్సిపాలిటీ వార్డు నెం.25, వెలమ వీధి, నర్సీపట్నం గ్రామం & మండలం, అనకాపల్లి జిల్లా - 531116.

II) లోన్ ఖాతా మరియు అకౌంట్ నెం: SME Cash Credit Loan A/c No. 39010840927 & SME Term Loan A/c No.39010850378 and SME-2 Term Loan A/c No.39011787789

III) చెల్లించవలసిన బాకీ మొత్తము : తేది.24.09.2025 నాటికి రూ.5,05,57,788/- (అక్షరాల ఐదు కోట్ల ఐదు లక్షల యాభై ఏడు వేల ఏడు వందల ఎనభై ఎనిమిది రూపాయలు మాత్రమే) తేది:25-09-2025 నుండి + కాంట్రాక్చువల్ రేటు ప్రకారం వడ్డీ, వ్యయాలు, కాస్ట్స్ ఛార్జీలు, ఇతరఖర్చులు మొదలైనవి.

IV) డిమాండ్ నోటీసు తేది : 24-09-2025. ఎన్‌పిఏ తేది: 23-09-2025.

V) చర మరియు స్థిరాస్తుల వివరములు : (షెడ్యూలు బి) నందు చెప్పబడిన అన్ని తనఖాలో గల అన్నీ హైపోథికేషన్‌లో ఉన్న ఆస్తులు అనగా నిల్వలతో గల ప్రస్తుత ఆస్తులు, బుక్ డెట్స్, రిసీవబుల్స్, కన్సుమబుల్ స్టోర్స్, స్పేర్స్ మరియు హైపోథికేటెడ్ చర ప్లాంట్ & మెషినరీ మొ॥నవి., బ్యాంక్ ఫైనాన్స్ నుండి కొనుగోలు చేసిన స్టాక్స్ మరియు హైపోథికేటెడ్ చర ప్లాంట్ & స్టోన్ క్రషర్ మెషినరీ మొ॥ వాటి యొక్క హైపోథికేషన్.

1. GMMCO Loader - 1 Set, 2. Nizam Weigh Bridge - 1 set, 3. Puzzolona Crusher plant Machinery- 1 Set, 4. GMMCO Medium Excavator -1 set, 5. 16 cum BOX TIP LPK2518HD CRE BS4/G1150 –Lorry From Sri Ramdas Motor - 1 set.

(షెడ్యూలు బి) నందు చెప్పబడిన అన్ని తనఖా దస్తావేజులు/డీడ్(లు)లో గల అన్ని బ్యాంకు వారికి తనఖా ఉంచబడిన స్థిరాస్తి యొక్క పూర్తి వివరములు.

ఐటమ్ నెం.1 (షెడ్యూలు-ఏ): విశాఖపట్నం జిల్లా & నర్సీపట్నం ఎస్ఆర్ఓ, రోలుగుంట మండలం, రోలుగుంట గ్రామం & పంచాయితీ వద్ద సర్వే నెం.244-1 లోని ఎ.0-61 ½ సెంట్లు లేదా 0.249 హెక్టార్లు విస్తీర్ణం గల ఖాళీ స్థలం యావత్తు ఆస్తి మెస్సర్స్ శ్రీ శ్రీ అనిత స్టోన్ క్రషర్స్, ప్రాతినిధ్యం వహిస్తున్న మేనేజింగ్ పార్ట్‌నర్స్ : 1.జన్ని వెంకట నరసింహారావు, తండ్రి : (లేటు) కృష్ణమూర్తి, 2. శ్రీ చింతకాయల వరుణ్, తండ్రి : శ్రీ చింతకాయల సన్యాసి పాత్రుడు, 3. శ్రీ చింతకాయల ఉదయ్ కిరణ్, తండ్రి : శ్రీ చింతకాయల సన్యాసి పాత్రుడు, 4. శ్రీ రుత్తల పైడయ్యా నాయుడు, తండ్రి : సాంబమూర్తి వారికి చెందినది. (రిజిష్టర్డు సేల్ డీడ్ డాక్యుమెంట్ నెం.502/2019, తేది.06.02.2019 ప్రకారం). హద్దులు: తూర్పు : శ్రీ శ్రీ అనిత స్టోన్ క్రషర్స్‌కు చెందిన భూమి, దక్షిణం : శ్రీ శ్రీ అనిత స్టోన్ క్రషర్స్‌కు చెందిన భూమి, పడమర : మద్దు సత్యం మరియు అల్లూరి వెంకట సత్య సూర్య రామరాజు గారికి చెందిన భూమి, ఉత్తరం : గోర్జు.

ఐటమ్ నెం.1 (షెడ్యూలు-బి): విశాఖపట్నం జిల్లా & నర్సీపట్నం ఎస్ఆర్ఓ, రోలుగుంట మండలం, రోలుగుంట గ్రామం & పంచాయితీ వద్ద సర్వే నెం.244-1 లోని ఎ.3-26 ½ సెంట్లు లేదా 1-322 హెక్టార్లు విస్తీర్ణం గల ఖాళీ స్థలం యావత్తు ఆస్తి మెస్సర్స్ శ్రీ శ్రీ అనిత స్టోన్ క్రషర్స్, ప్రాతినిధ్యం వహిస్తున్న మేనేజింగ్ పార్ట్‌నర్స్ : 1. జన్ని వెంకట నరసింహారావు, తండ్రి : (లేటు) కృష్ణమూర్తి, 2. శ్రీ చింతకాయల వరుణ్, తండ్రి : శ్రీ చింతకాయల సన్యాసి పాత్రుడు, 3. శ్రీ చింతకాయల ఉదయ్ కిరణ్, తండ్రి: శ్రీ చింతకాయల సన్యాసి పాత్రుడు, 4. శ్రీ రుత్తల పైడయ్యా నాయుడు, తండ్రి : సాంబమూర్తి వారికి చెందినది. (రిజిష్టర్డు సేల్ డీడ్ డాక్యుమెంట్ నెం.5552/2018, తేది.02.11.2018 ప్రకారం). హద్దులు: తూర్పు : ఆర్ & బి రోడ్డు, దక్షిణం : మండపాటి శ్రీరామ భాస్కర వర్మ గారు జన్ని వెంకట నరసింహారావు గారికి అమ్మిన భూమి మరియు జన్ని పావని గారి మెట్ట భూమి, పడమర: పెన్మత్స పెద్దిరాజు మరియు మద్దు బంగారు రాజు మొ॥ వారికి చెందిన మెట్ట భూములు, ఉత్తరం : గోర్జు.

ఐటమ్ నెం.2: అనకాపల్లి జిల్లా, నర్సీపట్నం ఎస్ఆర్ఓ, రోలుగుంట మండలం, రోలుగుంట గ్రామం & పంచాయితీ వద్ద సర్వే నెం.251-1 లోని ఎ.1.06 సెంట్లు లేదా 0.429 హెక్టార్లు విస్తీర్ణం గల ఖాళీ కమర్షియల్ స్థలం యావత్తు ఆస్తి శ్రీ జన్ని వెంకట నరసింహారావు గారికి చెందినది, (రిజిష్టర్డు సేల్ డీడ్ డాక్యుమెంట్ నెం.5551/2018, తేది.02.11.2018 ప్రకారం). హద్దులు: తూర్పు : ఆర్ & బి రోడ్డు, దక్షిణం : రొంగల కన్నబాబు గారి మెట్ట భూమి, పడమర : జన్ని పావని గారి మెట్ట భూమి, ఉత్తరం: శ్రీ శ్రీ అనిత స్టోన్ క్రషర్స్, నర్సీపట్నంకు చెందిన మెట్ట భూమి.

ఐటమ్ నెం.3: విశాఖపట్నం జిల్లా & నర్సీపట్నం ఎస్ఆర్ఓ, నర్సీపట్నం మండలం, నర్సీపట్నం గ్రామం & పంచాయితీ, వెలమ వీధి, రాయశెట్టి వారి వీధి, ప్రస్తుత 5వ వార్డు, పాత 7వ వార్డు, బ్లాక్ నెం.25, ప్రస్తుత డి.నెం.5-3-30/1, పాత డి.నెం.25-38 వద్ద సర్వే నెం.132/2 లోని 122 చ॥గ॥లు లేదా 101.712 చ॥మీ॥లు = ఐటమ్ నెం.1). 112 చ॥గ॥లు లేదా 93.64 చ॥మీ॥లు మరియు ఐటమ్ నెం.2) 10 చ॥గ॥లు లేదా 8.072 చ॥మీ॥లు) స్థల విస్తీర్ణంలో క్రింది మరియు మొదటి మరియు 2వ అంతస్తులతో, 3,286 చ॥అ॥ల ప్లింత్ ఏరియాతో గల నివాస భవనం యావత్తు ఆస్తి శ్రీమతి రుత్తల లక్ష్మి @ పద్మ, భర్త: శ్రీ రుత్తల పైడియ్యా నాయుడు గారికి చెందినది. (రిజిష్టర్డు సేల్ డీడ్ డాక్యుమెంట్ నెం.1682/2014, తేది.06.06.2014 ప్రకారం). హద్దులు: తూర్పు : ఉమ్మడి లేన్ (పార్టీషన్ డీడ్ లోని సి-షెడ్యూలు), దక్షిణం : వంటాకుల శ్రీనివాస గారి స్థలం మరియు భవనం (పార్టీషన్ డీడ్ లోని ఎ-షెడ్యూలు), పడమర : లేన్ దారి, ఉత్తరం : యర్రంశెట్టి రాములు & ఇతరుల ఇల్లు. కొలతలు : తూర్పు : 38.3 అ॥లు లేదా 11.68 మీ॥లు, దక్షిణం: 26.9 అ॥లు లేదా 8.20 మీ॥లు, పడమర : 36.9 అ॥లు లేదా 11.25 మీ॥లు, ఉత్తరం : 26.9 అ॥లు లేదా 8.20 మీ॥లు.,

ఐటమ్ నెం.4: విశాఖపట్నం సబ్ డిస్ట్రిక్ట్ మరియు విశాఖపట్నం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో, కెఆర్ఎమ్ కాలనీ వద్ద మద్దిలపాలెం గ్రామం, సర్వే నెం.8/1 లోని 1066.66 చ॥గ॥లు లేదా 891.73 చ॥మీ॥లు (ప్లాట్ నెం.లు 16 & 22 లుగా) విస్తీర్ణం గల స్థలం యావత్తు ఆస్తి.

షెడ్యూలు-“ఏ” : పైన తెలిపిన మొత్తం 1066.66 చ॥గ॥లు విస్తీర్ణంలో 44.50 చ॥గ॥లు లేదా 37.20 చ॥మీ॥ల అవిభాజ్యపు మరియు అనిర్దేశ్యపు వాటా విస్తీర్ణంతో “సాయి లీల రెసిడెన్సీ” నాల్గవ అంతస్తు నందు 1350 చ॥అ॥ల ప్లింత్ ఏరియా, డోర్ నెం.53-41-49/5/26, 4ఎఫ్-506, మున్సిపల్ అసెస్మెంట్ నెం.100002/80455, ఎలక్ట్రిసిటీ కనెక్షన్ నెం.306221 మరియు సెల్లార్ ఫ్లోర్ నందు 80 చ॥అ॥ల కార్ పార్కింగ్ ప్రదేశంతో గల ఫ్లాట్ నెం.506 ఆస్తి రిజిష్టర్డు సేల్ డీడ్ నెం.645/2014, తేది.01.02.2014 ప్రకారం నిమ్మల యోగేంద్ర అజయ్ కుమార్, తండ్రి : నిమ్మల సూర్యనారాయణ గారికి చెందినది. స్థలమునకు హద్దులు: తూర్పు : శ్రీ కె. రామానుజం మరియు శ్రీ వివి నాయుడు గార్లకు చెందిన ప్లాట్ నెం.లు 17 & 23, దక్షిణం : 30 అ॥ల వెడల్పు రోడ్డు, పడమర : శ్రీ వేగి నరసింగ రావు గారికి చెందిన ప్లాట్ నెం.15 & 21, ఉత్తరం : 30 అ॥ల వెడల్పు రోడ్డు. కొలతలు: తూర్పు నుండి పడమర : 60.00 అ॥లు లేదా 18.29 మీ॥లు, ఉత్తరం నుండి దక్షిణం : 160 అ॥లు లేదా 48.77 మీ॥లు., ఫ్లాట్‌కు హద్దులు: తూర్పు : ఓపెన్ టు స్కై, దక్షిణం : ఓపెన్ టు స్కై / రోడ్డు, పడమర : ఓపెన్ టు స్కై, ఉత్తరం : కారిడార్.

ఐటమ్ నెం.5: విశాఖపట్నం జిల్లా, నర్సీపట్నం, నర్సీపట్నం సబ్ రిజిస్ట్రార్ మరియు మున్సిపాలిటీ, నర్సీపట్నం మండలం, నర్సీపట్నం గ్రామం, శారద నగర్, బ్లాక్ నెం.3, వార్డు నెం.3, సమీప డి.నెం.3-3-138 వద్ద సర్వే నెం.15/1 లోని 1825 చ॥గ॥లు లేదా 1525.937 మొత్తం స్థల విస్తీర్ణంలో 1/54వ వంతు వాటా 33.80 చ॥గ॥లు లేదా 28.261 చ॥మీ॥ల అవిభాజ్యపు మరియు అనిర్దేశ్యపు వాటా విస్తీర్ణంతో “అన్నపూర్ణ రెసిడెన్సీ” అను పేరు గల నివాస భవనం రెండవ అంతస్తు నందు గల ఫ్లాట్ నెం.203 యావత్తు ఆస్తి జన్ని వెంకట నరసింహారావు, తండ్రి : (లేటు) కృష్ణమూర్తి గారికి చెందినది. (రిజిష్టర్డు సేల్ డీడ్ డాక్యుమెంట్ నెం.3987/2015, తేది.28.12.2015 ప్రకారం). స్థలమునకు హద్దులు: తూర్పు : అమ్మకందారునికి (ఎమ్. శ్రీరామరాజు) చెందిన మిగిలిన స్థలం మరియు కొనుగోలు దారులకు చెందిన ఆగ్నేయ మరియు ఈశాన్య మార్గాలు, పడమర : శ్రీమతి పత్తి నూకరత్నం గారికి చెందిన స్థలం మరియు ఇల్లు, దక్షిణం : శ్రీ గణపతిరాజు వర్మరాజు మరియు ఇతరులకు చెందిన స్థలం మరియు ఇల్లు, ఉత్తరం : శ్రీ కిలపర్తి నూకరాజు గారికి చెందిన ఇల్లు మరియు స్థలం. కొలతలు : తూర్పు: 118.00 అ॥లు లేదా 35.99 మీ॥లు, పడమర : 118.00 అ॥లు లేదా 35.99 మీ॥లు, దక్షిణం : 130.00 అ॥లు లేదా 39.65 మీ॥లు, ఉత్తరం : 130.00 అ॥లు లేదా 39.65 మీ॥లు, ఫ్లాట్‌కు హద్దులు: తూర్పు : అపార్ట్‌మెంట్‌కు చెందిన ఖాళీ ప్రదేశం, పడమర : ఓపెన్ ప్లేస్ మరియు కామన్ కారిడార్, దక్షిణం : అపార్ట్‌మెంట్‌కు చెందిన ఖాళీ ప్రదేశం, ఉత్తరం : అపార్ట్‌మెంట్‌కు చెందిన ఖాళీ ప్రదేశం.

(ఛార్జ్ కోసం టైటిల్ డీడ్‌ల డిపాజిట్‌కు సంబంధించిన మెమొరాండం డాక్యుమెంట్ నెం.6633/2019, తేది.17.12.2019 ప్రకారం).

పైన చెప్పబడిన ఋణ గ్రహీత / సహ ఋణగ్రహీత / హామీదార్లు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, నర్సీపట్నం మెయిన్ బ్రాంచ్ (00886), మెయిన్ రోడ్డు నర్సీపట్నం, నర్సీపట్నం గ్రామం & మండలం, అనకాపల్లి జిల్లా వారి నుండి ఋణం పొంది ఉన్నారు. సదరు ఋణమునకు పైన పేర్కొన్న ఆస్తిని హామీగా ఇచ్చియున్నారు. ఋణము యొక్క నియమనిబంధనలననుసరించి సకాలంలో చెల్లించకపోవుటచే సదరు ఖాతాను రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వారి నియమనిబంధనల ప్రకారము నిరర్థక ఖాతాగా పరిగణింపబడినది. బ్యాంకు వారు రిజిష్టర్ పోస్టుద్వారా పంపించిన డిమాండు నోటీసు తిరిగి వచ్చినందున/ తిరుగు రశీదులు/ ఋణగ్రహీత/హామీదారు సంతకములు సరిగా లేనందున పత్రికా మూలకముగా మీకు మరల నోటీసు జారీ చేయడమగుచున్నది. కావున సదరు ఋణగ్రహీత / సహ ఋణగ్రహీత / హామీదార్లు పైన పేర్కొన్న మొత్తములను ఇప్పటి నుండి 60 రోజులలోగా, వడ్డీ మరియు ఇతర ఖర్చులతో సహా చెల్లించవలసినదిగా కోరడమైనది. లేని పక్షంలో పైన పేర్కొన్న చట్టము ప్రకారము బ్యాంకు బకాయిని రాబట్టుకొను నిమిత్తం తదుపరి చర్యలు గైకొనుట దిగువ సంతకందారునికి అనివార్యమవుతుంది.

తేది : 24-09-2025, ప్రదేశం : నర్సీపట్నం సం/- అధీకృత అధికారి, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

EENADU e Classifieds

BUSINESS SERVICES

HOUSE FOR SALE

ATCHYUTAPURAM

TAGARAPUVALASA

FOR SALE

PLOT FOR SALE

BHOGAPURAM

REAL ESTATE

FLAT FOR SALE

SEETHAMMADHARA

JOBS

Wanted Dynamic Sales Executives for a reputed real estate company.

TOURS AND TRAVELS

గమనిక

అనకాపల్లి

• అనకాపల్లి • ఎలమంచిలి • పాయకరావుపేట

తెరపై ఈనాడు

అనకాపల్లి: రాజా: **మాస్ జాతర,** సత్యనారాయణ స్క్రీన్2: **డ్యూడ్,** పర్తిసాయి: **కె-ర్యాంప్** షిర్డిసాయి: **బైసన్,** రామచంద్ర: **1990,** సత్యనారాయణ స్క్రీన్1: **బాహుబలి,** వెంకటేశ్వర: **కాంతార చాప్టర్1,** **అచ్యుతాపురం:** ఎస్‌టీబీఎల్ సినీవరల్డ్ స్క్రీన్-1 **బాహుబలి** స్క్రీన్-2: **మాస్ జాతర**

ప్రతి వినతిని పరిష్కరిస్తాం

ఎలమంచిలి గ్రామీణం, న్యూస్‌టుడే: జనవాణి కార్యక్రమంలో వచ్చే ప్రతి అర్జీని పరిష్కరించడానికి కృషి చేస్తామని ఎంపీడీఓ కొండలరావు పేర్కొన్నారు. ఎమ్మెల్యే సుందరపు విజయకుమార్ అందుబాటులో లేకపోవడంతో అధికారులు ఎలమంచిలిలో జనవాణి కార్యక్రమం నిర్వహించారు. నియోజకవర్గ వ్యాప్తంగా సుమారు 75 వినతులు వచ్చాయని తెలిపారు. నాయకులు బొద్దపు శ్రీను, కొఠారు శ్రీను, గుర్రం శేఖర్ పాల్గొన్నారు.

వైభవంగా విగ్రహాల ప్రతిష్ఠ

రాంబిల్లి, న్యూస్‌టుడే: దిమిలిలో మరిడిమాంబ పంచలోహ విగ్రహాన్ని బుధవారం ప్రతిష్ఠించారు. ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. మురకాడలో శ్రీభ్రమరాంబ సమేత మల్లికార్జున స్వామి ఆలయంలో విఘ్నేశ్వర, అయ్యప్పస్వాముల విగ్రహాలను ప్రతిష్ఠించారు. ఈ సందర్భంగా పెద్దఎత్తున అన్నసమారాధనలు నిర్వహించారు.

శాశ్వత అన్నదానానికి రూ.26 వేల విరాళం

మునగపాక, న్యూస్‌టుడే: మునగపాక అయ్యప్పస్వామి ఆలయ ప్రాంగణంలో నిర్వహిస్తున్న శాశ్వత అన్నదానానికి పెంటకోట శివ సూర్యప్రకాశరావు రూ. 26 వేల విరాళాన్ని బుధవారం కమిటీ సభ్యులకు అందజేశారు. మొల్లేటి సత్యనారాయణ, దాడి ముసిలినాయుడు, పొన్నా కిరణ్ పాల్గొన్నారు.

చిత్రలేఖనం పోటీలో అనకాపల్లి నారాయణ విద్యార్థులు

విజేతలతో ప్రిన్సిపల్ రాజా

ప్రతిభ చూపి.. బహుమతులు పట్టి

అనకాపల్లి పట్టణం, న్యూస్‌టుడే: అందమైన చిత్రాల గీసి విద్యార్థులు అద్భుత ప్రతిభ చూపారు. అనకాపల్లి నారాయణ పాఠశాలలో 'ఈనాడు-ఈటీవీ' ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించిన చిత్రలేఖనం పోటీల్లో విద్యార్థుల చేతి నుంచి జాలు వారిన చిత్రాలు ఆకట్టుకున్నాయి. ఈ పోటీల్లో విద్యార్థులు గీసిన చిత్రాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. వీరిలో నిఖిలశ్రీ (8వ తరగతి), నిహారిక (9వ తరగతి), చార్వి (6వ తరగతి) ప్రతిభ చూపారు. విజేతలకు పాఠశాల ప్రధానోపాధ్యాయులు కాండ్రేగుల రాజా బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో అకడమిక్ డీన్ నాగభూషణ్, ఏఓ నాయుడు పాల్గొన్నారు.

పేటలో చిత్రాలు గీస్తున్న విద్యార్థులు

బహుమతులు అందుకున్న విద్యార్థులతో ఉపాధ్యాయులు

పాయకరావుపేట, న్యూస్‌టుడే: చిత్రలేఖనం పోటీల్లో విద్యార్థులు తమదైన శైలిలో సత్తా చాటారు. అద్భుతమైన చిత్రాలకు ప్రాణం పోసి ప్రతిభ చూపారు. 'ఈనాడు-ఈటీవీ' ప్రతిభా పాటవ పోటీలు పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో బుధవారం నిర్వహించారు. చిత్రలేఖనం పోటీల్లో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. తొమ్మిదో తరగతి విద్యార్థులైన గోసల సింహాద్రి, కె.సూర్యచంద్ర, ఆరో తరగతి విద్యార్థి కె.దీపేంద్ర బహుమతులు అందుకున్నారు. ప్రధానోపాధ్యాయుడు పి.జాన్‌ప్రసాద్, కె. నాగ వెంకట సతీష్, ఫాతిమా, వి.వి.ఎస్.సూర్యనారాయణ పాల్గొన్నారు.

మండుతున్న కూరగాయల ధరలు

అనకాపల్లి, న్యూస్‌టుడే

తుపాను ప్రభావం కూరగాయలపై పడింది. పలు ప్రాంతాల్లో వేసిన కూరగాయల పంటలు దెబ్బతినడంతో వీటి ధరలకు రెక్కలు వచ్చాయి. బీర, దొండ, వంగ ఇలా అన్ని రకాల ధరలు పెరిగాయి. కార్తిక మాసం అందులోనూ అయ్యప్ప భక్తులతో వీటికి డిమాండ్ పెరిగింది. ఇందుకు తగ్గట్టు మార్కెట్‌లో సరకు రావడం లేదని వ్యాపారులు తెలిపారు. ఆకు కూరలు ధరలు సైతం ఆకాశాన్ని అంటుతున్నాయి. అనకాపల్లిలో హోల్‌సేల్ కూరగాయల మార్కెట్ ఉంది. ఇక్కడ నుంచి జిల్లాలోని పలు ప్రాంతాలతో పాటు గాజువాక, స్టీల్ ప్లాంట్, కూర్మన్నపాలేనికి సరఫరా చేస్తారు. అనకాపల్లి హోల్‌సేల్ మార్కెట్‌లో రోజుకు అన్ని రకాల కూరగాయలు కలిపి 1,600 క్వింటాళ్లు అవసరం. ప్రస్తుతం 1,100 క్వింటాళ్లు మాత్రమే వస్తున్నట్లు వర్తకులు చెబుతున్నారు. జిల్లాలో విస్తరంగా పండించే బీర, వంకాయల ధరలు పెరిగాయి. సబ్బవరం, కశింకోట, రోలుగుంట, అనకాపల్లి ప్రాంతాలలో వీటిని రైతులు ఎక్కువగా సాగు చేస్తారు. స్థానికంగా పంట లేకపోవడంతో ఇతర ప్రాంతాల నుంచి రప్పిస్తున్నారు.

కూర గాయలు	కేజీ ధర (రూ.లలో) తుపాను ముందు	ప్రస్తుతం
తెల్ల వంకాయలు	40	60
నల్ల వంకాయలు	50	80
బీర	50	90
దొండ	30	40
చిక్కుడు	60	80
క్యాబేజీ	30	40
క్యారెట్	50	70
ఆనబకాయ	20	40

ఆకుకూరలు పెరిగాయి: స్థానికంగా పండించే ఆకుకూరల ధరలు తక్కువగా ఉండేవి. ఇప్పుడు వాటి ధరలూ ఆకాశాన్ని అంటుతున్నాయి. గోంగూర, తోటకూర, పాలకూర, బచ్చలికూర, చుక్కకూర రూ. 10కు నాలుగు కట్టలు ఇచ్చేవారు. ఇప్పుడు ఒక కట్టే ఇస్తున్నారు. ఇవి నీటిలో కుళ్లిపోయాయని రైతు బుద్ద రామదాస్ తెలిపారు. అనకాపల్లి, నాగులాపల్లి, తుమ్మపాల ప్రాంతాల నుంచి ఆకుకూరలు మార్కెట్‌కు వచ్చేవి. ప్రస్తుతం వీటిని ఏజెన్సీ నుంచి దిగుమతి చేసుకుంటున్నారు.

ఆస్తమాపై అప్రమత్తం

అనకాపల్లి పట్టణం: మారుతున్న వాతావరణ పరిస్థితుల నేపథ్యంలో ఆస్తమా రోగులు పెరుగుతున్నారని దీనిపై అప్రమత్తంగా ఉండాలని ఎన్టీఆర్ జిల్లా ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యులు డాక్టర్ డి.డి.నాయుడు తెలిపారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రోగులను బుధవారం ఆయన పరీక్షించారు. చలి కాలంలో ఆస్తమా పెరుగుతుందని అప్రమత్తంగా ఉండాలన్నారు. ఆహారపు అలవాట్లు మార్చుకోవాలని, దీని పట్ల నిర్లక్ష్యం వద్దన్నారు. అనకాపల్లి ఆసుపత్రిలో చికిత్సకు సంబంధించి సదుపాయాలు అందుబాటులో ఉన్నాయన్నారు.

నేత కార్మికులకు అండగా ప్రభుత్వం

పాయకరావుపేట, న్యూస్‌టుడే: చేనేత కార్మికులకు కూటమి ప్రభుత్వం అండగా ఉంటుందని తెదేపా నాయకుడు మలిపెద్ది వెంకటరమణ తెలిపారు. బృందావనంలో బుధవారం తుపానుతో నష్టపోయిన చేనేత కార్మికులకు నిత్యావసర సరకులను ఆయన పంపిణీ చేశారు.

CHANGE OF NAME
I, EURRUPALLI SIVABHASKAR, S/O late Eurrupalli Venkata Ramana previously called EURUPALLI SIVABHASKAR resident of H.No : 17-51, Kothapeta, Kunchamvari street , Yellamanchili, Anakapalle dist. 531055. Now changed my name from EURUPALLI SIVABHASKAR (Old name) to EURRUPALLI SIVABHASKAR (New name). Henceforth, I will be called as EURRUPALLI SIVABHASKAR for all purposes.

నూకాలమ్మకు మొక్కుల చెల్లింపు

అనకాపల్లి, న్యూస్‌టుడే: మంత్రి రవికుమార్ అనకాపల్లి నూకాలమ్మను బుధవారం దర్శించుకున్నారు. ఆయనకు ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ, దేవస్థానం ఛైర్మన్ పీలా గోవింద సత్యనారాయణ స్వాగతం పలికారు. మంత్రి అమ్మవారికి పట్టువస్త్రాలు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. పాలకవర్గ సభ్యులు అమ్మవారి చిత్రపటం, ప్రసాదాలు మంత్రికి అందజేశారు. ఎమ్మెల్సీ వేపాడ చిరంజీవిరావు, దేవాదాయశాఖ జిల్లా అధికారిణి సుధారాణి పాల్గొన్నారు.

నూకాలమ్మ ఆలయానికి వస్తున్న మంత్రి గొట్టిపాటి తదితరులు

అవీ ఇవీ

నేడు, రేపు విద్యుత్తు సరఫరా నిలుపుదల

అచ్యుతాపురం, రాంబిల్లి, న్యూస్‌టుడే: కొండకర్ల, రాంబిల్లి, అచ్యుతాపురం విద్యుత్తు ఉపకేంద్రం పరిధిలో గురువారం ఉదయం 7 నుంచి రాత్రి 7 గంటల వరకు విద్యుత్తు సరఫరా ఉండదని ఈఈ రాజశేఖర్, ఏఈ శ్రీనివాసరావు తెలిపారు. 7న అచ్యుతాపురం, బ్రాండిక్స్, లారస్ కంపెనీలకు ఇదే విధంగా సరఫరా నిలుపుదల చేస్తున్నట్లు తెలిపారు.

జూదరుల అరెస్ట్

పాయకరావుపేట గ్రామీణం, న్యూస్‌టుడే: మంగవరం శివారులో జూదం ఆడుతున్న ఏడుగురిని అరెస్ట్ చేసి కోర్టుకు తరలించినట్లు ఎస్సై పురుషోత్తం తెలిపారు. వీరి నుంచి రూ. 5 వేలకు పైగా నగదు స్వాధీనం చేసుకున్నట్లు చెప్పారు.

ఎలమంచిలి గ్రామీణం, న్యూస్‌టుడే: పులపర్తి శివారు ప్రాంతంలో జూదం ఆడుతున్న ఎనిమిది మందిని అరెస్ట్ చేసినట్లు గ్రామీణ ఎస్సై ఉపేంద్ర తెలిపారు. వారి నుంచి రూ.5380 నగదు స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేశామని ఎస్సై తెలిపారు.

గ్రావెల్ అనుమతులపై అభ్యంతరం

అచ్యుతాపురం, న్యూస్‌టుడే: కొండకర్ల ఆవను ఆనుకొని ఉన్న కొండ నుంచి గ్రావెల్ తవ్వకాలకు అనుమతులు ఇవ్వొద్దని గ్రామస్థులు ఓ ప్రకటనలో అభ్యంతరం వ్యక్తం చేశారు. ఆవ అందాలను కాపాడాల్సిందిపోయి గ్రావెల్ తవ్వకాలకు అనుమతుల కోసం ప్రకటించడం సరికాదన్నారు. ఈ ప్రదేశంలో గ్రావెల్ తవ్వకాలు నిర్వహిస్తే సహజసిద్ధ అందాలకు, జంతువుల మనుగడకు ముప్పు వాటిల్లుతుందని తెలిపారు.

అణచివేత వల్లే పార్టీకి రాజీనామా

కోటవురట్ల, న్యూస్‌టుడే: మేము ఉంటుండగా వైకాపాలో మీ గౌరవానికి భంగం కలగకుండా చూసుకుంటాం.. రాజీనామా వద్దంటూ ఆ పార్టీ నాయకులు పలువురు మండల పార్టీ అధ్యక్షుడు కిల్లాడ శ్రీనివాసరావుకు భరోసా ఇచ్చారు. శ్రీనివాసరావు తన పదవికి, పార్టీ సభ్యత్వానికి రాజీనామా చేస్తున్నట్లు బుధవారం ప్రకటించిన విషయం తెలిసిందే. దీంతో పాయకరావుపేట నియోజకవర్గ వైకాపా సమన్వయకర్త కంబాల జోగులు, ఆ పార్టీ రాష్ట్ర అదనపు కార్యదర్శి దత్తుడు సీతబాబురాజు, మండల ముఖ్య నాయకులు పెట్ల రాంబాబు బుధవారం పాములవాకలో శ్రీనివాసరావును కలిసి బుజ్జగించారు. మాజీ మంత్రులు కురసాల కన్నబాబు, గుడివాడ అమరనాథ్‌లతో ఫోన్‌లో మాట్లాడించారు.

యూటీఎఫ్ అధ్యక్షుడిగా రవికుమార్

మునగపాక, న్యూస్‌టుడే: మునగపాక ప్రాథమిక పాఠశాలలో బుధవారం మండల యూటీఎఫ్ ఎన్నికలు నిర్వహించారు. జిల్లా అధ్యక్షురాలు వత్సవాయి శ్రీలక్ష్మి అధ్యక్షతన జరిగిన మండల స్థాయి ఎన్నికల్లో అధ్యక్షునిగా రేబాక రవికుమార్, గౌరవాధ్యక్షునిగా టి.అలివేలు, ఉపాధ్యక్షురాలుగా పీలా ఆశా, దాడి వెంకట రామ అప్పారావు ఎన్నికయ్యారు. వీరితో పాటు ప్రధాన కార్యదర్శిగా బండారు శంకర్, కార్యదర్శిగా అంబటి నూతన కుమార్, కోశాధికారిగా చింతాడ వెంకటరమణలను ఏకగ్రీవంగా ఎన్నుకొన్నారు. నాయకులు గుత్తుల సూర్యప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

శివాలయం ఆలస్యంగా తెరవడంపై వివాదం

ఎస్.రాయవరం, న్యూస్‌టుడే: సర్వసిద్ధి సిద్ధిలింగేశ్వర, రామలింగేశ్వర ఆలయం బుధవారం ఉదయం ఆలస్యంగా తెరవడంపై వివాదం నెలకొంది. ఆలయ అర్చకులు వీరభద్రశర్మ తనకు జీతం రాలేదన్న కారణంతో గుడిని తెరవకుండా వదిలేశారు. దీంతో ఆలయంలో అయ్యప్ప పీఠం ఏర్పాటు చేసుకున్న భక్తులు గ్రామపెద్దలకు విషయం తెలియజేయడంతో వారు దేవాదాయశాఖ అధికారులకు సమాచారం ఇచ్చారు. ఆలయ ఈఓ సాంబశివరావు ఆలయానికి చేరుకుని విచారణ చేపట్టారు. దీనిపై అర్చకులు వీరభద్రశర్మకు మెమో ఇచ్చామని, ఇకపై ఇటువంటి సంఘటనలు జరగకుండా చర్యలు తీసుకుంటామని ఈఓ సాంబశివరావు తెలిపారు.

గణేష్‌ను సత్కరిస్తున్న ఎమ్మెల్యే కొణతాల

గిరి ప్రదక్షిణలో పాల్గొన్న భక్తులు

గిరి ప్రదక్షిణతో ఆధ్యాత్మిక వైభవం

కొత్తూరు (అనకాపల్లి), న్యూస్‌టుడే: తొలి సారిగా ప్రారంభించిన హేమగిరి ప్రదక్షిణ బుధవారం ఆధ్యాత్మిక వైభవంలా సాగింది. కొత్తూరు ఆర్చి నుంచి భక్తులు భక్తిగీతాలు, కోలాటాలతో ప్రదక్షిణ చేశారు. కొండపైన, కింద ఉన్న ఆలయాల్లో సత్యనారాయణ స్వామిని దర్శించుకున్నారు. ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ సత్యదేవుని దర్శించుకుని పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొండకు వచ్చే మార్గాలతో పాటు గిరి ప్రదక్షిణ మార్గాల్లో పక్కా రహదారులు వేయడానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. తొలిసారిగా గిరి ప్రదక్షిణను విజయవంతం చేసిన ఛైర్మన్ అప్పికొండ గణేష్‌ను సత్కరించి, ఆలయ కమిటీని అభినందించారు. నూకాంబిక ఆలయ ఛైర్మన్ పీలా నాగశ్రీను, నాయకులు మేడిశెట్టి సత్తిబాబు, జ్యోతుల గణేష్, కోన శ్రీను, మేడిశెట్టి నూకరాజు, బర నాగరాజు పాల్గొన్నారు.



స్వామిని దర్శించుకుంటున్న చలపతిరావు

అచ్యుతాపురం, రాంబిల్లి, న్యూస్‌టుడే: ఫణిగిరి ప్రదక్షిణ అచ్యుతాపురం మండలంలో భక్తిశ్రద్ధలతో సాగింది. గ్రామాల్లో ప్రసాదం, మజ్జిగ, తాగునీరు భక్తులకు ఉచితంగా అందించారు. భక్తులతో పరవాడ డీఎస్పీ విష్ణుస్వరూప్, సీఐలు గణేష్, నర్సింగరావు మాట్లాడారు. రథంపై శ్రీఉమాధర్మలింగేశ్వర స్వామిని మాజీ ఎంపీ పప్పల చలపతిరావు దర్శించుకున్నారు.

త్రినేత్రుడికి దీపారాధన

అనకాపల్లి పట్టణం, గ్రామీణం, కొత్తూరు, న్యూస్‌టుడే: కార్తిక పౌర్ణమి సందర్భంగా బుధవారం శివాలయాలు భక్తులతో అలరించాయి. అనకాపల్లి శారదానదిలో పెద్దసంఖ్యలో భక్తులు దీపాలు విడిచి పెట్టారు. చింతామణి గణపతి దత్తక్షేత్రంలోని స్పటిక లింగాన్ని ప్రత్యేకంగా అలంకరణ చేశారు. సిద్ధి లింగేశ్వర ఆలయంలో జ్వాలాతోరణం వెలిగించారు.

శారదానదిలో..

గవరపాలెంలో..

సిరసపల్లిలో..

నక్కపల్లి, కోటవురట్ల, ఎలమంచిలి గ్రామీణం, న్యూస్‌టుడే: ఉపమాక ఆలయానికి భక్తులు వేలాదిగా తరలి వచ్చి దర్శనాలు చేసుకున్నారు. ధ్వజస్తంభం, ఉసిరి, మారేడు తదితర చెట్ల వద్ద కార్తిక దీపాలు వెలిగించారు. జంపపాలెంలో నూకాంబికా అమ్మవారి ఆలయ వార్షికోత్సవం వైభవంగా నిర్వహించారు.

ఉపమాకలో భక్తుల దీపారాధన

సిద్ధి లింగేశ్వర ఆలయంలో..

90 మందికి నేత్ర వైద్య పరీక్షలు

ఎస్.రాయవరం, న్యూస్‌టుడే: ఎస్.రాయవరం మండలం గుడివాడలో హెల్ప్‌ఫుల్ హ్యాండ్స్ సామాజిక వారధి స్వచ్ఛంద సేవా సంస్థ, శంకర్ ఫౌండేషన్ కంటి ఆసుపత్రి ఆధ్వర్యంలో బుధవారం ఉచిత నేత్ర వైద్య శిబిరం నిర్వహించారు. గుడివాడతోపాటు పరిసర ప్రాంతాల నుంచి 90 మంది నేత్ర పరీక్షలు చేయించుకున్నారు. వీరిలో 35 మందికి నేత్ర శస్త్ర చికిత్సలు అవసరమని గుర్తించారు. వీరికి శంకర్ ఫౌండేషన్ ఆసుపత్రిలో శస్త్రచికిత్సలు చేస్తారని తెలిపారు. మాజీ సర్పంచి వెంకటరాజు, హెల్ప్‌ఫుల్ హ్యాండ్స్ సామాజిక వారధి అధ్యక్షుడు రమణ, తెదేపా నాయకులు పినపాత్రుని గణేష్, బొట్టా వరహాలు తదితరులు పాల్గొన్నారు.

నేత్ర పరీక్షలు చేస్తున్న వైద్యులు

విద్యుద్దీపాల పునరుద్ధరణ

అనకాపల్లి గ్రామీణం, న్యూస్‌టుడే: అక్కిరెడ్డిపాలెంలో తుపాను ధాటికి దెబ్బతిన్న విద్యుద్దీపాలకు బుధవారం మరమ్మతు చేపట్టారు. చాలా దీపాలు మరమ్మతుకు గురవడంతోపాటు విరిగిపోయి వెలగడంలేదు. గ్రామస్థులు ఫిర్యాదు చేయడంతో సర్పంచి సాలాపు శాంతి పంచాయతీ పరిధిలో అన్ని గ్రామాల్లో మరమ్మతుకు గురైన దీపాలు స్థానంలో కొత్త దీపాలు ఏర్పాటు చేయించారు.

అక్కిరెడ్డిపాలెంలో..

మహిళా సంక్షేమానికి కూటమి ప్రభుత్వం పెద్దపీట

అనకాపల్లి, న్యూస్‌టుడే: కూటమి ప్రభుత్వం మహిళా సంక్షేమానికి పెద్దపీట వేస్తోందని 80వ వార్డు తెదేపా ఇన్‌ఛార్జి బీఎస్ఎంకే జోగినాయుడు తెలిపారు. స్థానిక అంబేడ్కర్ నగర్‌లో బుధవారం నిర్వహించిన డ్వాక్రా మహిళల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో కర్రి మల్లేశ్వరరావు, బొడ్డేడ మురళి, గోవాడ రాజు, దూలం రాంప్రసాద్ పాల్గొన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా

అనకాపల్లి- 80085 74722 | పాయకరావుపేట- 80085 74750 | ఎలమంచిలి- 80085 74726

పాయకరావుపేట, న్యూస్‌టుడే: ?: పాయకరావుపేటలోని పండరీపురంలో కురుమెళ్ల లేఅవుట్ సమీపంలో సిమెంట్ రోడ్డు శిథిలమైంది. రాకపోకలకు ఇబ్బంది పడుతున్నాం. – డి. రాంబాబు, స్థానికుడు ✓: రోడ్డుకు మరమ్మతులు చేయిస్తాం. – కె.డేవిడ్, ఈఓ

పాయకరావుపేట, న్యూస్‌టుడే: ?: మండలంలోని శ్రీరాంపురంలోని ఎస్.నర్సాపురం వెళ్లే దారిలో పాఠశాల ముందు చెత్త వేస్తున్నారు. దుర్వాసన వస్తోంది. విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారు. – శ్రీను, స్థానికుడు ✓: పాఠశాల ముందు చెత్త వేయకుండా చర్యలు తీసుకుంటున్నాం. చెత్త ఎప్పటికప్పుడు తొలగిస్తున్నాం. పరిశుభ్రత మెరుగుపరుస్తాం. – గారా కృష్ణప్రసాద్, సర్పంచి

అనకాపల్లి, న్యూస్‌టుడే: ?: అనకాపల్లి న్యూకాలనీలో కాలువలు శుభ్రం చేయడం లేదు. – గోగుల సాగర్, అనకాపల్లి ✓: కార్మికులను పంపించి కాలువలు శుభ్రం చేయిస్తాం. – రవికుమార్, శానిటరీ సూపర్‌వైజర్

అనకాపల్లి పట్టణం, న్యూస్‌టుడే: ?: అనకాపల్లి చదువువారి వీధిలో సీసీ రోడ్డుకు గోతులు పడ్డాయి. - రామకృష్ణ, అనకాపల్లి ✓: గోతులు పూడ్పిస్తాం. – శేఖర్, జీవీఎంసీ ఈఈ

అచ్యుతాపురం, న్యూస్‌టుడే: ?: చోడపల్లిలో కుళాయిలకు మూతలు లేక నీరు వృథాగా పోతోంది. – లక్ష్మి, చోడపల్లి ✓: కుళాయిలకు మూతలు వేయించడానికి చర్యలు తీసుకుంటాం. – గండిబోయిన భాను, సర్పంచి

నష్టపోయిన వారికి న్యాయం చేస్తాం

పాయకరావుపేట, న్యూస్‌టుడే: పోలవరం కాలువ తవ్వకం కోసం చేపట్టిన పేలుళ్లతో నష్టపోయిన వారికి న్యాయం చేస్తామని తెదేపా మండల శాఖ అధ్యక్షుడు చించలపు ప్రదీప్ పేర్కొన్నారు. పట్టణంలోని దుర్గానగర్ తదితర ప్రాంతాల్లో బుధవారం అధికారులతో కలిసి వివరాలు సేకరించారు. పేలుళ్లతో ఇళ్లకు బీటలు వచ్చాయని.. స్థానికులు ఫిర్యాదు చేయడంతో చర్యలు చేపట్టారని వివరించారు. హోంమంత్రి వంగలపూడి అనిత ఆదేశాల మేరకు వివరాలు సేకరణకు శ్రీకారం చుట్టామని తెలిపారు. తెదేపా పట్టణశాఖ అధ్యక్షుడు యాళ్ల వరహాలబాబు, నేతలు పెదిరెడ్డి చిట్టిబాబు, పల్లా విలియంకేరీ, బి.కాశీవిశ్వనాథ్, పెదిరెడ్డి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

ఇంటిని పరిశీలిస్తున్న నాయకులు, అధికారులు

కొబ్బరి తోటల పరిశీలన

రాంబిల్లి, న్యూస్‌టుడే: సెజ్ కోసం మండలంలో వీఆర్.అగ్రహారం గ్రామంలో సేకరించిన భూముల్లో నష్టపరిహారం చెల్లించని కొబ్బరి తోటలను బుధవారం ఏపీఐఐసీ భూసేకరణ విభాగం సీనియర్ సహాయకుడు మురళి పరిశీలించారు. పరిహారం అందని రైతులు, తక్కువగా పరిహారం అందిందని రైతులు కలెక్టర్‌కు ప్రజా సమస్యల పరిష్కార వేదిక(పీజీఆర్ఎస్)లో ఫిర్యాదు చేశారు. కలెక్టర్ ఆదేశాలతో ఏపీఐఐసీ భూసేకరణ విభాగం ప్రత్యేక ఉపకలెక్టర్ అనిత సీనియర్ సహాయకుడు మురళి పంపించారు. ఆయన రైతులు చెప్పిన వివరాలను నమోదు చేసుకున్నారు.

ముంపు నీటిని తొలగించాలి

మునగపాక, న్యూస్‌టుడే: తుపాను ప్రభావంతో ముంపునకు గురైన వరిపైర్లలోని నీటిని తొలగించాలని జిల్లా వనరులకేంద్రం వ్యవసాయాధికారిణి విజేత రైతులకు సూచించారు. మునగపాకలో వరిపైర్లను బుధవారం పరిశీలించారు. పైరుకోలుకొన్న తరువాత ఎకరానికి 20 కేజీల పొటాష్, 20 కేజీల యూరియా వేయాలన్నారు.

వరి పొలాలను పరిశీలించిన వ్యవసాయ శాస్త్రవేత్త

నక్కపల్లి, న్యూస్‌టుడే: మండలంలోని పలు గ్రామాల్లో వరి పొలాలను వ్యవసాయ శాస్త్రవేత్త బండి నాగేంద్రప్రసాద్ బుధవారం పరిశీలించారు. గొడిచెర్ల, డొంకాడ గ్రామాల్లో వ్యవసాయాధికారి ఉమాప్రసాద్ పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఈ గ్రామాల్లో వ్యవసాయ శాస్త్రవేత్తతో కలిసి పర్యటించి వరి పంటను పరిశీలించారు. ప్రస్తుతం తెగుళ్ల బెడద పెద్దగా లేదన్నారు. ఎక్కడైనా పొడ తెగులు సోకినట్లు కనిపిస్తే తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. పలువురు రైతులకు శతశాతం రాయితీపై జింక్ సంచులు అందించారు. కార్యక్రమంలో ఏఈఓ శ్రీనివాస్, సిబ్బంది ప్రశాంతి తదితరులు పాల్గొన్నారు.

క్విజ్ పోటీల్లో ఇంటర్ విద్యార్థి సత్తా

నక్కపల్లి, న్యూస్‌టుడే: రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకుని నిర్వహించిన క్విజ్ పోటీల్లో నక్కపల్లి ప్రభుత్వ ఇంటర్ కళాశాల విద్యార్థి సత్తా చాటినట్లు ప్రిన్సిపల్ కె.శ్రీదేవి బుధవారం తెలిపారు. అనకాపల్లిలో జరిగిన పోటీల్లో 'పేట' నియోజకవర్గం నుంచి మొదటి ఏడాది ఎంపీసీ విద్యార్థి పి.జ్యోతిప్రకాశ్ జిల్లాస్థాయికి ఎంపికయ్యాడన్నారు. విద్యార్థిని డీఐఈఓ ఎం.వినోద్‌బాబు తదితరులు అభినందించారు.

జ్యోతిప్రకాశ్‌ను అభినందిస్తున్న వినోద్‌బాబు

తాగునీటి క్లోరినేషన్ తప్పనిసరి

ఎస్.రాయవరం, న్యూస్‌టుడే: భారీ వర్షాల నేపథ్యంలో గ్రామాల్లో తాగునీటి ట్యాంకులను తప్పనిసరిగా క్లోరినేషన్ చేయాలని పంచాయతీ కార్యదర్శులకు డిప్యూటీ ఎంపీడీఓ సత్యనారాయణ ఆదేశించారు. సైతారుపేట, వేమగిరి, పేటసూదిపురం, సర్వసిద్ధి, జేవీ పాలెం గ్రామాల్లో జరుగుతున్న పారిశుద్ధ్య పనులు, ట్యాంకులు క్లోరినేషన్‌ను పరిశీలించారు. ప్రతి రోజూ క్లోరినేషన్ తరువాతే కుళాయిల ద్వారా తాగునీరు సరఫరా చేయాలన్నారు. బహిరంగ ప్రదేశాల్లో చెత్త వేస్తే చర్యలు తీసుకోవాలన్నారు. తడి, పొడి చెత్తను వేరు చేసి క్లాప్‌మిత్రలకు అందించేలా అవగాహన కల్పించాలన్నారు. సంపద కేంద్రాలను పరిశీలించి, మెరుగ్గా నిర్వహించాలని సూచించారు. పంచాయతీ కార్యదర్శులు వసంత కుమారి, కృష్ణ, జోషి, గిరిబాబు, రామలక్ష్మి పాల్గొన్నారు.



(c) eenadu

నర్సీపట్నం

• నర్సీపట్నం • చోడవరం • మాడుగుల

పండగల విశిష్టతలు.. చిత్రాల్లో ప్రతిబింబాలు

చిత్రాలు గీస్తున్న విద్యార్థులు

విజేతలకు బహుమతులు అందజేస్తున్న ప్రిన్సిపల్ నాయుడు

నర్సీపట్నం, న్యూస్‌టుడే: సంక్రాంతి, ఓనం తదితర పండగల వైభవం, విశిష్టతలకు విద్యార్థులు గీసిన చిత్రాలు ప్రతిబింబాలుగా నిలిచాయి. స్థానిక నలంద ఇంగ్లీష్ మీడియం స్కూల్‌లో బుధవారం 'ఈనాడు - ఈటీవీ' ఆధ్వర్యంలో ఏర్పాటైన ప్రతిభా పాటవ పోటీల్లో ఏడు నుంచి పదో తరగతి విద్యార్థులు పాల్గొన్నారు. 'మీకు ఇష్టమైన పండగ' అనే అంశంపై వీరు చిత్రించిన బొమ్మలు అందరినీ ఆకట్టుకున్నాయి. పాఠశాల ఇన్‌ఛార్జి నాని పర్యవేక్షణలో డ్రాయింగ్ ఉపాధ్యాయిని వనజ న్యాయ నిర్ణేతగా వ్యవహరించారు. విజేతలుగా నిలిచిన కె.లహరిక, సీహెచ్.జోషిత, జి.నవీన్‌లకు స్కూల్ ప్రిన్సిపల్ ఎం.ఎన్.నాయుడు ప్రశంసాపత్రాలు, బహుమతులు అందజేశారు.

సత్తా చాటారు...

చోడవరం, న్యూస్‌టుడే: కార్తిక మాసం వచ్చిందంటే శివాలయాలన్నీ హరనామ స్మరణతో మార్మోగిపోతాయి. వివిధ రూపాలలో ఈశ్వరునిపై భక్తిభావాన్ని ప్రదర్శిస్తూ విద్యార్థులు చక్కని చిత్రాలు గీశారు. ప్రతిభకు సృజనాత్మకతను జోడిస్తూ చక్కటి ప్రతిభను కనబరిచారు. పట్టణంలోని రవి కాన్వెంట్‌లో బుధవారం 'ఈనాడు-ఈటీవీ' ప్రతిభ పాటవ పోటీలు జరిగాయి. ఈ పోటీలలో 'మీకిష్టమైన పండగ' అనే అంశంపై జరిగిన చిత్రలేఖనం పోటీల్లో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. కార్తికమాసాన్ని పురస్కరించుకుని శివుని చిత్రాలు ఎక్కువ మంది గీశారు. సయ్యద్ బద్రు నిషా, బి.నవ్యశ్రీ, ఎన్.రిషిత వరుసగా విజేతలుగా బహుమతులు గెలుచుకున్నారు. వీరికి రవి కాన్వెంట్ కరస్పాండెంట్ బంటు శేఖర్, ప్రిన్సిపల్ మురళిలు బహుమతులు, ప్రశంసా పత్రాలను అందజేశారు. రవి, వైష్ణవి పాల్గొన్నారు.

బహుమతులతో విజేతలు, ప్రిన్సిపల్ బంటు శేఖర్, మురళి

చిత్రలేఖనంలో పాల్గొన్న రవి కాన్వెంట్ విద్యార్థులు

ప్రకృతిపై మంచు తివాచీ

మాడుగుల గ్రామీణం, న్యూస్‌టుడే: మండలంలోని పరిసరాల్లో ఉదయం సమయంలో మైదాన ప్రాంతాలు ఏజెన్సీని తలపిస్తున్నాయి. పచ్చని పొలాలు పొగమంచుతో నిండి ప్రకృతి అందాలు కనువిందు చేస్తున్నాయి. చల్లని గాలుల పొలాలకు వెళుతున్న రైతులకు ఆహ్వానం పలుకుతున్నాయి. వాహనదారులు 8 గంటల వరకు రోడ్డుపైకి రావడానికి ఇబ్బంది పడ్డారు.

తెరపై ఈనాడు

నర్సీపట్నం: శ్రీకన్య ఆడి1: బాహుబలి, ఆడి2: మాస్ జాతర, ఆడి3: డ్యూడ్ బంగార్రాజు: మాస్ జాతర, రాజు: బాహుబలి **చోడవరం:** శ్రీసాయిలక్ష్మి: కె.రాంప్ సాయిలక్ష్మి: బాహుబలి, పూర్ణ: మాస్ జాతర

ట్యాంకులు కూలిపోతే.. తిప్పలు పడతాం!

రావికమతం, న్యూస్‌టుడే

ప్రజలకు తాగునీటిని అందించే మినీ రక్షిత తాగునీటి పథకాలు పలు ప్రాంతాల్లో శిథిలావస్థకు చేరుకున్నాయి. గోడలు బీటలు వారి, కట్టడాలు, శ్లాబు పెచ్చులూడుతూ ఆందోళన కలిగిస్తున్నాయి. ఒక వేళ ఏ ట్యాంకు కూలిపోయినా తాగునీటి కష్టాలు తప్పవేమోనని ఆయా ప్రాంతాల ప్రజలు వాపోతున్నారు. ముఖ్యంగా గర్నికం, బుడ్డిబంద, పాత కొట్నాబిల్లి, గంపవానిపాలెం, మేడివాడ, తోటకూరపాలెం, కల్యాణపులోవ తదితర ప్రాంతాల్లో మినీ ట్యాంకులు అధ్వానంగా ఉన్నాయి.

బుడ్డిబందలో మినీ ట్యాంకు దుస్థితి

ముందుకు సాగని పనులు..

జల్‌జీవన్‌మిషన్‌లో భాగంగా ఇంటింటికీ కుళాయిల ద్వారా సురక్షిత తాగునీటిని అందించే పథకాల నిర్మాణం, పైప్‌లైన్లు, కుళాయిల ఏర్పాటు పనులు ఏళ్లు గడుస్తున్నా ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందాన దర్శనమిస్తున్నాయి. ప్రారంభించి మూడేళ్లు అవుతున్నా నేటికీ ఎన్నో ట్యాంకులు నిర్మాణ దశలోనే ఉన్నాయి. ఈ పనులన్నీ పూర్తయ్యి పూర్తిస్థాయిలో అందుబాటులోకి వస్తేనే తాగునీటి సమస్య నుంచి విముక్తి లభిస్తుంది. ఇప్పట్లో ఈ పరిస్థితి కనిపించట్లేదు.

నేటికీ బోర్లే దిక్కు..

కొత్త ట్యాంకులు వినియోగంలోకి రాకపోవడంతో ఇప్పటికీ ఎన్నో ప్రాంతాల్లో జనం మినీ ట్యాంకులు, చేతి బోర్లుపైనే ఆధారపడుతున్నారు. ప్రస్తుతం ప్రజల తాగునీటి అవసరాలు తీరుస్తున్న ఈ మినీ ట్యాంకుల బాగోగులు ఎవరికీ పట్టడం లేదు. శిథిలావస్థలో ఉండటంతో నీటి నిల్వ సామర్థ్యం తగ్గించి వినియోగించాల్సి వస్తోంది. దీనిపై సంబంధిత అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

కార్మికులకు అండగా పోరాటం: ఏఐటీయూసీ

నర్సీపట్నం గ్రామీణం, న్యూస్‌టుడే: కూటమి ప్రభుత్వం కార్మిక వ్యతిరేక విధానాలు అవలంబిస్తోందని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి రాజాన దొరబాబు అన్నారు. పెదబొడ్డేపల్లి మార్కెట్‌యార్డులో కళాసీలతో ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ రంగ పరిశ్రమలను ప్రైవేటీకరణ చేసేలా పాలకులు ముందుకు వెళ్లడం వల్ల కార్మికులకు నష్టం జరుగుతోందన్నారు. ప్రభుత్వ విధానాలను వ్యతిరేకిస్తూ పోరాట కార్యాచరణ రూపొందించేందుకు ఈనెల 15న అనకాపల్లిలో సదస్సు నిర్వహిస్తున్నామని తెలిపారు. పనివేళలను పెంచడం ద్వారా కార్మిక హక్కులను హరిస్తున్నారని విమర్శించారు. నాయకులు అప్పలరాజు, తాతాబ్బాయి తదితరులు పాల్గొన్నారు.

ఆక్రమణదారులపై చర్యలు తీసుకోండి

చోడవరం : గొర్రెలు, మేకల పెంపకందారుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ బుధవారం స్థానిక తహసీల్దారు కార్యాలయం ఎదుట పెంపకందారులు ధర్నా చేశారు. జిల్లా గొర్రెలు, మేకల అభివృద్ధి కోఆపరేటివ్ యూనియన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో సంఘాల అధ్యక్షులు పాల్గొని తహసీల్దారు ఎ.రామారావుకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా యూనియన్ ఛైర్మన్ గంటా శ్రీరామ్, జిల్లా డైరెక్టర్ పినబోయిన అప్పారావు యాదవ్ మాట్లాడుతూ సీమునాపల్లిలో చెరువును ఆక్రమిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలన్నారు.

పాఠశాల విద్యార్థులకు మొక్కల పంపిణీ

రోలుగుంట, న్యూస్‌టుడే: 'జీవనవృక్ష ఛారిటబుల్ ట్రస్ట్' ఆధ్వర్యంలో మండలంలోని నిండుగొండ విద్యార్థులకు ఉచితంగా మొక్కలను అందజేశారు. వీటిని రోలుగుంట పీఏసీఎస్ పర్సన్ ఇన్‌ఛార్జి సుర్ల బాబులునాయుడు చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యాకమిటీ ఛైర్మన్ సత్యవేణి, హెచ్‌ఎం. రవివర్మ, ట్రస్ట్‌ఛైర్మన్ కొరుప్రోలు రమణబాబు, కార్యదర్శి గోరా సూరిబాబు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మొక్కలతో చిన్నారులు

152 మందికి కంటి పరీక్షలు

నర్సీపట్నం, న్యూస్‌టుడే: ఇక్కడి సిటీ క్లబ్‌లో బుధవారం నిర్వహించిన ఉచిత కంటి శిబిరంలో 152 మంది రోగులను పరీక్షించారు. వీరిలో 42 మందికి శస్త్రచికిత్సలు అవసరమని గుర్తించారు.. జిల్లా అంధత్వ నివారణ సంస్థ సహకారంతో విశాఖ శంకర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో దీన్ని చేపట్టారు. విశాఖలో శస్త్రచికిత్సలు నిర్వహించడానికి వీలుగా వీరిని అక్కడికి పంపేందుకు ఏర్పాట్లు చేశారు. ఇందులో డాక్టర్ దుర్గాభవాని, క్యాంప్ మేనేజర్ అరుణ్‌కుమార్ సిటీక్లబ్ అధ్యక్షుడు పల్లా దొరబాబు తదితరులు పాల్గొన్నారు.

కోనాం నుంచి నీటి విడుదల

చీడికాడ, న్యూస్‌టుడే: చీడికాడ మండలం కోనాం జలాశయంలో సమృద్ధిగా చేరింది. కొత్తనీటితో కళకళలాడుతోంది. వర్షాలు తగ్గినా ఎగువ ప్రాంతం నుంచి 50 క్యూసెక్కుల నీరు చేరుతోంది. జలాశయం నీటిమట్టం నిలకడగా ఉంది. ప్రస్తుతం ప్రధాన స్పిల్‌వే, ఎగువ, దిగువ కాలువల నుంచి 200 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నట్లు జలాశయం ఏఈ సత్యనారాయణదొర చెప్పారు. జలాశయం పూర్తిస్థాయి నీటిమట్టం 101.25 మీటర్లు కాగా, ప్రస్తుతం 98.70 మీటర్ల వద్ద ఉందన్నారు.

మాడుగుల గ్రామీణం, న్యూస్‌టుడే: మండలంలోని పెద్దేరు జలాశయం నుంచి 300 క్యూసెక్కుల నీటి విడుదల చేయనున్నట్లు పర్యవేక్షణ అధికారి సుధాకర్ రెడ్డి తెలిపారు. జలాశయానికి 481 క్యూసెక్కుల వరద నీరు వచ్చి చేరుతోందన్నారు. 300 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నట్లు పేర్కొన్నారు. ప్రస్తుత నీటి మట్టం 137 మీటర్లుకు గాను 135.70 మీటర్లు ఉందన్నారు.

ప్రజాధనం కొట్టుకుపోతోంది..

బీఎన్ రోడ్డులో విజయరామరాజుపేట వద్ద తాచేరుపై కాజ్‌వే పనులను తూతూమంత్రంగా చేపడుతున్నారు. మట్టివేసి నెరిపేస్తున్నారు. ఇప్పటికే మూడుసార్లు కాజ్‌వే కొట్టుకుపోయి నిధులు వృథా అయినా.. మళ్లీ తాత్కాలిక పనులతో సరిపెట్టడంపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. 2023 డిసెంబరులో తాచేరుపై వంతెన కూలిపోవడంతో తొలిసారిగా కాజ్‌వే నిర్మించారు. తాత్కాలిక నిర్మాణం వల్ల వరదలు వచ్చిన ప్రతిసారీ అది కొట్టుకుపోతూనే ఉంది. ఇప్పటివరకు మూడుసార్లు కాజ్‌వే తుడిచిపెట్టుకుపోగా రూ.30 లక్షల వరకు ప్రజాధనం వృథా అయ్యింది. రాకపోకలు సైతం నిలిచిపోయి ప్రయాణికులు తీవ్ర అవస్థలు పడుతున్నారు. వారంరోజుల కిందట మొంథా తుపాను బీభత్సానికి కాజ్‌వేకి మరోసారి గండిపడి రాకపోకలు నిలిచిపోయాయి. ఈ సారి కూడా తాత్కాలిక మరమ్మతుతో సరిపెడుతున్నారు. ఇలాంటి కంటి తుడుపు చర్యలు ఆపి శాశ్వత పరిష్కారం దిశగా అధికారులు చర్యలు తీసుకోవాలని వాహనదారులు, స్థానికులు కోరుతున్నారు. – న్యూస్‌టుడే, బుచ్చెయ్యపేట

విజయరామరాజుపేట కాజ్‌వే దగ్గర చేస్తున్న పనులు

కలిసికట్టుగా అభివృద్ధి చేద్దాం

ఎమ్మెల్యేను సత్కరిస్తున్న ఎంపీపీ కాసు, ఎంపీడీఓ ఆంజనేయులు, సభ్యులు

చోడవరం, న్యూస్‌టుడే: నియోజకవర్గంలో రోడ్ల దుస్థితిని సీఎం దృష్టికి తీసుకెళ్లానని, ఇటీవల ఇన్‌ఛార్జి మంత్రి రవీంద్రకు ప్రత్యక్షంగా చూపించానని స్థానిక ఎమ్మెల్యే కె.ఎస్.ఎన్.ఎస్.రాజు అన్నారు. ఎంపీపీ గాడి కాసు అధ్యక్షతన జరిగిన మండల పరిషత్తు సమావేశ మందిరంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ.. రోడ్డును బాగు చేయించడానికి ప్రభుత్వం నుంచి, సీఎస్‌ఆర్ నిధులు మంజూరయ్యేలా కృషి చేస్తున్నట్లు తెలిపారు. దీనికితోడు రాష్ట్ర మూలధన పెట్టుబడులపై ప్రత్యేక సహాయం కింద కేంద్రం నుంచి రూ.2000 కోట్లు రానున్నాయని ప్రభుత్వం ప్రకటించిందన్నారు. సభ్యులు చందు రాంబాబు, మూడెడ్ల శంకరరావు, గొర్లె శ్రీను, ఉగ్గిన నాగబాబు, సన్యాసిరావు, కె.ఈశ్వరమ్మ ప్రస్తావించిన విద్యుత్తు, తాగునీటి సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. చోడవరం నుంచి చాకిపల్లి, అంబేరుపురం నుంచి రా.రా.పేట, చోడవరం గవరవరం రోడ్డులను త్వరలో అభివృద్ధి చేయనున్నట్లు తెలిపారు.

✦ యూరియా సరఫరా పై జన్నవరం సర్పంచి కోసం సన్యాసిరావు, గవరరం సర్పంచి చప్పాగెడ్డ మాణిక్యం వ్యవసాయాధికారి పావనిపై మండిపడ్డారు. చోడవరం పట్టణంలో తాగునీటి సరఫరా బాగోలేదని ఎంపీటీసీ సభ్యురాలు గూనూరు ధనలక్ష్మి, పొట్నూరి అరుణ ఎంపీడీఓ దృష్టికి తీసుకొచ్చారు. ఆర్‌అండ్‌బీ ఇంజినీరింగ్ అధికారి సమావేశానికి రాకపోవడంపై సభ్యులు అసంతృప్తిని వ్యక్తం చేశారు. ఎంపీడీఓ ఆంజనేయులు మాట్లాడుతూ కాలువల నిర్మాణానికి మండల పరిషత్తు నిధులు కేటాయించాలని కోరడంతో సభ్యులు ఆమోదం తెలిపారు. మండల పరిషత్తు ఉపాధ్యక్షులు బైన ఈశ్వరకుమారి, శరగడం లక్ష్మీరామకృష్ణ, మార్కెట్ కమిటీ ఛైర్మన్ అల్లం రామఅప్పారావు మాధవిలు పాల్గొని ఎమ్మెల్యే రాజును సత్కరించారు.

✦ భోగాపురం వరద గట్టు పరిష్కారం చేయాలని జిల్లా ఇన్‌ఛార్జి మంత్రిని కోరిన విషయాన్ని సభ్యులకు ఎమ్మెల్యే వివరించారు. రాజకీయాలకతీతంగా అభివృద్ధి పనులు చేస్తున్నట్లు చెప్పారు. సభ్యుల గౌరవ వేతనాలను ఇచ్చేందుకు చొరవ తీసుకోవాలని ఎంపీడీవోకు సూచించారు. అంకుపాలెం సర్పంచి రామపరమేశ్వరీ రాంబాబు అంగన్‌వాడీ కేంద్రాల అద్దెను కార్యకర్త, సభ్యులు పంచుకుంటున్నారని ఆరోపించారు. గుడ్లు సక్రమంగా అందించడం లేదన్నారు. నర్సయ్యపేట అంగన్‌వాడీ కేంద్రం కార్యకర్త అనారోగ్య కారణంగా విధులకు రాకపోయినా వేతనం అందించడం గమనార్హం అని సర్పంచి ఉగ్గిన గౌరీశంకరనాగబాబు ఐసీడీఎస్ పీడీ దృష్టికి తీసుకొచ్చారు.

నేడు కంటి వైద్య శిబిరం

మాకవరపాలెం, న్యూస్‌టుడే: విశాఖపట్నం శంకర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో స్థానిక మహిళా మార్టు వద్ద గురువారం ఉచిత కంటి వైద్య శిబిరం ఏర్పాటు చేస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఉదయం 8 నుంచి 2 గంటల వరకు కంటి పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందుల పంపిణీతోపాటు అవసరమైన వారికి విశాఖపట్నం తరలించి శస్త్రచికిత్సలు చేయిస్తామన్నారు. పరీక్షలు చేయించుకునేవారు ఆధార్ కార్డు, దుస్తులు తీసుకురావాలన్నారు.

వరి పంటకు తెగుళ్లపై నేటి నుంచి క్షేత్రస్థాయి పరిశీలన

కృష్ణదేవిపేట, న్యూస్‌టుడే: వరి పంటకు తెగుళ్ల తీవ్రత అధికమైన నేపథ్యంలో గొలుగొండ మండలంలోని పలు గ్రామాల్లో గురువారం నుంచి గ్రామ, వార్డు సచివాలయాల వ్యవసాయ సహాయకులతో కలిసి బృందాలుగా ఏర్పడి రైతుల పంట పొలాల్లోకి వెళ్లి సూచనలు ఇస్తామని మండల **వ్యవసాయాధికారిణి సుధారాణి** తెలిపారు. వరి పంటకు సోకిన తెగుళ్ల, పంట వివరాలు సేకరించాలని ఆయా సచివాలయాల సిబ్బందికి ఇప్పటికే చెప్పామని సుధారిణి పేర్కొన్నారు.

ప్రభుత్వ పథకాలపై అవగాహన

గొలుగొండ, న్యూస్‌టుడే: ప్రభుత్వం అందించే సంక్షేమంతోపాటు ఇతర అభివృద్ధి పథకాలపై ప్రజలు తగిన అవగాహన పెంచుకోవాలని ఎంపీడీఓ శ్రీనివాసరావు తెలిపారు. బుధవారం పాతమల్లంపేటలో నిర్వహించిన ప్రధానమంత్రి జనహిత ఆదివాసీ న్యాయ మహా అభియాన కార్యక్రమంలో పాల్గొని స్థానికులకు పలు విషయాలపై అవగాహన కలిగించారు. స్థానిక సర్పంచి ఆదిలక్ష్మితోపాటు డ్వాక్రా, యువజన సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా

నర్సీపట్నం - 80085 74743	చోడవరం - 80085 74732
మాడుగుల - 80085 74740	చీడికాడ - 80085 74742

గొలుగొండ, న్యూస్‌టుడే: ఏటిగైరంపేట నుంచి పలు గ్రామాలకు నీరు సరఫరా చేసే పైపులైను ఎయిర్‌వాల్వ్ చీడిగుమ్మల వంతెన వద్ద మరమ్మతులకు గురైంది. నీరు వృథా అవుతోంది. – **అప్పలనాయుడు, స్థానికుడు**✓: మరమ్మతులు చేయిస్తాం.– **చినబ్బాయి, సర్పంచి**

రాకపోకలకు తొలగిన ఇబ్బందులు

స్పందనకు వందనం

గొలుగొండ, న్యూస్‌టుడే: లింగంపేట కాలనీలో సిమెంటు రోడ్డుపై రోజుల తరబడి వర్షపు నీరు నిలిచిపోతోంది. దీంతో స్థానికులు రాకపోకలకు నానా అవస్థలు పడుతున్నారు. దీనిపై గత నెల 31న 'మేమున్నాం.. మీకు తోడుగా' శీర్షికన 'ఈనాడు'లో వార్త ప్రచురితమైంది. స్పందించిన సచివాలయ సిబ్బంది కాలువ తవ్వించి సమస్య పరిష్కరించారు.

స్వయంభువుకు కార్తిక పూజలు

చోడవరం పట్టణం, న్యూస్‌టుడే: పట్టణంలో కార్తిక పౌర్ణమి పూజలు భక్తిశ్రద్ధలతో జరిగాయి. ఈ సందర్భంగా మహిళలు తలంటి స్నానమాచరించి గౌరీ పార్వతులను ప్రత్యేకంగా అలంకరించారు. ఆలయ అర్చకుడు చలపతి పంచామృతాలతో దేవతామూర్తులను అభిషేకించారు. ఆలయ ప్రాంగణంలో జరిగిన అన్నసంతర్పణలో ఎమ్మెల్యే రాజు, తెలుగు రైతు రాష్ట్ర ఉపాధ్యక్షుడు గూనూరు మల్లునాయుడు, ఉత్సవ కమిటీ ఛైర్మన్ గూనూరు సురేష్, మాజీ ఎంపీపీ పెద్దబాబు, రేవళ్ల రమేష్, దేవస్థానం ఈఓ సత్యనారాయణమూర్తి తదితరులు పాల్గొని వడ్డించారు.

ప్రత్యేక అలంకరణలో స్వయంభూ గౌరీశ్వరస్వామి

రోడ్డును కమ్మేస్తున్నాయ్

చీడికాడ, న్యూస్‌టుడే: చీడికాడ మండలంలోని తురువోలు-చోడవరం ఆర్‌అండ్‌బీ ప్రధాన రోడ్డులో తుప్పలు అత్యంత ప్రమాదకరంగా ఉన్నాయి. రోడ్డుకు ఇరువైపులా పెరుగుతున్న తుప్పలను తొలగించకపోవడంతో గుబురుగా పెరుగుతున్నాయి. ఎదురుగా వస్తున్న వాహనాలు కనిపించక తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయి. ఇటీవల కురుస్తున్న వర్షాలకు ఇక్కడ మరీ తుప్పలు రోడ్డుపైకి వాలి తారురోడ్డు కాస్తా కాలిబాటలా ఇరుగ్గా మారిపోయింది. దీంతో వాహనాలు నడపడానికి చోదకులు ఆందోళన చెందుతున్నారు.

తాగునీటి వృథా పట్టదా?

మాకవరపాలెం ప్రాథమిక పాఠశాల సమీపంలో పైపులు పగిలి తాగునీరంతా వృథాగా పోతోంది. మంగళవారం రాత్రి భారీ వాహనం ఇటుగా వెళ్లడంతో భూమి లోపల అమర్చిన పైపులు పగిలిపోయాయి. కార్తిక పౌర్ణమి రోజు కుళాయిల నుంచి నీరందక ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. అధికారులు స్పందించి మరమ్మతులు చేయించాలని స్థానికులు కోరుతున్నారు. – మాకవరపాలెం, న్యూస్‌టుడే

శరవేగంగా గండి పూడ్చివేత

మాకవరపాలెం, న్యూస్‌టుడే : మొంథా తుపాను కారణంగా కురిసిన వర్షాలకు జి.కోడూరు సివారు నగరం వద్ద జాగారం గెడ్డకు గండి పడి సుమారు 50ఎకరాల వరి పొలాలు నీట మునిగాయి. సాగునీటి నీటి సంఘం అధ్యక్షుడు కల్యాణబాబు ఆధ్వర్యంలో బుధవారం నీటి పారుదలశాఖ అధికారులు గండి పూడ్చివేత పనులు ముమ్మరం చేశారు. గ్రామ తెదేపా అధ్యక్షుడు జైబాబు పాల్గొన్నారు.

కొనసాగుతున్న పనులు

శివోహం.. రుద్రనామం భజేహం

బంగారుమెట్ట శివాలయం వద్ద దీపాలంకరణ

వడ్డాదిలో జ్వాలాతోరణం

కార్తికపౌర్ణమి సందర్భంగా ఆధ్యాత్మికత సంతరించుకుంది. మహిళలు ఉపావాస దీక్షలు చేసి దిపోత్సవాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. జ్వాలాతోరణాలు చూసేందుకు భక్తులు విశేషంగా తరలి వచ్చారు. నర్సీపట్నం, చోడవరం, మాడుగుల నియోజకవర్గాల్లో ఆలయ ప్రాంగణాలన్నీ దీపారాధనతో కళకళలాడాయి. - న్యూస్‌టుడే బృందం

దీపాలు వెలిగిస్తున్న మహిళలు

ఒమ్మలిలో దీపారాధన

పాకలపాడు గురుదేవుల విగ్రహం

చినపాచిలలో భక్తులు

తిమిరాం ఉమామహేశ్వర ఆలయంలో..

కలెక్టర్ ఆదేశాలతో ఆక్రమణల తొలగింపు

చీడికాడ, న్యూస్‌టుడే: మండలం చుక్కపల్లి గ్రామంలో వర్షపు నీరు ప్రవహించే కాలువల ఆక్రమణకు గురయ్యాయి. దీంతో ఇటీవల మొంథా తుపాను కారణంగా కురిసిన వర్షాలకు నీరు ప్రవహించే మార్గం లేకపోవడంతో తురువోలు-చోడవరం రోడ్డులోని చుక్కపల్లి ఊరి మధ్యలో జలమయమైంది. తుపాను సమయంలో గ్రామాన్ని కలెక్టర్ విజయకృష్ణన్ ఆకస్మికంగా పర్యటించిన క్రమంలో స్థానికులు ఆమెకు సమస్యను వివరించారు. తక్షణమే తొలగించాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. దీంతో పొక్లెయిన్‌తో ఆక్రమణలు తొలగించి, పూర్తిస్థాయిలో పూడిక తీయడంతో స్థానికులు హర్షం వ్యక్తం చేశారు.

ఆక్రమణలు తొలగిస్తున్న పొక్లెయిన్

సత్తా చాటిన కాశీపురం విద్యార్థులు

దేవరాపల్లి, న్యూస్‌టుడే : జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో జరిగిన మండల స్థాయి చెకుముకి పోటీల్లో కాశీపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు సత్తా చాటారు. పాఠశాలకు చెందిన బండారు జశ్వంత్, గండేపల్లి మధు, సింగంపల్లి వెంకట సాయి మేఘన బృందంగా విజయం సాధించారు. ఎ.కొత్తపల్లి పాఠశాల గ్రూప్‌కి ద్వితీయ బహుమతి వచ్చింది. ప్రైవేటు పాఠశాల విభాగంలో కైరళి ఆంగ్ల మాధ్యమ ఉన్నత పాఠశాలకు ప్రథమ, ద్వితీయ బహుమతులు దక్కాయి. జిల్లా జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో మండలశాఖ అధ్యక్షులు ఎం.కె.దినేష్ ఆధ్వర్యంలో తెనుగుపూడి పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ప్రసాదు అధ్యక్షతన బుధవారం కైరళి పాఠశాలలో ఈ పోటీలు జరిగాయి.

ఘనంగా కలశపూజ

దేవరాపల్లి: దేవరాపల్లి బీరకవీధిలో గురుస్వామి మోరా అప్పలకొండ దంపతుల సహకారంతో బుధవారం నిర్వహించిన దేవతామూర్తుల కలశపూజ ఘనంగా జరిగింది. ఈ పూజకు వివిధ గ్రామాల నుంచి అధిక సంఖ్యలో అయ్యప్ప, ఆంజనేయ, భవానీ, వెంకటేశ్వరస్వామి మాలధారులు తరలి వచ్చారు. రామాలయ అర్చకులు లక్ష్మీపతి శర్మ, సంతోష్ పంతులు వేదమంత్రాల మధ్య పంచామృతాభిషేకం చేశారు.

అభిషేకం చేస్తున్న స్వాములు

శ్రమదానంతో గోతుల పూడ్చివేత

రావికమతం: రావికమతం- తట్టబంద ఆర్‌ఈసీ రోడ్డు మార్గంలో గొంప నుంచి గుడ్డిప వరకు సర్పంచి గుమ్మాల గణేష్ ఆధ్వర్యంలో యువకులు, గ్రామస్థులు బుధవారం శ్రమదానంతో తాత్కాలిక మరమ్మతులు చేపట్టారు. గోతులు పూడ్చివేసి రోడ్డును మెరుగుపర్చారు. గత 15 ఏళ్లుగా నిర్వహణ లేకపోవడంతో అధ్వానంగా మారిన ఈ రోడ్డును మెరుగుపరచడానికి కలిసికట్టుగా పనిచేశారు.

గోతులు పూడ్చుతున్న యువకులు

ఉపాధి కల్పించడమే ప్రభుత్వ లక్ష్యం

చోడవరం పట్టణం, న్యూస్‌టుడే: నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే రాజు పేర్కొన్నారు. స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బుధవారం స్కిల్ డెవలప్‌మెంటు ఆధ్వర్యంలో మేగా జాబ్ మేళాను నిర్వహించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ నిరుద్యోగ సమస్యను పరిష్కరించేందుకు ప్రతినెల జాబ్ మేళా నిర్వహించి యువతకు ఉద్యోగాలు కల్పించేందుకు ప్రభుత్వం సంకల్పించిందన్నారు. నాలుగు మండలాల నుంచి 535మంది హాజరుకాగా వీరికి 18 కంపెనీలు వచ్చి ఇంటర్వ్యూలు నిర్వహించారు. 252మంది వివిధ కంపెనీల్లో ఉద్యోగాలకు ఎంపికయ్యారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ సభ్యుడు మత్యరాజ్, గేదెల సత్యనారాయణ, గంగాధర్, ఎంపీడీఓ ఆంజనేయులు, ఏపీఎస్ఎస్‌డీసీ సమన్వయకర్త శ్రీనివాసరావు, ప్రిన్సిపల్ కిరణ్‌కుమార్ పాల్గొన్నారు.

ఎంపికైన వారితో ఎమ్మెల్యే రాజు, మత్యరాజ్ తదితరులు

పెందుర్తి

తెరపై ఈనాడు
లక్ష్మీకాంత్ స్క్రీన్-1
మాస్ జాతర
స్క్రీన్-2
కె-ర్యాంప్

7న ఇంటర్వ్యూలు

చిట్టివలస (తగరపువలస), న్యూస్‌టుడే : తగరపువలస ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఆంగ్ల విభాగం గెస్ట్ ఫ్యాకల్టీ లెక్చరర్ నియామకానికి 7వ తేదీన ఇంటర్వ్యూ నిర్వహించనున్నట్లు ప్రిన్సిపల్ పి.శ్రీవాణి తెలిపారు. ఎంఏ ఇంగ్లీష్ ప్రాథమిక అర్హత కాగా, ఏపీ సెట్, పీహెచ్‌డీ పూర్తి చేసిన వారికి ప్రాధాన్యం ఉంటుందన్నారు. ఆసక్తి గల వారు ఒరిజినల్ సర్టిఫికెట్లతో ఆరోజు ఉదయం పది గంటలకు చిట్టివలస బాలికల జెడ్పీ ఉన్నత పాఠశాల సమీపంలోని కళాశాలకు హాజరుకావాలన్నారు.

మంగళగిరిలో వినతులు స్వీకరిస్తున్న ఎమ్మెల్యే రమేశ్‌బాబు

ప్రజా ఫిర్యాదుల స్వీకరణ

పెందుర్తి, న్యూస్‌టుడే: మంగళగిరిలోని జనసేన పార్టీ ప్రధాన కార్యాలయంలో బుధవారం జరిగిన జనవాణి కార్యక్రమంలో పెందుర్తి ఎమ్మెల్యే పంచకర్ల రమేశ్‌బాబు, ఉమ్మడి విశాఖ జనసేన అధ్యక్షుడు పాల్గొన్నారు. రాష్ట్రం నలుమూలల నుంచి వచ్చిన ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. వాటిని ఆయా శాఖల అధికారులకు పంపించి పరిష్కారానికి చర్యలు తీసుకుంటారని ఎమ్మెల్యే కార్యాలయం తెలిపింది.

మేమున్నాం.. మీకు తోడుగా

80085 74978 సమయం: ఉ॥ 10 నుంచి మ॥ ఒంటి గంట మధ్య

వేపగుంట, న్యూస్‌టుడే : ?: వేపగుంట విద్యానగర్ శివారు గెడ్డ వాగు వైపు వీధి దీపాలు లేకపోవడంతో చీకటిగా ఉంది.
– రాజేశ్వరరావు ✓: చర్యలు తీసుకుంటాం.
– హరిబహదూర్, ఏఈ, జోన్-8

సబ్బవరం, న్యూస్‌టుడే: ?: సబ్బవరం కేజీబీవీ వసతి గృహం పక్కన వ్యర్థాలు పేరుకుపోయాయి. - డి.వసంతరావు ✓: వ్యర్థాలను తొలగించే ఏర్పాటు చేస్తాం.
– జె.రాజేశ్వరరావు, గ్రామ కార్యదర్శి, సబ్బవరం
?: పాత సబ్బవరం నీళ్ల ట్యాంకు సమీపంలోని కాలువలో పూడిక తొలగించలేదు. మురుగు ముందుకు కదలడం లేదు. – జి.నాయుడు ✓: పూడిక తొలగించే ఏర్పాటు చేస్తాం.
– డి.ప్రసాదరావు, సర్పంచి, సబ్బవరం

వర్షం పడితే.. తరగతులు ఎక్కడో..?

◆ ముంపునకు గురవుతున్న తిక్కవానిపాలెం ప్రాథమిక పాఠశాల
◆ పట్టించుకోని అధికారులు

పరవాడ, న్యూస్‌టుడే

'వర్షం పడుతుందా.. అయితే మన పాఠశాల మునిగిపోయి ఉంటుంది.. ఈ రోజు తరగతులు ఎక్కడ నిర్వహిస్తారు.. అసలు మనకు తరగతులు ఉంటాయా.. లేదంటే నీరు తగ్గేంత వరకు సెలవు లేనా..' ఇదీ పరవాడ మండలంలోని తిక్కవానిపాలెం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల విద్యార్థుల పరిస్థితి. చిన్నపాటి వర్షం కురిసినా పాఠశాల ఆవరణలోకి నీరు చేరుతుంది. పాఠశాల ప్రహరీకి వెలుపల, లోపల నీరు నిలిచిపోయి చిన్నారులు లోపలికి వెళ్లేందుకు, వచ్చేందుకు అవకాశం లేకుండా పోతుంది. ఏళ్లుగా ఇదే పరిస్థితి కొనసాగుతున్నా పట్టించుకునే వారే లేకపోయారని విద్యార్థుల తల్లిదండ్రులు వాపోతున్నారు.

తుపాను ప్రభావంతో..: ఒకటి నుంచి అయిదో తరగతి వరకు 15 మంది విద్యార్థులు ఇక్కడ చదువుతున్నారు. ఒక ఉపాధ్యాయిని విధులు నిర్వర్తిస్తున్నారు. ఇటీవల మొంథా తుపాను కారణంగా భారీ వర్షాలు కురవడంతో పాఠశాల ప్రాంగణంతో పాటు బయట పరిసరాలు చెరువును తలపిస్తున్నాయి. తుపాను వెళ్లిపోయి వారం రోజులు గడుస్తున్నా.. నీరు మాత్రం ఎక్కడికక్కడే నిలిచిపోయింది. పెద్ద ఎత్తున నీరు నిలిచిపోడంతో ఆట వస్తువులు నీట మునిగిపోయాయి. తుపాను తీవ్రత తగ్గిన తరువాత గత నెల 31న పాఠశాలలను పునః ప్రారంభించారు. కానీ పాఠశాల లోపలికి వెళ్లే మార్గం లేకపోవడంతో మరో గత్యంతరం లేక నాటి నుంచి స్థానిక తుపాను రక్షిత భవనంలో విద్యార్థులకు తరగతులను నిర్వహిస్తున్నారు. బోధన, తదితర సామగ్రి పాఠశాల భవనంలో ఉండిపోవడంతో రక్షిత భవనంలో తరగతులు నిర్వహిస్తున్నారు. దీంతో విద్యార్థులు ఇబ్బంది పడుతున్నారు. పాఠశాల లోతట్టు ప్రాంతంలో ఉండడంతో మిగిలిన పరిసరాలు ఎత్తులో ఉన్నాయి.

ప్రహరీ లోపల నీట మునిగిన ఆట వస్తువులు

అందుకే ఈ పరిస్థితి నెలకొందని స్థానికులు చెబుతున్నారు. మోటార్లతో నీటిని తోడిస్తే తప్ప.. వారం రోజులైనా నీరు తగ్గే పరిస్థితి కనిపించడం లేదు.

తుపాను భవనంలో చదువుకుంటున్న విద్యార్థులు

శాశ్వత పరిష్కారమేది..?

పాఠశాల నిర్మాణం విషయంలో అప్పటి పాలకులు, అధికారులు నిర్లక్ష్యం వహించారని పలువురు అభిప్రాయపడుతున్నారు. నిర్మాణ సమయంలో పునాదులు ఎత్తుగా వేసి.. నీరు బయటకు వెళ్లే మార్గం చూపించి ఉంటే ఈ పరిస్థితి నెలకొనేది కాదని చెబుతున్నారు. ఆట, విద్యా బోధన సామగ్రి పాడైపోయి.. బాలలు చదువుకు, ఆటలకు దూరమయ్యే ప్రమాదం ఉందని విద్యార్థుల తల్లిదండ్రులు వాపోతున్నారు. వర్షం పడిన ప్రతీ సారి ఇదే పరిస్థితి ఏర్పడుతుండడంతో చిన్నారులను పాఠశాలకు పంపించాలంటే భయపడాల్సి వస్తోందని ఆవేదన చెందుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి పాఠశాలకు ముంపు సమస్య లేకుండా శాశ్వత పరిష్కారం చూపాలని కోరుతున్నారు.

అయ్యప్పను దర్శించుకున్న విప్ గణబాబు

పెందుర్తి, న్యూస్‌టుడే: పెందుర్తి - ఆనందపురం రహదారిలోని ఉత్తరాంధ్ర శబరిమల క్షేత్రాన్ని పశ్చిమ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ పెతకంశెట్టి గణబాబు బుధవారం దర్శించుకున్నారు. ఆయనకు అయ్యప్ప సేవా ట్రస్ట్ సభ్యులు ఘనంగా స్వాగతం పలికారు. స్వామి సన్నిధిలో అర్చకులు ఆయన గోత్ర నామాలతో పూజలు చేశారు. వేద మంత్రాలతో ఆశీర్వదించి శేష వస్త్రంతో సత్కరించారు. కార్యక్రమంలో రాష్ట్ర గవర కార్పొరేషన్ డైరెక్టర్ వేగి పరమేశ్వరరావు, శరగడం బుజ్జి, గురుస్వామి రాము, తదితరులు పాల్గొన్నారు.

ఆలయ కమిటీ సభ్యులతో ప్రభుత్వ విప్ గణబాబు

ఐక్యతతో భాజపా బలోపేతం

సబ్బవరం, న్యూస్‌టుడే: పార్టీ బలోపేతానికి కార్యకర్తలంతా కలిసి పనిచేయాలని భాజపా జిల్లా ఉపాధ్యక్షుడు పట్టాభి ప్రసాద్ అన్నారు. బుధవారం సబ్బవరంలోని ఆ పార్టీ కార్యాలయంలో మండల భాజపా అధ్యక్షుడు గొంప నరసింగరావు అధ్యక్షతన కార్యకర్తలతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ప్రసాద్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. గోడ పత్రికను ఆవిష్కరించారు. భాజపా శ్రేణులు ఇంటింటికీ వెళ్లి ప్రధాని నినాదాన్ని వినిపించాలి.. స్వదేశీ వస్తువుల వినియోగానికి కృషి చేయాలని తెలిపారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ రెడ్డి రామునాయుడు, భాజపా మండల కార్యదర్శులు చక్రవర్తి, అప్పారావు, దేముడుబాబు, శ్రీను, రాముడు, తదితరులు పాల్గొన్నారు.

గోడపత్రిక ఆవిష్కరిస్తున్న భాజపా నేతలు, కార్యకర్తలు

యదుమేళాకు తరలిన యాదవులు

పెందుర్తి, న్యూస్‌టుడే: జిల్లా యాదవ సంఘం ఆధ్వర్యంలో నగరంలోని బీచ్ రోడ్డులో బుధవారం జరిగిన యదుమేళాకు పెందుర్తి యాదవ సంఘం ప్రతినిధులు తరలివెళ్లారు. సంఘం ప్రతినిధులు అయితి సింహాచలం నాయుడు, చందక చలపతిరావు, కాయితి ఎర్రిబాబు, ఉప్పిలి కనకరాజు, పీతల విష్ణుమూర్తి, బంధం రాంబాబు, తదితరులు పాల్గొన్నారు.

యదుమేళా కార్యక్రమానికి బయలుదేరిన యాదవ సంఘం ప్రతినిధులు

సాంకేతిక రంగంలో ప్రతిభ

సబ్బవరం, న్యూస్‌టుడే: సబ్బవరం ప్రతిభ విద్యాలయం విద్యార్థులు స్కూల్ కనెక్ట్ ప్రోగ్రాం ద్వారా చెన్నై ఐఐటీ నిర్వహించిన ఆన్‌లైన్ కోర్సును విజయవంతంగా పూర్తి చేశారు. విద్యార్థులు ఆర్.కావ్య సిద్ధిక, ఎస్.నవ్య, డి.హర్షిత, డి.కార్తిక్, జి.రమ్య, సి.హెచ్.చంద్రశేఖర్ ఐఐటీ నిర్వహించిన పలు విభాగాల్లో నైపుణ్యాలు నేర్చుకొని శిక్షణ పూర్తి చేసుకున్నారని నిర్వాహకులు ఎ.రమణ బుధవారం తెలిపారు. శాస్త్ర సాంకేతిక రంగంలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను పాఠశాల డైరెక్టర్ శరత్ తేజ అభినందించారు.

కోర్సు పూర్తి చేసుకున్న విద్యార్థులు

పేదలకు నిత్యావసరాలు అందజేత

వృద్ధురాలికి సరకులు అందిస్తున్న ప్రత్యేకాధికారి సత్తిబాబు, పీ4 ప్రోగ్రాం సిబ్బంది

ఎస్‌ఆర్‌పురం (పెందుర్తి), న్యూస్‌టుడే: ప్రభుత్వం అమలు చేస్తున్న పీ4 కార్యక్రమంలో భాగంగా పెందుర్తి నియోజకవర్గం ప్రత్యేకాధికారి, గృహనిర్మాణ శాఖ పీడీ సీహెచ్.సత్తిబాబు బుధవారం ముగ్గురు పేదలకు నిత్యావసరాలను అందజేశారు. ప్రభుత్వం పిలుపు మేరకు పీ4లో భాగంగా మూడు బంగారు కుటుంబాలకు సాయం అందించాలన్న సంకల్పంతో సొంత నిధులతో సమకూర్చినట్లు సత్తిబాబు తెలిపారు. పెందుర్తి మండలం ఎస్‌ఆర్.పురం గ్రామానికి చెందిన ఎన్.గురమ్మ, టి.కనకమ్మ, ఎం.రాములమ్మకు బుధవారం పీ4 సిబ్బందితో కలిసి నిత్యావసర సరకులు పంపిణీ చేశారు.

వైద్య విద్యార్థుల ప్రతిభకు అవార్డులు

నాయుడుతోట(వేపగుంట), న్యూస్‌టుడే : నాయుడుతోట శ్రీసాయిమాధవనగర్‌లోగల శంకర్ ఫౌండేషన్ కంటి ఆసుపత్రి వైద్యశాలలో ప్రతిభను కనబరిచిన వైద్య విద్యార్థులకు అవార్డుల ప్రదానోత్సవం బుధవారం ఆసుపత్రి ప్రాంగణంలో జరిపారు. అవార్డులు పొందిన వారిలో శృతి, ధరణి, భరణి, నాగవేణి, జె.మన్మధరావులు ఉన్నారు. శంకర్ ఫౌండేషన్ మేనేజింగ్ ట్రస్టీ ఆత్మకూరి కృష్ణమాచార్ విద్యార్థుల కృషి, అంకిత భావాన్ని ప్రశంసిస్తూ వారిని అభినందించారు. కార్యక్రమంలో జనరల్ మేనేజర్ కె.రాధాకృష్ణన్, వైద్యకళాశాల ప్రిన్సిపల్ పి.కృష్ణ ప్రసాద్, ఉప ప్రిన్సిపల్ నవీన్ తదితరులు పాల్గొన్నారు.

అవార్డులు గెలుచుకున్న విద్యార్థులతో అధ్యాపకులు

పంట రక్షణ చర్యలపై అవగాహన

ముదపాకలో వరి పంటను పరిశీలిస్తున్న ఏడీఏ హరికృష్ణ, ఏవో చంద్రావతి

పెందుర్తి, న్యూస్‌టుడే: పెందుర్తి మండలంలో వరి పంటకు మానిపండు తెగులు ఆశించిందని పెందుర్తి మండల వ్యవసాయాధికారి చంద్రావతి పేర్కొన్నారు. బుధవారం ఏడీఏ హరికృష్ణతో కలిసి మండలంలోని గుర్రంపాలెం, ముదపాక గ్రామాల్లో 'పొలం పిలుస్తోంది' కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా రైతులకు మానిపండు తెగులు నివారణకు తీసుకోవాల్సిన చర్యలను వివరించారు. నిర్లక్ష్యం చేస్తే తెగులు వృద్ధి చెందే అవకాశం ఉన్న నేపథ్యంలో నివారణ మందులను సాయంత్రం వేళ పిచికారీ చేయాలని రైతులకు సూచించారు.

పదో తరగతి పరీక్షల నిర్వహణపై దృష్టి

లంకెలపాలెం(పరవాడ), న్యూస్‌టుడే: వచ్చే ఏడాది మార్చిలో జరగనున్న పదో తరగతి పరీక్షలు ప్రశాంత వాతావరణంలో జరిగేలా విద్యాశాఖ ఇప్పటి నుంచే చర్యలు చేపట్టింది. పదో తరగతి పరీక్షల జిల్లా అసిస్టెంట్ కమిషనర్ శ్రీధర్‌రెడ్డి తెలిపారు. ఈ మేరకు బుధవారం ఆయన పరవాడ మండలం లంకెలపాలెం, పెదముషిడివాడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల పరీక్ష కేంద్రాలను తనిఖీ చేశారు. పరీక్ష కేంద్రాల తరగతి గదులు, విద్యుత్తు సదుపాయం, ప్రహరీ గోడ, తాగునీరు, మరుగుదొడ్లు, ఇంటర్నెట్ తదితర సౌకర్యాలు పరిశీలించారు. కేంద్రాల్లో కల్పిస్తున్న వసతులకు సంబంధించి ప్రభుత్వానికి నివేదిక ఇస్తామని ఆయన తెలిపారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు రౌతు నాగేశ్వరరావు, కృష్ణ, ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.

లంకెలపాలెం పాఠశాలలో తనిఖీ చేసిన శ్రీధర్‌రెడ్డి, తదితరులు

మురుగుతో తప్పని అవస్థలు

దర్పణం

శానాతివానిపాలెం శివాలయం సమీప వీధిలో మురుగు కాలువ పూడుకుపోయింది. మురుగు ముందుకు పారే అవకాశం లేకపోవడంతో రోడ్డుపై ప్రవహిస్తోంది. దీంతో తీవ్ర దుర్వాసన వచ్చి స్థానికులు ఇబ్బంది పడుతున్నారు. ప్రస్తుతం కురుస్తున్న వర్షాలకు సమస్య ఇంకా తీవ్రమైందని ఆవేదన చెందుతున్నారు. దోమలు, ఈగలు పెరిగి అనారోగ్యం బారిన పడే అవకాశం ఉందని వాపోయారు. స్థానిక సచివాలయానికి సమీపంలోనే ఈ సమస్య ఉన్నప్పటికీ అధికారులు చూసీ చూడనట్లు వ్యవహరిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని కాలనీవాసులు కోరుతున్నారు. – న్యూస్‌టుడే, వేపగుంట

ప్రశాంతినగర్ మల్లీశ్వర స్వామి ఆలయంలో...

పెందుర్తి రాజుచెరువులో ..

నాయుడుతోటలో....

జ్వాలాతోరణం.. దివ్యజ్ఞాన స్వరూపం

ఉత్తరాంధ్ర శబరిమల క్షేత్రంలో..

పెందుర్తి, వేపగుంట, పరవాడ, న్యూస్‌టుడే: సకల పాపాలను హరించి.. నరక బాధలను తప్పించాలని సంకల్పిస్తూ అశేష భక్తజనం జ్వాలాతోరణం చుట్టూ ప్రదక్షిణ చేసి ప్రణమిల్లారు. బుధవారం రాత్రి పెందుర్తి నియోజకవర్గంలోని పలు శివాలయాల్లో జ్వాలాతోరణాలు సంప్రదాయబద్ధంగా జరిగాయి. అర్చకులు పార్వతీ పరమేశ్వరుల ఉత్సవమూర్తులను విశేషంగా అలంకరించి పల్లకీలో కొలువుదీర్చారు. అరటి ఆకులు, ఎండుగడ్డితో జ్వాలాతోరణాలు కట్టి ఆది దంపతులతో కలిసి ప్రదక్షిణలు చేశారు. ★ ఉత్తరాంధ్ర శబరిమల క్షేత్రంలో జ్యోతిస్వరూపుడైన మణికంఠుడికి విశేష దీపారాధనలు చేశారు. ★ 97వ వార్డు చినముషిడివాడ శ్రమశక్తినగర్‌లోని పార్వతీ సమేత రామలింగేశ్వర స్వామి ఆలయంలో, 96వ వార్డు పెందుర్తి ప్రశాంతినగర్‌లోని భ్రమరాంబ సమేత స్వయంభూ మల్లికార్జునస్వామి ఆలయంలో, పెందుర్తి రాజు చెరువు వద్ద గౌరీ పరమేశ్వరుల సన్నిధిలో వైభవంగా జ్వాలా తోరణం నిర్వహించారు. ★ నాయుడుతోట రవినగర్‌లో బాలాత్రిపురేశ్వరి పీఠంలో పీఠం నిర్వాహకులు బ్రహ్మర్షి వేదమూర్తి దివాకరుణి శ్రీరామచంద్రశేఖర్ ఆధ్వర్యంలో దీపారాధన, జ్వాలా తోరణం పూజలు జరిగాయి. వేపగుంట ముత్యమాంబ అమ్మవారి ఆలయ ప్రాంగణంలో, శానాతివానిపాలెం, కృష్ణానగర్, ప్రహ్లాదపురం, నరవ ఉమానాగలింగేశ్వర స్వామి ఆలయాల్లో జ్వాలా తోరణం పూజలు ఘనంగా నిర్వహించారు.

★ పరవాడ మల్లికార్జునస్వామి, దేశపాత్రునిపాలెం ఉమారామలింగేశ్వరస్వామి ఆలయాల్లో జ్వాలాతోరణం సంప్రదాయబద్ధంగా జరిగింది.

అప్పికొండ సోమేశ్వరాలయం వద్ద..

దేశపాత్రునిపాలెంలోని శివాలయం వద్ద..

'వస్త్ర సంచుల్ని వాడుదాం.. పర్యావరణాన్ని కాపాడుదాం'

జెర్రిపోతులపాలెం(వేపగుంట): ప్లాస్టిక్ సంచులను వదిలేసి వస్త్ర సంచులను వాడి పర్యావరణాన్ని కాపాడుదామని జెర్రిపోతులపాలెం సర్పంచి మడక అప్పలరాజు గ్రామ ప్రజలకు పిలుపునిచ్చారు. స్థానిక పంచాయతీ పరిధిలో పర్యావరణాన్ని కాపాడుదాం అనే కార్యక్రమాన్ని యాక్షన్ ఎయిడ్ కర్ణాటక ప్రాజెక్ట్స్ ఫెసిలిటేటర్ ఐ.కృష్ణకుమారి ఆధ్వర్యంలో బుధవారం జరిగింది. మేహాద్రి రిజర్వాయర్ పరిధిలోని మత్స్యకారులతో సమావేశమయ్యారు. ప్లాస్టిక్ వాడకంతో కలిగే నష్టాలను వివరించారు. ప్రతీ ఒక్కరూ మొక్కలు నాటాలని కోరారు. కార్యక్రమంలో గ్రామస్థుల ప్రతినిధి దేవుడు, గ్రీన్‌క్లైమేట్ టీం ఎన్జీవో వ్యవస్థాపక కార్యదర్శి జేవీ రత్నం తదితరులు పాల్గొన్నారు. గ్రామంలోని వారికి వస్త్ర సంచులను పంచి పెట్టారు.

ప్రచారం చేస్తున్న సర్పంచి అప్పలరాజు, తదితరులు

రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక

పరవాడ, న్యూస్‌టుడే: స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ (ఎస్‌జీఎఫ్) ఆధ్వర్యంలో ఇటీవల నిర్వహించిన అండర్ 14, 17, 19 విభాగాల్లో జరిగిన పలు క్రీడల్లో పరవాడ మండలం పి.భోనంగి సంస్కృతి గ్లోబల్ స్కూల్ విద్యార్థులు 66 మంది ప్రతిభ కనబరిచి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల స్పోర్ట్స్ డైరెక్టర్ జి.మధుబాబు తెలిపారు. ఈ మేరకు బుధవారం పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో విద్యార్థులను ప్రిన్సిపల్ సీతాలక్ష్మి, సీఈవో నిశాంత్ అభినందించారు. జాతీయ స్థాయికి అర్హత సాధించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో కోచ్‌లు, ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.

ఎంపికైన వారితో ప్రిన్సిపల్ సీతాలక్ష్మి, సీఈవో నిశాంత్

రమేశ్‌బాబును అభినందిస్తున్న ప్రిన్సిపల్ శిరీషారాణి

సబ్బవరం జూనియర్ కళాశాల విద్యార్థికి బంగారు పతకం

సబ్బవరం, న్యూస్‌టుడే: అస్మా జాతీయ స్థాయి ఓపెన్ కాంపిటేషన్ కుంగ్‌ఫూ, కరాటే, తైక్వాండో ఛాంపియన్‌షిప్ జూనియర్ విభాగం అండర్-16 పోటీలు ఈ నెల 2న విజయవాడలో జరిగాయి. సబ్బవరం ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థి తమరాల రమేశ్‌బాబు ఈ పోటీలో పాల్గొని బంగారు పతకం సాధించాడని జాతీయ సేవా పథకం ప్రోగ్రాం అధికారి వరప్రసాద్ బుధవారం తెలిపారు. ఈ మేరకు కళాశాల ప్రిన్సిపల్ పి.శిరీషారాణి విద్యార్థిని అభినందించారు.

నేత్ర వైద్య శిబిరానికి స్పందన

పరవాడ, న్యూస్‌టుడే: పరవాడ ఫార్మా సిటీ రాంకీ ఫైర్ స్టేషన్ వద్ద బుధవారం రాంకీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో విశాఖ కంటి ఆసుపత్రి సహకారంతో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు, తొలుత శిబిరాన్ని రాంకీ ఫౌండేషన్ డిప్యూటీహెడ్ శ్రీకాంత్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దృష్టిని ప్రసాదించే నేత్రాల పట్ల ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలన్నారు. అనంతరం కంటి వైద్యులు సుమతి, రాము తదితర కంటి వైద్య సిబ్బంది 101 మందికి కంటి పరీక్షలు చేసి అవసరమైన వారికి మందులు ఉచితంగా పంపిణీ చేశారు. కార్యక్రమంలో విశాఖ కంటి ఆసుపత్రి ప్రోగ్రాం మేనేజర్ సాయి కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

శ్రమశక్తినగర్‌లో..

రాంపురంలో..

పరవాడలో మల్లికార్జునస్వామి

స్వయంభూవరంలో..

దేశపాత్రునిపాలెంలో..

ఘనంగా కార్తిక పౌర్ణమి పూజలు

పెందుర్తి, సబ్బవరం, పరవాడ, న్యూస్‌టుడే: కార్తిక పౌర్ణమి పర్వదినాన్ని పురస్కరించుకుని పెందుర్తి నియోజకవర్గంలో బుధవారం పలు దేవాలయాల్లో ప్రత్యేక పూజలు, ఆరాధనలు జరిగాయి. ● జీవీఎంసీ 97వ వార్డు చినముషిడివాడ శ్రమశక్తినగర్ పోర్టు కాలనీలో పార్వతీ సమేత రామలింగేశ్వర స్వామి సన్నిధిలో అర్చకులు పార్వతీదేవిని గాజులతో మంగళ గౌరిగా అలంకరించారు. పరమేశ్వరుడిని అర్ధనారీశ్వరుడిగా ఆరాధించారు. ● రాంపురం సాధూమఠం దరి రమా సత్యనారాయణ స్వామి దేవాలయంలో విశేష అభిషేకాలు జరిగాయి. ● సబ్బవరం మండలం దేవీపురంలోని దక్షవాటిలో, కొండపై కొలువైన ఈశ్వరాలయంలో పంచామృత అభిషేకాలు నిర్వహించారు. సబ్బవరం రామలింగేశ్వరాలయంలో, పెదనాయుడుపాలెం మల్లికార్జున స్వామి ఆలయంలో, లింగాలతిరుగుడు సోమలింగేశ్వరాలయంలో, పెదయాతపాలెం ద్వాదశ జ్యోతిర్లింగాలయంలో ప్రత్యేక పూజలు జరిగాయి. ● పెదగంట్యాడ మండలం అప్పికొండ సోమేశ్వరాలయం భక్తులతో కిటకిటలాడింది.

దక్షవాటిలో శివలింగానికి పూజలు చేస్తున్న భక్తులు

వేపగుంట, న్యూస్‌టుడే : ముత్యమాంబ అమ్మవారి ఆలయ ప్రాంగణంలో బుధవారం శివపార్వతుల కల్యాణోత్సవం ఘనంగా జరిగింది. ప్రధాన అర్చకులు శేషాద్రి శర్మల సారథ్యంలో ప్రత్యేక పూజలు జరిగాయి. అన్న ప్రసాద వితరణ జరిగింది.

ప్రహరీ దాటని ఆహ్లాదం.. అభివృద్ధి జరగక అధ్వానం

పెందుర్తి, న్యూస్‌టుడే

జీవీఎంసీ జోన్-8 పరిధిలో ఉద్యానవనాల అభివృద్ధి ప్రహసనంగా మారింది. శంకుస్థాపన చేయడంలో చూపిన ఆర్భాటం, శ్రద్ధ పనులు కొనసాగింపులో కనిపించడం లేదన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. రూ.కోట్ల వ్యయంతో చేపట్టిన పనులు ఏడాది పూర్తవుతున్నా సగం కూడా పూర్తి కాకపోవడం గమనార్హం. జోన్-8 పరిధిలోని పలు వార్డుల్లో ఇదే పరిస్థితి కొనసాగుతోంది. స్వయంగా నగర మేయర్, ఇద్దరు స్థాయీ సంఘం సభ్యులు ప్రాతినిధ్యం వహిస్తున్న జోన్‌లోనే పరిస్థితి ఇలా ఉంటే ఇతర ప్రాంతాల పరిస్థితి ఎలా ఉంటుందో ఆలోచించాల్సిందేనని పలువురు కాలనీవాసులు వాపోతున్నారు. పనులను ప్రారంభించిన గుత్తేదారులు ప్రహరీలను నిర్మించి చేతులు దులిపేసుకుంటున్నారన్న విమర్శలు వినిపిస్తున్నాయి.

96వ వార్డు సూర్యానగర్‌లో..: జీవీఎంసీ 96వ వార్డు పెందుర్తి సూర్యానగర్‌లో రూ.కోటి నిధులతో ఉద్యానవనం నిర్మాణ పనులు సుమారు ఏడాది క్రితం ప్రారంభించారు. ప్రహరీ నిర్మించి మిగిలిన పనులను ఎక్కడికక్కడే వదిలేశారు. నడక మార్గం చుట్టూ తుప్పలు పెరిగిపోయాయి. ఇతర పనులు అరకొరగా ఉన్నాయి. నిర్మాణ సామగ్రి చిందరవందరగా పడి ఉంది.

95వ వార్డు సాయిసొధనగర్-2లో బహిరంగ వ్యాయామ పరికరాల దుస్థితి ఇలా..

రెండు పార్కుల్లోనూ అదే పరిస్థితి..: 97వ వార్డు చినముషిడివాడలోని వుడా కాలనీ, పీఎఫ్ కాలనీల్లో పార్కుల అభివృద్ధి పనులు నత్తనడకన జరుగుతున్నాయి. నెలలు గడిచిపోతున్నా పనుల్లో ఎటువంటి పురోగతి కనిపించడం లేదు. చాన్నాళ్లు పనులు నిలిచిపోయిన తర్వాత ఇటీవల ఈ రెండు పార్కుల్లో నామమాత్రంగా పనులు మొదలుపెట్టి.. వర్షాల పేరుతో మళ్లీ నిలిపివేశారు. వినియోగంలో ఉన్న పీఎఫ్ కాలనీ పార్కు నిరుపయోగంగా మారింది.

జోన్-8లో నత్తనడకన ఉద్యానవనాల పనులు

97వ వార్డు పీఎఫ్ కాలనీలో అసంపూర్తిగా...

95వ వార్డు సాయిసొధనగర్-2లో..: పాపయ్యరాజుపాలెం గొల్లవిల్లివానిపాలెం దరి సాయిసొధనగర్-2లో పార్కు ప్రహరీ నిర్మించి.. ఆవరణలో బహిరంగ వ్యాయామ పరికరాలు ఏర్పాటు చేశారు. మిగిలిన పనులు నామమాత్రంగా ప్రారంభించి వదిలేశారు. దీంతో వ్యాయామ పరికరాల చుట్టూ గడ్డి, పిచ్చిమొక్కలు పెరిగిపోయాయి. పార్కు ప్రారంభమయ్యేలోగా వ్యాయామ పరికరాలు మరమ్మతులకు గురవుతాయని కాలనీ వాసులు అసహనం వ్యక్తం చేస్తున్నారు.

శ్రద్ధ చూపితేనే ప్రజాధనం సద్వినియోగం: ప్రజాధనంతో చేపట్టిన పనులను ప్రారంభించడంతో పాటు పూర్తి చేయడంలో ప్రజా ప్రతినిధులు, అధికారులు శ్రద్ధ చూపితేనే సద్వినియోగమవుతాయని పలువురు అభిప్రాయపడ్డారు. టెండర్లు దక్కించుకున్న గుత్తేదారులే రోడ్లు, ఇతర అభివృద్ధి పనులు కూడా చేస్తున్నారు. ఈ నేపథ్యంలో నిధులు ఖర్చు చేయడంలో ఇబ్బంది ఏర్పడి ఉద్యానవనాలను పట్టించుకోకుండా వదిలేస్తున్నారన్న వాదన వినిపిస్తోంది. ఇప్పటికైనా యంత్రాంగం దృష్టి సారించి నిర్దేశిత గడువులోగా పనులు పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని ఆయా కాలనీ వాసులు కోరుతున్నారు.

(c) eenadu

ఈనాడు
అనంతపురం
గురువారం నవంబరు 6, 2025 7

పీఏబీఆర్ గేట్ల మరమ్మతుకు రూ.29 లక్షలు


స్తంభించిన కుడి కాలువ గేట్లు ఇవే..

అనంతపురం (శ్రీనివాస్‌నగర్), న్యూస్‌టుడే: పీఏబీఆర్ (పెన్న అహోబిలం బ్యాలెన్సింగ్ రిజర్వాయర్) కుడి కాలువ గేట్ల అత్యవసర మరమ్మతుకు రూ.29 లక్షలు మంజూరు చేస్తూ బుధవారం ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. వీలైనంత త్వరగా మరమ్మతు చేసి కుడికాలువ ద్వారా సంబంధిత చెరువులకు నీరు ఇవ్వాలని నిర్దేశించింది. గేట్లు ఎత్తడానికి, దించడానికి సంబంధిత ఇంజినీర్లు నానా అవస్థలు పడుతున్నారు. ఇలా దశాబ్దకాలంగా కొనసాగుతోంది. ఈ సమస్యపై 'ఈనాడు' పలు కథనాలు ప్రచురించింది. ఈనేపథ్యంలో గత నెల 13న అధికారులు మరమ్మతుకు సంబంధించి ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపారు.

15న నీటి విడుదల అనుమానమే..

ఈనెల 15న పీఏబీఆర్ కుడి కాలువకు నీరు విడుదల చేస్తామంటూ ఐఏబీలో తీర్మానం చేశారు. తాజా పరిస్థితుల దృష్ట్యా నిర్దేశిత తేదీలో విడుదలపై నీలినీడలు కమ్ముకున్నాయి. ఎందుకంటే.. గేట్ల మరమ్మతుకు బుధవారమే టెండర్లను ఆహ్వానించారు. 18న బిడ్లు వేసే అవకాశం ఉంటుంది. ఎంపికైన గుత్తేదారు మరమ్మతుకు శ్రీకారం చుడతారు. ఈ ప్రక్రియ పూర్తి కావడానికి కనీసం నెలకు పైగా సమయం పట్టే అవకాశం లేకపోలేదు. ఇదిలా ఉండగా శాశ్వతంగా మరమ్మతు చేసేందుకు జలవనరుల మెకానికల్ సలహాదారుడు కన్నయ్యనాయుడు సూచనలను పరిగణనలోకి తీసుకున్నారు. త్వరలోనే ఆయన్ను జిల్లాకు ఆహ్వానించాలని భావిస్తున్నారు.

లోకేశ్ పర్యటన ఖరారు

రాంనగర్ (అనంతపురం), న్యూస్‌టుడే: రాష్ట్ర మంత్రి లోకేశ్ ఈనెల 7న జిల్లా పర్యటన షెడ్యూల్ ఖరారైంది. ఆరోజు మధ్యాహ్నం 1.30 గంటలకు విజయవాడ నుంచి విమానంలో బయలుదేరి, 2.15 గంటలకు పుట్టపర్తి విమానాశ్రయానికి చేరుకుంటారు. పుట్టపర్తి నుంచి 2.30 గంటలకు రోడ్డు మార్గాన సాయంత్రం 4.30 గంటలకు కళ్యాణదుర్గం తెదేపా కార్యాలయానికి చేరుకుంటారు. 4.30-7.30 గంటల వరకు పలు కార్యక్రమాల్లో పాల్గొంటారు. ఆరోజు రాత్రికి కళ్యాణదుర్గంలోనే బస చేస్తారు. 8న అనంతపురంలో జరిగే రాష్ట్ర స్థాయి రెవెన్యూ క్రీడాపోటీలకు మంత్రి హాజరవుతారని అధికార వర్గాలు తెలిపాయి.

కసాపురంలో జ్వాలాతోరణోత్సవం

కసాపురం నెట్టికంటి ఆంజనేయస్వామి ఆలయంలో కార్తిక పౌర్ణమి పురస్కరించుకొని బుధవారం రాత్రి భక్తిశ్రద్ధలతో జ్వాలా తోరణోత్సవం నిర్వహించారు. అనంతరం సుందరంగా అలంకరించిన సీతారాముల ఉత్సవ మూర్తులను పల్లకిలో ఉంచి ఊరేగించారు. వివిధ ప్రాంతాల నుంచి అధికసంఖ్యలో భక్తులు తరలివచ్చి స్వామివార్లను, జ్వాలా తోరణాన్ని దర్శించుకున్నారు. -న్యూస్‌టుడే, గుంతకల్లు పట్టణం

నీడనిస్తా.. వెలుగునిస్తా..

ఎపుడైనా నా కిందకు వస్తే చల్లగా నీడనిస్తాను.. రాత్రుళ్లలో వెలుగునిస్తాను.. వర్షం వస్తే తడవకుండా చూస్తాను.. అంతేనా నా పైన పడ్డ వాన చినుకులను భూమిలోకి ఇంకించి పర్యావరణాన్ని.. భూగర్భ జలాన్ని పెంచేందుకు తోడ్పడతాను.. అసలు నేనెవరంటారా.. రీఛార్జి గొడుగునండీ బాబు.. నన్ను చూడాలంటే మీరు గుంతకల్లు రైల్వే స్టేషన్ రావాల్సిందే. - న్యూస్‌టుడే, గుంతకల్లు

ఏర్పాటు ఎక్కడ : గుంతకల్లు జంక్షన్‌లో
ఎన్ని చోట్లంటే.. : ఆరు ప్రాంతాల్లో
ఖర్చెంత : ఆరింటికీ రూ. 20 లక్షలు

రాకపోకల పునరుద్ధరణ

సోమందేపల్లి, న్యూస్‌టుడే: సోమందేపల్లి మండల పరిధిలోని చాకర్లపల్లి రైల్వే గేటు వద్ద ట్రాక్ మరమ్మతులను అధికారులు బుధవారం సాయంత్రం ముగించి వాహనాల రాకపోకలను పునరుద్ధరించారు. ఉదయం పది గంటల నుంచి మరమ్మతులు చేయడానికి గేట్లు మూసివేయడంతో రాకపోకలు బంద్ అయ్యాయి. ఈక్రమంలో అధికారులు .. కార్మికులతో పనులను త్వరితగతిన పూర్తి చేయించారు. 4 గంటలకే అన్ని వాహనాల రాకపోకలను అనుమతించడంతో ఆర్టీసీ, ప్రైవేటు వాహనాల్లోని ప్రయాణికులు, కియా పరిశ్రమ సిబ్బంది ఊపిరి పీల్చుకున్నారు. వారం వ్యవధిలోనే రెండు రోజులపాటు హిందూపురం-అనంతపురం ప్రధాన రహదారిలో వెళ్లే వాహనాలను కొట్టూరు నుంచి పాలసముద్రం మీదుగా సోమందేపల్లికి, పెనుకొండకు దారి మళ్లింపు చర్యలు చేపట్టడంతో ప్రజలు ఇబ్బంది పడ్డారు. ఇక్కడ ఏడేళ్లుగా నత్తనడకన రైల్వే ఉపరితల వంతెన పనులు సాగుతున్నాయి. అవి ఇప్పటికీ కొలిక్కి రాలేదు. వంతెన నిర్మాణం పూర్తయితే రైల్వే గేటు కష్టాలు తప్పుతాయని.. ఆ దిశగా అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని ప్రజలు కోరుతున్నారు.

ఇనాం భూముల్లో కబ్జాపర్వం

వైకాపా నాయకుల కబంధ హస్తాల్లో 24 ఎకరాలు

ఉదిరిపికొండ సర్వే నంబరు 486లో ఇనాం భూములు

ఈనాడు, అనంతపురం, న్యూస్‌టుడే, ఉరవకొండ: గత వైకాపా పాలనలో అధికారాన్ని అడ్డం పెట్టుకుని ఆ పార్టీ నాయకులు సాగించిన కబ్జాపర్వం ఒక్కొక్కటిగా వెలుగులోకి వస్తోంది. కూడేరు మండలం ఉదిరిపికొండలో ఇనాం భూములు వైకాపా నాయకుల కబంధ హస్తాల్లోకి వెళ్లిపోయాయి. జాతీయ రహదారికి ఆనుకుని ఉన్న రూ.కోట్లు విలువైన భూమిని మండల కన్వీనర్ రామచంద్రారెడ్డి మరికొందరితో కలిసి ఆక్రమించారు. తప్పుడు పత్రాలు సృష్టించి కుటుంబసభ్యుల పేరుతో నమోదు చేశారు. గత ప్రభుత్వంలో గుట్టుగా సాగిన వ్యవహారం అంతర్గత విభేదాలతో బయటపడింది.

● ఉదిరిపికొండ రెవెన్యూ పరిధిలోని 486 సర్వే నంబరులో 24.46 ఎకరాలు, 489లో 4.71 ఎకరాల భూమిని అప్పట్లో చేతివృత్తిపై ఆధారపడిన కమ్మర సామాజికవర్గానికి చెందిన కుటుంబానికి ఇనాంగా అందించారు. గ్రామ డైగ్లాట్‌లోనూ అలాగే నమోదు చేశారు. కొన్ని దశాబ్దాలుగా భూమి వారి ఆధీనంలోనే ఉంది. కుటుంబ విభజన అనంతరం కొందరు ఇతర ప్రాంతాలకు వెళ్లి స్థిరపడ్డారు.

● ఖాళీగా ఉన్న భూమిపై అదే గ్రామానికి చెందిన బైరెడ్డి కుటుంబం కన్ను పడింది. ఇనాందారుల వారసులను బెదిరించి 486 సర్వే నంబరులో భూమిని స్వాధీనం చేసుకున్నారు. దీనిపై పరిస్థితుల్లో ఇనాందారులు సర్వే నంబరు 489లోని 4.71 ఎకరాలకు పరిమితమయ్యారు. ఆ భూమికి మాత్రం రైత్వారీ పట్టా పొంది సాగు చేసుకుంటున్నారు.

రైత్వారీ పట్టాలేకుండానే..

రాజకీయ పలుకుబడి ఉపయోగించి వీఆర్వోల ద్వారా 486 సర్వే నంబరుపై రికార్డుల్లో తమ పేర్లు ఎక్కించుకున్నారు. వాటిని ఆధారంగా చూపి అడంగల్, 1బీ పత్రాల్లో నమోదు చేయించుకున్నారు. భార్య, మరదలి పేరిట 8.15 ఎకరాలు, మిగిలిన భూమిని బంధువుల పేరుతో నమోదు చేశారు. నిబంధనల మేరకు ఇనాందారుల భూమిని కొనుగోలు చేసి ఉండి.. సెటిల్‌మెంట్ అధికారి ద్వారా రైత్వారీ పట్టా పొందితేనే హక్కులు వస్తాయి. రామచంద్రారెడ్డి కుటుంబం భూమి కొనుగోలు చేసినట్లు రికార్డుల్లో లేదు. సదరు సర్వేనంబరుపై రైత్వారీ పట్టా ఇవ్వలేదని సెటిల్‌మెంట్ అధికారి కార్యాలయ అధికారులు చెబుతున్నారు.

రూ.25 కోట్ల పైమాటే..

కబ్జా చేసిన 24 ఎకరాల భూమి అనంతపురం-బళ్లారి జాతీయ రహదారికి ఆనుకుని ఉంది. బహిరంగ మార్కెట్‌లో ఎకరా రూ.కోటి పైనే పలుకుతోంది. ఈ లెక్కన విలువ రూ.25 కోట్ల పైమాటే. ఈ భూమిలో ఇప్పటికే కొంత భాగం విక్రయించారు. మరికొంత బ్యాంకుల్లో తనఖా పెట్టి రుణాలు పొందారు.

● ఇనాం భూముల పరాధీనంపై కూడేరు ఇన్‌ఛార్జి తహసీల్దార్ మహబూబ్‌బాషాను వివరణ కోరగా విషయం తమ దృష్టికి రావడంతో విచారణ చేపట్టాం. రామచంద్రారెడ్డి కుటుంబ సభ్యులకు ఇప్పటికే నోటీసులు ఇచ్చామని పేర్కొన్నారు.

ఓఎంసీ గనుల్లో లైడర్ సర్వే

డి.హీరేహాళ్, న్యూస్‌టుడే: ఓఎంసీలో ఆరు లీజు గనులకు సంబంధించి సరిహద్దుల గుర్తింపునకు సర్వే ఆఫ్ ల్యాండ్ రికార్డ్స్, మైన్స్ అండ్ జియాలజీ, అటవీశాఖ అధికారులు బుధవారం లైడర్ సర్వే నిర్వహించారు. ఓబుళాపురం గ్రామం పరిధిలో ఉన్న ఐదు లీజు ప్రాంతాలకు సంబంధించి బీఐఓపీ, వై.మహాబలేశ్వరప్ప, ఓఎంసీ-1 గనుల్లో సర్వే ఆఫ్ ల్యాండ్ రికార్డ్స్ డిప్యూటీ డైరెక్టర్ జయరాజ్ ఆధ్వర్యంలో అధికారులు సర్వే ప్రక్రియను ముమ్మరం చేశారు. మలపనగుడి, సిద్ధాపురం గ్రామాల పరిధిలో ఉన్న అంతర గంగమ్మ మైనింగ్ ప్రాంతంలో లైడర్ సర్వే పూర్తి అయిందని అధికారులు తెలిపారు. అనంత జిల్లా సర్వే ఆఫ్ ల్యాండ్ రికార్డ్స్ డిప్యూటీ డైరెక్టర్ హరికృష్ణ, ఏడీ రూప్లానాయక్, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

రెవెన్యూ ఉద్యోగుల క్రీడోత్సవాలకు ముస్తాబు

ఆర్టీటీ స్టేడియం వద్ద స్వాగత తోరణాలు

అనంతపురం (క్రీడలు), న్యూస్‌టుడే: రాష్ట్రస్థాయి రెవెన్యూ ఉద్యోగుల క్రీడోత్సవాలకు ఏర్పాట్లు చకచకా జరుగుతున్నాయి. రాష్ట్రంలోని 26 జిల్లాల నుంచి రానున్న ఉద్యోగ క్రీడాకారులకు మన్ననైన ఆతిథ్యం ఇవ్వడానికి సర్వం సిద్ధం చేస్తున్నారు. రెవెన్యూ ఉద్యోగులకు రాష్ట్రస్థాయిలో క్రీడా పోటీల నిర్వహణకు తొలిసారి అనంతపురం జిల్లా ఆతిథ్యం ఇచ్చింది. డిప్యూటీ కలెక్టర్ నుంచి వీఆర్ఏ స్థాయి వరకు వివిధ హోదాల్లో ఉన్న ఉద్యోగులు ఈ పోటీల్లో పాల్గొంటున్నారు. రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 4 వేల మంది వరకు ఈ పోటీల్లో పాల్గొంటున్నట్లు అంచనా. ఈ పోటీలు ఈనెల 7 నుంచి 9 వరకు మూడు రోజులపాటు నిర్వహించనున్నారు. ఒక్క షటిల్ బ్యాడ్మింటన్ పోటీలు మినహాయిస్తే మిగతా క్రీడలన్నీ ఆర్టీటీ మైదానంలోనే నిర్వహించడానికి తీర్చిదిద్దుతున్నారు.

పురుషులకు ప్రత్యేకంగా..

రెవెన్యూ ఉద్యోగుల సంఘం రాష్ట్రస్థాయి క్రీడాపోటీలు పురుషులు, మహిళలు నిర్వహిస్తున్నారు. ఇందులో పురుషులకు ప్రత్యేకంగా కబడ్డీ, వాలీబాల్, క్రికెట్ పోటీలు నిర్వహించనున్నారు. ఈ పోటీలు జిల్లాల వారీగా నిర్వహించడానికి ఏర్పాట్లు చేస్తున్నారు. ఇందులో అన్ని వయసుల ఉద్యోగులు పాల్గొనడానికి అవకాశం ఉంది. త్రోబాల్, మ్యూజికల్ ఛైర్స్, టెన్నికాయిట్ డబుల్స్ పోటీలు కేవలం మహిళలకు మాత్రమే నిర్వహిస్తారు.

● షటిల్ బ్యాడ్మింటన్, క్యారమ్స్, చెస్ పోటీలు మాత్రం పురుషులు, మహిళలకు వేరువేరుగా జరపడానికి ఏర్పాట్లు చేస్తున్నారు. ఇందుకోసం అథ్లెటిక్స్, కబడ్డీ, టెన్నికాయిట్ కోర్టులు సిద్ధం చేశారు. క్యారమ్స్, చెస్, టీటీ పోటీలు ఆర్టీటీ ఇండోర్ స్టేడియంలోనే నిర్వహిస్తారు.

● రెవెన్యూ ఉద్యోగుల క్రీడా పోటీల్లో 45 ఏళ్ల పైబడిన ఉద్యోగులకు ప్రత్యేకంగా కొన్ని పోటీలు నిర్వహిస్తారు. వాకింగ్ (1 కి.మీ), క్యారమ్స్ (సింగిల్స్, డబుల్స్) పురుషులు, స్త్రీలకు పోటీలు నిర్వహిస్తారు. అలాగే టెన్నికాయిట్ డబుల్స్ పోటీలు మహిళలకు మాత్రమే ఉంటాయి.

ప్రవాహవేగం.. పడితే పోతుంది ప్రాణం!

● హంద్రీనీవా కాలువలో మారిన పరిస్థితి
● హెచ్చరిక బోర్డుల ఏర్పాటు మరచిన అధికారులు

పంపనూరు జాతీయ రహదారి పక్కన ప్రవహిస్తున్న కాలువ

ఆత్మకూరు, న్యూస్‌టుడే: లైనింగ్ పనులు చేపట్టాక హంద్రీనీవా కాలువలో పరిస్థితి మారింది. ప్రస్తుతం నీటి రాకతో ప్రవాహ ఉద్ధృతి బాగా పెరిగింది. పనులు చేపట్టక ముందు దిగేందుకు, పైకి ఎక్కేందుకు వీలుండేది. ప్రాణాలు పోయేంత అంతటి ప్రమాదస్థితి ఉండేది కాదు. లైనింగ్ పనులు పూర్తయ్యాక ఆ అవకాశం లేదు. పొరబాటున నీటిలో పడితే ప్రాణాలను దక్కించుకోవడం కష్టంగా మారింది.

ఆచూకీ గుర్తించడం కష్టమే..

● కళ్యాణదుర్గం-అనంతపురం జాతీయ రహదారి పంపనూరు వద్ద హంద్రీనీవా కాలువ వెళుతుంది. అదే ప్రదేశంలో ప్రయాణికులు నీటి కోసం లేదా స్నానం చేసేందుకు కాలువలోకి దిగి ప్రాణాలను కోల్పోతున్నారు. అత్యవసర సమయంలో కాలువలో నుంచి పైకి ఎక్కేందుకు ఏర్పాటు చేసిన మెట్లకు తగిలి ప్రమాదం బారిన పడుతున్నారు.

2100 క్యూసెక్కుల వరకు..

● కాలువ పక్కనే వాహనాలు నిలిపేందుకు అక్కడక్కడా స్థలం ఉంది. లారీ చోదకులు, అంత్యక్రియలకు వెళ్లి వచ్చిన వారు లోతుపై అవగాహన లేకుండానే కాలువ వద్దకు వెళ్లి స్నానం చేస్తున్నారు.

● గతంలో ప్రవాహం 1200 క్యూసెక్కుల మేర ఉండేది. నేడు 2100 క్యూసెక్కుల వరకు ప్రవాహం మించుతోంది. కాలువలో పడిన వెంటనే వేగంగా ముందుకు వెళ్లిపోతారు. ఎదురీదాలన్నా ప్రయాసే.

● పంపనూరు వంతెన వద్ద ఉండేన లక్ష్మీనారాయణ నాయక్ హంద్రీనీవా కాలువలో దూకి ఆత్మహత్య చేసుకున్నాడు. ప్రవాహానికి కొట్టుకుపోయి మృతి చెందాడు. మృతదేహాన్ని గుర్తించేందుకు మూడురోజులు పట్టింది.

● కురుగుంటకు చెందిన నారాయణస్వామి అంత్యక్రియలకు వెళ్లి స్నానానికి కాలువలో దిగి ప్రాణాలు కోల్పోయాడు. తర్వాత 40 కిలోమీటర్ల దూరాన మృతదేహాన్ని గుర్తించారు.

సుడిగుండాలనూ దాటాలి..

● కాలువలో పడిన వారు ఈత వచ్చినవారైతే నీటి ప్రవాహం నుంచి కాలువ పైన ఉండే కట్టను చూసుకుంటే 4 కి.మీ దాటాక పైకి వచ్చే వీలుంది. అయితే వంతెనలు ఉన్న ప్రాంతంలో సుడిగుండాలు మరింత ప్రమాదకరంగా ఉన్నాయి.

● కాలువ వేగం, లోతుపై అధికారులు హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేసి అప్రమత్తం చేయాల్సి ఉంది. అప్పుడే ప్రజల ప్రాణాలు కాపాడే వీలుంటుంది.

11 నుంచి సమ్మేటివ్ పరీక్షలు

అనంతపురం విద్య: ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో ఈ నెల 11 నుంచి సమ్మేటివ్ అసెస్‌మెంట్-1 (ఎస్ఏ-1) నిర్వహిస్తున్నట్లు డీఈవో ప్రసాద్‌బాబు తెలిపారు. 1 నుంచి 5వ తరగతి విద్యార్థులకు 11 నుంచి 15 వరకు పరీక్షలు జరుగుతాయి. 6 నుంచి 10వ తరగతి విద్యార్థులకు 10 నుంచి 19 వరకు పరీక్షలు నిర్వహించాలని ఆయన ఆదేశించారు.

బీటీ ప్రాజెక్టుకు వరద

గుమ్మఘట్ట, న్యూస్‌టుడే: బీటీ ప్రాజెక్టుకు కర్ణాటక నుంచి వస్తున్న వరద కొనసాగుతూనే ఉంది. ఇప్పటికే ప్రాజెక్టులో 1,654.4 అడుగుల మేర నీరు నిల్వ ఉండగా 1,252 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో ఉంది. బుధవారం 2,312 క్యూసెక్కుల నీటిని హగరికి విడుదల చేశారు. ఇన్‌ఫ్లో ఇంకా పదిరోజుల పాటు కొనసాగవచ్చని అధికారులు అంచనా వేస్తున్నారు. ఆయకట్టుకు నీటి విడుదలకు సంబంధించి త్వరలోనే సమావేశం ఏర్పాటు చేయనున్నట్లు అధికారులు పేర్కొన్నారు.

వాగు దాటాలంటే

రూ.6 కోట్లు కావాలి!

■ మద్దిలేరు పారితే ముదిగుబ్బ-పులివెందులకు రాకపోకలు బంద్

ముదిగుబ్బ, న్యూస్‌టుడే: ముదిగుబ్బ మండలంలోని మద్దిలేరు వాగు పారితే రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడుతోంది. ఒకటి కాదు, రెండు కాదు పదుల సంఖ్యలో గ్రామస్థులు వాగు దాటలేక ఎక్కడికక్కడ నిలిచిపోతున్నారు. అత్యవసరమైనా, ఆసుపత్రికెళ్లాలన్నా నరకయాతన పడాల్సి వస్తోంది. ముదిగుబ్బ నుంచి 10 కిలోమీటర్ల దూరంలో ఉన్న దొరిగల్లుకి దొరిగల్లు క్వార్టర్స్ మధ్య మద్దిలేరు వాగు ఉంది. ఈ వాగుపై నిర్మించిన కల్వర్టు పూర్తిగా పల్లపు ప్రాంతం. యోగివేమన జలాశయం గేట్లు ఎత్తి మద్దిలేరు వాగు ద్వారా నీరు విడుదల చేస్తే కల్వర్టుపై 4 నుంచి 5 అడుగుల ఎత్తులో వరద ప్రవహిస్తుంది. దీంతో రాకపోకలు పూర్తిగా నిలిచిపోతున్నాయి.

✦ దొరిగల్లు గ్రామస్థులు వాగు ప్రవహించినపుడు పది కిలోమీటర్ల దూరంలో ఉన్న ముదిగుబ్బకి రావాలంటే రాఘవంపురం క్రాస్ మీదుగా లేదా టీఎన్‌పాళ్యం మీదుగా 15 కి.మీ. చుట్టేసుకుని రావాలి.

పులివెందులకు వెళ్లే మార్గంలో దొరిగల్లు దగ్గర వాగు ఉద్ధృతికి నిలిచిన రాకపోకలు

ప్రతిపాదనలు సరే.. నిధులేవీ?

✦ మద్దిలేరు వాగుపై నిర్మించిన కల్వర్టు నీటి ఉద్ధృతికి దెబ్బతిని, పలుచోట్ల విరిగిపోవడంతో మరమ్మతులు చేశారు.

✦ దొరిగల్లు, క్వార్టర్స్ మధ్యలో రూ.6 కోట్లు అంచనాతో హైలెవెల్ వంతెన నిర్మాణానికి ఆర్అండ్‌బీ అధికారులు ఏటా ప్రతిపాదనలు పంపుతున్నారు. నిధులు మంజూరు కాకపోవడంతో వంతెన నిర్మాణానికి నోచుకోలేదు.

✦ జలాశయం సామర్థ్యం నిండి గేట్లు ఎత్తితే ఈ మార్గంలో చెక్‌పోస్టు పెట్టి రాకపోకలు నిలిపివేస్తున్నారు. దీంతో పులివెందుల నుంచి వెళ్లే లారీలు, ఇతర వాహనాలన్నీ కదిరి, తలుపుల మీదుగా బెంగళూరుకు ప్రయాణం చేయాల్సి వస్తోంది. ముదిగుబ్బ నుంచి వెళ్లే వాహనాలు మీదుగా 30 కిలోమీటర్లు చుట్టేసుకుని అదేమార్గంలో వెళ్లాల్సి వస్తుంది.

నిధులు రావాల్సి ఉంది

- వన్నూరుస్వామి, ఆర్అండ్‌బీ ఏఈ

దొరిగల్లు దగ్గర హైలెవెల్ వంతెన నిర్మాణానికి రూ.6 కోట్లతో ప్రతిపాదనలు పంపాం. నిధులు మంజూరైతే రాకపోకలకు ఇబ్బందులు లేకుండా వంతెన నిర్మిస్తాం.

చిలమత్తూరు సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయంపై ఏసీబీ దాడులు

హిందూపురం, చిలమత్తూరు, న్యూస్‌టుడే: చిలమత్తూరు సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయంపై అవినీతి నిరోధక శాఖ అధికారులు బుధవారం మధ్యాహ్నం ఆకస్మిక దాడులు నిర్వహించారు. రాష్ట్రవ్యాప్తంగా చేపట్టిన దాడుల్లో భాగంగా పరిశీలనకు వచ్చినట్లు అనిశా సీఐ జయమ్మ పేర్కొన్నారు. కార్యాలయంలో పెద్దఎత్తున అవినీతి అక్రమాలు చోటు చేసుకుంటున్నాయనే ఆరోపణలు రావడంతోనే అనిశా అధికారులు దాడులు చేసినట్లు తెలుస్తోంది. ఇక్కడ నిత్యం జరిగే అవినీతిపై ఇటీవల 'ఈనాడు'లో కథనం ప్రచురితమైంది. ఈక్రమంలో ప్రత్యేక దృష్టి సారించిన అనిశా అధికారులు ఆకస్మిక తనిఖీ చేపట్టినట్లు తెలుస్తోంది. ఏడుగురితో అవినీతి నిరోధక శాఖ అధికారుల బృందం నిర్వహించిన సోదాల్లో కార్యాలయంలోని దస్త్రాలు, సిబ్బంది చరవాణిలో ఫోన్‌పే, కాల్ రిజిస్టర్లు తనిఖీ చేసి వివరాలు సేకరించారు. సిబ్బంది వద్ద కొంత మొత్తం పట్టుబడినట్లు తెలిసింది. కార్యాలయంలో రిజిస్ట్రేషన్, స్టాంపులు, ఈసీ ఇతర పనులపై వచ్చిన వారిని విచారించి వివరాలు సేకరించారు. ఆ సమయంలో ఇన్‌ఛార్జి సబ్‌రిజిస్ట్రార్ ప్రసాద్‌బాబు, సిబ్బంది కార్యాలయంలోనే ఉన్నారు. తనిఖీ మధ్యాహ్నం ఒంటి గంట నుంచి రాత్రి పొద్దుపోయే వరకు కొనసాగింది. అనంతరం సీఐ విలేకరులతో మాట్లాడుతూ ఉన్నతాధికారుల ఆదేశాలతోనే కార్యాలయంలో తనిఖీలు చేశామన్నారు. ఎలాంటి ఫిర్యాదులు రాలేదన్నారు.

ecoren WALK-IN INTERVIEWS
Ecoren Energy is looking for experienced professionals for Wind and Solar Power Projects in Kurnool, Anantapur and Kadapa.
: Positions :
Civil Engineers, Electrical Engineers, Site Managers
: Experience :
2–12 years in Wind/Solar Project Execution
Interview Dates :
08th November 2025 — 09:00 AM to 06:00 PM
09th November 2025 — 09:00 AM to 01:00 PM
Venue : HOTEL ALEXANDER, Saptagiri Circle, Anantapur
Contact : 7331122450, Email: hr@ecorenenergy.com

మాన్యంలో ఎర్రమట్టి తవ్వకాలు


నెలగొండరాయుడి స్వామి ఆలయ భూమిలో తవ్వకాల ఆనవాళ్లు

పెద్దవడుగూరు, న్యూస్‌టుడే: పెద్దవడుగూరులో ప్రసిద్ధి చెందిన నెలగొండరాయుడి ఆలయానికి సంబంధించిన భూమిలో కొందరు అక్రమార్కులు చేరి ఎర్రమట్టిని తరలిస్తున్నారు. రాత్రి, పగలు అన్న తేడా లేకుండా దోచేస్తున్నారు. ప్రస్తుతం భూమి అంతా పెద్ద పెద్ద గుంతలతో దర్శనమిస్తోంది.

జేబులు నింపుకొంటున్న అక్రమార్కులు

సర్వేనంబరు 777-ఎల్‌లో 21.04 ఎకరాల విలువైన భూమిని దేవాదాయశాఖ అధికారులు ఏటా ఇతరులకు కౌలుకు ఇచ్చి అందులో వచ్చిన కౌలు మొత్తాన్ని ఆలయ అభివృద్ధికి కృషి చేసేవారు. ప్రస్తుతం ఆలయ భూమిపై కొందరు స్వార్థపరులు కన్నేసి ఎర్రమట్టిని అక్రమంగా తరలిస్తూ జేబులు నింపుకొంటున్నారు.

రూ.కోట్లు విలువ చేసే ఆలయ భూమిని తవ్వేసుకుంటూ పోతున్నా దేవాదాయశాఖ అధికారులు అటు వైపు కన్నెత్తిచూడటంలేదు కదా తమకేమీ అన్నట్లు వ్యవహరించడంతో అక్రమార్కుల పని సులువుగా సాగిపోతోంది. దీనిపై దేవాదాయశాఖ ఈవో నాగేంద్రుడు స్పందిస్తూ ఆలయ భూముల్లో ఎవరైనా మట్టిని తరలిస్తున్నారని ఫిర్యాదు చేస్తే చర్యలు తీసుకుంటామన్నారు.

(c) eenadu

ఖాద్రీశునికి ఉయ్యాల సేవ

ఉయ్యాల ఉత్సవంలో లక్ష్మీనరసింహస్వామి

కదిరి, న్యూస్‌టుడే: శ్రీఖాద్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో బుధవారం రాత్రి శ్రీదేవి, భూదేవి సమేత వసంత వల్లభులకు ఉయ్యాల సేవ నిర్వహించారు. కార్తిక పౌర్ణమిని పురస్కరించుకుని ఆలయంలో జ్వాలా తోరణ కార్యక్రమం జరిపారు. ఈ సందర్భంగా స్వామి, అమ్మవార్లకు ప్రత్యేక అలంకరణతో ఉయ్యాలలో కొలువుదీర్చారు. శ్రీవారికి విశేష పూజలు జరిపారు. ఉత్సవానికి పెద్దసంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. జ్వాలా తోరణాన్ని వీక్షించిన భక్తులు ఉయ్యాల సేవలో ఖాద్రీశుని దర్శించుకున్నారు.

సాగు మిశ్రమం.. నిత్య ఆదాయం

మహిళా రైతులకు రెడ్స్ సంస్థ ప్రోత్సాహం

కదిరి, న్యూస్‌టుడే: వ్యవసాయంలో లాభనష్టాలు సర్వసాధారణం. ఎక్కువ విస్తీర్ణంలో ఒకే పంట సాగు చేసి గిట్టుబాటులో తేడా వస్తే జరిగే నష్టం అంతాఇంతా కాదు. దీని నివారణకు రెడ్స్ సంస్థ మిశ్రమ పంటలను సాగు చేయిస్తోంది. అందుకు ఆకుకూరలు, కూరగాయల సాగుతో మహిళా రైతులను ప్రోత్సహిస్తోంది. లాభదాయక పంటలకు విత్తనాన్ని ఉచితంగా అందజేస్తోంది. సాగుకు సేంద్రియ పద్ధతిని జోడిస్తోంది. నీటి వనరుల పొదుపును పాటించేలా సదుపాయం కల్పిస్తోంది. తద్వారా తక్కువ విస్తీర్ణంలో పంటల సాగుతో నష్టాల్లేని, ఏసీ టైం మనీతో ప్రశాంత జీవనం సాగిస్తున్నట్లు మహిళా రైతు కుటుంబాలు సంతోషం వ్యక్తం చేస్తున్నాయి.

గోపెపల్లిలో సాగు చేసిన పంట

ఉచితంగా 24 రకాల విత్తనాలు

రెడ్స్ సంస్థ సహకారంతో సేంద్రియ, సుస్థిర సేద్యం వైపు మహిళా రైతులు అడుగులు వేస్తున్నారు. ఈ ఏడాది 70 ఎకరాల్లో సాగు లక్ష్యంగా కదిరి పరిసర గ్రామాలైన [illegible], దిగువపల్లి, దొన్నికోట, గూడమేకలపల్లి, మసకవంకపల్లెలో సాగు చేస్తున్నారు. వీరికి ఆకు, మొక్క, తీగ, కందజాతి (టమాట, వంగ, మిరప సాగుకు మొక్కలు, మెంతి, [illegible], [illegible], తోటకూర, బెండ, బీర, కాకర, క్యారెట్, ముల్లంగి) వంటి 24 రకాల విత్తనాలు పొందారు. ఒక్కో రైతుకు ఎకరాలోపు విస్తీర్ణానికి సుమారు రూ.3 వేలు విలువైన కూరగాయల మొక్కలు, విత్తనాలను సంస్థ ఉచితంగా సమకూర్చింది. దీంతో సుమారు 450 మంది మహిళా రైతులు ప్రకృతి సేద్యం చేస్తున్నారు.

నష్టాల్లేని నిలకడైన రాబడి

సేంద్రియ ఎరువులు, చీడపీడల నివారణకు కషాయాల వాడకంతో ఖర్చు తక్కువ. అంతేగాకుండా తక్కువ విస్తీర్ణంలో మిశ్రమ సాగుతో ఒక పంట దెబ్బతిన్నా, ధర తగ్గినా మరో పంటతో నిలకడగా ఆదాయం. అందులోనూ నిరంతరాయంగా రాబడి వస్తూనే ఉంటుంది. ఇలా ఏడాది పొడవునా సంపాదన ఆగకుండా కుటుంబానికి ఇబ్బంది లేకుండా జీవనం సాగుతుందని రైతులు చెబుతున్నారు.

సంతోషంగా ఉంది

- లక్ష్మీదేవి, గోపెపల్లి

రెండు నెలల కిందట 20 సెంట్లలో ఆకు కూరలు, కూరగాయలు సాగు చేశా. ప్రస్తుతం టమాట, గోరుచిక్కుడు, బెండ, మిరప కోతకు వచ్చింది. రూ.5 వేలు మొదటి ఆదాయం లభించింది. మిగిలిన పంటలతో మరో మూన్నెళ్లు దిగుబడులు వస్తాయి. నిరంతరం ఏదోక దిగుబడితో ఆదాయం వస్తుందన్న ధీమా. పెట్టుబడి లేకుండా సొంత కష్టంతో ఆదాయం సమకూరటం సంతోషంగా ఉంది.

కార్తిక గండదీప శోభ

గండదీపాలతో ఆలయ ప్రదక్షిణ చేస్తున్న మహిళలు

తాడిపత్రి, న్యూస్‌టుడే: తాడిపత్రిలో పలు శివాలయాల్లో బుధవారం కార్తిక మాస పూజలు వైభవంగా జరిగాయి. పెన్నా నది ఒడ్డున వెలసిన బుగ్గరామలింగేశ్వర ఆలయంలో ఉదయం స్వామికి విశేషార్చనలు, అభిషేకాలు చేసి ప్రత్యేకంగా అలంకరించి భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు. గండదీపం, ఆకాశదీపోత్సవం, జ్వాలాతోరణం వెలుగులతో ఆలయం ప్రకాశించింది. మహిళలు పెద్దఎత్తున ఆలయానికి తరలివచ్చి దీపాలు వెలిగించి మొక్కులు తీర్చుకున్నారు.

వేడుకగా వెంకటేశ్వరుడి కల్యాణం

కల్యాణోత్సవాన్ని నిర్వహిస్తున్న వేదపండితులు, సేవాలాల్ ట్రస్టు సభ్యులు

గుత్తి గ్రామీణం: గుత్తి మండలం చెర్లోపల్లి గ్రామ పంచాయతీ సేవాఘడ్‌లో రజతోత్సవాలు ఘనంగా జరిగాయి. బుధవారం ఉదయం నుంచి సేవాలాల్ మహరాజ్, మాతా జగదాంబదేవి ఆలయాల్లో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం వేదపండితులు, ఆలయ ప్రధాన అర్చకుడు మారుతీప్రసాద్ శ్రీదేవి, భూదేవి సమేత వెంకటేశ్వర స్వామి ఉత్సవమూర్తులను తితిదే కల్యాణ మండలంలోని వేదికపైకి చేర్చి.. వేదమంత్రాలు, మేళాతాళాల నడుమ కల్యాణోత్సవాన్ని వైభవంగా జరిపారు. ఉత్సవ విగ్రహాలను ప్రత్యేకంగా అలంకరించిన ఉయ్యాల, పల్లకీల్లో ఉంచి సేవలు చేశారు. అష్టలక్ష్మి అమ్మవారికి 108 కిలోల కుంకుమతో అర్చన గావించారు. సేవాలాల్ ట్రస్టు అధ్యక్షుడు కొర్రా జగన్నాథరావు, ఉపాధ్యక్షుడు కేశవనాయక్, సభ్యులు రవీంద్రనాయక్, అశ్వర్థనాయక్ తదితరులు కార్యక్రమాలను పర్యవేక్షించారు.

పాఠశాల క్రీడల కబడ్డీ బాలబాలికల జట్ల ఎంపిక

అనంతపురం క్రీడలు, న్యూస్‌టుడే: రాష్ట్రస్థాయి పాఠశాల క్రీడల కబడ్డీ పోటీల్లో పాల్గొనే జిల్లా అండర్-14, 17 విభాగాల బాలబాలికల జట్లను బుధవారం ఎంపిక చేశారు. అనంత క్రీడాగ్రామంలో డివిజన్ స్థాయి పోటీలు నిర్వహించి అందులో సత్తాచాటిన క్రీడాకారులను తుది జట్లకు ఎంపిక చేశారు. డివిజనల్ స్థాయి అండర్-14 బాలుర విభాగం పోటీల్లో ధర్మవరం డివిజన్ జట్టు, బాలికల విభాగంలో అనంతపురం డివిజన్ జట్లు విజేతలుగా నిలిచాయి. అండర్-17 బాలుర విభాగంలో గుంతకల్లు డివిజన్ జట్టు, బాలికల విభాగంలో అనంతపురం జట్లు మొదటి స్థానం సాధించాయి. ఈ పోటీలు పాఠశాల క్రీడల సమాఖ్య జిల్లా కార్యదర్శులు లక్ష్మీనారాయణ, శ్రీనివాసులు, పీడీలు కేశవమూర్తి, గోపాల్‌రెడ్డి, సుజాత తదితరుల పర్యవేక్షణలో నిర్వహించారు. ఈ పోటీల్లో ప్రతిభ చూపిన వారికి జిల్లా జట్లకు ఎంపిక చేశారు.

ఎంపికైన వారి వివరాలు

అండర్-14 కబడ్డీ బాలికల జట్టు: ఎస్.ఆయేషా, పి.భానుశ్రీ, బి.అక్షిత, బి.వైష్ణవి, బి.ఎన్.అనుశ్రీ, కె.షర్మిల, ఎస్.రితి, ఎస్.రుక్షాన, కేవీ సంజన, టి.కౌసల్య, జి.ఉదయశ్రీ, ఎల్.శాంతి.

బాలుర జట్టు: జి.అరవింద్, ఎం.మనోజ్, కె.గౌతం, అశోక్, బి.రామ్‌చరణ్, డి.సందీప్, హెచ్ ఎర్రిస్వామి, ప్రదీప్, కల్యాణ్‌రామ్, అభిలాష్.

అండర్-17 బాలుర జట్టు: ఎన్.చైతన్య, ఎన్.ప్రదీప్, తేజ, వినయ్, మహమ్మద్, ఉమర్, పెద్దబాబు, భరత్‌కుమార్, యశ్వంత్, అభి, గౌతమ్, హర్షవర్దన్, అరవింద్.

బాలికల జట్టు: ఎస్.ఆసియా తేజ, ఎ.అవనిక, నందుప్రియ, ఆర్.హిమబిందు, ఆర్.మానస, స్వాతి, రామతులసి, నందు, రక్షిత, శిరీష, చాందిని, కీర్తి.

ప్రేమ, సేవాగుణంతోనే సార్థకత

శ్రీసత్యసాయి సెంట్రల్ ట్రస్టు మేనేజింగ్ ట్రస్టీ ఆర్‌జే రత్నాకర్

ప్రసంగిస్తున్న రత్నాకర్

గోరంట్ల : ప్రతిమనిషి ప్రేమ, సేవా గుణం కలిగి ఉండాలని, అదే జీవితానికి సార్థకత చేకూరుస్తుందని శ్రీసత్యసాయి సెంట్రల్ ట్రస్టు మేనేజింగ్ ట్రస్టీ ఆర్‌జే రత్నాకర్ పేర్కొన్నారు. గోరంట్లలోని రెండో వార్డులో మండల సత్యసాయి భజనమండలి ఆధ్వర్యంలో రూ.1.20 కోట్లతో నిర్మించిన శ్రీసత్యసాయి సేవాసదనం (భజనమండలి) భవనాన్ని రత్నాకర్ చేతులమీదుగా బుధవారం ప్రారంభించారు. ఈసందర్భంగా ఉదయమే గోరంట్లకు వచ్చిన ఆయనకు సత్యసాయి భక్తులు, మండల ప్రజలు ఘనంగా స్వాగతం పలికారు. ప్రజలకు సేవలందించడమే లక్ష్యంగా శ్రీసత్యసాయి ట్రస్టు పనిచేస్తోందన్నారు. సేవాసంస్థల రాష్ట్ర అధ్యక్షుడు లక్ష్మణరావు, పుట్టపర్తి నుంచి పెద్దసంఖ్యలో బాబా భక్తులు, జిల్లాసేవా కోఆర్డినేటర్ విజయలక్ష్మి, మండలి సభ్యులు రత్నయ్య, సుబ్బరాయుడు, శివారెడ్డి పాల్గొన్నారు.

గ్రేడ్-4 పంచాయతీ కార్యదర్శి సస్పెన్షన్

తపోవనం (అనంత గ్రామీణం): విధుల పట్ల నిర్లక్ష్యం వహించిన కణేకల్లు మండలం హుళికెర పంచాయతీ కార్యదర్శి పి.తిమ్మప్పపై సస్పెన్షన్ వేటుపడింది. ఈ మేరకు కలెక్టర్ ఉత్తర్వులు జారీ చేశారు. ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన స్వర్ణ పంచాయతీ పోర్టల్‌లో ఇంటి పన్ను వివరాల నమోదుకు సంబంధించి 300 మంది కంటే ఎక్కువ మంది యజమానులకు ఒకే ఫోన్ నంబరు అనుసంధానం చేశారు. దీన్ని గుర్తించిన అధికారులు విధుల్లో నిర్లక్ష్యం వహించిన తిమ్మప్పను సస్పెండ్ చేశారు. గ్రామ కార్యదర్శులు విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని డీపీఓ నాగరాజునాయుడు హెచ్చరించారు.

కప్పేసిన నిర్లక్ష్యం.. నిరుపయోగంగా యంత్రం

మురుగు కాలువల్లో పూడిక తొలగించే యంత్రం ఇది. అధికారులు మూలన పడేయడంతో తీగజాతి, పిచ్చి మొక్కలు కప్పేశాయి. తలుపుల మేజర్ పంచాయతీకి ఈ యంత్రాన్ని రెండేళ్ల కిందట ప్రభుత్వం అందించింది. దాన్ని ఎలా వినియోగించాలో సిబ్బందికి శిక్షణ ఇవ్వలేదు. అధికారులు యంత్రాన్ని మండల పరిషత్తు కార్యాలయం వెనుకవైపు వదిలేయడంతో నిరుపయోగంగా మారి ఎందుకు పనికి రాకుండాపోతోంది. ఈ విషయమై పంచాయతీ కార్యదర్శి రమణప్పనాయుడును వివరణ కోరగా యంత్రం వినియోగంపై సిబ్బందికి సరైన అవగాహన లేదు. శిక్షణ ఇప్పించి వాడుకలోకి తెచ్చేలా చర్యలు తీసుకుంటామన్నారు. **- న్యూస్‌టుడే, తలుపుల**

నెయాన్ మరో శతకం.. నాలుగు రోజుల మ్యాచ్ డ్రా

రెండో ఇన్నింగ్స్‌లో కోలుకున్న పుదుచ్చేరి

మ్యాచ్ రెఫరీ నియతి లోకూర్‌కు జ్ఞాపికను అందజేస్తున్న ప్రకాశ్‌రెడ్డి

అనంతపురం క్రీడలు, న్యూస్‌టుడే: మూడోరోజు రెండో ఇన్నింగ్స్ ప్రారంభించిన పుదుచ్చేరి జట్టు 37 పరుగులకే 4 వికెట్లు కోల్పోయి కష్టాల్లో పడింది. ఈ జట్టుకు ఇక ఓటమి తప్పదని అందరూ భావించారు. అయితే ఆ జట్టు కెప్టెన్ నెయాన్ (107) అద్వితీయ బ్యాటింగ్ చేయడంతో ఆంధ్ర, పుదుచ్చేరి జట్ల మధ్య జరిగిన అండర్-23 అంతర్ రాష్ట్ర సీకే నాయుడు నాలుగు రోజుల మ్యాచ్ డ్రాగా ముగిసింది. బుధవారం రాయలసీమ క్రికెట్ మైదానంలో 37/4 ఓవర్ నైట్ స్కోరుతో రెండో ఇన్నింగ్స్ కొనసాగించిన పుదుచ్చేరి జట్టు 76.2 ఓవర్లలో 6 వికెట్లకు 214 పరుగులు చేయడంతో మ్యాచ్ డ్రాగా ముగిసింది. మరో బ్యాటరు ఆకాష్ (51) కూడా రాణించడంతో జట్టు గట్టెక్కింది. ఆంధ్ర బౌలర్లు కేఎస్ఎన్ రాజు (4 వికెట్లు), సుమిత్, ఆదిత్యరెడ్డిలు చెరో వికెట్ కూల్చారు. పుదుచ్చేరి బ్యాటర్లను ఆలౌట్ చేయలేక ఆంధ్ర బౌలర్లు చేతులెత్తేశారు. జిల్లా క్రికెట్ సంఘం అధ్యక్షుడు ప్రకాశ్‌రెడ్డి, ఏసీఏ జీఎం డి.శివకుమార్, ఆపరేషన్ మేనేజరు ఆదిత్య వర్మ, ఏసీఎల్ఓ శ్రీనిరంజన్, కార్యదర్శి వి.భీమలింగారెడ్డి, సంయుక్త కార్యదర్శి జె.మురళీకృష్ణ, ఏసీఏ అడ్మిన్ సాగర్‌చౌదరి, మ్యాచ్ రెఫరీ నియతి లోకూర్ పలువురికి జ్ఞాపికలు అందజేశారు. నాలుగు రోజులుగా జరిగిన ఈ పోటీ డ్రాగా ముగిసింది.

రెచ్చిపోయిన గొలుసు దొంగలు

5 తులాల బంగారు గొలుసు అపహరణ

మహిళ మెడలో గొలుసు కాజేస్తున్న దొంగలు

అనంత నేరవార్తలు, న్యూస్‌టుడే: అనంతపురం నగరంలో బుధవారం ఉదయం గొలుసు దొంగలు రెచ్చిపోయారు. ఒంటరిగా వెళ్తున్న మహిళ మెడలో బంగారు గొలుసును అపహరించారు. బాధితురాలు ఫిర్యాదు చేయడంతో పోలీసులు కేసు నమోదు చేశారు. నగరంలోని కోవూరునగర్‌లో నివాసముంటున్న స్థిరాస్తి వ్యాపారి రఘునాథరెడ్డి, భార్య మాధవీలతలు ఉదయం కార్తిక మాస పూజలు చేయడానికి సమీపంలోని దేవాలయాలకు వెళ్లేవారు. బుధవారం మొదటి రోడ్డులోని శివాలయానికి బయలుదేరడానికి సిద్ధమయ్యారు. ఈ క్రమంలో భర్త ఇంటి ఆవరణలో ఉన్న ద్విచక్ర వాహనాన్ని తీసుకురావడానికి వెళ్లాడు. భార్య నడుచుకుంటూ వెళ్తుండగా, గుర్తుతెలియని ఇద్దరు ముసుగు ధరించి వెనుక నుంచి ద్విచక్ర వాహనంపై వచ్చి ఆమె మెడలో ఉన్న మాంగళ్యం గొలుసును లాక్కుని లక్ష్మీనగర్ వైపు ఉడాయించారు. బాధితురాలు గట్టిగా కేకలు వేయడంతో భర్త, స్థానికులు దొంగలను వెంబడించినా ఫలితం లేదు. గొలుసుతో పాటు తాళిబొట్టు, లక్ష్మీడాలర్ కలిపి ఐదు తులాల బంగారం ఉంటుందని బాధితురాలు తెలిపింది. నాలుగో పట్టణ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. పోలీసులు ఘటనాస్థలానికి చేరుకుని సీసీ పుటేజీలను పరిశీలించి దర్యాప్తు చేపట్టారు.

రైతు బ్యాంకు ఖాతా నుంచి నగదు మాయం

కళ్యాణదుర్గం గ్రామీణం, న్యూస్‌టుడే: ఓ రైతు శ్రమించి టమాటా పంటను సాగు చేసి విక్రయించిన మొత్తం బ్యాంకు ఖాతాలో జమ చేసుకున్నారు. రూ.2.92 లక్షలు ఖాతా నుంచి మాయమవడంతో సదరు రైతు కంగుతిన్నాడు. బాలవెంకటాపురానికి చెందిన నాగార్జున బ్యాంకు ఖాతా నుంచి మంగళవారం ఉన్న ఫళంగా సొమ్ము ఉపసంహరణ అయినట్లు చరవాణికి సంకేతం రావడంతో ఆశ్చర్యపోయానని చెప్పారు. బ్యాంకుకు వెళ్లి ఆరా తీయగా ఇంఫాల్ ప్రాంతంలోని ఎస్‌బీఐ బ్యాంకు ఖాతాకు మళ్లినట్లు తెలిపారన్నారు. సైబర్ నేరగాళ్ల మోసానికి గురైనట్లు గ్రహించి, వెంటనే అనంతపురంలోని సైబర్, కళ్యాణదుర్గం గ్రామీణ పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేశానన్నారు. చేతిలో చిల్లిగవ్వలేదని, సాగు ఎలా చేయాలని అర్థం కాని పరిస్థితిలో ఉన్నానని ఆవేదన వ్యక్తం చేశాడు. సంబంధిత అధికారులు చర్యలు తీసుకొని న్యాయం జరిగేలా చూడాలని ఆయన కోరారు.

EENADU Classifieds

EDUCATION

DMLT 2 సం॥ల కోర్సుకు అడ్మిషన్లు జరుగుచున్నవి. కొన్ని సీట్లు మాత్రమే కలవు. Q: ఇంటర్ (ఏ గ్రూపైన) SEEDS కాలేజ్, కమలానగర్, ATP. 9440255034

REAL ESTATE

హిందూపురంలో అద్భుతంగా డెవలప్ చేసిన KVR రియాల్టీ ప్రాజెక్ట్స్‌లో ప్లాట్లు & 37 లక్షలకే డబుల్‌బెడ్ రూమ్ హౌసెస్ కలవు. సంప్ర: 6281824204.

JOBS

ప్రముఖ ప్రైవేట్ సంస్థ యందు పనిచేయుటకు ఆఫీస్ స్టాఫ్ అర్జెంటుగా కావలెను. వివరాలకు సంప్రదించండి. Contact: 8500604597.

గుంతలోకి దూసుకెళ్లిన ఆర్టీసీ బస్సు

విద్యార్థులకు తప్పిన ప్రమాదం

బస్సు వద్ద గుమిగూడిన గ్రామస్థులు, విద్యార్థులు

పుట్లూరు, న్యూస్‌టుడే: మండల కేంద్రం పుట్లూరు నుంచి చాలవేములకు బుధవారం సాయంత్రం బయలుదేరిన ఆర్టీసీ బస్సు పుట్లూరు-చింతకుంట మార్గమధ్యలో అదుపుతప్పి రోడ్డు పక్కనున్న గుంతలోకి దూసుకెళ్లిన ఘటనలో త్రుటిలో పెను ప్రమాదం తప్పింది. గుంతలోకి వాహనం ఒరిగిపోయి నిలిచిపోయింది. ఆ సమయంలో అందులో ఉన్న 60 మంది విద్యార్థులు భయాందోళనతో కేకలు వేశారు. అనంతరం ఒక్కొక్కరు బస్సు నుంచి దిగడంతో అందరూ ఊపిరిపీల్చుకున్నారు. పిల్లలెవరికీ గాయాలు కాలేదు. హఠాత్తుగా స్టీరింగ్‌రాడ్ పనిచేయక పోవడంతో బస్సు అదుపుతప్పినట్లు వాహనచోదకుడు చెబుతున్నాడు. కొంతమంది విద్యార్థులు డ్రైవరు చరవాణిలో మాట్లాడుతూ నడపడం వల్లే బస్సు అదుపుతప్పినట్లు వెల్లడించారు. సమాచారం అందుకున్న విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామస్థులు అక్కడికి చేరుకున్నారు. తమ పిల్లలను కౌగిలించుకొని సొంత వాహనాల్లో ఇంటికి చేర్చారు. సీఐ సత్యబాబు ఘటనా స్థలికి చేరుకొని డ్రైవరు విజయకుమార్‌ను అదుపులోకి తీసుకుని విచారణ చేస్తున్నారు.

హత్య కేసులో నిందితుడి అరెస్టు

ధర్మవరం, న్యూస్‌టుడే: పట్టణంలోని ఇందిరమ్మకాలనీలో సరస్వతి అనే మహిళ గత జులైలో హత్యకు గురయ్యారు. ఈ కేసులో ప్రకాశం జిల్లా చీరాలకు చెందిన కావడి రవి అనే నిందితుడిని బుధవారం ధర్మవరం టూటౌన్ పోలీసులు అరెస్టు చేశారు. అతడిని కోర్టులో హాజరుపరచగా రిమాండుకు ఆదేశించినట్లు సీఐ రెడ్డప్ప తెలిపారు. హత్య కేసులో ఇది వరకే ఆరుగురు నిందితులను అరెస్టు చేశామని సీఐ పేర్కొన్నారు.

పోలీసుల జాగాకే దిక్కులేదు

రూ. 10కోట్ల విలువైన వసతిగృహం స్థలంపై వివాదం

గుత్తి, న్యూస్‌టుడే: మా స్థలాలను ఇతరులు ఆక్రమించారు, తిరిగి అప్పగించి న్యాయం చేయాలంటూ బాధితులు పోలీసులను వేడుకోవడం పరిపాటి. గుత్తి పట్టణంలో పరిస్థితి భిన్నంగా ఉంది. తమ శాఖకు చెందిన విలువైన స్థలం కబ్జాకు గురైందని, సర్వే చేయించి హద్దులు చూపి, ఇప్పించాలంటూ పోలీసులు రెవెన్యూ అధికారులకు వినతి చేశారు. ఆక్రమణలను గుర్తించిన పోలీసులు రెవెన్యూ శాఖను సంప్రదించగా, అధికారులు ఎటూ తేల్చడం లేదు. కారణం ఆ స్థలాలను ఇచ్చింది, తిరిగి ఆక్రమణదారులకు ఇంటి పట్టాలుగా మంజూరు చేసిందీ రెవెన్యూ శాఖ కావడమే.

పోలీసుల స్థలంలో వెలసిన నివాసాలు

గుత్తి ఆర్ఎస్‌లోనూ..: గుత్తి ఆర్ఎస్‌లోనూ ప్రభుత్వం రైల్వే పోలీసుల క్వార్టర్ల కోసం 50 ఏళ్ల కిందట బండిమోటు వీధిలో సుమారు 50 సెంట్లు స్థలం కేటాయించింది. అక్కడ పోలీసులకు క్వార్టర్లు నిర్మించడంతో పాటు తాగునీటి కోసం ఓ బావిని తవ్వించింది. కొన్నాళ్లకు ఆ స్థలంలో నిర్మించిన క్వార్టర్లు శిథిలమై కూలిపోయాయి. ఇదే అదనుగా కొందరు స్వార్థపరులు ఆ స్థలంపై కన్నేశారు. రూ.2కోట్ల విలువచేసే స్థలాన్ని ఆక్రమించి ఇళ్లు నిర్మించుకున్నారు. ఇక్కడ స్థలం ఉన్న విషయం జీఆర్పీ పోలీసులకు తెలియదు. వాటికి పట్టాలు కూడా లేవు. ఇలా విలువైన స్థలాలు ఆక్రమణలకు గురవుతుండటం గమనార్హం.

40 ఏళ్ల క్రితం..

గుత్తిలోని సర్వే నంబర్ 496లో 40 ఏళ్ల క్రితం అప్పటి రెవెన్యూ అధికారులు పోలీసు క్వార్టర్స్ కోసం నాలుగు ఎకరాల స్థలాన్ని కేటాయించారు. అందులో 2 ఎకరాల్లో పోలీసు హౌసింగ్ కార్పొరేషన్ క్వార్టర్లు నిర్మించింది. మిగిలిన 2 ఎకరాల స్థలాన్ని ఆక్రమించుకున్న వారికి రెవెన్యూ శాఖ ఇంటి పట్టాలిచ్చేసింది. ఈ తతంగం తెలియని పోలీసులు ఇటీవల తమ స్థలాన్ని సర్వే చేయించగా, రెండెకరాలు ఆక్రమణకు గురైనట్లు గుర్తించారు. ఇప్పుడు పోలీసులు తమ స్థలంలో పెట్రోలు బంకు ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. దీన్ని ఆ స్థలంలో ఇళ్ల నిర్మించుకున్న ప్రజలు వ్యతిరేకిస్తున్నారు. తమకు రెవెన్యూ అధికారులు పట్టాలిచ్చారని, అందుకే ఇళ్లను నిర్మించుకున్నామని, పన్నులూ కడుతున్నామని, ఆక్రమణ అని ఎలా అంటారని ప్రశ్నించారు. తమకు న్యాయం చేయాలంటూ ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాంను కలిసి విన్నవించారు. ఈ నేపథ్యంలో పోలీసులు ప్రజల నుంచి పట్టాల ప్రతులు తీసుకొని అవి అసలువా? లేక నకిలివా? తేల్చాలని రెవెన్యూ అధికారులకు నివేదించారు. ప్రస్తుతం పోలీసులు, ప్రజల మధ్య స్థల వివాదం రాజుకుంటోంది. ఇక్కడ సెంటు రూ.5లక్షలు ధర పలుకుతుండగా, రెండెకరాల స్థలం విలువ రూ.10కోట్లు ఉంది.

రెవెన్యూ అధికారులే తేల్చాలి

గుత్తి పట్టణంలో మా శాఖ స్థలం ఆక్రమణ అంశాన్ని రెవెన్యూ అధికారులే తేల్చాలి. ఇప్పటికే మేము విషయాన్ని వివరిస్తూ రెవెన్యూ అధికారులకు లేఖ రాశాం. మాకు కేటాయించిన స్థలంలో ఇతరులకు పట్టాలు మంజూరు చేయడం వల్లే సమస్య తలెత్తింది. అక్కడ ఇళ్లు నిర్మించుకున్న ప్రజల నుంచి ఇళ్ల పట్టాల ప్రతులను సేకరించి రెవెన్యూ అధికారులకు ఇచ్చాం.

- రామారావు, సీఐ, గుత్తి

నిల్వల లెక్కింపునకు సహకరించని ఫర్టిలైజర్ డీలరు

రాంనగర్, ఆజాద్‌నగర్, న్యూస్‌టుడే : ఆటోల్లో అక్రమంగా ఎరువులు తరలించడం, బిల్లు పుస్తకం రాయకపోవడం, స్టాక్ రిజిస్టర్‌లో నిల్వలు నమోదు చేయకపోవడం, అనుమతిలేకుండా ఎరువులు, పురుగు మందులు అమ్మిన వ్యవహారాలపై ఆరోపణలు ఎదుర్కొంటున్న అనంతపురం నగరం కళ్యాణదుర్గం రోడ్డులోని ఎన్ఆర్ ఫర్టిలైజర్ దుకాణదారుడు, వైకాపా నాయకుడు నాగభూషణ్‌రెడ్డికి చెందిన దుకాణాల్లో నిల్వలను సీజ్ చేశారు. వాటి విలువ రూ.24,04,309గా తేల్చారు. ఆరు రోజుల క్రితమే డీలరుకు నోటీసులు పంపినా సమాధానం ఇవ్వకపోవడంతో అనంతపురం డివిజన్ ఏడీఏ అల్తాఫ్ అలీఖాన్ డీలరు లైసెన్సును రద్దు చేశారు. నిల్వల స్వాధీనానికి బుధవారం అనంతపురం గ్రామీణం ఏవో వెంకట్‌కుమార్, సచివాలయం-5 వీఆర్వో రాజేశ్వరిని ఏడీఏ వెంట బెట్టుకుని ఎన్ఆర్ ఫర్టిలైజర్ దుకాణానికి వెళ్లారు. దుకాణం మూసివేయడంతో అతడికి ఫోన్ చేసినా స్పందించలేదు. 2-3 గంటలపాటు వేచిచూసినా రాకపోవడంతో ఏడీఏ సంతకంతో కూడిన లైసెన్సు రద్దు నోటీసును, లేఖను దుకాణం షెట్టర్‌కు అతికించి ఫొటో తీసుకుని వెళ్లిపోయారు. డీలరుపై ఇదివరకే 6ఏ కేసు నమోదు అయింది.

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్పు, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

EENADU CLASSIFIEDS

5 లైన్ల ప్రకటన రూ. 395/- మాత్రమే

తక్కువ ఖర్చుతో... ప్రతిరోజు క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వండి.... అధిక స్పందనలు పొందండి. వాహనాల అమ్మకం... ఉద్యోగాల భర్తీ... ఇళ్లు, ఫ్లాట్లు, స్థలాల అమ్మకాలు, కొనుగోళ్లు... ఇళ్లు, షాపులు, ఫ్లాట్లు అద్దెకు మరియు అన్నిరకాల బిజినెస్ వ్యవహారాలు...

వివరాలకు : 8008709784

ప్రకటనలపై జి.ఎస్.టి. 5% వర్తించబడును

స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

రీజినల్ బిజినెస్ ఆఫీస్ -3, సాయినగర్, అనంతపురము

భవనము కావలెను

అనంతపురం జిల్లా, కూడేరు బ్రాంచ్‌కు కొత్త భవనము కావలెను. అందుకు టెండర్లు ఆహ్వానిస్తున్నాం. భవనము సుమారు 2,500 చ॥అ॥ల కార్పెట్ ఏరియాతో చూడ చక్కని ఫ్రంటేజ్, వాహనాలకు తగిన పార్కింగ్ సదుపాయంతో అన్ని సౌకర్యాలు కలిగిన గ్రౌండ్ ఫ్లోర్ ఉండవలెను.

ఆసక్తి గలవారు వివరములు మరియు దరఖాస్తు కొరకు మా స్టేట్ బ్యాంక్ రీజనల్ బిజినెస్ ఆఫీసు-3, సాయినగర్, అనంతపురం నందు సంప్రదించగలరు. సెల్ నెం: 9652144516 మరియు ఇతరత్రా వివరముల కొరకు వెబ్‌సైట్: https://bank.sbi/eprocurements నుండి టెక్నికల్ & ప్రైస్ బిడ్స్ యొక్క దరఖాస్తులు డౌన్‌లోడు చేసుకోగలరు మరియు టెక్నికల్ బిడ్ & ప్రైస్‌బిడ్‌ను వేర్వేరు సీల్డ్ కవర్లలో ఉంచి కవర్లపైన టెండర్స్ యొక్క పేరు మరియు చిరునామాను వ్రాసి తేది 25-11-2025 సా॥ 3 గం॥లలోపు రీజనల్ బిజినెస్ ఆఫీసు-3, సాయినగర్, అనంతపురం ఆఫీసుకు పంపవలెను. 26-11-2025 సాయంత్రం 4 గం॥లకు టెండర్లు తెరవబడతాయి. ఏదైనా /అన్ని ఆఫర్(ల)ను ఎటువంటి కారణాలను చూపకుండా తిరస్కరించేందుకు బ్యాంకుకు పూర్తి హక్కు కలదు.

రీజినల్ మేనేజర్,

రీజినల్ బిజినెస్ ఆఫీస్ -3, సాయినగర్, అనంతపురము

భర్త మద్యానికి బానిసయ్యాడని మనస్తాపంతో భార్య ఆత్మహత్య

గాయత్రి

బత్తలపల్లి, న్యూస్‌టుడే: భర్త మద్యానికి బానిసై కుటుంబాన్ని పట్టించుకోవడం లేదని మనస్తాపంతో భార్య ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకుంది. ఈ ఘటన బత్తలపల్లి మండలంలోని ఈదులముష్టూరులో చోటు చేసుకుంది. పోలీసుల వివరాల మేరకు.. కడప జిల్లా సింహాద్రిపురం మండలం నిడివేలగల గ్రామానికి చెందిన నిర్మల, సోమయ్యల కుమార్తె గాయత్రిని బత్తలపల్లి మండలం ఈదులముష్టూరుకు చెందిన నరసింహులు కుమారుడు హరిప్రసాద్‌కు ఇచ్చి వివాహం చేశారు. వీరికి ఇద్దరు కుమారులు ఉన్నారు. హరిప్రసాద్ రోజూ మద్యం తాగి రావడం, కుటుంబాన్ని పట్టించుకోకపోవడంతో విరక్తి చెందిన ఆమె బుధవారం ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకుంది. ఆమె తల్లి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ సోమశేఖర్ తెలిపారు.

కటకటాల్లోకి చోరీ కేసు నిందితులు

బత్తలపల్లి, న్యూస్‌టుడే: చోరీ కేసులో నిందితులను బుధవారం బత్తలపల్లి పోలీసులు అరెస్టు చేసి, వారి నుంచి రూ.70 వేలు స్వాధీనం చేసుకున్నట్లు డీఎస్పీ హేమంత్‌కుమార్ తెలిపారు. బుధవారం స్థానిక పోలీస్ స్టేషన్‌లో డీఎస్పీ కేసు వివరాలు వెల్లడించారు. చిత్తూరు జిల్లా మంగసముద్రం రూరల్, హౌసింగ్ బోర్డు కాలనీలో నివాసం ఉన్న మేకల లోకేష్, లెనిన్‌నగర్‌కు చెందిన తోట రాకేష్, తోట ఇమ్మానుయేల్, దుర్గాప్రసాద్ ఫ్లవర్ డెకరేషన్ పనులు చేసుకుంటూ జీవనం సాగించేవారు. వీరు జూదం, ఆన్‌లైన్ గేమ్స్, మద్యానికి బానిసలై జల్సాలకు అలవాటుపడ్డారు. డబ్బుల కోసం దొంగతనాలు, అమాయకుల చేతుల్లోని సెల్‌ఫోన్లను లాక్కొని ఖాతాల్లో డబ్బులు కాజేసేవారు. ఈ ఏడాది మార్చిలో బత్తలపల్లిలోని విజయచౌదరికాలనీలో అయ్యప్ప అనే వ్యక్తి నిలబడి ఉండగా మాటలతో గారడి చేసి సెల్‌ఫోన్ ఎత్తుకెళ్లారు. అతనికి చెందిన ఖాతాల్లోని రూ.1.85 లక్షలు కాజేశారు. బాధితుడి ఫిర్యాదు మేరకు బత్తలపల్లి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

- ఈ కేసులో గత నెల 1న ముఠాలోని దుర్గప్రసాద్‌ను అరెస్ట్ చేశారు. అతని నుంచి రూ.20 వేలు స్వాధీనం చేసుకొని రిమాండ్‌కు తరలించారు. బుధవారం కదిరిరోడ్డులోని ఆర్యన్ దాబా వద్ద ఉన్న మిగిలిన ముగ్గురిని అరెస్ట్ చేసి వారి నుంచి ద్విచక్రవాహనం, రూ.70 వేలు నగదు స్వాధీనం చేసుకున్నట్లు డీఎస్పీ తెలిపారు. ఎస్ఐ సోమశేఖర్, కానిస్టేబుళ్లు అనిల్‌కుమార్, సుదర్శన్‌నాయుడును ఎస్పీ సతీష్‌కుమార్, డీఎస్పీతోపాటు ధర్మవరం గ్రామీణ సీఐ ప్రభాకర్ అభినందించి నగదు రివార్డు అందజేశారు.

వైకాపా, తెదేపా వర్గాల ఘర్షణ

నలుగురికి గాయాలు

యాడికి, న్యూస్‌టుడే: యాడికి మండలం పి.వెంగన్నపల్లిలో బుధవారం తెదేపా, వైకాపా వర్గాల నడుమ జరిగిన ఘర్షణలో నలుగురు గాయపడ్డారు. స్థానికులు తెలిపిన వివరాల మేరకు.. వైకాపా నాయకులు, కార్యకర్తలు కలిసి గ్రామంలో ఓ తెదేపా నాయకుడి ఇంటి సమీపంలో కోటి సంతకాల సేకరణ కార్యక్రమాన్ని చేపట్టారు. ఇటీవల ఇక్కడ ఇరువర్గాల మధ్య జరిగిన ఘర్షణలో పాలుపంచుకున్న వైకాపా కార్యకర్తలు అక్కడికి చేరుకొని తెదేపా నాయకులు, కార్యకర్తలను రెచ్చగొట్టేలా మాట్లాడటం మొదలుపెట్టారు. దీనిపై తెదేపా నాయకులు నాగమునిరెడ్డి, వెంకటరెడ్డి అభ్యంతరం చెబుతూ వారితో వాగ్వాదానికి దిగారు. కొద్దిసేపటికి వాదన ముదిరి ఘర్షణకు దారితీసింది. ఇరువర్గాలు ఇళ్లపైకి రాళ్లు రువ్వుకున్నారు. అక్కడే ఉన్న పికెట్ పోలీసులు అడ్డుకునే ప్రయత్నం చేసినా వినకుండా కర్రలు తీసుకొని దాడులకు తెగబడ్డారు. తెదేపా నాయకులు నాగమునిరెడ్డి, వెంకటరెడ్డికి స్వల్ప, వైకాపా నాయకుడు లక్ష్మీనాథ్‌రెడ్డి, తల్లి వెంకటలక్ష్మీకి గట్టిగా దెబ్బలు తగలడంతో చికిత్స నిమిత్తం అనంతపురం ఆసుపత్రికి తరలించారు. సమాచారం అందుకున్న ఏఎస్పీ రోహిత్‌కుమార్ చౌదరి ఘటనా స్థలాన్ని చేరుకొని పరిస్థితిని సమీక్షించారు.

(c) eenadu

తూతూమంత్రంగా సర్వసభ్య సమావేశం

శెట్టూరు, న్యూస్‌టుడే: శెట్టూరు మండల పరిషత్ కార్యాలయంలో మండల సర్వసభ్య సమావేశం బుధవారం ఎంపీపీ లక్ష్మీదేవి అధ్యక్షతన గంటలోపే ముగిసింది. వచ్చామా ..వెళ్లామా అన్నట్లుగా మధ్యాహ్నం 1.30గంటలకు ప్రారంభించి 2.15 గంటలకు ముగించారు. సమావేశంలో కొందరు అధికారులు నివేదికలు చదివి వినిపించారు. చాలా మంది అధికారులు సమావేశానికి గైర్హాజరయ్యారు. విద్యుత్తు, ఉద్యానశాఖ, వెలుగు, ఆర్టీసీ, రోడ్లు భవనాలు, నీటిపారుదల తదితర శాఖల అధికారులు హాజరవలేదు. సర్పంచులు సైతం 16 మందిలో కేవలం నలుగురే వచ్చారు. ఇంత త్వరగా సమావేశం ముందెన్నడూ జరగలేదని సభ్యులు వాపోయారు. కార్యక్రమంలో ఎంపీడీవో జిలాన్‌బాషా, జడ్పీటీసీ సభ్యుడు మంజునాథ్, ఉప ఎంపీపీ కిష్టప్ప తదితరులు పాల్గొన్నారు.

రాయదుర్గం
•రాయదుర్గం •కళ్యాణదుర్గం •ఉరవకొండ

మల్లేశ్వరుడి సేవలో జిల్లా జడ్జి

రాయదుర్గం గ్రామీణం, డి. హీరేహాళ్, కంబదూరు, న్యూస్‌టుడే: స్థానిక మల్లేశ్వరస్వామి ఆలయంలో కార్తిక పౌర్ణమి పురస్కరించుకుని బుధవారం జిల్లా జడ్జి సాదుబాబు ఆలయాన్ని దర్శించారు. ప్రత్యేక పూజల అనంతరం కుటుంబంతో కలిసి కోనేరులో దీపాలు వదిలారు. అనంతరం ఆయనకు ఏవో దేవదాసు, ధర్మకర్త హనుమంతరాయుడు, సర్పంచి శ్రీరాములు శాలువాతో సత్కరించారు. ఆయన వెంట ట్రైనీ ఎస్సై సుమన్, ఏఎస్సై ఓబులపతి, పురోహితులు పాల్గొన్నారు. ● డి. హీరేహాళ్ మండలంలో ప్రసిద్ధిగాంచిన మురడీ ఆంజనేయస్వామిని, చదం సమీపంలోని లింగాలబండపై వెలిసిన పురాతన పశుపతినాథుని ఆలయాన్ని దర్శించుకున్నారు.

స్వామిని దర్శించుకుంటున్న జిల్లా జడ్జి సాదుబాబు దంపతులు

కనకదాస జయంత్యుత్సవాన్ని విజయవంతం చేద్దాం

కుందుర్పి, న్యూస్‌టుడే: కళ్యాణదుర్గం పట్టణంలో ఈనెల 8వ తేదీన కురబ కులస్థుల ఆరాధ్యదైవం కనకదాస 150వ జయంతి, కాంస్య విగ్రహావిష్కరణ కార్యక్రమాన్ని విజయవంతం చేద్దామని.. తెదేపా మండల పరిశీలకుడు, కళ్యాణదుర్గం ఎమ్మెల్యే మేనల్లుడు దేవినేని ధర్మతేజ పేర్కొన్నారు. బుధవారం మండల కేంద్రంలోని ఫాదర్‌ఫెర్రర్ సమావేశ భవనంలో తెదేపా మండల అధ్యక్షుడు ధనుంజయ అధ్యక్షతన కార్యవర్గ సమావేశంలో పాల్గొన్నారు. రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారాలోకేష్ చేతుల మీదుగా కనకదాస కాంస్య విగ్రహం ఆవిష్కరించేందుకు ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో కురబ కార్పొరేషన్ డైరెక్టర్ నీలాస్వామి, పట్టణ అధ్యక్షుడు రంగనాథ, నాయకులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న తెదేపా మండల పరిశీలకుడు ధర్మతేజ, తదితరులు

జాతీయ రహదారి రక్తసిక్తం

24 గంటల వ్యవధిలో ఇద్దరి మృతి

రోడ్డు పక్కన బోల్తా పడిన బొలెరో

కళ్యాణదుర్గం గ్రామీణం, న్యూస్‌టుడే: కర్ణాటకలోని మొలకాల్మూరు నుంచి రాయదుర్గం, కళ్యాణదుర్గం, ఆత్మకూరు, అనంతపురం వెళ్లే 544డీడీ జాతీయ రహదారిలో తరచూ రోడ్డు ప్రమాదాలు చోటుచేసుకొంటున్నాయి. దీంతో రహదారి రక్తసిక్తంగా మారుతోంది. ఇటీవల కళ్యాణదుర్గం మండలం గోళ్ల గ్రామ సమీపంలో 24 గంటల వ్యవధిలో జరిగిన రెండు ప్రమాదాల్లో ఇద్దరు మృతి చెందగా, ఏడు మంది తీవ్రంగా గాయపడ్డారు. మూడు నెలల్లో 40కి పైగా రోడ్డు ప్రమాదాలు జరిగాయి.. 15 మంది మృతి చెందగా, 40 మంది వరకు తీవ్రంగా గాయపడ్డారు.

అతి వేగం.. నిర్లక్ష్యమే!

వాహనాలు వేగంగా, నిర్లక్ష్యంగా నడుపుతుండటంతోనే ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి. డ్రైవర్లు కాకుండా క్లీనర్లు, అనుభవం లేని వారు నడుపుతుండటం మరో ప్రధాన కారణం. ఒకరి నిర్లక్ష్యం వల్ల ఎంతో మంది మృతి చెందుతుండటంతో ఆయా కుటుంబాలు పెద్ద దిక్కును కోల్పోవడం, చిన్నారులు, యువకుల మృతితో విషాదాలు నెలకొంటున్నాయి.

ప్రత్యేక చర్యలు తీసుకొంటాం..

ఈ జాతీయ రహదారి పరిధిలో జంక్షన్లు, మలుపు, చిన్నదారుల వద్ద ఎక్కువగా ప్రమాదాలు జరిగినట్లు పోలీసుల ద్వారా మా దృష్టికి వచ్చింది. రోడ్డు పక్కన ఏర్పాటు చేసిన హెచ్చరిక బారికేడ్లు, సూచిక రాళ్లు ప్రమాదాల వల్ల ధ్వంసమయ్యాయి. వీటిపై ఉన్నతాధికారులకు నివేదికలు పంపాం. అనుమతులు రాగానే హెచ్చరిక బోర్డులు, ఏర్పాటు చేయిస్తాం.
- **కుళ్లాయిరెడ్డి, జేఈ, జాతీయ రహదారుల విభాగం, అనంతపురం**

మచ్చుకు ప్రమాదాలు కొన్ని..

● నవంబరు 1న పుచ్చకాయల లోడుతో వెళ్తున్న బొలెరో బోల్తాపడి రామన్న మృతి చెందగా, ఆరుగురు తీవ్ర గాయాల పాలయ్యారు.
● అక్టోబరు 31న ద్విచక్రవాహనాన్ని కారు ఢీకొన్న ప్రమాదంలో ఆరేళ్ల బాలుడు ప్రజ్వల్ మృతి చెందగా, తండ్రి ఎర్రిస్వామి పరిస్థితి విషమంగా ఉంది.
● హులికల్లు వద్ద కారు, ద్విచక్రవాహనం ఢీకొని వ్యక్తి మృతి చెందాడు.
● గోళ్ల వద్ద ఆటో, కోళ్ల బొలెరో ఢీకొనడంతో ఒకరు మృత్యువాత పడ్డారు.

మేమున్నాం.. మీకు తోడుగా

రాయదుర్గం పట్టణం: 9666888046
కళ్యాణదుర్గం గ్రామీణం: 9985668661
ఉరవకొండ: 8008573071

సమస్య: మండల కేంద్రంలో వారపుసంతకు వెళ్లే దారి బురదగా మారింది. శుభ్రం చేయించండి. **- బంగారు బాబు, గ్రామస్థుడు**
సమాధానం: వెంటనే దారిని శుభ్రం చేయించి, ఇక ముందు బురదలేకుండా చర్యలు చేపడతాం. **- యల్లప్ప, పంచాయతీ కార్యదర్శి, కుందుర్పి**
సమస్య: శీగలపల్లి నుంచి కొల్లార్లపల్లి గ్రామానికి మట్టిదారి గుంతలమయమై అధ్వానంగా మారింది. మరమ్మతులు చేయించండి. **- నాగేశ్, గ్రామస్థుడు**
సమాధానం: మరమ్మతుల కోసం ప్రతిపాదనలు పంపించాం. అనుమతి రాగానే బాగు చేయిస్తాం. **- రామాంజనేయులు, పంచాయతీ కార్యదర్శి, మలయనూరు**
సమస్య: మహంతపురంలో మురుగు రోడ్డుపై పారుతుండటంతో అపరిశుభ్రత నెలకొంటోంది. **- గ్రామ యువకులు**
సమస్య: కదరంపల్లి గ్రామంలో తాగునీరు సక్రమంగా సరఫరా కావడం లేదు. సమస్య పరిష్కరించండి. **- మారెప్ప, గ్రామస్థుడు**
సమాధానం: మహంతపురంలో రోడ్డుపై మురుగు పారకుండా, కదరంపల్లి గ్రామంలో నిత్యం తాగునీరు సరఫరా అయ్యేలా తగిన చర్యలు తీసుకుంటాం.
(పై రెండు ప్రశ్నలకు సమాధానం ఇచ్చింది బాలాజీ డిప్యూటీ ఎంపీడీఓ, కుందుర్పి)
-న్యూస్‌టుడే, కుందుర్పి

జోడులింగాలను దర్శించుకున్న హైకోర్టు విశ్రాంత జడ్జి

కూడేరు(ఉరవకొండ), న్యూస్‌టుడే: కూడేరులోని జోడు లింగాల సంగమేశ్వర ఆలయాన్ని బుధవారం హైకోర్టు విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ బండారు శ్యామ్‌సుందర్ దంపతులు సందర్శించారు. ప్రత్యేక పూజలు చేయించారు. ఆలయ కమిటీ ప్రతినిధి నాగరాజు స్వామి, అమ్మవార్ల చిత్ర పటాన్ని, ప్రసాదాలను అందించారు.

స్వామి చిత్ర పటాన్ని జస్టిస్ శ్యామ్‌సుందర్ దంపతులకు అందిస్తున్న అర్చకులు, తదితరులు

స్వయం సమృద్ధి దిశగా మహిళలు రాణించాలి

కళ్యాణదుర్గం గ్రామీణం, న్యూస్‌టుడే: గ్రామీణ ప్రాంతాల్లోని మహిళలు స్వయం సమృద్ధి దిశగా పయనించాలని ఆర్డీటీ రీజినల్ డైరెక్టర్ సుబ్బారావు పేర్కొన్నారు. బుధవారం ముదిగల్లు రోడ్డులోని ఆర్డీటీ కార్యాలయంలో అన్నే ఫెర్రర్ మహిళా కో-ఆపరేటివ్ బ్యాంకు అధ్యక్షురాలు వన్నూరమ్మ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. రీజినల్ డైరెక్టర్‌తో పాటు ఏటీఎల్ రామాంజనేయులు, సీవోలు సలీం, ఎర్రిస్వామి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. 56 మంది మహిళా సభ్యులకు రూ.22.50 లక్షలు విలువ చేసే చెక్కులను అందజేశారు.

చెక్కులు పొందిన మహిళలతో రీజినల్ డైరెక్టర్ సుబ్బారావు, ఏటీఎల్ రామాంజనేయులు, సీఓలు సలీం, ఎర్రిస్వామి

మంత్రి పర్యటన ఏర్పాట్లు వేగవంతం చేయండి

కళ్యాణదుర్గం గ్రామీణం, న్యూస్‌టుడే: కనకదాస జయంతి సందర్భంగా కళ్యాణదుర్గంలో విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా చేపట్టబోతోందని, రాష్ట్ర విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ రానున్న నేపథ్యంలో పనులు వేగవంతం చేయాలని ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు ఆదేశించారు. బుధవారం ఆర్డీవో వసంత్‌బాబు, డీఎస్పీ రవిబాబు, విద్యుత్తు శాఖ ఎస్‌ఈ రాజశేఖర్, మున్సిపల్ కమిషనర్ వంశీకృష్ణభార్గవ్ ఆయా శాఖల అధికారులతో కలిసి పనులు పరిశీలించారు. కార్యక్రమంలో ఆయా శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, తెదేపా నాయకులు పాల్గొన్నారు.

పనులు పర్యవేక్షిస్తున్న ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు, ఆర్డీవో, డీఎస్పీ, అధికారులు

కార్యకర్త కుటుంబానికి రూ.5 లక్షల సాయం

9 నెలల క్రితం రోడ్డు ప్రమాదంలో వై.సి.పల్లికి చెందిన కార్యకర్త ధనుంజయ మృతి చెందారు. అతడి కుటుంబానికి రూ.5 లక్షల సాయం వచ్చిందని ఎమ్మెల్యే తెలిపారు. నామినీగా ఉన్న భార్య అనితకు అందజేశామన్నారు.
● పట్టణంలో కుర్ని దైవాచారం (చేనేత) కార్మికుల కోసం కల్యాణమంటపం నిర్మించాలని ఎమ్మెల్యేకు ఆ సంఘం నాయకులు వినతి పత్రం అందించి విన్నవించారు.

బిందు సేద్యంతో సాగు లాభదాయకం

కళ్యాణదుర్గం గ్రామీణం, న్యూస్‌టుడే: బిందు సేద్య పరికరాలు ఏర్పాటు చేసుకుని వాటి ద్వారా పంటలు సాగు చేస్తే అధిక దిగుబడులతో పాటు లాభాలు ఆర్జించవచ్చని మైక్రో ఇరిగేషన్ ప్రాజెక్టు డైరెక్టర్ రఘునాథ రెడ్డి అన్నారు. బుధవారం గోళ్ల, కురాకుల తోట, గరుడాపురం, తిమ్మసముద్రం, పాలవాయి గ్రామాల్లోని రైతులు వ్యవసాయ క్షేత్రాల్లో ఏర్పాటు చేసుకున్న డ్రిప్ పరికరాలను పరిశీలించారు. కార్యక్రమంలో మైక్రో ఇరిగేషన్ ఏరియా అధికారి మల్లేష్, రైతులు పాల్గొన్నారు.

లోకేశ్ రాకతో 'దుర్గం'లో సుందరీకరణ పనులు

కళ్యాణదుర్గం, న్యూస్‌టుడే: రాష్ట్ర విద్య, ఐటీ శాఖ మంత్రి నారా లోకేశ్ పట్టణానికి వస్తుండటంతో కళ్యాణదుర్గంలో పారిశుద్ధ్య పనులు చేస్తున్నారు. ఈనెల 7, 8 తేదీల్లో మంత్రి పర్యటించనున్నారు. టీ కూడలి నుంచి కంబదూరు రోడ్డు వరకు విస్తరించిన రోడ్డు కిరువైపులా 11 అడుగుల విద్యుత్ స్తంభాలను ఏర్పాటు చేయాల్సి ఉండగా మంత్రి రాకతో పనులు శరవేగంగా జరుగుతున్నాయి. రోడ్డుపై ఉన్న మట్టిని తొలగించారు.

అనంతపురం ప్రధాన రహదారిలో జడ్జి బంగ్లా సమీపంలో విశాలంగా మారిన రోడ్డు

వేళకు బస్సుల్లేక.. ఇబ్బందులు

ఉరవకొండ, న్యూస్‌టుడే: ఆయా గ్రామాలను కలుపుతూ వచ్చే ఆర్టీసీ బస్సులు వేళకు నడవకపోవడంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని ఏబీవీపీ జిల్లా కన్వీనర్ శివరాజ్ పేర్కొన్నారు. వాటిని వేళలకు నడపాలని కోరుతూ బుధవారం ఉరవకొండ ఆర్టీసీ డిపో మేనేజర్ హంపన్నకు సంఘం ప్రతినిధులు వినతిపత్రం అందించారు. బొమ్మనహాళ్ మండలం గోవిందవాడ, దర్గా హొన్నూరు, విడపనకల్లు మండలం పాల్తూరు, హావళిగి రహదారుల్లో నడిచే బస్సులు ఉదయం పూట పట్టణంలోని విద్యాలయాల సమయాలకు అనుగుణంగా రావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. దీంతో రోజూ తరగతులను కోల్పోవాల్సి వస్తోందన్నారు. ఆందోళనలు నిర్వహించినా, అధికారులు నిర్లక్ష్యాన్ని ప్రదర్శిస్తున్నారని ఆరోపించారు. ఇప్పటికైనా స్పందించి సమస్య పరిష్కరించాలని కోరారు. ఏబీవీపీ భాగ్‌కన్వీనర్ నిఖిల్‌తేజ్, సురేశ్, బాబు పాల్గొన్నారు.

ఉరవకొండ: గవిమఠంలో భారీ శివలింగం ఆకారంలో వెలుగుతున్న దీపాలు

బెళుగుప్పలో

కణేకల్లులో శివపార్వతుల ఊరేగింపు

కార్తికం... శుభప్రదం

రాయదుర్గం, కళ్యాణదుర్గం, ఉరవకొండ నియోజకవర్గాల పరిధిలో బుధవారం కార్తిక పౌర్ణమి వేడుకలు వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి. స్వాములు, అమ్మవార్లను ప్రత్యేకంగా అలంకరించారు. భక్తులు దీపాలు వెలిగించి మొక్కులు చెల్లించుకున్నారు.
- న్యూస్‌టుడే బృందం



ఉంతకల్లులో కొలువు దీరిన గజగౌరీ దేవి

కళ్యాణదుర్గం గ్రామీణం: ప్రత్యేక అలంకరణలో యల్లమ్మ

వజ్రకరూరు: జరుట్లరామలింగేశ్వరుడు

కళ్యాణదుర్గంలోని కోటవీధిలో

దుర్గం రైల్వే సమస్యల్ని పరిష్కరించండి

రాయదుర్గం, రాయదుర్గం గ్రామీణం, న్యూస్‌టుడే: రాయదుర్గం రైల్వే స్టేషన్‌లో నెలకొన్న సమస్యలు పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని హుబ్బళ్లి సౌత్‌వెస్ట్రన్ రైల్వే జనరల్ మేనేజరు ముకుల్ శరణ్‌మాథుర్‌కు అనంతపురం ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ విజ్ఞప్తి చేశారు. బుధవారం రైల్వే జీఎం రాయదుర్గం రైల్వే స్టేషన్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎంపీ ప్రతినిధులు [illegible] జీఎంకు వినతి అందించారు. పలు రైళ్ల ఆపాలని, తాగునీరు, పారిశుద్ధ్యం, మరుగుదొడ్ల సౌకర్యం కల్పించాలని కోరారు.
● రైల్వే యాక్షన్ కమిటీ సభ్యులు జయంతి సురేష్, వడే అంబాజీరావు, రామాంజినేయులు బుధవారం సౌత్ వెస్ట్రన్ రైల్వే జనరల్ మేనేజర్ ముకుల్ శరణ్ మాథుర్‌కు వినతి పత్రం సమర్పించారు. కర్నాటకలోని మొలకాల్మూరు రైల్వేస్టేషన్‌లో వారు జీఎంను కలిసి అందజేశారు.

'రైతుల ఆర్థికాభివృద్ధే సహకార సంఘాల లక్ష్యం'

బొమ్మనహాళ్, న్యూస్‌టుడే : గ్రామీణ ప్రాంతాల్లో సన్న, చిన్నకారు రైతుల ఆర్థికాభివృద్ధి దిశగా సహకార సంఘాలు కృషి చేస్తున్నట్లు కణేకల్లు ఏడీసీసీ బ్యాంకు సహాయ మేనేజర్ శ్యామసుందర్‌రావు, సూపర్‌వైజర్ సంజీవరెడ్డి, సీఈవో నాగరాజు పేర్కొన్నారు. బుధవారం మండలంలోని శ్రీధరఘట్ట రైతుసేవా కేంద్రంలో ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన సదస్సు జరిగింది. రుణాలు, పొదుపు, రాయితీ పథకాలు, బీమా సదుపాయం, మొదలైన వాటిపై రైతులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో సీఈవో నాగరాజు, తెదేపా మండల కన్వీనర్ బలరామిరెడ్డి, సింగిల్‌విండో అధ్యక్షుడు ఎర్రిస్వామి, మాజీ ఎంపీటీసీ సభ్యులు తిప్పేస్వామి, తెదేపా నాయకులు రవిచంద్ర, ఆనంద్ పాల్గొన్నారు.

చిత్రపటాల ఏర్పాటుకు నగదు వితరణ

కుందుర్పి, న్యూస్‌టుడే: మండలంలోని అపిలేపల్లి జడ్పీ ఉన్నత పాఠశాలలో చిత్రపటాల ఏర్పాటుకు.. ఆ గ్రామస్థుడు యోగానంద రూ.10 వేల నగదు వితరణ చేశారు. బుధవారం ప్రధానోపాధ్యాయుడు తిమ్మప్పకు నగదు అందించారు. కార్యక్రమంలో రామాంజినేయులు, ఓబుళేసు, పాఠశాల ఛైర్మన్ పద్మక్క తదితరులు పాల్గొన్నారు.

తగు జాగ్రత్తలు తీసుకోండి

గుమ్మఘట్ట, న్యూస్‌టుడే: బీటీ ప్రాజెక్టుకు భారీ స్థాయిలో నీరు రానున్న నేపథ్యంలో ఎలాంటి ప్రమాదాలు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని శిక్షణ కలెక్టర్ సచిన్ రహర్ పేర్కొన్నారు. ఆయన బుధవారం బీటీ ప్రాజెక్టును సందర్శించారు. ఇరిగేషన్ అధికారులను అడిగి పరిస్థితులను తెలుసుకొన్నారు. ఇరిగేషన్ డీఈ గీతాలక్ష్మి, జేఈ హరి తదితరులు పాల్గొన్నారు.

వారపు సంత వేలం

బొమ్మనహాళ్: మండల కేంద్రం బొమ్మనహాళ్‌లో ప్రతి శుక్రవారం జరిగే కూరగాయల వారాంతపు సంత వేలం జరిగింది. గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఉప ఎంపీడీవో దాస్, పంచాయతీ కార్యదర్శులు కృష్ణారావు, శివన్న ఆధ్వర్యంలో వేలం నిర్వహించారు. ప్రశాంత్ 1.02 లక్షలకు వేలం దక్కించుకున్నారు. సంత ద్వారా వచ్చిన ఆదాయాన్ని పంచాయతీ అభివృద్ధికి ఖర్చు పెడుతున్నట్లు ఉప ఎంపీడీవో దాస్ చెప్పారు.

కంపచెట్లు తొలగించరూ!

మండలంలోని ఆదిగానిపల్లి నుంచి కొత్తపల్లి, కణేకల్లు రోడ్డులో కంపచెట్లతో దారి మూసుకుపోయింది. దీనికి తోడు గుంతలు పడటంతో వాహనాల రాకపోకలకు అంతరాయం ఏర్పడుతోంది. కొనేళ్లుగా ఈ రహదారి అభివృద్ధికి, నిర్వహణకు నోచుకోకపోవడంతో అధ్వానంగా తయారైందని చోదకులు వాపోతున్నారు. కంపచెట్లు తొలగించేందుకు చర్యలు తీసుకోవాలని వాహనదారులు కోరుతున్నారు.
- న్యూస్‌టుడే, కణేకల్లు

నిర్మాణం పూర్తయ్యేదెన్నడో..

మండలకేంద్రం గుమ్మఘట్టలో గత వైకాపా ప్రభుత్వంలో నిర్మించ తలపెట్టిన రైతు భరోసా కేంద్రం నేటికీ పూర్తికాలేదు. ప్రభుత్వ భవనాల్లేక అధికారులు నానా తంటాలు పడుతున్నారు. నిర్మాణం ప్రారంభించి నాలుగేళ్లు కావస్తున్నా అసంపూర్తిగా మిగిలిందని స్థానికులు వాపోతున్నారు. ఈ విషయంపై ఎంపీడీఓ జయరాములును వివరణ కోరగా.. నిలిచిన భవనాలన్నీ పూర్తి చేసేందుకు ఉన్నతాధికారులకు నివేదిస్తామన్నారు.
- న్యూస్‌టుడే, గుమ్మఘట్ట

మారతారా.. జారి పడతారా!

ఇటీవల అనేక రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నా.. ప్రయాణికుల్లో మార్పు రావడం లేదు. మంగళవారం ఉరవకొండ వద్ద జాతీయ రహదారిలో ట్రాక్టర్ నూర్పిడి యంత్రంపై కూలీలు ప్రమాదకరంగా ప్రయాణిస్తూ కనిపించారు. ఏ మాత్రం కుదుపులకు గురైనా కింద పడిపోయే అవకాశాలు అధికంగా ఉన్నాయి. వారిని చూసిన పలువురు ఎందుకింత నిర్లక్ష్యం అని చర్చించుకుంటున్నారు.
- న్యూస్‌టుడే, ఉరవకొండ

వాలిన స్తంభం.. పొంచి ఉన్న ప్రమాదం

ఉరవకొండలోని శివారు హమాలీ కాలనీ వద్ద పొలాల్లో ప్రధాన విద్యుత్తు లైన్‌లోని స్తంభం ఒక వైపునకు వాలి కూలిపోయేలా ఉంది. దాని తీగలు కిందకు వేలాడుతుండటంతో రైతులు పనులు చేసుకోవాలంటే భయాందోళనకు గురవుతున్నారు. ఇక్కట్లకు గురవుతున్నారు. చాలా కాలంగా అక్కడ సమస్య నెలకొనడంతో విద్యుత్తు అధికారులు స్పందించి స్తంభాన్ని సరి చేయించాలని రైతులు కోరుతున్నారు. **- న్యూస్‌టుడే, ఉరవకొండ**

పౌర సేవకు పురమిత్ర

ఇంటింటి ప్రచారానికి శ్రీకారం

రాయదుర్గం, న్యూస్‌టుడే: కూటమి ప్రభుత్వం ప్రజలకు పారదర్శక సేవలు అందించేందుకు కృషి చేస్తోంది. ప్రజల సమస్యల్ని సులువుగా పరిష్కరించేందుకు పురమిత్ర యాప్‌ను అందుబాటులోకి తీసుకొచ్చింది.

ప్రజలతో పురయాప్‌ను డౌన్‌లోడ్ చేయిస్తున్న సచివాలయ సిబ్బంది

● ప్రజారోగ్యం, నీటి సరఫరా, పట్టణ ప్రణాళిక, ఇంజినీరింగ్ ఇలా అన్ని విభాగాలకు చెందిన సేవలను కార్యాలయాల చుట్టూ ప్రదక్షిణలు చేయకుండానే పరిష్కరించుకునే వెసులుబాటును ప్రభుత్వం కల్పిస్తోంది. ఇప్పటి దాకా మున్సిపల్ అధికారులు యాప్‌ను పట్టించుకోలేదు. దీంతో ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా తీసుకుని ఆదేశాలు జారీ చేయటంతో మున్సిపల్, వార్డు సచివాలయ ఉద్యోగుల ద్వారా ఇంటింటికీ పంపించి యాప్‌ను డౌన్‌లోడు చేయించి, అవగాహన కల్పిస్తున్నారు.

● దీని ద్వారా అనేక సేవలను ఆన్‌లైన్ చేయడంతో పాటు రాయితీలు కూడా నేరుగా లబ్ధిదారులకు అందించేలా చర్యలు తీసుకుంటోంది. ఇంటి, ఖాళీ స్థలాలకు సంబంధించిన పన్నులు చెల్లించవచ్చు. ఇంటి నిర్మాణానికి అనుమతులు తీసుకోవటానికి సమర్పించాల్సిన పత్రాలు ఇతర వివరాలను తెలుసుకోవచ్చు. జనన, మరణ, వివాహ, ధ్రువపత్రాలు పొందొచ్చు.

9 వేల లక్ష్యం

పట్టణంలో 17 వేలకు పైగా ఇళ్లుండగా అందులో కనీసం 9 వేల మందికైనా యాప్‌ను డౌన్‌లోడు చేయించాలని మున్సిపల్ అధికారులు లక్ష్యం పెట్టుకున్నారు. ఇప్పటి వరకు 2,500ల మందితో యాప్ డౌన్‌లోడు చేయించారు. ఫలితంగా పారదర్శకంగా, సులభంగా సేవలు పొందడంతో పాటు త్వరితగతిన సమస్యలు పరిష్కరించుకోవచ్చు.

ఫొటో తీసి పంపితే..

సమస్యను తమ ఫోన్‌లో ఫొటో తీసి యాప్‌లో నిక్షిప్తం చేస్తే చాలు సంబంధితాధికారులకు వెళ్తుంది. ఆయన సిబ్బంది సాయంతో క్షేత్రస్థాయికి వెళ్లి సమస్య తెలుసుకుని పరిష్కరిస్తారు. ఫొటో తీయలేని సందర్భంలో చెబితే చాట్ బాట్ ద్వారా వాయిస్ మెసేజ్ చేయొచ్చు. ఈ విధానంలో సందేహాలను సైతం నివృత్తి చేసుకోవచ్చు.

సకాలంలో పరిష్కరించేలా..

పురయాప్‌ద్వారా పట్టణ ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు చర్యలు తీసుకుంటున్నాం. పట్టణ ప్రజలు ఈ యాప్‌ను వినియోగించుకోవాలి. యాప్‌లో వచ్చిన ఫిర్యాదులను సకాలంలో పరిష్కరించేలా కృషి చేస్తున్నాం.
- వి.దివాకర్‌రెడ్డి, మున్సిపల్ కమిషనర్

రోడ్డు ప్రమాదంలో యువకుడి దుర్మరణం

బళ్లారి, బొమ్మనహాళ్, న్యూస్‌టుడే: కర్ణాటక రాష్ట్రం బళ్లారి తాలూకా చెరకుంట సమీపంలో బుధవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ వ్యక్తి దుర్మరణం పాలయ్యాడు. బొమ్మనహాళ్ మండలం ఉంతకల్లు గ్రామానికి చెందిన అజ్మత్(28) వ్యక్తిగత పని నిమిత్తం ద్విచక్రవాహనంపై బళ్లారి నగరానికి వెళ్లాడు. పని ముగించుకుని తిరిగి వస్తున్న సమయంలో తాలూకా చెరకుంట గ్రామం వద్ద క్రాస్‌లో బైకు అదుపు తప్పి సమీపంలోని 15 అడుగుల లోతు ఉన్న వరి పొలంలో పడ్డాడు. తీవ్రంగా గాయపడి అక్కడికక్కడే మృతిచెందాడు. రహదారిపై వెళ్తున్న చోదకులు గుర్తించి బళ్లారి గ్రామీణ పోలీసులకు సమాచారం ఇవ్వడంతో పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పరిశీలించి బళ్లారి వైద్య కళాశాల, పరిశోధన కేంద్రానికి తరలించారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

ఆస్తి విషయంలో ఘర్షణ.. ముగ్గురికి గాయాలు

డి.హీరేహాళ్: మండలంలోని హిర్దేహాళ్‌లో అన్నదమ్ముల గొడవలో ముగ్గురికి గాయాలయ్యాయి. ఎస్‌ఐ గురుప్రసాద్‌రెడ్డి వివరాల మేరకు.. బుధవారం రాత్రి ఆస్తి తగాదాలో చాకలి హనుమంత, అతని కుమారుడు మంజునాథ, మనవరాళ్లపై సొంత అన్నదమ్ములైన నవీన్, మల్లికార్జున, వన్నూరుస్వామిలు కర్రలతో దాడి చేశారు. దీంతో వారికి తీవ్ర గాయాలయ్యాయి. వెంటనే బళ్లారి విమ్స్ ఆసుపత్రికి తరలించారు. ఘటనపై పోలీసులు దర్యాప్తు చేస్తున్నట్లు వివరించారు.

కూలిన ప్రహరీ.. తప్పిన ప్రమాదం

కళ్యాణదుర్గం గ్రామీణం, న్యూస్‌టుడే: పట్టణంలోని దొడగట్ట మార్గంలో ఉన్న సీఅండ్ ఐజీఎం చర్చి ప్రహరీ కూలింది. బుధవారం వాహనం అదుపు తప్పి గోడను ఢీకొనడంతో ఘటన చోటుచేసుకుంది. వాహనం వేగంగా వచ్చి ఉంటే పెద్ద ప్రమాదం జరిగి ఉండేదని స్థానికులు తెలిపారు. ప్రస్తుతం ఎవరూ ప్రమాదానికి గురికాకపోవడంతో ప్రజలు ఊపిరి పీల్చుకున్నారు.

PUBLIC NOTICE

M/s. ODYSSEUS LOGOS LLP, a LLP Company registered under the Limited Liability Partnership Act 2008 having its registered office Guntur had willing to purchase the following properties from Mr. Kalekurthi Hanumantha Reddy, S/o. Hanumappa, Mr. Kalekurthi Nagarjuna Reddy S/o. ChinaHanumappa, Kalekurthi Ratnamma W/o. Sanjeeva Reddy, K Sarada W/o. Shankar Reddy, K Yasoda W/o. K Dhanunjaya Reddy, K Dhanunjaya Reddy S/o. Sanjeeva Reddy, K Akhil S/o. K Dhanunjaya Reddy, B Annapoorna W/o. Srinivas and B Lakshmi Devamma W/o. Balari Surya Narayana of Belugppa Village, Kalyandurg Mandal, Ananthpur Dist. Andhra Pradesh.

SCHEDULE OF THE PROPERTY

The Agricultural dry land measuring Acres 43.36Cents in Survey Numbers212-1B, 212-1C, 213-1, 213-2, 214-3A, 214-3B, 224-4A, 224-4C and 193/1of Beluguppa Village, Kalyandurg Mandal, Ananthpur Dist. Andhra Pradesh is in joint possession and enjoyment of Mr. Kalekurthi Hanumantha Reddy, Kalekurthi Nagarjuna Reddy, Kalekurthi Ratnamma, Kalekurthi Sarada, Kalekurthi Yasoda, Kalekurthi Dhanunjaya Reddy, K Akhil, B Annapoorna and B Lakshmi Devamma within the following boundaries: **East:** Land in Sy.NO. 193/2, **South:** Part of Land in 193/2, 212, 224, **West:** Land in Sy.No. 224, 222, 223, **North:** Land in Sy.NO. 210,210, 195.

It is hereby the company enquiring that if anyone has any reasonable objections or claim or interest whatsoever over the aforementioned property, they may kindly state their objections, if any, to the undersigned within 7 days, from the date of publication of this notice failing which our Client shall construe that there are no objections towards the said Schedule Property and shall proceed accordingly.

Ch.V.S.Prasannanjaneyulu,
Advocate, Ist.Floor, D.No.2-2-1137/3/C,
New Nallakunta, Hyderabad – 500 044.
Cell 9948865068

(c) eenadu

గుంతకల్లు

•గుంతకల్లు •శింగనమల •తాడిపత్రి

'పెద్దారెడ్డే ఫ్యాక్షనిజానికి తెరతీశారు'

తాడిపత్రి, న్యూస్‌టుడే: తాడిపత్రిలో పెద్దారెడ్డే ఫ్యాక్షనిజాన్ని పెంచి పోషించారని పట్టణ పురపాలిక కౌన్సిలర్లు అన్నారు. వారు బుధవారం విలేకరులతో మాట్లాడుతూ అధికారంలో ఉన్నా లేకపోయినా పోలీసుల రక్షణలోనే పెద్దారెడ్డి ఉన్నారని, వారిని తప్పుపట్టడం తగదన్నారు. వైకాపా అధికారంలో ఉన్నప్పుడు డీఎస్పీ చైతన్యను అడ్డుపెట్టుకుని తమ పార్టీ కార్యకర్తలపై అనేక దౌర్జన్యాలు చేశారని గుర్తుచేశారు. పోలీసు కాలనీలో గొడవకు కారణం తెదేపా అంటూ అబద్ధాలు చెబుతున్నారని, కోటి సంతకాల సేకరణ సాకుతో వైకాపా రౌడీమూకలను తాడిపత్రికి పంపించి మద్దెల జరిగేలా చేసింది పెద్దారెడ్డే కాదా అని ప్రశ్నించారు. తిమ్మంపల్లి నుంచి వచ్చిన రౌడీమూకలను తాడిపత్రిలో లేకుండా చేయాలని వారు పోలీసులను కోరారు. సమావేశంలో మున్సిపల్ వైస్‌ఛైర్మన్ షెక్షావలి, కౌన్సిలర్లు మల్లికార్జున, విజయకుమార్ తదితరులు పాల్గొన్నారు.

వివాహ వ్యవస్థను కాపాడుకోవాలి

గుంతకల్లు, న్యూస్‌టుడే: నిఖాను కాపాడుకోవాల్సిన బాధ్యత ముస్లిం సమాజంపై ఉందని అనంతపురం, పుట్టపర్తి జిల్లాల ప్రభుత్వ ఖాజీలు తెలిపారు. రెండు జిల్లాల ఖాజీల సమావేశం గుంతకల్లు ఖాజీలు అబ్దుల్ రజాక్ పీర్‌సాబ్, అబ్దుల్ సత్తార్‌సాబ్ లతీఫియా ఆధ్వర్యంలో బుధవారం గుంతకల్లులో జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిఖా ఎంతో పవిత్రమైందని, ఇస్లాం పద్ధతిలోనే జరగాలన్నారు. కొందరు ఈ కార్యక్రమాన్ని సినిమా షూటింగ్‌లా మార్చడం తగదన్నారు. వివాహానంతరమే వధూవరులు ఒకరినొకరు చూసుకోవాలని స్పష్టం చేశారు. పెళ్లికి ముందే ఫొటోలు, వీడియోలు తీస్తూ ఒక ప్రదర్శనగా మార్చడం దారుణమన్నారు. సమావేశంలో ఖాజీలు గులాం రసూల్, షైఫుల్లా సిరాజ్‌సాబ్, ముల్లా మహమ్మద్, చాంద్‌బాషా, అబ్దుల్ అజీమ్, నాసిర్ బాషా, షబ్బీర్ రహిమాన్, అబ్దుల్ మాలిక్, అబ్దుల్ ఖయ్యూం పాల్గొన్నారు.

పోలీసుల సమక్షంలోనే దాడులు

తాడిపత్రి, న్యూస్‌టుడే: తాడిపత్రిలో పోలీసుల సమక్షంలోనే తెదేపా నాయకులు దాడులకు పాల్పడుతున్నారని వైకాపా నేత, మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి ఆరోపించారు. ఆయన బుధవారం ఇక్కడ విలేకరులతో మాట్లాడుతూ కొన్నాళ్లుగా వైకాపా నాయకులపై దాడులు జరుగుతున్నా పోలీసులు కేసులు నమోదు చేయడం లేదని విమర్శించారు. ఎవరైనా కేసులు పెట్టేందుకు వెళితే పోలీసులు బెదిరించి వెనక్కు పంపుతున్నారని మండిపడ్డారు. జేసీ ప్రభాకర్‌రెడ్డి తన అనుచరులను గ్యాంగ్‌స్టర్లలా తయారుచేశారని ఆరోపించారు. ప్రధానంగా గ్రామీణ ప్రాంతాల్లో తమ కార్యకర్తలపై అధికంగా దాడులు జరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.

జనావాసాల్లో గ్యాస్ గోదాములు

పెట్రోలు బంకుకు కూతవేటు దూరంలో ఓ గ్యాస్ గోదాము

గుత్తి గ్రామీణం, న్యూస్‌టుడే: పట్టణ పురపాలక పరిధిలోని జనావాసాల నడుమ గ్యాస్ బండల గోదాములు ఏర్పాటు చేస్తుండడంతో స్థానికులు భయాందోళన చెందుతున్నారు. ప్రభుత్వ నిబంధనల మేరకు గోదాములను పట్టణ శివారుల్లో ఎవరూ లేనిచోట ఏర్పాటు చేయాల్సి ఉంది. కొందరు ఏజెన్సీ నిర్వాహకులు నిబంధనలను తుంగలో తొక్కి గ్యాస్ గోదాములను కాలనీలు, పెట్రోలు బంకుల సమీపంలో పెడుతుండటంతో ఎప్పుడు ఎలాంటి ప్రమాదం జరుగుతుందోనని ప్రజలు భయపడుతున్నారు. ఉదాహరణకు పట్టణంలోని అనంతపురం రోడ్డులో ఉన్న ఓ పెట్రోల్ బంక్‌కు 15 మీటర్ల దూరంలో గ్యాస్ గోదాము ఏర్పాటు చేశారు. మండలంలోని ఎంగిలిబండ కూడలి వద్ద 67వ జాతీయ రహదారి

నల్లబజారుకు తరలుతున్న సిలిండర్లు

పక్కనే మరో గోదామును నిర్వహిస్తున్నారు. ఏదైనా ప్రమాదం జరిగితే చుట్టుపక్కల దాదాపు 100 మీటర్ల వరకు ప్రాణనష్టం జరిగే అవకాశం ఉంది. పట్టించుకోవాల్సిన ఆ శాఖ అధికారులు లంచాలు తీసుకుని కిమ్మనకుండా ఉంటున్నారని ప్రజలు మండిపడుతున్నారు.

కేసులు నమోదు చేస్తాం

గ్యాస్ బండలను అధిక ధరలకు అమ్మితే కఠిన చర్యలు తప్పవు. 5 కిలోమీటర్లలోపు ఎలాంటి రుసుం తీసుకోకూడదు. ఆపై ఉంటే రూ.20 వసూలు చేయాలి. నల్లబజారుకు తరలిస్తున్నట్లు తేలితే చట్ట ప్రకారం కేసులు నమోదు చేస్తాం. గోదాములు పట్టణ శివారు, జనావాసాలకు దూరంగానే ఏర్పాటు చేయాలి. నిబంధనలు అతిక్రమిస్తే పరిశీలించి ఆయా గ్యాస్ ఏజెన్సీలపై చర్యలు తీసుకుంటాం.

-ప్రవీణ్‌కుమార్, సీఎస్‌డీటీ, గుత్తి

సకాలంలో అందని గ్యాస్ బండలు

మరోవైపు డెలివరీ బాయ్‌లు గ్యాస్ సిలిండర్లను నల్లబజారులో విక్రయిస్తున్నట్లు ఆరోపణలు వినవస్తున్నాయి. ఒక్కో గ్యాస్ బండను రూ.1400 వరకు అమ్ముతున్నట్లు చెబుతున్నారు. వరుసగా ఫోన్ల ద్వారా బుక్ చేసుకుంటే సకాలంలో బండలు రావడం లేదని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మరికొందరు బండను ఇంటికి తెచ్చినందుకు అదనపు వసూళ్లు చేస్తుండటంతో సామాన్యులపై భారం పడుతోంది. నిబంధనల ప్రకారం గోదాము నుంచి 5 కిలోమీటర్ల దూరం వరకు ఏజెన్సీ నిర్వాహకులు ఎలాంటి రుసుం వసూలు చేయకూడదు. ఆపై దూరం ఉంటే రూ.20 తీసుకోవాల్సి ఉండగా, బాయ్‌లు ఒక్కో బండకు అదనంగా రూ.10 నుంచి రూ.30 వరకు వసూలు చేస్తున్నట్లు స్థానికులు చెబుతున్నారు. దీనిపై గట్టిగా అడిగితే సకాలంలో గ్యాస్ బండలు ఇవ్వడం లేదని వాపోతున్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా

గుంతకల్లు పట్టణం: 80085 73072
తాడిపత్రి: 79950 67001
శింగనమల: 8008612342

సమస్య: పట్టణంలోని ఆలూరు రోడ్డులో ప్రశాంతి నగర్ వద్ద, గుంతకల్లు రహదారిపై గుంతలు పడ్డాయి. -ప్రసాద్, వాహనచోదకుడు

సమస్య: పురపాలిక కూరగాయల మార్కెట్ దగ్గర, తులసి బృందావన్ హోటల్ రోడ్డు లైన్లో కొన్ని ఇళ్లకు పది రోజులుగా తాగునీరు సరఫరా కావడం లేదు. -రంగస్వామి, స్థానికుడు

సమాధానం: ఆలూరు రోడ్డును పరిశీలించి గుంతలు పూడ్చి వేస్తాం. ఆ రెండు ప్రాంతాల్లో తాగునీటి సరఫరా చర్యలు తీసుకుంటాం. -హరికృష్ణ, ఏఈ, గుంతకల్లు పురపాలక సంఘం

-న్యూస్‌టుడే, గుంతకల్లు పట్టణం

సమస్య: చైతన్య కాలనీలో వీధి దీపాలు వెలగడం లేదు. -రాజేష్, స్థానికుడు

సమాధానం: పంచాయతీ సిబ్బందిని పంపించి వెలిగేలా చూస్తాం. -శైలజారాణి, డిప్యూటీ ఎంపీడీవో, నార్పల

- న్యూస్‌టుడే, నార్పల

తొలగిన చెత్తాచెదారం

గుంతకల్లు పట్టణం: పట్టణంలోని సాయినగర్ కాలనీలో బలిజ కల్యాణమంటపం వద్ద రోడ్డు పక్కనే పేరుకుపోతున్న చెత్తాచెదారాన్ని తొలగించడం లేదంటూ 5న 'మేమున్నాం మీకు తోడుగా' శీర్షికన సమస్య ప్రచురితమైంది. దీనిపై స్పందించిన శానిటరీ ఇన్‌స్పెక్టర్ పారిశుద్ధ్య కార్మికులను పంపించి చెత్తచెదారం, వ్యర్థాలను తొలగించి శుభ్రం చేయడంతో స్థానికులు ఈనాడుకు కృతజ్ఞతలు తెలిపారు.

దృఢ సంకల్ప దీక్ష జయప్రదానికి పిలుపు

గోడపత్రాలు విడుదల చేస్తున్న వాల్మీకులు

యాడికి, న్యూస్‌టుడే: వాల్మీకులను ఎస్టీ జాబితాలోకి చేర్చాలన్న డిమాండ్‌తో 10న కర్నూలులో తలపెట్టిన దృఢ సంకల్ప దీక్షను విజయవంతం చేద్దామని ఆ సంఘం జిల్లా యువజన నాయకుడు బాలసుబ్బయ్య పిలుపునిచ్చారు. యాడికి మండలం రాయలచెరువులో బుధవారం ఏపీవీబీఎస్ ఆధ్వర్యంలో దీక్షకు సంబంధించిన గోడ పత్రికలను ఆయన విడుదల చేసి మాట్లాడారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నికలకు ముందు వాల్మీకులను ఎస్టీ జాబితాలో చేరుస్తామని హామీ ఇచ్చి మోసం చేశారని, దీక్షతో వాటి కళ్లు తెరిపించేందుకు కృషి చేద్దామన్నారు. కార్యక్రమంలో సంఘం నాయకులు శోభన్‌బాబు, సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.

స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యం

మాట్లాడుతున్న భాజపా జిల్లా అధ్యక్షుడు రాజేశ్

గుంతకల్లు, న్యూస్‌టుడే: స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ సత్తా చూపాలని భాజపా జిల్లా అధ్యక్షుడు రాజేశ్ అన్నారు. ఆయన బుధవారం జిల్లా లక్ష్మీ నారాయణ సభా మందిరంలో పార్టీ నాయకులు, కార్యకర్తలతో సమావేశమై పలు సూచనలు చేశారు. ప్రభుత్వంలో భాగస్వామిగా ఎన్నికల్లో కూటమి విజయానికి కృషి చేయాలని, పార్టీని బలోపేతం చేయాలని కోరారు. మండల, బూత్ కమిటీలను మరింత పటిష్ఠం చేయాలన్నారు. స్వదేశీ వస్తువులే కొనేలా ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. కేంద్ర పథకాలపై ప్రచారం చేయాలని, కార్యకర్తల సంఖ్యను పెంచడానికి పాటుపడాలని కోరారు. పార్టీ కోసం కష్టపడి పనిచేసే వారిని అధిష్ఠానం గుర్తిస్తుందన్నారు ఈ సందర్భంగా 30 మంది యువకులు పార్టీలో చేరారు. సమావేశంలో భాజపా నాయకులు రామాంజనేయులు, హరిహరనాథ్, శేకన్న, రంగన్న, రవిబాబు, విజయలక్ష్మి, కృష్ణమూర్తి, విశ్వనాథ్, అశోక్‌నాయక్, శ్రీదేవి, కవిత తదితరులు పాల్గొన్నారు.

జబ్బుచేసినా.. ఓపికుండాల్సిందే

గుంతకల్లు ప్రభుత్వ ప్రాంతీయ ఆసుపత్రిలో బుధవారం ఓపీ కౌంటర్లు రోగులతో కిటకిటలాడాయి. వాతావరణ మార్పుల నేపథ్యంతో చర్మ సమస్యలు, అలర్జీ, జలుబుతో బాధపడుతున్న రోగులు ఎక్కువగా రావడం కనిపించింది. ఈ సందర్భంగా కొందరు వెనుదిరిగిపోతుండగా, ఓపిక పడితేనే వైద్యం అందుతుందని అనుకోవడం వినిపించింది.

- న్యూస్‌టుడే, గుంతకల్లు పట్టణం

ప్రజాసమస్యలపై నిర్లక్ష్యం తగదు

అర్జీదారుల సమస్యలు తెలుసుకుంటున్న ఎమ్మెల్యే శ్రావణిశ్రీ

బుక్కరాయసముద్రం, న్యూస్‌టుడే: ప్రజా సమస్యల పరిష్కారంలో ప్రభుత్వ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే చర్యలు తప్పవని ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ హెచ్చరించారు. ఆమె బుధవారం బుక్కరాయసముద్రం పంచాయతీలోని జన చైతన్యనగర్‌లో పర్యటించి ప్రజలతో మాట్లాడి సమస్యలు తెలుసుకున్నారు. పలువురు డ్రైనేజీ వ్యవస్థ, వీధి దీపాలు ఏర్పాటు చేయాలని, దోమల నివారణకు ఫాగింగ్ చేయాలని కోరారు. స్పందించిన ఎమ్మెల్యే మాట్లాడుతూ పంచాయతీ అధికారులు ఈ సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. ప్రతి వారం మురుగుకాలువల్లో పూడికతీత చేపట్టాలన్నారు. ఆమె వెంట ఎంపీపీ సునీత, ఎంపీడీఓ సాల్మన్‌రాజు, తేదేపా నాయకులు రవీంద్ర, ఓబుళపతి, నారాయణస్వామి, జనసేన నాయకుడు చంద్ర తదితరులున్నారు.

సీఎం సహాయ నిధి చెక్కుల అందజేత: ముఖ్యమంత్రి సహాయనిధి ఆపదలోని పేదలకు సంజీవనిలా పనిచేస్తోందని ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ అన్నారు. ఆమె బుధవారం తన క్యాంపు కార్యాలయంలో రూ.31.4 లక్షల విలువైన సీఎం సహాయనిధి చెక్కులను 26 మంది బాధితులకు పంపిణీ చేశారు. అనారోగ్యంతో బాధపడే వారు చికిత్స చేయించుకున్న బిల్లులతో తన కార్యాలయంలో సహాయం కోసం దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

బ్యాంకు మేనేజర్ ఆత్మహత్య

గోగార్

తాడిపత్రి, న్యూస్‌టుడే: తాడిపత్రిలోని ఓ బ్యాంకు మేనేజర్ ఉరేసుకొని ఆత్మహత్యకు పాల్పడిన ఘటన బుధవారం ఉదయం చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల మేరకు.. పంజాబ్ రాష్ట్రానికి చెందిన గోగార్(41) తాడిపత్రిలోని ఓ బ్యాంకు మేనేజర్‌గా బదిలీపై వచ్చారు. ఆయన కొంతకాలంగా కుటుంబ సమస్యలతో ఒంటరిగానే ఉంటున్నారు. ఈ నేపథ్యంలో తీవ్ర మనస్తాపంతో తెల్లవారుజామున తానుంటున్న ఇంటిలో ఫ్యాన్‌కు ఉరేసుకున్నారు. మృతుడికి ఇద్దరు పిల్లలు, భార్య ఉన్నారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉందని సీఐ ఆరోహనరావు వెల్లడించారు.

గురునానక్‌కు ఘన నివాళి

గుత్తి, న్యూస్‌టుడే: గుత్తిలోని పెన్షనర్లు బుధవారం గురునానక్ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. గురునానక్ సమాజానికి అందించిన సందేశాలు, చేసిన సేవలను గుర్తుచేశారు. సిక్కు మతాన్ని స్థాపించిన ఆయన ప్రజల్లో భక్తిభావం పెంచారని కొనియాడారు. కార్యక్రమంలో పెన్షనర్ల సంఘం కోశాధికారి కుళ్లాయిబాబు, నాయకులు స్వర్ణాంబ, నారాయణ తదితరులు పాల్గొన్నారు.

జాతీయస్థాయి తైక్వాండో పోటీలకు ఎంపిక

అనిల్‌ను అభినందిస్తున్న శిక్షకుడు తదితరులు

కబడ్డీ క్రీడాకారిణులు అర్షియా, అవనిక, చాందిని, అయేషా

తాడిపత్రి, న్యూస్‌టుడే: తాడిపత్రిలోని సంజీవనగర్‌లోని ఓ తైక్వాండో శిక్షణ కేంద్రానికి చెందిన విద్యార్థి జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైనట్లు శిక్షకుడు సాయిబాబా తెలిపారు. 3, 4 తేదీలలో ఎస్‌జీఎఫ్ రాష్ట్రస్థాయి పోటీలు ఏలూరులో జరిగాయని, అందులో తమ విద్యార్థి అనిల్ సత్తాచాటారన్నారు. 25న అరుణాచల్‌ప్రదేశ్‌లో జరిగే జాతీయ స్థాయి పోటీల్లో తలపడతారని చెప్పారు. విద్యార్థిని ఉపాధ్యాయులు అభినందించారు.

కబడ్డీలో విద్యార్థినుల సత్తా: సాయిచైతన్య అకాడమీకి చెందిన నలుగురు విద్యార్థినులు రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు ఎంపికయ్యారు. 5న అనంతపురంలోని ఆర్డీటీ స్టేడియంలో జరిగిన ఎస్‌జీఎఫ్ జిల్లాస్థాయి పోటీల్లో విద్యార్థినులు అర్షియా, అవనిక, చాందిని, అయేషా ప్రతిభ చూపారని, నెలాఖరులో జరిగే రాష్ట్రస్థాయి పోటీల్లో తలపడతారని శిక్షకుడు లక్ష్మీనరసింహ వెల్లడించారు.

మృతుడు బుక్కరాయ సముద్రం వాసిగా గుర్తింపు

ధర్మవరం: పట్టణంలోని కదిరిగేటు వద్ద మంగళవారం రైలు కిందపడి ఆత్మహత్య చేసుకున్న వ్యక్తి బుక్కరాయసముద్రం ఐలమ్మకాలనీకి చెందిన నాగరాజుగా కుటుంబ సభ్యులు గుర్తించారు. బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్న రైల్వే పోలీసులు మృతదేహానికి ప్రభుత్వ ఆసుపత్రిలో పోస్టుమార్టం చేయించారు. కొంతకాలంగా నాగరాజు మతిస్థిమితం సరిగాలేక తిరుగుతుండేవాడని కుటుంబ సభ్యులు రైల్వే పోలీసులకు తెలిపారు.

రేషన్ బియ్యం పట్టివేత

పుట్లూరు, న్యూస్‌టుడే: మండలంలోని శనగలగూడూరు నుంచి ఇతర ప్రాంతాలకు అనుమతి లేకుండా తరలిస్తున్న రేషను బియ్యాన్ని పోలీసులు పట్టుకున్నారు. బుధవారం పోలీసులు వాహనాల తనిఖీ చేపట్టగా, పెద్దయ్య అనే వ్యక్తి బియ్యాన్ని అక్రమంగా తరలిస్తున్నట్లు గుర్తించారు. అతడి నుంచి 360 కిలోల రేషన్ బియ్యాన్ని స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.

శిక్షణ సమావేశం స్థలం మార్పు

పుట్లూరు, న్యూస్‌టుడే: అనంతపురం జిల్లా కేంద్రంలోని టీటీడీసీ ప్రాంగణంలో గురువారం జరగాల్సిన శిక్షణ సమావేశాన్ని మరోచోటుకు మార్చినట్లు ఏపీఎం వెంకటరామిరెడ్డి తెలిపారు. అరటి వ్యర్థాలతో రూపొందించే ఉత్పత్తులపై నిరుద్యోగులకు టీటీడీసీ ప్రాంగణంలో అవగాహన సదస్సు ఏర్పాటు చేశారని, అనివార్య కారణాలతో ఉన్నతాధికారుల ఆదేశాలతో రైతు బజార్ సమీప ఉద్యానవన కార్యాలయానికి మార్చినట్లు తెలిపారు.

ప్రకృతి వ్యవసాయం లాభదాయకం

పంటపొలంలో అవగాహన కల్పిస్తున్న లక్ష్మానాయక్

బుక్కరాయసముద్రం: రైతులు ప్రకృతి వ్యవసాయ విధానంలో పంటలు సాగుచేస్తే పెట్టుబడులను అదుపు చేయడమే కాకుండా లాభాలు వరిస్తాయని ప్రకృతి వ్యవసాయం డీపీఎం లక్ష్మానాయక్ సూచించారు. ఆయన బుధవారం వెంకటాపురం గ్రామంలో పర్యటించి ప్రకృతి వ్యవసాయం చేస్తున్న నల్లపరెడ్డి, మల్లికార్జునరెడ్డి రైతుల పొలాలను సందర్శించారు. ఈ సందర్భంగా గ్రామంలోని అన్నదాతలకు పలు సూచనలు చేశారు. కంపోస్టు, పశువుల పేడ, జీవామృతం, సేంద్రియ ఎరువుల గురించి వివరించారు.

విద్యుత్తు లైన్‌మెన్‌కు గాయాలు

పుట్లూరు, న్యూస్‌టుడే: మండలంలోని కందికాపుల గ్రామ సచివాలయంలో ఎనర్జీ సహాయకుడిగా పనిచేస్తున్న వెంకటకృష్ణ మంగళవారం సాయంత్రం జరిగిన ప్రమాదంలో గాయపడ్డారు. సూరేపల్లి గ్రామంలో వెంకటకృష్ణ విద్యుత్తు స్తంభం ఎక్కి మరమ్మతులు చేస్తుండగా విరిగిపోయింది. ఆయన రెండు చేతులకు తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు క్షతగాత్రుడిని చికిత్స నిమిత్తం తాడిపత్రి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

ముందస్తు జాగ్రత్తలు అవసరం: విద్యుత్తు ఉద్యోగులు విధి నిర్వహణలో ప్రమాదాల బారిన పడకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని ఈఈ పద్మనాభ పిళ్లై అన్నారు. పట్టణంలోని ఓ కల్యాణ మండపంలో విద్యుత్తు ప్రమాదాల నివారణపై జరిగిన అవగాహన సదస్సులో ఆయన పాల్గొని పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో ఏడీఈలు ప్రభాకర్‌రావు, రామకృష్ణ, విశ్వనాథ్, సిబ్బంది పాల్గొన్నారు.

రోడ్ల మరమ్మతులు పూర్తి

గుత్తి గ్రామీణం, న్యూస్‌టుడే: గుత్తి పట్టణ సమీప జెడ్.వీరారెడ్డి కాలనీలోని రోడ్డు సమస్య తీరింది. గుత్తి తెదేపా బాధ్యుడు గుమ్మనూరు మంగళవారం ఈశ్వర్ కాలనీలో పర్యటించగా, వివిధ సమస్యలపై ప్రజా సంఘాల నాయకులు, స్థానికులు ఆయనకు వినతిపత్రాలు అందజేశారు. ఆయన ఆదేశాలతో గుత్తి ఆసుపత్రి కమిటీ సభ్యుడు శ్రీనివాసులు యాదవ్ కాలనీలో రోడ్డు మరమ్మతు పనులు చేయించారు. ఇటీవల కురిసిన వర్షాలకు రోడ్డుపై పడిన గుంతల్లో నీరు చేరడంతో ట్రాక్టర్ల ద్వారా ఎర్రమట్టి వేయించి పూడ్చారు.

బహిరంగ ప్రకటన

ఇందుమూలముగా యావత్తు మందికీ తెలియచేయడం ఏమనగా అనంతపురము జిల్లా, నార్పల మండలం, నాయనపల్లి గ్రామం, డి.నెం. 1-39-A నెంబరు ఇంటి నివాసి **గడ్డం శ్రీరాములు గారి కుమారుడు గడ్డం చిన్నరమణ,** వయస్సు 48 సం॥లు "ముత్తూట్ ఫిన్‌కార్ప్ లిమిటెడ్" తాడిపత్రి బ్రాంచ్ వారి వద్ద దిగువ కనబరచిన షెడ్యూలు ఆస్తిని ఆయకంగా వుంచి లోన్ కొరకు వచ్చి వున్నారు. క్రింద తెలిపిన ఆస్తికి సంబంధించిన ఒరిజినల్ లింక్ డాక్యుమెంట్ ఒరిజినల్ విక్రయ దస్తావేజు పత్రం డాక్యుమెంట్ నెం. 1377/2013 కలిగిన దస్తావేజు శ్రీ ఈడిగ రామాంజనేయులు తండ్రి చంద్రన్న గారికి నీరుగంటి నాగభూషణం తండ్రి నాగన్న గారున్నూ మరియు దస్తావేజు నెం.696/2016ను శ్రీ దండు నాగేంద్ర తండ్రి దండు ఆదినారాయణ గారికి, ఈడిగ రామాంజనేయులు తండ్రి ఈడిగ చంద్రన్న గారు వ్రాయించి యిచ్చిన విక్రయ పత్రములు పోయినవి అని తెలుపుచున్నాము. కావున ఈ సదరు ఆస్తి మీద లోన్ మంజూరు చేయడానికి ఎవరికైననూ ఎటువంటి అభ్యంతరములు వున్న యెడల క్రింది అడ్రస్సుకు ఈ ప్రకటన వెలువడిన తేది నుంచి 7 రోజుల లోపున తెలుపగలరు లేని యెడల ఎవరికి ఎటువంటి అభ్యంతరాలు లేవని భావించి సదరు గడ్డం చిన్నరమణ తండ్రి గడ్డం శ్రీరాములు గారికి లోను మంజూరు చేయబడును. 7రోజుల తరువాత వచ్చిన ఆక్షేపణలు స్వీకరించబడవు.

షెడ్యూలు

అనంతపురము డి., శింగనమల సబ్.డి.లో చేరిన పెరవలి గ్రామ పంచాయతీ బోర్డుకు చేరిన పెరవలి గ్రామ పొలములోని బయలు స్థలమునకు నెంబరు వారి వివరం.

సర్వేనెంబరు	య.శె.	య.శె.	య.శె.	హెక్॥
152-1	7-24పైకి	2-00పైకి,	0-03	0-012

ఇందుకు హద్దులు: తూర్పు: చెక్కెర కుళ్ళాయప్ప ప్లాటు, **పడమర:** బండి రస్తా, **ఉత్తరం:** ఈడిగ ప్రసాదు ప్లాటు, **దక్షిణం:** ఓబులేసు ప్లాటు. **ఇందుకు కొలతలు: తూర్పు-పడమర:** దక్షిణ దిశన 38 అడుగులు లేక 11.58 మీటర్లు, **తూర్పు-పడమర:** ఉత్తర దిశన 34 అడుగులు లేక 10.36 మీటర్లు, **ఉత్తరం-దక్షిణం:** తూర్పు దిశన 38 అడుగులు లేక 11.58 మీటర్లు, **ఉత్తరం-దక్షిణం:** పడమర దిశన 35 అడుగులు లేక 10.66 మీటర్లు. ఇందుకు 146 చ.గ.లు. ఈ కొలతలు కలిగిన స్థలము.

H.Md. Shahul-Haq, B.Com., LL.B., Advocate,
Tadipatri - 515411, Anantapuram (Dist). Mobile No: 9182462006

పెన్నా నదిలో మురుగుకు అడ్డుకట్ట

తాడిపత్రి పరపాలికలోని మురుగు గత పదేళ్లుగా పెన్నా నదిలోకి పోతోంది. దీనివల్ల నది కలుషితమవుతోందని, మురుగు కలవకుండా అడ్డుకట్ట వేయాలని ఎమ్మెల్యే జేసీ అస్మిత్‌రెడ్డి మున్సిపల్ అధికారులను ఆదేశించారు. ఆయన బుధవారం బుగ్గరామలింగేశ్వర ఆలయ పరిసరాలను పరిశీలించి మాట్లాడారు. నదిలోకి పెద్దఎత్తున మురుగు వస్తోందని, రాకుండా ప్రత్యామ్నాయ చర్యలు తీసుకోవాలన్నారు. నది పక్కనే పెద్ద కాలువ తవ్వి మురుగును ఎస్టీపీ-2లోకి కలిపేలా అధికారులు చేపట్టిన పనులు త్వరగా పూర్తి చేయాలన్నారు. -న్యూస్‌టుడే, తాడిపత్రి

కార్తికదీపం.. ఆధ్యాత్మిక రూపం

బుక్కరాయ సముద్రంలో..

గార్లదిన్నె గ్రామీణం: శ్రీలక్ష్మీచెన్నకేశవస్వామి

పామిడిలో భోగేశ్వరుడు

గార్లదిన్నె గ్రామీణం, న్యూస్‌టుడే: మండలంలోని కేశవాపురం, ముంటిమడుగు, కొప్పలకొండ, కల్లూరు, ఇల్లూరు, గార్లదిన్నె, ఎంపీఆర్‌డ్యామ్, మర్తాడు, ముకుందాపురం గ్రామాల్లోని శ్రీలక్ష్మీచెన్నకేశవ, శివ, ఆంజనేయ ఆలయాలు బుధవారం కార్తిక పౌర్ణమి సందర్భంగా ఆధ్యాత్మికత ఉట్టిపడింది. భక్తులు దీపాలు వెలిగించి స్వామివార్లను దర్శించుకొని మొక్కులు చెల్లించారు.

గుత్తి గ్రామీణం, పామిడి, గుంతకల్లు పట్టణం: గుత్తి మండలం తొండపాడులోనిబొలికొండ రంగనాథస్వామి ఆలయ ప్రాంగణంలో కార్తిక దీపాలు వెలిగించారు. అర్చకులు శ్రీదేవి, భూదేవి సమేత రంగనాథుడికి విశేష పూజలు చేశారు. పామిడిలోని భోగేశ్వర ఆలయంలో లక్ష దీపోత్సవం కనులపండువగా జరిగింది. గుంతకల్లు పట్టణంలోని శివాలయాలు, రాతిగుడి రామలింగేశ్వర ఆలయాల్లో విశేషపూజలు నిర్వహించారు. మహిళా భక్తులు కార్తిక దీపాలు వెలిగించి మొక్కులు తీర్చుకున్నారు.

బుక్కరాయసముద్రం, నార్పల: బుక్కరాయసముద్రం కాశీవిశ్వేశ్వర, నార్పల శివాలయాల్లో ప్రత్యేక పూజలు జరిగాయి. లింగాలకు వివిధరకాల అభిషేకాలు చేశారు. మహిళా భక్తులు కార్తిక దీపాలను వెలిగించి మొక్కులు చెల్లించారు.

యాడికి, పెద్దవడుగూరు: యడికిలోని లక్ష్మీచెన్నకేశవ ఆలయంలో వందడుగుల ఎత్తు ధ్వజస్తంభంపై అఖండ జ్యోతి వెలిగించారు. ఆధ్యాత్మిక పాటల పోటీలు జరిపి విజేతలకు బహుమతులను అందచేశారు. పెద్దవడుగూరులోని పేట శివాలయం, వీరభద్రస్వామి ఆలయాల్లో కార్తిక దీపోత్సవం ఘనంగా జరిగింది.

నార్పల: శోభాయమానంగా శివాలయం

యాడికి: అఖండ జ్యోతి వెలుగు

ఆర్‌యూబీలను పట్టించుకోరా?

వాననీటి నిల్వతో రాకపోకలకు అవస్థలు

గుంతకల్లు, న్యూస్‌టుడే: పట్టణ పరిధిలో రైల్వే అధికారులు నిర్మించిన ఆర్‌యూబీ (రైల్వే కింది వంతెన)లతో వాహన చోదకులు, పాదచారులు వర్షాల సమయంలో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వాన నీరు రోజుల తరబడి వర్షపు నీరు నిల్వ ఉంటుండటంతో వాహనాల ఇంజిన్లు, సైలెన్సర్లలోకి నీరు వెళ్లి మొరాయిస్తున్నాయి. చోదకులు వాటిని మెకానిక్ షాపుల వద్దకు తోసుకెళ్లడానికి పడుతున్న బాధలు అన్నీఇన్నీ కావు. గుంతకల్లు సమీపంలో కసాపురానికి వెళ్లే మార్గంలో రైల్వే కింది వంతెన రోడ్డులో భారీగా నీరు చేరింది. పడమర గుంతకల్లు రైల్వేస్టేషన్‌కు వెళ్లే ఆర్‌యూబీ కింద ఎక్కువ నీరు ఆగడంతో ద్విచక్ర వాహనాలు వెళ్లలేని దుస్థితి నెలకొంది. గుత్తివైపు వెళ్లే దారిలో అంబమ్మగుడి సమీప, కల్లూరు మార్గంలో భాగ్యనగర్ వద్దనున్న రైల్వే మోరీల్లో మురుగుతో పాటు వర్షం నీరు ప్రవహిస్తోంది. ఇవి నిండిపోయి రైల్వే కింది వంతెన రోడ్లపైకి చేరుతుండడంతో రాకపోకలకు అవస్థలు తప్పడం లేదు. మోరీల కింద నీరు నిల్వ లేకుండా చేయడంలో రైల్వే అధికారులు విఫలమవుతున్నారు. వివిధ గ్రామాల ప్రజలకు డీఆర్‌ఎం కార్యాలయానికి వచ్చి మోరీల్లో నీరు నిల్వ లేకుండా చూడాలంటూ వినతిపత్రాలు సమర్పించి వెళ్లడం అలవాటుగా మారిపోయింది. ఇకనైనా రైల్వే అధికారులు స్పందించి తగు చర్యలు తీసుకోవాలని వాహనచోదకులు విజ్ఞప్తి చేస్తున్నారు.

కసాపురం మార్గంలో రైల్వే వంతెన కింద నిల్వఉన్న వర్షపు నీరు

క్రమశిక్షణకు పర్యాయపదం ఎన్‌సీసీ

గుంతకల్లు పట్టణం, న్యూస్‌టుడే: ఉత్తమ పౌరులుగా ఎదిగేందుకు, క్రమశిక్షణ అలవడేందుకు ఎన్‌సీసీ తోడ్పడుతుందని పలువురు వక్తలు అన్నారు. పట్టణంలోని శంకరానందగిరి స్వామి డిగ్రీ కళాశాలలోని మొదటి ఏడాది విద్యార్థినులకు ఎన్‌సీసీలో ప్రవేశం కోసం అనంతపురం, ఆరవ ఆంధ్రా బెటాలియన్ ఆఫీసర్స్ కల్నల్, రోడ్రిగ్స్ ఆధ్వర్యంలో శారీరక దారుఢ్య పరీక్షలు జరిపారు. అర్హులైన 40 మందిని ఎంపిక చేశారు. ఈ సందర్భంగా వక్త డాక్టర్ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ క్రమశిక్షణతో కూడిన జీవితం కోరుకునే యువత ఎన్‌సీసీలో తప్పక చేరాలన్నారు. ఇందులో శిక్షణ పొందిన వారికి ఉద్యోగావకాశాలు లభిస్తాయన్నారు. ఎన్‌సీసీ అసోసియేట్ లెఫ్టినెంట్ డాక్టర్ ప్రకాశ్, అధ్యాపకులు తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు

గర్ల్స్ క్యాడెట్స్‌కు సూచనలిస్తున్న ఎన్‌సీసీ అధికారి

(c) eenadu

అనంతపురం

•అనంతపురం •రాప్తాడు

రేపు సీనియర్ ఫెన్సింగ్ జట్ల ఎంపిక

అనంతపురం క్రీడలు, న్యూస్‌టుడే: విజయవాడలో జరగనున్న రాష్ట్రస్థాయి సీనియర్ ఫెన్సింగ్ పోటీల్లో పాల్గొనే జిల్లా పురుషుల, మహిళల జట్లను శుక్రవారం ఎంపిక చేయనున్నట్లు జిల్లా ఫెన్సింగ్ సంఘం కార్యదర్శి పుష్పావతి తెలిపారు. ఆ రోజు సాయంత్రం 5 గంటలకు విద్యారణ్య పాఠశాల ఆవరణలో ఎంపిక పోటీలు నిర్వహించి అందులో ప్రతిభను ప్రదర్శించిన క్రీడాకారులను రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక చేస్తామని ఆమె వివరించారు. జాతీయ ఫెన్సింగ్ సంఘం గుర్తింపు కార్డు, ఆధార్, ఆటకు సంబంధించిన పరికరాలు తమతో తీసుకురావాలని సూచించారు. రాష్ట్రస్థాయి పోటీలు ఈనెల 11న విజయవాడలో నిర్వహించనున్నారు.

‘ఉద్యమాలు చేస్తే కేసులు పెడతారా?’

ఆర్వేనగర్: ఆగిపోయిన సామాజిక సేవల పునరుద్ధరణ కోసం ప్రభుత్వాలపై ఒత్తిడి తీసుకురావడానికి ఉద్యమాలు చేస్తే పోలీసు కేసులు నమోదు చేస్తారా అని ఆర్టీఐ అభియాన్ కమిటీ కన్వీనర్ సాకే హరి మండిపడ్డారు. కేసుల నమోదును నిరసిస్తూ పలు కుల సంఘాల నాయకులు బుధవారం ఒకటో పట్టణ పోలీస్‌స్టేషన్‌లో సీఐ వెంకటేశ్వర్లును కలిశారు. కేంద్ర ప్రభుత్వం వెంటనే ఆర్టీఐ ఎస్సీఎస్టీ రిజర్వేషన్ చేయాలని, పోలీసుల అనుమతితో శాంతియుత ర్యాలీ చేసినా కేసులు నమోదు చేయడమేంటని సీఐని ప్రశ్నించారు. ర్యాలీ జరిగి రెండు నెలలు అవుతున్నా రెండు రోజుల నుంచి పోలీసులు ఫోన్లు చేసి స్టేషన్‌కు రావాలని వేధిస్తున్నారన్నారు. ఉద్దేశపూర్వకంగా గిరిజన ఎస్టీలో విభ్రాంతి ఇప్పించి దళిత, గిరిజనుల మధ్య కుట్రలు రాజేస్తున్నారని వాపోయారు.

అద్దిరిపోయే అక్రమం!

నగరపాలక ఆదాయానికి గండి

న్యూస్‌టుడే, అశోక్‌నగర్

నగరపాలక వ్యాపార సముదాయాలకు అద్దె చెల్లింపు అక్రమాలు ఊతమిస్తోంది. ఆదాయానికి గండి, ఇంకో వైపు అక్రమాలకు అడ్డగా ఆయిపోతోంది. ఏళ్ల తరబడి సముదాయాన్ని పొందినా సాగుతున్న తంతుకు కూటమి ప్రభుత్వం అడ్డుకట్ట వేసినా ప్రయోజనం సాకారం కాలేదు. దుకాణాల యజమానుల్లో కొందరికి రాజకీయంగా పలుకుబడి ఉండటం, ఇంకొందరికి నగరపాలకలోని ఉద్యోగులతో సంబంధాలు ఉండటంతో అద్దె కట్టకున్నా పట్టించుకోవడం లేదు. బకాయిపాటు అద్దె చెల్లించక పోయినా చర్యలు లేనేలేవు. తాళం వేసుకొని వెళ్లిపోయినా అడిగే దిక్కులేదు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక పంచనామా నిర్వహించి దుకాణాలను సీజ్ చేశారు. ఆతర్వాత రెండు వైపులా నష్టం వాటిల్లకుండా ఆస్తి మేలు ఒక గూరలేదు. నగరపాలక ఆదాయానికి భారీగా గండి పడుతున్నా అధికారులు కన్నెత్తి చూడటం లేదన్న విమర్శలు వస్తున్నాయి.

సీజ్ చేసి వదిలేసి!

గడియార స్తంభం వద్ద వ్యాపార సముదాయంలో తిరకాసులున్నాయి. అద్దె చెల్లించలేదని 2024 దుకాణాలను సీజ్ చేసి తాళాలు వేసుకొని వచ్చారు. 2025లో నగరపాలక స్వాధీనం చేసుకుంది. కొందరు రూ.5 లక్షల నుంచి రూ.13 లక్షలవరకు అద్దె చెల్లించకున్నా చర్యలకు ఉపక్రమించడం లేదు. టెండర్ల పాడి అద్దెకు ఇచ్చే సమయంలోనే కొన్ని ప్రొపర్టీలు, షరతులు లేకుండానే ఇచ్చినా చట్టప్రకారం వెళ్లడం లేదు. రెండేళ్లుగా ఏమీ తేలలేదు. నగరపాలక ఆదాయానికి రూ.2 కోట్లు పైగానే గండి పడుతున్నా ఏం తేల్చడం లేదు.

పాతికేళ్లు ముగిసినా..

ఒకసారి అద్దెకు ఇస్తే 25 ఏళ్ల పాటు అవకాశం కల్పిస్తారు. 33 శాతం అద్దె పెంచి ఎవరు టెండరు దక్కించుకుంటే వారికే ఇస్తారు. నగరపాలకలో 2000 సంవత్సరంలో టెండర్లు పిలిచిన ఆరు దుకాణాలకు గత నెల 7కు గడువు ముగిసింది. మూడు దుకాణాలు నవంబరు, మరో 6 దుకాణాలు డిసెంబరుకు గడువు ముగుస్తుంది.

గడియార స్తంభం వద్ద శిథిలావస్థలో వ్యాపార సముదాయం

అద్దె వసూలుకు చర్యలు

దుకాణాల నుంచి అద్దె వసూళ్లకు చర్యలు తీసుకుంటాం. గడువు ముగిసిన వాటికి టెండర్లు పిలుస్తాం. పంచనామా, సీజ్ చేసిన వాటిపై చట్టపర నిర్ణయం తీసుకొని అద్దె వసూలు చేస్తాం.
- పావని, డిప్యూటీ కమిషనరు

నగరపాలక వ్యాపార సముదాయాల్లో గదులు	397
అద్దె కట్టకుండా పంచనామా చేసినవి	17
తాళాలు వేసుకొని వెళ్లినవి	15
25 సంవత్సరాలు ముగిసినవి	6
దుకాణాలకు అద్దె బకాయి	రూ.1.50 కోట్లు

విజేతలకు బహుమతులు అందజేస్తున్న గ్లోబల్ పాఠశాల ప్రిన్సిపల్ జ్యోతిర్మయి

చిత్రలేఖన పోటీలతో సృజన

అనంతపురం విద్య, న్యూస్‌టుడే: చిత్రలేఖన పోటీలతో విద్యార్థుల్లో సృజనాత్మకత వికాసం చెందుతుందని గ్లోబల్ పాఠశాల ప్రిన్సిపల్ జ్యోతిర్మయి పేర్కొన్నారు. ఈనాడు ఆధ్వర్యంలో బుధవారం గ్లోబల్ ఆంగ్లమాధ్యమ పాఠశాలలో ప్రతిభా పాటవ పోటీలు నిర్వహించారు. విద్యార్థులకు ‘నీకు ఇష్టమైన పండగ’ అనే అంశంపై చిత్రలేఖన పోటీలు జరిగాయి. ఈ పోటీల్లో 9వ తరగతి విద్యార్థులు చందన ప్రథమ, ఆదర్శ్ ద్వితీయ, సిరి సంహిత తృతీయ బహుమతులు దక్కించుకున్నారు. విజేతలకు ప్రిన్సిపల్ బహుమతులు అందజేశారు.

గ్లోబల్ పాఠశాలలో చిత్రలేఖన పోటీల్లో విద్యార్థులు

మేమున్నాం.. మీకు తోడుగా

అశోక్‌నగర్: 9440247485
తపోవనం: 8008573010
రుద్రంపేట: 8008550310

సమస్య: రాప్తాడు ఎంపీడీఓ కార్యాలయం ఎదురుగా ఎస్సీ కాలనీలో కాలువల్లో మురుగు నిల్వతో దుర్వాసన వస్తుంది. **- బాలు, రాప్తాడు, ఎస్సీకాలనీ.**

సమాధానం: కార్మికుల తక్కువగా ఉండటంతో ఈ పరిస్థితి ఉంది. రేపు పంపి కాలువల్లో మురుగు తొలగిస్తాం. **- నాగమణి, పంచాయతీ కార్యదర్శి రాప్తాడు**

- న్యూస్‌టుడే: రాప్తాడు

సమస్య: నగరంలోని ఆర్ట్స్ కళాశాల ముందు భాగాన డివైడర్ పక్కన మట్టి కుప్పలుగా పోసి వదిలేయడంతో మట్టి రోడ్డు మీదకు వస్తోంది. **- మహేష్, విద్యార్థి**

సమాధానం: వెంటనే మట్టికుప్పలను తొలగిస్తాం.

సమస్య: ఎన్టీఆర్ మార్గ్‌లో భాగ్యనగర్ మొదటి క్రాస్ తిరిగే ప్రాంతంలో కాలువలో చెత్త నిండి దుర్వాసన వస్తోంది. **- సతీష్‌కుమార్**

సమాధానం: వెంటనే కాలువను శుభ్రం చేయిస్తాం.

(పై ప్రశ్నలకు నగరపాలక ఇన్‌ఛార్జి ప్రజారోగ్య అధికారి నరసింహ సమాధానాలు ఇచ్చారు.) - న్యూస్‌టుడే, అశోక్‌నగర్

సమస్య: రాంనగర్‌లోని సేతు పాఠశాల పక్కన 4 నెలలుగా కాలువ శుభ్రం చేయలేదు. చెత్తాచెదారం అడ్డుపడి మురుగు ఆగిపోయింది. భరించలేని స్థాయిలో దుర్వాసన వస్తోంది. **- సానికను శ్రీనివాసులు**

సమస్య: కళ్యాణదుర్గం రోడ్డు ప్రధాన రహదారిపై మద్యం దుకాణం పక్కన 15 రోజులుగా రహదారిపైనే మట్టిని దిబ్బగా వేసి వదిలేశారు. రాకపోకలకు ఇబ్బందిగా ఉంది **- నాగభూషణ**

సమస్య: గడియార స్తంభం కూడలిలో ఆర్ట్స్ కళాశాల వైపు నుంచి వచ్చే వాహనాలు వంతెన, సర్కిల్ రోడ్డులో వచ్చే వాహనాలు కనిపించకుండా అడ్డంగా ఫ్లెక్సీలు కట్టారు. ప్రమాదాలు జరిగే అవకాశం ఉంది. **- గోవిందరాజులు, కృష్ణమోహన్**

సమాధానం : పారిశుద్ధ్య సిబ్బంది పంపి, కాలువను శుభ్రం చేయించడంతోపాటు మట్టి దిబ్బను, ఫ్లెక్సీలను తొలగిస్తాం.

- (పై సమస్యలకు ఇన్‌ఛార్జి ఎంహెచ్‌వో నరసింహ సమాధానం ఇచ్చారు.)

– న్యూస్‌టుడే, రాంనగర్

విద్యుత్తు దీపం వెలిగింది

కమలానగర్, న్యూస్‌టుడే : నగరంలోని జీసెస్ నగర్ చర్చి సమీపంలో మూడు రోజులుగా విద్యుత్తు దీపం వెలగటం లేదని బుధవారం ఈనాడులో ‘చీకటిలో బిక్కుబిక్కు’ అంటూ శీర్షికన వార్త రావటంతో అధికారులు స్పందించారు. బుధవారం ఉదయం విద్యుత్తు దీపానికి మరమ్మతులు చేసి సాయంత్రానికి వెలిగేలా చేశారు.

మట్టి దిబ్బలు తొలగించారు

స్పందనకు వందనం

అనంత నగరపాలక, న్యూస్‌టుడే: కొన్ని నెలలుగా ఉన్న మట్టి దిబ్బలు ఎట్టకేలకు తొలగించారు. నగరంలోని వెంకటేశ్వరనగర్‌లో ఉన్న సమస్యపై బుధవారం ‘మట్టి దిబ్బలు.. విషపురుగులు’ శీర్షికన ఈనాడులో ప్రచురితమైన చిత్ర కథనానికి స్పందించిన నగర కమిషనర్ బాలస్వామి తక్షణమే శుభ్రం చేయించాలని ఎంహెచ్ఓ నరసింహకు ఆదేశించారు. పారిశుద్ధ్య సిబ్బందిని పంపి శుభ్రం చేయడంతో స్థానికులు హర్షం వ్యక్తం చేశారు.

హరిహర దేవాలయంలో దీపారాధన

మంజునాథేశ్వరుడిని దర్శించుకున్న జిల్లా జడ్జి సత్యవాణి

దీపాలను వెలిగిస్తున్న మహిళలు

రంగవల్లికపై దీపాల వెలుగులు

ఇంటింటా వెలుగుల పౌర్ణమి

అనంత సాంస్కృతికం, ఆత్మకూరు: కార్తికపౌర్ణమి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో జరిగాయి. తెల్లవారుజామునుంచే ప్రతి ఆలయాలకు భక్తులు బారులు తీరారు. కార్తిక నోములు, వ్రతాలు చేయించేందుకు భక్తులు తరలివచ్చారు. తెల్లవారుజామునే అభిషేక, పూజా కార్యక్రమాలు ప్రారంభమయ్యాయి. శివబాలయోగి ఆశ్రమ అనంతేశ్వరుడి ఆలయం, గీతా మందిరం తదితర ఆలయాల్లో భక్తుల స్వహస్తాలతో క్షీరాభిషేకం, పంచామృతాభిషేకాలు చేయించారు. హెచ్ఎల్సీ కాలనీలోని మంజునాథేశ్వరుడిని జిల్లా జడ్జి సత్యవాణి దర్శించుకుని పూజలు చేశారు. మొదటి రోడ్డు శివాలయంలో మంచు లింగం ఆకట్టుకుంది.

● పంపనూరు సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయంలో పూజలు శోభాయమానంగా సాగాయి. మహిళలు దీపాలను వెలిగించారు. భక్తులు 108 ప్రదక్షిణలు చేసి మొక్కులు చెల్లించారు.

రాంనగర్: అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటిప్రసాద్ బుధవారం విజయవాడ కనకదుర్గమ్మ అమ్మవారిని దర్శించుకున్నారు. అర్చకులు ఎమ్మెల్యేకు స్వాగతం పలికారు. దుర్గమ్మకు ప్రత్యేక పూజలు నిర్వహించారు.

హౌసింగ్ బోర్డు మహ దేవుడు

ఎస్కేయూ: అభయాంజనేయస్వామి

పంపనూరులో మంజునాథ స్వామి

శివకోటి ఆలయంలో పూజలు

గౌరీశంకరులకు అమృత పాశుపత రుద్రాభిషేకం

అనంత సాంస్కృతికం: నగరంలోని బెంగళూరు రోడ్డు శివకోటి ఆలయంలో బుధవారం కార్తిక పూజలు వైభవంగా జరిగాయి. ఆలయ వ్యవస్థాపకుడు అప్పాస్వామి ఆధ్వర్యంలో ఉదయం మహాన్యాస పూర్వక ఏకాదశ ద్వార రుద్రాభిషేకం, అమృత పాశుపత రుద్రాభిషేకం, విశేష ఆరాధనలు, సత్యనారాయణస్వామి వ్రతం, సాయంత్రం కుంభపూజ, అమృత రుద్రాభిషేకాలు, దీపాలంకరణలు, భక్తుల స్వహస్తాలతో శివుడికి క్షీరాభిషేకం, జ్వాలాతోరణం ప్రదక్షిణ జరిపారు.

కోలాహలంగా కృతికోత్సవం

మొదటిరోడ్డు శివాలయంలో..

అనంత సాంస్కృతికం: నగరంలో బుధవారం రాత్రి కృతికోత్సవం వైభవోపేతంగా జరిగింది. ప్రతి దేవాలయానికి భక్తజనం తరలివచ్చి ఉత్సవాన్ని కనులారా తిలకించారు. దీపోత్సవం అనంతరం జ్వాలాతోరణ ఉత్సవాలు ఆకట్టుకున్నాయి.

సత్యదేవాలయంలో జ్వాలాతోరణం

జోహ్రాన్ గెలుపు చరిత్రాత్మకం: సీపీఎం

ఆర్కేనగర్ (అనంతపురం), న్యూస్‌టుడే: అమెరికా దేశంలో ప్రత్యామ్నాయ సోషలిస్టు భావాలు కల్గిన వ్యక్తి డెమోక్రటిక్ పార్టీ అభ్యర్థి జోహ్రాన్ మమ్దానీ న్యూయార్క్ మేయర్‌గా ఎన్నిక కావడం ప్రజా విజయమని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వెంకటేశ్వరరావు, రాంభూపాల్‌లు పేర్కొన్నారు. వారు బుధవారం నగరంలోని ఆ పార్టీ జిల్లా కార్యాలయంలో నిర్వహించిన జిల్లా కమిటీ సమావేశంలో పాల్గొన్నారు. బడా కార్పొరేటు శక్తులపై జోహ్రాన్ గెలవడం గొప్ప విషయమన్నారు. ట్రంప్ కుట్రలను, కుతంత్రాలను, బెదిరింపులను ఎదిరించి గెలిచారన్నారు. జిల్లా కార్యదర్శి నల్లప్ప, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు శ్రీనివాసులు, బాలరంగయ్య పాల్గొన్నారు.

వైభవంగా సామూహిక వ్రతాలు

సత్యదేవుని సన్నిధిలో వ్రతమాచరిస్తున్న భక్తులు

పాతూరు దత్త మందిరంలో మూలమూర్తి

అనంత సాంస్కృతికం: కార్తిక పౌర్ణమి సందర్భంగా బుధవారం పలు ఆలయాల్లో సామూహిక సత్యనారాయణస్వామి వ్రతాలు వైభవంగా జరిగాయి. అశోక్‌నగర్‌లోని సత్యదేవాలయం, హౌసింగ్‌బోర్డు, తపోవనం వేంకటేశ్వరాలయాలు, మొదటి రోడ్డులోని రాఘవేంద్ర స్వామి మఠం, అరవింద మందిరం, చెరువుకట్ట, వేమన భవన్ ఎదురుగా, రెవెన్యూ కాలనీ, మారుతినగర్, మొదటిరోడ్డులోని శిర్డీ సాయిబాబా ఆలయాలు, పాతూరు దత్తమందిరం, నసనకోట ముత్యాలమ్మ ఆలయాల్లో వ్రతాలు జరిగాయి. ముఖ్యంగా అశోక్‌నగర్‌లోని సత్యదేవాలయంలో అధిక సంఖ్యలో భక్తులు రావడంతో విడతలుగా సామూహిక వ్రతం చేయించారు.

అవీ.. ఇవీ.. అన్నీ..

జిల్లా స్థాయి చెకుముకి సంబరాలకు ఎంపిక

రాప్తాడు, న్యూస్‌టుడే: రాప్తాడు మండలం నుంచి జిల్లా స్థాయి చెకుముకి పోటీలకు రెండు జట్లు ఎంపికైనట్లు జేవీవీ జిల్లా ప్రధాన కార్యదర్శి వీరరాజు తెలిపారు. ప్రభుత్వ ఉన్నత పాఠశాల విభాగం నుంచి ఆదర్శ పాఠశాల 8, 9, 10వ తరగతి విద్యార్థులు జ్ఞానేశ్వర్, త్రిలోచన్, వెంకట సాయి. ప్రైవేట్ విభాగం నుంచి మాంటిస్సోరి స్కూల్ 8, 9, 10వ తరగతి విద్యార్థులు అమరేశ్వర్, దర్శన్, సాయిచరిత వీరందరూ ఈ నెల 23న జరిగే జిల్లా స్థాయి చెకుముకి సంబరాల్లో పాల్గొంటారు.

విద్యార్థులు, ఆచార్యుల హాజరెలా ఉంది?

ఎస్కేయూ, న్యూస్‌టుడే: విద్యార్థులు, ఆచార్యుల హాజరు ఎలా ఉందని ఎస్కేయూ ఇన్‌ఛార్జి వీసీ ఆచార్య అనిత ఆరా తీశారు. ఇన్‌ఛార్జి వీసీ బుధవారం ఎస్కేయూలోని ఆర్ట్స్ విభాగాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. విద్యార్థులు, ఆచార్యులు, అకడమిక్ కన్సల్టెంట్ల హాజరు పట్టికను పరిశీలించారు. అనంతరం విద్యార్థులతో చర్చించారు. తరగతులు ఎలా జరుగుతున్నాయని అడిగి తెలుసుకున్నారు. తరగతులు క్రమం తప్పకుండా జరగాలన్నారు. బోధన సక్రమంగా నిర్వహించాలని ఆదేశించారు.

‘అభివృద్ధిని చూసి ఓర్వలేక తప్పుడు ప్రచారం’

బళ్లారిరోడ్డు, న్యూస్‌టుడే : అనంతపురం నగరంలో ఎమ్మెల్యే దగ్గుపాటి ఆధ్వర్యంలో జరుగుతున్న అభివృద్ధి పనులను చూసి ఓర్వలేక కొంతమంది వైకాపా నాయకులు తప్పుడు ప్రచారాలు చేస్తున్నారని 40వ డివిజన్ తెదేపా ఇన్‌ఛార్జ్ నలబోలు మధురాయల్ పేర్కొన్నారు. బుధవారం బళ్లారి రోడ్డులోని ఓ కార్యాలయంలో ఆయన విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. ఎన్నికల్లో ప్రజలు వైకాపాను ప్రతిపక్ష హోదా కూడా లేకుండా ఓడించినా భ్రమలో తప్పుడు ప్రచారాలతో ప్రజలను మభ్యపెడుతున్నారన్నారు.

‘పాపంపేట భూములకు కాపరిగా ఉంటా’

అనంత నగరపాలక, న్యూస్‌టుడే: పాపంపేట భూములు ఇతరు చేతికి వెళ్లకుండా కాపరిగా ఉంటానని రాప్తాడు మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాశ్‌రెడ్డి పేర్కొన్నారు. బుధవారం వైకాపా కార్యాలయంలో విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. పాపంపేట భూముల కబ్జా చేయాలనుకున్న వారిలో ఎమ్మెల్యే పరిటాల సునీత, శ్రీరామ్ పాత్ర ఉందని ఆరోపించారు. తప్పుడు ధ్రువపత్రాలు మంజూరు చేసిన సర్వేయర్, వీఆర్‌ఓను సస్పెండ్ చేసి అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. సీబీఐ విచారణ చేస్తే అన్ని విషయాలు వెలుగులోకి వస్తాయన్నారు.

ఆంధ్రా క్రికెట్ జట్టుకు ఎంపికైన డిగ్రీ విద్యార్థి

ఎస్కేయూ, న్యూస్‌టుడే: అండర్-23 ఆంధ్రా క్రికెట్ జట్టుకు ఎస్వీ డిగ్రీ కళాశాలకు చెందిన విద్యార్థి మల్లికార్జున ఎంపికయ్యారు. బీబీఏ మొదటి సంవత్సరం చదువుతున్న మల్లికార్జున ఎంపిక కావడం అభినందనీయమని కళాశాల వైస్ ఛైర్మన్ చక్రధర్‌రెడ్డి అన్నారు. ఈనెల 9 నుంచి బరోడాలో జరిగే వన్‌డే క్రికెట్ మ్యాచ్‌లో ఆడనున్నాడు. ప్రిన్సిపల్ ప్రసాద్, ఏవో శ్రీనాథ్, పీడీ శ్రీనివాసులు నాయక్ ఆ విద్యార్థిని అభినందించారు.

మల్లికార్జునను అభినందిస్తున్న ఎస్వీ డిగ్రీ కళాశాల అధ్యాపకులు

తెరపై ఈనాడు

అనంతపురం(కమలానగర్), న్యూస్‌టుడే : గంగ : **కె-ర్యాంప్,** గౌరి, నీలిమ : **మాస్ జాతర,** తరంగిణి : **బైసన్,** ఎస్వీ సినిమా, త్రివేణి : **బాహుబలి,** శాంతి : **కాంతార-I,** సుధా : **డ్యూడ్.**

‘మోసాలు చేసి ప్రవచనాలు చెబితే నమ్మరు’

రాంనగర్ (అనంతపురం), న్యూస్‌టుడే : వైకాపా జిల్లా అధ్యక్షుడు అనంత వెంకట్రామిరెడ్డి ప్రవచనాలు చెబితే ఎవరూ నమ్మరని అనంతపురం జిల్లా తెదేపా అధికార ప్రతినిధి సరిపూటి రమణ పేర్కొన్నారు. బుధవారం అనంతపురం అర్బన్ తెదేపా కార్యాలయంలో పలువురు నాయకులతో కలిసి రమణ మాట్లాడారు. మీరు ఎంత నిజాయతీపరులో ప్రజలకు తెలుసుకుని, అందుకనే మీ పార్టీని పక్కన వెట్టారని ఎద్దేవా చేశారు. సమయం కోసం వేచి చూస్తున్నామని, అవసరమైనప్పుడు మీ అవినీతి బయట పెడతామన్నారు. గతంలో 50 డివిజన్లు, 4 పంచాయతీలు గెలుచుకున్నామని గర్వంగా చెప్పుకుంటున్నారు.. అది మీరు ఏకపక్షంగా రిగ్గింగ్ చేసుకుని గెలిచింది కాదా? అని ప్రశ్నించారు. ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్‌పై వ్యక్తిగతంగా మాట్లాడటం సరికాదని హితవు పలికారు. అనంత వెంకట్రామిరెడ్డి చేసిన వ్యాఖ్యలపై తెలుగు మహిళ రాష్ట్ర అధికార ప్రతినిధి తేజస్విణి స్పందించారు. రిటైర్ అయ్యే వయసులో సెటైర్లు వేస్తున్నారన్నారంటూ మండిపడ్డారు.

మాట్లాడుతున్న సరిపూటి రమణ, తదితరులు

వేతనాల్లో దోపిడీ చేస్తున్నారు..

అనంతపురం (కమలానగర్), న్యూస్‌టుడే : ప్రభుత్వ ఆసుపత్రిలో పనిచేస్తున్న సెక్యూరిటీ సిబ్బంది వేతనాల్లో గుత్తేదారులు దోపిడీ చేస్తున్నారని ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు రాజేష్‌గౌడ్ ఆరోపించారు. సెక్యూరిటీ సిబ్బందికి జీవో నం: 138 ప్రకారం వేతనాలు ఇవ్వాలంటూ సిబ్బందితో కలిసి ఏఐటీయూసీ నాయకులు నిరసన చేపట్టారు. బుధవారం ప్రభుత్వ సర్వజనాసుపత్రి సూపరింటెండెంట్ సుబ్రహ్మణ్యం ఛాంబర్‌లో బైఠాయించి నినాదాలు చేశారు. సెక్యూరిటీ సిబ్బందికి ఈపీఎఫ్, ఈఎస్ఐ కలిపి రూ.18,600 వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు. కేవలం రూ.12,000 వేతనం ఇస్తూ గుత్తేదారులు దోపిడీకి పాల్పడుతున్నారన్నారు. డిమాండ్లను పరిష్కరించకపోతే సమ్మెలోకి వెళ్తామని హెచ్చరించారు.

ఆసుపత్రి సూపరింటెండెంట్ ఛాంబర్‌లో నిరసన చేస్తున్న సెక్యూరిటీ సిబ్బంది, ఏఐటీయూసీ నాయకులు

చికిత్స పొందుతూ వంట మనిషి మృతి

అనంత నేరవార్తలు: ఈ నెల 31న రోడ్డు ప్రమాదంలో గాయపడి ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మూడో రోడ్డుకు చెందిన వ్యక్తి మృతి చెందాడు. త్రీటౌన్ పోలీసులు తెలిపిన వివరాల మేరకు.. నాగరాజారావు (51) నగరంలో మూడో రోడ్డులో నివాసం ఉంటున్నాడు. అతడు శుభకార్యాలకు వంట మనిషిగా పనిచేస్తుండేవాడు. ఈనెల 31న అరవిందనగర్‌లో సత్యసాయి కల్యాణ మంటపంలో పెళ్లిలో వంట చేయడానికి వెళ్లాడు. అదే రోజు రాత్రి ఇంటికి టీవీఎస్‌లో వెళ్తుండగా, మూడో రోడ్డులో స్పీడ్ బ్రేకరు వద్ద అదుపు తప్పి ప్రమాదవశాత్తు కిందపడ్డాడు. తలకు తీవ్రగాయాలు కావడంతో అపస్మారకస్థితికి వెళ్లాడు. కుటుంబ సభ్యులు క్షతగాత్రుడిని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికి తరలించగా, అక్కడ చికిత్స పొందుతూ బుధవారం మృతి చెందాడు.

IN THE COURT OF THE PRL. SENIOR CIVIL JUDGE, ANANTHAPURAMU.
E.P.No: 258/2017 in O.S.No: 19/2017

Between

M.Surya Prakash S/o Veeranarappa, Cultivation, Residing at Bondalawada Village, Narpala Mandal, Anantapur District **... Petitioner/ D.Hr.**

V/S

C.Lingama Naidu S/o C.Narayanappa, Residing at Maruru village, Rapthadu Mandal, Anantapuramu District.
Now residing at Flat No. 101, Apex Apartment, 3rd road, Anantapuramu.
... Respondent/ J.Dr

వేలం ప్రకటన

అర్జీదారుడు ఇ.పి. మొత్తమును రాబట్టుటకు J.Drకు సంబంధించిన ఈ క్రింది షెడ్యూలు దాఖల ఆస్తిని పై తెలిపిన కోర్టులో వేలమునకు తెచ్చియున్నారు. వేలములో పాల్గొనదలచినవారు **01-12-2025**వ తేది ఉదయం 10.30 గంIIలకు పై కోర్టులో హాజరై కోర్టు షరతులకు లోబడి వేలములో పాల్గొనవచ్చును.

SCHEDULE

Property situated in Maruru Village fields of Rapthadu Mandal within R.D. and S.R.D. of Anantapuramu.
Govt. Dry Sy. No. 517-1, extent Ac. 2.10 full.
D.Hr. Value Rs. 10,00,000/-
అమీనా వాల్యు రూ. 84,00,000/-
Market Value Rs. 7,35,000/-
(కోర్టు వారి ఉత్తర్వుల మేరకు)

B.VIJAYA KUMAR, Advocate, Ananthapuramu. Cell: 9440286003

పిచ్చి మొక్కలు తొలగించరా?

శ్రీనగర్ కాలనీ వాటర్ ట్యాంక్ ఎదురుగా భారీగా చెట్లు, పిచ్చి మొక్కలు పెరిగి అడవిని తలపిస్తోంది. తరచూ విషసర్పాలు సంచరిస్తున్నందున భయాందోళనలు చెందుతున్నామని స్థానికులు తెలిపారు. స్థానికంగా సమస్యలపై సచివాలయంలో ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదని స్థానికుడు రాజేష్ చౌదరి తెలిపారు. వీధి దీపాలు వెలగడం లేదని, డ్రైనేజీ కాలువలు శుభ్రం చేయడం లేదని ప్రజలు చెబుతున్నారు. నగర కార్పొరేషన్ అధికారులు స్పందించి చర్యలు చేపట్టాలని కోరుతున్నారు.

- న్యూస్‌టుడే, రుద్రంపేట

ఆవుల మందలతో భయాందోళన

అనంతపురం నగరం కళ్యాణదుర్గం జాతీయ రహదారిలో వాహనాలు రద్దీగా తిరుగుతున్నాయి. ఎక్కడ పడితే అక్కడే ఆవులు మందలు గుంపులు గుంపులుగా రహదారిపై అడ్డంగా తిరగడంతో వాహనదారులు ఇబ్బందులు కలిగిస్తున్నాయి. చాలామంది వాహనదారులు కిందపడి గాయాల పాలయ్యారు. ద్విచక్ర వాహనాలను ఎక్కడ తోస్తాయన్న భయం వాహనదారుల్లో వెంటాడుతోంది. బెంగళూరు-హైదరాబాద్ జాతీయ రహదారి వంతెన నుంచి పాపంపేటలోని జొన్న ఐరన్‌మార్ట్ వరకు రోడ్డుపై ఆవులు ఉంటున్నాయి. **- న్యూస్‌టుడే, రాంనగర్ (అనంతపురం)**

శిథిల భవనం.. పొంచి ఉన్న ముప్పు

నగరంలోని పలు ప్రాంతాల్లో పాతబడిన భవనాలపై మొక్కలు పెరిగి ప్రమాదకరంగా పరిణమించాయి. మొక్కే కదా అని వదిలేస్తే భవనాలను కూల్చే స్థాయికి ఎదుగుతున్నాయి. నగరంలోని ఆర్ అండ్ అతిథి గృహ ఆవరణలో ఓ భవనంలో ఒకప్పుడు వీఐపీ అతిథులకు విడిది కోసం గదులు కేటాయించేవారు. ప్రస్తుతం భవనం పాతదైపోయింది. ఖాళీగా ఉన్న ఆ భవనంపై మొక్కలు పెరిగా చెట్టుగా మారి భవనం కూలే స్థితికి చేరింది. - **న్యూస్‌టుడే, కమలానగర్**

విద్యార్థులకు క్విజ్ పోటీలు

అనంతపురం విద్య, న్యూస్‌టుడే: భారత్‌కో జానో అనే అంశంపై భారత్‌వికాస్ పరిషత్ ఆధ్వర్యంలో విద్యార్థులకు క్విజ్ పోటీలు నిర్వహించారు. ఎస్ఎస్‌బీఎన్ కళాశాలలో బుధవారం ఈ పోటీలు జరిగాయి. వివిధ పాఠశాలల విద్యార్థులు ఈ పోటీల్లో పాల్గొన్నారు. విశ్వభారతి పాఠశాలకు చెందిన విద్యార్థులు మొదటి స్థానంలో నిలిచి ప్రాంతీయ స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. పేస్ ఇంగ్లిష్ మీడియం పాఠశాల విద్యార్థులు రెండోస్థానంలో, గుడ్ చిల్డ్రన్ పాఠశాల విద్యార్థులు తృతీయ స్థానంలో నిలిచారు. విద్యార్థులందరికీ ప్రశంసాపత్రాలు అందజేశారు. భారత వికాస్ పరిషత్ కన్వీనర్ పరచూరి రమేష్‌బాబు, కోశాధికారి సుంకు వేణుగోపాల్, ఉపాధ్యక్షుడు సుబ్రహ్మణ్యం, కార్యదర్శి హరికృష్ణ, క్విజ్ మాస్టర్ ప్రసాద్, ప్రణతి పాల్గొన్నారు.

ప్రశంసాపత్రాలతో విద్యార్థులు, భారత వికాస్ పరిషత్ ప్రతినిధులు

(c) eenadu

వీరభద్రాలయంలో జ్వాలాతోరణం వెలిగిస్తున్న మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి

లక్కిరెడ్డిపల్లె: కోటి దీపోత్సవంలో పాల్గొన్న మహిళలు

కార్తిక పున్నమి వేళ ఆలయాలు దేదీప్యంగా వెలిగాయి.. జిల్లాలోని ప్రముఖ శైవ క్షేత్రాల్లో దీపాలు వెలిగించడానికి భక్తులు తండోపతండాలుగా తరలి వచ్చారు.. ఆలయాల్లో జ్వాలా తోరణాలు ఏర్పాటు చేసి భక్తులకు ప్రవేశాలు కల్పించారు. తెల్లవారుజాము నుంచే మహిళలు ఆలయాలకు పోటెత్తారు. కార్తిక దీపాలు పెట్టి మొక్కులు తీర్చుకున్నారు. రాయచోటిలో జ్వాలాతోరణాన్ని మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి వెలిగించారు. - **న్యూస్‌టుడే, జిల్లా బృందం**

మలంగ్ షా పీరి.. గంధోత్సవ భేరి!

చాదర్ సమర్పిస్తున్న దర్గా పీఠాధిపతి ఆరీఫుల్లా హుస్సేనీ, పక్కన సంగీత దర్శకుడు ఏఆర్ రెహమాన్, వివిధ పార్టీల నాయకులు

కడప చిన్నచౌకు, బిల్టప్, న్యూస్‌టుడే: ప్రసిద్ధిగాంచిన కడప అమీన్ పీర్ (పెద్ద దర్గా) దర్గా ఉరుసులో భాగంగా బుధవారం గంధోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. గంధానికి ప్రముఖ సంగీత దర్శకులు ఏఆర్ రెహమాన్ హాజరయ్యారు. ఆయన దగ్గరుండీ దర్గాలో గంధం సమర్పించారు. ఉరుసు సందర్భంగా పెద్ద దర్గా భక్తులతో కిక్కిరిసిపోయింది. వివిధ రకాల దుకాణ సముదాయాలతో నిండిపోయింది. సాయంత్రం పెద్ద దర్గాలో వాయిద్యాల నడుమ భక్తిశ్రద్ధలతో దర్గా పీఠాధిపతి ఆరీఫుల్లా హుస్సేని ఆధ్వర్యంలో మలంగ్‌షాను పీరి స్థానంలో కూర్చోబెట్టి సీల్ వేశారు. మూడో రోజు మలంగ్‌షాను పీరి స్థానం నుంచి తరలిస్తారు. అప్పటి వరకు ఆయన కూర్చున్న స్థానం నుంచి ఒక్క ఇంచు కూడా కదలరు. వేసిన సీల్ చెక్కు చెదరదు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు దర్గాలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి మొక్కులు తీర్చుకున్నారు. రాత్రి 10 గంటలకు పీఠాధిపతి నివాసం నుంచి పండితులు, శిష్య బృందాలతో ఊరేగింపుగా గంధం తీసుకొచ్చి, పూల చాదర్‌తో పాటు సమర్పించారు. డప్పు వాయిద్యాలు, పకీర్ల విన్యాసాలు ప్రత్యేకంగా ఆకట్టుకున్నాయి. గంధోత్సవాన్ని తిలకించేందుకు భారీగా భక్తులు ఎగబడ్డారు. రాత్రి 10 గంటలకు ప్రముఖ విద్వాంసులతో ఖవ్వాలి నిర్వహించారు.

దర్గా ఆవరణలో పకీర్ల విన్యాసాలు

పెట్టెలున్నాయి.. మందులడగకు!

● బస్సుల్లో కనిపించని ఫస్ట్ ఎయిడ్ బాక్సులు
● నిర్వహణ వదిలేసిన ప్రజా రవాణా సంస్థ

రాయచోటి, పీలేరు, మదనపల్లె అర్బన్, రాజంపేట, న్యూస్‌టుడే: ఆర్టీసీ బస్సు ప్రయాణం సురక్షితమని 80 శాతం మంది ప్రయాణికులు వెళ్తున్నారు. బస్సుల్లో అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనపై అధికారులు దృష్టి సారించడం లేదు. బస్సులు ప్రమాదానికి గురైతే ప్రయాణికులకు కనీసం ప్రథమ చికిత్స కూడా లభించడం లేదు. దగ్గరలోని ఆసుపత్రికి వెళ్లే వరకు రక్తమోడుతూ వెళ్లాల్సిందే. తాత్కాలిక ఉపశమనంగా ఆర్టీసీ బస్సుల్లో గతంలో ప్రథమ చికిత్స పెట్టెల్లో మందులు అందుబాటులో ఉండేవి. గత వైకాపా ప్రభుత్వం ఆర్టీసీని పూర్తిగా నిర్వీర్యం చేయడంతో ప్రయాణికుల భద్రత గాలికి వదిలేసినట్లయింది. రాష్ట్రంలో జరుగుతున్న వరుస ప్రమాదాల నేపథ్యంలో అధికారులు ప్రథమ చికిత్స పరికరాలను ప్రయాణికులకు అందుబాటులో ఉంచాల్సి ఉన్నా ఆ దిశగా చర్యలు లేవనే చెప్పవచ్చు.

జిల్లాలో పరిస్థితి ఇది

- ఆర్టీసీ డిపోలు: 5 (మదనపల్లె-1, మదనపల్లె-2, రాయచోటి, రాజంపేట, పీలేరు)
- మొత్తం బస్సులు: 510
- అద్దె సర్వీసులు: 143
- పల్లె వెలుగు: 363
- అల్ట్రా డీలక్స్: 27
- ఎక్స్‌ప్రెస్: 90
- రోజు తిరిగే కిలో మీటర్లు: 1.84 లక్షలు
- ఆశ్రయించే ప్రయాణికులు: 1.41 లక్షలు
- రాబడి: రూ.65.65 లక్షలు

● జిల్లాలో ఆర్టీసీ బస్సుల రాకపోకలు పెరుగుతున్నాయి. ప్రయాణికుల రద్దీని దృష్టిలో ఉంచుకొని అధికారులు కొత్త సర్వీసులను ప్రారంభిస్తున్నారు. రవాణాశాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి రాయచోటి శాసనసభ్యుడు కావడంతో నాలుగు పర్యాయాలు జిల్లాకు కొత్త బస్సులను మంజూరు చేయించారు. బస్సుల్లో ఉండాల్సిన వసతులపై అధికారులతో సమీక్షించాల్సి ఉన్నా ఆ దిశగా ఉన్నతాధికారుల చర్యలు లేవనే చెప్పవచ్చు. ● జిల్లాలో రాయచోటి, రాజంపేట, మదనపల్లె-1, 2, పీలేరు డిపోలు ఉన్నాయి. రాయచోటి ఆర్టీసీ డిపోలో 131 ఆర్టీసీ బస్సులు ఉండగా వాటిలో కేవలం 50 బస్సులకు మాత్రమే ప్రథమ చికిత్స కిట్లు అందుబాటులో ఉంచారు. మిగిలిన బస్సులలో లేవు. పీలేరు, మదనపల్లె, రాజంపేట డిపోల్లోని 80 శాతం బస్సుల్లో కిట్లు లేవు. ఉన్న వాటిలో కూడా చాలా వరకు మందులు కాలం చెల్లినవే ఉన్నాయని ప్రయాణికులు అంటున్నారు.

పేరుకే ఫస్ట్‌ఎయిడ్ బాక్సు లోపల అంతా ఖాళీయే

పీలేరులోని బస్సులో ప్రథమ చికిత్స పెట్టెలో టికెట్ల రోల్స్

నిబంధనలేం చెబుతున్నాయంటే..

మోటారు వాహనాల చట్టం ప్రకారం ఆర్టీసీ, విద్యా సంస్థల బస్సుల్లో ప్రథమ చికిత్స పెట్టెలు తప్పనిసరిగా ఏర్పాటు చేయాలి. ఇందులో దూది, కత్తెర, టించర్, అయోడిన్, యాంటిసెప్టిక్ క్రీం, కాటన్ బ్యాండేజీ, వాటర్ ప్రూఫ్ ప్లాస్టర్ వంటివి ఉండాలి. ఆర్టీసీ బస్సుల్లో డ్రైవర్ సీటు వెనకాల ఈ ప్రథమ చికిత్స పెట్టె ఉండాలి. ఏదైనా బస్సు ప్రమాదం జరిగితే తాత్కాలికంగా ప్రథమ చికిత్స చేసేందుకు ఆ పెట్టెలో ఉన్న సామగ్రితో కండక్టర్ ప్రథమ చికిత్స చేయాల్సి ఉంటుంది. ● జిల్లాలోని బస్సుల్లో చాలా వరకు ప్రథమ చికిత్స పెట్టెలు కనుమరుగయ్యాయి. కొన్ని బస్సుల్లో పెట్టెలున్నా మందులు ఉండడం లేదు. అందులో డ్రైవర్లకు సంబంధించిన సామగ్రి లేదా కండక్టర్లు టికెట్ రోల్సు పెట్టుకుంటున్నారు. కొన్ని వస్సుల్లో ఈ పెట్టెకు సీల్ వేశారు.

షికారే.. ఉపాధిగా మారె

ఈ చిత్రం చూశారా.. కారులో టమాటాలను విక్రయిస్తున్న ఈయన చిత్తూరు జిల్లా సోమల మండలం వల్లిగట్ల గ్రామానికి చెందిన రైతు రెడ్డెప్పరెడ్డి.. తాను పండించిన పంటకు గిట్టుబాటు ధర రాకపోవడంతో సొంత కారును మొబైల్ సంతగా మార్చి బుధవారం వాల్మీకిపురం వారపు సంతలో ఇలా విక్రయాలు చేపట్టారు. కిలో టమాటాలను హోల్‌సేల్‌గా విక్రయిస్తే కిలో రూ.5కు కొంటున్నారని.. అందుకే తానే స్వయంగా వారపు సంతల వద్దకు వెళ్లి కిలో రూ.15కు అమ్ముతున్నట్లు చెప్పారు. మార్కెట్‌లో కిలో టమాట రూ.20కి విక్రయిస్తుండగా తాను రూ.5 తగ్గించి అమ్మడం ద్వారా గిరాకీ లభిస్తోందని విలాసానికి కొన్న కారే తనకు ఉపాధిగా మారిందని చెప్పారు. - **న్యూస్‌టుడే, వాల్మీకిపురం**

గుర్రంకొండ బడిలో మత్తు కలకలం!

గుర్రంకొండ, న్యూస్‌టుడే: గుర్రంకొండలోని ఓ పాఠశాల ఆవరణలో మత్తు పదార్థాల సేవనం కలకలం రేపింది. ఈ విషయం జిల్లా కేంద్రానికి పాకడంతో వెంటనే విచారణ చేపట్టి నివేదిక ఇవ్వాలని జిల్లా విద్యాశాఖాధికారులు ఎంఈవో సురేంద్రబాబును ఆదేశించారు. ఓ ఉన్నత పాఠశాలలో విద్యార్థులు మత్తు పదార్థాలను సేవిస్తున్నారన్న సమాచారంతో హెచ్ఎం వెంబడించగా వారంతా పరారయ్యారు. దీనిపై అతని వివరణ కూడా నమోదు చేయాలని ఆదేశించారు. ఈ ఘటన కలకలం రేపింది.

బాలికా.. శిక్షణ పొందితే నువ్వే కాళిక

ఆత్మరక్షణ విద్యపై తరగతులు
జిల్లాలో 263 పాఠశాలలు ఎంపిక

పథకం : రాణి లక్ష్మీబాయి ఆత్మరక్షణ శిక్షణ
ఎంపిక చేసిన పాఠశాలలు : 263
ఆయా బడులలో బాలికల సంఖ్య : 41,795
ఏమేం నేర్పుతారు : జూడో, కరాటే, మార్షల్ ఆర్ట్స్, బాక్సింగ్

కరాటే సాధనలో బాలికలు

కంభంవారిపల్లి, రాజంపేట, న్యూస్‌టుడే: కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత విద్యా వ్యవస్థలో పలు మార్పులు తీసుకొచ్చింది. ఇటీవల బాలికలపై అఘాయిత్యాలు పెరుగుతుండటంతో ప్రభుత్వం, దానిపై దృష్టి సారించింది. బాలికలకు ఆత్మరక్షణ ముఖ్యమని గుర్తించింది. వారికి కరాటేలో శిక్షణ ఇవ్వాలని నిర్ణయించింది. కరాటే శిక్షణతో దేహ దారుఢ్యం, మానసిక ఆరోగ్యాన్ని మెరుగు పరచడం, అవసరమైనప్పుడు ఆత్మ రక్షణకు ఉపయోగించుకోవడమే లక్ష్యంగా పాఠశాలల్లో బాలికలకు శిక్షణ ఇవ్వనున్నారు. 'రాణి లక్ష్మీబాయి ఆత్మరక్షణ శిక్షణ' పేరుతో ఈ నూతన పథకాన్ని ప్రారంభించనున్నారు. ● గతంలో తెదేపా ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు బాలికలకు కరాటేలో శిక్షణ కార్యక్రమాన్ని పాఠశాలల్లో అమలు చేశారు. ఈ శిక్షణ కార్యక్రమం బాలికలకు ఉపయోగకరంగా ఉండేది. తరువాత అధికారంలోకి వచ్చిన వైకాపా కరాటే శిక్షణను నిలిపివేసింది. తిరిగి కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత బాలికల భద్రతపై దృష్టి పెట్టి, కరాటే శిక్షణను ప్రారంభించింది. ● జిల్లాలో 6వ తరగతి నుంచి ఇంటర్మీడియట్ చదువుతున్న బాలికలకు రెండు నెలల పాటు శిక్షణ ఇవ్వనున్నారు. రెండు నెలల్లో 20 తరగతులు నిర్వహిస్తారు. ఒక్కో తరగతి 90 నిమిషాల పాటు జరుగుతుంది. 90 నిమిషాల పాటు కరాటేలో శిక్షణ ఇస్తారు. రూపేష్ ఎడ్యుకేషనల్ వెల్ఫేర్ సొసైటీ ద్వారా ఎంపికైన 263 పాఠశాలల్లోని బాలికలకు కరాటేలో శిక్షణ ఇవ్వనున్నారు.

అనిశా ఆకస్మిక దాడులు

● రాజంపేట సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో తనిఖీలు
● బిత్తర పోయిన అధికారులు.. పరారైన లేఖర్లు

రాజంపేటలోని సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం

మాట్లాడుతున్న ఏసీబీ సీఐ నాగరాజు

రాజంపేట, రాజంపేట గ్రామీణ, న్యూస్‌టుడే: రాజంపేట సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో ఏసీబీ ఆకస్మిక తనిఖీలు కలకలం రేపాయి. అవినీతి, అక్రమాల ఆరోపణల నేపథ్యంలో సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో బుధవారం అనిశా అధికారులు దాడులు చేశారు. కార్యాలయంలోకి రాగానే తలుపులు మూసివేసి లోపలున్న వారిని బయటకు వెళ్లకుండా కట్టడి చేశారు. కార్యాలయంలోని దస్త్రాలు స్వాధీనం చేసుకుని పూర్తిస్థాయి విచారణ చేపట్టారు. నిబంధనల మేరకు రిజిస్ట్రేషన్లు జరిగాయా? ఏమైనా అవకతవకలు చోటుచేసుకున్నాయా? అన్న విషయాలపై దృష్టి సారించారు. ఉదయం 11 గంటల ప్రాంతం నుంచి రాత్రి 8 గంటల వరకు పరిశీలన కొనసాగింది. కార్యాలయంలో సబ్‌రిజిస్ట్రార్ అందుబాటులో లేకపోగా దస్తావేజు లేఖర్లు తమ గదులకు తాళాలు వేసి పరారయ్యారు. తనిఖీల కవరేజీకి మీడియాను కూడా అనుమతించలేదు. అనంతరం ఏసీబీ సీఐ నాగరాజు మీడియాతో మాట్లాడారు. సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయంలో అవకతవకలపై తమకు వచ్చిన ఫిర్యాదుల మేరకు ఆకస్మిక తనిఖీలు చేపట్టామన్నారు. ఆదాయ రిజిస్ట్రేషన్లు, ఇతర అంశాలపై విచారణ చేపట్టామన్నారు. పూర్తి వివరాలు త్వరలో వెల్లడిస్తామని చెప్పారు.

ఉక్కు సంకల్పం.. యువతకు ఆదర్శం

విద్యార్థులకు బహుమతులు అందజేస్తున్న మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి, భాజపా జిల్లా అధ్యక్షుడు సాయి లోకేశ్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నాగోతు రమేశ్‌నాయుడు

కొత్తపేట (రాయచోటి), న్యూస్‌టుడే: దేశ సమైక్యతకు సర్దార్ వల్లభ్ భాయ్ పటేల్ చేసిన కృషి ప్రజలు ఎప్పటికీ మరువరని రాష్ట్ర రవాణా యువజన క్రీడల శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి తెలిపారు. మై భారత్ (నెహ్రూ యువ కేంద్రం, కడప) ఆధ్వర్యంలో రాయచోటిలో బుధవారం నిర్వహించిన ఏక్తా దివస్ ర్యాలీని ఆయన ప్రారంభించారు. సర్దార్ వల్లభ్ భాయ్ పటేల్ చేసిన కృషి వల్లనే అఖండ భారతం ఏర్పడిందన్నారు. చిన్న రాష్ట్రాలను ఏకం చేయడంతోనే ఐకమత్యం ఉంటుందన్నారు. ఉక్కు మనిషి సంకల్పం గట్టిదని యువతకు ఆదర్శం కావాలన్నారు. యువత గట్టి సంకల్పంతో ముందుకు వెళితే ఏదైనా సాధించవచ్చన్నారు. ఉక్కు మనిషి ఆశయాలకు అనుగుణంగా ప్రస్తుత ప్రభుత్వం నడుస్తోందని భాజపా రాష్ట్ర కార్యదర్శి నాగోతు రమేష్‌నాయుడు చెప్పారు. ఆయన స్ఫూర్తితోనే కన్యాకుమారి నుంచి కాశ్మీర్ వరకు భారతదేశాన్ని ఏకం చేశారని తెలిపారు. అనంతరం ఏక్తా దివస్‌పై ప్రతిజ్ఞ చేయించారు. విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు. జిల్లా యువజన అధికారి ప్రదీప్‌కుమార్, గణాంకాధికారి ఎంసీ బాబురెడ్డి, వాలంటీర్ల సెలక్షన్ కమిటీ సభ్యులు నరేంద్రరాజు, గజపతిరాజు, సురేంద్రారెడ్డి, భాజపా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు పి.శ్రీనివాసరాజు, జిల్లా క్రీడా అధికారి చంద్రశేఖర్, ప్రేమానందం, వెంకటేశ్వర్లు, బాలాజీ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

విష పూరితం.. సర్వవ్యాపితం

రాయచోటి గ్రామీణ, పట్టణం, న్యూస్‌టుడే: పర్యావరణానికి హాని కలిగిస్తున్న ప్లాస్టిక్ నిర్మూలనకు ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలు ఫలించడం లేదు. ఈ తరుణ సంచుల వాడకాన్ని నిషేధిస్తూ 1986లో పర్యావరణ పరిరక్షణ చట్టం తెచ్చారు. ప్రభుత్వం నగర, పురపాలక సంస్థలు, నగర పంచాయతీల్లో వంద శాతం ప్లాస్టిక్‌ను నిషేధించింది. అధికారుల ఉదాసీనత, రాజకీయ ఒత్తిళ్ల కారణంగా క్షేత్రస్థాయిలో లక్ష్యం ఆచరణకు నోచుకోలేదు. తూతూ మంత్రంగా తనిఖీలు చేపడుతున్నారు. దీంతో ఎటు చూసినా ప్లాస్టిక్ సంచులే దర్శనమిస్తున్నాయి. కాలువల్లో అడ్డుగా నిలిచి మురుగు పారకుండా చేస్తున్నాయి.

మాండవ్య నదిలో పేరుకుపోయిన ప్లాస్టిక్ వ్యర్థాలు

జిల్లా కేంద్రంలో ఇలా..: ● జిల్లా కేంద్రమైన రాయచోటిలో రోజురోజుకూ ప్లాస్టిక్ వాడకం విపరీతంగా పెరిగిపోతోంది. సరైన నిఘా లేకపోవడం, ఉల్లంఘిస్తే కఠిన చర్యలు కూడా తీసుకోవడం లేదన్న విమర్శలు వినిపిస్తున్నాయి. పట్టణంలో దుకాణాలు, వాణిజ్య సముదాయాలు, హోటళ్లలో ఎక్కువగా ప్లాస్టిక్‌ను వినియోగిస్తున్నారు. ● 50 మైక్రాన్ల కంటే తక్కువ మందం గల ప్లాస్టిక్ సంచులను వినియోగించకూడదన్న నిబంధన ఉంది. దీనిని అతిక్రమిస్తే రూ.500 నుంచి రూ.10 వేల వరకు జరిమానా విధించవచ్చు. నిబంధనలు ఎన్ని ఉన్నా ప్లాస్టిక్ వినియోగాన్ని అదుపు చేయడంలో అధికారులు విఫలమవుతున్నారు. ● లక్షకు పైగా జనాభా ఉన్న పట్టణంలో రోజుకు 44 మెట్రిక్ టన్నుల చెత్త ఉత్పత్తి అవుతోంది. ఇందులో సుమారు 70 శాతం వరకు ప్లాస్టిక్ వ్యర్థాలే ఉంటున్నాయి.

నెలకు 500 టన్నుల వరకు వ్యాపారం: ● రాయచోటి పురపాలక పరిధిలో సుమారు 500 టన్నులకు పైగానే ప్లాస్టిక్ కవర్ల వ్యాపారం జరుగుతోంది. పట్టణంలో మూడు హోల్‌సేల్ దుకాణాలు ప్లాస్టిక్‌ను హైదరాబాదు నుంచి తెప్పించి, చిల్లర దుకాణాలకు సరఫరా చేస్తున్నారు. వినియోగించిన ప్లాస్టిక్ కవర్లను నిర్లక్ష్యంగా మురుగు కాలువల్లో పడేస్తున్నారు. ఆ మురుగు నీరు మొత్తం మాండవ్య నదిలో కలుస్తోంది. ఆ వర్షం జలంతో పాటు వచ్చే ప్లాస్టిక్ గుట్టలుగా నదిలో పేరుకుపోతోంది. ● రాయచోటిలో ప్లాస్టిక్ విక్రయించే దుకాణాలు, వాణిజ్య సముదాయాలపై అధికారులు దాడులు చేసి ప్లాస్టిక్ సంచులను స్వాధీనం చేసుకుంటే.. వెంటనే కొందరు రాజకీయ నాయకులు ఫోన్లు చేసి అధికారులపై ఒత్తిడి తెస్తున్నారు. దీంతో చేసేదేమీ లేక స్వాధీనం చేసుకున్న ప్లాస్టిక్ సంచులను కూడా వారికే అప్పగించేస్తున్నట్లు తెలిసింది. దీంతో పురపాలక అధికారులు మన కెందుకులే.. అనుకుంటూ... ప్లాస్టిక్ నిషేధం విషయాన్ని పట్టించుకోవడం మానేశారు. దీంతో పట్టణంలో ప్లాస్టిక్ వాడకం విపరీతంగా పెరిగింది.

ప్రజలు భాగస్వామ్యం కావాలి

పట్టణంలో ప్లాస్టిక్ విక్రయాలపై నిఘా ఉంచాం. వారంలో రెండు, మూడుసార్లు ప్లాస్టిక్ అమ్మే దుకాణాలపై దాడులు చేస్తున్నాం. ప్లాస్టిక్ వినియోగంతో కలిగే అనర్థాల గురించి ప్రజలకు తెలియజేసే విధంగా కార్యక్రమాలు చేపడతాం. ప్లాస్టిక్ వినియోగాన్ని అరికట్టడంలో ప్రజలు కూడా భాగస్వామ్యులు కావాలి. - **రవి, మున్సిపల్ కమిషనర్, రాయచోటి**

విద్యుత్తు ఉపకేంద్రాల్లో ఈవీ ఛార్జింగ్ స్టేషన్లు

తిరుపతి, న్యూస్‌టుడే: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాల మేరకు ఏపీఎస్పీడీసీఎల్ పరిధిలోని జాతీయ రహదారుల వెంట ఈవీ ఛార్జింగ్ స్టేషన్లు ఏర్పాటు చేసే అంశాన్ని పరిశీలిస్తున్నట్లు ఆ సంస్థ సీఎండీ శివశంకర్ లోతేటి తెలిపారు. తిరుపతిలోని డిస్కం కార్యాలయం నుంచి డైరెక్టర్లు అయూబ్‌ఖాన్, గురవయ్య, రామ్మోహన్‌తో కలిసి తొమ్మిది జిల్లాల ఎస్‌ఈలతో ఆయన బుధవారం టెలి కాన్ఫరెన్స్ నిర్వహించారు. డిస్కం పరిధిలోని జిల్లాల్లో జాతీయ రహదారుల పక్కన ఉన్న ఉప కేంద్రాల ప్రాంగణంలో ఈవీ ఛార్జింగ్ స్టేషన్ల ఏర్పాటుకు అనువైన ప్రాంతాలను గుర్తించాలని ఆదేశించారు. ఒక్కో జిల్లాలో ఐదు మంది ఉద్యోగులను ఎంపిక చేసి వారి గృహాలకు ప్రీపెయిడ్ స్మార్ట్ మీటర్లను ప్రయోగాత్మకంగా అమర్చడం ద్వారా వాటి పనితీరు అధ్యయనం చేయాలని అధికారులకు సూచించారు.

ecoren WALK-IN INTERVIEWS
Ecoren Energy is looking for experienced professionals for Wind and Solar Power Projects in Kurnool, Anantapur and Kadapa.
: Positions :
Civil Engineers, Electrical Engineers, Site Managers
: Experience :
2–12 years in Wind/Solar Project Execution
Interview Dates :
08th November 2025 — 09:00 AM to 06:00 PM
09th November 2025 — 09:00 AM to 01:00 PM
Venue : HOTEL ALEXANDER, Saptagiri Circle, Anantapur
Contact : 7331122450, Email: hr@ecorenenergy.com

నిత్యపూజకు జలాభిషేకం

జిల్లాలోని ప్రముఖ శైవ క్షేత్రమైన నిత్యపూజస్వామి కోవెలలో జలపాతం కనువిందు చేస్తోంది. కొండ నుంచి వరద నీరు కిందికి వేగంగా దూకుతూ గుండంలోకి చేరుతోంది. ఈ జలపాతం భక్తులకు కనువిందు చేస్తోంది. కార్తిక మాసాన్ని పురస్కరించుకుని భక్తులు ఇక్కడి నీటి గుండంలో స్నానాలు ఆచరిస్తున్నారు. - **న్యూస్‌టుడే, సిద్దవటం**

నిబంధనలు బేఖాతర్.. పట్టణాల్లో ట్రాఫికర్

పట్టణాల్లో ఆక్రమణకు అడ్డు లేకుండా పోతోంది. వాహనాల రద్దీ పెరగడంతో ట్రాఫిక్‌కు తరచూ అంతరాయం ఏర్పడుతోంది. రహదారులు విస్తరణకు నోచుకోవడం లేదు. ప్రణాళిక బద్ధంగా కట్టడాలు చేపట్టక పోవడంతో కుంచించుకుపోయిన రహదారులపై వాహనాల నియంత్రణ కష్టతరమవుతోంది. రహదారుల పక్కన ఏర్పాటు చేసిన నడకదారులను చిరు వ్యాపారులు ఆక్రమించి రోడ్లపైనే వ్యాపారాలు చేస్తున్నారు. దీంతో పట్టణాలు పద్మ వ్యూహాన్ని తలపిస్తున్నాయి. ఈనాడు-ఈటీవీ క్షేత్రస్థాయి పరిశీలన ఇది. - **న్యూస్‌టుడే, రాయచోటి, రాజంపేట, మదనపల్లె**

రాయచోటిలో వణుకే

● పట్టణం: రాయచోటి, ● జనాభా: 1.30 లక్షలు
● విస్తీర్ణం: 10 కిలో మీటర్లు, ● ద్విచక్ర వాహనాలు: 21,283
● కార్లు: 2,590 ● ఆటోలు: 1,050

జిల్లా కేంద్రమైన రాయచోటిలో చిత్తూరు రింగ్ రోడ్డు కూడలి నుంచి కడప రింగ్‌రోడ్డు కూడలి వరకు అయిదు కిలోమీటర్ల మేర జాతీయ రహదారి విస్తరించింది. ఇటుగా ఇతర జిల్లాలు, రాష్ట్రాలకు వాహనాలు వెళ్తుంటాయి. గత పదేళ్లుగా వ్యాపార సముదాయాలు, షోరూంలు అత్యధికంగా ఏర్పాటయ్యాయి. నేతాజీ కూడలి నుంచి ఆర్టీసీ బస్టాండు వరకు ఆక్రమణలు తొలగించినా రహదారిని విస్తరించలేదు. తరచూ వాహనాలు ట్రాఫిక్‌లో చిక్కుకొంటున్నాయి. కొత్తపేట రోడ్డు, కె.రామాపురం రోడ్లలో పాఠశాలలు, నివాసాలకు వెళ్లే వారితో వాహనాల రద్దీ పెరుగుతోంది. ట్రాఫిక్ ఆంక్షలు లేకపోవడంతో వాహనదారులు ఇష్టారాజ్యంగా రాకపోకలు సాగిస్తున్నారు.

రాజంపేటలో నడకా యాతనే

● పట్టణం: రాజంపేట
● జనాభా: 90 వేలు
● విస్తీర్ణం: 5 కిలోమీటర్లు
● ద్విచక్ర వాహనాలు: 3,752
● కార్లు, ఆటోలు: 1,220

రాజంపేటలోని ఆర్‌ఎస్ రోడ్డు, తిరుపతి రోడ్డు, పాతబస్టాండు, పండ్ల మార్కెట్ ప్రాంతాల్లో వ్యాపార సముదాయాలున్నాయి. ఈ ప్రాంతంలో వాహనాలు అడ్డదిడ్డంగా నిలపడంతో రహదారిపై వెళ్లే వాహనాలు ఆగిపోతున్నాయి. ట్రాఫిక్ నియంత్రణకు ప్రత్యేక స్టేషన్ లేకపోవడంతో పట్టణ పోలీసులే ట్రాఫిక్ బాధ్యతలు చూసుకోవాల్సి వస్తోంది. పాతబస్టాండు కూడలి, కొత్త బస్టాండు రోడ్డు, మార్కెట్ సమీపంలో నిత్యం వాహనాల రద్దీతో రాకపోకలకు ఇబ్బందులు ఏర్పడుతున్నాయి.

పద్మవ్యూహంలా మదనపల్లె

● పట్టణం : మదనపల్లె
● జనాభా : 2 లక్షలు
● విస్తీర్ణం : 13 కి.మీ
● ద్విచక్ర వాహనాలు : 2 లక్షలు
● కార్లు : 15 వేలు
● ఆటోలు : 10,000

మదనపల్లె పట్టణంలోని గాంధీరోడ్డు, అప్పారావువీధి, సీటీఎం రోడ్డు, కదిరి రోడ్డు, బెంగళూరు బస్టాండు, చిత్తూరు బస్టాండు, పుంగనూరు రోడ్డులో ట్రాఫిక్ సమస్యలు ఎక్కువగా ఉన్నాయి. పార్కింగ్ స్థలాలు లేకపోవడంతో ద్విచక్ర వాహనాలు, ఆటోలు ఎక్కడపడితే అక్కడ ఆపడంతో ట్రాఫిక్ సమస్య తలెత్తుతోంది. రోడ్డు ఇరుకుగా ఉండటంతో రాకపోకలకు ఇబ్బందిగా ఉంది. వాహనాలు పార్కింగ్ స్థలాన్ని కేటాయిస్తే సమస్య పరిష్కారమవుతుంది.

సందర్భమేదైనా ఈనాడు ను చేసుకోండి వేదిక
మీ బంధుమిత్రులు, కుటుంబ సభ్యులు, శ్రేయోభిలాషులకు ఈనాడులో ప్రకటనల ద్వారా తెలియజేయండి

ప్రకటనల కొరకు సంప్రదించండి : కడప : 99899 97626 మదనపల్లి : 80080 01768

(c) eenadu

చింతలరేవుపల్లికి ఏమైంది..!

● ఊరు వీడి వెళ్తున్న గ్రామస్థులు

ఈనాడు, కడప, ములకలచెరువు, న్యూస్‌టుడే : తంబళ్లపల్లె మండలం చింతలరేవుపల్లి ప్రజలు భయాందోళనతో వణికిపోతున్నారు. కొంత కాలంగా గ్రామంలో జరిగిన ఘటనలు ప్రజలను కలవరపెడుతున్నాయి. ఆ గ్రామంలో సుమారు 47 కుటుంబాలు నివసిస్తున్నాయి. సంప్రదాయ పద్ధతులు మరిచి పోవడంతో ఊరికి ఏదో అయిందని, లేనిపోని ఇబ్బందులు ఏర్పడుతున్నాయని గ్రామస్థులు ఆవేదన చెందుతున్నారు. అమావాస్య, పౌర్ణమి వచ్చిందంటే రాత్రి వేళల్లో వింత శబ్దాలు వినిపిస్తున్నాయని ప్రజలు చెబుతున్నారు. సాయంత్రం చీకటి పడితే ఊరిలోని పిల్లలు, పెద్దలు సైతం ఇళ్లలో నుంచి బయటకు వచ్చేందుకు భయభ్రాంతులకు గురవుతున్నారు. దీంతో గ్రామంలో నివసించేందుకు ధైర్యం చేయలేక కొందరు ఇప్పటికే గ్రామాన్ని వీడి ఇతర ప్రాంతాలకు వెళ్లారని చెబుతున్నారు. ఈ క్రమంలో ఈ నెల 20న పూజలు నిర్వహించేందుకు గ్రామస్థులు సన్నాహాలు చేస్తున్నారు. అధికారులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు గ్రామంలో నెలకొన్న పరిస్థితిని పరిశీలించాల్సిన అవశ్యకత ఏర్పడింది. ప్రజలను చైతన్య పరిచి వారిలో నెలకొన్న భయాందోళన పోయేలా చేయాల్సిన అవసరం ఉంది.

ప్రారంభించారు.. ఆపేశారు

రాయచోటి, సుండుపల్లి, న్యూస్‌టుడే: రహదారుల అభివృద్ధికి గత వైకాపా ప్రభుత్వం మోకాలడ్డుతూ వచ్చింది. అర్ధాంతరంగా ఉన్న రహదారుల అభివృద్ధికి అరకొరగా నిధులిచ్చి చేతులు దులుపుకొంది. రూ.కోట్ల విలువైన పనులను అర్ధాంతరంగా నిలిపేయడంతో ఆ రహదారులపై వెళ్లేందుకు ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారు. జిల్లాలో 2020-2021 మధ్య ఎన్‌డీబీ కింద పలు రహదారుల విస్తరణ పనులకు నిధులు మంజూరయ్యాయి. టెండర్లు దక్కించుకున్న గుత్తేదారులు ఏడాది తర్వాత పనులు ప్రారంభించారు. చేసిన పనులకు రావాల్సిన బిల్లుల బకాయిలు అందక పోవడంతో మిగిలిన పనులు చేయకుండానే వదిలేశారు. తవ్వేసిన రోడ్ల వద్ద భారీ గుంతలు ఏర్పడ్డాయి. మరి కొన్ని ప్రాంతాల్లో కంకర పరిచి వదిలేయడంతో వాహనాలు దొల్లగా మారుతున్నాయని చోదకులు ఆవేదన చెందుతున్నారు. ఇంతటి దుస్థితి కలిగిన రోడ్లలో రాయచోటి-సుండుపల్లి, రాయచోటి-రాజంపేట ప్రధాన మార్గాలే. రూ.91.4 కోట్లతో చేపట్టిన విస్తరణ పనులకు అయిదేళ్లుగా గ్రహణం వీడడం లేదు. ఈ మార్గాలలో గతంలో రాష్ట్ర రోడ్లు భవనాల శాఖ మంత్రి బి.సి.జనార్దన్‌రెడ్డి కన్నాయ వెళ్లింది. రహదారి కష్టాలను కళ్లారా చూశారు. అయినా గుత్తేదారులతో చర్చించి అధికారులు రహదారిని బాగు చేయించేపోవడంతో ఆ ప్రాంత ప్రజలు ఆవేదన చెందుతున్నారు.

రాయచోటి-సుండుపల్లి మార్గంలో శిబ్యాల వద్ద ఆగిపోయిన బ్రిడ్జి నిర్మాణం

● రూ.91.4 కోట్ల రహదారుల పనులకు వీడని గ్రహణం

అయిదేళ్లుగా సాగుతున్న పనులు

రాయచోటి-సుండుపల్లి మార్గంలో 20 కి.మీ మేర రహదారిని విస్తరించేందుకు ఎన్‌డీబీ కింద రూ.61.40 కోట్లు నిధులు మంజూరయ్యాయి. ఈ నిధులతో రాయచోటి ఆంజనేయస్వామి ఆలయం నుంచి శిబ్యాల, అనుంపల్లి, మొటుకువాండ్లపల్లి మధ్య రహదారిని మొదలు పెట్టి వదిలేశారు. ఈ మార్గంలోని శిబ్యాల వంకపై శిథిలావస్థలో ఉన్న వంతెన పక్కనే నూతన వంతెన నిర్మాణానికి కట్టిన అమర్చి స్లాబ్ వేయకపోవడంతో అవి తుప్పు పట్టాయి. రాయచోటి నుంచి సుండుపల్లి, రాయవరం, పింఛ, కె.వి.పల్లి, పీటీఎం, పీలేరు, రాజంపేటకు బస్సులు వెళ్తున్నాయి. అతుకుల రోడ్డులో వెళ్లాలంటే వాహనదారులు బెంబేలెత్తుతున్నారు. రాయచోటి-రాజంపేట ప్రధాన రహదారిని 16 కి.మీ మేర విస్తరించాల్సి ఉండగా పనులు అర్ధాంతరంగా నిలిపేశారు. ఈ రహదారుల దుస్థితిపై రాష్ట్ర రోడ్లు భవనాల శాఖ మంత్రి బి.సి.జనార్దన్‌రెడ్డి అధికారులతో సమీక్షించి రహదారులను బాగు చేసేందుకు చర్యలు తీసుకోవాలని ఆ ప్రాంత ప్రజలు కోరుతున్నారు.

రాయచోటిలో జల సిరులు

● రూ. 300 కోట్లతో జలజీవన్ మిషన్ ద్వారా తాగునీరు అందిస్తాం

లక్కిరెడ్డిపల్లె, న్యూస్‌టుడే: నియోజకవర్గంలోని అన్ని మండలాలకు రూ. 300 కోట్లతో జలజీవన్ మిషన్ పథకం ద్వారా తాగునీటిని అందిస్తామని రాష్ట్ర రవాణా క్రీడా యువజన శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి అన్నారు. బుధవారం మండల పరిధిలోని కస్తూరిరాజుగారిపల్లె పంచాయతీ దేవలంపల్లెలో మాజీ డీసీసీబీ డైరెక్టర్ పోలి రెడ్డి సుబ్బారెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఆత్మీయ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలోని 175 నియోజకవర్గాల్లో మొదటిసారిగా రాయచోటి నియోజకవర్గంలో ఈ పథకాన్ని ఈనెల 11, 12న తేదీల్లో చిన్నమండెంలో సీఎం చంద్రబాబు చేతుల మీదుగా శంకుస్థాపన కార్యక్రమం చేపడుతున్నామన్నారు. 2027 నాటికి రాయచోటి నియోజకవర్గంలోని అన్ని మండలాలకు తాగునీటి సమస్య తలెత్తకుండా శాశ్వతంగా పరిష్కారం చూపుతున్నామన్నారు. వైకాపా ప్రభుత్వంలో వెలిగల్లు ప్రాజెక్టు ద్వారా నీటిని సరఫరా చేసేందుకు సక్రమంగా కాలువలు తీయపోవడంతోనే రైతాంగానికి సమస్య ఏర్పడిందన్నారు. ప్రస్తుతం కాలువలను మరమ్మతులు చేయించి లక్కిరెడ్డిపల్లె, రామాపురం, గాలివీడు మండలాల్లో అన్ని చెరువులకు నీటిని నింపేందుకు తగు చర్యలు తీసుకుని నీటి వసతి కల్పించి సస్యశ్యామలంగా ఉండేలా చేస్తామన్నారు. అనంతరం మండలంలోని పలు వైకాపా కుటుంబాలు తెదేపాలోకి చేరాయి. వారందరినీ పార్టీ కండువా కప్పి మంత్రి తెదేపాలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో తెదేపా నాయకులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి

197 పంచాయతీల్లో స్వామిత్ర పరిశీలన పూర్తి : డీపీవో

పీలేరు, న్యూస్‌టుడే : అన్నమయ్య జిల్లాలో 286 పంచాయతీలను తొలి విడత స్వామిత్ర కోసం ఎంపిక చేసి ఇప్పటి వరకు 197 పంచాయతీల్లో క్షేత్ర స్థాయి పరిశీలన పూర్తి చేసినట్లు జిల్లా పంచాయతీ అధికారిణి రాధమ్మ తెలిపారు. బుధవారం పీలేరు మండలం బోడుమల్లువారిపల్లెలోని సంపద కేంద్రాన్ని డీపీవో పరిశీలించి పీలేరు కార్యాలయంలో అభివృద్ధి పనులపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పంచాయతీల్లోని గ్రామకంఠాల్లో నిర్మించిన ఇళ్లకు యాజమాన్య హక్కు పత్రాలు ఇచ్చేందుకు ఉద్దేశించిన స్వామిత్ర పథకంలో 95 పంచాయతీల్లో ఇళ్ల కొలతలు, సరిహద్దులు గుర్తించి వాటిని ఆన్‌లైన్‌లో నమోదు చేశామన్నారు. మిగిలిన పంచాయతీల్లో ఈ నెలాఖరు కల్లా జియో ట్యాగ్ పూర్తి చేస్తామని చెప్పారు. ప్రతి గ్రామ పంచాయతీల్లో గ్రామ సభ నిర్వహించి క్షేత్రస్థాయిలో సేకరించిన ఇళ్ల కొలతలు, సరిహద్దుల వివరాలు తెలియజేస్తామన్నారు. ఇళ్ల వివరాలు, కొలతల సేకరణలో ఏవైనా తప్పులున్నట్లయితే ఇళ్ల యజమానులు సభలో తెలిపితే 21 రోజుల్లో వాటిని సవరిస్తారని 19బీ నోటిఫికేషన్ ఇచ్చి ప్రతి ఇంటి యజమానికి ఇంటి హక్కు పత్రం మంజూరు చేయడానికి చర్యలు తీసుకుంటామని వివరించారు. మదనపల్లె డీఎల్పీవో మురళి, పీలేరు ఈవో బ్రహ్మానందరెడ్డి, దొడ్డిపల్లె కార్యదర్శి రిబకతుల్లా పాల్గొన్నారు.

బోడుమల్లువారిపల్లె పంచాయతీ సంపద కేంద్రాన్ని పరిశీలిస్తున్న డీపీవో రాధమ్మ

క్షేత్ర సందర్శన.. జ్ఞాన సముపార్జన

రాయచోటి, న్యూస్‌టుడే : రాష్ట్ర విద్యాశాఖ, సైన్సు సిటీ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ సహకారంతో సైన్స్ ఎక్స్‌పోజర్ ఎడ్యుకేషనల్ టూర్‌ను ప్రభుత్వం నిర్వహిస్తోందని జిల్లా విద్యాశాఖ అధికారి సుబ్రహ్మణ్యం బుధవారం తెలిపారు. ప్రభుత్వ పాఠశాల విద్యార్థులలో శాస్త్రీయ ఉత్సుకత, సృజనాత్మకత పెంపొందించడానికి ఈ కార్యక్రమం ఏర్పాటు చేసిందన్నారు. ఈనెల 6 నుంచి 8వ తేదీ వరకు ఢిల్లీలో ఈ టూర్ ఉంటుందన్నారు. ఒక్కొక్క జిల్లా నుంచి ప్రభుత్వ బహుముఖ ప్రజ్ఞాశాలలైన ఇద్దరు విద్యార్థుల చొప్పున 52 మంది విద్యార్థులకు అవకాశం కల్పించారని ఆయన తెలిపారు. అన్నమయ్య జిల్లా నుంచి సంబేపల్లె జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలకు చెందిన తరుణ్‌కుమార్‌గౌడ్, సంబేపల్లె మోడల్ స్కూల్‌కు చెందిన యశ్వంత్ కుమార్‌రెడ్డి టూర్‌కు ఎంపికయ్యారన్నారు. వీరు రాష్ట్ర, జాతీయ స్థాయిలో వివిధ పోటీలలో పాల్గొనడం వల్ల సమగ్ర శిక్ష ఎంపిక చేసిందన్నారు. వారికి ఫ్లైట్ ఛార్జీలు కలుపుకుని వసతి చర్యలు, వర్క్‌షాపులు నిర్వహిస్తున్నారన్నారు. రష్యన్ సెంటర్ ఆఫ్ సైన్స్ అండ్ కల్చర్, నేషనల్ సైన్స్ మ్యూజియం, నెహ్రూ ప్లానిటోరియం వంటి ప్రసిద్ధ సైన్సు సంస్థలను సందర్శిస్తారని ఆయన తెలిపారు. బుధవారం జిల్లా కేంద్రం నుంచి బయలుదేరిన విద్యార్థులకు ఆయన శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా సైన్సు అధికారి ఓబుల్ రెడ్డి, ఏడీ రవికుమార్, ప్రధానోపాధ్యాయులు సుంకర రామకృష్ణ, ప్రిన్సిపల్ దిలీప్‌కుమార్, అసిస్టెంట్ ఏఎంవో అసదుల్లా, స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ కోఆర్డినేటర్ వీరాంజనేయులు పాల్గొన్నారు.

ఎంపికైన విద్యార్థులతో డీఈవో సుబ్రహ్మణ్యం, సైన్సు అధికారులు

మదనపల్లె నుంచి గుంటూరుకు వైద్య పరికరాల తరలింపు

మదనపల్లె వైద్యం, న్యూస్‌టుడే : మదనపల్లె ప్రభుత్వ ఆసుపత్రిలోని పలు వైద్య పరికరాలను బుధవారం గుంటూరు జీజీహెచ్‌కు తరలించారు. మదనపల్లె ప్రభుత్వ ఆసుపత్రి జీజీహెచ్ హోదాలో ఉన్న సమయంలో డీఎంఈ నుంచి పలు వైద్య పరికరాలు వచ్చాయి. వాటిని వినియోగిస్తూ వైద్య సేవలందించారు. ప్రస్తుతం వైద్య కళాశాల ట్రిబుల్ పీ పద్ధతిలో నిర్వహించనుండటంతో ఆసుపత్రికి వచ్చిన వైద్య పరికరాలను వెనక్కు పంపాలని డీఎంఈ నుంచి ఉత్తర్వులు వచ్చాయి. దీంతో ఆసుపత్రిలో కంటి విభాగానికి సంబంధించిన పరీక్ష యంత్రాలు, ఫొటోథెరపీ యంత్రం, మానిటర్లు తరలింపునకు సిద్ధం చేశారు. ఈ సందర్భంగా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రమేశ్ మాట్లాడుతూ డీఎంఈ నుంచి వచ్చిన పరికరాలు వెనక్కు పంపాలని ఉత్తర్వులు వచ్చాయన్నారు. అయితే ప్రస్తుతం రోగులకు వినియోగించకుండా ఖాళీగా ఉన్న పరికరాలు మాత్రమే గుంటూరుకు పంపుతున్నట్లు తెలిపారు.

గుంటూరుకు తరలి వెళ్తున్న ఆసుపత్రి పరికరాలు ఇవే...

రెవెన్యూ సమస్యలకు పరిష్కారం

రాయచోటి, న్యూస్‌టుడే: 15 ఏళ్లుగా పరిష్కారం కాని సుమారు వంద సమస్యలకు బుధవారం కలెక్టర్ నిశాంత్‌కుమార్ క్షేత్ర స్థాయి పర్యవేక్షణతో పరిష్కారం లభించింది. ఎన్నో ఏళ్లుగా పెండింగ్‌లో ఉన్న ఆర్‌వోఆర్ సమస్యలు పరిష్కరించారు. జిల్లాలోని తంబళ్లపల్లె, కె.వి.పల్లి, నందలూరు మండలాలలో ప్రత్యేక రెవెన్యూ క్యాంపులు నిర్వహించామన్నారు. నందలూరు మండలంలో 27 సమస్యలకుగాను 18, తంబళ్లపల్లిలో 14 సమస్యలకు 9, కె.వి.పల్లిలో 27 సమస్యలు రాగా వాటిలో 20 సమస్యలకు పరిష్కారం చూపామని ఆయన తెలిపారు. కె.వి.పల్లి మండలం మారెళ్ల గ్రామం సిబ్బలవాండ్లపల్లెలో నాలుగేళ్లుగా వాటర్ ట్యాంకు ఆక్రమణకు గురైందన్నారు. ఆక్రమణను తొలగించి గ్రామస్థులకు తాగునీటి వసతి కల్పించామన్నారు. అదే మండలంలో భూతగాదాలు, బండ్ల బాటల ఆక్రమణలకు సంబంధించిన సమస్యలు అక్కడిక్కడే పరిష్కరించామన్నారు. నందలూరు మండలానికి సంబంధించి కలెక్టర్ లాగిన్‌లో పెండింగ్‌లో ఉన్న నాలుగు సమస్యలను పరిష్కరించామన్నారు. తంబళ్లపల్లెలో 40 జాయింట్ పట్టాలు విడగొట్టడం, 22 పొజిషన్ సర్టిఫికెట్లు, 11 మ్యుటేషన్లు, 7 మ్యుటేషన్ కరెక్షన్లు, 20 లేట్ బర్త్ సర్టిఫికెట్లు, ఆరు ఫ్యామిలీ సర్టిఫికెట్లు జారీ చేశామని ఆయన తెలిపారు.

పరీక్షా కేంద్రాల్లో వసతుల పరిశీలన

ములకలచెరువు, న్యూస్‌టుడే : రానున్న 10వ తరగతి పరీక్ష కేంద్రాల్లో అన్ని మౌలిక సదుపాయలు తప్పనిసరిగా కల్పించాలని ప్రభుత్వ పరీక్షల అసిస్టెంట్ కమిషనర్ కొండూరి శ్రీనివాస్‌రావు ఆదేశించారు. పాఠశాల విద్యా కమిషనర్ విజయరామరాజు ఆదేశాల మేరకు బుధవారం ఆయన ఎంఈవోలతో కలిసి ములకలచెరువు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, మోడల్ స్కూల్ 10వ తరగతి పరీక్ష కేంద్రాల్లో వసతులు పరిశీలించారు. పరీక్ష కేంద్రాల్లో తరగతి గదులు, డెస్కులు, విద్యుత్తు సౌకర్యం, ఫ్యాన్లు, తాగునీరు, మరుగుదొడ్లు తదితర వసతులు పరిశీలించారు. ఆయన వెంట ఎంఈవోలు త్యాగరాజు, నాగసుబ్బరాయుడు, హెచ్‌ఎంలు హేమంత్‌కుమార్ తదితరులు ఉన్నారు.

పెద్దమండ్యం : మండలంలోని పదో తరగతి పరీక్ష కేంద్రాలను పరీక్షల సహాయ కమిషనర్ శ్రీనివాసరాజు, పర్యవేక్షకులు రవి బుధవారం తనిఖీ చేశారు. ఈ కేంద్రాల వద్ద తాగునీరు, బల్లలు, వంటి వాటిని కల్పించాలని ఎంఈఓలను ఆదేశించారు. కార్యక్రమంలో ఎంఈఓలు మనోహర్, హెచ్‌ఎంలు భాగ్యమ్మ, మీనా, నాగలక్ష్మి, ఉపాధ్యాయులు కల్యాణ్, హేమంత్ పాల్గొన్నారు.

ములకలచెరువు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో వసతులు పరిశీలిస్తున్న అధికారులు

వీరభద్రాలయంలో జ్వాలాతోరణానికి పోటెత్తిన భక్తులు

రాయచోటి, న్యూస్‌టుడే: రాయచోటిలో వెలసిన శ్రీ భద్రకాళీ సమేత వీరభద్రస్వామి ఆలయంలో కార్తిక పౌర్ణమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. తెల్లవారుజాము నుంచే మహిళలు ఆలయానికి పోటెత్తారు. దంపతులు ఆలయ ప్రాంగణంలో 365 ఒత్తులతో కార్తిక దీపాలు పెట్టి ప్రదక్షిణలు చేసి మొక్కులు తీర్చుకున్నారు. దీపారాధన అనంతరం ఉప ఆలయాలు, ప్రధాన ఆలయంలోని వీరభద్రుడు, భద్రకాళీదేవి అమ్మవారిని క్యూలైన్ల ద్వారా వెళ్లి దర్శించుకున్నారు. ఆలయ ప్రాంగణం శివ నామస్మరణతో మారుమోగింది.

వీరభద్రాలయంలో జ్యోతులతో ప్రదక్షిణ చేస్తున్న కన్నడ భక్తులు

7న రాష్ట్ర స్థాయి బేస్‌బాల్ పోటీలు

రైల్వేకోడూరు, న్యూస్‌టుడే: మండలంలోని కె.బుడుగుంటపల్లె వద్ద ఉన్న ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో ఈనెల 7 నుంచి 9 వరకు ఉమ్మడి జిల్లాల రాష్ట్ర బేస్‌బాల్ టోర్నమెంట్, రాష్ట్ర క్రీడాకారుల బృందం ఎంపికలు (టీం సెలక్షన్స్) నిర్వహిస్తున్నట్లు వైఎస్సార్ కడప స్కూల్ గేమ్స్ అధ్యక్షుడు టీఎన్‌వీ వెంకటేశ్వర్లు బుధవారం తెలిపారు. ఈ మేరకు కళాశాల మైదానాన్ని సిద్ధం చేయించారు. ఎస్‌జీఎఫ్ అండర్- 19 విభాగంలో పోటీలు నిర్వహిస్తున్నట్లు వివరించారు. ఉమ్మడి 13 జిల్లాలకు చెందిన 400 మంది బాలబాలికలు పోటీలలో పాల్గొంటారని తెలియజేశారు. కార్యక్రమంలో అండర్- 19 ఆర్గనైజింగ్ సెక్రటరీ చంద్రమోహన్‌రాజు పాల్గొన్నారు.

జేసీ అర్జీల స్వీకరణ

కంభంవారిపల్లి, న్యూస్‌టుడే : మండలంలో నెలకొన్న సమస్యల పరిష్కారానికి అధికారులు ప్రాధాన్యం ఇవ్వాలని జిల్లా జాయింట్ కలెక్టర్ ఆదర్శ రాజేంద్రన్ అన్నారు. బుధవారం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కార వేదికను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ప్రజల నుంచి అర్జీలను స్వీకరించి, త్వరగా పరిష్కరించడానికి కృషి చేస్తామని పేర్కొన్నారు. సుమారు వంద మంది వినతిపత్రాలు ఇచ్చారు. ఆక్రమణలో ఉన్న ప్రభుత్వ భూమిని స్వాధీనం చేసుకోవాలని, ప్రతి అర్జీకి పరిష్కారం చూపాలని జేసీ అధికారులను ఆదేశించారు. అనంతరం ప్రజా సంఘం నాయకులు పలు సమస్యలపై వినతిపత్రాలు ఇచ్చారు. ఎస్సీ, ఎస్టీ సమస్యలపై అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని ఫిర్యాదులో పేర్కొన్నారు. కార్యక్రమంలో రాయచోటి ఆర్డీవో శ్రీనివాస్, తహసీల్దార్ నరేంద్ర కుమార్, ఎంపీడీవో సుధాకర్ బాబు, ఎంఈవో రెడ్డి బాషా, వెలుగు ఏపీఎం అనూరాధ, తెదేపా మండల తెదేపా అధ్యక్షురాలు గీతాంజలి, జిల్లా విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు పాలకుంట శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

కంభంవారిపల్లెలో సమస్యలు వింటున్న జాయింట్ కలెక్టర్ ఆదర్శ్ రాజేంద్రన్

EENADU e Classifieds

EDUCATION

కడప & ప్రొద్దుటూరులో గల కళాశాలలో మెడికల్, డిప్లొమా కోర్సులు DMLT, DOA, DOM, DECG, DRGA, DMST (ఆపరేషన్ థియేటర్ టెక్నీషియన్), DMIT-(CT /MRT టెక్నీషియన్), DMPHA (M) శానిటరి ఇన్‌స్పెక్టర్ అడ్మిషన్లు జరుగుచున్నవి. అర్హత: ఇంటర్ (ఏనీ గ్రూప్). Cell : 7416623777, 7416523777. అర్హత గల వారికి స్కాలర్‌షిప్ కలదు. చివరి తేదీ: 10-11-2025.

ప్రొద్దుటూరు, అమ్మవారి ఇండేన్ గ్యాస్ నందు పనిచేయుటకు కంప్యూటర్ ఆపరేటర్లు (పురుషులు / స్త్రీలు) ఆసక్తి గల వారు సం။. 9030057777, 7842604346.

FACULTY/ TEACHERS

Wanted Teachers: Pre-Primary & Primary (All Subjects). Qua: Any Degree. Receptionist(Lady), Driver. 8074875926, 8074511299.

Wanted Teachers Primary-English, Mother Teachers, Non-Teaching Staff-Building Incharge. Kadapa: 9966947823.

TO LET

3BHK - నార్త్‌ఫేస్-14000/-, D.No. 20/663-5-9,10 - సెల్ టవర్ వీధి, బాలాజీ నగర్ -2, సినీహబ్ - మోడంపల్లె రోడ్డు, ప్రొద్దుటూరు. సెల్ : 8121779667.

SECURITY GUARDS

కడప, పులివెందులరోడ్, సాక్షిఆఫీస్ దగ్గరగల కాలనీలో పనిచేయుటకు సెక్యూరిటి గార్డ్స్ కావలెను. డ్యూటీ 12 గంటలు, జీతం: 10,000, ప్రవీణ్: 7997661292.

JOBS

కడప NGO, 7రోడ్స్, క్లినిక్ నందు పనిచేయుటకు ఇంటర్, డిగ్రీ, Spcl. B.Ed చదివిన లేడీ రిసెప్షనిస్ట్, స్పీచ్‌థెరపిస్ట్, Spl Educators కావలెను. Timing: 9-2&4.30-8.30. జీతం: 5000-9000, సంప్ర: 9032269123.

కడప మురళీశౌరీ మందిర్‌లో పనిచేయుటకు ఫుల్‌టైమ్ & పార్ట్‌టైమ్ స్టాఫ్ కావలెను. అకౌంటెంట్ (Tally)-2, సేల్స్‌మెన్ & ఉమెన్-10, స్టోర్ మేనేజర్-1, ఆన్‌లైన్ మార్కెటింగ్ & సేల్స్ కొరకు-3, జీతం:15000 నుండి 30000/- వరకు. అనుభవం తప్పనిసరి. 9246941444.

ఈనాడు క్లాసిఫైడ్స్
5 లైన్ల ప్రకటన
రూ॥ 350/- మాత్రమే
Contact:
KDP: 9989997626, 8008514248
PDTR: 8008597620
ప్రకటనలపై జి.ఎస్.టి. 5% అదనం

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్-లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

రాష్ట్ర స్థాయి పోటీలకు విద్యార్థుల ఎంపిక

మదనపల్లె విద్య, న్యూస్‌టుడే : రాష్ట్ర స్థాయి అథ్లెటిక్స్ పోటీలకు మదనపల్లె మండలం ఈశ్వరమ్మకాలనీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 9వ తరగతి విద్యార్థి బి.లిఖిత్‌నాయక్ ఎంపికైనట్లు ప్రధానోపాధ్యాయుడు గురునాథమ్, వ్యాయామ ఉపాధ్యాయురాలు ఉమామహేశ్వరి తెలిపారు. ఈ నెల 4న మదనపల్లెలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరిగిన అథ్లెటిక్స్ పోటీల్లో 200 మీటర్ల పరుగు పందెంలో లిఖిత్‌నాయక్ ప్రథమ స్థానంలో నిలిచి శ్రీకాకుళంలో జరిగే రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యాడన్నారు. ఈ సందర్భంగా ఆ బాలుడిని ఉపాధ్యాయులు, విద్యార్థులు అభినందించారు.

లిఖిత్‌నాయక్

★ కురబలకోట మండలం అంగళ్లు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు ఇద్దరు రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైనట్లు ప్రధానోపాధ్యాయురాలు నాగలక్ష్మి, పీడీ రమేశ్‌బాబు తెలిపారు. పాఠశాలలో పదో తరగతి చదువుతున్న ఇమ్రాన్ రాష్ట్ర స్థాయి అండర్-17 వాలీబాల్ పోటీలకు, నేత్ర అండర్-17 క్రికెట్ పోటీలకు ఎంపికైనట్లు వారు తెలిపారు. వీరిలో ఇమ్రాన్ పశ్చిమగోదావరిలోని కొవ్వూరులో జరిగే రాష్ట్ర స్థాయి పోటీలకు, నేత్ర ఎన్టీఆర్ జిల్లాలో జరిగే రాష్ట్ర స్థాయి క్రికెట్ పోటీలకు హాజరవుతారన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉపాధ్యాయులు అభినందించారు.

ఇమ్రాన్, నేత్రలతో ఉపాధ్యాయులు

ఉమ్మడి చిత్తూరు జిల్లా స్క్వాష్ జట్ల ఎంపిక

మదనపల్లె విద్య, న్యూస్‌టుడే : మదనపల్లె మండలం సీటీఎం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉమ్మడి చిత్తూరు జిల్లా అండర్ - 14, 17, 19 స్క్వాష్ జిల్లా జట్లను బుధవారం ఎంపిక చేసినట్లు ఎస్‌జీఎఫ్ కార్యదర్శి నాగరాజు, ప్రధానోపాధ్యాయుడు చంద్రశేఖర్ తెలిపారు. ఉమ్మడి చిత్తూరు జిల్లాలోని నలుమూలల నుంచి క్రీడాకారులు ఈ పోటీలకు హాజరయ్యారు. జిల్లా జట్టుకు ఎంపికైన క్రీడాకారులు త్వరలో కాకినాడలో జరిగే రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొంటారన్నారు. అండర్ - 14 బాలుర విభాగంలో శశాంక్‌రెడ్డి, హర్షవర్ధన్, ప్రేమసాయిరెడ్డి, వైష్ణవకుమార్, నిర్లిద్ రణధీర్, స్టాండ్ బైగా జ్యోతిష్, యశ్వంత్‌రెడ్డి, బాలికల విభాగంలో.. ఖ్యాతిరెడ్డి, మేఘన, రాధిక, చైత్ర, శ్రీతేజ, స్టాండ్ బైగా శృతి ఎంపికయ్యారు. అలాగే అండర్-17 బాలుర విభాగంలో.. చంద్రు, విక్రమాధిత్య, ఈశ్వర్, రెడ్డిహరీశ్, నిశాంత్, స్టాండ్ బైగా హర్షద్‌ఖాన్, అయాన్, బాలికల విభాగంలో.. అమృత రెడ్డి, తనుశ్రీ, మోక్షిత, తేజశ్రీ, శృతి, స్టాండ్‌బైగా ప్రేరణ ఎంపికయ్యారు. అండర్-19 బాలుర విభాగంలో ఎం. సురేశ్, షాహిద్, బావాజాన్, పఠాన్ మహమ్మద్ సయ్యద్, కార్తీక్, సాండ్‌బైగా హరిప్రసాద్, రామ్, బాలికల విభాగంలో. . లక్ష్మీప్రియ, నిహారిక, నిఖిత, శ్రీలక్ష్మి, లాస్య, స్టాండ్‌బైగా మహతి ఎంపికయ్యారు. కార్యక్రమంలో వ్యాయామ ఉపాధ్యాయులు నరేర్, వరలక్ష్మి, సుధాకర్, ఇందిరా, లత తదితరులు పాల్గొన్నారు.

ఉమ్మడి చిత్తూరు జిల్లా బాలికల జట్టు క్రీడాకారులతో వ్యాయామ ఉపాధ్యాయులు

హాకీ వందేళ్ల ఉత్సవాల జయప్రదానికి వినతి

ర్యాలీని ప్రారంభిస్తున్న ప్రధానోపాధ్యాయుడు సుబ్బారెడ్డి

మదనపల్లె విద్య, న్యూస్‌టుడే : హాకీ వందేళ్ల ఉత్సవాలను విజయవంతం చేయాలని మదనపల్లె జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు, హాకీ ఆంధ్రప్రదేశ్, అన్నమయ్య హాకీ అసోసియేషన్ జిల్లా సభ్యుల ఆధ్వర్యంలో బుధవారం ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా హాకీ ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యక్షురాలు జలజ, జడ్పీహెచ్‌ఎస్ ప్రధానోపాధ్యాయుడు సుబ్బారెడ్డి మాట్లాడుతూ భారతదేశంలో హాకీ ప్రారంభించి ఈ నెల 7 నాటికి వందేళ్లు అవుతుందన్నారు. ఈ నెల 7న మదనపల్లెలోని బీటీ కళాశాల మైదానంలో ఉదయం 9 గంటలకు హాకీ వందేళ్ల ఉత్సవాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. దక్షిణ భారతదేశంలోని మదనపల్లెలో హాకీ క్రీడను ధ్యాన్‌చంద్ ప్రారంభించారన్నారు. మదనపల్లెలో ఎంతో మంది హాకీ క్రీడలో నైపుణ్యం సాధించి ఉన్నత ఉద్యోగాలు సాధించారన్నారు. అనంతరం ప్రధానోపాధ్యాయుడు జెండా ఊపి ర్యాలీ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో అన్నమయ్య హాకీ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు పి.వి.ప్రసాద్, కార్యదర్శి శివప్రసాద్, సభ్యులు లెక్కల హితేష్‌రావు, మనోహర్, రామ్మూర్తి, దేవకమ్మ, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

మదనపల్లె - గుడియాతం బస్సు ప్రారంభం

మదనపల్లె అర్బన్, న్యూస్‌టుడే : తమిళనాడులోని గుడియాతం పట్టణానికి మదనపల్లె బస్టాండు నుంచి అంతర్‌రాష్ట్ర బస్సు సర్వీసును బుధవారం ప్రారంభించారు. రోజూ ఉదయం 6.10 గంటలకు మదనపల్లె నుంచి బయలుదేరిన బస్సు ఉదయం 9.10కు గుడియాతం చేరుతుంది. అక్కడ తిరిగి 9.35 గంటలకు బయలుదేరి, మధ్యాహ్నం 12.20కు ఇక్కడికి చేరుతుందని మదనపల్లె రెండో డిపో మేనేజరు బి.అమరనాథ్ తెలిపారు. తిరిగి మధ్యాహ్నం 12.40కు ఇక్కడ్నుంచి బయలుదేరి మధ్యాహ్నం 3.35కు గుడియాతం చేరుతుంది. అక్కడ్నుంచి సాయంత్రం 4 గంటలకు బయలుదేరి 6.50కు మదనపల్లెకు చేరుతుందని వివరించారు. 30 ఏళ్ల తర్వాత బస్సు సర్వీసును తిరిగి ప్రారంభించామన్నారు. ఈ బస్సులో మహిళలకు ఛార్జీ వసూలు చేస్తారన్నారు.

రోడ్డు ప్రమాదంలో ఒకరి మృతి

భూపాల్ (పాత చిత్రం)

చిన్నమండెం, న్యూస్‌టుడే: ఆగి ఉన్న లారీని ఐచర్ ఢీకొట్టడంతో ఒకరు మృతి చెందిన ఘటన కడప-బెంగళూరు ప్రధాన రహదారిలోని కేశాపురం చెక్‌పోస్టు సమీపంలో మంగళవారం అర్ధరాత్రి చోటుచేసుకుంది. పోలీసులు తెలపిన వివరాల మేరకు... చిత్తూరు పట్టణంలోని రఘురామనగర్ కట్టమంచికి చెందిన భూపాల్(24) అదే పట్టణానికి చెందిన ఓ ఐచర్ వాహనానికి చోదకుడుగా పనిచేస్తున్నారు. ఈ నెల 4న విధుల్లో భాగంగా బెంగళూరు నుంచి రాయచోటికి వెళ్లారు. ఈ క్రమంలో ఆగి ఉన్న లారీనీ వేగంగా ఢీకొట్టారు. ఈ ప్రమాదంలో అతను మృతి చెందగా, కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశామని పోలీసులు చెప్పారు.

నీటిలో పడి యువకుడు..

గండికోట వెంకటేష్ (పాత చిత్రం)

రాజంపేట గ్రామీణ (పెనగలూరు) : పెనగలూరు మండలం పల్లంపాడు గ్రామానికి చెందిన గండికోట వెంకటేష్(33) చెయ్యేరులో ప్రమాదవశాత్తు పడి మృతి చెందినట్లు బుధవారం పోలీసులు తెలిపారు. వారు అందించిన వివరాలు మేరకు... మృతుడు తన ఆటోను శుభ్రం చేసుకోవడానికి చెయ్యేరుకు వెళ్లారు. శుభ్రం చేస్తున్న క్రమంలో ప్రమాదవశాత్తు నీటిలో పడి పోయారు. స్థానికులు గుర్తించి ఆసుపత్రికి తరలించగా అప్పటికే మృతి చెందారని వైద్యులు చెప్పారు. కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఏఎస్సై రమణ తెలిపారు.

యాసిడ్‌తో దాడి చేశారని ఫిర్యాదు

రాజంపేట గ్రామీణ, న్యూస్‌టుడే: రాజంపేట మండలం హత్యరాలకు చెందిన రవికుమార్(37)పై బుధవారం గుర్తు తెలియని వ్యక్తులు యాసిడ్‌తో దాడి చేశారని మన్నూరు పోలీసులకు ఫిర్యాదు చేశారు. బాధితుడిని చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించామన్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని విచారిస్తున్నట్లు పోలీసులు చెప్పారు.

(c) eenadu

పౌర సరఫరాల గోదాము తనిఖీ

కలకడలోని పౌరసరఫరాల గోదాములో బియ్యం నాణ్యతను పరిశీలిస్తున్న జేసీ ఆదర్శ రాజేంద్రన్

కలకడ : కలకడలోని జీకేరోడ్డు మార్గంలో ఉన్న పౌర సరఫరాల గోదామును జిల్లా జాయింట్ కలెక్టర్ ఆదర్శ రాజేంద్రన్ బుధవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన గోదాములోని బియ్యం నిల్వలు, బియ్యం నాణ్యత పరిశీలించారు. పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాలకు, చౌక దుకాణాలకు సకాలంలో బియ్యం సరఫరా చేయాలని డీటీకి సూచించారు. అనంతరం కలకడలో గోదాము అద్దె భవనంలో నడుస్తుండడం సొంత భవనానికి స్థలం కేటాయించాలని తహసీల్దారుకు సూచించారు. సమీపంలోని ప్రభుత్వ స్థలాన్ని జేసీ దృష్టికి తేవడంతో అక్కడికి వెళ్లి పరిశీలించారు. ఆయన వెంట తహసీల్దారు మహేశ్వరీబాయి, డీటీ రమేశ్‌కుమార్‌రెడ్డి ఉన్నారు.

మదనపల్లె

•మదనపల్లె •పీలేరు •తంబళ్లపల్లె

బాలుడి వైద్యానికి ఆర్థిక సాయం

బాధితునికి ఆర్థికసాయం అందిస్తున్న కట్టా దొరస్వామినాయుడు

మదనపల్లె పట్టణం, ములకలచెరువు : బి.కొత్తకోటకు చెందిన బాలుడు ఆయాన్ వైద్య ఖర్చుల కోసం తంబళ్లపల్లె తెదేపా నాయకుడు కట్టా దొరస్వామినాయుడు రూ.లక్ష ఆర్థిక సాయం చేశారు. గత నెలలో జరిగిన ప్రమాదంలో గాయపడిన బాలుడు ఆయాన్‌కు మూత్రపిండాలు దెబ్బతినడంతో బెంగళూరులోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. బాలుడికి శస్త్ర చికిత్స చేయించడానికి రూ.10 లక్షల అవసరమవుతాయని వైద్యులు అంచనా వేయడంతో అంత స్థోమత లేని తల్లిదండ్రులు ఆర్థిక సాయం కోసం దాతలను ఆశ్రయిస్తున్నారు. ఈ క్రమంలో బుధవారం ఆయాన్ తండ్రి షమీవుల్లాను పిలిపించిన కట్టా దొరస్వామినాయుడు రూ.లక్ష అందించారు.

12న మెగా ఉద్యోగ మేళా

మదనపల్లె విద్య, న్యూస్‌టుడే : ఈ నెల 12న మదనపల్లెలోని శ్రీ జ్ఞానాంబిక డిగ్రీ కళాశాలలో మెగా ఉద్యోగ మేళా నిర్వహిస్తున్నట్లు ఏపీ స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ అన్నమయ్య జిల్లా అధికారి నాగార్జున తెలిపారు. ఈ మేళాకు పలు సంస్థల ప్రతినిధులు హాజరవుతున్నారన్నారు. నిరుద్యోగులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అభ్యర్థులు http://naipunyam.ap.gov.in/user-registrationలో తమ పేర్లు నమోదు చేసుకోవాలని సూచించారు. వివరాలకు చరవాణి నం.95532 02509, 69016 12761, 97414 32931, 88977 76368ను సంప్రదించవచ్చని తెలిపారు.

8న శని భగవానుడికి అభిషేకం

వాల్మీకిపురం, న్యూస్‌టుడే : కార్తిక మాసం పురస్కరించుకుని పట్టణ శివారు ప్రాంతంలో దర్శనమిచ్చే కొలువైన శనైశ్వరస్వామికి ఈ నెల 8వ తేదీ శనివారం రోజున ఏకవార రుద్రాభిషేకం, సప్త ధాతు, మహా తైలాభిషేకం, శ్రీ శని మహాకాళ మృత్యుంజయ హోమం నిర్వహిస్తున్నట్లు ఆలయ ప్రధాన అర్చకులు సాలిగ్రామ శ్రీనివాసాచార్యులు తెలిపారు. భక్తులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

క్లాప్ మిత్రలకు వేతనాలు చెల్లించాలని వినతి

పీలేరు, న్యూస్‌టుడే : అన్నమయ్య జిల్లాలోని పంచాయతీల్లో పనిచేస్తున్న క్లాప్ మిత్రలకు వేతనాలు చెల్లించాలని కోరుతూ పంచాయతీ కార్మికుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు వెంకట్రామయ్య బుధవారం పీలేరుకు వచ్చిన జిల్లా పంచాయతీ అధికారిణి రాధమ్మకు వినతిపత్రం అందజేశారు. పీలేరులో కార్మికులకు పెండింగ్ వేతనాలు, ఈపీఎఫ్, ఈఎస్ఐ అమలు చేయాలని, దుస్తులు, పాదరక్షలు, పనిముట్లు ఇవ్వాలని కోరారు.

ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలి

పీలేరు గ్రామీణ, న్యూస్‌టుడే : ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలని నోబుల్ టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు శ్రీనివాసరాజు కోరారు. బుధవారం రాయచోటిలో మంత్రి మండిపల్లె రాంప్రసాద్‌రెడ్డిని కలిసి ఆయన వినతిపత్రం అందజేశారు. ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టుల భర్తీ చేసి, పీఎఫ్ సమస్య పరిష్కరించి, పాత డీఎస్సీ అభ్యర్థులకు టెట్ మినహాయింపు ఇవ్వాలని విన్నవించారు. కార్యక్రమంలో నాయకులు పీవీ రమణ, తాటిపర్తి గంగాధర్, వైవీ రమణ తదితరులు పాల్గొన్నారు.

పచ్చదనంతోనే జీవకోటి మనుగడ

పీలేరు గ్రామీణ, న్యూస్‌టుడే : పర్యావరణ పరిరక్షణతోనే పచ్చదనం సంతరించుకుని జీవకోటి మనుగడ సాధ్యమవుతుందని పీలేరు అటవీశాఖ క్షేత్రాధికారి జయప్రసాద్‌రావు అన్నారు. కార్తిక వనమహోత్సవం సందర్భంగా బుధవారం పీలేరు మండలం జాండ్ల పంచాయతీ అడవిపల్లె గుండాల మల్లేశ్వరస్వామి ఆలయం ఆవరణంలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టారు. ఎస్ఐ లోకేశ్, ఆలయ కమిటీ నిర్వాహకులు పాల్గొన్నారు.

పీలేరును రెవెన్యూ డివిజన్‌గా ప్రకటించాలి

పీలేరు గ్రామీణ, న్యూస్‌టుడే : మదనపల్లెను జిల్లాగా చేయనున్న నేపథ్యంలో పీలేరును రెవెన్యూ డివిజన్‌గా ప్రకటించాలని పీలేరు రెవెన్యూ డివిజన్ సాధన సమితి అధ్యక్షుడు సుధాకర్‌బాబు ప్రభుత్వానికి విన్నవించారు. మంగళవారం అమరావతిలో నిర్వహించిన ప్రజా దర్బార్‌లో మంత్రి నారా లోకేశ్‌ను కలిసిన అఖిలపక్ష నాయకులు వినతిపత్రం అందజేశారు. నాయకులు పాలకుంట శ్రీనివాసులు, దుబ్బా శ్రీకాంత్, బానుప్రకాశ్ తదితరులు పాల్గొన్నారు.

మంత్రి లోకేశ్‌ను కలిసిన ఛాన్సలర్

మదనపల్లె విద్య, న్యూస్‌టుడే : విజయవాడలో బుధవారం మంత్రి నారా లోకేశ్‌ను మిట్స్ డీమ్డ్ టుబీ విశ్వవిద్యాలయ ఛాన్సలర్ డాక్టర్ ఎన్.విజయభాస్కర్‌చౌదరి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా విశ్వవిద్యాలయంలో అందిస్తున్న ఉన్నత విద్య, డిజిటల్ ఆవిష్కరణ, అభివృద్ధి చెందుతున్న సాంకేతిక రంగాల్లో తమ విశ్వవిద్యాలయం సాధించిన అంశాలు, మౌలిక వసతుల గురించి మంత్రికి వివరించారు. మిట్స్ కళాశాల అటానమస్ స్థాయి నుంచి విశ్వవిద్యాలయ స్థాయికి చేరడం ఎంతో సంతోషంగా ఉందని విజయభాస్కర్‌చౌదరిని మంత్రి లోకేశ్ అభినందించారు.

కాలుష్య కోరల్లో తటాకాలు

పట్టించుకోని పంచాయతీ అధికారులు

మదనపల్లె గ్రామీణ, న్యూస్‌టుడే : మదనపల్లె మండలంలో పారిశుద్ధ్య నిర్వహణ అధ్వానంగా మారింది. పంచాయతీ సిబ్బంది చెత్త సేకరణ సరిగ్గా చేయడం లేదు. ఫలితంగా ప్రజలు ఇళ్లల్లో పోగైన చెత్తను తీసుకొచ్చి చెరువుల్లో, వంకల్లో వేస్తున్నారు. దీంతో నీరు కలుషితమవుతోంది. చెరువులు, వంకల పరిసరాలు దుర్వాసన వస్తోంది. వ్యాధులు ప్రబలే అవకాశాలున్నాయి.

● మదనపల్లె మండలంలోని కొత్తవారిపల్లె పంచాయతీలో పెద్దచెరువు, బసినికొండ పంచాయతీ పరిధిలోని రామచర్లపల్లె వద్ద నేరేళ్లచెరువు, పొంతలచెరువు, నక్కలకుంటల్లో, కొండామర్రిపల్లె పంచాయతీలోని బసినికొండ బైపాస్‌రోడ్డులో సామిచెరువు చుట్టూ వ్యర్థాలు వేస్తున్నారు. రహదారిపైనే ఉన్న ఈ చెరువుల్లో వ్యర్థాలు వేస్తుండటంతో దుర్వాసన వస్తోంది. పంచాయతీ, పురపాలక సంఘం పరిధిలోని వ్యర్థపు మట్టితోపాటు చెత్తాచెదారాన్ని వేస్తున్నారని ప్రజలు తెలిపారు.

● ఇసుకనూతిపల్లె చెరువు చుట్టూ సత్యసాయికాలనీ, టీఎన్‌ఆర్ కాలనీ, ప్రత్యేక ప్రతిభావంతుల కాలనీలున్నాయి. ఇక్కడ ఇంటింటా చెత్తసేకరణ క్రమం తప్పకుండా లేకపోవడంతో స్థానికులు వ్యర్థాలను తీసుకొచ్చి చెరువుల్లో వేస్తున్నారు. వలసపల్లె పంచాయతీ పారిశ్రామికవాడ సమీపంలోని చెరువులో పరిశ్రమల నుంచి వెలువడే వ్యర్థాలు చేరి నీరు కలుషితంగా మారుతోంది. దీన్ని అడ్డుకునేందుకు అధికారులు ఎటువంటి చర్యలు తీసుకోకపోవడం శోచనీయం. కోళ్లబైలు పంచాయతీలోని అమ్మచెరువు పట్టణంలో విస్తరించి ఉండటంతో ఎక్కడి చెత్తంతా తీసుకొచ్చి ఇక్కడ వేస్తున్నారు.

● బెంగళూరు రోడ్డులోని ఎర్రగన్నేరుచెరువు వంకతోపాటు, కురవంకల్లో చెత్త పేరుకుపోయింది. బైపాస్ రోడ్డులోని బాహుదా వంకలో చేపల, చికెన్ దుకాణాల వ్యర్థాలు వేస్తున్నారు. కురబలకోట మండలం నుంచి సీటీఎం గ్రామంలోని పెద్దచెరువు వరకు విస్తరించి ఉన్న వంకల పరిస్థితి ఇలానే ఉంది. నేతాజీకాలనీ సమీపంలోని కాలువల్లో కూడా ఇళ్ల నుంచి వచ్చే చెత్తతోపాటు దుకాణాల్లోని వ్యర్థాలు వేస్తున్నారు. రేగడగొల్లపల్లె నుంచి వచ్చే వంకలో పారిశుద్ధ్యం లోపించింది. వర్షాలు కురిస్తే నీరు కలుషితమై చెరువుల్లోకి చేరుతోంది. పంచాయతీ అధికారులు పట్టించుకోకపోతే ఈ చెరువులు, వంకల సమీపంలోని తాగునీటి పథకాలు కలుషితమైతే ప్రజల ఆరోగ్యానికి ముప్పు వాటిల్లే ప్రమాదం ఉంది.

సీటీఎం గ్రామంలోని వంకలో వ్యర్థాలు

నిమ్మనపల్లె రహదారి నేరేళ్లచెరువులో పేరుకుపోయిన చెత్తాచెదారం

చర్యలు తీసుకుంటాం..

పంచాయతీ అధికారులను క్షేత్రస్థాయిలో పరిశీలించి గ్రామాల పరిధిలోని చెరువుల్లో చెత్తవేయనివ్వకుండా చర్యలు తీసుకుంటాం. క్రమం తప్పకుండా గ్రామాల్లో చెత్త సేకరించేలా చూస్తాం.

- నాగరాజు, డీఎల్‌పీవో, మదనపల్లె

నవోదయ విద్యార్థినులకు చేయూత

మదనపల్లె విద్య, న్యూస్‌టుడే : మదనపల్లె జవహర్ నవోదయ విద్యాలయంలో చదువుతున్న ఇద్దరు విద్యార్థినులకు వీడీఎం ఇండియా ఆన్ ది మూవ్ అనే స్వచ్ఛంద సంస్థ సభ్యులు ఆర్థిక సాయం అందించారు. విద్యాలయంలో వికసిత్ భారత్ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన స్వచ్ఛంద సంస్థ ఛైర్మన్ ఆచార్య అజిత్ వికసిత్ భారత్-2047 కార్యక్రమంపై పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా చదువులో రాణిస్తున్న 8వ తరగతి చదువుతున్న తాత్వికరెడ్డి, హంసశ్రీలకు రూ.5 వేలు చొప్పున ఆర్థిక సాయం అందజేశారు. అలాగే బోధనా రంగంలో అత్యుత్తమ సేవలందిస్తున్న ఉపాధ్యాయులు శైలజ, శారద, సురేంద్రన్, లక్ష్మీనారాయణ, సుమతి, బిందులకు ప్రశంసాపత్రాలు అందజేశారు. అనంతరం విద్యార్థులతో వికసిత్ భారత్ ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో ఇన్‌ఛార్జి ప్రిన్సిపల్ కె.శైలజతో పాటు ఉపాధ్యాయులు, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

పాఠశాలలకు కంప్యూటర్ వితరణ

కలికిరి గ్రామీణ, న్యూస్‌టుడే : కలికిరి టీబీ రోడ్డుకు చెందిన కృష్ణవేణి తన భర్త సుబ్బనారాయణరావు జ్ఞాపకార్థం తుమ్మలపేట వడ్డిపల్లె ప్రాథమిక పాఠశాలకు రూ.22 వేలు విలువచేసే కంప్యూటరును వితరణగా అందజేశారు. బుధవారం ఎంఈవో నాగార్జున చేతుల మీదుగా ప్రధానోపాధ్యాయుడు ఈశ్వరరావుకు దాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో సీఆర్‌పీ భాస్కర, ఎస్ఎంసీ సభ్యులు చంద్ర, సుమతి, శ్రీనివాసులు, రెడ్డెమ్మ తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేకు విన్నపాలు

ప్రజల సమస్యలను వింటున్న ఎమ్మెల్యే షాజహాన్‌బాషా

మదనపల్లె పట్టణం, న్యూస్‌టుడే : తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ నియోజకవర్గంలోని పలువురు ప్రజలు ఎమ్మెల్యే షాజహాన్‌బాషాకు విన్నవించుకున్నారు. బుధవారం తన నివాసం వద్దకు వచ్చిన ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. రేషన్‌కార్డులు, ప్రభుత్వం ఇల్లు మంజూరు చేయాలని, తాగునీటి సమస్య పరిష్కరించాలని, పింఛను ఇప్పించాలని తదితర సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లగా ఆయన తక్షణమే సంబంధిత అధికారులకు ఫోన్ చేసి పరిష్కరించడానికి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

అమ్మాయిలకు ఆత్మ రక్షణ విద్య అవసరం

మదనపల్లె విద్య: ప్రతి విద్యార్థిని ఆత్మరక్షణ విద్యలో రాణించాలని మదనపల్లె ఎమ్మెల్యే షాజహాన్‌బాషా అన్నారు. బుధవారం మదనపల్లె జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో కరాటే శిక్షణ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అమ్మాయిలు ఈ విద్యను అభ్యసించాలని సూచించారు. ఈ సందర్భంగా విద్యార్థినులు చేసిన కరాటే విన్యాసాలు అందరినీ ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో ఎంఈఓ ప్రభాకర్ రెడ్డి, ప్రధానోపాధ్యాయుడు సుబ్బారెడ్డి, రూపేష్ సొసైటీ అన్నమయ్య జిల్లా మేనేజర్ అమర్‌నాథ్, కరాటే మాస్టర్లు మణిసాయి, దాక్షాయణి, వ్యాయామ ఉపాధ్యాయురాలు దేవకమ్మ, రేవతి ఫౌండేషన్ వ్యవస్థాపకుడు రామ్మూర్తి పాల్గొన్నారు.

చోదకులూ.. కుక్కలున్నాయ్ జాగ్రత్త!

కలికిరి ఇందిరమ్మకాలనీ వెనుక భాగంలో ఉన్న తిరుపతి - మదనపల్లె హైవే రహదారిలో కుక్కల గుంపు ఉంటోంది. రోజూ ప్రధాన రహదారిపై కుక్కల మధ్య ఘర్షణ జరిగి వాహనాలకు అడ్డంగా పడుతున్నాయి. దీంతో అతి వేగంగా వచ్చే వాహనాలకు ప్రమాదాలు జరుగుతున్నాయి. దీంతో చోదకులు తీవ్రంగా గాయపడుతున్నారు. కలికిరి మేజరు పంచాయతీ అధికారులు స్పందించి కుక్కలను తరలించాలని ప్రజలు కోరుతున్నారు. **- న్యూస్‌టుడే, కలికిరి గ్రామీణ**

మహిళా కార్మికుల భద్రత కమిటీ ఏర్పాటు చేయాలి

మాట్లాడుతున్న ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి సాంబశివ

మదనపల్లె గ్రామీణ, న్యూస్‌టుడే : మహిళా కార్మికుల భద్రత కోసం శ్రామిక మహిళా భద్రతా పర్యవేక్షణ కమిటీని ఏర్పాటు చేయాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి సాంబశివ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం స్థానిక ఏఐటీయూసీ కార్యాలయంలో మహిళా సంఘ సభ్యులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళా కార్మికులకు సరైన వేతనాలు ఇవ్వడం లేదని, మాతృత్వ సెలవులు, భద్రతా సౌకర్యాలు లేక వేధింపులకు గురవుతున్నారన్నారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ మదనపల్లె పట్టణ కార్యదర్శి తిరుమల, చిన్నప్ప, లక్ష్మీదేవి, మస్తానమ్మ, రాధ, వెంకటమ్మ, రేవతి, పద్మావతి తదితరులు పాల్గొన్నారు.

కార్యవర్గం ఎన్నిక : శ్రామిక మహిళా ఫోరం మదనపల్లె కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షురాలిగా టి.నాగవేణి, ఉపాధ్యక్షురాలుగా రామలక్ష్మి, ప్రధాన కార్యదర్శిగా లక్ష్మీదేవి, సహాయ కార్యదర్శిగా ఎం.పద్మావతి, కోశాధికారిగా నాగలక్ష్మిలను ఎన్నుకున్నారు.

స్వదేశీ వస్తు వినియోగం.. కావాలి నినాదం

రామసముద్రంలో ఇంటింటా కరపత్రాలను పంపిణీ చేస్తున్న భాజపా నాయకులు

రామసముద్రం, న్యూస్‌టుడే : స్వదేశీ వస్తు వినియోగం మన నినాదం కావాలని భాజపా నాయకులు ఆకాంక్షించారు. బుధవారం రామసముద్రంలో ప్రజలచే ప్రతిజ్ఞ చేయించారు. అలాగే ఇంటింటా ప్రచారం చేస్తూ కరపత్రాలను పంపిణీ చేశారు. భారతదేశ అభివృద్ధి, స్వయం సంవృద్ధి కోసం ఇతర దేశ ఉత్పత్తులపై ఆధారపడడం తగ్గించాలని కోరారు. కార్యక్రమంలో భాజపా జిల్లా ఉపాధ్యక్షుడు కృష్ణమూర్తి, మండల అధ్యక్షుడు ఆనంద్ కుమార్‌నాయుడు, నాయకులు రవికుమార్, అజ్మతుల్లాఖాన్, కృష్ణమూర్తి, చలపతి, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

పారిశ్రామికవాడ ఏర్పాటు చేయండి

రాష్ట్ర తెదేపా అధ్యక్షులుకు వినతిపత్రం ఇస్తున్న కార్యకర్తలు

పెద్దతిప్పసముద్రం, న్యూస్‌టుడే : పీటీఎం మండలం, కర్ణాటక రాష్ట్ర సరిహద్దులో ఉన్న ప్రభుత్వ భూములు గుర్తించి పారిశ్రామికవాడను ఏర్పాటు చేయాలని కోరుతూ మండల తెదేపా కార్యకర్తలు పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాస్‌యాదవ్‌కు బుధవారం వినతిపత్రం అందించారు. మండలంలోని టి.సదుం పంచాయతీ, కర్ణాటక రాష్ట్ర రాజధాని బెంగళూరుకు 100 కిలోమీటరు దూరంలో ఉందని, పరిశ్రమలు ఏర్పాటు చేసేందుకు పారిశ్రామికవేత్తలు కొందరు ముందుకు వస్తున్నారని వారికి ప్రభుత్వ భూమి గుర్తించి అప్పగిస్తే పరిశ్రమలు ఏర్పాటుకు మార్గం ఏర్పడుతుందన్నారు. ఈ విషయంపై సీఎంతో మాట్లాడుతానని ఆయన చెప్పారు.

పాడిరైతులకు అవగాహన

పెద్దతిప్పసముద్రం : పాడి ఆవులకు సోకే గర్భకోశ వ్యాధులు, పొదుగువాపు వ్యాధులపై పాడిరైతులు అప్రమత్తంగా ఉండాలని మదనపల్లె పశువైద్యశాఖ ఉప సంచాలకులు శ్రీనివాస్‌నాయుడు పేర్కొన్నారు. బుధవారం మండలంలోని బూర్లపల్లి, పోతుపేట పంచాయతీలలో పశు వైద్య శిబిరం నిర్వహించారు. పశువుల పెంపకంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు పొదుగు వాపు వ్యాధి దూడల పెంపకంపై అవగాహన కల్పించారు. చూడు కట్టని ఆవులకు పరీక్షలు నిర్వహించారు. పశువులకు పిడుదులు మందు పిచికారీ చేశారు. నట్టల నివారణకు మందులు, మినరల్ మిక్చర్‌ను రైతులకు అందించారు. కార్యక్రమంలో బురకాయలకోట సహాయ సంచాలకులు కల్యాన్ వెంకటేష్, పశువైద్యాధికారిణి నివేదిత పాల్గొన్నారు.

తాగునీటి సమస్య పరిష్కరించాలని నిరసన

ఎంపీడీవో కార్యాలయం ఎదుట నిరసన తెలుపుతున్న ఉచ్చువారిపల్లి గ్రామస్థులు

ములకలచెరువు, న్యూస్‌టుడే : ములకలచెరువు మండలం, మద్దినాయునిపల్లి గ్రామం, ఉచ్చువారిపల్లి గ్రామస్థులు తాగునీటి సమస్య పరిష్కరించాలని కోరుతూ బుధవారం స్థానిక ఎంపీడీవో కార్యాలయం ఎదుట నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా గ్రామస్థులు మాట్లాడుతూ గత నెల రోజులుగా గ్రామంలో తాగునీటితో ఇబ్బందులు ఎదుర్కొంటున్నామన్నారు. శుద్ధ జలం కోసం దూర ప్రాంతాలకు వెళ్లాల్సి వస్తోందని, ఇతర అవసరాల కోసం వాగులో, చెరువులో నీటిని తెచ్చుకుంటున్నట్లు వాపోయారు. ఎంపీడీవో హరి నారాయణ మాట్లాడుతూ తమ దృష్టికి నీటి సమస్య ఉందని రాలేదని, రెండు రోజుల్లో పరిష్కరిస్తామన్నారు.

రైతుల భూసమస్యల పరిష్కారమే ధ్యేయం

తంబళ్లపల్లెలో సమస్యలు తెలుసుకుంటున్న మదనపల్లె సబ్‌కలెక్టర్ చల్లా కల్యాణి

ములకలచెరువు, న్యూస్‌టుడే : భూ సమస్యలు పరిష్కారమే ధ్యేయంగా పనిచేస్తున్నామని మదనపల్లె సబ్ కలెక్టర్ చల్లా కల్యాణి అన్నారు. బుధవారం తంబళ్లపల్లె రెవెన్యూ కార్యాలయం ఆవరణలో రెవెన్యూ సమస్యల ప్రజావేదిక కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మండలంలో దీర్ఘకాలంగా ఉన్న భూ సమస్యలు, రీ సర్వేలో జరిగిన పొరపాట్లను గ్రామ సభలోనే రైతులు అధికారుల దృష్టికి తెచ్చారు. రెవెన్యూ సమస్యల పరిష్కార వేదిక కోసం 112 మంది రైతులు దరఖాస్తు చేసుకున్నారు. పలు సమస్యలు సబ్ కలెక్టర్ పరిష్కరించారు. దశాబ్దాల సమస్యలు పరిష్కారం కావడంతో రైతులు హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో తహసీల్దార్ శ్రీనివాసులు, డిప్యూటీ తహసీల్దార్ నవీన్, అధికారులు పాల్గొన్నారు.

అథ్లెటిక్స్‌లో మదనపల్లె విద్యార్థినుల ప్రతిభ

మదనపల్లె విద్య, న్యూస్‌టుడే : ఎస్వీ యూనివర్సిటీలో ఇటీవల నిర్వహించిన అంతర్ కళాశాల అథ్లెటిక్స్ పోటీల్లో మదనపల్లె శ్రీ జ్ఞానాంబిక డిగ్రీ కళాశాల విద్యార్థులు ప్రతిభ చూపినట్లు కళాశాల కరస్పాండెంట్ డాక్టర్ ఆర్.గురుప్రసాద్, ప్రిన్సిపల్ రమాదేవి తెలిపారు. మహిళల విభాగంలో లాంగ్ జంప్‌లో సుజిత బంగారు పతకం, 100 మీటర్ల పరుగు పందెంలో వి.రుచిత బంగారు పతకం, 800, 1500 మీటర్ల పరుగు పందెంలో బి.కీర్తన వెండి, జావెలిన్‌లో కె.రుక్మిణి నాలుగు వెండి, రాగి పతకాలు అందుకున్నట్లు తెలిపారు. పురుషుల విభాగంలో జావెలిన్‌లో పి.మనోజ్ వెండి పతకం, 110 మీటర్ల హడిల్స్‌లో రాగి పతకం సాధించారన్నారు. కళాశాలకు 15 పతకాలు వచ్చేందుకు కృషి చేసిన విద్యార్థులను, వారికి శిక్షణ ఇచ్చిన పీడీ శరత్‌కుమార్‌నాయక్, జగదీశ్‌లను బుధవారం కరస్పాండెంట్, ప్రిన్సిపల్‌తో పాటు అధ్యాపకులు అభినందించారు.

విద్యార్థులతో శ్రీజ్ఞానాంబిక డిగ్రీ కళాశాల కరస్పాండెంట్ డాక్టర్ ఆర్.గురుప్రసాద్, ప్రిన్సిపల్ రమాదేవి



దేదీప్యమానం.. కార్తిక దీపం!

పీలేరు: కార్తిక దీపాల కాంతుల్లో కాశీవిశ్వేశ్వరుడు

కలికిరి గ్రామీణ : శ్రీసోమేశరస్వామి ఆలయంలో దీపాలు వెలుగిస్తున్న మహిళలు

కార్తిక పౌర్ణమిని పురస్కరించుకుని మదనపల్లె, తంబళ్లపల్లె, పీలేరు నియోజకవర్గాల్లోని శివాలయాలు భక్తులతో కిటకిటలాడాయి. తెల్లవారుజామునే స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. మహిళా భక్తులు ఉదయమే ఆలయాలకు చేరుకుని దీపాలు వెలిగించారు. జ్యోలాతోరణం, అఖండదీపం వెలిగించారు. స్వామి వారికి కల్యాణం నిర్వహించి పల్లకీలో ఊరేగించారు. కొన్నిచోట్ల రథోత్సవం, తెప్పోత్సవం జరిపారు. **- న్యూస్‌టుడే బృందం**

రామసముద్రం : పుష్కరిణిలో తెప్పపై విహరిస్తున్న సతీసమేతంగా చంద్రశేఖరస్వామి

అమరనారాయణపురంలో..

← నిమ్మనపల్లె : వైభవంగా శ్రీనేలమల్లేశ్వరస్వామి రథోత్సవం

వివాహిత ఆత్మహత్యాయత్నం

మదనపల్లె నేరవార్తలు, న్యూస్‌టుడే : కుటుంబ సమస్యలతో వివాహిత విష ద్రావణం తాగి ఆత్మహత్యకు యత్నించిన ఘటన పెద్దతిప్పసముద్రం మండలంలో బుధవారం జరిగింది. మండలంలోని రంగసముద్రం గ్రామానికి చెందిన భార్గవి (20)కి కదిరికి చెందిన సాయివినయ్‌కుమార్‌తో వివాహమైంది. వీరిద్దరూ కోళ్లు తరలించే వాహనంలో పనిచేస్తారు. కుటుంబ సమస్యలతో రెండు రోజుల కిందట పుట్టింటికి వచ్చిన ఆమె ఇంట్లోనే విష ద్రావణం తాగి ఆత్మహత్యకు యత్నించింది. కుటుంబ సభ్యులు ఆమెను మదనపల్లె ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఆసుపత్రి అవుట్ పోస్టు సిబ్బంది సమాచారాన్ని పెద్దతిప్పసముద్రం పోలీసులకు తెలియజేశారు.

రోడ్డు ప్రమాదంలో వృద్ధురాలికి గాయాలు

ములకలచెరువు, న్యూస్‌టుడే : రోడ్డు ప్రమాదంలో వృద్ధురాలు గాయపడిన ఘటన బుధవారం ములకల చెరువు మండలంలో చోటు చేసుకుంది. స్థానికుల కథనం మేరకు.. శ్రీసత్యసాయి జిల్లా తనకల్లు మండలం గుంజోరుపల్లికి చెందిన తిమ్మక్క (65) కదిరినాథునికోటలో బస్టాప్ వద్ద రోడ్డు దాటుతుండగా వాహనం ఢీకొంది. ఈ ప్రమాదంలో గాయపడిన వృద్ధురాలిని స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

జూదరుల అరెస్ట్

బి.కొత్తకోట : బి.కొత్తకోట నగర పంచాయతీ పరిధిలోని వాయిలవంక, తాకాటంవారిపల్లెలో జూదం ఆడుతున్న 13 మందిని అరెస్టు చేసినట్లు స్థానిక సీఐ గోపాల్‌రెడ్డి బుధవారం రాత్రి తెలిపారు. జూద శిబిరాలు నడుస్తున్నట్లు అందిన సమాచారంతో దాడులు చేశామన్నారు. తాకాటంవారిపల్లెలో ఏడుగురిని అదుపులోకి తీసుకుని రూ.12,100 స్వాధీనం చేసుకున్నామన్నారు. వాయిలవంకలో ఆరుగురిని అదుపులోకి తీసుకుని రూ.2,070 నగదుతో పాటు 11 చరవాణులను స్వాధీనం చేసుకున్నట్లు వివరించారు.



రాయచోటి
• రాయచోటి • రాజంపేట • రైల్వేకోడూరు

50 శాతం రాయితీతో విత్తనాలు

మాట్లాడుతున్న డీఏవో శివనారాయణ

చిన్నమండెం, న్యూస్‌టుడే: దేవగుడిపల్లె గ్రామం కొండ మూల దగ్గర బుధవారం పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి డీఏవో శివనారాయణ హాజరై మాట్లాడారు. పీఎం కిసాన్ ధన ధాన్య కృషి యోజన కింద నువ్వులు 50 శాతం రాయితీతో సరఫరా చేస్తామన్నారు. అవసరమైన రైతులు ఆర్ఎస్‌కే కేంద్రాలను సంప్రదించాలని కోరారు. కార్యక్రమంలో డీఏవో కార్యాలయ ఏవో నవీన్‌కుమార్, రైతులు పాల్గొన్నారు.

రేషన్ దుకాణం పరిశీలన

పుల్లంపేట, న్యూస్‌టుడే: నిత్యావసర సరకుల దుకాణాల్లో నిలువ బోర్డును తప్పకుండా ఏర్పాటు చేయాలని సబ్‌కలెక్టర్ భావన తెలిపారు. బుధవారం పుల్లంపేటలోని రెండు రేషన్ షాపులను ఆమె తనిఖీ చేశారు. ఈ సందర్భంగా రేషన్ నిలువలు దస్త్రాలను పరిశీలించారు. కార్డు దారులకు సక్రమంగా సరకులు ఇస్తున్నారా లేదా అని అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ పుల్లారెడ్డి, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

పుల్లంపేటలో రేషన్ దుకాణాన్ని తనిఖీ చేస్తున్న సబ్ కలెక్టర్ భావన

ఆలయాలు.. దీప శోభితం

రాజంపేట: కల్యాణ వేదికపై శివపార్వతులు

రాజంపేట: విద్యుద్దీపాలంకరణలో కనక దుర్గ మహేశ్వర స్వామి ఆలయం

రైల్వేకోడూరు: ప్రత్యేక అలంకరణలో పార్వతీపరమేశ్వరులు

చిట్వేలి: ప్రత్యేకాలంకరణలో సోమేశ్వరుడు

రాయచోటి, రాజంపేట, రైల్వేకోడూరు నియోజకవర్గాల్లో బుధవారం కార్తిక పౌర్ణమి వేడుకలు వైభవంగా నిర్వహించారు. ఈ నేపథ్యంలో ఆయా ఆలయాల్లోని స్వామివారిని ప్రత్యేకంగా అలంకరించి, పూజలు చేశారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని వేకువజాము నుంచే ఆలయ ప్రాంగణంలో దీపాలు వెలిగిస్తున్నారు. శివనామ స్మరణతో ఆలయాలన్నీ మార్మోగింది. పలు చోట్ల ఆలయ నిర్వాహకులు అన్నదానం చేశారు. - న్యూస్‌టుడే, బృందం

చిన్నమండెం: కార్తిక పౌర్ణమి సందర్భంగా ప్రత్యేక పూజలు

గాలివీడు: గండిమడుగులో దీపాలు వెలిగిస్తున్న మహిళలు

ప్రజలకు మెరుగైన వైద్య సేవలందించాలి

చిట్వేలి(పుల్లంపేట), న్యూస్‌టుడే: చిట్వేలి ప్రజలకు మెరుగైన వైద్యసేవలు అందించాలని కలెక్టర్ నిశాంత్‌కుమార్ అన్నారు. బుధవారం చిట్వేలి పట్టణంలో రూ.1.6 కోట్ల రూపాయలతో ఆధునిక వసతులతో ఏర్పాటు చేసిన ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. అనంతరం ఆరోగ్య కేంద్రం ఆవరణలో మొక్కలు నాటారు. తొలుత ప్రభుత్వ విప్ అరవ శ్రీధర్, కూడా ఛైర్మన్ రూపానందరెడ్డి పుష్పగుచ్ఛాలతో ఆయనకు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆరోగ్య సిబ్బంది ప్రజలందరికి ఒక్కో, సహనం కలిగి ఉండాలన్నారు. కార్యక్రమంలో డీఎంహెచ్ఓ లక్ష్మీనరసయ్య, డిప్యూటీ డీఎంహెచ్ఓ సాయి శేఖర్, డీపీఎంవో విష్ణువర్ధన్‌రెడ్డి, కంటి వైద్యులు ఓబిలేసు, అన్సారి, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ప్రారంభిస్తున్న కలెక్టర్ నిశాంత్‌కుమార్, ఎమ్మెల్యే శ్రీధర్, ముక్కా రూపానందరెడ్డి

పాస్‌పోర్ట్ పోయినది
పాస్‌పోర్ట్ నెం. Y7871807 [illegible] R/o D.No.2/121, [illegible] India అను నేను 25.10.2025వ తేదిన [illegible] (No. Y7871807) పోయినది. [illegible]
ఇట్లు: [illegible] సెల్: 7337463165

SSC మార్కుల లిస్టు పోయినది
ఏటూరి నరేష్, [illegible] అన్నమయ్య జిల్లా, A.P., INDIA అను నేను 05.08.2025వ తేదిన మా స్వగ్రామం నుండి టి.సుండుపల్లెకు SSC సర్టిఫికేట్స్ జిరాక్స్ కొరకు వెళ్ళి తిరిగి వస్తుండగా నా SSC మార్కుల లిస్టు మార్గమధ్యంలో పోయినది. కావున దొరికినవారు క్రింది సెల్ నెంబరుకు తెలియజేసి తగిన పారితోషికం పొందగలరని మనవి.
ఇట్లు: ఏటూరి నరేష్, సెల్: 8106543331.

రెవెన్యూ సమస్యల పరిష్కారానికి ప్రత్యేక శిబిరాలు

నందలూరు, న్యూస్‌టుడే: రెవెన్యూ సమస్యలను పరిష్కరించడానికి జిల్లాలోని రాజంపేట, రాయచోటి, మదనపల్లె మూడు డివిజన్లలో ప్రత్యేక శిబిరాలను నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ తెలిపారు. బుధవారం మండలంలోని తహసీల్దార్ కార్యాలయంలో పీజీఆర్ఎస్‌కు వచ్చిన రెవెన్యూ సమస్యలను పరిష్కరించేందుకు ప్రత్యేక శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ప్రజల నుంచి వచ్చిన వివిధ రకాల అర్జీలను స్వీకరించారు. జిల్లాలో ప్రతి సోమవారం పీజీఆర్ఎస్‌కు అందిన ఫిర్యాదులను త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. కార్యక్రమంలో రాజంపేట సబ్ కలెక్టర్ భావన, తహసీల్దార్ అమరేశ్వరి, ఎంపీడీవో కేఆర్ఎం ప్రసాద్, ఈఓఆర్‌డి సునీల్ కుమార్, మండల అధికారులు పాల్గొన్నారు.

నేటి నుంచి ఉలవల పంపిణీ

సంబేపల్లె, న్యూస్‌టుడే: మండల వ్యాప్తంగా ఉన్న రైతు భరోసా కేంద్రాల వద్ద గురువారం నుంచి ఉలవల పంపిణీ చేస్తున్నట్లు మండల వ్యవసాయాధికారి కిశోర్‌నాయక్ బుధవారం తెలిపారు. సంబేపల్లె మండలానికి 250 క్వింటాళ్ల ఉలవలు మంజూరయ్యాయన్నారు. ప్రభుత్వ ధర ప్రకారం 10 కిలోల ప్యాకెట్ రూ. 560 అని 80 శాతం సబ్సిడీతో రైతులకు అందజేస్తున్నట్లు చెప్పారు. ఒక్కో రైతుకు పది కిలోలు మాత్రమే ఇస్తున్నామన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

మహారాజశ్రీ రాయచోటి ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
O.S. No. 227/2024
యస్. షాహిదా, భర్త హైదర్‌వలి, R/o D.No.30/41-7-12-F, అలీమాబాద్ వీధి, రాయచోటి టౌన్ & మండలం. **...వాది**
Vs
D5. ఫర్హానా, తండ్రి యస్. అబ్దుల్ హమీద్,
D6. యస్. షబానా, తండ్రి యస్. అబ్దుల్ హమీద్,
D7. యస్. రిజ్వానా, తండ్రి యస్. అబ్దుల్ హమీద్,
సాకిన్ డి.నెం.137, సైదియా హాల్ వెనుక ప్రక్కన, బస్టాండు రోడ్డు, రాయచోటి టౌన్ & మం॥ **...5 to 7 ప్రతివాదులు**
నోటీసు ప్రకటన
పై నెంబరు దావాలో వాది 5 to 7 ప్రతివాదులు అయిన మీపైన మరియు ఇతర ప్రతివాదులపైన భాగపరిష్కారమునకు కోరి దావా మరియు I.A. No.721/2024రు ఇంజంక్షన్ పిటీషన్ను దాఖలు చేసియున్నది. సదరు దావాలో మరియు I.A. No.721/2024 పిటీషనులో మీరు **17.12.2025** తేదీన ఉదయం 10.30 గం॥లకు ఖుద్దున గానీ, మీ వకీలు గారి ద్వారా గానీ హాజరై మీ యొక్క ఆక్షేపణలు తెల్పుకోవలయును. లేనంతట మీ పరోక్షముగా తీర్మానించబడును.
ఇట్లు: శ్రీ యస్.హిదయతుల్లా, B.A., LL.B., వాది పరం అడ్వకేటు, రాయచోటి.

రాష్ట్ర స్థాయి షాట్ పుట్ పోటీలకు ఎంపిక

విద్యార్థినికి జ్ఞాపిక అందజేస్తున్న డైరెక్టర్ చౌదరి

రాజంపేట, న్యూస్‌టుడే: రాష్ట్రస్థాయిలో నిర్వహించే షాట్‌పుట్ పోటీలకు రాజంపేట పట్టణంలోని శ్రీసాయి విద్యాలయలో 9వ తరగతి చదువుతున్న పి. లోహిత ఎంపికయ్యారు. ఇటీవల కడపలో నిర్వహించిన ఎస్‌జీఎఫ్ అండర్-14 షాట్‌పుట్ పోటీలో లోహిత ప్రతిభ చూపి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్లు శ్రీసాయి విద్యాలయ కరస్పాండెంట్ ఎస్. బాలరాజు, డైరెక్టర్ పి.సి. చౌదరి తెలిపారు. ఈ మేరకు ఆ విద్యార్థిని బుధవారం వారు అభినందించారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ పి.వి. రేణుకాదేవి, ప్రధానోపాధ్యాయురాలు ఎం. బారతి, కోచ్ రవి పాల్గొన్నారు.

చదువుతోనే ఉన్నత స్థానాలు సాధ్యం

విద్యార్థులతో మాట్లాడుతున్న డ్వామా పీడీ వెంకటరత్నం

రామాపురం, న్యూస్‌టుడే: విద్యార్థులు కష్టపడి చదివి పరీక్షల్లో వందశాతం ఉత్తీర్ణత శాతం సాధించాలని డ్వామా పీడీ వెంకటరత్నం అన్నారు. బుధవారం మండలంలోని అంబేడ్కర్ గురుకుల పాఠశాలలో పదోతరగతి విద్యార్థులతో సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వం విద్యార్థులకు అనేక రకాల సదుపాయాలు కల్పిస్తుందన్నారు. భవిష్యత్తులో ఉన్నత స్థానాలకు ఎదగాలంటే శ్రద్ధగా చదవలన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మార్కెట్ యార్డు కమిటీ నియామకం

బాధ్యతలు స్వీకరిస్తున్న గన్నే సుబ్బనరసయ్య నాయుడు

రాజంపేట గ్రామీణ, న్యూస్‌టుడే: రాజంపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ ప్రమాణ స్వీకార కార్యక్రమం బుధవారం బోయనపల్లి మార్కెట్ యార్డు కార్యాలయంలో నిర్వహించారు. వ్యవసాయ మార్కెట్ యార్డు కమిటీ ఛైర్మన్‌గా గన్నే సుబ్బనరసయ్య నాయుడు, వైస్ ఛైర్మన్ కర్నాటకం చెంగల్‌రాయుడుతో పాటు 15 మంది డైరెక్టర్లు చేత మార్కెటింగ్ కార్యదర్శి లక్ష్మీకాంత్ బాబు ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా కూటమి నేతలు క్షత్రియ రాష్ట్ర కార్పొరేషన్ డైరెక్టర్ అద్దేపల్లి ప్రతాప్‌రాజు, రాష్ట్ర బీసీ సంఘం కార్యదర్శి ఇడిమడకల కుమార్, తదితరులు పాల్గొన్నారు.

దివ్యాంగుల వాహనాలకు దరఖాస్తుల ఆహ్వానం

రాయచోటి, న్యూస్‌టుడే: శారీరక దివ్యాంగులకు మూడు చక్రాల మోటారు వాహనాల కోసం దరఖాస్తులు చేసుకోవాలని సహాయ సంచాలకుడు ఆర్.వి. కృష్ణ కిశోర్ తెలిపారు. నియోజకవర్గానికి 10 చొప్పున మోటారు మూడు చక్రాల వాహనాలు వచ్చాయన్నారు. అర్హులైన అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. ఈనెల 25వ తేదీ లోపు దరఖాస్తులు చేసుకోవాల్సి ఉంటుందని ఆయన తెలిపారు. 70 శాతం కంటే ఎక్కువగా వికలత్వం ఉంటూ, ఆదాయం రూ.3 లక్షలు దాట కూడదన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

ఘనంగా కార్తిక వన మహోత్సవం

రాజంపేట గ్రామీణ, న్యూస్‌టుడే: రాజంపేట మండలం ఎస్ ఆర్ పాలెం వద్ద ఉన్న నగరవనంలో కార్తిక వన మహోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అటవీ శాఖ అధికారులు అరుదైన ఎర్రచందనం మొక్కలు గురించి అక్కడికి వచ్చిన విద్యార్థులకు వివరించారు. అనంతరం విద్యార్థులు, అటవీ శాఖ అధికారులు, ఉపాధ్యాయులు కలిసి మొక్కలు నాటారు.

నగర వనంలో మొక్క నాటుతున్న ఉపాధ్యాయులు, అటవీశాఖ అధికారులు

భవన నిర్మాణ పనులు పూర్తి చేయాలని ఆదేశాలు

లక్కిరెడ్డిపల్లె, న్యూస్‌టుడే: లక్కిరెడ్డిపల్లె, రామాపురం మండలాల్లో జరుగుతున్న సోషల్ వేల్ఫేర్ కమ్యూనిటీ శానిటరీ కాంప్లెక్స్ పనులు త్వరగా పూర్తి చేయాలని ఆర్‌డబ్ల్యూఎస్ డీఆర్ఈవో సతీష్‌కుమార్ అన్నారు. బుధవారం రెండు మండలాల్లో జరుగుతున్న వసతి గృహాల పనులను ఆయన పరిశీలించారు. విద్యార్థులు వసతులు లేక ఇబ్బందులు పడుతున్నారని పనులు వేగవంతం చేయాలన్నారు. లక్కిరెడ్డిపల్లె సబ్ డివిజన్‌లోని రూ. 30 లక్షలతో జరుగుతున్న పైపులైను పనులు కూడా పూర్తి చేసి తాగు నీటి సమస్య లేకుండా చూడాలని ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులకు సూచించారు.

వైభవంగా కామాక్షి సమేత త్రేతేశ్వరస్వామి కల్యాణం

స్వామి వారికి పట్టు వస్త్రాలు తీసుకొస్తున్న ఆలయ ఛైర్మన్ పూల నాగమణి, తెదేపా నేత చమర్తి, అధికారులు

రాజంపేట గ్రామీణ, న్యూస్‌టుడే: పవిత్ర పుణ్యక్షేత్రం హత్యరాల త్రేతేశ్వరస్వామి ఆలయంలో కార్తిక పౌర్ణమి సందర్భంగా ప్రత్యేక అభిషేకాలు, అర్చనలు నిర్వహించారు. అనంతరం కామాక్షి, సమేత త్రేతేశ్వర స్వామి కల్యాణం అత్యంత వైభవంగా చేశారు. స్వామి వారికి పట్టు వస్త్రాలు, ముత్యాల తలంబ్రాలను రాజంపేట తెదేపా నియోజకవర్గ ఇన్‌ఛార్జి చమర్తి జగన్‌మోహన్‌రాజు, ఆలయ ఛైర్మన్ పూల నాగమణి, ఆలయ అధికారులు స్వామివారికి అందించారు. స్వామివారి కల్యాణం తిలకించేందుకు భక్తులు భారీగా హాజరయ్యారు. కార్యక్రమంలో ఆలయ మాజీ ఛైర్మన్లు పూల నరసింహులు, కె. సుబ్రహ్మణ్యం నాయుడు, చమర్తి మహేష్‌నాయుడు, నాయకులు పాల్గొన్నారు.

12న ఉద్యోగ మేళా

రాయచోటి, న్యూస్‌టుడే: మదనపల్లెలోని జ్ఞానాంబికా డిగ్రీ కళాశాలలో ఈ నెల 12న మెగా జాబ్ మేళా నిర్వహిస్తున్నామని జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి నాగార్జున బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఉద్యోగ మేళాలో పది కంపెనీలకు చెందిన ప్రతినిధులు హాజరవుతారన్నారు. ఆసక్తి కలిగిన యువతీ, యువకులు ఈ మేళాను సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. రిజిస్ట్రేషన్ కోసం https://naipunyam.ap.gov.in వెబ్‌సైట్‌లో రిజిస్టర్ కావాలన్నారు. మరిన్ని వివరాలకు 9553202509, 6301612761, 9741432931 నెంబర్లను సంప్రదించాలన్నారు.

పబ్లిక్ నోటీస్
అన్నమయ్య జిల్లా, రాజంపేట మండలం, అయ్యప్పరాజుపల్లె, ఆకేపాడు గ్రామం, డోర్ నెంబర్:10/57లో నివాసం ఉండే చెవ్వు వెంకటసుబ్బారెడ్డి గారి కుమారుడు చెవ్వు అశోకకుమార్‌రెడ్డి గారు ఇచ్చిన సూచనల మేరకు జారీ చేయు పబ్లిక్ నోటీస్ ఏమనగా
క్రింద కనబరిచిన షెడ్యూల్ దాఖలా ఆస్తిని కర్ణాటం అనిల్‌కుమార్, తండ్రి సుబ్రహ్మణ్యం గారు మా క్లయింట్‌కు 28/01/2023 తేదీన విక్రయ అగ్రిమెంట్ ద్వారా విక్రయించి ఆ రోజే షెడ్యూల్ దాఖలా ఆస్తిని మా క్లయింట్‌కు స్వాధీనపరిచాడు. విక్రయ అగ్రిమెంటు నుండి షెడ్యూల్ దాఖలా ఆస్తి మా క్లయింట్ స్వాధీన అనుభవంలో కలదు. అయితే పై తెలిపిన కర్ణాటం అనిల్‌కుమార్ మరియు కడప జిల్లా, బి.కోడూరు మండలం, ఇత్తంపేట గ్రామ నివాసి అయిన కొండా నారాయణరెడ్డి గారి భార్య చంద్రకళ పేరున నా క్లయింట్‌కు తెలియకుండా 2/2/2023వ తేదీన విక్రయ దస్తావేజు వ్రాయించుకున్నారు. ఈ విక్రయ దస్తావేజు చెల్లదని, నా క్లయింట్ పేరున దస్తావేజును వ్రాయించమని కోరుతూ గౌరవ రాజశ్రీ రాజంపేట ప్రిన్సిపల్ సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్) వారి కోర్టులో పై తెలిపిన ఇరువురిపై O.S. No.28/2025 అను దావా దాఖలు చేసి మరియు షెడ్యూల్ దాఖలా ఆస్తిని ఎప్పరికీ విక్రయించకుండా ఉండుటకు గాను I.A. No.377/2025 అను పిటీషను మరియు షెడ్యూల్ దాఖలా ఆస్తిలో నా క్లయింట్‌కు గల అనుభవాన్ని ఇబ్బందులు పెట్టకుండా ఉండుటకు గాను I.A. No.378/2025 అను పిటీషను దాఖలు చేసి ఉన్నాడు. ఈ కేసు గౌరవ రాజశ్రీ వారి కోర్టులో **01.12.2025**వ తేదీన విచారణకు వాయిదా ఉన్నది. అయితే షెడ్యూల్ దాఖలా ఆస్తిని మా క్లయింట్‌కు తెలియకుండా, పై తెలిపిన కొండా చంద్రకళ గారు ఇతరులకు అమ్ముచూపుతున్నట్లు మా క్లైంట్‌కు తెలిసినది. కావున సదరు షెడ్యూల్ దాఖలా ఆస్తిని ఎవరైనా క్రయవిక్రయాలు జరిపిన అవి చట్టరీత్యా చెల్లనేరవు. అట్లు జరిపిన వారిపై చట్టరీత్యా సివిల్, క్రిమినల్ చర్యలు తీసుకోబడును అని ఖండితముగా ఇందుమూలముగా యావన్మందికీ తెలియజేయడమైనది.
SCHEDULE
Kadapa District (Now Annamayya District), Rajampet Sub-District, 4th ward of Rajampet Municipality, Noonevaripalli Road, Rajampet Village fields, Fourth Floor, Flat No.401, D.No.4/222-M. In Sy. No.907/2 an extent of 40 Sq. Yards out of 945.50.
BOUNDARIES
East: Corridor and stair case, **West:** Open to sky, **North:** Open to sky, **South:** Open to sky.
ఇట్లు: పి.వల్లభరావ్, అడ్వకేట్, రాజంపేట.

వీధుల్లో వరాహ విహారం

మండల కేంద్రమైన పుల్లంపేటలో పంట కాలువ మురుకిగా మారి పందులకు ఆవాసాలుగా మారాయి. సమీప ఇళ్ల నుంచి మురుగును కాలువల్లోకి విడుదల చేయడంతో అక్కడ మురుగంతా పేరుకు పోయింది. దీంతో పందులు ఆ బురదలోనే సంచరించడంతో దోమలు పెరుగుతున్నాయి. ఫలితంగా స్థానికులు రోగాల బారిన పడుతున్నారని స్థానికులు ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి పందుల నివారణకు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. - న్యూస్‌టుడే, పుల్లంపేట

పైకప్పు శిథిలం.. చదివేందుకు భయం

మండల కేంద్రంలోని కటికంవారిపల్లె గ్రామంలో 30 ఏళ్ల క్రితం నిర్మించిన ప్రాథమిక పాఠశాల భవనం శిథిలావస్థకు చేరింది. ఇక్కడ పని చేస్తున్న ఉపాధ్యాయులు విద్యార్థులకు బోధించడం కంటే వారి రక్షణకు ఎక్కువ సమయాన్ని కేటాయించాల్సి వస్తోంది. అంతేగాక వర్షం కురిసినప్పుడు భవనం పైకప్పు నుంచి పెచ్చులూడి పడుతుండటంతో ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందోనని విద్యార్థుల తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దీనిపై ఎంఈవో శివరామ్‌రెడ్డిని వివరణ కోరగా పాఠశాల దుస్థితిపై ఉన్నతాధికారులకు నివేదించామన్నారు. - న్యూస్‌టుడే, ఓబులవారిపల్లె

వంతెన.. ప్రమాదపుటంచున

రాయచోటి పట్టణంలోని గాలివీడు రోడ్డు నుంచి పాత రాయచోటికి వెళ్లే మార్గంలో మాండవ్య నదిపై ఓ వంతెనను నిర్మించారు. అయితే ఈ వంతెన నిర్మించినప్పటి నుంచి రక్షణ గోడను ఏర్పాటు చేయలేదు. భారీ వర్షాలు కురిసినప్పుడు వరద నీరు వంతెనపై ప్రవహిస్తుంది. అలాంటప్పుడు ప్రమాదాలు జరిగే అవకాశం ఉంది. అంతేగాక వంతెన ఎత్తు ఎక్కువగా ఉండటంతో ఏ మాత్రం అదుపు తప్పిన ప్రమాదాలు జరిగే అవకాశం ఉంది. ఇప్పటికైనా అధికారులు స్పందించి రక్షణ గోడను నిర్మించాలని స్థానికులు కోరుతున్నారు. - న్యూస్‌టుడే, రాయచోటి గ్రామీణ

భారీ వర్షం.. రహదారులు జలమయం

పట్టణంలో బుధవారం భారీ వర్షం కురిసింది. దీంతో కడప - చెన్నై జాతీయ రహదారితోపాటు లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. రంగనాయకులపేట, బస్టాండు, చిట్వేలిరోడ్డు ప్రాంతాల్లో మురుగు కాలువలు పొంగాయి. చిరు వ్యాపారులు, వాహనదారులు ఇబ్బంది పడ్డారు. - న్యూస్‌టుడే, రైల్వేకోడూరు

పౌరసరఫరాల సేవలు మరింత స్మార్ట్

★ సాంకేతికతతో రేషన్ దుర్వినియోగానికి అడ్డుకట్ట

లక్కిరెడ్డిపల్లె, న్యూస్‌టుడే: ప్రజా పంపిణీ వ్యవస్థలో పారదర్శకతను పెంపొందించడానికి కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది. దీనిలో భాగంగా స్మార్ట్ రేషన్ కార్డులను అందిస్తోంది. అన్నమయ్య జిల్లా వ్యాప్తంగా 4,87,246 స్మార్ట్ కార్డులు మంజూరు అయ్యాయి. ఇప్పటికే తహసీల్దారు కార్యాలయం నుంచి వీఆర్వోలు రేషన్ డీలర్లకు వీటిని అందించారు.

● గత ప్రభుత్వంలో వైకాపా రంగులు, జగన్‌మోహన్‌రెడ్డి, రాజశేఖర్‌రెడ్డి చిత్రాలతో కార్డులు ముద్రించి అందించారు. ప్రస్తుతం స్మార్ట్ కార్డులు ఏటీఎం కార్డు పరిమాణంలో ఉండి ఒక వైపు రాష్ట్ర ప్రభుత్వ రాజముద్ర, లబ్ధిదారుడి ఫొటో, కార్డు నంబరు, దుకాణం ఐడీ, చిరునామా, ప్రత్యేక చిప్ ఉంటాయి. రెండో వైపు కుటుంబ సభ్యులు వివరాలు, శాశ్వత చిరునామా, తహసీల్దారు కార్యాలయం వివరాలు, టోల్‌ఫ్రీ నంబరు ఉంటాయి. ఇప్పటి వరకు అన్నమయ్య జిల్లాలో 4,87,246 కార్డులు మంజూరు కాగా అవి గ్రామ, వార్డు సచివాలయాలు, రేషన్ డీలర్ల ద్వారా 4,51,842 పంపిణీ చేశారు. మిగిలిన 35,404 కార్డులు వివిధ కారణాల వల్ల పంపిణీ జరగలేదని అధికారులు పేర్కొంటున్నారు.

90 శాతం పంపిణీ చేశాం

లక్కిరెడ్డిపల్లె మండల వ్యాప్తంగా 10,175 స్మార్ట్ రేషన్ కార్డులు మంజూరయ్యాయి. ఇప్పటి వరకు 9,327 పంపిణీ చేశాం. మిగిలిన 848 కార్డులు గ్రామాల్లో వివిధ కారణాల వల్ల పంపిణీ చేయలేదు. వాటిని సరి చేసి పంపిస్తాం.
- క్రాంతికుమార్, తహసీల్దారు, లక్కిరెడ్డిపల్లె

అభివృద్ధి పనులకు భూమి పూజ

చిట్వేలి (పుల్లంపేట): మండల కేంద్రమైన చిట్వేలి సింగనమల వీధిలో 42 లక్షల వ్యయంతో సీసీరోడ్డుకు బుధవారం ప్రభుత్వ విప్ అరవ శ్రీధర్ భూమి పూజ చేశారు. ప్రజా సమస్యలను పరిష్కరించడం కూటమి ప్రభుత్వం లక్ష్యం అన్నారు. కార్యక్రమంలో ముక్కా రూపానంద రెడ్డి పాల్గొన్నారు.

ఐటీడీపీ అధ్యక్షుడిగా నాగభూషణ్‌రెడ్డి

రామాపురం, న్యూస్‌టుడే: రాయచోటి నియోజకవర్గ ఐటీడీపీ అధ్యక్షుడుగా నాగభూషణ్‌రెడ్డి నియమితులైయ్యారు. మండలంలోని రాచపల్లె పంచాయతీకి చెందిన ఆయన గతంలో మండల తెలుగుయువత అధ్యక్షుడుగా, ఐటీడీపీలో చురుకుగా పనిచేస్తుండడంతో తెదేపా పార్టీ అధ్యక్షుడు పల్లశ్రీనివాసరావు నియమించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ అభివృద్ధికి కృషి చేస్తానన్నారు.

అదృశ్యంపై కేసు నమోదు

రైల్వేకోడూరు, న్యూస్‌టుడే: మండల పరిధిలోని ఓ గ్రామానికి చెందిన యువతి(18) గత వారం రోజులుగా కనిపించడంలేదని ఆమె తల్లిదండ్రులు ఫిర్యాదు చేసినట్లు ఎస్సై లక్ష్మీప్రసాద్‌రెడ్డి బుధవారం తెలిపారు. **రాజంపేట గ్రామీణ:** మండలంలోని ఓ గ్రామానికి చెందిన యువతి(16) అదృశ్యంపై మన్నూరు పోలీసు స్టేషన్‌లో కేసు నమోదు చేశారు.

పెద్దకర్మ

మంచితనానికి, మానవత్వానికి ప్రతిరూపమై మా అందరి మనసులు ఆకట్టుకొని ఆకస్మికంగా మమ్ములను వీడి దైవసన్నిధికి చేరిన మీ పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థిస్తూ... బాధాతప్త హృదయాలతో...
భార్య : వల్లెపు శ్రీలలిత, Lecturer
కుమార్తెలు : వి.కీర్తి, శ్రావ్య
నాన్న : లేట్ వల్లెపు పెద్దన్న, Rtd. BPM
అమ్మ : వల్లెపు రమణమ్మ, జిల్లా టీసీ మహిళా అధ్యక్షురాలు, అన్నమయ్య జిల్లా.
అన్నలు : లేట్ వి.రెడ్డిబాబు వదినలు : వి.రత్నమ్మ
వి.రెడ్డికుమార్ శ్రీమతి రేణుక
కుమారులు : వి.సూర్యతేజ, Accountant
వి.రవితేజ, Software Engineer
అక్క: ఇ.రెడ్డిరాణి బావ: ఇ.రాజగోపాల్
అక్క కుమార్తె : దీపిక, B.Tech.,
తమ్ముళ్ళు : కె.రెడ్డివరప్రసాద్, Lecturer, కె.రెడ్డిదిలిప్
అన్న కుమార్తెలు : గ్రీష్మ, B.Com (Comp)
రవ్య, B.Tech., ప్రీతి, అక్క కుమారులు : తేజ, వేణు
మరియు కుటుంబసభ్యులు
కీ॥శే॥ వల్లెపు రామాంజులు గారు
Software Engineer
కరిమిరెడ్డిగారిపల్లె, గోరాన్‌చెర్వు గ్రా॥, గాలివీడు మండలం, అన్నమయ్య జిల్లా.
జననం : 26.07.1986 మరణం : 27.10.2025
గమనిక : 06.11.2025వ తేదీ ఉదయం 10.30 గం॥లకు గాలివీడు మండలం, గోరాన్ చెర్వు గ్రామం, కరిమిరెడ్డిగారిపల్లెలోని మా స్వగృహం నందు పెద్దకర్మ జరుగును.

(c) eenadu

జల సౌందర్యం

ఈ చిత్రంలోని నీటి ప్రవాహం కొండలపై నుంచి పడుతున్న జలపాతాన్ని తలపిస్తోంది కదూ!. ఇటీవల కురిసిన వర్షాలకు మండలంలోని నడిగడ్డ చెరువు నిండి అలుగు ఉధృతంగా పారుతోంది. అలుగు గోడను దాటి మూడు వరుసలుగా ఉన్న సిమెంట్ కాంక్రీటు పైనుంచి సుమారు ఆరడుగుల దిగువకు ప్రవహిస్తూ చూపరులను ఆకట్టుకుంటోంది. మత్స్య సంపదతో పాటు పంట పొలాలకు నీరందిస్తూ చెరువు బహుళ ప్రయోజనకారిగా మారింది. – న్యూస్‌టుడే, వినుకొండ

కార్తిక పౌర్ణమి రోజు సూర్యలంక బీచ్ ఇలా..

సముద్ర తీరం నిర్మానుష్యం

న్యూస్‌టుడే, బాపట్ల

కార్తిక పౌర్ణమి వేళ సముద్రతీర ప్రాంతం జనం లేక బోసిపోయింది. ప్రతికూల వాతావరణ పరిస్థితుల నేపథ్యంలో అధికారులు జిల్లాలోని బీచ్‌లను 11 రోజులుగా మూసివేశారు. పర్యాటకులు, భక్తులు రావొద్దని ప్రకటనలు జారీ చేశారు. ఈ క్రమంలో సముద్ర తీరంలో స్నానాలకు అనుమతించక పోవడంతో భక్తులు నిరాశగా వెనుదిరిగారు. అధికారులు తగిన భద్రత చర్యలు చేపట్టి బీచ్‌లలోకి ప్రజలను అనుమతించాలన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది.

జిల్లాలోని సూర్యలంక, వాడరేవు, రామాపురం బీచ్‌లు వారాంతాల్లో సందడిగా ఉంటాయి. కార్తిక మాసంలో మరీ ఎక్కువ. గుంటూరు, పల్నాడు, బాపట్ల జిల్లాల నుంచి వేల మంది కార్తిక వన సమారాధనకు వస్తారు. తీరంలో స్నానం చేసి సైకత శివ లింగాలకు పూజలు చేసిన అనంతరం సమీప అటవీ శాఖ తోటల్లో సామూహిక వన భోజనాలు చేస్తుంటారు. ఈ నెలలో రెస్టారెంట్లు కిటకిటలాడేవి. రిసార్టులు, హోటళ్లు నిండిపోయేవి. ప్రస్తుతం ఆ పరిస్థితి లేదు.

వాహనాలు రాకుండా పోలీసులు ఏర్పాటు చేసిన బోర్డు

ప్రమాదకరమని..

మొంథా తుపాను నేపథ్యంలో భక్తులు, పర్యాటకుల భద్రత దృష్ట్యా గత నెల 26 నుంచి జిల్లాలోని బీచ్‌లను మూసివేశారు. 30వ తేదీతో తుపాను ముప్పు తొలగిపోయింది. అయినా నిషేధాన్ని కొనసాగిస్తున్నారు. కార్తిక సోమవారం, పౌర్ణమికి సముద్ర స్నానాలకు అనుమతి లేదని రెవెన్యూ, పోలీసు అధికారులు ప్రకటించారు. ఆదివారం పలువురు సందర్శకులు, భక్తులు వాహనాల్లో రాగా తీరానికి రెండు, మూడు కి.మీ. ముందే పోలీసులు ఆపేసి వెనక్కి పంపించారు. బీచ్ మార్గాల్లో బారికేడ్లు ఏర్పాటు చేశారు. సూర్యలంకలో ఏటా నిర్వహించే కార్తిక పౌర్ణమి ఉత్సవం రద్దయింది.

❖ తుపాను ప్రభావంతో సముద్రం లోపల గోతులు ఏర్పడ్డాయని, స్నానాలు చేయడం ప్రమాదకరమని మెరైన్ అధికారులు అంటున్నారు. ఇంకా ఎన్ని రోజులు బీచ్‌లను మూసివేస్తారని భక్తులు, పర్యాటకులు ప్రశ్నిస్తున్నారు. ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకుని తీరానికి అనుమతించాలని కోరుతున్నారు. బీచ్‌లలో ప్రస్తుత పరిస్థితి, భద్రత చర్యలను సమీక్షించి రెండు రోజుల్లో ప్రవేశానికి అనుమతులు జారీ చేస్తామని కలెక్టర్ వినోద్‌కుమార్ తెలిపారు.

నేడు 'ఈటీవీ' కార్తిక దీపోత్సవం

శివకేశవులు ఇద్దరికీ ఎంతో ప్రీతికరమైనది కార్తిక మాసం. కార్తికంతో సమానమైన మాసం, గంగతో సమానమైన తీర్థం లేదని పురాణాలు చెబుతున్నాయి. విశిష్ట పుణ్య సంపదను ప్రసాదించే ఈ మాసంలో దీపారాధనకు ఉన్న ప్రాధాన్యం అనుపమానమైనది. ఇంతటి ప్రాధాన్యం దృష్ట్యా 'ఈటీవీ ఆంధ్రప్రదేశ్, ఈటీవీ తెలంగాణ, ఈటీవీ లైఫ్' ఛానళ్ల ఆధ్వర్యంలో గుంటూరులో కార్తిక దీపోత్సవం నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొనే మహిళలకు పూజా సామగ్రి నిర్వాహకులే సమకూరుస్తారు. చిన్నపిల్లలకు అనుమతి లేదు. నేలపై కూర్చోగలిగే వారు మాత్రమే హాజరు కావాలని మనవి. పరిమిత సంఖ్యలోనే పాస్‌లు ఉంటాయి.

ఎంట్రీ పాసులు నేటి ఉదయం 9 గంటల నుంచి 10 గంటల మధ్యలో బృందావన్ గార్డెన్స్‌లోని ఎన్టీఆర్ స్టేడియంలో పంపిణీ చేస్తారు. – ఈటీవీ, గుంటూరు

సమయం: నేడు (గురువారం) సాయంత్రం 5 గంటలకు

స్థలం: ఎన్టీఆర్ స్టేడియం, బృందావన్ గార్డెన్స్, గుంటూరు

ఈటీవీ ఆంధ్రప్రదేశ్ | ఈటీవీ తెలంగాణ | ఈటీవీ Life

ఈ ఛానళ్లలో ప్రత్యక్ష ప్రసారం 6న సాయంత్రం ఆరు గంటల నుంచి రాత్రి ఎనిమిది గంటల వరకు.

389.13 కి.మీ. ధ్వంసం

రహదారుల కోత.. రాకపోకలకు వెత

న్యూస్‌టుడే, బాపట్ల

మోదేపల్లి వద్ద కోతకు గురైన చిలకలేరు వంతెన అప్రోచ్ రహదారి

మొంథా తుపాను ప్రభావంతో కురిసిన భారీ వర్షాలకు వాగులు ఉప్పొంగి వరదనీటి ప్రవాహ ఉద్ధృతికి జిల్లాలోని ఆరు నియోజకవర్గాల్లో రహదారులు బాగా దెబ్బతిన్నాయి. కల్వర్టులు, వంతెనలు సైతం ధ్వంసమయ్యాయి. పలు గ్రామాలకు మూడు, నాలుగు రోజులు రాకపోకలు నిలిచాయి. తుపానుతో జరిగిన నష్టంపై ఆర్‌అండ్‌బీ అధికారులు అంచనాలు రూపొందించి ప్రభుత్వానికి పంపారు. తాత్కాలిక, శాశ్వత మరమ్మతులకు కావాల్సిన నిధుల అంచనాలు సిద్ధం చేశారు. ప్రభుత్వం నిధులు విడుదల చేయగానే టెండర్లు పిలిచి పనులు చేయనున్నారు.

- దెబ్బతిన్న రహదారుల పొడవు: 389.13 కి.మీ.
- తాత్కాలిక మరమ్మతులకు కావాల్సిన నిధులు: రూ.3.89 కోట్లు
- దెబ్బతిన్న కల్వర్టులు, వంతెనలు: 19
- తాత్కాలిక మరమ్మతులకు అంచనా వ్యయం: రూ.11.40 లక్షలు
- శాశ్వత మరమ్మతులకు అంచనా వ్యయం: రూ.139 కోట్లు

తుపాను మిగిల్చిన నష్టం.. తుపాను ప్రభావంతో భారీ వర్షాలు కురవడం.. వరద నీటి ప్రవాహ ఉద్ధృతికి రహదారులు కోతకు గురయ్యాయి. పర్చూరు, ఆలేరు, మొండి, నల్లమడ, చిలకలేరు, పొన్నాల, పరఉప్పు, నక్కల వాగులు పొంగాయి. పర్చూరు, అద్దంకి, చీరాల, బాపట్ల, రేపల్లె, వేమూరు నియోజకవర్గాల్లో కల్వర్టులు, వంతెన అప్రోచ్‌లు దెబ్బతిన్నాయి. వాడరేవు-రామాపురం బీచ్ రోడ్డు కోతకు గురై కల్వర్టు వంతెన పూర్తిగా దెబ్బతింది. పర్యాటకుల రాకపోకలకు కీలక మార్గమిది. బాపట్ల, రేపల్లె, చీరాల రెవెన్యూ డివిజన్ల వారీగా రహదారులు, వంతెనలు, కల్వర్టులకు జరిగిన నష్టం వివరాలతో ఆర్‌అండ్‌బీ అధికారులు నివేదిక రూపొందించారు. నిధులు మంజూరు కాగానే మరమ్మతులు చేస్తామని ఆర్‌అండ్‌బీ డీఈ అరుణ తెలిపారు.

సీడీఈ యూజీ, పీజీ పరీక్షల ఫలితాలు విడుదల

ఏఎన్‌యూ, న్యూస్‌టుడే: ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలోని దూరవిద్య కేంద్రం ఆధ్వర్యంలో ఈ ఏడాది జులైలో నిర్వహించిన పీజీ, యూజీ రెగ్యులర్, సప్లిమెంటరీ పరీక్షల ఫలితాలను సంచాలకుడు ఆచార్య వెంకటేశ్వర్లు బుధవారం విడుదల చేశారు. బీబీఏ, బీహెచ్ఎం, బీటీఏ, ఎంఏ ఇంగ్లిష్, సోషియాలజీ, జర్నలిజం, సోషల్‌వర్క్, ఎమ్మెస్సీ మ్యాథ్స్ ఫలితాలను విడుదల చేసినట్లు వెల్లడించారు. జవాబుపత్రాల పునఃమూల్యాంకనం కోసం ఈ నెల 18లోపు యూజీకి రూ.770, పీజీకి రూ.960 చెల్లించాలని సూచించారు. మరిన్ని వివరాలను విశ్వవిద్యాలయ వెబ్‌సైట్‌లో ఉంచామన్నారు.

❖ ఏఎన్‌యూలోని ఇంజినీరింగ్ కళాశాలలో ఈ ఏడాది జులైలో నిర్వహించిన బీటెక్ రెండో ఏడాది మొదటి సెమిస్టర్ ఫలితాలను సీఈ ఆలపాటి శివప్రసాద్ విడుదల చేశారు. మొత్తం 179 మంది విద్యార్థులు పరీక్ష రాయగా 100 మంది ఉత్తీర్ణత సాధించారని తెలిపారు. జవాబు పత్రాల పునఃమూల్యాంకనం కోసం ఈ నెల 17లోపు ఒక్కో పేపర్‌కు రూ.2070 చెల్లించాలని సూచించారు.

గిరి ప్రదక్షిణ చేస్తున్న భక్తులు

త్రికోటేశ్వరస్వామి

కొల్లూరు అనంతభోగేశ్వరస్వామి ఆలయంలో భక్తుల పూజలు

కోటయ్యా.. ఆదుకోవయ్యా!

మార్మోగిన త్రికూటాద్రి

నరసరావుపేట సెంట్రల్, న్యూస్‌టుడే: వేయికో కోటయ్య... మమ్మాదుకోవయ్యా... ఓం నమః శివాయ.. నామస్మరణతో కోటప్పకొండ ప్రాంతం మార్మోగింది. కార్తిక పౌర్ణమి పురస్కరించుకుని కోటప్పకొండ గిరి ప్రదక్షిణకు బుధవారం భక్తులు పోటెత్తారు. వివిధ ప్రాంతాల నుంచి వేకువ జామునే చేరుకున్నారు. చుట్టుపక్కల గ్రామాల భక్తులు ట్రాక్టర్లు, ద్విచక్ర, ఇతర వాహనాలపై తరలివచ్చారు. కొండ దిగువన వినాయకుడి ఆలయంలో కొబ్బరికాయలు కొట్టి ప్రదక్షిణ మొదలు పెట్టారు. అనంతరం కోటప్పకొండ - నరసరావుపేట మార్గంలో శివ కుటుంబం విగ్రహం సమీప సాగర్ కాలువలో దీపాలు వెలిగించి ప్రత్యేక పూజలు చేశారు. అక్కడి నుంచి కొండ పైకి చేరుకుని త్రికోటేశ్వరస్వామిని దర్శించుకున్నారు. గిరి ప్రదక్షిణ కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు పులిహోర, మజ్జిగ, మంచినీరు అందజేశారు. కార్యక్రమంలో కమిటీ సభ్యులు అనుమోలు వెంకయ్యచౌదరి తదితరులు పాల్గొన్నారు. మాజీ ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి గిరి ప్రదక్షిణలో పాల్గొన్నారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా గ్రామీణ పోలీసులు బందోబస్తు నిర్వహించారు.

కోటి దీపోత్సవం.. కొల్లూరు, న్యూస్‌టుడే: కార్తిక పౌర్ణమి సందర్భంగా బుధవారం ఆలయాలకు భక్తులు పోటెత్తారు. మహిళలు కార్తిక దీపాలు వెలిగించి ప్రత్యేక పూజలు చేశారు. శ్రీ అనంతభోగేశ్వరస్వామి ఆలయంలో కోటి దీపోత్సవం నిర్వహించారు.

పత్తిపై నిబంధనల కత్తి

ఈనాడు, అమరావతి

పత్తిని భారత పత్తి సంస్థ(సీసీఐ)కు అమ్ముకునేందుకు రైతులకు నిబంధనలు అడ్డంకిగా మారాయి. గుంటూరు, ప్రత్తిపాడు, ఫిరంగిపురం, తాడికొండ వ్యవసాయ మార్కెట్ యార్డుల పరిధిలో 12 జిన్నింగ్ కేంద్రాల్లో కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేశారు. నవంబరు మొదటివారం తరువాత రైతులు పత్తిని తెచ్చే అవకాశం ఉంది. ఆలోగా నిబంధనలు మార్చాలని వారు కోరుతున్నారు.

జిల్లాలో పత్తి విస్తీర్ణం, దిగుబడులు

సంవత్సరం	విస్తీర్ణం (ఎకరాల్లో)	ఉత్పత్తి (టన్నుల్లో)
2023–24	18,031	42,373
2024–25	21,574	83,958
2025–26	25,025	94,290

1. ఏ జిల్లా రైతులు అదే జిల్లాలో అమ్మాలన్న నిబంధన: గుంటూరు పరిసర ప్రాంతాల్లో జిన్నింగ్ మిల్లులు ఎక్కువ. పల్నాడు, బాపట్ల, కృష్ణా జిల్లాల రైతులు పత్తిని ఇక్కడికే తీసుకొచ్చేవారు. ఈ నిబంధన ఆ జిల్లాల రైతులకు అడ్డుగా మారింది.

2. స్లాట్ బుకింగ్ పేరుతో: కొనుగోలు కేంద్రం పరిధిలో నాలుగు జిన్నింగ్ మిల్లులుంటే ఎల్-1, ఎల్-2, ఎల్-3, ఎల్-4గా సీసీఐ విభజించింది. ఒక్కో మిల్లుకు కొంత పరిమాణం కేటాయించి అందుకనుగుణంగా రైతులు స్లాట్ బుక్ చేసుకోవాలని చెప్పింది. ఎల్-4 మిల్లు రైతుకు సమీపంలోనే ఉన్నా.. ఎల్-1లో స్లాట్ వస్తే అక్కడికి తీసుకెళ్లడం రైతులకు దూరాభారమవుతుంది.

3. తేమశాతంపై: తుపానుకు పత్తిలో తేమశాతం 20 వరకు ఉంటోంది. నాణ్యత దెబ్బతింది. తేమ 8 నుంచి 12 శాతం ఉంటే కొనుగోలు చేస్తామని సీసీఐ ప్రకటించింది. నాణ్యత లేని, 12 శాతానికి మించి తేమ ఉంటే తిరస్కరిస్తామని స్పష్టం చేసింది.

4. సాంకేతిక సమస్యలు: సాగుదారులు రైతుసేవా కేంద్రానికి వెళ్లి గ్రామ వ్యవసాయ సహాయకుడి వద్ద సీఎం యాప్‌లో వివరాలు నమోదు చేసుకోవాలి. కపాస్ కిసాన్ యాప్‌లో స్లాట్ బుక్ చేసుకోవాలి. తర్వాత సీఎం యాప్‌లో తక్ పట్టీ, ధర నిర్ణయం వంటి వివరాలు నమోదు చేయాలి. సాంకేతిక లోపాలొస్తే ఒక యాప్ నుంచి మరో యాప్‌నకు సమాచారం అనుసంధాన చేయడం జాప్యమవుతోంది. కర్నూలు జిల్లాలో ఇలాంటి సమస్యే ఏర్పడింది.

కేంద్రానికి లేఖ

తుపానుకు పత్తి నాణ్యత దెబ్బతిని, తేమశాతం 20 శాతం వరకు ఉన్నందున మినహాయింపు ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వం కేంద్రానికి లేఖ రాసింది. జిల్లా పరిధిలోనే కొనుగోలు చేయాలన్న నిబంధన తొలగించాలని మార్కెటింగ్ శాఖ అధికారులు సీసీఐ అధికారులతో చర్చిస్తున్నారు.

36,818 ఎకరాల్లో పంటలకు నష్టం

వివరాల సేకరణకు 7 వరకు గడువు పొడిగింపు

బాపట్ల, న్యూస్‌టుడే: మొంథా తుపాను ప్రభావంతో కురిసిన భారీవర్షాలకు జిల్లాలో 36,818 ఎకరాల్లో పంటలు దెబ్బతిన్నట్లు అధికారుల పరిశీలనలో తేలింది. 326 గ్రామ సచివాలయాల పరిధిలో వీఏఏ, వీహెచ్ఏ, వీఆర్వో బృందాలతో గత నెల 30 నుంచి పంట నష్టం వివరాల సేకరణ ప్రారంభించారు. బుధవారం నాటికి వివరాల సేకరణ పూర్తి చేయాలని నిర్దేశించారు. వాగులు, కాలువలకు గండ్లు పడి వేల ఎకరాల్లో పంట ముంపు బారినపడింది. పంట నష్టం వివరాలు పక్కాగా సేకరించడానికి గడువును ప్రభుత్వం మరో రెండు రోజులు పొడిగించింది. ఈ నెల 7వ తేదీలోగా వివరాలు ఆన్‌లైన్లో నమోదు చేసి నివేదిక పంపించాలని వ్యవసాయ శాఖ అధికారులను ఆదేశించింది. జిల్లాలో ఇప్పటి వరకు 18,486 మంది రైతుల భూముల్లో పంట నష్టం సర్వే పూర్తి చేశారు. 12,886 ఎకరాల్లో పంటలకు నష్టం జరిగినట్లు ఆన్‌లైన్లో నమోదు చేశారు. సర్వే ఇంకా కొనసాగుతోంది. గతేడాదికి సంబంధించి పొలాల్లో నిల్వ చేసిన పొగాకు మండెలు తడిసిపోతే ప్రత్యేకంగా నమోదు చేయాలని అధికారులను కలెక్టర్ వినోద్ కుమార్ ఆదేశించారు.

కౌశలం.. నిరుద్యోగులకు వరం

విద్యార్హతకు తగ్గట్టు ఉద్యోగ, ఉపాధి అవకాశం

బాపట్ల, సత్తెనపల్లి, న్యూస్‌టుడే

యువత విద్యార్హతకు తగ్గ ఉద్యోగ, ఉపాధి అవకాశాన్ని కల్పించేందుకు కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది. నిరుద్యోగులకు అండగా ఉండేందుకు కౌశలం పథకాన్ని అమలు చేస్తోంది. ఇంటి వద్ద నుంచే ఉద్యోగం చేసేందుకు ఇప్పటికే చాలామంది కౌశలం సర్వేలో వివరాల్ని నమోదు చేయించుకున్నారు. సచివాలయాల నుంచి వారికి త్వరలో పరీక్షలు నిర్వహించనున్నారు. ముందుగా గురువారం బాపట్ల జిల్లాలోని 477 గ్రామ, వార్డు సచివాలయాల్లో సచివాలయ ఉద్యోగులకు కౌశలంపై మాక్ టెస్ట్ నిర్వహించబోతున్నారు. ప్రతి సచివాలయానికి రెండు చొప్పున కంప్యూటర్లు సిద్ధంగా ఉంచుకోవాలని జీఎస్‌డబ్ల్యూఎస్ శాఖ మార్గదర్శకాలు జారీ చేసింది.

❖ పద్దెనిమిదేళ్ల పైబడి.. పదో తరగతి ఆపై చదువులు పూర్తి చేసిన నిరుద్యోగ యువత వివరాలను కౌశలం పథకంలో నమోదు చేశారు. సచివాలయ ఉద్యోగులు ప్రతి ఇంటికి వెళ్లి వారి విద్యార్హత, ఆసక్తి వివరాలను యాప్‌లో పొందుపర్చారు.

❖ విద్యార్హత ఆధారంగా ఏ రంగంలో నిరుద్యోగులకు ఆసక్తి ఉందో తెలుసుకుని వారికి అవసరమైన వృత్తి నైపుణ్య శిక్షణ ఇవ్వనున్నారు. శిక్షణ కాలంలో వారికి కొంత మొత్తాన్ని ప్రోత్సాహకంగా అందించనున్నారు. శిక్షణ పూర్తయిన తరువాత ఉపాధి, ఉద్యోగ అవకాశాలు కల్పించనున్నారు.

❖ ఇంటి నుంచి పనిచేసే విధంగా ఉపాధి కల్పిస్తారు. బయటకు వెళ్లేందుకు సిద్ధంగా ఉంటే పరిశ్రమలు, బహుళజాతి సంస్థల్లో అవకాశాలు ఇప్పిస్తారు.

❖ ఐటీఐ, డిప్లొమా, గ్రాడ్యుయేషన్, పోస్టు గ్రాడ్యుయేషన్, పీహెచ్‌డీ విద్యార్హత ఉన్నవారు తమ వివరాల్ని నమోదు చేయించుకుంటున్నారు.

విద్యార్హత వివరాలు నమోదు చేస్తున్న సచివాలయ ఉద్యోగి

జిల్లాలో అర్హత కలిగిన

యువత	72,138 మంది
నమోదు చేయించుకున్నవారు	50,452
ఇంకా చేయించుకోవాల్సింది	21,686

నమోదు అవ్వొచ్చు.. సచివాలయ ఉద్యోగులతో సంబంధం లేకుండా నేరుగా నిరుద్యోగులే కౌశలంలో (http://gswsnbm.ap.gov.in/BM/kavushalam) తమ వివరాలను నమోదు చేసుకునే అవకాశాన్ని ప్రభుత్వం కల్పించింది.

ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల ఉన్నతి లక్ష్యంగా అనేక సంస్కరణలను సర్కారు తీసుకొచ్చింది. అందులో భాగంగా తాజాగా ఉపాధ్యాయుల ముఖ ఆధారిత హాజరుపై ప్రత్యేక దృష్టి సారించింది. దీన్ని ఇక నుంచి కమిషనరేట్ ఆధ్వర్యంలో పర్యవేక్షిస్తున్నారు. సాంకేతిక ఇబ్బందులు, అంతర్జాల సమస్యలు లేకపోయినా కొందరు ఉపాధ్యాయులు ఆలస్యంగా పాఠశాలలకు వచ్చి హాజరు వేస్తున్నట్లు గుర్తించారు.

ఇక ఆలస్యంగా వస్తే కుదరదు

ఉపాధ్యాయుల ముఖ ఆధారిత హాజరుపై దృష్టి

చీరాల అర్బన్, న్యూస్‌టుడే

జిల్లాలో ప్రభుత్వ ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత, హైస్కూల్ ప్లస్, కేంద్రీయ విద్యాలయాలు 1,727 ఉండగా.. 1,64,324 మంది విద్యార్థులు విద్యనభ్యసిస్తున్నారు. వీటిలో 5,780 మంది ఉపాధ్యాయులు పనిచేస్తున్నారు. ఏదైనా ప్రత్యేక పరిస్థితులు మినహాయిస్తే తప్ప ఉపాధ్యాయులు ప్రతిరోజు ఉదయం 9.10 గంటల్లోపు ముఖ ఆధారిత హాజరు వేయాల్సి ఉంటుంది. సాయంత్రం వేళ.. ప్రాథమిక పాఠశాలల్లో 3.30 గంటల తర్వాత, ఉన్నత పాఠశాలలైతే 4 గంటల తర్వాత హాజరు నమోదు చేయాలి. ప్రస్తుత విద్యా సంవత్సరం ప్రారంభం నుంచి వంద రోజుల పని దినాల్ని పరిశీలించిన అధికారులకు వాస్తవాలు తెలిసి విస్తుపోయారు. చాలామంది ఉదయం పూట నిర్దేశిత సమయం తర్వాత హాజరు వేస్తున్నట్లు ఉన్నతాధికారులు గుర్తించారు. ఆలస్యంగా వస్తున్న వారికి విద్యా శాఖ నుంచి తరచూ ఫోన్లు చేస్తున్నారు. ఈ పరిస్థితిలో మార్పులు రాకపోతే సంబంధిత ఉపాధ్యాయులకు సంజాయిషీ నోటీసులు ఇచ్చేందుకు సిద్ధమవుతున్నట్లు తెలిసింది.

ఈ విషయమై జిల్లా విద్యా శాఖాధికారి ఎస్.పురుషోత్తంను 'న్యూస్‌టుడే' సంప్రదించగా నిర్దేశిత సమయంలో ఉపాధ్యాయులు లీప్ యాప్‌లో హాజరు వేయాలన్నారు. బడికి రాకపోతే లీవ్ మార్క్ చేయాలన్నారు. పాఠశాలలో ఎంత మంది ఉపాధ్యాయులు ఉన్నారు.. ఎంత మంది వచ్చారు.. ఎవరు సెలవులో ఉన్నారనే వివరాలు కచ్చితంగా తెలుసుకోవడం కోసమే కమిషనరేట్ నుంచి నిత్యం పర్యవేక్షిస్తున్నారన్నారు.

గజ ఈతగాళ్లతో మాట్లాడుతున్న కలెక్టర్ వినోద్‌కుమార్

సూర్యలంకను సుందరంగా తీర్చిదిద్దుతాం

బాపట్ల, న్యూస్‌టుడే: సూర్యలంక తీరాన్ని సుందరంగా తీర్చిదిద్దుతామని కలెక్టర్ వినోద్‌కుమార్ అన్నారు. సూర్యలంక బీచ్‌ను బుధవారం ఆయన సందర్శించి మాట్లాడారు. ఇటీవల తుపానుకు సముద్రంలో గుంతలు పడి లోతు ఎక్కువగా ఉన్నందున కార్తిక మాసంలో సముద్ర స్నానాలకు భక్తులను అనుమతించలేదన్నారు. ప్రస్తుతం వాతావరణ పరిస్థితులు మారినందున రెండ్రోజుల్లో గుంతలు పూడిపోయి యథాతథ స్థితికి వస్తుందన్నారు. తీరాన్ని పరిశుభ్రంగా ఉంచాలని, సీసీ కెమెరాలు ఏర్పాటుచేసి మెరైన్ పోలీస్‌స్టేషన్‌కు అనుసంధానం చేసి 24 గంటలు నిఘా ఉంచాలని అధికారులను ఆదేశించారు. తుపాను సమయంలో సహాయ, రక్షణ చర్యలు చేపట్టడానికి లైఫ్ జాకెట్లు, తాళ్లు, టార్చిలైట్లు అందుబాటులో ఉంచాలని సూచించారు. కావాల్సిన పరికరాల కోసం ప్రతిపాదనలు పంపించాలన్నారు. డీపీవో ప్రభాకర్, ఆర్డీవో గ్లోరియా, డీఎస్పీ రామాంజనేయులు, తహసీల్దారు సలీమా, మెరైన్ సీఐ లక్ష్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మరమ్మతులు వేగంగా పూర్తి చేయండి: కలెక్టర్

బాపట్ల, న్యూస్‌టుడే: కలెక్టరేట్‌కు మరమ్మతులు వేగంగా పూర్తి చేయాలని కలెక్టర్ వినోద్‌కుమార్ ఆదేశించారు. కలెక్టరేట్లో చేపడుతున్న మరమ్మతులను బుధవారం ఆయన పరిశీలించారు. దస్త్రాలు నిల్వ చేయడానికి ప్రత్యేక గది నిర్మించాలని అధికారులకు సూచించారు. కార్యాలయ భవనానికి అన్ని వైపులా విద్యుత్తు దీపాలు ఏర్పాటు చేయాలన్నారు. రహదారి నిర్మాణం, మరమ్మతులు నాణ్యంగా చేయాలన్నారు. డీఆర్వో గంగాధర్‌గౌడ్, డీఈ కృష్ణారెడ్డి పాల్గొన్నారు.

సంపద కేంద్రం.. స్వచ్ఛత కనం

ఇటీవల కురిసిన వర్షాలకు చందోలు సంపద కేంద్రం చుట్టూ నీరు చేరి చెరువును తలపిస్తోంది. నీటిని బయటకు పంపకుండా అలాగే వదిలేశారు. గ్రామ ప్రధాన రహదారి పక్కన నివాస గృహాల వద్ద కేంద్రం ఉండటం.. వ్యర్థాలు తడిసి దుర్వాసన వస్తుండటంతో స్థానికులు ఇబ్బందులు పడుతున్నారు. అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి మురుగునీటిని తొలగించాలని కోరుతున్నారు. - న్యూస్‌టుడే, చందోలు (పిట్టలవానిపాలెం)

MARGADARSI CHIT FUND PVT LTD.
Chit Groups are available at our NARASARAOPET Branch.

Chit Group	Duration In Months	Monthly Installment	Chit Value
LT V	50	1,00,000	50,00,000
LT T	50	10,000	5,00,000
LT S	50	6,000	3,00,000
FT VV	40	2,00,000	80,00,000
FT D	40	50,000	20,00,000
FT B	40	5,000	2,00,000

Please Contact Branch Manager Mr. M.ADISESHA RAO, for further details. Mobile No. 8008229506, Landline: 08647-222674, 227161.

(c) eenadu

పంట నష్టం వివరాలు సేకరించాలి: కలెక్టర్

పంట నష్ట వివరాల సేకరణపై సిబ్బందితో మాట్లాడుతున్న వినోద్‌కుమార్

బాపట్ల, న్యూస్‌టుడే: పంట నష్టం వివరాలను పక్కాగా సేకరించాలని కలెక్టర్ వినోద్‌కుమార్ అన్నారు. కంకటపాలెంలో పంట నష్టం వివరాల సేకరణ జరుగుతున్న తీరును బుధవారం ఆయన పరిశీలించారు. అనంతరం మాట్లాడుతూ మొంథా తుపాను వల్ల పంటలు దెబ్బతిని నష్టపోయిన రైతులకు పరిహారం అందజేసి ప్రభుత్వం ఆదుకుంటుందన్నారు. గ్రామంలో ప్రతి ఇంట్లో మరుగుదొడ్డి నిర్మించాలని ఆదేశించారు. ఆరు బయట ఎవరూ మలమూత్ర విసర్జన చేయరాదన్నారు. కలెక్టర్‌ను ఏఎంసీ మాజీ ఛైర్మన్ రావిపూడి నాగమల్లేశ్వరరావు, తెదేపా నేత మద్దిరాల వందనం కలిసి మురుకుండపాడు-కుంకలమర్రు, కంకటపాలెం-జమ్ములపాలెం డొంక రోడ్లకు 2018లో అప్పటి తెదేపా ప్రభుత్వం అనుమతులు, నిధులు మంజూరు చేసిందన్నారు. వైకాపా ప్రభుత్వం పనులను రద్దు చేసిందన్నారు. డొంక రోడ్లు అధ్వానంగా ఉండి రైతులు తీవ్రంగా ఇబ్బంది పడుతున్నారని సమస్య కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. డొంక రోడ్ల నిర్మాణానికి కొత్తగా నిధులు మంజూరు చేయాలని కోరారు.

పరిహారం వేగంగా పంపిణీకి ఆదేశం

మొంథా తుపానుకు నష్టపోయిన కుటుంబాలకు ప్రభుత్వం ప్రకటించిన పరిహారాన్ని వేగంగా పంపిణీ చేయాలని అధికారులను కలెక్టర్ వినోద్‌కుమార్ ఆదేశించారు. కలెక్టరేట్లో బుధవారం రాత్రి నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ పరిహారం అందాలన్నారు. 9956 మంది బాధితులకు రూ.వెయ్యి చొప్పున నగదు, నిత్యావసర సరకులు పంపిణీ చేయాలన్నారు. 13,074 మంది మత్స్యకారులు, 8,260 మంది చేనేతలకు సాయం అందించాలన్నారు. బియ్యం, నిత్యావసరాల పంపిణీలో జాప్యం చేయరాదని చెప్పారు. విధి నిర్వహణలో నిర్లిప్తంగా ఉంటే క్రమశిక్షణ చర్యలు తప్పవన్నారు. పరిహారం నగదును బాధితుల బ్యాంకు ఖాతాల్లో జమచేయాలన్నారు. జేసీ భావన, ఏడీ అన్నపూర్ణ, డీఎస్‌వో జమీర్‌బాషా, మార్కెటింగ్ శాఖ ఏడీ రమేష్‌బాబు, మార్క్‌ఫెడ్ డీఎం కరుణశ్రీ పాల్గొన్నారు.

ఈ-శ్రమ్ కార్డుతో భరోసా

న్యూస్‌టుడే, రేపల్లె అర్బన్

అసంఘటిత రంగ కార్మికులకు సామాజిక భద్రత కల్పించేందుకు కేంద్ర ప్రభుత్వం 2021లో ఈ-శ్రమ్ పోర్టల్ ప్రవేశపెట్టింది. ఇందులో ఉచితంగా పేర్లు, వివరాలు నమోదు చేసుకునే అవకాశం కల్పించింది. పోర్టల్‌లో నమోదు చేసుకున్న కార్మికులకు యూఏఎన్ కార్డు జారీ చేసి సంక్షేమ కార్యక్రమాలు అమలుతో పాటు బీమా సదుపాయం వర్తింపచేస్తుంది. దేశంలో ఎక్కడైనా ఈ కార్డు చెల్లుబాటు అయ్యేలా యూనివర్సల్ అకౌంట్ నంబరును అందజేస్తారు. 18 నుంచి 59 ఏళ్ల వయసున్న అసంఘటితరంగ కార్మికులు ఈ-శ్రమ్ కార్డులకు అర్హులు. ఇప్పటి వరకు కొన్ని పథకాలు కుటుంబంలో ఒక్కరికే వర్తించేవి. ఫలితంగా కుటుంబంలో ఒకరిద్దరు కార్మికులుంటే నష్టపోయే పరిస్థితి. ఈ-శ్రమ్‌తో ప్రతి అసంఘటితరంగ కార్మికుడికి సామాజిక భద్రతతో పాటు వివిధ పథకాలు అందుతాయి. జిల్లాలోని అన్ని సహాయ కార్మిక శాఖ అధికారి కార్యాలయంలో ఏర్పాటు చేసిన నమోదు సహాయ కేంద్రం, కామన్ సర్వీసు సెంటర్లు, వార్డు, గ్రామ సచివాలయాలు, చరవాణిలో సెల్ఫ్ రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చు. దీనికి ఆధార్ కార్డు, బ్యాంకు ఖాతా నంబరు, చరవాణి నంబరు తప్పని సరి. గత వైకాపా ప్రభుత్వం ఈ-శ్రమ్ కార్డుల పంపిణీ 2023లో నిలిపేసింది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే దీనిని పునరుద్ధరించింది.

ప్రయోజనాలు

ఈ-శ్రమ్ ద్వారా నమోదు చేసుకున్న కార్మికులకు 12 అంకెలు గల యూఏఎన్ గుర్తింపు కార్డు అందజేస్తారు. ప్రభుత్వం అందించే అన్నిరకాల సామాజిక భద్రత పథకాలు, వివిధ సంక్షేమ పథకాలకు ఆర్థిక సాయం నేరుగా లబ్ధిదారుడు, నామినీ ఖాతాలకు జమ చేయడంలో ఈ డేటాను ప్రామాణికంగా తీసుకుంటారు. ఈ-శ్రమ్ ద్వారా నమోదు చేసుకున్న ప్రతి అసంఘటితరంగ కార్మికుడికి ఏడాది పాటు ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన ద్వారా రూ.2 లక్షలు ప్రమాద, మరణ, పూర్తి అంగవైకల్య బీమా వర్తిస్తుంది. ప్రమాదాల్లో పాక్షిక అంగవైకల్యానికి గురైతే రూ.లక్ష బీమా సదుపాయం ఉంది. వలస కార్మికులు ఎక్కడున్నారో గుర్తించి వారికి ఉపాధి కల్పించడంలో ఈ డేటానే ప్రామాణికంగా తీసుకుంటారు.

సద్వినియోగం చేసుకోవాలి

జిల్లా వ్యాప్తంగా అసంఘటితరంగ కార్మికులు ఇప్పటి వరకు 1.78 లక్షల మంది ఈ-శ్రమ్ కార్డు పొందారు. ప్రతిఒక్క కార్మికుడు నమోదు చేసుకుంటే ఎన్నో ప్రయోజనాలు పొందవచ్చు. ఎక్కువ మంది సద్వినియోగం చేసుకునేలా అవగాహన కల్పిస్తున్నాం. అర్హులందరూ బాధ్యతగా నమోదు చేసుకోవాలి. - **శివప్రసాద్, కార్మికశాఖ బాపట్ల జిల్లా ఇన్‌ఛార్జి అధికారి**

తెరవని అన్నాక్యాంటీన్

బాపట్ల, బాపట్ల వెస్ట్, న్యూస్‌టుడే: పట్టణంలోని సూర్యలంక రోడ్డులో అన్నా క్యాంటీన్ బుధవారం మూసి ఉంది. సాధారణంగా క్యాంటీన్‌కు ఆదివారం సెలవు. కార్తిక పౌర్ణమి, గురునానక్ జయంతికి ప్రభుత్వం ఆప్షనల్ సెలవు దినాన్ని ప్రకటించింది. క్యాంటీన్‌ను బుధవారం మూసివేస్తున్నట్లు ముందస్తుగా సమాచారం ఇవ్వలేదు. అల్పాహారం, భోజనానికి అక్కడికి వచ్చిన పేదలు క్యాంటీన్ గేటుకు తాళాలు వేసి ఉండటంతో వెనుదిరిగారు. పురపాలక కమిషనర్ రఘునాథరెడ్డిని సంప్రదించగా పండగకు సిబ్బంది సెలవు తీసుకోవటంతో క్యాంటీన్‌ను తెరలేదని తెలిపారు.

ఆటకు చోటేది!

చెరువును తలపిస్తున్న హైస్కూల్ క్రీడా ప్రాంగణం

నందిరాజుతోట(బాపట్లటౌన్) న్యూస్‌టుడే : బాపట్ల మండల పరిధిలోని నందిరాజుతోట గ్రామంలో ఉన్నత పాఠశాల క్రీడా ప్రాంగణంలో నీరు నిలిచి చెరువును తలపిస్తోంది. కొంతకాలం నుంచి క్రీడా ప్రాంగణంలో నీరు నిలిచే ఉంది. విద్యార్థులకు ఆటలాడే స్థలం లేక ఇబ్బందులు పడుతున్నారు.

రహదారి మరమ్మతుల్లో జాప్యం

దెబ్బతిన్న ఇస్లాంపేట-నరాలశెట్టివారిపాలెం రోడ్డు

బాపట్ల, న్యూస్‌టుడే: పురపాలక సంఘంలో అంతర్గత రహదారులు దెబ్బతిని గోతులు పడ్డా మరమ్మతులు చేపట్టడంలో జాప్యం జరుగుతోంది. పట్టణంలో సిమెంటు రోడ్లకు రూ.17 లక్షలతో మరమ్మతులు చేపట్టడానికి పాలనాపరంగా ఆమోదం తెలిపి టెండర్లు పిలిచారు. పనులు దక్కించుకున్న గుత్తేదారు రూ.5 లక్షల విలువైన పనులు చేసి తర్వాత బిల్లులు రావటం లేదని పనులు ఆపేశారు. ఇస్లాంపేట-నరాలశెట్టివారిపాలెం రోడ్డు పూర్తిగా దెబ్బతింది. వర్షం కురిస్తే నీరు నిలిచి గోతులు కనిపించటం లేదు. వాహనదారులు, పాదచారులు అవస్థలు పడుతున్నారు. సత్వరమే మరమ్మతులు పూర్తి చేసి సమస్య పరిష్కరించాలని స్థానికులు కోరుతున్నారు. ఈ విషయమై పురపాలక డీఈ కృష్ణారెడ్డి మాట్లాడుతూ వర్షాలు పూర్తిగా తగ్గగానే రహదారి దెబ్బతిన్న ప్రాంతంలో మరమ్మతులు చేయిస్తామని తెలిపారు.

శ్రీ లక్ష్మీ పద్మావతి సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి వారి దేవస్థానము
వైకుంఠపురము - తెనాలి, గుంటూరు జిల్లా

సీల్డు టెండరు నోటీసు, తేది. 05.11.2025

దేవస్థానం నందు ది.30.12.2025 మంగళవారము నాడు ముక్కోటి ఏకాదశి (వైకుంఠ ఏకాదశి ఉత్తర ద్వార దర్శనము) సందర్భముగా 1) ప్రత్యేక పుష్పాల అలంకరణ, 2) ప్రత్యేక విద్యుత్ అలంకరణ మరియు సౌండ్ సిస్టం ఏర్పాటు, 3) షామియానా పెండాల్స్, బ్యారికేడ్స్ సరఫరా, 4) ... ఏర్పాటు కొరకు సీల్డు టెండర్లు కోరుచున్నవి. ది.15.11.2025 సా॥ గం॥ 04.00 లోగా టెండర్లు దాఖలు పరచవలెను. టెండరు షెడ్యూలు కొరకు మరియు ఇతర వివరములకు దేవస్థాన కార్యాలయము నందు ఉ॥ గం॥ 09.00ల నుండి సా॥ గం॥ 06.00ల వరకు సంప్రదించవచ్చును.

ఇట్లు: సహాయ కమీషనర్ మరియు కార్యనిర్వహణాధికారి

శివాలయంలో హైకోర్టు న్యాయమూర్తి పూజలు

ప్రత్యేక పూజలో న్యాయమూర్తి జస్టిస్ కె.సురేష్‌రెడ్డి దంపతులు

అన్నంభొట్లవారి పాలెం(పర్చూరు), న్యూస్‌టుడే: అన్నంభొట్లవారిపాలెంలోని గంగాభ్రమరాంబ సమేత మల్లికార్జునస్వామి ఆలయంలో హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ కె.సురేష్‌రెడ్డి దంపతులు ప్రత్యేక పూజలు చేశారు. బుధవారం వేదపండితులు శాస్త్రోక్తంగా వారికి స్వాగతం పలికారు. శివాలయంలో స్వామివారికి జస్టిస్ సురేష్‌రెడ్డి దంపతులు ప్రత్యేక పూజలు చేయగా వేదపండితులు ఆశీర్వచనాలు అందజేశారు. అనంతరం జ్వాలాతోరణంలో పాల్గొన్నారు. ప్రముఖ న్యాయవాది చిలుకూరి నరేంద్రబాబు, నీలిమ దంపతులు ఆధ్వర్యంలో పూజ కార్యక్రమాలు జరిగాయి.

జిల్లా కబడ్డీ జట్టుకు 14 మంది ఎంపిక

ఎంపికైన క్రీడాకారులతో క్రీడా సంఘం కార్యదర్శి మంతెన సుబ్బరాజు తదితరులు

చినగంజాం, న్యూస్‌టుడే: చినగంజాం జడ్పీ ఉన్నత పాఠశాల ఆవరణలో జరిగిన ప్రాబబుల్స్ క్రీడల్లో జిల్లా జట్టుకు 14 మంది క్రీడాకారులను ఎంపిక చేసినట్లు మంతెన సుబ్బరాజు, కోచ్ కోట హరిప్రసాద్‌రెడ్డి తెలిపారు. అంతర జిల్లాల పోటీల్లో ప్రతిభ చూపిన బాపట్ల జిల్లా బాలుర సబ్ జూనియర్ కబడ్డీ క్రీడాకారులు కడప జిల్లా పులివెందులలో ఈ నెల 7, 8, 9 తేదీల్లో జరిగే పోటీల్లో పాల్గొంటారని కబడ్డీ సంఘం జిల్లా కార్యదర్శి మంతెన సుబ్బరాజు, ఉమ్మడి ప్రకాశం జిల్లా కబడ్డీ సంఘం మాజీ కార్యదర్శి శిఖరం రాంబాబు పేర్కొన్నారు. ఈసందర్భంగా ఎంపికైన క్రీడాకారులను అభినందించారు.

క్రీడాకారులు వీరే.. ఎం.మణికంఠరెడ్డి (కెప్టెన్) బాపట్ల, బి.ఆకాష్‌రెడ్డి, కె.దుర్గారెడ్డి, టి.మణికంఠరెడ్డి, కె.సంజీవ్‌రెడ్డి, కె.మణికంఠరెడ్డి (మున్నంవారిపాలెం), బి.మాధవరెడ్డి (మూలగానివారిపాలెం) కె.ప్రశాంత్ (ఈపూరిపాలెం) పి.జయపాలిరెడ్డి (జాండ్రపేట), షేక్ జాబిల్, ఎస్.హేమంత్, జి.మహారాజు, జి.ప్రభు, పి.ప్రశాంత్ (బాపట్ల).

ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రసవాలు పెంచాలి

మాట్లాడుతున్న డీఎంహెచ్‌వో విజయలక్ష్మి

నగరంపాలెం: ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రసవాల సంఖ్య పెంచాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కె.విజయలక్ష్మి అన్నారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయంలో కలెక్టర్ తమీమ్ అన్సారియా ఆదేశాల మేరకు ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రసవాల సంఖ్య పెంచేందుకు జిల్లా సమన్వయ కమిటీ సమావేశం బుధవారం జరిగింది. ఈ సందర్భంగా డీఎంహెచ్‌వో విజయలక్ష్మి మాట్లాడుతూ ప్రస్తుతం ఆసుపత్రుల వారీగా జరుగుతున్న ప్రసవాలను సమీక్షించి, వాటిని పెంచేందుకు సభ్యులు వారి పరిధిలోని గర్భిణులను సమీపంలోని పీహెచ్‌సీ, సీహెచ్‌సీ, తెనాలి జిల్లా ఆసుపత్రి, జీజీహెచ్‌లకు అనుసంధానం చేస్తూ ప్రణాళిక తయారు చేసుకోవాలన్నారు. ప్రోగ్రాం అధికారులు వారీగా సమీక్షించి, ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రసవాల సంఖ్య పెంచేందుకు కృషి చేయాలన్నారు. ప్రతి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు ప్రసవ తేదీల పట్టికలు తయారుచేసుకోవాలని, వారిని ఏ ప్రభుత్వ ఆసుపత్రికి మ్యాపింగ్ చేశారో అక్కడికి వెళ్లి సుఖ ప్రసవం అయ్యేలా బాధ్యత వహించాలన్నారు. డీసీహెచ్‌ఎస్ డాక్టర్ రంగారావు మాట్లాడుతూ వైద్య విధాన పరిషత్ పరిధిలోని సామాజిక ఆరోగ్య కేంద్రాలైన ప్రత్తిపాడు, కొల్లిపర, పొన్నూరుల్లో నెలకు 50కి తగ్గకుండా ప్రసవాలు నిర్వహించాలని సంబంధిత సూపరింటెండెంట్లకు ఆదేశాలు జారీ చేసినట్లు చెప్పారు. జీజీహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ ఎస్‌ఎస్‌వీ రమణ మాట్లాడుతూ పట్టణంలోని ప్రతి పట్టణ ఆరోగ్య కేంద్రం వైద్యులు ప్రసవ తేదీల పట్టిక ప్రకారం గర్భిణులను జీజీహెచ్‌కు పంపాలన్నారు. అవసరమైతే పట్టణ ఆరోగ్య కేంద్రాలకు వచ్చే గర్భిణుల పరీక్షల కోసం జీజీహెచ్‌లోని గర్భకోశ వైద్య నిపుణులను అందుబాటులో ఉంచుతామన్నారు. వివిధ విభాగాల వైద్యాధికారులు ఎ.శ్రావణ్‌బాబు, ఇ.అన్నపూర్ణ, రోహిణి రత్నశ్రీ, సౌభాగ్యవాణి, ప్రవీణ్‌కుమార్, ఫిరోజ్‌ఖాన్, ప్రియాంక, తదితరులు పాల్గొన్నారు.

ఎన్‌హెచ్ నిర్మాణం వేగంగా పూర్తి చేయండి

బాపట్ల, న్యూస్‌టుడే: వాడరేవు - పిడుగురాళ్ల 167ఏ ఎన్‌హెచ్ నిర్మాణాన్ని వేగంగా పూర్తి చేయాలని కలెక్టర్ వినోద్‌కుమార్ అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్లో బుధవారం రాత్రి నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. నిజాంపట్నం హార్బర్, సమీకృత ఆక్వా పార్కు పనులను సత్వరం చేపట్టాలన్నారు. హార్బర్ విస్తరణ రెండో దశ పనులు 2026 మార్చి నాటికి పూర్తి చేయాలన్నారు. ఎన్‌హెచ్ నిర్మాణానికి రెండు హెక్టార్ల భూసేకరణను వెంటనే చేపట్టాలన్నారు. కలెక్టరేట్లోని పీజీఆర్‌ఎస్ కేంద్రాన్ని కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. వేటపాలెం తహసీల్దారుతో మాట్లాడి అర్జీల పరిష్కారానికి తీసుకున్న చర్యలపై చర్చించారు. ప్రజా సమస్యలను వేగంగా పరిష్కరించాలని ఆదేశించారు.

7న లాంఫాంకు సీఎం చంద్రబాబు రాక

జిల్లాపరిషత్తు(గుంటూరు): రైతు బాంధవుడు, సుప్రసిద్ధ పార్లమెంటేరియన్ ఆచార్య ఎన్.జి.రంగా 125వ జయంత్యుత్సవాల్లో పాల్గొనేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు ఈనెల 7న గుంటూరు లాంఫాంలోని ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానం లాంఫాంకు రానున్నారు. ఆచార్య ఎన్జీ రంగా ట్రస్టు ఆధ్వర్యంలో లాంఫాం ఆడిటోరియంలో వేడుకలు జరుగనున్నాయి. కలెక్టర్ ఎ.తమీమ్ అన్సారియా, ఎస్పీ వకుల్ జిందాల్‌తో కలిసి ఆడిటోరియాన్ని పరిశీలించి ఆంగ్రూ అధికారులకు సూచనలు చేశారు. ఈనెల 9న పెదకాకానిలోని శంకర నేత్రాలయంలో సీఎం పర్యటన ఏర్పాట్లను అధికారులు పరిశీలించారు. కార్యక్రమంలో గుంటూరు ఆర్డీవో శ్రీనివాసరావు, డీపీవో బి.వి.నాగ సాయికుమార్, ఆంగ్రూ పరిశోధన సంచాలకుడు పి.వి.సత్యనారాయణ, లాంఫాం ఏడీఆర్ దుర్గాప్రసాద్ పాల్గొన్నారు.

EENADU Classifieds

BUSINESS SERVICES

బంగారం బ్యాంకులలో/ ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈరోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్). Ph: 8142292071.

బంగారం కొనబడును. బ్యాంకులలో ఇతర ప్రైవేట్ సంస్థలలో తాకట్టులో ఉన్న మీ బంగారం విడిపించి అధిక ధరకు కొనబడును(స్పాట్ క్యాష్) ✆ 87907 41166.

PEOPLE CARE

OLD AGE HOME

శ్రీనివాస గ్రూప్, VJA, వృద్ధులకు, పేషెంట్లసేవకు, ఇంటి/ వంట, బేబీకేర్‌కు వర్కర్లను భారతదేశం అంతటా పంపగలము. ✆ 9553786677/9640496677.

REAL ESTATE

LAND FOR SALE

GENERAL

450ఎకరాల్లో ★అవకాడో ★పామ్‌ల్యాండ్‌లో 11సెంట్లు ★6 లక్షలకే ★5వసంవత్సరం నుండి సంవత్సరానికి 2 లక్షలు ఆదాయం పొందండి ✆ 9133574455.

PLOT FOR SALE

GENERAL

గుంటూరు: మా సంస్థలో CRDA అప్రూవ్డ్ ప్లాట్లు మార్కెటింగ్ చేయుటకు టీం లీడర్, ఎగ్జిక్యూటివ్ కావలెను. కమీషన్ + ఇన్సెంటివ్స్ ఇవ్వబడును. 98498 86249.

JOBS

WANTED Teachers qual: B.Sc, B.A, Hindi, B.E.D, D.E.D Sal: 10k to 15k NTR U.R Vidya mission Guntur. Ph: 99859 96591, 96423 94248.

WANTED Hindi Teacher for High School. C.R English Medium School, Guntur. Contact: 9948999838.

EXCELLANT English Speaking Professionals for us Tax filing Co.Knowledge in MS office, Excel, emails & ability to speak with USA Clients over phone. Shifts: 4AM-12PM or 11PM-7AM 1st. Salary: 13K PM Also Monthly bonus 5K-10K. Job: Lakshmipuram, Guntur. Send resumes to taxfiling@taxcooler.com. ✆ 7416532696/8977014334.

WANTED HDFC BANK కొరకు మంగళగిరి పరిసర ప్రాంతాల నందు పనిచేయుటకు **కలెక్షన్ ఎగ్జిక్యూటివ్స్** కావలెను. DRA సర్టిఫికెట్ కలిగినవారికి తొలి ప్రాధాన్యత. వెంటనే సంప్రదించండి. **లలితా ఫైనాన్స్ లింక్స్** కాంగ్రెస్ ఆఫీస్ రోడ్, విజయవాడ. ✆9381936093

రాఘవ ఆటో ఫైనాన్సియర్స్, తెనాలి, బాపట్ల, చిలకలూరిపేట, నరసరావుపేటలో కలెక్షన్ చేయుటకు కలెక్షన్ ఎగ్జిక్యూటివ్ కావలెను. శాలరీ: 15K-16K, TA, ఇన్సెంటివ్స్. వ: 21-35 సం||. అర్హత: ఇంటర్ ఆపైన. టూ వీలర్ తప్పనిసరి. 91009 27415, 91547 46824.

WALK - IN - INTERVIEW విజన్ ఆటో మోటీవ్స్ ఏపీ ఆటో షోరూమ్ గుంటూరు, తెనాలి, నరసరావుపేట, మంగళగిరి, పిడుగురాళ్ళ నందు పనిచేయుటకు ★సేల్స్ మేనేజర్స్- 4 ★సేల్స్ ఎగ్జిక్యూటివ్స్ - 15 ★అకౌంటెంట్స్ -2 ★సర్వీసు మేనేజర్ -1 ★సర్వీసు సూపర్‌వైజర్స్- 4 ★మెకానిక్స్- 6 కావలెను. విజన్‌ఆటో మోటీవ్స్, D.No. 18-4-23. బ్రహ్మానందరెడ్డి స్టేడియం దగ్గర గుంటూరు. ఇంటర్వ్యూ తేదీ: 04-11-25 నుండి 07-11-2025 వరకు. ఫోన్/వాట్సప్: 77999 09045, 77999 09055. ఇమెయిల్: visionauto.guntur@gmail.com

ప్రముఖ ఐస్‌క్రీమ్ కంపెనీ నందు పనిచేయుటకు లేడీ రిసెప్షనిస్ట్ కం కంప్యూటర్ ఆపరేటర్ కావలెను. అ: డిగ్రీ, ట్యాలీ. జీ: 15 - 20K. నల్లపాడు, గుంటూరు. 70323 51666.

మాచర్లలోని ఫైనాన్షియల్ ఆర్గనైజేషన్ నందు పని చేయుటకు బ్రాంచ్ మేనేజర్, లోన్ ఆఫీసర్స్ కావలెను. అర్హత: డిగ్రీ/ పిజి రిటైర్డ్ బ్యాంకింగ్/ NBFC ఎంప్లాయిస్‌కి మరియు లోకల్ వారికి ప్రాధాన్యత. Ph: 78937 94796, 72074 94496, 81212 94296, 73373 94936.

ప్రముఖ కంపెనీలో స్కానింగ్ కోసం అభ్యర్థులు అవసరం. అర్హత: ఇంటర్/ ఏదైనా డిగ్రీ, నరసరావుపేట. Ph: 9710545017.

గుంటూరు మాస్టర్‌మైండ్స్ కాలేజి నందు SR Construction Site Inchargesగా పనిచేయుటకు పురుషులు కావలెను. జీతము: 35000/- నుండి 45000/- వరకు ఇవ్వబడును. విద్యా అర్హతలు: Civil Diploma మరియు Civil Engineering వయస్సు: 30 సం||ల పైన ఉండవలెను. వివరములకు సంప్ర. ✆ 89784 80429.

గుంటూరు సిటీలోని ప్రముఖ బార్ నందు పనిచేయుటకు వెయిటర్లు కావలెను. రూం + భోజన వసతి కలదు. సంప్ర: 81431 98968.

గుంటూరులో గల నర్సింగ్ కాలేజి హాస్టల్‌నందు పనిచేయుటకు ఇంటర్, డిగ్రీ చదివిన 35 సంవత్సరాల పైబడిన రెసిడెన్షియల్ హాస్టల్ నందు లేడీ వార్డెన్స్ కావలెను. సంప్రదించవలసిన ఫోన్ నెంబర్: 8122461164.

Book your 5 lines Classified Colour Rs.770/- 3Ads Package Rs.1945/- 5 lines Classified B/W Rs.650/- 3Ads Package Rs.1625/- ప్రకటనపై 5% జి.ఎస్.టి. అదనం

గుంటూరు చౌడవరంలో వెంచర్లకు సెక్యూరిటీ గార్డ్స్ కావలెను. 12H డ్యూటీ 14 వేలు వయస్సు: 20-50Y ✆ 85209 77729, 85209 77759.

DRIVERS

లగ్జరీ కార్లు నడిపించగల డ్రైవర్లకు గోల్డెన్ ఛాన్స్! ప్రముఖ సంస్థలో స్థిరమైన ఉద్యోగం, 40 లోపు వయస్సు, గుంటూరు పరిసర ప్రాంతాల వారికి ప్రాధాన్యత. ఆకర్షణీయమైన జీతం. ✆ 7075476853.

TOURS AND TRAVELS

కేరళ దివ్యదేశయాత్ర. హరే కృష్ణ గోకుల క్షేత్రం కొలనుకొండ ఆధ్వర్యములో 13 దివ్యదేశ ఆలయాలతో పాటు 35 టెంపుల్స్ చూపిస్తాం. ★ హరేకృష్ణ గోకుల క్షేత్రం. ★ విజయవాడ To గుంటూరు హైవే. విరాళం 28 వేలు+ రైలు చార్జీలు అదనం. ✆ 73373 62262, 92463 65129.

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారులు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

తక్కువ బడ్జెట్‌లో మీ అవసరాలు తీర్చే ఏకైక మార్గం.. ఈనాడు లో ప్రకటన ఇవ్వటం పూర్తి వివరాలకు సంప్రదించండి: 8008510541

రెండు కార్లు ఢీ: ఇద్దరు మహిళలు దుర్మరణం

5 నిమిషాల్లో గమ్యస్థానం చేరుతారనగా ప్రమాదం ★ ముగ్గురికి తీవ్ర గాయాలు

దెబ్బతిన్న కారు

చెరుకూరి విజయలక్ష్మి

కనపర్తి వరలక్ష్మి (పాత చిత్రాలు)

పసుమర్రు (చిలకలూరిపేట గ్రామీణ), న్యూస్‌టుడే : చిలకలూరిపేట మండలం పసుమర్రు వద్ద వాడరేవు - పిడుగురాళ్ల 167ఎ నూతన జాతీయ రహదారిపై బుధవారం రెండు కార్లు ఢీకొన్న ఘటనలో ఓ కారులో ప్రయాణిస్తున్న ఇద్దరు మహిళలు మృతి చెందారు. అదే కారులో ఉన్న ముగ్గురికి తీవ్ర గాయాలయ్యాయి. పోలీసులు బాధితుల బంధువులు తెలిపిన మేరకు వివరాలు.. బాపట్ల జిల్లా యద్దనపూడి మండలం వింజనంపాడు గ్రామంలో బుధవారం ఓ వ్యక్తి మృతి చెందారు. మృతదేహాన్ని సందర్శించి బాధిత కుటుంబాన్ని పరామర్శించేందుకు చిలకలూరిపేట నుంచి సాదినేని సుధీర్‌బాబు తన కారులో వెళ్లారు. అక్కడకు బాపట్ల జిల్లా పర్చూరు మండలం అన్నంభొట్లవారిపాలెంకు చెందిన చెరుకూరి విజయలక్ష్మి (54), మార్టూరు మండలం కోనంకి వాసి వజ్జా సాహిత్య, చిలకలూరిపేట మండలం ఈపూరివారిపాలెం వాసి కనపర్తి వరలక్ష్మి (70), ప్రకాశం జిల్లా ఉప్పుగుండూరుకు చెందిన నూతలపాటి సుబ్బారావు వెళ్లారు. తిరుగు ప్రయాణంలో వీరు పసుమర్రు చేరి వారి స్వస్థలాలకు వెళ్లాలని భావించారు. ఈ క్రమంలో చిలకలూరిపేట వెళ్తున్న తమ బంధువు సుధీర్ కారులో ఎక్కారు. ఈ కారు కిలోమీటరు ప్రయాణించి వింజనంపాడు - పసుమర్రు మధ్య ఉన్న జాతీయ రహదారి దాటే క్రమంలో చీరాల వైపు నుంచి చిలకలూరిపేటకు అతివేగంతో వస్తున్న మరో కారు ఢీకొట్టడంతో రెండు కార్లు నుజ్జయ్యాయి. ఈ ప్రమాదంలో వింజనంపాడు నుంచి వచ్చే కారులో ఉన్న అయిదుగురికి తీవ్ర గాయాలయ్యాయి. వారిని చిలకలూరిపేటలోని ఆసుపత్రికి తరలించి వైద్య చికిత్స అందించే లోపు విజయలక్ష్మి, వరలక్ష్మి మృతిచెందారు. మిగిలిన ముగ్గురు గాయాలతో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ప్రమాదానికి కారణమైన మరో కారులోని ఇద్దరు సురక్షితంగా బయటపడ్డారు. ఘటనాస్థలాన్ని చిలకలూరిపేట గ్రామీణ ఎస్సై అనిల్‌కుమార్ పరిశీలించారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. మరో ఐదు నిమిషాలు ప్రయాణిస్తే అందరూ పసుమర్రు చేరేవారని బంధువులు వాపోతున్నారు.

పదేళ్ల క్రితమే భర్త మృతిచెందినా.. విజయలక్ష్మి భర్త పదేళ్ల క్రితమే మృతి చెందినా తన కుమార్తె, కుమారుడిని చక్కగా చదివించి వివాహాలు చేశారు. పిల్లలకు అండగా ఉన్న తరుణంలో ఆమె అకాల మృతితో కుటుంబంలో విషాదం నెలకొంది.

రోడ్డు ప్రమాదంలో రైతు మృతి

బాపట్ల, న్యూస్‌టుడే: సూర్యలంక ఓవర్ బ్రిడ్జి వంతెన సమీపంలో 216 ఏ జాతీయ రహదారిలో ద్విచక్ర వాహనాన్ని కారు ఢీకొట్టిన ఘటనలో రైతు మృతి చెందాడు. ఈ ఘటన బుధవారం చోటుచేసుకుంది. పట్టణంలోని ఇమ్మడిశెట్టివారిపాలెనికి చెందిన రైతు ఇమ్మడిశెట్టి ఆంజనేయులు(52) మరుప్రోలువారిపాలెం పరిధిలోని జాతీయ రహదారి సమీపంలో ఉన్న పొలానికి వెళ్లారు. సాయంత్రం పొలం పనులు ముగించుకుని ద్విచక్ర వాహనంపై జాతీయ రహదారిపైకి ఒక్కసారిగా వచ్చారు. వెనక నుంచి వేగంగా వస్తున్న కారు రైతు నడుపుతున్న మోటార్‌సైకిల్‌ను ఢీకొట్టింది. ఘటనలో తీవ్రగాయాలైన ఆంజనేయులు అక్కడికక్కడే మృతిచెందాడు.

ఆత్మహత్యకు యత్నించిన వృద్ధురాలు..

పర్చూరు, న్యూస్‌టుడే: పెదజాగర్లమూడికి చెందిన కట్టా పుష్పావతి(82) మనస్తాపానికి గురై పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడింది. భర్త వెంకటేశ్వర్లు ఏడాదిన్నర క్రితం మృతి చెందాడు. ఇటీవల ఇంట్లో జారిపడటంతో పుష్పావతికి గాయాలయ్యాయి. వయసు, అనారోగ్య కారణాలతో మనస్తాపానికి గురై మంగళవారం ఇంట్లో ఉన్న పురుగుల మందు తాగింది. స్థానికులు, కుటుంబ సభ్యులు పర్చూరు సీహెచ్‌సీలో చేర్పించగా చికిత్స పొందుతూ మృతి చెందింది. పర్చూరు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

ఆంగ్రూలో ఆధిపత్య పోరు

గుంటూరు: ఆచార్య ఎన్.జి.రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయంలో ఆధిపత్య పోరు వీధికెక్కింది. ఉపకులపతి డాక్టర్ ఆర్.శారద జయలక్ష్మీదేవి అనుకూల, వ్యతిరేక వర్గాలుగా వ్యవహరిస్తూ.. పరస్పరం ఫిర్యాదులు చేసుకుంటున్నారనే విమర్శలున్నాయి. యూనివర్సిటీలో కొందరు తమ మాటే చెల్లుబాటు కావాలన్నట్లుగా ఆధిపత్య పోరుకు తెర తీశారు. ఈ క్రమంలోనే గవర్నర్, రాష్ట్ర ప్రభుత్వానికి ఫిర్యాదులు చేశారు.

పాలకమండలి సభ్యులను ప్రభుత్వం నియమించకపోవడంతో వ్యవసాయ, అనుబంధ శాఖల రాష్ట్ర అధికారులతో కూడిన ఎక్స్-అఫీషియో పాలకమండలి అమలులో ఉంది. దాంతో వారితోనే సమావేశాలు నిర్వహించడం, ఆర్థిక కమిటీని ఏర్పాటు చేసి నిధులు విడుదలకు ఆమోదం తీసుకుంటున్నారు. దీనిని లాంఫాంకు చెందిన ఒక శాస్త్రవేత్త రాష్ట్ర గవర్నర్, ప్రభుత్వానికి ఫిర్యాదు చేసిన విషయం విదితమే. రిజిస్ట్రార్ ఏర్పాటు చేసిన కమిటీ సభ్యులు సదరు ప్రధాన శాస్త్రవేత్తను ఫిర్యాదులకు సంబంధించి ఆధారాలు సమర్పించాలని కోరగా.. పత్రికల్లో వచ్చిన అంశాల ఆధారంగా చెప్పినట్లు వర్సిటీ వర్గాలు తెలిపాయి. వర్సిటీకి చెందిన మూడు విభాగాల అధిపతులు వీసీకి వ్యతిరేకంగా పావులు కదుపుతుంటే. . మరికొందరు ఆమెకు అనుకూలంగా వ్యవహరిస్తున్నారన్న వాదనలు వినిపిస్తున్నాయి. వీసీ పోస్టుపై కన్నేసినవారు అసత్య ఆరోపణలు చేస్తూ.. వర్సిటీ ప్రతిష్ఠను దెబ్బ తీస్తున్నారని శారద జయలక్ష్మీదేవి అనుకూల వర్గం వాదిస్తోంది. పాలకమండలి లేకుండా ఆమె తీసుకుంటున్న నిర్ణయాలతో విశ్వవిద్యాలయం పరపతి పడిపోతుందని వైరి వర్గం వారు వాదిస్తున్నారు.

మహిళపై దాడి కేసులో రిమాండ్

చినగంజాం, న్యూస్‌టుడే: మహిళపై దాడి కేసులో నిందితుడికి న్యాయమూర్తి రిమాండ్ విధించారు. పెదగంజాం పంచాయతీ పరిధిలోని ఆవులదొడ్డికొత్తగొల్లపాలెం గ్రామంలో గడ్డం కోటేశ్వరమ్మ, మద్దిన మణికంఠ శ్రీనివాసులు కుటుంబాల మధ్య గతంలో గొడవలున్నాయి. ఈ నేపథ్యంలో గత నెల 29న మద్దిన మణికంఠ శ్రీనివాసులు, సోమయ్య, సుజాతలు గడ్డం కోటేశ్వరమ్మ ఇంటికి వెళ్లారు. మాట మాట పెరిగి శ్రీనివాసులు దాడి చేయగా కోటేశ్వరమ్మకు మూడు పళ్లు రాలిపోయాయి. పెదవికి గాయం అయింది. చీరాల ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ కోటేశ్వరమ్మ ఇచ్చిన ఫిర్యాదు మేరకు బుధవారం మణికంఠ శ్రీనివాసులును అరెస్టు చేసి చీరాల కోర్టులో హాజరుపర్చారు. నిందితునికి ఈ నెల 19 వరకు రిమాండ్ విధించినట్లు ఎస్సై శీలం రమేష్ తెలిపారు.

గోవుల అక్రమ రవాణాకు అడ్డుకట్ట

లారీలో తరలుతున్న గోవులు

బాపట్ల, న్యూస్‌టుడే: కృష్ణా జిల్లా నందమూరు నుంచి కర్ణాటకకు అక్రమంగా లారీలో గోవులు తరలిస్తుండగా వెదుళ్లపల్లి వద్ద ఎస్సై భాగ్యరాజు, పోలీసు సిబ్బంది బుధవారం అడ్డుకున్నారు. 32 గోవులను పురపాలక సంఘం సంరక్షణలోని గోశాలకు తరలించారు. పోలీసులను చూసి లారీలో గోవులను తరలిస్తున్న ఇద్దరు పారిపోయారు. లారీ డ్రైవర్, మరో వ్యక్తిని అదుపులోకి తీసుకుని విచారిస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

బ్రాయిలర్ ధరలు (కిలో 1కి రూ.లలో)

వెన్‌కాబ్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర - 113, రిటైల్ ధర - 140, చికెన్ విత్‌స్కిన్ - 203, చికెన్ స్కిన్‌లెస్ - 231.

కృష్ణా జిల్లాలో: వెన్‌కాబ్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర -109 రిటైల్ ధర 134 చికెన్ విత్ స్కిన్ - 197, చికెన్ స్కిన్‌లెస్ - 224.

అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ & ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర - 132, 141, 152 చికెన్ విత్ స్కిన్ - 252 చికెన్ స్కిన్‌లెస్ - 262.

నెక్ సూచించిన కోడిగ్రుడ్లు ధర

ఈరోజు నెక్ విజయవాడ జోన్ సూచించే ప్లాస్టిక్ ట్రే ఫారం- గేటు గుడ్డు ధర 100 గుడ్లకు రూ. 585 (వాణిజ్యం & పరిశ్రమల సమాచారం కోసం) ★ నెక్ విజయవాడ. ఈరోజు ఫారం కోడి ధర కిలో రూ.96/-.

91.9FM Vijayawada ఈఎఫ్ఎమ్ కార్యక్రమాలు
సోమవారం నుంచి శుక్రవారం

కార్యక్రమము	ప్రసార వేళలు
ఉషోదయం	ఉ. 5 - ఉ. 7
ఈ-మార్నింగ్స్	ఉ. 7 - ఉ. 11
నువ్వా నేనా	ఉ. 11 - మ. 2
సత్యభామ	మ. 2 - సా. 5
లైట్ తీస్కో	సా. 5 - రా. 9
సరదాగా కాసేపు	రా. 9 - రా. 12
బ్యాక్ టు బ్యాక్ సాంగ్స్	రా. 12 - తె. 5

/Eenadufm
For Advertising on Eenadu FM Contact 80080 03297

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు
Cell: 80085 10541
ఈనాడు పత్రిక కోసం సంప్రదించండి
Cell: 80085 14589

(c) eenadu

వరద బాధితులకు బియ్యం పంపిణీ

బియ్యం పంపిణీ చేస్తున్న తెదేపా నాయకులు

భట్టిప్రోలు: తుపాను ప్రభావంతో దెబ్బతిన్న గ్రామంలోని 90 మంది వరద బాధితులకు బియ్యం, నిత్యావసరాలను నియోజకవర్గ టీడీపీ సెల్ తెదేపా ఆధ్వర్యంలో బుజ్జి మల్లికార్జునరావు, తెదేపా నాయకులు పంపిణీ చేశారు. తుపాను వల్ల పేదలు ఎంతోమంది నిరాశ్రయులయ్యారన్నారు. ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు నిత్యావసరాలు అందించిందన్నారు. వెల్లటూరు టీడీ కమిటీ ఛైర్మన్ యర్రంశెట్టి కృష్ణశ్రీనివాసరావు, నేతలు వెంకటేశ్వరరావు, బాలాజీ, లెనిన్, చేనేత నాయకులు మురుగుడు సత్యనారాయణ, నాగమల్లేశ్వరరావు తదితరులున్నారు.

బాపట్ల

• బాపట్ల • రేపల్లె • వేమూరు

త్రిచక్ర వాహనాలు పొందేందుకు దరఖాస్తుల ఆహ్వానం

వాహనాలు పొందేందుకు 18 నుంచి 45 ఏళ్లలోపు వయసు ఉండాలన్నారు. అర్హులు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని చెప్పారు.

వైభవంగా శోభాయాత్ర

స్వామి మూలవిరాట్‌కు ప్రత్యేక అభిషేకాలు చేశారు. వేద పండితులు హోమాలు, మహిళలు సామూహిక కోటి కుంకుమార్చనలు చేశారు. ఉత్సవమూర్తులతో రాత్రి శోభాయాత్ర నిర్వహించారు. భక్తులు నృత్యాలతో సందడి చేశారు.

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM

బాపట్ల : 80085 73141, రేపల్లె : 80085 73136, వేమూరు: 91107 83738

? పోతుమర్రులో పంచాయతీ చెరువు గట్టుపై వ్యర్థాలు పారబోస్తున్నారు. -స్థానికుడు, పోతుమర్రు

✓ పంచాయతీ కార్యదర్శితో మాట్లాడి ప్రజలకు ఇబ్బంది లేకుండా చేయిస్తా -రవి, ఎంపీడీవో - న్యూస్‌టుడే, వేమూరు

వీధి దీపాల ఏర్పాటు

స్పందనకు వందనం

రేపల్లె అర్బన్, న్యూస్‌టుడే: రేపల్లె మండలం పెనుమూడిలో పలుచోట్ల వీధి దీపాలు వెలగడం లేదు. సమస్యను ఈనెల 5న మేమున్నాం..మీకుతోడుగా శీర్షికన 'ఈనాడు' అధికారుల దృష్టికి తీసుకెళ్లింది. స్పందించిన పంచాయతీ కార్యదర్శి బుధవారం కార్మికులను పంపి వీధి దీపాలు ఏర్పాటు చేయించారు.

28వ వార్డులో.. రేపల్లె అర్బన్, న్యూస్‌టుడే: రేపల్లె 28వ వార్డు శివాలయం రోడ్డులో వీధి దీపాలు వెలగడం లేదు. మేమున్నాం..మీకుతోడుగా శీర్షికన ఈనెల 5న సమస్యను ఈనాడు అధికారుల దృష్టికి తీసుకెళ్లింది. స్పందించిన మున్సిపల్ ఏఈ శామ్యూల్ బుధవారం కార్మికులను పంపి 15 వీధి దీపాలు ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకున్నారు.

కళ్ల ముందే నష్టం.. లెక్కల్లో చూపక కష్టం

న్యూస్‌టుడే, వేమూరు

వేమూరు మండలం బూతుమల్లికి చెందిన మాదినేని హనుమంతరావు అనే రైతు 7.5 ఎకరాలు కౌలుకు తీసుకుని ఖరీఫ్‌లో బీపీటీ 1638 రకం వరి సాగు చేస్తున్నారు. ఈ రకం విత్తనం 120 రోజులకే పంటకొచ్చేది. ఈ సమయంలో మొంథా తుపాను కారణంగా పంట నేల వాలింది. నేలపై పడిన కంకుల నుంచి మొలకలు వచ్చాయి. ఈ పొలం రహదారి పక్కన ఉండటంతో ఎమ్మెల్యే ఆనందబాబు, ఇతర వ్యవసాయాధికారులు కూడా వచ్చి పరిశీలించారు. అయితే స్థానిక వ్యవసాయాధికారులు మాత్రం ఇది 33శాతం కన్నా ఎక్కువ నష్టం జరగలేదని చెప్పి, బాధిత రైతు వివరాలు నమోదు చేయలేదు. ఇలాంటి పరిస్థితి ఇతనొక్కడిదే కాదు జిల్లాలో చాలామంది రైతుల పొలాలను అధికారులు తూతూమంత్రంగా పరిశీలించి నష్టం జరగలేదని ఉన్నతాధికారులకు నివేదికలు అందజేస్తున్నారు.

అంచనా బారెడు... అమలు బెత్తెడు

వ్యవసాయాధికారులు అందించిన వివరాల ప్రకారం బాపట్ల జిల్లాలో 1.18 లక్షల హెక్టారుల్లో రైతులు వరి సాగు చేశారు.

నామమాత్రంగా వివరాల సేకరణ

మొంథా తుపాను కారణంగా వేలాది ఎకరాల్లో వరి దెబ్బతింది. దీంతో జిల్లాలోని వివిధ మండలాల నుంచి ప్రాథమికంగా నష్టం అంచనా వేశారు. అప్పట్లో వ్యవసాయాధికారులు అందించిన వివరాల ప్రకారం 35వేల హెక్టార్లలో పంట నష్టం జరిగిందని

పొలాల్లో నేలవాలిన పంట

కంకుల నుంచి మొలకలు

చెప్పారు. తీరా పొలాలను పరిశీలించి అంచనా వేయాలని ఉన్నతాధికారులు ఆదేశాలు ఇవ్వడంతో పొలాల వెంట తిరగకుండానే పెద్దగా నష్టం జరగలేదని తేల్చేశారు. ప్రస్తుతం జిల్లాలో 11,830 హెక్టార్లల్లో మాత్రమే నష్టం జరిగినట్లు నివేదిక సిద్ధం చేశారు.

రోడ్డు పక్కన పైపైన పరిశీలించి..

సహజంగా ప్రకృతి వైపరీత్యాల సమయంలో నష్టం అంచనా వేయడానికి మండల స్థాయిలో బృందాలను నియమించి, వారిని క్షేత్రస్థాయి పరిశీలనకు పంపుతారు. చాలా మండలాల్లో పరిశీలన బృందాలను ఏర్పాటు చేయలేదు. వ్యవసాయాధికారులే రహదారి పక్కన, డొంకమార్గాల పక్కన ఉన్న పొలాలను పరిశీలించి అంతా బాగున్నాయని అధికారులకు నివేదికలు పంపుతున్నారు. తమ పొలాలను పరిశీలించాలని అధికారులను స్వయంగా రైతులు వచ్చి అడిగినా వాటిని చూడకుండానే 33 శాతం కన్నా ఎక్కువ నష్టం జరగలేదని సమాధానం చెబుతున్నారు. ఈ విషయమై రైతుల నుంచి తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవుతోంది. దీనిపై జిల్లా వ్యవసాయాధికారి సుబ్రహ్మణ్యేశ్వరరావు మాట్లాడుతూ పంట నష్టంపై ఇంకా క్షేత్రస్థాయి పరిశీలన జరుగుతుంది. నిబంధనల ప్రకారం నష్టపోయిన రైతుల వివరాలు నమోదు చేసి, నివేదికను ఉన్నతాధికారులకు పంపుతామన్నారు.

సర్వకళా పరిపూర్ణ పరమేశ్వరిగా బండ్లమ్మ

చందోలు (పిట్టలవానిపాలెం), న్యూస్‌టుడే: కార్తిక పౌర్ణమి సందర్భంగా బుధవారం చందోలు శ్రీబండ్లమ్మ దేవస్థానం భక్తులతో కిటకిటలాడింది. ఆలయంలో సర్వకళా చైతన్య ఉద్దీపన కార్యక్రమాలు ప్రముఖ ఆగమ పండితులు కొంపెల్ల రఘునాథశాస్త్రి బృందం ఆధ్వర్యంలో నిర్వహించారు. ముందుగా మహాగణపతి ఆరాధన, పంచగవ్యప్రాసన, మండపారాధన తదితరాలు చేపట్టారు. అమ్మవారు సర్వకళ పరిపూర్ణ పరమేశ్వరిగా భక్తులకు దర్శనమిచ్చారు. బాపట్ల సీనియర్ సివిల్ జడ్జి పవన్‌కుమార్ దంపతులు అమ్మవారి దర్శించుకున్నారు.

అలంకరణలో చందోలు బండ్లమ్మ అమ్మవారు

పూజలు చేస్తున్న న్యాయమూర్తి పవన్‌కుమార్ దంపతులు

మానిపండు తెగులు నివారించండి

పేటేరు (రేపల్లె అర్బన్), న్యూస్‌టుడే: వరిపంటపై ఆశించిన మానిపండు తెగులు నివారణకు చర్యలు చేపట్టాలని ఏవో మహేష్ సూచించారు. రేపల్లె మండలం పేటేరు, కారుమూరులో వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో బుధవారం పొలంపిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. క్షేత్రపర్యటనలో వరిపై మానిపండు తెగులు ఆశించినట్లు గుర్తించామన్నారు. నివారణకు లీటరు నీటిలో 2.5 గ్రాముల కాపర్‌ఆక్సీక్లోరైడ్ లేదా ప్రోపికోనజోల్ ఒక గ్రాము పిచికారీ చేయాలని తెలిపారు. రైతు విశిష్ట సంఖ్య ప్రాధాన్యం వివరించారు. గ్రామ వ్యవసాయ సహాయకులు రాయల్‌బాబు, యశస్విని ఉన్నారు.

విద్యార్థులకు చట్టాలపై అవగాహన

విద్యార్థులతో మాట్లాడుతున్న ఎస్సై శివకుమార్

పిట్టలవానిపాలెం, న్యూస్‌టుడే: విద్యార్థులు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని చందోలు ఎస్సై శివకుమార్ అన్నారు. బుధవారం రెడ్డిపాలెం విజేత విద్యాలయంలో విద్యార్థులకు చట్టాలపై అవగాహనతోపాటు మత్తు పదార్థాల అనర్థాలను వివరించారు. సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలని, అనుమానిత వ్యక్తులతో జాగ్రత్తగా ఉండాలని సూచించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

దీక్షాధారులకు సద్ది ఏర్పాట్లు

చెరుకుపల్లి, న్యూస్‌టుడే: శ్రీ వేణుగోపాల స్వామి దేవాలయంలో అయ్యప్ప దీక్షాధారులకు డిసెంబరు 7వ తేదీ నుంచి 40 రోజుల పాటు సద్ది ఏర్పాటు చేస్తున్న శ్రీ ధర్మశాస్త్ర అయ్యప్పస్వామి మండల కమిటీ సభ్యులు తెలిపారు. బుధవారం కమిటీ అధ్యక్షుడు కందుల వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ప్రతిరోజూ ఉదయం 10 గంటల నుంచి 11 గంటల వరకు పూజాకార్యక్రమం, అనంతరం స్వామివారికి నివేదన తర్వాత 12 గంటల నుంచి 2 గంటల వరకు సద్ది ఏర్పాట్లు ఉంటాయన్నారు. కమిటీ సభ్యులు ఉయ్యూరు రవీంద్ర, నాగుల పున్నారావు, కంచి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్తు సరఫరాలో అంతరాయం

నగరం: ఈదుపల్లి ఫీడర్‌లో మరమ్మతులు నిర్వహిస్తున్నట్లు ఏఈ నాగుల్‌మీరా తెలిపారు. ఈదుపల్లి, తాడివాకవారిపాలెం, పూడివాడ, కమ్మవారిపాలెం, ముత్తుపల్లి గ్రామాల్లో గురువారం ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 2గంటల వరకు విద్యుత్తు సరఫరా ఉండదన్నారు.

పిట్టలవానిపాలెం: ఖాజీపాలెం విద్యుత్తు ఉపకేంద్రం పరిధిలో గురువారం ఉ. 8 గంటల నుంచి మ. 2 గంటల వరకు సరఫరా నిలిపేస్తున్నట్లు ఏఈ హుసేన్ తెలిపారు.

CHANGE OF NAME

I, **UPPU RAMULAMMA** W/o. **NISSANKARA SRINIVASA RAO,** (D/o. **UPPU VENKATA RAMANA)** R/o. Door No. 2-11/1, Pesarlanka Village, Kolluru Mandal, Bapatla District, Andhra Pradesh, have changed my Son's name from the existing **NISSANKARA VENKATA NANCHARAIAH** to **NISSANKARA VENKATA VISHNU** for all Purposes, as per affidavit dated: 30/10/2025 executed in presence of Notary Public, Tenali, Guntur district, AP.

CHANGE OF NAME

I, **SHAIK KARIMULLA (Old Name) S/o SAYYAD SUBHANI,** resident of Door No.1-177/1, Ludharpeta, Cherukupalli Village & Mandal, H/o Arumbaka, Bapatla District, Pincode - 522309, Andhra Pradesh, India., I have changed my name as **(New Name) SAYYAD KAREEMULLA S/o SAYYAD SUBHANI.** Hereafter my name is Known as **(New Name) SAYYAD KAREEMULLA** for all purposes.

పంట నమోదుకు 8 వరకు అవకాశం

అమృతలూరు: ఖరీఫ్‌లో ఈ-పంట నమోదుకు ఈనెల 8వరకు మాత్రమే అవకాశం ఉందని ఏవో భరత్‌కుమార్ అన్నారు. పెదపూడిలో బుధవారం పొలం పిలుస్తోంది నిర్వహించారు. పొలాలు పరిశీలించి రైతులకు సూచనలు చేశారు.

మురుగుతో అవస్థలు

రాజీవ్‌గాంధీ కాలనీలో ఇలా..

పట్టణంలోని రాజీవ్‌గాంధీ కాలనీలో రోడ్లపై మురుగు నిలిచి ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. కాలనీలో నీళ్లు నిలిచి దోమల సమస్య పెరుగుతోందని వాపోతున్నారు. మున్సిపల్ సిబ్బంది మురుగును తొలగించేలా చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు. – న్యూస్‌టుడే, బాపట్లటౌన్

దీపోత్సవాలు విజయవంతం చేయండి

సమావేశంలో ఫౌండేషన్ సభ్యులు

పెదపులివర్రు (భట్టిప్రోలు), న్యూస్‌టుడే: కార్తికమాసం పురస్కరించుకొని గ్రామాల్లో సమరసత సేవా ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించే దీపోత్సవాలను విజయవంతం చేయాలని జిల్లా దేవాలయాల ప్రముఖ్ పొన్నపల్లి సత్యనారాయణ అన్నారు. మండలంలోని పెదపులివర్రు పంచాయతీ పరిధి గుత్తావారిపాలెం గుడారంకమ్మతల్లి దేవస్థానంలో బుధవారం మండల సమావేశం జరిగింది. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ జ్యోతి పరబ్రహ్మం స్వరూపమని, హిందూ ధర్మం గొప్పదని, ధర్మ రక్షణకు అందరం పాటుపడాలని పిలుపునిచ్చారు. ఏకాదశి రోజు నగర సంకీర్తనలు నిర్వహించాలని సూచించారు. జిల్లా ధర్మప్రచారక్ జె. హేమశంకరరావు, ప్రచారక్ సభ్యులు సీహెచ్. మురళీకృష్ణ, జె. శివదుర్గాప్రసాద్, అంకమ్మ, అనసూయ తదితరులు పాల్గొన్నారు.

ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల పంపిణీ


చెక్కులు అందిస్తున్న ఎమ్మెల్యే ఆనందబాబు

అమృతలూరు, న్యూస్‌టుడే: మండలానికి చెందిన జ్యోతి(గోవాడ), సుభాషిణి (పెదపూడి), సాంబశివరావు(కూచిపూడి), సుజాత(తురుమెళ్ల), వెంకయ్య(ఇంటూరు), అచ్చమ్మ (అమృతలూరు) కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నారు. ప్రైవేట్ వైద్యశాలలో చికిత్స పొంది ముఖ్యమంత్రి సహాయనిధికి దరఖాస్తు చేసుకున్నారు. వీరికి మంజూరైన రూ. 2.16 లక్షల విలువైన చెక్కులను బుధవారం గుంటూరులోని క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే నక్కా ఆనందబాబు బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు.

కొల్లూరు మండలంలో పడిపోయిన వరిపంట

వాతావరణంలో మార్పులు.. అన్నదాతల్లో గుబులు

రేపల్లె అర్బన్, న్యూస్‌టుడే: ఇటీవల మొంథా తుపాను ప్రభావంతో వీచిన ఈదురు గాలులు, భారీ వర్షాలకు వేల ఎకరాల వరి పంట నేలవాలి అన్నదాతలకు కష్టం, నష్టం ఎదురైంది. పలుచోట్ల కంకి, మరికొన్ని చోట్ల పొట్ట, ఈనిక, పాలు పోసుకునే దశలో ఉన్న వరిపంట దెబ్బతింది. కీలక దశలో చేలు దెబ్బతినడంతో ఆ ప్రభావం పంట దిగుబడిపై పడుతుందని రైతులు వాపోయారు. రేపల్లె, వేమూరు, బాపట్ల నియోజకవర్గాల్లో నష్టం ఎక్కువగా ఉందని వ్యవసాయ శాఖ అధికారులు అంచనాలు వేశారు. ఈ విపత్తు నుంచి కోలుకోకముందే బుధవారం మధ్యాహ్నం ఒక్కసారిగా వాతావరణం మారిపోయింది. రేపల్లె పట్టణం, పరిసర ప్రాంతాల్లో వర్షం కురవడంతో రైతులు ఆందోళనకు గురయ్యారు.

చేనేత కార్మికులకు నిత్యావసరాల పంపిణీ

రాజోలులో నేత కార్మికురాలికి సరకులు అందిస్తున్న అనగాని శివప్రసాద్

కనగాల (చెరుకుపల్లి గ్రామీణ), న్యూస్‌టుడే: మండలంలోని రాజోలు, కనగాలలో బుధవారం నిర్వహించిన కార్యక్రమంలో తెదేపా నేత అనగాని శివప్రసాద్ చేనేత కార్మికులకు నిత్యావసరాలు పంపిణీ చేశారు. ప్రభుత్వం అండగా ఉంటుందని కార్మికులకు భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో నేతలు తాతా ఏడుకొండలు, ఉయ్యూరు శివకృష్ణ, రాము, నరేంద్ర, శివవెంకటరామారావు తదితరులున్నారు.

చెరుకుపల్లి, న్యూస్‌టుడే: మొంథా తుపాను కారణంగా మండలంలో ఉపాధి కోల్పోయిన చేనేత కార్మికులకు ప్రభుత్వం బుధవారం సాయం అందించింది. ఒక్కో కుటుంబానికి 50 కిలోల బియ్యం, కిలో పామాయిల్, కిలో బంగాళదుంపలు, కిలో ఉల్లిపాయలు, కిలో కందిపప్పు చొప్పున చెరుకుపల్లిలోని 107 కుటుంబాలకు సాయం అందించారు. గ్రామ రెవెన్యూ అధికారి నాగరాజు, మండల తెదేపా నాయకులు మొఖమాటం రాధాకృష్ణమూర్తి, మండల పార్టీ కార్యదర్శి దివి శ్రీనివాసరావు తదితరులున్నారు.

శక్తి యాప్‌తో రక్షణ

శక్తి యాప్ గోడపత్రికలు ఆవిష్కరిస్తున్న విద్యార్థులు, ఎస్సై చంద్రావతి

బాపట్ల, న్యూస్‌టుడే: ఫోన్లో శక్తియాప్‌ను నిక్షిప్తం చేసుకుని అత్యవసర పరిస్థితుల్లో ఎస్‌వోఎస్ బటన్ నొక్కితే పోలీసులు నిమిషాల్లో ఘటనా స్థలానికి చేరుకుని రక్షణ కల్పిస్తారని పట్టణ ఎస్సై చంద్రావతి అన్నారు. బాపట్ల ఫార్మసీ కళాశాలలో శక్తి యాప్‌పై బుధవారం అవగాహన కల్పించారు. ఎస్సై మాట్లాడుతూ సామాజిక మాధ్యమాల్లో వ్యక్తిగత వివరాలు, చిత్రాలు ఉంచరాదన్నారు. సైబర్ మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. మహిళలు, యువతులు, విద్యార్థినుల మొబైల్‌ఫోన్లో శక్తి యాప్ ఉంటే పోలీసులు వెన్నంటే ఉన్నట్లు భావించాలన్నారు. ఈవ్ టీజింగ్‌కు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. గంజాయి, మాదకద్రవ్యాలకు విద్యార్థులు దూరంగా ఉండాలని చెప్పారు.

ఘనంగా కార్తిక దీపోత్సవం

దీపోత్సవంలో శంకు చక్రాలు, మూడు నామాలు, పద్మం రూపంలో వెలిగించిన దీపాలు

జమ్ములపాలెం(బాపట్ల), బాపట్ల వెస్ట్: జమ్ములపాలెం సీతారామచంద్రస్వామి ఆలయంలో బుధవారం రాత్రి కార్తిక దీపోత్సవం నిర్వహించారు. ఓంకార, స్వస్తిక్, మూడు నామాలు, శంకు, చక్రాలు, పద్మం రూపంలో మహిళలు దీపాలు వెలిగించారు. స్వామి, అమ్మవార్ల ఉత్సవమూర్తులతో గ్రామోత్సవం చేశారు. పట్టణంలోని త్యాగరాయనగర్ వెంకటేశ్వరస్వామి ఆలయంలో సహస్ర దీపోత్సవం నిర్వహించారు. మూడు నామాలు, శంకు చక్రాలు, పద్మం రూపంలో దీపాలు వెలిగించారు.

అమృతమూర్తికి అశ్రునివాళి



కీ॥శే॥ శ్రీ ముత్తిరెడ్డి ఆంజనేయులు గారు

రిటైర్డ్ సంఘం డైరీ ఫీల్డ్ సూపర్ వైజర్, బాపట్ల

మంచితనానికి మారుపేరుగా నిలిచి మా అందరి హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిన మీరు మా యందు లేని లోటు మాకు తీరనిది. మీ పవిత్రాత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థిస్తూ..

భార్య : ముత్తిరెడ్డి శ్రీదేవి

కుమారుడు - కోడలు : మారుతి వేణుగోపాల్-అలేఖ్య మరియు కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు

పెద్దకర్మ: తేది.09-11-2025 ఆదివారం ఉ॥10.30 ని॥లకు బాపట్ల, శ్రీనివాస్ నగర్ కాలనీ, 1వ లైను, సూర్య టవర్స్ వద్ద మా స్వగృహం నందు జరుగును. కావున తెలియజేయడమైనది.

అమృతలూరులో ప్రత్యేక అలంకరణ

గోవాడలో శ్రీబాలకోటేశ్వరస్వామి

మోర్తోటలో పూజలందుకున్న ముక్తేశ్వరస్వామి

ఆనందీశ్వరస్వామికి పూజలు

చందోలులో శ్రీలింగోద్భవుడు

పేరలి శివాలయంలో స్వామి వారు

కార్తిక దీపం.. దివ్యజ్ఞాన రూపం

చందోలులో దీపారాధన చేస్తున్న భక్తులు

తుంపర నీటితో పుణ్యస్నానాలు ఆచరిస్తున్న భక్తులు

బాపట్లలో శివపార్వతుల ఉత్సవమూర్తులు

రేపల్లె అర్బన్, చెరుకుపల్లి, చెరుకుపల్లి గ్రామీణ: ఖాజీపాలెం(పిట్టలవానిపాలెం): కార్తిక పౌర్ణమి పురస్కరించుకుని శైవక్షేత్రాలు భక్తులతో కిటకిటలాడాయి. స్వామి వార్లకు ప్రత్యేక అభిషేకాలు, పూజలు చేశారు. ఆలయాల ప్రాంగణాల్లో భక్తులు దీపాలు వెలిగించారు. పలుచోట్ల జ్వాలా తోరణం నిర్వహించారు. దక్షిణకాశీగా పేరొందిన రేపల్లె మండలం మోర్తోట శివారు ముక్తేశ్వరస్వామి ఆలయానికి బుధవారం తెల్లవారుజాము నుంచే భక్తులు పెద్దసంఖ్యలో తరలివచ్చారు. కృష్ణానది ఒడ్డున ఏర్పాటు చేసిన తుంపర నీటితో స్నానం ఆచరించి స్వామిని దర్శించుకున్నారు. తెదేపా నేత అనగాని శివప్రసాద్, ఆర్డీవో రామలక్ష్మి, తహసీల్దారు శ్రీనివాసరావు మోర్తోట చేరుకుని భక్తులకు కల్పించిన సదుపాయాలు పరిశీలించారు. చెరుకుపల్లిలోని బాలకోటేశ్వరస్వామి ఆలయంలో రంగవల్లులు తీర్చిదిద్ది దీపాలు అమర్చారు. స్వామివారికి మహన్యాసపూర్వక రుద్రాభిషేకం నిర్వహించారు. చెరుకుపల్లి ఓంకార్ సేవాసమితి చెన్నకేశవస్వామి ఆలయం వద్ద అన్నదానం చేపట్టింది. కనగాల, గుళ్లపల్లి, నడింపల్లి, రాజోలు, పొన్నపల్లి, కావూరు, రాంభొట్లపాలెం ప్రాంతాల్లోని శైవక్షేత్రాల్లో జ్వాలా తోరణం వెలిగించారు. చందోలు శ్రీలింగోద్భవ క్షేత్రం, ఖాజీపాలెం శ్రీగంగా అన్నపూర్ణ సమేత కాశీ విశ్వనాథస్వామి దేవస్థానాల్లో భక్తులు

అలంకృత సోమేశ్వరస్వామి

రామలింగేశ్వరస్వామి

పెద్దసంఖ్యలో పాల్గొని దీపారాధనలు చేసి పూజలు నిర్వహించారు.

పేరలి (బాపట్లటౌన్), భట్టిప్రోలు, న్యూస్‌టుడే: బాపట్లలోని రుక్మిణీ సమేత పాండురంగస్వామి దేవస్థానంలో బుధవారం కార్తిక పౌర్ణమి పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారికి కుంకుమార్చన చేశారు. పేరలి గ్రామంలో శ్రీబాలత్రిపురసుందరీ సమేత సోమేశ్వర ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. భట్టిప్రోలులోని విరలేశ్వరస్వామి, మల్లేశ్వరస్వామి, హేమవిరలేశ్వరస్వామి ఆలయాల్లో భక్తులు దీపాలు వెలిగించి స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు.

బాపట్ల, న్యూస్‌టుడే: కార్తిక పౌర్ణమి పూజలు పట్టణంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. భావనారాయణస్వామి, సోమేశ్వరస్వామి, రామలింగేశ్వరస్వామి ఆలయాల్లో భక్తులు సామూహిక పూజలు చేశారు. కార్తిక దీపాలు వెలిగించారు.

శ్రద్ధాంజలి

జననం: 01-01-1953

మరణం: 25-10-2025

కీ॥శే॥ గుమ్మడి భాస్కరరావు గారు

Rtd., MES, Employ

తెనాలి

ఉన్నతమైన విలువలతో కూడిన మీ జీవన ప్రస్థానం మా అందరికీ ఆదర్శం.. అందరి శ్రేయస్సును కోరుకొనే మహా మనిషి మీరు. దివికేగిన మీ పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని భగవంతుని ప్రార్థిస్తూ...

భార్య: గుమ్మడి విజయలక్ష్మి

కుమారులు: గుమ్మడి శ్రీనివాస్‌కుమార్ - కవిత, గుమ్మడి శ్రీధర్ - కీర్తి

మనుమలు, మనుమరాండ్రు: లౌక్యశ్రీ, ఆదిత్య, దేవాన్ష్ మరియు బంధుమిత్రులు

పెద్దకర్మ: 06-11-2025, గురువారం తెనాలి చెంచుపేట అమరావతి ప్లాట్స్‌లోని SR ఫంక్షన్ హాల్ నందు జరుగును. కావున తెలియజేయటమైనది.

(c) eenadu

చీరాల
•చీరాల •అద్దంకి •పర్చూరు

చట్టాలపై విద్యార్థులకు అవగాహన

పర్చూరు, కారంచేడు, న్యూస్‌టుడే: విద్యార్థులు చిన్నవాటి నుంచే చట్టాలపై అవగాహన పెంపొందించుకోవాలని కారంచేడు ఎస్సై ఖాదర్‌బాషా, పర్చూరు శిక్షణ ఎస్సై పులి గోపి చెప్పారు. బుధవారం కారంచేడులోని వైఎస్‌ఆర్ ఉన్నత పాఠశాలలో, పర్చూరులోని ప్రభుత్వ బాలిక ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు శక్తి యాప్, సైబర్‌నేరాలు, మత్తు పదార్థాల నియంత్రణ, బాలల చట్టాలపై అవగాహన కల్పించారు. క్రమశిక్షణతో కూడిన విద్య అభ్యసించాలని, చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలన్నారు. ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

నేడు మంత్రి పర్యటన

బల్లికురవ, న్యూస్‌టుడే: మండలంలోని వి.కొప్పెరపాడు గ్రామంలో గురువారం రాష్ట్ర విద్యుత్తు శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ పర్యటించనున్నారు. ఉదయం 9 గంటలకు కొత్తూరులో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తారని, అలానే కొప్పెరపాడు జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు సైకిళ్ల పంపిణీ చేస్తారని మంత్రి కార్యాలయ ప్రతినిధి తెలిపారు.

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM

చీరాల అర్బన్: 9849165189 అద్దంకి: 9440915704 పర్చూరు: 8008574106

? కొత్తపాలెం గ్రామంలోని ప్రాథమిక పాఠశాల వద్ద సైడుకాలువ అంచుల్లో పిచ్చిమొక్కలు పెరిగి మురుగునీరు పారడం సక్రమంగా లేదు. దోమలు పెరిగి రోగాలు వ్యాపించే అవకాశం ఉంది. వెంటనే పారిశుద్ధ్య పనులు చేపట్టాలి. **-సాంబయ్య, కొత్తపాలెం, పర్చూరు మండలం**

✔ రెండ్రోజుల్లో పిచ్చిమొక్కలు తొలగించి మురుగునీరు పారేలా చర్యలు చేపడతాం. బ్లీచింగ్ చల్లిస్తాం. **-సునీల్, పంచాయతీ కార్యదర్శి, కొత్తపాలెం, పర్చూరు మండలం** – న్యూస్‌టుడే, పర్చూరు.

బాధిత కుటుంబాలకు సాయం

మార్టూరు, చినగంజాం, న్యూస్‌టుడే: మొంథా తుపాను ప్రభావంతో జొన్నతాళి గ్రామంలో నష్టపోయిన 174 కుటుంబాలకు బుధవారం తహసీల్దార్ టి.ప్రశాంతి, తెదేపా నాయకులు సురేష్ బియ్యం, కందిపప్పు, పంచదార, నూనె, కూరగాయలు అందించారు. ✦ పనులు లేక ఇబ్బంది పడుతున్న 40 కుటుంబాలకు చినగంజాం ఉప ఎంపీపీ తుమ్మలపెంట ప్రసన్నలక్ష్మి, తెదేపా నాయకులు, తోట వారిదిబ్బ సత్రం మాజీ చైర్మన్ తుమ్మలపెంట శ్రీనివాసరావు బియ్యం పంపిణీ చేశారు. ✦ పెద్ద దగ్గర్లో నిరాశ్రయులైన బాధిత కుటుంబాలను మండల తెదేపా నాయకులు కొండ్రగుంట శ్రీహరి రావు, పద్మనాభ సత్యనారాయణ, నక్కల రామారావు, ఆజాద్‌లు పరామర్శించి ఎమ్మెల్యే ఇచ్చిన రూ.20వేలు నగదు అందజేశారు.

ఒకే నియోజకవర్గం.. ఒకే రెవెన్యూ డివిజన్

తీరనున్న పర్చూరు ప్రజల కష్టాలు

మార్టూరు, న్యూస్‌టుడే: ప్రజలకు సులభతర సేవలు అందించేందుకు ఒక నియోజకవర్గానికి ఒక రెవెన్యూ డివిజన్ కార్యక్రమం పర్చూరు నియోజకవర్గానికి వరం కానుంది. ఈ నియోజకవర్గంలోని ఆరు మండలాల్లో మూడు చీరాల, మిగిలిన బాపట్ల రెవెన్యూ డివిజన్‌లో ఉన్నాయి. పై విధానంతో అన్ని మండలాలు ఒకే డివిజన్‌లోకి రానున్నాయి. జిల్లాలోని పర్చూరు నియోజకవర్గం పర్చూరు, కారంచేడు, ఇంకొల్లు, యద్దనపూడి, చినగంజాం, మార్టూరు మండలాలతో ప్రత్యేక గుర్తింపు పొందింది. సాధారణంగా నియోజకవర్గానికి ఉన్నతాధికారులు శాశ్వతంగా ఒక్కచోట ఉంటారు. కానీ ఇక్కడ మాత్రం పరిస్థితి భిన్నం. ప్రస్తుతం చీరాల రెవెన్యూ పరిధిలో చినగంజాం, కారంచేడు, ఇంకొల్లు మండలాలు ఉండగా చీరాల ఆర్డీవో, డీఎస్పీలు పర్యవేక్షిస్తున్నారు. బాపట్ల డివిజన్ పరిధిలో పర్చూరు, యద్దనపూడి, మార్టూరు మండలాలు ఉండగా బాపట్ల ఆర్డీవో, డీఎస్పీల పాలన కొనసాగుతోంది. వీరితో పాటు ఇంకొల్లు, మార్టూరు రూరల్, మార్టూరు పట్టణ సర్కిల్‌గా విభజించి ముగ్గురు సీఐలు శాంతిభద్రతలను పరిరక్షిస్తున్నారు. దీంతో ఆయా మండలాల ప్రజలు రెవెన్యూ డివిజనల్ పోలీసు సేవలు అందుకునేందుకు తడబాటు తప్పడం లేదు. జిల్లాలోనే అత్యధిక పరిపాలన వ్యవస్థలు ఉన్న నియోజకవర్గంగా పర్చూరు నిలిచింది.

పర్చూరులోని ప్రధాన బొమ్మల కూడలి

★ ఇక ఆర్ అండ్ బీ శాఖ రెండు విభాగాలుగా సేవలు అందిస్తోంది. మార్టూరు, యద్దనపూడి మండలాలు అద్దంకి డివిజన్‌లోను, మిగిలిన పర్చూరు, చినగంజాం, కారంచేడు, ఇంకొల్లు మండలాలు చీరాల ఆర్అండ్‌బీ కింద పనులు సాగిస్తున్నారు. అలాగే మైనర్, ఇరిగేషన్ శాఖ ఒంగోలు పరిధిలో మార్టూరు, యద్దనపూడి ఉండగా మిగిలిన మండలాలు చీరాల పరిధిలో ఉన్నాయి. దీంతో అభివృద్ధి పనులు చేపట్టాలంటే ఇబ్బందులు తప్పడంలేదు. ఈ సమస్యలు పై విధానంతో తొలగనున్నాయి.

కార్తిక పౌర్ణమి వేళ.. తీరం వెలవెల

చీరాల, చీరాల అర్బన్, న్యూస్‌టుడే: కార్తిక పౌర్ణమి రోజున సముద్రస్నానాలకు వేలాది మంది భక్తులు తీరానికి తరలివస్తారు. తీరం ఒడ్డున దీపారాధన, పూజలు చేసేవారితో సందడిగా ఉంటుంది. కానీ బుధవారం ఓడరేవు, రామాపురం, కఠారిపాలెం, పొట్టిసుబ్బయ్యపాలెం తీరాలకు మొంథా తుపాను సృష్టించిన బీభత్సం నేపథ్యంలో సముద్ర స్నానాలను అనుమతించలేదు. ముందస్తు చర్యల్లో భాగంగా రెవెన్యూ, పోలీసు అధికారులు సంయుక్తంగా చర్యలు చేపట్టారు. దీంతో తీరానికి భక్తులు చేరుకునే అన్ని దారుల్లో చెక్‌పోస్టులు ఏర్పాటు చేసి బందోబస్తు నిర్వహించారు. ✦ ఓడరేవు సముద్రతీరాన్ని బుధవారం తెదేపా నాయకులు పరిశీలించారు. పోలీసు అధికారులతో చర్చించారు. ఆ పార్టీ అధికార ప్రతినిధి ఎం. మహేంద్రనాథ్ మాట్లాడుతూ తుపాను ప్రభావంతో తీరం కోతకు గురైన కారణంగా సందర్శకులు, భక్తులను అధికారులు అనుమతించలేదన్నారు. త్వరలో అన్ని ఏర్పాట్లు చేసి అనుమతిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఈపూరుపాలెం ఎస్సై చంద్రశేఖర్, పిక్కినారాయణ, తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్తు బిల్లులు తగ్గాయ్

అద్దంకి న్యూస్‌టుడే: ప్రభుత్వ నిర్ణయంతో విద్యుత్తు బిల్లుల్లో తగ్గింపు ఈనెల నుంచే ప్రారంభమైందని ఏఈ ఆర్‌వీఎస్.శివప్రసాద్ అన్నారు. మండల పరిషత్తు సాధారణ సమావేశం ఎంపీపీ అవిశన జ్యోతి అధ్యక్షతన బుధవారం జరిగింది. ఈసందర్భంగా మండల స్థాయి అధికారులు శాఖాపరమైన నివేదికలు చదివి వినిపించారు. ఈసందర్భంగా విద్యుత్తు బిల్లుల తగ్గింపు విషయంపై ఏఈ చెప్పడంతో సభ్యులు హర్షం వ్యక్తం చేశారు. ఇలానే ఇతర శాఖల అధికారులు సైతం తమ శాఖల పరంగా చేపడుతున్న వివరాలను వెల్లడించారు. సమావేశంలో ఇద్దరు షాడో ప్రజాప్రతినిధులు పాల్గొని అధికారుల్ని ప్రశ్నించడం ఆశ్చర్యం కలిగించింది. మొత్తం 14 మంది ఎంపీటీసీలు ఉండగా వైకాపాకు చెందిన నలుగురు మాత్రమే హాజరయ్యారు. సమావేశం ముగింపు సమయంలో మరో సభ్యులు హాజరుకావడం విశేషం.

తెదేపా పట్టణ కమిటీ ఎన్నిక

అద్దంకి, న్యూస్‌టుడే : పట్టణ తెదేపా నూతన కమిటీని బుధవారం ఎన్నుకున్నారు. పట్టణ తెదేపా కార్యకర్తల సమావేశం పోతురాజుగండిలోని పార్టీ కార్యాలయంలో నిర్వహించారు. పట్టణ పార్టీ అధ్యక్షుడిగా అరిగల నాగరాజు, ఉపాధ్యక్షుడిగా దొప్పలపూడి దుర్గాప్రసాద్, ప్రధానకార్యదర్శిగా యనగండ్ల శ్రీనివాసరావును ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కోశాధికారిగా మామిడి రాంబాబు, కార్యనిర్వాహక కార్యదర్శులుగా ఇక్కుర్తి శ్రీనివాసరావు, షేక్ మహబూబ్, అద్దంకి ఏడుకొండలు, కార్యదర్శులుగా కన్నెబోయిన మణికంఠ, పప్పుల శ్రీనివాసరావు, బండారు వెంకట్రావులను ఎన్నుకున్నారు.

ఆత్మనిర్భర్ భారత్‌పై ప్రచారం చేయాలి

మణికేశ్వరం(అద్దంకి), న్యూస్‌టుడే : ఆత్మనిర్భర్ భారత్ సంకల్ప అభియాన్ గురించి విస్తృతంగా ప్రచారం చేయాలని జిల్లా భాజపా అధ్యక్షుడు కొండముది బంగారుబాబు అన్నారు. మండలంలోని మణికేశ్వరం వద్ద బుధవారం కరపత్రాలను ఇంటింటికీ పంచి పెట్టారు. స్టిక్కర్లను అతికించారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు ఈదా చిన్న శ్రీనివాసరెడ్డి, జిల్లా ప్రధానకార్యదర్శి పర్చూరి శ్రీనివాసరావు ఎం.ఎల్.సుబ్రహ్మణ్యం, జాగర్లమూడి యల్లమందరావు, గోపి రెడ్డి, సాయిబాబు, మస్తాన్‌వలి, రమేష్ పాల్గొన్నారు.

8న విద్యార్థులకు క్విజ్ పోటీలు

వేటపాలెం, న్యూస్‌టుడే: లలిత కళాసమితి 57వ బాలల దినోత్సవాన్ని పురస్కరించుకుని 8న బండ్ల బాపయ్య హిందూ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు పద్య లిఖిత, క్విజ్ పోటీలు నిర్వహిస్తున్నట్లు సమితి అధ్యక్ష, కార్యదర్శులు మొదలి గోపాలకృష్ణయ్య, ఆవుల పున్నయ్యలు తెలిపారు. ఉదయం పదిన్నర గంటలకు పోటీలు ప్రారంభమవుతాయన్నారు. పోటీల్లో గెలుపొందిన వారికి 14న జరిగే బాలల దినోత్సవంలో బహుమతులు ప్రదానం చేస్తామన్నారు.

ప్రసన్నాంజనేయుడికి లక్ష తమలపాకుల పూజ

సోపిరాల శివాలయంలో అభిషేక పూజలో భక్తులు

చీరాలలో మహిళల దీపారాధన

అద్దంకిలో గిరిప్రదక్షిణ

జ్వాలాతోరణం.. చూసిన కనులదే భాగ్యం

న్యూస్‌టుడే, బృందం: కార్తిక పౌర్ణమి పురస్కరించుకుని అద్దంకి, చీరాల, పర్చూరు నియోజకవర్గాలలో బుధవారం శివాలయాలు భక్తులతో నిండిపోయాయి. వేకువ జామునే భక్తులు శివయ్యను దర్శించుకుని ప్రత్యేక అభిషేకాలు నిర్వహించారు. కొందరు భక్తులు ఉదయం ఉపవాస దీక్ష చేపట్టి రాత్రి ఆలయానికి వచ్చి భక్తితో దీపారాధన చేశారు. భక్తుల రద్దీని దృష్టిలో పెట్టుకుని ఆలయాల్లో ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. స్వామివారి విగ్రహాలను ప్రత్యేకంగా అలంకరించారు. పలు ఆలయాల్లో అన్నదానం చేశారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఆలయ అధికారులు పర్యవేక్షించారు. ✦ కార్తిక పౌర్ణమి సందర్భంగా అద్దంకి పట్టణంలోని గంగా పార్వతి సమేత రామలింగేశ్వరస్వామి ఆలయంలో బుధవారం రాత్రి జ్వాలాతోరణం కనుల పండువగా నిర్వహించారు. పట్టణంలోని ధన్వంతరి దత్తపాదుకాక్షేత్రం వద్ద భారీ శివలింగానికి దీపోత్సవం నిర్వహించారు. అర్చకులు కంఠంరాజు శంకరరావు, ట్రస్టీ చిన్ని రామలింగేశ్వరరావు, మహిళా భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ✦ జొన్నతాళిలో గంగాపార్వతి సమేత మహాకాళేశ్వరస్వామివారి శాంతి కల్యాణం, జ్వాలా తోరణం అత్యంత వైభవంగా జరిగింది. ✦ చినగంజాం, కొత్తపాలెం శివాలయం వద్ద దీపోత్సవం నిర్వహించారు. ✦ చీరాల పేరాల మదనగోపాలస్వామి, నాయునిపల్లి శివాలయం, ఆమోదగిరిపట్నం నాగలింగేశ్వరస్వామి, ఆణుమల్లిపేట అమరలింగేశ్వరస్వామి ఆలయాల్లో జ్వాలా తోరణంలో పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

మార్టూరులో ఘట్టేశ్వరస్వామి

చీరాల: ఆమోదగిరిపట్నంలో జ్వాలా తోరణం..

అద్దంకిలో..


మహాశివుని కల్యాణ ఘట్టాన్ని వివరిస్తున్న వేదపండితులు

సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకోవాలి

జె.పంగులూరు, యద్దనపూడి, బల్లికురవ, న్యూస్‌టుడే: వ్యవసాయంలో ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకోవాలని, తక్కువ ఖర్చుతో అధిక ఆదాయం పొందాలని మండల వ్యవసాయాధికారి డి.సుబ్బారెడ్డి అన్నారు. ముప్పవరం, భైటమంజులూరులో వరి పంటను పరిశీలించి రైతులకు సూచనలు చేశారు. అనంతరం రైతు సేవా కేంద్రంలో రైతులతో మాట్లాడారు. ఈ కార్యక్రమంలో అల్లంనేని బ్రహ్మానందం, శివరాజు, తిరుమల రాజు, వ్యవసాయ సహాయకులు బీబీ జాన్, గోపి, కిరణ్ పాల్గొన్నారు. ✦ మండల పరిధిలోని అనంతవరం, సురారిపల్లి గ్రామాల్లో పత్తి పొలాలను పరిశీలించిన ఏఈవో మధుప్రియ, వీఏఏ సీమా రైతులకు పలు సూచనలు చేశారు. రైతులు సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకోవాలన్నారు. ✦ జింకు లోపం వల్లే పత్తి పంటకు ఆకులు కుంకుమ రంగులో మారుతున్నాయని మండల వ్యవసాయ అధికారి పి.శ్రీనివాసరావు అన్నారు. బుధవారం మండలంలోని వేమవరంలో రైతులకు అవగాహన కల్పించారు.

రహదారికి ముప్పు.. ఎప్పుడో కనువిప్పు

తుపాను ప్రభావంతో కారంచేడు-కుంకలమర్రు మార్గంలోని పర్చూరు సర్‌ప్లస్‌వద్ద ఓ వైపు రహదారి కోతకు గురైంది. ఎగువ నుంచి వరద నీరు ఉద్ధృతంగా ప్రవహిస్తుండటంతో ఈపూరుపాలెం స్ట్రయిట్ వైపు రోడ్డు ములుపులో ఏర్పడిన కోత ప్రమాదకరంగా మారింది. ఈ వంతెనల వద్ద వరదనీరు ప్రవహిస్తుండటంతో కారంచేడు-కుంకలమర్రు గ్రామాలకు రాకపోకలను అధికారులు నిలిపేశారు. రహదారి కోత పరిమాణం మరింతగా పెరిగితే మొత్తం రోడ్డుకే ముప్పు తప్పదని రైతులు అంటున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు కోతకు గురైన ప్రాంతలో తక్షణమే మరమ్మతులు చేపట్టాలని కోరుతున్నారు. –న్యూస్‌టుడే, కారంచేడు

నాచు కప్పేసి.. ఎన్ను వంచేసి

తుపాను ప్రభావంతో వరిపొలాల్లో భారీగా వరదనీరు చేరింది. ఐదు రోజులుగా నీటిలో పైరు నానటంతో పచ్చగా నాచు పేరుకుపోయింది. పొలాల నుంచి నీరు దిగువకు లేకపోవడం, మరోవైపు నాచు పంటను కప్పేసింది. ఎన్ను నిలబడకుండా పోతోందని రైతులు వాపోతున్నారు. కారంచేడుకు చెందిన మహిళా రైతులు వాడరేవు-పిడుగురాళ్ల జాతీయరహదారికి ఆనుకుని 10ఎకరాలు కౌలుకు తీసుకుని రూ.3లక్షలు పెట్టుబడి పెట్టి వ్యవసాయం చేశారు. ఇటీవల వర్షాలకు పంట అంతా నీటిలో మునిగింది. పైరును కాపాడుకునేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు. సొంతంగా పొలాల్లోకి దిగి నాచును తొలగిస్తుండగా 'న్యూస్‌టుడే' క్లిక్‌మనిపించిన చిత్రం ఇది. –న్యూస్‌టుడే, కారంచేడు

కోతకు గురై.. రోజుల్లో బాగై

మొంథా తుపాను ప్రభావంతో కారంచేడు-పర్చూరు మార్గంలోని జాతీయ రహదారిని చేరుకునే మార్గం వద్ద కప్పలవాగు (మొండివాగు) సమీపంలో రహదారి కోతకు గురైంది. ముంపు ప్రాంతాలను పరిశీలించటానికి వచ్చిన మంత్రులు కొలుసు పార్థసారథి, గొట్టిరవికుమార్, ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావులు వెంటనే పనులు ప్రారంభించి ప్రజల ప్రయాణానికి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. దీంతో అధికారులు రెండ్రోజుల్లో పూర్తిస్థాయిలో రహదారి కోతకు గురైన ప్రాంతాన్ని పెద్దపెద్ద రాళ్లతో నింపి ఎర్రమట్టితో రహదారి కట్టలను పటిష్ఠపరిచారు. వాహనాల రాకపోకలకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా మరమ్మతులు చేపట్టిన ప్రాంతంలో ఇనుపడ్రమ్ములను ఏర్పాటు చేశారు. ఇతర ప్రాంతాలకు వెళ్లే ప్రయాణికులకు ఇబ్బందులు లేకుండా చర్యలు చేపట్టటం పట్ల వాహనదారులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. –న్యూస్‌టుడే, కారంచేడు

చప్టా ఇలా.. ప్రయాణం ఎలా?

మండలంలోని పంగులూరు నుంచి తూర్పు తక్కెళ్లపాడు వెళ్లే దారిలో ఇసుక వాగుపై నేల చప్టా పూర్తిగా దెబ్బతింది. చప్టా మధ్య భాగంలో అడుగు లోతు గుంతలు పడ్డాయి. ఇటీవల వీటిలో పాత ఇళ్ల నుంచి తీసిన బంక మట్టి వేశారు. దీంతో ఇటుగా వెళ్లే వాహన చోదకులు జారి, ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయి. అధికారులు స్పందించి దెబ్బతిన్న చప్టాకు మరమత్ములు చేయాలని ప్రజలు కోరుతున్నారు. **- జె.పంగులూరు, న్యూస్‌టుడే**

తుపాను నష్టం రూ.3.15 కోట్లు

అద్దంకి, న్యూస్‌టుడే: మొంథా తుపాను కారణంగా నీటిపారుదల శాఖకు రూ.3.15 కోట్లు నష్టం వాటిల్లిందని ఏఈ టి.నారాయణస్వామి తెలిపారు. నివేదికలను ఉన్నతాధికారులకు పంపినట్లు చెప్పారు. చక్రాయపాలెం, గోపాలపురం, ఉత్తర, దక్షిణ అద్దంకి, వేలమూరిపాడు, కలవకూరు, కొత్తరెడ్డిపాలెం, రాళ్లపల్లి, మైలవరం, వెంపరాల, ధర్మవరం గ్రామాల్లో చెరువులకు జరిగిన నష్టాలను నీటి సంఘాల అధ్యక్షుల ఆధ్వర్యంలో మరమ్మతులు చేపిస్తున్నామన్నారు. కలెక్టర్ ఆదేశాల మేరకు చెరువుల్ని నూరు శాతం నీటితో నింపుకోవాలని చెప్పారన్నారు. *శింగర కొండ బ్రహ్మంగారి గుడి వెనుక భూముల్లో అనుమతులు లేకుండా నిర్మాణాలు చేపట్టవద్దని సూచించారు.

అంచ కుటుంబానికి పరామర్శ

వింజనంపాడు(యద్దనపూడి), న్యూస్‌టుడే: మండలంలోని వింజనంపాడుకు చెందిన అంచ బ్రహ్మానందచౌదరిబాబు(67) కుటుంబాన్ని మాజీ ఎమ్మెల్యే కరణం బలరామకృష్ణమూర్తి బుధవారం పరామర్శించారు. తెదేపా సీనియర్‌నేత అంచ నాగేశ్వరరావుకు సోదరుడైన ఈయన గుంటూరు ప్రభుత్వ వైద్యశాలలో చికిత్స పొందుతూ మంగళవారం మృతి చెందారు. వింజనంపాడులో బలరాం సందర్శించి నివాళులర్పించారు.

ట్రావెల్స్ బస్సుల్లో తనిఖీలు

ఏల్చూరు (సంతమాగులూరు): నామ్ ఎక్స్‌ప్రెస్ రహదారిలో ఏల్చూరు టోల్ ప్లాజా వద్ద సంతమాగులూరు సీఐ కె.వెంకట్రావు ఆధ్వర్యంలో బుధవారం రాత్రి పోలీసు సిబ్బంది ప్రైవేటు ట్రావెల్ బస్సుల్లో తనిఖీ చేపట్టారు. బస్సుల్లో అత్యవసర ద్వారాలు, డ్రైవర్ల స్థితిగతులు, బస్సులో ప్రయాణికుల వివరాలు, పేలుడు వస్తువులు పరిశీలించారు.

కత్తితో దాడి.. యువకుడికి గాయాలు

అద్దంకి: స్నేహితులు గొడవపడిన ఘటనలో కత్తితోదాడి చేయడంతో ఒకరికి గాయాలయ్యాయి. స్థానికులు స్పందించి గాయపడిన యువకుడిని చికిత్స నిమిత్తం అద్దంకి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. చికిత్స అనంతరం తాము స్నేహితులమని చెప్పి అక్కడి నుంచి వెళ్లిపోయినట్లు సమాచారం.

ద్విచక్రవాహనం నుంచి పడి.. ద్విచక్రవాహనం నుంచి పడిన వ్యక్తికి గాయాలయ్యాయి. మండలంలోని వెంకటాపురం గ్రామానికి చెందిన కిరణ్‌కుమార్ ద్విచక్రవాహనంపై స్వగ్రామం వెళుతుండగా ప్రమాదం జరిగింది. కామేపల్లి కల్యాణమండపం దాటిన తరువాత కిందపడటంతో 108లో అద్దంకి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

సకాలంలో స్వామిత్వ సర్వే పూర్తి

అధికారులకు సూచనలు చేస్తున్న డివిజనల్ పంచాయతీ అధికారి విజయలక్ష్మి

పర్చూరు, న్యూస్‌టుడే: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చేపట్టిన స్వామిత్వ సర్వేను వేగవంతం చేసి సకాలంలో పూర్తి చేయాలని డివిజనల్ పంచాయతీ అధికారి విజయలక్ష్మి సూచించారు. బుధవారం స్థానిక మండల పరిషత్తు కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఇంటి పన్ను వసూలు నూరు శాతం పూర్తి చేసేలా ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ఈకేవైసీ, బయోమెట్రిక్, ఏపీ సేవ, పాన్‌కార్డు, ఎస్‌డబ్ల్యూపీసీ కార్యక్రమాలు సక్రమంగా నిర్వహించాలన్నారు. సర్వేలు సకాలంలో పూర్తి చేయాలని, అలసత్వం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఎంపీడీవో వి.ప్రద్యుమ్నకుమార్, డిప్యూటీ ఎంపీడీవో బి.హరిప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

రైతు సంఘం బలోపేతానికి కృషి చేయాలి

ఇంకొల్లు: ఏపీ రైతు సంఘం బలోపేతానికి కృషి చేయాలని ఆ సంఘ రాష్ట్రకమిటీ సభ్యుడు జయంతిబాబు పేర్కొన్నారు. బుధవారం ఇంకొల్లులో మూడో మహాసభలను ఆయన ప్రారంభించారు. సభకు బి.కోటేశ్వరరావు అధ్యక్షత వహించారు. జయంతిబాబు మాట్లాడుతూ రైతు సంఘం బలంగా ఉన్నప్పుడే ఉద్యమాలు సమర్థవంతంగా నిర్వహించవచ్చన్నారు. కార్యక్రమంలో సంఘ ప్రతినిధులు రామకోటేశ్వరరావు, వెంకట్రావు, గోవిందరెడ్డి, ఆదినారాయణ, శ్రీనివాసరావు, అంజయ్య, ఆదెయ్య, గోవిందరాజులు, బసివిరెడ్డి, హరిబాబు, నాగేశ్వరరావు పాల్గొన్నారు. ఈసందర్భంగా నూతన కమిటీని ఎన్నుకున్నారు.

సభలో మాట్లాడుతున్న జయంతిబాబు

రామాపురం వద్ద దెబ్బతిన్న రోడ్డు

ఏడు చోట్ల గండ్లు.. పూడ్చేందుకు ప్రతిపాదనలు

చీరాల అర్బన్, వేటపాలెం, న్యూస్‌టుడే: మొంథా తుపాను ప్రభావం దాటికి నియోజకవర్గంలోని వేటపాలెం మండలం పొట్టిసుబ్బయ్యపాలెం నుంచి చీరాల మండలం ఓడరేవు వరకు తీరం వెంట ఉన్న 8.4 కిలోమీటర్ల దూరంలో రామాపురం నుంచి రెయిన్‌బో రిసార్ట్స్, రామాపురం జంక్షన్, కఠారిపాలెం, పొట్టిసుబ్బయ్యపాలెం ప్రాంతాల్లో ఏడుచోట్ల గండ్లు పడ్డాయి. ఈ మార్గంలోనే చప్టాలు సైతం కొట్టుకుపోయి రాకపోకలు నిలిచాయి. దెబ్బతిన్న ప్రాంతాల్లో హెచ్చరిక బోర్డులను పోలీసులు ఏర్పాటు చేశారు. రూ.8 కోట్లతో రెండు వరుసల రహదారి పనులు ఇటీవల ప్రారంభం కాగా తుపాను కారణంగా రహదారి దెబ్బతింది. యుద్ధ ప్రాతిపదికన మరమ్మతులు చేయడానికి పంచాయతీరాజ్ అధికారులు రూ.39.90 లక్షలకు ప్రతిపాదనలు సిద్ధం చేసి ఉన్నతాధికారులకు నివేదించారు.

ప్రణాళికతో చదివితే ఉన్నత శిఖరాలు

వేటపాలెం, న్యూస్‌టుడే: ప్రణాళికబద్ధంగా చదివితే ఉన్నత శిఖరాలు అధిరోహించవచ్చని పలువురు వక్తలు పేర్కొన్నారు. సెయింట్ ఆన్స్ కాలేజ్ ఆఫ్ ఫార్మసీ కళాశాలలో బుధవారం ప్రథమ సంవత్సరం విద్యార్థుల పరిచయ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఫార్మసీ విద్యార్థులకు ఔషధ రంగంలో మంచి భవిష్యత్తు ఉంటుందన్నారు. సభకు ప్రధానాచార్యుడు డాక్టరు వి.వి.నాగేశ్వరరావు అధ్యక్షత వహించారు. కళాశాల కార్యదర్శి వనమా రామకృష్ణారావు, కరస్పాండెంట్ శ్రీమంతుల లక్ష్మణరావు, అక్రిడిటేషన్ డైరెక్టరు డాక్టరు సీఎస్ రావు, డాక్టరు శ్యామ్‌సన్, ఇంజినీరింగ్ కళాశాల ప్రధానాచార్యుడు డాక్టరు కె.జగదీష్‌బాబు, మేనేజరు ఆర్వీ రమణమూర్తి ఉన్నారు.


సమావేశానికి హాజరైన కళాశాల ప్రతినిధులు

ఆక్రమణలు ఆగవు.. కాలువలు మిగలవు!

- వర్షాలకు మునుగుతున్న పంటలు
- పట్టించుకోని అధికారులు

చినగంజాం, న్యూస్‌టుడే

రైతులు, భూ యజమానులకు ముందు చూపు లేకపోవడంతో పొలాల మధ్య ఉండే పంట కాలువలు కనుమరుగై వర్షాలప్పుడు వరద నీరంతా పొలాలకు చేరి వరి పంటలు మునిగిపోతున్నాయి. దీనికి తోడు పంట కాలువలు ఆక్రమణలకు గురవుతున్నాయి. ఫలితంగా తుపానులు, వరదలు వచ్చినప్పుడు పొలాలు మునిగి రైతులు ఆందోళన చెందుతున్నారు. చినగంజాం మండల పరిధిలోని 12 గ్రామ పంచాయతీల పరిధిలో వేలాది హెక్టార్లలో వరి సాగుచేస్తుంటారు. రొంపేరు, కుందేరు, ఆలేరు, నాగన్న వాగు, దగ్గుబాడు వాగులతో పాటు చాలా కాలువలు ఇక్కడ ఉన్నాయి. కొమ్మమూరు కాలువ కూడా ఎగువ నుంచి వచ్చి పెదగంజాం వద్ద బకింగ్‌హాం కాలువగా మారుతుంది. గతంలో వేలాది హెక్టార్ల వరి పొలాలకు చెందిన వృథా నీరు ఈ కాలువల ద్వారా సముద్రంలోకి చేరేది. ఇప్పుడు పొలాల రేట్లు పెరగడంతో స్వార్థం పెరిగి పంట కాలువలను ఎవరికి వారు తమ పొలాల వైపు ఆక్రమించి భూముల్లోకి కలిపేసుకుంటున్నారు. ఇదేమని అడిగేవారు లేరు. అధికారులు సైతం పట్టించుకోవడం లేదు. పర్చూరు, కారంచేడు మండలాలతో పాటు నల్లమడ ప్రాంతంలోని ఎగువ నీరంతా ఒక్కసారిగా రావడంతో కాలువలు నిండిపోయి నీరంతా పంట పొలాల్లోకి వెళుతున్నాయి. ఫలితంగా పంటలు నీట మునుగుతున్నాయి. పొలాల్లో పంట కాలువలు లేకపోవడం కూడా పంటలు మునగడానికి కారణమవుతున్నాయి.

రొంపేరు కాలువ పక్కన నీటిలో వరి పొలాలు

కడవకుదురు గ్రామానికి పడమరగా రొంపేరు కాలువ ఉంది. ఆ కాలువను ఆనుకొని సుమారు వంద ఎకరాల్లో వరి సాగు చేశారు. రెండు నెలల వరి పైరు వరద నీటిలో మునిగింది. పంట కాలువలు పూడ్చి వేయడంతో వరద నీరు రోజులపాటు బయటకు వెళ్లలేదు. దీంతో నీటిలో ఉన్న వరి పంట దెబ్బతినింది. పంట కాలువలు లేక పోవడంతోనే ఈ దుస్థితి తలెత్తిందని, గతంలోలాగా పంటకాలువలు ఏర్పాటు చేసి నీళ్లు రొంపేరు కాలువలోకి చేరేలా చేయాలని రైతులు కోరుతున్నారు. సంబంధితశాఖ ఉన్నతాధకారులు ప్రత్యేక దృష్టి సారించి రీసర్వే జరిగే సమయంలో పంట కాలువుల ఆక్రమణలు తొలగించాలని, వరదలు వచ్చినప్పుడు పొలాలు మునగకుండా కోరుతున్నారు.



(c) eenadu

చదువు

■ e-mail: edc@eenadu.in

కార్పొరేట్ స్కిల్స్

కార్పొరేట్ సంస్థలలో ఉద్యోగం చేయాలని కలలుగనే యువ గ్రాడ్యుయేట్లు.. మేనేజ్‌మెంట్‌ల అంచనాలు, కంటికి కనిపించని పని సంస్కృతిపై అవగాహన పెంచుకోవాలి. దాంతో ఉద్యోగంలో నిరంతరం ఎదురయ్యే సవాళ్లను అధిగమించి, కార్పొరేట్ కెరియర్‌లో ఉన్నత స్థాయికి చేరుకోగలుగుతారు.

సొంత ప్రాజెక్షనూ కొంత అవసరమే!

'మనం కాదు - మన పని మాట్లాడాలి' అని కాలేజ్‌లో తమ ప్రొఫెసర్ తరచూ చెప్పే మాట పాటించిన స్వాతి పనిమీద ఎక్కువ దృష్టి కేంద్రీకరించి, అంచనాలను మించి ఫలితాలను సాధించింది. తదుపరి ప్రాజెక్ట్‌లో స్వాతి టీం లీడర్ అవుతుందని అందరూ భావించినా కొత్త ప్రాజెక్ట్‌లో స్వాతిని తప్పించి, వేరొకరిని టీం లీడర్ చేశారు. ఈ పరిణామాలను అర్థంచేసుకోలేని స్వాతి, మేనేజర్‌ని కలిసింది. పనితీరు బాగున్నప్పటికీ, బాహ్యంగా కన్పించడంలేదని (విజిబిలిటీ), పనితోపాటు పనిచేస్తున్నామన్న విషయాన్ని మేనేజ్‌మెంట్‌కు తెలియజెప్పాలని, మేనేజర్ ద్వారా తెలుసుకుంది. వివిధ వేదికలపై మీ పని గురించి మీరు చెప్పలేకపోతే మరెవరో మిమ్మల్ని రీప్లేస్ చేస్తారు. సమర్థతా వలయం నుంచి, ప్రభావితా వలయంలోకి రావాలన్నారు మేనేజర్. పని నైపుణ్యంతో పాటు, ప్రజెంటేషన్ నైపుణ్యాలు, వ్యక్తిగత మార్కెటింగ్ నైపుణ్యాలకు ప్రాధాన్యమిచ్చిన వారు కార్పొరేట్ సంస్థలలో అభివృద్ధి పథంలో ఉంటారని తెలుసుకుంది స్వాతి.

పనిచేయగల సామర్థ్యంతో పాటు, పని చేయాలన్న తపన, సంస్థ విలువలతో రాజీపడని ప్రవర్తన ఉన్నవారిని ఉద్యోగులుగా ఎంపిక చేసుకుంటాయి కార్పొరేట్ సంస్థలు. చేసిన పని గురించి పదిమంది ముందు చెప్పగలిగితే మేనేజ్‌మెంట్ మిమ్మల్ని మరో మెట్టు పైకెక్కించేందుకు యోచిస్తుంది.

1 వ్యక్తిగత వైఖరి.. వృత్తిపర ప్రవర్తన: సమస్య పరిష్కారానికి ఉద్యోగుల మధ్య జరిగే మేధామథనంలో, సంఘర్షణలు సహజం. సమస్య పరిష్కరించే క్రమంలో జట్టు సభ్యుల మధ్య వచ్చే అభిప్రాయభేదాలను చర్చించే అంశానికి మాత్రమే పరిమితం చేయడం వృత్తిపరమైన పరిపక్వతకు గుర్తు. కార్పొరేట్ చర్చా వేదికలలో సమస్య ఎంత జటిలమైనదైనా, చర్చ ఎంత వేడిగా సాగుతున్నా సహోద్యోగులపై నెగెటివ్ కామెంట్స్ చేయకుండా ప్రొఫెషనల్‌గా హ్యాండిల్ చేయాలి. స్థిమితంగా సమస్యపైనే ఫోకస్ చేయాలి.

ఒక రివ్యూ మీటింగ్‌లో టైం లైన్స్ పాటించ లేదని డెవలపర్ రవిని ప్రశ్నించాడు టీం లీడర్. అతడు తనను తాను రక్షించుకునే క్రమంలో సమస్యను డైవర్ట్ చేస్తూ టీం లీడర్‌పై తిరుగుబాటు ధోరణి ప్రదర్శించాడు. రవి ప్రవర్తనతో అతడిని ఆ ప్రాజెక్ట్ నుంచి తప్పించారు. రవి అభిప్రాయాలు, సమస్యలు ఏమైనప్పటికి స్పందించిన తీరు అసహజమైనది. కార్పొరేట్స్‌లో వాస్తవాలు తెలియచెప్పే పద్ధతి, సమయం, సందర్భాలు కూడా ఉద్యోగి కెరియర్‌పై గొప్ప ప్రభావం చూపుతాయి. ఈ సంఘటనతో కార్పొరేట్ సంస్థలలో ప్రతిభతో పాటు, వ్యక్తిగత ప్రవర్తనా ముఖ్యమన్న విషయం తెలుసుకున్నాడు రవి.

2 నైపుణ్య ప్రదర్శన: కార్పొరేట్ సంస్థల్లో మన గత విజయాలు వర్తమానంలోనూ సహాయపడతాయనుకోవడం సరికాదు. వివేక్ ఒక ఐటీ సంస్థలో ట్రెయినీగా చేరాడు. తాను కాలేజీలో ఉత్తమ విద్యార్థి అని, అక్కడ తనకు వచ్చిన అవార్డులు, సాధించిన మార్కులు, ర్యాంకుల గురించి తన టీం సభ్యులతో నిరంతరం చెప్పేవాడు. తన టీంలో ఎవరి పని వారు చేస్తుంటే, తాను తన గతాన్ని ప్రొజెక్టు చేసేవాడు. టీంలో వివేక్‌కు షో మాస్టర్ అనే ముద్ర పడింది. అదే టీంలో ఉన్న ప్రియ.. అందరితో సౌమ్యంగా మాట్లాడుతూ, తనకు తెలియని విషయాలు ఇతరుల నుంచి తెలుసుకుంటూ, తన ఆలోచనలు పంచుకుని, మంచి ఫలితాలు సాధించి, హై విజిబిలిటీతో కెరియర్‌లో ఉన్నత స్థాయికి చేరుకుంది.



3 అజ్ఞాత ప్రభావశీలురు: రాజేష్ ఒక స్టార్టప్‌లో ట్రెయినీగా చేరాడు. తాను బాగా పర్ఫార్మ్ చేస్తూనే, తన టీం లీడర్, హెచ్.ఆర్. హెడ్‌లతో టచ్‌లో ఉంటూ వారి నమ్మకాన్ని సంపాదించాడు, అయితే తాను ఆశించిన ప్రమోషన్ కోల్పోయాడు. ప్రమోషన్స్, వర్క్ అలాట్‌మెంట్ అంతా ఆ సంస్థలో సీనియర్ ఆర్కిటెక్ట్ పరిధిలో ఉందనే విషయాన్ని గ్రహించలేదు రాజేష్. సీనియర్ ఆర్కిటెక్ట్‌కు దగ్గర కాలేకపోవడంతో, తన పని గురించి ఆయనకు అవగాహన లేకపోవడంతో, ప్రమోషన్ రాలేదని అర్థం చేసుకున్న రాజేష్ తనని తాను సరిదిద్దుకుని, అజ్ఞాత ప్రభావశీలురని గుర్తించి, కెరియర్‌లో ఉన్నత స్థాయికి చేరుకున్నాడు.

4 మనో వైఖరి: స్నేహ.. ఒక ప్రముఖ ఐటీ కంపెనీలో ఇంటర్వ్యూకు హాజరైంది. ఉన్నతస్థాయి సాంకేతిక నైపుణ్యాలున్నప్పటికీ, ఇంటర్వ్యూ ప్యానల్ అడిగే ప్రతి ప్రశ్నకు సమాధానంగా.. 'నేను టాప్ యూనివర్సిటీలో చదివాను, ఈ సమస్య నాకు చాలా చిన్నది' అని చెప్పింది. ఇంటర్వ్యూలో స్నేహ మాట తీరు, బాడీ లాంగ్వేజ్ సమర్థనీయంగా లేకపోవడంతో ఆమె సెలెక్ట్ కాలేదు. అదే ఇంటర్వ్యూకు హాజరైన రాహుల్.. ఇంటర్వ్యూలో తన పరిజ్ఞానాన్ని నమ్రతతో, స్పష్టంగా వివరించాడు. కొన్ని ప్రశ్నలకు సమాధానంగా 'నేను ఇంకా నేర్చుకుంటున్నాను, నాలో నేర్చుకోవాలన్న తపన ఉంది' అని వినయంగా చెప్పి ఇంటర్వ్యూ ప్యానెల్‌ను ఆకట్టుకుని ఉద్యోగం సాధించాడు. కార్పొరేట్ సంస్థల్లో జ్ఞానం మాత్రమే కాదు, వినయం చాలా ముఖ్యం.

కార్పొరేట్ సంస్థలలో మీరు ఎంత తెలివిగా ఉన్నా, మీ దృక్పథం, మానవ సంబంధాలు, నేర్చుకునే తపనతోనే కెరియర్‌లో ఉన్నతస్థాయికి చేరుకోగలరు.

– దొరైరాజ్,
సీనియర్ జనరల్ మేనేజర్,
ఎలక్ట్రో స్టీల్ కాస్టింగ్స్ లిమిటెడ్

ఆర్కియాలజీలో పీజీని దూరవిద్యలో చదవాలనుంది. ఈ కోర్సును ఏ వర్సిటీలు అందిస్తున్నాయి? - పి.మూర్తి

దూరవిద్యలో ఆర్కియాలజీ?

■ సృష్టిలో మనిషి పుట్టుక నుంచి ఇప్పటి వరకూ అనేక రకాల మార్పులు చోటుచేసుకున్నాయి. ఆ మార్పులను, పూర్వపు జీవన విధానాలను, సంస్కృతిని, సాంకేతికతను తెలుసుకోవడానికి సహాయపడేదే పురావస్తు శాస్త్రం లేదా ఆర్కియాలజీ. ఇది ప్రధానంగా భూమిలో దాగి ఉన్న పురాతన వస్తువులను, నిర్మాణాలను వెలికి తీసి, వాటి ఆధారంగా గతాన్ని అర్థం చేసుకోవడంలో సహాయపడుతుంది.

ప్రాచీన కాలంలో మనుషులు ఎలా జీవించారు, వారు ఉపయోగించిన సాధనాలు, భవనాలు, నాణేలు, కుండలు, శిల్పాలు, శాసనాలు వంటి అవశేషాలను అధ్యయనం చేయడం ద్వారా, చరిత్రకు కొత్త అర్థాలు కల్పిస్తూ, పరిశోధనా ఆధారాలతో నిర్ధారిస్తుంది. సాధారణంగా, ఆర్కియాలజీ సబ్జెక్ట్ హిస్టరీ విభాగం ద్వారా అందుబాటులో ఉంటుంది. ఆర్కియాలజీ సబ్జెక్ట్ హిస్టరీతో కలిపి ఏన్షెంట్ హిస్టరీ అండ్ ఆర్కియాలజీగా అందిస్తున్నారు. కానీ, ఇది కొన్ని యూనివర్సిటీల్లో మాత్రమే రెగ్యులర్ విధానంలో ఉంది. దూరవిద్య విషయానికి వస్తే.. కర్ణాటక స్టేట్ ఓపెన్ యూనివర్సిటీ, కువ్వెంపు యూనివర్సిటీ, భోజ్ ఓపెన్ యూనివర్సిటీల్లో అందుబాటులో ఉంది. తమిళనాడు ఓపెన్ యూనివర్సిటీ లాంటి కొన్ని సంస్థల్లో ఆర్కియాలజీ సబ్జెక్ట్‌ని డిప్లొమాగా చదివే వెసులుబాటూ ఉంది. ఏదైనా పీజీ/డిగ్రీ/ డిప్లొమా దూరవిద్యా విధానంలో చేరే ముందు.. ఆ ప్రోగ్రాంకు యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్‌కు చెందిన డిస్టెన్స్ ఎడ్యుకేషన్ బ్యూరో (యూజీసీ డెబ్) గుర్తింపును నిర్ధారించుకోండి. యూజీసీ డెబ్ గుర్తింపులేని దూరవిద్య/ఆన్‌లైన్ డిగ్రీల చెల్లుబాటు విషయంలో సమస్యలు ఎదురయ్యే ప్రమాదం ఉంది.

–ప్రొ. బెల్లంకొండ రాజశేఖర్, కెరియర్ కౌన్సెలర్

ఇంటర్న్‌షిప్స్

హైదరాబాద్‌లో కస్టమర్ సక్సెస్

సంస్థ: వెక్సా ఏఐ
నైపుణ్యాలు: క్లయింట్ ఇంటరాక్షన్, క్లయింట్ రిలేషన్‌షిప్, క్లయింట్ రిలేషన్‌షిప్ మేనేజ్‌మెంట్, కొలాబరేషన్, డేటా అనలిటిక్స్, ఎఫెక్టివ్ కమ్యూనికేషన్, ఇంటర్‌పర్సనల్ స్కిల్స్, ప్రాసెస్ మేనేజ్‌మెంట్, రిపోర్ట్ జనరేషన్, టీమ్‌వర్క్
స్టైపెండ్: రూ.8,000-10,000
దరఖాస్తు గడువు: నవంబరు 12
☛ https://shorturl.at/goP4H

హెచ్‌ఆర్ ఎగ్జిక్యూటివ్

సంస్థ: క్లయింట్‌కేరెక్స్ ఏఐ ప్రై.లి.
నైపుణ్యాలు: ఎఫెక్టివ్ కమ్యూనికేషన్, హ్యూమన్ రిసోర్స్ ఇన్ఫర్మేషన్ సిస్టమ్, ఇంటర్‌పర్సనల్ స్కిల్స్, పేరోల్, రిక్రూట్‌మెంట్, టీమ్ మేనేజ్‌మెంట్ **స్టైపెండ్:** రూ.11,000-14,000
దరఖాస్తు గడువు: నవంబరు 20
☛ https://shorturl.at/axXJC

కెనరా బ్యాంక్ సెక్యూరిటీస్ లిమిటెడ్‌లో..

కెనరా బ్యాంక్ సెక్యూరిటీస్ లిమిటెడ్.. ఒప్పంద ప్రాతిపదికన 10 పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
✦ జూనియర్ ఆఫీసర్: 04 ✦ అసిస్టెంట్ మేనేజర్: 04
✦ డిప్యూటీ మేనేజర్: 02
అర్హత: ఏదైనా విభాగంలో కనీసం 50 శాతం మార్కులతో డిగ్రీ, బీఈ/బీటెక్, ఎంసీఏ, ఎంబీఏ, సీఏతో పాటు ఉద్యోగానుభవం ఎన్ఐఎస్ఎం/ఎన్‌సీఎఫ్ఎం సర్టిఫికేషన్ ఉన్న వారికి ప్రాధాన్యం.
వేతన శ్రేణి: నెలకు జూనియర్ ఆఫీసర్‌కు రూ.38,160 - రూ.50,360; అసిస్టెంట్ మేనేజర్‌కు రూ.25,440 - రూ.36,740; డిప్యూటీ మేనేజర్‌కు రూ.34,800- రూ.40,800. **వయసు:** 20 నుంచి 30 సంవత్సరాలు మధ్య ఉండాలి. **ఎంపిక విధానం:** షార్ట్‌లిస్టింగ్, ఇంటర్వ్యూతో.
ఆన్‌లైన్ దరఖాస్తు చివరి తేదీ: 14.11.2025.
వెబ్‌సైట్: https://www.canmoney.in/careers

డయాలసిస్ టెక్నీషియన్లు

హెచ్‌ఎల్‌ఎల్ లైఫ్‌కేర్ లిమిటెడ్.. ఒప్పంద ప్రాతిపదికన 354 ఖాళీల భర్తీకి ఇంటర్వ్యూలు నిర్వహిస్తోంది.
✦ సీనియర్ డయాలసిస్ టెక్నీషియన్, డయాలసిస్ టెక్నీషియన్: 350 ✦ సెంట్రల్ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్: 04
అర్హత: సంబంధిత విభాగంలో డిప్లొమా/బీఎస్సీ, ఎమ్మెస్సీ/ ఎంబీఏ, బీఈ/బీటెక్, మెడికల్ డయాలసిస్ టెక్నాలజీలో సర్టిఫికెట్ కోర్సుతో పాటు సంబంధిత పని అనుభవం ఉండాలి. **దరఖాస్తు విధానం:** ఈమెయిల్ ద్వారా hrwestre-cruitment@lifecarehll.com
దరఖాస్తుకు చివరి తేదీ: 16.11.2025.
ఇంటర్వ్యూ తేదీలు: నవంబరు 9, 16
వెబ్‌సైట్: https://www.lifecarehll.com/

రబ్బరు బోర్డులో సైంటిస్టులు

రబ్బర్ బోర్డు, కేరళ.. సైంటిస్టు-ఏ, బీ, సీ, ఇతర ఉద్యోగాల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది. ✦ సైంటిస్ట్-ఏ: 05 ✦ సైంటిస్ట్-బీ: 19 ✦ సైంటిస్ట్-సీ: 05 ✦ అసిస్టెంట్ డైరెక్టర్: 01 ✦ మెకానికల్ ఇంజినీర్: 01 ✦ స్టాటిస్టికల్ ఇన్‌స్పెక్టర్: 02 ✦ ఎలక్ట్రీషియన్: 03 ✦ సైంటిఫిక్ అసిస్టెంట్: 10 ✦ హిందీ టైపిస్ట్: 01 ✦ జూనియర్ టెక్నికల్ ఆఫీసర్(హౌస్ కీపింగ్): 01 ✦ జూనియర్ టెక్నికల్ ఆఫీసర్(ఏసీ): 01 ✦ సిస్టం అసిస్టెంట్: 01 ✦ విజిలెన్స్ ఆఫీసర్: 01
అర్హత: పోస్టులను అనుసరించి పదో తరగతి, ఐటీఐ, ఇంటర్, డిప్లొమా, డిగ్రీ, బీఈ/బీటెక్, పీజీతో పాటు పని అనుభవం ఉండాలి. **వయసు:** 27 ఏళ్ల నుంచి 40 ఏళ్ల మధ్య ఉండాలి. **దరఖాస్తు ఫీజు:** పోస్టులను అనుసరించి రూ.500 నుంచి 1,500. **ఆన్‌లైన్ దరఖాస్తు చివరి తేదీ:** డిసెంబరు 1. ఎంపిక: రాత పరీక్షతో **వెబ్‌సైట్:** https://recruitments.rubberboard.org.in/

సమగ్ర కథనాలు, మరిన్ని ఇంటర్న్‌షిప్పులు
https://epaper.eenadu.net లో.

గ్రూప్-1 జవాబుపత్రాలున్న బాక్స్‌లకు సీల్ వేసి.. భద్రత కల్పించండి

రిజిస్ట్రార్ జ్యుడీషియల్‌కు హైకోర్టు ఆదేశం

ఈనాడు, అమరావతి: గ్రూప్-1 జవాబుపత్రాలను అందజేసేందుకు సిద్ధంగా ఉన్నామని ఏపీపీఎస్సీ తరపున ఏజీ దమ్మాలపాటి శ్రీనివాస్ బుధవారం హైకోర్టుకు నివేదించారు. 325 మంది అభ్యర్థుల జవాబుపత్రాలు 21 బాక్స్‌లలో ఉన్నాయని తెలిపారు. ఈ వివరాలను పరిగణనలోకి తీసుకున్న ధర్మాసనం.. జవాబుపత్రాలను రిజిస్ట్రార్ జ్యుడీషియల్‌కు అందజేయాలని ఏపీపీఎస్సీ అధికారులను ఆదేశించింది. ఏపీపీఎస్సీ అధికారులిచ్చే.. మాన్యువల్ మూల్యాంకనం(చేతితో దిద్దిన) జవాబుపత్రాలు, డిజిటల్ మూల్యాంకన పత్రాల సీడీలకు సీల్ వేసి, భద్రపరచాలని రిజిస్ట్రార్ జ్యుడీషియల్‌ను ఆదేశించింది. 24 గంటల పోలీసు భద్రత, సీసీ కెమెరాల పర్యవేక్షణలో వాటిని ఉంచాలని స్పష్టం చేసింది. తదుపరి విచారణను ఈనెల 11కు వాయిదా వేసింది. హైకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ బట్టు దేవానంద్, జస్టిస్ హరిహరనాథ శర్మతో కూడిన ధర్మాసనం బుధవారం ఈ ఉత్తర్వులిచ్చింది. గ్రూప్-1 జవాబుపత్రాల మాన్యువల్ మూల్యాకనంలో అక్రమాలు చోటుచేసుకున్నాయన్న కారణంతో పరీక్షను రద్దుచేసి, మళ్లీ నిర్వహించాలని హైకోర్టు సింగిల్ జడ్జి 2024 మార్చి 13న కీలక తీర్పు ఇచ్చిన విషయం తెలిసిందే. దీన్ని సవాలు చేస్తూ దాఖలైన అప్పీళ్లపై ఇటీవల తుది విచారణ జరిగింది. సందేహాల నివృత్తి కోసం సోమవారం విచారణ జరిపిన ధర్మాసనం పలు ఆదేశాలు జారీచేసింది. ఈ నేపథ్యంలో బుధవారం జరిగిన విచారణలో జవాబుపత్రాలను అందజేసేందుకు సిద్ధమని ఏజీ హైకోర్టుకు నివేదించారు.

భాగస్వామ్య సదస్సుకు విశాఖ ముస్తాబు!

- ఏయూ ఇంజినీరింగ్ మైదానంలో భారీగా ఏర్పాట్లు
- నగరంలో రూ.42 కోట్లతో అభివృద్ధి, సుందరీకరణ పనులు

ద్రోణంరాజు కూడలి సుందరీకరణ

తెలుగుతల్లి వంతెనపై ఏర్పాటుచేసిన ప్రతిమ

ఈనాడు, విశాఖపట్నం: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న ప్రపంచస్థాయి సీఐఐ భాగస్వామ్య సదస్సుకు విశాఖపట్నం ముస్తాబవుతోంది. ఈ నెల 14, 15 తేదీల్లో ఆంధ్ర విశ్వవిద్యాలయం ఇంజినీరింగ్ మైదానంలో జరగనున్న ఈ సదస్సుకు ఏర్పాట్లు వేగంగా జరుగుతున్నాయి. 40 దేశాల నుంచి 3వేల మంది ప్రతినిధులు హాజరవుతారని అంచనా వేస్తున్నారు. అందుకు తగ్గట్టుగా ప్రధాన వేదికతో పాటు, ప్రత్యేక ప్రాంగణాలు సిద్ధం చేస్తున్నారు. సీఎంతోపాటు గవర్నర్, ఉప రాష్ట్రపతి ఆయా కార్యక్రమాల్లో పాల్గొనే అవకాశాలు ఉండడంతో భద్రతాపరమైన చర్యలు తీసుకుంటున్నారు.

ఒప్పందాలు.. శంకుస్థాపనలు ఇక్కడే

ఏయూ ఇంజినీరింగ్ మైదానంలో 13 ఎకరాల్లో సదస్సుకు ఏర్పాట్లు చేస్తున్నారు. ఇక్కడే దేశ, విదేశాల నుంచి వచ్చే ప్రతినిధులు ప్రభుత్వంతో 410 ఒప్పందాలు చేసుకోనున్నట్లు ఉన్నతాధికారులు తెలిపారు. ఈ మేరకు సుమారు రూ.9.80 లక్షల కోట్ల పెట్టుబడులు వస్తాయని ప్రభుత్వం అంచనా వేస్తోంది. అదే సమయంలో రూ.2.70 లక్షల కోట్లతో చేపట్టనున్న ప్రాజెక్టులకు ముఖ్యమంత్రి చంద్రబాబు శంకుస్థాపనలు చేయనున్నారు.

అతిథులకు చంద్రబాబు విందు

సదస్సు నేపథ్యంలో నవంబరు 13వ తేదీనే ముఖ్యమంత్రి చంద్రబాబు విశాఖ చేరుకోనున్నారు. అతిథులకు ఆ రోజు రాత్రి సీఎం నోవోటెల్ హోటల్‌లో విందు ఇవ్వనున్నట్లు తెలుస్తోంది. దేశ, విదేశాలకు చెందిన రాయబారులు, కాన్సుల్ జనరల్లు, కేంద్ర, రాష్ట్ర మంత్రులు, పారిశ్రామిక దిగ్గజాలు, వ్యాపార రంగ ప్రముఖులు, అతిథుల కోసం నగరంలోని 26 హోటళ్లలో 1,200 గదులు సిద్ధం చేశారు. దేశ, విదేశాల నుంచి వచ్చే ప్రతినిధులు పర్యాటక ప్రదేశాలను వీక్షించే అవకాశం ఉండడంతో విందు ఏర్పాటుచేసి, అక్కడ వివిధ సాంస్కృతిక ప్రదర్శనలు ఏర్పాటు చేయనున్నారు.

వేగంగా సుందరీకరణ పనులు

సదస్సు నేపథ్యంలో విశాఖ నగరంలో ప్రధాన కూడళ్లు, పర్యాటక ప్రాంతాలను అందంగా తీర్చిదిద్దుతున్నారు. నగర సుందరీకరణకు పురపాలక శాఖ ముఖ్య కార్యదర్శి సురేష్‌కుమార్ ఆధ్వర్యంలో ఒక కమిటీని సైతం ఏర్పాటు చేశారు. రూ.42 కోట్లతో మొత్తం 212 అభివృద్ధి పనులు చకచకా జరుగుతున్నాయి. ప్రతినిధులు పర్యటించే అవకాశం ఉన్న 17 రహదారుల్లో 64 కి.మీ. మేర తారు లేయర్లు, డివైడర్లకు రంగులు, సూచికలు, ఫుట్‌పాత్‌లకు టైల్స్ మార్పు, ఇనుప గ్రిల్స్ ఏర్పాటు చేస్తున్నారు. పచ్చదనానికే రూ.8.80 కోట్లు ఖర్చు చేస్తున్నారు. రహదారుల వెంబడి ఉండే గోడలపై సదస్సు ఉద్దేశం, విశాఖ ప్రత్యేకత తెలిపేలా కుడ్య చిత్రాలు ఏర్పాటు చేస్తున్నారు.

క్యూఆర్ కోడ్‌లతో గుర్తింపుకార్డులు

సదస్సుకు ఈనెల 9వ తేదీలోగా పోర్టల్ ద్వారా రిజిస్ట్రేషన్ల ప్రక్రియ పూర్తయ్యేలా చూస్తున్నారు. హాజరయ్యే ప్రతినిధులకు ఇచ్చిన గుర్తింపు కార్డులపై ప్రత్యేక క్యూఆర్ కోడ్ ఉంటుంది. దానినే సెక్యూరిటీ తనిఖీలకు ఉపయోగించనున్నారు. ఏయూలోని ప్రధాన ప్రాంగణానికి మూడు వైపులా ప్రవేశ, నిష్క్రమణ మార్గాలు ఏర్పాటు చేస్తున్నారు. ప్రముఖులు నేరుగా సదస్సు వద్దకు చేరుకునేలా మూడు హెలిప్యాడ్‌లు సిద్ధం చేశారు. సదస్సు జరిగే సమీపంలో 1,100 కార్లు నిలిపేలా పార్కింగ్ ఏర్పాట్లు చేస్తున్నారు.

గవర్నర్ అబ్దుల్ నజీర్‌కు గౌరవ డాక్టరేట్

ఏపీ గవర్నర్ అబ్దుల్ నజీర్‌కు గౌరవ డాక్టరేట్ ప్రదానం చేస్తున్న కర్ణాటక గవర్నర్, థావర్‌చంద్ గహ్లోత్, కర్ణాటక న్యాయశాఖ మంత్రి హెచ్‌కే పాటిల్

ఈనాడు, అమరావతి: రాష్ట్ర గవర్నర్ ఎస్.అబ్దుల్ నజీర్‌కు కర్ణాటక రాష్ట్ర న్యాయ విశ్వవిద్యాలయం (కేఎస్‌ఎల్‌యూ) గౌరవ డాక్టరేట్ ప్రదానం చేసింది. కర్ణాటకలోని ధార్వాడలో బుధవారం నిర్వహించిన యూనివర్సిటీ ఏడో స్నాతకోత్సవంలో ఆ రాష్ట్ర గవర్నర్ థావర్‌చంద్ గహ్లోత్ గౌరవ డాక్టరేట్‌ను గవర్నర్ అబ్దుల్ నజీర్‌కు ప్రదానం చేసి సత్కరించారు. తనకు గౌరవ డాక్టరేట్‌ను ఇచ్చినందుకు కర్ణాటక న్యాయ విశ్వవిద్యాలయానికి గవర్నర్ ధన్యవాదాలు తెలిపారు. యూనివర్సిటీ ఉపకులపతి డాక్టర్ సి.బసవరాజు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో కర్ణాటక న్యాయ శాఖ మంత్రి డాక్టర్ హెచ్‌కే పాటిల్ కర్ణాటక రాష్ట్ర సరిహద్దు-నదీ భద్రత కమిషన్ ఛైర్మన్ జస్టిస్ శివరాజ్ వి.పాటిల్ పాల్గొన్నారు.

రాష్ట్రంలో ఎస్ఏఈఎల్ రూ.22వేల కోట్ల పెట్టుబడులు

భాగస్వామ్య సదస్సులో ఎంవోయూ కుదుర్చుకోనున్నట్లు వెల్లడి

ఈనాడు, అమరావతి: రాష్ట్రంలో పునరుత్పాదక విద్యుత్తు, బయోమాస్, డేటా సెంటర్లు, పోర్టుల రంగాల్లో రూ.22 వేల కోట్ల పెట్టుబడులు పెట్టనున్నట్లు ఎస్ఏఈఎల్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ ఒక ప్రకటనలో తెలిపింది. ప్రత్యక్షంగా 7వేల మందికి, పరోక్షంగా 70వేల మందికి ఉపాధి అవకాశాలు లభిస్తాయని పేర్కొంది. విశాఖలో ఈ నెల 14, 15 తేదీల్లో జరగనున్న భాగస్వామ్య సదస్సులో ప్రభుత్వంతో పెట్టుబడుల ప్రతిపాదనలపై ఒప్పందాన్ని కుదుర్చుకోనున్నట్లు తెలిపింది.

పెట్టుబడుల ప్రతిపాదనలు..

✦ కడప, కర్నూలు జిల్లాల్లో 1,750 మెగావాట్ల బ్యాటరీ ఎనర్జీ స్టోరేజ్ సిస్టం(బెస్) ప్రాజెక్టుల ఏర్పాటుకు ప్రతిపాదన ఉంది. ఎన్‌హెచ్‌పీసీ, సెకి లింక్డ్ టెండర్లలో వాటిని సంస్థ దక్కించుకుంది.
✦ ఒక్కొక్కటి 25 మెగావాట్ల సామర్థ్యంతో 8 బయోమాస్ ప్లాంట్ల ఏర్పాటు. వాటిద్వారా గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి అవకాశాలు.
✦ రాష్ట్రంలో అభివృద్ధి చెందుతున్న డిజిటల్ అవకాశాలు వినియోగించుకుని రూ.3వేల కోట్ల పెట్టుబడితో డేటా సెంటర్ ఏర్పాటు.
✦ మారిటైం రంగంలో లాజిస్టిక్స్‌ను బలోపేతం చేసేందుకు రూ.4వేల కోట్ల పెట్టుబడితో పోర్టు ఆధారిత మౌలిక సదుపాయాల అభివృద్ధి.

20 మంది బృందంతో పరకామణి కేసు దర్యాప్తు

- నిందితుడు రవికుమార్‌కు ఇతర రాష్ట్రాల్లోనూ ఆస్తులు
- కొన్నేళ్లలోనే ఇంత కూడబెట్టడం అసాధ్యం
- సీఐడీ డీజీ రవిశంకర్ అయ్యన్నార్

సమాచారం తెలపాల్సిన ఫోన్ నంబరు, మెయిల్ ఐడీ చూపుతున్న రవిశంకర్ అయ్యన్నార్

ఈనాడు డిజిటల్- తిరుపతి; న్యూస్‌టుడే- తిరుపతి (నేరవిభాగం): తిరుమలలో జరిగిన పరకామణి కుంభకోణం కేసు దర్యాప్తును 20 మంది సభ్యులతో ఐదు బృందాలుగా బుధవారం ప్రారంభించామని సీఐడీ డీజీ రవిశంకర్ అయ్యన్నార్ తెలిపారు. ప్రధాన కార్యాలయంలో మరో 10 మంది సాంకేతిక సిబ్బంది దర్యాప్తులో పాలుపంచుకుంటున్నారన్నారు. ఈ కేసులో నిందితుడు రవికుమార్‌కు తమిళనాడు, కర్ణాటక, హైదరాబాద్, తిరుపతిల్లో ఆస్తులున్నాయని చెప్పారు. ఇంకా ఎక్కడెక్కడ ఆస్తులున్నాయో సమగ్రంగా విచారించి డిసెంబర్ రెండో తేదీ నాటికి హైకోర్టుకు నివేదిక సమర్పిస్తామని పేర్కొన్నారు. తిరుపతిలోని పద్మావతి అతిథిగృహంలో బుధవారం సాయంత్రం ఆయన విలేకర్లతో మాట్లాడారు. 'తిరుమల శ్రీవారి ఆలయ పరకామణి చోరీ కేసు నమోదు, విచారణలో అనేక అవకతవకలు చోటుచేసుకున్నాయి. హైకోర్టు ఆదేశాల మేరకు బృందాలుగా దర్యాప్తు ప్రారంభించాం. అప్పటి తితిదే పాలకమండలి సభ్యులు, అధికారులు, పోలీసు దర్యాప్తు అధికారులను విచారించనున్నాం. 1985లో మఠంలో చేరిన రోజు నుంచి రవికుమార్ వ్యవహార శైలి, సహకరించిన అధికారుల పాత్రపైనా విచారణ జరుగుతుంది. రవికుమార్ స్థిరచరాస్తులు, బ్యాంకు లావాదేవీలు, ఆస్తుల క్రయవిక్రయాలు, బహుమానంగా ఇచ్చిన ఆస్తుల రిజిస్ట్రేషన్, ఇతర అంశాలపై సమగ్రంగా విచారణ చేపట్టనున్నాం. కొన్నేళ్లలో ఇంత ఆస్తులు కూడబెట్టడం సాధారణ ఉద్యోగికి సాధ్యం కాకపోవచ్చు' అని డీజీ పేర్కొన్నారు.

అనుబంధ విషయాలపైనా విచారణ

పరకామణి చోరీ కేసుతోపాటు సంబంధిత ఇతర అంశాలపైనా విచారణ చేపడతామని డీజీ తెలిపారు. నిందితుడి నుంచి తితిదేకు అందిన ఆస్తి పుస్తక విలువ రూ.14 కోట్లుగా చెప్పారు. మార్కెట్‌లో దాని విలువ రూ.40-50 కోట్ల మధ్య ఉంటుందని గుర్తించామన్నారు. మఠం నుంచి పరకామణి విధులకు వచ్చిన సిబ్బందిని విజిలెన్స్ అధికారులు తనిఖీ చేయలేదని తెలిపారు. రవికుమార్ ప్రస్తుతం హైదరాబాద్‌లో ఉన్నట్లు తెలిసిందన్నారు. ఈ కేసులో ఇప్పటికే కొంతమందికి నోటీసులు జారీ చేశామన్నారు.

ప్రజలు సహకరించాలి

పరకామణి చోరీ కేసు సమగ్ర దర్యాప్తునకు ప్రజల సహకారం అవసరమని, నిందితుడి వివరాలు తెలిసినవారు 94407 00921 ఫోన్ నంబరుకు లేదా adgcid@ap.gov.in మెయిల్‌కు సమాచారం ఇవ్వాలని కోరారు. సమాచారమిచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామన్నారు.

రాజధాని నిర్మాణంలో భాగస్వాములుకండి: మంత్రి నారాయణ

ఈనాడు, అమరావతి: రాజధాని అమరావతి నిర్మాణంలో భాగస్వాములు కావాలని దుబాయ్‌కి చెందిన ప్రఖ్యాత సంస్థల ప్రతినిధులకు పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి నారాయణ విజ్ఞప్తి చేశారు. ఏపీలో పెట్టుబడులు పెట్టేందుకు అనుకూల వాతావరణం ఉందని తెలిపారు. దుబాయ్ పర్యటనలో భాగంగా చివరి రోజు బుధవారం అజ్మాన్‌లో టెక్టాన్ ఇంజినీరింగ్, కన్‌స్ట్రక్షన్ కంపెనీ ఎండీ ఎస్.లక్ష్మణ్‌తో మంత్రి భేటీ అయ్యారు. విద్యుత్తు, ఆయిల్, గ్యాస్‌తో పాటు భారీ నిర్మాణ ప్రాజెక్టుల్లో టెక్టాన్‌కు 22 ఏళ్ల అనుభవం ఉంది. రిజర్వాయర్లు, పంపింగ్ స్టేషన్లు, ఎలక్ట్రికల్ సబ్‌స్టేషన్ల నిర్మాణానికి అనేక దేశాల్లో ప్రాజెక్టులు చేపట్టింది. ఏపీలో జరుగుతున్న అభివృద్ధి, గత 17 నెలల కాలంలో రాష్ట్రానికి వచ్చిన ప్రాజెక్టుల వివరాలతో పాటు అమరావతి నిర్మాణంపై ఆ కంపెనీ ప్రతినిధులకు మంత్రి వివరించారు. ఆ సంస్థ రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు ఆసక్తి కనబరిచిందని నారాయణ తెలిపారు. కార్బోనాటిక్ కంపెనీ ప్రతినిధులతోనూ మంత్రి సమావేశమై ఏపీలో నౌకా నిర్మాణం, ఏవియేషన్ రంగాల్లో పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు రావాలని ఆహ్వానించారు. బియా కంపెనీ ప్రతినిధులతో మంత్రి సమావేశమై ఏపీలో ఘన వ్యర్థాల నిర్వహణ ప్లాంట్ ఏర్పాటు చేయాలని కోరారు. రాష్ట్రంలో పురపాలక సంఘాలను డంపింగ్ యార్డుల రహితంగా మార్చాలనే లక్ష్యంతో ప్రభుత్వం పని చేస్తున్నట్లుగా వివరించారు.

టీసీఎస్‌కు భూ కేటాయింపుపై కౌంటర్ వేయండి

ప్రభుత్వానికి హైకోర్టు ఆదేశం

ఈనాడు, అమరావతి: టీసీఎస్ సంస్థకు విశాఖపట్నంలో 21.16 ఎకరాల భూమి కేటాయింపును సవాలు చేస్తూ మాజీమంత్రి వడ్డే శోభనాద్రీశ్వరరావు దాఖలుచేసిన పిల్‌పై బుధవారం హైకోర్టు విచారణ జరిపింది. పూర్తి వివరాలతో కౌంటర్ దాఖలు చేయాలని ప్రభుత్వాన్ని ఆదేశిస్తూ, విచారణను ఈ నెల 26కు వాయిదా వేసింది. హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ధీరజ్‌సింగ్ ఠాకుర్, జస్టిస్ చల్లా గుణరంజన్‌తో కూడిన ధర్మాసనం బుధవారం ఈ ఉత్తర్వులిచ్చింది. శోభనాద్రీశ్వరరావు హైకోర్టులో వేసిన పిల్‌పై బుధవారం జరిగిన విచారణలో సీనియర్ న్యాయవాది ఎ.సత్యప్రసాద్ వాదనలు వినిపించారు. భూములను విక్రయించడం లేదని ప్రభుత్వ ప్రత్యేక న్యాయవాది(ఎస్‌జీపీ)గతంలో హైకోర్టుకు తెలిపారన్నారు. ఆ తర్వాత విక్రయించేందుకు జీవో వచ్చిందన్నారు. ఎస్‌జీపీ ఎస్.ప్రణతి వాదనలు వినిపిస్తూ.. ఒప్పందాన్ని టీసీఎస్ అమలుచేస్తేనే భూమిని విక్రయించే అవకాశం ఉందన్నారు. కౌంటర్ వేసేందుకు సమయం కావాలన్నారు.

(c) eenadu

ఈనాడు
చిత్తూరు
గురువారం నవంబరు 6, 2025

జాలువారే.. తలకోన అలరారే

తలకోన జలపాతం పరవళ్లు తొక్కుతోంది. పచ్చని చెట్లు.. ఎత్తైన కొండల నడుమ కనువిందు చేస్తూ జాలువారుతుండటంతో ప్రకృతి ప్రేమికులు, పర్యాటకులను ఆకట్టుకుంటోంది. వర్షాలకు చెక్‌డ్యాంల వద్ద నీరు నిండుగా పారుతోంది. అతిథి గృహాల వద్ద ఎత్తైన చెట్లతో ఆహ్లాదకర వాతావరణం నెలకొంది. **-ఈనాడు, తిరుపతి**

దీపం వెలిగే.. తమస్సు తొలిగే

జిల్లావ్యాప్తంగా బుధవారం కార్తిక పౌర్ణమిని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. హరిహరుల ఆలయాల్లో మహిళలు పెద్ద సంఖ్యలో నేతి దీపాలు వెలిగించి ప్రత్యేక పూజలు చేశారు. పలు ఆలయాల్లో రాత్రి నిర్వహించిన జ్వాలాతోరణాలు ఆకట్టుకున్నాయి. **-న్యూస్‌టుడే బృందం**

ఏనుగుల దారిలో.. ఆకాశ వంతెన

దేశంలో ప్రతిష్ఠాత్మకంగా నిర్మిస్తున్న బెంగళూరు-చెన్నై ఎక్స్‌ప్రెస్ వే పనులు వేగంగా జరుగుతున్నాయి. ఆరు వరుసల రహదారి నిర్మాణానికి రూ.17వేల కోట్లు వెచ్చిస్తున్నారు. చిత్తూరు జిల్లాలోని పలమనేరు-మొగిలి మధ్య ఉన్న అటవీప్రాంతంలో ఏనుగులు సంచరిస్తున్న నేపథ్యంలో వాటికి ఇబ్బందులు లేకుండా భారీ వంతెనలు నిర్మిస్తున్నారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా 65 మీటర్ల ఎత్తయిన పిల్లర్లు నిర్మిస్తున్నట్లు ఎక్స్‌ప్రెస్ వే జేఈ వర్షిత్‌రెడ్డి, నిర్మాణసంస్థ ఇంజినీర్లు తెలిపారు.

- ఈనాడు, చిత్తూరు

పేదల.. జాగారణ

- వైకాపా హయాంలో ఆర్భాటపు హామీల ఫలితం
- కూటమి ప్రభుత్వం స్పందిస్తే ఎనిమిది వేల మందికి న్యాయం

రేణిగుంట మండల కేంద్రంలోని దాదాపు మూడువేల మందికి వైకాపా హయాంలో ఇంటి పట్టాలు ఇచ్చారు. ఎన్నికలకు ముందు ఈ మండలంలోని పాగలిలో స్థలాలు ఇస్తామని చెప్పినా ఎక్కడెక్కడ ఎవరెవరికి కేటాయించారో స్పష్టం చేయలేదు. దాంతో లబ్ధిదారులు అప్పట్లోనే ధర్నాకు దిగారు. ఎన్నికల్లో లబ్ధి పొందడానికే ఈ విధంగా చేశారని దుయ్యబట్టారు.

ఏర్పేడు: పాగలిలోని లేఅవుట్

ఈనాడు- తిరుపతి; న్యూస్‌టుడే, రేణిగుంట: తమకు ఇళ్ల స్థలాలు చూపండంటూ లబ్ధిదారులు కార్యాలయాల చుట్టూ కాళ్లరిగేలా తిరుగుతున్నారు. కలెక్టరేట్, ఆర్డీవో కార్యాలయాల్లో పెద్దఎత్తున వినతిపత్రాలు ఇస్తున్నారు. వైకాపా ప్రభుత్వంలో ఆ పార్టీ నేతలు క్షేత్రస్థాయిలో స్థలాలు చూపకుండానే పట్టాలు పంపిణీ చేసి మమ అనిపించారు. కూటమి ప్రభుత్వం స్పందించి ఇలాంటివారికి మేలుచేస్తే ప్రయోజనం ఉంటుంది.

రూ.లక్ష వరకు వసూలు

దరఖాస్తుదారుల్లో కొందరి నుంచి వైకాపా నేతలు రూ.లక్ష వరకు తీసుకుని స్థలాలు చూపించారు. శ్రీకాళహస్తి పట్టణంలోని రాజీవ్‌నగర్ కాలనీ ఉదంతమే ఇందుకు ప్రత్యక్ష ఉదాహరణ.

■ చిత్తూరులో అప్పట్లో ఓ తహసీల్దారు డబ్బులు తీసుకుని పట్టాలు ఇచ్చారే తప్ప స్థలం చూపలేదు. ఇందులో నేతలకూ వాటాలు అందాయి. లంచం ఇవ్వని పేదలకు రిక్తహస్తమే ఎదురైంది. కనీసం ఓ చిన్న గూడు లేనివారెందరో నేటికీ ఉన్నారు.

ఓట్లు దండుకునేందుకు వైకాపా మాయ

'నవరత్నాలు- పేదలందరికీ ఇళ్లు' కార్యక్రమంలో అర్హులందరికీ దరఖాస్తు చేసుకున్న 90 రోజుల్లో ఇంటి స్థలాలు కేటాయిస్తామని వైకాపా ప్రభుత్వం ఘనంగా ప్రకటించింది. సార్వత్రిక ఎన్నికలకు ముందు వరకూ అర్జీలు స్వీకరించింది. ఓట్లు దండుకోవడానికి 'ఇవిగో ఇంటి పట్టాలు' అంటూ కొందరికి ఆర్భాటంగా పంపిణీ చేశారు. ఏ ప్రాంతంలో స్థలాలు కేటాయించారని అడిగితే సమాధానం కరవైంది.

తిరుపతి, శ్రీకాళహస్తి, చిత్తూరులో అధికం

జగన్ ప్రభుత్వ హయాంలో 2020 డిసెంబరులో ఉమ్మడి చిత్తూరు జిల్లాలో లబ్ధిదారులకు ఇంటి పట్టాలు ఇచ్చారు. పట్టణ ప్రాంతాల్లో సెంటు, గ్రామాల్లో సెంటున్నర స్థలం మాత్రమే కేటాయించారు. అదీ కొండలు, గుట్టల్లో చూపారు. దీంతో పునాదులు వేసుకోవడానికే రూ.2 లక్షల వరకు ఖర్చవుతుందని గృహ నిర్మాణాలకు వెనకడుగు వేశారు. వీరు కాకుండా ఇంకా ఎవరైనా మిగిలి ఉన్నా ఎప్పటికప్పుడు స్థలాలు చూపిస్తామని ప్రకటించారే తప్ప ఎలాంటి చర్యలు తీసుకోలేదు. ఎన్నికల గడువు సమీపిస్తున్న తరుణంలో తిరుపతి, శ్రీకాళహస్తి, చిత్తూరు నియోజకవర్గాల్లో స్థానిక నాయకులు అధికంగా అర్జీలు తీసుకున్నారు.

ఉన్న వాటిలోనైనా కేటాయిస్తే..

ఇప్పటికీ కొన్ని కాలనీల్లో ఇంటి స్థలాలు ఖాళీగా ఉన్నాయి. రెండు జిల్లాల్లో కలిపి దాదాపు ఎనిమిది వేల మందికి సర్దుబాటు చేయవచ్చు. ఏ మండలంలోని తహసీల్దారు అక్కడ కేటాయిస్తే కొంతవరకు పేదలకు అవస్థలు తప్పుతాయి. తిరుపతి నియోజకవర్గంలోని అర్హులకు శ్రీకాళహస్తి, చంద్రగిరిలో స్థలాలు చూపించాలి. ఇప్పటికైనా ఆ దిశగా చర్యలు తీసుకుంటే పేదల సొంతింటి కల సాకారమవుతుంది.

ప్రభుత్వ పథకాలు సద్వినియోగం చేసుకోండి

చిత్తూరు(జిల్లా పంచాయతీ) : కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు షెడ్యూల్డు కులాల వారికి అమలు చేస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకుని ఆర్థికంగా అభివృద్ధి చెందాలని డీఆర్‌డీఏ పీడీ శ్రీదేవి కోరారు. డీఆర్‌డీఏ సమావేశ మందిరంలో ఎస్సీ కార్పొరేషన్ ఆధ్వర్యంలో ఎస్సీ యువతీ, యువకులకు ప్రభుత్వ పథకాలపై బుధవారం నిర్వహించిన అవగాహన సదస్సులో ఆమె మాట్లాడారు. ఎస్సీ కార్పొరేషన్ అధికారి విక్రమ్‌కుమార్‌రెడ్డి, మాల వెల్ఫేర్ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ యుగంధర్ పాల్గొన్నారు.

ఏడు లక్షల నారు మొక్కలు సిద్ధం

చిత్తూరు(వ్యవసాయం), న్యూస్‌టుడే: కుప్పంలోని సెంటర్ ఆఫ్ ఎక్స్‌లెన్స్(సీవోఈ)లో రాయితీపై పంపిణీకి కూరగాయల నారు మొక్కలు సిద్ధంగా ఉన్నాయని ఉద్యానశాఖ డీడీ మధుసూదనరెడ్డి తెలిపారు. సీవోఈలో అధిక దిగుబడులనిచ్చే, తెగుళ్లను తట్టుకునే కాకర, బీర, సొర, వంగ నారు మొక్కలు ఏడు లక్షలు అందుబాటులో ఉన్నాయని, నారు మొక్కలు కావలసిన రైతులు ఉద్యాన శాఖ అధికారులను సంప్రదించాలని కోరారు.

గోదాముకు చేరిన 2వేల ఎర్త్ పైపులు

చిత్తూరు(మిట్టూరు): జిల్లా విద్యుత్తు శాఖ గోదాముకు బుధవారం రెండు వేల ఎర్త్ పైపులు చేరాయని ఎస్ఈ ఇస్మాయిల్ అహ్మద్ తెలిపారు. ప్రస్తుతం గోదాములో నియంత్రికలు, అనుబంధ పరికరాలు అవసరమైన మేరకు అందుబాటులో ఉన్నాయన్నారు. గోదాము నుంచి తీసుకెళ్లిన నియంత్రికలు తక్షణమే అమర్చాలని, జాప్యం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు.

డిగ్రీ పరీక్షల ఫీజు చెల్లింపు ప్రారంభం

తిరుపతి(ఎస్వీయూ), న్యూస్‌టుడే: శ్రీవేంకటేశ్వర యూనివర్సిటీ పరిధిలో డిగ్రీ మూడు, ఐదో సెమిస్టర్ పరీక్షలకు ఫీజు చెల్లింపు ప్రక్రియ మొదలైనట్లు ఎస్వీయూ పరీక్షల నియంత్రణాధికారి బుధవారం తెలిపారు. ఆయా సెమిస్టర్లలో పరీక్ష రాయాలనుకున్న విద్యార్థులు నవంబర్ 14వ తేదీ లోపు ఎలాంటి అపరాధ రుసుం లేకుండా, నవంబర్ 18 వరకు అపరాధ రుసుముతో పరీక్ష ఫీజు చెల్లించవచ్చని చెప్పారు.

గ్రావెల్ గద్దలకు రూ.4 లక్షల జరిమానా

పాలసముద్రం : అక్రమంగా తమిళనాడుకు రాష్ట్రానికి తరలిస్తున్న ఎర్రమట్టి క్వారీలకు మైనింగ్ అధికారులు రూ.4 లక్షల భారీ జరిమానా విధించారు. బలిజకండ్రిగ, అత్తిమాంజేరిపేట క్వారీలపై కలెక్టరు, గనుల శాఖ డీడీకి అందిన ఫిర్యాదులపై తనిఖీలు నిర్వహించారు. 1,037 మెట్రిక్ టన్నుల గ్రావెల్ తరలించినట్లు గుర్తించారు.

రోజంతా అనిశా తనిఖీలు

రేణిగుంట, న్యూస్‌టుడే: నిత్యం వివాదాల్లో నిలిచే రేణిగుంట సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయంపై తిరుపతి అవినీతి నిరోధక శాఖ (అనిశా) అధికారులు బుధవారం దాడులు నిర్వహించారు. అదనపు ఎస్పీ విమలకుమారి మాట్లాడుతూ కార్యాలయంపై వచ్చిన ఫిర్యాదుల మేరకు ఈ దాడులు చేసినట్లు చెప్పారు. దస్త్రాలు ఇంకా పరిశీలిస్తున్నట్లు చెప్పారు. కార్యాలయంలో నగదు దొరికినట్లు సమాచారం కాగా ఈ విషయంలో తానేమీ చెప్పలేనని ఆమె తెలిపారు. ఓ విశ్రాంత ఉద్యోగి కార్యాలయ సేవల్లో పాలుపంచుకుంటుండగా అతని బ్యాగుని పరిశీలించగా అందులో న్యాయస్థానానికి చెందిన రికార్డులు ఉన్నట్లు తెలిసింది. మధ్యాహ్నం తరువాత మెల్లగా వెళ్లిపోగా అనంతరం అతనిని తీసుకువచ్చారు. దాడుల విషయం తెలిసిన వెంటనే దస్తావేజు లేఖరుల కార్యాలయాలు మూతపడ్డాయి. అధికారులు పేరు చెప్పి క్రయవిక్రయదారుల నుంచి భారీ మొత్తంలో నగదు వసూలు చేస్తున్నారన్న ఆరోపణల నేపథ్యంలో సాయంత్రానికి కొందరిని పిలిపించి విచారించారు.

సబ్ రిజిస్ట్రార్‌ను విచారిస్తున్న విభాగం అదనపు ఎస్పీ విమలకుమారి

జంటగా అలరించి.. అంతలో దూరమై

శ్రీవేంకటేశ్వర జంతు ప్రదర్శనశాలలో కొన్నాళ్లుగా చెంగు చెంగు మంటూ గంతులేసిన జంట వాలబీలు ఇక్కడి సందర్శకులకు ప్రత్యేక అనుభూతులు మిగిల్చాయి. అచ్చం కంగారూలను పోలిఉండే ఎర్రమెడ వాలబీల జంటను గుజరాత్ రాష్ట్రంలోని రాధేకృష్ణ టెంపుల్ ఎలిఫెంట్ వెల్ఫేర్ ట్రస్ట్ ఆగస్టు 27న ఇక్కడ అప్పగించింది. జూలు సందడి చేస్తూ వచ్చిన వాటిలో అక్టోబరు 31న మగ వాలబీ మృతిచెందగా టాక్సోప్లాస్మోసిస్ అనే వ్యాధి కారణమని వైద్యులు తేల్చారు. అదే సమయంలో ఆడ వాలబీ ఆరోగ్య పరిస్థితి సైతం ఆందోళనకరంగా ఉండగా మరో రెండురోజులకే అది ప్రాణాలు వదిలింది. గుజరాత్ నుంచి తీసుకుని వచ్చిన ముంగిస జాతికి చెందిన మీర్కాట్స్, కామన్ మార్మోసెట్ కోతుల ఆరోగ్య పరిస్థితిపైనా అధికారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. తుపాను సీజన్లు పూర్తయ్యేవరకు క్వారంటైన్‌లో సంరక్షించాలని నిర్ణయించారు. **- న్యూస్‌టుడే, తిరుపతి (జీవకోన)**

తుపాను నష్టంపై నివేదిక

తాత్కాలిక, శాశ్వత పరిష్కారానికి అంచనాలు

చిత్తూరు కలెక్టరేట్, న్యూస్‌టుడే: జిల్లాలో తుపాను నష్టంపై నివేదిక సిద్ధమైంది. నష్టనివారణలో భాగంగా తాత్కాలిక పనుల కోసం రూ.15 కోట్లు, శాశ్వత పరిష్కారానికి రూ.49.62 కోట్లు ఖర్చవుతాయని ప్రతిపాదనలు రూపొందించి ప్రభుత్వానికి నివేదించారు. జలవనరుల శాఖ పరిధిలో తాత్కాలిక పనులకు రూ.4.71 కోట్లు, శాశ్వత పనులకు రూ.39.30 కోట్లు అవసరమని నివేదికలో పేర్కొన్నారు.

శాఖలవారీగా ఇలా..

వ్యవసాయం	రూ.2.56 కోట్లు
ఉద్యానం	రూ.3.50 కోట్లు
ఆర్అండ్‌బీ	రూ.6.62 కోట్లు
పంచాయతీరాజ్	రూ.34.85 లక్షలు
పురపాలక శాఖ	రూ.24.00 లక్షలు
గృహనిర్మాణం	రూ.10.55 లక్షలు
ఎస్పీడీసీఎల్	రూ.8.25 లక్షలు
పశుసంవర్ధకం	రూ.1.64 లక్షలు

రేపు తితిదే డయల్ యువర్ ఈవో

తిరుమల, న్యూస్‌టుడే: తితిదే డయల్ యువర్ ఈవో కార్యక్రమాన్ని శుక్రవారం స్థానిక అన్నమయ్య భవనంలో ఉదయం 9 నుంచి 10 గంటల వరకు జరగనుంది. భక్తులు తమ సందేహాలు, సూచనలను తితిదే ఈవో అనిల్‌కుమార్ సింఘాల్‌కు ఫోన్ ద్వారా నేరుగా మాట్లాడి నివేదించవచ్చు. ■**భక్తులు సంప్రదించాల్సిన ఫోన్ నంబరు: 0877-2263261**

గుట్కా.. గుట్టలుగా

- నిషేధం ఉన్నా యథేచ్ఛగా విక్రయాలు
- కర్ణాటక నుంచి సరఫరా

స్వాధీనం చేసుకున్న గుట్కా ప్యాకెట్లు

పుత్తూరు, న్యూస్‌టుడే: ఉమ్మడి చిత్తూరు జిల్లాలో గుట్కా క్రయవిక్రయాలు చాపకింద నీరులా సాగుతున్నాయి. ప్రతి దుకాణంలో అమ్మకాలు.. కర్ణాటక నుంచి జిల్లాలోకి యథేచ్ఛగా సరఫరా అవుతున్నా.. అధికారులు నామమాత్రం తనిఖీలు నిర్వహించి చెక్‌పోస్టులు దాటిస్తూ రూ.లక్షలు దండుకుంటున్నారు. పలమనేరు, కుప్పం, పుంగనూరు ప్రాంతాల్లోని అంతర్రాష్ట్ర చెక్‌పోస్టుల నుంచి జిల్లాలోకి చేర్చుతున్నారు.

శిక్షలు లేక..

నోటి క్యాన్సర్లు వస్తున్నాయని దేశవ్యాప్తంగా గుట్కాలు నిషేధించారు. తయారీపై నిషేధం ఉన్నా జిల్లాలో నిత్యం లక్షల సంఖ్యలో ప్యాకెట్లు మార్కెట్‌లోకి చేరుతుండటం గమనార్హం. పట్టుబడిన నిందితులకు శిక్షలు పడిన దాఖలాలు లేకపోవడంతో యథేచ్ఛగా విక్రయాలు జరుగుతున్నాయి.

కొన్ని పరిశీలిస్తే..

- గతంలో పలమనేరులో రూ.కోటి విలువైన ప్యాకెట్లు నిల్వచేసిన గోదాంను అధికారులు తనిఖీ చేసి వాటిని స్వాధీనం చేసుకున్నారు.
- పుత్తూరు, నగరిలో రూ.5 లక్షల విలువైన సరకును పట్టుకుని ఓ వ్యక్తిని అరెస్టు చేశారు.
- రేణిగుంటలో రూ.2 లక్షల సరకు దొరికింది
- సత్యవేడులో ఓ ఇంట్లో ఏ సంచిలో చూసినా అవే ప్యాకెట్లు ఉండటంతో పోలీసులు విస్తుపోయారు.

సగటున రూ.75 లక్షల వ్యాపారం

హోల్‌సేల్ వ్యాపారులు బీడీ, సిగరెట్లు విక్రయించే వీధివ్యాపారుల ద్వారా చిన్న దుకాణాలకు గుట్కా సరఫరా చేస్తున్నారు. అతను ప్యాకెట్ రూ.5-10లకు విక్రయిస్తే క్షేత్రస్థాయిలో రూ.20 వరకు విక్రయిస్తున్నారు. పుత్తూరు, నగరి, సత్యవేడు, శ్రీకాళహస్తి, తిరుపతి వంటి ప్రాంతాల్లో రూ.లక్షల్లో వ్యాపారం సాగుతోంది. సగటున జిల్లాలో రూ.75 లక్షల వ్యాపారం ఉన్నట్లు అంచనా.

చర్యలు తీసుకోవాలి

గుట్కా, పాన్‌మసాలాతో నోటి క్యాన్సర్ వచ్చే అవకాశం ఉంది. పిల్లలు సైతం వీటికి అలవాటు పడుతున్నారు. నిషేధిత ఉత్పత్తుల విక్రయాలపై అధికారులు కఠిన చర్యలు తీసుకోవాలి.

- డా.చంద్రశేఖర్, సూపరింటెండెంట్, పుత్తూరు

పాలన.. ప్రక్షాళన

- క్లస్టర్, గ్రేడ్-4, 5 పంచాయతీల రద్దు
- రూర్బన్ పంచాయతీలుగా నాలుగు

జిల్లా పంచాయతీ కార్యాలయం

పల్లె పాలనలో కూటమి ప్రభుత్వం ప్రక్షాళన చేపట్టింది.. క్లస్టర్ వ్యవస్థతోపాటు గ్రేడ్-4, 5 పంచాయతీలు రద్దుచేసి గ్రేడ్-3కే పరిమితం చేసింది.. గ్రామ సచివాలయ వ్యవస్థను వాటికి అనుసంధానం చేసి.. స్వతంత్ర పాలనా యూనిట్లుగా పంచాయతీలను ప్రకటించి సంస్కరణల అమలుకు శ్రీకారం చుట్టింది. **- న్యూస్‌టుడే, చిత్తూరు (జిల్లా పంచాయతీ)**

జిల్లాలో గ్రామ పంచాయతీలు : **696**
రూర్బన్ పంచాయతీలు : **4**
గ్రేడ్-1 పంచాయతీలు: **61**
గ్రేడ్-2: **214**
గ్రేడ్-3: **417**

సిబ్బంది ఎంతమందంటే

విభాగం	మొత్తం
రూర్బన్	21
గ్రేడ్-1	20
గ్రేడ్-2	12
గ్రేడ్-3	9

ఉద్యోగోన్నతులు సైతం..

గ్రేడ్-4, 5 కార్యదర్శులకు గ్రేడ్-3, 2 పంచాయతీ అభివృద్ధి అధికారులు(పీడీవో)గా ఉద్యోగోన్నతి కల్పించనున్నారు. క్లస్టర్ వ్యవస్థలు రద్దు చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. పంచాయతీరాజ్ కమిషనరేట్ నుంచి ఆదేశాలు రాగానే నూతన విధానం అమల్లోకి వస్తుంది.

- సుధాకర్‌రావు, డీపీవో, చిత్తూరు

విభజన ఇలా..

- ■ పదివేల జనాభా లేదా ఏడాదికి రూ.కోటి ఆపై ఆదాయం ఉన్న కాణిపాకం, గంగవరం, కార్వేటినగరం, వీకోట పంచాయతీలను రూర్బన్ పంచాయతీలుగా ఎంపిక చేశారు.
- ■ నాలుగువేల నుంచి పదివేల మంది జనాభా, ఏడాదికి రూ.50 లక్షలు ఆపై ఆదాయం లేదా మండల కేంద్రంగా ఉన్న 61 గ్రేడ్-1 పంచాయతీలు ఎంపిక చేశారు.
- ■ 214 పంచాయతీలను గ్రేడ్-2గా, 417 పంచాయతీలను గ్రేడ్-3గా ఎంపిక చేశారు.

కంపెనీ గోవింద.. సొమ్ములూ గోవిందా..!

తిరుపతి(నేరవిభాగం), న్యూస్‌టుడే: రూ.కోటి ఇస్తే.. రూ.కోటిన్నర ఇస్తామని నమ్మించి కాజేసిన వైనం వెలుగులోకి వచ్చింది. తిరుపతి పడమర సీఐ మురళీ మోహన్ వివరాల మేరకు.. 'తిరుపతి-కరకంబాడి రోడ్డులోని ఆరెంజ్ ఆపార్ట్‌మెంట్‌లో స్నేహితులు చైతన్య, వెంకటేష్ నివసిస్తున్నారు. వారు కువైట్‌లో ఉద్యోగం, వ్యాపారాలు చేసి కొంత డబ్బు సంపాదించారు. షేర్ మార్కెట్‌ను పరిశీలిస్తుండగా.. అంగారియా ట్రేడ్ ప్రాఫిట్ కంపెనీ కనిపించింది. అందులో పెట్టుబడులకు సిద్ధపడగా.. గోవింద, గోపాల కంపెనీలో పెట్టుబడులు పెడితే భారీగా ఆదాయం వస్తుందని కొందరు మోసం చేశారు. తమ కంపెనీ బ్రాంచ్ తిరుపతి టౌన్‌క్లబ్ కూడలిలోని అపార్ట్‌మెంట్‌లో ఉందని నమ్మించారు. అక్కడికి వెళ్లి మాట్లాడితే రూ.కోటి ఇస్తే.. గంటలో రూ.కోటిన్నర మీ ఖాతాల్లో జమవుతుందని చెప్పారు. వారి మాటలు విని మంగళవారం రూ.కోటి నగదు తీసుకుని వారి కార్యాలయానికి వెళ్లారు. నగదు తీసుకున్న ఆ వ్యక్తులు గంటలో రూ.కోటిన్నర ఖాతాల్లో పడినట్లు చరవాణికి సమాచారం వస్తుందని చెప్పారు. ఎంతకూ సమాచారం రాకపోవడం, నిందితులు అప్పటికే అపార్ట్‌మెంట్‌కు తాళంవేసి మాయంకావడంతో పోలీసులను ఆశ్రయించారు.

అతివేగం.. అపరాధం

జాతీయ రహదారిపై అతివేగానికి పోలీసులు కళ్లెం వేయనున్నారు. నాయుడుపేట- పూతలపట్టు జాతీయ రహదారిలో నిత్యం రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయి. డీఎస్పీ చెంచుబాబు బుధవారం పెళ్లకూరు మండలం పెన్నేపల్లి సమీపంలో స్పీడ్‌గన్ పనితీరు పరిశీలించారు. **- న్యూస్‌టుడే, నాయుడుపేట**

సర్వదర్శనానికి 12 గంటలు

తిరుమల : శ్రీవారి సర్వదర్శనానికి 12 గంటల్లో, రూ.300 టికెట్లు కలిగిన భక్తులకు మూడు గంటల్లో దర్శనం లభించనుంది.

104 FM Tirupati
ఈఎఫ్‌ఎమ్ కార్యక్రమాలు
సోమవారం నుంచి శుక్రవారం

కార్యక్రమము	ప్రసార వేళలు
ఉషోదయం	ఉ॥ 5 - ఉ॥ 7
ఈ-మార్నింగ్స్	ఉ॥ 7 - ఉ॥ 11
నువ్వానేనా	ఉ॥ 11 - మ॥ 2
సత్యభామ	మ॥ 2 - సా॥ 5
లైట్ తీస్కో	సా॥ 5 - రా॥ 9
సరదాగా కాసేపు	రా॥ 9 - రా॥ 12
బ్యాక్ టు బ్యాక్ సాంగ్స్	రా॥ 12 - తె॥ 5

/Eenadufm
For Advertising on Eenadu FM Contact
8008555167, 9154991499

ఉపాధ్యాయులకు ఆటవిడుపు

రాష్ట్రంలో మొదటిసారిగా క్రీడాపోటీలు

చిత్తూరు విద్య, న్యూస్‌టుడే: కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత విద్యావ్యవస్థలో మార్పులు తెస్తోంది. బోధనతో బిజీగా ఉండే ఉపాధ్యాయులకు ఆటవిడుపు కల్పిస్తూ విద్యాశాఖ ఉత్తర్వులు జారీ చేసింది. గురువుల్లో శారీరక దృఢత్వం పెరిగేలా.. ఒత్తిడిని అధిగమించేందుకు, బృంద స్ఫూర్తి పెంపొందించుకునేందుకు ఆటల పోటీలు నిర్వహించనున్నారు. పాఠశాల క్రీడా సమాఖ్య ఆధ్వర్యంలో మండల డివిజన్, జిల్లా, రాష్ట్ర స్థాయుల్లో పోటీలు జరుగుతాయి. ఇందుకు సంబంధించి పాఠశాల విద్యాశాఖ షెడ్యూల్ విడుదల చేసింది.

ఏమేం ఆటలంటే..

ఉపాధ్యాయులకు క్రికెట్, ఉపాధ్యాయినులకు త్రోబాల్ పోటీలు

నిర్వహణ బాధ్యతలు ఇలా..

మండల స్థాయిలో మండల స్పోర్ట్స్ కోఆర్డినేటర్, ఎంఈవో-1, 2. ■ డివిజన్ స్థాయిలో డివిజన్ కోఆర్డినేటర్, డీవైఈవో. ■ జిల్లా స్థాయిలో జిల్లా పాఠశాల క్రీడా సమాఖ్య కార్యదర్శి, డీఈవో. ■ రాష్ట్ర స్థాయిలో పాఠశాల క్రీడా సమాఖ్య రాష్ట్ర కార్యదర్శి, ఏడీ జేడీ (కోఆర్డినేషన్), జేడీ (ఎస్ఈఆర్-1, 2).

ఎప్పుడంటే..

మండల స్థాయిలో ఈ నెల 15, 16 తేదీల్లో, డివిజన్ స్థాయిలో ఈ నెల 22, 23 తేదీల్లో, జిల్లా స్థాయిలో ఈ నెల 28, 29, 30 తేదీల్లో, రాష్ట్ర స్థాయిలో డిసెంబరు 6, 7 తేదీల్లో గాని 13, 14, 15 తేదీల్లో గాని రాష్ట్ర స్థాయిలో పోటీలు నిర్వహిస్తారు.

జట్ల కూర్పు ఇలా..

మండల స్థాయి జట్లను నిర్వహణ బాధ్యతలు చూసే కమిటీ ఎంపిక చేస్తుంది. ■ ఉపాధ్యాయుల క్రికెట్ జట్టులో ఎంఈవో/ప్రధానోపాధ్యాయుడు, పీఈటీ ఒకరు చొప్పున, ముగ్గురు లాంగ్వేజి స్కూల్ అసిస్టెంట్లు, నలుగురు నాన్ లాంగ్వేజి స్కూల్ అసిస్టెంట్లు, ఏడుగురు సెకండరీ గ్రేడ్ టీచర్స్ కలిసి 16 మందితో జట్టును ఎంపిక చేస్తారు. ■ ఉపాధ్యాయినుల త్రోబాల్ జట్టులో ఎంఈవో / ప్రధానోపాధ్యాయిని, పీఈటీ ఒకరు చొప్పున, ఇద్దరు లాంగ్వేజి స్కూల్ అసిస్టెంట్లు, ముగ్గురు నాన్ లాంగ్వేజి స్కూల్ అసిస్టెంట్లు, ఐదుగురు ఎస్జీటీలు కలిపి 12 మంది జట్టులో ఉంటారు.

(c) eenadu

వడమాలపేట: యోగుల పర్వతంపై కార్తీకదీపాన్ని వెలిగిస్తున్న ప్రతాప్ స్వామీజీ

పుత్తూరు: సదాశివేశ్వరాలయంలో

వాకాడు శివాలయంలో జ్వాలా తోరణం

తిరుపతి: కపిలేశ్వరాలయంలో అన్నాభిషేకం అనంతరం నిమజ్జనోత్సవం

దీపాలు వెలిగించి మొక్కులు తీర్చుకుంటున్న భక్తులు

కార్తికం.. శివాత్మకం

కార్తిక పౌర్ణమిని పురస్కరించుకొని బుధవారం ఉమ్మడి చిత్తూరు జిల్లాలోని ఆలయాలు భక్తులతో పోటెత్తాయి. పలు ఆలయాల్లో శివలింగాలకు అన్నాభిషేకాలు నిర్వహించారు. పలు ప్రాంతాల్లో జ్వాలాతోరణం వెలిగించారు. తిరుపతి కపిలతీర్థంలో భక్తులు కోనేరు వద్ద దీపాలు వెలిగించి మొక్కులు తీర్చుకున్నారు. వడమాలపేట, రామచంద్రాపురం మండలాల సరిహద్దులోని యోగుల పర్వతంపై ప్రతాప్‌స్వామీజీ ఆరడుగుల దీపాన్ని వెలిగించారు. అల్పిశి పౌర్ణమి(తమిళ) సందర్భంగా కాణిపాకం శ్రీ వరసిద్ధి వినాయకస్వామి వారికి అన్నాభిషేకం వేడుకగా నిర్వహించారు. స్వామివారికి అలంకరించిన అన్నాన్ని పుష్కరిణిలో నిమజ్జనం చేశారు. **- న్యూస్‌టుడే బృందం**

చింత తీరేలా.. చెంతనే ఛార్జింగ్

- 26 ఉప కేంద్రాల్లో ఏర్పాటుకు చర్యలు
- జాతీయ రహదారుల పక్కనే ఉండేలా సన్నాహాలు

తిరుపతి కలెక్టరేట్, చిత్తూరు (మిట్టూరు), న్యూస్‌టుడే: ఎక్కువ దూరం ప్రయాణించాలంటే విద్యుత్తు వాహన చోదకులకు ఒకటే భయం. ఛార్జింగ్ అయిపోయి ఎప్పుడు వాహనాలు ఆగిపోతాయోనని ఆందోళన చెందుతుంటారు. ఎందుకంటే వాహనాల వినియోగం పెరిగినంతగా ఛార్జింగ్ కేంద్రాలు అందుబాటులో లేకపోవడమే అందుకు కారణం. ఈ చింత తీర్చేందుకు చెంతనే కేంద్రాలు ఉండేలా ఏపీఎస్పీడీసీఎల్ ముమ్మర కసరత్తు చేస్తోంది. తొలుత జాతీయ రహదారి పక్కన ఉన్న విద్యుత్తు ఉప-కేంద్రాల్లో ఏర్పాటుకు అధికారులు సన్నాహాలు చేస్తున్నారు.

విద్యుత్తు వాహనాల వినియోగం రోజురోజుకు పెరుగుతోంది. కాలుష్య నియంత్రణకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎలక్ట్రిక్ వాహన(ఈవీ) వినియోగాన్ని ప్రోత్సహిస్తున్నాయి. పెరుగుతున్న ఇంధన ధరలకు భయపడి వినియోగదారులు సైతం ఈవీల కొనుగోలువైపే ఆసక్తి కనబరుస్తున్నారు. ఈవీ ఫాస్ట్ ఛార్జింగ్ కేంద్రాలకు సైతం డిమాండ్ పెరుగుతోంది. ఎక్కువ సంఖ్యలో ఈవీ ఛార్జింగ్ స్టేషన్లు ఏర్పాటుకు కేంద్ర పవర్ కార్పొరేషన్, ఏపీఎస్పీడీసీఎల్ డిస్కం చర్యలు చేపట్టింది.

ముమ్మర కసరత్తు ఇలా..

ప్రస్తుతం చిత్తూరు జిల్లాలో 32, తిరుపతి జిల్లాలో 47 ఎలక్ట్రికల్ వాహనాల ఛార్జింగ్ కేంద్రాలున్నాయి. మరిన్ని ఛార్జింగ్ కేంద్రాలు అందుబాటులోకి తెచ్చేందుకు విద్యుత్తు సంస్థ అధికారులు తొలుత చిత్తూరు జిల్లాలో జాతీయ రహదారులు పక్కన ఉన్న 26 ఉప-కేంద్రాల్లో ఏర్పాటుకు గుర్తించారు. వివరాలను ఉన్నతాధికారులకు నివేదించారు.

ఉమ్మడి జిల్లాలో ఇలా..
ప్రస్తుతం ఉన్న ఈవీ ఛార్జింగ్ కేంద్రాలు: 79
అదనంగా ప్రతిపాదిస్తున్నవి: 59

త్వరలో ప్రభుత్వ కార్యాలయాల్లోనూ..

ఈ ప్రక్రియ పూర్తి కాగానే రహదారులు, జాతీయ రహదారుల పక్కన ఉన్న ప్రభుత్వ కార్యాలయాలు, ప్రభుత్వ స్థలాల్లో ఛార్జింగ్ కేంద్రాలు ఏర్పాటు అంశాన్ని పరిశీలిస్తున్నామని ఎస్పీడీసీఎల్ డైరెక్టర్ అయూబ్‌ఖాన్ పేర్కొన్నారు. మంగళవారం ఆయన చిత్తూరు, బంగారుపాళ్యం తదితర ప్రాంతాల్లో ఛార్జింగ్ స్టేషన్ల పనితీరు, విద్యుత్తు వాడకం తదితర అంశాలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఛార్జింగ్ కేంద్రాల ఏర్పాటు దరఖాస్తుదారులకు వీలైనంత త్వరగా విద్యుత్తు కనెక్షన్లు మంజూరు చేస్తున్నామన్నారు.

ముద్ర పడితేనే ముద్ద..!

జిల్లాలో 74,955 మంది కార్డుదారులు ఈ-కేవైసీకి దూరం

పుంగనూరు, న్యూస్‌టుడే: రేషన్‌కార్డుదారులు నిత్యావసర సరకులు చౌకదుకాణాల ద్వారా పొందడానికి ఈ-కేవైసీ చేయించుకోవాలి. కార్డులో ఎంతమంది ఉంటే అందరూ వేలిముద్ర వేయాలి. ఈ విషయాన్ని రేషన్ డీలర్లు ఎంతగా ప్రచారం చేసినా వినియోగదారులు పట్టించుకోవడం లేదు. వేలిముద్ర వేస్తేనే ఐదు వేళ్ల లోపలికి వెళ్లే పరిస్థితి నెలకొంది.

రేషన్ పొందకుండా 8-12% మంది

ప్రతి నెలా 8 నుంచి 12 శాతం కార్డుదారులు రేషన్ సరకులు తీసుకోవడం లేదని గణాంకాలు చెబుతున్నాయి. ప్రభుత్వ సంక్షేమ పథకాల కోసం రేషన్‌కార్డులు పొంది సరకులు తీసుకోని వారు, డీలర్లు సక్రమంగా సరకులు ఇవ్వక తీసుకోలేని లబ్ధిదారులు, బోగస్ రేషన్‌కార్డులు, స్థానికేతరులు ఉన్నట్లు గుర్తించారు.

ఐదేళ్లకోసారి నవీకరణ

ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలుకు రేషన్‌కార్డు కొలమానం. ఐదేళ్లకోసారి కేంద్ర ప్రభుత్వ సూచనల మేరకు అందులో వివరాలు నవీకరించాల్సి ఉంటుంది. చిన్నపిల్లలను చేర్చడం, చనిపోయినవారి పేర్లు తొలగించడం చేయాలి. అప్పుడే పథకాలకు ఎంత మంది అర్హులనే విషయాలు తెలుస్తాయి. ఇళ్ల స్థలాలు, పింఛన్లు మంజూరు కావాలంటే రేషన్‌కార్డే ప్రధానం. ఈ మధ్య చేపట్టిన ఈ-కేవైసీ కార్యక్రమంలో జిల్లాలో 74,955 మంది వేలిముద్ర వేయకపోవడంతో వీరు రేషన్ బియ్యానికి నోచుకోలేదు.

ఈ-కేవైసీ నమోదు చేసుకుంటున్న కార్డుదారుడు (పాతచిత్రం)

చర్యలు తీసుకుంటాం

జిల్లాలో ఇప్పటివరకు ఈకేవైసీ కాని లబ్ధిదారులు వెంటనే చేసుకోవాలి. కార్డులో ఉన్న ప్రతి ఒక్కరికి ఈ-కేవైసీ తప్పనిసరి. ఈ ప్రక్రియను వెంటనే పూర్తిచేయడానికి చర్యలు తీసుకుంటాం.
- శంకరన్, డీఎస్వో, చిత్తూరు

జిల్లా గణాంకాలిలా..	
రేషన్‌కార్డులు	5,43,224
కార్డుల్లోని సభ్యులు	16,94,463
ఈ-కేవైసీ పూర్తయినవారు	15,71,016
పెండింగ్	74,955

వరసిద్ధుడి ఆలయానికి రూ.5 లక్షల విరాళం

కాణిపాకం, న్యూస్‌టుడే: శ్రీ వరసిద్ధి వినాయకస్వామి నిత్యాన్నదాన పథకానికి రూ.2.5 లక్షలు, గో సంరక్షణ ట్రస్టుకు రూ.2.5 లక్షలు మొత్తం రూ.5 లక్షల విరాళాన్ని తిరుచానూరుకు చెందిన శ్రీ పద్మావతి స్కూల్ అధినేత ప్రణీత్.. ఆలయ ఈవో పెంచల కిషోర్‌కు బుధవారం రాత్రి అందజేశారు.

దెబ్బతిన్న పీఆర్ రోడ్లకు రూ.24.66 కోట్లు

చిత్తూరు జడ్పీ: మొంథా తుపాను దెబ్బకు జిల్లాలోని పంచాయతీరాజ్ రోడ్లకు రూ.24.66 కోట్లు నష్టం వాటిల్లింది. జిల్లా వ్యాప్తంగా 15 రోడ్లకు సంబంధించి 45.41 కి.మీ రహదారులు దెబ్బతినగా 30.45కి.మీ కోతకు గురయ్యాయి. ఈ రోడ్లకు తాత్కాలిక పనులు చేపట్టడానికి రూ.34.85 లక్షలు అవసరమని ప్రభుత్వానికి జిల్లా అధికారులు నివేదించారు.

ప్రకృతి వ్యవసాయంపై క్షేత్రస్థాయి పరిశీలన

చిత్తూరు(వ్యవసాయం): ప్రకృతి వ్యవసాయం శిక్షణలో భాగంగా తవణంపల్లె మండలం టి.పుత్తూరులో మహిళా రైతులు సాగు చేసిన పంటలను ఐసీఆర్‌పీలు పరిశీలించారు.

బ్రో.. ఆడేద్దామా..!

- ❖ జాతీయ స్థాయిలో ఐఐటీ విద్యార్థులకు క్రీడలు
- ❖ వేదికలుగా తిరుపతి, హైదరాబాద్, మద్రాస్ ఐఐటీలు

తిరుపతి ఐఐటీ

ఏర్పేడు, న్యూస్‌టుడే: నిత్యం పుస్తకాలతో కుస్తీపడుతూ సాంకేతిక పరిశోధనలపై దృష్టి సారించే ఐఐటీ విద్యార్థుల్లో మానసికోల్లాసం కలిగించేందుకు ఆటల పోటీలు నిర్వహించనున్నారు. ఇందుకు తిరుపతి, హైదరాబాద్, మద్రాస్ ఐఐటీలు సంయుక్త వేదికలు కానున్నాయి. ఈ నేపథ్యంలో దేశంలోని 23 ఐఐటీల విద్యార్థులకు క్రీడా పోటీలు నిర్వహించి. . వారిలోని ఛాంపియన్‌లను ప్రకటించనున్నారు.

ఒక్కో ఐఐటీ నుంచి 230 మంది క్రీడాకారులు బరిలోకి దిగనున్నారు. ఈ నేపథ్యంలో సుమారు ఐదు వేల మందితో క్రీడాపోటీలను వైభవంగా నిర్వహించేందుకు చర్యలు చేపట్టారు. ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా క్రీడలను విభజించి ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, తమిళనాడులోని ఐఐటీల్లో నిర్వహించేందుకు శ్రీకారం చుట్టారు. దీనిపై ఇప్పటికే అన్ని ఐఐటీలకు మార్గనిర్దేశకాలు జారీ చేశారు.

ఎప్పటి నుంచి అంటే..

డిసెంబర్ 14 నుంచి తొమ్మిది రోజులు.

ఎక్కడెక్కడ ఏయే క్రీడలు

- **తిరుపతి:** చెస్, వెయిట్ లిఫ్టింగ్, టెన్నిస్.
- **హైదరాబాద్:** మహిళలు, పురుషుల విభాగాల్లో అథ్లెటిక్, వాలీబాల్, పురుషుల విభాగంలో క్రికెట్, ఫుట్‌బాల్, హాకీ.
- **మద్రాస్:** మహిళలు, పురుషుల విభాగంలో బ్యాడ్మింటన్, బాస్కెట్‌బాల్, టేబుల్ టెన్నిస్.

మద్యం దుకాణం వద్దని నిరసన

నిరసన తెలియజేస్తున్న మహిళలు

పుత్తూరు, న్యూస్‌టుడే: పట్టణంలోని తిరుపతి-అరక్కోణం రోడ్డు రామానాయుడు కాలనీలో గౌడ వైన్స్ దుకాణాన్ని ప్రారంభించేందుకు బుధవారం సన్నద్ధమయ్యారు. విషయం తెలిసిన మహిళలు వచ్చి తమ వార్డులో మద్యం దుకాణం వద్దని, అధికారులు మద్యం దుకాణదారులతో కుమ్మక్కై మార్పు చేస్తున్నారని ఆరోపించారు. దీనికి సమీపంలోనే ఆర్టీసీ బస్టాండ్, మెడికల్ షాపులు ఉన్నాయని, ఆర్టీసీ బస్టాండ్‌లోకి బస్సులు వెళ్లే మార్గంలో ఓపెన్ స్థలం ఉందని, అక్కడ మందుబాబుల ఆగడాలు పెరిగే అవకాశం ఉందన్నారు. పోలీసులు మహిళలతో మాట్లాడి మద్యం దుకాణ ప్రారంభోత్సవాన్ని తాత్కాలికంగా నిలిపివేశారు.

అప్పులు చెల్లించలేక యువకుడి ఆత్మహత్య

నితిన్ (పాత చిత్రం)

నింద్ర, న్యూస్‌టుడే: వివిధ ప్రైవేటు ఫైనాన్స్ కంపెనీల్లో చేసిన అప్పులకు ఈఎంఐలు చెల్లించలేక ఒత్తిడికి గురైన నింద్ర దళితవాడకు చెందిన యువకుడు నితిన్(20) ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. నగరి రూరల్ సీఐ భాస్కర్ కథనం మేరకు.. స్థానిక దళితవాడకు చెందిన వెంకటేశ్, గీర్వాణి దంపతుల కుమారుడు నితిన్ తమిళనాడు రాష్ట్రం పెరియపాళెం వద్ద ఉన్న ఓ కంపెనీలో కొద్దిరోజులు పనిచేశాడు. నెలరోజుల నుంచి కంపెనీకి వెళ్లడం మానేశాడు. కుటుంబ అవసరాలు, ద్విచక్ర వాహనం కొనుగోలుకు నగరి, పిచ్చాటూరు, తిరుపతి ప్రాంతాల్లో ఏడు రుణాలు తీసుకున్నాడు. వాటి ఈఎంఐలు సకాలంలో చెల్లించకపోవడంతో సదరు ఫైనాన్స్ కంపెనీల ప్రతినిధులు ఒత్తిడి చేశారు. దీంతో మానసికంగా కుంగిపోయిన అతడు సరస్వతి కాటన్ మిల్లు వద్ద బుధవారం ఉరి వేసుకున్నాడు. ఎస్సై మల్లికార్జున కేసు దర్యాప్తు చేస్తున్నారు.

ద్విచక్ర వాహనాలు ఢీ: యువకుడి మృతి

చిత్తూరు గ్రామీణ, న్యూస్‌టుడే: రహదారి ప్రమాదంలో దిగువమాసాపల్లె పంచాయతీ ఒంటిళ్లు కృష్ణాపురానికి చెందిన యశ్వంత్ (24) దుర్మరణం పాలయ్యాడు. బుధవారం ద్విచక్ర వాహనంపై స్వగ్రామానికి బయలుదేరాడు. ఐనవేడుకు చెందిన కార్తీక్ ద్విచక్ర వాహనంపై ఎదురుగా వస్తున్నాడు. బంగారెడ్డిపల్లె వద్ద వీరి వాహనాలు ఢీకొన్నాయి. వీరిద్దరికీ తీవ్రగాయాలవగా స్థానికులు చిత్తూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అప్పటికే యశ్వంత్ మృతి చెందినట్లు వైద్యులు నిర్ధరించారు. కార్తీక్‌ను మెరుగైన చికిత్స నిమిత్తం ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు.

రాష్ట్ర స్థాయి పోటీలకు నగరి విద్యార్థులు

నగరి, న్యూస్‌టుడే: రాష్ట్ర స్థాయి అథ్లెటిక్ పోటీలకు సత్రవాడ జడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులు రితిక, యోగమాధవన్ ఎంపికయ్యారని ప్రధానోపాధ్యాయుడు గుణశేఖర్ తెలిపారు. అన్నమయ్య జిల్లా మదనపల్లెలో జరిగిన ఉమ్మడి చిత్తూరు జిల్లా స్థాయి పోటీల్లో అండర్-14 విభాగంలో షాట్‌పుట్, లాంగ్‌జంప్‌లో యోగమాధవన్ ప్రథమ స్థానం, బాలికల విభాగంలో షాట్‌పుట్‌లో కె.రితిక ద్వితీయ స్థానం కైవసం చేసుకున్నారన్నారు. బుధవారం పాఠశాలలో విద్యార్థులను ప్రత్యేకంగా అభినందించామన్నారు. పీఈటీ ప్రకాష్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

విద్యార్థులను అభినందిస్తున్న హెచ్‌ఎం గుణశేఖర్, ఉపాధ్యాయులు

శతకాల మోత..!

డ్రాగా ముగిసిన అండర్-14 క్రికెట్ పోటీలు

ప్రణవ్ గోవర్ధన్ (151 పరుగులు) తరుణ్‌కుమార్‌రెడ్డి (4 వికెట్లు)

కడప క్రీడలు, న్యూస్‌టుడే: ఏసీఏ సౌత్ జోన్ అండర్-14 మల్టీ డే క్రికెట్ టోర్నమెంట్‌లో రెండో రౌండ్ క్రికెట్ పోటీలు డ్రాగా ముగిశాయి. చిత్తూరు, అనంతపురం జట్లు తొలి ఇన్నింగ్స్ ఆధిక్యాన్ని సాధించడంతో వారి ఖాతాల్లో మూడేసి పాయింట్లు జమయ్యాయి. ఈ జట్ల ఆటగాళ్లు శతకాల మోత మోగించారు. ● వైఎస్‌ఆర్‌ఆర్-ఏసీఏ స్టేడియంలో 6 వికెట్ల నష్టానికి 184 పరుగుల ఓవర్‌నైట్ స్కోరుతో రెండో రోజు (బుధవారం) బ్యాటింగ్‌ను ఆరంభించిన నెల్లూరు జట్టు 66.1 ఓవర్లలో 226 పరుగులు చేసి ఆలౌట్ అయింది. చిత్తూరు బౌలర్లలో తరుణ్ కుమార్‌రెడ్డి 4, రిక్షన్ సాయి 3 వికెట్లు తీసుకున్నారు. అనంతరం చిత్తూరు జట్టు 75 ఓవర్లలో 6 వికెట్లు కోల్పోయి 325 పరుగులు చేసి మొదటి ఇన్నింగ్స్ డిక్లేర్ చేసింది. జట్టులో ప్రణవ్ గోవర్ధన్ 151, మణిదీప్ 90 పరుగులు చేశారు. నెల్లూరు జట్టు తన రెండో ఇన్నింగ్స్‌లో మ్యాచ్ ముగిసే సమయానికి 4 ఓవర్లలో 2 వికెట్లు కోల్పోయి 26 పరుగులు చేసింది. మ్యాచ్ డ్రాగా ముగిసింది. చిత్తూరు జట్టుకు తొలి ఇన్నింగ్స్ ఆధిక్యం రావడంతో 3 పాయింట్లు లభించాయి.

హామీల అమలులో విఫలం

చిత్తూరు కలెక్టరేట్, న్యూస్‌టుడే: విద్యార్థులకు ఇచ్చిన ఎన్నికల హామీల అమలులో రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం విఫలమైందని ఏఐఎస్‌ఎఫ్ జాతీయ కార్యదర్శి శివారెడ్డి ధ్వజమెత్తారు. విద్యారంగ సమస్యల పరిష్కారం కోరుతూ ఇచ్ఛాపురం నుంచి హిందూపురం వరకు జరుగుతున్న బస్సు యాత్ర బుధవారం చిత్తూరుకు చేరుకుంది. కలెక్టరేట్ వద్ద జరిగిన సభలో ఆయన మాట్లాడారు. ఈ నెల 12న అనంతపురంలో ముగింపు సభ నిర్వహిస్తామన్నారు. నాయకులు దినేష్, చలపతి, దినేష్, మస్తాన్, నాగభూషణం, ప్రవీణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

కలెక్టరేట్ ఎదుట ఏఐఎస్‌ఎఫ్ శ్రేణులు

కొండల అంచుల్లో.. ప్రమాదకర పనుల్లో

బెంగళూరు-చెన్నై ఎక్స్‌ప్రెస్ వే పనులు వేగంగా జరుగుతున్నాయి. ఇందుకు కొండలను తవ్వాల్సి వస్తోంది. దీంతో అక్కడ భారీ కొండల తవ్వకాల పనుల్లో కార్మికులు ప్రమాదకరంగా పనులు చేస్తున్నారు. భారీ కొండలను యంత్రాల సాయంతో తొలగిస్తుండగా వాటి ద్వారా వచ్చే దుమ్ముతో పాటు ఉన్నపళంగా విరిగిపడే రాళ్ల మధ్యనే కూలీలు పనిచేస్తున్నారు. ఎప్పుడు ఏ రాయి వచ్చి పడుతుందో.. ఎక్కడ ఏ బండ జారుతుందో తెలియక బతుకు జీవనం కోసం ప్రమాదకర పరిస్థితుల్లో మొగిలిఘాట్ వద్ద ఇలా పనుల్లో నిమగ్నమైన కూలీలు కనిపించారు.
- ఈనాడు, చిత్తూరు, న్యూస్‌టుడే, బంగారుపాళ్యం

EENADU Classifieds

HEALTH & CARE

PAEDIATRIC

శ్రీవిష్ణు చిన్నపిల్లల హాస్పిటల్: డా॥ కె.కీర్తన (M.D., Pediatrics, SVMC & Ex. Senior Resident RUIA, Fellow in Neonatology) పురిటి బిడ్డలు & చిన్నపిల్లల వైద్యనిపుణులు, 24X7 ఎమర్జెన్సీ కేసులు చూడబడును. మనోహరి హాస్పిటల్ ప్రక్కన, రెడ్డి & రెడ్డి కాలనీ, తిరుపతి ✆ 63035 53359.

REAL ESTATE

PLOT FOR SALE

GENERAL

INVESTMENT PLOTS/ Farm House Plots/ Villa Plots for Sale: Lucky Ventures (India's No-1 Real Estate Company). ✆ 91145 61456.

తిరుపతి- చంద్రగిరి టౌన్‌లో మెయిన్‌రోడ్డుకు ఆనుకొని హౌస్ - విల్లా - హోమ్‌స్టే & అపార్ట్‌మెంట్ కట్టుకునే TUDA అప్రూవల్ కొత్త వెంచర్‌లో కమర్షియల్ - రెసిడెన్షియల్ - ఇన్వెస్ట్‌మెంట్ కొరకు 100% వాస్తు Plots అమ్మబడును. సంప్ర 9505502346.

JOBS

WANTED: Immediately High School English and Social for a Reputed School in Mangalam, Tirupati. Cont: ✆ 81794 67247.

తిరుపతి, తిరుమల బైపాస్‌రోడ్డు, ప్రముఖ A/c రెస్టారెంట్‌లో అనుభవం గల స్టీవార్డ్స్, క్యాషియర్, రుబ్బింగ్ మాస్టర్, స్టాల్‌బాయ్ కావలెను. ✆ 87901 22006, 76038 68950.

THE EENADU CLASSIFIEDS WAY
B/W 5 లైన్ల ప్రకటన రూ. 470/- మాత్రమే
అన్ని రకాల బిజినెస్ వ్యవహారాలు
వివరాలకు...
80085 13290

మీ చిన్నారులకు పుట్టిన రోజు శుభాకాంక్షలు ఈనాడు ద్వారా తెలపండి
B/W: రూ. 600
Colour: రూ. 800
ప్రకటనలపై 5% GST వర్తించును

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్-లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

అమరరాజలో రూ.2.73 కోట్ల లెడ్ దోపిడీ

ఏడుగురి అరెస్టు, సొత్తు స్వాధీనం

నిందితుల నుంచి స్వాధీనం చేసుకున్న నగలు

యాదమరి, న్యూస్‌టుడే: అమరరాజ గ్రూప్ సంస్థల్లో రూ.2.73 కోట్ల విలువైన 91 టన్నుల లెడ్ బుష్‌లు మాయమైన ఘటన ఆలస్యంగా వెలుగు చూసింది. చోరీకి పాల్పడిన ఏడుగురు నిందితులను పోలీసులు అరెస్టు చేసి వారి నుంచి బంగారు నగలు, నగదు, వాహనాలు స్వాధీనం చేసుకున్నారు. పూతలపట్టు మండలం పేటమిట్టలోని మంగళ్ ఇండస్ట్రీస్ నుంచి యాదమరి మండలం మోర్దానపల్లి వద్దనున్న అమరరాజ ఎనర్జీ, మొబిలిటీ పరిశ్రమకు బ్యాటరీల్లో వినియోగించే లెడ్ బుష్‌లను రవాణా చేసే క్రమంలో ఎవరికీ అనుమానం రాకుండా కొద్దికొద్దిగా లెడ్ దొంగతనానికి గురైనట్లు పరిశ్రమ నిర్వాహకులు గుర్తించారు. ఈ ఏడాది ఏప్రిల్ నుంచి అక్టోబరు వరకు ఈ దొంగతనం జరిగినట్లు సంస్థ జనరల్ మేనేజర్ (ఆపరేషన్స్) టి.కె.రూపానంద్‌కుమార్ ఈ నెల 4న యాదమరి పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఎస్పీ తుషార్‌డూడి ఆదేశాల మేరకు సీఐ శ్రీధర్‌నాయుడు ఆధ్వర్యంలో ఎస్సై ఈశ్వర్ సిబ్బందితో కలిసి దర్యాప్తు చేశారు. లెడ్ దొంగతనానికి పాల్పడిన పరిశ్రమ ఉద్యోగులైన మహేంద్ర, గణేష్, ఢిల్లీబాబు, కృష్ణయ్య, హరితో పాటు స్క్రాప్ వ్యాపారం చేసే ఆరిఫ్, లెడ్‌ను బయటకు తీసుకెళ్లేందుకు సహకరించిన ఐషర్ వాహన డ్రైవర్ బాబును బుధవారం రామభద్రాపురం ప్రాంతంలో అరెస్టు చేశామని ఎస్సై ఈశ్వర్ తెలిపారు. వీరి నుంచి 27.6 టన్నుల లెడ్ బుష్‌లు(విలువ రూ.82.80 లక్షలు), లెడ్‌ను విక్రయించగా వచ్చిన సొమ్ముతో కొనుగోలు చేసిన రూ.1.18 కోట్ల విలువైన బంగారు ఆభరణాలు, రూ.68 లక్షల నగదు, వాహనాలను స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై పేర్కొన్నారు.

నిందితులతో సీఐ శ్రీధర్‌నాయుడు, ఎస్సై ఈశ్వర్, సిబ్బంది

చిత్తూరు

దుకాణాల్లో సీసీ కెమెరాలు అమర్చుకోండి

విజయపురం, న్యూస్‌టుడే: దుకాణదారులు సీసీ కెమెరాలు తప్పక అమర్చుకోవాలని నగరి డీఎస్పీ సయ్యద్ మహ్మద్ అజీజ్ కోరారు. బుధవారం పన్నూరు సబ్‌స్టేషన్‌లో పలువురు దుకాణదారులతో ఆయన ప్రత్యేక సమావేశం నిర్వహించి సీసీ కెమెరాల ఏర్పాటుపై చర్చించారు. సీఐ భాస్కర్, ఎస్సై మహేష్‌బాబు, ఏఎస్సై గోవిందరాజులు, సిబ్బంది, వ్యాపారులు పాల్గొన్నారు.

దుప్పట్ల వితరణ

చిత్తూరు(క్రీడలు): శీతాకాలం నేపథ్యంలో మాజీ కౌన్సిలర్ పార్థసారధి నాయుడు బుధవారం కొంగారెడ్డిపల్లె, నాయీబ్రాహ్మణ కాలనీలోని ప్రజలకు బుధవారం దుప్పట్లు వితరణ చేశారు. తెదేపా నాయకులు చెన్నకేశవులు నాయుడు చేతుల మీదుగా ప్రజలకు వీటిని అందజేశారు.

అర్ధగిరిలో ఎస్పీ

తవణంపల్లె, న్యూస్‌టుడే: కార్తిక పౌర్ణమి సందర్భంగా అర్ధగిరి శ్రీవీరాంజనేయస్వామిని ఎస్పీ తుషార్ డూడి బుధవారం కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. అర్చకులు దర్శనం చేయించి స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు. ఈవో మునిశేఖర్ పాల్గొన్నారు.

నిబంధనలు పాటించి ప్రమాదాలు నివారించండి

నగరి, న్యూస్‌టుడే: వాహనాలు నడిపే సమయంలో నిబంధనలు తప్పక పాటించి ప్రమాదాలు నివారించాలని డీఎస్పీ సయ్యద్ మహ్మద్ అజీజ్ కోరారు. పట్టణంలో ప్రైవేటు విద్యా సంస్థల బస్సుల డ్రైవర్లు, క్వారీల యజమానులతో బుధవారం విడివిడిగా సమావేశాలు నిర్వహించారు. క్వారీల భారీ వాహనాలు ప్రమాదాలకు కారణమైతే వాటి యజమానులదే బాధ్యత అన్నారు. సీఐ విక్రమ్ తదితరులు పాల్గొన్నారు.

ముఖ్యమంత్రి సహాయనిధి బాధితులకు ఆర్థిక భరోసా

పుత్తూరులో చెక్కు అందజేస్తున్న ఎమ్మెల్యే గాలి భానుప్రకాష్

పుత్తూరు, నగరి: ముఖ్యమంత్రి సహాయనిధి.. బాధితులకు ఆర్థిక భరోసా అని ఎమ్మెల్యే గాలి భానుప్రకాష్ పేర్కొన్నారు. పుత్తూరులో బుధవారం బాధిత కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను అందజేశారు. నియోజకవర్గంలో 15 మందికి రూ.5.37 లక్షలు అందజేసినట్లు ఎమ్మెల్యే తెలిపారు. అందులో పుత్తూరు మున్సిపాలిటీకి చెందిన ఇద్దరు, నిండ్రలో ఒకరు, నగరి మున్సిపాలిటీకి చెందిన 12 మంది ఉన్నారన్నారు. వన్నెకుల క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్ షణ్ముగరెడ్డి, మార్కెట్ కమిటీ ఛైర్మన్ గణేష్, ఈశ్వరాలయం ఛైర్మన్ దిలీప్, పట్టణ తెదేపా అధ్యక్షుడు గాలి జీవరత్నం, మున్సిపల్ మాజీ వైస్ ఛైర్మన్ ఆనంద్, తెదేపా నగరి పట్టణ అధ్యక్షుడు గుణశేఖర్, కార్యదర్శి శ్రీనివాసన్ పాల్గొన్నారు.

● బహుమతులు అందుకున్న విజేతలతో ప్రధానోపాధ్యాయుడు శరవణ ● శ్రీచైతన్య ఆంగ్ల మాధ్యమ పాఠశాలలో చిత్రలేఖనం పోటీల్లో పాల్గొన్న విద్యార్థులు

ప్రతిభ చూపారు.. బహుమతులు గెలిచారు

పుత్తూరు, న్యూస్‌టుడే: 'ఈనాడు' ప్రతిభా పాటవ పోటీల్లో భాగంగా పట్టణంలోని శ్రీచైతన్య ఆంగ్ల మాధ్యమ పాఠశాలలో బుధవారం 'మీకు ఇష్టమైన పండుగ' అంశంపై నిర్వహించిన చిత్రలేఖనం పోటీల్లో 7, 8, 9, 10 తరగతుల విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ పోటీల్లో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో భవ్యశ్రీ, సాత్విక, హర్షదీప్ నిలిచారు. వీరికి ప్రధానోపాధ్యాయుడు శరవణ బహుమతులు ప్రదానం చేశారు. ఉపాధ్యాయులు మోహన్, రూపవాణి, మంజుల, విద్యార్థులు పాల్గొన్నారు.

వాల్టా.. ఉల్టా

● తరలిపోతున్న కలప
● పట్టించుకోని అటవీ అధికారులు

తిరుపతి-చెన్నై హైవేపై లారీలో తరలుతున్న కలప

✦ పుత్తూరు పరిసర ప్రాంతాల నుంచి నిత్యం ట్రాక్టర్లలో కలప అక్రమ రవాణా జరుగుతోంది. వాటిని నియంత్రించాల్సిన అటవీశాఖ సిబ్బంది కళ్లప్పగించి చూస్తోంది. అడ్డుకోవాల్సి ఉన్నా ఏదో కొంత ముట్టజెబితే చాలు వదిలేస్తున్నారు.

✦ తిరుపతి-చెన్నై జాతీయ రహదారిపై నిత్యం అక్రమంగా కలప తరలిపోతున్నా పట్టించుకునే నాథుడు కరవయ్యారు. పట్టుకుని కేసులు పెట్టాల్సిన అధికారులు కనీసం పట్టించుకోవడం లేదు. దీంతో నిత్యం పదుల సంఖ్యలో ట్రాక్టర్లు, లారీల్లో కలప తరలిపోతోంది. నియంత్రించాల్సిన అధికారగణం దృష్టి సారించడం లేదు.

న్యూస్‌టుడే, పుత్తూరు

వాల్టా చట్టం ప్రకారం అనుమతి లేకుండా చెట్లు నరకడం, తరలించడం చట్టరీత్యా నేరం.. నిబంధనలు ఉల్లంఘించి కొందరు ఇష్టానుసారంగా చెట్లు నరికి తరలిస్తున్నారు.. ఇదంతా అటవీశాఖ అధికారుల కనుసన్నల్లో సాగుతున్నా పట్టించుకోవడం లేదనే ఆరోపణలు ఉన్నాయి.. పుత్తూరు అటవీశాఖ పరిధిలో పుత్తూరు, వడమాలపేట, పిచ్చాటూరు, కేవీబీపురం, నాగలాపురం వరకు ఉంది.. ఈ మండలాల్లో దట్టమైన అటవీ ప్రాంతం ఉంది.. సదాశివకోన, పిచ్చాటూరు, నాగలాపురం, కేవీబీపురం మండల పరిధిలోని కళత్తూరు తదితర ప్రాంతాల్లో ఎర్రచందనం చెట్లు ఉన్నాయి.. ఈ నేపథ్యంలో ఎర్రచందనం అక్రమ రవాణా అరికట్టేందుకు చెక్‌పోస్టులు ఏర్పాటు చేశారు. ఉన్న సిబ్బంది చెక్‌పోస్టులతో పాటు బీట్ పరిధిలో విధులు నిర్వహించాలి.. దీంతో అటవీ ప్రాంతాలపై వారి నిఘా కొరవడి అక్రమార్కులు అటవీ ప్రాంతంలోని కలప దర్జాగా నరికి తరలిస్తున్నారు.. గోపాలకృష్ణాపురం, వీఎస్ఎస్ పురం నుంచి కలప దర్జాగా నరికి పట్టణ కేంద్రాలోని హోటళ్లకు, మిఠాయి తయారీ దుకాణాలకు తరలిస్తుండటం గమనార్హం.

దొంగదారుల్లో..

అటవీ ప్రాంతంలో నరికిన కలపను దొంగదారుల్లో అక్రమార్కులు చేరవేస్తున్నారు. కొందరు అటవీశాఖ సిబ్బంది వారికి సహకరిస్తుండటంతో ఈ తంతు నిరాటంకంగా సాగుతోంది. దీనికితోడు పుత్తూరు, నారాయణవనం తదితర ప్రాంతాల్లో అధికంగా ఇటుక బట్టీలు ఉన్నాయి. వారికి సైతం కొందరు అటవీ ప్రాంతంలోని కలప నరికి తరలించి అమ్మి సొమ్ము చేసుకుంటున్నారు. ఇటుక బట్టీల వద్ద నిల్వ ఉంటే అధికారులు దాడులు చేసి కేసులు పెడతారని చెప్పి బట్టీలకు నిప్పు పెట్టే రోజు తరలిస్తున్నారు. ఇదంతా అక్కడి సిబ్బందికి తెలిసినా పట్టించుకోరు. రైతులు ఏదైనా తమ పొలంలో ఉన్న టేకు చెట్లు నరికితే కేసులు పెట్టే అధికారులు విలువైన అటవీ సంపద విషయంలో చర్యలు తీసుకోవడం లేదన్న విమర్శలు ఉన్నాయి.

ముందుగానే సమాచారం..

తరచూ దాడులు నిర్వహిస్తే అక్రమ రవాణా అడ్డుకోవచ్చు. ఆ దిశగా అధికారులు దాడులు చేయడం లేదు. ఒకవేళ ఉన్నతాధికారులు వస్తున్నారనే సమాచారం ముందుగానే వారికి చేరవేస్తున్నారు. దీంతో వాల్టా చట్టం ఉల్టాగా మారింది. విలువైన వృక్ష సంపద అక్రమార్కుల పరమవుతోంది. ఈ నేపథ్యంలో అటవీ అధికారులు అప్రమత్తమై చర్యలు చేపట్టాల్సిన అవసరం ఉంది.

కేసులు నమోదు చేసి జరిమానా విధిస్తున్నాం..

రెవెన్యూ అధికారుల వద్ద పర్మిట్లు తీసుకోకుండా అక్రమంగా కలప తరలిస్తున్న వారిపై కేసులు నమోదు చేసి జరిమానా విధిస్తున్నాం. ఇకపై నిఘా మరింత పెంచుతాం. అక్రమంగా ట్రాక్టర్లు, లారీల్లో కలప తరలించే వారిపై కఠినంగా వ్యవహరిస్తాం.

- మాధవి, అటవీక్షేత్రాధికారి, పుత్తూరు

రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక

వసంత్

నిండ్ర, న్యూస్‌టుడే: కొత్త ఆరూరు జడ్పీ ఉన్నత పాఠశాల ఎనిమిదో తరగతి విద్యార్థి వసంత్ రాష్ట్ర స్థాయి హైజంప్ పోటీలకు ఎంపికయ్యాడని పీఈటీ జ్ఞానకుమార్ తెలిపారు. అన్నమయ్య జిల్లా మదనపల్లెలో జరుగుతున్న ఉమ్మడి చిత్తూరు జిల్లా క్రీడా పోటీల్లో ఈ విద్యార్థి ప్రత్యేక ప్రతిభ కనబరిచాడన్నారు.

వేడుకగా పవిత్రోత్సవం

నగరి: పట్టణంలోని తిరిదే అనుబంధ శ్రీ కరియమాణిక్య స్వామి ఆలయంలో బుధవారం వేడుకగా పవిత్రోత్సవం నిర్వహించారు. పట్టణ ప్రజలు తరలివచ్చి ఈ ఉత్సవాన్ని తిలకించారు. ఆలయ సూపరింటెండెంట్ మునిశంకరన్, ఆలయాధికారులు వెంకటరమణ, గుణశేఖర్, ప్రధాన అర్చకులు, ఆలయ సలహా కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

తెదేపా మరింత బలోపేతం కావాలి

మంత్రి లోకేశ్‌తో రాజేంద్రన్

పాలసముద్రం, న్యూస్‌టుడే: జీడీనెల్లూరు నియోజకవర్గంలో తెదేపా వంద శాతం బలోపేతం కావాలని, కార్యకర్తలు, నాయకులు కృషి మరింత అవసరమని విద్య, ఐటీశాఖ మంత్రి నారా లోకేశ్ స్పష్టం చేశారని మండల పార్టీ అధ్యక్షుడు రాజేంద్రన్, చిత్తూరు పార్లమెంట్ నియోజకవర్గ కార్యదర్శి వాసునాయుడు తెలిపారు. మంగళగిరి పార్టీ కార్యాలయంలో లోకేశ్‌ను వారు మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా సత్కరించారు. కష్టపడిన వారిని పార్టీ కచ్చితంగా గుర్తిస్తుందని మంత్రి స్పష్టం చేశారని వారు పేర్కొన్నారు. **విజయపురం:** మంత్రి నారా లోకేశ్‌ను మండలానికి చెందిన జిల్లా పంచాయతీరాజ్ ఛాంబర్ అధ్యక్షుడు చుక్కా ధనుంజయ యాదవ్ బుధవారం అమరావతిలో కలిశారు. పంచాయతీరాజ్ వ్యవస్థ బలోపేతానికి ప్రభుత్వం కట్టుబడి ఉంటుందని, సమస్యలు త్వరగా పరిష్కరిస్తామని మంత్రి హామీ ఇచ్చారన్నారు. పంచాయతీరాజ్ ఛాంబర్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రతాప్‌రెడ్డి, ఉపాధ్యక్షులు మునిరెడ్డి(కడప జిల్లా), వసుధ(గుంటూరు జిల్లా), రాష్ట్ర కార్యదర్శి యలవర్తి లక్ష్మి పాల్గొన్నారు.

విద్యుత్తు సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యం వద్దు

చిత్తూరు(మిట్టూరు), న్యూస్‌టుడే: విద్యుత్తు సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యం చూపరాదని చిత్తూరు అర్బన్ ఈఈ మునిచంద్ర పేర్కొన్నారు. గాంధీరోడ్డులోని అర్బన్ డివిజన్ కార్యాలయంలో బుధవారం గ్రీవెన్స్ నిర్వహించారు. లైన్ల మార్పు, స్తంభాలు, అధిక బిల్లు, గృహ సర్వీసుల పేరు మార్పు తదితర సమస్యలపై మూడు వినతులు అందాయి. రెండింటిని వెంటనే పరిష్కరించగా ఇంకొకటి వీలైనంత త్వరగా పరిష్కరించాలని అధికారులకు సూచించామని ఈఈ పేర్కొన్నారు. సేవల విషయంలో ప్రజల సంతృప్తి శాతాన్ని వందకు తీసుకురావాలని ఇంజినీర్లు, సిబ్బందికి సూచించారు. డీఈఈ ఆనంద్, ఏఈ రాజా, అధికారులు పాల్గొన్నారు.

ప్రకృతి వ్యవసాయంతోనే అభివృద్ధి

పెనుమూరు: రైతులు ప్రకృతి వ్యవసాయం అవలంబించినపుడే దేశ భవిత ఉజ్వలంగా ఉంటుందని జిల్లా ప్రకృతి వ్యవసాయ విభాగం శిక్షణాధికారి నాంచారమ్మ అన్నారు. జిల్లాలో ప్రకృతి వ్యవసాయం విస్తరణలో భాగంగా 70 మంది నూతన ప్రకృతి వ్యవసాయ కార్యకర్తలకు శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఇందులో భాగంగా బుధవారం చార్వాకానిపల్లె క్లస్టర్‌లో రైతు మణెమ్మ సాగు చేస్తున్న ఏటీఎం, ఏ గ్రేడ్, పీఎండీఎస్, ఆర్డీఎస్ నమూనాలు పరిశీలించారు. రైతు సుధాకర్ నాయుడు నిర్వహిస్తున్న ఎన్‌పీఎం కేంద్రాన్ని పరిశీలించి తయారీ విధానాన్ని తెలుసుకున్నారు. ప్రకృతి వ్యవసాయం హెచ్‌ఆర్ గురుప్రసాద్, ప్రకృతి వ్యవసాయ అభ్యుదయ రైతు హరికృష్ణారెడ్డి పాల్గొన్నారు.

పేయదూడల పెంపకంలో మెలకువలు పాటించాలి

గంగాధరనెల్లూరు: పేయదూడల పెంపకంలో మెలకువలు పాటించాలని పశుసంవర్ధకశాఖ సంయుక్త సంచాలకురాలు ఉమామహేశ్వరి పాడిరైతులను కోరారు. పశుసంతతి పరిశీలన కేంద్ర, రాష్ట్ర పథకంలో భాగంగా బుధవారం రాష్ట్రీయ గోకుల్‌మిషన్ ఆధ్వర్యంలో వెజ్జుపల్లెలో ఏర్పాటు చేసిన పేయదూడల ప్రదర్శనలో ఆమె పాల్గొన్నారు. పీటీపీ డీడీ వాసు, పుత్తూరు డీడీ గోవిందయ్య, జీడీనెల్లూరు ఏడీ మురళీమోహన్‌తో కలిసి ఉచిత పశువైద్య శిబిరం నిర్వహించి. . ఉత్తమ పాడిరైతులకు ప్రోత్సాహక బహుమతులు అందజేశారు.

కూటమి ప్రభుత్వంలోనే గ్రామాల అభివృద్ధి

వాహనం ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే జగన్మోహన్

గుడిపాల, న్యూస్‌టుడే: గ్రామాల అభివృద్ధి కూటమి ప్రభుత్వంలోనే జరుగుతోందని ఎమ్మెల్యే జగన్మోహన్ అన్నారు. బుధవారం ఎంపీపీ కార్యాలయం వద్ద ప్రధానమంత్రి ఆదర్శ గ్రామ యోజన ద్వారా మండలానికి మంజూరైన ఐదు ఎలక్ట్రిక్ ఆటోలను వెంగమాంబాపురం, వసంతాపురం, మరకాలకుప్పం, బొమ్మసముద్రం, శ్రీరంగపల్లె పంచాయతీలకు పంపిణీ చేశారు. ముఖ్యఅతిథిగా తిరుపతి ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు విచ్చేశారు. ఎంపీడీవో శిరీష, జనసేన పార్టీ ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు పసుపులేటి హరిప్రసాద్, మండల కన్వీనర్ సుబ్రహ్మణ్యం నాయుడు, సింగిల్‌విండో అధ్యక్షుడు ప్రతాప్ నాయుడు, ఉపాధ్యక్షుడు ధనసింగ్, ప్రధాన కార్యదర్శి బాలసుబ్రహ్మణ్యం, నాయకులు బాలాజీ, హేమాద్రి, హరిప్రసాద్ పాల్గొన్నారు.

గుంత.. తప్పని చింత

నల్లగాండు గ్రామ సమీపంలో రోడ్డుపై గుంత ఏర్పడింది. తుంబపాళ్యం, తుంబకుప్పం, ఈచనేరిపల్లె, పెరుమాళ్లపల్లె, నల్లంగాడు పంచాయతీల పరిధిలోని గ్రామాల ప్రజలు నిత్యం ఇటుగా రాకపోకలు సాగిస్తారు. రాత్రివేళ ఈ గుంతను గుర్తించలేక పలువురు ప్రమాదాల బారిన పడుతున్నారు. **- న్యూస్‌టుడే, బంగారుపాళ్యం**

జాతీయ రహదారి.. జారితే అంతే..!

ఈ చిత్రాల్లో కనిపించేది పలమనేరు-చిత్తూరు మార్గంలోని మొగిలి ఘాట్ వద్ద ఉన్న హైవే. ప్రమాదాలకు నిలయమైన ఈ దారిలో మరో ప్రమాదం పొంచి ఉంది. పలమనేరు నుంచి మొగిలి వరకు కొండ దిగాల్సి రావటంతో వాహనాలు వేగంగా వస్తుంటాయి. ఇలా ప్రమాదాలు జరిగి ప్రాణాలు పోతుండగా రోడ్డు అంచుల్లో వర్షాలకు మట్టి కొట్టుకుపోయి గుంతలమయమై ప్రమాదాలకు నిలయమైంది. **-ఈనాడు, చిత్తూరు, న్యూస్‌టుడే, బంగారుపాళ్యం**

ఈ రహదారికి మోక్షమెన్నడో..?

చిత్తూరు- పెనుమూరు మార్గంలో మటంపల్లె బస్టాపు వద్ద ఎగువ పొలాల నుంచి వస్తున్న నీరు రహదారిపై పారుతోంది. నెల రోజులుగా ఇలానే ఉండటంతో రోడ్డు పాడవుతోంది. ఎక్కడికక్కడ గోతులుగా మారి ఛిద్రమైంది. దీంతో ఈ మార్గంలో రాకపోకలు సాగించే ప్రజలు అవస్థలు పడుతున్నారు. రోడ్డు పూర్తిగా పాడవక ముందే బాగు చేయాలని ప్రయాణికులు కోరుతున్నారు. విషయం ర.భ.శాఖ ఈఈ శ్రీనివాసులు వద్ద ప్రస్తావించగా.. పరిష్కారానికి చర్యలు చేపడతామని చెప్పారు. **- న్యూస్‌టుడే, పెనుమూరు**

పరిహారం అందుకున్న రైతులతో ఎమ్మెల్యే మురళీమోహన్

కరి దాడి బాధితులకు పరిహారం

చిత్తూరు(జిల్లా పంచాయతీ) : పూతలపట్టు నియోజకవర్గ పరిధిలో ఏనుగుల దాడుల్లో పంట నష్టపోయిన రైతులకు ఎమ్మెల్యే మురళీమోహన్ నష్ట పరిహారాన్ని పంపిణీ చేశారు. బుధవారం లక్ష్మీనగర్ కాలనీలోని తన కార్యాలయంలో యాదమరి, బంగారుపాళ్యం మండలాలకు చెందిన 130 మంది రైతులకు రూ.7 లక్షల చెక్కులు అందజేశారు. అటవీశాఖ అధికారులు, నాయకులు పాల్గొన్నారు. వివిధ అనారోగ్య సమస్యలతో చికిత్స పొందుతున్న బంగారుపాళ్యం, యాదమరి, తవణంపల్లె, ఐరాల, పూతలపట్టు మండలాలకు చెందిన 16 మందికి రూ.10,36,192 సీఎం సహాయ నిధి చెక్కులు ఎమ్మెల్యే పంపిణీ చేశారు.

కార్తిక దీపం.. దేదీప్యమానం

కాణిపాకం: జ్వాలాతోరణ వెలుగుల్లో మరగదాంబికా సమేత మణికంఠేశ్వరస్వామి

తవణంపల్లె: అర్ధగిరిలో సుదర్శన హోమం చేస్తున్న అర్చకులు

పుత్తూరు: స్వామి దర్శనానికి బారులు తీరిన మహిళలు

చిత్తూరు సంతపేట, కాణిపాకం, న్యూస్‌టుడే బృందం: చిత్తూరులోని ఆలయాల్లో కార్తిక పౌర్ణమి వేడుకల్ని బుధవారం నిర్వహించారు. భక్తులు సామూహిక దీపారాధన నిర్వహించి స్వామివారికి మొక్కులు చెల్లించుకున్నారు. కాణిపాకం శ్రీ వరదరాజస్వామి వారి ఆలయంలో స్వామివారు గరుడ వాహనంపై విహరిస్తూ భక్తులను కటాక్షించారు. సామూహిక సత్యనారాయణస్వామి వ్రతంలో భక్తులు పాల్గొన్నారు. ఈవో పెంచల కిషోర్, ఏఈవో రవీంద్రబాబు, సూపరింటెండెంట్లు కోదండపాణి, వాసు, ఇన్‌స్పెక్టర్లు బాలాజీనాయుడు, చిట్టిబాబు, భక్తులు పాల్గొన్నారు. ● మరగదాంబికా సమేత మణికంఠేశ్వరస్వామి వారి ఆలయంలో మహిళలు నెల్లి చెట్టు కింద దీపాలు వెలిగించి మొక్కులు తీర్చుకున్నారు. పుత్తూరు, నగరి, బంగారుపాళ్యం, పెనుమూరు, నిండ్ర, పూతలపట్టులోని ఆలయాల్లో కార్తిక శోభ వెల్లివిరిసింది.

సంతపేట: శ్రీ అగస్తీశ్వరస్వామి దేవస్థానంలో దీపారాధనలో భక్తులు

పుత్తూరు: శ్రీకర కంఠేశ్వరస్వామి ఆలయంలో..

కాణిపాకం: ప్రాకారోత్సవంలో విహరిస్తున్న సిద్ధి బుద్ధి సమేత వరసిద్ధి వినాయకస్వామి

ఉపాధి సిబ్బందిపై పీడీ ఆగ్రహం

పాలసముద్రం: ఉపాధి కార్మికుల శాతం ఎందుకు పెంచడం లేదని సిబ్బందిపై డ్వామా పీడీ రవికుమార్ మండిపడ్డారు. బుధవారం ఎంపీడీవో కార్యాలయంలో ఏపీవో, సిబ్బందితో ప్రత్యేక సమావేశం నిర్వహించి సమీక్షించారు

బాలిక అదృశ్యం

కార్వేటినగరం: మండలంలోని ఓ గ్రామానికి చెందిన బాలిక(16) పుత్తూరులోని ఓ ప్రైవేటు కళాశాలలో ఇంటర్ చదువుతోంది. దుస్తులు కొనుగోలు నిమిత్తం ఇంటి నుంచి వెళ్లి మళ్లీ తిరిగి రాక పోవడంతో ఆ బాలిక తండ్రి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశామని సీఐ హనుమంతప్ప బుధవారం తెలిపారు.

రాకెట్ వేగంతో ఆట.. పతకాల పంట

టెన్నిస్ ఆడుతున్న క్రీడాకారిణి

న్యూస్‌టుడే, చిత్తూరు(క్రీడలు)

టెన్నిస్.. ఎంతో క్లిష్టమైన క్రీడ. బుద్ధితో భుజబలాన్ని ప్రయోగిస్తూ ప్రత్యర్థిని చిత్తు చేయాల్సిన ఆట ఇది.. పురుషులకు దీటుగా టెన్నిస్‌లో గత కొన్నేళ్లుగా సాధన చేస్తున్న బాలికలు ఇటీవల శ్రీకాళహస్తి వేదికగా జరిగిన రాష్ట్ర స్థాయి స్కూల్ గేమ్స్ పోటీల్లో సత్తా చాటారు.. జాతీయ స్థాయి పోటీలకు ఎంపికై జిల్లాకు పేరు ప్రఖ్యాతులు తీసుకొచ్చారు.

రాష్ట్ర స్థాయి టెన్నిస్‌లో బాలికల సత్తా

సాయి సంజన.. శెభాష్

పూతలపట్టు మండలానికి చెందిన సాయి సంజన పదో తరగతి విద్యార్థిని. టెన్నిస్ అంటే ఇష్టం. సాధనలో ఎన్నో గాయాలైనా భయపడకుండా గత ఐదేళ్లుగా నిత్యం సాధన చేస్తూ ఆటలో చక్కటి ప్రావీణ్యం సాధించింది. గత రెండేళ్లలో రెండు సార్లు రాష్ట్ర స్థాయి పోటీల్లో స్వర్ణ పతకం సాధించడంతో పాటు జాతీయ పోటీలకు ఏపీ నుంచి ప్రాతినిథ్యం వహించింది. తాజాగా శ్రీకాళహస్తిలో జరిగిన అండర్-17లో స్వర్ణ పతకం సాధించింది. రాజస్థాన్ రాష్ట్రం అజ్మీర్‌లో జరిగే జాతీయ పోటీలకు ఎంపికైంది. జాతీయ స్థాయి పోటీల్లోనూ పతకం సాధించడం తన లక్ష్యమని చెబుతోంది.

సుమేరా సూపర్‌హిట్..

చిత్తూరు నగరానికి చెందిన సుమేరా అన్సారీ.. పదో తరగతి విద్యార్థిని. తల్లిదండ్రుల ప్రోత్సాహంతో తన ఐదో ఏట నుంచి టెన్నిస్‌లో శిక్షణ తీసుకుంటోంది. 2022లో తిరుపతిలో జరిగిన అండర్-14 జిల్లా స్థాయిలో స్వర్ణ పతకం, అదే ఏడాది పల్నాడులో జరిగిన రాష్ట్ర స్థాయిలో కాంస్యాన్ని గెలిచింది. 2023లో రాష్ట్ర స్థాయి పోటీల్లోనూ బంగారు పతకాన్ని సాధించింది. తాజాగా శ్రీకాళహస్తిలో జరిగిన అండర్-17 టోర్నీలో రజత పతకాన్ని సాధించి.. రాజస్థాన్‌లో జరిగే జాతీయ పోటీలకు అర్హత సాధించింది.

గణనాథుడి సేవలో ప్రముఖులు

కాణిపాకం, న్యూస్‌టుడే: వరసిద్ధి వినాయకస్వామి వారిని గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు, చిత్తూరు ఎమ్మెల్యే జగన్మోహన్, ఏపీ విశ్రాంత ప్రధాన కార్యదర్శి నీరబ్‌కుమార్ ప్రసాద్ వేర్వేరుగా బుధవారం దర్శించుకున్నారు. ఈవో పెంచల కిషోర్, అర్చకులు రాజగోపురం వద్ద వారికి స్వాగతం పలికారు. మూలమూర్తి దర్శనం అనంతరం ప్రముఖులకు స్వామివారి శేషవస్త్రాలు, తీర్థప్రసాదాలు అందజేశారు. ఆలయ ఛైర్మన్ మణినాయుడు, ఏఈవో రవీంద్రబాబు పాల్గొన్నారు. ఇరువురు ఎమ్మెల్యేలను.. పూతలపట్టు ఎమ్మెల్యే మురళీమోహన్ మర్యాదపూర్వకంగా కలిశారు.

'శక్తి' మొబైల్ యాప్‌పై అవగాహన

చిత్తూరు విద్య : మహిళల భద్రత కోసం రూపొందించిన 'శక్తి' మొబైల్ యాప్ ద్వారా అత్యవసర పరిస్థితుల్లో సాయం పొందవచ్చని వన్‌టౌన్ సీఐ మహేశ్వర్ తెలిపారు. విజయం డిగ్రీ కళాశాలలో బుధవారం ఆయన విద్యార్థులకు.. 'మహిళలపై నేరాలు, మత్తుపదార్థాల వినియోగంతో జరిగే ప్రమాదాలు, రోడ్ సేఫ్టీ' అంశాలపై అవగాహన కల్పించారు. క్రైమ్ సీఐ ఉమామహేశ్వరరావు పాల్గొన్నారు.

ఉపకేంద్రం ఏర్పాటు చేయండి

పుత్తూరు, న్యూస్‌టుడే: నగరి నియోజకవర్గంలోని విజయపురం మండలం కోసలనగరంలో పారిశ్రామికవాడ అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని, ఎమ్మెల్యే గాలి భానుప్రకాష్ పేర్కొన్నారు. త్వరలోనే అక్కడ పరిశ్రమలకు మౌలిక వసతుల కల్పనతో పాటు భూముల కేటాయింపు జరుగుతుందని, ఆ ప్రాంతంలో పరిశ్రమలకు అనుగుణంగా 132కేవీ ఉపకేంద్రం నిర్మాణం చేపట్టాలని ఎస్పీడీసీఎల్ సీఎండీ శివశంకర్‌ను.. బుధవారం కలిసి వినతి అందజేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ నగరి, పుత్తూరు పురపాలికలు, పుత్తూరు, నగరి గ్రామీణ, వడమాలపేట, నిండ్ర, విజయపురం మండలాల్లో సబ్‌స్టేషన్లు ఏర్పాటు చేయాలన్నారు. దీనిపై సీఎండీ సానుకూలంగా స్పందించారని ఎమ్మెల్యే పేర్కొన్నారు.

IN THE COURT OF THE PRL. DISTRICT JUDGE, CHITTOOR
Tr .OP NO.131 of 2024
Between:
Sri Sundhara Rami Reddy ...Petitioner
And:
Sri. G. Raghu Rami Reddy and others ... Respondents
NOTICE TO THE RESPONDENT No.7
To,
R7 G.Lavanya, W/o M.V.Giridhar, residing at D.No. 3-167/D, Ananda Colony, Nagairi Town and Mandal,Chittoor District.
The above petition has been filed by the petitioner for transfer of the suit in **O.S.No.47 of 2022** on the file of Hon'ble Junior Civil Judge, Nagari to the Hon'ble Senior Civil Judge Puttur to be tried along with the suit O.S.No. 24 of 2016 and the above transfer petition case is posted for dt. **28.11.2025** and that you are hereby requested to appear before the above said Hon'ble Court either in person or through advocate at about **10.30 AM on 28.11.2025.** Failing which the case will be decided by setting you as expartee.
Sd/-**V.JAYA KUMAR**
Advocate,Chittoor.

IN THE COURT OF THE PRL. DISTRICT JUDGE, CHITTOOR
Tr .OP NO. 130 of 2024
Between:
Sri Sundhara Rami Reddy ...Petitioner
And:
Sri. G. Raghu Rami Reddy and others ... Respondents
NOTICE TO THE RESPONDENT No.7
To,
R7.G.Lavanya, W/o M.V.Giridhar, residing at D.No. 3-167/D, Ananda Colony, Nagairi Town and Mandal,Chittoor District.
The above petition has been filed by the petitioner for transfer of the suit in **O.S.No.29 of 2022** on the file of Hon'ble Junior Civil Judge, Nagari to the Hon'ble Senior Civil Judge Puttur to be tried along with the suit O.S.No.24 of 2016 and the above transfer petition case is posted for dt. **28.11.2025** and that you are hereby requested to appear before the above said Hon'ble Court either in person or through advocate at about **10.30 AM on 28.11.2025.** Failing which the case will be decided by setting you as expartee.
Sd/-**V.JAYA KUMAR**
Advocate,Chittoor.

IN THE COURT OF THE ADDL. CIVIL JUDGE (SENIOR DIVISION) OF CHITTOOR
I.P.NO. 11 OF 2025
Between:
K. Kama Raja Reddy ...Petitioner
And:
1. E.Vishwanadha Reddy
2. G.Hema Giri Naidu ...Respondents
NOTICE TO THE RESPONDENTS NO. 1 AND 2 and GENERAL NOTICE TO PUBLIC
1.E.Viswanadha Reddy S/o E.Rami Reddy, residing at D.No. 8-18, Peddarajupalli Village, Santhambakam Post, Penumur Mandal, Chittoor District.
2. G. Hema Giri Naidu S/o Late Narayana Swamy Naidu, residing at D.No. 2-54, Maniyanampalli Village, Pulikallu Post, Penumur Mandal, Chittoor District.
Sir, The above **I.P. No. 11 of 2025** by the petitioner against the respondent No. 1 and 2 is posted to **01.12.2025** for your appearance before the above said court at about **10.30 a.m.** It is further informed that either than the respondents shown under and general public that is if anyone has lent money to the respondent they are also at liberty to appear before the court in person or through their advocate to defend their case. Hence you are hereby informed to appear either in person or through your advocate by **10.30 a.m. on 01.12.2025** failing which the matter will be decided as exparte.
Sd/-**B.RAJA REDDY**
Advocate for the Petitioner

IN THE COURT OF THE II ADDL. CIVIL JUDGE (JUNIOR DIVISION) OF CHITTOOR
O.E.P.NO. 68 OF 2022
O.S.NO. 158 OF 2020
Between:
Raja Narasimhulu..Decree Holder
And:-
O.Subramanyam Chetty ... Judgment Debtor
AUCTION NOTICE
The below mentioned property of the judgment debtor will be sold in public auction on **27-11-2025 from 10-30 a.m. to 5-00 p.m.** in the said court for realization of the decree amount. Those who intend to participate in the public auction may attend the court and participate in the auction.
SCHEDULE
Chittoor District - Chittoor Sub District - Chittoor Taluk -Chittoor Municipality - Chittoor town - Banala street - Tiled sheet House bearing Old Dr.Nos.27/6 and 7-3-29 at present new Door No. 7-107 situated with in the following boundaries:
South Banala street
West: Penumur Krishnaiah chetty
East: House of Duddu Kanthamma
North: House of Khader Khan Saheb.
Measuring east to west **6 1/2** or 1.981 mts, north to south: **33 ft** or 10.185 mts in these window, window frame, door, door frames, almariahs, well 1/5th share, roof with base etc.,
D.Hr Value : Rs.1,00,000/-
Field Assistant Value:Rs.3,00,000/-
Market value : Rs.5,59,556/-
E.C. NIL
Sd/-**V. RAMANARAYANA REDDY**
Advocate for Decree-Holder
Place: Chittoor Date: 05-11-2025

(c) eenadu

పలమనేరు

•పలమనేరు • కుప్పం •పుంగనూరు

వైభవంగా కార్తిక దీపోత్సవం

చౌడేపల్లె, న్యూస్‌టుడే: స్థానిక అభీష్టద మృత్యుంజయేశ్వరస్వామి ఆలయంలో బుధవారం రాత్రి కార్తిక దీపోత్సవం వైభవంగా నిర్వహించారు. దిండుకుర్తి సుధాకరబాబు ఆధ్వర్యంలో కోటి వత్తులతో అఖండ జ్యోతి వెలిగించారు.

కంకర తొలగింపు

శాంతిపురం, న్యూస్‌టుడే: మండల పరిధిలోని ఏడోమైలు-రాళ్లబూదుగూరు ప్రధాన మార్గంతో పాటు కోనేరుకుప్పం బీటీ రోడ్డు పక్కన కంకర, మట్టి దిబ్బల కారణంగా ప్రమాదం పొంచి ఉండటంపై ఇటీవల 'ఈనాడు'లో ప్రచురితమైన కథనంపై పంచాయతీ అధికారులు స్పందించారు. ఆ మేరకు కంకర, మట్టిని తొలగించారు.

ఈనాడు కథనానికి స్పందన

కాలువలు శుభ్రం

పుంగనూరు గ్రామీణ, న్యూస్‌టుడే: నెక్కుంది పంచాయతీ ఇటుకనెల్లూరులో పారిశుద్ధ్య కార్మికులు మురుగు కాలువల్లో పేరుకుపోయిన చెత్త, వ్యర్థాలను తొలగించారు. 'ఈనాడు'లో ఇటీవల కాలువల్లో పేరుకుపోయిన వ్యర్థాలపై చిత్రవార్త ప్రచురితమైంది. స్పందించిన కార్యదర్శి సురేంద్రరెడ్డి పారిశుద్ధ్య కార్మికులతో గ్రామంలో శుభ్రత పనులు చేపట్టారు.

రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక

యశ్వంత్

సదుం, న్యూస్‌టుడే: స్కూల్ గేమ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో చిత్తూరులో నిర్వహించిన అండర్-19 బేస్‌బాల్ పోటీల్లో.. సదుం జ్యోతిబాపులే గురుకుల పాఠశాల ఇంటర్ ద్వితీయ సంవత్సరం విద్యార్థి యశ్వంత్ ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యాడు.

గుడుపల్లె విద్యార్థి ప్రతిభ

విద్యార్థిని అభినందిస్తున్న ఉపాధ్యాయులు, నాయకులు

కుప్పిగానిపల్లె(గుడుపల్లె), న్యూస్‌టుడే: శ్రీకాకుళంలో ఈ నెల 9న జరిగే అండర్-14 రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీల్లో పాల్గొనేందుకు.. కుప్పిగానిపల్లె ప్రాథమికోన్నత పాఠశాల ఏడో తరగతి విద్యార్థి రాజు ఎంపికైనట్లు ప్రధానోపాధ్యాయుడు మునిరత్నం బుధవారం తెలిపారు. ఈ నెల 3న మదనపల్లెలో జరిగిన జిల్లాస్థాయి పోటీల్లో ప్రతిభ చూపడంతో రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్లు చెప్పారు.

జిల్లా తరఫున ప్రాతినిధ్యం వహించి..

అబ్దుర్‌రెహమాన్‌ఖాన్

పలమనేరు, న్యూస్‌టుడే: పట్టణంలోని ఓ ప్రైవేటు కళాశాలలో ఇంటర్ ద్వితీయ సంవత్సరం చదువుతున్న అబ్దుర్‌రెహమాన్‌ఖాన్ జాతీయస్థాయి పోటీలకు ఎంపికయ్యాడు. స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో నిర్వహించిన అంతర్‌జిల్లాల వాలీబాల్ పోటీలో చిత్తూరు జిల్లా తరఫున విద్యార్థి ప్రాతినిధ్యం వహించాడు. ఈ నెల 2న పలమనేరులో ముగిసిన ఎస్‌జీఎఫ్ఐ అండర్-19 విభాగంలో ప్రతిభ చూపడంతో రాష్ట్రజట్టుకు ఎంపికయ్యాడు. త్వరలో మధ్యప్రదేశ్‌లో జరిగే వాలీబాల్ పోటీలో రాష్ట్ర జట్టు తరఫున ఆడనున్నాడు.

కబడ్డీ పోటీలకు జట్ల ఎంపిక..

జిల్లాస్థాయి కబడ్డీ జట్టుకు ఎంపికైన క్రీడాకారులు

సదుం, న్యూస్‌టుడే: జిల్లా కబడ్డీ అసోసియేషన్ ఆధ్వర్యంలో బుధవారం సదుంలో జిల్లా సబ్ జూనియర్ కబడ్డీ బాల, బాలికల జట్ల ఎంపిక పోటీలు నిర్వహించారు. బాలుర విభాగంలో 15 మంది, బాలికల విభాగంలో 15 మంది క్రీడాకారులను జిల్లా జట్లకు ఎంపిక చేశారు. ఈ నెల 7 నుంచి 9 వరకు కడప జిల్లాలో జరిగే జిల్లాస్థాయి పోటీల్లో పాల్గొంటారని అధికారులు తెలిపారు.

నియోజకవర్గంలో 22 పోలింగ్ కేంద్రాల పెంపు.. పుంగనూరు: రాష్ట్ర ఎన్నికల సంఘం నిబంధనల మేరకు నియోజకవర్గంలో చేపట్టిన పోలింగ్ కేంద్రాల విభజనతో 22 పోలింగ్ కేంద్రాలు పెరిగాయని తహసీల్దారు రాము తెలిపారు. బుధవారం పట్టణంలో కొత్తగా ఏర్పాటు కానున్న పోలింగ్ కేంద్రాలకు అవసరమైన భవనాలను, వసతులను పరిశీలించారు.

ట్యాంకుల క్లోరినేషన్ తప్పనిసరి.. పెద్దపంజాణి:తాగునీటి ట్యాంకుల క్లోరినేషన్, శుభ్రత తప్పనిసరిగా చేయాలని జిల్లా వ్యవసాయశాఖ అధికారి మురళీకృష్ణ అన్నారు. బుధవారం మండలంలోని శంకర్రాయలపేటలోని జ్యోతిబాపులే బాలికల గురుకుల పాఠశాల, అంగన్‌వాడీ, విలేజ్ క్లినిక్‌లను తనిఖీ చేసి రికార్డులు పరిశీలించారు.

మట్టి తోడేస్తూ.. రూ.లక్షలు ఆర్జిస్తూ..!

❖ అక్రమంగా ఇతర ప్రాంతాలకు తరలింపు

పుంగనూరు గ్రామీణ, న్యూస్‌టుడే: నియోజకవర్గంలోని పలు మండలాల్లో కొండలు, గుట్టల్లో అక్రమార్కులు యథేచ్ఛగా ఎర్రమట్టి తవ్వకాలు జరుపుతున్నారు. ప్రభుత్వ అనుమతులు లేకుండా చెరువులు, ప్రభుత్వ భూముల్లో పొక్లెయిన్లతో రాత్రిపగలు తేడా లేకుండా మట్టిని టిప్పర్లు, ట్రాక్టర్లతో ఇతర ప్రాంతాలకు తరలించి సొమ్ము చేసుకుంటున్నారు. పుంగనూరు మండలంలోని నెక్కుంది పంచాయతీల్లోని ప్రభుత్వ భూములు, కుమ్మరనత్తం పంచాయతీ కొండసముద్రం, మంగళం చెరువుల్లో మట్టిని తోడేస్తూ.. పుంగనూరు, పెద్దపంజాణి, చౌడేపల్లె మండలాలకు, కర్ణాటకలోని ముళబాగల్ తాలూకాలోని ప్రాంతాలకు తరలిస్తున్నారు.

✦ పుంగనూరు మండలం బండ్లపల్లె సమీపంలోని గట్టల్లో రెండు వారాల కిందట ఎర్రమట్టి తవ్వకాలు జరుపుతుండగా.. వీఆర్వో అక్బర్ అక్కడికి చేరుకుని వాహనాలను పోలీసులకు అప్పగించారు.

✦ నెక్కుంది పంచాయతీ పెద్దఅల్లాపురం సమీపంలో ఎర్రమట్టి తవ్వకాలు జరుపుతున్న వాహనాలు, యంత్రాలను అధికారులు సీజ్ చేశారు.

అధిక డిమాండ్ ఉండటంతో..

ఎర్రమట్టికి పట్టణాల్లో అధికంగా డిమాండ్ ఉండటంతో నెక్కుంది పంచాయతీ పెద్దఅల్లాపురం, సొసైటీ కాలనీ పరిసర గుట్టలు, బండ్లపల్లె, ఏతూరు పంచాయతీలో ఎర్రమట్టిని తోడుతున్నారు. ఒక్కో టిప్పర్ ఎర్రమట్టి ధర సుమారు రూ.10 వేలకు పైగా పలుకుతోంది. ఎర్రమట్టికి డిమాండ్ ఎక్కువగా ఉండటంతో గుట్టుచప్పుడు కాకుండా రాత్రుల్లో తవ్వకాలు జరుపుతున్నారని గ్రామస్థులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

చెరువు మట్టి సైతం..

ప్రభుత్వ అనుమతి లేకుండానే చెరువుల్లోని మట్టిని పెకలిస్తున్నారు. మండలంలోని మంగళం చెరువులో పదుల సంఖ్యలో

పెద్దఅల్లాపురం సమీప గుట్టల్లో తవ్వకాలు జరుపుతున్న యంత్రాలు

ట్రాక్టర్లు, టిప్పర్లతో మట్టిని తరలిస్తున్నారని గ్రామస్థులు ఆరోపిస్తున్నారు. పలుమార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లినా పట్టించుకోలేదంటున్నారు. ఫలితంగా చెరువు కట్టలు బలహీన పడుతున్నాయని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మట్టి మాఫియాపై అధికారులు చర్యలు తీసుకుంటేనే కట్టడి చేయవచ్చని రైతులు పేర్కొంటున్నారు.

అనుమతులు తప్పనిసరి..

ఎర్రమట్టి, చెరువుల్లోని మట్టిని తరలించాలంటే విధిగా ప్రభుత్వ అనుమతి తీసుకోవాలని. గుట్టల్లో మట్టిని తోడాలంటే గనుల శాఖ అధికారుల అనుమతి తప్పనిసరిగా ఉండాలి. నిబంధనలకు విరుద్ధంగా తవ్వకాలు జరిపితే కఠిన చర్యలు తీసుకుంటాం. **– రాము, తహసీల్దారు, పుంగనూరు**

మేమున్నాం.. మీకు తోడుగా..

(10 AM TO 1 PM)
పలమనేరు: 80085 74580
కుప్పం పట్టణం: 80085 73490
పుంగనూరు: 80085 74622

పెద్దపంజాణి, న్యూస్‌టుడే: సమస్య: పెద్దపంజాణిలో మురుగు, వర్షపు నీరు జాతీయ రహదారిపైకి వస్తోంది. వాహనదారులు ఇబ్బంది పడుతున్నారు.

– శ్రీనివాసులు, స్థానికుడు

సమాధానం: సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటాం. – లత, కార్యదర్శి

పుంగనూరు గ్రామీణ, న్యూస్‌టుడే: సమస్య: అడవినాథునికుంట జడ్పీ ఉన్నత పాఠశాల సమీపంలో చెత్త, వ్యర్థాలతో అధ్వానంగా ఉంది.

– జగన్నాథరెడ్డి, అడవినాథునికుంట

సమాధానం: గ్రామంలో పారిశుద్ధ్య చర్యలు చేపడతాం.

– బసవరాజ, కార్యదర్శి

పలమనేరు, న్యూస్‌టుడే: పట్టణంలోని రంగాపురం వీధిలో కాంపాక్టు బిన్ల ద్వారా తీసుకెళ్లే చెత్త రోడ్ల మీదే పడుతోంది. ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. – వాసు

సమాధానం: చెత్త రోడ్ల మీద పడకుండా చర్యలు తీసుకుంటాం. – ఎన్వీ రమణారెడ్డి, కమిషనర్

శ్రీనగర్ కాలనీలో పారిశుద్ధ్య పనులు

స్పందనకు వందనం

పలమనేరు, న్యూస్‌టుడే: పట్టణంలోని శ్రీనగర్ కాలనీలో మున్సిపల్ సిబ్బంది పారిశుద్ధ్య పనులు చేపట్టారు. వీధులు అపరిశుభ్రంగా ఉండటంతో 'ఈనాడు'లో 'మేమున్నాం మీకు తోడుగా'లో వార్త ప్రచురితమైంది. స్పందించిన అధికారులు కాలనీలో శుభ్రత చర్యలు చేపట్టారు.

అభివృద్ధిలో ఆదర్శంగా కుప్పం

భూమిపూజ చేస్తున్న ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్

కుప్పం పట్టణం: అభివృద్ధిలో కుప్పాన్ని ఆదర్శంగా నిలిపేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రత్యేక చర్యలు చేపట్టారని ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ పేర్కొన్నారు. పట్టణంలోని పాత పురపాలిక కార్యాలయం వద్ద మురుగు కాలువల నిర్మాణానికి బుధవారం భూమి పూజ చేసి పనులు ప్రారంభించారు. ఉడా ఛైర్మన్ డా.సురేష్ బాబు, తితిదే పాలకవర్గ సభ్యుడు శాంతారామ్, రెస్కో ఛైర్మన్ ప్రతాప్ పాల్గొన్నారు.

ప్రతి కార్యకర్త బాధ్యతతో పనిచేయాలి

రామకుప్పం: ప్రభుత్వం చేసిన అభివృద్ధిని ప్రజల్లోకి తీసుకెళ్లాలని ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ పేర్కొన్నారు. బుధవారం స్థానిక సుబ్రహ్మణ్య స్వామి ఆలయ ప్రాంగణంలో రామకుప్పం, మనేంద్రం పంచాయతీలో నూతనంగా ఏర్పడిన సమన్వయ కమిటీ సభ్యులతో సమావేశం నిర్వహించారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి అభ్యర్థులు విజయం సాధించేలా.. ప్రతి కార్యకర్త బాధ్యతతో పని చేయాలన్నారు. గ్రంథాలయ రాష్ట్ర డైరెక్టర్ మునస్వామి, మండల అధ్యక్షుడు వెంకటరమణ, మాజీ అధ్యక్షులు ఆనందరెడ్డి, ఆంజనేయరెడ్డి, నాయకులు నారాయణచారి, చలపతి, సీతాపతి తదితరులు పాల్గొన్నారు.

విజేతలతో ఉపాధ్యాయులు ✦ పరీక్ష రాస్తున్న విద్యార్థులు

బహుమతుల పండగ

పలమనేరు, న్యూస్‌టుడే: పట్టణంలోని శ్రీవాణి విద్యాశ్రమం పాఠశాలలో విద్యార్థులకు బుధవారం 'ఈనాడు' ఆధ్వర్యంలో ప్రతిభా పాటవ పోటీలు నిర్వహించారు. చిత్రలేఖన పోటీలో మోహిత్‌రెడ్డి(10వ తరగతి), లీలాజ్యోతి(8వ), వైష్ణవి(9వ) ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు అందుకున్నారు. ప్రధానోపాధ్యాయుడు లక్ష్మీప్రసాద్ విద్యార్థులకు బహుమతులు పంపిణీ చేశారు.

విద్యార్థుల సౌకర్యార్థం బస్సు ఏర్పాటు

బస్సును ప్రారంభిస్తున్న నాయకులు

కల్లూరు: కేకేపేట నందవనం ఇంటర్ కళాశాల విద్యార్థులకు బస్సు సౌకర్యం లేకపోవడంతో బస్సు కేటాయించాలని... విద్యార్థులు గతవారం పెద్దఎత్తున ధర్నా చేశారు. పీలేరు ఆర్టీసీ డీఎం రోషన్ స్పందించి వారం తర్వాత బస్సు ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. ఆ మేరకు బుధవారం బస్సును కేటాయించారు. రాష్ట్ర తెలుగు రైతు ఉపాధ్యక్షుడు రామనాథంనాయుడు బస్సును ప్రారంభించారు. నాయకులు గోపినాయుడు, శ్రీనివాసులునాయుడు, మునికృష్ణమ నాయుడు పాల్గొన్నారు.

బాధితులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే అమరనాథరెడ్డి

'పోలీసులు కేసు పక్కదారి పట్టిస్తున్నారు'

✦ న్యాయం చేయాలంటూ తల్లిదండ్రుల ఆందోళన

పెద్దపంజాణి, న్యూస్‌టుడే: ఇంటర్ విద్యార్థిని ఆత్మహత్య కేసులో బాధిత కుటుంబానికి న్యాయం జరిగేలా చూస్తామని ఎమ్మెల్యే అమరనాథరెడ్డి పేర్కొన్నారు. బుధవారం మృతురాలి కుటుంబీకులను ఆయన పరామర్శించారు. మారప్పల్లెకు చెందిన యువకుడు హేమరాజ్ వేధింపులు తట్టుకోలేకనే యువతి ఆత్మహత్యకు పాల్పడిందని.. పోలీసులు కేసును తప్పుదోవ పట్టిస్తున్నారని కుటుంబీకులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. ఎమ్మెల్యే స్పందిస్తూ బాలిక మృతిపై నిష్పక్షపాతంగా విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకునేందుకు తనవంతు కృషి చేస్తానని బాధిత కుటుంబానికి హామీ ఇచ్చారు. మార్కెట్ కమిటీ ఛైర్మన్ రాజన్న, సింగిల్ విండో ఛైర్మన్ శ్రీరాములు, నాయకులు రాజాకృష్ణారెడ్డి, మురహరిరెడ్డి, సుధాకర్‌రెడ్డి పాల్గొన్నారు.

మాట్లాడుతున్న డీఎస్పీ డేగల ప్రభాకర్

సైబర్ నేరాలపై అప్రమత్తత అవసరం

పలమనేరు, న్యూస్‌టుడే: విద్యార్థులు సైబర్ నేరాలు, నేరగాళ్ల పట్ల అప్రమత్తంగా ఉండాలని పలమనేరు డీఎస్పీ ప్రభాకర్ అన్నారు. బుధవారం ఆయన పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో అవగాహన సదస్సు నిర్వహించారు. సైబర్ నేరాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈవ్ టీజింగ్ చేసిన వారిపై కఠిన చర్యలు ఉంటాయన్నారు. కార్యక్రమంలో పలమనేరు సీఐ మురళీమోహన్, ఎస్సై స్వర్ణతేజ, అధ్యాపకులు పాల్గొన్నారు.

రోడ్డుపై నీరు.. రాకపోకలకు ఇక్కట్లు

సోమల-నంజంపేట మార్గంలో జగనన్న కాలనీ దిగువన వర్షపు నీరు రోడ్డుపై నిల్వ ఉండటంతో రాకపోకలకు వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. ర.భ.శాఖ అధికారులు స్పందించి నీరు రహదారిపై ప్రవహించకుండా చూడాలని ఆ ప్రాంత ప్రజలు కోరుతున్నారు. **- న్యూస్‌టుడే, సోమల**

వంట గది.. శిథిలావస్థకు చేరి

పుంగనూరు మండలం ఉలవలదిన్నెలోని గిరిజన గురుకుల సంక్షేమ ప్రాథమిక పాఠశాల వంటగది శిథిలావస్థకు చేరింది. వర్షాలకు ఉరుస్తుండటంతో అక్కడ వంట చేయలేక నిర్వాహకులు ఇంటి వద్ద నుంచి తీసుకువస్తున్నారు. ఈ విషయమై ఎంఈవో నటరాజరెడ్డిని వివరణ కోరగా.. సమస్యను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తామన్నారు. **- న్యూస్‌టుడే, పుంగనూరు గ్రామీణ**

బురద గుంతలు.. తప్పని అవస్థలు

చౌడేపల్లె మండలం దిగువపల్లె పంచాయతీ కొలింపల్లెలో పైపులైన్ల లీకేజీలతో వచ్చే నీరు రోడ్లపై నిల్వ ఉండటంతో వాహనదారులు రాకపోకలు సాగించేందుకు అవస్థలు పడుతున్నారు. అధికారులు రోజుల తరబడి నిర్లక్ష్యం చేయడంతో రోడ్లు బురద గుంటలను తలపిస్తున్నాయి. సంబంధిత అధికారులు సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని గ్రామస్థులు కోరుతున్నారు.

- న్యూస్‌టుడే, చౌడేపల్లె

పార్కులో అపరిశుభ్రత ఎందుకో..?

ప్రజలు సేదతీరే పార్కు.. అపరిశుభ్రతకు చిరునామాగా మారుతోంది. కుప్పం ఆర్టీసీ బస్టాండు ఎదురుగా ఉన్న జమిందారు పార్కులో చెత్తను కుప్పగా వేయడంతో దుర్వాసన వెదజల్లుతోంది. పురపాలిక సిబ్బంది పట్టించుకోకపోవడంతో పార్కుకు వచ్చే ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. ఈ విషయమై కమిషనర్ శ్రీనివాసరావును వివరణ కోరగా.. వెంటనే పారిశుద్ధ్య పనులు చేపట్టేలా చేపట్టేలా సిబ్బందిని ఆదేశిస్తామన్నారు.- **న్యూస్‌టుడే, కుప్పం పట్టణం**

కొబ్బరి చెట్టుపై పిడుగు

సదుం మండలం కొర్లగుంటవారిపల్లె సమీపంలో బుధవారం సాయంత్రం కురిసిన వర్షానికి కొబ్బరి చెట్టుపై పిడుగు పడింది.

- న్యూస్‌టుడే, సదుం(కల్లూరు)

ట్రాఫిక్ అంతరాయం కలిగిస్తే చర్యలు

ఆక్రమణలు తొలగిస్తున్న సీఐ సుబ్బరాయుడు

పుంగనూరు గ్రామీణ, న్యూస్‌టుడే: ట్రాఫిక్ అంతరాయం కలిగిస్తే చర్యలు తప్పవని సీఐ సుబ్బరాయుడు తెలిపారు. బుధవారం పట్టణంలోని ఎన్టీఆర్ కూడలి నుంచి ఇందిరా సర్కిల్ వరకు రోడ్లపై ఉన్న దుకాణాలను పోలీసులు తొలగించారు. రోడ్డుపై అడ్డదిడ్డంగా పెట్టిన వాహనాలను తీయించారు. దుకాణ యజమానులు మరలా ఆక్రమణలకు యత్నిస్తే చర్యలు తీసుకుంటామన్నారు. నాలుగు దుకాణాలకు జరిమానాలు విధించారు.

వేధింపులతోనే వివాహిత బలవన్మరణం

గుడుపల్లె, న్యూస్‌టుడే: మండలంలోని బోయనపల్లెలో సోమవారం జరిగిన వివాహిత ఆత్మహత్య కేసులో భర్త శివకుమార్, ఆడపడుచు నిర్మలపై కేసు నమోదు చేసి బుధవారం అరెస్టు చేసినట్లు ఎస్సై శ్రీనివాసులు తెలిపారు. అత్తింటి వేధింపులు తాళలేకనే ప్రియ(26) ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డారని తల్లి ఫిర్యాదు చేయడంతో విచారణ చేపట్టి కారకులను అరెస్టు చేసినట్లు ఎస్సై పేర్కొన్నారు.

పంటలపై జంట ఏనుగుల దాడి

రామకుప్పం: పంటలపై జంట ఏనుగులు దాడులు చేసి రైతులకు నష్టం కలిగించిన ఘటన మండల పరిధిలోని పీఎంకే తండాలో మంగళవారం అర్ధరాత్రి చోటుచేసుకుంది. పీఎంకే తండాకు చెందిన చంద్రశేఖర్‌నాయక్ వరిని ఏనుగులు తొక్కి నాశనం చేశాయి. అటవీ అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని రైతులు కోరుతున్నారు.

తెదేపాతో ఆర్థిక వృద్ధి

రామకుప్పం, న్యూస్‌టుడే: తెదేపాతోనే రైతుల ఆర్థిక వృద్ధి సాధ్యమని తెదేపా రాష్ట్ర అధికార ప్రతినిధి గౌనివారి శ్రీనివాసులు పేర్కొన్నారు. బుధవారం స్థానిక తెదేపా కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఐదేళ్లలో జగన్ రైతుల బాగును విస్మరించి.. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు పరామర్శలు చేస్తున్నారని ఎద్దేవా చేశారు.

ఎస్సీ, ఎస్టీ మానిటరింగ్ కమిటీ సభ్యుల ఎంపిక

రామకుప్పం, న్యూస్‌టుడే: కుప్పం రెవెన్యూ డివిజన్ ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులుగా రామకుప్పం మండలం పీఎంకే తండాకు చెందిన కృష్ణానాయక్, గోవిందపల్లెకు చెందిన జయశంకర్ ఎంపికయ్యారు. ఆ మేరకు కుప్పం ఆర్డీవో శ్రీనివాసులురాజు బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు.

జాతీయ పురస్కారానికి పలమనేరు బాలాజీ కవితా సంపుటి

పలమనేరు, న్యూస్‌టుడే: సాహిత్య రంగంలో ప్రతిష్ఠాత్మకమైన ఈస్తటిక్స్ జాతీయ సాహిత్య పురస్కారానికి రచయిత పలమనేరు బాలాజీ కవితా సంపుటి ఎంపికైంది. ఆయన రచించిన 'లోపలేదో కదులుతున్నట్టు' కవితా సంపుటికి పురస్కారం ప్రకటించారు. ఈ నెల 9న ఖమ్మంలో చేపట్టే సాహిత్య కార్యక్రమంలో ఆయన ఈ పురస్కారం అందుకోనున్నారు.

రైతుల పాలిట వరంగా పాడిపోషణ.. గుడుపల్లె: పాడి పోషణపై ప్రభుత్వం అందిస్తున్న పథకాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని కుప్పం మార్కెట్ కమిటీ ఛైర్మన్ జీఎం రాజు పేర్కొన్నారు. బుధవారం జేకే పల్లెలో నిర్వహించిన పశువైద్యశిబిరంలో వైద్యులు పశువులకు వైద్యసేవలు అందించారు.

తెదేపాలో చేరిక.. కుప్పం పట్టణం: స్థానిక తెదేపా కార్యాలయంలో 154 మంది వైకాపా నుంచి తెదేపాలోకి బుధవారం చేరారు. కుప్పం మండలం ఉర్లఓబనపల్లికి చెందిన 110 మంది, మొట్లచేనుకు చెందిన 44 మందికి ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ తెదేపా కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

కల్యాణానికి హాజరైన చల్లా బాబు, పారిశ్రామికవేత్త సురేంద్రబాబు

శివపార్వతుల కల్యాణం

రొంపిచెర్ల, న్యూస్‌టుడే: స్థానిక కట్ట కింద శివాలయం వద్ద బుధవారం కార్తిక పౌర్ణమిని పురస్కరించుకొని శివపార్వతుల కల్యాణం నిర్వహించారు. కార్యక్రమంలో పుంగనూరు తెదేపా ఇన్‌ఛార్జి చల్లా రామచంద్రారెడ్డి, పారిశ్రామికవేత్త సురేంద్రబాబు పాల్గొన్నారు.

విరాళంతో ఆర్చి నిర్మాణం

గుడుపల్లె, న్యూస్‌టుడే: మల్లప్ప కొండకు వెళ్లే ప్రధాన మార్గం బూర్గులపల్లె వద్ద ఆలయ ఆర్చి నిర్మాణానికి ఆలయ కమిటీ సభ్యులతో కలిసి కాడేపల్లెకు చెందిన శీతమ్మత్యాగరాజు భూమిపూజ నిర్వహించారు. శీతమ్మత్యాగరాజ్ కుటుంబం రూ.10లక్షల అంచనా వ్యయంతో ఆర్చి పనుల అభివృద్ధికి ముందుకురావడం అభినందనీయమని కమిటీ సభ్యులు తెలిపారు.

భూమిపూజలో శీతమ్మత్యాగరాజ్ కుటుంబం

ఈ-ఆటోలు.. కదిలించరా..?

✦ తుప్పుపడుతున్న వాహనాలు
✦ పట్టించుకోని అధికారులు

పలమనేరు, న్యూస్‌టుడే: ఇళ్ల నుంచి వచ్చే చెత్తను సేకరించేందుకు వైకాపా హయాంలో మున్సిపాలిటీలకు ఈ-ఆటోలను సరఫరా చేశారు. అయితే అవి నాసిరకంగా ఉండటంతో అనతి కాలానికే మూలకు చేరాయి. దీంతో చెత్త సేకరణ లక్ష్యం నీరుగారింది. మొదట్లో వీటిని నడపటానికి శిక్షకులైన డ్రైవర్లు లేకపోవడంతో పలు వాహనాలు వినియోగించకనే మూలనపడ్డాయి.

పలమనేరు మున్సిపాలిటీకి గతంలో ఏడు ఈ-ఆటోలను మంజూరు చేయగా.. ప్రస్తుతం రెండు ఈ-ఆటోలు మాత్రమే వినియోగంలో ఉన్నాయి. అలాగే కుప్పం, పుంగనూరు పురపాలికల్లో ఇదే పరిస్థితి నెలకొంది. చిన్నపాటి మరమ్మతులు చేస్తే వాహనాలు వినియోగంలోకి వస్తాయి.. కానీ అధికారులు మాత్రం ఆ దిశగా చర్యలు తీసుకోవడం లేదు. దీంతో రూ.లక్షలు వెచ్చించిన వాహనాలు ఎండకు ఎండుతూ.. వానకు తడుస్తూ తుప్పు పడుతున్నాయి.

పలమనేరులో మూలకు చేరిన చెత్తసేకరణ వాహనాలు

ఈ-ఆటోల వివరాలిలా..

పురపాలిక	మంజూరు	వినియోగం
పలమనేరు	7	2
పుంగనూరు	15	7
కుప్పం	8	3

అవగాహన లేక..

మున్సిపల్ కార్మికులకు ఈ-ఆటోలపై పెద్దగా అవగాహన లేకపోవడంతో సక్రమంగా ఉపయోగించుకోలేక పోయారు. పలమనేరు మున్సిపల్ కమిషనర్ ఎన్వీ రమణారెడ్డి మాట్లాడుతూ.. ప్రభుత్వం కొత్త విధానంలో కాంపాక్టు వాహనాన్ని మంజూరు చేయనున్నారు. రాబోయే రోజుల్లో చెత్తను సేకరించడానికి నాణ్యమైన వాహనాలను ఉపయోగిస్తామని పేర్కొన్నారు.

గ్రామీణ వైద్యసేవల పరిశీలన

చెంగుబళ్ల ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ ఎదుట కేంద్ర బృందం

శాంతిపురం, న్యూస్‌టుడే: కేంద్ర ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖలోని పోషకాహార, ఆరోగ్య సేవల విభాగం ఉప కమిషనర్ జోయా ఆలీ రిజ్వీ నేతృత్వంలో కేంద్ర బృందం బుధవారం శాంతిపురం మండలంలో పర్యటించింది. చెంగుబళ్ల పంచాయతీలోని ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్‌ను పరిశీలించారు. శివకురుబూరులో పర్యటించి.. ప్రజలకు అందుతున్న వైద్యసేవలు తెలుసుకున్నారు. జిల్లా టీకాల అధికారి హనుమంతరావు, టీబీ అధికారి వెంకటప్రసాద్ పాల్గొన్నారు.

కుప్పం పట్టణం: కుప్పం ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో టాటా ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న టాటా డిజిటల్ నర్వ్ కేంద్రాన్ని కామన్ రివ్యూ కేంద్ర కమిటీ సభ్యులు బుధవారం పరిశీలించారు.

(c) eenadu

ఈనాడు

డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ

గురువారం నవంబరు 6, 2025 7

గిరిప్రదక్షిణ.. సత్యదేవ స్మరణ

● భక్తజనసంద్రమైన అన్నవరం
● ఉభయ రాష్ట్రాల నుంచి లక్షలాదిమంది రాక

ఈనాడు, కాకినాడ; న్యూస్‌టుడే, అన్నవరం, తొండంగి, శంఖవరం

కార్తిక పౌర్ణమి వేళ అన్నవరం సత్యదేవుని సన్నిధికి భక్తకోటి తరలివచ్చారు..స్వామీ శరణు.. సత్యదేవా శరణంటూ స్మరిస్తూ పరవశించి కదిలారు.. అడుగులో అడుగేశారు.. రత్న, సత్యగిరులను చుట్టేశారు.. సత్యదేవునితో పాటు ఉప ఆలయాల్లో కొలువైన క్షేత్ర రక్షకులు వనదుర్గ, కనకదుర్గ అమ్మవార్లు, క్షేత్ర పాలకులు సీతారాములను తిలకించి తన్మయత్వం పొందారు.

త్రిమూర్తి రూపం సత్యనారాయణ స్వామి గిరిప్రదక్షిణ బుధవారం వైభవంగా సాగింది. ఉదయం 8.30కు స్వామి, అమ్మవార్లను పల్లకీలో గిరుల చుట్టూ తిప్పారు. ప్రత్తిపాడు ఎమ్మెల్యే వి.సత్యప్రభ, ఛైర్మన్ రోహిత్, ఆర్‌జేసీ త్రినాథరావు ప్రదక్షిణను ప్రారంభించారు.

జాతీయ రహదారి మీదుగా గిరి ప్రదక్షిణలో లక్షలాది మంది భక్తులు (డ్రోన్ చిత్రం)

ప్రదక్షిణ సాగిందిలా..

భక్తులు బుధవారం తెల్లవారుజామునే వ్రతమాచరించారు. అనంతరం కొండ దిగువకు వచ్చి గిరిప్రదక్షిణ చేశారు. ఉదయం పల్లకీ ఊరేగింపు వెంట వేలమంది నడిచారు. మధ్యాహ్నం 2 గంటలకు తొలిపావంచాల వద్ద నుంచి సత్యరథం ప్రారంభమైంది. అన్నవరం ప్రధాన మార్గం మీదుగా జాతీయ రహదారి, పోలవరం కాలువ గట్టు మీదుగా సత్యగిరిని చుడుతూ పంపా సరోవరానికి వచ్చింది. పంపా ఘాట్ నుంచి కొండ దిగువ ఘాట్‌రోడ్డు మీదుగా తొలిపావంచా వద్దకు చేరుకుంది. ప్రదక్షిణ తర్వాత భక్తులు పెద్దసంఖ్యలో కొండపైకి చేరుకుని స్వామిని దర్శించుకున్నారు.

భక్త జనసందోహం..

స్వామి, అమ్మవార్ల పల్లకీ, సత్యరథం ముందు, వెనుక కూడా 8.2 కిలోమీటర్ల మేర 12 గంటలపాటు ప్రవాహంలా భక్తులు గిరిప్రదక్షిణలో కనిపించారు. దాతల సహకారంతో పండ్లు, పాలు, ఇతర ఆహార పదార్థాలు పెద్దసంఖ్యలో పంపిణీ చేయించారు. సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి.

స్వామికి మనసారా మొక్కుదాం

అన్నవరం ప్రధాన రహదారిపై

నడుస్తున్న భక్తులు

బుధవారం రాత్రి జ్వాలా తోరణం నిర్వహిస్తూ..

విస్తృత ఏర్పాట్లతో..

ప్రభుత్వం భక్తులకు ఇబ్బందులు లేకుండా అన్ని ఏర్పాట్లు చేసింది.. దేవాదాయశాఖ కమిషనర్ కె.రామచంద్రమోహన్, కలెక్టర్ షాన్‌మోహన్, ఎస్పీ బిందుమాధవ్ రెండు రోజుల ముందే యంత్రాంగానికి దిశానిర్దేశం చేశారు. ఆర్‌జేసీ వి.త్రినాథరావు, డిప్యూటీ కమిషనర్లు విశ్వనాధరావు, చక్రధరరావు, రమేష్ బాబు, తదితరులను కమిషనర్ నియమించారు. ఆర్డీవోలు, తహసీల్దార్, వీఆర్వోలు పర్యవేక్షించారు. డీఎస్పీలు, సీఐలు, ఎస్సైలు 700 మందికి పైగా భద్రతా విధుల్లో పాల్గొన్నారు.

స్వామికి మొక్కుతున్న మహిళ

భవిష్యత్తుకు దశ-దిశ

గాంధీనగర్, న్యూస్‌టుడే: కాకినాడ సాంబమూర్తి నగర్‌లోని వీఎస్ఆర్ కన్వెన్షన్‌లో బుధవారం ఈనాడు- కేఎల్ డీమ్డ్ విశ్వవిద్యాలయం నిర్వహించిన దశ-దిశ కార్యక్రమం ఉత్సాహంగా సాగింది. విద్యార్థుల్లో ఉత్తేజం నింపింది. మారుతున్న ప్రపంచానికి తగ్గట్టుగా ఎటువంటి కోర్సులు తీసుకుంటే జీవితంలో రాణించగలరో తెలియజేస్తూ, ప్రొఫెషనల్ కోర్సులు చదివేందుకు మంచి మార్గంలో వెళ్లాలని నిపుణులు సూచించారు. తొలుత అతిథులు జ్యోతి వెలిగించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. కేఎల్ డీమ్డ్ యూనివర్సిటీ అడ్మిషన్స్ డైరెక్టర్ డాక్టర్ జే.శ్రీనివాసరావు, అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ జేవీ షణ్ముఖరావు, కేఎల్ డీమ్డ్ యూనివర్సిటీ జోనల్ హెడ్ రాధాకృష్ణ, శ్రీచైతన్య ఉభయ గోదావరి జిల్లాల ఎగ్జిక్యూటివ్ డీన్ ఎం.హరిప్రసాద్, డీఎన్ ఎం.శ్రీనివాసు, 'ఈనాడు' రాజమహేంద్రవరం యూనిట్ ఇన్‌ఛార్జి ఐ.వి.శ్రీనివాస్ సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు.

-వివరాలు 8లో

నేతల ఇళ్లలో పని.. పురపాలికలో వేతనాలు

అమలాపురంలో బయటపడిన అక్రమాలు

న్యూస్‌టుడే, అమలాపురం కలెక్టరేట్: వైకాపా పాలనలో అమలాపురం పురపాలక సంఘంలో అడ్డగోలు నియామకాల విషయం ప్రస్తుతం చర్చనీయాంశమైంది. నేతల ఇళ్లు, ఇతర చోట్ల పనిచేసే వారికి పురపాలక సంఘం నుంచి వేతనాలు రూపంలో ప్రతి నెలా రూ.లక్షల్లో చెల్లించారు. తాజాగా ఈ వ్యవహారం బయటకు రావడంతో అధికారం మల్లగుల్లాలు పడుతున్నారు. పారిశుద్ధ్య కార్మికుల కొరత ఉండటంతో 2018లో వికాస సంస్థ నుంచి అయిదుగురిని ఒప్పంద పద్ధతిలో తీసుకున్నారు. కరోనా సమయంలో మరికొంత మందిని తీసుకున్నారు. 2021 తర్వాత ఈ సంస్థ ద్వారా కౌన్సిలర్లు, వైకాపా నాయకులు సిఫార్సులు చేసిన వారిని ఈ విభాగంలో అదే సంఖ్యలో నియమించారనే ఆరోపణలు ఉన్నాయి. వీరిలో 40 మంది వరకు అలాంటి వారేనని బయటపడింది.

యూనియన్ నాయకులతో సమాలోచనలు చేస్తున్న కార్మికులు

ఇలా బయటపడింది..

సిబ్బందికి ఆగస్టు, సెప్టెంబరు, అక్టోబరు నెలలకు వేతనం బిల్లు పెట్టగా ఆడిట్ అధికారులు అభ్యంతరం వ్యక్తమైంది. అలా ఈ వ్యవహారం బయటకు వచ్చింది. వీరిలో ఎంతమంది సక్రమంగా విధులు నిర్వహిస్తున్నారనే విషయంపై కమిషనర్ దృష్టి పెట్టగా అవకతవకలు బయటకు వచ్చాయి.

40 మందిపై వేటు..?

వికాస సంస్థ ద్వారా పారిశుద్ధ్య విభాగంలో విధులు నిర్వహిస్తున్న 76 మందిలో 40 మందిపై వేటు పడినట్లు సమాచారం. వీరంతా నాయకుల వద్ద, ఇతర చోట్ల పనిచేస్తూ అమలాపురం పురపాలక సంఘం నుంచి వేతనం పొందుతున్నట్లు కమిషనర్ చేపట్టిన విచారణలో తేలినట్లు సమాచారం. మిగతా 36 మందిని విధుల్లోకి తీసుకునేందుకు అధికారులు సుముఖంగా ఉన్నట్లు యూనియన్ నాయకులు తెలిపారు.

వైకాపా హయాంలో నియామకం ఇలా..	
ఏడాది	సిబ్బంది
2018	5
ప్రస్తుతం	40

అప్పనంగా రూ.2.88 కోట్లు

ఇతరచోట్ల పనిచేస్తూ పురపాలికలో వేతనం తీసుకుంటున్నవారు 40మంది ఉన్నట్లు గుర్తించారు. వీరికి నాలుగేళ్లలో రూ.2.88 కోట్లు చెల్లించారు.

విభాగాల వారీ వేతనం (రూ.లలో)
● 18,000 ● 15,000 ● 12,000
● ప్రతినెలా వేతనాలు: రూ.14 లక్షలు
● గత నాలుగేళ్లలో చెల్లింపు: రూ.2.88 కోట్లు

కౌన్సిల్‌లో చర్చించి..

ఈ నెల ఒకటో తేదీ నుంచి 76 మందిని విధులకు దూరంగా ఉంచాం. సోమవారం కౌన్సిల్ సమావేశంలో చర్చించి వీరిపై నిర్ణయం తీసుకుంటాం.

-నిర్మల్ కుమార్, పురపాలిక కమిషనర్

సఖినేటిపల్లిలో ఇసుక దందా

రాజోలు నియోజకవర్గం సఖినేటిపల్లి బాడి రేవు వద్ద ఇసుక దందా యథేచ్ఛగా కొనసాగుతోంది. ఎవిధమైన అనుమతులు లేకుండా పలువురు అక్రమంగా వశిష్ఠ గోదావరిలో ఇసుకను తవ్వి ట్రాక్టర్ల ద్వారా తరలిస్తున్నారు. దీనికి అతి సమీపంలోనే సచివాలయం, వీఆర్వో కార్యాలయం ఉన్నా పట్టించుకోని పరిస్థితి నెలకొంది. ప్రతిరోజూ 30 నుంచి 40 లోడ్లు తరలిస్తున్నట్లు సమాచారం. నిత్యం రూ.45 వేల వ్యాపారం చేస్తున్నట్లు చెబుతున్నారు. ఉన్నతాధికారులు తక్షణం స్పందించి అక్రమ దందాను అరికట్టాలని గ్రామస్థులు డిమాండ్ చేస్తున్నారు. ఆర్డీవో రామరాజు దృష్టికి తీసుకెళ్లగా పరిశీలించి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని వెల్లడించారు. - న్యూస్‌టుడే, సఖినేటిపల్లి

చుట్టూ నీరు.. మధ్యలో ఊరు

– న్యూస్‌టుడే, రాజోలు

చుట్టూ నీరు.. మధ్యలో చిన్న ఊరు. అక్కడ ఉండేది కేవలం నాలుగు కుటుంబాలే. అదే కోనసీమ జిల్లా రాజోలు సమీపంలోని మధ్యలంక. సుమారు 500 ఎకరాల విస్తీర్ణంలో ఉంటుంది. ఒకప్పుడు ఇక్కడ 60 మత్స్యకార కుటుంబాలు ఉండేవి. చేపల వేటతో జీవనోపాధి పొందేవారు. స్థానికంగా సరైన సదుపాయాలు లేకపోవడంతో ఇతర ప్రాంతాలకు తరలిపోయారు. ప్రస్తుతం కేవలం నాలుగు కుటుంబాలు, 400 పశువులు ఉంటున్నాయి. భారీ వరదల సమయంలో వీరిని సమీప గ్రామాలకు చేరవేస్తారు. ఒకప్పుడు రాజోలు, మలికిపురం మండలాల్లోని గ్రామాలు ఉన్నాయి. ఈ దీవిలో వసతులు కల్పిస్తే పర్యాటకంగా అభివృద్ధి చెందే అవకాశం ఉంది. వివిధ ప్రాంతాల నుంచి పర్యాటకులు వస్తున్నారు.

రెండు జిల్లాల రైతులకు ఆధారం..

మధ్యలంకలో కోనసీమ, పశ్చిమగోదావరి జిల్లాలకు చెందిన కొబ్బరి, అరటి, మామిడి, కాయగూరల తోటలు అధికంగా ఉన్నాయి. ఉదయం పూట పడవలపై వెళ్లి పనులు పూర్తి చేసుకుని సాయంత్రానికి ఇంటికి చేరతారు.

స్థానికంగా ప్రాథమిక పాఠశాల ఉన్నా విద్యార్థులు లేకపోవడంతో మూతపడింది. పశ్చిమగోదావరి జిల్లా లక్ష్మీపాలెం నుంచి విద్యుత్తు సరఫరా అవుతోంది. విపత్తుల సమయంలో అంధకారంలో మగ్గాల్సిందే. అనారోగ్య కారణాలతో ఆసుపత్రికి వెళ్లాలన్నా, నిత్యావసరాలు తెచ్చుకోవాలన్నా వ్యయప్రయాసలు పడాల్సిందే. ఇక్కడ వసతులు కల్పించేందుకు కృషి చేస్తామని రాజోలు ఎమ్మెల్యే దేవ వరప్రసాద్ చెబుతున్నారు.

రాజోలు మధ్యలంకలో నివాసం ఉంటున్న కుటుంబం

మధ్యలంక దీవి

కాకినాడ - సామర్లకోట ట్రాఫిక్ మళ్లింపు

వారం రోజుల పాటు రహదారికి మరమ్మతులు

కాకినాడ కలెక్టరేట్, న్యూస్‌టుడే: గుంతలతో దారుణంగా మారిన కాకినాడ-సామర్లకోట ఏడీబీ రహదారికి ఎట్టకేలకు మరమ్మతులు చేపడుతున్నారు. బుధవారం నుంచి గుంతలు పూడ్చే పనులను ప్రారంభించారు. 4.5 కి.మీ. మేర తీవ్రంగా దెబ్బతిన్న ఈ రోడ్డు మరమ్మతులు, అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం రూ.4.50 కోట్లు మంజూరు చేసింది. గుంతలు పూడ్చిన తర్వాత సింగిల్ లేయర్ తారు వేస్తామని ఆర్‌అండ్‌బీ ఎస్ఈ జి.కంచ తెలిపారు. ఈ నేపథ్యంలో వారం రోజుల పాటు ఉదయం 9 నుంచి సాయంత్రం 5 గంటల వరకు రాకపోకలు నిలిపివేస్తున్నామని, అచ్చంపేట కూడలి మీదుగా వాహనాలు వెళ్లేలా ఏర్పాట్లు చేశారని చెప్పారు. మిగతా వేళల్లో ఈ రహదారిపై యథావిధిగా రాకపోకలు అనుమతిస్తామన్నారు. ప్రజలు సహకరించాలని కోరారు. అలాగే సామర్లకోట పైవంతెన నుంచి వేట్లపాలెం వరకు కూడా గుంతలు పూడ్చి, సింగిల్ లేయర్ తారు వేస్తామని పేర్కొన్నారు.

కాకినాడ-సామర్లకోట రహదారిలో చేపట్టిన మరమ్మతు పనులు

శిశు ఆరోగ్య సేవలకు ఊపిరి

అమలాపురంలో ఎస్ఎన్‌సీయూ ఏర్పాటుకు చర్యలు

న్యూస్‌టుడే, ముమ్మిడివరం, అమలాపురం పట్టణం

శిశు మరణాల నియంత్రణ, అప్పుడే పుట్టిన బిడ్డల ఆరోగ్య భద్రతకు ప్రభుత్వం ప్రత్యేక నవజాత శిశు సంరక్షణ కేంద్రాల(ఎస్ఎన్‌సీయూ) ఏర్పాటుకు శ్రీకారం చుట్టింది. అమలాపురంలోని ప్రాంతీయ ఆసుపత్రి వద్ద దీనికి ప్రత్యేక విభాగం ఏర్పాటు కానుంది. జిల్లాలో నవజాత శిశు సంరక్షణ, వైద్యానికి సంబంధించి సరైన సదుపాయం లేదు. అత్యవసర పరిస్థితుల్లో కాకినాడ ఆసుపత్రికి తరలిస్తున్నారు. అక్కడికి చేరేలోగానే ప్రాణాలు పోతున్న పరిస్థితులు ఉన్నాయి. ఈ సమస్యను నివారించడానికి ప్రభుత్వ గతంలో ప్రైవేట్ భాగస్వామ్యం (పీపీపీ) విధానంలో నవజాత శిశు సంరక్షణ కేంద్రాలను తీసుకువచ్చింది. అదే విధానంలో ఇక్కడ ఏర్పాటు చేయనున్నారు.

ఉచిత సేవలు

అమలాపురంలోని ప్రాంతీయ ఆసుపత్రిలో నవజాత శిశు సంరక్షణ కేంద్రం ఏర్పాటుకు రూ.60 లక్షలతో నూతన భవనం నిర్మించారు. ఇంటిగ్రేటెడ్ హెల్త్ గ్రూపుతో కలిసి 10 పడకలతో వైద్య సేవలను అందించనున్నారు. ఇక్కడ రేడియంట్ వార్మర్లు ఉంటాయి. చిన్నపిల్లల వైద్యనిపుణులను నియమిస్తారు. దీనికి ప్రతి నెలా రూ.8.91 లక్షల చొప్పున ప్రభుత్వం ఖర్చు చేయనుంది. చిన్నారులకు పూర్తిగా ఉచిత సేవలు అందనున్నాయి.

అమలాపురం ప్రాంతీయ ఆసుపత్రిలో ఎస్ఎన్‌సీయూకు నిర్మించిన నూతన భవనం

జిల్లాలో కాన్పులు 25 వేలు

సిజేరియన్ కాన్పులు 60 శాతానికి పైగా

4 వారాల్లోపు పిల్లలకు సేవలు ఇలా..

● మగతగా ఉండటం, తల్లిపాలు తాగలేకపోవడం, బరువు తక్కువగా ఉండటం ● శరీర ఉష్ణోగ్రతల్లో హెచ్చుతగ్గులు ● ఎక్కువగా వాంతులు కావడం.. పొట్ట ఉబ్బరం, పొత్తుల ఎగరేయడం, శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది ● బొడ్డు మాసిపోవడం ● రక్తస్రావం(ముక్కు, చెవులు, బొడ్డు, జననేంద్రియాల నుంచి) ● ఫిట్స్, ఎక్కువగా ఏడవడం, కామెర్లు, నీలి రంగులో పుట్టడం ● వివిధ పరీక్షల నిర్వహణ ● తల్లిపాల విశిష్టత.. తల్లీబిడ్డ సంరక్షణ అవగాహన

త్వరలోనే ప్రారంభిస్తాం..

నవజాత శిశు సంరక్షణకు ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించి.. ఎస్ఎన్‌సీయూలు ఏర్పాటుకు అవకాశం కల్పించింది. పీపీపీ పద్ధతిలో ఏర్పాటు చేస్తున్న ఈ కేంద్రాల్లో సేవలన్నీ ఉచితంగానే అందుతాయి. అమలాపురం ప్రాంతీయ ఆసుపత్రిలో ప్రత్యేక భవన నిర్మాణం పూర్తయింది. ప్రభుత్వ నిర్ణయం మేరకు వేగంగా వీటిని ప్రారంభించి సేవలు అందించడానికి చర్యలు తీసుకుంటున్నాం.

-అమీర్ అహ్మద్, జోనల్ మేనేజర్, జోన్-2

ప్రతి ధాన్యం గింజా కొనుగోలు చేస్తాం..

ఏడిదలో కేంద్రాన్ని ప్రారంభించిన కలెక్టర్

మండపేట గ్రామీణం: రైతులు ఎలాంటి ఆందోళన చెందకుండా వారి నుంచి ప్రతి ధాన్యం గింజా ప్రభుత్వం నిర్ణయించిన మద్దతు ధరకు కొనుగోలు చేస్తామని డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా కలెక్టర్ ఆర్.మహేష్‌కుమార్ తెలిపారు. మండపేట మండలం ఏడిద రైతు సేవా కేంద్రం వద్ద ఎమ్మెల్యే వేగుళ్ల జోగేశ్వరరావు, జాయింట్ కలెక్టర్ టి.నిశాంతితో కలిసి బుధవారం కొనుగోలు కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. 100 కేజీల ఏ గ్రేడ్ ధాన్యం రూ.2389, కామన్ ధాన్యం రూ.2369 చొప్పున, 75 కేజీల ఏ గ్రేడ్ ధాన్యం రూ.1792, కామన్ ధాన్యం రూ.1777 చొప్పున కొనుగోలు చేయాలని ప్రభుత్వం మద్దతు ధర నిర్ణయించిందన్నారు. జాయింట్ కలెక్టర్ టి.నిశాంతి మాట్లాడుతూ జిల్లావ్యాప్తంగా బుధవారం నుంచి కొనుగోలు కేంద్రాలు ప్రారంభమయ్యాయని చెప్పారు. ఆర్డీవో డి.అఖిల, పౌర సరఫరాల సంస్థ జిల్లా ఛైర్మన్ తోట సుధీర్, జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి అడపా ఉదయభాస్కర్, జిల్లా మేనేజర్ పి.శ్రీనివాస్, మండపేట తహసీల్దార్ పి.తేజేశ్వరరావు, మండల వ్యవసాయాధికారి కె.ప్రభాకర్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న కలెక్టర్ మహేష్‌కుమార్, ఎమ్మెల్యే వేగుళ్ల, జేసీ నిశాంతి

73,822 ఎకరాల్లో వరి నేలపాలు

ప్రభుత్వానికి తుది అంచనాలు నివేదించిన వ్యవసాయశాఖ

ముమ్మిడివరం, అమలాపురం కలెక్టరేట్, న్యూస్‌టుడే: మొంథా తుపాను కారణంగా జరిగిన పంట నష్టం గణాంకాలు తేలాయి. తుపాను ప్రభావంతో కురిసిన భారీ వర్షాలు, బలమైన గాలులకు వరిచేలు ముంపు బారిన పడి నేలకొరిగాయి. జిల్లాలోని 22 మండలాల్లో రైతు సేవా కేంద్రాల స్థాయిలో వ్యవసాయ సహాయకులు, వీఆర్వో, గ్రామ పంచాయతీ కార్యదర్శి, మండల స్థాయిలో వ్యవసాయాధికారి, తహసీల్దారు, ఎంపీడీఓ, డివిజన్ స్థాయి అధికారులు పంట నష్టం గణనలో పాల్గొన్నారు. 33 శాతానికి పైబడి జరిగిన పంట నష్టాన్ని పరిగణనలోకి తీసుకున్నారు. జిల్లాలో 1.61 లక్షల ఎకరాల్లో వరిసాగు చేపట్టగా 62,687 మంది రైతులకు చెందిన 73,822.2 ఎకరాల్లో వరి పంటకు నష్టం వాటిల్లినట్లు లెక్క తేల్చారు. ప్రత్యేక యాప్‌లో ఆ వివరాలను నమోదు చేసి ప్రభుత్వానికి నివేదించారు. ఎకరానికి రూ.10వేలు చొప్పున పంట నష్ట పరిహారం అందించనున్నారు.

తుపాను కారణంగా పడిపోయిన వరిచేను

ఉద్యాన పంటలకు రూ.5.15 కోట్ల నష్టం

తుపాను ప్రభావంతో జిల్లాలో ఉద్యాన పంటల నష్టాన్ని అధికారులు లెక్కింపు పూర్తి చేశారు. అన్ని రకాల ఉద్యాన పంటలు కలిపి 6,558 మంది రైతులకు చెందిన 3,591 ఎకరాల్లో రూ.5.15 కోట్లు నష్టం వాటిల్లినట్లు అధికారులు తెలిపారు. ఈ వివరాలను బుధవారం కలెక్టర్ మహేష్‌కుమార్ ద్వారా ప్రభుత్వానికి నివేదించారు.

వివరాలు ఇలా... (రూ.లక్షల్లో..)

పంట	నష్టం	రైతులు	నష్టం విలువ
అరటి	3411.3	5546	476
కూరగాయలు	113.3	175	11.25
బొప్పాయి	45.2	75	4.63
పువ్వులు	12	10	1.20
తమలపాకులు	8.5	17	2.55

ధ్రువీకరణ లేకుంటే రాయితీ రాదండి..

కేంద్ర ప్రభుత్వం రాయితీపై ఇస్తున్న గ్యాస్ సిలిండర్లకు వినియోగదారులు ఇకనుంచి ప్రతి ఆర్థిక సంవత్సరం ఈకేవైసీ తప్పనిసరిగా చేయించుకోవాలి. లేకుంటే సబ్సిడీ నిలుపుదల చేయనున్నారు. ఐవోసీ, హెచ్‌పీ, భారత్ పెట్రోలియం కంపెనీకు ఇది వర్తిస్తుంది. ఈ ధ్రువీకరణను వినియోగదారులు ఉచితంగా పొందొచ్చు. సంబంధిత కార్యాలయానికి వెళ్లిగాని, డెలివరీ బాయ్ వద్ద ఉన్న యాప్ ద్వారాగాని దీన్ని నమోదు చేయొచ్చు. లేకుంటే నేరుగా యాప్‌లో ధ్రువీకరణ చేసుకోవచ్చు. ఏడాదికి గరిష్ఠంగా 9 సిలిండర్లకు మాత్రమే కేంద్ర ప్రభుత్వం రాయితీ ఇస్తోంది. 8, 9వ సిలిండర్లు పొందే ముందే ఈకేవైసీ పూర్తి చేసుకోకపోతే రాయితీని తాత్కాలికంగా నిలుపుదల చేస్తారు. ప్రతి ఏడాది మార్చి 31 వరకు బయోమెట్రిక్ పూర్తిచేసుకోవాలి. - న్యూస్‌టుడే, ఆత్రేయపురం

మహబూబ్‌నగర్ ఎక్స్‌ప్రెస్ రైలు నుంచి పొగలు

బ్రేకులు పట్టేయడంతో బలభద్రపురం సమీపంలో నిలిపివేత ● రాజమహేంద్రవరం రైల్వేస్టేషన్‌లో మరమ్మతులు

బిక్కవోలు, వీఎల్‌పురం, న్యూస్‌టుడే: విశాఖ-మహబూబ్‌నగర్ (12861) ఎక్స్‌ప్రెస్ రైలు బ్రేకులు పట్టేయడంతో బుధవారం రాత్రి పొగలు వ్యాపించాయి. దీంతో సామర్లకోట జంక్షన్-అనపర్తి రైల్వేస్టేషన్ల మధ్య బలభద్రపురం సమీపంలో రైలును కాసేపు ఆపేశారు. రెడ్ సిగ్నల్ లేకుండానే రైలు ఆగడం, పొగలు రావడంతో ప్రయాణికులు బెంబేలెత్తారు. కొందరు రైలు నుంచి దిగిపోయారు. స్లీపర్ క్లాస్-2 బోగీ నుంచి పొగలు దట్టంగా కమ్మి, మంటలు రావడంతో ఏదో జరిగిందని ప్రయాణికులు ఆందోళన చెందారు. అయితే బ్రేక్‌లు పట్టేయడంతో ఈ పరిస్థితి తలెత్తిందని, సరిచేసిన అనంతరం రైలు బయలుదేరిందని అధికారులు చెప్పారు. రాత్రి 9.15 గంటలకు బలభద్రపురంలో ఆగిన రైలు 9.50 గంటలకు మరమ్మతుల అనంతరం ముందుకు కదిలింది.

రాజమహేంద్రవరం తీసుకొచ్చి...

బలభద్రపురం నుంచి బయలుదేరిన రైలును రాజమహేంద్రవరం స్టేషన్‌లో నిలిపివేశారు. నిపుణులైన సాంకేతిక సిబ్బంది, ఇంజినీర్ల పర్యవేక్షణలో ఎస్-2 బోగీ బ్రేకులను తొలగించి మరమ్మతులు చేశారు. ఈ ప్రక్రియ పూర్తవడానికి గంటన్నర పట్టింది. దీంతో రైలు 2.30 గంటల పాటు ఆలస్యమైంది. రాజమండ్రి రైల్వేస్టేషన్‌కు రాత్రి 9.33 గంటలకు రావాల్సి ఉండగా 10.25 గంటలకు వచ్చింది. తిరిగి ఇక్కడి నుంచి అర్ధరాత్రి దాటిన తర్వాత విజయవాడ వైపు కదిలింది.

రాజమండ్రి రైల్వేస్టేషన్‌లో బ్రేకులు సరిచేస్తున్న సిబ్బంది

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు సంప్రదించండి
Cell: 80085 97607
ఈనాడు పత్రిక కోసం సంప్రదించండి
Cell: 80082 34669

వెరికోస్ వెయిన్స్ (సిరల వాపు) పైల్స్ & ఫిస్టులా సమస్యలకు
మొట్టమొదటిసారిగా అత్యాధునికమైన లేజర్ చికిత్స
ఎటువంటి కోత లేకుండా లేజర్ చికిత్స
Dr. Nitin Rimmalapudi, M.S. Laser & Laparoscopic Surgeon
అపాయింట్‌మెంట్ కొరకు సంప్రదించండి 93 922 922 00
APEX HOSPITALS LASER CENTRE
ప్రకాష్ నగర్, రాజమండ్రి | 0883-2449191

(c) eenadu

భీమేశ్వరాలయంలో పౌర్ణమి దీక్ష విరమణ దీపారాధనలో భక్తులు

కనులపండువగా దీపారాధన

ద్రాక్షారామ, న్యూస్‌టుడే: కార్తిక పౌర్ణమిని భక్తులు బుధవారం భక్తిశ్రద్ధలతో నిర్వహించుకున్నారు. ద్రాక్షారామ భీమేశ్వరాలయ సమీపంలోని సప్త గోదావరి నదిలో తెల్లవారుజామునే మహిళలు అరటిదొప్పల్లో దీపాలు వెలిగించి నదిలో వదిలారు. ప్రాంగణంలో రావిచెట్టు వద్ద ఆవునేతితో తయారు చేసిన 365 ఒత్తులతో దీపారాధన చేశారు. నవ వధువులు తమకు పుట్టబోయే సంతానం ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుతూ స్వామివారికి పువ్వు, పిండి (కొబ్బరిబొండం, కందిపప్పు, పసుపుపిండి, సూరీడు గుమ్మడి కాయ, బియ్యం) ద్రవ్యాలు సమర్పించుకున్నారు. పలువురు భక్తులు పురోహితులకు సాల్గ్రామాలు, దీపదానం చేశారు. అధిక సంఖ్యలో భక్తులు ఉపవాస దీక్ష ఆచరించి సాయంత్రం చంద్రుడిని చూసిన అనంతరం కార్తిక దామోదరుడికి పూజలను విరమించారు. ఆలయ ప్రాంగణంలో మహిళలు సామూహిక పూజలు చేసి అనంతరం ఫలహారం స్వీకరించారు.

మురమళ్ల వీరేశ్వరస్వామి సన్నిధిలో భక్త జనం మధ్య జ్వాలాతోరణం

ఆధ్యాత్మిక వెలుగులు

ఐ.పోలవరం మండలంలోని మురమళ్ల వీరేశ్వరస్వామి సన్నిధిలో కార్తిక పౌర్ణమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. బుధవారం రాత్రి జ్వాలా తోరణం వేడుక వైభవంగా జరిగింది. అనంతరం స్వామి, అమ్మవార్ల ఊరేగింపు నిర్వహించారు. ఆలయ ఛైర్మన్ దాట్ల రామకృష్ణంరాజు, ఈవో వి.సత్యనారాయణ ఏర్పాట్లను పర్యవేక్షించారు. –న్యూస్‌టుడే, ఐ.పోలవరం

ద్రాక్షారామలో సప్తగోదావరికి హారతిస్తున్న అర్చకులు

భీమేశ్వరుడి చెంత సప్తగోదావరికి హారతి

ద్రాక్షారామ: కార్తికపౌర్ణమి పర్వదినాన్ని పురస్కరించుకొని ద్రాక్షారామ భీమేశ్వరాలయం చెంతనున్న సప్తగోదావరి నదికి హారతి కార్యక్రమాన్ని నిర్వహించారు. నదిలో ప్రత్యేకంగా ఏర్పాటుచేసిన వేదికపై సాయంత్రం 6.30 గంటలకు గణపతి పూజ, గంగపూజ నిర్వహించారు. అనంతరం ధూప, హారతి, నక్షత్ర హారతి వరకు పలు రకాల హారతులు ఇచ్చారు. మంత్రి వాసంశెట్టి సుభాష్ హారతులను తిలకించారు. ఆలయ ఈవో దుర్గాభవాని పర్యవేక్షణలో ఏర్పాట్లు చేశారు. అధిక సంఖ్యలో హాజరైన భక్తులకు ప్రసాద వితరణ చేశారు.

విశ్వవిజేతల స్ఫూర్తి.. సాధనపై దృష్టి

క్రికెట్‌లో శిక్షణ పొందుతున్న బాలికలు

న్యూస్‌టుడే, అంబాజీపేట

టీవీలో జరిగిన మహిళల వన్డే క్రికెట్‌లో భారత్‌జట్టు విశ్వవిజేతగా నిలిచింది. మహిళా క్రికెటర్లు పోరాట పటిమ చూపి ప్రపంచ కప్పును సాధించిన తీరు స్ఫూర్తిదాయకం. వారి ప్రదర్శనను ఆదర్శంగా తీసుకుని ఇక్కడ క్రికెట్‌లో శిక్షణ పొందుతున్న బాలికలు, యువతులు స్ఫూర్తి పొందారు. ఆంధ్రా క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఉమ్మడి తూ.గో. జిల్లా క్రికెట్ అసోసియేషన్ నేతృత్వంలో అంబాజీపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో పదేళ్ల క్రితం క్రికెట్ శిక్షణ ఉపకేంద్రం ఏర్పాటు చేశారు. ఇక్కడ శిక్షణ పొందిన యువతులు ఆంధ్రా క్రికెట్ మహిళా జట్టులోనూ సత్తా చాటారు.

ఉపకేంద్రంలో సౌకర్యాలు..

అంబాజీపేట క్రికెట్ ఉపకేంద్రంలో జిల్లాలోని వివిధ ప్రాంతాలకు చెందిన 15 మంది బాలికలు, యువతులు శిక్షణ పొందుతున్నారు. పదేళ్లలో సుమారు 200 మంది క్రీడాకారులకు క్రికెట్‌లో శిక్షణ ఇచ్చారు. కొంత మంది రాష్ట్రస్థాయిలో, మరికొందరు జోన్, జిల్లా స్థాయి పోటీల్లో ప్రతిభ చూపారు. శిక్షణకు అవసరమైన నెట్‌లు, బంతులు, బెడ్లు, బ్యాట్లు సమకూర్చారు. పరుగు, బౌలింగ్, ఫీల్డింగ్‌లలో మెలకువలు నేర్పుతున్నారు.

అంబాజీపేట క్రికెట్ ఉపకేంద్రంలో శిక్షణ ఇస్తున్న కోచ్ సత్తిబాబు

క్రమశిక్షణతో శిక్షణ

అంబాజీపేట ఉప కేంద్రంలో క్రమశిక్షణతో నాణ్యమైన శిక్షణ ఇస్తున్నాం. క్రికెట్‌లో రాణించిన పలువురు యువతులు పీఈటీలు, పీడీలు, కానిస్టేబుళ్లుగా ఉద్యోగాలు సాధించారు.

- మట్టా సత్తిబాబు, కోచ్, క్రికెట్ శిక్షణ ఉపకేంద్రం, అంబాజీపేట

మూడేళ్లుగా సాధన..

నేను ఇంటర్ రెండో సంవత్సరం చదువుతున్నాను. క్రికెట్ ఉప కేంద్రంలో మూడేళ్లుగా శిక్షణ తీసుకుంటున్నాను. 2024లో గుంటూరులో జరిగిన రాష్ట్ర స్థాయి స్కూల్ గేమ్స్‌లో మంచి ఆటతీరు కనబరిచాను. విజయనగరంలో జోన్‌స్థాయి క్రికెట్ అండర్-17లో పాల్గొని ప్రతిభ చూపాను. భారత మహిళల క్రికెట్ జట్టు ప్రపంచకప్ సాధించటం సంతోషాన్నిచ్చింది. ఈ స్ఫూర్తితో మరింత ఉత్సాహంగా మెలకువలు నేర్చుకుంటున్నా. భారత జట్టు తరఫున ఆడాలని ఉంది.

- పి.రాజ్యలక్ష్మి, ఈతకోట

బౌలర్‌గా రాణించాలని..

నేను తొమ్మిదో తరగతి చదువుతున్నా. ఇప్పటి వరకు ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా స్థాయిలో పలుపోట్లు నిర్వహించిన క్రికెట్ మ్యాచ్‌ల్లో ఆడాను. బౌలింగ్ అంటే ఇష్టంతో సాధన చేస్తున్నా. రెండేళ్లుగా శిక్షణ పొందుతూ గుంటూరులో రాష్ట్రస్థాయిలో, విజయనగరంలో ఉత్తరాంధ్ర జోనల్ స్థాయి క్రికెట్ పోటీల్లో పాల్గొన్నాను. శిక్షణ పూర్తిచేసుకున్నాక ఇండియన్ ఉమెన్ ప్రీమియర్ లీగ్‌లో ఆడాలని ఉంది.

- కె.పుష్పలత, అంతర్వేదిపాలెం

మందేశ్వరునికి వెండి ఆభరణం సమర్పణ

కొత్తపేట, న్యూస్‌టుడే: డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా మందపల్లిలోని మందేశ్వరస్వామికి కడప జిల్లా ప్రొద్దుటూరుకు చెందిన చిన్నె శ్రీనివాస్, లక్ష్మి దంపతులు బుధవారం 3.18 కేజీల వెండి ఆభరణం సమర్పించారు. ఈ సందర్భంగా దాతలను ఆలయ మాజీ ఛైర్మన్ చింతం విజయ్‌కృష్ణ, సిద్ధాంతి వీరవెంకటసత్యనారాయణ, ధరణాల రామకృష్ణ, గ్రంధి చంద్రరావు తదితరులు సత్కరించారు.

జగన్మోహనుడి సేవలో మున్సిపల్ డైరెక్టర్

ఆత్రేయపురం, న్యూస్‌టుడే: ర్యాలి జగన్మోహినీ కేశవస్వామి ఆలయాన్ని బుధవారం ఆంధ్రప్రదేశ్ మున్సిపల్, అర్బన్ డెవలప్‌మెంట్ మిషన్ డైరెక్టర్ ఎన్.తేజ్‌భరత్ సందర్శించి స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు. ఈయనకు అర్చకులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. దేవస్థానం ప్రతినిధి శ్రీనివాస్ స్వామివారి చిత్రపటం అందజేశారు.

స్వామివారి చిత్రపటం అందజేస్తున్న దేవస్థానం ప్రతినిధి శ్రీనివాస్

జొన్నాడ పైవంతెన పనులు పూర్తిచేయండి

రావులపాలెం గ్రామీణం, న్యూస్‌టుడే: ఆలమూరు మండలం జొన్నాడ పైవంతెన పనులను త్వరితగతిన పూర్తిచేయాలని కలెక్టర్ మహేష్‌కుమార్ ఆదేశించారు. ఆ ప్రాంతాన్ని బుధవారం ఆయన పరిశీలించి గుత్తేదారులు, అధికారులతో మాట్లాడారు. పనులను వేగవంతం చేసి సర్వీసు రోడ్డును వెంటనే పూర్తిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో శ్రీకర్, తహసీల్దార్ ప్రకాష్‌బాబు, ఎంపీడీవో రాజు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

నైపుణ్యం.. విద్యార్థుల భవితకు సోపానం

'ఈనాడు-కేఎల్ డీమ్డ్ విశ్వవిద్యాలయం' అవగాహన సదస్సులో వక్తలు

సదస్సులో పాల్గొన్న విద్యార్థులు

గాంధీనగర్, న్యూస్‌టుడే: 'ఇంటర్‌లోనే విద్యార్థులు తమ భవిష్యత్తు లక్ష్యాలను చేరుకోవడానికి సరైన ప్రణాళికలు రూపొందించుకోవాలి. మారుతున్న కాలానికి అనుగుణంగా కృత్రిమ మేధ, డిజిటల్ మార్కెటింగ్, రోబోటిక్స్ వంటి వాటిని నేర్చుకోవాలి. ఎప్పటికప్పుడు నూతన సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకుంటేనే ఉత్తమ భవిష్యత్తు సాధ్యమవుతుంది' అని వక్తలు సూచించారు. ఈనాడు- కేఎల్ డీమ్డ్ విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో దశ-దిశ పేరుతో బుధవారం కాకినాడ సాంబమూర్తినగర్‌లోని వీఎస్ఆర్ కన్వెన్షన్ హాల్లో విద్యార్థులకు అవగాహన సదస్సు జరిగింది. వర్సిటీ ప్రతినిధులు పలు సూచనలు చేశారు. విద్యార్థుల సందేహాలను నిపుణులు నివృత్తి చేశారు. హాజరైనవారికి కిట్, కూపన్లు పంపిణీ చేశారు. లక్కీడిప్‌లో ఎంపికైన వారికి బహుమతులు అందజేశారు. శ్రీచైతన్య విద్యాసంస్థలో ఇంటర్‌లో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులకు మెడల్స్, జ్ఞాపికలు అందించారు. కార్యక్రమంలో కేఎల్ విశ్వవిద్యాలయ ప్రవేశాల డైరెక్టర్ జె.శ్రీనివాసరావు, అసిస్టెంట్ డైరెక్టర్ జేవీ షణ్ముఖరావు, రెండో హెడ్ రాధాకృష్ణ, శ్రీచైతన్య విద్యాసంస్థల డీన్ ఎం.శ్రీనివాసు, శ్రీచైతన్య కళాశాలల ఉభయ గోదావరి జిల్లాల ఎగ్జిక్యూటివ్ డీన్ హరిప్రసాద్, 'ఈనాడు' రాజమహేంద్రవరం యూనిట్ ఇన్‌ఛార్జి ఐవీ శ్రీనివాస్ సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు

బహుమతులు పొందిన విద్యార్థులతో అతిథులు

పరిశోధనకు ప్రాధాన్యం.. ఉద్యోగాల కల్పనే ధ్యేయం

కేఎల్ డీమ్డ్ యూనివర్సిటీ పరిశోధనలకు ప్రాధాన్యమిస్తుంది. గత 16 సంవత్సరాలుగా అర్హులైన విద్యార్థులకు వందశాతం క్యాంపస్ ప్లేస్‌మెంట్స్ కల్పిస్తుంది. రూ.75 లక్షల అత్యధిక ప్యాకేజీతో రికార్డు సృష్టించింది. 2025 విద్యా సంవత్సరంలో 8000 మందికి పైగా ప్రాంగణ ఎంపికల్లో సత్తాచాటారు. మెరిట్ విద్యార్థులను ప్రోత్సహించే లక్ష్యంతో ఏటా వంద కోట్ల రూపాయల స్కాలర్‌షిప్స్ ద్వారా ఫీజులో రాయితీ ఇస్తున్నాం. జేఈఈ మెయిన్స్‌లో 96 పర్సంటైల్ దాటిన విద్యార్థులకు వందశాతం ఫీజు రాయితీ అందిస్తున్నాం. విద్యార్థులకు అనువైన, సౌలభ్యకరమైన విద్యా విధానం, పారిశ్రామిక, పరిశోధనాత్మక శిక్షణతో కేఎల్ డీమ్డ్ విశ్వవిద్యాలయంలో విద్యార్థులు తమను తాము తీర్చిదిద్దుకుంటూ, విజేతలుగా నిలిచేలా చేస్తున్నాం. అందువల్లే శాటిలైట్స్ ప్రయోగాలతో జాతీయస్థాయిలో గుర్తింపు సాధించగలిగాం. విద్యార్థులు నెగెటివ్ ఆలోచనలు పక్కనపెట్టి, వారి భవిష్యత్తుకు మార్గం వేసుకుంటేనే తమకంటూ ప్రత్యేక గుర్తింపు సాధించగలరు.

– డాక్టర్ జె.శ్రీనివాసరావు, కేఎల్ డీమ్డ్ వర్సిటీ ప్రవేశాల డైరెక్టర్

సానుకూల దృక్పథంతో లక్ష్య సాధన

ప్రస్తుతం ఇంటర్ విద్యార్థులు దశ-దిశకు మధ్యలో ఉన్నారు. ఈ నేపథ్యంలో 'ఈనాడు' వారికి దశ, కేఎల్ డీమ్డ్ విశ్వవిద్యాలయం 'దిశ' చూపిస్తున్నారు. సానుకూల దృక్పథం ఉంటే మన భవిష్యత్తు లక్ష్యాలను చేరుకోవచ్చు. కేఎల్ యూనివర్సిటీలో మంచి సౌకర్యాలు కల్పిస్తున్నారు. కేవలం ఐఐటీలో చేరితేనే విజయం సాధించినట్లు కాదు. తమకు నచ్చిన రంగంలో నిష్ణాతులైనప్పుడే లక్ష్యం చేరుకోగలరు. ప్రస్తుత పోటీ ప్రపంచంలో సబ్జెక్టుల్లో జ్ఞానం సాధిస్తే, సాంకేతిక పరిజ్ఞానమే విజయం వైపు నడిపిస్తుంది.

– ఎం.హరిప్రసాద్, ఎగ్జిక్యూటివ్ డీన్, శ్రీచైతన్య విద్యాసంస్థలు

కాలానికనుగుణంగా మారాలి

ప్రస్తుతం మనమంతా డిజిటల్ యుగంలో ఉన్నాం. నేటి ప్రపంచంలో నైపుణ్యాలు పెంచుకుంటేనే పోటీ ప్రపంచంలో తట్టుకోగలం. శరవేగంగా మారుతున్న కాలానికి అనుగుణంగా విద్యార్థుల ఆలోచనలు మారాల్సి ఉంటుంది. నాలెడ్జి, స్కిల్స్ లేకపోతే రాణించలేం. ఇంటర్ జీవితంలో ఎంతో ముఖ్యమైంది. ఇప్పుడే భవిష్యత్తు నిర్ణయించుకునే అవకాశం ఉంటుంది. ఇష్టమైన కోర్సు ఏంటి, అందులో రాణించే అవకాశాలు తెలుసుకోవాలి. కేఎల్ యూనివర్సిటీలో ఇంజినీరింగ్, ఏఐ ఎంఎల్, ఇతర కోర్ కోర్సుల్లో ఎన్నో అవకాశాలున్నాయని విద్యార్థులు గ్రహించాలి. ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ అన్ని రంగాల్లోనూ ప్రవేశించడంతో రానున్న కాలంలో ఇందులోనూ ఎంతో భవిష్యత్తు ఉంది. ఇప్పటి విధానాలకు అనుగుణంగా విద్యార్థులను తీర్చిదిద్దుతున్నాం.

– జేవీ షణ్ముఖరావు, అసిస్టెంట్ డైరెక్టర్, కేఎల్ డీమ్డ్ విశ్వవిద్యాలయం

లగ్నపత్రిక రాయించాలి.. కల్యాణీ ఎక్కడున్నావమ్మా..?

★ నేడు పెండ్లి కుమారుడి ఇంటికి వెళ్లాల్సి ఉండగా..

★ మంగళవారం రాత్రి నదిలో దూకి గల్లంతు

విషాదంలో తల్లి, అక్క, చెల్లి, కుటుంబ సభ్యులు (అంతరచిత్రం) గల్లంతైన కల్యాణి

తాళ్లరేవు, న్యూస్‌టుడే: ఆమెకు ఇటీవలే వివాహం కుదిరింది. లగ్న పత్రిక రాయించేందుకు గురువారం విజయవాడలోని పెండ్లి కుమారుడి ఇంటికి వెళ్లాల్సి ఉంది. ఇంతలో ఏం జరిగిందో ఏమో.. మంగళవారం యానాం ముఖ ద్వారం వద్ద కోరింగ వద్ద పొట్టి శ్రీరాములు వారధిపై నుంచి గోదావరి పాయలో దూకి ఆమె గల్లంతైంది. బుధవారం రాత్రి వరకు ఆచూకీ లభించలేదు. ఆమెను తలచుకుని తల్లి, కుటుంబ సభ్యులు కన్నీరుమున్నీరవుతున్నారు. పోలేకుర్రు పంచాయతీ తూర్పుపేటకు చెందిన సీరపు మోహన్, రాధ దంపతులకు ముగ్గురు పిల్లలు. మోహన్ పదేళ్ల క్రితం మృతి చెందారు. ముగ్గురు పిల్లలు తల్లి, అమ్మమ్మ సంరక్షణలో పెరిగారు. పెద్ద కుమార్తెకు వివాహమైంది. రెండో కుమార్తె కల్యాణి, చిన్నమ్మాయి మౌనికకు ఇటీవల కృష్ణా జిల్లా తిరువూరుకు చెందిన యువకులతో పెండ్లి సంబంధాలు కుదిరాయి. కల్యాణికి ఈ నెల 6న లగ్న పత్రిక రాయించేందుకు ఇరు కుటుంబాలు నిర్ణయించాయి. ఇంతలో కల్యాణి గోదావరిలో గల్లంతు కావడంతో తల్లి రాధ, అమ్మమ్మ, అక్క, చెల్లి శోకసంద్రంలో మునిగిపోయారు.

జీతం తీసుకున్నా.. ఇంటికి వస్తున్నా..

కల్యాణి తాళ్లరేవు నుంచి మంగళవారం సాయంత్రం అమ్మమ్మకు ఫోన్ చేసింది. సూపర్‌మార్కెట్‌లో జీతం తీసుకున్నాను.. కొద్ది సేపట్లో ఇంటికి వచ్చేస్తానని చెప్పింది. కొద్ది సేపటికే గోదావరిలో గల్లంతైనట్లు సమాచారం తెలిసిందని కుటుంబ సభ్యులంతా బోరున విలపించారు. ఎటువంటి ఆర్థిక ఇబ్బందులు లేవని, ఇతర సమస్యలు ఉన్నట్లు తమకు చెప్పలేదని ఎందుకు అలా చేసుకుందో తెలియడం లేదని కుటుంబ సభ్యులు చెప్పారు. ఆమె గల్లంతైన విషయం తెలియడంతో తూర్పుపేటలో విషాదం నెలకొంది. ఆమె ఆచూకీ కోసం బుధవారం నదిలో పడవపై గాలించారు.

పశు పోషకులకు రాయితీపై దాణా

రాయవరం: పశు పోషకులకు రాయితీపై దాణా అందించే కార్యక్రమాన్ని ప్రారంభించామని కలెక్టర్ మహేష్‌కుమార్ అన్నారు. బుధవారం రాయవరం మండలం చెల్లూరు రైతు భవనంలో మండపేట ఎమ్మెల్యే వేగుళ్ల జోగేశ్వరరావుతో కలిసి 'కోనసీమ పశువుల దాణా' కార్యక్రమానికి కలెక్టర్ శ్రీకారం చుట్టారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాయితీపై అందించే దాణాను రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఎమ్మెల్యే వేగుళ్ల మాట్లాడుతూ దాణా కొనుగోలులో ఎదురవుతున్న ఇబ్బందులు దృష్టిలో ఉంచుకుని కలెక్టర్ వ్యక్తిగత శ్రద్ధతో తయారీదారులతో మాట్లాడారన్నారు. 50 కేజీల బస్తాపై రూ.200 నుంచి రూ.300 తగ్గేలా చర్యలు తీసుకున్నారని చెప్పారు. మాజీ ఎమ్మెల్సీ వీవీవీ చౌదరి (కూర్మాపురం అబ్బు) మాట్లాడుతూ సహకార సంఘాల ఆధ్వర్యంలో పాడి పరిశ్రమకు చేయూతనిచ్చేందుకు తీసుకున్న చర్యలు అభినందనీయమన్నారు. రాష్ట్ర తెలుగురైతు ప్రధాన కార్యదర్శి రిమ్మలపూడి వేణుగోపాలదొర, జిల్లా పశు సంవర్ధక అధికారి కె.వెంకట్రావు, మండపేట ఏఎంసీ ఛైర్మన్ చింతపల్లి రామకృష్ణ, చెల్లూరు, మాచవరం సహకార సంఘాల అధ్యక్షులు దేవళ్ల వెంకట్రావు, మేడపాటి రవీంద్రారెడ్డి, చెల్లూరు సర్పంచి పాలిక రాఘవ, రాయవరం ఎంపీపీ నౌడు వెంకటరమణ తదితరులు మాట్లాడారు. తొలుతగా కోనసీమ పశువుల దాణా పోస్టర్‌ను కలెక్టర్, ఎమ్మెల్యేలు ఆవిష్కరించి, దాణా బస్తాలను పశుపోషకులకు అందజేశారు.

మాజీ మంత్రి గొల్లపల్లికి తీవ్ర అస్వస్థత

రాజోలు, న్యూస్‌టుడే: మాజీ మంత్రి, రాజోలు నియోజకవర్గ వైకాపా ఇన్‌ఛార్జి గొల్లపల్లి సూర్యారావు గుండెపోటుతో ఆసుపత్రిలో చేరారు. రాజోలు మండలం శివకోటి గ్రామంలో గురువారం పార్టీపరంగా నిర్వహించనున్న రచ్చబండ కార్యక్రమ ఏర్పాట్లను పరిశీలించేందుకు బుధవారం నాయకులు, కార్యకర్తలతో కలిసి ఆయన పర్యటించారు. అవసరమైన ఏర్పాట్లు చేయాలని సూచనలు చేశారు. అనంతరం కళ్లు తిరిగి పడిపోవడంతో నాయకులు సపర్యలు చేశారు. హుటాహుటిన అమలాపురంలోని ఓ ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం అక్కడ చికిత్స పొందుతున్నారు. గుండెకు సంబంధించి స్టెంట్ వేయడానికి వైద్యులు ఏర్పాట్లు చేస్తున్నట్లు ఆ పార్టీ నేతలు తెలిపారు. ప్రస్తుతం ఆరోగ్యం నిలకడగానే ఉన్నట్లు పేర్కొన్నారు.

గొంతు నులిమి చంపేశాడు

దీనా హత్య కేసులో భర్త అరెస్టు

యానాం, న్యూస్‌టుడే: స్థానిక బళ్లవారి వీధిలో అద్దె ఇంట్లో ఉంటున్న పెమ్మాడి దీనాను ఆమె భర్త నానీ హత్య చేసినట్లు యానాం ఎస్పీ వరదరాజన్ తెలిపారు. బుధవారం రాత్రి యానాం పోలీస్ స్టేషన్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఎస్పీ మాట్లాడారు. భార్య ప్రవర్తన పట్ల అనుమానంతో తరచూ వేధింపులకు గురి చేస్తుండడంతో ఆమె తట్టుకోలేక పుట్టింటికి వచ్చేసిందన్నారు. ఆగస్టు నుంచి ఆరేళ్ల కుమార్తెతో కలిసి అద్దె ఇంట్లో ఉంటున్నారని అన్నారు. నానీ సోమవారం రాత్రి 11 గంటలకు దీనా పీక నులిమి హత్యచేసి ఆమె చరవాణి తీసుకుని వెళ్లిపోయాడన్నారు. నిందితుడిని అదుపులోకి తీసుకుని విచారించగా నేరం అంగీకరించాడన్నారు. దీనా మృతదేహానికి ప్రభుత్వాసుపత్రిలో డిప్యూటీ తహసీల్దార్ సమక్షంలో బుధవారం పోస్టుమార్టం నిర్వహించినట్లు చెప్పారు. నిందితుడు నానీ ఓ చోరీ కేసులో ఐ.పోలవరం పోలీసులు అరెస్టు చేయగా రాజమహేంద్రవరం కేంద్ర కారాగారంలో శిక్ష అనుభవించాడన్నారు. తాగుడుకు బానిసై, సంపాదన లేకుండా తిరుగుతూ వేధింపులకు గురి చేస్తుండటంతో భర్త నుంచి విడిపోవడానికి దీనా స్థానిక కోర్టులో విడాకుల కోసం దరఖాస్తు చేసిందన్నారు. ఈ నెలలో కేసు విచారణకు రానున్న దశలో ఆమె హత్యకు గురయ్యారన్నారు. నానీని న్యాయమూర్తి ఎదుట హాజరుపరుచగా వారం రోజులు రిమాండ్ విధించారు. విలేకరుల సమావేశంలో సీఐ అడలరసన్, ఎస్సైలు పునీత్‌రాజ్, కట్టా సుబ్బరాజు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎస్పీ బృందం, వెనుక నానీ

రుమటాలజిస్ట్ చెన్నై నుండి రాక
డా॥ కవిత M.D, DNB, D.M., SCE (Rheumatology)
కీళ్ళ వాతం, ఆర్థరైటిస్, గౌట్, SLE మొ॥ వ్యాధుల చికిత్సా నిపుణులు
డాక్టరు గారు తేది: 8-11-2025 (శనివారం) విచ్చేయుచున్నారు
అపాయింట్‌మెంట్ కొరకు: 98854 22345, 96662 61803, 08816-223728
A+ అభిరామ్ హాస్పిటల్స్ వాటర్ ట్యాంక్ దగ్గర, జె.పి.రోడ్, భీమవరం

ఆ చిన్నారి మృతి వెనుక..

★ ఉరి వేసుకున్న స్థితిలో అయిదోతరగతి విద్యార్థిని ★ హత్యేనంటూ కుటుంబసభ్యుల ఆందోళన ★ పోలీసుల అదుపులో అనుమానితుడు

రామచంద్రపురం, న్యూస్‌టుడే: రామచంద్రపురం పట్టణంలోని త్యాగరాజనగర్‌లో ఉరి వేసుకున్న స్థితిలో పదేళ్ల బాలిక చిర్రా రంజిత (10) మృతిచెందడం మిస్టరీగా మారింది. మంగళవారం సాయంత్రం జరిగిన ఈ ఘటన ఆత్మహత్య కాదని.. ముమ్మాటికీ హత్యేనని తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులు ఆరోపిస్తూ బుధవారం ఆందోళన వ్యక్తంచేశారు. ఇంటి యజమాని కుమారుడిపై అనుమానం వ్యక్తం చేశారు. పోలీసులు అతడిని అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు.

రంజిత (పాతచిత్రం)

ఏం జరిగింది.. బాలిక రంజిత తల్లిదండ్రులు చిర్రా రాజు ముంబయి షిప్‌యార్డులో పనిచేస్తుండగా తల్లి సునీత స్టాఫ్‌నర్సు. వీరి పెద్దకుమార్తె నవోదయలోను.. చిన్నకుమార్తె రంజిత(హనీ) రామచంద్రపురంలోని ఓ ప్రైవేట్ పాఠశాలలో అయిదో తరగతి చదువుతున్నారు. ఇంట్లో సునీత, రంజిత మాత్రమే ఉంటున్నారు. మంగళవారం సునీత కాకినాడ వెళ్లి తిరిగి వచ్చేసరికి ఇంట్లో చున్నీతో ఫ్యాన్‌కు ఉరివేసుకున్న స్థితిలో కుమార్తె కనిపించింది. రామచంద్రపురం ఏరియా ఆసుపత్రికి తరలించగా అప్పటికే మృతిచెందినట్లు ధ్రువీకరించారు. తండ్రి రాజు ముంబయి నుంచి చేరుకుని మృతదేహంపై పడి రోదించడం కలచివేసింది. తమ బిడ్డను హత్య చేశారని అనుమానం వ్యక్తం చేయడంతో వారు అద్దెకుంటున్న ఇంటి యజమాని కుమారుడు సయ్యద్ జాకీర్ హుస్సేన్‌ను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. అతనిపై గతంలో పలు కేసులుండడం, జైలు శిక్ష అనుభవించిన నేపథ్యంలో రామచంద్రపురం డీఎస్పీ బి.రఘువీర్ పర్యవేక్షణలో దర్యాప్తు చేస్తున్నారు. క్లూస్ టీం వేలిముద్రలు సేకరించారు. డీఎస్పీ మాట్లాడుతూ కేసు సమగ్రంగా దర్యాప్తు చేస్తున్నామని, పోస్టుమార్టం అనంతరం నమూనాలను ఫోరెన్సిక్ ల్యాబ్‌కు పంపించామని, నివేదికలు వస్తే వాస్తవాలు తెలుస్తాయన్నారు. ఇప్పటికే పాఠశాల ఆవరణలో సీసీ ఫుటేజీ పరిశీలించగా బాలిక ఆడుకుంటూ బయటకు వచ్చినట్లు నమోదైందన్నారు. ఆమె వద్ద ఉన్న చరవాణిని స్వాధీనం చేసుకుని ఫోరెన్సిక్ ల్యాబ్‌కు పంపామన్నారు.

న్యాయం చేయాలని ఆందోళన..

రంజితను హత్యచేశారని, నిందితులను పట్టుకోవాలని.. న్యాయం చేయాలని డిమాండ్‌చేస్తూ తల్లిదండ్రులు, బంధువులు రామచంద్రపురం ప్రధాన రహదారిపై ఆందోళన చేశారు. మృతదేహాన్ని పోస్టుమార్టానికి తరలించకుండా అడ్డుకున్నారు. గంటసేపు వాహనాల రాకపోకలు నిలిచిపోయాయి. పోలీసులు చర్చించి న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. మృతదేహాన్ని ఏరియా ఆసుపత్రికి తరలించారు. మంత్రి సుభాష్ బాలిక మృతదేహాన్ని పరిశీలించారు. సమగ్ర దర్యాప్తు చేసి బాధ్యులపై చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు.

బాలిక మృతిపై సమగ్ర దర్యాప్తు: ఎస్పీ

అమలాపురం పట్టణం: అనుమానాస్పద స్థితిలో మృతిచెందిన బాలిక రంజిత కేసులో నిష్పక్షపాతంగా దర్యాప్తు చేపట్టామని జిల్లా ఎస్పీ రాహుల్‌మీనా బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. బాలిక తల్లి సునీత ఫిర్యాదుమేరకు అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేశామని వివరించారు. నిపుణులైన వైద్యుల బృందంతో పోస్టుమార్టం నిర్వహించాలని, అందులో ఓ వైద్యురాలు ఉండాలని ఏరియా ఆస్పత్రి సూపరింటెండెంట్‌కు సూచించామన్నారు. కేసు దర్యాప్తు బాధ్యతలు డీఎస్పీకి అప్పగించామన్నారు.

ధరవరలు

అంబాజీపేట కొబ్బరి మార్కెట్

కొబ్బరి (క్వింటాళ్లలో)	ధర (రూ॥లలో)
కొత్తకొబ్బరి	22,000
కురిడీ (వెయ్యింటికి):	
పాతకాయ: గండేరా	29,000
గటగట	27,000
కొత్తకాయ: గండేరా	28,000
గటగట	26,000
నీటి కాయ (వెయ్యింటికి):	
పాత (ముక్కుడు) కాయ	22,000-23,000
కొత్త (పచ్చి) కాయ	23,000-24,000
కొబ్బరినూనె మార్కెట్:	
15 కిలోలు	6,000
కిలో	400

గమనిక: అంబాజీపేట కొబ్బరి మార్కెట్ ధరలు ప్రతి బుధ, శనివారాల్లో మాత్రమే మారుతాయి.

వెన్‌కాబ్ చికెన్ ధర కిలోకు రూ॥లో

ఫారంరేటు	109-00
రిటైల్ లైవ్	134-00
డ్రెస్డ్	197-00
స్కిన్‌లెస్	224-00

నిందితులకు శిక్ష పడేలా చూడాలి

పల్లా శ్రీనివాస్‌ను కలిసిన శ్రీనివాస్ భార్య లక్ష్మి, కుటుంబ సభ్యులు

అమలాపురం పట్టణం, న్యూస్‌టుడే: కంచిపల్లి శ్రీనివాస్‌ను హత్య చేసిన నిందితులను కఠినంగా శిక్షించాలని ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్, తెదేపా రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావులను శ్రీనివాస్ భార్య లక్ష్మి, తమ్ముడు అంజి, కుటుంబ సభ్యులు కోరారు. వారు బుధవారం రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్‌తో కలిసి అమరావతి వెళ్లారు. వైకాపా రౌడీలు గంగుమళ్ల కాసు బాబు, అడబాల శంకర్‌లు శ్రీనివాస్‌ను అత్యంత దారుణంగా హత్య చేశారని, వారిని అరెస్టు చేసి బెయిల్‌పై బయటకు రాకుండా చూడాలని కోరారు. శ్రీనివాస్ కుటుంబాన్ని ప్రభుత్వ పరంగా ఆదుకుంటామని మంత్రి సుభాష్ హామీ ఇచ్చారు. వారి వెంట జనసేన నాయకుడు వేగుళ్ల లీలా కృష్ణ తదితరులు ఉన్నారు.

మంత్రి సుభాష్, తెదేపా అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావుతో మాట్లాడుతున్న శ్రీనివాస్ భార్య, కుటుంబ సభ్యులు

EENADU e Classifieds

BUSINESS SERVICES
బంగారం బ్యాంకులలో/ ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈరోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్). Ph: 8142292071.

REAL ESTATE
LAND FOR SALE
GENERAL
450 ఎకరాల్లో ★ అవకాడో ★ పామ్‌ల్యాండ్‌లో 11సెంట్లు ★ 6 లక్షలకే ★ 5వ సంవత్సరం నుండి సంవత్సరానికి 2 లక్షలు ఆదాయం పొందండి. ✆ 9133574455.

JOBS
రామకృష్ణ గ్రూప్ Hyd. శ్రీమంతుల ఇండ్లలో వృద్ధులు/పేషెంట్ల సేవకు ఇంటిపని, వంటపని, బేబీకేర్ కొరకు స్త్రీ/పు కావలెను. భో+ వ+ జీతం: 16-18K. ✆ 97040 51122, 90106 80011.
రాజమండ్రిలో ప్రముఖ కలెక్షన్ ఏజెన్సీ నందు పనిచేయుటకు కలెక్షన్ & రికవరీ ఎగ్జిక్యూటివ్స్ మరియు టీం లీడర్స్ కావలెను. Contact: 99634 07777.
200Yrs. చరిత్రగల MNC సంస్థ Rjy బ్రాంచ్‌కి Advisors కావలెను. వ: 25y పైబడి, Q: 10th (30K పైన సంపాదన), నేషనల్, ఇంటర్నేషనల్ టూర్స్. (T&C Apply), 8121266888, 8309641515.
కాకినాడలో బ్రాహ్మిన్స్ ఇంటిలో ఉంటూ వెజిటేరియన్ వంట, ఇంటిపని చేయు ఏ బాదరబందీ లేని 35 సం॥లలోపు బ్రాహ్మిన్స్ స్త్రీ కావలెను. Cont. Cell: 98494 11285.

TOURS AND TRAVELS
ఇండియన్ రైల్వేస్- తమిళనాడు & కేరళలో పవిత్ర ఆలయాలైన అరుణాచలం, తిరుచ్చి, తంజావూర్, రామేశ్వరం, మదురై, కన్యాకుమారి, తిరువనంతపురం, గురువాయూర్, కొచ్చిన్‌కు ప్రత్యేక పర్యాటక రైలు. నవంబర్ 16 న, Rs. 19,950/- నుండి మొదలు. మరిన్ని వివరాలకు 93550 21516లో మరియు tourtimes.inను సందర్శించండి.

నెక్ సూచించిన కోడిగుడ్ల ధర
★ For the Information of Trade & Industry
★ తూర్పుగోదావరి జోన్ ప్లాస్టిక్ ట్రేలో సరఫరా చేసే ఫారం గేటు ధర రూ. 5-90 పై॥
అనపర్తి ఆఫీసు: 08857-226908

EENADU for Advertisement Contact: 8008597607

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్-లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

(c) eenadu

రాజోలు

• రాజోలు • కొత్తపేట • పి.గన్నవరం

ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు

పి.గన్నవరం, న్యూస్‌టుడే: గత వైకాపా ప్రభుత్వ అనాలోచిత నిర్ణయాలతో నేటికీ భవనాలు లేని ప్రభుత్వ పాఠశాలలు ఉన్నాయని ఎమ్మెల్యే గిడ్డి సత్యనారాయణ అన్నారు. కూటమి ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలలకు మౌలిక వసతులు కల్పించేందుకు చర్యలు తీసుకుందన్నారు. బెల్లంపూడిలో సీఎస్సార్ నిధులు రూ.30 లక్షలతో చేపట్టే ఎంపీపీ ప్రాథమిక పాఠశాల భవన నిర్మాణానికి బుధవారం ఆయన శంకుస్థాపన చేశారు. ఎన్నికల ప్రచార సమయంలో ఇచ్చిన హామీ మేరకు ఇక్కడ పక్కా భవనం నిర్మించేందుకు చర్యలు తీసుకున్నామన్నారు. సర్పంచి బండి మహాలక్ష్మి, ఎంఈవో కోన హెలీనా, మండల జనసేన పార్టీ అధ్యక్షుడు సాధనాల శ్రీవెంకటసత్యనారాయణ, కూటమి నాయకులు పాల్గొన్నారు.

రాజోలు తహసీల్దార్‌కు సత్కారం

రాజోలు, న్యూస్‌టుడే: మొంథా తుపాను సమయంలో ఉత్తమ సేవలు అందించినందుకు గాను కలెక్టర్ నుంచి ప్రశంసలు అందుకున్న రాజోలు తహసీల్దార్ భాస్కర్‌ను స్థానిక రెవెన్యూ కార్యాలయంలో బుధవారం వీఆర్‌ఏలు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు దారపురెడ్డి వీరభద్రరావు, రాజోలు మండల అధ్యక్షుడు చాగంటి రాజ్‌కుమార్, కార్యదర్శి దుర్గా శ్రీనివాస్, సోమాని రాధ, దొంగ కనకదుర్గ పాల్గొన్నారు.

వెండి చీరలో పార్వతీమాత

కార్తిక పౌర్ణమి సందర్భంగా రాజోలు మండలం కడలి గ్రామంలోని పార్వతీదేవి అమ్మవారిని బుధవారం అర్చకులు వెండి చీరతో అలంకరించారు. అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని విశేష పూజలు నిర్వహించారు. – న్యూస్‌టుడే, రాజోలు

మేమున్నాం.. మీకు తోడుగా

మీరు సంప్రదించాల్సిన ఫోన్ నంబర్లు: రాజోలు: 80085 74174
పి.గన్నవరం: 80085 74229 కొత్తపేట: 90323 93884
ఉ॥ 10 - మ॥ 1

స్పందనకు వందనం

వీధి దీపాలు వెలిగాయి

ఆత్రేయపురం, న్యూస్‌టుడే: వసంతవాడలో వీధి దీపాలు వెలగకపోవడంతో స్థానికులు ఇబ్బందులు పడుతున్నారు. ఈ విషయాన్ని గ్రామ సర్పంచి గాదిరాజు రామకృష్ణంరాజు వద్ద ప్రస్తావించగా సిబ్బందితో మరమ్మతులు చేయించారు.

రావులపాలెం పట్టణం, న్యూస్‌టుడే: రావులపాలెం మండలం కొమరాజులంకలో వీధి దీపాలు వెలగకపోవడంతో ప్రజలు రాకపోకలకు ఇబ్బందులు పడుతున్నారు. సమస్యను పంచాయతీ కార్యదర్శి వరలక్ష్మి దృష్టికి తీసుకుని వెళ్లడంతో సిబ్బందిని పంపి మరమ్మతులు చేయించారు.

తాగునీటి సరఫరా పునరుద్ధరణ

మామిడికుదురు, న్యూస్‌టుడే: మామిడికుదురు పరిధి ఈర్లచెరువు, బుల్లియ్య వంతెన సమీపంలో పైపులైన్లు దెబ్బతినడంతో స్థానికులు ఇబ్బందులు పడుతున్నారు. ఈ విషయాన్ని సర్పంచి గౌస్ మొహిద్దీన్, కార్యదర్శి కృష్ణాజీ వద్ద ప్రస్తావించగా సిబ్బందితో బాగు చేయించి తాగునీటి సరఫరా పునరుద్ధరణ చేశారు.

అక్కడికి వెళ్లలేం.. ఇక్కడే ఇవ్వండి

– న్యూస్‌టుడే, మామిడికుదురు

గత వైకాపా పాలనలో పేద కుటుంబాల వారికి శివారు ప్రాంతాల్లో అనువుగాని చోట ఇచ్చిన ఇళ్ల స్థలాలు ఏళ్లకాలంగా నిరుపయోగంగా ఉన్నాయి. కొన్ని గ్రామాల్లో స్థానికంగా కాకుండా వేరే గ్రామాల్లో కేటాయించడంతో దూరాభారంతో అక్కడికి వెళ్లలేమని చాలామంది తేల్చి చెప్పేశారు. మంజూరైన స్థలాల్లో నిర్మాణాలకు ముందుకు రాకపోతే పట్టాలను రద్దు చేస్తామని అధికారులు చెబుతుండగా, తమకు స్థానికంగానే స్థలాలు కేటాయించాలని లబ్ధిదారులు విన్నపాలు చేస్తున్నారు.

లూటుకుర్రులో నాలుగున్నరేళ్లుగా ఇళ్ల నిర్మాణాలకు నోచుకోని స్థలం

తూతూమంత్రంగా పనులు..

● మామిడికుదురు మండలం లూటుకుర్రులో నాలుగున్నరేళ్ల క్రితం మామిడికుదురుకు చెందిన 124 మందికి స్థలాలు ఇచ్చారు. ఇక్కడ విద్యుత్తు స్తంభాలు వేసి ఏర్పాటు చేసిన పరివర్తనాలు, తూతూమంత్రంగా వేసిన రహదారులు నిరుపయోగంగా మారాయి. ఒక కుటుంబం మాత్రమే పునాది వరకు నిర్మాణం చేపట్టి వదిలేసింది. ● పాశర్లపూడిలంక-1లో ఆదుర్రు, మగటపల్లి, పెదపట్నానికి చెందిన 72 మందికి పట్టాలివ్వగా నలుగురు మాత్రమే ఇళ్లు కట్టారు. రోడ్డు సౌకర్యం అస్తవ్యస్తంగా ఉండటంతో ఇబ్బందులు శ్రుతిమించాయి. ● పాశర్లపూడిలంక-2లో నగరం, పెదపట్నానికి చెందిన 196 మందికి పట్టాలిస్తే ఇద్దరు మాత్రమే ఇళ్లు కట్టారు. ● మొగలికుదురుకు చెందిన 90 మందికి ఆరు కిలోమీటర్ల దూరంలో ఉన్న ఈదరాడలో స్థలాలివ్వడంతో అక్కడికి వెళ్లేందుకు నిరాకరించి పట్టాలను అధికారులకు అప్పట్లోనే వెనక్కి ఇచ్చేశారు. గ్రామంలోనే తమకు నివేశన స్థలాలను కేటాయించాలని కోరుతున్నా ప్రయోజనం నెరవేరడం లేదు. ● మొగలికుదురు-1లో 16 మందికి గాను ఆరుగురు మాత్రమే ఇళ్లుకట్టి రహదారి సౌకర్యం పూర్తిగా లేకపోవడంతో బురదలో ఇబ్బందులు పడుతున్నారు. ● మొగలికుదురు-2లో రహదారి సక్రమంగా లేకపోవడంతో అవస్థలు ఎదురవుతున్నాయి.

ఉన్నతాధికారులకు నివేదించాం

ఖాళీగా ఉన్న ఇళ్ల స్థలాలు, అక్కడ ఏర్పాటు కావాల్సిన సౌకర్యాల గురించి ఉన్నతాధికారులకు నివేదించాం. ఇతర గ్రామాల్లో కేటాయించిన స్థలాల్లో ఇళ్లు నిర్మించుకునేందుకు కొందరు లబ్ధిదారులు ముందుకు రాకపోవడంపై వివరాలను తీసుకున్నాం. నివేశన స్థలాలు పూర్తిగా ఉపయోగంలోకి వచ్చేలా కార్యాచరణ జరుగుతుంది.

– పి.సునీల్‌కుమార్, తహసీల్దార్, మామిడికుదురు
– కె.అయ్యప్పనాయుడు, హౌసింగ్ ఏఈ

ఆర్థిక స్వావలంబనకు సహకరించండి

మామిడికుదురు, న్యూస్‌టుడే: ఆత్మనిర్భర్ భారత్ అభియాన్‌లో భాగంగా ఆర్థిక స్వావలంబన దిశగా ప్రతిఒక్కరూ తమవంతు కృషి చేయాలని భాజపా జిల్లా మాజీ అధ్యక్షుడు యాళ్ల దొరబాబు అన్నారు. ప్రతిఇంటా స్వదేశీ వస్తువులను ఉపయోగించాలన్నారు. దీనికిగాను ముక్తకంఠంతో ప్రతిజ్ఞ చేశారు. మండల శాఖ అధ్యక్షుడు బైరిశెట్టి దుర్గారామకృష్ణ అధ్యక్షతన బుధవారం జరిగిన సమావేశంలో నాయకులు పాలూరి సత్యానందం, మెండా ఆదినారాయణ, గాడి సత్తిబాబు, సుంకర నాగభూషణం, అడపా శ్రీనివాస్, కంకిపాటి సుబ్బారావు, ఎన్.త్రిలోచనరావు, నన్నేషా హుస్సేన్, కోటిపల్లి సాయిబాబు పాల్గొన్నారు.

పర్యాటక రంగం అభివృద్ధికి కృషి

అయినవిల్లి, న్యూస్‌టుడే: అయినవిల్లిలంకలో విల్లా రిసార్ట్‌ను బుధవారం కలెక్టర్ మహేష్‌కుమార్, ఆర్డీవో శ్రీకర్ పరిశీలించారు. కోనసీమ ప్రాంతంలో పర్యాటక రంగం అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. ఆయన వెంట ఉప తహసీల్దార్ శ్రీనివాస్, ఎస్సై హరికోటి శాస్త్రి, టూరిజం అధికారులు పాల్గొన్నారు.

సొసైటీ సభ్యులు సహకారం అందించాలి

మలికిపురం, న్యూస్‌టుడే: రాజోలు నియోజకవర్గంలో సీసీఎఫ్(కోఆపరేటివ్ కలెక్టివ్ ఫార్మింగ్), ఎఫ్ఎల్‌సీ(ఫీల్డ్ లేబర్ కోఆపరేటివ్) సొసైటీల అభివృద్ధికి సభ్యులు పూర్తి సహకారం అందించాలని ఎమ్మెల్యే దేవ వరప్రసాద్ కోరారు. పడమటిపాలెంలో శంకరగుప్తం సర్పంచి రాపాక ఆనంద కుమార్ అధ్యక్షతన బుధవారం జరిగిన ఎస్సీ సొసైటీల అధ్యక్షులు, సభ్యుల సమావేశంలో ఆయన మాట్లాడారు. సొసైటీ సభ్యుల ఆధీనంలో ఉన్న భూములను కౌలుకిచ్చి, పత్రాలు ఇస్తే రైతులకోసం పథకం వర్తిస్తుందని, దీనికోసం డీఆర్వో సమావేశంలో ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్తానన్నారు. సభ్యుల ఇళ్లకు సంబంధించి పొజిషన్ పత్రాలు కూడా ఇవ్వాల్సి ఉందన్నారు. తీరగ్రామాల అభివృద్ధికి మెరుగైన విద్యుత్తు సదుపాయం ఉండాల్సి ఉన్నట్లు 132/33 కె.వి. సామర్థ్యంతో సబ్‌స్టేషను నిర్మాణానికి అవసరమైన భూమి అవసరం ఉందని, దీనికి ఆ ప్రాంత రైతులు సహకరించాలని కోరారు. స్పందించిన సర్పంచి రాపాక ఆనందకుమార్ ఆ భూమిని సమకూర్చనున్నట్లు హామీ ఇచ్చారు. జిల్లా సహకార అధికారి బి.రాధాకృష్ణ, తహసీల్దార్ టి.శ్రీనివాసరావు, ఎంపీడీవో ప్రమీల, తదితరులు పాల్గొన్నారు. అనంతరం ఎమ్మెల్యేని అంతాకలిసి సన్మానించారు.

ఎమ్మెల్యే దేవ వరప్రసాద్‌ను సన్మానిస్తున్న అధ్యక్షులు

రుద్రాయ.. వీరభద్రాయ

అంతర్వేది పార్వతీ నీలకంఠేశ్వరుని ఆలయంలో..

విశేష అలంకరణలో ఉమాకమండలేశ్వరస్వామి

మామిడికుదురు, సఖినేటిపల్లి, అంబాజీపేట, ఆత్రేయపురం, కొత్తపేట, రావులపాలెం (గ్రామీణం), పి.గన్నవరం, న్యూస్‌టుడే: కార్తిక పౌర్ణమి సందర్భంగా బుధవారం శైవక్షేత్రాలన్నీ శివనామస్మరణతో మారుమోగాయి. ఆలయాల్లో విశేషార్చనలు, అలంకరణలు, పంచామృతాలతో అభిషేకాలు చేశారు. జ్యోతిర్తోరణం వెలిగించారు. కొత్తగా వివాహమైన యువతులు, ముత్తైదువులు 11 అరటిపండ్ల అత్తాలు స్వామివార్లకు సమర్పించారు. అంతర్వేది లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో దీపోత్సవం నిర్వహించారు. భక్తులు పెద్దఎత్తున పాల్గొని పూజలు చేశారు.

పలివెల గ్రామంలోని ఉమాకొప్పులింగేశ్వరస్వామి

నేదునూరులో వీరభద్రస్వామి

రావులపాడులో జ్వాలాతోరణం

గ్రామాల్లో పారిశుద్ధ్య పనులు

అంబాజీపేట, న్యూస్‌టుడే: తుపాను ప్రభావంతో పాటు ఇటీవల కురిసిన వర్షాలకు మాచవరం పంచాయతీ పరిధిలోని పలు ప్రాంతాల్లో పాఠశాలల వద్ద బురదగా మారింది. నీరు రోజుల తరబడి నిలిచిపోవడంతో విద్యార్థులు, ఉపాధ్యాయులు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. దీంతో పోతాయలంక, మాచవరం, నాగాయత్తులవారిపాలెం, బొహరావారిఅగ్రహారం తదితర ప్రాథమిక పాఠశాలల ఆవరణలను అధికారులు బుధవారం శుభ్రం చేయించారు. బ్లీచింగ్ చల్లించారు.

విద్యార్థులకు అభినందన

మలికిపురం, న్యూస్‌టుడే: క్రికెట్ అండర్-14 విభాగంలో మలికిపురం శ్రీగౌతమ్ మోడల్ స్కూల్‌కి చెందిన ఇద్దరు విద్యార్థులు జిల్లాస్థాయి పోటీలకు ఎంపికైనట్లు ప్రిన్సిపల్ పి.వెంకట్ బుధవారం చెప్పారు. ఎస్‌జీఎఫ్ ఆధ్వర్యంలో అంబాజీపేట ఉన్నత పాఠశాల మైదానంలో జరిగిన ఎంపికల్లో సీహెచ్ రోషన్(తొమ్మిదో తరగతి), బి.రితేశ్‌రాజ్(7వ తరగతి) ఎంపికయ్యారన్నారు. వీరిని జోనల్ హెడ్ పి.సత్యనారాయణ, పీఈటీ ఎం.శేషు(కోచ్), ఉపాధ్యాయులు అభినందించారు

ఆలయానికి ఆర్వో ప్లాంటు బహూకరణ

ర్యాలి(ఆత్రేయపురం), న్యూస్‌టుడే: ర్యాలి జగన్మోహిని కేశవస్వామి ఆలయానికి బెంగళూరుకు చెందిన వినపాముల రమేష్‌కుమార్, గాయత్రి దంపతులు రూ.1.50 లక్షల విలువ చేసే 500 లీటర్ల సామర్థ్యం గల ఆర్వో ప్లాంటును బుధవారం బహూకరించారు. ఈ సందర్భంగా ఈవో బీవీ రమణమూర్తి మాట్లాడుతూ ఈ ప్లాంటు భక్తులకు ఎంతగానో దోహదపడుతుందన్నారు.

జనార్దనస్వామి సేవలో అసిస్టెంట్ కమిషనర్

రావులపాలెం (గ్రామీణం): ఆలమూరులోని జనార్దనస్వామి ఆలయాన్ని దేవాదాయశాఖ అసిస్టెంట్ కమిషనర్ సత్యనారాయణరాజు దంపతులు బుధవారం దర్శించి స్వామివారికి పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ ఛైర్మన్ బైరిశెట్టి రాంబాబు ఆధ్వర్యంలో వారిని సత్కరించారు. ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

కూలిన గోడ.. పొంచి ఉన్న ప్రమాదం

తాటిపాక నుంచి పి.గన్నవరం వైపు వెళ్లే ప్రధాన రహదారిపై వంతెన రక్షణగోడ కూలింది. నిత్యం వేలాది వాహనాలు ఈ మార్గంలో రాకపోకలు సాగిస్తుంటాయి. రాత్రి సమయంలో ఏ ప్రమాదం ముంచుకొస్తుందోనని చోదకులు బెంబేలెత్తిపోతున్నారు. దీనిపై జలవనరుల శాఖ ఏఈ రమేష్‌ను వివరణ కోరగా పరిశీలించి చర్యలు చేపడతామన్నారు. – న్యూస్‌టుడే, రాజోలు

ఒరిగిన స్తంభం.. స్థానికుల్లో భయం

గుడిమెళ్లంక-మట్టపర్రు రోడ్డులో పేముల కాలువ డ్రెయిన్ గట్టుపై ఉన్న విద్యుత్తు స్తంభం బాగా వాలిపోయింది. తీగలు ప్రమాదకరంగా వేలాడుతున్నాయి. ప్రమాదం పొంచి ఉన్నందున వెంటనే సరి చేయాలని స్థానికులు కోరుతున్నారు. దీనిపై మలికిపురం ఏపీఈపీడీసీఎల్ ఏఈ బి.ప్రసాద్‌ను వివరణ కోరగా వెంటనే స్తంభాన్ని సరి చేసి ప్రమాదాన్ని నివారిస్తామని చెప్పారు. – న్యూస్‌టుడే, మలికిపురం

కుంగిపోయి.. నెర్రెలు తీసి..

పి.గన్నవరం నుంచి నరేంద్రపురం మీదుగా బెల్లంపూడి వెళ్లే ర.భ.శాఖ రాష్ట్ర రహదారి రాజులపాలెం శివారు మర్రిపుంత సమీపంలో ఒకవైపు కుంగిపోయింది. దీనికి ఆనుకుని గోరింకల ప్రధాన మురుగుకాలువ ఉంది. ఇక్కడ రక్షణగోడ నిర్మించాలి. మురుగుకాలువ ప్రవాహ వేగం ఎక్కువగా ఉండటంతో రోడ్డు కుంగిపోయి బీటలు వారుతోంది. తాత్కాలిక మరమ్మతులు చేపడతామని డీఈఈ జి.రాజేంద్ర తెలిపారు. తరువాత రక్షణగోడ నిర్మించేందుకు ప్రతిపాదిస్తామన్నారు. – న్యూస్‌టుడే, పి.గన్నవరం

పూడిపోయిన కాలువ

ఆత్రేయపురం శివారు లొల్ల గ్రామానికి వెళ్లే ర.భ రోడ్డులో బుల్లిపేట వద్ద రోడ్డుకు ఎడమ పక్క ఉన్న డ్రెయిన్ పిచ్చితుప్పలతో మూసుకుపోయింది. ఇళ్లలోని మురుగునీరు బయటకు వెళ్లేందుకు వీలులేకుండా ఉంది. అధికారులు తగు చర్యలు తీసుకుని డ్రెయిన్‌లో ఉన్న చెత్తాచెదారాలు తొలగించాలని పలువురు కోరుతున్నారు. ఈ విషయాన్ని పంచాయతీ కార్యదర్శి శివప్రసాద్ వద్ద ప్రస్తావించగా తగు చర్యలు తీసుకుంటామన్నారు. – న్యూస్‌టుడే, ఆత్రేయపురం

విద్యుత్తు వెతలు తీరాయి

నల్లచెరువు గ్రామంలో విద్యుత్తు స్తంభాలకు ఏర్పాటు చేసిన నియంత్రికలు మరమ్మతుల కారణంగా లోవోల్టేజీతో ఇబ్బందులు కలిగేవి. ఇళ్లల్లోని దీపాలు, పంకాలు సక్రమంగా పనిచేయక ఇక్కట్లు పడాల్సి వచ్చింది. ఈ సమస్యపై గత నెల 28న 'లోవోల్టేజీతో ఇక్కట్లు' శీర్షికన చిత్రవార్త ప్రచురితమైంది. ఆ శాఖ అధికారులు స్పందించారు. పాతవి తొలగించి కొత్త నియంత్రికలను ఏర్పాటు చేశారు. – న్యూస్‌టుడే, అయినవిల్లి

లోకేశ్‌ను కలిసిన రాజోలు తెదేపా ఇన్‌ఛార్జి

రాజోలు, అంబాజీపేట, న్యూస్‌టుడే: తెదేపా జాతీయ ప్రధాన కార్యదర్శి, రాష్ట్ర ఐటీ, విద్యాశాఖ మంత్రి లోకేశ్‌ను రాజోలు తెదేపా ఇన్‌ఛార్జి గొల్లపల్లి అమూల్య బుధవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఉండవల్లిలోని నివాసంలో కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. నియోజకవర్గ అభివృద్ధి గురించి ఆయన దృష్టికి తీసుకెళ్లినట్లు ఆమె తెలిపారు. పార్టీ పరిస్థితులను అడిగి తెలుసుకున్నారన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారన్నారు.

● విద్యాశాఖామంత్రి నారా లోకేశ్‌ను రాష్ట్ర తెదేపా ఎస్సీ విభాగం కార్యనిర్వాహక కార్యదర్శి పెదపూడి శ్రీనివాస్ మంగళగిరిలో కలిశారు. గత 30 సంవత్సరాలుగా తెదేపా విజయానికి కృషి చేస్తున్నట్లు వివరించారు.

ఉద్యోగాల పేరుతో మోసం

పి.గన్నవరం, న్యూస్‌టుడే: నిరుద్యోగ యువతకు ఉద్యోగాలు ఇప్పిస్తానని మోసగించిన వ్యక్తిపై బుధవారం పి.గన్నవరం పోలీసులు కేసు నమోదు చేశారు. ఎస్సై బి.శివకృష్ణ వెల్లడించిన వివరాల ప్రకారం.. ఊడుమూడి గ్రామానికి చెందిన పెయ్యల నరేష్‌కుమార్ ఎంటెక్ చదువుకున్నారు. ఆయనకు నాలుగు నెలల క్రితం విశాఖపట్నంలో కింతన కల్యాణ్‌కుమార్ పరిచయమయ్యాడు. తనకు రాజకీయ నాయకులతో పరిచయాలు ఉన్నాయని, ప్రభుత్వ ఉద్యోగాలు ఇప్పిస్తానంటూ మాయమాటలు చెప్పాడు. దీంతో నరేష్‌కుమార్‌తో పాటు ఆయన స్నేహితులు మరో ముగ్గురు రూ.9 లక్షలు ఇచ్చారు. ఉద్యోగాలు రాకపోవడంతో డబ్బులు ఇమ్మంటే అడుగుతుంటే సమాధానం చెప్పడం లేదు. బాధితుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు.

నర్సిపూడిలో కోటి సంతకాల సేకరణ

రావులపాలెం గ్రామీణం: వైకాపా చేపట్టిన కోటి సంతకాల సేకరణ కార్యక్రమం ఆలమూరు మండలం నర్సిపూడిలో బుధవారం నిర్వహించారు. జిల్లా వైకాపా అధ్యక్షుడు చిర్ల జగ్గిరెడ్డి ఆధ్వర్యంలో వైద్య కళాశాలల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా చేపట్టిన సంతకాల సేకరణలో పలువురు పాల్గొన్నారు.

నేడు ఉచిత వైద్యశిబిరాలు

రావులపాలెం పట్టణం: రావులపాలెం సత్యసాయి సేవా మందిరంలో గురువారం ఉచిత వైద్య శిబిరాలను నిర్వహిస్తున్నట్లు ఆ సంస్థ కన్వీనర్ మన్యం పర్వతవర్ధనరావు ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 9 గంటలకు హోమియో, మధ్యాహ్నం 3 గంటలకు సాధారణ, గుండె వ్యాధుల నిపుణులు హాజరై రోగులను పరీక్షలు చేసి ఉచితంగా మందులు ఇస్తారన్నారు.

స్వదేశీ వస్తువులే వినియోగిద్దాం

మలికిపురం, పి.గన్నవరం, రాజోలు, న్యూస్‌టుడే: స్వదేశీ వస్తువుల వినియోగం ద్వారా భారతదేశ ఆర్థిక పరిస్థితిని మరింత బలోపేతం చేద్దామని భాజపా జిల్లా అధ్యక్షుడు అడబాల సత్యనారాయణ పిలుపునిచ్చారు. ఆత్మనిర్భర్ భారత్ సంకల్ప్ అభియాన్‌లో భాగంగా లక్కవరంలో మండల పార్టీ అధ్యక్షుడు మేడిచర్ల చాణక్య అధ్యక్షతన బుధవారం జరిగిన సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. వందేమాతరం గీతాన్ని రచించి 150 సంవత్సరాలు పూర్తవుతున్న సందర్భంగా ఈ నెల 7న అన్ని పాఠశాలలు, కళాశాలల్లో సంపూర్ణ గీతాలాపనతో దేశభక్తిని చాటుకోవాలని మలికిపురం ఇన్‌ఛార్జి, పి.గన్నవరం నియోజకవర్గ పూర్వ కన్వీనరు చీకురుమిల్లి వెంకటేశ్వరరావు విజ్ఞప్తి చేశారు. ఇంటింటా స్వదేశీ నినాదంతో కరపత్రాలను ఆవిష్కరించి ప్రతిజ్ఞ చేశారు. నాయకులు, ప్రముఖులు పాల్గొన్నారు.

లక్కవరంలో ప్రతిజ్ఞ చేస్తున్న భాజపా నాయకులు

● ప్రధాని నరేంద్రమోదీ అమల్లోకి తీసుకొచ్చిన స్వదేశీ వస్తు వినియోగంపై విస్తృత ప్రచారం చేసి ప్రజల్లోకి తీసుకెళ్లాలని మాజీ ఎమ్మెల్యే, భాజపా జాతీయ కార్యవర్గ సభ్యుడు, పి.గన్నవరం మండల ఇన్‌ఛార్జి మానేపల్లి అయ్యాజీవేమా అన్నారు. పి.గన్నవరంలో నిర్వహించిన ముఖ్య నాయకుల సమావేశంలో ఆయన మాట్లాడారు. చీకరమెల్లి శ్రీనివాసరావు, తిక్కా సత్యనారాయణ, కుడుపూడి సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

● స్వదేశీ వస్తువులనే వాడాలని రాజోలు మండల భాజపా ఇన్‌ఛార్జి మాలే శ్రీనివాసనగేష్, మాజీ ఎమ్మెల్యే మానేపల్లి అయ్యాజీవేమా అన్నారు. బి.సావరంలో జరిగిన కార్యక్రమంలో వారు మాట్లాడారు. జిల్లా అధ్యక్షుడు అడబాల సత్యనారాయణ, చెల్లింగి త్రినాథ్, గంటి చంద్రశేఖర్, వడ్లమూడి ప్రకాష్, దేవళ్ల మాణిక్యాలరావు తదితరులు పాల్గొన్నారు.

పి.గన్నవరంలో మాట్లాడుతున్న అయ్యాజీవేమా

దాడిచేసిన వారిని కఠినంగా శిక్షించాలి

రావులపాలెం గ్రామీణం, న్యూస్‌టుడే: ఇటీవల ఆర్టీసీ డ్రైవర్, కండక్టర్‌పై దాడికి పాల్పడిన వారిని కఠినంగా శిక్షించాలంటూ రావులపాలెం బస్టాండ్ ఆవరణలో బుధవారం సిబ్బంది నిరసన తెలిపారు. దాడికి పాల్పడిన వారిపై ప్రభుత్వ పరంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గురవయ్య నాయుడు, ఏసేపు, గోవిందరాజు, సుజాత పాల్గొన్నారు.

రావులపాలెం బస్టాండ్ వద్ద సిబ్బంది నిరసన

కరుడుగట్టిన దొంగల అరెస్టు

ఏలూరు నేరవార్తలు: కరుడుగట్టిన దొంగల ముఠాను పోలీసులు అరెస్టు చేశారు. వారినుంచి సుమారు రూ.10.20 లక్షలు విలువైన 4 ద్విచక్ర వాహనాలు, 65 గ్రాముల బంగారు గొలుసులు స్వాధీనం చేసుకున్నారు. జిల్లా పోలీసు కార్యాలయంలో ఏఎస్పీ నక్కా సూర్యచంద్రరావు, ఏలూరు డీఎస్పీ శ్రావణ్ కుమార్, జంగారెడ్డిగూడెం పూర్వ డీఎస్పీ రవిచంద్రతో కలిసి ఎస్పీ ప్రతాప్‌శివకిశోర్ బుధవారం వివరాలు వెల్లడించారు.

వ్యసనాలకు అలవాటు పడి..

ఆకివీడు మండలం కోళ్లపర్రుకు చెందిన తాటిపత్తి రాముడు, నక్కా వెంకటేష్, తాటిపత్తి దుర్గారావు, ఉండి మండలం అర్తమూరుకు చెందిన గండికోట నాగరాజు, అత్తిలి మండలం ఎర్రనేటగుంటకు చెందిన ఆసెట్టి నాగేశ్ కరుడుగట్టిన దొంగలు. వ్యసనాలకు అలవాటు పడి మహిళల మెడలో బంగారు గొలుసులు.. ద్విచక్ర వాహనాలు దొంగిలిస్తూ పోలీసులకు సవాల్‌గా మారారు. వీరిని నారాయణపురం శివారు మురుక్కోడు వంతెన వద్ద పోలీసులు అరెస్టు చేశారు. వీరిపై పెరవలి, సమిశ్రగూడెం, రావులపాలెం, ఇరగవరం, తణుకు, ఆత్రేయపురం, మొగల్తూరు, గుడివాడ, మండపేట, పెంటపాడు తదితర పోలీసుస్టేషన్లలో చోరీ కేసులున్నాయి. నిందితులను చాకచక్యంగా పట్టుకున్న నిడమర్రు సీఐ రజనీకుమార్, ఎస్సైలు సూర్యభగవాన్, మణికుమార్, మదీనాబాషా, సిబ్బందిని ఎస్పీ అభినందించారు.

చురుగ్గా డ్రెయిన్ల నిర్మాణం

– న్యూస్‌టుడే, మలికిపురం

జాతీయ రహదారి 216 పక్కన క్లోజ్‌డ్ డ్రెయిన్ల నిర్మాణం జరుగుతోంది. పాశర్లపూడి-దిండి రీచ్‌లో దిండి వై.జంక్షన్‌లో సుమారు 200 మీటర్ల మేర నిర్మాణం పూర్తయ్యింది. శివకోటి పెట్రోలు బంకు ప్రాంతంలో చివరి దశలో ఉంది. పాశర్లపూడి కొండాలమ్మచింత, మామిడికుదురులో మలుపు వద్ద ప్రస్తుతం పూర్తయ్యాయి.

పాశర్లపూడి-శివకోటి రీచ్ వద్ద..

నీరు నిలిచిపోకుండా..

జాతీయ రహదారి వెంబడి ఎక్కడైతే గృహాలు ఉన్నాయో అక్కడ నీరు నిలిచిపోకుండా ఈ డ్రెయిన్లు నిర్మించినట్లు 216 జాతీయ రహదారి ఏఈ ఎం.వెంకటరమణ తెలిపారు. మొదటి దశగా ప్రస్తుతం పాశర్లపూడి-శివకోటి రీచ్‌లో వీటిని నిర్మించామని, ఆ తర్వాత బోడసకుర్రు నుంచి అమలాపురం వైపు చేపట్టనున్నట్లు వివరించారు. బోడసకుర్రులో వంతెన దిగువన ఇళ్లు ఉన్నచోట కూడా వీటిని ఏర్పాటు చేయనున్నట్లు చెప్పారు. ఎన్‌హెచ్ 216 బైపాస్ రోడ్డులో అంతా గ్రీన్‌ఫీల్డ్‌గా ఉంటుందని, అక్కడ డ్రెయినేజీ అవసరం లేదని, మామిడికుదురులో టర్నింగు పాయింటు వద్ద ఇళ్లు ఉండటంతో అక్కడ కూడా నిర్మించినట్లు ఏఈ తెలియజేశారు.

(c) eenadu

అమలాపురం

• అమలాపురం • ముమ్మిడివరం

11న జిల్లాస్థాయి ఎంపికలు

అమలాపురం గ్రామీణం, న్యూస్‌టుడే : అఖిల భారత సివిల్ సర్వీసెస్ క్రీడా పోటీలకు సంబంధించి జిల్లాస్థాయి ఎంపికలను అమలాపురం జి.ఎం.సి.బాలయోగి క్రీడామైదానంలో ఈ నెల 11న నిర్వహించనున్నట్లు జిల్లా క్రీడాభివృద్ధి అధికారి రుద్ర వైకుంఠరావు ఓ ప్రకటనలో తెలిపారు. అథ్లెటిక్స్, షటిల్ బాడ్మింటన్, చదరంగం, లాన్ టెన్నిస్, హాకీ, టేబుల్ టెన్నిస్, క్రికెట్, కబడ్డీ, క్యారమ్స్, బాస్కెట్ బాల్, ఫుట్‌బాల్, ఖోఖో, వెయిట్ లిఫ్టింగ్, పవర్‌లిఫ్టింగ్, స్విమ్మింగ్, వాలీబాల్, యోగా, బెస్ట్ ఫిజిక్, రెజ్లింగ్, డాన్స్, మ్యూజిక్, షార్ట్‌ప్లే విభాగాల్లో ఎంపికలు జరుగుతాయన్నారు. మరిన్ని వివరాలకు కార్యాలయంలో సంప్రదించాలని కోరారు.

అల్లవరం విద్యుత్తుశాఖ ఏఈపై వేటు

అల్లవరం, న్యూస్‌టుడే: అల్లవరం ట్రాన్స్‌కో ఏఈ పి.వెంకటేశ్వరరావుపై ఉన్నతాధికారులు వేటు వేశారు. మొంథా తుపాను అనంతరం పలు గ్రామాలకు సకాలంలో విద్యుత్తు పునరుద్ధరించకపోవడం, సమస్యల పరిష్కారంలో విఫలం కావడంతో చర్యలు తీసుకున్నారు. ఆయనను అల్లవరం నుంచి బదిలీ చేసి ఎక్కడా పోస్టింగ్ ఇవ్వలేదు. విశాఖపట్నంలోని సీఎండీ కార్యాలయంలో రిపోర్టు చేయాలని ఆదేశాల్లో పేర్కొన్నారు. దీనిపై అమలాపురం డీఈఈ రాంబాబును వివరణ కోరగా ప్రజా సమస్యల పరిష్కారం పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించడం, గ్రామాల్లో లో ఓల్టేజీ సమస్య పరిష్కారంపై అలసత్వం వహిస్తున్నారనే కారణాలతో సరెండర్ చేసినట్లు ఆయన పేర్కొన్నారు.

ప్రతిభకు పదును

న్యూస్‌టుడే, అమలాపురం పట్టణం

అమలాపురం కూచిమంచి అగ్రహారంలోని రోటరీ క్లబ్ ప్రాంగణంలో రోటరీ యువజనోత్సవాలు సందడిగా నిర్వహిస్తున్నారు. ఇవి ఈ నెల 9 వరకు జరగనున్నాయి. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులకు వివిధ పోటీలు నిర్వహిస్తున్నారు. భక్తి సంకీర్తనల ఆలాపన, చిత్రలేఖనం, చదరంగం, యోగాసనాలు, శాస్త్రీయనృత్యాలు, పరుగు, కబడ్డీ, స్లో సైక్లింగ్, క్విజ్ తదితర పోటీలు నిర్వహించారు.

అమలాపురం రోటరీ క్లబ్‌లో చిత్రాలు గీస్తున్న విద్యార్థులు

చిన్నారుల ప్రతిభ భళా..

జూనియర్(6, 7 తరగతులు), సబ్‌జూనియర్(3-5) విభాగాల్లో పిల్లలు గీసిన చిత్రాలు ఆకట్టుకున్నాయి. భూమి, సముద్రం.. రసాయనాలు, చెత్త, ప్లాస్టిక్ వంటి పదార్థాల వల్ల ఎలా కలుషితం అవుతున్నాయో చిత్రాల్లో కళ్లకు కట్టారు. దేశ రక్షణ - సైనికుల పాత్రపై సీనియర్ విభాగా పిల్లలు చిత్రాలు వేశారు. ● శాస్త్రీయ నృత్య పోటీలు ప్రేక్షకులను అలరించాయి. 3 నుంచి 9వ తరగతి విద్యార్థినులు కూచిపూడి, భరతనాట్యం ప్రదర్శించారు.

దేశభక్తిని పెంచేలా..

దేశరక్షణ కోసం సైనికులు చేస్తున్న సేవలు గురించి చిత్రం గీశా. ఇటీవల ఉగ్రవాదులపై దేశసైనికుల చేసిన పోరాటం అందులో చూపించా. చిత్రలేఖనంపై ఆసక్తిని గమనించి ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు ప్రోత్సహించడంతో పోటీల్లో పాల్గొంటున్నా. -నల్లా గణేశ్వరి, కొంకాపల్లి

చిత్రలేఖనంపై అభిరుచి

చిన్నప్పటి నుంచి చిత్రలేఖనంపై నా అభిరుచిని గమనించి తల్లిదండ్రులు ప్రోత్సహించారు. చదువు నిర్లక్ష్యం చేయకుండా ఖాళీ సమయంలో సాధన చేస్తున్నా. పౌరులను సైనికులు హెలిక్యాప్టర్‌లో ఎలా కాపాడుతారో చిత్రం గీసి చూపించా. -ఎ.సాయిశ్రీ, తొమ్మిదో తరగతి

ఈ-శ్రమ్‌తో కార్మికులకు భరోసా

✦ రెండు నియోజకవర్గాల్లో ఇప్పటి వరకు 64వేల మంది నమోదు ✦ సహాయ కార్మికశాఖ అధికారి మాధవి

న్యూస్‌టుడే, అమలాపురం గ్రామీణం

అసంఘటితరంగ కార్మికులకు కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఈ-శ్రమ్ కార్డులతో భరోసా కలుగుతుందని అమలాపురం సహాయ కార్మికశాఖ అధికారిణి ఎ.సుధామాధవి పేర్కొన్నారు. వీటితో కార్మికులకు సామాజిక భద్రత లభిస్తుందన్నారు. కార్మిక శాఖ తరపున అమలాపురం, ముమ్మిడివరం నియోజకవర్గాల్లో చేపట్టే వివిధ కార్యక్రమాలను 'న్యూస్‌టుడే'కు వివరించారు.

సుధామాధవి

ముఖాముఖి

బాధిత కుటుంబాలకు అండగా..

అమలాపురం నియోజకవర్గంలోని అమలాపురం గ్రామీణం, పట్టణం, అల్లవరం, ఉప్పలగుప్తం, ముమ్మిడివరం నియోజకవర్గంలోని ముమ్మిడివరం, కాట్రేనికోన, ఐ.పోలవరం మండలాల్లో 1,80,000 మంది కార్మికులు ఉన్నారు. వీరిలో 64,273 మంది ఈ-శ్రమ్ కార్డులకు నమోదు చేసుకున్నారు. ఇందులో నమోదైన వారు ప్రమాదవశాత్తూ మరణిస్తే రూ.2 లక్షల సాయం అందుతుంది. ఏదైనా ప్రమాదంలో 50 శాతానికి మించి అంగవైకల్యం సంభవిస్తే రూ.లక్ష వరకు అందిస్తారు.

బాల కార్మిక వ్యవస్థపై అవగాహన

బాల కార్మిక వ్యవస్థపై అవగాహన పెంపొందించే దిశగా అడుగులు వేస్తున్నాం. ఏటా జూన్ 12న బాల కార్మిక వ్యతిరేక దినోత్సవాన్ని నిర్వహించి తనిఖీలు నిర్వహిస్తున్నాం. ప్రతి బుధవారం బాల కార్మికులను గుర్తించి యజమానులపై కేసులు నమోదు చేస్తున్నాం. పిల్లలను పనిలో పెట్టుకుంటే రూ.20వేల నుంచి రూ.50 వేల వరకు జరిమానా విధించే అవకాశం ఉంది.

చట్టాలను తెలియజేసేలా..

ప్రతి దుకాణానికి లేబర్ లైసెన్సు, వెల్ఫేర్ ఫండ్ తప్పనిసరిగా ఉండాలనే నిబంధన పాటించాలి. ప్రధానంగా కార్మిక చట్టాలపై అవగాహన పెంచేలా కృషి చేస్తున్నాం. అమలాపురం, ముమ్మిడివరం నియోజకవర్గాల్లోని దుకాణదారులతో ఎప్పటికప్పుడు సమావేశాలు నిర్వహిస్తున్నాం. తనిఖీలకు వెళ్లే సమయాల్లోనూ లైసెన్సుల గురించి వివరిస్తున్నాం.

మేమున్నాం.. మీకు తోడుగా

సమస్య: అమలాపురం మార్కెట్‌లో చెత్త తొలగించకపోవడంతో దోమలు పెరిగి ఇబ్బందులు పడుతున్నాం. **-స్టాలిన్**

సమస్య: శ్రీరామపురంలో దుమ్ము, ధూళితో నిండి అపరిశుభ్రంగా తయారైంది. **-శ్రీరామ్**

సమస్య: సూర్యనగర్‌లో మురుగు కాలువపై పిచ్చిమొక్కలు పెరిగిపోవడంతో మురుగు ముందుకు కదలడం లేదు. **- ప్రసాద్**

సమస్య: మద్దాలవారిపేట శివారు రోడ్డు పక్కన వ్యర్థాలు పేరుకుపోవడంతో దుర్వాసన వస్తోంది. **-రమేష్**

పరిష్కారం: స్థానిక మార్కెట్‌లో చెత్త, శ్రీరామపురంలో దుమ్ము, సూర్యనగర్ మురుగుకాలువ, మద్దాలవారిపేటల సమస్యలు తెలుపగా ఆయా వార్డుల సచివాలయ కార్యదర్శులు స్పందించారు. వాటిని దగ్గరుండి సిబ్బందితో తొలగింపజేశారు. –న్యూస్‌టుడే, అమలాపురం పట్టణం

✆ ఉ॥ 10 - మ॥ 1 మీరు సంప్రదించాల్సిన ఫోన్ నంబర్లు

అమలాపురం పట్టణం: 79939 35935, గ్రామీణం: 91000 20948

అల్లవరం: 91548 46718 , ముమ్మిడివరం: 80085 74166

కాట్రేనికోన: 79950 67044 ఉప్పలగుప్తం: 91548 46716

ఏటిగట్టు రహదారి అభివృద్ధికి అనుమతి

యానాం, న్యూస్‌టుడే: కనకాలపేట ఎత్తిపోతల పథకం నుంచి ఫెర్రీ రోడ్డు జంక్షన్‌లోని జెండా స్తంభం వరకు ఏటిగట్టు రహదారి అభివృద్ధి నిర్మాణానికి ప్రభుత్వం నుంచి వ్యయ అనుమతులు వచ్చాయని యానాం ఎమ్మెల్యే గొల్లపల్లి శ్రీనివాస్ అశోక్ తెలిపారు. పలు అంశాల గురించి లెఫ్టినెంట్ గవర్నర్ కైలాష్‌నాథన్ దృష్టికి తీసుకువెళ్లినట్లు చెప్పారు. ఆయా అంశాలపై నివేదిక ఇవ్వాలని పరిపాలనాధికారి అంకిత్‌కుమార్‌ను ఎల్జీ ఆదేశించడంతో ఆయన సమావేశం నిర్వహించారని ఎమ్మెల్యే తెలిపారు.

ఆలయాల్లో కార్తిక శోభ

ముమ్మిడివరం: అయ్యప్పస్వామికి ప్రత్యేక అలంకరణ

అమలాపురం పట్టణం, ఐ.పోలవరం, ముమ్మిడివరం, కాట్రేనికోన, న్యూస్‌టుడే: కార్తిక పౌర్ణమి పర్వదినాన్ని పురస్కరించుకుని బుధవారం శివాలయాలు భక్తులతో కిటకిటలాడాయి. ప్రత్యేక పూజలు నిర్వహించి కార్తిక దీపాలను వెలిగించారు. ఆలయాల వద్ద జ్వాలా తోరణం నిర్వహించారు. ● అమలాపురం పట్టణం ఆలయాల్లో అధిక సంఖ్యలో భక్తులు, మహిళలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. సామూహిక కుంకుమార్చన, అఖండ దీపారాధన కార్యక్రమాలు నిర్వహించారు. ● ముమ్మిడివరంలోని ఉమాసూర్యేశ్వర స్వామి, కొత్తలంకలోని పార్వతీ బ్రహ్మేశ్వర స్వామి, అనాతవరం, అన్నంపల్లి, కొమానపల్లి, సీహెచ్ గున్నేపల్లి, రాణేలంక, క్రాప చింతలపూడి గ్రామాల్లోని శివాలయంలో పూజలు చేశారు. ● కుండలేశ్వరాలయం భక్తులతో కిటకిటలాడింది. బుధవారం తెల్లవారుజాము నుంచే భక్తులు గోదావరిలో పుణ్యస్నానమాచరించి స్వామివారిని దర్శించుకున్నారు. తెదేపానేత పీఎస్ఎన్ రాజు సమకూర్చిన అన్నప్రసాదం పంపిణీ చేశారు. ఎమ్మెల్సీ పేరాబత్తుల రాజశేఖరం కుండలేశ్వరుడిని దర్శించుకున్నారు. కాట్రేనికోన తెదేపా నేత పీఎస్ఎన్ రాజు కాట్రేనికోన- కుండలేశ్వరం మధ్య భక్తులకు ఉచిత ఆటోసౌకర్యం కల్పించారు. బుధవారం 10 ఆటోలను అందుబాటులో ఉంచారు.

ముమ్మిడివరం: కొత్తలంకలోని పార్వతీ బ్రహ్మేశ్వరస్వామి ఆలయంలో అభిషేకాలు

అమలాపురం: శ్రీదేవి అమ్మవారి ఆలయం వద్ద దీపాలు

చింతలమెరకలో విజయలక్ష్మి దుర్గకు పూజలు

అమలాపురం: సిద్ధేశ్వరస్వామి ఆలయంలో జ్వాలాతోరణం

క్యాన్సర్ నిర్ధారణ శిబిరానికి స్పందన

యానాం, న్యూస్‌టుడే: హైదరాబాద్ బసవతారకం ఇండో అమెరికన్ క్యాన్సర్ ఆసుపత్రి, రీసెర్చ్ ఇనిస్టిట్యూట్ యానాం ఓల్డేజ్‌హోం వద్ద బుధవారం ఏర్పాటుచేసిన ఉచిత క్యాన్సర్ నిర్ధారణ శిబిరానికి విశేష స్పందన లభించింది. పరిసర ప్రాంతాల నుంచి 235 మంది ప్రజలు శిబిరానికి హాజరయ్యారు. హైదరాబాద్ నుంచి వచ్చిన సంచార వైద్యశాలలో అవసరమైనవారికి వైద్య పరీక్షలు నిర్వహించారు. శిబిరం ఏర్పాట్లను ఓల్డేజ్‌హోం కోఆర్డినేటర్ పెసల గంగయ్య, పెండెం సూర్యప్రకాష్, గిడ్ల చంద్రరావు, మల్లాడి శామ్యూల్ పర్యవేక్షించారు.

రవికుమార్ దీక్ష భగ్నం

ముమ్మిడివరం, న్యూస్‌టుడే: ముమ్మిడివరంలో ఆర్టీసీ బస్ స్టేషన్‌ను వినియోగంలోకి తీసుకురావాలని డిమాండ్ చేస్తూ నిరహార దీక్ష చేస్తున్న మాల మహానాడు రాష్ట్ర కార్యదర్శి చీకురుమిల్లి రవికుమార్‌ను పోలీసులు బుధవారం ఆసుపత్రికి తరలించారు. స్థానిక ఆర్టీసీ బస్‌స్టేషన్‌ను వినియోగంలోకి తీసుకురావాలని తొలుత రిలే నిరహారదీక్ష చేపట్టిన రవికుమార్ మంగళవారం నుంచి ఆమరణ దీక్ష చేపడుతున్నట్లు ప్రకటించడంతో పోలీసులు ఈ చర్యలు తీసుకున్నారు. ముమ్మిడివరం ఎస్సై డి.జ్వాలాసాగర్ ఆధ్వర్యంలో రవికుమార్‌ను అమలాపురంలోని ఆసుపత్రికి తరలించారు.

పాఠశాల పరిసరాలు శుభ్రం

నీరు నిలిచినచోట బ్లీచింగ్‌తో శానిటేషన్

ఈనాడు కథనానికి స్పందన

కాట్రేనికోన, న్యూస్‌టుడే : బలుసుతిప్ప హైస్కూల్ ఆవరణలో కుక్కల విహారం, అపరిశుభ్ర వాతావరణం నెలకొనడంపై బుధవారం 'ఈనాడు'లో వచ్చిన కథనానికి విద్యాశాఖ అధికారులు స్పందించారు. ఎంఈవో వెంకటరమణ పాఠశాలకు వెళ్లి ఉపాధ్యాయులతో సమావేశం ఏర్పాటు చేసి పరిస్థితిపై చర్చించారు. పిల్లలకు మధ్యాహ్నం భోజనం వేరే చోట వడ్డించేలా ఏర్పాటు చేశారు. తాగునీటి ట్యాంకు వద్ద నీరు నిలిచిపోవడంతో చుట్టూ బ్లీచింగ్ చల్లించారు.

పర్యాటకాభివృద్ధికి ప్రత్యేక చర్యలు

అమలాపురం కలెక్టరేట్, న్యూస్‌టుడే: జిల్లాలో పర్యాటకరంగ అభివృద్ధికి చర్యలు తీసుకుంటున్నట్లు కలెక్టర్ మహేష్‌కుమార్ తెలిపారు. బుధవారం ఆయన అల్లవరం మండలం గూడాల, అయినవిల్లి మండలంలోని పురాతన మండువా లోగిళ్లను పరిశీలించారు. జిల్లాలో ఈ ఇళ్లను నేటి తరానికి తగ్గట్టుగా చిన్నచిన్న మార్పులు చేసి హోమ్ స్టే విధానాన్ని అందుబాటులోకి తీసుకువస్తామన్నారు. దీనిలో భాగంగా ఇప్పటికే తూర్పుపాలెంలో ఒక ఇంటిని తీసుకున్నట్లు చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం ఈ తరహా పర్యాటకాన్ని ప్రోత్సహిస్తోందన్నారు. పట్టణాలకు అనుసంధానంగా ఉన్న పల్లెల్లో ఇలాంటి నివాసాలను అభివృద్ధి చేసే కార్యక్రమానికి ప్రభుత్వం నాంది పలికిందన్నారు. గ్రామీణ సంస్కృతి, సంప్రదాయాలు, వారి ఆహారపు అలవాట్లను పర్యాటకులకు పరిచయం చేయడమే ప్రధాన లక్ష్యమన్నారు. ఆర్డీవో కె.మాధవి, పర్యాటక శాఖ అధికారి అన్వర్, కిరణ్ స్థానిక సిబ్బంది ఉన్నారు.

గూడాలలో పోలిశెట్టి భాస్కరరావుకు చెందిన మండువా ఇంటిని పరిశీలిస్తున్న కలెక్టర్ మహేష్‌కుమార్

చెయ్యేరులో రచ్చబండ కార్యక్రమం

కాట్రేనికోన, న్యూస్‌టుడే: వైద్య కళాశాలల ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ కాట్రేనికోనలోని చెయ్యేరు, లక్ష్మీవాడ, బంటుమిల్లి తదితర గ్రామాల్లో వైకాపా కోటి సంతకాల సేకరణ ఉద్యమం రచ్చబండ కార్యక్రమాన్ని మాజీ ఎమ్మెల్యే పొన్నాడ సతీష్‌కుమార్ ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించారు. పితాని బాలకృష్ణ, చెల్లుబోయిన శ్రీను, నడింపల్లి సూరిబాబు, నేల కిషోర్, సత్యం, గంటి సుధాకర్, సందీప్ వర్మ, నరసింహమూర్తి తదితరులు పాల్గొన్నారు.

పోస్టర్ల ప్రదర్శనలో మాజీ ఎమ్మెల్యే పొన్నాడ, నాయకులు

ప్రజాపనులశాఖ ఉద్యోగుల ఆందోళన

యానాం: తమ సర్వీసులను క్రమబద్ధీకరించకపోవడాన్ని నిరసిస్తూ 126 మంది ఎఫ్‌టీ సీఎల్ఆర్ (ఫుల్ టైం క్యాజువల్ లేబర్) ఉద్యోగులు బుధవారం యానాం ప్రజాపనుల కార్యాలయం వద్ద నిరసన ప్రదర్శన చేశారు. మూడు రోజుల పాటు గేట్ మీటింగ్ నిర్వహించి నిరసన తెలియజేస్తామని యానాం ఎఫ్‌టీ సీఎల్ఆర్ సంఘం అధ్యక్షుడు గొర్రెల వీరబాబు తెలిపారు. మల్టీ టాస్కింగ్ స్టాఫ్(ఎంటీఎస్) హోదా కల్పించాలని తాము డిమాండ్ చేస్తున్నామన్నారు.

ప్రతిభ చూపి.. బహుమతి పట్టి

అమలాపురం పట్టణం, న్యూస్‌టుడే: అమలాపురం పట్టణంలోని ముమ్మిడివరం గేట్ రోడ్డులో శ్రీచైతన్య హైస్కూల్‌లో విద్యార్థులకు 'ఈనాడు-ఈటీవీ' ఆధ్వర్యంలో బుధవారం ప్రతిభా పాటవ పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా 8, 9, 10 తరగతుల విద్యార్థులు 'మీకు ఇష్టమైన పండగ' అనే అంశంపై చిత్రలేఖన పోటీలలో పాల్గొన్నారు. మొదటి మూడు స్థానాల్లో ఎం.హర్షిత, బి.దీత్య, కె.తేజస్వినీ నిలిచారు. విజేతలకు 'ఈనాడు' సమకూర్చిన బహుమతులను, ప్రశంసా పత్రాలను ప్రిన్సిపల్ కె.శ్రీనివాస్, డీన్ ఎం.శ్రీనివాస్‌లు అందజేశారు.

అమలాపురం శ్రీచైతన్య హైస్కూల్‌లో చిత్రాలు గీస్తున్న విద్యార్థులు

విజేతలతో శ్రీచైతన్య హైస్కూల్ ప్రిన్సిపల్ శ్రీనివాస్, డీన్ శ్రీనివాస్

పర్యావరణ పరిరక్షణపై అవగాహన

అల్లవరం, న్యూస్‌టుడే: పర్యావరణ పరిరక్షణపై కొమరగిరిపట్నం, ఓడలరేవు గ్రామాల్లో బీవీసీ ఎన్ఎస్ఎస్ బృందం విద్యార్థులు అవగాహన కల్పించారు. వ్యర్థాల నుంచి సంపద సృష్టి, నైపుణ్యం పెంపుతో కలిగే ఉపాధి అవకాశాలను వారికి వివరించారు.

అవగాహన కల్పిస్తున్న ఎన్ఎస్ఎస్ విద్యార్థులు

వెండి చీరలో పార్వతీమాత

కార్తిక పౌర్ణమి సందర్భంగా రాజోలు మండలం కడలి గ్రామంలోని పార్వతీదేవి అమ్మవారిని బుధవారం అర్చకులు వెండి చీరతో అలంకరించారు. – న్యూస్‌టుడే, రాజోలు

నిందితుడిని కఠినంగా శిక్షించాలి

ముమ్మిడివరం, న్యూస్‌టుడే: ఐ.పోలవరం మండలంలో బాలిక అత్యాచార ఘటనలో నిందితుడు రాయపురెడ్డి సత్య వెంకటకృష్ణను కఠినంగా శిక్షించాలని ముమ్మిడివరంలో ఐద్వా, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో బుధవారం నిరసన ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా రక్షణపై బాలికలకు అవగాహన కల్పించారు. లైంగిక వేధింపులు ఎదుర్కోవడంలో చట్టపరమైన హక్కులను వివరించారు. కార్యక్రమంలో ఐద్వా జిల్లా అధ్యక్షురాలు జి.దైవకృప, హైమావతి, పి.అమూల్య, పలువురు విద్యార్థులు పాల్గొన్నారు.

ముమ్మిడివరంలో నిరసన ప్రదర్శన

అన్నదాన ట్రస్టుకు విరాళాలు

ఐ.పోలవరం: మురమళ్లలోని వీరేశ్వరస్వామి ఆలయ అన్నదాన ట్రస్టుకు పలువురు భక్తులు బుధవారం విరాళాలు అందజేశారు. అయ్యగారి రామమూర్తి దంపతులు 10,116, ఎం.మణికుమార్ రూ.10వేలు విరాళం ఇచ్చారు. వారికి ఆలయ అర్చకులు ప్రత్యేక దర్శనం చేయించి స్వామివారి శేష వస్త్రం, ప్రసాదం, చిత్రపటం అందించి సత్కరించారు.

నిత్య కల్యాణంలో ఎమ్మెల్సీ దంపతులు

ఐ.పోలవరం, న్యూస్‌టుడే : ఎమ్మెల్సీ పేరాబత్తుల రాజశేఖరం దంపతులు మురమళ్లలోని వీరేశ్వరస్వామి ఆలయంలో నిత్య కల్యాణ మహోత్సవంలో పాల్గొన్నారు. వారికి ఆలయ ఛైర్మన్ దాట్ల రామకృష్ణంరాజు, అసిస్టెంట్ కమిషనర్ వి.సత్యనారాయణ ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు.

తనపై విచారణకు ఆదేశించాలని మల్లాడి వినతి

యానాం, న్యూస్‌టుడే: పుదుచ్చేరి కాంగ్రెస్ పార్టీ తనపై మోపిన అభియోగాలలో నిజనిజాలు నిర్ధారించడానికి లెఫ్టినెంట్ గవర్నర్ కైలాష్‌నాథన్ తనపై ప్రభుత్వ, సీబీఐ విచారణలకు ఆదేశించాలని పుదుచ్చేరి ప్రభుత్వం ప్రత్యేక ప్రతినిధి మల్లాడి కృష్ణారావు బుధవారం డిమాండ్ చేశారు. దిల్లీ పర్యటనలో ఉన్న మల్లాడి తాను ఎల్జీకి పంపిన లేఖను మీడియాకు విడుదల చేశారు. తన వ్యక్తిగత నిబద్ధత, నిజాయితీ నిరూపించుకోవడం ప్రయత్నం చేస్తున్న ఈ తరుణంలో పుదుచ్చేరి ప్రభుత్వం ప్రత్యేక ప్రతినిధి హోదా నుంచి తనను దయచేసి తొలగించాలని ఎల్జీకి మల్లాడి విజ్ఞప్తి చేశారు.

పారిశుద్ధ్య కార్మికుల నిరసన

అమలాపురం పట్టణం, న్యూస్‌టుడే: వికాస సంస్థ ద్వారా పనిచేస్తున్న పారిశుద్ధ్య కార్మికులను విధుల నుంచి తొలగించడం అన్యాయమని ఏపీ మున్సిపల్ వర్కర్స్ సంఘ ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా అధ్యక్షుడు కె.సత్తిబాబు అన్నారు. అమలాపురం పురపాలక సంఘ కార్యాలయం ఎదురుగా సత్తిబాబు, ఏఐటీయూసీ, సీఐటీయూ నాయకులు ఆధ్వర్యంలో పారిశుద్ధ్య సిబ్బంది బుధవారం నిరసన ప్రదర్శన నిర్వహించారు.

మాజీ మంత్రి సూర్యారావుకు పరామర్శ

అమలాపురం గ్రామీణం, న్యూస్‌టుడే : గుండెపోటుకు గురికావడంతో అమలాపురం కిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న మాజీ మంత్రి, రాజోలు వైకాపా నియోజకవర్గ ఇన్‌ఛార్జి గొల్లపల్లి సూర్యారావును పలువురు నేతలు బుధవారం పరామర్శించారు. ఎమ్మెల్సీ కుడుపూడి సూర్యనారాయణ, అమలాపురం నియోజకవర్గ వైకాపా ఇన్‌ఛార్జి పినిపే శ్రీకాంత్, కిమ్స్ ఛైర్మన్ చైతన్యరాజుతోపాటు పలువురు నాయకులు సూర్యారావు ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు.

'జోగి రమేష్‌కు విలువల్లేవు'

అమలాపురం గ్రామీణం: మాజీ మంత్రి, కల్తీ మద్యం కేసులో నిందితుడు జోగి రమేష్‌కు విలువలు లేవని ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా డీసీఎంఎస్ ఛైర్మన్ పెచ్చెట్టి చంద్రమౌళి విమర్శించారు. పేరూరులో బుధవారం ఆయన మాట్లాడుతూ అధికారం కోల్పోయిన తర్వాత జోగి రమేష్ అడ్డగోలుగా మాట్లాడుతున్నారన్నారు. కల్తీ మద్యం బురదను కూటమి నాయకులకు అంటించడం దారుణమన్నారు.

సత్తాచాటిన విద్యార్థులు

అమలాపురం పట్టణం, న్యూస్‌టుడే: రాష్ట్ర స్థాయి స్కేటింగ్ పోటీలలో వెత్సావారి అగ్రహారం మహాత్మా గాంధీ మున్సిపల్ హైస్కూల్ విద్యార్థులు సత్తాచాటారు. స్కేటింగ్‌లో కోటుం కుమార్ చందు కాంస్య పతకం సాధించాడని, డివిజన్ స్థాయి బాడ్మింటన్ పోటీల్లో మేడిచర్ల రిత్విక విజయం సాధించిందని పాఠశాల హెచ్ఎం గణ సత్యనారాయణ తెలిపారు. వారిని ఉపాధ్యాయులు శ్రీనివాసరావు, రేఖ, సత్యనారాయణ, చంద్రమోహన్, వసంత అభినందించారు.

రహదారి బురదమయం

ముమ్మిడివరం నగర పంచాయతీ పరిధిలోని రెడ్డివారిపాలెం నుంచి మల్లాయిపాలేనికి వెళ్లే రహదారి పాడైంది. రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని ఆ ప్రాంత వాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రోడ్డంతా గుంతలతో బురదమయంగా మారింది. అధికారులు రహదారి నిర్మాణానికి చర్యలు చేపట్టాలని వాహనచోదకులు కోరుతున్నారు. –న్యూస్‌టుడే, ముమ్మిడివరం

మరమ్మతులు చేపట్టేదెన్నడో..?

చెయ్యేరులో ఆరోగ్య ఉప కేంద్రం భవనం శిథిలస్థితికి చేరింది. స్లాబ్ పాడై వర్షాలకు నీరు లీకవుతోంది. గదిలో నీరు చేరడంతో ఇక్కడకు వచ్చే ప్రజలు, సిబ్బంది ఇబ్బందులు పడుతున్నారు. అయిదేళ్ల నుంచి ఇదే పరిస్థితి ఉందని సిబ్బంది తెలిపారు. స్లాబ్ నుంచి పెచ్చులు ఊడిపడే ప్రమాదం ఉందన్నారు. అధికారులు స్పందించి మరమ్మతులు చేపట్టాలని వారు కోరుతున్నారు. –న్యూస్‌టుడే, కాట్రేనికోన

కాలువ చెంతనే చెత్త

కాట్రేనికోనలో ఓల్డ్‌అయినాపురం డ్రెయిన్ వంతెన పక్కన కొందరు వ్యాపారులు చెత్త వేయడంతో దుర్వాసన వస్తోంది. సమీపంలోనే డంపింగ్ యార్డు ఉన్నా.. ఇక్కడ చెత్తవేస్తుండటం గమనార్హం. ఎదురుగా అన్నా క్యాంటీన్ నిర్మాణం జరుగుతోంది. త్వరలోనే ప్రారంభించనున్నారు. ఈ నేపథ్యంలో ఈ ప్రాంతాన్ని శుభ్రంగా ఉంచాలని పలువురు కోరుతున్నారు. –న్యూస్‌టుడే, కాట్రేనికోన

(c) eenadu

మండపేట

•మండపేట • రామచంద్రపురం

ఆరోగ్య సూత్రాలపై పోటీలు

కాజులూరు, న్యూస్‌టుడే: మహిళలు ఆరోగ్యంపై అవగాహనతో ఉండాలని భీమాబలు మహిళా మండలి ప్రోగ్రాం కోఆర్డినేటర్ పీవీజీఆర్ కనకారావు అన్నారు. బుధవారం గొల్లపాలెం జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో మహిళా మండలి ఆధ్వర్యంలో బాల బాలికలకు పలు అంశాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ప్రతి మహిళా పునరుత్పత్తి ఆరోగ్యంపై అవగాహన కలిగి ఉండాలన్నారు. ఆరోగ్య సూత్రాలు, బాల్య వివాహాల నియంత్రణ, భద్రత, చట్టాలు తదితర అంశాలపై వక్తృత్వ పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందించారు. కార్యక్రమంలో హెచ్ఎం ఎస్ఎస్‌బీ సుశీలా మణి, అనితాకుమారి పాల్గొన్నారు.

నూతన వంగడాలపై దృష్టి సారించాలి

కాజులూరు, న్యూస్‌టుడే: నూతన వంగడాలపై దృష్టి సారించాలని మండల వ్యవసాయాధికారి వి.అశోక్ కోరారు. బుధవారం ఆర్యవటం గ్రామంలో ఎనిమిది మంది రైతులతో ప్రయోగాత్మకంగా 12 62 సన్నరకం వంగడాలను 15 ఎకరాల్లో సాగుచేసేలా చర్యలు చేపట్టారు. మొంథా తుపానుతో పలు ప్రాంతాల్లో వరిచేలు నేలవాలినా 12 62 రకం మాత్రం తట్టుకుని నిలబడిందన్నారు. ఆయా పంటల ప్రస్తుత పరిస్థితిని తెలుసుకునేందుకు రైతులతో కలిసి వ్యవసాయ విస్తరణాధికారులు, సిబ్బంది పొలాలను పరిశీలించి ఎలాంటి నష్టం లేదని ధ్రువీకరించారు. రైతులు ఎప్పటికప్పుడు సాంకేతిక పరిజ్ఞానంతో పాటు అధికారుల సూచనల ప్రకారం పంటలను సాగు చేయాలన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా

మీరు సంప్రదించాల్సిన ఫోన్ నంబర్లు ఉ. 10 - మ. 1
మండపేట: 80085 74183
రామచంద్రపురం: 80085 74191

వ్యర్థాలు తొలగించారు..

సమస్య: పాలతోడు పంచాయతీ రామాలయంవీధిలో రహదారి పక్కన వ్యర్థాలతో దుర్గంధం వ్యాపిస్తోంది. దోమల బెడద తీవ్రంగా ఉంది. - కె.నాగన్న, పాలతోడు

పరిష్కారం: సమస్యను పంచాయతీ కార్యదర్శి కె.వరప్రసాద్ దృష్టికి తీసుకువెళ్లగా వెంటనే స్పందించారు. సిబ్బందిని పంపించి వ్యర్థాలు తొలగింపజేశారు. - న్యూస్‌టుడే, ద్వారపూడి

రహదారి పక్కన చెత్త తొలగింపు

స్పందనకు వందనం

ద్రాక్షారామ, న్యూస్‌టుడే: రహదారి పక్కన చెత్త స్వచ్ఛతకు ఆటంకంగా నిలుస్తోందని, ద్రాక్షారామ వచ్చే భక్తులకు వ్యర్థాలు స్వాగతం పలకడం సరికాదని 'ఈనాడు'లో ప్రచురించిన కథనానికి అధికారులు స్పందించారు. హసనబాద గ్రామంలో చెత్తను ఊరి బయట రహదారి పక్కన వేస్తుండడంతో స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా బుధవారం ట్రాక్టర్లు పెట్టించి ఎత్తించారు. సర్పంచి నాగిరెడ్డి సతీష్‌రావు దగ్గరుండి పర్యవేక్షించారు.

ఆలయానికి ఆర్వో ప్లాంటు బహూకరణ

ర్యాలి(ఆత్రేయపురం), న్యూస్‌టుడే: ర్యాలి జగన్మోహినీ కేశవస్వామి ఆలయానికి బెంగళూరుకు చెందిన వినపాముల రమేష్‌కుమార్, గాయత్రి దంపతులు రూ.1.50 లక్షల విలువ చేసే 500 లీటర్ల సామర్థ్యం గల ఆర్వో ప్లాంటును బుధవారం బహూకరించారు. ఈ సందర్భంగా ఈవో బీవీ రమణమూర్తి మాట్లాడుతూ ఈ ప్లాంటు భక్తులకు ఎంతగానో దోహదపడుతుందన్నారు.

వెలంపాలెంలో పీఎం ప్రవాస్ యోజన

ద్రాక్షారామ, న్యూస్‌టుడే: రామచంద్రపురం మండలం వెలంపాలెంలో భాజపా ఆధ్వర్యంలో బుధవారం పీఎం ప్రవాస్ యోజన కార్యక్రమాన్ని నిర్వహించారు. పార్టీ సీనియర్ నాయకుడు, అనకాపల్లి పార్లమెంటరీ పార్టీ ఇన్‌ఛార్జి కర్రి చిట్టిబాబు ముఖ్యఅతిథిగా హాజరై పార్టీ కార్యకర్తలతో ఇంటింటా స్వదేశీ శపథం ప్రతిజ్ఞ చేయించారు. పార్టీ మండల అధ్యక్షుడు ఆకేటి శ్రీకృష్ణ ఆధ్వర్యంలో మండల పదాధికారులు, శక్తి కేంద్రాల ప్రముఖులు, పోలింగ్‌బూత్ కమిటీలను నియమించారు. వివిధ గ్రామాల నుంచి పలువురు పార్టీలో చేరగా వారికి కండువాలు కప్పి ఆహ్వానించారు. కార్యక్రమంలో హసనబాద సర్పంచి నాగిరెడ్డి సతీష్‌రావు, జిల్లా కార్యవర్గ సభ్యులు వాడ్రేవు వెంకట్రావు, నాయకులు ఇందన సత్యనారాయణ, వేటూరి మహాలక్ష్మి, బీబీబీఎల్ నారాయణ, పద్మావతి పాల్గొన్నారు.

ఇంటింటా స్వదేశీ ప్రతిజ్ఞ చేస్తున్న పార్టీ నాయకులు

నష్టం లెక్క తేలింది..

మొంథా తుపానుతో 12,229 హెక్టార్లలో పంట కోల్పోయిన రైతులు

నేలవాలిన వరిని పరిశీలిస్తున్న వ్యవసాయ శాఖ అధికారులు, సిబ్బంది

మండపేట, న్యూస్‌టుడే: ఎట్టకేలకు పంటనష్టం తుది లెక్క తేలింది. మండపేట నియోజకవర్గం పరిధిలో 19,317 హెక్టార్లలో వరి సాగుచేయగా 12,229 హెక్టార్లలో పంటనష్టం జరిగిందని అధికారులు లెక్కతేల్చారు. ఆరుగాలం శ్రమించి పంటచేతికి వచ్చే సమయంలో మొంథా తుపాను ముంచెత్తడంతో తీవ్రంగా నష్టపోయిన రైతులకు పరిహారం అందించడానికి అధికారులు చర్యలు చేపట్టారు. కోనసీమ జిల్లా పర్యటనకు వచ్చిన ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశాలతో వ్యవసాయ, రెవెన్యూ శాఖ అధికారులు నియోజకవర్గంలోని ప్రతి గ్రామంలో పర్యటించారు. క్షేత్రస్థాయిలో పర్యటించి నష్టం లెక్కలు వేశారు. ఆయా వివరాలతో గడువులోగా ప్రభుత్వానికి నివేదిక అందించారు. నియోజకవర్గంలోని 39 గ్రామాల్లో నష్టం ఎక్కువగా ఉందని అంచనా వేశారు.

సర్వే సాగిందిలా..

గ్రామ సచివాలయాల పరిధిలో మండల వ్యవసాయ శాఖ కార్యాలయంలో పంట నమోదు చేసుకున్న రైతుల వివరాలు పరిశీలించారు. వ్యవసాయ శాఖ ఏడీ పర్యవేక్షణలో ఆయా గ్రామాల్లో అధికారులతో పాటు వ్యవసాయ సహాయకులు, వీఆర్వోలు క్షేత్రస్థాయిలో పరిశీలించి నష్టం వివరాల నమోదు చేపట్టారు.

మండలం	విస్తీర్ణం హెక్టార్లలో	రైతులు	పంటనష్టం
మండపేట	6557.62	7587	3948.42
కపిలేశ్వరపురం	6384	8835	4678.55
రాయవరం	6376	7449	3602.84

రామచంద్రపురంలో 32,219 ఎకరాల్లో..

రామచంద్రపురం: రామచంద్రపురం నియోజకవర్గంలో మొంథా తుపానుతో 32,219 ఎకరాల్లో పంట నష్టం జరిగినట్లు అధికారులు గుర్తించారు. నియోజకవర్గంలోని కాజులూరు, కె.గంగవరం, రామచంద్రపురం మండలం, పట్టణ ప్రాంతాల్లో రైతులు 53,116 ఎకరాల్లో వరి సాగుచేశారు. మండలంలో 10,604 మంది రైతులు 10,656 ఎకరాల పంట నష్టపోయారు. కె.గంగవరం మండలంలో 10,504 మంది రైతులకు 11,350 ఎకరాల్లో నష్టం కలిగింది. కాజులూరు మండలంలో 10,545 మంది రైతులకు 10,213 ఎకరాల్లో నష్టం ఎదురైందని వ్యవసాయాధికారి మణిదీప్ చెప్పారు. ఆయా రైతుల వివరాలు, నష్టం విలువను రాష్ట్ర ప్రభుత్వానికి నివేదిస్తున్నట్లు పేర్కొన్నారు.

పరిహారం అందరికీ వస్తుంది..

పంటనష్టం జరిగినట్లు అంచనా వేసినా 33 శాతం కంటే తక్కువ నష్టం జరిగిన పొలాలను పరిగణనలోకి తీసుకోలేదు. ఈ రకంగా నష్టం జరగని వరి చేలలో రైతులు 1318 రకం విత్తనాలు వేశారు. వాటికి అంతగా నష్టం జరగలేదు. ప్రస్తుతం ఆయా పంటలు కోతకు సిద్ధంగా ఉన్నాయి. ఇప్పటికే కోతలు ప్రారంభించిన రైతులు ధాన్యం ఆరబోసే పనిలో నిమగ్నమయ్యారు. జిల్లా కలెక్టర్ బుధవారం ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించడంతో రైతుల నుంచి సేకరణకు కార్యాచరణ సిద్ధం చేస్తున్నాం. - సీహెచ్‌కేవీ చౌదరి, వ్యవసాయ శాఖ ఏడీ, ఆలమూరు డివిజన్

జగన్నాటకాలు ప్రజలు నమ్మరు..: సుభాష్

రామచంద్రపురం: జగన్ ఆడే జగన్నాటకాలు ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ పేర్కొన్నారు. బుధవారం రామచంద్రపురంలో ఆయన మీడియాతో మాట్లాడారు. రాష్ట్రంలో తుపాను విలయతాండవం చేసి అన్నదాతలు పుట్టెడు కష్టంలో ఉంటే పరామర్శ పేరుతో జగన్ రైతుల కోట్టెంచికుంటూ బల ప్రదర్శన చేస్తున్నారని విమర్శించారు. ఒకప్పుడు జే బ్రాండ్ తోడు జేటాక్ (జోగి రమేష్) బ్రాండ్ తోడైందని ఎద్దేవా చేశారు. ప్రజల ప్రాణాలతో చెలగాటమాడేలా నకిలీ మద్యం తయారుచేసి ప్రభుత్వ దుకాణాల్లోనే వాటిని విక్రయించారని పేర్కొన్నారు. సిట్ అధికారులు అన్ని ఆధారాలతో జోగి రమేష్‌ను అరెస్టు చేశారని చెప్పారు. రాష్ట్ర పునర్నిర్మాణంలో చంద్రబాబు, లోకేశ్ శ్రమిస్తుంటే ప్రభుత్వంపై ఆరోపణలు చేసే పనిలో జగన్ నిమగ్నమయ్యారని ఆరోపించారు.

సీఎం సహాయనిధి చెక్కులు పంపిణీ

మండపేట: వివిధ ఆసుపత్రుల్లో శస్త్రచికిత్సలు చేయించుకున్న 26 మంది బాధితులకు ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి మంజూరైన రూ.11,24,543 విలువైన చెక్కులను ఎమ్మెల్యే వేగుళ్ల జోగేశ్వరరావు అందించారు. బుధవారం తెదేపా కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ పేదలకు కూటమి ప్రభుత్వం అండగా ఉంటుందని చెప్పారు.

తెదేపాలో చేరిక..

మండపేట: కేశవరం గ్రామానికి చెందిన పలువురు వైకాపా నాయకులు, వార్డుసభ్యులు బుధవారం రాష్ట్ర అంచనాల కమిటీ ఛైర్మన్, ఎమ్మెల్యే వేగుళ్ల జోగేశ్వరరావు సమక్షంలో తెదేపాలో చేరారు. పార్టీ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో కేశవరం గ్రామ తెదేపా నాయకులు, 6వ వార్డుసభ్యుడు గండమేను గోవింద్, ఫిషర్‌మెన్ సొసైటీ మాజీ అధ్యక్షుడు చక్కా అబ్బాద్రావు, ఆయన అనుచరులు కొలి గంగాధర్‌రావు, పురం శ్రీను, గుండుమేను శివ, యక్కల శ్రీను, నాగే తదితరులకు ఎమ్మెల్యే పార్టీ కండువాలు వేసి సాదరంగా ఆహ్వానించారు.

మండపేట: పాలతోడు గ్రామ వైకాపా ఎంపీటీసీ సభ్యురాలు గంగరాజు దేవి, గ్రామ వైకాపా ప్రధాన కార్యదర్శి గంగరాజు ప్రసాద్ బుధవారం తెదేపా నాయకుడు యాదాల వరప్రసాద్ చౌదరి ఆధ్వర్యంలో తెదేపాలో చేరారు. బుధవారం రాత్రి తెదేపా కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే వేగుళ్ల జోగేశ్వరరావు వారికి కండువాలు వేసి సాదరంగా ఆహ్వానించారు. జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ అధ్యక్షుడు నల్లమిల్లి వీర్రెడ్డి, మార్కెట్ కమిటీ ఛైర్మన్ చింతపల్లి రామకృష్ణ, పిల్లా తాతాలు, గుణ్ణం సత్యసాయిబాబు, టేకుమూడి సత్తిబాబు, వీర్రాజు, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

మహిళా శక్తి భవన్‌కు భూమిపూజ

మండపేట గ్రామీణం: మండపేట మండలం మారేడుబాక గ్రామంలో స్వయం సహాయక సంఘాలకు మంజూరైన మహిళా శక్తి భవన్ నిర్మాణానికి కోనసీమ కలెక్టర్ మహేష్‌కుమార్ బుధవారం భూమిపూజ చేశారు. ధాన్యం కొనుగోలు కమీషన్ నిధులు రూ.44.76 లక్షలు అంచనా వ్యయంతో నిర్మాణం చేపట్టనున్న భవన నిర్మాణ శిలాఫలకాన్ని మండపేట ఎమ్మెల్యే వేగుళ్ల జోగేశ్వరరావుతో కలిసి ఆవిష్కరించారు. కార్యక్రమంలో రామచంద్రాపురం ఆర్డీవో డి.అఖిల, తహసీల్దార్ పి.తేజేశ్వరరావు, డీఆర్‌డీఏ పీడీ జయచంద్రగాంధీ, పంచాయతీ రాజ్ ఎస్ఈ పి.రామకృష్ణారెడ్డి, సర్పంచి మట్టపర్తి గోవిందరాజు, గ్రంథాలయ మాజీ ఛైర్మన్ నల్లమిల్లి వీర్రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

శిలాఫలకం ఆవిష్కరణలో కలెక్టర్ మహేష్‌కుమార్, ఎమ్మెల్యే వేగుళ్ల

పర్యాటకాభివృద్ధికి ప్రత్యేక చర్యలు

అమలాపురం కలెక్టరేట్: జిల్లాలో పర్యాటకరంగ అభివృద్ధికి చర్యలు తీసుకుంటున్నట్లు కలెక్టర్ మహేష్‌కుమార్ తెలిపారు. బుధవారం ఆయన అల్లవరం మండలం గూడాల, అయినవిల్లి మండలంలోని పురాతన మండువా లోగిళ్లను పరిశీలించారు. జిల్లాలో ఈ ఇళ్లను నేటి తరానికి తగ్గట్టుగా చిన్నచిన్న మార్పులు చేసి హోమ్ స్టే విధానాన్ని అందుబాటులోకి తీసుకువస్తామన్నారు. దీనిలో భాగంగా ఇప్పటికే తూర్పుపాలెంలో ఒక ఇంటిని తీసుకున్నట్లు చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం ఈ తరహా పర్యాటకాన్ని ప్రోత్సహిస్తోందన్నారు. పట్టణాలకు అనుసంధానంగా ఉన్న పల్లెల్లో ఇలాంటి నివాసాలను అభివృద్ధి చేసే కార్యక్రమానికి ప్రభుత్వం నాంది పలికిందన్నారు. గ్రామీణ సంస్కృతి, సంప్రదాయాలు, వారి ఆహారపు అలవాట్లను పర్యాటకులకు పరిచయం చేయడమే ప్రధాన లక్ష్యమన్నారు. ఆర్డీవో కె.మాధవి, పర్యాటక శాఖ అధికారి అన్వర్, కిరణ్ స్థానిక సిబ్బంది ఉన్నారు.

కలెక్టర్‌కు వినతిపత్రం అందిస్తున్న జేఏసీ నాయకులు

మండపేట నియోజకవర్గాన్ని తూర్పులో కలపాలి

మండపేట గ్రామీణం, న్యూస్‌టుడే: మండపేట నియోజకవర్గాన్ని తూర్పుగోదావరి జిల్లాలో విలీనం చేయాలని కోరుతూ మండపేట జేఏసీ నాయకులు బుధవారం కోనసీమ జిల్లా కలెక్టర్ ఆర్.మహేష్‌కుమార్‌కు వినతిపత్రం అందించారు. ఏడిద గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభించడానికి విచ్చేసిన కలెక్టర్‌కు జేఏసీ కన్వీనర్ కామన ప్రభాకరరావు ఆధ్వర్యంలో వినతి అందజేశారు. నియోజకవర్గం ప్రజల అభీష్టం మేరకు తూర్పుగోదావరి జిల్లాలో కలపాలని విజ్ఞప్తిచేశారు. కార్యక్రమంలో మండపేట మున్సిపల్ ఛైర్‌పర్సన్ పతివాడ నూకదుర్గారాణి, కోన సత్యనారాయణ, దూళి జయరాజు తదితరులు పాల్గొన్నారు.

మండపేట-దుళ్ల రహదారిని అభివృద్ధి చేయాలని..

మండపేట నుంచి దుళ్ల వెళ్లే మార్గాన్ని అభివృద్ధి చేయాలని కోరుతూ ఏడిద గ్రామ వైకాపా నాయకులు బుధవారం కలెక్టర్ మహేష్‌కుమార్‌కు వినతిపత్రం ఇచ్చారు. గ్రామ సమస్యలను వివరించారు. పలివెల సుధాకర్, వాసిరెడ్డి అర్జున్, పసుమర్తి నాగబాబు, వల్లూరి రామకృష్ణ, తాతపూడి రాజేష్ తదితరులు ఉన్నారు.

హరహర మహాదేవా..!

శివాలయాల్లో కార్తిక పౌర్ణమి పూజలు

ద్వారపూడిలో శ్రీఅన్నపూర్ణ సమేత విశ్వేశ్వరస్వామి

వల్లూరు అగస్త్యేశ్వరస్వామి

మండపేట శివాలయంలో కార్తీక దీపారాధన

మండపేట బృందం, రామచంద్రపురం బృందం, న్యూస్‌టుడే: కార్తికమాసంలో పవిత్రమైన పౌర్ణమి పూజలను బుధవారం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. వేకువజాము నుంచే మండపేట, రామచంద్రపురం నియోజకవర్గాల్లోని ఆలయాలకు భక్తులు పోటెత్తారు. సమీపంలోని గోదావరి నది, కాలువల్లో పవిత్రస్నానాలు చేసి కార్తిక దీపాలు వెలిగించారు. మహిళలు ఉపవాస దీక్ష పాటించారు. సోమేశ్వరంలోని బాలాత్రిపురసుందరీ సమేత సోమేశ్వరస్వామి, వెంటూరులోని పార్వతీ సమేత సోమేశ్వర స్వామి, వెదురుపాక విజయదుర్గా పీఠం, చెల్లూరులోని అగస్త్యేశ్వరస్వామి ఆలయాల్లో ప్రత్యేక అర్చనలు, అభిషేకాలు నిర్వహించారు. మహిళలు 365 ఒత్తులతో దీపాలు వెలిగించారు.

ఆకట్టుకున్న ఊరేగింపు

మండపేటలోని సంకావారివీధి పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి నవరాత్రి మహోత్సవాలు ముగింపు సందర్భంగా బుధవారం ఊరేగింపు నిర్వహించారు. స్వర్ణకార సంఘం ఆధ్వర్యంలో ప్రత్యేకంగా అలంకరించిన వాహనంలో ఊరేగింపు వైభవంగా సాగింది. బాణసంచా కాల్పులు, విచిత్ర వేషధారణలు ఆకట్టుకున్నాయి.

బాలాత్రిపుర సుందరీ సమేత సోమేశ్వరస్వామి

జ్వాలాతోరణం వెలుగులు..

రాత్రి పలు ప్రాంతాల్లో జ్వాలాతోరణం ఘనంగా నిర్వహించారు. అగస్త్యేశ్వరుని పల్లకీతో పాటు భక్తులు జ్వాలాతోరణం గుండా వెళ్లి భక్తిని చాటుకున్నారు.

ప్రత్యేక వాహనంలో వీరబ్రహ్మేంద్ర స్వామి ఊరేగిపు

ఆలయంలో కార్తిక పౌర్ణమి దీపారాధన చేస్తున్న మహిళలు

అంగర ఖణ్వలింగేశ్వరస్వామి ఆలయంలో పూజలు

భక్తిశ్రద్ధలతో గోదావరి హారతి

పామర్రు, న్యూస్‌టుడే: జీవనది గౌతమి గోదావరికి కార్తికపౌర్ణమి సందర్భంగా బుధవారం రాత్రి కోటిపల్లి వద్ద హారతి ఉత్సవం కనుల పండువగా జరిపించారు. నాలుగేళ్ల నుంచి ఏటా కార్తిక పున్నమికి హారతి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. తొలుత ద్రాక్షారామ, తరువాత అయినవిల్లి దేవస్థానం సౌజన్యంతో జరిగిన కార్యక్రమం రెండేళ్ల నుంచి మాన్సాస్ ట్రస్టు ఆధ్వర్యంలో జరిపిస్తున్నారు. కార్యక్రమంలో భాగంగా ముందుగా మహిళలు లలితా, విష్ణు సహస్రనామ పారాయణ చేశారు. మంత్రి వాసంశెట్టి సుభాష్ కుటుంబ సభ్యులు, ఆర్డీవో డి.అఖిల, పలువురు కూటమి నాయకులు హారతి పూజల్లో పాల్గొన్నారు. సంప్రదాయ రీతిలో తొలుత గోదావరి మాత విగ్రహానికి హారతి సమర్పించారు. అనంతరం నదికి పంచహారతులు, ధూప, నేత్ర, బిల్వ, నాగ, నంది, రుద్ర, కుంభ, నక్షత్ర హారతులు వరుసగా ఇచ్చారు. ఈ సందర్భంగా కాల్చిన బాణసంచా, చిన్నారుల నృత్య ప్రదర్శన ఆకట్టుకుంది.

పూజల్లో పాల్గొన్న మంత్రి సుభాష్, కూటమి నాయకులు, అధికారులు

నిత్య హారతులుగా..

మంత్రి సుభాష్ మాట్లాడుతూ గంగానదికి కాశిలో, హరిద్వార్‌లో ఇచ్చేలా గోదావరి హారతి కార్యక్రమం స్థానికంగా నిర్వహించడం ఆనందంగా ఉందన్నారు. ఉమ్మడి ఉభయగోదావరి జిల్లాల్లో లక్షలాది ఎకరాలను సస్యశ్యామలం చేస్తున్న గోదావరి నదికి హారతిచ్చే కార్యక్రమం నిత్యం జరగాలని ఆయన ఆకాంక్షించారు. మాన్సాస్ ట్రస్టు ఏసీ ప్రసాద్, ఆర్‌ఐ నాయుడు, కోటిపల్లి దేవస్థానం ఈవో జె.శంకరం, పప్పుల మసేను వెంకన్న, సర్పంచి పెమ్మాడి బేబీ సత్తిబాబు, మంత్రి తండ్రి వాసంశెట్టి సత్యం పలువురు కూటమి నాయకులు పాల్గొన్నారు.

బాలిక మృతిపై అనుమానాలున్నాయి..

✦ న్యాయం చేయాలంటూ కుటుంబ సభ్యుల ఆందోళన

రామచంద్రపురం, న్యూస్‌టుడే: రామచంద్రపురం పట్టణంలోని త్యాగరాజనగర్ ఇంటిలో అనుమానాస్పదస్థితిలో మృతిచెందిన బాలిక చిర్రా రంజిత (10) కేసును హత్య కేసుగా మార్చి నిష్పక్షపాతంగా దర్యాప్తు చేయాలని మృతురాలి తల్లిదండ్రులు సునీత, రాజు, కుటుంబ సభ్యులు ఆందోళనకు దిగారు. రంజిత ఆత్మహత్య చేసుకోలేదని, ఆమెను హత్యచేశారని, నిందితులను పట్టుకుని తమకు న్యాయం చేయాలని నినాదాలు చేస్తూ ఆస్పత్రి ఆవరణలో బైఠాయించారు. డీఎస్పీ రఘువీర్, సీఐ దొరరాజు, పలువురు ఎస్ఐలు బాలిక తల్లిదండ్రులు, బంధువులకు నచ్చజెప్పారు. వారితో చర్చించి సమగ్ర దర్యాప్తు చేస్తామని హామీ ఇచ్చారు. అనంతరం మృతదేహాన్ని పోస్టుమార్టానికి తరలించారు. మృతదేహాన్ని తండ్రి స్వగ్రామం కె.గంగవరం మండలం కుందూరు గ్రామానికి అంత్యక్రియల నిమిత్తం తరలించారు.

ఏరియా ఆసుపత్రి వద్ద ధర్నా చేస్తున్న బాలిక బంధువులు

ఉద్యోగాల పేరుతో మోసం

పి.గన్నవరం: నిరుద్యోగ యువతకు ఉద్యోగాలు ఇప్పిస్తానని మోసగించిన వ్యక్తిపై బుధవారం పి.గన్నవరం పోలీసులు కేసు నమోదు చేశారు. ఎస్సై బి.శివకృష్ణ వెల్లడించిన వివరాల ప్రకారం.. ఊడుమూడి గ్రామానికి చెందిన పెయ్యల నరేష్‌కుమార్ ఎంటెక్ చదువుకున్నారు. ఆయనకు నాలుగు నెలల క్రితం విశాఖపట్నంలో కింతన కల్యాణ్‌కుమార్ పరిచయమయ్యాడు. తనకు రాజకీయ నాయకులతో పరిచయాలు ఉన్నాయని, ప్రభుత్వ ఉద్యోగాలు ఇప్పిస్తానంటూ మాయమాటలు చెప్పాడు. దీంతో నరేష్‌కుమార్‌తో పాటు ఆయన స్నేహితులు మరో ముగ్గురు రూ.9 లక్షలు ఇచ్చారు. ఉద్యోగాలు రాకపోవడంతో డబ్బులు ఇమ్మడి అడుగుతుంటే సమాధానం చెప్పడం లేదు. బాధితుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు.

కరుడుగట్టిన దొంగల అరెస్టు

ఏలూరు నేరవార్తలు: కరుడుగట్టిన దొంగల ముఠాను పోలీసులు అరెస్టు చేశారు. వారినుంచి సుమారు రూ.10.20 లక్షలు విలువైన 4 ద్విచక్ర వాహనాలు, 65 గ్రాముల బంగారు గొలుసులు స్వాధీనం చేసుకున్నారు. జిల్లా పోలీసు కార్యాలయంలో ఏఎస్పీ నక్కా సూర్యచంద్రరావు, ఏలూరు డీఎస్పీ శ్రావణ్‌కుమార్, జంగారెడ్డిగూడెం పూర్వ డీఎస్పీ రవిచంద్రతో కలిసి ఎస్పీ ప్రతాప్‌శివకిశోర్ బుధవారం వివరాలు వెల్లడించారు.

వ్యసనాలకు అలవాటు పడి..: ఆకివీడు మండలం కోళ్లపర్రుకు చెందిన తాటిపత్తి రాముడు, నక్కా వెంకటేష్, తాటిపత్తి దుర్గారావు, ఉండి మండలం అర్తమూరుకు చెందిన గండికోట నాగరాజు, అత్తిలి మండలం ఎర్రనేటగుంటకు చెందిన ఆసెట్టి నాగేశ్ కరుడుగట్టిన దొంగలు. వ్యసనాలకు అలవాటు పడి మహిళల మెడలో బంగారు గొలుసులు.. ద్విచక్ర వాహనాలు దొంగిలిస్తూ పోలీసులకు సవాల్‌గా మారారు. వీరిని నారాయణపురం శివారు మురుక్కోడు వంతెన వద్ద పోలీసులు అరెస్టు చేశారు. వీరిపై పెరవలి, సమిశ్రగూడెం, రావులపాలెం, ఇరగవరం, తణుకు, ఆత్రేయపురం, మొగల్తూరు, గుడివాడ, మండపేట, పెంటపాడు తదితర పోలీసుస్టేషన్లలో చోరీ కేసులున్నాయి. నిందితులను చాకచక్యంగా పట్టుకున్న నిడమర్రు సీఐ రజనీకుమార్, ఎస్సైలు సూర్యభగవాన్, మణికుమార్, మదీనాబాషా, సిబ్బందిని ఎస్పీ అభినందించారు.

జాబ్‌కార్డులున్న వారికి ఈకేవైసీ తప్పనిసరి

అంగర, న్యూస్‌టుడే: ఉపాధి జాబ్‌కార్డులున్న శ్రామికులు తప్పనిసరిగా ఈకేవైసీ చేయించుకోవాలని ఉపాధి హామీ జేఈ రవికుమార్ అన్నారు. బుధవారం ఆయన ఆధ్వర్యంలో కపిలేశ్వరపురం మండలం కాలేరు పంచాయతీ కార్యాలయం వద్ద గ్రామసభ నిర్వహించారు. 2026-27 ఆర్థిక సంవత్సరంలో చేపట్టే పనుల వివరాలను క్షేత్ర సహాయకుడు క్రాంతికుమార్ చదివినిపించారు. గ్రామంలో పంటబోదెలు, చెరువుల పూడికతీత పనులతో కలిపి 52 పనులు గుర్తించినట్లు తెలిపారు. కార్యక్రమంలో సర్పంచి దాయం కావేరి, పంచాయతీ కార్యదర్శి సుప్రియ, జనసేన నాయకులు పెయ్యల యాకోబు, మేట్లు, శ్రామికులు, రైతులు పాల్గొన్నారు.

కాలేరులో గ్రామసభ నిర్వహిస్తున్న అధికారులు

విద్యార్థులకు బహుమతుల అందజేత

అంగర: అంగర గ్రామానికి చెందిన స్వాతంత్ర్య సమర యోధుడు, తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధుడు తోరాటి లక్ష్మణమూర్తి జీవితం యువతకు ఆదర్శప్రాయమని పలువురు వక్తలు పేర్కొన్నారు. తోరాటి జయంత్యుత్సవాల్లో భాగంగా బుధవారం అంగరలోని లక్ష్మణమూర్తి విజ్ఞాన కేంద్రంలో సంస్మరణ సభ నిర్వహించారు. 'సామాజిక సమస్యలు - విద్యార్థుల పాత్ర' అనే అంశంపై నిర్వహించిన వ్యాసరచన పోటీల్లో విజేతలకు నగదు బహుమతులు అందజేశారు. బి.నందిని, సీహెచ్.ప్రశాంతి, గంగుమళ్ల ఖండితసాయి మొదటి మూడు స్థానాల్లో నిలిచారు. విద్యా కమిటీ ఛైర్మన్ గంగుమళ్ల జానకిరాముడు, డీవీరాఘువులు, పి.లెనిన్, ప్రధానోపాధ్యాయుడు నాగరాజు తదితరులు పాల్గొన్నారు.



అంగరలో విద్యార్థినికి నగదు బహుమతి అందిస్తున్న నిర్వాహకులు

పంటనష్టం పరిశీలన

రాయవరం, న్యూస్‌టుడే: మండలంలోని వెంటూరు, కురకాళ్లపల్లి గ్రామాల్లో తుపాను ప్రభావానికి నేలవాలిన వరి పొలాలను వ్యవసాయాధికారులు బుధవారం పరిశీలించారు. వ్యవసాయాధికారి కేవీఎస్ రమేష్‌కుమార్ మాట్లాడుతూ పంటనష్టంపై నివేదికలను ప్రభుత్వానికి పంపామన్నారు. నీటిలో నానిన పంటను రక్షించుకునేందుకు తీసుకోవాల్సిన చర్యలపై రైతులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో వెంటూరు ఉపసర్పంచి ప్రదీప్, తెదేపా మండల అధ్యక్షుడు కొప్పిశెట్టి మాధవరావు, రాయవరం జడ్పీటీసీ మాజీ సభ్యుడు కాదా ప్రభాకరరావు, రైతులు పాల్గొన్నారు.

వెంటూరులో కుళ్లిన వరిదుబ్బులను పరిశీలిస్తున్న రమేష్‌కుమార్

అప్రోచ్ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన

ద్రాక్షారామ, న్యూస్‌టుడే: ద్రాక్షారామ పంచాయతీ కార్యాలయం వెనుక భాగంలో నిర్మించిన భవనాలకు చేరుకోవడానికి అప్రోచ్ రోడ్డు నిర్మాణానికి బుధవారం సర్పంచి కొత్తపల్లి అరుణ శంకుస్థాపన చేశారు. తెదేపా సీనియర్ నాయకుడు వాసంశెట్టి సత్యం కొబ్బరికాయ కొట్టారు. అనంతరం ఆయన మాట్లాడుతూ త్వరలో ద్రాక్షారామలో డీడీవో కార్యాలయం ఏర్పాటవుతుందని, దీనివల్ల రెండు మున్సిపాలిటీలు, అయిదు మండలాలకు కార్యాలయం అందుబాటులో ఉంటుందని తెలిపారు. సీసీరోడ్డు నిర్మాణానికి ఉపాధి హామీ పథకం నుంచి రూ.8 లక్షలు కేటాయించినట్టు సర్పంచి వివరించారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ నరాల రాజ్యలక్ష్మి, డీఈ శ్రీనివాస్, ఏఈ యేసురత్నం, కార్యదర్శి పెట్టా సత్యనారాయణ, కూటమి నాయకులు పాల్గొన్నారు.

శంకుస్థాపన కార్యక్రమంలో నాయకులు

(c) eenadu

జాతీయ రహదారి మీదుగా గిరి ప్రదక్షిణలో లక్షలాది మంది భక్తులు (డ్రోన్ చిత్రం)

స్వామికి మనసారా మొక్కుదాం

గిరిప్రదక్షిణ.. సత్యదేవ స్మరణ

భక్తజనసంద్రమైన అన్నవరం ● ఉభయ రాష్ట్రాల నుంచి లక్షలాదిమంది రాక

ఈనాడు, కాకినాడ; న్యూస్‌టుడే, అన్నవరం, తొండంగి, శంఖవరం

కార్తిక పౌర్ణమి వేళ అన్నవరం సత్యదేవుని సన్నిధికి భక్తకోటి తరలివచ్చారు..స్వామీ శరణు..సత్యదేవా శరణంటూ స్మరిస్తూ పరవశించి కదిలారు.. అడుగులో అడుగేశారు.. రత్న, సత్యగిరులను చుట్టేశారు.. సత్యదేవునితో పాటు ఉప ఆలయాల్లో కొలువైన క్షేత్ర రక్షకులు వనదుర్గ, కనకదుర్గ అమ్మవార్లు, క్షేత్ర పాలకులు సీతారాములను తిలకించి తన్మయత్వం పొందారు.

త్రిమూర్తి రూపం సత్యనారాయణ స్వామి గిరిప్రదక్షిణ బుధవారం వైభవంగా సాగింది. ఉదయం 8.30కు స్వామి, అమ్మవార్లను పల్లకీలో గిరుల చుట్టూ తిప్పారు. ప్రత్తిపాడు ఎమ్మెల్యే వి.సత్యప్రభ, ఛైర్మన్ రోహిత్, ఆర్‌జేసీ త్రినాథరావు ప్రదక్షిణను ప్రారంభించారు.

ప్రదక్షిణ సాగిందిలా..

భక్తులు బుధవారం తెల్లవారుజామునే ప్రతమాచరించారు. అనంతరం కొండ దిగువకు వచ్చి గిరిప్రదక్షిణ చేశారు. ఉదయం పల్లకీ ఊరేగింపు వెంట వేల మంది నడిచారు. మధ్యాహ్నం 2 గంటలకు తొలిపావంచాల వద్ద నుంచి సత్యరథం ప్రారంభమైంది. అన్నవరం ప్రధాన మార్గం మీదుగా జాతీయ రహదారి, పోలవరం కాలువ గట్టు మీదుగా సత్యగిరిని చుడుతూ పంపా సరోవరానికి వచ్చింది. పంపా ఘాట్ నుంచి కొండ దిగువ ఘాట్‌రోడ్డు మీదుగా తొలిపావంచా వద్దకు చేరుకుంది. ప్రదక్షిణ తర్వాత భక్తులు పెద్దసంఖ్యలో కొండపైకి చేరుకుని స్వామిని దర్శించుకున్నారు.

భక్త జనసందోహం..

స్వామి, అమ్మవార్ల పల్లకీ, సత్యరథం ముందు, వెనుక కూడా 8.2 కిలోమీటర్ల మేర 12 గంటలపాటు ప్రవాహంలా భక్తులు గిరిప్రదక్షిణలో కనిపించారు. దాతల సహకారంతో పండ్లు, పాలు, ఇతర ఆహార పదార్థాలు పెద్దసంఖ్యలో పంపిణీ చేయించారు. సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి.

తొలిపావంచా వద్ద సత్యదేవుని రథాన్ని అనుసరిస్తున్న భక్తజనం

విస్తృత ఏర్పాట్లతో..

ప్రభుత్వం భక్తులకు ఇబ్బందులు లేకుండా అన్ని ఏర్పాట్లు చేసింది..దేవాదాయశాఖ కమిషనర్ కె.రామచంద్రమోహన్, కలెక్టర్ షాన్ మోహన్, ఎస్పీ బిందుమాధవ్ రెండు రోజుల ముందే యంత్రాంగానికి దిశానిర్దేశం చేశారు. ఆర్‌జేసీ వి.త్రినాథరావు, డిప్యూటీ కమిషనర్లు విశ్వనాథరావు, చక్రధరరావు, రమేష్‌బాబు, తదితరులను కమిషనర్ నియమించారు. ఆర్డీవోలు, తహసీల్దార్, వీఆర్వోలు పర్యవేక్షించారు. డీఎస్పీలు, సీఐలు, ఎస్సైలు 700 మందికి పైగా భద్రతా విధుల్లో పాల్గొన్నారు.

సరిహద్దులు దాటుతున్న ఇసుక

నిబంధనలు ఏమార్చి ఏజెన్సీ మార్గాల్లో అక్రమ రవాణా

ఇటీవల కొవ్వూరు, గోపాలపురం మండలాల పరిధిలో అక్రమంగా ఇసుక తరలిస్తున్న పలు లారీలను మైనింగ్, టాస్క్‌ఫోర్స్ అధికారులు పట్టుకుని జరిమానా విధించారు. నాలుగు రోజుల వ్యవధిలోనే అధిక లోడు, అక్రమ రవాణా చేస్తున్న పలు లారీలను పట్టుకున్నారు. 24 గంటల లోపే మళ్లీ ఆ లారీలు ఇసుక రవాణా చేస్తున్నాయి. దీంతో అధికారులు చేపట్టే తనిఖీలు తూతూమంత్రమేనని పలువురు విమర్శిస్తున్నారు.

ఇటీవల గోపాలపురంలో పట్టుకున్న ఇసుకలారీలు

గోపాలపురం, తాళ్లపూడి, కొవ్వూరు పట్టణం, న్యూస్‌టుడే: కొవ్వూరు, తాళ్లపూడి మండలాల పరిధిలోని స్టాక్ పాయింట్లు, ర్యాంపుల నుంచి ఇసుక అక్రమంగా తరలిపోతోంది. కొందరు అక్రమార్కులు ఇక్కడి ఇసుక వేరే ప్రాంతాలకు తరలించి ప్రభుత్వం నిర్ణయించిన నామమాత్రపు ధర కంటే అధికంగా వసూలు చేసి కాసులు దండుకుంటున్నారు. ఏలూరు జిల్లా చింతలపూడి, జీలుగుమిల్లి మండలాల్లోని సుమారు ఏడు గ్రామాల పేరిట వేబిల్లులు తీసుకుని గోపాలపురం మీదుగా పెద్దగా చెక్‌పోస్టులు లేని ఏజెన్సీ మార్గాల ద్వారా రాత్రి వేళల్లో సరిహద్దులు దాటిస్తున్నారు. టన్ను రూ.2,200 నుంచి రూ.2,600 వరకు విక్రయించి సొమ్ము చేసుకుంటున్నారు. అక్కడకు 50 టన్నుల ఇసుక తీసుకెళ్తే సుమారు రూ.1.15 లక్షలు వసూలు చేస్తున్నారు. దీనికి రవాణా ఛార్జీలు అదనం. భూగర్భ గనుల శాఖ అధికారులు ఆకస్మిక తనిఖీలు చేపట్టి జరిమానా విధిస్తున్నా, అక్రమ రవాణాకు అడ్డుకట్టపడటం లేదు.

రోజుకు 40 నుంచి 50 లారీలు..

స్టాక్‌పాయింట్ నుంచే ఇసుక దందా మొదలవుతోంది. ఆయా ర్యాంపుల వద్ద టన్ను రూ.145, రూ.160 చెల్లించాలని ధరల బోర్డులు పెడుతున్నారు. కాని టన్ను రూ.240 నుంచి రూ.260 వరకు వసూలు చేస్తున్నారు. కొన్ని చోట్ల బోర్డులేవీ ఉండవు. వాహనాల సామర్థ్యం కన్నా అధికంగా ఇసుక తీసుకెళ్తున్నారు. కిరాయి కలిసి వస్తుందని ఇలా అదనంగా తీసుకెళ్తున్న ఒక్కో టన్నుకు రూ.300 చొప్పున స్టాక్‌పాయింట్ నిర్వాహకులకు చెల్లిస్తున్నారు. గోపాలపురం మండలం మీదుగా రోజుకు సుమారు 40 నుంచి 50 లారీలు తెలంగాణా ప్రాంతానికి తరలివెళ్తున్నాయి.

ప్రత్యేక నిఘా ఏర్పాటు..

గోదావరి పరివాహక ప్రాంతాల నుంచి అధిక లోడుతో ఇతర రాష్ట్రాలకు ఇసుక లారీలు వెళ్తున్నాయనే సమాచారం మేరకు తనిఖీలు నిర్వహిస్తున్నాం. కొవ్వూరు, తాళ్లపూడి మండలాల నుంచి చింతలపూడి మండలంలోని ఆరు గ్రామాలు, జీలుగుమిల్లి మండలంలోని ఒక గ్రామానికి అధికంగా ఇసుక వెళ్తిన్నట్లు గుర్తించి అక్కడ సైతం తనిఖీలు చేయిస్తున్నాం. సరిహద్దు దాటకుండా ప్రత్యేక నిఘా ఏర్పాటు చేశాం.

-ఫణిభూషణ్‌రెడ్డి, మైనింగ్ ఏడీ, రాజమహేంద్రవరం

గోదారమ్మకు కార్తిక పున్నమి హారతి

దేవాదాయ ధర్మాదాయశాఖ ఆధ్వర్యంలో రాజమహేంద్రవరం పుష్కరఘాట్‌లో జరుగుతున్న నిత్యహారతి వేడుక వైభవంగా జరిగింది. కార్తిక పౌర్ణమి సందర్భంగా బుధవారం సాయంత్రం 14 రకాల హారతులను వేదపండితులు మంత్రోచ్ఛారణల మధ్య గోదారమ్మకు సమర్పించారు. నగరవాసులు పెద్ద సంఖ్యలో హాజరై తిలకించారు. – న్యూస్‌టుడే, రాజమహేంద్రవరం సాంస్కృతికం

దివ్య కాంతుల సాంస్కృతిక నగరి

హేవలాక్, ఆర్చివంతెన దీపకాంతులతో నదీతీరాన వెలుగులీనుతున్న చారిత్రక నగరం

గోదావరి తీరం.. చారిత్రక ప్రాభవానికి ఆలవాలం. అంతటి విశిష్ట నదీతీరాన వెలసిన సాంస్కృతిక రాజధాని బాసిల్లుతోంది రాజమహేంద్రవరం. గోదావరిలో నిర్మించిన హేవలాక్, రోడ్డు రైలు, ఆర్చి వంతెనలు మణిహారాలుగా నిలిచాయి. కార్తిక పౌర్ణమి పర్వదినం రోజున నగరమంతా వెలుగొందుతున్న తరుణంలో.. నదీమతల్లి దీపకాంతులతో ధగధగలాడుతూ ఇలా కనిపించింది. –ఈనాడు, రాజమహేంద్రవరం

రుణాలు మింగేంత సహకారం

డీసీసీబీ పరిధిలో లావాదేవీల వివరాలివ్వాలని ప్రభుత్వ ఆదేశం

ఈనాడు, కాకినాడ: వైకాపా హయాంలో సహకార సంఘాలను బినామీల పేరిట దోచుకున్నారు. భూమి లేకున్నా పంట రుణాలిచ్చేశారు. ఫలితంగా ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా సహకార కేంద్ర బ్యాంకులో రూ.497 కోట్ల మేర మొండి బకాయిలు పేరుకుపోయాయి. ఆయా వివరాలన్నింటిని సభా సంఘం ఎదుట పెట్టాలని ప్రభుత్వం ఆదేశించడంతో డీసీసీబీలో గత అయిదేళ్ల లావాదేవీలను వెలికితీస్తున్నారు.

దుళ్లలో ఈ గోదాము నిర్మించి సహకార సంఘంపై రూ.40 లక్షల రుణ భారం మోపారు

ఉమ్మడి డీసీసీబీ పరిధిలో ఏటా రుణ ప్రణాళిక (రూ.కోట్లలో)

- పంట రుణాలు 800
- స్వల్పకాలిక రుణాలు 700
- దీర్ఘకాలిక రుణాలు 250

వెలుగుచూసినా..

వైకాపా హయాంలో కార్యకర్తలతో త్రిసభ్య కమిటీలు నియమించి బినామీల పేరిట రుణాలు బొక్కేశారు. 2023-24లో జిల్లాలో రూ.183.54 కోట్ల మేర అక్రమ రుణాలను గుర్తించారు.

బ్యాంకులపై ఒత్తిడి తెచ్చి..

జగనన్న తోడు, జగనన్న పాల వెల్లువ, కస్టమ్ హైరింగ్ సెంటర్లు, వైఎస్సార్ చేయూత, ఫిష్ ఆంధ్రా పేరుతో సుమారు రూ.70 కోట్ల రుణాలను సహకార బ్యాంకుల నుంచి వాడేశారు. వాటిలో చాలా యూనిట్లు లేవు. ఏ పథకాలకు ఎంత రుణమిచ్చారు.. లబ్ధిదారులెవరు.. బ్యాంకు గ్యారంటీ వివరాలివ్వాలని సభా సంఘం ఆదేశించడంతో డీసీసీబీ అధికారులు మల్లగుల్లాలు పడుతున్నారు.

బ్రాంచి, పీఏసీఎస్	2024 మార్చికి అక్రమాలు (రూ.కోట్లలో)
గండేపల్లి డీసీసీబీ బ్రాంచి	20.79
ఏలేశ్వరం బ్రాంచి	7.72
గంగవరం శాఖ	0.29
పెదపూడి	0.55
ప్రత్తిపాడు	0.41
కిర్లంపూడి పీఏసీఎస్	85.59
ఏలేశ్వరం పీఏసీఎస్	68.18

గోదాములు ఎవరి కోసం..

● జిల్లాలోని 298 సహకార సంఘాల్లో సగానికి పైగా నష్టాల్లోనే. వాటిపైనా అప్పుల భారమే. ఒక్కో గోదాముకు రూ.40 లక్షల చొప్పున సహకార సంఘం ద్వారా గుత్తేదారులకు చెల్లించేలా ఒప్పందం చేశారు. ఆ అప్పును పీఏసీఎస్‌లు డీసీసీబీకి చెల్లించాలి. ● రైతులు అడగకున్నా గుత్తేదారుకు మేలు చేకూర్చేందుకు 63 చోట్ల గోదాములు నిర్మించారు. అనేకం అసంపూర్తిగా వదిలేశారు. రూ.9 కోట్ల మేర బిల్లులు చేసుకున్నారు. ● డీసీసీబీ ఇన్‌ఛార్జి సీఈవో ప్రవీణ్‌కుమార్ వద్ద ప్రస్తావించగా 'గత అయిదేళ్లలో ఇచ్చిన రుణాల వివరాలు, గోదాముల స్థితి గురించి సమాచారం కోరారు. ఆప్కాబ్ నుంచి వచ్చే నమూనా ఆధారంగా వివరాలను సమర్పిస్తా'మని తెలిపారు.

ఉద్యోగార్థుల ఆలయం.. గౌతమి గ్రంథాలయం

గ్రంథాలయంలో పుస్తకాలు చదువుకుంటున్న పాఠకులు

మన ప్రత్యేకం

రాజమహేంద్రవరంలోని గౌతమి గ్రంథాలయం ఉద్యోగార్థుల పాలిట ఆలయంగా వెలుగొందుతోంది. దేశంలోని పేరెన్నిక ప్రాచీన గ్రంథాలయాల్లో ఇదొకటి. 1898వ సంవత్సరంలో స్థాపించిన ఈ గ్రంథాలయంలో తాళపత్ర, రాగి, వెండి పలకల గ్రంథాలు, 1670లో ఈస్ట్ ఇండియా కంపెనీ పత్రాలు, సుమారు 1.40 లక్షల పుస్తకాలు, శ్రీశ్రీ చేతిరాత ప్రతులు, వివిధ భాషల పత్రికలు అందుబాటులో ఉన్నాయి. స్థానికులతోపాటు వివిధ ప్రాంతాల నుంచి రోజూ సుమారు 300 మంది గ్రంథాలయాన్ని సందర్శిస్తుంటారు.

అందుబాటులో సమగ్ర సమాచారం..

వివిధ పోటీ పరీక్షలకు సంబంధించి సమాచారం అందుబాటులో ఉంది. ఇక్కడున్న పుస్తకాలు చదువుకుని ఉద్యోగాలు పొందిన వారెందరో ఉన్నారు. పచ్చని చెట్లు.. ప్రశాంతమైన వాతావరణంతో కూడిన ఆవరణ. పాఠకుల సౌకర్యార్థం గదులకు ఏసీ సౌకర్యం కల్పించారు. ఇవన్నీ సమయం తెలియకుండా విజ్ఞాన సముపార్జనకు దోహదపడుతున్నాయని ఉద్యోగార్థులు అంటున్నారు. ఇక్కడ చదివిన ప్రతి విషయం గుర్తుండిపోయి పోటీ పరీక్షలు రాసే సమయంలో అర్హత సాధించేందుకు ఉపయోగపడుతున్నాయని పలువు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ఇక్కడి స్వచ్ఛమైన గాలి, కుర్చోవటానికి అనుకూలమైన బల్లలు ఏకాగ్రత పెంచుతున్నాయని, ఈ గ్రంథాలయం మా దేవాలయం వంటిదని వారు అంటున్నారు. – న్యూస్‌టుడే, కోటగుమ్మం

పుణ్యస్నానాలకు పోటెత్తిన భక్తజనం

కార్తిక పౌర్ణమి పర్వదినం కావడంతో బుధవారం రాజమహేంద్రవరం నగరంలోని రేవులకు వేకువజాము నుంచే భక్తులు, మహిళలు తాకిడి మొదలైంది. గోదావరిలో పుణ్యస్నానాలు ఆచరించి, పూజలు చేశారు. శివాలయాల్లో పంచాక్షరీ మంత్రం మార్మోగింది. ఆలయాల్లో వేకువజాము నుంచి విశేష పూజలు నిర్వహించారు. ఆలయాల్లో భక్తుల రద్దీ నెలకొంది. – న్యూస్‌టుడే, ఏవీఏ రోడ్డు

ఈనాడు

దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు సంప్రదించండి

Cell: 80085 97607

ఈనాడు పత్రిక కోసం సంప్రదించండి

Cell: 80082 34669

దివ్యాంగులకు మోటారు వాహనాలు

పదేసి చొప్పున నియోజకవర్గానికి కేటాయింపు

న్యూస్‌టుడే, వి.ఎల్.పురం

జిల్లాలోని అర్హులైన విభిన్న ప్రతిభావంతులకు ప్రభుత్వం ఉచితంగా మూడు చక్రాల మోటారు వాహనాలను అందించనుంది. నియోజకవర్గానికి పదేసి చొప్పున వాహనాలను కేటాయించి, అర్హులు ఈ నెల 25వ తేదీ వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకునేందుకు అవకాశం కల్పించింది. ప్రభుత్వ ఉత్తర్వులు, మార్గదర్శకాలను అనుసరించి అర్హులైన దివ్యాంగులను ఎంపిక చేసి మూడు చక్రాల వాహనాలను అందించనున్నట్లు విభిన్న ప్రతిభావంతుల సంస్థ జిల్లా మేనేజర్ ఎ.వై.శ్రీనివాస్ తెలిపారు. మధ్య వ్యక్తుల మాటలు నమ్మి మోసపోవద్దని సూచించారు. గతంలో చేసుకున్న దరఖాస్తులను పరిగణనలోకి తీసుకోమని, అర్హులంతా కొత్తగా దరఖాస్తు చేసుకోవాలని ఆయన స్పష్టం చేశారు.

అర్హతలివే..

● దరఖాస్తుదారుడి వయసు 18 నుంచి 45 ఏళ్ల మధ్య ఉండాలి. ● కాళ్లలో 70 శాతం లేదా అంతకంటే ఎక్కువ వైకల్యం ఉన్న వారు మాత్రమే అర్హులు. ● కుటుంబ వార్షిక ఆదాయం రూ.3 లక్షలకు మించకూడదు. ● దరఖాస్తుదారుడి వద్ద చెల్లుబాటయ్యే డ్రైవింగ్ లైసెన్సు ఉండాలి. ● గతంలో ప్రభుత్వం లేదా ఏజెన్సీ ద్వారా మోటారు వాహనం పొందిన వారు మళ్లీ దరఖాస్తు చేసుకునేందుకు అనర్హులు. ● సొంత పేరుతో ఏవిధమైన మోటారు వాహనం లేని వారికే ఈ పథకం వర్తిస్తుంది.

దరఖాస్తు ఇలా..

● అర్హులైన దివ్యాంగులు మూడు చక్రాల వాహనం కోసం www.apdascac.ap.gov.in వెబ్‌సైట్ ద్వారా ఆన్‌లైన్‌లో నిర్ణీత తేదీలోగా దరఖాస్తులు సమర్పించాలి.

ఖరీఫ్ ధాన్యం కొనుగోలుకు 102 కూపన్ల జారీ

కలెక్టరేట్(రాజమహేంద్రవరం), న్యూస్‌టుడే: జిల్లాలో ఖరీఫ్ ధాన్యం కొనుగోలుకు సంబంధించి బుధవారం నాటికి 102 కూపన్లు జారీ చేసినట్లు సంయుక్త కలెక్టర్ మేఘాస్వరూప్ తెలిపారు. ఈ మేరకు బుధవారం ఒక ప్రకటన విడుదల చేశారు. రైతులు ధాన్యాన్ని 17 శాతం తేమస్థాయి వరకు ఆరబెట్టుకోవాలని సూచించారు. ధాన్యం సేకరణకు అవసరమైన గోనె సంచులను 212 రైతు సేవా కేంద్రాల వద్ద అందుబాటులో ఉంచినట్లు, కొనుగోలు చేసే ధాన్యానికి ప్రభుత్వం నిర్ణయించిన కనీస మద్దతు ధర సాధారణ (కామన్) రకానికి రూ.2,369, గ్రేడ్-ఏ రకానికి రూ.2,369 చెల్లించనున్నట్లు తెలిపారు. అదనంగా రైతులకు గోనెసంచుల వినియోగ ఛార్జీలు ఒక్కింటికీ రూ.4.74, హమాలీ ఛార్జీలు క్వింటాకు రూ.22 చొప్పున ప్రభుత్వం చెల్లిస్తుందన్నారు. ధాన్యం కొనుగోలుకు సంబంధించి ఏమైనా సందేహాలు, ఫిర్యాదులు ఉంటే ఉదయం 8 నుంచి రాత్రి 8 గంటల వరకు కలెక్టరేట్‌లోని కంట్రోల్ రూమ్ ఫోన్ నంబరు 83094 87151కు తెలియజేయవచ్చన్నారు.

10 నుంచి ఎస్‌ఏ-1 పరీక్షలు

శ్యామలాసెంటం: ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు సెల్ఫ్ అసెస్‌మెంట్-1 (ఎస్‌ఏ) పరీక్షలు ఈనెల 10 నుంచి 19వ తేదీ వరకు నిర్వహించనున్నట్లు డీఎస్ఈఓ కె.వాసుదేవరావు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఒకటి నుంచి 5, 8 నుంచి 10వ తరగతి విద్యార్థులకు ఉదయం 9.15 నుంచి 12.30 గంటల వరకు, 6 నుంచి 8వ తరగతి విద్యార్థులకు మధ్యాహ్నం 1.15 నుంచి సాయంత్రం 4.15 గంటల వరకు పరీక్షలు జరుగుననున్నారు.

ప్రకృతి వ్యవసాయంతో నాణ్యమైన దిగుబడి

రైతుల అనుభవాలు తెలుసుకుంటున్న కలెక్టర్ కీర్తి చేకూరి

వి.ఎల్.పురం: ప్రకృతి వ్యవసాయంతో నాణ్యమైన, ఆరోగ్యకరమైన, స్థిరమైన పంట దిగుబడులు సాధించవచ్చని జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి అన్నారు. బుధవారం రాజమహేంద్రవరంలోని ఇస్కాన్ ఆలయం సమీపంలోని ప్రైవేటు సమావేశ మందిరంలో ప్రకృతి వ్యవసాయ పద్ధతుల్లో సాగు చేసే రైతులతో కలెక్టర్ ముఖాముఖి నిర్వహించారు. ప్రకృతి వ్యవసాయ పద్ధతుల్లో పంట దిగుబడులు తగ్గకుండా ప్రత్యామ్నాయ చర్యలను సమర్థంగా అమలు చేస్తున్న రైతుల అనుభవాలను తెలుసుకున్నారు. బీజామృతం, జీవామృతం, ఘనజీవామృతం, నీమాస్త్రం, అగ్నాస్త్రం, బ్రహ్మాస్త్రం, పంచగవ్యం, వేప-దత్తూర-పొంగమియా వంటి కషాయాల తయారీ, సేకరణపై రైతులను అడిగి తెలుసుకున్నారు. ప్రకృతి వ్యవసాయ పద్ధతుల్లో సాగు చేపట్టిన తర్వాత పంట దిగుబడులు పెరగడమేకాక పెట్టుబడి వ్యయం తగ్గిందని దేవరపల్లి మండలానికి చెందిన రైతు వెంకటరాజేష్ వివరించారు. రైతుల అనుభవాలను ప్రోత్సహిస్తూ జిల్లాస్థాయిలో మరిన్ని శిక్షణ కార్యక్రమాలు, అనుభవ వినిమయ వేదికలు ఏర్పాటు చేయాలని కలెక్టర్ సంబంధిత అధికారులకు సూచించారు. కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి మాధవరావు, జిల్లా ఉద్యాన అధికారి మల్లికార్జునరావు, జిల్లా ప్రాజెక్టు మేనేజర్ తాతారావు, అదనపు డీపీఎం మహబూబ్‌వలీ, రైతులు తదితరులు పాల్గొన్నారు.

ఆ 38 శాతం కార్డులు.. పంపిణీ ఇంకెప్పుడు..?

కౌలు రైతులకు అందక ప్రయోజనాలకు దూరం

న్యూస్‌టుడే, కొవ్వూరు పట్టణం

ఖరీఫ్, రబీ పంటలకు సంబంధించి కౌలు రైతులకు ప్రభుత్వ పథకాలు అందాలంటే సీసీఆర్సీ కార్డు (పంట సాగు హక్కు పత్రం) తప్పనిసరి. సాగు వివరాలు ఈ-పంటలో నమోదు చేసుకోవాలన్నా, విపత్తులతో నష్టపోతే పరిహారం దక్కాలన్నా ఈ కార్డే కీలకం. జిల్లాలోని కౌలు రైతులకు ఆశించిన రీతిలో అందక ప్రభుత్వం నుంచి వచ్చే రాయితీలకు అర్హత కోల్పోతున్నారు.

కొవ్వూరులో నేల వాలిన వరి చేను

పేర్లు ఎక్కువ.. ఉంటున్నది తక్కువ..

జిల్లాలో ఎక్కువ శాతం మంది రైతులు పొలం కౌలుకు తీసుకుని పంటలు సాగు చేస్తున్నారు. వీరికి సొంత పొలం ఉన్న రైతులకు ప్రభుత్వం నుంచి వచ్చే వివిధ పథకాలు, రాయితీలు వర్తించేలా పంట సాగు హక్కు పత్రాలు తోడ్పడతాయి. క్షేత్రస్థాయిలో ఒకే సర్వే నంబరులో ఇద్దరు, ముగ్గురు కౌలు రైతుల పేర్లు రాయిస్తున్నారు. వాస్తవానికి అక్కడ ఒకరే ఉంటున్నారు.

జిల్లాలో ఇలా..

- మండలాలు: 19
- గ్రామాలు : 271
- సీసీఆర్సీ కార్డుల జారీ లక్ష్యం : 1,10,000
- ఈ నెల వరకు ఇచ్చినవి : 69,188
- పంపిణీ శాతం : 62.90
- ఇంకా అందించాల్సినవి : 40,812

క్షేత్రస్థాయిలో వెతలివీ..

ఏటా గతంలో ఉన్న కార్డుల లక్ష్యాన్ని మండలాల వారీగా పెంచుతున్నారు. ✦ భూ యజమానులు చాలాచోట్ల ఈ పత్రాలు ఇవ్వడానికి అంగీకరించడం లేదు. ✦ ఖరీఫ్, రబీ సీజన్లకు కౌలుకు (11 నెలలకు) ఇస్తే ఈలోగా వారి మధ్య విబేధాలు రావడం, యజమాని వేరే ప్రాంతంలో ఉండడంతో చట్టపరంగా సీసీఆర్సీ కార్డు ఇస్తే భవిష్యత్తులో ఇబ్బందులు వస్తాయన్న భావన వ్యక్తమవుతోంది.

సమగ్ర రీతిలో పత్రాల జారీ..

గతంలో సాగు పత్రాల జారీ ప్రక్రియ ఆధారంగా లక్ష్యాలు నిర్దేశిస్తున్నారు. క్షేత్రస్థాయిలో వస్తున్న ఇబ్బందుల దృష్ట్యా భూమి యజమాని ఒప్పంద పత్రంతో సీసీఆర్సీ కార్డులు జారీ చేస్తున్నాం. రబీ సీజనుకు అవసరమైన పత్రాల కోసం దరఖాస్తులు చేసుకోవచ్చు.

- ఎస్.మాధవరావు, జిల్లా వ్యవసాయాధికారి

మహబూబ్‌నగర్ ఎక్స్‌ప్రెస్ రైలు నుంచి పొగలు

బ్రేకులు పట్టేయడంతో బలభద్రపురం సమీపంలో నిలిపివేత ● రాజమహేంద్రవరం రైల్వేస్టేషన్‌లో మరమ్మతులు

రైల్వేస్టేషన్‌లో బ్రేకులు సరిచేస్తున్న సిబ్బంది

బిక్కవోలు, వీఎల్‌పురం, న్యూస్‌టుడే: విశాఖ-మహబూబ్‌నగర్ (12861) ఎక్స్‌ప్రెస్ రైలు బ్రేకులు పట్టేయడంతో బుధవారం రాత్రి పొగలు వ్యాపించాయి. దీంతో సామర్లకోట జంక్షన్-అనపర్తి రైల్వేస్టేషన్ల మధ్య బలభద్రపురం సమీపంలో రైలును కాసేపు ఆపేశారు. రెడ్ సిగ్నల్ లేకుండానే రైలు ఆగడం, పొగలు రావడంతో ప్రయాణికులు బెంబేలెత్తారు. కొందరు రైలు నుంచి దిగిపోయారు. స్లీపర్ క్లాస్-2 బోగీ నుంచి పొగలు దట్టంగా కమ్మి, మంటలు రావడంతో ఏదో జరిగిందని ప్రయాణికులు ఆందోళన చెందారు. అయితే బ్రేక్‌లు పట్టేయడంతో ఈ పరిస్థితి తలెత్తిందని, సరిచేసిన అనంతరం రైలు బయలుదేరిందని అధికారులు చెప్పారు. రాత్రి 9.15 గంటలకు బలభద్రపురంలో ఆగిన రైలు 9.50 గంటలకు మరమ్మతుల అనంతరం ముందుకు కదిలింది.

ఇంజినీర్ల పర్యవేక్షణలో...

బలభద్రపురం నుంచి బయలుదేరిన రైలును రాజమహేంద్రవరం స్టేషన్‌లో నిలిపివేశారు. నిపుణులైన సాంకేతిక సిబ్బంది, ఇంజినీర్ల పర్యవేక్షణలో ఎస్-2 బోగీ బ్రేకులను తొలగించి మరమ్మతులు చేశారు. అయినా ఫలితం లేకపోవడంతో ఆ బోగీని తొలగించారు. ఈ ప్రక్రియ పూర్తవడానికి రెండున్నర గంటులు పట్టింది. దీంతో రైలు 3.30 గంటల పాటు ఆలస్యమైంది. రాజమండ్రి రైల్వేస్టేషన్‌కు రాత్రి 9.33 గంటలకు రావాల్సి ఉండగా 10.25 గంటలకు వచ్చింది. తిరిగి ఇక్కడి నుంచి అర్ధరాత్రి దాటిన తర్వాత కదిలింది.

Dr. Nitin Rimmalapudi, M.S.
Laser & Laparoscopic Surgeon
అపాయింటుమెంట్ కొరకు సంప్రదించండి
93 922 922 00
సోమవారం నుండి శనివారం
APEX HOSPITALS LASER CENTRE
ప్రకాష్ నగర్, రాజమండ్రి | 0883-2449191

(c) eenadu

వైభవంగా జ్వాలాతోరణం

కార్తిక పౌర్ణమి సందర్భంగా దివాన్‌చెరువులోని ద్వాదశజ్యోతిర్లింగాల ఆలయం వద్ద బుధవారం రాత్రి జ్వాలాతోరణం కార్యక్రమాన్ని ఆలయ కమిటీ ఆధ్వర్యంలో వైభవంగా నిర్వహించారు. ముందుగా శివపార్వతులను పల్లకిలో ఉంచి ఆలయం చుట్టూ ప్రదక్షిణలు నిర్వహించారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన జ్వాలా తోరణం వెలిగించారు. – న్యూస్‌టుడే, రాజానగరం

కనులపండువగా దీపారాధన

ద్రాక్షారామ భీమేశ్వరాలయ సమీపంలోని సప్తగోదావరి నదిలో తెల్లవారుజామునే మహిళలు అరటిడొప్పల్లో దీపాలు వెలిగించి నదిలో వదిలారు. ప్రాంగణంలో రావిచెట్టు వద్ద ఆవునేతితో తయారుచేసిన 365 ఒత్తులతో దీపారాధన చేశారు. నవవధువులు తమకు పుట్టబోయే సంతానం ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుతూ స్వామివారికి పువ్వు, పిందె (కొబ్బరిబొండం, కందిపిలక, పసుపుపిలక, సూరీడు గుమ్మడికాయ, బియ్యం) ద్రవ్యాలు సమర్పించుకున్నారు. భక్తులు పురోహితులకు సాలగ్రామాలు, దీపదానం చేశారు. అధిక సంఖ్యలో భక్తులు ఉపవాస దీక్ష ఆచరించి సాయంత్రం చంద్రుడిని చూసిన అనంతరం కార్తిక దామోదరుడికి పూజలుచేసి విరమించారు. – న్యూస్‌టుడే, ద్రాక్షారామ

కార్తిక దీపం.. అలంకరణలో పద్మం

దేవరపల్లి మండలం గౌరీపట్నంలో కొలువైన గౌరీసమేత మహాలింగేశ్వరస్వామి వారి దేవస్థానంలో కార్తిక పౌర్ణమి సందర్భంగా లక్షదీపోత్సవం, జ్వాలాతోరణం పూజలను శాస్త్రోక్తంగా నిర్వహించారు. శివలింగం, త్రిశూలం, పద్మం చిత్రాలను లక్ష దీపాలతో అలంకరించారు. – న్యూస్‌టుడే, దేవరపల్లి

కేకును తినిపిస్తున్న ఎమ్మెల్యే రామకృష్ణారెడ్డి

నారా భువనేశ్వరికి అవార్డులు రావడంపై ఎమ్మెల్యే హర్షం

అనపర్తి గ్రామీణం, న్యూస్‌టుడే: ముఖ్యమంత్రి చంద్రబాబు సతీమణి, ఎన్టీఆర్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ నారా భువనేశ్వరి లండన్‌లో రెండు అంతర్జాతీయ అవార్డులను అందుకోవడం పట్ల ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా అనపర్తి కొత్తూరులో బుధవారం కూటమి శ్రేణుల ఆధ్వర్యంలో కేక కోసి కూటమి నాయకులకు, కార్యకర్తలకు తినిపించారు. అబ్దుల్‌కలాంకు ఇచ్చిన డిస్టింగ్విష్డ్ ఫెలోషిప్ అవార్డును నారా భువనేశ్వరి చేస్తున్న సమాజసేవలను గుర్తించి ఇవ్వడం గొప్ప విషయమన్నారు. నల్లమిల్లి మనోజ్‌రెడ్డి కొవ్వూరి శ్రీనివాసరెడ్డి, సిరసపల్లి నాగేశ్వరరావు, తమలంపూడి సుధాకర్‌రెడ్డి, కర్రి బుల్లిరెడ్డి, కర్రి శేషారత్నం, కర్రి వెంకటరామారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

హ్యుందాయ్ వెన్యూ కొత్త మోడల్ ఆవిష్కరణ

కంబాలచెరువు(రాజమహేంద్రవరం), న్యూస్‌టుడే: రాజమహేంద్రవరంలోని లక్ష్మీ హ్యుందాయ్ షోరూంలో బుధవారం హ్యుందాయ్ వెన్యూ కొత్త మోడల్ కారును నగర ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ చేతుల మీదుగా ఆవిష్కరించారు. లక్ష్మీ గ్రూపు రాజమహేంద్రవరం హెడ్ ఆఫ్ ఆపరేషన్స్ ఆర్ఎన్‌వీ సునీల్‌కుమార్ మాట్లాడుతూ కొత్త వెన్యూ సరికొత్త డిజైన్, స్టైల్, ఇంటీరియర్ అండ్ ఎక్స్‌టీరియర్ మార్పులతో విడుదలైందన్నారు. డార్క్ క్రోమ్ రేడియేటర్ గ్రిల్, క్వాడ్-బీమ్ ఎల్ఈడీ హెడ్ ల్యాంపులు, ట్విన్ ఎల్ఈడీ డీఆర్ఎల్‌లు, 16 అంగుళాల డైమండ్ కట్ అల్లాయ్ వీల్స్ కలిగి ఉందన్నారు.

హ్యుందాయ్ వెన్యూ కొత్త కారును ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే శ్రీనివాస్

12.3 అంగుళాల ఇన్ఫోటైన్మెంట్ సిస్టం కాబిన్‌కు మరింత అందాన్ని చేకూర్చిందన్నారు. రెండు పెట్రోలు, ఒక డీజిల్ వేరియంట్లలో మాన్యువల్, ఆటోమేటిక్ డ్యుయల్ క్లచ్ ట్రాన్స్‌మిషన్లు కలిగి ఉందన్నారు. ఆరు మోనోటోన్, రెండు డ్యుయల్ టోన్ రంగులు అందుబాటులో ఉన్నాయన్నారు. ఈ కార్యక్రమంలో బి.మనోజ్(ఆర్‌పీఎస్ఎం, హెచ్ఎంఐఎల్), సిబ్బంది వీరేష్, గోపి, రవికుమార్, కోటేశ్వరరావు, దుర్గారావు, సుమంత్, మురళీ, కృష్ణ మోహన్ పాల్గొన్నారు.

సొంతింటి ఆశలకు రెక్కలు

పీఎంఏవై 2.0కి నవంబర్ 30 వరకు గడువు పొడిగింపు

బొమ్మూరు, న్యూస్‌టుడే: నివాస స్థలాలు ఉండి ఆర్థిక కారణాల వల్ల ఇల్లు కట్టుకోలేని వారు ఆశలకు ఇప్పుడు రెక్కలు వచ్చాయి. కేంద్రం, రాష్ట్ర ప్రభుత్వాల ఆధ్వర్యంలో ప్రధానమంత్రి ఆవాస్ యోజన ప్లస్ కింద ఇళ్లు మంజూరు కానున్నాయి. జిల్లా వ్యాప్తంగా ఉన్న లబ్ధిదారుల వివరాలు సచివాలయాల ద్వారా సేకరించి అర్హులకు అనుగుణంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పేదలకు గూడు నిర్మించే విషయంలో సర్వేయర్లు, ఇంజినీరింగ్ అసిస్టెంట్లు నిమగ్నమయ్యారు. జిల్లాలో సచివాలయాల్లో ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తులను నవంబర్ 5లోపు ఆన్‌లైన్ చేయాలని ఆదేశాలు జారీ చేశారు. కాగా రాష్ట్ర ప్రభుత్వం అభ్యర్థన మేరకు కేంద్రం నవంబర్ 30 వరకూ దరఖాస్తులు గడువు పొడిగించారు.

గత ఏడాది అంతంత మాత్రమే

గత ఏడాది జిల్లాలో కడియం, గోకవరం, బిక్కవోలు, అనపర్తి మండలాల్లోని 29 గ్రామాల్లో సర్వే చేసినా మంజూరు కాలేదు. మిగిలిన 14 మండలాలు అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ (యూడీఏ) పరిధిలో ఉండటం వల్ల 14 మండలాలకు సర్వే జరగలేదు. రాష్ట్ర ప్రభుత్వం చొరవ తీసుకుని కేంద్రంతో సంప్రదించి 14 మండలాలకు పీఎంఏవైలో దరఖాస్తు చేసుకునే అవకాశం కల్పించారు.

పథకానికి అర్హతలు

పథకానికి పీఎంఏవై గ్రామీణ 2.0 యాప్ అందుబాటులోకి తెచ్చారు. గతంలో ప్రభుత్వ గృహ నిర్మాణ పథకం ద్వారా లబ్ధి పొందని వారై ఉండాలి. సొంత స్థలం ఉన్నవారు సచివాలయాల్లో దరఖాస్తు చేసుకోవచ్చు. ఆధార్, రేషన్ కార్డుల నకళ్లు, ఇంటి పట్టా, బ్యాంకు అకౌంట్, సంబంధిత పత్రాలు అందజేయాలి. అనంతరం క్షేత్రస్థాయిలో స్థలం చిత్రాలు తీసి యాప్‌లో పొందుపరుస్తారు. పునాది దశలో ఉన్నవారికి అవకాశం కల్పిస్తారు. ఇల్లు కట్టుకునే సమయంలో లబ్ధిదారులు ఇంటి నిర్మాణంలో 90 రోజుల పని దినాలకు వేతనం చెల్లిస్తారు.

అర్హులు దరఖాస్తు చేసుకోవాలి

జిల్లాలో మూడు నెలల క్రితం చేసిన సర్వేలో 15,530 మంది దరఖాస్తు చేసుకున్నారు. వాటిని 356 మంది సర్వేయర్లు, ఇతర అధికారులు యాప్ ద్వారా వివరాలు ఆన్‌లైన్ చేస్తున్నారు. అర్హులు దగ్గరలో ఉన్న సచివాలయాల్లోని ఇంజినీరింగ్ అసిస్టెంట్, హౌసింగ్ ఏఈని సంప్రదించాలి. – నాతి బుజ్జి, హౌసింగ్ పీడీ, తూర్పుగోదావరి జిల్లా

30 మంది మహిళలకు కుట్టుమిషన్ల అందజేత

శిక్షణ పొందిన మహిళలతో ఓఎన్‌జీసీ జీఎం సత్యనారాయణ తదితరులు

రాజానగరం, న్యూస్‌టుడే : మహిళలు ఆర్థికంగా స్వయం సమృద్ధి సాధించాలనే లక్ష్యంతో ఓఎన్‌జీసీ వారు మండలంలోని కొండగుంటూరు గ్రామంలో కొమ్ము సత్తిబాబు ఆధ్వర్యంలో 30మంది మహిళలకు 30 రోజులు కుట్టు శిక్షణ ఇప్పించారు. శిక్షణ ముగియడంతో బుధవారం ఆ మహిళలకు ఓఎన్‌జీసీ వారు ఉచితంగా కుట్టు మిషన్లు అందజేశారు. ఈ సందర్భంగా జీఎం కె.సత్యనారాయణ మాట్లాడారు. ఓఎన్‌జీసీ ప్రతినిధి రాజ్‌కుమార్, రాజానగరం వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ పెమ్మనబోయిన వెంకటేష్, జనవాణి ఇన్‌ఛార్జ్ అరిగెల రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి సైన్స్ డ్రామా పోటీలకు రాజంపాలెం విద్యార్థులు

బహుమతులు అందుకుంటున్న విద్యార్థులు

శ్యామలా సెంటర్: రాష్ట్రస్థాయి సైన్స్ డ్రామా పోటీలకు దేవరపల్లి మండలం రాజంపాలెం జడ్పీ స్కూలు విద్యార్థులు ఎంపికయ్యారు. రాజమహేంద్రవరంలోని ప్రభుత్వ శిక్షణ కళాశాలలో బుధవారం జరిగిన సైన్స్ పోటీల్లో ప్రథమస్థానాన్ని సాధించారని జిల్లా సైన్స్ అధికారి జీవీఎస్ నెహ్రూ తెలిపారు. సైన్స్ అండ్ టెక్నాలజీ ఫర్ ది బెనిఫిట్ ఆఫ్ మ్యాన్‌కైండ్ అనే అంశంపై విద్యార్థులు ప్రదర్శించిన డ్రామా చక్కని సందేశంతో అలరించిందన్నారు.

ఎంసీసీ వద్ద ఉద్యోగ మేళా రేపు

వి.ఎల్.పురం, న్యూస్‌టుడే: నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు నగరంలోని తాడితోట వద్ద ఉన్న మోడల్‌కెరీర్ సెంటర్(ఎంసీసీ) ప్రాంగణంలో ఈ నెల 7న ఉద్యోగ మేళా నిర్వహించనున్నట్లు జిల్లా ఉపాధి అధికారి కె.హరీష్‌చంద్రప్రసాద్ ఒక ప్రకటనలో తెలిపారు. ఆ రోజు ఉదయం 10 గంటలకు జరిగే ఉద్యోగ మేళాలో బ్యాంక్ ఆఫ్ బరోడా, ఆంధ్రా మీడియా, ఎస్‌బీఐ పేమెంట్స్, క్రెడిట్‌యాక్సెస్, భరత్ పే సంస్థల్లోని పలు పోస్టులకు అభ్యర్థుల ఎంపిక జరుగుతుందన్నారు. పదో తరగతి నుంచి డిగ్రీ వరకు విద్యార్హత, 19 నుంచి 30 ఏళ్లలోపు అభ్యర్థులు అర్హులని తెలిపారు. ఆసక్తిగల వారు విద్యార్హతల సర్టిఫికెట్లు, ఆధార్‌కార్డు జిరాక్సులతో హాజరుకావాలన్నారు. మరిన్ని వివరాలకు 9533221189 ఫోన్ నంబరులో సంప్రదించవచ్చని తెలిపారు.

విద్యార్థుల్లో అభ్యసన సామర్థ్యాలు పెంపొందించాలి

కలెక్టరేట్(రాజమహేంద్రవరం), న్యూస్‌టుడే: విద్యార్థుల్లో అభ్యసన సామర్థ్యాలు పెంపొందించేందుకు ఉపాధ్యాయులు, విద్యాశాఖ అధికారులు కృషి చేయాలని, బోధన పద్ధతుల్లో నాణ్యత పెంపుపై ప్రత్యేక దృష్టిసారించాలని జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్‌లో పాఠశాల విద్య, ఇంటర్, ఒకేషనల్, ఎస్ఎస్ఏ విద్యాధికారులు, పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు, పెండింగ్ పనులు తదితర అంశాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల్లో సృజనాత్మకత పెంపొందించే పద్ధతులు అనుసరించాలన్నారు. చదవడం, రాయడం సరిగా రాని పిల్లలకు విద్యాశక్తి కార్యక్రమం కింద సాయంత్రం వేళ ప్రత్యేక తరగతులు నిర్వహించాలన్నారు. జిల్లాలో ఒకటి నుంచి ఇంటర్ వరకు విద్యార్థుల్లో ఇంకా సుమారు 6 వేల మందికి అపార్ ఐడీ లేదని, తక్షణం వారందరికీ ఐడీలు సృష్టించాలని అధికారులను ఆదేశించారు. ప్రభుత్వ బడుల్లో 8వ తరగతి నుంచే ఐటీ శిక్షణ అందించే అంశాన్ని పరిశీలించాలన్నారు. సాంకేతిక కారణాల వల్ల తల్లికి వందనం పథకం కింద నిధులు జమ కాని లబ్ధిదారుల జాబితాను గ్రామ, వార్డు సచివాలయాల సమన్వయంతో సిద్ధం చేయాలని ఆదేశించారు. ప్రభుత్వ కళాశాలల్లో ప్రతిభావంతులైన విద్యార్థులను గుర్తించి వారికి తగిన ప్రోత్సాహకాలు అందించాలన్నారు. నీట్, జేఈఈ, ఎప్‌సెట్ తదితర పరీక్షలకు విద్యార్థులను సిద్ధం చేయాలని కలెక్టర్ ఆదేశించారు. చిన్నారుల సంఖ్య తక్కువగా ఉన్న అంగన్‌వాడీ కేంద్రాలను సమీప ప్రభుత్వ పాఠశాలల్లో విలీనం చేసే విధానంలో మార్గదర్శకాలను అనుసరించి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఐసీడీఎస్ అధికారులను ఆదేశించారు.

అధికారులకు సూచనలు చేస్తున్న కలెక్టర్ కీర్తి చేకూరి

ఆర్టీసీ బస్సు ఢీకొని వ్యక్తి మృతి

సూర్యనారాయణ (పాతచిత్రం)

ఉండ్రాజవరం, పెరవలి: మండల కేంద్రమైన ఉండ్రాజవరంలో ఆర్టీసీ బస్సు ఢీకొని పెరవలి మండలం కానూరుకు చెందిన ఆరట్ల సూర్యనారాయణ(58) మృతి చెందినట్లు ఎస్సై డి.రవికుమార్ బుధవారం తెలిపారు. ద్విచక్రవాహనంపై వస్తుండగా తణుకు నుంచి రాజమహేంద్రవరం వెళ్తున్న బస్సు ఢీకొనటంతో ఈ ప్రమాదం సంభవించిందన్నారు. మృతుని బంధువు ఎ.శ్రీనివాసు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై వెల్లడించారు.

హోమియోపతి కళాశాలలో సీట్ల పునరుద్ధరణపై ఎంపీ హర్షం

దేవీచౌక్, న్యూస్‌టుడే: రాజమహేంద్రవరంలోని డాక్టర్ అల్లు రామలింగయ్య ప్రభుత్వ హోమిపతి వైద్య కళాశాలలో సీట్ల పునరుద్ధరణపై ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు. గతంలో యూజీ (బీహెచ్ఎంఎస్) సీట్లను 63 నుంచి 50కి తగ్గించడం, మూడు ప్రత్యేక విభాగాల్లోని 23 పీజీ(ఎండీ హోమియో) సీట్లకు అనుమతి నిరాకరించారన్నారు. ఆరు జిల్లాలతోపాటు ఇతర ప్రాంతాల విద్యార్థులకు హోమియో వైద్య విద్య అందిస్తున్న ఈ కళాశాల ప్రతిభ, నాణ్యత, ఫలితాల్లో విశిష్ట స్థానాన్ని సంపాదించుకుందన్నారు. హోమియోపతి వైద్య విద్యకు ప్రాముఖ్యతను కల్పించేందుకు, ప్రతిభావంతులైన విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని సీట్లను పునరుద్ధరించాలని గతంలో కేంద్ర ఆయుష్ శాఖ మంత్రి ప్రతాప్‌రావ్ గణపత్‌రావ్ జాదవ్‌కు విజ్ఞప్తి చేశామని, సానుకూలంగా స్పందించి బీహెచ్ఎంఎస్, ఎండీ(హోమియో) సీట్లను పునరుద్ధరించినందుకు కేంద్ర మంత్రికి ఈ సందర్భంగా ఎంపీ కృతజ్ఞతలు తెలిపారు.

విద్యార్థుల్లో ఆనందం

అధికారులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్

రాజమహేంద్రవరం వైద్యం: డాక్టర్ అల్లు రామలింగయ్య ప్రభుత్వ హోమియోపతి కళాశాలలో 23 పీజీ, 13 యూజీ సీట్ల పునరుద్ధరణతో విద్యార్థులు ఆనందం వ్యక్తం చేస్తున్నారని ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ పేర్కొన్నారు. బుధవారం ఉదయం రాజమహేంద్రవరంలోని ప్రభుత్వ హోమియోపతి కళాశాలను ఏపీ శెట్టిబలిజ కార్పొరేషన్ ఛైర్మన్ కుడుపూడి సత్తిబాబుతో కలిసి ఆయన సందర్శించి, పలు విభాగాలు పరిశీలించారు. కూటమి అధికారంలోకి వచ్చాక రూ.89 లక్షలతో ఓపీ, ఐపీ బ్లాక్ పునర్నిర్మిస్తున్నామని, రూ.3.20 కోట్లతో చిరంజీవి బ్లాక్‌లో సదుపాయాలు కల్పించడానికి నిధులు మంజూరయ్యాయన్నారు.

పుట్టిన రోజు వేడుకల్లో విషాదం

■ స్నేహితుల వాహనాలు ఢీకొని యువకుడి మృతి ■ ఇద్దరికి తీవ్ర గాయాలు

గణేష్ (పాత చిత్రం)

చాగల్లు, న్యూస్‌టుడే: స్నేహితుడి పుట్టిన రోజు వేడుకలకు హాజరై తిరిగి వస్తుండగా జరిగిన ప్రమాదంలో యువకుడు మృతి చెందగా, మరో ఇద్దరు తీవ్ర గాయాలపాలయ్యారు. ఈ సంఘటన కొవ్వూరు మండలం కాపవరం గ్రామ శివారులో బుధవారం రాత్రి చోటు చేసుకుంది. పోలీసులు, స్థానికులు, బంధువుల వివరాల ప్రకారం.. కొవ్వూరు పట్టణం రెల్లిపేటకు చెందిన యువకులు అల్లం గణేష్(22), సబ్బవరపు లోకేష్, కోనా హేమంత్, బత్తి జషు, ఆకుల ఆనంద్(నందు), మీసాల కారుణ్య, ఎం.పరుశురాం స్నేహితులు. వీరిలో లోకేష్ పుట్టినరోజు సందర్భంగా కాపవరంలోని ఓ దాబాకు పార్టీ చేసుకోవడానికి వెళ్లారు. అనంతరం కారుణ్య, పరశురాం, హేమంత్‌లు ఇంటికి వచ్చేశారు. వారి వెనుక గణేష్, ఆనంద్, హేమంత్, జషు రెండు ద్విచక్రవాహనాలపై ఇంటికి బయలు దేరారు. వీరిలో ఇద్దరు తమ వాహనంపై కొంత ముందుగా రావడంతో.. మిగిలిన ఇద్దరు రావడం లేదని వారి కోసం వెనుకకు వెళ్లారు. ఈ క్రమంలో తమ స్నేహితుల వాహనాన్నే ఢీకొట్టారు. దీంతో తీవ్ర గాయలపాలైన గణేష్ అక్కడికక్కడే మృతి చెందగా, ఆనంద్, హేమంత్‌లకు తీవ్ర గాయాలయ్యాయి. వీరిని కొవ్వూరు ప్రభుత్వాసుపత్రికి తీసుకు వెళ్లగా, మెరుగైన చికిత్స నిమిత్తం రాజమహేంద్రవరంలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. జషుకు స్వల్ప గాయాలయ్యాయి. గణేష్ తండ్రి కొవ్వూరు కోర్టులో తోటీగా పనిచేస్తుండగా, తల్లి వాణిపూర్ణ పురపాలక సంఘంలో పారిశుద్ధ్య కార్మికురాలిగా పనిచేస్తున్నారు. వీరికి గణేష్ ఒక్కడే సంతానం. ఒక్కగానొక్క కుమారుడు ఇక లేడనే వార్త ఆ కుటుంబంలో తీరని విషాదాన్ని నింపింది. గ్రామీణ పోలీసులు ప్రమాదం జరిగిన తీరును పరిశీలించారు. మృతదేహాన్ని కొవ్వూరు ప్రభుత్వాసుపత్రికి పంచనామా నిమిత్తం తరలించారు.

ఉచిత న్యాయ సహాయానికి డీఎల్ఎస్ఏను సంప్రదించాలి

కంబాలచెరువు (రాజమహేంద్రవరం), న్యూస్‌టుడే: ఉచిత న్యాయ సహాయం కావాలనుకునే ఖైదీలు, వారి కుటుంబ సభ్యులు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ(డీఎల్ఎస్ఏ)ను సంప్రదించాలని డీఎల్ఎస్ఏ కార్యదర్శి ఎన్.శ్రీలక్ష్మి పేర్కొన్నారు. రాజమహేంద్రవరం కేంద్ర, ప్రత్యేక మహిళా కారాగారాలను ఆమె బుధవారం సందర్శించారు. ఖైదీలకు అందిస్తున్న ఆహార ప్రమాణాలు, సదుపాయాలు, వైద్యసేవలను పరిశీలించారు. ఖైదీలతో మాట్లాడి వారి న్యాయ అవసరాలపై వివరాలు తెలుసుకున్నారు. బెయిల్ పిటిషన్లు, అప్పీల్ లేదా ఇతర న్యాయ వ్యవహారాల్లో సహాయం అందించేందుకు సంస్థ సిద్ధంగా ఉందన్నారు. పారా లీగల్ వాలంటీర్ల ద్వారా అర్జీలు సమర్పించుకోవచ్చన్నారు.

పొట్టిలంకలో ఆభరణాల చోరీ

కడియం: ఇంటి తాళాలు పగలగొట్టి చోరీ చేసిన ఘటన కడియం పోలీసుస్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. కడియం సీఐ వెంకటేశ్వరరావు వివరాల ప్రకారం.. పొట్టిలంకానికి చెందిన వేపూరి సూర్య సత్యనారాయణ ఆర్ఎంపీ వైద్యుడిగా సేవలు అందిస్తున్నారు. ఆయన తన భార్యతో కలిసి ఇటీవల హైదరాబాద్‌కు వెళ్లారు. ఈనెల 4న రాత్రి ఇంటి ప్రధాన ద్వారం తాళాలు పగలగొట్టి బీరువాలోని నాలుగు కేజీల వెండి, పది గ్రాముల బంగారు వస్తువులు చోరీ చేశారు. సమీపంలో నివసిస్తున్న ఆయన పెద్ద కోడలు స్వాతి క్లినిక్‌ను తెరిచేందుకు బుధవారం వెళ్లగా ఇంటి తాళాలు పగిలి ఉండటంతో కడియం పోలీసులకు సమాచారాన్ని అందించారు. ఘటనాస్థలిలో చెల్లాచెదురుగా పడిన సామగ్రిని కడియం సీఐ వెంకటేశ్వరరావు పరిశీలించారు. ఆ మేరకు అందిన ఫిర్యాదుతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు.

ఎంటీఎస్‌లకు అవకాశం కల్పించాలని వినతి

వి.ఎల్.పురం: రాష్ట్ర ప్రభుత్వం గ్రామ పంచాయతీ వ్యవస్థలో తీసుకొస్తున్న రీ కేటగిరేషన్‌లో మినిమం టైంస్కేల్(ఎంటీఎస్) ఉద్యోగులకు అవకాశం కల్పించాలని గ్రామ పంచాయతీ ఎంటీఎస్ ఉమ్మడి జిల్లా ఉద్యోగ సంఘ ప్రతినిధులు కోరారు. ఈ మేరకు బుధవారం సంఘ ప్రతినిధులు సి.హెచ్.సత్యనారాయణ మూర్తి, కె.శ్రీనివాస్ తదితరులు ఒక ప్రకటన విడుదల చేశారు. రాష్ట్రవ్యాప్తంగా 455 మంది ఎంటీఎస్‌లు ఉండగా వీరిలో 73 మంది జూనియర్ అసిస్టెంట్స్, 158 మంది బిల్‌కలెక్టర్లుగా విధులు నిర్వర్తిస్తున్నట్లు తెలిపారు. సుదీర్ఘ అనుభవం ఉన్న తమను ప్రభుత్వం నూతనంగా తీసుకొస్తున్న వ్యవస్థలో పంచాయతీ అభివృద్ధి అధికార్లు(పీడీవో), సీనియర్ అసిస్టెంట్లుగా పదోన్నతి కల్పించాలని కోరారు. దీనిపై సంఘ రాష్ట్రనాయకులతో కలిసి ఇప్పటికే వెలగపూడి ఏపీ సచివాలయంలో డిప్యూటీ సీఎం ఓఎస్‌డీని కలిసి వినతి అందించినట్లు వారు తెలిపారు.

మాజీ మంత్రి గొల్లపల్లికి తీవ్ర అస్వస్థత

రాజోలు, న్యూస్‌టుడే: మాజీ మంత్రి, రాజోలు నియోజకవర్గ వైకాపా ఇన్‌ఛార్జి గొల్లపల్లి సూర్యారావు గుండెపోటుతో ఆసుపత్రిలో చేరారు. రాజోలు మండలం శివకోటి గ్రామంలో గురువారం పార్టీపరంగా నిర్వహించనున్న రచ్చబండ కార్యక్రమ ఏర్పాట్లను పరిశీలించేందుకు బుధవారం నాయకులు, కార్యకర్తలతో కలిసి ఆయన పర్యటించారు. అవసరమైన ఏర్పాట్లు చేయాలని సూచనలు చేశారు. అనంతరం కళ్లు తిరిగి పడిపోవడంతో నాయకులు సపర్యలు చేశారు. హుటాహుటిన అమలాపురంలోని ఓ ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం అక్కడ చికిత్స పొందుతున్నారు. గుండెకు సంబంధించి స్టెంట్ వేయడానికి వైద్యులు ఏర్పాట్లు చేస్తున్నట్లు ఆ పార్టీ నేతలు తెలిపారు. ప్రస్తుతం ఆరోగ్యం నిలకడగానే ఉన్నట్లు పేర్కొన్నారు.

రుమటాలజిస్ట్ చెన్నై నుండి రాక
డా॥ కవిత M.D, DNB, D.M., SCE (Rheumatology)
కీళ్ళ వాతం, ఆర్థరైటిస్, గౌట్, SLE మొ॥ వ్యాధుల చికిత్సా నిపుణులు
డాక్టరు గారు తేది: 8-11-2025 (శనివారం) విచ్చేయుచున్నారు
అపాయింట్‌మెంట్ కొరకు: 98854 22345, 96662 61803, 08816-223728
A+ అభిరామ్ హాస్పిటల్స్ వాటర్ ట్యాంక్ దగ్గర, జె.పి.రోడ్, భీమవరం

కుక్కను తప్పించబోయి.. అదుపు తప్పిన కారు

ఒకరి మృతి.. ఇద్దరి పరిస్థితి విషమం

ప్రమాదం బారిన పడిన కుటుంబం (చీరలో ఉన్న మహిళ మృతి)

సూర్యాపేట, న్యూస్‌టుడే: అడ్డుగా వచ్చిన కుక్కను తప్పించబోయి కారు అదుపు తప్పి రోడ్డు కిందకు దూసుకెళ్లగా ఒకరు మృతి చెందారు. మరో ఇద్దరికి తీవ్రగాయాలయ్యాయి. ఈ ఘటన సూర్యాపేట జిల్లా మోతె మండలంలోని సూర్యాపేట-ఖమ్మం జాతీయ రహదారిపై మామిళ్లగూడెం వద్ద బుధవారం తెల్లవారుజామున చోటుచేసుకుంది. ప్రత్యక్షసాక్షులు వివరాల ప్రకారం.. తాళ్లపూడి మండలం పోచవరం గ్రామానికి చెందిన అన్నపర్తి సాయిరాం తన భార్య, కూతురు, కుమారుడితో కలిసి వ్యాపారం నిమిత్తం హైదరాబాద్‌లోని వెంగళరావునగర్‌లో ఉంటున్నారు. అనారోగ్యానికి గురైన తన తండ్రిని చూసేందుకు హైదరాబాద్ నుంచి సాయిరాం కుటుంబంతో సొంతకారులో స్వగ్రామానికి బయలుదేరారు. ఖమ్మం వైపు వెళ్తుండగా మామిళ్లగూడెం విద్యుత్తు ఉపకేంద్రం సమీపంలోకి రాగానే కుక్క అడ్డు రావడంతో సడన్ బ్రేకు వేశారు. దీంతో కారు రోడ్డు ఎడమవైపునకు కిందకు దూసుకెళ్లింది. ఈ క్రమంలో వెనక తలుపులు తెరుచుకుని అందులో కూర్చున్న ముగ్గురు ఎగిరి బయటపడ్డారు. వీరందరి తలలకు తీవ్రగాయాలయ్యాయి. కారు నడుపుతున్న కుటుంబ యజమానికి ముందున్న ఎయిర్ బ్యాగ్స్ తెరుచుకోవడంతో స్వల్ప గాయాలయ్యాయి. క్షతగాత్రులను హుటాహుటిన జాతీయ రహదారి నిర్వహణ సిబ్బంది 1033 అంబులెన్స్‌లో ఖమ్మం ఆసుపత్రికి తరలించారు. మార్గమధ్యంలో ఎ.రాణి(42) మృతి చెందినట్లు భర్త సాయిరాం తెలిపారు. పదిహేడేళ్ల కూతురు, పదేళ్ల కుమారుడికి తీవ్రగాయాలైనట్లు పేర్కొన్నారు. వీరిరువురి పరిస్థితి విషమంగా ఉండడంతో మెరుగైన చికిత్స కోసం హైదరాబాద్ ఆసుపత్రికి తరలించినట్లు తెలిసింది. సాయిరాం ఫిర్యాదు మేరకు హెడ్ కానిస్టేబుల్ నాగేశ్వర్‌రావు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ధరవరలు

అంబాజీపేట కొబ్బరి మార్కెట్

కొబ్బరి (క్వింటాళ్లలో)	ధర (రూ॥లలో)
కొత్తకొబ్బరి కురిడీ (వెయ్యింటికి):	22,000
పాతకాయ: గండేరా	29,000
గటగట	27,000
కొత్తకాయ: గండేరా	28,000
గటగట	26,000
నీటి కాయ (వెయ్యింటికి):	
పాత (ముక్కుడు) కాయ	22,000-23,000
కొత్త (పచ్చి) కాయ	23,000-24,000
కొబ్బరినూనె మార్కెట్:	
15 కిలోలు	6,000
కిలో	400

గమనిక: అంబాజీపేట కొబ్బరి మార్కెట్ ధరలు ప్రతి బుధ, శనివారాల్లో మాత్రమే మారుతాయి.

వెన్‌కాబ్ చికెన్ ధర కిలోకు రూ॥లో

ఫారంరేటు	109-00
రిటైల్ లైవ్	134-00
డ్రెస్డ్	197-00
స్కిన్‌లెస్	224-00

కొట్టేస్తారు.. గొలుసులా జారిపోతారు!

● ఎట్టకేలకు కరుడుగట్టిన దొంగల అరెస్టు ● రూ.10.20 లక్షల సొత్తు స్వాధీనం

ఏలూరు నేరవార్తలు, న్యూస్‌టుడే: మహిళల మెడలోని గొలుసులు కొట్టేస్తారు.. క్షణ కాలంలోనే అక్కణ్నుంచి జారిపోతారు.. ద్విచక్ర వాహనాలు దొంగిలిస్తారు.. రయ్‌మంటూ పారిపోతారు. ఎట్టకేలకు కరుడుగట్టిన అయిదుగురు దొంగల ముఠాను పోలీసులు అరెస్టు చేశారు. వారి వద్ద నుంచి సుమారు రూ.10.20 లక్షలు విలువైన 4 ద్విచక్ర వాహనాలు, 65 గ్రాముల బంగారు గొలుసులు స్వాధీనం చేసుకున్నారు. స్థానిక జిల్లా పోలీసు కార్యాలయంలో ఏఎస్పీ నక్కా సూర్యచంద్రరావు, ఏలూరు డీఎస్పీ శ్రావణ్ కుమార్, జంగారెడ్డిగూడెం పూర్వ డీఎస్పీ రవిచంద్రతో కలిసి ఎస్పీ ప్రతాప్ శివకిశోర్ బుధవారం వివరాలు వెల్లడించారు.

వ్యసనాలకు అలవాటు పడి.. ఉమ్మడి జిల్లాలోని ఆకివీడు మండలం కోళ్లపర్రుకు చెందిన తాటిపత్తి రాముడు, నక్కా వెంకటేశ్, తాటిపత్తి దుర్గారావు, ఉండి మండలం అర్తమూరుకు చెందిన గండికోట నాగరాజు, అత్తిలి మండలం ఎర్రనేటగుంటకు చెందిన ఆసెట్టి నాగేశ్ కరుడుగట్టిన దొంగలు. వ్యసనాలకు అలవాటు పడి నిడమర్రు, గణపవరం, చేబ్రోలు, భీమడోలు, తణుకు తదితర ప్రాంతాల్లోని మహిళల మెడల్లో బంగారు గొలుసులు.. ద్విచక్ర వాహనాలు దొంగలిస్తూ పోలీసులకు సవాల్‌గా మారారు. వీరిని నారాయణపురం శివారు ముర్కుక్కోడు వంతెన వద్ద పోలీసులు అరెస్టు చేశారు.

పదుల సంఖ్యలో కేసులు.. ఈ అయిదుగురిపై ద్వారకాతిరుమల, గణపవరం, పెరవలి, భీమడోలు, సమిశ్రగూడెం, భీమవరం గ్రామీణం, అత్తిలి, దెందులూరు, నిడమర్రు, రావులపాలెం, తాడేపల్లిగూడెం, హనుమాన్ జంక్షన్, ఇరగవరం, విజయవాడ నగరం, గుంటూరు, తణుకు, ఆత్రేయపురం, మొగల్తూరు, గుడివాడ, మండపేట, పెంటపాడు తదితర పోలీసుస్టేషన్లలో చోరీ కేసులున్నాయి. నిందితులను చాకచక్యంగా పట్టుకున్న నిడమర్రు సీఐ రజినీకుమార్, ఎస్సైలు సూర్యభగవాన్, మణికుమార్, మదీనాబాషా, సిబ్బందిని ఎస్పీ అభినందించారు.

92.7 FM Rajamahendravaram
ఈ FM 92.7 Mee FM
ఈఎఫ్‌ఎమ్ కార్యక్రమాలు
సోమవారం నుంచి శుక్రవారం

కార్యక్రమము	ప్రసార వేళలు
ఉషోదయం	ఉ॥ 5 - ఉ॥ 7
ఈ-మార్నింగ్స్	ఉ॥ 7 - ఉ॥ 11
నువ్వా నేనా	ఉ॥ 11 - మ॥ 2
సత్యభామ	మ॥ 2 - సా॥ 5
లైట్ తీస్కో	సా॥ 5 - రా॥ 9
సరదాగా కాసేపు	రా॥ 9 - రా॥ 12
బ్యాక్ టు బ్యాక్ సాంగ్స్	రా॥ 12 - తె॥ 5

/Eenadufm
For Advertising on Eenadu FM Contact
9000180626, 9989993175

EENADU e Classifieds

BUSINESS SERVICES
బంగారం బ్యాంకులలో/ ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈరోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్). Ph: 8142292071.

REAL ESTATE
LAND FOR SALE
GENERAL
450 ఎకరాల్లో ★ అవకాడో ★ ఫామ్‌ల్యాండ్‌లో 11సెంట్లు ★ 6 లక్షలకే ★ 5వ సంవత్సరం నుండి సంవత్సరానికి 2 లక్షలు ఆదాయం పొందండి. ✆ 9133574455.

JOBS
రామకృష్ణ గ్రూప్ Hyd. శ్రీమంతుల ఇండ్లలో వృద్ధులు/పేషెంట్ల సేవకు ఇంటిపని, వంటపని, బేబీకేర్ కొరకు స్త్రీ/పు కావలెను. భో+ వ+ జీతం: 16-18K. ✆ 97040 51122, 90106 80011.
రాజమండ్రిలో ప్రముఖ కలెక్షన్ ఏజెన్సీ నందు పనిచేయుటకు కలెక్షన్ & రికవరీ ఎగ్జిక్యూటివ్స్ మరియు టీం లీడర్స్ కావలెను. Contact: 99634 07777.
200Yrs. చరిత్రగల MNC సంస్థ Rjy బ్రాంచికి Advisors కావలెను. వ: 25y పైబడి, Q: 10th (30K పైన సంపాదన), నేషనల్, ఇంటర్నేషనల్ టూర్స్. (T&C Apply), 8121266888, 8309641515.
కాకినాడలో బ్రాహ్మిన్స్ ఇంటిలో ఉంటూ వెజిటేరియన్ వంట, ఇంటిపని చేయు ఏ బాదరబందీ లేని 35 సం॥లలోపు బ్రాహ్మిన్స్ స్త్రీ కావలెను. Cont. Cell: 98494 11285.

TOURS AND TRAVELS
ఇండియన్ రైల్వేస్- తమిళనాడు & కేరళలో పవిత్ర ఆలయాలైన అరుణాచలం, తిరుచ్చి, తంజావూర్, రామేశ్వరం, మదురై, కన్యాకుమారి, తిరువనంతపురం, గురువాయూర్, కొచ్చిన్‌కు ప్రత్యేక పర్యాటక రైలు. నవంబర్ 16 న, Rs. 19,950/- నుండి మొదలు. మరిన్ని వివరాలకు 93550 21516లో మరియు tourtimes.inను సందర్శించండి.

నెక్ సూచించిన కోడిగుడ్డ ధర
★ For the Information of Trade & Industry
★ తూర్పుగోదావరి జోన్ ప్లాస్టిక్ ట్రేలో సరఫరా చేసే ఫారం గేటు ధర రూ. 5-90 పైగా
అనపర్తి ఆఫీసు: 08857-226908

EENADU for Advertisement Contact: 8008597607

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారులు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్-లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

(c) eenadu

రాజమహేంద్రవరం

విద్యార్థులను అభినందిస్తున్న పాఠశాల సిబ్బంది

చెకుముకిలో పోటీల్లో విద్యార్థుల ప్రతిభ

శ్యామలాసెంటర్: నగర పరిధి చెకుముకి ప్రతిభా పోటీల్లో నెహ్రూ నగర్ మున్సిపల్ ఉన్నత పాఠశాల విద్యార్థులు ప్రథమ స్థానాన్ని సాధించినట్లు ప్రధానోపాధ్యాయిని జి.ఆశాకిరణ్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. కె.లీలావిశాలాక్షి, డి.శ్రావ్య, మోక్షజ్ఞ టీం నగర పరిధిలో ప్రథమస్థానం సాధించారన్నారు. వీరితోపాటు శిక్షణ ఇచ్చిన ఉపాధ్యాయులను అభినందించారు.

పని తీరు మెరుగుపర్చుకోవాలి

టి.నగర్: సచివాలయం ఉద్యోగులు పని తీరును మెరుగుపర్చుకోవాల్సి ఉందని అదనపు కమిషనర్ రామలింగేశ్వర్ తెలిపారు. బుధవారం నగరపాలక సంస్థ కార్యాలయంలో సచివాలయాల ఉద్యోగులతో సమీక్ష నిర్వహించారు. హౌస్ హోల్డింగ్ మ్యాపింగ్, ఆధార్ బయోమెట్రిక్, కౌశలం సర్వే వివరాల నమోదుపై అవగాహన కల్పించారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందజేయడమే లక్ష్యంగా విధులు నిర్వహించాల్సి ఉందన్నారు. నిర్లక్ష్యం వహిస్తే ఉపేక్షించేది లేదన్నారు. సచివాలయం కార్యదర్శి శైలజవల్లి, ఉద్యోగులు పాల్గొన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా

ఉ॥ 10 - మ॥ 1
మీరు సంప్రదించాల్సిన ఫోన్ నంబర్లు:
83282 39927, 80089 02897

అంధకారంతో అవస్థలు..

సమస్య: స్థానిక జేఎన్‌రోడ్డు ఏకేసీ కళాశాల వద్ద ఉన్న విద్యుత్తు సబ్‌స్టేషన్ వీధిలో కొన్ని దీపాలు చాలా రోజులుగా వెలగడం లేదు. రాత్రి వేళలో రాకపోకలకు ఇబ్బంది పడాల్సి వస్తోంది.
– అమర్‌నాథ్, స్థానికుడు

సమాధానం: సిబ్బందిని పంపించి వీధిదీపాలకు మరమ్మతులు చేయిస్తాం.
– విమల, ఎలక్ట్రికల్ ఏఈ

దుర్వాసనతో ఇక్కట్లు..

సమస్య: స్థానిక మున్సిపల్ కాలనీలోని క్రీడా మైదానం గేటు ఎదురుగా ఉన్న వీధిలో ఇళ్ల వద్ద చెత్త వేస్తున్నారు. కుక్కలు చెల్లాచెదురు చేస్తుండటంతో పరిసరాలు అపరిశుభ్రంగా మారడంతోపాటు దుర్వాసన వెల్లువెత్తుతోంది.
– స్వామి, స్థానికుడు

సమాధానం: చెత్తతొలగింపునకు చర్యలు చేపట్టి సమస్య పరిష్కరిస్తాం.
– వినూత్న, ఎంహెచ్‌వో

- న్యూస్‌టుడే, వి.ఎల్.పురం

సఖి సురక్ష.. ఆరోగ్యానికి రక్ష

స్వయం సహాయక సంఘాల సభ్యులకు వైద్యపరీక్షలు

న్యూస్‌టుడే, వి.ఎల్.పురం

స్వయం సహాయక సంఘాల(ఎస్‌హెచ్‌జీ) సభ్యుల ఆరోగ్య సంరక్షణపై ప్రభుత్వం దృష్టిసారించింది. సఖి సురక్ష పథకం ద్వారా ఆయా సంఘాల్లో 35 ఏళ్లు పైబడిన సభ్యులకు ఉచిత ఆరోగ్య పరీక్షలు నిర్వహించి, అవసరమైన వారికి వైద్యసేవలు అందించేందుకు చర్యలు చేపడుతోంది. జాతీయ అర్బన్ ఆరోగ్య మిషన్ (ఎన్‌యూహెచ్ఎం) సహకారం, ఈ-వైద్య ప్రైవేట్ లిమిటెడ్ భాగస్వామ్యంతో పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ(మెప్మా) ఆధ్వర్యంలో ఆరోగ్య శిబిరాలు నిర్వహిస్తోంది. తొలివిడతలో నగరంలోని 4,500 మంది సభ్యులకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించాలని లక్ష్యంగా నిర్దేశించారు. గత రెండు రోజులుగా నగరంలోని ఆయా ప్రాంతాల్లో షెడ్యూల్ ప్రకారం శిబిరాలు నిర్వహించి ఆరోగ్య పరిరక్షణపై అవగాహన కల్పించడంతోపాటు వైద్యపరీక్షలు చేస్తున్నారు. తొలివిడతగా ఈ నెల 7 వరకు ఆరోగ్య శిబిరాలు కొనసాగనున్నాయి. ఇప్పటి వరకు స్థానిక రాజేంద్రనగర్, ఆల్కాట్‌తోటలోని నగరపాలక సంస్థ కల్యాణమండపం, తాడితోటలోని అంబేడ్కర్ సామాజిక భవనం, తుమ్మలోవలోని అంబేడ్కర్ భవన్ వద్ద 5 శిబిరాలు నిర్వహించి 1,475 మంది మహిళలకు ఆరోగ్య పరీక్షలు జరిపినట్లు మెప్మా అధికారులు తెలిపారు.

నగరంలో ఎస్‌హెచ్‌జీ మహిళలకు పరీక్షలు నిర్వహిస్తున్న వైద్య సిబ్బంది

నగరంలో ఇలా..

- సంఘాలు – 9,211
- సభ్యులు – 93,744
- 35 ఏళ్లు దాటిన మహిళలు – 30,000
- తొలివిడతలో వైద్య పరీక్షలు చేసేవారి సంఖ్య – 4,500

నిర్వహించే పరీక్షలివే..

రక్తపోటు, మధుమేహం, థైరాయిడ్, కొలెస్ట్రాల్, గుండె జబ్బులు తదితర దీర్ఘకాలిక వ్యాధుల నిర్ధారణ పరీక్ష జరుపుతున్నారు. పోషకాహార లోపం కారణంగా తలెత్తే రక్తహీనత, విటమిన్, ప్రోటీన్ లోపాలు ఆరోగ్య పరీక్షల ద్వారా తెలుసుకోవడంతోపాటు మానసిక ఆరోగ్య సమస్యలకు సంబంధించి డిప్రెషన్, ఆందోళన, ఒత్తిడి వంటి అంశాల్లో కౌన్సెలింగ్ అవసరాలు గుర్తిస్తున్నారు. పరీక్షలు పూర్తయ్యాక 48 గంటలలోపు రిపోర్టును వారి ఆధార్ అనుసంధాన ఫోన్ నంబరుకు పంపిస్తారు. ఏదైనా ఆరోగ్య సమస్య ఉంటే సంబంధిత ప్రభుత్వ లేదా ప్రైవేటు ఆసుపత్రికి రిఫర్ చేసి వైద్యసేవలు అందిస్తారు.

ఇవీ ప్రయోజనాలు..

సఖి సురక్ష కార్యక్రమం ద్వారా ఎస్‌హెచ్‌జీ మహిళలకు నిర్వహించిన ఆరోగ్య పరీక్షలకు సంబంధించిన రికార్డు డిజిటల్‌గా నిర్వహిస్తారు. ఆయుష్మాన్ భారత్ డిజిటల్ మిషన్ కింద ప్రత్యేక ఆరోగ్య కార్డులు అందిస్తారు. రూ.5 లక్షల వరకు ఆరోగ్య బీమా కవరేజ్ ఉంటుంది. ఏడాదికి కనీసం నాలుగు సార్లు టెలీ కన్సల్టేషన్ సేవలు అందుబాటులో ఉంటాయి. ఏడాదిపాటు హెల్త్ సీఆర్పీలు వారి ఆరోగ్యపరిస్థితిని గమనిస్తూ ఉంటారు. అవసరమైతే రిఫరల్ ఆసుపత్రులకు సిఫార్సు చేస్తారు.

తొమ్మిది గంటలు నిలిచిన విద్యుత్తు సరఫరా

అధికారుల తీరుపై అసంతృప్తి

దేవీచౌక్, న్యూస్‌టుడే: విద్యుత్తు శాఖ అధికారులు ఇస్తున్న ప్రకటనలకు చేస్తున్న పనులకు పొంతన ఉండటం లేదు. బుధవారం రాజమహేంద్రవరం గ్రామీణం కొంతమూరులోని పలు ప్రాంతాల్లో ఉదయం నుంచి సాయంత్రం వరకు 9 గంటలపాటు విద్యుత్తు సరఫరా నిలిచిపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. అత్యవసర మరమ్మతుల కోసం ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు విద్యుత్తు సరఫరా నిలిపివేస్తున్నట్లు రెండు రోజుల ముందే ప్రకటించారు. అయితే గంట ముందుగా ఉదయం 9 గంటలకు నిలిపివేసి ఐదు గంటలు ఆలస్యంగా సాయంత్రం 6 గంటలకు సరఫరా పునరుద్ధరించారు. దీనిపై స్థానికులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.

కందుకూరి రాజ్యలక్ష్మి జయంతి వేడుక

రాజమహేంద్రవరం సాంస్కృతికం: కందుకూరి రాజ్యలక్ష్మి ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆవరణలోని కందుకూరి దంపతుల విగ్రహాలకు ప్రిన్సిపల్ రాఘవ కుమారి అధ్యాపకులతో కలిసి పూలమాలవేసి నివాళి అర్పించారు. బుధవారం ఉదయం కందుకూరి రాజ్యలక్ష్మి జయంతిని పురస్కరించుకుని నిర్వహించిన కార్యక్రమంలో ప్రిన్సిపల్ మాట్లాడుతూ కందుకూరి వీరేశలింగం పంతులు చేసిన ప్రతి సంస్కరణలో భర్తకు తోడుగా నిలిచిన ధీరవనిత రాజ్యలక్ష్మి అన్నారు. అధ్యాపకులు, సిబ్బంది పాల్గొన్నారు. ● ఆనంద గార్డెన్స్‌లోని వీరేశలింగం దంపతుల సమాధి మందిరంలో పలువురు నివాళి అర్పించారు. కళాగౌతమి, తెలుగు రచయితల సంఘం, కందుకూరి సాహిత్య పరిషత్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ఇక్కుర్తి విజయలక్ష్మి మాట్లాడుతూ రాజ్యలక్ష్మి ఆలోచన గృహానికే పరిమితం కాకుండా ఆచరణాత్మకంగా, ఆదర్శప్రాయ మార్గదర్శకంగా నిలిచి మానవత్వం కలిగి ఉండేవారన్నారు. అలనాటి స్త్రీ ప్రార్థనా సమాజాన్ని పునః ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. కె.జయప్రద, పి.వి.బి.సంజీవరావు, పి.విశాలాక్షి, దేశిరెడ్డి బలరామ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

వీరేశలింగం దంపతుల విగ్రహాలకు నివాళి అర్పించిన ప్రిన్సిపల్ రాఘవ కుమారి తదితరులు

వృద్ధులకు ఆర్థిక చేయూత

రాజమహేంద్రవరం సాంస్కృతికం, న్యూస్‌టుడే : వాకర్స్ యోగా, లాఫింగ్ క్లబ్ ఆధ్వర్యంలో నిరుపేద వృద్ధులకు ఆర్థిక చేయూత కార్యక్రమం బుధవారం నిర్వహించారు. వై జంక్షన్‌లోని కందుకూరి ఆనంద గార్డెన్స్‌లో జరిగిన కార్యక్రమంలో తొలుత కందుకూరి రాజ్యలక్ష్మి జయంతి సందర్భంగా ఆమె సేవలను కొనియాడుతూ నివాళి అర్పించారు. కందుకూరి రాజ్యలక్ష్మి కళాశాల విశ్రాంత ప్రిన్సిపల్ మేజర్ చల్లా సత్యవాణి, సహస్ర చంద్ర దర్శనోత్సవం క్లబ్ అధ్యక్షుడు శనపతి సత్తిబాబు పర్యవేక్షణలో కార్యక్రమం జరిగింది. దాత తాడేపల్లి భానుమతి, సత్యవాణి జీలను సత్కరించారు. అతిథుల చేతుల మీదుగా 80 మంది వృద్ధులకు ఒక్కొక్కరికి రూ.500 చొప్పున నగదు, అల్పాహారం, దుప్పట్లు పంపిణీ చేశారు. క్లబ్ వ్యవస్థాపకుడు పామర్తి గోపాలరావు, గుబ్బల గంగాభవాని, ఉప్పులూరి కాశీవిశ్వనాథం, సూరపురెడ్డి తాతారావు తదితరులు పాల్గొన్నారు.

సాయం అందిస్తున్న చల్లా సత్యవాణి, క్లబ్ సభ్యులు

మెరుగైన వైద్యసేవలు అందించేందుకు కృషి

రాజమహేంద్రవరం వైద్యం, న్యూస్‌టుడే: రాజమహేంద్రవరం ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి సూపరింటెండెంట్‌గా నియమితులైన డాక్టర్ పీవీవీ సత్యనారాయణను ఏపీ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం ప్రతినిధులు బుధవారం కలిసి శుభాకాంక్షలు తెలిపారు. సంఘం జిల్లా అధ్యక్షుడు పి.గిరి ప్రసాదవర్మ మాట్లాడుతూ ఎంతో మందికి సేవ చేసిన వ్యక్తి డాక్టర్ పీవీవీ సత్యనారాయణ అని, మేలైన మరింత మెరుగైన వైద్యసేవలందించేందుకు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం నగరశాఖ అధ్యక్షుడు శ్రీ విజయకుమార్, ఉపాధ్యక్షులు అంజిబాబు, ఉమ్మడి సంయుక్త కార్యదర్శి మహమ్మద్ రెహమాన్ తదితరులు పాల్గొన్నారు.

సూపరింటెండెంట్‌కు ఉద్యోగుల సంఘం ప్రతినిధుల శుభాకాంక్షలు

కామర్స్ అతిథి అధ్యాపక పోస్టుకు దరఖాస్తులు

శ్యామలాసెంటర్: రాజమహేంద్రవరం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఖాళీగా ఉన్న కామర్స్ అతిథి అధ్యాపక పోస్టుకు అర్హులైన అభ్యర్థుల నుంచి దరఖాస్తులు కోరుతున్నట్లు ప్రిన్సిపల్ ఎన్ఎస్‌వీఎల్ నరసింహం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆసక్తిగల అభ్యర్థులు ఈనెల 7వ తేదీ సాయంత్రంలోగా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

పేదల ఆరోగ్యానికి పెద్దపీట

రాజమహేంద్రవరం నగరపాలక సంస్థ, న్యూస్‌టుడే: పేదల ఆరోగ్యానికి పెద్దపీట వేస్తున్నట్లు గ్రామీణ ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి తెలిపారు. ఆయన నివాసంలో బుధవారం ముఖ్యమంత్రి సహాయ నిధి కింద 15 మంది లబ్ధిదారులకు రూ. 11.89 లక్షల చెక్కులు పంపిణీ చేశారు. ● 20వ డివిజన్‌లో రూ. 9 లక్షలతో కాలువ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ● 19వ డివిజన్ రైల్వే స్టేషన్ వద్ద మున్సిపల్ కళ్యాణ మండపంలో సఖి సురక్ష కార్యక్రమంలో మహిళలకు ఉచితంగా వైద్య పరీక్షల శిబిరాన్ని సందర్శించారు.

చెక్కులు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్యచౌదరి

దశలవారీ జీజీహెచ్‌లో సమస్యల పరిష్కారం

రాజమహేంద్రవరం వైద్యం : రాజమహేంద్రవరం జీజీహెచ్‌లో సమస్యలు దశలవారీగా పరిష్కరించనున్నట్లు నగర ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ పేర్కొన్నారు. ఆయన బుధవారం జీజీహెచ్‌ను సందర్శించారు. ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ పీవీవీ సత్యనారాయణ స్వాగతం పలికారు. ఆసుపత్రిలోని వార్డులు, ఓపీ విభాగాలు, క్యాజువాలిటీని పరిశీలించి వైద్యులతో సమావేశమయ్యారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ సీఎస్ఆర్, ఆసుపత్రి నిధులతో జీజీహెచ్‌ను ఆధునికీకరిస్తున్నామన్నారు. త్వరలో సీసీబీ భవనాన్ని ప్రారంభిస్తామన్నారు. రాత్రి సమయాల్లో అత్యవసర విభాగంలో ఉండే సిబ్బంది సక్రమంగా స్పందించడం లేదని తన దృష్టికి వచ్చిందని, సరిదిద్దుకోకుంటే చర్యలు తప్పవన్నారు. మార్చురీ ఆధునికీకరణకు రూ.2 కోట్లతో చర్యలు చేపడుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎంవో డాక్టర్ సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

చికిత్సా రంగంలో రేడియాలజీ ఒక విప్లవం

రాజానగరం, న్యూస్‌టుడే : జాతీయ రేడియాలజీ సాంకేతిక వారోత్సవాల సందర్భంగా స్కూల్ ఆఫ్ హెల్త్ సైన్సెస్ (జీఎస్ఎల్) ఒక రోజు సదస్సు నిర్వహించింది. ఈ సదస్సును జీఎస్ఎల్ వైద్య కళాశాలలోని రేడియాలజీ విభాగానికి చెందిన డా.ధృతి అంకిత ప్రారంభించారు. వ్యాధి నిర్ధారణ విషయంలో, చికిత్స రంగంలో రేడియాలజీ ఒక విప్లవం అని డా.ధృతి అన్నారు. జీఎస్ఎల్ ఆసుపత్రికి చెందిన రేడియోగ్రాఫర్ జి.ఎస్.ఆర్.మూర్తి ఎంఆర్ఐ పని విధానం, రేడియేషన్, రక్షణ యొక్క జీవప్రభావాలు గురించి వివరించారు.

బహిరంగ వేలం 07-11-2025 (శుక్రవారం)

Veh. No	Vehicle Description	Year
AP05TD4554	TOYOTA INNOVA-P	2015
AP39TK2933	MAHINDRA 575 DI	2020
AP39NV4924	MAHINDRA BOLERO POWER PLUS	2016
AP39EL5779	MAHINDRA 475 DI XP PLUS	2020
AP39TP9991	AL BADA DOST I4 BS6	2022
AP281D4675	AL DOST	2010
AP39TT5361	MARUTI DZIRE TOUR S BS6 PETROL	2023
AP39VD5225	AL 3525 BS6 FBT-T	2023
AP05TY1847	MARUTI ERTIGA-P	2021
AP31TP2395	TATA MAGIC EXPRESS-P	2016
AP39TR7448	AL DOST PLUS BS6	2021
AP39TL6649	TOYOTA ETIOS DIESEL-P	2012
AP31TD0620	TATA LPT 3118 CUMMINS FBT	2012

వేలం జరుగు ప్రదేశం
శ్రీరామ్ ఆటోమాల్ ఇండియా Ltd., NH-16, భారత్ పెట్రోల్ బంక్ ఎదురుగా, రాజానగరం, రాజమండ్రి, E.G.Dt.
శ్రీరామ్ ఫైనాన్స్ Ltd.,
D.No. 54-9-8, A.V.అప్పారావు రోడ్, రాజమండ్రి.
0883-2465088, 98499 81384

తొలగించి.. వదిలేస్తున్నారు

రాజమహేంద్రవరంలోని ప్రధాన డ్రెయిన్ జీల్లో వ్యర్థాల తొలగింపు నకు పైనున్న శ్లాబులు తొలగించి తర్వాత వాటిని ఇష్టారాజ్యంగా వదిలేస్తున్నారు. దేవీచౌక్-పేపర్‌మిల్లు రోడ్డులోని రామచంద్రరావుపేట వద్ద ప్రధాన మురుగు కాలువపై గత రెండు మూడెళ్లుగా శ్లాబులు లేక ప్రమాదకరంగా కనిపిస్తున్నాయి. చిన్న పిల్లలు వాటిలో పడిపోయే ప్రమాదం ఉందని స్థానికులు ఆందోళన చెందుతున్నారు. దోమలబెడద కూడా ఎక్కువగా ఉంటోందని తెలిపారు. దీంతో వారే తాత్కాలికంగా చెక్కలు ఏర్పాటు చేసుకున్నారు. వెంటనే శ్లాబులు ఏర్పాటు చేసి ప్రమాదాలను నివారించాలని కోరుతున్నారు. – న్యూస్‌టుడే, దేవీచౌక్

తాగునీరు వృథా

స్థానిక దానవాయిపేట రోడ్డు మధ్యలో నుంచి వేసిన పైప్‌లైన్ దెబ్బతినడంతో తాగు నీరు వృథాగాపోతోంది. ఉదయం, సాయంత్రం వేళల్లో కొళాయిలు వదిలే సమయంలో లీకైన నీరు రోడ్డుపై నిలిచిపోతుండడంతో రాకపోకలకు ఇబ్బందులు తప్పడం లేదు. ఆ ప్రాంతంలో నీటి సరఫరాకు ఇబ్బందులు ఎదురవుతున్నాయి. అధికారులు స్పందించి పైపులైనుకు మర్మతులు చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు. – న్యూస్‌టుడే, ఏవీఏ రోడ్డు

గుంతలమయం.. అవస్థల ప్రయాణం

నగరంలోని తాడితోట గారపాటి నగర్ ప్రాంతంలో రోడ్డు గుంతలమయమైంది. ఇక్కడ అల్యూమినియం కార్మాగారాలు ఉండడంతో కొనుగోలుదారులు, వ్యాపారులు, భారీ వాహనాలతో నిత్యం రద్దీగా ఉంటుంది. బొమ్మూరు, హుకుంపేట ప్రాంతాల నుంచి నగరానికి చేరుకునే వారు తూర్పు రైల్వే స్టేషన్ మీదుగా ఇటుగా వస్తుంటారు. రోడ్డంతా గుంతలు పడడంతో వాహనాలు మరమ్మతులకు గురవుతున్నాయని చోదకులు వాపోతున్నారు. తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయంటున్నారు. సంబంధిత అధికారులు స్పందించి రహదారికి మరమ్మతులు చేయాలని కోరుతున్నారు. – న్యూస్‌టుడే, ఏవీఏ రోడ్డు

సూచనలిస్తున్న కమిషనర్ రాహుల్ మీనా

పుష్కర ఘాట్‌లో చెట్టు వద్ద మహిళలు పూజలు

మార్కండేయస్వామి ఆలయం వద్ద జ్వాలాతోరణం నిర్వహిస్తున్న అర్చకులు

గౌతమి ఘాట్‌లో లక్ష దీపోత్సవ కార్యక్రమం

భక్తుల రద్దీకి తగ్గట్టుగా భద్రత ఏర్పాట్లు

రాజమహేంద్రవరం నగరపాలక సంస్థ, న్యూస్‌టుడే: కార్తిక మాసం నేపథ్యంలో భక్తుల రద్దీకి తగ్గట్టుగా ఘాట్ల వద్ద పటిష్ఠ భద్రత ఏర్పాటు చేయాని మున్సిపల్ కమిషనర్ రాహుల్ మీనా ఆదేశించారు. ఆయన బుధవారం తెల్లవారుజామున ఘాట్లను సందర్శించారు. పారిశుద్ధ్యం మెరుగుపర్చాలని, మహిళలు దుస్తులు మార్చుకొనేందుకు తాత్కాలికంగా గదులు ఏర్పాటు చేయాలన్నారు. ఉదయం పూట వీధి దీపాలు, ఘాట్ల వద్ద చికిత్స శిబిరాలు ఏర్పాటు చేయాలన్నారు. అత్యవసర సమయంలో సహాయం అందించేలా గజ ఈతగాళ్లను సిద్ధంగా ఉంచాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా కార్తిక పౌర్ణమి పూజలు

రాజమహేంద్రవరం సాంస్కృతికం, ఏవీఏ రోడ్డు: కార్తిక పౌర్ణమి పర్వదినం సందర్భంగా రాజమహేంద్రవరం నగరంలోని పలు ఆలయాల్లో అమ్మవారికి వైభవంగా పూజలు జరిగాయి. గోదావరిగట్టున ఉన్న శ్రీఉమా మార్కండేయ ఆలయంలో స్వామివారికి రుద్రాభిషేకం, అమ్మవారిని పూలు, పట్టు వస్త్రాలతో అలంకరించి కుంకుమార్చన చేశారు. ● ఆర్యాపురం సత్యనారాయణస్వామి ఆలయంలో విశేష పూజలు జరిగాయి. స్వామి, అమ్మవార్ల మూలవిరాట్‌ను పట్టువస్త్రాలతో అలంకరించి హారతి సమర్పించారు. ఆలయ ఆవరణలో భక్తులతో సామూహిక వ్రతాలు చేయించారు. ● తుమ్మలావలో గల శ్రీ భద్రావతి సమేత శ్రీ భావనాఋషి కాశీ అన్నపూర్ణేశ్వరాలయంలో శూలాల సంబరం, ధూప సేవ నిర్వహించి స్వామి వారి ఉత్సవ మూర్తులను పల్లకిపై పుర వీధుల్లో ఊరేగించి, జ్వాలా తోరణం నిర్వహించారు. ● శ్రీ గౌతమి ఘాట్ వాకర్స్ అండ్ యోగా వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో లక్ష దీపోత్సవం కార్యక్రమంలో భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని దీపాలు వెలిగించారు. ఆదిత్య కళాశాల ఎన్.ఎస్.ఎస్ వాలంటీర్లు సేవలు అందించారు. ● సరస్వతి ఘాట్‌లో శ్రీ జ్ఞాన సరస్వతి పీఠం ఆధ్వర్యంలో అఖండ గోదావరి తీరంలో ఏర్పాటు చేసిన కోటి దీపోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా గ్రామీణ గోరంట్ల బుచ్చయ్య చౌదరి పాల్గొని జ్వాలా తోరణం వెలిగించారు.

పార్వతీదేవికి విశేష అలంకారం

ఆర్యాపురంలో సత్యనారాయణ స్వామికి..

గోదావరి నదిలో దీపం వదులుతూ..

కోటి ఒత్తులు వెలిగించి యువతి పూజలు

రైలు ఢీకొని గుర్తుతెలియని వ్యక్తి మృతి

వి.ఎల్.పురం: పట్టాలు దాటుతుండగా రైలు ఢీకొని గుర్తుతెలియని వ్యక్తి మృతి చెందాడు. స్థానిక ధవళేశ్వరం హార్లిక్స్ ఫ్యాక్టరీ సమీపంలో బుధవారం ఈ సంఘటన చోటు చేసుకుంది. రాజమహేంద్రవరం జీఆర్పీ హెచ్‌సీ విజయభాస్కర్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం మృతుడి వయసు 50 ఏళ్లు ఉంటుంది. నలుపు రంగు ప్యాంటు, నీలం రంగు పొడుగు చేతుల చొక్కా ధరించి ఉన్నాడు. దుస్తులను బట్టి సెక్యూరిటీ గార్డు అయి ఉండవచ్చని భావిస్తున్నారు. మృతుడు ఎక్కడి వాడనేది ఇంకా తెలియలేదని, వివరాలు తెలిసినవారు 0883-2442821, 9959763463 నంబర్లకు ఫోన్ చేసి సమాచారం అందించాలని కోరారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వాసుపత్రికి తరలించి కేసు దర్యాప్తు చేస్తున్నామన్నారు.

తుపానుకు దెబ్బతిన్న రోడ్లకు మరమ్మతులు

రాజమహేంద్రవరం నగరపాలక సంస్థ, న్యూస్‌టుడే: ఇటీవల తుపాను కారణంగా దెబ్బతిన్న నగరంలోని రోడ్లు బాగుపడనున్నాయి. ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశాలతో యంత్రాంగం ప్రతిపాదనలు సిద్ధం చేసి పంపడంతో ఉన్నతాధికారులు ఆమోదం తెలపడంతో 16 రోడ్లకు సంబంధించి సుమారు రూ. 9 కోట్లతో మరమ్మతు పనులు మొదలుపెట్టారు.

ప్రతిపాదిత పనులు ఇలా..

అర్బన్‌లో 1, 2, 3, 4, 5, 6, 7, 8 డివిజన్లలో పాడైన రోడ్ల మరమ్మతులకు రూ 9.70 లక్షలు కేటాయించారు. గుంతలు పూడ్చడంతోపాటు అవసరమైన చోట అదనంగా రోడ్డు వేస్తారు. 1, 3, 4 డివిజన్లలో సీసీ రోడ్డు బాగు చేసేందుకు, పక్కన కాలువలు పనులకు రూ. 9.5 లక్షలు వెచ్చించనున్నారు. 2, 5, 6, 8 డివిజన్లలో పాడైన కాలువల పనులు చేపట్టేందుకు రూ 9.90 లక్షలు, 13వ డివిజన్‌లో సీసీ రోడ్డు నిమిత్తం రూ. 1.90 లక్షలు, 10వ డివిజన్‌లో గుంతలు పూడ్చేందుకు రూ. 3.75 లక్షలు, 11, 12, 16 రోడ్ల ఏర్పాటుకు రూ. 8.95 లక్షలు, 15వ డివిజన్‌లో సీసీ రోడ్డు కోసం రూ. 3.50 లక్షలు, 14వ డివిజన్‌లో రూ. 2.85 లక్షలు, 10వ డివిజన్‌లో బీటీ రోడ్డు నిర్మాణానికి రూ. 9.95 లక్షలు, 9వ డివిజన్‌లో తారకరామ, సాయినగర్‌లలో కాలువల నిర్మాణానికి రూ. 9.80 లక్షలు, 33 నుంచి 40 డివిజన్లలో గుంతలు బాగుజేసేందుకు రూ. 8.10 లక్షలు, కాలువల మరమ్మతులకు రూ. 5 లక్షలు కేటాయించారు. 46 నుంచి 50 డివిజన్లలో రోడ్లు, కాలువల నిమిత్తం రూ. 11.70 లక్షలు, 41 నుంచి 45 వరకు సీసీ రోడ్డు కోసం రూ. 6.10 లక్షలు వెచ్చిస్తున్నారు. ఇప్పటికే టెండర్ల ప్రక్రియ పూర్తిచేసి ఆయా డివిజన్లలో పనులు ప్రారంభించారు.

THE ARYAPURAM CO-OPERATIVE URBAN BANK Ltd.
REG No:3127
D.No.20-23-8, Opp: BSNL Sanchar Bhavan,
Near Gokavaram Bus Stand, Rajamahendravaram-533104, E.G..Dt.

TENDER NOTICE

No:ACUB/MIS/2025-26/1

Sealed quotations are invited from reputed and experienced vendors for the Supply and Installation of a CCTV System, with a comprehensive warranty and service period of two (2) years, as per the specifications mentioned below for 5 Branches at present.

SL.No.	MAKE	DESCRIPTION	Qty
1	HIKVISION	16 CH NVR 2-SATA Interfaces, MODEL: DS-7716 NxI-K2	1
2	SECURUS	Full HD1080P COLOR DOME IR 5MP IP IR CAM	5
3	SECURUS	Full HD1080P COLOR BULLET IR 5MP IP IR CAM	5
4	WD	Western Digital 10 TB (For 180 days footage)	1
5	SECUREYE	16 PORT SWITCH POE 2 Port Giga	1
6	ANY	CAMERA pvc box and Connectors etc.,	10
7	D-LINK	Cat 6 305 mtr Bundle	1
8		4U Wallmount 450mm Depth Rack for NVR (OPTIONAL)	1
9		Installation and Commissioning (Cable Laying with conceal)	10

Sealed quotations must be submitted on or before 12-11-2025 to The Secretary, D.No 20-23-8, Near Gokavaram Bus Stand, Opp Sanchar Bhavan, Rajamahendravaram - 533104, by hand or by courier.
Dt.06-11-2025 Sd/- Secretary

(c) eenadu

రాజమహేంద్రవరం గ్రామీణం

• రాజమహేంద్రవరం గ్రామీణం • రాజానగరం • అనపర్తి

తొమ్మిది గంటలు నిలిచిన విద్యుత్తు సరఫరా

అధికారుల తీరుపై అసంతృప్తి

దేవీచౌక్, న్యూస్‌టుడే: విద్యుత్తుశాఖ అధికారులు ఇస్తున్న ప్రకటనలకు చేస్తున్న పనులకు పొంతన ఉండటం లేదు. బుధవారం రాజమహేంద్రవరం గ్రామీణం కొంతమూరులోని పలు ప్రాంతాల్లో ఉదయం నుంచి సాయంత్రం వరకు 9 గంటలపాటు విద్యుత్తు సరఫరా నిలిచి పోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. అత్యవసర మరమ్మతుల కోసం ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు విద్యుత్తు సరఫరా నిలిపివేస్తున్నట్లు రెండు రోజుల ముందే ప్రకటించారు. అయితే గంట ముందుగా ఉదయం 9 గంటలకు నిలిపివేసి ఐదు గంటలు ఆలస్యంగా సాయంత్రం 6 గంటలకు సరఫరా పునరుద్ధరించారు. దీనిపై స్థానికులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.

7న వికాస ఉద్యోగ మేళా

మోరంపూడి, న్యూస్‌టుడే: వికాస ఆధ్వర్యంలో ఈనెల 7న మోరంపూడి బాజల్ గార్డెన్స్‌లోని శ్రీమతి జాస్తి బుల్లెమ్మాయి కళాశాలలో జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు కళాశాల డైరెక్టర్ చిట్టూరి వెంకటేశ్వరరావు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. డెక్కన్ కెమికల్స్, ఇసుజు, ఫాక్స్‌కాన్ కంపెనీలు పాల్గొంటాయన్నారు. పది, ఇంటర్, డిగ్రీ, ఐటీఐ, డిప్లమా, బీటెక్‌లో ఉత్తీర్ణులైన 35 సంవత్సరాల లోపు వయసు స్త్రీ, పురుషులు పాల్గొనవచ్చుని తెలిపారు. ఎంపికైన వారికి రూ.13,500 నుంచి రూ.20,000ల వరకు వేతనం ఉంటాయని వికాస అధికారులు తెలిపారు

పతకాలు సాధించిన విద్యార్థులతో ఏఎస్పీ మురళీకృష్ణ

ప్రతిభ కనబరిచి.. పతకాలు సాధించి

ధవళేశ్వరం, న్యూస్‌టుడే: ఏలూరు సీఆర్ఆర్ కళాశాలలో జరిగిన నేషనల్ కరాటే ఛాంపియన్ షిప్ పోటీల్లో రాజమహేంద్రవరం గ్రామీణ విద్యార్థులు ప్రతిభ కనబరచి పతకాలు సాధించారు. వీరికి ఏఎస్పీ మురళీకృష్ణ చేతుల మీద జ్ఞాపికలు, ధ్రువపత్రాలు అందజేశారు. విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లోనూ రాణించాలని సూచించారు. కరాటే కోచ్‌లు అరుణ్‌కుమార్, సుధీర్ తదితరులు పాల్గొన్నారు.

మలుపులు తీస్తున్నాయ్ ప్రాణాలు

పరిశీలన

రాజానగరం, కోరుకొండ, బొమ్మూరు న్యూస్‌టుడే : దివాన్‌చెరువు - పుణ్యక్షేత్రం మధ్య 12 కి.మీ ర.భ శాఖ రహదారి ప్రమాదాలకు నిలయంగా మారింది. ఈ రహదారిలో చిన్న, పెద్ద కలిపి సుమారు 29 వరకు మలుపులు ఉన్నాయి. వీటిలో ఏడు అత్యంత ప్రమాదకరమైనవి. ఏ మాత్రం అజాగ్రత్తగా వాహనాలు నడిపినా ప్రమాదాలబారిన పడటం ఖాయం.

ప్రధానమార్గం కావడంతో..

సుమారు 10 గ్రామాల ప్రజలకు, వ్యాపారులకు జాతీయ రహదారిని చేరుకునేందుకు దివాన్‌చెరువు - పుణ్యక్షేత్రం ఒక్కటే మార్గం. ఆయా గ్రామాల ప్రజలు, వ్యాపారులు, ఇతరులు జాతీయ రహదారిని చేరుకుని అటు కాకినాడ ఇటు తుని, విశాఖపట్నం, ఏలేశ్వరం వైపునకు, ఇటు రాజమహేంద్రవరం వైపునకు వెళ్లేందుకు ఇదే ప్రధాన మార్గం. దీంతో ప్రయాణికులు నిత్యం రాకపోకలు సాగిస్తుంటారు. మలుపుల వద్ద తుప్పలు విపరీతంగా పెరగడంతో ఎదురుగా వచ్చే వాహనాలు కనిపించక కొన్ని, తప్పుకొనేందుకు వీలు లేక మరికొన్ని ప్రమాదాలు జరిగి ప్రయాణికులు మృత్యువాత పడుతున్నారు. ఈ విషయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటానని ఎంపీడీవో జె.ఎ.ఝాన్సీ తెలిపారు.

శ్రీకృష్ణపట్నం - భూపాలపట్నం మధ్య ప్రమాదకర మలుపు

కోటికేశవరం- రాఘవాపురం రోడ్డులో ఇలా

కోరుకొండలో..

కోరుకొండ మండలంలో శ్రీరంగపట్నం - రాఘవాపురం, రాఘవాపురం - కోటికేశవరం, బొల్లెద్దుపాలెం, దోసకాయలపల్లి - నిడిగట్ల, గాదరాడ - కణుపూరు గ్రామాల మధ్య రహదారి మలుపులు ప్రమాదకరంగా ఉన్నాయి.

బొమ్మూరులో..

బొమ్మూరు నుంచి రాజుపాలెం వెళ్లే రోడ్లో మహిళా ప్రాంగణం సమీపంలో ఉన్న మలుపు ప్రమాదకరంగా ఉంది. వీధి దీపాలు లేకపోవడం వల్ల రహదారిలో ఉన్న గుంతలు కనిపించక వాహనదారులు ప్రమాదాల బారిన పడుతున్నారు.

కామర్స్ అతిథి అధ్యాపక పోస్టుకు దరఖాస్తులు

శ్యామలా సెంటర్: రాజమహేంద్రవరం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఖాళీగా ఉన్న కామర్స్ సబ్జెక్టులో అతిథి అధ్యాపక పోస్టుకు అర్హులైన అభ్యర్థుల నుంచి దరఖాస్తులు కోరుతున్నట్లు ప్రిన్సిపల్ ఎన్ఎస్‌వీఎల్ నరసింహం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆసక్తిగల అభ్యర్థులు ఈనెల 7వ ఏదీ సాయంత్రంలోగా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

నేడు విద్యుత్తు సరఫరాకు అంతరాయం

సీతానగరం(కోరుకొండ), న్యూస్‌టుడే: సీతానగరం మండలం ముగ్గళ్ల విద్యుత్తు ఉపకేంద్రం పరిధిలో పలు గ్రామాలకు గురువారం విద్యుత్తు సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందని విద్యుత్తు శాఖ ఈఈ నటరాజన్ తెలిపారు. సీతానగరం మండలం రఘుదేవపురం, నల్గొండ గ్రామాల్లోనూ, కోరుకొండ మండలం కోటి గ్రామానికి ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు విద్యుత్తు ఉండదన్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

బిక్కవోలు, న్యూస్‌టుడే: బిక్కవోలులో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి బుధవారం ప్రారంభించారు. అనంతరం ఖరీఫ్ సీజన్ 2025-26 సంవత్సరానికి మద్దతు ధరలపట్టిక కరపత్రాన్ని ఆవిష్కరించారు. మండల తెదేపా అధ్యక్షుడు పడాల వెంకట రామారెడ్డి, ఎంపీపీ సుమ, తదితరులు పాల్గొన్నారు.

పంచాయతీ హెచ్చరిక బోర్డు ఏర్పాటు

రాజానగరం, న్యూస్‌టుడే : దివాన్‌చెరువులో మిథిలనగర్ పేరుతో వేసిన రెండు ఎకరాల లేఅవుట్‌కు సంబంధించి పంచాయతీకి ఇవ్వాల్సిన 20 సెంట్ల కామన్‌సైట్‌ను ఆక్రమించుకునేందుకు కొందరు ప్రయత్నించారు. దీంతో పంచాయతీ కార్యదర్శి హనుమంతరావు కూటమి నాయకుల సహకారంతో సదరు 20 సెంట్ల స్థలం ఆక్రమణకు గురికాకుండా పంచాయతీ హెచ్చరిక బోర్డును ఆ స్థలంలో ఏర్పాటు చేశారు.

బొమ్మూరు శివాలయంలో

అనపర్తి దుర్గమ్మతల్లి ఆలయంలో పూజల్లో మహిళలు

రాజానగరంలో జ్వాలా తోరణం

బలభద్రపురంలో..

కార్తిక పౌర్ణమి.. శివనామ స్మరణ..

బొమ్మూరు, రాజానగరం, అనపర్తి గ్రామీణం, బిక్కవోలు, న్యూస్‌టుడే: కార్తిక పౌర్ణమి సందర్భంగా బొమ్మూరు గౌరిచంద్రమౌళీశ్వరుడి ఆలయంలో బుధవారం తెల్లవారుజాము నుంచి అభిషేకాలు నిర్వహించారు. • రాజానగరంలోని వాసవి కన్యకాపరమేశ్వరి అమ్మవారి ఆలయంలో ఆలయ కమిటీ అధ్యక్షులు మండవిల్లి వెంకటేశ్వరరావు, కాశీ అన్నపూర్ణ దంపతులు 102 కలశాలతో అభిషేకం నిర్వహించారు. దివాన్‌చెరువులోని ద్వాదశజ్యోతిర్లింగాల ఆలయం వద్ద బుధవారం రాత్రి జ్వాలాతోరణం కార్యక్రమాన్ని ఆలయ కమిటీ ఆధ్వర్యంలో వైభవంగా నిర్వహించారు.. •అనపర్తి పాతవూరులోని శ్రీదేవిభూదేవి సమేత జనార్దనస్వామి ఆలయంలో స్వామివారిని ప్రత్యేకపూలతో అలంకరించారు. • అనపర్తి అయ్యప్పస్వామి ఆలయంలో పూజలు చేశారు. అనపర్తి కొత్తూరులో ఎంపీడీవో రామకృష్ణారెడ్డి ఆధ్వర్యంలో బుధవారం కార్తిక వనసమారాధన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్యే రామకృష్ణారెడ్డి పాల్గొని అధికారులు, కూటమినాయకులతో కలిసి ఉసిరిచెట్టు వద్ద ప్రత్యేక పూజలు చేశారు. • అనపర్తి పాతవూరు ఉమారామలింగేశ్వరస్వామి ఆలయం వద్ద జ్వాలా తోరణం కార్యక్రమాన్ని బుధవారం రాత్రి వైభవంగా నిర్వహించారు. ఆలయ ప్రాంగణంలో ఉన్న దుర్గమ్మతల్లి ఆలయం వద్ద సుమారు 600 మహిళలు సామూహిక లక్షకుంకుమార్చన పూజలు నిర్వహించారు. •: బిక్కవోలు గోలింగేశ్వరస్వామి, బలభద్రపురం ఉమారామలింగేశ్వరస్వామి, బలభద్రపురంలో ద్వాదశలింగాల దేవాలయంలో పూజలు జరిగాయి.

అనపర్తిలో పడిపూజలో పాల్గొన్న స్వాములు

పీఠంలో వైభవంగా చండీ హోమం

కోరుకొండ: మండలంలోని గాదరాడ ఓం శివశక్తి పీఠంలో బుధవారం చండీ హోమం వైభవంగా జరిగింది. ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ, వెంకటలక్ష్మి దంపతులు, కుటుంబ సభ్యులు హోమాన్ని నిర్వహించారు.

చండీ హోమంలో పాల్గొన్న ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ

సీఎం సహాయనిధి చెక్కుల పంపిణీ

కడియం: వైద్యఖర్చుల భారం మోయలేని ఆపన్నుల పాలిట సంజీవనిగా ముఖ్యమంత్రి సహాయనిధి నిలిచిందని గ్రామీణ ఎమ్మెల్యే, తెదేపా రాష్ట్ర పొలిట్‌బ్యూరో సభ్యుడు గోరంట్ల బుచ్చయ్యచౌదరి అన్నారు. ఆ మేరకు ఆయన నివాసంలో బుధవారం నియోజకవర్గానికి చెందిన 15మందికి సీఎం సహాయనిధితో మంజూరైన రూ.11.89లక్షల విలువైన చెక్కులను ఆయన స్థానిక నేతలతో కలిసి పంపిణీ చేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ 2014-19 మధ్య రూ.12 కోట్ల నిధులు సహాయనిధి పేరిట మంజూరు చేశామన్నారు. ఇప్పటి వరకూ రూ.2.56కోట్లను 226 మందికి వైద్యఖర్చులుగా అందించామన్నారు. ఈ ఏడాది నుంచి ప్రతి కుటుంబానికి రూ.25లక్షల బీమా పథకానికి శ్రీకారం చుట్టనున్నట్లు తెలిపారు. ఏపీఐఐసీ డైరెక్టర్ మార్గాని సత్యనారాయణ, ఏఎంసీ ఛైర్మన్ మార్ని వాసుదేవరావు, మత్సేటి ప్రసాద్, పిన్నమరెడ్డి ఈశ్వరుడు, తదితరులు పాల్గొన్నారు.

లబ్ధిదారులతో ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్యచౌదరి

రంగంపేట సీసీ రోడ్డుకు శంకుస్థాపన

రంగంపేట: రంగంపేటలోని దండుగంగమ్మ తల్లి ఆలయం వద్ద బుధవారం రూ.3లక్షల అంచనాతో సీసీ రోడ్డు పనుల నిర్మాణానికి శ్రీకారం చుట్టారు. పీఏసీఎస్ అధ్యక్షుడు గారపాటి రాంబాబు, కూటమి నాయకులు వి.వి.వి.శేషగిరిరావు, మండవిల్లి గుప్తా ప్రారంభించారు.

బహిరంగ వేలం

తేది: 07-11-2025 (శుక్రవారం)

Veh. No.	Vehicle Description	Year
AP05TD4554	TOYOTA INNOVA-P	2015
AP39TK2933	MAHINDRA 575 DI	2020
AP39W4924	MAHINDRA BOLERO POWER PLUS	2018
AP39EL5779	MAHINDRA 475 DI XP PLUS	2020
AP39TP9991	AL BADA DOST i4 BS6	2020
AP28TD4875	AL DOST	2013
AP39TT5351	MARUTI DZIRE TOUR S BS6 PETROL	2020
AP39VD5225	AL 3525 BS6 FBT-T	2023
AP05TV1847	MARUTI ERTIGA-P	2015
AP31TP2395	TATA MAGIC EXPRESS-P	2018
AP39TR7448	AL DOST PLUS BS6	2021
AP39TL6049	TOYOTA ETIOS DIESEL-P	2012
AP31TD2020	TATA LPT 3118 CUMMINS FBT	2012

వేలం జరుగు ప్రదేశం

శ్రీరామ్ ఆటోమాల్ ఇండియా Ltd., NH-16, భారత్ పెట్రోల్ బంక్ ఎదురుగా, రాజానగరం, రాజమండ్రి, E.G.Dt.

శ్రీరామ్ ఫైనాన్స్ Ltd.,

D.No. 54-9-8, A.V.అప్పారావు రోడ్, రాజమండ్రి,

0883-2465088, 98499 81384

దుర్వాసనతో ఇక్కట్లు

పిడింగొయ్యి పంచాయతీ, గణేష్ నగర్‌లో వీధిలో చెత్తకుప్పలుగా పేరుకుపోయింది. పందులు, కుక్కల సంచారం పెరిగిపోవడంతో ఆ ప్రాంతమంతా చెల్లాచెదురు చేస్తున్నాయి. దీంతో దుర్వాసన వస్తోంది. అధికారులు స్పందించి చెత్తను తొలగించాలని స్థానికులు కోరుతున్నారు.

– న్యూస్‌టుడే, మోరంపూడి

పొంచి ఉన్న ప్రమాదం

కడియంలో తూర్పుడెల్టా ప్రధాన కాలువపై ఉన్న వంతెన అధిక ట్రాఫిక్‌తో రద్దీగా ఉంటుంది. ఈ వారధి మీదుగా వీరవరం, దుళ్ల, మండపేట, వెదురుమూడి, కోనసీమ జిల్లాలకు వాహనదారులు ప్రయాణాలు సాగిస్తారు. వంతెనకు కనీస మరమ్మతులు చేయక పోవడంతో రోడ్డు మధ్యలో గుంతలు పడి, ప్రమాదకర ఇనుపచువ్వలు పైకితేలి దర్శనమిస్తున్నాయి. దీంతో గుంతలు కనిపించక వాహనదారులు ప్రమాదాల బారిన పడుతున్నారు.

– న్యూస్‌టుడే, కడియం

పాఠశాలలో ప్రారంభమైన భోజనశాల

భోజనశాలలో భోజనం చేస్తున్న విద్యార్థులు

సీతానగరం(కోరుకొండ), న్యూస్‌టుడే: వెదుళ్లపల్లిలో బొల్లి మునియ్య మెమోరియల్ ఉన్నత పాఠశాలలో దాతల సహకారంతో భోజనశాలను ఏర్పాటు చేశారు. ప్రొలిఫిక్స్ ప్రైవేట్ లిమిటెడ్ అధినేత సత్య బొల్లి రూ.6 లక్షల వ్యయంతో నిర్మించిన భోజనశాలను సర్పంచి పెందుర్తి బుజ్జియ్య చౌదరి, విద్యా కమిటీ ఛైర్మన్ పడాల వరలక్ష్మి బుధవారం ప్రారంభోత్సవం చేశారు. తమ పాఠశాలలో ఈ కార్యక్రమాలు చేపట్టడానికి సహకరించిన నీరుకొండ వీరన్నచౌదరి, దాత బొల్లి సత్యలకు గ్రామపెద్దలు, ఉపాధ్యాయులు, విద్యార్థులు కృతజ్ఞతలు తెలిపారు.

దశలవారీ జీజీహెచ్‌లో సమస్యల పరిష్కారం

రాజమహేంద్రవరం వైద్యం : రాజమహేంద్రవరంలోని జీజీహెచ్‌లో సమస్యలు దశవారీగా పరిష్కరించినట్లు ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ పేర్కొన్నారు. ఆయన బుధవారం జీజీహెచ్‌ను సందర్శించారు. ఆయనకు సూపరింటెండెంట్ డాక్టర్ పీవీవీ సత్యనారాయణ స్వాగతం పలికారు. ఆసుపత్రిలోని వార్డులు, ఓపీ విభాగాలు, క్యాజువాలిటీని పరిశీలించి వైద్యులతో సమావేశమయ్యారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ సీఎస్ఆర్, ఆసుపత్రి నిధులతో జీజీహెచ్‌ను ఆధునికీకరిస్తున్నామన్నారు. త్వరలో సీసీబీ భవనాన్ని మంత్రి సత్యకుమార్ యాదవ్‌తో కలిసి ప్రారంభిస్తామన్నారు. రాత్రి సమయాల్లో అత్యవసర విభాగంలో ఉండే సిబ్బంది సక్రమంగా స్పందించడం లేదని తన దృష్టికి వచ్చిందని, సరిదిద్దుకోకుంటే చర్యలు తప్పవన్నారు. వైకాపా జీజీహెచ్‌ను కూడా ఓ ఏటీఎంలా చూసిందని ఆరోపించారు. మార్చురీ ఆధునికీకరణకు రూ.2 కోట్లతో చర్యలు చేపడుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎంవో డాక్టర్ సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

నాయకులు కొత్త విషయాలు నేర్చుకోవాలి: నల్లమిల్లి

బిక్కవోలు, న్యూస్‌టుడే: నాయకులు ఎప్పటికప్పుడు కొత్త విషయాలు నేర్చుకుంటూ కొత్త ఆలోచనా విధానంతో ఉండాలని ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి అన్నారు. బిక్కవోలు ఎంపీడీ కార్యాలయంలో పార్టీ కార్యకర్తల సమావేశం బుధవారం నిర్వహించారు. ఈసందర్భంగా నాయకులు పలు సమస్యలు ఆయన దృష్టికి తీసుకువచ్చారు. యూరియా కొరత, లక్ష్మీగణపతి, గోలింగేశ్వర స్వామి దేవాలయాలకు మరుగుదొడ్లు సౌకర్యం కల్పించాలని కోరారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ఇప్పటికే రూ.92 కోట్లతో కేంద్రానికి ప్రతిపాదనలు పంపామని, మంజూరయ్యేందుకు కృషి చేస్తున్నామన్నారు. కార్యకర్తల సౌలభ్యం కోసం, వారి సమస్యల పరిష్కారం కోసం ఈ కార్యక్రమం చేపట్టామని ప్రతి మండలంలోను నెలలో రెండు రోజులు ఇది చేపడుతున్నట్లు తెలిపారు. ఎంపీపీ తేతలి సుమ, ఏఎంసీ ఛైర్‌పర్సన్ సూర్యకుమారి, మాజీ ఎంపీపీ బేరా వేణమ్మ, ఎంపీడీవో, తహసీల్దార్ తదితరులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే రామకృష్ణారెడ్డి

రూ.7 లక్షల చెక్కు అందజేత

బిక్కవోలు, న్యూస్‌టుడే: రైసుమిల్లులో పని చేస్తూ, ప్రమాదవశాత్తు గాయపడి మృతి చెందిన కురుమల్ల వీరబాబు కుటుంబానికి మిల్లు యాజమాన్యం సమకూర్చిన రూ. ఏడు లక్షల చెక్కును ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి బుధవారం అందించారు.

నిధుల విడుదలకు ప్రత్యేక చర్యలు

కడియం, న్యూస్‌టుడే: పొట్టిలంకలో ప్రారంభానికి నోచుకోని ఆరోగ్య కేంద్రం శీర్షికతో ఈనాడు బుధవారం వార్తను ప్రచురితమైంది. స్పందించిన డీఎల్‌డీవో వీణాదేవి ఎంపీడీవో రమేశ్‌తో కలిసి ఆరోగ్య కేంద్రాన్ని పరిశీలించారు. పూర్తి వినియోగంలోకి తీసుకువచ్చేందుకు అడ్డంకిగా మారిన పనులపై ఆమె ఆరా తీశారు. అసంపూర్తి పనులకు 15వ ఆర్థిక సంఘ నిధులు కేటాయించనున్నట్లు ఆమె వివరించారు. కలిదిండి గోవిందు, కొత్తపల్లి వెంకటేశ్వరరావు, గ్రామకార్యదర్శి తదితరులు పాల్గొన్నారు.

ఆరోగ్య కేంద్రాన్ని పరిశీలించిన డీడీవో వీణాదేవి

సమావేశంలో మాట్లాడుతున్న అనిల్‌కుమార్

సృజనాత్మక దృక్పథాన్ని అభివృద్ధి చేసుకోవాలి

రాజానగరం, న్యూస్‌టుడే : విద్యార్థులు కొత్త ఆలోచనలను వాస్తవరూపంలోకి తీసుకురావడానికి సృజనాత్మక దృక్పథాన్ని అభివృద్ధి చేసుకోవాలని అమరావతి సాఫ్ట్‌వేర్ ఇన్నోవేషన్స్ ప్రైవేట్ లిమిటెడ్ వ్యవస్థాపకులు, మేనేజింగ్ డైరెక్టర్ అనిల్‌కుమార్ చింతా అన్నారు. జీజీయూలో ఐడియాస్ టు ఇంపాక్ట్ అనే అంశంపై ఒకరోజు కార్యశాల బుధవారం నిర్వహించారు.

చికిత్సా రంగంలో రేడియాలజీ ఓ విప్లవం

రాజానగరం, న్యూస్‌టుడే : జాతీయ రేడియాలజీ సాంకేతిక వారోత్సవాల సందర్భంగా స్కూల్ ఆఫ్ హెల్త్ సైన్సెస్ (జీజీయూ) ఒక రోజు సదస్సు నిర్వహించింది. ఈ సదస్సుకు జీఎస్ఎల్ వైద్య కళాశాలలోని రేడియోలజీ విభాగానికి చెందిన డా.ధృతి అంకిత రీసోర్స్‌పర్సన్‌గా హాజరయ్యారు. వ్యాధి నిర్ధారణ విషయంలో, చికిత్సా రంగంలో రేడియోలజీ ఒక విప్లవం అని డా.ధృతి అన్నారు. జీఎస్ఎల్ ఆసుపత్రికి చెందిన రేడియోగ్రాఫర్ జి.ఎస్.ఆర్.మూర్తి ఎంఆర్ఐ పని విధానం, రేడియేషన్, రక్షణ యొక్క జీవప్రభావాల గురించి వివరించారు.

మండల కమిటీ సమీక్ష సమావేశం

రాజానగరం, న్యూస్‌టుడే : త్వరలో నిర్వహించనున్న స్థానిక సంస్థల ఎన్నికలలో మండలం నుంచి కనీసం 15 పంచాయతీలలో భాజపా అభ్యర్థులు విజయం సాధించేలా ప్రణాళికలు తయారు చేసుకోవాలని భాజపా రాజానగరం మండలం ఇన్‌ఛార్జ్ కె.పి.ఆర్.చౌదరి, అడబాల గణపతి సూచించారు. భాజపా మండల శాఖ అధ్యక్షుడు ఆళ్ల శివనాగరాజు ఆధ్వర్యంలో బుధవారం భాజపా మండల కమిటీ సమీక్షా సమావేశం నిర్వహించారు. కార్యక్రమానికి హాజరైన కె.పి.ఆర్.చౌదరి, గణపతి మాట్లాడారు.

యువమోర్చా నూతన కమిటీతో భాజపా నాయకులు

రైలు ఢీకొని గుర్తుతెలియని వ్యక్తి మృతి

వి.ఎల్.పురం, న్యూస్‌టుడే: పట్టాలు దాటుతుండగా రైలు ఢీకొని గుర్తుతెలియని వ్యక్తి మృతి చెందాడు. స్థానిక ధవళేశ్వరం హార్లిక్స్ ఫ్యాక్టరీ సమీపంలో బుధవారం ఈ సంఘటన చోటు చేసుకుంది. రాజమహేంద్రవరం జీఆర్పీ హెచ్‌సీ విజయభాస్కర్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం మృతుడి వయసు 50 ఏళ్లు ఉంటుంది. నలుపు రంగు ప్యాంటు, నీలం రంగు పొడుగు చేతుల చొక్కా ధరించి ఉన్నాడు. దుస్తులను బట్టి సెక్యూరిటీ గార్డు అయి ఉండవచ్చని భావిస్తున్నారు. అతడు ఎక్కడి వాడనేది ఇంకా తెలియలేదని, మృతుడి వివరాలు తెలిసినవారు 0883-2442821, 9959763463 నంబర్లకు ఫోన్ చేసి సమాచారం అందించాలని కోరారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వాసుపత్రికి తరలించి కేసు దర్యాప్తు చేస్తున్నామన్నారు.

యువతా.. ఏఐ పిలుస్తోంది!

●యువ ఏఐ గ్లోబెల్ యూత్ ఛాలెంజ్ పథకం

మీ కోసం

రాజానగరం, న్యూస్‌టుడే: ప్రపంచమంతా కృత్రిమ మేధస్సు దిశగా పరిగెడుతోంది. ఈ నేపథ్యంలో యువతను ప్రోత్సహించేందుకు తాజాగా యువ ఏఐ గ్లోబల్ యూత్ ఏఐ ఛాలెంజ్ పథకాన్ని కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టింది. ఈ పోటీలో పాల్గొనే విద్యార్థులు నిజజీవితంలో ఎదుర్కొనే సమస్యలకు ఏఐ ఆధారిత పరిష్కారాలు చూపాల్సి ఉంటుంది. ఎంపికైన ప్రాజెక్టులను 2026 ఫిబ్రవరిలో నిర్వహించే గ్లోబెల్ ఏఐ సమ్మిట్‌లో ప్రదర్శిస్తారు.

అర్హతలు

యువ ఏఐ గ్లోబెల్ యూత్ ఛాలెంజ్‌లో పాల్గొనేందుకు 13 నుంచి 21 మధ్య వయసు ఉండాలి. కృత్రిమ మేధ పరిజ్ఞానం, సృజనాత్మకత ఆలోచనలు, బాధ్యతాయుత వినియోగ పద్ధతులకు సంబంధించి ఆలోచనలు చేయాలి. తద్వారా రూ.85 వేల నగదు తో పాటు, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ, నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఎలక్ట్రానిక్స్ ఆధ్వర్యంలో నిర్వహించే ఏఐ నిపుణుల కార్యశాలలో పాల్గొనవచ్చు.

రూపొందించాల్సిన అంశాలు

వ్యక్తి గతంగా, ఇద్దరు కలసి గాని వ్యవసాయం, పరిశ్రమలు, రవాణా, స్మార్ట్ ఎకో సిస్టమ్స్, గ్రీన్ ఎనర్జీ, సుస్థిర నగరాలు వంటి అంశాల్లో ప్రాజెక్టులు రూపొందించాల్సి ఉంటుంది. ప్రాజెక్టు మెరుగుదల, ముఖాముఖి ద్వారా విజేతలను ఎంపిక చేస్తారు.

బహుమతులు:

● ప్రథమ బహుమతిగా మూడు బృందాలకు రూ.15 లక్షలు, ద్వితీయ బహుమతిగా రూ.10 లక్షలు, ప్రత్యేక బహుమతిగా రెండు బృందాలకు రూ.ఐదు లక్షలు అందజేస్తారు. ● 13-17 ఏళ్ల మధ్య వయసు వారికి వారి తల్లిదండ్రుల ఖాతాలో, 18-21 ఏళ్ల మధ్య వయసు వారికి వారి బృంద సారథి ఖాతాలో జమచేస్తారు. ● సమ్మిట్‌కు హాజరయ్యే వారికి ప్రయాణం, వసతి సౌకర్యాలు కల్పిస్తారు. ● ప్రాజెక్టు నిపుణులు అంగీకరిస్తే ప్రభుత్వం దత్తత తీసుకునే అవకాశం ఉంటుంది.

● దరఖాస్తు చేసుకునేందుకు ఈ నెల 30 వరకు అవకాశం ఉంది. http://impact.indiaai.gov.in ద్వారా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవచ్చు.

దస్తావేజులు పోయినవి

కడియం గ్రామ కాపురస్తులు తామేశ్ల శ్రీనివాస్, తండ్రి సుబ్బారావ్ అను వారికి తూర్పుగోదావరి జిల్లా, కడియం మండలం, కడియం గ్రామం తాలూకు, 9వ బ్లాకు, సర్వే నెం.115/1 రు నందు చ॥గ॥72.41 లు మరియు సదరు సర్వే నంబర్లో చ॥గ॥71.60 నివేశ స్థలంలో డాబా ఇల్లు కలదు. [illegible] 2660/2004 [illegible] 2624/2004 [illegible] State Bank of India, Kadiyam Branch [illegible]

Bank Address: State Bank of India Kadiyam Branch, Kadiyam Mandal, East Godavari District, Andhra Pradesh, Pin Code: 533126.

ప్రకటన

[illegible]

రాజమండ్రి, 05-11-2025.

PLN PRASAD, B.COM., B.L.
P.DAKSHINA MURTHY, M.S.A., LL.B.
ADVOCATES, RAJAHMUNDRY
CELL: 9849587025.

గ్రామ పంచాయతీ కార్యాలయం, మిర్తిపాడు

బహిరంగ వేలం ప్రకటన

తూర్పుగోదావరి జిల్లా, సీతానగరం మండలం, మిర్తిపాడు గ్రామ [illegible] చేపల చెరువు యందు చేపలు వేసి పెంచుకునే హక్కును 01-07-2025 నుండి 30-06-2028 వరకు అనగా 3 సంవత్సరములకు (1435, 1436 మరియు 1437 ఫసలీలు) [illegible] 07-11-2025 శుక్రవారం ఉదయం 10.30 గంటలకు మిర్తిపాడు గ్రామ [illegible]

వ. నెం	చెరువు పేరు	కాల పరిమితి	కనీస ధర	డిపాజిట్
1	[illegible]	01-07-2025 నుండి 30-06-2028 వరకు	21,00,000	4,20,000

[illegible]

బంగారు సత్యవతి, సర్పంచ్, గ్రామ పంచాయతీ, మిర్తిపాడు.

(c) eenadu

కొవ్వూరు
• కొవ్వూరు • నిడదవోలు • గోపాలపురం

దాశరథి ఆశయాలను ఆదర్శంగా తీసుకోవాలి

నిడదవోలు, న్యూస్‌టుడే: ప్రముఖ కవి, రచయిత దాశరథి కృష్ణమాచార్య ఆశయాలను యువత ఆదర్శంగా తీసుకోవాలని నిడదవోలు ప్రభుత్వ ఉన్నత పాఠశాల తెలుగు ఉపాధ్యాయురాలు ఎస్. రోజామణి అన్నారు. జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో బుధవారం దాశరథి వర్ధంతిని నిర్వహించారు. చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. జన విజ్ఞాన వేదిక జిల్లా గౌరవాధ్యక్షుడు యల్లపు పైడియ్య మాట్లాడుతూ దాశరథి తన రచనల ద్వారా జాతీయ భావాన్ని పెంపొందించారన్నారు. ఉపాధ్యాయులు భార్గవ్‌కృష్ణ, రామకృష్ణ, గ్రంథపాలకుడు శ్రీనివాసరావు, ప్రభాకరం తదితరులు పాల్గొన్నారు.

రైతులు మద్దతు ధర పొందాలి

కరపత్రాన్ని చూపుతున్న అధికారులు, నాయకులు

తాళ్లపూడి, న్యూస్‌టుడే: రైతు సేవాకేంద్రాల్లో ధాన్యం విక్రయించి రైతులు మద్దతు ధర పొందాలని తెదేపా మండల అధ్యక్షుడు నామన పరమేశ్వరరావు తెలిపారు. మండలంలోని తాడిపూడిలో సొసైటీ అధ్యక్షుడు నామా కొండబాబు ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని బుధవారం ప్రారంభించారు. రైతులు పండించిన పంటలకు మద్దతు ధరలు తెలిపే గోడపత్రికను ఆవిష్కరించారు. ఏవో రుచిత, సొసైటీ సభ్యులు రంగనాయకులు, వెంకటరమేష్, కార్యదర్శి బొర్రా రామచంద్రం, నాయకులు ఉడతా వీరేంద్ర, నరేంద్రకుమార్ పాల్గొన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా

మీ సమస్యలను ఈ ఫోన్ నంబర్లకు తెలపండి: తాళ్లపూడి: 80085 74498
ఉ. 10 - మ. 1 ఉండ్రాజవరం: 80085 74503, నల్లజర్ల: 97011 37112

ప్రధాన కూడలిలో వ్యర్థాలు

సమస్య: గాంధీబొమ్మ వీధి నుంచి గీతామందిరానికి వెళ్లే నాలుగు రహదారుల ప్రధాన కూడలిలో వ్యర్థాలు గుట్టలుగా పేరుకుపోయాయి. దుర్వాసన రావడంతో రాకపోకలు సాగించేవారు ఇబ్బందులు పడుతున్నారు. - స్థానికులు

సమాధానం: ప్రధాన కూడలిలో ఉన్న వ్యర్థాలను తొలగించి, రాకపోకలు సాగించేవారికి ఇబ్బందులు లేకుండా చేస్తాం. - వీరన్న, పంచాయతీ కార్యదర్శి, తాళ్లపూడి

- న్యూస్‌టుడే, తాళ్లపూడి

మురుగు కాలువ శుభ్రం

ఈనాడు స్పందన

తాళ్లపూడి, న్యూస్‌టుడే: మండలంలోని అన్నదేవరపేటలోని కాలనీలో మురుగుకాలువల్లో వ్యర్థాలు పేరుకుపోయి రాకపోకలకు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. మురుగు నిల్వ ఉండి దుర్వాసన వస్తోంది. సమస్యను 'మేమున్నాం.. మీకుతోడుగా' ద్వారా పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్ దృష్టికి తీసుకెళ్లగా స్పందించారు. సిబ్బందిని పంపి వ్యర్థాలు తొలగించివేసి, కాలువలను శుభ్రం చేయించారు.

కష్టం కరిగి.. కన్నీరు మిగిలి
ఆందోళనలో అన్నదాతలు

చాగల్లు, న్యూస్‌టుడే: పంట చేతికి వచ్చే సమయంలో మొంథా తుపాను విరుచుకుపడింది. వర్షం, ఈదురుగాలులకు పంట నేల కొరిగింది. దీంతో తీవ్రంగా నష్టపోయామని అన్నదాతలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కొవ్వూరు డివిజన్‌లోని కొవ్వూరు, గోపాలపురం, నిడదవోలు నియోజకవర్గాల్లో సుమారు 99,178 ఎకరాల్లో వరి వేయగా 13,782 ఎకరాల్లో నష్టం ఏర్పడింది. నేలవాలిన వరిలో ఎకరానికి పది బస్తాల చొప్పున నష్టం వాటిల్లే అవకాశం ఉందని రైతులు, వ్యవసాయశాఖాధికారులు అంచనా వేస్తున్నారు. సాధారణంగా ఎకరాకు 35 బస్తాల దిగుబడి వస్తుంది.

అదనపు ఖర్చుతో భారం..

సాధారణంగా ఎకరా పంటను యంత్రంతో కోసి నూర్పిడి చేయడానికి రూ.4,500 ఖర్చు అవుతుంది. నేలవాలిన పంటను కోయించడానికి మరింత సమయం పడుతుంది. దీంతో అదనపు భారం తప్పదని అన్నదాతలు వాపోతున్నారు.

నష్టపోయిన వరి పంట..

మండలం	ఎకరాలు
నిడదవోలు	4,446
పెరవలి	1,136
నల్లజర్ల	482
దేవరపల్లి	605
కొవ్వూరు	926
గోపాలపురం	852
ఉండ్రాజవరం	2,618
తాళ్లపూడి	1,729
చాగల్లు	988

పరిహారం పెంచింది..

గతంలో పంట నష్ట పరిహారం హెక్టారు వరికి రూ.17 వేలు ఇస్తే, ప్రస్తుత కూటమి ప్రభుత్వం దానిని రూ.25 వేలకు పెంచింది. హెక్టారు మినుముకు రూ.10 వేలు నుంచి రూ.15 వేలకు పెంచారు. రైతులు ఆందోళన చెందవద్దు. ప్రభుత్వం పూర్తి స్థాయిలో పంటను కొనుగోలు చేస్తుంది.
- సీహెచ్.శ్రీనివాసరావు, వ్యవసాయశాఖ ఏడీఏ, కొవ్వూరు

సుందరేశ్వరస్వామికి అభిషేకాలు..

మునిపల్లి లక్ష్మీనారాయణ

గౌరీపట్నంలో దీపాలతో అలంకరించిన శివలింగం

కార్తిక వేడుక.. భక్తి నిండుగా

చాగల్లు, తాళ్లపూడి, గోపాలపురం, దేవరపల్లి, నిడదవోలు, పెరవలి, ఉండ్రాజవరం, న్యూస్‌టుడే: కార్తిక పౌర్ణమి సందర్భంగా బుధవారం శివాలయాలు భక్తులతో కిటకిటలాడాయి. గోదావరి పరివాహక రేవుల్లో అధిక సంఖ్యలో భక్తులు పుణ్యస్నానాలు ఆచరించారు. ఆలయాల్లో భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు జరిపారు. ✦ కొవ్వూరు పట్టణంలోని గోష్పదక్షేత్రంలో సుందరి సమేత సుందరేశ్వర స్వామిని దర్శించుకునేందుకు భక్తులు బారులు తీరారు. స్వామి వారికి రుద్రాభిషేకాలు, పంచామృతాభిషేక పూజా కార్యక్రమాలను పండితులు శాస్త్రోక్తంగా నిర్వహించారు. ✦ వేగేశ్వరపురంలో వేంకటేశ్వరస్వామి తిరునాళ్లు వైభవంగా జరిగాయి. ✦ గౌరీపట్నంలో గౌరీసమేత మహాలింగేశ్వరస్వామి వారి దేవస్థానంలో జ్వాలాతోరణం పూజలను జరిపారు. ✦ నిడదవోలు పట్టణంలోని చిన్నకాశీరేవులో గోలింగేశ్వరస్వామి, సోమేశ్వరస్వామి వార్లకు ప్రత్యేకపూజలు నిర్వహించారు. మునిపల్లిలో లక్ష్మీనారాయణస్వామి భక్తులకు ప్రత్యేకాలంకరణలో దర్శనమిచ్చారు.

పాలంగి రామలింగేశ్వరస్వామి ఆలయం వద్ద జ్వాలా తోరణం

వేగేశ్వరపురం: పుష్పాలంకరణలో వేంకటేశ్వరస్వామి

భక్తులతో కొవ్వూరు గోష్పదక్షేత్రం

శుద్ధ జల సరఫరా కేంద్రం ప్రారంభం

చాగల్లు, న్యూస్‌టుడే: శిర్డీసాయినాథ్ ఆధ్యాత్మిక కేంద్రం ద్వారా ప్రజలకు అందుతున్న సేవా కార్యక్రమాలు అభినందనీయమని ఆయుర్వేద వైద్యులు దండు వెంకటేశ్వర ప్రసాద్ అన్నారు. కొవ్వూరులోని శిర్డీసాయి కల్యాణ మండప ప్రాంగణంలో సుమారు రూ.6 లక్షల ఖర్చుతో నిర్మించిన ఉచిత శుద్ధ జల సరఫరా కేంద్రాన్ని ఆయన బుధవారం ప్రారంభించారు. ఆధ్యాత్మిక కేంద్ర నిర్వాహకులు శ్రీనివాస్ మాట్లాడుతూ కేంద్రం నిర్మాణానికి వెంకటేశ్వర ప్రసాద్ దంపతులు రూ.3 లక్షలు విరాళంగా అందించారన్నారు. రోజూ ఉదయం 6 నుంచి 10 గంటల వరకు, సాయంత్రం 4 నుంచి 8 గంటల వరకు తాగునీటిని సరఫరా చేస్తామన్నారు. సీహెచ్.సుబ్బారావు, అడపా రాంబాబు, డి.సురేష్ కుమార్, డి.చంద్రశేఖర్ పాల్గొన్నారు.

కేంద్రాన్ని ప్రారంభిస్తున్న వెంకటేశ్వర ప్రసాద్ దంపతులు

వెంకన్న ఆలయ అభివృద్ధికి విరాళం

దేవరపల్లి, న్యూస్‌టుడే: దేవరపల్లిలో కొలువైన శ్రీదేవి భూదేవి సమేత వేంకటేశ్వరస్వామి ఆలయ అభివృద్ధికి త్యాజంపూడికి చెందిన కాళ్ల వెంకన్నబాబు, భారతి లక్ష్మీ ప్రభావతి దంపతులు రూ.25 వేలు విరాళాన్ని ఆలయ ఛైర్మన్ అంబటి శ్రీనివాసరావుకి బుధవారం అందజేశారు. అనంతరం దాతలకు ప్రత్యేక పూజలు జరిపి తీర్థప్రసాదాలు అందజేశారు.

రాష్ట్ర స్థాయి పోటీలకు విద్యార్థుల ఎంపిక

చాగల్లు, ఉండ్రాజవరం, న్యూస్‌టుడే: రాష్ట్రస్థాయి అండర్-19 క్రికెట్ పోటీలకు చాగల్లు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థినులు ఎంపికైనట్లు పాఠశాల పీడీ జె.విజయలక్ష్మి తెలిపారు. గత నెల 15న ఏలూరులో నిర్వహించిన జిల్లా స్థాయి పోటీల్లో పాఠశాలకు చెందిన ఎస్.గీత, ఎం.తేజశ్రీలు ఉత్తమ ప్రతిభ కనబరిచారన్నారు. ఈ నెల 6 నుంచి శ్రీకాకుళం జిల్లా కోడి రామమూర్తి స్టేడియంలో నిర్వహించే రాష్ట్రస్థాయి పోటీల్లో వీరు పాల్గొంటారన్నారు. ✦ ఫుట్‌బాల్ పోటీల్లో తమ విద్యార్థులు రాష్ట్ర స్థాయికి ఎంపికయ్యారని శశి విద్యాసంస్థల వైస్ ఛైర్మన్ బూరుగుపల్లి లక్ష్మీకుమార్ బుధవారం తెలిపారు. స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో దేవరపల్లిలో జిల్లా స్థాయిలో నిర్వహించిన అండర్-14 బాలుర విభాగంలో వి.రవి, ఎం.మోక్షజ్ఞ ప్రతిభ సాధించారన్నారు.

చెకుముకి జిల్లా స్థాయికి..

గోపాలపురం: గోపాలపురం ఉన్నత పాఠశాలలో నిర్వహించిన చెకుముకి మండల స్థాయి పోటీల్లో రాజంపాలెం ఉన్నత పాఠశాలకు చెందిన దేవి విజయదుర్గ, రమ్య, ప్రణీత్ ప్రథమ స్థానం సాధించినట్లు ఉపాధ్యాయులు తెలిపారు. వీరు జిల్లా స్థాయి పోటీల్లో పాల్గొంటారన్నారు.

డిప్యూటీ ఎంపీడీవోగా సత్యనారాయణ

ఉండ్రాజవరం, న్యూస్‌టుడే: మండలంలోని వివిధ పంచాయతీ కార్యదర్శి జి.వి.వి. సత్యనారాయణ డిప్యూటీ ఎంపీడీవోగా ఉద్యోగోన్నతిపై ఆత్రేయపురం బదిలీ అయ్యారు. ఈ సందర్భంగా పాలంగిలో ఆయనను పంచాయతీ కార్యదర్శుల సంఘం ఆధ్వర్యంలో బుధవారం సత్కరించారు. సంఘం అధ్యక్షుడు ఎండీ హసన్ జానీ, కార్యదర్శి టి.రాజేశ్ కుమార్, వంగ శ్రీనివాసు, ప్రసాదరావు, మునియ్య, కార్యదర్శులు పాల్గొన్నారు.

సత్యనారాయణను సత్కరిస్తున్న కార్యదర్శుల సంఘం నాయకులు

'ఉండ్రాజవరాన్ని పశ్చిమలో కలపాలి'

ఉండ్రాజవరం, న్యూస్‌టుడే: తణుకు పట్టణాన్ని ఆనుకుని ఉన్న ఉండ్రాజవరం మండలాన్ని పశ్చిమ గోదావరి జిల్లాలో కలపాలని సర్పంచుల సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి కరుటూరి నరేంద్రబాబు డిమాండ్ చేశారు. బుధవారం ఉండ్రాజవరంలో ఆయన మాట్లాడారు. 2009 వరకు తణుకు నియోజకవర్గంలో ఉండేదన్నారు. నియోజకవర్గాల పునర్విభజనలో నిడదవోలులో కలిపారన్నారు. ఈ మండలం ప్రజలు ఏ అవసరం వచ్చినా తణుకు వెళ్తారన్నారు. గోపాలకృష్ణ, ప్రసాద్ పాల్గొన్నారు.

యాగశాలలో హోమాలు

తాళ్లపూడి, న్యూస్‌టుడే: మండలంలోని రావూరుపాడులో గ్రామదేవత ముత్యాలమ్మ ఆలయ పునర్నిర్మాణ మహోత్సవాలు బుధవారం వైభవంగా ప్రారంభమయ్యాయి. వేదపండితుల ఆధ్వర్యంలో యాగశాలలో పూజలు, హోమాలను నిర్వహించారు. మూడు రోజులపాటు ఆధ్యాత్మిక, పూజలు, ప్రాణప్రతిష్ఠ కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

సంక్షేమానికి పెద్దపీట

చాగల్లు, న్యూస్‌టుడే: ప్రతి ఒక్కరికి పార్టీ అండగా నిలుస్తూ, సంక్షేమానికి పెద్ద పీట వేస్తోందని తెదేపా రాష్ట్ర నాయకులు పెండ్యాల అచ్యుత రామయ్య పేర్కొన్నారు. కొవ్వూరు మండలం దొమ్మేరు గ్రామంలో ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను ఆయన బుధవారం లబ్ధిదారులకు అందించారు. కార్యక్రమంలో నాయకులు కేవీకే. రంగారావు తదితరులు పాల్గొన్నారు.

ఆర్వోబీ పనులు సకాలంలో పూర్తిచేయాలి

నిడదవోలు, న్యూస్‌టుడే: పట్టణంలోని నిర్మాణంలో ఉన్న ఆర్వోబీ పనులను నాణ్యతతో సకాలంలో పూర్తి చేయాలని రాష్ట్ర వైద్యఆరోగ్య సంస్థ ఛైర్మన్, మాజీ ఎమ్మెల్యే బూరుగుపల్లి శేషారావు అన్నారు. ఆర్వోబీ పనులను బుధవారం ఆయన పరిశీలించారు. ప్రస్తుతం అంతవరకు జరిగిన పనులు, చేపట్టాల్సిన పనుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. తెదేపా నిడదవోలు పట్టణ, మండల అధ్యక్షులు కె.వెంకటేశ్వరరావు, వి.సూర్యారావు, పట్టణ ప్రధానకార్యదర్శి టి.సత్యనారాయణ, అజీజ్‌బాషా, బైపే రాజేశ్వరరావు, డీవీ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

నిర్మాణ పనులను పరిశీలిస్తున్న శేషారావు

14న గోదావరి హారతి

చాగల్లు, న్యూస్‌టుడే: తిరుమల తిరుపతి దేవస్థానం ఆధ్వర్యంలో ఈనెల 14న కొవ్వూరు గోష్పదక్షేత్రంలో గోదావరి హారతి కార్యక్రమం నిర్వహించనున్నట్లు ఆర్డీవో రాణిసుస్మిత పేర్కొన్నారు. స్థానిక కార్యాలయంలో పలుశాఖల అధికారులతో సమీక్షా సమావేశాన్ని బుధవారం నిర్వహించారు. హారతికి హాజరయ్యే భక్తులకు ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. అధికారులంతా సమన్వయంతో పనిచేసి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. డీఎస్పీ జి.దేవకుమార్ పాల్గొన్నారు.

విద్యుత్తు సరఫరాకు అంతరాయం నేడు

దేవరపల్లి: ఆర్డీఎస్ఎస్ పనుల నిమిత్తం యర్నగూడెం విద్యుత్తు ఉపకేంద్రం పరిధిలో గురువారం ఉదయం 9 నుంచి 2 గంటల వరకు సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందని ఈఈ నారాయణ అప్పారావు తెలిపారు. యర్నగూడెం, సంగాయిగూడెం, గాంధీనగరం, స్టాక్ నగర్ పరిధిలో ఉన్న వినియోగదారులు గమనించాలని కోరారు.

వ్యర్థాలు తొలగించారు

దేవరపల్లి పంచాయతీ పరిధిలోని అచ్చియ్యపాలెం, బుచ్చియ్యపాలెం గ్రామాలకు వెళ్లే రహదారిలో వ్యర్థాలు గుట్టలుగా పేరుకుపోతున్నాయని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సమస్యపై 'వ్యర్థాలతో ఇక్కట్లు' శీర్షికన ఈనాడులో ఆదివారం వార్త ప్రచురితమైంది. దీంతో పంచాయతీ కార్యదర్శి రవికిషోర్ స్పందించి జేసీబీ సాయంతో వ్యర్థాలను తొలగింపజేశారు. - న్యూస్‌టుడే, దేవరపల్లి

నిరుపయోగంగా ఆర్టీసీ బస్టాండ్

నల్లజర్ల ప్రధాన కూడలి సమీపంలో ఉన్న ఆర్టీసీ బస్టాండ్ నిరుపయోగంగా మారుతోంది. తాడేపల్లిగూడెం వెళ్లివచ్చే బస్సులు ఇక్కడ నిలపడం లేదు. జంగారెడ్డిగూడెం వైపు వెళ్లే దారిలో బస్సులను ఆపుతున్నారు. దీంతో ప్రయాణికులంతా అక్కడ రోడ్డుపై ఎండా,వానలను లెక్కచేయకుండా ఎదురుచూడాల్సి వస్తోంది. గత తెదేపా ప్రభుత్వ హయాంలో దీనిని నిర్మించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు, జిల్లా పరిషత్తు మాజీ ఛైర్మన్ ముళ్లపూడి బాపిరాజు ప్రారంభించారు. కొన్ని రోజులు బస్సులు రాకపోకలు సాగించి తర్వాత మానేశాయి. దీనిపై తాడేపల్లిగూడెం ఆర్టీసీ బస్టాండ్ మేనేజర్ ధనమ్మను వివరణ కోరగా బస్సులను నిలుపుదల చేసేలా చర్యలు తీసుకుంటామన్నారు. – న్యూస్‌టుడే, నల్లజర్ల

ఆర్థిక సాయం అందజేత

నల్లజర్ల, న్యూస్‌టుడే: అనారోగ్య కారణాలతో బాధపడుతున్న వారికి మానవత సంస్థ సభ్యులు బుధవారం ఆర్థిక సాయం అందజేశారు. అచ్చన్నపాలెం గ్రామానికి చెందిన ఉండ్రాజవరపు వీరగంగమ్మకు సంస్థ తరపున రూ.5వేలు, నల్లజర్లకు చెందిన కలపాల భరత్‌కు రూ.5 వేలు అందించారు. అనంతరం నల్లజర్ల పీహెచ్‌సీలో రోగులకు పండ్లు అందజేశారు. బి. సుబ్బారావు, పి. వెంకటేశ్వరరావు, జి. వెంకటరత్నం, ఎన్. రాజేంద్రప్రసాద్, పి. సుబ్బారావు, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

మెరుగైన సేవలు అందిస్తాం

గోపాలపురం, న్యూస్‌టుడే: మండల పరిధిలోని రైతులకు అవసరమైన సేవలన్నీ అందిస్తామని మండల వ్యవసాయ ఉత్పత్తిదారుల పరస్పర సహాయక సహకార సంఘ సభ్యులు పేర్కొన్నారు. ఆ సంఘ నూతన కమిటీ ప్రమాణ స్వీకారం గోపాలపురంలో బుధవారం జరిగింది. తెదేపా మండల పార్టీ అధ్యక్షుడు కొర్లపాటి రాము నూతన కమిటీతో ప్రమాణం చేయించారు. అధ్యక్షుడిగా దున్నా సీతారాములు, కార్యదర్శిగా గోపనబోయిన రామారావు, కోశాధికారిగా బోల్లారెడ్డి చంద్రశేఖర్, ఇతర కమిటీ సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకొన్నారు.

నూతన కమిటీని అభినందిస్తున్న తెదేపా మండల పార్టీ అధ్యక్షుడు రాము, తదితరులు

గొయ్యిలో పడి ఆగిన పాఠశాల బస్సు

పెరవలి, న్యూస్‌టుడే: ఉండ్రాజవరంలో మలుపు వద్ద బుధవారం ఉదయం ఓ ప్రైవేటు పాఠశాల బస్సు, గొయ్యిలో పడి ఆగిపోయింది. విద్యార్థులు, స్థానికులు తోసినా కదల్లేదు. దీంతో తణుకు, ఉండ్రాజవరం రహదారిలో కొంత సమయం వాహనాలు నిలిచిపోయి ట్రాఫిక్ సమస్య తలెత్తింది.

గుర్తు తెలియని వ్యక్తి మృతి

చాగల్లు: కొవ్వూరు గోష్పదక్షేత్రంలోని ధార్మిక భవనం సమీపంలో బుధవారం ఉదయం గుర్తు తెలియని వ్యక్తి మృతిచెంది ఉండడాన్ని స్థానికులు గుర్తించి, పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు మృతదేహాన్ని స్థానిక ప్రభుత్వాసుపత్రిలోని పంచనామా గదికి తరలించారు.

మహిళను మోసగించిన యువకుడిపై కేసు

నల్లజర్ల, న్యూస్‌టుడే: వివాహితను పెళ్లి చేసుకుంటానని నమ్మించి, మోసగించిన యువకుడిపై కేసు నమోదు చేసినట్లు నల్లజర్ల పోలీసులు బుధవారం తెలిపారు. వివరాలిలా ఉన్నాయి. భర్తతో విభేదాల కారణంగా పుట్టింటి వద్ద ఉంటున్న ఓ మహిళను మండలానికి చెందిన ఎం. రామాంజనేయులు పెళ్లి చేసుకుంటానన్నాడు. వివాహం చేసుకోమని అడగ్గా ముఖంచాటేయడంతో ఆమె పోలీసులను ఆశ్రయించింది. దీనిపై కేసు నమోదు చేసినట్టు ఎస్సై దుర్గాప్రసాద్ తెలిపారు.

ఇంటి తాళం బద్దలుగొట్టి ఆభరణాలు అపహరణ

నిడదవోలు, న్యూస్‌టుడే: మహిళ పాముకాటుకు గురై ఆసుపత్రిలో చికిత్స పొందుతుండగా కుటుంబ సభ్యులు అక్కడే ఉంటున్నారు. ఇది కనిపెట్టిన దొంగలు వారి ఇంటికి కన్నం వేశారు. ఈ ఘటన నిడదవోలు మండలం సమిశ్రగూడెంలో మంగళవారం రాత్రి చోటుచేసుకుంది. పోలీసుల వివరాల ప్రకారం. . గ్రామంలోని అన్నపూర్ణ హోటల్ వెనుక వీధిలో కాసాని సత్యనారాయణ, సూర్యకుమారి నివసిస్తున్నారు. ఆమెను వారం రోజుల క్రితం పాము కాటు వేయగా నిడదవోలు సీహెచ్‌సీలో వైద్య సేవలందిస్తున్నారు. దీంతో కుటుంబసభ్యులు ఇంటికి తాళం వేసి అక్కడే ఉంటున్నారు. ఇదే అదనుగా భావించిన దుండగులు ఇంటి తాళం బద్దలు కొట్టి బీరువాలోని 16 కాసుల బంగారం, 10 తులాల వెండి, కొంత నగదు చోరీ చేశారు. కుటుంబ సభ్యులు మంగళవారం సాయంత్రం వచ్చి ఇంటిని చూసుకుని వెళ్లారు. బుధవారం ఉదయం చుట్టుపక్కల వారు ఇంటి తలుపులు తెరచి ఉండటం చూసి వారికి తెలపగా చోరీ జరిగినట్లు గుర్తించి పోలీసులకు సమాచారం అందించారు. సీఐ పీవీజీ తిలక్ సంఘటనా స్థలాన్ని పరిశీలించి బాధితుల నుంచి వివరాలు తెలుసుకున్నారు. క్లూస్‌టీం వేలిముద్రలు సేకరించారు. దీనిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ఘటనా ప్రాంతాన్ని పరిశీలిస్తున్న సీఐ తిలక్

పంట నష్టం బాబితా ప్రదర్శన

ఉండ్రాజవరం, న్యూస్‌టుడే: మొంథా తుపాను కారణంగా మండలంలో 1,134 హెక్టార్లలో వరి పంటకు నష్టం వాటిల్లినట్లు మండల వ్యవసాయాధికారి బి.రాజారావు తెలిపారు. 30 శాతం కంటె ఎక్కువ పంట నష్టపోయిన రైతులు 1,784 మంది ఉన్నారన్నారు. ఈ మేరకు గ్రామాల వారీగా జాబితాలను బుధవారం ప్రదర్శించారు. వీఆర్వోలు, రైతులు పాల్గొన్నారు.

పీఎంపీల నూతన కార్యవర్గం ఎన్నిక

పెరవలి, న్యూస్‌టుడే: పల్లె ప్రజలకు చిత్త శుద్ధితో వైద్య సేవలు అందించాలని పీఎంపీ సంక్షేమ సంఘ జిల్లా అధ్యక్షుడు ఎ.కృష్ణారావు అన్నారు. ఆ సంఘ మండల శాఖ నూతన కార్యవర్గ ఎన్నిక పెరవలిలో బుధవారం జరిగింది. అధ్యక్షునిగా నక్కా శేఖర్, ఉపాధ్యక్షుడు జె.సతీష్, కార్యదర్శి కొసన నాగబాబు, ప్రధాన కార్యదర్శి షేక్ బాజ్జీ, ఇతర కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నారు. గౌరవాధ్యక్షుడు కె.వీరభద్రరావు, జిల్లా కార్యదర్శి కిరణ్‌స్వరూప్ పాల్గొన్నారు.

ఎన్నికైన కార్యవర్గం సభ్యులు

హృదయపూర్వక శుభాభినందనలు

ఎగ్రికల్చర్ & సోషల్ సర్వీస్‌లో
మీరు చేసిన కృషికి గుర్తింపుగా
ఒడిశా న్యాయశాఖ మంత్రివర్యులు
గౌ॥ శ్రీ పృథ్వీరాజ్ హరిచందన్ గారి
చేతులు మీదుగా
గౌరవ డాక్టరేట్ అందుకున్న
నల్లజర్ల ముద్దుబిడ్డ
డా॥ వల్లూరి శేషగిరిరావు గార్కి
మా హృదయపూర్వక శుభాకాంక్షలు
తెలియజేస్తూ... మీరు భవిష్యత్తులో
మరెన్నో ఉన్నత పురస్కారాలు
అందుకోవాలని కోరుకుంటూ...

డా॥ వల్లూరి శేషగిరిరావు గారు
డాక్టరేట్ అవార్డు గ్రహీత

నల్లజర్ల మిత్రులు మరియు శ్రేయోభిలాషులు

దుకాణంలో సామగ్రి చోరీ

నల్లజర్ల, న్యూస్‌టుడే: చీపురుగూడెంలో ఓ దుకాణంలో మంగళవారం రాత్రి గుర్తు తెలియని దుండగులు ప్రవేశించి రూ.15 వేలు విలువ చేసే బిస్కెట్లు, చాక్లెట్లు, సిగరెట్లు తదితర సామగ్రిని చోరీ చేశారు. దీనిపై దుకాణ యజమాని కొండవీటి విజయ శ్రీరామకృష్ణ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్టు ఏఎస్సై మోహన్‌రావు తెలిపారు.

ఇనుము, రాగి తీగలు..

నల్లజర్ల: పోతవరం శివారులో ఉన్న షుగర్ ఫ్యాక్టరీలో మంగళవారం రాత్రి గుర్తు తెలియని దుండగులు చొరబడి రూ.20 వేలు విలువ చేసే ఇనుము, రాగి తీగలు చోరీ చేశారు. ఆ ఫ్యాక్టరీ వాచ్‌మెన్ దండే రవికుమార్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్టు నల్లజర్ల ఎస్సై తెలిపారు.

దారంతా గుంతలే..!
• అధిక లోడు వాహనాలతో ధ్వంసం
• మరమ్మతులకు నోచుకోని వైనం

పరిశీలన

తాళ్లపూడి, గోపాలపురం, న్యూస్‌టుడే: మెటల్ క్వారీలు, ఇసుక ర్యాంపుల నుంచి అధిక లోడుతో లారీలు రాకపోకలు సాగించడంతో రహదారులు దారుణంగా తయారవుతున్నాయి. వాహనచోదకులు, బాటసారులు రాకపోకలు సాగించడానికి వీలులేకుండా మారాయి. పలుచోట్ల కుంగిపోయాయి. గుంతలు పెద్దవిగా మారడంతో వర్షాలకు చెరువులను తలపిస్తున్నాయి.

పరిమితికి మించి రవాణా..

పంగిడి, దేచర్ల తదితర చోట్ల మెటల్ క్వారీలు ఉన్నాయి. నిత్యం వందలాది లారీలు రాకపోకలు సాగిస్తుంటాయి. పోలవరం, కొవ్వూరు, తాళ్లపూడి మండలాల పరిధిలో ఇసుక ర్యాంపులు ఉండటంతో ఇసుక లారీలు ప్రక్కిలంక, పైడిమెట్ట మీదుగా గోపాలపురం, కొవ్వూరు నుంచి దేవరపల్లి, గోపాలపురం రవాణా సాగిస్తున్నాయి. కిరాయి కలిసి వస్తుందని పరిమితికి మించిన లోడుతో ఇవి రాకపోకలు సాగించడంతో రహదారులు తీవ్రంగా దెబ్బతింటున్నాయి. అధికారులు ఆడపాదడపా తనిఖీలు చేస్తున్నా చర్యలు మాత్రం శూన్యం. గుంతల వల్ల ద్విచక్రవాహన చోదకులు ప్రమాదాల బారిన పడుతున్నారు.

పైడిమెట్ట వద్ద అధ్వానంగా రహదారి

వాహనాల సామర్థ్యం (టన్నుల్లో)..

లారీలు (చక్రాలు)	సామర్థ్యం	తీసుకెళ్తున్నది
16	35	60
12	25	50
10	20	40
6	10	12

ఎక్కడెక్కడంటే..

✦ దుద్దుకూరు, దేచర్ల, గౌరీపట్నం, పంగిడి నుంచి క్వారీ లారీలు కంకర తదితర వాటిని రవాణా చేస్తున్నాయి. దీంతో గోపాలపురం, పంగిడి-దేవరపల్లి రహదారి అధ్వానంగా మారింది. ✦ హైవేలోని డైమండ్ వంతెన కింద, బంధపురం, గోపాలపురం శివారులో రహదారులు గోతులమయం అయ్యాయి. ✦ పైడిమెట్ట వద్ద భారీ గోతులు ఏర్పడటంతో ఇటీవల ర.భ శాఖ అధికారులు రెండు సార్లు మరమ్మతులు చేయించారు. ✦ ప్రక్కిలంక నుంచి మలకపల్లి వరకు ర.భ రహదారి అధ్వానంగా మారింది. ఇక్కడ కూడా రెండు సార్లు మరమ్మతులు చేయించారు.

కఠిన చర్యలు తీసుకుంటాం..

అధిక లోడుతో వెళ్లే వాహనాలపై చర్యలు తీసుకుంటాం. నిబంధనల మేరకే రవాణా సాగించాలి. అధిక లోడుకలిగిన వాహనాలపై పలు కేసులు నమోదు చేశాం.
– సీహెచ్.వెంకటరమణ, ఆర్టీవో, దేవరపల్లి

SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
నల్లజర్ల బ్రాంచ్ (21299), నల్లజర్ల, తూర్పుగోదావరి జిల్లా-534112
కారు తనిఖీ కొరకు బి.వి.వి.సత్యనారాయణ, మొబైల్ నెం.99126 97993

ఇ-వేలం ద్వారా వాహనము అమ్మకం

ఈ దిగువ ఉదహరించిన ఖాతాదారు వాహనము కొనుగోలు కొరకు ఋణసౌకర్యము వినియోగించుకున్నారు. ఋణగ్రహీత ఋణము యొక్క వాయిదాలు చెల్లించుటలో విఫలమైనారు. కావున బ్యాంకు వారిచే సదరు వాహనము జప్తు చేయబడి ఆన్‌లైన్ వేలం ద్వారా వేలం వేయుటకు ఈ దిగువ తేదీన నిర్ణయించటమైనది. మా ఋణము ద్వారా పొందిన వాహనం "అక్కడ ఏమి ఉన్నదో" "ఏది ఉన్నదో అదే" స్థితిలో ఇ వేలం ద్వారా విక్రయం చేయుటకు కొటేషన్స్ ఆహ్వానించుచున్నాము.

ఋణగ్రహీత పేరు	వాహనము రిజిస్ట్రేషన్ నెం.	Model/ Fuel	Make / Colour	రిజర్వు ధర	ధరావత్తు
శ్రీ యలమాటి గెరటరాజు, తండ్రి: వెంకటరత్నం, 6-112ఎ, సొసైటీ వీధి, నల్లజర్ల, తూర్పుగోదావరి జిల్లా, ఆంధ్రప్రదేశ్	AP37DP6729	05/2018 Diesel 124474 Kms	S-CROSS SMART HYBRID ZETA PEARL ARCTIC WHITE	రూ. 3,00,000/-	రూ. 30,000/-

వేలం తేది మరియు సమయం: 21-11-2025 మధ్యాహ్నం 12.00 గంటల నుండి 1.00 గంటల వరకు

బిడ్ పెంపుదల మొత్తం రూ.5,000/-లేదా అదే హెచ్చింపు గుణిజములతో ధరావత్తు చెల్లించుటకు చివరి తేది: 20.11.2025
బిడ్ ధరావత్తు డిపాజిట్ చేయుటకు ఖాతా నెం.37608376787, IFSC కోడ్: SBIN0021299

నియమ నిబంధనలు: 1) రిజర్వు ధరకన్నా తక్కువ ధరకు వాహనము అమ్మబడదు. 2) విజయవంతమైన పాటదారుడు అంగీకరించిన అమ్మకపు ధర 25% (10%+15%) తక్షణమే చెల్లించి మగతా సొమ్మును 7 రోజులలో చెల్లించవలెను. చెల్లించని పక్షంలో ఎటువంటి నోటీసు లేకుండా అప్పటి వరకు చెల్లించిన మొత్తంను కోల్పోవుదురు. 3) ఎట్టి కారణము తెలుపకనే వేలం రద్దు చేయుటకు / వాయిదా వేయుటకు బ్యాంకు వారికి హక్కు కలదు. 4) విజేత బిడ్డరు పేరుపై వాహనము బదిలీ చేయుటకు సంబందించి సంబంధిత అన్ని ఖర్చులు విజేత బిడ్డరు మాత్రమే భరించవలెను. 5) తేది.06-11-2025 నుండి తేది.20-11-2025 వరకు బ్యాంకు పనిదినముల యందు వాహనము తనిఖీ చేసుకొనవచ్చు. 6) ఇతర వివరముల కొరకు బ్రాంచ్ మేనేజర్, మొబైల్ నెం.9542046925 మరియు ఇ-వేలం కొరకు వెబ్ పోర్టల్ https:/bankeauctions.com మెస్సర్స్ సి1 ఇండియా లిమిటెడ్, శ్రీ ధరణీకృష్ణ, మొబైల్ నెం.99481 82222 నందు సంప్రదించగలరు.

తేది: 06-11-2025, ప్రదేశం: నల్లజర్ల సం/- బ్రాంచ్ మేనేజర్, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

(c) eenadu

అడ్డదారి వద్దన్నందుకు కడతేర్చాడు

యాదగిరి, న్యూస్‌టుడే : భర్త వివాహేతర సంబంధాన్ని గుర్తించి, ప్రశ్నించడంతో గుండు రాథోడ్ అనే వ్యక్తి తన భార్య పవిత్ర (20)ను కడతేర్చాడని పోలీస్ అధికారులు వెల్లడించారు. హుణసగికి చెందిన గుండు రాథోడ్ తోపుడు బండిపై ఫాస్ట్‌ఫుడ్ విక్రయించుకునేవాడు. ఆరు నెలల కిందటే అతనికి పవిత్రతో వివాహమైంది. మరో యువతితో తన భర్తకు వివాహేతర సంబంధం ఉందని గుర్తించి, నిలదీసింది. అలా చేయడం తప్పని మొత్తుకుంది. ఆమె మాటను పట్టించుకోకుండా బుధవారం తెల్లవారుజామున దాడి చేసి హత్య చేశాడు. హుణసగి ఠాణా పోలీసులు హంతకుడ్ని అరెస్టు చేసి విచారణ చేపట్టారు.

నిప్పంటించుకున్న రైతు విషాదాంతం

మండ్య, న్యూస్‌టుడే : పొలం వివాదంలో అధికారులు స్పందించడం లేదని, పరిహారం విడుదల చేయడం లేదని ఆరోపిస్తూ మండ్య జిల్లాధికారి కార్యాలయం ముందు మంగళవారం పెట్రోలు పోసి నిప్పంటించుకున్న రైతు మంజేగౌడ (55) చికిత్స పొందుతూ బుధవారం మరణించారు. కేఆర్‌పేట తాలూకా మూడనహళ్లికి చెందిన మంజేగౌడ తన భూవివాదాన్ని పరిష్కరించుకునేందుకు జిల్లాధికారి కార్యాలయానికి మంగళవారం వచ్చారు. సమస్య పరిష్కరించలేదని, పరిహారం రావడం లేదని బాధతో ఒంటిపై పెట్రోలు పోసుకుని నిప్పంటించుకున్నారు. మిమ్స్‌లో ప్రాథమిక చికిత్స అందించి, మెరుగైన చికిత్స కోసం బెంగళూరులోని విక్టోరియాకు తరలించగా.. బుధవారం వేకువజామున ఆయన కన్నుమూశారు.

ఆమె మాయలో చిక్కి..

నిఖిల్ కుమార్

చింతామణి, న్యూస్‌టుడే : చూడచక్కని రూపం. పట్టుమని 19 సంవత్సరాలూ నిండని యువకుడు. చివరికి.. ఉరికి వేలాడి ఆ ఊరి కంట కన్నీరు తెప్పించాడు. చింతామణి తాలూకా కాచహళ్లి సమీపంలోని ఓ చింతచెట్టుకు వేలాడుతున్న నిఖిల్‌కుమార్ (19)ను చూసి విలపించని వారుండరు. సమీపంలోని మూడచింతలపల్లి గ్రామానికి చెందిన ఆ యువకుడు ఏడాది కిందటి వరకు తనపని చేసుకుంటూ అందరి మెప్పు పొందేవాడు. అంతలోనే.. తనకన్నా రెండింతల వయసున్న ఇద్దరి బిడ్డల మహిళ (38) విసిరిన వలలో పడి.. జీవిత సుడిగుండంలో చిక్కుకుపోయాడు. ఆమె ఆడమన్నట్లల్లా ఆడక తప్పని విషవలయం. అప్పటికే విడాకులు తీసుకున్న ఆమె నిఖిల్‌ను వీడి ఉండలేక.. తనతోనే గడపాలంటూ సతాయిస్తుండటంతో ఆ యువకుడు భరించలేక చివరికిలా బుధవారం ఉదయం కన్నుమూశాడని అతని బంధువులు ఫిర్యాదు చేయడంతో పోలీసులు రంగంలోకి దిగారు.

పది.. పరీక్షలకు వేళాయెె!

వేళల పట్టి ప్రకటించిన బోర్డు

బెంగళూరు (మల్లేశ్వరం), న్యూస్‌టుడే : రాష్ట్ర వ్యాప్తంగా పదో తరగతి పరీక్షలను వచ్చే ఏడాది మార్చి 18 నుంచి ఏప్రిల్ 2 వరకు, ప్రథమ మాధ్యమిక పరీక్షలను ఫిబ్రవరి 28 నుంచి మార్చి 17 వరకు, ద్వితీయ మాధ్యమిక విద్యార్థులకు ఏప్రిల్ 25 నుంచి మే 9 వరకు నిర్వహిస్తామని కర్ణాటక పరీక్ష ప్రాధికార తన వెబ్‌సైట్‌లో ప్రకటించింది. పదో తరగతి విద్యార్థులకు ప్రథమ భాష (మార్చి 18), సామాన్యశాస్త్రం, సాంఘికశాస్త్రం, రాజనీతి శాస్త్రం, హిందూస్తానీ సంగీతం, కర్ణాటక సంగీతం (మార్చి 23), ద్వితీయ భాష (25), గణితం (28), తృతీయ భాష (30), జీటీఎస్ (ఏప్రిల్ 1), సోషల్ స్టడీస్ (2)న నిర్వహిస్తారు. మొదటి మాధ్యమిక విద్యార్థులకు కన్నడ, అరబిక్ (ఫిబ్రవరి 28), భూగోళ శాస్త్ర, స్టాటిస్టిక్స్, సైకాలజీ (మార్చి2), ఆంగ్లం (3), తమిళం, తెలుగు, మలయాళం, మరాఠి, ఉర్దూ, సంస్కృతం, ఫ్రెంచ్ (4), చరిత్ర, హోం సైన్సు (5), భౌతిక శాస్త్రం (6), ఐచ్ఛిక కన్నడం, వ్యవహార అధ్యయనం, జంతుశాస్త్రం (7), రసాయనశాస్త్రం, విద్య, మూల గణితం (9), అర్థశాస్త్రం (10), తర్కం, జీవశాస్త్రం, ఎలక్ట్రానిక్స్, కంప్యూటర్ సైన్సు (11), హిందీ (12), రాజనీతిశాస్త్రం (13), ఖాతాల నిర్వహణ (14), సమాజ శాస్త్రం, గణితం (16), హిందూస్తానీ సంగీతం, ఐటీ (17) పరీక్షలు నిర్వహిస్తారు. ద్వితీయ మాధ్యమిక విద్యార్థులకు ఏప్రిల్ 24న కన్నడ, అరబిక్‌తో పరీక్షలు ప్రారంభమవుతాయని బోర్డు ప్రతినిధులు తెలిపారు.

అధిష్ఠానం ముందు సవాళ్ల విందు

పది రోజుల్లో రాజకీయ మార్పు

కాంగ్రెస్ కుర్చీలాటపై భాజపా మరో వ్యంగ్య వీడియో

ఈనాడు, బెంగళూరు : కర్ణాటక రాజకీయాల్లో ఊహించని సమీకరణాలు సంభవిస్తాయని వస్తున్న వదంతులకు తెరపడాలంటే మరో పది రోజులు ఎదురు చూస్తే చాలు. బిహార్ ఎన్నికలు. . ఆ తర్వాత ఫలితాల ప్రక్రియ ఈనెల 14తో ముగియనుంది. ఆ వెనువెంటనే ముఖ్యమంత్రి సిద్ధరామయ్య, డీసీఎం, సీనియర్ మంత్రులు వరుసబెట్టి హస్తినకు వెళ్లేందుకు ప్రణాళిక సిద్ధం చేశారు. వీరిలో ఎవరి భేటీలు రాష్ట్ర రాజకీయాల మార్పునకు నాంది పలుకుతాయో అంత సులువుగా అంచనా వేయలేం. ఇప్పటికే పలువురు దిల్లీకి వెళ్లినా వారికి పెద్దలు సమయం కేటాయించలేదు. బిహార్‌లో ప్రచార ఘట్టంలో తలమునకలైన అగ్రనేతలు మరో పది రోజుల తర్వాత రాష్ట్ర రాజకీయాలపై దృష్టి సారించాల్సిందే.

మారిన ధోరణి

రెండు వారాల కిందటి వరకు ముఖ్యమంత్రి సిద్ధరామయ్య, ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్.. నాయకత్వ మార్పుపై వేర్వేరుగా స్పందించేవారు. అధిష్ఠానమే నిర్ణయిస్తుందని డీకే చెప్పేవారు. ప్రస్తుతం మా దృష్టంతా పాలనపైనే.. నాకు- ముఖ్యమంత్రికి మధ్య సమన్వయం బాగానే ఉందని వక్కాణిస్తున్నారు. సిద్ధరామయ్య.. గత వారం వరకు నాయకుడి ఎంపిక ఎమ్మెల్యేల మద్దతుతోనే సాధ్యమనేవారు. ఉన్నపళంగా తన ధోరణిని మార్చి అధిష్ఠానం ఎలా చెబితే అలా చేస్తానంటూ వరుస మార్చారు. డీకే పదవీ స్వీకార అంశం మాట్లాడగానే భగ్గుమనేవారు. తొలుత ఎమ్మెల్యేల అండ ఉందన్న ధీమాతో ఉన్న సీఎం ఆపై అధిష్ఠానంపై నెట్టివేయటం ఆసక్తికరపరిణామం. ఈ మధ్యలో పలువురు సీనియర్ మంత్రులు తాము అధిష్ఠానం ఆదేశిస్తే రాజీనామాకు సిద్ధమవటం, పార్టీ సేవకు అంకితమంటూ ప్రకటించి రాష్ట్ర రాజకీయాలపై వస్తున్న వదంతులకు బలాన్ని చేకూర్చే ప్రయత్నం చేశారు.

అంత సులువా?

నేతల ధోరణి ఎలా ఉన్నా రాష్ట్ర రాజకీయాలను ఏకాభిప్రాయంతో శాసించటం పార్టీ అధిష్ఠానానికి అంత సులువైన విషయం కాదు. రాష్ట్రంలో ఒకే వ్యక్తి చుట్టూ రాజకీయాలు కేంద్రీకృతం కావు. ఇక్కడ ప్రతి నేతకూ తనదైన ప్రత్యేకత, ప్రాముఖ్యం, కార్యకర్తల బలం ఉండటం ప్రస్తావనార్హం. కేపీసీసీ అధ్యక్షుడిగా డీకే బాధ్యతలు చేపట్టిన తర్వాత పార్టీ పునాదులను మరింత బలోపేతం చేశారు. కింది స్థాయి వరకు శ్రేణులను బలోపేతం చేయడంతో పాటు ఏ రాష్ట్రంలో ఎన్నికలు జరిగినా ఇక్కడి నుంచి 'సహకారం' అందించేలా పార్టీని తీర్చిదిద్దారు. ఇక ముఖ్యమంత్రి సిద్ధరామయ్యకున్న ప్రజాబలం అనన్య సామాన్యం. పార్టీకి బలమైన ఓటు బ్యాంకుగా పరిగణించే అహింద ప్రజలకు సిద్ధు తిరుగులేని నేత. ప్రస్తుతం రేసులో ఉన్న సతీశ్ జార్ఖిహొళి ఉత్తర కర్ణాటక ప్రాంతంలో పార్టీకి కంచుకోట నిర్మించారు. లౌకికవాదానికి చిరునామాగా ఉన్న ప్రముఖుడు. ఆపై డాక్టర్ జి.పరమేశ్వర్ సుదీర్ఘకాలంగా పార్టీకి సేవలందించిన నేత మాత్రమే కాదు ఎప్పటి నుంచో దళిత సీఎం డిమాండ్‌ను సజీవంగా ఉంచగలుగుతున్నారు. మరి కొందరు సీనియర్లు హెచ్.కె.పాటిల్, ఎంబి పాటిల్ వంటి నేతలు పార్టీకి ఏళ్ల తరబడి కొమ్ముకాస్తున్న నేతలు. వీరందరికీ సమ్మతమైన నిర్ణయం తీసుకోవటం అధిష్ఠానానికి అంత సులువు కాబోదని రాజకీయ విశ్లేషణలు ఊపందుకున్నాయి. మరో పది రోజుల్లో పార్టీ అధిష్ఠానం తీసుకునే ఏ నిర్ణయమైనా పార్టీని రెండుగా చీల్చకమానదు. సిద్ధరామయ్యను సీఎంగా కొనసాగించిన వెంటనే డీకే వర్గం, డీకేకు అవకాశం ఇవ్వాలని చూస్తే అహింద నేతలు, వీరిద్దరు కాదని ఇతరులకు అవకాశం ఇచ్చినా అహిందలు పార్టీ పట్ల వ్యతిరేకత చాటక మానరు. పార్టీలో ఏమాత్రం ముసలం మొదలైనా విపక్షం ఆ అవకాశాన్ని అందిపుచ్చుకుని రాజకీయాల్లో పెనుమార్పులకు ఊతంగా మారుతుందని అంచనా వేస్తున్నారు. ఈ నేపథ్యంలో మరో పది రోజుల్లో కాంగ్రెస్ అధిష్ఠానం సవాలుతో కూడిన నిర్ణయాన్ని తీసుకునేందుకు సిద్ధం కావాల్సిందే.

జాబితా ఎంపిక అంత సులువు కాదు ఖర్గే జీ!

శివుడు.. దిల్లీ బాట

బెంగళూరు (సదాశివనగర): నవంబరులో కన్నడ రాజకీయాల్లో పెను మార్పులు ఉంటాయని ఊహాగానాలు కొనసాగుతున్న వేళ ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ బుధవారం మధ్యాహ్నం హఠాత్తుగా హస్తినకు బయలుదేరి వెళ్లారు. బెంగళూరులో సొరంగ మార్గం, తమిళనాడు సరిహద్దుల్లో కావేరి నదిపై మేకెదాటు జలాశయ నిర్మాణానికి అనుమతులు సాధించే అంశాలపై పార్టీకి చెందిన న్యాయకోవిదులతో చర్చించేందుకు, బిహారులో రెండో విడత ఎన్నికలకు సంబంధించి సీనియరు నాయకులతో సమాలోచనలు జరిపేందుకు ఆయన హస్తినకు వెళ్లారని సమాచారం. పార్టీ పెద్దలతో మాట్లాడేందుకు పది రోజుల కిందట వెళ్లినప్పుడు భేటీ సాధ్యం కాలేదు. ఈసారి కర్ణాటక భవన్‌లో ఉంటూ సీనియరు నాయకులతో మాట్లాడి వస్తారని ఆయన వర్గం నేతలు చెప్పారు. అధికార మార్పిడి అనేది కుర్చీలాటగా మారిపోయిందని భాజపా కర్ణాటక శాఖ ఎద్దేవా చేసింది. అభివృద్ధి పనులకు నిధులు లేవని, గ్యారంటీలను నిలపాలని స్వయంగా కాంగ్రెస్ ఎమ్మెల్యేలు చెబుతున్నా, ప్రభుత్వం పట్టించుకోవడం లేదని విమర్శించింది. వీటన్నింటి మధ్య అధికార పీఠాన్ని దక్కించుకునేందుకు డీకే, సతీశ్ జార్ఖిహొళి, మునియప్ప, డాక్టర్ పరమేశ్వర్ ప్రయత్నిస్తుండగా, తాను ఉప ముఖ్యమంత్రి స్థానానికి అర్హుడిని అని వక్ఫ్ శాఖ మంత్రి జమీర్ అహ్మద్ ఖాన్ పేర్కొన్నారు. అధికారం అనేది కాంగ్రెస్‌కు ఒక ఆటగా మారిపోయిందని భాజపా కర్ణాటక శాఖ తన అధికారిక ఎక్స్ కార్ప్ ఖాతాలో ట్వీట్ చేసింది. మరో వైపు బెంగళూరులో గుంతలు పూడ్చేందుకు గడువును మరో వారం పాటు పొడిగించడాన్ని భాజపా ఎమ్మెల్యే సురేశ్‌కుమార్ తప్పుపట్టారు.

బాలల సంక్షేమానికి గొడుగు

చిన్నారులను అపహరించి విక్రయించే వారి ఆటకట్టుకు సర్కారు కొత్త నిబంధనలు అమలు చేయడమే కాకుండా.. చట్టం ప్రకారం వేగంగా ఏడేళ్ల వరకు కారాగార శిక్ష, రూ.లక్ష జరిమానా విధించే మార్గాలపై అధికారులు దృష్టి సారించారు.

మీకు తెలుసా?

ఇదివరకటిలా చిన్న, చితక శిక్షలతో వారిని వదిలే ప్రసక్తి ఇకపై ఉండదని బెంగళూరు నగర జిల్లా బాలల రక్షణ విభాగం అధికారులు తెలిపారు. నగరంలో కిడ్నాపర్లు, బాలల విక్రయదారులను నిలువరించేందుకు చట్టాల పదునేంటో రుచిచూపించడానికి ప్రజల్లో జాగృతి కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఆసుపత్రుల నుంచి నవజాత శిశువులను అపహరించి, విక్రయించేందుకు సహకరించే సిబ్బందికీ ఇక్కట్లు తప్పవు. అలాంటి వారికి మూడు నుంచి ఏడేళ్ల వరకు శిక్ష ఉంటుందని చెప్పారు. బహిరంగ ప్రదేశాల్లో ఎవరైనా బిడ్డలను వదలి వెళ్లినట్లు గుర్తిస్తే తక్షణమే సాంఘిక సంక్షేమ శాఖ అధికారుల దృష్టికి తీసుకురావాలని అధికారులు సూచించారు. **-న్యూస్‌టుడే, కృష్ణరాజపురం**

చాముండి వైభవం

కార్తిక పౌర్ణమిని పురస్కరించుకుని చాముండి బెట్టపై అమ్మవారిని భక్తులు బుధవారం పెద్ద సంఖ్యలో దర్శించుకున్నారు. ఆలయం ఆవరణలో సాయంత్రం భక్తులు దీపాలు వెలిగించి, పూజలు చేసుకున్నారు. భక్తులకు ఇబ్బంది కలుగకుండా చాముండిబెట్ట అభివృద్ధి ప్రాధికార ఏర్పాట్లు చేయగా, దిగువ నుంచి బెట్టపైకి వెళ్లేందుకు ఆర్టీసీ అదనపు బస్సులను నడిపింది. **(న్యూస్‌టుడే, మైసూరు)**

భగ్గుమన్న నందిని నెయ్యి

బెంగళూరు (జేపీనగర), న్యూస్‌టుడే : కర్ణాటక పాల సమాఖ్య నెయ్యి ధరను లీటరుకు రూ.90 పెంచింది. గతంలో రూ.650 ధర ఉండే నేతిని జీఎస్టీ స్లాబు తగ్గింపు అనంతరం లీటరుకు రూ.40 వరకు సమాఖ్య తగ్గించింది. తగ్గింపు తాత్కాలికమే అన్నట్లు ఇప్పుడు లీటరు నేతి ధరను రూ.700 చేసింది. ప్రపంచ మార్కెట్‌లో నేతి ధర పెరగడంతో తాము కూడా పెంచామని సమాఖ్య ప్రతినిధులు ప్రకటించారు. పెంచిన ధర బుధవారం నుంచే అమలులోకి వచ్చింది. పాలు, వెన్న ధరలను పెంచేందుకు చర్యలు తీసుకుంటున్నామని బమూల్ అధ్యక్షుడు డీకే సురేశ్ తెలిపారు. పెంపునకు అనుమతి ఇవ్వాలని ప్రభుత్వాన్ని ఇప్పటికే కోరామన్నారు. నిత్యావసరాలు, పశువుల దాణా తదితరాలు పెరగడంతో రైతులు కూడా ధరలు పెంచాలని కోరుతున్నారని చెప్పారు. నాణ్యమైన పాలు, వెన్న అందిస్తున్న సమాఖ్య ఇప్పటికే ఇతర సంస్థల కన్నా తక్కువ ధరకు విక్రయిస్తోందని గుర్తు చేశారు.

వేర్వేరు రాష్ట్రాల్లో ధరలు

(కిలో.. రూపాయలలో)

❒ నందిని (కర్ణాటక)	: 700
❒ అమూల్ (గుజరాత్)	: 590
❒ ఎవీన్ (తమిళనాడు)	: 614
❒ మిల్మా (కేరళ)	: 665

అమెరికన్ సంస్కారం కార్మికులకు నమస్కారం!

పారిశుద్ధ్య కార్మికులతో కలిసి .. పని చేస్తున్న అమెరికన్ పౌరుడు (వెనుకవైపు)

బెంగళూరు (సదాశివనగర), న్యూస్‌టుడే : దేశ పర్యటనలో ఉన్న టోనీ క్లోర్ అనే అమెరికన్ బెంగళూరుకు విచ్చేశారు. నగర వీధులను శుభ్రం చేస్తున్న పారిశుద్ధ్య కార్మికులను బుధవారం చూసిన ఆయన ముచ్చటపడ్డారు. మడివాళలో పారిశుద్ధ్య కార్మికుల వద్ద ఉన్న అదనపు సమవస్త్రాలను తీసుకున్నారు. చీరను లుంగీలా కట్టుకుని, వారి చొక్కాను వేసుకుని కొంత సమయం వీధుల్ని శుభ్రం చేశారు. నమస్కార బెంగళూరు అంటూ.. తానే స్వచ్ఛందంగా కొంత సమయం పని చేశానని తనకు మద్దతుగా నిలిచిన నారాయణమ్మ, ఇతర పారిశుద్ధ్య కార్మికులకు ధన్యవాదాలు అంటూ తన సామాజిక మాధ్యమంలో ఒక పోస్టు పెట్టారు.

'అన్నదాతల పేరిట భాజపా రాజకీయాలు'

బెంగళూరు (సదాశివనగర), న్యూస్‌టుడే : చెరకు రైతులు వారం రోజులుగా చేస్తున్న నిరసన ప్రదర్శనలు తీవ్రమయ్యేందుకు దారి తీసిన పరిస్థితులను చక్కెర శాఖ మంత్రి శివానంద పాటిల్‌తో చర్చించానని హోం మంత్రి డాక్టర్ పరమేశ్వర్ బుధవారం ఇక్కడ వెల్లడించారు. వారు కోరినట్లు మద్దతు ధరను ప్రకటించే దిశగా ముఖ్యమంత్రి సిద్ధరామయ్య, ప్రజాపనుల శాఖ మంత్రి సతీశ్ జార్ఖిహొళితో చర్చించి చర్యలు తీసుకుంటామని చెప్పారు. తాము అధికారంలో ఉన్నప్పుడు రైతుల సమస్యలను పరిష్కరించని భాజపా ఇప్పుడు అన్నదాతలను అడ్డుపెట్టుకుని రాజకీయాలు చేస్తోందని దుయ్యబట్టారు. బాల్య వివాహాలను అడ్డుకునేందుకు, విద్యార్థినులపై లైంగిక దౌర్జన్యాలను అరికట్టేందుకు ఈ నెల 19 నుంచి ప్రారంభమయ్యే 'అక్క దళం' వివరాలను మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి లక్ష్మీ హెబ్బాళ్కర్‌తో చర్చించానని తెలిపారు. పోక్సో చట్టానికి సంబంధించిన జాగృతిని మరింత విస్తృతం చేసేందుకు అక్క దళాన్ని వినియోగించుకుంటామని తెలిపారు.

కొరుకుడు పడని చెరకు రగడ

తలపట్టుకున్న సర్కారు పెద్దలు

ఆందోళనకారులతో భాజపా నేత విజయేంద్ర

బెళగావి, న్యూస్‌టుడే : ప్రతి టన్ను చెరకుకు రూ.3500 ఇవ్వాలని కోరుతూ రైతులు ప్రారంభించిన ఆందోళన బుధవారానికి ఏడో రోజుకు చేరుకుంది. ఈ ఉద్యమాన్ని భారతీయ జనతాపార్టీ అందుకుని.. ముందుండి నడిపించే ప్రయత్నం చేస్తుండగా. . అధికారపార్టీకి దిక్కుతోచని పరిస్థితి ఎదురవుతోంది. భాజపా రాష్ట్రాధ్యక్షుడు బీవై విజయేంద్ర మంగళవారం రాత్రి నుంచే ధర్నాలో పాల్గొంటున్నారు. ఆందోళనకారులతో కలిసి అక్కడే నిద్ర పోయారు. అర్ధరాత్రి ఆయనను నిద్రలేపి రైతు సంఘాల నాయకులు, కార్యకర్తలు పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపి.. సందడి చేశారు. ప్రభుత్వం ఇప్పటికే రూ.3300 ధరను నిర్ణయించగా, రైతులు మరో రూ.200 పెంచాలని కోరుతున్నారని విజయేంద్ర గుర్తు చేశారు. చెరకు నుంచి వచ్చే మొలాసిస్, ఇతర అనుబంధ ఉత్పత్తులతో ప్రభుత్వానికి ఏటా రూ.56 వేల కోట్లు సమకూరుతున్న విషయాన్ని మరచిపోకూడదని గుర్తుచేశారు. పెరిగిన ధరలు, ఇతర అంశాలను పరిగణనలోకి తీసుకుని టన్ను చెరకుకు రూ.3500 ఇవ్వకపోతే పోరాటం తీవ్రం చేస్తామని హెచ్చరించారు.

దీప సౌందర్యం

రాష్ట్ర వ్యాప్తంగా కార్తిక దీపోత్సవం బుధవారం ఘనంగా నిర్వహించారు. అనేక శివాలయాల్లో జ్వాలాతోరణాలు ఆవిష్కరించారు. శృంగేరిలో తెప్పోత్సవం ఘనంగా కొనసాగించారు. బెంగళూరు నగర గవి గంగాధరేశ్వర ఆలయం, చిక్కమగళూరులోని గణపతి ఆలయాల్లో దీప ప్రజ్వలనతో పులకించిన భక్తగణాన్ని ఇక్కడి చిత్రాల్లో చూడొచ్చు. **(న్యూస్‌టుడే, బెంగళూరు, చిక్కమగళూరు)**



మలి.. దీపావళి!

కస్తూరి తిలకాలు దిద్దుకుని.. భక్తిగీతాలకు తాండవమాడుతూ జనం పులకించిపోయారు. చిన్నికృష్ణుడి దివ్యక్షేత్రం ఉడుపిలో లక్ష దీపార్చన వేళ.. బుధవారం నిర్వహించిన జోడు రథోత్సవం కనుల పండగలా సాగింది. శ్రీదేవదేవుళ్ళ కొలువుదీరిన రథాల ముంగిట బాణసంచా కాల్చి.. సందడి చేశారు. మన్మథ సరోవరంలో తెప్పోత్సవం ఆకట్టుకునేలా సాగింది. కనకనకిండి సువర్ణ ద్వారం నుంచి దేవదేవుడి దర్శనానికి ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. మరోసారి దీపావళి నిర్వహించినంత సందడి శ్రీక్షేత్రానికి కొత్త అందాలు తెచ్చిపెట్టింది. **-న్యూస్‌టుడే, ఉడుపి**

తీరంలో పిడుగుల వర్షం

చేపల వేటపై ఆంక్షలు

బెంగళూరు (గ్రామీణం), న్యూస్‌టుడే : కరావళి ప్రాంతంలోని దక్షిణ కన్నడ, ఉడుపి జిల్లాల్లో బుధవారం ఉరుములు, పిడుగులతో కూడిన వర్షాలు ప్రారంభమయ్యాయి. బీదర్, కలబురగి, రాయచూరు, కొప్పళ, బళ్లారి, చిత్రదుర్గ, తుమకూరు, చిక్కబళ్లాపుర, కోలారు, బెంగళూరు గ్రామీణ జిల్లాలకు ఎల్లో అలర్ట్‌ను ప్రకటించారు. బెంగళూరు, మైసూరు, మండ్య, చామరాజనగర, హాసన, శివమొగ్గ, చిక్కమగళూరు, దావణగెరె, విజయనగర, కొడగు జిల్లాల్లో తేలికపాటి వర్షం కొనసాగుతుందని వాతావరణ శాఖ అధికారులు తెలిపారు. తీరప్రాంతంలో మత్స్యకారులు చేపల వేటకు వెళ్లవద్దని సూచించారు. దీపావళి అనంతరం పలు జిల్లాల్లో ఉష్ణోగ్రతలు అసాధారణంగా పెరిగిపోయిన క్రమంలో వానలు మొదలయ్యాయి. వర్షం కురుస్తున్న సమయంలో చెట్ల కింద వాహనాలు నిలపడం, నిలబడడం చేయవద్దని కర్ణాటక విపత్తు నిర్వహణ దళం పౌరులకు సూచించింది. ఈ వారం పొడవునా చల్లని వాతావరణం కొనసాగుతుందని, ఎండతీవ్రత 15 నుంచి 18 సెంటీగ్రేడ్లకు మించదని అంచనా వేస్తున్నారు.

ఇక్కడంతా.. కన్నడ పులకింత!

హావేరి, న్యూస్‌టుడే : రట్టహళ్లి తాలూకా చిక్కకబ్బార గ్రామంలో ప్రత్యేకతలు ఉన్న దర్గా అందరినీ ఆకట్టుకుంటోంది. హజరత్ మహబూబ్ సుబాని పేరిట నిర్వహిస్తోన్న దర్గాలో నిత్యం కన్నడకే అగ్రస్థానం! దర్గా పేరునూ కన్నడ లిపిలో రాయడమే కాదు.. అజాన్ (ప్రార్థన) కన్నడలోనే చేస్తుంటారు. చిక్కకబ్బార గ్రామంలో 1200 కుటుంబాలు ఉండగా, అందులో 400 కుటుంబాలు ముస్లిం సముదాయానికి చెందినవి. వీరంతా కన్నడలోనే మాట్లాడుకుంటారు. దర్గానే.. మసీదుగా ప్రార్థనలు చేసేందుకు వినియోగించుకుంటూ వస్తున్నారు. ప్రారంభంలో ఉర్దూలో అజాన్, నమాజు చేసేందుకు ప్రాధాన్యమిచ్చారు. దాని కోసం ఇతర ప్రాంతాల నుంచి మౌల్వీలను పిలిపించుకోవలసి వచ్చేదని అంజుమన్ సమితి అధ్యక్షుడు మహబూబ్ తెలిపారు. ఏడేళ్ల నుంచి మౌల్వీగా మౌలానా చమన్‌ను నియమించుకున్నామని చెప్పారు. తమ కుటుంబాల్లో వివాహ కార్యక్రమాలలోనూ కన్నడ పాటలే వినిపిస్తాయన్నారు. గత 250 ఏళ్ల నుంచి ఈ దర్గాలో కన్నడలోనే ప్రార్థనలు జరుగుతూ వస్తున్నాయని మౌలానా చమన్ తెలిపారు. ఖురాన్ సారాన్ని కన్నడలో భక్తులకు వివరిస్తానని ఆయన చెప్పారు. స్థానికులతో కలిసి రాజ్యోత్సవం, స్వాతంత్ర్య దినోత్సవం, గణతంత్ర దినోత్సవం, ఇతర పండగలను ఆచరించుకుంటామని ఆయన గర్వంగా వివరించారు.

అజాన్ ఇస్తున్న మెహబూబ్

కన్నడ భాషలో రాసిన దర్గాపేరు

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు
Cell: 9121167525
ఈనాడు పత్రిక కోసం సంప్రదించండి
Cell: 9945050116

(c) eenadu

రైలుకూత.. గుండెల్లో మోత

బళ్లారి-రాయదుర్గం రైల్వే పట్టాలపై ఆగిపోయిన లారీ

ట్రాక్‌పై నిలబడిపోయిన వాహనాలు

ఏపీఎంసీ వరకు స్తంభించిన రాకపోకలు

ట్రాఫిక్‌లో చిక్కుకున్న వాహనదారులు

బళ్లారి, న్యూస్‌టుడే: బళ్లారి నగరం బెంగళూరు రహదారి రోడ్లో ఈద్గామైదానానికి వెళ్లే రైల్వే గేటు అరుదైవలు వాహనాలు కిలోమీటరు వరకు ఆగిపోయాయి. అదే సమయంలో రాయదుర్గం నుంచి రైలు వస్తున్నట్లు సిగ్నల్ రావడంతో వాహనదారులు తీవ్ర భయాందోళనకు గురయ్యారు. రైలు రావడానికి కొద్దినిమిషాల ముందు ఉండటం.. అప్పటికే రైల్వే పట్టాలపై లారీతో పాటు ద్విచక్రవాహనాలు, ఆటోలు నిలబడిపోయి ముందుకు వెళ్లడానికి వీలు లేకపోవడంతో కంగారుపడ్డారు. ఓవైపు రైలు కూత మోగిస్తూ దూసుకొస్తుంటే.. రైల్వే గేటుమ్యాన్‌కు చెమటలు పట్టాయి. ఆ సమయంలో ట్రాఫిక్ పోలీసులు కనిపించలేదు. చివరికి వాహనదారులు పరుగున రోడ్డుపైకి వచ్చి వాహనాలను నియంత్రణ చేయడంతో ట్రాక్‌పైన ఉన్న లారీతో పాటు, ఇతర వాహనాలు రోడ్డుపైకి వచ్చాయి. ఆ వెంటనే గేటు వేయడంతో గేటు మ్యాన్‌తో పాటు, వాహనదారులు హమ్మయ్య.. అని ఊపిరిపీల్చుకున్నారు. అనంతరం ట్రాఫిక్ పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని ట్రాఫిక్ క్రమబద్ధీకరణ చర్యలు చేపట్టారు. అప్పటికే గేటు నుంచి గుగ్గరహట్టి వరకు, ఇటువైపు ఏపీఎంసీ మార్కెట్, ఈద్గామైదానం వరకు వాహనాలు బారులుతీరాయి. సుమారు గంట పాటు వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు.

అవ్వారు మంజునాథ్ | ఎన్.దొడ్డనగౌడ, సీనియర్ ఉపాధ్యక్షుడు | పి.పాలన్న ఉపాధ్యక్షుడు | కె.సి.సురేష్‌బాబు, గౌరవ ప్రధాన కార్యదర్శి | నాగళ్లి రమేశ్, కోశాధికారి

బళ్లారి వాణిజ్య పారిశ్రామిక మండలి అధ్యక్షుడిగా అవ్వారు మంజునాథ్

బళ్లారి,బళ్లారి గ్రామీణ, న్యూస్‌టుడే: బళ్లారి వాణిజ్య పారిశ్రామిక మండలి అధ్యక్షుడిగా సీనియర్ ఉపాధ్యక్షుడు మంజునాథ్‌ను ఏకగ్రీవంగా ఎంపిక చేశారు. బుధవారం వాణిజ్య మండలి సభా భవనంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ప్రస్తుత అధ్యక్షుడు యశ్వంత్‌రాజ్ నేతృత్వంలో పదవీ కాలం, కార్యకారిణి సభ్యుల ఎన్నిక జరిగింది. 2025-26 ఏడాదికి మండలి అధ్యక్షుడిగా అవ్వారు మంజునాథ్, సీనియర్ ఉపాధ్యక్షుడిగా దొడ్డనగౌడ, పి.పాలన్న ఉపాధ్యక్షుడిగా, నాగళ్లి రమేష్ కోశాధికారిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నామన్నారు. సంస్థ అభివృద్ధికి నూతన పదాధికారులు కృషి చేయాలన్నారు. గౌరవ కార్యదర్శిగా కె.సి.సురేష్ బాబు, సంయుక్త కార్యదర్శులుగా రామచంద్ర, మల్లికార్జున కొనసాగుతారని తెలిపారు. సమావేశంలో మాజీ అధ్యక్షుడు శ్రీనివాసరావు, కార్యవర్గసభ్యులు సత్యనారాయణ, గిరీష్, రాజేష్, నాగరాజ్, శ్రీనివాసరావు, జితేంద్రప్రసాదు, గోవిందరెడ్డి, రాజేష్ కుమార్, ఎస్.పి.వెంకటేశులు, వేణుగోపాలగుప్త, దీపక్, ఆర్.నాగరాజ్, రాఘవేంద్రరెడ్డి, బి.నాగరాజ్, కె.గోపాలరెడ్డి పాల్గొన్నారు.

మార్చి వరకూ నీళ్లివ్వండి సారూ..

ఉప ముఖ్యమంత్రి డీకే.శివకుమార్‌ను కలిసి చర్చిస్తున్న సింధనూరు నాయకులు

సింధనూరు, న్యూస్‌టుడే: తుంగభద్ర జలాశయంలోని నీటిని ఎడమ కాలువ ద్వారా రెండో పంటకు సరఫరా చేయించేందుకు సింధనూరు తాలూకాకు చెందిన వివిధ పార్టీల నాయకులు శతవిధాలా ప్రయత్నాలు చేస్తున్నారు. ఇందులో భాగంగా ఉప ముఖ్యమంత్రి, నీటిపారుదల మంత్రి డీకే.శివకుమార్‌ను మంగళవారం రాత్రి కలిసి చర్చించారు. తిరిగి బుధవారం మంత్రి బోసురాజుతో సమావేశమై వివరాలు వెల్లడించారు. ఇందులో మాజీ మంత్రి నాడగౌడ, ఎమ్మెల్సీ బసనగౌడ బాదర్లి, మాజీ ఎంపీ కె.విరుపాక్షప్ప, వ్యవసాయ ఉత్పత్తుల ధరల మండలి మాజీ అధ్యక్షుడు బసనగౌడ, హంపనగౌడ తదితరులు ఉన్నారు.

✦ **మంత్రులకు ఏం చెప్పారంటే:** ప్రస్తుతం జలాశయం 80 టీఎంసీల జలాలతో కళకళలాడుతోంది. నేటికీ ఇన్‌ఫ్లో కొనసాగుతోంది. డిసెంబరు, జనవరిలో కూడా ఇలానే కొనసాగుతుందని భావిస్తున్నాం, 80 టీఎంసీల్లో కర్ణాటక వాటా 45 టీఎంసీలు. వీటిని డిసెంబరు ఒకటి నుంచి మార్చి 31 వరకు కాలువకు అందించవచ్చు. క్రస్ట్ గేట్లు అమర్చే పనులను జనవరి నుంచి కాకుండా ఫిబ్రవరి నుంచి ప్రారంభించి ఏప్రిల్‌కు ముగిస్తే.. రెండోపంటకు సజావుగా నీళ్లు అందుతాయి. మరో వైపు గేట్ల పనులు జరుగుతాయి. అందువల్ల వాయిదా వేసిన ఐసీసీ సమావేశాన్ని వెంటనే జరిపించి నీటి సరఫరాపై నిర్ణయం తీసుకోవాలని సింధనూరు నాయక ప్రతినిధులు ఉప ముఖ్యమంత్రికి విన్నవించారు.

వైభవంగా జోడు రథోత్సవం

కంప్లి, న్యూస్‌టుడే: కంప్లి తాలూకా రామసాగరలో కార్తిక పౌర్ణమి సందర్భంగా బసవేశ్వర జోడు రథోత్సవం బుధవారం సాయంత్రం వైభవంగా జరిగింది. పూల పల్లకీ, జానపద కళా బృందాల వెంట రాగా ఆలయం నుంచి ప్రారంభమైన రథోత్సవం పాదగట్టి వరకు వెళ్లి తిరిగి యథాస్థానానికి చేరుకుంది. ప్రజలు భక్తితో రథాలకు పూలు, పండ్లు సమర్పించుకున్నారు.

రామసాగరలో రథోత్సవం

నకిలీ మందులపై రైతుల కన్నెర్ర

కంపెనీ అధికారి నిర్బంధం

అధికారిని నిర్బంధించిన రైతులు

ఎండిపోయిన మిరప పంటను పరిశీలిస్తున్న అధికారులు, పోలీసులు, కంపెనీ అధికారులు, రైతులు

కురుగోడు (బళ్లారి), న్యూస్‌టుడే: కురుగోడు తాలూకా మారుతిక్యాంపులో రెండెకరాల్లో సాగు చేసిన మిరపకు క్రిమిసంహారక రసాయన మందు పిచికారీ చేయడంతో మొక్కలు ఎండిపోయాయి. రసాయన మందు కారణంగానే నష్టం జరిగిందని కంపెనీ అధికారిని రైతులు నిర్బంధించారు. కురుగోడు పోలీసులు, ఉద్యానవనశాఖాధికారులు ప్రవేశించి సమస్యను పరిష్కరిస్తామని భరోసా ఇవ్వడంతో రైతులు ఆందోళన విరమించారు. సిద్ధమ్మనహళ్లి గ్రామానికి చెందిన రైతు చలవాది హనుమంతు మారుతిక్యాంపులో ఉన్న రెండెకరాల్లో మిరపను సాగు చేశారు. విత్తనాలు, ఎరువులు, సాగుకు సుమారు రూ.3లక్షల వరకు ఖర్చు చేశారు. మిరపకు సోకిన తెగులు నివారణకు ఓ కంపెనీకి చెందిన రసాయన మందును ఉపయోగించడంతో ఉన్న మిరప మొక్కలు ఎండిపోయాయని రైతు చలవాది హనుమంతు రైతు సంఘం అధ్యక్షుడు కరూరు మాధవరెడ్డిని సంప్రదించారు. సంఘం అధ్యక్షుడితో కలిసి రైతులు మంగళవారం సాయంత్రం కంపెనీ కార్యాలయానికి చేరుకుని మూసివేసి నిరసన తెలియజేశారు. కంపెనీ అధికారి రాజకుమార కంపెనీ ఉన్నతాధికారులతో చర్చించి పరిహారం ఇవ్వడం కష్టమని చెప్పారు. తమ కంపెనీ మందుతో నష్టం జరగలేదని తప్పించుకోవడానికి ప్రయత్నించడంతో రైతులు ఆ అధికారిని నిర్బంధించిన నిరసన తెలియజేశారు. ఈ విషయం తెలుసుకున్న కురుగోడు పోలీసులు, ఉద్యానవన శాఖాధికారులు ఘటనాస్థలానికి చేరుకుని రైతులతో పాటు, నష్టపోయిన మిరప పంటను పరిశీలించారు. 9వ తేదీ విజయనగర జిల్లాలో ముఖ్యమంత్రి పర్యటించనున్నారు. ఉన్నతాధికారులతో పాటు పోలీసులు బందోబస్తులో ఉండాలి. తర్వాత కంపెనీ అధికారులు, ఉద్యానవనశాఖాధికారులు, పోలీసులు కూర్చుని చర్చించి రైతుకు న్యాయం చేస్తామని భరోసా ఇచ్చారు. దీంతో రైతులు ఆందోళన విరమించారు.

రోడ్డు ప్రమాదంలో అనంత జిల్లావాసి దుర్మరణం

మృతిచెందిన అజ్మత్, పక్కనే ద్విచక్రవాహనం

బళ్లారి, న్యూస్‌టుడే: బళ్లారి తాలూకా చెరకుంట సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ వ్యక్తి దుర్మరణం చెందాడు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అనంతపురం జిల్లా బొమ్మనహాళ్ మండలం ఉంతకల్లు గ్రామానికి చెందిన అజ్మత్(28) వ్యక్తిగత పని నిమిత్తం బైకుపై బళ్లారి నగరానికి వచ్చాడు. పని ముగించుకుని ఊరికి వెళ్తున్న సమయంలో తాలూకా చెరకుంట గ్రామం వద్ద క్రాస్‌లో బైకు అదుపు తప్పి సమీపంలోని 15 అడుగుల లోతు ఉన్న వరి పొలంలో పడి తీవ్రంగా గాయపడి అక్కడికక్కడే మృతిచెందాడు. రహదారిపై వెళ్తున్న స్థానికులు గుర్తించి బళ్లారి గ్రామీణ పోలీసులకు సమాచారం ఇవ్వడంతో పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పరిశీలించి బళ్లారి వైద్య కళాశాల, పరిశోధన కేంద్రానికి తరలించారు. వేగంగా వెళ్తున్న సమయంలో అదుపు తప్పి కింద పడి మృతిచెందినట్లు ప్రాథమికంగా గుర్తించామని పోలీసులు తెలిపారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

హగరినదిలో ఇద్దరు బాలురు గల్లంతు

మృతదేహాల కోసం నదిలో గాలిస్తున్న అగ్నిమాపక సిబ్బంది, హోంగార్డులు

బళ్లారి, న్యూస్‌టుడే: బళ్లారి తాలూకా హగరి(వేదావతి) నదిలో ఈతకు వెళ్లిన ఇద్దరు బాలురు గల్లంతవడంతో తల్లిదండ్రులు పి.డి.హళ్లి పోలీసులను ఆశ్రయించారు. కేసు నమోదు చేసుకుని బుధవారం సాయంత్రం వరకు హగరినదిలో బోటు ద్వారా గాలించినా ఆచూకీ తెలియరాలేదని ఎస్.ఐ. తిమ్మారెడ్డి 'న్యూస్‌టుడే'కి తెలిపారు. హగరి గ్రామానికి చెందిన విష్ణుసాయి (14), కిరణ్(16) మంగళవారం హగరినదిలో ఈతకు వెళ్లారు. మొదట ఓ బాలుడు నీటిలో మునిగిపోవడంతో కాపాడటానికి వెళ్లిన మరో బాలుడు కూడా గల్లంతైనట్లు స్థానికులు గుర్తించారు. ఈ విషయాన్ని తల్లిదండ్రులకు చేరవేయడంతో వారు పోలీసులతో కలిసి నదిలో వెతికినా ఆచూకీ కానరాలేదు. అగ్నిమాపక సిబ్బంది, హోంగార్డులు నదిలో పరిశీలించినా ఫలితం లేకపోయింది. 48 గంటల తర్వాత నదిలో పడిన మృతదేహాలు బయటకు వచ్చే అవకాశం ఉండటంతో గురువారం లభించవచ్చని ఎస్.ఐ. తెలిపారు.

వైద్యవిద్యార్థులను రక్షించిన పోలీసులు

హొసపేటె, న్యూస్‌టుడే: హంపీ పర్యటనకు వచ్చి మాతంగ కొండలో తప్పించుకున్న ఉత్తరప్రదేశ్‌కు చెందిన ఇద్దరు ఎంబీబీఎస్ విద్యార్థులను అత్యవసర సేవా బృందం పోలీసులు సంరక్షించారు. ఈ ఘటన బుధవారం జరిగింది. ఉత్తర ప్రదేశ్‌కు చెందిన స్నేహితులు ఇద్దరు కమలాపురలో వాహనం దిగి మాతంగ కొండను ఎక్కారు. అక్కడి పరిసరాలను ఆస్వాదించి హంపీ వైపు కొండ దిగే సమయంలో దారి దొరక్క తప్పిపోయారు. సగం దిగిన తరువాత వారికి పూర్తిగా కిందకు దిగే మార్గం తప్పిపోయింది. సుమారు గంటసేపు ప్రయత్నించినా కిందకు దిగే మార్గం కనిపించలేదు. తీవ్ర ఆందోళనలో క్షణక్షణం గడిపిన వారికి అత్యవసర సేవా బృందం సహాయవాణి నెంబరు 112 గుర్తుకొచ్చింది. ఆ సంఖ్యకు ఫోన్‌చేయగా పోలీసు సిబ్బంది స్పందించారు. ముగ్గురు పోలీసులు హంపీ వైపు నుంచి కొండెక్కి విద్యార్థులిద్దరినీ సురక్షితంగా కిందకు తీసుకొచ్చారు. విద్యార్థులు, స్థానికులు కూడా పోలీసుల పనితీరును ప్రశంసించారు.

ఇసుక ట్రాక్టర్ పల్టీ - చోదకుడి మృతి

బోల్తా పడిన ట్రాక్టర్

కారటగి, న్యూస్‌టుడే: ఇసుక ట్రాక్టర్ బోల్తా పడి చోదకుడు మృతి చెందిన ఘటన కారటగి తాలూకాలోని ఉళేనూరు గ్రామం వద్ద బుధవారం సాయంత్రం 4 గంటల సమయంలో జరిగింది. తుంగభద్ర నది నుంచి ఇసుకను ట్రాక్టర్‌లో తరలిస్తుండగా ట్రాక్టర్ అదుపు తప్పి బోల్తా పడడంతో చోదకుడు మల్లికార్జున (20) ఘటనా స్థలంలోనే ప్రాణాలు కోల్పోయాడు.

మంత్రివర్గ నిర్ణయాల అమలులోనూ జాప్యమా?

బెంగళూరు (రామమూర్తినగర), న్యూస్‌టుడే : కర్ణాటకలోని 101 షెడ్యూల్డు కులాల ఉప వర్గీకరణ, రిజర్వేషన్ వర్గీకరణకు సంబంధించి జస్టిస్ నాగమోహనదాస్ ఇచ్చిన నివేదికను అమలు చేయాలని దాఖలైన అర్జీని జస్టిస్ సూరజ్ గోవిందరాజు విచారణకు స్వీకరించారు. కమిషన్ ఇచ్చిన నివేదిక ఆధారంగా 2025 ఆగస్టు 19న నిర్వహించిన మంత్రివర్గ సమావేశంలో తీసుకున్న నిర్ణయాన్ని అమలు చేయడంలో జాప్యం ఎందుకు జరుగుతోందని ప్రశ్నిస్తూ ప్రభుత్వానికి తాఖీదులు జారీ చేశారు. రిజర్వేషన్ వర్గీకరణకు సంబంధించి ప్రభుత్వం తీసుకున్న కొన్ని నిర్ణయాలను ఆక్షేపిస్తూ బంజార, బోవి, కొరమ, కొరచ కులాల సంక్షేమ సంఘం ప్రతినిధి శామరావ్ కె.పవార్ వేసుకున్న అర్జీపై ఆక్షేపణలు తెలిపేందుకు ప్రభుత్వానికి అవకాశం కల్పిస్తూ విచారణను వాయిదా వేశారు.

దర్శనం కోసం వరుసలో నిలబడిన మహిళలు

కచేరీలో గీతాలాపనలో గాయకులు

ఘనంగా గురునానక్ జయంతి

బెంగళూరు (హలసూరు), న్యూస్‌టుడే : గురునానక్ జయంతిని పురస్కరించుకుని రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న గురుద్వారాల్లో వేడుకలను ఘనంగా నిర్వహించారు. హలసూరులోని గురుద్వారాలో కళాకారులతో కచేరీని ఏర్పాటు చేశారు. పలు చోట్ల గురుద్వారాలు, చుట్టుపక్కల ప్రాంతాల్లో స్థానికులకు అన్న సంతర్పణ, పాఠశాలల్లో విద్యార్థులకు బోధన పరికరాల వితరణ, కార్మికులకు కావలసిన ఉపకరణాలను కొందరు సిక్కు దాతలు అందజేశారు. ముఖ్యమంత్రి సిద్ధరామయ్యతో పాటు పలువురు నేతలు, మంత్రులు సిక్కు సముదాయానికి శుభాకాంక్షలు తెలిపారు.

ఎమ్మెల్యే కార్యాలయంలో చోరీ

ఇద్దరు అంతర్‌రాష్ట్ర నిందితుల అరెస్టు

పోలీసులు స్వాధీనం చేసుకున్న బంగారు, వెండి నగలతో ఎస్పీ జాహ్నవి, సీఐ మహాంతేశ్ సజ్జన్, ఎస్సై శంభులింగ హిరేమఠ, సిబ్బంది

నిందితులు జిల్య, రాకేశ్ పవార్

హొసపేటె, న్యూస్‌టుడే: హరపనహళ్లి ఎమ్మెల్యే లతామల్లికార్జున కార్యాలయంలో జులై నెలలో జరిగిన చోరీ కేసును పోలీసులు ఛేదించారు. చోరీకి పాల్పడిన మధ్యప్రదేశ్ రాష్ట్రం థార్ జిల్లాకు చెందిన జిల్య అలియాస్ జీలు(26), రాకేశ్ పవార్(22) అనే అంతర్‌రాష్ట్ర దొంగలను హరపనహళ్లి పోలీసులు అరెస్టు చేశారు. వారి నుంచి రూ.11.65 లక్షల విలువైన బంగారు, వెండి ఆభరణాలను స్వాధీనం చేసుకున్నారని విజయనగర ఎస్పీ ఎస్.జాహ్నవి బుధవారం విలేకరులకు తెలిపారు. జులై 17వ తేదీ హరపనహళ్లిలోని ఎమ్మెల్యే కార్యాలయం తాళాలను బద్దలు కొట్టిన దొంగలు బంగారు, వెండి ఆభరణాలను దోచుకున్నారు. కేసు నమోదు చేసుకుని సీఐ మహాంతేశ్ సజ్జన్ నేతృత్వంలో దర్యాప్తు ప్రారంభించిన ఎస్సైలు శంభులింగ హిరేమఠ, మీనాక్షి సిబ్బంది సాయంతో కూపీలాగి మధ్యప్రదేశ్ రాష్ట్రం థార్ జిల్లాలో ఉన్న నిందితులను అరెస్టు చేసి తీసుకొచ్చారు. వీరిపై ఇతర జిల్లాలు, రాష్ట్రాల్లో చోరీ కేసులు ఉన్నాయా? అనే కోణంలో దర్యాప్తు చేస్తున్నామని ఎస్పీ తెలిపారు. కేసును ఛేదించిన సీఐ, ఎస్సైలు, సిబ్బంది రవిదాదాపుర, ఆనంద్, మాలతేశ్, గురురాజ్, నాగరాజ్, ముబారక్, ఎర్రిస్వామి, నారనగౌడ, జగదీశ్, ఇమామ్ సాహెబ్, కుమార్ నాయక్‌లను ఎస్పీ అభినందించారు.

విదేశీ విద్యకు మార్గదర్శనం

బెంగళూరు (రాజాజీనగర), న్యూస్‌టుడే : విదేశాల్లో ఉన్నత విద్యను అభ్యసించేందుకు ఆసక్తి ఉన్న విద్యార్థుల కోసం ప్రెసిడెన్సీ విశ్వవిద్యాలయం ఆవరణలో 'గ్లోబల్ ఎడ్యుకేషన్ మేళా-2025'ను నిర్వహించారు. ఆస్ట్రేలియా, జర్మనీ, ఫ్రాన్స్, యూకే, యూఏఈ తదితర దేశాల నుంచి 60కు పైగా ప్రఖ్యాత విశ్వవిద్యాలయాలు, కళాశాలల ప్రతినిధులు స్టాళ్లను ఏర్పాటు చేశారు. కొన్ని దేశాలలో ఉన్నత విద్యాభ్యాసానికి వీసాలు మంజూరు చేయని పరిస్థితుల్లో ఆస్ట్రేలియా, యూకే, ఫ్రాన్స్ తదితర దేశాలలో విద్యాభ్యాసానికి యువత ఆసక్తి చూపిస్తున్నారని వర్సిటీ రిజిస్ట్రార్ డాక్టర్ సమీనా నూర్ అహ్మద్ తెలిపారు. అందుబాటులో ఉన్న కొత్త కోర్సులు, ఉపకార వేతనాలు, ఉద్యోగ అవకాశాలకు సంబంధించిన వివరాలను ఆయా వర్సిటీల ప్రతినిధులు విద్యార్థులు, వారి తల్లిదండ్రులకు వివరించారు. వర్సిటీ ఛాన్స్‌లర్ డాక్టర్ నిసార్ అహ్మద్, ఉప కులపతి డాక్టర్ తిరువెంగడం తదితరులు మేళాలో విద్యార్థులకు మార్గదర్శనం చేశారు.

మేళాలో ఆచార్యులు, విద్యార్థి సంఘాల ప్రతినిధులు

అంకుర వన ప్రారంభానికి సన్నాహాలు

రోబోల ఆటను ప్రదర్శిస్తున్న అంకుర పరిశ్రమల ప్రతినిధులు

బెంగళూరు (రాజాజీనగర), న్యూస్‌టుడే : రాజధాని నగరంలో 2030 నాటికి అంకుర పరిశ్రమల పార్క్ ఏర్పాటు చేసేందుకు ఓ అంకుర పరిశ్రమ వ్యవస్థాపకుడు, స్టార్టప్ పార్కు సీఈఓ షఫీ షౌకత్ తెలిపారు. యువ పారిశ్రామికవేత్తలు, అంకుర పరిశ్రమల ప్రతినిధులతో కలిసి ప్రెస్‌క్లబ్‌లో బుధవారం నిర్వహించిన సమావేశంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. పదివేలకు పైగా అంకుర పరిశ్రమలు ఒక్కచోటే ఏర్పాటు చేస్తే లక్ష మందికి ప్రత్యక్షంగా ఉపాధి అవకాశాలను ఇవ్వడంతో పాటు రూ.50 వేల కోట్ల పెట్టుబడులను మొదటి ఏడాదే ఆకర్షించవచ్చని వివరించారు. ఒక అంకుర పరిశ్రమ ప్రతినిధులు తయారు చేసిన బుల్లి రోబోలతో ఇదే సందర్భంగా ఏర్పాటు చేసిన ప్రదర్శన ఆకట్టుకుంది.

మహిళా వైద్యురాలిని నియమించరూ

కంప్లి, న్యూస్‌టుడే: కంప్లి ప్రభుత్వ ఆసుపత్రిలో మహిళా వైద్యురాలిని నియమించాలని వివిధ సంఘాల నాయకులు డిమాండు చేశారు. ఈ విషయమై తహసీల్దార్ మంజు నాయక్, తాలూకా వైద్యాధికారి డాక్టర్ అరుణ్‌కు బుధవారం వినతిపత్రం సమర్పించారు. జనశక్తి సంఘటన రాష్ట్ర సమితి సభ్యుడు వసంతరాజ కహళె మాట్లాడుతూ ఆసుపత్రిలో మహిళా వైద్యురాలు లేకపోవడంతో ప్రసూతికి వచ్చిన గర్భిణులను ఆసుపత్రి సిబ్బంది బళ్లారి, గంగావతికి పంపిస్తున్నారు. ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలకు తీవ్ర ఇబ్బంది కలుగుతుందన్నారు. వెంటనే శాశ్వత వైద్యురాలిని నియమించాలని డిమాండు చేశారు. కంప్లి అభివృద్ధి యువజన వేదిక, ట్రేడ్ యూనియన్ కోఆర్డినేషన్ సెంటర్, డాక్టర్ భీమ్ రావ్ కట్టడ, ఇతర నిర్మాణ కూలీల సంఘం, డీఎస్ఎస్ (బుద్ధ బసవ అంబేడ్కర్), కర్ణాటక జనశక్తి, జాతీయ కిసాన్ వికాస సంఘం సంయుక్తంగా వినతిపత్రాలు సమర్పించాయి. నాయకులు కరియప్ప గుడిమని, రవి మణ్ణూరు, కె.లక్ష్మణ, యుగంధర నాయుడు, టి.హెచ్.ఎం.రాజకుమార్, నీలప్ప పేంటర్ పాల్గొన్నారు.

తహసీల్దార్‌కు వినతిపత్రం సమర్పిస్తున్న వివిధ పార్టీల నాయకులు

గౌరిదేవికి.. కార్తికపౌర్ణమి పూజలు

బళ్లారి గ్రామీణ: సుందరగణపతి ఆలయంలో గౌరిదేవికి అలంకరణ

బళ్లారి గ్రామీణ: కోదండ రామాలయంలో శివయ్యకు అభిషేకం చేస్తున్న అర్చకుడు

బళ్లారి గ్రామీణ, న్యూస్‌టుడే: కార్తిక పౌర్ణమిని పురస్కరించుకుని రేడియోపార్కు సుందర గణపతి ఆలయంలో బుధవారం గజగౌరిదేవి ప్రతిమకు విశేషంగా అలంకరించి పూజలు చేశారు. భక్తులు పాల్గొని నోములు నోచారు. రామనగర్ కోదండ రామాలయంలో శివలింగానికి అభిషేకం చేశారు. దీపాలు వెలిగించారు. రాఘవేంద్రకాలనీ కాశీవిశ్వనాథ ఆలయంలో సామూహిక సత్యనారాయణ పూజలు జరిపారు. ఆకాశ దీపం వెలిగించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

గాంధీనగర్ (సింధనూరు): కార్తిక పౌర్ణమి పర్వదినం సందర్భంగా బుధవారం సింధనూరు తాలూకా గాంధీనగర్ భక్తులతో కళకళలాడింది. పౌర్ణమి నేపథ్యంలో క్యాంపులోని లక్షలింగాల మహాగిరిలోని స్ఫటిక లింగ దర్శనం కోసం నలుమూలల నుంచి భక్తులు పెద్దసంఖ్యలో తరలివచ్చారు. తౌలుత విశ్వేశ్వర పంచాయతన క్షేత్రంలో భక్తులు పరమశివుడ్ని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా గర్భగుడిలోని శివుడికి విశేష అలంకారం చేశారు. మంచు పర్వతాలపై ఆసీనుడైనట్లు కైలాసవాసుడ్ని అలంకరించి భక్తులకు దర్శనభాగ్యం కలిగించారు. క్యాంపు ప్రముఖుడు గోపినీడి కృష్ణ కుటుంబం ఈ అలంకార సేవకు ప్రాయోజికత్వం వహించింది. గాంధీనగర్ సమీపాన గల వెంకటేశ్వర పైక్యాంపులోని శ్రీహరిహరాత్మజ క్షేత్రంలో మహాశివుడ్ని అర్ధనారీశ్వరుడిగా అలంకరించారు.

శ్రీరామనగర్‌లో కార్తిక దీపోత్సవం

శ్రీరామనగర్: శ్రీరామనగర్ ప్రజల ఆరాధ్య దైవం కనక దుర్గాదేవి ఆలయంలో కార్తిక పౌర్ణమి సందర్భంగా బుధవారం సాయంత్రం దీపోత్సవం నిర్వహించారు. ఆలయ ఆవరణలో శివ లింగాన్ని ఉంచి భక్తులు దీపాలు వెలిగించారు. ఆలయంలో వివిధ పూజలు నిర్వహించారు. ఆలయ సమితి సభ్యులు, ప్రజలు, మహిళలు అధిక సంఖ్యలో..

శ్రీరామనగర్: ఆలయంలో దీపోత్సవం

మాన్వి: నగరేశ్వర దేవస్థానంలో పూజలు చేస్తున్న మహిళలు

సింధనూరు : గాంధీనగర్ శివ పంచాయతన క్షేత్రంలో కైలాస వాసునిగా శివుడికి అలంకారం

వెంకటేశ్వరపైక్యాంపు ఆలయంలో అర్ధనారీశ్వర అలంకారంలో సహస్ర లింగేశ్వరుడు

మాన్వి: కార్తిక పౌర్ణమి పర్వదినాన్ని పురస్కరించుకుని మాన్వి, సిరివార తాలూకాల వ్యాప్తంగా దేవాలయాల్లో పూజలు నిర్వహించారు. స్థానిక నగరేశ్వర దేవస్థానంలో తెల్లవారు జాము నుంచి మధ్యాహ్నం వరకు మహిళలు పెద్ద ఎత్తున పూజలను భక్తిశ్రద్ధలతో జరుపుకొన్నారు. కుటుంబ సమేతంగా తరలివచ్చి నగరేశ్వరుడికి ప్రత్యేక అభిషేక పూజలు, దీప పూజలు చేశారు. మహిళా భక్తులతో ఆలయాలు కిటకిటలాడాయి. భక్తులు అర్చకులకు వాయనాలు సమర్పించుకున్నారు.

(c) eenadu

బళ్ళారి

● బళ్ళారి ● రాయచూరు ● కొప్పళ ● విజయనగర ● చిత్రదుర్గ

ప్రజాస్వామ్యంపై యువతకు అవగాహన అవసరం

మాన్వి,న్యూస్‌టుడే: యువతకు చట్టసభలు, ప్రజాస్వామ్య వ్యవస్థలపై పూర్తి స్థాయిలో అవగాహనుండాలని తాలూకా క్షేత్ర శిక్షణాధికారి చంద్రశేఖర్ దొడ్డమని పేర్కొన్నారు. తాలూకా పంచాయతీ సభాంగణంలో బీఈఓ కార్యాలయం, తాలూకా పంచాయతీ, సాక్షరతా శాఖల సంయుక్త ఆధ్వర్యంలో ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాలల విద్యార్థులకు ఏర్పాటు చేసిన తాలూకా స్థాయి యువ సంసత్ కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడారు. నాయకత్వ లక్షణాలను పెంపొందించుకునేందుకు యువ సంసత్ విద్యార్థులకు ఉపయోగపడుతుందన్నారు. తాలూకా పంచాయతీ సహాయ అధికారి దీపా, ఉపన్యాసకులు అబ్దుల్ హసన్, సమాజ విజ్ఞాన వేదిక అధ్యక్షుడు చన్నబసవ, రామస్వామి, బండెమ్మ, వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

దరఖాస్తు చేసిన గంటలోనే ఆదేశపత్రం

మహిళకు పింఛను ఆదేశపత్రం అందిస్తున్న డీసీ కవితా మన్నికేరి

హొసపేటె, న్యూస్‌టుడే: పట్టణంలోని మ్యాసకేరికి చెందిన వితంతువు ఒకరు పింఛను కోసం దరఖాస్తు చేసుకున్న గంటలోనే ఆమెకు ఆదేశపత్రాలు అందాయి. బుధవారం తహసీల్దార్ కార్యాలయంలో ఆమె దరఖాస్తు సమర్పించారు. గంట తిరిగేలోగా సిబ్బంది స్థల పరిశీలన చేసి ఆదేశపత్రం సిద్ధం చేశారు. డీసీ కవితా మన్నికేరి ఆ మహిళకు పింఛను ఆదేశపత్రం అందజేశారు. ఆదేశపత్రాలు, ధ్రువపత్రాలు కావాల్సినవారు మధ్యవర్తులపై ఆధార పడకండని ఈ సందర్భంగా డీసీ పిలుపునిచ్చారు. అర్హులై ఉండి, దాఖలాలన్నీ సక్రమంగా ఉంటే గంటలోనే ఆదేశపత్రాలు అందిస్తామని స్పష్టంచేశారు. అదనపు డీసీ బాలకృష్ణప్ప, తహసీల్దార్ శ్రుతి మళ్లప్పగౌడ పాల్గొన్నారు.

వీధి పశువులతో ఇక్కట్లు

రోడ్డుపై పశువు అడ్డు రావడంతో కింద పడిపోయిన ద్విచక్రవాహనదారుడు

బళ్లారి, న్యూస్‌టుడే: యజమానులు పశువులను వీధుల్లోకి వదిలేస్తుండటంతో వాహనదారులు ఇబ్బందులు పడటమే కాకుండా రోడ్డు ప్రమాదాలకు గురవుతున్నారు. స్థానిక తేరువీధిలోని దొడ్డ మార్కెట్ ఎత్తైన ప్రదేశంలో ఉన్నా.. పశువులు పైకి ఎక్కి కూరగాయల వ్యాపారులను ఇబ్బందులకు గురి చేస్తున్నాయి. ఏమాత్రం నిర్లక్ష్యం చేసినా కూరగాయలను తినేస్తున్నాయి. పేడను మధ్యలో వేయడంతో మరింత ఇబ్బందిగా మారుతోందని వారు వాపోతున్నారు. నగర పాలికె కమిషనర్ స్పందించి వీధి పశువులను వదిలితే చర్యలు తీసుకుంటామని గట్టిగా హెచ్చరించినా ప్రయోజనం లేకుండా పోయిందని స్థానిక ప్రజలు ఆరోపిస్తున్నారు. ఓ ద్విచక్రవాహనదారుడు పశువు అడ్డు రావడంతో కిందపడి గాయపడ్డారు. అధికారులు స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని నగరవాసులు కోరుతున్నారు.

హమ్మయ్య.. గుంతలు పూడ్చారు

మట్టితో గుంతలను పూడస్తున్న పాలికె సిబ్బంది

బళ్లారి, న్యూస్‌టుడే: ఇటీవల కురిసిన ఓ మోస్తరు వర్షాలకు బళ్లారి నగర పాలికెలో పలు రహదారులు గుంతలు పడ్డాయి. ఈ గుంతలను పూడ్చడానికి నగర పాలికె అధికారులు కార్యాచరణ ప్రారంభించారు. నగర పాలికె కమిషనర్ మంజునాథ, మేయర్ ముల్లంగి నందీశ్ స్పందించి నగరంలోని ప్రధాన రహదారులు, లింక్ రహదారులపై పడిన గుంతలు, కంకర తేలిన రోడ్లను గుర్తించి మొదట కంకర, మట్టి వేసి తారుతో పూడుస్తున్నారు. బళ్లారి నగరం 19వ వార్డులోని రాఘవేంద్ర కూడలి నుంచి సత్యనారాయణ పేటె మొదటి క్రాస్, రాఘవేంద్ర గుడి, ఇతర క్రాస్‌లో భూగర్భ మురుగు కాలువ, తాగునీటి గొట్టాలు, టెలిఫోన్ కేబుల్ వేయడానికి తీసిన గుంతలు, వర్షంతో పడిన గుంతలను పూడ్చివేశారు. నగర పాలికె ఇంజినీర్లు పరిశీలించారు. రెండేళ్లుగా పడిన గుంతల్లో కనీసం మట్టి వేయలేదు. కమిషనర్ ప్రత్యేక శ్రద్ధ తీసుకుని తారుతో గుంతలను పూడ్చివేయడం అనుకూలంగా మారిందని సామాజిక కార్యకర్త వెంకటరెడ్డి తెలిపారు. ఇదే విధంగా నగరంలోని పలు రహదారులను తారుతో మరమ్మతు చేయాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.

గుంతల్లో తారు వేస్తున్న సిబ్బంది

కనుల పండువగా అమృతేశ్వర స్వామి తెప్పోత్సవం

అభిషేకం చేస్తున్న స్వయం ప్రకాశ సచ్చిదానంద సరస్వతీ స్వామీజీ

స్వామివారి తెప్పోత్సవ పూజలో పాల్గొన్న స్వామీజీ

బళ్లారి గ్రామీణ, న్యూస్‌టుడే: బాలాజీ క్యాంపులో వెలసిన అమృతేశ్వర స్వామి ఆలయంలో మంగళవారం రాత్రి స్వామివారికి తెప్పోత్సవ పూజలు వైభవోపేతంగా జరిపారు. ఆలయ సమీపంలోని పుష్కరిణిలో స్వామివారి ఉత్సవ విగ్రహాలను ప్రత్యేకంగా అలంకరించిన రథంలో ఉంచి తెప్పోత్సవం జరిపారు. స్వామివారిని పుష్పాలతో అలంకరించి భక్తులకు దర్శన కల్పించారు. స్వయం ప్రకాశ సచ్చిదానంద సరస్వతి స్వామీజీ పాల్గొని శతరుద్రాభిషేకం చేపట్టారు. భక్తులను ఉద్దేశించి ధార్మిక ప్రవచనం చేశారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు అన్నసంతర్పణ చేశారు. ఆలయ ధర్మకర్త కొరపాటి సాయి కుటుంబసభ్యులు, అర్చకులు, భక్తులు పాల్గొన్నారు.

వాహనాలకు కాలుష్య పరీక్షలు తప్పనిసరి

కొప్పళలో వాహన కాలుష్య మాసోత్సవాలు ప్రారంభిస్తున్న ఆర్టీవో ప్రభుస్వామి హిరేమఠ

గంగావతి,న్యూస్‌టుడే: వాహనాల కాలుష్య పరీక్షలు అందరూ తప్పక చేయించుకుని ధృవీకరణ పత్రాలు పొందాలని కొప్పళ ఆర్టీవో ప్రభుస్వామి హిరేమఠ తెలిపారు. ఆయన బుధవారం కొప్పళలో వాయుమాలిన్య మాసోత్సవాలను ప్రారంభించి మాట్లాడారు. వాహనాల సంఖ్య రోజురోజుకు పెరుగుతోందన్నారు. వాటి పొగ వాయు కాలుష్యానికి కారణమవుతోందన్నారు. ఇది ప్రజల ఆరోగ్యంపై ప్రభావం చూపిస్తోందన్నారు. ప్రతి ఆరు నెలలకోసారి తప్పనిసరిగా పరీక్షలు నిర్వహించి కాలుష్యాన్ని తగ్గించేందుకు సహకరించాలని కోరారు. సమూహ రవాణా, విద్యుత్తు వాహనాల వినియోగంతో సైతం కాలుష్యాన్ని నియంత్రించవచ్చన్నారు. కార్యక్రమంలో బ్రేక్ ఇన్‌స్పెక్టర్లు జీఎం సురేశ్, ఎన్. ప్రభాకర్, వినాయక నాయక్, విజయేంద్ర డవళగి పాల్గొన్నారు.

ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబుకు ఆహ్వానం

బళ్లారి, న్యూస్‌టుడే: బళ్లారి తాలూకా కుడతినిలో ఈ నెల 16న కొత్తగా నిర్మిస్తున్న కమ్మ కల్యాణమండపం, కార్తిక వన భోజనాలకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అనంతపురం జిల్లా కళ్యాణదుర్గం ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబును కుడతిని కమ్మ సంఘం అధ్యక్షుడు విఠలాపురం రాము, సభ్యులు బుధవారం ఆహ్వానించారు. కార్యక్రమానికి తప్పకుండా వస్తాను. ఈ కార్యక్రమం కోసం శబరిమల యాత్రను 16 నుంచి 17వ తేదీకి వాయిదా వేసుకున్నానని ఎమ్మెల్యే పేర్కొన్నారు.

సురేంద్రబాబుకు ఆహ్వాన పత్రికను అందజేస్తున్న విఠలాపురం రాము, తదితరులు

ఓట్ల చోరీపై సంతకాల సేకరణ

మాన్వి,న్యూస్‌టుడే: కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పట్టణంలోని వివిధ వార్డుల్లో ఓట్ల చోరీ అభియాన్ నిర్వహించారు. ఈ సందర్భంగా బ్లాక్‌కాంగ్రెస్ అధ్యక్షుడు గఫూర్, కాంగ్రెస్ ప్రముఖులు రెహమత్ అలీ మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నిక కాలేదని నిందించారు. ప్రజలను చైతన్యవంతుల్ని చేసేందుకు కాంగ్రెస్ పార్టీ ప్రజల నుంచి సంతకాల సేకరణ అభియాన్ చేపట్టిందన్నారు.

ఉమ్మడి జిల్లాలో ముగ్గురు డీఎస్పీల బదిలీ

హొసపేటె, న్యూస్‌టుడే: బళ్లారి, విజయనగర జిల్లాల్లో ముగ్గురు డీఎస్పీలను బదిలీ చేస్తూ ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. బళ్లారి సీపీఐఎస్ డీఎస్పీగా ఉన్న సంతోష్ చవాణ్‌ను విజయనగర జిల్లా హరపనహళ్లి ఉపవిభాగం డీఎస్పీగా బదిలీ చేశారు. ఇక్కడ డీఎస్పీగా ఉన్న డాక్టర్ వెంకటప్ప నాయకను సీఐడీకి బదిలీ చేశారు. హొసపేటె డీఎస్పీ మంజునాథ్ తళవార్‌ను సీఐడీకి బదిలీ చేయగా, నక్సల్ నిర్మూలన దళం డీఎస్పీగా ఉన్న విశ్వనాథ్‌రావు కులకర్ణిని హొసపేటెకు బదిలీ చేశారు. రాష్ట్రంలో మొత్తం 31 మంది డీఎస్పీలను ప్రభుత్వం బదిలీ చేసింది.

భక్తిశ్రద్ధలతో ఆలయ వార్షికోత్సవం

అలంకరణలో వీరభద్రేశ్వరుడు

కంప్లి, న్యూస్‌టుడే: స్థానిక హొసపేటె బైపాస్ మార్గంలోని వీరభద్రేశ్వర ఆలయ 17వ వార్షికోత్సవం బుధవారం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. బుక్కసాగర కరిసిద్ధేశ్వర మఠ విశ్వారాధ్య శివాచార్య సాన్నిధ్యంలో రుద్రాభిషేకం, బిల్వార్చన, గంగస్థల ఊరేగింపు తదితర కార్యక్రమాలు జరిగాయి. పట్టణ పెద్దలు, వివిధ పార్టీల నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

హెచ్‌వై మేటికి కురుబవర్గం శ్రద్ధాంజలి

కనకదాస కూడలిలో శ్రద్ధాంజలి ఘటిస్తున్న కురుబవర్గం ప్రతినిధులు

గంగావతి,న్యూస్‌టుడే: మాజీ మంత్రి బాగలకోటె శాసనసభ్యుడు హెచ్‌వై మేటికి గంగావతిలో కురుబ సామాజికవర్గం బుధవారం శ్రద్ధాంజలి ఘటించింది. పట్టణంలోని కనకదాస కూడలిలో ఆయన చిత్రపటానికి పూజలు చేశారు. తాలూకా అధ్యక్షుడు యమనప్ప విఠలాపుర మాట్లాడుతూ సుమారు ఐదు దశాబ్దాలు ఆయన రాజకీయాల్లో ఉన్నారన్నారు. ఐదు పర్యాయాలు శాసనసభ్యునిగా, మంత్రిగా సేవలు అందించారన్నారు. నిరాడంబర, నిస్వార్థ రాజకీయ నాయకుడిగా పేరు గడించారన్నారు. సిద్ధరామయ్యకు ఆప్తునిగా ఉన్నారన్నారు. కురుబ సామాజికవర్గం మంచి నాయకుడిని కోల్పోయిందన్నారు. నాయకులు అశోక్‌గౌడ, శరణేగౌడ, సన్నక్కి నీలప్ప, కే నాగేశప్ప, సిద్ధలింగనగౌడ, హులి హైదర హనుమంతప్ప, బింగి వెంకటేశ్, గీతా విక్రం, కె.తిరుకప్ప పాల్గొన్నారు.

10న ఇంక్యుబేషన్‌పై అవగాహన కార్యక్రమం

బళ్లారి, న్యూస్‌టుడే: బళ్లారి వాణిజ్య, పరిశ్రమల సంస్థ, జిల్లా పరిశ్రమల కేంద్రం సంయుక్త ఆధ్వర్యంలో ఆర్ఏఎంపీ పథకం కింద ఇంక్యుబేషన్ కేంద్రంపై ఈ నెల 10న ఉదయం 10.30 గంటలకు స్థానిక హొసపేటె రహదారి అల్లీపురం వద్ద ఉన్న బీఐటీఎం కళాశాలలో అవగాహన కార్యక్రమం నిర్వహించనున్నారు. ఈ విషయాన్ని గౌరవ ప్రధాన కార్యదర్శి కె.సి.సురేష్‌బాబు ఒక ప్రకటనలో తెలిపారు. కార్యక్రమాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

గుర్తుతెలియని మృతదేహం లభ్యం

బళ్లారి, న్యూస్‌టుడే: కుడతిని పోలీస్‌స్టేషన్ వ్యాప్తి కేపీసీఎల్ గేటు వద్ద హొసపేటె - బళ్లారి జాతీయ రహదారిపై గుర్తుతెలియని వ్యక్తి(35) మృతదేహాన్ని స్వాధీనం చేసుకున్నట్లు పోలీసులు తెలిపారు. 5.8 అడుగుల ఎత్తు, కోల ముఖం, సాధారణ శరీరాకృతి, తదితర గుర్తులు ఉన్నాయన్నారు. మృతదేహాన్ని స్వాధీనం చేసుకుని బీఎంసీఆర్‌సీలో శవాగారంలో ఉంచినట్లు పేర్కొన్నారు.

దళ్ ఎస్సీ శాఖ అధ్యక్షుడిగా పరమేశ్వరనాయక్

పరమేశ్వర్‌నాయక్‌ను సన్మానిస్తున్న దళ్ అభిమానులు

సిరివార,(మాన్వి): జనతా దళ్ తాలూకా ఎస్సీ శాఖ అధ్యక్షుడిగా పరమేశ్వర నాయక్ నియమితులయ్యారు. ఈ క్రమంలో పార్టీ కార్యకర్తలు, అభిమానులు నాయక్‌ను ఘనంగా సత్కరించారు. స్థానిక ఐబీ వద్ద నిర్వహించిన కార్యక్రమంలో కార్యకర్తలు ఆయనను కలిసి అభినందనలు తెలిపారు. ఆయన మాట్లాడుతూ మాజీ ఎమ్మెల్యే రాజా వెంకటప్పనాయక్, తాలూకా అధ్యక్షుడు మల్లికార్జునపాటిల్, స్థానిక దళ్ నేత జి.లోకరెడ్డి మార్గనిర్దేశంలో పార్టీ కోసం పని చేస్తానన్నారు. పార్టీ బలోపేతం చేసేందుకు అందరి సహకారం అవసరమన్నారు. పట్టణ పంచాయతీ సభ్యులు, పార్టీ వివిధ సమితుల అధ్యక్షులు పాల్గొన్నారు.

తుంగభద్ర జలాశయం నీటిమట్టం

పూర్తిస్థాయి నీటిమట్టం 1633 అడుగులు

05-11-2025 (ఉ. 8 గంటలకు)	ప్రస్తుతం	గత సంవత్సరం
నీటిమట్టం (అడుగుల్లో)	1625.96	1632.00
ఇన్‌ఫ్లో (క్యూసెక్కుల్లో)	5,837	13,325
అవుట్‌ఫ్లో (క్యూసెక్కుల్లో)	8,852	12,905
నీటి నిల్వ (టి.ఎం.సి)	79.665	101.773

గరిష్ఠసామర్థ్యం (133 టీఎంసీలు) వాస్తవసామర్థ్యం 105.788 టీఎంసీలు

(c) eenadu

భౌతికకాయం ఉన్న పేటిక పైనుంచి జాతీయ పతాకాన్ని తీస్తున్న పోలీసులు

అంత్యక్రియలకు హాజరైన అభిమానులు, కార్యకర్తలు, స్థానికులు

మేటికి కడసారి నివాళి

బాగలకోటె, న్యూస్‌టుడే : తన అప్పుడు, మాజీ మంత్రి, ఎమ్మెల్యే హెచ్‌వై మేటి (79) భౌతికకాయానికి ముఖ్యమంత్రి సిద్ధరామయ్య బుధవారం నివాళి అర్పించారు. ప్రభుత్వ లాంఛనాలు, గౌరవ మర్యాదలతో బాగలకోటె జిల్లా తిమ్మాపురలోని మేటి వ్యవసాయ క్షేత్రంలో అంత్రక్రియలు పూర్తి చేశారు. అంత్యక్రియలు పూర్తయ్యే వరకు ముఖ్యమంత్రి సిద్ధరామయ్య, మంత్రి మహదేవప్ప, జిల్లా నేతలు అక్కడే ఉన్నారు. బాగలకోటె పట్టణ అభివృద్ధి ప్రాధికార అధ్యక్షుడు, డీసీసీ బ్యాంకు డైరెక్టరుగా, ఐదు సార్లు ఎమ్మెల్యేగా, దేవేగౌడ మంత్రివర్గంలో అటవీశాఖ, సిద్ధరామయ్య మంత్రివర్గంలో ఎక్సైజ్ శాఖ మంత్రిగా, ఒకసారి లోక్‌సభ సభ్యునిగా హెచ్‌వై మేటి సేవలు అందించడాన్ని నేతలంతా స్మరించుకున్నారు. మేటి కుటుంబ సభ్యులను సిద్ధు ఓదార్చి, ధైర్యం చెప్పారు.

నిజాయితీకి ప్రతీక..

బాగలకోటె, న్యూస్‌టుడే : దివంగత హెచ్‌వై మేటి నిజాయతీతో కూడిన రాజకీయాలు చేశారని ముఖ్యమంత్రి సిద్ధరామయ్య కొనియాడారు. బాగలకోటెలో వైద్య కళాశాల ఏర్పాటుకు ఆయన శ్రమ అమూల్యమన్నారు. మేటి అంత్యక్రియల్లో ఆయన బుధవారం పాల్గొన్న అనంతరం.. తనను కలుసుకున్న విలేకరులతో మాట్లాడారు. ఆయనతో తనకు 1983 నుంచి చక్కని స్నేహం ఉందన్నారు. ఆ సమయంలో ఆయన కాంగ్రెస్‌లో, తాను దళ్‌లో ఉన్నప్పటికీ స్నేహం కొనసాగిందన్నారు. తన కన్నా ఏడాది చిన్నవాడిని అయినా గౌరవంగా వ్యవహరించడంతో తాను ఆయనకు అప్పుడిని అయ్యానని చెప్పారు. అధికారం శాశ్వతం కాదని, పదవి ఉన్నప్పుడే ప్రజల సమస్యలకు శాశ్వత పరిష్కారం కల్పించాలని తనకు పదేపదే చెబుతూ వచ్చారని తెలిపారు. తనతో మంచి స్నేహం ఉన్నా మరోసారి మంత్రి పదవి కావాలని ఎన్నడూ కోరలేదని చెప్పారు. మంత్రిగా ఉన్నప్పుడు తన మాటను గౌరవించి 1996లో లోక్‌సభకు పోటీ చేసి గెలిచారని గుర్తు చేశారు. 'పుట్టుక ఆకస్మికం. చావు కచ్చితం. వీటి మధ్యలో ఉన్న జీవితంలో మనం చేసిన పనులే శాశ్వతం' అని వేదాంత ధోరణిలో మాట్లాడారు.



సిద్ధరామయ్య వద్ద గోడు వెళ్లబోసుకుంటున్న మేటి భార్య

వార్డుల రిజర్వేషన్ల ప్రకటనకు గడువు

బెంగళూరు (మహాలక్ష్మి లేఅవుట్) : రానున్న 150 రోజుల్లో గ్రేటర్ బెంగళూరు ప్రాధికారలోని వార్డులకు రిజర్వేషన్లను ప్రకటిస్తామని ఉన్నత న్యాయస్థానానికి ప్రభుత్వం ప్రమాణ పత్రాన్ని దాఖలు చేసింది. రాష్ట్ర ఎన్నికల కమిషన్ కార్యాలయంలో మరోసారి దీనిపై చర్చించి, తమకు సమగ్ర వివరాలు అందించాలని ఆదేశించిన జస్టిస్ సునీల్ దత్ యాదవ్.. తదుపరి విచారణను ఈనెల 11కు వాయిదా వేశారు.

మంత్రివర్గ నిర్ణయాల అమలులోనూ జాప్యమా?

బెంగళూరు (రామమూర్తినగర), న్యూస్‌టుడే : కర్ణాటకలోని 101 షెడ్యూల్డు కులాల ఉప వర్గీకరణ, రిజర్వేషన్ వర్గీకరణకు సంబంధించి జస్టిస్ నాగమోహనదాస్ ఇచ్చిన నివేదికను అమలు చేయాలని దాఖలైన అర్జీని జస్టిస్ సూరజ్ గోవిందరాజు విచారణకు స్వీకరించారు. కమిషన్ ఇచ్చిన నివేదిక ఆధారంగా 2025 ఆగస్టు 19న నిర్వహించిన మంత్రివర్గ సమావేశంలో తీసుకున్న నిర్ణయాన్ని అమలు చేయడంలో జాప్యం ఎందుకు జరుగుతోందని ప్రశ్నిస్తూ ప్రభుత్వానికి తాఖీదులు జారీ చేశారు. రిజర్వేషన్ వర్గీకరణకు సంబంధించి ప్రభుత్వం తీసుకున్న కొన్ని నిర్ణయాలను ఆక్షేపిస్తూ బంజార, బోవి, కొరమ, కొరచ కులాల సంక్షేమ సంఘం ప్రతినిధి శామరావ్ కె.పవార్ వేసుకున్న అర్జీపై ఆక్షేపణలు తెలిపేందుకు ప్రభుత్వానికి అవకాశం కల్పిస్తూ విచారణను వాయిదా వేశారు.

శివమొగ్గలో భ్రూణ హత్యల కలకలం

శివమొగ్గ : పుట్టబోయేది ఆడబిడ్డ అని తెలిస్తే గర్భపాతం చేయించుకునే వారికి ప్రభుత్వ ఆసుపత్రిలోని కొందరు వైద్యులు, ప్రైవేటు ఆసుపత్రి వైద్యులు సహకరిస్తున్నారని ఫిర్యాదులు వచ్చాయి. మండ్య జిల్లా పాండవపుర, నాగమంగలలో వరుసగా భ్రూణహత్యల తరువాత శివమొగ్గ జిల్లాలో నగదు తీసుకుని లింగ నిర్ధారణ పరీక్షలు చేయడం, గర్భపాతం చేస్తున్నారని గుర్తించారు. గత ఏడాది జిల్లాలో ప్రతి వెయ్యి మంది పురుషులకు 869 మంది మహిళలు ఉండగా, ఈ ఏడాది ఆ సంఖ్య 930కు పెరిగింది. దీనికి సంతోషించేలోగానే భ్రూణహత్యలు పెరుగుతున్న ఫిర్యాదులు రావడంతో పోలీసులు అప్రమత్తం అయ్యారు. ఒక బాలికపై కొందరు అత్యాచారానికి పాల్పడడంతో గర్భిణి అయ్యింది. నిందితులు ఆమెకు ప్రభుత్వ ఆసుపత్రిలో గర్భపాతం చేయించారు. ఈవిషయం తెలుసుకున్న బాలిక తల్లి సాగరలోని పేటె ఠాణాలో ఫిర్యాదు చేశారు. ఒక బాలుడు (17), కుమార్, దొగురు పరమేశ్వర, డాక్టర్ ప్రతిమతో కలిపి మొత్తం తొమ్మిది మందిపై పోక్సో చట్టం కింద కేసు నమోదు చేశారు.

ధార్వాడలోనూ కాడ సిద్ధేశ్వరపై ఆంక్షలు

ధార్వాడ, న్యూస్‌టుడే : ముఖ్యమంత్రి సిద్ధరామయ్యతో పాటు లింగాయత సముదాయాన్ని దూషించిన ఆరోపణలు ఎదుర్కొంటున్న కనేరి మఠాధిపతి అదృశ్య కాడసిద్ధేశ్వర స్వామి.. ధార్వాడ జిల్లాలోకి ప్రవేశించకుండా జిల్లా పాలనా యంత్రాంగం నిషేధాన్ని విధించింది. ఇప్పటికే విజయపుర జిల్లాలోకి రాకుండా నిషేధాన్ని విధించారు. నవంబరు 7న అణ్ణిగేరిలో ఒక కార్యక్రమంలో పాల్గొనేందుకు కాడసిద్ధేశ్వర స్వామి రావలసి ఉంది. ఆయన్ను జిల్లాలోకి అడుగు పెట్టకుండా ఆదేశాలు ఇవ్వాలని జాగతిక లింగాయత మహాసభ ప్రతినిధులు జిల్లాధికారికి వినతిపత్రాన్ని ఇచ్చారు. జిల్లాలోకి ఆయన వస్తే లింగాయతలకు వ్యతిరేకంగా ప్రసంగిస్తారని ఆరోపించారు. ఈ అంశాలను పరిగణనలోకి తీసుకుని మఠాధిపతిపై నిర్బంధాన్ని విధిస్తూ జిల్లాధికారి దివ్యప్రభు ఆదేశాలు ఇచ్చారు.

దర్శనం కోసం వరుసలో నిలబడిన మహిళలు

కచేరీలో గీతాలాపనలో గాయకులు

ఘనంగా గురునానక్ జయంతి

బెంగళూరు (హలసూరు), న్యూస్‌టుడే : గురునానక్ జయంతిని పురస్కరించుకుని రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న గురుద్వారాల్లో వేడుకలను ఘనంగా నిర్వహించారు. హలసూరులోని గురుద్వారాలో కళాకారులతో కచేరీని ఏర్పాటు చేశారు. పలు చోట్ల గురుద్వారాలు, చుట్టుపక్కల ప్రాంతాల్లో స్థానికులకు అన్న సంతర్పణ, పాఠశాలల్లో విద్యార్థులకు బోధన పరికరాల వితరణ, కార్మికులకు కావలసిన ఉపకరణాలను కొందరు సిక్కు దాతలు అందజేశారు. ముఖ్యమంత్రి సిద్ధరామయ్యతో పాటు పలువురు నేతలు, మంత్రులు సిక్కు సముదాయానికి శుభాకాంక్షలు తెలిపారు.

విద్యార్థుల సురక్షతే కీలకం

బెంగళూరు (జయనగర), న్యూస్‌టుడే : విద్యాసంస్థలు తమ గుర్తింపును నవీకరణ (రెన్యువల్) చేయించుకునే సమయంలో అగ్నిమాపకదళ శాఖ నుంచి నిరభ్యంతర పత్రం (ఎన్‌ఓసీ) తీసుకోవడం తప్పనిసరి అని ఉన్నత న్యాయస్థానం స్పష్టం చేసింది. అనుమతులు తీసుకోవాలని ప్రభుత్వం ఇచ్చిన ఆదేశాలను ప్రశ్నిస్తూ ప్రైవేటు విద్యా సంస్థల ప్రతినిధులు వేసుకున్న అర్జీపై న్యాయస్థానం విచారణ పూర్తి చేసింది. విద్యార్థుల సురక్షతను దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం ఇచ్చిన ఆదేశాలను పాటించాలని సూచించి, న్యాయమూర్తి ఆ అర్జీని తోసిపుచ్చారు.

డీకే తీరుపై దళ్ నిప్పులు

బెంగళూరు (సదాశివనగర), న్యూస్‌టుడే : బిహారు ఎన్నికల్లో తమ పార్టీని గెలిపించుకునేందుకు ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ హైరానా పడుతున్నారని జనతాదళ్ కర్ణాటక శాఖ ఎద్దేవా చేసింది. కర్ణాటకలోని బిహారీ సంఘాలు భవన నిర్మాణానికి స్థలం, నిధులు కేటాయిస్తామని డీకే ఇచ్చిన హామీని తప్పుబట్టింది. కర్ణాటకలోని రైతులు, కన్నడ సంఘాలకు ఎటువంటి మేలు చేయకుండా, బిహారీలకు ప్రయోజనం చేకూర్చేందుకు ప్రజల సొమ్మును వినియోగించుకుంటామనడం అంగీకరించబోమని, దీనిపై ప్రజా పోరాటం చేస్తామని తమ ఎక్స్ ఖాతాలో ట్వీట్ చేసి హెచ్చరిక జారీ చేసింది. బిహారులో ఓట్ల కోసం [illegible] బిహారీలకు [illegible] ఉద్యోగాలను ఇచ్చిన సంస్థ యాజమాన్యాలను ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ ప్రత్యేక విన్నపాలు చేశారు.

వాల్‌మార్ట్‌తో సర్కారు ఒప్పందం

బెంగళూరు (జేపీనగర): స్వసహాయ గ్రూపులు, మహిళా సంఘాల ఉత్పత్తులను కొనుగోలు చేసుకుని విక్రయించుకునేందుకు అనువుగా వాల్‌మార్ట్ సంస్థతో ప్రభుత్వం ఒప్పందాన్ని కుదుర్చుకుంది. మంత్రి డాక్టర్ శరణు ప్రకాశ్ పాటిల్, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డాక్టర్ శాలిని రజనీశ్‌తో ఎన్‌ఎల్‌ఎంటీ ప్రతినిధి ఆర్.స్నేహల్, ఐఐఐ ఫౌండేషన్ ట్రస్టీ పారుల్ సోనితో కలిసి ఒప్పంద పత్రాలపై మంగళవారం సంతకాలు చేశారు. స్వసహాయ గ్రూపుల ప్రతినిధులకు ఈ-కామర్స్, మార్కెటింగ్ సదుపాయాలు కల్పించడంతో పాటు, ఇతర సామర్థ్యాలను పెంచేందుకు వాల్‌మార్ట్ సంస్థ ప్రతినిధులు ప్రత్యేక శిక్షణ ఇస్తారని పాటిల్ ఇదే సందర్భంలో వివరించారు.

రైలుకూత.. గుండెల్లో మోత

● రైల్వే ట్రాక్‌పై నిలబడిపోయిన వాహనాలు

బళ్లారి, న్యూస్‌టుడే: బళ్లారి నగరం బెంగళూరు రహదారిలోని ఈద్గామైదానానికి వెళ్లే రైల్వే గేటు ఇరువైపులా వాహనాలు కిలోమీటరు వరకు ఆగిపోవడం.. అదే సమయంలో రాయదుర్గం నుంచి రైలు వస్తున్నట్లు సిగ్నల్ రావడంతో వాహనదారులు తీవ్ర భయాందోళనకు గురయ్యారు.. రైలు రావడానికి కొద్దినిమిషాలే ఉండటం.. అప్పటికే రైల్వే పట్టాలపై లారీతో పాటు ద్విచక్రవాహనాలు, ఆటోలు నిలబడిపోయి ముందుకు వెళ్లడానికి వీలు లేకపోవడంతో కంగారుపడ్డారు. ఓవైపు రైలు కూత మోగిస్తూ దూసుకొస్తుంటే.. రైల్వే గేటుమ్యాన్‌కు చెమటలు పట్టాయి. ఆ సమయంలో ట్రాఫిక్ పోలీసులు కనిపించలేదు. చివరికి వాహనదారులు పరుగున రోడ్డుపైకి వచ్చి వాహనాలను నియంత్రణ చేయడంతో ట్రాక్‌పైన ఉన్న లారీతోపాటు, ఇతర వాహనాలు రోడ్డుపైకి వచ్చాయి. ఆ వెంటనే గేటు వేయడంతో గేటు మ్యాన్‌తో పాటు, వాహనదారులు హమ్మయ్య.. అని ఊపిరిపీల్చుకున్నారు. అనంతరం ట్రాఫిక్ పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని ట్రాఫిక్ క్రమబద్ధీకరణ చర్యలు చేపట్టారు. అప్పటికే గేటు నుంచి గుగ్గరహట్టి వరకు, ఇటువైపు ఏపీఎంసీ మార్కెట్, ఈద్గామైదానం వరకు వాహనాలు బారులుతీరాయి. సుమారు గంట పాటు వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు.

బళ్లారి-రాయదుర్గం రైల్వే పట్టాలపై నిలబడిన లారీ

ట్రాఫిక్‌లో చిక్కుకున్న వాహనదారులు

రాచనగరిలో ఉపరితల వంతెనలేల?

యదువీర్ ఒడెయర్

మైసూరు, న్యూస్‌టుడే : రాచనగరిలో కొత్తగా ఉపరితల వంతెనల నిర్మాణం సరికాదని లోక్‌సభ సభ్యుడు యదువీర్ ఒడెయరు అభ్యంతరం తెలిపారు. వాటిని నిర్మించాలనుకుంటున్న జేఎల్‌బీ రహదారి, వినోబా రహదారులకు ఘన చరిత్ర ఉందన్నారు. ఆ రహదారుల్లో మట్టి పరీక్షలు, స్థానికుల అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకోకుండా డీపీఆర్‌ను సిద్ధం చేశారని ఆరోపించారు. అభివృద్ధి పేరిట ఉపరితల వంతెనలు, ఇతర నిర్మాణాలు చేపట్టడం ద్వారా నగర సౌందర్యం దెబ్బతింటుందని చెప్పారు. బుధవారం ఇక్కడ విలేకరులతో మాట్లాడుతూ నగరం చుట్టూ బాహ్య వలయ వర్తుల రహదారి నిర్మాణం, కొత్త లేఅవుట్ల ఏర్పాటు తదితరాలతో నగరంలోపల రద్దీ సమస్యను తప్పించవచ్చని వివరించారు.

చిత్తాపురపై అధికారుల శాంతిసభ

బెంగళూరు (రామమూర్తినగర), న్యూస్‌టుడే : కలబురగి జిల్లా చిత్తాపురలో ఆర్‌ఎస్‌ఎస్ కార్యకర్తలు కవాతు నిర్వహించే అంశమై హైకోర్టు రిజిస్ట్రార్ జనరల్ కార్యాలయం ఆవరణలో బుధవారం సాయంత్రం ప్రత్యేక శాంతి సమావేశాన్ని నిర్వహించారు. సంఘ పరివార్ సంచాలకుడు అశోక్ పాటిల్, మరికొందరు కార్యకర్తలు, దళిత సంఘాల కార్యకర్తలు శాంతిసభలో పాల్గొన్నారు. తాము సూచించిన మార్గంలోనే కవాతు నిర్వహించాలని పోలీసులు ఇప్పటికే ఆర్‌ఎస్‌ఎస్‌కు సూచించగా, వారు కవాతు చేసిన రోజే తామూ ప్రత్యేకంగా ప్రదర్శన నిర్వహిస్తామని దళిత సంఘాలు పట్టుబట్టడంతో వివాదం నెలకొంది. చర్చల అనంతరం జస్టిస్ ఎంజేఎస్ కమల్‌కు నివేదిక ఇస్తామని రిజిస్ట్రార్ జనరల్ తెలిపారు.

కుమార్తెతో కలిసి తండ్రి ఆత్మహత్యాయత్నం

మంగళూరు, న్యూస్‌టుడే : కుటుంబ కలహాలు, జీవితంపై విరక్తి పెంచుకున్న రాజేశ్ (35) అనే వ్యక్తి తన ఆరేళ్ల కుమార్తెతో కలిసి ఉరి వేసుకుని ఆత్మహత్యకు ప్రయత్నించారు. మొదట తణ్ణీరుబావి వద్ద సముద్రంలో మునిగి ఆత్మహత్య చేసుకుంటున్నానని తన, అక్క, బంధువులకు ఒక వీడియో చేసి పంపించాడు. సముద్ర తీరానికి వెళ్లి మళ్లీ ఇంటికి తిరిగి వచ్చి, ఉరి వేసుకునే సమయానికి, ఇరుగుపొరుగు, పోలీసులు అక్కడకు వచ్చి వారిద్దరినీ రక్షించారు. ఏడేళ్ల కిందట బజ్పెకు చెందిన యువతిని రాజేశ్ ప్రేమించి వివాహం చేసుకున్నాడు. అతని వీడియో అందుకున్న అక్క, బంధువులు తక్షణమే స్పందించి పణంబూరు ఠాణా పోలీసులకు పంపించడంతో ప్రమాదం తప్పింది.

అక్రమ రిసార్టులతో గ్రామీణుల హడల్

మైసూరు, న్యూస్‌టుడే : కబిని వెనుక జలాల (బ్యాక్ వాటర్) పరిధిలో ప్రభుత్వ నిర్వహణలోని జంగిల్ లాడ్జ్‌తో కలిపి 15 రిసార్టులు అక్రమంగా నిర్మించారని రైతు సంఘాల నేతలు ప్రకటించారు. మైసూరు విలేకరుల భవన్‌లో నిర్వహించిన సమావేశంలో రైతు నాయకుడు హొన్నూరు ప్రకాశ్, న్యాయవాది రవికుమార్, కొందరు రైతులతో కలిసి బుధవారం మాట్లాడారు. అడవి సరిహద్దుగా ఉన్న గ్రామాల్లో రిసార్టుల నిర్మాణంతో సమస్య తీవ్రం అవుతుందన్నారు. అడవులను నిర్మూలించడంతో వన్య ప్రాణులు గ్రామాలు, పట్టణాల్లోకి వస్తున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు.

తపాలా.. ప్రదర్శన భళా

పోస్టు డబ్బా బొమ్మతో ఫొటో తీయించుకుంటున్న స్నేహితురాళ్లు

బెంగళూరు (మల్లేశ్వరం), న్యూస్‌టుడే : రాజధాని నగరంలో ప్రభుత్వ చిత్రకళా పరిషత్తు ప్రారంభమై 75 ఏళ్లయిన నేపథ్యంలో భారతీయ తపాలా శాఖ ఏర్పాటు చేసిన ప్రదర్శనకు చక్కని స్పందన లభిస్తోంది. వివిధ పాఠశాలల యాజమాన్యాలు తమ విద్యార్థులను ప్రదర్శనకు తీసుకువచ్చి తపాలా బిళ్లలు, ఒకప్పటి తపాలా బట్వాడా విధానాలు, తపాలా శాఖ చరిత్రను వివరిస్తున్నారు. నూట యాభై ఏళ్ల క్రితం తపాలా సేవలు భారత్‌లో ప్రారంభం అయినప్పుడు ఉత్తరాలు ఇచ్చే పోస్టు మ్యాన్ ఆహార్యం అందరినీ ఆకట్టుకుంది. ఆ ఉద్యోగితో విద్యార్థులు ఫొటోలు, స్వీయ చిత్రాలు తీసుకున్నారు. ఆసక్తి ఉన్న విద్యార్థులు, ప్రదర్శనకు వచ్చిన వారు తపాలా బిళ్లలు, కవర్లు కొనుగోలు చేసుకున్నారు.

హలో.. ఇది అలనాటి పోస్టుడబ్బా.. అంటూ చూపుతున్న పోస్ట్‌మ్యాన్

బెంగళూరు విపణిలో కూరగాయల ధరలు

(హాప్‌కామ్స్-కిలో..రూ.లలో)

బీన్స్-	100
క్యారెట్-	105
బీరకాయలు-	60
క్యాబేజి-	35
క్యాలీఫ్లవర్(ఒక్కోటి)-	30
సొరకాయ-	50
దొండకాయలు-	45
పొట్లకాయ-	45
పచ్చి మిరపకాయలు-	185
కాకర కాయలు-	50
టమాటా(నాటు)-	25
టమాటా(సాధారణ)-	20
గుమ్మడి-	35
ఆలుగడ్డ-	25
ఉల్లి(మేలురకం)-	25
ఉల్లి(సాధారణ)-	20
వెల్లుల్లి-	160
సాంబారు ఉల్లి-	185
బీట్‌రూట్-	55
వంకాయలు-	70
బెండకాయలు-	55
ముల్లంగి-	55
నిమ్మకాయ-	170

పండ్లు, ఫలాలు ధరలు

వాషింగ్టన్ ఆపిల్-	385
సిమ్లా ఆపిల్-	135
గ్రీన్ ఆపిల్-	295
అరటి కాయలు-	35
సపోటా-	65
పైనాపిల్-	65
బొప్పాయి-	35
ఆరంజి-	65
బత్తాయి-	55

(న్యూస్‌టుడే, యశ్వంతపుర)

'వందేమాతరం' వేడుకకు సన్నాహాలు

బెంగళూరు (మల్లేశ్వరం), న్యూస్‌టుడే : వందేమాతరం గీతాన్ని రచించి 150 ఏళ్లయిన నేపథ్యంలో శుక్రవారం రాష్ట్ర వ్యాప్తంగా అన్ని చోట్లా ఆలపించేందుకు చర్యలు తీసుకుంటున్నామని భాజపా ప్రకటించింది. అన్ని జిల్లా, తాలూకా కేంద్రాల్లో ఒక్కో చోట 400 మంది సమావేశమై వందేమాతరాన్ని ఆలపిస్తామని భాజపా మహిళా అధికార ప్రతినిధి మాళవిక అవినాశ్ వెల్లడించారు. పార్టీ కార్యాయంలో బుధవారం నిర్వహించిన సమావేశంలో ఇతర ప్రతినిధులతో కలిసి ఆమె విలేకరులతో మాట్లాడారు. దేశంలోని అన్ని ప్రాంతాల్లో వందేమాతర గీతాన్ని ఆలపించేందుకు కేంద్రం ఇప్పటికే చర్యలు తీసుకుందని చెప్పారు. బకించంద్ర చటర్జీ 1875లో రాసిన ఈ గీతాన్ని 1896లో రవీంద్రుడు ఆలపించడంతో ఎక్కువ ప్రాచుర్యంలోకి వచ్చిందన్నారు. మహిళా మోర్చా అధ్యక్షురాలు మంజుళ, వందేమాతరం 150వ వార్షికోత్సవం సహ సంచాలకురాలు శ్యామల కుందర్ విలేకరుల సమావేశంలో పాల్గొన్నారు.

పోస్టర్లను ప్రదర్శిస్తున్న భాజపా నాయకురాళ్లు

విద్యార్థులను రక్షించిన పోలీసులు

హొసపేటె, న్యూస్‌టుడే: హంపీ పర్యటనకు వచ్చి మాతంగ కొండలో తప్పించుకున్న ఉత్తర ప్రదేశ్‌కు చెందిన ఇద్దరు ఎంబీబీఎస్ విద్యార్థులను అత్యవసర సేవా బృందం పోలీసులు సంరక్షించారు. ఈ ఘటన బుధవారం జరిగింది. ఉత్తరప్రదేశ్‌కు చెందిన స్నేహితులు ఇద్దరు కమలాపురలో వాహనం దిగి మాతంగ కొండను ఎక్కారు. అక్కడి పరిసరాలను ఆస్వాదించి హంపీ వైపు కొండ దిగే సమయంలో దారి దొరక్క తప్పిపోయారు. వారికి అత్యవసర సేవా బృందం సహాయవాణి నెంబరు 112 గుర్తుకొచ్చింది. ఆ సంఖ్యకు ఫోన్‌చేయగా పోలీసు సిబ్బంది స్పందించారు. ముగ్గురు పోలీసులు హంపీ వైపు నుంచి కొండెక్కి విద్యార్థులిద్దరినీ సురక్షితంగా కిందకు తీసుకొచ్చారు.

ఇదేమి.. వికృత చేష్ట?

చిక్కబళ్లాపుర, న్యూస్‌టుడే : నగరంలోని అంబేడ్కర్ బాలికల వసతిగృహంలోకి రాత్రుళ్లు దొంగతనంగా వడ్రేపాళ్యకు చెందిన చేతన్ అనే యువకుడు ప్రవేశిస్తున్నట్లు అధికారులు గుర్తించారు. యువతుల లోదుస్తులను దొంగతనం చేయడం, వాటిని ఉపయోగిస్తూ వికృతంగా గడిపి వెళుతున్నట్లు గుర్తించి పోలీసులకు ఫిర్యాదు చేశారు. నిందితుని కోసం పోలీసులు గాలింపు చేపట్టారు.

డిగ్రీ విద్యార్థిని ఆత్మహత్య

శివమొగ్గ, న్యూస్‌టుడే : శివమొగ్గలోని సాంఘిక సంక్షేమ శాఖ వసతిగృహంలో ఉంటున్న వనీషా (21) అనే విద్యార్థిని తన గదిలో ఉరి వేసుకుని బలవన్మరణానికి పాల్పడింది. భద్రావతికి చెందిన ఆమె.. శివమొగ్గలోని డీవీఎస్ కళాశాలలో చివరి సంవత్సరం బీఎస్సీ విద్యార్థిని. బుధవారం ఉదయం హాస్టల్‌లో అల్పాహారం తిన్నఅనంతరం కడుపునొప్పి అంటూ గదికి వెళ్లింది. కళాశాలకు వెళ్లేందుకు సహాధ్యాయిలు వచ్చేసరికి ఆమె ఆత్మహత్య చేసుకుంది. మరణోత్తర పరీక్షల నిమిత్తం మృతదేహాన్ని మెగ్గాన్ ఆసుపత్రికి తరలించారు.

చుక్కపడితే.. మనిషే కాదు

శివమొగ్గ, న్యూస్‌టుడే : సాగర నగర సభ కమిషనర్ నాగప్పకు మంచి పేరుంది. మద్యం తాగితే ఆయన మనిషే కాదన్నట్లు వ్యవహరిస్తారు. రాణి చెన్నమ్మ కూడలిలో వీధి వ్యాపారులను మరో చోటుకు తరలించాలని నగర సభలో తీర్మానించారు. మద్యం తాగి వ్యాపారుల వద్దకు వచ్చిన నాగప్ప తన నోటికి పని చెప్పారని స్థానికులు ఆరోపించారు. ఆయన తిడుతున్న బూతులు వినలేక వీధి వ్యాపారులు చెవులు మూసుకున్నారు. హితవు చెప్పేందుకు వచ్చిన ఒక వ్యాపారిపై చేయి చేసుకున్నారు. ఎమ్మెల్యే బేళూరు గోపాలకృష్ణ, మాజీ మంత్రి హరతాళు హాలప్పకు నాగప్ప ఆప్తుడు కావడంతో ఇతర సిబ్బంది ఆయనకు ఏదైనా చెప్పేందుకు ధైర్యం చేయలేకపోతున్నారు. వీధి వ్యాపారులను దూషిస్తూ, దాడి చేస్తున్న వీడియో ఇప్పుడు సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారింది.

అంకుర వన ప్రారంభానికి సన్నాహాలు

బెంగళూరు (రాజాజీనగర), న్యూస్‌టుడే : రాజధాని నగరంలో 2030 నాటికి అంకుర పరిశ్రమల పార్క్ ఏర్పాటు చేసేందుకు ఓ అంకుర పరిశ్రమ వ్యవస్థాపకుడు, స్టార్టప్ పార్క్ సీఈఓ షఫీ షౌకత్ తెలిపారు. యువ పారిశ్రామికవేత్తలు, అంకుర పరిశ్రమల ప్రతినిధులతో కలిసి ప్రెస్‌క్లబ్‌లో బుధవారం నిర్వహించిన సమావేశంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. పదివేలకు పైగా అంకుర పరిశ్రమలు ఒక్కచోటే ఏర్పాటు చేస్తే లక్ష మందికి ప్రత్యక్షంగా ఉపాధి అవకాశాలను ఇవ్వడంతో పాటు రూ.50 వేల కోట్ల పెట్టుబడులను మొదటి ఏడాదే ఆకర్షించవచ్చని వివరించారు. ఒక అంకుర పరిశ్రమ ప్రతినిధులు తయారు చేసిన బుల్లి రోబోలతో ఇదే సందర్భంగా ఏర్పాటు చేసిన ప్రదర్శన ఆకట్టుకుంది.

రోబోల ఆటను ప్రదర్శిస్తున్న అంకుర పరిశ్రమల ప్రతినిధులు

'కొల్లూరు' భక్తులకు దుండగుల వంచన

ఉడుపి, న్యూస్‌టుడే : కొల్లూరు మూకాంబిక దేవస్థానం పేరిట కొందరు వంచకులు నకిలీ వెబ్‌సైట్ తయారు చేశారు. ఆలయం ఆవరణలోని లలితాంబిక గెస్ట్‌హౌస్‌లో గదులు బుక్ చేసుకుని, నగదు చెల్లించిన పలువురు వంచనకు గురయ్యారు. కర్ణాటక టెంపుల్ అకామిడేషన్ వెబ్‌సైటు పేరిట వంచనలకు పాల్పడుతున్న వారిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ ఆలయం ప్రతినిధులు సైబర్ క్రైమ్ ఠాణాలో ఫిర్యాదు చేశారు.

విదేశీ విద్యకు మార్గదర్శనం

బెంగళూరు (రాజాజీనగర), న్యూస్‌టుడే : విదేశాల్లో ఉన్నత విద్యను అభ్యసించేందుకు ఆసక్తి ఉన్న విద్యార్థుల కోసం ప్రెసిడెన్సీ విశ్వవిద్యాలయం ఆవరణలో 'గ్లోబల్ ఎడ్యుకేషన్ మేళా-2025'ను నిర్వహించారు. ఆస్ట్రేలియా, జర్మనీ, ఫ్రాన్స్, యూకే, యూఏఈ తదితర దేశాల నుంచి 60కు పైగా ప్రఖ్యాత విశ్వవిద్యాలయాలు, కళాశాలల ప్రతినిధులు స్టాళ్లను ఏర్పాటు చేశారు. కొన్ని దేశాలలో ఉన్నత విద్యాభ్యాసానికి వీసాలు మంజూరు చేయని పరిస్థితుల్లో ఆస్ట్రేలియా, యూకే, ఫ్రాన్స్ తదితర దేశాలలో విద్యాభ్యాసానికి యువత ఆసక్తి చూపిస్తున్నారని వర్సిటీ రిజిస్ట్రార్ డాక్టర్ సమీనా నూర్ అహ్మద్ తెలిపారు. అందుబాటులో ఉన్న కొత్త కోర్సులు, ఉపకార వేతనాలు, ఉద్యోగ అవకాశాలకు సంబంధించిన వివరాలను ఆయా వర్సిటీల ప్రతినిధులు విద్యార్థులు, వారి తల్లిదండ్రులకు వివరించారు. వర్సిటీ ఛాన్స్‌లర్ డాక్టర్ నిసార్ అహ్మద్, ఉప కులపతి డాక్టర్ తిరువెంగడం తదితరులు మేళాలో విద్యార్థులకు మార్గదర్శనం చేశారు.



మేళాలో ఆచార్యులు, విద్యార్థి సంఘాల ప్రతినిధులు

టిప్పు జయంతి మరచితిరా?

మంగళూరు : ఈ నెల పదిన టిప్పు జయంతిని ప్రభుత్వం నిర్వహించాలని ఇండియన్ యూనియన్ ముస్లిం లీగ్ దక్షిణ కన్నడ జిల్లా సమితి డిమాండ్ చేసింది. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి రెండున్నరేళ్లలో ఒక్కసారీ టిప్పు జయంతిని నిర్వహించకపోవడం శోచనీయమని లీగ్ ప్రతినిధులు ఆక్రోశించారు. ఈసారి పట్టించుకోకపోతే ముస్లిం ఎమ్మెల్యేలు, మంత్రులు తమ పదవులకు రాజీనామా చేయాలని లీగ్ ప్రతినిధులు బుధవారం డిమాండ్ చేశారు.

వంచకులకు శిక్ష ఖరారు

మంగళూరు, న్యూస్‌టుడే : సుళ్య తాలూకా కసబా ప్రాంతంలో వివేకానంద కూడలి వద్ద శ్రీ తత్త్వమని ఛారిటబుల్ ట్రస్టు బెనిఫిట్ స్కీం పేరిట స్థానికంగా పలువురిని వంచించింది. పదకొన్నేళ్ల కిందట సుళ్య ఠాణాలో సంస్థ ప్రతినిధులపై పలు కేసులు నమోదయ్యాయి. దర్యాప్తు పూర్తి చేసిన పోలీసులు న్యాయస్థానంలో అభియోగపత్రాన్ని దాఖలు చేశారు. మొత్తం ఎనిమిది మంది నిందితులకు కారాగార శిక్ష, జరిమానాలు విధిస్తూ న్యాయమూర్తి బి మోహన్ బాబు ఆదేశాలు జారీ చేశారు. స్థానికుల నుంచి వీరు రూ.3.80 కోట్లు వంచించారని పోలీసులు తమ అభియోగపత్రంలో పేర్కొన్నారు.

యువకునిపై విపరీత దాడి

హాసన : ఒక యువతితో స్నేహంగా మెలుగుతున్నాడని, కొందరి వద్ద నగదు తీసుకుని వంచించాడని ఆరోపిస్తూ భరత్ (25) అనే యువకునిపై కొందరు గెండెకట్టె అటవీ విభాగంలో నగ్నంగా చేసి కట్టెలతో కొట్టారు. అతన్ని కొడుతూ నిందితులు వీడియో తీసుకున్నారు. లేఅవుట్ ఠాణాలో బాధితుని ఫిర్యాదుతో పోలీసులు బుధవారం దర్యాప్తు చేపట్టారు.

(c) eenadu

బెంగళూరు

● బెంగళూరు ● కోలారు ● మైసూరు ● హోసూరు ● చిక్కబళ్లాపుర ● తుమకూరు

ఆలయంలో విజయేంద్ర పూజలు

ఆంజనేయ విగ్రహానికి నమస్కరించుకుంటున్న విజయేంద్ర

బెళగావి, న్యూస్‌టుడే: తన పుట్టిన రోజును పురస్కరించుకుని భాజపా అధ్యక్షుడు బీవై విజయేంద్ర బెళగావి జిల్లాలోని కల్లోళి ఆంజనేయస్వామి ఆలయంలో బుధవారం పూజలు చేశారు. రాజ్యసభ సభ్యుడు ఈరణ్ణ కడాడి, కొందరు రైతు నాయకులతో కలిసి ఆలయానికి వచ్చారు. చెరకు రైతుల డిమాండ్లను ప్రభుత్వం పరిగణనలోకి తీసుకుని పరిష్కరించాలని తాను ప్రార్థించినట్లు విజయేంద్ర చెప్పారు.

ప్రజల్లో జాగృతి..ప్రభుత్వ బాధ్యత

బెంగళూరు (గాంధీనగర), న్యూస్‌టుడే: బెంగళూరు నగరంలో నానాటికీ వ్యర్థాలు పేరుకుపోతున్నాయని ప్రముఖ పారిశ్రామికవేత్త మోహన్ దాస్ పై ఆవేదన వ్యక్తం చేశారు. ఇదంతా ప్రజల తప్పే అన్నట్లు ప్రభుత్వం వ్యవహరిస్తోందని దుయ్యబట్టారు. తడి, పొడి చెత్తలు, ఇ-వ్యర్థాలను వేర్వేరుగా అందించాలని ప్రజల్లో జాగృతి కల్పించడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని విమర్శించారు. ప్రతిసారీ ప్రజలదే తప్పు అన్నట్లు ప్రభుత్వంలోని పెద్దలు, మంత్రులు, అధికారులు, వ్యాఖ్యలు చేయడం దురదృష్టకరం అన్నారు. వ్యర్థాల నిర్వహణ పెద్ద మాఫియాలా మారిపోయిందని ప్రభుత్వమే వ్యాఖ్యలు చేయడం ప్రస్తుత పరిస్థితులకు అద్దం పడుతోందని గ్రేటర్ బెంగళూరు ప్రాధికార చీఫ్ కమిషనర్‌కు ట్యాగ్ చేస్తూ సామాజిక మాధ్యమంలో ఒక పోస్టు పెట్టారు.

హోసూరు కబుర్లు

నాలుగు కొత్త సిటీ బస్‌లు ప్రారంభం

బస్‌ను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే వై.ప్రకాశ్, మేయరు సత్య తదితరులు

హోసూరు, న్యూస్‌టుడే: స్థానిక కార్మికులు, ప్రయాణికులు సులభంగా బెంగళూరు వెళ్లడానికి కొత్త సిటీ బస్సులను ఎమ్మెల్యే వై.ప్రకాశ్, మేయరు ఎస్.ఎ.సత్య, ఉప మేయరు సి.ఆనందయ్య ప్రారంభించారు. ప్రయాణికుల రద్దీ తగ్గించడానికి, రెండు రాష్ట్రాల సరిహద్దుల్లో ఉన్న అత్తిపల్లి వరకు హోసూరు నుంచి మూడు సిటీ బస్‌లను (నెంబరు 666) వేశారు. అదేవిధంగా హోసూరు నుంచి డెంకణికోట వరకు అదనంగా మరో సిటీ బస్‌ను ప్రారంభించారు. బుధవారం ప్రారంభించిన ఈ బస్సుల్లో వికలాంగులకు ప్రత్యేక సదుపాయాన్ని కల్పించారు. పట్టణ బస్ స్టాండులో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి అధికారులు, స్థానిక డి.ఎం.కె. నాయకులు యువరాజ్, సుకుమార్, కార్మిక విభాగం నాయకులు గోపాలకృష్ణన్, కార్పొరేటరు ఎన్.ఎస్.మాదేశ్వరన్, డి.ఎం.కె. రాష్ట్ర యువజన విభాగం సహ కార్యదర్శి పాతకోట శ్రీనివాస్, రాజా తదితర ప్రముఖులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆర్.టి.సి. అధికారులు ప్రయాణికులకు మిఠాయిలు పంచారు.

ఘనంగా అభిమాన నాయకుడి జన్మదినోత్సవం

ఏఐఏడీఎంకే ప్రముఖులు, మాజీ కౌన్సిలర్లు, మురళికి శుభాకాంక్షలు తెలుపుతున్న అభిమానులు

హోసూరు,న్యూస్‌టుడే: ఎ.ఐ.ఎ.డి.ఎం.కె. పార్టీ నాయకుడు, సినీ నటుడు మురళీ జన్మదినోత్సవాన్ని అభిమానులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పేదలకు అన్నదానం, మిఠాయిలు పంచి సందడి చేశారు. కార్యక్రమానికి పార్టీ ప్రముఖులు, అభిమానులు, వివిధ వర్గాల కార్మిక సంఘ ప్రతినిధులు, అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా రింగ్ రోడ్డులో ట్రాఫిక్ రద్దీ నెలకొంది. వాహనాల రాకపోకలు చాలాసేపు స్తంభించాయి. హోసూరు సమీప సింగసాదనపల్లిలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి చుట్టుపక్కల గ్రామాల నుంచి అధిక సంఖ్యలో అభిమానులు పాల్గొన్నారు. హోసూరు పారిశ్రామికవాడలోని మూకండపల్లిలోనూ అభిమానులు కార్యక్రమాన్ని ఘనంగా ఆచరించారు.

పాఠశాలకు గ్లోబల్ పరిశ్రమ రూ.30 లక్షల విరాళం

గ్లోబల్ పరిశ్రమ అధికారిని సత్కరిస్తున్న పాఠశాల ఉపాధ్యాయులు

హోసూరు,న్యూస్‌టుడే: పారిశ్రామికవాడలో పెద్దఎళసగిరి గ్రామంలో నిర్వహిస్తున్న ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో భోజనశాల నిర్మాణానికి గ్లోబల్ కళ్యాయం పరిశ్రమ యాజమాన్యం సి.ఎస్.ఆర్. నిధి నుంచి రూ.30 లక్షలు విరాళం అందజేసింది. ఈ పాఠశాలల్లో అత్యధికంగా కార్మిక కుటుంబాలకు చెందిన విద్యార్థులు చదువుకొంటున్నారు. విద్యార్థుల సౌకర్యం కోసం ఉపాధ్యాయుల వినతి మేరకు బహుళ ప్రయోజనాలతో కూడిన భోజనశాల నిర్మాణానికి తోడ్పాటు అందించింది. ఈ భవన ప్రారంభోత్సవ సందర్భంగా బుధవారం పాఠశాల ఆవరణలో కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గ్లోబల్ కళ్యాయం అధికారి సి.ఎస్.ఆర్. డైరెక్టర్ చంద్రశేఖర్, పరిశ్రమ మేనేజరు పళనిసామి, విద్యాధికారులు తదితరులు పాల్గొన్నారు. జిల్లా వాటర్ ట్యాంకరు సంఘం అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి, సుబ్రమణి పాఠశాల విద్యార్థులకు రూ. 3.50 లక్షలు విలువ చేసే భోజన బల్లలు, 89 కంచాలు, గ్లాసులు ఇతర పరికరాలను విరాళంగా అందించారు.

ఎన్నికల సిబ్బందికి శిక్షణ

శిబిరానికి హాజరయిన బూత్ అధికారులు

డెంకణీకోట న్యూస్‌టుడే: తాలూకా ఓటర్ల జాబితాలో పేర్ల మార్పిడి, చేర్పిడి, తొలగింపు మొదలగు అంశాలపై బూత్ అధికారులకు బుధవారం శిక్షణ నిర్వహించారు. ఈ శిబిరంలో డెంకణీకోట తహసీల్దారు గంగై, డీఎంకే నగర కార్యదర్శి, పట్టణ పంచాయతీ అధ్యక్షుడు శ్రీనివాస్, అన్నాడీఎంకే నగర కారదర్శి పళనిస్వామి, యూనియన్ కార్యదర్శి జయపాల్, జాకీర్‌హుసేన్, గణేశన్, రమేశ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఆ న్యాయవాదుల్ని బహిష్కరించాలి

ఆందోళన చేస్తున్న పార్టీ కార్యకర్తలు

డెంకణీకోట న్యూస్‌టుడే: సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి మీద దాడికి యత్నించిన న్యాయవాది రాకేశ్‌కిషోర్‌ను అరెస్టు చేయాలని ఆందోళనకారులు డిమాండ్ చేశారు. అలాగే విడుదల చిరుతల పార్టీ వ్యవస్థాపకుడు తిరుమావళవన్ కారును అడ్డగించి ఆయన మీద హత్యాయత్నం చేసిన న్యాయవాది రాజీవ్‌ను అరెస్టు చేయాలని కోరారు. కెలమంగలం ప్రైవేటు కర్మాగార కార్మికులకు సరైన జీతం ఇవ్వక అడిగిన వారిమీద తప్పుడు కేసులు వేయిస్తున్న వైనాన్ని ఖండిస్తూ బుధవారం డెంకణీకోటలో విడుదల చిరుతల పార్టీ తరపున పెద్ద ఎత్తున నిరసనకు దిగారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి శెల్వం, రామరాజు, నియోజకవర్గపు కార్యదర్శి రాజప్ప, శివరాజు, రాష్ట్ర ఉప కార్యదర్శి దనలక్ష్మి, మాయవన్ తదితరులు పాల్గొన్నారు.

రైల్వే క్వార్టర్ల ప్రారంభం



ప్రత్యేక రైలులో తనిఖీ నిర్వహిస్తున్న జీఎం ముకుల్ శరణ్ మాథూర్

రాయదుర్గం గ్రామీణం, న్యూస్‌టుడే: ఆంధ్రప్రదేశ్ లోని రాయదుర్గం రైల్వే స్టేషన్‌లో ప్రయాణికులకు మెరుగైన వసతులు, సౌకర్యాలు కల్పించాలని రైల్వే యాక్షన్ కమిటీ సభ్యులు జయంతి సురేశ్, వడే అంబాజీ రావు, రామాంజనేయులు బుధవారం సౌత్ వెస్టర్న్ రైల్వే జనరల్ మేనేజర్ ముకుల్ శరణ్ మాథూర్‌కు వినతి పత్రం సమర్పించారు. ● హుబ్లీ నుంచి ప్రత్యేక రైలులో రైల్వే ఉన్నతాధికారులతో కలిసి జీఎం రాణిబెన్నూరు- చిక్క జాజూరు, చిక్క జాజూరు- మొలకాల్మూరు, తోరణగల్ సెక్షన్ల మధ్య తనిఖీ చేశారు. రాణిబెన్నూరు, చిక్క జాజూరు డివిజన్‌లలో నిర్మించిన రైల్వే క్వార్టర్లను జీఎం ప్రారంభించారు.

పేదలకు సాయం..స్ఫూర్తిమంతం

బెంగళూరు(జాలహళ్లి), న్యూస్‌టుడే: పేదలకు సేవలందించడంలో ముందుండాలని సూరజ్ ఫౌండేషన్ అధ్యక్షురాలు సుజాతమునిరాజు పేర్కొన్నారు. ఇక్కడ బాగలగుంటలో భరత్ సౌందర్య ఫౌండేషన్ అధ్యక్షుడు భరత్‌సౌందర్య ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పేదల కోసం సహాయ హస్తం కార్యక్రమంలో ఆమె ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. పలువురు నిరుపేద లకు సహాయం చేయడం ద్వారా భరత్ సౌందర్యకు సమాజంలో విలువ పెరిగిందన్నారు . ఈ కార్యక్రమంలో నాయకులు రమేశ్ సౌందర్య, దేవిక తదితరులు పాల్గొన్నారు.

కార్తిక దీపం..దేదీప్యమానం

ఆలయాలకు పోటెత్తిన భక్తజనం

గవిగంగాధరేశ్వరుడికి ప్రత్యేక పూజలు

పావగడ శాంతి బృందావనం శివాలయంలో దీపాలను వెలిగిస్తున్న మహిళలు

బెంగళూరు (సాంస్కృతికం), న్యూస్‌టుడే: నగరంలోని సనాతన గవిగంగాధరస్వామి దేవస్థానంలో గుహ అంతర్భాగంలో కొలువైన స్వామికి కార్తిక పౌర్ణమి సందర్భంగా వివిధ అభిషేకాలతో పాటు అన్నాభిషేకం కూడా ఘనంగా నిర్వహించారు. ప్రధాన అర్చకుడు శ్రీకంఠదీక్షిత్ నేతృత్వంలో స్వామికి సుందర పుష్పాలంకరణ చేశారు. వీక్షించిన భక్తులు తన్మయత్వానికి గురయ్యారు.

పావగడ,న్యూస్‌టుడే: తాలూకా వ్యాప్తంగా ఈశ్వరుడి దేవాలయాలలో కిక్కిరిసిన భక్తజనం ఘనంగా కార్తిక పౌర్ణమి పూజలను భక్తి శ్రద్ధలతో ఆచరించారు. పతాంజలి నగరలోని శాంతి బృందావనంలో బుధవారం సాయంత్రం నుంచి మహిళలు అధిక సంఖ్యలో చేరుకొని అక్కడ వెలసిన శివునికి, శిర్డీ సాయిబాబా, నవగ్రహ దేవతలు, శ్రీ కృష్ణుడు, నాగదేవతల ముందు దీపాలను వెలిగించి హారతులిచ్చి మొక్కుకొని పూజలాచరించారు. శ్రీ సత్యనారాయణ స్వామి వ్రతం నిర్వహించారు. పట్టణంలోని సిద్ధేశ్వర స్వామి దేవాలయం, కొండ మొదలులో ఉన్న కాశీవిశ్వేశ్వర ఆలయం, శిర రహదారిలో రామలింగేశ్వర స్వామి దేవాలయానికి అధిక సంఖ్యలో భక్తులు చేరుకొని దీపాల వెలుగులో పూజలాచరించి తీర్థ ప్రసాదాలను స్వీకరించారు.

భాజపా కార్యకర్తల అన్నసంతర్పణ

బెంగళూరు (జయనగర), న్యూస్‌టుడే: భాజపా అధ్యక్షుడు బీవై విజయేంద్ర పుట్టిన రోజును పురస్కరించుకుని బెంగళూరులోని పలు వార్డుల్లో భాజపా కార్యకర్తలు అన్నసంతర్పణ చేశారు. పాలికె మైదానాలు, భాజపా వార్డు కార్యాలయాల వద్ద ఎమ్మెల్యేలు, పార్టీ అభిమానుల సహకారంతో పేదలకు అన్నసంతరప్పణ చేశారు. ఆసుపత్రుల్లో పండ్లు, పాలు వితరణ చేశారు.

అన్నదానంలో పాల్గొన్న భాజపా కార్యకర్తలు

పాల కేంద్రాల నిర్మాణానికి నిధుల కేటాయింపు

ఎమ్మెల్యే సోమశేఖర్

నూతన భవనం ప్రారంభ వేడుకలో సోమశేఖర్, కృష్ణయ్య, జయ్‌రామ్ తదితరులు

బెంగళూరు (కెంగేరి), న్యూస్‌టుడే: పాల కేంద్రాల నిర్మాణాలకు అవసరమైన నిధులను సమకూర్చుతామని యశ్వంతపుర విధానసభా క్షేత్రం ఎమ్మెల్యే ఎస్.టి. సోమశేఖర్ తెలిపారు. క్షేత్రంలోని గంగప్పనహళ్లి గ్రామంలో పాల ఉత్పాదకుల సహకార సంఘం భవనాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంలో సోమశేఖర్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతంలోని ప్రజల జీవనశైలీ, ఆర్థిక సమస్యల పరిష్కారానికి పాడిపరిశ్రమ వరప్రదాయినిగా ఉంది. కుటుంబ నిర్వహణ, బాలల విద్య, మహిళా సాధికారతకు పాడిపరిశ్రమ ఎంతో సహకారం కానుందన్నారు. పాల ఉత్పాదన సంఘాలను బలపరిచేందుకు సిద్ధతలు చేస్తున్నామన్నారు. క్షేత్రంలోని ప్రతి పాలడెయిరీలకు సొంత భవనం ఉండాలనే ఆశయంతో ఎమ్మెల్యే నిధుల నుంచి ఈ నిర్మాణం చేపట్టామన్నారు. ఈ సందర్భంగా చోళనాయకనహళ్లి గ్రామపంచాయతి అధ్యక్షుడు ఎం.మంజునాథ, బె.దక్షిణ తాలూకు పంచాయతి మాజీ ఉపాధ్యక్షుడు రామచంద్ర గౌడ, బమూల్ డైరెక్టర్ కె.ఎం.కృష్ణయ్య, తావరెకెరె బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రేవణ్ణసిద్ధయ్య, గంగప్పనహళ్లి పాల కేంద్రం అధ్యక్షుడు జయ్‌రామ్, ఉపాధ్యక్షుడు కృష్ణప్ప, కుమార్, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

జీబీఏ వాకిట చెత్త కుమ్మరించి నిరసన

నిరసన వ్యక్తం చేస్తున్న వాటాళ్‌నాగరాజు కన్నడ సంఘాల కార్యకర్తలు

బెంగళూరు(యశ్వంతపుర),న్యూస్‌టుడే: గ్రేటర్ బెంగళూరు ప్రాధికార(జీబీఏ) ప్రధానకార్యాలయం ముందు బుధవారం ఇక్కడ కన్నడసంఘాల కార్యకర్తలు చెత్త కుమ్మరించి నిరసన వ్యక్తం చేశారు. జీబీఏ విధానాలకు వ్యతిరేకంగా నినాదాలు ఇచ్చారు. మాజీ ఎమ్మెల్యే వాటాళ్‌నాగరాజు మాట్లాడుతూ నగరంలో నెలకొన్న చెత్త సమస్యను పరిష్కారించలేని అధికారులు వీధిలో చెత్తవేసిన వ్యక్తులను గుర్తించి వారి ఇంటి ముందుచెత్త కుమ్మరించడం ఖండనార్హమన్నారు. తమ తప్పులను కప్పిపుచ్చుకునేందుకు చెత్తను ప్రజల నివాసాలు ముందు కుమ్మరించడం తగదన్నారు. జీబీఏ అధికారులు ఇదే విధానాన్ని కొనసాగిస్తే తాము ముఖ్యమంత్రి, ఉపముఖ్యమంత్రి, మంత్రులు శాసనసభ్యులు ఇళ్ల ముందు చెత్త కుమ్మరించి నిరసన వ్యక్తం చేస్తామని హెచ్చరించారు.

వ్యర్థాలు.. రోగాలకు రహదారులు

రోడ్డులో పేరుకుపోయిన చెత్తాచెదారం

శూలగిరి మెయిన్‌రోడ్డు.. ప్రభుత్వ ఆసుపత్రి పక్కనే ముఖ్యరహదారి.. పాదచారి మార్గంలో ఇలా అపరిశుభ్రత తాండవిస్తోంది. వ్యర్థాలు పేరుకుపోతుండడంతో రోగాలు ప్రబలే ప్రమాదముందని స్థానికులు గగ్గోలు పెడుతున్నారు. స్థానిక వ్యాపారులు, హోటళ్లు, టీస్టాళ్లు, బేకరి, కోళ్ల దుకాణాల్లోని కుళ్లిన పదార్థాలు, ప్లాస్టిక్ వగైరా చెత్తాచెదారం పడేస్తున్నారంటున్నారు. వీటిని తినడానికి వీధికుక్కలు, పశువులు ఇక్కడ చేరిపోతున్నాయి. మరో వైపు దుర్వాసనతో ఇబ్బందులు పడుతున్నట్లు స్థానికులు మండిపడుతున్నారు. ఇకనైనా పారిశుద్ధ్య కార్మికులు ఈ చెత్తను తొలగించకుంటే ధర్నాకు దిగుతామని హెచ్చరిస్తున్నారు. ఈ విషయమై అవసరమైతే కలెక్టర్‌ను కలుసుకుంటామని స్థానికులు పేర్కొన్నారు. – న్యూస్‌టుడే, శూలగిరి (బేరికె)

నేటి నుంచి కృత్రిమపాదాల వితరణ

బెంగళూరు(ఆడుగోడి),న్యూస్‌టుడే: కర్ణాటక మార్వాడీ సమాజం, భగవాన్ మహవీర్ జైన్ దివ్యాంగుల సహాయ సమితి సంయుక్తంగా ఈనెల 6న జయనగరలోని మహారాజ అగ్రసేన్ భవన్‌లో ఉచిత జైపూర్ కృత్రిమ పాదాల అమరిక శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు కె.ఎం.ఎస్. అధ్యక్షుడు ప్రవీణ్ తులసీయాన్ తెలిపారు. దివ్యాంగులకు వైద్య నిపుణుల పరీక్షలు నిర్వహించిన తర్వాత కృత్రిమ పాదాలను అమరుస్తామన్నారు. శిబిరానికి వచ్చే దివ్యాంగులకు అన్నీ ఉచితంగా కల్పిస్తామని చెప్పారు. పేర్లు నమోదు చేసుకునేందుకు చరవాణి సంఖ్య:8792288404, 9886521885 సంప్రదించాలని విజ్ఞప్తి చేశారు.

నేటి నుంచి భారతీయ ఉద్యానవనాల సదస్సు

సమావేశంలో మాట్లాడుతున్న డాక్టర్ సంజయ్‌కుమార్‌సింగ్, డాక్టర్ తుషార్‌కాంతి బెహరా, డాక్టర్ ప్రకాశ్ తదితరులు

బెంగళూరు(యలహంక),న్యూస్‌టుడే: భారతీయ ఉద్యానవనాల పరిశోధన సంస్థ, భారతీయ ఉద్యానవనాల విజ్ఞాన అకాడెమి, బెంగళూరు వ్యవసాయ విశ్వవిద్యాలయం సంయుక్తంగా ఈనెల 6-9 వరకు జీకేవీకే ఆవరణలో భారతీయ ఉద్యాననవనాల కాంగ్రెస్-2025 నిర్వహిస్తున్నట్లు ఐసీఏఆర్ (ఉద్యానవనాలు) జనరల్ డైరెక్టర్ డాక్టర్ సంజయ్‌కుమార్‌సింగ్ తెలిపారు. బుధవారం ఇక్కడ జీకేవీకే ఆవరణలో నిర్వహించిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. నాలుగు రోజులు పాటు నిర్వహించనున్న కార్యక్రమంలో ఉద్యానవనాల పంటల అభివృద్ధి పరిశోధన తదితర అంశాలపై విజ్ఞానులు చర్చిస్తారన్నారు. కేంద్ర మంత్రి శోభాకరంద్లాజె సమావేశాన్ని ప్రారంభిస్తారన్నారు. అమెరికా, బ్రిటన్, కెనడా, ఫ్రాన్స్ తదితర 16 దేశాల ప్రతినిధులు, శాస్త్రవేత్తలు హాజరవుతారని, దేశవ్యాప్తంగా ఉద్యానవనాల విశ్వవిద్యాలయాల నుంచి 600 మంది పరిశోధన విద్యార్థులు పాల్గొనున్నట్లు చెప్పారు. అరటి మామిడి, దానిమ్మ పంటల సాగు, సేంద్రియ ఉద్యానవనాల పంటల సాగు, మట్టిఆరోగ్యం తదితర అంశాలపై చర్చిస్తామన్నారు. సమావేశంలో హెసరుఘట్ట భారతీయ ఉద్యానవనాల పరిశోధన సంస్థ డైరెక్టర్ డాక్టర్‌తుషార్ కాంతి బెహరా, జీకేవీకే డీన్ డాక్టర్ బి.ప్రకాశ్ తదితరులు హాజరయ్యారు.

సూపర్ డివిజన్ ఫుట్‌బాల్ పోటీల్లో 'అగ్నిపుత్ర' గెలుపు

బెంగళూరు (క్రీడలు), న్యూస్‌టుడే: ఇక్కడి బెంగళూరు ఫుట్‌బాల్ మైదానంలో జరుగుతున్న సూపర్ డివిజన్ ఫుట్‌బాల్ పోటీల్లో అగ్నిపుత్ర ఫుట్‌బాల్ జట్టు 3-1 గోల్స్ తేడాతో ఎంఎఫ్ఏఆర్ స్టూడెంట్స్ యూనియన్ జట్టు పై గెలుపొందింది. బుధవారం జరిగిన ఈ పోటీలో విజేత జట్టుకు ఎ.నురానీ, క్రిస్పిన్, గౌతమ్‌రాజేష్ తలా ఒక్కో గోల్ చేశారు. ఓటమి జట్టు తరఫున సల్మాన్ ఉల్‌ఫరీస్ ఒక్క గోల్ చేశాడు. మరొక పోటీలో కొడుగు ఫుట్‌బాల్ జట్టు 3-0 గోల్స్‌తో బెంగళూరు సిటీ జట్టు పై నెగ్గగా, చివరి పోటీలో కిక్‌స్టార్ట్ ఫుట్‌బాల్ జట్టు 2-0 స్కోర్‌తో స్పోర్టింగ్ ఫుట్‌బాల్ బెంగళూరు జట్టుపై విజయం సాధించింది.

ఉత్తమ నిర్మాత అవార్డు అందుకొన్న రాజశేఖర్

జిగ్గిణి రాజశేఖర్‌కు అవార్డు ప్రదానం చేస్తున్న ముఖ్యమంత్రి సిద్ధరామయ్య

బెంగళూరు(మత్తికెరె), న్యూస్‌టుడే: మైసూరు విశ్వవిద్యాలయంలో నిర్వహించిన కన్నడ చలనచిత్ర ప్రశస్తి కార్యక్రమంలో ముఖ్యమంత్రి సిద్ధరామయ్య చేతుల మీదుగా చలనచిత్ర ఉత్తమ నిర్మాతగా బి.ఎస్.జి.ఆర్.జిగ్గిణి రాజశేఖర్‌కు అవార్డు ప్రదానం చేశారు. ఉత్తమ నిర్మాత ప్రశస్తి కింద రూ.20వేల నగదు, 5గ్రాముల వెండి నాణెం ప్రదానం చేసి సత్కరించారు . ఈ సందర్భంగా జిగ్గిణి రాజశేఖర్ మాట్లాడుతూ తమట్టి నరసింహయ్య సినిమాను ఎంతో కష్టపడి తీసి ప్రేక్షకుల మన్నలు పొందామని ఈ అవార్డు రావటం ఎంతో సంతోషంగా ఉందన్నారు. ఆయన స్నేహితులు, కుటుంబసభ్యులు సినిమాకు సహకరించిన బృందం హర్షం వ్యక్తం చేశారు.

దళిత సంఘాల కార్యకర్తలు నిర్బంధం

కార్యకర్తలను అడ్డుకుని తరలిస్తున్న పోలీసులు

బెంగళూరు(యలహంక),న్యూస్‌టుడే: రాష్ట్రంలో 200 అడుగుల ఎత్తుకలిగిన డాక్టర్ బి.ఆర్.అంబేడ్కర్ విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ కోలారు నుంచి బెంగళూరు స్వతంత్ర ఉద్యానవనం వరకు భీమ్ ప్రజాసంఘం కార్యకర్తలు చేపట్టిన పాదయాత్రను బుధవారం నగర శివార్లలో పోలీసులు అడ్డుకున్నారు. ఆవలహళ్లి పోలీసులు కొందరు సంఘం నేతలను అదుపులోకి తీసుకుని పోలీసుఠాణాకు తరలించారు. పాదయాత్ర హోసకోట నుంచి ఆవలహళ్లి ప్రాంతానికి రావడంతో అప్రమత్తమైన పోలీసులు ఆందోళనకారుల పాదయాత్రను అడ్డుకున్నారు.

మాదకద్రవ్యాలపై యువతకు జాగృతి

జాతా నిర్వహిస్తున్న పోలీసులు

కోలారు, న్యూస్‌టుడే: పోక్సో చట్టం, మాదక ద్రవ్యాల వల్ల కలిగే దుష్పరిమాణాలపై యువత, విద్యార్థులకు కేజీఎఫ్ జిల్లా పోలీసులు క్యాసంబళ్లిలో జాగృతి జాతాను నిర్వహించారు. ఠాణా ఎస్సై సంగమేశ్, ఇతర సిబ్బంది విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. ఎవరైనా మాదక ద్రవ్యాలు వినియోగిస్తున్నా, విక్రయిస్తున్నా పోలీసులకు తక్షణమే సమాచారాన్ని అందించి సహకరించాలని సూచించారు. అత్యాచారం, లైంగిక దౌర్జన్యంతో పాటు మైనర్లను ఆ ఉచ్చులోకి లాగడం కూడా నేరమని ఏడేళ్లు, అంతకు మించి శిక్షను అనుభవించవలసి ఉంటుందని హెచ్చరించారు.

క్రైం కార్నర్

పట్టపగలు..వృద్ధురాలి హత్య

బెంగళూరు(యశ్వంతపుర),న్యూస్‌టుడే: పట్టపగలే ఇంట్లోకి ప్రవేశించిన నిందితులు.. ఉత్తరహళ్లి నివాసి లక్ష్మీ(65)ని హత్యచేసి ఆమె మెడలో ఉన్న 45 గ్రాములు బంగారు గొలుసు దోచుకువెళ్లిన ఘటన మంగళవారం ఇక్కడ సుబ్రహ్మణ్యపుర పోలీసుఠాణా పరిధిలో జరిగింది. ఉత్తరహళ్లిలో అశ్వత్ నారాయణ ఆయన భార్య లక్ష్మీ నివసిస్తున్నారు. ఆయన స్థానిక అగర్‌బత్తి కంపెనీలో పనిచేస్తున్నారు. ఆయన పనికి వెళ్లిన తర్వాత ఆమె ఒంటరిగా ఇంట్లో ఉన్నారు. ఆ విషయాన్ని గమనించిన దుండగులు ఇంట్లోకి ప్రవేశించి ఆమె గొంతు పిసికి హత్య చేసి బంగారు గొలుసు దోచుకుని పరారైనట్లు పోలీసులు తెలిపారు. రాత్రి 8 గంటలకు అశ్వత్ నారాయణ విధులు ముగించుకుని ఇంటికి వచ్చినప్పుడు భార్య హత్య ఘటన వెలుగులోకి వచ్చింది. సమాచారం అందుకున్న వెంటనే పోలీసులు ఘటనా స్థలానికి వచ్చి పరిశీలించారు. కేసు నమోదు చేసుకుని నిందితుల కోసం గాలింపు చర్యలు చేపట్టారు.

రూ.23.64 లక్షల సొత్తు స్వాధీనం

బెంగళూరు(యలహంక),న్యూస్‌టుడే: నగరంలోని వివిధ ప్రాంతాల్లో 150పైగా దొంగతనాలకు పాల్పడిన నిందితుడు మైసూరు నివాసి సయ్యద్ అస్లం(40)ను విద్యారణ్యపుర పోలీసులు అరెస్టు చేశారు. అతడి నుంచి రూ.23.64 లక్షల విలువ గల 120 గ్రాములు బంగారు నగలు, నాలుగుకిలోలు వెండివస్తువులు, రెండు చరవాణులు, మూడు చేతిగడియారాలను స్వాధీనం చేసుకున్నారు. బెంగళూరు, మైసూరు, చిక్కమగళూరు, హసన్, మండ్య, శివమొగ్గ, దావణగెరె, నంజనగూడు, కనకపుర తదితర ప్రాంతాల్లో దొంగతనాలకు పాల్పడినట్లు పోలీసులు గుర్తించారు.

యువకుడి దుర్మరణం

బెంగళూరు(బాణసవాడి),న్యూస్‌టుడే: వేగంగా దూసుకొచ్చిన కారు ముందు వెళ్తున్న ద్విచక్రవాహనాన్ని ఢీకొనడంతో బిహార్ నివాసి రజత్ ఆలి(26) మృతి చెందిన ఘటన మంగళవారం రాత్రి కె.ఆర్.పురం సంచార పోలీసు ఠాణా పరిధిలో జరిగింది. రాత్రి 9.30కు కల్కెరె బూదిగెరె రోడ్డులో ఈ ప్రమాదం చోటుచేసుకున్నట్లు పోలీసులు తెలిపారు. తీవ్రంగా గాయపడిన రజత్ ఆలిని చికిత్స కోసం స్థానిక ఆసుపత్రిలో చేర్పించగా చికిత్స పొందుతూ అర్ధరాత్రి మృతి చెందారు.

గుర్తు తెలియని వాహనం ఢీకొని..

చింతామణి, (న్యూస్‌టుడే): ద్విచక్ర వాహనాన్ని గుర్తు తెలియని వాహనం ఢీకొన్న ప్రమాదంలో యువకుడు మృతి చెందాడు. మదనపల్లెరోడ్డు కెంచార్లహళ్లి పోలీసుస్టేషన్ పరిధిలోని కనిశెట్టిహళ్లి వద్ద మంగళవారం రాత్రి ఈ ఘటన చోటు చేసుకుంది. మృతుణ్ని మరియాయకనహళ్లి గ్రామానికి చెందిన సతీశ్(21)గా పోలీసులు గుర్తించారు.

గొలుసుల స్వాధీనం..నిందితుడి అరెస్టు

బెంగళూరు(యలహంక),న్యూస్‌టుడే: ద్విచక్ర వాహనంపై ప్రయాణిస్తూ ఒంటరిగా సంచరిస్తున్న మహిళల మెడల్లోని బంగారు గొలుసులను లాక్కుని పరారవుతున్న సుద్దగుంటెపాళ్య నివాసి నేహరాజ్(26)న హెబ్బాళ్ పోలీసులు అరెస్టు చేశారు. అతడి నుంచి రూ.2లక్షల విలువ చేసే 35 గ్రాములు బంగారు గొలుసులను స్వాధీనం చేసుకున్నారు. కేసు దర్యాప్తులో ఉంది.

ద్విచక్రవాహనాల చోరుడికి అరదండాలు

బెంగళూరు(బాణసవాడి),న్యూస్‌టుడే: ఇళ్ల ముందు నిలిపిన ద్విచక్రవాహనాలను దొంగిలిస్తున్నా నిందితుడు రాజగోపాలనగర నివాసి అభిషేక్ (30)ను హెబ్బాళ్ పోలీసులు అరెస్టు చేశారు. రూ.3.50లక్షల విలువ చేసే ఆరు ద్విచక్రవాహనాలను స్వాధీనం చేసుకున్నారు. ఇంటి ముందు నిలిపిన వాహనాలను దొంగిలించి ఇతర ప్రాంతాల్లో నిందితుడు తక్కువ ధరలకు విక్రయిస్తున్నట్లు పోలీసు విచారణలో వెల్లడయింది.

పాతనేరస్థుడికి కటకటాలు

బెంగళూరు(యలహంక),న్యూస్‌టుడే: వివిధ ప్రాంతాల్లో చోరీలకు పాల్పడుతూ గత ఎనిమిదేళ్ల నుంచి న్యాయస్థానంలో కేసుల విచారణకు హాజరు కాకుండా తప్పించుకుని తిరుగుతున్న నిందితుణ్ని చిక్కబళ్లాపుర జిల్లా గౌరిబిదనూరు నివాసి నారాయణస్వామి(35)ను యలహంక ఉపనగర పోలీసులు అరెస్టు చేశారు.

ఏపీఎస్ ఒలింపిక్స్ క్రీడోత్సవాలు షురూ

బుడగలను వదిలి పోటీలను ప్రారంభిస్తున్న విష్ణుభారత్ అలంపల్లి తదితరులు

బెంగళూరు (క్రీడలు), న్యూస్‌టుడే: క్రీడా భావం, ఉత్సాహంతో అందరూ ఆటల్లో పాల్గొనాలని క్రీడా సమితి అధ్యక్షుడు టి.వి. ప్రభు పిలుపునిచ్చారు. బసవనగుడి ఆచార్య పాఠశాలలో బుధవారం ఏర్పాటు చేసిన ఏపీఎస్ ఒలింపిక్స్ అనంతజ్యోతి క్రీడా పోటీలను మాజీ రంజీ ఆటగాడు ప్రజ్వల్‌రాజ్, సంస్థ ముఖ్యుడు డాక్టర్ విష్ణుభారత అలంపల్లి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వక్తలు మాట్లాడుతూ క్రీడలు జీవితంలో ఒక భాగం కావాలన్నారు. ప్రారంభ వేడుకల్లో విష్ణుభారత క్రీడా ప్రతిజ్ఞను చేయించారు. ఈ క్రీడోత్సవంలో ఐదువందల మంది విద్యార్థులు వివిధ క్రీడల్లో పాల్గొనున్నారు.

రోగులకు పండ్లు, బిస్కెట్ల వితరణ

పండ్లు పంచుతున్న సుశీల తదితరులు

బెంగళూరు (కెంగేరి), న్యూస్‌టుడే: నేటి వాతావరణంలో ఆరోగ్యం గురించి చాలా జాగ్రత్తలు చేపట్టాలని సుదయ ఫౌండేషన్ అధ్యక్షురాలు సి.సుశీల తెలిపారు. బుధవారం నగరంలోని ఆశాకిరణ్ డయాలసిస్ సెంటర్‌లో తమ ఫౌండేషన్ తరఫున రోగులకు పండ్లు, బిస్కెట్లను పంచి వారి ఆరోగ్యం గురించి వాకబు చేశారు. ఈ సందర్భంలో సుశీల మాట్లాడుతూ ఆశాకిరణ డయాలసిస్ సెంటర్ గ్రామీణ, నగర పేదలకు ఉచితంగా సేవలు అందిస్తోందన్నారు. చిన్న వయసులో ఉన్న వారికీ డయాలసిస్ అవసరం పడుతోందన్నారు. ఎవరూ ధైర్యాన్ని కోల్పోవద్దని చెప్పారు. ఈ సమావేశంలో డయాలసిస్ సెంటర్ అధ్యక్షుడు జగన్నాథ్, ఇతర ట్రస్టీలు పాల్గొన్నారు.

వీటీయూ పోటీల్లో ఆళ్వాస్ జయకేతనం

బెంగళూరు (క్రీడలు), న్యూస్‌టుడే: గ్లోబల్ అకాడెమీ ఆఫ్ టెక్నాలజీ (బెంగళూరు) ఆధ్వర్యంలో నిర్వహించిన విశ్వేశ్వరయ్య సాంకేతిక విశ్వవిద్యాలయం రాష్ట్రస్థాయి వెయిట్‌లిఫ్టింగ్ పోటీల్లో ఆళ్వాస్ సాంకేతిక మహావిద్యాలయం విద్యార్థులు రెండు విభాగాల్లో ఓవర్‌ఆల్ ఛాంపియన్స్ గౌరవాన్ని దక్కించుకున్నారు. బుధవారం ఈ సాధనలు చేసిన క్రీడాకారులను సంస్థ అధ్యక్షుడు ఎం. మోహన్‌ఆళ్వా, ట్రస్టీ వివేక్ ఆళ్వా అభినందించారు.

IN THE COURT OF THE PRINCIPAL SENIOR CIVIL JUDGE :: KADAPA
E.P.No. 5/2025 in O.S.No. 1/2018

B.Linganna ... Petitioner/D.Hr.

Vs

S.M.Basha, S/o Dasthagiri Sab, Muslim, Working as Senior Operator, Indian Oil Corporation, Near Railway Station, Kasapuram Road, Guntakal, Anantapuram District, now working at O/o The Deputy Manager, Indian Gas Plant, Devanagonti Bottling Plant, Near Railway Station, Devanagonti, Bangalore. ... Respondent/J.Dr.

NOTICE TO RESPONDENT/JDr

The above E.P.No. 5/2025 in O.S.No. 1/2018 on the file of Principal Senior Civil Judge, Kadapa is filed by the Petitioner/D.Hr. against you, it is posted on 14.11.2025 for your appearance before the above Court. You may appear on that day by 10.30 A.M. before the above Court and raise objections if any, otherwise orders will be passed against you.

//BY ORDER OF THE COURT//
M.SAI NIRANJAN BABU, B.A., B.L.,
M.SAI VAMSI KRISHNA, B.Com., LL.B.,
Advocates, Kadapa.

(c) eenadu

బళ్ళారి

● బళ్ళారి ● రాయచూరు ● కొప్పళ ● విజయనగర ● చిత్రదుర్గ

శిక్షణ శిబిరాన్ని సద్వినియోగం చేసుకోండి

పాలనాధికారి నితీశ్

రాయచూరు, న్యూస్‌టుడే: ఉద్యోగ పోటీలకు హాజరయ్యేందుకు నిర్వహిస్తున్న ఉచిత శిక్షణ శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా పాలనాధికారి నితీశ్ కోరుతున్నారు. యూనియన్ పబ్లిక్ పరీక్షలు, కేఏఎస్, ఎఫ్‌డీఏ, రిజర్వు పోలీస్, గ్రూప్ సీ ఉద్యోగాల పరీక్షల్లో మెలకువలను నిపుణులు తెలియజేస్తారన్నారు. ఈ భాగం విద్యార్థులు ఉన్నత ఉద్యోగాలు సాధించాలన్న ఉద్దేశంతోనే జిల్లా యంత్రాంగం శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. నవంబరు 12న రాయచూరులో జరిగే ఎంపిక పరీక్షకు హాజరయ్యేందుకు ఈ నెల 8 లోపు పేర్లను నమోదు చేసుకోవాలని కోరారు.

జనతా కాలనీలో హైమాస్ట్ వెలుగులు

రాయచూరు, న్యూస్‌టుడే: నగర పాలక సంస్థ పరిధి రెండో వార్డు జనతా కాలనీలో హైమాస్ట్ దీపాలను మంగళవారం రాత్రి కార్పొరేటర్ జయణ్ణ స్విచ్ ఆన్ చేసి ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ దీపాల ఏర్పాటుతో ప్రజల ప్రధాన డిమాండు నెరవేరిందని తెలిపారు. స్థానికులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. తాను ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నిలబెట్టుకున్నట్లు చెప్పారు. వార్డులో 20 ఉద్యావనాలను నిర్మించి, అభివృద్ధి చేసినట్లు వివరించారు. సమస్యలు ఏమైనా ఉంటే తన దృష్టికి తీసుకురావాలని కోరారు.

దీపాల ప్రారంభోత్సవంలో కార్పొరేటర్ తదితరులు

ఉద్యోగాల భర్తీకి నేడు సంతకాల అభియాన్

రాయచూరు, న్యూస్‌టుడే: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల్లో ఖాళీగా ఉన్న వివిధ ఉద్యోగాలను భర్తీ చేయాలని ఒత్తిడి తెచ్చేందుకు గురువారం స్థానిక నగర పాలక సంస్థ కార్యాలయం దగ్గర సంతకాలు అభియాన్ చేపడతామని ఏఐడీవైఓ జిల్లా ప్రతినిధి వినోదకుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. నియామకాల్లో అక్రమాలకు తావు ఇవ్వకుండా, పారదర్శకంగా నిర్వహించాలని ఒత్తిడి తెస్తామని వివరించారు. యువత, నిరుద్యోగులు హాజరుకావాలని కోరారు.

ఓట్ల చోరీపై సంతకాల సేకరణ

మాన్వి,న్యూస్‌టుడే: తాలూకా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో బుధవారం పట్టణంలోని వివిధ వార్డుల్లో ఓట్ల చోరీ అభియాన్ నిర్వహించారు. ఈ సందర్భంగా బ్లాక్‌కాంగ్రెస్ అధ్యక్షుడు గఫూర్, కాంగ్రెస్ ప్రముఖులు రెహమత్ అలి మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికకాలేదని నిందించారు. ప్రజలను చైతన్యవంతుల్ని చేసేందుకు కాంగ్రెస్ పార్టీ ప్రజల నుంచి సంతకాల సేకరణ అభియాన్ చేపట్టిందన్నారు. కార్యక్రమంలో హిదాయత్‌నాయక్, మల్లప్ప పవాడి, సాధిక్, విజయకుమార్, హంపయ్య, యూసూఫ్, డాక్టర్ రాఘవేంద్ర, డాక్టర్ ప్రకాష్, అబ్బుపటేల్, ఖురేషి, ఆలం పాషా, లతీఫ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రమాదాల నుంచి రక్షణపై మాక్ డ్రిల్

రాయచూరు, న్యూస్‌టుడే: విపత్తుల సమయంలో ఎటువంటి జాగ్రత్తలు తీసుకోవాలి అనే అంశాలపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు జిల్లా యంత్రాంగం ఆధ్వర్యాన బుధవారం స్థానిక కృష్ణగిరి హిల్స్‌లో మాక్ డ్రిల్ నిర్వహించారు. నదీ ప్రవాహ ఉద్ధృతిలో చిక్కుకున్న, చెరువుల్లో జారిపడిన బాధితులను ఎలా రక్షించాలి.. అనే ఘట్టాలను ప్రదర్శించారు. చెరువులోకి పడవలను పంపి సురక్షితంగా తీసుకుని రావడం, ప్రథమ చికిత్స చేసి ఆసుపత్రికి తరలించే సన్నివేశాలను ప్రత్యక్షంగా చేసి చూపించారు. అగ్నిమాపక, గృహ రక్షక దళాలు, పోలీసుశాఖ సహకారంతో ఈ ప్రదర్శన చేపట్టారు. ఈ సందర్భంగా తహసీల్దార్ సురేశ్ వర్మ మాట్లాడుతూ జిల్లాలోని తుంగభద్ర, కృష్ణా నదుల్లో కఠినమైన పరిస్థితులు ఉత్పన్నమయితే ఎదుర్కొనేందుకు సన్నద్ధంగా ఉన్నారని తెలిపారు. ప్రవాహం పెరిగే ప్రమాదం ఉన్నట్లు గుర్తించిన ప్రదేశాల్లో తీర ప్రాంత ప్రజలను అప్రమత్తం చేస్తున్నామన్నారు. ఎన్‌డీఆర్ఎఫ్ ఉప కమాండర్ అఖిలేష్, అధికారులు డాక్టర్ గణేశ్, ఈరణ్ణ కోసిగి, డాక్టర్ ప్రజ్వల్, విపత్తు నిర్వహణ నిపుణుడు అనిల్ కుమార్ కులకర్ణి, చైతన్య టెక్నో స్కూల్ ప్రిన్సిపల్ శ్రీ రక్ష, విద్యార్థులు వీక్షించారు.

ప్రమాదం నుంచి బయటపడిన బాధితులు

మార్మోగిన ఓంకార నాదం

రాయచూరు, న్యూస్‌టుడే: కార్తిక పౌర్ణమిని పురస్కరించుకుని జిల్లాలోని శివాలయాలు ఓంకార నాదంతో ప్రతిధ్వనించాయి. ఆలయాల ఆవరణలో భక్తులు కోటి దీపాలను వెలిగించారు. కొన్ని దేవస్థానాల్లో సామూహిక దీపోత్సవం నిర్వహించారు. శివలింగాలకు ఉదయం అభిషేకం, అర్చన చేశారు. సాయంత్రం భక్తులతో కిటకిటలాడాయి. రాయచూరులోని నందీశ్వర ఆలయం, చంద్రమౌళీశ్వర, తాలూకాలోని దేవసూగూరు ఆలయాల్లో ఉదయం, రాత్రి విపరీతమైన రద్దీ కన్పించింది. సిరివార తాలూకా అత్తనూరులోని పార్వతీ సమేత ఓంకార గుడిలో మహిళలు 1116 జ్యోతులు వెలిగించారు. ఆలయ నిర్మాత వి.సత్యరామకుమార్, ప్రముఖులు ఎన్.అజయకుమార్, ఎం. శ్రీనివాస్, అర్చకుడు పరమేశ్వర స్వామి పాల్గొన్నారు.

అత్తనూరులో దీపాలు వెలిగించిన మహిళలు

రక్తదాన శిబిరం విజయవంతం

రాయచూరు, న్యూస్‌టుడే: అయోధ్య కరసేవలో అమరుల జ్ఞాపకార్థం స్థానిక ఆశాపురి కన్వెన్షన్ ప్రాంగణంలో బుధవారం రక్తదాన శిబిరం నిర్వహించారు. స్వచ్ఛందంగా పలువురు కార్యక్రమంలో పాల్గొన్నారు. విశ్వహిందూ పరిషత్, బజరంగదళ్ రోటరీ జనసేవా ప్రతిష్ఠాన, బాల్కి ఆసుపత్రి సహకారంతో శిబిరాన్ని నిర్వహించారు. నవంబరు 2, 1990న ఉత్తరప్రదేశ్‌లోని అయోధ్యలో రామ జన్మభూమి కోసం కరసేవలో పాల్గొన్న ఈ ప్రాంతానికి చెందిన రామ్ కొఠారి, శరద్ కొఠారి పోలీసుల కాల్పుల్లో ప్రాణాలు కోల్పోయారు. వీరి త్యాగాలను స్మరించుకునేందుకు కొన్నేళ్లుగా శిబిరం నిర్వహిస్తున్నారు. వీహెచ్‌పీ జిల్లా అధ్యక్షుడు డి.రవికృష్ణ, నగరాధ్యక్షుడు సునీల్ సేట్, ఉపాధ్యక్షుడు శ్రీనివాస్ యాదవ్, డాక్టర్ నాగరాజ్, జిల్లా కార్యదర్శి రవికుమార్, బజరంగదళ్ ప్రతినిధులు బసవరాజ్, శరణబసవ, శ్రీకాంత్, సాయిరెడ్డి, సురేష్, మధుసూదన్ పాల్గొన్నారు.

కార్యక్రమంలో పాల్గొన్న దాతలు

ఘనంగా కార్తిక పౌర్ణమి పూజలు

నగరేశ్వర దేవస్థానంలో పూజలు చేస్తున్న మహిళలు

మాన్వి,న్యూస్‌టుడే: కార్తిక పౌర్ణమి పర్వదినాన్ని పురస్కరించుకుని మాన్వి, సిరివార తాలూకాల వ్యాప్తంగా దేవాలయాల్లో పూజలు నిర్వహించారు. స్థానిక నగరేశ్వర దేవస్థానంలో తెల్లవారు జాము నుంచి మధ్యాహ్నం వరకు మహిళలు పెద్ద ఎత్తున పూజలను భక్తిశ్రద్ధలతో జరుపుకొన్నారు. కుటుంబ సమేతంగా తరలివచ్చి నగరేశ్వరుడికి ప్రత్యేక అభిషేక పూజలు, దీప పూజలు చేశారు. మహిళా భక్తులతో ఆలయాలు కిటకిటలాడాయి. భక్తులు అర్చకులకు వాయనాలు సమర్పించుకున్నారు.

వెంకన్న కోవెల్లో ఆధ్యాత్మిక శోభ

రాయచూరు, న్యూస్‌టుడే: కార్తిక మాసాన్ని పురస్కరించుకుని స్థానిక నవోదయ నగర్‌లోని వేంకటేశ్వర ఆలయంలో శ్రీవారి కల్యాణోత్సవం, పుష్పయాగ ఆధ్యాత్మిక కార్యక్రమాలు బుధవారం వైభవంగా మొదలయ్యాయి. జగాలనేలే శ్రీనివాసుడిని ఉదయం సుప్రభాత సేవతో మేల్కొలిపారు. తోమాల సేవ, అర్చన అనంతరం నైవేద్యాన్ని సమర్పించారు. నవోదయ విద్యా సంస్థల ఎగ్జిక్యూటివ్ ట్రస్టీ సుంకి స్వాతిరెడ్డి, డైరెక్టర్ ఆఫ్ ఆపరేషన్స్ డాక్టర్ సుంకి అమృత్ రెడ్డి, అర్చకులు కలశాలను ధరించి ఆలయం చుట్టూ ప్రదక్షిణలు చేశారు. కోయిళాళ్వర తిరుమంజనంలో భాగంగా ఆలయ ఆవరణను శుద్ధి చేశారు. దేవాలయ స్తంభాలను పూలతో అలంకరించారు. మధ్యాహ్నం శ్రీవారికి మహా మంగళహారతి పట్టారు. సాయంత్రం ఎదుర్కోళ్లు తర్వాత ఏకాంత సేవ నిర్వహించారు. రిజిస్ట్రార్ డాక్టర్ తాడిపత్రి శ్రీనివాస్, డైరెక్టర్ సురేష్ బాబు, మేనేజర్ మోహనరెడ్డి తదితరులు పాల్గొన్నారు. గురువారం మధ్యాహ్నం 3.30 గంటలకు ప్రారంభమయ్యే శ్రీవారి కల్యాణోత్సవాన్ని తిలకించేందుకు తరలి రావాలని నిర్వాహకులు కోరుతున్నారు.

కలశాలు ధరించి భక్తుల ప్రదక్షిణ

జయంత్యుత్సవాలను ఘనంగా ఆచరిద్దాం

సిరివార,(మాన్వి): మహనీయుల జయంత్యుత్సవాలను ఘనంగా నిర్వహించుకోవాలని, ప్రభుత్వ మార్గదర్శకాలను అధికారులు పాలించాలని తహసీల్దార్ అశోక్ పవార్ పేర్కొన్నారు. కనకదాస, ఒనికె ఓబవ్వ జయంత్యుత్సవాల సన్నాహక సమావేశంలో ఆయన సంఘాల సభ్యులు, అధికారులను ఉద్దేశించి మాట్లాడారు. 8న కనకదాస, 10న ఓబవ్వ జయంతి సభలకు అధికారులు తప్పకుండా హాజరుకావాలని సూచించారు. సమావేశంలో పట్టణ పంచాయతీ అధ్యక్షుడు వై.భూపనగౌడ, జెస్కాం శాఖ ఏఈఈ మోహన్‌సింగ్, హాలుమత సంఘం అధ్యక్షుడు శివజ్ఞాని, చలవాది మహాసభ అధ్యక్షుడు బాలప్ప, ఆర్ఐ శ్రీనాథ్ స్థానిక ప్రముఖులు పాల్గొన్నారు.

బొగ్గు చోరీపై దర్యాప్తునకు వినతి

రాయచూరు: వైటీపీఎస్(యరమరాస్ థర్మల్ పవర్ కేంద్రం)కు సరఫరా చేస్తున్న బొగ్గును చోరీ చేసి, అక్రమంగా తరలిస్తున్నారని జయ కర్ణాటక సంఘటన జిల్లా అధ్యక్షుడు శివకుమార్ యాదవ్ ఆరోపించారు. ఆయన బుధవారం పత్రికా భవన్‌లో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. వైటీపీఎస్ అధికారులు, యరమరాస్ రైల్వే స్టేషన్ గుత్తేదార్లు, పవర్ మ్యాక్ కంపెనీ ప్రతినిధులు కలసి యరమారస్ స్టేషన్ నుంచి కొన్ని టన్నులను దొడ్డిదారిలో రవాణా చేస్తున్నట్లు తమ వద్ద సమాచారం ఉందని తెలిపారు. ప్రభుత్వానికి కోట్లాది రూపాయల నష్టం వస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. అక్రమాలపై జిల్లా యంత్రాంగం సమగ్ర దర్యాప్తు జరిపించాలని డిమాండు చేశారు. సమావేశంలో ప్రధాన కార్యదర్శి గుంజల్లి కరుణాకరరెడ్డి, ప్రతినిధులు విశాలకుమార్, సయ్యద్ హుస్సేన్ పాల్గొన్నారు.

ప్రజాస్వామ్యంపై అవగాహన ముఖ్యం

మాన్వి,న్యూస్‌టుడే: యువతకు చట్టసభలు, ప్రజాస్వామ్య వ్యవస్థలపై పూర్తి స్థాయిలో అవగాహనుండాలని తాలూకా క్షేత్ర శిక్షణాధికారి చంద్రశేఖర్ దొడ్డమని పేర్కొన్నారు. తాలూకా పంచాయతీ సభాంగణంలో బీఈఓ కార్యాలయం, తాలూకా పంచాయతీ, సాక్షరతా శాఖల సంయుక్త ఆధ్వర్యంలో ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాలల విద్యార్థులకు ఏర్పాటు చేసిన తాలూకా స్థాయి యువ సంసత్ కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడారు. నాయకత్వ లక్షణాలను పెంపొందించుకునేందుకు యువ సంసత్ విద్యార్థులకు ఉపయోగపడుతుందన్నారు. తాలూకా పంచాయతీ సహాయ అధికారి దీపా, ఉపన్యాసకులు అబ్దుల్ హసన్, సమాజ విజ్ఞాన వేదిక అధ్యక్షుడు చన్నబసవ, రామస్వామి, బండెమ్మ, వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

యువ సంసత్ కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న బీఈఓ చంద్రశేఖర్

తాలూకా ఎస్సీ శాఖ అధ్యక్షుడిగా పరమేశ్వరనాయక్

సిరివార,(మాన్వి): జనతా దళ్ తాలూకా ఎస్సీ శాఖ అధ్యక్షుడిగా పరమేశ్వర నాయక్ నియమితులయ్యారు. ఈ క్రమంలో పార్టీ కార్యకర్తలు, అభిమానులు నాయక్‌ను ఘనంగా సత్కరించారు. స్థానిక ఐబీ వద్ద నిర్వహించిన కార్యక్రమంలో కార్యకర్తలు ఆయనను కలిసి అభినందనలు తెలిపారు. ఆయన మాట్లాడుతూ మాజీ ఎమ్మెల్యే రాజా వెంకటప్పనాయక్, తాలూకా అధ్యక్షుడు మల్లికార్జునపాటిల్, స్థానిక దళ్ నేత జి.లోకరెడ్డి మార్గనిర్దేశంలో పార్టీ కోసం పనిచేస్తానన్నారు. పార్టీ బలోపేతం చేసేందుకు అందరి సహకారం అవసరమన్నారు. పట్టణ పంచాయతీ సభ్యులు, పార్టీ వివిధ సమితుల అధ్యక్షులు పాల్గొన్నారు.

పరమేశ్వర్‌నాయక్‌ను సన్మానిస్తున్న దళ్ అభిమానులు

జిల్లాకు జాతీయహారం

- భూసమస్యల పరిష్కారంతో రహదారుల పనులకు మార్గం

ఈనాడు-ఏలూరు: జిల్లా మీదుగా వెళ్లనున్న పలు జాతీయ రహదారుల నిర్మాణానికి మార్గం సుగమవుతోంది. ఇప్పటికే అవసరమైన భూములు గుర్తించి సేకరించినా కొన్ని సర్వే నంబర్లలో భూ వివాదాలు తలెత్తాయి. దీంతో ఆయా ప్రాంతాల్లో పనులు నిలిచిపోయాయి. కుటుంబ వివాదాలతో కొందరి నుంచి భూములను సేకరించలేకపోయారు..కొందరేమో ప్రతిపాదిత పరిహారం కన్నా ఎక్కువ చెల్లించాలని కోర్టుల్లో కేసులు వేశారు. ఇవన్నీ ప్రస్తుతం పరిష్కారమయ్యాయి. ఒకటి రెండు చోట్ల మాత్రమే చిన్న చిన్న వివాదాలు ఉన్నాయి. వాటిని సాధ్యమైనంత త్వరగా పరిష్కరించి ఈఏడాది చివరికల్లా జిల్లాలో రహదారుల నిర్మాణ పనులను పూర్తి చేయాలని ఎన్‌హెచ్ అధికారులకు లక్ష్యాన్ని నిర్దేశించారు. ప్రారంభం కాని చోట్ల వెంటనే మొదలు పెట్టాలని సూచించారు.

ఎన్‌హెచ్ 216 హెచ్ ➤ పెడన-లక్ష్మీపురం

మండలం : నూజివీడు
ఎన్ని గ్రామాల మీదుగా 9

దీని నిర్మాణానికి 397.48 ఎకరాలు అవసరం. భూమిని గుర్తించి ఎన్‌హెచ్ అధికారులకు 3ఎ ప్రతిపాదనలు పంపారు. దాన్ని అనుసరించి గెజిట్ నోటిఫికేషన్ జారీ చేయాలి.

➤ అమరావతి ఓఆర్ఆర్

ఆరిగిపల్లి 11

1375.79 ఎకరాల భూమి అవసరం. ఇప్పటికే 3ఎ ప్రతిపాదనలు అమరావతి లోని ఎన్‌హెచ్ అధికారులకు పంపారు.

ఎన్‌హెచ్ 165 ➤ పామర్రు-ఆకివీడు

కైకలూరు, ముదినేపల్లి, మండవల్లి 21

198.2 ఎకరాల భూమి సేకరించి ఎన్‌హెచ్ అధికారులకు అప్పగించారు. రహదారి పనులు పురోగతిలో ఉన్నాయి. కైకలూరు వద్ద ఆర్వోబీ ఒకటి పెండింగ్‌లో ఉంది. దీనిపై కోర్టు వివాదం ఉంది. గత నెల 17న కౌంటర్ దాఖలు చేశారు. దీన్ని పూర్తి చేయించి పనులు సాధ్యమైనంత త్వరగా పూర్తి చేయాలని ఎన్‌హెచ్ అధికారులను ఆదేశించారు.

ఎన్‌హెచ్ 365 బీబీ ➤ జీలుగుమిల్లి-పట్టిసీమ

జీలుగుమిల్లి, బుట్టాయగూడెం, పోలవరం 12

214.17 ఎకరాలు అవసరం. దీనిలో 42.35 హెక్టార్లు పట్టా భూమి కాగా మిగిలింది 1 ఆఫ్ 70 భూములు. వారికి ఇంకా నష్టపరిహారం చెల్లించాల్సి ఉంది. పరిహారం చెల్లించగానే భూములను ఎన్‌హెచ్ అధికారులకు స్వాధీనం చేయాలని నిర్ణయం తీసుకున్నారు.

ఎన్‌హెచ్ 365 బీజీ ➤ ఖమ్మం-దేవరపల్లి గ్రీన్‌ఫీల్డ్ హైవే

చింతలపూడి, టి.నరసాపురం, జంగారెడ్డిగూడెం, కొయ్యలగూడెం 27

రహదారి నిర్మాణానికి 1151.66 ఎకరాలు అవసరం కాగా భూసేకరణ చేసి ఎన్‌హెచ్ అధికారులకు అప్పగించారు. గుత్తేదారు పనులు చేస్తున్నారు. అవి తుది దశలో ఉన్నాయి. అయితే దీని పరిధిలో కొందరు రైతులకు పరిహారం చెల్లింపు విషయంలో సమస్యలు రావటంతో వాటిని పరిష్కరించారు. కోర్టు వివాదాలు పరిష్కారమయ్యాయి. ఈఏడాది డిసెంబరు నాటికి పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు.

వంద శాతం ఈకేవైసీకి చర్యలు

పెదపాడు, న్యూస్‌టుడే: జిల్లాలో ఈ-పంట, ఈకేవైసీ నమోదును వంద శాతం పూర్తి చేయాలని కలెక్టర్ కె.వెట్రిసెల్వి ఆదేశించారు. వట్లూరులోని వరి చేలను జిల్లా వ్యవసాయాధికారి షేక్ హబీబ్ బాషా తదితరులతో కలిసి ఆమె బుధవారం పరిశీలించి మాట్లాడారు. జిల్లాలో ధాన్యం కొనుగోలు ప్రక్రియ ప్రారంభం కానున్న దృష్ట్యా ఈ-పంట నమోదును త్వరితంగా ముగించాలన్నారు. రాయితీపై విత్తనాలు, ఎరువులు పొందాలన్నా, ధాన్యం విక్రయించాలన్నా, బీమా పరిహారం పొందాలన్నా ఈ-పంట, ఈకేవైసీలో తప్పనిసరిగా వివరాలు నమోదై ఉండాలని ఆమె స్పష్టం చేశారు.

పసిగట్టాలి.. పని పట్టాలి

- ముందస్తు నేర నియంత్రణే లక్ష్యం
- అప్పుడే శాంతిభద్రతలకు భరోసా
- ‘ఈనాడు’తో జంగారెడ్డిగూడెం ఏఎస్పీ సుస్మిత

జంగారెడ్డిగూడెంలో తొలి ఏఎస్పీగా బాధ్యతలు చేపట్టిన ఐపీఎస్ అధికారి సుస్మితకు సబ్‌డివిజన్‌లోని సీఐలు, ఎస్సైలు, సిబ్బంది కలిసి అభినందనలు తెలిపారు.

ఈనాడు-ఏలూరు, జంగారెడ్డిగూడెం పట్టణం, న్యూస్‌టుడే: నేరం జరిగాక స్పందించటం కాదు. ముందే నియంత్రించాలి. అప్పుడే శాంతిభద్రతలు బాగుంటాయి. ఆ విధానం పోలీసింగ్‌లో రావాలి. ఆ లక్ష్యంగా పని చేస్తా’ అని చెబుతున్నారు యువ ఐపీఎస్ అధికారిణి జంగారెడ్డిగూడెం ఏఎస్పీ సుస్మిత. 2023 బ్యాచ్‌కు చెందిన ఆమెను ప్రభుత్వం ఏఎస్పీ హోదాలో జంగారెడ్డిగూడెం సబ్‌డివిజన్‌కు నియమించింది. బుధవారం బాధ్యతలు చేపట్టిన ఆమెతో ‘ఈనాడు’ మాట్లాడింది. ఆ విషయాలు ఆమె మాటల్లోనే

నిఘా ఉంచాలి.. ప్రతి స్టేషన్ పరిధిలో ఏం జరుగుతోందని ప్రతి పోలీసు నిఘా పెట్టి పనిచేయాలి. అప్పుడే ముందస్తుగా నేరాలను నియంత్రించగలం. ప్రజలకు భరోసాను ఇచ్చినట్లు అవుతుంది.

మహిళల భద్రతకు.. మహిళల ఫిర్యాదులను పరిశీలించటానికి, వారి సమస్యలు వినటానికి మహిళా పోలీసులైతే బాగుంటుంది. కాని శాఖలో వారే తక్కువే. ఉన్నంతలో వారి భద్రతకు, సమస్యల పరిష్కారానికి అత్యధిక ప్రాధాన్యమిస్తా.

అప్పుడే నేర్చుకున్నా.. కాకినాడలో శిక్షణ పూర్తవగానే అక్కడే తొలి పోస్టింగ్ ఇచ్చారు. ఫిర్యాదుదారులతో ఎక్కువ సేపు మాట్లాడటంతో చాలా విషయాలు తెలిశాయి. ఓ ఠాణాకు మూడు మాసాల పాటు ఇన్‌ఛార్జి ఎస్సైగా పనిచేసే అవకాశం వచ్చింది. తర్వాత గ్రేహౌండ్స్‌లో పనిచేశా.

ఐఏఎస్ బదులుగా.. నా లక్ష్యం ఐఏఎస్. దానికి బదులు ఐపీఎస్ వచ్చింది. ఆరుసార్లు సివిల్స్ పరీక్ష రాయగా ఆరోసారి విజయం వరించింది. ఆ కల నెరవేరే వరకు విశ్రాంతి లేదు. ఈ విజయంలో అమ్మా నాన్నలతోపాటు ఐఏఎస్ అధికారిణి అయిన అక్క ప్రోత్సాహం ఉంది.

కుటుంబ నేపథ్యం.. మాది తమిళనాడులోని కడలూరు జిల్లా. వ్యవసాయ కుటుంబం. ఇప్పటికీ నాన్న వ్యవసాయం చేస్తారు. అమ్మ విద్యాశాఖలో చిరుద్యోగిని. నా భర్త విబూ కృష్ణ. 2021 ఐపీఎస్ అధికారి. ఆయన ఏపీ క్యాడరే. గ్రేహౌండ్స్‌లో పనిచేస్తున్నారు.

12న విద్యాజ్యోతి కార్యక్రమాలు

ఏలూరు అర్బన్, న్యూస్‌టుడే: విద్యా దాత, సర్వోదయ మండలి నాయకుడు మూర్తిరాజు వర్ధంతి సందర్భంగా ఈ నెల 12న విద్యాజ్యోతి కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఆ సంస్థ ఉమ్మడి జిల్లా కార్యదర్శి ఇందుకూరి ప్రసాదరాజు తెలిపారు. జిల్లాలో మూర్తిరాజు నెలకొల్పిన 70 విద్యా సంస్థల్లో కార్యక్రమాలుంటాయని చెప్పారు. విద్య, క్రీడల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు పురస్కారాలు ప్రదానం చేస్తామని ఆయన బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

పరుగులు తీయ్.. పతకం నీదేనోయ్!

పెదవేగి గురుకుల బాలుర పాఠశాలలో ఎస్‌జీఎఫ్ ఆధ్వర్యాన ఉమ్మడి జిల్లా జట్ల అథ్లెటిక్స్ పోటీలు అట్టహాసంగా నిర్వహించారు. సుమారు 460 మంది క్రీడాకారులు పాల్గొని ప్రతిభ కనబరిచారు. పరుగు పోటీల్లో విద్యార్థులు నువ్వానేనా అన్నట్లు తలపడ్డారు. ప్రధానోపాధ్యాయుడు ఎం. రమేశ్‌బాబు, ఎస్‌జీఎఫ్ ఉమ్మడి జిల్లా కార్యదర్శి కె.జయరాజు పర్యవేక్షించారు. **- న్యూస్‌టుడే, పెదవేగి (పెదపాడు)**

చూడాలి.. అభినయం

ఆలోచింపజేసిన విద్యార్థుల సైన్స్ డ్రామా పోటీలు

ఏలూరు విద్యా విభాగం, న్యూస్‌టుడే: వారు సామాజిక అంశాలను ఇతివృత్తంగా తీసుకున్నారు. ప్రజా హితమే అభిమతంగా డ్రామా వేశారు. తమ నటనతో ప్రేక్షకులను రంజింపజేయడంతో పాటు బలమైన సందేశమిచ్చారు. ఏలూరు సుబ్బమ్మదేవి పాఠశాలలో బుధవారం విశ్వేశ్వరాయ ఇండస్ట్రియల్, టెక్నాలజికల్ మ్యూజియం(బెంగళూరు) ఆధ్వర్యాన జిల్లా స్థాయి సైన్స్ డ్రామా పోటీలు ఆద్యంతం ఆకట్టుకునేలా సాగింది. ఆరు మండలాల నుంచి 62 మంది విద్యార్థులు 11 బృందాలతో పోటీ పడ్డారు. ప్రధానోపాధ్యాయుడు కుటుంబరావు ప్రారంభించారు. జిల్లా సైన్స్ అధికారి సోమయాజులు పర్యవేక్షించారు. ప్రథమ స్థానం సాధించిన బృందం.. ఈ నెల 7న గుంటూరు ఏఎన్‌యూలో జరగనున్న రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొననుంది.

పచ్చదనమే ప్రాణం.. పచ్చని చెట్ల నరికివేతతో ఆక్సిజన్ శాతం తగ్గుతోంది. స్వచ్ఛమైన గాలి దొరక్క మానవాళితోపాటు పశుపక్ష్యాదులు శ్వాసకోశ వ్యాధుల బారిన పడుతున్నాయి. గాలిలో స్వచ్ఛత పెరిగేందుకు సామాజిక బాధ్యతగా మొక్కలు పెంచాలి. అడవులను సంరక్షించాలన్న నినాదంతో ఏలూరు సుబ్బమ్మదేవి నగరపాలకోన్నత పాఠశాల విద్యార్థులు ప్రదర్శించిన డ్రామా ఆలోచింపజేసింది. ఇది ద్వితీయ స్థానం సాధించింది. ఈ ప్రదర్శనకు సైన్స్ ఉపాధ్యాయిని పద్మకుమారి గైడ్‌గా వ్యవహరించారు.

జంక్ ఫుడ్.. వద్దే వద్దు.. ఆరోగ్యంగా ఉండాలంటే పోషక విలువలున్న ఆహార పదార్థాలు భుజించాలి. రుచిగా ఉందని రోజూ జంక్ ఫుడ్ తినడం వల్ల అనారోగ్యం బారిన పడాల్సి వస్తుంది. ఇష్టానుసారంగా పిజ్జాలు, బర్గర్లు తదితర జంక్ ఫుడ్ తినడంతో ఓ బాలిక అస్వస్థతకు గురవడం.. ఆమెను తల్లిదండ్రులు ఆసుపత్రికి తీసుకురావడం.. వైద్యురాలు పరీక్షించి కౌన్సెలింగ్ ఇవ్వడం.. తదితరాలను ఇతివృత్తంగా తీసుకొని నూజివీడు మండలం పల్లెర్లమూడి జడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థుల బృందం సందేశాత్మక సైన్స్ డ్రామాను ప్రదర్శించి ప్రథమ బహుమతి సొంతం చేసుకుంది. సైన్స్ ఉపాధ్యాయుడు ఎస్.వెంకటేశ్వరరావు గైడ్‌గా వ్యవహరించారు.

11 నుంచి ఉద్యోగుల క్రీడా పోటీలు

ఏలూరు నగరం, న్యూస్‌టుడే: స్థానిక అల్లూరి సీతారామరాజు స్టేడియంలో జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ ఆధ్వర్యాన ఈ నెల 11, 12, తేదీల్లో జిల్లా స్థాయి ప్రభుత్వ సివిల్ సర్వీస్ ఉద్యోగులకు వివిధ క్రీడాంశాల్లో పోటీలు నిర్వహిస్తున్నట్లు డీఎస్‌డీవో ఎస్ఏ అజీజ్ తెలిపారు. ఇక్కడ ప్రతిభ చూపిన ఉద్యోగులను ఈ నెల 19 నుంచి 22 వరకు జరగనున్న రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొంటారన్నారు. వివరాలకు 99487 79015 నంబరును సంప్రదించాలని ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

ఏలూరు నుంచి రావులపాలేనికి రాకపోకలు సాగించే ఏలూరు ఆర్టీసీ డిపో బస్సులో.. డ్రైవరు వెనుక ప్రథమ చికిత్స పెట్టె కనిపించని దృశ్యమిది. ప్రమాదవశాత్తు ఏదైనా ఘటన చోటుచేసుకుంటే.. కనీసం కట్టు కట్టేందుకు దూది, తెల్లని వస్త్రం లేకపోవడం గమనార్హం.

ప్రథమ చికిత్స ఓ కట్టు కథ

ఆర్టీసీ బస్సుల్లో కనిపించని పెట్టెలు

ఏలూరు అర్బన్, ముదినేపల్లి, కొయ్యలగూడెం, న్యూస్‌టుడే: ఇటీవల బస్సు ప్రమాదాలు నిత్యకృత్యమయ్యాయి. ఎక్కడో ఒకచోట అదుపు తప్పడం.. బోల్తా పడటం తదితర ఘటనలు చోటుచేసుకుంటూనే ఉన్నాయి. చిన్నపాటి ప్రమాదాల్లో క్షతగాత్రులకు ప్రథమ చికిత్సనందించేందుకు బస్సుల్లో ప్రత్యేకంగా పెట్టెలు ఏర్పాటు చేయాలి. చాలా బస్సులో ఇవేమీ కనిపించడం లేదు ఉన్నా వైద్య సామగ్రి ఉండటం లేదు. బుధవారం ‘న్యూస్‌టుడే’ బృందం జిల్లా వ్యాప్తంగా అన్ని డిపోల పరిధిలో పరిశీలించగా.. లోపాలు వెలుగు చూశాయి. ‘అన్ని ఆర్టీసీ బస్సుల్లో తప్పనిసరిగా ప్రథమ చికిత్స పెట్టెలుండేలా చర్యలు తీసుకుంటామని జిల్లా ప్రజా రవాణాధికారిణి షేక్ షబ్నం తెలిపారు.

ముదినేపల్లిలో..

డిపో	మొత్తం బస్సులు	అద్దె సర్వీసులు
ఏలూరు	137	35
జంగారెడ్డిగూడెం	86	29
నూజివీడు	87	23
మొత్తం	310	87

ఉన్నా కాలం చెల్లినవే..

జంగారెడ్డిగూడెం ఆర్టీసీ డిపోనకు చెందిన చాలా బస్సుల్లో ప్రథమ చికిత్స కిట్లు మాయమయ్యాయి. కొన్ని బస్సుల్లో ఔషధాలు ఉన్నా అవన్నీ కాలం చెల్లినవే కావడం గమనార్హం.

ద్వారకాతిరుమలలో జ్వాలా తోరణం, రావణబ్రహ్మ వాహనంపై స్వామివారు

జ్వాలాతోరణం.. పాపహరణం

ద్వారకాతిరుమల, పోలవరం, ఏలూరు ఆధ్యాత్మికం, న్యూస్‌టుడే: కార్తిక పౌర్ణమి సందర్భంగా ద్వారకాతిరుమల క్షేత్రపాలకుడు భ్రమరాంబమల్లేశ్వరస్వామి, పట్టిసీమలో అఖండ గోదావరి మధ్యలోని భద్రకాళీ సమేత వీరేశ్వర స్వామి ఆలయాల్లో జ్వాలా తోరణ మహోత్సవాలు బుధవారం రాత్రి నేత్రపర్వంగా సాగాయి. ద్వారకాతిరుమలలో ఈ ఉత్సవం అనంతరం స్వామివారు రావణా బ్రహ్మ వాహనంపై పురవీధుల్లో ఊరేగారు. పట్టిసీమలో లక్షబిల్వార్చన జరిపారు. ఏలూరు కొత్తపేటలోని అవిముక్తేశ్వరస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. ఉదయం స్వామివారికి అభిషేకం, అర్చన చేసి.. స్వామివారిని సర్వాంగ సుందరంగా అలంకరించారు. రాత్రికి ఆలయావరణలో జ్వాలాతోరణ మహోత్సవం కనుల పండువగా నిర్వహించారు.

ఏలూరు : పుష్పాలంకరణలో అవిముక్తేశ్వరస్వామి

నూరు రోజుల కష్టం..

వంద శాతం లక్ష్యం!

‘పది’లో సి, డి గ్రేడులతో పాటు టాపర్లకూ శిక్షణ

కొయ్యలగూడెం గ్రామీణ, న్యూస్‌టుడే: వచ్చే ఏడాది మార్చిలో జరుగనున్న ‘పది’ పబ్లిక్ పరీక్షల్లో నూరు శాతం ఉత్తీర్ణత సాధన దిశగా యంత్రాంగం కసరత్తు ముమ్మరం చేసింది. అందుకు వంద రోజుల ప్రణాళికను సిద్ధం చేస్తోంది. ఈ మేరకు ఇప్పటికే జిల్లా/ క్షేత్రస్థాయి అధికారులు, ఉపాధ్యాయులకు ఉన్నతాధికారులు దిశా నిర్దేశం చేశారు. జిల్లాలో వివిధ యాజమాన్యాల పరిధిలోని 454 ఉన్నత పాఠశాలల నుంచి 24,757మంది విద్యార్థులు పదో తరగతి చదువుతున్నారు.

ఇప్పటికే అదనపు తరగతులు.. ఉదయం 8.15 గంటల నుంచి 9గంటల వరకు, సాయంత్రం పాఠశాల పని వేళల అనంతరం మరో గంట అదనంగా చదివిస్తున్నారు. సెలవు దినాల్లోనూ సబ్జెక్టుల వారీ ఉపాధ్యాయులు బాధ్యత తీసుకుని పునశ్చరణ చేయిస్తున్నారు. మరికొందరు తమ సబ్జెక్టుల్లో శత శాతం ఉత్తీర్ణతకు వీలుగా లఘు పరీక్షలు (స్లిప్ టెస్టులు) నిర్వహిస్తూ విద్యార్థుల ప్రతిభను మదింపు చేస్తున్నారు. దీనికితోడు ఈ ఏడాది సైతం జిల్లా పరిషత్తు ఆధ్వర్యంలో ‘విజయ కేతనం’ పేరుతో అధ్యయన సామగ్రి(స్టడీమెటీరియల్) పుస్తకాలను అందజేయనున్నారు.

☛ ఈ ఏడాది నుంచి వెనుకబడిన విద్యార్థుల ఉత్తీర్ణత సాధనకు ప్రత్యేక కార్యాచరణతో పాటు బాగా రాణించే విద్యార్థులు రాష్ట్రస్థాయిలో అత్యుత్తమ మార్కుల సాధించేలా వేర్వేరుగా శిక్షణ ఇచ్చేందుకు ప్రణాళికలు సిద్ధమవుతున్నాయని డీఈవో ఎం.వెంకటలక్ష్మమ్మ తెలిపారు.

జిల్లాలోని పదోతరగతి వివరాలు

యాజమాన్యం	పాఠశాలలు	విద్యార్థులు
ప్రభుత్వ	09	629
జిల్లా పరిషత్తు	189	10,432
పురపాలక	07	826
ప్రైవేటు ఎయిడెడ్	07	564
ప్రైవేటు అన్‌ఎయిడెడ్	197	10,311
గిరిజన సంక్షేమ ఆశ్రమ	25	716
కేజీబీవీ	03	114
గురుకుల(ఎస్సీ/ఎస్టీ/బీసీ)	15	1,139
ఇతరాలు	02	26

ఓ పిట్టా.. నిను చూసేదెట్టా

పక్షుల కేంద్రానికి దారేదీ?

ఆటపాక(కైకలూరు), న్యూస్‌టుడే: మొంథా తుపాను ప్రభావం ఆటపాక పక్షుల కేంద్రంపై తీవ్ర ప్రభావం చూపింది. ఈ కేంద్రానికి చేరుకునేందుకు భారీ చెరువు గట్టునే ఎర్రమట్టితో శాశ్వత రోడ్డు మార్గం ఏర్పాటు చేశారు. బోటు షికారు, పక్షుల మ్యూజియానికి వెళ్లేందుకు ఇదే ప్రధాన మార్గం. తుపాను ఈదురు గాలులకు ఏర్పడిన అలలు ఈ రోడ్డును ధ్వంసం చేశాయి. సుమారు అర కిలోమీటరు పొడవు ఉంటే ఈ రోడ్డు ఎక్కడికక్కడ అంచులు విరిగి చెరువులో పడిపోయాయి. దీని చెంతన ఏమాత్రం అజాగ్రత్తగా నడిచినా సందర్శకులు చెరువులో పడిపోయే దుస్థితి నెలకొంది. అటవీశాఖ డీఆర్వో రంజిత్ కుమార్‌ను సంప్రదించగా.. రోడ్డు మరమ్మతుల కోసం ఉన్నతాధికారులకు నివేదించామని, అనుకూల పరిస్థితి రాగానే బోటు షికారు ప్రారంభిస్తామన్నారు.

కొట్టేస్తారు.. గొలుసులా జారిపోతారు!

ఎట్టకేలకు కరుడుగట్టిన దొంగల అరెస్టు

కేసు వివరాలు వెల్లడిస్తున్న ఎస్పీ ప్రతాప్ శివకిశోర్, చిత్రంలో ఏఎస్పీ సూర్యచంద్రరావు, డీఎస్పీ శ్రావణ్ కుమార్, జంగారెడ్డిగూడెం పూర్వ డీఎస్పీ రవిచంద్ర తదితరులు

ఏలూరు నేరవార్తలు, న్యూస్‌టుడే: మహిళల మెడలోని గొలుసులు కొట్టేస్తారు.. క్షణాల్లోనే అక్కణ్నుంచి జారిపోతారు.. ద్విచక్ర వాహనాలు దొంగలిస్తారు.. రయ్‌మంటూ పారిపోతారు. ఎట్టకేలకు కరుడుగట్టిన అయిదుగురు దొంగల ముఠాను పోలీసులు అరెస్టు చేశారు. వారి వద్ద నుంచి సుమారు రూ.10.20 లక్షలు విలువైన 4 ద్విచక్ర వాహనాలు, 65 గ్రాముల బంగారు గొలుసులు స్వాధీనం చేసుకున్నారు. స్థానిక జిల్లా పోలీసు కార్యాలయంలో ఏఎస్పీ నక్కా సూర్యచంద్రరావు, ఏలూరు డీఎస్పీ శ్రావణ్ కుమార్, జంగారెడ్డిగూడెం పూర్వ డీఎస్పీ రవిచంద్రతో కలిసి ఎస్పీ ప్రతాప్ శివ కిశోర్ బుధవారం వివరాలు వెల్లడించారు.

వ్యసనాలకు అలవాటు పడి.. ఉమ్మడి జిల్లాలోని ఆకివీడు మండలం కోళ్లపర్రుకు చెందిన తాటిపత్తి రాముడు, నక్కా వెంకటేశ్, తాటిపత్తి దుర్గారావు, ఉండి మండలం అర్తమూరుకు చెందిన గండికోట నాగరాజు, అత్తిలి మండలం ఎర్రనేటగుంటకు చెందిన ఆసెట్టి నాగేశ్ కరుడుగట్టిన దొంగలు. వ్యసనాలకు అలవాటు పడి నిడమర్రు, గణపవరం, చేబ్రోలు, భీమడోలు, తణుకు తదితర ప్రాంతాల్లోని మహిళల మెడల్లో బంగారు గొలుసులు.. ద్విచక్ర వాహనాలు దొంగలిస్తూ పోలీసులకు సవాల్‌గా మారారు. వీరిని నారాయణపురం శివారు మురుక్కోడు వంతెన వద్ద పోలీసులు అరెస్టు చేశారు.

పదుల సంఖ్యలో కేసులు.. ఈ అయిదుగురిపై ద్వారకాతిరుమల, గణపవరం, పెరవలి, భీమడోలు, సమిశ్రగూడెం, భీమవరం గ్రామీణం, అత్తిలి, దెందులూరు, నిడమర్రు, రావులపాలెం, తాడేపల్లిగూడెం, హనుమాన్ జంక్షన్, ఇరగవరం, విజయవాడ నగరం, గుంటూరు, తణుకు, ఆత్రేయపురం, మొగల్తూరు, గుడివాడ, మండపేట, పెంటపాడు తదితర పోలీసుస్టేషన్లలో చోరీ కేసులున్నాయి. నిందితులను చాకచక్యంగా పట్టుకున్న నిడమర్రు సీఐ రజనీకుమార్, ఎస్సైలు సూర్యభగవాన్, మణికుమార్, మదీనాబాషా, సిబ్బందిని ఎస్పీ అభినందించారు.

ఒకే గొడుగు.. ఇక ముందడుగు
మేనేజ్‌మెంట్ అథారిటీతో కొల్లేరుకు మంచి రోజులు
8లో
10 నుంచి సమ్మేటివ్-1 పరీక్షలు

నిబంధనాలు విధించి.. చివరికి ముంచి!

33 శాతం మించితేనే పరిహారం

ఉంగుటూరు, న్యూస్‌టుడే: జిల్లాలో మొంథా తుపాను ప్రభావంతో చేతికొచ్చిన వరి పంట నేలకొరిగింది. ఎకరాకు రూ.30-35 వేల వరకు రైతులు పెట్టుబడి పెట్టారు. ప్రజాప్రతినిధులు దెబ్బతిన్న పంటలను పరిశీలించి ఆదుకుంటామని భరోసా నిచ్చారు. అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి, పంట నష్టం అంచనా వేశారు. ఇక్కడ వరకు బాగానే ఉన్నా.. వ్యవసాయ శాఖ నిబంధనలు రైతుల పాలిట శాపంగా మారాయి.

ఆది నుంచి ఇదే తంతు.. 33 శాతం కంటే ఎక్కువ పంట దెబ్బతింటేనే పంట నష్టపోయినట్లు అధికారులు నిబంధనలు విధించారు. ఆది నుంచి ఇదే విధానాన్ని అమలు చేస్తుండటంతో అన్నదాతలు తీవ్రంగా నష్టపోతున్నారు. సాధారణంగా విపత్తుల సమయంలో ఏ మాత్రం పంట దెబ్బతిన్నా రైతుకు నష్టమే. పంట నష్టం 33 శాతం కంటే తక్కువ ఉంటే దాన్ని వ్యవసాయ శాఖ పరిగణించడం లేదు. పరిహారంతో పాటు బీమా పథకం అమలులోనూ ఇదే నిబంధన అమలు చేస్తుండటంతో ఎక్కువ మంది రైతులు కనీస సాయానికి నోచుకోలేకపోతున్నారు.

ఆ రెండు రకాలకు దెబ్బ.. మొంథా తుపాను వరి రైతులకు తీవ్ర నష్టం మిగిల్చింది. దిగుబడి ఎక్కువ వస్తుందన్న ఆశతో రైతులు స్వర్ణ, సంపద స్వర్ణ రకాలు సాగు చేశారు. ఇవి ఓ మోస్తరు గాలులను సైతం తట్టుకోలేవు. చాలా చోట్ల నేల కొరిగిపోయాయి. పొలాల్లో నీళ్లు ఉండటంతో దుబ్బులు కుళ్లి దిగుబడులు తగ్గిపోతాయని ఆందోళన చెందుతున్నారు. మరో వైపు యంత్రాలతో పంట కోసేందుకు ఎక్కువ సమయం పడుతుంది. దీంతో అదనపు భారం పడుతుందని అన్నదాతలు వాపోతున్నారు. ‘నిబంధనల మేరకు రైతులకు పరిహారం అందేలా కృషి చేస్తాం. ధాన్యం కొనుగోలుకు పరిహారంతో సంబంధం ఉండదు’ అని డీఏవో హబీబ్ బాషా తెలిపారు.

వరి పంట నష్టమిలా
మండలాలు: 26
గ్రామాలు: 281
దెబ్బతిన్న చేలు: 9,298
బాధిత రైతులు: 9,567

ఉద్యాన సాగు.. (ఎకరాల్లో)
అరటి 12
బొప్పాయి 3
కూరగాయలు 2.4



(c) eenadu

శక్తి సమేతం.. దుర్గా లక్ష్మణేశ్వరం

ఆలయ ప్రాంగణం

నరసాపురం, గ్రామీణ, న్యూస్‌టుడే: నరసాపురం మండలం లక్ష్మణేశ్వరం శక్తి సమేత శైవక్షేత్రంగా గుర్తింపు పొందింది. ఇక్కడ కొలువైన దుర్గా లక్ష్మణేశ్వర స్వామిని కార్తిక మాసంలో వేలాది మంది భక్తులు దర్శించుకుని అభిషేకాలు చేయించుకుంటారు. మహా శివరాత్రి రోజున ఇక్కడ నిర్వహించే రథోత్సవాన్ని తిలకించేందుకు ఉభయ తెలుగు రాష్ట్రాల్లో పలు ప్రాంతాల నుంచి భక్తులు వస్తారు.

లక్ష్మణుడు ప్రతిష్ఠించిన శివలింగం.. స్థల పురాణం ప్రకారం.. త్రేతాయుగంలో రావణబ్రహ్మ సంహారం అనంతరం రామ లక్ష్మణులు బ్రహ్మహత్యా పాతకం నుంచి విముక్తులయ్యేందుకు వశిష్ఠ మహర్షి సూచనలతో ముంజేతికి కంకణాలు ధరించి దేశ సంచారం చేశారు. లక్ష్మణుడి చేతి కంకణం ఈ ప్రాంతంలో జారి పడింది. దీంతో లక్ష్మణుడు సమీపాన ఉన్న వశిష్ఠ గోదావరిలో పుణ్యస్నానం ఆచరించి శక్తి సమేత శివలింగం ప్రతిష్ఠించారు. ఇక్కడ స్వామిని దుర్గా లక్ష్మణేశ్వర స్వామిగా పూజిస్తున్నారు. కాలక్రమంలో ఈ గ్రామం పేరు లక్ష్మణేశ్వరంగా వాడుకలోకి వచ్చింది.

కార్తికం.. దర్శనీయం

దోషాల నివారణ.. లక్ష్మణేశ్వర స్వామిని దర్శించుకుంటే ఏలిన నాటి శని, ఇతర గ్రహదోషాలు తొలగిపోయి శుభాలు చేకూరతాయని భక్తుల నమ్మకం. అందుకే ఒక పర్యాయం స్వామిని దర్శించుకున్న వారు తమ సమస్యలు తొలగిన తరువాత మరోసారి క్షేత్రానికి వచ్చి మొక్కులు తీర్చుకుంటారు. ఈ ఆలయంలో నిత్యం త్రికాల పూజలు జరుగుతాయి. స్వామిని వేకువజాము నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు, మధ్యాహ్నం 3 నుంచి రాత్రి 8 గంటల వరకు దర్శించుకోవచ్చు.

ఇలా చేరుకోవచ్చు.. నరసాపురం పట్టణానికి సుమారు ఐదు కిలోమీటర్ల దూరంలో ఉన్న ఈ క్షేత్రానికి ఆర్టీసీ బస్సులు, ప్రయివేటు వాహనాలు, ఆటోల్లో చేరుకోవచ్చు.

మెడికల్ రీయింబర్స్‌మెంట్ బిల్లుల చెల్లింపునకు హామీ

ఏలూరు అర్బన్, న్యూస్‌టుడే: రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగ, ఉపాధ్యాయులు, పోలీసులు, పింఛనదారులకు సంబంధించిన మెడికల్ రీయింబర్స్‌మెంట్ బిల్లుల చెల్లింపునకు జిల్లా ఆసుపత్రుల సేవల సమన్వయాధికారి, జిల్లా సర్వజన ఆసుపత్రి పర్యవేక్షకుడు సమాధానరాజు హామీ ఇచ్చారు. ఏపీఎన్జీవో సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు సీహెచ్ శ్రీనివాస్, ఎన్‌వీ రామారావు తదితరులు బుధవారం సమాధానరాజును కలిసి బిల్లుల చెల్లింపునకు వినతిపత్రం అందజేశారు. సుమారు 8 నెలలుగా బిల్లులు మంజూరు చేయకపోవడంతో ఉద్యోగులు, పింఛనుదారులు ఆర్థికంగా ఇబ్బంది పడుతున్నారని ఆయన దృష్టికి తీసుకెళ్లారు. సమాధానరాజు స్పందిస్తూ.. నెలాఖరుకల్లా అపరిష్కృత బిల్లులు చెల్లిస్తామని స్పష్టం చేశారు.

10 నుంచి సమ్మేటివ్-1 పరీక్షలు

కొయ్యలగూడెం గ్రామీణ, న్యూస్‌టుడే: జిల్లాలోని అన్ని యాజమాన్యాలకు చెందిన పాఠశాలల్లో సమ్మేటివ్-1 (సంగ్రహణాత్మక మూల్యాంకనం) పరీక్షలు ఈ నెల 10 నుంచి 19వ తేదీ వరకు జరుగనున్నాయి. 1 నుంచి 5, 8 నుంచి 10 తరగతుల విద్యార్థులకు ఉదయం 9.30 గంటల నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు, 6, 7 తరగతులకు మధ్యాహ్నం 1.15 నుంచి 4.15 గంటల వరకు నిర్వహించనున్నారు.

ఇదీ టైంటేబుల్.. ఒకటి నుంచి ఐదో తరగతి వరకు 11న తెలుగు (ప్రథమ భాష), 12న ఆంగ్లం, 13న గణితం, 3, 4, 5 తరగతులకు 14న ఎన్విరాన్‌మెంటల్ సైన్సు, 15న ఓఎస్ఎస్‌సీ, 6 నుంచి 10 తరగతులకు 10న తెలుగు (ప్రథమ భాష), 11న హిందీ (ద్వితీయ భాష), 12న ఆంగ్లం (తృతీయ భాష), 13న గణితం, 14న జనరల్ సైన్సు / భౌతిక శాస్త్రం (ఫిజికల్ సైన్సు), 15న జీవశాస్త్రం (బయోలాజికల్ సైన్సు), 17న సోషల్ స్టడీస్, 18న కాంపోజిట్ కోర్సు (ప్రథమ భాష- సంస్కృతం/హిందీ/అరబిక్/పర్షియా) పేపరు-2, ఓఎస్ఎస్‌సీ (సంస్కృతం/హిందీ/పర్షియ) పేపరు-1, 19న ఓఎస్ఎస్‌సీ పేపరు-2 పరీక్షలు ఉంటాయి.

☛ భౌతికశాస్త్రం, జీవశాస్త్రం సబ్జెక్టుల పరీక్షలు పదో తరగతికి పబ్లిక్ పరీక్షల నమూనాలో ఒక్కో పేపరుకు 50 మార్కులకు, 8, 9, తరగతులకు ఒక్కో పేపరుకు 40 మార్కుల చొప్పున రెండు పేపర్లుగా నిర్వహిస్తారు.

☛ ప్రశ్నపత్రాలను ఒకటి నుంచి ఐదో తరగతి వరకు క్లస్టర్ కాంప్లెక్సు ఆధ్వర్యంలో, 6 నుంచి 10 తరగతులకు మండల విద్యావనరుల కేంద్రాల (ఎంఆర్‌సీ)ల వద్ద భద్రపర్చాలి. జూన్ నుంచి అక్టోబర్ వరకు పూర్తయిన పాఠ్యాంశాల నుంచి పరీక్షలకు సన్నద్ధం కావాల్సి ఉంటుంది.

☛ పరీక్షలను కట్టుదిట్టంగా నిర్వహించడానికి అన్ని యాజమాన్యాలు అప్రమత్తంగా వ్యవహరించాలని జిల్లా విద్యాశాఖాధికారి ఎం.వెంకటలక్ష్మమ్మ తెలిపారు. నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు.

హార్దిక శుభాకాంక్షలు
సర్ సి.ఆర్. రెడ్డి ఇంజినీరింగ్ కళాశాల C.S.E. విభాగము నందు అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా పనిచేస్తున్న డా॥ B. రామలక్ష్మి గీతం యూనివర్శిటీ, విశాఖపట్నం నుండి Ph.D డిగ్రీ పొందిన సందర్భంగా వారికి మా హృదయపూర్వక శుభాకాంక్షలు.
హెడ్, స్టాఫ్ మరియు విద్యార్థులు
డిపార్ట్‌మెంట్ ఆఫ్ కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజినీరింగ్
సర్ సి.ఆర్. రెడ్డి ఇంజినీరింగ్ కళాశాల, ఏలూరు

రుమటాలజిస్ట్ చెన్నై నుండి రాక
డా॥ కవిత M.D, DNB, D.M., SCE (Rheumatology)
కీళ్ళ వాతం, ఆర్థరైటిస్, గౌట్, SLE మొ॥ వ్యాధుల చికిత్సా నిపుణులు
డాక్టరు గారు తేది: 8-11-2025 (శనివారం) విచ్చేయుచున్నారు
అపాయింట్‌మెంట్ కొరకు: 98854 22345, 96662 61803, 08816-223728
A+ అభిరామ్ హాస్పిటల్స్ వాటర్ ట్యాంక్ దగ్గర, జె.పి.రోడ్, భీమవరం

తణుకు పురపాలక సంఘం
టెండరు నోటీసు
ఆర్.ఓ.సి.నెం. TNK Mplty/1684/38/2025/ఇ1 తేది: 04-11-2025
తణుకు పురపాలక సంఘ పరిధిలో EUDA నిధులతో చేపట్టిన రూ. 203.80 లక్షలు విలువగల 7 నెం.ల డ్రెయిన్ల పనులకు ఇ-ప్రొక్యూర్‌మెంట్ ద్వారా టెండర్లు పిలువబడుచున్నవి. సంబంధిత వివరములకు www.apeprocurement.gov.in వెబ్‌సైటు నందు ది. 07-11-2025వ తేదీ నుండి చూడవచ్చును.
సం/- కమిషనరు
తణుకు పురపాలక సంఘం

THE ANDHRA SUGARS LIMITED
REGISTERED OFFICE: VENKATARAYAPURAM, TANUKU - 534215 (A.P.)
PHONE: 08819-224911 Email: info.tnk@theandhrasugars.com
Website: www.theandhrasugars.com CIN: L15420AP1947PLC000326
Extract of Standalone/Consolidated Un-audited Financial Results for the Quarter / Half Year Ended 30-09-2025
(As per Regulation 33 read with Regulation 47(1) of SEBI (LODR) Regulations, 2015
The Un Audited Standalone & Consolidated Financial Results of the Company for the Quarter / Half Year ended September 30, 2025 have been reviewed and recommended by the Audit Committee and were approved by the Board of Directors of the Company at their meetings held on 5th November, 2025.
The Financial Results along with the Limited Review Report have been posted on the Company's website at www.theandhrasugars.com and can be accessed by scanning the QR Code.
For and on behalf of the Board of Directors
P. NARENDRANATH CHOWDARY
Chairman & Managing Director
DIN : 00015764
Place : Tanuku
Date : 05-11-2025

గెలుస్తాం.. నిలుస్తాం..

రగ్బీలో రాష్ట్రస్థాయి పోటీలకు విద్యార్థినులు

క్రీడాకారుల శక్తి సామర్థ్యాలపై జరిగేదే రగ్బీ క్రీడ. జంగారెడ్డిగూడెంలో ఈ నెల 4న జరిగిన స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ జిల్లా స్థాయి రగ్బీ పోటీల్లో విద్యార్థినులు రాణించి రాష్ట్రస్థాయికి ఎంపికయ్యారు. ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా వ్యాప్తంగా అండర్ 14, 17 విభాగాలలో బాలబాలికలు 48 మంది ఎంపికయ్యారు. వీరంతా ఈ నెల 7 నుంచి 9 వరకు గన్నవరంలో జరగనున్న రాష్ట్ర పోటీల్లో ఆడనున్నారు. ఈ పోటీల్లో ప్రతిభ చూపడమే తమ ప్రధాన లక్ష్యంగా వీరంతా చెబుతున్నారు. రగ్బీలో ఎంపికైన క్రీడాకారిణులు కొందరి ఆకాంక్షలు ఇలా ఉన్నాయి.

- న్యూస్‌టుడే, జంగారెడ్డిగూడెం

తొలి ప్రయత్నంలోనే..

నాకు గతంలో రగ్బీ ఆట అంతగా తెలియదు. ఈ ఏడాది ప్రారంభం నుంచి మా పీడీలు ఇందులో శిక్షణ ఇచ్చారు. కేవలం కొద్ది నెలల సాధనతో, తొలి ప్రయత్నంలోనే నేను జిల్లాస్థాయి పోటీల్లో రాణించడంతోపాటు అండర్ 17 విభాగంలో రాష్ట్రస్థాయికి ఎంపికయ్యా. నన్ను మా అమ్మ లక్ష్మి కష్టపడి చదివిస్తున్నారు. బాగా చదువుతూ ఆటల్లో రాణించి మంచి ఉద్యోగం సాధిస్తా. - **జంపెల్లి నందు**

గుర్తింపు తెచ్చుకుంటా..



రగ్బీ ఆట చాలా ఆసక్తిగా ఉంటుంది. శారీరక దారుఢ్యంతోపాటు నేర్పు అవసరం. ఈ క్రీడలో రాష్ట్రస్థాయికి ఎంపికవ్వడం ఆనందంగా ఉంది. ఈ క్రీడలో జాతీయ స్థాయిలో ప్రతిభ చూపి గుర్తింపు తెచ్చుకుంటా. - **బిత్రా లక్ష్మి**

కబడ్డీలోనూ ప్రవేశం..

కబడ్డీలోను నేను జిల్లా స్థాయి వరకు ఆడా. రగ్బీలో మంచి సాధన చేయడం వల్ల జిల్లా స్థాయిలో ప్రతిభ చూపగలిగా. గన్నవరంలో జరిగే రాష్ట్రస్థాయి పోటీలకు అండర్ 14 విభాగంలో ఎంపికవడం చాలా సంతోషంగా ఉంది. ఇక్కడ కూడా బాగా ఆడి గుర్తింపు తెచ్చుకుంటా. గెలుస్తామన్న నమ్మకం ఉంది. - **వి.దివ్య**

జాతీయ స్థాయికి..

రగ్బీలో జాతీయ క్రీడాకారిణి కావడమే నా లక్ష్యం. ఖోఖో, అథ్లెటిక్స్‌లో పోటీల్లోనూ పతకాలు వచ్చాయి. రాష్ట్ర పోటీల్లోనూ ప్రతిభ చూపి పాఠశాలకు మంచి గుర్తింపు తెస్తా. జడ్పీ ఉన్నత పాఠశాలలో 8వ తరగతి చదువుతున్నా. - **మడకం మైత్రి**

ఇష్టూ రాష్ట్ర కార్యవర్గం ఎన్నిక

పోలారి, వెంకటేశ్వర్లు

ఏలూరు వన్ టౌన్, న్యూస్‌టుడే: నగరంలో మూడు రోజులపాటు కొనసాగిన ఇష్టూ రాష్ట్ర రాజకీయ తరగతులు, జనరల్ కౌన్సిల్ సమావేశాలు విజయవంతమైనట్లు ఆ సంఘ రాష్ట్ర సహాయ కార్యదర్శి యూనిస్, ఉపాధ్యక్షురాలు కేవీ రమణ తెలిపారు. స్థానిక ఇష్టూ జిల్లా కార్యాలయంలో బుధవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. అనంతరం రాష్ట్ర కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా కె.పోలారి, ప్రధాన కార్యదర్శిగా ఎం.వెంకటేశ్వర్లు, సహాయ కార్యదర్శిగా బద్దా వెంకట్రావు, సభ్యులుగా సోమయ్య, గ్రీష్మకుమార్‌ను నియమితులయ్యారు.

నా పేరు మున్నీసా. మాది ఏలూరు. డిగ్రీ పూర్తి చేశా. ఉద్యోగం చేసి, కుటుంబానికి ఆసరాగా నిలవాలనుకుంటున్నా. కొలువు కోసం ఎక్కడికెళ్లాలి? ఎవరిని సంప్రదించాలో తెలియదు. ఇలాంటి ఉద్యోగ మేళాలు నిర్వహించడం ద్వారా ఎక్కడెక్కడో ప్రైవేట్ సంస్థల ప్రతినిధులు పాల్గొని.. ప్రతిభావంతులకు కొలువులిస్తున్నారు. మాలాంటి మధ్య తరగతి యువతకు మేళాలు ఎంతో దోహదం చేస్తున్నాయి.

నా పేరు హిమబిందు. సొంతూరు ఏలూరు. ఇంటర్మీడియట్ చదివా. కుటుంబ ఆర్థిక పరిస్థితుల కారణంగా చదువు ఆపేశా. ఉద్యోగం చేసి తల్లిదండ్రులకు చేయూతనివ్వాలనుకుంటున్నా. ఇంటర్ పూర్తి చేసిన నాకు ఎవరు ఉద్యోగం ఇవ్వరన్న ఉద్దేశంతో ప్రయత్నం చేయలేదు. ఈ మేళాలో పది, ఇంటర్, ఐటీఐ విద్యార్హత ఉన్న వారికీ ప్రైవేటు సంస్థల్లో ఉద్యోగావకాశాలు కల్పించడం సంతోషం ఉంది.

అవకాశాలు అందిపుచ్చుకోండి: బడేటి

ఉద్యోగ మేళాకు విశేష స్పందన

హాజరైన అభ్యర్థులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే చంటి, చిత్రంలో మేయర్ నూర్జహాన్, ఇడా ఛైర్మన్ శివప్రసాద్ తదితరులు

ఏలూరు అర్బన్, న్యూస్‌టుడే: యువత అవకాశాలు అందిపుచ్చుకొని ముందుకు సాగాలని ఎమ్మెల్యే బడేటి చంటి అన్నారు. స్థానిక కేపీడీటీ ఉన్నత పాఠశాలలో ఏపీ నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యాన బుధవారం ఉద్యోగ మేళా నిర్వహించారు. ఎమ్మెల్యే అతిథిగా హాజరై మేళాను ప్రారంభించి మాట్లాడారు. కూటమి ప్రభుత్వం నిరుద్యోగులకు ఉద్యోగావకాశాలు కల్పించేందుకు పెద్దపీట వేస్తోందన్నారు. మేళాకు 19 సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారని.. సుమారు 1,200 మందికి ఉద్యోగాలు కల్పించనున్నారని చెప్పారు. మేయర్ షేక్ నూర్జహాన్ మాట్లాడుతూ.. యువత ఉద్యోగాలకు అన్వేషించకుండా ఒకే చోటకు సంస్థలను తీసుకొచ్చేలా ప్రభుత్వం చర్యలు చేపట్టిందన్నారు. జిల్లాలోని అన్ని నియోజకవర్గాల్లో ఉద్యోగ మేళాలు నిర్వహిస్తున్నట్లు జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి జితేంద్రబాబు తెలిపారు. ఇడా ఛైర్మన్ శివప్రసాద్, ఏఎంసీ ఛైర్మన్ పార్థసారథి, నగరపాలక సంస్థ కో-ఆప్షన్ సభ్యుడు వెంకటరత్నం తదితరులు పాల్గొన్నారు.

పకడ్బందీగా ధాన్యం కొనుగోలు: జేసీ

పంట వివరాలు తెలుసుకుంటున్న అభిషేక్‌గౌడ

గుండుగొలను(భీమడోలు), న్యూస్‌టుడే: ఖరీఫ్ ధాన్యం కొనుగోలు ప్రక్రియను పకడ్బందీగా చేపట్టాలని సంయుక్త కలెక్టర్ అభిషేక్‌గౌడ ఆదేశించారు. గుండుగొలనులో బుధవారం పర్యటించి, ఈ-పంట సూపర్ చెక్ దస్త్రాలు పరిశీలించారు. పూళ్ల, కురెళ్లగూడెం గ్రామాల రైసు మిల్లులు, ధాన్యం కొనుగోలు కేంద్రాలను తనిఖీ చేశారు. ఆయన మాట్లాడుతూ.. వరి కోతల అంచనా ప్రకారం రైతులకు కావాల్సిన గోనె సంచులు అందుబాటులో ఉంచాలన్నారు. కురెళ్లగూడెం ధాన్యం కొనుగోలు కేంద్రంలో ధాన్యం తేమ శాతం నిర్ధారించే పరికరాల పనితీరుపై సిబ్బందికి అవగాహన కల్పించారు. జేసీ వెంట డీఏవో హబీబ్‌బాషా, ఏడీఏ ఉషారాజకుమారి, ఏవో ఉషారాణి, తహసీల్దారు బి.రమాదేవి తదితరులున్నారు.

పోలవరాన్ని జిల్లాగా ప్రకటించాలి

కుక్కునూరు, న్యూస్‌టుడే: పోలవరం నియోజకవర్గాన్ని గిరిజన జిల్లాగా ప్రకటించాలని ఆదివాసీ సంక్షేమ పరిషత్తు (ఏఎస్పీ) కోరింది. బుధవారం జిల్లా ఏర్పాటును కోరుతూ కుక్కునూరులో ఆదివాసీలు భారీ ప్రదర్శనగా వెళ్లి తహసీల్దార్ కార్యాలయాన్ని ముట్టడించారు. అనంతరం అక్కడే ధర్నా చేశారు. నియోజకవర్గంలో ఎక్కువ మండలాలు గిరిజన ప్రాంతంలో ఉన్నందున గిరిజన జిల్లా ఏర్పాటు చేయాలని కోరారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ నెరవేర్చాలని కోరారు. అనంతరం తహసీల్దార్ కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు.

బోధనేతర సిబ్బందిని భర్తీ చేయండి

మంత్రి లోకేశ్‌కు సమస్యలు వివరిస్తున్న చైర్‌పర్సన్ పద్మశ్రీ

ఏలూరు వన్ టౌన్, న్యూస్‌టుడే: అమరావతిలో మంత్రి నారా లోకేశ్‌ను జడ్పీ ఛైర్‌పర్సన్ ఘంటా పద్మశ్రీ బుధవారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా స్థానిక సమస్యలు, అభివృద్ధి అంశాలను మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. పద్మశ్రీ మాట్లాడుతూ.. ఉమ్మడి జిల్లాలో 369 జడ్పీ ఉన్నత పాఠశాలలున్నాయని, 196 చోట్ల మాత్రమే బోధనేతర సిబ్బంది ఉన్నారన్నారు. మిగతా బడుల్లో సిబ్బంది లేకపోవడంతో ఉపాధ్యాయులే ఆ పనులూ చేస్తున్నారన్నారు. ఆ ప్రభావం బోధనపై పడుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. సమస్య పరిష్కారానికి 173 జూనియర్, 12 సీనియర్ సహాయకులు, నాలుగు పరిపాలనాధికారుల పోస్టులు మంజూరు చేయాలన్నారు. ప్రస్తుతం భర్తీ కానీ 189 నైట్ వాచ్‌మెన్లు, గార్డెనర్ల పోస్టులను సరెండర్ చేయడానికి జడ్పీ సిద్ధంగా ఉందని ఆమె పేర్కొన్నారు.

అభివృద్ధిలో ఇక ముందడుగు

మేనేజ్‌మెంట్ అథారిటీతో కొల్లేరుకు మంచి రోజులు

కైకలూరు, మండవల్లి, న్యూస్‌టుడే: ఆసియా ఖండంలోనే అతిపెద్ద మంచినీటి సరస్సు కొల్లేరుకు మంచి రోజులు రానున్నాయి. పూర్వవైభవం తీసుకురావడంతో పాటు పర్యాటక రంగ అభివృద్ధికి వడివడిగా అడుగులు పడనున్నాయి. నిర్ణయాలు వేగంగా తీసుకుని సమస్యలు సత్వరం పరిష్కరించేందుకు 42 ఏళ్ల తర్వాత రాష్ట్ర ప్రభుత్వం మేనేజ్‌మెంట్ అథారిటీని నియమించింది. దీనిని ఖరారు చేస్తూ అటవీశాఖ ముఖ్య కార్యదర్శి కాంతిలాల్ దండే ఉత్తర్వులు జారీ చేశారు.

పూర్తి స్థాయి పర్యవేక్షణ

2006 ఆపరేషన్ అనంతరం ఆక్రమణలు పెరిగి వ్యర్థ, ఉప్పు నీటితో కొల్లేరు కాలుష్య కాసారంగా మారింది. నల్లజాతి మత్స్య సంపద అంతరించే దశకు చేరుకుంది. దీంతో విదేశీ పక్షులకు అనుకున్న స్థాయిలో ఆహారం దొరకడం లేదు. కొల్లేరును పరిరక్షించాల్సిన ఆయా శాఖలు తమ పరిధి కాదంటూ తప్పించుకుంటూ నామమాత్రపు చర్యలతో సరిపెడుతున్నాయి. అయితే ప్రభుత్వ తాజా నిర్ణయంతో ఈ సమస్యకు పరిష్కారం లభించనుంది.

వేర్వేరు శాఖల అధికారులతో..

ప్రభుత్వ ప్రత్యేక కార్యదర్శి ఛైర్మన్‌గా ఉండే అథారిటీకి స్పెషల్ చీఫ్ సెక్రటరీ వైస్ ఛైర్మన్‌గా వ్యవహరిస్తారు. రెవెన్యూ, మత్స్య, వ్యవసాయ, పంచాయతీరాజ్, జల వనరుల శాఖల ముఖ్య కార్యదర్శులు, అటవీ దళాల అధిపతి, వన్యప్రాణి విభాగం పీసీసీఎఫ్ సహా ఏలూరు, పశ్చిమగోదావరి, కృష్ణా జిల్లాల కలెక్టర్లు కలిపి మొత్తం 26 మందిని సభ్యులుగా చేర్చారు.

2023లోనే ఆదేశాలు

ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన కొల్లేరు సంరక్షణపై దేశ అత్యున్నత న్యాయస్థానంలో అనేక కేసులు ఉన్నాయి. 5 కాంటూరు వరకు సరస్సు రక్షణకు ప్రత్యేక అథారిటీని నియమించాలని జాతీయ వైల్డ్‌లైఫ్ బోర్డు 2023లోనే రాష్ట్ర ప్రభుత్వానికి ఆదేశాలు ఇచ్చింది. అప్పటి ప్రభుత్వం దృష్టి సారించక పోవడంతో కమిటీ ఏర్పాటు సాధ్యపడలేదు. కూటమి ప్రభుత్వ ఇటీవల అథారిటీని ఏర్పాటు చేయడంతో కొల్లేరు అభివృద్ధిపై ఆశలు చిగురించాయి.

మూడు నెలలకు ఒకసారి సమీక్ష

ఈ అథారిటీలోని సభ్యులు ప్రతి మూడు నెలలకొకసారి సమీక్ష నిర్వహిస్తారు. కొల్లేరు జీవ వైవిధ్యాన్ని కాపాడటం, ఎకో టూరిజం ప్రోత్సాహం, సరస్సు సంరక్షణ, పర్యావరణ పరిరక్షణ, సమగ్రాభివృద్ధి కోసం అంతర్జాతీయ సంస్థలతో కలిసి పనిచేస్తుంది. దీంతో కొల్లేరు పర్యాటక రంగం అభివృద్ధితోపాటు దీన్నే నమ్ముకున్న పక్షులు, మత్స్యకారులకు మేలు జరుగుతుందని హర్షం వ్యక్తం చేస్తున్నారు.

'రాజు వెడలె రభస'కు అన్నట్లుగా జగన్ పర్యటన : మంత్రి

మాట్లాడుతున్న పార్థసారథి

నూజివీడు రూరల్, న్యూస్‌టుడే: మొంథా తుపానుపై ముఖ్యమంత్రి 48 గంటల ముందు నుంచే యంత్రాంగాన్ని, కూటమి నాయకులు, కార్యకర్తలను అప్రమత్తం చేసి, రిలీఫ్ క్యాంపుల ద్వారా ప్రజలను ఆదుకున్నారని మంత్రి కొలుసు పార్థసారథి తెలిపారు. బుధవారం నూజివీడులో ఆయన మాట్లాడుతూ.. పులివెందుల ఎమ్మెల్యే జగన్‌మోహన్ రెడ్డి, వారి పార్టీ నాయకులు తుపానుకు ముందు బెంగళూరు, చెన్నైల్లో సేద తీరారన్నారు. ఇప్పుడు రహదార్ల పై పడి బీభత్సం సృష్టిస్తూ రైతుల పట్ల కపట ప్రేమ చూపుతున్నారన్నారు. రైతులు ఆయనను చూసి భయపడుతున్నారన్నారు. వైకాపా కార్యక్రమాన్ని 'రాజు వెడలె రభస'కు అన్న చందంగా ఉందని తటస్థులు అంటున్నారన్నారు. పది రోజుల తరువాత వచ్చి అబద్ధాలు చెబుతూ ప్రభుత్వంపై విషం చిమ్ముతున్నారన్నారు. మీరు చెప్పినట్లు 15 లక్షల ఎకరాలు ఎక్కడ నష్టపోయారో.. ఏ జిల్లాలో ఎంత నష్టం జరిగిందో చూపించాలని సవాల్ విసిరారు.

'మీరు పది మంది రండి.. మేం వస్తాం..'

వైకాపా 'నుంచి పది మంది వస్తే.. మా ముఖ్యమంత్రి అనుమతితో తెదేపా నుంచి తాను, మరో తొమ్మిది మంది వస్తామని.. మీరు చెప్పినంత నష్టం ఉందని తేలితే మీరు వేసే శిక్షకు సిద్ధమని, లేదంటే శిక్షకు మీరు సిద్ధమా' అని మంత్రి పార్థసారథి సవాల్ విసిరారు. నూజివీడు, ముసునూరు, చాట్రాయి, ఆగిరిపల్లి మండల పార్టీల అధ్యక్షులు యనమదల వాసు, గద్దే రఘు, వెంకటేశ్వరరావు, వేణు తదితరులు పాల్గొన్నారు.

కళాకారుల పురిటి గడ్డ పాలకొల్లు

పాలకొల్లు సాంస్కృతికం, న్యూస్‌టుడే: కళాకారుల పురిటి గడ్డగా గుర్తింపు పొందిన పాలకొల్లులో చలన చిత్ర శిక్షణ సంస్థ ఏర్పాటు ద్వారా పట్టణ ఖ్యాతి మరింత పెరుగుతుందని రాష్ట్ర జల వనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు అన్నారు. పాలకొల్లు పూలపల్లి బైపాస్ రోడ్డులో 'అల్లూరి సీతారామరాజు జాతీయ చలన చిత్ర సంస్థ' ప్రారంభోత్సవం బుధవారం ఘనంగా జరిగింది. మంత్రి నిమ్మలతో పాటు రాజ్యసభ సభ్యుడు పాకా సత్యనారాయణ, సంస్థ గౌరవ సలహాదారుడు, మాజీ ఎంపీ చేగొండి వెంకట హరిరామజోగయ్య, మాజీ ఎమ్మెల్సీ అంగర రామమోహన్ తదితరులు ఈ వేడుకలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిమ్మల మాట్లాడుతూ పాలకొల్లుకు చెందిన ఎంతో మంది కళాకారులు సినీ రంగంలో రాణించారన్నారు. ఎంపీ పాకా సత్యనారాయణ మాట్లాడుతూ సినీ రంగంపై ఆసక్తి ఉన్నవారు శిక్షణ పొందేందుకు ఈ కేంద్రం దోహదపడుతుందన్నారు. మాజీ ఎంపీ జోగయ్య మాట్లాడుతూ ఔత్సాహిక కళాకారులకు ఇది చక్కటి వేదికగా నిలుస్తుందన్నారు. సంస్థ అధ్యక్షుడు ముత్యాల శ్రీనివాస్ మాట్లాడుతూ వచ్చే జనవరి నుంచి ఈ కేంద్రంలో శిక్షణ కార్యక్రమాలు ప్రారంభమవుతాయన్నారు.

పంచాయతీల ఆదాయ వనరులు పెంచండి

మాట్లాడుతున్న జడ్పీ సీఈవో శ్రీహరి

ఏలూరు వన్‌టౌన్, న్యూస్‌టుడే: గ్రామ పంచాయతీల్లో సొంత ఆదాయ వనరులు పెంపొందించేలా పంచాయతీరాజ్ శాఖాధికారులు పని చేయాలని జడ్పీ సీఈవో ఎం.శ్రీహరి పిలుపునిచ్చారు. స్థానిక జిల్లా పంచాయతీ వనరుల కేంద్రంలో సొంత ఆదాయ వనరుల పెంపుపై బుధవారం శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. సీఈవో మాట్లాడుతూ.. గ్రామ పంచాయతీలు స్థానిక ప్రభుత్వాలని. కేవలం ఇంటి, కుళాయి పన్నులు ఒకటే ఆదాయ మార్గం కాదన్నారు. ఇతర ఆదాయ వనరులను సృష్టించేలా చొరవ చూపాలని సూచించారు. ఈ నెల 11, 12 తేదీల్లో సర్పంచులు, కార్యదర్శులకు శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నట్లు జిల్లా శిక్షణ కేంద్రం మేనేజర్ జి.ప్రసంగిరాజు తెలిపారు.

విద్యుదాఘాతంతో పూరిల్లు దగ్ధం

పునరావాసం సొమ్ములో కొంత ఆహుతి

దామరచర్లలో కాలిపోయిన ఇల్లు

కుక్కునూరు, న్యూస్‌టుడే: విద్యుదాఘాతంతో దామరచర్ల గ్రామంలోని అలివేలు అనే మహిళ ఇల్లు బుధవారం కాలిపోయింది. కార్తిక పౌర్ణమి సందర్భంగా కుటుంబసభ్యులు ఇంటికి తాళం వేసి దైవ దర్శనానికి వెళ్లారు. అదే సమయంలో షార్ట్‌సర్క్యూట్ సంభవించి మంటలు చెలరేగాయి. ఎవరూ గమనించకపోవడంతో మంటలు ఇల్లంతా వ్యాపించి గ్యాస్‌బండకు అంటుకున్నాయి. గ్యాస్ బండ పేలి, పక్క ఇంటిపై పడింది. అదృష్టవశాత్తూ ఎవరికీ ఎటువంటి గాయాలు కాలేదు. ఇటీవలే పోలవరం పునరావాసంలో భాగంగా ఇంటికి పరిహారం ముట్టింది. ఆ డబ్బు కొంత నగదు ఇంట్లో దాచుకున్నారు. మంటల్లో ఆ నగదు కూడా కాలిపోయినట్లు బాధితులు తెలిపారు. వారు పుట్ట వద్ద నుంచి ఇంటికి తిరిగి వచ్చేసరికి ఇల్లంతా బూడిదయ్యింది. కనీసం కట్టుకునే దుస్తులు కూడా బయట వేసుకోలేకపోయారు. ఇంట్లో సామగ్రి పూర్తిగా బూడిదగా మారింది. ఘటనా స్థలాన్ని కుక్కునూరు తహసీల్దార్ రమేశ్‌బాబు పరిశీలించి, ప్రభుత్వ పరంగా అందించే సహాయాన్ని అందజేశారు. కుక్కునూరు అగ్నిమాపక సిబ్బంది మంటలను అదుపులోకి తెచ్చారు.

ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యే లక్ష్యం

మాట్లాడుతున్న శ్రీమన్నారాయణ

ఆగిరిపల్లి, న్యూస్‌టుడే: ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న పేద విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడమే ప్రభుత్వ లక్ష్యమని ఎస్‌సీఈఆర్టీ ప్రొఫెసర్ శ్రీమన్నారాయణ తెలిపారు. మెగా డీఎస్సీ 2025లో ఉపాధ్యాయ కొలువులు సాధించిన వారికి రాష్ట్ర వ్యాప్త శిక్షణ కార్యక్రమం ఆగిరిపల్లి మండలం తోటపల్లిలోని హీల్ పాఠశాలలో బుధవారం ప్రారంభమైంది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... కృత్యాధార బోధనతో విద్యార్థుల్లో చదువుపై ఆసక్తిని పెంచాలని సూచించారు. కార్యక్రమంలో సమగ్ర శిక్షా ఏఎంవో రెడ్డి రామారావు, ఎస్‌సీఈఆర్టీ ప్రొఫెసర్ బి.వి.రామకృష్ణ, కోఆర్డినేటర్ రంగయ్య రూపవత్, కోర్సు కోఆర్డినేటర్లు కె.ఆనంద్ కుమార్, బీవీఎస్ సుబ్బారావులు పాల్గొన్నారు.

అంతర్రాష్ట్ర దొంగ అరెస్టు

కుక్కునూరు, న్యూస్‌టుడే: కుక్కునూరు పోలీసులు అంతర్రాష్ట్ర దొంగను బుధవారం పట్టుకున్నారు. ఎస్సై రాజారెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. చీరవల్లి చెరువుకట్టపై ఉన్న పేరంటాలమ్మ ఆలయంలో సోమవారం చోరీ జరిగిన విషయం తెలిసిందే. ఆ కేసు దర్యాప్తులో భాగంగా పోలీసులు వేలేరుపాడు మండలం కమ్మరిగూడేనికి చెందిన కారం సాంబయ్యను నేరస్థుడిగా గుర్తించి అరెస్టు చేశారు. పోలీసు విచారణలో ఆయనపై ఆంధ్రా-తెలంగాణ రాష్ట్రాల్లోని పలు మండలాల్లో కేసులు ఉన్నట్లు గుర్తించారు. తాము పట్టుకున్న వ్యక్తి అంతర్రాష్ట్ర నేరగాడనే విషయం పోలీసులకు తెలియదు. ఇప్పటివరకూ ఆయనపై కుక్కునూరు పోలీసు స్టేషన్‌లో ఒకటి, వేలేరుపాడు స్టేషన్‌లో రెండు, జీలుగుమిల్లిలో ఒక కేసు నమోదై ఉన్నాయి. ఇవిగాక అల్లూరి జిల్లా కూనవరంలో ఒకటి, తెలంగాణ రాష్ట్రం దమ్మపేటలో మూడు కేసులు ఉన్నట్లు పోలీసులు వివరించారు.

బ్రాయిలర్ ధరలు (కృష్ణాజిల్లా)
(కిలో 1 కి రూ.లలో)

వెన్‌కాబ్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర -109 రిటైల్ ధర 134 చికెన్ విత్ స్కిన్ - 197, చికెన్ స్కిన్‌లెస్ - 224. అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ & ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర - 130, 139, 150 చికెన్ విత్ స్కిన్ - 250 చికెన్ స్కిన్‌లెస్ - 260.

'ఎర్రజెండా అండతోనే భూ పోరాటం విజయవంతం'

ప్రదర్శనలో వ్యకాసం నాయకులు

టి.నరసాపురం, న్యూస్‌టుడే: ఎర్రజెండా అండతోనే భూపోరాటం విజయవంతం అవుతుందని వ్యవసాయ కార్మిక సంఘం జాతీయ కార్యదర్శి వెంకట్ అన్నారు. టి.నరసాపురంలో వ్యకాస జిల్లా 32వ మహాసభలు బుధవారం ప్రారంభమయ్యాయి. అంతకు ముందు ఎర్రజెండాలతో గ్రామంలో భారీ ప్రదర్శన చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడుతూ విద్య, వైద్యం, ఉపాధి కల్పించాల్సిన ప్రభుత్వాలు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నాయని చెప్పారు. పేదలకు సాగు భూమి, ఇళ్ల కేటాయించాల్సిన కూటమి ప్రభుత్వం మీనమేషాలు లెక్కిస్తుందని దుయ్యబట్టారు. కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు వెంకటేశ్వరరావు, రాష్ట్ర కార్యదర్శి ఎ.రవి, జిల్లా అధ్యక్షులు జీవరత్నం, జిల్లా కార్యదర్శి పిల్లి రామకృష్ణ, ముత్యాలమ్మ, గుడెల్లి వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు.

92.7 FM Rajamahendravaram 92.7 Mee FM
ఈఎఫ్‌ఎమ్ కార్యక్రమాలు
సోమవారం నుంచి శుక్రవారం

కార్యక్రమము	ప్రసార వేళలు
ఉషోదయం	ఉ॥ 5 - ఉ॥ 7
ఈ-మార్నింగ్స్	ఉ॥ 7 - ఉ॥ 11
నువ్వా నేనా	ఉ॥ 11 - మ॥ 2
సత్యభామ	మ॥ 2 - సా॥ 5
లైట్ తీస్కో	సా॥ 5 - రా॥ 9
సరదాగా కాసేపు	రా॥ 9 - రా॥ 12
బ్యాక్ టు బ్యాక్ సాంగ్స్	రా॥ 12 - తె॥ 5

/Eenadufm
For Advertising on Eenadu FM Contact
9000180626, 9989993175

EENADU Classifieds
BUSINESS SERVICES
ఏలూరు శనివారపుపేట శ్రీరామ్‌నగర్ 11వ రోడ్ శ్రీ సాయిబాబా గుడిలో చేయుటకు 4 హోరతులు, అభిషేకం [illegible] 94406 79363.
బంగారం బ్యాంకులలో ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి [illegible] Ph: 8142292071.
TOURS AND TRAVELS
ఇండియన్ ట్రైవెల్స్: [illegible] Rs. 19,950/- [illegible] 9355021516 tourtimes.in
REAL ESTATE
LAND FOR SALE
450 ఎకరాలు [illegible] ✆ 9133574455
JOBS
Wanted English Speaking teachers for 10th Maths. English Speaking teachers for Lower Classes. Rs:15000/- Per month. AYEM High School, Kembotlapalem ✆ 83416 28723.
[illegible] 9704051122, 9010680011.
[illegible] 90632 40898.
గమనిక
[illegible]
నెక్ సూచించిన కోడిగుడ్ల ధర [illegible] 5.90 [illegible] 08819-224254

ఏలూరు

•ఏలూరు •దెందులూరు •ఉంగుటూరు

ఆకట్టుకున్న విద్యార్థుల ప్రాజెక్టులు

నిడమర్రు, న్యూస్‌టుడే: పెదనిండ్రకొలను పీఎంశ్రీ ఉన్నత పాఠశాలలో విద్యార్థులు తయారు చేసి ప్రదర్శించిన సైన్స్ ప్రాజెక్టుల నమూనాలు ఆకట్టుకున్నాయి. వృత్తి విద్యా కోర్సుల్లో భాగంగా వివిధ విభాగాల్లో పిల్లలు బృందాలుగా ప్రాజెక్టులు రూపొందించారు. వీటిలో బి.లోకేశ్వరి, మోహన జగన్నాథం, కీర్తన, స్వాతి బృందాలు తయారు చేసిన ప్రాజెక్టులను జిల్లా స్థాయి పోటీలకు ఎంపిక చేశారు. ప్రధానోపాధ్యాయుడు సత్యేంద్రకుమార్‌రెడ్డి, వృత్తి విద్యా కోర్సుల ఉపాధ్యాయులు దిలీప్, కీర్తి షర్మిల పర్యవేక్షించారు.

గణనాథుడికి వెండి కవచం

ఏలూరు ఆధ్యాత్మికం, న్యూస్‌టుడే: కార్తిక పౌర్ణమి సందర్భంగా సత్రంపాడులోని లక్ష్మీగణపతి ఆలయంలో బుధవారం ప్రత్యేక పూజలు చేశారు. ఉదయం స్వామివారికి పంచామృతాభిషేకం, అర్చన చేసి.. పుష్పాలు, వెండి కవచంతో సర్వాంగ సుందరంగా అలంకరించారు. అనంతరం గణపయ్య చెంత తండ్రి శివయ్యను కొలువుదీర్చి శాస్త్రోక్తంగా పూజా కార్యక్రమాలు నిర్వహించారు. పెద్ద సంఖ్యలో భక్తులు స్వామివారిని దర్శించుకొని మొక్కులు తీర్చుకున్నారు. వారికి అర్చకులు తీర్థప్రసాదాలు అందజేశారు. ఏర్పాట్లను ఈవో సీహెచ్ చిననాగేశ్వరరావు పర్యవేక్షించారు.

ధాన్యం సేకరణలో ఇబ్బందులు రానీయొద్దు

ఉంగుటూరు, న్యూస్‌టుడే: ధాన్యం సేకరణలో ఇబ్బందులు రానీయకుండా పకడ్బందీ చర్యలు చేపట్టాలని ఎమ్మెల్యే పత్సమట్ల ధర్మరాజు సూచించారు. స్థానిక విడిది కార్యాలయంలో ధాన్యం సేకరణపై ఏలూరు ఆర్డీవో అచ్యుత్ అంబరీశ్‌తో కలిసి వ్యవసాయ, రెవెన్యూ, పౌరసరఫరాల సంస్థ అధికారులు, సొసైటీ ఛైర్మన్లతో బుధవారం సమీక్ష సమావేశం నిర్వహించి మాట్లాడారు. నాణ్యమైన గోనె సంచులు కొరత తలెత్తకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. వర్షాలు కురిస్తే ధాన్యాన్ని కాపాడుకునేందుకు వీలుగా టార్పాలిన్లు సిద్ధం చేయాలన్నారు. తేమ శాతం 20 వరకున్నా, ధాన్యం కొనుగోలు చేసేలా చూడాలని పలువురు సొసైటీ ఛైర్మన్లు విజ్ఞప్తి చేశారు. ఎమ్మెల్యే స్పందిస్తూ.. విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని హామీ ఇచ్చారు.

మాట్లాడుతున్న ఎమ్మెల్యే ధర్మరాజు, చిత్రంలో ఏలూరు ఆర్డీవో అచ్యుత్ అంబరీశ్ తదితరులు

పట్టుకుంటారు.. పనిబడతారు!

- రేషన్ బియ్యం అక్రమ రవాణాపై ఉక్కుపాదం
- అప్పటికప్పుడే పరీక్షించేందుకు కిట్లు సిద్ధం

ఉంగుటూరు, న్యూస్‌టుడే

రేషన్ సరకుల పంపిణీలో ప్రభుత్వం అక్రమాలకు అడ్డుకట్ట వేస్తూ.. పారదర్శకత పెంచుతోంది. పౌరసరఫరాల వ్యవస్థను ప్రక్షాళన చేసి.. లబ్ధిదారులకు మెరుగైన సేవలందించేందుకు అడుగులేస్తోంది. ఇప్పటికే స్మార్ట్ రేషన్ కార్డులు, ఈ-పౌరసరఫరాల యాప్ అందుబాటులోకి తీసుకొచ్చింది. తాజాగా రేషన్ బియ్యం అక్రమ రవాణాపై ఉక్కుపాదం మోపుతోంది. తాజాగా మరో వినూత్న ప్రయత్నానికి శ్రీకారం చుట్టింది. పట్టుబడిన వెంటనే ర్యాపిడ్ కిట్ల ద్వారా రేషన్ బియ్యమా.. లేదా తేల్చేందుకు ప్రత్యేక కిట్లు సిద్ధం చేసింది.

మూడు నియోజకవర్గాల వివరాలిలా..		
మండలం	చౌక దుకాణాలు	స్మార్ట్ రైస్ కార్డులు
ఉంగుటూరు	48	25,511
భీమడోలు	35	20,717
నిడమర్రు	31	15,003
గణపవరం	41	19,974
ఏలూరు	160	82,637
దెందులూరు	41	21,375
పెదవేగి	37	29,054
పెదపాడు	44	20,990

నల్లబజారుకు తరలిస్తూ.. జిల్లాలో రేషన్ బియ్యం అక్రమ రవాణా యథేచ్ఛగా సాగుతోంది. జాతీయ రహదారి మీదుగా లారీల్లో వేలాది టన్నుల్లో బియ్యం నల్ల బజారుకు తరలిస్తున్నారు. నిత్యం ఏదో ఒకచోట రెవెన్యూ, పౌరసరఫరాలు, పోలీసు సిబ్బంది పట్టుకుంటున్నారు. యంత్రాంగం స్వాధీనం చేసుకున్న బియ్యం నిర్ధారణలో ఇబ్బందులు ఎదురవుతున్నాయి. బియ్యం నమూనాలు సేకరించి డీఎం కార్యాలయంలోని ప్రయోగశాలకు పంపాల్సి వస్తోంది. అక్కడ పరీక్షించి నివేదిక ఇచ్చే నాటికి ప్రక్రియ ఆలస్యమవుతోంది. దీన్ని ఆసరాగా తీసుకుని కొందరు అక్రమార్కులు తప్పించుకుంటున్నారు. ఇకపై వెనువెంటనే చర్యలు తీసుకునేలా ఎఫ్ఆర్‌కే(ఫోర్టిఫైడ్ రైస్ కెర్నల్స్) ఐరన్ స్పాట్ టెస్ట్ కిట్‌ని అందుబాటులోకి తెచ్చింది.

ఇలా పరీక్షిస్తారు.. చౌక బియ్యంలో పేదలకు పోషకాలందించడానికి ప్రతి వంద గింజలకు ఐరన్, బీ12, పోలిక్ యాసిడ్ పోషకాలున్న ఒక బియ్యపు గింజ కలుపుతారు. సాధారణ బియ్యంలో ఈ ప్రత్యేకత ఉండదు. బియ్యం పట్టుకున్నాక అందులో 50 గ్రాముల బియ్యాన్ని ఒక ప్లాస్టిక్ ప్లేట్లలోకి తీసుకొని.. బియ్యం మొత్తం తడిచేలా హైడ్రోక్లోరిక్ యాసిడ్ స్ప్రే చేస్తారు. 10 శాతం థియోసైనేట్ ద్రావణం పోశాక.. ప్రత్యేక పోషకాలున్న బియ్యపు గింజలు ముదురు ఎరుపు రంగులోకి మారతాయి. సాధారణ బియ్యం యథాస్థితిలో ఉంటాయి.

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM

ఏలూరు అర్బన్:	80085 74486	ఏలూరు టూటౌన్:	80085 74487
దెందులూరు:	80085 74535	పెదపాడు, పెదవేగి:	80085 74483
భీమడోలు:	80085 74527	నిడమర్రు గ్రామీణం:	97040 21765
ఉంగుటూరు:	94939 90333	గణపవరం:	99480 66777

ఏలూరు అర్బన్, న్యూస్‌టుడే: ? శాంతినగర్ ఎనిమిదో రోడ్డులో రోజుల తరబడి చెత్త తొలగించడం లేదు. దుర్వాసన వస్తుండటంతో స్థానికులు ఇబ్బందులు పడుతున్నారు. - వినయ్

✔ పారిశుద్ధ్య సిబ్బందిని పంపి చెత్తాచెదారం తొలగిస్తాం. దుర్వాసన రాకుండా బ్లీచింగ్ చల్లిస్తాం. - భానుప్రతాప్, కమిషనరు

? కొత్త బస్టాండ్ ఆవరణలో వర్షపునీరు నిలిచి పోతోంది. ప్రయాణికులు నీటిలోనే నడుస్తూ బస్సులు ఎక్కాల్సి వస్తోంది. - దుర్గారావు

✔ బస్టాండ్ ఆవరణలోని వాన నీరు తొలగిస్తాం. -వాణి, డీఎం

? పాత బస్టాండ్ సమీప వంతెనపై పిచ్చిమొక్కలు ఏపుగా పెరిగిపోయాయి. ఈ మార్గంలో రాకపోకలు సాగించేందుకు వాహనదారులు, పాదచారులు అవస్థలు పడుతున్నారు. - బాలరాజు

✔ పిచ్చిమొక్కలు తొలగిస్తాం. వాహనదారులకు ఇబ్బందుల్లేకుండా చూస్తాం. - భానుప్రతాప్, కమిషనరు

పారిశుద్ధ్య నిర్వహణకు ప్రాధాన్యం

వంగూరు(పెదపాడు), న్యూస్‌టుడే: గ్రామాల్లో అటు అభివృద్ధి, ఇటు సంక్షేమానికి తోడ్పాటునిస్తూనే.. పారిశుద్ధ్య నిర్వహణకు ప్రాధాన్యమివ్వాలని ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ సూచించారు. వంగూరులో చేపడుతున్న రోడ్లు, డ్రెయినేజీ నిర్వహణ పనులను బుధవారం ఆయన పరిశీలించి మాట్లాడారు. పల్లెల సమగ్రాభివృద్ధికి అధికారులు, స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులు, కూటమి నాయకులు చొరవ చూపాలన్నారు. ప్రస్తుతం వర్షాలు కురుస్తున్నందున.. కాలానుగుణ వ్యాధులు ప్రబలకుండా చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు.

పిచ్చిమొక్కల తొలగింపును పరిశీలిస్తున్న ప్రభాకర్

బీమా పరిహారం చెక్కు అందజేత.. భోగాపురానికి చెందిన తెదేపా కార్యకర్త మట్టా నాగరాజు మే 13న రహదారి ప్రమాదంలో మృతి చెందారు. ఆయన చంద్రన్న బీమాలో సభ్యుడు కావడంతో.. బాధిత కుటుంబానికి రూ.5 లక్షల బీమా చెక్కును తెదేపా నాయకులు బుధవారం అందజేశారు.

సమస్యలు పరిష్కరించండి

ఏలూరు విద్యా విభాగం, న్యూస్‌టుడే: ప్రభుత్వం గిరిజన విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి కె.లెనిన్ కోరారు. బుట్టాయగూడెంలోని గిరిజన బాలుర కళాశాల వసతి గృహం శిథిలావస్థకు చేరుకుందని, దాని స్థానంలో కొత్త భవనం నిర్మించాలని డిమాండ్ చేశారు. రహదారి విస్తరణలో భాగంగా బర్రింకలపాడులోని వసతి గృహం ప్రహరీ పడగొట్టారని, దాన్ని పునర్నిర్మించాలని కన్నాపురం వసతి గృహ సంక్షేమాధికారికి బుధవారం వినతిపత్రం అందజేశారు.

రైతుల ఆదాయం పెంపునకు దోహదం

ఏలూరు వన్‌టౌన్, న్యూస్‌టుడే: రైతుల ఆదాయం పెంచేందుకు సదస్సులు దోహదపడతాయని ఉద్యాన శాఖ విశ్రాంత సంయుక్త సంచాలకుడు విద్యాశంకర్ అన్నారు. స్థానిక మండల పరిషత్తు కార్యాలయం సమావేశ మందిరంలో ఉద్యాన పంటల క్లస్టర్ల అభివృద్ధిపై బుధవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ.. విత్తనం నుంచి మార్కెటింగ్ వరకు, నాణ్యమైన అధిక దిగుబడి సాధించేలా రైతులకు అవగాహన కల్పిస్తున్నట్లు చెప్పారు. జిల్లాలో మూడు రకాల ప్రధాన ఉద్యాన పంటల సాగుకు చర్యలు తీసుకుంటున్నట్లు పేర్కొన్నారు. ఎన్‌హెచ్‌బీ ఉప సంచాలకులు ప్రదీప్, సుశీల, శాస్త్రవేత్త సాయిశ్రీనివాస్, రామ్మోహన్ తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న విశ్రాంత డీడీ విద్యాశంకర్

సమర్థ సేవలందించండి: ఎస్పీ

ఏలూరు నేరవార్తలు, న్యూస్‌టుడే: నేరాల నియంత్రణలో సమర్థ సేవలందించాలని ఎస్పీ ప్రతాప్ శివకిశోర్ ఏఎస్పీ సుస్మితకు సూచించారు. జంగారెడ్డిగూడెం ఏఎస్పీగా బాధ్యతలు స్వీకరించిన ఆమె.. బుధవారం జిల్లా పోలీసు కార్యాలయంలో ఎస్పీని మర్యాదపూర్వకంగా కలిసి మొక్క అందజేశారు. జంగారెడ్డిగూడెం ప్రాంతంలోని ప్రజా సమస్యలు తెలుసుకుని, వాటి పరిష్కారానికి చొరవ చూపాలన్నారు. సమర్థ అధికారిణిగా పేరు తెచ్చుకొని.. పోలీసుల ప్రతిష్ఠ పెంచాలని ఆయన దిశానిర్దేశం చేశారు.

ప్రతాప్ శివకిశోర్‌కు మొక్క ఇస్తున్న ఏఎస్పీ

వంతెన.. ఇంతేనా

ఏలూరు పాత బస్టాండు వద్దనున్న పైవంతెన ప్రమాదకరంగా మారింది. రహదారిపై గుంతలు ఏర్పడటంతో చోదకులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. కొన్నిచోట్ల ఇనుప చువ్వలు సైతం పైకి రావడంతో.. వాటిని తప్పించే క్రమంలో ద్విచక్ర వాహనదారులు అదుపు తప్పిపడి ఆసుపత్రి పాలవుతున్నారు. - న్యూస్‌టుడే, ఏలూరు

అడిగేదెవరు.. ఆపేదెవరు?

ఏలూరు నగరంలోని అమీనాపేట రోడ్డు నుంచి అగ్నిమాపక కేంద్రం కూడలి వరకు నిత్యం వాహనాల రద్దీ ఉంటుంది. ఈ మార్గంలో కొందరు భవన నిర్మాణాలకు వినియోగించే ఇనుప చువ్వలను ఎలాంటి జాగ్రత్తలు తీసుకోకుండా తరలిస్తున్నారు. డ్రైవర్లు హఠాత్తుగా బ్రేక్ లేస్తే.. వెనుకొచ్చే వాహనదారులు ప్రమాదం బారిన పడే అవకాశముంది. - న్యూస్‌టుడే, ఏలూరు

బాగు చేస్తూ.. కొత్తవి వేస్తూ!

భీమడోలు మండలం పూళ్లలో రైల్వే గేటు మరమ్మతుల నిమిత్తం ఈ నెల 2 నుంచి 11 వరకు మూసివేశారు. రైల్వే గేటు సమీప పట్టాలకు కొన్నిచోట్ల మరమ్మతులు చేస్తుండగా.. మరికొన్నిచోట్ల యంత్రాల సాయంతో కొత్తవి అమర్చుతున్నారు. అధిక వేగం, సామర్థ్యమున్న రైళ్ల రాకపోకలను తట్టుకునేలా ఆధునికీకరణ పనులు చేస్తున్నారు. - ఈనాడు, భీమడోలు

బీటలు వారి.. ప్రమాదంగా మారి

నిడమర్రు మండలం ఎనికేపల్లి నుంచి చానమిల్లి కెళ్లే దారి దెబ్బతింది. సిమెంటు రోడ్డు పలుచోట్ల బీటలు వారింది. రోడ్డుకిరువైపులా మట్టి లేకపోవడంతో.. ద్విచక్ర వాహనదారులు అదుపు తప్పి ప్రమాదాల బారిన పడుతున్నారు. రోడ్డును పరిశీలించి అభివృద్ధి చేయిస్తామని ఎంపీడీవో విజయకుమారి తెలిపారు. - న్యూస్‌టుడే, నిడమర్రు గ్రామీణం

బురద.. జాగ్రత్తగా పదా!

నిడమర్రు పశు వైద్యశాల ప్రాంగణం అధ్వానంగా మారింది. దీని ఆవరణలోనే అంగన్‌వాడీ కేంద్రముంది. చిన్నపాటి వర్షానికే బురదమయం అవుతుండటంతో చిన్నారులు, వారిని తీసుకొచ్చే తల్లులు ఇబ్బందులు పడుతున్నారు. రైతులు సైతం మూగజీవాలను వైద్యశాలకు తోలుకొచ్చేందుకు ఇక్కట్లు ఎదుర్కొంటున్నారు. - న్యూస్‌టుడే, నిడమర్రు గ్రామీణం

కార్తిక దీపమై.. పుడమి పునీతమై!

ఏలూరు: జ్వాలాతోరణం వెలిగిస్తున్న భక్తులు

ఏలూరు: రామలింగేశ్వరాలయంలో..

ఏలూరు: విశ్వేశ్వరస్వామి

భీమడోలు: భీమేశ్వరాలయంలో వేకువజామున రద్దీ

భీమడోలు: లింగాకారంలో దీపాలు

ఏలూరు, దెందులూరు, ఉంగుటూరు నియోజకవర్గాల్లో కార్తిక పౌర్ణిమ పర్వదినాన్ని ఘనంగా నిర్వహించారు. శివనామస్మరణతో శివాలయాలు మార్మోగాయి. బుధవారం తెల్లవారుజాము నుంచే స్వామివారికి అభిషేకాలు, అర్చనలు, ప్రత్యేక పూజలు, విశేషాలంకరణలు చేపట్టారు. పెద్దఎత్తున భక్తులు కార్తిక దీపాలు వెలిగించి.. ఈశ్వరుడిని దర్శించుకొని మొక్కులు తీర్చుకున్నారు. పలు ఆలయాల్లో జ్వాలాతోరణం మహోత్సవాన్ని నేత్రపర్వంగా నిర్వహించారు. లింగాకృతిలో కార్తిక దీపాలు వెలిగించి తరించారు. నిడమర్రు మండలం పెదనిండ్రకొలనులోని భీమేశ్వరస్వామిని ఎమ్మెల్యే ధర్మరాజు దర్శించుకున్నారు. భక్తులకు ఇబ్బందుల్లేకుండా ఆలయాల నిర్వాహకులు ప్రత్యేక చర్యలు తీసుకున్నారు. - న్యూస్‌టుడే బృందం

నిడమర్రు: నీలకంఠేశ్వరస్వామి

పెదవేగి శివాలయంలో..

ప్రథమ చికిత్స చేయాల్సిందే!

ఆర్టీసీ బస్సుల్లో అలంకారంగా పెట్టెలు

పరిశీలన

పవరుపేట(ఏలూరు అర్బన్), న్యూస్‌టుడే: ఆర్టీసీ బస్సుల్లో ప్రథమ చికిత్స పెట్టెలు అలంకారప్రాయంగా మారాయి. రోడ్డు ప్రమాదాలు సంభవించినప్పుడు ప్రయాణికులకు ప్రథమ చికిత్స అందించడానికి ప్రత్యేకంగా పెట్టెలు పెట్టి.. అందులో వైద్య సామగ్రి ఉంచాలి. ఈ విషయంలో యాజమాన్యం నిర్లక్ష్య ధోరణి అవలంబిస్తోంది. ఏలూరు డిపోలో మొత్తం 137 బస్సు సర్వీసులున్నాయి. అందులో 35 అద్దె బస్సులున్నాయి.

విజయవాడ నుంచి ఏలూరు మీదుగా ద్వారకా తిరుమలకు నడుస్తున్న ఆర్టీసీ పల్లెవెలుగు బస్సుది. దీంట్లో ప్రథమ చికిత్స పెట్టె అలంకారప్రాయంగా దర్శనమిస్తోంది. ఎలాంటి వైద్య సామగ్రి లేదు. కేవలం బస్సు శుభ్రం చేసే తువాలు మాత్రమే ఉంచారు.

కనిపించని వైద్య సామగ్రి.. 'న్యూస్‌టుడే' బుధవారం డిపోలోని పలు సర్వీసులను పరిశీలించగా.. కొన్నింట్లో పెట్టెలే కనిపించలేదు. మరికొన్నింట్లో పెట్టెలుండగా.. అవికాస్త నిరుపయోగంగా దర్శనమిచ్చాయి. ఎక్కడా వైద్య పరికరాల్లేవు. ఫలితంగా ప్రమాదవశాత్తు ఏవైనా ఘటనలు చోటుచేసుకుంటే క్షతగాత్రుడిని ప్రథమ చికిత్స అందించలేకపోతున్నారు. 'ఏలూరు డిపోలోని ఆర్టీసీ బస్సుల్లో విధిగా ప్రథమ చికిత్స పెట్టెలుండేలా చర్యలు తీసుకుంటున్నాం. వాటిలో వైద్య సామగ్రి ఉండేలా పర్యవేక్షిస్తాం' అని డిపో మేనేజరు బి.వాణి తెలిపారు.

మాట్లాడుతున్న ఆర్ఎస్ఐ ఉదయభాస్కర్

మాదకద్రవ్యాల జోలికెళ్లొద్దు

ఏలూరు అర్బన్, న్యూస్‌టుడే: యువత మాదకద్రవ్యాల జోలికెళ్లొద్దని ఈగల్ డ్రగ్స్ నిరోధక విభాగం ఆర్ఎస్ఐ బి.ఉదయభాస్కర్ అన్నారు. స్థానిక వైఎస్సార్ కాలనీలో డాన్ బాస్కో నవజీవన్ బాలభవన్ ఆధ్వర్యాన బుధవారం మాదకద్రవ్యాల నివారణ, సామాజిక మాధ్యమాల దుర్వినియోగం అంశంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఉదయభాస్కర్ మాట్లాడుతూ.. మాదకద్రవ్యాల వినియోగంతో అనారోగ్యం పాడవడంతో పాటు చట్టరీత్యా శిక్షలు అనుభవించాల్సి ఉంటుందని హెచ్చరించారు. ఏపీ స్కూల్ టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర సహాధ్యక్షుడు జీజేఏ స్టీవెన్ మాట్లాడుతూ.. యువత సామాజిక మాధ్యమాలకు దూరంగా ఉండాలన్నారు. యూటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు షేక్ ముస్తాఫా అలీ, జె.శ్రీకాంత్, హెచ్‌జె శ్రీనివాస్, బి.కిరణ్‌కుమారి, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

లాభదాయకంగా పశుపోషణ: డీడీ

గణపవరం, న్యూస్‌టుడే: రైతులకు అదనపు ఆదాయ వనరు అయిన పశుపోషణను లాభదాయకంగా మార్చేందుకు కూటమి ప్రభుత్వం కృషి చేస్తోందని పశు సంవర్ధక శాఖ ఉప సంచాలకుడు ఎల్.కె.సుధాకర్ అన్నారు. జల్లికొమ్మర రైతు సేవా కేంద్రంలో బుధవారం నిర్వహించిన మెగా పశువైద్య శిబిరాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. శిబిరానికి తోలుకొచ్చిన పశువులకు గర్భకోశ వ్యాధి పరీక్షలు చేసి మందులు అందజేశారు. ఈ శిబిరంలో లేగదూడల ప్రదర్శన ప్రత్యేకాకర్షణగా నిలిచింది. ఆరోగ్యంగా, అందమైన దూడలను ఎంపిక చేసి రైతులకు బహుమతులు అందజేశారు. ఏడీఏ నాయక్, మండల పశు వైద్యాధికారి మహేశ్, నాయకులు రాంబాబు, మహంకాళి తదితరులు పాల్గొన్నారు.

పెయ్య దూడలను పరిశీలిస్తున్న సుధాకర్

పంట కాలువలో మృతదేహం

ఏలూరు నేరవార్తలు, న్యూస్‌టుడే: స్థానిక బెనర్జీపేట సమీప పంట కాలువలో బుధవారం స్థానికులు మృతదేహాన్ని గుర్తించారు. సమాచారం అందుకున్న ఒకటో పట్టణ సీఐ సత్యనారాయణ తన సిబ్బంది కలిసి ఘటనా స్థలిని పరిశీలించారు. మృతదేహాన్ని సర్వజన ఆసుపత్రి మార్చురీకి తరలించారు. మృతుడి వయసు 50-55 వయసు ఏళ్ల మధ్య ఉంటుందని.. వివరాలు తెలిస్తే 94407 96605 నంబరుకు సమాచారం ఇవ్వాలని సీఐ కోరారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు.

కోళ్ల వ్యర్థాల తరలింపు.. ముగ్గురిపై కేసు

ఏలూరు నేరవార్తలు: హైదరాబాద్ నుంచి నిడమర్రుకు వ్యాన్‌లో కోళ్ల వ్యర్థాలు తరలిస్తున్నారు. మార్గం మధ్యలోని సత్యనారాయణపురం జాతీయ రహదారి వద్ద దెందులూరు ఎస్సై శివాజీ వ్యాన్‌ను పట్టుకున్నారు. పెదపాడుకు చెందిన వ్యాన్ యజమాని వినయ్‌రావు, నిడమర్రుకు చెందిన చేపల చెరువు యజమాని విజయ్‌కృష్ణ, డ్రైవర్‌పై కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

దాడిపై పరస్పర ఫిర్యాదులు

భీమడోలు: గుండుగొలనుకు చెందిన తొక్కుడుబియ్యపు సుమన్‌బాబు, బోడ సంసోనుకు పాత గొడవలున్నాయి. బుధవారం వారు పరస్పరం దాడులు చేసుకున్నారు. ఈ ఘటనలో సుమన్‌బాబుకు గాయాలయ్యాయి. పరస్పర ఫిర్యాదుల నేపథ్యంలో ఇద్దరిపై కేసులు నమోదు చేసినట్లు ఎస్సై మదీనాబాషా తెలిపారు.

తాత్కాలిక భవనం కేటాయించండి

ఏలూరు వన్‌టౌన్, న్యూస్‌టుడే: జిల్లా గ్రంథాలయాన్ని తాత్కాలికంగా నిర్వహించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు గ్రంథాలయ కార్యదర్శి ఎం.శేఖర్ బాబు తెలిపారు. స్థానిక జడ్పీ కార్యాలయంలో ఛైర్‌పర్సన్ ఘంటా పద్మశ్రీని బుధవారం ఆయన మర్యాదపూర్వకంగా కలిశారు. నగరంలోని జిల్లా గ్రంథాలయ భవనం శిథిలావస్థకు చేరిందని, దాని స్థానంలో కొత్తది నిర్మించేందుకు ప్రభుత్వం రూ.2.99 కోట్లు మంజూరు చేసిందన్నారు. అప్పటి వరకు తాత్కాలిక గ్రంథాలయ నిర్వహణకు జడ్పీ పరిధిలోని అనుకూల భవనం కేటాయించాలని విజ్ఞప్తి చేశారు. దీనిపై జడ్పీ ఛైర్‌పర్సన్ సానుకూలంగా స్పందించారు.

CHANGE OF NAME

I, BUDDA RAJAKUMARI @ SHAIK HASEENA BEGUM, Resident of H.NO.17-40, Hanuman Nagar, Sundarayya Colony, Eluru, Eluru District., Andhrapradesh - 534001. Changing My Name from **BUDDA RAJAKUMARI (Old Name)** To **SHAIK HASEENA BEGUM (New Name)** Hence forth I am being Called as **SHAIK HASEENA BEGUM (New Name)** For all Purpose.

అధ్వానం.. అనుసంధానం!

నరకం చూపుతోన్న రహదారులు

దెందులూరు, ఏలూరు గ్రామీణ, న్యూస్‌టుడే: దెందులూరు, ఏలూరు నియోజకవర్గాల్లోని అనుసంధాన రహదారులు ప్రయాణికులు, వాహనదారులకు నరకం చూపుతున్నాయి. అసలే గుంతలమయమైన ఆయా రోడ్లు.. ఇటీవల మొంథా తుపాను ప్రభావంతో కురిసిన భారీ వర్షాలకు మరింత ఛిద్రమయ్యాయి. ప్రధానంగా ఏలూరు- హనుమాన్‌నగర్ అనుసంధాన రహదారి అడుగుకో గుంత చందాన మారింది. ప్రధానమంత్రి గ్రామీణ సడక్ యోజనలో భాగంగా రూ.కోటితో అప్పట్లో అభివృద్ధి చేశారు. హనుమాన్‌నగర్ నుంచి కొత్తూరు జూట్ మిల్లు వంతెన, బూరాయిగూడెం వరకు సుమారు 2 కి.మీ. మేర రహదారి నిర్మించారు. హనుమాన్‌నగర్‌లో సాయిబాబా గుడి నుంచి శివాలయం వరకు సిమెంటు రోడ్డు, పలు చోట్ల బీటీ రోడ్డు ఏర్పాటు చేశారు.

బురదమయంగా మారిన రోడ్డు

వైకాపా మార్క్ ధ్వంసం

వైకాపా హయాంలో తమ్మిలేరుకు రక్షణ గోడ నిర్మించారు. ఆ సమయంలో కొంత మేర బీటీ రోడ్డు ధ్వంసమైంది. దాన్ని పునర్నిర్మించడంలో గత సర్కారు విఫలమైంది. రోజుల గడిచే కొద్దీ పూర్తిగా దెబ్బతింది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక గ్రావెల్ వేసి మరమ్మతులు చేశారు. కానీ.. చిన్నపాటి వర్షానికే బురదమయవుతోంది. ఫలితంగా చోదకులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.

అంతర్ జిల్లాల దారిదీ..

పెదపాడు- వంగాయగూడెం రోడ్డు భారీ గోతులతో ప్రమాదకరంగా దర్శనమిస్తోంది. ఏలూరు- కృష్ణా జిల్లాలను కలుపుతున్న ఈ మార్గంలో నిత్యం వేలాది మంది రాకపోకలు సాగిస్తున్నారు. ఈ రోడ్డులో శివాలయం నుంచి కొత్తూరు జూట్ మిల్లు వంతెన వరకు కనీసం వీధి దీపాల్లేవు. రాత్రి వేళ రాకపోకలు సాగించేందుకు పాదచారులు భయాందోళన వ్యక్తం చేస్తున్నారు. ద్విచక్ర వాహనదారులు అదుపు తప్పి ప్రమాదాల బారిన పడుతున్నారు. అధికారులు స్పందించి అనుసంధాన మార్గాలను అభివృద్ధి చేయాలని వారు కోరుతున్నారు.

పాస్టర్ల సమాఖ్య కార్యవర్గం ఎన్నిక

ఏలూరు వన్‌టౌన్, న్యూస్‌టుడే: స్థానిక ఎన్ఎల్ పాల్ చర్చిలో బుధవారం కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఆల్ ఇండియా పాస్టర్ల సమాఖ్య జాతీయ కార్యదర్శి రెవ పి.జీవన్‌కుమార్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా రెవ జైసింగ్ కోటి, కార్యనిర్వాహక అధ్యక్షుడిగా ఎన్ఎల్ పాల్, ఉపాధ్యక్షులుగా దుగ్గిపోగు యోహన్, ఎన్‌జే సైమన్, కార్యదర్శిగా జె.విలేశ్‌బాబు, కోశాధికారిగా టి.సుధాకర్, పలువురు సంయుక్త కార్యదర్శులు, ఈసీ సభ్యులను ఎన్నుకున్నారు. జీవన్ కుమార్ మాట్లాడుతూ.. జీవో నంబర్ 34 ప్రకారం పాస్టర్లకు గౌరవ వేతనం అందజేయాలన్నారు. పాస్టర్లు, క్రైస్తవ మందిరాలపై దాడుల నివారణకు చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.

ఏలూరు సినిమాలు

అంబిక డీలక్స్	బాహుబలి ఎపిక్
అంబిక మినీ	కాంతార - 2
సాయిబాలాజీ	తెలుసు కదా
బాలాజీ	బాహుబలి ఎపిక్
సత్యనారాయణ స్క్రీన్ 1	ధామా
సత్యనారాయణ స్క్రీన్ 2	డ్యూడ్
సత్యనారాయణ స్క్రీన్ 3	మాస్ జాతర
విజయలక్ష్మి వీమ్యాక్స్ 1	విద్రోహి
విజయలక్ష్మి వీమ్యాక్స్ 2	బైసన్
విజయలక్ష్మి వీమ్యాక్స్ 3	కర్మణ్యే వాధికారస్తే
ఎస్వీసీ మల్టీప్లెక్స్ స్క్రీన్ 1	మాస్ జాతర
ఎస్వీసీ మల్టీప్లెక్స్ స్క్రీన్ 2	తెలుసు కదా
ఎస్వీసీ మల్టీప్లెక్స్ స్క్రీన్ 3	మిత్ర మండలి
ఎస్వీసీ మల్టీప్లెక్స్ స్క్రీన్ 4	బాహుబలి ఎపిక్

(c) eenadu

పోలవరం
• పోలవరం • చింతలపూడి

హనుమకు లక్ష గులాబీలతో అర్చన

జంగారెడ్డిగూడెం గ్రామీణ, న్యూస్‌టుడే: జంగారెడ్డిగూడెం మండలం గురవాయిగూడెం మద్ది ఆంజనేయస్వామి ఆలయంలో కార్తిక బుధవారం సందర్భంగా లక్ష గులాబీలతో అర్చన కార్యక్రమాన్ని ఆలయ అర్చకులు, వేదపండితులు శాస్త్రోక్తంగా నిర్వహించారు. బుధవారం ఒక్కరోజే వివిధ సేవల రూపేణా రూ.1,59,761 ఆదాయం సమకూరినట్లు ఈవో ఆర్వీ చందన తెలిపారు.

సమర్థ సేవలందించండి: ఎస్పీ

ఏలూరు నేరవార్తలు, న్యూస్‌టుడే: నేరాల నియంత్రణలో సమర్థ సేవలందించాలని ఎస్పీ ప్రతాప్ శివకిశోర్ ఏఎస్పీ సుస్మితకు సూచించారు. జంగారెడ్డిగూడెం ఏఎస్పీగా బాధ్యతలు స్వీకరించిన ఆమె.. బుధవారం జిల్లా పోలీసు కార్యాలయంలో ఎస్పీని మర్యాదపూర్వకంగా కలిశారు. జంగారెడ్డిగూడెం ప్రాంతంలోని ప్రజా సమస్యలు తెలుసుకుని, వాటి పరిష్కరించాలని చొరవ చూపాలన్నారు. సమర్థ అధికారిణిగా పేరు తెచ్చుకొని.. పోలీసుల ప్రతిష్ఠ పెంచాలని ఆయన దిశానిర్దేశం చేశారు.

ప్రతాప్ శివకిశోర్‌కు మొక్క ఇస్తున్న ఏఎస్పీ సుస్మిత

నూకాలమ్మకు 250 గ్రాముల వెండి సమర్పణ

జంగారెడ్డిగూడెం, న్యూస్‌టుడే: జంగారెడ్డిగూడెం నూకాలమ్మకు పట్టణానికి చెందిన దార సత్యనారాయణమూర్తి, ఆయన కుటుంబ సభ్యులు 250 గ్రాముల వెండిని బుధవారం అందజేశారని ఆలయ శాశ్వత కమిటీ ఛైర్మన్ రాజాన సత్యనారాయణ తెలిపారు. ఈ సందర్భంగా సత్యనారాయణమూర్తి, శారద దంపతులను ఘనంగా సత్కరించారు.

స్వామి వారికి ఇత్తడి కుందులు..

పోలవరం, న్యూస్‌టుడే: బోడిగూడెం గ్రామంలోని పారిజాతగిరి కొండపై ఉన్న వెంకటేశ్వరస్వామి ఆలయానికి పోలవరానికి చెందిన ఎం.వెంకటరమణ, పృథ్వీకుమార్‌లు రూ.25 వేల విలువైన ఇత్తడి కుందులు బుధవారం అందజేశారు. వారితో ఆలయ అర్చకులు ప్రత్యేక పూజలు చేయించి, తీర్థ ప్రసాదాలు అందజేశారు.

నేడు విద్యుత్తు సరఫరా నిలిపివేత

జీలుగుమిల్లి (బుట్టాయగూడెం), న్యూస్‌టుడే: జాతీయ రహదారి విస్తరణ పనుల నేపథ్యంలో స్తంభాల మార్పు దృష్ట్యా జీలుగుమిల్లి టౌన్, తాటియాకులగూడెం ఫీడర్ల పరిధిలో గురువారం ఉదయం 9 నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు విద్యుత్తు సరఫరా నిలిపివేయనున్నట్లు విద్యుత్తు శాఖ జంగారెడ్డిగూడెం ఈఈ పీర్ అహ్మద్‌ఖాన్ తెలిపారు.

ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సమావేశం

బుట్టాయగూడెం, న్యూస్‌టుడే: బుట్టాయగూడెం సామాజిక ఆరోగ్య కేంద్రం అభివృద్ధి కమిటీ సమావేశాన్ని కమిటీ కన్వీనర్, ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ వసుంధర అధ్యక్షతన బుధవారం నిర్వహించారు. ఆసుపత్రి అభివృద్ధి, నిధుల వెచ్చింపు తదితర అంశాలపై చర్చించారు. జనసేన ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా ప్రధాన కార్యదర్శి కరాటం సాయిచంద్రమోహన్, కమిటీ సభ్యులు, ఆసుపత్రి వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

అందుబాటులో కొనుగోలు కేంద్రాలు

జీలుగుమిల్లి (బుట్టాయగూడెం), న్యూస్‌టుడే: అందుబాటులో ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి రైతులకు తోడ్పాటు అందించనున్నట్లు మండల వ్యవసాయాధికారి కె.గంగారావు తెలిపారు. తాటియాకులగూడెం, మడకంవారిగూడెం గ్రామాల్లో బుధవారం పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. రైతులకు పంటల సాగులో పలు సూచనలు ఇచ్చారు.

ఏఎస్పీని కలిసిన నాయకులు

జంగారెడ్డిగూడెం, న్యూస్‌టుడే: జంగారెడ్డిగూడెం ఏఎస్పీగా నూతనంగా బాధ్యతలు చేపట్టిన సుస్మిత రామనాథన్‌ను తెదేపా నాయకులు బుధవారం మర్యాద పూర్వకంగా కలిశారు. కొండ్రెడ్డి కిశోర్, నంబూరి రామచంద్రరాజు, చిట్టిబోయిన రామలింగేశ్వరరావు, పరిమి సత్యనారాయణ, పాతూరి అంబేడ్కర్ తదితరులు ఏఎస్పీని కలిసి పుష్పగుచ్ఛం అందించారు.

గురుకులం బ్యాండ్.. ఓ బ్రాండ్..

• రాష్ట్రస్థాయిలో రాణించిన విద్యార్థినులు • సౌత్‌జోన్ పోటీలకు ఎంపిక

జంగారెడ్డిగూడెం, న్యూస్‌టుడే:

జంగారెడ్డిగూడెం డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ గురుకులం పైప్‌బ్యాండ్ వాయిద్య బృందం రాష్ట్రంలోనే ఓ బ్రాండ్‌గా నిలిచింది. మిలటరీ, సైనిక వందనం, స్వాతంత్ర్య, గణతంత్ర వేడుకల్లో పాశ్చాత్య వాయిద్య పరికరాలతో సంగీతం వినిపించే పైప్ బ్యాండ్ బృందాన్ని ఈ గురుకులం సొంతంగా సమకూర్చుకుంది. సుమారు రూ.3.50 లక్షలు వెచ్చించి సంగీత వాయిద్య పరికరాలు, డ్రమ్స్ కొనడమే కాదు, ప్రత్యేకంగా గురువును నియమించుకొని 33 మందికి శిక్షణ ఇచ్చి బ్యాండ్‌గా ఏర్పడ్డారు.

॥ రాష్ట్రాలతో..

పైప్ బ్యాండ్ రాష్ట్రస్థాయి పోటీలు విజయవాడలో ఇటీవల జరిగాయి. ఈ గురుకులం బ్యాండ్ జట్టు ప్రథమ స్థానంలో నిలిచింది. 11 రాష్ట్రాలతో డిసెంబరులో జరిగే సౌత్‌జోన్ పోటీలకు ఎంపికైంది.

● ఒకసారి పైప్ బ్యాండ్ ఏర్పాటైతే దీర్ఘ కాలం కొనసాగుతుంది. పాఠశాలలో వివిధ తరగతుల్లోని సుమారు 50 మంది వరకు ఇప్పుడు నేర్చుకున్నారు. వీరు ఇతర విద్యార్థులు, ఏటా వచ్చే జూనియర్స్‌కు నేర్పుతారు. సీనియర్స్ వెళ్లినా, జూనియర్స్‌తో ఈ బృందం కలకాలం ఉంటుంది.

ముగ్గురి కృషి...

కొద్ది నెలల్లో పీడీ కడియాల విజయలక్ష్మి పదవీ విరమణ చేయనున్నారు. తన గుర్తుగా విద్యా సంస్థకు ఏదో ఒకటి చేయాలన్న తపనతో బ్యాండ్ కోసం కృషి చేశారు. సుమారు రూ.2లక్షలు సొంతంగా ఇచ్చారు. మిగిలిన మొత్తాన్ని తల్లిదండ్రులు, దాతల నుంచి సేకరించారు. ఈమె సంకల్పానికి కార్యరూపం ఇచ్చి ప్రిన్సిపల్ గంగాభవానీ సహకారం అందించారు. విద్యార్థినులకు శిక్షణ సక్రమంగా జరగడంలో పీఈటీ అరుణకుమారి కృషి చేశారు. ఈ ముగ్గురి పట్టుదలే ఈ ఖ్యాతికి కారణం.

పోటీలో పాల్గొన్న అంబేడ్కర్ గురుకులం బాలికలు

తొలి ప్రయత్నంలోనే...

మేము నేర్చుకున్నది ఈ ఏడాదే. తొలి ప్రయత్నంలోనే రాష్ట్రంలో ప్రథమంలో నిలిచాం. సౌత్‌జోన్‌లో కూడా ప్రతిభ చూపుతాం.
- కలపాల ప్రిన్సి, బ్యాండ్ కమాండర్

ముఖ్యభూమిక..

బ్యాండ్‌లో ఛాంటర్స్‌ది ముఖ్య భూమిక. వేలాది మంది మధ్య మేము చక్కగా ప్రదర్శన ఇచ్చాం. మరింత ప్రతిభ చూపుతాం.
- డి.ప్రత్యేష, ఎ.అగస్య, ఎ.నిషిత

డ్రమ్స్‌తో...

ఛాంటర్స్ వాయిద్యాలకు అనుగుణంగా మేము డ్రమ్స్ వాయించాం. అందరూ మెచ్చుకోవడం సంతోషంగా ఉంది. సౌత్‌జోన్‌లో కూడా నెగ్గితే వచ్చే సర్టిఫికెట్స్‌కు చాలా విలువ ఉంటుంది. - ముప్పిడి ప్రవల్లిక, బొల్లిపాము ప్రీతిక (డ్రమ్మర్స్)

10 AM to 1 PM
మేమున్నాం.. మీకు తోడుగా..
జంగారెడ్డిగూడెం: 80085 74478
కొయ్యలగూడెం: 80085 74947
చింతలపూడి: 76759 19086

కొయ్యలగూడెం గ్రామీణ, న్యూస్‌టుడే: ? చెత్తను వ్యర్థాలను డంపింగ్‌యార్డుకు తరలించకుండా రహదారి పక్కనే తగలబెడుతున్నారు. - శ్రీను, రాజవరం

✔ ప్లాస్టిక్, గాజు వ్యర్థాలను సంపద కేంద్రానికి తరలిస్తున్నాం. ఎందుకూ పనికిరాని చెత్తను తగులబెడుతున్నాం. రహదారి పక్కన చెత్తను పారబోయకుండా చర్యలు తీసుకుంటున్నాం. - రాజవరం పంచాయతీ కార్యదర్శి, రాజవరం

రేషన్ దుకాణాలకు చేరిన బియ్యం

జంగారెడ్డిగూడెం, న్యూస్‌టుడే: జంగారెడ్డిగూడెంలో రేషన్ చేరని దుకాణాలకు బుధవారం సరుకులు అందజేశారు. అర్బన్‌లో 5 దుకాణాలు, గ్రామీణ మండలంలో మరి కొన్ని దుకాణాలకు రేషన్ అందలేదు. దీనిపై 'దుకాణాలకు ఇంకా చేరని రేషన్' శీర్షికన 'ఈనాడు'లో బుధవారం ప్రచురితమైన కథనానికి పౌరసరఫరాల అధికారులు స్పందించారు. దుకాణాలకు సరకులు చేర్చి పంపిణీకి చర్యలు తీసుకున్నారు.

కరపత్రాలను ఆవిష్కరిస్తున్న రోషన్ కుమార్

పత్తి రైతులకు అండగా ఉంటాం: ఎమ్మెల్యే

చింతలపూడి (జంగారెడ్డిగూడెం పట్టణం), న్యూస్‌టుడే: పత్తి రైతులకు కూటమి ప్రభుత్వం అండగా ఉంటుందని చింతలపూడి ఎమ్మెల్యే సొంగా రోషన్ కుమార్ అన్నారు. చింతలపూడిలోని ఆయన కార్యాలయంలో పత్తి రైతుల సూచనలపై రూపొందించిన కరపత్రాలను ఆయన బుధవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా(సీసీఐ) సంస్థ ద్వారా 2025-26 సీజన్‌లో రైతులు పండించిన పత్తికి కనీస మద్దతు ధర కల్పించి కొనుగోలు చేస్తామని తెలిపారు. చింతలపూడి వ్యవసాయ మార్కెట్‌యార్డు పరిధిలోని జంగారెడ్డిగూడెం సబ్ యార్డు వద్ద సీసీఐ కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించినట్లు ఎమ్మెల్యే వెల్లడించారు. కార్యక్రమంలో మార్కెట్ యార్డు ఛైర్మన్ చీదరాల దుర్గాపార్వతి, వ్యవసాయశాఖ ఏడీ కె.మెహరాజ్ బాషా, ఎఫ్ఏసీ పి.గాంధీ, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

సహాయ నిధి అందజేత.. చింతలపూడి, న్యూస్‌టుడే: ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి 27 మందికి రూ.12.82 లక్షలు సహాయాన్ని చింతలపూడి ఎమ్మెల్యే సొంగా రోషన్‌కుమార్ బుధవారం అందజేశారు. స్థానిక క్యాంప్ కార్యాలయంలో బుధవారం ఉదయం సహాయ నిధి చెక్కులను లబ్ధిదారులకు ఎమ్మెల్యే అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఆపదలో ఉన్న ప్రతి ఒక్కరిని ఆదుకుంటోందని చెప్పారు.

జంగారెడ్డిగూడెంలో పోలీసు కవాతు

జంగారెడ్డిగూడెం పట్టణం, న్యూస్‌టుడే: జంగారెడ్డిగూడెం పట్టణంలో బుధవారం సాయంత్రం పోలీసుశాఖ ఆధ్వర్యంలో పోలీసు కవాతు నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ ఎంవీ సుభాష్ మాట్లాడుతూ... ప్రజలకు ఎల్లవేళలా పోలీసులు అందుబాటులో ఉంటారని, వారిలో ధైర్యాన్ని నింపాలని కవాతు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పట్టణంలోని ప్రధాన రహదారుల వెంబడి అస్తవ్యస్తంగా నిలుపుదల చేసిన వాహనాలను తీయించి, దుకాణదారులు, ప్రజలకు పలు సూచనలు చేశారు. జంగారెడ్డిగూడెం ఎస్సై ఎన్.వీరప్రసాద్, ట్రాఫిక్ ఎస్సై ఎం.కుటుంబరావు, శిక్షణ ఎస్సై హరి గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

అన్ని గ్రామాల అభివృద్ధే లక్ష్యం

పనులు ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే మద్దిపాటి

ద్వారకాతిరుమల, న్యూస్‌టుడే: అన్ని గ్రామాల అభివృద్ధే లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని గోపాలపురం ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు అన్నారు. ద్వారకాతిరుమల మండలంలోని బుట్టాయిగూడెం, పి.కన్నాపురం, పంగిడిగూడెం, తిరుమలంపాలెం, రామన్నగూడెం పంచాయతీలలో సుమారు రూ.9.50 కోట్లతో బీటీ రోడ్లు, సీసీ రోడ్ల నిర్మాణానికి, దేవినేనివారిగూడెం వద్ద గుర్రాల వాగుపై బ్రిడ్జి నిర్మాణానికి, రామన్నగూడెంలో రావుల చెరువు అభివృద్ధి పనులకు బుధవారం భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడారు. కూటమి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

మత్స్యకారులకు సరకులు అందిస్తున్న బాలరాజు

ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

టి.నరసాపురం, పోలవరం, న్యూస్‌టుడే: ప్రజలందరి సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే చిర్రి బాలరాజు అన్నారు. ఇటీవల మొంథా తుపానుకు ఇబ్బంది పడిన బొర్రంపాలెం, సింగరాయిపాలెం, మధ్యాహ్నపువారిగూడెంలోని 326 మత్స్యకార కుటుంబాలకు బుధవారం ఆయన బియ్యం, నిత్యావసర సరకులను అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడారు. పోలవరం మండలంలో 346 మత్స్యకార కుటుంబాలకు నిత్యావసరాలు అందజేసినట్లు తహసీల్దార్ సాయిరాజు చెప్పారు.

రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక

జంగారెడ్డిగూడెం గ్రామీణ, న్యూస్‌టుడే: జంగారెడ్డిగూడెం మండలం తాడువాయి జడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులు రాష్ట్రస్థాయి ఫుట్‌బాల్ పోటీలకు ఎంపికయ్యారు. ఈ నెల 4న దేవరపల్లిలో జరిగిన జిల్లాస్థాయి ఫుట్‌బాల్ పోటీల్లో అండర్ 14, 17 విభాగాల్లో తాడువాయి ఉన్నత పాఠశాలకు చెందిన జె.కీర్తన, కె.కార్తీక్, బి.లక్ష్మిప్రియ, జె.ఈశ్వర్‌లు ఎంపికయ్యారని పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఎస్వీఎల్ నరసమాంబ తెలిపారు. వీరు ఈ నెల 19 నుంచి 21 వరకూ అన్నమయ్య జిల్లాలో జరిగే రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొంటారని ఆమె తెలిపారు.

కామవరపుకోట, న్యూస్‌టుడే: కామవరపుకోట మండలం ఆడమిల్లి జడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులు పది మంది రాష్ట్రస్థాయి సాఫ్ట్ బాల్, బేస్ బాల్ పోటీలకు ఎంపికయ్యారని హెచ్ఎం గంటా రవిచంద్ర మోహన్ తెలిపారు. ఈ నెల 4న పెదవేగి పాఠశాలలో జిల్లా స్థాయిలో అండర్-14 విభాగంలో జరిగిన సాఫ్ట్ బాల్ పోటీల్లో ముగ్గురు, బేస్ బాల్ పోటీలకు నలుగురు, అండర్-17 విభాగం సాఫ్ట్ బాల్‌కు ఇద్దరు, బేస్ బాల్‌కు ఒక విద్యార్థి ఎంపికయ్యారని చెప్పారు.

బుట్టాయగూడెం, న్యూస్‌టుడే: స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో పెదవేగి గురుకుల పాఠశాలలో జిల్లా స్థాయి సాఫ్ట్‌బాల్ ఎంపిక పోటీల్లో బుట్టాయగూడెం జడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. అండర్-14 విభాగంలో కాకా చైతన్య (9వ తరగతి), అండర్-17 విభాగంలో పాలా రమ్య (9వ తరగతి) రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారని ప్రధానోపాధ్యాయురాలు కొర్సా సుబ్బలక్ష్మి తెలిపారు.

అఖండం.. అమోఘం!

జంగారెడ్డిగూడెం: రావిచెట్టు వద్ద దీపాలు వెలిగిస్తున్న భక్తులు

న్యూస్‌టుడే బృందం: కార్తిక పౌర్ణమి సందర్భంగా బుధవారం చింతలపూడి, పోలవరం నియోజకవర్గాల్లోని అన్ని శైవ క్షేత్రాలు, ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి. పట్టిసీమ వద్ద అఖండ గోదావరి మధ్యలోని భద్రకాళీ సమేత వీరేశ్వరస్వామికి అర్చకులు మహాన్యాస పూర్వక ఏకాదశి రుద్రాభిషేకం, లక్షబిల్వార్చన జరిపారు. భద్రకాళీ అమ్మవారికి సహస్ర కుంకుమార్చన చేశారు. భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి స్వామి, అమ్మవార్లను దర్శించి, కార్తిక దీపాలు వెలిగించారు. రాత్రి వీరేశ్వరస్వామిని అలంకరించిన పడవపై ఉంచి నది దాటించి పల్లకిలో పట్టిసీమ గ్రామంలోని రామాలయం వద్ద జ్వాల తోరణం నిర్వహించారు. బుట్టాయగూడెం మండలం కామవరం అడవిలోని గుబ్బల మంగమ్మ గుడి వద్ద దీపోత్సవాన్ని నిర్వహించారు. ద్వారకాతిరుమల కుంకుళ్లమ్మ ఆలయంలో బుధవారం రాత్రి జ్యోతిర్లింగార్చన నిర్వహించారు. ముందుగా ఆలయ ప్రాంగణాన్ని కార్తిక దీపాలతో నింపారు. కామవరపుకోట మండలంలో ప్రాచీనమైన తడికలపూడి గాంగేశ్వరాలయం, వీరభద్రస్వామి ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి. గుంటుపల్లి బౌద్ధారామాల్లోని ప్రధాన స్తూపం, ధర్మలింగేశ్వరుని వద్ద భక్తులు దీపాలు వెలిగించారు.

← కృష్ణారావు పేట రామాలయంలో దీప కాంతులు

మక్కినవారి గూడెంలో మహాశివుడు

సుజలం.. అందని దైన్యం!

• చెలమ నీరే పన్నీరు • వ్యాధుల బారిన పడుతున్న వైనం

తెరచుకోని రామవరం శుద్ధిజల కేంద్రం

వేలేరుపాడు, న్యూస్‌టుడే:

వేలేరుపాడు మండలంలోని వివిధ గ్రామాల ప్రజలకు శుద్ధిజలం అందించేందుకు 2018లో తెదేపా ప్రభుత్వ హయాంలో రూ.లక్షలు వెచ్చించి ఏర్పాటు చేసిన శుద్ధిజల కేంద్రాలు మరమ్మతులకు గురయ్యాయి. దీంతో గోదావరి, పెదవాగు పరీవాహకంలోని ఆయా గ్రామాల గిరిజనులు వాగులు, వంకలు, చేతిపంపులపై ఆధారపడి గొంతు తడుపుకొంటున్నారు. కలుషిత నీటిని తాగి వ్యాధుల బారిన పడి ప్రాణాల మీదకు తెచ్చుకుంటున్నారు.

చేతులెత్తేశారు.. గోదావరి, పెదవాగు పరీవాహకంలోని కొయిదా, కట్కూరు, నార్లవరం, తిరుమలాపురం, తాట్కూరుగొమ్ము, రేపాకగొమ్ము, రామవరం, మేడేపల్లి, రుద్రంకోట పంచాయతీల పరిధిలోని అన్ని గ్రామాల్లో ప్రజలు చేతిపంపులు, చెలమ నీటిని తాగుతున్నారు. దీంతో డెంగీ, మలేరియా, టైఫాయిడ్ వంటి ప్రాణాంతక జ్వరాలతోపాటు చర్మ వ్యాధుల బారిన పడుతున్నారు. ఈక్రమంలో అప్పటి తెదేపా ప్రభుత్వ హయాంలో ఎన్టీఆర్ సుజల స్రవంతి పథకం పేరుతో ఒక్కో దానికి రూ.2.18 లక్షలు కేటాయించి తొమ్మిది శుద్ధిజల కేంద్రాలను ఏర్పాటు చేశారు. అనంతరం గత వైకాపా ప్రభుత్వ ఐదేళ్ల పాలనలో వాటి నిర్వహణ పట్టించుకోకపోవడంతో అవన్నీ మూలనపడ్డాయి. రుద్రంకోటలో మాత్రమే గత కొన్ని నెలలుగా శుద్ధిజలం అందిస్తున్నారు. రేపాకగొమ్ము పంచాయతీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన శుద్ధిజల కేంద్రాన్ని సచివాలయ సిబ్బంది విధుల కోసం పూర్తిగా ఎత్తేశారు.

అల్లూరినగర్ గిరిజనుల ఇక్కట్లు

పట్టించుకోవడం లేదు..

గ్రామంలోని వారందరికీ శుద్ధిజలం అందించేందుకు ఏర్పాటు చేసిన ప్లాంట్ కొన్నేళ్లుగా పని చేయడం లేదు. సంబంధిత అధికారులకు ఎన్నిసార్లు మొరపెట్టుకున్నా.. ఫలితం లేకుండా పోతోంది. దీంతో చేసేది లేక ఇంటిల్లపాదీ తాగునీటి కోసం పెదవాగుకు వెళ్తున్నాం. - రమేశ్, కోయమాదారం

ఇబ్బందులు పడుతున్నాం

తరచూ తాగునీటి పథకం మరమ్మతులకు గురవుతుండటంతో నీటి కోసం పడరాని పాట్లు పడుతున్నాం. గ్రామంలోని రెండు చేతిపంపుల నుంచి చిలుము నీరు వస్తుండటంతో చేసేది లేక రూ.20తో తాగునీటి క్యాన్ కొనుగోలు చేసి దాహార్తి తీర్చుకుంటున్నాం. - కె.లక్ష్మణరావు, అల్లూరినగర్

వెంటనే అందుబాటులోకి తెస్తాం..

'మండలంలోని వివిధ గ్రామాల్లో మరమ్మతులకు గురైన శుద్ధిజల కేంద్రాలను అందుబాటులోకి తెచ్చి ప్రజలకు మంచినీరు అందిస్తాం' అని ఎంపీడీవో ఎం.శ్రీహరి తెలిపారు.

అమరవీరుల ఆశయ సాధనకు కృషి

బుట్టాయగూడెం, న్యూస్‌టుడే: అమరవీరుల ఆశయ సాధనకు యువత కృషి చేయాలని సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ధర్మల సురేశ్ పిలుపునిచ్చారు. బుట్టాయగూడెంలో ఆ పార్టీ ఆధ్వర్యంలో అమరవీరుల స్మారక సభను జిల్లా నాయకుడు తగరం బాబూరావు అధ్యక్షతన బుధవారం నిర్వహించారు. స్తూపం వద్ద పార్టీ పతాకాన్ని ఆవిష్కరించి, అమరవీరులకు జోహార్లు అర్పించారు. ఈ సందర్భంగా సురేశ్ మాట్లాడారు.

ఉత్తమ సస్యరక్షణ తప్పనిసరి

లింగపాలెం (జంగారెడ్డిగూడెం పట్టణం), న్యూస్‌టుడే: అధిక వర్షాలతో పత్తి పంటకు ఇబ్బందులు తలెత్తకుండా ఉత్తమ సస్యరక్షణ చర్యలు చేపట్టాలని చింతలపూడి సహాయ వ్యవసాయ సంచాలకులు వై.సుబ్బారావు తెలిపారు. లింగపాలెం మండలంలోని రంగాపురం, కె.గోకవరం గ్రామాల్లో 'పొలం పిలుస్తోంది' కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సాగు చేసే పంటను విధిగా ఈ-పంటలో రైతులు నమోదు చేసుకోవాలని సూచించారు.

మందులు లేవు.. ఉన్నా పనిచేయవు..!

ఆర్టీసీ బస్సుల్లో కనిపించని ఫస్ట్ ఎయిడ్ కిట్లు

జంగారెడ్డిగూడెం, న్యూస్‌టుడే: ఆర్టీసీ బస్సుల్లో ఎక్కడా ఫస్ట్ ఎయిడ్ కిట్‌లు కనిపించడం లేదు. అయితే ఆర్టీసీ అధికారులు ఈ కిట్‌ల విషయంలో రూటు మార్చారు. వీటిని కండక్టర్ల వద్ద ఉంచుతున్నామని చెబుతున్నారు. కండక్టర్లు వారి ట్రేబాక్స్‌లలో కాటన్, అయింట్‌మెంట్ తదితరాలు ఉంచుతున్నారు. అవసరమైన సమయాల్లో వీటిని కండక్టర్లు వినియోగిస్తారని జంగారెడ్డిగూడెం ఆర్టీసీ డీఎం గంగాధరరావు తెలిపారు. జంగారెడ్డిగూడెం డిపోలో బుధవారం పరిశీలన చేయగా చాలా బస్సుల్లో ఫస్ట్ ఎయిడ్ బాక్స్‌లు ఖాళీగా కనిపించాయి. జంగారెడ్డిగూడెం డిపో పరిధిలో 86 బస్సులు ఉండగా.. దాదాపు అన్నింటిలోనూ ఇదే పరిస్థితి. కండక్టర్ల వద్ద ఉన్న వాటిలో కూడా కాలం చెల్లిన మందులు ఉండటం గమనార్హం.

మందులు లేని బాక్సు ఇలా..

కిట్ చూపుతున్న కండక్టర్

ప్రకృతి వ్యవసాయానికి ప్రోత్సాహం

కషాయాలు తయారీపై అవగాహన కల్పిస్తున్న గోపాలకృష్ణమూర్తి

ద్వారకాతిరుమల, న్యూస్‌టుడే: దేశంలో ప్రజల ఆరోగ్యాన్ని కాపాడేందుకు ప్రకృతి వ్యవసాయాన్ని ప్రోత్సహించే దిశగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అడుగులు వేస్తున్నాయని ఏపీసీఎన్ఎఫ్ డీపీఎం బి.వెంకటేష్ అన్నారు. ద్వారకాతిరుమల మండలం గుండుగొలనుకుంట శ్రీసుబ్రహ్మణ్యేశ్వర బయో రీసోర్స్, శిక్షణ కేంద్రంలో ఎన్ఎంఎన్ఎఫ్ ప్రాజెక్ట్ ద్వారా ఎంపికైన 100 మంది ఐసీఆర్పీలకు శిక్షణ కార్యక్రమం బుధవారం జరిగింది. ముందుగా గ్రామంలో ప్రకృతి వ్యవసాయ క్షేత్రాలను వారు సందర్శించారు. ఈ సందర్భంగా డీపీఎం మాట్లాడారు. ప్రకృతి వ్యవసాయంలో ఉత్తమ రైతు అవార్డు గ్రహీత ఒబిలిశెట్టి గోపాల కృష్ణమూర్తి ఆధ్వర్యంలో కషాయాలు, జీవామృతం, పంచగవ్య, కోడిగుడ్డు నిమ్మరసం ద్రావణం వంటివి ప్రయోగాత్మకంగా తయారు చేసి అవగాహన కల్పించారు.

సమస్యలు పరిష్కరించాలని వినతి



డీడీకి వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

బుట్టాయగూడెం, న్యూస్‌టుడే: గిరిజన సంక్షేమ వసతి గృహాల్లో విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి కె.లెనిన్ కోరారు. కేఆర్‌పురం ఐటీడీఏలో బుధవారం జరిగిన గిరిజన దర్బార్‌లో గిరిజన సంక్షేమ శాఖ డీడీ జగన్నాథంకు వినతిపత్రం అందజేశారు. బుట్టాయగూడెంలోని గిరిజన సంక్షేమ బాలుర కళాశాల వసతిగృహానికి మంజూరైన భవనాన్ని నిర్మించాలన్నారు. బర్రింకలపాడులో వసతిగృహానికి ప్రహరీ నిర్మించాలని కోరారు.

వినతుల వెల్లువ.. ఐటీడీఏ వద్ద పీవో రాములు నాయక్ గిరిజన దర్బార్ నిర్వహించి గిరిజనుల నుంచి అర్జీలు స్వీకరించారు. గ్రామాల్లో సమస్యలు పరిష్కరించాలని 10, నిర్వాసితుల సమస్యల పరిష్కారం కోరుతూ 15 వినతులు వచ్చినట్లు అధికారులు తెలిపారు.

అధికారిపై చర్యలు తీసుకోండి

బుట్టాయగూడెం, న్యూస్‌టుడే: పోలవరం నిర్వాసితుల పరిహారం విషయంలో అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటున్న అధికారిపై చర్యలు తీసుకోవాలని సీపీఎం మండల కార్యదర్శి తెల్లం రామకృష్ణ కోరారు. బుట్టాయగూడెంలో పార్టీ నాయకుల సమావేశాన్ని సీనియర్ నాయకుడు పోలోజు నాగేశ్వరరావు అధ్యక్షతన బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు.

'పదవులు ఇవ్వడం సరికాదు'

టి.నరసాపురం, న్యూస్‌టుడే: కార్యకర్తల అభిప్రాయ సేకరణ చేయకుండా వైకాపా మండల, నియోజకవర్గస్థాయి నాయకులు ఏకపక్షంగా తమకు కావాల్సిన వారికి పార్టీ పదవులు కట్టబెట్టడం సరికాదని బొర్రంపాలెంలో ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు బుధవారం నిరసన వ్యక్తం చేశారు.

దస్త్రాల పరిశీలన

చింతలపూడి, న్యూస్‌టుడే: వార్షిక తనిఖీల్లో భాగంగా పట్టణంలోని పశుసంవర్ధక శాఖ కార్యాలయాన్ని ఆ శాఖ జేడీ ప్రసాద రాజు బుధవారం సందర్శించారు. అనంతరం కార్యాలయంలోని దస్త్రాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం పశుసంవర్ధక శాఖ ద్వారా అందించే ప్రతి పథకం పాడి రైతులకు అందేలా విస్తృతంగా ప్రచారం చేయాలని సూచించారు. ఆయనతోపాటు ఏడీ లింగయ్య ఉన్నారు.

పరివర్తకాల ఏర్పాటు

కొయ్యలగూడెం గ్రామీణ, న్యూస్‌టుడే: పరింపూడి పరిధిలోని ప్రాంతాల్లో లోవోల్టేజీ సమస్యలకు పరిష్కారం లభించింది. ఎమ్మెల్యే చిర్రి బాలరాజు చొరవతో సుమారు రూ.18లక్షల విలువతో రెండు ప్రాంతాల్లో పరివర్తకాలు, స్తంభాలను ఏర్పాటు చేసినట్లు సర్పంచి ముప్పిడి విజయకుమారి బుధవారం తెలిపారు.

జల్లేరు జలాశయానికి మల్లయ్య పేరు పెట్టండి

చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న సంఘాల నాయకులు

బుట్టాయగూడెం, న్యూస్‌టుడే: ఆదివాసీ సంక్షేమ పరిషత్తు జిల్లా గౌరవ అధ్యక్షుడిగా పనిచేస్తూ ఇటీవల మృతి చెందిన జీడిపూడికి చెందిన సోదెం మల్లయ్య పేరును అలివేరు వద్ద గుబ్బలమంగమ్మ జల్లేరు జలాశయానికి పెట్టాలని ఆ సంఘం రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కాకి మధు, కుంజా శ్రీను కోరారు. ఆదివాసీ సంఘాల ఆధ్వర్యంలో జీడిపూడిలో మల్లయ్య సంతాప సభను బుధవారం నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వీరు మాట్లాడారు.

ట్రావెల్స్ బస్సుల్లో తనిఖీలు

ద్వారకాతిరుమల, న్యూస్‌టుడే: ద్వారకాతిరుమలలో అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ రవిగోపాల్ మంగళవారం రాత్రి ద్వారకాతిరుమల నుంచి హైదరాబాద్ వెళ్తున్న ట్రావెల్స్ బస్సులను తనిఖీ చేశారు. వాటిలోని రికార్డులను పరిశీలించారు.

ఉపాధి పనుల గుర్తింపునకు గ్రామ సభలు

కొయ్యలగూడెం, న్యూస్‌టుడే: కొయ్యలగూడెం మండలంలోని అన్ని గ్రామాల్లో 2026-27 ఏడాదికి సంబంధించి చేపట్టబోయే ఉపాధి పనుల గుర్తింపునకు ఈ నెల 6 నుంచి 18వ తేదీ వరకూ గ్రామ సభలు నిర్వహిస్తున్నట్లు ఎన్ఆర్ఈజీఎస్ ఏపీవో ఎల్.శ్రీనివాసరావు బుధవారం తెలిపారు.

(c) eenadu

నూజివీడు
•నూజివీడు •కైకలూరు

జిల్లా స్థాయి పోటీలకు అర్హత

ముసునూరు, న్యూస్‌టుడే: ముసునూరు బాలికల గురుకుల పాఠశాలకు చెందిన విద్యార్థినులు కబడ్డీ, ఖోఖో జిల్లాస్థాయి పోటీలకు ఎంపికైనట్లు ప్రిన్సిపల్ కె.లక్ష్మీకుమారి, వ్యాయామ ఉపాధ్యాయురాలు జి.నాగమల్లేశ్వరి బుధవారం తెలిపారు. కబడ్డీ పోటీల్లో అండర్-17 విభాగంలో స్నేహలత, భవ్య, మౌనిక, త్రివేణి, అండర్-14 విభాగంలో స్వాతి, అనన్య, శివపార్వతి, సిరి చందన, ఖోఖో పోటీల్లో అండర్-17 విభాగంలో స్నేహలత, సిందూర సోమవారం విస్సన్నపేట మండలం నరసాపురంలో జరిగిన డివిజనల్ పోటీల్లో ప్రతిభ కనబరిచి జిల్లాస్థాయి పోటీలకు ఎంపికైనట్లు తెలిపారు.

ఎంపికైన విద్యార్థినులతో ఉపాధ్యాయులు

రెవెన్యూ మంత్రికి వినతి

నూజివీడు రూరల్, న్యూస్‌టుడే: రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్‌ను బుధవారం సచివాలయంలో నూజివీడు నియోజకవర్గ న్యాయవాదులు కలిసి నూజివీడును ఎన్టీఆర్ జిల్లాలో కలపాలని విన్నవించారు. మంత్రి సానుకూలంగా స్పందించినట్లు బార్ అసోసియేషన్ అధ్యక్షుడు మన్నెం రమేశ్, మాజీ అధ్యక్షుడు సత్యప్రకాశ్, న్యాయవాదులు వైవీ రెడ్డి, మదుపల్లి మధు రవిశంకర్, పలగాని రాంబాబు, తేజ చంద్, జాన్ బాబు, డీఎంవీ.శేఖర్ తెలిపారు. ముఖ్యమంత్రి ఇచ్చిన హామీకి కట్టుబడి ఉన్నట్లు చెప్పారన్నారు.

సత్యప్రసాద్‌తో న్యాయవాదులు

దివ్యాంగులకు సమాజంలో గౌరవం దక్కాలన్నదే కూటమి లక్ష్యం

నూజివీడు రూరల్, న్యూస్‌టుడే: దివ్యాంగులకు సమాజంలో గౌరవం దక్కాలన్నదే కూటమి ప్రభుత్వం లక్ష్యమని రాష్ట్ర గృహ నిర్మాణ సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి తెలిపారు. బుధవారం నూజివీడులోని మంత్రి క్యాంపు కార్యాలయంలో 24 మందికి బ్యాటరీ ట్రై సైకిళ్లను తెదేపా పట్టణ అధ్యక్షుడు మల్లిశెట్టి జగదీశ్‌తో కలిసి మంత్రి పంపిణీ చేశారు. అర్హులైన అందరికి పింఛన్లు, ఉపకరణాలు ఇస్తున్నామని తెలిపారు.

ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల పంపిణీ

నూజివీడు రూరల్, న్యూస్‌టుడే: ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి మంజూరైన రూ. 35.01 లక్షలను 75 మందికి మంత్రి కొలుసు పార్థసారథి పంపిణీ చేశారు. బుధవారం పార్టీ క్యాంపు కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ అభివృద్ధి, సంక్షేమం దిశగా కూటమి ప్రభుత్వం పని చేస్తోందని తెలిపారు.

ప్రజలకు జవాబుదారీగా ఉండాలి

కైకలూరు, న్యూస్‌టుడే: ప్రభుత్వ అధికారులు గ్రామాల్లో సమస్యలను వేగంగా పరిష్కరించి ప్రజలకు జవాబుదారీగా ఉండాల్సిన అవసరం ఉందని ఎంపీడీవో రాజబాబు అన్నారు. బుధవారం మండలంలోని ఆచవరం గ్రామ పంచాయతీ కార్యాలయాన్ని ఆకస్మికంగా సందర్శించారు. పలు దస్త్రాలు, పారిశుద్ధ్య పనులను పరిశీలించారు. అభివృద్ధి పనులపై తీర్మానాలను పరిశీలించారు.

ప్రథమ చికిత్సకు దిక్కులేదు

- ఆర్టీసీ బస్సుల్లో కానరాని మెడికల్ కిట్లు
- ప్రయాణికులకు చిన్న గాయమైనా ఆసుపత్రికి వెళ్లాల్సిందే

ఆగిరిపల్లి, చాట్రాయి, మండవల్లి, ముదినేపల్లి, కైకలూరు, కలిదిండి న్యూస్‌టుడే: ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణ సమయంలో చిన్న గాయమైనా ప్రథమ చికిత్స చేసే పరిస్థితులు కనిపించడం లేదు. మోటారు వాహనాల చట్టం ప్రకారం ఆర్టీసీ బస్సుల్లో ప్రథమ చికిత్స(ఫస్ట్ ఎయిడ్) పెట్టెలు కచ్చితంగా ఉండాలి. 'ఈనాడు' క్షేత్రస్థాయి పరిశీలన చేయగా.. ఆర్టీసీ బస్సుల్లో చాలా వరకు అవి కనిపించలేదు.

- 6 నెలల క్రితం నూజివీడు నుంచి విజయవాడ వెళ్లే ఆర్టీసీ బస్సులో ఓ మహిళ ప్రయాణం చేస్తూ గొల్లపూడి సమీపంలో ప్రమాదవశాత్తు బస్సులో నుండి జారి కింద పడిపోయారు. దాంతో ఆమెకు తీవ్ర గాయాలయ్యాయి. ప్రథమ చికిత్స అందించేందుకు బస్సులో ఫస్ట్ ఎయిడ్ కిట్ లేదు. దాంతో ఆమెను కొన్ని గంటల తరవాత ఆసుపత్రిలో చేర్చగా చికిత్స పొందుతూ మరణించారు.
- చాట్రాయి మండలం కృష్ణారావుపాలెం నుంచి మంగళగిరి ఎయిమ్స్ ఆసుపత్రికి రోగులను తీసుకువెళ్లేందుకు ఏర్పాటు చేసిన బస్సులోనూ ప్రథమ చికిత్స పెట్టెలేదు. ప్రయాణ సమయంలో ఎవరైనా గాయపడితే 35 కి.మీ. దూరంలో ఉన్న నూజివీడు ఏరియా ఆసుపత్రికి తరలించాల్సిన దుస్థితి నెలకొంది.
- మూడు రోజుల కిందట ముదినేపల్లి మండలం గురజ రహదారి వద్ద బస్సులో నుంచి దిగుతూ కాలుజారిన వృద్ధురాలికి గాయాలయ్యాయి. బస్సులో ప్రథమచికిత్స బాక్సు లేక సకాలంలో ప్రథమ చికిత్స చేయకపోవడంతో ఆసుపత్రిలో మంగళవారం మృతిచెందింది.
- కలిదిండి మీదుగా భీమవరం వెళ్తున్న నాలుగు బస్సులను పరిశీలించగా వాటిల్లోను, బస్సులలోపాటు ఎక్స్‌ప్రెస్ సర్వీసులలో బాక్సులు లేని పరిస్థితి.
- ఏలూరు-కైకలూరు-భీమవరం వెళ్లే సర్వీసులలో 6 బస్సులకు గాను మూడు బస్సుల్లో బాక్సులు అందుబాటులో ఉన్నాయి. బాక్సులు ఉన్నా వాటిని తెరిచిన దాఖలాలు ఉండవని డ్రైవర్లు చెప్పడం గమనార్హం. ప్రమాదం జరిగితే మొదటి గంట ఎంతో కీలకం. కాని దగ్గరలోని ఆసుపత్రికి వెళ్లి చికిత్స చేయించుకోవాల్సిందే.

నూజివీడు-విజయవాడ 308 సర్వీసులో లేని ఫస్ట్ ఎయిడ్ పెట్టె

బాక్సులో ఉండాల్సినవి.. అయోడిన్, యాంటీసెప్టిక్ క్రీం, దూది, కత్తెర, కట్టు కట్టేందుకు కాటన్ బ్యాండ్, గాయాలకు ఎలాస్టిక్ వాటర్ ప్రూఫ్ ప్లాస్టర్.

కట్టుకట్టేది ఎవరు
బస్సులో కండక్టర్ ప్రథమ చికిత్స చేయాలి. ప్రస్తుతం ఆసుపత్రికి వెళ్లేవరకు, అంబులెన్స్ ఎక్కేవరకు కనీస వైద్యం అందడం లేదు.

త్వరలో ఏర్పాటుకు చర్యలు..
ప్రస్తుతం ఆర్టీసీ బస్సుల్లో ఉన్న ఫస్ట్ ఎయిడ్ కిట్ల గడువు దాటి పోయింది. ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లి త్వరలో ప్రథమ చికిత్స కిట్లను బస్సుల్లో ఏర్పాటు చేస్తాం. **- ధనాంజనేయులు, డీఎం, నూజివీడు.**

నేడు విద్యుత్తు సరఫరాకు అంతరాయం

ముదినేపల్లి, న్యూస్‌టుడే: ముదినేపల్లి శివారు కొత్తపల్లి సబ్‌స్టేషన్ నుంచి దేవపూడి ఫీడర్ పరిధిలోని గ్రామాలకు గురువారం ఉదయం 7 గంటల నుంచి 12గంటల వరకు విద్యుత్తు సరఫరాలో అంతరాయం కలుగుతుందని ఆ శాఖ ఏఈ పూర్ణచంద్రరావు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. అల్లూరు, రామచంద్రాపురం గ్రామాల్లో విద్యుత్తు తీగలకు మరమ్మతులు, చెట్లు తొలగిస్తారని తెలిపారు. గ్రామాల్లోని గృహ, వాణిజ్య, ఆక్వా విద్యుత్తు వినియోగదారులు సహకరించాలని కోరారు.

పాండురంగా.. పండరినాథా..

ముదినేపల్లి, న్యూస్‌టుడే: కోమర్రులోని పాండురంగ స్వామి కార్తిక మాస వార్షిక కల్యాణ మహోత్సవాలు బుధవారంతో ముగిశాయి. ఈ నెల 1 నుంచి నిర్వహిస్తున్న ఉత్సవాల ముగింపులో భాగంగా స్వామివారికి విశేష అలంకరణ, పూజలు నిర్వహించారు. అర్చకులు అయిలూరి చంద్రశేఖర్ శర్మ ఆధ్వర్యంలో సహస్ర నామ పూజలు నిర్వహించారు. భక్తులు పాల్గొని స్వామి వారి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఆలయ కమిటీ సభ్యులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

తహసీల్దారుకు సత్కారం

ముదినేపల్లి, న్యూస్‌టుడే: ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు చేతుల మీదుగా రెవెన్యూ ఫైటర్ అవార్డు అందుకున్న ముదినేపల్లి తహసీల్దారు లతీఫ్ పాషాను బుధవారం తెదేపా నాయకులు శాలువాలు, పూలమాలలతో సత్కరించారు. తెదేపా మండల అధ్యక్షుడు చల్లగుళ్ల శోభనాద్రి చౌదరి, ప్రధాన కార్యదర్శి బొంగు రవికుమార్ ఆధ్వర్యంలో ఆయనను సత్కరించారు.

లతీఫ్ పాషాను సన్మానించిన నాయకులు

పట్టువస్త్రాలను తీసుకు వస్తున్న పార్థసారథి, ఎంపీపీ శిరీష తదితరులు

వైభవంగా భద్రకాళీ సమేత వీరభద్రుడి కల్యాణం

నూజివీడు రూరల్, న్యూస్‌టుడే: సుంకొల్లులోని భద్రకాళీ సమేత వీరభద్ర స్వామి ఆలయంలో కల్యాణం బుధవారం వైభవంగా జరిగింది. ముఖ్య అతిథిగా హాజరైన మంత్రి కొలుసు పార్థసారథి పట్టు వస్త్రాలను సమర్పించి ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామ పొలిమేర్ల నుంచి గ్రామస్థులు యువత ఆధ్వర్యంలో బాణసంచా కాల్చుతూ, మంత్రికి పుష్పాభిషేకం నిర్వహిస్తూ భారీ ఎత్తున ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ స్వామి ఆశీస్సులు రాష్ట్ర ప్రజలందరిపై ఉండి సుఖ సంతోషాలతో జీవించాలని ఆకాంక్షించారు.

నూజివీడు దుర్గామల్లేశ్వర స్వామిని దర్శించుకునేందుకు బారులు తీరిన భక్తులు

బలివే రామలింగేశ్వరుడు

గోనెపాడు: లింగాకారంలో దీపాలు వెలిగించిన భక్తులు

హరహర మహాదేవ.. శంభో శంకర..!

కార్తిక పౌర్ణమి సందర్భంగా బుధవారం శైవ క్షేత్రాలు భక్తజన సందోహంతో కళకళలాడాయి. హరహర మహాదేవ.. శంభోశంకర అంటూ శివ నామస్మరణతో మార్మోగాయి. కాలువల్లో స్నానాలు ఆచరించి కార్తిక దీపాలు వెలిగించారు. అనంతరం ఆయా ఆలయాల్లో స్వామివారికి విశేష పూజలు, అభిషేకాలు, అర్చనలు చేశారు. కార్తిక దీపాలు వెలిగించి శివ పంచాక్షరి పఠించారు. పంచామృతాలతో అభిషేకాలు నిర్వహించి దీప ధూప నైవేద్యాలు సమర్పించారు. జ్వాలా తోరణాలు వెలిగించారు. **- న్యూస్‌టుడే బృందం**

బలివే రామలింగేశ్వర ఆలయంలో లక్ష దీపార్చన

కోటపాడులో కోదండ రామాలయంలో దీపాలంకరణ

అల్లీనగరంలో దీపాలను వెలిగిస్తున్న భక్తులు

మండవల్లి: లింగాలలో పూజలందుకున్న విశ్వేశ్వర స్వామి

పార్టీ బలోపేతానికి కృషి చేయాలని సూచన

కైకలూరు, న్యూస్‌టుడే: కైకలూరు నియోజకవర్గంలో జనసేన పార్టీని గ్రామస్థాయిలో మరింత బలోపేతం చేసేలా పాటు పడాలని పార్టీ అధిష్ఠానం సూచించినట్లు ఎమ్మెల్సీ జయమంగళ వెంకటరమణ అన్నారు. బుధవారం మంగళగిరి జనసేన పార్టీ కేంద్ర కార్యాలయంలో ఎమ్మెల్సీ పిడుగు హరిప్రసాద్, రాష్ట్ర మైక్రో, స్మాల్, మీడియం ఎంటర్‌ప్రైజెస్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్ తమ్మిరెడ్డి శివశంకరరావుతో సమావేశమయ్యారు. సుమారు 2 గంటల పాటు నియోజకవర్గంలోని నాలుగు మండలాల్లో పార్టీ స్థితిగతులపై చర్చించారు. కూటమి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పాలనను ప్రజలకు చేరువ చేసేలా కార్యక్రమాలను నిర్వహించాలని నాయకులు సూచించినట్లు జయమంగళ తెలిపారు. గ్రామ స్థాయిలో కమిటీల నియామకం, ఇతర అంశాలపై త్వరలోనే జన సేనాని, ఉపముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్, మంత్రి నాదెండ్ల మనోహర్‌తో మరోసారి సమావేశం కానున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఇందులో జనసేన నాయకులు బెల్లంకొండ వెంకన్నబాబు, మైగాపుల రామాంజనేయులు, నందకిశోర్, ఖాదర్ బాషా, ఠాగూర్, అజయ్ తదితరులు పాల్గొన్నారు.

శివ శంకరరావును సత్కరిస్తున్న ఎమ్మెల్సీ జయమంగళ, జనసేన నాయకులు

కమిషనర్‌గా పీరయ్య బాధ్యతల స్వీకరణ

నూజివీడు రూరల్, న్యూస్‌టుడే: నూజివీడు మున్సిపల్ కమిషనర్‌గా కె.పీరయ్య బుధవారం బాధ్యతలను స్వీకరించారు. ఈ సందర్భంగా ఉద్యోగులతో ఆయన సమావేశమయ్యారు. ఎవరెవరు ఏఏ విభాగాలకు బాధ్యత వహిస్తున్నారో తెలుసుకున్నారు. విధి నిర్వహణలో అలక్ష్యం ప్రదర్శించొద్దని సూచించారు. పలువురు ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలిపారు.

స్వామివారి సేవలో మాజీ ఎమ్మెల్యే

నూజివీడు రూరల్, న్యూస్‌టుడే: సుంకొల్లులో నిర్వహించిన వీరభద్ర స్వామి కల్యాణంలో మాజీ ఎమ్మెల్యే ఎంవీ ప్రతాప అప్పారావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్వామి వార్లకు పట్టు వస్త్రాలను సమర్పించారు. ఆలయ పూజారి శాలువాతో సత్కరించి తీర్థ ప్రసాదాలు అందించారు. పల్లె రవీంద్రారెడ్డి, సుంకొల్లు గ్రామ నాయకులు పాల్గొన్నారు.

నియామక పత్రాన్ని అందుకుంటున్న ప్రసాద్

ఐవీఎఫ్ రాష్ట్ర పొలిటికల్ వైస్ ఛైర్మన్‌గా వత్తుమిల్లి

ముదినేపల్లి, న్యూస్‌టుడే: ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ (ఐవీఎఫ్) రాష్ట్ర వైస్ ఛైర్మన్‌గా ముదినేపల్లికి చెందిన వత్తుమిల్లి వీరవెంకట సత్యవరప్రసాద్ నియమితులయ్యారు. విజయవాడలో బుధవారం నిర్వహించిన కార్యక్రమంలో ఆ సంఘ రాష్ట్ర గౌరవాధ్యక్షుడు డూండి రాకేశ్, రాష్ట్ర అధ్యక్షుడు కోనా శ్రీనివాసరావు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గొంట్లా రామమోహన రావు చేతుల మీదుగా నియామక పత్రాన్ని అందుకున్నారు.

కాలువలో ఆటో బోల్తా

ముదినేపల్లి, న్యూస్‌టుడే: గుడివాడ నుంచి కలిదిండికి బిస్కెట్లు, చిప్స్ ప్యాకెట్ల లోడుతో వెళ్తున్న ఆటో బుధవారం మధ్యాహ్నం అదుపు తప్పి ముదినేపల్లి సమీపంలో పంట బోదెలో బోల్తా పడింది. స్థానికుల కథనం ప్రకారం ముదినేపల్లి సమీపంలోకి వచ్చేసరికి ఆటో డ్రైవర్ సత్యనారాయణకు నిద్ర మత్తు రావడంతో అదుపుతప్పి పోలరాజ్ డ్రెయిన్ సమీపంలో పంట బోదెలో బోల్తాపడింది. డ్రైవర్ సత్యనారాయణ, ఆటోలో ఉన్న ప్రయాణికురాలు సుకన్యకు గాయాలయ్యాయి. క్షతగాత్రులను 108లో గుడివాడ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

నేత్ర పర్వంగా శోభనాచలుడి చక్ర స్నానం

ఆగిరిపల్లి, న్యూస్‌టుడే: జిల్లాలో ప్రముఖ పుణ్య క్షేత్రమైన ఆగిరిపల్లిలో శోభనగిరిపై ఉన్న శోభనా చల వ్యాఘ్ర లక్ష్మీ నరసింహస్వామి వార్షిక బ్రహోత్సవాలు, కృత్తిక దీపోత్సవ కార్యక్రమాల్లో భాగంగా శోభనాచలుడికి వరాహ పుష్కరిణిలో చక్ర స్నానం నేత్రపర్వంగా నిర్వహించారు. బుధవారం కార్తిక పూర్ణిమ సందర్భంగా ఆగిరిపల్లి వరహా పుష్కరిణిలో అశేష భక్తజన సందోహం మధ్య ఈవో సీహెచ్ సాయి పర్యవేక్షణలో అర్చకులు వేదాంతం శేషుబాబు, అనంత కృష్ణలు అంగరంగ వైభవంగా చక్రస్నానం నిర్వహించారు. ఆలయంలో స్వామివారికి మౌన బలి, శోభనగిరి మెట్ల మీద, కొండపై నుంచి దిగువ వరకు భక్తులు దీపాలను వెలిగించి కృత్తిక దీపోత్సవాన్ని వేడుకగా నిర్వహించారు.

వరాహ పుష్కరిణిలో స్వామివారి క్రతువు

సుబ్రహ్మణ్యేశ్వరుడి హుండీ ఆదాయం రూ.15.53 లక్షలు

ముదినేపల్లి, న్యూస్‌టుడే: సింగరాయపాలెం - చేవూరుపాలెం సెంటరులోని సుబ్రహ్మణ్యేశ్వరుడి హుండీ ఆదాయాన్ని బుధవారం లెక్కించారు. మావుళ్లమ్మ ఆలయ సహాయ కమిషనర్ బి.మహాలక్ష్మి నగేశ్ ఆధ్వర్యంలో హుండీ ఆదాయాన్ని లెక్కించారు. 134 రోజులకు హుండీ ద్వారా రూ. 13.79 లక్షలు, అన్నదాన హుండీ ద్వారా రూ. 1.74 లక్షలు.. మొత్తం రూ. 15.53 లక్షలు, 750 గ్రాములు వెండి, 2.5 మిల్లీ గ్రాముల బంగారం వచ్చిందని ఆలయ సహాయ కమిషనర్ ఆర్.గంగాశ్రీదేవి తెలిపారు. నాయకులు బొంగు రవికుమార్, సర్పంచి పరసా విశ్వేశ్వరరావు, ఐటీఐ విద్యార్థులు పాల్గొన్నారు.

ఇళ్లు నిర్మించకపోతే రద్దు

చాట్రాయి, న్యూస్‌టుడే: పక్కా గృహాలు మంజూరు చేసిన లబ్ధిదారులు వెంటనే నిర్మాణాలు పూర్తి చేయకపోతే రద్దు చేస్తామని ఉప తహసీల్దారు ఈశ్వరరావు తెలిపారు. చనుబండలో బుధవారం గ్రామసభను నిర్వహించగా ఆయన మాట్లాడుతూ డిసెంబరు చివరిలోగా పూర్తి చేయాలని, ఇదే తుది గడువుగా తెలిపారు. సర్పంచి సీహెచ్ పుల్లారావు, ఎంపీటీసీ సభ్యుడు చింతగుంట్ల వెంకటేశ్వరరావు, జిల్లా తెలుగు రైతు ప్రధాన కార్యదర్శి మోరంపూడి శ్రీనివాసరావు, కూటమి నాయకులు నక్కా రాము, విస్సంపల్లి రాజా, రెవెన్యూ కార్యదర్శి శోభన్ బాబు లబ్ధిదారులు పాల్గొన్నారు.

విద్యార్థులు పది మంది.. గుడ్లు నాలుగు

అధ్వానంగా ముదినేపల్లి ఎస్సీ వసతి గృహం నిర్వహణ

ముదినేపల్లి, న్యూస్‌టుడే: ముదినేపల్లి ఎస్సీ బాలుర వసతి గృహం నిర్వహణ అధ్వానంగా మారిందని విద్యార్థులు వాపోతున్నారు. పర్యవేక్షించాల్సిన వసతిగృహ అధికారి అప్పుడప్పుడు వస్తున్నారని, దీంతో కుక్, వాచ్‌మేన్‌దే హవా నడుస్తోందని వారు వాపోతున్నారు. పారిశుద్ధ్యం అధ్వానంగా ఉంది. పది మంది విద్యార్థులు ఉండగా కేవలం నాలుగు గుడ్లు మాత్రమే వండారు. అందరికి కలిపి అర లీటరు ప్యాకెట్టు పెరుగు ఇస్తారని, అది కూడా తరచూ ఇవ్వడంలేదని విద్యార్థులు తెలిపారు. దీనిపై వసతిగృహ అధికారి అప్పలస్వామిని సంప్రదించగా.. తాను కైకలూరు ఏఎస్‌డబ్ల్యూవో కార్యాలయంలో పని చేస్తున్నానని చెప్పారు. తొమ్మిది మందికి నలుగురే గుడ్లు తింటామనడంతో, మిగిలిన వారికి వేరే కూర వండినట్లు వివరించారు.

వండుతున్నవి ఇవే..

వ్యక్తిగత సమాచారాన్ని గోప్యంగా ఉంచాలి: సీఐ

కైకలూరు, న్యూస్‌టుడే: వ్యక్తిగత సమాచారాన్ని గోప్యంగా ఉంచాలని, సామాజిక మాధ్యమాల్లో చరవాణి నంబరుతో పాటు ఇతర సమాచారం ఉంచడంతో అనర్థాలకు దారి తీస్తుందని కైకలూరు పట్టణ సీఐ రామకృష్ణ, ఎస్సై శ్రీనివాస్ అన్నారు. స్థానిక ఓరియంటల్ జడ్పీ పాఠశాలలో బుధవారం విద్యార్థులకు సైబర్ నేరాలు, పోక్సో, ర్యాగింగ్, మాదకద్రవ్యాల వినియోగం, మైనర్ డ్రైవింగ్ చట్టాలపై అవగాహన కల్పించారు. సినిమాలు, ముఖ పుస్తకం, ఇన్‌స్టాగ్రామ్ తదితర వేదికల్లో చూపించే హీరో పాత్రలు, ఇతర వ్యసనాలన్నీ కల్పితాలని.. వాటి మోజులో పడి నిజ జీవితంలో అలానే ఉండాలనుకుంటూ బంగారు భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని సూచించారు. 20 ఏళ్ల వయసు వచ్చేదాకా తల్లిదండ్రులు చూపిన బాటలో పయనిస్తే మిగతా జీవితం ఆనందమయంగా ఉంటుందన్నారు. ప్రధానోపాధ్యాయుడు కట్టా విష్ణుమూర్తి, పలువురు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

విద్యార్థులతో మాట్లాడుతున్న సీఐ రామకృష్ణ, పక్కన ఎస్సై శ్రీనివాస్

జూదాలు వద్దని రెండో రోజూ నిరసన

ఆగిరిపల్లి, న్యూస్‌టుడే: ప్రశాంత పల్లె వాతావరణాన్ని పాడు చేస్తూ జూదగృహాలను నడిపే సంస్కృతిని అరికట్టాలని.. జూద గృహాల వ్యతిరేక కమిటీ పేరుతో కొందరు యువకులు చేస్తున్న ఆందోళన రెండో రోజుకు చేరింది. ఆగిరిపల్లి మండలం పోతవరప్పాడు గ్రామ పరిధిలోని మ్యాంగో బే రిక్రియేషన్ క్లబ్‌లో గతంలో పెద్ద ఎత్తున జూద క్రీడలను యథేచ్ఛగా నిర్వహించేవారు. 2014లో క్లబ్‌పై దాడులు నిర్వహించి అధికారులు క్లబ్‌ను సీజ్ చేశారు. తాజాగా క్లబ్ నిర్వహించేందుకు కోర్టు అనుమతులు వచ్చాయని నిర్వాహకులు సన్నద్ధం చేస్తుండటంతో యువకులు, మహిళలు బుధవారం క్లబ్ గేట్ ముందు బైఠాయించి పెద్ద ఎత్తున నిరసన తెలిపారు. మ్యాంగో బే రిక్రియేషన్ సొసైటీ ఎగ్జిక్యూటివ్ సభ్యుడు కె.అశోక్ కుమార్ మాట్లాడుతూ.. తాము కోర్టు ఉత్తర్వుల మేరకు మాత్రమే క్లబ్‌ను నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నామని, దీనిలో జూదం నిర్వహిస్తారనేది అపోహ మాత్రమే అన్నారు.

క్లబ్ ఎదుట బైఠాయించిన నిరసనకారులు

డ్రెయినేజీ నిర్మించాలని డిమాండ్

కలిదిండి, న్యూస్‌టుడే: మండలంలోని సానారుద్రవరం ఆర్సీఎం చర్చి నుంచి సాయిబాబా ఆలయానికి వెళ్లే ఎస్సీ కాలనీలో నూతన డ్రెయినేజీ ఏర్పాటు చేసి కాలనీవాసుల సమస్యలు పరిష్కరించాలని సీపీఎం ప్రాంతీయ కమిటీ సభ్యుడు జక్కుల మహేశ్ డిమాండ్ చేశారు. ఈ మేరకు గ్రామంలో బుధవారం ప్రజా సంఘాలతో కలిసి నిరసన వ్యక్తం చేశారు. డ్రెయినేజీ వ్యవస్థ లేక వర్షాలు పడిన సమయంలో రోడ్డంతా బురదమయంగా మారుతోందన్నారు. ఇక కాలనీకి వెళ్లే ప్రధాన మార్గంలో సీసీ రోడ్డుపై మట్టి మేట వేసిందని, దీంతో వాహనదారులు అదుపు తప్పి పడిపోతున్నారని తక్షణం తొలగించాలని కోరారు. ఇందులో నాయకులు వెంకటరత్నం, భానుప్రకాష్, నాగేశ్వరరావు, జైదాసు పాల్గొన్నారు.

నినాదాలు చేస్తున్న సీపీఎం నాయకులు

లంచం అడిగితే.. భరతం పట్టండి

ఆగిరిపల్లి, న్యూస్‌టుడే: లంచం ఇవ్వడం, తీసుకోవడం.. రెండూ చట్ట రీత్యా నేరమని, అవగాహనతో లంచం అడిగిన వాడి భరతం పట్టాలని పవర్ గ్రిడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా అసిస్టెంట్ మేనేజరు వి.ఎం. మూర్తి తెలిపారు. విజిలెన్స్ వారోత్సవాల్లో భాగంగా ఆగిరిపల్లి మెట్లకోనేరు శివాలయం దగ్గర బుధవారం పవర్ గ్రిడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో దామోదర గణపతిరావు బృందం 'శివలీలలు' బుర్రకథ నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... లంచగొండితనం సమాజానికి చీడలా తయారైందని, లంచగొండి తనం రూపుమాపడానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని సూచించారు. కార్యక్రమంలో జూనియర్ ఇంజినీరు రమేశ్, ఆర్వీఎన్ రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

బుర్రకథతో అవగాహన కల్పిస్తున్న కళాకారులు

ద్విచక్ర వాహనంలో నగదు అపహరణ

కైకలూరు, న్యూస్‌టుడే: ద్విచక్ర వాహనంలో నగదు అపహరణకు గురైన ఘటనపై కైకలూరు పట్టణ పోలీసులు కేసు నమోదు చేశారు. వారు తెలిపిన వివరాల మేరకు... మండలంలోని తామరకొల్లు గ్రామానికి చెందిన పోకల చంద్రరావు బుధవారం కైకలూరు యూనియన్ బ్యాంకులో రూ. 2.30 లక్షల నగదు తన ఖాతా నుంచి విత్‌డ్రా చేశారు. బ్యాంకు బయటకు వచ్చి ఈ నగదును తన ద్విచక్ర వాహనం ముందు భాగంలో ఉంచి కైకలూరులోని మరో బ్యాంకులో ఉన్న తన బంగారు ఆభరణాలకు జమ చేసేందుకు సిద్ధమయ్యారు. ఈ క్రమంలో గుర్తు తెలియని ఇద్దరు వ్యక్తులు వేర్వేరు ద్విచక్ర వాహనాలపై వచ్చి తెలిసిన వారిలా చంద్రరావుతో మాట్లాడారు. ఆయనను మాటల్లో మభ్యపెట్టి ద్విచక్ర వాహనంలో ఉన్న రూ. 2.30 నగదును చాకచక్యంగా అపహరించి అక్కడి నుంచి పరారయ్యారు. కొద్దిసేపటికి విషయాన్ని గుర్తించిన ఆయన పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీనిపై పట్టణ ఎస్సై ఆర్.శ్రీనివాస్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

దుకాణంలో చోరీ.. ఆగిరిపల్లి, న్యూస్‌టుడే: ఆగిరిపల్లి బస్టాండ్ సమీపంలోని కాఫూరి దుకాణంలో చోరీ ఘటన చోటు చేసుకుంది. ఎస్సై కె.శుభశేఖర్ కథనం మేరకు.. మంగళవారం రాత్రి దుకాణానికి తాళం వేసి యాజమాని శ్రీనివాసరావు ఇంటికి వెళ్లిపోయారు. యథావిధిగా బుధవారం ఉదయం దుకాణం తీసేందుకు వెళ్లగా.. తాళం పగులగొట్టి ఉండటంతో లోపలికి వెళ్లి చూశారు. రూ.10 వేల నగదు, దుకాణంలోని రూ.10 వేలు విలువైన సరకును గుర్తుతెలియని దుండగులు అపహరించినట్లు గుర్తించి పోలీసులకు ఫిర్యాదు చేశాడు. బాధితుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు వెల్లడించారు.

మొన్న మొంథా.. నేడు వానలు

మెట్ట రైతుల ఉరుకులు.. పరుగులు

చాట్రాయి, న్యూస్‌టుడే: మొన్న మొంథా తుపాను అల్లకల్లోలం చేసింది. చేతికొచ్చిన పంటలు నేల వాలుతాయనే కలవరం నుంచి ఎలాగో కోలుకున్నామనే సమయంలో మళ్లీ వాతావరణ మార్పులతో చిరు జల్లులు కురిశాయి. భారీ వర్షాలు వచ్చేలా మేఘావృతమై తీవ్రమైన ఆందోళనలో చాట్రాయి మండలం రైతులున్నారు. 12,500 ఎకరాల్లో వరి సాగు చేయగా గడిచిన మూడు రోజులుగా కోతలు ముమ్మరంగా సాగుతున్నాయి.

సిద్ధం కాని కేంద్రాలు..

13 రైతు సేవా కేంద్రాల్లో కొనుగోలుకు ఏర్పాట్లు చేశామని చెబుతున్నా ఎక్కడా మొదలెట్టలేదు. తేమ శాతం యంత్రాల మరమ్మతుల్లో అధికారులున్నారు. వాతావరణ మార్పులు చోటు చేసుకున్నా కొనుగోలుకు అధికారులు మీనమేషాలు లెక్కపెడుతున్నారు.

వాతావరణ మార్పులు.. వాతావరణ మార్పులతో పట్టాలను సిద్ధం చేసుకుని ధాన్యం రాసులు, బస్తాల వద్ద రైతులు పడిగాపులు పడుతున్నారు. రైతు సేవా కేంద్రాల వద్దకు వెళ్లినా రెండు మూడు రోజుల పడుతుందనే సమాధానం వస్తుంది. ధాన్యం సిద్ధమైనా కేంద్రాల్లేక ప్రైవేటు వ్యాపారులకు విక్రయిస్తున్నారు. కేంద్రాల కోసం చూస్తే నిలువునా మునుగుతామనే వాఖ్యలు చేస్తున్నారు. ప్రైవేటు వ్యాపారులు రంగంలో దిగి కొనుగోలు చేస్తున్నారు. రహదారుల వెంబడి ధాన్యం బస్తాల నిల్వలే వీటికి నిదర్శనంగా చెప్పుకోవచ్చు.

చనుబండలో ధాన్యం బస్తాలపై పట్టాలతో సిద్ధం

రెండు మూడు రోజుల్లో.. రెండు మూడు రోజుల్లో కేంద్రాల్లో కొనుగోలు చేస్తాం. సాంకేతిక సమస్య రాకుండా కేంద్రాలను సిద్ధం చేసే పనిలో ఉన్నాం. రైతులకు ఇబ్బంది లేకుండా కొనుగోలు చేస్తాం. **- శివశంకర్, ఏవో, చాట్రాయి**

బాల్య వివాహం.. భవిత అంధకారం

ఆగిరిపల్లి, న్యూస్‌టుడే: అభం.. శుభం తెలియని వయసులో పెళ్లి పేరుతో చిన్నారులను నరక ప్రాయంలో నెట్టేస్తున్నారని, బంగారు భవిష్యత్తు అంధకారంగా మారుతుందని ఐసీడీఎస్ సీడీపీవో విజయకుమారి తెలిపారు. ఆగిరిపల్లి ఎంపీడీవో కార్యాలయంలో బుధవారం అన్ని శాఖల మండల స్థాయి అధికారులు, బాల్య వివాహాల నివారణకు ఏర్పాటు చేసిన పర్యవేక్షణ కమిటీలతో సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో ప్రభుత్వ వైద్యాధికారి మంజుల, ఎంపీడీవో కార్యాలయ ఏవో అబ్దుల్ సలామ్, ఏఎస్సై రామకృష్ణ, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ జి.రాగమయి తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న విజయకుమారి

ముసునూరు, న్యూస్‌టుడే: బాల్య వివాహాలు నిషేధించి, బాలల హక్కులను కాపాడదామని సీడీపీవో విజయకుమారి అన్నారు. బుధవారం ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో ఏసుబాబు ఆధ్వర్యంలో మండలస్థాయి అధికారులతో బాల్యవివాహాల నిషేధంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.

(c) eenadu

తొలిపావంచా వద్ద సత్యదేవుని రథం అనుసరిస్తున్న భక్తజనం

గిరిప్రదక్షిణ.. సత్యదేవ స్మరణ

జ్వాలా తోరణం.. భక్తపరవశం
రథంలో స్వామి, అమ్మవారు

లక్షలాదిమంది భక్తులతో అన్నవరం కిటకిట

ఈనాడు, కాకినాడ; న్యూస్‌టుడే, అన్నవరం, తొండంగి, శంఖవరం: కార్తిక పౌర్ణమి వేళ అన్నవరం సత్యదేవుని సన్నిధికి భక్తకోటి తరలివచ్చారు.. సత్యదేవా శరణంటూ రత్నగిరీశుని స్మరిస్తూ పరవశించి కదిలారు.. సత్యనారాయణ స్వామి గిరిప్రదక్షిణ బుధవారం వైభవంగా సాగింది. ఉదయం 8.30 గంటలకు స్వామి, అమ్మవార్లను పల్లకీలో గిరుల చుట్టూ తిప్పారు. ప్రత్తిపాడు ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ, ఛైర్మన్ రోహిత్, ఆర్‌జేసీ త్రినాథరావులు ప్రదక్షిణను ప్రారంభించారు.

ప్రదక్షిణ సాగిందిలా..

భక్తులు తెల్లవారుజామునే వ్రతమాచరించారు. అనంతరం కొండ దిగువకు వచ్చి గిరిప్రదక్షిణ చేశారు. ఉదయం పల్లకీ ఊరేగింపు వెంట వేలమంది నడిచారు. మధ్యాహ్నం 2 గంటలకు తొలిపావంచాల వద్ద నుంచి సత్య రథం ప్రారంభమైంది. అన్నవరం ప్రధాన మార్గం మీదుగా జాతీయ రహదారి, పోలవరం కాలువ గట్టు మీదుగా సత్యగిరిని చుడుతూ పంపా సరోవరానికి చేరుకుంది. పంపాఘాట్ నుంచి కొండ దిగువ ఘాట్‌రోడ్డు మీదుగా తొలిపావంచా వద్దకు చేరుకుంది.

భక్త జనసందోహం..

స్వామి, అమ్మవార్ల పల్లకీ, సత్యరథం ముందు, వెనుక కూడా 8.2 కిలోమీటర్ల మేర 12 గంటలపాటు ప్రవాహంలా భక్తులు గిరిప్రదక్షిణలో కనిపించారు. దాతల సహకారంతో పండ్లు, పాలు, ఇతర ఆహార పదార్థాలు పెద్దసంఖ్యలో పంపిణీ చేయించారు.

విస్తృత ఏర్పాట్లతో..

భక్తులకు ఇబ్బందులు లేకుండా ప్రభుత్వ అన్ని ఏర్పాట్లు చేసింది. దేవాదాయశాఖ కమిషనర్ కె.రామచంద్ర మోహన్, కలెక్టర్ షాన్ మోహన్, ఎస్పీ బిందు మాధవ్ రెండు రోజుల ముందే యంత్రాంగానికి దిశానిర్దేశం చేశారు.

జాతీయ రహదారి మీదుగా గిరి ప్రదక్షిణలో లక్షలాది మంది భక్తులు (డ్రోన్ చిత్రం)

విద్యార్థుల భవిష్యత్తుకు దశ-దిశ

గాంధీనగర్, న్యూస్‌టుడే: కాకినాడ సాంబమూర్తినగర్‌లోని వీఎస్ఆర్ కన్వెన్షన్‌లో బుధవారం ఈనాడు- కేవల్ డీప్ విశ్వవిద్యాలయం నిర్వహించిన దశ-దిశ కార్యక్రమం ఉత్సాహంగా సాగింది. విద్యార్థుల్లో ఉత్తేజం నింపింది. మారుతున్న ప్రపంచానికి తగ్గట్టుగా ఎటువంటి కోర్సులు తీసుకుంటే జీవితంలో రాణించగలరో తెలియజేస్తూ, ప్రొఫెషనల్ కోర్సులు చదివేందుకు మంచి మార్గంలో వెళ్లాలని నిపుణులు సూచించారు. తొలుత అతిథులు జ్యోతి వెలిగించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. కేవల్ డీప్ యూనివర్సిటీ అడ్మిషన్స్ డైరెక్టర్ డాక్టర్ జి.శ్రీనివాసరావు, అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ జేవీ పద్మజ్యోతి, కేవల్ డీప్ యూనివర్సిటీ జోనల్ హెడ్ రాధాకృష్ణ, శ్రీచైతన్య ఉభయ గోదావరి జిల్లాల ఎగ్జిక్యూటివ్ డీన్ ఎం.హరిప్రసాద్, డీవీఎస్ ఎం.శ్రీనివాస్, 'ఈనాడు' రాజమహేంద్రవరం యూనిట్ ఇన్‌ఛార్జి వి.వి. శ్రీనివాస్ సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు. -వివరాలు 8లో

బీఎల్‌వోతో మాట్లాడండి.. సమస్య పరిష్కరించుకోండి

కాకినాడ కలెక్టరేట్, న్యూస్‌టుడే: ఓటర్లు బూత్‌స్థాయి అధికారిని సంప్రదించేలా 'బుక్-ఎ-కాల్' విధానాన్ని భారత ఎన్నికల కమిషన్ అందుబాటులోకి తెచ్చిందని కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి షాన్‌మోహన్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈసీఐ నెట్ పోర్టల్, ఓటరు సర్వీసు పోర్టల్‌లోకి వెళ్లి బుక్-ఎ-కాల్ విత్ బీఎల్‌వోను ఎంపిక చేయాలని, ఓటరు ఐడీ నంబరు నమోదు చేస్తే.. బూత్‌స్థాయి అధికారి వివరాలు కనిపిస్తాయని వివరించారు. దీని ప్రకారం తమ సమస్యను బీఎల్‌వోకు చెప్పి, 48 గంటల్లో పరిష్కరించుకోవచ్చని వెల్లడించారు.

దివ్యాంగులకు మూడు చక్రాల మోటారు సైకిళ్లు

25 వరకు దరఖాస్తులకు అవకాశం

కాకినాడ కలెక్టరేట్, న్యూస్‌టుడే: జిల్లాలోని విభిన్న ప్రతిభావంతులకు మూడు చక్రాల మోటారు సైకిళ్లు మంజూరు చేయనున్నట్లు విభిన్న ప్రతిభావంతులు, వయోవృద్ధుల సహాయ సంస్థ జిల్లా సహాయ సంచాలకుడు, మేనేజరు ఎస్.శ్రీనివాస్ బుధవారం తెలిపారు. జిల్లాలోని ఆయా అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలో 10 చొప్పున వీటిని పంపిణీ చేయనున్నారు. 18 ఏళ్ల నిండి, 45 ఏళ్ల లోపు వయసు, సదరం ధ్రువపత్రంలో వైకల్యం(లోయర్ లింబ్స్) 70 శాతం కంటే ఎక్కువ ఉండి, ఏదైనా కుటుంబ వార్షిక ఆదాయం రూ.3లక్షలు మించకుండా ఉన్నవారు అర్హులని తెలిపారు. డ్రైవింగ్ లైసెన్స్ ఉండాలని, గతంలో ప్రభుత్వ పథకాల ఏజెన్సీల నుంచి వాహనం పొంది ఉండకూడదని, వారి పేరుతో ద్విచక్రవాహనం, మూడు చక్రాల మోటారు సైకిలు, నాలుగు చక్రాల వాహనం ఉండకూడదని పేర్కొన్నారు. అర్హులు ఈనెల 25లోగా ఆన్‌లైన్‌లో www.apdascac.ap.gov.in ద్వారా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

కేసుల మాటున కాసుల వేట

న్యూస్‌టుడే, [illegible] సెంటర్ (కాకినాడ)

చట్టపరిధిలో వచ్చే చిక్కులు పరిష్కరించే దారిలో కొందరు ఖాకీలు కాసుల వేట సాగిస్తున్నారు. దొరికింది తడవుగా దండుకుని తెరలేపుతున్నారు. అన్యాయం జరిగిందని స్టేషన్ తలుపు తట్టిన, చట్ట వ్యతిరేక కార్యకలాపాల్లో దొరికిన వారితో బేరసారాలు కుదుర్చుకుంటున్నారు. కేసులు కట్టకుండా ఉండాలంటే చేయి తడపాల్సిందే నంటూ హుకుం జారీ చేస్తున్నారు. లేదంటే బెదిరింపులకు పాల్పడుతున్నారు. జిల్లాలోని పలు పోలీసుస్టేషన్ల పరిధిలో ఇది నిత్యకృత్యమైందనే ఆరోపణలున్నాయి.

● ఇటీవల ఓ మహిళ వైవాహిక జీవితంలో చోటుచేసుకున్న వివాదాలతో తన భర్తపై ఎస్పీకి గ్రీవెన్స్‌లో ఫిర్యాదు చేసింది. దీనిని ఆయన సంబంధిత పోలీస్‌స్టేషన్‌కు సిఫార్సు చేయగా ఓ ఎస్సై విచారణ చేపట్టారు. ఈ క్రమంలో భర్తకు అండగా నిలిచి రూ.20 వేలు లంచం తీసుకున్నారు. దీనిపై ఎస్పీకి ఫిర్యాదులు రావడంతో విచారణ చేపట్టారు. వాస్తవాలు నిగ్గుతేలడంతో ఎస్సైని సస్పెండ్ చేస్తూ వీఆర్‌కు పంపించారు.

● గతంలో ఓ మహిళ తన భర్త, అతని కుటుంబసభ్యులపై గృహహింస కేసు పెట్టింది. ఇందులో కానిస్టేబుల్ అయిన మరిది పేరు కూడా ఉంది. కేసు దర్యాప్తు చేస్తున్న అప్పటి ఎస్సై కేసు నుంచి తొలగిస్తానని చెప్పి రూ.50 వేలు లంచం తీసుకున్నారు. తరువాత పేరు తీయకపోవడంతో కుదరదని నోటీసు ఇచ్చారు. బాధితుడు ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేయగా, విచారణ చేపట్టారు. లంచం తీసుకున్నట్లు నిర్ధారించారు. దీనిపై ఆ ఎస్సైని వీఆర్‌కు పంపాలని ఆదేశించగా, ప్రస్తుతం విచారణ దశలో ఉంది.

స్టేషన్ బెయిల్‌కూ బేరాలు..

● ఇప్పటికే డబ్బులు తీసుకున్నవి, వెనుక కట్టని తదితర వాటిపై పలువురు బాధితులు సైతం నేరుగా జిల్లా పోలీసు కార్యాలయంలో ప్రతి సోమవారం నిర్వహించే పీజీఆర్ఎస్‌కు ఫిర్యాదులు అందుతున్నాయి. ఏడేళ్ల లోపు శిక్ష పడే కేసులకు సంబంధించి నిందితులకు 41(ఏ) నోటీసుల ద్వారా స్టేషన్ బెయిల్ ఇస్తున్నారు. ఇందుకు పెద్దమొత్తంలో డబ్బులు వసూలు చేస్తున్నారు. స్టేషన్‌కు వెళ్లి ఫిర్యాదు ఇవ్వాలంటేనే బాధితులు భయపడాల్సి వస్తోందని పలువురు వాపోతున్నారు.

► కొన్ని చోరీ కేసుల్లో బాధితులు పోగొట్టుకున్న సొత్తు కంటే తక్కువ చేసి చూపిస్తున్నారు. అడిగితే బెదిరింపులకు పాల్పడుతున్నారు.

► సివిల్ తగాదాల్లో పోలీసులు తల దూరుస్తున్నారనే ఆరోపణలున్నాయి. గృహహింస కేసుల్లోనూ ఇలాగే వ్యవహరిస్తున్నారు. కేసులు కట్టకుండా స్టేషన్లలో బేరసారాలు సాగిస్తున్నారు.

► అప్పుడప్పుడు లిక్కర్ల కోసం తనిఖీ పాటి సెక్షన్లతో నమోదు చేస్తున్నారు. బడా బాబుల నుంచి, ప్రజాప్రతినిధుల నుంచి ఫోన్లు వస్తే కేసులు కట్టకుండా వదిలేస్తారు. ఇదే అవకాశమని భావించి జరిమానా పేరిట లంచాలు తీసుకుంటున్నారనే ఆరోపణలున్నాయి.

► కొందరు సిబ్బంది వద్ద లంచం తీసుకుంటున్నారంటే పరిస్థితి ఎంత దారుణంగా ఉందో అర్థమవుతోంది. ఉన్నతాధికారులు ఆయా విధానాలపై విచారణ జరిపి, శాఖాపరమైన చర్యలు తీసుకుంటున్నా మార్పు రావడం లేదు.

4 కుటుంబాలు.. 400 పశువులు.. ఓ ఊరు

రాజోలు మధ్యలంక దీవి

చుట్టూ నీరు.. మధ్యలో చిన్న ఊరు. అక్కడ ఉండేది కేవలం నాలుగు కుటుంబాలే. అదే కోనసీమ జిల్లా రాజోలు సమీపంలోని మధ్యలంక. సుమారు 500 ఎకరాల విస్తీర్ణంలో ఉంటుంది. ఒకప్పుడు అక్కడ 60 మత్స్యకార కుటుంబాలు ఉండేవారు. చేపల వేటతో జీవనోపాధి పొందేవారు. స్థానికంగా సరైన సదుపాయాలు లేకపోవడంతో ఇతర ప్రాంతాలకు తరలిపోయారు. ప్రస్తుతం కేవలం నాలుగు కుటుంబాలు, 400 పశువులు ఉంటున్నాయి. భారీ వరదల సమయంలో వీటిని సమీప గ్రామాలకు చేరవేస్తారు. ఒకవైపు రాజోలు, మరోవైపు పశ్చిమగోదావరి జిల్లా యలమంచిలి మండలం గంగడపాలెం, లక్ష్మీపురం గ్రామాలు ఉన్నాయి. ఈ దీవిలో వసతులు కల్పిస్తే పర్యాటకంగా అభివృద్ధి చెందే అవకాశం ఉంది. దీవి ప్రాంతాల నుంచి పర్యాటకులు వస్తుంటారు. మధ్యలంకలో కోనసీమ, పశ్చిమగోదావరి జిల్లాలోని రైతులకు చెందిన కొబ్బరి, అరటి, మామిడి, కాయగూరల తోటలు అధికంగా ఉన్నాయి. ఉదయం పూట పడవల్లో వచ్చి పనులు పూర్తి చేసుకుని సాయంత్రానికి ఇంటికి చేరతారు. స్థానికంగా ప్రాథమిక పాఠశాల ఉన్నా విద్యార్థులు లేకపోవడంతో మూతపడింది. అక్కడ వసతులు కల్పించేందుకు కృషి చేస్తామని రాజోలు ఎమ్మెల్యే దేవ వరప్రసాద్ చెబుతున్నారు. - న్యూస్‌టుడే, రాజోలు

కాజులూరు మండలంలో దెబ్బతిన్న వరి పంట

పంట నష్టం రూ.53.76 కోట్లు

ప్రభుత్వానికి కలెక్టర్ నివేదిక

కాకినాడ కలెక్టరేట్, న్యూస్‌టుడే: జిల్లాలో మొంథా తుపాను ప్రభావంతో వ్యవసాయ పంటలకు రూ. 53,76,25,000 మేర నష్టం వాట్లినట్లు తేల్చారు. గత వారం రోజులుగా జిల్లా వ్యవసాయ అధికారులు క్షేత్రస్థాయిలో పంట నష్టాల గణన చేపట్టి, బాధిత రైతుల జాబితాను గ్రామ, వార్డు సచివాలయాల్లో ప్రదర్శించి, అభ్యంతరాలు స్వీకరించారు. అన్ని ప్రక్రియలు పూర్తి చేసి నష్టపరిహారానికి అర్హులైన రైతుల జాబితాను బుధవారం కలెక్టర్ షాన్‌మోహన్‌కు సమర్పించారు. వీటిని ఆయన రాష్ట్ర ప్రభుత్వానికి పంపించారు.

పంట నష్టం జాబితా ఇలా

మండలాలు - 20, రైతులు - 47,984

పంట	నష్టం (హెక్టార్లు)	పరిహారం (రూ.లో)
వరి	20,486.8	51,21,70,000
ప్రత్తి	625.9	1,56,47,500
మినుము	339.5	84,87,500
మొక్కజొన్న	52.8	13,20,00

త్వరలో ఖాతాల్లోకి పరిహారం..

మొత్తం 21,506 హెక్టార్లలో వరి, పత్తి, మినుము, మొక్కజొన్న పంటలకు నష్టం వాటిల్లినట్లు గుర్తించారు. దీనిలో 21,421.9 హెక్టార్లలో పంటలు 33 శాతం కన్నా ఎక్కువగా దెబ్బతిన్నట్లు నిర్ధారించారు. ఆయా రైతుల వివరాలను ప్రభుత్వానికి నివేదించినట్లు జిల్లా వ్యవసాయ అధికారి ఎన్.విజయ్‌కుమార్ చెప్పారు. త్వరలో రైతుల బ్యాంకు ఖాతాలకు నేరుగా సొమ్ములను ప్రభుత్వం జమ చేస్తుందని తెలిపారు.

రెవెన్యూ అధికారులపై చర్యలకు ఆదేశం

కాకినాడ కలెక్టరేట్, న్యూస్‌టుడే: పెదపూడి మండల తహసీల్దారు కార్యాలయంలో గతంలో పనిచేసిన ముగ్గురు అధికారులపై చర్యలు తీసుకోవాలని బుధవారం ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. 2019, అక్టోబర్‌లో జి.మామిడాడకు చెందిన నల్లమిల్లి పెద్ద సుబ్బారెడ్డి తన భూమికి సంబంధించిన మ్యుటేషన్, పట్టాదారు పాసుపుస్తకానికి దరఖాస్తు చేయగా వీఆర్వోలుగా ఉన్న సీహెచ్.సత్తిబాబు, పి.వీరవెంకటదుర్గాప్రసాద్, ఉప తహసీల్దారు కె.చంద్రశేఖరరెడ్డిలు రూ.20వేలు లంచం డిమాండ్ చేసినట్లు పెద్ద సుబ్బారెడ్డి.. ఏసీబీ అధికారులకు ఫిర్యాదు చేశారు. ఈ వ్యవహారంపై వారు విచారణ చేపట్టి ముగ్గురు రెవెన్యూ అధికారులు లంచం అడిగినట్లు నివేదిక ఇచ్చారు. దీని ఆధారంగా వీరిపై శాఖపరమైన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వం ఆదేశించింది.

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు సంప్రదించండి
Cell: 80085 97607
ఈనాడు పత్రిక కోసం సంప్రదించండి
Cell: 80082 34669

రుణాలు మింగేంత సహకారం

ఈనాడు, కాకినాడ:

వైకాపా హయాంలో సహకార సంఘాలను బినామీల పేరిట దోచుకున్నారు. భూమి లేకున్నా పంట రుణాలిచ్చేశారు. ఫలితంగా ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా సహకార కేంద్ర బ్యాంకులో రూ.497 కోట్ల మేర మొండి బకాయిలు పేరుకుపోయాయి. ఆయా వివరాలన్నింటిని సభా సంఘం ఎదుట పెట్టాలని ప్రభుత్వం ఆదేశించడంతో డీసీసీబీలో గత అయిదేళ్ల లావాదేవీలను వెలికితీస్తున్నారు.

డీసీసీబీల పరిధిలో లావాదేవీల వివరాలివ్వాలని ప్రభుత్వ ఆదేశం

దుర్గాడలో ఈ గోదాము నిర్మించి సహకార సంఘంపై రూ.40 లక్షల రుణ భారం మోపారు

బ్యాంకులపై ఒత్తిడి తెచ్చి..

జగనన్న తోడు, జగనన్న పాలవెల్లువ, కస్టమ్ హైరింగ్ సెంటర్లు, వైఎస్సార్ చేయూత, ఫిష్ ఆంధ్రా పేరుతో సుమారు రూ.70 కోట్ల రుణాలను సహకార బ్యాంకుల నుంచి వాడేశారు. వాటిలో చాలా యూనిట్లు లేవు. ఏ పథకాలకు ఎంత రుణమిచ్చారు.. లబ్ధిదారులెవరు.. బ్యాంకు గ్యారంటీ వివరాలివ్వాలని సభా సంఘం ఆదేశించడంతో డీసీసీబీ అధికారులు మల్లగుల్లాలు పడుతున్నారు.

ఉమ్మడి డీసీసీబీ పరిధిలో ఏటా రుణ ప్రణాళిక (రూ.కోట్లలో)
- పంట రుణాలు 800
- స్వల్పకాలిక రుణాలు 700
- దీర్ఘకాలిక రుణాలు 250

బ్రాంచి, పీఏసీఎస్	2024 మార్చికి అక్రమాలు (రూ.కోట్లలో)
గండేపల్లి డీసీసీబీ బ్రాంచి	20.79
ఏలేశ్వరం బ్రాంచి	7.72
గంగవరం శాఖ	0.29
పెదపూడి	0.55
ప్రత్తిపాడు	0.41
కిర్లంపూడి పీఏసీఎస్	85.59
ఏలేశ్వరం పీఏసీఎస్	68.18

వెలుగుచూసేనా..

వైకాపా హయాంలో కార్యకర్తలతో త్రిసభ్య కమిటీలు నియమించి బినామీల పేరిట రుణాలు బొక్కేశారు. 2023-24లో జిల్లాలో రూ.183.54 కోట్ల మేర అక్రమ రుణాలను గుర్తించారు.

గోదాములు ఎవరి కోసం..

● జిల్లాలోని 298 సహకార సంఘాల్లో సగానికి పైగా నష్టాల్లోనే.. వాటిపైనా అప్పుల భారమే. ఒక్కో గోదాముకు రూ. 40 లక్షల చొప్పున సహకార సంఘం ద్వారా గుత్తేదారులకు చెల్లించేలా ఒప్పందం చేశారు. ఆ అప్పును పీఏసీఎస్‌లు డీసీసీబీకి చెల్లించాలి.

● రైతులు అడగకున్నా గుత్తేదారుకు మేలు చేకూర్చేందుకు 63 చోట్ల గోదాములు నిర్మించారు. అనేకం అసంపూర్తిగా వదిలేశారు. రూ.9 కోట్ల మేర బిల్లులు చేసుకున్నారు.

● డీసీసీబీ ఇన్‌ఛార్జి సీఈవో ప్రవీణ్‌కుమార్ వద్ద ప్రస్తావించగా 'గత అయిదేళ్లలో ఇచ్చిన రుణాల వివరాలు, గోదాముల స్థితి గురించి సమాచారం కోరారు. ఆప్కాబ్ నుంచి వచ్చే నమూనా ఆధారంగా వివరాలను సమర్పిస్తా'మని తెలిపారు.

రండి.. రూ.101.22 కోట్లు తీసుకెళ్లండి

ప్రచార గోడపత్రికను ఆవిష్కరిస్తున్న కలెక్టర్ షాన్‌మోహన్, బ్యాంకుల ప్రతినిధులు

కాకినాడ కలెక్టరేట్, న్యూస్‌టుడే: లావాదేవీలు జరగని బ్యాంకు ఖాతాల్లో ఉన్న సొమ్మును తిరిగి పొందడానికి రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా(ఆర్‌బీఐ) అవకాశం కల్పించింది. ఇందుకోసం మీ డబ్బు- మీహక్కు పేరిట మూడు నెలల పాటు ప్రత్యేక కార్యక్రమం నిర్వహిస్తోంది. అర్హులు తమ సొమ్ము తీసుకోవాలని సూచిస్తున్నారు. జిల్లాలో అలాంటి సొమ్ము రూ.101.22 కోట్లు ఆయా ఖాతాల్లో ఉంది. దీనిపై బుధవారం కలెక్టర్ షాన్‌మోహన్ ప్రచార గోడపత్రికను జిల్లా లీడ్ బ్యాంకు మేనేజరు(ఎల్‌డీఎం) సీహెచ్‌ఎస్‌వీ ప్రసాద్‌తో కలిసి ఆవిష్కరించారు.

జిల్లాలో ఇలా..

● వివిధ బ్యాంకుల్లో మొత్తం 5,88,521 ఖాతాల్లో క్లెయిమ్ చేయని సొమ్ము రూ. 101.22 కోట్లు ఉంది.

● వీటిలో 5,72,938 వ్యక్తిగత బ్యాంకు ఖాతాల్లో రూ.83.36 కోట్లు, వివిధ సంస్థలకు చెందిన 10,048 ఖాతాల్లో రూ.12.60 కోట్లు, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ శాఖలకు సంబంధించి 5,535 ఖాతాల్లో రూ.5.26 కోట్ల నిల్వలు ఉన్నాయి.

ఎందుకిలా..

ఖాతాదారుల మరణం, చిరునామా మార్పు, నామిని వివరాల్లో లోపం వంటి కారణాలతో ఆయా ఖాతాల్లో నిల్వలు అలాగే ఉండిపోతున్నాయి. పదేళ్లు, అంతకు మించి లావాదేవీలు జరగని ఖాతాల్లో సొమ్ములను తిరిగి ఇచ్చేందుకు ఏర్పాట్లు చేశారు.

ధ్రువపత్రాలు చూపితే ఇస్తారు..

ఖాతాల్లో క్లెయిమ్ చేయని నిధులను సంబంధించి, సరైన పత్రాలు సమర్పించాలి. బ్యాంకు అధికారులను సంప్రదించి, ఈకేవైసీ పూర్తి చేసి, సొమ్మును తిరిగి పొందొచ్చు.

కాకినాడ - సామర్లకోట మార్గంలో ట్రాఫిక్ మళ్లింపు

వారం పాటు రహదారికి మరమ్మతులు

కాకినాడ కలెక్టరేట్, న్యూస్‌టుడే: గుంతలతో దారుణంగా మారిన కాకినాడ-సామర్లకోట ఆర్‌అండ్‌బీ రహదారికి ఎట్టకేలకు మరమ్మతులు చేపడుతున్నారు. బుధవారం నుంచి గుంతలు పూడ్చే పనులను ప్రారంభించారు. 4.5 కి.మీ. మేర తీవ్రంగా దెబ్బతిన్న ఈ రోడ్డు మరమ్మతులు, అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం రూ.4.50 కోట్లు మంజూరు చేసింది. గుంతలు పూడ్చిన తర్వాత సింగిల్ లేయర్ తారు వేస్తామని ఆర్‌అండ్‌బీ ఎస్ఈ జి.కంఠ తెలిపారు. ఈ నేపథ్యంలో వారం రోజుల పాటు ఉదయం 9 నుంచి సాయంత్రం 5 గంటల వరకు రాకపోకలు నిలిపివేస్తున్నామని, అచ్చంపేట కూడలి మీదుగా వాహనాలు వెళ్లేలా ఏర్పాట్లు చేశారని చెప్పారు. మిగతా వేళల్లో ఈ రహదారిపై యథావిధిగా రాకపోకలు అనుమతిస్తామన్నారు. ప్రజలు సహకరించాలని కోరారు. అలాగే సామర్లకోట పైవంతెన నుంచి వేట్లపాలెం వరకు కూడా గుంతలు పూడ్చి, సింగిల్ లేయర్ తారు వేస్తామని పేర్కొన్నారు.

రహదారిలో చేపట్టిన మరమ్మతు పనులు

10న ప్రధానమంత్రి అప్రెంటిస్, జాబ్‌మేళా

గాంధీనగర్: అప్రెంటిస్, జాబ్‌మేళాను ఈనెల 10న కాకినాడ ప్రభుత్వ ఐటీఐలో నిర్వహిస్తామని ప్రిన్సిపల్ ఎంవిజి.వర్మ తెలిపారు. కాకినాడ, కోనసీమ, తూర్పుగోదావరి జిల్లాల్లోని వివిధ కంపెనీల్లో ఉన్న అప్రెంటీస్ ఖాళీల భర్తీ, ఇంటర్‌గ్లో కంపెనీలో ఉద్యోగాలకు ఇంటర్వ్యూలు నిర్వహిస్తారని పేర్కొన్నారు.

ఇల్లు.. తనిఖీ చేశాకే బిల్లు..!

పీఎంఏవై-2.0కు కొత్త మార్గదర్శకాలు జారీ

న్యూస్‌టుడే, కాకినాడ కలెక్టరేట్

ప్రధాన మంత్రి ఆవాస్‌యోజన-2.0(గ్రామీణ్,అర్బన్) పథకాలకు కేంద్ర ప్రభుత్వం కొత్త మార్గదర్శకాలు జారీ చేసింది. 2025-26 సంవత్సరానికి ఇప్పటికే జిల్లాలోని కాకినాడ నగరపాలక సంస్థ, తుని, పిఠాపురం, పెద్దాపురం, సామర్లకోట పురపాలక సంఘాలు, ఏలేశ్వరం, గొల్లప్రోలు నగర పంచాయతీలకు 1,854 గృహాలను మంజూరు చేశారు. ఒక్కో ఇంటికి రూ.2.50లక్షలు యూనిట్ విలువగా నిర్ణయించారు. కేంద్రం రూ.1.50లక్షలు, రాష్ట్రం రూ.లక్ష చొప్పున వాటా సొమ్ములు చెల్లించనుంది.

కాకినాడలో ఇంటి నిర్మాణాన్ని పరిశీలిస్తున్న అధికారులు

అయిదు దశల్లో..

అయిదు దశల్లో తనిఖీ చేపట్టి ఆమోదించాకే బిల్లులు చెల్లిస్తారు.

1. గ్రామాల్లో ఇంజనీరింగ్ అసిస్టెంట్, పట్టణాల్లో వార్డు ఎమినిటీ సెక్రటరీ తొలుత ఇంటిని తనిఖీ చేసి, వారి లాగిన్లలో ఆమోదం తెలపాలి.
2. ఏఈ లాగిన్‌కు ఈ జాబితాను పంపి ఆమోదించాలి.
3. డీఈ లాగిన్‌కు వివరాలు పంపి, 30 శాతం ఇళ్లను తనిఖీ చేపట్టాలి.
4. తర్వాత ఈఈ లాగిన్‌కు వెళ్లిన జాబితాలో 15 శాతం ఇళ్ల నిర్మాణాలను తనిఖీ చేయాలి.
5. చివరిగా హౌసింగ్ పీడీ లాగిన్‌కు వెళ్లిన జాబితాలో 5 శాతం ఇళ్లను పరిశీలించాలి.

చెల్లింపులో పారదర్శకత

పీఎంఏవై-2.0, ఏపీఎస్‌హెచ్‌సీఎల్ మొబైల్ యాప్‌ల్లో లబ్ధిదారుల వివరాలు పొందుపర్చిన తర్వాతే ఇళ్ల నిర్మాణాలకు సంబంధించిన జియోట్యాగింగ్ ప్రక్రియ చేపట్టాలి. పునాది దశ పూర్తయితే రూ.60 వేలు, లింటల్ దశకు రూ.60వేలు, స్లాబ్ దశకు రూ.60వేలు, నిర్మాణం పూర్తయితే రూ.70వేలు చొప్పున బిల్లులు చెల్లిస్తారు.

అర్హులందరికీ..

పీఎంఏవై-2.0(అర్బన్) కింద ఇళ్లు మంజూరై, నిర్మాణం చేపట్టిన గతంలో వివరాలు నమోదు చేసిన వాటిని మళ్లీ తనిఖీ చేస్తాం. కొత్త మార్గదర్శకాల ప్రకారం ప్రక్రియ పూర్తి చేసి, లబ్ధిదారులకు సొమ్ములు చెల్లించేందుకు చర్యలు తీసుకుంటాం. అర్హులందరికి ఇళ్లు మంజూరయ్యేలా చర్యలు తీసుకుంటాం.
- ఎన్‌వీవీ సత్యనారాయణ, పీడీ, గృహ నిర్మాణ సంస్థ, కాకినాడ

వెరికోస్ వెయిన్స్ (సిరల వాపు) ఫైల్స్ & ఫిస్టుల సమస్యలకు
మొట్టమొదటిసారిగా అత్యాధునికమైన లేజర్ చికిత్స
ఎటువంటి కోత లేకుండా లేజర్ చికిత్స
Dr. Nitin Rimmalapudi, M.S.
Laser & Laparoscopic Surgeon
అపాయింటుమెంట్ కొరకు సంప్రదించండి
93 922 922 00
సోమవారం నుండి శనివారం
APEX HOSPITALS LASER CENTRE
ప్రకాష్ నగర్, రాజమండ్రి | 0883-2449191

(c) eenadu

నేత్రపర్వం.. భీమేశ్వర దర్శనం

కార్తిక పౌర్ణమి పర్వదినం పురస్కరించుకుని పంచారామక్షేత్రం సామర్లకోట కుమారారామ భీమేశ్వరస్వామి ఆలయంలో స్వామివారు ప్రత్యేక అలంకరణలో భక్తులకు దర్శనం ఇచ్చారు. బుధవారం తెల్లవారుజాము నుంచే భక్తులు గర్భాలయంలో స్వామివారిని దర్శించుకున్నారు. ఆలయ ఆవరణలో బాలా త్రిపురసుందరి అమ్మవారిని దర్శించుకుని కుంకుమ పూజలు చేశారు. ఈవో నీలకంఠం, ట్రస్టుబోర్డు ఛైర్మన్ కంటే జగదీష్‌మోహన్, సభ్యులు ఏర్పాట్లు చేశారు. భక్తులు అన్నప్రసాదం స్వీకరించారు. రాత్రి ఆలయ పుష్కరిణిలో గోదావరి హారతి పూజ నిర్వహించారు. తెలికల స్వామి, అమ్మవార్ల ఉత్సవ విగ్రహాలను ప్రత్యేక పల్లకిపై ఊరేగించారు. – న్యూస్‌టుడే, సామర్లకోట

అలంకరణలో భీమేశ్వరస్వామి

పాదగయలో ఆధ్యాత్మిక శోభ

కార్తిక పౌర్ణమి సందర్భంగా బుధవారం పిఠాపురం పాదగయ క్షేత్రం కిటకిటలాడింది. తెల్లవారుజాము నుంచే భక్తుల రాక మొదలైంది. పుష్కరిణిలో పుణ్యస్నానాలు ఆచరించి, దీపాలు వెలిగించారు. కుక్కుటేశ్వర స్వామికి అభిషేకాలు చేశారు. రాజరాజేశ్వరి, పురుహూతిక అమ్మవార్లు, దత్తాత్రేయ స్వామిని దర్శించుకున్నారు. ఈవో జగన్మోహన్‌శ్రీనివాస్ ఏర్పాట్లు పర్యవేక్షించారు. – న్యూస్‌టుడే, పిఠాపురం

పాదగయ పుష్కరిణి వద్ద భక్తుల రద్దీ

కనులపండువగా దీపారాధన

భీమేశ్వరాలయంలో పౌర్ణమి దీక్ష విరమణ దీపారాధనలో మహిళలు

ద్రాక్షారామ భీమేశ్వరాలయం సమీపంలోని సప్తగోదావరి నదిలో తెల్లవారుజామునే మహిళలు అరటిదొప్పల్లో దీపాలు వెలిగించి నదిలో వదిలారు. ప్రాంగణంలో రావిచెట్టు వద్ద ఆవునేతితో తయారుచేసిన 365 ఒత్తులతో దీపారాధన చేశారు. నవవధువులు తమకు పుట్టబోయే సంతానం ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుతూ స్వామివారికి పుష్ప, పిండి (కొబ్బరికోరుడు, కందిపలక, పసుపుపలక, హారిదు గుమ్మడికాయ, బియ్యం) ప్రమిదలు సమర్పించుకున్నారు. భక్తులు పురోహితులకు సాలగ్రామాలు, దీపదానం చేశారు. అధిక సంఖ్యలో భక్తులు ఉపవాస దీక్ష ఆచరించి సాయంత్రం చంద్రుడిని చూసిన అనంతరం కార్తిక దామోదరుడికి పూజలుచేసి విరమించారు. – న్యూస్‌టుడే, ద్రాక్షారామ

స్కంధమాతగా అపీత కుచాంబ

రాచపల్లిలోని ఆంధ్రా అరుణాచలంలో కార్తికపౌర్ణమి సందర్భంగా అపీత కుచాంబ అమ్మవారికి లక్ష కుంకుమార్చన జరిగింది. అనంతరం స్కందమాతగా అమ్మవారు దర్శనమిచ్చారు. ఆలయంలో జ్వాలా తోరణం కార్యక్రమానికి పెద్దసంఖ్యలో భక్తులు హాజరయ్యారు. ప్రత్తిపాడు అన్నపూర్ణ సమేత విశ్వేశ్వరస్వామి పంచాయతన దేవస్థానంలో అభిషేకాలు, సామూహికపూజలు జరిగాయి. – న్యూస్‌టుడే, ప్రత్తిపాడు

రాచపల్లిలో జ్వాలా తోరణంలో భక్తులు

రెవెన్యూ క్రీడలకు తరలివెళ్లిన ఉద్యోగులు

కాకినాడ కలెక్టరేట్, న్యూస్‌టుడే: ఈ నెల 7, 8, 9 తేదీల్లో అనంతపురంలో నిర్వహించనున్న ఏపీ రెవెన్యూ సర్వీసెస్(ఏపీఆర్‌ఎస్‌ఏ) రాష్ట్రస్థాయి క్రీడా పోటీలకు జిల్లా నుంచి 60 మంది ఉద్యోగులు బుధవారం రాత్రి పయనమై వెళ్లారు. వీరిలో తహసీల్దార్, ఉప తహసీల్దార్, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్, సీనియర్, జూనియర్ సహాయకులు, వీఆర్వో, వీఆర్‌ఏ క్యాడర్ ఉద్యోగులు ఉన్నారు. రెవెన్యూ సేవలకు ఇబ్బంది లేకుండా వీరి స్థానంలో తాత్కాలికంగా సిబ్బందిని సర్దుబాటు చేశారు.

జాతీయ రహదారికి మరమ్మతులు చేపట్టండి

కాకినాడ కలెక్టరేట్: కాకినాడ నుంచి పిఠాపురం వెళ్లే 216 జాతీయ రహదారిలో రాయుడుపాలెం వద్ద గుంతలతో ప్రజలు సతమతమవుతున్నారు. ఏపీఎస్‌పీ–అచ్చంపేట కూడలి మధ్య దారుణంగా తయారైంది. దీనిని బాగు చేయాలని ప్రజలు కొన్ని నెలలుగా వేడుకుంటున్నారు. దీనిపై బుధవారం కలెక్టర్ షాన్‌మోహన్, జాతీయ రహదారుల విభాగం ఇంజినీర్లు, ఆర్‌అండ్‌బీ అధికారులతో సమీక్షించారు. ఈ రహదారికి తక్షణం మరమ్మతులు చేపట్టాలని ఆయన ఆదేశించారు. గుంతలు పూడ్చే పనులు చేపడతామని, రహదారిని పూర్తి స్థాయిలో పునరుద్ధరణకు ప్రతిపాదనలు పంపామని ఎన్‌హెచ్ అధికారులు వివరించారు.

ఈ నెల రెండోవారం లోగా సిలబస్ పూర్తిచేయండి

కాకినాడ నగరం, న్యూస్‌టుడే: ఈ నెల రెండోవారం లోగా పదో తరగతి విద్యార్థుల సిలబస్‌ను పూర్తి చేయాలని పాఠశాల విద్య ప్రాంతీయ సంయుక్త సంచాలకులు (ఆర్జేడీ) జి.నాగమణి ఉపాధ్యాయులను ఆదేశించారు. నవంబరు 12 నుంచి ఎస్ఏ-1 పరీక్షలు జరుగుతాయని పేర్కొన్నారు. తన కార్యాలయంలో మంగళవారం ఆమె మాట్లాడుతూ పదో తరగతిలో నూరు శాతం ఫలితాల సాధనకు కృషిచేస్తున్నామన్నారు. తరగతుల్లో వెనకబడిన విద్యార్థుల కోసం 'విద్యాశక్తి' పథకాన్ని అమలు చేస్తున్నట్లు తెలిపారు. ఆరో తరగతి నుంచి పదో తరగతి వరకు విద్యార్థులకు ఈ పథకంలో బేసిక్స్ నేర్పిస్తామని వివరించారు. ఉపాధ్యాయులపై యాప్‌ల భారాన్ని తగ్గించి అన్నింటికి లీప్ యాప్ ఒక్కటే అమలు చేస్తున్నట్లు తెలిపారు. ఐదికి మూడు రోజులు పాటు హాజరు కాని పిల్లల ఇంటికి ఉపాధ్యాయులు సందర్శించి, వారిని తిరిగి తీసుకొచ్చేలా చర్యలు తీసుకున్నట్లు వివరించారు.

సివిల్ సర్వీసెస్ క్రీడలకు దరఖాస్తులు

మసీదు సెంటర్ (కాకినాడ), న్యూస్‌టుడే: రాష్ట్రస్థాయి సివిల్ సర్వీసెస్ క్రీడలకు సంబంధించి పలు క్రీడాంశాల్లో పురుషులు, మహిళల జిల్లా జట్ల ఎంపికకు ఈనెల 11 లోపు దరఖాస్తులు చేసుకోవాలని డీఎస్‌డీవో నరేష్‌కుమార్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. అథ్లెటిక్స్, బ్యాడ్మింటన్, బాస్కెట్‌బాల్, క్యారమ్స్, క్రికెట్, చెస్, ఫుట్‌బాల్, హాకీ, కబడ్డీ, లాన్‌టెన్నిస్, స్విమ్మింగ్, ఖోఖో, టేబుల్‌టెన్నిస్, వెయిట్‌లిఫ్టింగ్, పవర్‌లిఫ్టింగ్, వాలీబాల్, యోగా, రెజ్లింగ్, బెస్ట్ ఫిజిక్స్ తదితర క్రీడాంశాల్లో ఈ ఎంపికలు ఉంటాయన్నారు. దరఖాస్తు చేసివారు(నాన్ యూనిఫాం ప్రభుత్వ ఉద్యోగులు) ఈ నెల 12న ఉదయం 9గంటలకు గుర్తింపు కార్డు, ఆధార్ జిరాక్స్ కాపీ, ఒక పాస్‌పోర్టు సైజు చిత్రంతో కాకినాడ డీఎస్‌ఏలో హాజరుకావాలని సూచించారు.

స్మార్ట్‌మీటర్ల ఏర్పాటు నిలిపివేయాలి

కాకినాడ కలెక్టరేట్: విద్యుత్తు స్మార్ట్‌మీటర్ల ఏర్పాటు ప్రక్రియను తక్షణం నిలిపివేయాలని సీపీఎం డిమాండ్ చేసింది. బుధవారం స్థానిక విద్యుత్తు శాఖ డివిజనల్ కార్యాలయంలో ఈఈ ఎన్.ఉదయ్‌భాస్కర్‌కు వినతి పత్రం అందజేశారు. సీపీఎం ప్రతినిధులు తిరుమలశెట్టి నాగేశ్వరరావు, సీహెచ్.అజయ్‌కుమార్, పి.రామకృష్ణారావు, సీహెచ్.విజయ్‌కుమార్,టి.రాజా, వి.చంద్రరావు తదితరులు మాట్లాడుతూ వినియోగదారుల సమ్మతి లేకుండా స్మార్ట్ మీటర్లు ఏర్పాటు చేయబోమని విద్యుత్తుశాఖ మంత్రి రవికుమార్ ప్రకటించారని, దీనికి విరుద్ధంగా గ్రామాల్లో బలవంతంగా అంటగడుతున్నారని ఆరోపించారు. దీన్ని నిలుపుదల చేయకపోతే ప్రజలతో కలిసి పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని హెచ్చరించారు.

ఈఈ ఉదయ్‌భాస్కర్‌కు వినతి పత్రం అందిస్తున్న సీపీఎం ప్రతినిధులు

కొనసాగుతున్న కార్మికుల ఆందోళన

మసీదు సెంటర్ (కాకినాడ): కాకినాడ జీజీహెచ్‌లో పారిశుద్ధ్య కార్మికుల సమస్యలు నేటికి పరిష్కారం కాలేదని, అధికారులు చొరవ అంతంతమాత్రంగా ఉందని యూనియన్ అధ్యక్షుడు విజయకుమార్ తెలిపారు. బుధవారం ఆసుపత్రి ప్రాంగణంలో వారు ఆందోళన కొనసాగించారు. గురువారం జరిగే చర్చల్లో గుత్తేదారు సానుకూలంగా స్పందించకుంటే అత్యవసర సేవలు తప్ప మిగిలివన్నీ నిలిపివేస్తామన్నారు. సీఐటీయూ కాకినాడ కన్వీనర్ మలకా వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

నైపుణ్యం.. విద్యార్థుల భవితకు సోపానం

గాంధీనగర్, న్యూస్‌టుడే: 'ఇంటర్‌లోనే విద్యార్థులు తమ భవిష్యత్తు లక్ష్యాలను చేరుకోవడానికి సరైన ప్రణాళికలు రూపొందించుకోవాలి. మారుతున్న కాలానికి అనుగుణంగా కృత్రిమ మేధ, డిజిటల్ మార్కెటింగ్, రోబోటిక్స్ వంటి వాటిని నేర్చుకోవాలి. ఎప్పటికప్పుడు నూతన సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకుంటేనే ఉత్తమ భవిష్యత్తు సాధ్యమవుతుంది' అని వక్తలు సూచించారు. ఈనాడు- కేఎల్ డీమ్డ్ విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో దశ-దిశ పేరుతో బుధవారం కాకినాడ సాంబమూర్తినగర్‌లోని వీఎస్ఆర్ కన్వెన్షన్ హాల్లో విద్యార్థులకు అవగాహన సదస్సు జరిగింది. వర్సిటీ ప్రతినిధులు పలు సూచనలు చేశారు. విద్యార్థుల సందేహాలను నిపుణులు నివృత్తి చేశారు. హాజరైనవారికి కిట్, కూపన్లు పంపిణీ చేశారు. లక్కీడీప్‌లో ఎంపికైన వారికి బహుమతులు అందజేశారు. శ్రీచైతన్య విద్యాసంస్థలో ఇంటర్‌లో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులకు మెడల్స్, జ్ఞాపికలు అందించారు. కార్యక్రమంలో కేఎల్ విశ్వవిద్యాలయ ప్రవేశాల డైరెక్టర్ జే.శ్రీనివాసరావు, అసిస్టెంట్ డైరెక్టర్ జేవీ షణ్ముఖరావు, రెండో హెడ్ రాధాకృష్ణ, శ్రీచైతన్య విద్యాసంస్థల డీన్ ఎం.శ్రీనివాసు, శ్రీచైతన్య కళాశాలల ఉభయ గోదావరి జిల్లాల ఎగ్జిక్యూటివ్ డీన్ హరిప్రసాద్, 'ఈనాడు' రాజమహేంద్రవరం యూనిట్ ఇన్‌ఛార్జి ఐవీ శ్రీనివాస్ సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు

బహుమతులు పొందిన విద్యార్థులతో అతిథులు

సదస్సులో పాల్గొన్న విద్యార్థులు

'ఈనాడు-కేఎల్ డీమ్డ్ విశ్వవిద్యాలయం' అవగాహన సదస్సులో వక్తలు

పరిశోధనకు ప్రాధాన్యం.. ఉద్యోగాల కల్పనే ధ్యేయం

కేఎల్ డీమ్డ్ యూనివర్సిటీ పరిశోధనలకు ప్రాధాన్యమిస్తుంది. గత 16 సంవత్సరాలుగా అర్హులైన విద్యార్థులకు వందశాతం క్యాంపస్ ప్లేస్‌మెంట్స్ కల్పిస్తుంది. రూ.75 లక్షల అత్యధిక ప్యాకేజీతో రికార్డు సృష్టించింది. 2025 విద్యా సంవత్సరంలో 8000 మందికి పైగా ప్రాంగణ ఎంపికల్లో సత్తాచాటారు. మెరిట్ విద్యార్థులను ప్రోత్సహించే లక్ష్యంతో ఏటా వంద కోట్ల రూపాయల స్కాలర్‌షిప్స్ ద్వారా ఫీజులో రాయితీ ఇస్తున్నాం. జేఈఈ మెయిన్స్‌లో 96 పర్సంటైల్ దాటిన విద్యార్థులకు వందశాతం ఫీజు రాయితీ అందిస్తున్నాం. విద్యార్థులకు అనువైన, సౌలభ్యకరమైన విద్యా విధానం, పారిశ్రామిక, పరిశోధనాత్మక శిక్షణతో కేఎల్ డీమ్డ్ విశ్వవిద్యాలయంలో విద్యార్థులు తమను తాము తీర్చిదిద్దుకుంటూ, విజేతలుగా నిలిచేలా చేస్తున్నాం. అందువల్లే శాటిలైట్స్ ప్రయోగాలతో జాతీయస్థాయిలో గుర్తింపు సాధించగలిగాం. విద్యార్థులు నెగెటివ్ ఆలోచనలు పక్కనపెట్టి, వారి భవిష్యత్తుకు మార్గం వేసుకుంటేనే తమకంటూ ప్రత్యేక గుర్తింపు సాధించగలరు.

– డాక్టర్ జే.శ్రీనివాసరావు, కేఎల్ డీమ్డ్ వర్సిటీ ప్రవేశాల డైరెక్టర్

కాలానికనుగుణంగా మారాలి

ప్రస్తుతం మనమంతా డిజిటల్ యుగంలో ఉన్నాం. నేటి ప్రపంచంలో నైపుణ్యాలు పెంచుకుంటేనే పోటీ ప్రపంచంలో తట్టుకోగలం. శరవేగంగా మారుతున్న కాలానికి అనుగుణంగా విద్యార్థుల ఆలోచనలు మారాల్సి ఉంటుంది. నాలెడ్జి, స్కిల్స్ లేకపోతే రాణించలేం. ఇంటర్ జీవితంలో ఎంతో ముఖ్యమైంది. ఇప్పుడే భవిష్యత్తు నిర్ణయించుకునే అవకాశం ఉంటుంది. ఇష్టమైన కోర్సు ఏంటి, అందులో రాణించే అవకాశాలు తెలుసుకోవాలి. కేఎల్ యూనివర్సిటీలో ఇంజినీరింగ్, ఏఐ ఎంఎల్, ఇతర కోర్ కోర్సుల్లో ఎన్నో అవకాశాలున్నాయని విద్యార్థులు గ్రహించాలి.

– జేవీ షణ్ముఖరావు, అసిస్టెంట్ డైరెక్టర్, కేఎల్ డీమ్డ్ విశ్వవిద్యాలయం

సానుకూల దృక్పథంతో లక్ష్య సాధన

ప్రస్తుతం ఇంటర్ విద్యార్థులు దశ-దిశకు మధ్యలో ఉన్నారు. ఈ నేపథ్యంలో 'ఈనాడు' వారికి దశ, కేఎల్ డీమ్డ్ విశ్వవిద్యాలయం 'దిశ' చూపిస్తున్నారు. సానుకూల దృక్పథం ఉంటే మన భవిష్యత్తు లక్ష్యాలను చేరుకోవచ్చు. కేఎల్ యూనివర్సిటీలో మంచి సౌకర్యాలు కల్పిస్తున్నారు. కేవలం ఐఐటీలో చేరితేనే విజయం సాధించినట్లు కాదు. తమకు నచ్చిన రంగంలో నిష్ణాతులైనప్పుడే లక్ష్యం చేరుకోగలరు. ప్రస్తుత పోటీ ప్రపంచంలో సబ్జెక్టుల్లో జ్ఞానం సాధిస్తే, సాంకేతిక పరిజ్ఞానమే విజయం వైపు నడిపిస్తుంది.

– ఎం.హరిప్రసాద్, ఎగ్జిక్యూటివ్ డీన్, శ్రీచైతన్య విద్యాసంస్థలు

ధాన్యపు కుచ్చులు అందజేస్తున్న డా.ఉమర్ అలీషా

సామాజిక బాధ్యత పెంపొందించుకోవాలి

పిఠాపురం, న్యూస్‌టుడే: ఆధ్యాత్మిక విలువతోపాటు సామాజిక బాధ్యతను కూడా పెంపొందించుకోవాలని పీఠాధిపతి డాక్టర్ ఉమర్ అలీషా అన్నారు. బుధవారం పిఠాపురంలోని శ్రీవిశ్వవిజ్ఞాన విద్యాఆధ్యాత్మిక పీఠంలో జరిగిన కార్తిక పౌర్ణమి సభలో ఆయన మాట్లాడుతూ ఆధ్యాత్మిక విలువలు లోపించడం వల్ల మానవత్వపు విలువలు తగ్గుతున్నాయన్నారు. ఆత్మ పరమాత్మగా పరిమాణం చెందే విధానాన్ని ధ్యానశక్తి చూపుతుందన్నారు. రెడ్‌క్రాస్, ఉమర్ అలీషా రూరల్ డెవలప్‌మెంట్ ట్రస్టు ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం నిర్వహించారు. భక్తులకు ధాన్యం కుచ్చులు అందజేశారు. 117 మందికి మంత్రోపదేశం చేశారు. రెడ్‌క్రాస్ రాష్ట్ర అధ్యక్షుడు రామారావు, ఎన్‌టీవీ ప్రసాద్‌వర్మ, పేరూరి సూరిబాబు తదితరులు పాల్గొన్నారు.

కుక్క అడ్డుగా రావడంతో ఆటో బోల్తా

● గిరి ప్రదక్షిణకు వెళ్తున్న ఎనిమిదిమందికి గాయాలు

తుని గ్రామీణం: అన్నవరం గిరిప్రదక్షిణకు ఆటోలో వెళ్తున్న భక్తుల ప్రమాదానికి గురై గాయపడ్డారు. అనకాపల్లి జిల్లా నాతవరం మండలం పార్వతీపురం గ్రామానికి చెందిన పలువురు భక్తులు ఆటోలో అన్నవరం గిరిప్రదక్షిణకు వెళ్తుండగా తుని మండలం తేటగుంట సమీపంలో వైరా హోటల్ వద్ద కుక్క అడ్డంగా రావడంతో ఆటో బోల్తాపడింది. దీంతో ఒక మహిళకు తీవ్ర గాయాలుకాగా మరో ఏడుగురికి స్వల్పగాయాలు కావడంతో చికిత్స నిమిత్తం తుని ఏరియా ఆసుపత్రికి తరలించారు. దీంతో సమాచారం తెలుసుకున్న నర్సీపట్నం జనసేన పార్టీ నాయకులు బాధితులను పరామర్శించి మెరుగైన వైద్యం అందించాలని ఆసుపత్రి సిబ్బందికి సూచించారు. ఈ ఘటనపై ఎటువంటి సమాచారం లేదని తుని గ్రామీణ పోలీసులు తెలిపారు.

రోడ్డు ప్రమాద బాధితులను పరామర్శిస్తున్న నర్సీపట్నం జనసేన నాయకులు

గుండెపోటుతో చోదకుడి దుర్మరణం

రేణిగుంట, న్యూస్‌టుడే: లారీ చోదకుడు గుండె పోటుతో మృతి చెందాడు. పోలీసుల కథనం మేరకు.. కాకినాడకు చెందిన వీరభద్రరావు(55) ఎస్ఆర్ఎం ట్రాన్ పోర్టులో చోదకుడిగా పని చేస్తున్నారు. ఈ క్రమంలో మంగళవారం అర్ధరాత్రి చెన్నై నుంచి సరకుతో తిరుపతికి వెళుతుండగా తూకివాకం వంతెనపై అతనికి గుండె పోటు రావడంతో ట్రక్కుని రోడ్డు పక్కన నిలిపి స్టీరింగ్‌పై పడి మృతి చెందాడు. సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు మృతదేహాన్ని పరీక్షల నిమిత్తం తిరుపతి రుయాకు తరలించారు. ఎస్ఐ సుధాకర్ కేసు దర్యాప్తు చేస్తున్నారు.

రుమటాలజిస్ట్ చెన్నై నుండి రాక
డా॥ కవిత M.D, DNB, D.M., SCE (Rheumatology)
కీళ్ళ వాతం, ఆర్థరైటిస్, గౌట్, SLE మొ॥ వ్యాధుల చికిత్సా నిపుణులు
డాక్టరు గారు తేది: 8-11-2025 (శనివారం) విచ్చేయుచున్నారు
అపాయింట్‌మెంట్ కొరకు: 98854 22345, 96662 61803, 08816-223728
A+ అభిరామ్ హాస్పిటల్స్ వాటర్ ట్యాంక్ దగ్గర, జె.పి.రోడ్, భీమవరం

లగ్నపత్రిక రాయించాలి.. కల్యాణీ ఎక్కడున్నావమ్మా..?

● నేడు పెండ్లి కుమారుడి ఇంటికి వెళ్లాల్సి ఉండగా.. ● మంగళవారం రాత్రి నదిలో దూకి గల్లంతు

తాళ్లరేవు, న్యూస్‌టుడే: ఆమెకు ఇటీవలే వివాహం కుదిరింది. లగ్న పత్రిక రాయించేందుకు గురువారం విజయవాడలోని పెండ్లి కుమారుడి ఇంటికి వెళ్లాల్సి ఉంది. ఇంతలో ఏం జరిగిందో ఏమో.. మంగళవారం యానాం ముఖ ద్వారం కోరింగ వద్ద పొట్టి శ్రీరాములు వారధిపై నుంచి గోదావరి పాయలో దూకి ఆమె గల్లంతైంది. బుధవారం రాత్రి వరకు ఆచూకీ లభించలేదు. ఆమెను తలచుకుని తల్లి, కుటుంబ సభ్యులు కన్నీరు మున్నీరవుతున్నారు. పోలేకుర్రు పంచాయతీ తూర్పుపేటకు చెందిన సీరపు మోహన్, రాధ దంపతులకు ముగ్గురు పిల్లలు. మోహన్ పదేళ్ల క్రితం మృతి చెందారు. ముగ్గురు పిల్లలు తల్లి, అమ్మమ్మ సంరక్షణలో పెరిగారు. పెద్ద కుమార్తెకు వివాహమైంది. రెండో కుమార్తె కల్యాణి, చిన్నమ్మాయి మౌనికకు ఇటీవల కృష్ణా జిల్లా తిరువూరుకు చెందిన యువకులతో పెండ్లి సంబంధాలు కుదిరాయి. కల్యాణికి ఈ నెల 6న లగ్న పత్రిక రాయించేందుకు ఇరు కుటుంబాలు నిర్ణయించాయి. ఇంతలో కల్యాణి గోదావరిలో గల్లంతు కావడంతో తల్లి రాధ, అమ్మమ్మ, అక్క, చెల్లి శోకసంద్రంలో మునిగిపోయారు.

సీరపు కల్యాణి (25)

విషాదంలో తల్లి, అక్క, చెల్లి, కుటుంబ సభ్యులు

జీతం తీసుకున్నా.. ఇంటికి వస్తున్నా..

కల్యాణి తాళ్లరేవు నుంచి మంగళవారం సాయంత్రం అమ్మమ్మకు ఫోన్ చేసింది. జీతం తీసుకున్నాను.. కొద్దిసేపట్లో ఇంటికి వచ్చేస్తానని చెప్పింది. కాసేపటికే గోదావరిలో గల్లంతైనట్లు సమాచారం తెలిసిందని కుటుంబ సభ్యులంతా బోరున విలపించారు. ఎటువంటి ఆర్థిక ఇబ్బందులు లేవని, ఇతర సమస్యలు ఉన్నట్లు తమకు చెప్పలేదని ఎందుకు అలా చేసుకుందో తెలియడం లేదని కుటుంబ సభ్యులు చెప్పారు. ఆమె గల్లంతైన విషయం తెలియడంతో తూర్పుపేటలో విషాదం నెలకొంది. ఆమె ఆచూకీ కోసం బుధవారం నదిలో పడవపై గాలించారు.

మాజీ మంత్రి గొల్లపల్లికి తీవ్ర అస్వస్థత

రాజోలు, న్యూస్‌టుడే: మాజీ మంత్రి, రాజోలు నియోజకవర్గ వైకాపా ఇన్‌ఛార్జి గొల్లపల్లి సూర్యారావు గుండెపోటుతో ఆసుపత్రిలో చేరారు. రాజోలు మండలం శివకోటి గ్రామంలో గురువారం పార్టీపరంగా నిర్వహించనున్న రచ్చబండ కార్యక్రమ ఏర్పాట్లను పరిశీలించేందుకు బుధవారం నాయకులు, కార్యకర్తలతో కలిసి ఆయన పర్యటించారు. అవసరమైన ఏర్పాట్లు చేయాలని సూచనలు చేశారు. అనంతరం కళ్లు తిరిగి పడిపోవడంతో నాయకులు సపర్యలు చేశారు. హుటాహుటిన అమలాపురంలోని ఓ ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం అక్కడ చికిత్స పొందుతున్నారు. గుండెకు సంబంధించి స్టెంట్ వేయడానికి వైద్యులు ఏర్పాట్లు చేస్తున్నట్లు ఆ పార్టీ నేతలు తెలిపారు. ప్రస్తుతం ఆరోగ్యం నిలకడగానే ఉన్నట్లు పేర్కొన్నారు.

ఆ చిన్నారి మృతి వెనుక..

★ ఉరి వేసుకున్న స్థితిలో అయిదోతరగతి విద్యార్థిని ★ హత్యేనంటూ కుటుంబసభ్యుల ఆందోళన ★ పోలీసుల అదుపులో అనుమానితుడు

రామచంద్రపురం, న్యూస్‌టుడే: రామచంద్రపురం పట్టణంలోని త్యాగరాజనగర్‌లో ఉరి వేసుకున్న స్థితిలో పదేళ్ల బాలిక చిర్రా రంజిత (10) మృతి చెందడం మిస్టరీగా మారింది. మంగళవారం సాయంత్రం జరిగిన ఈ ఘటన ఆత్మహత్య కాదని.. ముమ్మాటికీ హత్యేనని తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులు ఆరోపిస్తూ బుధవారం ఆందోళన వ్యక్తంచేశారు. ఇంటి యజమాని కుమారుడిపై అనుమానం వ్యక్తం చేశారు. పోలీసులు అతడిని అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు.

ఏం జరిగింది.. బాలిక రంజిత తల్లిదండ్రులు చిర్రా రాజు ముంబయి షిప్‌యార్డులో పనిచేస్తుండగా తల్లి సునీత స్టాఫ్‌నర్సు. వీరి పెద్దకుమార్తె నవోదయలోను.. చిన్నకుమార్తె రంజిత(హనీ) రామచంద్రపురంలోని ఓ ప్రైవేట్ పాఠశాలలో అయిదోతరగతి చదువుతున్నారు. ఇంట్లో సునీత, రంజిత మాత్రమే ఉంటున్నారు. మంగళవారం సునీత కాకినాడ వెళ్లి తిరిగి వచ్చేసరికి ఇంట్లో చున్నీతో ఫ్యాన్‌కు ఉరివేసుకున్న స్థితిలో కుమార్తె కనిపించింది. రామచంద్రపురం ఏరియా ఆసుపత్రికి తరలించగా అప్పటికే మృతిచెందినట్లు ధ్రువీకరించారు. తండ్రి రాజు ముంబయి నుంచి చేరుకుని మృతదేహంపై పడి రోదించడం కలచివేసింది. తమ బిడ్డను హత్య చేశారని అనుమానం వ్యక్తం చేయడంతో వారు అద్దెకుంటున్న ఇంటి యజమాని కుమారుడు సయ్యద్ జాకీర్ హుస్సేన్‌ను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. అతనిపై గతంలో పలు కేసులుండడం, జైలు శిక్ష అనుభవించిన నేపథ్యంలో రామచంద్రపురం డీఎస్పీ బి.రఘువీర్ పర్యవేక్షణలో దర్యాప్తు చేస్తున్నారు. క్లూస్ టీం వేలిముద్రలు సేకరించారు. డీఎస్పీ మాట్లాడుతూ కేసు సమగ్రంగా దర్యాప్తు చేస్తున్నామని, పోస్టుమార్టం అనంతరం నమూనాలను ఫోరెన్సిక్ ల్యాబ్‌కు పంపించామని, నివేదికలు వస్తే వాస్తవాలు తెలుస్తాయన్నారు. ఇప్పటికే పాఠశాల ఆవరణలో సీసీ ఫుటేజీ పరిశీలించగా బాలిక ఆడుకుంటూ బయటకు వచ్చినట్లు నమోదైందన్నారు. ఆమె వద్ద ఉన్న చరవాణిని స్వాధీనం చేసుకుని ఫోరెన్సిక్ ల్యాబ్‌కు పంపామన్నారు.

రంజిత (పాతచిత్రం)

న్యాయం చేయాలని ఆందోళన..

రంజితను హత్యచేశారని, నిందితులను పట్టుకోవాలని.. న్యాయం చేయాలని డిమాండ్‌చేస్తూ తల్లిదండ్రులు, బంధువులు రామచంద్రపురం ప్రధాన రహదారిపై ఆందోళన చేశారు. మృతదేహాన్ని పోస్టుమార్టానికి తరలించకుండా అడ్డుకున్నారు. గంటసేపు వాహనాల రాకపోకలు నిలిచిపోయాయి. పోలీసులు చర్చించి న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. మృతదేహాన్ని ఏరియా ఆసుపత్రికి తరలించారు. మంత్రి సుభాష్ బాలిక మృతదేహాన్ని పరిశీలించారు. సమగ్ర దర్యాప్తు చేసి బాధ్యులపై చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు.

బాలిక మృతిపై సమగ్ర దర్యాప్తు: ఎస్పీ

అమలాపురం పట్టణం: అనుమానాస్పద స్థితిలో మృతిచెందిన బాలిక రంజిత కేసులో నిష్పక్షపాతంగా దర్యాప్తు చేపట్టామని జిల్లా ఎస్పీ రాహుల్‌మీనా బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. బాలిక తల్లి సునీత ఫిర్యాదుమేరకు అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేశామని వివరించారు. నిపుణులైన వైద్యుల బృందంతో పోస్టుమార్టం నిర్వహించాలని, అందులో ఓ వైద్యురాలు ఉండాలని ఏరియా ఆస్పత్రి సూపరింటెండెంట్‌కు సూచించామన్నారు. కేసు దర్యాప్తు బాధ్యతలు డీఎస్పీకి అప్పగించామన్నారు.

విద్యుదాఘాతంతో కూలీ మృతి

కొత్తపల్లి, న్యూస్‌టుడే: రొయ్యల చెరువు వద్ద పనిచేస్తున్న రమణక్కపేటకు చెందిన మేరుకు నూకరాజు(32) బుధవారం విద్యుత్తు స్తంభంపై మరమ్మతు చేస్తుండగా విద్యుదాఘాతానికి గురై మృతి చెందారు. స్థానిక పెద్దల సమక్షంలో రూ.8.5 లక్షలు కుటుంబ సభ్యులకు నష్టపరిహారం ఇచ్చేలా రాజీ జరిగినట్లు సమాచారం. గ్రామానికి చెందిన ఒకరి రొయ్యల చెరువు వద్ద నూకరాజు కూలి పని చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు. మధ్యాహ్నం విద్యుత్తు సరఫరాకు అంతరాయం రావడంతో స్తంభం నుంచి నియంత్రికకు వచ్చే తీగలను సరి చేసే సమయంలో విద్యుదాఘాతానికి గురయ్యారు. మెయిన్ లైన్‌కు సంబంధించి మరమ్మతులను విద్యుత్తు శాఖ సిబ్బంది మాత్రమే చేయాల్సి ఉండగా కూలిపని చేసుకునే నూకరాజుతో చెరువుల యజమాని చేయించారని చెబుతున్నారు. కొత్తపల్లి పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని మృతదేహాన్ని ప్రభుత్వాసుపత్రికి తరలించారు. కేసు నమోదు చేసినట్లు ఎస్సై వెంకటేష్ తెలిపారు. నూకరాజుకు భార్య, ఇద్దరు కుమారులు ఉన్నారు. భార్య ఉపాధి నిమిత్తం కువైట్‌లో ఉంటున్నారు.

అధికారి కుమారుడి దౌర్జన్యం

సాంబమూర్తినగర్ (కాకినాడ), మసీదుసెంటర్, న్యూస్‌టుడే: కాకినాడ రవాణా శాఖకు చెందిన ఓ అధికారి కుమారుడు, మరో యువకుడి మధ్య బుధవారం జరిగిన ఘర్షణ సామాజిక మాధ్యమాల్లో హల్‌చల్ చేసింది. మెయిన్‌రోడ్డులో సూపర్‌బజార్ ఎదుట సదరు అధికారి కుమారుడు పార్కింగ్ చేసిన కారు డోరు తీస్తుండగా.. అటుగా పాల క్యాన్లతో ద్విచక్ర వాహనంపై వస్తున్న యువకుడికి తగలడంతో పాలన్నీ రోడ్డుపై పడిపోయాయి. దీంతో ఇద్దరి మధ్య వాగ్వాదం జరిగింది. కొద్దిసేపటికి వారికి సంబంధించిన వ్యక్తులు చేరుకోవడంతో ఉద్రిక్తత నెలకొంది. అంతకుముందు అధికారి కుమారుడు, అక్కడికి చేరుకున్న అతని కారు డ్రైవర్.. ఆ యువకుడిపై చేయిచేసుకున్నట్లు సమాచారం. మూడో పట్టణ పోలీసులను సంప్రదించగా ఎలాంటి ఫిర్యాదు అందలేదని తెలిపారు.

రోడ్డుపై పడిన పాలు

ధరవరలు

అంబాజీపేట కొబ్బరి మార్కెట్

కొబ్బరి (క్వింటాళ్లలో)	ధర (రూ॥లలో)
కొత్తకొబ్బరి కురిడీ (వెయ్యింటికి):	22,000
పాతకాయ: గండేరా	29,000
గటగట	27,000
కొత్తకాయ: గండేరా	28,000
గటగట	26,000
నీటి కాయ (వెయ్యింటికి):	
పాత (ముక్కుడు) కాయ	22,000-23,000
కొత్త (పచ్చి) కాయ	23,000-24,000
కొబ్బరినూనె మార్కెట్:	
15 కిలోలు	6,000
కిలో	400

గమనిక: అంబాజీపేట కొబ్బరి మార్కెట్ ధరలు ప్రతి బుధ, శనివారాల్లో మాత్రమే మారుతాయి.

వెన్‌కాబ్ చికెన్ ధర కిలోకు రూ॥లో

ఫారంరేటు	109-00
రిటైల్ లైవ్	134-00
డ్రెస్డ్	197-00
స్కిన్‌లెస్	224-00

EENADU eClassifieds

BUSINESS SERVICES
బంగారం బ్యాంకులలో/ ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈరోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్). Ph: 8142292071.

REAL ESTATE
LAND FOR SALE
GENERAL
450 ఎకరాల్లో ★ అవకాడో ★ ఫామ్‌ల్యాండ్‌లో 11సెంట్లు ★ 6 లక్షలకే ★ 5వ సంవత్సరం నుండి సంవత్సరానికి 2 లక్షలు ఆదాయం పొందండి. ✆ 9133574455.

JOBS
రామకృష్ణ గ్రూప్ Hyd. శ్రీమంతుల ఇండ్లలో వృద్ధులు/పేషెంట్ల సేవకు ఇంటిపని, వంటపని, బేబీకేర్ కొరకు స్త్రీ/పు కావలెను. భో+ వ+ జీతం: 16-18K. ✆ 97040 51122, 90106 80011.
రాజమండ్రిలో ప్రముఖ కలెక్షన్ ఏజెన్సీ నందు పనిచేయుటకు కలెక్షన్ & రికవరీ ఎగ్జిక్యూటివ్స్ మరియు టీం లీడర్స్ కావలెను. Contact: 99634 07777.
200Yrs. చరిత్రగల MNC సంస్థ Rjy బ్రాంచ్‌కి Advisors కావలెను. వ: 25y పైబడి, Q: 10th (30K పైన సంపాదన), నేషనల్, ఇంటర్నేషనల్ టూర్స్. (T&C Apply), 8121266888, 8309641515.
కాకినాడలో బ్రాహ్మిన్స్ ఇంటిలో ఉంటూ వెజిటేరియన్ వంట, ఇంటిపని చేయు ఏ బాదరబందీ లేని 35 సం॥లలోపు బ్రాహ్మిన్స్ స్త్రీ కావలెను. Cont. Cell: 98494 11285.

TOURS AND TRAVELS
ఇండియన్ రైల్వేస్- తమిళనాడు & కేరళలో పవిత్ర ఆలయాలైన అరుణాచలం, తిరుచ్చి, తంజావూర్, రామేశ్వరం, మదురై, కన్యాకుమారి, తిరువనంతపురం, గురువాయూర్, కొచ్చిన్‌కు ప్రత్యేక పర్యాటక రైలు. నవంబర్ 16 న, Rs. 19,950/- నుండి మొదలు. మరిన్ని వివరాలకు 93550 21616తో మరియు tourtimes.inను సందర్శించండి.

నెక్ సూచించిన కోడిగుడ్ల ధర
★ For the Information of Trade & Industry
★ తూర్పుగోదావరి జోన్ ప్లాస్టిక్ ట్రేలో సరఫరా చేసే ఫారం గేటు ధర రూ. 5-90 పై॥
అనపర్తి ఆఫీసు: 08857-226908

EENADU for Advertisement Contact: 8008597607

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్-లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

కాకినాడ

రైతుబజార్‌లో నిన్నటి కూరగాయల ధరలు(కిలోకు)

గాంధీనగర్, న్యూస్‌టుడే: టమాటా- 22, వంకాయలు- 40, 50, 66, బెండకాయలు- 40, పచ్చిమిర్చి- 28, 34, కాకరకాయ- 48, బీర- 58, కాలీఫ్లవర్- 25, 30, క్యాబేజీ- 34, క్యారెట్- 60, దొండకాయలు- 45, బంగాళాదుంపలు- 23, 27, ఉల్లి- 22, 28, గోరు చిక్కుళ్లు- 36, దోసకాయలు- 34, చిక్కుళ్లు- 110, చేమదుంపలు- 30, 36, బీట్‌రూట్- 56, కీరదోస- 34, బీన్స్‌కాయలు- 80, అల్లం- 72, క్యాప్సికం- 66, బొబ్బర్లు- 44, చిలకడదుంపలు- 40, ఒకటి చొప్పున ఆనపకాయ- 40, 45, పొట్లకాయ- 18, 20, అరటికాయ- 6, 8, మునగకాడ- 8, 10, మామిడికాయ- 10, 12, నిమ్మకాయలు(డజన్) - 24, 30.

నగరంలో సినిమాలు

గాంధీనగర్, న్యూస్‌టుడే: ఆనంద్ సినిమాస్ 4స్క్రీన్- బాహుబలి ది ఎపిక్, కె.ర్యాంప్, బైసన్, దేవీ మల్టీప్లెక్స్ 4స్క్రీన్- మాస్ జాతర, బైసన్, కాంతారా 1, లక్ష్మీ- బాహుబలి దిఎపిక్, సత్యగౌరి - మాస్ జాతర, తిరుమల - డ్యూడ్, సీఅండ్‌సీ 1- మాస్ జాతర, సీఅండ్‌సీ 2- కె.ర్యాంప్, శ్రీప్రియ - మాస్ జాతర, పద్మప్రియ- కాంతారా 1, బాహుబలి దిఎపిక్ (మ), సూర్య1(వాకలపూడి) - మాస్ జాతర.

మేమున్నాం.. మీకు తోడుగా

మీరు సంప్రదించాల్సిన ఫోన్ నంబర్లు:
ఉ॥ 10 - మ॥ 1
కాకినాడ నగరం: 80085 74157
సాంబమూర్తినగర్: 91548 46719, మసీదుసెంటర్: 91541 18210
గాంధీనగర్: 80085 74159, బాలాజీచెరువు: 80085 74154

ఉద్యానంలో పరిశుభ్రత చర్యలు

మసీదు సెంటర్ (కాకినాడ), న్యూస్‌టుడే: కాకినాడ, పల్లంరాజునగర్, రాజారామ్‌మోహన్ ఉద్యానంలో పలు సమస్యలు వెంటాడుతున్నాయి. ఆవరణలో గడ్డి, పిచ్చిమొక్కలు పెరిగిపోయాయి. దీనిపై 'ఈనాడు'లో ప్రచురితమైన కథనానికి సంబంధిత అధికారులు స్పందించారు. ఉద్యానంలో పెరిగిన గడ్డి, పిచ్చిమొక్కలను తొలగించారు.

స్పందనకు వందనం

వ్యర్థాలను తొలగించారు..

మసీదు సెంటర్ (కాకినాడ): కాకినాడ శాంతినగర్ ప్రధాన రహదారి పక్కన కాలువలో వ్యర్థాలు, చెత్తాచెదారం పేరుకుపోయాయి. దాంతో కాలువలో మురుగు పారే వీలులేకుండా ఉంది. దీనిపై 'ఈనాడు'లో ప్రచురితమైన కథనానికి సంబంధిత అధికారులు స్పందించి సమస్యను పరిష్కరించారు.

ఆత్మరక్షణ.. పతక సాధన

సత్తాచాటుతున్న బాలబాలికలు

న్యూస్‌టుడే, మసీదు సెంటర్ (కాకినాడ)

చదువుతో పాటు క్రీడల్లోనూ రాణిస్తూ సత్తాచాటుతున్నారు కాకినాడ బాలబాలికలు. ప్రత్యేకంగా కరాటే, జుజుట్సు వంటి ఆత్మరక్షణ పోటీల్లో రాణిస్తున్నారు. ఇటీవల కాకినాడలో జరిగిన జుజిట్సు జిల్లా స్థాయి పోటీల్లో ప్రతిభచాటి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. మరిన్ని పతకాలు సాధిస్తామని వారు ధీమా వ్యక్తం చేస్తున్నారు.

జుజిట్సు క్రీడలో పోటీపడుతున్న క్రీడాకారులు

అంతర్జాతీయస్థాయిలో సత్తా చాటాలని..

ఇంటర్ మొదటి ఏడాది చదువుతున్నా. ఆత్మరక్షణ క్రీడలపై మక్కువతో గత నాలుగేళ్ల నుంచి కరాటే, జుజుట్సు క్రీడల్లో శిక్షణ పొందుతున్నా. ప్రతిరోజు 3 గంటలు సాధన చేస్తున్నా. కరాటేలో 4 రాష్ట్రస్థాయి పతకాలు, 3 జాతీయస్థాయి, జుజిట్సులో రాష్ట్రస్థాయిలో 3, జాతీయస్థాయిలో ఒక పతకం సాధించా. ఏషియన్ పోటీల్లో పాల్గొనాలనేది నా లక్ష్యం. - విశ్వంత్ నందకిషోర్

ఆసక్తితో నేర్చుకుని..

ఆరో తరగతి చదువుతున్నా. పాఠశాలలో నేర్పించడంతో ఆసక్తి పెరిగింది. గత రెండేళ్ల నుంచి కరాటే, జుజుట్సు క్రీడల్లో కోచ్ సూర్య వద్ద శిక్షణ పొందుతున్నా. ప్రతిరోజు ఉదయం, సాయంత్రం కలిపి 4 గంటల పాటు సమయాన్ని కేటాయిస్తూ సాధన చేస్తున్నా. కరాటే అనేక రాష్ట్రస్థాయి పతకాలు, జుజుట్సులో ఒక బంగారు పతకం సాధించా. మరిన్ని పోటీల్లో రాణించడానికి కృషి చేస్తున్నా. వైద్యురాలు అవ్వాలనేది నా లక్ష్యం. - శ్రీఐశ్వర్య, క్రీడాకారిణి

రోజూ నాలుగు గంటలపాటు సాధన..

పదో తరగతి చదువుతున్నా. గత ఏడేళ్ల నుంచి కరాటే, మూడేళ్ల నుంచి జుజిట్సు క్రీడలో శిక్షణ పొందుతున్నా. ప్రతిరోజూ 4 గంటల పాటు తర్ఫీదు పొందుతున్నారు. కరాటేలో రాష్ట్రస్థాయిలో 10, జాతీయస్థాయిలో 4, జుజిట్సులో రాష్ట్రస్థాయిలో 3, జాతీయస్థాయిలో ఒక పతకం సాధించా. నేవీలో చేరి దేశానికి సేవ చేయాలనేది నా ధ్యేయం. - అఖిల్, క్రీడాకారుడు

పన్ను చెల్లించకుంటే ఖాళీ స్థలాల జప్తు

మసీదుసెంటర్, కాకినాడ నగరం, న్యూస్‌టుడే: ఖాళీ స్థలాల పన్ను చెల్లించకపోతే జప్తు చేస్తున్నట్లు బోర్డులను ఏర్పాటు చేస్తున్నామని నగరపాలకసంస్థ డిప్యూటీ కమిషనర్ కె.శ్రీనివాస్ అన్నారు. యజమానులు స్పందించకుంటే ఆయా స్థలాలను ప్రభుత్వం 22(ఎ) జాబితాలో చేర్చి స్వాధీనం చేసుకునే ప్రక్రియను ప్రారంభించామన్నారు. ఇప్పటివరకూ దాదాపు 30 ఖాళీ స్థలాల్లో జప్తు బోర్డులను ఏర్పాటు చేశామని, ఈనెల 25 లోపు పన్నులు చెల్లించాలని ఆయన సూచించారు. లేనిపక్షంలో స్వాధీనం చేసుకునే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

స్వచ్ఛ నగరంగా తీర్చిదిద్దాలి

మసీదుసెంటర్, కాకినాడ నగరం, న్యూస్‌టుడే: కాకినాడ నగరాన్ని క్లీన్ సిటీగా తీర్చిదిద్దే దిశగా ప్రతి పౌరుడు సహకరించాలని నగరపాలకసంస్థ ఇన్‌ఛార్జి కమిషనర్ సుధాకర్ పిలుపునిచ్చారు. బుధవారం ఆయన పారిశుద్ధ్య సర్కిల్-1 పరిధిలోని కృష్ణనగర్, వైద్యనగర్ ప్రాంతాల్లో పారిశుద్ధ్య పనులను పరిశీలించారు. అనంతరం కార్మికుల హాజరు పట్టికను పరిశీలించారు. శానిటరీ ఇన్‌స్పెక్టర్ దుర్గారావు తదితరులు పాల్గొన్నారు.

భక్తులకు మజ్జిగ, పులిహోర పంపిణీ

మసీదు సెంటర్ (కాకినాడ), న్యూస్‌టుడే: అన్నవరం గిరి ప్రదక్షిణలో బుధవారం భక్తులకు ఎంపీ సానా సతీష్‌బాబు ఫౌండేషన్ ఆధ్వర్యంలో పులిహోర, మజ్జిగ అందజేసినట్లు ఫౌండేషన్ చైర్మన్ తలాటం హరీష్ తెలిపారు. 100 మంది వాలంటీర్లు స్వచ్ఛందంగా పాల్గొని వీటిని పంపిణీ చేశారని చెప్పారు.

సమస్యలపై వినతి

మసీదు సెంటర్ (కాకినాడ), న్యూస్‌టుడే: కాకినాడ జీజీహెచ్‌లో పనిచేస్తున్న సెక్యూరిటీ గార్డ్స్ సమస్యలు పరిష్కరించాలని సీఐటీయూ ఆధ్వర్యంలో బుధవారం కార్తికేయ సెక్యూరిటీ సర్వీసెస్ సంస్థ ఇన్‌ఛార్జి శ్రీనివాస్‌కు వినతిపత్రాన్ని అందజేశారు. సీఐటీయూ నగర కన్వీనర్ పలివెల వీరబాబు, మలక వెంకటరమణ, మేడిశెట్టి వెంకట రమణ తదితరులు పాల్గొన్నారు.

పిల్లలను శిశుగృహకు అప్పగించండి

సాంబమూర్తినగర్(కాకినాడ), మసీదుసెంటర్, న్యూస్‌టుడే: పిల్లలను పెంచి పోషించే స్తోమత లేనివారు, ఎవరికైనా దత్తత ఇవ్వాలనుకున్నవారు, అనాథ పిల్లలు, నిరాదరణకు గురైన పిల్లలను మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న శిశుగృహంలో అప్పగించాలని జిల్లా బాలల పరిరక్షణ అధికారి సిహెచ్.వెంకట్రావు సూచించారు. కాకినాడ జీజీహెచ్ నర్సింగ్ స్కూల్‌లో పిల్లల దత్తతపై బుధవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. పిల్లల సంరక్షణ అధికారి జె.విజయ, శిశుగృహ ఇన్‌ఛార్జి లక్ష్మీరేవతి, సిహెచ్.దేవి, నర్సింగ్ స్కూల్ ప్రిన్సిపల్ విమల తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న జిల్లా బాలల పరిరక్షణ అధికారి వెంకటరావు

సృజనకు పదును

విజేతలతో ప్రిన్సిపల్ ఎస్‌వీఎస్‌ఎన్ కిరణ్, జి.శ్రీను

సాంబమూర్తినగర్(కాకినాడ), న్యూస్‌టుడే: పోటీలతో సృజనాత్మకత వెలుగులోకి వస్తుందని నారాయణ జూనియర్ కళాశాలల డీజీఎం ఎన్‌వీవీ కృష్ణ, డీన్ వీవీఎస్ కిరణ్ అన్నారు. కాకినాడ లక్ష్మీనారాయణనగర్‌లోని నారాయణ జూనియర్ కళాశాలలో బుధవారం 'ఈనాడు-ఈటీవీ' ఆధ్వర్యంలో ఇంటర్ విద్యార్థులకు ప్రతిభా పాటవ పోటీలు నిర్వహించారు. 'ప్రకృతి అందాలు' అంశంపై నిర్వహించిన చిత్రలేఖనం పోటీలో పి.నాగమోహిత్ ప్రథమ, టీఎస్ పవన్‌కుమార్ ద్వితీయ, ఎస్.జస్వీర్ తృతీయ బహుమతులు సాధించారు. ప్రిన్సిపల్ ఎస్‌వీఎస్‌ఎన్ కిరణ్, జి.శ్రీను బహుమతులు అందజేశారు.

పోటీలో పాల్గొన్న విద్యార్థులు

ప్రతిభకు పట్టం

విజేతలతో కరస్పాండెంట్ సురేష్ తదితరులు

సాంబమూర్తినగర్(కాకినాడ), న్యూస్‌టుడే: విద్యార్థులు తమ సృజనతో చిత్రాలు గీసి ఆకట్టుకున్నారు. కాకినాడ తూరంగి దక్ష స్కూల్‌లో 'ఈనాడు-ఈటీవీ' ఆధ్వర్యంలో బుధవారం ప్రతిభా పాటవ పోటీలు నిర్వహించారు. 'మీకు ఇష్టమైన పండుగ' అంశంపై నిర్వహించిన చిత్రలేఖనం పోటీలో 7 నుంచి 10వ తరగతి విద్యార్థులు పాల్గొన్నారు. ఈ పోటీలో వి.మిధునశ్రీ ప్రథమ, ఎం.జోషిత్‌రాజ్ ద్వితీయ, బి.ప్రశాంత్ తృతీయ బహుమతులు సాధించారు. విజేతలకు కరస్పాండెంట్ యడ్లపల్లి సురేష్, అడ్మిన్ కొండేపూడి తాతబ్బాయి, ప్రిన్సిపల్ బి.ఇందుకీర్తి బహుమతులు అందజేశారు. విజయ్‌కుమార్, వాయిదేవి, రాజ్యలక్ష్మి, గంగాభవాని పాల్గొన్నారు.

చిత్రాలు గీస్తున్న విద్యార్థులు

పార్కు కూలీల జీతాల బిల్లులు మంజూరు చేయండి

గాంధీనగర్, న్యూస్‌టుడే: నగరంలోని కుళాయిచెరువు, గాంధీనగర్ పార్కుల్లో పనిచేస్తున్న కూలీలు, శానిటేషన్, మొక్కలు ట్రిమ్మింగ్ చేసే కార్మికులు, సెక్యూరిటీ గార్డులకు రెండు నెలలుగా జీతాలు చెల్లించక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, వెంటనే మంజూరు చేయాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి తోకల ప్రసాద్ అన్నారు. బుధవారం కుళాయిచెరువు పార్కులో పనిచేస్తున్న కార్మికుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు.

వీరేంద్రను అభినందిస్తున్న సురేష్, బిక్కిన, లక్ష్మీప్రసన్న తదితరులు

భాజపా వెస్ట్ మండలాధ్యక్షుడిగా వీరేంద్ర

గాంధీనగర్, న్యూస్‌టుడే: భారతీయజనతాపార్టీ కాకినాడ నగర వెస్ట్ మండలాధ్యక్షుడిగా దొడ్డి వీరేంద్రను ఎంపిక చేశారు. బుధవారం సినిమారోడ్డులో జరిగిన కార్యక్రమంలో భాజపా జిల్లా అధ్యక్షుడు బిక్కిన విశ్వేశ్వరరావు అధ్యక్షతన ఎన్నిక నిర్వహించారు. పార్టీ బలోపేతానికి అందరూ కృషి చేయాలన్నారు. భాజపా దళిత మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు సురేష్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్.లక్ష్మీప్రసన్న తదితరులు ఆయనను అభినందించారు. యార్లగడ్డ రాంకుమార్, యెనిమిరెడ్డి మాలకొండయ్య, జ్యోతుల రాజేష్ తదితరులున్నారు.

విశ్రాంత ఉద్యోగుల సమావేశం

మసీదు సెంటర్ (కాకినాడ), న్యూస్‌టుడే: కాకినాడ జిల్లా విశ్రాంత ఉద్యోగుల సంఘ నెలవారీ సమావేశాన్ని సంఘ అధ్యక్షుడు కె.పద్మనాభం అధ్యక్షతన బుధవారం నిర్వహించారు. ఇటీవల స్వర్ణోత్సవాల్లో సేవలు అందించిన వారిని సన్మానించారు. సంఘ ప్రధాన కార్యదర్శి నూకరాజు మాట్లాడుతూ ఈహెచ్‌ఎస్ కార్డుపై వైద్యం రూ.2లక్షల నుంచి రూ.5లక్షల వరకూ పెంచాలని, ఫ్యామిలీ పెన్షన్లు, నాన్ మ్యారేజ్ సర్టిఫికెట్ జారీ చేసే అధికారం గెజిటెడ్ ఆఫీసర్‌కు గాని, నోటరీ ద్వారా సమర్పించే విధంగా ప్రతిపాదనలు ప్రభుత్వానికి అందించాలని రాష్ట్ర సంఘ అధ్యక్షుడు శాస్త్రిని కోరారు. డా.సతీష్ మాట్లాడుతూ ఆరోగ్య జాగ్రత్తలపై వివరించారు. సంఘ సభ్యులు భాస్కరరావు, వెంకట్రావు, రాజు, గోపాలకృష్ణ, సాల్మన్‌రాజు, ఇబ్రహీం, ప్రసాద్, సాజిదా, మాణిక్యం తదితరులు పాల్గొన్నారు.

ప్రమాదకరంగా ఇనుపచట్రం...

కాకినాడ వెంకట్‌నగర్‌లోని ఓ కూడలి వద్ద ఇనుపచట్రం కుంగిపోయి ప్రమాదకరంగా ఉంది. పక్కనే ఉన్న స్లాబు రాయి కొంత మేర విరిగిపోయింది. ఆ ప్రాంతంలో సూచీగా చెట్టుకొమ్మలను ఉంచారు. దాంతో ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందోనని ఆ రహదారి గుండా రాకపోకలు సాగించేందుకు వాహనదారులు భయాందోళనకు గురవుతున్నారు. సంబంధిత అధికారులు స్పందించి సమస్యను పరిష్కరించాలని కోరుతున్నారు.

– న్యూస్‌టుడే, మసీదు సెంటర్

పిచ్చిమొక్కల తొలగింపు

కాకినాడ మూడో డివిజన్ పరిధిలో జయప్రకాష్‌నగర్ సాయి బాబా గుడి రహదారిలో ప్రభుత్వ స్థలంలో పిచ్చిమొక్కలు ఏపుగా పెరగడంతో స్థానికులు ఇబ్బందులు పడుతున్నారు. అందులోంచి పాములు, విష కీటకాలు ఇళ్లలోకి ప్రవేశిస్తున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. నగరపాలక అధికారులకు మొర పెట్టుకున్నా స్పందన లేదు. ఈ నేపథ్యంలో మాజీ కార్పొరేటర్ వడ్డి మణికుమార్ తన సొంత ఖర్చులతో జేసీబీ సహాయంతో పిచ్చిమొక్కలు, వ్యర్థాలు తొలగింపజేశారు.

– న్యూస్‌టుడే, సాంబమూర్తినగర్(కాకినాడ)

స్తంభం వదిలేశారు.. రోడ్డు వేసేశారు..

కాకినాడ రెవెన్యూకాలనీలోని ఓ వీధిలో రహదారి మధ్యలో విద్యుత్తు స్తంభం ప్రమాదకరంగా దర్శనమిస్తోంది. స్తంభం ఉన్నా అలాగే వదిలేసి, రోడ్డు వేసేయడంతో రాకపోకలకు ఆటంకం ఏర్పడుతోంది. రాత్రివేళ వాహనదారుల ప్రమాదాలకు గురవుతున్నారు. సంబంధిత అధికారులు స్పందించి సమస్యను పరిష్కరించాలని స్థానికులు విజ్ఞప్తి చేస్తున్నారు.

– న్యూస్‌టుడే, మసీదు సెంటర్ (కాకినాడ)

గుంతతో చింత..

కాకినాడ, చినమార్కెట్ వైఎస్ఆర్ వంతెన కింద రహదారి గుంత ప్రమాదకరంగా ఉంది. వర్షాలు పడినప్పుడు గుంతలో నీరు చేరుతోంది. దీంతో అది కనిపించక వాహనదారులు ప్రమాదాల పాలవుతున్నారు. ఈ మార్గంలో నిత్యం అధికసంఖ్యలో వాహనాలు రాకపోకలు సాగిస్తుంటాయి. ట్రాఫిక్‌కు సైతం తీవ్ర అంతరాయం ఏర్పడుతోంది. సంబంధిత అధికారులు స్పందించి గుంతను పూడ్చాలని నగరవాసులు విజ్ఞప్తి చేస్తున్నారు.

– న్యూస్‌టుడే, మసీదు సెంటర్ (కాకినాడ)

IN THE COURT OF THE 1ST ADDITIONAL SENIOR CIVIL JUDGE : KAKINADA
I.P.No. 20/2025

Between:
Katuri Janakiramu, S/o. Katuri Adinarayana Murthy, Age 55 years, Occ: Agriculture, Resident of D.No.13-3-37/1, Goli Vari Street, Samarlakota, Samarlakota Mandal, Kakinada District. ...Petitioner
and
1) Nela Prabhakara Rao, S/o. Nela Naga Raju, Age 58 years, Resident of D.No.1-27, Near, Anjaneya Swamy Temple, Vaalu Thimmapuram Village, Peddapuram Mandal, Kakinada District.
2) Tadi SrinivasaReddy, S/o. Tadi Sambasiva Reddy, Age 52 years, Resident of D.No. 2-13-12, Venkat Nagar, Kakinada, Kakinada Urban Mandal, Kakinada district.
3) Umella Sathish, S/o. Venkanna, Age 35 years, Resident of D.No.7-2-5, Near water tank, Gandhi Nagar, Samarlakota, Samarlakota Mandal, Kakinada District.
4) Thummalapalli Subrahmanyeswara Rao, S/o. Jiyyanna, age 45 years, Resident of D.No.2-142, P.Vemavaram village, P.Vemavaram Mandal, Kakianda District.
5) Ravuri Narayana Reddy, S/o. Veerbrahma Reddy, Age 42 years, Resident of D.No. 9-6-17, Goli Vari Street, Near Ratnam Raju Hospital, Samarlakota, Samarlakota Mandal, Kakinada District. ...Respondents

పై నెంబరు పిటీషన్‌లో పిటీషనరు తనని ఇన్‌సాల్వెంట్‌గా డిక్లేర్ చేయమని కోరుచూ పై కోర్టు వారి ఎదుట పిటీషను దాఖలు చేసియున్నారు. కావున సదరు పిటీషన్‌లో చూపించిన రెస్పాండెంట్ మరియు ఇతర బాకీదారులు ఎవరైనా ఉన్నచో పై కోర్టు వారి ఎదుట ది.17-11-2025వ తేదీన ఉదయం గం॥ 10.30 ని॥లకు స్వయంగా గాని, మీ వకీలు గారి ద్వారా గానీ హాజరై ఏమైనా అక్షేపణలు ఉన్నచో తెలియపరచుకొనవలెను.
(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
M.V.V.D.S.NARAYANA,
PAPPU PAPIREDDY Advocates,
D.No.19-1-448, Near Anjaneya Swamy Temple, Peddapuram, Cell: 8099827182

కార్తిక దీపం.. జ్వాలాతోరణం

✦ ఘనంగా పౌర్ణమి పూజలు

గాంధీనగర్, న్యూస్‌టుడే: కార్తిక పౌర్ణమి సందర్భంగా బుధవారం నగరంలోని శివాలయాలన్నీ భక్తజనంతో కిక్కిరిశాయి. మహిళలు అధిక సంఖ్యలో ఆలయాలకు తరలివచ్చి దీపాలను వెలిగించి తరించారు. శివుడికి పంచామృతాలు, పండ్ల రసాలు, సుంగధ ద్రవ్యాలతో ప్రత్యేక అభిషేకాలు చేశారు. నగరంలోని రామారావుపేట, దేవాలయం వీధిలోని పెద్ద శివాలయం, భానుగుడి సెంటర్ భానులింగేశ్వరు, సూర్యారావుపేట, జగన్నాథపురం, శ్రీనగర్, సాంబమూర్తినగర్, మెహర్‌నగర్, వెంకటేశ్వరనగర్ తదితర ప్రాంతాల్లోని శివాలయాల్లో అభిషేకాలు, అర్చనలు, ప్రత్యేక పూజలు జరిగాయి. రాత్రి స్వామి, అమ్మవార్ల ఊరేగింపు అనంతరం జ్వాలాతోరణ మహోత్సవాన్ని వైభవంగా జరిపారు. రామారావుపేటలో బాణాసంచా పేళుళ్ల మధ్య వేడుకలు జరిగాయి.

పెద్ద శివాలయంలో దీపాలను వెలిగిస్తున్న భక్తులు

సాంబమూర్తినగర్(కాకినాడ): న్యూపోర్టు రైల్వేస్టేషన్ సమీపంలోని అన్నపూర్ణ సమేత కాశీ విశ్వేశ్వరస్వామి దేవస్థానంలో బుధవారం నగర ఎమ్మెల్యే వనమాడి కొండబాబు ప్రత్యేక పూజలు నిర్వహించారు. కాకినాడ శాంతినగర్ భాష్యం పాఠశాల ఆవరణలో శివలింగం ఆకారంలో దీపాలు వెలిగించారు.

శాంతినగర్ భాష్యం పాఠశాల ఆవరణలో..

పెద్ద శివాలయంలో జ్వాలాతోరణం

భానులింగేశ్వరుడికి పూజలు

ఆలయంలో భక్తుల రద్దీ

7న హాకీ శత వసంతాల వేడుక

కాకినాడ కలెక్టరేట్, న్యూస్‌టుడే: కాకినాడలోని జిల్లా క్రీడా మైదానంలో ఈ నెల 7న హాకీ ఇండియా శతవసంతాల వేడుకను నిర్వహించనున్నట్లు కలెక్టర్ షాన్‌మోహన్ తెలిపారు. కలెక్టరేట్‌లో బుధవారం డీఎస్‌డీవో వి.సతీశ్‌కుమార్, హాకీ ఆంధ్రప్రదేశ్ జిల్లా సంయుక్త కార్యదర్శి వి.రవిరాజ్‌తో కలిసి ప్రచార గోడపత్రికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా స్థానిక జిల్లా క్రీడా మైదానంలో పురుషులు, మహిళల విభాగంలో హాకీ పోటీలు నిర్వహించనున్నట్లు చెప్పారు. జిల్లాలోని హాకీ క్రీడాకారులు, వ్యాయామ ఉపాధ్యాయులు కుటుంబ సభ్యులతో హాజరై విజయవంతం చేయాలని సూచించారు.

గోడపత్రికను ఆవిష్కరిస్తున్న కలెక్టర్ షాన్‌మోహన్

IN THE COURT OF THE III ADDL. DISTRICT JUDGE,KAKINADA
E.P. No.644 of 2020 IN ARC NO. 28 of 2020

Between:
Shriram City Union Finance Ltd.,
Kakinada,Rep. by its
Regional Manager Cum G.P.A Holder.
Mr. D.Ram Mohan
Rajahmahendravaram Zone ... Decree Holder.
And
1) Pithala Srinvas
2) Pithala Kamala
3) Pithala Aruna ....J.Dr's 1 to 3 Respondent

పై నెంబరు గ్రంధము నందు డిక్రీ బాకీ మరియు ఖర్చులు దర్మిలా వడ్డీ మరియు ఇతర ఖర్చులు వసూలు చేసుకునే నిమిత్తం 1వ JDR అయిన శ్రీ పీతల శ్రీనివాస్ గారి యొక్క సంపూర్ణ స్వాధీన హక్కు భుక్తములలో గల ఈ క్రింది ఇ.పి. షెడ్యూల్ దాఖలా ఆస్తిని శ్రీ కోర్టు వారు ది.18-11-2025 తేదిన శ్రీ కోర్టు వారి ఆవరణలో ఉదయం 10.30 ని॥ల నుండి బహిరంగముగా వేలం నిర్వహించబడునని, కావలసినవారు శ్రీ కోర్టు వారి ఎదుట జరుగు వేలం పాటలో పాల్గొని పాడుకోవలసినదిగాను యిందుమూలముగా యావన్మందికి ఈపేవరు ప్రకటన ద్వారా తెలియపరచటం అయినది. వేలం పాటలో పాల్గొనదలచిన వారు తదుపరి వివరముల కొరకు కాకినాడ 3వ అదనపు జిల్లా కోర్టు మరియు నజారత్ వారు ఆఫీసు నందు సంప్రదించగలరు.

SCHEDULE FILED BY THE DHR

East Godavari District,Kakinada Mandal,Kakinada Sub-District, Kakinada Municipal Corporation Area, Ward No.1, Survey Block No.17,Present Revenue Block No.9, T.S No.711, Kakinada Gandhinagar, Gollapeta an extent of 125.72 Sq. Yds together with House bearing D.No. 9-11-62, Assessment No.1060037716 bounded by:-East: Joint Lane for this Property and Property of Nudagala Baburao 53.3 Feet or 16.23 Mts, West: House and Site of Mugada Appanna 53.3 Feet or 16.23 Mts , North: Road 21.3 Feet or 6.47 Mts,South: House bearing D.No. 9-11-62 21.3 Feet or 6.47 Mts.
Within the above boundaries an extent of 125.72 Sq.Yds with all its easementary rights etc.

DHR విలువ : రూ. 20,00,000
అమీనావిలువ : రూ. 25,14,000
మార్కెట్ విలువ : రూ. 42,74,480
JDR విలువ : ఇవ్వలేదు

Kakinada
05.11.2025

G. S.M.N Swami, Advocate
Gandhinagar, Kakinada
PH: 9866191397 & 7013511357

అక్రమ మద్యం కేసులో ఆరుగురి అరెస్ట్

మసీదుసెంటర్, న్యూస్‌టుడే: అక్రమంగా వేరే రాష్ట్రానికి చెందిన మద్యాన్ని అమ్ముతున్న ఆరుగురిని కాకినాడ మూడో పట్టణ పోలీసులు అరెస్ట్ చేశారు. కాకినాడ, ఎస్‌ఆర్‌కే సెంటర్ వద్ద యానాంలో కొనుగోలు చేసిన మద్యాన్ని ఎక్కువ ధరకు అమ్ముతుండగా, పోలీసులకు వచ్చిన సమాచారం మేరకు సంఘటనా స్థలానికి వెళ్లి దాడిచేసి 750 ఎంఎల్ గల 14 సీసాలను స్వాధీనం చేసుకున్నారు. నిందితులు కె.శివదుర్గ, కె.శేషుకుమార్, ఎ.అప్పారావు, ఎస్.కుమార్, వై.దుర్గాప్రసాద్, ఎస్.నాగిరెడ్డిలను అరెస్టుచేశారు. వీరిలో కె.శివదుర్గ, వై.దుర్గాప్రసాద్‌లపై రౌడీషీట్లు ఉన్నాయని పోలీసులు చెప్పారు.

మత్తులో వాహనాలు నడిపిన వారికి జైలు, జరిమానా

మసీదు సెంటర్ (కాకినాడ), న్యూస్‌టుడే: మద్యం తాగి వాహనం నడిపిన 23 మందిపై కేసులు నమోదు చేసి కోర్టులో హాజరుపరిచామని నగర ట్రాఫిక్-1, 2 సీఐలు ఎన్.రమేష్, రామారావు తెలిపారు. వీరిలో 10 మందికి జైలు శిక్ష, 13 మందికి ఒక్కొక్కరికి రూ.10 వేలు చొప్పున జరిమానా విధిస్తూ కాకినాడ స్పెషల్ మొబైల్ అదనపు జేఎఫ్‌సీఎం న్యాయమూర్తి ఉషా లక్ష్మీకుమారి బుధవారం తీర్పు చెప్పారు. తనిఖీలు ముమ్మరం చేస్తామని సీఐలు పేర్కొన్నారు.

ముప్పు.. కలగదా కనువిప్పు

☛ గతంలో నగరంలోని శాంతినగర్ ప్రాంతంలో విద్యుత్తు స్తంభం కింద చెత్తకు నిప్పటించడంతో విద్యుత్తు తీగలకు మంటలు చెలరేగాయి. సకాలంలో ఆర్పివేయడంతో ప్రమాదం తప్పింది.

☛ రెండురోజుల కిందట గొడారిగుంట కూడలి వద్ద ఓ విద్యుత్తు స్తంభం కింద చెత్తకు నిప్పటించడంతో పైన ఉన్న కేబుల్ వైర్లు దగ్ధమయ్యాయి. వెంటనే విద్యుత్తు సరఫరాను నిలిపివేశారు. అగ్నిమాపక సిబ్బంది మంటలార్పారు. పక్కనే ట్రాన్స్‌ఫార్మర్‌కు వ్యాపించకపోవడంతో పెనుప్రమాదం తప్పింది.

న్యూస్‌టుడే, భానుగుడి సెంటర్(కాకినాడ)

ఆకర్షణీయ నగరంగా పేరొందిన కాకినాడలో అనేక ప్రాంతాల్లో రోడ్లపై సేకరించిన చెత్తను కొందరు సిబ్బంది తరలించకుండా ఎక్కడికక్కడ పోగులు పెడుతున్నారు. రహదారులు, కాలువలు శుభ్రం చేసే క్రమంలో ప్లాస్టిక్ కవర్లతోపాటు ఎండు ఆకులు గుట్టలుగా పేరుకుపోతున్నాయి. ఆయా ప్రాంతాల్లో విద్యుత్తు స్తంభాల కింద భాగాన ఉన్న ఈ చెత్తకు కిందిస్థాయి సిబ్బంది నిర్లక్ష్యంతో నిప్పంటిస్తున్నారు. ఇది అగ్ని ప్రమాదాలకు దారితీస్తోంది. ఉన్నతాధికారుల పర్యవేక్షణ కొరవడటం, సచివాలయం కార్యదర్శులు చూసీచూడనట్లు వదిలేస్తుండడంతో వీటికి అడ్డుకట్ట పడటం లేదు.

జయేంద్రనగర్ ఉద్యానం సమీపంలో విద్యుత్తు స్తంభం కింద ఇలా..

లక్ష్మీనగర్ వద్ద ట్రాన్స్‌ఫార్మర్ చెంతనే వ్యర్థాలకు మంట

ప్రజారోగ్యానికి ముప్పు..

పళ్లంరాజునగర్ ప్రధాన రహదారిలో లక్ష్మీనగర్, గొడారిగుంట బైపాస్ రహదారి, శాంతినగర్, పళ్లంరాజునగర్, సిద్ధార్థనగర్ తదితర ప్రాంతాల్లో తరచూ ఎక్కడోచోట వ్యర్థాలకు నిప్పంటిస్తున్నారు. దీంతో రాకపోకలు సాగించేవారు, స్థానికులు పొగతో ఉక్కిరిబిక్కిరవుతున్నారు. ఫిర్యాదులు చేస్తున్నా ఎవరూ పట్టించుకోవడం లేదని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా నగరపాలక అధికారులు స్పందించి దీనిపై పటిష్ఠ చర్యలు తీసుకోవాల్సిన అవసరముంది. లేదంటే భవిష్యత్తులో పెనుప్రమాదాల ముప్పు తప్పదు.

(c) eenadu

కాకినాడ గ్రామీణం

• కాకినాడ గ్రామీణం • పెద్దాపురం • పిఠాపురం

రహదారుల నిర్మాణం ఎప్పుడు..?

రహదారులులేని కాలనీ

తాళ్లరేవు, న్యూస్‌టుడే: కోరంగి పంచాయతీ చినబొడ్డువెంకటాయపాలెంలోని జగనన్న కాలనీలో 230 మంది లబ్ధిదారులకు ఇళ్ల స్థలాలు ఇచ్చారు. ఇప్పటి వరకు సుమారు 120 గృహాలు నిర్మించుకున్నారు. వైకాపా పాలనలో కాలనీలో గ్రావెల్ రోడ్లు వేయకుండా వదిలేశారు. కాలనీలో మట్టి రోడ్లపైనే రాకపోకలు సాగిస్తున్నామని కాలనీ వాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

కాంతులీనుతున్న ఆలయాలు

గొల్లప్రోలు: దుర్గాడ, గొల్లప్రోలులో శివాలయాలు విద్యుద్దీపాల కాంతులతో ప్రకాశిస్తున్నాయి. చేబ్రోలు శివాలయం, తాటిపర్తిలోని అపర్ణ సమేత నాగేశ్వరస్వామి ఆలయాలను కూడా రంగురంగుల దీపాలంకరణలతో ఆకట్టుకుంటున్నాయి.

విద్యుద్దీపాల కాంతిలో దుర్గాడ శివాలయం

మేమున్నాం.. మీకు తోడుగా

మీ సమస్యలను తెలియజేసేందుకు ఫోన్ నంబరు: కాకినాడ గ్రామీణం: 80085 74325
ఉ. 10 - మ. 1 పెద్దాపురం: 80085 74198, పిఠాపురం: 80085 65544

సమస్య: పిఠాపురంలోని ఇందిరానగర్ వంతెన సమీపంలో మినీ రోడ్డులో డ్రైనేజీ నిర్మాణం వల్ల రోడ్డంతా ఇసుక పరుచుకుని ప్రమాదాలు జరుగుతున్నాయి. **- శ్రీను**

పరిష్కారం: పారిశుద్ధ్య కార్యదర్శి రమణకు చెప్పగా ఆ ప్రాంతంలో కార్మికులతో శుభ్రత చర్యలు చేపట్టారు. - న్యూస్‌టుడే, పిఠాపురం

సమస్య: పెద్దాపురం కొత్తపేటలో రహదారిపై చెత్తకుప్పలు పేరుకుపోవడంతో దుర్వాసనతో ఇబ్బంది పడుతున్నాం. **- నాగేశ్వరరావు, పెద్దాపురం**

పరిష్కారం: పారిశుద్ధ్య అధికారి ఆదినారాయణకు తెలుపగా చెత్తకుప్పలు తొలగించేందుకు చర్యలు తీసుకున్నారు. - న్యూస్‌టుడే, పెద్దాపురం

సమస్య: గొల్లప్రోలు దేవీనగర్‌లో రోడ్డు పక్కన చెత్త పేరుకుపోయి సమీప ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. **- స్థానికులు**

పరిష్కారం: ఇన్‌ఛార్జి పారిశుద్ధ్య పర్యవేక్షణాధికారి రఘుప్రసాద్ స్పందించి సిబ్బందితో చెత్తను తొలగింపజేశారు. - న్యూస్‌టుడే, గొల్లప్రోలు

సమస్య: కొత్తపల్లిలో విష్ణాలయం వద్ద కాలువ పూడికతో నిండిపోయింది. **- స్థానికులు**

పరిష్కారం: కార్యదర్శి సత్యనారాయణకు తెలపగా సిబ్బందిని పంపి పూడిక తీయించారు. - న్యూస్‌టుడే, కొత్తపల్లి

సమస్య: గంగనాపల్లి పంచాయతీ ఎస్సీ కాలనీలో మురుగు కాలువలో పూడిక తీయడం లేదు. **- రాజేశ్వరి**

పరిష్కారం: సమస్యను పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్ దృష్టికి తీసుకెళ్లగా శుభ్రం చేయించారు. - న్యూస్‌టుడే, సర్పవరం

సమస్య: పెనుగుదురు నుంచి పాతర్లగడ్డ వెళ్లే రహదారిలో తాగేసిన బీరు సీసాలు వేస్తుండటంతో ఇబ్బందులు పడుతున్నాం. **- లోవరాజు**

పరిష్కారం: డిప్యూటీ ఎంపీడీవో శ్రీనివాసరావు దృష్టికి తీసుకెళ్లగా పంచాయతీ సిబ్బందితో మాట్లాడి వ్యర్థాలను తొలగించారు. - న్యూస్‌టుడే, కరప

కాలువ గట్లు.. పటిష్ఠానికి నిధులు

- న్యూస్‌టుడే, పిఠాపురం

పవన్‌కల్యాణ్ చొరవతో రూ.2.30 కోట్లు మంజూరు

పిఠాపురం నియోజకవర్గంలో గత ఏడాది వరదలకు కాలువ గట్లకు గండ్లు పడటంతో వేల ఎకరాల్లో పంట నష్టం వాటిల్లింది. గత రబీ, ఈ ఏడాది ఖరీఫ్ సమయంలో ఏలేరుపై గండ్లను చాలావరకు పూడ్చారు. పీబీసీ (పిఠాపురం బ్రాంచి కెనాల్)పై చాలాచోట్ల గట్లకు మరమ్మతులు చేయాల్సి ఉండటంతో ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ దృష్టికి వెళ్లడంతో నిధులు మంజూరయ్యాయి. గోదావరి తూర్పు డెల్టా ప్రాజెక్టు కమిటీ ఛైర్మన్ మురాలశెట్టి సునీల్‌కుమార్, పీబీసీ డీఈ సంతోష్‌కుమార్ గండ్లు పడిన ప్రాంతాల్లోని నీటి సంఘాల ప్రతినిధులతో సమావేశం నిర్వహించి పనులకు ఆమోదం తెలిపారు. మాధవపురం, గొల్లప్రోలు, నాగులపల్లి, కొండెవరం, చిత్రాడలో రెండు, కొత్తపల్లి, యండపల్లి తదితర ప్రాంతాల్లో భారీ గండ్లు ఉన్నాయి. వీటికి మరమ్మతులు చేపట్టేందుకు అధికారులు చర్యలు చేపట్టారు.

గండి పడిన ప్రాంతంలో పొలాల్లోకి వెళ్తున్న వరదనీరు

నిధులు.. పనులు..	
పీబీసీ ఆయకట్టు:	32,500 ఎకరాలు
గండ్ల పూడ్చివేత పనులు:	39
మంజూరైన నిధులు:	రూ. 2.30 కోట్లు

ఇసుక బస్తాలు సిద్ధం..

పీబీసీ పరిధిలో ఖరీఫ్ సాగుకు ముందు ఓఅండ్ఎం కింద 73 పనులకు రూ.3.90 కోట్లు విడుదలయ్యాయి. పనుల్లో కాలువలకు, తూడు, కాలువల శుభ్రత పనులు చేపట్టారు. ఇంకా రూ. 5 లక్షల విలువైన 8 పనులను ఖరీఫ్ సాగు పూర్తయిన వెంటనే చేసేలా ప్రణాళిక సిద్ధం చేశారు. ప్రస్తుతం పీబీసీ పరిధిలో కాలువ గట్లకు పటిష్ఠం చేసేందుకు 3000 ఇసుక బస్తాలను సిద్ధం చేశారు. నియోజకవర్గంలో 10 నీటి సంఘాల పరిధిలో ఆరు ట్రక్కుల ఇసుక అందజేశారు. ఏలేరు నుంచి అధిక జలాలు విడుదల చేస్తుండటంతో ముందస్తుగా ఇసుకబస్తాలు ఏర్పాటు చేస్తున్నారు.

నెలరోజుల్లో మొదలు

వరదల కారణంగా గట్లు బలహీనపడిన చోట్ల అభివృద్ధికి (ఫ్లడ్ డామేజ్) నిధులు మంజూరయ్యాయి. 15 రోజుల్లో ఈ పనులకు టెండర్ల ప్రక్రియ పూర్తి చేసిన తరువాత 15 రోజుల్లో పనులు మొదలు పెడతాం. రబీ నాటికి గట్లను బాగు చేస్తాం. పొలాలు ముంపునకు గురికాకుండా చర్యలు చేపడతాం.

- సంతోష్‌కుమార్, డీఈ, పీబీసీ (పిఠాపురం)

హుండీ ఆదాయం లెక్కింపు

సర్పవరం: కాకినాడ గ్రామీణం కొవ్వూరులోని వారాహిదేవి ఆలయంలో హుండీ ఆదాయాన్ని బుధవారం ఈవో ఆర్. సౌజన్య, తనిఖీదారు పలివెల ప్రమోద్ సమక్షంలో లెక్కించారు. 40 రోజులకు గాను రూ.10,18,071 ఆదాయం సమకూరింది.

నూతన వంగడాలపై దృష్టి సారించాలి

కాజులూరు, న్యూస్‌టుడే: రైతులు నూతన వంగడాలపై దృష్టి సారించాలని మండల వ్యవసాయాధికారి వి.అశోక్ కోరారు. బుధవారం ఆర్యవటం గ్రామంలో ఎనిమిది మంది రైతులతో ప్రయోగాత్మకంగా 1262 సన్నరకం వంగడాలు 15 ఎకరాల్లో సాగుచేసేలా చేపట్టారు. మొంథా తుపానుతో పలు ప్రాంతాల్లో వరిచేలు నేలవాలినా 1262 రకం మాత్రం తట్టుకుని నిలబడిందన్నారు. రైతులతో కలిసి వ్యవసాయ విస్తరణాధికారులు, సిబ్బంది పొలాలను పరిశీలించి నష్టం లేదని ధ్రువీకరించారు.

ఉద్యానాల ప్రైవేటీకరణ ఆపాలని వినతి

సర్పవరం, న్యూస్‌టుడే: కాకినాడ కార్పొరేషన్ పరిధిలోని కాలనీల్లో ఉద్యానాల ప్రైవేటీకరణ యోచనను కార్పొరేషన్ అధికారులు విరమించుకోవాలని బోటుక్లబ్ వాకర్స్ సంఘం అధ్యక్షుడు అడబాల రత్నప్రసాదరావు కోరారు. ఉద్యానాలను వ్యాపార అభివృద్ధికి కాకుండా ప్రజలకు ఆహ్లాదం పంచేలా తీర్చిదిద్దాలని విజ్ఞప్తి చేశారు. కాకినాడ కార్యాలయంలో ఎమ్మెల్యే పంతం నానాజీని బోట్ క్లబ్ వాకర్స్ సంఘం ప్రతినిధులు బుధవారం కలిసి ఉద్యానాల ప్రైవేటీకరణ నిలుపుదల చేయాలని కోరుతూ వినతిపత్రం అందజేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ పురపాలకశాఖ మంత్రి, జిల్లా కలెక్టర్, కమిషనర్ దృష్టికి తీసుకువెళ్లి సమస్యను పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. సంఘం ఉపాధ్యక్షుడు కృష్ణంరాజు, ప్రతినిధులు నిమ్మకాయల వెంకటేశ్వరరావు, బుద్ధరాజు సత్యనారాయణరాజు, రెడ్నం రాజా, ధర్మచంద్రరాజు తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే నానాజీకి వినతిపత్రం అందిస్తున్న వాకర్స్ సంఘం ప్రతినిధులు

జాతీయస్థాయి వాలీబాల్ పోటీలకు ఎంపిక

సర్పవరం, న్యూస్‌టుడే: జాతీయస్థాయి అండర్ 17 వాలీబాల్ పోటీలకు కాకినాడ గ్రామీణం పి. వెంకటాపురంలోని సాంఘిక సంక్షేమ శాఖ బాలికల గురుకుల పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న సీలి అక్షయ ఎంపికైందని ప్రిన్సిపల్ పరిమళ బుధవారం తెలిపారు. త్వరలో ఉత్తరప్రదేశ్‌లో జరిగే పోటీల్లో పాల్గొంటుందన్నారు. విద్యార్థిని అక్షయ, కోచ్ శారదను ఆమె అభినందించారు.

అక్షయ

పోటీలతో విజ్ఞాన వికాసం

సామర్లకోట, పెదపూడి: విద్యార్థుల్లో విజ్ఞాన వికాసం, శాస్త్రీయ దృక్పథం పెంపొందించేందుకు చెకుముకి పోటీలు దోహదపడతాయని జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత తోటకూర సాయిరామకృష్ణ అన్నారు. బుధవారం సామర్లకోట బచ్చు ఫౌండేషన్ పురపాలిక ఉన్నత పాఠశాలలో జనవిజ్ఞాన వేదిక సైన్స్ సంబరాల కార్యక్రమంలో భాగంగా మండలస్థాయి చెకుముకి పోటీలు నిర్వహించారు. విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ నెల 23న నిర్వహించే జిల్లా స్థాయి పోటీలో వీరు పాల్గొంటారని జేవీవీ జిల్లా అధ్యక్షుడు కేఎంఎంఆర్ ప్రసాద్ తెలిపారు. ● పెదపూడి మండల సాయి చెకుముకి టాలెంట్ టెస్ట్ విజేతలను ఎంపిక చేశామని ఆ సంఘ మండల కన్వీనర్ శ్రీరాములు తెలిపారు.

విజేతలకు బహుమతులు అందజేస్తున్న అతిథులు, ఉపాధ్యాయులు

కార్తిక పౌర్ణమి పూజలు

తాళ్లరేవు కేశవపురంలో జ్వాలాతోరణం

పిఠాపురం శ్రీపాదవల్లభ సంస్థానంలో చండీ హోమం

గొల్లప్రోలు శివాలయంలో ధ్వజస్తంభానికి పూజలు

అర్ధనారీశ్వర అలంకరణలో మందేశ్వరస్వామి

సర్పవరం, కరప, పిఠాపురం, గొల్లప్రోలు, కరప, తాళ్లరేవు, పెదపూడి, న్యూస్‌టుడే: కార్తిక పౌర్ణమి పర్వదినం సందర్భంగా ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి. తెల్లవారుజామున పవిత్ర స్నానాలు ఆచరించి ఆలయాల్లో కార్తిక దీపాలు వెలిగించి స్వామి, అమ్మవార్లను దర్శించుకున్నారు. కార్తిక నోములు నోచిన మహిళా భక్తులు ఆలయాల్లో అర్చకులకు కంద, పసుపు మొక్కలు అందించి మొక్కులు తీర్చుకున్నారు. కాకినాడ రూరల్ మండలం సూర్యారావుపేట సముద్రతీరంలో పెద్ద సంఖ్యలో భక్తులు స్నానాలు ఆచరించారు. ● పిఠాపురంలోని శ్రీపాద వల్లభ మహాసంస్థానంలో చండీ హోమం వైభవంగా జరిగింది. ● గొల్లప్రోలు గాంధీనగర్‌లోని ప్రజాపిత బ్రహ్మకుమారి ఈశ్వరీయ విశ్వవిద్యాలయ శాఖలో ఏర్పాటు చేసిన 25 అడుగుల శివలింగం ఎదుట రాత్రి సహస్ర దీపార్చన చేశారు. కాకినాడ గ్రామీణం, కరప, పిఠాపురం, గొల్లప్రోలు, తాళ్లరేవు, పెదపూడి మండలాల్లోని శివాలయాల్లో భక్తులు కార్తిక దీపాలు వెలిగించారు. రాత్రి జ్వాలాతోరణం వైభవంగా నిర్వహించారు.

కరప శివాలయం వద్ద జ్వాలా తోరణం

సర్పవరంలో భావనారాయణస్వామి

జనసేన ఆత్మీయ సమావేశం నేడు

పిఠాపురం: మండల జనసేన నేతల ఆత్మీయ సమావేశాన్ని గురువారం పిఠాపురం రైస్ మిల్లర్స్ అసోసియేషన్ భవనంలో నిర్వహించనున్నట్లు నాయకులు ఒక ప్రకటనలో తెలిపారు. గ్రామాలవారీగా కమిటీల నియామకంపై నాయకులతో చర్చిస్తారని పేర్కొన్నారు. కమిటీ సభ్యులు ఎంపీ తంగెళ్ల ఉదయ్‌శ్రీనివాస్, జిల్లా అధ్యక్షుడు తుమ్మల రామస్వామి, ఇన్‌ఛార్జి మర్రెడ్డి శ్రీనివాస్, మాజీ ఎమ్మెల్యే పెండెం దొరబాబు హాజరవుతారన్నారు.

సంపద కేంద్రాలను సక్రమంగా నిర్వహించాలి

కరప: సంపద కేంద్రాలను సక్రమంగా నిర్వహించాలని డిప్యూటీ ఎంపీడీవో ఎస్వీ శ్రీనివాసరావు సిబ్బందికి సూచించారు. వాకాడలో బుధవారం ఆయన తడి, పొడి చెత్త సేకరణను పరిశీలించి పలు సూచనలు చేశారు. సేంద్రియ ఎరువు తయారుచేసి విక్రయించడం ద్వారా పంచాయతీలు అదనపు ఆదాయం సమకూర్చుకునేలా కార్యదర్శులు ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు.

నియంత్రిక చుట్టూ పొదలు

పిఠాపురంలో కుక్కపాము గుడి వద్ద విద్యుత్తు నియంత్రిక చుట్టూ పొదలు, తుప్పలు అలముకున్నాయి. ఇటీవల ఆ ప్రాంతంలో చెట్టు కూలిపోతే వాటి కొమ్మలు సైతం దాని చుట్టూ పేర్చారు. దీనివల్ల షార్ట్ సర్క్యూట జరిగే ప్రమాదం ఉందని స్థానిక దుకాణదారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ సమస్యను డీఈ శ్రీనివాస్ దృష్టికి తీసుకెళ్లగా శుభ్రం చేయిస్తామని తెలిపారు. - న్యూస్‌టుడే, పిఠాపురం

వ్యర్థాలతో కదలని మురుగు

గొల్లప్రోలు గాంధీనగర్‌లో ప్రధాన కాలువ ప్లాస్టిక్ సంచులు, ఇతర వ్యర్థాలతో మూసుకుపోయి మురుగు ప్రవహించడం లేదు. దీర్ఘకాలంగా వ్యర్థాలు తొలగించకపోవడంతో దుర్వాసనతో పరిసర ప్రాంత ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. దోమల బెడద తీవ్రమైందని గగ్గోలు పెడుతున్నారు. ప్రధాన కాలువలో వ్యర్థాలు తొలగించే పనులు చేపడతామని ఇన్‌ఛార్జి పారిశుద్ధ్య పర్యవేక్షణాధికారి రఘుప్రసాద్ తెలిపారు. - న్యూస్‌టుడే, గొల్లప్రోలు

గతుకుల దారిపై రాకపోకలెలా..?

ఆర్బీపట్నం, ఆర్బీకొత్తూరు నుంచి పెద్దాపురం వచ్చే రహదారి రాళ్లుదేలి అధ్వానంగా తయారైంది. సుమారు కిలోమీటరు వరకు రహదారి ఛిద్రమై ద్విచక్ర వాహన, ఆటో చోదకులు పాట్లు పడుతున్నారు. టైర్లు దెబ్బతింటున్నాయని గగ్గోలు పెడుతున్నారు. ఈ సమస్యను ర.భ.శాఖ డీఈఈ రాఘవరావు దృష్టికి తీసుకువెళ్లగా నిధులు మంజూరైన వెంటనే రహదారి నిర్మాణానికి చర్యలు చేపడతామన్నారు. - న్యూస్‌టుడే, పెద్దాపురం

వరాహాల సంచారం.. పరిసరాలు అధ్వానం

కరపలోని నివాస ప్రాంతాల్లో పందుల సంచారంతో పరిసరాలు అపరిశుభ్రమై ప్రజలు ఇక్కట్లు పడుతున్నారు. పందుల పెంపకందారులు వాటిని గ్రామాల్లోకి వదిలేస్తుండటంతో వ్యాధులు వ్యాప్తి చెందే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ సమస్యను డిప్యూటీ ఎంపీడీవో ఎస్వీ శ్రీనివాసరావు దృష్టికి తీసుకెళ్లగా పంచాయతీ అధికారులతో మాట్లాడి తగు చర్యలు తీసుకుంటామని తెలిపారు. - న్యూస్‌టుడే, కరప

రెవెన్యూ సిబ్బందిపై క్రమశిక్షణ చర్యలకు ఆదేశాలు

పెదపూడి, న్యూస్‌టుడే : పెదపూడి మండల రెవెన్యూ కార్యాలయంలో అవకతవకలకు పాల్పడిన సిబ్బందిపై క్రమశిక్షణ చర్యలు తీసుకునేందుకు ఆదేశాలు జారీచేశారు. మండల డిప్యూటీ తహసీల్దారు కె.చంద్రశేఖర్ రెడ్డి, వీఆర్వోలు పి. వీరవెంకట దుర్గాప్రసాద్, సీహెచ్.సత్తిబాబులపై ఏసీబీ సాధారణ తనిఖీలు చేశారు. దీనిలో భాగంగా వారిపై శాఖాపరమైన క్రమశిక్షణ చర్యలు తీసుకోవాలని స్పెషల్ చీఫ్ సెక్రటరీ జి.సాయి ప్రసాద్ బుధవారం ఈ ఆదేశాలు చేశారు.

తుపాను బాధితులకు ప్రభుత్వ సాయం పంపిణీ

తాళ్లరేవు: గ్రామంలోని ప్రభుత్వ చౌక డిపో నంబరు-1లో తుపాను బాధిత మత్స్యకార కుటుంబాలకు 50 కేజీల బియ్యం, ఆరు రకాల నిత్యావసరాలను కూటమి నాయకులు అందజేశారు. ● పిల్లంక పంచాయతీ కొత్తలంక, పత్తిగొంది, తాళ్లరేవు, పటవలలో పాడి రైతులకు 25 టన్నుల పశుదాణాను పశుసంవర్ధక శాఖ ఏడీ బ్రహ్మావేద అందజేశారు.

ఇళ్లలో చోరీల కేసులో నిందితుడి అరెస్టు

సర్పవరం, న్యూస్‌టుడే: తిమ్మాపురం, కాకినాడ రెండో పట్టణ పోలీసు స్టేషన్ల పరిధిలో జరిగిన వరుస దొంగతనాల కేసుల్లో కాకినాడ సూర్యారావుపేట లచ్చిరాజువీధికి చెందిన లంక వీరవెంకటదుర్గాశివగణేష్‌ను బుధవారం అరెస్టు చేసినట్లు తిమ్మాపురం ఎస్సై గణేష్‌కుమార్ తెలిపారు. అతడు గతంలో వస్త్రాల దుకాణంలో పనిచేసేవాడన్నారు. చెడు వ్యసనాలు, ఫోన్ బెట్టింగులకు అలవాటుపడి తిమ్మాపురంలో మూడు ఇళ్లు, టూ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఒక ఇంట్లో దొంగతనాలు చేశాడని తెలిపారు. అచ్చంపేట కూడలిలో గణేష్‌ను అరెస్టు చేసి సుమారు 10 గ్రాముల బంగారు, కేజీ వెండి ఆభరణాలు, రూ.18,196 నగదు స్వాధీనం చేసుకున్నామని తెలిపారు.

నిందితుడిని, చోరీ సొత్తును చూపుతున్న ఎస్సై

నలుగురి అరెస్టు

గొల్లప్రోలు: చేబ్రోలులోని మిల్క్ పార్లర్‌లో చోరీ కేసులో నలుగురిని అరెస్టు చేసి బుధవారం కోర్టులో హాజరుపరిచినట్లు గొల్లప్రోలు ఎస్సై రామకృష్ణ తెలిపారు. పిఠాపురానికి చెందిన జి.దయానందపాల్‌తోపాటు ముగ్గురు బాలలను అరెస్టు చేశామన్నారు. యజమానిని మాటల్లో పెట్టి క్యాష్ కౌంటర్‌లో ఉన్న రూ.45 వేలు నగదును చోరీ చేశారన్నారు. గత నెల 24న జరిగిన చోరీ ఘటనపై చేబ్రోలుకు చెందిన ఒరుగంటి వినోద్‌కుమార్ చేసిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

లచ్చిపాలెం నీటి సంఘం అధ్యక్షుడి మృతి

తాళ్లరేవు, న్యూస్‌టుడే: లచ్చిపాలెం నీటి సంఘం అధ్యక్షుడు దాసరి వెంకటరెడ్డి(85) బుధవారం మృతి చెందారు. నాలుగు రోజులుగా కాకినాడలోని ఒక ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందారు. నీటి సంఘం అధ్యక్షుడిగా ఎనిమిది నెలల కిందట ప్రమాణ స్వీకారం చేశారు. ఆయన మృతికి ఎమ్మెల్యే దాట్ల బుచ్చిబాబు, ఎంపీ గంటి హరీష్ మాథుర్, తాళ్లరేవు డీసీ ఛైర్మన్ వేగేశ్న భాస్కరరాజు నివాళి అర్పించారు.

స్వదేశీ ఉత్పత్తులను ప్రోత్సహించాలి

కొత్తపల్లి: ప్రధాని మోదీ పిలుపుతో చేపట్టిన స్వదేశీ ఉద్యమంలో భాగంగా బుధవారం భాజపా మండల అధ్యక్షుడు పంపన శేష ఆధ్వర్యంలో ప్రతి ఇంటా స్వదేశీ కార్యక్రమం నిర్వహించారు. భారతీయ ఉత్పత్తులను ప్రోత్సహించాలంటూ గ్రామంలో ప్రచారం చేసి కరపత్రాలు పంచారు. నాయకులు గండి కొండలరావు, సుబ్రహ్మణ్యం, సూర్యనారాయణరాజు పాల్గొన్నారు.

చట్టాలపై అవగాహన అవసరం

కరప, న్యూస్‌టుడే: బాలికలు, మహిళలకు రక్షణగా ఉండే భద్రతా చట్టాలపై విద్యార్థి దశ నుంచే అవగాహన కలిగి ఉండాలని భీమాభాయి మహిళా మండలి ప్రతినిధి పీఎస్ఆర్ కనకాంబరం సూచించారు. బాల్య వివాహాల వల్ల అనర్థాలు, రక్షణ చట్టాలపై బుధవారం పెద్దాపురప్పాడు జడ్పీ ఉన్నత పాఠశాలలో విద్యార్థినులకు అవగాహన కల్పించారు. అనంతరం వక్తృత్వ పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. డి.లోవకుమారి తదితరులు పాల్గొన్నారు.

శ్మశానవాటిక అభివృద్ధికి విరాళం

అభివృద్ధికమిటీకి నగదు ఇస్తున్న శ్రీనివాస్

పెదపూడి, న్యూస్‌టుడే : పెదపూడిలో హిందూ శ్మశానవాటిక అభివృద్ధికి గ్రామానికి చెందిన ఇద్దరు దాతలు రూ.2 లక్షలు విరాళం ఇచ్చారని కమిటీ సభ్యుడు మార్ని కాశీ బుధవారం తెలిపారు. గ్రామానికి చెందిన మోరంపూడి వరలక్ష్మి జ్ఞాపకార్థం ఆమె కుమారుడు శ్రీనివాస్, కుమార్తె శ్రీదేవి రూ. లక్ష, పాలచర్ల వెంకన్న చౌదరి (బాబి) రూ.లక్ష చొప్పున విరాళం అందజేశారని వివరించారు.

పూర్తిస్థాయిలో ధాన్యం కొనుగోలు చేయాలి

గొల్లప్రోలు, న్యూస్‌టుడే: రైతుల నుంచి పూర్తిస్థాయిలో ధాన్యం కొనుగోలు చేయాలని తహసీల్దార్ రామ్‌కుమార్, మండల వ్యవసాయశాఖ అధికారి సత్యనారాయణ రైస్ మిల్లర్లను కోరారు. బుధవారం రైస్ మిల్లర్లతో గొల్లప్రోలు తహసీల్దార్ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. ధాన్యం సేకరణకు అవసరమైన గోనె సంచులు, కొనుగోలు కేంద్రాల్లో తేమ శాతం పరీక్షించేందుకు యంత్రాలు సిద్ధం చేసిన తీరుపై చర్చించారు. పూర్తిస్థాయిలో ధాన్యం కొనుగోలుకు సహకరిస్తామని రైస్ మిల్లర్లు తెలిపారు.

గొల్లప్రోలులో రైస్‌మిల్లర్లతో సమావేశం నిర్వహిస్తున్న తహసీల్దార్ రామ్‌కుమార్

పకడ్బందీగా ఇళ్ల కొలతలు

న్యూస్‌టుడే, పెద్దాపురం

చురుగ్గా సాగుతున్న సర్వే

పెద్దాపురం పట్టణంలో ఇంటి పన్నులకు సంబంధించి సర్వే వేగంగా సాగుతోంది. పైలట్ ప్రాజెక్టుగా రాష్ట్రంలో పెద్దాపురం, రాజాం, చిలకలూరిపేట, నాయుడుపేటలో ఈ సర్వే చేపట్టగా.. పట్టణంలోని 14 వార్డు సచివాలయాల్లో వివిధ విభాగాల అధికారులు, సిబ్బంది 14 బృందాలుగా ఇళ్ల కొలతలు సేకరిస్తున్నారు. పట్టణంలోని 29 వార్డుల్లో నూతనంగా నిర్మించిన భవనాలు, గతంలో పన్నులు విధించిన ఇళ్లను కూడా సర్వే చేస్తున్నారు. పిల్లర్ నుంచి పిల్లర్ వరకు, స్లాబ్ వరకు.. ఇలా రెండు విధాలుగా కొలతలు తీస్తున్నారు. పొరపాట్లకు తావులేకుండా పగడ్బందీగా సర్వే చేస్తున్నారు. దీని తర్వాత డ్రోన్ ద్వారా సర్వే చేస్తారని అధికారులు చెబుతున్నారు.

ఇంటి కొలతలు తీస్తున్న సిబ్బంది

ప్రస్తుతం చేస్తున్న సర్వేలో ఏమైనా పొరపాట్లు బయటపడితే సిబ్బందిపై తగు చర్యలు ఉంటాయని అంటున్నారు. ప్రస్తుతం ఆస్తిపన్ను డిమాండ్ రూ.5.35 కోట్లు ఉండగా, కొత్తగా పన్నుల ద్వారా సుమారు రూ. 70 లక్షల వరకు అదనంగా ఆదాయం వస్తుందని అధికారులు అంచనా వేస్తున్నారు. పెద్దాపురం పట్టణ పరిధిలో అనేక నూతన పరిశ్రమలు వెలిశాయి. వాటి లోపల చేపట్టిన నిర్మాణాలను పరిగణనలోకి తీసుకుంటే మరో రూ. 80 లక్షల వరకు ఆదాయం రావచ్చని భావిస్తున్నారు.

పొరపాట్లకు తావు లేకుండా..

ఎటువంటి పొరపాట్లకు తావులేకుండా పకడ్బందీగా సర్వే నిర్వహిస్తున్నాం. కొలతల్లో ఏవైనా తప్పులు బయటపడితే సిబ్బందిపై చర్యలు తీసుకుంటాం. ఇంటి కొలతల ప్రకారం పన్నులు విధిస్తాం.

- కె.శ్రీకాంత్‌రెడ్డి, కమిషనర్, పురపాలకసంఘం, పెద్దాపురం

IN THE COURT OF THE 1ST ADDITIONAL SENIOR CIVIL JUDGE : KAKINADA
I.P.No. 20/2025

Between:
Katuri Janakiramu, S/o. Katuri Adinarayana Murthy, Age 55 years, Occ: Agriculture, Resident of D.No.13-3-37/1, Goli Vari Street, Samarlakota, Samarlakota Mandal, Kakinada District. ...Petitioner

and

1) Nela Prabhakara Rao, S/o. Nela Naga Raju, Age 58 years, Resident of D.No.1-27, Near, Anjaneya Swamy Temple, Vaalu Thimmapuram Village, Peddapuram Mandal, Kakinada District.
2) Tadi SrinivasaReddy, S/o. Tadi Sambasiva Reddy, Age 52 years, Resident of D.No. 2-13-12, Venkat Nagar, Kakinada, Kakinada Urban Mandal, Kakinada district.
3) Umella Sathish, S/o. Venkanna, Age 35 years, Resident of D.No.7-2-5, Near water tank, Gandhi Nagar, Samarlakota, Samarlakota Mandal, Kakinada District.
4) Thummalapalli Subrahmanyeswara Rao, S/o. Jiyyanna, age 45 years, Resident of D.No.2-142, P.Vemavaram village, P.Vemavaram Mandal, Kakianda District.
5) Ravuri Narayana Reddy, S/o. Veerbrahma Reddy, Age 42 years, Resident of D.No. 9-6-17, Goli Vari Street, Near Ratnam Raju Hospital, Samarlakota, Samarlakota Mandal, Kakinada District. ...Respondents

పై నెంబరు పిటీషన్‌లో పిటీషనరు తనని ఇన్‌సాల్వెంట్‌గా డిక్లేర్ చేయమని కోరుచూ పై కోర్టు వారి ఎదుట పిటీషను దాఖలు చేసియున్నారు. కావున సదరు పిటీషన్‌లో చూపించిన రెస్పాండెంట్ మరియు ఇతర బాకీదారులు ఎవ్వరైనా ఉన్నచో పై కోర్టు వారి ఎదుట **ది.17-11-2025వ తేదీన ఉదయం గం॥ 10.30 ని॥లకు** స్వయంగా గాని, మీ వకీలు గారి ద్వారా గానీ హాజరై ఏమైనా అభ్యంతరములు ఉన్నచో తెలియపరచుకొనవలెను.
(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)

M.V.V.D.S.NARAYANA, PAPPU PAPIREDDY Advocates,
D.No.19-1-448, Near Anjaneya Swamy Temple, Peddapuram, Cell: 8099827182

IN THE COURT OF THE XII ADDL DISTRICT JUDGE COURT AT PITHAPURAM
E.P. No.60/2021 IN ARC NO. 275 of 2019

Between:
M/s. Shriram City Union Finance Ltd.,
Rep. though G.P.A Holder,Mr. D.Ram Mohan,
Regional Manager, Zonal Office, Rajahmundry
... Decree Holder.

And

1) Ganta Suneel
2) Ganta Krishnaveni
3) Ganta Malleswari
4)Surada Jagannadha Swamy
....Judgement Debtor

Respondent

పై నెంబరు గ్రంథము నందు డిక్రీ బాకీ మరియు ఖర్చులు దర్మిలా వడ్డీ మరియు ఇతర ఖర్చులు వసూలు చేసుకునే నిమిత్తం 3వ JDR అయిన శ్రీమతి గంటా మల్లేశ్వరి గారి యొక్క సంపూర్ణ స్వాధీన హక్కు భుక్తములలో గల ఈ క్రింది ఇ.పి. షెడ్యూల్ దాఖలా ఆస్తిని శ్రీ కోర్టు వారు ది. **17-11-2025 తేదిన** శ్రీ కోర్టు వారి ఆవరణలో **ఉదయం 10.30 ని॥ల** నుండి బహిరంగముగా వేలం నిర్వహించబడునని, కావలసినవారు శ్రీ కోర్టు వారి ఎదుట జరుగు వేలం పాటలో పాల్గొని పాడుకోవలసినదిగాను యిందుమూలముగా యావన్మందికి ఈ పేపరు ప్రకటన ద్వారా తెలియపరచటం అయినది. వేలం పాటలో పాల్గొనదలచిన వారు తదుపరి వివరముల కొరకు పిఠాపురం 12వ అదనపు జిల్లా కోర్టు మరియు సజారత్ వారు ఆఫీసు నందు సంప్రదించగలరు.

SCHEDULE FILED BY THE DHR

East Godavari District, Pithapuram Sub Registry Kothapalli Mandal,Aminabad Panchayat and Village, S No.43/6,Plot No.11 B,House site to an extent of 97 Sq. Yds within the following boundaries:-**East:** 18.6 Feet 12 Feet width Passage in which 6 Feet from this Property, **West:** 18.6 Feet Plot No.14 B, **North:** 47 Feet Plot No.11 A,**South**: 47 Feet Plot No.12.

Value of the Schdule Property:

DHR విలువ	: రూ. 3,09,000/-
అమీనావిలువ	: రూ. 4,00,000/-
మార్కెట్ విలువ	: రూ. 1,06,700/-
JDR విలువ	: ఇవ్వలేదు

G. S.M.N Swami, Advocate
Gandhinagar, Kakinada
PH: 9866191397 & 7013511357

Rajahmundry
05.11.2025

(c) eenadu

తుని

•తుని •ప్రత్తిపాడు •జగ్గంపేట

తుని తాండవ నది ఘాట్‌లో దీపాలు వదులుతున్న భక్తులు

కార్తిక దీపోత్సవం

తుని పట్టణం, న్యూస్‌టుడే: తాండవ నది పరిసరాల్లో కత్రాళ్ల కొండవద్ద భక్తులకు ఏవిధమైన ఇబ్బందులు కలగకుండా గట్టి భద్రతా చర్యలు తీసుకున్నామని సీఐ ఎం.గీతా రామకృష్ణ తెలిపారు. డ్రోన్‌తో పరిసరాలు పర్యవేక్షించడంతోపాటు సిబ్బంది క్షేత్రస్థాయిలో ట్రాఫిక్, ఇతర ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకున్నామన్నారు.

స్వాముల లక్షబిల్వార్చన

కిర్లంపూడి, న్యూస్‌టుడే: మండలంలోని సోమవరం గ్రామంలో ఆలయాల సమూహ ఆవరణలో అయ్యప్పస్వాములు లక్షబిల్వార్చన పూజాకార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. గురుస్వామి చంటిబాబు ఆధ్వర్యంలో జరిగిన పూజాకార్యక్రమాన్ని మామిళ్లపల్లి రామకృష్ణశాస్త్రి, అయ్యప్పశాస్త్రి జరిపించారు. మాలధారులు, జగ్గంపేట నియోజకవర్గ జనసేన ఇన్‌ఛార్జి తుమ్మలపల్లి రమేష్ కార్యక్రమంలో పాల్గొన్నారు.

ములగపూడిలో తెప్పోత్సవాన్ని తిలకిస్తున్న భక్తులు

కనులపండువగా తెప్పోత్సవం

తొండంగి: హంసవాహనంపై..

తొండంగి, న్యూస్‌టుడే: రామలింగేశ్వర స్వామి వారి తెప్ప మహోత్సవం కార్తిక పౌర్ణమి సందర్భంగా బుధవారం రాత్రి తొండంగిలో ఘనంగా జరిగింది. జ్వాలా తోరణం అనంతరం స్వామి, అమ్మవార్లను అందంగా అలంకరించిన హంస వాహనంపై ఉంచి హరిహర మహాదేవ శంభో శంకర అన్న నామస్మరణతో కోనేటి చెరువులో ముమ్మారు ఊరేగించారు.

రౌతులపూడి: ములగపూడి గ్రామంలో సీతారాముల తెప్పోత్సవం వేములమ్మ సరోవరంలో బుధవారం రాత్రి శోభాయమానంగా జరిగింది. కార్తిక పౌర్ణమి సందర్భంగా నిర్వహించిన ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. విద్యుత్తు దీపాలు, పుష్పాలతో అలంకరించిన తెప్పపై స్వామి, అమ్మవార్లు విహరించారు. కోటి వత్తులతో శ్రీరామ అఖండ జ్యోతి, జ్వాలా తోరణం, గంగా హారతి, భజనలు భక్తి పాటల భక్తులను ఆకర్షించాయి.

ఉట్టిపడిన ఆధ్యాత్మిక శోభ

ఏలేశ్వరం, కిర్లంపూడి, తొండంగి, తుని గ్రామీణం, ప్రత్తిపాడు, జగ్గంపేట గ్రామీణంతుని పట్టణం, శంఖవరం, రౌతులపూడి, న్యూస్‌టుడే: కార్తిక పౌర్ణమి పర్వదినాన్ని పురస్కరించుకుని పట్టణం, గ్రామీణ మండలంలో బుధవారం ఆధ్యాత్మిక సందడి నెలకొంది. ఏలేశ్వరంలోని శ్రీరాజరాజేశ్వరి సమేత రామ లింగేశ్వరస్వామి ఆలయానికి వేకువజాము నుంచే పెద్ద సంఖ్యలో భక్తులు వచ్చారు. స్వామికి అభిషేకాలు చేశారు. లింగంపర్తిలో పార్వతిభోగేశ్వరస్వామి, సిరిపురంలో పర్వత వర్ధని సమేత రామ లింగేశ్వరస్వామి ఆలయాల్లోనూ ప్రత్యేక పూజలు జరిగాయి.

● కిర్లంపూడిలో ఉమావైద్యనాథేశ్వర స్వామివారిని ప్రత్యేకంగా అలంకరించి అభిషేకాలు, అర్చనలు చేశారు. ఇర్రిపాకలో భ్రమరాంబిక సమేత మల్లిఖార్జునస్వామి ఆలయంలో జ్వాలా తోరణాన్ని బుధవారం వైభవంగా నిర్వహించారు. ఆలయ ప్రాంగణంలో వరి గడ్డితో తోరణం ఏర్పాటు చేయగా ఆలయ అర్చకులు దత్తుశర్మ, శివభక్తులు జ్వాలాతోరణాన్ని వెలిగించారు. అన్నవరం సత్యదేవుని గిరిప్రదక్షిణ భక్తులకు రాష్ట్ర రోడ్డు కార్పొరేషన్ డైరెక్టర్ వెన్నా ఈశ్వరుడు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పండ్లు, మజ్జిగ పంపిణీలో ఎమ్మెల్యే సత్యప్రభ పాల్గొన్నారు. ● జనసేన రాష్ట్ర సంయుక్త కార్యదర్శి మేడిశెట్టి సూర్యకిరణ్ ఆధ్వర్యంలో మజ్జిగ పంపిణీతో పాటు వైద్య శిబిరం ఏర్పాటు చేసి మందులు అందించారు. జనసేన నాయకుడు గొర్లినాగేశ్వరావు భక్తులకు పెద్ద ఎత్తున మజ్జిగ పంపిణీ చేశారు. కత్తిపూడి శివాలయంలో జ్వాలాతోరణం, దీపోత్సవం నిర్వహించారు. కనకదుర్గమ్మ అమ్మవారి ఆలయంలో చండీ హోమం, అన్నదానం జరిగాయి. భక్తులు పాల్గొన్నారు.

● అన్నవరం సత్యదేవుని గిరి ప్రదక్షిణ భక్తులకు నాయకులు యనమల రాజేష్, నరహరశెట్టి సూర్యప్రకాష్, తదితరులు పండ్లు, మజ్జిగ, తాగునీరు పంపిణీ చేశారు. తుని పట్టణంలోని గవరపేట, కత్రాళ్ల కొండ తదితర ప్రాంతాల్లోని శివాలయాలు భక్తులతో రద్దీగా మారాయి. మహిళలు నోములు నోచి, తాండవ నది ఘాట్‌ల వద్ద భక్తిశ్రద్ధలతో దీపాలు వదిలారు. ● కుమ్మరిలోవ కాశీ తపోవనం ఆశ్రమంలో కార్తికదామోదర పూజ ఘనంగా నిర్వహించారు. ఆశ్రమ పీఠాధిపతి సచ్చిదానంద సరస్వతి స్వామిజీ ఆధ్వర్యంలో వేదపండితులు స్వామివారిని తులసిమొక్కలతో అలంకరించి ప్రత్యేక పూజలు చేశారు. భక్తులు స్వామిని దర్శించుకొని తీర్థప్రసాదాలు స్వీకరించారు.

తపోవనంలో స్వామి

కిర్లంపూడిలో..

రాచపల్లి అరుణాచలక్షేత్రం

ఏలేశ్వరం శివాలయంలో అభిషేకాలు చేస్తున్న దంపతులు

ఆహారపు కిట్లను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే సత్యప్రభ

స్వామికి మొక్కుతున్న భక్తులు

పండ్లు, మజ్జిగ పంపిణీ చేస్తున్న రాజేష్ తదితరులు

జనసేన ఆధ్వర్యంలో వైద్య శిబిరం

డ్రోన్ కెమెరాలతో పోలీసుల నిఘా

జై సత్యదేవా..!

అన్నవరం, శంఖవరం, తొండంగి: అన్నవరం సత్యనారాయణ స్వామి గిరి ప్రదక్షిణ ప్రశాంతంగా జరిగింది. సత్యదేవుని నామస్మరణతో రత్న, సత్యగిరులు మార్మోగాయి. భక్తులకు దారిపొడవునా తాగునీరు, మజ్జిగ, పండ్లు, ఆహారాన్ని స్వచ్ఛంద సంస్థలు, పార్టీల ప్రతినిధులు అందజేశారు. ఆర్‌జేసీ వి.త్రినాథరావు, ముగ్గురు డిప్యూటీ కమిషనర్లు విశ్వనాథరావు, చక్రధరరావు, రమేష్‌బాబు, వివిధ ఆలయాల నుంచి అధికారులను కమిషనర్ ప్రత్యేకంగా నియమించారు. ఇద్దరు ఆర్డీవోలు, తహసీల్దార్, వీఆర్వోలు పర్యవేక్షించారు. అంబులెన్స్‌లు, అగ్నిమాపక యంత్రాలు అందుబాటులో ఉంచారు. ఆరోగ్య శిబిరాలు ఏర్పాటు చేశారు.

ఒళ్లు జలదరించే వేషం

ధర్మవరంలో కత్తిపోటు వేషంలో గ్రామస్థులు

ప్రత్తిపాడు, న్యూస్‌టుడే: మండలంలోని ధర్మవరంలో శ్రీగౌరీశంకరుల ఉత్సవాల్లో భాగంగా 'కత్తిపోటు వేషం' గ్రామస్థుల్లో ఉత్కంఠ రేపింది. కార్తిక పౌర్ణమికి గౌరీ దేవి జాడ తెలుసుకునే క్రమంలో సాంబశివుడు వేసిన పన్నాగాన్ని ఈ కత్తిపోటు వేషంగా కార్తిక పౌర్ణమినాడు ప్రదర్శించారు. గ్రామంలోని అన్ని కూడళ్లలోనూ ఈ ప్రదర్శన చూపరులకు జలదరించింది. గ్రామంలో పగటి పూట పౌరాణిక ప్రదర్శనలు ముగిశాయి.

బాధ్యతగా విధులు నిర్వహించాలి

తుని గ్రామీణం, న్యూస్‌టుడే: ఉద్యోగులు బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలని ప్రభుత్వం మీ సమస్యను దశలవారీగా పరిష్కరించేందుకు చర్యలు చేపడుతున్నట్లు మాజీ మంత్రి యనమల రామకృష్ణుడు అన్నారు. ఏపీఎన్జీజీవో తుని తాలూకా నూతన అధ్యక్షుడు సత్యనారాయణ కార్యవర్గ సభ్యులు తేటగుంట పార్టీ కార్యాలయంలో యనమలను మర్యాదపూర్వకంగా కలిశారు. నూతన కార్యవర్గ సభ్యులను ఆయన అభినందించారు.

యనమలను కలిసిన నూతన కార్యవర్గ సభ్యులు

ప్రయాణాలిలా.. ప్రమాదం పట్టదా..?

పట్టణాలు, నగరపంచాయతీల్లో యథేచ్ఛగా ఉల్లంఘనలు

ఏలేశ్వరం, న్యూస్‌టుడే: రాకపోకల్లో భద్రతను మరిచారు. రోడ్డు నిబంధనలు పట్టవు. ప్రైవేట్ వాహనాల్లో పరిమితికి మించి జనాన్ని ఇరికించేస్తు రాకపోకలు సాగిస్తున్నా కట్టడి చేసే రవాణా, పోలీస్ శాఖలు పట్టించుకోవు. ఫలితంగా ఏలేశ్వరంలో ఇష్టారాజ్యమే కొనసాగుతోంది. ఈ క్రమంలో ప్రమాదాలకు కారణమవుతున్నారు. రోజూ ప్రయాణాలు, పెళ్లిళ్ల తదితర కార్యక్రమాలకు ప్రైవేట్ వాహనాలను ఆశ్రయిస్తూ ప్రమాదాలను కొనితెచ్చుకుంటున్నారు. పట్టణంలో ఆర్టీసీ డిపో అందుబాటులో ఉంది. ఈ డిపో ద్వారా రోజుకు 18 వేల కి.మీ. పరిధిలో 40 బస్సులు రాకపోకలు సాగిస్తున్నాయి. వీటిని ఆశ్రయించకుండా వ్యాన్లు, ట్రాక్టర్లు, ఆటోల్లో ప్రమాదకరంగా ప్రయాణిస్తున్నారు.

ఏలేశ్వరంలో సరకు రవాణా వాహనంలో ఇలా..

చర్యలు తీసుకుంటాం..

ప్రభుత్వం అనుమతించిన మేరకే వాహనాల్లో ప్రయాణికులను ఎక్కించుకోవాలి. సరుకులు తీసుకెళ్లే వాహనాల్లో ప్రజలను ఎక్కించుకుని చేరవేయడం నేరం. నిత్యం పర్యవేక్షణ ఉంటుంది. నిబంధనలు అతిక్రమించే వారిపై కఠిన చర్యలు తప్పవు.

- బి.సూర్య అప్పారావు, సీఐ, ప్రత్తిపాడు

సామగ్రి చేరవేసే వాటిల్లో..

ప్రయాణికులను గమ్యస్థానాలకు చేర్చాలంటే వాహనాలకు అనుమతి ఉండాలి. రవాణా శాఖ, ప్రభుత్వ శాఖలు ఇచ్చిన పత్రాలు ఉంటేనే ప్రజలను వాహనాల్లో ఎక్కించుకోవాలి. కాని ఏజెన్సీ, మైదాన ప్రాంతాలను అనుసంధానం చేసే ఏలేశ్వరంలో ఈ నిబంధనలు కానరావు.

సరకులు తరలించే వాహనాల్లో వెనుక భాగంలో ప్రయాణికులను ఎక్కించుకుని గమ్యస్థానాలకు చేరుస్తున్నారు. ఆటోల్లో పరిమితికి మించి ప్రయాణికులను కూర్చోబెట్టుకుని రాకపోకలు జరుపుతున్నారు. ఆదేశాలను బేఖాతరు చేయడం, మరోవైపు అధిక వేగంతో వెళ్తున్న వాహనాల్లో ఉన్న ప్రయాణికులు ప్రాణాలను అరచేతిలో పెట్టుకుని ప్రయాణిస్తున్నారు. పలు ప్రైవేట్ వాహనాల్లో చెవులకు చిల్లులు పడేలా శబ్దాలతో పాటలు వింటూ నడుపుతున్నారు. వెనుక ఉన్న చోదకులు హారన్ మోగించినా వినిపించని స్థితిలో కొందరు డ్రైవర్లు ఉంటున్నారు. ఇక నైనా రవాణా శాఖ నిబంధనలను పక్కాగా అమలు చేసి ప్రయాణికుల భద్రతకు ప్రాధాన్యమిచ్చేలా చోదకుల్లో చైతన్యం కల్పించాలని ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు. ప్రమాదాలు జరక్కుండానే ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని వారు సూచిస్తున్నారు.

ఆత్మ కమిటీ ఛైర్మన్‌గా సూరిబాబు

జగ్గంపేట గ్రామీణం: వ్యవసాయ సాంకేతిక నిర్వహణ సంస్థ(ఆత్మ) కమిటీ ఛైర్మన్‌గా మల్లిసాలకు చెందిన సీనియర్ నాయకుడు పైడిపాల సూరిబాబును నియమించారు. నవంబరు 7న గోకవరం రోడ్డులో కాపు కల్యాణ మండపంలో నిర్వహించనున్న ప్రమాణస్వీకార మహోత్సవానికి ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ, ప్రత్తిపాడు ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ నివాసానికి వెళ్లి ఆహ్వానించారు. డైరెక్టర్లు వైకాపా కొండబాబు, తిరుమలరాజు మురళీరాజులు ప్రమాణస్వీకారం చేయనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో యూనివర్సిటీ అప్పలరాజు, సర్పంచి లక్ష్మణరావు, పల్లికొండ భద్రం తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే నెహ్రూకు ఆహ్వాన పత్రిక అందిస్తున్న నాయకులు

పరిమితికి మించి బరువు.. ప్రాణాలతో చెలగాటం

వాహన ప్రమాదాల్లో ప్రాణాలు గాలిలో కలిసిపోతున్నా, చోదకుల్లో మార్పు రావడం లేదు. క్వారీ మెటల్, గ్రావెల్, మట్టి తరలిస్తున్న టిప్పర్లు ప్రత్తిపాడు నుంచి కిర్లంపూడి మీదుగా సామర్లకోట, కాకినాడకు రోజూ వెళ్తుంటాయి. కిర్లంపూడి నుంచి ఆటోలో పాత ఇనుప, ప్లాస్టిక్ సామగ్రి పరిమితికి మించి లోడు వేశారు. ఆటోపై లోడు అటుఇటూ ఊగుతూ వెళ్తుండడంతో పక్కనే ప్రయాణించే వాహనదారులు ఆందోళన చెందారు. వీటిపై రవాణా, పోలీసు శాఖల అధికారులు చర్యలు తీసుకోవాలి. **- న్యూస్‌టుడే, కిర్లంపూడి**

స్తంభానికి అల్లుకున్న పాదులు

జగ్గంపేట గ్రామీణ మండలంలోని సీతానగరం మలుపులో విద్యుత్తు స్తంభానికి తీగలు అల్లుకుని చెట్టును తలపిస్తుంది. ప్రధాన రహదారిని ఆనుకుని ఉన్న ఈ విద్యుత్తు స్తంభం చుట్టూ తీగలు అల్లుకున్నా సిబ్బంది, అధికారులు పట్టించుకోకపోవడం ఆశాఖ పనితీరుకు నిదర్శనం. పచ్చిక ఉన్న తీగల ద్వారా విద్యుత్తు ప్రవహించే ప్రమాదం ఉందని తక్షణం తొలగించే చర్యలు చేపట్టాలని పలువురు కోరుతున్నారు. **- న్యూస్‌టుడే, జగ్గంపేట గ్రామీణం**

హంసవరం కూడలి.. గుంతలతో నిండి..

హంసవరం గ్రామంలోని ప్రధాన కూడలి గుంతలతో నిండిఉండటంతో వాహనచోదకులు ఇబ్బందులు పడుతున్నారు. ఇటు తుని, అటు తొండంగి, మరో పక్క ఎన్‌హెచ్ వెంబడి వచ్చివెళ్లే వాహనాలు ఈ కూడలి మీదుగా సాగాలి. నాలుగేళ్లుగా ఈ కూడలి గుంతలతో నిండిఉండటంతో స్థానికులు అవస్థలు పడుతున్నారు. అధికారులు స్పందించి సమస్యను పరిష్కరించాలని వారు కోరుతున్నారు. **- న్యూస్‌టుడే, తుని గ్రామీణం**

కాలువ కాదు సీసీరోడ్డే

గండేపల్లి మండలం ఉప్పలపాడు గ్రామంలో ఎక్కడికి అక్కడ వర్షపు నీరు నిలిచిపోయి ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు గ్రామస్థులు తెలియజేస్తున్నారు. సీసీరోడ్లే మురుగుకాలువల వలే దర్శనమిస్తున్నాయని పంచాయతీ అధికారులకు విన్నవించినా పట్టనట్లు వ్యవహరిస్తున్నారని గ్రామస్థులు ఆరోపిస్తున్నారు. **- న్యూస్‌టుడే, గండేపల్లి**

క్వారీల్లో మైనింగ్ అధికారుల పరిశీలన

జగ్గంపేట గ్రామీణం: జె.కొత్తూరులో పంటపొలాల మధ్యలో ఉన్న క్వారీ పరిశ్రమలను పర్యావరణ అధికారి శంకర్రావు బుధవారం పరిశీలించారు. భారీ వాహనాల వల్ల రోడ్లు గోతులుపడి ధ్వంసం అవుతున్న పరిస్థితి నెలకొంది. రైతులు, రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా రాష్ట్ర కార్యదర్శి పులి ప్రసాద్ పీజీఆర్ఎస్‌లో ఫిర్యాదు చేయగా పరిశ్రమలను పరిశీలించేందుకు మైనింగ్ అధికారులు వచ్చారు. నివేదికను ఉన్నతాధికారులకు ఇస్తామన్నారు.

విద్యార్థినికి అభినందనలు

తుని, న్యూస్‌టుడే: పట్టణంలోని బ్యాంకుకాలనీ పురపాలక ఉన్నత పాఠశాల విద్యార్థిని బోడపాటి రమ్యప్రియను ఛైర్‌పర్సన్ నార్ల భువన సుందరి బుధవారం అభినందించారు. ఈనెల 26న అమరావతిలో జరిగే రాష్ట్రస్థాయి మాక్ అసెంబ్లీలో ఆమె పాల్గొననున్నారు.

వైద్య కళాశాల ప్రైవేటీకరణ వ్యతిరేకిస్తూ సంతకాల సేకరణ

జగ్గంపేట గ్రామీణం, న్యూస్‌టుడే: రాష్ట్రంలో వైద్య కళాశాలల ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ మాజీ మంత్రి తోట నరసింహం ఆధ్వర్యంలో వైకాపా నాయకులు కోటి సంతకాల సేకరణ కార్యక్రమాన్ని చేపట్టారు. విద్యార్థి విభాగం జోన్2 వర్కింగ్ ప్రెసిడెంట్ రాంజీ ఆదేశాల మేరకు బుధవారం మండలంలోని వెంగాయమ్మపురంలో సంతకాల సేకరణ చేపట్టారు.

చిత్రాలు గీసి.. విజేతలుగా నిలిచి..

'ఈనాడు, ఈటీవీ' ఆధ్వర్యంలో ప్రతిభాపాటవ పోటీలు

తుని, న్యూస్‌టుడే: పట్టణంలోని సాయినగర్‌లో ఉన్న శ్రీచైతన్య స్కూల్, నారాయణ ఇంగ్లిష్ మీడియం స్కూల్లో బుధవారం 'ఈనాడు, ఈటీవీ' ఆధ్వర్యంలో ప్రతిభాపాటవ పోటీలు జరిగాయి. 'మీకు ఇష్టమైన పండుగ'అనే అంశంపై చిత్రలేఖనం పోటీల్లో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. రంగుల చిత్రాలు వేశారు. ఉపాధ్యాయులే న్యాయ నిర్ణేతలుగా వ్యవహరించి విజేతలను ఎంపిక చేశారు. ఈ పోటీల్లో 8వ తరగతి విద్యార్థులు పి.సాయితేజేష్, ఎం.మేఘన, ఎం.వరుణ్ వరుసగా మూడు స్థానాలు కైవసం చేసుకున్నారు. విజేతలకు బహుమతులు, ప్రశంసాపత్రాలను ప్రిన్సిపల్ పి.రామరాజు, డీన్ కె.శివ, ప్రైమరీ స్కూలు ఇన్‌ఛార్జి ఎన్.మాధురి అందజేశారు. నారాయణ స్కూల్‌లో చెన్న రాన్య (ప్రథమ), బి.లలిత శ్రీ (ద్వితీయ), జి.హర్షిత (తృతీయ) స్థానాల్లో నిలిచారు. ప్రిన్సిపల్ రమణమూర్తి, స్కూలు ఒలింపియాడ్ ఇన్‌ఛార్జి పి.భానుప్రకాష్, డీన్ శాంతి విజేతలకు బహుమతులు, ప్రశంసాపత్రాలు అందజేశారు.

పోటీల్లో పాల్గొన్న విద్యార్థులు

బహుమతులు, ప్రశంసా పత్రాలు అందిస్తున్న ప్రిన్సిపల్

పోటీల్లో పాల్గొని చిత్రాలు వేస్తున్న విద్యార్థులు

బహుమతులు, ప్రశంసాపత్రాలు అందుకున్న విజేతలు

ఎరువుల యాజమాన్యంతో తెగుళ్ల నివారణ

కోటనందూరు, న్యూస్‌టుడే: వరిలో ఎరువుల యాజమాన్యం శాస్త్రీయబద్ధంగా నిర్వహిస్తే తెగుళ్లను నివారించవచ్చునని ఆత్మ బీటీఎం బాబురావు సూచించారు. కోటనందూరు మండలం బొద్దవరం గ్రామంలో మంగళవారం 'పొలం పిలుస్తోంది' నిర్వహించారు. ఏఈవో జగ్గఅప్పారావు, రైతుసేవాకేంద్రం సిబ్బంది పాల్గొన్నారు.

బొద్దవరంలో పంటను పరిశీలిస్తున్న ఆత్మ బీటీఎం బాబురావు

మాదకద్రవ్య రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దాలి

తుని గ్రామీణం, న్యూస్‌టుడే: మాదకద్రవ్య రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దాలంటూ అందుకు ప్రతి ఒక్కరు సహకరించాలని డ్వాక్రా ఏపీఎం సత్తిబాబు సూచించారు. మండల మహిళా సమైఖ్య ఆధ్వర్యంలో మంగళవారం ర్యాలీ నిర్వహించారు. తల్లిదండ్రులు తమ పిల్లలను వాటి జోలికి వెళ్లకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

డ్వాక్రా సంఘ సభ్యుల ర్యాలీ

విద్యార్థుల ఆటోలో పొగలు

గండేపల్లి: ఓ కళాశాల విద్యార్థులు ప్రయాణిస్తున్న ఆటోలో పొగలు వచ్చిన ఘటన గండేపల్లి మండలంలో బుధవారం చోటుచేసుకుంది. స్థానికుల వివరాల ప్రకారం బుధవారం ఉదయం జగ్గంపేట నుంచి రాజమహేంద్రవరం వైపుగా కొందరు కళాశాల విద్యార్థులతో వెళ్తున్న ఆటో గండేపల్లి మండలం జడ్.రాగంపేట సీహెచ్‌సీ ఎదురుగా వచ్చేసరికి ఆటోలో నుంచి ఒక్కసారిగా పొగలు వచ్చాయి. దీంతో విద్యార్థులు వెంటనే ఆటోలో నుంచి కిందకి దిగారు. కొంతసేపటికి పొగలు ఆగడంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు. అనధికారికంగా రోడ్డుపై తిరిగే వాహనాలపై పోలీసులు చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

పొగలు రావడంతో బయటకు వచ్చిన విద్యార్థులు

మొక్కలు అందించాలని వినతి

రౌతులపూడి: మొక్కలు నాటే కార్యక్రమానికి అవసరమైన మొక్కలను అందించాలని భాజపా జిల్లా మాజీ అధ్యక్షుడు చిలుకూరి రామ్‌కుమార్ బుధవారం తహసీల్దార్ ఎస్వీనరేష్‌ను కోరారు. అటవీశాఖ నుంచి 500 మొక్కలు అందించేందుకు చర్యలు చేపట్టాలని ఆయన కోరారు.

మేమున్నాం.. మీకు తోడుగా

ఉ॥ 10 - మ॥ 1 మీరు సంప్రదించాల్సిన ఫోన్ నంబర్లు: తుని: 9100020946, ప్రత్తిపాడు: 98669 62946 జగ్గంపేట: 80086 22066

కాలువల్లో వ్యర్థాలు తొలగించాలి..

సమస్య: సి.రాయవరంలో మురుగు కాలువలు వ్యర్థాలతో నిండిపోయాయి. నీరు ముందుకు ప్రవహించకపోవడంతో ఇబ్బందులు పడుతున్నాం. దుర్వాసన, దోమల బెడద అధికమవుతోంది. కాలువల్లో పూడిక తీయించాలి.

– వీర్రాజు, సి.రాయవరం

సమాధానం: కాలువల్లో పూడిక తీయించి మురుగు సమస్య పరిష్కరిస్తాం. వ్యర్థాలు గ్రామానికి దూరంగా తరలించే పనులు చేయిస్తాం.

– రామరాజు వర్మ, డిప్యూటీ ఎంపీడీవో, ఏలేశ్వరం

సమస్య: మండలంలోని ఎ.కొత్తపల్లి ప్రధాన రహదారి పక్కనే చెత్తకుప్పలు పేరుకుపోయాయి. దీంతో పందులు, కుక్కలు చేరి చిందర వందర చేస్తున్నాయి.

– చెల్లారావు, స్థానికుడు

సమాధానం: పంచాయతీ సిబ్బందికి తెలియజేసి చెత్తకుప్పలు తీయిస్తాం.

– రాము, పంచాయతీ కార్యదర్శి

- న్యూస్‌టుడే, ఏలేశ్వరం, తొండంగి

పూడిక తొలగింపు

స్పందనకు వందనం

రౌతులపూడి: రౌతులపూడి ప్రధాన రహదారిలో కాలువల్లో పూడిక పేరుకుపోవడంతో స్థానికులు ఇబ్బంది పడుతున్నారు. సమస్యను పంచాయతీ కార్యదర్శి శ్రీరామచంద్రమూర్తి వద్ద ప్రస్తావించగా ఆయన స్పందించారు. పూడిక తొలగింపునకు ఆదేశించడంతో సిబ్బంది కాలువలను శుభ్రం చేశారు.

మండుతున్న కూరగాయల ధరలు

పెరిగిన రేట్లతో ప్రజల ఇబ్బందులు

గండేపల్లి, న్యూస్‌టుడే: కార్తిక మాసం పరమ పవిత్రమైన నెల కావడంతో నెలంతా మాంసం ముట్టనివారు, వ్రతాలు నిర్వహించేవారు ఎక్కువగా ఉంటారు. అందులోనూ ఈ నెలలో ముహూర్తాలు ఎక్కువగా ఉండడం, వన భోజనాలు, వ్రతాలు స్వీకరించే స్వాముల భోజనాలు వంటి కార్యక్రమాలకు కూరగాయలు ఎక్కువగా వినియోగించటంతో వీటి ధర అమాంతం పెరిగిపోయింది. దీంతో రోజువారీ అవసరాలకు కొనాలంటే సామాన్య, మధ్య తరగతి ప్రజలపై అధిక భారం పడుతుందని వాపోతున్నారు.

జగ్గంపేట మార్కెట్లో ధరలు ఇలా..

రకం	గతంలో	ప్రస్తుతం
టమాట	40	50
బెండ	40	60
నల్లవంకాయ	40	60
తెల్లవంకాయ	40	60
దొండ	30	40
బొబ్బర్లు	30	50
బీన్స్	120	160
క్యాబేజి	20	40
దోసకాయ	30	40
క్యాబేజి	20	40
దోసకాయ	30	40
బీట్‌రూట్	20	40
ములక్కాడ	50	80

ఆర్థిక భారం పెరిగింది..

గత కొన్ని రోజులుగా కూరగాయల ధరలు అమాంతం పెరిగి ఆకాశాన్నంటుతున్నాయి. కార్తికమాసంలో ఏటా కూరగాయల ధరలు పెరుగుతున్నా వాటిపై అధికారుల నియంత్రణ ఉండటం లేదు. వ్యాపారులకు, ప్రజలకు ఇబ్బందులు లేకుండా ధరలు నిర్ణయించి అమ్మితే అందరికి మంచిది. పెరిగిన ధరలతో ఆర్థిక భారం పెరిగినా కొనుగోలు తప్పడం లేదు.

- పార్వతీ, గృహిణి, మల్లేపల్లి

జగ్గంపేటలో కూరగాయల దుకాణం

రైతుబజారు ఏర్పాటుచేయాలి..

జగ్గంపేట కేంద్రంగా ప్రభుత్వం రైతుబజారు ఏర్పాటు చేస్తే మంచిది. నియోజకవర్గ కేంద్రమైనా రైతుబజారు లేకపోవడంతో ప్రైవేట్ వ్యాపారస్తులు నచ్చిన ధరకు విక్రయిస్తున్నారు. ప్రభుత్వం ఏర్పాటు చేస్తే వారు నిర్దేశించిన ధరలకే కొనుగోలు చేసుకోవచ్చు. మా ఇంట్లో ముగ్గురు స్వాములు వ్రతం స్వీకరించారు. పెరిగిన కూరగాయల ధరలతో ఇబ్బందులు తప్పడం లేదు.

- జ్యోతి, జగ్గంపేట

గురుకుల పాఠశాలకు దీపాలు అందజేత

రౌతులపూడి: రౌతులపూడి మండల పంచాయతీ కార్యదర్శులు ఎ.మల్లవరంలోని గురుకుల పాఠశాల, కళాశాలకు ఎల్ఈడీ లైట్లను వితరణ చేశారు. ఎమ్మెల్యే సత్యప్రభ సూచనల మేరకు సామాజిక బాధ్యతలో భాగంగా పంచాయతీ కార్యదర్శులు ఈ నిర్ణయం తీసుకున్నారు. ప్రిన్సిపల్ బి.శ్రీనివాసరావుకు బుధవారం వీటిని అందించారు. తెదేపా నాయకుడు లెక్కల రాము కార్యకర్తలు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారం కోసం పర్యటన

రౌతులపూడి, గ్రామాల్లో శుక్రవారం అధికారులు ఇంటింటి పర్యటన చేపడతారని ఎంపీడీవో శివరామకృష్ణయ్య తెలిపారు. 'మన మిత్ర'లో భాగంగా ప్రజల ఫిర్యాదుల మేరకు సమస్యకు పరిష్కారం చూపుతామన్నారు.

గడ్డర్‌ను ఢీకొట్టిన కంటైనర్

తుని పట్టణం: తుని శివారు వెలమ కొత్తూరు రైల్వేగేటు వద్ద భారీ వాహనాలు రాకుండా ఏర్పాటుచేసే ఇనుప గడ్డర్‌ను కంటైనర్ ఢీకొనడంతో ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడింది. తుని పట్టణంలోకి వస్తున్న కంటైనర్ ఎత్తుగా ఉండడంతో గడ్డర్‌ను ఢీకొనడంతో విరిగి ఓ వైపు కింద పడింది. ఆర్పీఎఫ్ సిబ్బంది వచ్చి ట్రాఫిక్‌ను మళ్లించారు. పట్టణంలోకి వచ్చే బస్సులు కొన్ని నేరుగా ఆర్టీసీ కాంప్లెక్స్‌కు, ఇతర వాహనాలు లోవ కూడలి మీదుగా వెళ్లాయి.

(c) eenadu

తారు ఎక్కడుంది గుంతల్లో దాగుంది

హొళగుంద- ఢణాపురం రహదారి దుస్థితి

ఆలూరు గ్రామీణం, హొళగుంద, న్యూస్‌టుడే: హొళగుంద నుంచి ఆదోని వెళ్లే మార్గంలో తారు చెదిరింది. గుంతలు దాటలేక వాహనదారులు అవస్థలు పడుతున్నారు. హొళగుంద- ఢణాపురం వరకు 28 కి.మీ. మేర సాహసం చేయాల్సిందే. హొళగుంద, హెబ్బటం, లింగంపల్లి, పెద్దహోనేహాలు, వందవాగిలి, మార్లమడితోపాటు మరికొన్ని గ్రామాలు దీని పైనుంచే ఆదోనికి వెళ్తుంటారు. పదేళ్లుగా గుంతల్లో పడుతూ లేస్తూ.. ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని ప్రయాణం సాగిస్తున్నారు. గత వైకాపా ప్రభుత్వంలో రోడ్డు వేసేందుకు ఏడీబీ బ్యాంకు ద్వారా రూ.60 కోట్లు మంజూరు చేసింది. అప్పట్లో ఉన్న పాలకులు భూమిపూజ చేశారు. తర్వాత పట్టించుకోలేదు.. నిధులు వెనక్కి వెళ్లడంతో పనులు ప్రారంభం కాలేదు.

పెద్దల వంకలు పిల్లల తిప్పలు

గోనెగండ్ల మండలం బైలుప్పలలో చిన్నపాటి వర్షానికే వాగు పొంగి ఉద్ధృతంగా ప్రవహిస్తోంది. వాగుకు సమీపంలో ప్రాథమిక పాఠశాల ఉంది. అందులో 300 మంది విద్యార్థులు చదువుకుంటున్నారు. వారు వరద నీటిని దాటితేనే బడికి వెళ్లాల్సిన పరిస్థితి ఉంటుంది. వంతెన నిర్మించాలని ఏళ్లుగా గ్రామస్థులు విన్నవించుకుంటున్నా ఎవరూ పట్టించుకోవడం లేదు. - న్యూస్‌టుడే, గోనెగండ్ల

అమ్మే కంటి రెప్ప

'కంటి'కి రెప్పలా కాపాడుతోంది.. చీకటి దారుల్లో వెలుగు పంచుతోంది.. నాన్న దూరమైనా వేలు పట్టి నడిపిస్తోంది. 'అంధమైన' జీవితంలో ఆనందం నింపుతోంది.. అష్టకష్టాల కడలి ఈదుతూనే పిల్లల భారం మోస్తోంది. అంధులైన ఇద్దరు పిల్లలతో బతుకు బండి లాగుతోంది.. ఆత్మస్థైర్యంతో ఆదర్శంగా నిలుస్తోంది.. అక్షర జ్ఞానం పంచేందుకు పరితపిస్తోంది. పత్తికొండ పట్టణానికి చెందిన మహబూబ్‌బాషా, సారాబీ దంపతులకు కుమారుడు ఉస్మాన్‌గనీ, కుమార్తె హసీనాబేగం ఉన్నారు. పుట్టుకతోనే ఇద్దరూ చూపు కోల్పోయారు. మహబూబ్ బాషా స్థానిక గ్రామ పంచాయతీ కార్యాలయం నీటి సరఫరా విభాగంలో ఒప్పంద కార్మికునిగా పనిచేసేవారు. వచ్చే వేతనం ఇల్లు గడవడానికే కష్టంగా ఉండేది. ఎలాగైనా చూపు రావాలనే ఉద్దేశంతో.. అన్ని రకాల పరీక్షలు, చికిత్సలు చేయించారు. ఎలాంటి ఫలితం లేకపోయింది. మహబూబ్‌బాషా 2022లో అనారోగ్యంతో మృతి చెందారు. కుటుంబ భారంతో పాటు పిల్లల పోషణ సారాబీ భుజాన వేసుకున్నారు. భర్త మరణం తర్వాత ఆమె స్థానిక భవిత కేంద్రంలో ఆయాగా పనిలో చేరారు. తనను ఎన్ని కష్టాలు చుట్టుముట్టినా.. పిల్లలకు చదువు చెప్పించి, ఉన్నతంగా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో ముందుకు సాగుతున్నారు. చూపులేని ఇద్దరు పిల్లలను నంద్యాలలోని జీవనజ్యోతి అంధుల పాఠశాలలో చదివిస్తున్నారు. కుమారుడు ఇంటర్మీడియట్, కుమార్తె తొమ్మిదో తరగతి చదువుతున్నారు.

- న్యూస్‌టుడే, పత్తికొండ

నియంత్రికల్లో నిలువు దోపిడీ

■ మంజూరులో అధికారుల మాయాజాలం

నంద్యాల పట్టణం, పాణ్యం, న్యూస్‌టుడే: విద్యుత్తు నియంత్రికల బిగింపులో సంబంధిత శాఖ అధికారులు మాయ చేస్తున్నారు. వినియోగదారుల అవసరం, అవగాహన లేమి విద్యుత్తు శాఖ అధికారులకు కాసులు కురిపిస్తోంది. కొత్తవి బిగించకుండా.. ఉమ్మడి జిల్లాలో గోదాములో మూలన పడి ఉన్న వాటికి పాతవి తీసుకొచ్చి అమర్చారు. ఇందులో విద్యుత్తు శాఖకు చెందిన కొందరు ఉద్యోగుల పాత్ర ఉన్నట్లు తెలుస్తోంది. కొన్నిచోట్ల వినియోగదారుడిని ఏమార్చి వీటిని ఏర్పాటు చేయగా మరికొన్ని చోట్ల వినియోగదారుని అంగీకారంతోనే బిగించారు. విద్యుత్తు శాఖ లెక్కల్లో మాత్రం కొత్తవి బిగించినట్లే పద్దులు రాసుకొన్నారు.

రూ.20 కోట్ల వరకు పక్కదారి

నంద్యాలలో ఓ వాణిజ్య ప్రాంతంలో 25 కేవీ నియంత్రిక కోసం వినియోగదారుడు దరఖాస్తు చేస్తే పాతది ఏర్పాటు చేయడంతో గందరగోళం నెలకొంది. వినియోగదారుడు అధికారులతో వాగ్వాదానికి దిగగా పాతది తొలగించి కొత్తది ఏర్పాటు చేశారు. ఇలా రూ.4.25 కోట్ల విలువ చేసే 25 కేవీ నియంత్రికలు, రూ.16 కోట్ల విలువ చేసే 16 కేవీ నియంత్రికలు దారి మళ్లాయనే ఆరోపణలు ఉన్నాయి.

ఆ వివరాలు ఎక్కడా

నియంత్రికను ఎక్కడైనా బిగిస్తే ఆ వివరాలు మొత్తం ఆన్‌లైన్‌లో నమోదు అవుతాయి. నియంత్రిక సంఖ్య, తేదీ, ఇతర వివరాలు ఉంటాయి. ఒకవేళ పాత నంబరు ఇస్తే ఆ వివరాలు బయటకు వస్తాయి. కానీ ఉమ్మడి జిల్లాలో పాతవి ఎక్కడ బిగించారో వివరాలే లేవు.

అప్పుడు ఇక్కడ నిల్వ

- ఉమ్మడి జిల్లాలో వ్యవసాయ విద్యుత్తు ఫీడర్లపై అధిక భారం పడుతోంది. దీన్ని తగ్గించేందుకు పదేళ్ల కిందట హెచ్‌వీడీఎస్(హై వోల్టేజీ డిస్ట్రిబ్యూషన్ సిస్టమ్) పథకాన్ని తీసుకొచ్చారు.
- 100, 67 కేవీ నియంత్రికలను తొలగించారు. రెండు, మూడు కనెక్షన్లకు కలిపి 25, 16 కేవీ సామర్థ్యం ఉన్న నియంత్రికలు 23,017 వరకు బిగించారు.
- తొలగించిన నియంత్రికలను కర్నూలు, నంద్యాల గోదాములకు తరలించారు. గోదాములకు తరలించిన వాటిలో 100 కె.వి. నియంత్రికలకు కర్నూలు గోదాములకు రెండు వేలకు పైగా, నంద్యాలకు 389 వరకు తరలించినట్లు అంచనా.

కొరతను ఆసరా చేసుకొని

- 2019-24 మధ్య ఉమ్మడి జిల్లాలో నియంత్రికలు, సామగ్రి కొరత ఏర్పడింది. కొత్త కనెక్షన్ల కోసం వినియోగదారులు నెలల తరబడి నిరీక్షించారు. కొరతను కొందరు సిబ్బంది, దళారులు ఆసరా చేసుకొని అక్రమాలకు తెరలేపారు.
- గోదాముల్లో 100, 67 కేవీ నియంత్రికల దుమ్ము దులిపారు. వాటిని గుట్టుగా తరలించి బిగించారు. ప్రత్యేకించి కర్నూలు, నంద్యాల, ఆదోని, ఎమ్మిగనూరు, డోన్ పట్టణాలు, మండల కేంద్రాలు, వాణిజ్య ప్రాంతాల్లో అక్రమాలకు పాల్పడ్డారు.
- నంద్యాలలోని బాలాజీ కాంప్లెక్స్, ఎన్జీవో కాలనీ, బొమ్మలసత్రం, రైతునగరం, వైఎస్సార్ నగర్, కర్నూలులోని నందికొట్కూరు రహదారిలోని పలు కాలనీలకు ఇలానే పాతవి అమర్చారు.

వైద్యుల సమీక్షలో మాట్లాడుతున్న కలెక్టర్ డాక్టర్ సిరి

రోగులకు మెరుగైన సేవలు అందించండి

కర్నూలు వైద్యాలయం, న్యూస్‌టుడే: సర్వజన వైద్యశాలలో అవసరమైన వసతులు కల్పిస్తామని.. రోగులకు మెరుగైన వైద్యసేవలు అందించాలని కలెక్టర్ డాక్టర్ ఎ.సిరి వైద్యులను ఆదేశించారు. కర్నూలు సర్వజన ఆసుపత్రి సమావేశ మందిరంలో బుధవారం ఆమె వైద్యకళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ చిట్టినరసమ్మ, జీజీహెచ్ పర్యవేక్షకుడు డాక్టర్ వెంకటేశ్వర్లు, ప్రాంతీయ కంటి ఆసుపత్రి పర్యవేక్షకుడు డాక్టర్ సత్యనారాయణరెడ్డి, వివిధ విభాగాల అధిపతులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఆయా విభాగాలకు అవసరమైన పరికరాలు, వసతుల గురించి హెచ్‌వోడీలను అడిగి తెలుసుకున్నారు.

అథ్లెటిక్స్‌లో బాషా

బనగానపల్లి బాషా.. పేదింట పుట్టారు.. 'ఆట'లు అంటే మక్కువ.. అందులో పట్టుసాధించారు.. ఎంపీఈడీ కోర్సు చేస్తూ బంగారు పతకం సాధించారు.. అదే స్ఫూర్తితో ప్రభుత్వ కొలువు సాధించారు. తాను చదివిన శ్రీశైలం ప్రాజెక్టు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పీఈటీగా చేరారు. పీడీగా పదోన్నతి పొంది ప్రస్తుతం సంజామలలో పని చేస్తున్నారు. ఓ వైపు విద్యార్థులను తీర్చిదిద్దుతూనే తన ఆటను మెరుగుపరుచుకున్నారు. మాస్టర్స్ అథ్లెటిక్స్ 40 ప్లస్ విభాగం హైజంప్, షాట్‌పుట్, జావెలిన్ త్రో పోటీల్లో వరుస విజయాలతో దూసుకుపోతున్నారు. 2024 ఫిబ్రవరిలో పుణెలో జరిగిన 44వ జాతీయ స్థాయి పోటీల్లో హైజంప్, జావెలిన్ త్రోలో 4వ స్థానంలో నిలిచారు. 2024 మార్చిలో బెంగళూరులో 45వ జాతీయస్థాయి మాస్టర్స్ అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్ పోటీల్లో హైజంప్, షాట్‌పుట్‌లో వరుసగా 4, 5 స్థానాల్లో నిలిచారు. ఈనెల రెండోవారంలో చెన్నైలో జరిగే అంతర్జాతీయ 23వ ఆసియా మాస్టర్స్ అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్ పోటీలకు ఎంపికయ్యారు.

- న్యూస్‌టుడే, కోవెలకుంట్ల, సంజామల

పున్నమి రేయి

నగరంలో వినాయక ఘాట్‌లో దీపాలు వెలిగిస్తున్న మహిళలు

శ్రీశైలం ఆలయం, న్యూస్‌టుడే: ఇల కైలాసమైన శ్రీశైల క్షేత్రం కార్తిక మాసోత్సవ సందడితో అలరారుతోంది. బుధవారం కార్తిక పౌర్ణమిని పురస్కరించుకొని భక్తజనం శ్రీగిరిలో పెద్ద ఎత్తున కార్తిక దీపారాధనలు నిర్వహించుకున్నారు. తెలుగు రాష్ట్రాల నుంచి అశేష సంఖ్యలో తరలివచ్చిన భక్తజనం మల్లన్న సన్నిధిలో ఆధ్యాత్మికసేవలో గడిపారు. వేకువజాము 5 గంటల నుంచి ఆలయ ముందుభాగం గంగాధర మండపం వద్ద కార్తిక దీపారాధనలు నిర్వహించుకున్నారు.

కర్నూలు నగరం , న్యూస్‌టుడే, కర్నూలు నగరంలోని కేసీ కాలువ వద్ద వినాయక ఘాట్‌లో బుధవారం రాత్రి లక్ష దీపోత్సవం కనులపండువగా జరిగింది. వేలాదిమంది మహిళలు తరలివచ్చి దీపాలు వెలిగించి నీటిలో వదిలారు.

శ్రీశైలంలో స్వామిఅమ్మవార్లకు హారతులిచ్చిన అర్చకులు

పదింతల ప్రణాళిక

కర్నూలు విద్య, న్యూస్‌టుడే: ప్రభుత్వ పాఠశాలల్లో పదో తరగతి చదువుతున్న ప్రతి విద్యార్థి ఉత్తీర్ణత సాధించేలా విద్యాశాఖ కసరత్తు చేస్తోంది. ఇప్పటి వరకు నిర్వహించిన ఎఫ్ఏ-1, 2 పరీక్షల్లో వచ్చిన మార్కుల ఆధారంగా విద్యార్థులను ఏ, బీ, సీ, డీలుగా విభజన చేయనున్నారు. సీ, డీ గ్రూపుల్లో ఉన్న విద్యార్థులకు ప్రత్యేక అభ్యసనా సామగ్రి ఇవ్వనున్నారు. జిల్లా పరీక్షల విభాగం అధికారులు దీన్ని రూపొందించే పనిలో పడ్డారు. ఈ రెండు విభాగాల్లో కలిపి నంద్యాలలో 3,800 మంది, కర్నూలులో 7,400 మంది ఉన్నట్లు గుర్తించారు.

విభాగం	కర్నూలు	నంద్యాల
ఆదర్శ	1,443	1,817
గురుకులాలు	1,162	1,147
కస్తూర్బా	1,051	1,042
జిల్లా పరిషత్తు	18,126	9,694
మున్సిపాలిటీ	2,077	380
ఎయిడెడ్	229	607
ప్రభుత్వ	1,989	1,442
ఆశ్రమ	54	135
ప్రైవేటు	10,295	10,257

✦ ఈ నెల 10వ తేదీ నుంచి ఎస్ఏ-1 పరీక్షలు నిర్వహించనున్నారు. ఎఫ్ఏ-1, 2, ఎస్ఏ-1 పరీక్షలో వెనుకబడిన విద్యార్థులను ఉపాధ్యాయులు దత్తత తీసుకోనున్నారు. వారి ప్రగతిపై రోజువారి పరిశీలన ఉంటుంది. గతేడాది ఈ కార్యక్రమం సత్ఫలితాలు ఇచ్చింది. ఈ నెలాఖరులోపు సిలబస్ పూర్తి చేశారు. డిసెంబరు నుంచి రోజువారీ పరీక్షలు నిర్వహించనున్నారు.

డిజి లక్ష్మిలు

ఆదోని పాత పట్టణం, న్యూస్‌టుడే: ఇప్పుడంతా ఆన్‌లైన్.. ప్రతి పనికీ డిజిటల్ సేవలు అవసరం అవుతున్నాయి..పట్టణ పేదలకు ఈ సేవలను చేరువ చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం 'డిజి లక్ష్మి' పేరుతో కియోస్క్ కేంద్రాల ఏర్పాటుకు శ్రీకారం చుట్టింది. ఒక్కో కేంద్రంలో డిగ్రీ చదివిన మహిళతో పాటు మరో ఇద్దరు అతివలకు ఉపాధి లభించనుంది. మహిళా సంఘాల సభ్యుల్లో డిగ్రీ చదివి ఉండి కంప్యూటర్ పరిజ్ఞానం ఉన్న వారిని ఎంపిక చేసి శిక్షణ ఇచ్చారు. కేంద్రాల నిర్వహణ వల్ల ఒక్కొక్కరికి నెలకు రూ.20 వేల వరకు ఆదాయం వచ్చే అవకాశం ఉంటుందని అంచనా వేస్తున్నారు.

- ఉమ్మడి జిల్లాలో పది మున్సిపాల్టీల్లో 25,300 స్వయం సహాయ సంఘాలు ఉన్నాయి. 2,58,823 మంది సభ్యులున్నారు.
- 300 పేద కుటుంబాలకు ఒకటి చొప్పున కియోస్క్ సెంటర్‌ను ఏర్పాటు చేయనున్నారు.
- పది మున్సిపాల్టీల్లో 874 స్లమ్ లెవల్ సమాఖ్య (ఎస్ఎల్ఎఫ్)లలో కియోస్క్ సెంటర్లు ప్రారంభించనున్నారు. ఇందుకు 874 మంది డిజి లక్ష్మిలను ఏర్పాటు చేశారు.
- ఆయా కేంద్రాల ఏర్పాటుకు అవసరమైన కంప్యూటర్, ప్రింటర్, స్కానర్, ఇతర పరికరాల కోసం బ్యాంకుల నుంచి రూ.2 లక్షల వరకు రుణం అందుతుంది.
- మీసేవా కేంద్రాల మాదిరిగా పని చేస్తాయి. ఆయా సేవలు అందిస్తున్నందుకు డిజి లక్ష్మిలకు కమీషన్ ఇస్తారు.

ముఖం చూపెట్టి.. విధులు ఎగ్గొట్టి

■ సర్వేల పేరుతో వెళ్లిపోతున్న సచివాలయ సిబ్బంది

ముజఫర్ నగర్‌లోని 81వ సచివాలయంలో తొమ్మిది మంది ఉద్యోగులకు గాను నలుగురు ముఖ హాజరు వేశారు. వారిలో ఇద్దరు మాత్రమే సచివాలయంలో ఉన్నారు.

కర్నూలు సచివాలయం, న్యూస్‌టుడే : గ్రామ, వార్డు సచివాలయ వ్యవస్థ గాడితప్పుతోంది. అధికారుల పర్యవేక్షణ కొరవడటంతో.. ఉద్యోగులు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారు. ఒక్కో సచివాలయంలో 10-8 మంది ఉద్యోగులు ఉండాలి.. కానీ ఏ సచివాలయంలో చూసినా ఇద్దరో, ముగ్గురో అందుబాటులో ఉంటున్నారు. సర్వేల పేరుచెప్పి బయటికి వెళ్లిపోతున్నారు. మరికొందరు ముఖహాజరు విధానాన్ని దుర్వినియోగం చేస్తూ.. విధులకు డుమ్మా కొడుతున్నారు. సచివాలయ పరిధిలోకి వచ్చి చరవాణి ద్వారా ముఖ హాజరు వేసుకుని.. ఉడాయిస్తున్నారు. మరికొందరు ఇళ్ల నుంచే హాజరు వేసుకుంటుండగా.. కొందరైతే తోటి సిబ్బందికి వీడియోకాల్ చేసి ఆ చిత్రం ఆధారంగా ముఖ హాజరు నమోదు చేసుకుంటూ విధులకు ఎగనామం పెడుతుండటం గమనార్హం. అటు సర్వేలు పూర్తి చేయక.. ఇటు సచివాలయంలో అందుబాటులో లేకుండా తప్పించుకు తిరుగుతున్నా పట్టించుకునే వారు కరవయ్యారని ప్రజలు విమర్శిస్తున్నారు.

మధ్యాహ్నం నుంచి విధులకు డుమ్మా

ఉమ్మడి కర్నూలు జిల్లాలో 1,188 గ్రామ, వార్డు సచివాలయాలుండగా.. 9,423 మంది ఉద్యోగులు విధులు నిర్వర్తిస్తున్నారు. వీరిలో బుధవారం ఉదయం 10.30 గంటల్లోపు 5,670 మంది ముఖహాజరు వేశారు. సాయంత్రం 5 గంటల తర్వాత 2,695 మంది అంటే ఉదయం హాజరు వేసిన వారిలో సగం మంది కంటే తక్కువగానే 48 శాతం వరకు హాజరు వేశారు.

సచివాలయాలు : 672
మొత్తం ఉద్యోగులు : 5,045 మంది
ఉదయం హాజరు వేసిన వారు : 3,030 మంది
సాయంత్రం హాజరు వేసిన వారు : 1,223
సెలవులో ఉన్న వారు : 191
పదోన్నతిపై వెళ్లిన వారు 75 మంది

పరిశీలన

పురోగతి లేని సర్వేలు

- సర్వేల పేరు చెప్పి బయటికి వెళ్తున్నా అవీ సక్రమంగా చేస్తున్నారా అంటే అదీ లేదు. ఆగస్టు నెల నుంచి కౌశలం సర్వే చేపడుతున్నారు. ఉమ్మడి జిల్లాలో 2 లక్షల మందిని సర్వే చేయాల్సి ఉండగా ఇప్పటి వరకు 1.52 లక్షల మంది వివరాలే సేకరించారు.
- హౌస్‌హోల్డ్ ఈ-కేవైసీ (కుటుంబంలో పౌరులకు ఈ.కేవైసీ) సర్వే సైతం సక్రమంగా సాగడం లేదు. జిల్లాలో 2.60 లక్షల మందికి గాను 25,770 మందికి మాత్రమే ఈకేవైసీ పూర్తిచేశారు. 90.13 శాతం పెండింగ్‌లో ఉంది.
- మ్యాండేటరీ బయోమెట్రిక్ అప్‌డేషన్‌ను 2.08 లక్షల మందికి చేయాల్సి ఉండగా.. 52,256 మందికి (25.12 శాతం) చేశారు.
- 5 నుంచి 17 ఏళ్లలోపు పిల్లలకు చేపట్టిన బయోమెట్రిక్ అప్డేషన్ కర్నూలు జిల్లాలో 99.23, 97.58 శాతం పెండింగ్‌లో ఉంది.
- నిత్యం పాఠశాలలు, కళాశాలలను తనిఖీలు చేయాల్సి ఉండగా నామమాత్రంగానే సాగుతోంది.

దివ్యాంగులకు మూడు చక్రాల సైకిళ్లు

నంద్యాల రైతునగరం, న్యూస్‌టుడే: ఉమ్మడి జిల్లాలోని దివ్యాంగులు త్రిచక్ర మోటారు వాహనాల కోసం దరఖాస్తు చేసుకోవాలని దివ్యాంగులు, వృద్ధుల సహాయ సంస్థ నంద్యాల జిల్లా మేనేజరు రయిస్ ఫాతిమా బుధవారం తెలిపారు.

❒ 18-45 ఏళ్లు ఉండి 70శాతం లేదా అంతకంటే ఎక్కువ అంగవైకల్యం ఉన్న దివ్యాంగులు దరఖాస్తు చేసుకోవచ్చన్నారు.

❒ వార్షికాదాయం ఏడాదికి రూ.3లక్షల లోపు ఉండాలన్నారు. సదరం సర్టిఫికెట్, ఆధార్ కార్డు, పదో తరగతి సర్టిఫికేట్, కుల, ఆదాయ, బోనఫైడ్ సర్టిఫికేట్‌తో ఈనెల 25లోపు జిల్లా మేనేజరు, దివ్యాంగులు, వృద్ధుల సహాయ సంస్థ, కలెక్టర్ కాంప్లెక్స్, కర్నూలులో సమర్పించాలన్నారు.

❒ apdascac.gov.in వెబ్‌సైట్‌లో ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలన్నారు. మరిన్ని వివరాలకు 08518-277864 నంబరును సంప్రదించాలన్నారు.

పంచాయతీ కార్యదర్శిపై వేటు

కర్నూలు జడ్పీ, న్యూస్‌టుడే : స్వర్ణ పంచాయతీ పోర్టల్‌లో గ్రామ పంచాయతీ పరిధిలోని అసెస్‌మెంట్లకు సంబంధించి ఇంటి యజమానుల చరవాణి నంబర్లు నమోదు చేయడంలో నిర్లక్ష్యం వహించిన కార్యదర్శిపై సస్పెన్షన్ వేటు పడింది. కోటెకల్ పంచాయతీ కార్యదర్శి ఫరీద్ అహ్మద్ 928 ఆస్తులకు ఒకే చరవాణి నంబరును నమోదు చేసినట్లు వెల్లడైంది. విధుల పట్ల నిర్లక్ష్యం వహించిన ఆయన్ను సస్పెండ్ చేయాలని కమిషనర్ డీపీవోను ఆదేశించారు.

చరవాణి చేజారిందా చెంత చేరుతుందిలా

కర్నూలు నేరవిభాగం, న్యూస్‌టుడే : ప్రస్తుతం.. చేతిలో చరవాణి లేకుంటే.. నిమిషం కూడా గడవదు. ఫోన్ కాల్.. వీడియోకాల్స్ మాట్లాడటంతో పాటు ఆన్‌లైన్ చెల్లింపులు.. బ్యాంకు సేవలు.. ఇలా ప్రతి పనికీ ప్రజలు వీటిపైనే ఆధారపడుతున్నారు. మరోవైపు ఎన్నో జ్ఞాపకాలు.. మధురానుభూతులను పంచే వేలాది ఫొటోలను సెల్‌ఫోన్లలోనే దాచుకుని.. మురిపెంగా చూసుకుంటూ ఉంటారు. ఇంతటి కీలకమైన చరవాణి పోగొట్టుకున్న వారి బాధ వర్ణనాతీతం. అలాంటి బాధితులకు కర్నూలు పోలీసులు ఊరటనిస్తున్నారు. ఎస్పీ విక్రాంత్‌పాటిల్ ఆధ్వర్యంలో సెల్‌ఫోన్ల రికవరీపై ప్రత్యేక దృష్టి సారించారు. సైబర్ ల్యాబ్ టెక్నికల్ టీం సహకారంతో సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి సెల్‌ఫోన్లను గుర్తిస్తున్నారు.

- ఈ ఏడాది ఇప్పటికే మూడు విడతల్లో సెల్‌ఫోన్ రికవరీ మేళా నిర్వహించి దాదాపు రూ.3.50 కోట్ల విలువైన 1873 చరవాణులను బాధితులకు అప్పగించారు. మార్చి 7న 600, జూన్ 12న 604, నవంబరు 5న 669 మందికి ఇచ్చారు.

- " సెల్‌ఫోన్ పోగొట్టుకున్న బాధితులు స్థానిక పోలీసు స్టేషన్‌ను సంప్రదించి వివరాలు సమర్పించాలి. లేదా kurnoolpolice.in/mobiletheft లింకును క్లిక్ చేసి అందులో పూర్తి వివరాలు నమోదు చేయాలి. సాధ్యమైనంత త్వరగా వాటిని వెదికిపెడతాం. ఇందుకు ఎలాంటి రుసుం చెల్లించాల్సిన అవసరం లేదు. ఉచితంగా అందించే పోలీసు సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని" కర్నూలు ఎస్పీ విక్రాంత్‌పాటిల్ తెలిపారు.

ముడత ముంచుతోంది

■ మిరప రైతుల ఆందోళన

ఎమ్మిగనూరు వ్యవసాయం, ఎమ్మిగనూరు, పెద్దకడబూరు న్యూస్‌టుడే: మిరప రైతును కష్టాలు వెన్నాడుతున్నాయి. నిరుడు ధర లేక, తెగుళ్లతో నష్టపోయారు. ఈసారైనా గట్టెక్కిస్తుందనుకుంటే అధిక వర్షాలకు తేమ అధికమై మొక్కలు కుళ్లిపోతున్నాయి. ఇంతలోనే జెమిని వైరస్ (ముడత) సమస్య అధికమైంది. దీంతో మొక్క ఎదుగుదల, కాపు నిలిచి దిగుబడులపై ప్రభావం చూపుతోందని రైతులు ఆందోళన చెందుతున్నారు.

రూ.80వేలు ఖర్చు పెట్టా: నరసప్ప, కలుగొట్ల

మూడెకరాలు రూ.30 వేలకు కౌలుకు తీసుకొని ఎకరన్నరలో మిరప వేశా. నారు వేసి మూడు నెలలైంది. అధిక వర్షాలతో మొక్క ఎదుగుదల అంతంతే ఉంది. ముడత తెగులు సోకి ఆకులు ముడుచుకున్నాయి. ఎన్ని మందులు పిచికారీ చేసిన ఫలితం లేదు. ఇంకా పెట్టుబడి పెట్టినా పంట వచ్చేలా లేదు.

"మూడెకరాల్లో సాగు చేశా.. సేద్యం కోసం ఎకరానికి రూ.75 వేలు ఖర్చు వచ్చింది. మందుల కోసం రూ.1 లక్ష వరకు వెచ్చించా.. గతేడాది గిట్టుబాటు ధర రాక పూర్తిగా నష్టపోయా.. అప్పులు మిగిలాయి.. ఈ ఏడాది అధిక వర్షాలు, తెగుళ్లతో నష్టం వాటిల్లింది..

నివారణ చర్యలు

- పొలం గట్లపై వైరస్ క్రిములు స్థావరాలను ఏర్పాటు చేసుకుంటాయి. జొన్న లేదా మొక్కజొన్న రెండు, మూడు వరుసల రక్షక పంటగా వేసుకోవాలి.
- సూక్ష్మపోషక మిశ్రమాన్ని లీటరు నీటికి 2.6 గ్రాములు కలిపి పిచికారీ చేయాలి.
- వైరస్ నివారణకు మందు లేదు వ్యాప్తికి దోహదపడే రసం పీల్చు పురుగులను అరికట్టడంతో వైరస్‌ను సమర్థవంతంగా నివారించుకోవచ్చు.
- పొలంలో అక్కడక్కడ ఆయిల్ లేదా గ్రీజు పూసిన పసుపు రంగు అట్టలను అమర్చుకోవడం వల్ల ఉద్ధృతిని తెలుసుకోవడం పాటు కొంత వరకు నివారించవచ్చు. వైరస్ సోకిన మొక్కలను పీకి కాల్చివేయాలి.

- డాక్టర్ రాఘవేంద్రచౌదరి, కృషి విజ్ఞాన కేంద్రం సమన్వయకర్త, బనవాసి

❒ సాగు 60 వేల ఎకరాలు ❒ ఎకరాకు పెట్టుబడి రూ.50 వేలు

ecoren WALK-IN INTERVIEWS
Ecoren Energy is looking for experienced professionals for Wind and Solar Power Projects in Kurnool, Anantapur and Kadapa.
: Positions :
Civil Engineers, Electrical Engineers, Site Managers
: Experience :
2–12 years in Wind/Solar Project Execution
Interview Dates :
08th November 2025 — 09:00 AM to 06:00 PM
09th November 2025 — 09:00 AM to 01:00 PM
Venue : HOTEL ALEXANDER, Saptagiri Circle, Anantapur
Contact : 7331122450, Email: hr@ecorenenergy.com

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు
Cell: 99899 97628
ఈనాడు పత్రిక కోసం సంప్రదించండి
Cell: 80085 13479

(c) eenadu

దీపం శివం.. ప్రకాశం శుభం

మహానందిలో జ్వాలాతోరణం

నందవరంలో అమ్మవారికి ఊయల సేవ

బండిఆత్మకూరులోని ఓంకార పుణ్యక్షేత్రంలో..

బనగానపల్లె గ్రామంలో: యాగంటిలో దీపాలు వెలిగిస్తున్న భక్తులు

ఉమ్మడి కర్నూలు జిల్లా వ్యాప్తంగా కార్తిక పౌర్ణమి సందర్భంగా బుధవారం శివాలయాలు వెలిగిపోయాయి. పరమశివుడిని స్మరిస్తూ, ప్రతి ఒక్కరి నోట ఓంకార నాదం ప్రతిధ్వనించింది. మార్మోగిన వేద మంత్రాలతో ఆలయాలు మార్మోగాయి. ఆయా ఆలయాల్లో కార్తిక దీపోత్సవం అంగరంగ వైభవంగా సాగింది. యువతులు, మహిళలు, చిన్నారులు సంప్రదాయ వస్త్రధారణతో ఆలయాలకు తరలివచ్చి పూజలు చేశారు.

డోన్: ఉత్సవంలో పాల్గొన్న కోట్ల సుజాతమ్మ

ఉరుకుంద: దీపోత్సవాన్ని ప్రారంభిస్తున్న ఆలయ డిప్యూటీ కమిషనర్ వాణి

మహానంది: ఉత్సవంలో పాల్గొన్న భక్తజనం

ఆదోని పట్టణంలో


గూడూరు పట్టణంలో

నంద్యాల పట్టణంలో

శ్రీశైలంలో భక్తులకు అన్నం వడ్డిస్తున్న దాతలు

శ్రీశైలం: ఉత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్‌రెడ్డి

మంత్రాలయంలో హారతినిస్తున్న పీఠాధిపతి

కర్నూలులో..

ఆలూరులో..

కంబగిరిస్వామి సేవలో తెలంగాణ స్పీకర్

సంజామల, న్యూస్‌టుడే: లోక కల్యాణార్థం కంబగిరి లక్ష్మీనరసింహ స్వామికి పూజలు నిర్వహించినట్లు తెలంగాణ శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాదకుమార్ అన్నారు. పేరుసోములలోని కంబగిరి లక్ష్మీనరసింహస్వామి దేవాలయంలో కార్తిక మాసాన్ని పురస్కరించుకుని ఆలయ నిర్వాహకుడు రామ్మోహన్‌స్వామి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పవిత్రోత్సవాల్లో గడ్డం ప్రసాద్‌కుమార్ బుధవారం పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. కోవెలకుంట్ల సీఐ హనుమంతనాయక్, సంజామల ఎస్సై రమణయ్య బందోబస్తు నిర్వహించారు.

హోమంలో పాల్గొన్న గడ్డం ప్రసాద్‌కుమార్

జిల్లాలో సీసీఐ అదనపు కొనుగోలు కేంద్రాలు

ఆదోని మార్కెట్, న్యూస్‌టుడే: కర్నూలు జిల్లాలో సీసీఐ అదనపు (కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా) పత్తి కొనుగోలు కేంద్రాలు అందుబాటులోకి వచ్చినట్లు మార్కెటింగ్ శాఖ ఏడీ నారాయణమూర్తి బుధవారం తెలిపారు. ఆదోనిలో అభిరామ్, ఎమ్మిగనూరులో మురారి పత్తి పరిశ్రమలు అందుబాటులోకి వచ్చాయన్నారు. ఇప్పటికే ఆదోనిలో ఎన్‌డీబీఎల్, ధారాశ్రీ, ఎమ్మిగనూరులో మహాలక్ష్మి, శివ, మంత్రాలయంలో రాఘవేంద్ర, కోడుమూరులో మంజిత్ పత్తి పరిశ్రమల్లో కొనుగోలు కేంద్రాలు ప్రారంభమైన సంగతి తెలిసిందే. దీంతో వీటి సంఖ్య మొత్తం ఎనిమిదికి చేరింది.

ఐటీఐ చదివేయ్.. కొలువు పట్టేయ్

డోన్ పట్టణం, న్యూస్‌టుడే: యువతకు ఉపాధి మార్గాన్ని చూపే వేదికగా ప్రభుత్వ ఐటీఐ కళాశాలలు నిలుస్తున్నాయి. పదో తరగతి ఉత్తీర్ణులైన విద్యార్థులకు ఆయా ప్రభుత్వ, ప్రైవేటు కళాశాలల్లో ప్రవేశం పొంది వివిధ ట్రేడుల్లో నైపుణ్యాలు పెంపొందించుకుంటున్నారు. కర్నూలు జిల్లాలో కర్నూలులో రెండు, ఆలూరులో ఒక ప్రభుత్వ ఐటీఐ కళాశాల ఉండగా, నంద్యాల జిల్లాలో నంద్యాల, శ్రీశైలం, డోన్, అవుకు, బేతంచెర్ల ప్రాంతాల్లో.. ఉమ్మడి జిల్లాలో ఎనిమిది ప్రభుత్వ ఐటీఐ కళాశాలలు ఉన్నాయి. వీటిల్లో 2 వేల వరకు విద్యార్థులు శిక్షణ పొందుతున్నారు. కళాశాలలో శిక్షణ పొందే సమయంలోనే ఆన్‌జాబ్ ట్రైనింగ్‌కు ఆయా ప్రాంతాల్లోని ప్రైవేట్ సంస్థల్లో నైపుణ్యాలను పెంపొందించుకుంటున్నారు. వారిలో కొంతమంది విద్యార్థుల నైపుణ్యాలను కంపెనీ వారు గుర్తించి ఉద్యోగ అవకాశాలను కల్పిస్తున్నారు.

కుటుంబానికి ఆసరాగా నిలిచి

ప్యాపిలి మండలం నేరేడుచెర్ల గ్రామానికి చెందిన కె.రంగాచారి, విజయ దంపతుల కుమారుడు మహేశ్ జలదుర్గం గ్రామంలో పదో తరగతి 2020లో పూర్తి చేశారు. చిన్నతనంలోనే తండ్రి అనారోగ్యంతో మృతి చెందడంతో కుటుంబ భారమంతా తల్లిపై పడింది. తల్లి కష్టాన్ని చూసిన మహేశ్ ఉద్యోగ సాధనే లక్ష్యంగా పెట్టుకున్నారు. డోన్ ప్రభుత్వ ఐటీఐ కళాశాలలో టర్నర్ ట్రేడులో చేరి.. రెండేళ్ల పాటు శిక్షణ పొందారు. 2022 జులైలో శిక్షణ పూర్తి చేసి పరీక్షలో ఉత్తీర్ణత పొందారు. ఐటీఐ పూర్తైన తర్వాత ఉద్యోగ మేళాకు హాజరై హుందాయ్ మోబిస్(కియా)ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీలో ఉద్యోగం సాధించాడు. ప్రస్తుతం నెలకు రూ.19 వేలు జీతంతో పాటు వసతి పొందుతున్నారు. తండ్రి దూరమైన తల్లికి అండగా ఉంటూ కుటుంబానికి అండగా ఉంటున్నాడు మహేశ్.

ప్రతిభ ఆధారంగా అవకాశం

ప్యాపిలి మండలం ఊటకొండ గ్రామానికి చెందిన టి.రామాంజనేయులు, మహేశ్వరి దంపతుల కుమారుడు అశోక్‌కుమార్ కొచ్చెరువులోని జడ్పీ ఉన్నత పాఠశాలలో పదో తరగతి చదివారు. తర్వాత డోన్ ప్రభుత్వ ఐటీఐ కళాశాలలో వెల్డర్ ట్రేడులో చేరి.. ఇన్‌స్ట్రక్టర్ జగన్‌మోహన్‌రెడ్డి వద్ద నైపుణ్యం సాధించాడు. ఐటీఐలో శిక్షణ పొందుతుండగానే ఆన్ జాబ్ ట్రైనింగ్ ద్వారా హైదరాబాద్‌లో చెర్లోపల్లిలోని కేఎల్ఆర్ ఇండస్ట్రీస్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీలో మూడు నెలల పాటు శిక్షణా నైపుణ్యాలను మెరుగుపరుచుకున్నాడు. శిక్షణాకాలంలో కంపెనీ ప్రతినిధులు నైపుణ్యాన్ని గుర్తించి ఆగస్టులో కొలువు నిచ్చారు. ప్రస్తుతం నెలకు రూ. 16,800 వేతనం పొందుతున్నారు.

గ్రామీణ స్థాయి నుంచి

వెల్దుర్తి మండలం నార్లాపురం గ్రామానికి చెందిన నాయకంటి జాన్, సంపతి దంపతుల కుమారుడు వినయ్ పదో తరగతి వెల్దుర్తి జడ్పీ పాఠశాలలో పదో తరగతి 2020లో పూర్తి చేశారు. తర్వాత డోన్‌లోని ప్రభుత్వ ఐటీఐ కళాశాలలో టర్నర్ ట్రేడులో చేరారు. ఇన్‌స్ట్రక్టర్ మాధవస్వామి వద్ద నైపుణ్యాన్ని పెంపొందించుకుని 2025లో కోర్సును పూర్తి చేశారు. శిక్షణ పొందుతున్న సమయంలో ఆన్ జాబ్ ట్రైనింగ్ ద్వారా హైదరాబాద్‌లో కేఎల్ఆర్ ఇండస్ట్రీస్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీలో మూడు నెలల పాటు శిక్షణా నైపుణ్యాలు పెంపొందించుకున్నారు. యువకుడి నైపుణ్యాన్ని కంపెనీ ప్రతినిధులు గుర్తించి గత నెలలో ఉద్యోగ అవకాశాన్ని కల్పించారు. ప్రస్తుతం నెలకు రూ.16,800 వేతనం పొందుతూ కుటుంబానికి ఆసరాగా నిలిచాడు.

శిక్షణతో సరి.. యంత్రాలు లేవు మరి

■ కుట్టు మిషన్ల కోసం మహిళల ఎదురుచూపులు

డోన్ పట్టణం, న్యూస్‌టుడే: గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో పేద మహిళలకు స్వయం ఉపాధి కల్పించేందుకు రాష్ట్రవ్యాప్తంగా లక్ష మందికి ఉచిత కుట్టు శిక్షణ ఇచ్చే లక్ష్యంతో కూటమి ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. ఇందులో భాగంగా ఉమ్మడి కర్నూలు జిల్లాలో బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ట్రైనర్లతో కాపు, బీసీ, ఈబీఎస్ మహిళలకు మే నుంచి జులై మధ్య ప్రత్యేక తర్ఫీదు అందించారు. శిక్షణతో పాటు ఉచితంగా కుట్టు మిషన్లను అందించనున్నట్లు ప్రభుత్వం ప్రకటించింది. ఇందుకు మహిళల నుంచి దరఖాస్తులను సైతం స్వీకరించారు. ఇది ముగిసి మూడు నెలలైనా ఇప్పటికీ వారికి కుట్టు యంత్రాలు ఇవ్వకపోవడం గమనార్హం.

ఉమ్మడి జిల్లాలో 47 కేంద్రాలు

ఉమ్మడి కర్నూలు జిల్లాలో బీసీ సంక్షేమ శాఖ సహకారంతో 47 శిక్షణ కేంద్రాలను ఏర్పాటు చేసి మహిళలకు రోజుకు రెండు బ్యాచీల చొప్పున శిక్షణ ఇచ్చారు. ఉమ్మడి జిల్లాకు 7 వేలు లక్ష్యం కాగా.. 5,800 మందికి తర్ఫీదు కల్పించారు. శిక్షణ, యంత్రం అందజేతకు ఒక్కో మహిళకు రూ.21,798 ఖర్చు చేస్తోంది. ఇందుకు రూ.12.64 కోట్లు ప్రభుత్వం ఖర్చు చేయనుంది. యంత్రాల కోసం 6,500 మంది దాకా దరఖాస్తు చేసుకున్నట్లు బీసీ సంక్షేమశాఖ అధికారులు పేర్కొన్నారు.

పని నేర్చుకున్నా ప్రయోజనం లేదు

ఒక్కో శిక్షణ కేంద్రంలో 144 మంది చొప్పున 90 రోజుల పాటు శిక్షణ ఇచ్చారు. ఇందులో 75శాతం హాజరున్న మహిళలకు ఉచితంగా కుట్టు యంత్రాలను ఇవ్వాలని నిర్ణయించారు. శిక్షణ పూర్తై మూడు నెలలు కావస్తున్నా.. నేటికీ కుట్టు యంత్రాలు, ధ్రువపత్రాలను మంజూరు చేయలేదని మహిళలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పని నేర్చుకున్నా యంత్రం కోసం నిరీక్షించాల్సి వస్తోందన్నారు. "నిధుల మంజూరుకు అక్టోబర్‌లో ఆర్థిక శాఖకు ప్రతిపాదనలు పంపించామని, అక్కడ ఆమోదం పొందిన తర్వాత యంత్రాలతో పాటు ధ్రువపత్రాలు అందిస్తామని" ఉమ్మడి కర్నూలు జిల్లా బీసీ కార్పొరేషన్ ఈడీ ఎస్.జాకీర్‌హుస్సేన్ తెలిపారు.

బస్సుల్లో భద్రతా ప్రమాణాలు పాటించాలి

కర్నూలు నేరవిభాగం, న్యూస్‌టుడే : ప్రైవేటు, ఆర్టీసీ బస్సుల్లో భద్రతా ప్రమాణాలు పాటించకపోతే కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్పీ విక్రాంత్‌పాటిల్ హెచ్చరించారు. కల్లూరు మండలం చెట్లమల్లాపురం వద్ద బస్సు ప్రమాదం జరిగిన నేపథ్యంలో ఎస్పీ ఆదేశాల మేరకు బుధవారం తెల్లవారుజామున సీఐ, ఎస్సైలు తమ స్టేషన్ల పరిధిలోని జాతీయ రహదారులపై ప్రైవేటు బస్సులను ఆపి తనిఖీలు చేపట్టారు. డ్రైవర్ల డ్రైవింగ్ లైసెన్స్, వాహనానికి సంబంధిత పత్రాలను పరిశీలించారు. బస్సు డ్రైవర్లకు ముఖాలు కడిగించారు.

బళ్లారి చౌరస్తాలో బస్సు డ్రైవర్ ముఖం కడిగిస్తున్న సీఐ మహేశ్వరరెడ్డి

భార్య నుంచి ప్రాణహాని ఉంది.. రక్షణ కల్పించండి

పత్తికొండ గ్రామీణం, న్యూస్‌టుడే: భార్య స్వాతి, ఆమె ప్రియుడు వంశీ నుంచి తనకు ప్రాణహాని ఉందని పత్తికొండ పట్టణానికి చెందిన టీవీ మెకానిక్ పులికొండ అన్నారు. ఆయన బుధవారం విలేకరులతో మాట్లాడుతూ. . రెండు రోజుల కిందట మెకానిక్ దుకాణం వద్దకు వచ్చి వంశీ అనే యువకుడు దాడిచేసి, తీవ్రంగా గాయపరిచాడని, ఈ మేరకు పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేశానన్నారు. చంపేందుకు యత్నించిన వారిని ఇంత వరకు అరెస్ట్ చేయలేదని, కొందరు పోలీసు సిబ్బంది నిందితులకే వత్తాసు పలుకుతున్నారని ఆరోపించారు. గతంలో వారిపై ఫిర్యాదు చేసినా.. పోలీసులు పట్టించుకోకపోవటంతోనే తనపై దాడిచేసి, చంపేందుకు యత్నిస్తున్నారన్నారు. తనకు ఏం జరిగినా పోలీసులదే బాధ్యత వహించాల్సి వస్తుందని ఆయన వాపోయారు. ఈ విషయమై సీఐ జయన్నతో ప్రస్తావించగా.. దాడి అనంతరం నిందితుడు పరారీలో ఉన్నాడని, ఆచూకీ కోసం యత్నిస్తున్నామన్నారు. త్వరలోనే నిందితుడిని అరెస్టు చేస్తామన్నారు. బాధితుడి ఆరోపణల్లో ఎలాంటి వాస్తవం లేదన్నారు.

పట్టణ నిరాశ్రయుల వసతిగృహం తనిఖీ

కర్నూలు గాయత్రీ ఎస్టేట్, న్యూస్‌టుడే : జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి లీలా వెంకటశేషాద్రి బుధవారం కర్నూలు శ్రీరామ్‌నగర్‌లోని వేదాస్ పట్టణ నిరాశ్రయుల వసతిగృహాన్ని తనిఖీ చేశారు. నిరాశ్రయుల వసతిగృహాల నిర్వహణలో లోపాలపై 'బతకాలని ఉందయ్యా' శీర్షికన బుధవారం 'ఈనాడు'లో కథనం ప్రచురితమైంది. స్పందించిన న్యాయమూర్తి నిరాశ్రయుల వసతిగృహాన్ని పరిశీలించారు. ఓ గదిలో పైకప్పు పెచ్చులు ఊడిన విషయం గుర్తించి ఆ గదిలో ఎవరినీ పడుకోబెట్టవద్దని ఆదేశించారు. రిజిస్టర్‌ను పరిశీలించి ఆహారం, ఇతర సౌకర్యాలపై ఆరా తీశారు. ఈసందర్భంగా నిర్వాహకురాలు ఆయన దృష్టికి తమ సమస్యలు తెచ్చారు. వసతిగృహాన్ని అద్దె భవనంలో నిర్వహిస్తున్నామని, నిర్వహణకు సంబంధించి ప్రభుత్వం నుంచి నిధులు మంజూరు కావడం లేదన్నారు. సంబంధిత అధికారులతో మాట్లాడి నిధులు మంజూరయ్యేలా చూస్తానని న్యాయమూర్తి హామీ ఇచ్చారు. న్యాయవాది రాంపుల్లయ్య పాల్గొన్నారు.

వసతిగృహ నిర్వాహకురాలితో మాట్లాడుతున్న న్యాయమూర్తి లీలా వెంకటశేషాద్రి

చరవాణి రికవరీ మేళా

కర్నూలు నేరవిభాగం, న్యూస్‌టుడే: కర్నూలు నగరంలోని జిల్లా పోలీసు కవాతు మైదానంలో బుధవారం మూడో విడత సెల్‌ఫోన్ రికవరీ మేళా నిర్వహించారు. జిల్లా ప్రజలు పోగొట్టుకున్న ఫోన్లను పోలీసులు మహారాష్ట్ర, కర్ణాటక, తెలంగాణ తదితర వేర్వేరు రాష్ట్రాల నుంచి రికవరీ చేశారు. రూ.1.20 కోట్ల విలువ చేసే 669 సెల్‌ఫోన్లను ఎస్పీ, పోలీసులు బాధితులకు అప్పగించారు. 96 ఫోన్లు రికవరీ చేసిన డీఎస్పీ కార్యాలయం హెడ్‌కానిస్టేబుల్ శేఖర్, 30 సెల్‌ఫోన్లు రికవరీ చేసిన ఆదోని రెండో పట్టణ పోలీసుస్టేషన్ కానిస్టేబుల్ నాగరాజు, 16 రికవరీ చేసిన ఇస్వీ స్టేషన్ కానిస్టేబుల్ రామచంద్రలను ఎస్పీ అభినందించి ప్రశంసాపత్రాలు అందజేశారు.

■ "కర్నూలు పరిధిలోని వావిలాల స్విమ్మింగ్‌పూల్ వద్ద మా అబ్బాయి చరవాణి పోగొట్టుకున్నారు. కోడుమూరులో దొరికినట్లు పోలీసులు ఫోన్ చేసి చెప్పారు. రికవరీ మేళాలో ఫోన్ అప్పగించారు. చాలా ఆనందంగా ఉందని" శాంతకుమారి తెలిపారు.

రికవరీ చేసిన చరవాణులను పరిశీలిస్తున్న ఎస్పీ విక్రాంత్‌పాటిల్

నదీ తీరాన మొసళ్ల కలకలం

కౌతాళం, న్యూస్‌టుడే: కౌతాళం మండలంలోని కుంబళనూరు గ్రామ శివారులో తుంగభద్ర నదీ తీరాన బుధవారం రెండు మొసళ్లు కలకలం రేపాయి. గట్టున సేద తీరుతూ గ్రామస్థులకు కనిపించాయి. కొంతమంది యువకులు శబ్దం చేస్తూ వాటిని తిరిగి నదిలోకి పంపారు. ఎగువన కురుస్తున్న భారీ వర్షాలకు మొసళ్లు వస్తున్నట్లు గ్రామస్థులు తెలిపారు. నదీ తీరాన మోటార్లు ఉన్న రైతులు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచించారు. హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలని గ్రామస్థులు కోరుతున్నారు.

నదిలోకి వెళ్తున్న మొసలి

డబ్బు వసూళ్లపై పాఠశాలలో ఆర్జేడీ విచారణ

ఎమ్మిగనూరు, న్యూస్‌టుడే: అడ్మిషన్లు, టీసీల పంపిణీ సమయంలో విద్యార్థులతో ప్రధానోపాధ్యాయులు డబ్బులు వసూళ్లు చేశారనే విషయంపై బుధవారం ఆర్జేడీ శామ్యూల్ విచారణ చేపట్టారు. మాచాని సోమప్ప బాలికల జడ్పీ పాఠశాలలో తనిఖీ చేశారు. ఉపాధ్యాయులను విచారించి డబ్బులు ఎంత వసూళ్లు చేశారో నివేదికలు అందజేయాలన్నారు. పిల్లలతో డబ్బులు వసూళ్లు చేయడం సరైంది కాదన్నారు. ఒక్కో విద్యార్థినితో రూ.100 నుంచి రూ.150 వసూళ్లు చేశారని విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థి సంఘాల నాయకులు ఫిర్యాదులో పేర్కొన్నారు. పిల్లలు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థి సంఘాల నాయకుల అభిప్రాయాలను ఆర్జేడీ తీసుకున్నారు. ఆర్జేడీ మాట్లాడుతూ.. విద్యార్థినుల నుంచి నిబంధనలకు విరుద్ధంగా డబ్బులు వసూళ్లు చేసినట్లు ఫిర్యాదు వచ్చాన్నారు. సమగ్రంగా విచారణ చేస్తామన్నారు. వసూళ్లు చేసినట్లు రుజువైతే ప్రధానోపాధ్యాయులపై చర్యలు తప్పవన్నారు.

విచారణ చేస్తున్న ఆర్జేడీ శామ్యూల్

వన మహోత్సవాలతో స్నేహ బంధాలు బలోపేతం

కర్నూలు విద్య, న్యూస్‌టుడే : కార్తిక మాసంలో నిర్వహించే వన మహోత్సవాలు ప్రజల మధ్య స్నేహ బంధాలను బలోపేతం చేస్తాయని కలెక్టర్ ఎ.సిరి పేర్కొన్నారు. నగర పరిధిలోని విజయ వనంలో జిల్లా అటవీ శాఖ ఆధ్వర్యంలో బుధవారం కార్తిక వన సమారాధన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. వన సమారాధన పర్యావరణ పరిరక్షణ, ఆధ్యాత్మిక వికాసానికి దోహదపడుతుందన్నారు. ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి సంరక్షించాలన్నారు. అనంతరం ఉద్యోగులు ఆట, పాటలతో సందడి చేశారు. విజేతలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో కర్నూలు సర్కిల్ ఫారెస్ట్ సీఎఫ్ కృష్ణమూర్తి, జేసీ నూరుల్ ఖమర్, డీఎఫ్‌వో శ్యామల, ఆర్డీవో సందీప్ తదితరులు పాల్గొన్నారు.

షటిల్ పోటీలను ప్రారంభిస్తున్న కలెక్టర్ సిరి, జేసీ నూరుల్ ఖమర్

మహారాజశ్రీ గౌరవ ఫ్యామిలీ కోర్టు, కర్నూలు
జి.డబ్ల్యు.ఓ.పి.నెం.55/2025

1) సైదా జులాకా
2) షేక్ కలిముల్లా ...అర్జీదారులు

మరియు

1) మనియార్ హినా
2) ఎమ్.ముర్తుజావలి ...రెస్పాండెంట్స్

సాధారణ ప్రకటన

ఇందుమూలముగా యావన్మందికి తెలియజేయడము ఏమనగా పై తెలిపిన అర్జీదారులు పై తెలిపిన కోర్టు యందు వారి మైనర్ కుమారుడైన మహమ్మద్ జైన్‌ను పై తెలిపిన రెస్పాండెంట్స్ నుంచి తమకు అప్పగించవలసినదిగా పై తెలిపిన కేసు వేసియున్నారు. అందు విషయమై ఎవరికైనా అభ్యంతరము ఉన్న యెడల పైన తెలిపిన కోర్టు యందు 03-12-2025వ తేదీన ఉదయం 10.30 గం॥లకు హాజరై తెలుపుకొనవచ్చునని తెలియజేస్తున్నాము.

కోర్టు వారి ఉత్తర్వు మేరకు
వంగాల వెంకటేశ్వర రెడ్డి,
మద్దెల శ్రీనివాసరెడ్డి,
అర్జీదారుల తరుపు న్యాయవాదులు,
కర్నూలు. Cell: 94407 03756

అప్పుల బాధతో రైతు ఆత్మహత్య

ఎరుకలచెరువు(కృష్ణగిరి), న్యూస్‌టుడే: కృష్ణగిరి మండలం ఎరుకలచెరువు గ్రామానికి చెందిన రైతు కురువ వెంకట్రాముడు(46) అప్పుల బాధ భరించలేక పేడరంగు తాగి ఆత్మహత్య చేసుకున్నట్లు ఎస్సై జి.కృష్ణమూర్తి, కుటుంబ సభ్యులు తెలిపారు. కురువ వెంకట్రాముడు గ్రామ పరిధిలో తనకున్న ఏడు ఎకరాల పొలంలో పంటలు సాగు చేస్తున్నారు. రెండేళ్లుగా పంటల సాగుకు, కుటుంబ అవసరాలకు సుమారు రూ.8 లక్షలు అప్పులు చేశారు. ఈ ఏడాది వానలు అధికంగా కురవడంతో పంటలు పండే పరిస్థితి లేదని, అప్పులు పెరిగిపోవడంతో దిగులు చెందారు. ఈ నెల 3న తన ఇంటిదగ్గర పేడరంగు నీళ్లలో కలుపుకొని తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డారు. కుటుంబ సభ్యులు కర్నూలు సర్వజన వైద్యశాలకు తరలించగా.. అక్కడ కోలుకోలేక బుధవారం మృతిచెందినట్లు తెలిపారు. మృతుడికి భార్య, ఇద్దరు కుమారులు ఉన్నారు. మృతుడి కుమారుడు వీరాంజనేయులు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు

కురువ వెంకట్రాముడు (పాత చిత్రం)

ఉరేసుకొని వ్యక్తి బలవన్మరణం

తొగర్చేడు(కృష్ణగిరి), న్యూస్‌టుడే: కృష్ణగిరి మండలం తొగర్చేడు గ్రామానికి చెందిన బోయ బజారి(66) జీవితంపై విరక్తి చెంది తన ఇంటి ఎదుట ఉన్న పశువుల కొట్టంలో ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్నట్లు ఎస్సై జి.కృష్ణమూర్తి తెలిపారు. వారు తెలిపిన వివరాల మేరకు.. బజారికి ముగ్గురు కుమారులు, నలుగురు కుమార్తెలు ఉన్నారు. ఇద్దరు కుమారులు ఓ కేసులో జీవిత ఖైదు పడటంతో శిక్ష అను భవిస్తున్నారు. ఒక కుమారుడు మరణించినట్లు తెలిపారు. మృతుని భార్య వెంకటలక్ష్మమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

మాయమాటలు చెప్పి.. నగదు దోచేసి

హొళగుంద, న్యూస్‌టుడే: సైబర్ వలలో చిక్కిన ఓ యువకుడు రూ.9 వేలు పోగొట్టుకున్న ఘటన మండల కేంద్రంలో జరిగింది. బాధితుడు తెలిపిన వివరాల మేరకు.. హొళగుంద రాజానగర్ కాలనీకి చెందిన సాబ్‌జాన్ వ్యవసాయ కూలీగా జీవనం సాగిస్తున్నారు. తన చరవాణికి 74835 06686 నంబర్ నుంచి ఫోన్ వచ్చింది. నా వద్ద పల్సర్ ద్విచక్ర వాహనం ఉంది. రూ.40వేలకు కావాలంటే ఫోన్ పే చేయాలని చెప్పాడు. చరవాణికి ద్విచక్ర వాహనం ఫొటోలు పంపాడు. మాయమాటలు చెప్పడంతో సాబ్‌జాన్ ఈ నెల 2న రూ.2 వేలు, 4న రూ.ఏడు వేలు చరవాణికి పంపిన క్యూఆర్ కోడ్ స్కాన్ చేసి, పంపారు. తర్వాత యువకుడి నంబర్‌కు పలు మార్లు ఫోన్‌చేశారు. స్విచ్‌ఆఫ్ రావడంతో మోసపోయినట్లు గ్రహించారు. స్థానిక పోలీసు ఠాణా, సైబర్ క్రైమ్ విభాగంలో ఫిర్యాదు చేసినట్లు బాధితుడు తెలిపారు.

మహిళ అదృశ్యం.. కేసు నమోదు

గోనెగండ్ల, న్యూస్‌టుడే: మండలంలోని పుట్టపాశం గ్రామానికి చెందిన ఓ వివాహిత అదృశ్యమైనట్లు సీఐ విజయ భాస్కర్ తెలిపారు. సీఐ తెలిపిన వివరాల మేరకు.. గ్రామానికి చెందిన వివాహిత కురువ సులోచన ఈనెల ఒకటో తేదీన ఇంట్లో ఎవరికీ చెప్పకుండా బయటకు వెళ్లారన్నారు. పలు ప్రాంతాల్లో వెతికినా ఆమె ఆచూకీ లభించలేదన్నారు. ఆమె సమాచారం తెలిస్తే పోలీసు స్టేషన్‌ను సంప్రదించాలన్నారు. ఆమె భర్త కురువ సుంకన్న ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు సీఐ తెలిపారు.

EENADU e Classifieds

EDUCATION

కడప & ప్రొద్దుటూరులో గల కళాశాలలో మెడికల్ డిప్లొమా కోర్సులు DMLT, DOA, DOM, DECG, DRGA, DMST (ఆపరేషన్ థియేటర్ టెక్నీషియన్), DMIT- (CT/ MRT టెక్నీషియన్), DMPHA (M) శానిటరీ ఇన్‌స్పెక్టర్ అడ్మిషన్లు జరుగుచున్నవి. అర్హత: ఇంటర్ (ఏ గ్రూప్). Cell : 74166 23777, 74165 23777. ఆఖరు తేది: 10-11-2025.

సుగంధిక ఇన్ ఫ్రా ప్రాజెక్ట్ కంపెనీకి మార్కెటింగ్ మేనేజర్స్ & ఎగ్జిక్యూటివ్స్ & టెలికాలర్స్ (F) కావలెను. మంచి జీతం + ఇన్సెంటివ్ కలదు. సంప్ర: 70757 09669.

అన్నిరకాల బిజినెస్ వ్యవహారాలు
B/W 5 లైన్ల ప్రకటన రూ. 470/- మాత్రమే.
కలర్ 5 లైన్ల ప్రకటన రూ. 555/- మాత్రమే.
ప్రకటనల్లో 5% GST వర్తించును.
వివరాలకు: 99899 97628

JOBS

హోటల్ నందు పనిచేయుటకు నాన్ వెజ్ వంట మాస్టర్, సప్లయర్ & క్లీనింగ్ పనివారు కావలెను. మాస్టర్ జీతం: 22 వేలు - 27 వేల వరకు అనుభవాన్ని బట్టి. సెల్: 84980 66082.

గమనిక

ఆదోని

•ఆదోని •ఆలూరు •పత్తికొండ

క్రీడలతో మానసికోల్లాసం

పత్తికొండ గ్రామీణం, న్యూస్‌టుడే: నిత్యం విధులతో పోలీసులు, న్యాయవాదులు, మీడియా ప్రతినిధులు, వైద్య ఆరోగ్యశాఖ అధికారులు, సిబ్బంది ఒత్తిడికి గురవుతుంటారని, అప్పుడప్పుడు క్రీడా పోటీల్లో పాల్గొనాలని పత్తికొండ ఎమ్మెల్యే కేఈ శ్యాంబాబు అన్నారు. పత్తికొండ ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో బుధవారం స్నేహపూర్వక ఆటల పోటీల్లో ఆయన పాల్గొన్నారు. పోలీసు ఆర్డీవో భరత్‌నాయక్, డీఎస్పీ వెంకట్రామయ్య ప్రారంభించారు. పోలీసు జట్టు విజయం సాధించగా, మీడియా ప్రతినిధుల జట్టు ద్వితీయ స్థానంలో నిలిచింది. కార్యక్రమంలో తెదేపా నాయకులు తుగ్గలి నాగేంద్ర, బత్తిన లోక్‌నాథ్, వైద్యాధికారిణి కల్పన, క్రికెట్ నిర్వాహకులు సుంకన్న, వ్యాయామ ఉపాధ్యాయులు చందూనాయక్ తదితరులు పాల్గొన్నారు.

జాతీయ లోక్ అదాలత్ డిసెంబరు 13న

ఆదోని ఎస్కేడీ కాలనీ, న్యూస్‌టుడే: ఆదోని న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో డిసెంబరు 13వ తేదీన ఆదోని న్యాయస్థానంలో జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు సంస్థ ఛైర్మన్, జిల్లా రెండో అదనపు న్యాయమూర్తి పి.జె.సుధ తెలిపారు. కోర్టుల్లో పెండింగ్‌లో ఉన్న రాజీ కాదగిన క్రిమినల్ కేసులు, సివిల్ కేసులు, రహదారి ప్రమాద కేసులను పరిష్కరించుకోవచ్చన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా..

(10 AM TO 1 PM) ఆదోని: 77996 66004 ఆలూరు: 80095 62277 పత్తికొండ: 80095 73822

ఆదోని పురపాలక, న్యూస్‌టుడే: ?: ఆదోని పట్టణంలో కురిసిన వర్షాలకు దోమల బెడద అధికంగా ఉంది. కాలువల్లో పూడిక చేరి, దుర్వాసన వస్తోంది.

- నసీరుద్దీన్, ఆదోని

✔: ప్రజారోగ్య విభాగం సిబ్బందికి సూచించి, పారిశుద్ధ్య పనులు చేపడతాం.

- కృష్ణ, కమిషనర్, ఆదోని పురపాలక సంఘం

చిప్పగిరి, న్యూస్‌టుడే: ?: నగరడోణలోని బీసీ కాలనీలో వీధిదీపాలు వెలగటం లేదు.

- చంద్రశేఖర్, నగరడోణ

✔: రెండు, మూడు రోజుల్లో వీధి దీపాలు ఏర్పాటు చేయిస్తాం.

- మల్లమ్మ, సర్పంచి, నసీంద్ర పంచాయతీ కార్యదర్శి, నగరడోణ

ఆస్పరి, న్యూస్‌టుడే: ?: మజరా గ్రామంలో విద్యుత్తు దీపాలు వెలగక రాత్రిళ్లు అంధకారం నెలకొంటుంది. సమస్యను పరిష్కరించాలి

- రాజు, సుంకన్న, ఐనకల్లు మజార గ్రామం

✔: కొత్త విద్యుత్తు దీపాలను ఏర్పాటు చేస్తాం.

- లతశ్రీ, సర్పంచి, అట్టేకల్లు

అగ్రహారం పాఠశాల తనిఖీ

మద్దికెర, న్యూస్‌టుడే: మండలంలోని అగ్రహారం ఉన్నత పాఠశాలను పత్తికొండ ఆర్డీవో భరత్‌నాయక్ తనిఖీ చేశారు. తహసీల్దారు గుండాలనాయక్‌తో కలిసి సూపర్‌చెక్‌లో భాగంగా పత్తి, కంది పంటలను పరిశీలించారు. రైతులకు అవగాహన కల్పించారు. అనంతరం స్థానిక అగ్రహారం ఉన్నత పాఠశాలలో విద్యార్థులతో కలిసి ఆయన సహపంక్తి భోజనం చేశారు. కార్యక్రమంలో వ్యవసాయ అధికారి రవి, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

విద్యార్థులతో కలిసి భోజనం చేస్తున్న ఆర్డీవో, తహసీల్దారు

సమస్యల పరిష్కారానికి ముందుంటాం

హొళగుంద, న్యూస్‌టుడే: ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి ఎప్పుడూ ముందుంటామని కొత్తగా ఎన్నికైన మండల గౌరవాధ్యక్షుడు ఎస్.పోతరాజు, మండల అధ్యక్షుడు కె.శరబసప్ప, ఉపాధ్యక్షుడు నాగరాజు శెట్టి, ప్రధాన కార్యదర్శి డి.పాండురంగ అన్నారు. ఎస్టీయూ మండల శాఖ నూతన కమిటీ ఎన్నిక ఏకగ్రీవంగా జరిగింది. ఆర్థిక కార్యదర్శిగా కె.శ్రీనివాసులు, మండల మహిళా కన్వీనర్‌గా యు.సరోజమ్మను జిల్లా కౌన్సిలర్లుగా దొడ్డ బసప్ప, ఎంసీ సుంకన్న, డి.చిన్నప్ప రెడ్డి, బీటీ ఖలందర్ ఎస్. ఈరన్న ఏకగ్రీవంగా ఎంపికయ్యారు. విశ్రాంత ప్రధానోపాధ్యాయుడు జె.రమేష్ ఎన్నికల పరిశీలకులుగా వ్యవహరించారు.

ఔను.. విధుల్లో ఒకరిద్దరే

◆ సర్వేల పేరుతో పనులకు డుమ్మా ◆ గ్రామ సచివాలయాల్లో సిబ్బంది తీరు

పరిశీలన

సమయం ఉదయం 11 గంటలు దాటింది.. కొన్నిచోట్ల తలుపులు కూడా తెరచుకోలేదు. మధ్యాహ్నం 12:00 - 12:30 గంటలు దాటినా.. ఒకరు, ఇద్దరే హాజరయ్యారు. పనుల నిమిత్తం వచ్చిన వారు పడిగాపులు కాయక తప్పలేదు. ఇదేదో టెండర్ల ప్రక్రియనో.. ఏదో సాంస్కృతిక కార్యక్రమమో కాదు.. గ్రామ సచివాలయాల పరిస్థితి. ప్రతి సచివాలయంలో మొత్తం 11 మంది సిబ్బంది ఉండాల్సి ఉండగా.. అంతటా 6 నుంచి ఎనిమిది మందిని మాత్రమే నియమించారు. మిగతా పోస్టులు ఖాళీగా ఉన్నాయి. ఉన్న సిబ్బంది విధులకు సరిగా రావడం లేదు. గ్రామ సచివాలయాలను 'న్యూస్‌టుడే' బుధవారం పరిశీలించింది.

సచివాయం: | పరిశీలించిన సమయం: | ఉండాల్సిన సిబ్బంది: | విధుల్లో ఉన్నది:

ఖాళీ కుర్చీలే

ఆస్పరి, న్యూస్‌టుడే: మండల కేంద్రానికి 2కి.మీ. దూరంలో ఉన్న శంకరబండ, చిరుమాన్‌దొడ్డి గ్రామ పంచాయతీలకు ఒకే సచివాలయం ఉంది. శంకరబండ గ్రామంలో ఉన్న గ్రామ సచివాలయంలో సుమారు పది శాఖలకు సంబంధించిన అధికారులు విధులు నిర్వహిస్తున్నారు. ఏఎన్ఎం లేరు. మహిళా పోలీసు సెలవుపై వెళ్లారు. మిగిలిన ఇంజినీరింగ్, వెల్ఫేర్ అసిస్టెంట్, గ్రామ రెవెన్యూ అధికారి, సర్వేయార్, గ్రామీణ వ్యవసాయాధికారి, సర్వేల పేరిట బయట ఉన్నారు. కొందరు సిబ్బంది కనీసం రిజిస్టర్‌లో సంతకాలు కూడా చేయలేదు. మధ్యాహ్నం ఒంటి గంట నుంచి మూడున్నర గంటలు దాటినా డిజిటల్ అసిస్టెంట్ మాత్రమే విధుల్లో ఉన్నారు.

శంకరబండ గ్రామ సచివాలయంలో..

ఒకే ఒక్కడు

ఇస్వీ | 12:20 గంటలు | ఆరుగురు | ఒక్కరే

ఆదోని ఎస్కేడీ కాలనీ, న్యూస్‌టుడే: ఇస్వీ సచివాలయంలో కేవలం డిజిటల్ అసిస్టెంట్ మాత్రమే విధులు నిర్వహిస్తు కనిపించారు. భవనం శిథిలావస్థకు చేరడంతో పక్కనే ఉన్న గ్రామ ఆరోగ్య ఉప కేంద్రంలో నిర్వహిస్తున్నారు. ఆరుగురికి గాను (పంచాయతీ కార్యదర్శి, వీఆర్‌వో, డిజిటల్, వెల్ఫేర్, అగ్రికల్చర్, ఇంజినీరింగ్ అసిస్టెంట్లు) డిజిటల్ అసిస్టెంట్ ఒక్కరే విధుల్లో ఉన్నారు. వీఆర్‌వో రీసర్వే విధులకు, సంక్షేమ సహాయకుడు క్షేత్రపరిశీలనకు, ఇంజినీరింగ్ సహాయకుడు మండల ఇంజినీరింగ్ కార్యాలయంలో డిప్యుటేషన్‌పై విధులు నిర్వహిస్తున్నారని, వ్యవసాయ సహాయకుడు సెలవులో ఉన్నారని.. సచివాలయ సిబ్బంది సమాధానం ఇచ్చారు.

మద్దికెరలోని సచివాలయం-4లో ఇద్దరే సిబ్బంది

మద్దికెర-4 | 12 గంటలు | ఆరుగురు | ఇద్దరు

మద్దికెర, న్యూస్‌టుడే: మద్దికెరలోని నాలుగు సచివాలయాలున్నాయి. ఎక్కడికి వెళ్లినా.. ఇద్దరికి మించి సిబ్బంది లేక పోవడం విడ్డూరం. సచివాలయం-4లో డిజిటల్ సహాయకుడు, కార్యదర్శి మాత్రమే విధుల్లో ఉన్నారు. మిగతా సిబ్బంది వివిధ పనుల నిమిత్తం బయటకు వెళ్లారని ఉన్న వారు చెబుతున్నారు.

సర్వేకు వెళ్లారట

ఆలూరు-2 | 12:49 గంటలు | 8మంది | ముగ్గురు

ఆలూరు గ్రామీణం, న్యూస్‌టుడే: అరికెరకు చెందిన ఇంజినీరింగ్ అసిస్టెంట్ ఇక్కడికి రావడంతో.. కార్యాలయంలో ముగ్గురు ఉద్యోగులు కనిపించారు. మహిళా పోలీసు కౌశలం సర్వేకు, సర్వేయర్ రీసర్వే విధుల నిమిత్తం వెళ్లినట్లు సంక్షేమ సహాయకుడు చెప్పారు. పంచాయతీ క్యాదర్శి, డిజిటల్ అసిస్టెంట్ సెలవులో ఉండగా, వ్యవసాయ సహాయకుడి పోస్టు ఇక్కడ ఖాళీగా ఉన్నట్లు వెల్లడించారు. వివిధ పనుల నిమిత్తం వచ్చిన వారు వెనుదిరిగారు.

ఆలూరులోని సచివాలయం–2 ఉన్న సిబ్బంది

సేవలకు ఇబ్బంది

పత్తికొండ-3 | 12:20 గంటలు | 8మంది | ఇద్దరు

పత్తికొండ గ్రామీణం, న్యూస్‌టుడే: డిజిటల్, సంక్షేమ సహాయకులు మాత్రమే విధుల్లో ఉన్నారు. పంచాయతీ కార్యదర్శి డిప్యుటేషన్‌పై కర్నూలుకు వెళ్లారు. ఆరోగ్య కార్యకర్త పదోన్నతిపై బదిలీపై వెళ్లారు. సర్వేయర్ క్షేత్ర పర్యటనకు, మహిళా పోలీసు ప్రసూతి సెలవుపై వెళ్లారు. వీఆర్‌వో తనిఖీ సమయంలో విధుల్లో లేరు.

సదస్సుకు హాజరైన వివిధ శాఖల అధికారులు

పిల్లలపై లైంగిక దాడులు సమాజానికి సవాళ్లు

ఆదోని విద్య, న్యూస్‌టుడే: పిల్లలపై లైంగిక దాడులు సమాజానికి పెద్ద సవాల్‌గా మారిందని, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు పిల్లలకు సేఫ్ టచ్.. గుడ్ టచ్ గురించి అవగాహన కల్పించాలని చిన్నపిల్లల వైద్యనిపుణుడు డాక్టరు నవీన్‌కుమార్, మానసిక వైద్య నిపుణుడు పుల్లంరాజు అన్నారు. ఆదోని మున్సిపల్ ఉనన్నత పాఠశాలలో చైల్డ్ సెక్స్యువల్ అబ్యూస్‌పై విద్యార్థులకు జిల్లా డైస్ కేంద్రం ఆధ్వర్యంలో బుధవారం అవగాహన సదస్సు నిర్వహించారు. కార్యక్రమానికి మండల విద్యాధికారులు భూపాల్‌రెడ్డి, శ్రీనివాసులు, ఎస్సై రాంనాథ్, ప్రధానోపాధ్యాయుడు మల్లికార్జున, ఐసీడీఎస్ సిబ్బంది రాగిణి, శక్తి బృందం సభ్యులు రాజేశ్వరి, కోర్టు ప్రతినిధి ఈరన్న తదితరులు హాజరై విద్యార్థులకు అవగాహన కల్పించారు.

మట్టి దిబ్బలతో ముప్పు

ఆదోని పట్టణం విక్టోరియా పేటలోని ఆకాశ వంతెనపై మట్టి దిబ్బలు ప్రమాదకరంగా మారాయి. రహదారిపై ఉన్న మట్టిని తొలగించి పక్కనే కుప్పలుగా పోశారు. వాటిని తొలగించకపోవడంతో వాహన చోదకులకు ప్రమాదకరంగా మారాయి. ఈ వంతెనపై నిత్యం వేలాది వాహనాలు రాకపోకలు సాగిస్తుంటాయి. రాత్రి సమయంలో వాహన చోదకులు ప్రమాదాలకు గురవుతున్నారు. మట్టి దిబ్బలు తొలగించాలని వాహన చోదకులు కోరుతున్నారు. – న్యూస్‌టుడే, ఆదోని నేరవార్తలు

చెత్త సేకరణకు కొత్త రిక్షాలు

జొన్నగిరి గ్రామ పంచాయతీలో చెత్త సేకరణకు కొత్తగా నాలుగు రిక్షాలు కొనుగోలు చేసినట్లు డిప్యూటి ఎంపీడీవో శ్రీహరి, పీడీవో నారాయణస్వామి తెలిపారు. పాత సైకిల్ రిక్షాలు మూలన పడటంతో చెత్త సేకరణ కష్టంగా మారింది. దీంతో కొత్తవి కొనుగోలు చేసి, పారిశుద్ధ్య కార్మికులకు చేతి తొడుగులు, జాకెట్‌లు సమకూర్చారు. గ్రామ పంచాయతీ అధికారులు శుభ్రతా చర్యలు చేపట్టారు. గ్రామంలోని ఎస్సీ కాలనీ పాఠశాల సమీపంలో రోడ్డుపై పేరుకుపోయిన చెత్త తొలగించారు. – న్యూస్‌టుడే, జొన్నగిరి(తుగ్గలి)

జలాశయాలు పూర్తిచేస్తే.. ప్రయోజనం

ఆలూరు, న్యూస్‌టుడే: నగరడోణ, వేదవతి జలాశయాలకు నిధులు కేటాయించి వెంటనే పూర్తి చేయాలని సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు వెంకటేశ్వర్లు, ఆలూరు ప్రాంతీయ కార్యదర్శి హనుమంతు కోరారు. ఈ నెల 9, 10వ తేదీల్లో ఆలూరు నుంచి ఆదోని వరకు చేపట్టనున్న పాదయాత్రను జయప్రదం చేయాలని కోరుతూ బుధవారం మండలంలోని పలు గ్రామాల్లో జీపుజాత నిర్వహించారు. కార్యక్రమంలో సీపీఎం నాయకులు నారాయణస్వామి, కృష్ణ, ఈరన్న, పరమేష్ తదితరులు పాల్గొన్నారు.

నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు

చిప్పగిరి, న్యూస్‌టుడే: వాహనదారులు నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు తప్పవని ఎస్సై సతీష్ కుమార్ హెచ్చరించారు. చిప్పగిరిలో బుధవారం ఆటో డ్రైవర్లకు అవగాహన కల్పించారు. డ్రైవింగ్ లైసెన్స్, వాహన, బీమా పత్రాలు దగ్గర ఉంచుకోవాలని కోరారు. ద్విచక్ర వాహనదారులు తప్పక హెల్మెట్ దరించాలని ఆయన కోరారు.

ఆదోని రణమండల ఆంజనేయస్వామి క్షేత్రానికి వెళ్లే దారిలో దీపాల వెలుగులు

హొళగుంద సాయిబాబా ఆలయంలో ఓంకారం

వెండి వెన్నెల్లో.. కార్తిక కాంతులు

ఆదోని పురపాలక మైదానంలోని బన్ని మహంకాళమ్మ ఆలయంలో..

కార్తిక పౌర్ణమి పురస్కరించుకొని బుధవారం సోపాన దీపారాధన కార్యక్రమం కనుల పండువగా నిర్వహించారు. పల్లెలు, పట్టణాల్లో దీపకాంతుల్లో ఆలయాలు ఆధ్యాత్మికతను సంతరించుకున్నాయి. పలు చోట్ల జ్వాలాతోరణం వెలిగించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఆదోని, ఆలూరు, పత్తికొండ నియోజకవర్గంలోని ఆలయాలు కార్తిక శోభను సంతరించుకున్నాయి. – న్యూస్‌టుడే, బృందం

ఆస్పరి: బిణిగేర పంచలింగేశ్వర స్వామి ఆలయంలో జ్వాలా తోరణం వెలిగి

తుగ్గలి: జొన్నగిరి శివాలయంలో జ్వాలాతోరణం

ఆస్పరి సాయినాథుని ఆలయ ప్రాంగణంలో దీపాలు వెలిగిస్తున్న భక్తులు

పత్తికొండ బైపాస్ రోడ్డులో శివాలయం వద్ద దీపాలు వెలిగిస్తున్న మహిళలు

కార్యకర్తలే పార్టీకి వెన్నుదన్ను

పత్తికొండ గ్రామీణం, న్యూస్‌టుడే: తెలుగు దేశం పార్టీ ఆవిర్భావం నుంచి కార్యకర్తలు వెన్నుదన్నుగా నిలుస్తున్నారని, వారి కృషి, త్యాగాలతోనే పార్టీ అధికారంలోకి వస్తోందని పత్తికొండ ఎమ్మెల్యే కేఈ శ్యాంబాబు అన్నారు. పత్తికొండ తెదేపా కార్యాలయంలో బుధవారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆయా మండలాల నూతన కమిటీలను ఆయన ప్రకటించారు. ఎంపికైన ఆయా మండల కమిటీ నాయకులను ఆయన ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో తెదేపా రాష్ట్ర, జిల్లా నాయకులు తుగ్గలి నాగేంద్ర, బత్తిన వెంకటరాముడు, సాంబశివారెడ్డి, మనోహర్‌చౌదరి, ఆలంకొండ నబీసాహెబ్, తిమ్మయ్యచౌదరి, రామానాయుడు, బత్తిన లోక్‌నాథ్, రాజన్న యాదవ్, తిరుపాల్, రంగప్ప, సోమ్లానాయక్, వెంకటపతి, ఆయా మండలాల నాయకులు పాల్గొన్నారు.

నూతన కమిటీ నాయకులతో ఎమ్మెల్యే కేఈ శ్యాంబాబు తదితరులు

మద్దికెర కన్వీనర్‌గా లక్ష్మీనారాయణ

మద్దికెర, న్యూస్‌టుడే: మద్దికెర తెదేపా కన్వీనర్‌గా లక్ష్మీనారాయణ ఎంపికయ్యారు. పత్తికొండలో ఎమ్మెల్యే కేఈ శ్యాంబాబు, ఆ పార్టీ మండల నాయకులు రాజన్న తదితరులు ఆయనను పూలమాలలతో అభినందించారు. కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు చంద్రశేఖరగౌడ్, రామాంజులు, చంద్రమోహన్, శంకర్, లక్ష్మన్న తదితరులు పాల్గొన్నారు.

కృష్ణగిరి మండల అధ్యక్షుడిగా దామోదర్‌నాయుడు

కృష్ణగిరి, న్యూస్‌టుడే: తెదేపా కృష్ణగిరి మండల అధ్యక్షుడిగా పెనికలపాటి దామోదర్ నాయుడు (రామకృష్ణాపురం) ఎంపికయ్యారు. తెదేపా నాయకులు నబిసాహెబ్, ఎల్వీ ప్రసాద్, మహమ్మద్ రఫీ, కార్యకర్తలు ఆయనను అభినందించారు.

పి.దామోదర్‌నాయుడు

త్వరలోనే న్యాయవాదుల రక్షణ చట్టం

ఆలూరు గ్రామీణం, న్యూస్‌టుడే: త్వరలో జరిగే పార్లమెంటు శీతాకాల సమావేశాల్లో న్యాయవాదుల రక్షణ చట్టం అమల్లోకి వస్తుందని బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా సభ్యుడు ఆలూరు రామిరెడ్డి తెలిపారు. ఆలూరు బార్‌కు వచ్చిన ఆయన బుధవారం న్యాయవాదులతో సమావేశం నిర్వహించారు. సమావేశంలో న్యాయవాదులు బార్ అసోసియేషన్ అధ్యక్షుడు ప్రవీణ్, న్యాయవాదులు వాయుజీవోత్తమరావు, విజయరాజు, ప్రభాకర్‌బాబు, షేక్షావలి, లక్ష్మీకాంత్, హెచ్‌కే రవి, తిమ్మయ్య, ఈరన్నరావు, విజయభాస్కర్, చాంద్‌బాషా తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న బార్‌కౌన్సిల్ ఆఫ్ ఇండియా సభ్యుడు ఆలూరు రామిరెడ్డి

చిత్రాలు గీసి.. బహుమతులు సాధించి

◆ ఈనాడు- ఈటీవీ ప్రతిభ పాటవ పోటీలు

పత్తికొండ గ్రామీణం, న్యూస్‌టుడే: విద్యార్థులు వివిధ పోటీల్లో పాల్గొంటే వారిలో దాగిన ప్రతిభాపాటవాలు వెలుగులోకి వస్తాయని పత్తికొండ ఏపీ ఆదర్శ పాఠశాల ఇన్‌ఛార్జి ప్రిన్సిపల్ ఖాజామైనుద్దీన్ అన్నారు. ఈనాడు- ఈటీవీ ఆధ్వర్యంలో ప్రతిభా పాటవ పోటీలు నిర్వహించారు. ఏడు నుంచి పదో తరగతి వరకు నిర్వహించిన ఈ పోటీల్లో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. మీకు నచ్చిన పండగలు అనే అంశంపై చక్కటి చిత్రాలు గీశారు. ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచిన మేఘన, సాయి నందిని, శ్రావణికి బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో కోఆర్డినేటర్ కె.నారాయణ, పాఠశాల ఉపాధ్యాయ బృందం రాజశేఖర్‌నాయక్, అంజనీ ప్రసాద్, శివ, హరి, ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

పోటీల్లో పాల్గొన్న విద్యార్థులు

బహుమతులు అందజేస్తున్న ఇన్‌ఛార్జి ప్రిన్సిపల్ ఖాజామైనుద్దీన్ తదితరులు

కొత్తపల్లిలో పోలేరమ్మ విగ్రహ ప్రతిష్ఠ

మద్దికెర, న్యూస్‌టుడే: కొత్తపల్లిలో గ్రామ దేవత పోలేరమ్మ విగ్రహ ప్రతిష్ఠను అత్యంత భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. అమ్మవారి విగ్రహాన్ని బుధవారం ఊరేగింపుగా తెచ్చి, పండితులు విగ్రహాన్ని ప్రతిష్ఠించారు.

ప్రతిష్ఠించిన విగ్రహం

వైభవంగా నారసింహుని రథోత్సవం

జొహరాపురం(ఆస్పరి), న్యూస్‌టుడే: జొహరాపురం గ్రామంలో కార్తిక పౌర్ణమి సందర్భంగా లక్ష్మీనరసింహస్వామి రథోత్సవం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఆలయ అర్చకులు కల్లూరావు వేదమంత్రాలతో స్వామి ఉత్సవమూర్తిని రథంలో కొలువుదీర్చి, వేలాది మంది భక్తజన సందోహం నడుమ రథోత్సవం నిర్వహించారు. వేలాది మంది భక్తులు తరలివచ్చారు. సీఐ గంగాధర్ ఆధ్వర్యంలో బందోబస్తు నిర్వహించారు. గ్రామపెద్దలు సంజీవరెడ్డి, రామచంద్రప్ప, సర్పంచి నెల్లురప్పయాదవ్, ఎంపీటీసీ సభ్యుడు శ్రీరాములు, నాయకులు వెంకటేశ్వరచౌదరి, నౌనేటిచౌదరి, సాలీసాహెబ్, ఉచ్చీరప్పయాదవ్, మల్లేష్, తదితరులు పాల్గొన్నారు.

అంతర పంటలతో అధిక ఆదాయం

వెల్దుర్తి, న్యూస్‌టుడే: అంతర పంటల సాగుతో రైతులకు అధిక ఆదాయం సమకూరుతుందని ఆత్మ పీడీ శ్రీలత అన్నారు. బింగిదొడ్డి గ్రామంలో వ్యవసాయ సాంకేతిక యాజమాన్య సంస్థ(ఆత్మ) ఆధ్వర్యంలో రైతులకు బుధవారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ.. పత్తి, ఆముదం పంటల్లో కంది, పెసర, మినుములు అంతర పంటలుగా సాగుచేయాలన్నారు. వీటిద్వారా రైతులు నష్టపోకుండా ఆదాయం పొందుతారని పేర్కొన్నారు. చేపట్టాల్సిన సస్యరక్షణ చర్యల గురించి శాస్త్రవేత్త సతీష్ వివరించారు. మదార్‌పురం గ్రామంలోని ఏపీసీఎన్ఎఫ్ బయో ఇన్‌పుట్ రిసోర్సు కేంద్రాన్ని పరిశీలించారు. కార్యక్రమంలో జిల్లా వనరుల కేంద్రం ఏడీఏ వెంకటేశ్వర్లు, పత్తికొండ ఏడీఏ మోహన్ విజయ్‌కుమార్, ఏవో అక్బర్‌బాషా, సర్పంచి వెంకటేశ్వరమ్మ తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఆత్మ పీడీ శ్రీలత

పెద్దతుంబళం నుంచి ఆదోనికి పాదయాత్ర

ఆదోని ఎస్కేడీ కాలనీ, న్యూస్‌టుడే : ఆదోని డివిజన్ పరిధిలోని మెలిగనూరు సమీపంలోని తుంగభద్ర నదిపై వరద కాల్వ నిర్మించాలని, వేదావతి ప్రాజెక్టును తక్షణమే పూర్తిచేసి ఆదోని మండలానికి తాగు, సాగునీరు అందించాలని డిమాండు చేశారు. ఈ నెల 9వ తేదీన పెద్దతుంబళం నుంచి ఆదోని సబ్ కలెక్టర్ కార్యాలయం వరకు సీపీఎం ఆధ్వర్యంలో పాదయాత్ర కార్యక్రమం, మహాధర్నా చేపడుతున్నట్లు సీపీఎం మండల కార్యదర్శి కె.లింగన్న తెలిపారు. పాండవగల్లులో ఆటో జాత కార్యక్రమాన్ని ప్రారంభించారు.

దిగువన నీరందేనా?

● కర్ణాటకలో అన్నదాతల నిరసన
● రెండో పంట సాగు అయోమయం

తాగు, సాగు నీరు అందించే తుంగభద్ర జలాశయం ఆంధ్ర, కర్ణాటక రాష్ట్రాల జీవనాడి. జలాశయం గేట్ల సామర్థ్యం తగ్గిపోవడంతో తప్పనిసరిగా వాటిని మార్చాలని నిపుణులు తేల్చారు. దీంతో ఈసారి రెండో పంటకు నీరు ఇవ్వలేమని బోర్డు అధికారులు ప్రకటించారు. జలాశయానికి ఎగువ నుంచి వరద ప్రవాహం వచ్చి చేరుతుండటంతో రెండో పంటకు నీరు ఇవ్వాల్సిందేనని కర్ణాటక వ్యవసాయ సంఘం ఆధ్వర్యంలో రైతులు నిరసన బాట పట్టారు. తాజాగా కర్నూలు జిల్లా డీసీసీ సమావేశంలో సైతం రెండో పంటకు నీరు ఇవ్వాలని నిర్ణయించి కలెక్టర్‌ను కోరారు. రెండో పంటకు నీరు అందుతుందని అన్నదాతలు ఆశగా ఎదురుచూస్తున్నారు. – న్యూస్‌టుడే, ఆలూరు గ్రామీణం, హాలహర్వి

తుంగభద్ర ఇన్‌ఫ్లో: 5,837 క్యూసెక్కులు
అవుట్‌ఫ్లో: 8,852 క్యూసెక్కులు
నీటి మట్టం: 1,625.95 అడుగులు
నీటి నిల్వ: 79.67 టీఎంసీలు

కర్నూలు జిల్లాలో తుంగభద్ర దిగువ కాల్వ నుంచి ఆలూరు, ఆదోని, మంత్రాలయం, ఎమ్మిగనూరు నియోజకవర్గాలకు తాగు, సాగు నీరు అందుతుంది. ఖరీఫ్, రబీలో కలిపి సుమారుగా 1.50 లక్షల హెక్టార్ల ఆయకట్టు సాగవుతోంది. దీనికి తోడు అదే స్థాయిలో నాన్ ఆయకట్టు కూడా సాగు చేపడుతుంటారు. రబీలో సుమారు లక్ష హెక్టార్లు సాగవుతుందని అధికారులు అంచనా. ఇలాంటి పరిస్థితుల్లో రెండో పంటకు నీరు అందుతుందా? లేదా? అని పశ్చిమ రైతులు అయోమయంలో పడ్డారు.

నిండుగా ప్రవహిస్తున్న దిగువ కాల్వ

వాటా అందేనా..

తుంగభద్ర దిగువ కాల్వ కింద మన వాటా 24 టీఎంసీలు రావాల్సి ఉంది. ఇప్పటి వరకు 14 టీఎంసీల నీరు వినియోగించారు. మరో 10 టీఎంసీల నీటి వాటా రావాల్సి ఉండటంతో రెండో పంటకు సాగు నీరు ఇవ్వాలని టీసీ సమావేశంలో నిర్ణయించి కర్నూలు కలెక్టర్‌కు వినతిపత్రం సమర్పించారు. రెండో పంటకు నీరందితే.. దిగువ కాల్వ కింద రెండో పంటగా వరి సాగు చేసే అవకాశం ఉంటుంది. ఇప్పటికే మిరప సాగు చేసుకున్న రైతులకు కాల్వ నీరు ఎంతగానో ఉపయోగకరంగా మారుతుంది.

మహారాజశ్రీ రెండవ అదనపు జిల్లా కోర్ట్ కర్నూలు అట్ ఆదోని

Guardian O.P.No. 24/2025.

Between:

1.కర్నూలు శ్రీదేవి W/o. late K.శివ కుమార్, R/o. H.No.10/116, Flower Bazar, ADONI, Kurnool District ... **Petitioners**

V/s

To Whom So ever it may concern(NIL) ... **Respondents**

నోటీసు టూ పబ్లిక్

ఇందుమూలముగా యావన్మందికి తెలియజేయడము ఏమనగా పైన తెలిపిన పిటీషనర్ అయిన K.శ్రీదేవి W/o. లేట్ K.శివ కుమార్ ఆదోని మండలము, కర్నూలు జిల్లా కాపురస్థురాలు అయిన సమస్త ప్రజానీకానికి తెలియజేయడం ఏమనగా తనకు తన మైనర్ పిల్లలైన 1) K.రష్మిరమ్య, 2) K.ఇంవారా, మైనర్ పిల్లల తండ్రి అయిన Late K.శివకుమార్ స్వయార్జితంగా షెడ్యూల్ ఆస్తి సంక్రమించినది. ఈ ఇద్దరు మైనర్ సంతానం తమ తండ్రి అయిన Late K.శివకుమార్ తదనంతరము పిటీషనర్ సంరక్షణలో ఉన్నారు. Late K.శివకుమార్ జీవితకాలంలో చేసిన అప్పులు తీర్చుటకు, మైనర్ల పోషనార్థం మరియు పైచదువులకు, వైద్య ఖర్చులకు, వారి సంరక్షణకు క్రింద కనబరచిన షెడ్యూల్ ఆస్తిని Item No.1: షెడ్యూల్ ప్రాపర్టీ వడ్ల రవి, Item No.2: షెడ్యూల్ ప్రాపర్టీ బసమ్మ అను వారికి విక్రయించుటకు మైనర్ల తరపున తల్లి అయిన K. శ్రీదేవి అనుమతి కోరుతూ మహారాజశ్రీ రెండవ అదనపు జిల్లా కోర్ట్ కర్నూలు అట్ ఆదోని నందు GWOP.No.24/2025 దాఖలు చేసిఉన్నారు. కావున ఎవరికైనా ఎటువంటి ఆక్షేపణలు, అభ్యంతరాలు ఉన్నచో తేది. 20.11.2025 ఉదయం 10.30 గంటలకు కోర్టు ముందు స్వయంగా గాని లేదా వకీల్ ద్వారా గాని హాజరై ఆక్షేపణలు, అభ్యంతరాలు ఉన్నచో తెలుపగలరు. ఒకవేళ ఎవరూ హాజరు కానియెడల గౌరవ న్యాయస్థానం పైన కనపరచిన పిటీషనర్ తరపున తగిన తీర్మాణం చేయబడును.

షెడ్యూల్ ఆస్తి వివరాలు

Item No.1 :-House site plot no. 18 situate in site 'A' Srinagar Colony in Sadapuram Panchayat, Mandigiri Village Sy.No.351A, 351B vide L.P.No.550/1986, with in the Sub-registration District of Adoni and Registration District of Kurnool with the following particulars:

BOUNDARIES: East: Plot.No.21, **West:** 33 feet wide Colony Road , **North:** Plot.No.19, **South:** 40 feet wide Colony Road.

Measurements: East-West: 50 feet or 15.12 meters, **North-South:** 40 feet or 12.19 meters, **Total Area:** 222.22 Sq.Yards.

Item No.2 :-

SCHEDULE

House site Plot No.15 situate in Srinagar Colony within the Sadapuram Gram Panchayat, Mandigiri-Village in Sy.No.352, L.P.No.550/1985 file no.9769/1986-D5, with in the Sub-Register District of Adoni and Registration District of Kurnool with the following particulars:

BOUNDARIES: East: Plot.No.21, **West:** 33 feet wide Colony Road, **North:** Plot.No.14, **South:** 33 feet wide Colony Road.

Measurements: East-West: 60 feet, **North-South:** 40 feet, **Total Area:** 266.66 Sq.Yards.

(కోర్టు వారి ఉత్తర్వులు మేరకు)

వాయిదా తేదీ: 20.11.2025.

సం/- **V.శ్రీరాములు,** పిటీషనర్ తరపు న్యాయవాది, ఆదోని, కర్నూలు జిల్లా. **Cell: 94402 44475**

(c) eenadu

ఎమ్మిగనూరు

• ఎమ్మిగనూరు • మంత్రాలయం • కోడుమూరు

కార్యకర్తల సంక్షేమమే తెదేపా ధ్యేయం

చెక్కు అందజేస్తున్న ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి

కోడుమూరు, న్యూస్‌టుడే: తెదేపాలో క్రియాశీల సభ్యత్వం ఉండి రోడ్డు ప్రమాదంలో మరణించిన వ్యక్తుల కుటుంబాలకు ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి బుధవారం రూ.25లక్షల చెక్కులు పంపిణీ చేశారు. ప్రమాదంలో మరణించిన ఒక్కో వ్యక్తికి రూ. 5లక్షల చొప్పున ఐదుగురి కుటుంబ సభ్యులకు చెక్కులను ఎమ్మెల్యే చేతుల మీదుగా తన నివాసంలో అందజేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ.. కార్యకర్తల సంక్షేమమే తెదేపా పార్టీ ధ్యేయమన్నారు. బాధిత కుటుంబాలు సీఎం చంద్రబాబు, ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరికి ధన్యవాదాలు తెలిపారు.

వేరుసెనగ గరిష్ఠ ధర రూ.5,560

ఎమ్మిగనూరు వ్యవసాయం, న్యూస్‌టుడే: వ్యవసాయ మార్కెట్‌లో బుధవారం వేరుసెనగ క్వింటా గరిష్ఠ ధర రూ. 5,560 మధ్యస్థ ధర రూ. 5,069 కనిష్ఠ ధర రూ. 2,341లకు వ్యాపారులు కొనుగోలు చేశారు. ఆముదాలు క్వింటా గరిష్ఠం రూ. 5,847 మధ్యస్థం రూ. 5,520 కనిష్ఠం రూ. 4,970 పలికింది.

మేమున్నాం.. మీకు తోడుగా..

(10 AM TO 1 PM) ఎమ్మిగనూరు గ్రామీణం 80085 73794 కోసిగి 9550434095

పెద్దకడబూరు, న్యూస్‌టుడే: ?: కొత్తగొల్లదొడ్డి గ్రామంలో మురుగు కాల్వల్లో వ్యర్థాలు పేరుకుపోయాయి. శుభ్రం చేయాలి. - **హనుమంతు**

?: మండలంలోని కల్లుకుంటలో అంగన్‌వాడీ కేంద్రం ప్రాంగణం ముందు మట్టి గరుసు వేయాలి. వర్షం వస్తే చాలు రాకపోకలను అంతరాయం ఏర్పడుతోంది. **- దుర్గప్ప, కల్లుకుంట గ్రామం.**

✔: కొత్తగొల్లదొడ్డిలో పారిశుద్ధ్య చర్యలు చేపడతాం. కల్లుకుంటలో సమస్యను ఆ గ్రామ సర్పంచి దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తాం. **- ప్రభావతిదేవి, ఎంపీడీవో, పెద్దకడబూరు.**

ఎమ్మిగనూరు, న్యూస్‌టుడే: ?: ఇందిరానగర్ కాలనీలో మురుగు కాల్వలు లేక ఇబ్బందులు పడుతున్నాం. - రంగన్న, కాలనీవాసి

✔:మురుగు కాల్వల ఏర్పాటుకు ప్రతిపాదనలు సిద్ధం చేస్తాం. **- గంగిరెడ్డి, పురపాలక కమిషనర్**

?: సోమప్పనగర్ ఐదోలైన్‌లో గుంతల పడిన రోడ్డుకు మరమ్మతులు చేయాలి. **- శ్రీనివాసులు**

✔:రహదారికి మరమ్మతులు చేయిస్తాం **- గంగిరెడ్డి, పురపాలక కమిషనర్**

కోడుమూరు పట్టణం, న్యూస్‌టుడే: ?: కోడుమూరు పట్టణంలో కల్లుపేంట వీధిలో చెత్త పేరుకుపోయి దుర్వాసన వస్తోంది. **- రాజేష్**

✔:సిబ్బందితో శుభ్రం చేయిస్తాం. **- వేంకటేశ్వర్లు శానిటరీ ఇన్‌స్పెక్టర్**

సీఎం సహాయనిధి పేదలకు వరం

మంత్రాలయం, న్యూస్‌టుడే: ముఖ్యమంత్రి సహాయనిధి పేదలకు వరమని మంత్రాలయం నియోజకవర్గం తెదేపా బీసీ సెల్ అధ్యక్షుడు అమర్నాథ్ రెడ్డి, కృష్ణమోహన్‌రెడ్డి పేర్కొన్నారు. మాధవరంలోని ఆయన స్వగృహంలో సీఎంఆర్ఎఫ్ కింద విడుదలైన రూ. 50 వేల చెక్కును బాధితునికి అందజేశారు. మాధవరం గ్రామానికి చెందిన వి. శారదమ్మ అనారోగ్యంతో ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందారు. దీంతో వైద్య ఖర్చులకు గానూ ఆమె భర్త వి.వీరేశ్ సీఎంఆర్ఎఫ్‌కు దరఖాస్తు చేసుకున్నారు. కార్యక్రమంలో నారాయణ, నర్సిరెడ్డి, ఉమాకాంత్, నరసింహులు, వెంకటేశ్ తదితరులు ఉన్నారు.

అక్రమ వసూళ్లపై విచారణ

ఎమ్మిగనూరు, న్యూస్‌టుడే: మాచాని సోమప్ప జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులపై బుధవారం డీఈవో శ్యాముల్ పాల్ విచారణ చేపట్టారు. ముఖ్యంగా ప్రధానోపాధ్యాయుడు కృష్ణమూర్తి విద్యార్థినుల వద్ద డబ్బులు వసూళ్లు చేశారు అనే దానిపై డీఈవో ఉపాధ్యాయులను విచారించారు. ప్రభుత్వ నిబంధనల మేరకు పిల్లలతో డబ్బులు వసూళ్లు చేయరాదు. కానీ ఎంత వసూళ్లు చేశారో ఇతర విషయాలపై ఆరా తీశారు. కార్యక్రమంలో ఎంఈవో ఆంజనేయులు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు. అక్రమంగా డబ్బులు వసూళ్లు చేస్తున్న ప్రధానోపాధ్యాయుడిపై చర్యలు తీసుకోవాలని విద్యార్థి సంఘాల నాయకులు వినతి పత్రం అందజేశారు.

ఉపాధ్యాయులతో సమావేశమైన డీఈవో శ్యాముల్ పాల్

సిబ్బంది లేక.. సేవలు అందక

పరిశీలన

◆ హాజరు వేసి వెళ్లిపోతున్న ఉద్యోగులు

ప్రజలకు అన్ని రకాల సేవలందించేందుకు గ్రామ సచివాలయాలను ఏర్పాటు చేశారు. కానీ సిబ్బంది సరైన సమయానికి రాక గ్రామీణులకు సేవలు చేయడంలో దూరం అవుతున్నట్లు విమర్శలు వస్తున్నాయి. సకాలంలో సిబ్బంది విధులకు హాజరుకాకపోవడం, సేవల కోసం వచ్చిన ప్రజలను సచివాలయం చుట్టూ తిప్పుకుంటున్నారన్న ఆరోపణలు వస్తున్నాయి. బుధవారం 'న్యూస్‌టుడే' నిర్వహించిన పరిశీలనలో వెలుగు చూసిన అంశాలు..

➠ తనిఖీ చేసిన సచివాలయం
■ ఉండాల్సిన వారు
✦ తనిఖీ సమయం
● ఎంత మంది ఉన్నారు

ఖాళీగా ఉన్న సచివాలయం కుర్చీలు

ప్రజలకు ఇబ్బందులు

జూలకల్లు(గూడూరు గ్రామీణం), న్యూస్‌టుడే: జూలకల్లు, మజారా గ్రామమైన పొన్నకల్లుకు ఒకే సచివాలయం ఉంది. సిబ్బంది సెలవుల్లో ఉండటంతో అవసరాల కోసం వచ్చిన ప్రజలు వెనుదిరిగెళ్లారు.

➠ జూలకల్లు గ్రామం ■ 7 ✦ మధ్యాహ్నం 3.15 గంటలకు ● 6 మంది ఉన్నారు

అన్నింటిలోనూ ఇదే పరిస్థితి

ఎమ్మిగనూరు, న్యూస్‌టుడే: ఇన్‌ఛార్జి పేరు విధులకు డుమ్మా కొట్టేశారు. ప్రజలు అవసరాలకు కార్యాలయం వస్తే కనీసం అధికారులు సరైన సమాధానం ఇవ్వడం లేదు. పట్టణంలో అన్నీ సచివాలయాల్లో దాదాపు ఇదే పరిస్థితి నెలకొంది.

➠ 15 ■ 7 మంది ● ఇద్దరు ✦ 12:00 గంటలకు

సిబ్బంది బయటకు వెళ్లటంతో ఖాళీగా కుర్చీలు

సమయానికి రాక

గోనెగండ్ల, న్యూస్‌టుడే: ఆరోగ్యకార్యర్త అందుబాటులో ఉండడం లేదని స్థానిక కురువ లక్ష్మీ తెలిపారు. తన భర్త కాళ్ల నొప్పులు ఉన్నాయి. మందులు సక్రమంగా పంపిణీ చేయడం లేదన్నారు.

➠ బైలుప్పల ■ ఎనిమిది మంది ✦ ఉదయం 12 గంటలకు ● ఇద్దరు

మధ్యాహ్నానికే డుమ్మా కొట్టారు

పెద్దకడబూరు, న్యూస్‌టుడే: మండలంలోని కల్లుకుంట గ్రామసచివాలయంలో ఇద్దరు విధులకు వచ్చి మధ్యాహ్నానికే విధులకు డుమ్మాకొట్టి వెళ్లగా నలుగురు గైర్హాజరైనట్లు గ్రామస్థులు తెలిపారు. అవసరాలపై వచ్చే బాధితులు వెనుదిరిగారు. సమస్యను మండల పరిషత్తు ముఖ్య కార్యనిర్వహణాధికారి జయరాముడి దృష్టికి తీసుకెళ్లగా.. సిబ్బందిపై తక్షణమే చర్యలు చేపడతామన్నారు.

➠ కల్లుకుంట ■ 10 ✦ 2:00 ● 6

ఎనిమిది మందిలో ఇద్దరే హాజరు

కోడుమూరు, న్యూస్‌టుడే: పట్టణంలోని సచివాలయం-3లో బుధవారం ఇద్దరే సిబ్బంది విధులకు హాజరయ్యారు. సిబ్బంది పలు పనుల నిమిత్తం బయటకు వెళ్లారు. వీఆర్వో విధుల నిర్వహించాల్సిన ఎల్లప్ప తహసీల్దారు కార్యాలయానికే పరిమితం అయ్యారని స్థానికులు ఆరోపించారు. డిజిటల్ సేవల గదికి తాళం వేశారు.

➠ కోడుమూరు ■ 8మంది ● ఇద్దరు ✦ 12 గంటలకు

నాలుగు మండలాల్లో తేలికపాటి వర్షం

కర్నూలు సచివాలయం, న్యూస్‌టుడే: జిల్లాలో మంగళవారం నుంచి బుధవారం ఉదయం వరకు దేవనకొండలో 14.0 మిల్లీమీటర్ల వర్షం కురిసింది. గోనెగండ్ల 3.2, ఆలూరు 2.4, ఓర్వకల్లు 1.0 చొప్పున నాలుగు మండలాల్లో మొత్తం 20.6 మి.మీ వర్షపాతం నమోదైంది. ఈనెల సాధారణ వర్షపాతం 29.0 మి.మీ కాగా ఇప్పటి వరకు 11.4 మి.మీ రికార్డయింది.

ఏపుగా పెరిగాయి.. దారిని కప్పేశాయి

ఎర్రకోట నుంచి పార్లపల్లికి వెళ్లే రహదారికి ప్రమాదకరంగా మారింది. ఇరువైపుల ముళ్ల చెట్లు ఏపుగా పెరిగాయి. రోడ్డును కప్పేశాయి. దాంతో రహదారి మూసుకుపోయింది. ఫలితంగా ఆ మార్గంలో ఎదురుగా వచ్చే వాహనాలు కనరావు. ఆ దారిలో వెళ్లాలంటే ప్రయాణికులు భయాందోళన చెందుతున్నారు. అధికారులు ముళ్ల చెట్లు తొలగించాల్సిన అవసరం ఉంది. - న్యూస్‌టుడే, ఎమ్మిగనూరు గ్రామీణం

నాణ్యత నగుబాటు

మండలంలోని బనవాసిఫారం వద్ద వాటర్‌షెడ్ నిర్మించారు. దానికి రూ.5.75 లక్షలు వెచ్చించారు. నిర్వాహణలో నాణ్యత కరవైంది. దాని కింద నిర్మించిన సిమెంట్ కట్టడంలో కంకర తేలింది. కట్టపై పైపైన మట్టి వేశారు. కట్టను గట్టి పరచకుండా వదిలేశారు. వర్షాలకు మట్టి కోతకు గురైంది. వాటర్‌షెడ్ కింద లక్షలాది రుపాయలు ఖర్చు చేశారు. నిర్మాణంలో నాసిరకంగా పనులు చేపట్టారు. ఫలితంగా రెండు, మూడేళ్లకే శిథిలావస్థకు చేరింది. ప్రజాధనం వృథాగా మారిందని ప్రజలు వాపోతున్నారు. - న్యూస్‌టుడే, ఎమ్మిగనూరు గ్రామీణం

గుంతల దారి.. అధ్వానంగా మారి

కోడుమూరు నుంచి వెల్దుర్తికి వెళ్లే ప్రధాన రహదారి గుంతలమయంగా మారింది. పట్టణ శివారు నుంచి వెంకటగిరి గ్రామం వరకు సుమారు 10 నుంచి 15 చోట్ల గుంతలతో అధ్వానంగా మారింది. ఆ దారిలో నిత్యం వేల వాహనాలు రాకపోకలు సాగిస్తున్నాయి. కొన్ని నెలల క్రితం పలు వాహనాలు అదుపు తప్పి ప్రమాదాలకు గురయ్యాయి. అధికారులు రహదారికి మరమ్మతులు చేయాలని వాహనదారులు కోరుతున్నారు. - న్యూస్‌టుడే, కోడుమూరు పట్టణం

చెత్త నిర్వహణ అస్తవ్యస్తం

మండలంలోని పార్లపల్లిలో రహదారి పక్కనే చెత్తాచెదారం వేశారు. వర్షాలకు కుళ్లి దుర్వాసన వస్తోందని గ్రామస్థులు వాపోతున్నారు. గ్రామంలో రూ. లక్షలు వెచ్చించి చెత్త సంపద కేంద్రం నిర్మించారు. చెత్తను అందులోకి తరలించకుండా రోడ్డు పక్కన వేస్తున్నారు. దాంతో అవి నిరుపయోగంగా మారాయి. అధికారులు చెత్తాచెదారం తొలగించాల్సిన అవసరం ఉంది. - న్యూస్‌టుడే, ఎమ్మిగనూరు గ్రామీణం

రోడ్లు కాదు.. మురుగు కుంటలు

నిరసన తెలుపుతున్న సీపీఎం నాయకులు

ఎమ్మిగనూరు, న్యూస్‌టుడే: ఎమ్మిగనూరు పట్టణంలో రహదారులు మురుగు కుంటలుగా మారాయని తాలుకా సీపీఎం నాయకుడు గోవిందు విమర్శించారు. పట్టణంలోని ఒకటోవార్డులో రహదారిపై ఏర్పడిన గుంత వద్ద బుధవారం సీపీఎం నాయకులు నిరసనలు చేపట్టారు. గోవిందు మాట్లాడుతూ.. కొన్ని రహదారులు వేసిన వాటికి బిల్లులు మంజూరు చేయకపోవడంతో గుత్తేదారులు చేతులెత్తేశారన్నారు. కార్యక్రమంలో సీపీఎం నాయకులు రాముడు, అబ్దుల్లా తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మిగనూరు: దీపాలు వెలిగిస్తున్న మహిళలు

ఎమ్మిగనూరు గ్రామీణం : వీవర్స్ కాలనీలో ...

ఉరుకుంద: ప్రత్యేక ఆకారంలో దీపాలు

కార్తికం..పరమ పవిత్రం

కార్తిక పౌర్ణమిని పురస్కరించుకుని ఆలయాలు దీపాల కాంతుల్లో వెలిగిపోయాయి. అర్చకులు దేవతా మూర్తులకు అభిషేకాలు చేసి హారతులు పట్టారు. భక్తులు నదుల్లో పుణ్యస్నానాలు ఆచరించి దీపాలు వెలిగించారు. మహిళలు ఉసిరి చెట్టుకు పూజలు చేశారు. అమ్మవార్లకు చీర, గాజులు, పసుపు, కుంకుమ, ఫలాలు, పుష్పాలు సమర్పించారు. పలు గ్రామాల్లో జ్వాలా తోరణం కార్యక్రమం నిర్వహించారు. గౌరీ దేవి పండగ సందర్భంగా నోములు, వ్రతాలు నిర్వహించారు. ప్రధాన ఆలయాల్లో లక్ష దీపోత్సవం చేపట్టారు. -న్యూస్‌టుడే, బృందం

మంత్రాలయం: తుంగా తీరంలో లక్ష దీపోత్సవానికి హాజరైన భక్తులు

కోసిగి: సాయిబాబా ఆలయ ఆవరణంలో దీపాలు వెలిగిస్తూ...

గూడూరు గ్రామీణం: అంబాభవాని ఆలయంలో

పురుగు మందులతో వాతావరణ కాలుష్యం

ఎమ్మిగనూరు గ్రామీణం, న్యూస్‌టుడే: పంటల్లో పురుగు మందులు విచక్షణరహితంగా వాడడంతో భూమి, వాతావరణ కాలుష్యం ఏర్పడుతుందని మండల వ్యవసాయాధికారి శివశంకర్ పేర్కొన్నారు. వెంకటాపురంలో బుధవారం పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. భూమాత రక్షణ కమిటీ గురించి రైతులకు వివరించారు. ఆయన మాట్లాడుతూ.. సీసీఐ ద్వారా పత్తి సాగు చేసిన ప్రతి రైతు నుంచి మద్దతు ధర క్వింటా రూ. 8,110లకు కొనుగోలు చేస్తారన్నారు. కార్యక్రమంలో ఏఈవోలు నరసింహుడు, వినోద్, రైతులు పాల్గొన్నారు.

తెగుళ్ల నివారణకు చర్యలు

కోడుమూరు గ్రామీణం, న్యూస్‌టుడే: పప్పుశనగలో తెగుళ్ల నివారణకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని మండల వ్యవసాయాధికారి రవిప్రకాశ్ సూచించారు. కోడుమూరులో బుధవారం 'పొలం పిలుస్తోంది' నిర్వహించారు. ఎంఏవో మాట్లాడుతూ.. మండలంలో పప్పుశనగ అధికంగా సాగు చేశారన్నారు. ఈ పంటలో తేమ శాతం అధికమైతే మొక్కలు పసుపు రంగుకు వస్తాయన్నారు. దీని నివారణకు ఎకరాకు 500 గ్రాముల కార్బనిజం లేదా మాంకోజెబ్‌ను పిచికారీ చేయాలన్నారు. పచ్చ పురుగు గుడ్డు నివారణకు వేప నూనె ఎకరాకు లీటర్ పిచికారీ చేయాలన్నారు.

ఎర్రమట్టి.. కొల్లగొట్టి

■ అనుమతులు లేకుండా తవ్వకాలు

సి.బెళగల్ గ్రామీణం, సి.బెళగల్ న్యూస్‌టుడే: మండల కేంద్రంలో ఎర్రమట్టి దందా జోరుగా సాగుతోంది. ఎక్కడ మట్టి గుట్టలు కన్పించినా అక్రమార్కులు విడిచి పెట్టడం లేదు. ప్రభుత్వ కార్యాలయాల ఎదుటే పట్టపగలే యథేచ్ఛగా మట్టిని తరలిస్తున్నారు. గత నాలుగు రోజులుగా సమీప కొండపై తవ్వకాలు జరుగుతున్న అధికారులు చోద్యం చూస్తున్నారు. గనుల శాఖ అధికారులు సైతం ఫిర్యాదులు అందినా మొక్కుబడి తనిఖీలతో చేతులు దులుపుకుంటున్నారనే విమర్శలున్నాయి.

ఎర్ర మట్టిని తరలిస్తున్న ట్రాక్టరు

అనుమతులు బేఖాతరు

ప్రజల అవసరాలకు ఎర్రమట్టి తవ్వడం. తరలించడం చేస్తే తప్పని సరిగా అనుమతి తీసుకోవాలి. ముందుగా వీఆర్వో అనుమతి తీసుకోవాలి. తరువాత అధికారులు నిర్ధేశించిన సొమ్మును చలానా ద్వారా చెల్లించాలి. ఎంత డబ్బు చెల్లిస్తారో అంతే మట్టిని తరలించాలి. అధికారులు బాధ్యతారహితంగా విధులు నిర్వర్తిస్తున్నారు. ట్రాక్టరు యజమానులు అనుమతులు బేఖాతరు చేస్తూ సొమ్ము చేసుకుంటున్నారు. ఫలితంగా ప్రభుత్వ ఆదాయానికి గండి పడుతుంది. వనరులు ధ్వంసం అవుతున్నాయి.

అధికారులు పట్టించుకోవడం లేదు

ఇటీవల ఎస్సై బదిలీ అయ్యారు. దాంతో ట్రాక్టరు యజమానులు ఎర్రమట్టి దందాకు తెర తీశారు. తహసీల్దార్ కార్యాలయం ఎదుటే మట్టి వేసి చదును చేశారు. అధికారులు మట్టిని చూసినా మాకేందుకులే ఫిర్యాదులు వస్తే చూద్దాం అన్నట్టు వ్యవహారిస్తున్నారు. ఈ దందా ఇలాగే సాగితే కొండ ప్రాంతం కనుమరుగవుతుంది.

అక్రమంగా తవ్వినా తరలించినా క్రిమినల్ కేసులు - వెంకటలక్ష్మి, తహసీల్దార్

అనుమతులు లేకుండా కొండలు తవ్వడం. మట్టిని తరలించడం చేస్తే క్రిమినల్ కేసులు నమోదు చేస్తాం. స్థానిక ట్రాక్టర్ల యజమానులపై ఫిర్యాదులు వచ్చాయి. సిబ్బందిని పంపించి అక్రమాలకు పాల్పడుతున్న వారితో పాటు వాహనాలను స్టేషన్‌కు అప్పగిస్తాం. ప్రభుత్వ ఆస్తులు కొల్లగొడితే చర్యలు తప్పవు.

బరిలో దిగితే.. పతకాల పంటే

కౌతాళం, న్యూస్‌టుడే: కౌతాళం కెజీబీవీ విద్యార్థులు క్రీడల్లో రాణిస్తూ ముందుకు సాగుతున్నారు. ఇటీవల జరిగిన ఎస్.జి.ఎఫ్ అథ్లెటిక్స్ పోటీల్లో రెండో స్థానంలో మేఘన, నాలుగో స్థానంలో కీర్తన, 800 మీటర్ల పరుగు పందెంలో శాంతి, లాంగ్‌జంప్ స్వాతి, 200 మీటర్ల పోటీలో మూడో స్థానంలో గీత గెలిచి పతకాల పండించారు. విద్యార్థులకు ప్రత్యేక శిక్షణ పొంది మరిన్ని క్రీడల్లో పతకాలు సాధించాలని ఎస్‌వో పుష్పలత సూచించారు.

కౌతాళం: గెలిచిన పతకాలతో విద్యార్థులు

సమతుల్య ఎరువులు వినియోగించాలి

మేకడోనలో తెగుళ్లు సోకిన వరి పంటను పరిశీలిస్తున్న రాఘవేంద్రచౌదరి తదితరులు

పెద్దకడబూరు, న్యూస్‌టుడే: మండలంలోని మేకడోన, చిన్న తుంబళం గ్రామాలను బుధవారం బనవాసి కృషి విజ్ఞాన కేంద్రం ప్రోగ్రాం కోఆర్డినేటర్ డాక్టర్ కే రాఘవేంద్రచౌదరి సందర్శించారు. తెగుళ్లు సోకిన వరి పంటలను పరిశీలించారు. అధిక నత్రజని వాడకాన్ని తగ్గించి సమతుల్య ఎరువులు వినియోగించాలన్నారు. ఆయన మాట్లాడుతూ..వరి పంటలో ప్రతి రెండు మీటర్లకు 20 సెంటీమీటర్ల కాలి బాటలు ఏర్పాటు చేసుకోవాలన్నారు. రసాయన మందులను వ్యవసాయాధికారుల సూచనల మేరకు పిచికారీ చేయాలన్నారు. కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారిణి, సుచరిత, సిబ్బంది రామేశ్వరి, ఏఈవో నజరిన్, రైతులు పాల్గొన్నారు.

కష్టపడి చదివి.. లక్ష్యాన్ని సాధించాలి

కోసిగి, న్యూస్‌టుడే: యువత కష్టపడి చదివి అనుకున్న లక్ష్యాన్ని సాధించాలని కోసిగి సీఐ మంజూనాథ్ అన్నారు. అక్షరాస్యతలో వెనుకబడిన ప్రాంతం నుంచి 16 మంది పోలీస్ కానిస్టేబుల్ ఉద్యోగాలు సాధించడం హర్షించదగ్గ విషయమని కోసిగి సర్కిల్ కార్యాలయంలో బుధవారం నూతన పోలీసులకు సన్మాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ఎస్సై రమేష్‌రెడ్డి, శిక్షణ ఎస్సై ఈశ్వరరావ్ పోలీసులు నజీర్, శ్రీనివాసులు, లక్ష్మీనారాయణ, మనోజ్ గౌడ్, రామ్ ప్రతాప్ తదితరులు పాల్గొన్నారు.

నూతన కానిస్టేబుళ్లతో సీఐ, ఎస్సై శిక్షణ ఎస్సై

నవజాత శిశువు సంరక్షణకు భరోసా

■ ప్రభుత్వ ఆసుపత్రిలో ఏర్పాటుకు అడుగులు

ఎమ్మిగనూరు నేరవార్తలు, న్యూస్‌టుడే: ప్రభుత్వ ఆసుపత్రిలో నవజాత శిశువుల ఆరోగ్యానికి భరోసా కల్పించేందుకు ప్రభుత్వం పూనుకుంది. రాష్ట్రంలో అధికంగా ప్రసవాలు ఆసుపత్రిలోనే జరుగుతున్నాయి. నవజాత శిశువులు అనారోగ్యానికి గురైతే కార్పొరేట్ స్థాయి వైద్య సేవలు అందించేందుకు కూటమి ప్రభుత్వం సంరక్షణ కేంద్రం ఏర్పాటు చేయనుంది.

నవజాత శిశువుల ఎన్ఐసీయూ సెంటర్

అందుబాటులోకి కార్పొరేట్ వైద్య సేవలు

ప్రభుత్వ ఆసుపత్రి ఎమ్మిగనూరు, మంత్రాలయం నియోజకవర్గాలకు పెద్ద దిక్కుగా మారింది. ఇప్పటికే వంద పడకల ఆసుపత్రిని అందుబాటులోకి తెచ్చింది. ఆసుపత్రిలో నెలకు 200 నుంచి 300 వరకు ప్రసవాలు జరుగుతాయి. నవజాత శిశువులు బరువు తక్కువగా పుట్టడం, ఉమ్మినీరు తాగడం వంటి సమస్యల కారణంగా ఎన్ఐసీయూ కేంద్రంలో ఉంచి వైద్య సేవలు అందించాలి. దీనికి ప్రైవేటు ఆసుపత్రుల్లో రోజుకు రూ. వేల ఖర్చు అవుతుంది. పేదలు భరించలేని పరిస్థితి. దీంతో కార్పొరేట్ స్థాయికి దీటుగా ప్రభుత్వ ఆసుపత్రిలో త్వరలో నవజాత శిశువుల సంరక్షణ కేంద్రం ఏర్పాటు చేయనున్నట్లు ప్రభుత్వం ప్రకటించింది. దాదాపు రూ. 35లక్షలతో పది బెడ్లతో ఏర్పాటు చేయనుంది. వార్మర్‌లు-10, ఫొటోథెరపీ-5, డిజిటల్ ఎక్స్‌రే, ఇంక్యూబేటర్ వంటివి ఏర్పాటు చేయనున్నారు.

పెరగనున్న వైద్య సిబ్బంది

ఎన్ఐయూసీ కేంద్రం ఏర్పాటుతో ఇద్దరు చిన్నపిల్లల వైద్యులు, ఆరుగురు స్టాఫ్ నర్సులు, ఒక ల్యాబ్, డేటా ఆపరేటర్ ఒకరు, ముగ్గురు సెక్యూరిటీ సిబ్బంది, శుభ్రత చేసే కార్మికులు ఇద్దరు రానున్నట్లు వైద్యులు తెలిపారు. దీంతో నవజాత శిశువుల ఆరోగ్యానికి మరింత భరోసా ఏర్పడనుంది.

మధ్యాహ్న భోజనంలో నాణ్యత పెంచాలి

గోనెగండ్ల, న్యూస్‌టుడే: స్థానిక జడ్పీ ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజనంలో నాణ్యత పెంచాలని ఏఐఎస్ఎఫ్ తాలుకా నాయకుడు మునిస్వామి బుధవారం తెలిపారు. ప్రతిరోజు భోజన పథకంలో మెనూ పాటించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో వంట ఏజెన్సీపై ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేసి ఉద్యమిస్తామని పేర్కొన్నారు. కార్యక్రమంలో సమీర్, అన్సర్, శివ, జుబేర్ తదితరులు పాల్గొన్నారు.

నైపుణ్య పోటీ పరీక్షలు ముగింపు

సి.బెలగళ్, న్యూస్‌టుడే: సి. బెలగళ్ మండలంలోని పోలకల్ ఉన్నత పాఠశాలలో నిర్వహిస్తున్న నైపుణ్య పోటీ పరీక్షలు బుధవారం ముగిసినట్లు ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు రమాదేవి తెలిపారు. వృత్తి విద్య కోర్సులో భాగంగా పాఠశాలలో 9,10వ తరగతి విదార్థులకు నైపుణ్య పోటీలు నిర్వహించారు. విద్యార్థులు పలు నమూనాలను రూపొందించారు. ఈ పోటీల్లో గెలుపొందిన విద్యార్థులు జిల్లా స్థాయి పోటీల్లో పాల్గొంటారని ఆమె తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యాయుడు ఎల్. నరసయ్య తదితరులు పాల్గొన్నారు.

ఆటో డ్రైవర్లకు మంత్రణం

ఎమ్మిగనూరు గ్రామీణం, న్యూస్‌టుడే: ఆటోల్లో ప్రయాణీకులను పరిమితికి మించి ఎక్కించుకుంటే చర్యలు తీసుకుంటామని గ్రామీణ ఎస్సై శ్రీనివాసులు హెచ్చరించారు. స్థానిక పోలీసు స్టేషన్‌లో బుధవారం ఎస్సై డ్రైవర్లకు, ప్రయాణీకులకు మంత్రణం చేశారు. రెండు ఆటోలను సీజ్ చేసినట్లు తెలిపారు. ఆటోల్లో పరిమితం మేరకు ప్రయాణించి సురక్షితంగా గమ్యస్థానాలకు చేరుకోవాలని ప్రయాణీకులకు సూచించారు.

విద్యతోనే ఉజ్వల భవిష్యత్తు

ఎమ్మిగనూరు, న్యూస్‌టుడే: విద్యార్థులు పోటీ పరీక్షల్లో ఆసక్తి చూపితే ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని పట్టణ సీఐ శ్రీనివాసులు పేర్కొన్నారు. జిల్లా వ్యాప్తంగా పోలీసుశాఖ ఆధ్యర్యంలో వ్యాసరచన పోటీలు నిర్వహించారు. మహిళలు, పిల్లలపై లైంగిక దుర్వినియోగం నుంచి రక్షణపై విద్యార్థుల పాత్ర అశంపై పోటీలు జరిగాయి. సీఐ మాట్లాడుతూ.. విద్యార్థులకు క్రమశిక్షణ చాలా ముఖ్యమన్నారు. అనంతరం విజేత ఆనియామెహక్ పురస్కారం అందజేశారు. కార్యక్రమంలో ఎస్సై మదుసూదన్‌రెడ్డి, భాష్యం స్కూల్ ప్రిన్సిపల్ కవిత పాల్గొన్నారు.

అక్రమ మద్యం పట్టివేత

నందవరం, న్యూస్‌టుడే: మండల పరిధిలోని కనకవీడు గ్రామంలో అక్రమ మద్యం తరలిస్తున్న ఇద్దరు వ్యక్తుపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై తిమ్మారెడ్డి సూచించారు. నందవరం పోలీసుస్టేషన్ కార్యాలయంలో బుధవారం విలేఖర్ల సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ.. కనకవీడు గ్రామంలో ఆటో స్టాండ్ సమీపంలో బోయ భీమన్న, ఈడిగ దేవేంద్ర గౌడ్ మద్యం విక్రయిస్తుండగా పట్టుకున్నట్లు తెలిపారు. వారిద్దరినీ 14 రోజులు రిమాండ్‌కు పంపిచినట్లు ఆయన పేర్కొన్నారు.

భర్తపై కేసు నమోదు

కోడుమూరు, న్యూస్‌టుడే: మద్యానికి బానిసై భార్యను వేధిస్తున్న భర్తపై బుధవారం కేసు నమోదైంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. పట్టణానికి చెందిన నూర్జహాన్‌ను కృష్ణగిరి మండలం టి. గోకులపాడు గ్రామానికి చెందిన మన్సూర్‌బాషాకు ఇచ్చి వివాహం చేశారు. ప్రతి రోజూ మన్సూర్‌బాషా మద్యం తాగి భార్యను వేధించేవారు. ఆమె భర్తతో పాటు కుటుంబ సభ్యుల వేధింపులకు గురైంది. దాంతో నూర్జహాన్ తన తల్లిదండ్రులకు విషయం చెప్పారు. పెద్దల సమక్షంలో సయోధ్య చేసినా ఎటువంటి మార్పు రాలేదు. భర్త మన్సూర్‌బాషా, ఆయన కుటుంబీకులపై కోడుమూరు పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై డీవై స్వామి తెలిపారు.

సంక్షిప్త సమాచారం

కౌతాళం, న్యూస్‌టుడే: మంత్రాలయం నియోజకవర్గ తెదేపా బాధ్యుడిని మార్చాలంటూ కౌతాళం మండలానికి చెందిన సీనియర్ తెదేపా నాయకుడు సుబ్రమణ్యంరాజు డిమాండు చేశారు. బుధవారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.. పార్టీ అధిష్ఠానం కార్యకర్తల స్థితిగతులను తెలుసుకోవాలని అన్నారు.

ఎమ్మిగనూరు, న్యూస్‌టుడే: పట్టణంలోని డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ భవన నిర్మాణం సమస్యను అధికారులు తక్షణమే పరిష్కరించాలని అంబేద్కర్ భవన నిర్మాణ కమిటీ, దళిత బహుజన జేఏసీ కన్వీనర్ నరసప్ప డిమాండు కోరారు. తహసీల్దార్ కార్యాలయంలో బుధవారం డిప్యూటీ తహసీల్దార్ వీరేంద్రగౌడ్‌కు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో కీర్తనసింగ్, భీమన్న, ప్రసన్న, తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మిగనూరు గ్రామీణం, న్యూస్‌టుడే: విజయవాడలోని కాంగ్రెస్ కార్యాలయంలో బుధవారం నియోజకవర్గ బాధ్యుడు కాశీంవలి, ఎన్ఎస్‌యూఐ జిల్లా అధ్యక్షు వీరేష్‌యాదవ్ వైఎస్ షర్మిలను కలిశారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలో ఓటు చోరీ కార్యక్రమం కింద సేకరించిన 31వేల ప్రతులను అందజేశారు.

(c) eenadu

కర్నూలు

•కర్నూలు •పాణ్యం

ట్రిపుల్ ఐటీ ఉద్యోగుల ప్రతిభ

కర్నూలు విద్య, న్యూస్‌టుడే : ట్రిపుల్ ఐటీ డీఎంకు చెందిన ఉద్యోగులు వివిధ క్రీడల్లో ప్రతిభ చూపి పతకాలు సాధించినట్లు రిజిస్ట్రారు రాజ్‌కుమార్ తెలిపారు. దేశవ్యాప్తంగా ఉన్న ట్రిపుల్ ఐటీ ఎంప్లాయీస్ స్పోర్ట్స్ మీట్-25ను గ్వాలియర్‌లోని ట్రిపుల్ డీఎంలో ఈనెల 1 నుంచి 4వ తేదీ వరకు నిర్వహించినట్లు చెప్పారు. ఇందులో తమ కళాశాలకు చెందిన బోధన, బోధనేతర సిబ్బంది పాల్గొని 74 పతకాలు సాధించినట్లు వెల్లడించారు. క్రీడల్లో రాణించిన ఉద్యోగులను బుధవారం అభినందించారు.

పతకాలు అందుకున్న ఉద్యోగులు

నాలుగు మండలాల్లో తేలికపాటి వర్షం

కర్నూలు సచివాలయం, న్యూస్‌టుడే : జిల్లాలో మంగళవారం నుంచి బుధవారం ఉదయం వరకు దేవనకొండలో 14.0 మిల్లీమీటర్ల వర్షం కురిసింది. గోనెగండ్ల 3.2, ఆలూరు 2.4, ఓర్వకల్లు 1.0 చొప్పున నాలుగు మండలాల్లో మొత్తం 20.6 మి.మీ వర్షపాతం నమోదైంది. ఈనెల సాధారణ వర్షపాతం 29.0 మి.మీ కాగా ఇప్పటి వరకు 11.4 మి.మీ రికార్డయింది.

మేమున్నాం.. మీకు తోడుగా.. (10 AM TO 1 PM)
కర్నూలు : 80085 52632
కర్నూలు గ్రామీణ : 85000 05408
ఓర్వకల్లు : 63004 66875

కర్నూలు నగరపాలక సంస్థ ?: వాసవీనగర్, గీతా నగర్‌లలో మురుగు కాలువలు పూడిపోయాయి. వ్యర్థాలు తొలగించి శుభ్రం చేయాలి. - స్థానికులు

?: జోహరాపురం వీధుల్లో వీధిదీపాలు వెలగడం లేదు. రాత్రిళ్లు ప్రయాణం కష్టంగా ఉంది. - స్థానికులు

✔: సిబ్బందికి సూచించి కాలువలు శుభ్రం చేయిస్తాం. వీధిదీపాలను బాగు చేస్తాం. - నగరపాలక అధికారులు

అదనపు పోలింగ్ కేంద్రాల ఏర్పాటు

కర్నూలు నగరపాలక సంస్థ, న్యూస్‌టుడే : కర్నూలు నియోజకవర్గ పరిధిలో అదనపు పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నట్లు నియోజకవర్గ ఆర్వో, నగరపాలక కమిషనర్ పి.విశ్వనాథ్ తెలిపారు. నగరపాలక కార్యాలయంలో బుధవారం ఆయన రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ప్రస్తుతం ఉన్న 258 పోలింగ్ కేంద్రాలకు అదనంగా మరో 60 కేంద్రాల ఏర్పాటుకు రూపొందించిన ప్రతిపాదనలపై చర్చించారు.

తెదేపాది టికెట్లమ్ముకునే సంస్కృతి కాదు

కర్నూలు సచివాలయం, న్యూస్‌టుడే : తెలుగుదేశం పార్టీకి కాని టీజీ కుటుంబానికి కాని డబ్బులకు టికెట్లు అమ్ముకోవాల్సిన అవసరం లేదని, పార్టీలో ఆ సంస్కృతి లేదని రాష్ట్ర పరిశ్రమలశాఖ మంత్రి టీజీ భరత్ బుధవారం ఒక ప్రకటనలో స్పష్టం చేశారు. కార్పొరేషన్ ఎన్నికల్లో పార్టీకి డిపాజిట్లు ఇస్తేనే టికెట్లు ఇస్తారన్న వదంతులపై ఆయన స్పందించారు. ఇలాంటి తప్పుడు ప్రచారాలను ఎవరూ నమ్మొద్దని హితవుపలికారు. వార్డుల్లో సమస్యలు పరిష్కరిస్తూ ప్రజల్లో నమ్మకం పొందిన వారికే టికెట్లు కేటాయిస్తామన్నారు. కార్పొరేటర్ టికెట్ ఇచ్చే ముందు సర్వేలు చేయించి, అందులో మొదటి స్థానంలో ఉన్న వారికే అవకాశం ఇవ్వనున్నట్లు స్పష్టం చేశారు. కార్పొరేటర్‌గా పోటీ చేసేందుకు అర్హత డబ్బు కాదని, ప్రజల మనసు గెలిచిన వారికే టికెట్లు ఇస్తామన్నారు.

సిబ్బందికి వేళాకోళం.. సేవలకు గ్రహణం

◆ సచివాలయాలపై కొరవడిన పర్యవేక్షణ
◆ హాజరు వేసి వెళ్లిపోతున్న ఉద్యోగులు

ఇది 19వ వార్డులోని సోమిశెట్టినగర్‌లో ఉన్న 48వ సచివాలయం. ఇక్కడ పదిమంది సిబ్బంది అవసరం కాగా ఐదుగురినే నియమించారు. వారిలో బుధవారం మధ్యాహ్నం 3 గంటల సమయంలో వార్డు ఆరోగ్య కార్యదర్శి, మహిళా పోలీస్ మాత్రమే సచివాలయంలో ఉన్నారు. ఇద్దరు కార్పొరేషన్ కార్యాలయానికి వెళ్లారని, మరొకరు సెలవులో ఉన్నట్లు సిబ్బంది తెలిపారు.

❑ కల్లూరు పట్టణం 31వ వార్డులోని 78వ సచివాలయంలో బుధవారం ఇద్దరూ సచివాలయ సిబ్బంది మాత్రమే ఉన్నారు. ఉదయం వేళలో ఇన్‌ఛార్జి వార్డు వెల్ఫేర్ సెక్రెటరీ, డెటా ఎంట్రీ ప్రాసెసింగ్ సెక్రెటరీ మాత్రమే వచ్చారు. ఎనిమిది మంది ఉండాల్సిన సచివాలయంలో అమినిటీ, శాటినేషన్ సెక్రెటరీ పోస్టులు ఖాళీగా ఉన్నాయి. వీఆర్వో, అడ్మిన్, మహిళా పోలీసు సిబ్బంది ఐచ్ఛిక సెలవులో ఉన్నట్లు అక్కడి సిబ్బంది తెలిపారు. ఏఎన్ఎం టీకాలు వేసేందుకు క్షేత్రస్థాయికి వెళ్లారని చెప్పారు.

వార్డు సచివాలయాలపై అధికారుల పర్యవేక్షణ కొరవడింది. దీంతో ఏ సచివాలయానికి వెళ్లినా ఒకరిద్దరు సిబ్బంది మాత్రమే అందుబాటులో ఉంటున్నారు. మిగిలిన వారు ఎక్కడికి వెళ్లారో తెలియని పరిస్థితి. సమయపాలన పాటించే వారే కరవయ్యారు. సిబ్బంది ఎప్పుడొస్తారో.. ఎప్పుడు వెళ్తారో తెలియడం లేదని ప్రజలు వాపోతున్నారు. సిబ్బందిపై నియంత్రణ కరవైంది. ప్రజలకు సేవలు సక్రమంగా అందేలా చూడాలన్న లక్ష్యంతో.. పలు సచివాలయాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేశారు. ప్రస్తుతం అవి కూడా పని చేయకపోవడంతో ఉద్యోగులు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారు. ఫలితంగా ఎన్నిసార్లు సచివాలయాల చుట్టూ తిరిగినా పనులు జరగడం లేదని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. – న్యూస్‌టుడే, కర్నూలు నగరపాలక సంస్థ, సచివాలయం, నగరం

అన్నిచోట్లా ఖాళీ కుర్చీలే

కర్నూలు నగరంలో 52 వార్డులు ఉన్నాయి. వీటి పరిధిలో 136 సచివాలయాలు ఉండగా ఇందులో 900 నుంచి 1000 వరకు సిబ్బంది ఉన్నట్లు అధికారులు చెబుతున్నారు. బుధవారం ఐచ్ఛిక సెలవు ఉండటంతో చాలామంది లీవ్‌లో ఉన్నారు. 625 మంది హాజరు నమోదు చేసుకున్నారు. వీరిలో కూడా అత్యధికులు సచివాలయాల్లో లేకపోవడం గమనార్హం. దీంతో ఖాళీ కుర్చీలు దర్శనమిచ్చాయి. ఒకరిద్దరు ఉద్యోగులు మాత్రమే కనిపించారు. సిబ్బంది లేకపోవడంతో వివిధ అవసరాలపై సచివాలయాలకు వచ్చిన ప్రజలు నిరాశతో వెనుదిరగాల్సి వచ్చింది.

పరిశీలన

ఇది కల్లూరు పట్టణ పరిధిలోని 75వ వార్డు సచివాలయం. ఇందులో బుధవారం వీఆర్వో, అడ్మిన్, పోలీసు మాత్రమే కార్యాలయానికి వచ్చారు. మిగతా వారు సెలవులో ఉన్నట్లు వీఆర్వో వెల్లడించారు. సిబ్బంది లేకపోవడంతో వివిధ పనులపై వచ్చిన ప్రజలు నిరాశగా వెనుదిరిగారు.

వీకర్‌సెక్షన్ కాలనీలోని లక్ష్మీపురంపేట 97వ సచివాలయంలో ఏడుగురు ఉద్యోగులు ఉండగా.. ఐదుగురు హాజరయ్యారు. ఆరోగ్య కార్యదర్శి మాత్రమే సచివాలయంలో ఉండగా.. మిగతా వారు కొలం సర్వేకి వెళ్లినట్లు ఆరోగ్య కార్యదర్శి తెలిపారు.

❑ ఎన్టీఆర్ నగర్‌లోని 107వ వార్డు సచివాలయంలో 9 మంది ఉద్యోగులు ఉండగా ముగ్గురు మాత్రమే ముఖ హాజరు వేశారు. ఒకరు సెలవులో ఉన్నారు. మిగిలిన వారు సచివాలయంలో లేరు. దీంతో ఖాళీ కుర్చీలు దర్శనమిచ్చాయి.

❑ శ్రీనివాసనగర్ 90వ సచివాలయంలో ఏడుగురికి ఐదుగురు సిబ్బంది హాజరు వేశారు. ఇద్దరు మాత్రమే సచివాలయంలో ఉండగా.. మిగతా ముగ్గురు ఎటెళ్లారన్న సమాచారం లేదు.

విద్యార్థులకు పుస్తకాలు అందజేస్తున్న అతిథులు

అభ్యసన సామగ్రి పంపిణీ

కర్నూలు సచివాలయం, న్యూస్‌టుడే : కర్నూలులోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల (ఉర్దూ) ప్రాంగణంలో ఉర్దూ మాధ్యమం పదో తరగతి విద్యార్థులకు బుధవారం అభ్యసన సామగ్రి పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. జిల్లా మైనారిటీ వెల్ఫేర్ సంక్షేమాధికారిణి సబీహా పర్వీన్, హజ్ కమిటీ రాష్ట్ర కార్యదర్శి సూరి మన్సూర్ అలీఖాన్ విద్యార్థులకు మెటీరియల్ అందజేశారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు పుష్ప రాజ్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఓర్వకల్లు ఎంపీడీవోగా నాగ అనసూయ

ఓర్వకల్లు, న్యూస్‌టుడే : ఓర్వకల్లు ఎంపీడీవోగా నాగ అనసూయ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ ఎంపీడీవోగా పనిచేస్తున్న శ్రీనివాసులు నంద్యాల జిల్లా డ్వామా అకౌంట్ ఆఫీసర్‌గా బదిలీపై వెళ్లారు. ఆయన స్థానంలో గోస్పాడు డిప్యూటీ ఎంపీడీవోగా పని చేస్తున్న నాగ అనసూయను ఇక్కడ నియమించారు. బాధ్యతలు స్వీకరించిన ఆమెను తెదేపా జిల్లా ఉపాధ్యక్షుడు మోహన్‌రెడ్డి, మండల కన్వీనర్ గోవిందరెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు.

ముఖ్యమంత్రి దృష్టికి కళాకారుల సమస్యలు

కర్నూలు నగరం, న్యూస్‌టుడే : కళాకారుల సమస్యలను ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు తనవంతు కృషి చేస్తానని నంద్యాల ఎంపీ డా.బైరెడ్డి శబరి హామీ ఇచ్చారు. స్థానిక టీజీవీ కళాక్షేత్రంలో నిర్వహిస్తున్న కర్నూలు ఉత్సవ్‌లో భాగంగా ఐదోరోజు బుధవారం సాయంత్రం నిర్వహించిన కార్యక్రమానికి ఎంపీ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం కళారంగానికి ప్రాధాన్యం ఇస్తోందని, జిల్లాలోని కళాకారులకు అండగా ఉంటామన్నారు. కళాక్షేత్రంలో ఏర్పాటు చేసిన ఫొటో ప్రదర్శనను పరిశీలించారు. అనంతరం కళాకారులను ఎంపీ శబరి, కళాక్షేత్రం అధ్యక్షుడు పత్తి ఓబులయ్య, సభ్యులు గాండ్ల లక్ష్మన్న, యాగంటీశ్వరప్ప, రాజారత్నం, వెంకటేశ్వరరావు, సీవీ రెడ్డి తదితరులు సత్కరించారు.

కళాకారులను సత్కరిస్తున్న నంద్యాల ఎంపీ బైరెడ్డి శబరి, పత్తి ఓబులయ్య తదితరులు

ప్రకృతి వ్యవసాయం ప్రయోజనకరం

పెద్దటేకూరు (కల్లూరు గ్రామీణ), న్యూస్‌టుడే : ప్రకృతి వ్యవసాయంతో రైతులకు అనేక ప్రయోజనాలు కలుగుతాయని కలెక్టర్ డా.ఎ.సిరి తెలిపారు. కల్లూరు మండలం పెద్దటేకూరు, తడకనపల్లె గ్రామాల్లో బుధవారం పొలం పిలుస్తోంది కార్యక్రమాలు నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన కలెక్టర్ వివిధ పంటలను పరిశీలించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ప్రకృతి వ్యవసాయ పద్ధతుల్లో సాగు చేయడం వల్ల ఖర్చులు తగ్గి, నేల సారవంతం అవుతుందన్నారు. నీరు అందుబాటులో ఉన్న పొలాల్లో కూరగాయల వంటి తక్కువ పెట్టుబడి పంటలు వేస్తే మంచి ఆదాయం వస్తుందన్నారు. శనగ, మొక్కజొన్న పంటలను పరిశీలించి రైతులతో మాట్లాడారు. అనంతరం తడకనపల్లె గ్రామంలోని పశు వసతిగృహాన్ని సందర్శించారు. పాల ఉత్పత్తి, కోవా తయారీ విధానాలను అధికారులు కలెక్టర్‌కు వివరించారు. కార్యక్రమంలో జిల్లా వ్యవసాయాధికారిణి వరలక్ష్మి, మండలస్థాయి అధికారులు పాల్గొన్నారు.

తడకనపల్లెలో మొక్కజొన్న పంటను పరిశీలిస్తున్న కలెక్టర్ డా.సిరి

మంత్రి లోకేశ్‌ను కలిసిన తెదేపా నేతలు

కర్నూలు సచివాలయం, న్యూస్‌టుడే : ఉమ్మడి కర్నూలు జిల్లా డీసీఎంఎస్ ఛైర్మన్, రాష్ట్ర బీసీ సంఘం అధ్యక్షుడు వై.నాగేశ్వరరావు యాదవ్ మంగళగిరిలోని తెదేపా కార్యాలయంలో బుధవారం రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్, పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావులను మర్యాదపూర్వకంగా కలిశారు. డీసీఎంఎస్ సమస్యలను మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. కూటమి ప్రభుత్వంలో ఆర్యవైశ్యులకు విశేషమైన గుర్తింపు లభిస్తుందని

● రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ డైరెక్టర్ నాగేంద్ర మంత్రి లోకేశ్‌ను కలిశారు. వాసవీ మాత జన్మ స్థలమైన పశ్చిమగోదావరి జిల్లా పెనుగొండ పేరును వాసవి పెనుగొండగా మార్పు చేయడం పట్ల సీఎం చంద్రబాబు, ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, మంత్రి నారా లోకేశ్‌లకు కృతజ్ఞతలు తెలిపారు. పత్తికొండ మండల తెదేపా పరిశీలకుడు వై.రామేశ్వరరెడ్డి కూడా మంత్రిని మర్యాదపూర్వకంగా కలిశారు.

● విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ ఛైర్‌పర్సన్ కుమ్మరి పార్వతమ్మ రాష్ట్ర బీసీ సంక్షేమశాఖ మంత్రి సవితమ్మను అమరావతిలో కలిశారు. 26 సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని సమర్పించారు.

మంత్రి నారా లోకేశ్‌తో డీసీఎంఎస్ ఛైర్మన్ వై.నాగేశ్వరరావు యాదవ్

ఇస్కాన్ ఆలయంలో దీపాల అలంకరణలో బలభద్ర, సుభద్ర, జగన్నాథుడు

మణికంఠ అయ్యప్ప గుడి వద్ద కార్తిక దీపాలు వెలిగిస్తున్న మహిళలు

పాతబస్తీలోని శిర్డీసాయి ఆలయం వద్ద జ్వాలా తోరణాన్ని దర్శించుకుంటున్న భక్తజనం

కార్తిక దీపాలు.. ఆధ్యాత్మిక వెలుగులు

లలితాపీఠంలో సామూహిక సత్యనారాయణస్వామి వ్రతం

కార్తిక పౌర్ణమిని పురస్కరించుకుని కర్నూలు నగరంలో బుధవారం ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి. మహిళలు ఉపవాసాలు ఉండి దీపాలు వెలిగించి మొక్కులు తీర్చుకున్నారు. వినాయక ఘాట్ కేసీ కాలువ వద్ద రాత్రి లక్ష దీపోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. వేలాది మంది మహిళలు తరలివచ్చి కేసీ కాలువలో దీపాలు వదిలారు. నగరంలోని పలు ఆలయాల్లో జ్వాలా తోరణోత్సవం దేదీప్యమానంగా జరిగింది. అశోక్ నగర్, నెహ్రూ నగర్, దేవనగర్ తదితర ఆలయాల్లో సామూహిక సత్యనారాయణస్వామి వ్రతాలు నిర్వహించారు. ఓర్వకల్లు మండలం కాల్వబుగ్గలోని బుగ్గ రామేశ్వర ఆలయంలో పెద్ద సంఖ్యలో భక్తులు పూజలు చేశారు. మహిళలు కార్తిక దీపాలు వెలిగించి మొక్కులు తీర్చుకున్నారు.

– న్యూస్‌టుడే, కర్నూలు ఆధ్యాత్మికం, ఓర్వకల్లు

కాల్వబుగ్గ రామేశ్వరాలయంలో దీపాలు వెలిగిస్తున్న భక్తులు

కేసీ కాలువ నీటిలో దీపాలు వదులుతున్న మహిళలు

బుగ్గ రామేశ్వరుడికి అభిషేకాలు నిర్వహిస్తున్న భక్తులు

పోటీతత్వం.. విజయానికి మార్గం

కర్నూలు విద్య, న్యూస్‌టుడే : విద్యార్థులు పోటీతత్వాన్ని అలవర్చుకుంటే జీవితంలో ఉన్నత శిఖరాలకు చేరుకుంటారని ప్రిన్సిపల్ భానుప్రకాష్ పేర్కొన్నారు. నగరంలోని సుంకేసుల రోడ్డులో ఉన్న సెయింట్ జోసెఫ్ జూనియర్ కళాశాలలో 'ఈనాడు' ప్రతిభా పాటవ పోటీల్లో భాగంగా బుధవారం చిత్రలేఖన పోటీలు జరిగాయి. విద్యార్థులు ప్రకృతి అందాలపై చిత్రాలు గీశారు. మొదటి మూడు స్థానాల్లో నిలిచిన రీనా మన్సూర్, ప్రణీత్, మేరీకి ప్రిన్సిపల్, అధ్యాపకులు బహుమతులు అందజేశారు.

విజేతలతో సెయింట్ జోసెఫ్ కళాశాల అధ్యాపకులు

కర్నూలు విద్య, న్యూస్‌టుడే : చదువుతో పాటు పోటీల్లో పాల్గొంటే మెదడు చురుగ్గా పని చేస్తుందని ప్రిన్సిపల్ సురేంద్రనాథ్‌రెడ్డి పేర్కొన్నారు. అబ్బాస్‌నగర్‌లోని శ్రీకృష్ణ జూనియర్ కళాశాలలో 'ఈనాడు' ఆధ్వర్యంలో బుధవారం చిత్రలేఖన పోటీలు జరిగాయి. జె.సోని, ఎస్.సానియా తబస్సుం, బి.కుమారి ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచి బహుమతులు అందుకున్నారు.

బహుమతులు అందుకున్న శ్రీకృష్ణ కళాశాల విజేతలు →

కల్లూరు గ్రామీణ, న్యూస్‌టుడే : 'ఈనాడు' ప్రతిభా పాటవ పోటీల్లో భాగంగా నగరంలోని చిన్నరంగరాజు వీధిలో ఉన్న లిటిల్ స్కాలర్స్ ఇంగ్లిష్ మీడియం పాఠశాలలో బుధవారం చిత్రలేఖనం పోటీలు జరిగాయి. షేక్ సమ్రీన్ (పదో తరగతి), షేక్ ఆయిషా సానియా (ఏడో తరగతి), షేక్ అర్షియా (ఎనిమిదో తరగతి) ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచారు. వీరికి కరస్పాండెంట్ మహమ్మద్ రఫీక్ అహ్మద్ బహుమతులు అందజేశారు.

విజేతలతో లిటిల్ స్కాలర్స్ పాఠశాల కరస్పాండెంట్ రఫీక్ అహ్మద్

మోస్తరు వర్షం.. నగరం జలమయం

నగరంలో బుధవారం సాయంత్రం 15 నిమిషాల పాటు వర్షం కురిసింది. గాయత్రీ ఎస్టేట్, బిర్లాగేట్, కృష్ణానగర్, కల్లూరు తదితర ప్రాంతాల్లో ఓ మోస్తరు వాన కురిసింది. ప్రధాన రహదారులపై వర్షంనీరు, మురుగునీరు ప్రవహించాయి. కృష్ణానగర్ ఐటీసీ ప్రాంతంలో జాతీయ రహదారి సర్వీసు రోడ్డు కాలువను తలపించింది. కృష్ణానగర్‌లో మురుగు కాలువలు పొంగిపొర్లాయి. వర్షంనీరు, మురుగు రోడ్లపై పారడంతో రాకపోకలు సాగించేందుకు స్థానికులు ఇబ్బందులు ఎదుర్కొన్నారు.

– న్యూస్‌టుడే, కర్నూలు సచివాలయం

పూల మార్కెట్లో దళారుల దౌర్జన్యం

కర్నూలు సచివాలయం, న్యూస్‌టుడే : కర్నూలు నగరంలోని పాతబస్టాండులో ఉన్న పూల మార్కెట్లో పూలు విక్రయించేందుకు వచ్చిన ఓ రైతును బుధవారం అక్కడి దళారులు అడ్డుకొని దౌర్జన్యం చేశారు. పూలు అమ్ముకోవాలంటే తమకు రూ.80 వేలు డబ్బులు చెల్లించాలని డిమాండ్ చేశారు. రైతు ఒక్కడే కావడంతో దళారులదే మాటే నెగ్గింది. పూల మార్కెట్‌లో పెద్ద మోసం జరుగుతోందని, ఇక్కడ పెద్ద మాఫియా ఉందని రైతు వాపోయారు. దళారులు సమూహంగా ఏర్పడి రైతులను భయపెడుతూ.. వినియోగదారులకు మోసం చేస్తున్నారని స్థానికులు వాపోయారు. అధికారులు స్పందించి రైతులకు తాము పండించిన పూలను అమ్ముకునే స్వేచ్ఛ కల్పించాలని కోరుతున్నారు.

సమస్యల పరిష్కారానికి నిరంతర పోరాటం

కర్నూలు సచివాలయం, న్యూస్‌టుడే : జిల్లాలోని జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం నిరంతర పోరాటాలు చేయడమే ఏపీడబ్ల్యూజేఎఫ్ లక్ష్యమని ఆ సంఘం రాష్ట్ర కార్యదర్శి మద్దిలేటి, రాష్ట్ర సభ్యుడు గోరంట్లప్ప పేర్కొన్నారు. కలెక్టరేట్‌లోని సమాచారశాఖ కార్యాలయం ఆవరణలో బుధవారం ఏపీడబ్ల్యూజేఎఫ్ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. నగర అధ్యక్ష, కార్యదర్శులు ఎం.శివశంకర్, ఎర్రమల అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో సమాచారశాఖ డీడీ జయమ్మ కేక్ కోశారు.

గోడపత్రాల విడుదల

కర్నూలు వెంకటరమణ కాలనీ, న్యూస్‌టుడే : ఈనెల 18న ఆదోనిలో నిర్వహించే పత్తి రైతుల రాష్ట్ర సమ్మేళనాన్ని అన్నదాతలు జయప్రదం చేయాలని రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి దంబోళం శ్రీనివాసరావు పిలుపునిచ్చారు. స్థానిక సీపీఐ కార్యాలయంలో బుధవారం కార్యక్రమానికి సంబంధించిన గోడపత్రాలు విడుదల చేశారు.

కర్నూలు వెంకటరమణ కాలనీ, న్యూస్‌టుడే : స్థానిక సీపీఐ కార్యాలయంలో ఈనెల 8న ఏఐటీయూసీ జిల్లా జనరల్ బాడీ సమావేశం నిర్వహిస్తున్నట్లు ఆ సంఘం జిల్లా కార్యదర్శి మునెప్ప బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.

గుర్తు తెలియని మహిళ మృతి

కర్నూలు నేరవిభాగం, న్యూస్‌టుడే : కర్నూలులోని ప్రభుత్వ ఆసుపత్రి వద్ద ఫుట్‌పాత్‌పై బుధవారం ఓ గుర్తు తెలియని మహిళ (55) మృతి చెందారు. సమాచారం అందుకున్న కర్నూలు మూడో పట్టణ పోలీసులు మృతదేహాన్ని పరిశీలించారు. ఆమె అనారోగ్యంతో మృతి చెందినట్లు భావిస్తున్నారు. మృతురాలి వివరాలు తెలియకపోవడంతో పోలీసులు ఆరా తీస్తున్నారు.

దారంతా ధూళి.. ఎలా ప్రయాణించాలి?

● కల్లూరులో అపరిశుభ్రంగా మారిన ప్రధాన రహదారులు

కర్నూలు సచివాలయం, న్యూస్‌టుడే : నగరపాలక సంస్థ యంత్రాంగం కల్లూరు కాలనీల పట్ల తీవ్ర వివక్ష చూపుతోంది. కల్లూరు అర్బన్ ప్రాంతం నగరపాలకలో అంతర్భాగమైనప్పటికీ.. ఇక్కడ ఎలాంటి అభివృద్ధి, నిర్వహణ పనులు చేపట్టడం లేదని ఈ ప్రాంత ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. బళ్లారి చౌరస్తా నుంచి వై.జంక్షన్ వరకు, వై.జంక్షన్ నుంచి వీకర్‌సెక్షన్ కాలనీ, ఆదిత్యనగర్, ఎల్.పేట వరకు, కల్లూరు చెన్నమ్మ కూడలి నుంచి కల్లూరు పారిశ్రామికవాడ, అక్కడి నుంచి ముజఫర్ నగర్, పందిపాడు వరకు ప్రధాన రహదారులు దుమ్ము ధూళితో నిండిపోయాయి. నెలలో ఒకట్రెండు సార్లు కూడా ఈ రోడ్లను శుభ్రం చేయడం లేదని ప్రజలు చెబుతున్నారు. దీంతో భారీ వాహనాల రాకపోకలతో రోడ్లపై దుమ్ము లేస్తోంది. ఎదురుగా వచ్చే వాహనాలు కనిపించని పరిస్థితి. ధూళి కణాలు కళ్లలోపడి వాహనదారులు ప్రమాదాలకు గురవుతున్నారు.

◆ కర్నూలు నియోజకవర్గం పరిధిలోని ప్రధాన రహదారులను పారిశుద్ధ్య సిబ్బంది ప్రతిరోజు రాత్రివేళల్లో శుభ్రం చేస్తున్నారు. కల్లూరు పరిధిలోని రోడ్లను మాత్రం పట్టించుకోవడం లేదు. బళ్లారి చౌరస్తా నుంచి వై.జంక్షన్ వరకు వారంలో ఒకసారి కూడా ఊడ్చడం లేదు. ఎప్పుడైనా నెలలో ఒకట్రెండు రోజులు ఊడ్చినా పైపైన శుభ్రం చేస్తున్నారు.

◆ కల్లూరు చెన్నమ్మ కూడలి నుంచి ముజఫర్‌నగర్, పందిపాడు వరకు రోడ్లపై దుమ్ము పేరుకుపోయింది.

బళ్లారి చౌరస్తా సమీపంలో దుమ్ములోనే వాహనాల రాకపోకలు

◆ బళ్లారి చౌరస్తా నుంచి వై.జంక్షన్ వరకు ప్రధాన రహదారికి ఇరువైపులా దుమ్ములో రాకపోకలు సాగించలేని పరిస్థితి నెలకొందని ద్విచక్ర వాహనదారులు వాపోతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి నిత్యం రద్దీగా ఉండే ఈ రహదారులను శుభ్రం చేయించాలని వాహనదారులు కోరుతున్నారు.

(c) eenadu

తల్లిడిల్లిన ప్రాణం

నంద్యాల నేరవిభాగం, న్యూస్‌టుడే: నంద్యాల సర్వజన ఆసుపత్రిలో వారం రోజుల వ్యవధిలో ఇద్దరు బాలింతలు మృతి చెందడం కలకలం రేపుతోంది. బిలకలగూడూరుకు చెందిన సుహాని మంగళవారం సిజేరియన్ చేశారు. సాయంత్రానికి రక్తస్రావం ఎక్కువ కావడంతో మందులు ఇచ్చారు. ఆ తర్వాత కొద్ది సేపటికే గుండెపోటు రావడంతో మృతిచెందారు. బుధవారం ఉదయం మరో ఇద్దరు మహిళలకు సిజేరియన్ చేసిన తర్వాత సాయంత్రానికి రక్తస్రావం కావడంతో మెరుగైన చికిత్స కోసం కర్నూలుకు రెఫర్ చేశారు. ఉదయం శస్త్రచికిత్స చేస్తే.. సాయంత్రానికి గర్భసంచి ముడుచుకోక పోవడంతో రక్తస్రావం ఎక్కువై మరింత ఇబ్బందులు పడుతున్నారు. వైద్యులు అన్ని పరీక్షలు చేసినప్పటికీ ఫలితం లేకపోవడంతో గమనార్హం. రక్తస్రావం తగ్గడానికి ఆసుపత్రిలో ఉండే అన్ని రకాల మందులను అందిస్తున్నారు. అయినప్పటికీ మహిళలలో రక్తస్రావం తగ్గడం లేదు. దీంతో మెరుగైన చికిత్స కోసం కర్నూలుకు తరలించాల్సి వస్తోంది. ఎందుకు ఈ సమస్య వస్తోందో వైద్యాధికారులు పర్యవేక్షిస్తున్నారు. మందులు పనిచేయడం లేదా? మహిళలకే సమస్యలు ఉన్నాయా? అనే అంశంపై విచారణ చేస్తున్నట్లు గైనిక్ హెచ్‌వోడీ డా.పద్మజ తెలిపారు.

పొంగిన వాగులు.. ఆగిన రాకపోకలు

అవుకు మండలంలో బుధవారం భారీ వర్షం కురిసింది. కురిసిన వర్షానికి కొండమీద పల్లెల్లో వాగులు, వంకలు పొంగి పొర్లాయి. ఉప్పలపాడు దగ్గర కాల్వకట్టవాగు పొంగడంతో 2 గంటల సేపు వాహనాల రాకపోకలు స్తంభించాయి. పలు పంటలకు నష్టం వాటిల్లింది. కొండమీది గ్రామాల్లో శనగ విత్తనం వేయగా మొలక వచ్చే పరిస్థితి లేదని రైతులు ఆవేదన చెందుతున్నారు. ప్రభుత్వం స్పందించాలని కోరుతున్నారు.

– న్యూస్‌టుడే, అవుకు

అమ్మే కంటి రెప్ప

'కంటి'కి రెప్పలా కాపాడుతోంది.. చీకటి దారుల్లో వెలుగు పంచుతోంది.. నాన్న దూరమైనా వేలు పట్టి నడిపిస్తోంది.. 'అందమైన' జీవితంలో ఆనందం నింపుతోంది.. అష్టాకష్టాల కడలి ఈదుతూనే పిల్లల భారం మోస్తోంది. అంధులైన ఇద్దరు పిల్లలతో బతుకు బండి లాగుతోంది. ఆత్మస్థైర్యంతో ఆదర్శనీయస్తు.. అక్షర జ్ఞానం పంచేందుకు పరితపిస్తోంది. పత్తికొండ పట్టణానికి చెందిన మహబూబ్‌బాషా, సారాబీ దంపతులకు కుమారుడు ఉస్మాన్‌గని, కుమార్తె హసీనాబేగం ఉన్నారు. పుట్టుకతోనే ఇద్దరూ చూపు కోల్పోయారు. మహబూబ్‌బాషా స్థానిక గ్రామ పంచాయతీ కార్యాలయం నీటి సరఫరా విభాగంలో ఒప్పంద కార్మికునిగా పనిచేసేవారు. వచ్చే వేతనం ఇల్లు గడవడానికే కష్టంగా ఉండేది. ఎలాగైనా చూపు రావాలనే ఉద్దేశంతో.. అన్ని రకాల పరీక్షలు, చికిత్సలు చేయించారు. ఎలాంటి ఫలితం లేకపోయింది. మహబూబ్‌బాషా 2022లో అనారోగ్యంతో మృతి చెందారు. కుటుంబ భారంతో పాటు పిల్లల పోషణ సారాబీ భుజాన వేసుకున్నారు. భర్త మరణం తర్వాత ఆమె స్థానిక భవిత కేంద్రంలో ఆయాగా పనిలో చేరారు. తనను ఎన్ని కష్టాలు చుట్టుముట్టినా.. పిల్లలకు చదువు చెప్పించి, ఉన్నతంగా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో ముందుకు సాగుతున్నారు. చూపులేని ఇద్దరు పిల్లలను నంద్యాలలోని జీవనజ్యోతి అంధుల పాఠశాలలో చదివిస్తున్నారు. కుమారుడు ఇంటర్మీడియట్, కుమార్తె తొమ్మిదో తరగతి చదువుతున్నారు.

– న్యూస్‌టుడే, పత్తికొండ

నియంత్రికల్లో నిలువు దోపిడీ

■ బిగింపులో అధికారుల మాయాజాలం

నంద్యాల పట్టణం, పాణ్యం, న్యూస్‌టుడే: విద్యుత్తు నియంత్రికల బిగింపులో సంబంధిత శాఖ అధికారులు మాయ చేస్తున్నారు. వినియోగదారుల అవసరం, అవగాహన లేమి విద్యుత్తు శాఖ అధికారులకు కాసులు కురిపిస్తోంది. కొత్తవి బిగించకుండా.. ఉమ్మడి జిల్లాలో గోదాముల్లో మూలన పడి ఉన్న వాటిని పాతవి తీసుకొచ్చి అమర్చారు. ఇందులో విద్యుత్తు శాఖకు చెందిన కొందరు ఉద్యోగుల పాత్ర ఉన్నట్లు తెలుస్తోంది. కొన్నిచోట్ల వినియోగదారుడిని ఏమార్చి వీటిని ఏర్పాటు చేయగా మరికొన్నిచోట్ల వినియోగదారుని అంగీకారంతోనే బిగించారు. విద్యుత్తు శాఖ లెక్కల్లో మాత్రం కొత్త బిగించినట్లే పద్దులు రాసుకున్నారు.

రూ.20 కోట్ల వరకు పక్కదారి

నంద్యాలలో ఓ వాణిజ్య ప్రాంతంలో 25 కేవీ నియంత్రిక కోసం వినియోగదారుడు దరఖాస్తు చేస్తే పాతది ఏర్పాటు చేయడంతో గందరగోళం నెలకొంది. వినియోగదారుడు అధికారులతో వాగ్వాదానికి దిగగా పాతది తొలగించి కొత్తది ఏర్పాటు చేశారు. ఈ లెక్కన రూ. 4.25 కోట్ల విలువ చేసే 25 కేవీ నియంత్రికలు, రూ. 16 కోట్ల విలువ చేసే 16 కేవీ నియంత్రికలు దారి మళ్లాయనే ఆరోపణలు ఉన్నాయి.

ఆ వివరాలు ఎక్కడా

నియంత్రికను ఎక్కడైనా బిగిస్తే ఆ వివరాలు మొత్తం ఆన్‌లైన్‌లో నమోదు అవుతాయి. నియంత్రిక సంఖ్య, తేదీ, ఇతర వివరాలు ఉంటాయి. ఒకవేళ పాత నంబరు ఇస్తే ఆ వివరాలు బయటకు వస్తాయి. కానీ ఉమ్మడి జిల్లాలో పాతవి ఎక్కడ చేశారో ఆ వివరాలే లేవు.

అప్పుడు ఇక్కడ నిల్వ

- ఉమ్మడి జిల్లాలో వ్యవసాయ విద్యుత్తు ఫీడర్లపై అధిక భారం పడుతోంది. దీన్ని తగ్గించేందుకు పదేళ్ల కిందట హెచ్‌వీడీఎస్(హై వోల్టేజీ డిస్ట్రిబ్యూషన్ సిస్టమ్) పథకాన్ని తీసుకొచ్చారు.
- 100, 67 కేవీ నియంత్రికలను తొలగించారు. రెండు, మూడు కనెక్షన్లకు కలిపి 25, 16 కేవీ సామర్థ్యం ఉన్న నియంత్రికలు 23,017 వరకు బిగించారు.
- తొలగించిన నియంత్రికలను కర్నూలు, నంద్యాల గోదాములకు తరలించారు. గోదాములకు తరలించిన వాటిలో 100 కె.వి. నియంత్రికలకు కర్నూలు గోదాములకు రెండు వేలకు పైగా, నంద్యాలకు 389 వరకు తరలించినట్లు అంచనా.

కొరతను ఆసరా చేసుకొని

- 2019-24 మధ్య ఉమ్మడి జిల్లాలో నియంత్రికలు, సామగ్రి కొరత ఏర్పడింది. కొత్త కనెక్షన్ల కోసం వినియోగదారులు నెలల తరబడి నిరీక్షించారు. కొరతను కొందరు సిబ్బంది, దళారులు ఆసరా చేసుకొని అక్రమాలకు తెరలేపారు.
- గోదాముల్లో 100, 67 కేవీ నియంత్రికల దుమ్ము దులిపారు. వాటిని గుట్టుగా తరలించి బిగించారు. ప్రత్యేకించి కర్నూలు, నంద్యాల, ఆదోని, ఎమ్మిగనూరు, డోన్ పట్టణాలు, మండల కేంద్రాలు, వాణిజ్య ప్రాంతాల్లో అక్రమాలకు పాల్పడ్డారు.
- నంద్యాలలోని బాలాజీ కాంప్లెక్స్, ఎన్జీవో కాలనీ, బొమ్మలసత్రం, రైతునగరం, వైఎస్సార్ నగర్, కర్నూలులోని నందికొట్కూరు రహదారిలోని పలు కాలనీలకు ఇలానే పాతవి అమర్చారు.

చిన్నారులకు మెమొంటోలు అందజేస్తున్న కలెక్టర్, ఎంపీ

యువత ప్రతి అవకాశాన్ని అందిపుచ్చుకోవాలి

నంద్యాల పట్టణం, న్యూస్‌టుడే: యువత ప్రతి అవకాశాన్ని అందిపుచ్చుకోవాలని జిల్లా కలెక్టర్ రాజకుమారి పేర్కొన్నారు. స్థానిక రామకృష్ణ పీజీ కళాశాలలో బుధవారం యువజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లా యువజనోత్సవాల్లో ఎంపీ శబరి మాట్లాడుతూ దేశ అభివృద్ధిలో యువత ప్రధాన పాత్ర పోషించాల్సిన అవసరం ఉందన్నారు. సెట్కూరు సీఈవో డా. కె.వేణుగోపాల్, తెదేపా జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండీ.ఫిరోజ్‌లతో కలిసి కలెక్టర్ పాల్గొన్నారు. రామకృష్ణ విద్యాసంస్థల ఛైర్మన్ డా.జి.రామకృష్ణారెడ్డి, డైరెక్టర్ ప్రగతి తదితరులు పాల్గొన్నారు.

అథ్లెటిక్స్‌లో బాషా

బనగానపల్లి బాషా.. పేదింట పుట్టారు.. 'ఆట'లు అంటే మక్కువ.. అందులో పట్టుసాధించారు.. ఎంపీఈడీ కోర్సు చేస్తూ బంగారు పతకం సాధించారు.. అదే స్ఫూర్తి ప్రభుత్వ కొలువు సాధించారు. తాను చదివిన శ్రీశైలం ప్రాజెక్టు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పీఈటీగా చేరారు. పీడీగా పదోన్నతి పొంది ప్రస్తుతం సంజామలలో పని చేస్తున్నారు. ఓ వైపు విద్యార్థులను తీర్చిదిద్దుతూనే తన ఆటను మెరుగుపరుచుకున్నారు. మాస్టర్స్ అథ్లెటిక్స్ 40 ప్లస్ విభాగం హైజంప్, షాట్‌పుట్, జావెలిన్ త్రో పోటీల్లో వరుస విజయాలతో దూసుకుపోతున్నారు. 2024 ఫిబ్రవరిలో పుణెలో జరిగిన 44వ జాతీయ స్థాయి పోటీల్లో హైజంప్, జావెలిన్ త్రోలో 4వ స్థానంలో నిలిచారు. 2024 మార్చిలో బెంగళూరులో 45వ జాతీయస్థాయి మాస్టర్స్ అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్ పోటీల్లో హైజంప్, షాట్‌పుట్‌లో వరుసగా 4, 5 స్థానాల్లో నిలిచారు. ఈనెల రెండోవారంలో చెన్నైలో జరిగే అంతర్జాతీయ 23వ ఆసియా మాస్టర్స్ అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్ పోటీలకు ఎంపికయ్యారు.

– న్యూస్‌టుడే, కోవెలకుంట్ల, సంజామల

పున్నమి రేయి

■ మార్మోగిన శైవక్షేత్రాలు ■ భక్తజన సంద్రంగా శ్రీశైలం

ఇల కైలాసమైన శ్రీశైల క్షేత్రం కార్తిక మాసోత్సవ సందడితో అలరారుతోంది. బుధవారం కార్తిక పౌర్ణమిని పురస్కరించుకొని భక్తజనం శ్రీగిరిలో పెద్ద ఎత్తున కార్తిక దీపారాధనలు నిర్వహించుకున్నారు. తెలుగు రాష్ట్రాల నుంచి అశేష సంఖ్యలో తరలివచ్చిన భక్తజనం మల్లన్న సన్నిధిలో ఆధ్యాత్మికసేవలో గడిపారు. వేకువజాము 5 గంటల నుంచి ఆలయ ముందు భాగం గంగాధర మండపం వద్ద కార్తిక దీపారాధనలు నిర్వహించుకున్నారు. ఉదయం పాతాళగంగ స్నానఘాట్ల వద్ద, లింగాలగట్టు కృష్ణానదిలో భక్తులు కార్తిక స్నానాలు ఆచరించారు. శ్రీస్వామిఅమ్మవార్లను దర్శించుకున్నారు. సాయంత్రం 7 గంటలకు ఆలయ గంగాధరమండపం వద్ద పౌర్ణమిని పురస్కరించుకొని జ్వాలా తోరణోత్సవం కనుల పండువగా జరిగింది.

–న్యూస్‌టుడే, శ్రీశైలం ఆలయం

ఆలయ పుష్కరిణి వద్ద కార్తిక దీపాలంకరణ

స్వామి అమ్మవార్ల ఉత్సవమూర్తులు

ఆలయ పుష్కరిణికి హారతులు ఇస్తున్న అర్చకులు

మహానందిలో దీపాలు వెలిగిస్తున్న మహిళలు

పదింతల ప్రణాళిక

కర్నూలు విద్య, న్యూస్‌టుడే: ప్రభుత్వ పాఠశాలల్లో పదో తరగతి చదువుతున్న ప్రతి విద్యార్థి ఉత్తీర్ణత సాధించేలా విద్యాశాఖ కసరత్తు చేస్తోంది. ఇప్పటి వరకు నిర్వహించిన ఎఫ్ఏ-1, 2 పరీక్షల్లో వచ్చిన మార్కుల ఆధారంగా విద్యార్థులను ఏ, బీ, సీ, డీలుగా విభజన చేయనున్నారు. సీ, డీ గ్రూపుల్లో ఉన్న విద్యార్థులకు ప్రత్యేక అభ్యసనా సామగ్రి ఇవ్వనున్నారు. జిల్లా పరీక్షల విభాగం అధికారులు దీన్ని రూపొందించే పనిలో పడ్డారు. ఈ రెండు విభాగాల్లో కలిపి నంద్యాలలో 3,800 మంది, కర్నూలులో 7,400 మంది ఉన్నట్లు గుర్తించారు.

విభాగం	కర్నూలు	నంద్యాల
ఆదర్శ	1,443	1,817
గురుకులాలు	1,162	1,147
కస్తూర్బా	1,051	1,042
జిల్లా పరిషత్తు	18,126	9,694
మున్సిపాలిటీ	2,077	380
ఎయిడెడ్	229	607
ప్రభుత్వ	1,989	1,442
ఆశ్రమ	54	135
ప్రైవేటు	10,295	10,257

✦ ఈ నెల 10వ తేదీ నుంచి ఎస్ఏ-1 పరీక్షలు నిర్వహించనున్నారు. ఎఫ్ఏ-1, 2, ఎస్ఏ-1 పరీక్షల్లో వెనుకబడిన విద్యార్థులను ఉపాధ్యాయులు దత్తత తీసుకోనున్నారు. వారి ప్రగతిపై రోజువారి పరిశీలన ఉంటుంది. గతేడాది ఈ కార్యక్రమం సత్ఫలితాలు ఇచ్చింది.

✦ అదేవిధంగా ఈ నెలాఖరులోపు సిలబస్ పూర్తి చేశారు. డిసెంబరు నుంచి నిత్యం రోజువారీ పరీక్షలు పెట్టి పర్యవేక్షణ చేయనున్నారు.

డిజి లక్ష్మిలు

ఆదోని పాత పట్టణం, న్యూస్‌టుడే: ఇప్పుడంతా ఆన్‌లైన్.. ప్రతి పనికీ డిజిటల్ సేవలు అవసరం అవుతున్నాయి..పట్టణ పేదలకు ఈ సేవలను చేరువ చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం 'డిజి లక్ష్మి' పేరుతో కియోస్క్ కేంద్రాల ఏర్పాటుకు శ్రీకారం చుట్టింది. ఒక్కో కేంద్రంలో డిగ్రీ చదివిన మహిళతో పాటు మరో ఇద్దరు అతివలకు ఉపాధి లభించనుంది. మహిళా సంఘాల సభ్యుల్లో డిగ్రీ చదివి ఉండి కంప్యూటర్ పరిజ్ఞానం ఉన్న వారిని ఎంపిక చేసి శిక్షణ ఇచ్చారు. కేంద్రాల నిర్వహణ వల్ల ఒక్కొక్కరికి నెలకు రూ.20 వేల వరకు ఆదాయం వచ్చే అవకాశం ఉంటుందని అంచనా వేస్తున్నారు.

- ఉమ్మడి జిల్లాలో పది మున్సిపాల్టీల్లో 25,300 స్వయం సహాయ సంఘాలు ఉన్నాయి. 2,58,823 మంది సభ్యులున్నారు.
- 300 పేద కుటుంబాలకు ఒకటి చొప్పున కియోస్క్ సెంటర్‌ను ఏర్పాటు చేయనున్నారు.
- పది మున్సిపాల్టీల్లో 874 స్లమ్ లెవల్ సమాఖ్య (ఎస్ఎల్ఎఫ్)లలో కియోస్క్ సెంటర్లు ప్రారంభించనున్నారు. ఇందుకు 874 మంది డిజి లక్ష్మిలను ఏర్పాటు చేశారు.
- ఆయా కేంద్రాల ఏర్పాటుకు అవసరమైన కంప్యూటర్, ప్రింటర్, స్కానర్, ఇతర పరికరాల కోసం బ్యాంకుల నుంచి రూ.2 లక్షల వరకు రుణం అందుతుంది.
- మీసేవా కేంద్రాల మాదిరిగా పని చేస్తాయి. ఆయా సేవలు అందిస్తున్నందుకు డిజి లక్ష్మిలకు కమీషన్ ఇస్తారు.

ముఖం చూపెట్టి.. విధులు ఎగ్గొట్టి

■ సర్వేల పేరుతో వెళ్లిపోతున్న సచివాలయ సిబ్బంది

కర్నూలు సచివాలయం, న్యూస్‌టుడే : గ్రామ, వార్డు సచివాలయ వ్యవస్థ గాడితప్పుతోంది. అధికారుల పర్యవేక్షణ కొరవడటంతో.. ఉద్యోగులు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారు. ఒక్కో సచివాలయంలో 10-8 మంది ఉద్యోగులు ఉండాలి.. కానీ ఏ సచివాలయంలో చూసినా ఇద్దరో, ముగ్గురో అందుబాటులో ఉంటున్నారు. సర్వేల పేరుచెప్పి బయటికి వెళ్లిపోతున్నారు. మరికొందరు ముఖహాజరు విధానాన్ని దుర్వినియోగం చేస్తూ.. విధులకు డుమ్మా కొడుతున్నారు. సచివాలయ పరిధిలోకి వచ్చి చరవాణి ద్వారా ముఖ హాజరు వేసుకుని.. ఉడాయిస్తున్నారు. మరికొందరు ఇళ్ల నుంచే హాజరు వేసుకుంటుండగా.. కొందరైతే తోటి సిబ్బందికి వీడియోకాల్ చేసి ఆ చిత్రం ఆధారంగా ముఖ హాజరు నమోదు చేసుకుంటూ విధులకు ఎగనామం పెడుతుండటం గమనార్హం. అటు సర్వేలు పూర్తి చేయక.. ఇటు సచివాలయంలో అందుబాటులో లేకుండా తప్పించుకు తిరుగుతున్నా పట్టించుకునే వారు కరవయ్యారని ప్రజలు విమర్శిస్తున్నారు.

నంద్యాల రైతునగరం: ముల్లాన్ పేట్ సచివాలయం నంబరు 10లో ఉదయం 10.50 గంటలకు పరిశీలన చేయగా ఎనిమిది మందికి నలుగురే ఉండటం గమనార్హం.

పరిశీలన

- సచివాలయాలు : 516
- మొత్తం ఉద్యోగులు : 4,378 మంది
- ఉదయం హాజరు వేసిన వారు : 2,640 మంది
- సాయంత్రం హాజరు వేసిన వారు : 1,472
- సెలవులో ఉన్న వారు : 134
- పదోన్నతిపై వెళ్లిన వారు : 67 మంది

మధ్యాహ్నం నుంచి విధులకు డుమ్మా

ఉమ్మడి కర్నూలు జిల్లాలో 1,188 గ్రామ, వార్డు సచివాలయాలుండగా.. 9,423 మంది ఉద్యోగులు విధులు నిర్వర్తిన్నారు. వీరిలో బుధవారం ఉదయం 10.30 గంటల్లోపు 5,670 మంది ముఖహాజరు వేశారు. సాయంత్రం 5 గంటల తర్వాత 2,695 మంది అంటే ఉదయం హాజరు వేసిన వారిలో సగం మంది కంటే తక్కువగానే 48 శాతం వరకు హాజరు వేశారు.

పురోగతి లేని సర్వేలు

- సర్వేల పేరు చెప్పి బయటికి వెళ్తున్నా అవీ సక్రమంగా చేస్తున్నారా అంటే అదీ లేదు. ఆగస్టు నెల నుంచి కౌశలం సర్వే చేపడుతున్నారు. ఉమ్మడి జిల్లాలో 2 లక్షల మందిని సర్వే చేయాల్సి ఉండగా ఇప్పటి వరకు 1.52 లక్షల మంది వివరాలే సేకరించారు.
- హౌస్‌హోల్డ్ ఈ-కేవైసీ (కుటుంబంలో పౌరులకు ఈ.కేవైసీ) సర్వే సైతం సక్రమంగా సాగడం లేదు. జిల్లాలో 1.74 లక్షల మందికి గాను 8,371 మంది ఈకేవైసీనే పూర్తి చేశారు. 95.20 శాతం పెండింగ్‌లో ఉంది.
- మ్యాండేటరీ బయోమెట్రిక్ అప్‌డేషన్‌ను జిల్లాలో 1.24 లక్షల మందికి గాను 30,797 మందికి (24.73 శాతం) పూర్తయ్యింది.
- 5 నుంచి 17 ఏళ్లలోపు పిల్లలకు చేపట్టిన బయోమెట్రిక్ అప్డేషన్ కర్నూలు జిల్లాలో 99.23, 97.58 శాతం పెండింగ్‌లో ఉంది.
- నిత్యం పాఠశాలలు, కళాశాలలను తనిఖీలు చేయాల్సి ఉండగా నామమాత్రంగానే సాగుతోంది.

దివ్యాంగులకు మూడు చక్రాల సైకిళ్లు

నంద్యాల రైతునగరం, న్యూస్‌టుడే: ఉమ్మడి జిల్లాలోని దివ్యాంగులు త్రిచక్ర మోటారు వాహనాల కోసం దరఖాస్తు చేసుకోవాలని దివ్యాంగులు, వృద్ధుల సహాయ సంస్థ జిల్లా మేనేజరు రయిస్ ఫాతిమా బుధవారం తెలిపారు.

❒ 18-45 ఏళ్లు ఉండి 70శాతం లేదా అంతకంటే ఎక్కువ అంగవైకల్యం ఉన్న దివ్యాంగులు దరఖాస్తు చేసుకోవచ్చన్నారు.

❒ వార్షికాదాయం ఏడాదికి రూ.3లక్షల లోపు ఉండాలన్నారు. సదరం సర్టిఫికేట్, ఆధార్ కార్డు, పదో తరగతి సర్టిఫికేట్, కుల, ఆదాయ, బోనఫైడ్ సర్టిఫికెట్‌తో ఈనెల 25లోపు జిల్లా మేనేజరు, దివ్యాంగులు, వృద్ధుల సహాయ సంస్థ, కలెక్టర్ కాంప్లెక్స్, కర్నూలులో సమర్పించాలన్నారు.

❒ apdascac.gov.in అనే వెబ్‌సైట్‌లో ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలన్నారు. మరిన్ని వివరాలకు 08518-277864 నంబరును సంప్రదించాలన్నారు.

సివిల్ సర్వీసు ఉద్యోగులకు క్రీడా పోటీలు

నంద్యాల పాతపట్టణం, న్యూస్‌టుడే: జిల్లాలోని అఖిల భారత సివిల్ సర్వీసు ఉద్యోగులకు ఈనెల 11, 13వ తేదీల్లో జిల్లాస్థాయి క్రీడా పోటీలు నిర్వహిస్తున్నట్లు జిల్లా క్రీడాభివృద్ధి అధికారి ఎం.ఎన్.వి.రాజు తెలిపారు. జిల్లా స్థాయిలో ఎంపికైన వారు నవంబరు 19 నుంచి 22వ తేదీ వరకు జరిగే రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొంటారని తెలిపారు. ప్రకటించిన తేదీల్లో ఉదయం 9గంటలకు ధ్రువపత్రాలతో హాజరుకావాలన్నారు.

చరవాణి చేజారిందా చెంత చేరుతుందిలా

కర్నూలు నేరవిభాగం, న్యూస్‌టుడే : ప్రస్తుతం.. చేతిలో చరవాణి లేకుంటే.. నిమిషం కూడా గడవదు. ఫోన్ కాల్.. వీడియోకాల్స్ మాట్లాడటంతో పాటు ఆన్‌లైన్ చెల్లింపులు.. బ్యాంకు సేవలు.. ఇలా ప్రతి పనికీ ప్రజలు వీటిపైనే ఆధారపడుతున్నారు. మరోవైపు ఎన్నో జ్ఞాపకాలు.. మధురానుభూతులను పంచే వేలాది ఫొటోలను సెల్‌ఫోన్లలోనే దాచుకుని.. మురిపెంగా చూసుకుంటూ ఉంటారు. ఇంతటి కీలకమైన చరవాణి పోగొట్టుకున్న వారి బాధ వర్ణనాతీతం. అలాంటి బాధితులకు కర్నూలు పోలీసులు ఊరటనిస్తున్నారు. ఎస్పీ విక్రాంత్‌పాటిల్ ఆధ్వర్యంలో సెల్‌ఫోన్ల రికవరీపై ప్రత్యేక దృష్టి సారించారు. సైబర్ ల్యాబ్ టెక్నికల్ టీం సహకారంతో సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి సెల్‌ఫోన్లను గుర్తిస్తున్నారు.

● ఈ ఏడాది ఇప్పటికే మూడు విడతల్లో సెల్‌ఫోన్ రికవరీ మేళా నిర్వహించి దాదాపు రూ.3.50 కోట్ల విలువైన 1873 చరవాణులను బాధితులకు అప్పగించారు. మార్చి 7న 600, జూన్ 12న 604, నవంబరు 5న 669 మందికి ఇచ్చారు.

● "సెల్‌ఫోన్ పోగొట్టుకున్న బాధితులు స్థానిక పోలీసు స్టేషన్‌ను సంప్రదించి వివరాలు సమర్పించాలి. లేదా kurnoolpolice.in/mobiletheft లింకును క్లిక్ చేసి అందులో పూర్తి వివరాలు నమోదు చేయాలి. సాధ్యమైనంత త్వరగా వాటిని వెదికిపెడతాం. ఇందుకు ఎలాంటి రుసుం చెల్లించాల్సిన అవసరం లేదు. ఉచితంగా అందించే పోలీసు సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని" కర్నూలు ఎస్పీ విక్రాంత్‌పాటిల్ తెలిపారు.

అధనం ఎక్కడిది?

■ ఆళ్లగడ్డ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో సోదాలు

■ సిబ్బంది వద్ద దొరికిన డబ్బులు

కార్యాలయంలో వివరాలు సేకరిస్తున్న అనిశా అధికారులు

ఆళ్లగడ్డ, న్యూస్‌టుడే: అక్రమాలకు అడ్డాగా మారిన ఆళ్లగడ్డ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో బుధవారం మధ్యాహ్నం అవినీతి నిరోధక శాఖ అధికారులు ఆకస్మికంగా సోదాలు చేశారు. గంటల పాటు క్షుణ్నంగా పరిశీలించారు.. కార్యాలయంలో పనిచేసే ఒకరి వద్ద తప్ప మిగతా అందరి వద్ద ఉండాల్సిన దాని కన్నా డబ్బులు అధికంగా ఉన్నట్లు తేలింది. సబ్‌రిజిస్ట్రార్ వద్ద రూ.5వేలు, స్టాంప్ వెండర్ వద్ద అదనంగా రూ.4వేల నగదు దొరికింది. సీనియర్ సహాయకుడి వద్ద రూ.8100 లభించాయి. అటెండరు వద్దా డబ్బులు దొరకడం గమనార్హం. "కార్యాలయంలో క్యాష్ రిజిస్టర్ సక్రమంగా అమలు చేయడం లేదని దీనిపై ఉన్నతాధికారులకు నివేదిక ఇస్తామని" ఏసీబీ డీఎస్పీ సోమన్న తెలిపారు.

సబ్ రిజిస్ట్రార్ ఇంట్లో పత్రాలు మాయం

ఏసీబీ అధికారులు సబ్ రిజిస్ట్రార్ చైతన్య రాయల్ ఆళ్లగడ్డ పట్టణంలోనే అద్దెకుంటున్న ఇంట్లో సోదాలు చేసేందుకు ఏసీబీ అధికారులు వెళ్లారు. అప్పటికే ఓ వ్యక్తి కీలక పత్రాలు తరలించినట్లు సమాచారం. ఏసీబీ అధికారులు ఇంటికి చేరుకుని తాళం తెరిచేందుకు ప్రయత్నించగా ఇంటి యజమాని అడ్డుపడినట్లు తెలిసింది. ఆదేశాలు ఉంటేనే తలుపులు తెరవనిస్తానని చెప్పడంతో ఏసీబీ అధికారులు వెనుతిరిగారు. జిల్లా రిజిస్ట్రార్ కూడా ఆళ్లగడ్డకు చేరుకోవడం గమనార్హం. ఏసీబీ అధికారులు రాత్రి 10 గంటల తర్వాత కూడా ప్రభుత్వ అతిథి గృహంలోనే ఉన్నట్లు సమాచారం.

అక్రమాలకు అడ్డా

ఆళ్లగడ్డ సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయం అక్రమాలకు అడ్డాగా మారింది. డబ్బు ఇస్తే తప్ప పని కాని పరిస్థితి నెలకొంది. ప్రతీ పనికి ఒక రేటు పెట్టారు. పట్టణాల్లో సెంటుకు ఒక రేటు, గ్రామాల్లో ఎకరాకు ఓ రేటు పెట్టారు. సక్రమమైనా, అక్రమమైనా డబ్బులు ఇవ్వాల్సిందే. డబ్బులు ఇస్తే అక్రమమైనా సక్రమమే అంటూ రిజిస్ట్రేషన్ చేస్తున్నారు.

ఈ మధ్యనే ఎంపీ నగరం పరిధిలో అన్నీ సక్రమంగా ఉన్నా అందుకనుగుణంగా తహసీల్దారు సదరు స్థలం పట్టా భూమిగానే నిర్ధారిస్తూ ధ్రువీకరణ పత్రం ఇచ్చినా సబ్ రిజిస్ట్రార్ కార్యాలయ సిబ్బంది రిజిస్ట్రేషన్ చేసేందుకు నిరాకరించారు. సదరు వ్యక్తి రూ.8 వేలు ఇవ్వగానే నోరు మెదపకుండా రిజిస్టర్ చేశారు.

స్టాంపుల విక్రయాలు ఇష్టారాజ్యంగా నడుస్తున్నాయి. రూ.50 స్టాంపును రూ.200కు విక్రయిస్తున్నారు. వివాహ రిజిస్ట్రేషన్లకు, ఈసీలకు సైతం అధిక మొత్తాలు వసూలు చేస్తున్నారు. ఈ వేధింపులు, అక్రమ వసూళ్ల దెబ్బకు భయపడి రిజిస్ట్రేషన్ కోసం క్రయవిక్రయదార్లు వేరే కార్యాలయాలకు వెళ్తున్నారు.

ecoren WALK-IN INTERVIEWS
Ecoren Energy is looking for experienced professionals for Wind and Solar Power Projects in Kurnool, Anantapur and Kadapa.
: Positions :
Civil Engineers, Electrical Engineers, Site Managers
: Experience :
2–12 years in Wind/Solar Project Execution
Interview Dates :
08th November 2025 — 09:00 AM to 06:00 PM
09th November 2025 — 09:00 AM to 01:00 PM
Venue : HOTEL ALEXANDER, Saptagiri Circle, Anantapur
Contact : 7331122450, Email: hr@ecorenenergy.com

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు
Cell: 99899 97628
ఈనాడు పత్రిక కోసం సంప్రదించండి
Cell: 80085 13479

(c) eenadu

దీపం శివం.. ప్రకాశం శుభం



ఉమ్మడి కర్నూలు జిల్లా వ్యాప్తంగా కార్తిక పౌర్ణమి సందర్భంగా బుధవారం శివాలయాలు వెలిగిపోయాయి. పరమశివుడిని స్మరిస్తూ, ప్రతి ఒక్కరి నోట ఓంకార నాదం ప్రతిధ్వనించింది. మార్మోగిన వేద మంత్రాలతో ఆలయాలు మార్మోగాయి. ఆయా ఆలయాల్లో కార్తిక దీపోత్సవం అంగరంగ వైభవంగా సాగింది. యువతులు, మహిళలు, చిన్నారులు సంప్రదాయ వస్త్రధారణలో ఆలయాలకు తరలివచ్చి పూజలు చేశారు.

నందవరంలో అమ్మవారికి ఊయల సేవ | బండి ఆత్మకూరు: ఓంకార పుణ్యక్షేత్రంలో.. | బనగానపల్లె గ్రామీణం: యాగంటిలో దీపాలు వెలిగిస్తున్న భక్తులు | మహానందిలో జ్వాలాతోరణం | డోన్: ఉత్సవంలో పాల్గొన్న కోట్ల సుజాతమ్మ | ఉరుకుంద: దీపోత్సవాన్ని ప్రారంభిస్తున్న ఆలయ డిప్యూటీ కమిషనర్ వాణి | మహానంది: ఉత్సవంలో పాల్గొన్న భక్తజనం | కాల్వబుగ్గలో స్వామిని దర్శించుకున్న జిల్లా ప్రధాన న్యాయమూర్తి కబర్ది | ఆదోని పట్టణంలో | గూడూరు పట్టణంలో | నంద్యాల పట్టణంలో | మంత్రాలయంలో హారతినిస్తున్న పీఠాధిపతి | శ్రీశైలంలో భక్తులకు అన్నం వడ్డిస్తున్న దాతలు | శ్రీశైలం: ఉత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్‌రెడ్డి | కర్నూలులో.. | ఆలూరులో..

కంబగిరిస్వామి సేవలో తెలంగాణ స్పీకర్

సంజామల, న్యూస్‌టుడే: లోక కల్యాణార్థం కంబగిరి లక్ష్మీనరసింహ స్వామికి పూజలు నిర్వహించినట్లు తెలంగాణ శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్ అన్నారు. పేరుసోముల్లోని కంబగిరి లక్ష్మీనరసింహస్వామి దేవాలయంలో కార్తిక మాసాన్ని పురస్కరించుకుని ఆలయ నిర్వాహకులు రామ్మోహన్‌స్వామి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పవిత్రోత్సవాల్లో గడ్డం ప్రసాద్‌కుమార్ బుధవారం పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. కోవెలకుంట్ల సీఐ హనుమంతునాయక్, సంజామల ఎస్సై రమణయ్య బందోబస్తు నిర్వహించారు.

హోమంలో పాల్గొన్న గడ్డం ప్రసాద్‌కుమార్

జిల్లాలో సీసీఐ అదనపు కొనుగోలు కేంద్రాలు

ఆదోని మార్కెట్, న్యూస్‌టుడే: కర్నూలు జిల్లాలో సీసీఐ అదనపు (కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా) పత్తి కొనుగోలు కేంద్రాలు అందుబాటులోకి వచ్చినట్లు మార్కెటింగ్ శాఖ ఏడీ నారాయణమూర్తి బుధవారం తెలిపారు. ఆదోనిలో అభిరామ్, ఎమ్మిగనూరులో మురారి పత్తి పరిశ్రమలు అందుబాటులోకి వచ్చాయన్నారు. ఇప్పటికే ఆదోనిలో ఎన్‌డీబీఎల్, ధారాశ్రీ, ఎమ్మిగనూరులో మహాలక్ష్మి, శివ, మంత్రాలయంలో రాఘవేంద్ర, కోడుమూరులో మంజీత్ పత్తి పరిశ్రమల్లో కొనుగోలు కేంద్రాలు ప్రారంభమైన సంగతి తెలిసిందే. దీంతో వీటి సంఖ్య మొత్తం ఎనిమిదికి చేరింది.

ఐటీఐ చదివేయ్.. కొలువు పట్టేయ్

డోన్ పట్టణం, న్యూస్‌టుడే: యువతకు ఉపాధి మార్గాన్ని చూపే వేదికగా ప్రభుత్వ ఐటీఐ కళాశాలలు నిలుస్తున్నాయి. పదో తరగతి ఉత్తీర్ణులైన విద్యార్థులకు ఆయా ప్రభుత్వ, ప్రైవేటు కళాశాలల్లో ప్రవేశం పొంది వివిధ ట్రేడుల్లో నైపుణ్యాలు పెంపొందించుకుంటున్నారు. కర్నూలు జిల్లాలో కర్నూలులో రెండు, ఆలూరులో ఒక ప్రభుత్వ ఐటీఐ కళాశాల ఉండగా, నంద్యాల జిల్లాలో నంద్యాల, శ్రీశైలం, డోన్, అవుకు, బేతంచెర్ల ప్రాంతాల్లో.. ఉమ్మడి జిల్లాలో ఎనిమిది ప్రభుత్వ ఐటీఐ కళాశాలలు ఉన్నాయి. వీటిల్లో 2 వేల వరకు విద్యార్థులు శిక్షణ పొందుతున్నారు. కళాశాలలో శిక్షణ పొందే సమయంలోనే ఆన్‌జాబ్ ట్రైనింగ్‌కు ఆయా ప్రాంతాల్లోని ప్రైవేట్ సంస్థల్లో నైపుణ్యాలను పెంపొందించుకుంటున్నారు. వారిలో కొంతమంది విద్యార్థుల నైపుణ్యాలను కంపెనీ వారు గుర్తించి ఉద్యోగ అవకాశాలను కల్పిస్తున్నారు.

కుటుంబానికి ఆసరాగా నిలిచి

ప్యాపిలి మండలం నేరేడుచెర్ల గ్రామానికి చెందిన కె.రంగాచారి, విజయ దంపతుల కుమారుడు మహేశ్ జలదుర్గం గ్రామంలో పదో తరగతి 2020లో పూర్తి చేశారు. చిన్నతనంలోనే తండ్రి అనారోగ్యంతో మృతి చెందడంతో కుటుంబ భారమంతా తల్లిపై పడింది. తల్లి కష్టాన్ని చూసిన మహేశ్ ఉద్యోగ సాధనే లక్ష్యంగా పెట్టుకున్నారు. డోన్ ప్రభుత్వ ఐటీఐ కళాశాలలో ఎలక్ట్రీషియన్ ట్రేడ్‌లో చేరి.. రెండేళ్ల పాటు శిక్షణ పొందారు. 2022 జులైలో శిక్షణ పూర్తి చేసి పరీక్షలో ఉత్తీర్ణత పొందారు. ఐటీఐ పూర్తైన తర్వాత ఉద్యోగ మేళాకు హాజరై హ్యుందాయ్ మొబిస్(కియా)ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీలో ఉద్యోగం సాధించారు. ప్రస్తుతం నెలకు రూ.19 వేల జీతంతో పాటు వసతి పొందుతున్నారు. తండ్రి దూరమైనా తల్లికి అండగా ఉంటూ కుటుంబానికి అండగా ఉంటున్నాడు మహేశ్.

ప్రతిభ ఆధారంగా అవకాశం

ప్యాపిలి మండలం ఊటకొండ గ్రామానికి చెందిన టి.రామాంజనేయులు, మహేశ్వరి దంపతుల కుమారుడు అశోక్‌కుమార్ కొచ్చెర్వులోని జడ్పీ ఉన్నత పాఠశాలలో పదో తరగతి చదివారు. తర్వాత డోన్ ప్రభుత్వ ఐటీఐ కళాశాలలో వెల్డర్ ట్రేడులో చేరి.. ఇన్‌స్ట్రక్టర్ జగన్‌మోహన్‌రెడ్డి వద్ద నైపుణ్యం సాధించారు. ఐటీఐలో శిక్షణ పొందుతుండగానే ఆన్ జాబ్ ట్రైనింగ్ ద్వారా హైదరాబాద్‌లోని కేపీఆర్ ఇండస్ట్రీస్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీలో మూడు నెలల పాటు శిక్షణ నైపుణ్యాలను మెరుగుపరచుకున్నారు. శిక్షణకాలంలో కంపెనీ ప్రతినిధులు నైపుణ్యాన్ని గుర్తించి ఆగస్టులో కొలువు ఇచ్చారు. ప్రస్తుతం నెలకు రూ.16,800 వేతనం పొందుతున్నారు.

గ్రామీణ స్థాయి నుంచి

వెల్దుర్తి మండలం నార్లాపురం గ్రామానికి చెందిన నాయకంటి జాన్, సంపతి దంపతుల కుమారుడు వినయ్ పదో తరగతి వెల్దుర్తి జడ్పీ పాఠశాలలో పదో తరగతి 2020లో పూర్తి చేశారు. తర్వాత డోన్‌లోని ప్రభుత్వ ఐటీఐ కళాశాలలో టర్నర్ ట్రేడులో చేరారు. ఇన్‌స్ట్రక్టర్ మాధవస్వామి వద్ద నైపుణ్యాన్ని పెంపొందించుకుని 2025లో కోర్సును పూర్తి చేశారు. శిక్షణ పొందుతున్న సమయంలో ఆన్ జాబ్ ట్రైనింగ్ ద్వారా హైదరాబాద్‌లో కేఎల్ఆర్ ఇండస్ట్రీస్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీలో మూడు నెలల పాటు శిక్షణా నైపుణ్యాలను పెంపొందించుకున్నారు. యువకుడి నైపుణ్యాన్ని కంపెనీ ప్రతినిధులు గుర్తించి గత నెలలో ఉద్యోగ అవకాశాన్ని కల్పించారు. ప్రస్తుతం నెలకు రూ.16,800 వేతనం పొందుతూ కుటుంబానికి ఆసరాగా నిలిచాడు.

శిక్షణతో సరి.. యంత్రాలు లేవు మరి

■ కుట్టు మిషన్ల కోసం మహిళల ఎదురుచూపులు

డోన్ పట్టణం, న్యూస్‌టుడే: గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో పేద మహిళలకు స్వయం ఉపాధి కల్పించేందుకు రాష్ట్రవ్యాప్తంగా లక్ష మందికి ఉచిత కుట్టు శిక్షణ ఇచ్చే లక్ష్యంతో కూటమి ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. ఇందులో భాగంగా ఉమ్మడి కర్నూలు జిల్లాలో బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ట్రైనర్లతో కాపు, బీసీ, ఈబీఎస్ మహిళలకు మే నుంచి జులై మధ్య ప్రత్యేక తర్ఫీదు అందించారు. శిక్షణతో పాటు ఉచితంగా కుట్టు మిషన్లను అందించనున్నట్లు ప్రభుత్వం ప్రకటించింది. ఇందుకు మహిళల నుంచి దరఖాస్తులను సైతం స్వీకరించారు. ఇది ముగిసి మూడు నెలలైనా ఇప్పటికీ వారికి కుట్టు యంత్రాలు ఇవ్వకపోవడం గమనార్హం.

ఉమ్మడి జిల్లాలో 47 కేంద్రాలు

ఉమ్మడి కర్నూలు జిల్లాలో బీసీ సంక్షేమ శాఖ సహకారంతో 47 శిక్షణ కేంద్రాలను ఏర్పాటు చేసి మహిళలకు రోజుకు రెండు బ్యాచీల చొప్పున శిక్షణ ఇచ్చారు. ఉమ్మడి జిల్లాకు 7 వేలు లక్ష్యం కాగా.. 5,800 మందికి తర్ఫీదు కల్పించారు. శిక్షణ, యంత్రం అందజేతకు ఒక్కో మహిళకు రూ.21,798 ఖర్చు చేస్తోంది. ఇందుకు రూ.12.64 కోట్లు ప్రభుత్వం ఖర్చు చేయనుంది. యంత్రాల కోసం 6,500 మంది దాకా దరఖాస్తు చేసుకున్నట్లు బీసీ సంక్షేమశాఖ అధికారులు పేర్కొన్నారు.

పని నేర్చుకున్నా ప్రయోజనం లేదు

ఒక్కో శిక్షణ కేంద్రంలో 144 మంది చొప్పున 90 రోజుల పాటు శిక్షణ ఇచ్చారు. ఇందులో 75శాతం హాజరున్న మహిళలకు ఉచితంగా కుట్టు యంత్రాలను ఇవ్వాలని నిర్ణయించారు. శిక్షణ పూర్తై మూడు నెలలు కావస్తున్నా.. నేటికీ కుట్టు యంత్రాలు, ధ్రువపత్రాలను మంజూరు చేయలేదని మహిళలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పని నేర్చుకున్నా యంత్రం కోసం నిరీక్షించాల్సి వస్తోందన్నారు. "నిధుల మంజూరుకు అక్టోబర్‌లో ఆర్థిక శాఖకు ప్రతిపాదనలు పంపించామని, అక్కడ ఆమోదం పొందిన తర్వాత యంత్రాలతో పాటు ధ్రువపత్రాలు అందిస్తామని" ఉమ్మడి కర్నూలు జిల్లా బీసీ కార్పొరేషన్ ఈడీ ఎస్.జాకీర్‌హుస్సేన్ తెలిపారు.

మహారాజశ్రీ గౌరవ ఫ్యామిలీ కోర్టు, కర్నూలు
జి.డబ్ల్యు.ఓ.పి.నెం.55/2025

1) సైదా జులాకా
2) షేక్ కలీముల్లా ...అర్జీదారులు

మరియు

1) మనియార్ హినా
2) ఎమ్.ముర్తుజావలి ...రెస్పాండెంట్స్

సాధారణ ప్రకటన

ఇందుమూలముగా యావన్మందికి తెలియజేయడము ఏమనగా పై తెలిపిన అర్జీదారులు పై తెలిపిన కోర్టు యందు వారి మైనర్ కుమారుడైన మహమ్మద్ జైన్‌ను పై తెలిపిన రెస్పాండెంట్స్ నుంచి తమకు అప్పగించవలసినదిగా పై తెలిపిన కేసు వేసియున్నారు. అందు విషయమై ఎవరికైనా అభ్యంతరము ఉన్న యెడల పైన తెలిపిన కోర్టు యందు 03-12-2025వ తేదీన ఉదయం 10.30 గం॥లకు హాజరై తెలుపుకొనవచ్చునని తెలియజేస్తున్నాము.

కోర్టు వారి ఉత్తర్వు మేరకు
వంగాల వెంకటేశ్వర రెడ్డి,
మద్దెల శ్రీనివాసరెడ్డి,
అర్జీదారుల తరుపు న్యాయవాదులు,
కర్నూలు. Cell: 94407 03756

ఆదర్శ వైద్యశాలగా తీర్చిదిద్దుతాం

సమావేశంలో పాల్గొన్న మంత్రి ఎన్ఎండీ.ఫరూక్, ఎంపీ డా.బైరెడ్డి శబరి, కలెక్టర్, వైద్యాధికారులు

నంద్యాల పాతపట్టణం, న్యూస్‌టుడే: రోజు 1500 మంది రోగులు వస్తున్న నంద్యాల సర్వజన వైద్యశాలకు అన్ని మౌలిక సదుపాయాలు, ఆధునిక వైద్య పరికరాలు కల్పించి మెరుగైన సేవలు అందించి ఆదర్శ ఆసుపత్రిగా తీర్చిదిద్దుతామని రాష్ట్ర న్యాయం, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండీ.ఫరూక్ అన్నారు. బుధవారం స్థానిక సర్వజన వైద్యశాల కాన్ఫరెన్స్ హాల్‌లో జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా అధ్యక్షతన జరిగిన ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సమావేశంలో మంత్రి ఫరూక్, ఎంపీ డా.బైరెడ్డి శబరి, కమిటీ సభ్యులు, అధికారులు పాల్గొన్నారు. ఆసుపత్రిలో మౌలిక సదుపాయాల లోపాలు, వైద్య సిబ్బంది కొరత, పారిశుద్ధ్యం, మానవ వనరులు, పరికరాల అవసరం తదితర అంశాలపై చర్చించారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రిని జిల్లాలోనే ఆదర్శ ఆసుపత్రిగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ఆసుపత్రి ఎదుర్కొంటున్న దీర్ఘకాలిక సమస్యలను యుద్ధ ప్రాతిపదికన పరిష్కరించనున్నట్లు స్పష్టం చేశారు. ఆసుపత్రి వైద్య పరికరాలను ఆధునికీకరించేందుకు ప్రత్యేక దృష్టి సారిస్తామని గతంలో క్రిటికల్ కేర్ యూనిట్‌కు భూమి పూజ చేసినట్లు గుర్తు చేశారు. ఆసుపత్రిలో వైద్యులు, పారామెడికల్ సిబ్బంది కొరతను తక్షణమే గుర్తించి త్వరగా భర్తీ చేసేందుకు చర్యలు తీసుకుంటామని మంత్రి ప్రకటించారు. అబార్షన్లు ఎక్కువగా జరుగుతున్నాయని.. వాటిని నియంత్రించేందుకు కఠిన చర్యలు చేపట్టాలని సూచించారు. కార్యక్రమంలో ఆసుపత్రి సూపరింటెండెంట్ డా.మల్లీశ్వరి, మెడికల్ కళాశాల ప్రిన్సిపల్ డా.సురేఖ, డీసీహెచ్ఎస్ డా.ఓ.లలిత, తదితరులు పాల్గొన్నారు.

ఐఎంఏ మహిళా కార్యవర్గం ఎన్నిక

నంద్యాల పాతపట్టణం, న్యూస్‌టుడే: నంద్యాల ఐఎంఏ మహిళా విభాగం నిర్వహించిన సర్వసభ్య సమావేశంలో నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎంపిక చేశారు. రెండేళ్ల పదవీ కాలానికి 38 మందితో పూర్తిస్థాయి కార్యవర్గాన్ని సీనియర్ మహిళా వైద్యులు డా.నాగమణి, డా.నర్మద, డా.వసుధ, డా.లక్ష్మి సౌజన్య పర్యవేక్షణలో బుధవారం స్థానిక ఐఎంఏ కార్యాలయంలో ఎంపిక చేశారు. అధ్యక్షురాలిగా డా.మాధవి, కార్యదర్శులుగా డా.పెసల సునీత, డా.శైలజను ఎన్నుకున్నారు. కోశాధికారిగా డా.హరిత, ఉపాధ్యక్షులుగా డా.నాగరేఖ, డా.ధనలక్ష్మి, సంయుక్త కార్యదర్శులుగా డా.శశికిరణ్, డా.శిల్ప, డా.సింధుశ్రీ, డా.గీతావాణి, ఆర్గనైజింగ్ కార్యదర్శులుగా డా.రాధిక, డా.రజని, డా.తనూజ, డా.దివ్యతేజ, సహ కోశాధికారులుగా డా.లలిత, డా.మల్లీశ్వరిని ఎంపిక చేశారు. నూతన నంద్యాల ఐఎంఏ మహిళా విభాగానికి ఐఎంఏ రాష్ట్ర మాజీ అధ్యక్షుడు డా.రవికృష్ణ, ఉపాధ్యక్షులు డా.విజయభాస్కర్‌రెడ్డి, రాష్ట్ర కమిటీ సభ్యులు డా.మధుసూదన్‌రెడ్డి, తదితరులు అభినందనలు తెలిపారు.

అధ్యక్షురాలు డా.మాధవి | కార్యదర్శి డా.పెసల సునీత | కార్యదర్శి డా.శైలజ

పట్టణ నిరాశ్రయుల వసతిగృహం తనిఖీ

కర్నూలు గాయత్రీ ఎస్టేట్, న్యూస్‌టుడే : జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి లీలా వెంకటశేషాద్రి బుధవారం కర్నూలు శ్రీరామ్‌నగర్‌లోని వేదాస్ పట్టణ నిరాశ్రయుల వసతిగృహాన్ని తనిఖీ చేశారు. నిరాశ్రయుల వసతిగృహాల నిర్వహణలో లోపాలపై 'బతకాలని ఉందయ్యా' శీర్షికన బుధవారం 'ఈనాడు'లో కథనం ప్రచురితమైంది. స్పందించిన న్యాయమూర్తి నిరాశ్రయుల వసతిగృహాన్ని పరిశీలించారు. ఓ గదిలో పైకప్పు పెచ్చులు ఊడిన విషయం గుర్తించి ఆ గదిలో ఎవరినీ పడుకోబెట్టవద్దని ఆదేశించారు. రిజిస్టర్‌ను పరిశీలించి ఆహారం, ఇతర సౌకర్యాలపై ఆరా తీశారు. ఈసందర్భంగా నిర్వాహకురాలు ఆయన దృష్టికి తమ సమస్యలు తెచ్చారు. వసతిగృహాన్ని అద్దె భవనంలో నిర్వహిస్తున్నామని, నిర్వహణకు సంబంధించి ప్రభుత్వం నుంచి నిధులు మంజూరు కావడం లేదన్నారు. సంబంధిత అధికారులతో మాట్లాడి నిధులు మంజూరయ్యేలా చూస్తానని న్యాయమూర్తి హామీ ఇచ్చారు. న్యాయవాది రాంపుల్లయ్య పాల్గొన్నారు.

వసతిగృహ నిర్వాహకురాలితో మాట్లాడుతున్న న్యాయమూర్తి లీలా వెంకటశేషాద్రి

NANDYAL MUNICIPALITY
EXPRESSION OF INTEREST (EOI)

EOI Notice.No.01/EE/Engg/E1/2025 dated. 04.11.2025

The Nandyal Municipality has inviting Proposals from Reputed Firms/Empanelled Agencies Organizations for the work of **"Appointment of Agency/Firm support for Swachh Survekshan 2025-2026 for the period of 6 months in Nandyal Municipality"**

RFP Document issuing date : 05-11-2025 at 11.00 A.M
Ending Date : 12-11-2025 at 4.00 P.M
Opening of Bids : 12-11-2025 at 4.00 P.M
For more details contact the Commissioner, Nandyal Municipality
Contact No - 98499 06655.

Sd/- Commissioner, Nandyal Municipality

OFFICE OF THE DISTRICT MEDICAL & HEALTH OFFICER, NANDYAL

Rc. No.04/School Health Spectacles/ DBCS/NDL. Dated: 05-11-2025

TENDER NOTIFICATION

The sealed tenders are invited from the standard agencies/ manufactures and registered suppliers for supply of Spectecles with the following Specifications to District Medical & Health Officer/ District Blindness Control Society, Nandyal **FOR SUPPLY TO SCHOOL CHILDREN EYE SCREENING PROGRAMME**

SPECTACLES Quality Specification

1. Frame: TR-90/Polycarbonate full frame (Boys and Girls with different Colours)
2. Lenses: CR-39 (Plastic Lenses)
3. Frame Size (s): 32/34/36/38/40/42/44/46
4. Cleaning Cloth with good Quality for cleaning the lens
5. Hard Case fixed with sticker on front side of the frame box as following:
   (1) National Programme for Control of Blindness and Visually Impaired along with logo
   (2) District Name: (3) Name of the School: (4) Village/ Town:
   (5) Name of Student (6) Student ID: (7) Class:
   (8) Power of the Lens: R/E_________L/E_________

The tender application forms will be issued from: **07-11-2025 to 17-11-2025 at O/o DPM, DBCS, Nandyal.**
Last date to submit filled in application is on: **17-11-2025 by 3.00 PM**
Date of Opening of Tenders: **18-11-2025 at 10.00 AM at O/o Joint Collector, Nandyal.**
Cost of Tenders Application is Rs. 1,000/- (One Thousand Only) each.
EMD Amount will be Rs. 10,000/- (Ten Thousand Only) per Bidder to be paid through Demand Draft in favour of District Medical & Health Officer, Nandyal, while submitting the Tender.
No correspondence will be entertained in this regard. The District Procurement Committee Decision is final in deciding the Spectacles as per Standards.

Sd/- District Medical and Health Officer, Nandyal.

ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రసవాలు సురక్షితం

శిరివెళ్ల, న్యూస్‌టుడే: ప్రభుత్వ ఆసుపత్రుల్లోనే ప్రసవాలు సురక్షితమని జిల్లా ఆర్‌బీఎస్ ప్రోగ్రాం అధికారి డా.కాంతారావు పేర్కొన్నారు. మండల కేంద్రంలో బుధవారం కొనసాగిన సంచార చికిత్స కార్యక్రమాన్ని ఆయన తనిఖీ చేశారు. అనంతరం మాట్లాడుతూ.. గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజలకు మెరుగైన వైద్యసేవలను అందించాలన్న ఉద్దేశంతో ప్రభుత్వం సంచార చికిత్స కేంద్రాల ఏర్పాటుకు శ్రీకారం చుట్టిందన్నారు. సర్కారు బడుల్లో విద్యార్థులకు సకాలంలో ఆరోగ్య పరీక్షలు పూర్తి చేయాలని, పిల్లల్లో పుట్టుకతో వచ్చే లోపాలను గుర్తించి జిల్లా వైద్య కేంద్రాలకు రెఫర్ చేయాలని వైద్య సిబ్బందికి సూచించారు. కార్యక్రమంలో వైద్యాధికారులు ముఖేష్‌కుమార్, ఆంజనేయులు, ఎంపీహెచ్‌వో రామ్మోహన్‌రెడ్డి పాల్గొన్నారు.

ఆరోగ్య సిబ్బదికి సూచనలు ఇస్తున్న డా.కాంతారావు

రోడ్డు భద్రతా నిబంధనలు పాటించాలి



మాట్లాడుతున్న జిల్లా రవాణా శాఖ అధికారి శివారెడ్డి

నంద్యాల నేరవిభాగం, న్యూస్‌టుడే: బడి బస్సుల చోదకులు రోడ్డు భద్రతా, ట్రాఫిక్ నిబంధనలు పాటించి సురక్షితంగా పిల్లలను గమ్యస్థానాలకు చేర్చాలని జిల్లా రవాణా శాఖ అధికారి జి.వి.శివారెడ్డి అన్నారు. బుధవారం స్థానిక రవాణా శాఖ కార్యాలయంలో ఉప విద్యాశాఖ అధికారి శంకర్ ప్రసాద్‌తో కలిసి ఆయన విద్యాసంస్థల యాజమాన్యంతో సమావేశం నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రమాదం జరిగినప్పుడు విద్యార్థుల రక్షణ కోసం అనుసరించాల్సిన చర్యలు, వాహనాల్లో తప్పనిసరిగా అమర్చాల్సిన పరికరాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎంవీఐ శ్రీకాంత్, సహాయ ఎంవీఐ సుబ్బయ్య పాల్గొన్నారు.

నదీ తీరాన మొసళ్ల కలకలం



నదిలోకి వెళ్తున్న మొసలి

కౌతాళం, న్యూస్‌టుడే: కౌతాళం మండలంలోని కుంబళనూరు గ్రామ శివారులో తుంగభద్ర నదీ తీరాన బుధవారం రెండు మొసళ్లు కలకలం రేపాయి. గట్టున సేద తీరుతూ గ్రామస్థులకు కనిపించాయి. కొంతమంది యువకులు శబ్దం చేస్తూ వాటిని తిరిగి నదిలోకి పంపారు. ఎగువన కురుస్తున్న భారీ వర్షాలకు మొసళ్లు వస్తున్నట్లు గ్రామస్థులు తెలిపారు. నదీ తీరాన మోటార్లు ఉన్న రైతులు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచించారు. హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలని గ్రామస్థులు కోరుతున్నారు.

శ్రీశైలంలో 50.4 మి.మీల వర్షం

నంద్యాల వ్యవసాయం, న్యూస్‌టుడే: జిల్లాలో పలు మండలాల్లో వర్షం కురిసింది. మంగళవారం నుంచి బుధవారం ఉదయం వరకు అత్యధికంగా శ్రీశైలంలో 50.4 మిల్లీమీటర్లు, నందికొట్కూరు 42.2, పగిడ్యాల 38.4, ఆత్మకూరు 31.4, పాణ్యం 31.2, పాములపాడు 12.6, వెలుగోడు 9.2, బనగానపల్లె 8.8, కొత్తపల్లె 6.8, గడివేముల 6.6, మిడుతూరు 4.2, ఉయ్యాలవాడ 3.2, అవుకు, జూపాడుబంగ్లా 2.6, సంజామల 1.0, కొలిమిగుండ్ల 0.4 మిల్లీమీటర్లు వర్షపాతం నమోదైంది. గత మూడు రోజులుగా వర్షం కురుస్తుండటంతో అన్నదాతలు భయపడుతున్నారు. ఇప్పటికే తీవ్రంగా నష్టపోయామని మరింత నష్టం వాటిల్లే అవకాశం ఉందన్నారు.

విద్యార్థి ఆత్మహత్యాయత్నం

నందికొట్కూరు, న్యూస్‌టుడే: జూపాడుబంగ్లా ఆదర్శ పాఠశాలలో ఓ విద్యార్థిని ఆత్మహత్యాయత్నం చేసుకుంది. కళాశాలలో రెండో సంవత్సరం చదువుతున్న విద్యార్థిని స్థానికంగా ఉన్న ఆదర్శ పాఠశాల వసతి గృహంలో ఉంటోంది. మంగళవారం సాయంత్రం కళాశాల వదిలిన తరువాత వసతి గృహానికి వెళ్లకుండా మిత్రురాలి పుట్టిన రోజు వేడుకలకు వెళ్లింది. వసతి గృహ వార్డెన్ హాజరు వేసుకునే సమయంలో కనిపించకపోవడంతో ఆ విద్యార్థిని తల్లిదండ్రులకు ఫోన్ ద్వారా సమాచారం ఇచ్చారు. కళాశాల సిబ్బంది, తల్లిదండ్రులు ఆచూకీ కోసం గాలించారు. బుధవారం స్నేహితురాలితో కలిసి కళాశాలకు హాజరైంది. ప్రధానాచార్యులు తల్లిదండ్రులను కళాశాల వద్దకు పిలిపించారు. తల్లిదండ్రులతో మాట్లాడే సమయంలో ఆ విద్యార్థిని శౌచాలయానికి వెళ్లి అప్పటికే వెంట తెచ్చుకున్న ఎలుకల మందు తాగింది. ఎంతకీ రాకపోవడంతో వెళ్లి చూసిన తల్లిదండ్రులు వెంటనే నందికొట్కూరు ఆసుపత్రికి తరలించారు. ప్రథమ చికిత్స అనంతరం మెరుగైన చికిత్స కోసం కర్నూలు ఆసుపత్రికి తరలించారు.

EENADU Classifieds

EDUCATION

కడప & ప్రొద్దుటూరులో గల కళాశాలలో మెడికల్, డిప్లొమా కోర్సులు DMLT, DOA, DOM, DECG, DRGA, DMST (ఆపరేషన్ థియేటర్ టెక్నీషియన్), DMIT- (CT/ MRT టెక్నీషియన్), DMPHA (M) శానిటరి ఇన్‌స్పెక్టర్ అడ్మిషన్లు జరుగుచున్నవి. అర్హత: ఇంటర్ (ఏనీ గ్రూప్). Cell : 74166 23777, 74165 23777. అర్హత గల వారికి స్కాలర్‌షిప్ కలదు. చివరి తేదీః 10-11-2025.

JOBS

హోటల్ నందు పనిచేయుటకు నాన్ వెజ్ వంట మాస్టర్, సప్లయర్ & క్లీనింగ్ పనివారు కావలెను. మాస్టర్ జీతం: 22 వేలు - 27 వేల వరకు అనుభవాన్ని బట్టి. సెల్: 84980 66082.

సుగంధిక ఇన్ ఫ్రా ప్రాజెక్ట్ కంపెనీకి మార్కెటింగ్ మేనేజర్స్ & ఎగ్జిక్యూటివ్స్ & టెలీకాలర్స్ (F) కావలెను. మంచి జీతం + కమీషన్ కలదు. సంప్ర: 70757 09669.

అన్నిరకాల బిజినెస్ వ్యవహారాలు
B/W 5 లైన్ల ప్రకటన రూ. 470/- మాత్రమే.
కలర్ 5 లైన్ల ప్రకటన రూ. 555/- మాత్రమే.
ప్రకటనలపై 5% GST వర్తించును.
వివరాలకు: 99899 97628

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

(c) eenadu

నంద్యాల
• నంద్యాల • నందికొట్కూరు • శ్రీశైలం • పాణ్యం

బాధిత మహిళలకు తక్షణ సాయం

వన్‌స్టాప్ సెంటర్ నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్న మంత్రి ఫరూక్, ఎంపీ శబరి, కలెక్టర్ రాజకుమారి

నంద్యాల పాతపట్టణం, న్యూస్‌టుడే: బాధిత మహిళలకు తక్షణ సాయం అందించడం వారికి మానసిక ధైర్యం, చట్టపరమైన రక్షణ, అవసరమైన వైద్య సహాయం అందించేందుకు వన్‌స్టాప్ సెంటర్ ఏర్పాటు చేస్తున్నామని మంత్రి ఎన్ఎండీ. ఫరూక్ అన్నారు. బుధవారం స్థానిక సర్వజన ఆసుపత్రిలో వన్‌స్టాప్ సెంటర్ నిర్మాణానికి ఎంపీ డా. బైరెడ్డి శబరి, జిల్లా కలెక్టర్ రాజకుమారితో పాటు ఆయన శంకుస్థాపన చేశారు. వారు మాట్లాడుతూ రూ.60 లక్షలతో ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. అనంతరం బాధిత మహిళలను తరలింపునకు అత్యవసర సేవల నిమిత్తం ఉపయోగించే వాహనాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో స్త్రీ శిశు సంక్షేమ అధికారి లీలావతి, జిల్లా అధికారులు, మహిళా సంక్షేమ విభాగ అధికారులు పాల్గొన్నారు.

పీఎఫ్ అమలు చేయాలి

నంద్యాల రైతునగరం, న్యూస్‌టుడే: జిల్లాలో గ్రామ పంచాయతీల్లో పని చేస్తున్న కార్మికులకు పీఎఫ్ అమలు చేయాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు ఏసురత్నం, గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి తిమ్మరాజు బుధవారం పేర్కొన్నారు.

సీఎం సహాయ నిధి చెక్కుల పంపిణీ

నంద్యాల పట్టణం, న్యూస్‌టుడే: పేద ప్రజలు ఆపదలో ఉంటే నేనున్నానని ఆదుకోవడం ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడి మంచి మనసుకు నిదర్శనమని మంత్రి ఎన్ఎండీ.ఫరూక్ పేర్కొన్నారు. నియోజకవర్గంలోని 30 మంది లబ్ధిదారులకు రూ.23,19,943ల విలువ చేసే సీఎం సహాయ నిధి చెక్కులను బుధవారం క్యాంప్ కార్యాలయంలో పంపిణీ చేశారు. కార్యక్రమంలో తెదేపా జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండీ.ఫిరోజ్, గోస్పాడు తెదేపా కన్వీనర్ తులసీశ్వరరెడ్డి, ఓబులరెడ్డి, సుబ్బయ్య పాల్గొన్నారు.

స్మారక సభను జయప్రదం చేయండి

నంద్యాల రైతునగరం, న్యూస్‌టుడే: కర్నూలులో ఈనెల 6వ తేదీ జరిగే అమరవీరుల స్మారక సభను జయప్రదం చేయాలని ఐఎఫ్‌టీయూ జిల్లా కోశాధికారి చౌడప్ప, ఉపాధ్యక్షులు ఆనంద్‌లు అన్నారు. పట్టణంలోని మీనాక్షి సెంటర్‌లోని ఆటో యూనియన్ కార్యాలయ ఆవరణలో ఐఎఫ్‌టీయూ, సీపీఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ పార్టీ నాయకులు మాజీ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ నీలం రామచంద్రయ్య, పీడీఎస్‌యూ నిర్మాత జంపాల ప్రసాద్‌ల స్మారక సభలకు సంబంధించిన గోడ పత్రికలను ఆవిష్కరించారు. కార్యక్రమంలో వెంకటేశ్వర్లు, సాయికుమార్, కృష్ణ, రాజు, కాశీం, నూర్‌బాష పాల్గొన్నారు.

సమయానికి రాక.. సమస్యలు తీర్చక

★ సచివాలయాల్లో ఉండని ఉద్యోగులు

పరిశీలన

ప్రజలకు అన్ని రకాల సేవలందించేందుకు గ్రామ సచివాలయాలను ఏర్పాటు చేశారు. కానీ సిబ్బంది సరైన సమయానికి రాక గ్రామీణులకు సేవలు చేయడంలో దూరం అవుతున్నట్లు విమర్శలు వస్తున్నాయి. సకాలంలో సిబ్బంది విధులకు హాజరుకాకపోవడం, సేవల కొరకు వచ్చిన ప్రజలను సచివాలయం చుట్టూ తిప్పుకుంటున్నారన్న ఆరోపణలు వస్తున్నాయి. బుధవారం 'న్యూస్‌టుడే' నిర్వహించిన పరిశీలనలో వెలుగు చూసిన అంశాలు..

11 గంటలకే తాళం

గడివేముల, న్యూస్‌టుడే: ఒండుట్ల గ్రామ సచివాలయానికి ఉదయం 11 గంటలకు తాళం వేసి ఉంది. ఆన్‌లైన్‌లో మాత్రం 10.42 గంటలకు ముగ్గురు సిబ్బంది హాజరు వేశారు. ఎర్రమల కొండల్లో మారుమూలన ఉన్న సచివాలయానికి సిబ్బంది సక్రమంగా హాజరుకావడం లేదని గ్రామస్థులు తెలిపారు. సమస్యను డిప్యూటి ఎంపీడీవో మహిధర్‌రెడ్డి దృష్టికి తీసుకురాగా.. కొందరిని ఇతర గ్రామాలకు డిప్యుటేషన్‌పై పంపామన్నారు. కొందరు సర్వేలో ఉన్నారని చెప్పారు. సచివాలయానికి తాళం వేసిన విషయంపై విచారణ చేస్తామన్నారు.

ఒండుట్ల గ్రామంలో తాళం వేసి

ఎనిమిది మందికి ఒక్కరు

ఆత్మకూరు పట్టణం, న్యూస్‌టుడే: పట్టణంలోని ఇందిరానగర్‌లోని ఆరో సచివాలయంలో మొత్తం ఎనిమిది మంది ఉద్యోగులు ఉన్నారు. మధ్యాహ్నం భోజనం కోసం వెళ్లిన ఉద్యోగులు రకరకాల పనుల పేరుతో కార్యాలయానికి చేరుకోలేదు. కార్యాలయ విధుల సమయం 2.48 గంటలకు సచివాలయంలో ఒక్క ఉద్యోగి మాత్రమే ఉన్నారు. మిగిలిన ఉద్యోగుల సమాచారం లేదు.

ఇందిరానగర్ సచివాలయంలో ఉన్న ఒక ఉద్యోగి

తొమ్మిదిలో నలుగురు

నందికొట్కూరు, న్యూస్‌టుడే: నందికొట్కూరు పురపాలక పరిధిలోని నాలుగో సచివాలయంలో మధ్యాహ్నం 1.40 గంటలకు తొమ్మిది మంది సిబ్బందికి నలుగురు మాత్రమే ఉన్నారు. వీఆర్వో అమ్జద్‌బాషా, ఇంజినీరింగ్ అసిస్టెంట్ హరికృష్ణ, శానిటేషన్ బాలబిచ్చన్న, టౌన్ ప్లానింగ్ అసిస్టెంట్ సుబాన్‌బాషాలు మాత్రమే ఉన్నారు. వెల్‌ఫేర్ వెంకటేశ్వర్లు, అమినేటీవ్ రాజు, మహిళా పోలీస్ మల్లమ్మలు సెలవుల్లో వెళ్లారని, అడ్మిన్ మాధవీలత పురపాలకలో ఉన్న సమావేశానికి వెళ్లారని, ఏఎన్ఎం ఫీల్డుకు వెళ్లినట్లు సచివాలయంలో ఉన్న సిబ్బంది తెలిపారు. పురపాలక కమిషనర్ బేబి దృష్టికి తీసుకెళ్లగా సెలవుల్లో ఉన్నది వాస్తవమే అన్నారు. అడ్మిన్ మాధవీలత కార్యాలయానికి రాలేదన్నారు.

మిడుతూరు, న్యూస్‌టుడే: మండల కేంద్రం మిడుతూరులోని 1వ గ్రామ సచివాలయంలో మొత్తం 6 మంది సిబ్బంది ఉన్నారు. అందులో ఇంజినీరింగ్, సంక్షేమ, వ్యవసాయ సహాయకురాలు విధుల్లో ఉన్నారు. డిజిటల్ సహాయకులు ఈ రోజు విధులకు హాజరు కాలేదు. సర్వేయర్ సర్వే పనుల్లో ఉండగా ఏఎన్ఎం ఉపకేంద్రంలో విధులు నిర్వహిస్తున్నారు.

పైప్‌లైన్ లీకేజీకి మరమ్మతులు

స్పందనకు వందనం

నంద్యాల రైతునగరం, న్యూస్‌టుడే: నంద్యాల పట్టణం నౌమాన్ నగర్ నుంచి కేంద్ర ప్రభుత్వ గిడ్డంగులకు వెళ్లే ప్రధాన రహదారిలో పైప్‌లైన్ లీకేజీ కారణంగా నీరు వృథా అవుతోంది. ఈ సమస్యపై ఈ నెల 3వ తేదీ 'ఈనాడు'లో 'పైప్‌లైన్ లీకేజీ..తాగునీటి వృథా' శీర్షికతో చిత్ర వార్త ప్రచురితమైంది. పురపాలక అధికారులు స్పందించి సిబ్బందితో పైప్‌లైన్ లీకేజీకి మరమ్మతులు చేపట్టారు.

మేమున్నాం.. మీకు తోడుగా..

(10 AM TO 1 PM)
నందికొట్కూరు : 94403 61729
ఆత్మకూరు : 90149 09024
నంద్యాల : 98853 28120

నంద్యాల పురపాలకం, న్యూస్‌టుడే: ?: పట్టణంలోని హౌసింగ్ బోర్డు కాలనీలో కాల్వలు శుభ్రం చేయడం లేదు. - మల్లయ్య, స్థానికుడు

?:పట్టణంలోని లలితనగర్‌లో, భగత్‌సింగ్ కాలనీలో కుక్కల బెడద అధికమైంది.
- శరణ్, స్థానికుడు, నారాయణరెడ్డి, స్థానికుడు.

✔: త్వరలోనే కుక్కలను పట్టించి సమస్య పరిష్కరిస్తాం. సిబ్బందితో కాల్వలను శుభ్రం చేయిస్తాం.
- లక్ష్మీనారాయణశర్మ, శానిటరీ ఇన్‌స్పెక్టర్

ఆత్మకూరు పట్టణం, న్యూస్‌టుడే: ?: నంద్యాల మలుపు నుంచి వెలుగోడుకు వెళ్లే రహదారి పక్కగా వాహనాలు నిలుపుతున్నారు. రహదారిపై వెళ్లే వాహనాలకు అడ్డంకిగా ఉంది. - రాజశేఖర్, వాహనదారుడు.

✔:వాహనదారులను హెచ్చరించి తొలగిస్తాం.
- నారాయణరెడ్డి, ఎస్సై.

?:ఎస్పీజీపాలెం నుంచి పంట పొలాలకు వెళ్లే మార్గంలో ట్యాంకు వద్ద ఉన్న వీధి దీపం వెలగటం లేదు. రాత్రి సమయంలో పాములు సంచరిస్తున్నాయి.
- కిరణ్, స్థానికుడు.

✔:వీధి దీపానికి మరమ్మతులు చేయిస్తాం.
- షాహీర్‌బాష, పురపాలక ఏఈ.

పంటలను పరిశీలించిన శాస్త్రవేత్తలు

పులిమద్దిలో వరిపంటను పరిశీలిస్తున్న శాస్త్రవేత్తలు

పులిమద్ది (నంద్యాల గ్రామీణం), న్యూస్‌టుడే: మండలంలోని పులిమద్ది గ్రామంలో తుపాను తాకిడికి దెబ్బతిన్న పంటలను బుధవారం నంద్యాల ప్రాంతీయ వ్యవసాయ పరిశోధనా స్థానం శాస్త్రవేత్తలు పరిశీలించారు. డా. వెంకట రమణ, డా. చైతన్య, డా. నసీరుద్దీన్‌లు గ్రామంలోని రైతులతో కలిసి మొక్కజొన్న, వరి, జొన్న పొలాలను సందర్శించారు. పంటలలో ఉన్న పురుగుల నివారణకు మందులను సూచించారు. శనగ పంటను సాగు చేసే రైతులు జేజీ 118కు ప్రత్యామ్నాయంగా నంద్యాల గ్రామం 776 రకం వచ్చిందన్నారు.

బండిఆత్మకూరు విద్యార్థులు జిల్లా స్థాయికి ఎంపిక

బండిఆత్మకూరు, న్యూస్‌టుడే: స్కూల్ గేమ్స్ పోటీల్లో బండిఆత్మకూరు జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలకు చెందిన పలువురు విద్యార్థులు జిల్లా స్థాయికి ఎంపికైనట్లు బుధవారం తాత్కాలిక ప్రధానోపాధ్యాయురాలు అరుణకుమారి తెలిపారు. ఆమె మాట్లాడుతూ.. మున్నీ, ఆలీస్, హర్షవీణ, ఆలీల, వర్షిత, అనిపాలు ఎంపికైనట్లు తెలిపారు. ఉపాధ్యాయులు తిరుపాలు, ఎల్లా సుబ్బయ్య, మహమ్మద్ రఫీ, జైనబి, అశ్విని తదితరులు పాల్గొన్నారు.

ఎంపికైన విద్యార్థులతో ఉపాధ్యాయులు

పరికరాలు పాడై.. ఆటకు దూరమై

నంద్యాల పట్టణం ఎన్జీవోస్ కాలనీలోని పార్కులో ఏర్పాటు చేసిన ఆట పరికరాలు పాడయ్యాయి. ఊయలలు విరిగిపోయాయి. జారుడుబండకు రంధ్రాలుపడ్డాయి. విరిగిన పరికరాలను పార్కు బయట పడేశారు. పార్కుకు ఆడుకునేందుకు వచ్చిన పిల్లలు ఆట పరికరాలు లేక వెనుదిరుగుతున్నారు. పాడైన ఆటపరికరాలకు బాగు చేయించి, విరిగిన వాటి స్థానంలో కొత్త వాటిని ఏర్పాటు చేయాలని ప్రజలు కోరుతున్నారు. - న్యూస్‌టుడే, నంద్యాల రైతునగరం

నీరు నిలిచి.. సమస్యలు పెరిగి

చిన్నపాటి వర్షం పడినా ఇంటి నుంచి బయటకు రాలేని పరిస్థితి ఏర్పడిందని మండలంలోని గోనవరం గ్రామంలో ఎస్సీ కాలనీ వాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మంగళవారం, బుధవారం కురిసిన వర్షానికి కాలనీలో రహదారులన్నీ నీళ్లతో నిండిపోయాయి. నీటిలోనే రాకపోకలు సాగించాల్సి వస్తోంది. వర్షం నీరు నిల్వకుండా ఏర్పాట్లు చేయాలని అధికారులకు ఎన్నిసార్లు చెప్పినా పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కాలనీలో నిలిచిన నీళ్లను మోటార్ల ద్వారా బయటకు తరలిస్తున్నామని పర్యవేక్షణ కమిటీ సభ్యులు దానం పేర్కొన్నారు. - న్యూస్‌టుడే, పాణ్యం గ్రామీణం

మొక్కలు నాటక.. ఆహ్లాదం లేక

నంద్యాల పట్టణంలోని పద్మావతి నగర్‌లోని ఇండోర్ స్టేడియం నుంచి పురపాలక కార్యాలయానికి వెళ్లే దారిలో గత కొన్ని నెలల కిందటి సిమెంటు రోడ్డును వేసి డివైడర్ ఏర్పాటు చేశారు. వాటి మధ్యలో మొక్కలు నాటడం మరిచారు. మొక్కలు నాటేందుకు ఏర్పాటు చేసినా నిరుపయోగంగా మారింది. సంబంధిత అధికారులు స్పందించి డివైడర్ మధ్యలో మొక్కలు నాటి పట్టణ ప్రజలకు ఆహ్లాదం ఉండేలా చూడాలని ప్రజలు కోరుకుంటున్నారు. - న్యూస్‌టుడే, నంద్యాల బొమ్మలసత్రం

వర్షం పడింది.. పాఠశాల మూశారు

శ్రీశైలం మండలంలోని ప్రభుత్వ ఆదర్శ ప్రాథమిక పాఠశాలకు తాళం వేశారు. ఇందులో దాదాపు 95 మంది విద్యార్థులు చదువుకుంటున్నారు. పాఠశాల ఆవరణలో వర్షం నీరు నిల్వ ఉండటంతో అందులోనే నడుచుకుంటూ వెళ్లేందుకు విద్యార్థులు, ఉపాధ్యాయులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ విషయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకుపోగా.. ప్రస్తుతానికి పాఠశాలను ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో నడిపించాలని ఆదేశాలు ఇచ్చారని ఉపాధ్యాయులు తెలిపారు. - న్యూస్‌టుడే, సున్నిపెంట సర్కిల్

చిత్రాలు గీసి.. ప్రతిభ చాటి

చిత్ర లేఖన పోటీల్లో పాల్గొన్న విద్యార్థులు

బహుమతులు అందజేస్తున్న ఫాదర్ శాంటో

ఆత్మకూరు పట్టణం, న్యూస్‌టుడే: విద్యార్థులు భవిష్యత్తులో ఉత్తమ చిత్రకారులుగా రాణించాలని కరివేన డీపాల్ ఉన్నత పాఠశాల ప్రిన్సిపల్ ఫాదర్ షిన్స్, వైస్ ప్రిన్సిపల్ శాంటో పేర్కొన్నారు. 'ఈనాడు' ఆధ్వర్యంలో బుధవారం చిత్రలేఖన పోటీలు నిర్వహించారు. పోటీల్లో విజేతలైన లిఖిత, ఆరిఫా, కుశలకు వైస్ ప్రిన్సిపల్ ఫాదర్ శాంటో బహుమతులు అందజేశారు. పాఠశాల కోఆర్డినేటర్ షెబాష్టియన్, నాగేంద్ర పాల్గొన్నారు.

శ్రీశైలం రాయలసీమ ప్రజల ఆత్మజ్యోతి

మహానంది, న్యూస్‌టుడే: శ్రీశైలం మహాక్షేత్రం రాయలసీమ ప్రజలకు ఆత్మజ్యోతి వంటిదని జనసేన నాయకులు పేర్కొన్నారు. బుధవారం మహానంది మండలం అయ్యన్ననగర్ గ్రామం వద్ద ఉన్న వినాయక ఘాట్‌లోని తెలుగు గంగ కాల్వలో కార్తిక పౌర్ణమిని పురస్కరించుకొని నాయకులు దూదేకుల పెద్ద మురళి, కాకర్ల రామకృష్ణ, డమాల చందు, రామచంద్రుడు, రామసుబ్బయ్య, మద్దిలేటి, సుబ్బరాయుడు కుటుంబ సభ్యులతో గంగా హారతి ఇచ్చారు.

ఆధ్యాత్మిక చింతన అలవర్చుకోవాలి

ప్రథమ నందీశ్వరస్వామికి అభిషేకం చేస్తున్న పురపాలక కమిషనర్ శేషన్న

నంద్యాల గాంధీచౌక్, న్యూస్‌టుడే: ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక చింతన అలవర్చుకోవాలని నంద్యాల పురపాలక కమిషనర్ శేషన్న అన్నారు. బుధవారం పట్టణంలోని ప్రథమ నందీశ్వర స్వామి ఆలయంలో స్వామి వారికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. కార్యక్రమంలో సభ్యులు చలంబాబు, పుర అధికారులు గుర్రప్పయాదవ్, నరసింహమూర్తి, లక్ష్మీనారాయణశర్మ తదితరులు పాల్గొన్నారు.

అక్రమంగా నిల్వచేసిన బియ్యం పట్టివేత

బియ్యం స్వాధీనం చేసుకున్న ఆర్ఐ పవన్ కుమార్‌రెడ్డి, వీఆర్వో హరీంద్ర

గడివేముల, న్యూస్‌టుడే: మండలంలోని కరిమద్దెల గ్రామంలో అక్రమంగా నిల్వ చేసిన నిత్యావసర సరుకుల బియ్యాన్ని బుధవారం పట్టుకున్నట్లు తహసీల్దారు వెంకటరమణ తెలిపారు. గ్రామానికి చెందిన సింగారి ప్రసాదరావు కిరాణా దుకాణం నిర్వహిస్తున్నాడని తెలిపారు. సరకుల నిల్వ కోసం ఒక ఇంటిని కిరాయికి తీసుకొని అందులో బియ్యం నిల్వ చేసినట్లు చెప్పారు. సమాచారం మేరకు ఆర్ఐ పవన్ కుమార్‌రెడ్డి, వీఆర్వో హరీంద్ర దాడులు చేసి 30 బస్తాల్లో నిల్వచేసిన 13.50 క్వింటాళ్ల బియ్యాన్ని స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు.

ప్రమాదాల నివారణపై దృష్టి సారించాలి

పాణ్యం గ్రామీణం, న్యూస్‌టుడే: జాతీయ రహదారిపై ప్రమాదాల నివారణపై తీసుకుంటున్న చర్యలను జిల్లా ఎస్పీ సునీల్ షొరాణ్ పరిశీలించినట్లు సీఐ కిరణ్‌కుమార్‌రెడ్డి తెలిపారు. రాత్రి సమయంలో పర్యటించి ఆర్జీఎం కళాశాల పరిసర ప్రాంతాలు, బలపనూరు, పాణ్యం పరిధిలో ఎక్కువగా ప్రమాదాలు జరిగే ప్రాంతాలను పరిశీలించి ఎస్పీ పలు సూచనలు అందించారు. నంద్యాల జిల్లా సరిహద్దును చూసి రహదారిపై తీసుకోవాల్సిన చర్యలను వివరించినట్లు తెలిపారు. పోలీసుస్టేషన్‌ను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించినట్లు వివరించారు.

మహానంది: ఆలయం ముందు వెలుగుతున్న జ్వాలాతోరణం

బండిఆత్మకూరు: ఓంకార పుణ్యక్షేత్రంలో దర్శనం కోసం క్యూలో ఉన్న భక్తులు

నంద్యాల పట్టణంలోని సోమనందీశ్వర ఆలయంలో పూజలు చేస్తున్న మహిళలు

కోటి కాంతుల దీపోత్సవం

మహానంది, బండిఆత్మకూరు, న్యూస్‌టుడే: మహానంది పుణ్యక్షేత్రంలో దేవస్థానం ఈవో నల్లకాల్వ శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో కార్తిక పౌర్ణమిని పురస్కరించుకొని కోటిదీపోత్సవం, జ్వాలాతోరణాన్ని ఘనంగా నిర్వహించారు. బుధవారం రాత్రి మహానందీశ్వరస్వామి గర్భగుడిలో నుంచి అగ్నిని వెలిగించుకొని కాగడాతో చిన్నకోనేటి గట్టు వద్దకు గంగాకామేశ్వరీదేవి సహిత మహానందీశ్వరస్వామివార్ల ఉత్సవమూర్తుల పల్లకిని తీసుకొచ్చారు. జ్వాలాతోరణ ప్రదేశానికి చేరుకొని 3వ అదనపు జిల్లా న్యాయమూర్తి అమ్మణ్ణరాజు, నంద్యాల ఆర్డీవో చల్లా విశ్వనాథ్ దంపతులు, దేవస్థానం ఈవో నల్లకాల్వ శ్రీనివాసరెడ్డి, పండితులు రవిశంకర అవధాని జ్వాలాతోరణాన్ని వెలిగించారు. నల్లమల అభయారణ్యంలో వెలసిన ఓంకార పుణ్యక్షేత్రంలో ఆలయ పూజారి చక్రపాణి, ఛైర్మన్ అల్లె చెన్నారెడ్డి, ఈవో నాగప్రసాద్‌ల ఆధ్వర్యంలో జ్వాలా తోరణ వేడుకను నిర్వహించారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అవసరమైన ఏర్పాట్లు చేయాలని ఏఎస్పీ మందజావళి సూచించారు. ఓంకార క్షేత్రంలో ఏర్పాట్లను ఆమె పరిశీలించారు.

నందికొట్కూరు: రామలింగేశ్వరస్వామి ఆలయంలో దీపాలు వెలిగిస్తున్న భక్తులు

నంద్యాల గాంధీచౌక్: స్ఫటికలింగేశ్వరాలయంలో హోమం చేస్తూ..

పాణ్యం గ్రామీణం: ఒడి బియ్యం కార్యక్రమంలో పాల్గొన్న మహిళలు

స్వదేశీ ఉత్పత్తులను ఉపయోగించాలి

సున్నిపెంట సర్కిల్, న్యూస్‌టుడే: స్వదేశీ ఉత్పత్తులనే ఉపయోగించాలని శ్రీశైలం మండల భాజపా అధ్యక్షులు చదువుల శ్రీను బుధవారం అన్నారు. సున్నిపెంటలో ప్రతి ఇంటా స్వదేశీ ఇంటింటా స్వదేశీ కార్యక్రమం నిర్వహించారు. స్థానిక అంబేడ్కర్ సర్కిల్ నుంచి మార్కెట్ షాపులు, దుకాణాలకు, ఆటోలకు స్టిక్కర్లు అతికించి కరపత్రాలను అందజేశారు. భాజపా నాయకులు సాయిరాజ్, బోయ మల్లికార్జున, రామకృష్ణ పాల్గొన్నారు.

ఒలింపియాడ్‌లో విద్యార్థుల ప్రతిభ

నంద్యాల పాతపట్టణం, న్యూస్‌టుడే: ఆల్ ఇండియా ఒలింపియాడ్ ఆన్‌లైన్‌లో నిర్వహించిన పరీక్షలో స్థానిక శాంతినికేతన్ పాఠశాల విద్యార్థులు 14 మంది ప్రతిభ చాటినట్లు కరస్పాండెంట్ సుధాకర్ తెలిపారు. బుధవారం స్థానిక పాఠశాలలో విద్యార్థులకు ప్రశంసా పత్రాలు అందజేసి అభినందించారు. ఆయన మాట్లాడుతూ ప్రథమ స్థానాల్లో 14 మంది, ద్వితీయ, తృతీయ స్థానాల్లో 78 మంది విద్యార్థులు కైవసం చేసుకున్నట్లు తెలిపారు.

వార్డుల విభజన నిబంధనలకు విరుద్ధం

★ పుర అధికారులపై ఛైర్‌పర్సన్ ఆగ్రహం

★ వైస్ ఛైర్‌పర్సన్ ఆమోదించిన ఫైల్ తిప్పిపంపిన అధికారులు

ఆగ్రహం వ్యక్తం చేస్తున్న ఛైర్‌పర్సన్ డాక్టర్ మారూఫ్ ఆసియా

ఆత్మకూరు పట్టణం, న్యూస్‌టుడే: ఆత్మకూరు పురపాలక సంఘంలో వార్డుల పునఃవిభజన మున్సిపల్ నిబంధనలకు విరుద్ధంగా ఇష్టానుసారంగా చేపట్టారని పట్టణ ప్రణాళిక అధికారులపై ఛైర్‌పర్సన్ డాక్టర్ మారూఫ్ ఆసియా తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. బుధవారం ఛైర్‌పర్సన్ అధ్యక్షతన జరిగిన కౌన్సిల్ సమావేశంలో 24 వార్డులను 28 వార్డులకు పెంచుతూ ప్రవేశపెట్టిన తీర్మానాన్ని ఆమోదించారు.

ఆత్మకూరు పురపాలక సంఘంలోని 28 వార్డులకు పెంచుతూ అక్టోబరు 9వ తేదీన కౌన్సిల్ సమావేశం నిర్వహించారు. వార్డుల పునఃవిభజన సక్రమంగా చేయలేదంటూ ఛైర్‌పర్సన్ డాక్టర్ మారూఫ్ ఆసియా, తండ్రి ఎం.ఎ.రషీదుతో పాటు కౌన్సిలర్లు అంశాన్ని వాయిదా వేశారు. అక్టోబరు 10వ తేదీలోగా వార్డుల పెంపుదల అంశాన్ని ఆమోదించి ప్రభుత్వానికి పంపించాల్సి ఉంది. దీంతో పురపాలక అధికారులు మరుసటి రోజే సమావేశం ఏర్పాటు చేసి ఛైర్‌పర్సన్‌కు సమాచారం అందజేశారు. వార్డుల విభజన నిబంధనల ప్రకారం జరగకపోవటంతో సమావేశానికి రావడం లేదని తేల్చిచెప్పారు. దీంతో కమిషనరు రమేష్‌బాబు వైస్ ఛైర్‌పర్సన్ పువ్వాడి దివ్యతో సమావేశం నిర్వహించి అజెండాను సీడీఎంఏ అధికారులకు పంపించారు. అయితే వైస్ ఛైర్‌పర్సన్ సంతకం చేసిన అజెండా తీర్మానం చెల్లదని, ఛైర్‌పర్సన్ సంతకంతోనే తీర్మానం పంపించాలంటూ ఫైల్ తిప్పి పంపించారు. దీంతో పట్టణ ప్రణాళిక అధికారి రామకృష్ణ బుధవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఛైర్‌పర్సన్ డాక్టర్ మారూఫ్ ఆసియా మాట్లాడుతూ వార్డుల పునఃవిభజన సమావేశం గురించి అజెండా ఇవ్వకుండా హడావిడిగా చేయటం, వైస్ ఛైర్‌పర్సన్‌కు ఆమోదించే అధికారం ఉందో లేదో తెలియకుండా ఎలా చేస్తారంటూ నిలదీశారు. అనంతరం పట్టణ ప్రణాళిక అధికారి రామకృష్ణ స్పందించి భవిష్యత్తులో పునరావృతం కాకుండా చూస్తామని చెప్పడంతో ఆమోదించారు. కార్యక్రమంలో కోఆప్షన్ సభ్యులు ఎం.ఎ.రషీదు, కమిషనరు రమేష్‌బాబు, వైస్‌ఛైర్మన్ రాజగోపాల్, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

కొనలేం.. తినలేం..

పెరిగిన కూరగాయల ధరలు

నంద్యాల మార్కెట్‌లో కూరగాయలు

నంద్యాల రైతునగరం, న్యూస్‌టుడే: తుపాను కూరగాయల దిగుబడిపై ప్రభావం చూపింది. దీంతో ధరలు భారీగా పెరిగాయి. సామాన్య, మధ్య తరగతి ప్రజలు కూరగాయలు కొనలేని పరిస్థితి నెలకొంది. బీన్స్, మటిక్కాయలు, క్యారెట్, క్యాప్సికం, చిక్కుడు, వంకాయలు, కాకర, బీరకాయలు సామాన్యులకు అందనంత స్థాయిలో ధరలు ఉన్నాయి. కార్తికమాసం కావడం, అయ్యప్ప స్వామి, భవానీలు, శివయ్య, గోవింద మాలధారణ వేసిన భక్తులు శాకాహారం తినడం, ప్రజలు కూడా చాలా వరకు మాంసానికి దూరంగా ఉండడంతో కూరగాయల ధరలు పెరుగుతున్నాయి. తుపాను ప్రభావంతో పంటలకు నష్టం వాటిల్లడం ధరల పెరుగుదలకు కారణమని వ్యాపారులు చెబుతున్నారు.

వెలవెలబోతున్న మార్కెట్‌లు

వర్షాల కారణంగా పనులు లేక ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్న సామాన్యులు ఇప్పుడు కూరగాయలు కొని తినే పరిస్థితి లేదు. మార్కెట్‌లో కూరగాయల ధరలు కొండెక్కడంతో నిత్యం వినియోగించే వాటిని కొనుగోలు చేయలేని పరిస్థితి నెలకొంది. వారం రోజుల వ్యవధిలో కూరగాయల ధరలు రెండు, మూడింతలు పెరిగి వినియోగదారులకు చుక్కలు చూపిస్తున్నాయి. నంద్యాల మార్కెట్, రైతు బజారు, రోడ్ల వెంట వ్యాపారాలు సాగిస్తున్న వారి పరిస్థితి దారుణంగా మారింది. ధరలు ఒక్కసారిగా పెరగడంతో కొనుగోలుదారులు లేక మార్కెట్‌లు వెలవెలబోతున్నాయి. సామాన్యుడు సంచి చేతపట్టుకొని మార్కెట్‌కు వెళితే రూ.500లకు కనీసం 5 కిలోల వివిధ రకాల కూరగాయలు రాని పరిస్థితి. దీంతో కూరగాయలకు బదులు ఆకుకూరలు, పప్పు దినుసులను ప్రత్యామ్నాయంగా కొనుగోలు చేస్తున్నారు.

కూరగాయలు (మార్కెట్‌లో)	కిలో (రూ.లలో)
బీన్స్	110
మటిక్కాయలు	100
చిక్కుడు	90
వంకాయ	80
కాకరకాయ	80
క్యారెట్	100
బెండకాయలు	80
కాకర	90
బీరకాయ	80
బీట్‌రూట్	80
ముల్లంగి	80
మునగకాయ	100
క్యాప్సికం	100
అల్లం	120

సామాన్యులు కొనలేని పరిస్థితి
- సుజాత



మొన్నటి వరకు రూ.50 పెడితే పావు కిలో చొప్పున మూడు, నాలుగు రకాల కూరగాయలు వచ్చేవి. ఇప్పుడు ఒక్కో కూరగాయ కిలో రూ.30పైనే ఉన్నాయి. ఎన్నడూ లేనంతగా ధరలు పెరిగాయి. సామాన్యులు కొనలేని పరిస్థితి నెలకొంది.

గిరిజన గూడెంలో సాయిలేఖ

చెంచు మహిళలతో కలిసి నృత్యం చేస్తున్న సాయిలేఖ

మహానంది, న్యూస్‌టుడే: పవిత్ర కార్తికమాసం రోజుల్లో గిరిజనుల మధ్య ఉండటం ఎంతో ఆనందంగా ఉందని జబర్దస్త్ నటి సాయిలేఖ పేర్కొన్నారు. మహానంది మండలం చెంచులక్ష్మీ గూడెంలో తన పుట్టిన రోజును జరుపుకున్న అనంతరం గిరిజన మహిళలతో కలిసి అమ్మవార్లకు పూజలు చేశారు. అనంతరం మహిళలతో కలిసి సంప్రదాయ నృత్యం చేశారు.

ప్రమాదంలో ముగ్గురికి గాయాలు

పాణ్యం గ్రామీణం, న్యూస్‌టుడే: పాణ్యం దొంగ వద్ద జాతీయ రహదారిపై జరిగిన ప్రమాదంలో ముగ్గురికి గాయాలయ్యాయి. బుధవారం సాయంత్రం కొండజూటూరు వైపు నుంచి తాడిపత్రికి వెళ్తున్న కారు జాతీయ రహదారిపైకి రాగానే కర్నూలు నుంచి మిర్చి లోడ్‌తో వెళ్తున్న వాహనం ఢీకొట్టింది. కారులోని ముగ్గురు గాయపడటంతో 108 వాహనంలో నంద్యాల ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు.

వేలం వాయిదా ప్రకటన

మహారాజశ్రీ నంద్యాల మూడవ అదనపు జిల్లా జడ్జి వారి కోర్టులో
E.P.No.134/2020 in OS No.85/2015

గాజుల శ్రీరేఖ వురఫ్ రేఖ
W/o గాజుల శ్రీనివాసులు, నంద్యాల -DHr.
V/s
పబ్బు బాలచంద్రుడు, S/o లేట్ పబ్బు వీరయ్య
D.No.29/152-E-14A
S.B.I. కాలనీ నంద్యాల. -JDr.

పై నెంబరు అమలు అర్జీలోని DHr. JDr. వద్ద నుంచి అమలు అర్జీ మొత్తము రూ.23,80,049/-లు రాగోరి JDr. తాల్కు షెడ్యూలు దాఖలా ఆస్తిని వేలము కోరగా కోర్టు వారు వేలమునకు గాను 4-12-2025వ తేదీకి వాయిదా వేసినారు. కావున కావలసిన సవాలుదారులు పై కోర్టుకు ఉదయం 10.30 గంటలకు పై తేదీన హాజరై వేలములో పాల్గొనవచ్చును.

షెడ్యూలు: కర్నూలు డి. ప్రస్తుతము నంద్యాల డిస్ట్రిక్ట్ నంద్యాల రిజిస్ట్రేషన్ డిస్ట్రిక్టులో చేరిన నంద్యాల మునిసిపల్ లిమిట్సులోని JDr. యొక్క హక్కు అనుభవంలో గల S.B.I. కాలనీ లోని ఇంటి ఆస్తి వివరం: S.No 2203/2 పైకి. ఎ 0.59 సెంట్లు. 100 లింకులు.
HNo.29/152-E-14A ప్లింత్ ఏరియా 19800 Sq Feet, గ్రౌండ్ ఫ్లోర్, మొదటి మరియు రెండవ అంతస్తులు.
దిశలు: తూర్పు: పి. బాలగుర్రప్ప భూమి. **పడమర:** ఎన్.రాముడు వగైరాల ఇల్లు. **ఉత్తరం:** మార్కెట్ యార్డు కాంపౌండ్ గేట్. **దక్షిణం:** S.B.I. కాలనీ మెయిన్ రోడ్
NB: E.C.లో ఏవేని తగాదాలు లేవు
మార్కెట్ విలువ రూ. 50,00,000/-
అమీనా విలువ రూ.90,00,000/-
S.R.O. వారి విలువ రూ. 10,06,11,060/-
వేలం వాయిదా: 4-12-2025
చేపూరి మద్దులేటి, B.A.,BL.,
DHr.పరం అడ్వకేటు, నంద్యాల. 518501.
Cell: 9396225935

ఆళ్లగడ్డ

• ఆళ్లగడ్డ • బనగానపల్లి • డోన్

ఇళ్ల నిర్మాణానికి దరఖాస్తు చేసుకోండి

చాగలమర్రి, న్యూస్‌టుడే: చాగలమర్రి మండలంలో సొంత స్థలం ఉండి గృహ నిర్మాణాలు చేపట్టేందుకు దరఖాస్తు చేసుకునేందుకు ప్రభుత్వం ఈనెల 30వ తేదీ వరకు గడువు పెంచిందని హౌసింగ్ ఏఈ నవీన్ బుధవారం తెలిపారు. పీఎం ఆవాజ్ యోజన కింద అర్హులు దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఒక్కో గృహానికి రూ.1.59లక్షలు మంజూరు చేస్తుందని వివరించారు. అవసరమైన వారు ధ్రువపత్రాల నకళ్లను సచివాలయంలో అందజేయాలని కోరారు.

వైజ్ఞానిక ప్రదర్శనలు ప్రతిభకు దోహదం

రుద్రవరం, న్యూస్‌టుడే: ఆదర్శ పాఠశాలలో విద్యార్థుల ప్రతిభను వెలికితీసే లక్ష్యంతో పాఠశాల స్థాయి వైజ్ఞానిక ప్రదర్శనలు నిర్వహించినట్లు ప్రిన్సిపాల్ నాగేశ్వర్‌రావు తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులు సైన్స్, టెక్నాలజీ, వ్యవసాయం, ఐటీ, హస్తకళలు తదితరాల్లో నమూనాలు తయారు చేసి ప్రదర్శించారన్నారు. వ్యవసాయ విభాగంలో విద్యార్థులు రూపొందించిన ప్రాజెక్టులు ఆకట్టుకున్నాయి.

నేడు మండల సర్వసభ్య సమావేశం

చాగలమర్రి, న్యూస్‌టుడే: చాగలమర్రి పట్టణంలోని మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ రామిశెట్టి వీరభద్రుడు అధ్యక్షతన గురువారం మండల సర్వసభ్య సమావేశం నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో తాహీర్‌హుసేన్ తెలియజేశారు. స్థానిక కార్యాలయంలో ఉదయం 10గంటలకు సమావేశానికి మండలంలోని అన్ని పంచాయతీల సర్పంచి, ఎంపీటీసీలు, అధికారులు హాజరు కావాలని తెలియజేశారు.

మేమున్నాం.. మీకు తోడుగా..

(10 AM TO 1 PM)
ఆళ్లగడ్డ: 8008 574916
డోన్ పట్టణం: 94408 57790
బనగానపల్లె: 80085 73763

బేతంచెర్ల, న్యూస్‌టుడే: ?: పట్టణంలో ప్రధాన రహదారి పక్కన పైపు పగిలిపోయి నీరు వృథాగా పారుతోంది. మరమ్మతులు చేయాలి. -**వెంకటేశ్వర్లు, బేతంచెర్ల.**

✔: మరమ్మతులు చేసి సమస్యను పరిష్కరిస్తాం.
- **మధుతేజరెడ్డి, ఏఈ మున్సిపల్.**

?: రేపల్లె గ్రామంలో మురుగు రోడ్డుపైన పారుతోంది. రహదారికి ఇరువైపులా ముళ్లపొదలు పెరిగాయి. - **రవికుమార్, రేపల్లె.**

✔: పారిశుద్ధ్య పనులు చేయిస్తాం.
- **రవికుమార్, పంచాయతీ కార్యదర్శి**

శిరివెళ్ల, న్యూస్‌టుడే: ?: గోవిందపల్లెలో సంపద సృష్టి కేంద్రాన్ని వినియోగంలోకి తీసుకురావాలి. -**ప్రసన్న కుమార్.**

✔: అందుబాటులోకి తెచ్చేలా చర్యలు తీసుకుంటాం.
- **శ్రీనివాసశర్మ, డిప్యూటీ ఎంపీడీవో.**

చాగలమర్రి, న్యూస్‌టుడే: ?: చాగలమర్రి పట్టణంలో పారిశుద్ధ్యం లోపించింది. మల్లెవేముల రహదారి సమీపంలో చెత్తాచెదారం పడేస్తున్నారు. -**మాబాషా, చాగలమర్రి.**

✔: పారిశుద్ధ్య చర్యలు తీసుకుంటాం.
- **తారకేశ్వరి, ఈవో, చాగలమర్రి.**

బనగానపల్లి గ్రామీణం, న్యూస్‌టుడే: ?: పాతపాడు గ్రామ సమీపంలోని కాల్వ వద్ద విద్యుత్ స్తంభాలు ఒరిగి ప్రమాదకరంగా ఉన్నాయి. - **వెంకటయ్య, పాతపాడు.**

✔: సమస్యను గుర్తించి చర్యలు తీసుకుంటాం. -**శ్రీనివాసులు, ఏఈ.**

సంజామల, న్యూస్‌టుడే: ?: గ్రామంలోని వీధుల్లో అక్కడక్కడ విద్యుత్ దీపాలు వెలగక పోవటంతో రాత్రి వేళల్లో ఇబ్బందులకు గురవుతున్నాం. -**రాముడు, సంజామల.**

✔: దీపాలు వెలగని ప్రదేశాలను గుర్తించి వాటి స్థానంలో నూతన దీపాలను ఏర్పాటు చేస్తాం.
- **సాల్మన్, ఎంపీడీవో, సంజామల.**

అర్జునాపురం (దొర్నిపాడు), న్యూస్‌టుడే: ?: అర్జునాపురం గ్రామంలోని ప్రధాన రహదారిపై మురుగు చేరి అధ్వానంగా మారింది. అధికారులు సమస్య పరిష్కారం చూపాలి. - **రాముడు, అర్జునాపురం.**

✔: మురుగు పారేలా సిబ్బందితో పనులు చేయిస్తాం.
- **ప్రభాకర్‌రెడ్డి, సర్పంచి, అర్జునాపురం.**

పరీక్ష రాస్తున్న విద్యార్థులు

చిత్రాలు గీసి.. బహుమతులు సాధించి

కోవెలకుంట్ల, న్యూస్‌టుడే: విద్యార్థుల్లో సృజనాత్మకత శక్తిని పెంపొందించేందుకు చిత్రలేఖనం పోటీలు తోడ్పడతాయని ఇన్‌ఛార్జి ప్రధానోపాధ్యాయురాలు శారద పేర్కొన్నారు. కోవెలకుంట్లలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో 'ఈనాడు' ఆధ్వర్యంలో చిత్రలేఖనం పోటీలు బుధవారం నిర్వహించారు. ఈ పోటీల్లో సుహానా(ఏడో తరగతి), తేజస్విని(ఎనిమిదో తరగతి), వాణి(ఏడో తరగతి) అనే విద్యార్థులు వరుసగా ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచారు. వీరికి ఇన్‌ఛార్జి ప్రధానోపాధ్యాయురాలు బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయినులు మంజుల, వందన, స్రవంతి, నాగలక్ష్మీ, నాగమణి, శ్రీదేవి పాల్గొన్నారు.

విజేతలతో పాఠశాల ఉపాధ్యాయినులు

సచివాలయం.. సేవలు గగనం

◆ సమయ పాలన అస్తవ్యస్తం

పరిశీలన

గత వైకాపా ప్రభుత్వం ప్రజలకు నేరుగా సంక్షేమ పథకాలు అందించడమే లక్ష్యంగా సచివాలయ వ్యవస్థను అందుబాటులోకి తీసుకువచ్చింది. కానీ ప్రభుత్వ లక్ష్యం నెరవేర్చడంలో కార్యాలయ సిబ్బంది సక్రమంగా పనిచేయడం లేదని ప్రజలు ఆరోపిస్తున్నారు. ఇదేమిటని ప్రశ్నిస్తే 'ప్రభుత్వం సర్వేలన్నీ మా మీదే పెట్టింది. ఇంటింటికి వెళ్లి సర్వేలు, పనులు పూర్తి చేస్తున్నామని చెబుతున్నారు. బుధవారం 'ఈనాడు-న్యూస్‌టుడే' సచివాలయాల పరిశీలనలో పలు అంశాలు వెలుగులోకి వచ్చాయి.

తెరచుకోని కార్యాలయం

బేతంచెర్ల పట్టణంలోని శేషారెడ్డినగర్ కాలనీలో ఉన్న 1వ సచివాలయం ఉదయం 10.40 గంటలకు కూడా తెరచుకోలేదు. ఫలితంగా ప్రజలు వేచి ఉండాల్సిన పరిస్థితి నెలకొంది. అధికారుల పర్యవేక్షణ లేకపోవడం అరకొరగా ఉన్న సిబ్బంది విధులకు రావడం లేదని సేవల కోసం వచ్చిన ప్రజలు అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఇక్కడ గతంలో 8 మంది సిబ్బంది పనిచేసే వారు. వివిధ ప్రాంతాలకు బదిలీపై, పదోన్నతులపై వెళ్లడంతో సిబ్బంది కొరత వేధిస్తోంది. ప్రస్తుతం ముగ్గురే ఉన్నారు. వారిలో వెల్ఫేర్ అసిస్టెంట్ పర్మిషన్ తీసుకొని రాలేదు. ఏఎన్ఎం వ్యాక్సినేషన్ కోసం వెళ్లారు. మహిళా కానిస్టేబుల్ 10.46 గంటలకు వచ్చారు. ఇంటి స్థలాల దరఖాస్తుల కోసం ఐదు రోజులుగా తిరుగుతున్నా పట్టించుకోవడం లేదని అర్జీదారులు వాపోతున్నారు. ఆన్‌లైన్ చేయమని అడిగితే కోపగించుకుంటున్నారని, సమయ పాలన పాటించడం లేదని, పనులు మానుకొని రోజు సచివాలయం చుట్టూ తిరుగుతున్నా పట్టించుకున్న పాపాన పోలేదని మంజుల, లక్ష్మి, సుమలత, వెంకటలక్ష్మమ్మ తదితరులు ఆవేదన వ్యక్తం చేశారు. - న్యూస్‌టుడే, బేతంచెర్ల

సిబ్బంది లేక ఇబ్బంది

బనగానపల్లి పట్టణంలోని కైప గ్రామ సచివాలయంలో మొత్తం 10 మంది సిబ్బందికి గాను వాటిలో ఇంజినీరింగ్ అసిస్టెంట్, జేఎల్ఎం పోస్టులు ఖాళీగా ఉన్నాయి. మిగిలిన వారిలో పంచాయతీ కార్యదర్శి, డిజిటల్ అసిస్టెంట్, మహిళా పోలీసు సెలవులో ఉన్నారు. మిగిలిన సిబ్బందిలో వెల్ఫేర్ అసిస్టెంట్, సర్వేయర్ కేంద్రంలో విధులు నిర్వహిస్తున్నారు. ఏఎన్ఎం, వ్యవసాయ విస్తరణ అధికారి వారి కేంద్రాల్లో సేవలు అందిస్తున్నారు. వీఆర్ఓ తహసీల్దారు కార్యాలయంలో ఉన్నట్లు సిబ్బంది తెలిపారు. ప్రజలు కార్యాలయంలో సిబ్బంది లేకపోవడంతో వెనుదిరిగి వెళ్లారు. - న్యూస్‌టుడే, బనగానపల్లి గ్రామీణం, కోవెలకుంట్ల.

అవస్థలు పడుతున్న అర్జీదారులు

చాగలమర్రి పట్టణంలోని 5వ సచివాలయాన్ని బుధవారం పరిశీలించగా ఉదయం 11గంటలకు కేవలం ఇద్దరు సిబ్బంది మాత్రమే విధులకు హాజరయ్యారు. స్థానిక సచివాలయంలో జీఎంఎస్‌కే, వీఆర్వో మాత్రమే ఉన్నారు. మిగిలిన సిబ్బంది కుర్చీలు ఖాళీగా దర్శనమిచ్చాయి. స్థానిక సిబ్బందిని అడుగగా రావాల్సిన సిబ్బంది పలు కారణాలతో రాలేదన్నారు. వాస్తవాలు ఉన్నతాధికారులే తెలుసుకోవాల్సి ఉంది. - న్యూస్‌టుడే, చాగలమర్రి

అక్షర మార్గం.. అవస్థలే నిత్యం

ఆళ్లగడ్డ మండలంలోని గ్రామాల నుంచి పట్టణంలోని ప్రైవేట్ బడులకు చదివేందుకు వెళ్లే విద్యార్థులు ప్రమాదకర ప్రయాణాలు సాగిస్తున్నారు. ఆటోల్లో పరిమితికి మించి విద్యార్థులను తరలిస్తున్నారు. దీంతో విద్యార్థులు, చిన్నారులు ఆటో వెనుక భాగాన, డోర్లపై కూర్చుంటున్నారు. ఏ మాత్రం అజాగ్రత్తగా ఉన్నా చిన్నారులు కింద పడి ప్రమాదాలకు గురికాక తప్పదు. చిన్నారులు సురక్షితంగా ప్రయాణించేలా చర్యలు తీసుకోవాల్సిన ఆవశ్యకత ఉంది. - **న్యూస్‌టుడే, ఆళ్లగడ్డ గ్రామీణం**

ఆర్టీసీ ఆవరణలో అపరిశుభ్రత

కోవెలకుంట్ల ఆర్టీసీ బస్టాండ్ ఆవరణలో మురుగు నిలిచి అపరిశుభ్రత నెలకొంది. బస్టాండ్ ఆవరణ లోతట్టుగా ఉండటంతో వర్షాలకు వర్షపు నీరు నిలిచి ఆవరణం మురుగుగా మారడంతో రాత్రివేళ దోమల బెడద ఎక్కువై ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారు. రాకపోకలు సాగించేందుకు అవస్థలు పడుతున్నామన్నారు. అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని వారు కోరుతున్నారు.
- **న్యూస్‌టుడే, కోవెలకుంట్ల**

రహదారి ఛిద్రం.. ప్రయాణానికి కష్టం

సంజామల మండలంలోని ముదిగేడు- ముక్కమల్ల గ్రామాల మధ్య పాలేరువాగు ఉద్ధృతికి రహదారి పూర్తిగా శిథిలమైంది. తుపాను ప్రభావంతో వరద నీరు వంతెన పైకెక్కి ప్రవహించడంతో దెబ్బతింది. దీంతో ఈ రహదారిపై ప్రయాణం ప్రాణసంకటంగా మారిందని ప్రయాణికులు వాపోతున్నారు. నిత్యం ఈ దారి గుండా అవుకు, కోవెలకుంట్ల, తాడిపత్రి పట్టణాలకు వాహనాలు వందల సంఖ్యలో వెళ్తుంటాయి. ప్రభుత్వం స్పందించి మరమ్మతులు చేపట్టాలని చర్యలు తీసుకోవాలని పలువురు ప్రయాణికులు కోరుతున్నారు. - **న్యూస్‌టుడే, సంజామల**

అడుగుకో గుంత.. ప్రయాణ చింత

బేతంచెర్ల నుంచి వెల్దుర్తి వరకు సుమారు 32 కి.మీ. మేర రెండు వరుసల రహదారిని రూ.42 కోట్లతో నిర్మించారు. ముద్దవరం పాఠశాల సమీపంలో, పెండేకల్లు గ్రామంలోని ప్రధాన రహదారిని నిర్మించక పోవడంతో గుంతలు పడటంతో వాహన చోదకులు అవస్థలు ఎదుర్కొంటున్నారు. కొలుములపల్లె గ్రామంలో సైతం రహదారిలో అవస్థలు పడుతున్నారు. అధికారులు స్పందించి రోడ్డుకు మరమ్మతులు చేయాలని ప్రయాణికులు కోరుతున్నారు. - **న్యూస్‌టుడే, ముద్దవరం(బేతంచెర్ల)**

ముళ్లపొదల తొలగింపు

స్పందనకు వందనం

గొర్లగుట్ట(బేతంచెర్ల), న్యూస్‌టుడే: మండలంలోని గొర్లగుట్ట గ్రామంలోని 1, 2వ అంగన్‌వాడీ కేంద్రాల సమీపంలో ముళ్లపొదలు పెరిగి అసౌకర్యంగా ఉండటంతో గత నెల 29న 'మేమున్నాం..మీకు తోడుగా' వార్త ప్రచురితమైంది. స్పందించిన సర్పంచి మాదక్క ముళ్లపొదలను తొలగించి శుభ్రం చేయించారు. అలాగే గొర్లగుట్టలోని రెండో అంగన్‌వాడీ కేంద్రానికి సరఫరా అయ్యే నీటిపైపు లీకేజీని గత నెల 27న 'మేమున్నాం..మీకు తోడుగా'లో వార్త ప్రచురితమైంది. స్పందించిన పంచాయతీ కార్యదర్శి సామే నాయక్ మరమ్మతులు చేయించారు.

అనిశా తనిఖీలతో దుకాణాల మూత

డోన్, న్యూస్‌టుడే: రాష్ట్ర వ్యాప్తంగా సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయాల్లో అనిశా దాడులు జరుగుతున్నాయన్న సమాచారంతో డోన్ సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయం వద్ద బుధవారం ఆందోళన నెలకొంది. డోన్‌లోనూ ఏసీబీ దాడులు జరుగుతుందనే ఆందోళనతో రిజిస్ట్రార్ కార్యాలయం వద్ద ఉన్న డాక్యుమెంటు రైటర్లకు సంబంధించి దుకాణాలన్నీ మూతపడ్డాయి. కార్యాలయం ప్రాంగణమంతా ఒకరిద్దరు మాత్రమే ఉండటంతో బోసిపోయింది. మరోవైపు కార్యాలయంలో రిజిస్ట్రార్ కూడా ఓ పని నిమిత్తం రాకపోవటంతో ఇన్‌ఛార్జి రిజిస్ట్రార్ విధులు సాగించారు. దీంతో కార్యాలయ సిబ్బంది లోనూ సాయంత్రం వరకు ఉత్కంఠత నెలకొంది. ప్రతి రోజు కార్యాలయం వద్ద తరలివచ్చే ప్రజలతో కిక్కిరిసి పోతుండగా బుధవారం మాత్రం ఆ ప్రాంతం బోసి ఉండటం గమనార్హం.

బోసిపోయిన సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయం

భక్తిశ్రద్ధలతో ధ్వజస్తంభ ప్రతిష్ఠ

అవుకు, న్యూస్‌టుడే: అవుకులో వెలసిన కాశీవిశ్వనాథ స్వామి ఆలయంలో ధ్వజస్తంభ ప్రతిష్ఠ బుధవారం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఆలయ అర్చకులు శంకరశర్మ రూ.2లక్షలు విరాళంగా సమకూర్చడంతో కార్తిక పౌర్ణమి సందర్భంగా ప్రతిష్ఠ చేశారు. వేడుకల్లో భక్తులు పెద్దసంఖ్యలో పాల్గొని పూజలు చేశారు.

సంక్షిప్త సమాచారం

యర్రగుంట్ల (శిరివెళ్ల), న్యూస్‌టుడే: ప్రజల సహాయ సహకారాలతోనే గ్రామాలు అభివృద్ధి పథంలో నడుస్తాయని ఎంపీడీవో శివమల్లేశ్వరప్ప పేర్కొన్నారు. గ్రామంలో కొనసాగుతున్న స్వామిత్వ సర్వేను ఎంపీడీవో బుధవారం తనిఖీ చేసి సర్వే బృందానికి పలు సూచలిచ్చారు.

శిరివెళ్ల, న్యూస్‌టుడే: గ్రామాల్లో ప్రశాంత వాతావరణానికి ఎవరైనా భంగం కలిగించాలని ప్రయత్నిస్తే కఠిన చర్యలు తప్పవని సీఐ దస్తగిరిబాబు బుధవారం తెలిపారు. సీఐ మాట్లాడుతూ, రౌడీషీటర్ల కదలికలపై నిఘా ఉంచామన్నారు.

బేతంచెర్ల, న్యూస్‌టుడే: దళితులపై దాడి చేసిన వారిని వెంటనే అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి తాలూకా రాజయ్య డిమాండు చేశారు. బుధవారం బేతంచెర్ల పట్టణంలో ఎమ్మార్పీఎస్ కార్యాలయంలో ముఖ్య కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేశారు.

బనగానపల్లి, న్యూస్‌టుడే: బనగానపల్లి సమీపంలోని రవ్వలకొండ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి నిత్యాన్నదాన సత్రంలో బుధవారం మధ్యాహ్నం అయ్యప్ప భక్తులకు కాటసాని తిరుపాల్‌రెడ్డి అన్నదానం చేశారు.

నందవరం (బనగానపల్లి గ్రామీణం), న్యూస్‌టుడే: నందవరం గ్రామంలోని చౌడేశ్వరి అమ్మవారి ఆలయాభివృద్ధికి పాలమర్రి గ్రామానికి చెందిన బోయ రాజు, లక్ష్మి దంపతులు రూ.25వేల విరాళాన్ని ఆలయ అర్చకులకు బుధవారం అందజేశారు.

బేతంచెర్ల,న్యూస్‌టుడే: బేతంచెర్ల పట్టణంలో వివిధ కాలనీల్లో వీధి లైట్లకు మరమ్మతులు చేసినట్లు మున్సిపల్ ఏఈ మధుతేజరెడ్డి తెలిపారు.

బేతంచెర్ల,న్యూస్‌టుడే: పట్టణంలోని అనురాధ టాకీస్ పక్కన వీధి లైటు వెలగడం లేదు. మరమ్మతులు చేసి వినియోగంలోకి తేవాలని కాలనీవాసులు కోరారు. రాత్రి సమయంలో అంధకారంలో ఉండాల్సిన పరిస్థితి నెలకొందని కాలనీవాసులు పేర్కొంటున్నారు.

బేతంచెర్ల,న్యూస్‌టుడే: పట్టణంలో కొత్తబస్టాండు, రైల్వే స్టేషన్, పాతబస్టాండు, అనురాధ టాకీస్ లైన్, నంద్యాల క్రాస్ రోడ్డు వద్ద కుక్కల సంచారం అధికంగా ఉంది. మున్సిపల్ అధికారులు వాటి నివారణ చర్యలు చేపట్టాలని పట్టణ ప్రజలకు కోరుతున్నారు.

మాయలూరు(ఉయ్యాలవాడ), న్యూస్‌టుడే: కార్తిక పౌర్ణమిని పురస్కరించుకొని ఉపాధ్యాయుడు శంకరరావు దంపతులను భీమేశ్వర ఆలయంలో బుధవారం క్రీడాకారులు, శివ ట్రస్టు సభ్యులు సన్మానించారు. గత మూడు సంవత్సరాలుగా శంకరరావు అన్నదానం కార్యక్రమం కొనసాగిస్తున్నారు.

కార్తిక దీపం.. ఓంకార నాదం

ఆళ్లగడ్డ: అమృత లింగేశ్వరస్వామి ఆలయంలో..

డోన్ పట్టణంలో దీపాలతో మహిళలు

బనగానపల్లి గ్రామీణం: యాగంటిలో బీసీ ఇందిరమ్మ పూజలు

డోన్: అలంకరణలో రామలింగేశ్వరస్వామి

బేతంచెర్ల పట్టణంలో..

చాగలమర్రి: జ్వాలా తోరణంలో భక్తుల ప్రవేశం

పట్టణాలు, పల్లెల్లోని శివాలయాల్లో కార్తిక పౌర్ణమి సందర్భంగా భక్తులు భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. శివుడికి అభిషేకం, కుంకుమార్చన, మహామంగళ హారతి ఇచ్చి పూజలు చేశారు. కార్తిక మాసం సందర్భంగా దీపాలు వెలిగించి పూజలు చేశారు. పెద్దఎత్తున మహిళలు పాల్గొని పూజలు చేశారు. నిర్వాహకులు వచ్చిన భక్తులకు అన్నదానం చేశారు. డోన్ పట్టణంలోని ముక్తేశ్వరాలయంలో మట్టితో తయారు చేసిన శివలింగానికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. 70 వేల మట్టి శివలింగాలను తయారు చేసి కాశీకి తీసుకెళ్లి అక్కడ పూజలు నిర్వహించనున్నట్లు భక్తులు తెలిపారు. డోన్ పట్టణం పాతబుగ్గలో వైభవంగా శివపార్వతుల కల్యాణం నిర్వహించారు. - **న్యూస్‌టుడే, ఆళ్లగడ్డ, ఆళ్లగడ్డ గ్రామీణం, కోవెలకుంట్ల, కోవెలకుంట్ల గ్రామీణ, అవుకు, చాగలమర్రి, కొలిమిగుండ్ల, దొర్నిపాడు, సంజామల, ప్యాపిలి.**

రుద్రవరంలో హోమం చేస్తున్న భక్తులు

కొలిమిగుండ్లలో దీపారాధన

రుణాల మంజూరుకు వినతి

డోన్, న్యూస్‌టుడే: రాష్ట్ర విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్‌ను శాలివాహన సంఘం రాష్ట్ర డైరెక్టర్ సుధాకర్ బుధవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కుమ్మరి వృత్తిదారులకు ఎలక్ట్రానిక్ పరికరాలు అందించి ఉపాధి అవకాశాలు కల్పించాలని మంత్రిని కోరినట్లు తెలిపారు. శాలివాహనులు ఎంతో మంది వృత్తిపై ఆధారపడి జీవిస్తున్నారని, వారిని గుర్తించి కార్పొరేషన్ కింద రుణాలు ఇచ్చేలా చూడాలన్నారు. వారు ఆర్థికంగా మరింత వృద్ధి చెందేలా ప్రభుత్వం నుంచి ప్రోత్సాహం అందించేలా చూడాలని కోరారు.

మంత్రి లోకేశ్‌ను కలిసిన సుధాకర్

వాల్మీకి బోయలకు ప్రాధాన్యం కల్పించాలి

డోన్, న్యూస్‌టుడే: వాల్మీకి బోయలకు ప్రభుత్వం అందించే బీసీ కార్పొరేషన్ రుణాలతో పాటు అన్ని విధాలుగా సముచిత స్థానం కల్పించేలా చూడాలని రాష్ట్ర వాల్మీకి కార్పొరేషన్ డైరెక్టర్ వలసల రామకృష్ణ కోరారు. విజయవాడలో బుధవారం బీసీ సంక్షేమ శాఖ మంత్రి ఎస్.సవితను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాల్మీకులు ఏ వృత్తి చేస్తుంటే వారికి ఆ పరికరాలను అందించేలా చూడాలన్నారు. వాల్మీకులకు కులవృత్తి లేదని, ఇందుకోసం వారి వృత్తి ఆధారంగా సరైన న్యాయం జరిగేలా చూడాలన్నారు. డోన్‌లోని బాలికల ఉన్నత పాఠశాలలో విద్యార్థుల సంఖ్య ఎక్కువగా ఉందని ఇక్కడ వారికి అవసరమైన వసతులు కల్పించేలా చూడాలని కోరారు. ఈ సమస్యను పరిష్కరించేలా చూస్తామని మంత్రి తెలిపారు.

మంత్రి ఎస్.సవితకు పుష్పగుచ్ఛం అందిస్తున్న వలసల రామకృష్ణ

స్వదేశీ వస్తువులనే కొనుగోలు చేద్దాం

ఆళ్లగడ్డ, న్యూస్‌టుడే: ఆళ్లగడ్డ భాజపా శాఖ బుధవారం పట్టణంలో 'ఆత్మ నిర్భర్ భారత్' కార్యక్రమంపై ప్రచారం నిర్వహించారు. భాజపా నియోజక వర్గ కన్వీనరు బోరెడ్డి లక్ష్మీరెడ్డి ఆధ్వర్యంలో పార్టీ నాయకులు పట్టణంలో పలు దుకాణాలను పరిశీలించారు. ప్రజలకు స్వదేశీ వస్తువులనే కొనుగోలు చేయాలని, దీని ద్వారా దేశ పురోగతి సాధ్యమవుతుందన్నారు. దేశీయంగా ఉపాధి అవకాశాలు మెరుగవుతాయన్నారు. దుకాణదారులు స్వదేశీ వస్తువుల విక్రయానికే ప్రాధాన్యం ఇవ్వాలన్నారు. కార్యక్రమంలో భాజపా నాయకులు మధు, విశ్వేశ్వరరెడ్డి, రుద్రయ్య, ఓబులేసు పాల్గొన్నారు.

ఆళ్లగడ్డ: దుకాణదారుడికి కరపత్రం అందిస్తున్న భాజపా నాయకులు

బేతంచెర్ల, న్యూస్‌టుడే: స్వదేశీ వస్తువులను వినియోగించి దేశ ప్రగతికి తోడ్పాటు అందిద్దామని భాజపా జిల్లా కార్యదర్శి నాగమోహన్‌రెడ్డి అన్నారు. బేతంచెర్ల పట్టణంలో పలు కాలనీల్లో ఇంటింటికీ తిరిగి స్వదేశీ వస్తువులను వాడాలని స్టిక్కర్లు అందజేశారు. అనంతరం ఆత్మ నిర్భర్ భారత్ సంకల్ప ప్రతిజ్ఞను ప్రజలతో చేయించారు. కార్యక్రమంలో భాజపా మండల కన్వీనర్ ఆంజనేయులు, బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

పోటీల్లో విద్యార్థుల ఎంపిక

ఏనుగుమర్రి(ప్యాపిలి), న్యూస్‌టుడే: ఏనుగుమర్రి జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో నిర్వహించిన మండల స్థాయి చెకుముకి టాలెంట్ టెస్టు పోటీల్లో గీతాలహరి, హర్షవర్ధన్, రాగనిత్యా అనే విద్యార్థులు జిల్లాస్థాయికి ఎంపికయ్యారు. ఈ సందర్భంగా పాఠశాలలో బుధవారం నిర్వహించిన అభినందన కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రాజశేఖర్, ఉపాధ్యాయులు జిల్లాస్థాయికి ఎంపికైన విద్యార్థులను అభినందించారు.

దొర్నిపాడు, న్యూస్‌టుడే: స్థానిక జడ్పీ పాఠశాలకు చెందిన విద్యార్థులు రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైనట్లు ప్రధానోపాధ్యాయుడు రమణయ్య బుధవారం తెలిపారు. అక్టోబర్ 10న కర్నూలులో జరిగిన జిల్లాస్థాయి సెపక్‌తక్రా పోటీల్లో కావ్యశ్రీ, అజిజాబీ, ఫయాజ్, కార్తీక్, అలాగే హ్యాండ్‌బాల్ పోటీల్లో చిట్టిబాబు, కుషబాబి ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్లు తెలిపారు.

రహదారి నిబంధనలు తప్పనిసరి

ఆళ్లగడ్డ, న్యూస్‌టుడే: పాఠశాల బస్సులకు వేగ పరిమితిని 60 కి.మీ. పరిమితం చేయాలని సహాయ మోటారు వెహికిల్ ఇన్‌స్పెక్టర్ నాగేంద్ర అన్నారు. బుధవారం పట్టణంలో ప్రైవేటు పాఠశాలల కరస్పాండెంట్లతో సమావేశమయ్యారు. ఆయన మాట్లాడుతూ బస్సుల్లో అగ్నిప్రమాద నివారణ వ్యవస్థ, మంటలను ఆర్పే పరికరాలు ఏర్పాటు చేయాలన్నారు. హ్యాండ్ బ్రేక్, సాధారణ బ్రేకుల్లోని లోపాలను సరిదిద్దుకోవాలన్నారు. కార్యక్రమంలో ప్రైవేటు పాఠశాలల అధ్యక్షుడు అమీర్‌బాషా, కరస్పాండెంట్లు శ్రీనాథరెడ్డి, రాజా, సాయి ప్రభాకర్ పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న నాగేంద్ర

విద్యుత్తు సరఫరాలో అంతరాయం

ప్యాపిలి, న్యూస్‌టుడే: మండలంలోని జలదుర్గం ఉప విద్యుత్తు స్టేషన్‌లో మరమ్మతుల కారణంగా విద్యుత్తు సరఫరాలో అంతరాయం ఉంటుందని ఏఈ వినయ్‌కుమార్ తెలిపారు. జలదుర్గం పరిధిలోని అన్ని గ్రామాలకు, గార్లదిన్నె, ఆర్‌కే పురం, మాధవరం, ఊటకొండ, గోపాలపురం, రామ్‌రత్నగిరి గ్రామాల్లో ఉదయం 10 నుంచి సాయంత్రం 4 గంటల వరకు విద్యుత్తు సరఫరాలో అంతరాయం ఉంటుందన్నారు. రైతులకు ఇచ్చే విద్యుత్తు ఉదయం 4 నుంచి ఉదయం 6 గంటల వరకు సరఫరా ఉంటుందన్నారు. విద్యుత్తు వినియోగదారులు విద్యుత్తు సిబ్బందికి సహకరించాలని కోరారు.

చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

సంజామల, న్యూస్‌టుడే: రహదారి ప్రమాదానికి గురైన వ్యక్తి ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందినట్లు ఎస్సై రమణయ్య చెప్పారు. గ్రామస్థులు, పోలీసులు తెలిపిన వివరాల మేరకు.. మండలంలోని హోత్రమాన్‌దిన్నె గ్రామానికి చెందిన యన్నం నాగకిశోర్‌రెడ్డి(47) ఆకుమల్ల గ్రామానికి ఈ నెల 3న పనుల నిమిత్తం ద్విచక్ర వాహనంపై వెళ్లారు. పనులు ముగించుకుని తిరిగి స్వగ్రామానికి వెళుతుండగా కమ్మవారికుంట వద్ద వాహనం అదుపు తప్పి కిందపడ్డాడు. స్థానికులు అతన్ని కోవెలకుంట్ల వైద్యశాలకు తరలించారు. అనంతరం మెరుగైన వైద్యం కోసం నంద్యాల ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ కోలుకోలేక బుధవారం మృతి చెందారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు వెల్లడించారు.

ప్రమాదంలో ముగ్గురికి గాయాలు

కోటకందుకూరు(ఆళ్లగడ్డ గ్రామీణం), న్యూస్‌టుడే: ఆళ్లగడ్డ మండలంలోని కోటకందుకూరు మెట్ట సమీపంలో 40వ జాతీయ రహదారిపై ఆర్టీసీ బస్సును లారీ ఢీకొట్టింది. ఆళ్లగడ్డ నుంచి మైదుకూరుకు వెళ్తున్న ఆర్టీసీ బస్సును వెనుక నుంచి లారీ ఢీకొట్టడంతో ముగ్గురు ప్రయాణికులకు స్వల్ప గాయాలయ్యాయి. క్షతగాత్రులను ఆళ్లగడ్డ ప్రభుత్వాసుపత్రికి తరలించి చికిత్స అందించారు.

ఆహ్లాదం కనం.. ఆవేదనలో జనం

డోన్ పట్టణం, న్యూస్‌టుడే: డోన్ మున్సిపాలిటీలో ఉద్యానవనాలు నిర్వహణ, నిర్మాణ పనుల్లో అధికారుల పర్యవేక్షణ కొరవడింది. పట్టణంలోని కల్యాణి ఎస్టేట్, కేవీఎస్ కాలనీల్లో ఉద్యానవనాల నిర్మాణ పనుల్లో పురోగతికి కనిపించడం లేదు. దీంతో పురప్రజలకు ఆహ్లాదం కరవైంది. నెలలు గడుస్తున్నా మున్సిపల్ యంత్రాంగం పట్టించుకోవడం లేదు. అధికారులు చర్యలు చేపట్టి పనులు పూర్తి చేయాలని పురజనులు కోరుతున్నారు.

నిర్వహణలో నిర్లక్ష్యం

★ పట్టణంలోని కేవీఎస్ కాలనీ ప్రజలకు ఆహ్లాదాన్ని కల్పించేందుకు సాధారణ నిధుల కింద రూ.7 లక్షలతో పార్కును నిర్మించారు. నడక, వ్యాయామం, యోగా చేసేందుకు జనాలు వస్తుంటారు. గతంలో పార్కులో చెట్ల పెంపకం, ప్రహరీ నిర్మాణం, గోడలకు మరమ్మతులు, రంగులు వేయడం, నీటి నిల్వకు సంపు వంటి పనులు చేపట్టారు. అయినా ఫలితం లేకుండా పోయింది. పార్కులో ఆలనాపాలనా కరవై చాలా అధ్వానంగా మారి, అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా మారిందని ప్రజలు ఆరోపిస్తున్నారు.

★ కుళాయిలు ఉన్నా.. మొక్కలకు సరిగా నీరందక ఎండిపోయాయి. పచ్చని గ్రాసం కరవైంది. ప్రహరీ అక్కడక్కడ బీటలు వారాయి. వాకింగ్ ట్రాక్ దెబ్బతింది. మరుగుదొడ్లు లేక, తాగేందుకు నీరు లేక పార్కుకు వచ్చే జనం ఇబ్బందులు పడుతున్నారు. పిల్లల కోసం రోటరీ క్లబ్ వారు ఏర్పాటు చేసిన ఆటపరికరాలే గతి. వాటిల్లో ఊయల, ఆటపరికరం దెబ్బతిన్నాయి. మున్సిపాలిటీ వారు ఆట పరికరాలపై దృష్టి సారించడం లేదు. పార్కు చివరిలో ఆటవస్తువులు గానీ, అభివృద్ధి నిర్మాణాలు ఏవీ చేపట్టకపోవడం గమనార్హం.

కల్యాణి ఎస్టేట్‌లో పిల్లర్లకే పరిమితమైన పార్కు

ముళ్లకంపలతో దర్శనం

★ తారకరామానగర్ శివారులో కల్యాణి లేఅవుట్‌లోని ఉద్యానవన నిర్మాణం చేపట్టారు. అదనపు నిధుల కింద రూ.15.50 లక్షలతో సంబంధిత గుత్తేదారుడితో ప్రహరీ నిర్మాణాన్ని చేపట్టారు. పార్కు అభివృద్ధికి 2022-23లో కుడా నిధుల కింద రూ.40 లక్షలు మంజూరైంది. 2024 జనవరిలో టెండరు వేశారు. ఎన్నికల కోడ్ రావడంతో పనులు చేపట్టలేదు. ఎన్నికల అనంతరం చేపడతారనుకుంటే పనుల ఊసే లేకుండాపోయింది.

★ ప్రస్తుతం పార్కు స్థలంలో ముళ్లకంపలు, పిచ్చిమొక్కలతో దర్శనమిస్తోంది. అభివృద్ధి పనులు చేపడితే తారకరామానగర్, సుజాతమ్మనగర్, ఆర్టీసీ కాలనీ, కేఈ కృష్ణమూర్తి నగర్ తదితర ప్రాంతాల ప్రజలకు ప్రయోజనం చేకూరుతుంది.

(c) eenadu

ఆ దారిలో.. అడుగడుగునా అడ్డంకులే

నందపూర్ సమితిలో గ్రామీణ అభివృద్ధి సంస్థ పర్యవేక్షణలో ఉన్న పాడువా-శోభాపుట్ రోడ్డును పాతాళి నది కోతకు గురి చేస్తోంది. పంతులుంగ్, కూలర్ సింగ్, పర్జాబోడ్ పొడ్డా, గొల్లూరు నాలుగు పంచాయతీలకు పాడువా-శోభాపుట్ ఉన్నాయి. ఆంధ్రలోని పెద్దబయలుకు వెళ్లేందుకు ఇదే మార్గం. ఇటీవల వర్షాలు కురవడంతో నదిలో వరద పోటెత్తి రోడ్డును కోసేసింది. దారిలో మట్టి చరియలు విరిగిపడుతున్నాయి. దీంతో రాకపోకలు చేసేందుకు ప్రజలు భయపడుతున్నారు. ఏ క్షణాన ఏ ప్రమాదం జరుగుతుందోనని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. సంబంధిత విభాగం జూనియర్ ఇంజినీర్ జయంత్‌కుమార్ సాహూను ప్రశ్నించగా ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లి సమస్య పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. –న్యూస్‌టుడే, సిమిలిగుడ

ప్రచారానికి దిగ్గజ నేతలు

మోహన్‌చరణ్ మాఝి



నవీన్ పట్నాయక్

భువనేశ్వర్, న్యూస్‌టుడే: నువాపడ అసెంబ్లీ స్థానం ఉప ఎన్నిక ప్రచారం ఈ నెల 9తో ముగియనుంది. ఈ నేపథ్యంలో గురువారం సీఎం మోహన్‌చరణ్ మాఝి నువాపడలోని కొమ్నా సమితిలోని ర్యాలీలో పాల్గొననున్నారు. భాజపా అభ్యర్థి జయఢోలకియాకు మద్దతుగా ప్రచారం చేస్తారు. శుక్రవారం తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి కాంగ్రెస్ అభ్యర్థి ఘసిరామ్ మాఝి తరఫున ప్రచారానికి రానున్నట్లు పీసీసీ అధ్యక్షుడు భక్తచరణ్ దాస్ తెలిపారు. బిజద సారథి, మాజీ ముఖ్యమంత్రి నవీన్ పట్నాయక్ శుక్రవారం రెండో విడత ప్రచారం చేస్తారు.

ఎస్సీఎస్టీ సలహాదారులుగా సప్తగిరి, కదం

ఎంపీ సప్తగిరి ఉలక

ఎమ్మెల్యే కదం

సిమిలిగుడ, న్యూస్‌టుడే: సర్వ భారతీయ ఆదివాసీ కాంగ్రెస్ ఎస్సీఎస్టీ సలహాదారులుగా కొరాపుట్ ఎంపీ సప్తగిరి ఉల్క, పొట్టంగి ఎమ్మెల్యే రామ్‌చంద్ర కదంలను కాంగ్రెస్ అధిష్ఠానం ఎంపిక చేసింది. వివిధ రాష్ట్రాల ఎంపీలు, ఎమ్మెల్యేలకు అవకాశాన్ని కల్పించారు. కౌన్సిల్ సభ్యులుగా జాతీయ కాంగ్రెస్ అధ్యక్షులు మల్లికార్జున్ ఖర్గేకు, నాయకులు రాహుల్ గాంధీ, డాక్టర్ విక్రాంత్ భూరియాలను ఉలక, కదంలు కృతజ్ఞతలు తెలిపారు.

నువ్వు సూపర్ జూలీకర్

సంకల్పముంటే వైకల్యం ప్రతిభ చాటేందుకు అడ్డురాదని రుజువు చేస్తున్నారు సుందర్‌గఢ్ జిల్లా, రఘునాథపల్లికి చెందిన దివ్యాంగ యూట్యూబ్ వ్లాగర్ జూలీకర్(27). దివ్యాంగురాలైన పోలియో సోకడంతో ఆమె రెండు కాళ్లు చచ్చుబడిపోయాయి. తల్లిదండ్రులు చిన్నతనంలోనే చనిపోయారు. తాత వద్ద పెరిగిన జూలీ దివ్యాంగురాలని ఎంతో వేదనకు గురైంది. మొదట్లో అవి బాధించినా.. తరువాత పట్టించుకోవడం మానేసింది. చదువుకుంటూనే ఇంట్లో ఉండటం అన్న వారికి సమాధానంగా అవమానాలు భరిస్తూ.. ఒక్కోమెట్టు ఎక్కుతూ.. ఎకనామిక్స్‌లో డిగ్రీ పూర్తి చేసింది. ఇంకా ఏదో సాధించాలని జీవితంలో ఎంతో ఇష్టమైన నృత్యం నేర్చుకోవాలని జూలీకర్ ఆశపడ్డారు. శరీరం సహకరించదు వద్దంటూ ఆమెపై జాలి చూపించారే తప్ప ఎవరూ ప్రోత్సహించలేదు. అయినా వెనకడుగుకు వేయకుండా వెస్టర్న్ డాన్స్‌లో శిక్షణ తీసుకోవడం ప్రారంభించినప్పటికీ అదేమంత సులభం కాలేదు. ఎన్నో ఇబ్బందులు పడ్డారు. 'రెండు కాళ్లు చచ్చుబడిపోవడంతో మోకాళ్లపై నృత్యం చేస్తున్నప్పుడు భరించలేని నొప్పిని అనుభవించాను. నా శరీరం సహకరించేది కాదు. శిక్షణ పూర్తయి ఇంటికి వచ్చాక విలవిల్లాడేదాన్ని. సాధించాలన్న తపనతో ఓర్చుకున్నాను.' అని జూలీకర్ చెప్పారు. తన నృత్య నైపుణ్యం అందరికీ చూపించాలన్న ఉద్దేశంతో యూట్యూబ్ ఛానల్ మొదలుపెట్టి వీడియోలు ఉంచేవారు. క్రమేపీ వాటికి వీక్షణలు పెరిగి నేడు 1.13 మిలియన్ల ఫాలోవర్స్ ఉన్న ఛానల్‌గా ఎదిగింది. స్థానిక కార్యక్రమాల్లో నృత్యం చేయడం దగ్గర నుంచి రియాలిటీ షోలు, ఆగ్రా, రాజస్థాన్, కోల్‌కతా నగరాల్లో ప్రత్యేక నృత్యప్రదర్శనలు ఇచ్చేస్థాయికి గుర్తింపు తెచ్చుకుంది. 2019లో ఈమె గురించి తెలుసుకున్న రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ రాష్ట్రపతి భవన్‌కు పిలిచి సత్కరించారు. ఒక ఒడిశా చిత్రంలోనూ నటించింది. ఇటీవల ఫ్యాషన్ వేదికలపై మెరుస్తూ అందరితో శభాష్ అనిపించుకుంటోంది. 'ఒకప్పుడు తిట్టిన నోళ్లే ఇప్పుడు జూలీకర్ నువ్వు సూపర్ అంటున్నాయి. నాకు అవకాశం ఉండదన్న విషయమే మరిచిపోయాను. ఏదైనా సాధించాలంటే కసిగా పోరాడితే విజయం వరించక తప్పదు' అని 27 ఏళ్ల జూలీకర్ చెబుతోంది.
– న్యూస్‌టుడే, సిమిలిగుడ

లక్ష్యానికి దూరం.. భవనాలు శిథిలం

సిమిలిగుడ, సునాబెడ ఇతర ప్రాంతాల రైతులకు కూరగాయలు అందించడం, రైతులను ప్రోత్సహించడం, కొత్త విత్తనాలు సృష్టించేందుకు ప్రభుత్వం ఏర్పాటు చేసిన మిక్స్‌డ్ ఫార్మ్ అడవిలా మారిపోయింది. ఎక్కడికక్కడ శిథిలమై, వృక్షాలు పెరిగి అస్తవ్యస్తంగా మారిపోయింది. రూ.లక్షలు వెచ్చించి, సుమారు 352.87 హెక్టార్లలో కొరాపుట్ జిల్లాలోని సిమిలిగుడ సమీపంలో రాష్ట్రంలోనే అతిపెద్దదైన మిక్స్‌డ్ ఫారం ఏర్పాటు చేశారు. ఉద్యోగులు, సిబ్బంది కోసం 80 వరకు వసతి గృహాలు నిర్మించారు. తొలినాళ్లలో అద్భుతంగా నడిచినా.. తరువాత నిర్వహణ లేకపోవడంతో లక్ష్యం నీరు గారింది. క్రమేపీ ఉద్యోగులు సిబ్బందిని వేరే ప్రాంతానికి బదిలీ చేయడంతో వసతి గృహాలు, ఒక అతిథి భవనంతోపాటు మరికొన్ని భవనాలకు శిథిలావస్థకు చేరుకున్నాయి. గవర్నర్ నుంచి మంత్రుల వరకు జిల్లాలో ఎప్పటికప్పుడు పర్యటిస్తున్నా.. ఎవరూ పట్టించుకోవడం లేదు. అసాంఘిక కార్యకలాపాలకు నిలయంగా మారింది. సామగ్రి చోరీ గురైంది. జిల్లా పాలనాధికారి మనోజ్ సత్యవాన్ మహాజన్ దృష్టికి తీసుకెళ్లగా వ్యవసాయ శాఖ అధికారులతో మాట్లాడి చర్యలు తీసుకుంటామన్నారు. –న్యూస్‌టుడే, సిమిలిగుడ

ధాన్యం మద్దతు ధర పెంపు

భువనేశ్వర్, న్యూస్‌టుడే: ప్రభుత్వం ధాన్యం క్వింటాల్‌కు మద్దతు ధర(ఎంఎస్‌పీ) మరో రూ.69లు పెంచుతూ బుధవారం నిర్ణయం తీసుకుంది. కేంద్రం చెల్లిస్తున్న ధరకు అదనంగా రాష్ట్రప్రభుత్వం రూ.800లు చెల్లిస్తున్న సంగతి తెలిసిందే. క్వింటాలుకి రూ.3100లు ఇస్తున్న ప్రభుత్వం ఇకపై గ్రేడ్-ఎ(మంచిరకం) ధాన్యానికి రూ.3169లు చెల్లిస్తుంది.

ముగ్గురు మూర్తుల 'సున్నాభెషా'



శ్రీక్షేత్రానికి పుష్పాలంకరణ

గోపాలపూర్, న్యూస్‌టుడే: జగన్నాథ నామస్మరణ, కీర్తనలతో పూరీ దివ్యధామం బుధవారం అలరారింది. కార్తిక పౌర్ణమి పర్వదినం పురస్కరించుకుని శ్రీక్షేత్రంలో పురుషోత్తమ, బలభద్ర, సుభద్రల స్వర్ణాభరణధారణ(సున్నాబెషా) నేత్రపర్వంగా జరిగింది. ఆరాధ్య దైవం రాజరాజేశ్వర అవతారంలో కనువిందు చేయగా తిలకించిన భక్తులు పరవశించారు. తెల్లవారు జాము 5 గంటల నుంచి ఆలయ ఆవరణలో బారులుతీరారు. ఇబ్బందులు కలగకుండా 45 ప్లటూన్ల బలగాలు నియమించారు. పూరీలో నెలరోజులుండి రాధాదామోదర వ్రతాలు చేసిన హబిషార్థులు(దీక్షాధారులు) స్వర్గద్వార తీరంలో పూర్వీకులను స్మరిస్తూ కెరటాల్లో పడవలు వదిలారు. కార్తిక పౌర్ణమి పురస్కరించుకుని మంగళవారం రాత్రి నుంచి బుధవారం ఉదయం వరకు శ్రీక్షేత్రం ఆవరణలో ఆధ్యాత్మిక, సాంస్కృతిక కార్యక్రమాలు జరిగాయి. శ్రీక్షేత్ర పాలనాధికారి అరవిందపాఢి, పూరీ పాలనాధికారి దివ్యజ్యోతి పరిడ, ఎస్పీ ప్రతీక్ సింగ్‌లు దగ్గరుండి ఏర్పాట్లు పర్యవేక్షించారు.

పురుషోత్తముడు, బలభద్రుడు, సుభద్రలకు బంగారు ఆభరణాలతో అలంకరణ

ఆకాంక్ష జిల్లాల ప్రగతిపై గవర్నరు సమీక్ష

భువనేశ్వర్, న్యూస్‌టుడే: భువనేశ్వర్‌లోని రాజ్‌భవన్ అభిషేక్ సమావేశ మందిరంలో మంగళవారం రాత్రి గవర్నరు కంభంపాటి హరిబాబు రాష్ట్రంలో 10 ఆకాంక్ష జిల్లాల ప్రగతి పనులు సమీక్షించారు. 40 సమితుల్లో పీఎం ముద్ర, ప్రధానమంత్రి జీవనజ్యోతి, బీమా యోజన, సూర్యఘర్, సుకన్య సమృద్ధి, కృషి ఉద్యోగ్, సుభద్ర, కామధేను తదితర పథకాల అమలుకి సంబంధించి ఆయా జిల్లాల పాలనాధికారులు, సమితుల అధికారులతో వీసీలో మాట్లాడి వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం మాట్లాడుతూ బలహీనవర్గాల సంక్షేమం ధ్యేయంగా వాణిజ్య బ్యాంకులు సహకరించాలన్నారు. ఆకాంక్ష జిల్లాల్లో మంచినీరు, రాకపోకలు, ఉపాధి, రేషన్ పంపిణీ, వైద్య సౌకర్యాలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో అభివృద్ధి కమిషనర్ అనూగార్గ్, ప్రిన్సిపల్ కార్యదర్శులు చిత్ర అర్మగం(శాస్త్ర, విజ్ఞాన, సాంకేతిక), ఉషాపాఢి(పట్టణాభివృద్ధి, గృహనిర్మాణం, రవాణా), సంజయ్‌కుమార్ సింగ్(ప్రజాపనులు, ఆహార పౌరసరఫరా), శోభాశర్మ(మహిళా శిశు సంక్షేమం), గిరీష్ ఎస్.ఎన్(పంచాయతీరాజ్, మంచినీటి సరఫరా), భూపింద్రసింగ్‌పుణియా(ఎస్సీ, ఎస్టీ సంక్షేమం), పూనం గుహ(చేనేత, ఔళి), యామిని షడంగి(గ్రామీణాభివృద్ధి), ఎన్.తిరుమల నాయక్(ప్రాథమిక విద్య), గవర్నరు ప్రిన్సిపల్ కార్యదర్శి రూపారోషన్ సాహు, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

ఉన్నతాధికారులతో హరిబాబు సమీక్ష

అవకాశాలు పుష్కలం...ముందంజ వేయండి

గిరిజన యువతకు కేంద్ర, రాష్ట్రప్రభుత్వాలు అన్నిరంగాల్లో ప్రోత్సహిస్తోందని, అవకాశాలు సద్వినియోగం చేసుకుని ముందంజ వేయాలని గవర్నరు కంభంపాటి హరిబాబు కోరారు. బుధవారం సాయంత్రం భువనేశ్వర్‌లోని రాజ్‌భవన్‌లో 17వ ట్రైబల్ యూత్ ఎక్స్ఛేంజ్ కార్యక్రమం జరిగింది. ఒడిశా, ఛత్తీస్‌గఢ్, మధ్యప్రదేశ్, ఝార్ఖండ్, మహారాష్ట్రలకు చెందిన 200 మంది ఖుర్దాలో ఏర్పాటైన మేరా యువభారత్ కార్యక్రమంలో పాల్గొని రాజ్‌భవన్‌కు వచ్చారు. ఈ సందర్భంగా గవర్నరు మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్రప్రభుత్వాల కార్యక్రమాల గురించి విపులంగా వివరించారు. విద్యార్థి దశలో ప్రతిభ కనబరచాలని, దేశాభివృద్ధిలో భాగస్వాములు కావాలని చెప్పారు. కార్యక్రమంలో సీఆర్పీఎఫ్ డీఐజీ భరత్ భూషణ్ సెఠి, మేరా యువ భారత్ రాష్ట్ర శాఖ సంచాలకుడు శిబాజీ ఖారత్, యువ అధికారి శక్తిస్వరూప్‌సింగ్, గవర్నరు ప్రిన్సిపల్ కార్యదర్శి రూపారోషన్ సాహు తదితర ప్రముఖులు పాల్గొన్నారు.

ఊహించని ప్రమాదాల్లో.. ఆయువు తీరిన వారెందరో..!

నారాయణ పట్టణం ప్రాంతంలో పిడుగుపాటుకు మృతి చెందిన మనవరాలు, నాన్నమ్మ

–న్యూస్‌టుడే, సిమిలిగుడ

అనుకోని విపత్తులు విరుచుకు పడటం, ప్రమాదాలలో ప్రతి ఏటా ఆస్తి నష్టంతోపాటు ప్రాణ నష్టం సంభవించడంతో ఆయా కుటుంబాల్లో విషాదం నెలకొంటోంది. కొరాపుట్ జిల్లాలో గత 5 ఏళ్లలో వందలాది ప్రాణాలు కోల్పోయారు. పిడుగుపాటు, నీట మునిగి, పిడుగులు పడడం, అగ్ని ప్రమాదాలు, పడవ ప్రయాణాలు, పాముకాటు, గోడ కూలిపోవడం, కొండచరియలు విరిగిపడిన ఘటనలు బాధిత కుటుంబాల్లో విషాదం నింపాయి.

- జిల్లా అత్యవసర విభాగం సమాచారం ప్రకారం. 2021లో 114 మంది, 2022లో 139 మంది, 2023లో 118, 2024లో 113 మంది, 2025లో 10నెలల్లో 104 మంది మరణించారు.
- అత్యధిక మరణాలు చెరువు, నదుల్లో మునిగి చనిపోయినవే. జిల్లాలో అడవులు, కొండలు ప్రధాన ఆకర్షణ, కొలాబ్ జలాశయం, కొలాబ్ నది, జోలాపుట్ జలాశయం, మాచ్‌ఖండ్ జలవిద్యుత్ ప్రాజెక్టు, డుడుమా జలపాతం, మురాన్ నది ఉన్నాయి. మత్స్యకారులు, పర్యాటకులు ఆయా చోట్లకు వెళ్లినప్పుడు ప్రమాదాలు జరుగుతున్నాయి.
- గత 5 ఏళ్లల్లో 74 మంది పిడుగుపాటుకు గురి కాగా, పాముకాటు కారణంగా 93 మంది, అగ్నిప్రమాదం కారణంగా 30, పడవ ప్రమాదం కారణంగా 15 మంది ఆయువు తీరింది.
- కొండచరియలు విరిగిపడటం వల్ల ముగ్గురు, వడదెబ్బతో ఒకరు చనిపోయారు.
- ప్రమాదాల నుంచి ఎలా కాపాడుకోవాలో అగ్నిమాపక సిబ్బంది ఎప్పటికప్పుడు మాక్‌డ్రిల్ కార్యక్రమాలు చేపట్టి అవగాహన కలిగిస్తున్నా.. నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు.
- మరోవైపు పిడుగుపాటు మరణాలను తగ్గించేందుకు ప్రతి ప్రాంతంలో తాటి చెట్లు నాటాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఇందుకు సంబంధించిన చర్యలు ప్రారంభమైంది.

విపత్తు సమయంలో స్వీయ రక్షణపై మాక్‌డ్రిల్‌లో అవగాహన కలిగిస్తున్న అగ్నిమాపక సిబ్బంది

బితిరకనికలో ఆక్రమణల తొలగింపు

పొక్లెయిన్‌తో హోటల్ కూల్చివేత

రాయగడ పట్టణం, న్యూస్‌టుడే: బితిరకనికలో ఆక్రమణల తొలగింపునకు కేంద్రపడ జిల్లా యంత్రాంగం శ్రీకారం చుట్టింది. ఇందులో భాగంగా ప్రధాన ప్రవేశ మార్గానికి సమీపంలోని అక్రమ కట్టడాలను జేసీబీ సాయంతో తొలగించారు. రాజ్‌నగర్ తహసీల్దార్ జిష్ణుకృష్ణదాస్ మాట్లాడుతూ భూకబ్జాలు, అక్రమంగా ఏర్పాటు చేసిన దుకాణాల తొలగింపునకు ప్రత్యేక డ్రైవ్‌ను నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఇంతవరకు మూడు హోటళ్లు, కొన్ని ఇతర దుకాణాలు, నివాసాలను తొలగించినట్లు వెల్లడించారు. బితిరకనిక ఏసీఎఫ్ మానస్‌కుమార్ దాస్ మాట్లాడుతూ పర్యాటకుల వాహన రాకపోకలకు అనువుగా విశాలమైన రహదారి నిర్మించేందుకు వీలు పడుతుందన్నారు.

ముగిసిన జిల్లాస్థాయి పాఠశాలల క్రీడా పోటీలు

అథ్లెటిక్స్‌లో ఓవరాల్ ఛాంపియన్‌గా నిలిచిన రొంగాయిలుండా సమితి బాలబాలికలు. చిత్రంలో పీఈటీలు

బ్రహ్మపుర క్రీడలు, న్యూస్‌టుడే: ఛత్రపురంలోని పీఎంశ్రీ ఆన్‌స్లో ఉన్నత పాఠశాల, క్రీడామైదానాల్లో రెండురోజులు జరిగిన 69వ జిల్లాస్థాయి పాఠశాలల అండర్-14, 17 బాలబాలికల అథ్లెటిక్స్, యోగాసనాల పోటీలు మంగళవారం రాత్రి ముగిశాయి. ఇందులో రెండు విభాగాలలో అథ్లెటిక్స్‌లో వివిధ అంశాల్లో అధిక పతకాలు గెలుచుకున్న రొంగాయిలుండా సమితి పాఠశాలల బాలబాలికలు ఓవరాల్ ఛాంపియన్‌గా నిలిచారు. యోగాసనాల పోటీల్లో అధిక పతకాలతో సన్నొఖెముండి సమితి పాఠశాలల బాలలు ఛాంపియన్ బహుమతిని కైవసం చేసుకున్నారు. పోటీలనంతరం రాత్రి ఛత్రపురం క్రీడామైదానంలో జరిగిన ముగింపు కార్యక్రమంలో అతిథులుగా హాజరైన అదనపు జిల్లా విద్యాధికారి బసంత కుమార్ పండా, ఏడీవో ప్రభాతికుమారి మహాపాత్ర్, ఆన్‌స్లో ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సుచిత్ర పాణిగ్రహి, ఛత్రపురం సమితి అధికారి సుజిత్ కుమార్ పాఢిలు విన్నర్, రన్నర్ జట్లకు బహుమతులందజేశారు. జిల్లా వ్యాయామ విద్యాధికారి భగీరథ స్వయిన్ కార్యక్రమాన్ని పర్యవేక్షించారు.

పితబాస పండా హత్య ఘటనలో దర్యాప్తు ముమ్మరం..!

ఘటనా స్థలంలో ఇద్దరు నిందితులు, పోలీసు అధికారులు, సిబ్బంది

బ్రహ్మపుర నగరం, న్యూస్‌టుడే: రాష్ట్రవ్యాప్తంగా సంచలనం రేపిన న్యాయవాది పితబాస పండాపై హత్య ఘటనలో నిందితుడు కురుపతి భుయ్యా (35) వెనకుండి నడిపించిన ఉమా శంకర్ బిశోయి(33)లను మంగళవారం వేకువజామున పోలీసులు అరెస్టు చేశారు. రాత్రి న్యాయస్థానంలో హాజరు పరిచి రిమాండ్‌కు తరలించారు. వీరిద్దరితోపాటు బ్రహ్మపుర మండల కారాగారంలో ఉన్న నలుగురు నిందితులను పోలీసులు బుధవారం ఘటన జరిగిన స్థానిక బి.ఎన్.పూర్ ఠాణా పరిధిలో వైకుంఠనగర్ మెయిన్ రోడ్డుకి తీసుకొచ్చి, 'క్రైమ్ సీన్ రీక్రియేషన్' నిర్వహించారు. ఆ రోజు ఏం జరిగింది? ఎలా జరిగింది, కాల్పుల అనంతరం ఎక్కడికి వెళ్లారు వంటి విషయాలను అడిగి తెలుసుకున్నారు. మొత్తం వ్యవహారాన్ని రికార్డ్ చేసుకున్నారు. సదర్ ఎస్డీపీవో శుభ్రాంశు శేఖర్ పరిడా, బి.ఎన్.పూర్ ఠాణా ఐఐసీ సుచిత్ర పరిడా పాల్గొన్నారు. భాజపా నేత, రాష్ట్ర బార్ కౌన్సిల్ సభ్యుడు పితబాస పండాపై అక్టోబరు 6న పిస్తోలుతో కాల్చి చంపిన విషయం తెలిసిందే. దర్యాప్తు ప్రారంభించిన పోలీసులు పదుల సంఖ్యలో సీసీటీవీ ఫుటేజీలు, ఇతరత్రా సాంకేతిక ఆధారాల ఆధారంగా బ్రహ్మపుర మాజీ ఎమ్మెల్యే బిక్రం కుమార్ పండా, బీఈఎంసీ మాజీ మేయరు శివ శంకర్ దాస్, బీఈఎంసీ కార్పొరేటరు మళయ బిశోయి ఇతరుల్ని అరెస్టు చేశారు.

సర్కారుకు రూ.3.4 కోట్ల ఓఎస్‌డబ్ల్యూసీ డివిడెండ్

రాయగడ పట్టణం, న్యూస్‌టుడే: ఒడిశా రాష్ట్ర గిడ్డంగి సంస్థ(ఓఎస్‌డబ్ల్యూసీ) మంగళవారం రూ. 3.4 కోట్ల డివిడెండ్‌ను ప్రభుత్వానికి అందజేసింది. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కాన్ఫరెన్స్ హాలులో జరిగిన కార్యక్రమంలో మనోజ్ అహూజాకు దీనికి సంబంధించి చెక్కును అందజేశారు. 2021-22 ఆర్థిక సంవత్సరంలో ఓఎస్‌డబ్ల్యూసీకి రూ.20.70 కోట్ల ఆదాయం చేకూరినట్లు ఆ సంస్థ వర్గాలు పేర్కొన్నాయి. ఇందులో 30 శాతాన్ని(రూ.6.8 కోట్లు) కేంద్ర గిడ్డంగి సంస్థ, రాష్ట్ర సర్కారుకు సమానంగా పంపిణీ చేసినట్లు వెల్లడించాయి. దీనిపై అహూజా స్పందిస్తూ ఓఎస్‌డబ్ల్యూసీ ప్రదర్శనను మెచ్చుకున్నారు. భవిష్యత్‌లో మరింత ఆదాయం చేకూరేలా ఆధునీకీకరణ, సమర్థవంతమైన నిర్వహణకు ప్రాధాన్యత ఇవ్వాలని ఆయన అధికారులకు సూచించారు. 1958లో స్థాపించబడిన ఓఎస్‌డబ్ల్యూసీ సామర్థ్యం 5.19 లక్షల మెట్రిక్ టన్నులని ఆ సంస్థ వర్గాలు తెలిపాయి. రాష్ట్రవ్యాప్తంగా 30 జిల్లాల్లో 68 గిడ్డంగులు ఉన్నట్లు స్పష్టం చేశాయి. కార్యక్రమంలో సహకార శాఖ కమిషనర్, కార్యదర్శి రాజేష్ ప్రభాకర్ పాటిల్, ఓఎస్‌డబ్ల్యూసీ మేనేజింగ్ డైరెక్టర్ మిహిర్‌ప్రసాద్ మహంతి తదితరులు పాల్గొన్నారు.

అహూజాకు చెక్కు అందజేస్తున్న ఓఎస్‌డబ్ల్యూసీ అధికారులు

ఆనందోత్సాహాలతో 'బొయితొ బొంధానొ'

నకుల సాహు వేసిన సైకత శిల్పం

హరడాఖండి చెరువులో పడవను వదులుతున్న భక్తులు

బ్రహ్మపుర నగరం, గోపాలపూర్, న్యూస్‌టుడే: ప్రాచీన నౌకా వాణిజ్యానికి ప్రతీకగా జరుపుకొనే 'బొయితొ బొంధానొ' వేడుకలు బుధవారం బ్రహ్మపురలో ఆనందోత్సాహాలతో జరిగాయి. వేకువనే నగరంలోని వివిధ చెరువుల వద్ద ప్రజలు పూజలు జరిపి, అరటి దొప్పలు, జీలుగుతో తయారు చేసిన పడవల్లో దీపాలు నీటిలో వదిలి, బాణసంచా కాల్చి సందడి చేశారు. స్థానిక హరడాఖండి చెరువు వద్ద భారీ పడవను విడిచి పెట్టగా..

★ కార్తిక పౌర్ణమి, బొయితొ బొంధానొ వేడుకలకు అద్దం పట్టే సైకత శిల్పం ఛత్రపురానికి చెందిన యువశిల్పి నకుల సాహు గోపాల్‌పూర్ తీరంలో తీర్చిదిద్దారు. సందర్శకులను ఆకట్టుకుంది.

కళల కాణాచి గంజాం

జగన్నాథుని విగ్రహం వద్ద దీపం వెలిగిస్తున్న లెఫ్టినెంట్ జనరల్ శ్రీకాంత్, కలెక్టర్ కీర్తివాసన్ తదితరులు

గోపాలపూర్, న్యూస్‌టుడే: కళల కాణాచి గంజాం అని, ఒడియా, తెలుగు భాషల ప్రజల సమాహారంగా నిలుస్తూ సమైక్యతకు అద్దం పడుతోందని పాలనాధికారి వి.కీర్తివాసన్ చెప్పారు. బుధవారం ఉదయం గోపాల్‌పూర్ తీరంలో కార్తికపౌర్ణమి పర్వదినం పురస్కరించుకుని 'బొయితొ బొంధానొ' వేడుక ఘనంగా జరిగింది. ముఖ్యఅతిథిగా గోపాల్‌పూర్ ఎయిర్ డిఫెన్స్ గైడెడ్ మిస్సైల్ కేంద్రం(ఆర్మీ కేంద్రం) చీఫ్ లెఫ్టినెంట్ జనరల్ ఆర్.సి.శ్రీకాంత్, గౌరవ అతిథులుగా బ్రహ్మపుర నగర పాలక సంస్థ కమిషనర్ ప్రథమేష్ అరవింద్, సబ్ కలెక్టర్ అవినాష్‌కుమార్, ఎస్పీ డాక్టర్ శ్రవణ వివేక్.ఎం ఇతర అధికారులు పాల్గొన్నారు. పాలనాధికారి కీర్తివాసన్ కార్యక్రమానికి అధ్యక్షత వహించి మాట్లాడుతూ ప్రాచీన కళింగ రాష్ట్ర నౌకా వాణిజ్య కేంద్రం గోపాల్‌పూర్ పర్యాటక, పారిశ్రామిక, నౌకా వాణిజ్య కేంద్రంగా విస్తరిస్తుండగా ఉజ్వల భవిష్యత్ ఉందని చెప్పారు.

నేత్రపర్వంగా పడవల పండగ

ఉప్పుటేరు, సాగర సంగమ ప్రాంతంలో అలంకరించిన రెండు పడవల్లో అధికారులు, ఇతర ప్రముఖులు నౌకా వాణిజ్యాన్ని స్మరిస్తూ కొద్దిదూరం సముద్రంలో విహరించారు. ● గోపాల్‌పూర్ కళాశాల విద్యార్థులు నాటి కళింగ చరిత్రకు అద్దం పట్టే 'తోపాయి' నాటికను ప్రదర్శించి సందర్శకుల మన్ననలందుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థులకు జిల్లా యంత్రాంగం సత్కరించింది. ● కార్తిక పౌర్ణమి పర్వదినం పురస్కరించుకుని గోపాల్‌పూర్ తీరం సందర్శకులతో కళకళలాడింది. కార్తిక వ్రతాలు చేసిన భక్తులంతా పూజలు చేసి కెరటాల్లో పడవలు వదిలారు.

పారిశ్రామిక, పర్యాటక హబ్‌గా పరదీప్

సీఎంకు జ్ఞాపిక అందజేస్తున్న పోర్టు ట్రస్ట్ అధ్యక్షుడు హరనాథ్

భువనేశ్వర్, న్యూస్‌టుడే: పరదీప్ ఓడరేవు కేంద్రం భారతదేశంలో ప్రముఖ పారిశ్రామిక, పర్యాటక హబ్‌గా అవతరిస్తోందని, రాష్ట్రానికి మణిహారంగా మారిందని ముఖ్యమంత్రి మోహన్‌చరణ్ మాఝి చెప్పారు. కార్తికపౌర్ణమి పర్వదినం పురస్కరించుకుని బుధవారం పరదీప్ పోర్ట్ ట్రస్ట్ యంత్రాంగం బొయితొ బొంధానొ ఉత్సవం నిర్వహించగా ముఖ్యఅతిథిగా సీఎం పాల్గొన్నారు. పరదీప్‌కు ఇటీవల రూ. 1.45 లక్షల కోట్లు పెట్టుబడులొచ్చాయని, కేంద్రం రూ. 40 వేల కోట్ల వ్యయంతో గ్రీన్ హైడ్రోజన్ హబ్ ప్రారంభించనుందన్నారు. పరదీప్‌లో విమానాశ్రయం ఏర్పాటు చేయాలని నిర్ణయించామని, జల, స్థల, వాయుమార్గాల్లో రాకపోకలు త్వరలో సాధ్యమవుతాయన్నారు. పరదీప్‌లో బ్లూఫ్లాగ్ బీచ్, మత్స్యకన్య ఆకారంలో ప్రపంచస్థాయి మ్యూజియం ఏర్పాటు చేస్తామన్నారు. ఎ పరిశ్రమల శాఖ మంత్రి సంపద్ స్వయిన్, జగత్సింగ్‌పూర్ ఎంపీ బిభుప్రసాద్ తరై, పోర్ట్ ట్రస్టు అధ్యక్షుడు పి.ఎల్.హరనాథ్ తదితరులు పాల్గొన్నారు.

(c) eenadu

మజ్జిగౌరి ఆలయంలో పూజల వివరాలు

ఉదయం 5 గంటలకు తొలిపూజ ధూప దీప నివేదన, హారతి. 5:30 నుంచి మధ్యాహ్నం 12:30 గంటల వరకు అమ్మవారి సర్వ దర్శనం. 12:30 నుంచి 1:30 వరకూ మహా నైవేద్యం ఆలయం మూత. 1:30 నుంచి రాత్రి 9:00 గంటల వరకు సర్వ దర్శనం. సాయంత్రం 6:30 గంటలకు సంధ్యాహారతి.

– న్యూస్‌టుడే, రాయగడ

చేయూత కోరుతున్న అరుదైన చేనేత

కొరాపుట్, న్యూస్‌టుడే: కొరాపుట్ అత్యధిక గిరిజన జన జాతులు జీవనం సాగిస్తున్న వెనకబడిన జిల్లా. సువిశాలమైన అవిభక్త కొరాపుట్ జిల్లాలో దాదాపుగా 40 గిరిజన జనజాతులు, వారి సంప్రదాయాలు, కళలు, సంస్కృతులు అన్నీ ప్రత్యేకమే. వందల సంవత్సరాల నుంచి కొన్ని గిరిజన జనజాతుల వారు తమ బట్టలను తామే నేసుకుని దరించే అలవాటు కలిగి ఉన్నారు. ఇందులో బొండా, గదబ, పరజ, సౌర, జన తదితర జాతులు ఉన్నాయి. గదబ జాతి మహిళలు కెరంగ అనే చెట్టు బెరడు నుంచి తీసిన నారతో రసాయనాలు లేని సంప్రదాయ రంగులు అద్ది చీరలు నేసి ధరిస్తారు. కానీ ఇవి కనుమరుగయ్యే అవకాశం ఉందని వారు ఆందోళన చెందుతున్నారు. తాజాగా కెరంగ చేనేతలకు భౌగోళిక గుర్తింపు కూడా లభించింది. బొండా జనజాతి మహిళలు నేసే రెంగా వస్త్రాల తయారీ కూడా కనుమరుగయ్యే పరిస్థితి నెలకొంది. సంప్రదాయ చేనేతలు ఆధునికీకరణ పేరుతో కాటన్ వస్త్రాలు అందుబాటులోకి రావడమే అని అంటున్నారు. ప్రభుత్వమే వారిని ఆదుకోవాలని పలువురు పరిశోధకులు అభిప్రాయపడుతున్నారు.

బొండా గిరిజనుల రింగ చేనేత

రాణిస్తున్నారు.. లక్ష్యాన్ని చేరుకుంటున్నారు

జయపురం, న్యూస్‌టుడే: కొరాపుట్ జిల్లా కొట్పాడు సమితిలో 10 మంది మహిళలు బృందంగా ఆర్థిక బలోపేతానికి బాటలు వేసుకుంటున్నారు. నువాగావ్ గ్రామానికి చెందిన తారా తరిణి మహిళా సంఘం పుట్టగొడుగులు, అగరబత్తి, సబ్బులు, రుతు రుమాళ్లు, ఫినాయిల్, మట్టిదీపాలు, గృహ అలంకరణ సామగ్రి, చేనేత చీరలు, మిఠాయిలు ఇతరత్రా సామగ్రిని తయారు చేస్తున్నారు. ప్రతినెల ఒక్కొక్కరు రూ. 30 వేలు చొప్పున ఆదాయం సంపాదిసున్నారని సంఘ అధ్యక్షురాలు కిరణ్‌కుమారి తెలిపారు. బ్యాంకు రూ.7 లక్షలు రుణం ఇచ్చిందని, సంఘ సభ్యులు ఒక్కటిగా పనిచేస్తూ కొరాపుట్, బొలంగిర్, భువనేశ్వర్, రాంచీ, విజయవాడ, భద్రాచలం, విశాఖలోని వివిధ దుకాణాలకు విక్రయిస్తున్నామని పేర్కొన్నారు. ఇతర సంఘాల సభ్యులు తమ వద్ద సామగ్రి తయారు చేయడం నేర్చుకుంటున్నారని తెలిపారు.

ఫినాయిల్ సీసాలను చూపిస్తూ

వైభవంగా బొయితొ బొంధానొ ఉత్సవం

కార్తికమాసం చివరిరోజు పౌర్ణమి పర్వదినం సందర్భంగా బొయితొ బొంధానొ వేడుకలు రాష్ట్రవ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు. ఆయా ప్రాంతాల్లో ఉన్న నదులు, గెడ్డల వద్ద మహిళలు పవిత్ర కార్తిక పౌర్ణమి పురస్కరించుకొని అరటి డొప్పలు, రంగు రంగుల కాగితాల పడవలు దీప, దూప నైవేద్యాలతో కార్తికదీపాలను నీటిలో విడిచిపెట్టారు. ఆయా ప్రాంతాల్లో నదులు దీపాలతో కను విందుగా కనిపించాయి.

– న్యూస్‌టుడే, పర్లాఖెముండి, రాయగడ, గుణుపురం, జయపురం, కొరాపుట్, సిమిలిగుడ

జయపురంలో ఖజురిబంద్ సాగరం వద్ద దీపాలు విడిచిపెడుతున్న భక్తులు

పర్లాఖెముండిలో..

రాయగడ: జిల్లా దక్షిణ ఒడిశా త్రివేణి సంగమంలో సరస్వతి శిశు మందిర్ విద్యార్థులు

గుణుపురంలో నిర్వహించిన వేడుకల్లో చిన్నారులు

కొరాపుట్‌లో కార్తిక దీపారాధన

సిమిలిగుడలో..

అన్నపూర్ణ అవతారంలో కటక్ చండీ

భువనేశ్వర్, న్యూస్‌టుడే: కటక్‌లోని మహిమాన్వితమైన చండీ ఆలయంలో కార్తిక పౌర్ణమి పర్వదినం పురస్కరించుకుని అమ్మ అన్నపూర్ణ అవతారంలో నేత్రపర్వం చేసింది. పెద్దసంఖ్యలో భక్తులు తల్లి దర్శనం చేసుకున్నారు.



గోవిందా.. హరి గోవిందా..!

బ్రహ్మపుర నగరం, న్యూస్‌టుడే: బ్రహ్మపురలోని పురాతన శ్రీ వేంకటేశ్వరస్వామి దేవస్థానంలో కోలాహలంగా జరుగుతున్న ఉత్సవాల్లో చివరి రోజు బుధవారం ఉదయం శ్రీభూ దేవి సమేత శ్రీ వేంకటేశ్వర స్వామిని 'బంగారు కవచం'తో అలంకరించారు. కార్తిక పౌర్ణమి పర్వదినం కావడంతో స్వామి వారి నిజ పాద దర్శనానికి భారీగా భక్తులు తరలివచ్చారు. స్వర్ణాలంకరణ భూషితుడైన స్వామిని వారు దర్శించుకున్నారు. దేవస్థానం ఆవరణలో మండపంలోని శ్రీ మహాలక్ష్మీ దేవినూ స్వర్ణాభరణాలతో దివ్యంగా అలంకరించారు. మధ్యాహ్నం శ్రీ భూదేవి సమేత శ్రీ వేంకటేశ్వరస్వామికి వేద పండితులు పంచామృతాభిషేకాలు నిర్వహించారు.

బంగారు రూపంలో శ్రీభూదేవి సమేత శ్రీ వేంకటేశ్వరస్వామి

విద్యుత్తు సరఫరాలో అంతరాయం

పర్లాఖెముండి, న్యూస్‌టుడే: 132/33 కేవీ వార్షిక గ్రిడ్ మరమ్మతులు కారణంగా గజపతి జిల్లాలోని పర్లాఖెముండి పట్టణంతో పాటు కాశీనగర్, గుమ్మ, గుసాని, రాయగడ సమితుల్లో ఈనెల 8వ తేదీ(శనివారం) ఉదయం 8 నుంచి సాయంత్రం 5 వరకు విద్యుత్తు అంతరాయం ఉంటుందని అధికారులు ఓ ప్రకటన విడుదల చేశారు. వినియోగదారులు సహకరించాలని కోరారు.

కౌన్సిలర్ బాలకృష్ణకు మాతృ వియోగం

పర్లాఖెముండి, న్యూస్‌టుడే: పర్లాఖెముండి పట్టణ పురపాలక 4వ వార్డు కౌన్సిలర్, భాజపా పట్టణ అధ్యక్షుడు బాలకృష్ణపాత్రోకు బుధవారం మాతృవియోగం కలిగింది. ఆయన తల్లి మంజుల పాత్రో గత కొద్ది రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ ఉదయం భువనేశ్వర్‌లోని ఆసుపత్రిలో చికిత్స పొందుతూ తుది శ్వాస విడిచారు.

మూగజీవాలకు ఆహారం

బ్రహ్మపుర నగరం, న్యూస్‌టుడే: 'నేచర్ లవర్స్' (ప్రకృతి ప్రేమికులు) బృందం ప్రతినిధులు బుధవారం మధ్యాహ్నం మూగజీవాలకు ఆహారం అందజేశారు. స్థానిక గోపాలపూర్ కూడలి, 16వ నెంబరు జాతీయ రహదారి పక్కన ఉన్న పలు ఆవులకు ప్రతినిధులు ఆహారాన్ని పెట్టారు.

ఆవులకు ఆహారం పెడుతున్న ప్రతినిధులు

చికిత్స అందక గర్భిణి మృతి

ఆసుపత్రి ముందు మోనాలిసా కుటుంబ సభ్యులు

నవరంగపూర్, న్యూస్‌టుడే: తన భార్యకు సరైన చికిత్స అందక మృతి చెందిందని, కారణమైన వైద్యులపై చర్యలు తీసుకోవాలని మృతురాలి భర్త, బంధువులు డిమాండ్ చేస్తూ సీడీఎంఓకు వినతిపత్రాన్ని అందజేశారు. వివరాల్లోకి వెళ్తే.. నవరంగపూర్ జిల్లా పపడహండి సమితి గుర్సీకర గ్రామానికి చెందిన బిశ్వనాథ్ నాయక్ భార్య మోనాలిసా నాయక్(30)కు మంగళవారం రాత్రి పురిటినొప్పులు మొదలవ్వడంతో ఆమెను అంబులెన్స్‌లో నవరంగపూర్‌లో ఉన్న జిల్లా ప్రధానాసుపత్రికి తరలించారు. ఆమెకు ఒక ఇంజెక్షన్‌ను నర్సులు ఇచ్చారు. వైద్యురాలు నిర్లక్ష్యంగా వ్యవహరించడంతో ఇంజెక్షన్ తరువాత మోనాలిసా తీవ్ర అస్వస్థతకు గురై మృతిచెందినట్లు ఆయన అన్నారు. తమకు న్యాయం జరగాలని, వైద్యురాలిపై చర్యలు తీసుకోవాలని బుధవారం సీడీఎంఓ డా. సంతోష్‌పండాకు లేఖను అందజేశారు.

లక్ష్మీపూర్‌లో రైతు చైతన్య మేళ

సిమిలిగుడ, న్యూస్‌టుడే: జిల్లా పశు వైద్య విభాగం ఆధ్వర్యంలో బుధవారం లక్ష్మీపూర్‌లో రైతు చైతన్య మేళ కార్యక్రమాన్ని నిర్వహించారు. ముఖ్య అతిథిగా జిల్లా పరిషత్ అధ్యక్షురాలు సస్మిత మెలక పాల్గొని రైతులకు ప్రభుత్వం అన్ని విధాలుగా ప్రోత్సహించాలని కోరారు. రైతుల అభివృద్ధికి ప్రభుత్వం అండగా ఉండాలన్నారు. సమితి పశు వైద్యాధికారి మనోజ్ బెహరా అధ్యక్షతన సమితి అధ్యక్షురాలు సువై కులసిక, జిల్లా మత్స్య శాఖ అధికారి సాగర్ కుమార్ రామ్, సమితి అభివృద్ధి అధికారి సవ్యసాచి బెహెరా తదితరులు రైతులను ఉద్దేశించి మాట్లాడారు. పశువైద్య, మత్స్యశాఖ తరఫున 12 స్టాల్స్ ఏర్పాటు చేశారు. ఉత్తమ సేవలు అందించే 8 మంది రైతులను సన్మానించారు.


కార్యక్రమంలో పాల్గొన్న రైతులతో అతిథులు

కోలాహలంగా గౌరమ్మ సంబరాలు

బ్రహ్మపుర నగరం, న్యూస్‌టుడే: బ్రహ్మపురలోని బెజ్జిపురంలో గౌరమ్మ సంబరాలు కోలాహలంగా జరుగుతున్నాయి. మంగళవారం రాత్రి సంబరాల్లో బ్రహ్మపుర పురపాలక సంఘం (బీఈఎంసీ) మేయరు సంఘమిత్ర దొళాయి, బ్రహ్మపుర మాజీ ఎమ్మెల్యే డాక్టర్ రమేశ్చంద్ర ఛ్యపట్నాయక్, అర్బన్ బ్యాంకు అధ్యక్షుడు ఓగ్.మురళీ మోహన్, పలువురు బీజద వార్డు కార్పొరేటర్లు, నాయకులు పాల్గొన్నారు. వారు అమ్మవారిని దర్శించుకుని పూజలు జరిపారు. పురాణ పురుషులు, ఇతరత్రా వేషధారులు సంబరాల్లో సందడి చేశారు.

వేషధారులతో బీజద నాయకులు

అంతర్ పాఠశాలల ఫుట్‌బాల్ పోటీలు ప్రారంభం

ఖరగ్‌పూర్, న్యూస్‌టుడే: మిద్నాపూర్ సదర్ మహదంగా హైస్కూల్‌లో హీరక్ జయంతి పురస్కరించుకుని సోమవారం అంతర్ పాఠశాలల ఫుట్‌బాల్ పోటీలు ప్రారంభమయ్యాయి. ఈ నాకౌట్ పోటీల్లో 8 పాఠశాలల జట్లు పాల్గొన్నాయి.

పోటీల ప్రారంభానికి హాజరైన ఉపాధ్యాయులు, విద్యార్థులు

కొరాపుట్ నూతన బస్టాండు నిర్మాణానికి సన్నాహాలు

నూతన బస్టాండు నమూనా

కొరాపుట్, న్యూస్‌టుడే: జిల్లా కేంద్రం కొరాపుట్‌లో ప్రభుత్వ బస్టాండు అధ్వానంగా మారడంతో పలు సంఘాలు తరచూ వినతులు అందజేయడంతో కొరాపుట్ ఎమ్మెల్యే రఘురాం మచ్చొ జిల్లా యంత్రాంగం, రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లారు. ఆ దిశగా జిల్లా యంత్రాంగం అత్యవసర సమావేశం ఏర్పాటు చేసి, బస్టాండు నమూనా చిత్రం విడుదల చేసింది. కలెక్టర్ మాట్లాడుతూ త్వరలో బస్టాండు నిర్మాణం చేపట్టనున్నట్లు తెలిపారు.

12 అడుగుల గిరి నాగు పట్టివేత

రాయగడ పట్టణం, న్యూస్‌టుడే: బాలేశ్వర్ జిల్లాలోని ఓ గ్రామంలో కలకలం రేపిన 12 అడుగుల గిరినాగును పట్టుకొని అటవీప్రాంతంలో విడిచిపెట్టారు. భౌంసపల గ్రామంలో సురేంద్రసామల్ ఇంటి బయట అమర్చిన వలలో గిరినాగు చిక్కుకొని ఉండటాన్ని స్థానికులు గుర్తించారు. సమాచారం మేరకు గార్డు పుల్మణి ముర్ము, స్నేక్ హెల్పర్లు త్రిలోచన్ మాలిక్, దేబేంద్రరౌత్‌లు ఘటనా స్థలానికి చేరుకొని పామును కాపాడారు.

రహదారి వెడల్పునకు వెండింగ్‌జోన్ కూల్చివేత

జయపురం, న్యూస్‌టుడే: పట్టణంలోని లక్ష్మీఇందిరా పండా-పంచనన్ చౌక్ వరకు నాలుగు రహదారుల నిర్మాణం ప్రారంభించనున్నట్లు సబ్ కలెక్టర్ సస్యరెడ్డి తెలిపారు. దీంతో అక్కడ నిర్మించిన వెండింగ్‌జోన్‌ను బుధవారం జేసీబీ సహాయంతో ధ్వంసం చేశారు. లక్షలు వెచ్చించి నిర్మించిన 12 స్టాల్స్ రహదారి నిర్మాణం కోసం ఖాళీ చేయించి ధ్వంసం చేశారు. త్వరలో రహదారి నిర్మాణ పనులు ప్రారంభించనున్నట్లు తహసీల్దార్ సబ్యసాచి జెన్నా, అదనపు ఈవో పూజారౌత్ తెలిపారు.

రంగస్థల కళాకారుడు దేవీరథ్ మృతి

భువనేశ్వర్, న్యూస్‌టుడే: ప్రముఖ రంగస్థల నటుడు దేవీరథ్(77) బుధవారం పరదీప్‌లోని తన నివాసగృహంలో మృతిచెందారు. 100 పైచిలుకు ఒడియా నాటకాల్లో విలక్షణమైన పాత్రలు పోషించి ప్రేక్షకాదరణ పొందిన దేవీ కొంతకాలంగా నటనకు దూరంగా ఉన్నారు. ఆయన మృతిపై నాటక సంస్థల ప్రముఖులు సంతాపం తెలిపారు.

దేవీరథ్(పాతచిత్రం)

విద్యుత్తు స్తంభాలను తొలగించండి

సిమిలిగుడ, న్యూస్‌టుడే: నందపూర్ సమితి పాడువాలో మెయిన్ రోడ్డు, మార్కెట్, మాస్ మా మందిరం తదితర ప్రాంతాల్లో కొద్దిరోజుల కిందట కొత్త విద్యుత్తు స్తంభాలు ఏర్పాటుచేశారు. కానీ పాతవి తొలగించకపోవడంతో అవి ప్రమాదకర స్థితిలోఉన్నాయని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దీనిపై విద్యుత్తు శాఖ జూనియర్ ఇంజినీర్ చౌదరిని ప్రశ్నించగా ఎస్‌డీపీఓ నుంచి తొలగింపు ఆదేశాలు రాలేదన్నారు. వచ్చిన వెంటనే తొలగిస్తామని హామీ ఇచ్చారు.

మాజీ మంత్రి రఘునాథ్ 97వ జయంతి

జయపురం, న్యూస్‌టుడే: జయపురం పట్టణంలో మాజీ మంత్రి రఘునాథ్ పట్నాయక్ 97వ జయంతి సందర్భంగా బుధవారం కాంగ్రెస్ నేతలు విగ్రహం వద్ద నివాళులర్పించారు. మాజీ ఎమ్మెల్యే గుప్తాదాస్ ధీరెన్‌పట్నాయక్, బిరెన్ పట్నాయక్, అరుణ తదితరులు పాల్గొన్నారు.


రఘునాథ్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న కాంగ్రెస్ నేతలు

రక్తదాన శిబిరం

ఖరగ్‌పూర్, న్యూస్‌టుడే: మిడ్నాపూర్ స్టూడెంట్స్ సోషల్ వెల్ఫేర్ ఆర్గనైజేషన్ కార్యదర్శి, ఉపాధ్యాయుడు అభిషేక్ ప్రమాణిక్ ఇతరుల సహకారంతో మంగళవారం మిడ్నాపూర్‌కి చెందిన ఒక ప్రైవేటు లాడ్జిలో రక్తదాన శిబిరం నిర్వహించారు. ఇందులో 86 మంది రక్తదానం చేశారు.

రక్తదానం చేస్తున్న దాతలు

రోడ్డు ప్రమాదంలో డీహెచ్‌హెచ్ ఉద్యోగి మృతి

జయపురం, న్యూస్‌టుడే: జయపురం పట్టణంలో ఉన్న జిల్లా ప్రధానాసుపత్రిలో అటెండర్‌గా విధులు నిర్వహిస్తున్న ఉద్యోగి రోడ్డు ప్రమాదంలో మృతిచెందాడు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. పట్టణంలో బంకబీజ ప్రాంతానికి చెందిన సంగ్రామ్ పట్నాయక్(25) రోజు మాదిరిగా ద్విచక్ర వాహనంపై విధులు నిర్వర్తించి మంగళవారం రాత్రి తిరిగి ఇంటికి వెళుతుండగా, రైల్వేస్టేషన్-పేపర్‌మిల్లు రహదారిపై గుర్తు తెలియని వాహనం ఢీకొట్టింది. రోడ్డుపై పడి ఉన్న అతడ్ని స్థానికులు ఆసుపత్రికి తీసుకెళ్లగా అప్పటికే మృతిచెందినట్లు వైద్యులు ప్రకటించారు. పరీక్షల అనంతరం పోలీసులు మృతదేహాన్ని కుటుంబ సభ్యులకు అప్పగించారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు.

సంగ్రామ్ పట్నాయక్

యువ క్రికెటర్ దుర్మరణం

నవరంగపూర్, న్యూస్‌టుడే: రోడ్డు ప్రమాదంలో యువ క్రికెటర్ మృతి చెందిన ఘటన నవరంగపూర్ జిల్లా డాబుగావ్ ఠాణా పరిధిలో పర్సబెడ ప్రాంతంలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. జోరిగావ్ సమితి దొడ్ర గ్రామానికి చెందిన అభిమన్యు ముంగరి(18), అతని స్నేహితుడు రుద్రపడిహారి మంగళవారం రాత్రి బరిగావ్ గ్రామంలో క్రికెట్ పోటీల్లో పాల్గొనేందుకు ద్విచక్ర వాహనంపై వెళుతుండగా భారత్‌మాల రహదారిపై అతివేగంగా వస్తున్న ట్రక్కు వీరిని ఢీకొట్టింది. ఇద్దరి పరిస్థితి విషమించడంతో వారిని ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ అభిమన్యు మృతిచెందినట్లు వైద్యులు ప్రకటించారు. పరీక్షల అనంతరం పోలీసులు మృతదేహాన్ని కుటుంబసభ్యులకు అప్పగించారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు.

అభిమన్యు (పాతచిత్రం)

రాజుకున్న సరిహద్దు వివాదం

భువనేశ్వర్, న్యూస్‌టుడే: ఖుర్దా జిల్లా బఘమాలి సమితిలోని ఒస్తాపూర్, కటపోలా గ్రామాల సరిహద్దు వివాదం మళ్లీ రాజుకుంది. బుధవారం రెండు గ్రామాల ప్రజలు ఘర్షణ పడ్డారు. ఒస్తాపూర్‌కి చెందిన 5 దుకాణాలను కటపోలా వాసులు తగులబెట్టారు. పరిస్థితి ఉద్రిక్తంగా మారడంతో ఎస్పీ వివేకానంద శర్మ రెండు ప్లటూన్ల బలగాలతో వచ్చి పరిస్థితి నియంత్రించారు. రెండు గ్రామాల సరిహద్దులో దుకాణాలకు సంబంధించి కొన్నేళ్లుగా స్థల వివాదం నెలకొని ఉంది, రెవెన్యూ యంత్రాంగం పరిష్కరించకపోవడంతో తరచూ ఘర్షణలు జరుగుతున్నాయి.

వాహనం అదుపు తప్పి ఒకరి మృత్యువాత

బ్రహ్మపుర నగరం, న్యూస్‌టుడే: గంజాం జిల్లాలోని మా బాలకుమారి శక్తిపీఠం ఘాట్ రోడ్డులో బుధవారం ఓ ద్విచక్ర వాహనం అదుపుతప్పి బోల్తా పడింది. ఈ దుర్ఘటనలో ఓ యువకుడు మృతిచెందగా, మరో ఇద్దరికి తీవ్ర గాయాలయ్యాయి. క్షతగాత్రుల్ని చికిత్సకు స్థానిక ఎమ్కేసీజీ ఆసుపత్రికి తరలించారు. ద్విచక్ర వాహనంపై వచ్చిన కొత్తూరు నువాగావ్‌కు చెందిన ముగ్గురు యువకులు మా బాలకుమారి పీఠాన్ని దర్శించుకుని తిరిగి వెళుతున్న సమయంలో ప్రమాదం చోటు చేసుకుంది. పోలీసులు ఈ ప్రమాదంపై దర్యాప్తు చేపట్టారు.

రెండువర్గాల మధ్య ఘర్షణ

బ్రహ్మపుర నగరం, న్యూస్‌టుడే: గంజాం జిల్లా కె.నువాగావ్ ఠాణా పరిధిలోని సహదేవ్ టికరపడ గ్రామంలో బుధవారం రెండు వర్గాల మధ్య ఘర్షణ జరిగింది. గ్రామంలోని రఘునాథ మందిరంలో నామయజ్ఞం నేపథ్యంలో ఇరు వర్గాలకు చెందిన కొందరు పరస్పరం దాడులకు పాల్పడ్డారు. ఈ దాడుల్లో ఐదుగురు గాయపడ్డారు. వీరిలో ఇద్దర్ని దిగపొహండి ఆరోగ్య కేంద్రానికి, ముగ్గుర్ని స్థానిక ఎమ్కేసీజీ ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. సమాచారం అందుకున్న పోలీసులు గ్రామానికి చేరుకుని దాడులపై ఆరా తీస్తున్నారు.

ఉద్యానం కలేనా..?

జయపురం, న్యూస్‌టుడే: జయపురం పట్టణంలో సతీగూడ డ్యామ్ ప్రాంగణంలో గత 12 ఏళ్లుగా నిర్మిస్తున్న ఉద్యానవనం నిర్మాణ పనులు అసంపూర్ణంగా నిలిచిపోయాయి. ఏళ్లు గడుస్తున్నా పనులు పూర్తికాకపోవడంతో ఆ ప్రాంతంలో అసాంఘిక కార్యకలాపాలు పెరిగిపోతున్నాయి. ఉద్యానవనంలో ఏర్పాటు చేసిన వ్యాయామ, పిల్లల క్రీడా పరికరాలు పూర్తిగా మరమ్మతులకు గురవ్వడంతో అవి మూలకు చేరాయి. క్రమంగా దుండగులు వాటిని చోరీచేసి సొమ్ము చేసుకుంటున్నారు. త్వరగా పనులు పూర్తి చేసి ఉద్యానవనాన్ని ప్రారంభించాలని స్థానికులు కోరుతున్నారు. ఈ విషయంపై 'న్యూస్‌టుడే' సబ్ కలెక్టర్ సస్యరెడ్డిని అడగ్గా, ఉద్యానవనం నిర్మాణం కోసం రూ.80 లక్షలు వెచ్చించామని, తుది మెరుగుల కోసం రూ.20 లక్షలు కావాల్సి ఉండగా పనులు నిలిచిపోయాయి. నిధుల కోసం ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లాం, త్వరలో పునః ప్రారంభిస్తామని తెలిపారు.

అసంపూర్తిగా నిలిచిపోయిన ఉద్యానవనం పనులు

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు సంప్రదించండి
Cell: 80085 97609
ఈనాడు పత్రిక కోసం సంప్రదించండి
Cell: 80081 11237

కార్నియాల దానం

బ్రహ్మపుర నగరం, న్యూస్‌టుడే: స్థానిక జగన్నాథ విహార్ మొదటి లైను నివాసి ఎస్.సూర్యనారాయణ పాత్ర (96) వృద్ధాప్య కారణాలతో మంగళవారం మృతి చెందారు. 'ఫ్రెండ్స్ హెల్పింగ్ క్లబ్' (ఎఫ్‌హెచ్‌సీ) ప్రతినిధులు పాత్ర కుటుంబ సభ్యులకు అవగాహన కల్పించడంతో వారు కార్నియాలు దానం చేసేందుకు ముందుకు వచ్చారు. సమాచారం అందుకున్న ఎమ్కేసీజీ వైద్య కళాశాల ఆసుపత్రి నేత్ర విభాగం వైద్యులు మానస్ రంజన్ రౌత్, పింకి శిశిర పాణిగ్రహిలు అక్కడికి చేరుకుని వాటిని సేకరించారు.

భక్తిశ్రద్ధలతో కార్తిక పౌర్ణమి వేడుకలు

రాయగడ వేంకటేశ్వరాలయంలో భూ వరాహరూపంలో దర్శనం ఇచ్చిన స్వామి

సిమిలిగుడ: జగన్నాథ మందిరంలో భక్తులు

పర్లాఖెముండి: ప్రత్యేక అలంకరణలో దేవతామూర్తులు

జయపురంలో ప్రత్యేక అలంకరణలో దేవతామూర్తులు

రాష్ట్రవ్యాప్తంగా భక్తులు పవిత్ర కార్తిక పౌర్ణమి వేడుకలు భక్తిశ్రద్ధలతో జరుపుకొన్నారు. పలు ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించి అన్నప్రసాదాలు ఏర్పాటు చేశారు. కార్తికమాసం చివరోజు కావడంతో ఆలయాల్లో భక్తులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

– న్యూస్‌టుడే, ఖరగ్‌పూర్, పర్లాఖెముండి, రాయగడ, గుణుపురం, జయపురం, , సిమిలిగుడ

ఖరగ్‌పూర్ జగన్నాథ మందిరంలో ప్రసాదం వితరణ

జయపురం: జ్వాలాతోరణం కింద నుంచి వెళుతున్న భక్తులు

(c) eenadu

నారీ.. నీవే సారథి..!

వనితలారా.. మీరు స్వయం సహాయక సంఘంలో సభ్యురాలిగా ఉన్నారా.. వాహనం నడపడమంటే ఆసక్తి, లైసెన్స్ ఉన్నాయా..? అవి చాలు.. స్వయం ఉపాధి పొందేందుకు పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ(మెప్మా) మీకు తోడ్పాటు అందిస్తుంది. మీ చేతికి ఈ-వాహనాలిచ్చి ఆర్థిక ప్రగతి సాధించేలా అడుగులు వేయిస్తుంది.

న్యూస్‌టుడే, శ్రీకాకుళం అర్బన్

మహిళా చోదకులకు ఆర్థిక భరోసా కల్పించేందుకు మెప్మా ర్యాపిడో సంస్థతో కలిసి ఇప్పటికే రాష్ట్రంలో పలు చోట్ల 'పింక్ మొబిలిటీ' పేరుతో కార్యక్రమాన్ని అమలు చేస్తోంది అదే విధంగా జిల్లాలో శ్రీకాకుళం నగరపాలక సంస్థతో పాటు పలాస, ఇచ్ఛాపురం, ఆమదాలవలస పురపాలక సంఘాల్లోని సభ్యులకు ర్యాపిడో వాహనాలు అందించనున్నారు. డ్రైవింగ్ లైసెన్స్, ఇతర వివరాలతో దరఖాస్తు చేసుకుంటే.. ఎలాంటి పెట్టుబడి లేకుండానే రుణం కూడా ఇప్పిస్తారు.

జిల్లాలో వివరాలిలా...

5,759	స్వయం సహాయక సంఘాలు
58,424	వాటిలోని సభ్యుల సంఖ్య
12,735	ద్విచక్ర వాహనం నడపడం వచ్చినవారు
2,841	డ్రైవింగ్ లైసెన్సు ఉన్నవారు
117	యూనిట్ల మంజూరు లక్ష్యం
83	ఇప్పటి వరకు వచ్చిన దరఖాస్తులు

అవకాశం వినియోగించుకోవాలి..

ప్రస్తుతం పురుషులే రైడర్లుగా కొనసాగుతున్నారు. దీంతో మహిళలు వారి వాహనాలపై ప్రయాణించేందుకు ఆసక్తి చూపట్లేదు. ఈ పరిస్థితిని అధిగమించేందుకు ప్రభుత్వం ర్యాపిడోతో ఒప్పందం చేసుకుంది. దరఖాస్తులు స్వీకరించి 15 రోజుల్లో ఎంపిక ప్రక్రియ పూర్తి చేస్తాం. అర్హులు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి. - ఎస్.వెంకటరావు, మెప్మా పీడీ

కార్యాచరణ ఇదీ..

- ర్యాపిడో పట్టణాల్లో పికప్, డ్రాపింగ్ పాయింట్లను ప్రారంభించి.. అక్కడ వాహనాలు నిలిపేందుకు అవకాశం కల్పిస్తుంది.
- మహిళా రైడర్ల నుంచి మూడు నెలల పాటు ఎలాంటి ఛార్జీలు వసూలు చేయరు. అదనంగా రూ.1,500(నెలకు రూ.500 చొప్పున) మూడు నెలల పాటు ఇస్తారు.
- నెలకు 300 వరకు బుకింగ్స్ వచ్చేలా చూస్తారు.
- రుణం తీసుకున్న సొమ్ముతో నచ్చిన వాహనాన్ని మహిళలే కొనుక్కోవచ్చు.
- తక్కువ ధరకే వాహనాలు కొనుగోలు చేసేలా వివిధ సంస్థలతో ర్యాపిడో ఒప్పందం చేసుకుంది.
- నెలకు రూ.25 వేల నుంచి రూ.30 వేల వరకు ఆదాయం సమకూర్చుకునేలా ప్రోత్సహిస్తారు.

నది దాటితేనే నాలుగు అక్షరాలు!

నదిలో నుంచి పాఠశాలకు వెళ్తున్న విద్యార్థినులు

పొలం గట్లమీద నడుచుకుని వెళ్తున్న బాలురు

సాలూరు మండలంలో శివరాంపురం జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల విద్యార్థుల అవస్థలివి. ఇక్కడ 117 మంది చదువుతున్నారు. పారన్నవలస, పెదపారన్నవలస గ్రామస్థులకు ఇదే ఆధారం. అక్కడికి వెళ్లేందుకు సరైన రహదారి లేదు. శివరాంపురం శివారున వేగావతి నది ఉంది. దీనిపై 2010లో నిర్మించ తలపెట్టిన వంతెన ఆగిపోయింది. ప్రస్తుతమున్న కాజ్‌వేపై వర్షాలకు నీటి ప్రవాహం పెరుగుతోంది. చేసేది లేక నదిదాటి కొందరు.. పొలం గట్ల పైనుంచి మరికొందరు విద్యార్థులు మంగళవారం పాఠశాలకు వెళ్లారు. వంతెన నిర్మాణానికి ప్రభుత్వం రూ.3.40 కోట్లు మంజూరు చేసిందని, టెండర్ దశలో ఉందని పీఆర్ ప్రాజెక్ట్స్ ఏఈ శంకరరావు చెప్పారు. - న్యూస్‌టుడే, సాలూరు గ్రామీణం

ముఖం కడుక్కో.. క్షేమంగా గమ్యం చేరుకో

ప్రధాన రహదారిలో చోదకునితో ముఖం కడిగిస్తున్న పోలీసులు

పార్వతీపురం పట్టణం, న్యూస్‌టుడే: జిల్లాలో రోడ్డు ప్రమాదాల నియంత్రణకు పోలీసులు ప్రత్యేక దృష్టిసారించారు. ఇటీవల చోటు చేసుకున్న ఘటనల నేపథ్యంలో రాత్రి, వేకువ జామున వాహనాలు నడిపే చోదకులను అప్రమత్తం చేస్తున్నారు. ఎస్పీ ఆదేశాల మేరకు ప్రమాదాలు చోటుచేసుకోకుండా ముందస్తు చర్యల్లో భాగంగా మంగవారం అర్ధరాత్రి తనిఖీలు నిర్వహించారు. చోదకులను వాహనం పైనుంచి కిందకు దించి ముఖం కడుక్కుని క్షేమంగా వెళ్లాలంటూ అవగాహన కల్పించారు. అంతర్రాష్ట్ర సర్వీసు బస్సులు, కార్లు, ఇతర వాహనాలను క్షుణ్ణంగా తనిఖీలు చేశారు.

మబ్బులతో మాట్లాడదామా..?

పర్యాటకులు విహంగ వీక్షణం చేస్తూ మన్యం అందాలను తిలకించేందుకు వీలుగా సీతంపేట ఎన్టీఆర్ సాహస ఉద్యాన పార్కులో హాట్ ఎయిర్ బెలూన్ అందుబాటులోకి తీసుకువచ్చారు. భద్రత పరంగా అన్ని రకాల చర్యలు తీసుకుంటున్నట్లు ఐటీడీఏ పీవో పవార్ స్వప్నిల్ జగన్నాథ్ తెలిపారు.

సమయం: ప్రతి రోజు ఉదయం 7 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు, ఒంటి గంట నుంచి రాత్రి 8 గంటల వరకు. వాతావరణ పరిస్థితులకు అనుకూలంగా ఇది అందుబాటులో ఉండేలా చర్యలు చేపడుతున్నారు. పెద్దలు, పిల్లలకు వేర్వేరుగా రుసుము నిర్ణయించారు. ◆ ఒకేసారి నలుగురితో సుమారు 300 అడుగుల ఎత్తు వరకు వెళ్లేందుకు వీలుంటుందని నిర్వాహకులు చెబుతున్నారు. ◆ టికెట్ ముందుగా బుక్ చేసుకోవాలనుకున్నవారు 63016 66723 నంబరులో సంప్రదించవచ్చు. - న్యూస్‌టుడే, సీతంపేట

ఖడ్గవలసలో 'గజ'గజ

గరుగుబిల్లి మండలంలోని ఖడ్గవలస ప్రాంతంలో గజరాజుల గుంపు సంచారంతో గ్రామస్థులు భయాందోళన చెందుతున్నారు. మంగళవారం రాత్రి గ్రామంలోని తోటపల్లి దారిలో కిమిడి శ్రీరామమూర్తి ఇంటి ప్రధాన గేట్లు ధ్వంసం చేశాయి. దీంతో ఈ ప్రాంత ప్రజలు రాత్రంతా హడలిపోయారు. గతంలోనూ తమ మిల్లు గేట్లు పాడుచేశాయన్నారు. అటవీశాఖాధికారులు స్పందించి ఏనుగులను అటవీ ప్రాంతానికి తరలించాలని కోరారు. - న్యూస్‌టుడే, గరుగుబిల్లి

ప్రజా సమస్యలపై దృష్టి సారించాలి: భామిని, న్యూస్‌టుడే: కూటమి ప్రభుత్వం నిరంతరం ప్రజా సమస్యలపై దృష్టి సారిస్తూ పని చేస్తోందని పాలకొండ ఎమ్మెల్యే నిమ్మక జయకృష్ణ పేర్కొన్నారు. బుధవారం దిమ్మిడిజోల గ్రామ పంచాయతీ కార్యాలయాన్ని ఆయన చేతుల మీదుగా శంకుస్థాపన చేశారు.

జలగండం.. గట్టెక్కలేక మరణ మృదంగం

- వంతెనలు లేక వెతలు

పాచిపెంట మండలం మోసూరు గ్రామ సమీప వట్టిగెడ్డ దాటుతూ జి.పెదరాములు సోమవారం కొట్టుకుపోయారు. సాలూరు మండలం శివరాంపురం వద్ద మంగళవారం మృతదేహం లభ్యమైంది. ఇదే గెడ్డలోపడి నెల క్రితం ఒకరు చనిపోయారు. ఇక్కడ వంతెన నిర్మించాల్సిన అవసరం ఉంది.

ఉద్యోగం కోసం ప్రాంతం కాని ప్రాంతానికి వచ్చిన ఇద్దరు ఉపాధ్యాయులు 2024లో పాచిపెంట మండలం కొటికిపెంట సమీపంలో గెడ్డ ప్రవాహంలో కొట్టుకుపోయి మృతిచెందారు.

- న్యూస్‌టుడే, పార్వతీపురం, జియ్యమ్మవలస, వీరఘట్టం, కురుపాం గ్రామీణం, సాలూరు గ్రామీణం, గరుగుబిల్లి

వీరఘట్టం మండలం బిటివాడ-మగ్గూరు మధ్య రాకపోకలకు పడవలే ఆధారం

నదులు, వాగుల సమీపంలోని గ్రామాలు వర్షాల్లోనే వణుకుతున్నాయి. ఉధృత నీటి ప్రవాహాన్ని దాటేందుకు అత్యవసర సమయంలో ప్రజలు ప్రాణాల్ని పణంగా పెడుతున్నారు. ఒక్కోసారి ఆకస్మికంగా వరద వచ్చి ప్రాణాలు కోల్పోయిన దుర్ఘటనలూ ఉన్నాయి. జిల్లాలోని గ్రామీణ ప్రాంతాల్లో వాగులు, వంకలు అడ్డొచ్చిన చోట వంతెనల నిర్మాణంలో అంతులేని నిర్లక్ష్యం జరుగుతోంది.

పడవే దిక్కు..

నాగావళి నది కొమరాడ, గరుగుబిల్లి మండలాలను రెండు భాగాలుగా చేస్తుంది. ఈ రెండు ఒడ్డుల్లోని గ్రామాలకు రాకపోకలు సాగాలంటే వంతెనలు నిర్మించాల్సిన అవసరం ఉంది. కొమరాడ మండలంలో ఒడిశా సరిహద్దులోని రెబ్బ వనదా గ్రామ ప్రజలు బయటకు రావాలంటే పడవే దిక్కు. గరుగుబిల్లి మండలం శివ్వాం-చిలకాం మధ్య, కొట్టు, పూర్ణపాడు వద్ద నదిపై వంతెనలు చిరకాల స్వప్నంగా మారాయి. వంగర మండలం కోదులగుమడ, వీరఘట్టం మండలం కడకెల్ల మధ్య, గడగమ్మ-తలగాం, పనసనందివాడ-కందిశ, బిటివాడ-మగ్గూరు మధ్య వంతెనలు అవసరం. వీటి మధ్య పడవ ప్రయాణం తప్పడంలేదు.

జియ్యమ్మవలస మండలం గడసింగుపురం దగ్గర రహదారిపై ప్రవహిస్తున్న ఒమ్మి గెడ్డ

జిల్లాస్థాయిలో చర్చిస్తాం

ఈ ఏడాది రహదారుల నిర్మాణానికి ప్రాధాన్యమిచ్చాం. పూర్తి చేస్తున్నాం. వంతెనలు అవసరం ఉన్న ప్రాంతాలను గుర్తించి అంచనాలు తయారు చేయమని ఆదేశించాం. దీనిపై జిల్లాస్థాయిలో చర్చించి, త్వరలోనే ఓ నిర్ణయం తీసుకుంటాం.
- గుమ్మిడి సంధ్యారాణి, మంత్రి

లెక్కలేనన్ని..

★ కురుపాం మండలం ఏజెన్సీ వాగులు రహదారులకు అడ్డుగా ప్రవహిస్తున్నాయి. గొటివాడ దగ్గర బోరిగెడ్డపై వంతెన నిర్మించాలి. గిరిజనులే కర్రకంప పోగేసి కలపతో వంతెన రూపమిచ్చి ఉపయోగించుకుంటున్నారు. ★ మరిపల్లి-నాగార మధ్య వాగు పొంగితే.. జలప్రవాహం చేస్తున్నారు. ఈ మండలంలో ఆరుచోట్ల వంతెనల నిర్మాణం అవసరం. ★ సీతంపేట మండలంలో ప్రధాన రహదారిపై గొయిది దగ్గర వాగుపై, కుసిమి, చినబగ్గ-బొండి, కీసరజోడు, వెంపలగూడ-రేగిడిగూడ మధ్య వంతెనలు నిర్మించాల్సిన అవసరం ఉంది. ★ భామిని మండలం బత్తిలి కొత్తమ్మ వద్ద పాతికేళ్ల కిందట నిర్మించిన వంతెన కూలిపోయింది. ఇప్పటికీ దాన్ని పునరుద్ధరించలేదు.

ప్రారంభించి.. వదిలేశారు

సాలూరు నియోజకవర్గంలో వంతెనల పనులు ప్రారంభానికే పరిమితం అయ్యాయి. శివరాంపురం వద్ద వంతెన పనులు 16 ఏళ్ల కిందట ప్రారంభించారు. ఇప్పటికీ అసంపూర్తిగానే ఉంది. పారన్నవలస, సొంపిగాం, వెలగవలస వద్ద వంతెనల నిర్మాణాలు పిల్లర్ల దశలోనే ఆగాయి. ★ సీతానగరం మండలం బూర్జి దగ్గర వంతెన మంజూరైందని, కొమరాడ మండలం పూర్ణపాడు-లాబేసు వంతెనకు టెండర్లు ఆహ్వానిస్తున్నామని పంచాయతీ రాజ్ ఇంజినీరింగు అధికారి వీఎస్ నగేష్ బాబు 'న్యూస్‌టుడే'తో అన్నారు

జ్వాలాతోరణం

పాలకొండ గ్రామీణం, పాలకొండ, న్యూస్‌టుడే: కార్తికమాసం సందర్భంగా పవిత్ర జ్వాలాతోరణం పాలకొండ నక్కలపేట, ఆంజనేయనగర్, అన్నవరం కూడలిలోని శివాలయ ప్రాంగణంలో నిర్వహించారు. నక్కలపేటలో జ్వాలాతోరణ జ్యోతిని ఎస్సై ప్రయోగమూర్తి వెలిగించారు.

విపత్తు విధుల్లో నిర్లక్ష్యం

53 మందికి శ్రీముఖాలు

పార్వతీపురం, న్యూస్‌టుడే: మొంథా తుపాను సమయంలో ప్రభుత్వ ఆదేశాలను ఉల్లంఘించి.. విధులకు గైర్హాజరైన జిల్లాలోని 53 మంది సచివాలయ ఉద్యోగులకు కలెక్టర్ ప్రభాకరరెడ్డి బుధవారం శ్రీముఖాలు జారీ చేశారు. తీవ్ర తుపాను హెచ్చరికల నేపథ్యంలో ప్రభుత్వ యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని, సచివాలయాల ఉద్యోగులు కేటాయించిన విధులు నిర్వహించాలని ముందుగా కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు. వీటిని పాటించకుండా ఇళ్లకు వెళ్లిన సీతానగరం మండలం పెదబోగిలి సచివాలయం ఉద్యోగులు ముగ్గురిపై అదే రోజు సస్పెన్షన్ వేటు వేశారు. జిల్లా వ్యాప్తంగా ఇలాంటి వారెందరు ఉన్నారని నివేదిక తయారుచేసి ప్రభుత్వ ఆదేశాల మేరకు చర్యలు తీసుకున్నారు. బుధవారం శ్రీముఖాలు అందుకున్న వారందరినీ కలెక్టరేట్‌కు రప్పించి, సంజాయిషీ కోరారు. గ్రామవార్డు, సచివాలయాల పాలనాధికారి, డ్వామా పీడీ రామచంద్రరావు, కలెక్టరు ప్రభాకరరెడ్డి వారి వివరణపై అసంతృప్తి వ్యక్తం చేశారు. ఎవరిపై ఏం చర్యలు తీసుకోవాలో నివేదించాలని డ్వామా పీడీని ఆదేశించారు.

వైద్య సేవలు, సంక్షేమ పథకాలపై ఆరా

భామిని, న్యూస్‌టుడే: జిల్లాలో అధిక భాగం గిరిజన, గ్రామీణ ప్రాంతాలలో వైద్య సేవలు అందిస్తున్న తీరుపై కేంద్ర వైద్య బృందం సభ్యులు భవానీ సింగ్, అంకుర్ శర్మ సంతృప్తి వ్యక్తం చేశారు. బుధవారం మండలంలోని బత్తిలి పీహెచ్‌సీని ఆకస్మికంగా సందర్శించారు. వివిధ విభాగాలు, వైద్య పరికరాల పనితీరు పరిశీలించారు. ఈపీహెచ్‌సీ పరిధిలోని పలువురు టీబీ రోగులకు పౌష్టికాహార కిట్లను అందజేశారు. గ్రామీణ ప్రాంత ప్రజలకు మెరుగైన వైద్యం అందించాలని సూచించారు. ప్రభుత్వ ఆసుపత్రిలో ఉన్న మందులపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. అనంతరం బత్తిలి జడ్పీహెచ్‌ఎస్ పాఠశాలను సందర్శించి విద్యార్థుల హెల్త్ స్క్రీనింగ్ పరీక్షలు పరిశీలించారు. ఈ నివేదికలను ప్రభుత్వానికి సమర్పిస్తామన్నారు. టీబీ రాష్ట్ర కన్సల్టెంట్ ప్రశాంత్, సూపరింటెండెంట్ సందీప్, వైద్యశాఖ ప్రోగ్రాం అధికారులు వినోద్, కౌశిక్, రవీంద్ర, దామోదర్‌తో పాటు వైద్య సిబ్బంది ఉన్నారు.

థింసా నృత్య కళాకారులతో కేంద్ర వైద్య బృందం

న్యూస్‌టుడే, పాతపట్నం

గురువు చేసే పని పాఠాలు చెప్పడం.. పరీక్షలు పెట్టడమేనా.. అంటే కానే కాదంటారు పాతపట్నంలోని ఏపీ మోడల్ కళాశాల వృక్షశాస్త్ర అధ్యాపకుడు బల్లెడ అప్పలరాజు. వృత్తినే దైవంగా కొలుస్తూ.. విద్యార్థులు ప్రగతే ధ్యేయంగా పని చేస్తున్నారీ మాస్టారు. ప్రత్యేక బోధనతో ఆకట్టుకోవడంతో పాటు పాఠం పిల్లల మెదళ్లలో నాటుకుపోయేలా సరికొత్త విజ్ఞాన ప్రపంచాన్నే సృష్టించారు. ఈయన కృషిని గుర్తించి ఇటీవల రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ సైతం 'ఎక్స్' వేదికగా అభినందించారు.



గోడపై చిత్రాలు వేస్తున్న అప్పలరాజు

- విద్యుత్తుశాఖ ఆధ్వర్యంలో ఏటా నిర్వహించే లఘు చిత్రాల పోటీలకు పిల్లల్ని పంపుతున్నారు. ఈయన ప్రోత్సాహంతో మోడల్ స్కూల్ విద్యార్థులు గత మూడేళ్లలో ఉత్తమ అవార్డులు సాధించారు.
- ఆ లఘు చిత్రాలకు సంబంధించిన కథ, మాటలు, దర్శకత్వం, వీడియోగ్రఫీ, ఎడిటింగ్ వంటివి చేస్తూ.. పిల్లలకు నేర్పుతారు.
- పాఠశాలలో జరిగే బోధన, ల్యాబ్‌లో ప్రయోగాలు, ఇతర కృత్యాలను వీడియోలు తీసి.. సామాజిక మాధ్యమాల్లో అప్‌లోడ్ చేసి.. విద్యార్థుల్లో నేర్చుకోవాలనే జిజ్ఞాసను రెట్టింపు చేస్తున్నారు.

ఈ మాస్టారు.. పాఠాల ప్రపంచాన్ని సృష్టించారు..!

- బోధనతో ఆకట్టుకుంటున్న అధ్యాపకుడు

అప్పలరాజు మూడేళ్ల నుంచి మోడల్ స్కూల్‌లో పని చేస్తున్నారు. వినూత్నంగా బోధిస్తే పాఠాలు ఎక్కువ కాలం గుర్తుంటాయనే ఉద్దేశంతో ప్రయోగశాలను ఆకర్షణీయంగా తీర్చిదిద్దారు. ల్యాబ్‌లో అనేక పరికరాలు అందుబాటులో ఉంచారు.

గోడలపై 10వ తరగతి, ఇంటర్ పాఠ్యాంశాల్లోని వివిధ అంశాలకు సంబంధించిన చిత్రాలను ఆయన గీశారు. శాస్త్రవేత్తలు, వివిధ విజ్ఞాన విశేషాలను గోడలపై రంగులతో రాసి విద్యార్థుల్లో ఆసక్తి పెంచుతున్నారు. వాటికయ్యే ఖర్చులనూ భరిస్తారు.

సులభంగా నేర్చుకుంటున్నారు..

ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల ప్రగతే లక్ష్యంగా పని చేస్తున్నాను. ప్రయోగశాలను ఆకర్షణీయంగా తీర్చిదిద్దడం, చిత్రాలు వేయడంతో పిల్లల్లో ఆసక్తి పెరుగుతుంది. వీడియోలు, లఘుచిత్రాల ద్వారా కూడా చాలా సులభంగా నేర్చుకుంటున్నారు.
- బల్లెడ అప్పలరాజు, అధ్యాపకుడు

ఆకర్షణీయంగా తీర్చిదిద్దిన ప్రయోగశాల

రైతన్నా.. ఈ-పంట కీలకమన్నా

ఈనెల 8 వరకే గడువు


రాజాం సమీపంలోని గోపాలపురంలో ఈ-పంట నమోదు చేస్తున్న సిబ్బంది

న్యూస్‌టుడే- రాజాం

ప్రకృతి వైపరీత్యాలు ఎదురైనప్పుడు అన్నదాతలను ఆదుకోవాలన్నా.. పండించిన పంటను ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లో విక్రయించాలన్నా.. మద్దతు ధర లభించాలన్నా.. ఈ-పంట నమోదు తప్పనిసరి. ఈ నేపథ్యంలో కర్షకులు ఏ మాత్రం నిర్లక్ష్యం చేసినా ప్రయోజనాలు కోల్పోతారు. 2025- 26 ఖరీఫ్ సీజన్‌కు సంబంధించి పంటల సమాచారాన్ని గ్రామ వ్యవసాయ, ఉద్యాన సహాయకులు నమోదు చేస్తున్నారు. వాస్తవానికి గడువు ముగిసినా.. నమోదు చేయాల్సిన విస్తీర్ణం మిగిలిపోవడంతో ఈనెల 8 వరకు గడువు పెంచారని జిల్లా వ్యవసాయాధికారి వీటీ రామారావు తెలిపారు.

ఇవీ ప్రయోజనాలు

★ రైతుల వద్ద నుంచి మొక్కజొన్న, పత్తి, ధాన్యం కొనుగోళ్లకు దోహదపడుతుంది. ★ ధాన్యం విక్రయంలో ఇబ్బందులు తీరుతాయి. 24 గంటల్లో డబ్బులు జమ చేస్తారు. ★ పంట రుణాలకు వడ్డీ రాయితీ వర్తిస్తుంది. ★ విపత్తులకు పంటలు బీమా వర్తిస్తుంది.

నాటిక పోటీలు విజయవంతం చేయాలి

జియ్యమ్మవలస, న్యూస్‌టుడే: ఉభయ తెలుగు రాష్ట్రాల స్థాయిలో మండలంలోని మేరంగిలో నిర్వహించనున్న నాటిక పోటీలను విజయవంతం చేయాలని మేరంగి నాటక పరిషత్ అధ్యక్షుడు, ప్రముఖ కవి, రచయిత, కళాకారుడు రౌతు వాసుదేవరావు అన్నారు. బుధవారం ఆయన పెదమేరంగి కూడలి ఎస్ఎస్‌కేపీ పాఠశాల ఆవరణలో ఈ పోటీల గోడప్రతులను ఆవిష్కరించారు. అనంతరం సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ నెల 7, 8, 9 తేదీల్లో పెదమేరంగి సత్యకైలాస్ పాఠశాలలో నిర్వహించే పోటీల్లో రెండు తెలుగు రాష్ట్రాలకు చెందిన కళాకారులు ప్రదర్శనలు ఇస్తారన్నారు. కార్యక్రమంలో నాటక పరిషత్ కార్యవర్గ సభ్యులు విజయ్‌కుమార్, ఆర్.అజయ్‌కుమార్, నారాయణరావు, వెంకటరమణ, రాజేంద్ర, ఎం.కిశోర్, ఆర్.మహేష్ పాల్గొన్నారు.

వరద ముప్పు.. ఎప్పటికి కనువిప్పు

పట్టణాల్లో అస్తవ్యస్తంగా మురుగునీటి వ్యవస్థ

న్యూస్‌టుడే : పార్వతీపురం పురపాలిక, సాలూరు, పాలకొండ

జిల్లాలోని పట్టణాల్లో మురుగునీటి వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉంది. చిన్నపాటి వర్షం కురిసినా రహదారులపైకి వరద పోటెత్తుతోంది. దశాబ్దాల క్రితం నిర్మించిన కాలువలు శిథిలమవడం, కచ్చా నిర్మాణాలతో సరిపెట్టడం కారణాలుగా ఉన్నాయి.

పాలకొండ.. యాలాం, వడమ, ఆర్టీసీ కూడళ్లతో పాటు గారమ్మ, గాయత్రీ కాలనీల్లో వర్షం కురిస్తే వరద పోటెత్తుతోంది. రెండు కిలో మీటర్ల మేర కాలువలు నిర్మించాలని ప్రతిపాదించినా ఆచరణలోకి రాలేదు.

పార్వతీపురం.. ప్రధాన రహదారి, బైపాస్ కాలనీ, సౌందర్య సినిమాహాలు రోడ్డు, గణేష్‌నగర్, జనశక్తి, రిక్షా కాలనీలు జలమయవుతున్నాయి. రామాపురం, నందమూరి, కొత్తవలస, మణికంఠ, సాయిరాం, జగన్నాథపురం, రాజీవ్, కొత్తపోలమ్మ కాలనీల్లో కాలువలు నిర్మించాలి. రూ.35 లక్షలతో ప్రతిపాదనలు చేసినా కార్యరూపం దాల్చలేదు.

సాలూరు.. పట్టణంలోని రామాకాలనీ, ఆర్టీసీ కాంప్లెక్స్, సత్యసాయి నగర్, లెప్రసీ ఆసుపత్రి కాలనీ, జాతీయ రహదారి వరద బారిన పడుతున్నాయి. దాసరి, కోట వీధులు, శ్రీనివాసా, టెలీఫోన్ ఎక్స్ఛేంజ్ కాలనీల్లో కాలువలు నిర్మించాలి.

చినుకుపడితే పార్వతీపురం ప్రధాన రహదారిపై వరద ఇలా..

పట్టణం	డివిజన్లు/ వార్డులు	కాలువల విస్తీర్ణం (కిలోమీటర్లలో)	కచ్చా	శిథిలమైనవి
పాలకొండ	20	51	12	05
పార్వతీపురం	30	78	03	03
సాలూరు	29	68	02	03

కమిషనర్లను ఆదేశిస్తాం..

అందుబాటులో ఉన్న నిధులతో కాలువల నిర్మాణాలకు ప్రాధాన్యత ఇవ్వాలని చెప్పాం. వరద ముంపు ఉన్న ప్రాంతాలను ప్రాధాన్యత క్రమంలో తీసుకోవాలి. లోతట్టు ప్రాంతాల్లో నీరు చేరకుండా పుర కమిషనర్లు చర్యలు చేపట్టాలని సూచించాం. - వి.రవీంద్ర, పురపాలిక ఆర్డీ

మొంథా నివేదిక సిద్ధం

వీరఘట్టం, న్యూస్‌టుడే: మొంథా తుపాను ప్రభావంతో కురిసిన వర్షాలకు దెబ్బతిన్న పంటల వివరాలను వ్యవసాయశాఖ సిద్ధం చేసింది. క్షేత్రస్థాయిలో పంట నష్టాలను పరిశీలించి అంచనా వేశారు. 33 శాతం కన్నా ఎక్కువ దెబ్బతిన్న పంటల వివరాలతో నివేదిక తయారు చేశారు. వరి 263, పత్తి 8.8, జొన్న 21 హెక్టార్లలో పంటలకు నష్టం కలిగినట్లు అధికారులు గుర్తించారు. నష్టపోయిన రైతుల నుంచి అవసరమైన ధ్రువపత్రాలను తీసుకున్నారు. కౌలు కర్షకుల కష్టం: ఎకరానికి సుమారు రూ.25,000 వరకు కౌలు చెల్లించాల్సి ఉంది. వ్యవసాయ పెట్టుబడులకు అప్పులు చేశారు. ఒక పక్క అప్పుల భారం, మరోవైపు కౌలు చెల్లించలేని పరిస్థితుల మధ్య కర్షకులు సతమతమవుతున్నారు. ప్రభుత్వం తగిన న్యాయం చేయాలని పలువురు కోరుతున్నారు.

గడగమ్మ గ్రామంలో మొంథా తుపానుకు నేలమట్టమైన వరి పంట

సహజ పద్ధతులు అవలంబించాలి.. సీతంపేట, న్యూస్‌టుడే: సహజ వ్యవసాయ పద్ధతులు అవలంబించడం ద్వారా నేల సంరక్షణ, ఆరోగ్యకరమైన ఆహారం లభిస్తుందని నాబార్డు జనరల్ మేనేజర్ పహాడ్ సింగ్ అన్నారు. నాబార్డు సహకారంతో ఆర్ట్స్ సంస్థ ద్వారా జీవా కార్యక్రమంలో భాగంగా మండలంలోని పలు గ్రామాల్లో ఆదివాసీ రైతులు చేపడుతున్న సాగు విధానాన్ని, వివిధ పంటలను పరిశీలించారు.

సందర్భమేదైనా ఈనాడు ను చేసుకోండి వేదిక
మీ బంధుమిత్రులు, కుటుంబ సభ్యులు, శ్రేయోభిలాషులకు ఈనాడు లో ప్రకటనల ద్వారా తెలియజేయండి

వేడుక ఏదైనా.. ఈనాడు ను చేసుకోండి వేదిక
ఈనాడు యాడ్స్ ద్వారా తెలియజేయండి
ప్రకటనల కొరకు సంప్రదించండి
80085 97609

జల సౌందర్యం

ఈ చిత్రంలోని నీటి ప్రవాహం కొండలపై నుంచి పడుతున్న జలపాతాన్ని తలపిస్తోంది కదూ!. ఇటీవల కురిసిన వర్షాలకు మండలంలోని నడిగడ్డ చెరువు నిండి అలుగు ఉద్ధృతంగా పారుతోంది. అలుగు గోడను దాటి మూడు వరుసలుగా ఉన్న సిమెంట్ కాంక్రీటు పైనుంచి సుమారు ఆరడుగుల దిగువకు ప్రవహిస్తూ చూపరులను ఆకట్టుకుంటోంది. మత్స్య సంపదతో పాటు పంట పొలాలకు నీరందిస్తూ చెరువు బహుళ ప్రయోజనకారిగా మారింది. – న్యూస్‌టుడే, వినుకొండ

ఈనాడు
పల్నాడు
గురువారం నవంబరు 6, 2025

ప్రత్యేక అలంకరణలో అమరేశ్వరుడు

తిలకిస్తున్న భక్తులు

కృష్ణానదికి హారతి ఇస్తున్న అర్చకులు

కనులారా చూసి.. మనసారా పూజించి

అమరావతి, న్యూస్‌టుడే: శంభో శివ శంభో అంటూ భక్తుల నామస్మరణతో అమరావతి పులకించింది. కార్తిక పౌర్ణమి సందర్భంగా పంచారామ క్షేత్రం బాలచాముండికా సమేత అమరేశ్వరాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ ఉపప్రధాన అర్చకులు సుధీర్‌శర్మ ఆధ్వర్యంలో కృష్ణానదికి పంచ హారతులు ఇచ్చారు. తొలుత కృష్ణమ్మకు సారె సమర్పించి, ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ దంపతులు ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం కృష్ణా నదిలో తెప్పోత్సం కనుల పండువగా నిర్వహించారు. జ్వాలా తోరణం వెలిగించారు. స్వామిని పల్లకిలో ఊరేగించారు. భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై వేడుకలు తిలకించారు.

గిరి ప్రదక్షిణ చేస్తున్న భక్తులు

కోటప్పకొండపై జ్వాలా తోరణం

కోటయ్యా.. ఆదుకోవయ్యా!

త్రికోటేశ్వరస్వామి

నరసరావుపేట సెంట్రల్, న్యూస్‌టుడే: చేదుకో కోటయ్య... మమ్మాదుకోవయ్యా... ఓం నమః శివాయ.. నామస్మరణతో కోటప్పకొండ ప్రాంతం మార్మోగింది. కార్తిక పౌర్ణమి పురస్కరించుకొని కోటప్పకొండ గిరి ప్రదక్షిణకు బుధవారం భక్తులు పోటెత్తారు. కొండ దిగువన వినాయక ఆలయంలో కొబ్బరి కాయలు కొట్టి ప్రదక్షిణ మొదలు పెట్టారు. శివ కుటుంబం విగ్రహం సమీప సాగర్ కాలువలో దీపాలు వెలిగించి ప్రత్యేక పూజలు చేశారు. అక్కడి నుంచి కొండ పైకి చేరుకొని త్రికోటేశ్వరస్వామిని దర్శించుకున్నారు. బుధవారం రాత్రి జ్వాలాతోరణ కార్యక్రమం నేత్రపర్వంగా సాగింది.

ఓఆర్ఆర్ భూసేకరణకు కసరత్తు

1173.35 ఎకరాలు అవసరమని గుర్తింపు

అమరావతి, పెదకూరపాడు, న్యూస్‌టుడే

రాజధాని అమరావతికి మణిహారంగా మారనున్న ఔటర్ రింగ్ రోడ్డుకు భూసేకరణ ప్రక్రియ వేగంగా జరుగుతోంది. రెవెన్యూ అధికారులు కొన్ని రోజులుగా కసరత్తు చేసి భూమిని నోటిపై చేసి జాబితా సిద్ధం చేశారు. ఎన్‌హెచ్‌ఏఐ ఎలైన్‌మెంట్ ప్రకారం అమరావతి మండలం ధరణికోట, లింగాపురం, పెదకూరపాడు మండలం ముస్సాపురం, పాటిబండ్ల, జలాలపురం, కంభంపాడు, 75త్యాళ్లూరు, బలుసుపాడు, లింగంగుంట్ల గ్రామాల మీదుగా ఔటర్ రింగ్ రోడ్డు వెళ్లనుంది. 1173.35 ఎకరాలు అవసరమని గుర్తించి, వివరాలను ఉన్నతాధికారులకు పంపించారు.

గ్రీన్‌ఫీల్డ్ హైవేగా నిర్మాణం

ఓఆర్ఆర్ గ్రీన్‌ఫీల్డ్ హైవేగా నిర్మించాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు భావించి అందుకు తగ్గట్టు చర్యలు తీసుకుంటున్నాయి. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి భూసేకరణపై దృష్టి పెట్టింది. ఎన్‌హెచ్‌ఏఐ అధికారులు ఆరు నెలల్లో జిల్లా రెవెన్యూ అధికారులతో పలుమార్లు సమావేశమై చర్చించి తుది జాబితాకు పచ్చజెండా ఊపారు. ఆయా మండలాల్లో సర్వే నంబర్లు, సబ్‌డివిజన్ నంబర్లు సేకరించారు. పట్టా, ప్రభుత్వ భూమి, చెరువు పోరంబోకు ఏ మేరకు ఉందో గుర్తించారు. ఆ జాబితాను నేషనల్ హైవే అథారిటీ ఆఫ్ ఇండియా పరిశీలించి తదుపరి చర్యలకు వెళ్లనున్నట్లు తెలుస్తోంది. ఇప్పటికే గెజిట్ సిద్ధం చేయగా, త్వరలోనే సెక్షన్ 3ఏ ద్వారా బహిరంగ ప్రకటన వెలువడనుంది.

లెక్కలు (ఎకరాల్లో)

అమరావతి మండలం	
మొత్తం భూమి	565.87
పట్టా ,,	420.14
ప్రభుత్వ ,,	0.93
భూ బదలాయింపు	144.8
పెదకూరపాడు మండలం	
మొత్తం భూమి	607.485
ప్రభుత్వ ,,	45.232
ఈనాం ,,	17.363
దేవాదాయ ,,	5.22
భూ బదలాయింపు	1.57

పంట చూసి.. కలుపు తీసి

కలెక్టర్ పొలం బాట

ఆకులగణపవరం (రాజుపాలెం), **న్యూస్‌టుడే:** జిల్లా పాలనాధికారి కృతికా శుక్లా బుధవారం పొలంబాట పట్టారు. ఆకులగణపవరం, రాజుపాలెం గ్రామాల్లోని వ్యవసాయ క్షేత్రాల్లో పర్యటించి, మహిళా కూలీలతో కలిసి మిరప చేలో కలుపు తీశారు. వాల్యూ ఆయిల్ అండ్ గ్యాస్ సర్వీసెస్ సంస్థ, ఉద్యాన శాఖ సంయుక్త ఆధ్వర్యంలో బుధవారం ఆకుల గణపవరంలో ఆయిల్‌పామ్ సాగుపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొని మాట్లాడుతూ వరి, పత్తి తదితరాలతో పోల్చితే, ఉద్యాన పంటల సాగుతో అధిక ఆదాయం పొందవచ్చన్నారు. అనంతరం రైతు నాగేశ్వరరావు పొలంలో మొక్క నాటి రైతులతో ఇష్టాగోష్ఠి నిర్వహించారు. ఆయిల్ పామ్ సాగుకు జిల్లాలో అనుకూల వాతావరణం ఉందన్నారు. రాజుపాలెంలో ప్రకృతి వ్యవసాయ క్షేత్రాన్ని పరిశీలించారు. సేంద్రియ పద్ధతిలో కూరగాయలు సాగు చేస్తున్న జ్యోతి, నాగేశ్వరరావు దంపతులను అభినందించారు. ఐసీఆర్పీల శిక్షణ కార్యక్రమాన్ని సందర్శించారు. జిల్లా ఉద్యాన అధికారి వెంకట్రావు, ప్రకృతి వ్యవసాయం జిల్లా మేనేజర్ అమలకుమారి తదితరులు పాల్గొన్నారు.

కౌశలం.. నిరుద్యోగులకు వరం

విద్యార్హతకు తగ్గట్టు ఉద్యోగ, ఉపాధి అవకాశం

సత్తెనపల్లి, న్యూస్‌టుడే

యువత విద్యార్హతకు తగ్గ ఉద్యోగ, ఉపాధి అవకాశాన్ని కల్పించేందుకు కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది. నిరుద్యోగులకు అండగా ఉండేందుకు కౌశలం పథకాన్ని అమలు చేస్తోంది. ఇంటి వద్ద నుంచే ఉద్యోగం చేసేందుకు ఇప్పటికే చాలామంది కౌశలం సర్వేలో వివరాల్ని నమోదు చేయించుకున్నారు. సచివాలయాల నుంచి వారికి త్వరలో పరీక్షలు నిర్వహించనున్నారు. ముందుగా గురువారం జిల్లాలోని 538 గ్రామ, వార్డు సచివాలయాల్లో సచివాలయ ఉద్యోగులకు కౌశలంపై మాక్ టెస్ట్ నిర్వహించబోతున్నారు.

❖ పద్దెనిమిదేళ్ల పైబడి.. పదో తరగతి ఆపై చదువులు పూర్తి చేసిన నిరుద్యోగ యువత వివరాలను కౌశలం పథకంలో నమోదు చేశారు. సచివాలయ ఉద్యోగులు ప్రతి ఇంటికి వెళ్లి వారి విద్యార్హత, ఆసక్తి వివరాలను యాప్‌లో పొందుపర్చారు.

జిల్లాలో ఇలా..

- అర్హత కలిగిన యువత : **85,133** మంది
- నమోదు చేయించుకున్న వారు : **60,919**
- ఇంకా చేయించుకోవాల్సింది : **24,214**

❖ నమోదు అవ్వొచ్చు.. సచివాలయ ఉద్యోగులతో సంబంధం లేకుండా నేరుగా నిరుద్యోగులే కౌశలంలో (http://gsws-nbm.ap.gov.in/ BM/ kavushalam) తమ వివరాలను నమోదు చేసుకునే అవకాశాన్ని ప్రభుత్వం కల్పించింది.

(c) eenadu

చీరలే రక్ష

మండలంలోని శ్రీరామనగర్ - భారతాపురం మధ్య పంచాయతీరాజ్ శాఖ నిర్మించిన తారురోడ్డు అంచు మొంథా తుపాను ప్రభావంతో కురిసిన భారీవర్షాలకు కోతకు గురైంది. నాలుగు రోజుల కిందట రాత్రివేళ ఆటో ఎదురుగా రావడంతో దానిని దాటే క్రమంలో కొప్పు కొండకు చెందిన ట్రాక్టర్ కోత పడిన అంచులో జారి పక్కనున్న పొలాల్లో పడిపోయింది. నడిగడ్డ గ్రామస్థులు వచ్చి దానిని బయటకు తీసి కోతపడిన చోట ప్రమాదాలు జరగకుండా రహదారికి ఇరువైపులా వాహనదారులకు కనిపించేలా కర్రలు పాతి వాటికి రంగుల చీరలు కట్టారు. పగలు దూరం నుంచే కనిపిస్తుండటంతో వాహనచోదకులు నిదానంగా ప్రయాణించి కోతపడిన చోటును దాటుతున్నారు. రాత్రిళ్లు ప్రమాదం పొంచి ఉంది. అధికారులు తక్షణమే స్పందించి కోత పడిన రహదారికి మరమ్మతులు చేయించాల్సిన అవసరం ఉంది. - న్యూస్‌టుడే, వినుకొండ

10 వేల క్యూసెక్కుల నీరు విడుదల

విజయపురిసౌత్, న్యూస్‌టుడే: వ్యవసాయం, తాగునీటి అవసరాల కోసం నాగార్జునసాగర్ కుడి కాలువకు 10 వేల క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు. సాగర్ జలాశయ నీటిమట్టం బుధవారం సాయంత్రం 7 గంటలకు 589.70 అడుగులకు చేరింది. ఇది 311.1486 టీఎంసీలకు సమానం. శ్రీశైలం నుంచి 44,054 క్యూసెక్కుల నీరు వచ్చి చేరుతోంది. ప్రధాన జలవిద్యుత్తు కేంద్రానికి 33,454, ఎస్ఎల్‌బీసీ ప్రాజెక్టుకు 600 క్యూసెక్కుల చొప్పున నీటిని విడుదల చేస్తున్నారు.

MARGADARSI CHIT FUND PVT LTD.
Chit Groups are available at our NARASARAOPET Branch.

Chit Group	Duration In Months	Monthly Installment	Chit Value
LT V	50	1,00,000	50,00,000
LT T	50	10,000	5,00,000
LT S	50	6,000	3,00,000
FT VV	40	2,00,000	80,00,000
FT D	40	50,000	20,00,000
FT B	40	5,000	2,00,000

Please Contact Branch Manager Mr. M.ADISESHA RAO, for further details. Mobile No. 8008229506, Landline: 08647-222674, 227161.

శ్రీ లక్ష్మీ పద్మావతి సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి వారి దేవస్థానము
వైకుంఠపురము - తెనాలి, గుంటూరు జిల్లా

సీల్డు టెండరు నోటీసు, దీది. 05.11.2025

దేవస్థానము నందు ది.30.12.2025 మంగళవారము నాడు ముక్కోటి ఏకాదశి (వైకుంఠ ఏకాదశి ఉత్తర ద్వార దర్శనము) సందర్భముగా 1) ప్రత్యేక పచ్చిపూల అలంకారము, 2) ప్రత్యేక విద్యుత్ అలంకరణ మరియు సౌండ్ సిస్టం ఏర్పాటు, 3) షామియానా పెండ్యాలు, బ్యారికేడ్లు సరఫరా, 4) కోర్ కటింగు మిషన్‌తో బిల్లుల వేయుట క్యూలైన్లు ఏర్పాటు కొరకు సీల్డు టెండర్లు కోరబడుచున్నవి. ది.15.11.2025 సా॥ గం॥ 04.00 లోగా టెండర్లు దాఖలు పరచవలెను. టెండరు షెడ్యూల్లు కొరకు మరియు ఇతర వివరములకు దేవస్థాన కార్యాలయము నందు ఉ॥ గం॥ 09.00ల నుండి సా॥ గం॥ 06.00ల వరకు సంప్రదించవచ్చును.

ఇట్లు: సహాయ కమిషనర్ మరియు కార్యనిర్వహణాధికారి

ఆత్మరక్షణ.. దుష్ట శిక్షణ

ఫణిదం జడ్పీ ఉన్నత పాఠశాలలో శిక్షణ

- పాఠశాలల్లో బాలికలకు కరాటే తర్ఫీదు
- జిల్లాలో 248 విద్యాలయాలు ఎంపిక

సత్తెనపల్లి, పిడుగురాళ్ల, మాచర్ల, న్యూస్‌టుడే

ఆత్మరక్షణ.. దుష్ట శిక్షణకు ఉద్దేశించిన కరాటేలో హు.. హ అంటూ బాలికలు శిక్షణ పొందుతున్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో ఆడబిడ్డలకు ఆపద ఏ రూపంలో ముంచుకొస్తుందో తెలియట్లేదు. ఇలాంటి పరిస్థితుల్లో శారీరకంగా, మానసికంగా వారిని దృఢంగా మార్చేందుకు కూటమి ప్రభుత్వం సిద్ధమైంది. జిల్లాలోని అన్ని పాఠశాలల్లో ఈ నెల ఒకటి నుంచి కరాటే శిక్షణ మొదలైంది. సుశిక్షితులు రెండు నెలల పాటు విద్యార్థినులకు శిక్షణ ఇవ్వడమే కాకుండా నేర్చుకున్న అంశాలపై పరీక్ష నిర్వహించనున్నారు.

పకడ్బందీగా అమలు.. జిల్లాలో ఎంపిక చేసిన విద్యాలయాల్లో ఆత్మ రక్షణ విద్యను పకడ్బందీగా అమలు చేస్తామని జీసీడీవో రేవతి 'న్యూస్‌టుడే'కు తెలిపారు. ప్రతి పాఠశాలకు కరాటేకు సంబంధించి నాలుగైదు పుస్తకాలను అందించి బోధన రూపంలోనూ అవగాహన కల్పిస్తామన్నారు. ఉపాధ్యాయినులకూ కరాటేలో ప్రాథమిక అంశాలపై శిక్షణ ఇస్తారన్నారు. ఉచిత శిక్షణను విద్యార్థినులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

కార్యక్రమం : రాణీ లక్ష్మీబాయి ఆత్మనిర్భర్ శిక్షణ
అమలు చేస్తోంది : కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు
ఎంపికైన పాఠశాలలు : 248 (కేజీబీవీలు 24, ఏపీ ఆదర్శ పాఠశాలలు 14, రెసిడెన్షియల్, గురుకుల పాఠశాలలు 25, మిగిలినవి జడ్పీ ఉన్నత పాఠశాలలు)
లబ్ధి పొందే విద్యార్థినులు : సుమారు 25 వేలు
శిక్షణ : ఈ నెల ఒకటి నుంచి డిసెంబరు 21 వరకు
ఎవరికి : 6వ తరగతి నుంచి ఇంటర్మీడియట్ చదివే బాలికలకు.
ఎవరిస్తారు : ఎస్ఆర్ఆర్ ప్రాజెక్టు కరాటే శిక్షకులు 50 పాఠశాలల్లో, రూపేశ్ ఎడ్యుకేషన్ సొసైటీ శిక్షకులు 198 విద్యాలయాల్లో.
లక్ష్యం : అత్యవసర సమయంలో భయపడకుండా ధైర్యంగా ప్రతిస్పందించడం, దాడులను దీటుగా ఎదుర్కోవడం, ఏకాగ్రత, ఆత్మవిశ్వాసంతో చదువులో రాణించడం.

నేడు 'ఈటీవీ' కార్తిక దీపోత్సవం

శివకేశవులు ఇద్దరికీ ఎంతో ప్రీతికరమైనది కార్తిక మాసం. కార్తికంతో సమానమైన మాసం, గంగతో సమానమైన తీర్థం లేదని పురాణాలు చెబుతున్నాయి. విశేష పుణ్య సంపదను ప్రసాదించే ఈ మాసంలో దీపారాధనకు ఉన్న ప్రాధాన్యం అసమానమైనది. ఇంతటి ప్రాధాన్యం దృష్ట్యా 'ఈటీవీ ఆంధ్రప్రదేశ్, ఈటీవీ తెలంగాణ, ఈటీవీ లైఫ్' ఛానళ్ల ఆధ్వర్యంలో గుంటూరులో కార్తిక దీపోత్సవం నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొనే మహిళలకు పూజా సామగ్రి నిర్వాహకులే సమకూరుస్తారు. చిన్నపిల్లలకు అనుమతి లేదు. నేలపై కూర్చోగలిగే వారు మాత్రమే హాజరు కావాలని మనవి. పరిమిత సంఖ్యలోనే పాస్‌లు ఉంటాయి.

ఎంట్రీ పాసులు నేటి ఉదయం 9 గంటల నుంచి 10 గంటల మధ్యలో బృందావన్ గార్డెన్స్‌లోని ఎన్టీఆర్ స్టేడియంలో పంపిణీ చేస్తారు.
–ఈటీవీ, గుంటూరు

సమయం: నేడు (గురువారం) సాయంత్రం 5 గంటలకు
స్థలం: ఎన్టీఆర్ స్టేడియం, బృందావన్ గార్డెన్స్, గుంటూరు

ఈ ఛానళ్లలో ప్రత్యక్ష ప్రసారం 6న సాయంత్రం ఆరు గంటల నుంచి రాత్రి ఎనిమిది గంటల వరకు.

గిరిజన ప్రాంతాల్లో వసతుల కల్పనకు ప్రతిపాదనలు

మాట్లాడుతున్న కలెక్టర్ కృతికా శుక్లా

నరసరావుపేట అర్బన్, న్యూస్‌టుడే: జిల్లాలో గిరిజన నివాస ప్రాంతాల్లో వసతుల కల్పనకు ప్రతిపాదనలు తయారు చేయాలని కలెక్టర్ కృతికా శుక్లా అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్‌లో బుధవారం పీఎం జన్‌మన్ యోజన అమలుపై సమీక్ష చేశారు. పథకం కింద చెంచుల నివాస ప్రాంతాల్లో 11 రకాల వసతులు కల్పించేందుకు అటవీశాఖ నుంచి అనుమతులు పొందాలని అధికారులకు సూచించారు. అటవీ ప్రాంతాల్లో తాగునీటి పైపులైన్ల ఏర్పాటు, సెల్‌టవర్ల నిర్మాణాలకు అనుమతులు పొందే అంశంపై అవగాహన కల్పించారు. ఇప్పటికే మంజూరైన ఇళ్ల నిర్మాణం వచ్చే ఏడాది మార్చి ఆఖరుకు పూర్తి చేయాలన్నారు. అలాగే నివాసాలు, చెంచుల గురించి సర్వే 15 రోజుల్లోగా పూర్తి చేయాలని ఆదేశించారు. పీఎం జన్‌మన్ యోజనకు అనుబంధంగా అమలు చేస్తున్న ధర్తీ అబా జన్ భాగీదారి అభియాన్ కింద గిరిజన ప్రాంతాల్లో 25 రకాల వసతులు కల్పించేందుకు ప్రతిపాదనలు చేయాలన్నారు. డీఎఫ్‌వో కృష్ణప్రియ, శ్రీశైలం ఐటీడీఏ పీవో వెంకట శివప్రసాద్ ఉన్నారు.

12న ప్రభుత్వ ఉద్యోగులకు క్రీడా పోటీలు

నరసరావుపేట క్రీడలు, న్యూస్‌టుడే: కలెక్టర్ ఆదేశాల మేరకు ఏపీ క్రీడా ప్రాధికార సంస్థ ఆధ్వర్యంలో ఈ నెల 12న ప్రభుత్వ ఉద్యోగులకు 19 క్రీడాంశాల్లో ఎంపిక పోటీలు నిర్వహిస్తున్నట్లు జిల్లా క్రీడాభివృద్ధి అధికారి పి.నరసింహారెడ్డి బుధవారం తెలిపారు. అథ్లెటిక్స్, షటిల్ బ్యాడ్మింటన్, చెస్, హాకీ, లాన్ టెన్నిస్, టేబుల్ టెన్నిస్, క్రికెట్, కబడ్డీ, క్యారమ్స్, బాస్కెట్‌బాల్, ఫుట్‌బాల్, ఖోఖో, వెయిట్ లిఫ్టింగ్, పవర్ లిఫ్టింగ్, స్విమ్మింగ్, వాలీబాల్, యోగా, రెజ్లింగ్, బెస్ట్ ఫిజిక్, మ్యూజిక్ డాన్స్ అండ్ షార్ట్ ప్లే విభాగాల్లో ఈ పోటీలు ఉంటాయన్నారు. ఆసక్తి గల ప్రభుత్వ ఉద్యోగులు తమ కార్యాలయ గుర్తింపు కార్డులు, ధ్రువపత్రాలతో నరసరావుపేటలోని కోడెల శివప్రసాదరావు స్టేడియంలోని జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ కార్యాలయంలో ఈనెల 12న హాజరు కావాలన్నారు. జిల్లా స్థాయిలో ఎంపికైన వారికి ఈనెల 19నుంచి 22వ తేదీ వరకు ఎన్టీఆర్ జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ కార్యాలయంలో జరిగే రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొనే అవకాశం ఉంటుందన్నారు. వివరాలకు 8712622574 నంబరును సంప్రదించాలన్నారు. ★ సత్తెనపల్లిలోని కేవీకే క్రీడా ప్రాంగణంలో ఆరు దుకాణాల లీజుకు టెండర్లు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా క్రీడాభివృద్ధి అధికారి పి.నరసింహారెడ్డి బుధవారం తెలిపారు. ఆసక్తి గల వారు ఈనెల 10నుంచి 14వ తేదీ సాయంత్రం 5గంటల లోపు నరసరావుపేట కోడెల శివప్రసాదరావు స్టేడియంలోని జిల్లా క్రీడాప్రాధికార సంస్థ కార్యాలయంలో టెండర్ పత్రాలు అందజేయాలన్నారు. స్థానిక కలెక్టర్ కార్యాలయంలోని గుర్రం జాషువా హాలులో 15వ తేదీ మధ్యాహ్నం 2 గంటలకు టెండర్లు తెరుస్తారన్నారు.

కొలిక్కిరాని 'లూథరన్' లొల్లి

★ రిలీవింగ్ ఉత్తర్వులు తీసుకునేందుకు ఉపాధ్యాయుల నిరాకరణ

యడ్లపాడు, న్యూస్‌టుడే: స్థానిక లూథరన్ ఉన్నత పాఠశాల మూసివేత చర్యలు వేగవంతం అయ్యాయి. పాఠశాలను మూసివేసి, రికార్డులు అప్పగించాలని విద్యాశాఖ అధికారులు సెప్టెంబరులో ఆదేశాలు ఇచ్చిన విషయం తెలిసిందే. అక్కడి ఉపాధ్యాయులను ఇతర పాఠశాలలకు బదిలీ చేస్తూ గతంలో ఉన్నతాధికారులు ఉత్తర్వులు ఇచ్చారు. ఇప్పటికీ పాఠశాల యాజమాన్యం నుంచి స్పందన లేకపోవడంతో జిల్లా ఉప విద్యాశాఖాధికారి సుభానీ, మండల విద్యాశాఖ అధికారి నాగరత్నం బుధవారం పాఠశాలను సందర్శించారు. ఉపాధ్యాయులకు రిలీవింగ్ ఉత్తర్వులు ఇచ్చేందుకు హెచ్‌ఎం పద్మలతను కలిశారు. వాటిని తీసుకోవటానికి ఆమె నిరాకరించారు. పాఠశాల మూసివేత అంశంపై తమకు అనుకూలంగా ఉన్నత న్యాయస్థానం తీర్పు ఇచ్చిందంటూ వాదించారు. తీర్పు ప్రతులు చూపాలని విద్యాశాఖ అధికారులు కోరగా ఇంకా తమకు అందలేదని, అప్పటి వరకు రిలీవింగ్ ఉత్తర్వులు నిలిపివేయాలని హెచ్‌ఎం అధికారులను కోరారు. ఈ నేపథ్యంలో ఎంఈవో ఉన్నతాధికారులను సంప్రదించారు. వారి ఆదేశాల మేరకు రిలీవింగ్ ఉత్తర్వులను పాఠశాల నోటీసు బోర్డులో అంటించి వెనుదిరిగారు.

సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయంలో తనిఖీలు

మాట్లాడుతున్న ఏసీబీ ఏఎస్పీ మహేంద్ర మథే

ఈనాడు డిజిటల్, నరసరావుపేట: గుంటూరు రేంజ్ ఏసీబీ అధికారులు బుధవారం నరసరావుపేట సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయంలో ఆకస్మిక తనిఖీలు చేపట్టారు. ఉదయం 11 గంటలకు ప్రారంభమై రాత్రి వరకు సోదాలు జరుగుతూనే ఉన్నాయి. కార్యాలయ ఉద్యోగులు, డాక్యుమెంట్ రైటర్లను తనిఖీలు చేయగా రూ.36 వేల నగదు దొరికినట్లు అడిషనల్ ఎస్పీ మహేంద్ర మథే ప్రకటించారు. ఆధారాలు చూపించకపోవడంతో నగదు సీజ్ చేశామన్నారు. ఇంకా పలు రికార్డులు పూర్తి స్థాయిలో పరిశీలించనున్నట్లు తెలిపారు. మొత్తం 15 మంది ఏసీబీ సిబ్బంది బృందాలుగా విడిపోయి పలు కీలక ఫైళ్లను స్వాధీనం చేసుకుని ఆన్‌లైన్ డాక్యుమెంట్లతో సరిపోలుస్తూ పూర్తిస్థాయిలో తనిఖీ చేశారు. ఏసీబీ సీఐలు మన్మథరావు, సురేశ్‌బాబు, ఇద్దరు ఎస్సైలు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు. ఏసీబీ తనిఖీలు జరుగుతున్న సమయంలో కార్యాలయ సమీపంలోని పలు నోటరీ, దస్తావేజుల రైటర్ల దుకాణాలను మూసివేశారు.

వెనుకబడిన విద్యార్థులపై దృష్టిసారించాలి

ప్రధానోపాధ్యాయుడికి సూచనలు ఇస్తున్న డీఈవో చంద్రకళ

నరసరావుపేట అర్బన్, న్యూస్‌టుడే: పాఠశాలల్లో పదోతరగతిలో వెనుకబడి ఉన్న (సి, డి కేటగిరీ) విద్యార్థులపై ప్రత్యేకశ్రద్ధ చూపాలని డీఈవో చంద్రకళ అన్నారు. పట్టణంలోని మున్సిపల్ బాలుర ఉన్నత పాఠశాలను ఆమె బుధవారం సందర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రత్యేకంగా స్టడీ మెటీరియల్ త్వరలో అందిస్తామన్నారు. ప్రతి ఒక్క విద్యార్థి ఉత్తీర్ణత సాధించే లక్ష్యంతో తదనుగుణంగా స్టడీ మెటీరియల్ తయారు చేశామని వాటిని చదివించాలని, అలాగే సందేహాలను నివృత్తి చేయాలని ఆదేశించారు. ప్రధానోపాధ్యాయుడు రవికాంత్ ఉన్నారు.

వాగులకు భారీ నష్టం

ఈనాడు డిజిటల్, నరసరావుపేట, న్యూస్‌టుడే, మాచవరం: తుపాను ప్రభావంతో కురిసిన భారీ వర్షాలకు జిల్లాలో వాగులు ఉద్ధృతంగా ప్రవహించాయి. కట్టలు బలహీనంగా ఉండటంతో గండ్లు పడి సమీప పంట పొలాలు నీట మునిగాయి. ఈ నేపథ్యంలో జలవనరుల శాఖ అధికారులు, సిబ్బంది వారం రోజులు క్షేత్ర స్థాయిలో పర్యటించి ఎంతమేర నష్టం వాటిల్లిందో జాబితా రూపొందించి ప్రభుత్వానికి నివేదించింది. వాగులకు కలిగిన నష్టాన్ని రెండుగా విభజించి అంచనాలు రూపొందించారు. మేజర్ కింద నక్క, ఓగేరు వాగులకు ఎక్కువ, మిగతా వాగులకు తక్కువ నష్టం వాటిల్లినట్లు గుర్తించారు. గతంలోనే వాగుల్లో పూడిక తీత, కట్టల బాగుకు నిధులు కావాలని కోరినట్లు, అవి మంజూరు కాలేదని.. తుపానుతో మరింత నష్టం వాటిల్లినట్లు నివేదికలో పేర్కొన్నారు. మేజర్ వాగుల తాత్కాలిక మరమ్మతులకు రూ.29.30 లక్షలు, శాశ్వత మరమ్మతులకు రూ.70.70 లక్షలు, మైనర్లకు సంబంధించి తాత్కాలిక మరమ్మతులకు రూ.3.30 కోట్లు, శాశ్వత మరమ్మతులకు రూ.8.31 కోట్లు అవసరమని తెలిపారు.

EENADU Classifieds

BUSINESS SERVICES

బంగారం బ్యాంకులలో/ ఏ ఇతర ప్రైవేట్ సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి అధిక ధరకు మార్కెట్ ధరకు కొనబడును. (స్పాట్ క్యాష్). Ph: 8142292071.

బంగారం కొనబడును. బ్యాంకులలో ఇతర ప్రైవేట్ సంస్థలలో తాకట్టులో ఉన్న మీ బంగారం విడిపించి అధిక ధరకు కొనబడును(స్పాట్ క్యాష్) ✆ 87907 41166.

PEOPLE CARE

OLD AGE HOME

శ్రీనివాస గ్రూప్, VJA. వృద్ధులకు, పేషెంట్లకు, బెడ్ పేషెంట్లకు ... ✆ 9553786677/9640496677.

REAL ESTATE

LAND FOR SALE

GENERAL

450ఎకరాలు ... ✆ 9133574455.

PLOT FOR SALE

GENERAL

గుంటూరు మా సంస్థలో CRDA అప్రూవ్డ్ ప్లాట్లు ... ✆ 98498 86249.

JOBS

WANTED Teachers qual: B.Sc, B.A, Hindi, B.ED, D.E.D Sal: 10k to 15k NTR U.R Vidya mission Guntur. Ph: 99859 96591, 95423 94243.

WANTED Hindi Teacher for High School. C.R English Medium School, Guntur. Contact: 9949999838.

EXCELLANT English Speaking Professionals for us Tax filing Co.Knowledge in MS office, Excel, emails & ability to speak with USA Clients over phone. Shifts: 4AM-12PM or 11PM-7AM 1st. Salary: 13K PM Also Monthly bonus 5K-10K. Job: Lakshmipuram, Guntur. Send resumes to taxfiling@taxcooler.com. ✆ 7416532696/8977014534.

WANTED — HDFC BANK — మంగళగిరి ... కలెక్షన్ ఎగ్జిక్యూటివ్స్ ... లలితా ఫైనాన్స్ లింక్స్ ... ✆ 9381936093

ప్రముఖ బ్యాంకింగ్ కంపెనీ నందు ... ✆ 70323 51666.

మార్కెట్‌లోని హైస్కూల్ ... Ph: 78937 94796, 72074 94496, 81212 94296, 73373 94936.

ప్రముఖ కంపెనీలో ... Ph: 9710545017.

ప్రముఖ మార్కెటింగ్/ కంపెనీ నందు SR Construction Site ... ✆ 89784 80429.

గుంటూరు సిటీలోని ప్రముఖ ... ఫోన్ నెంబర్: 81431 98968.

గుంటూరులో ... ఫోన్ నెంబర్: 8122461164.

WALK - IN - INTERVIEW ... 91009 27415, 91547 46824.

ROMA ... వీవో వాన్ ... Ph: 77999 09045, 77999 09055. visionauto.guntur@gmail.com

గుంటూరు చౌడవరంలో వెంచర్లకు సెక్యూరిటీ గార్డ్స్ కావలెను. 12H డ్యూటి 14 వేలు వయస్సు: 20-50Y ✆ 85209 77729, 85209 77759.

DRIVERS

లగ్జరీ కార్లు నడిపించడం ... ✆ 7075476853.

TOURS AND TRAVELS

... ✆ 73373 62262, 92463 65129.

గమనిక

Book your 5 lines Classified Colour Rs.770/- 3Ads Package Rs.1945/- 5 lines Classified B/W Rs.650/- 3Ads Package Rs.1625/- (ప్రకటనలపై 5% జి.ఎస్.టి. అదనం)

తక్కువ బడ్జెట్‌లో మీ అవసరాలు తీర్చే ఏకైక మార్గం. ఈనాడు లో ప్రకటన ఇవ్వటం పూర్తి వివరాలకు సంప్రదించండి: 8008510541

రెండు కార్లు ఢీ - ఇద్దరు మహిళల దుర్మరణం

5 నిమిషాల్లో గమ్యస్థానం చేరుతారనగా ప్రమాదం ★ ముగ్గురికి తీవ్ర గాయాలు

దెబ్బతిన్న కారు

చెరుకూరి విజయలక్ష్మి

కనపర్తి వరలక్ష్మి (పాత చిత్రాలు)

పసుమర్రు (చిలకలూరిపేట గ్రామీణ), న్యూస్‌టుడే : చిలకలూరిపేట మండలం పసుమర్రు వద్ద వాడరేవు - పిడుగురాళ్ల 167ఎ నూతన జాతీయ రహదారిపై బుధవారం రెండు కార్లు ఢీకొన్న ఘటనలో ఓ కారులో ప్రయాణిస్తున్న ఇద్దరు మహిళలు మృతి చెందారు. అదే కారులో ఉన్న ముగ్గురికి తీవ్ర గాయాలయ్యాయి. పోలీసులు, బాధితుల బంధువులు తెలిపిన మేరకు వివరాలు.. బాపట్ల జిల్లా యద్దనపూడి మండలం వింజనంపాడు గ్రామంలో బుధవారం ఓ వ్యక్తి మృతి చెందారు. మృతదేహాన్ని సందర్శించి బాధిత కుటుంబాన్ని పరామర్శించేందుకు చిలకలూరిపేట నుంచి సాదినేని సుధీర్‌బాబు తన కారులో వెళ్లారు. అక్కడకు బాపట్ల జిల్లా పర్చూరు మండలం అన్నంభొట్లవారిపాలెంకు చెందిన చెరుకూరి విజయలక్ష్మి (54), మార్టూరు మండలం కోనంకి వాసి వజ్జా సాహిత్య, చిలకలూరిపేట మండలం ఈవూరివారిపాలెం వాసి కనపర్తి వరలక్ష్మి (70), ప్రకాశం జిల్లా ఉప్పుగుండూరుకు చెందిన నూతలపాటి సుబ్బారావు వెళ్లారు. తిరుగు ప్రయాణంలో వీరు పసుమర్రు చేరి వారి స్వస్థలాలకు వెళ్లాలని భావించారు. ఈ క్రమంలో చిలకలూరిపేట వెళ్తున్న తమ బంధువు సుధీర్ కారులో ఎక్కారు. ఈ కారు కిలోమీటరు ప్రయాణించి వింజనంపాడు - పసుమర్రు మధ్య ఉన్న జాతీయ రహదారి దాటే క్రమంలో చీరాల వైపు నుంచి చిలకలూరిపేటకు అతివేగంతో వస్తున్న మరో కారు ఢీకొట్టడంతో రెండు కార్లు నుజ్జయ్యాయి. ఈ ప్రమాదంలో వింజనంపాడు నుంచి వచ్చే కారులో ఉన్న అయిదుగురికి తీవ్ర గాయాలయ్యాయి. వారిని చిలకలూరిపేటలోని ఆసుపత్రికి తరలించి వైద్య చికిత్స అందించే లోపు విజయలక్ష్మి, వరలక్ష్మి మృతిచెందారు. మిగిలిన ముగ్గురు గాయాలతో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ప్రమాదానికి కారణమైన మరో కారులోని ఇద్దరు సురక్షితంగా బయటపడ్డారు. ఘటనాస్థలాన్ని చిలకలూరిపేట గ్రామీణ ఎస్సై అనిల్‌కుమార్ పరిశీలించారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. మరో ఐదు నిమిషాలు ప్రయాణిస్తే అందరూ పసుమర్రు చేరేవారని బంధువులు వాపోతున్నారు.

10ఏళ్ల క్రితమే భర్త మృతి.. విజయలక్ష్మి భర్త పదేళ్ల క్రితమే మృతి చెందినా తన కుమార్తె, కుమారుడిని చక్కగా చదివించి వివాహాలు చేశారు. పిల్లలకు అండగా ఉన్న తరుణంలో ఆమె అకాల మృతితో కుటుంబంలో విషాదం నెలకొంది.

కారు బోల్తా - ఇద్దరికి గాయాలు

గణపవరం(చిలకలూరిపేట గ్రామీణ), న్యూస్‌టుడే : నాదెండ్ల మండలం గణపవరం వద్ద బుధవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి తీవ్ర గాయాలయ్యాయి. గుంటూరు నుంచి చిలకలూరిపేట వైపు వస్తున్న కారు గణపవరం కూడలి వద్ద అదుపుతప్పి ముందు వెళ్తున్న ద్విచక్రవాహనాన్ని ఢీకొట్టింది. ఈ క్రమంలో కారు డివైడర్‌ను ఢీకొట్టి బోల్తాపడింది. ద్విచక్రవాహనంపై వెళ్తున్న యువకుడికి, కారు నడుపుతున్న వ్యక్తికి తీవ్ర గాయాలు కావడంతో క్షతగాత్రులను 108 అంబులెన్స్‌లో గుంటూరుకు తరలించారు.

మహిళ అనుమానాస్పద మృతిపై దర్యాప్తు ముమ్మరం

ఈపూరు, న్యూస్‌టుడే: ఈపూరులో మహిళ మృతిపై పోలీసులు దర్యాప్తు ముమ్మరం చేశారు. గేదెలు మేపేందుకు మంగళవారం మధ్యాహ్నం చెరువు సమీపంలో పొలాలకు వెళ్లిన ముడెం లక్ష్మి సాయంత్రానికి అనుమానాస్పద స్థితిలో మృతి చెందిన విషయం తెలిసిందే. దీనిపై గ్రామానికి చెందిన ఓ యువకుడిని పోలీసులు అదుపులోకి తీసుకుని విచారించినట్లు సమాచారం. అతని నుంచి అనుమానిత సమాచారం దొరక్కపోవడంతో మరికొంతమంది వ్యక్తులను విచారించాలని పోలీసులు భావిస్తున్నట్లు తెలిసింది. వినుకొండ గ్రామీణ సీఐ బి.బ్రహ్మయ్య బుధవారం ఈపూరు వచ్చి మహిళ మృతదేహం పడి ఉన్న ప్రదేశం, ఆమె ఇంటిని పరిశీలించారు. వినుకొండ ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యులు ఆమె మృతదేహానికి పోస్టుమార్టం నిర్వహించి బంధువులకు అప్పగించారు. పోస్టుమార్టం నివేదిక వస్తే వాస్తవాలు తెలుస్తాయని ఎస్సై ఉమా మహేశ్వరరావు తెలిపారు.

చేపల వేటకు వెళ్లి యువకుడి మృతి

సాగర్ (పాత చిత్రం)

మాచవరం, న్యూస్‌టుడే: మండలంలోని వేమవరంలో చేపల వేటకు వెళ్లి ఓ యువకుడు మృతి చెందాడు. పోలీసులు, స్థానికుల వివరాల ప్రకారం.. ఎస్సీ కాలనీకి చెందిన కొందరు కృష్ణానదిలో చేపలు పట్టుకుంటూ జీవిస్తున్నారు. రోజూ మాదిరిగా మంగళవారం రాత్రి కూచిక సాగర్ (25) నదిలోకి వెళ్లాడు. పుట్టిపై నుంచి చేపలు పడుతుండగా, నది మీదుగా వెళ్లిన విద్యుత్తు తీగలు తగిలి షాక్‌కు గురై అక్కడికక్కడే చనిపోయాడు. వెంటనే స్థానికులు అతడిని ఒడ్డుకు చేర్చి, కుటుంబ సభ్యులకు సమాచారం ఇచ్చారు. బుధవారం విషయం తెలిసి విద్యుత్తు, పోలీసు అధికారులు ఘటనా స్థలాన్ని పరిశీలించి, వివరాలు సేకరించారు. మృతుడికి భార్య, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. అతడి తండ్రి ఏసయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై తిరుపతిరావు తెలిపారు.

విద్యుత్తు సిబ్బంది నిర్లక్ష్యం.. పులిచింతల ప్రాజెక్టు నిర్మాణం కారణంగా వేమవరం పాక్షికంగా ముంపునకు గురైంది. ప్రమాదం జరిగిన ప్రాంతంలో వరద నీరు కారణంగా విద్యుత్తు స్తంభం సగానికి పైగా మునిగినా, తీగలకు సరఫరా జరుగుతూనే ఉంది. నదిలో విద్యుత్తు సరఫరా నిలిపివేయాలనే సంగతి తెలిసినా, అటువైపు కన్నెత్తి చూడలేదు. చాన్నాళ్లుగా నీటికి కొద్ది ఎత్తులో తీగలు ఉన్నాయి. గతంలోనూ పిన్నెల్లిలో ఓ యువకుడు చనిపోగా, మోర్జంపాడులో ముగ్గురికి గాయాలయ్యాయి.

గుర్తుతెలియని వాహనం ఢీకొని మరొకరు..

సాయితేజ్ (పాత చిత్రం)

వినుకొండ రూరల్, న్యూస్‌టుడే: నూజండ్ల మండలం జంగాలపల్లికి చెందిన గట్టుపల్లి సాయితేజ్ (24) మంగళవారం అర్ధరాత్రి 12 గంటల సమయంలో ద్విచక్ర వాహనంపై వినుకొండ నుండి స్వగ్రామం వెళ్తున్నాడు. ఏనుగుపాలెం రోడ్డులో పెట్రోల్ బంక్ సమీపంలో గుర్తు తెలియని వాహనం ఢీకొనడంతో కింద పడ్డాడు. తీవ్ర గాయాలైన అతన్ని ఆ మార్గంలో వెళ్తున్న వారు గమనించి పోలీసులకు సమాచారం ఇచ్చారు. 108లో వినుకొండ ప్రభుత్వ వైద్యశాలకు తరలించగా అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. దీనిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని పోలీసులు తెలిపారు. ఇతనికి ఏడాది క్రితమే వివాహమైనట్లు తెలిసింది.

అప్పుల బాధతో రైతు బలవన్మరణం

అమరావతి: అప్పుల బాధ తాళలేక రైతు బలవన్మరణానికి పాల్పడిన ఘటన మండలంలోని అత్తలూరులో చోటు చేసుకుంది. గ్రామానికి చెందిన బలుసుపాటి సోమయ్య(45) ఈ ఏడాది ఎనిమిదెకరాలు కౌలుకు తీసుకుని పత్తి పంట సాగు చేస్తున్నారు. ఇటీవల కురిసిన భారీ వర్షాలతో పంట దెబ్బతింది. దాంతో మనస్తాపానికి గురయ్యారు. అలాగే అప్పులు తీర్చే దారిలేక పొలానికి వెళ్లి పురుగు మందు తాగారు. స్థానికులు వెంటనే ఆసుపత్రికి తీసుకెళ్లగా చికిత్స పొందుతూ మృతి చెందారు. ఆయన భార్య నర్సమ్మ ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

91.9FM Vijayawada — 91.9 Mee FM
ఈఎఫ్‌ఎమ్ కార్యక్రమాలు
సోమవారం నుంచి శుక్రవారం

కార్యక్రమము	ప్రసార వేళలు
ఉషోదయం	ఉ. 5 - ఉ. 7
ఈ-మార్నింగ్స్	ఉ. 7 - ఉ. 11
నువ్వా నేనా	ఉ. 11 - మ. 2
సత్యభామ	మ. 2 - సా. 5
లైట్ తీస్కో	సా. 5 - రా. 9
సరదాగా కాసేపు	రా. 9 - రా. 12
బ్యాక్ టు బ్యాక్ సాంగ్స్	రా. 12 - తె. 5

/Eenadufm
For Advertising on Eenadu FM Contact 80080 03297

బ్రాయిలర్ ధరలు (కిలో 1కి రూ.లలో)

వెన్‌కాబ్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర - 113, రిటైల్ ధర - 140, చికెన్ విత్‌స్కిన్ - 203, చికెన్ స్కిన్‌లెస్ - 231.
కృష్ణా జిల్లాలో: వెన్‌కాబ్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర -109 రిటైల్ ధర 134 చికెన్ విత్ స్కిన్ - 197, చికెన్ స్కిన్‌లెస్ - 224.
అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ & ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర - 132, 141, 152 చికెన్ విత్ స్కిన్ - 252 చికెన్ స్కిన్‌లెస్ - 262.

నెక్ సూచించిన కోడిగ్రుడ్లు ధర

ఈరోజు నెక్ విజయవాడ జోన్ సూచించే ప్లాస్టిక్ ట్రే ఫారం- గేటు గుడ్డు ధర 100 గుడ్లకు రూ. 585 (వాణిజ్యం & పరిశ్రమల సమాచారం కోసం) ★ నెక్ విజయవాడ. ఈరోజు ఫారం కోడి ధర కిలో రూ.96/-.

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు
Cell: 80085 10541
ఈనాడు పత్రిక కోసం సంప్రదించండి
Cell: 80085 14589

నరసరావుపేట

•నరసరావుపేట • వినుకొండ • చిలకలూరిపేట

దీక్షాపరులకు అన్నదానం

రొంపిచర్ల, న్యూస్‌టుడే: మండలంలో కొనకంచివారిపాలెంలోని శ్రీ భద్రకాళి సమేత వీరభద్రేశ్వర స్వామి ఆలయంలో దీక్ష ధరించిన స్వాములకు నిర్వహిస్తున్న అన్నదాన కార్యక్రమంలో తెదేపా రాష్ట్ర కార్యదర్శి ఎన్.రాము బుధవారం పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వాములకు అన్నదానం నిర్వహించటం అభినందనీయమని, ఆలయ కమిటీ సభ్యులను ఆయన అభినందించారు.

11న మండల సర్వసభ్య సమావేశం

చిలకలూరిపేట గ్రామీణ, న్యూస్‌టుడే: చిలకలూరిపేట మండల పరిషత్తు సర్వసభ్య సమావేశం ఈనెల 11న నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో కె.శ్రీనివాసరావు బుధవారం తెలిపారు. అభివృద్ధి పనులపై ఎంపీపీ అధ్యక్షతన సమీక్ష నిర్వహిస్తామన్నారు. ఎంపీటీసీ సభ్యులు తప్పనిసరిగా హాజరుకావాలని కోరారు.

పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించొద్దు

రొంపిచర్ల, న్యూస్‌టుడే: పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించుకుంటే ఆటోలను సీజ్ చేస్తామని రొంపిచర్ల ఎస్సై మణికృష్ణ వాహనదారులను హెచ్చరించారు. అద్దంకి- నార్కెట్‌పల్లి రాష్ట్రీయ రహదారిపై రొంపిచర్లలో బుధవారం సాయంత్రం పోలీసులు వాహన తనిఖీలు చేపట్టారు. పరిమితికి మించి వ్యవసాయ కూలీలతో వెళుతున్న ఆటోలను గుర్తించి డ్రైవర్లు, కూలీలకు కౌన్సెలింగ్ ఇచ్చారు. రోడ్డు ప్రమాదాలపై అవగాహన కల్పించారు. ప్రమాదకర ప్రయాణాలు సురక్షితం కాదని ప్రజలు కూడా ఆలోచించాలని ఆయన కోరారు. మరోసారి ఇదే విధంగా పరిమితికి మించి ప్రయాణికులు, వ్యవసాయ కూలీలను ఎక్కించుకొని కనిపిస్తే కఠిన చర్యలు ఉంటాయని డ్రైవర్లను హెచ్చరించారు.


యడ్లపాడు: అలంకరణలో స్వామివారు

బొల్లాపల్లి: వెల్లటూరు సోమేశ్వరుడు

శావల్యాపురం: కారుమంచిలో త్రినేత్రుడు

రొంపిచర్ల: రుద్రాక్షలతో విప్పర్ల వల్లభేశ్వరుడు

రొంపిచర్ల: అన్నవరప్పాడులో వేంకటేశ్వరస్వామి

నరసరావుపేట: సత్యసాయి మందిరంలో దీపోత్సవం

రొంపిచర్ల: పదమటిపాలెంలో..

శివయ్యకు పౌర్ణమి పూజలు

కార్తిక పౌర్ణమి సందర్భంగా నరసరావుపేట, చిలకలూరిపేట, వినుకొండ నియోజకవర్గాల్లో శివాలయాలు బుధవారం భక్తులతో కిటకిటలాడాయి. తెల్లవారుజాము నుంచే భక్తులు సమీప కాలువల్లో పుణ్య స్నానాలు ఆచరించి అభిషేక ప్రియుడిని దర్శించి పూజలు చేశారు. ఆలయాలు శివనామస్మరణతో మార్మోగాయి. అర్చకులు స్వామికి అభిషేకాలు, అర్చనలు నిర్వహించి విశేష అలంకరణ చేశారు. మధ్యాహ్నం ఆలయాల వద్ద అన్నదానం నిర్వహించారు. సాయంత్రం ఆలయాల్లో జ్వాలా తోరణం నేత్రపర్వంగా సాగింది. ఆలయాల్లో కోటి దీపాలు వెలిగించారు. ప్రధాన ఆలయాల వద్ద పోలీసులు భద్రత కల్పించారు.

- న్యూస్‌టుడే బృందం

యడ్లపాడు: లింగారావుపాలెంలో..

వినుకొండ: శివ లింగాకారంలో దీపాలు వెలిగిస్తున్న భక్తులు

చిలకలూరిపేట చౌత్రా సెంటర్‌లో పూల అలంకృతుడైన శ్రీ గంగా పార్వతి సమేత ఉమామహేశ్వరుడు

చిలకలూరిపేట కళామందిర్ సెంటర్‌లోని శ్రీ గంగా బాల త్రిపుర సుందరి సమేత శ్రీనాగేశ్వరస్వామికి హారతి ఇస్తున్న అర్చకుడు

వినుకొండ: జ్వాలా తోరణంలో పాల్గొన్న భక్తులు

వినుకొండ: వెలుగులీనుతున్న వేంకటేశ్వరస్వామి ఆలయం

నూజండ్ల: ముక్కెళ్లపాడు దత్తాత్రేయ ఆలయంలో..

రేమిడిచర్ల ఆలయానికి రూ.16 లక్షల విరాళం

దాత దంపతులను అభినందిస్తున్న కమిటీ సభ్యులు

రేమిడిచర్ల (బొల్లాపలి), న్యూస్‌టుడే: మండలంలోని రేమిడిచర్ల గ్రామంలో వేంచేసియున్న శ్రీగంగా గౌరీ శంకర ఆలయానికి ఓ కుటుంబం రూ.16 లక్షల విరాళం అందజేశారు. గ్రామానికి చెందిన ప్రస్తుతం హైదరాబాద్‌లో నివాసం ఉంటున్న మెండెం కోటేశ్వరరావు, బాల త్రిపుర సుందరి దంపతులు ఈ విరాళం అందజేసినట్లు దేవస్థాన ఛైర్మన్ కలవాల నాగేశ్వరరావు తెలిపారు. ఈ ఆలయానికి సమీపంలో 35 సెంట్లు ప్రైవేటు భూమిని ఆలయ అవసరాలకు కొనుగోలు చేయాలని భక్తులు నిర్ణయించుకున్నారు. దీనికి అవసరమైన నగదును కోటేశ్వరరావు దంపతులు అందజేయడంతో దేవస్థానం పేరిట భూమి రిజిస్ట్రేషన్ చేసినట్లు వివరించారు. దీంతో గ్రామస్థులు ఆ దంపతులను అభినందించారు.

బొల్లాపల్లి ఈవోపీఆర్డీగా గౌస్‌మొహిద్దీన్

బొల్లాపల్లి, న్యూస్‌టుడే. బొల్లాపల్లి మండల పంచాయతీ విస్తరణాధికారిగా షేక్ మొహిద్దీన్ బాధ్యతలు స్వీకరించినట్లు ఎంపీడీవో మాధురి తెలిపారు. ఈయన మాచవరం మండలం పిన్నెల్లి పంచాయతీ కార్యదర్శిగా పని చేస్తూ పదోన్నతిపై ఇక్కడ బాధ్యతలు స్వీకరించినట్లు వివరించారు.



ఒరిగి.. ప్రమాదకరంగా మారి..

చిలకలూరిపేట పట్టణంలో అడ్డరోడ్డు కూడలి సమీపంలో సర్వీసు రోడ్డు నుంచి సుబ్బయ్య తోటకు వెళ్లే దారిలో కాలువ పక్కన రెండు విద్యుత్తు స్తంభాలు ప్రమాదకరంగా మారాయి. విద్యుత్తు స్తంభాలకు కింద ఉన్న మట్టి మొత్తం కొట్టుకుపోయి స్తంభాలు ఒరిగిపోయాయి. సమస్యను విద్యుత్తుశాఖ ఏఈ కరుణాకర్ దృష్టికి తీసుకెళ్లగా ఒరిగిన విద్యుత్తు స్తంభాలకు మరమ్మతులు చేయిస్తామని చెప్పారు. - న్యూస్‌టుడే, గాంధీపేట (చిలకలూరిపేట పట్టణం)

పాఠశాల చెంత.. వ్యర్థాలతో చింత

జిల్లా కేంద్రం నరసరావుపేటలో ఏ వీధిలో చూసినా చెత్త కుప్పలు దర్శనమిస్తున్నాయి. మున్సిపల్ కార్యాలయానికి కూతవేటు దూరంలో వరవకట్టలోని న్యూ ఆంధ్ర పబ్లిక్ స్కూలు ప్రహరీ చుట్టూ చెత్త కుప్పలుగా పేరుకుపోయింది. రోజుల తరబడి తొలగించకపోవడంతో దుర్వాసన వెదజల్లుతోంది. దీంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ విషయాన్ని కమిషనర్ జస్వంతరావు దృష్టికి తీసుకెళ్లగా వెంటనే పారిశుద్ధ్య చర్యలు చేపడతామని, ప్రతి రోజూ చెత్త తొలగించేలా చూస్తామన్నారు.

- న్యూస్‌టుడే, నరసరావుపేట సెంట్రల్

పొంచి ఉన్న ఉరక భయం

బంగాళాఖాతంలో అల్పపీడనాలు, తుపాను ప్రభావంతో గత 15 రోజులుగా తరచూ వర్షం కురుస్తోంది. వెల్లటూరు సమీప ప్రాంతాల్లో బుధవారం భారీ వర్షం కురిసింది. దీంతో మిరప సాగు చేసిన రైతులు ఆందోళన చెందుతున్నారు. సారవంతమైన రేగడి నేలలో సాగు చేసిన పంటలు ఇప్పటికే ఉరకెత్తుతున్నాయి. అంతర సేద్యం చేయలేకపోవడంతో ఏపుగా కలుపు పెరగడమే కాక వేగంగా వీస్తున్న గాలులకు మిరప మొక్కలు ఒరిగిపోతున్నాయి. బొప్పాయి పంటకు తెగుళ్లు వ్యాపించడం, ఉరక సమస్య ఉందని రైతులు వాపోతున్నారు. - న్యూస్‌టుడే, బొల్లాపల్లి

కత్వా వాగులో పూడిక తొలగింపు

నరసరావుపేట సెంట్రల్, న్యూస్‌టుడే: ఇటీవల మొంథా తుపాను ప్రభావంతో భారీ వర్షాలు కురిసి కత్వా వాగు నరసరావుపేటలో ప్రధాన రహదారిని ముంచెత్తడంతో పాటు కొన్ని ఇళ్లలోకి నీరు చేరి ప్రజలు ఇబ్బందులు పడిన విషయం తెలిసిందే. వాగులో పూడిక పెరగడంతోనే ఈ పరిస్థితి ఏర్పడింది. ఈ నేపథ్యంలో వాగులో పూడికను మున్సిపల్ అధికారులు పొక్లెయిన్ల సాయంతో తొలగించే కార్యక్రమానికి బుధవారం శ్రీకారం చుట్టారు. ఈ ప్రక్రియను ఎమ్మెల్యే అరవిందబాబు పరిశీలించి మున్సిపల్ అధికారులకు తగు సూచనలు చేశారు. డీఈ రఫీ, తెదేపా నాయకులు అంకమ్మచౌదరి తదితరులున్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM

నరసరావుపేట అర్బన్ : 80085 73156
యడ్లపాడు : 8008145652 వినుకొండ గ్రామీణ : 9440009293

? పట్టణంలోని కళామందిర్ కూడలిలో నాగేశ్వరస్వామి దేవాలయం మలుపు వద్ద రోడ్డుపైనే వాహనాలు నిలుపుతుండటంతో రాకపోకలకు ఇబ్బందిగా మారింది. ఆలయానికి వెళ్లే భక్తులు ఇబ్బంది పడుతున్నారు. **- పరమేశ్వరరావు** ✔ రోడ్డుపైన వాహనాలు నిలపకుండా చేసి రాకపోకలకు ఇబ్బంది లేకుండా చూస్తాం. **- రమేష్, సీఐ - న్యూస్‌టుడే, చిలకలూరిపేట పట్టణం**

? పట్టణంలో పెద్దచెరువు ప్రాంతంలోని 9వ లైనులో రోడ్లపైనే చెత్త డబ్బాలు ఉంచుతున్నారు. చెత్త, వ్యర్థాలు రోడ్డు మధ్యకు చేరుతున్నాయి. వాహనాల రాకపోకలకు ఇబ్బందిగా ఉంటోంది. **- కృష్ణారావు, స్థానికుడు** ✔ సిబ్బందిని పంపి ప్రతి రోజూ చెత్త తొలగిస్తాం. చెత్త డబ్బాలు దూరంగా ఉంచేలా చూస్తాం. **- రామకోటయ్య, పారిశుద్ధ్య అధికారి**

- న్యూస్‌టుడే, మల్లమ్మ సెంటర్(నరసరావుపేట)

8 సవర్ల బంగారం చోరీ - నిందితుడి అరెస్టు

రికవరీ చేసిన నగదు, బంగారు ఆభరణాలతో సీఐ ఫిరోజ్, ఎస్సై వంశీకృష్ణ

మల్లమ్మ సెంటర్(నరసరావుపేట), న్యూస్‌టుడే: తాను పనిచేస్తున్న దుకాణంలో చోరీకి పాల్పడిన వ్యక్తిని బుధవారం అరెస్టు చేసినట్లు ఒకటో పట్టణ సీఐ ఫిరోజ్ తెలిపారు. వివరాల్లోకెళితే.. నరసరావుపేట పట్టణం గడియార స్తంభం వద్ద రాజరాజేశ్వరి ఎలక్ట్రికల్ దుకాణంలో నాదెండ్ల మండలం సాతులూరికు చెందిన షేక్ కరీముల్లా నాలుగు నెలలుగా పనిచేస్తున్నాడు. నమ్మకంగా ఉంటూ మంగళవారం మధ్యాహ్నం రూ.30 వేల నగదు, 8సవర్ల బంగారు గొలుసులు దొంగిలించాడు. ఘటనపై బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి విచారణ చేపట్టిన పోలీసులు నిందితుడిని బుధవారం వినుకొండ రోడ్డులో అరెస్టు చేశారు. నిందితుడి నుంచి రూ. 25 వేల నగదు, 8సవర్ల బంగారం రికవరీ చేశారు. 24 గంటల్లో కేసు ఛేదించిన సీఐ ఫిరోజ్, ఎస్సై వంశీకృష్ణ, సిబ్బందిని డీఎస్పీ హనుమంతరావు అభినందించారు.

విత్తన కొనుగోలుకు బిల్లు తప్పనిసరి

రొంపిచర్ల, న్యూస్‌టుడే: రబీలో మొక్కజొన్న సాగు చేసే అన్నదాతలు విత్తనాలు కొనుగోలు చేసే సమయంలో విధిగా బిల్లు తీసుకోవాలని ఏవో శివ లలిత అన్నారు. రొంపిచర్ల, ఆరేపల్లిలో బుధవారం వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వరిలో బ్యాక్టీరియా, ఎండు తెగులు నివారణ కోసం పంట పొలంలో ఉన్న నీటిని తీసివేయాలని, ఆ తర్వాత కాంటాఫ్ లేదా కాంటాఫ్ ప్లస్ పిచికారీ చేసుకోవాలన్నారు. ఖరీఫ్‌లో సాగు చేసిన పంటల వివరాలను రైతులంతా ఈ-పంటలో నమోదు చేయించుకోవాలన్నారు. ఈనెల 8వ తేదీ వరకు గడువు ఉందని ఆమె వివరించారు. వీఏఏలు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

అయిదుగురు జూదరుల అరెస్టు

అప్పాపురం(చిలకలూరిపేట పట్టణం), న్యూస్‌టుడే : నాదెండ్ల మండలం అప్పాపురం గ్రామంలో జూదం ఆడుతున్న అయిదుగురు వ్యక్తులను బుధవారం పోలీసులు అరెస్టు చేశారు. వారి నుంచి రూ. 1420 స్వాధీనం చేసుకున్నారు.

IN THE COURT OF THE PRL. CIVIL JUDGE (JUNIOR DIVISION) COURT AT NARASARAOPET
E.P. No. 175/2024 IN DIS. NO. 157/2023

Between:
M/s. Margadarsi Chit Fund (P) Ltd., Narasaraopet Rep. by its foreman/Manager
...Petitioner/ Decree Holder
and
Mr. Pallapu Durga and Others ...Respondents/Jdr's
To,
JDR No. 5) Mr. Kunchala Yedukondalu, S/o. K.Guravaiah, W/AS. ASI, E.No. 1648, O/o. D.A.R., S.P. Office, District Police Head Quarters, Lingamguntla Colony, Narasaraopet, Palnadu Dist.

పై నెంబరు పిటీషన్ నందు మీరు JDR No.5 అయి వున్నారు. పై నెంబరులో కోర్టు వారు మీకు నోటీసులు ఎన్నిసార్లు పంపినను తీసుకొననందున ఈ ప్రకటన ద్వారా తెలియజేయటము ఏమనగా పై నెంబరు E.P. నందు మీకు ఏమైనా ఆక్షేపణలు ఉన్న ఎడల ది: 13-11-2025, ఉ. 10.30 ని॥ పై కోర్టు వారి ఎదుట మీరు స్వయంగా గాని లేదా మీ వకీలు గారి ద్వారా గాని హాజరు అయి మీ ఆక్షేపణలు ఉంటె తెలుపుకొనగలరు. లేనిచో మీ పరోక్షమున తీర్మానించబడును.

(శ్రీ కోర్టు వారు ఉత్తర్వులు మేరకు)
వాయిదా తేది: 13-11-2025

G.V. Subramanyam
Advocate for DHR

కొలువుదీరిన బొప్పూడి ఆలయ పాలక మండలి


పాలకమండలి ప్రమాణ స్వీకారోత్సవంలో ఎమ్మెల్యే పుల్లారావు తదితరులు

బొప్పూడి(చిలకలూరిపేట గ్రామీణ), న్యూస్‌టుడే : రాష్ట్రాన్ని పారిశ్రామికంగా అభివృద్ధి చేయడంతో పాటు టెంపుల్ టూరిజం హబ్‌గా మార్చాలన్నదే సీఎం చంద్రబాబు ప్రధాన లక్ష్యమని ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు అన్నారు. మండలంలో బొప్పూడి ప్రసన్నాంజనేయస్వామి ఆలయ పాలక మండలి ప్రమాణ స్వీకార మహోత్సవంలో బుధవారం పాల్గొని మాట్లాడారు. నూతన పాలకమండలి భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అంకిత భావంతో పనిచేయాలని ఆకాంక్షించారు. అనంతరం ఛైర్మన్‌గా గుంటు కోటేశ్వరరావు, పాలకమండలి సభ్యులుగా పర్చూరు వెంకటేశ్వర్లు, అనిల్, మర్రి శ్రీనివాసరావు, మద్దిరాల వెంకటేశ్వర్లు, కావూరి ముత్యాలమ్మ, రొంపిచర్ల జ్యోతి, కుంభా అనూష, కంభంపల్లి వెంకట సుకన్య, మురికిపూడి సంతోష్ చరణ్ ప్రమాణ స్వీకారం చేశారు. అంతకు ముందు ఆలయంలో ఎమ్మెల్యే ప్రత్తిపాటి ప్రత్యేక పూజల్లో నిర్వహించారు. అర్చకబృందం స్వామి వారి చిత్రపటం అందించి సత్కరించారు. కార్యక్రమంలో జనసేన ఇన్‌ఛార్జి తోట రాజారమేష్, యార్డు ఛైర్మన్ కరీముల్లా, పురపాలక ఛైర్మన్ రఫాని, తెదేపా నాయకులు పూసల హరిబాబు, నెల్లూరి సదాశివరావు, జవ్వాజి మదన్, భాజపా నాయకుడు మల్లెల శివనాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

జనసేన నేత తోటకు పరామర్శ

చిలకలూరిపేట పట్టణం, న్యూస్‌టుడే : చిలకలూరిపేట నియోజకవర్గ జనసేన పార్టీ సమన్వయకర్త తోట రాజారమేష్ తండ్రి నాగేశ్వరరావు ఇటీవల మృతిచెందారు. ఈ నేపథ్యంలో నరసరావుపేట ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు, జీడీసీసీబీ ఛైర్మన్ మక్కెన మల్లికార్జునరావు బుధవారం ఆయన ఇంటికి వచ్చి పరామర్శించి, తమ ప్రగాఢ సానుభూతి తెలిపారు.

అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం

చిలకలూరిపేట పట్టణం, న్యూస్‌టుడే : చిలకలూరిపేట పురపాలక సంఘ పరిధిలో బుధవారం పలు అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు. 32వ వార్డులో రూ.16లక్షలు, 34వ వార్డులో రూ.8.7 లక్షలతో రహదారి పనులు, 37వ వార్డులో రూ.9.5 లక్షలతో కాలువల నిర్మాణ పనులకు పురపాలకసంఘ ఛైర్మన్ ఎస్‌కే రఫాని భూమిపూజ చేసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 15వ ఆర్థిక సంఘ నిధులతో పార్టీలకు అతీతంగా ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు చొరవతో అభివృద్ధి పనులు జరుగుతున్నాయని తెలిపారు. కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్లు, తెదేపా నాయకులు పాల్గొన్నారు.

రోడ్డు విభాజకాలపై మొక్కల తొలగింపు

వినుకొండ, న్యూస్‌టుడే: పట్టణ సుందరీకరణలో భాగంగా గతంలో డివైడర్లపై నాటిన మొక్కలను (కోనాకార్పస్) బుధవారం తొలగించారు. మార్కాపురం రోడ్డులో సుమారు 100మీటర్ల పొడవున ఏపుగా పెరిగిన చెట్లను బుధవారం మొదళ్ల వరకు నరికి ఊరి బయటకు తరలించారు. వీటివల్ల పర్యావరణపరంగా దుష్ప్రభావం ఉన్నందున వాటి తొలగింపు చేపట్టామని అధికారులు తెలిపారు. ఏనుగుపాలెం రోడ్డు, నరసరావుపేట రోడ్డు, కారంపూడి రోడ్లలోనూ చెట్లను పూర్తిగా తొలగిస్తామని మున్సిపల్ ఏఈఈ ఆదినారాయణ తెలిపారు. సెంట్రల్ డివైడర్ల సుందరీకరణలో భాగంగా వాటి స్థానంలో ఇతర మొక్కలు నాటుతున్నట్లు చెప్పారు. ఇందుకోసం రూ.30లక్షలు ఖర్చు చేయనున్నట్లు ఆయన తెలిపారు.

(c) eenadu

సత్తెనపల్లి

•సత్తెనపల్లి • పెదకూరపాడు • మాచర్ల • గురజాల

చిత్రలేఖనం పోటీల్లో ప్రతిభ

బ్రాహ్మణపల్లి (పిడుగురాళ్ల), న్యూస్‌టుడే: బ్రాహ్మణపల్లి జిల్లా ఉన్నత పాఠశాలలో 'ఈనాడు' ఆధ్వర్యంలో ప్రతిభ పాటవ పోటీలు బుధవారం నిర్వహించారు. మీకు ఇష్టమైన పండగ అనే అంశంపై చిత్రలేఖనం పోటీలు నిర్వహించగా విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని చక్కటి చిత్రాలు గీశారు. ప్రథమ కె.గోపాలకృష్ణ, ద్వితీయ కె.నక్షత్ర, తృతీయ స్థానంలో విక్రమ్‌ఆదిత్య నిలిచారు. వీరికి ఇన్‌ఛార్జి ప్రధానోపాధ్యాయుడు జి.సైదారెడ్డి, ఉపాధ్యాయురాలు వాణి బహుమతులు అందజేశారు.

విజేతలకు బహుమతులు అందజేస్తున్న ఉపాధ్యాయులు



ఆడుకోనిద్దాం.. ఆరోగ్యాన్నిద్దాం

దాచేపల్లి పాఠశాలలో ఆటలాడుతున్న విద్యార్థులు

దాచేపల్లి, న్యూస్‌టుడే

ఆధునిక జీవన విధానంలో శారీరక శ్రమకు దూరమైన అనేక మంది 30 ఏళ్లకే అనారోగ్యం కొనితెచ్చుకుంటున్నారు. పాఠశాల స్థాయిలో ఆటలకు సమయం కేటాయిస్తే శారీరక ఆరోగ్యంతోపాటు మానసిక ఉల్లాసం కలుగుతుందని నిపుణులు చెబుతున్నారు. సెల్‌ఫోన్, కంప్యూటర్‌లో ఆటల వైపు మొగ్గు చూపడం మంచిది కాదని సూచిస్తున్నారు. ఆటల్లో చురుగ్గా ఉన్న విద్యార్థులు చదువులోనూ ముందంజలో ఉంటున్నారని సర్వేలు చెబుతున్నాయి. మండలంలోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, కళాశాలల్లో వేల మంది విద్యనభ్యసిస్తున్నారు. చాలాచోట్ల మైదానాలు లేవు. కొన్నిచోట్ల అరకొర సౌకర్యాలను సద్వినియోగం చేసుకుని ఆటల్లో రాణిస్తున్నారు.

విద్యార్థుల్లో క్రీడా స్ఫూర్తి

విద్యార్థులు క్రీడా కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొనాలి. ఆటల ద్వారా నాయకత్వ లక్షణాలు వృద్ధి చెందుతాయి. ప్రతి పాఠశాలలో క్రీడలకు తగిన సమయం కేటాయించేలా చర్యలు తీసుకుంటాం. - పినాకపాణి, ఎంఈవో

సెల్‌ఫోన్లకు దూరంగా ఉండాలి

ప్రస్తుతం చాలామంది చిన్నారులు మొబైల్ గేమ్స్, సోషల్ మీడియాలో ఎక్కువ సమయం గడుపుతున్నారు. ఇది వారి వ్యక్తిత్వ వికాసానికి అడ్డంకిగా మారుతుంది. తల్లిదండ్రులు పిల్లలపై పర్యవేక్షణ పెంచి, ఆటపాటల్లో పాల్గొనేలా ప్రోత్సహించాలి. - భాస్కర్, సీఐ

అద్భుత ఔషధం

పిల్లలు రోజూ కనీసం ఒక గంటపాటు క్రీడల్లో పాల్గొనాలి. ఆటల వల్ల రక్త ప్రసరణ మెరుగై, ఒత్తిడి తగ్గుతుంది. ఎలక్ట్రానిక్ పరికరాలపై అధిక సమయం గడపడం వల్ల కంటి సమస్యలు, మానసిక ఆందోళన, నిద్రలేమి, ఊబకాయం వంటి సమస్యలు తలెత్తుతున్నాయి. పిల్లలను ప్రకృతికి చేరువ చేయాలి. - షాహీన్ సుల్తానా, వైద్యురాలు

నేటి నుంచి క్రీడా పోటీలు

సత్తెనపల్లి, న్యూస్‌టుడే: మైభారత్, పేస్ సొసైటీ సంయుక్త ఆధ్వర్యంలో క్లస్టర్ స్థాయి క్రీడా పోటీలను ఈనెల 6, 7 తేదీల్లో పట్టణంలోని శ్రీవెజ్జిష ప్రగతి డిగ్రీ కళాశాలలో నిర్వహించనున్నట్లు జిల్లా యువజన అధికారి కిరణ్మయి తెలిపారు. వాలీబాల్, కబడ్డీ, ఖోఖో, అథ్లెటిక్స్ పోటీల్లో పాల్గొనేందుకు ఆసక్తి ఉన్న వారు 96766 68801, 70979 71743 చరవాణి నంబర్లలో సంప్రదించాలని కోరారు.

విద్యుత్తు సరఫరా నిలిపివేత

ముప్పాళ్ల, న్యూస్‌టుడే: స్థానిక విద్యుత్తు ఉపకేంద్రం పరిధిలో మరమ్మతుల దృష్ట్యా మాదల, ఇరుకుపాలెం, రామకృష్ణాపురం గ్రామాల్లో గురువారం ఉదయం 8 నుంచి మధ్యాహ్నం 2 వరకు సరఫరా నిలుపుదల చేయనున్నట్లు ఏఈ సుచరిత తెలిపారు.

ఇసుక లారీ స్వాధీనం

దాచేపల్లి, న్యూస్‌టుడే: అమరావతి నుంచి తెలంగాణ రాష్ట్రానికి ఇసుక రవాణా చేస్తున్న లారీని దాచేపల్లి పోలీసులు బుధవారం అదుపులోకి తీసుకున్నారు. తెలంగాణకు అక్రమంగా ఇసుక తరలిస్తుండగా స్థానికులు అందించిన సమాచారం మేరకు సీఐ భాస్కర్ ఆధ్వర్యంలో పోలీసులు కృష్ణానది సమీపంలో లారీని గుర్తించారు. దాన్ని స్టేషన్‌కు తరలించారు. విచారించి, కేసు నమోదు చేస్తామని సీఐ తెలిపారు.

పెదకూరపాడు: రామలింగేశ్వరస్వామి ఆలయంలో..

అమరేశ్వరఘాట్‌లో భక్తుల రద్దీ

నదిలో హంసవాహనంపై విహరిస్తున్న స్వామి

నార్నెపాడులో భీమేశ్వరస్వామి

జంగమహేశ్వరంలో..

బెల్లంకొండ: ఓంకారాకృతిలో దీపారాధన

అమరావతి: ఆలయ ప్రాంగణంలో దీపాలు వెలిగిస్తున్న భక్తులు

కృష్ణానదికి హారతి

సత్తెనపల్లి శివాలయంలో జ్వాలా తోరణం

పిడుగురాళ్ల: వ్రతం నిర్వహిస్తున్న పూజారులు

జ్వాలా తోరణం.. లక్ష దీపోత్సవం

కార్తిక పౌర్ణమి సందర్భంగా బుధవారం శైవక్షేత్రాల్లో ప్రత్యేక పూజలు చేశారు. పలు ఆలయాల్లో లక్ష దీపోత్సవం.. జ్వాలా తోరణం నిర్వహించారు. భక్తులు పెద్దసంఖ్యలో తరలివచ్చారు. మహిళలు కార్తిక దీపాలు వెలిగించి మొక్కులు చెల్లించారు.

- న్యూస్‌టుడే, బృందం

దుర్గి శివాలయంలో..

ప్రకటన

ఇందుమూలముగా యావన్మందికీ తెలియజేయునది ఏమనగా మేకపాటి మాధవనాయుడు అనునతను నరసరావుపేట ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి కోర్టు నందు ఓ.యస్.నెం. 424/2025 దావాను తన యొక్క యం.యం. & యన్ బ్రిక్స్ ఇండిస్ట్రీ వ్యాపారము నందు చేజర్ల గ్రామానికి చెందిన చింబోతుల కబ్బారావు మరియు పసుపులేటి శ్రీనివాసులు అను వారిపై తన యొక్క వ్యాపారము జోలికి రాకుండా ఉండు నిమిత్తము పర్మినెంటు ఇంజక్షన్ కోరుచూ దావాను దాఖలు చేస్తూ మరియు తాత్కాలిక ఇంజక్షన్ నిమిత్తము ఐ.ఎ. 976/2025 మరియు దావా స్థలములో ఉన్న ఇటుకలను చూచి రిపోర్టు ఇచ్చు నిమిత్తము ఐ.ఏ.నెం. 977/2025 పిటీషన్ దాఖలు చేయగా శ్రీ కోర్టు వారు ఐ.ఏ. నెం. 976/2025 అను పిటీషన్ నందు 31-10-2025వ తేదీన తాత్కాలిక ఇంజక్షన్ ఇస్తూ అదేవిధముగా కె.సుబ్బారావు అను న్యాయవాదిని శ్రీ కోర్టు వారు కమీషనర్‌గా నియమిస్తూ ఉత్తర్వులు జారీచేసినారు. కావున యావన్మందికీ తెలియజేయునది ఏమనగా మేకపాటి మాధవనాయుడు వ్యాపారము నందు చింబోతుల కబ్బారావు మరియు పసుపులేటి శ్రీనివాసులు ఇంకను ఎవరైనా జోక్యము చేసుకొనియున్న యెడల వారిపై చట్టపరమైన చర్యలు తీసుకొనబడునని తెలియజేయడమైనది.

నరసరావుపేట,
తేది:05-11-2025

కందేపు కృష్ణమూర్తి
న్యాయవాది, నరసరావుపేట

లక్ష్మీనరసింహస్వామి తిరునాళ్ల

దాచేపల్లి, న్యూస్‌టుడే: దాచేపల్లి మండలం భట్రుపాలెం గ్రామంలో కార్తిక పౌర్ణమి సందర్భంగా లక్ష్మీనరసింహస్వామి తిరునాళ్ల బుధవారం నిర్వహించారు. పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చి స్వామికి పూజలు చేశారు. ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు పూజల్లో పాల్గొన్నారు. అనంతరం మహా అన్నదాన కార్యక్రమం ప్రారంభించారు.

భక్తులకు అన్నం వడ్డిస్తున్న ఎంపీ శ్రీకృష్ణదేవరాయలు

అయ్యప్పస్వామి ఆలయంలో పూజలు

పిడుగురాళ్ల: కార్తిక పౌర్ణమి సందర్భంగా పట్టణ శివారులోని అయ్యప్పస్వామి దేవాలయంలో ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు బుధవారం ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ కమిటీ శాశ్వత ధర్మకర్త గుండా శ్రీనివాసరావు, అధ్యక్షుడు అంచూరి శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో ఎంపీకి పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. పూజారి సతీష్‌శర్మ ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు అందజేశారు.

రైతులకు న్యాయం చేయాలి

అమరావతి: అవుటర్ రింగ్ రోడ్డు నిర్మాణానికి చేపట్టే భూసేకరణలో నష్టం లేకుండా చూడాలని లింగాపురం, ధరణికోట రైతులు జేసీ సూరజ్ గనోరేకు వినతి పత్రం అందజేశారు. బహిరంగ మార్కెట్‌లో భూమి విలువ ఎక్కువగా ఉందని, దాన్ని దృష్టిలో పెట్టుకుని పరిహారం అందించాలన్నారు.

సమాచార బోర్డుల ఏర్పాటు

సత్తెనపల్లి: పట్టణంలోని 15 వార్డు సచివాలయాలపై సమాచార బోర్డులు లేకపోవడంతో ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులపై గత నెల 24న 'కనిపించని బోర్డులు.. ప్రజలకు తిప్పలు' శీర్షికన ప్రచురితమైన కథనంపై మున్సిపల్ అధికారులు స్పందించారు. సచివాలయాల్లో ఏఏ వార్డులకు సేవలందిస్తారో తెలియజేసేలా బోర్డుల్ని ఏర్పాటు చేశారు.

నారా రోహిత్‌కు శుభాకాంక్షలు

రెంటచింతల, న్యూస్‌టుడే: రెంటచింతలలోని అత్తగారింట్లో ఉన్న సినీ నటుడు నారా రోహిత్‌ను ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. నారా రోహిత్ ఇటీవల రెంటచింతలకు చెందిన శిరీషను వివాహం చేసుకున్న విషయం తెలిసిందే.

పేదల హక్కుల సాధనకు పోరాటం

దాచేపల్లి, న్యూస్‌టుడే: పేద ప్రజల హక్కుల సాధనకు ప్రతిపాటి రోశయ్య పోరాటాలు చేశారని సీపీఐ గురజాల నియోజకవర్గ కార్యదర్శి మందపాటి రమణారెడ్డి గుర్తుచేశారు. బుధవారం దాచేపల్లిలోని సీపీఐ మండల కార్యాలయంలో రోశయ్య వర్ధంతి నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. నాయకులు సత్యనారాయణ, వెంకటరావు, లంక శాంతి, ఆనంద్‌కుమార్, రామయ్య, నాసరయ్య తదితరులు పాల్గొన్నారు.

ఏపీటీఎఫ్ నూతన కార్యవర్గం ఎన్నిక

కారంపూడి: ఏపీటీఎఫ్ మండల శాఖ నూతన అధ్యక్షుడిగా భాస్కరరావు ఎన్నికయ్యారు. స్థానిక ఇందిరనగర్ కాలనీలోని ప్రాథమిక పాఠశాలలో కార్యవర్గ ఎన్నిక జరిగింది. ప్రధాన కార్యదర్శిగా వెంకటేశ్వర్లునాయక్, మహిళా కార్యదర్శిగా వెంకటేశ్వరమ్మ, ఉపాధ్యక్షుడిగా షకీల్ అహ్మద్‌ను ఎన్నుకున్నారు.

అ వి ఇ వీ

చెంచుల అభ్యున్నతికి చర్యలు

కారంపూడి, న్యూస్‌టుడే: చెంచులకు ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పించి, వారి అభ్యున్నతికి చర్యలు తీసుకుంటున్నట్లు డీటీడబ్ల్యూవో వెంకట సుబ్బయ్య అన్నారు. బుధవారం ఒప్పిచర్లలో నివశిస్తున్న చెంచు కాలనీలో అవగాహన కార్యక్రమాన్ని సర్పంచి పుష్పలత అధ్యక్షతన నిర్వహించారు. తహసీల్దార్ వెంకటేశ్వరనాయక్, ఎంపీడీవో శ్రీనివాసరెడ్డి, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ నాగేశ్వరరావు, ఎంఈవో రవికుమార్ పాల్గొన్నారు.

రూ.2.6 కోట్లతో రహదారుల నిర్మాణం

విజయపురిసౌత్, న్యూస్‌టుడే: దశాబ్దాల కాలంగా అభివృద్ధికి నోచుకోని నాగార్జునసాగర్‌లోని మత్స్యకారుల కాలనీ ఎమ్మెల్యే బ్రహ్మారెడ్డి కృషితో అభివృద్ధి బాట పట్టింది. గ్రావెల్ రహదారిని సీసీ రోడ్డుగా నిర్మించేందుకు బుధవారం ప్రాజెక్టు అధికారులు, కూటమి నేతలు భూమిపూజ నిర్వహించారు. అనంతరం జలవనరుల శాఖ ఈఈ రమేష్ మాట్లాడుతూ రూ.2.6 కోట్లతో రహదారులు నిర్మిస్తున్నట్లు చెప్పారు. డీఈ మురళీధర్, ఏఈ సుధాకర్, మత్స్యకారుల సంఘం అధ్యక్షుడు అప్పలరాజు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థినులకు అభినందన

కారంపూడి, న్యూస్‌టుడే: 69వ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన పరుగు, లాంగ్ జంప్‌ల్లో ప్రతిభ చూపిన విద్యార్థినులను బుధవారం పాఠశాల ఉపాధ్యాయ బృందం అభినందించింది. స్థానిక గిరిజన సంక్షేమ బాలికల పాఠశాల విద్యార్థులు పూజ, దివ్య, స్వాతి ప్రతిభ చాటారు.

పురస్కార గ్రహీతకు సన్మానం

మాచర్ల (కారంపూడి): మొంథా తుపాను నేపథ్యంలో ఉత్తమ సేవలందించిన మాచర్ల మున్సిపల్ కమిషనర్ వేణుబాబుకు ఉత్తమ సేవా పురస్కారాన్ని కలెక్టర్ కృతికా శుక్లా అందించారు. దీంతో కార్యాలయ అధికారులు, సిబ్బంది బుధవారం ఆయనను సన్మానించారు.

(c) eenadu

గ్రూప్-1 జవాబుపత్రాలున్న బాక్స్‌లకు సీల్ వేసి.. భద్రత కల్పించండి

రిజిస్ట్రార్ జ్యుడీషియల్‌కు హైకోర్టు ఆదేశం

ఈనాడు, అమరావతి: గ్రూప్-1 జవాబుపత్రాలను అందజేసేందుకు సిద్ధంగా ఉన్నామని ఏపీపీఎస్సీ తరఫున ఏజీ దమ్మాలపాటి శ్రీనివాస్ బుధవారం హైకోర్టుకు నివేదించారు. 325 మంది అభ్యర్థుల జవాబుపత్రాలు 21 బాక్స్‌లలో ఉన్నాయని తెలిపారు. ఈ వివరాలను పరిగణనలోకి తీసుకున్న ధర్మాసనం.. జవాబుపత్రాలను రిజిస్ట్రార్ జ్యుడీషియల్‌కు అందజేయాలని ఏపీపీఎస్సీ అధికారులను ఆదేశించించింది. ఏపీపీఎస్సీ అధికారులిచ్చే.. మాన్యువల్ మూల్యాంకనం(చేతితో దిద్దిన) జవాబుపత్రాలు, డిజిటల్ మూల్యాంకన పత్రాల సీడీలకు సీల్ వేసి, భద్రరచాలని రిజిస్ట్రార్ జ్యుడీషియల్‌ను ఆదేశించింది. 24 గంటల పోలీసు భద్రత, సీసీ కెమెరాల పర్యవేక్షణలో వాటిని ఉంచాలని స్పష్టంచేసింది. తదుపరి విచారణను ఈనెల 11కు వాయిదా వేసింది. హైకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ బట్టు దేవానంద్, జస్టిస్ హరిహరనాథ శర్మతో కూడిన ధర్మాసనం బుధవారం ఈ ఉత్తర్వులిచ్చింది. గ్రూప్-1 జవాబుపత్రాల మాన్యువల్ మూల్యాకనంలో అక్రమాలు చోటుచేసుకున్నాయన్న కారణంతో పరీక్షను రద్దుచేసి, మళ్లీ నిర్వహించాలని హైకోర్టు సింగిల్ జడ్జి 2024 మార్చి 13న కీలక తీర్పు ఇచ్చిన విషయం తెలిసిందే. దీన్ని సవాలు చేస్తూ దాఖలైన అప్పీళ్లపై ఇటీవల తుది విచారణ జరిగింది. సందేహాల నివృత్తి కోసం సోమవారం విచారణ జరిపిన ధర్మాసనం పలు ఆదేశాలు జారీచేసింది. ఈ నేపథ్యంలో బుధవారం జరిగిన విచారణలో జవాబుపత్రాలను అందజేసేందుకు సిద్ధమని ఏజీ హైకోర్టుకు నివేదించారు.

భాగస్వామ్య సదస్సుకు విశాఖ ముస్తాబు!

- ఏయూ ఇంజినీరింగ్ మైదానంలో భారీగా ఏర్పాట్లు
- నగరంలో రూ.42 కోట్లతో అభివృద్ధి, సుందరీకరణ పనులు

ద్రోణంరాజు కూడలి సుందరీకరణ

తెలుగుతల్లి వంతెనపై ఏర్పాటుచేసిన ప్రతిమ

ఈనాడు, విశాఖపట్నం: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న ప్రపంచస్థాయి సీఐఐ భాగస్వామ్య సదస్సుకు విశాఖపట్నం ముస్తాబవుతోంది. ఈ నెల 14, 15 తేదీల్లో ఆంధ్ర విశ్వవిద్యాలయం ఇంజినీరింగ్ మైదానంలో జరగనున్న ఈ సదస్సుకు ఏర్పాట్లు వేగంగా జరుగుతున్నాయి. 40 దేశాల నుంచి 3వేల మంది ప్రతినిధులు హాజరవుతారని అంచనా వేస్తున్నారు. అందుకు తగ్గట్టుగా ప్రధాన వేదికతో పాటు, ప్రత్యేక ప్రాంగణాలు సిద్ధం చేస్తున్నారు. సీఎంతోపాటు గవర్నర్, ఉప రాష్ట్రపతి ఆయా కార్యక్రమాల్లో పాల్గొనే అవకాశాలు ఉండడంతో భద్రతాపరమైన చర్యలు తీసుకుంటున్నారు.

ఒప్పందాలు.. శంకుస్థాపనలు ఇక్కడే

ఏయూ ఇంజినీరింగ్ మైదానంలో 13 ఎకరాల్లో సదస్సుకు ఏర్పాట్లు చేస్తున్నారు. ఇక్కడే దేశ, విదేశాల నుంచి వచ్చే ప్రతినిధులు ప్రభుత్వంతో 410 ఒప్పందాలు చేసుకోనున్నట్లు ఉన్నతాధికారులు తెలిపారు. ఈ మేరకు సుమారు రూ.9.80 లక్షల కోట్ల పెట్టుబడులు వస్తాయని ప్రభుత్వం అంచనా వేస్తోంది. అదే సమయంలో రూ.2.70 లక్షల కోట్లతో చేపట్టనున్న ప్రాజెక్టులకు ముఖ్యమంత్రి చంద్రబాబు శంకుస్థాపనలు చేయనున్నారు.

అతిథులకు చంద్రబాబు విందు

సదస్సు నేపథ్యంలో నవంబరు 13వ తేదీనే ముఖ్యమంత్రి చంద్రబాబు విశాఖ చేరుకోనున్నారు. అతిథులకు ఆ రోజు రాత్రి సీఎం నోవోటెల్ హోటల్‌లో విందు ఇవ్వనున్నట్లు తెలుస్తోంది. దేశ, విదేశాలకు చెందిన రాయబారులు, కాన్సుల్ జనరళ్లు, కేంద్ర, రాష్ట్ర మంత్రులు, పారిశ్రామిక దిగ్గజాలు, వ్యాపార రంగ ప్రముఖులు, అతిథుల కోసం నగరంలోని 26 హోటళ్లలో 1,200 గదులు సిద్ధం చేశారు. దేశ, విదేశాల నుంచి వచ్చే ప్రతినిధులు పర్యాటక ప్రదేశాలను వీక్షించే అవకాశం ఉండడంతో విందు ఏర్పాటుచేసి, అక్కడ వివిధ సాంస్కృతిక ప్రదర్శనలు ఏర్పాటు చేయనున్నారు.

వేగంగా సుందరీకరణ పనులు

సదస్సు నేపథ్యంలో విశాఖ నగరంలో ప్రధాన కూడళ్లు, పర్యాటక ప్రాంతాలను అందంగా తీర్చిదిద్దుతున్నారు. నగర సుందరీకరణకు పురపాలక శాఖ ముఖ్య కార్యదర్శి సురేష్‌కుమార్ ఆధ్వర్యంలో ఒక కమిటీని సైతం ఏర్పాటు చేశారు. రూ.42 కోట్లతో మొత్తం 212 అభివృద్ధి పనులు చకచకా జరుగుతున్నాయి. ప్రతినిధులు పర్యటించే అవకాశం ఉన్న 17 రహదారుల్లో 64 కి.మీ. మేర తారు లేయర్లు, డివైడర్లకు రంగులు, సూచికలు, ఫుట్‌పాత్‌లకు టైల్స్ మార్పు, ఇనుప గ్రిల్స్ ఏర్పాటు చేస్తున్నారు. పచ్చదనానికే రూ.8.80 కోట్లు ఖర్చు చేస్తున్నారు. రహదారుల వెంబడి ఉండే గోడలపై సదస్సు ఉద్దేశం, విశాఖ ప్రత్యేకత తెలిపేలా కుడ్య చిత్రాలు ఏర్పాటు చేస్తున్నారు.

క్యూఆర్ కోడ్‌లతో గుర్తింపుకార్డులు

సదస్సుకు ఈనెల 9వ తేదీలోగా పోర్టల్ ద్వారా రిజిస్ట్రేషన్ల ప్రక్రియ పూర్తయ్యేలా చూస్తున్నారు. హాజరయ్యే ప్రతినిధులకు ఇచ్చిన గుర్తింపు కార్డులపై ప్రత్యేక క్యూఆర్ కోడ్ ఉంటుంది. దానినే సెక్యూరిటీ తనిఖీలకు ఉపయోగించనున్నారు. ఏయూలోని ప్రధాన ప్రాంగణానికి మూడు వైపులా ప్రవేశ, నిష్క్రమణ మార్గాలు ఏర్పాటు చేస్తున్నారు. ప్రముఖులు నేరుగా సదస్సు వద్దకు చేరుకునేలా మూడు హెలిప్యాడ్‌లు సిద్ధం చేశారు. సదస్సు జరిగే సమీపంలో 1,100 కార్లు నిలిపేలా పార్కింగ్ ఏర్పాట్లు చేస్తున్నారు.

గవర్నర్ అబ్దుల్ నజీర్‌కు గౌరవ డాక్టరేట్

ఏపీ గవర్నర్ అబ్దుల్ నజీర్‌కు గౌరవ డాక్టరేట్ ప్రదానం చేస్తున్న కర్ణాటక గవర్నర్, థావర్‌చంద్ గహ్లోత్, కర్ణాటక న్యాయశాఖ మంత్రి హెచ్‌కే పాటిల్

ఈనాడు, అమరావతి: రాష్ట్ర గవర్నర్ ఎస్.అబ్దుల్ నజీర్‌కు కర్ణాటక రాష్ట్ర న్యాయ విశ్వవిద్యాలయం (కేఎస్‌ఎల్‌యూ) గౌరవ డాక్టరేట్ ప్రదానం చేసింది. కర్ణాటకలోని ధార్వాడలో బుధవారం నిర్వహించిన యూనివర్సిటీ ఏడో స్నాతకోత్సవంలో ఆ రాష్ట్ర గవర్నర్ థావర్‌చంద్ గహ్లోత్ గౌరవ డాక్టరేట్‌ను గవర్నర్ అబ్దుల్ నజీర్‌కు ప్రదానం చేసి సత్కరించారు. తనకు గౌరవ డాక్టరేట్‌ను ఇచ్చినందుకు కర్ణాటక న్యాయ విశ్వవిద్యాలయానికి గవర్నర్ ధన్యవాదాలు తెలిపారు. యూనివర్సిటీ ఉపకులపతి డాక్టర్ సి.బసవరాజు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో కర్ణాటక న్యాయ శాఖ మంత్రి డాక్టర్ హెచ్‌కే పాటిల్ కర్ణాటక రాష్ట్ర సరిహద్దు-నదీ భద్రత కమిషన్ ఛైర్మన్ జస్టిస్ శివరాజ్ వి.పాటిల్ పాల్గొన్నారు.

రాష్ట్రంలో ఎస్‌ఏఈఎల్ రూ.22వేల కోట్ల పెట్టుబడులు

భాగస్వామ్య సదస్సులో ఎంవోయూ కుదుర్చుకోనున్నట్లు వెల్లడి

ఈనాడు, అమరావతి: రాష్ట్రంలో పునరుత్పాదక విద్యుత్తు, బయోమాస్, డేటా సెంటర్లు, పోర్టుల రంగాల్లో రూ.22 వేల కోట్ల పెట్టుబడులు పెట్టనున్నట్లు ఎస్‌ఏఈఎల్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ ఒక ప్రకటనలో తెలిపింది. ప్రత్యక్షంగా 7వేల మందికి, పరోక్షంగా 70వేల మందికి ఉపాధి అవకాశాలు లభిస్తాయని పేర్కొంది. విశాఖలో ఈ నెల 14, 15 తేదీల్లో జరగనున్న భాగస్వామ్య సదస్సులో ప్రభుత్వంతో పెట్టుబడుల ప్రతిపాదనలపై ఒప్పందాన్ని కుదుర్చుకోనున్నట్లు తెలిపింది.

పెట్టుబడుల ప్రతిపాదనలు..

✦ కడప, కర్నూలు జిల్లాల్లో 1,750 మెగావాట్ల బ్యాటరీ ఎనర్జీ స్టోరేజ్ సిస్టం(బెస్) ప్రాజెక్టుల ఏర్పాటుకు ప్రతిపాదన ఉంది. ఎన్‌హెచ్‌పీసీ, సెకి లింక్డ్ టెండర్లలో వాటిని సంస్థ దక్కించుకుంది.

✦ ఒక్కొక్కటి 25 మెగావాట్ల సామర్థ్యంతో 8 బయోమాస్ ప్లాంట్ల ఏర్పాటు. వాటిద్వారా గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి అవకాశాలు.

✦ రాష్ట్రంలో అభివృద్ధి చెందుతున్న డిజిటల్ అవసరాలు వినియోగించుకునేలా 9వేల కోట్ల పెట్టుబడితో డేటా సెంటర్ ఏర్పాటు.

✦ మారిటైం రంగంలో లాజిస్టిక్స్ బలోపేతం చేసేందుకు రూ.4వేల కోట్ల పెట్టుబడితో పోర్టు ఆధారిత మౌలిక సదుపాయాల అభివృద్ధి.

20 మంది బృందంతో పరకామణి కేసు దర్యాప్తు

- నిందితుడు రవికుమార్‌కు ఇతర రాష్ట్రాల్లోనూ ఆస్తులు
- కొన్నేళ్లలోనే ఇంత కూడబెట్టడం అసాధ్యం
- సీఐడీ డీజీ రవిశంకర్ అయ్యన్నార్

ఈనాడు డిజిటల్- తిరుపతి; న్యూస్‌టుడే- తిరుపతి (నేరవిభాగం): తిరుమలలో జరిగిన పరకామణి కుంభకోణం కేసు దర్యాప్తును 20 మంది సభ్యులతో ఐదు బృందాలుగా బుధవారం ప్రారంభించామని సీఐడీ డీజీ రవిశంకర్ అయ్యన్నార్ తెలిపారు. తిరుపతి కార్యాలయంలో మరో 10 మంది సాంకేతిక సిబ్బంది దర్యాప్తులో పాలుపంచుకుంటున్నారన్నారు. ఈ కేసులో నిందితుడు రవికుమార్‌కు తమిళనాడు, కర్ణాటక, హైదరాబాద్, తిరుపతిలో ఆస్తులున్నాయని చెప్పారు. ఇంకా ఎక్కడెక్కడ ఆస్తులున్నాయో సమగ్రంగా విచారించి డిసెంబర్ రెండో తేదీ నాటికి హైకోర్టుకు నివేదిక సమర్పిస్తామని పేర్కొన్నారు. తిరుపతిలోని పద్మావతి అతిథిగృహంలో బుధవారం సాయంత్రం ఆయన విలేకర్లతో మాట్లాడారు. 'తిరుమల శ్రీవారి ఆలయ పరకామణి చోరీ కేసు నమోదు, విచారణలో అనేక అవకతవకలు చోటుచేసుకున్నాయి. హైకోర్టు ఆదేశాల మేరకు బృందాలుగా దర్యాప్తు ప్రారంభించాం. అప్పటి తితిదే పాలకమండలి సభ్యులు, అధికారులు, పోలీసు దర్యాప్తు అధికారులను విచారించనున్నాం. 1985లో మఠంలో చేరిన రోజు నుంచి రవికుమార్ వ్యవహార శైలి, సహకరించిన అధికారుల పాత్రపైనా విచారణ జరుగుతుంది. రవికుమార్ స్థిరచరాస్తులు, బ్యాంకు లావాదేవీలు, ఆస్తుల క్రయవిక్రయాలు, బహుమానంగా ఇచ్చిన ఆస్తుల రిజిస్ట్రేషన్, ఇతర అంశాలపై సమగ్రంగా విచారణ చేపట్టనున్నాం. కొన్నేళ్లలో ఇంత ఆస్తులు కూడబెట్టడం సాధారణ ఉద్యోగికి సాధ్యం కాకపోవచ్చు' అని డీజీ పేర్కొన్నారు.

సమాచారం తెలపాల్సిన ఫోన్ నంబరు, మెయిల్ ఐడీ చూపుతున్న రవిశంకర్ అయ్యన్నార్

అనుబంధ విషయాలపైనా విచారణ

పరకామణి చోరీ కేసుతోపాటు సంబంధిత ఇతర అంశాలపైనా విచారణ చేపడతామని డీజీ తెలిపారు. నిందితుడి నుంచి తితిదేకు అందిన ఆస్తుల పుస్తక విలువ రూ.14 కోట్లుగా చెప్పారు. మార్కెట్‌లో దాని విలువ రూ.40-50 కోట్ల మధ్య ఉంటుందని గుర్తించామన్నారు. మఠం నుంచి పరకామణి విధులకు వచ్చిన సిబ్బందిని విజిలెన్స్ అధికారులు తనిఖీ చేయలేదని తెలిపారు. రవికుమార్ ప్రస్తుతం హైదరాబాద్‌లో ఉన్నట్లు తెలిసిందన్నారు. ఈ కేసులో ఇప్పటికే కొంతమందికి నోటీసులు జారీ చేశామన్నారు.

ప్రజలు సహకరించాలి

పరకామణి చోరీ కేసు సమగ్ర దర్యాప్తునకు ప్రజల సహకారం అవసరమని, నిందితుడి వివరాలు తెలిసినవారు 94407 00921 ఫోన్ నంబరుకు లేదా adgcid@ap.gov.in మెయిల్‌కు సమాచారం ఇవ్వాలని కోరారు. సమాచారమిచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామన్నారు.

రాజధాని నిర్మాణంలో భాగస్వాములుకండి: మంత్రి నారాయణ

ఈనాడు, అమరావతి: రాజధాని అమరావతి నిర్మాణంలో భాగస్వాములు కావాలని దుబాయ్‌కి చెందిన ప్రఖ్యాత సంస్థల ప్రతినిధులకు పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి నారాయణ విజ్ఞప్తి చేశారు. ఏపీలో పెట్టుబడులు పెట్టేందుకు అనుకూల వాతావరణం ఉందని తెలిపారు. దుబాయ్ పర్యటనలో భాగంగా చివరి రోజు బుధవారం అజ్మాన్‌లో టెక్నో ఇంజినీరింగ్, కన్‌స్ట్రక్షన్ కంపెనీ ఎండీ ఎస్.లక్ష్మణ్‌తో మంత్రి భేటీ అయ్యారు. విద్యుత్తు, ఆయిల్, గ్యాస్‌తో పాటు భారీ నిర్మాణ ప్రాజెక్టుల్లో టెక్నోకు 22 ఏళ్ల అనుభవం ఉంది. రిజర్వాయర్లు, పంపింగ్ స్టేషన్లు, ఎలక్ట్రికల్ సబ్‌స్టేషన్ల నిర్మాణంలో అనేక దేశాల్లో ప్రాజెక్టులు చేపట్టింది. ఏపీలో జరుగుతున్న అభివృద్ధి, గత 17 నెలల కాలంలో రాష్ట్రానికి వచ్చిన ప్రాజెక్టుల వివరాలతో పాటు అమరావతి నిర్మాణంపై ఆ కంపెనీ ప్రతినిధులకు మంత్రి వివరించారు. ఆ సంస్థ రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు ఆసక్తి కనబరిచినట్లు మంత్రి తెలిపారు. కర్నాటికా కంపెనీ ప్రతినిధులతోనూ మంత్రి సమావేశమై ఏపీలో నౌకా నిర్మాణం, ఏవియేషన్ రంగాల్లో పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు రావాలని ఆహ్వానించారు. బియా కంపెనీ ప్రతినిధులతో మంత్రి సమావేశమై ఏపీలో ఘన వ్యర్థాల నిర్వహణ ప్లాంట్ ఏర్పాటు చేయాలని కోరారు. రాష్ట్రంలో పురపాలక సంఘాలను డంపింగ్ యార్డుల రహితంగా మార్చాలనే లక్ష్యంతో ప్రభుత్వం పని చేస్తున్నట్లుగా వివరించారు.

టీసీఎస్‌కు భూ కేటాయింపుపై కౌంటర్ వేయండి

ప్రభుత్వానికి హైకోర్టు ఆదేశం

ఈనాడు, అమరావతి: టీసీఎస్ సంస్థకు విశాఖపట్నంలో 21.16 ఎకరాల భూమి కేటాయింపును సవాలు చేస్తూ మాజీమంత్రి వడ్డే శోభనాద్రీశ్వరరావు దాఖలుచేసిన పిల్‌పై బుధవారం హైకోర్టు విచారణ జరిపింది. పూర్తి వివరాలతో కౌంటర్ దాఖలు చేయాలని ప్రభుత్వాన్ని ఆదేశిస్తూ, విచారణను ఈ నెల 26కు వాయిదా వేసింది. హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ధీరజ్‌సింగ్ ఠాకూర్, జస్టిస్ చల్లా గుణరంజన్‌తో కూడిన ధర్మాసనం బుధవారం ఈ ఉత్తర్వులిచ్చింది. శోభనాద్రీశ్వరరావు హైకోర్టులో వేసిన పిల్‌పై బుధవారం జరిగిన విచారణలో సీనియర్ న్యాయవాది ఎ.సత్యప్రసాద్ వాదనలు వినిపించారు. భూములను విక్రయించడం లేదని ప్రభుత్వ ప్రత్యేక న్యాయవాది(ఎస్‌జీపీ)గతంలో హైకోర్టుకు తెలిపారన్నారు. ఆ తర్వాత విక్రయించేందుకు జీవో వచ్చిందన్నారు. ఎస్‌జీపీ ఎస్.ప్రణతి వాదనలు వినిపిస్తూ.. ఒప్పందాన్ని టీసీఎస్ అమలుచేస్తేనే భూమిని విక్రయించే అవకాశం ఉందన్నారు. కౌంటర్ వేసేందుకు సమయం కావాలన్నారు.

రాష్ట్ర స్థాయి పోటీలకు కాకాని విద్యార్థి

వెంకట సాయి పృథ్వి

నరసరావుపేట సెంట్రల్, న్యూస్‌టుడే: గుంటూరు ఎన్టీఆర్ స్టేడియంలో స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో అండర్-14 విభాగంలో బుధవారం నిర్వహించిన హైజంప్, 80 మీటర్ల హర్డిల్స్‌లో మండలంలో కాకాని జడ్పీ పాఠశాలకు చెందిన ఎన్.వెంకట సాయి పృథ్వి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైనట్లు ప్రిన్సిపల్ గోవిందరాజులు తెలిపారు. పోటీల్లో ప్రతిభ చూపిన విద్యార్థికి పీఈటీ రమాదేవి, ఉపాధ్యాయులు, గ్రామస్థులు అభినందనలు తెలిపారు.

నాట్యమయూరి చిత్రానికి గుర్తింపు

వినుకొండ, న్యూస్‌టుడే: పట్టణానికి చెందిన చిత్రకారుడు వజ్రగిరి జెస్టిస్ గీసిన 'నాట్యమయూరి' చిత్రానికి రెండు రాష్ట్ర స్థాయి పురస్కారాలు దక్కాయి. ఏపీ ఆర్ట్స్ అసోసియేషన్ గిల్డ్ ఆధ్వర్యంలో విజయవాడలోని బాలోత్సవ భవన్‌లో 'మన సంస్కృతి' పేరిట ఈనెల 3న నిర్వహించిన చిత్రకళా ప్రదర్శనలో ప్రత్యేక పురస్కారంతో పాటు ఖండవల్లి శేషగిరిరావు స్మృతి పురస్కారానికి ఎంపికైనట్లు జెస్టిస్ బుధవారం తెలిపారు.

సీడీఈ యూజీ, పీజీ పరీక్షల ఫలితాలు విడుదల

ఏఎన్‌యూ, న్యూస్‌టుడే : ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలోని దూర విద్యా కేంద్రం ఆధ్వర్యంలో ఈ ఏడాది జులైలో నిర్వహించిన పీజీ, యూజీ రెగ్యులర్, సప్లిమెంటరీ పరీక్షల ఫలితాలను సంచాలకుడు ఆచార్య వెంకటేశ్వర్లు బుధవారం విడుదల చేశారు. బీబీఎం, బీహెచ్‌ఎం, బీబీఏ, ఎంఏ ఇంగ్లిష్, సోషల్ వర్క్, జర్నలిజం, సోషయాలజీ, ఎమ్మెస్సీ ఫిజిక్స్, గణాంకాల ఫలితాలను విడుదల చేసినట్లు వెల్లడించారు. జవాబు పత్రాల పునఃమూల్యాంకన కోసం ఈ నెల 18 లోపు యూజీకి రూ.770, పీజీకి రూ.960 చెల్లించాలని సూచించారు. మరిన్ని వివరాలను విశ్వవిద్యాలయం వెబ్‌సైట్‌లో ఉంచామన్నారు.

★ ఏఎన్‌యూలోని ఇంజినీరింగ్ కళాశాలలో ఈ ఏడాది జులైలో నిర్వహించిన బీటెక్ రెండో ఏడాది మొదటి సెమిస్టర్ ఫలితాలను సీఈ ఆలపాటి శివప్రసాద్ విడుదల చేశారు. మొత్తం 179 మంది విద్యార్థులు పరీక్ష రాయగా 100 మంది ఉత్తీర్ణత సాధించారని తెలిపారు. జవాబు పత్రాల పునఃమూల్యాంకన కోసం ఈ నెల 17లోపు ఒక్కో పేపర్‌కు రూ.2070 చెల్లించాలని కోరారు.

దివ్యాంగులకు తీపి కబురు

★ ఉచితంగా మూడు చక్రాల మోటారు వాహనాలు

★ ఆన్‌లైన్‌లో దరఖాస్తులకు 25 తుది గడువు

వినుకొండ, న్యూస్‌టుడే: దివ్యాంగులకు కూటమి ప్రభుత్వం తీపి కబురు అందించింది. సామాజికంగా వారి భాగస్వామ్యాన్ని ప్రోత్సహించడం, స్వతంత్ర చలనశీలత, ఆత్మనిర్భరత కోసం నూరుశాతం రాయితీపై మూడు చక్రాల మోటారు వాహనాలను (125సీసీ రెట్రోఫిట్టెడ్) అందించనుంది. ఇందుకోసం లబ్ధిదారుల ఎంపికకు ఈనెల 25లోపు దివ్యాంగుల సంక్షేమశాఖ ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తులు స్వీకరించనుంది.

ఇవీ అర్హతలు.. కనీస విద్యార్హత 10వ తరగతి అయినప్పటికీ డిగ్రీ ఆపైన విద్యనభ్యసించే విద్యార్థులు, ఏడాదికిపైగా స్వయం ఉపాధి రంగంలో ఉన్న వారికి ఎంపికలో ప్రాధాన్యం ఇవ్వనున్నారు. ఒకటి లేదా రెండు కింద భాగాలు (లోయర్ లింబ్స్) 70శాతం లేదా అంతకన్నా ఎక్కువ వైకల్యం ఉన్నవారు అర్హులు. 18-45 ఏళ్ల మధ్య వయస్కులై ఉండాలి. ఆదాయ పరిమితి రూ.3లక్షల లోపు ఉండాలి. వాహనం నడపడానికి చెల్లుబాటు అయ్యే డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలి. ఇంతకు ముందు ఎటువంటి వాహనం ఏసంస్థ నుంచి పొంది ఉండకూడదు. తప్పనిసరిగా రాష్ట్రానికి చెందిన వారై ఉండాలి.

మోటారు వాహనం

జత చేయాల్సిన పత్రాలు.. దరఖాస్తుతో పాటు వైకల్య ధ్రువపత్రం, ఆధార్‌కార్డ్, విద్యార్హత సర్టిఫికెట్, తాజా ఆదాయ ధ్రువీకరణ పత్రం, విద్యార్థుల స్టడీ సర్టిఫికెట్, ఉద్యోగులు ఉపాధి ధ్రువపత్రం జతచేయాలి. ఏపీ దివ్యాంగులు, వృద్ధుల సహాయసంస్థ అధికారిక వెబ్‌సైట్ డబ్ల్యూడబ్ల్యూడబ్ల్యూ.ఏపీడీఏఎస్‌సీఏసీ.ఏపీ.జీవోవీ.ఇన్ ను సందర్శించి ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని ఆ శాఖ సహాయ సంచాలకురాలు డి.దుర్గాబాయి తెలిపారు. జిల్లాకు ఎన్ని వాహనాలు కేటాయించారో ఇప్పటి వరకు సమాచారం లేదన్నారు.

తుప్పు పట్టి చిక్కుకుపోయిన గేటు

సత్రశాలలో ఆగిన విద్యుదుత్పత్తి

యంత్రాలతో మరమ్మతు పనులు

రెంటచింతల, న్యూస్‌టుడే: సత్రశాల టెయిల్‌పాండ్‌లో విద్యుదుత్పత్తికి నీటిని విడుదల చేస్తున్న రేడియల్ క్రస్టు గేటు దెబ్బతింది. పదేళ్లుగా మరమ్మతులకు నోచుకోకపోవడంతో కృష్ణానది అడుగు భాగంలో ఓ గేటు తుప్పు పట్టి ఇరుక్కుపోయి పనిచేయడం లేదు. దీంతో గత శనివారం రాత్రి నుంచి 25 మెగావాట్ల విద్యుత్తు ఉత్పత్తి ఆగింది. జెన్‌కోకు సుమారు రూ.కోటిపైగా నష్టం వాటిల్లింది. ఈ ఏడాది అధిక వర్షాలతో టెయిల్‌పాండ్ జలాశయానికి భారీగా నీరు వచ్చింది. అలాగే రెండు యూనిట్లు 25 మెగావాట్ల చొప్పున నిత్యం విద్యుత్తు ఉత్పత్తి చేస్తున్నాయి. గేటు ఎక్కడ ఇరుక్కుపోయిందో సీసీ కెమెరాల ద్వారా ల్యాప్‌టాప్‌లో పరిశీలిస్తున్నారు. బుధవారం సాయంత్రం నుంచి గేటు పరిధిలోని నీటిని ఇంజిన్ల ద్వారా తొలగిస్తున్నారు. గేటు వద్దకు నీరు రాకుండా ముందు గేటు మూసివేశారు. గురువారం గజ ఈతగాళ్లు, సిబ్బంది నది అడుగుకు వెళ్లి తుప్పుపట్టి రాడ్లను వెల్డింగ్ సహాయంతో తొలగించే చర్యలు చేపడతామని జెన్‌కో ఎస్‌ఈ వెంకటరమణ, ఈఈ నాగరాజు తెలిపారు. నెల్లూరు నుంచి వచ్చిన ఆరుగురు గజ ఈతగాళ్లు, సిబ్బంది రాత్రింబవళ్లు పనిచేస్తున్నట్లు వివరించారు.

వీరుల ఆరాధనోత్సవాలకు శ్రీకారం

పోతురాజు శిలకు 101 పోగులు కడుతున్న పీఠాధిపతి

కారంపూడి, న్యూస్‌టుడే: పల్నాటి వీరుల ఆరాధనోత్సవాలకు బుధవారం శ్రీకారం చుట్టారు. పీఠాధిపతి తరుణ్ చెన్నకేశవ పోతురాజుకు పడిగం కట్టి వేడుకలు ప్రారంభించారు. ఆచారవంతులు మేళతాళాలతో పీఠాధిపతి ఇల్లు చేరి వీరగంధం తీసుకుని వీరుల ఆలయానికి చేరారు. పోతురాజు శిలకు వీరగంధం పూసి 101 పోగుల కట్టును కట్టారు. పీఠాధిపతి మాట్లాడుతూ ఈనెల 19న రాచగావు, 20న రాయభారం, 21న మందపోరు, 22న కోడిపోరు, 23న కల్లిపాడు నిర్వహించనున్నట్లు చెప్పారు.

ఇసుక తవ్వకాలపై ప్రజాభిప్రాయ సేకరణ

మాట్లాడుతున్న జేసీ సూరజ్ గనోరే

చింతపల్లి(అచ్చంపేట), న్యూస్‌టుడే: అచ్చంపేట మండలం చింతపల్లి రీచ్‌లో ఇసుక తవ్వకాలపై పర్యావరణ, కాలుష్య నియంత్రణ మండలి అనుమతులకు సంబంధించి ప్రజాభిప్రాయ సేకరణ చేపట్టారు. బుధవారం చింతపల్లి గ్రామ సచివాలయం వద్ద కాలుష్య నియంత్రణ మండలి ఇంజినీరు నజీరాబేగం అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. జేసీ సూరజ్ గనోరే పాల్గొని ప్రజలు, పర్యావరణ వేత్తల అభిప్రాయాలు తెలుసుకున్నారు. జిల్లా మైనింగ్ అధికారి నాగిని ఇసుక తవ్వకాల నిబంధనలు వివరించారు. స్థానికులకు ఉపాధి అవకాశాలు కల్పించేలా, గృహ నిర్మాణాలకు అవసరమైన ఇసుక సరఫరా చేసేలా చర్యలు తీసుకోవాలని గ్రామస్థులు కోరారు. పర్యావరణం దెబ్బతినకుండా మొక్కలు పెంచాలని సూచించారు. పర్యావరణవేత్తలు వై.చెన్నకేశవరెడ్డి, సునందరెడ్డి, మండల తెదేపా అధ్యక్షుడు ఆశీర్వాదం డీసీ ఛైర్మన్ పాపిరెడ్డి, సర్పంచి శ్రీనివాసరావు తదితరులు తమ అభిప్రాయాలు తెలియజేశారు. సత్తెనపల్లి ఆర్డీవో రమణకాంత్‌రెడ్డి, ఇన్‌ఛార్జి తహసీల్దార్ నాగరాజు, ఎంపీడీవో శ్రీనివాసరావు, ఎస్సై వెంకటేష్ పాల్గొన్నారు.

జేసీ దృష్టికి సమస్యలు: పెదపాలెం గ్రామంలో 22ఏ జాబితాలో ఉన్న నిషేధిత భూముల సమస్యలు, తుపాను నష్టం అంచనాల్లో అన్యాయం., లోలెవెల్ చప్టాలు స్థానంలో వంతెనల నిర్మాణం వంటి అంశాలను జేసీ దృష్టికి తెచ్చారు. అనంతరం ఆయన తహసీల్దార్ కార్యాలయంలో రెవెన్యూ సమస్యలపై సమీక్షించారు. కోగంటివారిపాలెంలో పత్తి పొలాలను పరిశీలించారు.

అమరావతి: గ్రామం మీదుగా ఇసుక లారీలు వెళ్లడంతో ఇబ్బందులు వస్తున్నాయని, వాటికి ప్రత్యామ్నాయ మార్గం చూపిస్తే ఇసుక తవ్వకాలకు తమకు అభ్యంతరం లేదని దిడుగు గ్రామస్థులు తెలిపారు. బుధవారం గ్రామ సచివాలయం వద్ద జేసీ సూరజ్ గనోరే ఆధ్వర్యంలో ప్రజాభిప్రాయ సేకరణ చేపట్టారు.

అన్నవరప్పపాడు మేజరు పరిధిలో ఈటీ వద్ద గండి

పొలాల్లో నీరు చేరిక

ఈటీ వద్ద పడిన గండి

వేల్పూరు (శావల్యాపురం), న్యూస్‌టుడే

అద్దంకి బ్రాంచి కెనాల్ కింద అన్నవర్పపాడు మేజరు పరిధిలో వేల్పూరుకు సమీపంలోని ఈటీ వద్ద గండి పడింది. దీంతో కాలువలో నీరు పక్కనే ఉన్న పొలాల్లో పారుతోంది. ఈ మేజరు పరిధిలో వేల్పూరు, వెల్లలచెరువు, రొంపిచర్ల మండలం అలవాల, అచ్చయ్యపాలెం, సుబ్బయ్యపాలెంతో పాటు నార్కెట్‌పల్లి జాతీయ రహదారి వరకు ఆయకట్టు ఉంది. ప్రస్తుతం రైతులు మొక్కజొన్న, మిరప, వరి తదితర పంటలను సాగు చేశారు. కొంత మంది రైతులు రబీలో మొక్కజొన్న సాగు చేయడానికి పొలాన్ని సిద్ధం చేశారు. గండి పడటంతో నీరు పొలాల్లో చేరి మొక్కజొన్న వేయడానికి వీలు లేకుండా పోయిందని రైతులు వాపోతున్నారు. ఖరీఫ్ ప్రారంభంలో సాగునీటి కాలువకు మరమ్మతులు చేసే సమయంలో సాగునీటి సంఘం అధ్యక్షుడు గుత్తా సీతారామయ్య ఈటీ వద్ద లైనింగ్ చేయాలని అధికారుల దృష్టికి తీసుకెళ్లగా సిమెంటు బస్తాలు ఏర్పాటు చేయించారు. ఇప్పుడు దాని పక్కనే గండి పడిందని పేర్కొన్నారు. ఈ విషయాన్ని డీఈఈ విజయలక్ష్మి దృష్టికి తేగా క్షేత్ర స్థాయిలో గండి పడిన ప్రాంతాన్ని పరిశీలించామని, తాత్కాలిక మరమ్మతులు చేయించి రైతులకు ఇబ్బంది లేకుండా చేస్తామని, నివేదికను ఉన్నతాధికారులకు అందచేస్తామన్నారు. వారితో పాటు తెదేపా గ్రామ కమిటీ అధ్యక్షుడు ఓబూరి మల్లికార్జునరావు, భాజపా మండల శాఖ అధ్యక్షుడు గట్టుపల్లి శ్రీనివాసరావు తదితరులు ఉన్నారు.

దెబ్బతిన్న రోడ్లు.. దిగబడుతున్న లారీలు

యోగిరెడ్డిపాలెం వద్ద దిగబడిన లారీ

నూజండ్ల, న్యూస్‌టుడే: మొంథా తుపాను ప్రభావంతో కురిసిన వర్షాలకు రోడ్లు పూర్తి స్థాయిలో దెబ్బతినడంతో ఇసుక, కంకర లోడుతో వస్తున్న వాహనాలు దిగబడి పోతున్నాయి. దీంతో ఎక్కడికక్కడే ట్రాఫిక్ నిలిచిపోతుంది. యోగిరెడ్డిపాలెం వద్ద రైల్వే అండర్ పాస్ దాటిన వెంటనే రోడ్డు పాడవడంతో వాహనాలు మట్టిలో కూరుకు పోతున్నాయి. బుధవారం ఇసుక లోడుతో వస్తున్న లారీ దిగబడింది. దీంతో రోడ్డుకు రెండు వైపులా ట్రాఫిక్ నిలిచింది. దీంతో తంగిరాల, లింగముక్కపల్లె, పాత, కొత్త నాగిరెడ్డిపల్లెలు, యోగిరెడ్డిపాలెం, పెద్దవరం తదితర గ్రామాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ప్రత్యామ్నాయ మార్గం లేకపోవడంతో ఈ రోడ్డు నుంచే రావాల్సి ఉంది. లారీని పొక్లెయిన్‌తో పక్కకు తీసి రాకపోకలు పునరుద్ధరించారు. సమస్యను పీఆర్ ఏఈ అల్లాభక్షు దృష్టికి తీసుకెళ్లగా ఇప్పటికే ఒకసారి రహదారి బాగు చేయించామన్నారు. లోడు లారీలు తిరగడంతో తరచే దెబ్బతింటోందన్నారు. పూర్తిగా ఆరిన తర్వాత సిమెంట్ రోడ్డు వేయించి సమస్యకు పూర్తిస్థాయిలో పరిష్కారం చూపుతామన్నారు.

కోర్టు భవన నిర్మాణానికి సహకరిస్తా

న్యాయవాదులతో కలిసి కోర్టు ఆవరణలో స్థలం పరిశీలిస్తున్న ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు

గురజాల, న్యూస్‌టుడే: నూతన కోర్టు భవన నిర్మాణానికి సహకారం అందిస్తానని ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు హామీ ఇచ్చారు. బార్‌అసోసియేషన్ ఆహ్వానం మేర బుధవారం కోర్టు ఆవరణలోని స్థలాల పరిశీలించారు. అనంతరం బార్‌అసోసియేషన్ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. కోర్టు ఆవరణలో సిమెంటు రోడ్డు నిర్మాణం, అన్ని హంగులతో నూతన భవనాల నిర్మాణం చేపట్టేలా చర్చించారు. అసోసియేషన్ అధ్యక్షుడు కోట శ్రీనివాసరావు, ఏపీపీ కందిమళ్ల సూర్యరాజు, సీనియర్ న్యాయవాదులు కరణం కాశీవిశ్వనాథం, హనుమంతరావు, జానీ బాషా, చలమరాజు తదితరులు పాల్గొన్నారు. ★ పులిపాడులోని పీఏసీఎస్ భవనంలో తాత్కాలిక ప్రాథమిక ఆరోగ్యకేంద్రాన్ని ఎమ్మెల్యే యరపతినేని బుధవారం ప్రారంభించారు. నూతన భవనం అందుబాటులోకి వచ్చే వరకు ఇక్కడ వైద్య సేవలు అందించాలని ఆయన కోరారు. కార్తిక పౌర్ణమి సందర్భంగా దైద అమరలింగేశ్వరస్వామిని దర్శించుకుని, అభిషేక పూజల్లో పాల్గొన్నారు.

కార్యకర్తలకు అండగా ఉన్నాం: పార్టీ జెండా మోసే కార్యకర్తలకు అండగా ఉన్నామని ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు అన్నారు. గత ఏప్రిల్ 5న రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన తెదేపా కార్యకర్త గోవిందరాజు కుటుంబానికి రూ.5,00,000 బుధవారం ఎమ్మెల్యే అందజేశారు.

(c) eenadu

1..2.. తరగతులు పాకలోనే పాఠాలు!

పార్వతీపురం మండలం పెదమరికి పంచాయతీ కొత్తఊరు పాఠశాలలో గదులు సరిపోక విద్యార్థులకు గ్రామస్థులు ఏర్పాటు చేసిన పాకలో పాఠాలు చెబుతున్నారు. ఇక్కడ 54 మంది చదువుతున్నారు. నలుగురు ఉపాధ్యాయులున్నారు. భవనం మాత్రం ఒక్కటే ఉంది. దీంతో గదిలో నాలుగు, అయిదు తరగతులు, వరండాలో మూడు, పక్కనే ఉన్న పాకలో 1, 2 తరగతులకు బోధిస్తున్నారు. అదనపు భవనం, వంటశాల, మరుగుదొడ్ల నిర్మాణాలకు మూడేళ్ల క్రితం నాడునేడు- 2లో రూ.27.25 లక్షలు మంజూరయ్యాయి. గోడల స్థాయి వరకు వచ్చిన తర్వాత గత ప్రభుత్వం బిల్లులు ఇవ్వకపోవడంతో గుత్తేదారు మధ్యలో వదిలేశారు. కూటమి ప్రభుత్వం రాకతో ప్రహరీ కట్టారు. కానీ ఇతర పనులు ముట్టుకోలేదు. అధికారుల దృష్టికి తీసుకెళ్లినా స్పందన లేదని, దీంతో చందాలు వేసుకుని పాక వేశామని సర్పంచి గంగమ్మ చెప్పారు. త్వరలో పనులు జరిగేలా చూస్తామని ఎంఈవో ప్రసాద్ 'న్యూస్‌టుడే'కు తెలిపారు.

– న్యూస్‌టుడే, పార్వతీపురం గ్రామీణం

విపత్తు విధుల్లో నిర్లక్ష్యం
53 మందికి శ్రీముఖాలు

పార్వతీపురం, న్యూస్‌టుడే: మొంథా తుపాను సమయంలో ప్రభుత్వ ఆదేశాలను ఉల్లంఘించి.. విధులకు గైర్హాజరైన జిల్లాలోని 53 మంది సచివాలయ ఉద్యోగులకు కలెక్టర్ ప్రభాకరరెడ్డి శ్రీముఖాలు జారీ చేశారు. యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని, కేటాయించిన విధులను ఉద్యోగులు సక్రమంగా నిర్వహించాలని ముందుగానే ఆదేశాలు జారీ చేశారు. వీటిని పాటించకుండా ఇళ్లకు వెళ్లిన పెదబోగిలి సచివాలయానికి చెందిన ముగ్గురిపై అదే రోజు సస్పెన్షన్ వేటు వేశారు. మిగిలిన వారికి నోటీలిచ్చారు. బుధవారం కలెక్టరేట్‌కు రప్పించి, సంజాయిషీ కోరారు. వివరణ సరిగా లేదని, త్వరలో తగిన చర్యలు తీసుకోనున్నట్లు కలెక్టర్ వెల్లడించారు.

కలల కొలువుకు క్యాంపస్ మార్గం

ఇంజినీరింగ్ కళాశాలల్లో కొలువుల సందడి ప్రారంభమైంది. ఇప్పటికే కొన్ని కంపెనీలు ప్రాంగణ నియామక ప్రక్రియను నిర్వహించాయి. ఎంపికల కోసం మరికొన్ని సంస్థలు సమాచారం ఇచ్చాయి. గతేడాదితో పోల్చితే ఈసారి రెండు నెలలు ఆలస్యమైనా ఉద్యోగాల సంఖ్య మాత్రం ఎక్కువగా కనిపిస్తోంది. నవంబరు, డిసెంబరులో మరింత మందికి అవకాశాలు వస్తాయని భావిస్తున్నారు. ఈమేరకు యాజమాన్యాలు ప్రత్యేక శిక్షణ అందిస్తున్నాయి. పరిశ్రమలకు అవసరమైన నైపుణ్యాలు పెంపొందించి, పెద్దఎత్తున మాక్‌ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్నాయి.

ఎంపికలు ఇలా..

- జేఎన్‌టీయూలో 7 కంపెనీలు ఎంపికలు పూర్తి చేశాయి. 63 మందికి అవకాశాలు లభించాయి. ఏడాదికి రూ.6 లక్షల సరాసరి ప్యాకేజీ దక్కింది. క్యూస్పైడర్స్, వేదా ఐఐటీ మౌఖిక పరీక్షలు నిర్వహించాల్సి ఉంది. మెకానికల్ వారికి అమిస్ ఇంజినీర్స్, ఈసీఈ/సీఎస్సీకి పెన్నెంట్ టెక్నాలజీ, మెటలర్జీకి జయరాజ్ స్టీల్స్, అశోక్ లేలాండ్ కంపెనీలు అవకాశం కల్పించేందుకు సిద్ధంగా ఉన్నాయి.
- ఎంవీజీఆర్‌కు 12 కంపెనీలు వచ్చాయి. 119 మందికి కొలువులిచ్చాయి. మరో ఏడు ఫలితాలు వెల్లడించాల్సి ఉంది. అత్యధికంగా రూ.12 లక్షల ప్యాకేజీ దక్కింది.
- లెండిలో 12 కంపెనీలు ముఖాముఖి నిర్వహించాయి. మరో 40 సంస్థలు వరుసలో ఉన్నాయని ప్రాంగణ నియామక అధికారి ప్రకాష్‌బాబు తెలిపారు. జేమెన్ గ్రూపు గరిష్ఠంగా రూ.8 లక్షల వార్షిక వేతనం ఇస్తోంది.
- సీతం కళాశాలలో ఇప్పటివరకు 9 కంపెనీలు పాల్గొన్నాయి. 16 మందిని తీసుకున్నాయి.

పేరు: వల్లి హేమలత
బ్రాంచి: సీఎస్సీ(ఏఐఎంఎల్)
కళాశాల: ఎంవీజీఆర్ ఇంజినీరింగ్ కళాశాల
ఎంపికైన సంస్థ: సిస్కో (ఇంటర్న్‌షిప్)
భృతి: నెలకు రూ.లక్ష

ప్రాంగణ ఎంపికల్లో ఇంజినీరింగ్ విద్యార్థులు

పేరు: యు.గుణశేఖర్
కళాశాల: లెండి ఇంజినీరింగ్
బ్రాంచి: సీఎస్సీ
ఎంపికైన కంపెనీ: జేమెన్ గ్రూపు
ప్యాకేజీ: రూ.8 లక్షలు

జేఎన్‌టీయూలో..

సంవత్సరం	ఎంపికలు
2020-21	173
2021-22	265
2022-23	174
2023-24	120
2024-25	64

ఏఐపై అవగాహన అవసరం..

కోర్ బ్రాంచులకు డిమాండు కనిపిస్తోంది. కొన్ని సంస్థలు ఇంటర్న్‌షిప్‌కు పెద్ద మొత్తంలో భృతి ఇస్తున్నాయి. సాంకేతిక, ఆప్టిట్యూడ్ రీజనింగ్, భావ వ్యక్తీకరణ నైపుణ్యాలపై ప్రశ్నలు సంధిస్తున్నారు. ఇంటర్న్‌షిప్ కూడా చూస్తారు. పైథాన్, జావా కోడింగ్ లాంగ్వేజ్‌లు, ఏఐపై అవగాహన తప్పనిసరి. ఐటీ, కోర్ విభాగాల్లో సాంకేతిక నైపుణ్యాలు బాగుండాలి. మేథమెటికల్ ఎబిలిటీ, లాజికల్ థింకింగ్, ఎనలిటికల్ స్కిల్స్, ప్రాజెక్టు మేనేజ్‌మెంట్, టీం వర్క్(బృందపని)ను చూస్తారు. ఏడబ్ల్యూ క్లౌడ్ సర్టిఫికేషన్, సిస్కో నెట్‌కేడ్ సర్టిఫికేషన్, డేటాబేస్ స్పెషలైజేషన్ కోర్సుల్లో కృత్రిమమేధ, మెషిన్‌లెర్నింగ్, సైబర్ సెక్యూరిటీ, ఐవోటీ, క్లౌడ్ కంప్యూటింగ్, బిగ్‌డేటా లాంటి వాటిపై పట్టు ఉండాలి.

– డా.వకుల, ప్రాంగణ నియామక అధికారిణి, జేఎన్‌టీయూ విజయనగరం

- న్యూస్‌టుడే, విజయనగరం విద్యావిభాగం

మనకూ వచ్చింది.. మన్యం కేఫ్

పార్వతీపురంలోని ఐటీడీఏ పెట్రోల్ బంకు వద్ద జిల్లా మహిళా సమాఖ్య ఏర్పాటు చేసిన 'మన్యం కేఫ్'

– న్యూస్‌టుడే, పార్వతీపురం

జిల్లాలోని మహిళా సంఘాలు అన్ని రంగాల్లో తమ ఉనికిని చాటుతున్నాయి. సభ్యులు వచ్చిన ప్రతి అవకాశాన్ని అందిపుచ్చుకొని అభివృద్ధి దిశగా సాగుతున్నారు. నిన్నమొన్నటి వరకు ఎవరూ అటుగా చూడని ప్రాంతాల వైపు పదిమంది అడుగులు వేసేలా చేస్తున్నారు. పార్వతీపురం ఐటీడీఏ పెట్రోల్ బంకు సమీపంలో 'మన్యం కేఫ్' పేరుతో మహిళా సమాఖ్య నిర్వహిస్తున్న స్టాల్ అందర్నీ ఆకర్షిస్తోంది.

అడుగులు పడ్డాయిలా..

★ 2018లో పార్వతీపురంలో ఐటీడీఏ పెట్రోలు బంకును ఏర్పాటు చేసింది. దానికి సమీపంలోనే గిరిజన ఉత్పత్తుల విక్రయ కేంద్రాన్ని ఏర్పాటు చేయాలనే ఆలోచనతో ఒక దుకాణాన్ని నిర్మించారు. జీసీసీ కొన్నాళ్లు ఇక్కడ అరకు కాఫీ కేంద్రాన్ని నిర్వహించింది. తర్వాత నడపలేకపోయింది. ★ వన్‌దన్ వికాస కేంద్రాల ఆధ్వర్యంలో చీపుర్లు, అగరొత్తులు వంటి ఉత్పత్తులు అమ్మేందుకు వెలుగు యంత్రాంగం చర్యలు తీసుకున్నా కొనసాగలేదు. ★ తర్వాత కేంద్రాన్ని జిల్లా సమాఖ్యకు అప్పగించాక 'మన్యం కేఫ్'ను నిర్వహించేందుకు సిద్ధమైంది.

వ్యాపారంలో రాణిస్తూ...

- ఇప్పటికే వీరఘట్టంలోని స్వయం సహాయక సంఘాల సభ్యులు మహిళా మార్టును నిర్వహిస్తూ వ్యాపారాన్ని వృద్ధి చేస్తూ, ఆదాయ వనరుగా మార్చుకున్నారు. ఈ ఏడాది దసరా పండగ రోజుల్లో రూ.50 లక్షల విక్రయాలే లక్ష్యంగా అడుగులు వేశారు.
- పార్వతీపురంలో ఐటీడీఏ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జీడిపప్పు తయారీ పరిశ్రమను అక్కడి మహిళా సమాఖ్యలే నడుపుతున్నాయి.
- జిల్లాలోని పర్యాటక కేంద్రాలను గుర్తించి, వాటి అభివృద్ధికి యువత, మహిళలను సమాయత్తం చేసి, పర్యాటకాభివృద్ధికి బాటలు వేస్తున్నారు.

కాఫీ, టీలతో పాటు..

ఈ కేంద్రంలో 'కాఫీ, టీ'తో పాటుగా సీతంపేట, గుమ్మలక్ష్మీపురం, సాలూరు, పార్వతీపురం ప్రాంతాల మహిళలు సేంద్రియ పంటలతో తయారు చేసిన ఉత్పత్తులను కూడా విక్రయిస్తున్నారు. ★ చిరుధాన్యాలతో చేసిన బిస్కెట్లు, కేకులు, తినుబండారాలు అందుబాటులో ఉంచారు. ★ చిరుధాన్యాలు, అపరాలు విక్రయిస్తున్నారని డీఆర్‌డీఏ పీడీ సుధారాణి తెలిపారు. దసరా విక్రయాలతో రూ.2.25 లక్షల ఆదాయం వచ్చిందన్నారు.

20 ఏళ్లుగా వెంటాడుతున్న గుంపు
కదలకుండా... కనికరించకుండా!!

– న్యూస్‌టుడే, పార్వతీపురం/గ్రామీణం

మన్యం జిల్లాలో కరిరాజులు కాలు మోపి ఇరవై ఏళ్లవుతోంది. 2005లో ఒడిశాలోని అటవీ ప్రాంతం నుంచి గుమ్మలక్ష్మీపురం, కురుపాం మండలాల్లోకి ప్రవేశించాయి. నేటికీ వెంటాడుతున్నాయి. వెనక్కి పంపే ప్రయత్నం చేస్తున్నా కదలడం లేదు. ఎలిఫెంట్ జోన్ ఏర్పాటు, కుంకీల రాక.. తదితర చర్యలు కలగానే మిగిలిపోయాయి. ఇప్పటికైనా అప్రమత్తం కాకుంటే నష్టాలు మరింత పెరిగే అవకాశం ఉందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

మన్యంలో సంచరిస్తున్న గజరాజుల గుంపు

ఇలా చేసినా..

★ తొలినాళ్లలో చిత్తూరు జిల్లాలో శిక్షణలో ఉన్న గజరాజులను రప్పించారు. ఇక్కడున్న వాటిని మచ్చిక చేసుకొని అడవిలోకి తరలించాలని భావించారు. గుమ్మలక్ష్మీపురం మండలం తాటిశిల దగ్గర ఈ చర్యలు చేపట్టాలనుకున్నారు. కానీ ముందుకు కదల్లేదు. ★ తరువాత అసోం నుంచి తీసుకొచ్చారు. ఈ ప్రయత్నంలో ఓ ఏనుగు మరణించింది. ఇది పెద్ద సమస్యగా మారిపోయింది. రాష్ట్ర ప్రభుత్వం సమాధానం చెప్పుకోవాల్సిన పరిస్థితి నెలకొంది. ★ క్రమంగా గుంపు భామిని, సీతంపేట అటవీ ప్రాంతానికి తరలిపోయింది.

ఎన్నెన్నో వ్యూహాలు..

- తరలింపునకు బదులుగా వాటికి పునరావాస కేంద్రం ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. మక్కువ అటవీ ప్రాంతంలో పనులు ప్రారంభించారు. స్థానికుల నుంచి అభ్యంతరం రావడంతో వెనక్కి తగ్గారు.
- ప్రస్తుతం సీతానగరం మండలం గుచ్చిమి వద్ద ప్రత్యేక విభాగాన్ని నిర్వహించేందుకు చర్యలు చేపడుతున్నారు.
- దీనికోసం రూ.2 కోట్ల వరకు ఖర్చు చేశారు.
- కర్ణాటక నుంచి కుంకీ ఏనుగులను తీసుకొచ్చే ఆలోచన చేస్తున్నారు.

2017లో మైదానానికి..

ఒడిశాకు వెళ్లిపోయిన ఏడు కరిరాజుల గుంపు 2017లో మళ్లీ జిల్లాలో అడుగుపెట్టింది. జియ్యమ్మవలస, గరుగుబిల్లి, కొమరాడ, పార్వతీపురం మండలాల్లో సంచరిస్తోంది. పంటలు, పశువులు, మనుషుల ప్రాణాలకు నష్టం వాటిల్లింది. నేటికీ ఇక్కడే తిరుగుతున్నాయి. సీతంపేట అడవుల్లో మరికొన్ని తిష్ఠ వేశాయి.

అంతులేని నష్టం

- గత నాలుగు నెలల్లో 50 ఎకరాల్లో పంటలకు నష్టం కలిగించాయి.
- పంట నష్టం కింద అటవీశాఖ రూ.3.01 లక్షలు చెల్లించింది.
- ఇప్పటివరకు 13 మంది మృతిచెందారు.

సంప్రదించాల్సిన నంబర్లు..

టోల్‌ఫ్రీ:18004 255909
డీఎఫ్‌వో: 94408 10124
ఎలిఫెంట్ మోనటరింగ్ అధికారి: 98806 11152

కదలికలను గమనిస్తున్నాం..

'వాటి కదలికలను అటవీశాఖ సిబ్బంది, ట్రాకర్లు నిత్యం గమనిస్తున్నారు. ప్రస్తుతం రెండు గుంపుల్లో 14 వరకు ఉన్నాయి. ప్రజలు అప్రమత్తంగా ఉండాలి. వాటిని వెంటాడొద్దు. కట్టడి చేసేందుకు చర్యలు తీసుకుంటున్నాం. రైతులకు ఎప్పటికప్పుడు నష్టపరిహారం అందిస్తున్నాం. త్వరలో కుంకీలు వచ్చే అవకాశం ఉంది' అని డీఎఫ్‌వో ప్రసూన తెలిపారు.

గిరిజన కళలకు ప్రోత్సాహం

పార్వతీపురం, న్యూస్‌టుడే: జిల్లాలో గిరిజనుల సంస్కృతి, కళలను ప్రోత్సహించేందుకు ప్రత్యేక చర్యలు చేపడుతున్నట్లు కలెక్టర్ ప్రభాకరరెడ్డి తెలిపారు. 15 రోజులకోసారి వివిధ రకాల పోటీలు నిర్వహించనున్నట్లు వెల్లడించారు. పాల్గొనాలనుకునేవారు 99499 96497 నంబరును సంప్రదించాలన్నారు. దరఖాస్తులను manyamsamskruthi@gmail.com కు పంపాలన్నారు. ప్రతిభ ఆధారంగా జనవరి 26న జరిగే వేడుకల్లో సత్కరిస్తామని చెప్పారు.

రుణాల లక్ష్యం రూ.86 కోట్లు

గుమ్మలక్ష్మీపురం, న్యూస్‌టుడే: మహిళలు స్వయం ఉపాధి వైపు అడుగులు వేయాలన్న ప్రణాళికతో ఈ ఏడాది రూ.86 కోట్ల మేర రుణాలు అందించనున్నట్లు స్త్రీనిధి ఏజీఎం కామరాజు తెలిపారు. గుమ్మలక్ష్మీపురంలోని వెలుగు కార్యాలయంలో బుధవారం సిబ్బందితో సమావేశమయ్యారు. సంఘాల సభ్యులకు అవగాహన కల్పించి, సకాలంలో చెల్లించేలా చర్యలు చేపట్టాలన్నారు. జిల్లాలో ఇప్పటి వరకు 2,575 మందికి రూ.41.50 కోట్లు అందించామని, గతంలో గరిష్ఠంగా రూ.5 లక్షలు ఇవ్వగా.. ప్రస్తుతం రూ.8 లక్షలకు పెంచినట్లు తెలిపారు. వసూళ్లు 93 శాతం ఉన్నట్లు చెప్పారు. హెచ్ఆర్ ఫైనాన్స్ డీపీఎం ధర్మారావు, సీసీలు పాల్గొన్నారు.

ఆగని మోత.. మారని రాత

డోలీలో గర్భిణిని తీసుకెళుతున్న బంధువులు

దశాబ్దాలుగా ప్రభుత్వాలు మారుతున్నా.. గిరిజన గ్రామాల ప్రజలకు అత్యవసర వేళల్లో డోలీ మోతలు తప్పడం లేదు. తాజాగా కొమరాడ మండలంలో ఓ గర్భిణిని తరలించిన ఘటన వెలుగు చూసింది. కుంతేసు పంచాయతీ జొప్పంగి గ్రామానికి చెందిన హిమరిక సావిత్రికి బుధవారం పురిటి నొప్పులు వచ్చాయి. గ్రామానికి రోడ్డు లేక అంబులెన్సులు రావడం లేదు. మరో వైపు చరవాణి సిగ్నల్ వ్యవస్థా లేదు. దీంతో చేసేది లేక గ్రామస్థులు, బంధువులు డోలీ కట్టి ఆమెను సుమారు 10 కిలోమీటర్ల దూరంలో ఉన్న మసిమండ గ్రామం వరకు తీసుకెళ్లారు. అక్కడి నుంచి మరో పది కిలోమీటర్ల దూరంలోని రామభద్రపురం పీహెచ్‌సీకి ఆటోలో తరలించారు. ఆమె పండంటి బిడ్డకు జన్మనిచ్చింది. ఇద్దరు క్షేమంగా ఉన్నట్లు వైద్యాధికారి శామ్యూల్ తెలిపారు. – న్యూస్‌టుడే, కొమరాడ

ప్రత్యేక శ్రద్ధ.. పార్వతీపురం: జిల్లాలో ప్రజలు, విద్యార్థుల ఆరోగ్యాన్ని మెరుగుపరిచేందుకు వీలుగా చర్యలు చేపడుతున్నట్లు కలెక్టర్ ప్రభాకరరెడ్డి తెలిపారు. బుధవారం కేంద్ర బృంద సభ్యులు కలెక్టర్‌తో సమావేశమయ్యారు. వ్యక్తిగత శుభ్రత లేకపోవడంతో వ్యాధులబారిన పడుతున్నట్లు ఆయన వెల్లడించారు. దీన్ని అధిగమించేందుకు 'ముస్తాబు', 'మాఊరికి మలేరియా వచ్చింది' కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు.

ఆధ్యాత్మిక.. కాంతులు

వెలుగుల వేదిక: జ్వాలా తోరణం సేవలో భక్తజనం

కార్తిక పౌర్ణమి పూజల్లో భాగంగా సాలూరు పట్టణంలోని పంచముఖేశ్వర స్వామి ఆలయ పుష్కరిణిలో దీపోత్సవం జరిగింది. ప్రాంగణంలో జ్వాలా తోరణం సేవ వైభవంగా సాగింది. శివపార్వతుల విగ్రహాలతో చుట్టూ మూడుసార్లు తిరువీధి నిర్వహించారు. భక్తులు తరలివచ్చి పంచముఖేశ్వరున్ని దర్శించుకుని, ధ్వజ స్తంభానికి పూజలు చేశారు.

– న్యూస్‌టుడే, సాలూరు

ఆలయంలోని పుష్కరిణిలో దీపాలు వెలిగిస్తున్న మహిళలు

అక్కడ దాడి.. ఇక్కడ ఖాళీ!!

వెలవెలబోతున్న సాలూరులోని సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయం

రాష్ట్రంలో పలు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలపై అవినీతి నిరోధక శాఖ అధికారులు బుధవారం దాడులు నిర్వహించారు. ముందస్తు సమాచారంతో సాలూరు పట్టణంలోని ఆ శాఖ కార్యాలయం ఇలా వెలవెలబోయింది. దస్తావేజు రైటర్లు, క్రయవిక్రయదారులతో నిండుగా ఉండే గదులన్నీ మధ్యాహ్నం 12 గంటల తర్వాత ఖాళీగా మారాయి. ముందుగా సిద్ధం చేసుకున్న డాక్యుమెంట్లను మాత్రమే రిజిస్ట్రేషన్ చేశారు. అనిశా అధికారులు ఎక్కడ ఉన్నారు? ఇక్కడికి వచ్చే అవకాశం ఉందా? అంటూ తెలుసుకునే పనిలో కార్యాలయ సిబ్బంది నిమగ్నమైపోయారు. డాక్యుమెంట్ రైటర్లు రావద్దని హుకుం జారీ చేసి, అనధికారిక పనుల కోసం నియమించుకున్న సిబ్బందిని బయటకు పంపించేశారు. – న్యూస్‌టుడే, సాలూరు

ముద్దుబిడ్డలకు మమకార సేవ

– న్యూస్‌టుడే, పార్వతీపురం పట్టణం
విజయనగరం వైద్యవిభాగం

తల్లిదండ్రుల జీవన శైలి.. ఆహారపు అలవాట్లు.. పౌష్టికాహార లోపం.. వెంటాడుతున్న రోగాలు.. తదితర కారణాలు పుట్టే బిడ్డలపై ప్రభావం చూపుతున్నాయి. దీంతో నవజాత శిశువులు ఇబ్బంది పడుతున్నారు. తక్కువ బరువుండడం, స్పందన లేకపోవడం తదితర సమస్యలు కనిపిస్తున్నాయి. వీరికి అండగా నిలిచేందుకు ఎస్ఎన్‌సీయూ విభాగాలు అండగా నిలిస్తున్నాయి. విజయనగరంలోని ఘోష, పార్వతీపురంలోని జిల్లా ఆసుపత్రిలో అందుబాటులో ఉన్నాయి.

ఏళ్లుగా..

ఘోషలో 2012 నుంచి ఉచిత సేవలు కొనసాగుతున్నాయి. ప్రస్తుతం 20 పడకలున్నాయి. అత్యాధునిక పరికరాలతో వైద్యం అందిస్తున్నారు. ప్రతినెలా సుమారు 150 మంది పిల్లలు చికిత్స పొందుతున్నారు. ప్రైవేటుగా అయితే రూ.వేలల్లోనే ముట్టజెప్పాల్సిన పరిస్థితి. మన్యంలో 2010లోనే ప్రారంభించారు. ఏటా 1400 మంది చేరుతున్నారు. రోజుకు 12 మందికి చికిత్స అందించేలా ఏర్పాట్లున్నాయి.

వీరికి సేవలు..

- బరువు తక్కువ పుట్టడం
- నెలలు నిండకపోవడం
- శ్వాస తీసుకోవడంలో ఇబ్బందులు
- హృద్రోగ సమస్యలు
- వినికిడి లోపం
- చూపు మందగించడం
- రక్తహీనత
- పౌష్టికాహార లోపం



సంవత్సరం	కేసులు
2024	3200
2025	2260

(జనవరి-అక్టోబర్)

అందుబాటులోని పరికరాలు..

- బేబీ వార్మర్లు(తగిన వేడిని అందిస్తాయి)- 52
- సి-పాస్‌లు(బిడ్డకు ఊపిరినిస్తాయి)- 13
- వెంటిలేటర్లు(అత్యవసర సేవ)- 10
- ఫొటోథెరపీ(పచ్చకామెర్లను పారదోలేవి)- 24
- సిరంజ్ పంప్స్, ఇన్‌ఫ్యూజ్ పంప్స్ (మందులు అందించేవి)- 20, 23
- పల్స్ ఆక్సీమీటర్లు(స్థితిగతులు తెలుసుకునేందుకు)- 44
- మొబైల్ ఎక్స్‌రే (సమస్యలు గుర్తిస్తాయి)- 24
- ఇంక్యుబేటర్(అత్యాధునిక సేవ)- 11

నియోనాటల్ వాహనం..

★ లంగ్స్ మెచ్యూరిటీ కోసం రూ.10 వేల ఖరీదైన ఇంజెక్షన్ వేస్తారు ★ పుట్టినప్పటి నుంచి కోలుకునేంత వరకు బిడ్డను ఉంచొచ్చు. ఏడాది వరకు వైద్యులు పర్యవేక్షిస్తారు ★ ఆరు నెలల కింద 10కేఎల్ సెంట్రల్ ఆక్సిజన్ సిస్టమ్ యూనిట్‌ను ప్రారంభించారు. ★ అత్యవసరమైతే ఇతర ఆసుపత్రులకు తరలించేందుకు నియోనాటల్ వాహనం ఉంది. ★ 24 గంటలూ సేవలు అందిస్తున్నామని విభాగం పర్యవేక్షణాధికారిణి నాగశివజ్యోతి తెలిపారు.

సందర్భమేదైనా ఈనాడు ను చేసుకోండి వేదిక
మీ బంధుమిత్రులు, కుటుంబ సభ్యులు, శ్రేయోభిలాషులకు ఈనాడు లో ప్రకటనల ద్వారా తెలియజేయండి

వేడుక ఏదైనా.. ఈనాడు ను చేసుకోండి వేదిక
ఈనాడు యాడ్స్ ద్వారా తెలియజేయండి
ప్రకటనల కొరకు సంప్రదించండి
9000866020, 8008597609



కీ॥శే॥ శ్రీ రౌతు స్వామిబాబు గారు
Ex సర్పంచ్, Ex M.P.T.C మరియు
నీటి సంఘం అధ్యక్షులు తోటపల్లి బ్యారేజ్ డిస్ట్రిబ్యూటరీ కమిటీ వైస్ ఛైర్మన్

నిత్యం అనునిత్యం ప్రజాశ్రేయస్సు కోసం పరితపిస్తూ మంచితనానికి మానవత్వానికి మారుపేరుగా నిలిచి కుటుంబ విలువలను కాపాడుకుంటూ గ్రామ శ్రేయస్సు కోసం పాటుపడుతూ, గ్రామ ప్రజలను ఒకే తాటిపై నడిపించి ప్రజల అభ్యున్నతికి పాటుపడిన మీరు మా నుండి దూరమైన మీ మధురస్మృతులను ఎల్లప్పుడూ స్మరిస్తూ మీ పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ఆ దేవుణ్ణి ప్రార్థిస్తూ అశ్రునయనాలతో..

కుటుంబ సభ్యులు & బంధుమిత్రులు

పెద్దకర్మ మరియు సంతాపసభ
తేది: 6-11-2025వ గురువారం పాలకొండ మండలం లుంబూరు గ్రామంలో మా స్వగృహమునందు జరుపబడును.

(c) eenadu

7న ఉద్యోగ మేళా

విజయనగరం మయూరి కూడలి, న్యూస్‌టుడే: విజయనగరం ఏజీఎల్ డిగ్రీ కళాశాలలో ఈ నెల 7న ఉద్యోగ మేళా నిర్వహించనున్నట్లు నైపుణ్యాభివృద్ధి సంస్థ జిల్లా ప్రబంధకుడు ప్రశాంత్ కుమార్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ మేళాలో 12 బహుళజాతి సంస్థలు పాల్గొంటాయన్నారు. పది, ఇంటర్, ఐటీఐ, డిప్లొమా, డిగ్రీ, బి-టెక్, పీజీ ఉత్తీర్ణత సాధించిన 18 నుంచి 35 ఏళ్లలోపు వారు అర్హులన్నారు. ముందుగా అభ్యర్థులు తమ వివరాలను నైపుణ్యం వెబ్‌సైట్‌లో నమోదు చేసుకోవాలన్నారు.

8న వెయిట్ లిఫ్టింగ్ ఎంపికలు

నెల్లిమర్ల, న్యూస్‌టుడే: రాష్ట్రస్థాయి వెయిట్‌లిఫ్టింగ్‌లో పాల్గొనేందుకు ఈ నెల 8న మండలంలోని కొండవెలగాడలో జిల్లాస్థాయి పోటీలు నిర్వహిస్తున్నట్లు సంఘం జిల్లా కార్యదర్శి చల్లా రాము బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఉదయం 8 గంటలకు ఎంపికలు ప్రారంభమవుతాయని, ఆసక్తి గల క్రీడాకారులు ఇండియన్ వెయిట్‌లిఫ్టింగ్ ఫెడరేషన్ జారీ చేసిన గుర్తింపు కార్డు, ఆధార్, జనన ధ్రువీకరణ పత్రంతో హాజరు కావాలన్నారు. వివరాలకు 93701 98471 నంబరును సంప్రదించాలని కోరారు.

విద్యార్థులూ.. పొందండి ఉపకారం

విజయనగరం మయూరి కూడలి, న్యూస్‌టుడే: బీసీ, ఈబీసీ, సంచార జాతులకు చెందిన విద్యార్థుల నుంచి పీఎం యశస్వి ఉపకార వేతనాలకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు బీసీ సంక్షేమశాఖ సాధికారిత అధికారిణి జ్యోతిశ్రీ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. 9వ తరగతి, జూనియర్ ఇంటర్ చదువుతున్నవారు అర్హులన్నారు. తల్లిదండ్రుల వార్షిక ఆదాయం రూ.2.5 లక్షలకు మించకూడదన్నారు. అభ్యర్థులు ఈ నెల 15లోగా http://yet.nta.ac.in వెబ్‌సైట్‌లో నమోదు చేసుకోవాలని తెలిపారు. వివరాలకు 78930 02013 నంబరును సంప్రదించాలన్నారు.

కౌశలం.. నేడు నమూనా పరీక్ష

పార్వతీపురం, న్యూస్‌టుడే: యువత ఇంటి నుంచే పని చేసుకుని, ఉపాధి పొందే అవకాశాన్ని కల్పించేందుకు కూటమి ప్రభుత్వం 'కౌశలం' కార్యక్రమాన్ని చేపట్టింది. ఆమేరకు సచివాలయ సిబ్బంది ఇంటింటి సర్వేను నిర్వహించారు. ఏ ఇంట్లో ఏఏ విద్యార్హత గల వారున్నారు? ఏ పని చేయడానికి ఆసక్తి చూపుతున్నారో తెలుసుకున్నారు. దీని ఆధారంగా ఆన్‌లైన్‌లోనే పరీక్ష నిర్వహించి ఎంపిక చేయనున్నారు. దీని అమలుపై సచివాలయ ఉద్యోగులకు అవగాహన కల్పించేందుకు 'నమూనా పరీక్షలు' నిర్వహించాలని నిర్ణయించారు. ఇందులో భాగంగా గురువారం జిల్లావ్యాప్తంగా 350 సచివాలయాల్లో సిబ్బందిలో సాంకేతిక పరిజ్ఞానం ఉన్నవారు పరీక్షకు హాజరుకానున్నారని సచివాలయాల ప్రత్యేకాధికారి రామచంద్రరావు తెలిపారు.

ఇద్దరి బాలల్లో పచ్చకామెర్ల లక్షణాలు

సీతంపేట, న్యూస్‌టుడే: సీతంపేటలోని గిరిజన సంక్షేమ బాలుర ఆశ్రమ ఉన్నత పాఠశాలలో చదువుతున్న ఇద్దరు విద్యార్థులకు పచ్చ కామెర్ల లక్షణాలు ఉండడంతో బుధవారం శ్రీకాకుళం ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికి ఐటీడీఏ అంబులెన్స్‌లో తరలించారు. హెచ్ఎం టి. చంద్రరావు, వైద్య శాఖ వర్గాలు తెలిపిన వివరాల ప్రకారం.. పాఠశాలలో ఏడో తరగతి చదువుతున్న కె. వరుణ్, ఎం.గౌతమ్‌లకు రక్త పరీక్షల్లో పచ్చకామెర్ల లక్షణాలు బయటపడ్డాయి.

732 ఎకరాల్లో పంట నష్టం

పార్వతీపురం పట్టణం, న్యూస్‌టుడే: జిల్లాలో మొంథా తుపాను ప్రభావంతో 732 ఎకరాల్లో పంటలకు నష్టం వాటిల్లినట్లు వ్యవసాయాధికారి రాబర్ట్ పాల్ బుధవారం తెలిపారు. వరి 657.5, పత్తి 19.36, మొక్కజొన్న 52.5 ఎకరాల్లో నష్టపోయినట్లు నిర్ధారించామన్నారు. ఈ పంట నష్టాన్ని ప్రభుత్వానికి నివేదించినట్లు తెలిపారు.

వెంకన్న కల్యాణం.. ఊరంతా వైభోగం

సీతంపేట, న్యూస్‌టుడే: తితిదే శ్రీనివాస కల్యాణం ప్రాజెక్టు ఆధ్వర్యంలో సీతంపేట బాలుర ఆశ్రమ ఉన్నత పాఠశాల మైదానంలో బుధవారం శ్రీనివాసుని కల్యాణోత్సవం నిర్వహించారు. తితిదే వేదపండితుడు కృష్ణ స్వామి ఆధ్వర్యంలో అర్చక బృందం స్వామివారికి ఈ క్రతువు జరిపించింది. ఎమ్మెల్యే నిమ్మక జయకృష్ణ దంపతులు పట్టువస్త్రాలు సమర్పించి, స్వామి ఆశీస్సులు పొందారు. కల్యాణానికి ముందు హరికథ, అన్నమాచార్య సంకీర్తనలు ఆకట్టుకున్నాయి. ఏఎంసీ అధ్యక్షురాలు బి.సంధ్యారాణి, తెదేపా పాలకొండ నియోజకవర్గం ఇన్‌ఛార్జి పి. భూదేవి, కూటమి నాయకులు, అధికారులు, తితిదే సిబ్బంది పాల్గొన్నారు.

హోమం జరిపిస్తున్న తితిదే అర్చక బృందం

పాలకావళ్లు.. పౌర్ణమి వెలుగులు

అరటి దవ్వలతో అయ్యప్పస్వామి మండపం అలంకరణ

కార్తిక పౌర్ణమి సందర్భంగా అయ్యప్ప స్వామికి క్షీరాభిషేకం చేసేందుకు భక్తులు పాలకావళ్లతో బుధవారం సాలూరులో పెద్దఎత్తున ఊరేగింపు నిర్వహించారు. అయ్యప్ప స్వామి ఆలయం నుంచి ప్రారంభమైన తిరువీధి మహోత్సవం ప్రధాన రహదారి, కోటవీధి మీదుగా సాగింది. సుమారు రెండు వేలమంది స్వాములు పాల్గొన్నారు. అయ్యప్ప శరణు ఘోషతో పట్టణం మారుమోగింది. స్వామివారికి రెండువేల లీటర్ల పాలతో అభిషేకం చేశారు. – న్యూస్‌టుడే, సాలూరు

ఊరేగింపులో స్వామి భక్తులు

బాలికా నేర్చుకో.. భవిత అందుకో

విజయనగరం జిల్లాలో కేజీబీవీలు: 26
అర్హులు: తొమ్మిది నుంచి ఇంటర్ ద్వితీయ ఏడాది విద్యార్థినులు
కోర్సు వ్యవధి: గరిష్ఠంగా నాలుగేళ్లు
ప్రస్తుతం శిక్షణ పొందుతున్నవారు: సుమారు 4 వేల మంది

న్యూస్‌టుడే- చీపురుపల్లి

కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాల్లోని విద్యార్థినులకు నాణ్యమైన బోధనతో పాటు భవితకు బాటలు వేసేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది. దీనిలో భాగంగా సమగ్ర శిక్షా ఆధ్వర్యంలో వృత్తి శిక్షణలు ఇస్తున్నారు. స్వయం ఉపాధి దిశగా ముందుకు సాగి, జీవితంలో ఆర్థిక స్వావలంబన సాధించేలా విద్యార్థి దశ నుంచే సన్నద్ధం చేస్తున్నారు. బాలికలూ కోర్సులు నేర్చుకోవడానికి ఆసక్తి కనబరుస్తున్నారు.

కేజీబీవీల్లో వృత్తి శిక్షణకు ప్రత్యేక తర్ఫీదు

గరివిడి కేజీబీవీ: బ్యూటీ అండ్ వెల్‌నెస్ శిక్షణ

ఒక్కో కేజీబీలో ఒక్కో కోర్సు..

● చీపురుపల్లి: ఐటీఈఎస్ ● గరివిడి: బ్యూటీ అండ్ వెల్‌నెస్ ● మెరకముడిదాం: పర్యాటక, హోటల్ మేనేజ్‌మెంట్ ● గుర్ల: టైలరింగ్ ● డెంకాడ: ఫుడ్ అండ్ బేవరేజెస్ ఇలా ఒక్కో కేజీబీవీలో ఒక్కో కోర్సులో శిక్షణ ఇస్తున్నారు. ప్రత్యేక శిక్షకులను నియమించారు. వారికి తొమ్మిదో తరగతి నుంచి ఇంటర్ వరకు నాలుగు తరగతులు నాలుగు లెవెల్స్‌గా విభజించారు. పదో తరగతి, ఇంటర్ ద్వితీయ ఏడాదిలో పబ్లిక్‌తో పాటు వృత్తి విద్యా కోర్సులకు సంబంధించిన పరీక్షలు నిర్వహిస్తారు. ఉత్తీర్ణత ధ్రువపత్రాలను ప్రభుత్వం అందజేస్తుంది. సెలవుల్లో బయట సంస్థల్లో ఇంటర్న్‌షిప్‌లు కల్పిస్తారు. స్టైపెండ్ ఇచ్చేలా చూస్తారు.

స్వయం ఉపాధికి ఊతం..

విద్యార్థినులు చదువుకునే సమయంలో పొందిన వృత్తి విద్య ధ్రువపత్రాలు రానున్న రోజుల్లో ప్రభుత్వ, ప్రైవేటు రంగాల్లో ఉద్యోగాలకు ఉపయోగపడతాయి. ప్రభుత్వం స్వయం ఉపాధి యూనిట్లకు రాయితీపై రుణాలు ఇస్తున్న నేపథ్యంలో విద్యార్థినులకు ఈ కోర్సులు ఉపయోగకరమని శిక్షకులు అంటున్నారు. శిక్షణకు అవసరమైన అన్ని పరికరాలు, యంత్రాలు సమగ్ర శిక్షా ద్వారా ఇటీవల కేజీబీవీలకు సరఫరా చేసినట్లు ఏపీసీ ఎ.రామారావు తెలిపారు.

సాధించేలా శోధించాం..

చీపురుపల్లి, న్యూస్‌టుడే: 'వికసిత్ భారత్ బిల్డథాన్' కార్యక్రమంలో భాగంగా జాతీయ స్థాయిలో విద్యా శాఖ నిర్వహించిన స్కూల్ ఇన్నోవేషన్ మారథాన్ కార్యక్రమానికి చీపురుపల్లి జడ్పీ బాలుర ఉన్నత పాఠశాల విద్యార్థులు పది ప్రాజెక్టులను రూపొందించి పంపారు. పాఠశాలలో ఉన్న ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ ప్రయోగశాలలో సాధన చేస్తున్న విద్యార్థులకు ఇటీవల నాలుగు వారాల పాటు కోర్సు నిర్వహించారు. అందులో విద్యార్థులకు స్థానిక సమస్యలను గుర్తించి.. వాటి పరిష్కారానికి ఏఐ ద్వారా ప్రాజెక్టులు రూపొందించాలని నిర్వాహకులు సూచించారు. యువత సమస్యలకు పరిష్కారం, న్యాయ సహాయం, రహదారి ప్రమాదాలు గుర్తింపు, ఉద్యోగ అవకాశాలు, నవజాతి శిశువుల ఆరోగ్యం, ఆహార భద్రత లోపాల నివారణ, ప్లాస్టిక్ నియంత్రణ తదితర అంశాలపై 20 మంది విద్యార్థులు ప్రాజెక్టులు రూపొందించి వెబ్‌సైట్‌లో పంపారు. పరిశీలించి ఉత్తమ ప్రాజెక్టులను ఎంపిక చేస్తామని ఏఐ ల్యాబ్ గైడ్ ఉపాధ్యాయుడు ఏవీఆర్డీ ప్రసాద్ తెలిపారు.

రండి.. రండి.. దయచేయండి

నేటినుంచి ఆహ్వాన నాటిక పోటీలు

విజయనగరం కంటోన్మెంట్, న్యూస్‌టుడే: నటరత్న నాటక పరిషత్తు ఆధ్వర్యంలో అమరావతి అభినయ, విజయనగరం నాటకశాల సంయుక్త నిర్వహణలో 9వ తెలుగు రాష్ట్రాల ఆహ్వాన నాటిక పోటీలు గురువారం నుంచి నిర్వహించనున్నట్లు పరిషత్తు అధ్యక్ష, కార్యదర్శిలు అభినయ శ్రీనివాస్, గెద్ద వరప్రసాద్ తెలిపారు. మూడు రోజుల పాటు నగరంలోని గురజాడ కళాభారతిలో ఇవి జరుగుతాయన్నారు. ఈ మేరకు కొత్తపేట మండపం సమీపంలోని ఆర్యసోమయాజులు స్మారక భవనంలో బుధవారం ఆహ్వాన పత్రికలు ఆవిష్కరించారు.

ప్రదర్శనలు ఇలా.. 6.11.25: సాయంత్రం 6.30 గంటలకు విశాఖపట్నం చైతన్య కళాస్రవంతి సంస్థ 'అసత్యం', రాత్రి 8 గంటలకు విజయనగరం నాటకశాల సంస్థ 'సూత్రం' నాటికల ప్రదర్శన ● 7వ తేదీ హైదరాబాద్ సిరిమువ్వ కల్చరల్ అసోసియేషన్ 'గేమ్', గుంటూరు జిల్లా కట్రపాడు ఉషోదయ కళానికేతన్ 'కిడ్నాప్' నాటికలు. ● 8వ తేదీన కరీంనగర్ చైతన్య కళాభారతి 'స్వప్నం రాల్చిన అమృతం', గోవాడ క్రియేషన్స్ 'అమ్మ చెక్కిన బొమ్మ' నాటికల ప్రదర్శన.

మొంథా ముంచినా.. మా పేర్లు తేల్చేశారు!

అర్హత ఉన్నా సాయం అందలేదని వేదన

న్యూస్‌టుడే- సంతకవిటి

మొంథా తుపాను సమయంలో ఉపాధి కోల్పోయిన చేనేత కార్మికుల కుటుంబాలకు రాష్ట్ర ప్రభుత్వం పంపిణీ చేసిన నిత్యావసర సరకులు అర్హులందరికీ అందలేదు. అర్హత ఉన్నా.. లబ్ధికి దూరమయ్యామని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కనీసం జాబితాలు తెలపకుండా ఎలా పంపిణీ చేశారో తెలియడంలేదని వాపోతున్నారు.

ఈయన సంతకవిటి గ్రామానికి చెందిన చేనేత కార్మికుడు కొనపల మహేశ్వరరావు. మందరాడ సొసైటీలో సభ్యత్వం ఉంది. వరద సహాయం అందలేదని చెబుతున్నారు. ఈ గ్రామంలోని 20 చేనేత కుటుంబాలకూ సరకులు ఇవ్వలేదు.

విజయనగరం జిల్లాలో చేనేత మగ్గం ఉన్న కుటుంబాలు 1300లకు పైగా ఉన్నాయి. ఇటీవల ప్రభుత్వం ఇచ్చిన వరద సహాయం 685 కుటుంబాలకు మాత్రమే చేనేత జౌళి శాఖ అందించింది. మిగిలిన వారికి ఇవ్వకపోవడంతో అధికారుల తీరుపై అంతా విమర్శలు గుప్పిస్తున్నారు.

● సంతకవిటి మండలం మందరాడలో 70 కుటుంబాలకు గాను 60 మందికి మాత్రమే సాయం అందించారు. ● కాకరాపల్లిలో 20 కుటుంబాలకు, మామిడిపల్లిలో 15, సురవరంలో 10, మండవకురిటిలో 18 కుటుంబాలకు సరకులు అందించలేదు. ● రాజాం, గుర్ల మండలాల్లోని పలు గ్రామాల్లోనూ ఇదే పరిస్థితి.

జాబితా పంపిస్తాం..

ప్రభుత్వం పంపిన జాబితా ప్రకారమే మొంథా తుపాను సమయంలో భృతిని కోల్పోయిన చేనేత కార్మిక కుటుంబాలకు ఆరు రకాల నిత్యావసర సరకులు అందించాం. అర్హులకు అందలేదని ఫిర్యాదులు వచ్చాయి. వివరాలు సేకరించి ప్రభుత్వానికి పంపిస్తాం. – మురళీ, చేనేత జౌళిశాఖ ఏడీ

నేడు జడ్పీ సమావేశం

విజయనగరం అర్బన్, న్యూస్‌టుడే: జిల్లా పరిషత్తు సర్వసభ్య సమావేశం గురువారం నిర్వహించనున్నట్లు సీఈవో బి.వి.సత్యనారాయణ ఒక ప్రకటనలో తెలిపారు. ఛైర్మన్ మజ్జి శ్రీనివాసరావు అధ్యక్షతన ఉదయం 11 గంటలకు సమావేశం ప్రారంభమవుతుందని. . సభ్యులు, అధికారులు హాజరుకావాలని కోరారు.

వినతులు పెండింగ్‌లో ఉంచొద్దు

విజయనగరం అర్బన్, న్యూస్‌టుడే: రెవెన్యూ సేవల కోసం అందిన వినతులు పెండింగ్‌లో ఉంటే సహించేది లేదని కలెక్టర్ రాంసుందర్ రెడ్డి స్పష్టం చేశారు. దరఖాస్తులను గడువులోగా పరిష్కరించాలని ఆదేశించారు. కలెక్టరేట్ సమావేశమందిరంలో బుధవారం రెవెన్యూ అధికారులతో నిర్వహించిన సమీక్షలో మాట్లాడుతూ ఇకపై డివిజన్ స్థాయిలో సమీక్షిస్తామన్నారు.

విజ్ఞాన పోటీ.. ప్రతిభలో మేమే మేటి

విద్యార్థులను అభినందిస్తున్న డీఈవో

విజయనగరం అర్బన్, న్యూస్‌టుడే: జిల్లా స్థాయి సైన్స్ పోటీలు బుధవారం కస్పా ఉన్నత పాఠశాలలో నిర్వహించారు. పోటీల్లో 60 మంది విద్యార్థులు పాల్గొన్నారు. వీరిలో బొండపల్లి జడ్పీహెచ్ఎస్ విద్యార్థులు ప్రదర్శించిన 'హైజీన్ ఫర్ ఆల్' ప్రాజెక్టు రాష్ట్రస్థాయికి ఎంపికైంది. షికారుగంజి ఏపీ ఆదర్శ పాఠశాల, రామచంద్రాపురం జడ్పీహెచ్ఎస్ విద్యార్థుల ప్రదర్శనలు ద్వితీయ, తృతీయస్థానంలో నిలిచాయి. విద్యార్థులను డీఈవో యు.మాణిక్యం నాయుడు, జిల్లా సైన్స్ అధికారి టి.రాజేష్ అభినందించారు.

కానిస్టేబుల్ సుమతికి సత్కారం

వంగర, న్యూస్‌టుడే: వంగర మండలం తలగాం గ్రామానికి చెందిన కిమిడి సుమతి పశ్చిమ బెంగాల్‌లో రైల్వే కానిస్టేబుల్‌గా విధులు నిర్వర్తిస్తోంది. ఇటీవల రైల్వేశాఖ మంత్రి అశ్వినీవైష్ణవ్ చేతుల మీదుగా "లైఫ్ సేవింగ్" అవార్డు అందుకున్న ఆమెపై ఇటీవల 'ఈనాడు'లో ప్రత్యేక కథనం ప్రచురితమవడంతో ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు అభినందించారు. బుధవారం స్వగ్రామం వచ్చిన సుమతిని శ్రీకాకుళం జిల్లా రణస్థలంలోని తన కార్యాలయంలో సత్కరించారు. రాష్ట్రానికి బదిలీపై వచ్చేలా సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు.

EENADU Classifieds

BUSINESS SERVICES

BUSINESS OFFER

మీకు మీరే బాస్! ఎలాంటి ఇన్వెస్ట్‌మెంట్ లేకుండా ఖాళీ సమయంలో వెల్‌నెస్ ఇండస్ట్రీలో బిజినెస్ చేస్తూ మంచి ఆదాయం అవకాశం మేము ఇస్తాము 9014039992

REAL ESTATE

PLOT FOR SALE

ఆఫర్... ఆఫర్ సేల్స్. గజంపై రూ॥ 500/- గొప్ప తగ్గింపు. VZM-VSP NH-26కు ప్రక్కన చెల్లూరు జం॥కు చేరువలో రాయపూర్ హైవేకు ప్రక్కన ఇంటి స్థలముల & 4 ఊర్లకు మధ్యలో VMRDA అప్రూవుడ్‌తో, గేటెడ్ కమ్యూనిటీ లేఅవుట్‌లో 70% బ్యాంక్‌లోన్ సౌకర్యంతో ప్లాట్లు అమ్మకమునకు కలవు. సంప్ర॥ విజయ. ✆ 9502911068.

ప్రకటన చిన్నదైనా స్పందన అతివేగం ఈనాడు క్లాసిఫైడ్స్ 5 లైన్ల ప్రకటన కేవలం 315 /- (GST 5% అదనం) మాత్రమే సంప్రదించండి: 8008597609

పంచాయితీ అప్రూవల్ 30x50 సైజ్ బిట్స్ చ॥గ॥ 5500 పార్వతీపురం మం॥ నర్సిపురం గ్రామ పంచాయితీ కారాడవలసలో సైట్స్ సేల్ ✆ 8331852489.

JOBS

వైజాగ్, SKLM, VZM జిల్లాలో ప్రముఖ సంస్థలకు స్కూల్స్‌కు అవుట్ సోర్సింగ్ & కాంట్రాక్ట్ బేస్ ద్వారా పనిచేయుటకు అటెండర్స్, రికార్డ్ అసిస్టెంట్, జూనియర్ అసిస్టెంట్, బీట్ ఆఫీసర్స్, మండల & జిల్లా కోఆర్డినేటర్లు, సెక్షన్ ఇన్‌ఛార్జ్ కావలెను. 10th, ఇంటర్ ఎని(డిగ్రీ, పీజీ) MBA, MCA చేసినవారు M/F కావలెను. జీతం:20k to 40K ✆8019264343.

ప్రైవేట్ బ్యాంక్స్ హాస్పిటల్స్ పర్మినెంట్ & కాంట్రాక్ట్/ ఔట్ సోర్సింగ్ పద్ధతిలో DEO's కంప్యూటర్ ఆపరేటర్స్ PO's ఆపరేటర్స్ బ్యాంకింగ్ క్లర్క్స్ సూపర్‌వైజర్స్ అటెండర్స్ జూ॥ రికార్డ్ Asst. GNM ANM 10th ఇంటర్ ఎనీ డిగ్రీ B.Tech PG వారు కావలెను. జీ:20 to 60k వ:18 to 42 M/F ఇంటర్వ్యూ 6,7, 8 VSP ✆ 9030022830.

ఉచిత శిక్షణ, భోజనం& వసతి సౌకర్యం & ఉద్యోగావకాశాలు గాజువాకలో, అర్హత: ITI, డిప్లమో పాస్ (పురుషులు మాత్రమే) ✆ 9573366611, 9959617457.

Tea Juices Soda చేయుటకు Boys కావలెను. వసతి, భోజనము, మంచి జీతము కలదు. ద్వారకానగర్. Ct: 8500711637.

అవుట్‌సోర్సింగ్ పద్ధతిలో పనిచేయుటకు సూపర్‌వైజర్స్, కంప్యూటర్ ఆపరేటర్స్, సెక్యూరిటీ, క్లర్క్స్, అటెండర్స్, ఫైర్& సేఫ్టీ, హెల్పర్స్. Qlf: 10th-డిగ్రీ, ITI, B.టెక్, MBA. జీ॥ 18K-28K. 9573635594, 9121044796

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్పు, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

ఖడ్గవలసలో 'గజ'గజ

గరుగుబిల్లి మండలంలోని ఖడ్గవలస ప్రాంతంలో గజరాజుల గుంపు సంచారంతో గ్రామస్థులు భయాందోళన చెందుతున్నారు. మంగళవారం రాత్రి గ్రామంలోని తోటపల్లి దారిలో కిమిడి శ్రీరామమూర్తి ఇంటి ప్రధాన గేట్లు ధ్వంసం చేశాయి. దీంతో ఈ ప్రాంత ప్రజలు రాత్రంతా హడలిపోయారు. గతంలోనూ తమ మిల్లు గేట్లు పాడుచేశాయన్నారు. అటవీశాఖాధికారులు స్పందించి ఏనుగులను అటవీ ప్రాంతానికి తరలించాలని కోరారు. – న్యూస్‌టుడే, గరుగుబిల్లి

ప్రత్యేక అవసరాల పిల్లలపై శ్రద్ధచూపాలి

పార్వతీపురం పట్టణం, న్యూస్‌టుడే: ప్రత్యేక అవసరాల పిల్లలపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని డీఈవో రాజ్‌కుమార్ కోరారు. బుధవారం ప్రభుత్వ బాలికోన్నత పాఠశాల వద్ద ఎంఈవోలకు ఒక రోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ప్రత్యేక అవసరాల పిల్లలను గుర్తించడం, కేంద్రాలకు వచ్చేలా చూడడం, ప్రభుత్వ ప్రోత్సాహం, పాఠశాలల్లో వారికి ఉన్న సౌకర్యాలు, పది, ఇంటర్ పరీక్షల సమయంలో కల్పించే రాయితీలు, అందిస్తున్న అలవెన్సులు, స్పోర్ట్స్, అంగన్‌వాడీ కేంద్రాల్లో సేవలు తదితర వాటిపై అవగాహన కల్పించాలని సూచించారు. కార్యక్రమంలో ఏపీసీ తేజేశ్వరరావు, సహిత విద్య జిల్లా సమన్వయకర్త భానుమూర్తి, ఎంఈవోలు పాల్గొన్నారు.

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు సంప్రదించండి
Cell: 80085 97609
ఈనాడు పత్రిక కోసం సంప్రదించండి
Cell: 80081 11237

లైంగిక వేధింపులన్నాడు.. రూ.లక్షలు దోచేశాడు!

సైబర్ నేరగాడి ఉచ్చులో ఉపాధ్యాయుడు

బొబ్బిలి, న్యూస్‌టుడే: 'మీరు లైంగిక వేధింపుల కేసుల్లో ఇరుక్కున్నారు. మానవ అక్రమ రవాణాలో కూడా మీరు ప్రధాన నిందితులు. ఆన్‌లైన్‌లో ఎఫ్ఐఆర్ నమోదైంది. అరెస్టుకు సిద్ధంగా ఉండండి...' అంటూ బొబ్బిలి పట్టణంలోని ఓ ఉపాధ్యాయుడిని సైబర్ నేరగాడు ఫోన్‌లో బెదిరించాడు. నాకు సంబంధం లేదని ఎంతగా చెప్పినా వినకుండా భయపెట్టాడు. మీరు ప్రభుత్వ ఉద్యోగంలో ఉన్నారు.. కేసుల్లో ఎలాంటి శిక్షలు ఉంటాయో తెలియదా? అంటూ గర్జించాడు. తప్పు చేయకపోయినా పరువు పోతుందని ఆ మాస్టారు తలవంచారు. ఆ బలహీనతను అలుసుగా చేసుకుని దఫదఫాలుగా రూ.22.80 లక్షలు మళ్లించేశాడు. ఈ ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది.

సెప్టెంబరు 11న సైబర్ నేరగాడు తొలి ఫోన్ కాల్ చేశాడు. కేసుల నుంచి బయట పడాలంటే కొంత ఖర్చవుతుందని నమ్మబలికాడు. తొలుత రూ.80 వేలు.. తర్వాత రూ.3 లక్షలు.. ఇలా రూ.22.80 లక్షల వరకు పలు రకాల ఖాతాల్లోకి నగదు వేయించుకున్నాడు. అక్టోబరు 20 వరకు ఇది కొనసాగింది. ఇంకా డిమాండ్ చేస్తుండడంతో తేరుకున్న మాస్టారు పది రోజుల కిందట పోలీసులను ఆశ్రయించారు. ఈ విషయమై సీఐ సతీష్ కుమార్ మాట్లాడుతూ.. కేసు నమోదు చేసి అన్ని కోణాల్లో దర్యాప్తు చేస్తున్నామన్నారు.

భక్తుడిగా వెళ్లాడు.. బంగారంతో ఉడాయించాడు

బొబ్బిలి గ్రామీణం, న్యూస్‌టుడే: భక్తుడిగా ఆలయానికి వెళ్లిన ఓ దుండగుడు.. ఏకంగా అమ్మవారి ఆభరణాలే చోరీచేశాడు.. ఈ ఘటన బొబ్బిలి మండలంలో చోటుచేసుకుంది. పోలీసుల వివరాల ప్రకారం.. బుధవారం ఉదయం 11 గంటల సమయంలో గుర్తుతెలియని వ్యక్తి పిరిడిలోని రమణ ఆశ్రమం శాంకరి పీఠం గణేశ జ్ఞాన మందిరంలోకి వచ్చి మంత్రాలు చదవడం ప్రారంభించాడు. పూజలు ముగించినవారు బయటకు వెళ్లిపోయారు. ఆ సమయంలో సదరు వ్యక్తి అమ్మవారి మెడలో మూడు తులాల బంగారు గొలుసు, శతమానాలు దొంగిలించి పరారయ్యాడు. నిర్వాహకురాలు నీరజాకుమారి ఫిర్యాదు మేరకు ఎస్సై రమేష్ కేసు నమోదు చేసిన దర్యాప్తు చేస్తున్నారు.

నాడు తమ్ముడు... నేడు అన్న

రోడ్డు ప్రమాదంలో కబళించిన మృత్యువు

ఆకాష్ (పాతచిత్రం)

విజయనగరం నేరవార్తా విభాగం, న్యూస్‌టుడే: ఆ కుటుంబాన్ని రోడ్డు ప్రమాద రూపంలో మృత్యువు వెంటాడింది. అయిదేళ్ల వ్యవధిలో అన్నదమ్ములిద్దరూ దుర్మరణం పాలయ్యారు. ఇద్దరు మగ బిడ్డలూ దూరమై ఆ దంపతులు కన్నీరుమున్నీరవుతున్నారు. నగరంలోని పూల్‌బాగ్ ప్రాంతానికి చెందిన కార్పెంటర్ గౌరీశంకర్, రమాదేవి దంపతులకు ముగ్గురు సంతానం. అందులో పెద్ద కుమారుడు అభి అలియాస్ ఆకాష్. రెండో సంతానం అమ్మాయి కారుణ్య. మూడో బిడ్డ అహ్లాద్. అభి పాలిటెక్నిక్ చదువుతున్నాడు. మంగళవారం స్నేహితులతో కలిసి ఫొటో షూట్ కోసం గొట్లాం వైపు ద్విచక్ర వాహనంపై వెళ్తుండగా మరో ద్విచక్ర వాహనం ఢీకొని తీవ్రంగా గాయపడ్డాడు. ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతూ బుధవారం మృతిచెందాడు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు బొండపల్లి ఎస్సై యు.మహేష్ తెలిపారు. అయిదేళ్ల కిందట ఇంటి దగ్గరలోనే పూల్‌బాగ్ కూడలిలో రోడ్డు దాటుతున్న అభి తమ్ముడు అహ్లాద్(5)ను గుర్తుతెలియని వాహనం ఢీకొట్టింది. తీవ్రంగా గాయపడిన అహ్లాద్ ఇలానే చికిత్స పొందుతూ చనిపోయాడు.

చికెన్ ధరలు

రకం	(బ్యాగ్)లైవ్	డ్రెస్‌డ్	స్కిన్‌లెస్
బ్రాయిలర్	125	220	230

పర్యాటక వీధుల్లో వెదురు వేదికలు

సాలూరు గ్రామీణం, న్యూస్‌టుడే: శిఖపరువు, దళాయివలస సాలూరు మండలంలోని మనసుదోచే జలపాతాలు. పెద్దసంఖ్యలో పర్యాటకులు వారంతాల్లో ఇక్కడకు తరలివస్తుంటారు. కానీ అటువంటి జలపాతాల వద్ద ఇప్పటి వరకు ఎటువంటి సౌకర్యాలు లేవు. మూడేళ్ల క్రితం శిఖపరువుకు బీటీ రోడ్డు వేశారు. ఇటీవల కలెక్టర్ ఆదేశాలతో దళాయివలసకు మట్టి రోడ్డు మరమ్మతులు చేశారు. దీంతో జలపాతాల వద్ద ఇప్పుడు కొత్త అందాలు కనిపిస్తున్నాయి. స్థానికులు ముందుకు వచ్చి తమ ప్రాంతం మరింత అందంగా కనిపించాలన్న ఉద్దేశంతో శ్రమదానం చేశారు.

దళాయివలస జలపాతం వద్ద దుకాణాలు

వ్యూపాయింట్ నిర్మాణం

స్థానికుల కష్టమే అంతా..

ఎటువంటి ఖర్చు లేకుండా స్థానిక యువకులు ముందుకువచ్చి వెదురు సాయంతో నిర్మాణాలు చేపట్టారు. రాళ్ల మధ్య కర్రలతో చిన్నపాటి వంతెనలు, వ్యూ చూసేందుకు ఎత్తైన నిర్మాణం(వ్యూపాయింట్), కుర్చీలు, బల్లలు చేశారు. వెదురు కర్రలతో చేసిన ఆర్చీలు అందరినీ ఆకట్టుకుంటున్నాయి. జలపాతాల వద్ద మహిళలు దుస్తులు మార్చుకునేందుకు ప్రత్యేక గదిని ఏర్పాటు చేశారు. స్థానికులు దుకాణాలను కూడా ఏర్పాటు చేసుకున్నారు. వీటిని త్వరలో ప్రారంభించనున్నారు. డీఆర్‌డీఏ పీడీ సుధారాణి ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నారు. త్వరలో దుకాణాలను ప్రారంభించనున్నట్లు ఆమె తెలిపారు.

(c) eenadu

పాలకొండ రోడ్డు కూడలి వద్ద..

సామూహిక పూజల్లో మహిళలు

ధ్వజస్తంభం వద్ద దీపాలు వెలిగిస్తున్న భక్తులు

వైభవంగా దీపోత్సవం

పార్వతీపురం పురపాలక, గ్రామీణం, సీతానగరం, బలిజిపేట, సాలూరు, పాచిపెంట, పాలకొండ గ్రామీణం: కార్తిక పౌర్ణమిని భక్తులు బుధవారం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఉదయం ఆలయాల్లో ప్రత్యేక పూజలు చేశారు. అఖండ దీపారాధన చేశారు. హనుమాన్ కూడలిలో మహిళలు దీపోత్సవం నిర్వహించారు. ★ ఎమ్మార్‌నగరం కోటదుర్గ కోవెలలో దీపాలు వెలిగించారు. ఆర్యాపేటలో గజలక్ష్మి విగ్రహాన్ని అలంకరించారు. ★ సీతానగరం మండలం బూర్జలోని లక్ష్మీనరసింహ ఆలయంలో సామూహిక దీపారాధన నిర్వహించారు. ★ బలిజిపేట మండలంలోని చిలకలపల్లి భ్రమరాంబ సమేత మల్లికార్జున స్వామి, తుమరాడ శివాలయంలో లక్షదీపారాధన, జ్వాలాతోరణాన్ని వెలిగించారు. ★ పాచిపెంటలో అయ్యప్ప శివ స్వాములు తిరువీధి నిర్వహించారు. పాలకొండ నక్కలపేట, ఆంజనేయనగర్, అన్నవరం కూడలిలోని శివాలయంలో జ్వాలాతోరణం నిర్వహించారు. కాశీ విశ్వేశ్వరాలయంలో పూజలు చేశారు.



పాచిపెంటలో స్వాముల తిరువీధి

కుమరాడ శివాలయంలో దీపోత్సవంలో పాల్గొన్న భక్తులు

అణువణువూ పరీక్ష.. వైద్యులతో సమీక్ష!

పాలకొండ, గ్రామీణం: పాలకొండ ప్రాంతీయాసుపత్రిని సెంట్రల్ టీం సభ్యులు దీపక్ శర్మతో పాటు మరో నలుగురు బుధవారం పరిశీలించారు. ఆసుపత్రి వైద్యులు, సిబ్బందితో సమీక్షించారు. డీసీహెచ్‌ఎస్ జి.నాగభూషణరావు పలు వివరాలను తెలియజేశారు. ఓపీకి వస్తున్న రోగులు, ప్రసవాలు, రక్తనిల్వ, డయాలసిస్ కేంద్రం పనితీరును సభ్యులు తెలుసుకున్నారు. గర్భిణులకు అందిస్తున్న సేవలపై ఆరా తీశారు. అనంతరం అరదలిలో పర్యటించారు.

పాలకొండ ఆసుపత్రి డీపీ విభాగాన్ని పరిశీలిస్తున్న సభ్యులు

ముఖం కడుక్కో.. క్షేమంగా గమ్యం చేరుకో

పార్వతీపురం పట్టణం, న్యూస్‌టుడే: జిల్లాలో రోడ్డు ప్రమాదాల నియంత్రణకు పోలీసులు ప్రత్యేక దృష్టిసారించారు. ఇటీవల చోట్ల చేసుకున్న ఘటనల నేపథ్యంలో రాత్రి, వేకువజామున వాహనాలు నడిపే చోదకులను అప్రమత్తం చేస్తున్నారు. ఎస్పీ ఆదేశాల మేరకు ప్రమాదాలు చోటుచేసుకోకుండా ముందస్తు చర్యల్లో భాగంగా మంగళవారం అర్ధరాత్రి తనిఖీలు నిర్వహించారు. చోదకులను వాహనం పైనుంచి కిందికి దింపి దగ్గరుండి ముఖం కడిగించి, క్షేమంగా వెళ్లాలంటూ అవగాహన కల్పించారు. అంతర్రాష్ట్ర సర్వీసు బస్సులు, కార్లు, ఇతర వాహనాలను క్షుణ్ణంగా తనిఖీలు చేశారు. ప్రతి ఒక్కరు తప్పనిసరిగా లైసెన్సు పొంది ఉండాలని, జాగ్రత్తలు పాటించాలని పోలీసులు సూచించారు.

ప్రధాన రహదారిలో చోదకుడికి ముఖం కడిగిస్తున్న పోలీసులు

నిష్పక్షపాతంగా విధుల నిర్వహణ

మాట్లాడుతున్న ఎస్పీ మాధవరెడ్డి

పార్వతీపురం పట్టణం, న్యూస్‌టుడే: పోలీసులు విధి నిర్వహణలో ప్రజలకు జవాబుదారీగా ఉంటూ సేవలు అందించాలని ఎస్పీ మాధవరెడ్డి సూచించారు. అనంతపురం పోలీసు శిక్షణ కళాశాల, గ్రేహౌండ్స్‌లో శిక్షణ పూర్తి చేసుకుని, ప్రాక్టికల్ శిక్షణ కోసం జిల్లాకు వచ్చిన ప్రొబేషనరీ ఏపీఎస్ ఆర్ఎస్సైలు 37 మంది బుధవారం ఎస్పీని మర్యాద పూర్వకంగా కలిశారు. మావోయిస్టు ప్రభావిత ప్రాంతాల పరిధిలోని స్టేషన్లలో నిర్వర్తించాల్సిన విధులను ఆయన వారికి వివరించారు. విధి నిర్వహణలో నిష్పక్షపాతంగా ఉండాలన్నారు. ఏఆర్ డీఎస్పీ థామస్‌రెడ్డి, ఏఆర్ ఆర్ఐలు నాయుడు, రాంబాబు, సిబ్బంది పాల్గొన్నారు.

వైద్య సేవలు.. సంక్షేమ పథకాలపై ఆరా

భామిని, కురుపాం గ్రామీణం: జిల్లాలోని గ్రామీణ, గిరిజన ప్రాంతాల్లో అందుతున్న వైద్య సేవలపై కేంద్ర వైద్య బృందం సభ్యులు భవాని సింగ్, అంబర్ శర్మ సంతృప్తి వ్యక్తం చేశారు. బుధవారం భామిని మండలంలోని బత్తిలి పీహెచ్‌సీని ఆకస్మికంగా సందర్శించి, పరిశీలించారు. ఈపీహెచ్‌సీ పరిధిలోని పలువురు టీబీ రోగులకు పౌష్టికాహార కిట్లను అందజేశారు. బత్తిలి జడ్పీహెచ్ఎస్ పాఠశాలను సందర్శించి విద్యార్థుల హెల్త్ స్క్రీనింగ్ పరీక్షలు పరిశీలించారు. టీబీ రాష్ట్ర కన్సల్టెంట్ ప్రశాంత్, సూపరింటెండెంట్ సందీప్, వైద్యశాఖ ప్రోగ్రాం అధికారులు వినోద్, కౌశిక్, రవీంద్ర, దామోదర్ పాల్గొన్నారు. ❖ అనంతరం వారు కురుపాం సీహెచ్‌సీలో తనిఖీలు నిర్వహించారు. వైద్య సేవలు అందుతున్న తీరుపై తనిఖీలు నిర్వహిస్తున్నామన్నారు.

థింసా నృత్య కళాకారులతో కేంద్ర వైద్య బృందం

నిర్లక్ష్యం ఎత్తిపోస్తున్నారు!

న్యూస్‌టుడే, కురుపాం గ్రామీణం

తక్కువ ఖర్చుతో బీడు భూములను సస్యశ్యామలం చేయాల్సిన ఎత్తిపోతల పథకాలు అలంకారప్రాయంగా మారుతున్నాయి. ఇవి చిన్న మరమ్మతులకు గురైనా బాగు చేయడం లేదు. గత ఐటీడీఏ వైభవ పాలనలో వీటి నిర్వహణ సరిగా లేక మొత్తం పథకాలు మూలకు చేరాయి. దీనికి కొత్త వాటి కోసం చేసిన ప్రతిపాదనలు సైతం పట్టాలెక్కడం లేదు. దీని పరిధిలోని రైతులు సాగునీటికి అవస్థలు పడుతున్నారు.

నీటి వనరులకు ఎగువ, దిగువ ప్రాంతాల్లోని చిన్న, సన్నకారు, గిరిజన రైతులకు సాగునీటిని అందించాలనే ముఖ్యోద్దేశంతో ప్రభుత్వాలు గతంలో పలు ప్రాంతాల్లో ఎత్తిపోతల పథకాలను నిర్మించింది. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా 22కు పైగా ఈ పథకాలు ఉండగా, వాటి ద్వారా సుమారు 5,233 ఎకరాలకు నీరందించాలనేది రాష్ట్ర జలవనరుల శాఖ లక్ష్యం. అయితే వీటిలో చాలా వరకు పథకాలు పనిచేయడం లేదు.

సప్పగొర్రిలో నిరుపయోగంగా ఎత్తిపోతల పథకం

ఇదీ పరిస్థితి..

❖ కురుపాం మండలం సప్పగొర్రిలో ఏర్పాటు చేసిన ఎత్తిపోతల పథకం పరిధిలో సుమారు 150 ఎకరాల ఆయకట్టు ఉంది. ఇక్కడ యంత్రాలు పాడైపోవడంతో ఉపయోగకరంగా చుక్క నీరందడం లేదు. దీనితోపాటు పథకం సమీపంలో దట్టంగా పనికిరాని మొక్కలు మొలిచాయి. పైపులు సైతం రోజురోజుకూ పాడైపోతున్నాయి. దీంతో ఆ ప్రాంత గిరిజన రైతులు అంతా సాగుకు వర్షాధారంపై ఆధార పడుతున్నారు.

❖ తోటపల్లి కాలువపై మూడుచోట్ల లిఫ్ట్ ఇరిగేషన్ పథకాలకు అనుమతులు వచ్చాయి. ప్రస్తుతం సర్వేస్థాయిలో ఉంది. ఇవి నిర్మాణాలు జరిగితే వీటి ద్వారా సుమారు 8 వేల ఎకరాలకు నీరందించాల్సి ఉంది. నాగూరు వద్ద 2,625, తోటపల్లి వద్ద 2,649, చింతలబెలగాం వద్ద 2,726 ఎకరాలకు నీరందించడానికి వీటిని నిర్మించాల్సి ఉంది.

❖ కురుపాం మండలంలోని గుమ్మిడిగెడ్డ, తాటిలువాయిగెడ్డ, సాలూరు, బలిజిపేట మండలాల్లోని సువర్ణముఖి నదులపై పథకాల నిర్మాణానికి అనుమతుల కోసం అధికారులు జల వనరుల శాఖకు ప్రతిపాదనలు చేశారు. వీటిని నిర్మించాలని నిర్ణయించారు. ఇవి అందుబాటులోకి వస్తే మరో 5 వేల ఎకరాలు సస్యశ్యామలం అవుతుంది.

మరమ్మతులు, నిర్మాణాలకు నోచుకోని సాగునీటి పథకాలు

ప్రతిపాదనలు పంపించాం..

కొత్త వాటితోపాటు, అనుమతులు వచ్చిన వాటికి, పథకాల మరమ్మతులకు గురైన వాటికి నిధుల కోసం ప్రతిపాదనలు పంపించాం. ప్రభుత్వం నుంచి అనుమతి రాగానే పనులు చేపడతాం. రైతు సంఘాలు బాగున్న చోట పథకాల నిర్వహణ బాగుంది. దీనిపై మిగతా వారికి అవగాహన కల్పిస్తాం.
– రవికుమార్, డీఈఈ, నీటిపారుదల శాఖ

అధ్వానంగా ఉన్న పైపులు

మీ సమస్యా..? మీకు తోడుగా (10 AM TO 1 PM)

పార్వతీపురం	- 8008566244
పాలకొండ	- 8008574299
సాలూరు	- 8008786820
కురుపాం	- 9849044696

?: చినబొండపల్లి ఎస్సీ కాలనీలో నూతన అంగన్వాడీ కేంద్ర భవనాన్ని నిర్మించాలి. - శంకరయ్య, చినబొండపల్లి ★ నూతన భవన నిర్మాణానికి ప్రతిపాదిస్తాం. - విజయ గౌరి, ఐసీడీఎస్ పీవో – న్యూస్‌టుడే, పార్వతీపురం గ్రామీణం

?: వంతరాం-గోపాలపల్లి మార్గంలో కొండ సమీపంలో మలుపు వద్ద హెచ్చరిక బోర్డులు, సూచిక ఏర్పాటు చేయాలి. - వడాల ఈశ్వర రావు, వంతరాం ★ చర్యలు తీసుకుంటాం. - నాగభూషణరావు, ఏఈ -న్యూస్‌టుడే, బలిజిపేట

?: పాలకొండ పట్టణంలో పడమ రహదారి గుంతలమయంగా ఉంది. -వాసుదేవరావు, వ్యాపారి ★ పరిశీలించి చర్యలు తీసుకుంటాం. - దేవిశరత్‌ప్రసాద్, నగర పంచాయతీ ఏఈ -న్యూస్‌టుడే, పాలకొండ గ్రామీణం

వేతన బకాయిలు చెల్లించాలి

కలెక్టరేట్ (ప్రాంగణం): ఉపాధి పథకంలో పనిచేస్తున్న సాంకేతిక సహాయకుల సమస్యలను పరిష్కరించాలని ఆ సంఘ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు శ్రీనివాసరావు, రామకృష్ణలు కోరారు. పీడీ రామచంద్రరావుకు వినతిపత్రాన్ని అందించారు. మూడు నెలల వేతనాలు పడలేదన్నారు. అడ్మిన్ నుంచి చెల్లించేలా చర్యలు తీసుకోవాలన్నారు.

నిరుపయోగంగా సముదాయం

పెదభోగిల, చినభోగిల, తామరకండి, జోగింపేట, కేఎస్.పురాల్లో సామూహిక మరుగుదొడ్ల నిర్మాణానికి 2017లో ప్రభుత్వం నిధులు మంజూరు చేసింది. పెదభోగిలలో కన్నయ్య చెరువు సమీపంలో నిర్మించగా.. ప్రారంభానికి నోచుకోలేదు. తామరకండిలో సువర్ణముఖి నదికి వెళ్లే మార్గంలో చేపట్టిన సముదాయం పనులు సగంలో ఆగాయి. మిగిలిన చోట్ల ఇప్పటివరకు ప్రారంభించలేదు. మరుగుదొడ్ల నిర్మాణానికి చర్యలు తీసుకుంటామని ఏఈ పవన్‌కుమార్ తెలిపారు. – న్యూస్‌టుడే, సీతానగరం

అటు ముప్పు.. ఇటు ఆటపాటలు

గరుగుబిల్లి మండలం పెదగుడబ, కారివలస ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలల పూర్వ భవనాలు శిథిలావస్థకు చేరి ప్రమాదకరంగా ఉన్నాయి. చిన్న వర్షాలకు నీరు కారుతున్నాయి. మరోవైపు విద్యార్థులు అక్కడే ఆటలు ఆడుతున్నారు. ఏ ప్రమాదం సంభవిస్తుందోనని ప్రజలు భయాందోళన చెందుతున్నారు. తల్లిదండ్రుల ఫిర్యాదుతో పాడైన పాఠశాలల భవనాలపై ఇంజినీర్లకు నివేదిక పంపించామని ఏంఈవో కొండలరావు తెలిపారు.
– న్యూస్‌టుడే, గరుగుబిల్లి గ్రామీణం

ఇక్కడ కర్రలే ఆధారమండి

కురుపాం మండలంలోని పలు గ్రామాల్లో కుళాయిల వద్ద సిమెంటు దిమ్మెలు లేకపోవడంతో నీరు పట్టేందుకు ఇబ్బందులు ఎదురవుతున్నాయి. సమస్యలను దృష్టిలో ఉంచుకొని కుళాయి పైపులకు స్థానికులు ఇలా కర్రలను ఆధారంగా ఏర్పాటు చేశారు. నీరు బయటకు వెళ్లే పరిస్థితి లేక పరిసరాలు అధ్వానంగా మారుతున్నాయి. ఎంపీడీవో జె.ఉమామహేశ్వరి వద్ద ప్రస్తావించగా పరిశీలించి, కుళాయిల వద్ద దిమ్మెలు నిర్మిస్తామని చెప్పారు.
– న్యూస్‌టుడే, కురుపాం గ్రామీణం

కనుమరుగయ్యాయ్!

పాలకొండ మండలం గోపాలపురంలో నిర్మించిన సామూహిక మరుగుదొడ్లు కనుమరుగయ్యాయి. గ్రామీణుల కోసం 35 మరుగుదొడ్లను ఏడేళ్ల కిందట ఒకేచోట నిర్మించారు. నీటి సౌకర్యం కల్పించకపోవడంతో నిరుపయోగంగా మారాయి. గతంలో వీరి పేరున మరుగుదొడ్లు నిర్మించిన కారణంగా వ్యక్తిగత నిర్మాణాలు కావడం లేదు. దీంతో అవి వినియోగించలేక, కొత్తవి నిర్మించుకోలేక ఇబ్బందులు పడుతున్నారు. అధికారులకు చెప్పి సమస్య పరిష్కరిస్తామని సర్పంచి జగదీశ్ తెలిపారు. –న్యూస్‌టుడే, పాలకొండ గ్రామీణం

సంక్షేమమే కూటమి లక్ష్యం

గరుగుబిల్లి గ్రామీణం: తోటపల్లి జలాశయంలో ఎమ్మెల్యే జగదీశ్వరి బుధవారం చేపపిల్లల్ని విడిచిపెట్టారు. నాగావళి నీటికి ఎమ్మెల్యే పసుపు, కుంకుమతో పూజలు చేశారు. సీఎం చంద్రబాబు మత్స్యకారుల ఉపాధి కల్పనకు పథకాలు ప్రవేశపెట్టడం అభినందనీయమని ఈ సందర్భంగా ఆమె తెలిపారు. త్వరలో చెరువుల్లో కూడా చేపపిల్లల పెంపకానికి ప్రతిపాదనలు పంపించాలని ఆ శాఖ డీఎఫ్‌వో సంతోష్‌కు సూచించారు. ఎంపీపీ రామారావు, స్వామి పాల్గొన్నారు.

తోటపల్లి జలాశయంలోకి చేపపిల్లలు వదులుతున్న ఎమ్మెల్యే

PUBLIC NOTICE

Under the instructions of my client M/S SHRIRAM FINANCE LIMITED, Parvathipuram Branch, Parvathipuram Manyam District, I issue the following notice to general public. My client intends to grant loan to Mr. PATNANA PREM KUMAR S/o Late P Venkata Ramana by keeping the below mentioned schedule property as security by way of Registered Mortgage. As such if any one have any claims, charges, mortgages Sale Agreements, Court Attachments, Court disputes etc., shall be informed to the address mentioned below in-writing within seven days from the date of this notices. Otherwise, later objections will not bind my client in this regard.

SCHEDULE OF THE PROPERTY

Erstwhile Vizianagaram District, Presently Parvathipuram Manyam District, ParvathipuramMunicipal Area, Parvathipuram village, 18th ward, 28th block, Soouthern side of road adjacent to Soundarya Theater, covered by S. No.396-2part, site measuring East to West on Northern side 28.5 feet, Southern side 23.9 feet average 26.2 feet or 7.99 meters and North to South 47 feet or 14.33 meters totaling 136.82 Sq. yards or 114.93 sq. meters of vacant site nearby D. No.28-1-59 is bounded by: EAST:Vacant site of Pathiwada Guru Naidu etc.,; SOUTH:Remaining site of vendor; WEST: 25 feet wide road ;NORTH :Remaining site of vendor

KODURI SREENIVASA RAO
SMT. SIVA KUMARI JALADI
Advocates,
S-2, Bharat Apartments, Seethammadhara, Visakhapatnam-13.
Visakhapatnam Mobile No.9885166648
Dt.05.11.2025 Mail: sreenivaskoduri@gmail.com

అవీ..ఇవీ..అన్నీ

బాల్య వివాహాల నియంత్రణ అందరి బాధ్యత

పార్వతీపురం పట్టణం, పురపాలక: బాల్య వివాహాల నియంత్రణ అందరి బాధ్యత అని భాజపా జిల్లా అధ్యక్షుడు శ్రీనివాసరావు అన్నారు. బాల్య వివాహాల కోసం అప్ హోల్డ్ ఎన్జీవో ప్రచారరథాన్ని ఆయన జెండా ఊపి ప్రారంభించారు. లయన్సు అధ్యక్షుడు చలపతిరావు సూచించారు.

సామాజిక కార్యక్రమాలు విస్తృతం చేయాలి

పార్వతీపురం పట్టణం: జిల్లాలో సామాజిక కార్యక్రమాలను విస్తృతం చేయాలని కలెక్టరు ప్రభాకరరెడ్డి అన్నారు. బుధవారం నిరాశ్రయుల వసతి గృహంలో ఏపీడబ్ల్యూజేఎఫ్ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా అన్నదానం చేశారు. నిరాశ్రయులకు దుస్తులు, దుప్పట్లు అందజేశారు.

కార్యదర్శి సస్పెన్షన్

పాచిపెంట, న్యూస్‌టుడే: మండలంలోగల పాచిపెంట స్వర్ణ పంచాయతీ పోర్టల్‌లో పన్నుల వివరాల నమోదులో అలసత్వం వహించిన గ్రామ పంచాయతీ కార్యదర్శి జి.దీపక్‌ను జిల్లా కలెక్టర్ సస్పెండ్ చేసినట్లు ఎంపీడీవో పాత్రో తెలిపారు.

ఎర్రన్నగుడి దుకాణాల్లో చోరీ

గరుగుబిల్లి గ్రామీణం: ఎర్రన్నగుడి వద్ద మూడు దుకాణాల్లో చోరీ జరిగింది. బాధితుడు గణేష్ వివరాల ప్రకారం.. మంగళవారం రాత్రి ఆటోమొబైల్, బైక్ మెకానిక్, కళ్లద్దాల దుకాణాల షట్టర్లను దొంగలు ఇనుపరాడ్లతో వంచి విలువైన సామగ్రి చోరీకి పాల్పడినట్లు తెలిపారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై ఫక్రుద్దీన్ తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి గాయాలు

కోటబొమ్మాళి: జాతీయ రహదారిపై ఎత్తురాళ్లపాడు-పెద్దబమ్మిడిల మధ్య బుధవారం బైకులు ఢీకొన్న ఘటనలో ఇద్దరు యువకులు గాయపడినట్లు ఎన్‌హెచ్ అంబులెన్స్ సిబ్బంది తెలిపారు. పాలకొండకు చెందిన రాజేష్, ప్రణీత్ విజయనగరంలో చదువుతున్నారు. వీరు ద్విచక్ర వాహనంపై నరసన్నపేట-కోటబొమ్మాళి మార్గంలో వస్తుండగా ఎదురుగా వస్తున్న బైకు ఢీకొనడంతో గాయపడ్డారు. చికిత్స కోసం శ్రీకాకుళం తరలించారు.

గిరిజనులకు ప్రాధాన్యత ఇవ్వాలి

సీతంపేట: ఎన్టీఆర్ సాహస ఉద్యాన పార్కులో ఫుడ్ స్టాల్స్ ఏర్పాటుకు, పర్యాటకులను వివిధ ప్రాంతాలకు తీసుకెళ్లేందుకు గిరిజన నిరుద్యోగ అభ్యర్థులకు ప్రాధాన్యం ఇవ్వాలని సీతంపేట ఆదివాసీ ఐకాస అధ్యక్షుడు శ్రీనివాసరావు డిమాండు చేశారు. వీటికి సంబంధించి దరఖాస్తుల స్వీకరణకు ఐటీడీఏ పీవో పేరిట ఇచ్చిన ప్రకటనలో గిరిజన అభ్యర్థుల విషయాన్ని ప్రస్తావించకపోవడం సరికాదన్నారు.

హక్కులు పక్కాగా అమలు చేయాలి

గుమ్మలక్ష్మీపురం: షెడ్యూల్డ్ ప్రాంతంలో గిరిజనులకు కల్పించిన హక్కులను పక్కాగా అమలు చేయాలని ఆదివాసీ భారత్ మహాసభ జిల్లా కన్వీనర్ బి.రమణమూర్తి డిమాండు చేశారు. ఎల్విన్‌పేటలో నిరాహార దీక్ష చేపట్టారు. గిరిజనులకు కల్పించిన హక్కులను కాలరాస్తున్నారని, అక్రమ నిర్మాణాలు చేపడుతున్నారని ఆరోపించారు. సీపీఐ జిల్లా కార్యదర్శి జీవన్న, నాయకులు సూరయ్య, మోహనరావు ఉన్నారు.

మొంథా నివేదిక సిద్ధం

వీరఘట్టం, న్యూస్‌టుడే: మొంథా తుపాను ప్రభావంతో కురిసిన వర్షాలకు దెబ్బతిన్న పంటల వివరాలను వ్యవసాయశాఖ సిద్ధం చేసింది. క్షేత్రస్థాయిలో పంట నష్టాలను పరిశీలించి అంచనా వేశారు. 33 శాతం కన్నా ఎక్కువ దెబ్బతిన్న పంటల వివరాలతో నివేదిక తయారు చేశారు. వరి 263, పత్తి 8.8, జొన్న 21 హెక్టార్లలో పంటలకు నష్టం కలిగినట్లు అధికారులు గుర్తించారు. నష్టపోయిన రైతుల నుంచి అవసరమైన ధ్రువపత్రాలను తీసుకున్నారు.

కౌలు కర్షకుల కష్టం..: కౌలు రైతులు ఎకరానికి సుమారు రూ.25,000 వరకు కౌలు చెల్లించాల్సి ఉంటుంది. వ్యవసాయ పెట్టుబడులకు అప్పులు చేశారు. ఒక పక్క అప్పుల భారం, మరో వైపు కౌలు చెల్లించలేని పరిస్థితుల మధ్య కర్షకులు సతమతమవుతున్నారు. ప్రభుత్వం తగిన న్యాయం చేయాలని పలువురు కోరుతున్నారు.

గడగమ్మ గ్రామంలో తుపానుకు నేలమట్టమైన వరి పంట

ఆత్మరక్షణ శిక్షణ వినియోగించుకోండి

పార్వతీపురం పట్టణం: ఆత్మస్థైర్యం పెంపొందించే ఆత్మ రక్షణ విద్య శిక్షణ పొందే అవకాశాన్ని బాలికలు వినియోగించుకోవాలని రుద్రమదేవి సెల్ఫ్ డిఫెన్స్ అకాడమీ రాష్ట్ర బృందం సభ్యులు అన్నారు. వారు రాణి లక్ష్మీబాయి ఆధ్వర్యంలో బుధవారం బాలికోన్నత పాఠశాలను సందర్శించారు. ఎంఈవోలతో సమావేశమై వీటి శిక్షణ కోసం ప్రత్యేక పీరియడ్లను కేటాయించాలని కోరారు. ప్రభుత్వ ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న ఈ కార్యక్రమానికి సహకారం అందించాలని సమగ్ర శిక్ష ఏపీసీ తేజేశ్వరరావు కోరారు.

రాష్ట్ర బృందంతో జిల్లా శిక్షకులు

ప్రజా సమస్యలపై దృష్టిసారించాలి

భామిని, న్యూస్‌టుడే: కూటమి ప్రభుత్వం నిరంతరం ప్రజా సమస్యలపై దృష్టి సారిస్తూ పని చేస్తోందని పాలకొండ ఎమ్మెల్యే నిమ్మక జయకృష్ణ పేర్కొన్నారు. బుధవారం దిమ్మిడిజోల గ్రామ పంచాయతీ కార్యాలయాన్ని ఆయన చేతుల మీదుగా శంకుస్థాపన చేశారు. అర్హులకు పథకాలు అందేలా చూడాల్సిన బాధ్యత గ్రామ, మండల స్థాయి నాయకులపై ఉందని సూచించారు. అనంతరం లివిరి గోపీనాథ రాధారాణి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.

జిల్లా సాధనకు కేంద్రమంత్రికి వినతి

పాలకొండ గ్రామీణం, న్యూస్‌టుడే: పాలకొండ డివిజన్‌ను జిల్లాగా ఏర్పాటు చేయాలని కేంద్రమంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడుకు సాధనసమితి నాయకులు బుధవారం వినతిపత్రం అందజేశారు. శ్రీకాకుళంలో మంత్రి కార్యాలయంలో తెదేపా పాలకొండ నియోజకవర్గ బాధ్యురాలు పి.భూదేవి ఆధ్వర్యంలో జిల్లా సాధన సమితి నాయకులు మంత్రిని కలిశారు. పార్వతీపురం మన్యం జిల్లాలో చేర్చడం ద్వారా పాలకొండ నియోజకవర్గానికి తీరని అన్యాయం జరిగిందన్నారు. ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లాలని విన్నవించారు.

మంత్రికి వినతిపత్రం అందజేస్తున్న సాధనసమితి నాయకులు

రాష్ట్రస్థాయి సైన్సు డ్రామాకు ఎంపిక

పార్వతీపురం పట్టణం, సీతానగరం: రాష్ట్రస్థాయి సైన్సు డ్రామా పోటీలకు సాలూరు మండలం ఎం.మామిడిపల్లి విద్యార్థులు ఎంపికయ్యారు. బుధవారం సీతానగరం జడ్పీ ఉన్నత పాఠశాలలో జిల్లా స్థాయి పోటీలు జరగగా 20మంది పాల్గొన్నారు. ఎం.మామిడిపల్లి పాఠశాల విద్యార్థులు విజేతగా నిలిచారు. విశ్వేశ్వరయ్య ఇండస్ట్రియల్ అండ్ టెక్నాలజీ మ్యూజియం బెంగళూరు ఆధ్వర్యంలో పోటీలు జరిగాయి. డీఈవో రాజ్‌కుమార్ అభినందించారు.



పోటీలో పాల్గొన్న విద్యార్థులు

నాటిక పోటీలు విజయవంతం చేయాలి

జియ్యమ్మవలస: ఉభయ తెలుగు రాష్ట్రాల స్థాయిలో మండలంలోని మేరంగిలో నిర్వహించనున్న నాటిక పోటీలను విజయవంతం చేయాలని మేరంగి నాటక పరిషత్ అధ్యక్షుడు, ప్రముఖ కవి, రచయిత, కళాకారుడు రౌతు వాసుదేవరావు అన్నారు. బుధవారం ఆయన పెదమేరంగి కూడలి ఎస్ఎస్‌కేపీ పాఠశాల ఆవరణలో ఈ పోటీల గోడప్రతులను ఆవిష్కరించారు. అనంతరం సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ నెల 7, 8, 9 తేదీల్లో పెదమేరంగి సత్యకైలాస్ పాఠశాలలో నిర్వహించే పోటీల్లో రెండు తెలుగు రాష్ట్రాలకు చెందిన కళాకారులు ప్రదర్శనలు ఇస్తారన్నారు. పరిషత్ కార్యవర్గ సభ్యులు విజయ్‌కుమార్, అజయ్‌కుమార్ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న వాసుదేవరావు

PUBLIC NOTICE

Under the instructions of my client M/S SHRIRAM FINANCE LIMITED, Parvathipuram Branch, Parvathipuram Manyam District, I issue the following notice to general public. My client intends to grant loan to SMT. MUDADLA YAMUNA W/o M Kasi Viswanadham by keeping the below mentioned schedule property of Mr. MUDADLA KASI VISWANADHAM S/o M Sanyasi Rao as security by way of Registered Mortgage. As such if any one have any claims, charges, mortgages Sale Agreements, Court Attachments, Court disputes etc., shall be informed to the address mentioned below in-writing within seven days from the date of this notices. Otherwise, later objections will not bind my client in this regard.

SCHEDULE OF THE PROPERTY

Erstwhile Vizianagaram District, presently Parvathipuram Manyam District, Parvathipuram Mandalam, Parvathipuram Sub-District, Venkampeta Gram panchayat and village accounts covered by S. No.49-2A part, SRI SAI SINDU REAL ESTATE LAYOUT in the name of PRASANTHI NAGAR in which Plot No.203 site measuring East to West 15 feet or 4.57 meters and North to South 50 feet or 15.25 meters totaling 83.33 Sq. yards or 69.99 Sq. meters of vacant site is bounded by: EAST: Plot No.204 site; SOUTH: Plot No.217 site; WEST: Plot No.202 site; NORTH: 20 feet wide Road

KODURI SREENIVASA RAO
SMT. SIVA KUMARI JALADI
Advocates,
S-2, Bharat Apartments, Seethammadhara, Visakhapatnam-13.
Visakhapatnam Mobile No.9885166648
Dt.05.11.2025 Mail: sreenivaskoduri@gmail.com

రాష్ట్రస్థాయి పోటీలకు యువత

సాలూరు, న్యూస్‌టుడే: పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు రాష్ట్రస్థాయి యువజనోత్సవ పోటీలకు ఎంపికయ్యారు. జిల్లాస్థాయి యువజనోత్సవాల్లో చిత్రలేఖనంలో కె. అక్షర లహరి, జానపద నృత్య ప్రదర్శనలో కళాశాల విద్యార్థులు ప్రథమ స్థానాలు సాధించారు. వీరంతా రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక కావడంతో బుధవారం కళాశాల ప్రిన్సిపల్ సత్యవతి, అధ్యాపకులు తిరుపతిరావు, సంధ్య, రవి, రెడ్డి తదితరులు అభినందించారు.

రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులను అభినందిస్తున్న ప్రిన్సిపల్, అధ్యాపకులు

వాలీబాల్ క్రీడలో ప్రతిభ

బలిజిపేట, గ్రామీణం, న్యూస్‌టుడే: బలిజిపేట ప్రభుత్వ జూనియర్ కళాశాలకు చెందిన ఇద్దరు విద్యార్థులు రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీల్లో ప్రతిభ చాటారు. ప్రథమ సంవత్సరం సీఈసీ విద్యార్థి భోగి రంజిత్ రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీల్లో సత్తా చాటి, 9న ఉత్తరప్రదేశ్‌లో జరగనున్న జాతీయస్థాయి పోటీల్లో రాష్ట్ర తరఫున ఆడేందుకు అర్హత సాధించారు. ఇదే కళాశాలలో చదువుతున్న గొర్లె గణేష్ ఇటీవల పశ్చిమగోదావరి జిల్లాలో నిర్వహించిన అంతర్ జిల్లాల అండర్-17 వాలీబాల్ ఛాంపియన్‌షిప్ పోటీలో జిల్లా జట్టు తరఫున ఆడి విజేతగా నిలిచారు. వీరిని బుధవారం కళాశాల ప్రిన్సిపల్ టి.మాధవి, అధ్యాపకులు అభినందించారు.

పోటీల్లో ప్రతిభ కనబర్చిన బలిజిపేట కళాశాల విద్యార్థి

జావెలిన్‌త్రోలో సత్తా

కొమరాడ, న్యూస్‌టుడే: గిరిజన సంక్షేమ బాలుర గురుకుల పాఠశాలలో పదోతరగతి చదువుతున్న వి.చరణ్ జావెలిన్‌త్రో రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్లు ప్రిన్సిపల్ లక్ష్మణరావు చెప్పారు. బుధవారం ఉమ్మడి జిల్లాకు సంబంధించి విజయనగరం విజ్జీ స్టేడియంలో నిర్వహించిన స్కూల్‌గేమ్స్ ఫెడరేషన్ పోటీలో అండర్-17 విభాగంలో విజయం సాధించి రాష్ట్ర పోటీలకు అర్హత సాధించారన్నారు. విద్యార్థిని అభినందించారు.

మైదానంలో చరణ్

VIZIANAGARAM MUNICIPAL CORPORATION

e-Proc.short NIT No.1269/36/E/TO/2025-26, Dt.04-11-2025.

Repairs of Compactors & Tractors under General Fund, Est Cost Rs. 6.13Lakhs.

Download Start Date & Time	Dt.06-11-2025 from 3.30 P.M.
Download end Date & Time	Dt.14-11-2025 upto 3.30 P.M.
Bid Submission Closing Date&Time	Dt.14-11-2025 upto 4.00 P.M.
Bid Opening Date & Time	Dt.14-11-2025 upto 4.30 P.M.

Contact Nos. 9849908295, 9849907020. Further details can be seen at www.apeprocurement.gov.in .

COMMISSIONER

(c) eenadu

ఈనాడు ప్రకాశం
గురువారం 6 నవంబరు 2025

రేపు 'ఈటీవీ' కార్తిక దీపోత్సవం

పరిమిత సంఖ్యలో నేడు ఎంట్రీ పాసుల పంపిణీ

కార్తిక మాసం శివకేశవులిద్దరికీ ప్రీతికర మైంది. ఈ మాసంలో దీపారాధనకు విశేష ప్రాధాన్యత ఉంది. ఇంతటి పవిత్రమైన నెలలో దీపారాధన చేస్తే తెలియక చేసిన పాపాలు కూడా నశిస్తాయని శాస్త్రవచనం. ఆపార పుణ్య సముపార్జనకు ఇదో మార్గమని భక్తుల విశ్వాసం. సముద్రతీరానికి సమీపంలో గల ఒంగోలు నగరంలోని మినీ స్టేడియంలో ఈ నెల 7వ తేదీ శుక్రవారం సాయంత్రం 5 గంటలకు ఈటీవీ ఆంధ్రప్రదేశ్, ఈటీవీ తెలంగాణ, ఈటీవీ లైఫ్ ఆధ్యాత్మిక ఛానళ్ల ఆధ్వర్యంలో కార్తిక దీపోత్సవం జరగనుంది. ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్‌రావు ఆతిథ్యంలో డీజేఆర్ ట్రస్ట్ సహకారంతో జరుగుతున్న ఈ ఆధ్యాత్మిక కార్యక్రమానికి సంబంధించిన ఎంట్రీ పాసులు గురువారం మధ్యాహ్నం 3 గంటల నుంచి సాయంత్రం 5 గంటల మధ్య మినీస్టేడియం వద్ద పంపిణీ చేస్తారు. మహిళలకు మాత్రమే దీపారాధనకు అవకాశం ఉంది. ప్రవేశం, పూజా సామగ్రి ఉచితం.

సమయం: రేపు (శుక్రవారం) సాయంత్రం 5 గంటలకు
స్థలం: మినీ స్టేడియం, ఒంగోలు

ఈ ఛానళ్లలో ప్రత్యక్ష ప్రసారం రేపు సాయంత్రం 6 గంటల నుంచి 8 గంటల వరకు.

ఈటీవీ ఆంధ్రప్రదేశ్ | ఈటీవీ తెలంగాణ | ఈటీవీ Life

10 నుంచి సమ్మెటివ్ పరీక్షలు

ఒంగోలు నగరం, న్యూస్‌టుడే: జిల్లాలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో ఈ నెల 10 నుంచి సంగ్రహనాత్మక మదింపు (సమ్మెటివ్ అసెస్‌మెంట్-1) పరీక్షల నిర్వహణకు జరపాలని విద్యాశాఖ బుధవారం షెడ్యూలు విడుదల చేసింది. 10 నుంచి 19 వరకు 6 నుంచి 10వ తరగతి, 11 నుంచి 15 వరకు 1 నుంచి 5వ తరగతి విద్యార్థులకు పరీక్షలు నిర్వహించనున్నారు. పరీక్షల పర్యవేక్షణకు ఎంఈవోలు, సీనియర్ హెచ్‌ఎంలతో కమిటీని ఏర్పాటు చేశారు. జిల్లాలో ప్రభుత్వ, ప్రైవేటు విద్యార్థులు సుమారు 3 లక్షల మంది పరీక్షలు రాయనున్నారు. పదోతరగతి పరీక్షలకు విద్యార్థులను సన్నద్ధత చేసే అంశంపై నియోజకవర్గాలవారీగా హెచ్.ఎం.లతో సమావేశాలు నిర్వహించాలని నిర్ణయించారు. మరో వారం రోజుల్లో సమావేశాల తేదీలు ఖరావుతాయని డీసీఈబీ కార్యదర్శి శ్రీనివాసరావు పేర్కొన్నారు.

కార్తిక పౌర్ణమి... పులకించిన పుడమి!

కార్తిక పౌర్ణమి పర్వదినం సందర్భంగా జిల్లావ్యాప్తంగా శైవక్షేత్రాలు బుధవారం శివ నామస్మరణతో మార్మోగాయి. తెల్లవారుజాము నుంచే ఆలయాలకు పెద్దసంఖ్యలో భక్తులు పోటెత్తారు. కార్తిక దీపాలు వెలిగించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కొత్తపట్నం, పాకల, కనపర్తి సముద్రతీరాల్లో భారీగా భక్తులు పుణ్యస్నానాలు ఆచరించి అక్కడే సైకత శివలింగాలు తయారు చేసి కార్తిక దీపాలు వెలిగించి తమ భక్తిభావం చాటుకున్నారు. రాత్రి శైవ క్షేత్రాల్లో జ్వాలాతోరణం కార్యక్రమాలు ఆద్యంతం నేత్రపర్వంగా నిర్వహించడంతో ఆధ్యాత్మిక సందడి నెలకొంది. –న్యూస్‌టుడే, జిల్లా బృందం

కొత్తపట్నం సముద్ర తీరంలో భక్తుల దీపారాధన

త్రిపురాంతకం క్షేత్రంలో జ్వాలాతోరణం

త్రిపురాంతకేశ్వరస్వామి మూలవిరాట్టు

భైరవకోనలో శివలింగానికి మహారుద్రాభిషేకం నిర్వహిస్తున్న అఘోరాలు, స్వాములు

కార్తిక దీపాలను సముద్రంలో విడిచిపెడుతూ...

జనవరికే మార్కాపురం జిల్లా షురూ!

◗ ప్రజల నుంచి అభ్యంతరాల స్వీకరణకు సన్నాహాలు

మార్కాపురం జిల్లా ఏర్పాటుకు కూటమి ప్రభుత్వం అడుగులేస్తోంది. జనవరి నాటికి సాకారమయ్యేవిధంగా కసరత్తు చేస్తోంది. ఇప్పటికే సమావేశమైన మంత్రులు నియోజకవర్గాలు, మండలాల మార్పులు, చేర్పులపై సమాలోచనలు జరుపుతున్నట్లు తెలిసింది. జిల్లా ఏర్పాటు విషయమై తొలుత మంత్రి మండలి ఆమోదం తెలిపిన అనంతరం ప్రజల నుంచి అభ్యంతరాలు స్వీకరించి పరిశీలించనుంది. మంత్రి మండలి క్యాబినెట్‌లో ఆమోదం అనంతరం కార్యాలయాలు, సిబ్బంది సర్దుబాటుపై దృష్టిసారించనుంది. ఇప్పటికే కందుకూరు, అద్దంకి నియోజకవర్గాల్లోని మండలాలను ప్రకాశం జిల్లాలో కలిపేందుకు సానుకూలంగా ఉన్నారు. అయితే దర్శి నియోజకవర్గంలో ఒకటి, రెండు మండలాలు ఒంగోలుకు దగ్గరగా ఉన్నందున ఇటు కలపాలని కొందరు అభ్యంతరాలు లేవనెత్తారు. ఇప్పటికే శ్రీశైలం మండలాన్ని మార్కాపురం జిల్లాలో కలపాలనే విషయమై వివాదం రేగడంతో మండలాల మార్పులు, చేర్పులు విషయాన్ని పక్కన పెట్టినట్లు సీనియర్ నాయకుడు ఒకరు తెలిపారు. ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు జనవరి నాటికి మార్కాపురం జిల్లా ఏర్పాటు చేసి తీరుతామని మంత్రి డోలా శ్రీబాలవీరాంజనేయస్వామి స్పష్టం చేశారు. –ఈనాడు, ఒంగోలు

బాధ్యత అనుకుని.. దత్తత తీసుకుని..!

◗ శారీరక, మానసిక దివ్యాంగ పిల్లల సంరక్షణకు విదేశీయులు మొగ్గు

◗ అయినవారు కాదని వదిలేస్తే అక్కున చేర్చుకుంటున్న దంపతులు

ఐదేళ్ల బాలికను దత్తత తీసుకుంటున్న అమెరికాకు చెందిన దంపతులు

◗ గతంలో పోలిస్తే పిల్లలను దత్తత తీసుకునేవారి సంఖ్య పెరుగుతోంది. సంతానం లేనివారు, ప్రత్యేకించి కవలం ఎందుకని అనాథలను పెంచుకుందామని చదువుకున్నవారు దత్తత వైపు మొగ్గు చూపడం గమనార్హం. ప్రభుత్వ ఆధ్వర్యంలో నడిచే శిశుగృహాల్లో మానసిక, శారీరక వైకల్యంతో బాధపడుతున్న చిన్నారులను విదేశీయులు అక్కున చేర్చుకుంటున్నారు. నిబంధనల మేరకు రూ.5 లక్షలు డిపాజిట్ చెల్లించి, ప్రమాణపత్రాలు సమర్పించిన అనంతరం దత్తత తీసుకుని తమ వెంట విదేశాలకు తీసుకెళ్తున్నారు.

చిన్నారి అందరాలిగా పుట్టింది. అయినవారు కాదనుకుని వదిలేయడంతో శిశుగృహ చెంతకు చేరింది. ఆ బాలిక సంరక్షణ అమెరికాకు చెందిన దంపతులు తీసుకున్నారు. మానసిక వైకల్యంతో బాధ పడుతున్న బాలుడిని పెంచలేమని తల్లిదండ్రులు కాదనుకోవడంతో ఆ అబ్బాయిని విదేశీయులు దత్తత తీసుకున్నారు. కొద్దిపాటి మానసిక సమస్యలు, గ్రహణం మొర్రి, ఇతరత్రా లోపాలతో పుట్టినవారిని సంరక్షించేందుకు విదేశీయులు ఖండాంతరాలు దాటి జిల్లాకు వస్తున్నారు. లోపాలున్నాయని పొత్తిళ్లలో వదిలిన, ఆసుపత్రుల్లో నిర్దాక్షిణ్యంగా వదిలేసిన పిల్లలను తాము పెంచి పోషిస్తామంటూ విదేశీయులు ముందుకొస్తున్నారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం దత్తత తీసుకుని వారిని తమ దేశానికి తీసుకెళ్తున్నారు.

ఎక్కువ మంది అమెరికా వారే

జిల్లాకు చెందిన పిల్లలను దత్తత తీసుకునేందుకు అమెరికా దేశస్థులు ఎక్కువ మంది మొగ్గు చూపుతున్నారు. ఈ తరహా వైకల్యంతో ఉన్న పిల్లలను దత్తత తీసుకోవడం ద్వారా అక్కడి ప్రభుత్వం ప్రత్యేక ప్రోత్సాహకాలు ఇవ్వడం, అంతకంటే ముందు కరుణ, ప్రేమ చూపాలనే విశ్వాసంతో దత్తతకు ముందుకొస్తున్నారు. తాజాగా జిల్లాలో ఓ బాలిక కాలి వేళ్లు లేకుండా పుట్టడంతో తల్లిదండ్రులు వద్దనుకున్నారు. ఆ బాలికను అమెరికాకు చెందిన దంపతులు దత్తత తీసుకుని తీసుకెళ్లారు.

–ఈనాడు, ఒంగోలు

అన్ని స్థాయిల్లోనూ పరిశీలన

పిల్లలను దత్తత తీసుకోవాలనుకునేవారు కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో నడిచే 'కారా' పోర్టల్‌లో దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుంది. ఇందులో దేశంలోని అన్ని జిల్లాల అనాథ పిల్లల వివరాలుంటాయి. ఆన్‌లైన్‌లో ఎంపిక చేసుకున్న అనంతరం దత్తత తీసుకునేవారి ఆరోగ్యం, ఆదాయం, సామాజిక స్థితిగతులు పరిశీలించిన తరువాతే దత్తత ఇస్తాం. అన్నిస్థాయిల్లోనూ నిశిత పరిశీలన జరుగుతుంది.
–పి.దినేష్‌కుమార్, జిల్లా బాలల సంరక్షణ అధికారి

వాహనాలను తనిఖీ చేస్తున్న పోలీసులు

19 బస్సులపై కేసులు.. 9 వాహనాల జప్తు

జిల్లావ్యాప్తంగా బుధవారం పోలీసులు విస్తృతంగా వాహనాల తనిఖీలు చేపట్టారు. మొత్తం 39 బృందాలతో 1,460 ప్రైవేటు ట్రావెల్స్, పాఠశాల బస్సులు, లారీలు, టిప్పర్లను తనిఖీ చేశారు. నిబంధనలు ఉల్లంఘించిన 19 బస్సులపై కేసులు నమోదు చేసి 27,500 జరిమానా విధించారు. సరైన పత్రాల్లేని 9 వాహనాలను జప్తు చేసుకున్నారు. జిల్లాలో రవాణా వాహనాలు నిబంధనలకు విరుద్ధంగా నడిపితే చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్పీ వి.హర్షవర్ధన్‌రాజు హెచ్చరించారు.
–న్యూస్‌టుడే, ఒంగోలు నేరవిభాగం

ప్రకృతి ఎంత వైవిధ్యభరితంగా ఉంటుందో ఈ చిత్రాన్ని చూస్తే తెలుస్తుంది. పగటి వేళ జాబిలిని పోలిన ఈ దృశ్యం కంభం చెరువు సమీపంలోని నల్లమల కొండల మాటున పండు వెన్నెలలా కనువిందు చేసింది. నిండు జలాలను ముద్దాడుతున్నట్లు కనిపించిన ఈ చిత్రాన్ని బుధవారం ఉదయం 'న్యూస్‌టుడే' కెమెరా క్లిక్‌మనిపించింది. –న్యూస్‌టుడే, అర్ధవీడు

బయటకు విసిరేసింది రూ.30 వేలు.. బాత్రూంలో పడేసింది రూ.18 వేలు

◗ జిల్లా రిజిస్ట్రార్ కార్యాలయంలో అనిశా తనిఖీల వేళ ఘటనలు

దస్త్రాలు పరిశీలిస్తున్న అనిశా అధికారులు

బుధవారం మధ్యాహ్నం 12.30 గంటల సమయంలో ఒంగోలు నగరంలోని గుంటూరు రోడ్డులోని జిల్లా రిజిస్ట్రార్ కార్యాలయం అధికారులు, ఉద్యోగులు, సిబ్బంది, క్రయవిక్రయదారులు, దస్తావేజు లేఖర్లు, ఏజెంట్లతో హడావుడిగా ఉంది. ఒక్కసారిగా అవినీతి నిరోధక శాఖ (అనిశా) సీఐలు రమేష్‌బాబు, శేషు ఆధ్వర్యంలో దాడులు నిర్వహించారు. ఎక్కడికక్కడ తలుపులు మూసేసి సోదాలు చేపట్టారు. ఉన్నట్టుండి కిటికీ నుంచి బయటకు విసిరేసిన రూ.30 వేలు, బాత్రూంలో పడేసిన రూ.18 వేలు నగదును గుర్తించి స్వాధీనం చేసుకున్నారు. కీలకమైన దస్త్రాలను పరిశీలించి స్వాధీనం చేసుకున్నారు. కొంత మంది సిబ్బంది వద్ద చిన్నపాటి మొత్తాలు ఉన్నట్లు గుర్తించారు. కార్యాలయం కిటికీ నుంచి నగదును బయటకు విసిరేసిన, బాత్రూంలో నగదు పడేసినవారిని గుర్తించేందుకు సీసీ కెమెరాల ఫుటేజీలను పరిశీలిస్తున్నారు. అధికారులు, సిబ్బంది వ్యక్తిగత యూపీఐ ఖాతాల నుంచి జరిగిన ఆర్థిక లావాదేవీలపైనా దృష్టిసారించారు. –ఒంగోలు నేరవిభాగం

దివ్యాంగులకు ఉచితంగా త్రిచక్ర వాహనాలివ్వాలని కూటమి ప్రభుత్వం నిర్ణయించింది. నియోజకవర్గానికి 10 చొప్పున జిల్లాలోని 8 నియోజకవర్గాలకు 80 వాహనాలు ఇవ్వనుంది. వీటిలో 50 శాతం మహిళలకు కేటాయించనుంది. యూనిట్ విలువ రూ.1.30 లక్షలు కాగా, అర్హులైనవారు ఈ నెల 25వ తేదీలోగా దరఖాస్తు చేసుకోవాలని విభిన్న ప్రతిభావంతుల సంక్షేమశాఖ ఏడీ సువార్త తెలిపారు. –న్యూస్‌టుడే, కలెక్టరేట్

దివ్యాంగులకు బాసట!

◗ త్రిచక్ర వాహనాల మంజూరుకు ప్రభుత్వం శ్రీకారం
◗ ఈ నెల 25లోగా దరఖాస్తుల స్వీకరణకు అవకాశం

ఈ ఏడాది నవంబరు 25వ తేదీ నాటికి 18 నుంచి 45 ఏళ్ల మధ్య వయసు ఉండాలి. 70 శాతం లేదా అంతకంటే ఎక్కువ శారీరక వైకల్యం కలిగి ఉండాలి. వార్షిక కుటుంబ ఆదాయం రూ.3 లక్షలలోపు ఉండాలి. డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండడంతోపాటు ప్రభుత్వ లేదా ప్రైవేటు సంస్థల ద్వారా మోటారైజ్డ్ వాహనం తీసుకుని ఉండకూడదు. ఎటువంటి వాహనం దరఖాస్తుదారుల పేరిట ఉండకూడదు. అభ్యర్థి రెగ్యులర్ విద్యార్థి డిగ్రీ లేదా ఆపై కోర్సులు చదువుతూ ఉండవచ్చు. స్వయంఉపాధి, వ్యవసాయం, అనుబంధ రంగం లేదా కనీసం ఏడాది అనుభవం ఉన్న ఉద్యోగి అయి ఉండాలి ఆసక్తి గల అభ్యర్థులు www.apdascac.ap.gov.inలో ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలి.

మూడు చక్రాల వాహనం

అవసరమైన పత్రాలు

◗ దివ్యాంగుల ధ్రువీకరణ పత్రం (సదరం) ◗ ఆధార్ కార్డు, పదోతరగతి మార్కుల జాబితా జెరాక్స్ ◗ కుల ధ్రువీకరణ పత్రం (ఎస్సీ, ఎస్టీ, బీసీ) ◗ తాజా ఆదాయ ధ్రువీకరణ పత్రం ◗ పాస్‌పోర్టు సైజు ఫొటోలు

కళాశాల జలాలు... కర్షకుడికి ఫలాలు



కళాశాల నుంచి వచ్చే వర్థ జలాలతో పంటలు పండిస్తున్నారు ఎండ్లూరకు చెందిన రైతు కంకిపాటి లక్ష్మయ్య. ఈయనకు ఒంగోలు ట్రిపుల్‌ఐటీ కళాశాల ఎదురుగా ఎకరా పొలం ఉంది. కళాశాల నుంచి వచ్చే వ్యర్థపు నీటితో రూ.లక్ష పెట్టుబడితో ఎరుపు, పసుపు బంతి పూలు సాగు చేశారు. ప్రస్తుతం కోతకు రావడంతో ఆ ప్రాంతమంతా పూలతో దర్శనమిస్తోంది. కొన్ని మార్కెట్‌కు తరలిస్తుండగా, మరి కొన్నింటిని పొలం వద్దనే విక్రయిస్తూ ఆదాయం పొందుతున్నారు. –న్యూస్‌టుడే, ఎస్‌ఎన్‌పాడు

మేలిమికే మొగ్గు!

◗ పొగాకు వ్యాపారుల మాయాజాలం
◗ రూ.355కు చేరిన కిలో గరిష్ఠ ధర

అంతర్జాతీయ మార్కెట్లో డిమాండు ఉన్నా పొగాకు కొనుగోలు ప్రారంభం నుంచి సిగరెట్ తయారీ సంస్థలు, ఎగుమతిదారులు కూటమి కట్టారు. నెల రోజుల కిందట మేలిమి రకాన్ని కిలో రూ.346 చొప్పున కొనుగోలు చేశారు. క్రమేణా ధరలు తగ్గించి కొనుగోలు చేశారు. తద్వారా కిలో రూ.315కు పడి పోయింది. పొగాకు అమ్మకాలు ఈ నెలాఖరుతో పూర్తికానున్న నేపథ్యంలో మేలిమి రకం పొగాకును జోరుగా కొనుగోలు చేస్తున్నారు. దీంతో ప్రస్తుతం కిలో గరిష్ఠ ధర రూ.355కు పెరిగింది.
–న్యూస్‌టుడే, ఒంగోలు గ్రామీణం

టంగుటూరు వేలం కేంద్రంలో పొగాకు కొనుగోలు చేస్తున్న కంపెనీ ప్రతినిధులు

తగ్గిన లోగ్రేడ్ ధరలు

ఈ ఏడాది వేలం ప్రారంభం నుంచే సిగరెట్ తయారీ సంస్థలు, ఎగుమతిదారులు కూటమి కట్టడంతో పొగాకు ధరల పెరుగుదలలో మార్పు రాలేదు. వేలం ప్రారంభ రోజున కిలో గరిష్ఠ ధర రూ.280 చొప్పున పలకగా; నాలుగు నెలలపాటు రూ.281 వద్దనే కొనుగోలు చేశారు. ఆగస్టు 20వ తేదీ నుంచి మార్కెట్‌లో నెలకొన్న పోటీ కారణంగా మేలిమి రకం పొగాకు కొనుగోలు చేసేందుకు వ్యాపారులు పోటీ పడ్డారు. లోగ్రేడ్ పొగాకు ధరలు మాత్రం తగ్గించి కొంటున్నారు.

రైతుల వద్ద 15 మిలియన్ కిలోలు

2024-25 ఆంధ్రా సీజన్‌కు సంబంధించి పొగాకు బోర్డు ఎస్‌బీఎస్, ఎస్‌ఎల్‌ఎస్ రీజియన్ల పరిధిలో 103 మిలియన్ కిలోల పంట ఉత్పత్తికి అనుమతి ఇవ్వగా, 155 మిలియన్ కిలోల మేర పంట ఉత్పత్తి అయినట్లు బోర్డు అధికారులు ప్రాథమిక అంచనా వేశారు. ఇప్పటివరకు 140 మిలియన్ కిలోల పంట ఉత్పత్తిని కొనుగోలు చేశారు. మరో 15 మిలియన్ కిలోల పంట రైతుల వద్దనే నిల్వ ఉంది.

గ్యాస్ సిలిండరా.. మార్చేద్దాం

గ్యాస్ సిలిండర్లు సరఫరా చేస్తున్న ఏజెన్సీలపై అసంతృప్తిగా ఉన్నారా..అయితే వీటిని మార్చుకునే వెసులుబాటును కేంద్ర ప్రభుత్వం కల్పిస్తోంది. ఏ కంపెనీ గ్యాస్ సిలిండరైనా ధర ఒకటే కావడంతో పోర్టబిలిటీ విధానానికి ఇంధన నియంత్రణ సంస్థ సంకల్పించింది. దీంతో జిల్లావ్యాప్తంగా ఉన్న సుమారు 4.80 లక్షల దీపం వినియోగదారులతోపాటు మరో 3.80 లక్షల ఇతర వినియోగదారులకు గ్యాస్ సిలిండర్ల పోర్టబిలిటీ విధానం ఉపయుక్తం కానుంది. ఎల్‌పీజీ పోర్టబిలిటీ ప్రక్రియను 2013, అక్టోబరులో కేంద్ర ప్రభుత్వం ప్రయోగాత్మకంగా తెలుగు రాష్ట్రాల్లో చేపట్టింది. ఒకే కంపెనీ పరిధిలోని డీలరును మార్చుకునేందుకు అనుమతించింది. తాజా ప్రతిపాదనలతో ఏ కంపెనీల సిలిండర్లయినా మార్చుకునే సౌలభ్యాన్ని వినియోగదారులకు ఇవ్వనుంది. కేంద్రం, ఇంధన సంస్థలు ఈ విధానాన్ని డిసెంబరు నాటికి అమలు చేసేందుకు రూపకల్పన చేస్తున్నాయి. –న్యూస్‌టుడే, అర్ధవీడు

అమృతమూర్తికి అశ్రునివాళి



కీ॥శే॥ గట్టమనేని రమణమ్మ గారు, మరణం: 17-10-2025

మంచిమనిషి, మా అందరి హృదయాలలో సుస్థిర స్థానాన్ని ఏర్పరుచుకొని, మా కోసం మా యొక్క అభివృద్ధికి మీరు చేసిన కృషిని ఎప్పటికి మరిచిపోము.. కీ॥శే॥ గట్టమనేని రమణమ్మ గారు భౌతికంగా మా నుండి దూరమైననూ... మేము మీరు చేసిన త్యాగాన్ని... కృషిని మరచిపోము... మీ పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతున్ని ప్రార్థిస్తూ...

భర్త: గట్టమనేని నాగయ్య

కుమారుడు - కోడలు: గట్టమనేని ఆదినారాయణ- లక్ష్మిజ్యోతి
మనుమరాండ్రు: హరిచందన, హరిప్రియ
మేనల్లుళ్లు: నడిపినేని వెంకటేశ్వర్లు - సునీత
నడిపినేని పాపారావు - సాయిప్రియ
మేనకోడలు: నాయుడు చైతన్య - శ్రీనివాసరావు

కుమార్తె - అల్లుడు: భైరపునేని వెంకట సుశీల - రామలింగయ్య(లేటు)
మనుమరాండ్రు: గోగినేని వాసవి- శ్రీధర్
చల్లా రమ్యకృష్ణ - రామకృష్ణ
మునిమనుమరాండ్రు: దీక్షిత, శాన్వి
మునిమనుమడు: సినురాగ్

పెద్దకర్మ: తేది: 06-11-2025న గురువారం ఒంగోలు, మంగమూరు రోడ్ జంక్షన్, సాంబశివనగర్ 1st లైన్‌లో గల వెంకటాద్రి నిలయం వద్ద జరుగును. కావున తెలియపరచడమైనది.

(c) eenadu

నల్లమలలో గడ్డి పెంపకంపై అధికారులకు వివరిస్తున్న మురుగ్కర్

గ్రాసంతోనే జీవజాతుల మనుగడ

పెద్దదోర్నాల, న్యూస్‌టుడే: గ్రాసంతోనే జీవజాతుల మనుగడ సాధ్యమవుతుందని గ్రాస్ మ్యాన్ ఆఫ్ ఇండియాగా పేరుగాంచిన మురుగ్కర్ అటవీ అధికారులకు వివరించారు. నల్లమలలో వన్యప్రాణులకు ఆహారపరంగా లేకపోవడంతో జింకలు, దుప్పులు ఇతర జీవులు మైదాన ప్రాంతాల్లోకి వెళ్లి మృత్యువాత పడుతున్నాయన్నారు. వాటికి అవసరమైన గడ్డిని పెంచేందుకు అవగాహన కల్పించడంపై తొట్టి గుండం, చెన్నంగుల బండ గడ్డి భూములను పరిశీలించారు. చిన్న, మధ్యతరహా, పెద్ద గడ్డి మొక్కలు ఉంటాయని, వాటి విత్తనాలు సేకరించి నిల్వ చేయాలన్నారు. ఎఫ్‌డీ విజయకుమార్, మార్కాపురం అటవీ అధికారి అబ్దుల్ రవూఫ్, సబ్ డీఎఫ్‌వో నీరజ్ హన్స్, భవిత, రేంజర్లు హరి, బాజా రహ్మతుల్లా, పిచ్చిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అర్హులకు నష్ట పరిహారం అందించేందుకు చర్యలు

సి.ఎస్.పురం, న్యూస్‌టుడే: బెంగళూరు-కడప-విజయవాడ గ్రీన్‌ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్ జాతీయ రహదారి నిర్మాణంలో భూములు కోల్పోతున్న రైతులున్నారు. వారిలో ప్రభుత్వ నిబంధనల మేరకు అన్ని దస్త్రాలు సజావుగా ఉన్న అర్హులైన రైతులకు పరిహారం చెల్లింపు చర్యలు తీసుకుంటామని బీబీపీ ప్రత్యేక ఉప కలెక్టర్ ఎ.కళావతి, కనిగిరి ఆర్డీవో జి.కేశవర్ధనరెడ్డి తెలిపారు. మండలంలోని డిప్పలపాడు, సి.ఎస్.పురం, ముసునూరు, పెదగోగులపల్లి రెవెన్యూ గ్రామాల్లో వారు బుధవారం పర్యటించి ఆయా గ్రామాల్లో జాతీయ రహదారి నిర్మాణంలో భూములు పోతున్న పలువురి రైతుల భూములను, దస్త్రాలను పరిశీలించి రైతులతో మాట్లాడారు. భూముల పరిహారం పెండింగ్ సమస్యలను పరిష్కరించేందుకు వారు అధికారులతో కలిసి క్షేత్రస్థాయిలో తనిఖీలు నిర్వహించారు. పరిహారం అందలేదని జాతీయ రహదారి నిర్మాణ పనులను అడ్డగించారన్నారు. తమ ఎక్కడబడి భూములను సాగు చేసుకుంటున్నామని ఆన్‌లైన్‌లో, రెవెన్యూ దస్త్రాల్లో తమ పేర్లు నమోదై ఉన్నాయని తమకు పరిహారం ఇప్పించి న్యాయం చేయాలని రైతులు అధికారులను కోరారు. కార్యక్రమంలో తహసీల్దార్ షేక్ మహమ్మద్ హుస్సేన్, ఉప తహసీల్దార్ రాజు, రెవెన్యూ సిబ్బంది, బీబీపీ ప్రాజెక్టు అధికారులు పాల్గొన్నారు.

నేడు, రేపు మంత్రి రామానాయుడు పర్యటన

ఒంగోలు గ్రామీణం, న్యూస్‌టుడే: రాష్ట్ర జలవనరులశాఖ మంత్రి నిమ్మల రామానాయుడు ఈ నెల 6, 7 తేదీల్లో జిల్లాలో పర్యటించనున్నారు. 6వ రాత్రి 7.30 గంటలకు విజయవాడ నుంచి రోడ్డు మార్గాన బయలుదేరి 12 గంటలకు వెలిగొండ ప్రాజెక్టు అతిథిగృహానికి చేరుకుంటారు. 7న ఉదయం ఏడు గంటలకు పెద్దదోర్నాల మండలం కొత్తూరు వద్ద టీగలేరు వాగును పరిశీలిస్తారు. అనంతరం వెలిగొండ టన్నెల్లను సందర్శించి... ప్రాజెక్టు పనుల పురోగతిపై సమీక్షిస్తారు.

మంత్రి లోకేశ్‌ను కలవనున్న గ్రానైట్ ప్రతినిధులు!

చీమకుర్తి, న్యూస్‌టుడే: సీనరేజ్ విషయంలో తలెత్తిన ఇబ్బందులు పరిష్కారానికి గ్రానైట్ పాలిషింగ్ యూనిట్ల యజమానులు పలు ప్రయత్నాలు చేస్తున్నారు. ఈ క్రమంలో గురువారం... రోడ్డు మార్గంలో నెల్లూరు జిల్లా కావలి పర్యటనకు వెళ్తున్న మంత్రి నారా లోకేశ్‌ను... టంగుటూరు టోల్‌ప్లాజా వద్ద కలిసి సమస్య తెలియజేసేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. ముగ్గురు మంత్రులు, గనుల శాఖ ఉన్నతాధికారుల సమక్షంలో అమరావతిలో మంగళవారం నిర్వహించిన సమావేశంలో సమస్య పరిష్కారం దిశగా ఓ కమిటీని ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. వారిచ్చే నివేదిక ఆధారంగా వారం రోజుల్లో పరిష్కరించి చక్కదిద్దుతామని చెప్పారని యూనియన్ ప్రతినిధులు చెబుతున్నారు. మరోసారి మంత్రి లోకేశ్‌ను కలిసేందుకు సన్నాహాలు చేస్తున్నారు.

భూముల వ్యాజ్యంపై హైకోర్టులో విచారణ

ఒంగోలు, న్యూస్‌టుడే: చీమకుర్తి మండలం ఆర్‌.ఎల్‌.పురం, బూదవాడ పంచాయతీల పరిధిలోని పలు గ్రానైట్ క్వారీలకు సంబంధించి హైకోర్టులో దాఖలు చేసిన వ్యాజ్యంపై బుధవారం విచారణ జరిగినట్లు పిటిషనర్ ఫణిపాటి ఏపెల్ తెలిపారు. ఆయా పంచాయతీల్లోని ప్రభుత్వ భూముల్లో పలు సంస్థల వారు అక్రమంగా మైనింగ్ చేస్తున్నారంటూ... ప్రముఖ న్యాయవాది జడ శ్రావణ్‌కుమార్ ద్వారా హైకోర్టులో వ్యాజ్యం దాఖలు చేశారు. దీనిపై బుధవారం జరిగిన విచారణలో... పిటిషనర్ పేర్కొన్న అంశాలపై విచారణ జరిపి నివేదికను తమ ముందు ఉంచాలని న్యాయస్థానం ఆదేశించిందని ఏపెల్ తెలిపారు.

తురకపాలెం పంచాయతీ కార్యదర్శిపై వేటు

ఒంగోలు గ్రామీణం, తాళ్లూరు, న్యూస్‌టుడే: గ్రామాల్లో ఇంటి పన్ను వసూళ్లకు సంబంధించి రాష్ట్ర పంచాయతీరాజ్‌శాఖ స్వర్ణ పంచాయతీ వెబ్‌సైట్‌ను అమల్లోకి తీసుకొచ్చింది. దీనికి ఇంటి పన్ను అసెస్‌మెంట్ నంబరుతోపాటు, సదరు యజమాని చరవాణి నంబరు అనుసంధానం చేయాలి. తాళ్లూరు మండలం తురకపాలెం గ్రామ పంచాయతీలో మొత్తం 608 అసెస్‌మెంట్లు ఉండగా... ఇందులో 583 అసెస్‌మెంట్లకు ఒకే చరవాణి నంబరు అనుసంధానం చేసినట్లు రాష్ట్ర అధికారులు గుర్తించారు. క్రమశిక్షణ చర్యల్లో భాగంగా సదరు గ్రామ కార్యదర్శి ఎ.వెంకటేశ్వర్లును విధుల నుంచి సస్పెండ్ చేస్తూ కలెక్టర్ పి.రాజాబాబు బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు.

● **మరో నలుగురికి సంజాయిషీ నోటీసులు :** ఒంగోలు గ్రామీణం, న్యూస్‌టుడే: స్వర్ణ పంచాయతీ వెబ్‌సైట్‌లో ఎక్కువ శాతం ఇంటి పన్ను అసెస్‌మెంట్ నంబర్లకు ఒకే చరవాణి నంబరు అనుసంధానం చేయడంతో... బాధ్యులైన పంచాయతీ కార్యదర్శులు వి.రంగారెడ్డి (ఈదుమూడి), శివలింగమ్మ (వి.గంగపాలెం), షేక్ బేగం (శివరాంపురం), ఎం.పద్మ (మల్లవరం, పొదిలి)కి సంజాయిషీ నోటీసులు జారీ చేసినట్లు డీపీవో ఎం.వెంకటేశ్వరరావు తెలిపారు.

ఆశ నిరాశల ఆరాటం..

అలుపెరగక పోరాటం

1998 డీఎస్సీలో మిగిలిపోయిన అభ్యర్థుల గోడు పట్టేదెవరికి?

ఉపాధ్యాయ వృత్తి ఎంతో ఉన్నతమైంది. ఇందుకోసం నిర్వహించే డీఎస్సీ వంటి పోటీ పరీక్షలకు అభ్యర్థులు నిద్రాహారాలు మాని కృషిచేస్తారు. పరీక్షలు సక్రమంగా జరిగి, ఉద్యోగాల్లోకి వారికి చెప్పలేనంత ఆనందం. కానీ 1998 డీఎస్సీ అభ్యర్థుల మాత్రం నేటికీ తమ ఉద్యోగాలను పొందలేకపోతున్నారు. న్యాయం చేయాలని కోరుతూ 25 ఏళ్లుగా పాలకులు, అధికారుల చుట్టూ తిరుగుతున్నా ఎవరూ పట్టించుకోవడం లేదు. **- న్యూస్‌టుడే కంభం**

మంత్రి అచ్చెన్నాయుడుకి వినతి పత్రం అందజేస్తున్న 98 డీఎస్సీ అభ్యర్థులు

నీటిమూటలైన వైకాపా మాటలు

గత వైకాపా పాలనలోనూ 1998 డీఎస్సీ అభ్యర్థులు మోసానికి గురయ్యారు. అర్హులైన వారందరికీ ఉద్యోగాలు ఇస్తామని అప్పటి ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి చెప్పిన మాటలు నీటి మూటలుగానే మిగిలిపోయాయి. వైకాపా పాలనలో రాష్ట్రంలో 5,887 మందికి ఉద్యోగాలు ఇచ్చినట్లు అసెంబ్లీలో ప్రకటించారు. ఆ తర్వాత కేబినెట్‌లో 4,534 పోస్టులకు ఆమోదం తెలిపారు. వాటిల్లోనూ 3,939 పోస్టులు మాత్రమే భర్తీ చేశారు.

● జిల్లాలో 730 మంది సర్టిఫికెట్లు వెరిఫికేషన్ చేశారు. వారిలో కేవలం 165 మందికి 2023 ఏప్రిల్ నెలలో ఎంటీఎస్ (మినిమం టైం స్కేల్) పద్ధతిలో ఉద్యోగాలు ఇచ్చారు. మిగిలిన వారికి అన్యాయం చేశారు. ఇప్పటికే 60 ఏళ్ల వయస్సు నిండిన వారు పోగా ఇంకా సుమారు 350 మంది అర్హులు ఉద్యోగాల కోసం కళ్లు కాయలు కాసేలా ఎదురుచూస్తున్నారు.

కూటమి ప్రభుత్వం రావడంతో చిగురించిన ఆశలు

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అసెంబ్లీలో బాజాపా ఎమ్మెల్యే విష్ణుకుమార్‌రాజు వారికి న్యాయం చేయాలని కోరారు. మంత్రి నారా లోకేశ్ సమాధానం ఇస్తూ 595 ఖాళీలు ఉన్నాయని వారందరికీ న్యాయం చేస్తానని హామీ ఇచ్చారు. ఇప్పటికే పలుమార్లు విద్యాశాఖ మంత్రి, ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడును కలిసి అభ్యర్థులు వినతిపత్రాలు సమర్పించారు. పలువురు మంత్రులు, విద్యాశాఖ ఉన్నతాధికారులకు సమస్య వివరించారు. ప్రభుత్వం స్పందిస్తుందని ఎదురుచూస్తున్నారు.

భైరవ గిరుల్లో మార్మోగిన ముక్కంటి నామం

అలంకరణలో త్రిముఖ దుర్గాంబ

మహా రుద్రాభిషేకాన్ని తిలకిస్తున్న భక్తులు

సి.ఎస్.పురం, న్యూస్‌టుడే: కార్తిక పౌర్ణమి సందర్భంగా భైరవకోన శైవ పుణ్యక్షేత్రం శివనామస్మరణతో మార్మోగింది. బుధవారం వేకువజామున నుంచే ప్రకాశం, నెల్లూరు, కడప, గుంటూరు, కృష్ణా తదితర జిల్లాల నుంచి భక్తులు స్వామివారి దర్శనానికి తరలివచ్చారు. కోనలో జలపాతం వద్ద స్నానాలు ఆచరించారు. కాలభైరవేశ్వరస్వామి, త్రిముఖ దుర్గాంబ, శివలింగాలను దర్శించుకుని పూజలు నిర్వహించారు. కనిగిరి ఆర్డీవో జి.కేశవర్ధన రెడ్డి, ప్రత్యేక ఉప కలెక్టర్ ఎ.కళావతి, కనిగిరి డీఎస్పీ పి.సాయిఈశ్వర్ యశ్వంత్, నియోజకవర్గ వైకాపా బాధ్యుడు దద్దాల నారాయణ యాదవ్‌లు పూజలు నిర్వహించారు. డీఎస్పీ సాయి ఈశ్వర్ యశ్వంత్ పర్యవేక్షణలో పామూరు, కొండపి సీఐలు ఎం.శ్రీనివాసరావు, జి.సోమశేఖర్, ఎస్సైలు ఎం.వెంకటేశ్వరనాయక్, కిషోర్‌బాబు, కృష్ణపావని, మాధవరావు, పోలీసులు, స్పెషల్ పార్టీ పోలీసులు బందోబస్తు నిర్వహించారు. కనిగిరి డీఎస్పీ కె.శ్రీనివాసరెడ్డి, తహసీల్దార్ ఎస్‌కె.మహమ్మద్ హుస్సేన్, ఎంపీడీవో వి.ప్రతాప్‌రెడ్డి, ఈవో డి.వంశీకృష్ణారెడ్డి, సిబ్బంది పర్యవేక్షించారు.

తూర్పు ద్వారం మెట్ల వద్ద పూజలు చేస్తున్న భక్తులు

బాలాత్రిపురసుందరి ఆలయంలో కోలాటం

వైభవంగా త్రిపురాంతకేశ్వరుని గిరి ప్రదక్షిణ

త్రిపురాంతకం గ్రామీణం, న్యూస్‌టుడే: కార్తికశుద్ధ పౌర్ణమిని పురస్కరించుకుని త్రిపురాంతకేశ్వరుని గిరి ప్రదక్షిణ వేడుకలు అత్యంత వైభవంగా నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకులు విశ్వనారాయణ శాస్త్రి ఆధ్వర్యంలో తూర్పు ద్వారం మెట్ల వద్ద పూజలు చేసి గిరి ప్రదక్షిణకు శ్రీకారం చుట్టారు. స్వయంభుగా కొలువైన స్వామి ఆలయం చుట్టూ దాదాపు నాలుగు కిలోమీటర్ల మేర భక్తులు ప్రదక్షిణ చేశారు. అనంతరం దాత జొన్నదుల ఉమామహేశ్వరావు ఆధ్వర్యంలో భక్తులకు అల్పాహారం, ప్రసాదాలు పంపిణీ చేశారు.

● **కనుల పండువగా జ్వాలాతోరణం :** త్రిపురాంతకేశ్వర స్వామి ఆలయంలో బుధవారం రాత్రి జ్వాలా తోరణాన్ని కనుల పండువగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆవునెయ్యితో తయారుచేసిన ఒత్తులను తోరణంగా కట్టి వెలిగించారు.

అసంఘటిత కార్మికులకు న్యాయ సహాయం

ఒంగోలు గ్రామీణం, న్యూస్‌టుడే: న్యాయ సేవాధికార సంస్థ ద్వారా అసంఘటిత రంగ కార్మికులకు న్యాయ సహాయం అందించనున్నట్లు న్యాయసేవాధికార సంస్థ జిల్లా కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి షేక్ ఇబ్రహీం షరీఫ్ తెలిపారు. ఒంగోలులోని బాపూజీ భవన సమావేశాలయంలో బుధవారం నిర్వహించిన న్యాయవిజ్ఞాన సదస్సులో ఆయన మాట్లాడారు. ఏ విధమైన న్యాయ సహాయం కావాలన్నా సంప్రదించాలని సూచించారు. అర్హులంతా ఈ-శ్రమ కార్డులు పొందాలన్నారు. బాల కార్మికుల విషయంలోనూ సంస్థను సంప్రదించవచ్చని తెలియజేశారు. బాల్య వివాహాల నియంత్రణలో అందరూ భాగస్వాములు కావాలన్నారు. డిప్యూటీ లీగల్ ఎయిడ్ కౌన్సిల్ పీవీ.రాఘవరావు, కార్మికశాఖ అధికారులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న సీనియర్ సివిల్ జడ్జి షేక్ ఇబ్రహీం షరీఫ్

రెండు కార్లు ఢీ - ఇద్దరు మహిళల దుర్మరణం

● 5 నిమిషాల్లో గమ్యస్థానం చేరుతారనగా ప్రమాదం ● ముగ్గురికి తీవ్ర గాయాలు

పసుమర్రు(చిలకలూరిపేట గ్రామీణ), న్యూస్‌టుడే : పల్నాడు జిల్లా చిలకలూరిపేట మండలం పసుమర్రు వద్ద వాడరేవు - పిడుగురాళ్ల 167ఎ నూతన జాతీయ రహదారిపై రెండు కార్లు ఢీకొన్న ఘటనలో ఓ కారులో ప్రయాణిస్తున్న ఇద్దరు మహిళలు మృతి చెందారు. అదే కారులో ఉన్న ముగ్గురికి తీవ్ర గాయాలయ్యాయి. పోలీసులు బాధితుల బంధువులు తెలిపిన మేరకు వివరాలు.. బాపట్ల జిల్లా యద్దనపూడి మండలం వింజనంపాడు గ్రామంలో బుధవారం ఓ వ్యక్తి మృతి చెందారు. మృతదేహాన్ని సందర్శించి బాధిత కుటుంబాన్ని పరామర్శించేందుకు చిలకలూరిపేట నుంచి సాదినేని సుధీర్‌బాబు తన కారులో వెళ్లారు. అక్కడకు బాపట్ల జిల్లా పర్చూరు మండలం అన్నంబొట్లవారిపాలెంకు చెందిన చెరుకూరి విజయలక్ష్మి (54), మార్టూరు మండలం కోనంకి వాసి వజ్జా సాహిత్య, చిలకలూరిపేట మండలం ఈవూరివారిపాలెం వాసి కనపర్తి వరలక్ష్మి (70), ప్రకాశం జిల్లా ఉప్పుగుండూరుకు చెందిన నూతలపాటి సుబ్బారావు వెళ్లారు. తిరుగు ప్రయాణంలో వీరు పసుమర్రు చేరి వారి స్వస్థలాలకు వెళ్లాలని భావించారు. ఈ క్రమంలో చిలకలూరిపేట వెళ్తున్న తమ బంధువు సుధీర్ కారులో ఎక్కారు. ఈ కారు కిలోమీటరు ప్రయాణించి వింజనంపాడు - పసుమర్రు మధ్య ఉన్న జాతీయ రహదారి దాటే క్రమంలో చీరాల వైపు నుంచి చిలకలూరిపేటకు అతివేగంతో వస్తున్న మరో కారు ఢీకొట్టడంతో రెండు కార్లు నుజ్జయ్యాయి. ఈ ప్రమాదంలో వింజనంపాడు నుంచి వచ్చే కారులో ఉన్న అయిదుగురికి తీవ్ర గాయాలయ్యాయి. వారిని చిలకలూరిపేటలోని ఆసుపత్రికి తరలించి వైద్య చికిత్స అందించే లోపు విజయలక్ష్మి, వరలక్ష్మి మృతిచెందారు. మిగిలిన ముగ్గురు గాయాలతో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ప్రమాదానికి కారణమైన మరో కారులోని ఇద్దరు సురక్షితంగా బయటపడ్డారు. ఘటనాస్థలాన్ని చిలకలూరిపేట గ్రామీణ ఎస్సై అనిల్‌కుమార్ పరిశీలించారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. మరో ఐదు నిమిషాలు ప్రయాణిస్తే వీరంతా పసుమర్రు చేరేవారని బంధువులు వాపోతున్నారు.

బండ్లమూడిలో పొగనాట్లు వేస్తున్న కూలీలు

పొగనారు... ధరల జోరు!

వరద ముంచెత్తడంతో సమస్య

వాతావరణం అనుకూలించడంతో పొగనాట్లు ఊపందుకున్నాయి. మరోవైపు... మొంథా ప్రభావంతో నారుమళ్లు దెబ్బతినడంతో ఒక్కసారిగా నారుకు భారీగా డిమాండ్ ఏర్పడింది. తుపానుకు ముందు మూట ధర రూ.1200 నుంచి రూ.1500 ఉండగా... ప్రస్తుతం రూ.మూడు వేలకు పైగా పలుకుతుండడం గమనార్హం. **- న్యూస్‌టుడే - చీమకుర్తి**

కొట్టుకుపోయిన నారుమళ్లు

ఒంగోలు ఒకటో వేలం కేంద్రం పరిధిలో ఉన్న చీమకుర్తి, సంతనూతలపాడు, ఒంగోలు గ్రామీణం మండలాల్లో ఏటా 15 వేల నుంచి 20 వేల ఎకరాల్లో పొగాకు సాగు చేస్తుంటారు. సాధారణంగా అక్టోబర్ పదో తేదీ నుంచి నాట్లు ప్రారంభమవుతాయి. ఈ ఏడాది సైతం రైతులు దుక్కులు దున్ని పొలాలను సిద్ధం చేశారు. కొంతమేర నాట్లు సైతం వేశారు. ఇంతలో భారీ వర్షాలు ముంచెత్తడంతో వేసిన నాట్లతో పాటు... ముసీ పరీవాహకంలోని మర్రిచెట్లపాలెం, అకర్లపూడి, పెరిదేపి, చౌడారం తదితర ప్రాంతాల్లోని నారుమళ్లు పూర్తిగా దెబ్బతిన్నాయి. కొందరు తూర్పుగోదావరి జిల్లా రాజమహేంద్రవరం సమీపంలోని దొమ్మేరు నుంచి నారు తెస్తుంటారు. అక్కడా ఇదే పరిస్థితి నెలకొంది.

ఆదిలోనే అదనపు భారం

గత వారం రోజులుగా ఎండలు కాస్తుండడంతో రైతులు ముమ్మరంగా నాట్లు వేస్తున్నారు. తగినంత నారు అందుబాటులో లేక ఒక్క సారిగా డిమాండ్ పెరిగింది. తుపానుకు ముందు, తరువాత ధరలను పరిశీలిస్తే రెట్టింపయ్యాయి. ఎకరాకు మూడు మూటల నారు పడుతుంది. పెరిగిన ధరల ప్రకారం రూ.6 వేలకు పైగా అదనంగా ఖర్చవుతోంది. బ్యారన్ పరంగా చూస్తే ఎంత తక్కువగా లెక్కించినా నారుకే రూ.50 వేలు అదనంగా ఖర్చు చేయాల్సి వస్తోంది. ఈ ఏడాది పొగాకు ధరలు ఆశించిన స్థాయిలో లేవు. ఇంకా ఇరవై శాతం అమ్మకాలు జరగాల్సి ఉండడంతో... పెట్టుబడి ఖర్చులకు ఇబ్బంది పడుతున్నామని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

త్రిపురాంతకం వద్ద సాగర్ జలాల పరవళ్లు

సాగర్ జలాల సరఫరా పునరుద్ధరణ

త్రిపురాంతకం గ్రామీణం, న్యూస్‌టుడే: మొంథా తుపాను ప్రభావంతో జిల్లాకు నిలిపివేసిన సాగర్ జలాల సరఫరాను బుధవారం పునరుద్ధరించారు. పల్నాడు-ప్రకాశం జిల్లాల సరిహద్దులోని 85/3వ మైలు నుంచి జిల్లాకు 1,600 క్యూసెక్కుల నీరు విడుదలవుతోందని ఎన్నెస్పీ దర్శి ఓ అండ్ ఎం డివిజన్ ఈఈ విజయలక్ష్మి తెలిపారు. గురువారం నాటికి 2,200 క్యూసెక్కులకు పెంచుతామన్నారు. భారీ వర్షాలు పడుతున్న నేపథ్యంలో గత కొంతకాలంగా సాగర్ జలాల సరఫరాను నిలిపివేశారు. వివిధ ప్రాంతాల్లో వరి పొట్ట, కంకి దశలో ఉండటం..దిగువ ఆయకట్టులో వరి నాట్లు వేసేందుకు పొలాలు దమ్ములు చేస్తున్న నేపథ్యంలో సాగర్ జలాలను దిగువకు విడుదల చేస్తున్నారు.

పొగాకు పంట అభివృద్ధిలో రైతుల కృషి ఎనలేనిది

జీపీఐ కార్యాలయంలో రైతులతో మాట్లాడుతున్న సంస్థ ప్రతినిధులు

సింగరాయకొండ గ్రామీణం, న్యూస్‌టుడే: భారతీయ పొగాకు పంట అభివృద్ధిలో రైతుల శ్రమ, కృషి ఎనలేనిదని ఫిలిప్ మోరిస్ ఇంటర్నేషనల్ పరిశ్రమ వైస్ ప్రెసిడెంట్ మేరిన్‌జాన్సన్ అన్నారు. ఒంగోలు జీపీఐ కార్యాలయంలో బుధవారం రైతుల సమ్మేళన కార్యక్రమం నిర్వహించి ప్రతినిధులు పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ.. జీపీఐ, ఫిలిప్ మోరిస్ సంస్థల విజయానికి భారతీయ రైతులే వెన్నెముక అని ప్రశంసించారు. రైతుల శ్రేయస్సు, అభివృద్ధి కోసం తమ సహకారం ఎల్లవేళలా అందిస్తామన్నారు. భారతీయ పొగాకును రైతులు నాణ్యతా ప్రమాణాలతో పండించడం ద్వారా అంతర్జాతీ స్థాయిలో గుర్తింపునిచ్చిందని తెలిపారు. అనంతరం రైతులకు ఉపయోగపడే ఆధునిక పరికరాలను ప్రదర్శించారు. కార్యక్రమంలో సంస్థ డైరెక్టర్ స్టీఫెన్‌బిట్టర్, అంకుర్‌మోడీ, దివ్య, థింకర్ వశిష్ట్, జీపీఐ సీఈవో శరద్‌అగర్వాల్, ప్రతినిధులు సిద్దార్థ్ చావ్లా, జితేంద్రకుమార్, యం.ప్రభాకరరావు, వివిధ ప్రాంతాల రైతులు, తదితరులు పాల్గొన్నారు.

ఉత్తమ ఉపాధ్యాయులకు సింగపూర్ అవకాశం

ఒంగోలు నగరం, న్యూస్‌టుడే: రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయులుగా అవార్డులు అందుకున్న 78 మందికి ప్రభుత్వం సింగపూర్ వెళ్లే అవకాశం కల్పించింది. ఈ మేరకు రాష్ట్ర విద్యాశాఖ మంత్రి లోకేశ్ బుధవారం ప్రకటన విడుదల చేశారు. వీరిలో జిల్లాకు చెందిన గ్రేడ్-2 హెచ్‌ఎం ముత్తోజు సుధాకర్ (తర్లుపాడు), ఫిజికల్ సైన్స్ ఉపాధ్యాయిని బి.సరోజిని (మొగళ్లూరు), సోషల్ టీచర్ జి.ఈశ్వరమ్మ (పీసీపల్లి), హిందీ టీచర్ గుంటగాని భాస్కరరావు (తంగెళ్ల) ఉన్నారు. ఈ నెల 27న వీరంతా పయనం కానున్నారు. ప్రముఖ పాఠశాలలను సందర్శించి... అక్కడి విద్యావిధానంపై అధ్యయనం చేయనున్నారు.

నెక్ సూచించిన కోడిగ్రుడ్లు ధర

ఈరోజు నెక్ విజయవాడ జోన్ సూచించే ప్లాస్టిక్ ట్రే ఫారం- గేటు గుడ్డు ధర 100 గుడ్లకు రూ. 585 (వాణిజ్యం & పరిశ్రమల సమాచారం కోసం) ★ నెక్ విజయవాడ. ఈరోజు ఫారం కోడి ధర కిలో రూ.96/-.

ఐటీ కోర్‌టీమ్ సీఐగా వెంకటేశ్వరరావు

ఒంగోలు నేరవిభాగం, న్యూస్‌టుడే: జిల్లా ఐటీ కోర్‌టీమ్ ఇన్‌స్పెక్టర్‌గా కె.వెంకటేశ్వరరావు... బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ప్రస్తుతం ఒంగోలులోని పోలీసు కంట్రోల్ రూమ్ (పీసీఆర్) ఇన్‌స్పెక్టర్‌గా పనిచేస్తున్నారు. ఇక్కడ పనిచేస్తున్న వి.సూర్యనారాయణను వేకెన్సీ రిజర్వ్‌కు పంపారు.

ప్రకాశం జిల్లాలో బ్రాయిలర్ ధరలు (కిలో 1కి రూ.లలో)

వెన్‌కాబ్: బ్రాయిలర్ ఫారం ధర - 113, రిటైల్ లైవ్ - 135, చికెన్ విత్ స్కిన్ - 196, చికెన్ స్కిన్‌లెస్- 223

EENADU Classifieds

BUSINESS SERVICES

బంగారం బ్యాంకులలో/ ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈరోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్). Ph: 8142292071.

REAL ESTATE

FLAT FOR SALE

ఒంగోలు లాయర్‌పేటలో SBI ఎదురుగా నూతనంగా నిర్మించిన అపార్ట్‌మెంట్ 2BHK (1225 sq.ft) ఫ్లాట్ అమ్మకానికి కలదు. Ph: 91215 85925

LAND FOR SALE

450ఎకరాల్లో ★అవకాడో ★ ఫామ్‌ల్యాండ్‌లో 11సెంట్లు ★ 6 లక్షలకే ★5వసంవత్సరం నుండి సంవత్సరానికి 2 లక్షలు ఆదాయం పొందండి ✆ 9133574455

PLOT FOR SALE

ఉచిత ప్లాట్! ప్రకాశం జిల్లా చిన్నారికట్ల దగ్గరలో మా ఫాంల్యాండ్‌లో 100గలలో 10 శ్రీగంధం చెట్లు ఉన్నాయి.20 లక్షల ఆదాయం వస్తుంది. ✆ 88859 99038

TO LET

ఒంగోలు జెడ్‌పీ కాలనీ 4వ లైన్, మంగమూరు డొంకలో 3BHK ఇల్లు 2400 Sqft అద్దెకు ఇవ్వబడును. ✆ 9873172416.

JOBS

స్విమ్మింగ్ కోచ్/ట్రైనర్ M/F AMB స్పోర్ట్స్ ARENA ఒంగోలు నందు పనిచేయుటకు కావలెను. అర్హత అనుభవం కలవారికి ఆకర్షణీయమైన జీతం కలదు. 85000 79696, 85000 79393

ఒంగోలు మంగమూరురోడ్డులోని నారాయణ పబ్లిక్‌స్కూలు నందు పనిచేయుటకు Un Married Graduate Male వార్డెన్స్ కావలెను. ✆: 98491 8336 4

ITC కంపెనీ ఒంగోలులో పనిచేయుటకు సేల్స్‌మెన్స్ & సూపర్ వైజర్స్ కావలెను. అ:10th పైన. Age:20/30. జీతం+ ఇన్సెంటివ్ ఇంటర్వ్యూ 6,7,8 ✆9247870111

విజన్ ఆటో మొబైల్స్ అపె ఆటోషోరూము ప్రకాశం జిల్లా ఒంగోలు, దర్శి, చీరాల, మార్కాపురం, కందుకూరు నందు పనిచేయుటకు 3వీలర్ మార్కెట్ నందు కనీసము 5 సం||ల అనుభవము ఉన్న ★ 1. సేల్స్ మేనేజరు -1 (దర్శి) ★ 2.సేల్స్ ఎగ్జిక్యూటివ్స్ -10 ★ 3.సేల్స్ టీం లీడర్స్ -5 ★ 4. అకౌంటెంట్లు -5 (ఒంగోలు) టాలి అకౌంటింగ్ రంగములో 4 సం||ల అనుభవము ఉన్న అకౌంటెంట్‌లు కావలెను. ★ 5. కంప్యూటర్ ఆపరేటర్లు -5 (ఒంగోలు) (పైన తెలిపిన పోస్టులకు అభ్యర్థి అనుభవమును బట్టి జీతము నిర్ణయించబడును) మొబైల్ /వాట్సప్ నెం.7799910114/ 9398201729. Email: visionautojobs@gmail.com

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తా పత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటన దారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయం లో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బు ను వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మ రియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

అధిక స్పందనలు పొందండి. వాహనాలు అమ్మకం, ఉద్యోగాల భర్తీ, ఇళ్లు, ప్లాట్లు, స్థలాలు అమ్మకాలు, కొనుగోళ్లు, ఇళ్లు, షాపులు, ప్లాట్లు అద్దెకు మరియు అన్ని రకాల బిజినెస్ వ్యవహారాలు...

B/W 5 లైన్ల ప్రకటన రూ.275/- మాత్రమే

వివరాలకు..

97011 12824

ఒంగోలు 80087 09902

మార్కాపురం 80081 11050

మీ చిన్నారులకు పుట్టినరోజు శుభాకాంక్షలు ఈనాడు ద్వారా తెలపండి. B&W : రూ. 500 Colour : రూ. 700

ప్రకటనలపై 5% GST వర్తించును

SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

స్ట్రెస్డ్ అస్సెట్స్ రికవరీ బ్రాంచి, 3వ అంతస్తు, కెఫ్‌సి మేడమీద, సూర్యప్రకాష్ స్క్వేర్, గురునానక్ నగర్ రోడ్డు, ఎన్.టి.ఆర్.జిల్లా, విజయవాడ - 520008. ఆంధ్రప్రదేశ్. ఫోన్ :0866-2546922

అధీకృత అధికారి వివరములు : పేరు : శ్రీ కె.యస్.హెచ్.శాస్త్రి (చీఫ్ మేనేజర్), మొబైల్ నెం.+91 89784 80704
ఆస్తి తనిఖీ కొరకు : 99204 59242

Appendix – IV –A
[See Proviso to rule 6(2) & 8(6) R/w 9(1)]

చరాస్తుల అమ్మకం కొరకు అమ్మకం ప్రకటన

(సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్ 6(2) & 8(6)కు 9(1) లోని నిబంధనలతో చదువుకోవలసిన సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 క్రింద చరాస్తుల అమ్మకము కొరకు ఇ-వేలం అమ్మకం ప్రకటన)

సెక్యూర్డ్ క్రెడిటార్ స్టేట్‌బ్యాంక్ ఆఫ్ ఇండియా (సెక్యూర్డ్ క్రెడిటార్) వారికి దిగువ తెలిపిన ఋణగ్రహీత(లు) వారు డిమాండ్ నోటీసు తేది 27-12-2024 ప్రకారం తేది.26-12-2024 నాటికి చెల్లించవలసిన బకాయి మొత్తము రూ.3,42,30,801/- + తేది.27.12.2024 నుండి తదుపరి వడ్డీ, కాస్ట్స్ మరియు ఇతర ఖర్చులు, ఛార్జీలు మొదలగునవి (తదుపరి జమలు ఉన్నచో తీసివేయబడును) వసూలు కొరకు సెక్యూర్డ్ క్రెడిటార్ అయిన స్టేట్‌బ్యాంక్ ఆఫ్ ఇండియా యొక్క అధీకృత అధికారి వారిచే స్వాధీనత పరుచుకోబడిన బ్యాంక్ తనఖా/అధీనంలో నున్న దిగువ వివరించిన చరాస్తి "ఎక్కడ ఎలా ఉన్నది అలానే" "ఏది ఎలా వుంటే అలానే" మరియు "అక్కడ ఏది ఉన్నదో అది" పద్ధతిపై" తేదీ: 27-11-2025న విక్రయించబడునని యావన్మంది ప్రజానీకములకు మరియు ప్రత్యేకంగా ఋణగ్రహీత(లు) ఇందుమూలముగా సూచించటమైనది.

ఋణగ్రహీత'ల చిరునామా: మెస్సర్స్ మొహమ్మద్ ఇస్రార్ అహ్మద్, ప్రాతినిధ్యం వహిస్తున్న ప్రొప్రయిటర్ : శ్రీ ఇస్రార్ అహ్మద్ మొహమ్మద్, తండ్రి : మొహమ్మద్ ఇబ్రహీం జోహారీ, డోర్ నెం.40-1-90, ఫ్లాట్ నెం.402, సుల్తాన్స్ నైన్త్ ఎవెన్యూ, మోడరన్ సూపర్ మార్కెట్ వెనుక, విజయవాడ, ఎన్‌టిఆర్ జిల్లా, ఆంధ్రప్రదేశ్ - 520010. శ్రీ ఇస్రార్ అహమ్మద్ మొహమ్మద్, తండ్రి : మొహమ్మద్ ఇబ్రహీం జోహారీ, డోర్ నెం.40-1-90, ఫ్లాట్ నెం.402, సుల్తాన్స్ నైన్త్ ఎవెన్యూ, మోడరన్ సూపర్ మార్కెట్ వెనుక, విజయవాడ, ఎన్‌టిఆర్ జిల్లా, ఆంధ్రప్రదేశ్ - 520010. శ్రీమతి మొహమ్మద్ షకీలా భాను అలియాస్ షకీలా బేగం, భర్త: ఇక్బాల్ అహ్మద్, డోర్ నెం.6-57, మసీద్ వీధి, పెద కోనేరు దగ్గర, మంగళగిరి, గుంటూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్ - 522503. శ్రీ మొహమ్మద్ ఇబ్రహీం, తండ్రి: మొహమ్మద్ ఇస్రార్ అహ్మద్, డోర్ నెం.40-1-90, ఫ్లాట్ నెం.402, సుల్తాన్స్ నైన్త్ ఎవెన్యూ, మోడరన్ సూపర్ మార్కెట్ వెనుక, విజయవాడ, ఎన్‌టిఆర్ జిల్లా, ఆంధ్రప్రదేశ్ - 520010.

ఇ-వేలం తేదీ : 27-11-2025, సమయం : ఉ|| 11.00 గం||ల నుండి సా|| 04.00 గం||ల వరకు
వేలం పూర్తయ్యే వరకు ప్రతి బిడ్‌కు 5 ని||ల అపరిమిత పొడిగింపు కలదు

ఆస్తి తనిఖీ తేది మరియు సమయం : తేది:06-11-2025 నుండి 26-11-2025 వరకు ఉ||10.00 గం||ల నుండి సా|| 04.00 గం||ల వరకు

షెడ్యూలు ఆస్తి వివరములు : హైపోథికేషన్‌లో ఉన్న స్టాక్ రావలసిన బకాయిలు మరియు ప్లాంట్ మరియు మెషినరీ. సదరు మెషినరీ మెస్సర్స్ మొహమ్మద్ ఇస్రార్ అహ్మద్, సర్వే నెం.2/బి, దేవవరం గ్రామం, దర్శి మండలం, ప్రకాశం జిల్లా, ఆంధ్రప్రదేశ్ - 523247 వద్ద కలదు.

హైపోథికేషన్‌లో ఉన్న ప్లాంట్ & మెషినరీ వివరములు

వ. నెం.	వివరణ	డీలర్/ తయారీదారు
1.	Hydraulic Excavator SK 380 XDLC	Kobelco
2.	Chicago Pneumatic air compressor CPS 450-200 CP 32 FR H22 X 108	Global Technics
3.	Hydraulically Crawler Drill JRD Model CD-360VH	JRD
4.	Diamond Wire Saw machine model SS60	Cutting Edge Technologies
5.	Diamond Wire Saw machine model SS20 Diamond wire saw for granite	Cutting Edge Technologies
6.	KOEL -125kva DG set	KOEL/Pump engineering Enterprises

రిజర్వు ధర : రూ.1,27,00,000/- ధరావత్తు : రూ.12,70,000/- బిడ్ పెంపుదల : రూ.10,000/-

ఇ-వేలం యొక్క నియమ నిబంధనలు

1) అమ్మకం యొక్క సవివరమైన నియమ నిబంధనల కొరకు, సెక్యూర్డ్ క్రెడిటార్స్ అయిన స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా యొక్క వెబ్ సైట్ : www.sbi.co.in/web/sbi-in-the-news/auction-noticesలో ఏర్పాటుచేసిన లింక్‌ను రిఫర్ చేయండి. రిజిస్ట్రేషన్, ఇయండి, వేలం యొక్క వివరములు మొదలగు వాటి గురించి సర్వీసు ప్రొవైడర్ M/s. PSB Alliance & M/s. Baanknet యొక్క ఇ-వేలం పోర్టల్ : https://baanknet.com/eauction-psb/x-login & https://baanknet.com & టోల్ ఫ్రీ ఫోన్ నెం.: 91 - 8291220220, Mail ID : support.baanknet@psballiance.comను సంప్రదించండి.
2) ఆస్తిని రిజిస్ట్రేషన్ చేసుకొనుటకు వర్తించే స్టాంపు డ్యూటీలు బదిలీ ఛార్జీలు, ఫీజు వగైరా మరియు చట్టపరమైన/నాన్ స్టేటటరీ బకాయిలు, పన్నులు, రేట్లు, ఎస్సెస్‌మెంట్ ఛార్జీలు, ఫీజులు వగైరా కొనుగోలు దారే భరించవలెను.
3) ట్యాక్స్ నిబంధనల ప్రకారం జిఎస్‌టి & టిసిఎస్ వర్తిస్తాయి.
గమనిక : ఆసక్తి గల బిడ్డర్లు ఇ-వేలం ముగిసేలోపు PSB Alliance నందు ప్రీ-బిడ్ ఇ.ఎమ్.డి (Pre-Bid EMD) జమ చేయవలెను. ప్రీ-బిడ్ ఇ.ఎమ్.డి మొత్తం PSB Alliance బ్యాంక్ అకౌంట్‌లో జమ అయిన సమాచారం వెబ్‌సైట్‌లో పొందుపరిచిన తరువాత మాత్రమే బిడ్డరు యొక్క "వాలెట్"లో చూపించబడుతుంది. బ్యాంకింగ్ ప్రక్రియలో ఇది జరుగుటకు సమయం పట్టవచ్చు, కావున బిడ్డర్లు చివరి నిముషంలో ఇబ్బందులు ఎదుర్కొనకుండా తమ ప్రీ-బిడ్ ఇ.ఎమ్.డిను సాధ్యమైనంత త్వరగా జమ చేసుకోవాలనీ సూచించటమైనది.
ఆదాయపు పన్ను చట్టంలోని సెక్షన్ 194-1A యొక్క ప్రొవిజన్స్ ప్రకారం అమ్మకం జరుగును.

తేది: 05-11-2025, ప్రదేశం: విజయవాడ సం/- అధీకృత అధికారి, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

(c) eenadu

మార్కాపురం
• మార్కాపురం • గిద్దలూరు • యర్రగొండపాలెం

సృజనకు పట్టం కట్టారు

పొదిలి: డీఈవో, డిప్యూటీ డీఈవో నుంచి బహుమతులు అందుకున్న విజేతలు.

పొదిలి, న్యూస్‌టుడే: పొదిలి శ్రీరాఘవేంద్ర ఉన్నత పాఠశాలలో 'ఈనాడు' ఆధ్వర్యంలో నిర్వహించిన చిత్రలేఖనం పోటీల్లో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. 'మీకు ఇష్టమైన పండుగ' అనే అంశంపై పోటీలు నిర్వహించగా.. విద్యార్థులు వివిధ పర్వదినాలు, సంస్కృతిని ప్రతిబింబించేలా చక్కని చిత్రాలు గీశారు. మొదటి బహుమతి పి.ఉమామహేశ్వరి (8వ తరగతి), రెండో బహుమతి కె.ప్రవల్లిక (9వ తరగతి), మూడో బహుమతి పి.సాయి (10వ తరగతి) గెలుచుకున్నారు. వీరికి జిల్లా విద్యాశాఖాధికారి కిరణ్‌కుమార్, మార్కాపురం డిప్యూటీ డీఈవో ఎం.శ్రీనివాసులరెడ్డి, పాఠశాల కరస్పాండెంట్ బ్రహ్మారెడ్డి చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. ఎంఈవో-2 పి.నాగలక్ష్మి, డైరెక్టర్ ధరణి, ఉపాధ్యాయులు రేణుక తదితరులు పాల్గొన్నారు.

◗ గిద్దలూరు పట్టణం: గిద్దలూరులోని సాయి చైతన్య జూనియర్ కళాశాలలో 'ఈనాడు' ఆధ్వర్యంలో నిర్వహించిన చిత్రలేఖనం పోటీల్లో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఇందులో ఎస్‌కె.అబ్దుల్ సలీమ్ ఉన్నీసా, బి.శ్రీ వర్ష, ఎ.అశ్విని ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచారు. వారికి పాఠశాల ప్రిన్సిపల్ పి.విక్టర్ పాల్, డైరెక్టర్ వెంకటేశ్వర్లు బహుమతులు పంపిణీ చేశారు.

విజేతలతో ప్రిన్సిపల్ పాల్, డైరెక్టర్ వెంకటేశ్వర్లు

కంభం జడ్పీ పాఠశాలలో..

కంభం: స్థానిక బాలికల జడ్పీ ఉన్నత పాఠశాలలో బుధవారం 'ఈనాడు' ఆధ్వర్యంలో ప్రతిభా పాటవ పోటీలు నిర్వహించారు. తొమ్మిదో తరగతి విద్యార్థినులు పి.రూబియా, ఎన్.దీపిక, జి.వి.ఉష సాహితి మొదటి, రెండో, మూడో స్థానంలో నిలిచారు. వారికి ప్రధానోపాధ్యాయిని అమూల్యా, ఉపాధ్యాయులు జి.చంద్రశేఖర్‌రెడ్డి, ఎన్.కేశవ, కృష్ణమోహన్, శివనాగమోహిని, జయమ్మ, సుబ్బలక్ష్మి, ఏస్తేరు రాణి బహుమతులు అందజేశారు. విద్యార్థినులను ఉపాధ్యాయులు అభినందించారు.

బహుమతులు అందిస్తున్న ప్రధానోపాధ్యాయిని అమూల్యా, ఉపాధ్యాయులు

8న వన భోజనాలు

కంభం, న్యూస్‌టుడే : కంభం, బేస్తవారపేట, అర్ధవీడు మండలాల బలిజ సేవా సంఘం ఆధ్వర్యంలో ఈ నెల 8న చిన్నకంభంలోని వీరభద్రస్వామి ఆలయం వద్ద కార్తిక వన భోజనాలు నిర్వహించనున్నట్లు ఆ సంఘం అధ్యక్షులు సూరే ప్రసాద్, పగిడి రమణ బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. మూడు మండలాల పరిధిలోని ఆ సామాజిక వర్గం వారు తప్పక హాజరు కావాలని వారు కోరారు.

తర్లుపాడు డిప్యూటీ ఎంపీడీవోగా రాఘవరావు

తర్లుపాడు, న్యూస్‌టుడే: తర్లుపాడు డిప్యూటీ ఎంపీడీవోగా రాఘవరావు బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఈయన గిద్దలూరు మండలం కృష్ణంశెట్టిపల్లెలో గ్రేడ్-1 పంచాయతీ కార్యదర్శిగా విధులు నిర్వహించారు. ప్రభుత్వం గ్రేడ్-1 పంచాయతీ కార్యదర్శులకు ఉద్యోగోన్నతులు కల్పించింది. అందులో భాగంగా రాఘవరావును డిప్యూటీ ఎంపీడీవోగా తర్లుపాడుకు నియమించారు.

నేడు విద్యుత్తు సరఫరాకు అంతరాయం

బేస్తవారపేట: బేస్తవారపేట పట్టణంలోని రెడ్డినగర్, గాంధీబజార్, జగన్నాయకుల వీధి తదితర ప్రాంతాల్లోని విద్యుత్తు పరివర్తకాల నిర్వహణ పనుల దృష్ట్యా గురువారం ఉదయం 8 నుంచి మధ్యాహ్నం 1.30 గంటల వరకు విద్యుత్తు సరఫరా నిలిపివేస్తున్నారు. ఈ మేరకు ఏఈ సన్యాసిరావు బుధవారం ఓ ప్రకటన విడుదల చేశారు.

మేలిమలుపు.. ఉపాధి పిలుపు

న్యూస్‌టుడే, కంభం

నైపుణ్య శిక్షణతో ఆర్థిక భరోసా

యువ

నిరుద్యోగులకు పలు కోర్సుల్లో శిక్షణలిచ్చి వారిలో నైపుణ్యాలు మెరుగు పరిచేందుకు ఏపీ స్కిల్ డవలప్‌మెంట్ సంస్థ కృషి చేస్తోంది. అందులో భాగంగా స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన కేంద్రం ఎందరికో ఉపాధి కల్పించింది. అక్కడ నైపుణ్యం సాధించిన యువత ఆర్థికంగా ముందడుగు వేస్తోంది.

కంభంలో నైపుణ్యాభివృద్ధి శిక్షణ కేంద్రం యువతకు ఆసరాగా నిలుస్తోంది. అక్కడ తర్ఫీదు పొందిన వందలాది మంది జీవితాల్లో స్థిరపడ్డారు. డేటా ఎంట్రీ ఆపరేటర్, ఎలక్ట్రీషియన్ కోర్సులకు సంబంధించిన విభాగాల్లో దఫదఫాలుగా శిక్షణ ఇస్తున్నారు. ఒక్కో బ్యాచ్‌లో 25 నుంచి 30 మంది నైపుణ్యాలను వృద్ధి చేసుకున్నారు. ఇప్పటికి 12 బ్యాచ్‌ల్లో 285 మందికి శిక్షణనివ్వగా.. వారిలో 210 మంది కోర్సులు పూర్తిచేసి ఉద్యోగాలు పొందినట్లు అధికారులు చెబుతున్నారు.

సర్వం అందిస్తూ..

శిక్షణ పొందేవారి వయస్సు 18 నుంచి 35 ఏళ్ల మధ్య ఉండాలి. పది, ఇంటర్, ఐటీఐ, డిగ్రీ తదితర కోర్సులు పూర్తి చేసిన వారు అర్హులు. వారికి 90 రోజుల పాటు శిక్షణ ఇస్తారు. నైపుణ్యం కలిగిన శిక్షకులు దగ్గరుండి తర్ఫీదునిస్తారు. వారు బహుళ జాతి, ఇతర ప్రముఖ సంస్థల్లో ఉద్యోగాలు పొందే వీలుంది. వారికి జాతీయ నైపుణ్యాభివృద్ధి ధ్రువపత్రం కూడా అందిస్తారు.

కంప్యూటర్ శిక్షణ పొందుతున్న నిరుద్యోగులు

యువతకు నైపుణ్య శిక్షణ

ఉద్యోగ మేళాలతో..

కంభంలో స్కిల్ హబ్ సెంటర్ ఏర్పాటు చేయడంతో పలుమార్లు అక్కడ ఉద్యోగ మేళాలు నిర్వహించారు. ప్రముఖ కంపెనీల ప్రతినిధులొచ్చి స్థానిక నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించారు. విజయవాడ, శ్రీసిటీ, హైదరాబాద్, ఒంగోలు తదితర ప్రాంతాల్లో ఉపాధి అవకాశాలొచ్చాయి. జిల్లాలో కంభంతో పాటు, మార్కాపురం, దర్శి, యర్రగొండపాలెం, సంతనూతలపాడు, ఒంగోలులో మూడుచోట్ల స్కిల్ హబ్ కేంద్రాలున్నాయి. నిరుద్యోగులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా నైపుణ్యాభివృద్ధి సంస్థ అధికారి రవితేజ తెలిపారు.

వైకాపా కార్యకర్త భూ ఆక్రమణపై ఫిర్యాదు

గిద్దలూరు పట్టణం: కొమరోలు మండలం రాజుపాలెంలోని తమ పొలాన్ని స్థానిక వైకాపా కార్యకర్త గోరా శ్రీను దౌర్జన్యంగా ఆక్రమించాడని బాధితురాలు పసుపులేటి భారతి తదితరులు మంత్రి లోకేశ్‌కు విన్నవించారు. గ్రామంలో 2017లో సర్వే నెంబరు 1114, 1121, 1122లో 16 ఎకరాల వ్యవసాయ భూమిని తాము కొనుగోలు చేసి డీప్ బోర్లు, పరివర్తకాలు ఏర్పాటు చేసుకొని సాగు చేస్తున్నామన్నారు. 2022లో స్థానికంగా ఉంటున్న వైకాపా కార్యకర్త గోరా శ్రీను దౌర్జన్యంగా పొలాన్ని దున్నేసి ఆక్రమించి భయభ్రాంతులకు గురిచేశాడన్నారు. దీనిపై అప్పట్లో ఎస్పీకి ఫిర్యాదు చేసినా స్పందన లేదన్నారు. తమ సమస్యకు పరిష్కారం చూపాలని వారు కోరారు.

8, 9 తేదీల్లో దర్శిలో సీఐటీయూ మహాసభలు

పోస్టర్లు ఆవిష్కరిస్తున్న కొండారెడ్డి, నాయకులు

మార్కాపురం, న్యూస్‌టుడే: దర్శిలో ఈ నెల 8, 9 తేదీల్లో నిర్వహించే సీఐటీయూ జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని ఆ సంఘ జిల్లా ఉపాధ్యక్షుడు జీవీ కొండారెడ్డి కోరారు. బుధవారం స్థానిక సీఐటీయూ కార్యాలయంలో మహాసభలకు సంబంధించిన పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మిక, ఉద్యోగ సమస్యలపై రాజీలేని పోరాటాలు చేశామన్నారు. కనీస వేతనాలు అమలు చేయాలని, రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేశారు. మహాసభల్లో జిల్లా నలుమూలల నుంచి ప్రతినిధులు హాజరవుతారన్నారు. పోరాటాలతోనే సమస్యలు పరిష్కారమవుతాయన్నారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి డీకేఎం.రఫీ, నాయకులు పి.రూబెన్, రేణుక, లక్ష్మి, చెన్నకేశవులు, చెన్నయ్య తదితరులు పాల్గొన్నారు.

రహదారికి గండితో కష్టాలు

మళ్లుతున్న వరద నీరు

తర్లుపాడు, న్యూస్‌టుడే: వెలిగొండ ప్రాజెక్టు కాలువ నిండిపోవడంతో ఆ నీరంతా జగన్నాథపురంలోకి పోటెత్తుతోంది. తర్లుపాడు, కలుజువ్వలపాడు ఆర్ అండ్ బీ రహదారిని తవ్వి నీటిని కిందకు మళ్లిస్తున్నారు. తర్లుపాడు నుంచి ఓబాయిపల్లె, కలుజువ్వలపాడు గ్రామాలకు వెళ్లే వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. దీంతో ఆ మార్గంలో వెళ్లే బస్సులను కూడా నిలిపేశారు. అధికారులు స్పందించి సమస్యను పరిష్కరించాలని స్థానికులు కోరుతున్నారు.

పెద్ద కాలువకు గండి..

అర్థవీడు: కాకర్ల సమీపంలోని వెలిగొండ పెద్దకాలువకు మంగళవారం కొందరు గండి కొట్టడంతో నీరంతా పోతోంది. దీనిపై స్థానికులిచ్చిన ఫిర్యాదు మేరకు స్పందించిన రెవెన్యూ, పోలీసు, నీటిపారుదల అధికారులు బుధవారం గండిని పూడ్చించారు.

ముటుకులలో మృతదేహం గుర్తింపు

పుల్లలచెరువు (యర్రగొండపాలెం), న్యూస్‌టుడే : ముటుకులలోని ఓ దాబా వద్ద ఓ మృతదేహాన్ని గుర్తించారు. అతను శతకోడు గ్రామానికి చెందిన మందా నాసరయ్య (45)గా భావిస్తున్నారు. దాబా సమీపంలో రోడ్డు పక్కనున్న గుంతలో పడి ఉండడాన్ని గమనించిన స్థానికులు బంధువులకు సమాచారమివ్వగా, వారు వచ్చి మృతదేహాన్ని తీసుకెళ్లారు. దీనిపై ఫిర్యాదు అందలేదని ఎస్సై సంపత్‌కుమార్ తెలిపారు.

'కార్పొరేట్ల చేతుల్లోకి దేశ సంపద'

మాట్లాడుతున్న వ్యకాస రాష్ట్ర అధ్యక్షుడు సుబ్బారావు

మార్కాపురం, న్యూస్‌టుడే: భాజపా పాలనలో దేశ సంపద అంతా కార్పొరేట్ శక్తుల చేతుల్లోకి పోతోందని వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు దడాల సుబ్బారావు విమర్శించారు. బుధవారం స్థానిక ఎన్జీవో హోంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లాస్థాయి కార్యకర్తల శిక్షణ తరగతుల ప్రారంభోత్సవంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. మోదీ ప్రభుత్వం అబద్ధాలు, అసత్యాలతో ప్రజల్ని మభ్యపుచ్చుతూ మోసపు మాటలతో పరాధీనత వైపు నడిపిస్తోందన్నారు. చరిత్రను వక్రీకరించి మత, మూఢ భావాలను వారి మెదళ్లలోకి చొప్పిస్తోందన్నారు. అమెరికన్ కంపెనీల ద్వారా తయారవుతున్న వ్యవసాయ ఉత్పత్తులు భారతదేశంలోకి దిగుమతి అయితే భారత వ్యవసాయ రంగం మరింత సంక్షోభంలోకి కూరుకుపోతుందన్నారు. ట్రంప్ సుంకాల నుంచి దేశ ఆర్థిక వ్యవస్థను కాపాడుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు కంకణాల ఆంజనేయులు, జిల్లా ఉపాధ్యక్షుడు గుమ్మా బాలనాగయ్య, నాయకులు జనుమాల నాగయ్య, బి.వెంకటేశ్వర్లు, కె.వెంకటేశ్వర్లు, వి.మోజెస్, కె.మాల్యాద్రి, ఉబ్బా వెంకటేశ్వర్లు ఏడుకొండలు, బి.జనార్దన్, శ్రీను, కోటమ్మ, రమేష్ పాల్గొన్నారు.

సైన్సు సంబరాలకు ముగ్గురి ఎంపిక

అర్థవీడు, న్యూస్‌టుడే: జిల్లా స్థాయి చెకుముకి సైన్స్ సంబరాలకు అర్థవీడుకు చెందిన ముగ్గురు విద్యార్థులు ఎంపికైనట్లు జనవిజ్ఞాన వేదిక మండల అధ్యక్షుడు మల్లికార్జున తెలిపారు. చంద్రలేఖ, శ్రీలత, ఇమామ్ విజేతలుగా నిలిచి జిల్లాకు ఎంపికయ్యారన్నారు. ఎంఈవో సుజాత, ప్రిన్సిపల్ నాజర్‌బాబు, పలువురు ఉపాధ్యాయులు అభినందించారు.

మధ్యాహ్న భోజన నాణ్యత పరిశీలన

కంభం, న్యూస్‌టుడే : స్థానిక రంగరాజు ఎయిడెడ్ పాఠశాలను ఎంఈవో అబ్దుల్ సత్తార్ బుధవారం తనిఖీ చేశారు. ఒకే డ్రెస్ కోడ్ ఉన్నా.. విద్యార్థులు వేర్వేరు యూనిఫాంలు ధరించి రావడంపై ఆయన అసహనం వ్యక్తం చేశారు. మధ్యాహ్న భోజనాన్ని తిని నాణ్యతను పరిశీలించారు.

ముురుగు మడుగు.. వేసేదెలా అడుగు

మార్కాపురం పట్టణంలోని నాగులవరం వెళ్లే రోడ్డులోని పీర్లచావిడి వద్ద మురుగు చేరి మడుగులా మారింది. ఇటీవలి వర్షాలకు నీరంతా అక్కడికి చేరింది. ఆ ప్రాంతంలోని మురుగు నీరు కూడా ఇందులో కలవడంతో దుర్వాసన వ్యాపిస్తోందని స్థానికుడు ఎం.ఆదినారాయణ వాపోయారు. పారిశుద్ధ్య సిబ్బందిని పంపి సమస్యను పరిష్కరిస్తామని మున్సిపల్ కమిషనర్ డీవీఎస్.నారాయణరావు తెలిపారు.

– మార్కాపురంపట్టణం, న్యూస్‌టుడే

ఎగజిమ్ముతున్న నిర్లక్ష్యం

పట్టణం నుంచి కంభం చెరువుకు వెళ్లే దారిలో అలుగు వాగు వద్ద ఉన్న బోరు నుంచి నీరు వృథాగా పోతోంది. ఇటీవల అలుగు వాగు పరవళ్లు తొక్కడంతో పైపులైన్ దెబ్బతింది. ఆ సమయంలో బోరు నుంచి పైపు విడిపోయింది. ఈ విషయం తెలిసినా పంచాయతీ సిబ్బంది నిర్లక్ష్యంగా బోరు ఆపరేట్ చేస్తుండటంతో దాని నుంచి వచ్చే నీరంతా వాగులోకి వృథాగాపోతోంది. దీనిపై చర్యలు తీసుకుంటామని పంచాయతీ కార్యదర్శి రమేష్‌రెడ్డి తెలిపారు.

- కంభం, న్యూస్‌టుడే

మరుగుదొడ్లు ఇలా.. కాలకృత్యాలెలా?

బేస్తవారపేటలోని మండల పరిషత్తు కార్యాలయ ప్రాంగణంలోని విద్యుత్తు శాఖ కార్యాలయంలోని మరుగుదొడ్లు శిథిలావస్థకు చేరుకుని కూలిపోయాయి. దీంతో కాలకృత్యాలు తీర్చుకునేందుకు సిబ్బందితో పాటు అధికారులు సైతం ఆరుబయటికి పరుగులు తీస్తున్నారు. కార్యాలయ భవనం సైతం ఏళ్ల నాటిది కావడంతో శిథిలస్థితికి చేరుకుంది. తమ కష్టాలు తీర్చాలని సిబ్బంది కోరుతున్నారు.

- బేస్తవారపేట, న్యూస్‌టుడే

రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి గాయాలు

కంభం, న్యూస్‌టుడే : ఆటో, ద్విచక్రవాహనం ఎదురెదురుగా ఢీకొని ఇద్దరికి గాయాలైన సంఘటన స్థానిక ఏబీఎం చర్చి వద్ద బుధవారం చోటు చేసుకుంది. స్థానికులు, పోలీసుల కథనం మేరకు..అర్థవీడు రోడ్డులోని మద్యం దుకాణం నుంచి కందులాపురం సెంటర్‌కు వస్తున్న ఆటో..కందులాపురం కూడలి నుంచి చౌక్ సెంటర్‌కు వెళ్తున్న ద్విచక్ర వాహనం ఎదురెదురుగా ఢీకొన్నాయి. ఈ ప్రమాదంలో ఆటో డ్రైవర్ రమేష్, ద్విచక్ర వాహన చోదకుడికి గాయాలయ్యాయి. వారిని 108 వాహనంలో ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు.

పెచ్చులుపడి మహిళకు..

పెద్దదోర్నాల, న్యూస్‌టుడే: పెద్దబొమ్మలాపురం పంచాయతీ పరిధిలోని బ్రహ్మంగారి మఠం చెంచు గిరిజన గూడెంలో శిథిలావస్థ గృహాల్లో ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని జీవనం సాగిస్తున్నామని చెంచు గిరిజనులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మంగళవారం గూడెంలోని ఓ ఇంటిలో గృహం శ్లాబు పెచ్చులూడి పడటంతో కుడుముల మూగమ్మకు గాయాలయ్యాయి. గూడెంలోని 20 గృహాల్లో ఇదే పరిస్థితి నెలకొని ఉండటంతో చెట్ల కింద ఉంటున్నామని వారు తెలిపారు. సంబంధిత అధికారులు స్పందించి తమ సమస్యను పరిష్కరించాలని వారు కోరుతున్నారు.

పబ్లిక్ నోటీసు

నా క్లయింట్ అయిన కాసరనేని ప్రతాప్ కుమార్, తండ్రి బుచ్చి రామయ్య రేవేంద్రపాడు గ్రామం, దుగ్గిరాల మండలం, 16-09-2025 తేదీన జనరల్ పవర్ ఆఫ్ అటార్నిని, పచ్చులచైతన్య, తండ్రి పున్నారావు, ఉప్పలపాడు, పెదకాకాని మండలం, పేరిట మార్కాపురంలో S.No.1308/e య.0.63 సెంట్లుఎ ఎ మేనేజ్ చేయుటకు ఇచ్చియున్నారు. సదరు జనరల్ ఎ పవర్ ఆఫ్ అటార్నిని రద్దు పరచి యున్నారు. రద్దు దస్తావేజు వగైరాల, పరిహారముల నిమిత్తము W.P.No. 29527/2025, A.P.,లో దాఖలు చేయుట జరిగినది. సదరు భూమికి సంబంధించి అన్యాక్రాంతములు చెల్లవు.

కంచర్ల వసంతకుమార్, న్యాయవాది
గుంటూరు. సెల్. 9246483666

వాగుపై చప్టా ఏర్పాటు

పెద్దదోర్నాల, న్యూస్‌టుడే: మొంథా తుపాను వరద నీటితో గంటవానిపల్లె వాగు చప్టా మరమ్మతులకు గురవ్వడంతో దాటేందుకు గ్రామస్థులు పడుతున్న ఇబ్బందులను తెలుసుకున్న తెదేపా నియోజకర్గ బాధ్యుడు గూడూరి ఎరిక్షన్ బాబు జిల్లా కలెక్టర్ రాజాబాబు దృష్టికి తీసుకుని వెళ్లారు. ఆయన వచ్చి దానిని పరిశీలించి ప్రజలు వాగు దాటి వచ్చేందుకు అవసరమైన చర్యలను చేపట్టాలని అధికారులను ఆదేశించారు. మీటరు వ్యాసంతో ఉండే 12 పైపులు తీసుకుని వచ్చి అమర్చారు. దానిపై వెలిగొండ సొరంగాల తవ్వకం నుంచి వచ్చిన చిప్స్ వేసి రహదారి వేశారు. దీంతో కొంతమేర సమస్య తీర్చారు. శాశ్వతంగా సమస్య తీర్చేందుకు వంతెన నిర్మించాలని గ్రామస్థులు కోరుతున్నారు.

చదును చేసిన కొలుకుల బస్టాండ్ ప్రాంతం

స్పందనకు వందనం

కొలుకుల బస్టాండులో గుంత పూడ్చివేత

యర్రగొండపాలెం పట్టణం: పట్టణంలోని కొలుకుల బస్టాండ్ సెంటర్‌లో భారీ గుంత పడి వాహనాల రాకపోకలకు ఇబ్బందులు కలుగుతున్నాయి. ఈ సమస్యపై ఈ నెల 2న 'ఈనాడు'లో మేమున్నాం..మీకు తోడులో వార్త ప్రచురితమైంది. దీనికి స్పందించిన పంచాయతీ కార్యదర్శి రామసుబ్బయ్య గులక రాళ్లు, మట్టి పోయించి చదును చేయించారు. సమస్య పరిష్కారం కావడంతో స్థానికులు 'ఈనాడు'కు కృతజ్ఞతలు తెలిపారు.

పులుల లెక్కింపుపై అధికారులకు శిక్షణ

యర్రగొండపాలెం పట్టణం, న్యూస్‌టుడే: పులుల లెక్కింపు పై అటవీ శాఖ సిబ్బందికి మార్కాపురం అటవీ అధికారి అబ్దుల్‌రవూఫ్ శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. బోయలపల్లె ఫారెస్టు పరిధిలోని నల్లమల అటవీ ప్రాంతంలో పులులను లెక్కించే విధానం, వాటి కదలికలను ఎలా గుర్తించాలనే అంశాలపై టైగర్ ట్రాకర్లు, బేస్‌క్యాంపు వాచర్లు, బీట్, సెక్షన్ అధికారులకు ఇతర సిబ్బందికి శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గడ్డితినే జంతువులు ఉంటేనే పులులకు ఆహారం దొరుకుతుందని అడవిలో గడ్డిని పెంచే విధానాన్ని వివరించారు. అనంతరం జంతు సంరక్షణపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సబ్ డీఎఫ్‌వో నీరజ్, వై.పాలెం, గంజివారిపల్లె, సౌత్‌పూర్‌రేంజ్ అధికారులు ప్రసన్న జ్యోతి, సుజాత, కరీముల్లా తదితరులు పాల్గొన్నారు.

అటవీశాఖ సిబ్బందికి పులుల లెక్కింపుపై శిక్షణనిస్తున్న అటవీ అధికారి అబ్దుల్ రవూఫ్

పౌర్ణమి వేళ.. పులకరించిన పశ్చిమం

కంభంలో కోటా సత్యమాంబ అమ్మవారు

బాలాత్రిపురసుందరీదేవి దర్శనానికి భక్తులు బారులు

పొదిలి శివాలయంలో పరమేశ్వరుడు..

మార్కాపురం మార్కండేశ్వరస్వామి ఆలయంలో..

కార్తికం వేళ..పశ్చిమ ప్రాంతం పులకరించింది. ఆలయాలన్నీ భక్తులతో కిటకిటలాడాయి. పలువురు కార్తిక దీపాలు వెలిగించి భక్తిప్రపత్తులు చాటుకున్నారు. మార్కాపురం, పొదిలి, గిద్దలూరు, కంభం, త్రిపురాంతకంలోని ఆలయాల్లో సందడి కన్పించింది. ప్రముఖ దేవాలయాల్లో జ్వాలా తోరణాలు వెలిగించారు. మార్కాపురంలో ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి దంపతులు ఈ వేడుకను ప్రారంభించారు. వందలాదిమంది భక్తులు ఈ వేడుకలో పాల్గొన్నారు. దేవస్థానం ఛైర్మన్ వెంకట్రామయ్య, కమిటీ సభ్యులు, తెదేపా నాయకులు పాల్గొన్నారు.

- న్యూస్‌టుడే బృందం

తర్లుపాడు : పార్వతీ పరమేశ్వరులకు హారతులిస్తూ..

బేస్తవారపేట చంద్రమౌళేశ్వర ఆలయంలో..

తర్లుపాడు : కార్తిక దీపాలు వెలిగిస్తూ..

పొదిలి శివాలయంలో జ్వాలా తోరణంలో పాల్గొన్న భక్తులు

అశ్రునివాళి



జననం: 01-01-1939
మరణం: 25-10-2025

కీ॥శే॥ దొడ్డా పాలంకిరెడ్డి గారు
రిటైర్డ్ బ్రాంచి పోస్టుమాస్టర్, మద్దలకట్ట, పెద్దారవీడు (మం)

ప్రేమ, ఆప్యాయత, అనురాగాలను మాకు పంచి మా భవిష్యత్తుకై అహర్నిశలు కృషి చేసి మాకు మార్గదర్శిగా నిలిచి, అకస్మాత్తుగా మమ్మలను వీడి దైవసన్నిధికి చేరిన మీ పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతున్ని ప్రార్థిస్తూ..

భార్య: దొడ్డా సుబ్బమ్మ
కుమారులు - కోడళ్ళు
దొడ్డా పెద్ద నాసర్‌రెడ్డి - రమణకుమారి
దొడ్డా చిన్న నాసర్‌రెడ్డి - వెంకట కోటమ్మ
మనుమళ్ళు: దొడ్డా నాగార్జునరెడ్డి, నరేంద్రరెడ్డి, దీపక్‌రెడ్డి
మనుమరాలు: గ్రీష్మ

పెద్దకర్మ: తేది.6-11-2025న గురువారం మద్దలకట్ట గ్రామంలోని మా స్వగృహం నందు జరుగును.

(c) eenadu

ఆకట్టుకున్న చిత్రం.. అందించింది బహుమానం

‘ఈనాడు’ ఆధ్వర్యంలో విద్యార్థులకు పోటీలు

కనిగిరి, న్యూస్‌టుడే: కనిగిరి పట్టణంలోని ఎంహెచ్ఆర్ పాఠశాలలో ‘ఈనాడు’ ఆధ్వర్యంలో బుధవారం 7,8,9,10 తరగతుల విద్యార్థులకు ప్రతిభా పాటవ పోటీలు నిర్వహించారు. ‘మీకు ఇష్టమైన పండుగ’ అనే అంశంపై చిత్రలేఖనం పోటీల్లో సిహెచ్ ప్రవల్లిక (8వ తరగతి) వై.నందిత (7వ తరగతి) యువి ఊర్మిళ (తొమ్మిదో తరగతి) ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలు సాధించారు. వీరికి ప్రిన్సిపల్ హనుమంతరావు, డైరెక్టర్ వరుణ్‌కుమార్‌రెడ్డి, ఉపాధ్యాయులు ప్రసన్నకుమార్, సునీత, జాహ్నవి బహుమతులందజేశారు.

విజేతలకు బహుమతులందజేస్తున్న ప్రిన్సిపల్ హనుమంతరావు, డైరెక్టర్ వరుణ్‌కుమార్‌రెడ్డి

పృథులగిరి అభివృద్ధికి కృషి

ఆలయంలోకి వెళ్తున్న దామచర్ల సత్య

మర్రిపూడి, న్యూస్‌టుడే: ప్రముఖ పుణ్యక్షేత్రమైన పృథులగిరి లక్ష్మీ నృసింహ స్వామి దేవస్థాన అభివృద్ధికి కృషి చేస్తామని రాష్ట్ర మారిటైం బోర్డు ఛైర్మన్ దామచర్ల సత్య అన్నారు. కార్తిక పౌర్ణమిని పురస్కరించుకుని బుధవారం పృథులగిరికి వచ్చి శాస్త్రోక్తంగా పూజలు నిర్వహించి, స్వామివారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఘాట్‌రోడ్డు నిర్మాణానికి రూ.4 కోట్లు మంజూరయ్యాయని, కార్తిక మాసం చివరిలోపు ఘాట్‌రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేసి, పనులు ప్రారంభించేలా చూస్తామన్నారు. ఆయన్ను మండల తెదేపా నాయకులు శాలువాతో ఘనంగా సన్మానించారు. దేవస్థాన ఈవో నారాయణ రెడ్డి, ఎంపీడీవో జగదీష్, వీరనారాయణ, సహకార సంఘం ఛైర్మన్ శ్రీనువాసులు, జడ్పీటీసీ మాజీ సభ్యులు నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

భైరవకోన కూడలిలో విద్యుత్తు దీపాలు ప్రారంభం

సి.ఎస్ పురం, న్యూస్‌టుడే: కార్తిక పౌర్ణమి సందర్భంగా ఎమ్మెల్యే ముక్కు ఉగ్రనరసింహారెడ్డి దంపతులు బుధవారం భైరవకోనను సందర్శించి పూజలు నిర్వహించారు. డీసీఎంఎస్ ఛైర్మన్ శ్యామల కాశిరెడ్డి పూజలు చేశారు. ఎమ్మెల్యే దంపతులను అర్చకులు... కొత్తపల్లి గ్రామం స్టేజి వద్ద భైరవకోనకు వెళ్లే కూడలిలో ఏర్పాటుచేసిన హైమాస్ట్ లైట్లను ఎమ్మెల్యే ప్రారంభించారు. రాష్ట్ర కనీస వేతనాల సలహా మండలి సభ్యుడు బి.వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

● పామూరు: కనిగిరి నియోజకవర్గ ఎమ్మెల్యే...

కనిగిరి

● కనిగిరి ● దర్శి ● కొండపి

ప్లాస్టిక్ నిషేధంపై అవగాహన కల్పించండి

టంగుటూరు: గ్రామీణ ప్రాంతాల్లో ప్లాస్టిక్ నిషేధంపై ప్రజలకు అవగాహన కల్పించాలని జిల్లా పంచాయతీ అధికారి ఎం.వెంకటేశ్వరరావు సచివాలయ సిబ్బందికి సూచించారు. టంగుటూరు మండలం కందులూరు గ్రామంలో బుధవారం డీపీవో సందర్శించారు. ఈ సందర్భంగా గ్రామంలోని ప్రధాన వీధుల్లో మహిళలతో తడి, పొడి చెత్త వేరు చేసే విధానంపై కరపత్రాలను అందించి అవగాహన కల్పించారు. ఇంటి పరిసరాల్లో పరిశుభ్రత పాటించాలని, తడి, పొడి చెత్తను క్లాప్ మిత్రలకు అందించాలని కోరారు.

కందులూరులో తడి, పొడి చెత్తపై కరపత్రాలను పంపిణీ చేస్తున్న డీపీవో, గ్రామస్థులు

శివారు కాలనీలు.. సమస్యలకు నిలయాలు

విస్తరణ వేగవంతం.. పారిశుద్ధ్యం అధ్వానం

నియోజకవర్గ కేంద్రమైన దర్శి పట్టణం ఇటీవల నగర పంచాయతీ స్థాయి నుంచి మున్సిపాలిటీగా రూపాంతరం చెందింది. సుమారు 42 వేలమంది జనాభా, 27 వార్డులు, 15 వేలకు పైగా కుటుంబాలు, 5 సచివాలయాలు కలిగిన దర్శి మున్సిపాలిటీలో శివారు కాలనీలు వేగంగా విస్తరిస్తున్నాయి. ఇదే క్రమంలో సమస్యలు కూడా కాలనీ వాసులను ఇబ్బంది పెడుతున్నాయి.

న్యూస్‌టుడే, దర్శి:

ఖాళీ ప్రదేశాల్లో మురుగు, దోమలు

అద్దంకి రోడ్డులో ఆటోనగర్ ప్రాంతంలోని మట్టి రోడ్లు ఇటీవల కురిసిన వర్షాలకు గుంతల మయంగా మారి కనీసం ప్రజలు సక్రమంగా నడవలేని పరిస్థితి నెలకొంది. ఇదే ప్రాంతంలో అయ్యప్ప ఆలయం, పిరీసా... నిలయంగా మారిపోయాయి.

● పుచ్చలమెట్ట, తిమ్మాయిపాలెం రోడ్డులో విద్యుత్తు లోఓల్టేజీ సమస్యతో పాటు రోడ్లు సక్రమంగా లేక ప్రజలు అవస్థలు పడుతున్నారు.

తాగునీరు మరిచిపోయారు

తాగునీటి సమస్య వేధిస్తోంది. కొత్తగా ఏర్పాటైన గృహాలకు తాగునీటి లైన్‌కూడా ఏర్పాటు చేయలేదు. ద్విచక్ర వాహనాలపై డబ్బాలు పట్టుకుని నీరు తెచ్చుకుంటున్న పరిస్థితి. గాంధీనగర్, లంకోజనపల్లి రోడ్డులోని పలు కాలనీల్లో తాగునీటికి ఇబ్బందులు తప్పడంలేదు.

పుట్టబజారులో శివారు ప్రాంతంలో గృహాల మధ్య మురుగు నీరు, అపరిశుభ్ర వాతావరణం

రోడ్లకు ఇరువైపులా పెరిగిన చిల్ల చెట్లు

కురిచేడు రోడ్డులో శివరాజ్‌నగర్, సాయి నగర్ ప్రాంతంలో అత్యధికులు పేదరికంలో జీవిస్తున్నారు. నిత్యం పనులు చేసుకుంటేనే జీవనం అనే పరిస్థితి. ఈ ప్రాంతంలో ... ఉంటోంది. ఇదే రోడ్డులో పుట్టబజారు ప్రాంతం ప్రజల పరిస్థితి దయనీయంగా మారింది. గృహాల మధ్య పిచ్చి చెట్లు పెరగటంతో పాటు ఖాళీ ప్రదేశాల్లో...

పగలూ విద్యుత్తు వెలుగులే..

తాళ్లూరు, న్యూస్‌టుడే: విద్యుత్ వ్యవస్థ నిర్వహణ సజావుగా లేకపోతే వృథా తప్పదు. తద్వారా ప్రజా ధనం కూడా నిరుపయోగమవుతుంది. ముఖ్యంగా విద్యుత్తు దీపాల ఆన్ ఆఫ్ విధానం సరిగ్గా ఉండాలి. లేకపోతే పగలూ వెలుగుతూ ఎవరికీ ప్రయోజనం లేకుండా పోతుంది. తాళ్లూరు మండలంలోని తూర్పుగంగవరంలో పగటి వేళల్లో విద్యుత్తు దీపాలు వెలుగుతున్న కారణంగా విలువైన విద్యుత్తు వృథా అవుతోంది. సమస్య ఎప్పటినుంచో ఉన్నా అధికారులు పట్టించుకోవడం లేదని ప్రజలు పేర్కొంటున్నారు. గ్రామంలోని పడమటి బజారు, తాళ్లూరువైపు రహదారిలోని దీపాలు పగలు, రాత్రి తేడా లేకుండా నిరంతరాయంగా వెలుగుతున్నాయి.

తూర్పుగంగవరంలో పగలు వెలుగుతున్న దీపం

నేడు పంచాయతీ కార్యదర్శుల సమావేశం

పోషకాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం

పోషకాహారంపై అవగాహన కల్పిస్తున్న విజయవాహిని ఫౌండేషన్ ప్రతినిధులు

...పెంపొందిస్తాయని తెలిపారు, పోషకాహారం లోపం వల్ల పిల్లల్లో రక్తహీనత, అలసట, ఎదుగుదలలో వెనుకబాటు వంటి సమస్యలు తలెత్తుతాయని అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు పి.సుధాకర్, ఉపాధ్యాయులు, ఫౌండేషన్ ప్రతినిధులు పాల్గొన్నారు.

విద్యార్థులకు కరపత్రాలను పంచుతున్న భాజపా నాయకులు

స్వదేశీ ఉత్పత్తులనే వాడదాం : భాజపా

...అధ్యక్షుడు చాగంటి కోమలరావు అధ్యక్షతన పార్టీ నాయకులు ప్రచారం నిర్వహించారు. ఇందులో భాగంగా స్థానిక వీధులలో ప్రదర్శనగా తిరుగుతూ స్వదేశీ ఉత్పత్తులను వాడాలని, ... కార్యదర్శి మాకినేని అమరశింహం, జిల్లా ఉపాధ్యక్షులు రాయపాటి అజయ్‌కుమార్, జిల్లా కార్యదర్శి మిడసల బాలకోటయ్య, బత్తిన వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు.

నీటి పథకం వృథా.. దాహార్తికి వ్యథ

నిరుపయోగంగా మంచినీటి పథకం

దెబ్బతిన్న రోడ్లకు నిధులు మంజూరు చేయండి

...రాజాబాబుకు విన్నవించారు. ఒంగోలులోని క్యాంపు కార్యాలయంలో బుధవారం కలెక్టర్‌ను ఆమె, పార్టీ నాయకులు కడియాల లలిత్ సాగర్ మర్యాదపూర్వకంగా కలిసి మొక్క అందజేశారు. ఆర్అండ్‌బీ, పంచాయతీరాజ్, ఆర్‌డబ్ల్యూఎస్, ఎన్నెస్పీ మరమ్మతులకు నిధులు మంజూరు...

కలెక్టర్ రాజాబాబుకు మొక్క అందజేస్తున్న గొట్టిపాటి లక్ష్మి

...రానికి చెందిన కంచర్ల శ్రీనివాసరావు కుమారుడు సాయికి రూ.3.5 లక్షల చెక్కును నరసరావుపేటలో తన నివాసంలో ఆమె అందజేశారు. కార్యక్రమంలో వైకే.చౌదరి, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా

కనిగిరి : 8008574114, (10 AM TO 1 PM)
దర్శి: 9848 671678, కొండపి: 96424 56296

?: మండలంలోని గంగదొనకొండ పంచాయతీలోని బలిజపాలెంతోపాటు ఎస్సీ కాలనీలో దోమల బెడద ఎక్కువగా ఉంది. దోమల నివారణకు వెంటనే చర్యలు చేపట్టాలి.
– వెంకటేశ్వర్లు, కురిచేడు

✓: సిబ్బందిని పంపి పరిశీలిస్తారు. నాలుగు రోజుల్లో దోమల నివారణకు చర్యలు చేపడతాం.
– కోటేశ్వరరావు, పంచాయతీ కార్యదర్శి

?: తూర్పుగంగవరం శివారు ప్రభుత్వాసుపత్రి వద్ద విద్యుత్తు దీపం రాత్రి వేళ వెలగడం లేదు. దీంతో రాత్రివేళ ఆ వైపుగా రాకపోకలు సాగిస్తున్న ప్రజలు పలు విధాలుగా ఇబ్బందులకు గురవుతున్నారు. సంబంధిత అధికారులు సత్వర చర్యలు చేపట్టి సమస్యను పరిష్కరించాలి. – కోటేశ్వరావు, తాళ్లూరు

✓: వెంటనే దీపానికి మరమ్మతులు చేయించి కొత్త దీపం వేయించి సమస్యను పరిష్కరిస్తాం.
– మల్లీశ్వరి, కార్యదర్శి, తూర్పుగంగవరం.

?: మండలంలోని రావెళ్లవారిపాలెం బీసీ కాలనీలో వీధిదీపాలు మరమ్మతుకు గురికావటంతో రాత్రి పూట చీకట్లో తిరగాల్సి వస్తోంది. వెంటనే దీపాలు ఏర్పాటు చేసి సమస్య పరిష్కరించండి. – వెంకటేశ్వర్లు, మర్రిపూడి

✓: పంచాయతీ కార్యదర్శితో మాట్లాడి సమస్యను పరిశీలిస్తాం. అలాగే వీధి దీపాలు మరమ్మతు చేయిచి ఇబ్బంది లేకుండా చూస్తాం. – జగదీష్, ఎంపీడీవో

- న్యూస్‌టుడే, కురిచేడు, తాళ్లూరు, మర్రిపూడి

కల్వర్టులు నిర్మించరు.. కష్టాలు తొలగించరు

న్యూస్‌టుడే, కనిగిరి:

కనిగిరి మండలంలోని ప్రజలు ఒక గ్రామం నుంచి ఒక గ్రామానికి వెళ్లాలన్నా, పొలాలకు వెళ్లాలన్నా అవస్థలు పడుతున్నారు. ప్రధానంగా గ్రామీణ ప్రాంతాల్లో ఉండే పంచాయతీ రాజ్, ఆర్ అండ్ బీకి సంబంధించిన రోడ్లకు వాగులు, వంకలపై కల్వర్లు, వంతెనలు లేక పోవడంతో వర్షాకాలంలో దాటేందుకు నానా పాట్లు పడుతున్నారు. మట్టి రోడ్లు, గ్రావెల్ రోడ్లు ఉన్నా దాటేందుకు అవకాశం లేకపోవడంతో రాకపోకలు సాగించేందుకు అవస్థలు పడుతున్నారు. పై నుంచి వచ్చే వరద వల్ల నీటి ప్రవాహం అధికమై రెండు మూడు రోజులు ఇలాంటి చోట్ల రాక పోకలు స్తంభించి పోతున్నాయి. ● ప్రధానంగా మండలంలోని యడవల్లి, పునుగోడు, తాళ్లూరు, బొమ్మిరెడ్డిపల్లి, తుమ్మగుంట, కాశీపురం, దరిశవంచ, కమ్మవారిపల్లి, ఏరువారిపల్లి, విశ్వనాథపురం తదితర ప్రాంతాల్లో ఈ పరిస్థితి నెలకొంది. ఇటీవల తుపాను ప్రభావంల్ల కురిసిన వర్షానికి యడవల్లి, దరిశవంచ, కమ్మవారిపల్లి, పునుగోడు, తాళ్లూరు, గుడిపాడు తదితర ప్రాంతాల్లో రాకపోకలు నిలిచిపోయాయి. ఈ విషయమై పంచాయతీరాజ్ ఏఈఈ తిరిపాలయ్యను వివరణ కోరగా చప్టాలు, కల్వర్టులు నిర్మించేందుకు ప్రతిపాదనలు పంపామనీ, రాగానే పనులు మొదలు పెడతామన్నారు.

పునుగోడు వద్ద రోడ్డు దాటేందుకు ఇబ్బందులు పడుతున్న ప్రజలు

నిండుగా మాకేరు.. రైతన్నల హుషారు

కనిగిరి మండలంలోని పునుగోడు సమీపంలోని మాకేరు రిజర్వాయర్ అయిదేళ్ల తర్వాత ఎట్టకేలకు నిండి నీటితో కళకళ లాడుతోంది. ఇటీవలి మొంథా తుపాను వల్ల భారీ వర్షాలు పడటంతో మాకేరు కొండలపై నుంచి పారే చిన్న పాటి జలపాతాల ద్వారా రిజర్వాయర్‌లోకి పెద్ద ఎత్తున నీరుచేరింది. అయిదేళ్ల తర్వాత రిజర్వాయర్ నిండు కుండలా మారి అలుగు పారుతోంది. ఇటీవలి కాలంలో దీనికింద సరిగ్గా మాగాణి సాగు లేక ఇబ్బందులు పడుతున్న రైతన్నలు ఇప్పుడు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. - న్యూస్‌టుడే, కనిగిరి

అంధకారంలో గుడిపాటి పల్లి

వెలిగండ్ల, న్యూస్‌టుడే: మండలంలోని గుడిపాటిపల్లిలో వీధిలైట్లు వెలుగక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. అసలే కొండ ప్రాంతం, పైగా రోడ్డు కిరువైపులా చిల్ల చెట్లు.. ఇలాంటి పరిస్థితుల్లో రెండు వారాలుగా వీధిలైట్లు వెలగడం లేదని స్థానికులు తెలిపారు. సచివాలయంలో తెలిపినా స్పందన లేదన్నారు. కొండ ప్రాంతం కావడంతో చిరుతలు, విష జంతువులు తిరుగుతుంటాయని వెంటనే వీధిలైట్లు వెలిగేలా చూడాలని కోరారు. ఈ విషయమై ఎంపీడీవో మహబూబ్ బాషాను వివరణ కోరగా సచివాలయం సిబ్బందితో మాట్లాడి వీధి లైట్లు వెలిగేలా చూస్తామన్నారు.

రైతులతో మాట్లాడుతున్న ఏడీఏ బాలాజీనాయక్

8 వరకే పంట నమోదు

ముండ్లమూరు, న్యూస్‌టుడే: ఈ క్రాప్ నమోదు ఈ నెల 8వ తేదీ వరకు మాత్రమేనని ఏడీఏ బాలాజీనాయక్ తెలిపారు. మండలంలోని పొలం పిలుస్తోంది కార్యక్రమం బుధవారం కెల్లంపల్లి, పసుపుగల్లు గ్రామాల్లో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు పీఎం కిసాన్ పథకం కోసం రైతులందరూ తప్పకుండా రైతు గుర్తింపు సంఖ్య పొందాలన్నారు. సమీపంలోని రైతు సేవా కేంద్రం సిబ్బందిని సంప్రదించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏవో తిరుమలరావు, వీఏఏలు, రైతులు పాల్గొన్నారు.

పంచ గవ్యతో పంట కోలుకుంటుంది

తాళ్లూరు, న్యూస్‌టుడే: అధిక వర్షాలు, తీవ్రమైన గాలులు, ఊహించని చలి వాతావరణం ఏర్పడినప్పుడు మొక్కలు, పైరు తీవ్ర వత్తిడికి గురవుతాయని, దాని నుంచి బయట పడేందుకు పంచగవ్యను పిచికారీ చేయాలని మండల వ్యవసాయాధికారి బి.ప్రసాద రావు తెలిపారు. తరచుగా కురుస్తున్న వర్షాలతోపాటు అధిక వర్షాలు కురిస్తే పంచగవ్యను వినియోగించడంవల్ల కొత్త పిలకలు, కొత్త ఆకులు పెరుగుదల ఆరంభం అవుతుందన్నారు. రజానగరంలో బుధవారం ఏర్పాటు చేసిన పొలం పిలుస్తుంది కార్యక్రమంలో భాగంగా వివిధ రకాల పంటలు పరిశీలించి రైతులు తీసుకోవాల్సిన చర్యలు గురించి వివరించారు.

సీఐటీయూ ప్రచార యాత్ర ప్రారంభం

దర్శి, న్యూస్‌టుడే: దర్శిలో ఈ నెల 8వ తేదీన నిర్వహించే సీఐటీయూ జిల్లా 13వ మహాసభలను విజయవంతం చేయాలని సంఘ నాయకులు బుధవారం ప్రచారం ప్రారంభించారు. దర్శి పట్టణంతో పాటు పీసీపల్లి, చందలూరు, తుమ్మెదలపాడు గ్రామాల్లో ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు నారాయణ, జాన్, నాగేశ్వరరావు, వెంకటేశ్వరరావు, తిరుపతిరావు, ఇతరులు పాల్గొన్నారు. ● పామూరు: పామూరులో బుధవారం సీఐటీయూ మండల సమావేశం జరిగింది. జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం రమేష్ మాట్లాడుతూ నవంబర్ 8, 9 తేదీల్లో జరిగే సీఐటీయూ జిల్లా మహాసభలను విజయవంతం చేయాలని కోరారు.

దర్శి పట్టణంలో సీఐటీయూ నేతల ప్రచారం

వాహనాలకు ఈ-చలానాలు

తాళ్లూరు, న్యూస్‌టుడే: తాళ్లూరు పోలీసులు ప్రభుత్వాసుపత్రికి సమీపాన మినీ చెక్ పోస్టును తాత్కాలికంగా ఏర్పాటు చేసి తనిఖీలు నిర్వహించారు. ఎస్సై ఎస్.మల్లికార్జునరావు ఆదేశాలమేరకు పలువురు సిబ్బంది బృందాలుగా ఏర్పడి ఆవైపుగా వస్తున్న వాహనాలు నిలిపి తనిఖీలు చేశారు. పది వాహనాలకు సంబంధించి సరైన పత్రాలు లేక పోవడంతో ఈ చలానాలు రాశారు. ఏఎస్సై సీహెచ్.భాస్కరరావు, పలువురు సిబ్బంది పాల్గొన్నారు.

మద్యం తాగి నడిపితే కేసులు తప్పవు

హనుమంతునిపాడు, న్యూస్‌టుడే: ద్విచక్రవాహన చోదకులు తాగి వాహనాలు నడపరాదని కేసులు నమోదు చేస్తామని, విధిగా హెల్మెట్ ధరించి ప్రాణాలకు రక్షణ కల్పించుకోవాలని ఎస్సై కె.మాధవరావు హితవు పలికారు. బుధవారం సాయంత్రం మండలంలోని హెచ్‌ఎంపాడు - కనిగిరి రహదారిలోని హెచ్‌ఎంపాడు వద్ద వాహన తనిఖీలు నిర్వహించి రోడ్డు ప్రమాదాలపై సూచనలిచ్చారు. హెల్మెట్ లేకుంటే వెయ్యి జరిమానా విధిస్తామని హెచ్చరించారు. తనిఖీల్లో భాగంగా ఆయన తోపాటు పోలీస్ సిబ్బంది ఉన్నారు.

కొలిక్కి వచ్చిన కాకుటూరిపాలెం వివాదం

టంగుటూరు, న్యూస్‌టుడే: మండలంలోని కాకుటూరిపాలెం గ్రామంలో తలెత్తిన రోడ్డు విస్తరణ వివాదం కొలిక్కొచ్చింది. గ్రామంలోని 531-1 సర్వేనంబరు సమీపంలోని ప్రధాన రోడ్డు 30 అడుగుల మేర విస్తరించేందుకు ఇరువర్గాలతో ఒంగోలు ఆర్డీవో లక్ష్మీప్రసన్న, తహసీల్దార్ ఆంజనేయులు మంగళవారమే చర్చించారు. దీనిపై రోడ్డు నిర్మించేందుకుగాను గ్రామ పెద్దలు సమ్మతించి అధికారుల ఎదుట సంతకాలు చేశారు. ఈ నేపథ్యంలో ఎస్సీ కమ్యూనిటీ స్థలంలోని అంబేడ్కర్ విగ్రహం తొలగిస్తారని వదంతులు సృష్టిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని టంగుటూరు మండల డిప్యూటీ తహసీల్దార్ శ్రీనాథ్ బుధవారం ఒక ప్రకటన ద్వారా హెచ్చరించారు.

హరహర మహాదేవ.. శంభో శంకర

పాకల: పెదకండ్లగుంటలో అర్ధనారీశ్వర అలంకరణలో పరమశివుడు

కనిగిరి: భవానీ శంకరస్వామి దేవస్థానంలో జ్వాలా తోరణం

గుంటిగంగలో..

కురిచేడు..

మాధవరంలో..

కార్తిక పౌర్ణమి పురస్కరించుకుని కనిగిరి, దర్శి, కొండపి నియోజకవర్గాల్లోని శివాలయాలు శివనామస్మరణతో హోరెత్తాయి. తెల్లవారు జామునుంచే భక్తులు ఆలయాలకు పోటెత్తారు. ప్రధానంగా మహిళలతో ఆలయాలు కిటకిటలాడాయి. భక్తి పారవశ్యంతో 365 వత్తులతో కార్తిక దీపాలు వెలిగించారు. స్వామికి, అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. కనిగి పట్టణంలోని విజయమార్తాండేశ్వర దేవస్థానం, కాశీవిశ్వేశ్వర దేవస్థానంలో 101 శివలింగాలకు, శంకరమఠంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. సాయిబాబా దేవస్థానంలో అయ్యప్ప పీఠం వద్ద స్వాములు పూజలు చేశారు. డీఎస్పీ పి.సాయి ఈశ్వర్ యశ్వంత్ ఆయా దేవాలయాలు వద్ద ప్రత్యేక బందోబస్తు ఏర్పాటు చేశారు. న్యూస్‌టుడే, కనిగిరి, దర్శి, కొండపి.

విశేషాలంకరణలో అగస్త్యేశ్వరస్వామి

టంగుటూరు: జమ్ములపాలెంలోని 1,116 మహా శివలింగాలను దర్శించుకుంటున్న భక్తులు

పామూరు: శ్రీ వల్లీ భుజంగేశ్వర స్వామి దేవస్థానంలో భక్తుల దీపారాధన

కనిగిరి: కాశీవిశ్వేశ్వర దేవస్థానంలో నూటొక్క శివలింగాలకు పూజలు

జరుగుమిల్లి: బిట్రగుంటలోని సదాశివేశ్వర స్వామి దేవస్థానంలో దీపాల వెలుగులు

‘కార్పొరేట్ల చేతుల్లోకి దేశ సంపద’

మార్కాపురం, న్యూస్‌టుడే: భాజపా పాలనలో దేశ సంపద అంతా కార్పొరేట్ శక్తుల చేతుల్లోకి పోతోందని వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు దడాల సుబ్బారావు విమర్శించారు. బుధవారం స్థానిక ఎన్జీవో హోంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా స్థాయి కార్యకర్తల శిక్షణ తరగతుల ప్రారంభోత్సవంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. మోడీ ప్రభుత్వం అబద్ధాలు, అసత్యాలతో ప్రజల్ని మభ్యపుచ్చుతూ మోసపు మాటలతో పరాధీనత వైపు నడిపిస్తోందన్నారు. చరిత్రను వక్రీకరించి మత, మూఢ భావాలను వారి మెదళ్లలోకి చొప్పిస్తోందన్నారు. అమెరికన్ కంపెనీల ద్వారా తయారవుతున్న వ్యవసాయ ఉత్పత్తులు భారతదేశంలోకి దిగుమతి అయితే భారత వ్యవసాయ రంగం మరింత సంక్షోభంలోకి కూరుకుపోతుందన్నారు. ట్రంప్ సుంకాల నుంచి దేశ ఆర్థిక వ్యవస్థను కాపాడుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు కంకణాల ఆంజనేయులు, జిల్లా ఉపాధ్యక్షుడు గుమ్మా బాలనాగయ్య, నాయకులు జనుమాల నాగయ్య, బి.వెంకటేశ్వర్లు, కె.వెంకటేశ్వర్లు, వి.మోజెస్, కె.మాల్యాద్రి, ఉబ్బా వెంకటేశ్వర్లు ఏడుకొండలు, బి.జనార్దన్, శ్రీను, కోటమ్మ, రమేష్ పాల్గొన్నారు.

(c) eenadu

ఒంగోలు

•ఒంగోలు • సంతనూతలపాడు

సిబ్బంది సమర్థతతో ముప్పు తీవ్రత తగ్గుముఖం

పోలీసు సిబ్బందికి ప్రశంసాపత్రాలు అందజేస్తున్న ఎమ్మెల్యే విజయ్‌కుమార్

మద్దిపాడు, న్యూస్‌టుడే: ప్రభుత్వ ఉద్యోగులు, సిబ్బంది క్షేత్రస్థాయిలో మూడు రోజుల పాటు రేయింబవళ్లు శ్రమించడం వల్లే మొంథా తుపాను తీవ్రతను సమర్థంగా ఎదుర్కోగలిగామని ఎమ్మెల్యే బీఎన్ విజయ్ కుమార్ పేర్కొన్నారు. తుపాను సహాయక చర్యల్లో చురుగ్గా పాల్గొన్న సచివాలయ సిబ్బందిని మద్దిపాడు మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం సత్కరించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ముందుచూపుతో తీసుకున్న నిర్ణయాలను క్షేత్రస్థాయిలో సమర్థంగా అమలు చేశారని సిబ్బందిని ప్రశంసించారు. 18 సచివాలయాల, పోలీసు సిబ్బందికి జ్ఞాపికలు అందజేశారు. ప్రత్యేక అధికారి వరలక్ష్మి, ఎంపీడీవో జ్యోతి, పొగాకు ఉత్పత్తిదారుల సమాఖ్య ఛైర్మన్ జయంత్‌బాబు, తెదేపా మండల అధ్యక్షుడు ఉప్పుగుండూరి నాగేశ్వరరావు, మల్లవరం వేంకటేశ్వర స్వామి ఆలయ ఛైర్మన్ రాఘవేంద్ర, నాయకులు మందపల్లి శ్రీనివాస్, పోతినేని శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

తైక్వాండో క్రీడాకారులకు అభినందన

ఒంగోలు కలెక్టరేట్, న్యూస్‌టుడే: అంతర్జాతీయ తైక్వాండో సమాఖ్య ఆధ్వర్యంలో నిర్వహించిన బెల్ట్ గ్రేడింగ్ పరీక్షలో ఒంగోలుకు చెందిన క్రీడాకారులు ప్రతిభ కనబరిచారు. సదరు విద్యార్థులను కలెక్టర్ పి. రాజాబాబు బుధవారం అభినందించారు. విద్యతో పాటు ఆటల్లోనూ రాణించాలన్నారు. సమాఖ్య ఛైర్మన్ షేక్ ఖలీ ఫాతుల్లా బాషా, డీఎస్‌డీవో రాజేశ్వరి, జిల్లా అధ్యక్షుడు పఠాన్ సాజిద్ ఖాన్ పాల్గొన్నారు.

క్రీడాకారులను అభినందిస్తున్న కలెక్టర్ రాజాబాబు

నేడు విద్యుత్తు సరఫరా నిలిపివేత

ఒంగోలు గ్రామీణం, న్యూస్‌టుడే: నిర్వహణ పనుల దృష్ట్యా ఒంగోలు నగర పరిధిలోని మంగమూరురోడ్డు, జడ్పీ కాలనీ, కొత్త డొంక, జర్నలిస్టు కాలనీ, సుబ్బయ్య నగర్, మర్రిచెట్టు కాలనీ తదితర ప్రాంతాలకు... గురువారం ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు విద్యుత్తు సరఫరా నిలిపివేయనున్నట్లు డీఈ పాండురంగారావు తెలిపారు.

మహిళలకు ఉచిత ఉపాధి శిక్షణ

సంతనూతలపాడు, న్యూస్‌టుడే: ఎండ్లూరు డొంకలోని మహిళా ప్రాంగణంలో నిరుద్యోగ మహిళలకు... బ్యూటీ థెరపిస్ట్, హ్యాండ్ ఎంబ్రాయిడరీ, ఫ్యాబ్రిక్ కట్టర్ అంశాల్లో ఉచిత శిక్షణ అందిస్తున్నట్లు ప్రాంగణం మేనేజర్ కె.మాధవి తెలిపారు. 15 నుంచి 45 ఏళ్లలోపు వారు అర్హులని... సద్వినియోగం చేసుకోవాలని పేర్కొన్నారు. పూర్తి వివరాలకు 63027 33492, 90008 50869 నంబర్లలో సంప్రదించవచ్చని సూచించారు.

రేపే పచ్చదనం పండగ!

■ నగరంలో 5 వేల మొక్కలు నాటేందుకు ఏర్పాట్లు

ట్రాక్టర్‌లో మొక్కల తరలింపు

నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో ఎంపిక చేసిన ఎనిమిది రహదారుల వెంట పెద్ద సంఖ్యలో మొక్కలు నాటే (మెగా ప్లాంటేషన్) కార్యక్రమాన్ని శుక్రవారం చేపట్టేందుకు ప్రణాళిక సిద్ధం చేశారు. నగర సుందరీకరణలో భాగంగా ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్ సూచనల మేరకు 'క్లీన్ ఒంగోలు - గ్రీన్ ఒంగోలు' కార్యక్రమం చేపట్టారు. ఇందులో భాగంగా కడియం నుంచి వివిధ రకాలకు చెందిన 5 వేల మొక్కలు తెప్పించారు. శుక్రవారం ఉదయం 9 నుంచి 10 గంటల మధ్య వీటిని నాటే కార్యక్రమం చేపట్టనున్నట్లు కమిషనర్ కె.వెంకటేశ్వరరావు తెలిపారు. - న్యూస్‌టుడే, ఒంగోలు నగరం

విద్యార్థులే సంరక్షకులు

నగరంలోని పది కళాశాలల విద్యార్థులను ఇందులో భాగస్వాములను చేస్తున్నారు. ప్రతి యాభై మంది విద్యార్థులకు ఒక బస్సు చొప్పున వంద బస్సులు సిద్ధం చేశారు. కళాశాలకు ఒక రంగు జెండా ఉంటుంది. యాభై మంది విద్యార్థులకు కళాశాల, కార్పొరేషన్ల నుంచి ఒక్కొక్కరు ఇన్‌ఛార్జులుగా వ్యవహరిస్తారు. విద్యార్థి నాటిన మొక్కను వారి పేరుతోనే జియోట్యాగ్ చేసి సంరక్షణ బాధ్యతను వారికే అప్పగిస్తారు. అదే రోజు డీఆర్‌సీ సమావేశం ఉన్నందున ఇన్‌ఛార్జి మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి, మంత్రులు గొట్టిపాటి రవికుమార్, బాలవీరాంజనేయ స్వామి, ఎంపీ మాగుంట శ్రీనివాసులు రెడ్డి, ఇతర ప్రజాప్రతినిధులను కూడా ఆహ్వానించారు. పర్యావరణ పరిరక్షణపై యువతలో చైతన్యం పెంచేందుకు వినూత్నంగా ఈ కార్యక్రమం చేపడుతున్నట్లు కమిషనర్ వివరించారు. బుధవారం... లారీలు, ట్రాక్టర్ల ద్వారా రహదారుల వెంబడి తీసిన గుంతల వద్దకు మొక్కలను చేర్చారు. ఇప్పటికే కళాశాలల యాజమాన్యాలతో అధికారులు సమావేశం నిర్వహించారు.

కర్నూలు రోడ్డు, కొత్తపట్నం మార్గం, పాత బైపాస్, గుంటూరు రహదారి, మంగమూరు దారి, ట్రంకురోడ్డు, వెంగముక్కపాలెం రోడ్డు, కొత్తపట్నం బస్టాండ్ నుంచి కలెక్టరేట్ వచ్చే మార్గాలను మొక్కలు నాటేందుకు ఎంపిక చేశారు. ప్రతి మొక్కకు ట్రీగార్డ్ ఏర్పాటు చేస్తారు.

తుపాను బాధితులందరికీ సాయం చేయండి

ఒంగోలు కలెక్టరేట్, న్యూస్‌టుడే: వరద బాధిత కుటుంబాలన్నింటికీ నిత్యావసర సరకులు అందించాలని సీపీఎం ఆధ్వర్యంలో కలెక్టరేట్ వద్ద బుధవారం ధర్నా చేపట్టారు. పార్టీ నగర కార్యదర్శి బీజేజి శ్రీనివాసరావు మాట్లాడుతూ... తుపాను కారణంగా ఒంగోలు నగరంలో పది వేల కుటుంబాలు ముంపు బారిన పడ్డాయన్నారు. ప్రభుత్వం 1500 కుటుంబాలను మాత్రమే గుర్తించిందన్నారు. పునరావాస కేంద్రంలో ఉన్నవారికి మాత్రమే ఆర్థికసాయం చేయడం ఏమిటని ప్రశ్నించారు. బాధితులందరికీ నిత్యావసరాలతో పాటు ఆర్థికసాయం అందించాలని డిమాండ్ చేశారు. అనంతరం డీఆర్వో ఓబులేసుకు వినతిపత్రం అందజేశారు. నాయకులు జి.రమేష్, తంబి శ్రీనివాసులు పాల్గొన్నారు.

స్థిరాస్తి వేలం ప్రకటన

మహారాజశ్రీ ఒంగోలు అదనపు సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్) వారి కోర్టులో
E.P.No.58/2023/ O.S.No.464/2017
పలేటి హనుమంతరావు ...Decree Holder
వర్సెస్
ఇస్కాల సునీత మరియు ఇంకొకరు ... Judgement Debtor

ఈ క్రింది షెడ్యూలు దాఖలా భూమిని తేది. 21.11.2025 ఉదయము గం. 10.30 ని॥ల నుండి సాయంత్రం గం. 5.00 ని॥ల లోపు ఒంగోలు అదనపు సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్) వారి కోర్టు వద్ద కోర్టువారి ఉత్తర్వుల మేరకు పై తెలిపిన ఇ.పి.లో బాకీ వసూలు నిమిత్తం వేలం వేయబడును. షెడ్యూలు భూమిని కొనుగోలు చేయు ఆసక్తిగలవారు వేలంపాటలో పాల్గొని షెడ్యూలు భూమిని వేలం పాడుకొనవచ్చును.

షెడ్యూలు:- ప్రకాశం జిల్లా - ఒంగోలు సబ్ రిజిస్ట్రేషన్ - కొత్తపట్నం మండలం - ఈతముక్కల పంచాయతి మరియు గ్రామం - సర్వేనెం. 37/2 య.2-60 సెంట్లు, సర్వేనెం.37/3 - య.1.39 సెంట్లు మరియు సర్వే నెం. 37/4 - య.1.30 సెంట్లు - వెరసి య.5.29 సెంట్లు ఈ క్రింది హద్దులలో గల వ్యవసాయ భూమి, అందులో ఇస్కాల సునీత, ఇస్కాల సాయి భార్గవి అను వారికి జాయింటు హక్కులు కలిగిన య.2.64 1/2 సెంట్ల భూమికి హద్దులు. తూర్పు: మట్టా నాగయ్య భూమి, దక్షిణం: పొందూరి వెంకారెడ్డి భూమి, పడమర: బండిదారి, నల్లపరెడ్డి సుబ్బారెడ్డి వగైరాల భూమి, ఉత్తరం: నందిపాటి వెంకటేశ్వర్లు భూమి.
డి.హెచ్.ఆర్. విలువ: రూ.15,00,000/-
అమీనా విలువ: రూ.16,00,000/-
మార్కెట్ విలువ: రూ.13,77,400/-
కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం
ఒంగోలు, తేది:04.11.2025
సం/- పంగులూరి గోవిందయ్య
Decree Holder తరపున న్యాయవాది, ఒంగోలు. సెల్: 98483 94222.

స్థిరాస్తి వేలం ప్రకటన

మహారాజశ్రీ ఒంగోలు అదనపు సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్) వారి కోర్టులో
E.P.No.59/2023/ O.S.No.456/2017
సల్లూరి మురళీమోహన్ ...Decree Holder
వర్సెస్
ఇస్కాల సునీత మరియు ఇంకొకరు ... Judgement Debtor

ఈ క్రింది షెడ్యూలు దాఖలా భూమిని తేది. 21.11.2025 ఉదయము గం. 10.30 ని॥ల నుండి సాయంత్రం గం. 5.00 ని॥ల లోపు ఒంగోలు అదనపు సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్) వారి కోర్టు వద్ద కోర్టువారి ఉత్తర్వుల మేరకు పై తెలిపిన ఇ.పి.లో బాకీ వసూలు నిమిత్తం వేలం వేయబడును. షెడ్యూలు భూమిని కొనుగోలు చేయు ఆసక్తిగలవారు వేలంపాటలో పాల్గొని షెడ్యూలు భూమిని వేలం పాడుకొనవచ్చును.

షెడ్యూలు:- ప్రకాశం జిల్లా - ఒంగోలు సబ్ రిజిస్ట్రేషన్ - కొత్తపట్నం మండలం - ఈతముక్కల పంచాయతి మరియు గ్రామం - సర్వేనెం. 37/2 య.2-60 సెంట్లు, సర్వేనెం.37/3 - య.1.39 సెంట్లు మరియు సర్వే నెం. 37/4 - య.1.30 సెంట్లు - వెరసి య.5.29 సెంట్లు ఈ క్రింది హద్దులలో గల వ్యవసాయ భూమి, అందులో ఇస్కాల సునీత, ఇస్కాల సాయి భార్గవి అను వారికి జాయింటు హక్కులు కలిగిన య.2.64 1/2 సెంట్ల భూమికి హద్దులు. తూర్పు: మట్టా నాగయ్య భూమి, దక్షిణం: పొందూరి వెంకారెడ్డి భూమి, పడమర: బండిదారి, నల్లపరెడ్డి సుబ్బారెడ్డి వగైరాల భూమి, ఉత్తరం: నందిపాటి వెంకటేశ్వర్లు భూమి.
డి.హెచ్.ఆర్. విలువ: రూ.15,00,000/-
అమీనా విలువ: రూ.16,00,000/-
మార్కెట్ విలువ: రూ.13,77,400/-
కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం
ఒంగోలు, తేది:04.11.2025
సం/- పంగులూరి గోవిందయ్య
Decree Holder తరపున న్యాయవాది, ఒంగోలు. సెల్: 98483 94222.

స్థిరాస్తి వేలం ప్రకటన

మహారాజశ్రీ ఒంగోలు అదనపు సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్) వారి కోర్టులో
E.P.No. 60/2023/ O.S.No. 452/2017
పలేటి సీతారావమ్మ ...Decree Holder
వర్సెస్
ఇస్కాల సునీత మరియు ఇంకొకరు ... Judgement Debtor

ఈ క్రింది షెడ్యూలు దాఖలా భూమిని తేది. 21.11.2025 ఉదయము గం. 10.30 ని॥ల నుండి సాయంత్రం గం. 5.00 ని॥ల లోపు ఒంగోలు అదనపు సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్) వారి కోర్టు వద్ద కోర్టువారి ఉత్తర్వుల మేరకు పై తెలిపిన ఇ.పి.లో బాకీ వసూలు నిమిత్తం వేలం వేయబడును. షెడ్యూలు భూమిని కొనుగోలు చేయు ఆసక్తిగలవారు వేలంపాటలో పాల్గొని షెడ్యూలు భూమిని వేలం పాడుకొనవచ్చును.

షెడ్యూలు:- ప్రకాశం జిల్లా - ఒంగోలు సబ్ రిజిస్ట్రేషన్ - కొత్తపట్నం మండలం - ఈతముక్కల పంచాయతి మరియు గ్రామం - సర్వేనెం. 37/2 య.2-60 సెంట్లు, సర్వేనెం.37/3 - య.1.39 సెంట్లు మరియు సర్వే నెం. 37/4 - య.1.30 సెంట్లు - వెరసి య.5.29 సెంట్లు ఈ క్రింది హద్దులలో గల వ్యవసాయ భూమి, అందులో ఇస్కాల సునీత, ఇస్కాల సాయి భార్గవి అను వారికి జాయింటు హక్కులు కలిగిన య.2.64 1/2 సెంట్ల భూమికి హద్దులు. తూర్పు: మట్టా నాగయ్య భూమి, దక్షిణం: పొందూరి వెంకారెడ్డి భూమి, పడమర: బండిదారి, నల్లపరెడ్డి సుబ్బారెడ్డి వగైరాల భూమి, ఉత్తరం: నందిపాటి వెంకటేశ్వర్లు భూమి.
డి.హెచ్.ఆర్. విలువ: రూ.15,00,000/-
అమీనా విలువ: రూ.16,00,000/-
మార్కెట్ విలువ: రూ.13,77,400/-
కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం
ఒంగోలు, తేది:04.11.2025
సం/- పంగులూరి గోవిందయ్య
Decree Holder తరపున న్యాయవాది, ఒంగోలు. సెల్: 98483 94222.

కొత్తపట్నం తీరంలో పుణ్యస్నానాలు ఆచరిస్తున్న భక్తులు

కాశీవిశ్వేశ్వరస్వామి ఆలయంలో దీపాలు వెలిగిస్తున్న ఎమ్మెల్యే జనార్దన్ దంపతులు

రాజరాజేశ్వరస్వామి దేవస్థానంలో ...

కార్తిక పున్నమి... పులకించిన భక్తకోటి

చీమకుర్తి హరిహర క్షేత్రంలో జ్వాలాతోరణం

శ్రీగిరిలో ధ్వజస్తంభం వద్ద దీపం వెలిగిస్తున్న భక్తులు

కార్తిక పౌర్ణమి సందర్భంగా కె.పల్లెపాలెం, ఈతముక్కల, మడనూరు సముద్ర తీరాలకు భక్తులు పోటెత్తారు. బుధవారం వేకువజాము నుంచే సందడి మొదలైంది. సైకత లింగాలు చేసి పూజలు చేపట్టారు. ఎక్కడా సమస్య తలెత్తకుండా పోలీసు, అధికార యంత్రాంగం ఏర్పాట్లు చేసింది. జేసీ గోపాలకృష్ణ పల్లెపాలెంను సందర్శించి భక్తులతో మాట్లాడారు..● ఒంగోలులోని కాశీవిశ్వేశ్వర స్వామి, రాజరాజేశ్వర స్వామి; పేర్నమిట్ట, సంతనూతలపాడు, మైనంపాడు, ఎండ్లూరు, రుద్రవరం, చిలకపాడు, మంగమూరు శివాలయాల్లో పెద్ద సంఖ్యలో మహిళలు కార్తిక దీపాలు వెలిగించారు.

● శ్రీగిరి వేంకటేశ్వరస్వామి ఆలయంలో కార్తిక దీపోత్సవం శోభాయమానంగా సాగింది. శ్రీవారి శంఖు చక్రాలతో పాటు తిరునామాన్ని దీపాలతో తీర్చిదిద్దారు. ట్రంకురోడ్డులోని కృష్ణ మందిరంలో మృత్యుంజయ హోమం, సుదర్శన హోమం ఘనంగా నిర్వహించారు. ●దక్షిణ కాశీగా పేరొందిన రామతీర్థం క్షేత్రంలో కోటిదీపోత్సవం కనులపండువగా సాగింది. వివిధ సామాజిక వర్గాలకు చెందిన సత్రాల్లో అన్న ప్రసాద వితరణ చేశారు. హరిహర క్షేత్రం, సాక్షి రామలింగేశ్వర స్వామి ఆలయాల్లో నిర్వహించిన జ్వాలా తోరణానికి వందలాదిగా భక్తులు హాజరయ్యారు. మాజీ మంత్రి శిద్దా రాఘవరావు, లక్ష్మీపద్మావతి దంపతులు, ట్రస్టు సభ్యులు పాల్గొన్నారు.● కనపర్తి తీరంలో అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా అధికారులు భద్రతా ఏర్పాట్లు చేశారు. డీఆర్వో చిన ఓబులేసు పరిశీలించి... భక్తులకు జాగ్రత్తలు తెలియజేశారు. చీర్వానుప్పలపాడు, నిడమనూరు, అమ్మనబ్రోలు, కనపర్తి, ఉప్పుగుండూరు ఆలయాల్లో స్వామి వారికి విశేష అభిషేకాలు అర్చనలు నిర్వహించారు.

జ్వాలాతోరణం దాటుతున్న కాశీవిశ్వేశ్వరుడు

పేర్నమిట్టలో రామలింగేశ్వరుడికి హారతి

సీజేఐపై దాడిని ఖండిస్తూ 'చలో దిల్లీ'

ఒంగోలు గ్రామీణం: సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తిపై దాడి ఘటనను ఖండిస్తూ ఈ నెల 20న నిర్వహించనున్న చలో దిల్లీ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు ఉసురుపాటి బ్రహ్మయ్య విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు అంబేడ్కర్ భవన్‌లో బుధవారం నిర్వహించిన రౌండ్ టేబుల్ సమావేశంలో మాట్లాడారు. సదరు దాడి భారత రాజ్యాంగం, న్యాయ వ్యవస్థ విలువలపై జరిగిన దాడిగా అభివర్ణించారు... బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. వివిధ సంఘాల నాయకులు రావినూతల కోటి, నీలం నాగేంద్రరావు, చప్పిడి వెంగళరావు, బిల్లా చెన్నయ్య, బి.అశోక్ పాల్గొన్నారు.

కలెక్టర్‌ను కలిసిన జీపీ శ్రీకాంత్

ఒంగోలు కలెక్టరేట్, న్యూస్‌టుడే: ఒంగోలు ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్, సెషన్స్ జడ్జెస్ కోర్టు ప్రభుత్వ న్యాయవాది (జీపీ)గా నియమితులైన జి.శ్రీకాంత్... కలెక్టర్ పి.రాజాబాబును బుధవారం మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. ప్రభుత్వం తరఫున సివిల్ కేసులకు ఆయన ప్రాతినిధ్యం వహిస్తారు. మూడేళ్లపాటు లేదా సర్వీసు నుంచి ప్రభుత్వం తొలగించే వరకు ఆయన ఈ పదవిలో కొనసాగుతారు.

గద్దలగుంట పార్కులో పాములు

ఒంగోలు నగరం: గద్దలగుంట పార్కులో రెండు పాములు కనిపించడంతో సందర్శకులు భయంతో పరుగుపెట్టారు. బుధవారం సాయంత్రం... ట్రాక్‌పై నడుస్తున్న వారికి ఓ పాము కనిపించింది. కేకలు వేయడంతో ఇతరులు అక్కడకు చేరారు. ఇంతలో మరో పాము దర్శనమిచ్చింది. అవి చెట్ల మధ్యకే వెళ్లాయని... కార్పొరేషన్ అధికారులు వాటిని పట్టించడమో లేదంటే లోపలి పరిసరాలు శుభ్రపరచడమో చేయాలని స్థానికులు కోరుతున్నారు. ఇటీవలి వరదకు అవి ఇక్కడ చేరి ఉంటాయని భావిస్తున్నారు.

ఉపాధి హామీ భవనం ప్రారంభం

నాగులుప్పలపాడు, న్యూస్‌టుడే: మండల పరిషత్ కార్యాలయం ఆవరణలోని పాత భవనానికి మరమ్మతులు చేపట్టి ఉపాధిహామీ కార్యాలయానికి కేటాయించారు. ఎంపీపీ నలమలపు అంజమ్మ చేతుల మీదుగా బుధవారం దీనిని ప్రారంభించారు. డీఆర్వో చిన్నఓబులేసు, ప్రత్యేకాధికారి డ్వామా పీడీ జోసెఫ్‌కుమార్, తహసీల్దార్ ప్రవీణ్‌కుమార్, ఎంపీడీవో రవికుమార్, ఏపీవో రవి, తెదేపా నాయకుడు మారెళ్ల వెంకట శేషయ్య తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థినికి సత్కారం

మద్దిపాడు, న్యూస్‌టుడే: రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా జిల్లా స్థాయిలో నిర్వహించిన వక్తృత్వ పోటీల్లో మద్దిపాడు ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థిని గుంటూరి స్రవంతి ప్రథమ స్థానంలో నిలిచింది. ఈ సందర్భంగా కళాశాలలో బుధవారం నిర్వహించిన కార్యక్రమంలో ప్రిన్సిపల్ చంద్రశేఖర్ ఆమెను సత్కరించారు. మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. సీనియర్ అధ్యాపకులు ఆదినారాయణ, విద్యాసాగర్, బోధన, బోధనేతర సిబ్బంది అభినందించారు.

డిప్యూటీ ఎంపీడీవోల బాధ్యతల స్వీకరణ

న్యూస్‌టుడే బృందం: ఒంగోలు, సంతనూతలపాడు, నాగులుప్పలపాడు మండలాల డిప్యూటీ ఎంపీడీవోలుగా హరిబాబు, అరుణకుమారి, ఎస్.సునీల్ బాబు... బుధవారం బాధ్యతలు స్వీకరించారు. వీరంతా గ్రేడ్-1 పంచాయతీ కార్యదర్శులుగా పని చేస్తూ ఉద్యోగోన్నతిపై ఈ స్థానాలకు వచ్చారు.

● ఒంగోలు ఏపీఎంగా విజయకుమారి, కొత్తపట్నం ఏపీఎంగా ప్రసాద్ బాధ్యతలు స్వీకరించారు.

పిల్లల ప్రదర్శనలు అదరహో!

స్కిట్ ప్రదర్శిస్తున్న ఒకటో తరగతి చిన్నారులు

ఒంగోలు నగరం, న్యూస్‌టుడే: 'తల్లిదండ్రులు, పెద్దల పట్ల కృతజ్ఞతా భావం' అన్న అంశంపై సాయి బాబా సెంట్రల్ స్కూల్ ఒకటో తరగతి విద్యార్థులు బుధవారం ప్రదర్శించిన కార్యక్రమాలు ఆహూతులను అలరించాయి. చిన్నారులు తల్లిదండ్రుల వేషధారణలో వారిని అనుకరిస్తూ అందరినీ ఆకట్టుకున్నారు. కరస్పాండెంట్ జీవీ భాస్కర్ మాట్లాడుతూ... ఎదుటి వారిలోని మంచిని గుర్తించి గౌరవించడం, పిల్లల్లో సకారాత్మక ఆలోచనా విధానం పెంపునకు ఈ కార్యక్రమం నిర్వహించినట్లు తెలిపారు. ప్రిన్సిపల్ శశిలక్ష్మి, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

ప్రభుత్వ బడులకు రోటరీ వితరణ

ఒంగోలు నగరం, న్యూస్‌టుడే: రోటరీ క్లబ్ ఆఫ్ ఒంగోలు సెంట్రల్ ఆధ్వర్యంలో దాత టట్టెబోయిన నరసింహారావు అందించిన అయిదు పుస్తక అల్మారాలను ప్రభుత్వ పాఠశాలలకు పంపిణీ చేశారు. జీఎన్ఆర్ కాంప్లెక్స్‌లో బుధవారం నిర్వహించిన కార్యక్రమంలో తంగెళ్ల, ఆలూరు, బాలాజీనగర్ మున్సిపల్ స్కూలు, చేవూరు జడ్పీ ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు వాటిని అందజేశారు. క్లబ్ అధ్యక్షుడు రావిపాటి శ్రీనివాసరావు మాట్లాడుతూ రోటరీ ఫర్ గుడ్ అన్న నినాదంతో విద్యాభివృద్ధి కోసం ఈ వితరణ చేసినట్లు తెలిపారు. కార్యదర్శి కొల్లూరి శ్రీనివాస చౌదరి, ఆళ్ల శ్రీరామమూర్తి, రీజినల్ ఛైర్మన్ బండారు లక్ష్మీనారాయణ, రామచంద్రారెడ్డి, శ్రీధర్, హరిబాబు, వెంకటరమణ పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలకు ఆర్డీవో పరామర్శ

చీమకుర్తి, న్యూస్‌టుడే: బండ్లమూడిలో ఈ నెల 3న జరిగిన ఘర్షణలో గాయపడిన కుటుంబాలను ఆర్డీవో కె.లక్ష్మీప్రసన్న బుధవారం పరామర్శించారు. జిల్లా వ్యవసాయాధికారి ఎం.శ్రీనివాసరావు, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ అర్జున్‌నాయక్, సాంఘిక సంక్షేమ శాఖ డీడీ లక్ష్మానాయక్, డివిజనల్ అటవీ శాఖాధికారులతో కలిసి... ఎస్సీ కాలనీలోని బాధిత కుటుంబాలను పరామర్శించారు. అనంతరం కంట్లం ఏసుదాసుకు చెందిన సరుగుడు తోటను పరిశీలించారు. పంట నష్టం అంచనా వేయాలని వ్యవసాయశాఖ వారికి సూచించారు. తహసీల్దారు బ్రహ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

● గ్రామంలో నిరంతర నిఘా: గ్రామంలో పరిస్థితి అదుపులో ఉందని... సీసీ, డ్రోన్ కెమెరాలతో నిరంతరం నిఘా ఉంచామని సీఐ డి.ప్రసాద్ తెలిపారు. బుధవారం పోలీసు కవాతు నిర్వహించారు. అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా రెండు ప్రాంతాల్లో పికెట్‌లు కొనసాగిస్తున్నట్లు చెప్పారు. సామాజిక మాధ్యమాల్లో తప్పుడు ప్రచారాన్ని నమ్మరాదని... శాంతియుత వాతావరణం నెలకొనేందుకు సహకరించాలన్నారు.

నష్టం జరిగిన పొలాన్ని పరిశీలిస్తున్న ఆర్డీవో లక్ష్మీప్రసన్న, ఇతర అధికారులు

మేమున్నాం.. మీకు తోడుగా..

(10 AM TO 1 PM)

ఒంగోలు నగరం: 8008574067
ఒంగోలు గ్రామీణం : 8008564455
ఒంగోలు అంజయ్య రోడ్డు : 8247324766
కొత్తపట్నం : 8464085451
ఎస్.ఎన్.పాడు: 8008552692

మీ ప్రాంతంలో ఏ ప్రజా సమస్యనైనా పరిష్కరించే క్రమంలో 'ఈనాడు' మీకు తోడుగా ఉంటుంది. వివరాలను, చిత్రాలను వాట్సాప్ ద్వారా పంపవచ్చు. లేదా ఫోన్లో వివరించవచ్చు. వాటిని బాధ్యుల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారానికి కృషి చేస్తాం.

?: సంతనూతలపాడు: పెద్ద బజారు ప్రాంతానికి పది రోజులుగా నీటి సరఫరా లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నాం. - కృష్ణ

✓: చిన్న చెరువు సీపీడబ్ల్యూఎస్‌లోని మోటారు మరమ్మతులకు గురైంది. చుట్టూ నీరు చేరడంతో సమస్య నెలకొంది. వెంటనే బాగు చేసి సమస్య లేకుండా చూస్తాం.
- ప్రతాప్‌కుమార్, పంచాయతీ కార్యదర్శి

పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న కమిటీ సభ్యులు

బండారు రామారావుకు నివాళి

ఒంగోలు నగరం, న్యూస్‌టుడే: నట చూడామణి దివంగత బండారు రామారావు 49వ వర్ధంతి సందర్భంగా బుధవారం... మున్సిపల్ గ్రౌండ్ ఆవరణలోని విగ్రహానికి కమిటీ సభ్యులు, అభిమానులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. శ్రీరామ నాట్యమండలి అధ్యక్షుడు శ్రీపతి ప్రకాష్ మాట్లాడుతూ... సత్యహరిశ్చంద్ర నాటకాన్ని దేశవ్యాప్తంగా పరిచయం చేసిన నటుడు ఆయనని కొనియాడారు. ఈ సందర్భంగా బండారు చరిత్ర పుస్తకాన్ని ఆవిష్కరించారు. యాదల రాజశేఖర్, శ్రీపతి సతీష్, కండె శ్రీనివాసరావు, ఉలిచి బాబూరావు, సంస్థ కార్యదర్శి కరుణాకర్, మల్లికార్జున రావు, కట్టా సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

కాలువపై గోడ నిర్మిస్తున్నారని ఫిర్యాదు

చీమకుర్తి, న్యూస్‌టుడే: చీమకుర్తి మసీదు ప్రాంతంలోని నవాబుపేట, ప్రైవేటు ఆసుపత్రి మధ్య ఉన్న కాలువను ఆనుకొని గోడ నిర్మిస్తున్నారని... దీనివల్ల భవిష్యత్తులో వర్షపు నీరు దిగువకు వెళ్లే అవకాశం లేక ఇబ్బందులు తలెత్తుతాయని కొందరు స్థానికులు మున్సిపల్ కమిషనర్ రామకృష్ణయ్యను కలిసి బుధవారం ఫిర్యాదు చేశారు. గతంలో ఉన్న గోడను తొలగించి అడుగు మేర కాలువ వైపు జరిపి కొత్త నిర్మాణం చేపడుతున్నారని లతీఫ్ తదితరులు తెలియజేశారు. గురువారం సర్వే నిర్వహించి తగిన చర్యలు చేపడతామని కమిషనర్ తెలిపారు.

కారు, లారీ ఢీకొని ఇద్దరికి గాయాలు

మద్దిపాడు, న్యూస్‌టుడే: గుంటూరు నుంచి ఒంగోలు వైపు వెళ్తున్న కారు... అదే మార్గంలో వెళ్తున్న లారీని అధిగమించే క్రమంలో పరస్పరం ఢీకొన్నాయి. పదహారో నంబరు జాతీయ రహదారిపై ఏడుగుండ్లపాడు వద్ద బుధవారం ఉదయం ఈ ప్రమాదం చోటుచేసుకుంది. కారు ముందరి భాగం దెబ్బతిని... లోపలున్న ఇద్దరికి స్వల్ప గాయాలయ్యాయి. హైవే మొబైల్ పోలీసులు రెండు వాహనాలను స్టేషన్‌కు తరలించారు.

తృతీయ వర్ధంతి
అమృతమూర్తి మా నుండి
భౌతికంగా దూరమైననూ
మా మదిలో కలకాలం...
మీ పవిత్రాత్మకు శాశ్వత
శాంతి కలుగజేయాలని
ఆ భగవంతుని ప్రార్థిస్తూ...



కీ॥శే॥ పత్తిపాటి కమలమ్మ గారు
భర్త: కీ॥శే॥ పత్తిపాటి చలమయ్య గారు
మరణం: 6-11-2022, ఒంగోలు
కుమారుడు: పత్తిపాటి రామమూర్తి
సెల్: 98493 35376
కుమార్తెలు, మనుమరాండ్రు, మునిమనుమలు

అశ్రునివాళి



కీ॥శే॥ నాగుబోయిన రాజారత్నమ్మ గారు
భర్త : కీ॥శే॥ దేసింగరావు గారు, రావినూతల
మరణం: తేది: 27-10-2025
మీరు ఉత్తమురాలైన గృహిణి
మీ దైవభక్తి అనన్యం; అనితరసాధ్యం
మీరు మమతానురాగాలకు ప్రతిరూపం
మీరు మా అందరి ప్రగతికి దారిదీపం
మీరు భౌతికంగా మాకు దూరమైనా
మీరు, మీతోడి అనుభూతులు మా ఎదల్లో
నిత్య నూతనం; నిరంతర జ్ఞాపకం
ఇట్లు
మీ కుటుంబసభ్యులు
పెద్దకర్మ: తేది: 06-11-2025 (గురువారం) రావినూతలలోని మా స్వగృహంనందు జరుగును కావున తెలియజేయడమైనది.

(c) eenadu

ఈనాడు
శ్రీ సత్యసాయి
గురువారం నవంబరు 6, 2025

అక్రమ రవాణాకు అడ్డుకట్టేదీ?

● సువర్ణముఖిలో ఇష్టారాజ్యంగా ఇసుక తవ్వకాలు

అగళి, న్యూస్‌టుడే : కర్ణాటక సరిహద్దులో ఉన్న అగళి మండలంలోని సువర్ణముఖి నది ఇసుక అక్రమ రవాణాకు అడ్డాగా మారింది. నదిలోని ఇసుకను నిత్యం తవ్వుతుండటంతో పెద్ద గుంతలు ఏర్పడ్డాయి. అనుమతులు ఉన్నాయంటూ పలువురు ట్రాక్టర్ల ద్వారా ఇసుకను ఒక చోట నిల్వ చేసి.. టిప్పర్లు, లారీల్లో కర్ణాటక రాష్ట్రానికి తరలించి సొమ్ము చేసుకుంటున్నారు.

ఇసుకను తరలిస్తున్నారు ఇలా..

★ కర్ణాటకలో ట్రాక్టర్ ఇసుక రూ.3వేల నుంచి రూ.5వేల వరకు పలుకుతోంది. టిప్పర్ ఇసుకను రూ.70వేలకు అమ్ముతున్నారు. అక్రమరవాణా రాత్రి వేళల్లో యథేచ్ఛగా సాగుతోంది.

సరిహద్దు గ్రామాలే లక్ష్యంగా..

కర్ణాటక సరిహద్దులోని నందరాజనపల్లి, గాయత్రికాలనీ, బ్యాడిగెర గ్రామాల సమీపంలో ఓ చోట నిల్వ చేస్తున్నారు. అక్కడి నుంచి లారీ, టిప్పర్ల ద్వారా కర్ణాటకకు తరలించి సొమ్ము చేసుకుంటున్నారు. కొంత మంది గ్రామాల్లోనే ఇళ్ల నిర్మాణానికి తీసుకెళ్తున్నామని చెబుతున్నారు. మరికొంత మంది ఇదే నెపంతో అక్రమ రవాణాకు పాల్పడుతున్నారు. మధూడి నుంచి హాలూడి మీదుగా కర్ణాటక రాష్ట్ర సరిహద్దు గ్రామం తిమ్మసాగరకు తీసుకెళ్లి అక్కడి నుంచి ఇసుక దళారులకు విక్రయిస్తున్నారు.

★ పోలీసులు ఎన్నిసార్లు కేసులు నమోదు చేసినా అధికారుల కళ్లుగప్పి రాత్రి వేళల్లో నందరాజనపల్లి సమీపంలోకి ట్రాక్టర్ల ద్వారా తరలించి నిల్వ చేస్తారు. అక్కడి నుంచి శిరా, తుమకూరు, బెంగళూరుకు లారీ, టిప్పర్లకు నింపి తరలిస్తున్నారు.

ట్రెంచ్ కొట్టినా..

సువర్ణముఖి నదిలోకి వెళ్లి ఇసుకను తరలించేందుకు వీలు లేకుండా పోలీసులు పెద్ద ట్రెంచ్ తవ్వారు. అయితే కొద్ది రోజులు ఇసుక తవ్వకాలు ఆగిపోయాయి. తిరిగి ఆ గుంతలను పూడ్చి అదే చోట ఇసుకను తవ్వుకుంటున్నారు. నదిలో ఇసుక తవ్వకాలు చేపట్టకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని రైతులు కోరుతున్నారు.

వాహనాల రాకపోకల పునరుద్ధరణ

సోమందేపల్లి, న్యూస్‌టుడే: సోమందేపల్లి మండల పరిధిలోని చాకార్లపల్లి రైల్వే గేటు వద్ద ట్రాక్ మరమ్మతులను అధికారులు బుధవారం సాయంత్రం ముగించి వాహనాల రాకపోకలను పునరుద్ధరించారు. ఉదయం పది గంటల నుంచి మరమ్మతులు చేయడానికి గేట్లు మూసివేయడంతో రాకపోకలు బంద్ అయ్యాయి. ఈక్రమంలో అధికారులు .. కార్మికులతో పనులను త్వరితగతిన పూర్తి చేయించారు. 4 గంటలకే అన్ని వాహనాల రాకపోకలకు అనుమతించడంతో ఆర్టీసీ, ప్రైవేటు వాహనాల్లోని ప్రయాణికులు, కియా పరిశ్రమ సిబ్బంది ఊపిరి పీల్చుకొన్నారు. వారం వ్యవధిలోనే రెండు రోజులపాటు హిందూపురం-అనంతపురం ప్రధాన రహదారిలో వేలాది వాహనాలను కొట్నూరు నుంచి పాలసముద్రం మీదుగా సోమందేపల్లి, పెనుకొండకు దారి మళ్లింపు చర్యలు చేపట్టడంతో ప్రజలు ఇబ్బంది పడ్డారు. ఇక్కడ ఏడేళ్లుగా నత్తనడకన రైల్వే ఉపరిత వంతెన పనులు సాగుతున్నాయి. అవి ఇప్పటికీ కొలిక్కి రాలేదు. వంతెన నిర్మాణం పూర్తయితే రైల్వే గేటు కష్టాలు తప్పుతాయని.. ఆ దిశగా అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని ప్రజలు కోరుతున్నారు.

ధర్మవరంలోని త్రిపుర సుందరీదేవి ఆలయంలో..

జ్వాలాతోరణం.. పాపహరణం!

జిల్లాలోని పలు ఆలయాల్లో కార్తిక పౌర్ణమి పురస్కరించుకొని బుధవారం ప్రత్యేక పూజలు చేశారు. సత్యనారాయణ వ్రతాలు ఆచరించారు. వివిధ ప్రాంతాల్లోని ప్రముఖ క్షేత్రాల్లో జ్వాలాతోరణోత్సవాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. భక్తులు పెద్దసంఖ్యలో తరలి వచ్చి దర్శించుకున్నారు.

-న్యూస్‌టుడే, ధర్మవరం

పలువురు కానిస్టేబుళ్ల బదిలీ

పుట్టపర్తి పట్టణం, న్యూస్‌టుడే: శ్రీసత్యసాయి జిల్లాలో పదిహేను మంది కానిస్టేబుళ్లను బదిలీ చేస్తూ ఎస్పీ సతీష్‌కుమార్ బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు. పరిపాలనా సౌలభ్యం కోసం సాధారణ బదిలీల్లో భాగంగా 15 మందిని తాత్కాలికంగా అటాచ్ చేస్తూ బదిలీ చేశారు. వారంతా తక్షణం బదిలీ అయిన స్థానాల్లో విధుల్లో చేరాలని ఎస్పీ ఆదేశాలు జారీ చేశారు.

మంత్రి లోకేశ్ పర్యటన ఖరారు

రాంనగర్ (అనంతపురం), న్యూస్‌టుడే: రాష్ట్ర మంత్రి లోకేశ్ ఈనెల 7న జిల్లా పర్యటన షెడ్యూల్ ఖరారైంది. ఆరోజు మధ్యాహ్నం 1.30 గంటలకు విజయవాడ నుంచి విమానంలో బయలుదేరి, 2.15 గంటలకు పుట్టపర్తి విమానాశ్రయానికి చేరుకుంటారు. పుట్టపర్తి నుంచి 2.30 గంటలకు రోడ్డు మార్గాన సాయంత్రం 4.30 గంటలకు కళ్యాణదుర్గం తెదేపా కార్యాలయానికి చేరుకుంటారు. 4.30-7.30 గంటల వరకు పలు కార్యక్రమాల్లో పాల్గొంటారు. ఆరోజు రాత్రికి కళ్యాణదుర్గంలోనే బస చేస్తారు. 8న అనంతపురంలో జరిగే రాష్ట్రస్థాయి రెవెన్యూ క్రీడాపోటీలకు మంత్రి హాజరవుతారని అధికార వర్గాలు తెలిపాయి.

7న కార్తిక వన సమారాధన

పుట్టపర్తి, న్యూస్‌టుడే: పుట్టపర్తి మండల పరిధిలోని అమడగూండపాళ్యంలోని నగరవనంలో ఈ నెల 7న ప్రకృతి పరిరక్షణ, చెట్ల పెంపకం, రక్షణ, వాతావరణ మార్పుల దుష్ప్రభావాలను నివారించేలా అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ శ్యామ్‌ప్రసాద్ తెలిపారు. 7 నుంచి 11వ తేదీ వరకు కార్తిక వన సమారాధన కార్యక్రమాలు నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వం సూచించిందని పేర్కొన్నారు. వ్యాసరచన, వక్తృత్వ, క్విజ్, చిత్రలేఖనం పోటీలు నిర్వహించి, ప్రతిభ కనబర్చిన వారికి బహుమతులు ప్రదానం చేస్తామని పేర్కొన్నారు.

ఓఎంసీ గనుల్లో లైడర్ సర్వే

డి.హీరేహాళ్, న్యూస్‌టుడే: ఓఎంసీలో ఆరు లీజు గనులకు సంబంధించి సరిహద్దుల గుర్తింపునకు సర్వే ఆఫ్ ల్యాండ్ రికార్డ్స్, మైన్స్ అండ్ జియాలజీ, అటవీశాఖ అధికారులు బుధవారం లైడర్ సర్వే నిర్వహించారు. ఓబుళాపురం గ్రామం పరిధిలో ఉన్న ఐదు లీజు ప్రాంతాలకు సంబంధించి బీఐఓపీ, వై.మహాబలేశ్వరప్ప, ఓఎంసీ-1 గనుల్లో విజయవాడ సర్వే ఆఫ్ ల్యాండ్ రికార్డ్స్ డిప్యూటీ డైరెక్టర్ జయరాజ్ ఆధ్వర్యంలో అధికారులు సర్వే ప్రక్రియను ముమ్మరం చేశారు. మలపనుగుడి, సిద్ధాపురం గ్రామాల పరిధిలో ఉన్న అంతర గంగమ్మ మైనింగ్ ప్రాంతంలో లైడర్ సర్వే పూర్తి అయిందని అధికారులు తెలిపారు. అనంత జిల్లా సర్వే ఆఫ్ ల్యాండ్ రికార్డ్స్ డిప్యూటీ డైరెక్టర్ హరికృష్ణ, ఏడీ రూప్లానాయక్, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

చిక్కీ విప్పి చూడ చక్కెరుండు!

- సక్రమంగా సరఫరా కాని కోడిగుడ్లు
- బడుల్లో మధ్యాహ్న భోజన పథకం తీరు

కాలం చెల్లిపోయి..

చెన్నేకొత్తపల్లి ఉన్నత పాఠశాలలో కాలం చెల్లిన చిక్కీలు నిల్వ ఉన్నాయి. ఈ ఏడాది ఆగస్టు ఏడో తేదీకి ముగిసినట్లు చిక్కీ కవర్‌పై ముద్రించి ఉంది. కాలం చెల్లి మూడు నెలలు కావస్తున్నా గదిలోనే ఉంచారు. ఎంఈఓ 2 దృష్టికి తీసుకుపోగా పాఠశాలను సందర్శించి విచారిస్తామన్నారు.

- న్యూస్‌టుడే, చెన్నేకొత్తపల్లి

జిల్లా:	శ్రీసత్యసాయి
ఎండీఎం పాఠశాలలు:	1,983
మొత్తం విద్యార్థులు:	1,16,520

ఈనాడు, పుట్టపర్తి: మేం చేస్తూనే ఉంటాం.. మీరు చూస్తూనే ఉండండి అన్నట్లుంది మధ్యాహ్న భోజన పథకం సరకులు సరఫరా చేసే గుత్తేదారుల తీరు. పిల్లలకు పౌష్టికాహారం అందించాలన్న లక్ష్యంతో మధ్యాహ్న భోజనం పథకం కింద ప్రభుత్వం రూ.కోట్లు ఖర్చు చేస్తున్నా.. క్షేత్రస్థాయిలో ఆశించిన ఫలితాలు ఉండటం లేదు. ప్రధానంగా కోడిగుడ్లు, చిక్కీలు సరఫరాలో అవకతవకలు జరుగుతున్నాయి. కోడిగుడ్లను రెండు ఏజెన్సీలు, చిక్కీలను మరో ఏజెన్సీ సరఫరా చేస్తున్నాయి. వారానికోసారి కాకుండా.. నెలలో రెండుసార్లు ఇస్తున్నాయి. దీంతో ఎక్కువ రోజులు నిల్వ ఉంచి విద్యార్థులకు అందజేయాల్సి వస్తోంది. ఫలితంగా కోడిగుడ్లు పాడవుతుండగా చిక్కీలు దుర్వాసన వస్తున్నాయి.

● అగళి మండలం దొక్కలపల్లి, గ్యారగొండ్లపల్లి, నరసంబూది ప్రాథమిక పాఠశాలల్లో బుధవారం కోడిగుడ్లు, చిక్కీలు ఇవ్వలేదు. ఈనెలలో దొక్కలపల్లిలో ఒక్కసారి కూడా ఇవ్వలేదని విద్యార్థులు చెబుతున్నారు.

● కదిరి మండలం కొండమనాయునిపాల్యం జడ్పీ ఉన్నత పాఠశాలలో పరిశీలించగా 79 మందికిగాను 71 మంది హాజరయ్యారు. ఇక్కడ కొన్ని కోడిగుడ్లు పాడైపోవడం కనిపించింది. వాస్తవానికి కోడిగుడ్లు 45 నుంచి 55 గ్రాములుండాలి. కొన్ని తక్కువ బరువు ఉండటంతో ఉడికించిన తర్వాత విద్యార్థులు తినడానికి అనువుగా ఉండటం లేదు.

జిగటగా అవుతాయంట..

వాస్తవానికి చిక్కీలను బెల్లంతో తయారు చేయాలి. అయితే చక్కెర కలుపుతున్నారు. అలా చేయకపోతే జిగటగా అవుతాయని, కొంత శాతం చక్కెర కలుపుతున్నామని నిర్వాహకులు చెబుతున్నట్లు అధికారులు అంటున్నారు. ఎంత శాతం కలుపుతున్నారో తనిఖీ చేస్తేనే తెలుస్తుంది.

గుత్తేదారులకు నోటీసులిస్తాం

- వినయ్‌మోహన్, ఏడీ

గుత్తేదార్లు కోడిగుడ్లు, చిక్కీలను నెలకు రెండుసార్లే సరఫరా చేస్తున్నట్లు మా దృష్టికి వచ్చింది. విద్యార్థులకు పంపిణీ చేయని రోజులకు బిల్లులు ఇవ్వం. కొన్ని బడుల్లో గుడ్లు పాడైపోవడం, చిక్కీల్లో చక్కెర ఉండటం, వాసన వస్తున్నట్లు ఫిర్యాదులు అందుతున్నాం. సంబంధిత గుత్తేదారులకు నోటీసులిచ్చి చర్యలు తీసుకుంటాం.

నీడనిస్తా.. వెలుగునిస్తా..

అవునండీ నా కిందకు వస్తే చల్లగా నీడనిస్తాను.. రాత్రుళ్లలో వెలుగులిస్తాను.. వర్షం వస్తే తడవకుండా చూస్తాను.. అంతేనా నా పైన పడ్డ వాన చినుకులను భూమిలోకి ఇంకించి పర్యావరణాన్ని.. భూగర్భ జలాన్ని పెంచేందుకు తోడ్పడతాను.. అసలు నేనెవరనుకుంటున్నారా.. రీఛార్జి గొడుగునండీ బాబు.. నన్ను చూడాలంటే మీరు గుంతకల్లు రైల్వే స్టేషన్ రావాల్సిందే..

- న్యూస్‌టుడే, గుంతకల్లు

ఏర్పాటు ఎక్కడ : గుంతకల్లు జంక్షన్‌లో
ఎన్ని చోట్లంటే.. : ఆరు ప్రాంతాల్లో
ఖర్చెంత : ఆరింటికీ రూ. 20 లక్షలు

చిలమత్తూరు సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయంపై ఏసీబీ దాడులు

హిందూపురం, చిలమత్తూరు, న్యూస్‌టుడే : చిలమత్తూరు సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయంపై అవినీతి నిరోధక శాఖ అధికారులు బుధవారం మధ్యాహ్నం ఆకస్మిక దాడులు నిర్వహించారు. రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టిన దాడుల్లో భాగంగా పరిశీలనకు వచ్చినట్లు అనిశా సీఐ జయమ్మ పేర్కొన్నా కార్యాలయంలో పెద్దఎత్తున అవినీతి అక్రమాలు చోటు చేసుకొంటున్నాయనే ఆరోపణలు రావడంతోనే అనిశా అధికారులు దాడులు చేసినట్లు తెలుస్తోంది. ఇక్కడ నిత్యం జరిగే అవినీతిపై ఇటీవల ‘ఈనాడు’లో కథనం ప్రచురితమైంది. ఈక్రమంలో ప్రత్యేక దృష్టి సారించిన అనిశా అధికారులు ఆకస్మిక తనిఖీ చేపట్టినట్లు తెలుస్తోంది. ఏడుగురితో అవినీతి నిరోధక శాఖ అధికారుల బృందం నిర్వహించిన సోదాలో కార్యాలయంలోని దస్త్రాలు, సిబ్బంది చరవాణిలో ఫోన్‌పే, కాల్ రిజిస్టర్‌లు తనిఖీ చేసి వివరాలు సేకరించారు. సిబ్బంది వద్ద కొంత మొత్తం పట్టుబడినట్లు తెలిసింది. కార్యాలయంలో రిజిస్ట్రేషన్, స్టాంపులు, ఈసీ ఇతర పనులపై వచ్చిన వారిని విచారించి వివరాలు సేకరించారు. ఆ సమయంలో ఇన్‌ఛార్జి సబ్‌రిజిస్ట్రార్ ప్రసాద్‌బాబు, సిబ్బంది కార్యాలయంలోనే ఉన్నారు. తనిఖీ మధ్యాహ్నం ఒంటి గంట నుంచి రాత్రి పొద్దుపోయే వరకు కొనసాగింది. అనంతరం సీఐ విలేకరులతో మాట్లాడుతూ ఉన్నతాధికారులు ఆదేశాలతోనే కార్యాలయంలో తనిఖీలు చేశామన్నారు. ఎలాంటి ఫిర్యాదులు రాలేదన్నారు.

కార్యాలయంలో ప్రజలతో ఆరా తీస్తున్న ఏసీబీ అధికారులు

వాగు దాటాలంటే రూ.6 కోట్లు కావాలి!

■ మద్దిలేరు పారితే ముదిగుబ్బ-పులివెందులకు రాకపోకలు బంద్

ముదిగుబ్బ, న్యూస్‌టుడే: ముదిగుబ్బ మండలంలోని మద్దిలేరు వాగు పారితే రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడుతోంది. ఒకటి కాదు, రెండు కాదు పదుల సంఖ్యలో గ్రామస్థులు వాగు దాటలేక ఎక్కడికక్కడ నిలిచి పోతున్నారు. అత్యవసరమైనా, ఆసుపత్రికెళ్లాలన్నా నరకయాతన పడాల్సి వస్తోంది. ముదిగుబ్బ నుంచి 10 కిలోమీటర్ల దూరంలో ఉన్న దొరిగల్లుకి దొరిగల్లు క్వార్టర్స్‌కు మధ్య మద్దిలేరు వాగు ఉంది. ఈ వాగుపై నిర్మించిన కల్వర్టు పూర్తిగా పల్లపు ప్రాంతం. యోగివేమన జలాశయం గేట్లు ఎత్తి మద్దిలేరు వాగు ద్వారా నీరు విడుదల చేస్తే కల్వర్టుపై 4 నుంచి 5 అడుగుల ఎత్తులో వరద ప్రవహిస్తుంది. దీంతో రాకపోకలు పూర్తిగా నిలిచిపోతున్నాయి.

పులివెందులకు వెళ్లే మార్గంలో దొరిగల్లు దగ్గర వాగు ఉద్ధృతికి నిలిచిన రాకపోకలు

ప్రతిపాదనలు సరే.. నిధులేవీ?

✦ మద్దిలేరు వాగుపై నిర్మించిన కల్వర్టు నీటి ఉద్ధృతికి దెబ్బతిని, పలు చోట్ల విరిగిపోవడంతో మరమ్మతులు చేశారు.

✦ దొరిగల్లు గ్రామస్థులు వాగు ప్రవహించినప్పుడు పది కిలోమీటర్ల దూరంలో ఉన్న ముదిగుబ్బకి రావాలంటే రాళ్లఅనంతపురం క్రాస్ మీదుగా లేదా టీఎన్‌పాళ్యం మీదుగా 15 కి.మీ. చుట్టేసుకుని రావాలి.

✦ దొరిగల్లు, క్వార్టర్స్‌కు మధ్యలో రూ. 6 కోట్ల అంచనాతో హైలెవల్ వంతెన నిర్మాణానికి ఆర్‌అండ్‌బీ అధికారులు ఏటా ప్రతిపాదనలు పంపుతున్నారు. నిధులు మంజూరు కాకపోవడంతో వంతెన నిర్మాణానికి నోచుకోవడం లేదు.

✦ జలాశయం సామర్థ్యం నిండి గేట్లు ఎత్తితే ఈ మార్గంలో చెక్‌పోస్టు పెట్టి రాకపోకలు నిలిపివేస్తున్నారు. దీంతో పులివెందుల నుంచి ముదిగుబ్బ మీదుగా వెళ్లే లారీలు, ఇతర వాహనాలన్నీ కదిరి, తలుపుల మీదుగా బెంగళూరుకు ప్రయాణం చేయాల్సి వస్తోంది. ముదిగుబ్బ నుంచి వెళ్లే వాహనాలు మరో 30 కిలోమీటర్లు చుట్టేసుకుని అదేమార్గంలో వెళ్లాల్సి వస్తుంది.

✦ ఇందుకూరు, మర్తాడు, దామానుపల్లి, ఎస్.బండ్లపల్లి, ఈదులపల్లి, రంగాపురం, కొడవండ్లపల్లి గ్రామస్థులు కూడా దూరం చుట్టేసుకుని మండల కేంద్రానికి రావాలంటే అవస్థలు ఎదుర్కొంటున్నారు.

వంతెన నిర్మిస్తాం..

- వన్నూరుస్వామి, ఆర్‌అండ్‌బీ ఏఈ

దొరిగల్లు దగ్గర హైలెవల్ వంతెన నిర్మాణానికి రూ.6 కోట్లతో ప్రతిపాదనలు పంపాం. నిధులు మంజూరైతే రాకపోకలకు ఇబ్బందుల్లేకుండా వంతెన నిర్మిస్తాం.

వైకాపా పాపం.. పట్టణ వాసులకు శాపం

■ శుద్ధ జలం కలేనా..?

మడకశిర, న్యూస్‌టుడే : వైకాపా పాలనా వైఫల్యాలు పట్టణవాసులకు శాపంలా మారాయి. శుద్ధమైన తాగునీరు ఇప్పటికీ అందక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. ఇందుకు నాన్ అమృత్ పథకం పనులే నిదర్శనం. తెదేపా ప్రభుత్వం 9 ఏళ్ల క్రితం మంజూరు చేసిన తాగునీటి పథకం ఇప్పటికీ పూర్తి కాలేదు. శుద్ధి చేసిన నీరు ఇళ్లకే వస్తాయని ఎంతో ఆశతో ఎదురుచూసిన ప్రజలకు నిరాశే మిగిలింది. మడకశిర చెరువులోని నీటిని శుద్ధి చేసి అక్కడి నుంచి కొండపై పెద్ద ట్యాంకు ఏర్పాటు చేయాల్సి ఉంది. ప్రస్తుతం ఈ పనులు అర్ధాంతరంగా ఆగిపోయాయి. కూటమి ప్రభుత్వంలో అయినా పనులు పూర్తవుతాయని ప్రజలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

ప్రాజెక్టును గాలికి వదిలేశారు

ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో అర్ధాంతరంగా ఆగిన ట్యాంకు నిర్మాణం

మడకశిర నగర పంచాయతీ పరిధిలోని 6200 ఇళ్లకు ఇంటింటికి కొళాయి ఏర్పాటు చేసి స్వచ్ఛమైన తాగునీరు సరఫరా చేసేందుకు లక్ష్యంగా 2016లో రూ.64కోట్లు ఏఐఐబీ నిధులతో నాన్ అమృత్ పథకానికి శ్రీకారం చుట్టింది. ఇందులో ఓవర్ హెడ్ ట్యాంకులు ఓ ఫిల్టరేషన్ ప్లాంటు మడకశిర చెరువు కొండపై నుంచి పైప్‌లైన్లు, పంపుహౌస్‌లు, మోటార్లు, 64 కిలోమీటర్ల మేర అంతర్గత పైప్‌లైన్లు నిర్మాణం చేపట్టాల్సి ఉంది. వైకాపా ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక నిర్లక్ష్యం చేయడంతో ఇప్పటికీ ఈ పథకం పూర్తి కాకపోవడంతో ప్రజలకు శుద్ధమైన తాగునీరు అందించే లక్ష్యం నీరు గారింది.

చేతులెత్తేసిన గుత్తేదారు

ఇటువంటి పరిస్థితుల్లో తనకు గిట్టుబాటు కాదని, పనులు కొనసాగించలేమని మెగా కంపెనీ గుత్తేదారు చేతులెత్తేశారు. ఇప్పటికి దాదాపు 40శాతం పనులు పూర్తయ్యాయి. మిగిలిన పనులు చేయాలంటే ప్రస్తుతం ఉన్న ధరల ఆధారంగా ఎక్కువ నిధులు అవసరం అవుతాయని అంచనా వేస్తున్నారు. వీటి కోసం మరోసారి టెండర్లు పిలవాల్సి వస్తోంది. అధికారులు ప్రతిపాదనలు పంపినా సాంకేతిక చిక్కుల కారణంగా ముందడుగు పడటం లేదు.

టెండర్లు పిలిచాం - మురళీధర్, ఏఈ, మడకశిర

ప్రస్తుతం జరిగిన పనులకు సంబంధించి గుత్తేదారుకు ఎంతవరకు పని జరిగిందో అందుకు నిధులు ఇచ్చేందుకు చర్యలు తీసుకుంటున్నాం. ఇప్పటికే కొత్తగా టెండర్లు పిలిచి రాష్ట్ర కమిటీకి వెళ్లింది. నిధులు సరిపోకపోవడంతో ఇప్పుడు కొత్తగా రూ.81 కోట్లతో అంచనా వేశాం. త్వరితగతిన పనులు ప్రారంభించే అవకాశం ఉంది.

జిల్లా కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలి

పుట్టపర్తి, న్యూస్‌టుడే: జిల్లాలో ప్రధానమంత్రి ధనధాన్య కృషి యోజన పథకం ద్వారా దీర్ఘకాలిక లక్ష్యాలు, ప్రయోజనాలపై కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని కలెక్టర్ శ్యామ్‌ప్రసాద్ అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్‌లో వ్యవసాయ అనుబంధ, నీటిపారుదల, పరిశ్రమల, నైపుణ్య శిక్షణ, బ్యాంకింగ్ తదితర శాఖల అధికారులతో సమీక్షించారు. ఆరు ముఖ్య లక్ష్యాలను దృష్టిలో ఉంచుకుని స్పష్టమైన ప్రణాళిక తయారు చేయాలన్నారు. వ్యవసాయ ఉత్పాదకతను పెంచడం, పంటల వైవిధ్యకరణ, స్థిరమైన వ్యవసాయ పద్ధతులను ప్రోత్సహించడం, పంటకోత తర్వాత నిల్వ సామర్థ్యాన్ని పెంచడం, నీటిపారుదల మౌలిక సదుపాయాలు కల్పించడమే లక్ష్యంగా పని చేయాలన్నారు.

అధికారులతో సమీక్షిస్తున్న కలెక్టర్ శ్యామ్‌ప్రసాద్

రెవెన్యూ ఉద్యోగుల క్రీడోత్సవాలకు ముస్తాబు

ఆర్డీటీ స్టేడియం వద్ద స్వాగత తోరణాలు

అనంతపురం క్రీడలు, న్యూస్‌టుడే: రాష్ట్ర స్థాయి రెవెన్యూ ఉద్యోగుల క్రీడోత్సవాలకు ఏర్పాట్లు చకచకా జరుగుతున్నాయి. రాష్ట్రంలోని 26 జిల్లాల నుంచి రానున్న ఉద్యోగ క్రీడాకారులకు ఘనమైన ఆతిథ్యం ఇవ్వడానికి సర్వం సిద్ధం చేస్తున్నారు. రెవెన్యూ ఉద్యోగులకు రాష్ట్రస్థాయిలో క్రీడా పోటీల నిర్వహణకు తొలిసారి అనంతపురం జిల్లా ఆతిథ్యం ఇచ్చింది. డిప్యూటీ కలెక్టర్ నుంచి వీఆర్ఏ స్థాయి వరకు వివిధ హోదాల్లో ఉన్న ఉద్యోగులు ఈ పోటీల్లో పాల్గొంటున్నారు. రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 4 వేల మంది వరకు ఈ పోటీల్లో పాల్గొంటున్నట్లు అంచనా. ఈ పోటీలు ఈనెల 7 నుంచి 9 వరకు మూడు రోజులపాటు నిర్వహించనున్నారు. ఒక్క షటిల్ బ్యాడ్మింటన్ పోటీలు మినహాయిస్తే మిగతా క్రీడలన్నీ ఆర్డీటీ మైదానంలోనే నిర్వహించడానికి తీర్చిదిద్దుతున్నారు.

పురుషులకు ప్రత్యేకంగా..

రెవెన్యూ ఉద్యోగుల సంఘం రాష్ట్రస్థాయి క్రీడాపోటీలు పురుషులు, మహిళలు నిర్వహిస్తున్నారు. ఇందులో పురుషులకు ప్రత్యేకంగా కబడ్డీ, వాలీబాల్, క్రికెట్ పోటీలు నిర్వహించనున్నారు. ఈ పోటీలు జిల్లాల వారీగా నిర్వహించడానికి ఏర్పాట్లు చేస్తున్నారు. ఇందులో అన్ని వయసుల ఉద్యోగులు పాల్గొనడానికి అవకాశం ఉంది. త్రోబాల్, మ్యూజికల్ ఛైర్స్, టెన్నికాయిట్ డబుల్స్ పోటీలు కేవలం మహిళలకు మాత్రమే నిర్వహిస్తారు.

● షటిల్ బ్యాడ్మింటన్, క్యారమ్స్, చెస్ పోటీలు మాత్రం పురుషులు, మహిళలకు వేరువేరుగా జరపడానికి ఏర్పాట్లు చేస్తున్నారు. ఇందుకోసం అథ్లెటిక్స్, కబడ్డీ, టెన్నికాయిట్ కోర్టులు సిద్ధం చేశారు. క్యారమ్స్, చెస్, టీటీ పోటీలు ఆర్డీటీ ఇండోర్ స్టేడియంలోనే నిర్వహిస్తారు.

● రెవెన్యూ ఉద్యోగుల క్రీడా పోటీల్లో 45 ఏళ్లు పైబడిన ఉద్యోగులకు ప్రత్యేకంగా కొన్ని పోటీలు నిర్వహిస్తారు. వాకింగ్ (1 కి.మీ), క్యారమ్స్ (సింగిల్స్, డబుల్స్) పురుషులు, స్త్రీలకు పోటీలు నిర్వహిస్తారు. అలాగే టెన్నికాయిట్ డబుల్స్ పోటీలు మహిళలకు మాత్రమే ఉంటాయి.

ecoren WALK-IN INTERVIEWS
Ecoren Energy is looking for experienced professionals for Wind and Solar Power Projects in Kurnool, Anantapur and Kadapa.
: Positions :
Civil Engineers, Electrical Engineers, Site Managers
: Experience :
2–12 years in Wind/Solar Project Execution
Interview Dates :
08th November 2025 — 09:00 AM to 06:00 PM
09th November 2025 — 09:00 AM to 01:00 PM
Venue : HOTEL ALEXANDER, Saptagiri Circle, Anantapur
Contact : 7331122450, Email: hr@ecorenenergy.com

సందర్భమేదైనా ఈనాడు ను చేసుకోండి వేదిక
మీ బంధుమిత్రులు, కుటుంబ సభ్యులు, శ్రేయోభిలాషులకు ఈనాడులో ప్రకటనల ద్వారా తెలియజేయండి

పూర్తి వివరములకు: 8008709784

(c) eenadu

ఖాద్రీశునికి ఉయ్యాల సేవ

ఉయ్యాల ఉత్సవంలో లక్ష్మీనరసింహస్వామి

కదిరి, న్యూస్‌టుడే: శ్రీఖాద్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో బుధవారం రాత్రి శ్రీదేవి, భూదేవి సమేత వసంత వల్లభులకు ఉయ్యాల సేవ నిర్వహించారు. కార్తిక పౌర్ణమిని పురస్కరించుకుని ఆలయంలో జ్వాలా తోరణ కార్యక్రమం జరిపారు. ఈ సందర్భంగా స్వామి, అమ్మవార్లకు ప్రత్యేక అలంకరణతో ఉయ్యాలలో కొలువుదీర్చారు. శ్రీవారికి విశేష పూజలు జరిపారు. ఉత్సవానికి పెద్దసంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. జ్వాలా తోరణాన్ని వీక్షించిన భక్తులు ఉయ్యాల సేవలో ఖాద్రీశుని దర్శించుకున్నారు.

సాగు మిశ్రమం.. నిత్య ఆదాయం

మహిళా రైతులకు రెడ్స్ సంస్థ ప్రోత్సాహం

కదిరి, న్యూస్‌టుడే: వ్యవసాయంలో లాభనష్టాలు సర్వసాధారణం. ఎక్కువ విస్తీర్ణంలో ఒకే పంట సాగు చేసి గిట్టుబాటులో తేడా వస్తే జరిగే నష్టం అంతాఇంతా కాదు.. దీని నివారణకు రెడ్స్ సంస్థ మిశ్రమ పంట లను సాగు చేయిస్తోంది. అందుకు ఆకుకూరలు, కూరగాయల సాగుతో మహిళా రైతులను ప్రోత్సహిస్తోంది. లాభదాయక పంటలకు విత్తనాన్ని ఉచితంగా అందజేస్తోంది. సాగుకు సేంద్రియ పద్ధతిని జోడిస్తోంది. నీటి వనరుల పొదుపును పాటించేలా సదుపాయం కల్పిస్తోంది. తద్వారా తక్కువ విస్తీర్ణంలో పంటల సాగుతో నష్టాల్లేని, ఎనీ టైం మనీతో ప్రశాంత జీవనం సాగిస్తున్నట్లు మహిళా రైతు కుటుంబాలు సంతోషం వ్యక్తం చేస్తున్నాయి.



గోపేపల్లిలో సాగు చేసిన పంట

ఉచితంగా 24 రకాల విత్తనాలు

రెడ్స్ సంస్థ సహకారంతో సేంద్రియ, సుస్థిర సేద్యం వైపు మహిళా రైతులు అడుగులు వేస్తున్నారు. ఈ ఏడాది 70 ఎకరాల్లో సాగు లక్ష్యంగా కదిరి పరిసర గ్రామాలైన ఎగువ, దిగువపల్లి, దొన్నికోట, గూడమేకలపల్లి, మసకవంకపల్లిలో సాగు చేస్తున్నారు. వీరికి ఆకు, మొక్క, తీగ, కందజాతి (టమాట, వంగ, మిరప సాగుకు మొక్కలు, మెంతి, పలక లాగు, సిర్రాకు, తోటకూర, బెండ, బీర, కాకర, క్యారెట్, మిల్లంగి) వంటి 24 రకాల విత్తనాలు పొందారు. ఒక్కో రైతుకు ఎకరాలోపు విస్తీర్ణానికి సుమారు రూ.3 వేలు విలువైన కూరగాయల మొక్కలు, విత్తనాలను సంస్థ ఉచితంగా సమకూర్చింది. దీంతో సుమారు 450 మంది మహిళా రైతులు ప్రకృతి సేద్యం చేస్తున్నారు.

నష్టాల్లేని నిలకడైన రాబడి

సేంద్రియ ఎరువులు, చీడపీడల నివారణకు కషాయాల వాడకంతో ఖర్చు తక్కువ. అంతేగాకుండా తక్కువ విస్తీర్ణంలో మిశ్రమ సాగుతో ఒక పంట దెబ్బతిన్నా, ధర తగ్గినా మరో పంటతో నిలకడగా ఆదాయం. అందులోనూ నిరంతరాయంగా రాబడి వస్తూనే ఉంటుంది. ఇలా ఏడాది పొడవునా సంపాదన ఆగకుండా కుటుంబానికి ఇబ్బంది లేకుండా జీవనం సాగుతుందని రైతులు చెబుతున్నారు.

సంతోషంగా ఉంది

- లక్ష్మీదేవి, గోపేపల్లి

రెండు నెలల కిందట 20 సెంట్లలో ఆకు కూరలు, కూరగాయలు సాగు చేశా. ప్రస్తుతం టమాట, గోరుచిక్కుడు, బెండ, మిరప కోతకు వచ్చింది. రూ.5 వేలు మొదటి ఆదాయం లభించింది. మిగిలిన పంటలతో మరో మూన్నెళ్లు దిగుబడులు వస్తాయి. నిరంతరం ఏదోక దిగుబడితో ఆదాయం వస్తుందన్న ధీమా. పెట్టుబడి లేకుండా సొంత కష్టంతో ఆదాయం సమకూరటం సంతోషంగా ఉంది.

12న సివిల్ సర్వీస్ ఉద్యోగులకు జిల్లాస్థాయి క్రీడా పోటీలు

పుట్టపర్తి పట్టణం, న్యూస్‌టుడే: అఖిల భారత సివిల్ సర్వీసెస్ ఉద్యోగులకు జిల్లా స్థాయి క్రీడా పోటీలు ఈ నెల 12న నిర్వహిస్తున్నట్లు జిల్లా క్రీడల అభివృద్ధి అధికారి ఉదయ్‌కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. 19 క్రీడాంశాలలో పోటీలు నిర్వహించనున్నారు. బ్యాడ్మింటన్ క్రీడాకారుల ఎంపిక పెనుకొండ కె.వి.కె లోను, బాస్కెట్‌బాల్, ఫుట్‌బాల్, వాలీబాల్, కబడ్డీ, ఖోఖో, క్రికెట్, అథ్లెటిక్స్, హాకీ క్రీడాకారుల ఎంపిక ధర్మవరం హైస్కూల్లో, స్విమ్మింగ్, టేబుల్‌టెన్నిస్, రెజ్లింగ్, వెయిట్‌లిఫ్టింగ్, పవర్‌లిఫ్టింగ్, బెస్ట్ ఫిజిక్, క్యారమ్స్, చదరంగం, లాన్‌టెన్నిస్, యోగా, నృత్యం, సంగీతం, షార్ట్‌ఫ్లే క్రీడాకారుల ఎంపిక ధర్మవరం కళాజ్యోతి ప్రాంగణంలో నిర్వహించనున్నారు. ఈ క్రీడల్లో ప్రతిభ కనబరిచిన వారు ఈనెల 19 నుంచి 22 వరకు విజయవాడలో జరిగే రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొంటారన్నారు. ఆసక్తి గల క్రీడాకారులు తమ పేర్లు నమోదు చేసుకోవాలని ఆయన కోరారు.

మడుగు కాదు.. రోడ్డే

తాడిమర్రి మండలంలోని దాడితోట గ్రామంలోకి వెళ్లే ప్రధాన రహదారిపై నీరు నిల్వ చేరి మడుగును తలపిస్తోంది. వర్షపునీటికితోడు ఇళ్లల్లోని వాడుకనీరు ఇక్కడకు వచ్చి చేరుతుంది. కనీసం అడుగు వేయలేని పరిస్థితి. రోజూ ఈ నీటిలో నుంచే రాకపోకలు సాగిస్తున్నామని గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రముఖ పుణ్యక్షేత్రమైన కాటికోటేశ్వర క్షేత్రానికి భక్తులు ఈ మార్గంలోనే వెళ్లాల్సి ఉంది. సమస్యను ఎంపీడీఓ వెంకటరంగారావు దృష్టికి తీసుకెళ్లగా ఈ దారిలో మ్యాజిక్ డ్రైన్ నిర్మించాలని ప్లాన్ చేస్తున్నాం. ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి సమస్య పరిష్కరిస్తామన్నారు.

- న్యూస్‌టుడే, తాడిమర్రి

పాఠశాల క్రీడల కబడ్డీ బాలబాలికల జట్ల ఎంపిక

అనంతపురం క్రీడలు, న్యూస్‌టుడే: రాష్ట్రస్థాయి పాఠశాల క్రీడల కబడ్డీ పోటీల్లో పాల్గొనే జిల్లా అండర్-14, 17 విభాగాల బాలబాలికల జట్లను బుధవారం ఎంపిక చేశారు. అనంత క్రీడాగ్రామంలో జిల్లా స్థాయి పోటీలు నిర్వహించి అందులో సత్తాచాటిన క్రీడాకారులను తుది జట్లకు ఎంపిక చేశారు. డివిజనల్ స్థాయి అండర్-14 బాలుర విభాగం పోటీల్లో ధర్మవరం డివిజన్ జట్టు, బాలికల విభాగంలో అనంతపురం డివిజన్ జట్టు విజేతలుగా నిలిచాయి. అండర్-17 బాలుర విభాగంలో గుంతకల్లు డివిజన్ జట్టు, బాలికల విభాగంలో అనంతపురం జట్టు మొదటి స్థానం సాధించాయి. ఈ పోటీలు పాఠశాల క్రీడల సమాఖ్య జిల్లా కార్యదర్శులు లక్ష్మీనారాయణ, శ్రీనివాసులు, పీడీలు కేశవమూర్తి, గోపాల్‌రెడ్డి, సుజాత తదితరుల పర్యవేక్షణలో నిర్వహించారు. ఈ పోటీల్లో ప్రతిభ చూపిన వారికి జిల్లా జట్లకు ఎంపిక చేశారు.

ఎంపికైన వారి వివరాలు

అండర్-14 కబడ్డీ బాలికల జట్టు: ఎస్.ఆయేషా, పి.భానుశ్రీ, బి.అక్షిత, బి.వైష్ణవి, బి.ఎస్.అనుశ్రీ, కె.షర్మిల, ఎస్.రితి, ఎస్.రుక్షాన, కేవీ సంజన, టి.కౌసల్య, బి.దివ్యశ్రీ, ఎల్.శాంతి.

బాలుర జట్టు: జి.అరవింద్, ఎం.మనోజ్, కె.గౌతం, ఆశోక్, బి.రామ్ చరణ్, డి.సందీప్, హెచ్.ఎర్రిస్వామి, ప్రదీప్, కళ్యాణ్‌రామ్, అభిలాష్.

అండర్-17 బాలుర జట్టు: ఎన్.చైతన్య, ఎన్.ప్రదీప్, తేజ, వినయ్, మహమ్మద్, ఉమర్, పెద్దబాబు, భరత్‌కుమార్, యశ్వంత్, అఖి, గౌతమ్, హర్షవర్ధన్, అరవింద్.

బాలికల జట్టు: ఎస్.ఆసియా తేజ, ఎ.అవనిక, నందుప్రియ, ఆర్.హిమబిందు, ఆర్.మానస, స్వాతి, రామతులసి, నందు, రక్షిత, శిరీష, చాందిని, కీర్తి.

ప్రేమ, సేవాగుణంతోనే సార్థకత

శ్రీసత్యసాయి సెంట్రల్ ట్రస్టు మేనేజింగ్ ట్రస్టీ ఆర్జే రత్నాకర్

ప్రసంగిస్తున్న రత్నాకర్

గోరంట్ల: ప్రతిమనిషి ప్రేమ, సేవాగుణం కలిగి ఉండాలని, అదే జీవితానికి సార్థకత చేకూరుస్తుందని శ్రీసత్యసాయి సెంట్రల్ ట్రస్టు మేనేజింగ్ ట్రస్టీ ఆర్జే రత్నాకర్ పేర్కొన్నారు. గోరంట్లలోని రెండో వార్డులో మండల సత్యసాయి భజనమండలి ఆధ్వర్యంలో రూ.1.20 కోట్లతో నిర్మించిన శ్రీసత్యసాయి సేవాసదనం (భజనమండలి) భవనాన్ని రత్నాకర్ చేతుల మీదుగా బుధవారం ప్రారంభించారు. ఈసందర్భంగా ఉదయమే గోరంట్లకు వచ్చిన ఆయనకు సత్యసాయి భక్తులు, మండల ప్రజలు ఘనంగా స్వాగతం పలికారు. ప్రజలకు సేవలందించడమే లక్ష్యంగా శ్రీసత్యసాయి ట్రస్టు పనిచేస్తోందన్నారు. సేవాసంస్థల రాష్ట్ర అధ్యక్షుడు లక్ష్మణరావు, పుట్టపర్తి ట్రస్టు సభ్యులు బాబా భక్తులు, జిల్లాసేవా కోఆర్డినేటర్ విజయలక్ష్మి, మండలి సభ్యులు రత్నయ్య, సుబ్బరాయుడు, శివారెడ్డి పాల్గొన్నారు.

గ్రేడ్-4 పంచాయతీ కార్యదర్శి సస్పెన్షన్

తపోవనం (అనంత గ్రామీణం): విధుల పట్ల నిర్లక్ష్యం వహించిన కణేకల్లు మండలం హులికెర పంచాయతీ కార్యదర్శి పి.తిమ్మప్పపై సస్పెన్షన్ వేటుపడింది. ఈ మేరకు కలెక్టర్ ఉత్తర్వులు జారీ చేశారు. ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన స్వర్ణ పంచాయతీ పోర్టల్‌లో ఇంటి పన్ను వివరాల నమోదుకు సంబంధించి 300 మంది కంటే ఎక్కువ మంది యజమానులకు ఒకే ఫోన్ నంబరు అనుసంధానం చేశారు. దీన్ని గుర్తించిన అధికారులు విధుల్లో నిర్లక్ష్యం వహించిన తిమ్మప్పను సస్పెండ్ చేశారు. గ్రామ కార్యదర్శులు విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని డీపీఓ నాగరాజునాయుడు హెచ్చరించారు.

కప్పేసిన నిర్లక్ష్యం.. నిరుపయోగంగా యంత్రం

మురుగు కాలువల్లో పూడిక తొలగించే యంత్రం ఇది. అధికారులు మూలన పడేయడంతో తీగజాతి, పిచ్చి మొక్కలు కప్పేశాయి. తలుపుల మేజర్ పంచాయతీకి ఈ యంత్రాన్ని రెండేళ్ల కిందట ప్రభుత్వం అందించింది. దాన్ని ఎలా వినియోగించాలో సిబ్బందికి శిక్షణ ఇవ్వలేదు. అధికారులు యంత్రాన్ని మండల పరిషత్తు కార్యాలయం వెనుకవైపు వదిలేయడంతో నిరుపయోగంగా మారి ఎందుకు పనికి రాకుండాపోతోంది. ఈ విషయమై పంచాయతీ కార్యదర్శి రమణప్పనాయుడును వివరణ కోరగా యంత్రం వినియోగంపై సిబ్బందికి సరైన అవగాహన లేదు. శిక్షణ ఇప్పించి వాడుకలోకి తెచ్చేలా చర్యలు తీసుకుంటామన్నారు.

- న్యూస్‌టుడే, తలుపుల

నెయాన్ మరో శతకం.. నాలుగు రోజుల మ్యాచ్ డ్రా

రెండో ఇన్నింగ్స్‌లో కోలుకున్న పుదుచ్చేరి

మ్యాచ్ రెఫరీ నియతి లోకూర్‌కు జ్ఞాపికను అందజేస్తున్న ప్రకాశ్‌రెడ్డి

అనంతపురం క్రీడలు, న్యూస్‌టుడే: మూడోరోజు రెండో ఇన్నింగ్స్ ప్రారంభించిన పుదుచ్చేరి జట్టు 37 పరుగులకే 4 వికెట్లు కోల్పోయి కష్టాల్లో పడింది. ఈ జట్టుకు ఇక ఓటమి తప్పదని అందరూ భావించారు. అయితే ఆ జట్టు కెప్టెన్ నెయాన్ (107) అద్వితీయ బ్యాటింగ్ చేయడంతో ఆంధ్ర, పుదుచ్చేరి జట్ల మధ్య జరిగిన అండర్-23 అంతర్ రాష్ట్ర సీకే నాయుడు నాలుగు రోజుల మ్యాచ్ డ్రాగా ముగిసింది. బుధవారం రాయలసీమ క్రికెట్ మైదానంలో 37/4 ఓవర్ నైట్ స్కోరుతో రెండో ఇన్నింగ్స్ కొనసాగించిన పుదుచ్చేరి జట్టు 76.2 ఓవర్లలో 6 వికెట్లకు 214 పరుగులు చేయడంతో మ్యాచ్ డ్రాగా ముగిసింది. మరో బ్యాటరు ఆకాష్ (51) కూడా రాణించడంతో జట్టు గట్టెక్కింది. ఆంధ్ర బౌలర్లు కేఎస్ఎన్ రాజు (4 వికెట్లు), సుమిత్, ఆదిత్యరెడ్డిలు చెరో వికెట్ కూల్చారు. పుదుచ్చేరి బ్యాటర్లను ఆలౌట్ చేయలేక ఆంధ్ర బౌలర్లు చేతులెత్తేశారు. జిల్లా క్రికెట్ సంఘం అధ్యక్షుడు ప్రకాశ్‌రెడ్డి, ఏసీఏ జీఎం డి.శివకుమార్, ఆపరేషన్ మేనేజరు ఆదిత్య వర్మ, ఏసీఎల్ఓ శ్రీనిరంజన్, కార్యదర్శి వి.భీమలింగారెడ్డి, సంయుక్త కార్యదర్శి జె.మురళీకృష్ణ, ఏసీఏ అడ్మిన్ సాగర్‌చౌదరి, మ్యాచ్ రెఫరీ నియతి లోకూర్ పలువురికి జ్ఞాపికలు అందజేశారు. నాలుగు రోజులుగా జరిగిన ఈ పోటీ డ్రాగా ముగిసింది.

రెచ్చిపోయిన గొలుసు దొంగలు

5 తులాల బంగారు గొలుసు అపహరణ

అనంత నేరవార్తలు, న్యూస్‌టుడే: అనంతపురం నగరంలో బుధవారం ఉదయం గొలుసు దొంగలు రెచ్చిపోయారు. ఒంటరిగా వెళ్తున్న మహిళ మెడలో బంగారు గొలుసును అపహరించారు. బాధితురాలు ఫిర్యాదు చేయడంతో పోలీసులు కేసు నమోదు చేశారు. నగరంలోని కోవూరునగర్‌లో నివాసముంటున్న స్థిరాస్తి వ్యాపారి రఘునాథరెడ్డి, భార్య మాధవీలతలు ఉదయం కార్తిక మాస పూజలు చేయడానికి సమీపంలోని దేవాలయాలకు వెళ్లేవారు. బుధవారం మొదటి రోడ్డులోని శివాలయానికి బయలుదేరడానికి సిద్ధమయ్యారు. ఈ క్రమంలో భర్త ఇంటి ఆవరణలో ఉన్న ద్విచక్ర వాహనాన్ని తీసుకురావడానికి వెళ్లాడు. భార్య నడుచుకుంటూ వెళ్తుండగా, గుర్తుతెలియని ఇద్దరు ముసుగు ధరించి వెనుక నుంచి ద్విచక్ర వాహనంపై వచ్చి ఆమె మెడలో ఉన్న మాంగళ్యం గొలుసును లాక్కుని లక్ష్మీనగర్ వైపు ఉడాయించారు. బాధితురాలు గట్టిగా కేకలు వేయడంతో భర్త, స్థానికులు దొంగలను వెంబడించినా ఫలితం లేదు. గొలుసుతో పాటు తాళిబొట్టు, లక్ష్మీడాలర్ కలిపి ఐదు తులాల బంగారం ఉంటుందని బాధితురాలు తెలిపింది. నాలుగో పట్టణ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. పోలీసులు ఘటనాస్థలానికి చేరుకుని సీసీ పుటేజీలను పరిశీలించి దర్యాప్తు చేపట్టారు.

మహిళ మెడలో గొలుసు కాజేస్తున్న దొంగలు

రైతు బ్యాంకు ఖాతా నుంచి నగదు మాయం

కళ్యాణదుర్గం గ్రామీణం, న్యూస్‌టుడే: ఓ రైతు శ్రమించి టమాటా పంటను సాగు చేసి విక్రయించిన మొత్తం బ్యాంకు ఖాతాలో జమ చేసుకున్నారు. రూ.2.92 లక్షలు ఖాతా నుంచి మాయమవడంతో సదరు రైతు కంగుతిన్నాడు. బాలవెంకటాపురానికి చెందిన నాగార్జున బ్యాంకు ఖాతా నుంచి మంగళవారం ఉన్న ఫళంగా సొమ్ము ఉపసంహరణ అయినట్లు చరవాణికి సంకేతం రావడంతో ఆశ్చర్యపోయానని చెప్పారు. బ్యాంకుకు వెళ్లి ఆరా తీయగా ఇంఫాల్ ప్రాంతంలోని ఎస్‌బీఐ బ్యాంకు ఖాతాకు మళ్లినట్లు తెలిపారన్నారు. సైబర్ నేరగాళ్ల మోసానికి గురైనట్లు గ్రహించి, వెంటనే అనంతపురంలోని సైబర్, కళ్యాణదుర్గం గ్రామీణ పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేశానన్నారు. చేతిలో చిల్లి గవ్వలేదని, సాగు ఎలా చేయాలని అర్థం కాని పరిస్థితిలో ఉన్నానని ఆవేదన వ్యక్తం చేశాడు. సంబంధిత అధికారులు చర్యలు తీసుకొని న్యాయం జరిగేలా చూడాలని ఆయన కోరారు.

EENADU Classifieds

EDUCATION

DMLT 2 సం||ల కోర్సుకు అడ్మిషన్లు జరుగుచున్నవి. కొన్ని సీట్లు మాత్రమే కలవు. Q: ఇంటర్ (ఏ గ్రూపైన) SEEDS కాలేజ్, కమలానగర్, ATP. 9440255034

REAL ESTATE

హిందూపురంలో అద్భుతంగా డెవలప్ చేసిన KVR రియాల్టీ ప్రాజెక్ట్‌లో ప్లాట్లు & 37 లక్షలకే డబుల్‌బెడ్ రూమ్ హౌసెస్ కలవు. సంప్ర: 6281824204.

JOBS

ప్రముఖ ప్రైవేట్ సంస్థ యందు పనిచేయుటకు ఆఫీస్ స్టాఫ్ అర్జెంటుగా కావలెను. వివరాలకు సంప్రదించండి. Contact: 8500604597.

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్పు, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

EENADU CLASSIFIEDS

5 లైన్ల ప్రకటన రూ. 395/- మాత్రమే

తక్కువ ఖర్చుతో... ప్రతిరోజు క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వండి.... అధిక స్పందనలు పొందండి. వాహనాల అమ్మకం... ఉద్యోగాల భర్తీ... ఇళ్లు, ఫ్లాట్లు, స్థలాల అమ్మకాలు, కొనుగోళ్లు... ఇళ్లు, షాపులు, ఫ్లాట్లు అద్దెకు మరియు అన్నిరకాల బిజినెస్ వ్యవహారాలు...

వివరాలకు: 8008709784

ప్రకటనలపై జి.ఎస్.టి. 5% వర్తించబడును

గుంతలోకి దూసుకెళ్లిన ఆర్టీసీ బస్సు

విద్యార్థులకు తప్పిన ప్రమాదం

బస్సు వద్ద గుమిగూడిన గ్రామస్థులు, విద్యార్థులు

పుట్లూరు, న్యూస్‌టుడే: మండల కేంద్రం పుట్లూరు నుంచి చాలవేములకు బుధవారం సాయంత్రం బయలుదేరిన ఆర్టీసీ బస్సు పుట్లూరు-చింతకుంట మార్గమధ్యలో అదుపుతప్పి రోడ్డు పక్కనున్న గుంతలోకి దూసుకెళ్లిన ఘటనలో త్రుటిలో పెను ప్రమాదం తప్పింది. గుంతలోకి వాహనం ఒరిగిపోయి నిలిచిపోయింది. ఆ సమయంలో అందులో ఉన్న 60 మంది విద్యార్థులు భయాందోళనతో కేకలు వేశారు. అనంతరం ఒక్కొక్కరు బస్సు నుంచి దిగడంతో అందరూ ఊపిరిపీల్చుకున్నారు. పిల్లలెవరికీ గాయాలు కాలేదు. హఠాత్తుగా స్టీరింగ్‌రాడ్ పనిచేయక పోవడంతో బస్సు అదుపుతప్పినట్లు వాహనచోదకుడు చెబుతున్నాడు. కొంతమంది విద్యార్థులు డ్రైవరు చరవాణిలో మాట్లాడుతూ నడపడం వల్లే బస్సు అదుపుతప్పినట్లు వెల్లడించారు. సమాచారం అందుకున్న విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామస్థులు అక్కడికి చేరుకున్నారు. తమ పిల్లలను కౌగిలించుకొని సొంత వాహనాల్లో ఇంటికి చేర్చారు. సీఐ సత్యబాబు ఘటనా స్థలికి చేరుకొని డ్రైవరు విజయకుమార్‌ను అదుపులోకి తీసుకుని విచారణ చేస్తున్నారు.

హత్య కేసులో నిందితుడి అరెస్టు

ధర్మవరం, న్యూస్‌టుడే: పట్టణంలోని ఇందిరమ్మకాలనీలో సరస్వతి అనే మహిళ గత జులైలో హత్యకు గురయ్యారు. ఈ కేసులో ప్రకాశం జిల్లా చీరాలకు చెందిన కావడి రవి అనే నిందితుడిని బుధవారం ధర్మవరం టూటౌన్ పోలీసులు అరెస్ట్ చేశారు. అతడిని కోర్టులో హాజరుపరచగా రిమాండుకు ఆదేశించినట్లు సీఐ రెడ్డప్ప తెలిపారు. హత్య కేసులో ఇది వరకే ఆరుగురు నిందితులను అరెస్టు చేశామని సీఐ పేర్కొన్నారు.

'కాజేసిన సొమ్ము చెల్లించాల్సిందే'

కనుముక్కల (చెన్నేకొత్తపల్లి), న్యూస్‌టుడే: కాజేసిన డ్వాక్రా రుణాల రికవరీ సొమ్ము బ్యాంకు కరస్పాండెంట్ చెల్లించాల్సిందేనని చెన్నేకొత్తపల్లి మండలం ప్రసన్నాయపేట గ్రామ డ్వాక్రా సంఘాల మహిళలు డిమాండ్ చేశారు. గ్రామానికి చెందిన కృష్ణారెడ్డి ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంకు, కనుముక్కల శాఖలో బిజినెస్ కరస్పాండెంట్ (బీసీ)గా పని చేస్తూ రికవరీ నగదు రూ.31 లక్షలకు పైగా కాజేసినట్లు అధికారులు నిర్ధారించారు. గ్రామంలో రెండ్రోజులుగా విచారణ చేపట్టిన అధికారులు రికవరీ చేస్తామని సంఘ సభ్యులకు తెలిపారు. విషయం వెలుగులోకి రావడంతో బీసీ కృష్ణారెడ్డి అజ్ఞాతంలోకి వెళ్లిపోయారు. గ్రామానికి చెందిన 10 సంఘాల మహిళలు కనుముక్కల బ్యాంకు వద్దకు చేరుకున్నారు. నగదు కాజేసిన వ్యక్తి అందుబాటులో లేకుంటే తాము చెల్లించిన రుణ వాయిదాల మొత్తాన్ని తమకు ఎవరు చెల్లిస్తారంటూ బ్యాంకు, వెలుగు అధికారులను నిలదీశారు. న్యాయం కోసం ఎంతవరకైనా వెళ్తామన్నారు. బీసీ కృష్ణారెడ్డి నుంచి నగదు రికవరీ చేయించేందుకు అన్ని రకాల చర్యలు తీసుకుంటున్నామని త్వరలోనే న్యాయం జరుగుతుందని బ్యాంకు సహాయ మేనేజర్ జ్యోతి, స్త్రీనిధి మేనేజర్ అనిమిష్ బాబు, డీపీఎం సత్యనారాయణ, ఏపీఎం నాగేంద్ర హామీ ఇవ్వడంతో సభ్యులు శాంతించారు.

పోలీసుల జాగాకే దిక్కులేదు

రూ. 10కోట్ల విలువైన వసతిగృహం స్థలంపై వివాదం

పోలీసుల స్థలంలో వెలసిన నివాసాలు

గుత్తి, న్యూస్‌టుడే: మా స్థలాలను ఇతరులు ఆక్రమించారు, తిరిగి అప్పగించి న్యాయం చేయాలంటూ బాధితులు పోలీసులను వేడుకోవడం పరిపాటి. గుత్తి పట్టణంలో పరిస్థితి భిన్నంగా ఉంది. తమ శాఖకు చెందిన విలువైన స్థలం కబ్జాకు గురైందని, సర్వే చేయించి హద్దులు చూపి, ఇప్పించాలంటూ పోలీసులు రెవెన్యూ అధికారులకు వినతి చేశారు. ఆక్రమణలను గుర్తించిన పోలీసులు రెవెన్యూ శాఖను సంప్రదించగా, అధికారులు ఎటూ తేల్చడం లేదు. కారణం ఆ స్థలాలను ఇచ్చింది, తిరిగి ఆక్రమణదారులకు ఇంటి పట్టాలుగా మంజూరు చేసిందీ రెవెన్యూ శాఖ కావడమే.

గుత్తి ఆర్ఎస్‌లోనూ..: గుత్తి ఆర్ఎస్‌లోనూ ప్రభుత్వం రైల్వే పోలీసుల క్వార్టర్ల కోసం 50 ఏళ్ల కిందట బండిమోటు వీధిలో సుమారు 50 సెంట్లు స్థలం కేటాయించింది. అక్కడ పోలీసులకు క్వార్టర్లు నిర్మించడంతో పాటు తాగునీటి కోసం ఓ బావిని తవ్వించింది. కొన్నాళ్లకు ఆ స్థలంలో నిర్మించిన క్వార్టర్లు శిథిలమై కూలిపోయాయి. ఇదే అదనుగా కొందరు స్వార్థపరులు ఆ స్థలంపై కన్నేశారు. రూ.2కోట్ల విలువచేసే స్థలాన్ని ఆక్రమించి ఇళ్లు నిర్మించుకున్నారు. ఇక్కడ స్థలం ఉన్న విషయం జీఆర్పీ పోలీసులకు తెలియదు. వాటికి పట్టాలు కూడా లేవు. ఇలా విలువైన స్థలాలు ఆక్రమణలకు గురవుతుండటం గమనార్హం.

40 ఏళ్ల క్రితం..

గుత్తిలోని సర్వే నంబర్ 496లో 40 ఏళ్ల క్రితం అప్పటి రెవెన్యూ అధికారులు పోలీసు క్వార్టర్స్ కోసం నాలుగు ఎకరాల స్థలాన్ని కేటాయించారు. అందులో 2 ఎకరాల్లో పోలీసు హౌసింగ్ కార్పొరేషన్ క్వార్టర్లు నిర్మించింది. మిగిలిన 2 ఎకరాల స్థలాన్ని ఆక్రమించుకున్న వారికి రెవెన్యూ శాఖ ఇంటి పట్టాలిచ్చేసింది. ఈ తతంగం తెలియని పోలీసులు ఇటీవల తమ స్థలాన్ని సర్వే చేయించగా, రెండెకరాలు ఆక్రమణకు గురైనట్లు గుర్తించారు. ఇప్పుడు పోలీసులు తమ స్థలంలో పెట్రోలు బంకు ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. దీన్ని ఆ స్థలంలో ఇళ్ల నిర్మించుకున్న ప్రజలు వ్యతిరేకిస్తున్నారు. తమకు రెవెన్యూ అధికారులు పట్టాలిచ్చారని, అందుకే ఇళ్లను నిర్మించుకున్నామని, పన్నులూ కడుతున్నామని, ఆక్రమణ అని ఎలా అంటారని ప్రశ్నించారు. తమకు న్యాయం చేయాలంటూ ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాంను కలిసి విన్నవించారు. ఈ నేపథ్యంలో పోలీసులు ప్రజల నుంచి పట్టాల ప్రతులు తీసుకొని అవి అసలువా? లేక నకిలీవా? తేల్చాలని రెవెన్యూ అధికారులకు నివేదించారు. ప్రస్తుతం పోలీసులు, ప్రజల మధ్య స్థల వివాదం రాజుకుంటోంది. ఇక్కడ సెంటు రూ.5లక్షలు ధర పలుకుతుండగా, రెండెకరాల స్థలం విలువ రూ.10కోట్లు ఉంది.

రెవెన్యూ అధికారులే తేల్చాలి

గుత్తి పట్టణంలో మా శాఖ స్థలం ఆక్రమణ అంశాన్ని రెవెన్యూ అధికారులే తేల్చాలి. ఇప్పటికే మేము విషయాన్ని వివరిస్తూ రెవెన్యూ అధికారులకు లేఖ రాశాం. మాకు కేటాయించిన స్థలంలో ఇతరులకు పట్టాలు మంజూరు చేయడం వల్లే సమస్య తలెత్తింది. అక్కడ ఇళ్లు నిర్మించుకున్న ప్రజల నుంచి ఇళ్ల పట్టాల ప్రతులను సేకరించి రెవెన్యూ అధికారులకు ఇచ్చాం.

- రామారావు, సీఐ, గుత్తి

నిల్వల లెక్కింపునకు సహకరించని ఫర్టిలైజర్ డీలరు

రాంనగర్, ఆజాద్‌నగర్, న్యూస్‌టుడే : ఆటోల్లో అక్రమంగా ఎరువులు తరలించడం, బిల్లు పుస్తకం రాయకపోవడం, స్టాక్ రిజిస్టర్‌లో నిల్వలు నమోదు చేయకపోవడం, అనుమతిలేకుండా ఎరువులు, పురుగు మందులు అమ్మిన వ్యవహారాలపై ఆరోపణలు ఎదుర్కొంటున్న అనంతపురం నగరం కళ్యాణదుర్గం రోడ్డులోని ఎన్ఆర్ ఫర్టిలైజర్ దుకాణదారుడు, వైకాపా నాయకుడు నాగభూషణ్‌రెడ్డికి చెందిన దుకాణాల్లో నిల్వలను సీజ్ చేశారు. వాటి విలువ రూ.24,04,309గా తేల్చారు. ఆరు రోజుల క్రితమే డీలరుకు నోటీసులు పంపినా సమాధానం ఇవ్వకపోవడంతో అనంతపురం డివిజన్ ఏడీఏ అల్తాఫ్ అలీఖాన్ డీలరు లైసెన్సును రద్దు చేశారు. నిల్వల స్వాధీనానికి బుధవారం అనంతపురం గ్రామీణం ఏవో వెంకట్‌కుమార్, సచివాలయం-5 వీఆర్వో రాజేశ్వరిని ఏడీఏ వెంట బెట్టుకుని ఎన్ఆర్ ఫర్టిలైజర్ దుకాణానికి వెళ్లారు. దుకాణం మూసివేయడంతో అతడికి ఫోన్ చేసినా స్పందించలేదు. 2-3 గంటలపాటు వేచిచూసినా రాకపోవడంతో ఏడీఏ సంతకంతో కూడిన లైసెన్సు రద్దు నోటీసును, లేఖను దుకాణం షెట్టర్‌కు అతికించి ఫొటో తీసుకుని వెళ్లిపోయారు. డీలరుపై ఇదివరకే 6ఏ కేసు నమోదు అయింది.

భర్త మద్యానికి బానిసయ్యాడని మనస్తాపంతో భార్య ఆత్మహత్య

గాయత్రి

బత్తలపల్లి, న్యూస్‌టుడే: భర్త మద్యానికి బానిసై కుటుంబాన్ని పట్టించుకోవడం లేదని మనస్తాపంతో భార్య ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకుంది. ఈ ఘటన బత్తలపల్లి మండలంలోని ఈదులముష్టూరులో చోటు చేసుకుంది. పోలీసుల వివరాల మేరకు.. కడప జిల్లా సింహాద్రిపురం మండలం నిడివేలగల గ్రామానికి చెందిన నిర్మల, సోమయ్యల కుమార్తె గాయత్రిని బత్తలపల్లి మండలం ఈదులముష్టూరుకు చెందిన నరసింహులు కుమారుడు హరిప్రసాద్‌కు ఇచ్చి వివాహం చేశారు. వీరికి ఇద్దరు కుమారులు ఉన్నారు. హరిప్రసాద్ రోజూ మద్యం తాగి రావడం, కుటుంబాన్ని పట్టించుకోకపోవడంతో విరక్తి చెందిన ఆమె బుధవారం ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకుంది. ఆమె తల్లి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ సోమశేఖర్ తెలిపారు.

కటకటాల్లోకి చోరీ కేసు నిందితులు

బత్తలపల్లి, న్యూస్‌టుడే: చోరీ కేసులో నిందితులను బుధవారం బత్తలపల్లి పోలీసులు అరెస్ట్ చేసి, వారి నుంచి రూ.70 వేలు స్వాధీనం చేసుకున్నట్లు డీఎస్పీ హేమంత్‌కుమార్ తెలిపారు. బుధవారం స్థానిక పోలీస్ స్టేషన్‌లో డీఎస్పీ కేసు వివరాలు వెల్లడించారు. చిత్తూరు జిల్లా మంగసముద్రం రూరల్, హౌసింగ్ బోర్డు కాలనీలో నివాసం ఉన్న మేకల లోకేష్, లెనిన్‌నగర్‌కు చెందిన తోట రాకేష్, తోట ఇమ్మానుయేల్, దుర్గాప్రసాద్ ఫ్లవర్ డెకరేషన్ పనులు చేసుకుంటూ జీవనం సాగించేవారు. వీరు జూదం, ఆన్‌లైన్ గేమ్స్, మద్యానికి బానిసలై జల్సాలకు అలవాటుపడ్డారు. డబ్బుల కోసం దొంగతనాలు, అమాయకుల చేతుల్లోని సెల్‌ఫోన్లను లాక్కొని ఖాతాల్లో డబ్బులు కాజేసేవారు. ఈ ఏడాది మార్చిలో బత్తలపల్లిలోని విజయచౌదరికాలనీలో అయ్యప్ప అనే వ్యక్తి నిలబడి ఉండగా మాటలతో గారడి చేసి సెల్‌ఫోన్ ఎత్తుకెళ్లారు. అతనికి చెందిన ఖాతాల్లోని రూ.1.85 లక్షలు కాజేశారు. బాధితుడి ఫిర్యాదు మేరకు బత్తలపల్లి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

- ఈ కేసులో గత నెల 1న ముఠాలోని దుర్గప్రసాద్‌ను అరెస్ట్ చేశారు. అతని నుంచి రూ.20 వేలు స్వాధీనం చేసుకొని రిమాండ్‌కు తరలించారు. బుధవారం కదిరిరోడ్డులోని ఆర్యన్ దాబా వద్ద ఉన్న మిగిలిన ముగ్గురిని అరెస్ట్ చేసి వారి నుంచి ద్విచక్రవాహనం, రూ.70 వేలు నగదు స్వాధీనం చేసుకున్నట్లు డీఎస్పీ తెలిపారు. ఎస్ఐ సోమశేఖర్, కానిస్టేబుళ్లు అనిల్‌కుమార్, సుదర్శన్‌నాయుడును ఎస్పీ సతీష్‌కుమార్, డీఎస్పీతోపాటు ధర్మవరం గ్రామీణ సీఐ ప్రభాకర్ అభినందించి నగదు రివార్డు అందజేశారు.

వైకాపా, తెదేపా వర్గాల ఘర్షణ

నలుగురికి గాయాలు

యాడికి, న్యూస్‌టుడే: యాడికి మండలం పి.వెంగన్నపల్లిలో బుధవారం తెదేపా, వైకాపా వర్గాల నడుమ జరిగిన ఘర్షణలో నలుగురు గాయపడ్డారు. స్థానికులు తెలిపిన వివరాల మేరకు.. వైకాపా నాయకులు, కార్యకర్తలు కలిసి గ్రామంలో ఓ తెదేపా నాయకుడి ఇంటి సమీపంలో కోటి సంతకాల సేకరణ కార్యక్రమాన్ని చేపట్టారు. ఇటీవల ఇక్కడ ఇరువర్గాల మధ్య జరిగిన ఘర్షణలో పాలుపంచుకున్న వైకాపా కార్యకర్తలు అక్కడికి చేరుకొని తెదేపా నాయకులు, కార్యకర్తలను రెచ్చగొట్టేలా మాట్లాడటం మొదలుపెట్టారు. దీనిపై తెదేపా నాయకులు నాగమునిరెడ్డి, వెంకటరెడ్డి అభ్యంతరం చెబుతూ వారితో వాగ్వాదానికి దిగారు. కొద్దిసేపటికి వాదన ముదిరి ఘర్షణకు దారితీసింది. ఇరువర్గాలు ఇళ్లపైకి రాళ్లు రువ్వుకున్నారు. అక్కడే ఉన్న పికెట్ పోలీసులు అడ్డుకునే ప్రయత్నం చేసినా వినకుండా కర్రలు తీసుకొని దాడులకు తెగబడ్డారు. తెదేపా నాయకులు నాగమునిరెడ్డి, వెంకటరెడ్డికి స్వల్ప, వైకాపా నాయకుడు లక్ష్మీనాథ్‌రెడ్డి, తల్లి వెంకటలక్ష్మీకి గట్టిగా దెబ్బలు తగలడంతో చికిత్స నిమిత్తం అనంతపురం ఆసుపత్రికి తరలించారు. సమాచారం అందుకున్న ఏఎస్పీ రోహిత్‌కుమార్ చౌదరి ఘటనా స్థలాన్ని చేరుకొని పరిస్థితిని సమీక్షించారు.

RS

(c) eenadu

హిందూపురం
• హిందూపురం • పెనుకొండ • మడకశిర

రహదారి పనులు పూర్తి చేయాలని వినతి


ఆర్‌అండ్‌బీ అధికారులతో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్సీ తిప్పేస్వామి

మడకశిర: అమరాపురం నుంచి విరుపసముద్రం రోడ్డును వెంటనే పూర్తి చేయాలని తెదేపా రాష్ట్ర ఉపాధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్సీ తిప్పేస్వామి ఆర్‌అండ్‌బీ అధికారులను కోరారు. పట్టణంలోని ఆర్ అండ్ బీ అతిథి భవనంలో బుధవారం ఆర్‌అండ్‌బీ రాష్ట్ర ఈఎన్‌సీ శ్రీనివాసరెడ్డి, ఎస్ఈ సంజీవయ్య, డీఈ లక్ష్మీనారాయణలను కలిసి ఆయన వినతి పత్రం అందజేశారు. స్పందించిన ఆర్‌అండ్‌బీ అధికారులు పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు.

మీ గ్రామాల్లో తాగునీటి సమస్యలు ఎదుర్కొంటున్నారా?

హిందూపురం గ్రామీణ నీటి సరఫరా డివిజన్ పరిధిలోని గ్రామాల్లో తాగునీటి సమస్యతో మీరు ఇబ్బందులు పడుతున్నారా.. సకాలంలో నీటి ట్యాంకులు శుభ్రం చేస్తున్నారా.. ట్యాంకుల వద్ద అపరిశుభ్రత నెలకొందా.. ఎక్కడైనా తాగు నీరు కలుషితమవుతోందా.. పైపులైన్ లీకేజీతో తాగునీరు వృథా అవుతోందా.. వచ్చే వేసవి కాలంలో ఎద్దడి ఏర్పడే అవకాశం ఉందా ఉంటే దాని నివారణకు ముందస్తుగా అధి కారులు ఎలాంటి కార్యక్రమాలు చేపట్టాలి అనే అంశంపై హిందూపురం గ్రామీణ నీటి సరఫరా డివిజన్ ఇన్‌ఛార్జి ఇంజినీర్ చైతన్యకుమార్‌రెడ్డితో 'ఈనాడు' ఫోన్ ఇన్ కార్యక్రమం నిర్వహిస్తోంది. ఈ సమయంలో గ్రామీణ నీటి సరఫరా డివిజన్ ఇన్‌ఛార్జి ఇంజినీర్‌కు మీరు ఫోన్ చేసి సమస్య చెబితే దానికి పరిష్కారం చెబుతారు.

ఫోన్ చేయాల్సిన తేదీ :	సమయం : ఉదయం 11 గంటల నుంచి	ఫోన్ నంబరు :
నేడు (గురువారం)	మధ్యాహ్నం 12 గంటలలోపు	75693 00347

మేమున్నాం.. మీకు తోడుగా

హిందూపురం : 91548 46650
పెనుకొండ : 91000 20922
మడకశిర : 76759 19016

సమస్య: దేవరహట్టి ఇందిరమ్మ కాలనీలో వీధి దీపాలు లేక అంధకారంలో ఉంటున్నాం. సమస్యను పరిష్కరించాలి. **-అశ్వత్థ, స్థానికుడు**
సమాధానం: వీధి దీపాలు ఏర్పాటు చేస్తాం. **-సతీశ్, సర్పంచి, దేవరహట్టి**
సమస్య : నాచేపల్లి ఎస్సీకాలనీలో మురుగు ప్రవహిస్తోంది. **-నాగరాజు, స్థానికుడు**
సమాధానం: రెండు రోజుల్లో సమస్యను పరిష్కరిస్తాం. **- తిప్పేస్వామి, సర్పంచి, మోరుబాగల్**
– న్యూస్‌టుడే, గుడిబండ

నిధులొచ్చాయన్నారు.. సమస్యలు తీరేదెన్నడు?

మౌలిక వసతులకు నిరీక్షిస్తున్న కాలనీవాసులు

టీచర్స్‌కాలనీలో దెబ్బతిన్న మట్టిరోడ్డులోనే వాహనాల రాకపోకలు

హిందూపురం అర్బన్, గ్రామీణం, న్యూస్‌టుడే: మున్సిపల్ అభివృద్ధికి రూ. 93 కోట్ల నిధులు వచ్చాయి. వీటిని వెచ్చించి పట్టణ రూపురేఖలే మార్చేస్తామని ఐదేళ్ల పాలకవర్గం, అధికారులు సమావేశమై తీర్మానించారు. వారం రోజులైనా కనీసం కాలనీలకు వచ్చి ఏ సౌకర్యాలు కల్పించాలని గుర్తించలేదని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. 560 నివాసగృహాలు, 1345మంది జనాభా కలిగిన టీచర్స్‌కాలనీ, మారుతీ కాలనీల్లో ఎప్పుడో వేసిన ఐదారు సిమెంటు రోడ్లు మినహా కొత్తవి లేవు. వీటితో పాటు తాత్కాలికంగా ఏర్పాటుచేసుకున్న మట్టి రోడ్లు సైతం దెబ్బతిన్నాయి.

ఏయే అసౌకర్యాలు ఎదురవుతున్నాయంటే..

- రోడ్లు దెబ్బతినడంతో వాహనాల రాకపోకలకే కాదు, ఉదయం వేళల్లో సకాలానికి రైల్వేస్టేషన్, బస్సుస్టేషన్‌లకు ప్రజలు వెళ్లలేకపోతున్నారు.
- పాఠశాల, కళాశాలకు వెళ్లే విద్యార్థులు నిర్ణీత సమయానికి చేరుకోలేకపోతున్నారు.
- శివారు ప్రాంతాల్లో విద్యుత్తు దీపాలు వెలగడం లేదు. రాత్రి సమయంలో కాలనీల వాసులకు ఇబ్బందిగా ఉంది.
- వర్షం వస్తే బురదలోతో ఏర్పడే సమస్య జటిలంగా ఉంది.
- కుళాయిల్లో నీరు వదులుతున్నా సక్రమంగా రావడం లేదు.
- పందుల బెడద, దోమల బెడద తీవ్రంగా ఉంది.

పరిశీలించి చర్యలు తీసుకుంటాం

వచ్చిన నిధులను ఏయే అభివృద్ధి పనులకు వెచ్చించాలనేది పరిశీలిస్తున్నాం. త్వరలో సిమెంటు రోడ్ల నిర్మాణం చేపడుతాం. కనీస సౌకర్యాలను మెరుగుపరచేలా చర్యలు తీసుకుంటాం.
-మల్లికార్జున, మున్సిపల్ కమిషనర్

అత్యవసర వైద్యసేవలకు ఆపద తప్పింది

నూతన 108 వాహనం రాకతో సర్వత్రా హర్షం

కొత్తగా కేటాయించిన వాహనం

సోమందేపల్లి, న్యూస్‌టుడే: సోమందేపల్లి మండలానికి ప్రభుత్వం ఎట్టకేలకు అత్యవసర వైద్య సేవల నిమిత్తం నూతన 108 వాహనాన్ని కేటాయించింది. గతంలో కేటాయించిన వాహనం అత్యధికంగా 8 లక్షల కిలో మీటర్లు తిరిగి పూర్తిగా దెబ్బతిన్నా.. గత ప్రభుత్వం పట్టించుకోకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించడంతో ఇబ్బందులు తలెత్తాయి. ఎప్పుడు-ఎక్కడ ఆగిపోతుందోనని.. రోగులు, గర్భిణులను వివిధ ఆసుపత్రులకు తరలిస్తున్నా తిప్పలు పడ్డారు. దీనిపై 'ఈనాడు'లో పలుమార్లు వరుస కథనాలు ప్రచురితమైన సంగతి విదితమే. సమస్యను వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ దృష్టికి యాదవ సంఘం నాయకులు తీసుకెళ్లగా.. త్వరలోనే తమ కూటమి ప్రభుత్వం పెద్దఎత్తున అంబులెన్స్‌ల సరఫరా చర్యలు చేపట్టనున్నట్లు వివరించారు. ఈక్రమంలోనే ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి మంగళవారం నూతన వాహనం చేరుకోవడంతో వైద్యాధికారి ఓంకార్, పర్యవేక్షకులు, ఆరోగ్య,ఆశా కార్యకర్తలు, 108 సిబ్బంది తీవ్ర హర్షం వ్యక్తం చేశారు.

చాకార్లపల్లి రహదారికి మరమ్మతులు

స్పందనకు వందనం

సోమందేపల్లి, న్యూస్‌టుడే: మండల పరిధిలోని చాకార్లపల్లిలో గుంతల రహదారికి ఎట్టకేలకు ర.భ అధికారులు మరమ్మతులు చేయించారు. ఇక్కడి రైల్వేస్టేషన్ వద్ద నుంచి సుమారు కిలో మీటర్ మేర బీటీ రహదారి గుంతలమయంగా మారడంతో రోజూ వందలాది బస్సులు, ఇతర వాహనాల చోదకులు, ప్రయాణికులు, పాదచారులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. దీనిపై గత నెల 24న 'ఈనాడు'లో ' రహదారులు అధ్వానం.. ప్రమాదాలకు ఆహ్వానం'..! అనే శీర్షికతో కథనం రావడంతో అధికారులు స్పందించారు. ర.భ. డీఈ వెంకటరామిరెడ్డి, ఏఈ శ్రీనివాసులు రహదారికి తాత్కాలిక మరమ్మతులు చేయించారు. ప్రభుత్వం నుంచి నిధులు విడుదలైన వెంటనే పూర్తిస్థాయిలో పనులు చేయిస్తామని ఏఈ వివరించారు.

బీఎస్పీ ఆధ్వర్యంలో ధర్నా

హిందూపురం గ్రామీణం: హిందూపురాన్ని జిల్లా కేంద్రంగా ప్రకటించాలనే డిమాండ్‌తో బీఎస్పీ ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలు బుధవారం స్థానిక అంబేడ్కర్ కూడలిలో ధర్నా చేపట్టారు. తహసీల్దార్ కార్యాలయం వరకు ర్యాలీగా వెళ్లారు. రాష్ట్ర కార్యదర్శి శ్రీరాములు. జిల్లా అధ్యక్షుడు నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

సర్పంచి ఆత్మహత్యాయత్నం

పెనుకొండ: మండలంలోని గోనిపేట గ్రామ సర్పంచి నాగరాజు మంగళవారం సాయంత్రం కడుపునొప్పితో విషద్రావకం తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. కుటుంబసభ్యులు తెలిపిన వివరాల మేరకు కొన్నిరోజులుగా కడుపునొప్పితో బాధపడుతున్న సర్పంచి మంగళవారం ఇంట్లో ఎవ్వరూలేని సమయంలో విషద్రావకం తాగి ఆత్మహత్యాయత్నం చేశాడు. కుటుంబసభ్యులు హుటాహుటిన పెనుకొండ ప్రభుత్వ వైద్యశాలకు తరలించి చికిత్స అందించారు. ప్రాథమిక చికిత్స అనంతరం మెరుగైన వైద్యం కోసం అనంతపురం ప్రభుత్వ వైద్యశాలకు తీసుకెళ్లారు. ప్రస్తుతం ఆయన ఆరోగ్య పరిస్థితి బాగాలేదని కుటుంబసభ్యులు వివరించారు.

బంగారుగొలుసు చోరీ

హిందూపురం, న్యూస్‌టుడే: స్థానిక రైల్వేస్టేషన్‌లోని ఒకటో ప్లాట్‌ఫాంలో బుధవారం మధ్యాహ్నం 12 గంటల సమయంలో రైల్వేలో సింగిల్ గ్రేడ్‌వన్ టెక్నీషియన్‌గా పనిచేస్తున్న పి. విజయలక్ష్మి మెడలోని 6 తులాల బంగారు గొలుసు, తాళిబొట్టును దొంగలు అపహరించారు. దీనిపై బాధితురాలు రైల్వేస్టేషన్‌లో ఫిర్యాదుచేశారు. రైల్వేహెడ్ కానిస్టేబుల్ ఎర్రిస్వామి కేసునమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

భక్తిశ్రద్ధలతో సత్యనారాయణ స్వామి వ్రతం

ఆర్ మరువపల్లిలో ఆయన ఇంట్లో వ్రతం పూజల్లో పాల్గొన్న బీకే పార్థసారథి, సతీమణి కమలమ్మ

రొద్దం, న్యూస్‌టుడే : కార్తిక మాసం పౌర్ణమి సందర్భంగా హిందూపురం ఎంపీ బీకే పార్థసారథి రొద్దంలోని ఆర్. మరువపల్లి స్వగృహంలో ఇంట్లో నిర్వహించిన సత్యనారాయణ స్వామి వ్రతం పూజల్లో సతీసమేతంగా పాల్గొన్నారు. బుధవారం ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు వ్రతంలో భాగంగా విశేషపూజలు కొనసాగించారు.

- సత్యనారాయణ స్వామి వ్రతంలో కదిరి ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ పాల్గొన్నారు. సాయంత్రం హిందూపురం ఎమ్మెల్యే బాలకృష్ణ వ్యక్తిగత కార్యదర్శి శ్రీనివాసరావు, పాల్గొన్నారు. మహిళా అధ్యక్షురాలు సుబ్బరత్నమ్మ, లీలావతి, రాష్ట్ర వాల్మీకి డైరెక్టర్ ఆనంద్, మాజీ మున్సిపల్ ఛైర్మన్ గ్రీన్ పార్కు నాగరాజు,పెనుకొండ, రొద్దం నాయకులు రవిశంకర్, సతీష్, తదితరులు పాల్గొన్నారు.

లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో భక్తుల నడుమ జ్వాలాతోరణం

పెనుకొండలోని శ్రీకాశీవిశ్వేశ్వరాలయంలో

గోరంట్ల: సోమేశ్వరాలయంలో

కార్తిక దీపం.. ఆధ్యాత్మిక తోరణం

లేపాక్షిలో..

హిందూపురం, పెనుకొండ, మడకశిర నియోజకవర్గాల్లోని ఆలయాల్లో కార్తిక పౌర్ణమిని పురస్కరించుకొని బుధవారం కార్తిక దీపాలు వెలిగించారు. పలు ఆలయాల్లో జ్వాలా తోరణాలు వెలిగించి హిందూ సంప్రదాయాన్ని కొనసాగించారు. ఆయా వేదుకల్లో భక్తులు విశేషంగా పాల్గొన్నారు. –న్యూస్‌టుడే బృందం

మోడల్‌కాలనీలోని సిద్ధేశ్వరాలయంలో

చట్టపరంగా దత్తత తీసుకోవచ్చు

ముదిగుబ్బ: పిల్లలు లేనివారు, అనాథలను చట్టపరంగా దత్తత తీసుకోవచ్చని ఐసీడీఎస్ కార్యాలయ కౌన్సిలర్ శివలత తెలిపారు. బుధవారం ముదిగుబ్బలోని సంకేపల్లి అంగన్‌వాడీ కార్యాలయంలో సూపర్‌వైజర్ దేవమణి ఆధ్వర్యంలో 'దత్తత అవగాహన నెల' అనే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా దత్తతపై గర్భిణులు, బాలింతలు, గ్రామస్థులకు అవగాహన కల్పించారు. జొన్నలకొత్తపల్లి, కమ్మవారిపల్లి అంగన్‌వాడీ కేంద్రాలను సీడీపీవో సరస్వతి తనిఖీ చేశారు.

చిత్రలేఖనం.. ప్రతిభకు సోపానం

హిందూపురం, న్యూస్‌టుడే: హిందూపురంలోని నేతాజీ మున్సిపల్ ఉన్నత పాఠశాలలో బుధవారం 'ఈనాడు-ఈటీవీ' ఆధ్వర్యంలో 'నీకు ఇష్టమైన పండగ' అనే అంశంపై చిత్రలేఖనం పోటీలు నిర్వహించారు. పోటీల్లో 10వ తరగతి చదువుతున్న కె. అమూల్య ప్రథమ, 8వ తరగతికి చెందిన ముస్కాన్ ద్వితీయ, బీటీ. మహేశ్ తృతీయ స్థానంలో నిలిచారు. వీరికి పాఠశాల ఇన్‌ఛార్జి ప్రధానోపాధ్యాయులు జగన్, ఉపాధ్యాయులు బహుమతులు అందజేశారు.

కొండచిలువ కలకలం

పెనుకొండ: వెంకటగిరిపాళ్యం గ్రామం ఎస్సీకాలనీ సమీపంలోని ముళ్లపొదల్లో కొండచిలువ కలకలం రేపింది. గ్రామానికి అనుకుని ఉన్న ముళ్లపొదల్లో పెద్ద కోడిని మింగిన కొండచిలువ కదలకుండా ఉండిపోవడంతో గమనించిన గ్రామస్థులు భయంతో అటవీశాఖ ఎఫ్‌బీవో రత్నకు ఫిర్యాదు చేశారు. ఎఫ్‌బీవో అనంతపురానికి చెందిన పాములు పట్టే గంగాధర్‌ను పిలిపించి కొండచిలువను పట్టుకుని అటవీప్రాంతంలో వదిలేశారు.

వక్కలిగల అభివృద్ధికి సహకరించండి

మడకశిర: రాష్ట్రంలోనే వెనుకబడి ఉన్న మడకశిర నియోజకవర్గంలోని వక్కలిగల అభివృద్ధికి సహకరించాలని బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవితమ్మను కోరినట్లు రాష్ట్ర వక్కలిగ కార్పొరేషన్ ఛైర్మన్ లక్ష్మీనారాయణ తెలిపారు. బుధవారం గొల్లపూడిలోని బీసీ భవన్‌లో జరిగిన ఆదరణ కార్యక్రమానికి హాజరయ్యారు. వక్కలిగలు ఎన్నో ఏళ్ల నుంచి ఆదరణకు నోచుకోలేదని, వారికి ప్రత్యేక రాయితీలు కల్పించాలని మంత్రి దృష్టికి తీసుకెళ్లామన్నారు. స్పందించిన మంత్రి వక్కలిగలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి, అభివృద్ధికి కృషి చేస్తామని తెలియజేశారన్నారు.

వైద్యకళాశాల ప్రైవేటీకరణ ఉపసంహరించుకోవాలి

హిందూపురం, న్యూస్‌టుడే : వైద్యకళాశాలల ప్రైవేటీకరణ నిర్ణయాన్ని ప్రభుత్వం వెంటనే ఉపసంహరించుకోవాలని ఏఐఎస్‌బీ జిల్లా అధ్యక్షుడు చంద్రశేఖర్‌రెడ్డి డిమాండ్ చేశారు. బుధవారం స్థానిక అంబేడ్కర్ కూడలిలో విద్యార్థులతో కలిసి నిరసన తెలిపారు. వైద్య కళాశాలలను ప్రైవేట్‌పరం చేస్తే పేదలకు వైద్యవిద్య అందకుండా దూరం అవుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. ఏఐఎస్‌బీ నాయకులు పవన్, గోపి, భరత్‌రెడ్డి, వినోద్ తదితరులు పాల్గొన్నారు.

అంబేడ్కర్ కూడలిలో నిరసన వ్యక్తం చేస్తున్న ఏఐఎస్‌బీ జిల్లా అధ్యక్షుడు, విద్యార్థులు

సీసీ రహదారి నిర్మించండి

ఇటికేపల్లి ఇందిరమ్మ కాలనీలో సీసీదారి లేక రాకపోకలకు ఇబ్బందిగా ఉంది. వర్షం వస్తే చాలు నీరు నిలబడి పాదచారులకు మరీ కష్టంగా మారుతోంది. సీసీదారి నిర్మించాలని నాగరాజు, హనుమంతరాయప్ప, గోవిందప్పలు కోరారు. సీసీదారి నిర్మాణానికి ప్రతిపాదనలు పంపుతామని పంచాయతీ కార్యదర్శి అమరీశ్ తెలిపారు. –న్యూస్‌టుడే, గుడిబండ

ఆకట్టుకున్న కైలాసగిరి నమూనా ప్రదర్శన

దేవతామూర్తుల వేషధారణలో చిన్నారులు

సోమందేపల్లి, న్యూస్‌టుడే: కార్తిక పౌర్ణమి సందర్భంగా బుధవారం రాత్రి సోమందేపల్లి అంబాభవాని ఆలయం వద్ద బ్రహ్మకుమారి ఈశ్వరీయ విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కైలాసగిరి. దేవతా మూర్తుల ప్రదర్శన ప్రజలను ఆకట్టుకుంది. పెనుకొండ ఆర్డీవో ఆనంద్‌కుమార్, రవిశంకర్ గురూజీ, తహసీల్దార్ స్వాతి, బ్యాంకు మేనేజర్ ఉమామహేశ్వర్, మాజీ సర్పంచి డీసీ రత్నమ్మ, సీసీ హరిదాస్ , పెద్దఎత్తున మండల ప్రజలు పాల్గొన్నారు.

తెదేపాలోకి వలసలు

మడకశిర : రాష్ట్రంలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు చేస్తున్న అభివృద్ధిని చూసే వైకాపా నుంచి తెదేపాలోకి వలసలు పెరుగుతున్నాయని మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి తెలిపారు. పట్టణంలోని స్థానిక తెదేపా కార్యాలయంలో బుధవారం అగళి మండలం హళ్లికెర గొల్లహట్టికి చెందిన వైకాపా నాయకులు ఆనంద్, మూడ్లప్ప, చిత్తప్ప, ముకుందప్ప తదితరులు తెదేపాలోకి చేరారు. తెదేపా మండల కన్వీనర్ తిప్పేస్వామి, జడ్పీటీసీ సభ్యుడు ఉమేష్, పీఏసీఎస్ ఛైర్మన్ కుమారస్వామి, జయప్ప, కృష్ణప్ప తదితరులు పాల్గొన్నారు.

నేత్రపర్వంగా జ్యోతుల ఉత్సవం

ఉత్సవంలో పాల్గొన్న వాల్మీకి సంఘం నాయకులు

హిందూపురం గ్రామీణం, న్యూస్‌టుడే: కిరికెర పంచాయతీలోని వీవర్స్‌కాలనీలో హిందూపురం వాల్మీకి సంఘం ఆధ్వర్యంలో బుధవారం మహర్షి వాల్మీకి జయంతి సందర్భంగా మహిళలతో జ్యోతుల ఉత్సవాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షుడు ఆదినారాయణ, నాయకులు శ్రీనివాసులు, రాజు, ఆకుల సూరి, కిరికెర వ్యవసాయ సహకార సంఘం అధ్యక్షుడు మలుగూరు శంకరప్ప పాల్గొన్నారు.

వైభవంగా గాయత్రీదేవి బ్రహ్మరథోత్సవం

బ్రహ్మరథోత్సవాన్ని లాగుతున్న భక్తులు

హిందూపురం అర్బన్(ఇందిరానగర్), న్యూస్‌టుడే: పట్టణంలోని బెంగళూరు రోడ్డులో ఉన్న ఇందిరానగర్‌లో వెలసిన గాయత్రీదేవి ఆలయ బ్రహ్మోత్సవాల్లో భాగంగా చివరి రోజు బుధవారం ఆలయంలో అమ్మవారికి కుంకుమార్చన, పంచామృతాభిషేకం, పుష్పార్చన చేశారు. వెండిఆభరణాల అలంకరణ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. దొడ్డబళ్లాపురం రాఘవేంద్రస్వామి మఠ పీఠాధిపతి రామరాయురు స్వామి ఆధ్వర్యంలో నవగ్రహ,మృత్యుంజయ, గాయత్రి హోమాలు నిర్వహించారు. భక్తులు వివిధ రకాల పుష్పాలతో తయారు చేసిన జ్యోతులను తలపై ఉంచుకుని ఆలయం చుట్టూ ప్రదక్షిణలు అమ్మవారికి సమర్పించారు. బ్రహ్మరథోత్సవాన్ని భక్తులు 'పుర' వీధుల గుండా ఊరేగించారు. ఆలయ ధర్మకర్తల వెచ్చం సూర్యనారాయణ, ప్రధాన అర్చకుడు నరసింహయ్య, పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

రంగనాథుడికి గిరిప్రదక్షిణ

పూల రథంతో గిరిప్రదక్షిణ నిర్వహిస్తున్న భక్తులు

హిందూపురం అర్బన్ (గుడ్డం), న్యూస్‌టుడే : పట్టణంలోని గుడ్డం రంగనాథ స్వామి ఆలయంలో బుధవారం ఉదయం స్వామికి సుప్రభాత సేవ, అభిషేకార్చనలు, విశేషపూజలు, అలంకరణ చేశారు. రాత్రి శ్రీదేవిభూదేవి సమేతుడైన రంగనాథుని ఉత్సవ మూర్తులను అందంగా అలంకరించిన పూల రథంలో ఉంచి భక్తులు గోవింద నామ స్మరణలతో, మంగళవాయిద్యాలతో ఆలయం చుట్టూ 11 సార్లు గిరిప్రదక్షిణ చేయడం ఇదే ప్రథమం. పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామి వారిని దర్శించుకున్నారు. ఆలయ కార్య నిర్వహణాధికారి నాగేంద్రుడు, అర్చకులు గోవిందశర్మ, శ్రీమన్నారాయణ ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

పాఠశాల, వసతిగృహాల తనిఖీ

ఎంఈవో, ఆదర్శ పాఠశాల ప్రిన్సిపల్‌ను వివరాలు అడిగి తెలుసుకుంటున్న ఏడీ వినయ్‌మోహన్

అగళి, న్యూస్‌టుడే: విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని జిల్లా విద్యాశాఖ అసిస్టెంట్ డైరెక్టర్ వినయ్ మోహన్ ఆదేశించారు. మండలంలోని స్థానిక ఆదర్శ పాఠశాల, వసతి గృహాన్ని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. వసతి గృహంలో 12 సంచుల బియ్యం బస్తాలు మిగులు ఉండటం పై ఆరా తీశారు. ఎంఈవో కృష్ణమూర్తి రాజు, ఆదర్శ పాఠశాల ప్రిన్సిపల్ విజయకుమారి, విద్యార్థులు పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

దుండగులను కఠినంగా శిక్షించాలి

పెనుకొండ,న్యూస్‌టుడే: రథోత్సవం జరుగుతుండగా మద్యం సీసాలు విసిరిన దుండగులను కఠినంగా శిక్షించాలని కోరుతూ బుధవారం వీహెచ్‌పీ జిల్లా అధ్యక్షుడు రామకృష్ణచౌదరి, నాయకులు ఎస్సై వెంకటేశ్వర్లుకు ఫిర్యాదు చేశారు. కార్తిక మాసం సందర్భంగా మంగళవారం రాత్రి స్థానిక కాశీవిశ్వేశ్వరాలయ కమిటీ ఆధ్వర్యంలో రథోత్సవం నిర్వహించారు. ఆసమయంలో దుండగులు మద్యం సీసాల పెంకులు విసిరారని రామకృష్ణ చౌదరి అన్నారు. ఇలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తామని ఎస్సై వివరించారు.

IN THE COURT OF THE HON'BLE SENIOR CIVIL JUDGE: HINDUPUR
E.P. 74/2017 In O.S. 18/2015
Between
B.R.Sindhu Rani ... **Decree Holder**
And
P.Pankaja, W/o P.R.Venkatesh Babu, D.No.5/1/4/27, Pulamathi Road, Lakshmipuram, Hindupur, Sri Satyasai District .... **Judgment Debtor**

వేలం ప్రకటన

ఇందుమూలంగా యావన్మందికి తెలియజేయడమేమనగా పై నెంబరు దావాలో డిక్రీ హోల్డరు **శ్రీమతి బి.ఆర్.సింధు రాణి** ప్రతివాది అయిన **పి.పంకజ** మీద డిక్రీ తీసుకొని, డిక్రీ బాకీ వసూలు నిమిత్తం పై నెంబరు దావా వేసి, క్రింద కనపరచిన షెడ్యూలు దాఖలా ఆస్తిని పై తెలిపిన కోర్టు వారి ఎదుట **27-11-2025వ** తేదీన ఉదయం 10.30 ని॥లకు న్యాయస్థాన అధికారుల సమక్షంలో షెడ్యూలు ఆస్తి అమ్మకం కొరకు బహిరంగంగా వేలం వేయుటకు పై తెలిపిన కోర్టువారు ఉత్తర్వులు జారీ చేసినారు. కావున వేలంలో పాల్గొనదలచినవారు పై తెలిపిన తేదీన పై తెలిపిన కోర్టు నందు హాజరై వేలంలో పాల్గొనవలసినదిగా ఇందుమూలంగా తెలియజేయడమైనది.

షెడ్యూలు

శ్రీ సత్యసాయి జిల్లా, R.D. పుట్టపర్తి, హిందూపురం S.R.D., హిందూపురం మున్సిపల్ ఏరియా, శ్రీకంఠపురంలోగల ఆస్తి.

Item No.1
ప్లాటు నెంబరు. 30, కొలతలు 122.22 చ.గ.లు గల డోర్ నెంబరు. 5-3-170 గల RCC టాపు ఇల్లు.
Boundaries: East: Plot No.31, **West:** Plot No. 29, **North:** 20 feet Road, **South:** Sy. No.483-2B
D.Hr Value: Rs.20,00,000/-
Amins Value: Rs.25,00,000/-
Market Value: Rs.25,00,000/-

Item No.2
The Vacant space bearing property bearing Sy. No. 483/2 admeasuring 12.192 meters situated at Hindupuram Village, Hindupuram taluk, Sri Sathyasai District, A.P state. Bounded by **East:** Remaining Property Sy. No.483/2, **West:** Remaining Property Sy. No.483/2, **North:** Remaining Property Sy. No.483/2, **South:** Sy. No.483-2B
D.Hr Value: Rs.20,00,000/-
Amins Value: Rs.25,00,000/-
Market Value: Rs.25,00,000/-
By Order of The Court

C.MANOHAR REDDY,
Advocate for D.Hr, Hindupur &
RENUKA DEVI, Advocate for D.Hr,
Shivamagga, Karnataka

వైకాపా వార్డుల్లోనూ అభివృద్ధి పనులు

మాట్లాడుతున్న మున్సిపల్ ఛైర్మన్ డీఈ రమేశ్‌కుమార్, పక్కన కమిషనర్ మల్లికార్జున

హిందూపురం పట్టణం, న్యూస్‌టుడే: హిందూపురంలోని అన్ని వార్డుల్లో రాజకీయాలకు అతీతంగా అభివృద్ధి పనులు చేపడతామని మున్సిపల్ ఛైర్మన్ డీఈ రమేశ్‌కుమార్ పేర్కొన్నారు. రూ. 92.5 కోట్లతో చేపడుతున్న మౌలిక సదుపాయాల కల్పన పనుల విషయమై వైకాపా కౌన్సిలర్లతో బుధవారం మున్సిపల్ కార్యాలయంలో చర్చించారు. వైకాపా సభ్యులు ప్రాతినిధ్యం వహిస్తున్న వార్డులను అభివృద్ధి పనులు చేస్తామని వివరించారు. పనులకు సంబంధించిన ప్రతిపాదనలను ఇవ్వాలని, వాటిని పరిశీలించి చర్యలు తీసుకుంటామని తెలిపారు. మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున, పలువురు వైకాపా కౌన్సిలర్లు పాల్గొన్నారు.

సొంతింటి కల సాకారమయ్యేనా?

హిందూపురం, న్యూస్‌టుడే: సొంతింటి నిర్మాణం పేదవాడి కల.. ప్రభుత్వాలు కూడా దీనికి పెద్దపీటవేస్తూ ఇళ్లు మంజూరు చేస్తూనే వస్తున్నాయి. ఈ ఇళ్ల నిర్మాణానికి ప్రభుత్వం అందించే డబ్బు పునాదికే సరిపోతుండటంతో మంజూరైన ఇళ్లల్లో పదిశాతం పూర్తి కాక వివిధ దశల్లో ఆగిపోతున్నాయి. 2016 నుంచి వివిధ దశల్లో నిలిచిన ఇళ్లకు ప్రస్తుతం పునాదులకు 10 బస్తాలు, లింటిల్ స్థాయికి 10, పైకప్పు ఇళ్లకు 20, ఆపై స్థాయికి 10 బస్తాల చొప్పున సిమెంట్, ఇతర సామగ్రి అందిస్తాం.. ఇళ్లనిర్మాణాలు ప్రారంభించండి అంటే లబ్ధిదారుల నుంచి స్పందన అంతంత మాత్రంగానే ఉంటోంది.

- 2019 నుంచి ఇంటికి యూనిట్ కాస్ట్‌గా రూ. 1.80లక్షలు ప్రభుత్వం అందిస్తోంది. దీనిలో బీసీ, ఎస్సీ లకు రూ. 50వేలు, ఎస్టీలకు రూ. 75 వేలు అదనంగా అందిస్తోంది. అయితే కనీసం ప్రభుత్వ కొలతల మేర నిర్మించుకోవాలన్నా పెరిగిన సిమెంట్, కూలీ, తాపీ, తలుపులు, కిటికీ, కంకర ధరలతో పోలిస్తే కనీసం రూ. 5లక్షలు వెచ్చించనిదే ఇల్లు పూర్తిదశకు చేరుకోదు.

మరికొంత సొమ్ము ఇస్తేనే!

ఇంటి నిర్మాణానికి మంజూరు చేసే డబ్బు కనీసం రూ. 5లక్షలకు పెంచాలని, అప్పుడే ప్రభుత్వం మంజూరు చేసిన ఇళ్లు పూర్తిస్థాయిలో నిర్మించుకొనేందుకు అవకాశం ఉంటుందని లబ్ధిదారులు అంటున్నారు.

సామగ్రి అందుబాటులో ఉంది

ఇంటి నిర్మాణానికి అవసరమైన సిమెంట్, ఇతర సామగ్రి అందుబాటులో ఉంది. లబ్ధిదారులకు ఏది అవసరమైతే అది వెంటనే అందిస్తున్నాం. 2026 మార్చిలోపు నిర్మాణాలు పూర్తి చేయాల్సిన అవసరం ఉంది. **- శ్రీనివాస్, డీఈ, గృహనిర్మాణ శాఖ, హిందూపురం**

త్వరలో రోడ్డు పనుల ప్రారంభం

అమరాపురం, న్యూస్‌టుడే : అమరాపురం నుంచి విరుపసముద్రం మీదుగా కర్ణాటక సరిహద్దు వరకు నిలిచిపోయిన రోడ్డు నిర్మాణం పనులను తిరిగి ప్రారంభించేందుకు చర్యలు తీసుకుంటామని రోడ్లు భవనాలశాఖ సీఈవో శ్రీనివాస్‌రెడ్డి, ఎస్ఈ మురళీకృష్ణ తెలిపారు. బుధవారం అసంపూర్తిగా ఉన్న రోడ్డును పరిశీలించారు. స్థానిక తెదేపా నాయకులు ఇంజినీర్లను కలిసి రోడ్డు పనులను త్వరగా పూర్తయ్యేలా చూడాలని కోరడంతో గతంలో పని చేసిన గుత్తేదారును పిలిపించి సాధ్యమైనంత తొందరగా పనులు జరిగేలా చూస్తామన్నారు. గతంలో పనులు ఎంత వరకు జరిగాయో సరిహద్దు వరకు వెళ్లి పరిశీలించారు. కన్వీనర్ కృష్ణమూర్తి, సహకార సంఘం అధ్యక్షుడు గణేష్, పాల్గొన్నారు.

గుర్తింపు కార్డుల అందజేత

విద్యార్థులకు గుర్తింపు కార్డులు అందిస్తున్న సహాయ కార్మికశాఖ అధికారి ఎన్‌వీ రమణారెడ్డి తదితరులు

హిందూపురం, న్యూస్‌టుడే : సహాయ కార్మిక శాఖ అధికారి ఎన్‌వీ రమణారెడ్డి ఉదారతతో పద్మశ్రీ కల్లూరు సుబ్బారావు మున్సిపల్ ఉన్నత పాఠశాలకు చెందిన 300 మంది విద్యార్థులకు పాఠశాల గుర్తింపు కార్డులు అందజేశారు. ఆయా కార్డులను బుధవారం పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో దాత చేతుల మీదుగా అందించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు పెన్నోబులం, ఉపాధ్యాయుడు సిద్ధగిరి శ్రీనివాసులు మాట్లాడారు. గణితంలో వందశాతం మార్కులు సాధించిన విద్యార్థులకు హంపి సందర్శన, పాఠశాలలో 580 పైబడి మార్కులు సాధించిన విద్యార్థులకు హైదరాబాద్ నుంచి బెంగళూరు వరకు విమాన ప్రయాణం చేయిస్తామన్నారు.

(c) eenadu

పుట్టపర్తి

•పుట్టపర్తి •ధర్మవరం • కదిరి •రాప్తాడు

కమనీయం.. సత్యసాయి శ్రీగిరి రథోత్సవం

ప్రదర్శనలో భక్తులు

పుట్టపర్తి, న్యూస్‌టుడే: పుట్టపర్తిలో సత్యసాయి శ్రీగిరి రథోత్సవం వైభవంగా నిర్వహించారు. ప్రతి పౌర్ణమినాడు రథోత్సవం నిర్వహించడం ఆనవాయితీ. బుధవారం కార్తిక పౌర్ణమి పురస్కరించుకుని ప్రశాంతి నిలయం ప్రవేశద్వారం వద్ద భక్తులు రథాన్ని వివిధ రంగుల పుష్పాలతో అలంకరించారు. వేద మంత్రోచ్ఛారణల నడుమ లాగారు. గోకులం, గణేష్ కూడలి, పెట్రోల్‌బంక్, చింతతోపు, గోవిందపేట, శివాలయం వీధుల మీదుగా ఊరేగింపు నిర్వహించారు.

11, 12, 13 తేదీల్లో తాగునీరు బంద్

ధర్మవరం పట్టణం, న్యూస్‌టుడే: పట్టణంలోని తిక్కస్వామినగర్‌లో ఉన్న ఫిల్టరేషన్ ప్లాంట్ వద్ద మరమ్మతులు చేపడుతున్నామని ఈ నెల 11, 12, 13వ తేదీల్లో నీటి సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని ఇన్‌ఛార్జి కమిషనర్ సాయికృష్ణ బుధవారం తెలిపారు. సీబీఆర్ జలాశయం నుంచి తంబాపురం, తిక్కస్వామినగర్ ఫిల్టరేషన్ ప్లాంట్‌కు నీరు సరఫరా అవుతోంది. పైపులకు అమర్చిన ఎంఎస్ మ్యాన్‌హోల్స్ ఏళ్ల నాటివి కావడంతో తరచూ లీకేజీలు ఏర్పడి నీరు వృథాగా పోతుందన్నారు. పాతవాటి స్థానంలో కొత్తవి ఏర్పాటుకు మూడు రోజులపాటు సమయం పడుతుందన్నారు. అందుకోసమే పట్టణానికి నీటిసరఫరా బంద్ చేస్తున్నామని, ప్రజలు సహకరించాలని ఆయన కోరారు.

ఎన్ఎంఎంఎస్ పుస్తకాలు రూపొందించడం అభినందనీయం

పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న కలెక్టర్ శ్యామ్‌ప్రసాద్, యూటీఎఫ్ నాయకులు

పుట్టపర్తి, న్యూస్‌టుడే: జాతీయ ఉపకార వేతన అర్హత పరీక్ష విషయ పరిజ్ఞానాన్ని పుస్తక రూపంలో తేవడం అభినందనీయమని కలెక్టర్ శ్యామ్‌ప్రసాద్ పేర్కొన్నారు. బుధవారం కలెక్టరేట్‌లో డీఈవో క్రిష్టప్ప, ఎస్ఎస్ఏ ఏపీసీ దేవరాజ్‌తో కలిసి ఎన్ఎంఎంఎస్ పుస్తకాలను కలెక్టర్ విడుదల చేశారు. ప్రభుత్వ పాఠశాలల్లో 8వ తరగతి చదువుతున్న విద్యార్థులు ఈ పరీక్షల్లో విజయం సాధిస్తే కేంద్ర ప్రభుత్వం ఏటా రూ.12 వేలు చొప్పున నాలుగేళ్లపాటు స్కాలర్‌షిప్ ఇస్తుందన్నారు. విద్యార్థులకు ఉపయోగపడే ఇలాంటి మంచి పుస్తకాన్ని జిల్లా యూటీఎఫ్ యూనియన్ విద్యార్థులకు ఉచితంగా అందించడం అభినందనీయమన్నారు. ఈ అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. కార్యక్రమంలో యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి జయచంద్రారెడ్డి, జన విజ్ఞాన వేదిక రాష్ట్ర కార్యదర్శి ఆదిశేషు, నాయకులు నరసారెడ్డి, లోకేశ్, లక్ష్మీనారాయణ, శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఉత్సవాల ఏర్పాట్లు వేగవంతం చేయండి

పుట్టపర్తి, న్యూస్‌టుడే: శ్రీసత్యసాయి శత జయంతి వేడుకల ఏర్పాట్లను ప్రణాళికాబద్ధంగా పూర్తి చేయాలని కలెక్టర్ శ్యామ్‌ప్రసాద్, ఎమ్మెల్యే పల్లె సింధూరారెడ్డి, మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి అధికారులను ఆదేశించారు. బుధవారం రాత్రి చిత్రావతి బైపాస్ రహదారిలో జరుగుతున్న అభివృద్ధి పనులు, సుందరీకరణ, పిల్లల పార్కులను వారు పరిశీలించారు. చిత్రావతి వంతెనపై ఏర్పాటు చేసిన వీధి దీపాలను ప్రారంభించారు. రహదారుల పనులు, భక్తులకు మౌలిక సదుపాయాలు, వీధిదీపాల ఏర్పాటు, పార్కింగ్ తదితర అంశాలపై చర్చించారు. నది ఒడ్డున ఏర్పాటు చేసిన మార్కెట్‌ను పరిశీలించారు.

భౌభౌమంటూ కండలు పీకుతున్నాయ్

● వీధుల్లో కుక్కల స్వైరవిహారం ● బెంబేలెత్తుతున్న జనం

ధర్మవరం పట్టణం, కదిరి న్యూస్‌టుడే: ధర్మవరం, కదిరి మున్సిపాలిటీల్లో వీధి కుక్కలు స్వైరవిహారం చేస్తున్నాయి. చిన్నా పెద్దా తేడా లేకుండా కండలు పీకేస్తున్నాయి. జనం బయటకు రావాలంటేనే బెంబేలెత్తుతున్నారు. ఐదు రోజుల కిందట ధర్మవరం పట్టణంలోని ఇందిరమ్మ కాలనీలో వీధికుక్కలు చిన్నారులపై దాడి చేసి తీవ్రంగా గాయపరిచాయి. ఒక్కరోజే కుక్కల దాడిలో 8 మంది గాయపడ్డారు. తాడిమర్రి మండలానికి చెందిన ఆర్టీసీ డ్రైవర్ బత్తిని ముసలప్ప విధులు ముగించుకుని బస్టాండ్ బయటకు వచ్చారు. హఠాత్తుగా కుక్క వచ్చి అతని పిక్క పట్టుకుని గాయం చేసింది. ముసలప్పకు మధుమేహం ఉండటంతో నెల రోజులపాటు సెలవు తీసుకుని ఇంటి వద్దే ఉంటున్నారు.

నత్తనడకన కు.ని. శస్త్ర చికిత్సలు

- ధర్మవరం, కదిరి మున్సిపాలిటీల్లో వీధి కుక్కలకు కు.ని. శస్త్రచికిత్సలు ఏటా లక్షలు ఖర్చు చేస్తున్నారు.
- ధర్మవరంలోని రాంనగర్‌లో గత ఆగస్టులో రూ.18 లక్షలు ఖర్చుచేసి కు.ని శస్త్రచికిత్స కేంద్రాన్ని మంత్రి సత్యకుమార్ చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ పనులను హైదరాబాద్‌కు చెందిన ఓ యానిమల్ వైద్య సంస్థకు అప్పగించారు. ఇప్పటి వరకు కేవలం 540 కుక్కలకు మాత్రమే కు.ని శస్త్రచికిత్సలు చేశారు.
- కదిరిలో రెండేళ్ల కిందట వీధి కుక్కల నివారణకు రూ.7 లక్షలతో కౌన్సిల్‌లో తీర్మానం చేసినా ఇంత వరకు ఒక్క రూపాయి కూడా మంజూరు చేయలేదు.
- ధర్మవరంలో 5,410 వీధి కుక్కలు ఉండగా, కదిరి పట్టణంలో 2,800 వరకు ఉన్నాయి.

ఈ ప్రాంతాల్లో బెడద ఎక్కువ

- ధర్మవరం పట్టణంలోని ఇందిరమ్మకాలనీ, శారదానగర్, లోనికోట, ఎన్జీఓ కాలనీల్లో, రామ్‌నగర్, సుందరయ్యనగర్‌లో వీధి కుక్కల బెడద ఎక్కువగా ఉంది.
- శ్రీడీవీ థియేటర్ సమీపంలో అధిక సంఖ్యలో మాంసం దుకాణాలు ఉన్నాయి. మాంసం వ్యర్థాల కోసం కుక్కలు గుంపులుగా సంచరిస్తుంటాయి. ఈ క్రమంలో జనంపై దాడులకు తెగబడుతున్నాయి.
- కదిరి పట్టణంలోని ఎక్బాల్ రోడ్డు, జీమాన్ సర్కిల్, ఎంజీరోడ్డు, మదన పల్లె రోడ్డులో కుక్కలు ఎక్కువగా సంచరిస్తూ భయాందోళన కలిగిస్తున్నాయి.

కదిరి పట్టణంలో కుక్కల గుంపు

తగిన చర్యలు చేపడతాం

- సాయికృష్ణ, ధర్మవరం మున్సిపాలిటీ ఇన్‌ఛార్జి కమిషనర్

కుక్కలు ప్రజలపై దాడులు చేసి గాయపరుస్తున్నట్లు మా దృష్టికి వచ్చింది. కుక్కలకు శస్త్ర చికిత్సలను రోజులో లెక్క ప్రకారం చేయాలని నిబంధనలు ఉన్నాయి. సిబ్బందితో మాట్లాడి తగిన చర్యలు తీసుకుంటాం.

మేమున్నాం.. మీకు తోడుగా

పుట్టపర్తి: 80085 73039
కదిరి : 80085 73033
ధర్మవరం: 99596 98222

సమస్య: నల్లగుట్టవీధిలోని శంకర్ దుకాణం వద్ద కల్వర్టు పూడి మురుగునీరు ముందుకెళ్లక సమస్యగా ఉంది. పరిష్కారం చూపాలి.
- మధుసూదన్, నల్లగుట్టవీధి

సమాధానం: సమస్యను సచివాలయ కార్యదర్శి దృష్టికి తీసుకెళ్లాం. పరిష్కారానికి చర్యలు తీసుకుంటాం.

సమస్య: వాణివీధి ప్రారంభంలో పైపులైను మరమ్మతులకు తీసిన గుంతతో తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయి. గుంతపూడ్చగలరు. **- నరసింహారావు, వాణీవీధి**

సమాధానం: ఇంజినీరింగ్ సిబ్బందికి సమస్య తెలిపాను. గుంతను పూడ్చి రాకపోకలకు ప్రమాదం లేకుండా చేస్తాం.

(పై సమస్యలకు మున్సిపల్ కమిషనర్ కిరణ్‌కుమార్ సమాధానమిచ్చారు.)
– న్యూస్‌టుడే, కదిరి

సమస్య: మండలంలోని ముక్తాపురం ప్రధాన రహదారికి ఆనుకొని కాల్వ నిర్మాణ పనులను చేపట్టకుండా నిలిపి వేశారు. సమీప గృహాల్లో నివసించే వారు రాకపోకలు సాగించడానికి ఇబ్బందులు పడుతున్నారు. **- నారాయణస్వామి, స్థానికుడు**

సమాధానం: నిర్మాణ పనులను త్వరలోనే పూర్తి చేస్తాం. **- సుధాకర్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శి**

సమస్య: మండలంలోని పలు గ్రామాల్లో దుండగులు ద్విచక్ర వాహనాలు, ఆలయాల్లోని స్వామి వారి నగలు, హుండీలో నగదు అపహరించడం వల్ల గ్రామాల్లోని ప్రజలు భయాందోళన చెందుతున్నారు. **- మహదేవ, రైతు సంఘం జిల్లా కార్యదర్శి**

సమాధానం: గ్రామాల్లో ప్రత్యేక నిఘా ఏర్పాటు చేశాం. **- మొహమ్మద్ రిజ్వాన్, ఎస్సై, కనగానపల్లి**
– న్యూస్‌టుడే, కనగానపల్లి

రాష్ట్ర సైన్స్ డ్రామా పోటీలకు కొత్తచెరువు బాలికలు

ఎంపికైన బాలికలు

కొత్తచెరువు, న్యూస్‌టుడే: దేశాభివృద్ధిలో స్త్రీశక్తి కార్యక్రమంలో భాగంగా శాస్త్ర, సాంకేతిక, వైద్య, రక్షణ రంగాల్లో స్త్రీల శక్తి అనే అంశంపై బుధవారం నిర్వహించిన జిల్లా సైన్సు డ్రామాలో కొత్తచెరువు బాలికలు విజేతలుగా నిలిచి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారని డీఈవో కిష్టప్ప తెలిపారు. మారాల ఉన్నత పాఠశాల బాలికలు గైడ్ టీచర్ గాయత్రి ఆధ్వర్యంలో ద్వితీయ స్థానంలో నిలిచారన్నారు. జిల్లాస్థాయి పోటీల్లో ప్రథమ స్థానంలో నిలిచిన జిగ్ను, సాదియా అమ్మాన్, రమ్యశ్రీ, చంద్రిక, అంజు, బిందుప్రియ, బిందురేఖ, అమీన్ కౌసర్, సురేఖ, నాజిన్, చంద్రికలు 7వ తేదీ గుంటూరు నాగార్జున విశ్వవిద్యాలయంలో రాష్ట్రస్థాయి సైన్సు డ్రామా పోటీల్లో పాల్గొంటారని జిల్లా సైన్సు అధికారి తనూజ్ కుమార్ తెలిపారు. ఎర్షాద్‌వలి, ధనశేఖర్, కరుణాకర్, ప్రవీణ్‌లు జ్యూరీ సభ్యులుగా వ్యవహరించారు. విజేతలుగా నిలిచిన విద్యార్థులను హెచ్‌ఎం నూర్జహాన్, ఉపాధ్యాయులు అభినందించారు.

బాధిత కుటుంబాలకు ఆర్థిక సాయం

నల్లమాడ: మండలంలోని గోపేపల్లి మలుపు వద్ద గత నెల 19న జరిగిన రోడ్డు ప్రమాదంలో లక్ష్మణసాయి, అరుణ్‌కుమార్ మృతిచెందగా చారుపల్లి బన్ని తీవ్రంగా గాయపడ్డాడు. బాధిత ఒక్కో కుటుంబానికి రూ.25 వేలు, గాయపడిన బన్నికి రూ.20 వేలు చొప్పున జనసేన నాయకులు సాయం అందించారు. రాష్ట్ర ఇరిగేషన్ డైరెక్టర్ పత్తి చంద్రశేఖర్ హామీ ఇచ్చారు. కార్యక్రమంలో పుట్టపర్తి మార్కెట్‌యార్డు ఛైర్మన్ పూల శివప్రసాద్, డైరెక్టరు పూల గోవర్ధన్, జనసేన మండలాల కన్వీనర్‌లు పాల్గొన్నారు.

సచివాలయ అద్దాలు ధ్వంసం

కదిరి గ్రామీణం, న్యూస్‌టుడే: కదిరి మండలం కొండమనాయుని పాళ్యం గ్రామ సచివాలయ భవనం అద్దాలను గుర్తు తెలియని వ్యక్తులు ధ్వంసం చేశారు. గత వైకాపా ప్రభుత్వ హయాంలో సుమారు రూ.55 లక్షల వ్యయంతో రైతు సేవా కేంద్రం, సచివాలయ భవనాలను నిర్మించి ప్రారంభించారు. గ్రామానికి దూరంగా భవనాలు నిర్మించడం, నీటి సదుపాయం లేకపోవడంతో ఇక్కడ ఉద్యోగులు విధుల నిర్వహణకు ఆసక్తి చూపలేదు. పాత పంచాయతీ కార్యాలయంలో సచివాలయం, అద్దె భవనంలో ఆర్ఎస్‌కే నిర్వహిస్తున్నారు. అధికారులు నిర్వహణ చేపట్టి ప్రభుత్వ భవనాలకు రక్షణ చర్యలు చేపట్టాలని గ్రామస్థులు కోరుతున్నారు.

నిబంధనలు అతిక్రమిస్తే జరిమానా

తాడిమర్రి, న్యూస్‌టుడే: కాలం తీరిన, అనుమతులు లేకుండా అధిక లోడుతో వెళ్లే వాహనాలపై భారీ జరిమానాలు విధించి చోదకుల లైసెన్స్‌లను రద్దు చేస్తామని మోటర్ వెహికల్ అధికారి రాణి హెచ్చరించారు. బుధవారం మండల కేంద్రంలో వాహనాల తనిఖీ చేపట్టారు. ఈ సందర్భంగా సరైన పత్రాలు లేని, అధికలోడుతో వెళ్తున్న వాహనాలకు ఆమె జరిమానా విధించారు.

భక్తిశ్రద్ధలతో కార్తిక దీపోత్సవం

ధర్మవరం కాశీవిశ్వనాథస్వామి ఆలయంలో దీపాలు వెలిగిస్తున్న మహిళలు

గాండ్లపెంట శివాలయంలో పూజల్లో భక్తులు

కనుముక్కల: అలంకరణలో గుమ్మనాథేశ్వరుడు

కార్తిక పౌర్ణమి పురస్కరించుకొని బుధవారం ధర్మవరం, కదిరి, పుట్టపర్తి నియోజకవర్గాల్లోని శివాలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. శివుడికి అభిషేకాలు చేశారు. మహిళలు దీపాలు వెలిగించి మొక్కులు చెల్లించారు. ప్రముఖ శివాలయాల్లో జ్వాలా తోరణం వెలిగించారు. **- న్యూస్‌టుడే, ధర్మవరం, కదిరి, పుట్టపర్తి బృందం**

తనకల్లు: కొక్కంటిక్రాస్ శివాలయంలో..

పుట్టపర్తిలో..

చట్టపరంగా దత్తత తీసుకోవచ్చు

ముదిగుబ్బ: పిల్లలు లేనివారు, అనాథలను చట్టపరంగా దత్తత తీసుకోవచ్చని ఐసీడీఎస్ కార్యాలయ కౌన్సిలర్ శివలత తెలిపారు. బుధవారం ముదిగుబ్బలోని సంకేపల్లి అంగన్‌వాడీ కార్యాలయంలో సూపర్‌వైజర్ దేవమణి ఆధ్వర్యంలో 'దత్తత అవగాహన నెల' అనే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా దత్తతపై గర్భిణులు, బాలింతలు, గ్రామస్థులకు అవగాహన కల్పించారు. జొన్నలకొత్తపల్లి, కమ్మవారిపల్లి అంగన్‌వాడీ కేంద్రాలను సీడీపీవో సరస్వతి తనిఖీ చేశారు.

'స్వదేశీ వస్తువులనే వాడుదాం'

కదిరి, న్యూస్‌టుడే: ప్రతి ఇంటా స్వదేశీ వస్తువులతోనే ఆత్మనిర్భర్ భారత్ సాధ్యమని భాజపా నాయకులు తెలిపారు. పట్టణంలోని పలు కాలనీల్లో ప్రతి ఇంటా స్వదేశీ- ఇంటింటా స్వదేశీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా కాలనీల్లో ప్రజలకు స్వదేశీ వస్తువులతో అవగాహన కల్పించారు. ఇళ్లకు, వాహనాలకు స్వదేశీ స్టిక్కర్లు అతికించారు. కార్యక్రమంలో భాజపా నాయకులు కేశవరెడ్డి, రామకృష్ణ, గంగాధర్, కృష్ణవేణి, ఇంతియాజ్, అశోక్, శ్రీను, రిహాన, ఖద్దరు వెంకటరమణ, గణేష్ పాల్గొన్నారు.

ఉద్యాన పంటల సాగు లాభదాయకం

నంబులపూలకుంట, న్యూస్‌టుడే: రైతులు ఉద్యాన పంటలు సాగు చేసి యాజమాన్య పద్ధతులు పాటిస్తే అధిక దిగుబడి సాధించి లాభాలు గడించవచ్చని ఉద్యానశాఖ అధికారి ప్రతాప్‌రెడ్డి పేర్కొన్నారు. బుధవారం మండల పరిధిలో రైతులు సాగు చేసిన కర్బూజా తదితర ఉద్యాన పంటలను ఆయన పరిశీలించారు. మచ్చ తెగుళ్లు రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, నివారణ చర్యలను సూచించారు.

రహదారి.. తారుమారు



నల్లమాడ పంచాయతీలోని చెరువువాండ్లపల్లి, సి.కొత్తపల్లి వెళ్లే రహదారి అధ్వానంగా మారింది. దారి పొడవునా మట్టి, కంకర రాళ్లు పైకి తేలాయి. దశాబ్దల కిందట వేసిన ఈ రోడ్డు కనీసం మరమ్మతులకు నోచుకోలేదు. రాకపోకలకు వాహనదారులు పడుతున్న ఇబ్బందులు వర్ణనాతీతం. అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి మరమ్మతులు చేపట్టాలని ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు. – న్యూస్‌టుడే, నల్లమాడ

నియంత్రిక దిమ్మె ప్రమాదకరం

ధర్మవరం పట్టణంలోని 11వ వార్డు లోనికోట ప్రాంతంలో ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల వద్ద విద్యుత్తు నియంత్రిక దిమ్మె ప్రమాదకరంగా మారింది. ఇటీవల కురిసిన వర్షాలకు దిమ్మెలోని మట్టి కరిగిపోయి రాళ్లు జారి కిందపడుతున్నాయి. పాఠశాల ప్రహరీకి ఆనుకొని నియంత్రిక ఉండటం, దానికి రక్షణ కంచె లేకపోవడంతో విద్యార్థుల తల్లిదండ్రులు ఆందోళన చెందుతున్నారు. సమస్యను ఆశాఖ ఏఈ నాగభూషణం దృష్టికి తీసుకెళ్లగా సిబ్బందితో మాట్లాడి మరమ్మతులు చేయిస్తామన్నారు.
– న్యూస్‌టుడే, ధర్మవరం పట్టణం

సంక్షేమ పథకాలపై అవగాహన కల్పించాలి

మాట్లాడుతున్న ఎమ్మెల్యే పల్లెసింధూరరెడ్డి

ఓబుళదేవరచెరువు, న్యూస్‌టుడే: ప్రభుత్వ సంక్షేమ పథకాలపై ప్రజల్లో అవగాహన కల్పించాలని అధికారులకు ఎమ్మెల్యే పల్లెసింధూరరెడ్డి సూచించారు. బుధవారం ఎంపీడీఓ కార్యాలయంలో నిర్వహించిన మండల సర్వసభ్య సమావేశానికి ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా హాజరై, మాట్లాడారు. మండల కేంద్రంలో కుక్కల బెడద ఎక్కువగా ఉందని స్థానికుల నుంచి తనకు ఫిర్యాదులు వచ్చాయని ఎమ్మెల్యే అన్నారు. ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి కుక్కల బెడద లేకుండా చూడాలని ఎంపీడీవో శివరామప్రసాద్‌రెడ్డిని సూచించారు. గ్రామాల్లో విద్యుత్తు సరఫరాకు అంతరాయం లేకుండా చూడాలని, దరఖాస్తు చేసుకున్న రైతులకు వ్యవసాయ విద్యుత్తు కనెక్షన్లు, నియంత్రికలను మంజూరు చేయాలని ఏఈ గౌరిశంకర్‌ను ఆదేశించారు. కార్యక్రమంలో కొత్తచెరువు మార్కెట్‌యార్డ్ ఛైర్మన్ పూలశివప్రసాద్, ఎంపీపీ పర్వీన్‌భాను, వైస్‌ఎంపీపీ లక్ష్మీదేవి, తహసీల్దార్ శ్రీనివాస రెడ్డి, ఈఓఆర్డీ అంజినప్ప, ఎంపీటీసీ సభ్యులు, సర్పంచులు, వివిధ శాఖల అధికారులు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

విద్యార్థిని చదువుకు చేయూత

ధర్మవరం, న్యూస్‌టుడే: పట్టణంలోని శాంతినగర్‌కు చెందిన డిగ్రీ విద్యార్థిని ఎన్. ఉష చదువు కోసం బుధవారం మంత్రి కార్యాలయ ఇన్‌ఛార్జి హరీష్, చిట్టా రమణ రూ.11 వేలు ఆర్థిక సాయం అందజేశారు.

తెదేపా కార్యకర్త మృతికి నివాళి

కదిరి గ్రామీణం, న్యూస్‌టుడే: మండల పరిధిలోని కదిరి బ్రాహ్మణపల్లి పంచాయతీ మల్లయ్యగారిపల్లికి చెందిన తెదేపా సీనియర్ నాయకుడు రామచంద్రారెడ్డి బుధవారం ఉదయం గుండెపోటుతో మృతి చెందారు. ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ గ్రామానికి చేరుకుని రామచంద్రారెడ్డి మృతదేహానికి నివాళి అర్పించారు.

నేత్రపర్వం.. చౌడేశ్వరీదేవి పల్లకీసేవ

ధర్మవరం పట్టణం, తాడిమర్రి, న్యూస్‌టుడే: పట్టణంలోని గాంధీనగర్ చౌడేశ్వరీదేవి అమ్మవారికి బుధవారం పల్లకీసేవ నేత్రపర్వంగా జరిగింది. కార్తిక పౌర్ణమి పురస్కరించుకుని పురోహితులు చౌడేశ్వరీదేవి మూలవిరాట్టును ప్రత్యేకంగా అలంకరించారు. అనంతరం పల్లకీలో అమ్మవారిని ఊరేగించారు. స్వామివారికి ఉభయదాతలుగా నరసింహులు, వారి కుటుంబీకులు వ్యవహరించారు. ఆలయ కమిటీ ఛైర్మన్ అన్నం మల్లికార్జున, సభ్యులు నరసింహులు, ఈశ్వరయ్య, లక్ష్మీనరసింహులు, రాఘవేంద్ర పాల్గొన్నారు.

పల్లకీలో అమ్మవారిని ఊరేగిస్తున్న భక్తులు

ధరలు, స్టాక్ వివరాల పట్టిక తప్పనిసరి

లబ్ధిదారులతో మాట్లాడుతున్న ఆర్డీవో మహేష్

ధర్మవరం, న్యూస్‌టుడే: పట్టణంలోని రేషన్ దుకాణాలను బుధవారం ఆర్డీవో మహేష్ తనిఖీ చేశారు. శివానగర్‌లోని దుకాణాన్ని తనిఖీ చేసి లబ్ధిదారులతో మాట్లాడారు. సరకుల ధరలు, స్టాక్ వివరాలను బోర్డుపై తప్పనిసరిగా ప్రదర్శించాలని సూచించారు. ఆతర్వాత పౌరసరఫరాల గోదామును తనిఖీ చేసి స్టాక్ రిజిస్టర్‌ను పరిశీలించారు. తహసీల్దారు సురేష్‌బాబు, సీఎస్‌డీటీ చెన్నకేశవనాయుడు, వీఆర్వో రవిశేఖర్‌రెడ్డి పాల్గొన్నారు.

రహదారి సమస్య పరిష్కారం

ధర్మవరం: ముదిగుబ్బ మండలం మంగళమడకకు చెందిన రైతు సాకే గంగన్న తనకు 1.93 ఎకరాల భూమి ఉందని పొలంలోకి వెళ్లకుండా రహదారి మూసివేశారని సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదికలో ఆర్డీవో మహేష్‌కు ఫిర్యాదు చేశారు. బుధవారం గ్రామంలో విచారణ చేపట్టిన ఆర్డీవో సర్వేనంబర్ 349లో దారి ఉన్నట్లు రెవెన్యూ రికార్డుల్లో గుర్తించారు. రైతు పొలంలోకి వెళ్లే రహదారిని అడ్డగించరాదని అక్కడ వేసిన రాళ్లు, మట్టిని తొలగించాలని ఆదేశించారు.

యువకుడిపై పోక్సో కేసు

తాడిమర్రి, న్యూస్‌టుడే: తాడిమర్రికి చెందిన ఓంకారేశ్వర్‌పై బుధవారం పోక్సో కేసు నమోదు చేసినట్లు స్థానిక పోలీసులు తెలిపారు. యువకుడు అదే గ్రామానికి చెందిన యువతిని ఏడు నెలల క్రితం ప్రేమ వివాహం చేసుకున్నాడు. కొన్ని రోజులుగా ఆమెను విడిచిపెట్టి తల్లిదండ్రుల ఇంటికి వచ్చేశాడు. బాధితురాలు యువకుడు ఇంటి ముందు ధర్నా చేపట్టింది. డీఎస్పీ హేమంత్ బుధవారం గ్రామానికి చేరుకుని బాధిత యువతిని కలిసి వివరాలు నమోదు చేసుకున్నారు. ఆమె ఫిర్యాదు మేరకు యువకుడిపై పోక్స్, పలు సెక్షన్ల కింద కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.

కారుతో ఢీకొట్టిన ఘటనపై..

కదిరి గ్రామీణం, న్యూస్‌టుడే: మండల పరిధిలోని కాళసముద్రం సమీపంలో ద్విచక్ర వాహనంలో ప్రయాణిస్తున్న వ్యక్తిని వెనుక నుంచి కారుతో ఢీకొట్టిన ఘటనపై కేసు నమోదైంది. గత నెల 23న ముదిగుబ్బకు చెందిన బాలరాజు గత పని నిమిత్తం కదిరి వచ్చి తిరిగి వెళ్తుండగా కాళసముద్రం సమీపంలో హరిప్రసాద్ కారులో వేగంగా వచ్చి వెనుక నుంచి ఢీకొట్టాడు. గాయపడిన బాలరాజు ఆసుపత్రిలో చికిత్స అనంతరం బుధవారం ఫిర్యాదు చేయడంతో కదిరి గ్రామీణ పోలీసులు కేసు నమోదు చేశారు.

మృతుడు బీకేఎస్ వాసిగా గుర్తింపు

ధర్మవరం, న్యూస్‌టుడే: పట్టణంలోని కదిరి గేటు వద్ద మంగళవారం రైలు కిందపడి ఆత్మహత్య చేసుకున్న వ్యక్తి బుక్కరాయసముద్రం ఐలమ్మకాలనీకి చెందిన నాగరాజుగా కుటుంబసభ్యులు గుర్తించారు. బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్న రైల్వే పోలీసులు మృతదేహానికి ప్రభుత్వ ఆసుపత్రిలో పోస్టుమార్టం చేయించారు. కొంతకాలంగా నాగరాజు మతిస్థిమితం సరిగాలేక తిరుగుతుండేవాడని కుటుంబ సభ్యులు రైల్వే పోలీసులకు తెలిపారు.

క్రైం కార్నర్

పోలీసుల అదుపులో నిందితుడు

కదిరి గ్రామీణం, న్యూస్‌టుడే: కదిరి మండల పరిధిలోని ఓ గ్రామంలో మంగళవారం రాత్రి దివ్యాంగురాలిపై హరీష్ అనే వ్యక్తి అత్యాచార యత్నానికి పాల్పడ్డాడు. అతణ్ని బుధవారం కదిరి గ్రామీణ పోలీసులు అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేసి విచారణ చేపట్టారు.

రూ.లక్షలు వ్యయం.. భవనాలు నిరుపయోగం

అద్దె గృహాల్లోనే గ్రంథాలయాలు

సంజీవపురంలోని డిజిటల్ గ్రంథాలయం

బత్తలపల్లి, న్యూస్‌టుడే: గత వైకాపా ప్రభుత్వంలో లక్షలు వెచ్చించి నిర్మించిన డిజిటల్ గ్రంథాలయాలు, ఉమెన్ సెల్ఫ్ హెల్ప్ గ్రూప్ ఫెడరేషన్ భవనాలు నిరుపయోగంగా మారాయి. బత్తలపల్లి మండలంలోని గరిశేనపల్లి, ఓబుళాపురం, అప్రాచెరువు, సంజీవపురం గ్రామాల్లో ఒక్కో భవనాన్ని రూ.16 లక్షల వ్యయంతో నిర్మించారు. ఐదేళ్లు పూర్తయినా భవనాలు ప్రారంభించలేదు. అప్పుడు వేసిన తాళాలు ఇప్పటికీ తెరవలేదు. దీంతో భవనాలు అధ్వానంగా మారాయి. సంజీవపురంలో కస్తూర్బా విద్యాలయం పక్కనే ఏర్పాటు చేసిన డిజిటల్ గ్రంథాలయ భవనం నిరుపయోగంగా ఉంది. దీన్ని ప్రారంభిస్తే విద్యార్థులకు ఎంతగానో ఉపయోగపడుతుంది. అధికారులు ఆదిశగా చర్యలు చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు.

● 20 వేల మంది జనాభా, పదికిపైగా ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు ఉన్న బత్తలపల్లిలో ఇప్పటికీ అద్దె భవనాల్లోనే గ్రంథాలయం ఉంది. బత్తలపల్లిలో ప్రభుత్వ గ్రంథాలయ భవనాన్ని ఏర్పాటు చేయాలని, పంచాయతీ పరిధిలో ఏర్పాటు చేసిన భవనాలను కూడా అవసరం ఉన్న చోట ప్రారంభించాలని ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు. ఈ విషయమై పంచాయతీరాజ్ డీఈ పాండురంగారెడ్డి వివరణ కోరగా.. భవనాలు నిర్మించాం. నిర్వహణ ఎవరికి అప్పగించాలో తెలియక నిలబెట్టాం. ఉన్నతాధికారులతో మాట్లాడి త్వరలోనే వాటిని వినియోగంలోకి తెస్తామన్నారు.

ప్రభుత్వ పాఠశాలల్లో కరాటే శిక్షణ

ధర్మవరం పట్టణం, న్యూస్‌టుడే: అమ్మాయిలపై దాడులను అరికట్టాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం పాఠశాలల్లో బాలికలకు ప్రత్యేకంగా కరాటేలో శిక్షణ ఇప్పిస్తోందని ఎంఈఓ గోపాల్‌నాయక్ తెలిపారు. ఈ మేరకు పట్టణంలోని పలు ప్రభుత్వ పాఠశాలల్లో కరాటే శిక్షణ కేంద్రాలను బుధవారం ఎంఈవో ప్రారంభించారు. కోచ్ ఇనాయత్ బాషాకు క్రీడా అనుమతి పత్రాలను అందజేశారు. ఈ నెల నుంచి డిసెంబరు 30 వరకు 16 పాఠశాలల్లో ఈ శిక్షణ కార్యక్రమం ఉంటుందని ఎంఈఓ తెలిపారు.

చక్రాల కుర్చీల పంపిణీ

పుట్టపర్తి పట్టణం, న్యూస్‌టుడే: మండల పరిధిలోని బొంతలపల్లిలో దివ్యాంగులకు మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి చక్రాల కుర్చీలను పంపిణీ చేశారు. పల్లె రఘునాథరెడ్డి బుధవారం బొంతలపల్లి గ్రామ పర్యటన సందర్భంగా ఖిద్మత్-ఎ-ఖల్క్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో గ్రామంలోని దివ్యాంగులు అపర్ణ, సునీల్‌కు ఆయన చేతుల మీదుగా చక్రాల కుర్చీలను పంపిణీ చేశారు. ట్రస్టు సభ్యులు షామీర్, అలీ, రామాంజి, గంగాద్రి నాయుడును పల్లె రఘునాథరెడ్డి అభినందించారు.

రాష్ట్రస్థాయి బాస్కెట్‌బాల్ పోటీలకు ఎంపిక

ధర్మవరం పట్టణం, న్యూస్‌టుడే: విశాఖపట్నంలో ఈ నెల 7 నుంచి 11 వరకు జరిగే ఏపీ సీనియర్ ఇంటర్ డిస్టిక్ బాస్కెట్‌బాల్ పోటీలకు పట్టణానికి చెందిన నీఖ్యశ్రీ, యశస్విని, వైష్ణవి, ఆలేఖ్య, సంజయ్‌కుమార్ ఎంపికయ్యారు. బుధవారం పట్టణంలోని బాలుర క్రీడా మైదానంలోని బాస్కెట్‌బాల్ కోర్టులో క్రీడకారులను ధర్మాంబ అసోసియేషన్ సభ్యులు అభినందించారు. అనంతరం వారు విశాఖపట్నం బయలుదేరి వెళ్లారు. కార్యక్రమంలో ధర్మాంబ అసోసియేషన్ అధ్యక్షుడు రామిరెడ్డి, కార్యదర్శి హిదయతుల్లా తదితరులు పాల్గొన్నారు.

క్రీడాకారులతో ధర్మాంబ అసోసియేషన్ సభ్యులు

నెట్‌బాల్ పోటీలకూ..

ఎంపికైన విద్యార్థులతో అధ్యాపకులు

ధర్మవరం పట్టణం: రాష్ట్రస్థాయి నెట్‌బాల్ పోటీలకు పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు చెందిన నలుగురు విద్యార్థులు ఎంపికయ్యారని పీడీ నాగేంద్ర తెలిపారు. బుధవారం పీడీ మాట్లాడుతూ అనంతపురంలో జరిగిన ఈ పోటీల్లో అండర్-17 విభాగంలో యేసురత్నం, నాగేంద్ర, అండర్-14 విభాగంలో బాబ్జాన్, అండర్-19లో అశోక్ ప్రతిభ చూపడంతో రాష్ట్రస్థాయి పోటీలకు అర్హత సాధించినట్లు తెలిపారు. సందర్భంగా హెచ్‌ఎం రామకృష్ణ, ఉపాధ్యాయులు విద్యార్థులను అభినందించారు.

(c) eenadu

ఈనాడు
శ్రీ పొట్టి శ్రీరాముల నెల్లూరు
గురువారం నవంబరు 6, 2025 7

నేడు దగదర్తికి మంత్రి లోకేశ్

ఏర్పాట్లపై చర్చిస్తున్న ఎమ్మెల్సీ రామ్‌భూపాల్‌రెడ్డి, డీఎస్పీ

దగదర్తి, న్యూస్‌టుడే: విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ దగదర్తి పర్యటన ఖరారైంది. గురువారం ఉదయం 6 గంటలకు ఉండవల్లిలో బయలుదేరి రోడ్డు మార్గంలో 9.30 గంటలకు దగదర్తి చేరుకుంటారు. ఇటీవల మృతి చెందిన రాష్ట్ర ఆగ్రో ఇండస్ట్రీస్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్ మాలేపాటి సుబ్బానాయుడు, ఆయన అన్న కుమారుడు భానుచందర్ కుటుంబ సభ్యులను పరామర్శిస్తారు. అనంతరం 2.30 గంటలకు విజయవాడ చేరుకుంటారు.

ఏర్పాట్లపై సమీక్ష. మంత్రి లోకేశ్ పర్యటన నేపథ్యంలో ఎమ్మెల్సీ రామ్ భూపాల్‌రెడ్డి బుధవారం మాలేపాటి ఇంటి వద్ద ఏర్పాట్ల విషయమై డీఎస్పీ శ్రీధర్‌తో చర్చించారు. జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి ఎన్ఎండీ ఫరూక్‌తో పాటు పలువురు మంత్రులు, ఎమ్మెల్యేలు హాజరవుతుండటంతో భద్రతా ఏర్పాట్లపై సమీక్షించారు. పెన్నా డెల్టా ఆయకట్టు ఛైర్మన్ బీద గిరిధర్, సీఐ పాపారావు, ఎస్సై జంపానికుమార్ పాల్గొన్నారు.

దివ్యాంగులకు ఉద్యోగ మేళా

వెంకటాచలం, న్యూస్‌టుడే: మండలంలోని దివ్యాంగుల ప్రాంతీయ సంయుక్త కేంద్రం (సీఆర్సీ)లో దివ్యాంగులకు ఈనెల 7న శుక్రవారం ఉద్యోగ మేళా నిర్వహిస్తున్నట్లు అధికారులు వెల్లడించారు. ఆసక్తి గల 18 నుంచి 35 ఏళ్లలోపు వయస్సు ఉండి, శారీరక, వినికిడి లోపం ఉన్న దివ్యాంగులు తమ బయోడేటా, ధ్రువీకరణ పత్రాలతో హాజరుకావాలన్నారు. ఇతర వివరాలకు ఫోన్ నెంబర్ 96526 90957ను సంప్రదించాలని పేర్కొన్నారు.

కార్తిక తేజం
కమనీయ భావం

జిల్లా కార్తిక పౌర్ణమి శోభతో విరాజిల్లింది. బుధవారం వేకువజాము నుంచే తీర ప్రాంతం పుణ్య స్నానాలు ఆచరించే వారితో కిక్కిరిసి కనిపించగా- ఆలయాలు, వాటి పరిసరాలు మహిళలు వెలిగించిన దీపాలతో అద్వితీయంగా వెలుగొందాయి. గణేశ్ ఘాట్‌లో సింహపురి కార్తిక దీపోత్సవ సమితి ఆధ్వర్యంలో మహా లక్ష దీపోత్సవ వేడుకలు అట్టహాసంగా ప్రారంభమయ్యాయి. స్వర్ణలింగేశ్వరునికి అభిషేకాలు జరగ్గా.. హరిద్వార్ నుంచి వచ్చిన పండితులు గంగాహారతులు ఇచ్చారు. నెల్లూరు గ్రామీణం ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి తదితరులు కార్యక్రమాలను పర్యవేక్షించగా.. కోవూరు ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి, స్వర్ణభారత్ ట్రస్టీ దీపా వెంకట్, సినీ గేయ రచయిత అనంత్ శ్రీరామ్ తదితరులు పాల్గొన్నారు. నెల్లూరు మూలస్థానేశ్వరుడి ఆలయంతో పాటు పలు ప్రముఖ ఆలయాలు కార్తికశోభతో అలరారాయి. – న్యూస్‌టుడే, నెల్లూరు (సాంస్కృతికం)

అనిశా దాడుల కలకలం

స్టోన్‌హౌస్‌పేట సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయంలో సోదాలు

సోదాలు నిర్వహిస్తున్న అధికారులు

న్యూస్‌టుడే, నెల్లూరు: నెల్లూరులోని స్టోన్‌హౌస్‌పేట సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయంలో బుధవారం జరిగిన అవినీతి నిరోధకశాఖ (అనిశా) అధికారుల తనిఖీలు కలకలం రేపాయి. మధ్యాహ్నం ఒంటి గంట నుంచి సాయంత్రం 5 వరకు ఇవి కొనసాగగా... అదే సమయంలో జిల్లా వ్యాప్తంగా ఉన్న సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల అధికారులు అప్రమత్తమయ్యారు. కొందరు కార్యాలయాల నుంచి వెళ్లిపోగా, మరికొందరు పత్తా లేకుండా పోయారు. అనిశా డీఎస్పీ రామకృష్ణుడు ఆధ్వర్యంలో పది మంది అధికారులు రికార్డులు పరిశీలించారు. వచ్చీరాగానే కార్యాలయంలోని గదులకు తలుపులు వేసి సోదా చేశారు. అప్పటికే ప్రైవేటు వ్యక్తులతో పాటు డాక్యుమెంట్ రైటర్లు ఉండగా.. వారిని కూడా విచారించినట్లు సమాచారం. స్థానిక సబ్ రిజిస్ట్రార్ సుమలత రెండు రోజులుగా. . సీనియర్ అసిస్టెంట్ విశ్వనాథ్ బుధవారం సెలవు పెట్టారు. గురువారం కూడా తనిఖీలు చేయనున్నారు. ఈ సందర్భంగా ఏసీబీ డీఎస్పీ రామకృష్ణుడు మాట్లాడుతూ రిజిస్ట్రేషన్ శాఖపై ఆరోపణలు వచ్చిన నేపథ్యంలో.. డీజీ ఆదేశాలతో ఈ తనిఖీలుచేపట్టామన్నారు. కార్యాలయంలో ఇతరులు, రైటర్లు ఉన్నట్లు గుర్తించామని.. వారితో పాటు డేటా ఎంట్రీ ఆపరేటర్లు, అసిస్టెంట్ డాక్యుమెంట్ రైటర్లనూ ప్రశ్నించామన్నారు. కార్యాలయంలో రూ.62 వేల నగదు ఉండగా సీజ్ చేసినట్లు వెల్లడించారు.

క్యూసీల్లో కొట్టివేతే.. కొంపముంచింది!

పెన్నా డెల్టా ప్యాకేజీ పనుల్లో అవకతవకలపై విజిలెన్స్ విచారణ పూర్తి

గుత్తేదారైన ఓ వైకాపా కీలక ప్రజాప్రతినిధిపై క్రిమినల్ చర్యలకు సిఫార్సు

కుతంత్రం: అధికారం ఉందని అడ్డగోలుగా దోచుకుందామనుకున్నారు. టెండర్ల సమయంలో అదనపు ధరకు పనులు దక్కించుకున్న ఓ వైకాపా కీలక ప్రజాప్రతినిధి (గుత్తేదారు).. తర్వాత తాను చేయలేనని చేతులెత్తేశారు. ప్రభుత్వం తమదే కావడంతో ఎన్నికల ముందు హడావుడిగా బడ్జెట్ కేటాయించుకోవడంతో పాటు బిల్లులు అప్‌లోడ్ చేసుకున్నారు. అదే అదనుగా క్యూసీ ధ్రువీకరణ పత్రంలో మార్పులు చేసి.. అదనపు మొత్తం కాజేసేందుకు యత్నించారు.

బట్టబయలు: కూటమి ప్రభుత్వం రావడం.. సాంకేతిక కారణాలతో బిల్లులు వెనక్కు వెళ్లడంతో అసలు కథ వెలుగులోకి వచ్చింది. ప్రభుత్వం విజిలెన్స్ విచారణకు ఆదేశించింది. అధికారుల దర్యాప్తులో అక్రమాలు నిజమేనని తేలింది. దీంతో సదరు కాంట్రాక్టర్ (వైకాపా కీలక నాయకుడు)తో పాటు ఆరుగురు అధికారులపై క్రిమినల్ చర్యలకు సిఫార్సు చేశారు. ఇప్పుడు జిల్లాలో ఇది తీవ్ర చర్చనీయాంశమైంది.

ఈనాడు, నెల్లూరు

పెన్నా డెల్టాను అభివృద్ధి చేయడంతో పాటు.. దాని అనుసంధాన కాలువలకు సిమెంట్ లైనింగ్ కోసం గత తెదేపా ప్రభుత్వంలో ప్యాకేజీ-1 కింద టెండర్లు పిలిచారు. సుమారు రూ. 308 కోట్ల విలువైన ఈ పనుల కోసం వైకాపాకు చెందిన ఓ కీలక ప్రజాప్రతినిధి టెండర్లు వేశారు. 4.95 శాతం ఎక్కువకు దక్కించుకున్నారు. కానీ సక్రమంగా చేయలేదు. 2019లో వైకాపా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్యాకేజీ-1 పనులను ప్రీక్లోజ్ చేయాలని దరఖాస్తు చేసుకోగా.. 2020 జులైలో ప్రభుత్వం అనుమతిచ్చింది. అనంతరం ఎం-బుక్, పనుల పరిశీలన వంటివి పూర్తి చేశారు. చివరకు రూ. 67 కోట్లు చెల్లించాలని తేల్చారు. నాణ్యతను పరిశీలించి.. ధ్రువీకరణ పత్రం ఇవ్వాలని క్వాలిటీ కంట్రోల్ అధికారులు నెల్లూరు సెంట్రల్ డివిజన్ అధికారులను 2021లో కోరారు. సుమారు 19 పనులు పరిశీలించిన అధికారులు.. అదే ఏడాది మేలో ధ్రువీకరణ పత్రం జారీ చేశారు.

దొరికినంత దోచుకోవాలనే...

ఇదే అదనుగా కొందరు అధికారులు రూ. 4 కోట్లను అప్పనంగా కాజేయాలనే ఉద్దేశంతో క్యూసీ ధ్రువీకరణ పత్రాన్ని ట్యాంపరింగ్ చేశారు. తొలుత జారీ చేసిన ధ్రువీకరణ పత్రంలో రూ. 14.67 కోట్లకు ఇవ్వగా.. తర్వాత దాన్ని రూ. 18.79 కోట్లకు మార్చారు. ఈ వ్యవహారంలో క్యూసీ సర్టిఫికెట్ ఇచ్చిన అధికారి, తర్వాత అప్‌లోడ్ చేసిన అధికారి ఒక్కరే కావడం గమనార్హం. దీంతో ఈయనతో పాటు ఆ ఫైల్‌ను ఆమోదించిన అధికారులపైనా చర్యలు తీసుకునేందుకు ప్రభుత్వం సిద్ధమైంది.

డబ్బులు వేరే ఖాతాకు వెళ్లాయా..

మీరు పొరపాటున సెల్‌ఫోన్‌లో నుంచి యూపీఐలో పంపిన డబ్బులు వేరే వారి ఖాతాకు జమయ్యాయా.. ఇది తెలిసి ఎలా తిరిగి తెచ్చుకోవాలో తెలియక చింతిస్తున్నారా. . దీనికీ మార్గముంది. నిబంధనల మేరకు ఆయా సంస్థలను సంప్రదిస్తే మీ డబ్బు తిరిగి వస్తోంది. అదెలాగో తెలుసుకుంటారా!

ముందుగా యూపీఐ యాప్ ద్వారా పరిష్కారానికి సంప్రదించాలి.

- ముందుగా మీరు ఏ నంబరుకు డబ్బులు పంపారో చూసుకోవాలి. తర్వాత యూపీఐ యాప్ కస్టమర్ సర్వీస్ సెంటరుకు ఫోన్ చేసి ఫిర్యాదు చేయాలి. పంపిన యూపీఐ ఐడీ వివరాలు అందజేయాలి. తద్వారా మీ బ్యాంకును సంప్రదించి డబ్బులు తిరిగి పొందేలా సహాయం చేస్తారు.
- అలా కాకుంటే సంబంధిత బ్యాంకు కస్టమర్ సర్వీస్ నంబరుకు ఫోన్ చేసి వివరాలు ఇవ్వాలి. వాళ్లకు మీరు డబ్బులు పంపిన యూపీఐ ఐడీ, వివరాలు తెలపాలి. అప్పుడు బ్యాంకు మీరు డబ్బు పంపిన వ్యక్తికి సందేశాన్ని పంపుతుంది. తిరిగి వచ్చేందుకు వీలుంది.
- యూపీఐ సేవలను అందించే నేషనల్ పేమెంట్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియాకూ ఫిర్యాదు చేయవచ్చు. పంపిన డబ్బు పెద్ద మొత్తంలో ఉంటే సైబర్ పోలీసుస్టేషన్‌లో సమాచారమివ్వాలి.

– నెల్లూరు (కలెక్టరేట్), న్యూస్‌టుడే

విదేశాల్లో కొలువులు పిలుస్తున్నాయ్

నెల్లూరు(స్టోన్‌హౌస్‌పేట), న్యూస్‌టుడే: విదేశీ ఉద్యోగాలంటే.. పెద్దపెద్ద చదువులు, సాఫ్ట్‌వేర్ ఉద్యోగాలు అన్నది ఒకప్పటి మాట. మరి ఇప్పుడో అంటారా! కనీస విద్యార్హత, నైపుణ్యాలు, తగిన వయసు, అనుభవం ఉంటే చాలు.. ఉచిత వసతి, నెలకు రూ. లక్షల్లో వేతనాలతో అవకాశాలు అందివస్తున్నాయి. అందుకు నిదర్శనం.. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ పలు కంపెనీల సహకారంతో వారం రోజుల్లో వెలువరించిన రెండు ఉద్యోగ ప్రకటనలే..

జర్మనీలో...

- ఓవర్సీస్ మ్యాన్ పవర్ కంపెనీ ఆఫ్ ఆంధ్రప్రదేశ్, ఐఈఎస్ సంస్థల సహకారంతో జర్మనీలో ఎలక్ట్రీషియన్ ఉద్యోగాలకు అర్హులైన అభ్యర్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తూ జిల్లా నైపుణ్యాభివృద్ధి సంస్థ బుధవారం ప్రకటన విడుదల చేసింది. రెండేళ్ల ఐటీఐ, మూడేళ్ల ఎలక్ట్రీషియన్ ట్రేడ్‌లలో ఉత్తీర్ణులై, గరిష్ఠంగా 30 ఏళ్ల వయసు, కనీసం రెండేళ్ల అనుభవం ఉన్నవారు దరఖాస్తు చేసుకోవచ్చు. ఎంపికైన వారికి నెలకు 2,600 నుంచి రూ. 2,700 యూరోల(రూ. 2.60 లక్షల నుంచి రూ. 2.70 లక్షలు) జీతం లభిస్తుంది. రెండేళ్ల ఒప్పందం మేరకు అదనపు పనికి అదనపు వేతనం, వసతి, అరైవల్ సహాయం వంటి సౌకర్యాలు అందిస్తారు. అభ్యర్థులకు జర్మన్ భాషలో 12 నుంచి 14 వారాల శిక్షణను రాజమండ్రిలో ఏర్పాటు చేస్తారు. శిక్షణ రుసుం రూ. 1.15 లక్షలు మూడు వాయిదాల్లో చెల్లించాల్సి ఉంటుంది. నవంబర్ 15వ తేదీలోగా https:///naipunyam.ap.gov.in/user-registration?page=program-registration వెబ్‌సైట్‌లో దరఖాస్తు చేసుకోవాలి. ఇతర వివరాలకు 9988853335, 8712655686, 8790118349, 8790117279 నంబర్లలో సంప్రదించాలని జిల్లా నైపుణ్యాభివృద్ధి సంస్థ అధికారి షేక్ అబ్దుల్ ఖయ్యూం తెలిపారు.

ఖతార్‌లో...

- ఓంకాప్, 2కామ్స్ సంస్థల సహకారంతో ఖతార్ దేశంలోని ఆయిల్, గ్యాస్ పరిశ్రమల్లో సూపర్‌వైజర్‌స్థాయి ఉద్యోగాలకు అర్హులైన వారి నుంచి దరఖాస్తులు ఆహ్వానించారు. స్ట్రక్చరల్ వెల్డింగ్, పైప్ ఫిట్టర్, పెయింటింగ్, స్ట్రక్చరల్ ఫిట్టర్ సూపర్‌వైజర్ పోస్టులు అందుబాటులో ఉండగా- సంబంధిత ట్రేడ్‌లో డిప్లొమా, టెక్నికల్ సర్టిఫికెట్ విద్యార్హత అవసరం. పదేళ్ల అనుభవం (ఆయిల్, గ్యాస్/ టాప్‌సైడ్/జాకెట్స్ రంగాల్లో) 45 ఏళ్లలోపు వయసు ఉన్న పురుషులు దరఖాస్తు చేసుకోవచ్చు. ఇంగ్లిష్‌తో మంచి భావ వ్యక్తీకరణ నైపుణ్యాలు ఉండాలి. ఎంపికైన వారికి జీతంగా క్యూఏఆర్ 8,000- 9,800(భారత కరెన్సీ ప్రకారం రూ.1,94,000 - రూ.2,38,000) లభిస్తుంది. రోజుకు 8 గంటలు పని చేయాల్సి ఉంటుంది. ఈ నెల 6వ తేదీ లోపు దరఖాస్తు చేసుకోవాలి.

మాతృభాష పరిరక్షణకు కంకణబద్ధులవుదాం



మేడసాని మోహన్‌ను సన్మానిస్తున్న వీసీ, సంపత్‌కుమార్

వెంకటాచలం, న్యూస్‌టుడే: తెలుగు భాష పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కంకణబద్ధులు కావాలని వీఎస్‌యూ వీసీ అల్లం శ్రీనివాసరావు సూచించారు. విశ్వవిద్యాలయంలో బుధవారం వీఎస్‌యూ తెలుగుశాఖ, ప్రాచీన తెలుగు విశిష్ట అధ్యయన కేంద్రం ఆధ్వర్యంలో 'తెలుగుభాష పరిరక్షణ- పరిశోధన, పరివ్యాప్తి' అన్న అంశంపై జాతీయ సదస్సు నిర్వహించారు. ఇందులో ముఖ్యఅతిథిగా పాల్గొన్న వీసీ మాట్లాడుతూ.. తెలుగు భారతీయ సంస్కృతికి అద్దం పట్టే ప్రాచీన భాష అని.. ఇందులో అపారమైన సాహిత్య వైభవం, భాషాశాస్త్ర పరంపరలు దాగి ఉన్నాయన్నారు. మాతృభాషలో ఆలోచించడం ద్వారా సృజనాత్మక బలం చేకూరుతుందన్నారు. భాషా పరిరక్షణకు విశ్వవిద్యాలయాలు, పరిశోధన సంస్థలు, విద్యార్థులు, ప్రజలు కలిసికట్టుగా కృషి చేయాలని ఆకాంక్షించారు. తితిదే అన్నమాచార్య ప్రాజెక్టు డైరెక్టర్, అవధాని మేడసాని మోహన్ మాట్లాడుతూ.. ప్రాచీన సాహిత్యంలో ఎన్నో విషయాలు మన భాషను, పరివ్యాప్తిని తెలియజేస్తున్నాయన్నారు. నన్నయ, తిక్కన, ఎర్రన రాసిన పద్యాలు, వాటి భావాలు, ఆయా సందర్భాలు తెలుగు భాష వ్యాప్తి, పరిశోధనకు దోహదం చేశాయన్నారు. కార్యక్రమంలో భాగంగా మేడసాని మోహన్‌ను సన్మానించారు. కార్యక్రమంలో అధ్యయన కేంద్రం సంచాలకులు ఆచార్య మాడభూషి సంపత్‌కుమార్, రిజిస్ట్రార్ సునీత, పలువురు ఆచార్యులు, విద్యార్థులు పాల్గొన్నారు.

చేతనతో మారింది బాట

కలిగిరి, న్యూస్‌టుడే: ఆ రోడ్డుపై నిత్యం వేలాది వాహనాలు పోతుంటాయి. కానీ అక్కడ ఏర్పడిన పెద్ద గుంతలను పూడ్చాలనే ఆలోచన ఎవరిలోనూ కలగలేదు.. ఇబ్బందులు పడుతూ రాకపోకలు సాగిస్తుండగా.. ప్రమాదాలు జరుగుతున్నాయి. ఈ పరిస్థితులను కలిగిరి ఆదర్శపాఠశాల ఎన్‌సీసీ విద్యార్థులు గమనించారు. కలిగిరి- సంగం రోడ్డు బాగుకు నడుం బిగించారు. పలుగు, పారలు, తట్టలు చేతపట్టి బుధవారం రోడ్డుపైకి వచ్చారు. పక్కనున్న మట్టిని తవ్వి గుంతలను పూడ్చారు. విద్యార్థులను పలువురు అభినందించారు. ప్రిన్సిపల్ ఎ.శ్రీను మాట్లాడుతూ తమ విద్యార్థులు సేవా దృక్పథంతో గోతులను పూడ్చి బాధ్యతను చాటారన్నారు.

దూరమైన ఒడి.. చేరువ కావాలని

పసిపాపను అక్కున చేర్చుకుని పరిశీలిస్తున్న అధికారులు, వైద్యులు

నెల్లూరు(జడ్పీ), న్యూస్‌టుడే: కారణాలు ఏవైనా.. కారకులు ఎవరైనా..తల్లి పొత్తిళ్లలో సులివెచ్చగా సేద తీరాల్సిన కొందరు పసికందులు ముళ్లపొదల్లో, పేడ దిబ్బల్లో దయనీయ స్థితిలో దర్శనమిస్తుండటం కలచివేస్తోంది. ఇటీవల కోవూరులో ముళ్ల పొదల్లో పసికందు లభ్యమైన నేపథ్యంలో ఈ తరహా ఉదంతాలపై తీవ్ర చర్చ నెలకొనగా- అదే సమయంలో జిల్లా స్త్రీ శిశుసంక్షేమశాఖ ఆధ్వర్యంలో దత్తత మాస ఉత్సవాలు ప్రారంభమయ్యాయి. ఈ నేపథ్యంలో కథనం.

ఇప్పటికే 108 మంది దత్తత

జిల్లా వ్యాప్తంగా 2010 నుంచి ఇప్పటి వరకు 108 మంది పిల్లలను దత్తత ఇవ్వగా.. ప్రస్తుతం 0 నుంచి 6 ఏళ్ల మధ్యనున్న పిల్లలు ఆరుగురు, 18 ఏళ్లలోపు మరో ఆరుగురిని నియమాల ప్రకారం దత్తత ఇచ్చేందుకు చర్యలు తీసుకున్నట్లు అధికారులు చెబుతున్నారు. ఇక 2010 నుంచి సుమారుగా 30 మంది పిల్లలను తల్లిదండ్రులు రోడ్డుపక్కన, ఆసుపత్రుల్లో, ముళ్ల కంపల్లో అభాగ్యులుగా వదిలి వెళ్లినట్లు తెలుస్తోంది. ఇలాంటి పిల్లలను నెల్లూరు దర్గామిట్టలో ఐసీడీఎస్ ఆధ్వర్యంలో నడుస్తున్న శిశుగృహంలో ఉంచి సంరక్షిస్తున్నారు. 6 నుంచి 18 ఏళ్లలోపు పిల్లలను జిల్లాలోని రెండు ప్రభుత్వ, 27 ప్రైవేటు చిల్డ్రన్స్ హోమ్‌లకు అప్పగించి.. పర్యవేక్షిస్తున్నారు.

నిబంధనల మేరకు..

మా శాఖ సంరక్షణలో పలువురు పిల్లలు ఉన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ నియమాలను అనుసరించి వారిని దత్తత ఇచ్చేందుకు సిద్ధంగా ఉన్నాం. అర్హతలు ఉన్నవారు ముందుకు రావాలి. మాసోత్సవాల్లో దీనిపై విస్తృత అవగాహన కల్పిస్తాం.
– హేనాసుజన్, ఐసీడీఎస్ పీడీ

1098కి సమాచారమిస్తే...

అనేక మంది.. పిల్లలను రోడ్డుపైనా, వివిధ ప్రాంతాల్లో రహస్యంగా వదిలివెళుతున్నారు. కన్నబిడ్డలు భారమని ఎవరైనా భావిస్తే.. 1098కు ఫోన్ చేస్తే వారి సంరక్షణ బాధ్యతలు స్వీకరిస్తుంది. పసిబిడ్డలను అమ్మినా.. కొనుగోలు చేసినా నేరమే. ఇలాంటివి జిల్లాలో అయిదు కేసులు నమోదు చేశాం. – సురేశ్, నోడల్ అధికారి

చెరువుల్లో నీళ్లు.. తిప్పలపై కళ్లు

కావలి, న్యూస్‌టుడే: మొంథా తుపాను ప్రభావంతో చెరువులు నిండుకుండల్లా మారాయి. దాంతో అడ్డగోలు మట్టి తవ్వకాలకు విరామం వస్తుందని అనుకున్నా.. అక్రమార్కుల ఆగడాలకు మాత్రం అడ్డుకట్ట పడటం లేదు. వర్షాల ముందు వరకు కావలి పెద్ద చెరువును కొల్లగొట్టగా.. ఇప్పుడు రుద్రకోట తిప్పపై కన్నేసి.. ఇష్టానుసారం కొల్లగొడుతున్నారు. ఇక్కడ లభించే గ్రావెల్‌లో లాటరైట్ ఉండగా.. సిమెంట్ తయారీకి ముడి ఖనిజంగా, స్థిరాస్తి క్షేత్రాలు, వివిధ అభివృద్ధి పనులకు వినియోగిస్తున్నారు. దీనిపై కావలి తహసీల్దారు పి.శ్రావణ్‌కుమార్‌ను వివరణ కోరగా.. రుద్రకోట తిప్ప వద్ద గ్రావెల్ తవ్వకాలకు సంబంధించి ఎవరికీ అనుమతులు ఇవ్వలేదు. అనధికారికంగా తవ్వి తరలించే సంగతి నా దృష్టికి రాలేదు. మా సిబ్బందిని పంపించి.. తవ్వకాలు నిలిపివేయిస్తామన్నారు.

పైసలు ఆశించి.. పన్ను కుదించి..

ఆర్ఐ, అడ్మిన్ కార్యదర్శికి షోకాజ్ నోటీసులు

నెల్లూరు(నగరపాలక సంస్థ), న్యూస్‌టుడే: నెల్లూరు నగరపాలక సంస్థ రెవెన్యూ విభాగం అక్రమాలకు హద్దే లేకుండా పోతోంది. కొందరు రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ల అవినీతితో ప్రభుత్వ ఆదాయానికి భారీగా గండి పడుతోంది. బహుళ అంతస్తుల భవనాలకు తక్కువగా పన్ను విధించడం.. వాణిజ్య సముదాయాలను నివాసాలుగా చూపి కుదించడం తదితరాలు యథేచ్ఛగా సాగిపోతున్నాయి. అందుకు వెలుగు చూస్తున్న ఉదంతాలే నిదర్శనంగా నిలుస్తున్నాయి. బుధవారం కమిషనర్ ఓబులేసు నందన్ 17వ డివిజన్ వడ్డెపాలెం ప్రాంతంలో పర్యటించారు. ఆ సందర్భంగా ఒకచోట ఈఆర్‌పీ వెబ్‌సైట్‌లో నమోదైన పన్నుకు.. క్షేత్రస్థాయిలో భవనాల కొలతలకు వ్యత్యాసం ఉన్నట్లు గుర్తించారు. వేకెంట్ ల్యాండ్ ట్యాక్స్ విధించకుండానే.. ఇంటి పన్ను వేసినట్లు నిర్ధారించారు. సంబంధిత రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ కార్తీక్‌రెడ్డి, సచివాలయ అడ్మిన్ కార్యదర్శి సతీష్‌రెడ్డికి షోకాజ్ నోటీసులు జారీ చేశారు. మీటర్ రీడింగ్ ఉన్న తాగునీటి కుళాయికి పన్ను తక్కువగా వేస్తున్నట్లు గుర్తించి.. ఫిట్టర్ రాజారావు, వర్క్ ఇన్‌స్పెక్టర్ శ్రీకాంత్, వార్డు అమెనిటీస్ కార్యదర్శి తేజస్వినిలకు షోకాజ్ నోటీసులు జారీ చేశారు.

- దీనిపై కమిషనర్ మాట్లాడుతూ.. క్షేత్రస్థాయిలో భవనాలను తనిఖీ చేస్తున్నామని. . ప్రతి భవనం పన్ను పరిధిలోకి తీసుకువస్తామన్నారు. అక్రమాలకు పాల్పడిన వారిపై చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.

రూ. 164.36 కోట్లకు.. రూ. 53.06 కోట్లు

నెల్లూరు నగరపాలక సంస్థ పరిధిలో 1,43,988 అసెస్‌మెంట్లు ఉన్నాయి. రూ. 164.36 కోట్ల పన్ను వసూళ్ల లక్ష్యం కాగా.. ఇప్పటి వరకు రూ. 53.06 కోట్లు మాత్రమే వసూలైంది. అధికారుల లెక్కల ప్రకారం 6,567 ఖాళీ స్థలాలు ఉండగా.. వీటికి సంబంధించి రూ. 17.76 కోట్లు రావాల్సి ఉంది. ఈ మొత్తం ప్రభావం నగరాభివృద్ధిపై ప్రభావం చూపుతుండటం గమనార్హం.

పెళ్లి పేరుతో ముంచేశారు

నెల్లూరు (నేర విభాగం): మ్యారేజీ బ్యూరో ద్వారా పరిచయమైన ఇద్దరు యువతులు పెళ్లి చేసుకుందామని చెప్పి రూ.12 లక్షలకు టోకరా వేసిన వైనమిది. పోలీసుల కథనం మేరకు.. అరవిందనగర్‌లో నివాసం ఉంటున్న సాయితేజారెడ్డి హైదరాబాద్‌లో హార్డ్‌వేర్ ఇంజినీరుగా పనిచేస్తున్నారు. వివాహం కోసం తిరుపతిలో మ్యారేజి బ్యూరోను సంప్రదించగా.. వారు కూడా పలువురి వివరాలు పంపారు. వాటిలో యూకేలో ఫైనాన్షియల్ అనలిస్టుగా పనిచేస్తున్న పూర్వి అనే యువతి ట్రేడింగ్, బిట్ కాయిన్ పేరుతో రూ.2 లక్షలు పెట్టుబడి పెట్టించింది. అనంతరం అబుదాబిలో సీఏగా పనిచేస్తున్నట్లు లావణ్య పరిచయమైంది. వివాహం గురించి మాట్లాడుతూ ట్రేడింగ్‌లో పెట్టుబడి పెట్టాలని కోరింది. దాంతో తొలుత రూ.లక్ష పెట్టగా రూ.20 వేలు ఆదాయం వచ్చింది. దీంతో నమ్మి మళ్లీ రూ.7లక్షలు పెట్టారు. ఆ తర్వాత రూ.3 లక్షలు యూపీఐడీ ద్వారా పెట్టుబడి పెట్టారు. నగదు అవసరం ఉండడంతో డ్రా చేయగా రాలేదు. ఈ విషయమై లావణ్యను ప్రశ్నించగా రూ.54 వేలు ఇవ్వాలని చెప్పగా.. అనుమానం వచ్చి చిన్నబజారు పోలీసులను సంప్రదించారు.

(c) eenadu

టవర్ల కింద జలం.. ప్రాణాలతో చెలగాటం

కండలేరు జలాశయానికి 60 టీఎంసీలకు పైగా నీరు చేరింది. కొన్ని రోజులుగా ఉప కాలువల నుంచి నీటిని చెరువులకు మళ్లిస్తున్నారు. పొదలకూరు మండలంలో చాలాచోట్ల కాలువల కట్టలు దెబ్బతినడంతో నీరు లీకవుతోంది. దాంతో పక్కనే ఉన్న అనుమతి లేని వెంచర్లు, సమీపంలోని హైటెన్షన్ టవర్ల చుట్టూ చేరి ప్రమాదకరంగా మారుతోంది. డిస్కం, ఇరిగేషన్ అధికారులు సమన్వయంతో పనిచేసి ప్రమాదాలు జరగకుండా చూడాలని విన్నవిస్తున్నారు. – న్యూస్‌టుడే, పొదలకూరు

రూ.50 లక్షలు వెచ్చించారు.. మూడేళ్లుగా వదిలేశారు

ముత్తుకూరులోని విద్యుత్తు ఉపకేంద్రం ఎదుట చేపలు, చికెన్ విక్రయాలకు నిర్మించిన మార్కెట్ సముదాయం మూడేళ్లుగా నిరుపయోగంగా ఉంది. వీరంతా రోడ్ల వెంట వ్యాపారం నిర్వహిస్తూ.. అవస్థలు పడుతున్నారు. యాభై వేల మందికి పైగా నివాసముండే ముత్తుకూరు వ్యాపారాలకు కేంద్ర బిందువుగా ఉంది. గత పాలనలో ఆర్భాటంగా నిర్మించి వదిలేశారు. ఇప్పటికైనా అధికారులు వినియోగంలోకి తేవాలని విన్నవిస్తున్నారు. – న్యూస్‌టుడే, పొదలకూరు రూరల్, ముత్తుకూరు

ప్రమాదాలు జరుగుతున్నా పట్టదేం..!

మనుబోలు మండల పరిధిలోని చెన్నై-కోల్‌కతా జాతీయ రహదారిపై గోతులతో వాహనదారులు భయాందోళనకు గురవుతున్నారు. ఇటీవల కురిసిన వర్షాలకు తారు లేచి గుంతలు పడి వాహనాలు అదుపు తప్పుతున్నాయి. జాతీయ రహదారి నిర్వహణ అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఇప్పటికైనా గుంతలను పూడ్చాలని పలువురు కోరుతున్నారు. – న్యూస్‌టుడే, మనుబోలు

నల్లవాగు ప్రవాహం.. వాహనదారులకు కష్టం

చిన్నగోపవరంవద్ద చప్టాపై ఇటీవల పడిన వర్షాలకు నల్లవాగు ప్రవాహంతో రాకపోకలకు గ్రామస్థులు ఇబ్బందులు పడ్డారు. ఏటా మోస్తరు వర్షం పడితే కేసీగోపవరం, చిన్నగోపవరం గ్రామస్థుల అవస్థలు వర్ణనాతీతంగా ఉన్నాయి. చప్టాపై నీరు ప్రవహించినపుడు నెల్లూరు-సోమశిల ప్రధాన రహదారి వద్దకు రాలేకపోతున్నామని పలువురు వాపోతున్నారు. ప్రభుత్వం స్పందించి వంతెన నిర్మించాలని ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

– న్యూస్‌టుడే, కలువాయి

యూరియా బస్తా రూ.400

అమ్మకాలు నిలిపేసిన వ్యవసాయశాఖ

చేజర్ల, న్యూస్‌టుడే: అధిక ధరలకు యూరియా విక్రయిస్తున్న ఎరువుల వ్యాపారిపై రైతులు ఫిర్యాదు చేయడంతో వ్యవసాయశాఖ విక్రయాలు నిలిపేసింది. మండలంలోని ఏటూరులో ఎరువుల దుకాణంలో యూరియా కొనుగోలు చేసేందు వెళ్లిన రైతులకు యూరియా బస్తాకు రూ.400 చెల్లించాలని వ్యాపారి డిమాండ్ చేశారు. రూ.266 చొప్పున అమ్మాల్సిన ఎరువును ఇష్టారాజ్యంగా ధరలు పెంచి విక్రయిస్తున్నారని అన్నదాతలు వ్యవసాయాధికారికి ఫిర్యాదు చేశారు. బుధవారం ఏవో దుకాణాన్ని సందర్శించి నిల్వలను స్వాధీనం చేసుకున్నారు. నిల్వలకు సంబంధించి రికార్డులు రాసి వ్యవసాయశాఖ అనుమతితో అమ్మకాలు చేయాలని సూచించారు. రైతులకు విక్రయించి ఎరువులకు బిల్లులు రాయాలని, యూరియా కార్డులు తెచ్చిన అన్నదాతలకు బస్తాలివ్వాలని హెచ్చరించారు. యూరియా అధిక ధరలకు విక్రయించినా.. అదనంగా ఇతర ఎరువులు కొనుగోలు చేయాలని ఒత్తిడి తెచ్చినా వ్యాపారులపై చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.

మరుపూరు కాలువ లీకేజీలతో సమీప పొలాల్లోకి వచ్చిన నీరు

సాగుకు సన్నద్ధం.. కాలువలు అధ్వానం

జిల్లాలో ఇటీవల కురిసిన వర్షాలతో డెల్టా, మెట్ట ప్రాంతాల్లో రైతులు సాగుకు సన్నద్ధమవుతున్నారు. రిజర్వాయర్లు, ఆనకట్టలు, చెరువులు, పంటకుంటలు నీటితో జలకళ సంతరించుకున్నాయి. కోవూరు, సర్వేపల్లి, ఆత్మకూరు, కావలి, వెంకటగిరి, నెల్లూరు గ్రామీణ ప్రాంతాల్లో కాలువలు అధ్వానంగా ఉన్నాయి. కండలేరు, కనిగిరి రిజర్వాయర్ల పరిధిలో సాగునీరందించే కాలువలు సరిగా లేవు. నీటిపారుదల అధికారులు పూడిక తీయిస్తే చివరి ఆయకట్టుకు నీరందుతుందని రైతులు విన్నవిస్తున్నారు.

– న్యూస్‌టుడే, పొదలకూరు, ఇందుకూరుపేట, విడవలూరు, మనుబోలు, సైదాపురం, తోటపల్లిగూడూరు, రాపూరు, కలువాయి

- కండలేరు జలాశయంలో 60 టీఎంసీల నీరు నిల్వ ఉన్నప్పటికీ పొదలకూరు మండల పరిధిలో కాలువల నిర్వహణ సరిగా లేదని రైతులు చెబుతున్నారు. మరుపూరు, వెంకటాచలం మండలం పారిచర్లపాడు గ్రామాలకు 1400 ఎకరాలకు 22 టి కాలువ నుంచి నీరందిస్తున్నారు. ఇక్కడ నిర్మించిన సూపర్ పాసేజ్‌కు ఇరువైపులా నీరు లీకవుతూ వృథా అవుతోంది.
- ఇందుకూరుపేట మండలంలో కుడితిపాళెం, పల్లిపాడు, కొత్తూరు, డేవిస్‌పేట, తదితర ప్రాంతాల్లో పలు సాగు నీటి కాలువలు అధ్వానంగా ఉన్నాయి.
- మనుబోలు మండలం కనుపూరు కాలువ పరిధిలోని బండేపల్లి బ్రాంచి కాలువ అధ్వానంగా ఉంది. 14 చెరువులుండగా సుమారు పది వేల ఎకరాల వరకు సాగుచేస్తున్నారు. పూడిక తీయించాలని విన్నవిస్తున్నారు.
- తోటపల్లిగూడూరు మండల పరిధిలో ప్రధాన కాలువలైన కోడూరు, తోటపల్లిగూడూరు వరకవిపూడి, మల్లికార్జునపురం కాలువలు అధ్వానంగా ఉన్నాయి.
- సైదాపురం మండలంలో దాదాపు 47 చెరువుల పరిధిలో దాదాపు 15 వేల ఎకరాల్లో వరిసాగు చేస్తున్నారు. తెలుగు గంగ బ్రాంచి కాలువల ద్వారా పలు చెరువులకు నీటిని మళ్లిస్తున్నారు. ఉప కాలువలు నిర్వహణ లేక పూడికతో నిండాయి.
- కలువాయి మండల కేంద్రంలోని చెరువు నుంచి వచ్చే వాగులో గుర్రపుడెక్క ఎక్కువగా ఉంది. పారుదల తక్కువగా ఉండటంతో కిందిపొలాల వారు ఇబ్బందులు పడుతున్నారు.
- రాపూరులోని పెద్దచెరువు ద్వారా నాలుగు గ్రామాలకు సాగునీరందాల్సి ఉన్నా కాలువలన్నీ పూడిపోయాయి. శుభ్రం చేయకుంటే పడావుగా వదిలేస్తామని స్థానికులు చెబుతున్నారు.

విడవలూరు, కోవూరు మండలాల్లో పంట కాలువలు నిర్వహణ లేక గుర్రపు డెక్క, జమ్ముతో నిండిపోయాయి. మన్నాథరావు పేటవద్ద సదరన్ ఛానల్ కింద వెయ్యి ఎకరాల ఆయకట్టు ఉంది. పిచ్చి మొక్కలు, గుర్రపుడెక్కతో నిండిపోయింది.

ధ్రువపత్రాలతో కలెక్టర్ హిమాన్షు శుక్లా, అధికారులు

సమర్థ సేవలతోనే సార్థకత: కలెక్టర్

నెల్లూరు(కలెక్టరేట్), న్యూస్‌టుడే: జిల్లాలో చిన్నారుల సంరక్షణ వసతి గృహాలను నిబంధనల్లో నిర్వహించాలని కలెక్టర్ హిమాన్షుశుక్లా నిర్వాహకులను సూచించారు. బుధవారం కలెక్టరేట్‌లోని ఆ శాఖ ఆధ్వర్యంలో జిల్లాలోని 30 చైల్డ్ కేర్ సంస్థలకు రిజిస్ట్రేషన్ ధ్రువపత్రాలను అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పిల్లల భద్రత, ఆరోగ్యం, విద్య, ఆహారం, మానసిక అభివృద్ధి తదితర అంశాలను పరిగణనలోకి తీసుకుని నిర్వహించాలన్నారు. భద్రత మాసం కార్యక్రమంలో భాగంగా అవగాహన కల్పించే గోడపత్రికలను ఆవిష్కరించారు. కార్యక్రమంలో జిల్లా స్త్రీ శిశు సంక్షేమ అధికారిణి హేనాసుజన్, ప్రొబేషన్ అధికారి సురేశ్, బాలల సంరక్షణ అధికారి సురేష్, సుమలత, సమత తదితరులు పాల్గొన్నారు.

బహిరంగ వేలం

నవంబర్ నెల తేదీ : 06-11-2025

Vehicle No.	Desription	Year
AP39UU1713	BAJAJ MAXIMA WIDE BS6 CNG-P	2024
AP39UW5964	MAHINDRA TREO PLUS AUTO EV-P	2024
TS07UA-2405	AL 2518T IL FBT-T	2014
AP39TC-0949	TOYOTA INNOVA-P	2011
AP39UG5287	MAHINDRA ALFA BS6-P	2022
AP26BY4560	MAHINDRA 475 DI	2018
AP26BF3131	CRETA 1.4L CRDI 6-SPEED MT S+ DIESEL 5 SEATER	2016

[illegible]

శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

డి.నెం. 53-54, ... ఫోన్: 9849981316, 9849981418

రెవెన్యూ సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యం

పొదలకూరు, న్యూస్‌టుడే: రెవెన్యూ సమస్యలు పరిష్కరించడంలో పొదలకూరు మండలం పూర్తిగా వెనుకబడి ఉందని, పనులు పరిష్కరించినట్లు బాధితులకు సమాచారం అందించినా క్షేత్రస్థాయిలో చేయలేదని జిల్లా ప్రత్యేక కలెక్టర్, నోడల్ అధికారిణి **ఆసిఫా** అన్నారు. బుధవారం పొదలకూరు తహసీల్దారు కార్యాలయంలో పెండింగ్‌లో ఉన్న దస్త్రాలు పరిశీలించారు. ఆమె మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో వీఆర్వోలు ప్రజలు ఇచ్చిన వినతులపై సక్రమంగా స్పందించడం లేదన్నారు. మళ్లీ అవే సమస్యలు కలెక్టర్ దృష్టికి వచ్చినట్లు తెలుస్తున్నాయని వివరించారు. పెండింగ్‌లో ఉన్న అర్జీలను అవసరమైతే క్షేత్రస్థాయిలో తానే స్వయంగా పరిశీలించి చర్యలు తీసుకుంటామన్నారు. రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

120 మందికి ఛాంపియన్ రైతులుగా శిక్షణ

పొదలకూరు, న్యూస్‌టుడే: కలెక్టర్ ఆదేశాల మేరకు పొదలకూరు వ్యవసాయ సబ్‌డివిజన్ పరిధిలోని అయిదు మండలాల రైతులను ఛాంపియన్లుగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా శిక్షణ ఇస్తున్నట్లు జిల్లా ఆత్మ ప్రాజెక్టు డైరెక్టరు మురళి అన్నారు. బుధవారం స్థానిక ఆచార్య ఎన్జీ రంగా వ్యవసాయ చిరుధాన్య పరిశోధన స్థానంలో పొదలకూరు, కలువాయి, చేజర్ల, మనుబోలు, రాపూరు మండలాల్లోని 120 మంది అన్నదాతలను ఎంపిక చేసినట్లు వివరించారు. ఏడీఏ శివనాయక్ మాట్లాడుతూ ఆధునిక పద్ధతులు అవలంబించి, అధిక దిగుబడులు సాధించడానికి వ్యవసాయ, పశుసంవర్ధక, ఉద్యాన శాఖల అధికారులు వ్యవసాయ శాస్త్రవేత్తల సలహాలిచ్చి వ్యవసాయంలో ఛాంపియన్లుగా తయారు చేయడమే దీని ముఖ్య ఉద్దేశమన్నారు. కార్యక్రమంలో వ్యవసాయ అధికారులు, ఉద్యానశాఖ సిబ్బంది పాల్గొన్నారు.

పొదలకూరులో మాట్లాడుతున్నఆత్మ పీడీ మురళి

నిత్యాన్నదానానికి విరాళం

పెంచలకోన ఆలయ శాశ్వత నిత్యాన్నదాన పథకానికి పొదలకూరుకు చెందిన శ్రీనివాసులు రెడ్డి దంపతులు బుధవారం రూ.1,00,116 విరాళంగా అందజేశారు. – న్యూస్‌టుడే, రాపూరు.

గ్యాస్ లీకేజీతో అగ్ని ప్రమాదం

సంగం : మండల పరిధిలోని దువ్వూరులో బుధవారం వంట గ్యాస్ లీకవడంతో వెంకటసుబ్బానాయుడుకు చెందిన ఇల్లు, అందులోని సామగ్రి పూర్తిగా ధ్వంసమవడంతో సుమారు రూ.20 లక్షల మేర నష్టం వాటిల్లింది. సుబ్బానాయుడు, ఆయన సతీమణి ప్రైవేట్‌గా చిరుద్యోగాలు చేస్తున్నారు. ఇంటికి తాళం వేసి తమ పనులకెళ్లారు. గ్యాస్ లీకవడంతో మంటలు రేగాయి. తలుపులు, కిటికీలు మూసి ఉండటంతో కొంతసేపటికి ఒత్తిడి పెరిగి పెద్ద శబ్దం రావడంతో గ్రామస్థులు అక్కడికెళ్లారు. అగ్నిమాపక శాఖ సిబ్బంది మంటలను అదుపు చేసి పరిశీలించగా సిలిండర్ సురక్షితంగానే ఉంది. లీకేజీతో ప్రమాదం జరిగిందని నిర్ధారించారు. బాధితులు భోరుమంటూ విలపిస్తున్నారు.

11న ఉద్యోగుల క్రీడా జట్ల ఎంపిక

నెల్లూరు (క్రీడా విభాగం) : రాష్ట్ర స్థాయిలో జరిగే సివిల్ సర్వీసు ఉద్యోగుల క్రీడా పోటీల్లో పాల్గొనే జిల్లా క్రీడా జట్ల ఎంపిక ఈ నెల 11, 12 తేదీల్లో నెల్లూరు ఏసీ స్టేడియంలో నిర్వహిస్తున్నట్లు జిల్లా క్రీడాభివృద్ధి అధికారి పాండురంగారావు తెలిపారు. 11న అథ్లెటిక్స్, బ్యాడ్మింటన్, బాస్కెట్‌బాల్, క్యారమ్స్, చెస్, క్రికెట్, ఫుట్‌బాల్, కబడ్డీ పోటీలు ఏసీ సుబ్బారెడ్డి మైదానంలో, లాన్ టెన్నిస్ పోటీలు నెల్లూరు క్లబ్‌లో జరుగుతాయన్నారు. 12న స్విమ్మింగ్, ఖోఖో, టేబుల్ టెన్నిస్, హాకీ, వాలీబాల్, రెజ్లింగ్, వెయిట్‌లిఫ్టింగ్, పవర్‌లిఫ్టింగ్, బెస్ట్ ఫిజిక్, యోగా, మ్యూజిక్, డ్యాన్స్, షార్ట్‌ప్లే పోటీలు ఏసీ సుబ్బారెడ్డి క్రీడా మైదానంలో జరుగుతాయన్నారు. వీటిలో ప్రతిభ కనబరిచిన వారు ఈ నెల 19 నుంచి 22వతేదీ వరకు గుంటూరులో జరిగే రాష్ట్రస్థాయి పోటీలకు అర్హత సాధిస్తారన్నారు.

కాళ్లు పట్టుకునే చరిత్ర ప్రసన్నది: సోమిరెడ్డి

నెల్లూరు (స్టోన్‌హౌస్‌పేట), న్యూస్‌టుడే: రాజకీయాల్లో కాళ్లు పట్టుకోవడం నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డికి వెన్నతో పెట్టిన విద్య అని సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి ఆరోపించారు. బుధవారం నెల్లూరులో మాట్లాడుతూ గతంలో ఎన్టీఆర్, చంద్రబాబునాయుడు కాళ్లు పట్టుకున్నారని, ఆ తర్వాత వైఎస్సార్, జగన్‌రెడ్డి కాళ్లు పట్టుకున్న చరిత్ర ఆయనదన్నారు. భువనేశ్వరమ్మకు వస్తున్న మంచి పేరు చూసి తట్టుకోలేక అర్థంపర్థం లేని ఆరోపణలు చేయడం తగదన్నారు. నారాయణ మెడికల్ కళాశాలలో అనధికారిక భాగం పెట్టుకున్నారని మాట్లాడారని.. ఆమెకు ఏం అవసరమని ప్రశ్నించారు. హెరిటేజ్ సంస్థ ఛైర్‌పర్సన్‌గా గోల్డెన్ పీకాక్ అవార్డు అందుకున్నారన్నారు. ఎన్టీఆర్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీగా విశేష సేవలు అందించినందుకు లండన్‌కు చెందిన ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ డైరెక్టర్స్ సంస్థ డిస్టింగ్విష్‌డ్ ఫెలోషిప్ అవార్డు అందించిందన్నారు. గతంలో అన్నమయ్య డ్యాంకు గండి పడి ఊళ్లకు ఊళ్లు కొట్టుకుపోయి 50 మందికి పైగా ప్రాణాలు కోల్పోయారన్నారు. నాడు సీఎంగా ఉన్న జగన్‌రెడ్డి వారిని పరామర్శించకపోగా సాయమూ చేయలేదన్నారు. భువనేశ్వరమ్మ ఒక్కో కుటుంబానికి రూ.లక్ష వంతున సొంత నిధులు ఇచ్చారన్నారు. ఇన్ని సేవా కార్యక్రమాలు చేస్తూ పేదలకు అండగా నిలిచే ఆమె పేరెత్తే అర్హత లేదన్నారు. ఇంకోసారి ఇలా మాట్లాడితే సహించమని హెచ్చరించారు.

అప్పుల బాధతో రైతు ఆత్మహత్య

మనుబోలు: అప్పుల బాధ తట్టుకోలేక రైతు ఆత్మహత్యకు పాల్పడిన ఘటన మండలంలోని కట్టువపల్లిలో బుధవారం జరిగింది. స్థానికుల వివరాల మేరకు... గ్రామానికి చెందిన ఆవుల శీనయ్య(42) వ్యవసాయం చేస్తూ జీవిస్తున్నారు. ఈ క్రమంలో వ్యవసాయంలో చేసిన అప్పులు తీర్చక మనస్తాపానికి గురై రెండు రోజుల క్రితం పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడ్డారు. నెల్లూరు ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతిచెందారు. మృతుడికి భార్య, ఇద్దరు పిల్లలున్నారు.

వివాదంలో ఉన్న పెన్నా పొర్లుకట్ట ప్రభుత్వ భూమి

ప్రభుత్వ భూమిని పరిరక్షించండి

బుచ్చిరెడ్డిపాళెం, న్యూస్‌టుడే: జొన్నవాడలోని ఎకరా భూమిని కొందరు ఆక్రమించేందుకు యత్నిస్తున్నారని, అధికారులు పరిశీలించి చర్యలు తీసుకోవాలని స్థానికులు తెలిపారు. బుధవారం వారు మాట్లాడుతూ పెన్నా పొర్లుకట్ట భూమిని తమకు స్వాధీనం చేయాలని నెల్లూరుకు చెందిన పలువురు కలెక్టర్‌కు వినతి పత్రమిచ్చారన్నారు. మహిళామండలి పేరుతో అనాథాశ్రమం నిర్వహిస్తున్నామని తప్పుడు వివరాలిచ్చి, ఆ భూమిని స్వాధీనం చేసుకోవాలని చూస్తున్నారని తెలిపారు. హైకోర్టులో కేసు ఉందన్నారు. అధికారులు స్పందించి ప్రభుత్వ భూమిని కాపాడాలని పేర్కొన్నారు.

మంత్రి ఫరూక్ రాక

నెల్లూరు (స్టోన్‌హౌస్‌పేట): రాష్ట్ర న్యాయ, మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్‌ఎండీ ఫరూక్ బుధవారం సాయంత్రం నెల్లూరుకు చేరుకున్నారు. గురువారం ఉదయం 8 గంటలకు జిల్లా మైనార్టీ సంక్షేమ శాఖ అధికారులతో సమావేశం నిర్వహిస్తారు. అనంతరం 8.30 గంటలకు దగదర్తి వెళతారు. అక్కడ మంత్రి నారా లోకేశ్‌తో కలిసి స్థానికంగా జరిగే కార్యక్రమాల్లో పాల్గొంటారు.

సమాచార స్రవంతి

బంగారం ధరలు

గ్రాముధర:	రూ.11,486
(3 శాతం జీఎస్టీ కలిసిన ధర)	
సవర ధర:	రూ.91,888
వెండి గ్రాము :	రూ.154.80

నెల్లూరు పౌల్ట్రీ అసోసియేషన్ ధరలు

బ్రాయిలర్	128
లేయర్	120
బ్రాయిలర్స్	230
బ్రాయిలర్స్ స్కిన్‌లెస్	254
లేయర్ మాంసం	204

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

మాగుంట లే అవుట్ బ్రాంచ్, నెల్లూరు

సెంట్రల్ ఎవెన్యూ, మాగుంట లే అవుట్, యునిసెంటర్ నెల్లూరు-524003

సెక్యూరిటీ ఇంటరెస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ యాక్ట్ 54 ఆఫ్ 2002లోని సెక్షన్ 13(2) క్రింద ప్రకటన (సర్ఫేసి యాక్ట్, 2002)-డిమాండ్ నోటీసు

తేదీ: 28-10-2025

[illegible]

బకాయి స్వభావం/ఖాతా నెంబరు	పరిమితి (రూ.)	డి.26-09-2025 నాటి బకాయి మొత్తం (రూ.)
CHOME/ 560631000338045	రూ.97,50,000.00	రూ.82,81,030.80

[illegible]

తేదీ: 28.10.2025 సం/-చీఫ్ మేనేజర్ & అధీకృత అధికారి

ప్రదేశం : నెల్లూరు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, మాగుంట లే అవుట్ బ్రాంచ్

SBI భారతీయ స్టేట్ బ్యాంక్

గూడూరు మెయిన్ బ్రాంచ్-00843 గూడూరు, తిరుపతి జిల్లా.

ఇ-మెయిల్ ఐడి: sbi.00843@sbi.co.in

స్వాధీనం చేసుకున్న బస్సులు యొక్క ఇ-వేలం బహిరంగ ప్రకటన

[illegible]

1)	TATA MOTORS LTD / LPO 1618/57 SL AP39 UK 2777 / 2022	రూ.13,77,000/- + 18% GST / రూ.1,37,700/- / రూ.10,000/-	15.11.2025 ఉదయం 11.00 గంటల నుండి మ.1.00 గంటల వరకు	
2)	VE COMMERCIAL VEHICLES LTD, EICHER 6016N CWC AP39 UK 9996/2022	రూ.13,77,000/- + 18% GST / రూ.1,37,700/- / రూ.10,000/-		

URL: https://ebkray.in/baanknet.com/eauction-psb/x-login

[illegible] 9676858616 ... 9948226336.

తేదీ: 05.11.2025 సం/- అధీకృత అధికారి, భారతీయ స్టేట్ బ్యాంక్

గురుకులాలు.. అనారోగ్య నిలయాలు..!

- సీజనల్ వ్యాధులతో విద్యార్థులకు అవస్థలు
- వైద్య పరీక్షలు పర్యవేక్షించని జిల్లా అధికారులు

- ఆగస్టు నెలలో తోటపల్లిగూడూరు మండలం కోడూరు గురుకుల పాఠశాలలో నలుగురు విద్యార్థులు అస్వస్థతకు గురయ్యారు. జ్వరం, వాంతులు, చర్మ వ్యాధులతో ఇబ్బందులు పడ్డారు. నెల్లూరు ప్రభుత్వాసుపత్రికి తరలించి వైద్యసేవలందించారు.
- సెప్టెంబరు నెలలో ఆత్మకూరు బాలికల గురుకుల పాఠశాలలో మూడు రోజుల వ్యవధిలో 40 మందికి పైగా విద్యార్థినులు జ్వరాల బారిన పడ్డారు. మంత్రి ఆనం ఆదేశాలతో జేసీ తదితరులు పరిశీలించి.. పాఠశాల ఆవరణలో నీరు నిల్వ ఉన్న గుంతలు పూడ్చారు.

సెప్టెంబరు 13న ఆత్మకూరు గురుకుల పాఠశాలలో అస్వస్థతకు గురైన విద్యార్థినులు

న్యూస్‌టుడే, తోటపల్లిగూడూరు, కోవూరు

జిల్లాలో గురుకులాలు, వసతి గృహాల్లో నిత్యం వైద్య పరీక్షలు చేయాలని ఉన్నతాధికారులు ఆదేశిస్తున్నా క్షేత్రస్థాయిలో సరిగా అమలు కావడం లేదు. ఏదైనా ఘటన జరిగినపుడు మాత్రమే అధికారులు హడావుడి చేసి తరువాత మమ అనిపిస్తున్నారు. ఎనిమిది సాంఘిక సంక్షేమ శాఖ గురుకుల పాఠశాలల్లో 4800 మంది విద్యార్థులున్నారు. వీటితో పాటు బీసీ, మైనార్టీ గురుకుల పాఠశాలలున్నాయి. పలుచోట్ల సిబ్బంది నిర్లక్ష్యం, వైద్యుల పర్యవేక్షణ లేకపోవడం, పారిశుద్ధ్య లోపాలు తదితర కారణాలతో తరచూ ఇలాంటి సంఘటనలు జరుగుతున్నాయి. విద్యార్థుల ఆరోగ్య భద్రత ప్రశ్నార్థకంగా మారుతోంది. జ్వరం, కడుపునొప్పి, ఇతర అనారోగ్య, మానసిక సమస్యలు తలెత్తినపుడు సకాలంలో వైద్యం అందించడం లేదన్న విమర్శలున్నాయి. పీహెచ్‌సీలో వైద్యులు తమ పరిధిలోని గురుకుల పాఠశాలల్లో తరచూ సందర్శించి, వైద్య పరీక్షలు చేసి ఆరోగ్య పరిస్థితి సమీక్షించాలి. జిల్లా అధికారుల పర్యవేక్షణ లేక కొన్నిచోట్ల సరిగా జరగడం లేదు.

పరిసరాలు సరిగా లేక..

ట్యాంకుల క్లోరినేషన్ చేయకపోవడం, అపరిశుభ్రత, విద్యార్థుల సంఖ్యకు తగినట్లు సౌకర్యాలు లేకపోవడం వాతావరణంలో మార్పులు, వర్షాల నేపథ్యంలో జ్వరాలు ప్రబలుతున్నాయి. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక 16 రకాల వైద్య సామగ్రి అందజేసింది. వీటి ద్వారా ఎప్పటికప్పుడు వైద్య పరీక్షలు చేసే అవకాశముంది. అయినా విద్యార్థులు తరచూ అనారోగ్యం బారిన పడుతున్న సంఘటనలు చోటు చేసుకోవడం ఆందోళన కలిగిస్తోంది.

- జిల్లా వైద్యాధికారిణి సుజాత మాట్లాడుతూ... గురుకులాలు, ప్రభుత్వ పాఠశాలలు, వసతి గృహాల్లో ఆయా ప్రాంతాల పరిధిలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్య సిబ్బంది పరీక్షలు చేస్తున్నారన్నారు. సీజనల్ వ్యాధుల వ్యాప్తి నేపథ్యంలో పర్యవేక్షిస్తున్నామని, ఆరోగ్య సమస్యలు తలెత్తకుండా చర్యలు తీసుకుంటామన్నారు.

మహిళ అనుమానాస్పద మృతి

నెల్లూరు (నేర విభాగం), న్యూస్‌టుడే: ఖాళీ స్థలాల్లో గుర్తుతెలియని మహిళ అనుమానాస్పద స్థితిలో మృతి చెందిన వైనమిది. పోలీసుల కథనం మేరకు.. వనంతోపు సెంటరు ప్రాంతంలో శ్రీచైతన్య స్కూలు సమీపంలోని ఖాళీ స్థలంలో కల్వర్టులు, కాలువలకు ఉపయోగించే పైపుల మధ్య మహిళ మృతదేహం ఉన్నట్లు స్థానికులు గుర్తించి పోలీసులకు సమాచారం అందించారు. మృతురాలికి సుమారు 30 ఏళ్లు ఉంటాయి. ఎలాంటి ఆధారాలు లభ్యం కాలేదు. ఎర్రచీర ధరించి ఉంది. మృతదేహం పక్కనే వివాహ సమయంలో వరుడు ధరించే తలపాగా ఉంది. పూర్తిగా కుళ్లి దుర్గంధం వెదజల్లుతోంది. మృతి చెంది సుమారు నెల రోజులై ఉండవచ్చని పోలీసులు భావిస్తున్నారు. స్థానిక వీఆర్వో తేజ ఫిర్యాదు మేరకు అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ఆమె ఎవరు? ఇక్కడికి ఎందుకు వచ్చింది? ఆత్మహత్యా? హత్యా తదితర కోణాల్లో దర్యాప్తు చేస్తున్నారు. నగరంలో ఇటీవల నమోదైన అదృశ్యం కేసులపై ఆరా తీస్తున్నారు. సంఘటనా స్థలంతో పాటు సమీపంలోని సీసీ ఫుటేజీలను పరిశీలిస్తున్నారు. వివరాలు తెలిసిన వారు దర్గామిట్ట పోలీసుస్టేషన్‌లో తెలియజేయాలని ఇన్‌స్పెక్టర్ కల్యాణరాజు కోరారు.

మెట్లపై నుంచి పడి దుర్మరణం

నెల్లూరు (నేర విభాగం), న్యూస్‌టుడే: మెట్లపై నుంచి జారిపడి ఒకరు మృతి చెందిన ఘటనపై వేదాయపాలెం పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. పోలీసుల కథనం మేరకు. .నగరంలోని అరవిందనగర్‌కు చెందిన వెంకటసుబ్బారావు చంద్రికానగర్‌లో డెయిరీ ఫారం నిర్వహిస్తున్నారు. ఇందులో 15 చొప్పున గేదెలు, ఆవులు ఉన్నాయి. బిహార్ రాష్ట్రానికి చెందిన వకీల్‌కుమార్ (32), ప్రదీప్‌పాశవాన్, సుశాంత్‌కుమార్ అతని భార్య కాంచనకుమారి పని చేస్తూ అక్కడే ఉన్న భవనంలో ఉంటున్నారు. బుధవారం మధ్యాహ్నం వకీల్ కుమార్ మద్యం మత్తులో భోజనం తీసుకుని పైపోర్షన్‌కి వెళ్లేందుకు మెట్లు ఎక్కుతుండగా ప్రమాదవశాత్తు జారి కిందపడి మృతి చెందాడు. విషయం తెలుసుకున్న డెయిరీ యజమాని సంఘటనా స్థలానికి చేరుకున్నారు. మృతుడి కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. పోలీసులు కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నారు.

మధ్యాహ్న భోజన నిర్వాహకురాలి చేతివాటం

పొదలకూరు, న్యూస్‌టుడే: పొదలకూరు జడ్పీ బాలుర ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజన నిర్వాహకురాలు కోడి గుడ్లు, బియ్యం, చిక్కీలను ఇంటికి తీసుకెళుతుండగా స్థానికులు పట్టుకొని అధికారులకు ఫిర్యాదు చేశారు. సుమారు 300 మందికి పైగా విద్యార్థులు చదువుతున్న పాఠశాలలో నిర్వాహకురాలు చేతివాటం ప్రదర్శించడంపై స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రధానోపాధ్యాయుడు సెలవులో ఉండటంతో ఎంఈవోకు ఫిర్యాదు చేశారు. ఎంఈవో-2 శోభన్నాద్రి మాట్లాడుతూ విచారించి చర్యలు తీసుకొంటామని తెలిపారు.

EENADU Classifieds

TO LET

లాజిస్టిక్స్ సంస్థనందు పని చేయుటకు హెవీలైసెన్స్ కలిగిన డ్రైవర్లు కావలెను. [illegible]

నెల్లూరు మైపాడు రోడ్డు ... [illegible]

COMMERCIAL

Rooms Available for Rent at Mogarala Complex near Sunday Market. Contact Number 99890 47323, 98498 71543

JOBS

[illegible]

నెల్లూరు 80080 01790

మీ చిన్నారులకు పుట్టినరోజు శుభాకాంక్షలు ఈనాడు ద్వారా తెలపండి.

B&W : రూ. 600 Colour : రూ. 800

ప్రకటనలపై 5% GST వర్తించును

[illegible]

కావలి

• కావలి • ఉదయగిరి • కందుకూరు

మేమున్నాం.. మీకు తోడుగా!
(10 AM to 1 PM)
కావలి : 80080 51666, 91548 46698
కందుకూరు:70939 81624, ఉదయగిరి : 80085 73944

సమస్య: గుడ్లూరులోని మిట్టపాలెంలో విద్యుత్తు స్తంభం తీగల ఆధారంగా నిలిచి ప్రమాదకరంగా ఉంది. – భానుతేజ, స్థానికుడు
సమాధానం: పరిశీలించి సమస్యను పరిష్కరిస్తాం.– మధుబాబు, ఏఈ, గుడ్లూరు

? కావలి పట్టణంలోని వైకుంఠపురంలో పలు చోట్ల వీధిదీపాలు వెలగడం లేదు. రాత్రివేళల్లో ఇబ్బందులు పడుతున్నాం. – వీరయ్య, స్థానికుడు
✓ మరమ్మతులు చేయించి వెలిగేలా చూస్తాం. – సాయిరాం, డీఈఈ – న్యూస్‌టుడే,కావలి

? కందుకూరు పట్టణంలోని గుర్రంవారిపాలెం ప్రధాన వీధిలో స్తంభానికి ఉన్న వీధి దీపాలు వెలగడం లేదు. – నాగేశ్వరరావు, స్థానికుడు
✓ వెంటనే సిబ్బందిని పంపి వెలిగేలా చూస్తాం. – బాలాజీ, మున్సిపల్ ఏఈ – న్యూస్‌టుడే, కందుకూరు పట్టణం

? కావలి పట్టణ పరిధిలోని ముసునూరులో గిరిజన బాలికల గురుకులంలో వర్షం కురిసిన ప్పుడల్లా నీరు నిలుస్తోంది. చర్యలు తీసుకోవాలి. – ఎం.మాలకొండారెడ్డి
✓ త్వరలోనే నూతన భవన నిర్మాణం పూర్తికానుంది. తద్వారా శాశ్వత పరిష్కారం లభిస్తుంది. – సుజాత, గిరిజన వసతి గృహ సంక్షేమాధికారి – కావలి, న్యూస్‌టుడే

? కాకుటూరు పంచాయతీ పరిధిలోని చెర్లోపాలెంలో పలు వీధి దీపాలు వెలగడం లేదు. ఇబ్బందిగా ఉంటోంది. – కోటయ్య, స్థానికుడు
✓ విషయం నా దృష్టికి రాలేదు. సర్పంచితో మాట్లాడి దీపాలు వెలిగించేలా చర్యలు తీసుకుంటాను. – నాగదుర్గ, పంచాయతీ కార్యదర్శి, – న్యూస్‌టుడే, వలేటివారిపాలెం

ప్రజాభిప్రాయాలను నివేదిస్తాం

వలేటివారిపాలెం: పంచాయతీ విభజనపై సేకరించిన అభిప్రాయాలు ఉన్నతాధికారులకు నివేదిస్తామని ఎంపీడీవో శంకరరావు అన్నారు. పోలినేనిచెరువు పంచాయతీలోని గరుకుపాళేన్ని ప్రత్యేక పంచాయతీగా విభజించాలని పలువురు విన్నవించడంతో బుధవారం పోలినేని సచివాలయంలో సర్పంచి, పంచాయతీ కార్యదర్శి ఆధ్వర్యంలో గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా పాలక మండలి, గ్రామ ప్రజల అభిప్రాయాలు సేకరించారు. సర్పంచి సుబ్బరాజ్యం, ఈవోపీఆర్డీ వెంకటనారాయణ, కార్యదర్శి రవి, నాయకులు పాల్గొన్నారు.

ఆట.. భవితకు బాట

కందుకూరు పట్టణం, న్యూస్‌టుడే: వారంతా గ్రామీణ ప్రాంత విద్యార్థులు. టీఆర్ఆర్ ప్రభుత్వ కళాశాలలో చదువుతున్నారు. గెలవాలనే తపన, లక్ష్యంతో వివిధ క్రీడల్లో రాణిస్తూ రాష్ట్ర, జాతీయస్థాయిలో సత్తా చాటుతున్నారు. తమ భవితకు బంగారు బాట వేసుకుంటున్నారు. పోటీల్లో పతకాలు సాధిస్తూ తోటి విద్యార్థులకు స్ఫూర్తిగా నిలుస్తున్నారు. ఈనెల 9, 10,23 తేదీల్లో విశాఖపట్టణంలో జరగబోయే రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొనేందుకు సన్నద్ధమవుతున్నారు.

పోలీసు కావాలన్నది లక్ష్యం:

– చదలవాడ హేమంత్

కందుకూరు పట్టణానికి చెందిన హేమంత్.. బీసీఏ ద్వితీయ సంవత్సరం చదువుతున్నారు. బాస్కెట్‌బాల్ అంటే మక్కువ. అయిదేళ్ల నుంచి సాధన చేస్తూ నైపుణ్యం పెంచుకున్నాడు. జాతీయస్థాయి బాస్కెట్‌బాల్ ఛాంపియన్‌షిప్ 2025 పోటీల్లో పాల్గొని ప్రతిభచూపాడు. ఇటీవల స్కూల్‌గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఉమ్మడి ప్రకాశం జట్టుకు ఎంపికయ్యాడు. క్రీడా కోటాలో పోలీసు కావాలన్నది తన లక్ష్యంగా చెబుతున్నాడు.

భారత సైన్యంలో చేరాలని

- డి.రామదాసు

కందుకూరు మండలం ఓగూరుకు చెందిన డి.రామదాసు బీఎస్సీ ద్వితీయ సంవత్సరం చదువుతున్నాడు. బాస్కెట్‌బాల్‌లో ఇప్పటివరకు సౌత్‌జోన్, అంతర విశ్వవిద్యాలయం, సీనియర్ ఏపీ అంతర జిల్లాల ఛాంపియన్‌షిప్, అండర్-18, 19 పోటీల్లో పాల్గొన్నాడు. తాజాగా ఉమ్మడి ప్రకాశం జట్టుకు ఎంపికయ్యాడు. చదువుతోపాటు క్రీడల్లో రాణించి తద్వారా భారత సైన్యంలో చేరి దేశానికి సేవ చేయాలన్నదే లక్ష్యంగా చెబుతున్నారు.

క్రీడలతో మంచి గుర్తింపు:

– బి.చంద్రశేఖర్‌రెడ్డి

వాగుమడుగుకు చెందిన బి.చంద్రశేఖర్. టీఆర్ఆర్ జూనియర్ కళాశాలలో సీఈసీ మొదటి సంవత్సరం చదువుతున్నాడు. తోటి స్నేహితుల సూచనల మేరకు హ్యాండ్‌బాల్ క్రీడలో సాధన చేశాడు. ఇటీవల జరిగిన ఎంపికల్లో ఉమ్మడి ప్రకాశం జిల్లా జట్టుకు ఎంపికయ్యాడు. ఎనిమిదో తరగతి నుంచి ఇప్పటి వరకు అయిదుసార్లు రాష్ట్ర, ఒకసారి జాతీయస్థాయి పోటీల్లో ప్రాతినిధ్యం వహించాడు. క్రీడలతో ప్రత్యేక గుర్తింపు లభిస్తుందని, జాతీయస్థాయిలో రాణించడమే తన ధ్యేయమని చెబుతున్నాడు.

ఆర్యవైశ్యులకు అండగా కూటమి ప్రభుత్వం: ఎమ్మెల్యే

కందుకూరు పట్టణం, న్యూస్‌టుడే: ఆర్యవైశ్యులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా కూటమి ప్రభుత్వం అన్ని విధాలా అండగా ఉంటుందని ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు అన్నారు. పట్టణంలో ఆర్యవైశ్య ముఖ్య నాయకుడు మురారిశెట్టి శ్రీకాంత్ తన అనుచరులతో కలిసి బుధవారం తెదేపాలో చేరారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆర్యవైశ్య నాయకుల చేరికతో పట్టణంలో తెదేపా మరింత బలోపేతమైందన్నారు. పట్టణాభివృద్ధికి రూ.50కోట్లు ఇస్తామని సీఎం తెలిపారని ఇప్పటికే రూ.20కోట్లు మంజూరు చేశారన్నారు. కార్యక్రమంలో నాయకులు సింగయ్య, వీరాస్వామి, సుకుమార్, సుధీర్, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు. ● కందుకూరు నుంచి సింగరాయకొండకు రాత్రి బస్సు సర్వీసును ఎమ్మెల్యే జెండా ఊపి ప్రారంభించారు. ప్రజల అవసరాల దృష్ట్యా తిరిగి ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో డీఎం శ్రీనివాసులు, తెదేపా నాయకులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే ఇంటూరి, శ్రీకాంత్‌లను సన్మానిస్తున్న ఆర్యవైశ్యులు

చెక్క నగిషీ స్టాల్‌ను సందర్శించిన మంత్రి లోకేశ్

ఉదయగిరి: విజయవాడలో క్రాఫ్ట్ కౌన్సిల్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించిన ఎగ్జిబిషన్‌లో ఏర్పాటు చేసిన ఉదయగిరి చెక్క నగిషీ స్టాల్‌ను మంత్రి లోకేశ్ సందర్శించారు. వస్తువుల తయారీ విధానం గురించి నిర్వాహకుడు జాకీర్‌హుస్సేన్‌ను అడిగి తెలుసుకున్నారు. అన్నివిధాలా తోడ్పాటు ఇస్తామని మంత్రి చెప్పినట్లు జాకీర్ తెలిపారు.

నోటీసు
మహారాజశ్రీ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) కావలి కోర్టులో
O.S.No. 56 / 2020
పెనుమల్లి లావణ్య .. వాది
Vs.
శీలం సాయి .. ప్రతివాది
To,
శీలం సాయి, S/o. వెంకయ్య, 11-2-5A, తుమ్మలపెంట రోడ్డు, హరిజన హాస్టల్ వీధి, కావలి.
పై నంబరు దావాలో మీపై పరిహారము కోరుచూ దావా వేసినందున మీకేమైనా ఆక్షేపణలున్నా తేది. 01-12-2025న ఉదయం 10.30 గంటలకు మీరు ఖుద్దున గానీ, వకీలు ద్వారా గాని పై కోర్టులో హాజరై మీకుగల ఆధారాలతో పై కోర్టులో సమాధానము వేసి మనవి చేసుకోవలసినది. లేనియెడల సదరు విషయమై నీ పరోక్షమున తీర్మానించబడును.
షేక్ కాలేషా వలి
అడ్వకేట్, స్వయంపాకులవారి వీధి,
కావలి. Cell: 97398 32983

శిథిల భవనం.. విష సర్పాలకు ఆవాసం

బోగోలు పంచాయతీ యాదవపాలెం దళితవాడ మూడు రోడ్ల కూడలిలో కమ్యూనిటీ హాలు శిథిలమై ప్రమాదకరంగా ఉంది. పదేళ్ల కిందటే భవన తొలగింపునకు అధికారులు నిర్ణయించినా.. ఇప్పటి వరకు చర్యలు చేపట్టలేదు. దాంతో జనావాసాల మధ్య విషసర్పాలకు ఆవాసంగా మారింది. ఈ విషయమై పంచాయతీరాజ్ ఏఈ శ్రీనివాసులు మాట్లాడుతూ చర్యలు తీసుకుంటామన్నారు. – న్యూస్‌టుడే, బిట్రగుంట

అందమైన చిత్రం.. అందిన బహుమానం

కావలి, కందుకూరు పట్టణాల్లో పలు కళాశాలలు, పాఠశాలల్లో బుధవారం 'ఈనాడు' ఆధ్వర్యంలో ప్రతిభా పాటవ పోటీలు జరిగాయి. కళాశాల విద్యార్థులకు 'ప్రకృతి అందాలు', పాఠశాల విద్యార్థులకు 'మీకు ఇష్టమైన పండగ' అనే అంశాలపై చిత్రలేఖనం పోటీలు నిర్వహించారు.. ఉత్సాహంగా పాల్గొని ప్రతిభ చూపారు. – కావలి, కందుకూరు

కావలి పట్టణంలోని జనతాపేట వద్ద ఉన్న శ్రీనివాస జూనియర్ కళాశాలలో జరిగిన పోటీల్లో పి.అక్షయ, కె.వైష్ణవి, డి.రమ్యశ్రీలు.. ప్రథమ, ద్వితీయ, తృతీయస్థానాలు నిలిచారు. వీరికి ప్రిన్సిపల్ కృష్ణారావు బహుమతులు అందజేశారు.

విజేతలకు బహుమతులు అందజేస్తున్న ప్రిన్సిపల్ కృష్ణారావు తదితరులు

కావలి పట్టణంలోని క్రిస్టియన్ పేట ఆర్‌జెన్‌లో ఉన్న స్నేహ కళాశాలలో నిర్వహించిన పోటీల్లో కె.ఎలిజబెత్, పి.అక్షర, పి.హర్షిణి.. మొదటి మూడు స్థానాల్లో నిలిచారు. వీరికి అధ్యాపకులు షేక్ ఖాదర్‌వలి బహుమతులు అందజేశారు.

విజేతలతో అధ్యాపకులు

కందుకూరు పట్టణంలోని కోటారెడ్డినగర్‌లో ఉన్న శ్రీ చైతన్య టెక్నో పాఠశాలలో పోటీ జరగగా.. ఎస్.కె.నజీరత బసమ్, ఎన్.వెంకటజాహ్నవి, పి.సాత్విక్‌ఇర్ఫాన్ విజేతలుగా నిలిచారు. వీరికి పాఠశాల ప్రిన్సిపల్ సురేష్, డీన్ బ్రహ్మయ్య, ఇన్‌ఛార్జి శివయ్య బహుమతులు అందజేశారు.

బహుమతులు అందజేస్తున్న ఉపాధ్యాయులు

ప్రమాణం చేస్తున్న భాజపా నాయకులు

ప్రతి ఇంటా స్వదేశీ నినాదం

దగదర్తి, కావలి, న్యూస్‌టుడే: ఆత్మనిర్భర్ భారత్ కార్యక్రమంలో భాగంగా ప్రతి ఇంటా స్వదేశీ వస్తువులు వాడేలా ప్రోత్సహించాలని భాజపా జిల్లా కోశాధికారి సి.వి.సత్యం అన్నారు. బుధవారం దగదర్తిలో పర్యటించారు. మండల అధ్యక్షుడు శ్రీనివాసరావు, నాయకులు పాల్గొన్నారు. ● విదేశీ వస్తువుల నుంచి వీలైనంత దూరం ఉంటామని భాజపా కావలి నాయకులు ప్రమాణం చేశారు. పట్టణ అధ్యక్షులు కిరణ్ నాయకులు బ్రహ్మానందం, వెంకటసుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

కొండాపురం: మండల భాజపా నూతన కమిటీను ఎంపిక చేసినట్లు ఆ పార్టీ మండల అధ్యక్షుడు మహేష్ తెలిపారు. ఉపాధ్యక్షులుగా కృష్ణారావు, మాల్యాద్రి, ప్రధాన కార్యదర్శులు మధు, నాగబ్రహ్మాచారి, కార్యదర్శులు మాబాషా, కొండలరావులు తదితరులను ఎన్నుకున్నట్లు వివరించారు.

పోటీలతో ఆలోచన శక్తి మెరుగు

ఉదయగిరి: పోటీలతో విద్యార్థుల్లో ఆలోచన శక్తి మెరుగవుతుందని ఏఆర్ఆర్ ప్రభుత్వ జూనియర్ ప్రిన్సిపల్ శ్రీనివాసరావు, ఎన్ఎస్ఎస్ సమన్వయకర్త రమణయ్య అన్నారు. బుధవారం విద్యార్థులకు వ్యాసరచన, క్విజ్‌పోటీలు నిర్వహించారు.

వింజమూరు: స్థానిక బాలుర ఉన్నత పాఠశాలలో జన విజ్ఞానవేదిక ఆధ్వర్యంలో చెకుముకి పరీక్ష నిర్వహించారు. తొలి మూడు స్థానాలు సాధించిన వారికి ఎంఈవోలు రమేష్, మధుసూదనరెడ్డి బహుమతులు అందజేశారు. హెచ్‌ఎం మాలకొండయ్య, యూటీఎఫ్ నాయకులు పాల్గొన్నారు.

రోడ్డుకు మరమ్మతులు

కలిగిరి: పాపనముసిలిపాలెంలో గ్రావెల్ రోడ్డుకు పంచాయతీ పాలకులు మరమ్మతులు చేపట్టారు. ఇటీవల కురిసిన వర్షాలకు కుంగి దెబ్బతినడంతో రాకపోకలకు ఇబ్బందిగా మారింది. దీంతో యంత్రాల సాయంతో మట్టిని తెచ్చి పూడ్చామని పంచాయతీ కార్యదర్శి రవిచంద్ర తెలిపారు.

చేనేత కుటుంబాలకు సరకుల అందజేత

వింజమూరు: ఇటీవల తుపాను వల్ల నష్టపోయిన చేనేత కార్మిక కుటుంబాలకు బుధవారం వింజమూరులో అధికారులు నిత్యావసరాలు అందజేశారు. బియ్యం 50 కేజీలు, చక్కెర, పామాయిల్, ఉల్లిపాయలు, ఆలుగడ్డలు కిలో వంతున పంపిణీ చేశారు. ఈ సందర్భంగా తహసీల్దారు హమీద్ మాట్లాడుతూ 271 చేనేత కుటుంబాలకు ప్రభుత్వం నుంచి సాయం వచ్చిందన్నారు. మండలంలో అన్ని చోట్లా పంపిణీ చేస్తున్నామన్నారు.

నోటీసు
మహారాజశ్రీ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్), కావలి కోర్టులో
I.A.No. 78/2020
O.S.No. 56/2020
పెనుమల్లి లావణ్య ... పిటీషనరు / వాది
Vs.
శీలం సాయి ... రెస్పాండెంటు / ప్రతివాది
To, శీలం సాయి S/o. వెంకయ్య, 11-2-5A, తుమ్మలపెంట రోడ్డు, హరిజన హాస్టల్ రోడ్డు, కావలి.
మీయొక్క ఈ క్రింది షెడ్యూలు ఆస్తిపై Attachment before Judgement కోరుచూ Order 38 Rule 5 & 151 CPC ప్రకారం మీపై పిటిషన్ దాఖలు చేసినందున మీకేమైన ఆక్షేపణలున్న 01-12-2025 తేదీన ఉదయం 10 గంటలకు మీరు గాని వకీలు ద్వారా గాని పై కోర్టులో హాజరై కోర్టువారితో మనవి చేసుకోవలసినది. లేనియెడల సదరు విషయమై నీ పరోక్షమున విచారించి తీర్మానము చేయుదురని తెలియజేయడమైనది.
షెడ్యూలు : SPSR నెల్లూరు జిల్లా రిజిస్ట్రేషన్, కావలి సబ్ రిజిస్ట్రేషన్, కావలి Bit-I, సర్వే నెంబరు 1964, 11వ వార్డు, తుమ్మలపెంట రోడ్డు దక్షిణం, డోరు నెంబర్ 17-2-5A, 2వ షాపురూము తూర్పువైపున మరియు గోడౌన్, అసెస్‌మెంట్ నెంబరు 1030017324నకు హద్దులు. **తూర్పు:** సన్నిబోయిన రమేష్ మొదటి అంతస్తు షాపురూమునకు ప్రతివాది షాపు, షాపురూముకు మధ్యగల జాయింట్ గోడ, **పడమర:** జమ్ము యలమందయ్య గ్రౌండ్‌ఫ్లోర్‌నకు మొదటి అంతస్తు షాపురూముకు మధ్య గోడ, **ఉత్తరం:** తుమ్మలపెంట రోడ్డు, **దక్షిణం:** సయ్యద్ రహిమాన్ బీబీనకు ప్రతివాది షాపురూముకు మధ్య ప్రహరీగోడ.
షేక్ కాలేషావలి, అడ్వకేటు, కావలి.
Cell: 97398 32983.

ఎటు చూసినా గోతులే!

ఇది పట్టణంలోని ముసునూరులో ట్రంకు రోడ్డు దుస్థితి. జాతీయ రహదారి నుంచి ఈ మార్గం మీదుగా పట్టణంలోకి రావాలంటే ప్రమాదకరంగా మారింది. వాహనదారులు తరచూ ప్రమాదాలకు గురవుతున్నారు. ఈ విషయమై ర.భ కావలి ఏఈ గుండాల భరత్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ వరద నష్టం నిధులు రూ.40 లక్షల వరకు రావచ్చన్నారు. వాటితో ఈ మరమ్మతులు చేస్తామన్నారు. – న్యూస్‌టుడే, కావలి

ప్రమాదకరంగా విద్యుత్తు తీగలు

మండలంలోని కంచరగుంటలో విద్యుత్తు తీగలు కిందకు వేలాడుతూ ప్రమాదకరంగా ఉన్నాయి. ఈ మార్గంలో పొలాలకు వెళ్లే పశువులు, పశుగ్రాసం తెచ్చుకునే ట్రాక్టర్లకు తగిలే అవకాశం ఉంది. వీటిని సరిచేయాలని గ్రామస్థులు కోరుతున్నారు. – న్యూస్‌టుడే, కందుకూరు

మైదానం కాదిది.. మురుగే

ఇది మైదానం కాదు. బీసీ కాలనీ నుంచి ఎస్సీ కాలనీ మార్గంలో ఉన్న నీటి గుంత. ఇటీవల కురిసిన వర్షాలకు నిండడంతో పాచి పట్టి ఇలా కనిపిస్తోంది. దుర్వాసన వెదజల్లడంతోపాటు దోమలు పెరుగుతున్నాయి. బ్లీచింగ్ పొడి చల్లించి దోమలు పెరగకుండా చర్యలు తీసుకుంటామని కార్యదర్శి నరేశ్ తెలిపారు. – న్యూస్‌టుడే, గుడ్లూరు

దోమల జోరు.. పట్టించుకోరూ!

మండలంలోని సున్నపుబట్టి బాలకృష్ణానగర్‌లో బోరు వద్ద మురుగునీరు నిలిచి దుర్వాసన వెదజల్లుతోంది. నీటి కోసం అక్కడకు వెళ్లి దుర్వాసనతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. దీంతో దోమలు చేరడంతో చుట్టుపక్కల వారు నిద్ర లేని రాత్రులు గడుపుతున్నారు. – న్యూస్‌టుడే, దగదర్తి

నగదు మోసంపై కేసు నమోదు

కావలి, న్యూస్‌టుడే: స్థలం కొనుగోలు చేసేందుకు నమ్మి నగదు అందజేస్తే.. మోసం చేశారంటూ ఓ వ్యక్తి ఫిర్యాదు చేయడంతో బుధవారం కావలి ఒకటో పట్టణ పోలీసులు కేసు నమోదు చేశారు. ఆ వివరాల మేరకు.. పాతూరుకు చెందిన బైనబోయిన బ్రహ్మయ్య వరంగల్‌లో భవన నిర్మాణమేస్త్రీగా పని చేస్తున్నారు. సొంత ఊరిలో స్థలం కొనుగోలు చేసేందుకు నిర్ణయించుకున్నారు. బంధువైన మధుసూదనరావును నమ్మి పలు విడతలుగా రూ.8లక్షల వరకు నగదు అందజేశారు. కానీ స్థలానికి సంబంధించి రిజిస్ట్రేషన్ చేయడానికి వెనుకడుగు వేస్తుండటంతో ఇచ్చిన నగదును తిరిగి ఇవ్వాలని కోరారు. దాంతో మధుసూదనరావుతోపాటు మరో అయిదుగురు దాడి చేశారంటూ ఫిర్యాదు చేయడంతో పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు నిర్వహిస్తున్నారు.

అనారోగ్యంతో ఆత్మహత్య

కందుకూరు గ్రామీణం, న్యూస్‌టుడే: అనారోగ్య కారణాలతో వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న సంఘటన ఇది. స్థానికులు, బంధువుల వివరాల మేరకు మాచవరంరెడ్డిపాలేనికి చెందిన కె.అయ్యల్‌రెడ్డి(48) కొంతకాలంగా తల్లితోపాటు ఉంటున్నారు. గతంలో గ్రామంలోనే కోళ్లఫారం నిర్వహించారు. ఈ క్రమంలో అనారోగ్యానికి గురికాగా.. బుధవారం ఉదయం ఇంటి సమీపంలోని కోళ్లఫారంలో ఉరివేసుకుని మృతి చెందారు. ఎలాంటి ఫిర్యాదు రాలేదని గ్రామీణ ఎస్సై బాల మహేంద్రనాయక్ తెలిపారు.

యువతి అదృశ్యం

కావలి, న్యూస్‌టుడే: యువతి అదృశ్యం కావడంపై బుధవారం పోలీసులు కేసు నమోదు చేశారు. మండలంలోని ఓ గ్రామానికి చెందిన ఆమె పట్టణంలో ప్రభుత్వ ఉద్యోగినిగా పనిచేస్తున్నారు. గత రెండు రోజులుగా కనిపించకపోవడంతో యువతి తండ్రి పోలీసులకు ఫిర్యాదు చేశారు. గ్రామీణస్టేషన్ ఎస్సై తిరుమలరెడ్డి కేసు దర్యాప్తు చేస్తున్నారు.

కందుకూరుపట్టణం: సోమేశ్వరాలయంలో.. రామలింగేశ్వరస్వామి ఆలయంలో భ్రమరాంబ దేవి.. తుమ్మలపెంట సముద్ర తీరంలో భక్తులు

సీతారామపురం: సిద్ధేశ్వరంలో పరమశివుడు

వైభవం.. కార్తిక పౌర్ణమి దీపోత్సవం

కార్తిక పౌర్ణమి సందర్భంగా బుధవారం శివాలయాలన్నీ భక్తులతో కిక్కిరిశాయి. శివనామ స్మరణతో మార్మోగాయి. స్వామి అమ్మవార్లను దర్శించుకుని అభిషేకాలు నిర్వహించారు. మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్ని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం దీపాలు వెలిగించారు. పలు చోట్ల అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. కందుకూరు పట్టణంలోని అయ్యప్ప స్వామి ఆలయంలో ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు, అల్లూరు మండలంలోని ఇస్కపల్లిలోని శివాలయంలో ఎమ్మెల్సీ బీద రవిచంద్ర దంపతులు ప్రత్యేక పూజలు చేశారు. – కావలి, ఉదయగిరి, కందుకూరు న్యూస్‌టుడే బృందం

బిట్రగుంట: దీపకాంతుల్లో శివలింగ రూపం.. వింజమూరులో.. కావలిలో పూజలు చేస్తున్న భక్తులు

చెరువు కట్టలు అధ్వానం.. మనుగడ ప్రశ్నార్థకం

న్యూస్‌టుడే, జలదంకి

మొంథా తుపాను ప్రభావంతో కురిసిన భారీ వర్షాలకు వరద పోటెత్తడంతో పలు చెరువులు ప్రమాదకరంగా దర్శనమిస్తున్నాయి. కట్టలు కోతకు గురయ్యాయి. వాటి మనుగడ ప్రశ్నార్థకంగా మారింది. అధికారులు, పాలకుల పర్యవేక్షణ కరవవడంతో ఏటా గండ్లు పడుతున్నాయి. విలువైన సాగు జలాలు వృథా అవుతున్నాయి. జలదంకి మండలంలో 26 చెరువులుండగా.. గత ఐదేళ్ల వైకాపా ప్రభుత్వంలో పూడికతీత, కట్టలకు మరమ్మతులు, కలుజులు, తూముల గేట్ల నిర్వహణ వంటి పనులు చేపట్టిన దాఖలాలు లేవు. ఏడాదిన్నరగా అధికారంలో ఉన్న కూటమి ప్రభుత్వంలోనూ పట్టించుకోకపోవడంతో బలహీనంగా మారాయి. ఇటీవల కురిసిన భారీ వర్షాలకు నిండుకుండలా మారాయి. ఏ మాత్రం ఆదమరిచినా గండ్లు పడే ప్రమాదం ఉంది.

ప్రమాదకరంగా..

సుమారు రెండు వేల ఎకరాలకుపైగా సాగునీరు సరఫరా చేసే జలదంకి పెద్ద చెరువు రెండో నంబరు తూము వద్ద, కావలి జాతీయ రహదారి సమీపంలో కట్ట కోతకు గురైంది. ఒకటో నంబరు తూము వద్ద బీటలు వారింది. ఇటీవల టంకంవారిపాలెం చెరువుకు గండి పడటంతో రైతులు ఇబ్బందులు పడ్డారు. ఈశాన్య రుతుపవనాల ప్రభావంతో భారీ వర్షాలు కురిస్తే.. మరింత ప్రమాదం ఉంటుందని వాపోతున్నారు. ప్రస్తుతం రబీ సీజన్‌లో సాగు చేపట్టేందుకు సిద్ధమయ్యారు. ఈ తరుణంలో జిల్లా అధికారులు స్పందించి మరమ్మతులపై దృష్టి పెట్టాలని కోరుతున్నారు. జలవనరుల శాఖ ఏఈ మాల్యాద్రి మాట్లాడుతూ సాగునీటి సంఘం పాలక వర్గ సభ్యులతో మాట్లాడి ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకుంటామన్నారు.

తూముకు గండి..

కలిగిరి: క్రాకుటూరు చెరువు తూము దగ్గర బుధవారం గండి పడింది. రైతులు అప్రమత్తమై వరిగడ్డి, ఇసుక బస్తాలతో గండి పూడ్చేందుకు చేసిన ప్రయత్నాలు ఫలించలేదు. జలవనరులశాఖ డీఈ రామారావు, ఏఈ రోజ్‌మేరీ పరిశీలించారు. తూము మరమ్మతులకు గురయిందని, కొత్త తూము నిర్మాణానికి ప్రతిపాదనలు పంపినప్పటికీ నిధులు మంజూరు కాలేదన్నారు. గురువారం రింగ్‌బండ్ వేయించి, నీరు వృథా ఎక్కడ నుంచి జరుగుతుందో తెలుసుకుని మరమ్మతులు జరిపిస్తామన్నారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు రానివ్వమన్నారు.

క్రాకుటూరు చెరువు తూము నుంచి వృథాగా పోతున్న నీరు

స్వదేశాగమన శుభాకాంక్షలు

శ్రీ కట్టా వెంకటేశ్వర్లు గారు ఫ్యామిలి
కొత్తూరు గ్రామం, కలిగిరి మండలం
మా బావగారైన శ్రీ కట్టా వెంకటేశ్వర్లు గారు అమెరికా పర్యటన ముగించుకొని నేడు స్వదేశానికి విచ్చేయుచున్న శుభ సందర్భంగా వారికి ఇవే మా హృదయపూర్వక స్వదేశాగమన శుభాకాంక్షలు.
మీ
పొన్నగంటి శ్రీనివాసరావు (BMR గార్డెన్స్), అయ్యప్పరెడ్డిపాళెం
నాగమల్లేశ్వరి, ప్రవీణ్
తాటికొండ జగన్‌మోహన్‌రావు
రాయల బాలకృష్ణ
కర్నాటి ప్రభాకర్

స్వదేశాగమన శుభాకాంక్షలు

శ్రీ కట్టా వెంకటేశ్వర్లు గారు ఫ్యామిలి
కొత్తూరు గ్రామం, కలిగిరి మండలం
ఎల్లప్పుడు మా శ్రేయస్సు కోరుకునే మా ఆత్మీయ శ్రేయోభిలాషులు శ్రీ కట్టా వెంకటేశ్వర్లు గారు అమెరికా పర్యటన ముగించుకొని నేడు స్వదేశానికి విచ్చేయుచున్న శుభ సందర్భంగా వారికి ఇవే మా హృదయపూర్వక స్వదేశాగమన శుభాకాంక్షలు.
మీ.. చేరెడ్డి సుబ్బారెడ్డి, లెక్కల రాంబాబు, సందిరెడ్డి మహేశ్వరరావు, కేతినేని శ్రీనివాసరావు, బెజవాడ రమేష్, వడ్డవల్లి శ్రీనివాసరావు (వాసు), అత్తింటి శ్రీనివాసులు

(c) eenadu

సమాజ హితానికి సాంకేతికత తోడు

వెంకటాచలం, న్యూస్‌టుడే: సాంకేతికతను సమాజానికి మేలు చేసే విధంగా ఉపయోగించాలని వీసీఎస్‌యూ వీసీ అల్లం శ్రీనివాసరావు సూచించారు. విశ్వవిద్యాలయంలో బుధవారం యాంటీ ర్యాగింగ్, సైబర్ క్రైం నివారణ తదితర అంశాలపై విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. వీసీ మాట్లాడుతూ.. ర్యాగింగ్, సైబర్ నేరాలు, డ్రగ్స్ వాడకం వంటి ప్రమాదకర చర్యలు వ్యక్తిగత జీవితాలతో పాటు సమాజ భద్రతను కూడా దెబ్బతీస్తాయని ఆందోళన వ్యక్తం చేశారు. మహిళా పోలీస్ స్టేషన్ సీఐ సుబ్బారావు మాట్లాడుతూ.. సామాజిక మాధ్యమాల్లో వ్యక్తిగత వివరాలు పంచుకునే ముందు విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలని, సైబర్ నేరాలు పెరుగుతున్న నేపథ్యంలో జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

కోవూరు

• కోవూరు • సర్వేపల్లి • ఆత్మకూరు

సర్వేల్లో పురోగతి పరిశీలన

సైదాపురం, న్యూస్‌టుడే: మండల పరిధిలోని చాగణం, రాజుపాలెం, పోతేగుంట సచివాలయాల్లో ఎంపీడీవో రామ్మోహన్‌రెడ్డి బుధవారం పరిశీలించారు. ఆయా సచివాలయాల పరిధిలో జరుగుతున్న వివిధ సర్వేల్లో పురోగతిపై ఆయన సిబ్బందితో చర్చించారు. పరిశీలనలో ఆయనతో పాటు ఆయా సచివాలయాల సిబ్బంది పాల్గొన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా!

(10 AM to 1 PM) కోవూరు :79950 67034, సర్వేపల్లి : 80085 73980, ఆత్మకూరు: 8008573949

సమస్య: పొదలకూరు పట్టణంలోని సంగం రహదారికి ఇరువైపులా చెత్త వేయడంతో వాహనాల రాకపోకలతో ఇబ్బందులు పడుతున్నారు. ముఖ్యంగా తాగిపడేసిన కొబ్బరి బొండాలతో ప్రమాదాలు జరుగుతున్నాయి. చెత్తవేయకుండా చర్యలు తీసుకోవాలి. – చంద్రశేఖర్, స్థానికుడు

సమాధానం : సమస్య పరిశీలించి చర్యలు తీసుకుంటాం. చెత్తను తొలగిస్తాం. – యశ్వంత్‌సింగ్, పంచాయతీ కార్యదర్శి

? మర్రిపాడు మిక్స్‌డ్ కాలనీలో పలు వీధులకు సీసీ రోడ్లు నిర్మించకపోవడంతో మట్టి రోడ్లతో ఇబ్బంది పడుతున్నాం. – సురేష్

✓ పరిశీలించి ఈసారి వచ్చే నిధులతో సీసీ రోడ్లు నిర్మిస్తాం.– నాగేశ్వర ప్రసాద్, ఎంపీడీవో

? సంగం మండలం తరుణవాయి గ్రామంలోని జడ్పీ ఉన్నత పాఠశాల రక్షణ గోడ పలుచోట్ల ధ్వంసం కావడంతో ప్రమాదకరంగా ఉంది. – కృష్ణయ్య, తరుణవాయి.

✓ పరిశీలించి మరమ్మతులకు ప్రతిపాదిస్తాం. – బి.మల్లయ్య, ఎంఈవో

? తోటపల్లిగూడూరు మండలం కాకుపల్లి ప్రధాన రోడ్డు మార్గంలో రావూరివారికండ్రిగ సమీపంలో మలుపు ప్రమాదకరంగా మారింది. కాలువకు గోడలు లేకపోవడంతో మలుపుతో ఏమాత్రం అజాగ్రత్తగా ఉన్నా ప్రమాదం తప్పదు. . –శ్రీనివాసులు

✓ పరిశీలించి రోడ్డు మలుపు వద్ద సూచిక బోర్డులు ఏర్పాటు చేస్తాం. కాలువపై గోడలు నిర్మించేందుకు చర్యలు తీసుకుంటాం. – రమేశ్, పంచాయతీరాజ్ ఏఈ

? తోటపల్లిగూడూరు మండలం కోడూరు పంచాయతీ కార్యాలయం వద్ద మంచినీటి బోరు నిరుపయోగంగా మారింది. మరమ్మతులు చేయించి వినియోగంలోకి తీసుకురావాలి. –సుబ్రహ్మణ్యం, స్థానికుడు

✓ పరిశీలించి మరమ్మతులకు చర్యలు తీసుకుంటాం.–పెంచలయ్య, పంచాయతీ కార్యదర్శి

? పొదలకూరు రూరల్ పరిధిలోని పార్లపల్లి గ్రామ సమీపంలోని మలుపు ప్రమాదకరంగా ఉంది. సూచిక లేకపోవడంతో ప్రమాదాలు జరుగుతున్నాయి.– మీరావలి, గ్రామస్థుడు.

✓ పరిశీలించి ఏర్పాటు చేస్తాం. – శ్రీనివాసులు, ఆర్అండ్‌బి ఏఈ

? అనంతసాగరం మండలం మేకవారిపల్లిలో విద్యుత్తు దీపాలు సక్రమంగా వెలగడం లేదు. రాత్రివేళల్లో సంచరించాలంటే భయంగా ఉంది. –మల్లికార్జున, గ్రామస్థుడు

✓ పరిశీలించి ఏర్పాటు చేస్తాం. – రమణరావు, పంచాయతీ కార్యదర్శి

బొమ్మలు గీసి.. బహుమతులు పొంది

మనుబోలు: విజేతలతో కళాశాల ప్రిన్సిపల్ లావణ్య లత

బుచ్చిలో విజేతలకు బహుమతులిస్తున్న ప్రిన్సిపల్, అధ్యాపకులు

మనుబోలు, బుచ్చిరెడ్డిపాలెం న్యూస్‌టుడే: మనుబోలు, బుచ్చిరెడ్డిపాలెంలో 'ఈనాడు' ఆధ్వర్యంలో ప్రతిభా పాటవ పోటీలు జరిగాయి. విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

● మనుబోలులోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 'ప్రకృతి అందాలు' అనే అంశంపై చిత్రలేఖన పోటీల్లో కె.బాలాజీ (ప్రథమ), ఎన్. భవాని(ద్వితీయ), పి. అనంత్ మనోజ్(తృతీయ) స్థానాల్లో నిలిచారు. కళాశాల ప్రిన్సిపల్ లావణ్యలత చేతుల మీదుగా విజేతలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

● బుచ్చిరెడ్డిపాలెం పురపాలక పరిధిలో డీవీఎస్ఆర్ ఉన్నత పాఠశాలలో 'మీకు ఇష్టమైన పండగ' అనే అంశంపై జరిగిన పోటీల్లో చంద్రకుమార్(ప్రథమ), షాలిని (ద్వితీయ), లోకేశ్ (తృతీయ) స్థానాల్లో నిలిచి ప్రతిభ చూపారు. వీరికి ఇన్‌ఛార్జి హెచ్‌ఎం శ్రీనివాసరావు, హిందీ ఉపాధ్యాయిని పార్వతి అందజేశారు.

మృత్యు మార్గం..!

ఏర్పేడు-నకిరేకల్ జాతీయ రహదారిపై తరచూ ప్రమాదాలు

● మార్చి నెలలో అనంతసాగరానికి చెందిన యువకుడు ఏసీ మరమ్మతులు చేసేందుకు గోవిందంపల్లికి ద్విచక్ర వాహనంపై వెళ్లారు. పాతాళపల్లి జాతీయ రహదారి సమీపంలో మరో ద్విచక్రవాహనం వేగంగా ఢీకొనడంతో అక్కడికక్కడే మృతి చెందారు, మరో ద్విచక్ర వాహనదారుడికి తీవ్ర గాయాలయ్యాయి.

● ఆక్టోబరులో వివాహ శుభకార్యానికి ప్రొద్దుటూరు నుంచి పెంచలకోనకు కుటుంబ సభ్యులతో కారులో వస్తుండగా ఉప్పలపాడు జాతీయ రహదారి వద్ద ఆగి ఉన్న లారీని ఢీకొంది. ప్రమాదంలో పెళ్లి కుమారుడి తండ్రి, మరో బంధువు అక్కడికక్కడే మృతి చెందగా మరో ముగ్గురికి తీవ్ర గాయాలయ్యాయి.

న్యూస్‌టుడే, అనంతసాగరం

నిత్యం వందలాది వాహనాల రాకపోకలు, చోదకుల నిర్లక్ష్యం, అతివేగం, ప్రమాదకర మలుపులు ఉండడంతో జాతీయ రహదారిపై నకిరేకల్-ఏర్పేడు జాతీయ రహదారి తరచూ ప్రమాదాలతో రక్తసిక్తమవుతోంది. ఉప్పలపాడు, వెంకటరెడ్డిపల్లి, కల్లూరు గ్రామాల కూడళ్ల వద్ద ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నాయి. సర్వీసు రోడ్డు నుంచి జాతీయ రహదారిని దాటే క్రమంలో నియంత్రణ చర్యలు చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు. రద్దీగా ఉన్న ప్రదేశాల్లో రోడ్డు ఓవర్ బ్రిడ్జిలను ఏర్పాటు చేయడంతో ప్రమాదాలకు అడ్డుకట్ట వేయొచ్చని పలువురు అభిప్రాయపడుతున్నారు. హెచ్చరిక బోర్డులపై రేడియం స్టిక్కర్లు ఏర్పాటు చేసే రాత్రివేళల్లో ప్రమాదాలు నిరోధించవచ్చు. వాహనదారులు మద్యం తాగి వాహనాలు నడపడం, సెల్‌ఫోన్, ట్రిపుల్ డ్రైవింగ్, అతి వేగంతో ప్రమాదాలు జరుగుతున్నాయని. పోలీసులు, రవాణాశాఖ అధికారులు నిత్యం రాత్రి వేళల్లో జాతీయ రహదారుల్లో తనిఖీలు చేపట్టడం ద్వారా ప్రమాదాలను నియంత్రించవచ్చని పలువురు విన్నవిస్తున్నారు. ● ఆత్మకూరు ఎంవీఐ రాములు మాట్లాడుతూ.. ప్రధాన రహదారుల్లో నిత్యం తనిఖీలు నిర్వహిస్తూ జరిమానాలు విధిస్తున్నామని, వాహనదారులకు హెచ్చరికలు జారీ చేస్తున్నామని, నిబంధనలు అతిక్రమించిన వారి వాహనాలను సీజ్ చేస్తున్నామన్నారు. శిరస్త్రాణం లేకుండా వాహనాన్ని నడిపే సమయంలో ప్రమాదం చోటు చేసుకుంటే తలకు దెబ్బ తగలడంతో ఎక్కువ శాతం మృత్యువాత పడుతున్నారని పేర్కొన్నారు.

ఆగి ఉన్న లారీని ఢీకొనడంతో ధ్వంసమైన కారు

ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయం

కోవూరు, న్యూస్‌టుడే: ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తుందని ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి అన్నారు. కోవూరు మండలం గుమ్మళ్లదిబ్బలో ఇటీవల వర్షాలకు నష్టపోయిన 163 చేనేత కుటుంబాలకు ఒక్కో కుటుంబానికి 50 కేజీల బియ్యం, నూనె, ఉల్లిపాయలు, కందిపప్పు, బంగాళాదుంపలు, చక్కెర కిలో చొప్పున బుధవారం అందజేశారు. ఆమె మాట్లాడుతూ రాజకీయమంటే విమర్శలు చేయడం కాదని, ప్రజలు ఇప్పటికే బుద్ధి చెప్పారని వారు మారలేదని విమర్శించారు. హ్యాండ్‌లూమ్ డీడీ బాలసుబ్రహ్మణ్యం, ఏడీ వరప్రసాద్, సుధాకర రెడ్డి, రాజగోపాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

చేనేతలకు సరకులు అందజేస్తున్న ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి

కార్తిక దీపం.. దేదీప్య మానం

మనుబోలులో విశ్వేశ్వరుడు

కోవూరు, సర్వేపల్లి, ఆత్మకూరు, వెంకటగిరి బృందం, న్యూస్‌టుడే: కార్తిక పౌర్ణమి పురస్కరించుకొని బుధవారం శివనామస్మరణతో శివాలయాలు మార్మోగాయి. కోవూరు, సర్వేపల్లి, ఆత్మకూరు, వెంకటగిరి నియోజకవర్గాల్లో పలు గ్రామాల్లో భక్తిశ్రద్ధలతో మహిళలు కార్తిక దీపాలు వెలిగించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ● మనుబోలు, బద్దెవోలు, పిడూరు, మడమనూరు, కట్టువపల్లి, కొలనుకుదురు శివాలయాల్లో బద్దెవోలు రోడ్డు సమీపంలోని సంగమేశ్వరాలయంలో దేవతామూర్తులు ప్రత్యేకాలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు.● సంగంలోని కామాక్షిదేవి సమేత సంగమేశ్వరాలయానికి వేకువజాము నుంచే భక్తులు పోటెత్తారు. ●కాటేపల్లి సముద్రతీరం భక్తులతో రద్దీగా మారింది. భక్తులు పెద్దసంఖ్యలో చేరుకొని దీపాలు వెలిగించారు. నార్తురాజపాళెంలో శ్రీవెంకటేశ్వర ఇంజినీరింగ్ కళాశాలలో ప్రదర్శన ఆకట్టుకుంది. ● సోమశిలలోని సోమేశ్వరాలయంలో రుద్రాభిషేకాలు నిర్వహించారు. ● విడవలూరు మండలం తుమ్మగుంటలో గురునాథస్వామి(అయ్యప్పస్వామి) దేవస్థానంలో భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ● పొదలకూరు శివాలయం, సైదాపురం సమీపంలోని సిద్ధలకొండ క్షేత్రంలో, కోటితీర్థంలోని కోటేశ్వర స్వామి సన్నిధికి భక్తులు తరలి వచ్చారు. ● పెంచలకోనలో ఏకోత్తర సహస్ర కలశాభిషేకం, రాత్రి శ్రీవారి ఆలయంతో కృతిక దీపోత్సవం తదితర వేడుకలు వైభవంగా నిర్వహించారు.

మైపాడు శివాలయంలో..

మైపాడు తీరంలో..

సంగంలోని సంగమేశ్వరాలయంలో

కాటేపల్లి తీరంలో...

చేజర్లలో...

పెంచలకోనలో..

ఆలయ అభివృద్ధికి సహకారం

కలశం తీసుకొస్తున్న సోమిరెడ్డి

వెంకటాచలం, న్యూస్‌టుడే: వెంకటాచలం సమీపంలోని అడవిలో శివాలయం అభివృద్ధికి తమ వంతు సహకారం అందిస్తానని సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి తెలిపారు. కార్తిక పౌర్ణమి సందర్భంగా బుధవారం ఆలయాన్ని దర్శించుకున్న ఆయన కలశం ఊరేగింపులో పాల్గొని అభిషేకం చేశారు. అనంతరం మాట్లాడుతూ.. 2.5 ఎకరాల అటవీ భూమికి ప్రత్యామ్నాయంగా రెండింతల విస్తీర్ణం భూమిని ఇచ్చేందుకు ప్రతిపాదనలు పంపినట్లు వెల్లడించారు. ఒక వైపు శివాలయం, మరొక వైపు నగరవనంతో ఈ ప్రాంతం మంచి క్షేత్రంగా నిలుస్తుందని చెప్పారు.

చేనేతలకు సామగ్రి పంపిణీ

పొదలకూరు, న్యూస్‌టుడే : ఇటీవల కురిసిన భారీ వర్షాలకు చేనేత మగ్గం గుంతల్లోకి నీరు చేరి పనిలేక ఇబ్బందులు పడుతున్న కార్మికులకు బుధవారం ప్రభుత్వం అందించిన బియ్యం, సరకులను అందించారు. తెదేపా నాయకులు మల్లికార్జున్‌నాయుడు, బక్కయ్య నాయుడు తదితరులు పాల్గొన్నారు.

యూరియా పంపిణీ

పొదలకూరు: రైతులందరికి యూరియా పంపిణీ చేస్తున్నామని తెలుగుదేశంపార్టీ సీనియర్ నాయకులు ప్రభాకర్‌రెడ్డి అన్నారు. బుధవారం పొదలకూరు మండలం మరుపూరు గ్రామంలోని రైతు సేవాకేంద్రంలో ఉన్న యూరియా నిల్వల్లో ఎకరానికి మూడు బస్తాల వంతున పంపిణీ చేశామన్నారు.

పర్యాటకుల అవస్థలు

తోటపల్లిగూడూరు మండలం కోడూరు బీచ్‌కు వెళ్లేందుకు బకింగ్‌హాం కాలువపై వంతెన అస్తవ్యస్తంగా మారింది. ఇటీవల కురిసిన భారీ వర్షాలకు గుంతలు పడి రాకపోకలకు ఇబ్బందులు ఎదురవుతున్నాయి. నిత్యం వందల సంఖ్యలో వాహనాలు తిరిగే ప్రాంతంలో తాత్కాలికంగా వంతెన ఏర్పాటు చేశారు. అధికారులు స్పందించి శాశ్వత పరిష్కారం చూపాలని స్థానికులతో పాటు పర్యాటకులు కోరుతున్నారు. – న్యూస్‌టుడే, తోటపల్లిగూడూరు

సాగునీరు ప్రవహించేదెలా..

కనుచూపు మేరలో పచ్చని పైరులా కనిపిస్తున్న ఈ దృశ్యం పొలం మాత్రం కాదు. పొదలకూరు నుంచి చిట్టేపల్లి వెళ్లే మార్గంలో ఉన్న చెరువు పూర్తిగా గుర్రపు డెక్కతో నిండిపోయింది. ఎక్కడా నీరు కనిపించని పరిస్థితి దాపరించింది. పశువులు నీటి కోసం దిగినప్పుడు చిక్కుకుపోతున్నాయని, ఇబ్బందులు పడుతున్నామని పశుపోషకులు చెబుతున్నారు. గుర్రపు డెక్కను తొలగించాలని విన్నవిస్తున్నారు. – న్యూస్‌టుడే, పొదలకూరు రూరల్

చేతిపంపు నిరుపయోగం

కోవూరు పట్టణంలోని గ్రంథాలయం వద్ద ఉన్న చేతిపంపు నిరుపయోగంగా ఉంది. విద్యుత్తు లేని సమయాల్లో నీరందక అవస్థలు పడుతున్నామని స్థానికులు చెబుతున్నారు. చేతిపంపు బాగుచేసి వినియోగంలోకి తీసుకురావాలని పలువురు కోరుతున్నారు.– న్యూస్‌టుడే, కోవూరు

గుంత..చింత

పొదలకూరులోని రమణారెడ్డి కాలనీ మొదటి వీధిలో పంచాయతీ నీరు విడుదల కోసం ఏర్పాటు చేసిన వాల్వ్ గుంత ప్రమాదకరంగా ఉంది. ప్రస్తుతం గుంత వద్ద పిచ్చి మొక్కలు పెరగడంతో కనిపించడం లేదు. మూడేళ్ల క్రితం రోడ్లు నిర్మించే క్రమంలో అంచుకు పూడిపోయింది. పంచాయతీ, మండల అధికారులు స్పందించి ఎత్తులో నిర్మించాలని స్థానికులు విన్నవిస్తున్నారు.– న్యూస్‌టుడే, పొదలకూరు రూరల్

ప్రమాదకరంగా మలుపు

పొదలకూరులోని స్థానిక ఎంఈవో కార్యాలయం నుంచి అగచాట్లపురం వెళ్లే రోడ్డు మలుపు వద్ద ఉన్న సైడు కాలువ ప్రమాదకరంగా ఉంది. ప్రస్తుతం కాలువపై మూతలు లేకపోవడంతో వాహనాలు ఎదురెదురుగా వచ్చినపుడు వేగాన్ని నిరోధించుకోలేక అదుపుతప్పి గాయపడుతున్నామని స్థానికులు వాపోతున్నారు. అధికారులు స్పందించి కాలువపై మూతలు ఏర్పాటు చేయాలని విన్నవిస్తున్నారు.– న్యూస్‌టుడే, పొదలకూరు రూరల్

ఫిర్యాదులు వేగంగా పరిష్కరించండి

ఆత్మకూరు, న్యూస్‌టుడే: ఫిర్యాదులను వేగంగా పరిష్కరించాలని ఆత్మకూరు ఆర్డీవో పావని అన్నారు. బుధవారం ఆత్మకూరు ఆర్డీవో కార్యాలయంలో ఆత్మకూరు, చేజర్ల, అనంతసాగరం మండలాల వీఆర్వోలు, ఆర్ఐలు, తహసీల్దార్లతో ప్రజా ఫిర్యాదుల పరిష్కారంపై సమీక్ష నిర్వహించారు. ఫిర్యాదులపై తీసుకోవాల్సిన చర్యలపై ఆమె అధికారులతో సమీక్షించారు. వినతులు వేగంగా పరిష్కారమయ్యేలా ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు.

కాలం చెల్లినవి విక్రయించొద్దు

పొదలకూరు, న్యూస్‌టుడే : పొదలకూరు పట్టణంలో బుధవారం సాయంత్రం నెల్లూరు డ్రగ్ ఇన్‌స్పెక్టరు వెంకటకృష్ణ మూడు దుకాణాల్లో తనిఖీలు నిర్వహించారు. ప్రతి కొనుగోలుకు బిల్లులివ్వాలని, కాలం చెల్లిన మందులు విక్రయిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. దీంతో పట్టణ పరిధిలోని మెడికల్ దుకాణదారులు మూసివేశారు.

రైతు సంక్షేమమే కూటమి ప్రభుత్వ లక్ష్యం

మనుబోలు, న్యూస్‌టుడే: రైతు సంక్షేమమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని పీఏసీఎస్ ఛైర్మన్ పొన్నూరు రామకృష్ణయ్య పేర్కొన్నారు. స్థానిక వ్యవసాయ సహకార పరపతి సంఘం కార్యాలయంలో బుధవారం రైతులకు యూరియా పంపిణీ చేశారు. ఆయన మాట్లాడుతూ ఎకరానికి మూడు యూరియా బస్తాలను అందజేస్తామన్నారు. పీఏసీఎస్ డైరెక్టర్లు వెంకటరమణయ్య, విజయ్‌కుమార్, నాయకులు పవన్, మధుసూదన్ తదితరులు పాల్గొన్నారు.

జూద స్థావరంపై దాడులు

అనుమసముద్రంపేట, న్యూస్‌టుడే: ఏఎస్‌పేటలోని ఒక ఇంట్లో జూదం ఆడుతున్న నలుగురిని పోలీసులు అరెస్టు చేశారు. పక్కా సమాచారంతో బుధవారం దాడులు చేసి వారిని అదుపులోకి తీసుకున్నామన్నారు. నగదు, చరవాణులు స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

ప్రైవేట్ పాఠశాలల క్రీడాపోటీలు

ఆత్మకూరు, న్యూస్‌టుడే: ప్రైవేట్ పాఠశాలల విద్యార్థులకు ఆటల పోటీలు నిర్వహిస్తున్నట్లు ఆ సంఘం నియోజకవర్గ అధ్యక్షుడు కోటేశ్వరరెడ్డి అన్నారు. బుధవారం మేధా ఉన్నతపాఠశాలలో నిర్వహించిన సర్వసభ్య సమావేశంలో ఆయన మాట్లాడారు. నవంబరు చివరి వారంలో పాఠశాల, నియోజకవర్గ, జిల్లాస్థాయిలో ఆటల పోటీలు నిర్వహించి ప్రతి విద్యార్థికి, జ్ఞాపిక, ధ్రువపత్రం, పతకం ఇవ్వాలని నిర్ణయించారు. కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు రమణారెడ్డి, జిల్లా అధ్యక్షుడు శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

కరపత్రాలు ఆవిష్కరిస్తున్న పాఠశాలల నిర్వాహకులు

నిబంధనలు పాటించకుంటే చర్యలు తప్పవు

అనంతసాగరం, న్యూస్‌టుడే: నిబంధనలు పాటించకుండా ప్రైవేట్ స్కూల్ బస్సులను రోడ్లపై తిప్పితే కఠిన చర్యలు తీసుకుంటామని ఆత్మకూరు ఎంవీఐ రాములు అన్నారు. బుధవారం మండల పరిధిలోని అనంతసాగరం, ఉప్పలపాడు గ్రామాల్లోని ప్రైవేట్ పాఠశాలల బస్సులను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులను పరిమితికి మించి బస్సుల్లో ఎక్కించరాదని, అతిక్రమిస్తే అట్టి వాహనాలపై చర్యలతో పాటు కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. అనంతరం బస్సులను స్వయంగా నడిపి వాటి ఫిట్‌నెస్‌లను పరిశీలించారు. జాతీయ రహదారులపై వాహనాలు తనిఖీచేస్తామని చెప్పారు. పాఠశాలల యాజమాన్యం, బస్సు డ్రైవర్లకు సూచనలు, సలహాలు చేశారు.

వరిలో విత్తన శుద్ధి కీలకం

విడవలూరు, న్యూస్‌టుడే: వరి సాగులో విత్తన తప్పక చేసుకోవాలని ఏవో శ్రీలక్ష్మి పేర్కొన్నారు. విడవలూరు మండలంలోని వావిళ్ల, చౌకచర్లలో పొలం పిలుస్తోంది కార్యక్రమం బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె పలు గ్రామాల్లో నారుమడులను పరిశీలించారు. ప్రతి రైతుకు యూరియా కార్డులు పంపిణీ చేస్తున్నామని అందరూ తీసుకోవాలని సూచించారు. ఎక్కడైనా అందకుంటే అధికారుల దృష్టికి తీసుకురావాలన్నారు. కార్యక్రమంలో వీఏఏలు అరుణ, చాద్విక, రైతులు అశోక్‌రెడ్డి పాల్గొన్నారు.

వివిధ పోటీల్లో విద్యార్థుల ప్రతిభ

సంగం, న్యూస్‌టుడే: తరుణవాయి జడ్పీ ఉన్నత పాఠశాలకు చెందిన ఎనిమిదోతరగతి విద్యార్థి షేక్ హసదుల్లా హైజంప్‌లో రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. నెల్లూరులో బుధవారం జరిగిన జిల్లా స్థాయి పోటీల్లో ప్రతిభ చూపడంతో అవకాశం లభించిందని, ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసులు తెలిపారు. ● సంగం మండలం తరుణవాయి జడ్పీ ఉన్నత పాఠశాల పదోతరగతి విద్యార్థి పల్లవి మాక్ అసెంబ్లీకి హాజరయ్యేందుకు ఆత్మకూరు నియోజకవర్గం నుంచి ఎంపికయ్యారు. నవంబరు 26న రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా జరగనున్న మాక్ అసెంబ్లీలో నియోజకవర్గం నుంచి ఒక విద్యార్థి ప్రాతినిధ్యం వహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం అవకాశం కల్పించింది. ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసులు, డివిజన్ ఉపవిద్యాధికారి జానకీరాం, మండల విద్యాశాఖాధికారి బి. మల్లయ్య అభినందించారు.

● ఆత్మకూరుకు చెందిన హాసిన్‌సాయి కరాటేలో జాతీయస్థాయిలో ప్రతిభ చూపారు. రెండేళ్లుగా కోచ్ రాంబాబు ఆధ్వర్యంలో కరాటేలో శిక్షణ పొందుతున్నారు. విజయవాడలో నిర్వహించిన జాతీయస్థాయి పోటీల్లో కటాస్ విభాగంలో ప్రతిభ చూపి ట్రోఫీ అందుకున్నారు. ప్రిన్సిపల్ గంగాధర్, ఉపాధ్యాయులు అభినందించారు. ● రాపూరు మండలంలోని గోనుపల్లి కరుణామయి ఉన్నత పాఠశాలకు చెందిన పదో తరగతి విద్యార్థి చైతన్య జిల్లా స్థాయి పోటీల్లో ప్రతిభ చూపి రాష్ట్ర స్థాయికి ఎంపికయ్యారు.

పంట కాలువల్లో పూడిక తీయించండి

కోవూరు, న్యూస్‌టుడే: కోవూరు మండలంలోని పంట కాలువల్లో పూడిక తీయించాలని కోరుతూ సీపీఎం నాయకులు ఎంపీడీవో శ్రీహరికి బుధవారం వినతి పత్రం అందించారు. వారు మాట్లాడుతూ రైతులు ఇప్పటికే నారుమడులను సిద్ధం చేసుకున్నారని.. పదిరోజుల్లో దుక్కిదున్నేందుకు సిద్ధమవుతున్నారన్నారు. అధికారులు స్పందించి ఉపాధి హామీ పథకం ద్వారా కూలీలకు పనికల్పించి పూడిక తీయించాలని వినతిపత్రంలో పేర్కొన్నారు. కోవూరు మండల పరిధిలోని కాలువలను స్వయం పరిశీలించాలని కోరారు. సీపీఎం నాయకులు శేషయ్య, విజయ్‌కుమార్, శ్రీధర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

లక్ష్మీ నృసింహస్వామి కల్యాణం

అనుమసముద్రంపేట, న్యూస్‌టుడే: ఏఎస్‌పేట మండల పరిధిలో కొండమీద కొండూరులో శ్రీదేవి, భూదేవి సమేత లక్ష్మీ నృసింహస్వామి కల్యాణోత్సవం బుధవారం సాయంత్రం అత్యంత వైభవోపేతంగా జరిగింది. రెండేళ్లుగా ఆలయ పునర్నిర్మాణం అనంతరం కల్యాణోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో వేడుక జరిగింది. సమీప గ్రామాల నుంచి భక్తులు భారీగా కల్యాణోత్సవానికి తరలివచ్చారు. ప్రత్యేక పూజా కార్యక్రమాలు జరిగాయి. స్వామి, అమ్మవార్లను దర్శించుకుని పూజలు చేశారు. ఉభయకర్తలు అన్నదానం ఏర్పాటు చేశారు.

అందని సుజలధార..!

న్యూస్‌టుడే, మర్రిపాడు

ప్రజలకు తక్కువ ధరకే శుద్ధజలం అందుబాటులోకి తీసుకురావాలన్న ఉద్దేశంతో గతంలో తెదేపా ప్రభుత్వం ఏర్పాటు చేసిన సుజల స్రవంతి పథకాలు ప్రస్తుతం నిరుపయోగంగా మారాయి. పథకాల నిర్వహణకు ప్రభుత్వం నిధులు విడుదల చేయడంలేదు. నిర్వహించాల్సిన గుత్తేదారులు గాలికొదిలేశారు. కూటమి ప్రభుత్వంలో కూడా పట్టించుకోకపోవడంతో పథకాల నిర్వహణ చతికిలపడింది.

● మర్రిపాడు మండలంలో 36 గ్రామాలకు రూ.4.10 కోట్లతో మర్రిపాడు ప్రభుత్వ జూనియర్ కళాశాల వద్ద మదర్ ప్లాంట్ నిర్మించారు. ఆయా గ్రామాల్లో డిస్పెన్సరీ యూనిట్(ఆర్‌డీయూ)లను ఏర్పాటు చేశారు. గ్రామీణులకు 20 లీటర్ల శుద్ధజలాలు రూ. 5కే అందించి పేదలకు ప్రయోజనం కల్పించాలనే ఉద్దేశంతో 2017-18లో తెదేపా ప్రభుత్వం ఎన్టీఆర్ సుజల స్రవంతి పథకాలను ఆచరణలోకి తీసుకొచ్చింది. వైకాపా ప్రభుత్వం వచ్చిన తరువాత వైఎస్సార్ సుజల పథకంగా పేరు మార్చారు. అమలుకు ఎదురవుతున్న సమస్యలను పరిష్కరించలేదు. గుత్తేదారులకు నీటి సరఫరా బాధ్యతలు అప్పగించిన ప్రభుత్వం నిర్వహణకు నిధులు విడుదల చేయలేదు. ఏడాది పాటు మదర్‌ప్లాంట్ నుంచి 15 గ్రామాలకు సరఫరా చేశారు. వారికి గిట్టుబాటు కాకపోవడంతో ప్రస్తుతం ప్లాంట్ మూత పడింది.

మర్రిపాడులో మూతపడిన సుజల స్రవంతి పథకం

● ఆత్మకూరు నియోజకవర్గంలోని మిగిలిన మండలాల్లో మదర్ ప్లాంట్లతో పాటు గ్రామాల్లో ఆర్‌డీయూలు ఎక్కడ నిర్వహణలో లేవు. ప్రతి మండలంలో ప్రభుత్వం రూ.కోట్ల నిధులను వెచ్చించి ఏర్పాటు చేసిన మదర్ ప్లాంట్లు, ఆర్‌డీయూలు మూతపడటంతో అందులోని విలువైన సామాగ్రి శిథిలమవుతోంది. ప్రజలు ప్రైవేట్‌గా 20 లీటర్లు రూ.10 నుంచి రూ.20 వరకు వెచ్చి కొనుగోలు చేసిన నీటిని తాగాల్సిన పరిస్థితి నెలకొంది. కూటమి ప్రభుత్వంలోనైనా అధికారులు దృష్టి సారించాలని ప్రజలు కోరుతున్నారు.

● ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ కృష్ణ మాట్లాడుతూ.. .. సుజల పథకాల నిర్వహణకు నిధులు లేకపోవడంతో ప్రస్తుతం ప్లాంట్లు వినియోగంలో లేవన్నారు. ఆత్మకూరు నియోజకవర్గంలో ఉన్న సుజల పథకాల నిర్వహణకు రూ.18 కోట్లతో ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపామని, నిధులు వస్తే వినియోగంలోకి తీసుకొస్తామన్నారు.

పెళ్లి కానుక అందజేత

ఆత్మకూరు: ఆత్మకూరులోని 15వ వార్డులో పెళ్లి చేసుకోనున్న వధూవరులకు శ్రీసాంబశివ ఛారిటబుల్ ట్రస్ట్ ఛైర్మన్ కంచి పరమేశ్వరరెడ్డి పెళ్లి కానుక ఇచ్చారు.. బుధవారం పోలేరమ్మ ఆలయంలో వారికి పట్టు వస్త్రాలు, వధువుకు రూ. 10116లు కానుకగా అందజేశారు.

పొంచి ఉన్న ప్రమాదం

తోటపల్లిగూడూరు మండలం రావూరివారికండ్రిగ సమీపంలో నరుకూరు రోడ్డులో కల్వర్టుకు గోడ లేదు. వాహనాలు తిరిగే రోడ్డులో ఏర్పడిన గుంత ప్రమాదకరంగా మారింది. చిన్న రోడ్డు కావడం దీనికి తోడు గుంత ఏర్పడటంతో ప్రమాదం పొంచి ఉంది. వాహనాలు ఏమాత్రం అదుపుతప్పినా ప్రమాదం తప్పదు. అధికారులు స్పందించి మరమ్మతులు చేసి గోడ నిర్మించాలని స్థానికులు విజ్ఞప్తి చేస్తున్నారు. – న్యూస్‌టుడే, తోటపల్లిగూడూరు

CHANGE OF NAME

I,**DUGGISETTY CHENCHU NARESH** (Old name) has Changed my Name to **DUGGISETTY NARESH** (New name) S/o. **DUGGISETTY CHENCHU PRASAD** Resident of D.No. 28-7-92, Kissan Nagar, Revenue Ward No. 28-1, Vigneshwara Nagar, Nellore, SPSR Nellore District-524002, Andhra Pradesh.

(c) eenadu

నెల్లూరు

•నెల్లూరు •నెల్లూరు గ్రామీణం

బహుమతులు అందుకుంటున్న విద్యార్థులు

బొమ్మలు వేసి.. బహుమతులు పట్టి

నెల్లూరు (విద్య), న్యూస్‌టుడే : నగరంలోని హరనాథపురం రత్నం హైస్కూల్లో 'ఈనాడు' ఆధ్వర్యంలో బుధవారం ప్రతిభా పాటవ పోటీలు నిర్వహించారు. వీటిలో భాగంగా 'మీకు ఇష్టమైన పండగ' అనే అంశంపై చిత్రలేఖన పోటీలు జరగ్గా.. విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఎం.హర్షిత, జె.మన్విత, బి.రాభి వరుస స్థానాల్లో నిలిచారు. వీరికి ఆ పాఠశాల ప్రిన్సిపల్ అమీన్‌అహ్మద్, ఉపాధ్యాయులు శ్రీదేవి, చంద్రశేఖర్ తదితరులు బహుమతులు అందజేశారు.

క్రమబద్ధీకరించుకోవాలి

నెల్లూరు(నగరపాలకసంస్థ), న్యూస్‌టుడే: గత జూన్ 30వ తేదీ లోపు రిజిస్టర్ అయిన అనధికార లేఅవుట్లు, ప్లాట్ల క్రమబద్ధీకరణకు వచ్చే ఏడాది జనవరి 23వ తేదీ లోపు దరఖాస్తు చేసుకునేందుకు ప్రభుత్వం అవకాశం కల్పించిందని నగరపాలక సంస్థ సిటీ ప్లానర్ హిమబిందు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

మేమున్నాం.. మీకు తోడుగా! (10 AM to 1 PM) నెల్లూరు, గ్రామీణం 80085 50332 80085 74001

సమస్య: చిల్డ్రన్స్ పార్కు రాంజీనగర్‌లోని ఆర్‌జే4/32/1 స్తంభానికి విద్యుద్దీపం వెలగడం లేదు. చీకటిగా ఉంటుంది. రాత్రి పూట రాకపోకలు సాగించే వారు ఇబ్బందులు పడుతున్నారు. – నాగేశ్వరరావు, స్థానికుడు

సమాధానం: విద్యుద్దీపాన్ని ఏర్పాటుచేస్తాం. – ముజాహిద్దీన్, డీఈ

? పొదలకూరు రోడ్డు టైలర్స్ కాలనీలో కాలువలు శుభ్రం చేయడం లేదు. మురుగునీరు నిలిచి దుర్వాసన వస్తోంది. దోమలు వ్యాప్తి చెందుతున్నాయి. – సుదర్శనమ్మ, స్థానికురాలు

✓ కాలువలను శుభ్రం చేయిస్తాం. – డాక్టర్ కనకాద్రి, ఆరోగ్యాధికారి

– నెల్లూరు (నగరపాలకసంస్థ), న్యూస్‌టుడే

డివైడర్లపై మొక్కల పెంపకం

మొక్కలను నాటుతున్న కార్మికులు

నెల్లూరు(నగరపాలకసంస్థ), న్యూస్‌టుడే: నగరంలోని డివైడర్లను అందంగా మార్చేందుకు వివిధ రకాల అరుదైన జాతుల మొక్కలు నాటుతున్నట్లు నగర పాలకసంస్థ ఉద్యాన సహాయ సంచాలకులు నరసింహారావు తెలిపారు. బుధవారం చిల్డ్రన్స్ పార్కు, ముత్తుకూరు రోడ్డులోని డివైడర్లపై వివిధ ఆకృతులతో తయారైన మాల్ఫిజియన్ జాతి మొక్కలను ఆరు అడుగుల ఎత్తులో ఉన్న మొక్కలను ప్రస్తుతం ఉన్న చెట్ల మధ్య నాటడాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈ మొక్కలను కడియం నుంచి తెప్పించి ప్రతి మూడు నుంచి అయిదు మీటర్ల దూరంలో ఒక మొక్క నాటుతున్నట్లు తెలిపారు. ఇవి మొగలుల కాలం ఆకృతులను పోలి ఉన్నాయన్నారు. రాష్ట్రపతి భవన్, గవర్నర్ భవన్‌లోని ఉద్యానవనాల్లో ఇలాంటి ఆకృతులు కలిగిన వాటిని గమనించవచ్చని వెల్లడించారు. ఇవి పెరిగితే నగరానికి కొత్త అందాలు వస్తాయని వివరించారు.

సౌకర్యాలు లేక.. కష్టాలు పడలేక

నెల్లూరు (నగరపాలకసంస్థ), న్యూస్‌టుడే

నగర శివారు పొదలకూరు రోడ్డు కొత్తూరు ప్రాంతంలో ఉమ్మడి రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉండగా.. వైఎస్సార్‌నగర్‌ను ఏర్పాటుచేశారు. దాదాపు పది వేల కుటుంబాలకు స్థలాలను కేటాయించి, ఇళ్లను నిర్మించి ఇచ్చారు. అప్పటి గుత్తేదారులు ఇళ్లను నాసిరకంగా నిర్మించడంతో అనతికాలంలోనే దెబ్బతిన్నాయి. దీంతో కూలీనాలీ చేసుకుని ఇళ్లు కట్టుకున్నారు. అధికారులు మౌలిక సదుపాయాలు మాత్రం కల్పించలేదు. అనేక సమస్యలతో సతమతమవుతున్నారు.

ఆ ప్రాంతం ఏర్పడి దాదాపు 20 ఏళ్లు కావస్తోంది. అక్కడ నివసించే వారంతా నిరుపేద మధ్య తరగతి వారు. ప్రతి రోజూ కూలి పనులకు వెళ్లి కుటుంబాలను పోషించుకుంటున్నారు. అందుకే కాబోలు పాలకులు వారి నివాస ప్రాంతంపై చిన్నచూపు చూస్తున్నారు. సౌకర్యాలు కల్పించకపోవడంతో నిత్యం నరక యాతన పడుతున్నారు. ఇదీ నగరంలోని వైఎస్సార్ నగర్‌లో పరిస్థితి.

అధ్వానంగా వీధులు

కాలనీలో వీధులన్నీ అధ్వానంగా తయారయ్యాయి. ఇటీవల కురిసిన వర్షాలకు గుంతల్లో నీరు చేరి రాకపోకలు సాగించేందుకు ఇబ్బందులు పడుతున్నారు. స్థానికులు చందాలు వేసుకొని వీధుల్లో మట్టి తోలిచదును చేసుకున్నారు. కాలువలు లేకపోవడంతో మురుగునీటితో పాటు వర్షపు నీరు ఇళ్ల మధ్య చేరుతుంది. పందులు గుంపులుగా తిరుగుతుండడంతో వ్యాధులు ప్రబలుతున్నాయని, దోమలు వ్యాప్తి చెంది ఆసుపత్రుల పాలవుతున్నామని వాపోతున్నారు. పనులకెళ్లి సంపాదించిన డబ్బులు వైద్య ఖర్చులకే సరిపోతున్నాయని ఆవేదన చెందుతున్నారు. వీధుల్లో ఏర్పాటు చేసిన తాగునీటి కుళాయిల చుట్టూ మురుగునీరు చేరడంతో కలుషిత నీరు సరఫరా అవుతోంది. రాత్రి పూట విద్యుద్దీపాలు వెలగక అంధకారంలో ఇబ్బందులు పడుతున్నారు. అధికారులు, పాలకులు స్పందించి సమస్యలు పరిష్కరించాలని కోరుతున్నారు.

వైఎస్సార్‌నగర్‌లో వీధి దుస్థితి

ఆరోపణలపై విచారణ జరిపించాలి

నెల్లూరు (మార్కెట్ సెంటర్): కృష్ణపట్నం పోర్టు ఆయిల్ ట్యాంకర్ల అసోసియేషన్‌పై శ్రీకాళహస్తికి చెందిన యోగానంద్ చేసిన ఆరోపణలు అవాస్తవమని రాష్ట్ర ఎడిబుల్ ఆయిల్ డీలర్స్, ట్యాంకర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు సన్నపురెడ్డి పెంచలరెడ్డి పేర్కొన్నారు. స్టోన్‌హౌస్‌పేటలోని తన కార్యాలయంలో బుధవారం విలేకరులతో మాట్లాడుతూ 2004 నుంచి తమ అసోసియేషన్‌లో యోగానంద్ సభ్యుడు కాదని, అతను వ్యాపారం చేసే విషయం మాదృష్టిలో లేదన్నారు. లోకల్ ట్యాంకర్ల నుంచి రూ.50, నాన్ లోకల్ ట్యాంకర్ల నుంచి రూ.300 వసూలు చేసే సంప్రదాయం దశాబ్దాలుగా ఉందని తెలిపారు. ఈ నగదు పోర్టు ప్రాంతంలో రోజుల తరబడి వేచి ఉండే డ్రైవర్ల కోసం ఖర్చు చేస్తున్నామన్నారు. అతనిపై విచారణ చేయాలని కోరారు.

నగరంలో 30 పార్కులు సిద్ధం

నెల్లూరు(నగరపాలకసంస్థ), న్యూస్‌టుడే: నగర నియోజకవర్గంలో 44 పార్కుల్లో 30 అన్ని వసతులతో సిద్ధం చేశామని నగరపాలక సంస్థ కమిషనర్ వైవో నందన్ తెలిపారు. బుధవారం కార్యాలయంలోని కమాండ్ కంట్రోల్ సెంటరులో నగర సుందరీకరణ పనులపై ఇంజినీరింగ్ అధికారులు, గుత్తేదారులతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మిగిలిన 14 పార్కుల అభివృద్ధి పనులను వేగవంతం చేయాలన్నారు. సమావేశంలో ఇంజినీరింగ్ అధికారులు, గుత్తేదారులు పాల్గొన్నారు.

చెత్తతో అవస్థలు

కొండాయపాలెం గేటు రోడ్డులో నుంచి ఏసీ సుబ్బారెడ్డి స్టేడియం స్విమ్మింగ్‌పూల్‌కు వెళ్లే దారిలో వ్యర్థాలు పేరుకుపోయాయి. ఇంటింటి చెత్త సేకరణ చేపట్టకపోవడంతో పాటు వీధిలో చెత్త డబ్బా కూడా ఏర్పాటు చేయలేదు. దీంతో స్థానికులు వ్యర్థాలు తెచ్చి రోడ్డుపై పడేస్తున్నారు. స్టేడియానికి వచ్చే వాకర్లతో పాటు వీధి గుండా వెళ్లే ప్రజలు అవస్థలు పడుతున్నారు. – నెల్లూరు (టౌన్), న్యూస్‌టుడే

ఖాళీ స్థలం.. వ్యాధులకు నిలయం

నవాబుపేట షిర్డీసాయినగర్ ఎఫ్‌సీఐ కాలనీలో ఇళ్ల మధ్య ఖాళీ స్థలాలు దోమలకు నిలయంగా మారాయి. ఇటీవల కురిసిన వర్షాలకు నీరు చేరింది. మురుగునీరు చేరడంతో దోమలు వ్యాప్తి చెందుతున్నాయి. వ్యాధులు ప్రబలుతున్నాయని స్థానికులు వాపోతున్నారు. పిచ్చిమొక్కలు మొలవడంతో విష పురుగులు చేరుతున్నాయని, అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు. – నెల్లూరు(టౌన్), న్యూస్‌టుడే

అధ్వానంగా కర్నాలమిట్ట

నగరంలోని కర్నాలమిట్టలో పరిసరాలు అధ్వానంగా తయారయ్యాయి. వీఆర్‌సీ కూడలిలో ఉన్న ఈ ప్రాంతం అభివృద్ధికి నోచుకోలేదు. వ్యర్థాలతో దుర్గంధం వెదజల్లుతోంది. కాలువలు పూడికతో నిండిపోవడంతో మురుగునీరు రోడ్డుపైకి చేరుతోంది. – నెల్లూరు (విద్య), న్యూస్‌టుడే

ఈ నీరు తాగితే రోగాలే!

నగరంలోని వెంకటేశ్వరపురం ఇస్లాంపేటలో కలుషిత నీటితో ప్రజలు రోగాల బారి నపడుతున్నారు. మున్సిపల్ కొళాయిల్లో రంగు మారిన నీరు రావడంతో కొందరు తాగుతుండగా, మరికొందరు డబ్బా నీటిని కొనుగోలు చేస్తున్నారు. పైపుల లీకేజీతో కలుషితమై రంగు మారి వస్తోంది. – న్యూస్‌టుడే, నెల్లూరు (వేదాయపాలెం)

నియంత్రిక.. కాటేస్తోంది

వీఆర్ కళాశాల కూడలికి సమీపంలో చాకలి వీధికి వెళ్లే మార్గంలో విద్యుత్తు నియంత్రిక ప్రమాదకరంగా మారింది. దీని పక్కన చెత్త వేసేందుకు డస్ట్‌బిన్ ఏర్పాటు చేశారు. అక్కడ ప్రమాదం సంభవించే అవకాశం ఉందని, పలువురు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గతంలో కూడా పొగలు వచ్చాయని చెబుతున్నారు. – నెల్లూరు (జడ్పీ), న్యూస్‌టుడే

నాణ్యతగా మరమ్మతులు: కలెక్టర్

విభాగాలను పరిశీలిస్తున్న కలెక్టర్ హిమాన్షు శుక్లా

నెల్లూరు(కలెక్టరేట్), న్యూస్‌టుడే: వర్షాలకు కలెక్టరేట్ భవనం ఉరవకుండా మరమ్మతులు నాణ్యతగా చేయాలని కలెక్టర్ హిమాన్షు శుక్లా అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్‌లోని పలు విభాగాలను పరిశీలించారు. భవనానికి చేస్తున్న మరమ్మతులను తనిఖీ చేశారు. ఆయన వెంట డీఆర్వో విజయకుమార్ తదితరులు ఉన్నారు.

దర్గామిట్ట ఇన్‌స్పెక్టరుగా బత్తుల కల్యాణ రాజు

నెల్లూరు (నేర విభాగం), న్యూస్‌టుడే: దర్గామిట్ట పోలీసుస్టేషన్ ఇన్‌స్పెక్టర్‌గా బత్తుల కల్యాణరాజు బుధవారం బాధ్యతలు స్వీకరించారు. 1998వ బ్యాచ్‌కు చెందిన ఆయన గతంలో ఉమ్మడి జిల్లాలోని గూడూరు, ఉదయగిరి సీఐగా, గత ప్రభుత్వంలో సంతపేట ఇన్‌స్పెక్టర్‌గా పనిచేశారు. ఇక్కడ పనిచేస్తున్న ఎం.రోశయ్యను రేంజ్ వీఆర్‌కు బదిలీ చేశారు. రాజకీయ కారణాలతోనే బదిలీ జరిగినట్లు పోలీసు శాఖలో చర్చ జరుగుతోంది. ఓ కేసులో పరారీలో ఉన్న నిందితుడ్ని అరెస్టు చేయలేదనే నెపంతోనే జరిగిందనేది సమాచారం.

చేనేత కుటుంబాలకు సరకుల పంపిణీ

సరకులు పంపిణీ చేస్తున్న పముజుల ప్రదీప్ తదితరులు

నెల్లూరుగ్రామీణం, న్యూస్‌టుడే: మొంథా తుపానుతో కురిసిన భారీ వర్షాలకు నష్టపోయిన చేనేతలకు నిత్యావసర సరకులు ప్రభుత్వం పంపిణీ చేస్తోంది. నెల్లూరు రూరల్ మండలం సౌత్‌మోపూరులో బుధవారం పీఏసీఎస్ ఛైర్మన్ పముజుల ప్రదీప్ ఆధ్వర్యంలో స్థానిక చేనేత కుటుంబాలకు నిత్యావసర సరకులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రాభివృద్ధి, ప్రజల సంక్షేమమే ధ్యేయంగా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పనిచేస్తున్నారన్నారు. కార్యక్రమంలో ఏఎంసీ వైస్‌ఛైర్మన్ రాపూరు చంద్రశేఖర్, కనుపూరు కాలువ ఆయకట్టు సంఘం వైస్ ఛైర్మన్ తుళ్లూరు రామయ్య, గ్రామ తెదేపా నాయకులు అన్నం సుధాకర్‌గౌడ్ పాల్గొన్నారు.

సమాజ హితానికి సాంకేతికత తోడు

వెంకటాచలం: సాంకేతికతను సమాజానికి మేలు చేసే విధంగా ఉపయోగించాలని వీఎస్‌యూ వీసీ అల్లం శ్రీనివాసరావు సూచించారు. విశ్వవిద్యాలయంలో బుధవారం యాంటీ ర్యాగింగ్, సైబర్ క్రైం నివారణ తదితర అంశాలపై విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. . ర్యాగింగ్, సైబర్ నేరాలు, మత్తుపదార్థాల వాడకం వంటి ప్రమాదకర చర్యలు వ్యక్తిగత జీవితాలతో పాటు సమాజ భద్రతను కూడా దెబ్బతీస్తాయని ఆందోళన వ్యక్తం చేశారు.

నేటి నుంచి లక్ష దీపోత్సవం

నెల్లూరు(జడ్పీ), న్యూస్‌టుడే: వీపీఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నగరంలోని వీఆర్‌సీ మైదానంలో లక్ష దీపోత్సవానికి ఏర్పాట్లు పూర్తయ్యాయి. గురువారం ఉదయం గణపతి పూజతో కార్యక్రమం ప్రారంభిస్తారు. సాయంత్రం చాగంటి కోటేశ్వరరావు ప్రవచనం ఉంటుందని ఎంపీ వేమిరెడ్డి దంపతులు ప్రకటించారు. శుక్రవారం సచ్చిదానంద సరస్వతి అనుగ్రహ భాషణం, విశేష దీపాలంకరణ, పూజలు, అభిషేకాలు నిర్వహిస్తున్నారు. శనివారం శ్రీరామానంద భారతి ప్రవచనాలతో పాటు శివపార్వతుల కల్యాణోత్సవం నిర్వహిస్తారు. ఈసారి ఈ ఉత్సవాలకు నాగేశ్వర జ్యోతిర్లింగం, పండరీనాథ్ ఆలయ నమూనాలను ఏర్పాటుచేశారు.

హిమాలయాల్లో మాదిరిగా శివపార్వతుల విగ్రహాలు

కార్తిక దీపం.. శోభాయమానం

మాగుంట లేఅవుట్‌లో పూజలు.. మూలస్థానేశ్వర స్వామి ఆలయంలో.. దీపాల వెలుగులు

నెల్లూరు (జడ్పీ), న్యూస్‌టుడే: కార్తిక పౌర్ణమి వేడుకలు బుధవారం కన్నులపండువగా జరిగాయి. నెల్లూరు నగర, గ్రామీణ నియోజకవర్గాల్లోని ఆలయాలు భక్తులతో కిక్కిరిసిపోయాయి. మూలాపేటలో శ్రీభువనేశ్వరి సమేత మూలస్థానేశ్వరస్వామి ఆలయంలో భక్తులు పెద్దఎత్తున తరలివచ్చి పూజలు చేశారు. ఆలయ ఈవో తమ పట్ల దురుసుగా ప్రవర్తించారని పలువురు భక్తులు ఆవేదన వ్యక్తం చేశారు. దర్గామిట్టలోని రాజరాజేశ్వరి, శబరిశ్రీరామ క్షేత్రం, రంగనాథస్వామి, మాగుంట లేఅవుట్‌లోని వెంకటేశ్వరస్వామి తదితర ఆలయాల్లో ప్రత్యేక పూజలు జరిగాయి.

జిల్లా ప్రభుత్వాస్పత్రిలో వేయి దీపాల వెలుగులు

నెల్లూరు (జీజీహెచ్): కార్తిక పౌర్ణమి సందర్భంగా జిల్లా ప్రభుత్వాస్పత్రిలో సూపరింటెండెంట్ డాక్టర్ కె.మాధవి ఆధ్వర్యంలో వేయి దీపాల కార్తిక పౌర్ణమి ఉత్సవాన్ని ఘనంగా చేశారు.

ఆసుపత్రిలో వేయి దీపాలు

విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే వేటు: కమిషనర్

నెల్లూరు(నగరపాలకసంస్థ), న్యూస్‌టుడే: విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవని నగరపాలక సంస్థ కమిషనర్ వైవో నందన్ హెచ్చరించారు. బుధవారం చిల్డ్రన్స్ పార్కు ప్రాంతంలోని ఆర్‌కేనగర్, పినాకిని అవెన్యూ ప్రాంతాల్లో పర్యటించారు. అపార్టుమెంట్లలోని ప్లాట్లకు సంబంధించి అసెస్‌మెంట్ డిమాండ్లను తనిఖీ చేశారు. కొలతల మేరకు కొన్ని భవనాలకు పన్ను డిమాండ్ తక్కువగా ఉందని గమనించి సంబంధిత అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. అలసత్వం వహించిన అధికారులకు షోకాజ్ నోటీసులు జారీ చేయాలని ఆదేశించారు. అపార్టుమెంట్ల తాగునీటి కుళాయి కనెక్షన్లను తనిఖీ చేశారు. యజమానులంతా కుళాయిలకు తప్పనిసరిగా మీటర్‌తో కూడిన కనెక్షన్ పొందాలని, పన్ను క్రమం తప్పకుండా చెల్లించాలని సూచించారు. 13వ డివిజన్ బాలాజీనగర్ విస్తరణ ప్రాంతంలో కాలువలు, సీసీ రోడ్ల నిర్మాణ పనులను పరిశీలించి నాణ్యతతో చేపట్టాలని ఆదేశించారు. కార్యక్రమంలో పట్టణ ప్రణాళిక, రెవెన్యూ, పారిశుద్ధ్య విభాగం అధికారులు, సచివాలయాల కార్యదర్శులు పాల్గొన్నారు.

సూచనలివ్వండి: రాజకీయ పార్టీల నాయకులు విలువైన సూచనలు ఇవ్వాలని ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ అధికారి, కమిషనర్ వైవో నందన్ తెలిపారు. నగరపాలకసంస్థ కార్యాలయంలోని కమాండ్ కంట్రోల్ సెంటరులో రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నియోజకవర్గ పరిధిలో నూతనంగా పది పోలింగ్ బూత్‌లు ఏర్పాటు చేస్తున్నట్లు వెల్లడించారు. భవనాలు ఉపయోగంలో లేని కారణంగా మరో నాలుగు పోలింగ్ బూత్‌ల స్థానాన్ని మార్పు చేస్తున్నట్లు తెలిపారు. సమావేశంలో ఏఈఆర్‌వో షఫీమాలిక్, పలు పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.

గరుడ వాహనంపై నృసింహుడి విహారం

గరుడ వాహనంపై విహరిస్తున్న నృసింహస్వామి

నెల్లూరు(మార్కెట్ సెంటర్), న్యూస్‌టుడే: కార్తిక పౌర్ణమిని పురస్కరించుకుని రూరల్ మండలం నరసింహకొండపై బుధవారం విశేష పూజలు జరిగాయి. సాయంత్రం కార్తిక దీపజ్యోతి ప్రజ్వలన అనంతరం లక్ష్మీనృసింహస్వామి చిన్న గరుడ వాహనంపై విహరించారు. భక్తులు ఆలయ ప్రాంగణంలో దీపాలు వెలిగించి పూజలు చేశారు. కార్యక్రమంలో ఆలయ పాలకమండలి ఛైర్మన్ అచ్యుత శంకరరెడ్డి, ఈవో గోపి పాల్గొన్నారు.

వైద్యులకు మార్గదర్శకంగా ఐఎంఏ

ఐఎంఏ అధ్యక్షుడు షేక్ మస్తాన్‌ను సత్కరిస్తున్న నాయకులు

నెల్లూరు(మార్కెట్ సెంటర్), న్యూస్‌టుడే: ఇండియన్ మెడికల్ అసోసియేషన్ వైద్యులకు మార్గదర్శిలా ఉపకరిస్తుందని పీహెచ్‌పీ అసోసియేషన్ అధ్యక్షుడు వేణుగోపాల్ అన్నారు. ఐఎంఏ జిల్లా నూతన అధ్యక్ష, కార్యదర్శులుగా ఎన్నికైన షేక్ మస్తాన్, రామ్మోహన్‌ను బుధవారం పీహెచ్‌పీ అసోసియేషన్, రూఢ్స్ ఛారిటబుల్ ట్రస్ట్ సభ్యులు సత్కరించారు. కార్యక్రమంలో రూఢ్స్ ఛారిటబుల్ ట్రస్ట్ ఛైర్మన్ షేక్ రసూల్, పీహెచ్‌పీ నాయకులు పాల్గొన్నారు.

స్కేటింగ్ పోటీల్లో ప్రతిభ

పోటీల్లో గెలుపొందిన వెంకట సాయి నిఖిల్ (మధ్యలో ఉన్న యువకుడు)

నెల్లూరు (క్రీడా విభాగం), న్యూస్‌టుడే: రాష్ట్ర స్థాయి స్కేటింగ్ పోటీల్లో నగరానికి చెందిన వెంకట సాయి నిఖిల్ రామ్ అత్యుత్తమ ప్రతిభ కనబరిచాడు. రోలర్ స్కేటింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కాకినాడలో ఈ నెల ఒకటో తేదీ నుంచి రాష్ట్రస్థాయి స్కేటింగ్ పోటీలు జరిగాయి. వీటిలో 200, 100 మీటర్ల విభాగాల్లో ప్రథమ స్థానాల్లో నిలిచి రెండు బంగారు పతకాలను సాధించారు.

అనంతపురం వెళ్లిన రెవెన్యూ ఉద్యోగులు

నెల్లూరు(స్టోన్‌హౌస్‌పేట): రాష్ట్ర స్థాయి రెవెన్యూ క్రీడా సాంస్కృతిక కార్యక్రమాలు అనంతపురంలో ఈనెల 7, 8, 9 తేదీల్లో జరగనున్నాయి. వీటికి నెల్లూరు డివిజన్ పరిధిలో రెవెన్యూ ఉద్యోగులు పలువురు నగరం నుంచి బుధవారం రాత్రి వెళ్లారు.

ఖోఖో రాష్ట్ర పోటీలకు బీవీఎస్ విద్యార్థులు

క్రీడాకారులను అభినందిస్తున్న ఉపాధ్యాయురాలు

నెల్లూరు (విద్య): నగరంలోని బీవీఎస్ మున్సిపల్ హైస్కూల్లో చదువుతున్న టి.తులసి, కమలి, అల్మా, రోషిణి, కీర్తి రాష్ట్ర స్థాయి ఖోఖో పోటీలకు ఎంపికయ్యారని ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు విజయజ్యోతి పేర్కొన్నారు. బుధవారం వారిని ఆమె అభినందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ త్వరలో విజయనగరం జిల్లాలో జరగనున్న పోటీల్లో తలపడనున్నారని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

డ్రాగా ముగిసిన అండర్-14 క్రికెట్ పోటీలు

కడప క్రీడలు, న్యూస్‌టుడే : ఏసీఏ సౌత్‌జోన్ అండర్-14 మల్టీ డే క్రికెట్ టోర్నమెంట్‌లో రెండో రౌండ్ క్రికెట్ పోటీలు డ్రాగా ముగిశాయి. వైఎస్‌ఆర్‌ఆర్-ఏసీఏ స్టేడియంలో 6 వికెట్ల నష్టానికి 184 పరుగుల ఓవర్‌నైట్ స్కోరుతో రెండోరోజు (బుధవారం) బ్యాటింగ్‌ను ఆరంభించిన నెల్లూరు జట్టు 66.1 ఓవర్లలో 226 పరుగులు చేసి ఆలౌట్ అయింది. చిత్తూరు బౌలర్లలో తరుణ్‌కుమార్‌రెడ్డి 4, రిత్విక్ సాయి 3 వికెట్లు తీసుకున్నారు. అనంతరం చిత్తూరు జట్టు బ్యాటింగ్ చేసి 75 ఓవర్లలో 6 వికెట్లు కోల్పోయి 325 పరుగులు చేసి తన మొదటి ఇన్నింగ్స్‌ను డిక్లేర్ చేసింది. జట్టులో ప్రణవ్ గోవర్ధన్ 151, మణిదీప్ 90 పరుగులు చేశారు. నెల్లూరు జట్టు తన రెండో ఇన్నింగ్స్‌లో మ్యాచ్ ముగిసే సమయానికి 4 ఓవర్లలో 2 వికెట్లు కోల్పోయి 26 పరుగులు చేసింది. మ్యాచ్ డ్రాగా ముగిసింది. చిత్తూరు జట్టుకు తొలి ఇన్నింగ్స్ ఆధిక్యం రావడంతో 3 పాయింట్లు లభించాయి.

కొనసాగుతున్న ర.భ ఉద్యోగుల నిరసన

నిరసనలో పాల్గొన్న ఉద్యోగులు

నెల్లూరు (జడ్పీ), న్యూస్‌టుడే: నగరంలో ర.భ ఎస్‌ఈ కార్యాలయం వద్ద ఆ శాఖ ఉద్యోగులు చేపట్టిన నిరసన బుధవారం అయిదో రోజు కూడా జరిగింది. భోజన విరామ సమయంలో ఆందోళన చేశారు. జేఏసీ నాయకులు శరత్‌బాబు మాట్లాడుతూ అధికారులు వైఖరి మార్చుకోకపోతే ఉద్యమం తీవ్రం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో ఎస్.ఎం.రత్నం, పోలయ్య, షబ్బీర్, సురేష్‌బాబు, కె.శంకర్‌బాబు, సురేశ్, ఎన్.రాము తదితరులు పాల్గొన్నారు.

In The Court of The 1st Addl. Junior Civil Judge, Nellore
O.S.No.1227 / 2022
Shaik Mohammad Rasheed Jamal .. Plaintiff
Vs
1. Md. Vasim Akram and 4 Others .. Defendants
NOTICE
D1,Md.Vasim Akram, S/o Md. Khaja Mohiddin, D.No. 22/215, Kummari Street, Pedda Bazar, Nellore City.
D5. S.Matheen Beig, S/o K. Subahan Beig, D.No. 24-1/1223, Dargamitta, Nellore City.
పై నెంబరు కేసులో వాది మీ మీద పై వారి కోర్టులో దావా దాఖలు చేసియున్నారు. సదరు దావాలో మీకు నోటీసు నిమిత్తం తేది: 18-11-2025న వాయిదా వేసియున్నారు. ఆ రోజు ఉదయం 10-30 గంటలకు మీరు స్వయంగా గానీ వకీలు ద్వారా గానీ హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకొనవలసినది. లేనియెడల కేసు మీ పరోక్షమున తీర్మానించబడును.
Syed Kashief, M.A., B.Ed., L.L.B., Y.Ramaiah, B.A., B.L., Advocates, Nellore.

నగరంలో ఆక్రమణల తొలగింపు

నెల్లూరు(నగరపాలకసంస్థ), న్యూస్‌టుడే: నగరంలో అనధికార నిర్మాణాలు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని నగరపాలకసంస్థ కమిషనర్ వైవో నందన్ హెచ్చరించారు. బుధవారం 44వ డివిజన్ లీలామహల్ రోడ్డులో భవనంపై అనధికారికంగా నిర్మించిన అదనపు అంతస్తును పట్టణ ప్రణాళిక విభాగం ఆధ్వర్యంలో కూల్చివేశారు. 30వ డివిజన్ పొదలకూరు రోడ్డు రామకోటయ్యనగర్ ప్రాంతంలో రోడ్డు ఆక్రమణలను తొలగించారు. ఈ ఏడాది ఆగస్టు 31వ తేదీ తర్వాత నిర్మిస్తున్న భవనాల్లోని అనధికార నిర్మాణాల తొలగింపు కార్యక్రమాన్ని ప్రణాళికాబద్ధంగా అన్ని డివిజన్లలో చేపడుతున్నట్లు వెల్లడించారు.



కూల్చివేసిన భవనం

తెరపై ఈనాడు

ఎం.1 సినిమాస్: స్క్రీన్. 1 బాహుబలి ది ఎపిక్ (తెలుగు) స్క్రీన్ .2. మాస్ జాతర (తెలుగు) స్క్రీన్..3. కె.ర్యాంప్ (తెలుగు) **స్పైస్.సినిమాస్:** స్క్రీన్ 3.. కె.ర్యాంప్ (తెలుగు స్క్రీన్ 4...బాహుబలి ది ఎపిక్ (తెలుగు) స్క్రీన్.5..మాస్ జాతర (తెలుగు) **రెయిన్ సినిమా:** స్క్రీన్..1. చైన్సా మ్యాన్ ది మూవీ: రెజ్ ఆర్క్ (జపనీస్), మాస్ జాతర (తెలుగు) స్క్రీన్..2.. బాహుబలి ది ఎపిక్ (తెలుగు), . కె.ర్యాంప్ (తెలుగు) స్క్రీన్..3.. బాహుబలి ది ఎపిక్, మాస్ జాతర (తెలుగు) స్క్రీన్..4.. . కె.ర్యాంప్, బైసన్ (తెలుగు)

సమస్యలమయంగా వెంకటరెడ్డి కాలనీ

న్యూస్‌టుడే, నెల్లూరు(మార్కెట్ సెంటర్)

నగరంలోని వెంకటరెడ్డి కాలనీలో సమస్యలతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. గుంతలు మిట్టలుగా ఉన్న రోడ్లపై నడవలేకపోతున్నారు. పంట కాలువ నుంచి వెదజల్లుతున్న దుర్గంధంతో అవస్థలు పడుతున్నారు. ఈ కాలనీకి వెళ్లేందుకు ఉన్న తారు రోడ్డు దారుణంగా ఉంది. మినీబైపాస్ నుంచి తెదేపా కార్యాలయం పక్కనే ఉండే రహదారి వెంకటరెడ్డి కాలనీ, ఏఎంఆర్ లేఅవుట్, సర్వేపల్లి కాలువ కట్ట, హరనాథపురం ప్రాంతాలకు వెళుతోంది. ఈమార్గం అడుగడుగునా గోతులు ఉండడంతో రాకపోకలు సాగించేందుకు స్థానికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఇటీవల కురిసిన వర్షాలకు మరీ అధ్వానంగా మారింది. వర్షం వస్తే గుంతల్లో నీరు చేరుతుండడంతో వాహనచోదకులు ప్రమాదాలకు గురవుతున్నారు. కాలనీ పక్కనే సర్వేపల్లి కాలువ ప్రవహిస్తోంది. ఎగువ ప్రాంతాల నుంచి వచ్చే మురుగునీరు ఈ కాలనీ వద్దే సర్వేపల్లి కాలువలో కలుస్తోంది. దీంతో కాలువ నుంచి వచ్చే దుర్వాసనతో స్థానికులు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారు. మురుగు కంపు కొడుతున్న కాలువలో దోమలు వృద్ధి చెందుతున్నాయి. వీటితో అనారోగ్యానికి గురవుతున్నామని స్థానికులు వాపోతున్నారు. ఖాళీ స్థలాలు మురుగుకూపాలుగా మారాయి. నగరపాలకసంస్థ తరఫున రెండు పూటలా నీరు ఇస్తున్నా తాగేందుకు పనికిరావడం లేదని స్థానికులు అంటున్నారు. మురుగుగా వస్తుండటంతో క్యాన్ నీటిని కొనుగోలు చేసి తాగుతున్నామని చెబుతున్నారు. అధికారులు స్పందించి రహదారికి మరమ్మతులు చేయించడంతోపాటు దోమల నివారణ చర్యలు చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు.

దారుణంగా వెంకటరెడ్డి కాలనీకి వెళ్లే రోడ్డు

డిసెంబరు 4న ఘంటసాల జయంతి వేడుకలు

నెల్లూరు(మార్కెట్ సెంటర్), న్యూస్‌టుడే: పద్మశ్రీ ఘంటసాల జయంతి వేడుకలు డిసెంబరు నాలుగో తేదీ నగరంలో నిర్వహిస్తున్నట్లు ఘంటసాల కళానికేతన్ అధ్యక్షుడు ఆనందరావు తెలిపారు. నెల్లూరులోని ప్రెస్‌క్లబ్‌లో బుధవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఉదయం కస్తూర్బా కళాక్షేత్రంలో, సాయంత్రం పురమందిరంలో పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. వీటిని జయప్రదం చేయాలని కోరారు. కార్యక్రమంలో కళానికేతన్ నాయకులు పాల్గొన్నారు.

In The Court of The 1st Addl. Junior Civil Judge, Nellore
I.A.No. 419 / 2022
O.S.No.1227 / 2022
Shaik Mohammad Rasheed Jamal .. Petitioner / Plaintiff
Vs
1. Md. Vasim Akram and 4 Others .. Respondents / Defendants
NOTICE
R1,Md.Vasim Akram, S/o Md. Khaja Mohiddin, D.No. 22/215, Kummari Street, Pedda Bazar, Nellore City.
R5. S.Matheen Beig, S/o K. Subahan Beig, D.No. 24-1/1223, Dargamitta, Nellore City.
పై నెంబరు కేసులో పిటిషనరు / వాది మీ మీద పై వారి కోర్టులో I.A.No. 419/2022 పిటిషన్ దాఖలు చేసియున్నారు. సదరు పిటిషన్‌లో మీకు నోటీసు నిమిత్తం తేది: 18-11-2025న వాయిదా వేసియున్నారు. ఆ రోజు ఉదయం 10-30 గంటలకు మీరు స్వయంగా గానీ వకీలు ద్వారా గానీ హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకొనవలసినది. లేనియెడల కేసు మీ పరోక్షమున తీర్మానించబడును.
Syed Kashief, M.A., B.Ed., L.L.B., Y.Ramaiah, B.A., B.L., Advocates, Nellore.

(c) eenadu

– ఈనాడు డిజిటల్, శ్రీకాకుళం, న్యూస్‌టుడే, సంతబొమ్మాళి

అక్రమార్కులు ఆగడాలు మితిమీరిపోతున్నాయి. ఇష్టానుసారం కొండల్ని పిండి చేసేస్తున్నారు. అనుమతులు లేకుండానే తవ్వేసి సొమ్ము చేసుకుంటున్నారు. సంతబొమ్మాళి మండలం గోవిందపురం కొండే అందుకు సాక్ష్యం. ఇక్కడ కొద్ది నెలలుగా భారీ ఎత్తున అక్రమ తవ్వకాలు జరుగుతున్నా అధికారులు కన్నెత్తి చూడకపోవడం గమనార్హం.

కొండ కరిగిపోతోంది..!

సంతబొమ్మాళిలో అక్రమార్కుల ఆగడాలు

గోవిందపురం కొండపై పొక్లెయిన్‌తో తవ్వి లారీలో లోడ్ చేస్తున్న గ్రావెల్

గోవిందపురం కొండ రణగొణ ధ్వనులతో మార్మోగుతోంది. నిత్యం పొక్లెయిన్లతో తవ్వకాలు చేపడుతూ 50 నుంచి 60 లారీల్లో మట్టి తరలిస్తున్నారు. టన్ను రూ.640 నుంచి రూ.660 వరకు విక్రయిస్తున్నారు. లారీకి రూ.18 వేల వరకు వసూలు చేస్తున్నారు. ఇప్పటికే లక్షల క్యూబిక్ మీటర్లలో గ్రావెల్ మాయమైందని సమాచారం. దాన్ని పోర్టు, ఆర్అండ్ఆర్ కాలనీ పనులకు తరలించి.. వాటికి పెద్ద మొత్తంలో బిల్లులు పెట్టి సొమ్ము చేసుకుంటున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. మట్టి మాఫియా ఆగడాలపై ఇప్పటికే పూర్వ కేంద్ర ప్రభుత్వ కార్యదర్శి ఈఏఎస్ శర్మ ఉన్నతాధికారులకు లేఖ రాశారు.

కళ్లకు గంతలు.. బోలెడు గుంతలు..

★ వైకాపా హయాంలో ఈ కొండపై 19 హెక్టార్లలో 4.64 హెక్టార్లు ఓ వ్యక్తికి లీజుకిచ్చారు. దాని పక్కనే ఉన్న 14.36 హెక్టార్లలో ఇష్టానుసారం ప్రకృతి వనరుల దోపిడీ జరుగుతోంది.

★ కోటబొమ్మాళి, సంతబొమ్మాళి మండలాల్లో చాలా చోట్ల ఇదే పరిస్థితి నెలకొంది. అక్రమ తవ్వకాలతో పాటు వాటిని ప్రభుత్వ పనులకే తరలించి జేబులు నింపుకోవడంపై విచారణ చేపడితే మరిన్ని అక్రమాలు వెలుగు చూసే అవకాశముంది.

★ 'గోవిందపురం కొండపై గ్రావెల్ తవ్వకాలకు అనుమతులు ఇవ్వలేదు. పరిశీలించి చర్యలు తీసుకుంటాం' అని సంతబొమ్మాళి మండల తహసీల్దార్ బి.హేమసుందర్ తెలిపారు.

★ అక్రమ తవ్వకాలతో ఎక్కడికక్కడ గుంతలు ఏర్పడ్డాయి. ఇదంతా రెవెన్యూ, గనుల శాఖ అధికారులకు తెలిసినా కనీసం కన్నెత్తి చూడట్లేదు.

మహాప్రాణదీపం

కార్తిక పౌర్ణమి సందర్భంగా జిల్లావ్యాప్తంగా బుధవారం ఆధ్యాత్మిక సందడి నెలకొంది. శైవక్షేత్రాలు భక్తులతో కిటకిటలాడాయి. శివనామస్మరణతో ఆలయ పరిసరాలు మార్మోగాయి. పరమేశ్వరుడికి అభిషేకాలు ప్రత్యేక పూజలు, దీపోత్సవం, జ్వాలాతోరణం కార్యక్రమాలు నిర్వహించారు. ఇళ్లల్లో కేదారేశ్వర నోము నోచుకున్నారు. ఆలయాలప్రాకారాలు, శిఖరాలపై దీపాలు వెలిగించారు. నదీ తీరాల్లో మహిళలు కార్తిక దీపాలు వదిలారు. శ్రీకాకుళం నగరంలోని బలగ కాలభైరవాలయంలో జ్వాలాతోరణం దాటుతున్న భక్తులను చిత్రంలో చూడొచ్చు. – న్యూస్‌టుడే, శ్రీకాకుళం సాంస్కృతికం

పొదల చాటున.. పిల్లల బడి..!

ఈ చిత్రం చూసి.. ఇదేదో అందమైన పొదరిల్లు అనుకుంటే మీరు పొరబడినట్లే. ఇది కవిటి మండలం పెద్దకర్రివానిపాలెంలో అసంపూర్తిగా నిలిచిన అంగన్‌వాడీ కేంద్ర భవనం. 2018లో అప్పటి తెదేపా ప్రభుత్వం పనులు మంజూరు చేయగా.. అనంతరం వైకాపా సర్కారు పట్టించుకోకపోవడంతో పొదలు అల్లుకుని ఇలా తయారైంది. ప్రస్తుతం కేంద్రాన్ని అద్దె గదిలో నిర్వహిస్తుండటంతో చిన్నారులు, సిబ్బంది అవస్థలు పడుతున్నారు. ఐసీడీఎస్ పర్యవేక్షకురాలు పల్లవి మాట్లాడుతూ భవన నిర్మాణానికి నిధులు రాగానే పనులు పూర్తి చేస్తామని తెలిపారు. – న్యూస్‌టుడే, కవిటి గ్రామీణం



ఇదే మా ఊరి సచివాలయం..!

పల్లెలో పారిశుద్ధ్యం ఎంత అధ్వానంగా ఉందో ఈ చిత్రాన్ని చూస్తే తెలుస్తుంది. ఇచ్ఛాపురం మండల పరిధిలోని మండపల్లిలోని గ్రామ సచివాలయం ఎదుట మురుగు తాండవిస్తోంది. వారు పని చేసే పరిసరాలనే శుభ్రం చేయించలేని సిబ్బంది మాకు ఇంకేమి సేవలందిస్తారని స్థానికులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. అటువైపు వెళ్లాలంటే దుర్వాసన వస్తోందని చెబుతున్నారు. ఎంపీడీవో వై.ప్రభాకరరావును వివరణ కోరగా సమస్య పరిష్కరిస్తామన్నారు. – న్యూస్‌టుడే, ఇచ్ఛాపురం గ్రామీణం

11న ప్రభుత్వ ఉద్యోగులకు పోటీలు

పాతబస్టాండ్, న్యూస్‌టుడే: శ్రీకాకుళం నగరంలోని కోడి రామ్మూర్తి క్రీడా మైదానంలో ఈ నెల 11న ప్రభుత్వ ఉద్యోగులకు జిల్లా స్థాయి క్రీడా పోటీలు నిర్వహించనున్నట్లు జిల్లా క్రీడాభివృద్ధి అధికారి ఎ.మహేష్‌బాబు బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. పురుషులు, మహిళలకు సంబంధించి 19 అంశాల్లో పోటీలు జరుగుతాయని చెప్పారు. ప్రతిభ చూపినవారు ఈ నెల 19 నుంచి జరిగే రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొంటారని స్పష్టం చేశారు. ఆసక్తి గలవారు గుర్తింపు కార్డుతో ఆ రోజు ఉదయం 9 గంటలకు హాజరుకావాలని పేర్కొన్నారు.

విద్యుత్తు కనెక్షన్ నిబంధనలు సులభతరం

శ్రీకాకుళం అర్బన్, న్యూస్‌టుడే: కొత్త విద్యుత్తు కనెక్షన్ పొందేందుకు నిబంధనలను సులభతరం చేసినట్లు ఈపీడీసీఎల్ శ్రీకాకుళం సర్కిల్ ఎస్ఈ ఎన్.కృష్ణమూర్తి బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. కిలోమీటరు పరిధిలో కనెక్షన్ పొందాలంటే కిలోవాట్ విద్యుత్తు వినియోగానికి గృహావసరాలకు రూ.1,500, వాణిజ్య వినియోగానికి రూ.1,800 చెల్లించాల్సి ఉంటుందన్నారు. అదనపు వినియోగానికి కిలోవాట్‌కు రూ.2వేలు చెల్లించాలని సూచించారు. అవకాశాన్ని వినియోగ దారులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

9న జిల్లా క్రికెట్ జట్టు ఎంపికలు

పాతబస్టాండ్, న్యూస్‌టుడే: శ్రీకాకుళం ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదానంలో 9న అండర్-12 బాలుర జిల్లా క్రికెట్ జట్టు ఎంపికలుంటాయని జిల్లా క్రికెట్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు పుల్లెల శాస్త్రి, హసన్‌రాజా బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఆసక్తి గల క్రీడాకారులు ఆదివారం ఉదయం 8:30 గంటలకు జనన ధ్రువపత్రాలతో హాజరుకావాలని సూచించారు. 2013 సెప్టెంబరు 1 నుంచి 2025 నుంచి ఆగస్టు 31 తేదీ మధ్య జన్మించి ఉండాలని స్పష్టం చేశారు.

కూరగాయల బేరం.. కష్టజీవిపై భారం..!

న్యూస్‌టుడే, కలెక్టరేట్(శ్రీకాకుళం), ఇచ్ఛాపురం, వజ్రపుకొత్తూరు గ్రామీణం

కూరగాయల ధరలు ఆకాశాన్నంటుతున్నాయి. అందులోనూ కార్తిక మాసం కావడంతో రోజుల వ్యవధిలోనే అమాంతం పెరిగిపోయాయి. పచ్చిమిర్చి, ఉల్లి మాటు సామాన్యులకు కన్నీళ్లు తెప్పిస్తున్నాయి. ఆకుకూరలు, దుంపలు, టమాటాలు కొనాలన్నా దడ పుడుతోంది. మొంథా తుపాను ప్రభావంతో జిల్లాలో కొంత మేరకు కూరగాయల పంటలకు నష్టం వాటిల్లినా దిగుబడులు బాగానే వచ్చాయి. అయినప్పటికీ దళారుల కారణంగా ధరలు దిగిరావట్లేదు.

అక్కడ నుంచి ఇక్కడికి..

ఒడిశా నుంచి ఎక్కువగా కూరగాయలు జిల్లాకు వస్తున్నాయి. వీటి రవాణాకు ఎలాంటి అభ్యంతరాలు లేకపోవడంతో వ్యాపారులు అక్కడి రైతుల నుంచి తక్కువ ధరలకు కొనుగోలు చేసి ఇక్కడ అమ్మి లాభాలు పొందుతున్నారు. వారపు సంతల్లో వీటి విక్రయాలు ఎక్కువగా సాగుతున్నాయి.



బజార్లు లేక రైతు బేజారు..

శ్రీకాకుళం నగరం, ఆమదాలవలస పట్టణాల్లో మాత్రమే రైతు బజార్లు ఉన్నాయి. కాశీబుగ్గ, ఇచ్ఛాపురంలో ప్రతిపాదనలకే పరిమితమయ్యాయి. గిడ్డంగి సదుపాయాలూ లేకపోవడంతో రైతులు వచ్చిన ధరకే విక్రయించుకుని వెళ్లిపోతున్నారు. ఇదే అవకాశంగా దళారులు దోచుకుంటున్నారు. ధరల విషయంలోనూ రైతు బజారుతో పోలిస్తే బయట మార్కెట్‌లో రూ.10 నుంచి రూ.20 వరకు ఎక్కువకే విక్రయాలు జరుగుతున్నాయి.

- జిల్లాలో కూరగాయల సాగు విస్తీర్ణం: సుమారు 16 వేల ఎకరాలు
- ఎక్కువ దిగుబడి చేతికందే సమయం: అక్టోబరు నుంచి ఫిబ్రవరి వరకు

- బహిరంగ మార్కెట్‌లో కూరగాయల విక్రయాల వద్ద తప్పనిసరిగా ధరల పట్టిక ఉండాలి. కానీ ఎక్కడా కనిపించట్లేదు.
- తూకంలోనూ వ్యత్యాసాలు ఉంటున్నా ఏ అధికారి కన్నెత్తి చూడని పరిస్థితి నెలకొంది.
- జిల్లావ్యాప్తంగా ఎక్కడా అధికారుల తనిఖీలు లేకపోవడంతో వ్యాపారులు చెప్పిందే ధరగా చెలామణి అవుతోంది.

ప్లకార్డులతో అవగాహన కల్పించండి

ఆన్‌లైన్ గేమింగ్ యాక్ట్ కేసులో నిందితులకు శిక్ష

శ్రీకాకుళం నేరవార్తా విభాగం, న్యూస్‌టుడే: ఏపీ ఆన్‌లైన్ గేమింగ్ యాక్ట్ కేసులో అరెస్టయిన ఐదుగురికి బుధవారం శ్రీకాకుళం సెకెండ్ క్లాస్ మెజిస్ట్రేట్ శిక్ష విధించినట్లు ఒకటో పట్టణ ఎస్సై హరికృష్ణ తెలిపారు. వీరిలో ఒక్కొక్కరికి రూ.1,000 జరిమానాతో పాటు ఈ నెల 6 నుంచి 15 తేదీ వరకు నగరంలోని ప్రధాన కూడళ్లలో ప్లకార్డులతో అవగాహన కల్పించాలని న్యాయమూర్తి సూచించినట్లు ఆయన చెప్పారు. జూదం, బహిరంగ ప్రదేశాల్లో మద్యపాన నిషేధంపై ఉదయం 9 గంటల నుంచి 11 వరకు, సాయంత్రం 5 గంటల నుంచి రాత్రి 8 గంటల వరకు ప్లకార్డులు ప్రదర్శించాలని ఎస్సై చెప్పారు. ఈ ఆదేశాలను ఉల్లంఘించిన పక్షంలో నెల రోజుల పాటు జైలు శిక్ష విధిస్తామని న్యాయమూర్తి తెలిపినట్లు పేర్కొన్నారు.

దోమ పోటు.. చేనుకు చేటు..!

పలాస మండలం కొత్తపూరు సమీపంలో దోమపోటు కారణంగా పాడైపోయిన వరి పంట ఇది. మొంథా తుపాను తగ్గిన వెంటనే మండలంలోని సున్నాడ, కొత్తపూరు, అల్లుఖోల, లొద్దభద్ర, రెంటికోట గ్రామాల పరిధిలోని పంటను తెగుళ్లు ఆశించాయి. పైరు కీలక దశలో ఉన్న తరుణంలో పొలాల్లో నీరు నిల్వ ఉండిపోవడంతో దోమపోటు వచ్చింది. యూరియా అతి వినియోగం, గాలి, వెలుతురు తగలకపోవడంతో కొన్ని చోట్ల పంటలు దెబ్బతిన్నాయి. సాంబ, స్వర్ణ, సీఆర్ రకాలపై ప్రభావం ఎక్కువగా ఉండటంతో వరి దుబ్బు మొదళ్లు బలహీనంగా మారుతున్నాయి. చేతికందే సమయంలో పంట పాడైపోతోందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. – న్యూస్‌టుడే, పలాస గ్రామీణం

మానవత్వం చాటారు.. మనిషిగా గెలిచారు..!

మాయమైపోతున్నాడమ్మా మనిషన్నవాడు అనుకుంటున్న ఈ రోజుల్లో కంచిలి ఏఎస్సై తెలుకుల రామారావు ఏ సంబంధం లేని వ్యక్తి అంత్యక్రియలు జరిపి మానవత్వం చాటుకున్నారు. కోటబొమ్మాళికి చెందిన డబ్బీరు నారాయణరావు పట్నాయక్(75) ఇచ్ఛాపురంలో భిక్షాటన చేసూ జీవిస్తున్నారు. నాలుగు రోజుల కిందట అస్వస్థతకు గురికావడంతో యాచకుడిని ఇచ్ఛాపురం ప్రభుత్వాసుపత్రిలో చేర్పించారు. అక్కడ చికిత్స పొందుతూ మంగళవారం రాత్రి మృతిచెందారు. ఈ విషయాన్ని పోలీసులు కంచిలిలో విధులు నిర్వర్తిస్తున్న ఏఎస్సై రామారావుకు తెలిపారు. ఆయన మృతుడి కుమార్తెతో కలిసి బుధవారం మృతదేహాన్ని ఖననం చేశారు. రామారావుకు ఇది కొత్తేమీ కాదు. ఇచ్ఛాపురంలో చేసిన సమయంలోనూ ఈయన 63 మంది అనాథలకు అంతిమ సంస్కారాలు, కర్మకాండలు జరిపించారు. ఆయనను సీఐ చిన్నంనాయుడు, సిబ్బంది అభినందించారు. – న్యూస్‌టుడే, ఇచ్ఛాపురం

కొలువుల కలకు కొత్త రెక్కలు..!

నర్సింగ్ విద్యార్థులకు జర్మన్ శిక్షణ ప్రారంభం

– న్యూస్‌టుడే, బలగ(శ్రీకాకుళం)

యువతకు అంతర్జాతీయ స్థాయి ఉద్యోగావకాశాలు కల్పించడమే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం అడుగులేస్తోంది. అందులో భాగంగా నైపుణ్యాభివృద్ధి సంస్థ, వైద్యారోగ్యశాఖల ఆధ్వర్యంలో బీఎస్సీ నర్సింగ్ విద్యార్థినులకు జర్మన్ భాషపై శిక్షణ ఇస్తున్నారు. అనంతరం విదేశాల్లో కొలువులు కల్పించేందుకు కార్యాచరణ సిద్ధం చేశారు. శ్రీకాకుళం ప్రభుత్వ నర్సింగ్ కళాశాలలో ప్రస్తుతం తొలి బ్యాచ్ శిక్షణ తరగతులు నడుస్తున్నాయి.

ఎంత మంది.. ఏం జరుగుతోంది..

◆ రెండు, మూడు, నాలుగో ఏడాది చదువుతున్న 161 మంది హాజరవుతున్నారు.

◆ కళాశాలలో చదువుకుంటున్న జమ్మూకశ్మీర్‌కు చెందిన 18 మంది కూడా శిక్షణ పొందుతున్నారు.

◆ బ్యాచ్‌కు సుమారు 55 మంది చొప్పున ప్రతి రోజు మూడు బ్యాచ్‌లకు రెండు గంటల పాటు జర్మన్ భాష నేర్పిస్తున్నారు. ◆ ఏ1, ఏ2లో నెల రోజుల పాటు ప్రాథమిక స్థాయి బోధన అక్షరాలు(బుకస్టాబ్) చదవడం, రాయడం, పదాలు పలకడంపై అవగాహన కల్పిస్తారు.

◆ ప్రాథమిక, ఇంటర్మీడియట్, ప్రొఫెషనల్ స్థాయిలో ఆరు నెలల పాటు వివిధ అంశాలు బోధిస్తారు.

◆ మరో మూడు నెలలు బీ2 ప్రొఫెషనల్ స్థాయిలో అనర్గళంగా మాట్లాడేలా తర్ఫీదు ఇస్తారు.

◆ బీ1లో ఇంటర్మీడియట్ స్థాయి చదవడం, వినడం, మాట్లాడటం నేర్పిస్తారు. ఇది రెండు నెలలు కొనసాగుతుంది.

దశలవారీగా ప్రక్రియ..

ఒక దశ పరీక్షల్లో ఉత్తీర్ణత సాధిస్తే రెండో దశలోకి ప్రవేశం కల్పిస్తారు. అన్ని దశలు విజయవంతంగా పూర్తి చేసుకున్న తర్వాత ప్రభుత్వమే జర్మనీలో ఉద్యోగాలు ఇప్పిస్తుంది. ఇప్పటికే దీనిపై భారత నర్సింగ్ బోర్డు, జర్మన్ హెల్త్ మంత్రిత్వ శాఖ మధ్య అవగాహన ఒప్పందం కుదిరింది. ఎంపికయ్యేవారికి నెలకు రూ.2.40 లక్షలు నుంచి రూ.3.10 లక్షల వరకు వేతనం చెల్లిస్తారు.

మంచి అవకాశం..: బీఎస్సీ నర్సింగ్ విద్యార్థినులకు జర్మన్ భాషపై శిక్షణ అందిస్తున్నాం. వారికి ఇదో మంచి అవకాశం. అకడమిక్ సబ్జెక్టులతో పాటు అదనంగా ఈ తరగతులు జరుగుతున్నాయి. శిక్షకుడిని ప్రభుత్వమే నియమించింది. కోర్సు పూర్తయ్యాక ఉద్యోగావకాశాలు కల్పిస్తారు.
– కె.ఝాన్సీలక్ష్మీబాయి, ప్రిన్సిపల్, శ్రీకాకుళం ప్రభుత్వ నర్సింగ్ కళాశాల

అభివృద్ధి దిశగా అడుగులు

జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి కొండపల్లి శ్రీనివాస్

ఈనాడు డిజిటల్, శ్రీకాకుళం, న్యూస్‌టుడే శ్రీకాకుళం నగరం: 'సభ్యులు తెలిపిన సమస్యలను పరిష్కరిస్తాం. జిల్లా స్థితిగతులను ఎప్పటికప్పుడు అంచనా వేస్తూ అభివృద్ధి దిశగా అడుగులు వేస్తాం' అని జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి కొండపల్లి శ్రీనివాస్ అన్నారు. జడ్పీ సమావేశ మందిరంలో బుధవారం జిల్లా సమీక్ష కమిటీ(డీఆర్‌సీ) సమావేశం జరిగింది. ముందుగా కాశీబుగ్గ తొక్కిసలాట ఘటనలో మృతులకు సంతాపం తెలియజేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఎనిమిది అంశాలపై చర్చించారు.

మంత్రులు కొండపల్లి శ్రీనివాస్, కె.అచ్చెన్నాయుడు మాట్లాడుతూ జిల్లాలో రూ.600 కోట్లతో పీఎంఈజీపీ, సీఎంఈజీపీ కార్యక్రమాల ద్వారా ఉపాధి కల్పనకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. నర్సింగ్ కళాశాల పనులు పూర్తి చేస్తామని చెప్పారు. బదిలీ అయినా విధుల్లో చేరని అధికారులపై చర్యలు తీసుకోవాలని కలెక్టర్‌ను ఆదేశించారు. తీరప్రాంతాల్లో ఉపాధి హామీ పథకం ద్వారా రహదారుల నిర్మాణానికి చర్యలు తీసుకోవాలన్నారు. గిరిజన ప్రాంతాల్లో రహదారుల నిర్మాణానికి వెసులుబాటు కల్పించాలని జిల్లా అటవీశాఖాధికారి వెంకటేశ్‌కు సూచించారు. ఈ-పంటతో పాటు శతశాతం బీమా నమోదు చేసినట్లు చెప్పారు.


మాట్లాడుతున్న మంత్రి కె.అచ్చెన్నాయుడు, చిత్రంలో కేంద్ర, రాష్ట్ర మంత్రులు కె.రామ్మోహన్‌నాయుడు, కొండపల్లి శ్రీనివాస్, కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్, ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు, ఎమ్మెల్యే అశోక్ తదితరులు, హాజరైన ప్రజాప్రతినిధులు, అధికారులు

● ఎంఎస్ఎంఈ పార్కుల పనులు, గ్రామ, వార్డు సచివాలయాల్లో ఖాళీలు, కిడ్నీ ఆసుపత్రికి ఉద్దానం తాగునీటి సౌకర్యం, పల్లెపండగ రోడ్ల నిర్మాణాలు, పంట నష్టం, ఈ-పంట నమోదు, చెరకు రైతుల ఇబ్బందులు, ఇతర సమస్యలను ఎమ్మెల్యేలు ఎన్.ఈశ్వరరావు, గొండు శంకర్, బెందాళం అశోక్, మామిడి గోవింద రావు, బగ్గు రమణ మూర్తి మంత్రి దృష్టికి తీసుకెళ్లారు.

● వ్యవసాయ, పంచాయతీరాజ్‌శాఖ అధికారులపై ఆమదాలవలస ఎమ్మెల్యే కూన రవికుమార్ మండిపడ్డారు. పీఎం కిసాన్, అన్నదాత సుఖీభవ లెక్కల్లో తేడాపై ప్రశ్నించారు. చెత్త సేకరణ బండ్లు పంపిణీ చేయకుండా మూలకు చేర్చారని అసహనం వ్యక్తం చేశారు.

● కేంద్ర మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు, ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు, ఎమ్మెల్యే గౌతు శిరీష, ఎమ్మెల్సీ జి.శ్రీనివాసులనాయుడు, డీసీసీబీ అధ్యక్షుడు శివ్వాల సూర్యనారాయణ, సుడా, డీసీసీబీ ఛైర్మన్లు కె.రవికుమార్, సీహెచ్ అవినాష్, కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్, జేసీ ఫర్మాన్ అహ్మద్ ఖాన్, సహాయ కలెక్టర్ పృథ్వీరాజ్‌కుమార్ పాల్గొన్నారు.

జేజేఎం పనులు వేగవంతం చేయండి

మాట్లాడుతున్న కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్

కలెక్టరేట్(శ్రీకాకుళం), న్యూస్‌టుడే: జల్‌జీవన్ మిషన్(జేజేఎం) పనులు వేగవంతం చేయాలని కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ ఆదేశించారు. కలెక్టరేట్‌లో బుధవారం ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులతో ఆయన సమీక్షించారు. నియోజకవర్గాలవారీగా పనుల పురోగతిని అడిగి తెలుసుకున్నారు. అంతకుముందు రెసిడెన్షియల్ పాఠశాలలు, కేజీబీవీలకు సమస్యలపై సమావేశం నిర్వహించారు. కేజీబీవీలపై సౌర పలకల ఏర్పాటుకు ప్రతిపాదనలు పంపాలని సూచించారు. ఫ్లోరింగ్ సరిగా లేకుంటే గ్రానైట్ పలకలు వేయాలని ఏపీసీ శశిభూషణ్‌కు తెలిపారు. సహాయ కలెక్టర్ పృథ్వీరాజ్‌కుమార్, డీఈవో రవికుమార్, డీసీవో యశోదలక్ష్మి పాల్గొన్నారు.

ఒంట్లో బాగోకున్నా.. ఓర్చుకోవాల్సిందేనా..?

గిరిజన వసతి గృహాల్లో ఆరోగ్య కార్యకర్తల్లేక ఇక్కట్లు

– న్యూస్‌టుడే, మెళియాపుట్టి

అవి గిరిజన ఆశ్రమ, గురుకుల, పోస్టు మెట్రిక్ వసతి గృహాలు. ఊళ్లకు సుదూర ప్రాంతాల్లో ఉంటాయి. ప్రస్తుతం అసలే వ్యాధులు ప్రబలే కాలం. విద్యార్థులు జలుబు, దగ్గు, చర్మ వ్యాధులు, వైరల్ జ్వరాలబారిన పడే అవకాశం ఉంటుంది. ఆయా చోట్ల ఆరోగ్య కార్యకర్తలు లేకపోవడంతో ఇబ్బందులు ఎదురవుతున్నాయి.

గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలల్లోని విద్యార్థులకు సుస్తీ చేస్తే సకాలంలో వైద్యసేవలందించేలా గతంలో తెదేపా ప్రభుత్వం ఆరోగ్య కార్యకర్తలను నియమించింది. వారు నిరంతరం పర్యవేక్షించి ప్రాథమిక వైద్యం అందించేవారు. వైకాపా హయాంలో వారిని తొలగించారు. అప్పటి నుంచి వసతి గృహాల్లోని పిల్లలకు ఏమైనా ఆరోగ్య సమస్యలు తలెత్తితే ఉపాధ్యాయులకు ఉరుకులు పరుగులు తప్పట్లేదు. కూటమి అధికారంలోకి రాగానే ఆరోగ్య కార్యకర్తల నియామకాలు చేపడతామని మంత్రి సంధ్యారాణి హామీ ఇచ్చారు. దాని అమలు కోసం అంతా ఎదురు చూస్తున్నారు.

పెద్దమడి గురుకుల పాఠశాల విద్యార్థులకు పరీక్షలు చేస్తున్న వైద్యులు

ప్రతిపాదనలు పంపించాం..

ఆశ్రమ పాఠశాలలు, పోస్టు మెట్రిక్ వసతి గృహాల్లో విద్యార్థుల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నాం. నిరంతరం ఉపాధ్యాయులు, సంక్షేమాధికారులు పర్యవేక్షిస్తున్నారు. ఆరోగ్య కార్యకర్తల నియామకానికి ప్రతిపాదనలు పంపించాం. ప్రస్తుతానికి గ్రామ సచివాలయం పరిధిలోని వైద్య సిబ్బంది సేవలందిస్తున్నారు. – ఎం.అన్నదొర, డీడీ, గిరిజన సంక్షేమశాఖ, సీతంపేట

ఇలాంటివి అనేకం..

★ ఇటీవల ఓ గిరిజన గురుకుల పాఠశాల విద్యార్థులు వైరల్ జ్వరాలు బారిన పడితే ఉపాధ్యాయులు సుదూరంలో ఉన్న ఆసుపత్రికి తీసుకెళ్లి వైద్యం చేయించారు.

★ గతేడాది భరణికోట ఆశ్రమ పాఠశాల పరిధిలో ఓ బాలిక అనారోగ్యంతో మృతి చెందింది.

★ మరో పాఠశాలలో గతేడాది పదోతరగతి వార్షిక పరీక్షల సమయంలో ఓ విద్యార్థిని తీవ్ర అస్వస్థతకు గురైంది. వెంటనే గుర్తించి సమీపంలోని ప్రైవేటు వైద్యుడి వద్దకు తీసుకెళ్లగా కోలుకుంది.

★ ఇటీవల ఓ ఆశ్రమ పాఠశాలలో బాలికను విష పురుగు కరవడంతో అస్వస్థతకు గురైంది. బోధనా సిబ్బంది టెక్కలి ఆసుపత్రికి తరలించి చికిత్స చేయించారు.

(c) eenadu

శ్రీకాకుళంలోని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో విద్యార్థినులతో కేంద్రమంత్రి రామ్మోహన్‌నాయుడు, ఎమ్మెల్యే శంకర్

మత్స్యకారుల సంక్షేమానికి కృషి

శ్రీకాకుళం గ్రామీణం, కలెక్టరేట్, న్యూస్‌టుడే: మత్స్యకారుల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందని కేంద్రమంత్రి రామ్మోహన్‌నాయుడు అన్నారు. పెద్దగనగళ్లపేట సముద్రతీర ప్రాంతాన్ని ఎమ్మెల్యే గొండు శంకర్‌తో కలిసి బుధవారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా గొండు శంకర్ మాట్లాడుతూ గతంలో నిపుణుల బృందం ఈ ప్రాంతాన్ని సందర్శించి నివేదిక రూపొందించిందని, దాన్ని కలెక్టరు ద్వారా దిల్లీలోని జాతీయ విపత్తు నిర్వహణ కేంద్రానికి సమర్పించామని చెప్పారు. రూ.94.50 కోట్ల అంచనాతో ఎల్ ఆకారంలో రక్షణ గోడ నిర్మించాల్సి ఉంటుందని వివరించారు. రామ్మోహన్ నాయుడు మాట్లాడుతూ.. మొదటి దశలో రూ.7 కోట్లతో పనులు ప్రారంభిస్తామని హామీ ఇచ్చారు. అనంతరం మత్స్యకార వేట సామగ్రి నిల్వ భవన సముదాయానికి శంకుస్థాపన చేశారు. కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ పాల్గొన్నారు. ❖ శ్రీకాకుళంలోని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో అదనపు తరగతి గదులను కేంద్రమంత్రి ప్రారంభించారు.

నంది వాహనుడికి నీరాజనం

జలుమూరు, న్యూస్‌టుడే: ప్రసిద్ధ పుణ్యక్షేత్రం దక్షిణ కాశీగా పేరుగాంచిన శ్రీముఖలింగేశ్వరుడి గ్రామోత్సవం బుధవారం రాత్రి ఘనంగా నిర్వహించారు. కార్తిక పౌర్ణమి పర్వదినం పురస్కరించుకొని ఆలయంపై శిఖర దీపం వెలిగించి జ్వాలాతోరణం కార్యక్రమం చేపట్టారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని దీపారాధన చేశారు. పార్వతీపరమేశ్వరుల ఉత్సవమూర్తులను నంది వాహనంపై ఊరేగించారు.

శ్రీముఖలింగేశ్వరస్వామి ఆలయ ప్రాంగణంలో దీపాలు వెలిగిస్తున్న భక్తులు

56 వంటకాలతో నైవేద్యం

టెక్కలి పెద్దబ్రాహ్మణవీధిలోని రాధామాధవ మఠంలో కార్తిక పౌర్ణమి సందర్భంగా స్వామికి 56 వంటకాలతో మహా నైవేద్యాన్ని బుధవారం సమర్పించారు. విశిష్ట నివేదనా కార్యక్రమంలో భక్తులు పెద్దఎత్తున పాల్గొన్నారు. మఠం పీఠాధిపతి మహంత్ మదన్‌గోపాల్ దాస్‌జీ మహరాజ్ ఆధ్వర్యంలో తెల్లవారుజాము నుంచే ప్రత్యేక పూజలు నిర్వహించారు. – న్యూస్‌టుడే, టెక్కలి

కైలాసగిరి.. భక్తజన ఝరి

జి.సిగడాం మండలం ఎందువ గ్రామం శివనామ స్మరణతో మారుమోగింది. కైలాసగిరి కొండ ఆధ్యాత్మిక శోభతో వెలిగిపోయింది. కార్తిక పౌర్ణమి సందర్భంగా గిరి ప్రదక్షిణ కార్యక్రమం అశేష జనసందోహం నడుమ కనుల పండువగా సాగింది. కొండ నుంచి ప్రారంభమైన ప్రదక్షిణ నడిమివలస, సేతుభీమవరం, గెడ్డకంచరాం, బాతువ గ్రామాల మీదుగా సాగింది. దాదాపు 15 కిలోమీటర్ల మేర తిరుగుతూ భక్తులు శివనామ స్మరణతో ముందుకు సాగారు. అనంతరం కొండపై కొత్తగా నిర్మించిన 21 అడుగుల శివపార్వతుల విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఎస్ఐ మధుసూదనరావు ఆధ్వర్యంలో పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు. ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు, ఎచ్చెర్ల ఎమ్మెల్యే ఎన్.ఈశ్వరరావు ప్రత్యేక పూజలు చేశారు. – న్యూస్‌టుడే, జి.సిగడాం

కూర్మనాథ క్షేత్రం సందర్శన

గార మండలం శ్రీకూర్మంలోని కూర్మనాథ క్షేత్రాన్ని రాష్ట్ర పురావస్తు శాఖ అధికారుల బృందం బుధవారం సందర్శించింది. క్షేత్రంలో చేపట్టాల్సిన అభివృద్ధి పనులకు సంబంధించి చిత్రాలు తీసుకున్నారు. డిప్యూటీ డైరెక్టర్ పి.సురేష్, సహాయ సంచాలకులు ఎస్.వెంకటరావు, పల్లంనాయుడు, ఇంజినీరింగ్ విభాగం సహాయ సంచాలకుడు ఖాజాబిరుపాకర్ పాల్గొన్నారు. వారి వెంట ఈవో నరసింహనాయుడు ఉన్నారు. – న్యూస్‌టుడే, గార (శ్రీకూర్మం)

ANDHRA PRADESH MEDICAL SERVICES AND INFRASTRUCTURE DEVELOPMENT CORPORATION SRIKAKULAM DIVISION
Floor of Central Medicine Store Govt. Hospital Compound RIMS, Balaga, Srikakulam-532001
Short Tender Notice No. [illegible]
e-procurement Short Tender is invited for 2 Electrical Works, in APMSIDC Division, Srikakulam.
Bid Document Download Starts from 07.11.2025 @ 3.00 PM on words to bid document download end date is 12.11.2025 up to 4.00 PM.
Last date and time for uploading of bid Documents is 12.11.2025 up to 5.00 PM
Technical Bid Opening Date: 13.11.2025 at 11:00 AM
The details of Notice inviting Tender and Bid documents can be downloaded through https://tender.apeprocurement.gov.in Other details can be obtained from the Office of the Executive Engineer, APMSIDC Division, RIMS Govt. Hospital Campus, Srikakulam (Phone No. 89786 80777).
Sd/- Executive Engineer, APMSIDC Division, Srikakulam

ఆంధ్రా క్రికెట్ జట్టు మేనేజర్‌గా నియామకం

కొట్టిస కిరణ్

పాతబస్టాండ్, న్యూస్‌టుడే: శ్రీకాకుళం నగరానికి చెందిన సీనియర్ క్రికెట్ క్రీడాకారుడు కొట్టిస కిరణ్ అండర్- 19 (పురుషుల) రాష్ట్ర జట్టుకు మేనేజరుగా నియమితులయ్యారు. 2025- 26 సీజన్‌లో జరిగే మల్టీ డే మ్యాచ్‌ల్లో పాల్గొనే జట్టుకు మేనేజరుగా వ్యవహరించనున్నారు. బీసీసీఐ ఆదేశాల మేరకు ఏసీఏ జనరల్ మేనేజరు ఎం.ఎస్.కుమార్ ఈ విషయాన్ని ప్రకటించారు. ఈ నెల 19 నుంచి జరిగే ఈ జాతీయ స్థాయి పోటీలు హిమాచల్ ప్రదేశ్‌లోని ధర్మస్థలి, ఝార్ఖండ్‌లోని రాయ్‌పూర్, ఆంధ్రప్రదేశ్‌లోని కడప, అనంతపురంలలో జరగనున్నాయి.

కెనరా బ్యాంక్ Canara Bank (భారత ప్రభుత్వరంగ సంస్థ) సిండికేట్ Syndicate A Government of India Undertaking
శ్రీకాకుళం మెయిన్ బ్రాంచ్ (1837)
చందర్ మహల్ దగ్గర, గ్రాండ్ ట్రంక్ రోడ్డు, శ్రీకాకుళం-532001. ఫోన్: 8331015645

స్థిరాస్తులు అమ్మకానికి వేలం అమ్మకం ప్రకటన
సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు, 2002 లోని 8(6) & 9 నిబంధనలతో చదవబడు సెక్యూరిటైజేషన్ & రీకనస్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్టు, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకానికి ఇ-వేలం ప్రకటన.
సెక్యూర్డ్ క్రెడిటార్ అయిన కెనరా బ్యాంక్, శ్రీకాకుళం మెయిన్-I బ్రాంచ్ వారికి ఋణగ్రహీత(లు): మెస్సర్స్ ఎమ్‌వీఆర్ మిల్క్ ప్రొడక్ట్స్, ప్రాతినిధ్యం వహిస్తున్న ప్రొప్రయిటర్: శ్రీ మాత ధనుంజయరావు మరియు హామీదారు: శ్రీమతి రౌతు నిర్మల గార్లు తేది.04.11.2025 నాటికి చెల్లించవలసిన బకాయి రూ.25,12,318.71/- (అక్షరాల ఇరవై ఐదు లక్షల పన్నెండు వేల మూడు వందల పద్దెనిమిది రూపాయల డెబ్బై ఒక్క పైసలు మాత్రమే) + వడ్డీ మరియు ఇతర ఛార్జీలను కలిపి మొత్తమును రాబట్టుకొనుటకు కెనరా బ్యాంక్, శ్రీకాకుళం మెయిన్-I అధీకృత అధికారిచే నిర్మాణాత్మక/లాంఛనాత్మక స్వాధీనం చేసుకున్న సెక్యూర్డ్ క్రెడిటార్‌కు తనఖాపెట్టిన/ఛార్జ్ చేసిన దిగువ వివరించిన స్థిరాస్తిని 25.11.2025 తేదీన "ఎక్కడ ఎలా ఉన్నది" "అక్కడ అలా" మరియు "అక్కడ ఏమున్నదో అది" అనే ప్రాతిపదికన విక్రయించబడునని ప్రజానీకానికి మరియు ముఖ్యంగా పైన తెలిపిన ఋణగ్రహీత(లు) & హామీదారులకు ఇందుమూలముగా తెలియజేయడమైనది.
ఇ-వేలం తేది: 25.11.2025, మ॥ 3.00 గం.ల నుండి సా॥ 4.00 గం.ల వరకు
రిజర్వు ధరలో 10% ధరావత్తు సొమ్మును M/s. పిఎస్‌బి అలియన్స్ ప్రైవేట్ లిమిటెడ్ (baanknet) పోర్టల్ యొక్క ఇ-వ్యాలెట్‌లో నేరుగా గాని లేదా ధరావత్తును RTGS/NEFT ద్వారా చలాన్‌లోని ఖాతా వివరములుకు తేది: 25.11.2025, మ॥ 12.00 గం.ల లోపుగా పొందుపరిచి జమచేయాలి.
ఒకవేళ ఎన్‌కంబ్రెన్స్‌లు ఏమైనా ఉన్నచో వాటితో కలిపి స్థిరాస్తి వివరములు:
శ్రీకాకుళం జిల్లా, రణస్థలం మండలం, యర్రవరం గ్రామం, ఎలక్ట్రిక్ సబ్-స్టేషన్ ఎదురుగా, సర్వే నెం. 12-17, 12-20 నందు ఎ. 1.35 సెంట్లు వ్యవసాయేతర భూమి మరియు అందులోని డెయిరీ షెడ్ యావత్తు ఆస్తి. హద్దులు: తూర్పు: యజమానుల భూమి & రెసిడెన్షియల్ ఇల్లు, దక్షిణం: రాస్తా (రోడ్డు), పడమర: ఎమ్. ఉమామహేశ్వరరావు యొక్క భూమి, ఉత్తరం: ఎమ్. ఉమామహేశ్వరరావు యొక్క భూమి.
రిజర్వు ధర: రూ. 49,17,000/- ధరావత్తు సొమ్ము: రూ. 4,91,700/-
అమ్మకానికి సంబంధించిన సవివరమైన నియమ నిబంధనల కొరకు కెనరా బ్యాంక్ వెబ్‌సైట్ www.canarabank.com లో ఏర్పాటు చేసిన "ఇ-వేలం" లింక్‌ను రిఫర్ చేయండి లేదా కెనరా బ్యాంక్, శ్రీకాకుళం మెయిన్-I, మేనేజర్ గారిని ఆఫీసు పనివేళలలో సంప్రదించగలరు: ఫోన్: 83310 15645 / 75691 69665
ఇ-వేలం విధానం కొరకు సర్వీసు ప్రొవైడర్‌ను సంప్రదించండి: మెస్సర్స్ పిఎస్‌బి అలయన్స్ (Baanknet), వెబ్‌పోర్టల్ https://baanknet.com, హెల్ప్‌డెస్క్: 8291220220, ఇ-మెయిల్: support.baanknet@psballiance.com.
తేది: 04.11.2025, ప్రదేశం: శ్రీకాకుళం సం/- అధీకృత అధికారి, కెనరా బ్యాంక్

బడుగులకు భరోసా

ఈ- శ్రమ్ కార్డుతో లబ్ధి

– న్యూస్‌టుడే, శ్రీకాకుళం అర్బన్

సంఘటిత, అసంఘటిత రంగాల్లో పనిచేసే వారితో పాటు వలస కార్మికులకు సామాజిక భద్రత కల్పిస్తూ, సంక్షేమ పథకాలు అందించాలన్న సుప్రీంకోర్టు ఆదేశాలను అనుసరిస్తూ కేంద్ర ప్రభుత్వం 2021 ఆగస్టు 26న ఈ- శ్రమ్ పోర్టల్‌ను ప్రవేశ పెట్టింది. ఇందులో వివరాలు నమోదు చేసుకున్న వారికి కార్మిక శాఖ ఉచితంగా యూఏఎన్ గుర్తింపు కార్డును జారీ చేస్తుంది. దేశంలో ఎక్కడైనా ఇది చెల్లుబాటు అయ్యేలా యూనివర్సల్ ఖాతా నంబరును కేటాయిస్తారు. జిల్లా వ్యాప్తంగా సంఘటిత, అసంఘటిత రంగాల్లో సుమారు 6,12,40 మంది కార్మికులు పని చేస్తున్నారు. ఈ- శ్రమ్ పోర్టల్‌లో నమోదైన వారు సుమారు 5,36,230 పైనే. వారికి ఇప్పటికే కార్డులు జారీ చేశారు. శత శాతం లక్ష్యం సాధించేందుకు కార్మిక శాఖ అధికారులు అవగాహన కల్పిస్తున్నారు.

నమోదు ప్రక్రియ ఇలా..

21 ఏళ్ల పైబడి 60 లోపు ఉన్న కార్మికులు దీనికి అర్హులు. భవన నిర్మాణ సంక్షేమ బోర్డు, సచివాలయాలు, కామన్ సర్వీసు సెంటర్లు గానీ, కార్మిక శాఖ అధికారుల వద్ద, చరవాణి ద్వారా ఆయిన రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చు. ఆధార్, బ్యాంకు ఖాతా, నామినీ ఖాతా, చరవాణి నంబరు తప్పని సరిగా ఉండాలి. వైకాపా హయాంలో 2023లో ఈ- శ్రమ్ కార్డుల పంపిణీ నిలిపేశారు. కూటమి అధికారంలోకి వచ్చాక తిరిగి ప్రారంభించారు.

లావేరులో ఉపాధి పనులు చేస్తున్న వేతనదారులు

అవగాహన కల్పిస్తున్నాం

ఈ- శ్రమ్ పోర్టల్‌లో వివరాలు నమోదు చేసుకుంటే కార్మికుల కుటుంబాలకు భరోసా లభిస్తుంది. దీనిపై క్షేత్రస్థాయిలో అవగాహన కల్పిస్తున్నాం. ఈ అవకాశాన్ని అర్హులంతా సద్వినియోగం చేసుకోవాలి. – కె.దినేష్‌కుమార్, కార్మిక శాఖ ఉప కమిషనర్

పలు ప్రయోజనాలు

ఈ- శ్రమ్‌లో వివరాలు నమోదు చేసుకున్న వారికి 12 అంకెల గుర్తింపు కార్డు జారీ చేస్తారు. కార్డు ఉంటే సామాజిక భద్రతా పథకాలు, ప్రధాన మంత్రి సురక్షా బీమా యోజన వర్తిస్తుంది. ప్రమాదంలో చనిపోయిన కార్మికుల కుటుంబానికి రూ. 2 లక్షలు, గాయపడినా, వైకల్యానికి గురైనా రూ.లక్ష పరిహారం అందిస్తారు. 60 సంవత్సరాలు దాటిన తర్వాత నెల వారీ పింఛను వస్తుంది.

నాడు- నేడు.. దయనీయత చూడు

మందస మండలం బైరిసారంగపురం ఉన్నత పాఠశాలకు 'నాడు-నేడు' ఫేజ్-2 కింద 2022లో ఐదు గదులతో కూడిన అదనపు భవనం నిర్మించడానికి రూ.42 లక్షలు మంజూరయ్యాయి. పనులు ప్రారంభించే సమయానికి ప్రభుత్వం సరఫరా చేసే సిమెంటు రాలేదు. చుట్టు గ్రామాల్లోని ఉన్నత పాఠశాలలకు వచ్చిన సిమెంటులో 100 బస్తాలు బదులు తెచ్చి పునాదులు వేశారు. రెండు అడుగుల ఎత్తు వరకు కాంక్రీటు స్తంభాలు నిర్మించారు. అనంతరం సిమెంటు సరఫరా కాకపోవడం, మిగతా నిర్మాణ సామగ్రి కొనుగోలు చేయకపోవడంతో పనులు నిలిచిపోయాయి. ఈ పాఠశాలలో 130 మంది విద్యార్థులున్నారు. వసతి సమస్య వేధిస్తుండటంతో వరండాల్లో తరగతులు నిర్వహించాల్సిన పరిస్థితి నెలకొంది. ఈ భవనానికి సంబంధించి రూ.18 లక్షలు హెచ్ఎం ఖాతాలో ఉన్నాయని, ప్రభుత్వం అనుమతి ఇస్తేనే పనులు పునఃప్రారంభమవుతాయని ఎంఈవో లక్ష్మణరావు తెలిపారు. – న్యూస్‌టుడే, మందస

గంజాయి కేసులో ఇద్దరు యువకుల అరెస్టు

వివరాలు వెల్లడిస్తున్న సీఐ అవతారం

రణస్థలం, న్యూస్‌టుడే: గంజాయి కేసులో గుంటూరు, నెల్లూరు జిల్లాకు చెందిన ఇద్దరు యువకులను అరెస్టు చేసి రిమాండ్‌కు పంపినట్లు జేఆర్ పురం సీఐ అవతారం, ఎస్ఐ చిరంజీవి తెలిపారు. గత ఆగస్టు 24న గంజాయి విక్రయించి, తాగిన కేసులో శ్రీకాకుళం, విజయనగరం జిల్లాలకు చెందిన తొమ్మిది మందిని అరెస్టు చేశారు. ఆ ముఠాలో విజయనగరం జిల్లా పూసపాటిరేగ మండలం కొప్పెర్లకు చెందిన ఎనుకోటి ముకుంద ఉన్నారు. గుంటూరులోని ఓ ప్రైవేటు విశ్వవిద్యాలయంలో బీటెక్ చదువుతున్న ఎస్‌కే నఫీజ్(నెల్లూరు), అదే విశ్వవిద్యాలయంలో బీటెక్ పూర్తి చేసిన కమ్మిశెట్టి వినోద్‌కుమార్(గుంటూరు)లకు ముకుంద గంజాయి విక్రయిస్తున్నట్లు దర్యాప్తులో తేలింది. ముకుంద వీరిద్దరికీ గంజాయి అందజేయడం, అతని ఖాతాకు వారు డబ్బులు పంపడం చేసేవారు. దీనిపై పూర్తి విచారణ చేపట్టి ఇద్దరినీ అదుపులోకి తీసుకుని అరెస్టు చేసినట్లు సీఐ తెలిపారు.

తల్లి మందలించిందని కొడుకు ఆత్మహత్య

గేదెల మోజేశ్ (పాతచిత్రం)

పీఎంపాలెం, న్యూస్‌టుడే: స్నేహితులతో జులాయిగా తిరుగుతున్నావని తల్లి మందలించడంతో కొడుకు ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ ఘటనకు సంబంధించి పీఎంపాలెం సీఐ జి.బాలకృష్ణ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. పాతపట్నం మండలం తెంబూరుకు చెందిన గేదెల వెంకట్రావుకు భార్య, కుమారుడు మోజేశ్(16) ఉన్నారు. జీవనోపాధి నిమిత్తం ఏడేళ్ల క్రితం సొంతూరు వదిలి కుటుంబంతో వచ్చి విశాఖలోని చంద్రంపాలెం దరి భరత్‌నగర్‌లో నివాసముంటున్నారు. భార్యాభర్తలిద్దరూ రోజువారీ కూలి పనులు చేస్తూ కుటుంబాన్ని పోషిస్తున్నారు. వీరి కుమారుడు మోజేశ్ పదో తరగతి పరీక్షల్లో తప్పి ఖాళీగా తిరుగుతున్నాడు. చిన్న వయసులో చదువును విస్మరించి జులాయిగా తిరుగుతున్న కొడుకును గత కొద్దిరోజుల నుంచి తల్లి మందలిస్తోంది. దీంతో మనస్తాపానికి గురైన మోజేశ్ మంగళవారం రాత్రి చంద్రంపాలెం శ్మశానవాటికలోని చెట్టుకు ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. బుధవారం ఉదయం మృతదేహాన్ని గుర్తించిన స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. తండ్రి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి ఎస్సై కె.భాస్కర్ దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు.

గుత్తేదారుల నుంచి కూలీలకు విముక్తి

పెంట్లవెల్లి , న్యూస్‌టుడే: తెలంగాణ రాష్ట్రం నాగర్‌కర్నూల్ జిల్లా పెంట్లవెల్లి మండలంలోని మంచాలకట్ట, మల్లేశ్వరం వద్ద కృష్ణానదిలో చేపలు పట్టించే గుత్తేదారుల దగ్గర పనిచేస్తున్న ఇతర రాష్ట్రాలకు చెందిన కూలీలకు ఎస్సై రామన్ గౌడ్ విముక్తి కల్పించారు. బాధితులు చరవాణి ద్వారా కుటుంబ సభ్యులకు వారు పడుతున్న ఇబ్బందులు తెలిపారు. బాధిత కుటుంబ సభ్యులు స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. దీంతో సిబ్బందితో కలిసి దాడులు నిర్వహించిన పోలీసులు గుత్తేదారుల చెర నుంచి నలుగురికి విముక్తి కల్పించారు. రావాల్సిన జీతం డబ్బులను ఇప్పించి, వారి గ్రామాలకు పంపిస్తామన్నారు. వీరిలో జిల్లాకు చెందిన గురుమూర్తి ఉన్నారు.

వరకట్న వేధింపులపై కేసు

కొత్తూరు, న్యూస్‌టుడే: వరకట్నం కోసం భర్త, ఆయన కుటుంబ సభ్యులు వేధిస్తున్నట్లు ఓ మహిళ ఇచ్చిన ఫిర్యాదుపై ముగ్గురిపై బుధవారం కేసు నమోదు చేసినట్లు హెచ్‌సీ గోవిందరావు తెలిపారు. కొత్తూరుకు చెందిన మహిళకు సారవకోట మండలానికి చెందిన వ్యక్తితో 9 ఏళ్ల కిందట వివాహమైంది. కొన్నేళ్లుగా బాధితురాలిపై భర్త, ఆడపడుచు, మరో కుటుంబ సభ్యుడు వేధిస్తున్నట్లు ఫిర్యాదు అందినట్లు తెలిపారు.

వ్యాను బోల్తా.. 20 మందికి గాయాలు

పొక్లెయిన్‌తో వాహనాన్ని బయటకు తీయిస్తున్న స్థానికులు

మందస, న్యూస్‌టుడే: మందస మండలం దేవుపురం సమీపంలో బుధవారం వ్యాను గెడ్డలో బోల్తాపడింది. ఈ ప్రమాదంలో 20 మందికి స్వల్ప గాయాలయ్యాయి. వ్యానులో ప్రయాణిస్తున్న వారంతా మందూరుకు చెందిన భజన బృందం కాగా.. మహాదేవపురంలో భజన చేసి పిడిమందస బయల్దేరారు. మార్గమధ్యంలో మలుపులో మితిమీరిన వేగంతో వస్తున్న వాహనం అదుపుతప్పి గెడ్డలోకి పల్టీ కొట్టింది. స్థానికులు అక్కడికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. ఈ ఘటనపై సమాచారం లేదని మందస పోలీసులు తెలిపారు.

EENADU Classifieds

AUTO

VEHICLES FOR SALE

AP05TM3213, Maruti Super Carry/2018; AP39CV0378, Maruti Swift ZDI+2019; AP05TX9027, Mahindra Bolero 2015, AP39RE1934, Honda CB Shine 2022, AP40AP1596, Bajaj Pulsar/2023, AP40CG2485, TVS XL 2024. AP39UQ8286, Tata Intra V50 Pickup 2023; AP37TE5608, Mahindra Bolero Maxi Truck/2016. వెహికల్స్ అమ్మకమునకు కలవు. సంప్ర: కనకదుర్గ ఫైనాన్స్ లిమిటెడ్, శ్రీకాకుళం ✆ 8886989666

BUSINESS SERVICES

BUSINESS OFFER

మీకు మీరే బాస్! ఎలాంటి ఇన్వెస్ట్‌మెంట్ లేకుండా ఖాళీ సమయంలో వెల్‌నెస్ ఇండస్ట్రీలో బిజినెస్ చేస్తూ మంచి ఆదాయం అవకాశం మేము ఇస్తాము 9014039992

PERSONAL CLASSIFIEDS

CHANGE OF NAME

CHANGE OF NAME
I, SANA VENKATA VINAY S/o Sana Rama Mohan. Resident of Door No. 3-78, Chinna Komati veedhi, Sompeta Town and Mandal Srikakulam District, Pin-532284. My Father's name is previously called as RAMMOHAN SANA. Now changed his name RAMMOHAN SANA (Old name) to SANA RAMA MOHAN (New Name) Henceforth he will be called as SANA RAMA MOHAN for all purposes

REAL ESTATE

PLOT FOR SALE

RESIDENTIAL PLOTS FOR SALE
శ్రీకాకుళం కింతలిమిల్లు వద్ద శ్రీలక్ష్మీనగర్ లేఅవుట్ నందు ఈ దిగువ ఖాళీ స్థలములు ఇల్లు కట్టుకొనుటకు అనువైనవి అమ్మకంనకు కలదు.
ప్లాట్ విస్తీర్ణంలు: 195 చ॥గ॥, 354.66, 347చ॥గ॥, 240, 254 చ॥గ॥, 238, 404 చ॥గ॥, 251.44 & 383 చ॥గ॥, 234.66 చ॥గ॥ కావలసినవారు ఈ క్రింది నెంబరులో సంప్ర:
Ph:6302219484

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

JOBS

బెల్జియన్ వాఫెల్ ఫుడ్ ఫ్రాంచైజీకి శ్రీకాకుళంలో పనిచేయుటకు సిబ్బంది కావలెను. కంప్యూటర్ స్కిల్స్ మరియు ఇంగ్లీష్ నాలెడ్జ్ కలిగి ఉండవలెను ✆:8978561621.

వైజాగ్, SKLM, VZM జిల్లాలో ప్రముఖ సంస్థలకు స్కూల్స్‌కు అవుట్ సోర్సింగ్ & కాంట్రాక్ట్ బేస్ ద్వారా పనిచేయుటకు అటెండర్స్, రికార్డ్ అసిస్టెంట్, జూనియర్ అసిస్టెంట్, బీట్ ఆఫీసర్స్, మండల & జిల్లా కోఆర్డినేటర్లు, సెక్షన్ ఇన్‌చార్జ్ కావలెను. 10th, ఇంటర్ ఏని(డిగ్రీ, పీజీ) MBA, MCA చేసినవారు M/F కావలెను. జీతం:20k to 40K ✆8019264343.

ప్రైవేట్ బ్యాంక్స్ హాస్పిటల్స్ పర్మినెంట్ & కాంట్రాక్ట్/ ఔట్ సోర్సింగ్ పద్ధతిలో DEO's కంప్యూటర్ ఆపరేటర్స్ PO's ఆపరేటర్స్ బ్యాంకింగ్ క్లర్క్స్ సూపర్‌వైజర్స్ అటెండర్స్ జూ॥ రికార్డ్ Asst. GNM ANM 10th ఇంటర్ ఏని డిగ్రీ B.Tech PG వారు కావలెను. జీ:20 to 60k వ:18 to 42 M/F ఇంటర్వ్యూ 6,7, 8 VSP ✆ 9030022830.

ఉచిత శిక్షణ, భోజనం& వసతి సౌకర్యం & ఉద్యోగావకాశాలు గాజువాకలో, అర్హత: ITI, డిప్లొమా పాస్ (పురుషులు మాత్రమే) ✆ 9573366611, 9959617457.

సూర'S బిల్డ్ మార్ట్ కంప్యూటర్ ఆపరేటర్ కావలెను అర్హత: డిగ్రీ ఇంగ్లీష్ మాట్లాడాలి, వీడియో ఎడిటింగ్ తెలిసి ఉండాలి, కారు డ్రైవింగ్ వచ్చి ఉండాలి, జీతం ఫిక్స్‌డ్ శాలరీతో పాటు పనిపైలి ఆధారంగా బోనస్‌తో 30వేలు పైన. సంప్ర॥ 9567919746.

వైజాగ్ ఐవీఎఫ్ ఆసుపత్రి (శ్రీకాకుళంబ్రాంచ్)లో పనిచేసేందుకు మార్కెటింగ్ సిబ్బంది కావలెను. అనుభవానికి ప్రాధాన్యం ఇవ్వబడును ✆: 7799772221,7 799772223

Tea Juices Soda చేయుటకు Boys కావలెను. వసతి, భోజనము, మంచి జీతము కలదు. ద్వారకానగర్. Ct: 8500711637.

అవుట్‌సోర్సింగ్ పద్ధతిలో పనిచేయుటకు సూపర్‌వైజర్స్, కంప్యూటర్ ఆపరేటర్స్, సెక్యూరిటీ, క్లర్క్స్, అటెండర్స్, ఫైర్&సేఫ్టీ హెల్పర్స్. Qlf: 10th-డిగ్రీ, ITI, బి.టెక్, MBA. జీ॥ 18K-28K. 9573635594, 9121044796

ప్రముఖ School/ కాలేజ్‌కు అర్హత కలిగిన అభ్యర్థులు తక్షణం అవసరం: వార్డెన్లు/PETs - M/F. M.Sc (గణితం, Physics, Chemistry, Biology)- Women- Hostel Tutors జీతం:12-15k. Computer Operators- Maths, Telugu, English typing, Photoshop, Mails ఆసక్తిగలవారు సంప్ర. ✆ 9515600257, 9440822639, 9989964503, 6301951603

ప్రకటన చిన్నదైనా స్పందన అతివేగం ఈనాడు క్లాసిఫైడ్స్ 5 లైన్ల ప్రకటన కేవలం 315 /- (GST 5% అదనం) మాత్రమే సంప్రదించండి: 8008597609

వరదలు తగ్గుముఖం.. దందా ప్రారంభం

చిన్నకోష్ట సమీపంలో మహేంద్రతనయ నదిలో ఇసుక తవ్వకాలు

– న్యూస్‌టుడే, హరిపురం (మందస)

ఈ ఏడాది అధిక వర్షాలకు పంటలపై తీవ్ర ప్రభావం పడింది. ఇసుకాసురులకు మాత్రం సిరులు తెచ్చిపెట్టినట్లు అయ్యింది. పోటెత్తిన వరదల వల్ల మహేంద్రతనయ నదిలో పలు చోట్ల భారీ స్థాయిలో ఇసుక మేటలు ఏర్పడ్డాయి. ప్రస్తుతం నదిలో నీటి ప్రవాహం తగ్గడంతో అక్రమార్కులు ఇసుక దందా ప్రారంభించారు. ఇక్కడ ఇసుక తవ్వకాలకు అనుమతులు లేకపోయినా రాజకీయ పలుకుబడితో గ్రామస్థాయి నాయకులు అక్రమాలకు పాల్పడుతున్నారు.

స్థానికుల ఆందోళన

మందస మండలం పొత్తంగి, సిరిపురం, భోగాపురం, బొరంట, చినకోష్ట, అంబటికంబారం వద్ద ఈ తవ్వకాలు జరుగుతున్నాయి. ఏటా ఇలా విచక్షణరహితంగా ఇసుక తోడేస్తుండటంతో గోతులు ఏర్పడి వరద ప్రవాహ దిశ మారి ఒడ్డులు కోతకు గురవుతున్నాయని, పంట పొలాలు ముంపునకు గురవుతున్నాయని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. 'మహేంద్రతనయ నది నుంచి ఇసుక తవ్వకాలపై నిఘా పెడతాం. ఇసుకతో వాహనాలు పట్టుపడితే కఠినంగా చర్యలు తీసుకుంటాం. వాహనాలను సీజ్ చేసి అక్రమార్కులపై కేసులు పెడతామ'ని మందస తహసీల్దారు ఎం.శ్రీకాంత్ తెలిపారు.

రాష్ట్ర క్రికెట్ పోటీల విజేత విశాఖ

రెండో స్థానం దక్కించుకున్న శ్రీకాకుళం జట్టు

పాతబస్టాండ్, న్యూస్‌టుడే: రాష్ట్రస్థాయి పాఠశాల క్రీడలకు సంబంధించి మూడు రోజులుగా జరుగుతున్న అండర్-19 క్రికెట్ పోటీల్లో బాలుర విభాగంలో ప్రథమ, ద్వితీయ స్థానాల్లో విశాఖపట్నం, శ్రీకాకుళం జట్లు నిలిచాయి. కోడి రామ్మూర్తి మైదానంలో రెండు జట్ల మధ్య తుది పోరు ఆద్యంతం ఉత్కంఠంగా సాగింది. టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్న విశాఖ జట్టు నిర్ణీత 10 ఓవర్లలో 8 వికెట్ల నష్టానికి 74 పరుగులు చేసింది. శ్రీకాకుళం జట్టు నిర్ణీత ఓవర్లలో 8 వికెట్లు కోల్పోయి 74 పరుగులు సాధించింది. దీంతో సూపర్ ఓవర్‌లో శ్రీకాకుళం 7 పరుగులు చేయగా... మూడు బంతుల్లో 8 పరుగులతో విశాఖ విజయం కైవసం చేసుకుంది. గోల రాజేష్ పరిశీలకుడిగా వ్యవహరించారు. విజేతలకు డీఈవో ఎ.రవిబాబు, జిల్లా ఒలింపిక్ అసోసియేషన్ సలహాదారు పి.సుందరరావు బహుమతులు ఇచ్చారు.

శిక్షణార్థులకు భత్యం పెంపు

బలగ(శ్రీకాకుళం), న్యూస్‌టుడే: ఆర్టీసీ సంస్థలో పనిచేస్తున్న ఐటీఐ శిక్షణార్థులకు రాష్ట్ర ప్రభుత్వం భత్యం పెంచింది. ఇప్పటి వరకు నెలకు రూ. 7,000 చెల్లిస్తుండగా ఇకపై రూ. 9,600 ఇవ్వాలని సంస్థ నిర్ణయించింది. ఈ మేరకు ఏపీఎస్ఆర్టీసీ వైస్ ఛైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ కార్యాలయం నుంచి బుధవారం ఉత్తర్వులు జారీ అయ్యాయని జిల్లా ప్రజా రవాణా అధికారి సీహెచ్.అప్పలనారాయణ స్పష్టం చేశారు.

భూములిస్తే ఉపాధి కోల్పోతాం

వజ్రపుకొత్తూరు, న్యూస్‌టుడే: 'పూర్వం నుంచి ఉద్యాన పంటలపై ఆధారపడి బతుకుతున్నాం, భూములిస్తే జీవనోపాధి కోల్పోతాం.' అని అధికారుల ఎదుట రైతులు వాపోయారు. ఒంకులూరులో జిల్లా రెవెన్యూ అధికారి వెంకటేశ్వరరావు బుధవారం కార్గో విమానాశ్రయం నిర్మాణ సంబంధిత ప్రాంత రైతులతో అభిప్రాయ సేకరణ చేపట్టారు. ఎయిర్‌పోర్టు ఏర్పాటుతో కలిగే ప్రయోజనాలు వివరించారు. ఎట్టి పరిస్థితుల్లో మా భూములను వదులుకోబోమని వారు ఆయన దృష్టికి తీసుకెళ్లారు. ప్రజామోదంతోనే నిర్మాణ పనులు జరుగుతాయని, ఆందోళన చెందొద్దని డీఆర్వో తెలిపారు. తహసీల్దార్ సీతారామయ్య పాల్గొన్నారు.

రైతుల నుంచి అభిప్రాయ సేకరణ చేస్తున్న డీఆర్వో వెంకటేశ్వరరావు

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు సంప్రదించండి
Cell: 80085 97609
ఈనాడు పత్రిక కోసం సంప్రదించండి
Cell: 80081 11237

రైతులను ఆదుకోవడంలో ప్రభుత్వాలు విఫలం

మాట్లాడుతున్న కేంద్ర మాజీ మంత్రి చింతా మోహన్

పాతశ్రీకాకుళం, న్యూస్‌టుడే: రైతులను ఆదుకోవడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమయ్యాయని కేంద్ర మాజీ మంత్రి, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు చింతా మోహన్ విమర్శించారు. శ్రీకాకుళం నగరంలో బుధవారం ఆయన మాట్లాడారు. తుపాన్లకు రాష్ట్రంలో పది లక్షల ఎకరాలు నాశనమయ్యాయని, వారికి నామమాత్ర పరిహారం రూ.5 వేలు ఇచ్చి చేతులు దులుపుకొన్నారని తెలిపారు. కార్పొరేట్ శక్తులకు వేల కోట్ల రూపాయల రుణ మాఫీ చేసిన ఎన్డీఏ ప్రభుత్వం అన్నదాతలను మాత్రం పట్టించుకోవడం లేదని మండిపడ్డారు. ఒకేసారి రూ.74వేల కోట్ల రూపాయల వ్యవసాయ రుణాలను మాఫీ చేసిన ఘనత మన్మోహన్ సింగ్ ప్రభుత్వానిది అని తెలిపారు. అత్యంత సంపన్న సంస్థ అయిన గూగుల్‌కు రూ.22 వేల కోట్ల సబ్సిడీ ఇవ్వడం దండగ అని వ్యాఖ్యానించారు. కాశీబుగ్గ ఘటన నిఘా వర్గాల వైఫల్యంగానే పరిగణించాలన్నారు. డీసీసీ నాయకులు బస్వా షణ్ముఖరావు, లఖినేని నారాయణరావు పాల్గొన్నారు.

చికెన్ ధరలు

రకం	(బ్యాగ్)లైవ్	డ్రెస్‌డ్	స్కిన్‌లెస్
బ్రాయిలర్	145	245	265

అపోహలు నమ్మొద్దు

జి.సిగడాం, న్యూస్‌టుడే: జి.సిగడాం పోలీస్‌స్టేషన్ పరిధిలో చిన్న పిల్లలకు మత్తు పదార్థాలు అందించి అపహరించే మహిళలు తిరుగుతున్నారనే తప్పుడు ప్రచారాలు నమ్మొద్దని జె.ఆర్.పురం సీఐ అవతారం అన్నారు. బుధవారం ఆయన ఓ ప్రకటన విడుదల చేశారు. జి.సిగడాంలో నాగరాజుకు చెందిన ఓ ఇంట్లో ఇత్తడి వస్తువులు మహిళలు అపహరించారని ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేశామన్నారు. ఈ ఘటనలో విజయనగరం పట్టణానికి చెందిన జగన్నాథం కృపావతి, జగన్నాథం సంతోషి, దాసరి లక్ష్మిలను అరెస్టు చేసి వారి వద్ద నుంచి ఇత్తడి పాత్రలు స్వాధీనం చేసుకున్నామన్నారు. వీరిపై గతంలో పలు కేసులు నమోదయ్యాయని, గ్రామాల్లో చెత్త ఏరుకున్నట్లు వెళ్లి పాత్రలు, ఇతర వస్తువులు దొంగతనాలు చేస్తుంటారని వివరించారు. వారు పిల్లలను అపహరించే వారు కాదన్నారు.

ఇంటికి క్షతగాత్రులు

పలాస, న్యూస్‌టుడే: కాశీబుగ్గ వేంకటేశ్వరాలయంలో జరిగిన తొక్కిసలాటలో గాయాలపాలై పలాస సామాజిక ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న క్షతగాత్రులను బుధవారం ఇంటికి పంపించేశారు. ఈ ఘటనలో 9 మంది మృతి చెందగా, 18 మంది గాయాల పాలైన విషయం విదితమే. ఆసుపత్రిలో బుధవారం నాటికి ఇద్దరు క్షతగాత్రులు మిగలగా.. వీరిలో సీహెచ్.కాంతమ్మకు నడుము నొప్పి తగ్గకపోవడంతో వైద్యులు టెక్కలి ఏరియా ఆసుపత్రికి స్కానింగ్ కోసం తరలించారు. స్కానింగ్‌లో వచ్చే రిపోర్టులను బట్టి తిరిగి పలాస ప్రభుత్వాసుపత్రిలో చేర్చుకోవాలా లేక మెరుగైన చికిత్సకు శ్రీకాకుళం తరలించాలనేది తేలనుంది. రమాదేవిని మధ్యాహ్నం డిశ్చార్జి చేసి తెలినీలాపురంలో ఇంటికి పంపించేశారు. ఆసుపత్రి సూపరింటెండెంట్ పాపినాయుడు, వైద్యులు సీహెచ్.చిన్నంనాయుడు, మోహన్‌బాబు, శ్రీరేఖ, సుశీల, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ బి.మన్మధరావు, హెడ్‌నర్సు ఉమాదేవి పాల్గొన్నారు.

రమాదేవిని ఇంటికి పంపిస్తున్న వైద్య సిబ్బంది, అధికారులు

దీపోత్సవ వేదికపై కొలువుదీరిన లక్ష్మీగణపతి, కల్యాణ వేంకటేశ్వరస్వామి

పలాస రైల్వేకాలనీ సీతారామాలయంలో జ్వాలాతోరణంలో పాల్గొన్న భక్తులు

పలాస

• పలాస • ఇచ్ఛాపురం

ఘనంగా కార్తిక దీపోత్సవం

ఉత్సవ శివలింగానికి అభిషేకం చేస్తున్న వేదపండితులు సన్యాసిపాఢి

కర్తలిలో మహాలక్ష్మి అమ్మవారి ఆలయ ప్రాంగణంలో గంగాహారతి

కార్తిక పౌర్ణమి సందర్భంగా పలాస, ఇచ్ఛాపురం నియోజకవర్గాల్లోని అన్ని ప్రాంతాల్లో దీపోత్సవం నిర్వహించారు. మహిళలు ప్రత్యేక పూజలు చేశారు. చెరువులు, సముద్రాల్లో దీపాలు విడిచిపెట్టారు. ఇచ్ఛాపురం స్వేచ్ఛావతి అమ్మవారి ఆలయంలో దీపోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. పలాస రైల్వే కాలనీ సీతారామాలయంలో బుధవారం రాత్రి పార్వతీపరమేశ్వరుల ఉత్సవ విగ్రహాలను ఆలయం నుంచి ఊరేగింపుగా తీసుకొచ్చి జ్వాలాతోరణం వెలిగించారు.

– న్యూస్‌టుడే, సోంపేట, కవిటి గ్రామీణం, కంచిలి గ్రామీణం, పలాస, ఇచ్ఛాపురం

ఇచ్ఛాపురం స్వేచ్ఛావతి అమ్మవారి ఆలయంలో దీపాలు వెలిగిస్తున్న భక్తులు

భక్తిశ్రద్ధలతో దీపార్చన

ఇచ్ఛాపురం పట్టణం వీకేపేట, కొత్తవీధి కూడలిలో కొలువుదీరిన ప్రసన్నాంజనేయస్వామి విగ్రహం చెంత బుధవారం రాత్రి దీపార్చన చేశారు. స్థానికులు దీపాలు వెలిగించి, శివలింగం, ఓంకారం, స్వస్తిక్, శ్రీరామ ఆకృతుల్లో వాటిని అమర్చారు. ఈ పూజాదికాలను విశ్రాంత ప్రధానాచార్యులు నిత్యానంద పట్నాయక్ ప్రారంభించగా, హనుమాన్ పీఠ అర్చకుడు అశోక్‌పండా వేదపఠనం చేశారు. కౌన్సిలర్ దిలీప్, అర్జునుడు పాల్గొన్నారు. – న్యూస్‌టుడే, ఇచ్ఛాపురం

పిల్లల పనులూ పూర్తి చేయరా..?

శిథిలావస్థకు చేరుతున్న అంగన్‌వాడీ భవనాలు

న్యూస్‌టుడే, ఇచ్ఛాపురం గ్రామీణం

ఇచ్ఛాపురం నియోజకవర్గంలో అంగన్‌వాడీ కేంద్రాల భవన నిర్మాణాల పరిస్థితి ఎక్కడి వేసిన గొంగలి అక్కడే అన్న చందంగా మారింది. గత తెదేపా హయాంలో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో భాగంగా వీటికి పెద్దపీట వేసింది. అనంతరం వచ్చిన వైకాపా ప్రభుత్వం వీటి గురించి పట్టించుకోలేదు. దీంతో బాలింతలు, గర్భిణులు, చిన్నారులకు ఇబ్బందులు తప్పడంలేదు.

● నియోజకవర్గంలో చాలా చోట్ల అంగన్‌వాడీ కేంద్రాలు లేకపోవడం అద్దె భవనాలతో ఒకే చోట రెండు నుంచి మూడు కేంద్రాలు నిర్వహిస్తున్నారు. అంగన్‌వాడీ కేంద్రాలు దూరంగా ఉండడంతోపాటు రహదారి దాటడం, చిన్న గదుల్లో ఉండటం తదితర కారణాలతో పిల్లలను పంపించడానికి ఆసక్తి చూపడం లేదు. మరికొంతమంది పిల్లలను కార్యకర్తల సాయంతో తీసుకెళ్తున్నా సదుపాయాలు లేకపోవడంతో చిన్నారులకు ఇబ్బందులు తప్పడంలేదు.

నియోజకవర్గ వివరాలు

మండలం	మంజూరు	పూర్తి	శ్లాబ్ దశ	పునాది
ఇచ్ఛాపురం	15	2	7	6
కవిటి	9	2	5	2
కంచిలి	27	9	7	11
సోంపేట	23	12	7	4

● ఇచ్ఛాపురం మండలంలో 15 అంగన్‌వాడీ భవనాలు మంజూరవ్వగా వీటిలో డొంకూరు, అరకభద్ర పూర్తి చేశారు. లొద్దపుట్టి, జగన్నాథపురం, పి.శాసనాం, పెద్ద లక్ష్మీపురం, బూర్జపాడు, బూర్జపాడు-1, బెనుగానిపేటలో శ్లాబ్ దశలో నిలిచిపోయాయి. మిగిలినవి పునాది దశలో ఉన్నాయి.

ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లాం

ఇచ్ఛాపురం ఐసీడీఎస్ ప్రాజెక్ట్ పరిధిలో నిర్మాణ దశలో ఉన్న వివిధ భవనాలు విషయమై ఇప్పటికే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లాం. అందులో కొన్ని ప్రారంభానికి సిద్ధంగా ఉన్నాయి. వీటిపై మరోసారి అధికారులు దృష్టికి తీసుకెళ్లి భవనాలు పూర్తి చేసేలా సమస్య పరిష్కరించేందుకు కృషి చేస్తాం.

- రాజేశ్వరి, సీడీపీవో, ఇచ్ఛాపురం

బూర్జపాడులో శ్లాబ్ దశలో అంగన్‌వాడీ భవనాలు

మేమున్నాం.. మీకు తోడుగా (10 AM TO 1 PM)

పలాస : 80085 74279 ఇచ్ఛాపురం : 90631 44707

సమస్య: బెల్లుపడకాలనీలో పందుల సమస్య తీవ్రంగా ఉంది. అవి తమ ఇళ్లవద్ద చనిపోతే వాటిని తొలగించేందుకు పెంపకందారులే ఎక్కువ డబ్బులు డిమాండ్ చేస్తున్నారు. – కాలనీ మహిళలు

సమాధానం: పందుల పెంపకందారులను హెచ్చరించాం. నివాసాలకు దూరంగా ఉండేలా ఆదేశాలు ఇస్తాం. – ఎన్.రమేష్, కమిషనర్, ఇచ్ఛాపురం

– న్యూస్‌టుడే, ఇచ్ఛాపురం

సమస్య: పూండి రైల్వేస్టేషన్‌కు వెళ్లే రహదారిపై ప్లాస్టిక్ వ్యర్థాలు పారబోసి, నిప్పు పెడుతుండటంతో ఆ ప్రాంతమంతా కాలుష్యమవుతుంది. – కె.రాజు, స్థానికుడు

సమాధానం: విషయాన్ని గుర్తించాం. ఇక్కడ ఇలాంటివి జరగకుండా చర్యలు తీసుకుంటాం.

– శరత్‌చంద్రదొర, పంచాయతీ కార్యదర్శి, గోవిందపురం – న్యూస్‌టుడే, వజ్రపుకొత్తూరు గ్రామీణం

అర్చకులకు సన్మానం

సోంపేట: బారువ కోటిలింగేశ్వర ఆలయంలో అర్చకుల ఆత్మీయ సమావేశం నిర్వహించారు. బారువ అర్చక సంఘం అధ్యక్షుడు రమేష్ చౌదరి ఆధ్వర్యంలో బుధవారం అర్చక ప్రతినిధులు భువనేశ్వర పాణిగ్రహి, రమేష్ పాణిగ్రహి, విప్రనారాయణ పాణిగ్రహిలకు సన్మానం చేశారు.

పెచ్చులూడి.. చెదలు పట్టి..

పాత శాసనాంలో నిర్మించిన మహిళా మండలి భవనం వినియోగించకపోవడంతో శిథిలావస్థకు చేరింది. గచ్చులు పెచ్చులూడటంతోపాటు లోపల చెదలు పడుతున్నాయి. దీంతో స్థానికులు సొంత అవసరాలకు వాడుతున్నారు. ఈ విషయమై పంచాయతీ కార్యదర్శి కృష్ణను వివరణ కోరగా భవనాన్ని మరమ్మతులు చేపట్టి మహిళా సంఘాల సమావేశాలకు ఉపయోగించేలా చర్యలు తీసుకుంటామన్నారు. – న్యూస్‌టుడే, ఇచ్ఛాపురం గ్రామీణం

బాలికలకు భద్రత కరవు

కిల్లోయి గిరిజన ఆశ్రమ బాలికోన్నత పాఠశాలకు ప్రహరీ అసంపూర్తిగా ఉంది. కొండ వైపు రక్షణ గోడ లేదు. దీంతో బాలికలు భయాందోళన చెందుతున్నారు. బాలికల పరిస్థితులు గమనించి ఉపాధ్యాయులు సొంత డబ్బులు వెచ్చించి వంద మీటర్ల పొడవున వెదురుతో కంచె కట్టించారు. ప్రహరీ అసంపూర్తి నిర్మాణం గురించి ఉన్నతాధికారులకు తెలియజేశామని, నిధులు సమకూరిస్తే నిర్మిస్తామన్నారని హెచ్‌ఎం లక్ష్మణరావు తెలిపారు. – న్యూస్‌టుడే, మందస

రెండు దశాబ్దాలుగా ఇలానే..

పలాస-కాశీబుగ్గ పుర పరిధి శివాజీనగర్‌లోని పలు వీధులకు రహదారులు, కాలువలు లేవు. ఈ ప్రాంతంలో నివాసాలు ఏర్పాటు చేసి రెండు దశాబ్దాలు కావస్తున్నప్పటికీ ఇంత వరకు కనీస సౌకర్యాలు కరవయ్యాయి. దీంతో స్థానికులు ఇబ్బందులు పడుతున్నారు. దీనిపై పుర డీఈ కనకరాజు మాట్లాడుతూ నిధులు మంజూరు కాగానే చర్యలు తీసుకుంటామన్నారు. – న్యూస్‌టుడే, కాశీబుగ్గ

ఇది దాటితే.. గమ్యం చేరినట్లే

ఇచ్ఛాపురం బజారు కూడలి నిత్యం రద్దీగా ఉంటోంది. బస్టాండు ప్రాంతం నుంచి బజారు కూడలి వరకు సెంటర్ డివైడర్ ఉండటంతో రాకపోకలకు సన్నని బాటలే దిక్కు. దీంతో వాహనదారులు, బాటసారులు అవస్థలు పడుతున్నారు. రద్దీ నివారణకు పోలీసు సేవలు కొనసాగిస్తున్నా, రోడ్డుపై సరకులు ఎత్తి దింపే వాహనాలపై చర్యలు తీసుకుంటామని సీఐ చిన్నంనాయుడు తెలిపారు. – న్యూస్‌టుడే, ఇచ్ఛాపురం

అడుగు వేస్తే.. అడుసు తొక్కాల్సిందే..

మందసలోని గాయత్రినగర్‌లోని రహదారుల దుస్థితి ఇది. వర్షాలు పడితే చాలు బురదమయమై అధ్వానంగా తయారవుతోంది. ఇక్కడ వంద కుటుంబాలున్నాయి. ఇక్క నుంచి బయటకు రావాలంటే బురదలో అడుగు వెళ్లాల్సిందే. దాదాపు అర కిలోమీటరు ఇదే పరిస్థితి. ఆరు వీధుల్లోని నాలుగు రహదారులు ఇలానే ఉన్నాయి. కాలువ వ్యవస్థ కూడా లేకపోవడంతో వర్షపు నీరు నిలిచి ఖాళీ ప్రదేశాలు మురుగు కూపాలుగా దర్శనమిస్తున్నాయి. – న్యూస్‌టుడే, మందస

మాక్ అసెంబ్లీకి ఎంపికైన లాల్య

విద్యార్థినిని అభినందిస్తున్న ప్రధానోపాధ్యాయుడు చిన్నంనాయుడు

పలాస, న్యూస్‌టుడే: రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఈనెల 26న ఆంధ్రప్రదేశ్ శాసనసభలో నిర్వహించే మాక్ అసెంబ్లీకి పలాస నియోజకవర్గం నుంచి ఆర్‌సీహెచ్.లాల్య ఎంపికయ్యారు. కాశీబుగ్గ జడ్పీ ఉన్నత పాఠశాలలో పదో తరగతి చదువుతున్న లాల్య ఇటీవల నియోజకవర్గ స్థాయిలో నిర్వహించిన వివిధ పోటీల్లో ప్రథమ స్థానంలో నిలిచి మాక్ అసెంబ్లీలో పాల్గొనే అవకాశం దక్కించుకున్నారు. విద్యా శాఖా మంత్రి నారా లోకేశ్ చొరవతో విద్యాశాఖ ఈ మాక్ అసెంబ్లీ కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. ఈ అరుదైన ఘనత సాధించిన లాల్యను కాశీబుగ్గ జడ్పీ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు వై.చిన్నంనాయుడు, సాంఘిక శాస్త్రం ఉపాధ్యాయుడు భీమ్‌శంకర్, విద్యార్థి తల్లి డాక్టర్ మేఘన అభినందించారు.

భక్తులూ.. జరభద్రం!

పుక్కళ్లపాలెం బీచ్‌లో గస్తీ నిర్వహిస్తున్న మెరైన్ పోలీసు సిబ్బంది

కార్తిక పౌర్ణమి సందర్భంగా సముద్ర స్నానాలకు పెద్ద సంఖ్యలో భక్తులు వచ్చే అవకాశం ఉన్నందున తీరప్రాంతాల్లో మెరైన్ పోలీసులు పటిష్ఠ బందోబస్తు ఏర్పాటు చేస్తున్నారు. వజ్రపుకొత్తూరు మండలం కంబాలరాయుడుపేట, దేవునల్తాడ, అక్కుపల్లి బీచ్‌ల పరిధిలో బుధవారం భావనపాడు మెరైన్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ డి.రాము నేతృత్వంలో 16 మంది సభ్యులు, కవిటి మండలం పుక్కళ్లపాలెం, బారువ తీరాల్లో బారువ మెరైన్ పోలీస్‌స్టేషన్ ఎస్‌హెచ్‌వో రమేష్ ఆదేశాల మేరకు హెడ్ కానిస్టేబుల్ టి.ఉమామహేశ్వరరావు, రవీంద్ర, ప్రకాష్ గస్తీ నిర్వహించారు. కేఆర్‌పేట బీచ్‌కు వచ్చే పర్యాటకులకు పలు సూచనలు చేశారు. ఎట్టి పరిస్థితిలో సముద్రం లోపలకు వెళ్లరాదని, మోకాళ్ల నీటిలోనే స్నానాలు చేయాలని సూచించారు. నిబంధనలు అతిక్రమించి వ్యవహరిస్తే చర్యలు తీసుకుంటామని పర్యాటకులను హెచ్చరించారు. సిబ్బంది వెంకటరావు తదితరులు పాల్గొన్నారు.

– న్యూస్‌టుడే, కవిటి గ్రామీణం, వజ్రపుకొత్తూరు గ్రామీణం, సోంపేట

బారువ సాగర సంగమ ప్రాంతంలో భక్తులు

డొంకపుట్టుగలో సహస్ర దీపారాధన

వైభవంగా అంబలం పూజ

అర్జునాపురంలో అయ్యప్ప గుడి

అర్జునాపురానికి చెందిన కె.మణికంఠ కన్యస్వామి అంబలం పూజ గోపాల గురుస్వామి ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించారు. అయ్యప్ప స్వాముల భక్తి పాటలతో, ఉత్సాహమైన నృత్యాలతో సందడి చేశారు. రాత్రి అరటి కాండంతో అయ్యప్ప గుడి ఆకృతిని ఏర్పాటు చేసి ప్రత్యేక పూజలు, భజన కార్యక్రమం నిర్వహించారు. ● కవిటి మండలం డొంకపుట్టుగలో అయ్యప్పస్వామి మాలాధారణ భక్తులు గురుస్వామి డిల్లీశ్వరరావు ఆధ్వర్యంలో రామాలయంలో దీపారాధన కార్యక్రమం నిర్వహించారు. మాలాధారణ భక్తులు పాండవ.రామారావు, 21 మంది మాలాధారణ భక్తులు పాల్గొన్నారు. ● స్వేచ్ఛావతివీధిలో కొలువుదీరిన అయ్యప్ప పంచాయతన దేవాలయంలో ఆశి కృష్ణారెడ్డిస్వామి, మణికంఠస్వామి ఆధ్వర్యంలో కార్తిక పూజ, అభిషేకం, దీపార్చన, భజన కార్యక్రమాలు నిర్వహించారు.

– న్యూస్‌టుడే, కంచిలి గ్రామీణం, కవిటి గ్రామీణం, ఇచ్ఛాపురం

దుకాణంలో దొంగతనం

వజ్రపుకొత్తూరు, న్యూస్‌టుడే: గరుడభద్ర రహదారి కూడలిలోని మోడరన్ ఫర్నిచర్ వర్క్ దుకాణంలో గుర్తు తెలియని వ్యక్తులు చోరీకి పాల్పడ్డారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. రాజాం గ్రామానికి చెందిన చెల్లూరు సోమేశ్వరరావు కొంత కాలంగా ఫర్నిచర్ వర్క్ దుకాణం నిర్వహిస్తున్నారు. అక్కడ మంగళవారం అర్ధరాత్రి 20 ఎలక్ట్రికల్ యంత్ర పరికరాలు, ప్రాంగణంలోని మినీ ట్రాక్టర్‌ను దుండగులు దొంగిలించారు. ప్రధాన ముఖ ద్వారం గేటు తీసి లోపల తలుపులకు వేసిన తాళాన్ని పగలగొట్టి దొంగతనానికి పాల్పడ్డారు. బాధితుడు బుధవారం ఉదయం దుకాణానికి వెళ్లే సరికి విలువైన సామగ్రి, ట్రాక్టర్ లేకపోవడంతో పోలీసులకు సమాచారం అందించారు. సుమారు రూ.6 లక్షల విలువైన సామగ్రిని చోరీకి గురైనట్లు బాధితుడు వాపోయారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై నిహార్ తెలిపారు.

ఇనుప స్తంభాల చోరీ

కాశీబుగ్గ, న్యూస్‌టుడే: పలాస మండలం రామకృష్ణాపురం సత్యసాయి విద్యావిహార్‌కు సంబంధించి హద్దుల కోసం ఏర్పాటు చేసిన ఇనుప స్తంభాలు చోరీకి గురయ్యాయని కరస్పాండెంట్ ఎం.రామేశ్వరరావు బుధవారం పోలీసులకు ఫిర్యాదు చేశారు. రూ.30 వేలు విలువ చేసే 60 స్తంభాలు చోరీకి గురైనట్లు ఫిర్యాదు చేయగా.. ఎస్సై నరసింహమూర్తి పరిశీలించారు.

దినవారీ బజారులో పౌర్ణమి కళ

కార్తిక పౌర్ణమి పర్వదినం సందర్భంగా ఇచ్ఛాపురం దినవారీ బజారు బుధవారం కిటకిటలాడింది. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన వారు ఇటు ఆలయాలను సందర్శించుకుంటూ, బజారులో తమకు కావాల్సిన వస్తువులను కొనుగోలు చేశారు. ఒడియా సంప్రదాయం పాటించేవారికి పౌర్ణమి మరునాడు నుంచి మార్గశిర మాసం ప్రారంభమవుతుంది. బజారులో స్థలం సరిపోకపోవడంతో తోరాలు, ఇతర పూజాసామగ్రి, పండ్లను విక్రయించే దుకాణాలు రథంవీధిలో ఏర్పాటుచేశారు. పౌర్ణమి పూజల నేపథ్యంలో మధ్యాహ్నం బజారు మొత్తం మూసివేశారు. – న్యూస్‌టుడే, ఇచ్ఛాపురం

విశ్వశాంతికి గీతాయజ్ఞం

దూగానపుట్టుగలోని గీతా మందిరంలో పండితులు లోకనాథ్ పాణిగ్రహి ఆధ్వర్యంలో విశ్వశాంతికి గీతా మహాయజ్ఞం బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యజ్ఞయాగాదులు చేయడం వల్ల సకాలంలో వర్షాలు కురిసి పాడి పంటలు సమృద్ధిగా పండుతాయని, ప్రజలు ఆయురారోగ్యాలతో ఉంటారన్నారు. యువకులు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని అన్నప్రసాదాన్ని స్వీకరించారు. – న్యూస్‌టుడే, కవిటి గ్రామీణం

తవ్వారు.. రాళ్లతో వదిలేశారు..

– న్యూస్‌టుడే, సోంపేట

సోంపేట ప్రధాన రహదారిని మరమ్మతుల పేరిట తవ్వి వదిలేయడంతో ప్రయాణికులు, స్థానికులు రాకపోకలకు తీవ్ర అవస్థలు పడుతున్నారు. కంచిలి రైల్వే పై వంతెన నుంచి జింకిభద్ర వరకు రోడ్డు అధ్వానంగా తయారైంది. ఏళ్ల తరబడిగా నిర్వహణ లేకపోవడంతో పెద్ద పెద్ద గోతులు ఏర్పడ్డాయి. పలుచోట్ల మురుగునీరు రోడ్డు మీదుగా ప్రవహిస్తుండటంతో ఇబ్బందులు తలెత్తుతున్నాయి. దీంతో తరచూ ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయి.

★ వాహనాల రాకపోకలతోపాటు నడిచేందుకు ఇబ్బందికర పరిస్థితులు తలెత్తడంతో కొద్ది రోజుల కిందట కలెక్టర్ కవిటి మండలంలో పర్యటన సందర్భంగా సోంపేట మీదుగా వెళ్తారని సమాచారం ఉండటంతో అధికారులు వెంటనే మరమ్మతులు చేపట్టేందుకు చర్యలు తీసుకున్నారు. అందులో భాగంగా స్థానిక సావిత్రి నర్సింగ్‌హోమ్, తిరుమల థియేటర్, సోమేశ్వరాలయం, జామిఎల్లమ్మ గుడి తదితర కూడళ్ల వద్ద రోడ్డు తవ్వకాలు జరిపి చదును చేసి వదిలేశారు.

రాళ్లు తేలి అధ్వానంగా తయారైన సోంపేట ప్రధాన రహదారి

★ సోంపేట, కంచిలి, కవిటి, మందస మండలాల గ్రామీణ ప్రాంతాల ప్రజలు నిత్యావసరాలు, వైద్యం, విద్య ఇతర అంశాలకు ఈ మార్గంలోనే రాకపోకలు సాగిస్తుంటారు. వర్షం పడితే రాకపోకలు పూర్తిగా నిలిచిపోయే పరిస్థితి నెలకొనడంతో స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఏటా గోతులైనా కప్పి ఉంటే ఈ స్థాయిలో రోడ్డుకు నష్టం జరిగేది కాదని అభిప్రాయపడుతున్నారు. ఎదురెదురుగా బస్సులు తారసపడితే అరగంటకు పైగానే రాకపోకలు నిలిచిపోతున్నాయని వాపోతున్నారు.

★ నాలుగు కి.మీ పరిధిలో రహదారి మరమ్మతులు చేపట్టేందుకు వీలుగా చర్యలు తీసుకున్నప్పటికీ పనులు ముందుకు సాగలేదు. తర్వాత వర్షాలు పడటంతో అలానే నిలిచిపోయాయి. దీంతో రాళ్లు తేలియాడి సమస్య తీవ్రమైంది. దీనికి తోడు రోడ్డుపైనే పశువులు, కుక్కలు స్వైరవిహారం చేస్తుండటంతో వాహనదారులు అష్టకష్టాలు పడుతున్నారు.

★ దీనిపై ఆర్‌అండ్‌బీ శాఖ జేఈ విక్రమ్‌ను వివరణ కోరగా 'నెల రోజుల నుంచి గుత్తేదారుపై ఒత్తిడి తెస్తున్నాం. వర్షాలు, ఇతర సమస్యల మూలంగా పనులు నిలిచిపోయాయి. వారం రోజుల్లోగా బీటీ పనులు పూర్తి చేసి సమస్య పరిష్కరించేలా చర్యలు తీసుకుంటామ'ని తెలిపారు.

బీసీలకు చేయూత అవసరం

మంత్రి సవితకు వినతి పత్రాన్ని అందిస్తున్న కొండా శంకర్‌రెడ్డి

ఇచ్ఛాపురం, న్యూస్‌టుడే: బీసీలకు ప్రభుత్వ పరంగా చేయూత అవసరమని, ఉత్తరాంధ్ర ప్రాంతంలో ఉన్న రెడ్డిక సామాజికవర్గం బాగా వెనకబడి ఉందని తెదేపా రాష్ట్ర బీసీ సాధికార సమితి (రెడ్డిక) కన్వీనర్ కొండా శంకర్‌రెడ్డి అన్నారు. అమరావతిలో బీసీ సాధికారిత సమితి కన్వీనర్లతో బీసీ సంక్షేమశాఖామంత్రి సవిత అధ్యక్షతన బుధవారం ప్రత్యేక సమావేశం జరిగింది. ఈ సందర్భంగా శంకర్‌రెడ్డి ఉత్తరాంధ్ర ప్రాంత బీసీ, రెడ్డిక సామాజికవర్గీయుల సమస్యలను వివరిస్తూ మంత్రికి వినతిపత్రం అందజేశారు. సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని మంత్రి హామీ ఇచ్చినట్లు శంకర్‌రెడ్డి తెలిపారు.

జోగి రమేష్ అరెస్టు కక్ష సాధింపు చర్య

కవిటి గ్రామీణం, న్యూస్‌టుడే: మాజీ మంత్రి జోగి రమేష్ అరెస్టు ముమ్మాటికీ కక్ష సాధింపు చర్యేనని ఎమ్మెల్సీ నర్తు రామారావు బుధవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. వైకాపాను రాజకీయంగా ఎదుర్కోలేక కూటమి ప్రభుత్వం ఇలాంటి చర్యలకు పాల్పడుతుందని ఎద్దేవా చేశారు. రాష్ట్రంలో పాలన గాడి తప్పిందని దీనిని కప్పిపుచ్చేందుకే రమేష్‌ను అరెస్టు చేసి ప్రజల దృష్టిని అటు మళ్లించారని పేర్కొన్నారు.

రేపు విద్యుత్తు సరఫరాకు అంతరాయం... సోంపేట: బుషాభద్ర ఉపకేంద్రం పరిధిలో శుక్రవారం నిర్వహణ పరమైన పనులు చేపడుతున్నందున విద్యుత్తు సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందని ట్రాన్స్‌కో ఈఈ జి.యజ్ఞేశ్వరరావు తెలిపారు. ఉదయం 8 నుంచి మధ్యాహ్నం 2 వరకు బుషాభద్ర, మాకన్నపురం, పొత్రఖండ, బాతుపురం, ఎంజీపురం, హంసమొర, బకుడా, గౌడగురంటి, చిన్నకొష్ట, పెద్దకొష్ట, అంబటికంబారం తదితర గ్రామాల పరిధిలో విద్యుత్తు సరఫరా ఉండదన్నారు.

సమావేశ మందిరం ప్రారంభం

చినవంకలో సుమారు రూ.8 లక్షల వ్యయంతో నిర్మించిన సమావేశ మందిరాన్ని బుధవారం ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రారంభించారు. ఈ హాల్ ఏర్పాటుకు సహకరించిన వారికి గ్రామస్థులు అభినందనలు తెలిపారు. సర్పంచి దువ్వాడ విజయలక్ష్మి, ఎంపీపీ ప్రతినిధి ఉదయకుమార్, పీఏసీఎస్ మాజీ అధ్యక్షుడు దువ్వాడ హేమబాబు చౌదరి, డిల్లేశ్వరరావు, గ్రామాభివృద్ధి సంఘం ప్రతినిధులు, మహిళలు పాల్గొన్నారు. – న్యూస్‌టుడే, వజ్రపుకొత్తూరు

క్రీడాకారుడికి ఆర్థిక ప్రోత్సాహం

రాష్ట్రస్థాయి పోటీల్లో అద్భుత ప్రతిభను కనబరచి, స్వర్ణ పతకం అందుకోవడంతోపాటు జాతీయ పోటీలకు పయనమైన విద్యార్థి చాట్ల గిరిని స్థానిక వ్యాపారవేత్త చిన్నారి మధు అభినందించారు. విద్యార్థి నిరుపేద క్రీడాకారుడని తెలుసుకున్న మధు పోటీలకు వెళ్లి వచ్చే ఖర్చులను భరిస్తానన్నారు. ఇచ్ఛాపురం క్రీడాసాధన కేంద్రంలో బుధవారం ఈ కార్యక్రమాన్ని నిర్వహించగా, చీఫ్ కోచ్ సీహెచ్.దుర్గాప్రసాద్ వ్యాపారవేత్తకు అభినందనలు తెలిపారు. జాతీయ స్థాయి పోటీలు ఈనెల 7 నుంచి 10వ తేదీ వరకు జమ్మూ కశ్మీర్‌లో జరగనున్నాయి.

– న్యూస్‌టుడే, ఇచ్ఛాపురం

నిత్యావసర సరకుల పంపిణీ

ఇచ్ఛాపురం గ్రామీణం, న్యూస్‌టుడే: కూటమి ప్రభుత్వం నిరుపేదలకు ఎల్లప్పుడూ అండగా ఉంటుందని కూటమి నాయకులు అన్నారు. మొంథా తుపాను ప్రభావంతో నష్టపోయిన డొంకూరు తీర ప్రాంత మత్స్యకార కుటుంబాలకు ప్రభుత్వం అందజేసిన నిత్యావసర సరకులు బుధవారం పంపిణీ చేసింది. దక్కత డిల్లీరావు, దున్న లోకనాథం, గణపతి, డి.కామేశ్వరరావు, ఎం.సూర్యనారాయణ, సీఎస్‌డీటీ సంతోష్ కుమార్ పాల్గొన్నారు.

త్వరగా పూర్తి చేయాలి

పలాస, న్యూస్‌టుడే: పురపాలక సంఘంలో అభివృద్ధి పనులు త్వరగా పూర్తిచేయాలని పలాస-కాశీబుగ్గ పురాధ్యక్షుడు బళ్ల గిరిబాబు సూచించారు. కాశీబుగ్గ క్రిస్టియన్ శ్మశానవాటిక వద్ద రూ.7.50 లక్షలతో చేపడుతున్న ప్రహరీ పనులను బుధవారం పరిశీలించారు. మిగిలిన శ్మశానవాటికల పనులు పూర్తిచేయాలన్నారు. సచివాలయ ఏఈ మహేష్, సిబ్బంది పాల్గొన్నారు.

ఇంట్లో సామగ్రి దగ్ధం

పలాస, న్యూస్‌టుడే: పలాస పట్టణ శివారులో జరిగిన అగ్నిప్రమాదంలో ఓ ఇంట్లో సామగ్రి దగ్ధమైంది. వివరాల్లోకి వెళ్తే అన్నపూర్ణ ఆశ్రమానికి చెందిన గిన్ని సింహాచలం కుటుంబం కార్తిక పౌర్ణమి సందర్భంగా బుధవారం మధ్యాహ్నం ఇంట్లో పిండివంటలు వండుతుండగా ఒక్కసారిగా మంటలు అంటుకున్నాయి. దీంతో కుటుంబీకులు భయంతో బయటకు పరుగెత్తుకొచ్చి అగ్నిమాపక శాఖకు సమాచారం అందించారు. వాహనం అక్కడి రాకపోవడంతో సిబ్బంది అగ్నిమాపక పరికరాలతో ఇంట్లోని దట్టంగా అలుముకున్న పొగ, మంటల్ని అదుపు చేసి సిలిండర్లను బయటకు తీసుకొచ్చారు. ఈ ఘటనలో ఫ్రిజ్, వాషింగ్‌మెషిన్‌తో పాటు విద్యుత్తు పరికరాలు కాలిపోయాయి. అగ్నిమాపక శాఖాధికారి సోమేశ్వరరావు, కాశీబుగ్గ ఏఎస్సై సంజీవరావు, సిబ్బంది పాల్గొన్నారు.

(c) eenadu

టెక్కలి

•టెక్కలి •నరసన్నపేట •పాతపట్నం

వైభవంగా గ్రామోత్సవం

శ్రీముఖలింగేశ్వరుని ఆలయంలో కార్తిక పౌర్ణమి సందర్భంగా బుధవారం ఉదయం నుంచే ప్రత్యేక పూజలు నిర్వహించారు. సాయంత్రం జరిగిన గ్రామోత్సవంలో పెద్దఎత్తున భక్తులు, ఆలయ అధికారులు పాల్గొన్నారు. పోలీసులు పటిష్ఠ భద్రతా ఏర్పాట్లు చేశారు. – న్యూస్‌టుడే, జలుమూరు

డెల్ఫీ టీవీఎస్‌కు ఎంపిక

టెక్కలి సమీపంలోని ఆదిత్య ఇంజినీరింగ్ కళాశాల విద్యార్థులు ప్రాంగణ ఎంపికల్లో ప్రతిభ చాటారు. ఆటోమొబైల్ తయారీసంస్థ డెల్ఫీ టీవీఎస్ నిర్వహించిన ప్రాంగణ నియామకాల్లో 117 మంది విద్యార్థులు ఎంపికైనట్లు డైరెక్టర్ వీవీ నాగేశ్వరరావు తెలిపారు. ఈఈఈ, ఈసీఈ, మెకానికల్ విభాగాలకు చెందిన ఇంజినీరింగ్, డిప్లొమా విద్యార్థులు సత్తాచాటినట్లు పేర్కొన్నారు. ప్రిన్సిపల్ ఏఎస్ శ్రీనివాసరావు, సంతోష్‌కుమార్, శ్రీకాంత్ ఎంపికైనవారిని అభినందించారు. – న్యూస్‌టుడే, టెక్కలి

బాలియాత్రకు అంకురార్పణ

వంశధార నదిలో దీపాలు విడిచిపెడుతున్న బాలియాత్ర నిర్వాహక కమిటీ సభ్యులు

జలుమూరు, న్యూస్‌టుడే: ప్రసిద్ధ పుణ్యతీర్థం, దక్షిణ కాశీగా పేరుగాంచిన శ్రీముఖలింగేశ్వరస్వామి క్షేత్రంలో ఈ నెల 9న జరిగే బాలియాత్ర కార్యక్రమానికి బుధవారం అంకురార్పణ చేశారు. బాలియాత్ర కమిటీ సభ్యులు స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం దీపాలను వంశధార నదిలో విడిచిపెట్టారు. ఆదివారం జరిగే కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని దీపారాధన చేయాలని కమిటీ సభ్యులు కోరారు. బాలియాత్రకు పటిష్ఠ భద్రత కల్పిస్తున్నట్లు నరసన్నపేట సీఐ శ్రీనివాసరావు తెలిపారు. నదీ తీర్థ ఘట్టాలను ఆయన బాలియాత్ర నిర్వాహకులతో కలిసి పరిశీలించారు. ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా కమిటీ సభ్యులు బాధ్యత తీసుకోవాలన్నారు.

ఇసుక అక్రమంగా రవాణా చేస్తే చర్యలు... కొత్తూరు, న్యూస్‌టుడే: వంశధార నదీ తీర గ్రామాల నుంచి ఇసుకను అక్రమంగా తరలిస్తే చర్యలు తీసుకుంటామని తహసీల్దార్ కె.బాలకృష్ణ స్పష్టం చేశారు. కడుము గ్రామంలోని వంశధార నదీ తీరాన్ని ఆయన పరిశీలించారు. ఇక్కడ నుంచి ట్రాక్టర్ల ద్వారా ఇసుక తవ్వకాలు చేస్తున్నట్లు గుర్తించారు. నదిలోకి ట్రాక్టర్లు వెళ్లకుండా అడ్డంగా ట్రెంచిలను దగ్గరుండి తవ్వించారు. వీఆర్వో రాజగోపాలరావు సిబ్బంది ఉన్నారు.

మంత్రి దృష్టికి సమస్యలు

మంత్రి అచ్చెన్నతో మాట్లాడుతున్న నాయకులు

కొత్తూరు, న్యూస్‌టుడే: రాష్ట్ర మంత్రి అచ్చెన్నాయుడు దృష్టికి కొత్తూరు మండలంలోని వివిధ సమస్యలను వివరించినట్లు కొత్తూరు సీనియర్ తెదేపా నాయకుడు ఎ.బైరాగి నాయుడు, పీఏసీఎస్ అధ్యక్షుడు మాతల గాంధీ, తెదేపా మండలాధ్యక్షుడు ఎ.మాధవరావు తెలిపారు. నిమ్మాడలోని మంత్రి క్యాంపు కార్యాలయంలో కలిశారు. ఈ మేరకు మంత్రి సానుకూలంగా స్పందించారని పేర్కొన్నారు.

– న్యూస్‌టుడే, ఎల్ఎన్‌పేట

గుంతలమయంగా బసవరాజుపేటకు వెళ్లే రహదారి

గత వైకాపా పాలనలో గ్రామాల్లో ఒక్క రహదారి నిర్మాణమైనా జరగలేదు. కనీసం గుంతలుదేరిన మార్గాల్లో మరమ్మతు పనులు చేపట్టిన దాఖలాలు లేవు. కాంగ్రెస్ హయాంలో వేసిన రోడ్లపైనే ప్రజలు ఇప్పటికీ రాకపోకలు సాగిస్తూ వస్తున్నారు. ప్రస్తుతం ఆయా దారులు ఎక్కడికక్కడ గుంతలతో నరకానికి నకళ్లుగా మారాయి. గతంలో 'ఈనాడు' రహదారుల దుస్థితిపై కథనాలు కూడా వచ్చాయి. వాటిపై ఎమ్మెల్యే మామిడి గోవిందరావు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడంతో నిధులు మంజూరైనట్లు స్థానిక ప్రజాప్రతినిధులు పేర్కొంటున్నారు.

ఈనాడు కథనానికి స్పందన

★ ఎల్ఎన్‌పేట మండలంలో 13 రహదారులకు రూ.6.18 కోట్లు, హిరమండలం మండలంలో ఒక రోడ్డుకు రూ.4 లక్షలు వెరసి రూ.6.22 కోట్లు మంజూరుకు అధికారులు సిఫార్సు చేశారు. ఈ మేరకు కలెక్టరు ఆమోదం చేసి నిధులు మంజూరు చేశారు. ఉపాధి హామీ పథకం ద్వారా పనులు చేసేందుకు జీవోను విడుదల చేశారు.

14 పనులు... రూ.6.22 కోట్లు

గుంతల రోడ్లకు మోక్షం

తీరనున్న గ్రామీణ ప్రజల కష్టాలు

మంజూరైనవి ఇవే..

★ ఎఫ్‌డీపేట నుంచి జాడుపేట మీదుగా బిడ్డికపేట వరకు ఐదు పనులకుగాను రూ.2.50 కోట్లు

★ అలికాం-బత్తిలి రోడ్డు మోదుగువలస కూడలి నుంచి చిన్నకొల్లివలస, కొమ్మువలస, చాకలి కొమ్మువలస మీదుగా గొట్టిపల్లి వరకు ఐదు పనులకుగాను రూ.2 కోట్లు

★ అలికాం-బత్తిలి రోడ్డు ముంగెన్నపాడు కూడలి నుంచి ముంగెన్నపాడు గ్రామానికి రెండు పనులకు రూ.68 లక్షలు

★ లక్ష్మీనర్సుపేట గ్రామానికి వెళ్లే బీటీ రోడ్డులో బసవరాజుపేట కూడలి నుంచి బసవరాజుపేట గ్రామానికి రెండు పనులకుగాను రూ.కోటి

★ హిరమండలం మండలంలో చిన్నకోరాడ శ్మశాన వాటికకు రూ.4 లక్షలు

పలుమార్లు విన్నవించాం..

ఈ కాలంలో కూడా మట్టి రహదారి వినియోగిస్తున్న గ్రామం మాదే. గత పదేళ్లుగా మా గ్రామ రోడ్డుకు కనీసం మరమ్మతులు చేపట్టాలని కోరాం. నేటికి మోక్షం లభించింది. కేంద్రమంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు, ఎమ్మెల్యే మామిడి గోవిందరావులకు పలుమార్లు విన్నవించడంతో ఇది సాధ్యమైంది.

– శిమ్మ మోహనరావు, ఎంపీటీసీ సభ్యుడు, ఎల్ఎన్‌పేట

చర్యలు తీసుకుంటాం..

ఉపాధి పథకం ద్వారా నిధులు మంజూరైనట్లు జిల్లా అధికారుల నుంచి ఆదేశాలు వచ్చాయి. త్వరలో గుంతల రహదారులను పరిశీలించి అవసరమైన చోట్ల నిర్మాణాలకు చర్యలు తీసుకుంటాం.

– పైడి శ్రీనివాసరావు, ఎంపీడీవో, ఎల్ఎన్‌పేట

మేమున్నాం.. మీకు తోడుగా (10 AM TO 1 PM) 9441426248 8374620852

మీ ప్రాంతంలో ఏ ప్రజా సమస్యనైనా పరిష్కరించే క్రమంలో 'ఈనాడు' మీకు తోడుగా ఉంటుంది. వివరాలు, చిత్రాలను వాట్సాప్ ద్వారా పంపొచ్చు. లేదా ఫోన్లో వివరించొచ్చు. వాటిని బాధ్యుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తాం.

ప్రశ్న: నందిగాం మండలం పెద్దతామరాపల్లి బీసీ కాలనీలో విద్యుత్తు తీగలు ప్రమాదకరంగా కిందకు వేలాడుతున్నాయి. – బాలకుమార్, స్థానికుడు

సమాధానం: క్షేత్రస్థాయిలో పరిశీలించి చర్యలు తీసుకుంటాం. – **నేతాజీ, జేఈ, నంది గాం** – న్యూస్‌టుడే, నందిగాం

అయ్యప్ప సన్నిధిలో పోలీసు బందోబస్తు

సారవకోట, న్యూస్‌టుడే: మండలంలోని కోదడ్డపనస గ్రామ సమీప కొండపై కొలువైన అయ్యప్ప స్వామి ఆలయానికి భక్తుల తాకిడి పెరగడంతో పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు. ఇటీవల కాశీబుగ్గ తొక్కిసలాట ఘటన నేపథ్యంలో వచ్చే ఏడాది జనవరిలో జరిగే మకరజ్యోతి కార్యక్రమం రద్దీకి అనుగుణంగా బందోబస్తు నిర్వహిస్తున్నట్లు ఎస్సై బి.అనిల్ కుమార్ తెలిపారు.

నిత్యం నరకమే..

వాణిజ్య కేంద్రమైన కొత్తూరులో పలుమార్లు ట్రాఫిక్ నిలిచిపోవడంతో ప్రజలు అగచాట్లు పడుతున్నారు. రోజూ కొత్తూరు మీదుగా బత్తిలి వైపు భారీ వాహనాలు వెళ్లడంతో ప్రజలు, వాహనదారులకు కష్టాలు తప్పడం లేదు. దీనికితోడు బత్తిలి రహదారిలో ఇష్టారాజ్యంగా వాహనాలను నిలిపివేయడంతో రాకపోకలకు స్థానికులు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారు. ఈ విషయాన్ని ఎస్సై రాజేశ్వరరావు మాట్లాడుతూ చర్యలు తీసుకుంటామన్నారు. – న్యూస్‌టుడే, కొత్తూరు

బురదతో ఇక్కట్లు

కోటబొమ్మాళి జూనియర్ కళాశాల వంటశాల వద్ద వరద నీరు నిలిచి భోజన నిర్వాహకులు, విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారు. చిన్నపాటి వర్షాలకు నీరంతా అక్కడే నిలిచి బురదమయంగా మారుతోందని వాపోతున్నారు. సమస్యను పరిష్కరించాలని కోరుతున్నారు. ఎప్పటికప్పుడు చేయిస్తున్న వరదను మళ్లించేలా చర్యలు తీసుకుంటామన్నామని ప్రిన్సిపల్ ఆరంగి అప్పన్న స్పష్టంచేశారు. – న్యూస్‌టుడే, కోటబొమ్మాళి

పూడ్చకపోతే ప్రమాదమే..

పోలాకి మండలం ప్రియాగ్రహారం సచివాలయ సమీపంలో బీసీ కాలనీకి వెళ్లే రహదారిలో గుంత ఏర్పడి వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. రాత్రి సమయంలో గుంత కనిపించక ప్రమాదాలకు గురవుతున్నామని పేర్కొంటున్నారు. అధికారులు స్పందించి దానిని పూడ్చివేయాలని కోరుతున్నారు. ఈ విషయమై పంచాయతీ కార్యదర్శి సీహెచ్.రమేష్ మాట్లాడుతూ చర్యలు చేపడతామన్నారు. – న్యూస్‌టుడే, పోలాకి

నిర్లక్ష్యం పేరుకుపోయింది..

నందిగాంలోని సీతసాగరం నుంచి పొలాలకు సాగునీరందించే కొత్తపూను బట్టి నిండుగా గుర్రపుడెక్కతోపాటు మట్టి పేరుకుపోవడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. సాగునీరు సక్రమంగా అందడం లేదని అధికారులు స్పందించి గుర్రపుడెక్కను, మట్టిని తొలగించాలని కోరుతున్నారు. క్షేత్రస్థాయిలో పరిశీలించి చర్యలు తీసుకుంటామని చిన్న నీటి పారుదల శాఖ ఏఈ రాంబాబు పేర్కొన్నారు. – న్యూస్‌టుడే, నందిగాం

రక్షణ గోడలు నిర్మించరూ!

కోటబొమ్మాళి- సంతబొమ్మాళి రహదారి నిత్యం వాహనాల రాకపోకలతో రద్దీగా ఉంటుంది. మూలపేట పోర్టు నిర్మాణం నేపథ్యంలో వాహనాలు రెట్టింపయ్యాయి. కోటబొమ్మాళి సమీపంలో మంగళిగెడ్డపై నుంచి రాకపోకలు సాగిస్తున్నాయి. ఇటీవల వంతెన మరమ్మతులను గాలికొదిలేయడంతో ప్రమాదాలు జరగకుండా రక్షణ గోడలు నిర్మించాలని కోరుతున్నారు. రూ.2.50 కోట్లతో వంతెన నిర్మాణానికి ప్రతిపాదనలు పంపించినట్లు ఏఈ హరనాథ్ తెలియజేశారు. – న్యూస్‌టుడే, కోటబొమ్మాళి

జనసేనలోకి వసుంధర సర్పంచి

పాతపట్నం, న్యూస్‌టుడే: మెళియాపుట్టి మండలం వసుంధర గ్రామ సర్పంచి, వైకాపా నాయకుడు సలన అప్పలనాయుడు బుధవారం జనసేన పార్టీలో చేరారు. పాతపట్నం పార్టీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో సుడా ఛైర్మన్ కొరికాన రవికుమార్, నియోజకవర్గ నాయకురాలు కొరికాన భవానీ ఆధ్వర్యంలో జనసేన పార్టీ తీర్థం పుచ్చుకున్నారు.

గొలుసు దుకాణాలు ప్రోత్సహిస్తే చర్యలు

టెక్కలి పట్టణం, న్యూస్‌టుడే : గొలుసు దుకాణాలు నిర్వహించేవారిని ప్రోత్సహిస్తే కఠిన చర్యలు తప్పవని ప్రొహిబిషన్ ఎక్సైజ్ శాఖ సీఐ షేక్ మీరా సాహెబ్ హెచ్చరించారు. బుధవారం స్థానిక ఎక్సైజ్ స్టేషన్‌లో పాత కేసుల్లో పట్టుబడిన 9 మందిని పిలిపించి కౌన్సెలింగ్ నిర్వహించారు. మద్యం దుకాణాల యజమానులు గొలుసు దుకాణాలకు సరఫరా చేస్తే లైసెన్సులు రద్దుచేస్తామన్నారు.

బాధితుడికి చేయూత

సంతబొమ్మాళి, న్యూస్‌టుడే: సంతబొమ్మాళి మండలంలో ఆకాశలక్కవానిపేటకు చెందిన ఇద్దాపు యోగి గత కొంతకాలంగా బోన్ క్యాన్సర్‌తో బాధపడుతున్నారు. దీంతో నరసాపురం గ్రామానికి చెందిన హెల్పింగ్ హ్యాండ్స్ సభ్యులు బాధితుడికి రూ.25 వేలు ఆర్థిక సాయం అందజేశారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు, పలువురు యువకులు పాల్గొన్నారు.

ప్రజాచైతన్యంలో భాగస్వాములుకండి

టెక్కలి పట్టణం, న్యూస్‌టుడే : ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు ప్రజలను చైతన్యపర్చడంలో భాగస్వాములు కావాలని ఎచ్చెర్ల అంబేడ్కర్ యూనివర్సిటీ ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ డి.వనజ సూచించారు. సవరకిల్లిలో టెక్కలి ప్రభుత్వ డిగ్రీకళాశాల ఎన్ఎస్ఎస్-1, 2, 3 యూనిట్ల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సేవా శిబిరం ముగింపు కార్యక్రమంలో పాల్గొన్నారు.

నాయకుల పరామర్శ

సంతబొమ్మాళి: సంతబొమ్మాళి మండలం సీతానగరం గ్రామానికి చెందిన బత్సల భీమారావు మృతి చెందడంతో ఆయన కుటుంబానికి జనసేన పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త కణితి కిరణ్‌కుమార్ పరామర్శించారు. కూటమి నాయకులు లింగుడూ కుమార్‌లున్నారు.

ఉత్సాహంగా యువజన క్రీడాపోటీలు

నరసన్నపేట, న్యూస్‌టుడే: మేరా యువ భారత్ కార్యక్రమంలో భాగంగా స్థానిక జూనియర్ కళాశాల మైదానంలో యువజన క్రీడా పోటీలు సందడిగా సాగాయి. యువజన వ్యవహారాలు, క్రీడల శాఖ సౌజన్యంతో క్లస్టర్ స్థాయి పోటీలు జరిగాయి. విజేతలకు సీఐ ఎం.శ్రీనివాసరావు, ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ పి.లత బహుమతులు అందజేశారు.

స్థానిక ఎన్నికల్లో పోటీకి ప్రాధాన్యం

కోటబొమ్మాళి: రానున్న స్థానిక ఎన్నికల్లో ప్రతి పంచాయతీ నుంచి భాజపా అభ్యర్థులు పోటీలో నిలిచేలా శ్రేణులు కృషి చేయాలని జిల్లా బీజేవైఎం అధ్యక్షుడు బూరె నరేంద్రచక్రవర్తి సూచించారు. కోటబొమ్మాళిలో పూర్వపు అధ్యక్షుడు మెట్ట తిరుమలరావు అధ్యక్షతన జరిగిన మండల ప్రవాసి యోజన సమావేశంలో ఆయన పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో కార్తిక పౌర్ణమి పూజలు

రావివలసలో మల్లన్నకు పూజలు చేస్తున్న జిల్లా ప్రధాన న్యాయమూర్తి జునైద్ అహ్మద్ మౌలానా దంపతులు

కార్తిక పౌర్ణమి పర్వదినం పురస్కరించుకుని టెక్కలి, పాతపట్నం, నరసన్నపేట నియోజకవర్గాల వ్యాప్తంగా భక్తులు ప్రత్యేక పూజలు చేపట్టారు. తెల్లవారుజామున నుంచే శివాలయాలకు పోటెత్తి కార్తిక దీపాలు వెలిగించారు. మహిళలు ఇళ్లలో కేదారేశ్వర నోములు నోచారు. సాయంత్రం ఆలయాల్లో జ్వాలాతోరణం ఏర్పాటు చేసి భక్తులు అందులోంచి బయటకు వచ్చారు. – న్యూస్‌టుడే, బృందం

పాతపట్నం: గాజుల అలంకరణతో పార్వతీదేవి

సారవకోట: జ్వాలా తోరణాన్ని తిలకిస్తున్న భక్తులు

కొత్తూరు: రాజ్యలక్ష్మి ఆలయంలో దీపాలు వెలిగిస్తున్న మహిళలు

ఘనంగా వీరబ్రహ్మేంద్రస్వామి తిరువీధి

హిరమండలం గొట్టాబ్యారేజ్ సెంటర్‌లో పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి తిరువీధి కార్యక్రమం బుధవారం ఘనంగా నిర్వహించారు. హిరమండలం మండలం కార్పెంటర్ల సంఘ సభ్యులు మూడు రోజుల పాటు బ్రహ్మేంద్రస్వామి జయంతి నిర్వహించారు. ప్రత్యేకంగా అలంకరించిన వాహనంపై తిరువీధి నిర్వహించి వంశధార నదిలో నిమజ్జనం చేశారు. – న్యూస్‌టుడే, హిరమండలం

గిరిజనుల అభ్యున్నతే లక్ష్యం

గిరిజనుల అభ్యున్నతే కూటమి ప్రభుత్వ లక్ష్యమని మండల తెదేపా నాయకులు సలాన మోహనరావు, నంబాళ్ల వెంకట్రావు, భైరిసింగి దినకర్ అన్నారు. మండలంలోని కేరాసింగి గ్రామాన్ని సందర్శించి స్థానికుల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. కదంబాల పైడిరాజు, బస్వా పరమేశ్వర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు. –న్యూస్‌టుడే, మెళియాపుట్టి

చెత్త వేస్తే అపరాధ రుసుం విధింపు

జలుమూరు, న్యూస్‌టుడే: జర్జంగి - పిండ్రువాడ రహదారిలో చల్లవానిపేట కూడలి వద్ద నిత్యం చెత్త పడేస్తుండటంతో ఎంపీడీవో చిన్నమ్మడు స్పందించారు. యంత్రాలతో బుధవారం ఆ ప్రాంతాన్ని శుభ్రం చేయించారు. చెత్తను సంపద కేంద్రాల వద్ద వేయాలని, సీసీ కెమెరాలతో నిఘా ఏర్పాటు చేస్తామన్నారు. కేసులు పెట్టి అపరాధ రుసుం విధిస్తున్నట్లు తెలిపారు. చల్లవానిపేట కూడలిలో ఉన్న వ్యాపారులకు నోటీసులు ఇచ్చినట్లు ఆమె పేర్కొన్నారు.

జగన్‌పై విమర్శలు చేయడానికే పర్యటనలు

టెక్కలి పట్టణం, న్యూస్‌టుడే : మాజీ సీఎం జగన్‌పై విమర్శలు చేయడానికే మంత్రి అచ్చెన్నాయుడు రాజకీయ పర్యటనలు చేస్తున్నారని వైకాపా నియోజకవర్గ సమన్వయకర్త తిలక్ విమర్శించారు. స్థానిక పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. పార్టీ ముఖ్యనేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయి పోటీలకు ముగ్గురు

ఎల్ఎన్‌పేట, న్యూస్‌టుడే: అన్నమయ్య జిల్లాలో జరిగే ఎస్‌జీఎఫ్ఐ అండర్-19 రాష్ట్ర స్థాయి క్రీడా పోటీలకు ఎల్ఎన్‌పేట మండలం కొమ్ము వలస జడ్పీఉన్నత పాఠశాలకు చెందిన ముగ్గురు విద్యార్థులు ఎంపికైనట్లు ప్రధానోపాధ్యాయురాలు లలిత కుమారి తెలిపారు. ఈ నెల 7 నుంచి 9 తేదీ వరకు జరిగే పోటీల్లో పాల్గొంటున్నట్లు పేర్కొన్నారు.

ద్విచక్ర వాహనాలు ఢీ.. ఇద్దరికి గాయాలు

ఎత్తురాళ్లపాడు(కోటబొమ్మాళి), న్యూస్‌టుడే: జాతీయ రహదారిపై ఎత్తురాళ్లపాడు- పెద్దబమ్మిడిల మధ్య బుధవారం రాత్రి ద్విచక్రవాహనాలు ఢీకొన్న ఘటనలో ఇద్దరు యువకులు గాయపడినట్లు ఎన్‌హెచ్ అంబులెన్స్ సిబ్బంది తెలిపారు. పాలకొండకు చెందిన రాజేష్, ప్రణీత్ విజయనగరంలో చదువుతున్నారు. వీరు ద్విచక్రవాహనంపై నరసన్నపేట- కోటబొమ్మాళి మార్గంలో వస్తుండగా ఎదురుగా వస్తున్న ద్విచక్రవాహనం ఢీకొనడంతో గాయపడ్డారు. వీరిద్దరిని చికిత్స నిమిత్తం కోటబొమ్మాళి ఆసుపత్రికి, మెరుగైన వైద్యం కోసం శ్రీకాకుళం తరలించారు. దీనిపై ఎలాంటి ఫిర్యాదు అందలేదని పోలీసులు తెలిపారు.

కారు ఢీకొని ఒకరికి..

పాతపట్నం, న్యూస్‌టుడే: పాతపట్నం మండలం ప్రహరాజపాలెం గ్రామ సమీపంలో కారు ఢీకొని వ్యక్తికి గాయాలయ్యాయి. పాతపట్నం ఏఎస్సై కె.శ్రీరామమూర్తి తెలిపిన వివరాల మేరకు.. చిన్నలోగిడి గ్రామానికి చెందిన విశ్రాంత సీఆర్‌పీఎఫ్ హవల్దార్ ఎల్.సోమశేఖర్‌రావు ద్విచక్రవాహనంపై పాతపట్నం వస్తుండగా ఎదురుగా వచ్చిన కారు ఆయనను ఢీకొనడంతో తీవ్రంగా గాయపడ్డారు. ఈ ఘటనలో పాతపట్నానికి చెందిన ఎల్.లక్ష్మణరావును స్థానికులు పోలీసులకు అప్పగించారు. ఏఎస్సై కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నారు.

గోడ కూలి ఆశా కార్యకర్తకు..

సారవకోట, న్యూస్‌టుడే: సారవకోటకు చెందిన ఆశాకార్యకర్త ఆర్.సింహాద్రమ్మ బుధవారం ఇంట్లోని స్నానపు గదిలో బట్టలు ఉతుకుతుండగా గోడ కూలడంతో తీవ్రంగా గాయపడ్డారు. వెంటనే స్థానికులు ఆమెను నరసన్నపేట ప్రభుత్వాసుపత్రికి తరలించారు.

వైద్య కళాశాలల ప్రైవేటీకరణ వద్దు

హిరమండలం, కొత్తూరు, న్యూస్‌టుడే: వైద్య కళాశాలలను ప్రైవేటీకరణ చేయొద్దని మాజీ ఎమ్మెల్యే రెడ్డి శాంతి అన్నారు. బుధవారం హిరమండలం పాతబస్టాండు ఆవరణలో రచ్చబండ కార్యక్రమం నిర్వహించారు. శ్రీకాకుళం పార్లమెంట్ నియోజకవర్గం వైకాపా సమన్వయకర్త తమ్మినేని సీతారాం మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ప్రజా సమస్యలు పరిష్కారంలో విఫలమైందన్నారు. * కొత్తూరు మండలంలోని గులివిందలపేట, నీలకంఠాపురం గ్రామాల్లో పీఏసీఎస్ మాజీ అధ్యక్షుడు చింతాడ సూర్యనారాయణ, వైకాపా మండలాధ్యక్షుడు జి.ఆనందరావు రచ్చబండ కార్యక్రమాన్ని నిర్వహించారు.

హిరమండలం: సంతకాల సేకరణ చేపడుతున్న మాజీ ఎమ్మెల్యే రెడ్డి శాంతి, తమ్మినేని, నాయకులు

లండన్‌లో అలరించిన నృత్య ప్రదర్శన

వరల్డ్ టూరిజం మేనేజ్‌మెంట్ (డబ్ల్యూటీఎం) ఆధ్వర్యంలో లండన్‌లో జరిగిన కళా ప్రదర్శనలో నరసన్నపేటకు చెందిన నృత్యకారిణి కీర్తిప్రియ పాల్గొని విశేషంగా ఆకట్టుకున్నారు. ఈ నెల 4 నుంచి 6 వరకు నిర్వహించిన కార్యక్రమంలో ఆమె తన నృత్య ప్రదర్శనతో అలరించారు. కార్యక్రమానికి రాష్ట్ర మంత్రి కె.దుర్గేష్, రాజస్థాన్ ఉప ముఖ్యమంత్రి దివ్యకుమారి తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా నిర్వాహకులు ఆమెను అభినందించారు. – న్యూస్‌టుడే, నరసన్నపేట

ఒకేషనల్ కోర్సులతో ఉపాధి అవకాశాలు

ఒకేషనల్ తరగతులతో విద్యతో పాటు ఉపాధి అవకాశాలు లభిస్తాయని ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ టి.హేమసుందరరావు అన్నారు. బుధవారం నుంచి వచ్చే నెల 27 వరకు రెండు నెలల పాటు పలు ఉపాధి అవకాశాలపై శిక్షణ, అవగాహన కల్పిస్తున్నట్లు పేర్కొన్నారు. అధ్యాపకులు పాల్గొన్నారు. - న్యూస్‌టుడే, పాతపట్నం

లోపాలు చెబుతూ.. నైపుణ్యాలు పెంచుతూ..

– న్యూస్‌టుడే, నరసన్నపేట గ్రామీణం

కూటమి ప్రభుత్వం విద్యావ్యవస్థ ప్రక్షాళనకు నడుం బిగించింది. అందులో భాగంగా నూతన సంస్కరణలతో సత్ఫలితాలు తీసుకొచ్చేలా చర్యలు చేపట్టింది. తొలిసారిగా కరదీపిక (హ్యాండ్ బుక్) పేరిట ఉపాధ్యాయులకు మెరుగైన బోధన అంశాలతో కూడిన పుస్తకాలు అందజేసింది. ఎస్సీఈఆర్టీ సహకారంతో సమగ్ర శిక్షా ద్వారా 'సామర్థ్య ఆధారిత బోధన-ఉపాధ్యాయ వనరు' పేరుతో రూపొందించింది. బోధనలో కొత్తదనాన్ని ప్రోత్సహించేలా మూస విధానాన్ని స్వస్తి పలికేలా వీటిని రూపుదిద్దింది.

నరసన్నపేట నియోజకవర్గ వివరాలు

మండలం	ప్రభుత్వ పాఠశాలలు	విద్యార్థులు
నరసన్నపేట	82	4,600
జలుమూరు	81	3,324
సారవకోట	79	3,100
పోలాకి	95	4,192

ఉర్లాం ఉన్నత పాఠశాలలో కరదీపిక ద్వారా బోధిస్తున్న ఉపాధ్యాయుడు

బోధన సులువు.. గతంలో ముందుగా పాఠ్య ప్రణాళిక వేసుకుని విద్యార్థులకు బోధించాల్సి వచ్చేది. ఇప్పుడు అత్యున్నత ప్రమాణాలతో ప్రభుత్వం రూపొందించిన కరదీపికలు చదువుకొని చక్కగా విద్యార్థులకు బోధించేందుకు సులువుగా ఉంటుంది. ఉపాధ్యాయులకు ఇవి ఎంతో దోహదపడతాయి.

– విజయకుమారి, ఉపవిద్యాశాఖాధికారిణి

★ నియోజకవర్గంలో 337 పాఠశాలల్లో మొత్తం 15,216 మంది విద్యార్థుల వారిగా కరదీపికలు అందజేశారు.

★ ఒక్కో ఉపాధ్యాయుడు వారి తరగతులు ఆధారంగా ప్రతి పీరియడ్‌లోనూ బోధన సమయం, ఉపయోగించిన టీఎంఎల్, అభ్యసన కృత్యాలు, రిమార్కులను వీటిలో పేర్కొంటున్నారు.

★ అకడమిక్ క్యాలెండర్‌లోని పనిదినాలతో దీన్ని అనుసంధానం చేశారు. ఏ రోజు ఏఏ పాఠ్యాంశాలు చెప్పాలో తేదీలతో సహా వివరించారు.

(c) eenadu

శ్రీకాకుళం

•శ్రీకాకుళం •ఆమదాలవలస •ఎచ్చెర్ల

యంత్రాలకు నిర్లక్ష్యపు తుప్పు..!

పుర పరిధిలో పారిశుద్ధ్య పనులు చేపట్టేందుకు ట్రాక్టర్లు, డోజర్లు, చెత్తడబ్బాలు, ఇతర పరికరాలున్నాయి. వీటిలో కొన్ని మరమ్మతులకు గురవ్వగా పక్కన పెట్టడంతో పనికిరాకుండా పోతున్నాయి. మోనింగివారివీధిలో వాహనాలు నిలిపే షెడ్డులో కన్వేక్షన్లు ట్రాక్టర్ ఇంజిన్లు, ట్రాలీలు, డోజర్లు, చెత్తడబ్బాలు, ఇతర పరికరాలు ఎండకు ఎండుతూ, వానకు తడుస్తూ పాడైపోతున్నాయి. దీనిపై పుర కమిషనర్ టి.రవిని వివరణ కోరగా పాడైన వాటిని వేలం వేస్తామని, ఉన్నతాధికారులకు తెలియజేసి చర్యలు తీసుకుంటామన్నారు. – న్యూస్‌టుడే, ఆమదాలవలస పట్టణం

రేపు విద్యుత్తు సరఫరా నిలిపివేత

ఎచ్చెర్ల, శ్రీకాకుళం గ్రామీణం: రాగోలు, అలికాం, గుజరాతీపేట విద్యుత్తు ఉపకేంద్రాల పరిధిలో నిర్వహణ పనుల కారణంగా ఈనెల 7న ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 5 వరకు విద్యుత్తు సరఫరా నిలిపివేస్తున్నట్లు ఆ శాఖ ఈఈ పైడి యోగేశ్వరరావు బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. గుజరాతీపేట, కుశాలపురం, కేశవరావుపేట, నవభారత్, పొన్నాం, నరిసా, చల్లపేట, వెంకటాపురం, నవనంబాడు, గొల్లపేట, కరిమిల్లిపేట, రోణంకి, రామకృష్ణపురం, రాగోలు తదితర గ్రామాలకు సరఫరా ఉండదన్నారు.

తెరపై ఈనాడు

★ ఎస్‌వీసీ(రామలక్ష్మణ): బాహుబలి ద ఎపిక్ ★ సరస్వతి: మాస్ జాతర ★ సూర్యమహల్: తెలుసు కదా ★ సన్‌ప్యాలెస్: డ్యూడ్ ★ మారుతి: కాంతారా- చాప్టర్-1 ★ కిన్నెర: ... ★ శ్రీకన్య: కె- ర్యాంప్ ★ కీర్తి: బైసన్ – న్యూస్‌టుడే, పాతపట్నం

భళా బాలలు.. భలే చిత్రాలు

ఈనాడు- ఈటీవీ ఆధ్వర్యంలో బుధవారం శ్రీకాకుళం నగరంలోని హష్యం పాఠశాలలో చిత్రలేఖన పోటీలు నిర్వహించారు. 'మీకు ఇష్టమైన పండగ' అనే అంశంపై నిర్వహించిన ఈ పోటీల్లో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని ప్రతిభ చూపారు. ఎం. కమలిక (9వ తరగతి), ఎల్. వినోద్ (8వ తరగతి), కె.తనుశ్రీ (7వ తరగతి) తొలి మూడు స్థానాల్లో నిలిచారు. విజేతలకు ప్రిన్సిపల్ సురేష్, వైస్ ప్రిన్సిపల్ అనిల్‌కుమార్, ప్రధానోపాధ్యాయురాలు ఉమామహేశ్వరి ప్రశంసాపత్రాలు, జ్ఞాపికలు అందజేసి, అభినందించారు. – న్యూస్‌టుడే, కలెక్టరేట్(శ్రీకాకుళం)

పారిశుద్ధ్య కార్మికుల నూతన కన్వీనర్‌గా చిన్నారావు.. బలగ: శ్రీకాకుళం సర్వజన ఆసుపత్రి పారిశుద్ధ్య కార్మికుల నూతన కన్వీనర్‌గా దమ్ము చిన్నారావు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఆసుపత్రి ఆవరణలో బుధవారం జరిగిన సమావేశంలో రిమ్స్ ఒప్పంద, పొరుగు సేవల కార్మికుల యూనియన్ ప్రధాన కార్యదర్శి సింహాచలం మాట్లాడుతూ పారిశుద్ధ్య కార్మికుల ప్రలోభాలకు లొంగకుండా ఉండాలని హక్కుల సాధనకు సమైక్యంగా పోరాడదామన్నారు.

పరిహారం.. రైతులతో పరిహాసం..!

ఎక్కడా నష్టపోలేదట..

మొంథా తుపాను ప్రభావంతో పంటలు నష్టపోతే అధికారులు మాత్రం ఎక్కడా నష్టం జరగలేదని చెబుతున్నారని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. లావేరు, రణస్థలం, జి.సిగడాం, ఎచ్చెర్ల మండలాల్లో అరటి, బొప్పాయి సుమారు 500 ఎకరాల్లో నష్టం వాటిల్లింది. అయితే తుపాను ప్రభావంతో 33 శాతం లోపే నష్టం వాటిల్లిందని, అంతకు లోపు ఉన్న వారికి పరిహారం రాదని వ్యవసాయ, ఉద్యాన అధికారులు చెబుతున్నారని బాధిత రైతులు పేర్కొంటున్నారు.

● 33 శాతం దాటితేనే నష్టం వర్తింపు
● లబోదిబోమంటున్న ఉద్యాన రైతులు

మొంథా తుపానుకు కేశవరాయునిపురం సమీపంలో కూలిన బొప్పాయి చెట్లు – న్యూస్‌టుడే, లావేరు

ఏటా రైతన్నకు ప్రకృతి వైపరీత్యాలు నష్టాలు మిగులుస్తూనే ఉన్నాయి. గత నెల రోజులుగా కురిసిన వర్షాలు ఆహార, వాణిజ్య పంటలపై తీవ్ర ప్రభావం చూపాయి. తాజాగా మొంథా తుపాను మరింత నష్టం చేసింది. ఆరుగాలం కష్టపడి సాగు చేసిన పంటలు రైతుల కళ్ల ముందే కరిగిపోయాయి. పెట్టిన పెట్టుబడులు కూడా రాని పరిస్థితి. నష్టపోయిన పంటలు పరిశీలించి పరిహారం వచ్చేలా అధికారులు చర్యలు చేపడతారంటే వారి జాడ గ్రామాల్లో కనిపించడం లేదని రైతులు ఆరోపిస్తున్నారు. వారం రోజులు దాటినా వ్యవసాయ, ఉద్యాన అధికారులు వివరాలు సేకరించలేదని వాపోతున్నారు.

పొలాల్లో నీరు నిలిచి..

వాణిజ్య పంటల్లో నీరు నిలిచి పంటలు కుళ్లిపోతున్నాయి. వరదల తర్వాత కోలుకున్న పైర్లు కాస్త వర్షాలకు దెబ్బతింటున్నాయి. వర్షాభావాన్ని తట్టుకునే సరుగుడు తోటలు సైతం రంగుమారుతున్నాయని రైతులు తెలిపారు. గతంలో ఎన్నడూ ఇలాంటి పరిస్థితులు ఎదురుకాలేదని వర్షాలకు రూ.లక్షలు విలువ చేసే పంటలు నష్టపోవాల్సి వస్తోందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

ఎచ్చెర్ల నియోజకవర్గంలో ఇదీ పరిస్థితి..

పంటలు సాగు ఇలా..

మండలం	అరటి (ఎకరాలు)	బొప్పాయి
రణస్థలం	1100	70
లావేరు	350	350
జి.సిగడాం	08	20
ఎచ్చెర్ల	30	50

ఉన్నతాధికారుల ఆదేశాల మేరకే అంచనాలు..

తుపాను ప్రభావంతో నష్టపోయిన పంటలకు నష్టం అంచనాలు ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు తయారు చేస్తున్నాం. ఎచ్చెర్ల నియోజకవర్గ పరిధిలో 33 శాతం లోపే పంటలకు నష్టం వాటిల్లింది. నష్టపోయిన పంటల వివరాలు నమోదు చేశాం. నివేదికలు ఉన్నతాధికారులకు పంపించాం. – అమరేశ్వరి, ఉద్యానశాఖ అధికారిణి, రణస్థలం డివిజన్

మేమున్నాం.. మీకు తోడుగా

(10 AM TO 1 PM) 9502198883 8008552704

? సమస్య: శ్రీకాకుళం - పాలకొండ ప్రధాన రహదారిలో వంతెనపై అర్ధరాత్రి కొందరు మద్యం తాగి అల్లరి చేస్తున్నారు. - కిరణ్, స్థానికుడు.

★ సమాధానం: నిఘా పెంచి, బాధ్యులపై చర్యలు తీసుకుంటాం. - బాలరాజు, ఎస్‌ఐ, ఆమదాలవలస

? నందగిరిపేటలో తాగునీరు సక్రమంగా రావటం లేదు. - మోహనరావు, స్థానికుడు.

★ తాగునీరు సరఫరా అయ్యేలా చర్యలు చేపడతాం. - జాన్సన్, మున్సిపల్ ఏఈ, ఆమదాలవలస

? ఐజేనాయుడుకాలనీలో పూడికలు తొలగించడం లేదు. - లక్ష్మీదేవి, స్థానికురాలు

★ సమస్యలు లేకుండా చూస్తాం. - టి.రవి, మున్సిపల్ కమిషనర్, ఆమదాలవలస – న్యూస్‌టుడే, ఆమదాలవలస పట్టణం

ట్రాఫిక్ సమస్యలపై ఉక్కుపాదం

పొందూరు గ్రామీణం, న్యూస్‌టుడే: పొందూరు పట్టణంలో పెరుగుతున్న ట్రాఫిక్‌తో ప్రజలు పడుతున్న ఇబ్బందులపై 5న 'లోపలకు వెళ్లలేం.. బయటకు రాలేం..' శీర్షికన ప్రచురితమైన కథనానికి పోలీసులు స్పందించారు. ఎస్సై సత్యనారాయణ సిబ్బందితో కలిసి పట్టణంలో ఆక్రమణలు తొలగించే కార్యక్రమం చేపట్టారు. అంబేడ్కర్ సెంటర్ నుంచి మార్కెట్ కూడలి వరకు రోడ్డుకు ఇరువైపులా ఆక్రమణలు లేకుండా చేశారు. పంచాయతీ ఈవో మోహనరావు తదితరులు పాల్గొన్నారు.

స్పందనకు వందనం

రక్షణగోడలు నిర్మించారు.. కొత్తకోట కూడలికి సమీపంలో కల్వర్టుకు ఇరువైపులా ఉన్న రక్షణ గోడలు కూలిపోవడంతో ప్రమాదకరంగా మారింది. ఈనెల 4న 'ప్రమాదమని తెలిసినా పట్టించుకోరా..!' శీర్షికన 'ఈనాడు'లో ప్రచురితమైన కథనానికి ఆర్అండ్‌బీ ఈఈ ఆంజనేయనాయక్ స్పందించి కల్వర్టుకు ఇరు పక్కల రక్షణ గోడలు నిర్మించేందుకు చర్యలు తీసుకున్నారు. – న్యూస్‌టుడే, సరుబుజ్జిలి

సంపద సృష్టి ఏదీ..?

జి.సిగడాం మండలం ఎస్.పి.ఆర్.పురం గ్రామ సమీపంలో చెత్త నుంచి సంపద కేంద్రం నిర్వహణ మూలకు చేరింది. కేంద్రం వద్ద పనికిరాని మొక్కలతో అధ్వానంగా తయారైంది. గ్రామాల్లో పారిశుద్ధ్యం మెరుగుతోపాటు చెత్త నుంచి సంపద సృష్టించాలని ప్రభుత్వం చెబుతుంటే క్షేత్రస్థాయిలో మాత్రం అధికారుల పర్యవేక్షణ లేకపోవడంతో నిర్వహణ అధ్వానంగా మారుతోంది. దీంతో గ్రామాల్లో పారిశుద్ధ్య పరిస్థితి దారుణంగా ఉంటుంది. ఎంపీడీవో రామకృష్ణ వద్ద సమస్య ప్రస్తావించగా పరిశీలించి చర్యలు తీసుకుంటామన్నారు. – న్యూస్‌టుడే, జి.సిగడాం

అవస్థల కాలనీ..

ఆమదాలవలస మండలం గాజులకొల్లివలస వద్ద ఉన్న నిర్వాసిత కాలనీలో ఉన్న సీసీ రోడ్లు శిథిలమయ్యాయి. కాలనీ నిర్మించిన తర్వాత నుంచి ఇప్పటివరకు మరమ్మతులు చేపట్టలేదని స్థానికులు చెబుతున్నారు. అధికారులు స్పందించి సీసీ రోడ్లు నిర్మించాలని కోరుతున్నారు. ఎంపీడీవో ఆర్.వెంకటరావు వివరణ కోరగా రహదారుల నిర్మాణానికి ప్రతిపాదనలు పంపించామన్నారు. – న్యూస్‌టుడే, ఆమదాలవలస గ్రామీణం

పొలం కాదు మైదానమే

వెదుళ్లవలస జడ్పీ ఉన్నత పాఠశాల క్రీడా మైదానం పొలాన్ని తలపిస్తోంది. విశాలమైన మైదానం ఉన్నా విద్యార్థులు ఆడుకునేందుకు అవకాశం లేకుండా పోయింది. అధికారులకు పలుమార్లు ఫిర్యాదు చేసినా ఫలితం లేకుండా పోయిందని విద్యార్థులు వాపోతున్నారు. నాడు-నేడు పనుల ద్వారా మైదానాన్ని అభివృద్ధి చేపట్టేలా చర్యలు తీసుకుంటామని ఎంఈవో అప్పలరాముడు తెలిపారు. – న్యూస్‌టుడే, ఆమదాలవలస గ్రామీణం

పొంచి ఉన్న ప్రమాదం..!

పొందూరు మండలం మలకాం సచివాలయం సమీపంలోని విద్యుత్తు నియంత్రిక చుట్టూ పనికిరాని మొక్కలు అల్లుకుని ప్రమాదకరంగా మారాయి. నియంత్రిక ఉన్నట్లు కనిపించకపోవడంతో ప్రమాదాలు జరిగే అవకాశముందని గ్రామస్థులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయాన్ని ఆ శాఖ ఏఈ సుధీర్ వద్ద ప్రస్తావించగా పరిశీలించి సమస్య పరిష్కరిస్తామన్నారు. – న్యూస్‌టుడే, పొందూరు గ్రామీణం

గోతులతో యాతన..!

తోటపాలెం నుంచి కొత్తపేట మీదుగా సెగిడిపేట, అంబేడ్కర్ నగర్, చిన, పెద్ద కొయ్యావానిపేట, రుప్పపేట, గొలివివానిపేట, జరజాం వెళ్లే రహదారి అడుగడుగునా గోతులు ఏర్పడి బురదమయంగా తయారైంది. అత్యవసర సమయాల్లో కనీసం 108 వాహనం సైతం రావటం లేదని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పంచాయతీరాజ్ ఏఈ సిస్టు పోలినాయుడు వివరణ కోరగా 'తోటపాలెం నుంచి అంబేడ్కర్‌నగర్ వరకూ 5.6 కిలోమీటర్ల పొడవునా రోడ్డు నిర్మాణానికి రూ.2.9 కోట్ల నాబార్డు నిధులు మంజూరయ్యాయి. త్వరలో పనులు ప్రారంభమవుతాయి' అని తెలిపారు. – న్యూస్‌టుడే, ఎచ్చెర్ల

ప్రతి ఇంటికీ సురక్షితమైన తాగునీరు

ఎందువలో కుళాయి పనులను ప్రారంభిస్తున్న ఎంపీ కలిశెట్టి, ఎమ్మెల్యే ఎన్ఈఆర్

జి.సిగడాం, న్యూస్‌టుడే: ప్రతి ఇంటికీ సురక్షితమైన తాగునీరు అందించేందుకు కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని ఎమ్మెల్యే ఎన్.ఈశ్వరరావు, ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు అన్నారు. జి.సిగడాం మండలం ఎందువ గ్రామంలో జల్‌జీవన్ మిషన్ పథకంలో భాగంగా ఇంటింటి కుళాయిల పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాల్లో మౌలిక వసతులు కల్పనతోపాటు సురక్షితమైన తాగునీరు అందిస్తున్నట్లు తెలిపారు. సర్పంచి జోగినాయుడు, తెదేపా మండల అధ్యక్షుడు కుమరాపు రవికుమార్, భాజపా మండల అధ్యక్షులు పైల విష్ణుమూర్తి, కూటమి నాయకులు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

మాట వినకపోతే ఊరుకోం..

సముద్ర స్నానాలకు వచ్చిన వారితో మాట్లాడుతున్న మెరైన్ సీఐ ప్రసాదరావు

గార (వత్సవలస), న్యూస్‌టుడే: సముద్ర స్నానాలు చేస్తున్న వారు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై తరచూ హెచ్చరిస్తున్నా కొందరు మారడం లేదని, చెప్పిన మాట వినకుంటే చర్యలు తీసుకుంటామని మెరైన్ సీఐ బి.ప్రసాదరావు అన్నారు. శ్రీకాకుళం గ్రామీణం, గార మండలాలు పరిధిలో కుందువానిపేట, పి.జి.పేట, మొగదాలపాడు, కళింగపట్నం సాగరతీరాలు, ఆయా గ్రామాల్లో బుధవారం అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ప్రమాదం జరిగే సమయాల్లో ఎలా స్పందించాలో వివరించారు.

నవజాత శిశువుకు అత్యాధునిక చికిత్స

బలగ(శ్రీకాకుళం), న్యూస్‌టుడే: 700 గ్రాముల నవజాత శిశువుకు కిమ్స్ వైద్యులు అత్యాధునిక చికిత్స అందజేసి జీవం పోశారు. పలాసకు చెందిన రేవతి ఏడు నెలల గర్భంతో ఉండగా సమస్య రావడంతో అత్యవసరంగా శస్త్రచికిత్స చేశారు. అనంతరం పుట్టిన బిడ్డకు శ్వాసకోశ ఇబ్బందులు, రక్తంలో ప్లేట్‌లేట్ల లోపం వంటి సమస్యలు తలెత్తాయి. మూడు నెలల పాటు బిడ్డకు ఆధునిక పరికరాలతో వైద్యం అందించి ఆరోగ్యవంతంగా ఇంటికి పంపించినట్లు కిమ్స్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ సోమేశ్వరరావు తెలిపారు.

ఊరూరా దేదీప్యమానం..!

ఆరంగిపేటలో దీపాలంకరణ

నక్కవీధిలో జ్వాలా తోరణం

నక్కవీధిలో...

పొందూరు: ఆలయం ఆవరణలో వెలిగించిన దీపాలు

పవిత్ర కార్తిక పౌర్ణమి సందర్భంగా బుధవారం పలు ఆలయాల్లోని దేవతామూర్తులకు క్షీరాభిషేకం, విశేషాలంకరణ, సామూహిక పూజలు జరిగాయి. భక్తుల వ్రతాలు చేపట్టి, మొక్కులు తీర్చుకున్నారు. కోటి వత్తుల దీపోత్సవం, జ్వాలా తోరణం నిర్వహించారు. – న్యూస్‌టుడే, శ్రీకాకుళం సాంస్కృతికం, గార(శ్రీకూర్మం)

ఆమదాలవలసలో ఉమారామలింగేశ్వర స్వామి ఆలయం వద్ద జ్వాలాతోరణం

చౌర్యం కొనసాగుతోంది.. జనం గొంతెండుతోంది..!

ఆమదాలవలస పట్టణం, న్యూస్‌టుడే:

ఆమదాలవలస పురపాలికగా ఏర్పడి 36 సంవత్సరాలపైనే అవుతున్నా.. ఇప్పటికీ సగానికిపైగా వార్డుల్లో తాగునీరు అందక పుర ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. నీటిని సరఫరా చేసేందుకు పాత గొట్టాలనే వినియోగిస్తుండటం, లీకుల బెడద, దీనికితోడు కుళాయిలకు మోటార్లు బిగించి నీరు తోడేస్తుండటమే ప్రధాన కారణం. కొత్త పైపులను వేసి నీటి చౌర్యాన్ని అరికడితే తప్పా ప్రతి వార్డుకు నీరందని పరిస్థితి నెలకొంది.

★ నాగావళి, వంశధార నదుల్లో కొత్తవలస, అలమాజీపేట పంపుహౌస్‌లు ద్వారా నీటిని అందిస్తారు. ఈ నదుల్లో ఇసుక తవ్వేస్తుండటంతో బావుల్లో నీటి నిల్వలు అడుగంటిపోతున్నాయి. తరుచూ మరమ్మతులు గురి కావడంతో సకాలంలో నీరు రావడం లేదు. వచ్చిన నీటిని కొంతమంది మోటార్లు బిగించి లాగేస్తుండటంతో చాలామందికి అందని పరిస్థితి.

పట్టణంలోని డాబాలవారివీధిలో కుళాయికి బిగించిన మోటారు పైపులు

మోటార్లు బిగించి నీరు తోడేస్తున్న వైనం

ఆమదాలవలస	
పురపరిధిలో వార్డులు	: 23
మొత్తం కుటుంబాలు	: 14,321
మొత్తం జనాభా	: 49 వేలు
కుళాయి కనెక్షన్లు	: 3876

★ పట్టణంలో కొత్తకోటవారివీధి, మోనింగివారివీధి, గణేష్‌నగర్, డాబాలవారి వీధి, పూజారిపేట, పాతినవారివీధి, మెయిన్‌రోడ్డు, ఎమ్మార్వో కార్యాలయం రహదారి, బొడ్డేపల్లిపేట, మెట్టక్కివలస, గేటు, ఐజేనాయుడుకాలనీ, వెంగళరావుకాలనీ, లక్ష్మడుపేట, వెంకయ్యపేట ఇతర ప్రాంతాల్లో నీటి చౌర్యం ఎక్కువగా జరుగుతోంది. సుమారు 600కిపైగా మోటార్లు బిగించి ఉండొచ్చని పలువురు మాట్లాడుకుంటున్నారు. దీంతో కొంతమంది బోర్లు, బావులపైనే ఆధారపడుతున్నారు. 'పురపరిధిలోని అన్ని వార్డుల్లో తనిఖీలు చేస్తాం. నీటి చౌర్యం చేస్తున్న వారిని గుర్తించి మోటార్లు సీజ్ చేయడంతోపాటు కుళాయి కనెక్షన్ తొలగిస్తామ'ని మున్సిపల్ కమిషనర్ టి.రవి తెలిపారు.

ఫుట్‌పాత్‌పై ఆక్రమణల తొలగింపు

శ్రీకాకుళం నేరవార్తా విభాగం: నగరంలో ట్రాఫిక్ ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని పోలీసులు, మున్సిపల్ అధికారులతో కలిసి ఆక్రమణలు తొలగించారు. బుధవారం కళింగరోడ్డులో అరసవల్లి మిల్లు జంక్షన్ నుంచి ఏడు రోడ్ల కూడలి వరకు ఫుట్‌పాత్‌పై ఉన్న దుకాణాలు, తోపుడు బళ్లను తొలగించారు. వాటిని ట్రాఫిక్ పోలీసు స్టేషన్‌కు తరలించి యజమానులకు కౌన్సెలింగ్ నిర్వహిస్తున్నట్లు సీఐ నాగరాజు తెలిపారు.

కుక్కల దాడిలో 20 మేక పిల్లల మృతి

సరుబుజ్జిలి, న్యూస్‌టుడే: ఇస్కలపాలెంలో బుధవారం వేకువజామున కుక్కల దాడిలో 20 మేక పిల్లలు మృతి చెందాయి. బాధితుడు కొయ్యాన ఎర్రయ్య తెలిపిన వివరాల మేరకు.. 24 మేక పిల్లలతో ఒక షెడ్డులో ఉంచారు. తెల్లారిలేచి బయటకొచ్చి చూసేసరికి నాలుగు మేక పిల్లలు మాత్రమే గోడపక్కన ఉన్నాయి. మిగిలినవన్నీ నేలపై పడి ఉన్నాయి. కుక్కలే చంపేశాయని బాధితుడు వాపోయారు. వీటి విలువ సుమారు రూ.1.30 లక్షలు వరకు ఉంటుందని అంచనా. సరుబుజ్జిలి ప్రాంతీయ పశువైద్యశాల ఏడీ ఆనందరావు ఘటనా స్థలాన్ని పరిశీలించారు.

గ్రామ చెరువుగానే పరిగణించేందుకు చర్యలు

శ్రీకాకుళం గ్రామీణం, న్యూస్‌టుడే: శ్రీకాకుళం నగర విలీన పంచాయతీ కిల్లిపాలెం తంగివారి చెరువును కొంతమంది వ్యక్తులు కబ్జా చేసేందుకు ప్రయత్నిస్తున్నారని కేంద్రమంత్రి కింజరాపు రామ్మోహన్‌నాయుడికి గ్రామస్థులు తెలిపారు. బుధవారం గ్రామానికి వచ్చిన ఆయన్ను కలిసి వినతిపత్రం అందించి, సమస్యను వివరించారు. స్పందించిన రామ్మోహన్ నాయుడు దీన్ని గ్రామ చెరువుగానే పరిగణించడంతో పాటు పరిరక్షణకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

ఆర్పీఎఫ్ కానిస్టేబుల్‌కు సత్కారం

రణస్థలం, న్యూస్‌టుడే: రైల్వే పోలీసుగా పనిచేస్తూ లైఫ్ సేవింగ్ పురస్కారం పొందిన విజయనగరం జిల్లా వంగర మండలం తలగాం గ్రామానికి చెందిన కిమిడి సుమతిని ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు తన క్యాంపు కార్యాలయం వద్ద శాలువాతో సత్కరించి అభినందించారు. తల్లి కోరిక మేరకు ఆర్పీఎఫ్‌లో కానిస్టేబుల్‌గా చేరి పశ్చిమబెంగాల్‌లో పనిచేస్తూ అక్కడ ధైర్యంగా ప్రాణాన్ని కాపాడి రైల్వేమంత్రి అశ్వినీ వైష్ణవ్ చేతులమీదుగా పురస్కారం అందుకున్నందుకు అభినందిస్తూ సత్కరించారు.

సాగులో మెలకువలు తెలుసుకోవాలి.. ఆమదాలవలస పట్టణం: చిరుధాన్యాల సాగులో మెలకువలు తెలుసుకోవాలని కృషివిజ్ఞాన కేంద్ర సమన్వయకర్త కె.భాగ్యలక్ష్మి అన్నారు. బుధవారం చిరుధాన్యాలు సాగు, విలువ ఆధారిత ఉత్పత్తుల తయారీపై యువతకు వృత్తి శిక్షణ ముగింపు కార్యక్రమంలో ఆమె ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. కేవీకే శాస్త్రవేత్తలు బి.సునీత, ప్రశాంతి, బాలకృష్ణ పాల్గొన్నారు.

క్రమశిక్షణతో కూడిన విద్య నేర్చుకోవాలి

పొందూరు గ్రామీణం, న్యూస్‌టుడే: పాఠశాల సంసిద్ధత, బాలవికాస్ కార్యక్రమాన్ని పొందూరు మండలం లోలుగు కస్తూర్బా పాఠశాలలో నిర్వహించారు. బెజ్జిపురం యూత్ క్లబ్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో కమ్యూనిటీ ఆర్గనైజర్ కాళ్ల శ్రావణి పాల్గొని మాట్లాడారు. ప్రతి విద్యార్థి క్రమశిక్షణతో కూడిన విద్య నేర్చుకొని ప్రగతి సాధించాలన్నారు. అనంతరం విద్యార్థులకు సైన్స్ కిట్లు, గ్రంథాలయ పుస్తకాలు అందజేశారు. పదో తరగతి పిల్లలకు కెరీర్ గైడెన్స్‌పై అవగాహన కల్పించారు.

కిట్లు అందజేస్తున్న శ్రావణి

శతశాతం ఉత్తీర్ణత సాధించాలి: ఎమ్మెల్యే

లావేరు, (తామాడ), న్యూస్‌టుడే: వసతిగృహాల్లో ఉంటూ చదువుకుంటున్న విద్యార్థినులు పది, ఇంటర్మీడియట్‌లో శతశాతం ఉత్తీర్ణత సాధించాలని ఎమ్మెల్యే ఎన్.ఈశ్వరరావు ఆకాంక్షించారు. బుధవారం సాయంత్రం లావేరు మండలం తామాడలో ఉన్న ఆదర్శ పాఠశాల బాలిక వసతిగృహాన్ని ఆయన తనిఖీ చేశారు. భోజనశాల, విద్యార్థులుంటున్న గదులు పరిశీలించారు. విద్యార్థినులతో ముచ్చటించారు. అనంతరం రూ.70 వేల విలువైన ఇన్వర్టర్లను ఎమ్మెల్యే అందించారు. తెదేపా మండల అధ్యక్షులు ముప్పిడి సురేష్, పాఠశాల కమిటీ ఛైర్మన్ వెంకటరావు తదితరులు పాల్గొన్నారు.

భాజపా బలోపేతానికి కృషి

పొందూరు గ్రామీణం, న్యూస్‌టుడే: పొందూరు పట్టణంలో భాజపా జిల్లా కార్యవర్గసభ్యులు లోలుగు సింహాచలం ఆధ్వర్యంలో మండల స్థాయి విస్తృతస్థాయి సమావేశం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా రాష్ట్ర కోకన్వీనర్ పసుపులేటి సురేష్‌బాబు సింగ్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పొందూరు మండలంలో పార్టీ బలోపేతానికి అందరూ కృషి చేయాలన్నారు. వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీచేసే అభ్యర్థుల గురించి చర్చించారు. పార్టీ సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

స్వదేశీ వస్తువులు వాడాలని కరపత్రాలతో అవగాహన

క్వార్టర్స్ భవనాల కూల్చివేతకు అనుమతులు

ఎచ్చెర్లలోని శిథిలమైన భవనాలు

ఎచ్చెర్ల, న్యూస్‌టుడే: ఎచ్చెర్లలోని జిల్లా సాయుధ పోలీసు దళానికి చెందిన శిథిల నివాస భవనాల కూల్చివేతకు ప్రభుత్వం అనుమతిచ్చింది. జిల్లాకు ప్రభుత్వం ప్రత్యేకంగా ఒకటో ఐఆర్ బెటాలియన్ మంజూరు చేయగా ఇది జిల్లా సాయుధ పోలీసు దళంలో ఏర్పాటు చేస్తున్నారు. ఈ బెటాలియన్‌కు సాయుధ దళానికి చెందిన 47.79 ఎకరాల స్థలాన్ని ఇప్పటికే అప్పగించగా ఇందులో 104 శిథిల క్వార్టర్ భవనాలున్నాయి. వీటిని కూల్చేందుకు ఎంఎస్‌టీసీఎల్‌కు పనులు అప్పగిస్తూ ప్రభుత్వం ఉత్వర్వులు జారీచేసిందని ఐఆర్ బెటాలియన్ అధికారులు తెలియజేశారు. త్వరలోనే పనులు ప్రారంభం కానున్నాయి.

సైబర్ నేరాలపై అవగాహన

శ్రీకాకుళం నగరం, రణస్థలం, న్యూస్‌టుడే: శ్రీకాకుళం నగరంలోని పీఎస్ఎన్ఎం నగర పాలకోన్నత పాఠశాల విద్యార్థులకు ఎస్‌బీఐ ఆధ్వర్యంలో సైబర్ నేరాలపై రాజమహేంద్రవరానికి చెందిన కళాకారులు బుధవారం అవగాహన కల్పించారు. జానపద గీతాలు రూపంలో జాగ్రత్తలను తెలియజేశారు. విశాఖ బి కాలనీ ఎస్‌బీఐ మేనేజర్ నాగరాజు, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు దేవదత్తానంద్ పాల్గొన్నారు. రణస్థలం మండలం పైడిభీమవరంలో అవగాహన కల్పించారు. బ్రాంచి మేనేజరు పట్టాభి రామయ్య, సిబ్బంది పాల్గొన్నారు.

శ్రీకాకుళంలో ప్రదర్శన ఇస్తున్న కళాజాత బృందం

(c) eenadu

28 నుంచి మెన్స్ జూనియర్ వరల్డ్‌కప్ హాకీ టోర్నీ

ట్రోఫీని ఆవిష్కరిస్తున్న ముఖ్యమంత్రి ఎం.కె.స్టాలిన్

చెన్నై, న్యూస్‌టుడే: తమిళనాడులో జరగనున్న 14వ హాకీ మెన్స్ జూనియర్ వరల్డ్‌కప్‌కు సంబంధించిన ట్రోఫీని ముఖ్యమంత్రి స్టాలిన్ ఆవిష్కరించారు. టోర్నీ చెన్నైలోని మేయర్ రాధాకృష్ణన్ హాకీ స్టేడియం, మదురైలోని తమిళనాడు క్రీడాభివృద్ధి ప్రాధికారసంస్థ హాకీ స్టేడియంలో ఈనెల 28 నుంచి డిసెంబరు 10 వరకు జరగనుంది. తమిళనాడులో తొలిసారి నిర్వహించనున్న టోర్నీలో 24 దేశాలకు చెందిన యువ హాకీ జట్లు పాల్గొననున్నాయి. తమిళనాడు క్రీడాభివృద్ధి ప్రాధికారసంస్థ, హాకీ ఇండియా సయుక్తంగా నిర్వహించే పోటీలకు తమిళనాడు ప్రభుత్వం రూ.44.36 కోట్లు కేటాయించింది. విజేత జట్టుకు అందించే ట్రోఫీని సచివాలయంలో బుధవారం ముఖ్యమంత్రి ఎం.కె.స్టాలిన్ ఆవిష్కరించారు. వెంట ఉప ముఖ్యమంత్రి ఉదయనిధి స్టాలిన్, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి మురుగానందం తదితరులు ఉన్నారు.

ట్రెక్కింగ్‌కు కొత్తగా ఏడు ప్రదేశాలు

ప్యారిస్, న్యూస్‌టుడే: ట్రెక్కింగ్‌కు కొత్తగా ఏడు ప్రదేశాలను అటవీశాఖ ప్రకటించింది. రాష్ట్రంలో వివిధ జిల్లాల్లో ఎకో టూరిజం ప్రాజెక్టు అమలు చేస్తున్నారు. తగిన అనుమతి లేకుండా ప్రైవేటు ద్వారా కొండలపైకి వెళ్లే వారు ప్రమాదాల్లో చిక్కుకుంటున్నారు. ఈ నేపథ్యంలో అటవీశాఖ తరఫున తగిన క్షేత్ర సిబ్బంది మార్గదర్శకంలో ఉత్సాహవంతులు ట్రెక్కింగ్ చేసేందుకు అటవీశాఖ కొత్త ప్రణాళిక రూపొందించింది. కోయంబత్తూరు, దిండుక్కల్, నీలగిరి తదితర 14 జిల్లాల్లో 40 చోట్ల ట్రెక్కింగ్ ప్రాజెక్టు గతేడాది ప్రారంభించారు. ప్రజలు ముందుగానే రుసుము చెల్లించి ఆన్‌లైన్ విధానంలో పేర్లు నమోదు చేసుకుంటే ట్రెక్కింగ్ వెళ్లొచ్చు. అదనంగా దిండుక్కల్ జిల్లా కుంబక్కరై వెళ్లకవి, కొడైకెనాల్ వెళ్లకవి, తిరుప్పూర్ చిన్నార్ చెక్‌పోస్ట్, దిండుక్కల్ జిల్లా కొడైకెనాల్ వెళ్లకవి క్యాంప్ స్టే, కోయంబత్తూరు మానాంపళ్లి, తిరువళ్లూరు జిల్లా కుడియం కుగైగల్, నీలగిరి జిల్లా జెన్‌పోల్ తదితర చోట్ల అనుమతిచ్చారు.

తిరుచెంగోడు ప్రభుత్వ ఆస్పత్రి ప్రారంభం

చెన్నై: తిరుచెంగోడు ప్రభుత్వ ఆస్పత్రిని ముఖ్యమంత్రి స్టాలిన్ సచివాలయం నుంచి బుధవారం ప్రారంభించారు. ఆరోగ్యశాఖ తరఫున రూ.23 కోట్లతో 4 అంతస్తుల భవనాన్ని నిర్మించి, 225 పడకల వసతితో తూత్తుకుడి జిల్లా తిరుచెంగోడు ప్రభుత్వ ఆస్పత్రిని అభివృద్ధి చేశారు.

వేలూర్ మినీ టైడల్ పార్కు..

చెన్నై: వేలూర్‌లో ఏర్పాటు చేసిన మినీ టైడల్ పార్కును ముఖ్యమంత్రి అందుబాటులోకి తెచ్చారు. పరిశ్రమలు, వాణిజ్యశాఖ తరఫున వేలూర్‌లో రూ.32 కోట్ల వ్యయంతో 600 మంది ఐటీ నిపుణులకు ఉద్యోగావకాశాలు కల్పించేలా మినీ టైడల్ పార్కును ఏర్పాటు చేశారు. నామకల్ జిల్లా రాశిపురంలో రూ.37 కోట్లతో 600 మంది ఐటీ నిపుణులకు ఉద్యోగావకాశాలు కల్పించేలా ఏర్పాటుకానున్న మినీ టైడల్ పార్కుకు శంకుస్థాపన చేశారు.

తాత్కాలిక జెండా స్తంభాలకూ అనుమతి తప్పనిసరి: జీసీసీ

చెన్నై: వివిధ సందర్భాల్లో ఏర్పాటు చేసే తాత్కాలిక జెండా స్తంభాలకూ జీసీసీ అనుమతి తప్పనిసరి అని, అనుమతిలేకపోతే వాటిని ముందస్తు ప్రకటన లేకుండా తొలగించనున్నట్లు చెన్నై మహానగర పాలకసంస్థ(జీసీసీ) యంత్రాంగం ప్రకటించింది. బుధవారం విడుదల చేసిన ప్రకటనలో... తాత్కాలికంగా జెండా స్తంభాలు ఏర్పాటు చేసేందుకు రెవెన్యూ, విపత్తు నిర్వహణశాఖ 2025 సెప్టెంబరులో విడుదల చేసిన జీవోలో వెల్లడించిన మార్గదర్శకాలు పాటించాలన్నారు.

ప్రత్యేక ముమ్మర సవరణపై నిఘా

- శ్రేణుల్ని రంగంలోకి దింపిన డీఎంకే, అన్నాడీఎంకే, మిత్రపక్షాలు
- బూత్‌స్థాయిలో దగ్గరుండి పర్యవేక్షిస్తున్న వైనం

65 లక్షల అక్రమ ఓట్లను తెచ్చేందుకే

సెల్వపెరుంతగై

‘తమిళనాడు ప్రభుత్వ గణాంకాల ప్రకారం 35లక్షల మంది వలస కార్మికులు రాష్ట్రంలో ఉన్నారు. కేంద్ర ప్రభుత్వం చేతుల్లో ఉన్న ఈ-శ్రమ్ పోర్టల్‌లో మాత్రం తమిళనాడులో ఏకంగా కోటిమంది వలస కార్మికులున్నట్లు చూపుతున్నారు. దాని ఆధారంగా చేసుకుని 65 లక్షల ఓట్లను అక్రమంగా జాబితాలోకి తెచ్చేందుకు ఎస్ఐఆర్ ప్రక్రియ నడుస్తోంది’ అని టీఎన్‌సీసీ అధ్యక్షుడు సెల్వపెరుంతగై ఆరోపించారు. ఇలాంటి తప్పులు జరగకుండా తమ శ్రేణుల్ని అప్రమత్తం చేశామని చెబుతున్నారు. ప్రతి జిల్లా నుంచి ఎప్పటికప్పుడు సమాచారం అందుకునేలా చెన్నైలో కంట్రోల్‌రూమ్ ఏర్పాటుచేశామని, కాంగ్రెస్ ప్రముఖులు పర్యవేక్షిస్తున్నారని అన్నారు.

ఈనాడు-చెన్నై

ఓటరు జాబితా ప్రత్యేక ముమ్మర సవరణ(ఎస్ఐఆర్) ప్రక్రియ రాష్ట్రంలో రాజకీయ వేడి రేకెత్తిస్తోంది. బూత్‌స్థాయిలో పార్టీలు అత్యంత క్షుణ్ణంగా ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియ పరిశీలిస్తున్నారు. ఈనెల 4 నుంచి రాష్ట్రవ్యాప్తంగా 77 వేల మంది ఎన్నికల సిబ్బంది రంగంలోకి దిగి ఓటర్లకు గణనపత్రాలు(ఎన్యుమరేషన్ ఫార్మ్స్) అందిస్తున్నారు. వారినుంచి ధ్రువీకరణ పొందే ప్రక్రియ కొనసాగిస్తున్నారు. మరోవైపు వారివెంట డీఎంకే, అన్నాడీఎంకే శ్రేణులు వెళ్తున్నాయి. ఓటర్లను ఏమేం అడుగుతున్నారు, అందుకు ఎలాంటి స్పందన వస్తోంది, జాబితా ప్రకారం క్షేత్రస్థాయిలో ఓటర్లు ఉన్నారా లేరా, లేకపోతే ఎలా చేస్తున్నారు, ఉంటే ఎలా వ్యవహరిస్తున్నారనే విషయమై శ్రేణులు పోటీగా నిఘా పెడుతున్నాయి.

రంగంలోకి డీఎంకే కార్యకర్తలు..

బూత్‌స్థాయిలో ఓటర్ల సవరణ ప్రక్రియపై డీఎంకే ప్రత్యేక దృష్టి సారిస్తోంది. ఇందుకోసం ఇదివరకే ఉన్నవారికంటే అదనంగా 6 లక్షల కార్యకర్తల్ని రంగంలోకి దింపింది. ఓటర్ల జాబితాల్లో అనవసర తొలగింపుల ప్రక్రియపై నిఘా ఉంచాలని పార్టీ పెద్దల నుంచి వారికి ఆదేశాలు వెళ్లాయి. ఈ నేపథ్యంలో ఎన్నికల కమిషన్ ఇస్తున్న గణనపత్రాల్ని లోపాల్లేకుండా నింపేందుకు డీఎంకే సభ్యులు సహకరిస్తున్నారు. ఓటరుగా అర్హత ఉన్న ఏ ఒక్కరికీ అన్యాయం జరగకూడదనే పంథాలో ఈ పార్టీ వెళ్తోంది.

అన్నాడీఎంకే అప్రమత్తం..

నకిలీ ఓటర్లను తొలగించే ప్రక్రియలో అన్నాడీఎంకే స్థానికంగా ఉత్సాహంగా ఉంది. తద్వారా ఓటరు జాబితా ప్రక్షాళన జరుగుతుందని ఆ పార్టీ సభ్యులు చెబుతున్నారు. క్షేత్రస్థాయిలో శ్రేణులు చురుగ్గా స్పందిస్తున్నాయి. బూత్‌స్థాయి అధికారులతో కలిసి ఉండేలా అప్రమత్తమయ్యాయి. బోగస్ ఓటర్లతో పాటు చనిపోయినవారి పేర్లను సైతం గుర్తించి జాబితాలో నుంచి తీసేయించేలా చూస్తామని ఆ పార్టీ కార్యవర్గ కార్యదర్శి డి.జయకుమార్ వెల్లడిస్తున్నారు. చెన్నై నగరంలోని రాయపురంలో నియోజకవర్గంలోనే 10 పోలింగ్ బూత్‌లను నమూనాగా తీసుకుని చూస్తే ఏకంగా 1700 నకిలీ ఓట్లు బయటపడ్డాయని వివరించారు. ఇలాంటివాటిని రాష్ట్రవ్యాప్తంగా ప్రతి బూత్ పరిధిలో పట్టుకుంటామని చెబుతున్నారు.

మయిలాడుదురైలో ఓటరుకు పత్రాల్ని అందిస్తున్న బూత్‌స్థాయి అధికారులు

చెన్నైవాసుల ఓట్లు..

డీఎంకే పరిశీలన ప్రకారం.. చెన్నై నగరంలో ఉన్న సుమారు 10 లక్షల మందికి ఇతరత్రా జిల్లాలోని తమ సొంత ప్రాంతాల్లోని జాబితాలోనూ ఓటర్లుగా నమోదయ్యారు. ఆ పార్టీ స్పందిస్తూ.. వారంతా స్వస్థలాలకు వెళ్లి ఎస్ఐఆర్‌లో పాల్గొనే అవకాశముంది. ఆయా ప్రాంతాల్లో ఎలాంటి ఇబ్బందుల్లేకుండా డీఎంకే శ్రేణుల్ని అప్రమత్తం చేసినట్లు డీఎంకే ఎమ్మెల్యే ఎళిలన్ పేర్కొన్నారు. గణనపత్రాల్ని సులువుగా పొంది వాటిని భర్తీచేసేలా ఎక్కడికక్కడ తమ శ్రేణులు అందుబాటులో ఉంటాయని, వారి సహకారాన్ని పొందొచ్చని ఓటర్లకు తెలిపారు.

ఇప్పటి జాబితా ఈసీ సవరించిందే కదా

ఎన్.ఆర్.ఇళంగో

ఇప్పటికే తమిళనాడులో ఎస్ఐఆర్ ప్రక్రియను ఛాలెంజ్ చేస్తూ డీఎంకే ఈ మధ్యే సుప్రీంకోర్టును ఆశ్రయించింది. క్లిష్టమైన ఈశాన్య రుతుపవనాల వర్షాల సీజన్‌లోనూ ఈ ప్రక్రియ చేపట్టడం వ్యవస్థను, ఓటర్లను అసౌకర్యానికి గురిచేయడమేనని ఆరోపిస్తోంది. ‘ఎస్ఐఆర్ ప్రక్రియ చేపట్టాల్సింది బీఎల్‌వోలే. వారంతా సహాయకచర్యల్లో ఉంటున్నారు. ఇలాంటి సిబ్బందిని ఈసీ తమవైపు తిప్పుకొని సహాయకచర్యలకు విఘాతం కలిగిస్తోంది. ఓటరు జాబితా సవరణలకు డీఎంకే వ్యతిరేకం కాదు. 2016 నుంచి మృతుల పేర్లను తొలగించమని ఈసీని కోరుతూనే ఉన్నాం. ఈ ఏడాది మే1న జనన, మరణాల రిజిస్ట్రీకి అనుసంధానిస్తూ తొలగించే ప్రక్రియ చేశారు. ఇప్పటికే ఓటరు జాబితా బాగుంది. మళ్లీ ఎస్ఐఆర్ ఎందుకు? ఇదివరకు చేపట్టింది కూడా ఈసీనే, ఇప్పుడు కొత్తగా చేస్తామని చెబుతోందీ ఈసీనే’ అని డీఎంకే రాజ్యసభ సభ్యుడు, న్యాయవాది ఎన్.ఆర్.ఇళంగో వివరించారు.

రాబోయే ఎన్నికల్లో వందశాతం విజయం టీవీకేదే

అభివాదం చేస్తున్న విజయ్

- విజయ్ పునరుద్ఘాటన

చెన్నై, న్యూస్‌టుడే: వచ్చే ఏడాది జరగనున్న శాసనసభ ఎన్నికల్లో రెండే పార్టీలు మధ్య పోటీ ఉంటుందని, వాటిలో ఒకటి డీఎంకే కాగా మరొకటి టీవీకే అని తమిళగ వెట్రి కళగం అధ్యక్షుడు విజయ్ పునరుద్ఘాటించారు. వందశాతం విజయం మాత్రం తమదేనని ధీమా వ్యక్తం చేశారు. మామల్లపురం సమీపాన పూంజేరిలోని ఓ ప్రైవేటు స్టార్ హోటల్‌లో విజయ్ నేతృత్వంలో ఆ పార్టీ ప్రత్యేక సర్వసభ్య సమావేశం బుధవారం జరిగింది. విజయ్ మాట్లాడుతూ... కరూర్ తొక్కిసలాట దుర్ఘటనను రాజకీయం చేయడం ఇష్టంలేదంటూనే శాసనసభలో ముఖ్యమంత్రి తమపై విద్వేషాన్ని వెళ్లగక్కారని విమర్శించారు. దేశంలో ఏ నాయకుడికి లేని ఆంక్షలను తనకు మాత్రమే ఎందుకు విధించారు? ఏకసభ్య విచారణ కమిషన్‌ను అవమానించేలా ప్రభుత్వ ఉన్నతాధికారులు అత్యవసరంగా ఎందుకు పాత్రికేయుల సమావేశం నిర్వహించారు అని సీఎం స్టాలిన్‌ను ప్రశ్నించారు. కరూర్ దుర్ఘటన వ్యవహారంలో ప్రత్యేక దర్యాప్తు బృందం ఏర్పాటు నేపథ్యంలో ముఖ్యమంత్రి వ్యాఖ్యలపై సుప్రీంకోర్టు అనుమానం వ్యక్తం చేసిందన్నారు. మానవత్వం, రాజకీయ ధర్మం లేకుండా వట్టి మాటలతో రాజకీయ లబ్ధి వెతికే ఆటను ముఖ్యమంత్రి ప్రారంభించారని విమర్శించారు. డీఎంకేపై ప్రజల నమ్మకం భూస్థాపితమైందని, వచ్చే శాసనసభ ఎన్నికల్లో ఆ పార్టీకి మరింత గట్టిగా గుణపాఠం చెబుతారని తెలిపారు.

12 తీర్మానాలు..

సమావేశంలో 12 తీర్మానాలు ప్రతిపాదించి ఆమోదించారు. కరూర్ తొక్కిసలాట మృతులకు సంతాపం ప్రకటిస్తూ, కోయంబత్తూర్‌లో విద్యార్థినిపై సామూహిక అత్యాచారం ఘటన నేపథ్యంలో మహిళలకు భద్రతను కల్పించడంలో డీఎంకే ప్రభుత్వం విఫలమైందని ఆరోపిస్తూ, డెల్టా జిల్లాల్లో రైతుల వద్ద సకాలంలో ధాన్యాన్ని సేకరించకపోవడంతో వర్షాలకు అవి దెబ్బతిన్నాయని ప్రభుత్వ వైఖరిని ఖండిస్తూ తీర్మానాలు చేశారు. బహిరంగ సభలు, ప్రచార సభల్లో విజయ్‌కు, ఆయన్ను చూసేందుకు వచ్చే ప్రజలకు నిష్పక్షపాతంగా భద్రత కల్పించాలని తీర్మానాలు చేశారు.

హాజరైన సర్వసభ్య నిర్వాహకులు

భద్రతా వాహనం ఢీకొట్టి..

సర్వసభ్య సమావేశానికి బయలుదేరిన విజయ్ ప్రయాణించే వాహనాన్ని ప్రత్యక్ష ప్రసారం చేసేందుకు ఓ ప్రైవేటు టీవీ చానెల్ సిబ్బంది ప్రయత్నించారు. వారు ప్రయాణిస్తున్న వాహనాన్ని విజయ్ భద్రతా సిబ్బంది(బౌన్సర్లు) వాహనం ప్రమాదవశాత్తు అదుపుతప్పి ఢీకొట్టింది. వేగాన్ని నియంత్రించలేకపోవడమే కారణంగా ప్రాథమిక దర్యాప్తులో తెలిసింది.

మురుగు దాటితేనే గుడిలోకి..

వేలూరు జిల్లాలో ఇటీవల కురిసిన భారీ వర్షాలకు స్థానిక కోటలోని కందకం నిండిపోయింది. కోట ప్రాంగణంలోని జలకంఠేశ్వర ఆలయంలోకి వాననీటితో మురుగు కలిసి వస్తోంది. దుర్వాసనతో భక్తులు ఇబ్బంది పడుతున్నారు. రెండువారాలుగా ఇదే పరిస్థితి. అన్నాభిషేకానికి బుధవారం భారీగా భక్తులు వచ్చారు. గుడిలోకి వెళ్లేందుకు చెక్కలు దాటుకుంటూ వెళ్లాల్సి వచ్చింది. మురుగు నీటిని వెంటనే తొలగించాలని భక్తులు కోరుతున్నారు.

-వేలూరు, న్యూస్‌టుడే

పోలీసులను దర్యాప్తు చేసిన సీబీఐ

విల్లివాక్కం, న్యూస్‌టుడే: కరూర్ ఘటన వ్యవహారంగా సమన్లు పంపిన 12 మంది పోలీసులు, ఎస్సైలను సీబీఐ అధికారులు మంగళవారం దర్యాప్తు చేశారు. సీబీఐ అధికారులు బస చేసిన పర్యాటక భవనానికి సాయంత్రం 3 గంటలకు ఏడుగురు ఎస్సైలను రప్పించి వివరాలు సేకరించారు. కరూర్ డీఎస్పీ సహా ఇతర అధికారులతోనూ మాట్లాడనున్నట్లు సీబీఐ అధికారులు తెలిపారు.

గురునానక్ బోధనలు చిరస్మరణీయం

ప్రార్థనలు చేస్తున్న గవర్నర్ దంపతులు

చెన్నై, న్యూస్‌టుడే: సిక్కు మత గురువు గురునానక్ బోధనలు చిరస్మరణీయమని గవర్నర్ ఆర్.ఎన్.రవి తెలిపారు. గురునానక్ జయంతి సందర్భంగా త్యాగరాయనగర్‌లోని గురునానక్ సత్ సంఘ్ సభను బుధవారం గవర్నర్ ఆర్.ఎన్.రవి తన సతీమణి లక్ష్మీతో పాటు సందర్శించారు. భక్తులతో కలిసి ప్రార్థనలు చేసి కానుకలు అర్పించారు. ఈ సందర్భంగా రాజ్‌భవన్ అధికారిక ‘ఎక్స్’ పేజీలో గవర్నర్ ఓ సందేశాన్ని పోస్టు చేశారు. గురునానక్ దేవ్ జీ యథార్థత, వినమ్రత, నిస్వార్థ సేవలు, చిరస్మరణీయమైన బోధనలను ఆయన జయంతి గుర్తు చేస్తున్నాయని తెలిపారు. ఇవి మానవుల్లో అట్టడుగు స్థితిలో ఉన్న వారికి దయ, అంకితభావంతో సేవలు అందించడం, ధర్మంతో కూడిన సన్నిహిత సమాజాన్ని నిర్మించడానికి మనల్ని ప్రేరేపిస్తాయని పేర్కొన్నారు.

ఎరువుల పరిశ్రమ నుంచి అమ్మోనియా గ్యాస్ లీక్

ప్యారిస్, న్యూస్‌టుడే: ఎరువుల పరిశ్రమ నుంచి అమ్మోనియా గ్యాస్ లీకేజీతో ప్రజలు ఇబ్బందిపడ్డారు. చెన్నై మణలిలో కేంద్ర ప్రభుత్వానికి చెందిన ఎరువుల పరిశ్రమ ఉంది. మంగళవారం రాత్రి ఫ్యాక్టరీ సమీపంలోని రోడ్డులో వెళ్తున్న వాహన చోదకులు అమ్మోనియా గ్యాస్ దుర్వాసనతో కళ్లు మంటలు, శ్వాస సమస్యతో ఇబ్బంది పడ్డారు. భయంతో మాస్క్ వేసుకుని ఫ్యాక్టరీని దాటి వెళ్లారు. ఆ ప్రాంతంలో ట్రాఫిక్ పోలీసు కూడా శ్వాస సమస్యతో మాస్క్ ధరించి విధులు నిర్వర్తించారు. అమ్మోనియా గ్యాస్ వాసన సుమారు గంటపాటు కొనసాగింది. ఎరువుల పరిశ్రమలో ఉపయోగించే అమ్మోనియా ముడి పదార్థం పొగ ఎగ్జాస్టర్ ద్వారా అధికంగా వెలువడడంతో అమ్మోనియా గ్యాస్ గాలిలో వ్యాపించి శ్వాస సమస్య ఏర్పడినట్లు సమాచారం.

జ్యోతి వెలిగిస్తున్న ఉప రాష్ట్రపతి సి.పి.రాధాకృష్ణన్

పూజలో పాల్గొన్న మహిళలు

మహిళల భద్రతకే ప్రార్థనలు

ట్రిప్లికేన్, న్యూస్‌టుడే: ఒంటరిగా నడిచే తల్లులు, సోదరీమణులకు ఎలాంటి హాని జరగకూడదనేదే అందరి ప్రార్థనగా ఉండాలని ఉపరాష్ట్రపతి సి.పి.రాధాకృష్ణన్ తెలిపారు. కోయంబత్తూరు జిల్లా బిచ్చి గ్రామంలోని ఒన్నిపాళ్యంలోని కరుప్పరాయర్ ఆలయంలో మంగళవారం రాత్రి 10,008 మంది మహిళలతో తిరువిళక్కు పూజ జరిగింది. ఉపరాష్ట్రపతి జ్యోతి వెలిగించి పూజ ప్రారంభించారు. అంతకు ముందు ఆయన భక్తులను ఉద్దేశించి మాట్లాడుతూ.. ఇక్కడ ఇంతమంది గుమికూడామంటే అది అందరికీ మంచి జరగాలని, సమాజం బాగుండాలనే ఉద్దేశంతోనని తెలిపారు. చెడును నాశనం చేయాలని, మంచిని కాపాడాలని అన్నారు.

మెరీనా బీచ్‌లో శుభ్రతా కార్మికుల ఆందోళన

ఆందోళన చేస్తున్న శుభ్రతా కార్మికులను అరెస్టు చేస్తున్న పోలీసులు

ప్యారిస్, న్యూస్‌టుడే: మెరీనా బీచ్‌లో ఆందోళన చేపట్టిన శుభ్రతా కార్మికులను పోలీసులు అరెస్టు చేశారు. చెన్నై కార్పొరేషన్‌లో 5, 6 జోన్‌లను ప్రైవేటీకరణ చేయడానికి వ్యతిరేకత తెలిపి ఆందోళన చేపడుతున్న శుభ్రతా కార్మికులు ప్రస్తుతం తమను పనిలో చేర్చుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. చెన్నై మెరీనా బీచ్‌లో కన్నగి విగ్రహం వెనుకవైపు సముద్రంలో దిగి బుధవారం ఆందోళన చేపట్టారు. పోలీసులు వారిని అరెస్టు చేశారు.

అంతా మంచికే: ఓపీఎస్

సైదాపేట, న్యూస్‌టుడే: మనోజ్ పాండియన్ డీఎంకేలో చేరటంపై అంతా మంచికే అని మాజీ ముఖ్యమంత్రి పన్నీర్ సెల్వం వ్యాఖ్యానించారు. అన్నాడీఎంకే ఎమ్మెల్యే మనోజ్ పాండియన్ జయలలిత మృతి అనంతరం ఓపీఎస్ వర్గంలో చేరారు. ఈ నేపథ్యంలో మంగళవారం అన్నా అరివాలయం వెళ్లి డీఎంకేలో చేరటంతో పాటు తన ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేశారు. ఆత్మగౌరవాన్ని త్యాగం చేసి మనోజ్ పాండియన్ డీఎంకేలో చేరారని అన్నాడీఎంకే మాజీ ఎమ్మెల్యే వైగై సెల్వన్ విమర్శించారు. సెంగోట్టయన్‌ను అన్నాడీఎంకే నుంచి తొలగించటం అధికార అహంభావమని ఓపీఎస్ తెలిపారు.

మాట్లాడుతున్న మహిళా కమిషన్ ఛైర్‌పర్సన్ కుమారి

రాష్ట్రంలో మహిళలపై పెరిగిన నేరాలు

కోయంబత్తూరు, న్యూస్‌టుడే: రాష్ట్రంలో మహిళలపై నేరాలు పెరిగాయని మహిళా కమిషన్ ఛైర్‌పర్సన్ కుమారి తెలిపారు. కోయంబత్తూరులో సామూహిక అత్యాచారానికి గురైన బాధితురాలు, దాడిలో గాయపడ్డ యువకుడిని బుధవారం ఆసుపత్రిలో పరామర్శించారు. అనంతరం ఆమె విలేకరులతో మాట్లాడుతూ.. బాధితురాలితో జరిపిన దర్యాప్తు ఆధారంగా నివేదిక సిద్ధం చేస్తున్నానని చెప్పారు. ఈ కేసు నెలలోపు పూర్తిచేయాలని ఆదేశించామన్నారు. కచ్చితంగా కఠినశిక్ష పడుతుందని చెప్పారు. మహిళా కమిషన్‌కు అందిన ఫిర్యాదుల ఆధారంగా రాష్ట్రంలో 2022 నుంచి గృహహింస, లైంగిక నేరాలు 40 నుంచి 50శాతం పెరిగాయని తెలిపారు. గతంలో బాధితులు సమాజానికి భయపడుతూ, బయటికి చెప్పలేకపోయేవారని, ప్రస్తుతం న్యాయం జరగాలని, నిందితులకు శిక్ష పడాలని కోరుకుంటున్నారని తెలిపారు.

సరైన ఓటరు జాబితా తయారీకి సహకరించాలి

ఎంజీఆర్ విగ్రహానికి నివాళి అర్పిస్తున్న ఈపీఎస్

సైదాపేట, న్యూస్‌టుడే: ఓటరు జాబితా ప్రత్యేక ముమ్మర సవరణ(సర్)పై ప్రత్యేక దృష్టి సారించాలని పార్టీ నిర్వాహకులకు అన్నాడీఎంకే ప్రధాన కార్యదర్శి ఎడప్పాడి పళనిసామి సూచించారు. బుధవారం అన్నాడీఎంకే జిల్లా కార్యదర్శుల సమావేశం చెన్నై రాయపేటలోని ప్రధాన కార్యాలయంలో జరిగింది. జిల్లాల్లో బూత్ కమిటీ నిర్వాహకులను ఆన్‌లైన్‌లో సమన్వయపరిచే ప్రక్రియ త్వరగా ముగించాలని సూచించారు. సరైన ఓటరు జాబితా సిద్ధమయ్యేందుకు సహకరించాలని సలహా ఇచ్చారు. 82 మంది జిల్లా కార్యదర్శులు పాల్గొన్నారు.

■ **పార్టీలో పలువురి చేరిక..** వివిధ పార్టీలకు చెందిన పలువురు బుధవారం అన్నాడీఎంకేలో చేరారు. కాంగ్రెస్ పార్టీకి చెందిన ఇండియా యూత్ కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి వివేకానందం, ఈరోడు ఉత్తర జిల్లా మాజీ అధ్యక్షుడు జాన్ భాషా, ఏఎంఎంకేకు చెందిన ఈరోడు పశ్చిమ జిల్లా డిప్యూటీ కార్యదర్శి తిలకవతి, జిల్లా సాహిత్య విభాగ కార్యదర్శి తంగరాజు తదితరులు ఈపీఎస్ సమక్షంలో పార్టీ మారారు. మాజీ మంత్రులు కేసీ మునుసామి, దిండుక్కల్ శీనివాసన్, నత్తం విశ్వనాథన్, వేలుమణి తదితర పలువురు నేతలు పాల్గొన్నారు.

అన్నాడీఎంకే కార్యాలయం దగ్గర ఏర్పాటు చేసిన పోస్టరు

డీఎంకే ప్రభుత్వం సిగ్గు పడాలి..

కోయంబత్తూరు ఘటనలో బాధిత విద్యార్థినిని పోలీసులు వెంటనే కనిపెట్టలేకపోవటం సిగ్గుచేటని ఈపీఎస్ తెలిపారు. ఆయన విడుదల చేసిన ప్రకటనలో.. విద్యార్థిని స్నేహితుడు రాత్రి 11.20 గంటలకు పోలీసులకు ఫోన్ చేసి సాయం కోరినట్లు, 11.35కి అక్కడికి వెళ్లిన పోలీసులు వేకువజామున 4 గంటలకు విద్యార్థినిని కనిపెట్టినట్లు కోయంబత్తూరు పోలీసు కమిషనర్ తెలిపారన్నారు. విద్యార్థిని తానంతట వచ్చి చేరిందని చెప్పారన్నారు. కోయంబత్తూరు ఘటనను ఉద్దేశించి అన్నాడీఎంకే కార్యాలయం వద్ద ‘తమిళనాడు మహిళలకు భద్రమైన రాష్ట్రమేనా? మీరే నిర్ణయించండి’ అనే పోస్టరు ఏర్పాటు చేశారు.

అల్పాహారం తిన్న వైద్య విద్యార్థినులకు అస్వస్థత

ప్యారిస్, న్యూస్‌టుడే: ప్రభుత్వ వైద్య కళాశాల ఆస్పత్రి హాస్టల్‌లో అల్పాహారం తిన్న 15 మంది విద్యార్థినులు అస్వస్థతకు గురయ్యారు. తూత్తుకుడి ప్రభుత్వ వైద్య కళాశాలలో సుమారు 500 మంది విద్యార్థులు వైద్యవిద్య చదువుతున్నారు. ఆస్పత్రి ప్రాంగణంలోని వసతిగృహంలో ఉంటున్నారు. మంగళవారం మూడో ఏడాది చదువుతున్న కొందరు ఉదయం అల్పాహారం తిన్నారు. అందులో పురుగులు, ఈగలు ఉన్నట్లు తెలిసింది. 15 మంది విద్యార్థినులు వాంతులు చేసుకుని స్పృహ కోల్పోయారు. వారు ఆస్పత్రిలో చికిత్స పొంది బుధవారం డిశ్చార్జి అయ్యారు. ఆస్పత్రి డీన్ నేతృత్వంలోని బృందం విచారిస్తోంది.

టీజేఎస్ విద్యార్థుల ప్రతిభ

బహుమతి అందిస్తున్న మనోజ్

గుమ్మిడిపూండి, న్యూస్‌టుడే: తిరువళ్లూరు జిల్లా అంబత్తూరులో 'ఇంటికో శాస్త్రవేత్త 2025' పేరిట రాష్ట్రస్థాయి వైజ్ఞానిక పోటీలు బుధవారం నిర్వహించారు. సుమారు 250 పాఠశాలలకు చెందిన 700 మందికి పైగా విద్యార్థులు పాల్గొన్నారు. గుమ్మిడిపూండి సమీపం పెరువాయల్‌లోని టీజేఎస్ పబ్లిక్ పాఠశాలలో 11వ తరగతి చదివే విద్యార్థులు గౌతం, అక్షయ కలిసి అగ్నిమిత్ర పేరుతో రూపొందించిన రాకెట్ నమూనాకు ద్వితీయ స్థానం లభించింది. విద్యార్థులకు కరస్పాండెంట్ మనోజ్ బహుమతులు ప్రదానం చేశారు. ప్రిన్సిపల్ కస్పార్ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలల్లో ప్రత్యేక కేంద్రాలు

ఉపాధి నైపుణ్యాల మెరుగుకు రూ.1.08 కోట్లతో ఏర్పాటు

వడపళని, న్యూస్‌టుడే: ప్రభుత్వ ఆధ్వర్యంలో నడుస్తున్న పాలిటెక్నిక్ కళాశాలల్లో 'ఇండస్ట్రీ-ఇన్‌స్టిట్యూషన్ ఇంటర్‌ఫేస్ సెల్'(ఐఐఐసీ) ఏర్పాటు కానున్నాయి. రాష్ట్రవ్యాప్తంగా 54 ప్రభుత్వ కళాశాలల్లో ఈ కేంద్రాలు అందుబాటులోకి రానున్నాయి. విద్యారంగం, పరిశ్రమల మధ్య ఉన్న అంతరాన్ని తగ్గించి, విద్యార్థులకు వాస్తవ ప్రపంచ అనువర్తనాలకు, ఉపాధి కోసం నైపుణ్యాలను మెరుగు పరచుకునే దిశగా తీర్చిదిద్దాలన్న ఉద్దేశంతో ప్రభుత్వం కొత్త చొరవను ప్రారంభించింది. ● ప్రతి కేంద్రానికి ఒక నిపుణుడు, ఎనిమిది మంది సభ్యులు, ఒక సీనియర్ విద్యార్థి ప్రతినిధి ఉంటారని ఉన్నత విద్యాశాఖ అధికారులు పేర్కొన్నారు. ఐఐఐసీల పాత్ర్యాంశాల పునరుద్ధరణ, ప్రయోగశాల ఆధునికీకరణ, పరిశ్రమల సాధారణ అభిప్రాయంపై దృష్టి పెడతాయి. పరిశ్రమలకు అనుగుణంగా కోర్సులను సమలేఖనం చేయడం, ప్రత్యక్షంగా ప్రాజెక్టులను అందించడం, కార్యశాలలు, సెమినార్ల నిర్వహణలతో పాటు విద్యార్థులకు పారిశ్రామిక సంస్థలు సందర్శించే వీలు కూడా ఉంటుందని ఉన్నతాధికారి ఒకరన్నారు.

6 నుంచి 12 నెలల ఇంటర్న్‌షిప్..

పాలిటెక్నిక్ చివరి సంవత్సరం చదువుతున్న విద్యార్థులకు 6 నుంచి 12 నెలల వరకు ఇంటర్న్‌షిప్‌లను కూడా ఉన్నత విద్యాశాఖ తప్పనిసరి చేసింది. ఐఐఐసీలు సాఫ్ట్ స్కిల్స్, ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ మాడ్యూల్‌ను ప్రవేశపెడతాయి. ప్రాంగణ నియామకాలు, ప్రీ ప్లేస్‌మెంట్‌పై శిక్షణ, ఆయా సంస్థల యాజమాన్యాల అభిప్రాయాలకు అనుగుణంగా నియామక అవకాశాలు కూడా మెరుగవనున్నాయి. ప్రభుత్వం తీసుకుంటున్న ఈ చొరవతో ఉపాధి సామర్థ్యాన్ని మెరుగు పరుస్తూనే నియామక వ్యవస్థను పూర్తి చేస్తుందని అధికారి ఒకరు తెలిపారు.

నిధుల సేకరణకు ప్రత్యామ్నాయాలు..

కేంద్రం ఏర్పాటుకు ఒక్కో కళాశాలకు రూ.2 లక్షల చొప్పున రూ.1.08 కోట్లు కేటాయించింది. నిధుల సేకరణకు ప్రత్యామ్నాయాలను కూడా అన్వేషించనున్నాయి. కేంద్రాలకు అధ్యక్షత వహించేందుకు పరిశ్రమల అధికారులు, స్టార్టప్‌లు, అసోసియేషన్ల ప్రతినిధులను ఆహ్వానించారు. ఉన్నత విద్యాశాఖ కార్యదర్శి నేతృత్వంలోని స్టీరింగ్ కమిటీ కార్యకలాపాలతో పాటు ఇంటర్న్‌షిప్ భాగస్వామ్యం, ప్లేస్‌మెంట్ రేట్లు, సర్టిఫికేషన్లు, పరిశ్రమల అభిప్రాయాలు వంటి ఫలితాలను కూడా పర్యవేక్షించనుంది.

వినతులు పరిష్కరించండి

వినతి అందుకుంటున్న రమేష్‌రాజ్

పొన్నేరి, న్యూస్‌టుడే: తిరువళ్లూరు జిల్లా పొన్నేరి సమీపం వల్లూరులో ఉంగళుడన్ స్టాలిన్ శిబిరం బుధవారం జరిగింది. 15 శాఖలకు చెందిన ఉన్నతాధికారులు పాల్గొన్నారు. జిల్లా డీఎంకే కార్యదర్శి రమేష్‌రాజ్ ముఖ్య అతిథిగా హాజరై సుమారు 700 మంది నుంచి వినతులు స్వీకరించి సంబంధిత అధికారులకు అప్పగించి 45 రోజుల్లో పరిష్కరించాలని కోరారు. బీడీవో గుణశేఖరన్, జిల్లా డీఎంకే అధ్యక్షుడు పగలవన్, యువజన విభాగ కార్యదర్శి ఉదయసూర్యన్ పాల్గొన్నారు.

హోటల్‌లో ఆగిన లిఫ్ట్

ఇద్దరిని కాపాడిన అగ్నిమాపక సిబ్బంది

విల్లివాక్కం, న్యూస్‌టుడే: నామక్కల్-తిరుచ్చి రోడ్డులో మూడంతస్తుల్లోని ఓ ప్రైవేట్ హోటల్‌లో మంగళవారం రాత్రి 7 గంటల ప్రాంతంలో భోజనం చేయడానికి ఇద్దరు వ్యక్తులు లిఫ్ట్‌లో పైకి వెళుతుండగా చిక్కుకుపోయారు. లిఫ్ట్ ఆగిపోవడంతో ఇద్దరు వ్యక్తులు కేకలు వేశారు. సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది హోటల్‌కు చేరుకొని ప్రత్యేకతాళం చెవితో లిఫ్ట్‌ను తెరచి ఇద్దర్ని సురక్షితంగా బయటికి తీశారు. లిఫ్ట్ మరమ్మతులకు చర్యలు తీసుకున్నారు.

చిరుత పులుల సంచారంపై సమాచారమివ్వండి

వేళచ్చేరి, న్యూస్‌టుడే: విళుపురం జిల్లాలో చిరుత పులుల సంచారం ఉంటే ప్రజలు అటవీ శాఖకు సమాచారం ఇవ్వాలని అటవీశాఖ అధికారులు తెలిపారు. బుధవారం విలేకరులతో మాట్లాడుతూ విక్రవాండి టోల్ ప్లాజా సమీపంలో మంగళవారం అర్ధరాత్రి మగ చిరుతపులిని గుర్తు తెలియని వాహనం ఢీకొనడంతో మృతి చెందిందన్నారు. విళుపురం జిల్లాలో కందాచ్చిపురం, వీరపాండి, కయయం, పాత కరువాచ్చి, కల్వరాయన్ ప్రాంతాల్లో ప్రాంతమయ్యే అడవులు వేట్టవలం వరకు విస్తరించి ఉన్నాయని తెలిపారు. అక్కడి నుంచి చిరుతపులి దారి తప్పి విక్రవాండి వైపు వచ్చి ఉంటుందన్నారు. చిరుత పులుల సంచారంపై ప్రజలు అటవీశాఖకు 9962637936 సెల్ నెంబరుకు సమాచారం తెలపాలని పేర్కొన్నారు.

బైక్‌పై వెళ్తున్న దంపతులపై పులి దాడి

దంపతుల వైపు దూసుకొస్తున్న పులి, భయంతో బైక్ నుంచి దిగిన పరుగు తీస్తున్న మహిళ

విల్లివాక్కం, న్యూస్‌టుడే: ఈరోడ్ జిల్లా సత్యమంగళం పులుల అభయారణ్యంలో పలు రకాల వన్య ప్రాణులు జీవిస్తున్నాయి. తాగునీటి కోసం అటవీమార్గం గుండా దిండిగల్లు-హోసూరు జాతీయ రహదారి పైకి వస్తున్నాయి. మంగళవారం దింబం నుంచి సత్యమంగళానికి ఓ దంపతులు బైక్‌పై బన్నారి సమీపంలో వస్తుండగా హఠాత్తుగా పులి రావడంతో మహిళ భయంతో కిందికి దూకారు. పులి గాండ్రిస్తూ దూసుకురావడంతో కేకలు వేస్తూ పరుగుతీశారు. పులి వారి కేకలు విని అడవిలోకి వెళ్లిపోయింది. అదృష్టవశాత్తు ప్రాణాలతో బయటపడిన దంపతులు ఊపిరి పీల్చుకున్నారు. ఈ దృశ్యాన్ని అటువైపు వెళ్తున్న వాహన చోదకులు వీడియో తీశారు. ప్రస్తుతం ఆ దృశ్యాలు వైరలవుతున్నాయి.

చెన్నై చెరువుల్లో 9.50 టీఎంసీల నీరు

రెడ్‌హిల్స్, న్యూస్‌టుడే: పూండి, పుళల్, చెంబరంబాక్కం, చోళవరం, కన్నన్‌కోట్టై చెరువుల్లో నిల్వజేసే నీటితో చెన్నైవాసుల తాగునీటి అవసరాలు తీరుతున్నాయి. ఈ ఐదు చెరువుల్లో 11.757 టీఎంసీల నీటిని నిల్వజేయొచ్చు. ఇటీవల కురిసిన భారీ వర్షాలకు చెరువులకు జలాల రాక అధికమవడంతో నీటిమట్టం పెరిగింది. బుధవారం 9.500 టీఎంసీల నీరు నిల్వ ఉంది. గత ఏడాది ఇదే రోజున 5.500 టీఎంసీలు మాత్రమే ఉన్నాయి.

ముమ్మరంగా సర్ ప్రక్రియ

ఓటర్లతో మాట్లాడుతున్న విళుపురం కలెక్టర్ షేక్ అబ్దుల్ రహమాన్

వేళచ్చేరి, న్యూస్‌టుడే: రాష్ట్రంలో ఓటరు జాబిత ప్రత్యేక ముమ్మర సవరణ(సర్) ప్రక్రియలో భాగంగా ఎన్నికల నమోదు అధికారులు ఇంటింటికీ వెళ్లి ఓటర్ల వివరాలను సేకరించేలా దరఖాస్తులు అందిస్తున్నారు. విళుపురం జిల్లా కలెక్టర్ షేక్ అబ్దుల్ రహమాన్ బుధవారం దిండివనం నియోజకవర్గం దిండివనం, కావేరిపాక్కం, సలవాతి తదితర ప్రాంతాల్లో సర్ ప్రక్రియను పరిశీలించారు.

ఓటర్లకు దరఖాస్తులు అందిస్తున్న కలెక్టర్ చంద్రకళ

అరక్కోణం: రాణిపేట జిల్లాలోని పలు ప్రాంతాల్లో ఎన్నికల అధికారులు ఓటర్లకు ఎన్నికలకు సంబంధించిన దరఖాస్తులు అందజేశారు. ఓటరు జాబితా ప్రత్యేక ముమ్మర సవరణ(సర్)లో భాగంగా రాణిపేట, అర్కాట్టు శాసనసభ స్థానాల్లో ఎన్నికల అధికారులు బుధవారం పర్యటించారు. ఇంటింటికీ వెళ్లి ఓటర్లకు ప్రత్యేక పత్రాలు అందించారు. జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ చంద్రకళ, ఓటరు నమోదు అధికారి రాజీ, వాలాజాపేట తహసీల్దార్ ఆనందన్ పాల్గొన్నారు.

కొత్త మినీ బస్సు పథకానికి నిషేధం విధించేందుకు హైకోర్టు నిరాకరణ

ప్యారిస్, న్యూస్‌టుడే: కొత్త మినీ బస్సు పథకానికి నిషేధం విధించడానికి మద్రాసు హైకోర్టు నిరాకరించింది. రాష్ట్రంలో రవాణా సౌకర్యం లేని గ్రామాలకు రాకపోకలకు మినీ బస్సు పథకాన్ని రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించింది. ఈ విషయమై గత ఏప్రిల్‌లో జారీచేసిన జీవోను సవాలు చేస్తూ బస్సు ఆపరేటర్ల తరఫున కేసులు దాఖలయ్యాయి. వాటిని విచారించిన సింగిల్ జడ్జి కొత్త మినీ బస్సు పథకంతో వారికి ఎలాంటి బాధింపులేదని తెలిపి కొట్టివేశారు. ఈ ఉత్తర్వులను సవాలు చేస్తూ దాఖలైన అప్పీల్ న్యాయమూర్తులు జస్టిస్ సురేష్‌కుమార్, జస్టిస్ హేమంత్ చందన్ గౌడ ధర్మాసనంలో బుధవారం విచారణకు వచ్చింది. ఇదివరకే పథకాన్ని అమలుచేసి 1,350 బస్సులకు లైసెన్సు వచ్చినట్లు, 500 దరఖాస్తులు పరిశీలనలో ఉన్నాయని, త్వరలో అనుమతిస్తారని రాష్ట్ర ప్రభుత్వం తరఫున తెలిపారు. తదుపరి విచారణను జనవరి మూడో వారానికి వాయిదా వేశారు.

కొత్త గృహాల నిర్మాణం త్వరగా పూర్తి చేయాలి

గుమ్మిడిపూండి, న్యూస్‌టుడే: తిరువళ్లూరు జిల్లా గుమ్మిడిపూండి తాలూకా కార్యాలయం సమీపంలో 1990 ఆగస్టు 15న ప్రారంభమైన శ్రీలంక శరణార్థుల శిబిరంలో 927 కుటుంబాలకు చెందిన 2,662 మంది ఉంటున్నారు. వారికి కొత్త గృహాలు నిర్మించేందుకు రాష్ట్ర ప్రభుత్వం 2024లో రూ.12 కోట్లు కేటాయించింది. 8 మంది గుత్తేదారులతో చేపట్టిన పనులు నత్తనడకన సాగుతున్నాయి. రాష్ట్ర బీసీ సంక్షేమశాఖ మంత్రి నాజర్ బుధవారం శరణార్థులను కలిసి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. పనులు త్వరగా పూర్తి చేసేందుకు చర్యలు చేపట్టాలని కోరారు. ఎమ్మెల్యే గోవిందరాజన్, జిల్లా కలెక్టర్ ప్రతాప్ వెంట ఉన్నారు.

బాధిత కుటుంబాలకు ఆర్థికసాయం

చెక్కులు అందిస్తున్న మంత్రి నాజర్

రెడ్‌హిల్స్, న్యూస్‌టుడే: తిరువళ్లూరు జిల్లా తిరువేర్కాడు సమీపం అయనంబాక్కం పొన్నియమ్మన్ ఆలయ వీధికి చెందిన తమీం అన్సారీ ఆన్‌లైన్ ద్వారా బుక్ చేసే తినుబండారాల ఇళ్లకు సరఫరా చేస్తుంటాడు. ఈయన కుమారులు రియాజ్(5), రిజ్వాన్(3) అక్టోబరు 30న ఆడుకుంటూ సమీపంలోని కొలనులో ఆడుపడిపోయి పడి మృతి చెందారు. బాధిత కుటుంబీకులు తిరువేర్కాడు మున్సిపాలిటీ కార్యాలయంలో మంత్రి నాజర్ రూ.6 లక్షల చెక్కును బుధవారం అందజేశారు. ఎన్నూరు సముద్రంలో స్నానం చేస్తూ అలల తాకిడికి గురైన తిరువళ్లూరు జిల్లా గుమ్మిడిపూండి సమీప పెద్దికుప్పానికి చెందిన దేవకి, భవాని, షాలిని, గాయత్రి మృతి చెందారు. వారి కుటుంబీకులకు తలా రూ.3 లక్షల మేర చెక్కులను అందజేశారు.

నేడు విద్యుత్తు ఉండని ప్రాంతాలు

వడపళని, న్యూస్‌టుడే: విద్యుత్తు శాఖ చేపడుతున్న మరమ్మతుల కారణంగా శుక్రవారం ఉదయం 9గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు తిరుముడివాక్కం ప్రాంతంలో సరఫరాలో అంతరాయం ఏర్పడనుందని అధికారులు ప్రకటనలో పేర్కొన్నారు.

తమిళ్‌ప్పణి సెమ్మల్ అవార్డులు అందజేత

ధర్మపురం ఆధీనాన్ని సత్కరిస్తున్న అవార్డు గ్రహీతలు

ట్రిప్లికేన్, న్యూస్‌టుడే: మైలాడుతురైలో జరిగిన ధర్మపురం ఆధీనం మణివిళా సమ్మేళనంలో 72మంది కవులకు తమిళ్‌ప్పణి సెమ్మళ్ అవార్డులు అందజేశారు. ఆధీనంలో ఈనెల 1న సమ్మేళనం ప్రారంభమైంది. 10వ తేదీ వరకు కొనసాగనుంది. మంగళవారం తిరుమఠం ప్రాంగణంలో ధర్మపురం ఆధీనం గోపూజ చేశారు. తర్వాత శ్రీఅష్టాదశభుజ దుర్గ ఆలయంలో అమ్మవారికి అభిషేకం, మహాదీపారాధన జరిగింది. మైలాడుతురై ఎంపీ ఆర్.సుధ తదితరులు పాల్గొన్నారు. ధర్మపురం ఆధీనం 27వ గురుమహా సన్నిధానం శ్రీలశ్రీ మాసిలామణి దేశిక జ్ఞానసంబంధ పరమాచార్యసామి సమక్షంలో ధర్మపురం ఆధీనం కవులుగా అవార్డు పొందిన 72 మందికి తమిళ్‌ప్పణి అవార్డు, ప్రశంసాపత్రాలు అందజేశారు.

తిరుచ్చెందూర్‌లో వెనక్కి వెళ్లిన సముద్రం

బయటపడిన పాచిపట్టిన రాళ్లు

ప్యారిస్, న్యూస్‌టుడే: తిరుచ్చెందూర్‌లో సముద్రం 100 అడుగుల వెనక్కి వెళ్లింది. ఇక్కడ అమావాస్య, పౌర్ణమి రోజుల్లో సముద్రం వెనక్కి వెళ్లి, తిరిగి కొన్ని గంటల్లోనే ముందుకొచ్చి కనిపిస్తోంది. బుధవారం పౌర్ణమి కావడంతో సముద్రం 100 అడుగుల వెనక్కి వెళ్లింది. అలలు లేకుండా కనిపించింది. భక్తులు సెల్ఫీలు తీసుకుని, సముద్రంలో స్నానం చేశారు.

కాంచీపురం మున్సిపల్ కార్పొరేషన్ ఉప్పేరి కులం ప్రాంతంలో కొత్తగా నిర్మించనున్న ముఖ్యమంత్రి లైబ్రరీ భవన నిర్మాణానికి బుధవారం ఉదయం మంత్రి ఆర్.గాంధీ, ఎమ్మెల్యే సీవీఎంపీ ఎళిలరసన్ భూమిపూజ నిర్వహించి పునాదిరాయి అందించారు. ఉత్తిరమేరూర్ ఎమ్మెల్యే కె.సుందర్, డీఆర్వో మురుగేశన్, మేయర్ మహాలక్ష్మి తదితరులు పాల్గొన్నారు. **-కాంచీపురం, న్యూస్‌టుడే**

క్రీడాకారులకు ఆర్థికసాయం

బాస్కెట్‌బాల్ క్రీడాకారులతో ఉప ముఖ్యమంత్రి ఉదయనిధి

సైదాపేట, న్యూస్‌టుడే: పతకాలు సాధించిన, పోటీల్లో పాల్గొనే క్రీడాకారులకు ఉప ముఖ్యమంత్రి స్టాలిన్ చెన్నై సచివాలయంలో బుధవారం ప్రోత్సాహక నిధి అందజేశారు. బెహ్రెయిన్‌లో జరిగిన ఆసియా యూత్ గేమ్స్‌లో వెయిట్ లిఫ్టింగ్ పోటీలో వెండి పతకం సాధించిన మహారాజన్‌కు రూ.25 లక్షల చెక్కు అందించి శుభాకాంక్షలు తెలిపారు. అబుదాబిలో ఈనెల 21 నుంచి 30 వరకు జరగనున్న ప్రపంచ సీనియర్ కిక్ బాక్సింగ్ పోటీల్లో పాల్గొనే 11 మంది క్రీడాకారులకు ప్రయాణ, ఇతర ఖర్చుల కోసం తలా రూ.1,75,000 చొప్పున అందజేశారు. జాతీయ స్థాయి పోటీల్లో పసిడి పతకాలు సాధించిన ఐదురుగు బాస్కెట్‌బాల్ క్రీడాకారులకు ఉపకరణాల కోసం రూ.2.75 లక్షల చెక్కు అందించారు. ప్రపంచ నైపుణ్య క్రీడా పోటీలో పాల్గొననున్న పారా కత్తిసాము క్రీడాకారిణి ప్రాంతి థామస్‌కు ఖర్చుల నిమిత్తం రూ.1,64,500 అందజేశారు. యువజన సంక్షేమ, క్రీడాభివృద్ధి ప్రభుత్వ అదనపు ప్రధాన కార్యదర్శి అతుల్య మిశ్రా, క్రీడాభివృద్ధి కమిషన్ సభ్య కార్యదర్శి జె.మేఘనాథ్‌రెడ్డి, తమిళనాడు క్రీడాభివృద్ధి కమిషన్ ఉపాధ్యక్షుడు అశోక్ శిఖామణి, పలువురు ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

బెదిరింపులతోనే జాయ్‌క్రిజిల్డాతో వివాహం

మాదంపట్టి రంగరాజ్

ప్యారిస్, న్యూస్‌టుడే: బెదిరించడంతో తాను ఫ్యాషన్ డిజైనర్ జాయ్‌క్రిజిల్డాను వివాహం చేసుకున్నట్లు చెఫ్ మాదంపట్టి రంగరాజన్ తెలిపారు. తన బిడ్డకు మాదంపట్టి రంగరాజ్ తండ్రి అని మహిళా కమిషన్ ముందు ఒప్పుకొన్నట్లుగా జాయ్‌క్రిజిల్డా తెలిపిన నేపథ్యంలో ఖండిస్తూ మాదంపట్టి రంగరాజ్ బుధవారం ప్రకటన విడుదల చేశారు. జాయ్ క్రిజిల్డాను స్వచ్ఛందంగా వివాహం చేసుకున్నట్లు అంగీకరించలేదని, వ్యక్తిగత ఫొటోలు, వీడియోలు విడుదల చేస్తానని బెదిరించడంతో జరిగిందన్నారు. థౌజండ్ లైట్ మహిళా పోలీస్‌స్టేషన్‌లో దర్యాప్తు అధికారి, మద్రాసు హైకోర్టులో ఇదివరకే ఈ విషయమై వాంగ్మూలం ఇచ్చినట్లు తెలిపారు. నెలకు రూ.1.50 లక్షలు, బీఎమ్‌డబ్ల్యూ కారుకి రూ.1.25 లక్షల ఈఎమ్ఐ చెల్లించాలని జాయ్ కోరగా తాను అంగీకరించలేదన్నారు. డీఎన్ఏ పరీక్షకు నిరాకరించలేదని, ఆ బిడ్డ తనదే అని రుజువైతే జీవితాంతం సంరక్షిస్తానని పేర్కొన్నారు. మహిళా కమిషన్ సిఫారసులో పేర్కొన్న విధంగా తాను ఎలాంటి వాగ్మూలం ఇవ్వలేదన్నారు. సిఫారసు ఉత్తర్వులను సవాలు చేస్తూ కోర్టులో అప్పీల్ చేయనున్నట్లు తెలిపారు.

ఫైనాన్స్ సంస్థను ముట్టడించిన బాధితులు

విల్లివాక్కం, న్యూస్‌టుడే: సత్యమంగళం-కోవై రోడ్డులోని ప్రైవేట్ ఫైనాన్స్ సంస్థ గోపి, ఈరోడ్‌లోనే కాక కర్ణాటకలోనూ ఉన్న శాఖల ద్వారా డిపాజిట్‌తో బాటు నెలవారీ చీటీలు నిర్వహించింది. డిపాజిట్‌కు అధిక వడ్డీ చెల్లిస్తామని నమ్మబలికి 500 మంది నుంచి డిపాజిట్ పొందినట్లు, మెచ్యూరిటీ అయినా కాలం గడుపుతున్నారని ఫిర్యాదులు వచ్చాయి. డిపాజిట్‌కు వడ్డీ సక్రమంగా చెల్లించలేదని, చీటీల డబ్బు తిరిగి ఇవ్వడం లేదన్న ఫిర్యాదులు ఉన్నాయి. ఈ నేపథ్యంలో బుధవారం బాధితులు 50 మంది నగదు కోసం సత్యమంగళంలోని ఫైనాన్స్ సంస్థకు వెళ్లగా సిబ్బంది బదులు చెప్పకుండా తలుపులు మూసివేసి వెళ్లిపోవడంతో బాధితులు ఆగ్రహంతో ఫైనాన్స్ సంస్థను ముట్టడించి ఆందోళనకు దిగారు. పోలీసులు ఘటనా స్థలికి చేరుకొని సమాధానం పరిచారు. అప్పుడు ఒక్కొక్కరు రూ.7 లక్షల నుంచి రూ.10 లక్షల వరకు చెల్లించినట్లు తెలిపారు. మొత్తం రూ.100 కోట్ల వరకు మోసానికి పాల్పడినట్లు తెలుస్తోంది. ఆర్థిక నేరాల ఫిర్యాదు చేయమని పోలీసులు బాధితులకు సలహా ఇచ్చారు.

218 వీఏవో పోస్టుల నియామకానికి మధ్యంతర స్టే

ప్యారిస్, న్యూస్‌టుడే: వీఏవో పోస్టుల ప్రత్యక్ష నియామకానికి మద్రాసు హైకోర్టు మదురై ధర్మాసనం మధ్యంతర స్టే విధించింది. తమిళనాడు గ్రామ నిర్వాహక అధికారుల సంఘం ప్రధాన కార్యదర్శి అరుళ్‌రాజ్, గ్రామ నిర్వాహక అధికారి అహ్మద్ ఫయజ్‌లు దాఖలు చేసిన పిటిషన్‌లో ..రాష్ట్రంలో పలు జిల్లాలో ఖాళీగా ఉన్న 218 వీఏవోల పోస్టులను భర్తీ చేయడానికి సెప్టెంబరు 1 నుంచి 15 వరకు ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని మేలో నోటిఫికేషన్ విడుదలైందన్నారు. జిల్లా స్థాయిలో వీఏవోలను బదిలీ చేసిన తర్వాతే ఖాళీగా ఉన్న పోస్టులను ప్రత్యక్ష నియామకంతో భర్తీ చేయడం కుదురుతుందన్నారు. ఇదివరకే వీఏవోల సీనియారిటీని పరిగణనలోకి తీసుకోకుండా సర్వీసులో చేరిన తేదీ ప్రాతిపదికన బదిలీలను పరిశీలించడం సరికాదని హైకోర్టు నిషేధం విధించిందన్నారు. ఈ నేపథ్యంలో 218 ఖాళీలను ప్రత్యక్ష నియామకంతో భర్తీ చేయడానికి టీఎన్‌పీఎస్సీకి ప్రభుత్వం జాబితా ఇచ్చిందని, బదిలీల కోసం ఏళ్లుగా నిరీక్షించిన వారు అవకాశం కోల్పోయారన్నారు. 218 వీఏవో పోస్టులను బదిలీల ద్వారా భర్తీ చేయకుండా ప్రత్యక్ష నియామకం ద్వారా భర్తీ చేసేందుకు టీఎన్‌పీఎస్సీకి మధ్యంతర స్టే విధించాలని కోరారు. ఈ పిటిషన్‌పై విచారణ జరిపిన న్యాయమూర్తి జస్టిస్ కుమరేష్‌బాబు.. బదిలీ నిర్వహించకుండా వీఏవో పోస్టులను ప్రత్యక్ష విధానంలో టీఎన్‌పీఎస్సీ భర్తీ చేయడానికి మధ్యంతర స్టే విధించారు. పిటిషన్‌పై రెవెన్యూ కమిషనర్, టీఎన్‌పీఎస్సీ ఛైర్మన్ జవాబు పిటిషన్ దాఖలు చేయాలని తెలిపి విచారణ 14కి వాయిదా వేశారు.

నిజాయితీ చాటుకున్న పరోటా మాస్టర్

షణ్ముగంను అభినందిస్తున్న పోలీసులు

ట్రిప్లికేన్, న్యూస్‌టుడే: పుదుచ్చేరిలో రోడ్డుపై పడి ఉన్న రూ.2.38 లక్షలను పోలీసుస్టేషన్‌లో అప్పగించిన పరోటా మాస్టర్‌ను పోలీసులు అభినందించి సత్కరించారు. పుదుచ్చేరి తవళకుప్పం వద్ద దానంపాళ్యంకు చెందిన విజయ్‌కుమార్ తన కుమార్తె పుష్పవతి కావడంతో రెండో తేదీ వేడుక చేశాడు. అందులో వచ్చిన రూ.2.38 లక్షల నగదుతో తాకట్టుపెట్టిన బంగారు నగలను తిరిగి పొందడానికి వెళుతుండగా అరియాకుప్పంలో ఉన్న పెట్రోలు బంకు వద్ద బ్యాగు మాయమైంది. విజయ్‌కుమార్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఇంతలో తవళైకుప్పంకు చెందిన పరోటా మాస్టర్ షణ్ముగం ఆ నగదును తీసుకొచ్చి పోలీసుస్టేషన్‌లో అప్పగించాడు.

140 ఇంజినీరింగ్ కళాశాలలకు నోటీసులు

ట్రిప్లికేన్, న్యూస్‌టుడే: రాష్ట్రంలో ఉన్న ప్రైవేటు ఇంజినీరింగ్ కళాశాలల్లో ఒక ప్రొఫెసర్ ఒకటికంటే ఎక్కువ కళాశాలల్లో పనిచేస్తున్నట్లు 2023లో వెల్లడైంది. విచారణలో 295 ఇంజినీరింగ్ కళాశాలల్లో పనిచేస్తున్న 700మందికి పైగా ప్రొఫెసర్లు వివిధ కళాశాలల్లో పని చేస్తున్నట్లు నమోదు చేసుకున్నారని వెల్లడైంది. దర్యాప్తునకు అన్నా విశ్వ విద్యాలయం కమిటీని ఏర్పాటుచేసింది. ఈ మేరకు 140 ఇంజినీరింగ్ కళాశాలలకు వివరణ కోరుతూ అన్నా వర్సిటీ నోటీసులు పంపింది.

బూట్లు.. చొక్కాలు

ఖైదీలు తయారీ చేసిన ఉత్పత్తుల విక్రయం

సత్వాచారి కోర్టు ఆవరణలో అమ్మకాలను ప్రారంభిస్తున్న దృశ్యం

వేలూరు, న్యూస్‌టుడే: వేలూరు జైల్లోని ఖైదీలు తయారు చేసిన ఉత్పత్తుల విక్రయాలను కోర్టు ప్రాంగణంలో బుధవారం ప్రారంభించారు. వేలూరు సత్వాచారి కోర్టు ఆవరణలో జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఇళవరసన్, జైలు సూపరింటెండెంట్ ధర్మరాజ్ విక్రయాలను ప్రారంభించారు. వేలూరు సెంట్రల్ జైల్లో పలు కేసుల్లో శిక్ష అనుభవిస్తున్న ఖైదీలు తయారు చేసిన చొక్కాలు, బెల్టులు, బూట్లు వంటి వాటిని విక్రయానికి ఉంచారు. ఈ అమ్మకాలు బుధ, గురువారం రెండు రోజులు మాత్రమే ఉంటాయన్నారు. జైలు అధికారులు మాట్లాడుతూ బూట్లు రూ.900 నుంచి రూ.1800 వరకు, బెల్టులు రూ.317 నుంచి రూ.500, తెల్ల షర్టులు రూ.490 నుంచి రూ.550 వరకు విక్రయానికి ఉంచామని వెల్లడించారు. వాటి ద్వారా వచ్చే ఆదాయం ఖైదీల బ్యాంకు ఖాతాలకు జమ చేస్తామని చెప్పారు.

తామరభరణి ఉమ్మడి తాగునీటి పథకంపై సమీక్ష

తిరునెల్వేలి, న్యూస్‌టుడే: తిరునెల్వేలి జిల్లాలో 831 గ్రామీణ నివాసాల కోసం రూ.605 కోట్ల అంచనా వ్యయంతో నిర్మిస్తున్న తామరభరణి ఉమ్మడి తాగునీటి పథకం పనులు పురోగతిని ఉన్నతాధికారులు బుధవారం పరిశీలించారు. శాసనసభాపతి అప్పావు, జిల్లా కలెక్టర్ సుకుమార్ ఆధ్వర్యంలో ఉన్నతాధికారులు పలువురు పాల్గొన్నారు. పనులను వేగవంతం చేసేందుకు, నాణ్యత తనిఖీకి ఉన్నతస్థాయి పరిశీలన జరిగినట్లు సమాచారం

సమావేశంలో పాల్గొన్న అధికారులతో అప్పావు, సుకుమార్

గవర్నర్ కొడైకెనాల్ పర్యటన

భద్రతా విధుల్లో 1200 మంది పోలీసులు

ట్రిప్లికేన్, న్యూస్‌టుడే: దిండిక్కల్ జిల్లా కొడైకెనాల్ వద్ద అట్టువంపట్టిలోని అన్నై థెరిసా మహిళా విశ్వవిద్యాలయం 32వ స్నాతకోత్సవంలో పాల్గొనడానికి గవర్నర్ ఆర్.ఎన్.రవి బుధవారం సాయంత్రం కొడైకెనాల్ చేరుకున్నారు. చెన్నై నుంచి మదురైకి విమానంలో చేరుకున్న ఆయన కొడైకెనాల్‌కి వెళ్లే మార్గంలోని అమైయనాయక్కనూరులో ఉన్న ప్రభుత్వ అతిథిగృహంలో కొంతసేపు విశ్రాంతి తీసుకున్నారు. కొడైకెనాల్‌లోని ఓ ప్రైవేటు హోటల్‌లో రాత్రి బస చేయనున్నారు. గురువారం ఉదయం 10 గంటలకు మదర్ థెరిసా మహిళా విశ్వవిద్యాలయంలో జరిగే స్నాతకోత్సవంలో పాల్గొని విద్యార్థులకు డిగ్రీ పట్టాలు ప్రదానం చేయనున్నారు. 1200 మంది పోలీసులు భద్రతా విధులు చేపడుతున్నారు.

సిక్కుల గురువు గురునానక్ జయంత్యుత్సవాన్ని పురస్కరించుకొని బుధవారం చెన్నై టి.నగర్‌లో ఉన్న గురుద్వార్‌లో సిక్కులు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహిస్తున్న దృశ్యం
-వేళచ్చేరి, న్యూస్‌టుడే

పరోక్షంగా పౌరసత్వ సవరణ చట్టం అమలు

సెల్వ సెరుంతగై ఆరోపణ

చెన్నై, న్యూస్‌టుడే: ఓటరు జాబితా ప్రత్యేక ముమ్మర సవరణ పేరిట పరోక్షంగా పౌరసత్వ సవరణ చట్టం అమలు చేస్తున్నారని టీఎన్‌సీసీ అధ్యక్షుడు సెల్వ పెరుంతగై ఆరోపించారు. రాష్ట్రంలో 2026 శాసనసభ ఎన్నికలు తర్వాతే ప్రత్యేక ముమ్మర సవరణ పనులు చేపట్టాలని కోరుతూ సచివాలయంలో బుధవారం రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారికి ఆయన లేఖ అందించారు. తర్వాత విలేకర్లతో మాట్లాడుతూ.. నెల గడువులో 4 ఆదివారాలు ఉన్నాయని, ప్రభుత్వ ఉద్యోగులు మధ్యాహ్నం తర్వాత ఈ పనులకు వెళ్లనుండటంతో సమయం చాలదని పేర్కొన్నారు. ఇది గందరగోళాన్ని సృష్టిస్తుందని తెలిపారు.

పీఎంకేలో ముదిరిన వర్గపోరు

పరస్పర ఫిర్యాదులు ● పలువురి అరెస్ట్

టీనగర్, న్యూస్‌టుడే: పీఎంకేలో రామదాస్, ఆయన కుమారుడు అన్బుమణి మధ్య విభేదాలు తారాస్థాయికి చేరుకున్నాయి. వర్గపోరులో భాగంగా సేలం పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే అరుళ్(రామదాస్ వర్గం), ఆయన అనుచరులపై రెండు రోజుల కిందట దాడి జరిగిన విషయం తెలిసిందే. దాడిలో అరుళ్ కాన్వాయ్‌లోని వాహనాలు ధ్వంసమయ్యాయి. పలువురు గాయపడ్డారు. అరుళ్ ఫిర్యాదు మేరకు అన్బుమణి వర్గానికి చెందిన ఏడుగురిని ఏత్తాపూర్ పోలీసులు బుధవారం అరెస్టు చేశారు. మొత్తం 20 మందిపై కేసు నమోదైంది.

పార్కింగ్ విషయంలో..

దాడిపై అన్బుమణి మద్దతుదారులు కూడా ప్రతి ఆరోపణలు చేస్తున్నారు. కె.బాలు మాట్లాడుతూ ఎమ్మెల్యే అరుణ్, అతనివర్గం అనుమతి లేకుండా రాజేష్‌కుమార్ అనే సభ్యుడి స్థలంలో తమ వాహనాన్ని పార్కింగ్ చేశారని, రాజేష్‌కుమార్ అభ్యంతరం చెప్పగా ఆరుళ్ తన మద్దతుదారులను రెచ్చగొట్టి దాడి చేయించారని ఆరోపించారు. రాజేష్ కుమార్, మరో కార్యకర్త సెంథిల్‌కుమార్ గాయపడినట్లు తెలిపారు. అరుళ్‌ను గూండా చట్టం కింద అరెస్టు చేయాలంటూ డిమాండ్ చేశారు. ఆయన పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు తెలిసింది.

అదనపు దర్యాప్తు అధికారి నియామకం

ట్రిప్లికేన్, న్యూస్‌టుడే: కోవైలో కళాశాల విద్యార్థినిపై సామూహిక అత్యాచారం కేసు దర్యాప్తునకు ఎస్ఐ లతను అదనపు అధికారిగా నియమించినట్లు పోలీసు కమిషనర్ శరవణసుందర్ తెలిపారు. ఈ కేసులో నిందితులు ముగ్గురు అరెస్టైన విషయం తెలిసిందే.

చెన్నై కీళ్‌పాక్కంలో కాంచీపురం ఏకాంబరనాథర్ ఆలయం తరఫున త్వరలో ప్రారంభించనున్న నర్సింగ్ కళాశాల స్థలాన్ని బుధవారం దేవాదాయ శాఖ మంత్రి శేఖర్‌బాబు పరిశీలించి అధికారులకు సూచనలిచ్చారు.
-వేళచ్చేరి, న్యూస్‌టుడే

(c) eenadu

థ్రిల్లర్ కథతో లక్ష్మీకాంతన్ కొలై వళక్కు

పూజా కార్యక్రమంలో చిత్రబృందం సభ్యులు

చెన్నై, న్యూస్‌టుడే: దయాళ్ పద్మనాభన్ దర్శకత్వంలో థ్రిల్లర్ కథాంశంతో రూపొందనున్న చిత్రానికి పూజా కార్యక్రమం బుధవారం జరిగింది. 'లక్ష్మీకాంతన్ కొలై వళక్కు' టైటిల్ ఖరారు చేశారు. ఓ పాత్రికేయుడి హత్య కేసు నేపథ్యంలో చోటుచేసుకున్న రాజకీయ, సినిమా, మీడియా అంశాలను ఆధునిక దృష్టితో ప్రతిబింబించేలా తెరకెక్కిస్తున్నారు. 2ఎం సినిమాస్ తరఫున కేవీ శబరీశ్ నిర్మిస్తున్నారు. దర్శకుడు దయాళ్ పద్మనాభన్ సహ నిర్మాతగా వ్యవహరిస్తున్నారు. ముఖ్య కథాపాత్రల్లో వెట్రి, పాత్రికేయుడు రంగరాజ్ పాండే, లిస్సీ ఆంటని, శరవణన్, లొల్లు సభ మారన్, ఇళవరసు, కవితా భారతి తదితరులు నటిస్తున్నారు. చెన్నై, పరిసర ప్రాంతాల్లో చిత్రీకరణ జరగనున్నట్లు దర్శకుడు వెల్లడించారు.

ఏఐతో క్లైమాక్స్‌ను మార్చడం తగదు

సెల్వ రాఘవన్

వేదికపై చిత్రబృందం

చెన్నై, న్యూస్‌టుడే: విష్ణువిశాల్, శ్రద్ధ శ్రీనాథ్ జంటగా నటించిన 'ఆర్యన్' విడుదలైన నేపథ్యంలో కృతజ్ఞతలు తెలిపే కార్యక్రమాన్ని వడపళనిలోని ప్రసాద్ ల్యాబ్‌లో నిర్వహించారు. దర్శకుడు సెల్వరాఘవన్ మాట్లాడుతూ... ఎవరి సహకారం లేకుండానే 'తుళ్లువదో ఇళమై' తెరకెక్కించానన్నారు. ఆ చిత్రం లేకుంటే ధనుష్ లేడని, తానూ లేనని తెలిపారు. విష్ణు విశాల్ మాట్లాడుతూ... తన నిర్మాణ సంస్థ పతాకంపై నిర్మించిన 3 చిత్రాలూ హిట్టయ్యాయన్నారు. ప్రస్తుత చిత్రానికి తన కుమారుడి పేరుతో 'ఆర్యన్' టైటిల్ పెట్టామని, క్రైమ్ థ్రిల్లర్‌గా రూపొందిన ఈ చిత్రం అతనికి బాగా నచ్చిందని పేర్కొన్నారు. తర్వాత మీడియా ప్రతినిధుల ప్రశ్నలకు సెల్వ రాఘవన్ స్పందించారు. 'ఆయిరత్తిల్ ఒరువన్' రెండో భాగం గురించి కార్తీతో మాట్లాడానన్నారు. 'పుదుపేట్టై' రెండో భాగం కూడా కచ్చితంగా తెరకెక్కుతుందని తెలిపారు. ఏఐ ద్వారా సినిమా క్లైమాక్స్‌ను మార్చుతున్న ప్రశ్నకు ఆయన స్పందిస్తూ... ఓ దర్శకుడి సృజనను అలాగే వదిలేయాలన్నారు. దానిని మార్చడం తగదని, ఈ తంతు హాలీవుడ్‌లోనూ జరుగుతోందని తెలిపారు.

విడుదలకు సిద్ధమైన ది ట్రైనర్

ఓ సన్నివేశ దృశ్యం

చెన్నై, న్యూస్‌టుడే: ట్రాన్స్ ఇండియా మీడియా అండ్ ఎంటర్‌టైన్‌మెంట్ ప్రైవేట్ లిమిటెడ్ పతాకంపై నీలా నిర్మించి వేల్‌మణికంఠం దర్శకత్వం వహించిన చిత్రం 'ది ట్రైనర్'. మహిళల భద్రత, పురోభివృద్ధి కోసం రాష్ట్ర పోలీసు శాఖ సిద్ధం చేసిన 'కావలన్' యాప్ ప్రేరణతో సామాజిక అంశంతో తెరకెక్కించారు. థ్రిల్లర్, యాక్షన్ జానర్‌లో రూపొందిన ఈ చిత్రంలో శ్రీకాంత్, శ్యామ్ ప్రధాన పాత్రధారులుగా నటించగా ప్రిన్స్ సాల్విన్ యువ హీరోగా పరిచయమవుతున్నారు. చిత్రీకరణ పనులు ముగిసిన నేపథ్యంలో త్వరలో విడుదల కానుందని చిత్రబృందం ప్రకటించింది. శునకానికి శిక్షణ ఇచ్చే పాత్రలో శ్రీకాంత్ నటించారు. లీ అనే శునకం కూడా కనిపించనుంది. పోలీసు అధికారిగా శ్యామ్, ప్రతినాయకుడి పాత్రలో జూనియర్ ఎంజీఆర్ నటించారు.

తీయవర్ కులై నడుంగ 21న విడుదల

చిత్రం పోస్టరు

చెన్నై, న్యూస్‌టుడే: వర్ధమాన దర్శకుడు దినేశ్ లెట్చుమణన్ దర్శకత్వంలో అర్జున్, ఐశ్వర్య రాజేశ్ నటించిన యాక్షన్ థ్రిల్లర్ చిత్రం 'తీయవర్ కులై నడుంగ', జీఎస్ ఆర్ట్స్ పతాకంపై అరుళ్‌కుమార్ నిర్మించిన ఈ చిత్రంలో బిగ్‌బాస్ అభిరామి వెంకటాచలం, ప్రవీణ్ రాజా, లోగు, రాంకుమార్, తంగదురై, బేబీ అనిత, ప్రియదర్శిని తదితరులు ఇతర ముఖ్యపాత్రల్లో నటించారు. 21న థియేటర్లలోకి రానుందని చిత్రబృందం వెల్లడించింది.

పుస్తకాన్ని ఆవిష్కరించిన ముఖ్యమంత్రి

ఆవిష్కరించిన పుస్తకాలతో స్టాలిన్, ఉదయనిధి, దురైమురుగన్ తదితరులు

చెన్నై, న్యూస్‌టుడే: తందై పెరియార్ ప్రసంగాల ఆంగ్ల అనువాద పుస్తకాన్ని ముఖ్యమంత్రి స్టాలిన్ ఆవిష్కరించారు. సంఘ సంస్కర్త, మహిళా అభ్యుదయవాది తందై పెరియార్ కుల నిర్మూలన సదస్సుల్లో చేసిన ప్రసంగాలను వి.ఎం.ఎస్. సుభగుణరాజన్ సంకలనం చేయగా వాటిని ఆంగ్లంలోకి విజయశంకర్ అనువదించారు. 'క్యాస్ట్ అండ్ ది క్రైసిస్ ఆఫ్ డిగ్నిటీ: పెరియార్ ఈవీ రామసామి స్పీచ్స్ ఎట్ క్యాస్ట్ అసోసియేషన్ మీటింగ్స్ అండ్ క్యాస్ట్ అబాలిషన్ కాన్ఫరెన్సెస్' అనే పుస్తకాన్ని బుధవారం సచివాలయంలో ముఖ్యమంత్రి స్టాలిన్ ఆవిష్కరించారు. తొలిప్రతిని ఉప ముఖ్యమంత్రి ఉదయనిధి స్టాలిన్ స్వీకరించగా తర్వాతి ప్రతులను మంత్రులు దురైమురుగన్, టీఆర్‌బీ రాజా, రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు ప్రొఫెసర్ జె.జయరంజన్, రచయితలు సుభగుణరాజన్, విజయశంకర్ స్వీకరించారు.

వివిధ శాఖల పనితీరుపై సమీక్ష

చెన్నై, న్యూస్‌టుడే: సచివాలయంలో పర్యావరణం, క్లైమేట్ ఛేంజ్, అటవీశాఖ కార్యకలాపాలపై ముఖ్యమంత్రి స్టాలిన్ నేతృత్వంలో బుధవారం సమీక్షా సమావేశం జరిగింది. ఉప ముఖ్యమంత్రి ఉదయనిధి స్టాలిన్, మంత్రులు తంగం తెన్నరసు, రాజకన్నప్పన్, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి మురుగానందం తదితరులు పాల్గొన్నారు. అనంతరం పబ్లిక్, పునరావాస శాఖ కార్యకలాపాలపై నిర్వహించిన సమావేశంలో మంత్రులు నాజర్, కయల్‌విళి సెల్వరాజ్ తదితరులు పాల్గొన్నారు.

శిక్షణ విద్యార్థులకు పెంచిన ఉపకారవేతనాలు అందజేత

చెన్నై, న్యూస్‌టుడే: హిందూ దేవాదాయ, ధర్మాదాయశాఖ ఆలయాల తరఫున నిర్వహించే అర్చకులు, తబల, నాదస్వరం, దివ్యప్రబంధ పాఠశాల, వేద ఆగమ పాఠశాల వంటి 18 శిక్షణ పాఠశాలల్లో ఫుల్‌టైమ్ శిక్షణ పొందే 297 మంది విద్యార్థులకు రూ.10వేలు, పార్ట్‌టైమ్ శిక్షణ పొందే 66 మంది విద్యార్థులకు రూ.5వేలుగా ఉపకారవేతనాన్ని పెంచారు. సచివాలయంలో బుధవారం పెంచిన ఉపకారవేతనాన్ని అందించడానికి సూచనప్రాయంగా 10 మందికి బ్యాంకు డీడీలను ముఖ్యమంత్రి పంపిణీ చేశారు.

ఆ లేఖలో విషయాలు వెల్లడించకూడదు

సెంగోట్టయన్

ట్రిప్లికేన్: ఎన్నికల కమిషన్‌కు ఇచ్చిన లేఖలో కొన్ని ముఖ్యమైన విషయాలు ప్రస్తావించినట్లు అన్నాడీఎంకే మాజీ మంత్రి సెంగోట్టయన్ తెలిపారు. చెన్నై నుంచి విమానంలో కోయంబత్తూరు చేరుకున్న ఆయన విలేకరులతో మాట్లాడారు. ఎడప్పాడి పళనిసామి నేతృత్వంలోని అన్నాడీఎంకే అసలైన పార్టీ కాదని ఎన్నికల కమిషన్ వద్ద ఏ ప్రాతిపదికన చెప్పారనే ప్రశ్నకు.. త్వరలో తెలుస్తుందని, వేచి చూడాలని సమాధానమిచ్చారు. రెండాకుల గుర్తుపై ఎన్నికల కమిషన్‌కు ఇచ్చిన లేఖ 250 పేజీల నిడివి ఉందన్నారు. ఎన్నికల కమిషన్‌కు ఏం ఇచ్చామో ఇప్పుడే వెల్లడించకూడదన్నారు.

ద్రోహులు వెంట ఉన్నంత వరకు రామదాస్‌ను కలవను: అన్బుమణి

విల్లివాక్కం, న్యూస్‌టుడే: ద్రోహులు రామదాస్ వెంట ఉన్నంత వరకు తాను ఆయనతో కలవనని పీఎంకే అధ్యక్షుడు అన్బుమణి రామదాస్ పేర్కొన్నారు. ధర్మపురి జిల్లా పెన్నాగరంలో అన్బుమణి మంగళవారం బహిరంగ సభలో ప్రసంగించారు. డిసెంబరు 16న వన్నియర్ల రిజర్వేషన్‌పై జైల్ భరో ఆందోళనలో అందరు పాల్గొనాలని పిలుపునిచ్చారు. ధర్మపురి మాజీ ఎమ్మెల్యే వెంకటేశ్వరన్, మాజీ ఎంపీ డాక్టర్ సెంథిల్ తదితరులు పాల్గొన్నారు.

గ్రీన్‌ఫీల్డ్ విమానాశ్రయానికి 1000 ఎకరాలు స్వాధీనం

కాంచీపురం, న్యూస్‌టుడే: కాంచీపురం సమీప పరందూర్‌లో కొత్తగా ఏర్పాటు కానున్న చెన్నై గ్రీన్‌ఫీల్డ్-2 విమానాశ్రయానికి అవసరమైన భూముల్లో 1000 ఎకరాల స్వాధీనం పూర్తయిందని రెవెన్యూ అధికారులు తెలిపారు. రూ.400 కోట్ల పరిహారం అందించామన్నారు. విమానాశ్రయం మొత్తం 20 గ్రామాల్లో 5,320 ఎకరాల విస్తీర్ణంలో రూ.27,150 కోట్లతో ఏర్పాటుకానుంది. 3,774 ఎకరాల భూములు స్వాధీనం చేసుకోనున్నారు.

ఘనంగా సంగమేశ్వరుని అన్నాభిషేకం

అలంకరణలో సంగమేశ్వరుడు

పళ్లిపట్టు, న్యూస్‌టుడే: తిరువళ్లూరు జిల్లా పళ్లిపట్టు బస్టాండు సమీపం పార్వతి సమేత సంగమేశ్వర ఆలయంలో బుధవారం అన్నాభిషేకం వేడుకగా జరిగింది. ఆలయాన్ని వేకువజామున తెరచి ఉదయం మూలవర్లకు ప్రత్యేక అభిషేకాలు, అలంకరణ, దీపారాధనలు జరిగాయి. ఆ తర్వాత ఆలయాన్ని మూసివేసి స్వామివారికి 400 కిలోల అన్నంతో అన్నాభిషేకం నిర్వహించారు. అనంతరం ఆలయాన్ని తెరచి భక్తులను దర్శనానికి అనుమతించారు. స్వామివారికి ఉపయోగించిన అన్నాన్ని భక్తులకు ప్రసాదంగా పంపిణీ చేశారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు.

ఘనంగా సత్యనారాయణస్వామి వ్రతం

టీనగర్, న్యూస్‌టుడే: కార్తిక పౌర్ణమిని పురస్కరించుకుని చెన్నై మొగప్పేర్ తెలుగు కల్చరల్ అండ్ సోషల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సంతాన పెరుమాళ్ ఆలయ కల్యాణ మండపంలో బుధవారం సత్యనారాయణస్వామి వ్రతం వైభవంగా జరిగింది. 72 కుటుంబాలు పాల్గొన్నాయి. సంఘ అధ్యక్షుడు డా.గిరి హనుమంత రావు మాట్లాడుతూ తొమ్మిదేళ్లుగా ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నామని తెలిపారు. ఇలాంటి ఉత్సవాలు తెలుగు సంస్కృతి గొప్పదనాన్ని చాటుతాయన్నారు. కమిటీ సభ్యులు బస్సూరరావు అన్నవరం ప్రసాదాన్ని భక్తులందరికీ పంచిపెట్టారు. సంస్థ తరఫున టీఎంకే కుమార్, వీవీ రావు, ఖుద్దూస్ బాబు, మోహన్‌నాయుడు, నిర్మల్, వై.గిరి, ఢిల్లీబాబు, సురేష్‌బాబు ఏర్పాట్లు పర్యవేక్షించారు.

పాల్గొన్న కుటుంబీకులు ▸ వేదికపై నిర్వాహకులు

వైభవంగా కుంభాభిషేకం

పాల్గొన్న భక్తులు

పెరియపాళ్యం, న్యూస్‌టుడే: తిరువళ్లూరు జిల్లా పెరియపాళ్యం సమీపం అరియపాక్కంలోని ప్రసిద్ధ ఆదికేశవ పెరుమాళ్ ఆలయం శిథిలావస్థకు చేరింది. భక్తుల విరాళాలతో చేపట్టిన జీర్ణోద్ధరణ పనులు పూర్తవడంతో బుధవారం కుంభాభిషేకం నిర్వహించారు. పవిత్ర జలాలకు ప్రత్యేక పూజలు నిర్వహించి విమాన కలశాలపై అభిషేకించారు. **అరక్కోణం:** రాణిపేట జిల్లా ఆర్కాడు ముప్పదువెట్టి గ్రామంలో అరుళ్‌మిగు ఆలయంలోని సిద్దర్ పీఠం పాతాళ భైరవర్ ఆలయ మహా కుంభాభిషేకం బుధవారం కన్నుల పండుగగా జరిగింది. ఈ కార్యక్రమానికి తోపు కరుప్పస్వామి అడిగల్ నేతృత్వం వహించారు. పుణ్య నదుల నుంచి తీసుకువచ్చిన పుణ్య జలాలను కలశంలో ఉంచి ప్రత్యేక పూజలు చేశారు. పవిత్ర జలాలు ఉన్న కలశాలను మేళతాళాలతో ఊరేగింపుగా తీసుకువెళ్లి మహా దీపారాధన అనంతరం వేద మంత్రోచ్చారణల మధ్య మహా కుంభాభిషేకాన్ని నిర్వహించారు. పరిసర గ్రామాలకు చెందిన భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చారు. భక్తులకు అన్నదానం చేశారు.

ప్రజా సంక్షేమ పథకాలు అడ్డుకోకూడదు: హైకోర్టు

ప్యారిస్, న్యూస్‌టుడే: ప్రజా సంక్షేమం కోసం తీసుకొచ్చే పథకాలను కొన్ని కారణాలతో అడ్డుకోకూడదని మద్రాసు హైకోర్టు తెలిపింది. చెన్నై ఆవడికి చెందిన శివకుమార్ అనే వ్యక్తి వీధి శునకాలకు స్టెరిలైజేషన్ సెంటర్ ఏర్పాటుకు వ్యతిరేకత తెలిపి పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్‌పై ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఎం.ఎం.శ్రీవాస్తవ, జస్టిస్ అరుళ్‌మురుగన్ ధర్మాసనం బుధవారం విచారణ జరిపింది. భద్రతా చర్యలతో సెంటర్‌ను ఏర్పాటు చేస్తున్నారని, ప్రజలకు ఇబ్బంది ఏర్పడదన్నారు.

ఓటుహక్కు చౌర్యం కుట్రకు హరియాణా ఫైల్స్ కూడా నిదర్శనం: స్టాలిన్

చెన్నై, న్యూస్‌టుడే: ప్రత్యేక ముమ్మర సవరణలు పేరిట ఓటుహక్కు చౌర్యం కుట్రకు హరియాణా ఫైల్స్ కూడా నిదర్శనమని ముఖ్యమంత్రి స్టాలిన్ ఆరోపించారు. ఆయన తన 'ఎక్స్' పేజీలో... 2014లో అసత్య వాగ్దానాలతో కేంద్రంలో అధికారంలోకి వచ్చిన భాజపాను ప్రజలు నమ్మడానికి సిద్ధంగా లేకపోవడంతో ఎన్నికల అక్రమాలకు మించి ఓటర్ల జాబితాలోనే అక్రమాలకు తెరలేపిందని ఆరోపించారు. ఇందుకు సంబంధించిన ఆరోపణలు, ఆధారాలకు ఎన్నికల కమిషన్ వివరణ ఇవ్వకపోవడం బాధాకరమని పేర్కొన్నారు.

విద్యుదాఘాతంతో యువకుడి మృతి

రెడ్‌హిల్స్, న్యూస్‌టుడే: తిరువళ్లూరు సమీపం రాజాజీపురానికి చెందిన జయకుమార్(19) మప్పేడులోని ఓ వాటర్‌వాష్ కేంద్రంలో పని చేస్తున్నాడు. బుధవారం కారును శుభ్రం చేస్తుండగా విద్యుదాఘాతానికి గురై మృతి చెందాడు. పోలీసులు కేసు నమోదు చేశారు.

రైలు ఢీకొని వ్యక్తి...

రెడ్‌హిల్స్: తిరువళ్లూరు సమీప తిరునిండ్రవూరు రైల్వేస్టేషన్ వద్ద మంగళవారం రాత్రి పట్టాలు దాటుతున్న సుమారు 50 ఏళ్ల వ్యక్తిని రైలు ఢీకొనడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. రైల్వే పోలీసులు మృతదేహాన్ని పోస్టుమార్టానికి తరలించారు. ఎర్రరంగు షర్టు, నల్ల రంగు లుంగీ ధరించిన వ్యక్తి వివరాలు తెలియరాలేదు. పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

రోడ్డు ప్రమాదంలో డ్రైవర్...

రెడ్‌హిల్స్: తిరువళ్లూరు జిల్లా తిరునిండ్రవూరు సమీపం వేప్పంపట్టు మన్నూళి అమ్మవారి ఆలయ వీధికి చెందిన మణివాసన్(37) కారు డ్రైవర్. ద్విచక్ర వాహనంపై బుధవారం తిరునిండ్రవూరుకు బయలుదేరాడు. సీటీహెచ్ రోడ్డులో అదుపుతప్పిన వాహనం డివైడర్‌ను ఢీకొనడంతో తీవ్రంగా గాయపడి అక్కడికక్కడే మృతి చెందాడు.

కారు ఢీకొని ఇద్దరు కూలీలు...

వడివేల్, జయరాజ్ (పాతచిత్రాలు)

వేళచ్చేరి, న్యూస్‌టుడే: కడలూర్ సమీప అన్నవేలి ప్రాంతానికి చెందిన వడివేల్(35), భాస్కర్(42), పెరియకాట్టు సాగై ప్రాంతానికి చెందిన జయరాజ్(45) భవన నిర్మాణ మేస్త్రీ పనులు చేస్తున్నారు. మంగళవారం సాయంత్రం పనులు ముగించుకొని ఇళ్లకు వెళ్లేందుకు అన్నవేలి బస్టాప్‌లో నిల్చుని కూలీ డబ్బులు పంచుకొంటున్నారు. అతివేగంగా వచ్చిన కారు వారిని ఢీకొంది. ఈ ఘటనలో వడివేల్, జయరాజ్ ఘటనా స్థలంలోనే మృతి చెందగా భాస్కర్, హోటల్ యజమాని మోహన్ తీవ్రంగా గాయపడ్డారు. స్థానికులు కారు డ్రైవర్‌ను పట్టుకుని దేహశుద్ధి చేశారు. సమాచారం అందుకున్న కడలూర్ ముత్తునగర్ పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని చికిత్స కోసం క్షతగ్రాతులను, ఇద్దరి మృతదేహాలను పోస్టుమార్టంకు కడలూర్ ఆసుపత్రికి తరలించారు. కడలూర్ ఎస్పీ కార్యాలయానికి ఆవిన్‌కుడి పోలీస్‌స్టేషన్‌లో పనిచేస్తున్న స్పెషల్ సబ్ ఇన్‌స్పెక్టర్ రాజేంద్రన్, అదే స్టేషన్‌లో పనిచేస్తున్న ఇమాం హుసేన్ పని నిమిత్తం వచ్చి కారులో పుదుచ్చేరికి వెళ్లి మద్యం తాగి వస్తూ అదుపుతప్పి రోడ్డు పక్కన నిల్చున్నవారిని ఢీకొన్నట్లు తెలిసింది. పోలీసులు కారును స్వాధీనం చేసుకొని ఇద్దరిని స్టేషన్‌కు తీసుకువెళ్లి విచారణ చేస్తున్నారు.

రోడ్డు ప్రమాదంలో చిరుతపులి...

వేళచ్చేరి: విళుపురం జిల్లా విక్రవాండి టోల్‌ప్లాజా సమీపంలో మంగళవారం అర్ధరాత్రి గుర్తు తెలియని వాహనం ఢీకొని చిరుతపులి మృతి చెందింది. చెన్నై-తిరుచ్చి జాతీయ రహదారిలో ఫ్లైఓవర్‌పై ఒక చిరుతపులి మంగళవారం అర్ధరాత్రి రోడ్డు దాటడానికి ప్రయత్నించింది. ఆ సమయంలో వచ్చిన గుర్తు తెలియని వాహనం చిరుత పులిని ఢీకొనడంతో అక్కడికక్కడే మృతి చెందింది. వాహన చోదకులు పోలీసులకు, అటవీశాఖకు సమాచారం ఇచ్చారు. ఘటనా స్థలానికి చేరుకున్న అటవీ శాఖ సిబ్బంది, పోలీసులు చిరుత పులి మృతిపై దర్యాప్తు జరిపారు. కళేబరాన్ని పోస్టుమార్టానికి తరలించారు.

కళేబరాన్ని పోస్టుమార్టానికి తరలిస్తున్న అటశాఖ సిబ్బంది

డిపో మేనేజర్ మందలించాడని డ్రైవర్ ఆత్మహత్యాయత్నం

హేమాద్రిపై నీరు పోస్తున్న సహ సిబ్బంది

పళ్లిపట్టు, న్యూస్‌టుడే: తిరువళ్లూరు జిల్లా తిరుత్తణి ప్రభుత్వ బస్సు డిపోలో టౌన్ బస్ నెంబరు 27/ఏను డ్రైవర్ హేమాద్రి, కండక్టరు వినోద్ నడుపుతున్నారు. బుధవారం ఉదయం బస్సుకు డీజిల్ నింపుకొనేందుకు బస్సును డిపోకు తీసుకెళ్లారు. ఆ సమయంలో వారిని డిపో మేనేజరు జ్ఞానశేఖర్ పిలిపించి లీటరు డీజిల్‌కు ఎన్ని కిలోమీటర్లు నడుపుతారని అడిగారు. అందుకు డ్రైవర్ 4.69 మైలేజ్ వస్తుందని చెప్పారు. లీటరుకు 6 కి.మీ. నడపాలని, డీజిల్ దొంగతనం చేస్తావని డిపో మేనేజర్‌మందలించినట్లు తెలిసింది. డ్రైవర్ హేమాద్రి తిరుత్తణిలో ప్రయాణికులను ఎక్కించుకుని పొదట్టూరుపేటకు వచ్చారు. ప్రయాణికులను దించి వాహనాన్ని పొదట్టూరుపేట డిపోకు తీసుకెళ్లారు. అక్కడ సహ సిబ్బందితో తనను డిపో మేనేజర్ దొంగ అని మందలించాడని చెప్పాడు. సిబ్బంది బస్ డిపో లోపల ఆందోళన చేశారు. ఇంతలో హేమాద్రి అక్కడున్న ద్విచక్ర వాహనం నుంచి పెట్రోలు తీసుకుని శరీరంపై పోసుకుని ఆత్మహత్యకు యత్నించారు. గమనించిన సహ సిబ్బంది వెంటనే అతనిపై నీరు పోసి రక్షించారు. సమాచారం అందుకున్న తిరువళ్లూరు బస్సు డిపో అధికారులు పొదట్టూరుపేట డిపోకు చేరుకుని జరిగిన విషయాలను అడిగి తెలుసుకున్నారు. ఈ విషయమై తగు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

రోడ్డు ప్రమాదంలో 15 మందికి గాయాలు

పొలాల్లోకి దూసుకెళ్లిన బస్సు

గుమ్మిడిపూండి, న్యూస్‌టుడే: తిరువళ్లూరు జిల్లా గుమ్మిడిపూండి నుంచి తిరువణ్ణామలైకి మంగళవారం రాత్రి ఓ లగ్జరీ బస్సు 50 మంది ప్రయాణికులతో విహార యాత్రకు బయలుదేరింది. మీంజూరు సమీప వండలూరు అవుటర్ రింగ్‌రోడ్డులో అదుపుతప్పిన బస్సు రోడ్డు పక్కన పొలంలో బోల్తా పడింది. 15 మంది గాయపడ్డారు. రెడ్‌హిల్స్ పోలీసులు క్షతగాత్రులను ఆస్పత్రికి తరలించి దర్యాప్తు చేస్తున్నారు.

యువతి స్నానం చేయడాన్ని వీడియో తీసిన వ్యక్తికి మూడేళ్లు జైలు

ప్యారిస్, న్యూస్‌టుడే: యువతి స్నానం చేస్తుండటాన్ని వీడియో తీసిన వ్యక్తికి జైలు శిక్ష విధిస్తూ కోర్టు ఉత్తర్వులు ఇచ్చింది. చెన్నై మణలిలో అద్దె ఇంట్లో ఉంటున్న 23 ఏళ్ల యువతి ఇంట్లో స్నానం చేస్తుండగా తలుపు రంధ్రం ద్వారా యువకుడు సెల్‌ఫోన్‌లో వీడియో తీశాడు. ఇది చూసి దిగ్భ్రాంతి చెందిన యువతి పోలీసులకు ఫిర్యాదు చేసింది. పోలీసులు విచారించి వీడియో తీసిన మోనీష్ గౌతమ్‌ను అరెస్టు చేశారు. తిరువొట్రియూర్ కోర్టు నిందితుడు మోనీష్ గౌతమ్‌కు మూడేళ్లు జైలు శిక్ష, రూ.10 వేలు జరిమానా విధిస్తూ మంగళవారం తీర్పు ఇచ్చారు.

హత్య కేసులో ముగ్గురికి పదేళ్లు...

పొన్నేరి, న్యూస్‌టుడే: తిరువళ్లూరు జిల్లా రెడ్‌హిల్స్ సమీపం వడపెరుంబాక్కానికి చెందిన గోవిందస్వామి ఎలక్ట్రీషియన్. ఈయనకు తమ్ముడు సోమసుందరంతో ఖాళీ స్థలానికి సంబంధించి పాతకక్షలు ఉండేవి. 2016లో ఖాళీ స్థలంలో సోమసుందరం కంచె ఏర్పాటు చేయగా గోవిందస్వామి మందలించాడు. ఆవేశంతో సోమసుందరం తన బంధువులు భూపతి, ఆసైతంబి, షణ్ముగసుందరంతో కలిసి కత్తులతో దాడి చేయడంతో గోవిందస్వామి తీవ్రంగా గాయపడ్డాడు. రెడ్‌హిల్స్ పోలీసులు సోమసుందరం, భూపతి, షణ్ముగసుందరం, ఆసైతంబిని అరెస్టు చేసి పొన్నేరి కోర్టులో కేసు దాఖలు చేశారు. షణ్ముగసుందరం ఇటీవల మృతి చెందాడు. కేసు విచారణ బుధవారం పూర్తైంది. నేరం నిరూపణ కావడంతో నిందితులకు ఒక్కొక్కరికి 10 ఏళ్ల జైలు శిక్ష, రూ.2 వేలు జరిమానా విధిస్తూ బుధవారం తీర్పు ఇచ్చారు.

పోక్సో కేసులో వృద్ధుడికి 20 ఏళ్లు..

ప్యారిస్, న్యూస్‌టుడే: బాలికను లైంగిక వేధింపులకు గురిచేసిన వృద్ధుడికి జైలు శిక్ష విధిస్తూ పోక్సో కోర్టు ఉత్తర్వులు ఇచ్చింది. 2024లో చెన్నై కోయంబేడుకు చెందిన ఐదేళ్ల బాలికను లైంగిక వేధింపులకు గురిచేసిన 65 ఏళ్ల వృద్ధుడిని కోయంబేడు ఆల్ ఉమెన్ పోలీసులు పోక్సో చట్టం కింద అరెస్టు చేశారు. ఈ కేసు విచారించిన పోక్సో ప్రత్యేక కోర్టు అతనికి 20 ఏళ్లు జైలు శిక్ష, రూ.వెయ్యి జరిమానా విధిస్తూ మంగళవారం తీర్పు ఇచ్చింది.

ప్రేమించలేదని విద్యార్థినిపై వేడినూనె పోసిన యువకుడి అరెస్టు

విల్లివాక్కం, న్యూస్‌టుడే: కరూర్ జిల్లా కడవూర్ సమీపంలోని మావత్తూర్ పంచాయతీ పరిధిలోని కుళక్కారన్‌పట్టికి చెందిన సెల్వం కుమార్తె వినిత(21) తిరుచ్చిలోని ప్రైవేట్ వసతిగృహంలో ఉంటూ బీఫార్మసీ నాలుగో ఏడాది చదువుతోంది. అదే ప్రాంతానికి చెందిన వీరాసామి కుమారుడు రంజిత్ ఎనిమిదో తరగతి వరకు చదివి ట్రాక్టర్ డ్రైవర్‌గా పని చేస్తున్నాడు. వినిత, రంజిత్ ముందే ప్రేమించుకున్నట్లు తెలిసింది. రంజిత్ ప్రవర్తన నచ్చని కారణంగా పలుసార్లు వినిత బుద్ధిమాటలు చెప్పింది. మార్పు రాకపోవడంతో రంజిత్‌తో మాట్లాడటం మానేసింది. ఇటీవల వినిత ఆరోగ్యం దెబ్బతినడంతో వసతిగృహం నుంచి ఇంటికి వచ్చింది. విషయం తెలుసుకున్న రంజిత్ వినితను హత్య చేయాలని భావించి సోమవారం రాత్రి 11.30 ప్రాంతంలో వంటకు ఉపయోగించే నూనె మరగబెట్టి తీసుకొచ్చాడు. గాఢనిద్రలో ఉన్న వినితపై కిటికీ నుంచి పోశాడు. ఆమె కేకలు విన్న తల్లిదండ్రులు కాపాడి మైలంపట్టి ప్రైవేట్ ఆస్పత్రిలో చేర్చారు. ఫిర్యాదు మేరకు బాలవిడిది పోలీసులు కేసు నమోదు చేసి మంగళవారం రంజిత్‌ను అరెస్ట్ చేశారు.

నకిలీ పత్రాలతో స్థలం ఆక్రమించుకున్న వ్యక్తి..



చంద్రన్

ప్యారిస్: నకిలీపత్రాలతో విలువైన స్థలాన్ని ఆక్రమించుకొన్న వ్యక్తిని పోలీసులు అరెస్టు చేశారు. చెన్నై కొళత్తూర్‌కు చెందిన ప్రియాంకకు పొన్నియమ్మన్‌మేడులో ఉన్న రూ.3 కోట్లు విలువైన స్థలాన్ని చంద్రన్, మరి కొంతమంది ఆక్రమించుకున్నట్లు పోలీసులకు ఫిర్యాదు అందింది. సెంట్రల్ క్రైం బ్రాంచ్ పోలీసులు దర్యాప్తు చేసి నకిలీ పత్రాలు తయారు చేసి స్థలాన్ని ఆక్రమించుకుని ఇల్లు నిర్మించిన చంద్రన్‌ను అరెస్టు చేసి మంగళవారం కోర్టులో హాజరుపరిచి రిమాండ్‌కు తరలించారు. మిగిలిన నిందితులను అరెస్టు చేసేందుకు పోలీసులు చర్యలు చేపట్టారు.

విద్యార్థినులకు లైంగిక వేధింపులు..

విల్లివాక్కం, న్యూస్‌టుడే: కృష్ణగిరి జిల్లా బర్గూర్ సమీపంలో 350 మంది చదువుకుంటున్న ప్రభుత్వ మహోన్నత పాఠశాలలో చిన్నమట్టారపల్లికి చెందిన మురుగేశన్ 2011 నుంచి నిర్ణీత వేతనంతో హస్తకళ ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్నారు. ఈ నేపథ్యంలో 7వ తరగతి చదువుతున్న విద్యార్థినులతో మురుగేశన్ అసభ్యంగా మాట్లాడుతూ లైంగికంగా వేధిస్తున్నట్లు పాఠశాలలోని ఫిర్యాదు పెట్టె ద్వారా ఫిర్యాదు అందింది. జిల్లా ప్రధాన విద్యాధికారి మునిరాజ్, శిశు సంక్షేమాధికారిణి కస్తూరి నేతృత్వంలోని బృందం జరిపిన విచారణలో నిర్ధారణ అయింది. బర్గూర్ మహిళా పోలీసులు మురుగేశన్‌పై పోక్సో చట్టం నమోదు చేసి అరెస్ట్ చేశారు.

ద్విచక్ర వాహనంలో ఉంచిన రూ.2.72 లక్షలు చోరీ

వేలూరు, న్యూస్‌టుడే: బ్యాంకు నుంచి డ్రా చేసుకున్న నగదు ద్విచక్ర వాహనంలో ఉంచగా గుర్తు తెలియని వ్యక్తులు చోరీ చేశారు. తిరుపత్తూరు జిల్లా నాట్రాంపల్లి సమీపంలోని తగరకుప్పం గ్రామానికి చెందిన పెరుమాళ్ బుధవారం ఎస్‌బీఐ నుంచి రూ.2.72 లక్షలు డ్రా చేసుకుని సంచిలో పెట్టి ద్విచక్ర వాహనం పెట్రోలు ట్యాంక్‌పై ఉన్న కవర్లో ఉంచాడు. వాహనాన్ని రోడ్డు పక్కన ఆపి సమీపంలో ఉన్న జిరాక్స్ దుకాణానికి వెళ్లి రాగా నగదు సంచి కనిపించలేదు. పోలీసులకు ఫిర్యాదు చేశాడు.

మహారాజన్‌కు ఘన స్వాగతం

మహారాజన్

సైదాపేట: బెహ్రెయిన్‌లో జరుగుతున్న ఆసియా యూత్ గేమ్స్‌లో వెయిట్ లిఫ్టింగ్ పోటీలో వెండి పతకం సాధించిన మహారాజన్‌కు చెన్నై విమానాశ్రయంలో ఘన స్వాగతం పలికారు. మహారాజన్ విలేకర్లతో మాట్లాడుతూ ప్రస్తుతం చాలామంది వెయిట్ లిఫ్టింగ్ క్రీడపై ఆసక్తి చూపుతున్నారని తెలిపారు. క్రీడాకారులకు ప్రభుత్వం మరింత చేయూత అందించాలని కోరారు. కఠిన శ్రమతో ఎవరైనా విజయం సాధించగలరని తెలిపారు.

'సర్'తో లక్షలాది మంది ఓటర్లు తొలగే ముప్పు

చెన్నై, న్యూస్‌టుడే: ఓటర్ల జాబితా ప్రత్యేక ముమ్మర సవరణ(సర్) కారణంగా తమిళనాడులో లక్షలాది మంది ఓటర్ల పేర్లు జాబితా నుంచి తొలగే ముప్పు ఉందని డీఎంకే ఎంపీ, న్యాయవాది ఎన్.ఆర్.ఇళంగో ఆరోపించారు. ఈ విషయమై సుప్రీంకోర్టులో డీఎంకే తరఫున పిటిషన్‌ను దాఖలు చేసినట్లు తెలిపారు. చెన్నైలో బుధవారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ... కొన్నిచోట్ల ఫారాలు అందించి మరుసటిరోజే వాటిని అడగటంతో ప్రజలు గందరగోళానికి గురవుతున్నారని చెప్పారు.

కల్పాక్కంలో క్యూ బ్రాంచ్ దర్యాప్తు

ప్యారిస్, న్యూస్‌టుడే: కల్పాక్కం, చెంగల్పట్టు, మణ్ణడిలో చట్టవిరుద్ధంగా ఉన్న ఎల్‌టీటీఈ మద్దతుదారుల గురించి క్యూ బ్రాంచ్ పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. శ్రీలంకకు చెందిన ఇసైవేందన్, యోగరాజా, జీవరాజన్ తదితరులు 15 రోజుల ముందు శ్రీలంక నుంచి చట్టవిరుద్ధంగా తమిళనాడుకి వచ్చారు. చెన్నై మణ్ణడి, కల్పాక్కం, చెంగల్పట్టులో ఇల్లు అద్దెకు తీసుకుని ఉన్నారు. వారిపై శ్రీలంకలో మత్తుపదార్థాల రవాణా కేసు పెండింగ్‌లో ఉంది.

ఆదవ్ అర్జున కేసులో తుది నివేదిక దాఖలు చేయకూడదు

ప్యారిస్: టీవీకే ఎన్నికల విభాగం ప్రధాన కార్యదర్శి ఆదవ్ అర్జున కేసులో నవంబరు 7 వరకు తుది నివేదిక దాఖలు చేయకూడదని పోలీసులకు మద్రాసు హైకోర్టు ఉత్తర్వులు ఇచ్చింది. కరూర్ తొక్కిసలాట నేపథ్యంలో ఆదవ్ అర్జున ఎక్స్ సామాజిక మాధ్యమంలో పెట్టిన పోస్టుకు సంబంధించి పోలీసులు కేసు నమోదు చేశారు. కేసు రద్దు చేయాలని హైకోర్టులో పిటిషన్ దాఖలు చేయగా బుధవారం విచారణకు వచ్చింది. న్యాయమూర్తి విచారణ 7వ తేదీకి వాయిదా వేశారు.

పర్వతకొండలో భక్తుడి మృతి

తిరువణ్ణామలై: తిరువణ్ణామలై జిల్లా పర్వతకొండలో 4వేల అడుగుల ఎత్తులో మల్లికార్జున స్వామి శివాలయం ఉంది. ప్రతి పున్నమి రోజు తిరువణ్ణామలై గిరి ప్రదక్షిణ కోసం వచ్చే భక్తులు పలువురు పర్వత కొండ ఎక్కి స్వామివారి దర్శనం చేసుకుంటారు. బుధవారం ఈరోడ్ జిల్లా ఆనందపాలయం గ్రామానికి చెందిన ధనశేఖర్(44) పర్వతకొండ ఎక్కుతున్న సమయంలో శ్వాస సమస్య ఏర్పడి కిందపడిపోయారు. అతన్ని పరిశీలించగా మృతి చెందినట్లు తెలిసింది.

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు
Ph: 044-28232390
ఈనాడు పత్రిక కోసం సంప్రదించండి
Cell: 97910 83205, 97910 74993

(c) eenadu

శ్రీకాళహస్తీశ్వరాలయంలో.. ఉయ్యాలపై ఆసీనులైన జ్ఞానాంబిక

దీపం వెలిగే.. తమస్సు తొలిగే

జిల్లావ్యాప్తంగా బుధవారం కార్తిక పౌర్ణమిని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. హరిహరుల ఆలయాల్లో మహిళలు పెద్ద సంఖ్యలో నేతి దీపాలు వెలిగించి పూజలు చేశారు. పలు ఆలయాల్లో జ్వాలాతోరణాలు ఆకట్టుకున్నాయి. -న్యూస్‌టుడే బృందం

కపిలతీర్థంలో..

జీవకోనలో..

రేపు తితిదే డయల్ యువర్ ఈవో

తిరుమల, న్యూస్‌టుడే: తితిదే డయల్ యువర్ ఈవో కార్యక్రమాన్ని శుక్రవారం స్థానిక అన్నమయ్య భవనంలో ఉదయం 9 నుంచి 10 గంటల వరకు జరగనుంది. భక్తులు తమ సందేహాలు, సూచనలను తితిదే ఈవో అనిల్‌కుమార్ సింఘాల్‌కు ఫోన్ నేరుగా నివేదించవచ్చు.

సంప్రదించాల్సిన ఫోన్ నం:0877-2263261

డిగ్రీ పరీక్షల ఫీజు చెల్లింపు ప్రారంభం

తిరుపతి(ఎస్వీయూ), న్యూస్‌టుడే: శ్రీవేంకటేశ్వర యూనివర్సిటీ పరిధిలో డిగ్రీ మూడు, ఐదో సెమిస్టర్ పరీక్షలకు ఫీజు చెల్లింపు ప్రక్రియ మొదలైనట్లు ఎస్వీయూ పరీక్షల నియంత్రణాధికారి బుధవారం తెలిపారు. నవంబర్ 14వ తేదీలోపు అపరాధ రుసుం లేకుండా, నవంబర్ 18 వరకు అపరాధ రుసుముతో పరీక్ష ఫీజు చెల్లించవచ్చని చెప్పారు.

సర్వదర్శనానికి 12 గంటలు

తిరుమల, న్యూస్‌టుడే: నేరుగా వచ్చే భక్తులకు 12 గంటల్లో, రూ.300 టికెట్లు కలిగిన భక్తులకు మూడు గంటల్లో శ్రీవారి దర్శనం లభించనుంది. మంగళవారం శ్రీవారిని 67,091 మంది భక్తులు దర్శించుకున్నారు. రూ.4.42 కోట్ల కానుకలు లభించాయి.

పేదల.. జాగారణ

- వైకాపా హయాంలో ఆర్భాటపు హామీల ఫలితం
- కూటమి ప్రభుత్వం స్పందిస్తే ఎనిమిది వేల మందికి న్యాయం

ఏర్పేడు : పాగలిలోని లేఅవుట్

రేణిగుంట మండల కేంద్రంలోని దాదాపు మూడువేల మందికి వైకాపా హయాంలో ఇంటి పట్టాలు ఇచ్చారు. ఎన్నికలకు ముందు ఏర్పేడు మండలంలోని పాగలిలో స్థలాలు ఇస్తామని చెప్పినా ఎక్కడెక్కడ ఎవరెవరికి కేటాయించారో స్పష్టం చేయలేదు. దాంతో లబ్ధిదారులు అప్పట్లోనే ధర్నాకు దిగారు. ఎన్నికల్లో లబ్ధి పొందడానికే ఈ విధంగా చేశారని దుయ్యబట్టారు.

ఈనాడు- తిరుపతి; న్యూస్‌టుడే, రేణిగుంట: తమకు ఇళ్ల స్థలాలు చూపండంటూ లబ్ధిదారులు కార్యాలయాల చుట్టూ కాళ్లరిగేలా తిరుగుతున్నారు. కలెక్టరేట్, ఆర్డీవో కార్యాలయాల్లో పెద్దఎత్తున వినతిపత్రాలు ఇస్తున్నారు. వైకాపా ప్రభుత్వంలో ఆ పార్టీ నేతలు క్షేత్రస్థాయిలో స్థలాలు చూపకుండానే పట్టాలు పంపిణీ చేసి మమ అనిపించారు. కూటమి ప్రభుత్వం స్పందించి ఇలాంటివారికి మేలుచేస్తే ప్రయోజనం ఉంటుంది.

రూ.లక్ష వరకు వసూలు

దరఖాస్తుదారుల్లో కొందరి నుంచి వైకాపా నేతలు రూ.లక్ష వరకు తీసుకుని స్థలాలు చూపించారు. శ్రీకాళహస్తి పట్టణంలోని రాజీవ్‌నగర్ కాలనీ ఉదంతమే ఇందుకు ప్రత్యక్ష ఉదాహరణ.

■ చిత్తూరులో అప్పట్లో ఓ తహసీల్దారు డబ్బులు తీసుకుని పట్టాలు ఇచ్చారే తప్ప స్థలం చూపలేదు. ఇందులో నేతలకూ వాటాలు అందాయి. లంచం ఇవ్వని పేదలకు రిక్తహస్తమే ఎదురైంది. కనీసం ఓ చిన్న గూడు లేనివారెందరో నేటికీ ఉన్నారు.

ఓట్లు దండుకునేందుకు వైకాపా మాయ

'నవరత్నాలు- పేదలందరికీ ఇళ్లు' కార్యక్రమంలో అర్హులందరికీ దరఖాస్తు చేసుకున్న 90 రోజుల్లో ఇంటి స్థలాలు కేటాయిస్తామని వైకాపా ప్రభుత్వం ఘనంగా ప్రకటించింది. సార్వత్రిక ఎన్నికలకు ముందు వరకూ అర్జీలు స్వీకరించింది. ఓట్లు దండుకోవడానికి 'ఇవిగో ఇంటి పట్టాలు' అంటూ కొందరికి ఆర్భాటంగా పంపిణీ చేశారు. ఏ ప్రాంతంలో స్థలాలు కేటాయించారని అడిగితే సమాధానం కరవైంది.

తిరుపతి, శ్రీకాళహస్తి, చిత్తూరులో అధికం

జగన్ ప్రభుత్వ హయాంలో 2020 డిసెంబరులో ఉమ్మడి చిత్తూరు జిల్లాలో లబ్ధిదారులకు ఇంటి పట్టాలు ఇచ్చారు. పట్టణ ప్రాంతాల్లో సెంటు, గ్రామాల్లో సెంటున్నర స్థలం మాత్రమే కేటాయించారు. అదీ కొండలు, గుట్టల్లో చూపారు. దీంతో పునాదులు వేసుకోవడానికే రూ.2 లక్షల వరకు ఖర్చవుతుందని గృహ నిర్మాణాలకు వెనకడుగు వేశారు. వీరు కాకుండా ఇంకా ఎవరైనా మిగిలి ఉన్నా ఎప్పటికప్పుడు స్థలాలు చూపిస్తామని ప్రకటించారే తప్ప ఎలాంటి చర్యలు తీసుకోలేదు. ఎన్నికల గడువు సమీపిస్తున్న తరుణంలో తిరుపతి, శ్రీకాళహస్తి, చిత్తూరు నియోజకవర్గాల్లో స్థానిక నాయకులు అధికంగా అర్జీలు తీసుకున్నారు.

ఉన్న వాటిలోనైనా కేటాయిస్తే..

ఇప్పటికే కొన్ని కాలనీల్లో ఇంటి స్థలాలు ఖాళీగా ఉన్నాయి. రెండు జిల్లాల్లో కలిపి దాదాపు ఎనిమిది వేల మందికి సర్దుబాటు చేయవచ్చు. ఏ మండలంలోని తహసీల్దారు అక్కడ కేటాయిస్తే కొంతవరకు పేదలకు అవస్థలు తప్పుతాయి. తిరుపతి నియోజకవర్గంలోని అర్హులకు శ్రీకాళహస్తి, చంద్రగిరిలో స్థలాలు చూపించాలి. ఇప్పటికైనా ఆ దిశగా చర్యలు తీసుకుంటే పేదల సొంతింటి కల సాకారమవుతుంది.

సబ్‌రిజిస్ట్రార్‌ను విచారిస్తున్న అదనపు ఎస్పీ విమలకుమారి

రోజంతా అనిశా తనిఖీలు

రేణిగుంట, న్యూస్‌టుడే: నిత్యం వివాదాల్లో నిలిచే రేణిగుంట సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంపై తిరుపతి అవినీతి నిరోధక శాఖ (అనిశా) అధికారులు బుధవారం దాడులు నిర్వహించారు. అదనపు ఎస్పీ విమలకుమారి మాట్లాడుతూ కార్యాలయంపై వచ్చిన ఫిర్యాదుల మేరకు ఈ దాడులు చేసినట్లు చెప్పారు. దస్త్రాలు ఇంకా పరిశీలిస్తున్నట్లు చెప్పారు. కార్యాలయంలో నగదు దొరికినట్లు సమాచారం కాగా ఈ విషయంలో తాజాగా చెప్పలేనని ఆమె తెలిపారు. ఓ ప్రైవేటు ఉద్యోగి కార్యాలయ 'సేవల్లో' పాలుపంచుకుంటుండగా అతని బ్యాగుని పరిశీలించగా అందులో న్యాయస్థానానికి చెందిన రికార్డులు ఉన్నట్లు తెలిసింది. మధ్యాహ్నం తరువాత మెల్లగా వెళ్లిపోగా అనంతరం అతనిని తీసుకు వచ్చారు. దాడుల విషయం తెలిసిన వెంటనే దస్తావేజు లేఖరుల కార్యాలయాలు మూతపడ్డాయి. అధికారులు పేరు చెప్పి క్రయవిక్రయదారుల నుంచి భారీ మొత్తంలో నగదు వసూలు చేస్తున్నారన్న ఆరోపణల నేపథ్యంలో సాయంత్రానికి కొందరిని పిలిపించి విచారించారు.

గ్రావెల్ గద్దలకు రూ.4 లక్షల జరిమానా

పాలసముద్రం, న్యూస్‌టుడే: కొద్దినెలలుగా మండలం నుంచి అక్రమంగా తమిళనాడుకు రాష్ట్రానికి తరలిస్తున్న ఎర్రమట్టి క్వారీలకు మైనింగ్ అధికారులు భారీ జరిమానా విధించారు. బలిజకండ్రిగ, అత్తిమాంజేరిపేట సమీప గ్రావెల్ క్వారీలపై కలెక్టరు, గనుల శాఖ డీడీకి అందిన ఫిర్యాదులపై ఆశాఖ అధికారులు క్షేత్రస్థాయిలో తనిఖీలు నిర్వహించారు. పర్యావరణ శాఖ మార్గదర్శకాలు ఉల్లంఘిస్తూ, మట్టిని తమిళనాడుకు తరలించారని ఇప్పటికి 1,037 టన్నుల గ్రావెల్ తరలించినట్లు గుర్తించారు. సదరు క్వారీలకు రూ.4 లక్షల జరిమానా విధించారు. గ్రావెల్ తరలింపు నిలిపివేయాలని డీడీ.. ఆదేశించారు.

ఏడు లక్షల నారు మొక్కలు సిద్ధం

చిత్తూరు(వ్యవసాయం), న్యూస్‌టుడే: కుప్పంలోని సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్(సీవోఈ)లో రాయితీపై పంపిణీకి కూరగాయల నారు మొక్కలు సిద్ధంగా ఉన్నాయని ఉద్యానశాఖ డీడీ మధుసూదనరెడ్డి తెలిపారు. సీవోఈలో అధిక దిగుబడులనిచ్చే, తెగుళ్లను తట్టుకునే కాకర, బీర, సొర, వంగ నారు మొక్కలు ఏడు లక్షలు అందుబాటులో ఉన్నాయని, నారు మొక్కలు కావలసిన రైతులు ఉద్యానశాఖ అధికారులను సంప్రదించాలని కోరారు.

జాలువారే.. తలకోన అలరారే

తలకోన జలపాతం పరవళ్లు తొక్కుతోంది. పచ్చనిచెట్లు.. కొండల నడుమ కనువిందు చేస్తూ జాలువారుతుండటంతో ప్రకృతి ప్రేమికులు, పర్యాటకులను ఆకట్టుకుంటోంది. వర్షాలకు చెక్‌డ్యాంల వద్ద నీరు నిండుగా పారుతోంది. అతిథిగృహాల వద్ద ఎత్తయిన చెట్లతో ఆహ్లాదకర వాతావరణం నెలకొంది. -ఈనాడు, తిరుపతి

జంటగా అలరించి.. అంతలో దూరమై

శ్రీవేంకటేశ్వర జంతు ప్రదర్శనశాలలో కొన్నాళ్లుగా చెంగు చెంగుమంటూ గంతులేసిన వాలబీలు ఇక్కడి సందర్శకులకు ప్రత్యేక అనుభూతులు మిగిల్చాయి. అచ్చం కంగారూలను పోలిఉండే ఎర్రమెడ వాలబీల జంటను గుజరాత్ రాష్ట్రంలోని రాధేకృష్ణ టెంపుల్ ఎలిఫెంట్ వెల్ఫేర్ ట్రస్ట్ ఆగస్టు 27న ఇక్కడ అప్పగించింది. జూలో సందడి చేస్తూ వచ్చిన వాటిలో అక్టోబరు 31న మగ వాలబీ మృతిచెందగా టాక్సోప్లాస్మోసిస్ అనే వ్యాధి కారణమని వైద్యులు తేల్చారు. అదే సమయంలో ఆడ వాలబీ ఆరోగ్య పరిస్థితి సైతం ఆందోళనకరంగా ఉండగా మరో రెండురోజులకే అది ప్రాణాలు వదిలింది.

- న్యూస్‌టుడే, తిరుపతి (జీవకోన)

వాలబీల జంట

స్వాధీనం చేసుకున్న గుట్కా సంచులు

గుట్కా.. గుట్టలుగా

- నిషేధం ఉన్నా యథేచ్ఛగా విక్రయాలు
- కర్ణాటక నుంచి సరఫరా

పుత్తూరు, న్యూస్‌టుడే: ఉమ్మడి చిత్తూరు జిల్లాలో గుట్కా క్రయవిక్రయాలు చాపకింద నీరులా సాగుతున్నాయి. ప్రతి దుకాణంలో అమ్మకాలు.. కర్ణాటక నుంచి జిల్లాలోకి యథేచ్ఛగా సరఫరా అవుతున్నా.. అధికారులు నామమాత్రం తనిఖీలు నిర్వహించి చెక్‌పోస్టులు దాటిస్తూ రూ.లక్షలు దండుకుంటున్నారు. పలమనేరు, కుప్పం, పుంగనూరు ప్రాంతాల్లోని అంతర్రాష్ట్ర చెక్‌పోస్టుల నుంచి జిల్లాలోకి చేర్చుతున్నారు.

శిక్షలు లేక..

నోటి క్యాన్సర్లు వస్తున్నాయని దేశవ్యాప్తంగా గుట్కాలు నిషేధించారు. తయారీపై నిషేధం ఉన్నా జిల్లాలో నిత్యం లక్షల సంఖ్యలో ప్యాకెట్లు మార్కెట్‌లోకి చేరుతుండటం గమనార్హం. పట్టుబడిన నిందితులకు శిక్షలు పడిన దాఖలాలు లేకపోవడంతో యథేచ్ఛగా విక్రయాలు జరుగుతున్నాయి.

కొన్ని పరిశీలిస్తే..

- గతంలో పలమనేరులో రూ.కోటి విలువైన ప్యాకెట్లు నిల్వచేసిన గోదాంను అధికారులు తనిఖీ చేసి వాటిని స్వాధీనం చేసుకున్నారు.
- పుత్తూరు, నగరిలో రూ.5 లక్షల విలువైన సరకును పట్టుకుని ఓ వ్యక్తిని అరెస్టు చేశారు.
- రేణిగుంటలో రూ.2 లక్షల సరకు దొరికింది
- సత్యవేడులో ఓ ఇంట్లో ఏ సంచిలో చూసినా అవే ప్యాకెట్లు ఉండటంతో పోలీసులు విస్తుపోయారు.

సగటున రూ.75 లక్షల వ్యాపారం

హోల్‌సేల్ వ్యాపారులు బీడీ, సిగరెట్లు విక్రయించే వీధివ్యాపారుల ద్వారా చిన్న దుకాణాలకు గుట్కా సరఫరా చేస్తున్నారు. అతను ప్యాకెట్ రూ.5-10లకు విక్రయిస్తే క్షేత్రస్థాయిలో రూ.20 వరకు విక్రయిస్తున్నారు. పుత్తూరు, నగరి, సత్యవేడు, శ్రీకాళహస్తి, తిరుపతి వంటి ప్రాంతాల్లో రూ.లక్షల్లో వ్యాపారం సాగుతోంది. సగటున జిల్లాలో రూ.75 లక్షల వ్యాపారం ఉన్నట్లు అంచనా.

చర్యలు తీసుకోవాలి

గుట్కా, పాన్‌మసాలాతో నోటి క్యాన్సర్ వచ్చే అవకాశం ఉంది. పిల్లలు సైతం వీటికి అలవాటు పడుతున్నారు. నిషేధిత ఉత్పత్తుల విక్రయాలపై అధికారులు కఠిన చర్యలు తీసుకోవాలి.

- డా.చంద్రశేఖర్, సూపరింటెండెంట్, పుత్తూరు

ఈ జాగ్రత్తలతో నిమ్మలమైన దిగుబడి

- 'న్యూస్‌టుడే'తో పెట్లూరు ఉద్యాన శాస్త్రవేత్త ఈకే నాయక్

వెంకటగిరి గ్రామీణం (బాలాయపల్లి), న్యూస్‌టుడే: వర్షాకాలంలో నిమ్మ సాగులో చేపట్టాల్సిన సేద్యం పనులు, ఎరువుల యాజమాన్యం, ధరలకు సీజన్లో దిగుబడి దక్కించుకోవడానికి పాటించాల్సిన సూచనలను పెట్లూరు నిమ్మ, చీని పరిశోధనా స్థానం ఉద్యాన శాస్త్రవేత్త డాక్టర్ ఈకే నాయక్ 'న్యూస్‌టుడే' ముఖాముఖిలో వివరించారు.

ముఖాముఖి

? **న్యూస్‌టుడే:** ప్రస్తుత వర్షాలకు తోటల్లో ఎలాంటి జాగ్రత్తలు పాటించాలి?

✔ **శాస్త్రవేత్త:** నిమ్మ చెట్లలో నాలుగైదు రోజులకు మించి నీరు నిల్వ లేకుండా చూడాలి. మరీ మొదలు భాగంలో నీళ్లెక్కువ రోజులు నిలిస్తే చెట్లు పాలిపోయి, ఆకులు రాలుతాయి.

? ప్రస్తుత సీజన్లో ఎదురయ్యే తెగుళ్ల, నివారణను తెలపండి?

✔ వేరుకుళ్లు, గజ్జి తెగులు, ఆకులపై గొంగళి పురుగుల సంచారం. ఇవన్నీ ఈ వాతావరణానికి తేలిగ్గా వ్యాప్తి చెందుతాయి.

గజ్జి తెగులు : కొమ్మలు తొలగించి దూరంగా తీసుకెళ్లి కాల్చేయాలి. స్ట్రెప్టోసైక్లిన్ గ్రాము, కాపర్ ఆక్సీక్లోరైడ్ 30 గ్రాములు 10 లీటర్ల నీటిలో కలిపి చెట్లకు పిచికారీ చేయాలి.

పింక్ తెగులు: కొమ్మలు, రెమ్మలు తెల్లటి బూజును కలిగి పింక్ రంగులోకి మారి కొమ్మలు ఎండిపోతాయి. అలాంటి వాటిని కత్తెరతో తొలగించి.. మొదళ్లలో బోర్డో మిశ్రమం ఒకశాతం మందు పూయాలి.

వేరుకుళ్లు: చెట్ల మొదళ్లలో పుట్టగొక్కులు ఉండడం గుర్తించి వాటిని తొలగించి కాల్చేయాలి. బావిస్టిన్, బ్లైటాక్స్, కాపర్ ఆక్సీక్లోరైడ్ వంటి ఏదో ఒక మందును తెగులు వ్యాపించిన భాగాల్లో పూయడం వల్ల శిలీంద్ర నాశనం జరుగుతుంది. తరువాత చెట్లకు 5 కిలోల మోతాదులో వేపపిండి పెడితే మేలు.

? ఎరువుల యాజమాన్యం ఎలా?

✔ నవంబరు మూడోవారంలో పేడ ఎరువులు, సూపర్ ఫాస్ఫేట్, ఎంవోపీ, నత్రజని మందులను తగు మోతాదులో వేయాలి. దీంతో చెట్లు కాస్తంత బెట్టబడి పదిరోజుల్లో పూతకు అనుకూలంగా ఉంటుంది. ఆ పూత మార్చి, ఏప్రిల్ కాలానికి కాయగా ఎదిగే అవకాశాలు మెండుగా ఉంటాయి.

పాలన.. ప్రక్షాళన

- జిల్లాలో 15 రూర్బన్ పంచాయతీలు
- క్లస్టర్, గ్రేడ్ -4, 5 పంచాయతీల రద్దు

జిల్లాలో గ్రామ పంచాయతీలు	774
రూర్బన్ పంచాయతీలు	15
గ్రేడ్ -1	49
గ్రేడ్ -2	145
గ్రేడ్ -3	565

తిరుపతి (భవానీనగర్), న్యూస్‌టుడే: పల్లె పాలనలో కూటమి ప్రభుత్వం ప్రక్షాళన చేపట్టింది.. క్లస్టర్ వ్యవస్థతోపాటు గ్రేడ్-4, గ్రేడ్-5 పంచాయతీలు రద్దుచేసి గ్రేడ్-3 వరకే పరిమితం చేసింది.. 2011 జనాభా ప్రాతిపదికన పంచాయతీలు విభజించి తదనుగుణంగా గ్రామ సచివాలయ వ్యవస్థను అనుసంధానం చేసింది..

- నాలుగువేల నుంచి పదివేల జనాభా, ఏడాదికి రూ.50 లక్షలు ఆపై ఆదాయం లేదా మండల కేంద్రంగా ఉన్న పంచాయతీలను గ్రేడ్-1గా, రెండువేల నుంచి నాలుగు వేల మంది జనాభా ఉన్న పంచాయతీలను గ్రేడ్-2గా, రెండువేల లోపు జనాభా ఉన్న పంచాయతీలను గ్రేడ్-3గా ఎంపిక చేశారు.
- జనాభా, ఆదాయం ఉన్న పేరూరు, చంద్రగిరి, తిరుచానూరు, రేణిగుంట, కరకంబాడి, అవిలాల, తూకివాకం, పాకాల, నాగలాపురం, నారాయణవనం, దామలచెరువు, కోట, సత్యవేడు, గాజులమండ్యం, న్యూ మంగళం (శెట్టిపల్లి)లను రూర్బన్ పంచాయతీలుగా ఎంపిక చేశారు.

అన్ని విభాగాల్లో ఉద్యోగోన్నతులు

రూర్బన్ పంచాయతీల్లో ఈవోఆర్డీ స్థాయి అధికారులు పంచాయతీ కార్యదర్శిగా విధులు నిర్వర్తిస్తారు. త్వరలో అన్ని విభాగాల్లో పదోన్నతులు అందుకోనున్నారు. - సుశీలా దేవి, డీపీవో, తిరుపతి

బాలికల ఆత్మరక్షణకు కరాటే

- జిల్లాలో 268 పాఠశాలల ఎంపిక

వెంకటగిరి, పుత్తూరు, న్యూస్‌టుడే: బాలికల ఆత్మరక్షణ కోసం రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం కరాటేలో శిక్షణ ఇవ్వాలని నిర్ణయించింది. బాలికల్లో మనోధైర్యం పెంపొందించడం, శరీర దారుఢ్యం, మానసిక ఆరోగ్యాన్ని మెరుగుపరచడం, అవసరమైనపుడు తాము రక్షించుకునే నైపుణ్యాలను సాధించడమే లక్ష్యంగా 'రాణీ లక్ష్మీబాయి ఆత్మరక్షణ ప్రాశిక్షణ్' పేరుతో ఈ నూతన పథకానికి శ్రీకారం చుట్టారు. గతేడాది ఈ పథకం ప్రారంభించినా ఉమ్మడి చిత్తూరు జిల్లాలో ఎన్నికల కోడ్ చెప్పి మమ అనిపించారు. ఈ ఏడాదైనా పూర్తి స్థాయిలో ఈ పథకాన్ని ప్రారంభిస్తే మంచి ఫలితాలు అందిస్తుంది. తిరుపతి జిల్లాలో 268 పాఠశాలలు ఎంపిక చేసి ఆయా పాఠశాలల్లోని బాలికలకు శిక్షణ ఇచ్చేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు.

20 తరగతులు..

నవంబరు 1వ తేదీ నుంచి డిసెంబరు 31వ తేదీ లోగా ఆరు నుంచి ఇంటర్ చదువుతున్న బాలికలకు కరాటేలో రెండు నెలలు పాటు 20 తరగతులు నిర్వహించనున్నారు. ఒక్కో తరగతి 90 నిమిషాలు చొప్పున జరగనుంది. ఎంపిక చేసిన పాఠశాలల్లో త్వరలోనే బాలికలకు కరాటే శిక్షణ ఇవ్వనున్నారు. దీంతో బాలికల్లో ఆత్మస్థైర్యం పెరుగుతుందని జిల్లా బాలికాభివృద్ధి అధికారిణి పుష్ప పేర్కొన్నారు.

కంపెనీ గోవింద.. సొమ్ములూ గోవిందా

తిరుపతి(నేరవిభాగం): రూ.కోటి ఇస్తే.. రూ.కోటిన్నర ఇస్తామని నమ్మించి కాజేసిన వైనం వెలుగులోకి వచ్చింది. తిరుపతి పడమర సీఐ మురళీ మోహన్ వివరాల మేరకు.. 'తిరుపతి-కరకంబాడి రోడ్డులోని ఆరెంజ్ అపార్ట్‌మెంట్‌లో స్నేహితులు చైతన్య, వెంకటేష్ నివసిస్తున్నారు. వారు కువైట్‌లో ఉద్యోగం, వ్యాపారాలు చేసి కొంత డబ్బు సంపాదించారు. షేర్ మార్కెట్‌ను పరిశీలిస్తుండగా.. అంగారియా ట్రేడ్ ప్రాఫిట్ కంపెనీ కనిపించింది. అందులో పెట్టుబడులకు సిద్ధపడగా.. గోవింద, గోపాల కంపెనీలో పెట్టుబడులు పెడితే భారీగా ఆదాయం వస్తుందని కొందరు మోసం చేశారు. తమ కంపెనీ బ్రాంచ్ తిరుపతి టౌన్‌క్లబ్ కూడలిలోని అపార్ట్‌మెంట్‌లో ఉందని నమ్మించారు. అక్కడికి వెళ్లి మాట్లాడితే రూ.కోటి ఇస్తే.. గంటలో రూ.కోటిన్నర మీ ఖాతాల్లో జమవుతుందని చెప్పారు. వారి మాటలు విని నగదుతో కార్యాలయానికి వెళ్లి ఇవ్వగా ఎంతకూ సమాచారం రాకపోవడం, నిందితులు మాయంకావడంతో పోలీసులను ఆశ్రయించారు.

104FM Tirupati 104 Mee FM

ఈఎఫ్ఎమ్ కార్యక్రమాలు

సోమవారం నుంచి శుక్రవారం

కార్యక్రమము	ప్రసార వేళలు
ఉషోదయం	ఉ॥ 5 - ఉ॥ 7
ఈ-మార్నింగ్స్	ఉ॥ 7 - ఉ॥ 11
నువ్వానేనా	ఉ॥ 11 - మ॥ 2
సత్యభామ	మ॥ 2 - సా॥ 5
లైట్ తీస్కో	సా॥ 5 - రా॥ 9
సరదాగా కాసేపు	రా॥ 9 - రా॥ 12
బ్యాక్ టు బ్యాక్ సాంగ్స్	రా॥ 12 - తె॥ 5

/Eenadufm

For Advertising on Eenadu FM Contact

8008555167, 9154991499

ఉపాధ్యాయులకు ఆటవిడుపు

- ఈనెల 15 నుంచి నిర్వహణకు ప్రణాళిక

తిరుపతి (విద్య), న్యూస్‌టుడే: నిత్యం విద్యార్థులకు పాఠాల బోధనలో తలమునకలయ్యే ప్రభుత్వ ఉపాధ్యాయులకు ఆటవిడుపుగా, మానసికోల్లాసం, శారీరక దృఢత్వం కోసం రాష్ట్ర ప్రభుత్వం ఆటల పోటీలు నిర్వహిస్తోంది. ఈనెల 15వ తేదీ నుంచి మండల స్థాయిలో ఈ క్రీడా పోటీలకు శ్రీకారం చుట్టారు. పాఠశాల క్రీడా సమాఖ్య ఆధ్వర్యంలో మండల, డివిజన్, జిల్లా, రాష్ట్ర స్థాయిల్లో పోటీలు నిర్వహిస్తారు.

నిర్వహణ బాధ్యతలు: మండల స్థాయిలో మండల స్పోర్ట్స్ కోఆర్డినేటర్, ఎంఈవో-1, 2 ● డివిజన్ స్థాయిలో డివిజన్ కోఆర్డినేటర్, డీవైఈవో ● జిల్లా స్థాయిలో జిల్లా పాఠశాల క్రీడా సమాఖ్య కార్యదర్శి, డీఈవో ● రాష్ట్ర స్థాయిలో పాఠశాల క్రీడా సమాఖ్య రాష్ట్ర కార్యదర్శి, ఏడీ జేడీ (కోఆర్డినేషన్), జేడీ (ఎస్ఈఆర్-1, 2)

విభాగాల వివరాలు..

క్రికెట్: ఉపాధ్యాయులకు

త్రోబాల్: ఉపాధ్యాయినులకు

పోటీలు ఎప్పుడంటే..

మండల స్థాయిలో: ఈ నెల 15, 16

డివిజన్ పరిధిలో : 22, 23

జిల్లా స్థాయిలో: 28, 29, 30

రాష్ట్ర వేదికగా : డిసెంబరు 6, 7 లేదా 13, 14, 15

జట్ల ఎంపిక ఇలా..

- మండల స్థాయి జట్లను కమిటీ ఎంపిక చేస్తుంది. ఉపాధ్యాయుల క్రికెట్ జట్టులో ఎంఈవో లేదా ప్రధానోపాధ్యాయుడు, పీఈటీ ఒకరు చొప్పున, ముగ్గురు లాంగ్వేజి స్కూల్ అసిస్టెంట్లు, నలుగురు నాన్ లాంగ్వేజి స్కూల్ అసిస్టెంట్లు, ఏడుగురు సెకండరీ గ్రేడ్ టీచర్స్ కలిపి 16 మందితో జట్టును ఎంపిక చేస్తారు.
- ఉపాధ్యాయినుల త్రోబాల్ జట్టులో ఎంఈవో లేదా ప్రధానోపాధ్యాయిని, పీఈటీ ఒకరు చొప్పున, ఇద్దరు లాంగ్వేజి స్కూల్ అసిస్టెంట్లు, ముగ్గురు నాన్ లాంగ్వేజి స్కూల్ అసిస్టెంట్లు, ఐదుగురు ఎస్జీటీలు కలిపి 12 మంది జట్టులో ఉంటారు.

(c) eenadu

కార్తికం.. శివాత్మకం



రామచంద్రాపురం: యోగుల పర్వతంపై కార్తికదీపాన్ని వెలిగిస్తున్న ప్రతాప్ స్వామీజీ

రామచంద్రాపురం: అర్ధనారీశ్వరుడు

వాకాడు శివాలయంలో జ్వాలా తోరణం

తిరుపతి: కపిలేశ్వరాలయంలో అన్నాభిషేకం అనంతరం నిమజ్జనోత్సవం

దీపాలు వెలిగించి మొక్కులు తీర్చుకుంటున్న భక్తులు

కార్తిక పౌర్ణమిని పురస్కరించుకొని బుధవారం ఉమ్మడి చిత్తూరు జిల్లాలోని ఆలయాలు భక్తులతో పోటెత్తాయి. పలు ఆలయాల్లో శివలింగాలకు అన్నాభిషేకాలు నిర్వహించారు. పలు ప్రాంతాల్లో జ్వాలాతోరణం వెలిగించారు. తిరుపతి కపిలతీర్థంలో భక్తులు కోనేరు వద్ద దీపాలు వెలిగించి మొక్కులు తీర్చుకున్నారు. వడమాలపేట, రామచంద్రాపురం మండలాల సరిహద్దులోని యోగుల పర్వతంపై ప్రతాప్‌స్వామీజీ ఆరడుగుల దీపాన్ని వెలిగించారు. అల్పిశి పౌర్ణమి(తమిళ) సందర్భంగా కాణిపాకం శ్రీ వరసిద్ధి వినాయకస్వామి వారికి అన్నాభిషేకం వేడుకగా నిర్వహించారు. స్వామివారికి అలంకరించిన అన్నాన్ని పుష్కరిణిలో నిమజ్జనం చేశారు. **- న్యూస్‌టుడే బృందం**

చింత తీరేలా.. చెంతనే ఛార్జింగ్

- 26 ఉప కేంద్రాల్లో ఏర్పాటుకు చర్యలు
- జాతీయ రహదారుల పక్కనే ఉండేలా సన్నాహాలు

చిత్తూరు (మిట్టూరు), న్యూస్‌టుడే: ఎక్కువ దూరం ప్రయాణించాలంటే విద్యుత్తు వాహన చోదకులకు ఒకటే భయం. ఛార్జింగ్ అయిపోయి ఎప్పుడు వాహనాలు ఆగిపోతాయోనని ఆందోళన చెందుతుంటారు. ఎందుకంటే వాహనాల వినియోగం పెరిగినంతగా ఛార్జింగ్ కేంద్రాలు అందుబాటులో లేకపోవడమే అందుకు కారణం. ఈ చింత తీర్చేందుకు చెంతనే కేంద్రాలు ఉండేలా ఏపీఎస్పీడీసీఎల్ ముమ్మర కసరత్తు చేస్తోంది. తొలుత జాతీయ రహదారి పక్కన ఉన్న విద్యుత్తు ఉప-కేంద్రాల్లో ఏర్పాటుకు అధికారులు సన్నాహాలు చేస్తున్నారు.

విద్యుత్తు వాహనాల వినియోగం రోజురోజుకు పెరుగుతోంది. కాలుష్య నియంత్రణకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎలక్ట్రిక్ వాహన(ఈవీ) వినియోగాన్ని ప్రోత్సహిస్తున్నాయి. పెరుగుతున్న ఇంధన ధరలకు భయపడి వినియోగదారులు సైతం ఈవీల కొనుగోలువైపే ఆసక్తి కనబరుస్తున్నారు. ఈవీ ఫాస్ట్ ఛార్జింగ్ కేంద్రాలకు సైతం డిమాండ్ పెరుగుతోంది. ఎక్కువ సంఖ్యలో ఈవీ ఛార్జింగ్ స్టేషన్లు ఏర్పాటుకు కేంద్ర పవర్ కార్పొరేషన్, ఏపీఎస్పీడీసీఎల్ డిస్కం చర్యలు చేపట్టింది.

ముమ్మర కసరత్తు ఇలా..

ప్రస్తుతం చిత్తూరు జిల్లాలో 32, తిరుపతి జిల్లాలో 47 ఎలక్ట్రికల్ వాహనాల ఛార్జింగ్ కేంద్రాలున్నాయి. మరిన్ని ఛార్జింగ్ కేంద్రాలు అందుబాటులోకి తెచ్చేందుకు విద్యుత్తు సంస్థ అధికారులు తొలుత చిత్తూరు జిల్లాలో జాతీయ రహదారులు పక్కన ఉన్న 26 ఉప-కేంద్రాల్లో ఏర్పాటుకు గుర్తించారు. వివరాలను ఉన్నతాధికారులకు నివేదించారు.



ఉమ్మడి జిల్లాలో ఇలా..
ప్రస్తుతం ఉన్న ఈవీ ఛార్జింగ్ కేంద్రాలు: 79
అదనంగా ప్రతిపాదిస్తున్నవి: 59

త్వరలో ప్రభుత్వ కార్యాలయాల్లోనూ..

ఈ ప్రక్రియ పూర్తి కాగానే రహదారులు, జాతీయ రహదారుల పక్కన ఉన్న ప్రభుత్వ కార్యాలయాలు, ప్రభుత్వ స్థలాల్లో ఛార్జింగ్ కేంద్రాలు ఏర్పాటు అంశాన్ని పరిశీలిస్తున్నామని ఎస్పీడీసీఎల్ డైరెక్టర్ అయూబ్‌ఖాన్ పేర్కొన్నారు. మంగళవారం ఆయన చిత్తూరు, బంగారుపాళ్యం తదితర ప్రాంతాల్లో ఛార్జింగ్ స్టేషన్ల పనితీరు, విద్యుత్తు వాడకం తదితర అంశాలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఛార్జింగ్ కేంద్రాల ఏర్పాటు దరఖాస్తుదారులకు వీలైనంత త్వరగా విద్యుత్తు కనెక్షన్లు మంజూరు చేస్తున్నామన్నారు.

ముద్ర పడితేనే ముద్ద..!

జిల్లాలో 73,016 మంది కార్డుదారులు ఈ-కేవైసీకి దూరం

తిరుపతి (రెవెన్యూ), న్యూస్‌టుడే: రేషన్‌కార్డుదారులు నిత్యావసర సరకులు చౌకదుకాణాల ద్వారా పొందడానికి ఈ-కేవైసీ చేయించుకోవాలి. కార్డులో ఎంతమంది ఉంటే అందరూ వేలిముద్ర వేయాలి. ఈ విషయాన్ని రేషన్ డీలర్లు ఎంతగా ప్రచారం చేసినా వినియోగదారులు పట్టించుకోవడం లేదు. వేలిముద్ర వేస్తేనే ఐదు వేళ్ల లోపలికి వెళ్లే పరిస్థితి నెలకొంది.

రేషన్ పొందకుండా 8-12% మంది

ప్రతినెల 8 నుంచి 12 శాతం కార్డుదారులు రేషన్ సరకులు తీసుకోవడం లేదని గణాంకాలు చెబుతున్నాయి. ప్రభుత్వం సంక్షేమ పథకాల కోసం రేషన్‌కార్డులు పొంది సరకులు తీసుకోని వారు, డీలర్లు సక్రమంగా సరకులు ఇవ్వక తీసుకోలేని లబ్ధిదారులు, బోగస్ రేషన్‌కార్డులు, స్థానికేతరులు ఉన్నట్లు గుర్తించారు.

ఐదేళ్లకోసారి నవీకరణ

ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలుకు రేషన్‌కార్డు కొలమానం. ఐదేళ్లకోసారి కేంద్ర ప్రభుత్వ సూచనల మేరకు అందులో వివరాలు నవీకరించాల్సి ఉంటుంది. చిన్నపిల్లలను చేర్చడం, చనిపోయినవారి పేర్లు తొలగించడం చేయాలి. అప్పుడే పథకాలకు ఎంత మంది అర్హులనే విషయాలు తెలుస్తాయి. ఇళ్ల స్థలాలు, పింఛన్లు మంజూరు కావాలంటే రేషన్‌కార్డే ప్రధానం. ఇటీవల చేపట్టిన ఈ-కేవైసీ కార్యక్రమంలో జిల్లాలో 73,016 మంది వేలిముద్ర వేయకపోవడంతో వీరు రేషన్ బియ్యానికి నోచుకోలేదు.

ఈ-కేవైసీ నమోదు చేసుకుంటున్న కార్డుదారుడు (పాతచిత్రం)

చర్యలు తీసుకుంటాం

జిల్లాలో ఇప్పటి వరకు ఈ-కేవైసీ కాని లబ్ధిదారులు వెంటనే చేసుకోవాలి. కార్డులో ఉన్న ప్రతి ఒక్కరికి ఈ-కేవైసీ తప్పనిసరి. ఈ ప్రక్రియను పూర్తి చేయడానికి వెంటనే చర్యలు తీసుకుంటాం.

- శేషాచలం రాజు, డీఎస్వో తిరుపతి

జిల్లా గణాంకాలిలా..	
రేషన్‌కార్డులు	5,87,001
లబ్ధిదారులు	16,91,724
ఈ-కేవైసీ పూర్తయినవారు	16,18,708
అసంపూర్తి	73,016

మహిళా వర్సిటీ స్టాండింగ్ కౌన్సిల్‌గా శాంతిశ్రీ

తిరుపతి (మహిళా వర్సిటీ), న్యూస్‌టుడే: శ్రీపద్మావతి మహిళా వర్సిటీ స్టాండింగ్ కౌన్సిల్‌గా న్యాయవాది వల్లభనేని శాంతిశ్రీ నియమితులయ్యారు. ఈ మేరకు బుధవారం రాష్ట్ర ప్రభుత్వ చట్టపరమైన, శాసన వ్యవహారాలు, న్యాయ కార్యదర్శి గొట్టపు ప్రతిభాదేవి ఉత్తర్వులు జారీ చేశారు. వర్సిటీకి సంబంధించిన న్యాయ వ్యవహారాలకు హైకోర్టులో ఆమె ప్రాతినిధ్యం వహించనున్నారు.

అతివేగం.. అపరాధం

71వ నంబరు జాతీయ రహదారిపై పెళ్లకూరు మండలం పెన్నేపల్లి సమీపంలో స్పీడ్‌గన్ పనితీరుపై సీఐలు, ఎస్ఐలకు నాయుడుపేట డీఎస్పీ చెంచుబాబు బుధవారం శిక్షణ ఇచ్చారు. వేగపరిమితి 80 కి.మీ. మించితే వాహన చోదకులకు అపరాధం విధించాలని ఆయన ఆదేశించారు. **- న్యూస్‌టుడే, నాయుడుపేట**

తొమ్మిది మంది స్మగ్లర్ల అరెస్ట్

తిరుపతి(మంగళం): ఏపీ టాస్క్‌ఫోర్స్ బలగాలు శ్రీకాళహస్తి అటవీ పరిధిలో బుధవారం దాడులు నిర్వహించాయి. రాగిగుంట సెక్షన్, తీర్థాలపాలకోన సమీపంలో ఎర్రచందనం తరలిస్తున్న తొమ్మిది మందిని అరెస్టు చేసి, 20 ఎర్రచందనం దుంగలు స్వాధీనం చేసుకున్నారు. నిందితుల్లో ఇద్దరు తిరుపతి జిల్లా, ఏడుగురు తమిళనాడు వాసులుగా గుర్తించారు.

పత్రాలే పక్షులై

పచ్చని ఆకులు, శ్వేతవర్ణాల తామర పుష్పాలు, ఆకట్టుకునే గులాబీలతో తిరుపతి ఐసర్ విద్యార్థులు అందమైన పక్షుల నమూనాలు తీర్చిదిద్దారు. ప్రకృతి, పక్షుల పరిశోధన విభాగానికి చెందిన విద్యార్థులు ఇలా రంగురంగుల పుష్పాలు, ఆకులతో ఏర్పాటు చేసిన పలు నమూనాలను కళారూపంగా వివరించారు. వాటిని సామాజిక మాధ్యమాల్లో పంచుకుంటూ ప్రకృతి ప్రేమికుల మన్ననలు పొందుతున్నారు.

– న్యూస్‌టుడే, ఏర్పేడు

శతకాల మోత..!

డ్రాగా ముగిసిన అండర్-14 క్రికెట్ పోటీలు

కడప క్రీడలు: ఏసీఏ సౌత్‌జోన్ అండర్-14 మల్టీ డే క్రికెట్ టోర్నమెంట్‌లో రెండో రౌండ్ క్రికెట్ పోటీలు డ్రాగా ముగిశాయి. చిత్తూరు, అనంతపురం జట్లు తొలి ఇన్నింగ్స్ ఆధిక్యాన్ని సాధించడంతో వారి ఖాతాల్లో మూడేసి పాయింట్లు జమయ్యాయి. ఈ జట్ల ఆటగాళ్లు శతకాల మోత మోగించారు. ● వైఎస్ఆర్ఆర్-ఏసీఏ స్టేడియంలో 6 వికెట్ల నష్టానికి 184 పరుగుల ఓవర్‌నైట్ స్కోరుతో రెండోరోజు (బుధవారం) బ్యాటింగ్‌ను ఆరంభించిన నెల్లూరు జట్టు 66.1 ఓవర్లలో 226 పరుగులు చేసి ఆలౌటైంది. చిత్తూరు బౌలర్లు తరుణ్‌కుమార్‌రెడ్డి 4, రిక్షన్ సాయి 3 వికెట్లు తీశారు. అనంతరం చిత్తూరు జట్టు 75 ఓవర్లలో 6 వికెట్లు కోల్పోయి 325 పరుగులు చేసి మొదటి ఇన్నింగ్స్ డిక్లేర్ చేసింది. జట్టులో ప్రణవ్ గోవర్ధన్ 151, మణిదీప్ 90 పరుగులు చేశారు. నెల్లూరు జట్టు తన రెండో ఇన్నింగ్స్‌లో మ్యాచ్ ముగిసే సమయానికి 26 పరుగులే చేయడంతో మ్యాచ్ డ్రాగా ముగిసింది.



ప్రణవ్ గోవర్ధన్ (151 పరుగులు)

తరుణ్‌కుమార్‌రెడ్డి (4 వికెట్లు)

జిల్లా రగ్బీ జట్టులో బత్తులవల్లం విద్యార్థులు

వరదయ్యపాళెం, న్యూస్‌టుడే: బత్తులవల్లం ఉన్నత పాఠశాల విద్యార్థులు రాష్ట్రస్థాయి రగ్బీ పోటీలకు ఎంపికయ్యారు. ఇటీవల జరిగిన జిల్లాస్థాయి పోటీల్లో అండర్-14 విభాగంలో పాఠశాలకు చెందిన హారిక, సుబ్రహ్మణ్యం ప్రతిభచాటి జిల్లా జట్టుకు ఎంపికయ్యారు. వీరు ఈనెల 7న గన్నవరంలో జరిగే రాష్ట్రస్థాయి పోటీల్లో ఉమ్మడి చిత్తూరు జిల్లా జట్టు తరఫున పాల్గొననున్నారు. అండర్-17 విభాగంలో ఉమ్మడి జిల్లా జట్టు తరఫున భార్గవ్, గౌతమిలు ఎంపికయ్యారు. వీరు ఈనెల 22న విజయవాడలో జరిగే రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొంటారు.

హారిక

సుబ్రహ్మణ్యం

భార్గవ్

గౌతమి

చదరంగం విభాగంలో ధనుష్

వరదయ్యపాళెం జడ్పీ ఉన్నత పాఠశాలకు చెందిన 9వ తరగతి విద్యార్థి ధనుష్ మదనపల్లెలో జరిగిన జిల్లాస్థాయి చదరంగం పోటీల్లో ద్వితీయ స్థానంలో నిలిచి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యాడు. ఈనెల 6న మన్యం జిల్లాలో జరిగే రాష్ట్ర స్థాయి పోటీలకు ప్రాతినిధ్యం వహించనున్నాడు. వ్యాయామ ఉపాధ్యాయులు రమేష్, నాగమల్లీశ్వరి, మ్యాజిక్ బస్ కోచ్ కిరణ్‌లను ప్రధానోపాధ్యాయుడు రమణయ్య, ఉపాధ్యాయులు అభినందించారు.

ధనుష్

బీఎన్ కండ్రిగ విద్యార్థుల ఎంపిక

బీఎన్‌కండ్రిగ, న్యూస్‌టుడే: రాష్ట్ర స్థాయి చెస్, రగ్బీ పోటీలకు బీఎన్‌కండ్రిగ ఉన్నత పాఠశాల విద్యార్థులు సుశాంత్, వైష్ణవి ఎంపికైనట్లు ప్రధానోపాధ్యాయులు రమణయ్య మంగళవారం తెలిపారు.

ఉప్పొంగంగ

కండలేరులో పెరుగుతున్న నిల్వలు

శ్రీసత్యసాయి తెలుగుగంగ కాల్వలో కొనసాగుతున్న ప్రవాహ ఉద్ధృతి

శ్రీకాళహస్తి, న్యూస్‌టుడే: తమిళనాడుకు తాగునీరు, ఇక్కడి ప్రాంత ప్రజలకు తాగు, సాగు నీటి ఇబ్బందులను తీరుస్తోంది శ్రీసత్యసాయి తెలుగుగంగ కాల్వ. ఈకాల్వ గుండా నీటి విడుదల చేయాలంటే అందుకు ప్రధాన భూమిక కండలేరు జలాశయమే. వరుసగా కురిసిన వర్షాలు, తుపాన్లు, అల్పపీడన ప్రభావాలతో కురిసిన వర్షాలతో కండలేరు జలాశయం నీటి నిల్వలతో కళకళలాడుతోంది. పూర్తిస్థాయి సామర్థ్యానికి దగ్గరగా ఉండటం, ఇప్పటికీ ఎగువ ప్రాంతం నుంచి నీటి నిల్వలు వచ్చి చేరుతుండటంతో అదనపు నీటిని కాల్వ గుండా దిగువ ప్రాంతాలకు విడుదల చేస్తున్నారు.

'గంగ'.. ఉద్ధృతంగా..: తెలుగుగంగ కాల్వ గుండా ఇప్పటికే పరిసర ప్రాంతాల్లో కురిసిన వర్షాల కారణంగా నీటి నిల్వలు కొనసాగుతున్నాయి. కండలేరు జలాశయానికి నీటినిల్వలు భారీగా వచ్చి చేరుతున్న క్రమంలో జలాశయానికి ఇబ్బందులు వాటిల్లకుండా అదనపు జలాలను శ్రీసత్యసాయి తెలుగుగంగ కాల్వ గుండా విడుదల చేస్తున్నారు. ప్రస్తుతం 1,165 క్యూసెక్కుల విడుదలతో కాల్వలో ప్రవాహ ఉద్ధృతి కొనసాగుతోంది.

పూర్తిస్థాయి సామర్థ్యం	ప్రస్తుత నిల్వలు:	జలాశయం లోకి ఇన్‌ఫ్లో	గంగకు నీటి విడుదల
68.03 టీఎంసీలు	58.78 టీఎంసీలు	950 క్యూసెక్కులు	1,165 క్యూసెక్కులు

బ్రో.. ఆడేద్దామా..!

- ❖ జాతీయ స్థాయిలో ఐఐటీ విద్యార్థులకు క్రీడలు
- ❖ వేదికలుగా తిరుపతి, హైదరాబాద్, మద్రాస్ ఐఐటీలు

తిరుపతి ఐఐటీ

ఏర్పేడు, న్యూస్‌టుడే: నిత్యం పుస్తకాలతో కుస్తీపడుతూ సాంకేతిక పరిశోధనలపై దృష్టి సారించే ఐఐటీ విద్యార్థుల్లో మానసికోల్లాసం కలిగించేందుకు ఆటల పోటీలు నిర్వహించనున్నారు. ఇందుకు తిరుపతి, హైదరాబాద్, మద్రాస్ ఐఐటీలు సంయుక్త వేదికలు కానున్నాయి. ఈ నేపథ్యంలో దేశంలోని 23 ఐఐటీల విద్యార్థులకు క్రీడా పోటీలు నిర్వహించి.. వారిలోని ఛాంపియన్‌లను ప్రకటించనున్నారు.

ఒక్కో ఐఐటీ నుంచి 230 మంది క్రీడాకారులు బరిలోకి దిగనున్నారు. ఈ నేపథ్యంలో సుమారు ఐదు వేల మందితో క్రీడాపోటీలను వైభవంగా నిర్వహించేందుకు చర్యలు చేపట్టారు. ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా క్రీడలను విభజించి ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, తమిళనాడులోని ఐఐటీల్లో నిర్వహించేందుకు శ్రీకారం చుట్టారు. దీనిపై ఇప్పటికే అన్ని ఐఐటీలకు మార్గనిర్దేశకాలు జారీ చేశారు.

ఎప్పటి నుంచి అంటే..

డిసెంబర్ 14 నుంచి తొమ్మిది రోజులు.

ఎక్కడెక్కడ ఏయే క్రీడలు

- **తిరుపతి:** చెస్, వెయిట్ లిఫ్టింగ్, టెన్నిస్.
- **హైదరాబాద్:** మహిళలు, పురుషుల విభాగాల్లో అథ్లెటిక్, వాలీబాల్, పురుషుల విభాగంలో క్రికెట్, ఫుట్‌బాల్, హాకీ.
- **మద్రాస్:** మహిళలు, పురుషుల విభాగంలో బ్యాడ్మింటన్, బాస్కెట్‌బాల్, టేబుల్ టెన్నిస్.

'విశ్వనాథరెడ్డిని తొలగించే వరకు పోరాటం ఆగదు'

తిరుపతి(ఎస్వీయూ): ఎస్వీయూలో విద్యార్థులపై ర్యాగింగ్‌కు పాల్పడిన సైకాలజీ ప్రొఫెసర్ విశ్వనాథరెడ్డిని తక్షణం ఉద్యోగం నుంచి తొలగించాలని విద్యార్థి సంఘాల నేతలు బుధవారం వర్సిటీ ప్రధాన ద్వారం వద్ద నిరసన చేపట్టారు. ముందుగా ఆవరణలో ర్యాగింగ్‌కు వ్యతిరేకంగా ర్యాలీ నిర్వహించారు. కొందరు విశ్వనాథరెడ్డిని కాపాడేందుకు యత్నిస్తున్నారని, ప్రశ్నించిన విద్యార్థి నేతలపై కేసులతో బెదిరించే యత్నాలు మానుకోవాలన్నారు.

విద్యామండలికి నివేదిక: విశ్వనాథరెడ్డిపై చర్యలు తీసుకునే అంశంలో వర్సిటీ పాలకపెద్దలు బుధవారం సమావేశమైనా ఎటువంటి నిర్ణయాన్ని ప్రకటించకనే వాయిదా వేశారు. ఏడుగురు విచారణ కమిటీలోని సభ్యులు సీల్డ్ కవర్లో నివేదిక సమర్పించగా.. అందులోని అంశాలపై పోలీసు అధికారులు, బాధిత విద్యార్థినుల తల్లిదండ్రులతో చర్చించారు. ఈ అంశాలను రాష్ట్ర ఉన్నత విద్యామండలికి సమాచారం అందించినట్లు చెబుతున్నారు.

ఆందోళన చేస్తున్న విద్యార్థులు, సంఘాల నేతలు

గుండెపోటుతో చోదకుడి మృతి

రేణిగుంట, న్యూస్‌టుడే: లారీ చోదకుడు గుండెపోటుతో మృతి చెందాడు. కాకినాడకు చెందిన వీరభద్రరావు(55) ఎస్ఆర్ఎం ట్రాన్స్‌పోర్టులో చోదకుడిగా పనిచేస్తున్నారు. మంగళవారం అర్ధరాత్రి చెన్నై నుంచి సరకుతో తిరుపతి వస్తుండగా తూకివాకం వంతెనపై అతనికి గుండె పోటు రావడంతో ట్రక్కును రోడ్డు పక్కన నిలిపి స్టీరింగ్‌పై పడి మృతి చెందాడు. పోలీసులు మృతదేహాన్ని పరీక్షల నిమిత్తం తిరుపతి రుయాకు తరలించారు.

కొండల అంచుల్లో.. ప్రమాదకర పనుల్లో

బెంగళూరు-చెన్నై ఎక్స్‌ప్రెస్ వే పనులు వేగంగా జరుగుతున్నాయి. ఇందుకు కొండలను తవ్వాల్సి వస్తోంది. దీంతో అక్కడ భారీ కొండల తవ్వకాల పనుల్లో కార్మికులు ప్రమాదకరంగా పనులు చేస్తున్నారు. భారీ కొండలను యంత్రాల సాయంతో తొలగిస్తుండగా వాటి ద్వారా వచ్చే దుమ్ముతో పాటు ఉన్నపళంగా విరిగిపడే రాళ్ల మధ్యనే కూలీలు పనిచేస్తున్నారు. ఎప్పుడు ఏ రాయి వచ్చి పడుతుందో.. ఎక్కడ ఏ బండ జారుతుందో తెలియక బతుకు జీవనం కోసం ప్రమాదకర పరిస్థితుల్లో మొగిలిఘాట్ వద్ద ఇలా పనుల్లో నిమగ్నమైన కూలీలు కనిపించారు.

- ఈనాడు, చిత్తూరు, న్యూస్‌టుడే, బంగారుపాళ్యం

EENADU Classifieds

HEALTH & CARE

PAEDIATRIC

శ్రీవిష్ణు చిన్నపిల్లల హాస్పిటల్: డా॥ కె.కీర్తన (M.D., Pediatrics, SVMC & Ex. Senior Resident RUIA, Fellow in Neonatology) పురిటి బిడ్డలు & చిన్నపిల్లల వైద్యనిపుణులు, 24X7 ఎమర్జెన్సీ కేసులు చూడబడును. మనోహరి హాస్పిటల్ ప్రక్కన, రెడ్డి & రెడ్డి కాలనీ, తిరుపతి ✆ 63035 53359.

REAL ESTATE

PLOT FOR SALE

GENERAL

INVESTMENT PLOTS/ Farm House Plots/ Villa Plots for Sale: Lucky Ventures (India's No-1 Real Estate Company). ✆ 91145 61456.

తిరుపతి- చంద్రగిరి టౌన్‌లో మెయిన్‌రోడ్డుకు అనుకొని హౌస్ - విల్లా - హోమ్‌స్టే & అపార్ట్‌మెంట్ కట్టుకునే TUDA అప్రూవల్ కొత్త వెంచర్‌లో కమర్షియల్ - రెసిడెన్షియల్ - ఇన్వెస్ట్‌మెంట్ కొరకు 100% వాస్తు Plots అమ్మబడును. సంప్ర 9505502346.

JOBS

WANTED: Immediately High School English and Social for a Reputed School in Mangalam, Tirupati. Cont: ✆ 81794 67247.

తిరుపతి, తిరుమల బైపాస్‌రోడ్డు, ప్రముఖ A/c రెస్టారెంట్‌లో అనుభవం గల స్టీవార్డ్స్, క్యాషియర్, రుబ్బింగ్ మాస్టర్, స్టాల్‌బాయ్ కావలెను. ✆ 87901 22006, 76038 68950.

THE EENADU CLASSIFIEDS WAY

B/W 5 లైన్ల ప్రకటన రూ. 470/- మాత్రమే
అన్ని రకాల బిజినెస్ వ్యవహారాలు
వివరాలకు...
80085 13290

మీ చిన్నారులకు పుట్టిన రోజు శుభాకాంక్షలు ఈనాడు ద్వారా తెలపండి
B/W: రూ. 600
Colour: రూ. 800
ప్రకటనలపై 5% GST వర్తించును

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్-లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

(c) eenadu

తిరుపతి

• తిరుపతి • చంద్రగిరి

అక్రమ ప్రహరీ తొలగింపు

ఈనాడు కథనానికి స్పందన

ముత్యాలరెడ్డిపల్లి, న్యూస్‌టుడే: ముత్యాలరెడ్డిపల్లి పరిధిలోని తితిదే ప్లాట్లలో కాలువ పోరంబోకును ఆక్రమించి నిర్మించిన ప్రహరీని అధికారులు తొలగించారు. ఆక్రమణపై 'ఈనాడు'లో ఈనెల 1న 'రాత్రికి రాత్రే కాలువ కబ్జా' శీర్షికన వార్త వెలువడింది. స్పందించిన నగరపాలిక అధికారులు ప్రహరీ తొలగించారు.

ఆగాయి.. అవస్థలు తెచ్చాయి

తిరుపతి సెంట్రల్ బస్టాండ్ ఆవరణలో ఉన్న శ్రీహరి, శ్రీనివాసా బస్టాప్‌ల వద్ద బస్సులు అడ్డదిడ్డంగా రాకపోకలు సాగిస్తున్నాయి. దీంతో గరుడ వారధి ర్యాంపుపై వచ్చే దూర ప్రాంత వాహనాలు బస్టాండ్‌లోకి రావడానికి అవస్థలు పడుతున్నాయి. ర్యాంపుపై బారులు తీరుతున్నాయి. ప్రయాణికులు బస్సుల్లో వేచి ఉండాల్సి వస్తోంది. సంబంధిత సిబ్బంది పర్యవేక్షణ లేకపోవడంతో ఈ దుస్థితి నెలకొంది. ఆర్టీసీ అధికారులు పర్యవేక్షించి ట్రాఫిక్ స్తంభించకుండా తగు చర్యలు తీసుకోవాల్సి ఉంది.

-ఈనాడు, తిరుపతి

(c) eenadu

శ్రీకాళహస్తి

•శ్రీకాళహస్తి • సత్యవేడు

మాట్లాడుతున్న సీడీపీవో సౌభాగ్యమ్మ

అంగన్‌వాడీ కేంద్రానికి హంగులు

నారాయణవనం: స్థానిక బీసీ కాలనీ అంగన్‌వాడీ కేంద్రం భవనానికి మండలంలోని టాసా ఫుడ్ ప్రైవేటు లిమిటెడ్ పరిశ్రమ యాజమాన్యం చిత్రాలతో ఆకట్టుకునే విధంగా తీర్చిదిద్దారు. బుధవారం అంగన్‌వాడీ కేంద్రానికి బీరువా, కుర్చీలతో పాటు పిల్లలకు భోజన ప్లేట్లు, విద్యా సామగ్రి, అల్పాహారం అందించారు. సీడీపీవో సౌభాగ్యమ్మ మాట్లాడుతూ పరిశ్రమ యాజమాన్యం చిన్నారుల కోసం రెండు లక్షలతో భవనానికి పెయింటింగ్ వేయించడంతో పాటు సామగ్రిని అందించి పలువురికి ఆదర్శంగా నిలిచారన్నారు. మురుగేషన్, జానకిరామ్, ఎంపీపీ దివాకర్‌రెడ్డి, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ బేబీ పాల్గొన్నారు.

బేస్‌బాల్ పోటీలకు విద్యార్థులు

పిచ్చాటూరు, న్యూస్‌టుడే: మండలంలోని సిద్ధిరాజుకండ్రిగ విద్యార్థులు ఈ నెల 7 నుంచి 9 వరకు కడప జిల్లా కోడూరులో జరుగనున్న అండర్-19 బేస్‌బాల్ పోటీలకు ఎంపికైనట్లు పీడీ దశరథ తెలిపారు. విద్యార్థులలో బుధవారం జరిగిన పోటీలలో పాఠశాలకు చెందిన మౌనిక, హేమలత, కార్తిక్, నిఖిల్, అన్వేష్‌లు ప్రతిభ కనబరిచారన్నారు. విద్యార్థులను ప్రధానోపాధ్యాయులు తిరుపతయ్య, ఎస్ఎంసీ ఛైర్మన్ శివయ్యలు అభినందించారు.

ఎంపికైన విద్యార్థులతో పీడీ దశరథ

విజేతలతో పాఠశాల ప్రధానోపాధ్యాయిని సుహాసిని

ఆకట్టుకున్న చిత్రాలు

శ్రీకాళహస్తి, న్యూస్‌టుడే: సంస్కృతి, సంప్రదాయాలకు అద్దంపట్టే పండుగల ప్రాధాన్యాన్ని ఆకట్టుకునే చిత్రాలతో చక్కటి రూపాన్ని ఇచ్చారు భాస్కర్‌పేట పురపాలక సంఘ ఉన్నత పాఠశాల విద్యార్థులు. 'ఈనాడు-ఈటీవీ' నేతృత్వంలో 'మీకు ఇష్టమైన పండుగలు' అంశానికి సంబంధించి పాఠశాల ఆవరణలో బుధవారం చిత్రలేఖన పోటీలు జరిగాయి. పాఠశాలకు చెందిన పావని, తరుణ్, కుసుమలు తమదైన నైపుణ్యంతో వరుసగా ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో విజేతలుగా నిలిచారు. వీరికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు సుహాసిని బహుమతులతో పాటు ప్రశంసా పత్రాలను అందజేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు శ్యామల, సుభాషిణి తదితరులు పాల్గొన్నారు.

చిత్రలేఖన పోటీల్లో విద్యార్థులు

మంజూరు 93.. పూర్తయింది 46

- తప్పని బిల్లుల గ్రహణం
- ప్రజాధనం మొండి గోడలపాలు

ఈ చిత్రంలోనిది నాగలాపురం సచివాలయం. నాలుగేళ్ల కిందట పనులు ప్రారంభమయ్యాయి. బిల్లుల జాప్యం కారణంగా పనులు నిలిచిపోయాయి. దీంతో పిచ్చి మొక్కలకు ఆవాసంగా మారింది. ఇదేవిధంగా మండలంలోని వెంబాకం, బీరకుప్ప సచివాలయాలు సైతం పనులు నిలిచి అధ్వానంగా మారాయి.

నాగలాపురం, న్యూస్‌టుడే: గత ప్రభుత్వం శ్రీకారం చుట్టిన గ్రామ సచివాలయ వ్యవస్థలో చేపట్టిన భవన నిర్మాణ పనులు అర్ధంతరంగా నిలిచిపోయాయి. విలువైన ప్రజాధనం నిరుపయోగంగా మారింది. సత్యవేడు నియోజకవర్గంలో 93 సచివాలయాల నిర్మాణానికి అయిదు సంవత్సరాల కిందట శ్రీకారం చుట్టారు. అందులో 46 సచివాలయాలను మాత్రమే గుత్తేదారులు పూర్తి చేశారు. మిగిలిన నిర్మాణాలను అట్టహాసంగా భూమి పూజ చేసినా నాటి నేతలు ఆపై బిల్లుల రాకలో జాప్యం కారణంగా పనులను నిలిపేశారు.

రూ.5-30 లక్షల వరకు పనులు జరిగినా..

పనులు మంజూరైన వాటిలో 47 సచివాలయ నిర్మాణాలు పునాదులు, మొల్డింగ్, మొండి గోడల వరకు పూర్తిచేసి వదిలేశారు. ఒక్కో సచివాలయానిది ఒక్కో దీనగాథగా మారింది.

కొన్ని నిర్మాణాలు పునాదుల వరకు పూర్తవగా.. 25% పైగా నిర్మాణాలు శ్లాబు వరకు పూర్తి చేసుకుని ఆగిపోయాయి. కొన్నిచోట్ల పనులు పూర్తికావచ్చినా బిల్లులు ఇవ్వలేదన్న కారణంతో గుత్తేదారులు తాళాలను అధికారులకు ఇవ్వడం లేదు. దీంతో రూ.5 నుంచి రూ.30 లక్షల వరకు గుత్తేదారులకు అందించిన రూ.7 కోట్ల మేర నిధులు ప్రస్తుతం నిరుపయోగంగా పిచ్చిమొక్కలకు ఆవాసంగా, అసాంఘిక కార్యకలాపాలకు నిలయంగా మారిపోయాయి.

ఇది సత్యవేడు మండలంలోని ఏఎంపురం సచివాలయం. ఏడాది కిందట నిర్మాణ పనులు దాదాపుగా పూర్తయ్యాయి. గుత్తేదారుకు బిల్లులు చెల్లించక పోవడంతో చిన్నచిన్న పనులను ఆపేశారు. బిల్లులు వస్తాయన్న నమ్మకం లేక పోవడంతో లక్షల రూపాయల వ్యయంతో పనులు పూర్తయినా నేటికీ సిబ్బంది అందుబాటులోకి తీసుకురాలేదు.

ఉన్నతాధికారులకు నివేదించాం

సచివాలయాల నిర్మాణాలు అర్ధంతరంగా ఆగిపోవడంపై ఉన్నతాధికారులకు గతంలో నివేదించాం. ప్రభుత్వ విధానపరమైన నిర్ణయం తీసుకున్నాక అందుకనుగుణంగా చర్యలు తీసుకుంటాం.

- బాలాజీనాయక్, ఎంపీడీవో, నాగలాపురం

మేమున్నాం.. మీకు తోడుగా..

(10 AM TO 1 PM)
శ్రీకాళహస్తి: 80085 74555
నాగలాపురం: 98854 43308

నాగలాపురం, న్యూస్‌టుడే: సమస్య: నాగలాపురం గాంధీ వీధిలో పారిశుద్ధ్యం అధ్వానంగా ఉంది. ఇక్కడ చెత్త కుండీలు లేక పోవడంతో స్థానికులు వ్యర్థాలను రహదారి వెంబడి పడవేస్తున్నారు. ఈ వ్యర్థాలతో దుర్వాసన వెదజల్లుతోంది. **- మునస్వామి**

సమాధానం: మూడు రోజుల్లో పారిశుద్ధ్య చర్యలు చేపట్టి బ్లీచింగ్ చల్లిస్తాను. **- చిన్నదురైసుధ, సర్పంచి**

విచారణ చేసిన డీవైఈవో

సత్యవేడు: రాజగోపాలపురం జడ్పీ ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజన పథక నిర్వాహకులకు ప్రధానోపాధ్యాయురాలు జ్యోతికి మధ్య ఇటీవల వివాదం నెలకొంది. ఈ విషయంపై డీవైఈవో మహేశ్వరరావు మధ్యాహ్న భోజన కార్మికులు పోలమ్మ, వజ్రమ్మ, ప్రధానోపాధ్యాయురాలును వేర్వేరుగా విచారణ చేపట్టారు.

ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను అందజేస్తున్న బృందమ్మ

లబ్ధిదారుల ఇళ్లకే నగదు చెక్కులు

శ్రీకాళహస్తి, న్యూస్‌టుడే: ముఖ్యమంత్రి సహాయనిధి నగదు చెక్కులను మాజీ మంత్రి గోపాలకృష్ణారెడ్డి సతీమణి బృందమ్మ ఆయా లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి అందజేశారు. గతంలో పార్టీ కార్యాలయాలకు పిలిపించుకుని ఇస్తూ వచ్చారు. అయితే ప్రస్తుతం లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి వాళ్ల ఆరోగ్య పరిస్థితులను విచారించి నగదు చెక్కులను అందజేస్తుండటం పట్ల ఎంతో ఆనందాన్ని పొందుతున్నారు. నియోజకవర్గ పరిధిలో బుధవారం 241 మంది లబ్ధిదారులకు రూ.2.62 కోట్లు సహాయనిధి చెక్కులను అందజేశారు. కార్యక్రమంలో పట్టణ కమిటీ అధ్యక్షులు విజయకుమార్, గోవిందు, శివ, కరీం, షఫీ, వెంకటేష్ చౌదరి, అస్మత్, రామచంద్రయ్య, జహీర్ అహ్మద్, పాండు తదితరులు పాల్గొన్నారు.

దేశవాళీ గోవులు సంరక్షిద్దాం

వరదయ్యపాళెం: అంతరించిపోతున్న దేశీయజాతి గోవులు, పశువులను భావితరాలకు అందించేలా సంరక్షించాల్సిన బాధ్యత పాడిరైతులపై ఉందని పశుసంవర్ధక శాఖ ఏడీ మునిరాజ అన్నారు. రాష్ట్రీయ గోకుల్ మిషన్ పథకంలో భాగంగా బత్తులవల్లంలో బుధవారం పాడి రైతులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. దేశీయజాతి గోవుల సంరక్షణ, కృత్రిమ గర్భధారణ ప్రాధాన్యత, పాల ఉత్పత్తులను పెంచడం, దేశీయ జాతుల జన్యు మెరుగుదల, శాస్త్రీయ పశుపోషణ పద్ధతుల గురించి అవగాహన కల్పించారు. డీఎల్‌డీఏ వైద్యనిపుణులు సుబ్బారావు, బీఎస్ఎన్ అశ్విని, గౌరీ, సిబ్బంది పాల్గొన్నారు.

● ఏర్పేడు: ప్రత్యేక అలంకరణలో శ్రీపరశురామేశ్వరస్వామి ● నాగలాపురం: అన్నాలంకరణలో నాగలింగేశ్వరుడు ● నారాయణవనం: తెప్పపై కల్యాణ వేంకన్న ● శ్రీకాళహస్తి: ఆలయ ప్రాంగణంలో లక్ష వత్తులతో దీపాలు వెలిగిస్తున్న మహిళలు ● రేణిగుంట: దీపం వెలిగిస్తున్న భక్తులు

వైభవంగా కార్తిక పౌర్ణమి వేడుకలు

శ్రీకాళహస్తి : ఆరనీకుమా ఈ దీపం అంటూ.. మహిళలు భక్తి శ్రద్ధలతో కార్తిక దీపాలు వెలిగించి ఆ సర్వాంతర్యామి శ్రీకాళహస్తీశ్వరుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. బుధవారం రాత్రి ఏర్పాటు చేసిన కార్తిక దీపోత్సవ మండపం కార్తిక దీప కాంతులతో హోరెత్తింది. సూళ్లూరుపేట నుంచి వచ్చిన మహిళలు లక్షవత్తులు వెలిగించి మొక్కులు తీర్చుకున్నారు. **ఏర్పేడు:** గుడిమల్లంలో వెలసిన శ్రీపరశురామేశ్వర స్వామి ఆలయంలో బుధవారం ప్రత్యేక పూజలు చేపట్టారు. ఈవో రామచంద్రారెడ్డి, మాజీ ఛైర్మన్ గిరినాయుడు, రేణిగుంట డీఎస్పీ శ్రీనివాసులు, తహసీల్దార్ భార్గవి ఆధ్వర్యంలో ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. **నాగలాపురం :** నాగలాపురంలోని నాగలింగేశ్వరస్వామి, సురుటుపల్లి పళ్లికొండేశ్వరాలయం, వేంబాకం ఆదికుబేరస్వామి, కొట్టకాడు తిరునీలకంఠేశ్వరస్వామి, కారణిలోని కారణేశ్వరాలయాల్లో కార్తిక పౌర్ణమి పూజలను బుధవారం వేడుకగా నిర్వహించారు. ఏర్పాట్లను సురుటుపల్లి ఛైర్మన్ పద్మనాభరాజు, ఈవో లత, నాగలింగేశ్వరాలయ ధర్మకర్త గజేంద్రనాయుడులు పర్యవేక్షించారు. **రేణిగుంట:** వెదలచెరువు గ్రామంలో కొలువైన శ్రీ ఓం జ్యోతిర్లింగేశ్వర స్వామి ఆలయం, గాజులమండ్యంలోని శ్రీకామాక్షి సమేత మూలస్థానేశ్వర ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. **నారాయణవనం :** శ్రీపద్మావతీ సమేత కల్యాణ వేంకటేశ్వరస్వామి కార్తిక తెప్పోత్సవాలు బుధవారంతో ముగిశాయి. దేవేరులతో కలసి స్వామివారు తిరుచ్చివాహనంపై కోనేరులో సిద్ధం చేసిన తెప్పపై విహరించారు. తితిదే సూపరింటెండెంట్ ధర్మయ్య, ఆలయ అధికారులు పాల్గొన్నారు. **శ్రీకాళహస్తిగ్రామీణ(ఏర్పేడు) :** శ్రీకాళహస్తి మండలంలోని బొక్కసంపాళెంలో వెలసిన శ్రీకోదండరామేశ్వరస్వామి ఆలయంలో బుధవారం ఘనంగా అన్నాభిషేకం నిర్వహించారు. అధిక సంఖ్యలో భక్తులు ఆలయానికి చేరుకుని స్వామివారిని దర్శించుకున్నారు.

డీఎంహెచ్‌వో ఆకస్మిక తనిఖీ

బీఎన్‌కండ్రిగ: స్థానిక పీహెచ్‌సీని డీఎంహెచ్‌వో బాలకృష్ణనాయక్ మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. రక్త పరీక్షలు సక్రమంగా నిర్వహించాలని, రోగులపట్ల మర్యాదగా వ్యవహరించాలన్నారు. 104లో సచివాలయాల వద్దకు వెళ్లి దీర్ఘ కాలిక వ్యాధులకు చికిత్సలు అందించాలన్నారు. రాత్రివేళ సిబ్బంది అందుబాటులో ఉండాలని, గ్రామాల్లో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా చర్యలు తీసుకోవాలన్నారు. విధులకు సక్రమంగా హాజరుకాని వారి వివరాలపై ఆరా తీశారు. జిల్లా ప్రోగ్రామ్ అధికారి కుమార్, శివరాజు, వైద్యాధికారి మురళీధర్‌రెడ్డి, సీహెచ్‌వో వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

పకడ్బందీ బందోబస్తు

మండపం పరిసరాలు పరిశీలిస్తున్న సీఐ ప్రకాష్‌కుమార్

శ్రీకాళహస్తి, న్యూస్‌టుడే: కాశీబుగ్గ ఘటన నేపథ్యంలో శ్రీకాళహస్తీశ్వరాలయం వద్ద పకడ్బందీ బందోబస్తు ఏర్పాటు చేశారు. కార్తిక మాసం, పూర్ణిమను పురస్కరించుకుని భారీగా భక్తులు రావడంతో ఆలయ ఈవో బాపిరెడ్డితో పాటు పోలీసు ఉన్నతాధికారుల సూచనలతో పట్టణ సీఐ ప్రకాష్‌కుమార్ నేతృత్వంలో పలువురు పోలీసులు రద్దీని నియంత్రించేందుకు రంగంలోకి దిగారు. ముక్కంటి ఆలయంలో స్వామి, అమ్మవార్ల ఆలయాల వద్ద అడ్డదారి దర్శనాలకు అనుమతి లేకుండా చర్యలు చేపట్టారు. సామాన్య భక్తులకు సత్వర దర్శనం కల్పించే విధంగా ఏర్పాట్లు చేపట్టారు. దీపోత్సవ మండపం వద్ద ఎలాంటి ప్రమాదాలు తలెత్తకుండా ఉండేలా బారికేడ్లు ఏర్పాటు చేయడంతో పాటు ప్రమాదాలకు అవకాశం లేకుండా భక్తులకు జాగ్రత్తలను తెలియజేశారు.

ఎంపీపీ రాజీనామా ఆమోదం

వరదయ్యపాళెం, న్యూస్‌టుడే: గత కొన్నాళ్లుగా విపక్ష వైకాపాలో జరిగిన వివిధ నాటకీయ పరిణామాల నడుమ తన పదవికి రాజీనామా చేసిన ఎంపీపీ పద్మప్రియ రాజీనామాను ఆమోదిస్తూ జిల్లా కలెక్టరు, జిల్లా ఎన్నికల అధికారి ఎస్.వెంకటేశ్వర్లు ఉత్తర్వులు జారీ చేశారు. వైస్ ఎంపీపీ-1 బొప్పన పద్మావతికి ఎంపీపీ ఇన్‌ఛార్జి బాధ్యతలను అప్పగించారు. ఈ మేరకు ఉత్తర్వులు మంగళవారం ఎంపీడీవో కార్యాలయానికి అందాయి. నిబంధనల ప్రకారం జడ్పీ సీఈవో సమక్షంలో రాజీనామా పత్రాన్ని తానే స్వయంగా ఇవ్వాల్సి ఉండగా, అనధికారికంగా రెండో వ్యక్తి ద్వారా ఇచ్చిన రాజీనామా పత్రం ఆధారంగా ఎలా ఆమోదిస్తారనేది ఎంపీపీ వాదన. తనను విచారించకనే, కనీసం నోటీసులు ఇవ్వకనే కేవలం సంతకాల ఆధారంగా రాజీనామాను ఆమోదించడం చట్టరీత్యా విరుద్ధమని కోర్టును ఆశ్రయించనున్నట్లు తెలిసింది.

ఆక్రమణలకు పాల్పడితే చర్యలు

శ్రీకాళహస్తి, : పట్టణంలోని పురపాలక సంఘ కాల్వలు, రోడ్డును ఆక్రమించి కట్టడాలకు పాల్పడితే చర్యలు తప్పవని పురపాలక సంఘ కమిషనర్ భవానీప్రసాద్ సూచించారు. సన్నిధివీధిలోని బూడిదమిట్ట ప్రాంతంలో అనధికారికంగా నిర్మించిన కట్టడాన్ని బుధవారం పట్టణ ప్రణాళిక విభాగం అధికారులు జేసీబీతో కూలదోశారు.

గిరిజనులకు విద్యుత్తు సౌకర్యం కల్పించాలి

సత్యవేడు: పేరడం గిరిజన కాలనీకి విద్యుత్తు సౌకర్యం కల్పించాలని సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు దాసరి జనార్ధన్, సత్యవేడు ప్రాంతీయ కమిటీ కార్యదర్శి రమేష్ కోరారు. పేరడం గ్రామ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

గుంతలతో పడలేక

గుంతలతో పడలేక చోదకులు అవస్థలు పడుతున్నారు. రేణిగుంట చెక్ పోస్ట్ సమీపంలోనూ పెద్ద కూడలి నుంచి కడప మార్గంలో ఉండే వంతెనపై అడుగుకొక గుంత ఏర్పడింది. దీంతో ద్విచక్ర వాహన చోదకులు, ఆటోలు పక్కనే ఉన్న పుట్ పాత్‌పై ప్రమాద కరంగా ప్రయాణం చేస్తున్నారు. జాతీయ రహదారుల అధికారులు మాత్రం తమకేమీ పట్టనట్లు వ్యవహరిస్తున్నారు. **- న్యూస్‌టుడే, రేణిగుంట**

సిమెంటు దారే

నాగలాపురంలోని మిరపతోటలో గతంలో వేసిన సిమెంటు రహదారి ప్రధాన రోడ్డుకు దిగువకు ఉండటంతో రెండు అడుగుల ఎత్తులో కొత్త రహదారికి నిధులు మంజూరు చేశారు. ఈ రహదారి నిర్మాణాన్ని చేపడతానన్న నేత పాతరోడ్డుపై చెరువుమట్టిని పరిచి పనులను చేయటంలో తీవ్ర జాప్యం చేస్తున్నారు. దీంతో ఇటీవల వర్షాలకు రహదారి బురదమయంగా మారింది. ఈ విషయమై పీఆర్ ఏఈ బాలాజీని వివరణ కోరగా త్వరితగతిన రహదారి నిర్మాణాన్ని చేపడతామన్నారు. **- న్యూస్‌టుడే, నాగలాపురం**

ఇంటికి వెళ్లాలంటే.. సాహసం చేయాల్సిందే

కరకంబాడి పంచాయతీలోని ఇందిరానగర్, బీసీ కాలనీలకు వెళ్లాలంటే సాహసం చేయాల్సిందే. ప్రధాన రోడ్డుకు అనుసంధాన రహదారికి మరమ్మతులు చేయక పోవడంతో అధ్వానంగా మారింది. కంకరతేలి ప్రయాణానికి ఇబ్బందికరంగా మారింది. రెప్పపాటులో ప్రమాదాలు జరుగుతున్నా పట్టించుకున్న దాఖలాలు లేవు. **- న్యూస్‌టుడే, రేణిగుంట**

కార్తికం.. తప్పని సంకటం

కార్తిక మాసంలో పూర్ణిమకు ఎంతో విశిష్టత ఉంది. ఈ విశేషతను పురస్కరించుకుని బుధవారం కార్తిక దీపాలు వెలిగించేందుకు వచ్చిన మహిళలతో ముక్కంటి ఆలయ ఆవరణ కిక్కిరిసింది. రుణవిమోచన గణపతి ఆలయం పక్కన కార్తిక దీపాలు వెలిగించేందుకు భక్తులు నానా ఇబ్బందులు పడాల్సి వచ్చింది. ద్విచక్ర వాహనాలన్నీ దీపాలు వెలిగించే ప్రదేశంలో పార్కింగ్ చేయడంతో అవస్థలు తప్పలేదు. **- న్యూస్‌టుడే, శ్రీకాళహస్తి**

వెన్నెల కాంతుల్లో.. వెలుగుల రేడు

కార్తిక పూర్ణిమను పురస్కరించుకుని వెన్నెల కాంతుల్లో వెలుగుల రేడుగా పూజలందుకునే శివపార్వతులను చూసి భక్తకోటి పులకించిపోయింది. వెన్నెల కాంతుల్లో మహిళలు సువర్ణముఖి నదీ తీరంలో కార్తిక దీపాలు వెలిగించి మొక్కులు తీర్చుకున్నారు. **- న్యూస్‌టుడే, శ్రీకాళహస్తి**

అంధకారంతో భక్తుల అవస్థలు

తొట్టంబేడు, న్యూస్‌టుడే: శ్రీకాళహస్తీశ్వరాలయానికి అనుబంధంగా ఉన్న శ్రీఅర్ధనారీశ్వర స్వామి ఆలయంలో అంధకారం నెలకొని భక్తులు అవస్థలు పడ్డారు. కార్తీక పౌర్ణమిని పురష్కరించుకొని బుధవారం ఆలయంలో దీపాలు వెలిగించేందుకు భక్తులు భారీగా అక్కడికి చేరుకున్నారు. ఆలయంలో విద్యుత్తు సరఫరా లేక పోవడంతో అంధకారంతో భక్తులు అగచాట్లు పడాల్సి వచ్చింది. ఆలయానికి చేరుకునే రోడ్డు రొచ్చులా మారి రాకపోకలకు భక్తులు ఇబ్బందులు పడ్డారు. ఆలయాన్ని మాజీ ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్‌రెడ్డి పరిశీలించి, భక్తుల అవస్థలు చూసి అధికారులపై మండిపడ్డారు. శివయ్య మనోభావాలు దెబ్బతీస్తున్న ఆలయ ఈవో దీనిపై 24 గంటల్లో సమాధానం చెప్పకపోతే ధర్నాకి దిగుతామని ఆయన హెచ్చరించారు.

రహదారిని చూపిస్తున్న మాజీ ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి, నేతలు

చురుగ్గా అభివృద్ధి పనులు

రేణిగుంట, న్యూస్‌టుడే: ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్‌కల్యాణ్ ఈనెల 8వ తేదీన మండలంలోని అటవీ గ్రామమైన మామండూరుకు రానున్నారు. ప్రత్యేక విమానంలో విమానాశ్రయానికి చేరుకుని రోడ్డు మార్గంలో మామండూరు వద్ద ఉన్న షికారీ లైన్, గెస్ట్ హౌస్, ఇతర ప్రదేశాలను సందర్శించనున్నారు. అనంతరం ఇక్కడ ఆశాఖ అధికారులతో సమీక్ష నిర్వహించనున్నారు. పవన్ కల్యాణ్ రాకతో అతిథి గృహం వద్ద వేగంగా అభివృద్ధి పనులు చేస్తున్నారు.

గుర్తు తెలియని వ్యక్తి మృతి

శ్రీకాళహస్తి, న్యూస్‌టుడే: సువర్ణముఖి నదిలో గుర్తు తెలియని వ్యక్తి మృతి చెందడంపై పట్టణ పోలీసులు కేసు నమోదు చేశారు. జలవినాయకస్వామి ఆలయం వద్ద ఉన్న వంతెన కింద సుమారు 60 నుంచి 65 సంవత్సరాలు వయస్సు కల్గిన వ్యక్తి మృత దేహం తేలియాడుతుండటంపై బుధవారం సమాచారం అందినట్లు తెలిపారు. ఎలాంటి ఆచూకీ లభ్యం కాలేదన్నారు. ప్రస్తుతం ఏరియా ఆస్పత్రిలోని శవాగారంలో మృతదేహాన్ని ఉంచినట్లు తెలిపారు.

చికిత్స పొందుతూ.. రేణిగుంట, న్యూస్‌టుడే: ప్రమాదంలో గాయపడిన వ్యక్తి చికిత్స పొందుతూ మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. గాజులమండ్యం పోలీసుల కథనం మేరకు... ఎల్లమండ్యం గ్రామానికి చెందిన సుబ్రహ్మణ్యం(55) ఈనెల ఒకటో తేదీ రోడ్డుపై వెళ్తుంటే కారు ఢీకొనడంతో తీవ్రంగా గాయ పడ్డాడు. చికిత్స పొందుతూ బుధవారం మృతి చెందాడు. ఎస్ఐ సుధాకర్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

వరద బీభత్సం.. ప్రమాదాలకు నెలవు

కేవీబీపురం, న్యూస్‌టుడే: మొంథా తుపాను బీభత్సం దాటికి మండలంలోని శ్రీకాళహస్తి-పిచ్చాటూరు ప్రధానమార్గానికి ఆనుకుని పలుచోట్ల గోతులు ఏర్పడ్డాయి. దీంతో వాహన చోదకులు ప్రమాదాలకు గురవుతున్నారు. మండలంలోని ఎంఏరాజులకండ్రిగ, మిద్దికండ్రిగ, భైరాజులకండ్రిగ, తిమ్మసముద్రం, కొత్తూరు గ్రామాల సమీపంలో ప్రధాన మార్గానికి ఆనుకుని వరదనీటి ప్రవాహానికి రోడ్డుకు ఇరువైపులా భారీగా కోతకు గురైంది. ఈ గోతులు వాహన చోదకుల పాలిట మృత్యు ఘంటికలుగా మారాయి. కొత్త వాహన చోదకులు ఎక్కడ గోతులు ఉన్నాయో తెలియక ఎదురుగా వచ్చే వాహనాలను తప్పించబోయి రోడ్డుకు పక్కన దిగగానే ఈగోతుల్లో పడి గాయాలపాలవుతున్నారు. ఇప్పటికైనా జిల్లా ఆర్అండ్‌బీ అధికారులు స్పందించి ప్రధాన మార్గానికి ఆనుకుని ఉన్న గోతులను పూడ్చి వాహన చోదకులకు జరిగే ప్రమాదాలను నివారించాల్సిన అవసరం ఉంది.

వ్యవసాయంలో కొరత

రైతులకు కార్డులు రాసిస్తున్న ఏవో గౌరి

వరదయ్యపాళెం, న్యూస్‌టుడే: మండల వ్యవసాయశాఖలో సిబ్బంది కొరత రైతులకు శాపంగా మారింది. నియోజకవర్గంలోనే అత్యధికంగా సాగు భూములు ఉండటమే కాకుండా, అత్యధికంగా వరి సాగుచేసే రైతులు గల మండలంలో సిబ్బంది కొరత వల్ల రైతులు ఇబ్బందులు పడుతున్నారు. ఫలితంగా యూరియాను సైతం సక్రమంగా పంపిణీ చేయలేని పరిస్థితి నెలకొనడంతో రైతులు అనవసర ఆందోళనకు గురవుతున్నారు.

క్లిష్టంగా మారిన పంపిణీ

ముప్పై పంచాయతీలకు.. ముగ్గురే

మండలంలో 30 పంచాయతీలు, 13 సచివాలయాలకు గాను ఆరుగురు వ్యవసాయ సహాయకులు, ఓవీహెచ్ఏ, ఒక విస్తరణాధికారి, ముగ్గురు ఎంపీఈవోలు అవసరం. ఇటీవల బదిలీ ప్రక్రియలో భాగంగా మండలానికి ముగ్గురు మాత్రమే వ్యవసాయ సహాయకులను కేటాయించారు. వీరిలో ఇతర జిల్లాల నుంచి వచ్చిన ఓ సహాయకుడు విధులకు సక్రమంగా హాజరు కావడం లేదు. ఓ ఎంపీఈవో పోస్టు ఖాళీగా ఉంది. మండలంలోని 30 రెవెన్యూ గ్రామాలలో కేవలం ముగ్గురు మాత్రమే విధులు చేపట్టాల్సిన పరిస్థితి నెలకొంది. సుమారు అయిదు వేలమందికి పైగా రైతులు 8వేల ఎకరాలకు పైగా వరి సాగు చేస్తున్నారు. అందరు రైతుల నుంచి ఈ-పంట నమోదు చేయడం సాధ్యం కాని పరిస్థితి నెలకొంది.

పైఅధికారులకు తెలిపాం

సిబ్బంది కొరత విషయమై ఇటీవల ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలానికి, జిల్లా వ్యవసాయాధికారికి విన్నవించాం. సిబ్బంది కొరతవల్ల ఈ-పంట నమోదు, యూరియా సరఫరా చేయలేక పోతున్నామని వారి దృష్టికి తీసుకువచ్చాం. సిబ్బందిని నియమిస్తే సమస్య పరిష్కారమౌతుంది.

- గౌరి, ఏవో

యూరియాదే అసలు సమస్య

రైతులకు యూరియా సరఫరా చేసేందుకు వేలాది మంది రైతులకు కార్డులు పంపిణీ చేయాల్సి ఉంది. దీనికితోడు యూరియా పంపిణీలో రైతుల నుంచి వేలిముద్రలు తీసుకుని ఆధార్ నమోదు చేసి, ఫోన్లకు వచ్చే ఓటీపీ నమోదు చేయాలి. యూరియాకు వచ్చే ఒక్కో రైతు నుంచి ప్రతి ఒక్కరి వివరాలు నమోదు చేయాలంటే కొంత సమయం పడుతోంది. ఇలా వందలాది మంది రైతుల నుంచి వివరాలను నమోదు చేయడం వల్ల రైతులు గంటల తరబడి నిరీక్షించాల్సి వస్తోంది. దీనికి తోడు ఒక్కోసారి అంతర్జాల నెట్‌వర్కు సేవలకు సిగ్నల్స్ లేక పోవడం, ఓటీపీ రావడంలో జాప్యం వంటి కారణాలతో సమస్య మరింత జఠిలంగా మారుతోంది. దీంతో యూరియా కోసం రైతులు వందల సంఖ్యలో గుమిగూడి ఉండటంతో తోపులాటకు అవకాశం ఏర్పడుతోంది. వీరిని అదుపు చేయలేని పరిస్థితిలో వివాదాలకు, గొడవలకు కారణమవుతోంది. దీంతో యూరియా అందదనే అపోహతో రైతులు అనవసరంగా కంగారు పడుతున్నారు.

(c) eenadu

గూడూరు

•గూడూరు • వెంకటగిరి • సూళ్లూరుపేట

తీరంలో స్నానాలు

కార్తిక పౌర్ణమిని పురస్కరించుకొని తూపిలి పాలెం, ఒడపాలెం సముద్ర తీరాల్లో బుధవారం భక్తులు స్నానాలు చేశారు. మహిళలు ఒడ్డున కార్తిక దీపాలను వెలిగించి మొక్కులు తీర్చుకున్నారు. తెల్లవారుజాము నుంచి భక్తులు తీరం వద్దకు చేరుకున్నారు. స్థానిక ఎస్ఐ నాగబాబు, సిబ్బందితో బందోబస్తు నిర్వహించారు. – న్యూస్‌టుడే, వాకాడు

రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఎన్నిక ఏకగ్రీవం

సురేంద్రరెడ్డిని సన్మానిస్తున్న అధికారులు

కోట: విద్యానగర్‌కు చెందిన నీలం సురేంద్రరెడ్డిని సమాచార, మానవ హక్కుల చట్ట రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్‌గా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. విద్యానగర్‌లోని శ్రీనివాస పాఠశాలలో బుధవారం జాతీయ ప్రెసిడెంట్ జిలాని బాషా, రాష్ట్ర అధ్యక్షుడు సాయిప్రసాద్‌రెడ్డి, ఉపాధ్యక్షుడు మురళీమోహన్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఎన్నికలను నిర్వహించారు. నూతన వర్కింగ్ ప్రెసిడెంట్ ఎన్నికైన సురేంద్రరెడ్డిని కోట, చిల్లకూరు తహసీల్దార్లు జయజయరావు, శ్రీనివాసులు, ఎంపీడీవో దిలీప్‌కుమార్, శాలువాలతో సన్మానించారు.

కూర్చోడానికి ఇబ్బందే

వాలమేడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గత వైకాపా ప్రభుత్వంలో సుమారు రూ.30 లక్షలు వెచ్చించి నాడు-నేడు పనులు చేపట్టారు. అయితే నేటికీ అదనపు భవనాల నిర్మాణాలు అసంపూర్తిగా ఉన్నాయి. పనుల్లో నాణ్యత కొరవడి మొంథా తుపాను సమయంలో వర్షాలకు భవనం ఉరుస్తూ గదుల్లోకి నీరు చేరుతోంది. దీంతో విద్యార్థులు కూర్చోడానికి ఇబ్బందిగా మారింది. – న్యూస్‌టుడే, వాకాడు

నెలలుగా వదిలేసి.. మలుపు తిప్పారు

పెళ్లకూరు మండలం పెన్నేపల్లి సమీపంలో 71వ నంబరు జాతీయ రహదారి మలుపులో కల్వర్టు ప్రమాదకరంగా ఉంది. పనులు పూర్తి చేయక గోతులు అలాగే వదిలేశారు. రాత్రి వేళల్లో చోదకులు ఇబ్బంది పడుతున్నారు. కల్వర్టు, కాలువ పనులు కొన్ని నెలలుగా ఇలాగే వదిలేశారు. అధికారులు కల్వర్టు పనులు పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు. – న్యూస్‌టుడే, నాయుడుపేట పట్టణం

అంబులెన్సులకు అనారోగ్యం

స్థానిక సామాజిక ఆరోగ్య కేంద్రం ప్రాంగణంలో మూడేళ్లుగా 108, 104 పాత వాహనాలు నిరుపయోగంగా ఉంటూ తుప్పుపట్టి పోతున్నాయి. దీంతో ప్రజాధనం మట్టిలో కలిసిపోతోంది. అత్యవసరంలో రోగులను ఆసుపత్రులకు తీసుకు వెళ్లాల్సిన అంబులెన్సులు అనారోగ్యం బారిన పడ్డాయి. 108, 104 వాహనాలు మరమ్మతులు చేయకుండా ఆసుపత్రి ప్రాంగణంలోనే ఉంచారు. – న్యూస్‌టుడే, కోట

ఆదమరిస్తే రంగు పడాల్సిందే

స్థానిక ఎన్టీఆర్‌నగర్ సమీపంలోని పంట కాలువపై నిర్మించిన కల్వర్టు రోడ్డు ప్రమాదకరంగా తయారైంది. ఆదమరిస్తే చోదకులు కాలువలో పడి క్షతగాత్రులు కావాల్సిందే. కల్వర్టు రోడ్డుకు రక్షణ గోడలు లేవు. ఇటీవలి వర్షాలకు ఇరువైపులా క్రమేణ కోతకు గురవుతోంది. ర.భ ఇన్‌ఛార్జి ఏఈ మల్లికార్జునరావును వివరణ కోరగా సమస్యను పరిష్కరిస్తామన్నారు. – న్యూస్‌టుడే, కోట

పల్లెల్లో దాహపు కేకలు

సూళ్లూరుపేట గ్రామీణ మండలంలోని కుదిరి, కుదిరి తిప్పకండ్రిగ, తంగేడుబిళ్లు, దావారగుంట, కుదిరిహరిజనవాడ ప్రజలు తాగు నీటికి అవస్థలు పడుతున్నారు. వీరికి తాగు నీటి సరఫరా కోసం కోట పోలూరులో ట్యాంకు ఏర్పాటు చేశారు. దీని నుంచి వెళ్లే పైపులైను పలిగిపోవడంతో వారం రోజులుగా నీటి సరఫరా పూర్తిగా నిలిచిపోయింది. ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ భవాని వివరణ విలైనంత త్వరగా తాగునీరు అందజేస్తామని తెలిపారు. – న్యూస్‌టుడే, సూళ్లూరుపేట గ్రామీణం

పాలక మండలితో ప్రమాణం చేయిస్తున్న ఎమ్మెల్యే సునీల్‌కుమార్

తెదేపాలో చేరిన వంద కుటుంబాలు

చిట్టమూరు, న్యూస్‌టుడే: తెదేపా నాయకులు, కార్యకర్తలు అంకితభావంతో ప్రజలతో మమేకమవుతూ పని చేయాలని ఎమ్మెల్యే పాశం సునీల్‌కుమార్ పేర్కొన్నారు. చిట్టమూరులోని తెదేపా కార్యాలయంలో బుధవారం ఆయన కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. చిట్టమూరు, ఆలేటిపాడు, జెకేపల్లితోపాటు పలు గ్రామాలకు చెందిన వంద కుటుంబాలు తెదేపాలో ఎమ్మెల్యే సమక్షంలో చేరారు. ఎమ్మెల్యే వారికి పార్టీ కండువాలను వేసి ఆహ్వానించారు. శివకోటారెడ్డి, కిషోర్ నాయుడు, జనార్దన్‌రెడ్డి, సునీల్‌రెడ్డి, రాజేష్ రెడ్డి, బాలత్యప్ప, హరికృష్ణారెడ్డి, చిన్నారావు పాల్గొన్నారు. గూడూరు పట్టణం, న్యూస్‌టుడే: దేవస్థాన కమిటీ సభ్యులుగా ఎన్నికైన వారు ఆలయాల అభివృద్ధికి కృషి చేయాలని ఎమ్మెల్యే పాశం సునీల్‌కుమార్ తెలిపారు. పట్టణంలోని శ్రీ ప్రసన్న వేంకటేశ్వరస్వామి ఆలయ పాలక మండలి కమిటీ సభ్యులు బుధవారం ప్రమాణ స్వీకారం చేశారు. కమిటీ ఛైర్మన్‌గా శ్రీకంఠి రామ్మోహన్‌రావు, కమిటీ సభ్యులుగా శ్రీరంగగౌడ్, అమరయ్య నాయుడు, గోపాలయ్య, పార్వతి, మంజులమ్మ, బాబు, సుజన, రవీంద్రబాబు ప్రమాణ స్వీకారం చేశారు. శీలం కిరణ్‌కుమార్, పులిమి శ్రీనివాసులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి నిరంతర చర్యలు

✦ 1912 టోల్‌ఫ్రీకి కాల్ చేస్తే చాలు

✦ న్యూస్‌టుడేతో గూడూరు డిస్కం ఈఈ నరేంద్రరెడ్డి

గూడూరు గ్రామీణం, న్యూస్‌టుడే: గూడూరు నియోజకవర్గంలో వినియోగదారులు ఎదుర్కొంటున్న పలు విద్యుత్తు సమస్యలపై అధికారులు, సిబ్బంది రోజుల తరబడి పట్టించుకోకుండా ఇబ్బందులు పెడుతూ వస్తున్నారు. అత్యవసర సమయంలో వెంటనే టోల్ ఫ్రీ నంబరు 1912కు కాని, మరో నంబరు 18004251555333కు కాల్ చేయవచ్చు. వీటితో పాటు చరవాణి వాట్సప్ నంబరు 8374331912కు సమస్యను ఫొటో పంపవచ్చు. ప్రతి సోమవారం ఉదయం సీఎండీ నిర్వహించే డయల్ యువర్ కార్యక్రమంలో తెలుపవచ్చని గూడూరు డివిజన్ డిస్కం ఈఈ కె.వి.నరేంద్రరెడ్డి తెలిపారు. డిస్కంలో జరుగుతున్న పలు అంశాలను 'న్యూస్‌టుడే' ముఖాముఖిలో వివరించారు.

15 గ్రామాల్లోనే ఆర్డీఎస్ఎస్ పథకం పనులు పూర్తి

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక కేంద్ర ప్రభుత్వం ద్వారా చేపట్టిన రివ్యాంప్డ్ డిస్ట్రిబ్యూషన్ సెక్టార్ స్కీం(ఆర్డీఎస్ఎస్) పథకంలో నియోకవర్గంలోని 49 పీడర్ల పరిధిలోని 174 గ్రామాల్లో సుమారు రూ.150 కోట్లు అంచనాలతో పల్లెల్లో త్రీఫేజ్ విద్యుత్ సరఫరా ప్రవేశ పెడుతున్నాం. ఇప్పటికి 15 గ్రామాల్లో పనులు పూర్తికాగా, మరో 50 గ్రామాల్లో వివిధ దశల్లో ఉన్నాయి. 124 గ్రామాల్లో మొదలు పెట్టలేదు. వచ్చే ఏడాది మార్చి 31వ తేదీ నాటికి పనులను పూర్తి చేయిస్తాం. గృహ, వాణిజ్యాలకు సరఫరా అయ్యే లోడు 30 శాతం పైబడి ఉన్న గ్రామాల్లోనే ఆర్డీఎస్ఎస్ పథకం వర్తిస్తుంది.

అంతరాయం లేకుండా

నియోజకవర్గంలో ఏ గ్రామంలోనైనా.. పట్టణాల్లో అయినా విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడితే అందుకు కావాల్సిన సామగ్రి అందుబాటులో ఉంచాం. సామగ్రిని తీసుకొనడంలో సమయం పడుతుందనే తప్ప ఎలాంటి ఇబ్బంది లేదు. గత ఏడాది కాలంగా విద్యుత్తు సామగ్రిని స్టోర్‌లో అందుబాటులో ఉంచాం. కొందరు సిబ్బంది సామగ్రి లేదు. ప్రజలను కొనుగోలు చేసుకోండి అని చెప్పడం అవాస్తవం. అలా ఎవరైనా చెబితే సమగ్రంగా విచారించి చర్యలు తీసుకుంటున్నాం.

నియంత్రికల ఏర్పాటు శాఖే భరిస్తుంది

ఎక్కడైనా నియంత్రికలు కాలిపోయినా.. దెబ్బ తిన్నా మరొక నియంత్రిక ఏర్పాటు మొత్తం డిపార్ట్‌మెంట్ భరిస్తుంది. నియంత్రిక ఏర్పాటుకు వినియోగదారులు ఒక్క రూపాయి ఖర్చు పెట్టాల్సిన అవసరం లేదు. 100 కేవీ, 63 కేవీ నియంత్రికల సమస్య ఎక్కువగా కోట సబ్ డివిజన్‌లో వస్తోంది. 25, 16 కేవీలు అందుబాటులో ఉన్నాయి. 100, 63 కేవీ నియంత్రికలను గూడూరు, శ్రీకాళహస్తి, రేణిగుంట, పుత్తూరు నుంచి తీసుకురావడంతో ఆలస్యం అవుతోంది.

109 విద్యుత్తు చౌర్యం కేసులు

గత ఆరు నెలల్లో నియోజకవర్గంలో తమ శాఖ ఆధ్వర్యంలో విజిలెన్స్, అధికారులు వేర్వేరుగా దాడులు చేపట్టాం. కొందరు ఆక్వా, వ్యవసాయ, వాణిజ్యం, గృహాల్లో విద్యుత్తు చౌర్యం చేస్తూ పట్టుబడ్డారు. 109 కేసులు నమోదు చేసి వారి నుంచి రూ.7.50 లక్షలు జరిమానాలు వసూలు చేశాం. ప్రస్తుతం విద్యుత్తు చౌర్యం చాలా వరకు తగ్గింది.

బకాయిలు రూ.29 కోట్లు

నియోజకవర్గంలో మొత్తం 1.26 లక్షల గృహ కనెక్షన్లు.. 12,700 పరిశ్రమలు, వాణిజ్యం 4800 ఆక్వా, 21 వేలు వ్యవసాయ కనెక్షన్లు ఉన్నాయి. వీటిలో డిస్కంకు బకాయిలు రూ.29 కోట్లు ఉన్నాయి. గత పదేళ్లుగా ఈ బకాయిలు వస్తూనే ఉన్నాయి. వీరికి నోటీసులు ఇస్తూ వసూళ్లు చేస్తున్నాం. మొండి బకాయిదారుల సరఫరాను నిలిపి వేస్తున్నాం.

అన్నదానం చేస్తున్న ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ

నాగేశ్వర స్వామి సేవలో ఎమ్మెల్యే దంపతులు

సూళ్లూరుపేట, న్యూస్‌టుడే: పట్టణంలోని రైల్వేస్టేషన్ సమీపంలోని శివాలయంలో శ్రీ నాగేశ్వర స్వామి ఆలయంలో కార్తిక పౌర్ణమి సందర్భంగా ఎమ్మెల్యే దంపతులు డాక్టర్ నెలవల విజయశ్రీ, డాక్టర్ పార్థసారథి స్వామివారిని దర్శించుకున్నారు. అనంతరం అన్నదాన కార్యక్రమంలో పాల్గొని, భక్తులకు భోజనాలు వడ్డించారు. కార్యనిర్వహణాధికారి మమత, ఆలయ ఛైర్మన్ ఆదినారాయణ రెడ్డి, ఏఎంసీ ఛైర్మన్ ఆకుతోట రమేష్, ఏజీ కిషోర్ పాల్గొన్నారు.

బహిరంగ వేలం

నవంబర్ నెల తేదీ : 06-11-2025

Vehicle No.	Desription	Year
AP03BD-0698	SCALA RXZ DIESEL 5 SEATER	2012
AP39UR-2390	SWARAJ 735FEeR	2022
AP39RF-0286	MAHINDRA 275 TU XP PLUS	2022
AP26TD-6678	AL 1616 XL FBT-T	2016
AP39TG-3144	EICHER 380	2018

గమనిక : పైన తెలిపిన వాహనముల యొక్క రుణగ్రహీత(లు) / హామీదారులు మా యందు ఋణం పొంది వాహనము కొనుగోలుచేసి ఋణము చెల్లించనందువలన పలుమార్లు నోటీసు పంపడమైనది. కాని ఖాతరు చేయనందున పై వాహనములను వేలము ద్వారా విక్రయించి ఋణము రాబట్టుకొనుటకు కంపెనీ నిర్ణయించడమైనది. షరతులు వర్తిస్తాయి.

వేలము జరుగు ప్రదేశం : శ్రీరామ్ ఆటోమాల్ ఇండియా లిమిటెడ్, వెంకటాచలం, సర్వేపల్లి రోడ్డు, రైల్వేగేట్ దగ్గర, నెల్లూరు.

శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

డి.నెం. 53-54, శ్రీనగర్ కాలనీ, శ్రీనివాస కాంప్లెక్స్, మాగుంట లేఔట్, డబ్రో షోరూం దగ్గర, నెల్లూరు, ఫోన్ : 9849981316, 9849981418

ప్రత్యేక పంచాయతీపై స్థానికుల వ్యతిరేకత



మేనకూరు పంచాయతీ సర్పంచి, కార్యదర్శుల తీర్మాన పత్రం

నాయుడుపేట పట్టణం, న్యూస్‌టుడే: మేనకూరు పంచాయతీ పరిధిలోని వద్దిగుంటకండ్రిగ గ్రామాన్ని ప్రత్యేక పంచాయతీ చేసేందుకు జరుగుతున్న ప్రయత్నాలను స్థానికులు వ్యతిరేకిస్తున్నారు. రాజకీయాలకు అతీతంగా గ్రామస్థులు ఏకమై ప్రత్యేక పంచాయతీ చేయడంపై విముఖత వ్యక్తం చేస్తున్నారు. మేనకూరు పరిధిలోని వద్దిగుంటకండ్రిగ, ఎర్రపశెట్టికండ్రిగ, చలివేంద్ర గిరిజన కాలనీలు మొత్తం 300 గృహాలను కలిపి వద్దిగుంటకండ్రిగ పంచాయతీగా చేసేందుకు నియోజకవర్గ తెదేపా ప్రధాన నాయకులు ప్రయత్నాలు చేశారు. మేనకూరుకు చెందిన ప్రధాన తెదేపా నాయకుల అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకోకుండా ఏకపక్షంగా చేసేందుకు పూనుకున్నారు. అత్యంత రహస్యంగా పంచాయతీ సర్పంచి, కార్యదర్శి నుంచి తీర్మానం పొంది జిల్లా అధికారులకు పంపారు. స్థానికులకు ఆలస్యంగా తెలియడంతో ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేశారు. దీంతో ప్రత్యేక పంచాయతీ చేయడాన్ని పక్కన బెట్టారు.

రోడ్డు విస్తరణ పనులు.. నాయుడుపేట పట్టణం, న్యూస్‌టుడే: పెళ్లకూరు మండలం తాళ్వాయిపాడు వద్ద 71వ నంబరు జాతీయ రహదారి అండర్ పాస్ వద్ద భారీ వాహనాలు తిరిగేందుకు వీలుగా బుధవారం తహసీల్దారు హరికృష్ణ దగ్గరుండి మరీ రోడ్డు పనులు చేయించారు. మలుపులో పెళ్లకూరు గ్రామానికి చెందిన చంద్రశేఖర్‌రెడ్డికి చెందిన 24 అంకణాల భూమిలో చుట్టూ పిల్లర్లు వేయడంతో భారీ వాహనాలు తిరగడం కష్టంగా మారింది. ఆయనకు రెవెన్యూ అధికారులు రూ.12 లక్షలు పరిహారం చెల్లించేందుకు సిద్ధమైనా యజమాని విముఖత వ్యక్తం చేసి కోర్టుకు వెళ్లారు. రెవెన్యూ అధికారులు కోర్టు ద్వారా పరిహారం ఆయన ఖాతాలో వేసి మలుపులో వెడల్పుగా తారురోడ్డు వేశారు.

విద్యార్థులకు బహుమతుల అందజేస్తున్న పాఠశాల ప్రతినిధులు

చిట్టి చేతులు గీసిన చిత్రాలు భళా

గూడూరు పట్టణం, న్యూస్‌టుడే: గూడూరు రెండో పట్టణం సాయి ఉపాధ్యాయ నగర్‌లో ఉన్న జీవీఎస్ శంకరయ్య మెమోరియల్ ఇంగ్లీష్ మీడియం స్కూల్‌లో ఈనాడు-ఈటీవీ ఆధ్వర్యంలో ప్రతిభా పాటవ పోటీలను బుధవారం నిర్వహించారు. 'మీకు ఇష్టమైన పండుగ' అనే అంశంపై చిత్రలేఖనం పోటీలు 7,8,9,10వ తరగతుల విద్యార్థులకు జరిగాయి. ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులను ఎ.జీవన్‌కుమార్, ఎన్.జ్యోత్స్న, బి.కమలాకర్ గెలుపొందారు. కరస్పాండెంట్ జి.వి.పవన్ బహుమతులు అందజేశారు.

యూరియా పంపిణీ

బాలాయపల్లి, న్యూస్‌టుడే: బాలాయపల్లి, భైరవరం పీఏసీఎస్‌లలో బుధవారం రైతులకు యూరియా పంపిణీని ప్రారంభించారు. సొసైటీ ఛైర్మన్లు రాయి సత్యనారాయణ, దాసరి ప్రభాకర్ నాయుడు, తెదేపా సీనియర్ నేతలు రాయి మస్తానయ్య నాయుడు, దాసరి రాజగోపాల్ నాయుడు పాల్గొన్నారు.

నేడు మండల సర్వసభ్య సమావేశం

దొరవారిసత్రం: మండల పరిషత్ సమావేశ మందిరంలో గురువారం ఉదయం 10.30 గంటలకు ఎంపీపీ దువ్వూరు సుజాతమ్మ అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం జరుగుతుందని ఎంపీడీవో గోవర్ధన్ తెలిపారు. మండల స్థాయి అధికారులు ఎంపీటీసీలు, సర్పంచులు ప్రజా ప్రతినిధులు హాజరు కావాలన్నారు.

ప్రత్యేక ఆధార్ శిబిరాలు

దొరవారిసత్రం, న్యూస్‌టుడే: మండలంలోని పలు సచివాలయాల్లో 10 నుంచి 15 వరకు ఎస్టీలకు ప్రత్యేకంగా ఆధార్ క్యాంపులు నిర్వహించి అవసరమైన సేవలు అందించనున్నట్లు ఎంపీడీవో గోవర్ధన్ ఒక ప్రకటనలో తెలిపారు. 10న ఏకొల్లు, 11న నెలబల్లి, 12న తనయాలి, 13న కొత్తపల్లి, 14, 15న తల్లంపాడు సచివాలయాల్లో ఎస్టీలకు ప్రత్యేకంగా జరిగే ఆధార్ క్యాంపులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

శ్మశాన దారి ఆక్రమించారని నిరసన

గూడూరు పట్టణం, న్యూస్‌టుడే: చిల్లకూరు మండలం నాంచారంపేట గ్రామ ఎస్సీ కాలనీ వద్ద ఉన్న శ్మశానానికి వెళ్లే దారిని ఓ రియల్ఎస్టేట్ సంస్థ ఆక్రమించి దారి లేకుండా మూసివేసిందని స్థానికుడు వెంకటేశ్వర్లు తెలిపారు. పట్టణంలోని సబ్ కలెక్టర్ కార్యాలయం వద్ద బుధవారం నిరసన వ్యక్తం చేశారు. వారు మాట్లాడుతూ శ్మశానానికి వెంటనే దారి ఏర్పాటు చేసేలా అధికారులు కృషి చేయాలని తెలియజేశారు.



గూడూరు పట్టణం: భీమలింగేశ్వరస్వామి

నాయుడుపేట: అగ్నిలింగం అలంకారంలో

వైభవంగా కార్తిక పౌర్ణమి

కార్తిక పౌర్ణమిని పురస్కరించుకొని గూడూరు, సూళ్లూరుపేట, నాయుడుపేట, వెంకటగిరిలోని శైవ క్షేత్రాలు తెల్లవారుజాము నుంచే కిటకిటలాడాయి. మహిళలు కార్తీక దీపాలు వెలిగించి మొక్కులు తీర్చుకున్నారు. – న్యూస్‌టుడే బృందం

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

సూళ్ళూరుపేట బ్రాంచ్

పొట్టి శ్రీరాములు వీధి, సూళ్ళూరుపేట, తిరుపతి జిల్లా-524121, ఫోన్: 08623-242944

స్వాధీనత ప్రకటన (స్థిరాస్తి కొరకు)

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్ 8(1) క్రింద

సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 ప్రకారం (యాక్ట్ నెం. 54 ఆఫ్ 2002) మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్ ఫోర్స్ మెంట్) రూల్స్, 2002లోని రూల్ 3 తో చదివే సదరు సెక్షన్ 13(2) ప్రకారం సంక్రమించిన అధికారాలను వినియోగించుకుంటూ యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వారి అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారు

ఋణగ్రహీత/తనఖాదారు: శ్రీమతి పటాలం ఈశ్వరమ్మ, తండ్రి: పి.సుబ్రమణ్యం, డి.నెం.3, APSWR స్కూల్ ఎదురుగా, అదేపూర్, నంపాలూరు, కడప జిల్లా-516150
హామీదారు: శ్రీ పటాలం చలపతి, తండ్రి: పి.సుబ్రమణ్యం డి.నెం. 5/165, గండ్ల వీధి, సూళ్ళూరుపేట, తిరుపతి జిల్లా-524121

వార్లను బకాయి సొమ్ము రూ.19,14,419.93 పై. (అక్షరాలా పంతొమ్మిది లక్షల పద్నాలుగు వేల నాలుగు వందల పంతొమ్మిది రూపాయల తొంభై మూడు పైసలు మాత్రమే) నోటీసు అందిన తేది నుండి 60 రోజులలోగా చెల్లించవలసినదిగా వారిని కోరుతూ తేది.30-04-2025న డిమాండ్ నోటీసును జారీ చేసినారు.

ఋణగ్రహీత సదరు ఋణాన్ని తిరిగి చెల్లించుటలో విఫలమైనారు. కావున ఋణగ్రహీత మరియు సాధారణ ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా సదరు రూల్ 8 తో చదివే సదరు చట్టం లోని సెక్షన్ 13 యొక్క సబ్-సెక్షన్ (4) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగిస్తూ ఈ దిగువ సంతకందారు బ్యాంకునకు తనఖా ఉంచిన దిగువ వివరించిన ఆస్తిని తేది.01-11-2025 న స్వాధీనం చేసుకున్నారు.

సదరు చట్టం యొక్క సెక్షన్ 13 యొక్క సబ్-సెక్షన్ (8) నిబంధనలు ప్రకారం ఋణగ్రహీతలు తమ తనఖా ఆస్తిని విడిపించుకోవడానికి ఉన్న కాలవ్యవధిని వినియోగించడమునకై శ్రద్ధ వహించవలెను.

సాధారణ ప్రజానీకానికి ముఖ్యముగా ఋణగ్రహీతను ఇందుమూలముగా హెచ్చరించునది ఏమనగా సదరు ఆస్తితో ఎవ్వరు ఎట్టి లావాదేవీలు జరుపరాదు. సదరు ఆస్తికి సంబంధించిన ఎట్టి లావాదేవీలైనను చెల్లించవలసిన బకాయిలు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వారి ఛార్జికి లోబడి ఉంటాయి, ఇందుమూలముగా ప్రత్యేకంగా ఋణగ్రహీత మరియు సాధారణ ప్రజానీకానికి హెచ్చరించడమైనది.

స్థిరాస్తి వివరములు

తిరుపతి జిల్లా, గుడూరు రిజిస్ట్రేషన్ సబ్ జిల్లా పరిధి, సుల్లూరుపేట రెవెన్యూ మండలం, కుదిరి చెరూరు నరసింహుని గుంట గ్రామ పంచాయతీ, దేగలపాలెం గ్రామం, ఆర్యభట్ట నగర్‌లో గల ప్లాట్ నం.356ఎలో ఉన్న 131.66 చదరపు గజాల స్థలం మరియు ఆర్‌సిసి గృహం యొక్క ఆర్‌సిసి నివాస భవనం, ఇది పట్టా నం.155, మెట్ట భూమి సర్వే నం.123/1లో పత్రం ద్వారా కవర్ చేయబడిన మొత్తం 8-26 సెంట్ల విస్తీర్ణం నుండి 3.41 సెంట్లు లేదా 1.364 హెక్టార్ల విస్తీర్ణంలో ఉంది. హద్దులు: తూర్పు: ప్లాట్ 357ఎ యొక్క ఖాళీ స్థలం, దక్షిణం: ప్లాట్ నెం.356 యొక్క ఖాళీ స్థలం, పడమర: 25 అడుగుల వెడల్పు లేఅవుట్ రోడ్డు, ఉత్తరం: ప్లాట్ నెం.354 యొక్క ఖాళీ స్థలం. స్థలమునకు కొలతలు: తూర్పు వైపు: ఉ-ద: 30 అడుగులు లేదా 9.144 మీటర్లు, దక్షిణం వైపు: తూ-ప: 39 అడుగులు లేదా 11.887 మీటర్లు, పడమర వైపు: ఉ-ద: 30 అడుగులు లేదా 9.144 మీటర్లు, ఉత్తరం వైపు: తూ-ప: 40 అడుగులు లేదా 12.192 మీటర్లు. ఖాళీ స్థలం విస్తీర్ణం 1185 చదరపు అడుగులు లేదా 131.66 చదరపు గజాలు లేదా 110.073 చదరపు మీటర్లు లేదా 16 అంకణాలు మరియు 33 చదరపు అడుగులు, ఇందులో 1083 చదరపు అడుగులు లేదా 100.599 చదరపు మీటర్ల ఆర్‌సిసి ఇల్లు, అన్ని అమరికలతో సహా. ఈ ఆర్‌సిసి ఇంటిని కెసిఎన్ గుంట గ్రామ పంచాయతీ ఆమోదించింది.

తేది: 01-11-2025, స్థలం: సూళ్ళూరుపేట సం/- అధీకృత అధికారి, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

హ్యాండ్‌బాల్‌లో చిచ్చర పిడుగులు

❖ విసిరితే లక్ష్యం చేరాల్సిందే ❖ రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక

నాయుడుపేట పట్టణం, గూడూరు పట్టణం: న్యూస్‌టుడే: అంతా నిరుపేదల పిల్లలు చదువు, క్రీడల్లో సత్తా చాటుతున్నారు. లక్ష్య సాధన దిశగా అడుగులు వేస్తున్నారు. హ్యాండ్‌బాల్ రాష్ట్రస్థాయిలో జిల్లా జట్టు తరపున ఆడనున్నారు. క్రీడల్లోనూ మెళకువలు పాటించి రాణిస్తున్నారు.

నాయకత్వ లక్షణాలు పుష్కలం

నన్నూరు పూర్ణప్రగతి

నాయుడుపేట బిరదవాడ వద్దనున్న అంబేడ్కర్ బాలికల గురుకులం పదో తరగతి విద్యార్థిని నన్నూరు పూర్ణప్రగతిలో నాయకత్వ లక్షణాలు పుష్కలం. హ్యాండ్‌బాల్, వాలీబాల్, బాల్‌బ్యాడ్మింటన్, త్రోబాల్‌లో ప్రతిభ చూపుతోంది. తాజాగా జిల్లా హ్యాండ్‌బాల్ జట్టుకు ఎంపికైంది. రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొననుంది. తోటి క్రీడాకారులను కలుపుకొని ప్రోత్సహిస్తూ గెలుపు కోసం కృషి చేస్తోంది.

ఢీకొడుతుంది

పి.తనుశ్రీ

గురుకులంలో 9వ తరగతి విద్యార్థిని పి.తనుశ్రీ స్వగ్రామం చిట్టమూరు మండలం గునపాటిపాళెం. గురుకులంలో చదువుతూ క్రీడల్లో సత్తా చాటుతోంది. రగ్బీలో అవతలి వాళ్లను బోల్తా కొట్టించి మరీ దూసుకెళ్తుంది. ఆమె హ్యాండ్‌బాల్ జిల్లా జట్టుకు ఎంపికైంది. రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొననుంది.

ఆల్‌రౌండ్ ప్రతిభ

పి.భావన

బిరదవాడ గురుకులం పదో తరగతి విద్యార్థిని భావన అన్ని క్రీడల్లోనూ ప్రతిభ చూపుతోంది. చిట్టమూరు మండలం ఈశ్వరవాకకు చెందిన తల్లిదండ్రులు నిరుపేదలు. మండల, జిల్లా స్థాయిలో పరుగు పందెం, లాంగ్‌జంప్ క్రీడల్లోనూ రాణిస్తోంది. తాజాగా జిల్లా స్థాయి పోటీల్లో పాల్గొననుంది.

ఆటలో దిగితే

దేవళ్ల అనిత

గూడూరు మండలం చెన్నూరు జడ్పీ బాలికల పాఠశాల్లో 9వ తరగతి చదువుతున్న దేవళ్ల అనిత హ్యాండ్‌బాల్‌లో సత్తా చాటుతోంది. ఆటలోకి దిగితే అవతలి క్రీడాకారులను ముప్పుతిప్పలు పెడుతూ గోల్ చేస్తుంది. అండర్- 17 జిల్లా జట్టుకు ఎంపికై రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొననుంది.

పరుగుల రాణి పల్లవి

పల్లవి

చెన్నూరు జడ్పీ బాలికల ఉన్నత పాఠశాల్లో 9వ తరగతి విద్యార్థిని పల్లవి హ్యాండ్‌బాల్‌తో పాటుగా వాలీబాల్, పరుగు పోటీలు, లాంగ్‌జంప్ ఇతర క్రీడల్లోనూ ప్రతిభ చూపుతోంది. హ్యాండ్‌బాల్‌లో జిల్లా జట్టుకు ఎంపికైంది. విద్యార్థినులకు వ్యాయామ ఉపాధ్యాయినులు సుబ్బమ్మ, విజయలక్ష్మి తగిన రీతిలో తర్ఫీదు ఇవ్వడంతో రాణిస్తోంది.

చిగురుపాడులో మళ్లీ ఇసుక అక్రమ తవ్వకాలు

వీధుల్లో తిరుగుతున్న ఇసుక ట్రాక్టర్

నాయుడుపేట, న్యూస్‌టుడే: మండలంలో చిగురుపాడు సమీపంలో స్వర్ణముఖి నదిలో వరద తగ్గుముఖం పట్టడంతో మళ్లీ ఇసుకాసురులు అక్రమ ఇసుక తవ్వకాలకు తెరలేపారు. స్వర్ణముఖి నది పొర్లుకట్టలకు నాలుగు ప్రాంతాల్లో గాడులు తీసి కంకర మిక్సర్ ప్లాంట్లకు ఇసుక తరలిస్తున్నారు. ఆగ్రహించిన స్థానికులు ఆర్డీవో, ఎస్పీ, తహసీల్దారుకు ఫిర్యాదులు చేశారు. అధికారులు వైపు నుంచి స్పందన లేకపోవడంతో మాఫియాదారులు రెండు రోజులుగా ఇసుక కంకర మిక్సర్ ప్లాంట్లుకు తరలించడంతో గ్రామంలో ఇసుక తరలింపు వివాదాస్పదంగా మారింది.

అంగన్‌వాడీ కార్యకర్తలు, వర్కర్ల ఎంపికలు

సూళ్లూరుపేట గ్రామీణం, న్యూస్‌టుడే: సూళ్లూరుపేట ఐసీడీఎస్ ప్రాజెక్టు పరిధిలో పలు ప్రాంతాల్లో ఖాళీగా ఉన్న అంగన్‌వాడీ కార్యకర్తలు, వర్కర్ల నియామకానికి ఎంపికలు నిర్వహించారు. బుధవారం పట్టణంలోని ఆర్డీవో కార్యాలయంలో ఆర్డీవో కిరణ్మయి, పీడీ వసంతబాయి అభ్యర్థులకు ఇంటర్వ్యూలు చేశారు. డిప్యూటీ డీఎంహెచ్‌వో శ్రీనివాసులురెడ్డి, సీడీపీవో జ్యోతికిరణ్ పాల్గొన్నారు.

లారీ బోల్తా

చిల్లకూరు, న్యూస్‌టుడే: మండలంలోని బూదనం సమీపాన జాతీయ రహదారిపై బుధవారం తెల్లవారుజామున లారీ బోల్తా కొట్టింది. రాజస్థాన్ నుంచి చెన్నైకి గాజు గ్లాసులలోడుతో వెళ్తోంది. ఇక్కడకు రాగానే డ్రైవర్ నిద్రమత్తులో వాహనాన్ని అదుపు చేయలేక పోవడంతో ప్రమాదం చోటుచేసుకుంది. రహదారి పక్కనున్న విద్యుత్తు స్తంభాలను ఢీకొట్టింది. చోదకుడు స్వల్ప గాయాలతో బయటపడటంతో పెనుప్రమాదం తప్పింది.

మరో ఏడు స్టార్టర్ల చోరీ

పెళ్లకూరు: అక్కగారిపేట గ్రామంలో రైతుల వ్యవసాయ పొలాల్లోని పంపుసెట్ల ఏడు స్టార్టర్లు గురువారం గుర్తు తెలియని వ్యక్తులు చోరీ చేశారు. స్టార్టర్లు, పంపుసెట్లను పగలకొట్టి లోపలి భాగంలో ఉన్న రాగి తీగలు కత్తిరించి తీసుకెళ్లారు. గత రెండు రోజులుగా వరుస దొంగతనాలు చోటుచేసుకుంటున్నాయి.

డీఎస్పీ విచారణ

కోట, న్యూస్‌టుడే: నెల్లూరుకు చెందిన మహిళను కోట వాసి విష్ణువు నారాయణ అనే చిల్లర దుకాణ వ్యాపారి కులం పేరుతో దూషించారనే ఫిర్యాదుతో కేసు నమోదు కావడంతో బుధవారం డీఎస్పీ గీతాకుమారి విచారణ జరిపారు. వివరాల మేరకు నెల్లూరుకు చెందిన మహిళకు కోట వాసి విష్ణునారాయణ బాకీ ఉన్నాడని, అడిగేందుకు వెళ్లగా కులం పేరుతో దూషించారు. ఆమె ఫిర్యాదులో పేర్కొన్నారు. కాగా విష్ణునారాయణ కూడా మహిళపై ఫిర్యాదు చేశారు. ఫిర్యాదులను సమగ్రంగా విచారించి కేసులు నమోదు చేసినట్లుగా ఎస్సై పవన్‌కుమార్ తెలిపారు.

19 సవర్ల బంగారం అపహరణ

గూడూరు పట్టణం: మిట్టపాలెంలోని ఓ ఇంట్లో గుర్తు తెలియని వ్యక్తులు ప్రవేశించి 19 సవర్ల బంగారం అపహరించిన ఘటన మంగళవారం వెలుగుచూసింది. సీఐ శ్రీనివాస్ వివరాల మేరకు పట్టణంలోని మిట్టపాలెంకి చెందిన మల్లికార్జున్, శారదమ్మలు ప్రభుత్వ ఉపాధ్యాయులుగా విధులు పనిచేస్తున్నారు. మంగళవారం ఇంటికి తాళం వేసి ఇద్దరూ పాఠశాలకు వెళ్లారు. సాయంత్రం ఇంటికి తిరిగి వచ్చేసరికి గేటుకి తాళం వెరొకటి వేసి ఉండడాన్ని గుర్తించి ఇంట్లో పరిశీలించారు. బీరువాలోని 19 సవర్ల బంగారు కనిపించకపోవడంతో దొంగతనం జరిగిందని గుర్తించి బుధవారం ఒకటో పట్టణ పోలీసులకు ఫిర్యాదు చేశారు.

SBI భారతీయ స్టేట్ బ్యాంక్

గూడూరు మెయిన్ బ్రాంచ్-00843 గూడూరు, తిరుపతి జిల్లా.

అధీకృత అధికారి: పి.ఎస్.రాజు, మొబైల్: 9440072599, బ్రాంచ్ ఈ-మెయిల్ ఐడి: sbi.00843@sbi.co.in

స్వాధీనం చేసుకున్న బస్సులు యొక్క ఇ-వేలం బహిరంగ ప్రకటన

ఈ దిగువ ఉదహరించిన ఖాతాదారుడు మా బ్యాంక్ నుండి వాహనములు కొనుగోలు నిమిత్తం లోను సౌకర్యంను పొంది వున్నారు. బ్యాంకునకు చెల్లించవలసిన వాయిదాలను సక్రముగా చెల్లించనందున బ్యాంకు వారు వాహనములను స్వాధీనము చేసుకొని "యధాతధ స్థితిలో" ఈ వేలం ద్వారా తేది.15.11.2025న అమ్ముటకు నిర్ణయించినారు. వాహనముల లోను తాలూకా అసలు బకాయి సొమ్ము మరియు ఇతర ఖర్చులు రాబట్టుకొనుటకై ఈ క్రింది తెలిపిన వాహనములను ఇ-వేలమునకు బిడ్స్ ఆహ్వానించడమైనది.

ఋణగ్రహీత పేరు / చిరునామా & ఖాతా నెం.	బస్సుల నెం./ రిజిస్ట్రేషన్ నెం./ మోడల్ వివరాలు	రిజర్వు ధర / ధరావతు / బిడ్ పెంపుదల	ఈ-వేలం తేది&సమయం
శ్రీమతి గంపల రాజేశ్వరి, అరుంధతీవాడ, సౌత్ అములూరు, టి.పి. గూడూరు, మాతమ్మ టెంపుల్ దగ్గర, ఎస్‌పిఎస్ఆర్ నెల్లూరు జిల్లా. ఖాతా నెం.లు: 1)41356452833 2)41490393006	1) TATA MOTORS LTD / LPO 1618/57 5L AP39 UK 2777 / 2022	రూ.13,77,000/- + 18% GST ధరావత్తు రూ.1,37,700/- బిడ్ పెంపుదల రూ.10,000/-	తేది. 15.11.2025 మ.12.00 గంటల నుండి మ.1.00 గంటల వరకు
	2) VE COMMERCIAL VEHICLES LTD, EICHER 6016N CWC AP39 UK 9996/2022	రూ.13,77,000/- + 18% GST ధరావత్తు రూ.1,37,700/- బిడ్ పెంపుదల రూ.10,000/-	

నియమ నిబంధనలు : 1) వాహనములు రిజర్వు ధర కంటే తక్కువకు విక్రయించబడవు. 2) గెలుపొందిన బిడ్డరు అమ్మకం మొత్తంలో 15% శాతాన్ని వెంటనే డిపాజిట్ చేయవలెను మరియు మిగిలిన 75% మొత్తాన్ని విక్రయ తేదీ నుండి 7 రోజులలోగా చెల్లించవలెను. ఆసక్తి గల బిడ్డర్లు బిడ్స్‌ను తేది.14.11.2025 లోగా సమర్పించవలెను. 3) వేలంను రద్దు చేయుటకు లేదా వాయిదా వేయుటకు బ్యాంకుకు హక్కు కలదు. 4) గెలుపొందిన బిడ్డరు వాహనముల రిజిస్ట్రేషన్ చేసుకోవలెను. వాహనాలను గెలుపొందిన బిడ్డరుకు మాత్రమే అప్పగించబడును మరియు గెలుపొందిన బిడ్డరు పేరున మాత్రమే పేరు మార్చబడును. 5) వాహనాల పార్కింగ్ యార్డ్ అద్దెను గెలుపొందిన బిడ్డరు తప్పనిసరిగా చెల్లించవలెను. 6) ఆసక్తి గల బిడ్డర్లు వేలం తేదికి మూడు రోజుల ముందుగా పైన తెలిపిన బ్రౌజర్‌లో https://ebkray.in/baankenet.com నందు లేదా URL: https: //ebkray.in/baankenet.com/eauction-psb/x-login నందు ఎవరికి వారే రిజిస్ట్రేషన్ లేదా నమోదు చేసుకొనవలెను. 7) ఆసక్తి గల బిడ్డర్లు పైన తెలిపిన వెబ్‌సైట్‌లోని "Buyer / Guide for Login & Registration" విభాగంలో అందించిన వీడియోలు/ఫోటోలను డౌన్‌లోడ్ చేసుకోని చూడవలసినదిగా సూచించడమైనది. 8) అమ్మకం యొక్క నియమ నిబంధనల కొరకు వెబ్‌సైట్‌లో ఇవ్వబడిన URL: https://ebkray.in లేదా baanknet.com నందు వేలం తేదిని పరిశీలించి, యస్‌బిఐ బ్యాంకు ఎంచుకుని, నియమ నిబంధనలు అనుమతించి పాల్గొనవలెను. 9) తదుపరి వివరముల కొరకు 1) పి.శరత్‌బాబు, అసిస్టెంట్ మేనేజర్: మొబైల్: 9676858616, 2) పి.రవీంద్ర రెడ్డి, రిసొల్యూషన్ ఏజెంట్: మొబైల్: 9948226336.

తేది: 05.11.2025, ప్రదేశం : గూడూరు మెయిన్ బ్రాంచ్ సం/- అధీకృత అధికారి, భారతీయ స్టేట్ బ్యాంక్

(c) eenadu

రామచంద్రాపురం: యోగుల పర్వతంపై కార్తికదీపాన్ని వెలిగిస్తున్న ప్రతాప్ స్వామీజీ

రామచంద్రాపురం: అర్ధనారీశ్వరుడు

వాకాడు శివాలయంలో జ్వాలా తోరణం

తిరుపతి: కపిలేశ్వరాలయంలో అన్నాభిషేకం అనంతరం నిమజ్జనోత్సవం

దీపాలు వెలిగించి మొక్కులు తీర్చుకుంటున్న భక్తులు

కార్తికం.. శివాత్మకం

కార్తిక పౌర్ణమిని పురస్కరించుకొని బుధవారం ఉమ్మడి చిత్తూరు జిల్లాలోని ఆలయాలు భక్తులతో పోటెత్తాయి. పలు ఆలయాల్లో శివలింగాలకు అన్నాభిషేకాలు నిర్వహించారు. పలు ప్రాంతాల్లో జ్వాలాతోరణం వెలిగించారు. తిరుపతి కపిలతీర్థంలో భక్తులు కోనేరు వద్ద దీపాలు వెలిగించి మొక్కులు తీర్చుకున్నారు. వడమాలపేట, రామచంద్రాపురం మండలాల సరిహద్దులోని యోగుల పర్వతంపై ప్రతాప్‌స్వామీజీ ఆరడుగుల దీపాన్ని వెలిగించారు. అల్పిశి పౌర్ణమి(తమిళ) సందర్భంగా కాణిపాకం శ్రీ వరసిద్ధి వినాయకస్వామి వారికి అన్నాభిషేకం వేడుకగా నిర్వహించారు. స్వామివారికి అలంకరించిన అన్నాన్ని పుష్కరిణిలో నిమజ్జనం చేశారు. - న్యూస్‌టుడే బృందం

చింత తీరేలా.. చెంతనే ఛార్జింగ్

- 26 ఉప కేంద్రాల్లో ఏర్పాటుకు చర్యలు
- జాతీయ రహదారుల పక్కనే ఉండేలా సన్నాహాలు

చిత్తూరు (మిట్టూరు), న్యూస్‌టుడే: ఎక్కువ దూరం ప్రయాణించాలంటే విద్యుత్తు వాహన చోదకులకు ఒకటే భయం. ఛార్జింగ్ అయిపోయి ఎప్పుడు వాహనాలు ఆగిపోతాయోనని ఆందోళన చెందుతుంటారు. ఎందుకంటే వాహనాల వినియోగం పెరిగినంతగా ఛార్జింగ్ కేంద్రాలు అందుబాటులో లేకపోవడమే అందుకు కారణం. ఈ చింత తీర్చేందుకు చెంతనే కేంద్రాలు ఉండేలా ఏపీఎస్పీడీసీఎల్ ముమ్మర కసరత్తు చేస్తోంది. తొలుత జాతీయ రహదారి పక్కన ఉన్న విద్యుత్తు ఉప-కేంద్రాల్లో ఏర్పాటుకు అధికారులు సన్నాహాలు చేస్తున్నారు.

విద్యుత్తు వాహనాల వినియోగం రోజురోజుకు పెరుగుతోంది. కాలుష్య నియంత్రణకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎలక్ట్రిక్ వాహన(ఈవీ) వినియోగాన్ని ప్రోత్సహిస్తున్నాయి. పెరుగుతున్న ఇంధన ధరలకు భయపడి వినియోగదారులు సైతం ఈవీల కొనుగోలువైపే ఆసక్తి కనబరుస్తున్నారు. ఈవీ ఫాస్ట్ ఛార్జింగ్ కేంద్రాలకు సైతం డిమాండ్ పెరుగుతోంది. ఎక్కువ సంఖ్యలో ఈవీ ఛార్జింగ్ స్టేషన్లు ఏర్పాటుకు కేంద్ర పవర్ కార్పొరేషన్, ఏపీఎస్పీడీసీఎల్ డిస్కం చర్యలు చేపట్టింది.



ఉమ్మడి జిల్లాలో ఇలా..

ప్రస్తుతం ఉన్న ఈవీ ఛార్జింగ్ కేంద్రాలు: 79

అదనంగా ప్రతిపాదిస్తున్నవి: 59

ముమ్మర కసరత్తు ఇలా..

ప్రస్తుతం చిత్తూరు జిల్లాలో 32, తిరుపతి జిల్లాలో 47 ఎలక్ట్రికల్ వాహనాల ఛార్జింగ్ కేంద్రాలున్నాయి. మరిన్ని ఛార్జింగ్ కేంద్రాలు అందుబాటులోకి తెచ్చేందుకు విద్యుత్తు సంస్థ అధికారులు తొలుత చిత్తూరు జిల్లాలో జాతీయ రహదారులు పక్కన ఉన్న 26 ఉప-కేంద్రాల్లో ఏర్పాటుకు గుర్తించారు. వివరాలను ఉన్నతాధికారులకు నివేదించారు.

త్వరలో ప్రభుత్వ కార్యాలయాల్లోనూ..

ఈ ప్రక్రియ పూర్తి కాగానే రహదారులు, జాతీయ రహదారుల పక్కన ఉన్న ప్రభుత్వ కార్యాలయాలు, ప్రభుత్వ స్థలాల్లో ఛార్జింగ్ కేంద్రాలు ఏర్పాటు అంశాన్ని పరిశీలిస్తున్నామని ఎస్పీడీసీఎల్ డైరెక్టర్ అయూబ్‌ఖాన్ పేర్కొన్నారు. మంగళవారం ఆయన చిత్తూరు, బంగారుపాళ్యం తదితర ప్రాంతాల్లో ఛార్జింగ్ స్టేషన్ల పనితీరు, విద్యుత్తు వాడకం తదితర అంశాలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఛార్జింగ్ కేంద్రాల ఏర్పాటు దరఖాస్తుదారులకు వీలైనంత త్వరగా విద్యుత్తు కనెక్షన్లు మంజూరు చేస్తున్నామన్నారు.

ముద్ర పడితేనే ముద్ద..!

జిల్లాలో 73,016 మంది కార్డుదారులు ఈ-కేవైసీకి దూరం

తిరుపతి (రెవెన్యూ), న్యూస్‌టుడే: రేషన్‌కార్డుదారులు నిత్యావసర సరకులు చౌకదుకాణాల ద్వారా పొందడానికి ఈ-కేవైసీ చేయించుకోవాలి. కార్డులో ఎంతమంది ఉంటే అందరూ వేలిముద్ర వేయాలి. ఈ విషయాన్ని రేషన్ డీలర్లు ఎంతగా ప్రచారం చేసినా వినియోగదారులు పట్టించుకోవడం లేదు. వేలిముద్ర వేస్తేనే ఐదు వేళ్ల లోపలికి వెళ్లే పరిస్థితి నెలకొంది.

రేషన్ పొందకుండా 8-12% మంది

ప్రతినెల 8 నుంచి 12 శాతం కార్డుదారులు రేషన్ సరకులు తీసుకోవడం లేదని గణాంకాలు చెబుతున్నాయి. ప్రభుత్వం సంక్షేమ పథకాల కోసం రేషన్‌కార్డులు పొంది సరకులు తీసుకోని వారు, డీలర్లు సక్రమంగా సరకులు ఇవ్వక తీసుకోలేని లబ్ధిదారులు, బోగస్ రేషన్‌కార్డులు, స్థానికేతరులు ఉన్నట్లు గుర్తించారు.

ఐదేళ్లకోసారి నవీకరణ

ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలుకు రేషన్‌కార్డు కొలమానం. ఐదేళ్లకోసారి కేంద్ర ప్రభుత్వ సూచనల మేరకు అందులో వివరాలు నవీకరించాల్సి ఉంటుంది. చిన్నపిల్లలను చేర్చడం, చనిపోయినవారి పేర్లు తొలగించడం చేయాలి. అప్పుడే పథకాలకు ఎంత మంది అర్హులనే విషయాలు తెలుస్తాయి. ఇళ్ల స్థలాలు, పింఛన్లు మంజూరు కావాలంటే రేషన్‌కార్డే ప్రధానం. ఇటీవల చేపట్టిన ఈ-కేవైసీ కార్యక్రమంలో జిల్లాలో 73,016 మంది వేలిముద్ర వేయకపోవడంతో వీరు రేషన్ బియ్యానికి నోచుకోలేదు.

ఈ-కేవైసీ నమోదు చేసుకుంటున్న కార్డుదారుడు (పాతచిత్రం)

చర్యలు తీసుకుంటాం

జిల్లాలో ఇప్పటి వరకు ఈ-కేవైసీ కాని లబ్ధిదారులు వెంటనే చేసుకోవాలి. కార్డులో ఉన్న ప్రతి ఒక్కరికి ఈ-కేవైసీ తప్పనిసరి. ఈ ప్రక్రియను పూర్తి చేయడానికి వెంటనే చర్యలు తీసుకుంటాం.

- శేషాచలం రాజు, డీఎస్వో తిరుపతి

జిల్లా గణాంకాలిలా..	
రేషన్‌కార్డులు	5,87,001
లబ్ధిదారులు	16,91,724
ఈ-కేవైసీ పూర్తయినవారు	16,18,708
అసంపూర్తి	73,016

మహిళా వర్సిటీ స్టాండింగ్ కౌన్సిల్‌గా శాంతిశ్రీ

తిరుపతి (మహిళా వర్సిటీ), న్యూస్‌టుడే: శ్రీపద్మావతి మహిళా వర్సిటీ స్టాండింగ్ కౌన్సిల్‌గా న్యాయవాది వల్లభనేని శాంతిశ్రీ నియమితులయ్యారు. ఈ మేరకు బుధవారం రాష్ట్ర ప్రభుత్వ చట్టపరమైన, శాసన వ్యవహారాలు, న్యాయ కార్యదర్శి గొట్టపు ప్రతిభాదేవి ఉత్తర్వులు జారీ చేశారు. వర్సిటీకి సంబంధించిన న్యాయ వ్యవహారాలకు హైకోర్టులో ఆమె ప్రాతినిధ్యం వహించనున్నారు.

'శ్రవణం'లో మెరుగైన శిక్షణ ఇవ్వాలి

తిరుపతి(తితిదే), న్యూస్‌టుడే: శ్రవణంలోని విద్యార్థులకు ప్రత్యేక ఆధునిక పద్ధతుల ద్వారా శిక్షణ ఇవ్వాలని తితిదే ఈవో అనిల్‌కుమార్ సింఘాల్ అన్నారు. బుధవారం ఈవో తితిదే పాలకమండలి సభ్యుడు భానుప్రకాష్‌రెడ్డితో కలిసి స్థానిక పాత ప్రసూతి ఆసుపత్రి ఆవరణలో నడుస్తున్న శ్రీవెంకటేశ్వర శ్రవణం ప్రాజెక్టు కేంద్రాన్ని సందర్శించారు. పిల్లల తల్లులతో ఈవో మాట్లాడారు.

తొమ్మిది మంది స్మగ్లర్ల అరెస్టు

తిరుపతి(మంగళం): ఏపీ టాస్క్‌ఫోర్స్ బలగాలు శ్రీకాళహస్తి అటవీ పరిధిలో బుధవారం దాడులు నిర్వహించాయి. రాగిగుంట సెక్షన్, తీర్థాలపాలకోన సమీపంలో ఎర్రచందనం తరలిస్తున్న తొమ్మిది మందిని అరెస్టు చేసి, 20 ఎర్రచందనం దుంగలు స్వాధీనం చేసుకున్నారు. నిందితుల్లో ఇద్దరు తిరుపతి జిల్లా, ఏడుగురు తమిళనాడు వాసులుగా గుర్తించారు.

EENADU Classifieds

HEALTH & CARE

PAEDIATRIC

శ్రీవిష్ణు చిన్నపిల్లల హాస్పిటల్: డా॥ కె.కీర్తన (M.D., Pediatrics, SVMC & Ex. Senior Resident RUIA, Fellow in Neonatology) పురిటి బిడ్డలు & చిన్నపిల్లల వైద్యనిపుణులు, 24X7 ఎమర్జెన్సీ కేసులు చూడబడును. మనోహరి హాస్పిటల్ ప్రక్కన, రెడ్డి & రెడ్డి కాలనీ, తిరుపతి ✆ 63035 53359.

REAL ESTATE

PLOT FOR SALE

GENERAL

INVESTMENT PLOTS/ Farm House Plots/ Villa Plots for Sale: Lucky Ventures (India's No-1 Real Estate Company). ✆ 91145 61456.

తిరుపతి- చంద్రగిరి టౌన్‌లో మెయిన్‌రోడ్డుకు అనుకొని హౌస్ - విల్లా - హోమ్‌స్టే & అపార్ట్‌మెంట్ కట్టుకునే TUDA అప్రూవల్ కొత్త వెంచర్‌లో కమర్షియల్ - రెసిడెన్షియల్ - ఇన్వెస్ట్‌మెంట్ కొరకు 100% వాస్తు Plots అమ్మబడును. సంప్ర 9505502346.

JOBS

WANTED: Immediately High School English and Social for a Reputed School in Mangalam, Tirupati. Cont: ✆ 81794 67247.

తిరుపతి, తిరుమల బైపాస్‌రోడ్డు, ప్రముఖ A/c రెస్టారెంట్‌లో అనుభవం గల స్టీవార్డ్స్, క్యాషియర్, రుబ్బింగ్ మాస్టర్, స్టాల్‌బాయ్ కావలెను. ✆ 87901 22006, 76038 68950.

EENADU THE WAY CLASSIFIEDS

B/W 5 లైన్ల ప్రకటన రూ. 470/- మాత్రమే

అన్ని రకాల బిజినెస్ వ్యవహారాలు

వివరాలకు...

80085 13290

మీ చిన్నారులకు పుట్టిన రోజు శుభాకాంక్షలు ఈనాడు ద్వారా తెలపండి

B/W: రూ. 600

Colour: రూ. 800

ప్రకటనలపై 5% GST వర్తించును

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్-లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

పత్రాలే పక్షులై



పచ్చని ఆకులు, శ్వేతవర్ణాల తామర పుష్పాలు, ఆకట్టుకునే గులాబీలతో తిరుపతి ఐసర్ విద్యార్థులు అందమైన పక్షుల నమూనాలు తీర్చిదిద్దారు. ప్రకృతి, పక్షుల పరిశోధన విభాగానికి చెందిన విద్యార్థులు ఇలా రంగురంగుల పుష్పాలు, ఆకులతో ఏర్పాటు చేసిన పలు నమూనాలను కళారూపంగా వివరించారు. వాటిని సామాజిక మాధ్యమాల్లో పంచుకుంటూ ప్రకృతి ప్రేమికుల మన్ననలు పొందుతున్నారు.

- న్యూస్‌టుడే, ఏర్పేడు

బ్రో.. ఆడేద్దామా..!

- ❖ జాతీయ స్థాయిలో ఐఐటీ విద్యార్థులకు క్రీడలు
- ❖ వేదికలుగా తిరుపతి, హైదరాబాద్, మద్రాస్ ఐఐటీలు



తిరుపతి ఐఐటీ

ఏర్పేడు, న్యూస్‌టుడే: నిత్యం పుస్తకాలతో కుస్తీపడుతూ సాంకేతిక పరిశోధనలపై దృష్టి సారించే ఐఐటీ విద్యార్థుల్లో మానసికోల్లాసం కలిగించేందుకు ఆటల పోటీలు నిర్వహించనున్నారు. ఇందుకు తిరుపతి, హైదరాబాద్, మద్రాస్ ఐఐటీలు సంయుక్త వేదికలు కానున్నాయి. ఈ నేపథ్యంలో దేశంలోని 23 ఐఐటీల విద్యార్థులకు క్రీడా పోటీలు నిర్వహించి.. వారిలోని ఛాంపియన్‌లను ప్రకటించనున్నారు.

ఒక్కో ఐఐటీ నుంచి 230 మంది క్రీడాకారులు బరిలోకి దిగనున్నారు. ఈ నేపథ్యంలో సుమారు ఐదు వేల మందితో క్రీడాపోటీలను వైభవంగా నిర్వహించేందుకు చర్యలు చేపట్టారు. ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా క్రీడలను విభజించి ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, తమిళనాడులోని ఐఐటీల్లో నిర్వహించేందుకు శ్రీకారం చుట్టారు. దీనిపై ఇప్పటికే అన్ని ఐఐటీలకు మార్గనిర్దేశకాలు జారీ చేశారు.

ఎప్పటి నుంచి అంటే..

డిసెంబర్ 14 నుంచి తొమ్మిది రోజులు.

ఎక్కడెక్కడ ఏయే క్రీడలు

- **తిరుపతి:** చెస్, వెయిట్ లిఫ్టింగ్, టెన్నిస్.
- **హైదరాబాద్:** మహిళలు, పురుషుల విభాగాల్లో అథ్లెటిక్, వాలీబాల్, పురుషుల విభాగంలో క్రికెట్, ఫుట్‌బాల్, హాకీ.
- **మద్రాస్:** మహిళలు, పురుషుల విభాగంలో బ్యాడ్మింటన్, బాస్కెట్‌బాల్, టేబుల్ టెన్నిస్.

'విశ్వనాథరెడ్డిని తొలగించే వరకు పోరాటం ఆగదు'

ఆందోళన చేస్తున్న విద్యార్థులు, సంఘాల నేతలు

తిరుపతి(ఎస్వీయూ): ఎస్వీయూలో విద్యార్థులపై ర్యాగింగ్‌కు పాల్పడిన సైకాలజీ ప్రొఫెసర్ విశ్వనాథరెడ్డిని తక్షణం ఉద్యోగం నుంచి తొలగించాలని విద్యార్థి సంఘాల నేతలు బుధవారం వర్సిటీ ప్రధాన ద్వారం వద్ద నిరసన చేపట్టారు. ముందుగా ఆవరణలో ర్యాగింగ్‌కు వ్యతిరేకంగా ర్యాలీ నిర్వహించారు. కొందరు విశ్వనాథరెడ్డిని కాపాడేందుకు యత్నిస్తున్నారని, ప్రశ్నించిన విద్యార్థి నేతలపై కేసులతో బెదిరించే యత్నాలు మానుకోవాలన్నారు.

విద్యామండలికి నివేదిక: విశ్వనాథరెడ్డిపై చర్యలు తీసుకునే అంశంలో వర్సిటీ పాలకపెద్దలు బుధవారం సమావేశమైనా ఎటువంటి నిర్ణయాన్ని ప్రకటించకనే వాయిదా వేశారు. ఏడుగురు విచారణ కమిటీలోని సభ్యులు సీల్డ్ కవర్లో నివేదిక సమర్పించగా.. అందులోని అంశాలపై పోలీసు అధికారులు, బాధిత విద్యార్థినుల తల్లిదండ్రులతో చర్చించారు. ఈ అంశాలను రాష్ట్ర ఉన్నత విద్యామండలికి సమాచారం అందించినట్లు చెబుతున్నారు.

అనారోగ్యంతో గుర్తుతెలియని మహిళ మృతి

తిరుమల, న్యూస్‌టుడే: తిరుమలలో అనారోగ్యానికి గురైన గుర్తుతెలియని మహిళ తిరుపతిలోని ప్రభుత్వ రుయా ఆసుపత్రిలో మృతిచెందినట్లు తిరుమల వన్‌టౌన్ పీఎస్ ఏఎస్ఐ మోహన్‌నాయుడు తెలిపారు. స్థానిక ప్రధాన కల్యాణకట్ట ఎదురుగా ఉన్న షెడ్డులో ఈనెల 2వ తేదీన ఎ.మంగ(40) మూర్ఛ వచ్చి పడిపోయింది. స్థానికులు అంబులెన్స్‌లో అశ్విని ఆసుపత్రికి తరలించగా గుండెపోటు వచ్చినట్లు గుర్తించి రుయా ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ ఆమె మృతిచెందింది.

ఎర్రచందనం పట్టివేత

భాకరాపేట, న్యూస్‌టుడే: ఎర్రచందనం స్మగ్లర్‌ను అరెస్ట్ చేసినట్లు అటవీశాఖాధికారి వెంకటరమణ తెలిపారు. ఉస్తికాయలపెంట బీటు పరిధిలోని యల్లమంద సర్కిల్ వద్ద వాహనాలను తనిఖీ చేస్తుండగా బుధవారం తెల్లవారుజామున ఓ కారు వేగంగా ఆపకుండా వెళ్లిందన్నారు. సిబ్బంది కారును వెంబడించగా పీలేరు రోడ్డు మార్గంలో కల్వర్టుకు ఢీకొని ఆగింది. కారులోని స్మగ్లర్లు పారిపోతుండగా తమిళనాడు రాష్ట్రం విల్లుపురం జిల్లాకు చెందిన రమణను అరెస్ట్ చేసినట్లు తెలిపారు. ఇతని నుంచి 5 ఎర్రచందనం దుంగలు, కారును స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు.

కానిస్టేబుల్ హత్య కేసులో నిందితుడు

గతేడాది ఫిబ్రవరి 6న కేవీపల్లి దగ్గర ఎర్రచందనం స్మగ్లింగ్ చేస్తుండగా టాస్క్‌ఫోర్స్ కానిస్టేబుల్ కారును ఆపడానికి ప్రయత్నించాడు. అతనిని కారుతో ఢీకొనడంతో చనిపోయాడు. అపుడు తప్పించుకుపోయిన స్మగ్లర్.. ఇప్పుడు పట్టుబడిన స్మగ్లర్ ఒకరే అని తమ ప్రాథమిక విచారణలో తెలిసినట్లు ఆయన తెలిపారు.

బంగారం చోరీ

తిరుపతి(నేరవిభాగం), న్యూస్‌టుడే: తలుపులు మూసిన ఇంట్లో 26 గ్రాముల బంగారు నగలు చోరీకి పాల్పడ్డారు. తిరుపతి తూర్పు ఎస్ఐ హేమాద్రి వివరాల మేరకు.. చిత్తూరు జిల్లా జీడీ నెల్లూరుకు చెందిన విశ్వనాథ్ తిరుపతి ఎస్‌బీఐ కాలనీలో కాపురం ఉంటున్నారు. విమానాశ్రయంలో ఇండిగో ఫ్లైట్స్‌కు టిక్కెట్లు ఇస్తుంటారు. తాత మరణవార్తతో ఇంటికి తాళం వేసి సోమవారం ఊరికి వెళ్లారు. అక్కడ కార్యక్రమాలు ముగించుకుని బుధవారం ఉదయం తిరుపతికి వచ్చారు. తెరిచి ఉన్న తలుపులను గమనించి ఇంట్లోకి వెళ్లి పరిశీలించారు. బీరువాలో ఉండాల్సిన 26 గ్రాముల బంగారు ఆభరణాలు కన్పించకపోవడంతో పోలీసులకు సమాచారం ఇచ్చారు. ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

రెండు కార్ల ఢీ: నలుగురికి గాయాలు

తిరుపతి(నేరవిభాగం), న్యూస్‌టుడే: పూతలపట్టు-నాయుడు పేట జాతీయ రహదారిలోని సి.మల్లవరం కూడలి వద్ద రెండు కార్లు ఢీ కొని నలుగురు గాయపడినట్లు రూరల్ సీఐ చిన్నగోవిందు తెలిపారు. తమిళనాడు రాష్ట్రం కల్లకుర్చి జిల్లాకు చెందిన కొందరు శ్రీనివాసమంగాపురం నుంచి చంద్రగిరి మీదుగా జాతీయ రహదారిలోకి ప్రవేశిస్తున్నారు. అదే సమయంలో చిత్తూరు నుంచి తిరుపతికి అతివేగంగా వస్తున్న కారు భక్తుల వాహనాన్ని ఢీకొంది. తమిళనాడుకు చెందిన రాజేంద్రన్, విగ్నేష్, విష్ణు, పళనియమ్మాల్ తీవ్రంగా గాయపడ్డారు. కేసు నమోదు చేసినట్లు సీఐ తెలిపారు.

రేషన్ దుకాణంలో విజిలెన్స్ తనిఖీలు

తిరుపతి(గ్రామీణం), న్యూస్‌టుడే: గొల్లపల్లి గ్రామంలోని రేషన్ డీలర్ ప్రభావతి నిర్వహిస్తున్న చౌకదుకాణాన్ని బుధవారం విజిలెన్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారి కరీముల్లా, సీఎస్‌డీటీ యుగంధర్ తనిఖీ చేశారు. గొల్లపల్లిలోని చౌక దుకాణం 19కి సంబంధించి ప్రజల నుంచి ఫిర్యాదులు అందాయని అధికారులు తెలిపారు. తనిఖీలు నిర్వహించగా బియ్యం 393 కేజీలు, చక్కెర 13 ప్యాకెట్లు నిల్వ కంటే తక్కువగా ఉన్నాయని చెప్పారు. సీఎస్‌డీటీ ఆధ్వర్యంలో స్టాకును వీఆర్వోకి స్వాధీనం చేశామని తెలిపారు.

ఎస్పీడీసీఎల్ పరిధిలో ఈవీ ఛార్జింగ్ స్టేషన్లు

తిరుపతి (నగరం), న్యూస్‌టుడే: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ఏపీఎస్పీడీసీఎల్ పరిధిలోని జాతీయ రహదారులకు ఈవీ ఛార్జింగ్ స్టేషన్లు ఏర్పాటు చేసే అంశాన్ని పరిశీలిస్తున్నట్లు ఆ సంస్థ సీఎండీ శివశంకర్ లోతేటి తెలిపారు. బుధవారం నగరంలోని డిస్కం కార్యాలయం నుంచి డైరెక్టర్లు ఆయూబ్‌ఖాన్, గురవయ్య, రామ్మోహన్‌తో కలిసి 9 జిల్లాల ఎస్ఈలతో ఆయన టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. డిస్కం పరిధిలోని జిల్లాలలో జాతీయ రహదారి పక్కన ఉన్న సబ్‌స్టేషన్ల ప్రాంగణంలో ఈవీ ఛార్జింగ్ స్టేషన్ల ఏర్పాటుకు అనువైన ప్రాంతాలను గుర్తించాలని ఎస్ఈలను ఆదేశించారు. ఒక్కో జిల్లాలో వంద మంది ఉద్యోగులను ఎంపిక చేసి వారి గృహాలకు ప్రయోగాత్మకంగా ప్రీపెయిడ్ స్మార్ట్ మీటర్లను అమర్చడం ద్వారా వాటి పనితీరు అధ్యయనం చేయాలని అధికారులకు సూచించారు.

బయో ఇన్‌పుట్స్ తయారీ కేంద్రం ప్రారంభం

రామచంద్రాపురం, న్యూస్‌టుడే: గొల్లపల్లి గ్రామంలో నాగమణి రైతుకు సంబంధించిన శ్రీనాగాలమ్మ బయో ఇన్‌పుట్స్ తయారీ కేంద్రాన్ని బుధవారం తెదేపా మండల అధ్యక్షుడు తిరుమలరెడ్డి ప్రారంభించారు.

తెలుగు వైద్యుడిని అభినందించిన సీఎం

ముఖ్యమంత్రి చంద్రబాబుతో డాక్టర్ కల్యాణ్

తిరుపతి(వైద్యవిభాగం), న్యూస్‌టుడే: లండన్ కిమ్స్ అండ్ గయ్స్ ఆసుపత్రి నెఫ్రాలజీ వైద్య విభాగాధిపతిగా సేవలందిస్తున్న తెలుగు వైద్యులు డాక్టర్ గుడారు కల్యాణ్‌ను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అభినందించారు. విదేశీ పర్యటనలో ఉన్న ముఖ్యమంత్రి ఆసుపత్రిని సందర్శించారు. బర్డ్ ఆసుపత్రి సంచాలకులు జగదీష్ కుమారుడు కల్యాణ్ ప్రముఖ నెఫ్రాలజీ వైద్యులుగా నాణ్యమైన వైద్యం అందించడాన్ని అభినందించారు. స్విమ్స్ ఆసుపత్రిలో పని చేసి అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు పొందిన తెలుగు వైద్యుడని ప్రశంసించారు.

స్మార్ట్‌సిటీ ఎక్స్‌పోలో కమిషనర్

తిరుపతి(నగరపాలిక), న్యూస్‌టుడే: స్పెయిన్‌లోని బార్సిలోనాలో జరుగుతున్న ప్రపంచ స్మార్ట్‌సిటీ కాంగ్రెస్ ఎక్స్‌పోలో తిరుపతి స్మార్ట్‌సిటీ కార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టర్, నగరపాలక కమిషనర్ ఎన్.మౌర్య పాల్గొన్నారు.

26 మంది హోంగార్డులకు చేయూత

హోంగార్డులకు నమూనా చెక్కు అందజేస్తున్న ఎస్పీ సుబ్బరాయుడు

తిరుపతి(నేరవిభాగం), న్యూస్‌టుడే: హోంగార్డులు కూడా పోలీసు శాఖ కుటుంబ సభ్యులేనని ఎస్పీ సుబ్బరాయుడు పేర్కొన్నారు. బుధవారం జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలో 26 మంది హోంగార్డులకు చెక్కులు పంపిణీ చేశారు. విధులు నిర్వహిస్తూ ఇటీవల ఐదుగురు హోంగార్డులు మృతి చెందారు. వారి కుటుంబ సభ్యులకు రూ.పది వేలు చొప్పున అందజేశారు. దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న హోంగార్డులకు రూ.పదివేలు, చికిత్సకు గురైన వారికి రూ.ఐదు వేలు చొప్పున పంపిణీ చేశారు. డీఎస్పీ చిరంజీవి, ఏవో సురేష్‌కుమార్, ఆర్ఐ హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

సమష్టితత్వం అలవరచుకోవాలి

తిరుపతి(క్రీడలు), న్యూస్‌టుడే: యువత క్రీడల ద్వారా శారీరక దృఢత్వం, క్రమశిక్షణ, జట్టు సమష్టితత్వం భావనలను పెంపొందించుకోవాలని శాప్ ఛైర్మన్ రవి నాయుడు పేర్కొన్నారు. తిరుపతిలోని శ్రీశ్రీనివాస క్రీడా సముదాయం వేదికగా బుధవారం నిర్వహించిన 69వ ఆంధ్రప్రదేశ్ స్కూల్ గేమ్స్ అంతర జిల్లాల అండర్- 17 బ్యాడ్మింటన్ పోటీల ప్రారంభోత్సవానికి ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు, ఛైర్మన్ రవి నాయుడు, తుడా ఛైర్మన్ దివాకర్ రెడ్డి ముఖ్య అతిథులుగా విచ్చేసి ప్రారంభించారు. జనసేన నాయకులు రాజారెడ్డి, హరి, సుభాష్, కీర్తన, స్కూల్ గేమ్స్ జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శి కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే శ్రీనివాసులు, ఛైర్మన్ రవినాయుడు, తుడా ఛైర్మన్ దివాకర్ రెడ్డి తదితరులు

(c) eenadu

గ్రూప్‌-1 జవాబుపత్రాలున్న బాక్సులకు సీల్‌ వేసి.. భద్రత కల్పించండి

రిజిస్ట్రార్‌ జ్యుడీషియల్‌కు హైకోర్టు ఆదేశం

ఈనాడు, అమరావతి: గ్రూప్‌-1 జవాబుపత్రాలను అందజేసేందుకు సిద్ధంగా ఉన్నామని ఏపీపీఎస్సీ తరఫున ఏజీ దమ్మాలపాటి శ్రీనివాస్‌ బుధవారం హైకోర్టుకు నివేదించారు. 325 మంది అభ్యర్థుల జవాబుపత్రాలు 21 బాక్సుల్లో ఉన్నాయని తెలిపారు. ఈ వివరాలను పరిగణనలోకి తీసుకున్న ధర్మాసనం.. జవాబుపత్రాలను రిజిస్ట్రార్‌ జ్యుడీషియల్‌కు అందజేయాలని ఏపీపీఎస్సీ అధికారులను ఆదేశించింది. ఏపీపీఎస్సీ అధికారులిచ్చే మాన్యువల్‌ మూల్యాంకనం(చేతితో దిద్దిన) జవాబుపత్రాలు, డిజిటల్‌ మూల్యాంకన పత్రాల సీడీలకు సీల్‌ వేసి, భద్రపరచాలని రిజిస్ట్రార్‌ జ్యుడీషియల్‌ను ఆదేశించింది. 24 గంటల పోలీసు భద్రత, సీసీ కెమెరాల పర్యవేక్షణలో వాటిని ఉంచాలని స్పష్టం చేసింది. తదుపరి విచారణను ఈనెల 11కు వాయిదా వేసింది. హైకోర్టు న్యాయమూర్తులు జస్టిస్‌ బట్టు దేవానంద్‌, జస్టిస్‌ హరిహరనాథ శర్మతో కూడిన ధర్మాసనం బుధవారం ఈ ఉత్తర్వులిచ్చింది. గ్రూప్‌-1 జవాబుపత్రాల మాన్యువల్‌ మూల్యాంకనంలో అక్రమాలు చోటుచేసుకున్నాయన్న కారణంతో పరీక్షను రద్దుచేసి, మళ్లీ నిర్వహించాలని హైకోర్టు సింగిల్‌ జడ్జి 2024 మార్చి 13న కీలక తీర్పు ఇచ్చిన విషయం తెలిసిందే. దీన్ని సవాలు చేస్తూ దాఖలైన అప్పీళ్లపై ఇటీవల తుది విచారణ జరిగింది. సందేహాల నివృత్తి కోసం సోమవారం విచారణ జరిపిన ధర్మాసనం పలు ఆదేశాలు జారీ చేసింది. ఈ నేపథ్యంలో బుధవారం జరిగిన విచారణలో జవాబుపత్రాలను అందజేసేందుకు సిద్ధమని ఏజీ హైకోర్టుకు నివేదించారు.

భాగస్వామ్య సదస్సుకు విశాఖ ముస్తాబు!

- ఏయూ ఇంజినీరింగ్‌ మైదానంలో భారీగా ఏర్పాట్లు
- నగరంలో రూ.42 కోట్లతో అభివృద్ధి, సుందరీకరణ పనులు

ద్రోణంరాజు కూడలి సుందరీకరణ

తెలుగుతల్లి వంతెనపై ఏర్పాటుచేసిన ప్రతిమ

ఈనాడు, విశాఖపట్నం: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న ప్రపంచస్థాయి సీఐఐ భాగస్వామ్య సదస్సుకు విశాఖపట్నం ముస్తాబవుతోంది. ఈ నెల 14, 15 తేదీల్లో ఆంధ్ర విశ్వవిద్యాలయం ఇంజినీరింగ్‌ మైదానంలో నిర్వహించనున్న ఈ సదస్సుకు ఏర్పాట్లు వేగంగా జరుగుతున్నాయి. 40 దేశాల నుంచి 3వేల మంది ప్రతినిధులు హాజరవుతారని అంచనా వేస్తున్నారు. అందుకు తగ్గట్టుగా ప్రధాన వేదికతో పాటు, ప్రత్యేక ప్రాంగణాలు సిద్ధం చేస్తున్నారు. సీఎంతోపాటు గవర్నర్‌, ఉప రాష్ట్రపతి ఆయా కార్యక్రమాల్లో పాల్గొనే అవకాశాలు ఉండడంతో భద్రతాపరమైన చర్యలు తీసుకుంటున్నారు.

ఒప్పందాలు.. శంకుస్థాపనలు ఇక్కడే

ఏయూ ఇంజినీరింగ్‌ మైదానంలో 13 ఎకరాల్లో సదస్సుకు ఏర్పాట్లు చేస్తున్నారు. ఇక్కడే దేశ, విదేశాల నుంచి వచ్చే ప్రతినిధులు ప్రభుత్వంతో 410 ఒప్పందాలు చేసుకోనున్నట్లు ఉన్నతాధికారులు తెలిపారు. ఈ మేరకు సుమారు రూ.9.80 లక్షల కోట్ల పెట్టుబడులు వస్తాయని ప్రభుత్వం అంచనా వేస్తోంది. అదే సమయంలో రూ.2.70 లక్షల కోట్లతో చేపట్టనున్న ప్రాజెక్టులకు ముఖ్యమంత్రి చంద్రబాబు శంకుస్థాపనలు చేయనున్నారు.

అతిథులకు చంద్రబాబు విందు

సదస్సు నేపథ్యంలో నవంబరు 13వ తేదీనే ముఖ్యమంత్రి చంద్రబాబు విశాఖ చేరుకోనున్నారు. అదే రోజు రాత్రి సీఎం నోవొటెల్‌ హోటల్‌లో విందు ఇవ్వనున్నట్లు తెలుస్తోంది. దేశ, విదేశాలకు చెందిన రాయబారులు, కాన్సుల్‌ జనరల్స్‌, కేంద్ర, రాష్ట్ర మంత్రులు, పారిశ్రామిక దిగ్గజాలు, వ్యాపార రంగ ప్రముఖులు, అతిథుల కోసం నగరంలోని 26 హోటళ్లలో 1,200 గదులు సిద్ధం చేశారు. దేశ, విదేశాల నుంచి వచ్చే ప్రతినిధులు పర్యాటక ప్రదేశాలను వీక్షించే అవకాశం ఉండడంతో విందు ఏర్పాటుచేసే, అక్కడ వివిధ సాంస్కృతిక ప్రదర్శనలు ఏర్పాటు చేయనున్నారు.

వేగంగా సుందరీకరణ పనులు

సదస్సు నేపథ్యంలో విశాఖ నగరంలో ప్రధాన కూడళ్లు, పర్యాటక ప్రాంతాలను అందంగా తీర్చిదిద్దుతున్నారు. నగర సుందరీకరణకు పురపాలక శాఖ ముఖ్య కార్యదర్శి సురేష్‌కుమార్‌ ఆధ్వర్యంలో ఒక కమిటీని సైతం ఏర్పాటు చేశారు. రూ.42 కోట్లతో మొత్తం 212 అభివృద్ధి పనులు చకచకా జరుగుతున్నాయి. ప్రతినిధులు పర్యటించే అవకాశం ఉన్న 17 రహదారుల్లో 64 కి.మీ. మేర తారు లేయర్లు, డివైడర్లకు రంగులు, సూచికలు, ఫుట్‌పాత్‌లకు టైల్స్‌ మార్పు, ఐనప గ్రిల్స్‌ ఏర్పాటు చేస్తున్నారు. పచ్చదనానికి రూ.8.80 కోట్లు ఖర్చు చేస్తున్నారు. రహదారుల వెంబడి ఉండే గోడలపై సదస్సు ఉద్దేశం, విశాఖ ప్రత్యేకత తెలిపేలా కుడ్య చిత్రాలు ఏర్పాటు చేస్తున్నారు.

క్యూఆర్‌ కోడ్‌తో గుర్తింపుకార్డులు

సదస్సుకు ఈనెల 9వ తేదీలోగా పోర్టల్‌ ద్వారా రిజిస్ట్రేషన్ల ప్రక్రియ పూర్తయ్యేలా చూస్తున్నారు. హాజరయ్యే ప్రతినిధులకు ఇచ్చిన గుర్తింపు కార్డులపై ప్రత్యేక క్యూఆర్‌ కోడ్‌ ఉంటుంది. దానినే సెక్యూరిటీ తనిఖీలకు ఉపయోగించనున్నారు. ఏయూలోని ప్రధాన ప్రాంగణానికి మూడు వైపులా ప్రవేశ, నిష్క్రమణ మార్గాలు ఏర్పాటు చేస్తున్నారు. ప్రముఖులు నేరుగా సదస్సు వద్దకు చేరుకునేలా మూడు హెలిప్యాడ్లు సిద్ధం చేశారు. సదస్సు జరిగే సమీపంలో 1,100 కార్లు నిలిపేలా పార్కింగ్‌ ఏర్పాట్లు చేస్తున్నారు.

గవర్నర్‌ అబ్దుల్‌ నజీర్‌కు గౌరవ డాక్టరేట్‌

ఏపీ గవర్నర్‌ అబ్దుల్‌ నజీర్‌కు గౌరవ డాక్టరేట్‌ ప్రదానం చేస్తున్న కర్ణాటక గవర్నర్‌, థావర్‌చంద్‌ గహ్లోత్‌, కర్ణాటక న్యాయశాఖ మంత్రి హెచ్‌కే పాటిల్‌

ఈనాడు, అమరావతి: రాష్ట్ర గవర్నర్‌ ఎస్‌.అబ్దుల్‌ నజీర్‌కు కర్ణాటక రాష్ట్ర న్యాయ విశ్వవిద్యాలయం (కేఎస్‌ఎల్‌యూ) గౌరవ డాక్టరేట్‌ ప్రదానం చేసింది. కర్ణాటకలోని హుబ్బళ్లిలో బుధవారం నిర్వహించిన యూనివర్సిటీ ఏడో స్నాతకోత్సవంలో ఆ రాష్ట్ర గవర్నర్‌ థావర్‌చంద్‌ గహ్లోత్‌ గౌరవ డాక్టరేట్‌ను గవర్నర్‌ అబ్దుల్‌ నజీర్‌కు ప్రదానం చేసి సత్కరించారు. తనకు గౌరవ డాక్టరేట్‌ను ఇచ్చినందుకు కర్ణాటక న్యాయ విశ్వవిద్యాలయానికి గవర్నర్‌ ధన్యవాదాలు తెలిపారు. యూనివర్సిటీ ఉపకులపతి డాక్టర్‌ సి.బసవరాజు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో కర్ణాటక న్యాయ శాఖ మంత్రి డాక్టర్‌ హెచ్‌కే పాటిల్‌ కర్ణాటక రాష్ట్ర సరిహద్దు-నదీ భద్రత కమిషన్‌ చైర్మన్‌ జస్టిస్‌ శివరాజ్‌ వి.పాటిల్‌ పాల్గొన్నారు.

రాష్ట్రంలో ఎస్‌ఏఈఎల్‌ రూ.22వేల కోట్ల పెట్టుబడులు

భాగస్వామ్య సదస్సులో ఎంఓయూ కుదుర్చుకోనున్నట్లు వెల్లడి

ఈనాడు, అమరావతి: రాష్ట్రంలో పునరుత్పాదక విద్యుత్తు, బయోమాస్‌, డేటా సెంటర్లు, పోర్టుల రంగాల్లో రూ.22 వేల కోట్ల పెట్టుబడులు పెట్టనున్నట్లు ఎస్‌ఏఈఎల్‌ ఇండస్ట్రీస్‌ లిమిటెడ్‌ ఒక ప్రకటనలో తెలిపింది. ప్రత్యక్షంగా 7వేల మందికి, పరోక్షంగా 70వేల మందికి ఉపాధి అవకాశాలు లభిస్తాయని పేర్కొంది. విశాఖలో ఈ నెల 14, 15 తేదీల్లో జరగనున్న భాగస్వామ్య సదస్సులో ప్రభుత్వంతో పెట్టుబడుల ప్రతిపాదనలపై ఒప్పందాన్ని కుదుర్చుకోనున్నట్లు తెలిపింది.

పెట్టుబడుల ప్రతిపాదనలు..

✦ కడప, కర్నూలు జిల్లాల్లో 1,750 మెగావాట్ల బ్యాటరీ ఎనర్జీ స్టోరేజ్‌ సిస్టం(బెస్‌) ప్రాజెక్టుల ఏర్పాటుకు ప్రతిపాదన ఉంది. ఎన్‌హెచ్‌పీసీ, సెకి లింక్డ్‌ టెండర్లలో వాటిని సంస్థ దక్కించుకుంది.
✦ ఒక్కొక్కటి 25 మెగావాట్ల సామర్థ్యంతో 8 బయోమాస్‌ ప్లాంట్ల ఏర్పాటు. వాటిద్వారా గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి అవకాశాలు.
✦ రాష్ట్రంలో అభివృద్ధి చెందుతున్న డిజిటల్‌ అవకాశాలు వినియోగించుకుని రూ.3వేల కోట్ల పెట్టుబడితో డేటా సెంటర్‌ ఏర్పాటు.
✦ మారిటైం రంగంలో లాజిస్టిక్స్‌ను బలోపేతం చేసేందుకు రూ.4వేల కోట్ల పెట్టుబడితో పోర్టు ఆధారిత మౌలిక సదుపాయాల అభివృద్ధి.

20 మంది బృందంతో పరకామణి కేసు దర్యాప్తు

- నిందితుడు రవికుమార్‌కు ఇతర రాష్ట్రాల్లోనూ ఆస్తులు
- కొన్నేళ్లలోనే ఇంత కూడబెట్టడం అసాధ్యం
- సీఐడీ డీజీ రవిశంకర్‌ అయ్యన్నార్‌

సమాచారం తెలపాల్సిన ఫోన్‌ నంబరు, మెయిల్‌ ఐడీ చూపుతున్న రవిశంకర్‌ అయ్యన్నార్‌

ఈనాడు డిజిటల్‌- తిరుపతి; న్యూస్‌టుడే- తిరుపతి (నేరవిభాగం): తిరుమలలో జరిగిన పరకామణి కుంభకోణం కేసు దర్యాప్తును 20 మంది సభ్యులతో ఐదు బృందాలుగా బుధవారం ప్రారంభించామని సీఐడీ డీజీ రవిశంకర్‌ అయ్యన్నార్‌ తెలిపారు. ప్రధాన కార్యాలయంలో మరో 10 మంది సాంకేతిక సిబ్బంది దర్యాప్తులో పాలుపంచుకుంటున్నారన్నారు. ఈ కేసులో నిందితుడు రవికుమార్‌కు తమిళనాడు, కర్ణాటక, హైదరాబాద్‌, తిరుపతిల్లో ఆస్తులున్నాయని చెప్పారు. ఇంకా ఎక్కడెక్కడ ఆస్తులున్నాయో సమగ్రంగా విచారించి డిసెంబర్‌ రెండో తేదీ నాటికి హైకోర్టుకు నివేదిక సమర్పిస్తామని పేర్కొన్నారు. తిరుపతిలోని పద్మావతి అతిథిగృహంలో బుధవారం సాయంత్రం ఆయన విలేకర్లతో మాట్లాడారు. ‘తిరుమల శ్రీవారి ఆలయ పరకామణి చోరీ కేసు నమోదు, విచారణలో అనేక అవకతవకలు చోటుచేసుకున్నాయి. హైకోర్టు ఆదేశాల మేరకు బృందాలుగా దర్యాప్తు ప్రారంభించాం. అప్పటి తితిదే పాలకమండలి సభ్యులు, అధికారులు, పోలీసు దర్యాప్తు అధికారులను విచారించనున్నాం. 1985లో మఠంలో చేరిన రోజు నుంచి రవికుమార్‌ వ్యవహార శైలి, సహకరించిన అధికారుల పాత్రపైనా విచారణ జరుగుతుంది. రవికుమార్‌ స్థిరచరాస్తులు, బ్యాంకు లావాదేవీలు, ఆస్తుల క్రయవిక్రయాలు, బహుమానంగా ఇచ్చిన ఆస్తుల రిజిస్ట్రేషన్‌, ఇతర అంశాలపై సమగ్రంగా విచారణ చేపట్టనున్నాం. కొన్నేళ్లలో ఇంత ఆస్తులు కూడబెట్టడం సాధారణ ఉద్యోగికి సాధ్యం కాకపోవచ్చు’ అని డీజీ పేర్కొన్నారు.

అనుబంధ విషయాలపైనా విచారణ

పరకామణి చోరీ కేసుతోపాటు సంబంధిత ఇతర అంశాలపైనా విచారణ చేపడతామని డీజీ తెలిపారు. నిందితుడి నుంచి తితిదేకు అందిన ఆస్తి పుస్తక విలువ రూ.14 కోట్లుగా చెప్పారు. మార్కెట్‌లో దాని విలువ రూ.40-50 కోట్ల మధ్య ఉంటుందని గుర్తించామన్నారు. మఠం నుంచి పరకామణి విధులకు వచ్చిన సిబ్బందిని విజిలెన్స్‌ అధికారులు తనిఖీ చేయలేదని తెలిపారు. రవికుమార్‌ ప్రస్తుతం హైదరాబాద్‌లో ఉన్నట్లు తెలిసిందన్నారు. ఈ కేసులో ఇప్పటికే కొంతమందికి నోటీసులు జారీ చేశామన్నారు.

ప్రజలు సహకరించాలి

పరకామణి చోరీ కేసు సమగ్ర దర్యాప్తునకు ప్రజల సహకారం అవసరమని, నిందితుడి వివరాలు తెలిసినవారు 94407 00921 ఫోన్‌ నంబరుకు లేదా adgcid@ap.gov.in మెయిల్‌కు సమాచారం ఇవ్వాలని కోరారు. సమాచారమిచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామన్నారు.

రాజధాని నిర్మాణంలో భాగస్వాములుకండి: మంత్రి నారాయణ

ఈనాడు, అమరావతి: రాజధాని అమరావతి నిర్మాణంలో భాగస్వాములు కావాలని దుబాయ్‌కి చెందిన ప్రఖ్యాత సంస్థల ప్రతినిధులకు పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి నారాయణ విజ్ఞప్తి చేశారు. ఏపీలో పెట్టుబడులు పెట్టేందుకు అనుకూల వాతావరణం ఉందని తెలిపారు. దుబాయ్‌ పర్యటనలో భాగంగా చివరి రోజు బుధవారం అజ్మాన్‌లో టెక్టాన్‌ ఇంజినీరింగ్‌, కన్‌స్ట్రక్షన్‌ కంపెనీ ఎండీ ఎస్‌.లక్ష్మణ్‌తో మంత్రి భేటీ అయ్యారు. విద్యుత్తు, ఆయిల్‌, గ్యాస్‌తో పాటు భారీ నిర్మాణ ప్రాజెక్టుల్లో టెక్టాన్‌కు 22 ఏళ్ల అనుభవం ఉంది. రిజర్వాయర్లు, పంపింగ్‌ స్టేషన్లు, ఎలక్ట్రికల్‌ సబ్‌స్టేషన్ల నిర్మాణానికి అనేక దేశాల్లో ప్రాజెక్టులు చేపట్టింది. ఏపీలో జరుగుతున్న అభివృద్ధి, గత 17 నెలల కాలంలో రాష్ట్రానికి వచ్చిన ప్రాజెక్టుల వివరాలతో పాటు అమరావతి నిర్మాణంపై ఆ కంపెనీ ప్రతినిధులకు మంత్రి వివరించారు. ఆ సంస్థ రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు ఆసక్తి కనబరిచిందని నారాయణ తెలిపారు. కార్బోనాటిక్‌ కంపెనీ ప్రతినిధులతోనూ మంత్రి సమావేశమై ఏపీలో నౌకా నిర్మాణం, ఏవియేషన్‌ రంగాల్లో పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు రావాలని ఆహ్వానించారు. బియా కంపెనీ ప్రతినిధులతో మంత్రి సమావేశమై ఏపీలో ఘన వ్యర్థాల నిర్వహణ ప్లాంట్‌ ఏర్పాటు చేయాలని కోరారు. రాష్ట్రంలో పురపాలక సంఘాలను డంపింగ్‌ యార్డుల రహితంగా మార్చాలనే లక్ష్యంతో ప్రభుత్వం పని చేస్తున్నట్లుగా వివరించారు.

టీసీఎస్‌కు భూ కేటాయింపుపై కౌంటర్‌ వేయండి

ప్రభుత్వానికి హైకోర్టు ఆదేశం

ఈనాడు, అమరావతి: టీసీఎస్‌ సంస్థకు విశాఖపట్నంలో 21.16 ఎకరాల భూమి కేటాయింపును సవాలు చేస్తూ మాజీమంత్రి వడ్డే శోభనాద్రీశ్వరరావు దాఖలుచేసిన పిల్‌పై బుధవారం హైకోర్టు విచారణ జరిపింది. పూర్తి వివరాలతో కౌంటర్‌ దాఖలు చేయాలని ప్రభుత్వాన్ని ఆదేశిస్తూ, విచారణను ఈ నెల 26కు వాయిదా వేసింది. హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్‌ ధీరజ్‌సింగ్‌ ఠాకుర్‌, జస్టిస్‌ చల్లా గుణరంజన్‌తో కూడిన ధర్మాసనం బుధవారం ఈ ఉత్తర్వులిచ్చింది. శోభనాద్రీశ్వరరావు హైకోర్టులో వేసిన పిల్‌పై బుధవారం జరిగిన విచారణలో సీనియర్‌ న్యాయవాది ఎ.సత్యప్రసాద్‌ వాదనలు వినిపించారు. భూములను విక్రయించడం లేదని ప్రభుత్వ ప్రత్యేక న్యాయవాది(ఎస్‌జీపీ)గతంలో హైకోర్టుకు తెలిపారన్నారు. ఆ తర్వాత విక్రయించేందుకు జీవో వచ్చిందన్నారు. ఎస్‌జీపీ ఎస్‌.ప్రణతి వాదనలు వినిపిస్తూ.. ఒప్పందాన్ని టీసీఎస్‌ అమలుచేస్తేనే భూమిని విక్రయించే అవకాశం ఉందన్నారు. కౌంటర్‌ వేసేందుకు సమయం కావాలన్నారు.



శ్రీనివాసమంగాపురంలో గరుడ వాహనంపై శ్రీవారు ▸ సూరినేనివారిపల్లిలో గురప్పస్వామి ▸ తిరుపతి(గ్రామీణ): వల్మీకేశ్వరస్వామి

కార్తిక కాంతులు

తిరుపతి, చంద్రగిరి నియోజకవర్గాల్లోని శివ, వైష్ణవాలయాలు కార్తిక పౌర్ణమి నేపథ్యంలో భక్తులతో కిక్కిరిశాయి. మహిళలు పెద్దఎత్తున కార్తిక దీపాలు వెలిగించారు. ప్రత్యేక పూజలు చేశారు. అన్నాభిషేకాలు నిర్వహించారు. ఉత్సవమూర్తుల ఊరేగింపు నిర్వహించారు. -న్యూస్‌టుడే బృందం



కపిలతీర్థం జలపాతం వద్ద విద్యుదీపాల వెలుగులు ▸ జీవకోన జీవలింగేశ్వరస్వామి ఆలయంలో శివలింగ నమూనా

ఎంబీయూలో అంతర్జాతీయ సదస్సు

చంద్రగిరి గ్రామీణ, న్యూస్‌టుడే: మోహన్‌బాబు విశ్వవిద్యాలయంలో భవిష్యత్తు తరానికి కృత్రిమ మేధస్సు, శక్తి నియంత్రణ, కంప్యూటర్‌, ఎలక్ట్రానిక్స్‌ వ్యవస్థలపై రెండు రోజులపాటు అంతర్జాతీయ సదస్సు జరగనుంది. బుధవారం జరిగిన కార్యక్రమంలో ఎలక్ట్రికల్‌, ఎలక్ట్రానిక్స్‌ ఇంజినీరింగ్‌ విభాగం ఎస్‌ఏఎస్‌ ఎలక్ట్రికల్స్‌, ఎల్‌ఎల్‌పీ, ఇతర ప్రైవేట్‌ సంస్థలు పాల్గొన్నాయి. మలేషియా యూనివర్సిటీ ఆఫ్‌ టెక్నాలజీ, యూకే అస్టన్‌ యూనివర్సిటీ, చెన్నై ఆర్‌అండ్‌డీ అధిపతి జి.మహేష్‌ కుమార్‌, తిరుపతి ఐఐటీ ప్రొఫెసర్‌ అభిషేక్‌ కుమార్‌ హాజరయ్యారు.

తితిదే పాలకమండలికి కృతజ్ఞతలు

తిరుపతి (తితిదే), న్యూస్‌టుడే: తితిదే ఉద్యోగుల ఈహెచ్‌ఎఫ్‌ పరిధిలోకి ప్రముఖ ప్రైవేటు ఆసుపత్రులను తీసుకురావాలన్న సుదీర్ఘ కోరిక ప్రస్తుత పాలకమండలి తీర్మానంతో తీరిందని పలువురు దేవస్థానం ఉద్యోగ సంఘాల నేతలు బుధవారం వేర్వేరు ప్రకటనల్లో తెలిపారు. ఈ తీర్మానంతో దేవస్థానంలో ఉద్యోగులు, విశ్రాంత ఉద్యోగులకు ఇతర ప్రముఖ ప్రైవేటు ఆసుపత్రుల్లో వైద్య సేవలు పొందేందుకు అవకాశం ఏర్పడిందని అన్నారు. ఛైర్మన్‌ బీఆర్‌ నాయుడు, పాలకమండలి సభ్యులు, ఈవో అనిల్‌కుమార్‌ సింఘాల్‌, ఇతర అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు.

అమ్మవారిని దర్శించుకున్న ఎమ్మెల్యే నాని

తిరుచానూరు: శ్రీపద్మావతీ అమ్మవారిని బుధవారం చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని, సుధారెడ్డి దంపతులు దర్శించుకున్నారు. ఆలయం వద్ద డిప్యూటీ ఈవో హరీంద్రనాథ్‌, ఏఈవో దేవరాజులు, సూపరింటెండెంట్‌ రమేష్‌ స్వాగతం పలికి ప్రత్యేక దర్శన ఏర్పాట్లు చేశారు.

చెస్‌ ఛాంపియన్‌షిప్‌లో ప్రతిభ

విద్యార్థినిని అభినందిస్తున్న తుడా ఛైర్మన్‌ దివాకర్‌రెడ్డి

తిరుపతి(నగరపాలిక), న్యూస్‌టుడే: మంగోలియాలో జరిగిన 19వ ఆసియా స్కూల్‌ చెస్‌ ఛాంపియన్‌షిప్‌లో గీతం విద్యార్థిని వి.త్రిపురాంబిక అద్భుత ప్రతిభ కనబరిచింది. విద్యార్థిని, చెస్‌ అసోసియేషన్‌ను తుడా ఛైర్మన్‌ సి.దివాకర్‌రెడ్డి ప్రశంసించారు.

మాక్‌ అసెంబ్లీకి ఎంపిక

చంద్రగిరి, న్యూస్‌టుడే: భారత రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా ఈ నెల 26న దేశవ్యాప్తంగా విద్యార్థులతో మాక్‌ అసెంబ్లీ ఎమ్మెల్యే కార్యక్రమం నిర్వహించనున్నారని ఎంఈవో-2 భాస్కర్‌బాబు అన్నారు. చంద్రగిరి నియోజకవర్గం తరపున పనపాకం జడ్పీ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి చదువుతున్న మర్రి మునిచరణ్‌ ఎంపికయ్యారన్నారు.



(c) eenadu

వినూత్నం.. 'హరిత' స్వాగతం..!

ప్రపంచ భాగస్వామ్య సదస్సుకు నగరం వినూత్నంగా సిద్ధమవుతోంది. సంక్రాంతికి ఇంటిని తయారు చేసినట్లే ముస్తాబు చేస్తున్నారు. సుమారు రూ.42 కోట్లతో ఆయా అభివృద్ధి పనులు చేస్తున్నారు. కొన్ని చోట్ల సందర్శకుల్ని ఆకర్షించేలా సరికొత్త ప్రతిమలను సిద్ధం చేస్తున్నారు. రహదార్లను అద్దంలా మెరిసేలా వేస్తున్నారు. పైవంతెనలు, కూడళ్లను కనువిందు చేసే రంగురంగుల పుష్పాల మొక్కలతో నింపేస్తున్నారు. ఇందులో భాగంగా బీచ్‌రోడ్డులోని వుడా పార్కు సమీపంలో వివిధ దేశాల ప్రతినిధులను ఆహ్వానిస్తున్నట్లు ఇలా మొక్కల్ని అందంగా తీర్చిదిద్దారు. –ఈనాడు, విశాఖపట్నం

ఈనాడు విశాఖపట్నం

గురువారం 6 నవంబరు 2025 సిటీ 7

కథా లోకం.. బాలల కలలకు రూపం..!

● వారాంతంలో వైజాగ్ జూనియర్ లిటరరీ ఫెస్ట్

●100కు పైగా సెషన్స్ నిర్వహణకు సన్నాహాలు

ఈనాడు, విశాఖపట్నం, న్యూస్‌టుడే, పెదవాల్తేరు

పాఠశాల నుంచి ఇంటికి రాగానే స్నేహితులతో కలిసి ఆరుబయట ఆడుకోవడం.. తర్వాత అమ్మమ్మ, నాన్నమ్మ, తాతయ్యల ఒడిలో కూర్చుని కథలు చెప్పించుకోవడం.. కొన్నేళ్ల క్రితం వరకు పిల్లల నిత్య కృత్యమిది. మరిప్పుడో.. రీల్స్, ఆటలు, కార్టూన్లంటూ గంటల తరబడి చరవాణికి అతుక్కుపోతున్నారు. తద్వారా చిన్నారుల్లో ఆలోచనా శక్తి, సృజనాత్మకత లోపిస్తోందని నిపుణులు చెబుతున్నారు.

చరవాణిని దూరం చేసి, పుస్తకాలు చదవడం, కథలు రాయడం, చెప్పడం, చిత్రాలు గీయడం తదితరాలపై బాలలకు ఆసక్తి పెంచేందుకు 'వైజాగ్ జూనియర్ లిటరరీ ఫెస్ట్' కృషి చేస్తోంది. ఏటా 'లిట్ లాంటర్న్ కల్చర్ అండ్ లిటరేచర్ సొసైటీ' ఆధ్వర్యంలో నిర్వహించే ఈ వేడుక విశాఖవాసులకు ఎంతో ప్రత్యేకం. సొసైటీ డైరెక్టర్లు సంధ్య గోదె, ప్రియా గోపాలకృష్ణన్, సోనల్ శారద ఇందులో కీలకంగా వ్యవహరిస్తున్నారు.

ప్రత్యేకత ఇదీ..

రెండు రోజులపాటు ప్రత్యేకంగా రూపొందించిన కథలు, కళలతో కూడిన 100కు పైగా సెషన్‌లు నిర్వహిస్తారు. దీనికి దేశంలోని ప్రముఖ బాలల రచయితలు, చిత్రకారులు, కథకులు, కార్టూనిస్టులు, లైఫ్ స్కిల్ కోచ్‌లు తదితర 20 మంది నిపుణులు హాజరవుతారు.

నమోదు చేసుకునే ప్రాంతాలు..

- పేజెస్ బుక్ స్టోర్, జైల్‌రోడ్డు
- బుక్ మ్యాజిక్ లైబ్రరీ, లాసన్స్ బే కాలనీ
- తనిష్క్ షోరూం, వీఐపీ రోడ్డు

కార్యక్రమాలు: చిత్రలేఖనం, కథలు చెప్పడం, క్రియేటివ్ రైటింగ్, థియేటర్ వర్క్‌షాప్, కార్టూన్లతో హాస్యం, కార్టూన్లు గీయడం, పద్యాలు, నాయకత్వ లక్షణాలు, భవిష్యత్తు గురించి సృజనాత్మకంగా వివరిస్తారు. అదే విధంగా సాహిత్య కార్యక్రమాలు, ప్రదర్శనలు ఉంటాయి.

తేదీలు: ఈ నెల 8, 9న

వేదిక: సాగర తీరంలోని 'హవా మహల్'

వయసుల వారీగా: 4 నుంచి 7 ఏళ్లు, 8 నుంచి 12, 13 నుంచి 16 ఏళ్ల పిల్లలకు వేర్వేరుగా ప్రత్యేక కార్యక్రమాలు.

రుసుము: ఓపెన్ ఎయిర్ కథా కార్యక్రమాలకు ప్రవేశం ఉచితం. ఇంటరాక్టివ్ లెర్నింగ్ సెషన్‌ల(రచయితలు, కళాకారులతో)కు ఫీజు రూ.250. దీనికి ముందుగానే పేర్లు నమోదు చేసుకోవాలి.

స్టోరీవాలా వచ్చేస్తున్నారు..: బెంగళూరుకు చెందిన అమీన్ హాక్ కథలు చెప్పడంపై అవగాహన కల్పిస్తారు. బెంగళూరులో దీని కోసం ప్రత్యేకంగా 'స్టోరీ వాలా' అనే సంస్థను ఏర్పాటు చేశారు. అక్కడ ఈ సంస్థకు మంచి ఆదరణ దక్కింది. ఆయన చెప్పే కథలు సరదాగా ఉండటంతో పాటు పిల్లల్లో విజ్ఞానం కలిగిస్తాయి.

కథల రూపంలో చరిత్ర..: పురావస్తు శాస్త్రవేత్తగా శిక్షణ పొందిన 'దేవికా కరియప' రాళ్ల నుంచి కథలను వెలికితీస్తున్నారు. పురావస్తు ప్రపంచాన్ని పుస్తకాల రూపంలో పిల్లలకు అందుబాటులోకి తెచ్చారు. 2019లో బాల సాహిత్య పురస్కారం, 2018లో హిందూ యంగ్ వరల్డ్ గుడ్‌బుక్ అవార్డు, ఇతర పురస్కారాలు అందుకున్నారు. ఇక్కడ కథల రూపంలో చారిత్రక విశేషాలను పిల్లలకు వివరిస్తారు.

చిత్రాలు గీయడం నేర్పిస్తారు: కోల్‌కతాకు చెందిన సుస్మృత ముఖర్జీ, శాశ్వత ముఖర్జీ కవల సోదరులు. చిన్నప్పటి నుంచి బొమ్మలు గీయడం అలవాటు చేసుకున్నారు. వీరిలో ఒకరు బొమ్మ గీస్తే.. మరొకరు దాని గురించి వివరిస్తారు. సినిమాలు, యానిమేషన్స్, పిల్లల పుస్తకాల కోసం అనేక చిత్రాలు గీశారు.

'పున్నమి' హారతి.. చూసిన కనులదే వైభోగం..!

కార్తీక పౌర్ణమి పర్వదినాన్ని పురస్కరించుకుని సింహాచలం దేవస్థానం ఆధ్వర్యంలో బుధవారం సాయంత్రం వరాహ పుష్కరిణి వద్ద పుణ్యనదీ హారతి వైభవోపేతంగా జరిగింది. పూలతోట దరి వేంకటేశ్వర స్వామి ఆలయం వద్ద శ్రీనివాసుడి ఉత్సవమూర్తులను శోభాయమానంగా అలంకరించి శేష వాహనంపై కొలువుదీర్చారు. అనంతరం స్వామికి, పుష్కరిణికి నక్షత్ర హారతి, కుంభ హారతి, ఆయురధి హారతులు సమర్పించారు. –న్యూస్‌టుడే, సింహాచలం

చలో దిల్లీ.. విమానమెక్కి..!

ఇద్దరు నగర విద్యార్థులకు అవకాశం

గాజువాక, న్యూస్‌టుడే: ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు అద్భుత అవకాశాన్ని రాష్ట్ర ప్రభుత్వం కల్పించింది. 26 జిల్లాల నుంచి 52 మంది విద్యార్థులకు విజయవాడ నుంచి దిల్లీ వరకూ ప్రత్యేక విమానంలో ప్రయాణించే సౌకర్యాన్ని కల్పించింది. బుధవారం విద్యార్థులు విద్యా, విజ్ఞాన యాత్రకు బయలుదేరారు. గాజువాక సమీప నడుపూరు హైస్కూలు 9వ తరగతి విద్యార్థి ఎన్.అభినాశ్, భీమునిపట్నం లక్ష్మీపురం ఉన్నతపాఠశాల పదోతరగతి విద్యార్థి కృష్ణ మనోహర్ (10వతరగతి) ఈ బృందంలో ఉన్నారు.

అభినాశ్ కృష్ణమనోహర్

★ ప్రతిజిల్లా నుంచి ఇద్దరు చొప్పున చదువులో ప్రతిభ చూపిన విద్యార్థులను ఎంపిక చేసి ఎస్కార్ట్‌ల సాయంతో పంపారు. రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ ప్రత్యేక చొరవ తీసుకుని రెండు వైపులా ప్రత్యేక విమానాన్ని సమకూర్చారని నడుపూరు పాఠశాల హెచ్‌ఎం రాచకొండ శ్రీనివాస్ ఈ సందర్భంగా తెలిపారు. ఈనెల 9వ తేదీ వరకూ దిల్లీలో ప్రముఖ పర్యటక ప్రదేశాలను విద్యార్థులు సందర్శిస్తారు.

ఉక్కు స్థలాల్లో పాగా.. నకిలీ పత్రాలతో దగా!

★ చెలరేగుతున్న అక్రమార్కులు
★ ఫిర్యాదులపై స్పందించని అధికారులు

ఈనాడు, విశాఖపట్నం: ఉక్కు నిర్వాసితుల కోసం కేటాయించిన స్థలాలపై అక్రమార్కుల కన్ను పడింది. ఏకంగా నకిలీ పత్రాలు సృష్టించి దర్జాగా రిజిస్ట్రేషన్ చేసి అమ్మేస్తున్నారు. కొనుగోలు చేసిన ప్రైవేటు వ్యక్తులు ఆయా స్థలాల్లో భారీ నిర్మాణాలు సాగిస్తున్నారు. కబ్జాలపై బాధితులు ఫిర్యాదులు చేస్తున్నా అధికారులు అటువైపు కన్నెత్తి చూడటం లేదనే విమర్శలొస్తున్నాయి.

రూ.కోటిన్నర స్థలం హాంఫట్: ఆయనో విశ్రాంత పోలీసు అధికారి.. వడ్లపూడి ఆర్‌హెచ్ కాలనీకి చెందిన ఓ యువతి కుటుంబ పెద్దలు చనిపోయినట్లు నకిలీ మరణ ధ్రువీకరణ పత్రాలు, లీగల్ హెయిర్ సృష్టించారు. రెండు ప్లాట్లు ఆమెకు సంక్రమించినట్లు ధ్రువపత్రాలు తయారు చేసి మరొకరికి విక్రయించారు. అదే విధంగా మరోప్లాట్‌ను తన బంధువు పేరుతో నకిలీ పట్టా సృష్టించి విక్రయించినట్లు ఆరోపణలున్నాయి. వీటి విలువ రూ.1.50కోట్లు ఉంటుందని అంచనా. ప్రస్తుతం ఆయా స్థలాల్లో ప్లాన్‌కు అనుమతులు రాకుండానే నిర్మాణాలు సాగిస్తున్నారు. దీనిపై ఫిర్యాదులందడంతో పట్టణ ప్రణాళిక అధికారులు హడావుడి చేసి వెళ్లిపోయారు. ఓ ప్రజాప్రతినిధి పీఏ ఒత్తిడితో అధికారులు వెనకడుగు వేసినట్లు సమాచారం.

ఏమిటీ స్థలాలు..

స్టీల్‌ప్లాంటు నిర్మాణంలో భూములు, ఇళ్ల స్థలాలు కోల్పోయిన నిర్వాసితులకు పరిహారంతోపాటు పెదగంట్యాడ, అగనంపూడి, దువ్వాడ, వడ్లపూడి సెక్టార్‌లో 107 గజాల చొప్పున ప్లాట్లు కేటాయించారు. 1981 నవంబరు 18 నాటికి మేజరై, వివాహమై ఉంటే 'ఆర్' నెంబరు (రీహాబిలిటేషన్) కేటాయించారు. ఇలా మొత్తం 18వేల మంది నిర్వాసితులకు ప్లాట్లు ఇచ్చారు. ఆయా స్థలాల్లో పార్కులు, గెడ్డలకు వదిలేసినవి, నిర్మాణాలకు అనువుగా లేనివి, ఇతర కారణాలతో వదిలేసిన స్థలాలు 30 శాతం వరకు ఉన్నాయి.

వడ్లపూడి ఆర్‌హెచ్ కాలనీలో చేతులు మారిన స్థలంలో భారీ నిర్మాణం

● స్టీల్‌ప్లాంటుకు చెందిన ఓ ఉద్యోగి నకిలీ పత్రాలతో స్థలాన్ని కబ్జా చేసి రూ.55లక్షలకు అమ్మేశాడు. దీనిపై స్థానికులు స.హ. చట్టం ద్వారా వెలుగులోకి తెచ్చి అధికారులకు ఫిర్యాదులు చేసినా ఇప్పటికీ చర్యల్లేవు.

వివాహమైనట్లు నకిలీ పత్రాల సృష్టి..

మరో పక్క ప్లాట్లు కేటాయించే సమయానికి నిర్వాసితులకు వివాహమైనట్లు నకిలీ పత్రాలు సృష్టించి కొందరు ఆయా స్థలాల్లో పాగా వేస్తున్నారు. ఇటీవల ఓ దళారి 'మ్యారిడ్ మేజర్ సన్స్' పేరిట ఎస్డీసీ కార్యాలయం ఇచ్చినట్లుగా నకిలీ పత్రం సృష్టించాడు. ఆ ప్లాటులో నివాసం ఉంటున్న ఓ వ్యక్తిని బెదిరించి ఖాళీ చేయించేందుకు ప్రయత్నాలు చేస్తున్నాడు.

ఖాళీగా 528 ఇళ్ల స్థలాలు: 2000 సంవత్సరంలో వివాహమైనట్లు నకిలీ పత్రాలు చూపించి (మ్యారిడ్ మేజర్ సన్స్) దువ్వాడ, పెదగంట్యాడ, అగనంపూడి, వడ్లపూడి ప్రాంతాల్లో తీసుకున్న 528 ఇళ్ల స్థలాలను (అగనంపూడి 219, వడ్లపూడి 199, దువ్వాడ 47, పెదగంట్యాడ 63) అప్పట్లో సంయుక్త కలెక్టర్ రద్దు చేశారు. దీనిపై కొందరు కోర్టును ఆశ్రయించారు. దీంతో ఆయా స్థలాలను ప్రభుత్వం స్వాధీనం చేసుకోలేదు. ఏళ్లపాటు ఖాళీగా ఉండటంతో ప్రస్తుతం అన్యాక్రాంతమవుతున్నాయి.

జ్వాలా తోరణం.. సర్వ పాపహరణం..!

కార్తీక పౌర్ణమి పురస్కరించుకుని బుధవారం నగరవ్యాప్తంగా శివాలయాలు భక్తులతో కిటకిటలాడాయి. తెల్లవారుజాము నుంచే తరలివచ్చి పెద్దఎత్తున దీపాలు వెలిగించడంతో ఆలయాల ప్రాంగణాలు కాంతులీనాయి. రాత్రి సమయంలో నిర్వహించిన జ్వాలా తోరణానికి భక్తులు పోటెత్తారు. జ్వాలా తోరణం కింద మూడు సార్లు ప్రదక్షిణలు చేసి పాప పరిహారం కోసం ప్రార్థించారు. పెదగంట్యాడ మండలం అప్పికొండ సోమేశ్వరస్వామి ఆలయంలో ఏర్పాటు చేసిన ఈ జ్వాలా తోరణం ఆకట్టుకుంది. – పరవాడ, న్యూస్‌టుడే

మూడింటిపై అనిశా గురి.. ఎవరికి మూడేను?

సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయాల్లో తనిఖీలు

అధికారులు, సిబ్బందిలో కలవరం

ఈనాడు, విశాఖపట్నం, మధురవాడ, వన్‌టౌన్, న్యూస్‌టుడే: ఒకేరోజు.. ఒకే సమయంలో జిల్లాలోని మూడు కీలకమైన సూపర్‌బజార్, మధురవాడ, పెదగంట్యాడ సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయాల్లో అవినీతి నిరోధక శాఖ (అనిశా) అధికారులు ఆకస్మిక తనిఖీలు జరపడం కలకలం సృష్టించింది. అనిశా అధికారులు కార్యాలయాల సిబ్బంది నుంచి ఫోన్లు స్వాధీనం చేసుకుని తలుపులు మూసేసి, బయట నుంచి లోపలికి, లోపలి వ్యక్తులు బయటకు వెళ్లకుండా చేశారు. రాత్రంతా సోదాలు జరగ్గా గురువారం కూడా కొనసాగనున్నట్లు సమాచారం.

మధురవాడలో కీలక దస్త్రాలు స్వాధీనం..?: మధురవాడ సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయంలో అనిశా సీఐ మహేశ్ నేతృత్వంలో నలుగురు అధికారుల బృందం తనిఖీలు చేపట్టింది. వినియోగదారులకు ఇబ్బంది కలగకుండా ఒక్కొక్కరిగా లోనికి పంపుతూ రిజిస్ట్రేషన్లు జరిపారు. కొన్ని కీలకమైన దస్త్రాలు లభ్యం కావడంతో వాటిని స్వాధీన పర్చుకున్నట్లు సమాచారం. కార్యాలయంలో అనిశా తనిఖీలు జరుగుతాయని సిబ్బందికి ముందే తెలియడంతో కొంత జాగ్రత్త పడినట్లు సమాచారం. కొన్ని భూ రిజిస్ట్రేషన్ల పత్రాలను ఉదయమే బయటకు తరలించినట్లు తెలుస్తోంది.

మధురవాడ కార్యాలయంలో సోదాలు చేస్తున్న అనిశా అధికారులు

● ముఖ్యంగా రిజిస్ట్రార్ ఇటీవల విధులకు సెలవు పెట్టడం, ఇప్పుడు అనిశా సోదాలు జరగడంపై పలువురు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యాలయంలో ప్రభుత్వ ఆదేశాలను బేఖాతరు చేస్తూ రిజిస్ట్రేషన్లు కొనసాగిస్తున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. రిజిస్ట్రేషన్ పూర్తయిన రోజున వినియోగదారులకు సంబంధిత పత్రాలు ఇవ్వాలని ప్రభుత్వం నిబంధనలు పెట్టింది. ఇక్కడ ఆ నిబంధన అమలు కావడం లేదని పలువురు వాపోతున్నారు. కోరిన నగదు ముట్టిన తర్వాతే ఇస్తున్నారని ఆరోపిస్తున్నారు.

గతంలోనూ సోదాలు..

రాష్ట్రంలోనే ఎక్కువగా రెవెన్యూ వచ్చే సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయాలు విశాఖ నగరంలో ఉండగా.. వాటిలో కీలకమైన మూడుచోట్ల తనిఖీలు జరగడం గమనార్హం. సూపర్‌బజార్ కార్యాలయంలో రెండేళ్ల వ్యవధిలో మూడుసార్లు అనిశా ఆకస్మిక తనిఖీలు చేపట్టింది. గతంలో చేసిన సోదాల్లో కొన్ని డిజిటల్ పేమెంట్లను గుర్తించి నాటి అధికారులపై చర్యలు తీసుకున్నారు. తాజా తనిఖీల్లోనూ ఇదే కార్యాలయంలో లెక్కల్లో చూపని కొంత మొత్తాన్ని కనుగొన్నారు. అది స్టాంప్ పత్రాలు విక్రయం ద్వారా వచ్చిందా, ఇతర మార్గాల్లో వచ్చిందా అనేది అధికారులు తేల్చాల్సి ఉంది. పెదగంట్యాడ కార్యాలయంలోనూ గతంలో అనిశా తనిఖీలు జరిగాయి. కొందరు డాక్యుమెంట్ రైటర్లు అదనపు వసూళ్లకు పాల్పడుతున్నారని నాడు గుర్తించారు.

ఏయూలో చదివి.. ఉన్నత పదవి అలంకరించి..

వీపీఏ తదుపరి డిప్యూటీ ఛైర్మన్‌గా రోష్ని అపరంజి

వన్‌టౌన్, ఏయూ ప్రాంగణం, న్యూస్‌టుడే: విశాఖ పోర్టు అథారిటీ (వీపీఏ) తదుపరి డిప్యూటీ ఛైర్మన్‌గా ఐఏఎస్ అధికారిణి రోష్ని అపరంజి కొరటి నియమితులయ్యారు. ఈ నియామకం డిసెంబరు 29 నుంచి అమల్లోకి రానుంది. ప్రస్తుతం ఆ హోదాలో పని చేస్తున్న దుర్గేష్‌కుమార్ దుబే డిసెంబరు 28న రిలీవ్ కానున్నారు. ఈ మేరకు కేంద్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.

■ రోష్ని ఆంధ్ర విశ్వవిద్యాలయం పూర్వ విద్యార్థిని. ఏయూలో జర్నలిజం అండ్ మాస్ కమ్యూనికేషన్‌లో 2005-07లో పీజీ చేసి గోల్డ్ మెడల్ సాధించారు. అంతకుముందు డాక్టర్ లంకపల్లి బుల్లయ్య కళాశాలలో బీఎస్సీ బయో టెక్నాలజీలో డిగ్రీ పూర్తి చేశారు. 2011 అసోం-మేఘాలయ క్యాడర్ ఐఏఎస్ అధికారిణి. అసోంలో ఆరేళ్ల కలెక్టర్‌గా పనిచేశారు. తర్వాత వేర్వేరు హోదాల్లో పనిచేసి విశాఖ (దువ్వాడ) ఎస్ఈజెడ్‌కు బదిలీపై వచ్చి ప్రస్తుతం సంయుక్త ఎండీగా కొనసాగుతున్నారు.

■ అసోంలోని దేమాజీ జిల్లా కలెక్టర్‌గా ఉత్తమ సేవలందించినందుకు గతంలో ప్రధానమంత్రి నుంచి 'ఎక్సలెన్స్ ఇన్ పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్' అవార్డు, 2021లో ఉత్తమ ఎన్నికల అధికారిగా, అవార్డు దక్కించుకున్నారు. తండ్రి సుబాకర్‌రావు పోర్టు స్కూల్‌లో పనిచేసి అందులోనే ఉద్యోగ విరమణ పొందగా, తల్లి హేమలత కేజీహెచ్‌లో హెడ్ నర్స్‌గా పనిచేశారు. భర్త సీఐ ఎస్‌ఎఫ్‌లో కమాండెంట్‌గా సేవలందిస్తున్నారు. వీరికి ఇద్దరు పిల్లలున్నారు.

కృత్రిమ మేధలో యోధులా.. ఆలస్యమెందుకు..!

'యువ ఏఐ గ్లోబల్ యూత్ ఛాలెంజ్'కు ఆహ్వానం

దరఖాస్తుకు ఈనెల 30వ తేదీ వరకు గడువు

మధురవాడ, న్యూస్‌టుడే: ప్రపంచ వ్యాప్తంగా అన్ని రంగాల్లో కృత్రిమ మేధ (ఏఐ) శరవేగంగా విస్తరిస్తోంది. విద్యార్థులను ఆ దిశగా ప్రోత్సహించేందుకు కేంద్ర ప్రభుత్వం అడుగులు వేస్తోంది. మినిస్ట్రీ ఆఫ్ ఎలక్ట్రానిక్స్ అండ్ ఐటీ, మై భారత్, నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఎలక్ట్రానిక్స్, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ సంయుక్త భాగస్వామ్యంలో 'యువ ఏఐ గ్లోబల్ యూత్ ఛాలెంజ్' పేరుతో పోటీల నిర్వహణకు శ్రీకారం చుట్టి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నారు. నిజ జీవితంలో ఎదురయ్యే పలు సమస్యలకు ఏఐ ఆధారిత పరిష్కారాలు చూపే విద్యార్థులకు బహుమతులతోపాటు ప్రోత్సాహం కల్పించనున్నారు. ఈనెల 30 వరకు దరఖాస్తు గడువు విధించారు.

వీటికి ప్రాధాన్యం..

కృత్రిమ మేధ, పరిజ్ఞానం, సృజనాత్మకత ఆలోచనలు, బాధ్యతాయుత వినియోగ పద్ధతులకు సంబంధించిన ఆలోచనలకు అధిక ప్రాధాన్యం ఇస్తారు. సామాజిక సాధికారత, వ్యవసాయం, పరిశ్రమలు, రవాణా రంగాలు, స్మార్ట్ ఏకో సిస్టమ్, గ్రీన్ ఎనర్జీ, సుస్థిర నగరాలు, పర్యావరణ పరిరక్షణ, తదితర అంశాల్లో విద్యార్థులు ప్రాజెక్టులు రూపొందించాల్సి ఉంటుంది. నిపుణుల పరిశీలనలో ప్రాజెక్టు ఎంపికైతే ప్రభుత్వం దాన్ని దత్తత తీసుకునే అవకాశం ఉంది.

అర్హులు ఎవరంటే: ఈ పోటీల్లో పాల్గొనేందుకు 13 నుంచి 21 ఏళ్లలోపు యువత అర్హులు. 8వ తరగతి నుంచి పది, ఇంటర్, డిగ్రీ, బీటెక్ చదువుతున్న విద్యార్థులు ఒకరు, ఇద్దరు బృందంగా దరఖాస్తు చేసుకోవాలి. విజేతల ప్రాజెక్టులను వచ్చే ఏడాది ఫిబ్రవరి 19, 20 తేదీల్లో దిల్లీ వేదికగా జరిగే గ్లోబల్ ఏఐ సమ్మిట్‌లో ప్రదర్శిస్తారు.

దరఖాస్తు ఇలా: ఈనెల 30 లోపు https://impact.inidiaai.gov.in వెబ్‌సైట్‌లో దరఖాస్తు చేసుకోవాలి. ఆన్‌లైన్‌లో ఉచితంగా రిజిస్ట్రేషన్ చేసుకునే వెసులుబాటు కల్పించారు. దరఖాస్తు పత్రంలో ప్రాజెక్టు వివరాలను పొందుపరచాలి. అర్హతలకు సంబంధించిన సమాచారం కచ్చితంగా ఉంటేనే దరఖాస్తు స్వీకరిస్తారు.

● దిల్లీలో జరిగే కార్యక్రమానికి హాజరయ్యే వారికి ఉచిత ప్రయాణం, వసతి సౌకర్యాలు కల్పిస్తారు. మైనర్లతో పాటు ఒక గార్డియన్‌కు అవకాశం కల్పిస్తున్నారు.

1 ప్రథమ స్థానంలో నిలిచిన ప్రాజెక్టుకు రూ.15 లక్షలు.

2 ద్వితీయంలో నిలిస్తే రూ.10 లక్షలు.

కేటగిరీలో ప్రత్యేక గుర్తింపు అవార్డుల కింద రూ.5 లక్షలు అందిస్తారు.

మొత్తంగా రూ.85 లక్షలు బహుమతుల రూపంలో విజేతలకు ఇవ్వనున్నారు.

రాష్ట్ర భవిష్యత్తుకు తలమానికంగా భాగస్వామ్య సదస్సు

మంత్రి డోలా శ్రీబాల వీరాంజనేయ స్వామి

ఏయూ ప్రాంగణం, న్యూస్‌టుడే: ఆంధ్ర విశ్వవిద్యాలయం వేదికగా ఈనెల 14, 15 తేదీల్లో జరగనున్న అంతర్జాతీయ స్థాయి భాగస్వామ్య సదస్సు రాష్ట్ర భవిష్యత్తుకు తలమానికం కానుంది. ఈ మహా కార్యాన్ని దిగ్విజయం చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం అవిరళ కృషి చేస్తోందని జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి డోలా శ్రీబాల వీరాంజనేయ స్వామి అన్నారు. ఏయూ ఇంజినీరింగ్ కళాశాల మైదానంలో జరుగుతున్న ఏర్పాట్లను స్థానిక ప్రజాప్రతినిధులు, జిల్లా కలెక్టర్, ఇతర అధికారులతో కలిసి బుధవారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా విలేకరులతో మాట్లాడుతూ ప్రపంచస్థాయి భాగస్వామ్య సదస్సు విజయవంతానికి అధికార యంత్రాంగం పటిష్ఠ చర్యలు చేపడుతోందన్నారు. ఈ సదస్సుకు వేర్వేరు దేశాల నుంచి వందల సంఖ్యలో అతిథులు, వివిధ కంపెనీల ప్రతినిధులు రానున్నారని పేర్కొన్నారు. ఈ సదస్సు ద్వారా 410 ఒప్పందాల మేరకు రాష్ట్రానికి రూ.9.8 లక్షల కోట్ల పెట్టుబడులు, 7.5 లక్షల మంది యువతకు ఉద్యోగావకాశాలు వస్తాయని ఆశాభావం వ్యక్తం చేశారు. కొన్ని కీలక ప్రాజెక్టులకు శంకుస్థాపనలు కూడా జరుగుతాయన్నారు. ఈ సందర్భంగా సదస్సు ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిరప్రసాద్ మంత్రికి, ఇతర ప్రజా ప్రతినిధులకు వివరించారు. ఎమ్మెల్యేలు వెలగపూడి రామకృష్ణబాబు, వంశీకృష్ణ శ్రీనివాస్, విష్ణుకుమార్‌రాజు, మేయర్ పీలా శ్రీనివాసరావు, మాజీ ఎమ్మెల్సీ దువ్వారపు రామారావు, సీఐఐ ప్రతినిధి మౌళి, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

సదస్సు ఏర్పాట్లపై మంత్రి డి.బి.వి.స్వామికి వివరిస్తున్న కలెక్టర్ హరేంధిరప్రసాద్

చిరు బండి.. బరువు మీరెనండి..!

నిత్యం వేలాది వాహనాలు తిరిగే రహదారిలో వాహనాలపై వెళ్లేటప్పుడు చాలా జాగ్రత్తగా ప్రయాణించాలి. లేకుంటే పక్కన ప్రయాణించే వారు ప్రమాదాల బారినపడతారు. అక్కయ్యపాలెం నుంచి కంచరపాలెం మీదుగా ఎన్ఏడీ వైపుగా వెళ్తున్న ఓ వ్యానులో సామర్థ్యానికి మించి మూటలు ఎక్కించి తీసుకెళ్తున్నారు. ఏమాత్రం తాడు తెగినా, మూట జారినా వ్యాను వెనకాల ప్రయాణించే వాహన చోదకుల పరిస్థితి ఏంటని కొంతమంది ప్రయాణికులు ప్రశ్నిస్తున్నారు. పోలీసులు ఇటువంటి వాహనాలపై చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. –న్యూస్‌టుడే, అక్కయ్యపాలెం

(c) eenadu

అన్నప్రసాద పథకానికి రూ.4 లక్షల విరాళం

సింహాచలం, న్యూస్‌టుడే: శ్రీవరాహలక్ష్మీ నృసింహ స్వామివారి నిత్య అన్నప్రసాద పథకానికి నగరంలోని సాలిగ్రామపురం ప్రాంతానికి చెందిన నలుగురు దాతలు బుధవారం రూ.4 లక్షలు విరాళంగా సమర్పించారు. దాతలు చెనుతాల శంకరరావు, చెనుతాల అమృతపల్లవి, చెనుతాల తన్వి, తెన్నేటి దామోదర్ ఒక్కొక్కరూ రూ.లక్ష చొప్పున అందజేశారు. విరాళాన్ని దాతల ప్రతినిధి చెక్కు రూపంలో అన్నప్రసాద విభాగం పర్యవేక్షకుడు పాలూరి నరసింగరావుకు అందజేశారు. అధికారులు ఆయనకు స్వామివారి దర్శనం కల్పించారు. పండితులు వేద మంత్రాలతో ఆశీర్వదించి స్వామివారి ప్రసాదం, శేషవస్త్రాలు అందజేశారు.

పర్యవేక్షకుడు నరసింగరావుకు విరాళం చెక్కు అందిస్తున్న దాతల ప్రతినిధి

డీసీపీ-1 బాధ్యతల స్వీకరణ

జగదాంబ కూడలి, న్యూస్‌టుడే : విశాఖపట్నం శాంతిభద్రతల విభాగం డీసీపీ-1గా **వి.ఎన్.మణికంఠ చందోలు** బుధవారం బాధ్యతలు స్వీకరించారు. 2018 ఐపీఎస్ బ్యాచ్‌కు చెందిన ఆయన గతంలో విశాఖలో పని చేశారు.

పున్నమి వెన్నెల్లో.. పుణ్యనదీ హారతి

అడివివరం(సింహాచలం), న్యూస్‌టుడే: నిండు పున్నమి వెన్నెల్లో అప్పన్న స్వామి వరాహ పుష్కరిణి హారతి జ్వాలల కాంతుల్లో దేదీప్యమానంగా వెలిగిపోయింది. కార్తిక పౌర్ణమి పర్వదినాన్ని పురస్కరించుకుని సింహాచలం దేవస్థానం ఆధ్వర్యంలో బుధవారం సాయంత్రం వరాహ పుష్కరిణి వద్ద పుణ్యనదీ హారతి వైభవోపేతంగా జరిగింది. అప్పన్న ఆలయ స్థానాచార్యులు టి.పి.రాజగోపాల్, ప్రధానార్చకులు కరి సీతారామాచార్యులు నేతృత్వంలో అర్చక పరివారం ఈ కార్యక్రమాన్ని జరిపించింది. తొలుత పూలతోట దరి వేంకటేశ్వర స్వామి ఆలయం వద్ద శ్రీనివాసుడి ఉత్సవమూర్తులను శోభాయమానంగా అలంకరించి శేష వాహనంపై కొలువుదీర్చారు. నాదస్వర మంగళవాయిద్యాల నడుమ తిరువీధిగా దేవతామూర్తులను పుష్కరణి వద్దకు తీసుకొచ్చారు. గట్టుపై శ్రీవారిని అధిష్ఠింప చేసి శోడషోపచార పూజలు జరిపారు. స్వామికి, పుష్కరిణికి నక్షత్ర, కుంభ, ఆయురధి హారతులు సమర్పించారు. పలువురు మహిళలు చెరువు గట్టుపై దీపారాధనలు చేశారు. చినముషిడివాడకు చెందిన శ్రీనిర్మల నృత్య నికేతన్ విద్యార్థులు శాస్త్రీయ నృత్య ప్రదర్శన చేశారు. ఈవో ఎన్.సుజాత, ఏఈవోలు తిరుమలేశ్వరరావు, రమణమూర్తి, ఈఈ రమణ ఏర్పాట్లను పర్యవేక్షించారు. గోపాలపట్నం సీఐ ఎల్.సన్యాసినాయుడు బందోబస్తు నిర్వహించారు.

పుష్కరిణికి హారతి సమర్పిస్తున్న అర్చక స్వామి

చెరువు గట్టుపై శేషవాహనంపై కొలువుదీరిన శ్రీనివాసుడు

కాంతులీనిన జ్వాలా తోరణం

వెంకోజీపాలెం శ్రీగౌరి జ్ఞాన లింగేశ్వరాలయంలో..

మద్దిలపాలెం, న్యూస్‌టుడే: కార్తికపౌర్ణమి సందర్భంగా కొత్తవెంకోజీపాలెం శ్రీగౌరి జ్ఞానలింగేశ్వర ఆలయంలో జ్వాలాతోరణం ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా శివ, పార్వతుల విగ్రహాలను పల్లకీలో ఏర్పాటు చేసి పూజించారు. జ్వాలా తోరణం దర్శించుకుంటే సకల పాపాలు తొలగిపోతాయని భక్తుల నమ్మకం. పీతలవానిపాలెం శివాలయ ప్రాంగణంలో జీవీఎంసీ పరిధి 22వ వార్డు పీతలవానిపాలెం శివాలయం వద్ద కూడా జ్వాలాతోరణం నిర్వహించగా అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

జిల్లా సైన్స్ డ్రామా పోటీల విజేత శాంతినగర్ పాఠశాల జట్టు

విశాలాక్షినగర్, న్యూస్‌టుడే: విశ్వేశ్వరయ్య ఇండస్ట్రియల్ అండ్ టెక్నాలాజికల్ మ్యూజియం ఆధ్వర్యంలో బుధవారం జెడ్పీ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన జిల్లాస్థాయి సైన్స్ డ్రామా పోటీల్లో పెందుర్తి శాంతినగర్ జెడ్పీ ఉన్నత పాఠశాల జట్టు విజేతగా నిలిచింది. వ్యవసాయ రంగంలో సాంకేతికత ఉపయోగించి అధిక దిగుబడులు ఎలా సాధించవచ్చో ఆ పాఠశాల విద్యార్థులు చక్కటి ప్రదర్శనతో ప్రథమ స్థానం దక్కించుకున్నట్లు విద్యాశాఖాధికారి ఎన్.ప్రేమకుమార్ తెలిపారు. సైన్స్ అండ్ టెక్నాలజీ అనే అంశంపై నిర్వహించిన ఈ పోటీల్లో జిల్లా వ్యాప్తంగా 15 ప్రభుత్వ పాఠశాలల నుంచి.. 6 నుంచి 10వ తరగతి వరకు చదువుతున్న 120 మంది విద్యార్థులు హాజరయ్యారని జిల్లా సైన్స్ అధికారి పి.రాజారావు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపవిద్యాశాఖాధికారి సోమేశ్వరరావు, గైడ్ టీచర్ సీతామహాలక్ష్మి, తోటగరువు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఇన్‌ఛార్జి ప్రధానోపాధ్యాయులు రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ప్రశంసాపత్రాలు అందుకున్న విద్యార్థులతో అధికారులు, నిర్వాహకులు

ప్రజారోగ్యానికి కూటమి ప్రాధాన్యం

కేజీహెచ్‌లో హిమోడయాలసిస్ యూనిట్ ప్రారంభించిన మంత్రి డీఎస్‌బీవీ స్వామి

వన్‌టౌన్, న్యూస్‌టుడే : రాష్ట్ర ప్రజలంతా ఆరోగ్యంగా, ఆనందంగా ఉండాలన్నదే కూటమి ప్రభుత్వం లక్ష్యమని జిల్లా ఇన్‌ఛార్జి, రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖల మంత్రి డోలా శ్రీబాల వీరాంజనేయస్వామి అన్నారు. కేజీహెచ్ నెఫ్రాలజీ విభాగంలో ఎన్టీపీసీ సాయం రూ.2 కోట్లతో నవీకరించిన హిమో డయాలసిస్ యూనిట్‌ను మంత్రి బుధవారం పునఃప్రారంభించారు. యంత్రాల పనితీరు పరిశీలించి, రోగుల ఆరోగ్యంపై ఆరా తీశారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ...“ రాష్ట్ర ప్రజలకు ఉపయోగపడేలా రూ.25 లక్షలతో సార్వత్రిక ఆరోగ్య బీమా పథకానికి మంత్రివర్గం ఆమోదం తెలిపింది. కుప్పంలో ప్రయోగాత్మకంగా ప్రారంభించిన సంజీవని ప్రాజెక్టును త్వరలో రాష్ట్ర వ్యాప్తంగా విస్తరిస్తాం. కేజీహెచ్ నెఫ్రాలజీ విభాగంలో 13 సబ్ యూనిట్లు సేవలు అందిస్తుండగా, ఇప్పుడు మరో పది యూనిట్లు అదనంగా చేరాయి. ప్రజలకు మెరుగైన వైద్యసేవలు చేరువ చేయడమే లక్ష్యంగా పని చేస్తున్నాం..” అని మంత్రి పేర్కొన్నారు. కార్యక్రమంలో కలెక్టర్ హరేంధిరప్రసాద్, ఎమ్మెల్యేలు వంశీకృష్ణ శ్రీనివాస్, వెలగపూడి రామకృష్ణబాబు, పి.విష్ణుకుమార్ రాజు, మేయర్ పీలా శ్రీనివాసరావు, ఎన్టీఆర్ వైద్య సేవా ట్రస్టు ఎగ్జిక్యూటివ్ వైస్‌ఛైర్మన్ సీతంరాజు సుధాకర్, కేజీహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ ఐ.వాణి, ఏఎంసీ ప్రిన్సిపల్ డాక్టర్ సంధ్యాదేవి, ఇతర వైద్యాధికారులు టి.రవి రాజు, బీవీ.రమణ, రత్నప్రభ, ఎన్టీపీసీ ప్రతినిధులు పాత్రో, ప్రకాశ్ తదితరులు పాల్గొన్నారు.

యూనిట్‌ను పునఃప్రారంభిస్తున్న ఇన్‌ఛార్జి మంత్రి దోల శ్రీబాల వీరాంజనేయస్వామి, చిత్రంలో కలెక్టర్ హరేంధిరప్రసాద్, వైద్యాధికారులు రవిరాజు, వాణి, సంధ్యాదేవి, ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్, తదితరులు

రోడ్డు ప్రమాదంలో వృద్ధుడి దుర్మరణం

సూర్యనారాయణ (పాతచిత్రం)

విశాలాక్షినగర్, న్యూస్‌టుడే: రోడ్డు ప్రమాదంలో ఓ వ్యక్తి మృతి చెందగా ఇద్దరు గాయపడినట్లు ఆరిలోవ సీఐ మల్లేశ్వరరావు తెలిపారు. ఆ వివరాలిలా.. గురుద్వారా ప్రాంతానికి చెందిన ఆలేటి సూర్యనారాయణ (65) బుధవారం పైనాపిల్ కాలనీలోని బంధువుల ఇంటికొచ్చాడు. తిరిగి వెళ్లేందుకు సాయంత్రం సుమారు 6.30 గంటల సమయంలో రోడ్డు దాటుతుండగా.. సింహాచలం నుంచి హనుమంతువాక వైపు వస్తున్న ద్విచక్రవాహనం ఢీకొని అక్కడికక్కడే మృతి చెందాడు. సంబంధిత బైకుపై వచ్చిన ఇద్దరు యువకులకు గాయాలవ్వడంతో వారిని హెల్త్‌సిటీలోని ఓ ఆసుపత్రికి తరలించారు. మృతదేహాన్ని పంచనామా నిమిత్తం కేజీహెచ్‌కు తరలించి కేసు దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ పేర్కొన్నారు.

11 నుంచి డాక్‌యార్డు వంతెనపై రాకపోకలు

సింధియా, న్యూస్‌టుడే: గాజువాక పారిశ్రామిక ప్రాంతాన్ని నగరంతో అనుసంధానం చేస్తున్న నేవల్‌డాక్‌యార్డు (సర్దార్ వల్లభాయ్ పటేల్) వంతెనపై ఈనెల 11 నుంచి రాకపోకలు జరుగుతాయని పశ్చిమ ఎమ్మెల్యే గణబాబు తెలిపారు. పనుల పురోగతిపై ఆయన సంబంధిత అధికారులతో ఆరా తీశారు. ప్రజా అవసరాల దృష్ట్యా నవంబరు 11 నుంచి రాకపోకలు ప్రారంభం కానున్నాయన్నారు.

SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

నర్సీపట్నం మెయిన్ బ్రాంచ్ (00886), మెయిన్ రోడ్డు నర్సీపట్నం, నర్సీపట్నం గ్రామం, నర్సీపట్నం మండలం, అనకాపల్లి జిల్లా - 531116.

డిమాండ్ నోటీసు

(సెక్యూరిటైజేషన్ అండ్ రీకనస్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం 2002 సెక్షన్ 13(2) క్రింద - జారీ చేయబడిన నోటీసు)

I) ఋణగ్రహీతల పేర్లు మరియు చిరునామా: మెస్సర్స్ శ్రీ శ్రీ అనిత స్టోన్ క్రషర్స్, ఎస్.నెం.244-1/3-26/0-61, చోడవరం రోడ్డు, ఆర్ & బి రోడ్డు, రోలుగుంట గ్రామం & మండలం, అనకాపల్లి జిల్లా - 531114. మేనేజింగ్ పార్ట్‌నర్స్ మరియు / హామీదారులు: మెస్సర్స్ శ్రీ శ్రీ అనిత స్టోన్ క్రషర్స్, ప్రాతినిధ్యం వహిస్తున్న వారు 1వ మేనేజింగ్ పార్ట్‌నర్ మరియు హామీదారు : శ్రీ జన్ని వెంకట నరసింహారావు, తండ్రి: జన్ని కృష్ణమూర్తి, డి.నెం.1-162, శాంతి నగర్, బలిఘట్టం, నర్సీపట్నం గ్రామం & మండలం, అనకాపల్లి జిల్లా - 531116. వేరొక చిరునామా: శ్రీ జన్ని వెంకట నరసింహారావు, తండ్రి : జన్ని కృష్ణమూర్తి, సమీప డోర్ నెం. 3-3-138, ఫ్లాట్ నెం.ఎఫ్-102, 1వ ఫ్లోర్, [illegible]

II) లోన్ ఖాతా మరియు అకౌంట్ నెం: SME Cash Credit Loan A/c No. 39010840927 & SME Term Loan A/c No.39010850378 and SME-2 Term Loan A/c No.39011787789

[illegible]

చెల్లించకపోవుటచే సదరు ఖాతాను రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వారి నియమనిబంధనల ప్రకారము నిరర్ధక ఖాతాగా పరిగణింపబడినది. బ్యాంకు వారు రిజిష్టర్ పోస్టుద్వారా పంపించిన డిమాండు నోటీసు తిరిగి వచ్చినందున/ తిరుగు రశీదులు/ ఋణగ్రహీత/హామీదారు సంతకములు సరిగా లేనందున పత్రికా మూలకముగా మీకు మరల నోటీసు జారీ చేయడమగుచున్నది. కావున సదరు ఋణగ్రహీత / సహ ఋణగ్రహీత / హామీదార్లు పైన పేర్కొన్న మొత్తములను ఇప్పటి నుండి 60 రోజులలోగా, వడ్డీ మరియు ఇతర ఖర్చులతో సహా చెల్లించవలసినదిగా కోరడమైనది. లేని పక్షంలో పైన పేర్కొన్న చట్టము ప్రకారము బ్యాంకు బకాయిని రాబట్టుకొను నిమిత్తం తదుపరి చర్యలు గైకొనుట దిగువ సంతకందారునికి అనివార్యమవుతుంది.

తేది : 24-09-2025, ప్రదేశం : నర్సీపట్నం సం/- అధీకృత అధికారి, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

IN THE HONOURABLE COURT OF THE PRINCIPAL CIVIL JUDGE (SENIOR DIVISION) AT VISAKHAPATNAM

S.O.P. 24/2025

Between:
Kummaraguntla Anand Kumar ..Petitioner
And:
1. HSBC Electronic Data Processing India Private Limited represented by its Authorized Signatory, Madhapur, Hyderabad
2. Smt Samudrala Soujanya ..Respondents

GENERAL NOTICE

The public in general are hereby informed that the above-named petitioner filed the above petition to issue Succession Certificate in favour of the petitioner so as to enable him to receive the schedule mentioned amounts from HSBC Electronic Data Processing India Private Limited, payable to the deceased Kummaraguntla Venu Gopal S/o late Pandu Ranga Chary. The above matter stands posted to 24-11-2025

Therefore the public in general are hereby informed that if anyone having objections in the above matter, please appear before the Honourable Court on 24-11-2025 at about 10-30 A.M. and intimate the objections, failing which the matter will be decided exparte in your absence.

(By order of the court)

MALLA TULASIRAM
Advocate
Pendurthi, Visakhapatnam-531173
Visakhapatnam
Dt: 5-11-2025
Cell No. 93484 22444, 94900 02727
AP/749/2008

సమగ్ర జన గణనపై దృష్టి

భీమునిపట్నం, న్యూస్‌టుడే : ఇంటింటికీ వెళ్లి కచ్చితమైన వివరాలతో జన గణన చేయడం ద్వారా భవిష్యత్తులో అభివృద్ధికి బాటలు వేసే అవకాశం ఉంటుందని రాష్ట్ర జనాభా గణన విభాగం డైరెక్టర్ జె.నివాస్ పేర్కొన్నారు. విశాఖ జిల్లా భీమిలి జోన్ పరిధి రెండు, మూడు వార్డుల్లో ఈనెల 10 నుంచి 14 వరకు ప్రయోగాత్మకంగా జన గణన చేపట్టనున్నారు. ఈ నేపథ్యంలో బుధవారం భీమిలి జోనల్ కార్యాలయంలో పలువురు అధికారులు, సిబ్బందికి మూడు రోజుల శిక్షణ ప్రారంభించారు. తొలి రోజు ముఖ్య అతిథిగా హాజరైన జె.నివాస్ మాట్లాడుతూ... 2021లో చేపట్టాల్సిన లెక్కింపు కొవిడ్‌తో వాయిదా పడిందన్నారు. ప్రస్తుతం 2011 నాటి లెక్కలను ప్రామాణికంగా తీసుకోవాల్సి వస్తుందన్నారు. ఈసారి లెక్క పక్కాగా ఉండాలన్న ప్రభుత్వ ఆదేశాలతో ప్రతి ఒక్కరూ క్షేత్రస్థాయిలో పూర్తిస్థాయి సమాచారం సేకరించాలన్నారు. ప్రయోగాత్మక లెక్కింపు పూర్తవగానే, వచ్చే ఏడాది ఏప్రిల్ 26 నుంచి అన్ని ప్రాంతాల్లో జన గణన ప్రారంభిస్తామన్నారు. కార్యక్రమంలో జీవీఎంసీ అదనపు కమిషనర్ డి.వి.రమణమూర్తి, జనాభా గణన విభాగం డిప్యూటీ డైరెక్టర్ దయాసాగర్, భీమిలి జోనల్ కమిషనర్ వి.అయ్యప్పనాయుడు తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న రాష్ట్ర జనాభా గణన విభాగం డైరెక్టర్ జె.నివాస్, చిత్రంలో ఇతర అధికారులు

ఏయూ శతాబ్ది క్రికెట్ టోర్నీ పతకాల ఆవిష్కరణ

ఏయూ ప్రాంగణం, న్యూస్‌టుడే: ఆంధ్ర విశ్వవిద్యాలయం శతాబ్ది వేడుకల్లో భాగంగా క్రీడా విభాగం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న క్రికెట్ టోర్నమెంట్‌లో విజేతలకు అందించే పతకాలను బుధవారం ఏయూ పాలకమండలి సమావేశ మందిరంలో వీసీ ఆచార్య జీపీ రాజశేఖర్ ఆవిష్కరించారు. వీటికి ఒక వైపు ఏయూ, మరో వైపు శతాబ్ది సంవత్సర లోగోలు పొందుపర్చారు. శతాబ్ది క్రికెట్ టోర్నీలో పాల్గొనే క్రీడాకారుడికి ఇదొక అపూర్వ బహుమతిగా నిలిచేందుకు దీన్ని అందిస్తారు. ఈ సందర్భంగా క్రికెట్ టోర్నమెంట్‌లో యువతను పెద్ద సంఖ్యలో భాగస్వాములను చేస్తున్న క్రీడా విభాగాధికారులను వీసీ అభినందించారు. ఈ కార్యక్రమంలో రెక్టార్ ఆచార్య పి.కింగ్, రిజిస్ట్రార్ ఆచార్య కె.రాంబాబు, ప్రిన్సిపల్స్ ఆచార్య ఎ.నరసింహారావు, ఆచార్య జి.శశిభూషణరావు, తదితరులు పాల్గొన్నారు.

పతకాలను ఆవిష్కరిస్తున్న వీసీ ఆచార్య జీపీ రాజశేఖర్ తదితరులు

22న ‘అలెన్’ షార్ప్ పరీక్ష

విశాఖలో ప్రారంభమైన సంస్థ సేవలు

కార్పొరేషన్, న్యూస్‌టుడే : విశాఖపట్నంలో అలెన్ కెరీర్ ఇన్‌స్టిట్యూట్ సేవలు ప్రారంభిస్తున్నామని సంస్థ ఉపాధ్యక్షుడు, జోనల్ హెడ్ మహేష్ యాదవ్ తెలిపారు. బుధవారం నొవొటెల్‌లో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. జేఈఈ మెయిన్, అడ్వాన్స్‌డ్, నీట్, ఒలింపియాడ్స్, జూనియర్ డివిజన్ తరగతులు ఏప్రిల్ నుంచి ప్రారంభమవుతాయన్నారు. ఈనెల 22న అలెన్ షార్ప్ పరీక్ష నిర్వహించి, విజేతలకు బహుమతులు, ఉపకార వేతనాలు అందిస్తామన్నారు. సంస్థ ఆంధ్ర, తెలంగాణ రాష్ట్రాల సమన్వయకర్త సీతారాం నందూరి మాట్లాడుతూ..ద్వారకానగర్ 4వ లైన్‌లో శిక్షణ కేంద్రం ఏర్పాటు చేశామన్నారు. విశాఖ దక్షిణం ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ హాజరై సంస్థ ప్రచారపత్రాన్ని ఆవిష్కరించారు. సమావేశంలో విశాఖ అలెన్ సెంటర్ హెడ్ నితిన్ ముఖేష్ పాల్గొన్నారు.


ప్రచారపత్రం ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్, సంస్థ ప్రతినిధులు

ఇరుగు పొరుగు ఇళ్లల్లో చోరీలు | నిందితురాలిని అరెస్టు చేసిన పోలీసులు

పోలీసులు స్వాధీనం చేసుకున్న ఆభరణాలు

చిట్టివలస (తగరపువలస), న్యూస్‌టుడే : ఇరుగు పొరుగు వారితో నమ్మకంగా ఉంటూ, వారి ఇళ్లల్లోనే బంగారు ఆభరణాలు చోరీ చేసిన ఓ వివాహిత(30)ను భీమిలి క్రైం పోలీసులు బుధవారం అరెస్టు చేసి రిమాండ్‌కు పంపించారు. క్రైం ఎస్‌ఐ సూర్యప్రకాశరావు, బాధితుల వివరాలివి. నిందితురాలు తగరపువలస గాంధీబొమ్మ ప్రాంతంలో అద్దె ఇంట్లో ఉంటుంది. చుట్టు పక్కల నివాసం ఉంటున్న కె.కాంత(65), ఎన్.వరలక్ష్మి (50) ఇళ్లల్లో ఎవరూ లేని సమయంలో చొరబడి ఎనిమిది తులాల బంగారు ఆభరణాలను కాజేసింది. వాటిల్లో కొన్ని ఆభరణాలను స్థానిక బంగారు దుకాణాల్లో విక్రయించి రూ.లక్ష నగదు తీసుకుంది. ఈ ఘటనపై బాధితుల ఫిర్యాదుతో పోలీసులు రంగంలోకి దిగి పలు కోణాల్లో విచారించగా, అన్ని విషయాలు వెలుగులోకి వచ్చాయి. దీంతో పోలీసులు బంగారు ఆభరణాలను స్వాధీనం చేసుకుని, నిందితురాలిపై కేసు నమోదు చేశారు. భీమిలి క్రైం ఎస్‌ఐ సూర్యప్రకాశరావు, సిబ్బందిని నగర పోలీస్ కమిషనర్ శంఖబ్రత బాగ్చీ, క్రైం డీసీపీ కె.లతామాధురి, ఏసీపీ అన్నెపు నర్సింహమూర్తి అభినందించారు.

సమన్వయంతో ‘దీపోత్సవం’ ఏర్పాట్లు

పద్మనాభం, న్యూస్‌టుడే : ఈ నెల 19న జరిగే అనంత పద్మనాభస్వామి దీపోత్సవాన్ని విజయవంతం చేసేందుకు అధికారులు సమన్వయంతో పని చేయాలని భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు సూచించారు. బుధవారం కుంతీ మాధవస్వామి ఆలయ ప్రాంగణంలో నిర్వహించిన దీపోత్సవ సమన్వయ కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. భక్తులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా అన్ని ఏర్పాట్లు చేయాలన్నారు. వాహనాల పార్కింగ్, ట్రాఫిక్ నియంత్రణ, తాగునీరు, ప్రసాదం పంపిణీ కౌంటర్లపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. భక్తుల మధ్య తోపులాటలు లేకుండా బందోబస్తు ఏర్పాటు చేయాలని పోలీసులను ఆదేశించారు. అనంతరం దీపోత్సవ గోడపత్రిక ఆవిష్కరించారు. కార్యక్రమంలో భీమిలి ఆర్డీఓ సంగీత్ మాథుర్, జిల్లా దేవాదాయ శాఖ ఏసీ టి.అన్నపూర్ణ, ఏసీపీ అప్పలరాజు, ఎంపీడీఓ కె.రూపేష్, తహసీల్దార్ ఆనందరావు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

గోడపత్రిక ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు, తదితరులు

విశాఖ పోర్టు కార్యదర్శి బదిలీ



వన్‌టౌన్, న్యూస్‌టుడే : విశాఖ పోర్టు అథారిటీ (వీపీఏ) కార్యదర్శి **టి.వేణుగోపాల్** బుధవారం పదోన్నతిపై బదిలీ అయ్యారు. ఆయన్ను ఒడిశాలోని పరదీప్ పోర్టు అథారిటీ డిప్యూటీ ఛైర్మన్‌గా నియమిస్తూ కేంద్ర పోర్టులు, నౌక, జల రవాణా మంత్రిత్వ శాఖ ఉత్తర్వులు జారీ చేసింది. 1995లో విశాఖ పోర్టులో సహాయ పర్సనల్ అధికారిగా ఉద్యోగ బాధ్యతలు ప్రారంభించగా, 2019లో కార్యదర్శిగా పదోన్నతి పొందారు. ఆ తర్వాత కాండ్లా పోర్టులో కొంతకాలం పని చేసి, 2020లో తిరిగి విశాఖ పోర్టుకు వచ్చారు.

తల్లి మందలించిందని కొడుకు ఆత్మహత్య

గేదెల మోజేశ్

పీఎంపాలెం, న్యూస్‌టుడే: స్నేహితులతో జులాయిగా తిరుగుతున్నావని తల్లి మందలించడంతో కొడుకు ఆత్మహత్య చేసుకున్నాడు. పీఎంపాలెం సీఐ జి.బాలకృష్ణ తెలిపిన వివరాలివి. శ్రీకాకుళం జిల్లా పాతపట్నం మండలం తెంబూరుకు చెందిన గేదెల వెంకట్రావుకు భార్య, కుమారుడు మోజేశ్(16) ఉన్నారు. జీవనోపాధి నిమిత్తం ఏడేళ్ల క్రితం చంద్రంపాలెం దరి భరత్‌నగర్ వచ్చి నివాసముంటున్నారు. వారి కుమారుడు మోజేశ్ పదో తరగతి పరీక్షల్లో తప్పి ఖాళీగా ఉంటున్నాడు. గత కొద్దిరోజుల నుంచి తల్లి మందలిస్తోంది. దీంతో మనస్తాపానికి గురైన మోజేశ్ మంగళవారం రాత్రి చంద్రంపాలెం శ్మశానవాటికలోని చెట్టుకు ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. బుధవారం ఉదయం మృతదేహాన్ని గుర్తించిన స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. ఎస్సై భాస్కర్ దర్యాప్తు చేస్తున్నారు.

చికెన్ ధరలు

(కిలోకి - రూ.లలో)

	వెన్‌కాబ్	బ్యాగ్
ఫారం గేటు	108	105
లైవ్	135	125
డ్రెస్‌డ్	196	220
స్కిన్‌లెస్	223	230

EENADU Classifieds

BUSINESS SERVICES

లోకేష్ గోల్డ్ లోన్స్ బ్యాంక్/ ప్రైవేట్ తాకట్టులో ఉన్న బంగారాన్ని విడిపించి అదేరోజు మార్కెట్ రేటుకు కొనబడును. ✆ 9848488068, 7799223300.

శ్రీవల్లి గోల్డ్ లోన్స్ బ్యాంకు/ ప్రైవేట్ తనఖాలో ఉన్న బంగారాన్ని విడిపించి అదేరోజు మార్కెట్ ధరకు కొనబడును, అధిక రుణం ఇప్పించబడును. ✆ 9908545224.

FOR SALE

NAD దగ్గర Multi Cuisine రెస్టారెంట్‌లోని ఉన్న అన్ని సామాన్లు కలిపి 5 లక్షలు మాత్రమే. ఓనరు విదేశాల్లో జాబ్. ✆ 9440424420.

REAL ESTATE

FLAT FOR SALE

SEETHAMMADHARA

Rs.6999/Sft Luxury 3BHK 2450 Sft New Flat. North East Facing. 100% Vastu, Lift, Generator, 2 Parkings. Ph: 7893126804

HOUSE FOR SALE

ATCHYUTAPURAM

North East Corner House for Sale (Cellar+ G+1) Very Good Rental Property. Immediate Sale. Good Location ✆ 9885824528.

TAGARAPUVALASA

22లక్షలకే 2BHK హౌస్ NH-16కి 800 మీ॥ల సంగివలసలో వైజాగ్‌కి కేవలం, 24కి॥మీ॥ Prime Locationలో అమ్మకం 8374373299

PLOT FOR SALE

BHOGAPURAM

200 Sq.Yards N/E Corner Vuda Plot at Savaravalli 500 Mts From Highway Nr. Bhoghapuram Airport. ✆ 9704910838

భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయానికి దగ్గర్లో స్విమ్మింగ్‌పూల్, క్లబ్‌హౌస్, బ్యాంక్‌లోన్ సదుపాయంతో VUDA అప్రూవల్ ప్లాట్లు అమ్మకం. ✆ 8686997700.

JOBS

Wanted Dynamic Sales Executives for a reputed real estate company. Salary: 10,000 + Incen. 9346202030, 7675964466.

WANTED Male marketing vice Principals, Computer operators and female telecallers qualification any Degree: Age limit: 25 to 45 years. Salary: 12000/- to 20000/-, working location: Master Minds College Vizag. Contact: 8008557071, 9248722267.

Wanted for Food Court Asst. Restaurant Manager Captains, Stewards Kitchen, Chefs VMR- Central Aganampudi. 9045399799.

WANTED
TELE CALLERS - (F): 10 Nos
Work from Home Opportunity
Qlf : Inter / Any Degree.
Salary : 15k to 30k. PM
Job Location: Vizag.
Kalyani, Nr. NAD Kotha Road.
Contact HR between 10am to 7pm
83096 55089 / 77803 59852

Wanted Helpers: కార్పెంటర్ హెల్పర్స్, ఫిట్టర్స్, ప్లంబింగ్ హెల్పర్స్ కావలెను. 10th/ ITI/ చదువుతో ప్రమేయంలేదు. మద్దిలపాలెం, VSP. 8885161888 / 8886655592.

వైజాగ్, SKLM, VZM జిల్లాలో ప్రముఖ సంస్థలకు స్కూల్స్‌కు అవుట్ సోర్సింగ్ & కాంట్రాక్ట్ బేస్ ద్వారా పనిచేయుటకు అటెండర్స్, రికార్డ్ అసిస్టెంట్, జూనియర్ అసిస్టెంట్, బీట్ ఆఫీసర్స్, మండల & జిల్లా కోఆర్డినేటర్లు, సెక్షన్ ఇన్‌ఛార్జ్ కావలెను. 10th, ఇంటర్ ఎని(డిగ్రీ, పీజీ) MBA, MCA చేసినవారు M/F కావలెను. జీతం:20k to 40K ✆ 9160226051.

ప్రైవేట్ బ్యాంక్స్ హాస్పిటల్స్ పర్మినెంట్ & కాంట్రాక్ట్/ఔట్ సోర్సింగ్ పద్ధతిలో DEO's కంప్యూటర్ ఆపరేటర్స్ PO's ఆపరేటర్స్ బ్యాంకింగ్ క్లర్స్ సూపర్‌వైజర్స్ అటెండర్స్ జూ॥ రికార్డ్ Asst. GNM ANM 10th ఇంటర్ ఎనీ డిగ్రీ B.Tech PG వారు కావలెను. జీ:20 to 60k వ:18 to 42 M/F ఇంటర్వ్యూ 6,7, 8 VSP ✆ 9030022830.

ప్రైవేటు బ్యాంకులలోకి 10th, ఇంటర్ all(డిగ్రీ, B.Tech., Dip. & ITI) కావలెను. Sal:18-25k, Age 35లోపు, స్పాట్ జాయిన్. ✆ 7995439539.

స్కూల్, కాలేజీస్, వర్క్ ఫ్రం హోమ్ వర్క్ చేయుటకు 10th/ ఇంటర్/ డిగ్రీ విద్యార్హత కలిగిన స్త్రీ/పు అభ్యర్థులు కావలెను. వయస్సు 20-40 సం॥ SSR సర్వీసెస్, పెందుర్తి ✆ 9666340321.

ఉచిత శిక్షణ, భోజనం& వసతి సౌకర్యం & ఉద్యోగావకాశాలు గాజువాకలో, అర్హత: ITI, డిప్లమో పాస్ (పురుషులు మాత్రమే) ✆ 9573366611, 9959617457.

TOURS AND TRAVELS

ఇండియన్ రైల్వేస్- తమిళనాడు & కేరళలో పవిత్ర ఆలయాలైన అరుణాచలం, తిరుచ్చి, తంజావూర్, రామేశ్వరం, మదురై, కన్యాకుమారి, తిరువనంతపురం, గురువాయూర్, కొచ్చిన్‌కు ప్రత్యేక పర్యాటక రైలు. నవంబర్ 16 న, Rs. 19,950/- నుండి మొదలు. మరిన్ని వివరాలకు 9355021516 లో మరియు tourtimes.in ను సందర్శించండి.

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్పు, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

(c) eenadu

పెందుర్తి

తెరపై ఈనాడు

లక్ష్మీకాంత్ స్క్రీన్-1
మాస్ జాతర

స్క్రీన్-2
కె-ర్యాంప్

7న ఇంటర్వ్యూలు

చిట్టివలస (తగరపువలస), న్యూస్‌టుడే : తగరపువలస ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఆంగ్ల విభాగం గెస్ట్ ఫ్యాకల్టీ లెక్చరర్ నియామకానికి 7వ తేదీన ఇంటర్వ్యూ నిర్వహించనున్నట్లు ప్రిన్సిపల్ పి.శ్రీవాణి తెలిపారు. ఎంఏ ఇంగ్లీష్ ప్రాథమిక అర్హత కాగా, ఏపీ సెట్, పీహెచ్‌డీ పూర్తి చేసిన వారికి ప్రాధాన్యం ఉంటుందన్నారు. ఆసక్తి గల వారు ఒరిజినల్ సర్టిఫికెట్లతో ఆరోజు ఉదయం పది గంటలకు చిట్టివలస బాలికల జెడ్పీ ఉన్నత పాఠశాల సమీపంలోని కళాశాలకు హాజరుకావాలన్నారు.


మంగళగిరిలో వినతులు స్వీకరిస్తున్న ఎమ్మెల్యే రమేశ్‌బాబు

ప్రజా ఫిర్యాదుల స్వీకరణ

పెందుర్తి, న్యూస్‌టుడే: మంగళగిరిలోని జనసేన పార్టీ ప్రధాన కార్యాలయంలో బుధవారం జరిగిన జనవాణి కార్యక్రమంలో పెందుర్తి ఎమ్మెల్యే పంచకర్ల రమేశ్‌బాబు, ఉమ్మడి విశాఖ జనసేన అధ్యక్షుడు పాల్గొన్నారు. రాష్ట్రం నలుమూలల నుంచి వచ్చిన ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. వాటిని ఆయా శాఖల అధికారులకు పంపించి పరిష్కారానికి చర్యలు తీసుకుంటారని ఎమ్మెల్యే కార్యాలయం తెలిపింది

మేమున్నాం.. మీకు తోడుగా

80085 74978 సమయం: ఉ॥ 10 నుంచి మ॥ ఒంటి గంట మధ్య

వేపగుంట, న్యూస్‌టుడే : ?: వేపగుంట విద్యానగర్ శివారు గెడ్డ వాగు వైపు వీధి దీపాలు లేకపోవడంతో చీకటిగా ఉంది.
– రాజేశ్వరరావు ✓: చర్యలు తీసుకుంటాం.
– హరిబహుదూర్, ఏఈ, జోన్–8

సబ్బవరం, న్యూస్‌టుడే: ?: సబ్బవరం కేజీబీవీ వసతి గృహం పక్కన వ్యర్థాలు పేరుకుపోయాయి. – **డి.వసంతరావు** ✓: వ్యర్థాలను తొలగించే ఏర్పాటు చేస్తాం.
– జె.రాజేశ్వరరావు, గ్రామ కార్యదర్శి, సబ్బవరం
?: పాత సబ్బవరం నీళ్ల ట్యాంకు సమీపంలోని కాలువలో పూడిక తొలగించలేదు. మురుగు ముందుకు కదలడం లేదు. – **జి.నాయుడు**
✓: పూడిక తొలగించే ఏర్పాటు చేస్తాం.
– డి.ప్రసాదరావు, సర్పంచి, సబ్బవరం

వర్షం పడితే.. తరగతులు ఎక్కడో..?

◆ ముంపునకు గురవుతున్న తిక్కవానిపాలెం ప్రాథమిక పాఠశాల
◆ పట్టించుకోని అధికారులు

పరవాడ, న్యూస్‌టుడే

'వర్షం పడుతుందా.. అయితే మన పాఠశాల మునిగిపోయి ఉంటుంది.. ఈ రోజు తరగతులు ఎక్కడ నిర్వహిస్తారు.. అసలు మనకు తరగతులు ఉంటాయా.. లేదంటే నీరు తగ్గేంత వరకు సెలవు లేనా..' ఇదీ పరవాడ మండలంలోని తిక్కవానిపాలెం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల విద్యార్థుల పరిస్థితి. చిన్నపాటి వర్షం కురిసినా పాఠశాల ఆవరణలోకి నీరు చేరుతుంది. పాఠశాల ప్రహరీకి వెలుపల, లోపల నీరు నిలిచిపోయి చిన్నారులు లోపలికి వేళ్లేందుకు, వచ్చేందుకు అవకాశం లేకుండా పోతుంది. ఏళ్లుగా ఇదే పరిస్థితి కొనసాగుతున్నా పట్టించుకునే వారే లేకపోయారని విద్యార్థుల తల్లిదండ్రులు వాపోతున్నారు.

తుపాను ప్రభావంతో..: ఒకటి నుంచి అయిదో తరగతి వరకు 15 మంది విద్యార్థులు ఇక్కడ చదువుతున్నారు. ఒక ఉపాధ్యాయిని విధులు నిర్వర్తిస్తున్నారు. ఇటీవల మొంథా తుపాను కారణంగా భారీ వర్షాలు కురవడంతో పాఠశాల ప్రాంగణంతో పాటు బయట పరిసరాలు చెరువును తలపిస్తున్నాయి. తుపాను వెళ్లిపోయి వారం రోజులు గడుస్తున్నా.. నీరు మాత్రం ఎక్కడికక్కడే నిలిచిపోయింది. పెద్ద ఎత్తున నీరు నిలిచిపోడంతో ఆట వస్తువులు నీట మునిగిపోయాయి. తుపాను తీవ్రత తగ్గిన తరువాత గత నెల 31న పాఠశాలలను పునః ప్రారంభించారు. కానీ పాఠశాల లోపలికి వెళ్లే మార్గం లేకపోవడంతో మరో గత్యంతరం లేక నాటి నుంచి స్థానిక తుపాను రక్షిత భవనంలో విద్యార్థులకు తరగతులను నిర్వహిస్తున్నారు. బోధన, తదితర సామగ్రి పాఠశాల భవనంలో ఉండిపోవడంతో రక్షిత భవనంలో తరగతులు నిర్వహిస్తున్నారు. దీంతో విద్యార్థులు ఇబ్బంది పడుతున్నారు. పాఠశాల లోతట్టు ప్రాంతంలో ఉండడంతో మిగిలిన పరిసరాలు ఎత్తులో ఉన్నాయి.

తుపాను భవనంలో చదువుకుంటున్న విద్యార్థులు

ప్రహరీ లోపల నీట మునిగిన ఆట వస్తువులు

అందుకే ఈ పరిస్థితి నెలకొందని స్థానికులు చెబుతున్నారు. మోటార్లతో నీటిని తోడిస్తే తప్ప.. వారం రోజులైనా నీరు తగ్గే పరిస్థితి కనిపించడం లేదు.

శాశ్వత పరిష్కారమేది..?

పాఠశాల నిర్మాణం విషయంలో అప్పటి పాలకులు, అధికారులు నిర్లక్ష్యం వహించారని పలువురు అభిప్రాయపడుతున్నారు. నిర్మాణ సమయంలో పునాదులు ఎత్తుగా వేసి.. నీరు బయటకు వెళ్లే మార్గం చూపించి ఉంటే ఈ పరిస్థితి నెలకొనేది కాదని చెబుతున్నారు. ఆట, విద్యా బోధన సామగ్రి పాడైపోయి.. బాలలు చదువుకు, ఆటలకు దూరమయ్యే ప్రమాదం ఉందని విద్యార్థుల తల్లిదండ్రులు వాపోతున్నారు. వర్షం పడిన ప్రతీ సారి ఇదే పరిస్థితి ఏర్పడుతుండడంతో చిన్నారులను పాఠశాలకు పంపించాలంటే భయపడాల్సి వస్తోందని ఆవేదన చెందుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి పాఠశాలకు ముంపు సమస్య లేకుండా శాశ్వత పరిష్కారం చూపాలని కోరుతున్నారు.

అయ్యప్పను దర్శించుకున్న విప్ గణబాబు

పెందుర్తి, న్యూస్‌టుడే: పెందుర్తి - ఆనందపురం రహదారిలోని ఉత్తరాంధ్ర శబరిమల క్షేత్రాన్ని పశ్చిమ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ పెతకంశెట్టి గణబాబు బుధవారం దర్శించుకున్నారు. ఆయనకు అయ్యప్ప సేవా ట్రస్ట్ సభ్యులు ఘనంగా స్వాగతం పలికారు. స్వామి సన్నిధిలో అర్చకులు ఆయన గోత్ర నామాలతో పూజలు చేశారు. వేద మంత్రాలతో ఆశీర్వదించి శేష వస్త్రంతో సత్కరించారు. కార్యక్రమంలో రాష్ట్ర గవర కార్పొరేషన్ డైరెక్టర్ వేగి పరమేశ్వరరావు, శరగడం బుజ్జి, గురుస్వామి రాము, తదితరులు పాల్గొన్నారు.

ఆలయ కమిటీ సభ్యులతో ప్రభుత్వ విప్ గణబాబు

ఐక్యతతో భాజపా బలోపేతం

సబ్బవరం, న్యూస్‌టుడే: పార్టీ బలోపేతానికి కార్యకర్తలంతా కలిసి పనిచేయాలని భాజపా జిల్లా ఉపాధ్యక్షుడు పట్టాభి ప్రసాద్ అన్నారు. బుధవారం సబ్బవరంలోని ఆ పార్టీ కార్యాలయంలో మండల భాజపా అధ్యక్షుడు గొంప నరసింగరావు అధ్యక్షతన కార్యకర్తలతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ప్రసాద్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. గోడ పత్రికను ఆవిష్కరించారు. భాజపా శ్రేణులు ఇంటింటికీ వెళ్లి ప్రధాని నినాదాన్ని వినిపించాలని.. స్వదేశీ వస్తువుల వినియోగానికి కృషి చేయాలని తెలిపారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ రెడ్డి రామునాయుడు, భాజపా మండల కార్యదర్శులు చక్రవర్తి, అప్పారావు, దేముడుబాబు, శ్రీను, రాముడు, తదితరులు పాల్గొన్నారు.

గోడపత్రిక ఆవిష్కరిస్తున్న భాజపా నేతలు, కార్యకర్తలు

యదుమేళాకు తరలిన యాదవులు

పెందుర్తి, న్యూస్‌టుడే: జిల్లా యాదవ సంఘం ఆధ్వర్యంలో నగరంలోని బీచ్ రోడ్డులో బుధవారం జరిగిన యదుమేళాకు పెందుర్తి యాదవ సంఘం ప్రతినిధులు తరలివెళ్లారు. సంఘం ప్రతినిధులు అయితి సింహాచలం నాయుడు, చందక చలపతిరావు, కాయితి ఎర్రిబాబు, ఉప్పిలి కనకరాజు, పీతల విష్ణుమూర్తి, బంధం రాంబాబు, తదితరులు పాల్గొన్నారు.

యదుమేళా కార్యక్రమానికి బయలుదేరిన యాదవ సంఘం ప్రతినిధులు

పేదలకు నిత్యావసరాలు అందజేత

వృద్ధురాలికి సరుకులు అందిస్తున్న ప్రత్యేకాధికారి సత్తిబాబు, పీ4 ప్రోగ్రాం సిబ్బంది

ఎస్‌ఆర్‌పురం (పెందుర్తి), న్యూస్‌టుడే: ప్రభుత్వం అమలు చేస్తున్న పీ4 కార్యక్రమంలో భాగంగా పెందుర్తి నియోజకవర్గం ప్రత్యేకాధికారి, గృహనిర్మాణ శాఖ పీడీ సీహెచ్.సత్తిబాబు బుధవారం ముగ్గురు పేదలకు నిత్యావసరాలు అందజేశారు. ప్రభుత్వం పిలుపు మేరకు పీ4లో భాగంగా మూడు బంగారు కుటుంబాలకు సాయం అందించాలన్న సంకల్పంతో సొంత నిధులతో సమకూర్చినట్లు సత్తిబాబు తెలిపారు. పెందుర్తి మండలం ఎస్‌ఆర్.పురం గ్రామానికి చెందిన ఎన్.గురమ్మ, టి.కనకమ్మ, ఎం.రాములమ్మకు బుధవారం పీ4 సిబ్బందితో కలిసి నిత్యావసర సరకులు పంపిణీ చేశారు.

వైద్య విద్యార్థుల ప్రతిభకు అవార్డులు

నాయుడుతోట(వేపగుంట), న్యూస్‌టుడే : నాయుడుతోట శ్రీసాయిమాధవనగర్‌లోగల శంకర్ ఫౌండేషన్ కంటి ఆసుపత్రి వైద్యశాలలో ప్రతిభను కనబరిచిన వైద్య విద్యార్థులకు అవార్డుల ప్రదానోత్సవం బుధవారం ఆసుపత్రి ప్రాంగణంలో జరిపారు. అవార్డులు పొందిన వారిలో శృతి, ధరణి, భరణి, గాయత్రి, జె.మన్మథరావులు ఉన్నారు. శంకర్ ఫౌండేషన్ మేనేజింగ్ ట్రస్టీ ఆత్మకూరి కృష్ణమాచార్ విద్యార్థుల కృషి, అంకిత భావాన్ని ప్రశంసిస్తూ వారిని అభినందించారు. కార్యక్రమంలో జనరల్ మేనేజరు కె.రాధాకృష్ణన్, వైద్యకళాశాల ప్రిన్సిపల్ పి.కృష్ణ ప్రసాద్, ఉప ప్రిన్సిపల్ నవీన్ తదితరులు పాల్గొన్నారు.

అవార్డులు గెలుచుకున్న విద్యార్థులతో అధ్యాపకులు

పంట రక్షణ చర్యలపై అవగాహన

ముదపాకలో వరి పంటను పరిశీలిస్తున్న ఏడీఏ హరికృష్ణ, ఏవో చంద్రావతి

పెందుర్తి, న్యూస్‌టుడే: పెందుర్తి మండలంలో వరి పంటకు మానిపండు తెగులు ఆశించిందని పెందుర్తి మండల వ్యవసాయాధికారి చంద్రావతి పేర్కొన్నారు. బుధవారం ఏడీఏ హరికృష్ణతో కలిసి మండలంలోని గుర్రమ్మపాలెం, ముదపాక గ్రామాల్లో 'పొలం పిలుస్తోంది' కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా రైతులకు మాని పండు తెగులు నివారణకు తీసుకోవాల్సిన చర్యలను వివరించారు. నిర్లక్ష్యం చేస్తే తెగులు వృద్ధి చెందే అవకాశం ఉన్న నేపథ్యంలో నివారణ మందులను సాయంత్రం వేళ పిచికారీ చేయాలని రైతులకు సూచించారు.

పదో తరగతి పరీక్షల నిర్వహణపై దృష్టి

లంకెలపాలెం(పరవాడ), న్యూస్‌టుడే: వచ్చే ఏడాది మార్చిలో జరగనున్న పదో తరగతి పరీక్షలు ప్రశాంత వాతావరణంలో జరిగేలా విద్యాశాఖ ఇప్పటి నుంచే చర్యలు చేపట్టింది. పదో తరగతి పరీక్షల జిల్లా అసిస్టెంట్ కమిషనర్ శ్రీధర్‌రెడ్డి తెలిపారు. ఈ మేరకు బుధవారం ఆయన పరవాడ మండలం లంకెలపాలెం, పెదముషిడివాడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో పరీక్ష కేంద్రాలను తనిఖీ చేశారు. పరీక్ష కేంద్రాల తరగతి గదులు, విద్యుత్తు సదుపాయం, ప్రహరీ గోడ, తాగునీరు, మరుగుదొడ్లు, ఇంటర్నెట్ తదితర సౌకర్యాలు పరిశీలించారు. కేంద్రాల్లో కల్పిస్తున్న వసతులకు సంబంధించి ప్రభుత్వానికి నివేదిక ఇస్తామని ఆయన తెలిపారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు రౌతు నాగేశ్వరరావు, కృష్ణ, ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.

లంకెలపాలెం పాఠశాలలో తనిఖీ చేసిన శ్రీధర్‌రెడ్డి, తదితరులు

సాంకేతిక రంగంలో ప్రతిభ

సబ్బవరం, న్యూస్‌టుడే: సబ్బవరం ప్రతిభ విద్యాలయం విద్యార్థులు స్కూల్ కనెక్ట్ ప్రోగ్రాం ద్వారా చెన్నై ఐఐటీ నిర్వహించిన ఆన్‌లైన్ కోర్సును విజయవంతంగా పూర్తి చేశారు. విద్యార్థులు ఆర్.కావ్య సిద్ధిశ్రీ, ఎస్.నవ్య, డి.హర్షిత్, డి.కార్తిక్, జి.శరణ్య, సీహెచ్.చంద్రశేఖర్ ఐఐటీ నిర్వహించిన పలు విభాగాల్లో నైపుణ్యాలు నేర్చుకుని శిక్షణ పూర్తి చేసుకున్నారని నిర్వాహకులు ఎ.రమణ బుధవారం తెలిపారు. సాంకేతిక రంగంలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను పాఠశాల డైరెక్టర్ శరత్ తేజ అభినందించారు.

కోర్సు పూర్తి చేసుకున్న విద్యార్థులు

మురుగుతో తప్పని అవస్థలు

దర్పణం

శానాతివానిపాలెం శివాలయం సమీప వీధిలో మురుగు కాలువ పూడుకుపోయింది. మురుగు ముందుకు పారే అవకాశం లేకపోవడంతో రోడ్డుపై ప్రవహిస్తోంది. దీంతో తీవ్ర దుర్వాసన వచ్చి స్థానికులు ఇబ్బంది పడుతున్నారు. ప్రస్తుతం కురుస్తున్న వర్షాలకు సమస్య ఇంకా తీవ్రమైందని ఆవేదన చెందుతున్నారు. దోమలు, ఈగలు పెరిగి అనారోగ్యం బారిన పడే అవకాశం ఉందని వాపోయారు. స్థానిక సచివాలయానికి సమీపంలోనే ఈ సమస్య ఉన్నప్పటికీ అధికారులు చూసీ చూడనట్లు వ్యవహరిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని కాలనీవాసులు కోరుతున్నారు. – న్యూస్‌టుడే, వేపగుంట

ప్రశాంతినగర్ మల్లీశ్వర స్వామి ఆలయంలో...

పెందుర్తి రాజుచెరువులో ..

నాయుడుతోటలో....

జ్వాలాతోరణం.. దివ్యజ్ఞాన స్వరూపం

ఉత్తరాంధ్ర శబరిమల క్షేత్రంలో..

పెందుర్తి, వేపగుంట, పరవాడ, న్యూస్‌టుడే: సకల పాపాలను హరించి.. నరక బాధలను తప్పించాలని సంకల్పిస్తూ అశేష భక్తజనం జ్వాలాతోరణం చుట్టూ ప్రదక్షిణ చేసి ప్రణమిల్లారు. బుధవారం రాత్రి పెందుర్తి నియోజకవర్గంలోని పలు శివాలయాల్లో జ్వాలాతోరణాలు సంప్రదాయబద్ధంగా జరిగాయి. అర్చకులు పార్వతీ పరమేశ్వరుల ఉత్సవమూర్తులను విశేషంగా అలంకరించి పల్లకీలో కొలువుదీర్చారు. అరటి ఆకులు, ఎండుగడ్డితో జ్వాలాతోరణాలు కట్టి ఆది దంపతులతో కలిసి ప్రదక్షిణలు చేశారు. ★ ఉత్తరాంధ్ర శబరిమల క్షేత్రంలో జ్యోతిస్వరూపుడైన మణికంఠుడికి విశేష దీపారాధనలు చేశారు. ★ 97వ వార్డు చినముషిడివాడ శ్రమశక్తినగర్‌లోని పార్వతీ సమేత రామలింగేశ్వర స్వామి ఆలయంలో, 96వ వార్డు పెందుర్తి ప్రశాంతినగర్‌లోని భ్రమరాంబా సమేత స్వయంభూ మల్లికార్జునస్వామి ఆలయంలో, పెందుర్తి రాజు చెరువు వద్ద గౌరీ పరమేశ్వరుల సన్నిధిలో వైభవంగా జ్వాలా తోరణం నిర్వహించారు. ★ నాయుడుతోట రవినగర్‌లో బాలాత్రిపురేశ్వరి పీఠంలో పీఠం నిర్వాహకులు బ్రహ్మర్షి వేదమూర్తి దివాకరుణి శ్రీరామచంద్రశేఖర్ ఆధ్వర్యంలో దీపారాధన, జ్వాలా తోరణం పూజలు జరిగాయి. వేపగుంట ముత్యమాంబ అమ్మవారి ఆలయ ప్రాంగణంలో, శానాతివానిపాలెం, కృష్ణానగర్, ప్రహ్లాదపురం, నరవ ఉమానాగలింగేశ్వర స్వామి ఆలయాల్లో జ్వాలా తోరణం పూజలు ఘనంగా నిర్వహించారు.

★ పరవాడ మల్లికార్జునస్వామి, దేశపాత్రునిపాలెం ఉమారామలింగేశ్వరస్వామి ఆలయాల్లో జ్వాలాతోరణం సంప్రదాయబద్ధంగా జరిగింది.

అప్పికొండ సోమేశ్వరాలయం వద్ద..

దేశపాత్రునిపాలెంలోని శివాలయం వద్ద..

'వస్త్ర సంచుల్ని వాడుదాం.. పర్యావరణాన్ని కాపాడుదాం'

జెర్రిపోతులపాలెం(వేపగుంట): ప్లాస్టిక్ సంచులను వదిలేసి వస్త్ర సంచులను వాడి పర్యావరణాన్ని కాపాడుదామని జెర్రిపోతులపాలెం సర్పంచి మడక అప్పలరాజు గ్రామ ప్రజలకు పిలుపునిచ్చారు. స్థానిక పంచాయతీ పరిధిలో పర్యావరణాన్ని కాపాడుదాం అనే కార్యక్రమాన్ని యాక్షన్ ఎయిడ్ కర్ణాటక ప్రాజెక్ట్స్ ఫెసిలిటేటర్ ఐ.కృష్ణకుమారి ఆధ్వర్యంలో బుధవారం జరిగింది. మేహాద్రి రిజర్వాయర్ పరిధిలోని మత్స్యకారులతో సమావేశమయ్యారు. ప్లాస్టిక్ వాడకంతో కలిగే నష్టాలను వివరించారు. ప్రతీ ఒక్కరూ మొక్కలు నాటాలని కోరారు. కార్యక్రమంలో గ్రామస్థుల ప్రతినిధి దేవుడు, గ్రీన్‌క్లైమేట్ టీం ఎన్జీవో వ్యవస్థాపక కార్యదర్శి జేవీ రత్నం తదితరులు పాల్గొన్నారు. గ్రామంలోని వారికి వస్త్ర సంచులను పంచి పెట్టారు.

ప్రచారం చేస్తున్న సర్పంచి అప్పలరాజు, తదితరులు

రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక

పరవాడ, న్యూస్‌టుడే: స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ (ఎస్‌జీఎఫ్) ఆధ్వర్యంలో ఇటీవల నిర్వహించిన అండర్ 14, 17, 19 విభాగాల్లో జరిగిన పలు క్రీడల్లో పరవాడ మండలం పి.భోనంగి సంస్కృతి గ్లోబల్ స్కూల్ విద్యార్థులు 66 మంది ప్రతిభ కనబరిచి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల స్పోర్ట్స్ డైరెక్టర్ జి.మధుబాబు తెలిపారు. ఈ మేరకు బుధవారం పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో విద్యార్థులను ప్రిన్సిపల్ సీతాలక్ష్మి, సీఈవో నిశాంత్ అభినందించారు. జాతీయ స్థాయికి అర్హత సాధించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో కోచ్‌లు, ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.

ఎంపికైన వారితో ప్రిన్సిపల్ సీతాలక్ష్మి, సీఈవో నిశాంత్

నేత్ర వైద్య శిబిరానికి స్పందన

పరవాడ, న్యూస్‌టుడే: పరవాడ ఫార్మాసిటీ రాంకీ ఫైర్ స్టేషన్ వద్ద బుధవారం రాంకీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో విశాఖ కంటి ఆసుపత్రి సహకారంతో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు, తొలుత శిబిరాన్ని రాంకీ ఫౌండేషన్ డిప్యూటీహెడ్ శ్రీకాంత్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దృష్టిని ప్రసాదించే నేత్రాల పట్ల ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలన్నారు. అనంతరం కంటి వైద్యులు సుమతి, రాము తదితర కంటి వైద్య సిబ్బంది 101 మందికి కంటి పరీక్షలు చేసి అవసరమైన వారికి మందులు ఉచితంగా పంపిణీ చేశారు. కార్యక్రమంలో విశాఖ కంటి ఆసుపత్రి ప్రోగ్రాం మేనేజర్ సాయి కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

రమేశ్‌బాబును అభినందిస్తున్న ప్రిన్సిపల్ శిరీషారాణి

సబ్బవరం జూనియర్ కళాశాల విద్యార్థికి బంగారు పతకం

సబ్బవరం, న్యూస్‌టుడే: అస్మా జాతీయ స్థాయి ఓపెన్ కాంపిటేషన్ కుంగ్‌ఫూ, కరాటే, తైక్వాండో ఛాంపియన్‌షిప్ జూనియర్ విభాగం అండర్-16 పోటీలు ఈ నెల 2న విజయవాడలో జరిగాయి. సబ్బవరం ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థి తమరాల రమేశ్‌బాబు ఈ పోటీలో పాల్గొని బంగారు పతకం సాధించాడని జాతీయ సేవా పథకం ప్రోగ్రాం అధికారి వరప్రసాద్ బుధవారం తెలిపారు. ఈ మేరకు కళాశాల ప్రిన్సిపల్ పి.శిరీషారాణి విద్యార్థిని అభినందించారు.

శ్రమశక్తినగర్‌లో..

రాంపురంలో..

పరవాడలో మల్లికార్జునస్వామి

స్వయంభూవరంలో..

దేశపాత్రునిపాలెంలో..

ఘనంగా కార్తిక పౌర్ణమి పూజలు

పెందుర్తి, సబ్బవరం, పరవాడ, న్యూస్‌టుడే: కార్తిక పౌర్ణమి పర్వదినాన్ని పురస్కరించుకుని పెందుర్తి నియోజకవర్గంలో బుధవారం పలు దేవాలయాల్లో ప్రత్యేక పూజలు, ఆరాధనలు జరిగాయి. ● జీవీఎంసీ 97వ వార్డు చినముషిడివాడ శ్రమశక్తినగర్ పోర్టు కాలనీలో పార్వతీ సమేత రామలింగేశ్వర స్వామి సన్నిధిలో అర్చకులు పార్వతీదేవిని గాజులతో మంగళ గౌరిగా అలంకరించారు. పరమేశ్వరుడిని అర్ధనారీశ్వరుడిగా ఆరాధించారు. ● రాంపురం సాధూమఠం దరి రమా సత్యనారాయణ స్వామి దేవాలయంలో విశేష అభిషేకాలు జరిగాయి. ● సబ్బవరం మండలం దేవీపురంలోని దక్షవాటిలో, కొండపై కొలువైన ఈశ్వరాలయంలో పంచామృత అభిషేకాలు నిర్వహించారు. సబ్బవరం రామలింగేశ్వరాలయంలో, పెదనాయుడుపాలెం మల్లికార్జున స్వామి ఆలయంలో, లింగాలతిరుగుడు సోమలింగేశ్వరాలయంలో, పెదయాతపాలెం ద్వాదశ జ్యోతిర్లింగాలయంలో ప్రత్యేక పూజలు జరిగాయి. ● పెదగంట్యాడ మండలం అప్పికొండ సోమేశ్వరాలయం భక్తులతో కిటకిటలాడింది.

దక్షవాటిలో శివలింగానికి పూజలు చేస్తున్న భక్తులు

వేపగుంట, న్యూస్‌టుడే : ముత్యమాంబ అమ్మవారి ఆలయ ప్రాంగణంలో బుధవారం శివపార్వతుల కల్యాణోత్సవం ఘనంగా జరిగింది. ప్రధాన అర్చకులు శేషాద్రి శర్మల సారథ్యంలో ప్రత్యేక పూజలు జరిగాయి. అన్న ప్రసాద వితరణ జరిగింది.

ప్రహరీ దాటని ఆహ్లాదం.. అభివృద్ధి జరగక అధ్వానం

పెందుర్తి, న్యూస్‌టుడే

జీవీఎంసీ జోన్-8 పరిధిలో ఉద్యానవనాల అభివృద్ధి ప్రహసనంగా మారింది. శంకుస్థాపన చేయడంలో చూపిన ఆర్భాటం, శ్రద్ధ పనులు కొనసాగింపులో కనిపించడం లేదన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. రూ.కోట్ల వ్యయంతో చేపట్టిన పనులు ఏడాది పూర్తవుతున్నా సగం కూడా పూర్తి కాకపోవడం గమనార్హం. జోన్-8 పరిధిలోని పలు వార్డుల్లో ఇదే పరిస్థితి కొనసాగుతోంది. స్వయంగా నగర మేయర్, ఇద్దరు స్థాయీ సంఘం సభ్యులు ప్రాతినిధ్యం వహిస్తున్న జోన్‌లోనే పరిస్థితి ఇలా ఉంటే ఇతర ప్రాంతాల పరిస్థితి ఎలా ఉంటుందో ఆలోచించాల్సిందేనని పలువురు కాలనీవాసులు వాపోతున్నారు. పనులను ప్రారంభించిన గుత్తేదారులు ప్రహరీలను నిర్మించి చేతులు దులిపేసుకుంటున్నారన్న విమర్శలు వినిపిస్తున్నాయి.

96వ వార్డు సూర్యానగర్‌లో..: జీవీఎంసీ 96వ వార్డు పెందుర్తి సూర్యానగర్‌లో రూ.కోటి నిధులతో ఉద్యానవనం నిర్మాణ పనులు సుమారు ఏడాది కిత్రం ప్రారంభించారు. ప్రహరీ నిర్మించి మిగిలిన పనులను ఎక్కడికక్కడే వదిలేశారు. నడక మార్గం చుట్టూ తుప్పలు పెరిగిపోయాయి. ఇతర పనులు అరకొరగా ఉన్నాయి. నిర్మాణ సామగ్రి చిందరవందరగా పడి ఉంది.

రెండు పార్కుల్లోనూ అదే పరిస్థితి..: 97వ వార్డు చినముషిడివాడలోని వుడా కాలనీ, పీఎఫ్ కాలనీల్లో పార్కుల అభివృద్ధి పనులు నత్తనడకన జరుగుతున్నాయి. నెలలు గడిచిపోతున్నా పనుల్లో ఎటువంటి పురోగతి కనిపించడం లేదు. చాన్నాళ్లు పనులు నిలిచిపోయిన తర్వాత ఇటీవల ఈ రెండు పార్కుల్లో నామమాత్రంగా పనులు మొదలుపెట్టి.. వర్షాల పేరుతో మళ్లీ నిలిపివేశారు. వినియోగంలో ఉన్న పీఎఫ్ కాలనీ పార్కు నిరుపయోగంగా మారింది.

95వ వార్డు సాయిసాధనగర్-2లో..: పాపయ్యరాజుపాలెం గొల్లవిల్లివానిపాలెం దరి సాయిసాధనగర్-2లో పార్క్ ప్రహరీ నిర్మించి.. ఆవరణలో బహిరంగ వ్యాయామ పరికరాలు ఏర్పాటు చేశారు. మిగిలిన పనులు నామమాత్రంగా ప్రారంభించి వదిలేశారు. దీంతో వ్యాయామ పరికరాల చుట్టూ గడ్డి, పిచ్చిమొక్కలు పెరిగిపోయాయి. పార్కు ప్రారంభమయ్యేలోగా వ్యాయామ పరికరాలు మరమ్మతులకు గురవుతాయని కాలనీ వాసులు అసహనం వ్యక్తం చేస్తున్నారు.

జోన్-8లో నత్తనడకన ఉద్యానవనాల పనులు

97వ వార్డు పీఎఫ్ కాలనీలో అసంపూర్తిగా...

95వ వార్డు సాయిసాధనగర్-2లో బహిరంగ వ్యాయామ పరికరాల దుస్థితి ఇలా..

శ్రద్ధ చూపితేనే ప్రజాధనం సద్వినియోగం: ప్రజాధనంతో చేపట్టిన పనులను ప్రారంభించడంతో పాటు పూర్తి చేయడంలో ప్రజా ప్రతినిధులు, అధికారులు శ్రద్ధ చూపితేనే సద్వినియోగమవుతాయని పలువురు అభిప్రాయపడ్డారు. టెండర్లు దక్కించుకున్న గుత్తేదారులే రోడ్లు, ఇతర అభివృద్ధి పనులు కూడా చేస్తున్నారు. ఈ నేపథ్యంలో నిధులు ఖర్చు చేయడంలో ఇబ్బంది ఏర్పడి ఉద్యానవనాలను పట్టించుకోకుండా వదిలేస్తున్నారన్న వాదన వినిపిస్తోంది. ఇప్పటికైనా యంత్రాంగం దృష్టి సారించి నిర్ణీత గడువులోగా పనులు పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని ఆయా కాలనీ వాసులు కోరుతున్నారు.

(c) eenadu

భీమిలి

సి ని మా లు

చిట్టివలస (తగరపువలస), న్యూస్‌టుడే

గణేశ్- బైసన్ కాలమాడన్
రామయ్య- బాహుబలి ది ఎపిక్
తాతా- కె-ర్యాంప్
సర్వగిరి- మాస్ జాతర

7న ఇంటర్వ్యూలు

చిట్టివలస(తగరపువలస), న్యూస్‌టుడే: తగరపువలస ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఆంగ్ల విభాగం గెస్ట్ ఫ్యాకల్టీ అధ్యాపక నియామకానికి 7వ తేదీన ఇంటర్వ్యూలు నిర్వహించనున్నట్లు ప్రిన్సిపల్ పి.శ్రీవాణి తెలిపారు. ఎంఏ ఇంగ్లిష్ ప్రాథమిక అర్హత కాగా, ఏపీ సెట్, పీహెచ్‌డీ పూర్తి చేసిన వారికి ప్రాధాన్యం ఉంటుందన్నారు. ఆసక్తి గల వారు ఒరిజినల్ సర్టిఫికెట్లతో ఆరోజు ఉదయం పది గంటలకు చిట్టివలస బాలికల జెడ్పీ ఉన్నత పాఠశాల సమీపంలోని కళాశాలకు హాజరుకావాలన్నారు.

చక్కని చిత్రం.. ప్రతిభకు పట్టం..

'ఈనాడు - ఈటీవీ' ఆధ్వర్యంలో ప్రతిభా పాటవ పోటీలు

మధురవాడ, న్యూస్‌టుడే: 'ఈనాడు-ఈటీవీ' ఆధ్వర్యంలో మధురవాడ దరి పీఎంపాలెంలోని శ్రీ చైతన్య జూనియర్ కళాశాల(సాయిభవన్) విద్యార్థులకు బుధవారం 'ప్రకృతి అందాలు' అనే అంశంపై చిత్రలేఖన పోటీలు నిర్వహించారు. ఇంటర్ ద్వితీయ సంవత్సరం విద్యార్థిని కె.యోగేశ్వరి(ప్రథమ), ప్రథమ ఏడాది విద్యార్థిని పి.దరణి(ద్వితీయ), ద్వితీయ సంవత్సరం విద్యార్థిని పి.దేవిశ్రీ(తృతీయ) స్థానాల్లో నిలిచారు. వీరికి కళాశాల ఏజీఎం ఎ.వి.పద్మజ, ప్రిన్సిపల్ వై.కిరణ్‌కాంత్ చేతులమీదుగా నిర్వాహకులు బహుమతులు, ప్రశంసాపత్రాలు అందించారు.

చిత్రలేఖనం పోటీల్లో పాల్గొన్న విద్యార్థులు

విజేతలతో ఏజీఎం పద్మజ, ప్రిన్సిపల్ కిరణ్‌కాంత్

మేమున్నాం.. మీకు తోడుగా

99122 22247 సమయం: ఉ॥ 10 నుంచి మ॥ ఒంటి గంట వరకు

- న్యూస్‌టుడే, ఎండాడ : ☎: శ్రీనివాసనగర్(బక్కన్నపాలెం)లో పార్కు అభివృద్ధి చేయకపోవడంతో ఆకతాయిలకు అడ్డాగా మారింది. రాత్రుళ్లు ఇక్కడ దీపాలు వెలగక స్థానికులు భయాందోళన చెందుతున్నారు. - రమణమూర్తి ✓: పరిశీలించి తగు చర్యలు తీసుకుంటాం. - కనకమహాలక్ష్మి, జెడ్పీ

☎: బీసీకాలనీ(ఎండాడ)లో వీధి దీపాలు వెలగడం లేదు. రాత్రుళ్లు పాములు, కుక్కల సంచారంతో స్థానికులు ఇబ్బందులు పడుతున్నారు. - కె.రామారావు ✓: వీధి దీపాలకు మరమ్మతులు చేపడతాం. - సాయిరాం, ఏఈ

☎: నన్ కళాశాల(ఎండాడ) నుంచి సుభాష్‌నగర్ వెళ్లే దారిలో విద్యుత్తు దీపాలు లేక ఇబ్బందులు పడుతున్నాం. - రవి ✓: పరిశీలించి చర్యలు తీసుకుంటాం. - సాయిరాం, విద్యుత్తు, ఏఈ

☎: సాగర్‌నగర్ సామాజిక భవనం పరిసరాల్లో వీధి కుక్కల బెడద తీవ్రంగా ఉంది. పిల్లలు, వృద్ధులు భయాందోళన చెందుతున్నారు. - చైతన్య ✓: వీధి కుక్కల నియంత్రణకు చర్యలు తీసుకుంటాం. - రాజా రవికుమార్, ఆరోగ్య అధికారి

☎: బాబా కాలనీ(పీఎంపాలెం)కు వెళ్లే దారి గతుకులమయంగా ఉండటంతో రాకపోకలకు నానా అవస్థలు పడుతున్నాం. ద్విచక్ర వాహనదారులు గోతుల్లో పడి గాయాల పాలవుతున్నారు. - కృష్ణారావు ✓: త్వరలో రహదారికి మరమ్మతులు చేపడతాం. - కనకమహాలక్ష్మి, జెడ్పీ

☎: వైఎస్సార్ లేఅవుట్(ఎండాడ)లో ప్రధాన దారి పక్కనున్న కాలువల్లోని మురుగు రోడ్డుపై ప్రవహిస్తోంది. పాదచారులు ఇబ్బంది పడుతున్నారు. - శ్రీనివాస్ ✓: కాలువ పూడిక తీత చర్యలు తీసుకుంటాం. - రవి, శానిటరీ ఇన్‌స్పెక్టర్

స్పందనకు వందనం

పిచ్చి మొక్కలు తొలగింపు: ఎండాడ, న్యూస్‌టుడే: వైఎస్సార్ లేఅవుట్(ఎండాడ) ప్రధాన దారిలో పిచ్చి మొక్కలు పెరిగిపోవడంతో రాకపోకలకు ఇబ్బందులు తలెత్తుతున్నాయి. ఈ సమస్యపై స్థానికులు ఫిర్యాదు మేరకు 'ఈనాడులో మేమున్నాం..మీకు తోడుగా' శీర్షికతో ప్రచురించిన వార్తకు వార్డు శానిటరీ ఇన్‌స్పెక్టర్ రవి స్పందించారు. పొక్లెయిన్‌తో పిచ్చిమొక్కలు తొలగించారు.

చురుగ్గా సుందరీకరణ పనులు

గుడ్డవానిపాలెం రహదారిలోని విభాగినిపై ఏర్పాటు చేసిన ఇనుప గ్రిల్స్

సాగర్‌నగర్, న్యూస్‌టుడే: విశాఖ- భీమిలి బీచ్‌రోడ్డులో జీవీఎంసీ అధికారులు చేపట్టిన సుందరీకరణ పనులు చురుగ్గా సాగుతున్నాయి. గుడ్డవానిపాలెం, సాగర్‌నగర్, రుషికొండ ప్రాంతాల రహదారి పరిసర వంతెనలు, కల్వర్టుల రక్షణ గోడలపై వివిధ రంగులతో తీర్చిదిద్దిన చిత్రాలు ఆకర్షణీయంగా కనిపిస్తున్నాయి. పచ్చదనం ప్రాధాన్యత, పర్యావరణ పరిరక్షణ సంబంధిత అంశాలపై ఆహ్లాదం కల్గించే విధంగా వీటిని రూపొందిస్తున్నారు. అందులో నెలవైన ఆ మార్గంలో రాకపోకలు సాగించే వారికి ఈ చిత్రాలు ఆనవపు ఆకర్షణగా నిలుస్తున్నాయి. ★ సాగర్‌నగర్ తీరానికి ఆనుకొని ఉన్న మురుగుకాలువలో చెత్త వేయకుండా ఇనుప జాలీల పనులు వేగంగా చేపడుతున్నారు. వ్యర్థాలు వెళ్లకుండా మురుగునీరు మాత్రమే సముద్రంలో కలిసేలా స్థానిక బీచ్‌రోడ్డు వంతెన వద్ద గెడ్డలో ఇనుప చువ్వలు ఏర్పాటు చేశారు. ★ బీచ్‌రోడ్డు డివైడర్లపై పలు జాతుల మొక్కలు నాటి అందంగా తీర్చిదిద్దుతున్నారు. ఉద్యానవన రీతిలో హరితశోభ ఉట్టిపడే లక్ష్యంగా మొక్కల సంరక్షణ నిమిత్తం ఆయా చోట్ల సుమారు రూ.38 లక్షలు వెచ్చించి మంచినీటి బోర్లు వేశారు. ఇవి వినియోగంలోకి వచ్చేలా పైపులైన్ల పనులు సైతం చేపడుతున్నారు.

వ్యర్థాలు సముద్రంలో కలవకుండా ఇనుప చువ్వల ఏర్పాటు ఇలా..

రాధాకృష్ణుల ఉత్సవం

భీమునిపట్నం, న్యూస్‌టుడే: భీమిలి నియోజకవర్గం యాదవ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో బుధవారం స్థానిక బీచ్ వద్ద రాధాకృష్ణుల ఉత్సవం నిర్వహించారు. గోకుల్‌పార్కులో రాధాకృష్ణుల విగ్రహాలకు అభిషేకాలు చేశారు. మధ్యాహ్నం అన్నదానం చేశారు. వీఎంఆర్‌డీఏ మాజీ ఛైర్మన్ అక్కరమాని విజయనిర్మల, యాదవ సంఘం నాయకులు సూర్యనారాయణ, వెంకట్రావు, ఎల్లయ్య, వెంకటరమణ పాల్గొన్నారు.

స్టడీ సర్కిల్ వసతులపై మంత్రి ఆరా..

సాగర్‌నగర్, న్యూస్‌టుడే: రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోలా శ్రీబాల వీరాంజనేయస్వామి రుషికొండలోని డాక్టర్ బి.ఆర్.అంబేడ్కర్ స్టడీ సర్కిల్‌ను బుధవారం సందర్శించారు. ఈ సందర్భంగా లైబ్రరీ, కంప్యూటర్ గది, సెమినార్ హాలుతో పాటు ఇతర వసతులను పరిశీలించి నిర్వహణ తీరుతెన్నులపై ఆరా తీశారు. శిక్షణ పొందుతున్న విద్యార్థులతో కొద్దిసేపు మాట్లాడారు. ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాల్ని సద్వినియోగం చేసుకుని యువత ఉన్నతస్థానాల్లో స్థిరపడేందుకు కృషి చేయాలని సూచించారు. స్టడీసర్కిల్ పరిసరాలను ఆహ్లాదకరంగా తీర్చిదిద్దాలని నిర్వాహకులను ఆదేశించారు. డీడీ రామారావు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

★ గతంలో ఇచ్చిన జీవో మేరకు ఎలాంటి జాప్యం లేకుండా ఎస్సీ కార్పొరేషన్ రుణ సాయం అందించేందుకు తగిన చర్యలు తీసుకోవాలని, గత ప్రభుత్వం రద్దు చేసిన సంక్షేమ పథకాల్ని పునరుద్ధరించాలని విద్యుత్ దళిత సంఘాల ఐక్య వేదిక రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ బూసి వెంకటరావు తదితరులు మంత్రికి వినతిపత్రం సమర్పించారు. మరిన్ని ఇతర అంశాలను కూడా మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. సంబంధిత నాయకులు పేర్కొన్నారు.

మరుగుదొడ్లను పరిశీలిస్తున్న మంత్రి డోలా శ్రీబాల వీరాంజనేయస్వామి

అయ్యప్ప పీఠంలో అన్నదానం

తగరపువలస, న్యూస్‌టుడే: తగరపువలస శ్రీ దుర్గామాంబ అయ్యప్పస్వామి సేవా పీఠంలో తెదేపా బీసీ సెల్ వార్డు అధ్యక్షుడు దొండల సూర్య, ఇన్‌ఛార్జి చిక్కాల విజయబాబు ఆర్థిక సాయంతో బుధవారం అన్నదానం చేశారు. సుమారు 600 మంది స్వాములు కార్యక్రమంలో పాల్గొన్నారు. గురుస్వాములు సూరిబాబు, పైడిరాజు, తదితరులు పాల్గొన్నారు.

రుషికొండలో రెండు రోజుల కార్యశాల

సాగర్‌నగర్, న్యూస్‌టుడే: గిరిజన స్వాతంత్ర్య సమరయోధుడు భగవాన్ బిర్సా ముండా జయంత్యుత్సవాల్లో భాగంగా ఏపీలో గిరిజన సంప్రదాయ వైద్య విధానాలు వంటి అంశాలపై బుధవారం నుంచి రుషికొండ గిరిజన సాంస్కృతిక పరిశోధన, శిక్షణ మిషన్ కార్యాలయంలో చేపట్టిన రెండు రోజుల కార్యశాలను సంబంధిత సంస్థ ఎండీ ఎం.రాణి ప్రారంభించారు. గిరిజనుల సంపూర్ణ ఆరోగ్యపరంతులుగా ఉండటంలో వైద్యుల పాత్ర కీలకమని కొనియాడారు. ప్రొఫెసర్ అనిల్‌కుమార్, వైద్యులు అప్పయ్య, ఆర్.వి.శాంతికుమారి, వేణుగోపాల్ కూడా మాట్లాడారు. కార్యశాల కో-ఆర్డినేటర్ డాక్టర్ సి.హెచ్.నాగరాజు మాట్లాడుతూ గిరిజన సమాజాలు, సాధారణ ప్రజలకు దోహదపడేలా ఈ కార్యక్రమం నిర్వహించామని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందించిన ప్రోత్సాహం ప్రశంసనీయమన్నారు. పలు ఐటీడీఏలకు చెందిన వైద్యులు, ఎన్జీవో ప్రతినిధులు పాల్గొన్నారు.

కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎండీ డాక్టర్ ఎం.రాణి

జాతీయ క్రికెట్ పోటీలకు ఎంపిక

కొమ్మాది, న్యూస్‌టుడే: టెన్నిస్ బాల్ క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో విజయవాడలో జరిగిన మూడో టీ-10 రాష్ట్ర స్థాయి క్రికెట్ పోటీల్లో పీఎం పాలెం రాజా కళాశాల విద్యార్థుల జట్టు ప్రథమ స్థానంలో నిలిచి బంగారు పతకం సాధించిందని అసోసియేషన్ జిల్లా కార్యదర్శి కె.విజయ్‌కుమార్ తెలిపారు. రాష్ట్ర స్థాయి పోటీల్లో గెలిచిన 8 మంది సభ్యులు ఈనెల 28 నుంచి వచ్చే నెల 1 వరకు హిమాచల్‌ప్రదేశ్‌లో జరగనున్న జాతీయ పోటీలకు అర్హత సాధించారన్నారు. క్రీడాకారులు ఎం.పవన్‌కుమార్, కె.వినోద్‌కుమార్, బి.హరీష్, టి.మౌళి, కె.ఆకాష్, పి.సంతోష్‌కుమార్, కె.రాజ్‌కుమార్, ఎ.వాసు తదితరులను కరస్పాండెంట్ కె.శ్రీలక్ష్మి, ప్రిన్సిపల్ బుధవారం అభినందించారు.

విజేతలతో కళాశాల ప్రిన్సిపల్ తదితరులు

పద్మనాభం, న్యూస్‌టుడే: పద్మనాభం ఉన్నత పాఠశాల విద్యార్థులు జిల్లాస్థాయి టెన్నికాయిట్ పోటీల్లో ప్రతిభ చూపి, రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. బుధవారం హెచ్ఎం ఎ.బాల మణి మాట్లాడుతూ.. అండర్-14 బాలికల విభాగంలో ఉమ్మడి జిల్లా తరపున కె.కావ్య, కె.అనన్య, ఎం.ధరణి, ఎం.వేదప్రియను స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ కమిటీ సభ్యులు ఎంపిక చేశారన్నారు. వారు 7వ తేదీన చీరాలలో జరిగే పోటీల్లో పాల్గొంటారన్నారు. పీడీ నారాయణమ్మ పాల్గొన్నారు.

విద్యార్థులతో ఉపాధ్యాయులు

కమనీయం.. అప్పన్న నిత్య కల్యాణం

సింహాచలం, న్యూస్‌టుడే: సింహాద్రి అప్పన్న స్వామి నిత్య కల్యాణోత్సవం బుధవారం సింహగిరిపై కనులపండువగా జరిగింది. అర్చకులు శ్రీదేవి, భూదేవి సమేత గోవిందరాజ స్వామిని అందంగా అలంకరించి ఆలయ కల్యాణ మండపంలోని ఉత్సవ వేదికపై ఆసీనులు చేశారు. వేదమంత్రాలు, నాదస్వర మంగళవాయిద్యాల నడుమ దేవతామూర్తుల పరిణయోత్సవాన్ని కమనీయంగా జరిపించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామిని ఆరాధించారు.

ప్రత్యేక అలంకరణలో స్వామి, అమ్మవార్లు

కల్యాణంలో పాల్గొన్న భక్తులు

ఉత్తమ ఫలితాల సాధనే లక్ష్యం

భీమునిపట్నం, న్యూస్‌టుడే: పదో తరగతి పరీక్షల్లో ఉత్తమ ఫలితాల సాధనే లక్ష్యంగా విద్యార్థులు శ్రమించాలని జిల్లా విద్యాశాఖ ఆర్డీఈ బి.విజయభాస్కర్ పేర్కొన్నారు. బుధవారం ఆయన భీమిలిలోని జీవీఎంసీ ఉన్నత పాఠశాలను సందర్శించారు. విద్యార్థులతో మాట్లాడి, వారి శక్తిసామర్థ్యాలను అంచనా వేశారు. వెనుకబడిన విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహించాలని ఉపాధ్యాయులకు సూచించారు. అనంతరం భీమిలి డైట్‌ను సందర్శించి అక్కడ శిక్షణ పొందుతున్న అభ్యర్థులతో మాట్లాడారు. కార్యక్రమంలో డైట్ ప్రధాన ఆచార్యులు ఎల్.సుధాకర్, ఉప ప్రధాన ఆచార్యులు జి.జి.ఎస్.నాగేశ్వరరావు, ప్రధానోపాధ్యాయురాలు ఎం.తిరుమల శ్రీదేవి పాల్గొన్నారు.

విద్యార్థులతో మాట్లాడుతున్న ఆర్డీఈ విజయభాస్కర్

తర్లువాడ భూముల సందర్శన

ఆనందపురం, న్యూస్‌టుడే: ఆనందపురం మండలం తర్లువాడ గ్రామంలో గూగుల్ డేటా సెంటర్ కోసం కేటాయిస్తున్న భూములను బుధవారం సీపీఐ నాయకులు సందర్శించారు. ఈ సందర్భంగా పార్టీ జిల్లా సహాయ కార్యదర్శి పి.చంద్రశేఖర్ మాట్లాడుతూ... దళిత కుటుంబాలకు గతంలో ప్రభుత్వం ఇచ్చిన భూములనే డేటా సెంటర్‌కు కేటాయించేలా సర్వే నిర్వహించడం దారుణమన్నారు. ప్రభుత్వ నిర్ణయంతో ఏళ్ల నుంచి ఆయా భూముల్లో పంటల సాగు చేస్తున్న రైతులకు తీవ్ర అన్యాయం జరుగుతుందన్నారు. బాధిత రైతులకు ప్రభుత్వం పూర్తిస్థాయిలో న్యాయం చేయాలని ఆయన కోరారు. పార్టీ నాయకులు కె.సత్యనారాయణ, ఎం.మన్మథరావు, వనజాక్షి, ఎం.బేగం, నాగభూషణరావు తదితరులు పాల్గొన్నారు.

కాలనీని ముంచెత్తిన మురుగు

మరిడిమాంబ కాలనీలో...

కొమ్మాది, న్యూస్‌టుడే: కాపులుప్పాడ డంపింగ్ యార్డు సమీపంలోని మరిడిమాంబ కాలనీలోకి బుధవారం ఉదయం మురుగు నీరు ముంచెత్తింది. ఇటీవల కురిసిన వర్షాలకు కాలనీకి ఎగువ భాగంలోని కాలువల్లో మురుగు నీరు పెద్ద ఎత్తున నిలిచిపోయింది. బుధవారం ఉదయం ఒక్కసారిగా కాలనీలోకి మురుగు, వ్యర్థాలు కొట్టుకురావడంతో నివాస ప్రాంగణాలు మురుగు కూపాల్లా మారాయి. దుర్వాసనతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. ఈ పరిణామాన్ని ముందస్తుగానే ఊహించి అధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోలేదని కాలనీవాసులు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి శుభ్రత చర్యలు చేపట్టాలని కోరుతున్నారు.

విద్యార్థులకు ఉపకార వేతనాలు

చిట్టివలస(తగరపువలస), న్యూస్‌టుడే : గత విద్యా ఏడాదిలో ఎనిమిదో తరగతి నుంచి పీజీ వరకు చదివిన భీమిలి మండల పరిధి విద్యార్థుల్లో ప్రతిభావంతులైన 111 మందికి చిప్పాడ దివీస్ లేబొరేటరీస్ యాజమాన్యం రూ.6.20 లక్షల ఉపకార వేతనాలు అందించింది. బుధవారం సంస్థ పరిపాలన భవనం వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమంలో దివీస్ జనరల్ మేనేజర్లు వైఎస్.కోటేశ్వరరావు, ఎంఎస్ఎన్.రావు పాల్గొని విద్యార్థుల ప్రతిభను ప్రశంసించారు. కార్యక్రమంలో దివీస్ డీజీఎం జగదీశ్, సీఎస్ఆర్ మేనేజర్ సురేశ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ప్రతిభ చూపిన వారితో దివీస్ ప్రతినిధులు కోటేశ్వరరావు, ఎంఎస్ఎన్.రావు, జగదీశ్ తదితరులు

భీమిలిలో..

సాగర్‌నగర్ ఇస్కాన్ మందిరంలో...

భీమిలి తీరంలో భక్తుల స్నానాలు

భక్తిశ్రద్ధలతో కార్తిక దీపోత్సవం

ఆలయాల్లో భక్తుల ప్రత్యేక పూజలు

భీమునిపట్నం, న్యూస్‌టుడే : కార్తిక పౌర్ణమి పర్వదినాన్ని పురస్కరించుకుని భీమిలి సాగర తీరంలో భక్తులు బుధవారం పుణ్యస్నానాలు ఆచరించారు. ఈ నేపథ్యంలో బీచ్ వద్ద భీమిలి సీఐ తిరుమలరావు ఆధ్వర్యంలో ఎస్ఐలు భరత్‌కుమార్ రాజు, గౌరీ బందోబస్తు నిర్వహించారు. భీమిలి భ్రమరాంబిక చోడేశ్వర స్వామి దేవాలయంలో శివలింగానికి అభిషేకాలు, పూజలు చేశారు. సాగర తిరుమల క్షేత్రంపై ఉన్న శ్రీ కల్యాణ వెంకటేశ్వర స్వామికి పంచామృతాభిషేకాలు నిర్వహించారు.

ఆనందపురం, న్యూస్‌టుడే: గంభీరం ఐఐఎం రోడ్డులోని శ్రీ రాధా మదన్‌మోహన్ స్వామి ఆలయంలో హరేకృష్ణ మూవ్‌మెంట్ ఆధ్వర్యంలో కార్తిక దీపోత్సవం జరిగింది.

98వ వార్డు విజినిగిరిపాలెంలో...

సాగర్‌నగర్, న్యూస్‌టుడే: ఇస్కాన్ మందిరం (సాగర్‌నగర్)లో పౌర్ణమి సందర్భంగా రాధాకృష్ణులు, సుభద్ర, బలభద్ర, జగన్నాథస్వామి విగ్రహాల్ని దీపాలతో ప్రత్యేకంగా అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఇస్కాన్ (విశాఖ) అధ్యక్షుడు సాంబాదాస్, మాతాజీ నితాయిసేవిని సమక్షంలో కార్యక్రమాలు జరిగాయి.

కొమ్మాది, న్యూస్‌టుడే: అష్టలక్ష్మీదేవాలయం(కొమ్మాది)లోని లక్ష్మీనారాయణులకు పంచామృతాలతో అభిషేకం చేశారు.

గ్రామీణభీమిలి, న్యూస్‌టుడే: తగరపువలస, సంగివలస, తాటితూరు ప్రాంతాల్లోని శివాలయాల్లో కార్తిక పౌర్ణమి పూజలు జరిగాయి. బీచ్‌రోడ్డు రామాద్రిలోని శివాలయంలో జ్వాలా తోరణం, ఊరేగింపు నిర్వహించారు.

సాగర్‌నగర్, న్యూస్‌టుడే: సాగర్‌నగర్ సమీప బీచ్‌రోడ్డులోని శ్రీదుర్గా సరస్వతీ సమేత మొగదారమ్మ మహాలక్ష్మి పద్మాలయంలో పూజలు నిర్వహించారు. ఆలయ ధర్మకర్త సూరపనేని లక్ష్మీప్రసాద్ సమక్షంలో కార్తిక వైభవంపై డాక్టర్ హయగ్రీవాచార్యులు ఆధ్యాత్మిక ప్రవచనం చేశారు.

పోషకాహార కిట్ల పంపిణీ

పోషకాహారం అందిస్తున్న వైద్యాధికారిణి దీపిక తదితరులు

మధురవాడ, న్యూస్‌టుడే: మధురవాడ టీబీ యూనిట్ పరిధిలోని రోగులకు బుధవారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిణి దీపిక పోషకాహార కిట్లు అందజేశారు. జిల్లా క్షయ, కుష్ఠు విభాగం అధికారి డాక్టర్ రమేశ్ ఆదేశాల మేరకు 70 మంది రోగులకు ఏడు రకాల సరకులతో కూడిన కిట్లు అందించామని టీబీ ల్యాబ్ సూపర్‌వైజర్ వి.వీరబ్రహ్మం తెలిపారు. ఆనందపురం పీహెచ్‌సీ పరిధిలో 15 మందికి కిట్లు పంపిణీ చేశామన్నారు. కార్యక్రమంలో పరమేశ్వరరావు, సురేష్, అనూష తదితరులు పాల్గొన్నారు.

మత్స్యకార మహిళల శ్రమను గుర్తించాలి

అల్లిపురం, న్యూస్‌టుడే : మత్స్యకార మహిళల శ్రమను ప్రభుత్వాలు గుర్తించాలని కాన్ఫడరేషన్ ఆఫ్ ఫ్రీ ట్రేడ్ యూనియన్స్ ఆఫ్ ఇండియా (సీఎఫ్‌టీయూఐ) జాతీయ అధ్యక్షుడు కె.కనకారావు పేర్కొన్నారు. అంతర్జాతీయ మత్స్యకార మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని బుధవారం డాబాగార్డెన్స్ సమీప వీజేఎఫ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. మత్స్య సంపదను శుద్ధి చేయడంతో పాటు, వాణిజ్య కార్యకలాపాల్లో 90 శాతం మహిళలే ప్రధాన పాత్ర పోషిస్తున్నా... ప్రభుత్వాలు పట్టించుకోవడం లేదన్నారు. వారికి తగిన న్యాయం చేసే వరకు పోరాటాలు చేస్తామన్నారు. కార్యక్రమంలో ఏపీ ఫిష్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షురాలు కె.లక్ష్మి, ఇతర సభ్యులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న సంఘం జాతీయ అధ్యక్షుడు కనకారావు

17 నుంచి కుష్ఠువ్యాధి సర్వే

గోడపత్రిక ఆవిష్కరిస్తున్న కలెక్టర్ హరేంధిర్‌ప్రసాద్, తదితరులు

జగదాంబకూడలి, న్యూస్‌టుడే : జిల్లాలో ఈనెల 17 నుంచి 30 వరకు కుష్ఠువ్యాధిని గుర్తించే సర్వే నిర్వహిస్తామని కలెక్టర్ హరేంధిర్‌ప్రసాద్ తెలిపారు. బుధవారం కలెక్టరేట్‌లో జరిగిన కార్యక్రమంలో సర్వే ప్రచార గోడపత్రిక ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... అన్ని పట్టణ, గ్రామీణ ఆరోగ్య కేంద్రాల పరిధిలో ఆశా కార్యకర్తలు, వాలంటీర్లు ఇంటింటికీ వెళ్లి పూర్తిస్థాయిలో సర్వే నిర్వహించి, వివరాలు నమోదు చేయాలన్నారు. జిల్లా కుష్ఠు నియంత్రణ అధికారి ఆర్.రమేష్ తదితరులు పాల్గొన్నారు.

అక్షయకు ఎమ్మెల్యే అభినందన

కొమ్మాది, న్యూస్‌టుడే: అమరావతిలో ఈనెల 26న జరగనున్న విద్యార్థుల మాక్ అసెంబ్లీకి ఎంపికైన బి.అక్షయను ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు అభినందించారు. బుధవారం నియోజకవర్గం పర్యటనకు వెళ్లిన ఎమ్మెల్యే విద్యార్థి ప్రతిభ గురించి ఉపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా అసెంబ్లీలో నియోజకవర్గం వాణి వినిపించాలని బాలికకు సూచించారు. బోయపాలెం ఉన్నత పాఠశాల ఉపాధ్యాయ సిబ్బందిని అభినందించారు. కార్యక్రమంలో బోయపాలెం సర్పంచ్ వి.ముత్యాలరావు, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఐ.వి.కొండబాబు, ఎస్ఎంసీ ఛైర్మన్ చల్లా రామిరెడ్డి, ఉపాధ్యాయులు పి.అప్పలనాయుడు పాల్గొన్నారు.

అక్షయను అభినందిస్తున్న ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు

రహదారి విస్తరించాలని విన్నపం

ఈఓ సుజాతకు వినతిపత్రం అందజేస్తున్న 98వ వార్డు కార్పొరేటర్ పి.వి.నరసింహం

అడివివరం(సింహాచలం), న్యూస్‌టుడే: అప్పన్న స్వామి వరాహ పుష్కరిణి నుంచి విజినిగిరిపాలెం వెళ్లే రహదారి విస్తరణకు అనుకూలంగా ప్రహరీ నిర్మాణం చేపట్టాలని 98వ వార్డు కార్పొరేటర్ పి.వి.నరసింహం సింహాచలం ఈఓ ఎన్.సుజాతను కోరారు. దేవస్థానం కార్యాలయంలో బుధవారం ఆయన ఈవోను కలిసి పలు సమస్యలపై వినతిపత్రం అందజేశారు. పుష్కరిణి వద్ద నూతనంగా నిర్మించే ప్రహరీని రోడ్డు విస్తరణకు అనుకూలంగా వెనక్కు జరిపాలని కోరారు. ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావుకు అందించిన సిఫార్సు లేఖను జత చేశారు. రహదారి విస్తరణ అంశంపై వార్డు జనసేన అధ్యక్షుడు మజ్జి సూరిబాబు ఈఓకు వినతిపత్రం సమర్పించారు.

అక్రమ నిర్మాణంపై కలెక్టర్‌కు ఫిర్యాదు

సాగర్‌నగర్, న్యూస్‌టుడే: రుషికొండ తారకరామ వుడా లేఅవుట్ పరిసరాల్లో వీఎంఆర్డీఏ నిబంధనలకు విరుద్ధంగా కొందరు వ్యక్తులు వాణిజ్య భవనం నిర్మిస్తున్నారని, ఈ మేరకు ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేసినట్లు మత్స్యకార యువజన సంక్షేమ సంఘం కార్యదర్శి తెడ్డు శంకర్ తదితరులు పేర్కొన్నారు. ఈ మేరకు బుధవారం సంబంధిత స్థలాన్ని పరిశీలించి స్థానిక విలేకరులతో మాట్లాడారు. సామాజిక అవసరాల నిమిత్తం 1989లో వుడా ఇక్కడ కొంత స్థలం కేటాయించగా అదే స్థలంలో ఈ నిర్మాణం చేపడుతున్నారన్నారు. దీనిపై పూర్తిస్థాయిలో విచారణ చేపడితే వాస్తవాలు వెలుగులోకి వస్తాయని కలెక్టర్‌కు విన్నవించినట్లు వారు పేర్కొన్నారు.

అసోసియేట్ ప్రొఫెసర్ మృతి

సాగర్‌నగర్, న్యూస్‌టుడే: గీతం డీమ్డ్ వర్సిటీ స్కూల్ ఆఫ్ సైన్స్ మ్యాథమెటిక్స్, స్టాటిస్టిక్స్ విభాగంలో అసోసియేట్ ప్రొఫెసర్‌గా విధులు నిర్వర్తిస్తున్న పి.సుందరయ్య నగరంలోని ఏయూ అవుట్ గేట్ ప్రాంతంలోని ఆయన నివాసంలో గుండె పోటుతో మృతి చెందారు. విజయనగరం జిల్లా బొబ్బిలికి చెందిన సుందరయ్యకు భార్య, ముగ్గురు కుమార్తెలు ఉన్నారు. ఆంధ్ర విశ్వవిద్యాలయంలో 2008 సంవత్సరంలో పీహెచ్‌డీ పూర్తి చేసిన ఆయనకు బోధన, పరిశోధన రంగాల్లో అపార అనుభవం ఉందని వర్సిటీ అధికారులు పేర్కొన్నారు.

ద్విచక్ర వాహనంలో పాము

సాగర్‌నగర్, న్యూస్‌టుడే: సాగర్‌నగర్‌లోని ఓ ద్విచక్ర వాహనాల మరమ్మతుల దుకాణంలో బుధవారం ఓ స్కూటీని బాగు చేస్తున్న క్రమంలో ఓ పాము ఉండటాన్ని గమనించి సిబ్బంది భయాందోళన చెందారు. కొందరు ఆ వాహనాన్ని సమీప నిర్మానుష్య ప్రదేశానికి తరలించి దాన్ని చాకచక్యంగా బయటకు తీసి విడిచిపెట్టడంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు. విషపూరితమైన ఈ పాము కరిస్తే ప్రమాదకరమని స్థానికులు పేర్కొన్నారు.

త్వరితగతిన అభివృద్ధి పనులు

కార్పొరేషన్, న్యూస్‌టుడే : నగరంలో చేపట్టిన అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేయాలని మేయర్ పీలా శ్రీనివాసరావు ఆదేశించారు. బుధవారం ఆయన జీవీఎంసీ ప్రధాన కార్యాలయంలో ఇంజినీరింగ్ అధికారులతో సమావేశమయ్యారు. భాగస్వామ్య సదస్సు నేపథ్యంలో చేపడుతున్న పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించేలా ఇంజినీరింగ్ అధికారుల పర్యవేక్షణ ఉండాలన్నారు. అలాగే వార్డుల్లో మంజూరైన పనులను గుత్తేదారులు పట్టించుకోవడం లేదని, కొన్ని పనులు ఇంకా ప్రారంభించలేదన్నారు. ఈ అంశంపై అధికారులు దృష్టి సారించాలన్నారు. స్థాయీ సంఘం, కౌన్సిల్ ఆమోదం పొందిన పనులకు టెండర్లు ఖరారు చేయాలని సూచించారు. సమావేశంలో ప్రధాన ఇంజినీర్ సత్యనారాయణరాజు తదితరులు పాల్గొన్నారు.

WANTED LIFE INSURANCE ADVISORS AND FREELANCERS
మాతో కలిసి పని చేయడం ద్వారా మేము కెరీర్ మరియు వ్యాపార అవకాశాలను తీసుకుంటున్నాము. ప్రయోజనాలు ఇంటి నుండి పని, అదనపు ఆదాయం, అపరిమిత ప్రోత్సాహకం సౌకర్యవంతమైన గంటలపై పని చేయండి బహుమతులు మరియు గుర్తింపు, విదేశీ ప్రయాణాలు & ఇంకా చాలా మంచి వ్యాపార వేత్త. జీతం నెలకు ★ 30,000/- వరకు సంపాదిస్తారు. సంప్రదించండి ★ గృహిణులకు మరియు పదవీ విరమణ చేసినవారు మరియు మ్యూచువల్ ఫండ్ డిస్ట్రిబ్యూటర్స్, చార్టర్డ్ లకౌంటెంట్ మరియు 2వ ఆదాయం అవసరమైన వ్యక్తులు సంప్రదించగలరు. ★ నిబంధనలు షరతులు వర్తిస్తాయి.
Con: SHARMA - 9666715385
MONITHA - 9347872932
D.No. 53-21-21, చైతన్య నగర్, మద్దిలపాలెం.

(c) eenadu

విశాఖ తూర్పు

'విశాఖను డ్రగ్స్ అడ్డాగా మార్చేందుకు వైకాపా కుట్ర'

పెదవాల్తేరు, న్యూస్‌టుడే: విశాఖను డ్రగ్స్ అడ్డాగా మార్చుతున్నారని ఉత్తరాంధ్ర రాష్ట్రీయ సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు రాజుగౌడ్ వ్యాఖ్యానించారు. పెదవాల్తేరులోని గౌడ కార్యాలయంలో బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. విశాఖలో డ్రగ్స్ నెట్‌వర్క్‌పై స్పెషల్ ఇన్వెస్టిగేషన్ బృందం ఏర్పాటు చేయాలని కోరారు. యువత, విద్యార్థులను వైకాపా నాయకులు బానిసలుగా మార్చడానికి కుట్ర పన్నుతున్నారని ఆరోపించారు. డ్రగ్స్ రహిత విశాఖగా మార్చడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని అన్నారు. ఇటీవల డ్రగ్స్‌తో దొరికిన నాయకులపై పూర్తి స్థాయిలో విచారణ జరిపించి కఠిన చర్యలు చేపట్టాలని డిమాండు చేశారు.

భాగల్పూర్- బెంగళూరు ప్రత్యేక రైలు

రైల్వేస్టేషన్, న్యూస్‌టుడే : భాగల్పూర్- ఎస్ఎంవీటీ బెంగళూరు మధ్య వన్ వే అన్ రిజర్వ్‌డ్ ప్రత్యేక రైలు(03403) ఏర్పాటు చేస్తున్నట్లు వాల్తేర్ సీనియర్ డీసీఎం కె.పవన్‌కుమార్ తెలిపారు. ఈనెల 7వ తేదీ (శుక్రవారం) రాత్రి 10:30 గంటలకు భాగల్పూర్‌లో బయలుదేరే రైలు 9వ తేదీ(ఆదివారం) తెల్లవారుజాము 2:20 గంటలకు దువ్వాడ చేరుకుని, అక్కడ 02:22 గంటలకు బయలుదేరి అదే రోజు రాత్రి 10:30 గంటలకు బెంగళూరు చేరుతుంది.

మేమున్నాం.. మీకు తోడుగా

సమయం: ఉ॥ 10 నుంచి మ॥ ఒంటి గంట మధ్య

పెదవాల్తేరు, ఎంవీపీ కాలనీ: 8008574769

మద్దిలపాలెం: 9912120229

మద్దిలపాలెం, న్యూస్‌టుడే: ?: 23వ వార్డు ప్రియదర్శిని కాలనీలోని కాలువల్లో పూడికలు తొలగించక దుర్వాసన, దోమల బెడదతో ఇబ్బందులు పడుతున్నాం. – శివకుమార్, ప్రియదర్శిని కాలనీ, ✓: తక్షణమే సిబ్బందిని పంపించి సమస్య పరిష్కరిస్తాం. – సత్యానారాయణ, వార్డు శానిటరీ ఇన్‌స్పెక్టర్

విశాలాక్షినగర్, న్యూస్‌టుడే: ?: ఎంవీపీకాలనీ మెడికవర్ ఆసుపత్రి వెనుకనున్న ప్రాంతాలకు చెత్త సేకరణ వాహనం సక్రమంగా రాకపోవడంతో స్థానికులు గెడ్డలో వ్యర్థాలు పడేస్తున్నారు. – కవిత, గృహిణి, ఎంవీపీకాలనీ ✓: ప్రతిరోజు ఇంటింటికీ చెత్త సేకరణ వాహనం వెళ్లేలా చర్యలు తీసుకుంటాం. – బోయిన శ్రీనివాస్, సంబంధిత విభాగాధికారి

ఇందిరానగర్ (విశాలాక్షినగర్), న్యూస్‌టుడే: ?: పాతడెయిరీఫారం కూడలి నుంచి రవీంద్రనగర్ వరకు ప్రధాన రహదారిలో పశుసంచారం వల్ల తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయి. – భూలోకరావు, ఆదర్శనగర్ ✓: పశువులను స్వాధీనం చేసుకుని యజమానులకు జరిమాన విధిస్తాం. – డాక్టర్ రాజా రవికుమార్, పశుసంవర్ధక అధికారి

ఆరిలోవ, న్యూస్‌టుడే: ?: 11వ వార్డు శ్రీరామ్‌నగర్, శ్రీహరినగర్, కైలాస్‌నగర్ కాలనీల్లో కుళాయి నీరు రావడం లేదు. ట్యాంకర్లతో నీరు సరఫరా చేయాలి. – జి.అప్పలనాయుడు, శ్రీరామ్‌నగర్, ✓: వెంటనే క్షేత్రస్థాయిలో పరిశీలించి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటాం. – డి.వి.చంద్రశేఖర్, సూపర్‌వైజర్, నీటి సరఫరా విభాగం

పెదవాల్తేరు, న్యూస్‌టుడే: ?: పెదవాల్తేరు బజారువీధి సింహద్వారం వద్ద చెత్త పేరుకుపోయి దుర్వాసన బెడద వెంటాడుతోంది. – లక్ష్మణ్, స్థానికుడు, ✓: రెండు రోజుల్లో సిబ్బందిని పంపించి సమస్య పరిష్కరిస్తాం. – ప్రకాష్, శానిటరీ ఇన్‌స్పెక్టర్

స్పందనకు వందనం

ఎట్టకేలకు వ్యర్థాల తొలగింపు

మద్దిలపాలెం, న్యూస్‌టుడే: జీవీఎంసీ 15వ వార్డు పాతవెంకోజీపాలెం జీవీఎంసీ ప్రాథమిక పాఠశాల సమీప రహదారిపై వ్యర్థాలు పేరుకుపోయి దుర్వాసన వెదజల్లుతోంది. దీనిపై బుధవారం 'ఈనాడు'లో వెలువడిన వార్తాంశానికి వార్డు శానిటరీ ఇన్‌స్పెక్టర్ కిషోర్ స్పందించారు. తక్షణమే ఆయా ప్రాంతాల్లో సిబ్బందితో పరిశుభ్రత చర్యలు చేపట్టారు.

పెదవాల్తేరు, న్యూస్‌టుడే: పెదవాల్తేరు డాక్టర్స్ కాలనీ జీవీఎంసీ రామరాజ్ పార్కు పరిసరాల్లో వారం రోజులుగా వ్యర్థాలు పేరుకుపోయి స్థానికులు ఇబ్బందులు పడుతున్నారు. దీనిపై 'ఈనాడు'లో వెలువడిన వార్తాంశానికి సంబంధిత అధికారులు స్పందించారు. సిబ్బంది సహాయంతో పేరుకుపోయిన వ్యర్థాలను తొలగించి పరిసరాల శుభ్రత చర్యలు చేపట్టారు.

విశాలాక్షినగర్, న్యూస్‌టుడే : ఎంవీపీకాలనీ సెక్టార్-3లో వీధికుక్కల బెడద అధికంగా ఉంది. ఈ సమస్యను స్థానికులు 'ఈనాడు-మేమున్నాం మీకుతోడుగా' దృష్టికి తీసుకురావడంతో పశుసంవర్ధక అధికారి డాక్టర్ రాజారవి కుమార్ స్పందించారు. సంబంధిత సిబ్బందిని పంపి కుక్కల నియంత్రణ చర్యలు చేపట్టారు.

క్రీడల్లో విద్యార్థుల ముందడుగు

మద్దిలపాలెం, న్యూస్‌టుడే

మద్దిలపాలెం వీఎస్ కృష్ణా ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో చదువుతున్న విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లోనూ సత్తా చాటుతున్నారు. ఇటీవల జరిగిన కబడ్డీ, వాలీబాల్, బాక్సింగ్ తదితర పోటీల్లో పలువురు అవార్డులు పొందారు. ఈ సందర్భంగా విజేతల మనోగతం వారి మాటల్లోనే..

■ మా సొంతూరు శ్రీకాకుళం జిల్లా పొందూరు. తండ్రి సుదర్శనరావు తాపి మేస్త్రీగా పనిచేస్తూ కుటుంబాన్ని పోషిస్తున్నారు. ఆరో ఏట నుంచి కబడ్డీ పోటీల్లో రాణిస్తున్నా. ఇప్పటి వరకు అంతర్ పాఠశాలలు, కళాశాలలు, యూనివర్సిటీ పోటీల్లో పతకాలు సాధించా. రాజస్థాన్‌లో జరిగిన టార్గెట్‌బాల్ పోటీల్లో బంగారు పతకాలు సాధించా. భవిష్యత్తులో ఆర్మీ ఉద్యోగం సాధించాలనేది లక్ష్యం. – సి.హెచ్.భవ్యశ్రీ (డిజిటల్ మార్కెటింగ్ ద్వితీయ సంవత్సరం)

■ నాన్న కృష్ణ తాపీమేస్త్రీ. నేను వాలీబాల్, షూటింగ్‌బాల్ పోటీల్లో ప్రతిభ కనబరుస్తున్నా. విజయవాడ, తిరుపతి, తదితర ప్రాంతాల్లో జరిగిన పోటీల్లో పాల్గొని అవార్డులు సాధించా. తొమ్మిదో తరగతి నుంచి క్రీడల్లో రాణిస్తున్నా. ఈ నెల 10 నుంచి ఏయూలో జరగనున్న అంతర్ యూనివర్సిటీ వాలీబాల్ పోటీల్లో పాల్గొంటా. భవిష్యత్తులో వ్యాయామ అధ్యాపకురాలిగా స్థిరపడతా. – బి.వెంకటలక్ష్మి, బి.కాం ప్రథమ సంవత్సరం

■ దిల్లీ, మణిపూర్ ప్రాంతాల్లో ఇటీవల జరిగిన బాక్సింగ్ పోటీల్లో బంగారు పతకాలు సాధించా. 2023, 2024 జూనియర్స్ విభాగంలో రాష్ట్ర స్థాయిలో గుంటూరు, అనంతపురం తదితర ప్రాంతాల్లో జరిగిన పోటీల్లో పాల్గొని పలు పతకాలు సాధించా. – జి.సాయిదివ్య, బీఎస్సీ కంప్యూటర్స్ ద్వితీయ సంవత్సరం

■ పాఠశాల స్థాయి నుంచి బాక్సింగ్‌లో రాణిస్తున్నా. నొయిడాలో జరిగిన పోటీల్లో బంగారు పతకం సాధించా. ఈనెల ఏయూలో జరగనున్న అంతర్ యూనివర్సిటీ బాక్సింగ్ పోటీల్లో పాల్గొంటా. భవిష్యత్తులో వ్యాపార రంగంలో స్థిరపడతా. క్రీడల వల్ల చదువుకు ఆటంకం లేకుండా ప్రణాళికా బద్ధంగా ముందుకు సాగుతున్నా. – నందినిశ్రీ, బీబీఏ ప్రథమ సంవత్సరం

కొండవాలు ప్రాంత మెట్లకు మరమ్మతులు చేపట్టరూ..

హెచ్‌బీకాలనీ (మద్దిలపాలెం), న్యూస్‌టుడే

జీవీఎంసీ పరిధి 15వ వార్డు కొత్తవెంకోజీపాలెం కొండవాలు ప్రాంతాల్లోని మెట్ల మార్గం, కాలువ, డ్రైనేజీ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ వార్డు కార్పొరేటర్ అప్పారి శ్రీవిద్యకు కాలనీవాసులు వినతిపత్రం అందజేశారు. బుధవారం ఆమె వార్డులోని పలు ప్రాంతాల్లో పర్యటించారు. ఈ సందర్భంగా స్థానికులు పలు సమస్యలను ఆమె దృష్టికి తీసుకెళ్లారు. వాటిని ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబు దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించనున్నట్లు ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు అప్పారి గిరిబాబు, బి.జగదీష్, గురుమూర్తి, రాజు తదితరులు పాల్గొన్నారు.

స్థానిక సమస్యలపై కార్పొరేటర్ శ్రీవిద్యకు వివరిస్తున్న కాలనీవాసులు

ఇలా ఉంటే రాకపోకలెలా..

మద్దిలపాలెం, న్యూస్‌టుడే

జీవీఎంసీ 22వవార్డు మంగాపురంకాలనీ, మసీదు ప్రాంతాల్లో యూజీడీ కోసం తీసిన గోతులు అధ్వానంగా దర్శనమిస్తున్నాయి. తర్వాత మట్టితో పూడ్చినా తగిన మరమ్మతులు చేపట్టకపోవడంతో ఆ మార్గంలో రాకపోకలకు స్థానికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. సంబంధిత అధికారులు స్పందించి సమస్య పరిష్కారానికి చర్యలు చేపట్టాలని కాలనీవాసులు కోరుతున్నారు.

మసీదు ప్రాంతంలో అధ్వాన రహదారి

విశాఖస్టీల్ డిపోను కాపాడండి

మద్దిలపాలెం, న్యూస్‌టుడే: విశాఖ స్టీల్ డిపో యథావిధిగా కొనసాగేలా చూడాలని కోరుతూ ఆర్టీసీ నేషనల్ మజ్దూర్ యూనియన్ (ఎన్ఎంయూ) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వై.శ్రీనివాసరావు కోరారు. ఈ మేరకు బుధవారం గవర్నర్ బంగళాలో జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామికి వినతిపత్రం అందజేశారు. విశాఖ స్టీల్ సిటీ డిపో లీజు గడువు ముగిసిందని, కొనసాగించాలంటే ముందస్తు డిపాజిట్ చెల్లించాలని, లేని పక్షంలో తక్షణమే ఖాళీ చేయాలని స్టీల్‌ప్లాంట్ యాజమాన్యం ఉత్తర్వు జారీ చేసిందని, ఈ నేపథ్యంలో డిపోను యథావిధిగా కొనసాగించేందుకు తగిన చర్యలు చేపట్టాలని కోరారు. మంత్రి మాట్లాడుతూ ఈ విషయాన్ని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్తామన్నారు. ఎమ్మెల్యేలు విష్ణుకుమార్‌రాజు, వంశీకృష్ణ శ్రీనివాస్, నాయకులు సీతంరాజు సుధాకర్, ఆర్టీసీ ఎన్ఎంయూ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

మంత్రి డి.బి.వి.స్వామికి వినతిపత్రం అందిస్తున్న ఎన్ఎంయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీనివాసరావు, తదితరులు

పరిసరాల శుభ్రత

ఏయూ ప్రాంగణం, న్యూస్‌టుడే: ఆంధ్ర విశ్వవిద్యాలయం ఇంజినీరింగ్ కళాశాల మైదానంలో ఈనెల 14, 15 తేదీల్లో జరగనున్న సీఐఐ భాగస్వామ్య సదస్సు నేపథ్యంలో జాతీయ సేవా పథకం(ఎన్ఎస్ఎస్) వాలంటీర్లు బుధవారం స్వచ్ఛత కార్యక్రమం నిర్వహించారు. ఏయూ ఎన్ఎస్ఎస్ సమన్వయకర్త డి.సింహాచలం నేతృత్వంలో నగరానికి చెందిన మిసెస్ ఏవీఎన్ కళాశాల, ఆదిత్య కళాశాలల వాలంటీర్లు ఇందులో పాల్గొని మైదానంలో వ్యర్థాలు తొలగించారు. ఏయూ శానిటరీ ఇన్‌ఛార్జి ధనరాజు తదితరులు పాల్గొన్నారు.

ఏయూ ఇంజినీరింగ్ కళాశాల మైదానంలో సేకరించిన వ్యర్థాలతో ఎన్.ఎస్.ఎస్.వాలంటీర్లు, తదితరులు

సీఎంతో చర్చించాక పట్టాల పంపిణీ

ఎమ్మెల్యేల సమావేశంలో మంత్రి డీబీవీ స్వామి

ఈనాడు-విశాఖపట్నం: ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడితో చర్చించిన తర్వాత ఇళ్ల పట్టాలు పంపిణీ చేద్దామని జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి డోలా శ్రీబాల వీరాంజనేయస్వామి అన్నారు. నగరంలో ఇప్పటి వరకు 12వేల దరఖాస్తులు పరిశీలించి అర్హుల జాబితా సిద్ధం చేశామని జిల్లా కలెక్టర్ హరేందిర ప్రసాద్ ఇన్‌ఛార్జి మంత్రి దృష్టికి తీసుకెళ్లగా పై విధంగా స్పందించారు. బుధవారం సర్క్యూట్ హౌస్‌లో నగరంలోని ఎమ్మెల్యేలు, అధికారులతో ఆయన సమావేశమయ్యారు. నియోజకవర్గాల వారీగా సమస్యలను ఎమ్మెల్యేల నుంచి అడిగి తెలుసుకున్నారు. భాగస్వామ్య సదస్సుకు హాజరయ్యే సీఎం చేతుల మీదుగా పట్టాలు పంపిణీ చేయాలని తూర్పు ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబు ప్రతిపాదించారు. భాగస్వామ్య సదస్సు ముగిసిన రెండు, మూడు రోజుల తర్వాత అదే వేదిక నుంచి పట్టాలు పంపిణీ చేయాలని కోరారు. ఉత్తర నియోజకవర్గంలో రెండు ఎకరాల ప్రభుత్వ భూమిని రక్షించే విషయంలో ప్రభుత్వ న్యాయవాదుల నుంచి అనుకున్న సహకారం అందించడం లేదని ఎమ్మెల్యే విష్ణుకుమార్‌రాజు ఫిర్యాదు చేశారు. దీనిపై స్పందించిన మంత్రి వెంటనే చర్యలు తీసుకోవాలని కలెక్టర్‌ను ఆదేశించారు. దక్షిణ నియోజకవర్గ ఎమ్మెల్యే వంశీకృష్ణ పలు సమస్యలు ప్రస్తావించారు. అదే నియోజకవర్గంలోని కల్లుపాకం ఏరియాలో ఒక జమీందారుకు చెందిన రెండు ఎకరాల భూమిని తీసుకుని పట్టాలు పంపిణీ చేసినా ఇంకా పరిహారం ఇవ్వలేదని నియోజకవర్గ ఇన్‌ఛార్జి సీతంరాజు సుధాకర్ మంత్రి దృష్టికి తీసుకెళ్లారు.

మత్స్యకార మహిళల శ్రమను గుర్తించాలి

అల్లిపురం, న్యూస్‌టుడే : మత్స్యకార మహిళల శ్రమను ప్రభుత్వాలు గుర్తించాలని కాన్ఫడరేషన్ ఆఫ్ ఫ్రీ ట్రేడ్ యూనియన్స్ ఆఫ్ ఇండియా (సీఎఫ్‌టీయూఐ) జాతీయ అధ్యక్షుడు కె.కనకారావు పేర్కొన్నారు. అంతర్జాతీయ మత్స్యకార మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని బుధవారం డాబాగార్డెన్స్ సమీప వీజేఎఫ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. మత్స్య సంపదను శుద్ధి చేయడంతో పాటు, వాణిజ్య కార్యకలాపాల్లో 90 శాతం మహిళలే ప్రధాన పాత్ర పోషిస్తున్నా... ప్రభుత్వాలు పట్టించుకోవడం లేదన్నారు. వారికి తగిన న్యాయం చేసే వరకు పోరాటాలు చేస్తామన్నారు. కార్యక్రమంలో ఏపీ ఫిష్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షురాలు కె.లక్ష్మి, ఇతర సభ్యులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న సంఘం జాతీయ అధ్యక్షుడు కనకారావు

స్పా ముసుగులో వ్యభిచారం

పోలీసుల ఆకస్మిక దాడి

పెదవాల్తేరు, న్యూస్‌టుడే: వీఐపీ రోడ్డు సమీప ఆర్కిడ్ వెల్‌నెస్ స్పా సెంటర్‌పై టాస్క్‌ఫోర్స్, మూడో పట్టణ పోలీసులు బుధవారం సాయంత్రం ఆకస్మికంగా దాడులు చేపట్టారు. ఈ సందర్భంగా నిర్వహించిన తనిఖీల్లో ప్రభుత్వ నిబంధనలను ఉల్లంఘించి అక్రమ కార్యకలాపాలు నిర్వహిస్తున్నట్లు గుర్తించారు. నిర్వాహకులు కల్లూరి పవన్‌కుమార్ (36), జానా శ్రీనివాస్ (35)లతోపాటు విటుడు రామచంద్రరావును అదుపులోకి తీసుకున్నట్లు పోలీసులు పేర్కొన్నారు. ఇక్కడ మసాజ్ ముసుగులో అమ్మాయిలతో అసాంఘిక కార్యకలాపాలు నడిపిస్తున్నారని పేర్కొన్నారు. 13 ఐఫోన్లు, 3 ఇతర చరవాణులు, 7 వేల నగదు స్వాధీనం చేసుకున్నామని, కాసిరెడ్డి, రాహుల్ అనే వ్యక్తులు పరారీలో ఉన్నట్లు పోలీసులు పేర్కొన్నారు. తొమ్మిది మంది బాధిత మహిళలు ఉన్నట్లు గుర్తించారు. కొంతకాలంగా ఇక్కడ అక్రమ కార్యకలాపాలు జరుగుతున్నాయని, ఈ మేరకు అందిన విశ్వసనీయ సమాచారం మేరకు ఇద్దరు మధ్యవర్తుల సమక్షంలో ఈ దాడులు చేపట్టినట్లు పోలీసులు పేర్కొన్నారు.

నేడు ఐఎన్ఎస్ ఇక్షక్ ప్రారంభం

సింధియా, న్యూస్‌టుడే : భారత నౌకాదళానికి చెందిన తొలి భారీ హైడ్రోగ్రాఫిక్ సర్వే నౌక 'ఐఎన్ఎస్ ఇక్షక్'ను గురువారం ప్రారంభించనున్నారు. ఈ మేరకు కొచ్చిలో నౌకాదళ యంత్రాంగం భారీ సన్నాహాలను చేస్తున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నేవీ అడ్మిరల్ దినేష్ కె. త్రిపాఠి హాజరు కానున్నారు. కోల్‌కతాలోని గార్డెన్‌రీచ్ షిప్ బిల్డింగ్ అండ్ ఇంజినీర్స్ సంస్థ దీనిని నిర్మించింది.

ప్రారంభం కానున్న నేవీ భారీ సర్వే నౌక ఐఎన్ఎస్ ఇక్షక్

సామూహిక సత్యనారాయణస్వామి వ్రతాలు

వన్‌టౌన్, న్యూస్‌టుడే : పాతనగరం ఇసుకకొండపై కొలువైన శ్రీ రమా సహిత సత్యనారాయణస్వామి ఆలయం బుధవారం భక్తులతో కిటకిటలాడింది. కార్తిక పౌర్ణమిని పురస్కరించుకుని తెల్లవారుజాము నుంచే ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు నరసింహాచార్యులు ఆధ్వర్యంలో సత్యనారాయణస్వామి వ్రతాలు జరిగాయి. ఆలయ ఈఓ టి.రాజగోపాల్‌రెడ్డి ఏర్పాట్లు పర్యవేక్షించారు. నగర ఎమ్మెల్యేలు వంశీకృష్ణ శ్రీనివాస్, గణబాబు, డిప్యూటీ మేయర్ గోవిందరాజు తదితరులు స్వామిని దర్శించుకున్నారు.

స్వామికి ప్రత్యేక అలంకరణ, వ్రత పూజల్లో పాల్గొన్న భక్తులు

రుషికొండలో రెండు రోజుల కార్యశాల

సాగర్‌నగర్, న్యూస్‌టుడే: గిరిజన స్వాతంత్ర్య సమరయోధుడు భగవాన్ బిర్సా ముండా జయంత్యుత్సవాల్లో భాగంగా ఏపీలో గిరిజన సంప్రదాయ వైద్య విధానాలు వంటి అంశాలపై బుధవారం నుంచి రుషికొండ గిరిజన సాంస్కృతిక పరిశోధన, శిక్షణ మిషన్ కార్యాలయంలో చేపట్టిన రెండు రోజుల కార్యశాలను సంబంధిత సంస్థ ఎండీ ఎం.రాణి ప్రారంభించారు. గిరిజనులు సంపూర్ణ ఆరోగ్యవంతులుగా ఉండడంలో వైద్యుల పాత్ర కీలకమని కొనియాడారు. ప్రొఫెసర్ అనిల్‌కుమార్, వైద్యులు అక్కమ్మ, ఆర్.వి.శాంతికుమారి, వేణుగోపాల్ కూడా మాట్లాడారు. కార్యశాల కో-ఆర్డినేటర్ డాక్టర్ సీహెచ్.నాగరాజు మాట్లాడుతూ గిరిజన సమాజాలు, సాధారణ ప్రజలకు దోహదపడేలా ఈ కార్యక్రమం నిర్వహణలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందించిన ప్రోత్సాహం ప్రశంసనీయమన్నారు. పలు ఐటీడీఏలకు చెందిన వైద్యులు, ఎన్జీవో ప్రతినిధులు పాల్గొన్నారు.

భవనం పైనుంచి పడి తాపీమేస్త్రీకి తీవ్ర గాయాలు

విశాలాక్షినగర్, న్యూస్‌టుడే: పైనాపిల్ కాలనీలో నిర్మాణంలో ఉన్న భవనం పైనుంచి ఓ తాపీమేస్త్రి పడి గాయపడిన ఘటన బుధవారం చోటుచేసుకుంది. ఆ కాలనీలో ఓ ప్రైవేటు భవనం రెండోఫ్లోర్‌లో పనులు చేస్తుండగా పైనుంచి జారిపడి తీవ్రంగా గాయపడ్డాడు. ఇతర కార్మికులు వెంటనే అతడిని కేజీహెచ్‌కు తరలించారు. ప్రస్తుతం అపస్మారక స్థితిలో చికిత్స పొందుతున్నట్లు వారు పేర్కొన్నారు. ఈ ఘటనపై తమకు ఎలాంటి ఫిర్యాదు అందలేదని ఆరిలోవ పోలీస్‌స్టేషన్ ఎస్సై కృష్ణ పేర్కొన్నారు.

అక్రమాలపై విచారణకు డిమాండ్

కార్పొరేషన్, న్యూస్‌టుడే : విశాఖ జిల్లా సహకార కేంద్ర బ్యాంకులో అక్రమాలపై పూర్తి స్థాయిలో విచారణ జరిపించాలని జనసేన కార్పొరేటర్ పీతల మూర్తియాదవ్ కోరారు. ఈ మేరకు ఆయన బుధవారం ఆప్కాబ్‌తో పాటు, ఇతర శాఖల అధికారులకు ఫిర్యాదు చేశారు. డీసీసీబీకి నాన్ అఫీషియల్ పర్సన్ ఇన్‌ఛార్జిగా తాతారావు బాధ్యతలు చేపట్టిన తర్వాత అవినీతి జరిగిందని ఆయన ఆరోపించారు.

స్టడీ సర్కిల్‌లో వసతులపై మంత్రి ఆరా..

సాగర్‌నగర్, న్యూస్‌టుడే: రాష్ట్ర సాంఘిక సంక్షేమశాఖ మంత్రి డోలా శ్రీబాల వీరాంజనేయస్వామి రుషికొండలోని డాక్టర్ బి.ఆర్. అంబేడ్కర్ స్టడీ సర్కిల్‌ను బుధవారం సందర్శించారు. ఈ సందర్భంగా లైబ్రరీ, కంప్యూటర్ గది, సెమినార్ హాలుతో పాటు ఇతర వసతులను పరిశీలించి నిర్వహణ తీరుతెన్నులపై ఆరా తీశారు. శిక్షణ పొందుతున్న విద్యార్థులతో కొద్దిసేపు మాట్లాడారు. ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాల్ని సద్వినియోగం చేసుకుని యువత ఉన్నతస్థానాల్లో స్థిరపడేందుకు కృషి చేయాలని సూచించారు. స్టడీసర్కిల్ పరిసరాలను ఆహ్లాదకరంగా తీర్చిదిద్దాలని నిర్వాహకులను ఆదేశించారు. డీడీ రామారావు, ఇతర అధికారులు పాల్గొన్నారు. ★ గతంలో ఇచ్చిన జీవో మేరకు ఎలాంటి జాప్యం లేకుండా ఎస్సీ కార్పొరేషన్ రుణ సాయం అందించేందుకు తగిన చర్యలు తీసుకోవాలని, గత ప్రభుత్వం రద్దు చేసిన సంక్షేమ పథకాల్ని పునరుద్ధరించాలని విదసం (విస్తృత దళిత సంఘాల) ఐక్య వేదిక రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ బూసి వెంకటరావు తదితరులు మంత్రికి వినతిపత్రం సమర్పించారు. మరిన్ని ఇతర అంశాలను కూడా మంత్రి దృష్టికి తీసుకెళ్లినట్లు సంబంధిత నాయకులు పేర్కొన్నారు.

మరుగుదొడ్లను పరిశీలిస్తున్న మంత్రి డోలా శ్రీబాల వీరాంజనేయస్వామి

భక్తిశ్రద్ధలతో కార్తిక పౌర్ణమి

శ్రీగౌరి జ్ఞానలింగేశ్వర ఆలయంలో..

ఎంవీపీకాలనీ సెక్టార్-6 పార్వతీముక్తేశ్వర ఆలయంలో..

వెంకోజీపాలెంలో..

మద్దిలపాలెం, న్యూస్‌టుడే: కార్తిక పౌర్ణమి పురస్కరించుకుని బుధవారం ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. కొత్తవెంకోజీపాలెం శ్రీగౌరి జ్ఞానలింగేశ్వర ఆలయంలో బుధవారం సామూహిక కుంకుమార్చన చేపట్టారు. ఇసుకతోట శివాలయం, మద్దిలపాలెం ఉమామహేశ్వర పంచాయతన ఆలయం, పీతలవానిపాలెం శివాలయం, ఎంవీపీకాలనీ సెక్టార్-6 పార్వతీముక్తేశ్వర ఆలయంలో భక్తులు ధ్వజస్తంభం వద్ద దీపాలు వెలిగించి ప్రత్యేక పూజలు చేశారు. తి.తి.దే. లోకల్ అడ్వైజర్ కమిటీ అధ్యక్షుడు సి.హెచ్.వి.పట్టాభిరామ్, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

విశాలాక్షినగర్, న్యూస్‌టుడే: రవీంద్రనగర్ శివాలయంలో ఆకాశ దీపారాధన, ఆదర్శనగర్, హనుమంతువాక, వెటర్నరీకాలనీ శివాలయాల్లో జ్వాలాతోరణం నిర్వహించారు. కైలాసగిరి కూడలిలోని శివాలయంలో పారాయణం చేపట్టారు. ఆరిలోవ పోలీసులు ఆలయాల వద్ద శాంతిభద్రతలు పర్యవేక్షించారు.

పెదవాల్తేరు, న్యూస్‌టుడే: పెదవాల్తేరు కాశీవిశ్వేశ్వరాలయంలో రుద్రాభిషేకాలు, దీపారాధన చేపట్టారు. ఆలయ కమిటీ ఛైర్మన్ జ్యోతి, ప్రధాన అర్చకులు కాశీప్రసాద్, కమిటీ సభ్యులు పాల్గొన్నారు. ★ లాసన్స్‌బేకాలనీ శివాలయంలో ప్రత్యేక పూజలు జరిగాయి. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

పెదగదిలి శివాలయంలో దీపార్చన

ఆరిలోవ, న్యూస్‌టుడే: పెదగదిలి అన్నపూర్ణా సమేత కాశీ విశ్వేశ్వర స్వామి ఆలయంలోనూ ఈ కార్యక్రమం జరిగింది. భక్తులు శివనామ స్మరణ చేస్తూ జ్వాలాతోరణం మధ్య నుంచి మూడు సార్లు ప్రదక్షిణ చేశారు. ఆలయ ప్రాంగణంలో లింగాకారంలో దీపాలు వెలిగించి పరమ శివుడిని పూజించారు. ఈ సందర్భంగా సహస్ర లింగార్చన మహన్యాసపూర్వక రుద్రాభిషేకం చేసినట్లు అర్చకులు దార్లపూడి లక్ష్మణ శాస్త్రి పేర్కొన్నారు. కమిటీ అధ్యక్షులు ఒమ్మి వెంకట అప్పారావు, బొట్ట రమణ, సభ్యులు పాల్గొన్నారు.

ఆదర్శనగర్ శివాలయంలో..

పెదవాల్తేరు శివాలయంలో

త్వరితగతిన అభివృద్ధి పనులు

కార్పొరేషన్, న్యూస్‌టుడే : నగరంలో చేపట్టిన అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేయాలని మేయర్ పీలా శ్రీనివాసరావు ఆదేశించారు. బుధవారం ఆయన జీవీఎంసీ ప్రధాన కార్యాలయంలో ఇంజినీరింగ్ అధికారులతో సమావేశమయ్యారు. భాగస్వామ్య సదస్సు నేపథ్యంలో చేపడుతున్న పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించేలా ఇంజినీరింగ్ అధికారుల పర్యవేక్షణ ఉండాలన్నారు. అలాగే వార్డుల్లో మంజూరైన పనులను గుత్తేదారులు పట్టించుకోవడం లేదని, కొన్ని పనులు ఇంకా ప్రారంభించలేదన్నారు. ఈ అంశంపై అధికారులు దృష్టి సారించాలన్నారు. స్థాయీ సంఘం, కౌన్సిల్ ఆమోదం పొందిన పనులకు టెండర్లు ఖరారు చేయాలని సూచించారు. సమావేశంలో ప్రధాన ఇంజినీర్ సత్యనారాయణరాజు తదితరులు పాల్గొన్నారు.



ఇంజినీరింగ్ అధికారులతో మాట్లాడుతున్న మేయర్ శ్రీనివాసరావు

WANTED LIFE INSURANCE ADVISORS AND FREELANCERS

మాతో కలిసి పని చేయడం ద్వారా మేము కెరీర్ మరియు వ్యాపార అవకాశాలను తీసుకుంటున్నాము. ప్రయోజనాలు ఇంటి నుండి పని, అదనపు ఆదాయం, అపరిమిత ప్రోత్సాహకం సౌకర్యవంతమైన గంటలపై పని చేయండి బహుమతులు మరియు గుర్తింపు, విదేశీ ప్రయాణాలు & ఇంకా చాలా మంచి వ్యాపార వేత్త. జీతం నెలకు ★ 30,000/- వరకు సంపాదిస్తారు. సంప్రదించండి ★ గృహిణులకు మరియు పదవీ విరమణ చేసినవారు మరియు మ్యూచువల్ ఫండ్ డిస్ట్రిబ్యూటర్స్, చార్టర్డ్ అకౌంటెంట్ మరియు 2వ ఆదాయం అవసరమైన వ్యక్తులు సంప్రదించగలరు. ★ నిబంధనలు షరతులు వర్తిస్తాయి.

Con: SHARMA - 9666715385
MONITHA - 9347872932
D.No. 53-21-21, చైతన్య నగర్, మద్దిలపాలెం.

గుర్తుతెలియని మృతదేహానికి అంత్యక్రియలు

పెదవాల్తేరు, న్యూస్‌టుడే: గుర్తు తెలియని మృతదేహానికి బుధవారం అంత్యక్రియలు నిర్వహించారు. మూడో పట్టణ పోలీసు స్టేషన్ పరిధిలోని జగన్నాథస్వామి ఆలయ రహదారి పక్కన అక్టోబరు 29వ తేదీన అనారోగ్యంతో బాధ పడుతున్న వ్యక్తిని కొందరు కేజీహెచ్‌లో చేర్పించారు. అక్కడ చికిత్స పొందుతూ ఈనెల 2వ తేదీన అతడు మృతి చెందాడు. బంధువుల కోసం ఎదురు చూసినా ఎవరూ రాకపోవడంతో పోలీసులే అంత్యక్రియలు చేపట్టాలని నిర్ణయించారు. హెచ్.సి. ఈశ్వరరావు, రెడ్‌క్రాస్ సంస్థ ప్రతినిధి మురళీ జ్ఞానాపురం శ్మశానవాటికలో అంత్యక్రియలు చేపట్టారు.

తుపాను బాధితులను ఆదుకోవడంలో విఫలం

బొత్స సత్యనారాయణ

పెదవాల్తేరు, న్యూస్‌టుడే: మొంథా తుపాను బాధిత రైతులను ఆదుకోవడంలో కూటమి ప్రభుత్వం విఫలమైందని శాసనమండలిలో ప్రతిపక్ష నేత బొత్స సత్యనారాయణ ఆరోపించారు. విశాఖలోని లాసన్స్‌బే కాలనీ వైకాపా క్యాంప్ కార్యాలయంలో బుధవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. పంట నష్టంపై పూర్తి వివరాలు సేకరించకుండా రైతులకు మోసం చేస్తున్నారా అని వ్యాఖ్యానించారు. కాశీబుగ్గ ఘటనపై కూటమి నేతలు ఆ దేవాలయం ప్రైవేటుదని చెప్పడం దురదృష్టకరమని విమర్శించారు. ఈనెల 14, 15 తేదీల్లో జరగనున్న భాగస్వామ్య సదస్సుకు వచ్చే ప్రతినిధులకు రుషికొండ ప్యాలెస్‌లో విందు ఏర్పాటు చేస్తే విశాఖ ఖ్యాతి ప్రపంచ వ్యాప్తంగా ఇనుమడిస్తుందని అభిప్రాయపడ్డారు. వైకాపాకు ప్రతిపక్ష హోదా ఇవ్వకపోగా, బాలకృష్ణ ఇష్టం వచ్చినట్లు మాట్లాడినా కూటమి ప్రభుత్వం కట్టడి చేయలేకపోయిందని ఆరోపించారు. అలాంటి సభకు జగన్ ఎలా వస్తారని బొత్స అన్నారు.

ఆదర్శమూర్తికి అశ్రుతాంజలి

కీ॥శే॥ డా॥ నూనె సుబ్బారావు గారు
జననం: 15-03-1951
మరణం: 27-10-2025

చెరగని చిరునవ్వుతో మా అందరికీ ప్రేమ, అనురాగం, ఆప్యాయతలు పంచిన మీరు మానుండి భౌతికంగా దూరమైనా మీ మధుర స్మృతులు మా హృదయాలలో చిరకాలం నిలిచి ఉంటాయి. భగవంతుని దివ్యసన్నిధికి చేరిన మీ పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ... శోకతప్త హృదయాలతో...

భార్య: నూనె కస్తూరిబాల
కుటుంబ సభ్యులు & బంధుమిత్రులు

పెద్దకర్మ: తేది. 06-11-2025 గురువారం
ఉ॥ 11 గం॥ల నుండి ఫ్లాట్ నెం. 104, రామ్‌సాయి అపార్ట్‌మెంట్స్, పెదవాల్తేర్ జంక్షన్‌లో మా స్వగృహము నందు జరుపబడును. సెల్: 7799169988.

(c) eenadu

అంకితభావంతో పని చేయండి

మురళీనగర్, న్యూస్‌టుడే: జీవీఎంసీ 49వ వార్డు ఎన్‌జీజీఓస్ కాలనీలో భాజపా మండల సమావేశం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా రాష్ట్ర కోశాధికారి నాగేంద్ర పాల్గొని మాట్లాడారు. పార్టీ బలోపేతానికి నాయకులు కృషి చేయాలన్నారు. సమావేశాలకు హాజరుకాని వారికి, చురుగ్గా పని చేయని వారిని తొలగించి పార్టీ పట్ల అంకితభావంతో ఉన్నవారికి అవకాశం ఇవ్వాలని సూచించారు. కార్యక్రమంలో వార్డు అధ్యక్షుడు కొప్పిశెట్టి ప్రసాద్, ఉప్పిలి అప్పలకొండ, జిల్లా కార్యదర్శి జె.గోవింద్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు ఒమ్మి నారాయణరావు, ఎస్.అనిల్, కల్లెంపూడి జగదీష్, పద్మ, ఒమ్మి ప్రవీణ్, కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.

విశాఖ ఉత్తరం

•విశాఖ ఉత్తరం •విశాఖ దక్షిణం

మర్యాదపూర్వక కలయిక

తాటిచెట్లపాలెం, న్యూస్‌టుడే: నగరానికి వచ్చిన రాష్ట్ర సాంఘిక సంక్షేమశాఖ, జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి డోలా శ్రీబాల వీరాంజనేయస్వామిని రాష్ట్ర మాదిగ కార్పొరేషన్ డైరెక్టర్ ఈతలపాక సుజాత బుధవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా అంబేడ్కర్ ప్రతిమను ఆయనకు బహూకరించారు. ఎస్సీల సంక్షేమానికి తీసుకుంటున్న చర్యలు గురించి మంత్రికి వివరించారు.

మంత్రి వీరాంజనేయస్వామికి జ్ఞాపిక బహూకరిస్తున్న ఈతలపాక సుజాత

మేమున్నాం.. మీకు తోడుగా

సమయం: ఉ. 10 నుంచి మ. ఒంటి గంట మధ్య
విశాఖ ఉత్తరం: 8008574796
విశాఖ దక్షిణం: 8008574977

గురుద్వారా, న్యూస్‌టుడే: ?: టీపీటీకాలనీ నాలుగో నెంబరు వీధి ప్రారంభంలో గొయ్యి ఏర్పడింది. రాత్రిళ్లు ద్విచక్ర వాహనదారులు అందులో పడి గాయాల పాలవుతున్నారు. – శర్మ. ✓: గుంతను పూడ్చేందుకు చర్యలు తీసుకుంటాం. – రాజ్‌కుమార్, మంచినీటి ప్రాజెక్టు విభాగం ఏఈ

మురళీనగర్, న్యూస్‌టుడే: ?: జీవీఎంసీ 49వ వార్డు పట్టాభిరెడ్డితోట సూర్యానగర్‌లో వీధిదీపాలు వెలగక ఇబ్బందులు పడుతున్నాం. – నాయుడు ✓: సమస్యను పరిష్కరించే దిశగా చర్యలు తీసుకుంటాం. – అర్జున, వీధిదీపాల ఏఈ

మాధవధార, న్యూస్‌టుడే: ?: జీవీఎంసీ 51వ వార్డు రాజీవ్‌నగర్ సేవా రహదారిలో మురుగు నిల్వ ఉంటోంది. తీవ్ర దుర్వాసనతో ఇబ్బందులు పడుతున్నాం. – ఎస్.రామారావు ✓: సిబ్బందిని పంపించి శుభ్రం చేయిస్తాం. – వెంకటరమణ, శానిటరీ ఇన్‌స్పెక్టర్

బిల్లు తగ్గింది.. బాదుడు తప్పింది..

మాధవధార, న్యూస్‌టుడే: విద్యుత్తు బిల్లులు పెంచబోమని, అవసరమైతే తగ్గిస్తామని ఎన్నికల వేళ కూటమి నేతలు హామీ ఇచ్చారు. అన్నట్లుగానే గతంలో పెంచిన విద్యుత్తు ఛార్జీల భారం ఇకపై ఉండకుండా చర్యలు తీసుకుంటున్నారు. ఇన్నాళ్లు ట్రూఅప్ అంటూ బాదుడు గురించి విన్న వినియోగదారులు తొలిసారిగా ట్రూడౌన్ ఫలాలను అందుకోబోతున్నారు. ఈనెల బిల్లుల నుంచే వీటిని సర్దుబాటు చేస్తున్నారు. సోమవారం నుంచే తగ్గింపు ప్రయోజనాలను అందులో పొందు పరుస్తున్నారు.

★ ఉత్తర నియోజకవర్గంలో ఎన్‌ఏడీ జంక్షన్, మురళీనగర్, మర్రిపాలెం, కంచరపాలెం, తాటిచెట్లపాలెం, అక్కయ్యపాలెం, సీతమ్మధార, సీతంపేట సబ్‌స్టేషన్ల పరిధిలో మొత్తం గృహ విద్యుత్తు సర్వీసులు 4.20 లక్షలు, వాణిజ్య సర్వీసులు 24,326 ఉన్నాయి. వీటి ద్వారా 2024-25లో ట్రూఅప్ ఛార్జీల పేరిట వినియోగదారుల నుంచి అదనపు డబ్బులను వసూలు చేశారు. విద్యుత్తు కొనుగోళ్లు, సరఫరా ఖర్చు, పంపిణీ, నష్టాలు, ఇతర వ్యయాలు కలిపి ఎఫ్‌పీపీసీఏ కింద ట్రూఅప్ పేరుతో యూనిట్‌కు 40 పైసలు వసూలు చేస్తున్నారు.

ప్రభుత్వం గతేడాది జరిగిన విద్యుత్తు కొనుగోలు, వ్యయాల వాస్తవ లెక్కలపై సమీక్షించి అదనంగా వసూలు చేసే మొత్తంలో కొంత తిరిగి వినియోగదారులకు ఇవ్వాలని నిర్ణయించింది. గత ఆర్థిక సంవత్సరం జరిగిన విద్యుత్తు వినియోగం ఆధారంగా యూనిట్‌కు 13 పైసలు చొప్పున నవంబర్ బిల్లు నుంచి తగ్గించి బిల్లులు వస్తున్నాయి. ఏడాది పాటు అంటే అక్టోబరు 2026 వరకు ఈ ట్రూడౌన్ అమలు కానుంది. తద్వారా వినియోగదారులకు ఉపశమనం చేకూరనుంది.

డ్రగ్స్ నిర్మూలనపై విద్యాలయాల్లో అవగాహన

సీతంపేట, న్యూస్‌టుడే: డ్రగ్స్ నిర్మూలనకు విద్యాలయాల్లో అవగాహన కార్యక్రమాలు చేపట్టనున్నట్లు జనసేన, ఏబీవీపీ, టీఎన్ఎస్ఎఫ్ విద్యార్థి సంఘాల నాయకులు పేర్కొన్నారు. సీతంపేటలోని జనసేన కార్యాలయంలో బుధవారం పార్టీ విద్యార్థి విభాగం నాయకుడు మర్రివేముల శ్రీనివాస్ మాట్లాడారు. ఏపీని డ్రగ్స్ రహిత రాష్ట్రంగా చేయాలని కూటమి ప్రభుత్వం పని చేస్తోందని దానికి విద్యార్థులు, యువత సహకరించాలని కోరారు. ఏబీవీపీ జాతీయ కార్యవర్గ మండలి సభ్యుడు కిరణ్ కుమార్ మాట్లాడుతూ డ్రగ్స్ దందాపై ఉక్కుపాదం మోపేలా టాస్క్‌ఫోర్స్ ప్రతి 3 నెలలకు ఒకసారి వర్సిటీలు, కళాశాలలను పర్యవేక్షించాలని కోరారు. ఏబీవీపీ జిల్లా కన్వీనర్ నితిన్, నగర కార్యదర్శి ప్రసాద్, సాంకేతిక రాష్ట్ర కన్వీనర్ వెంకటేష్, ఏయూ ఆర్ట్స్ కళాశాల అధ్యక్షుడు వెంకయ్యనాయుడు, టీఎన్ఎస్ఎఫ్ ఉపాధ్యక్షుడు అవినాష్, బి.ప్రవీణ్, పోతు ప్రసాద్, దేవర రఘు తదితరులు పాల్గొని మాట్లాడారు.

అల్లిపురం, న్యూస్‌టుడే : విశాఖను డ్రగ్స్ రహిత నగరంగా తీర్చిదిద్దాలని జనసేన నాయకుడు, ఉత్తరాంధ్ర రాష్ట్రీయ సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు రాజుగౌడ్ పేర్కొన్నారు. బుధవారం అల్లిపురంలోని బీసీ ప్రజా సంక్షేమ సంఘం కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. గత వైకాపా పాలనలో విశాఖ, అల్లూరి సీతారామరాజు జిల్లాలను గంజాయి ఉత్పత్తి కేంద్రాలుగా మార్చారని ఆరోపించారు. నాటి పాలకుల వైఫల్యంతో పలువురు విద్యార్థులు, యువకులు జీవితాలు నాశనమయ్యాయని ఆందోళన వ్యక్తం చేశారు. బీసీ సంఘం రాష్ట్ర కార్యదర్శి కోసూరి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న జనసేన విద్యార్థి విభాగం నాయకుడు శ్రీనివాస్

విద్యుత్తు సరఫరాకు అంతరాయం

గురుద్వారా, న్యూస్‌టుడే: నగరంలోని ఆశీల్‌మెట్ట సెక్షన్ పరిధిలో హెచ్‌టీ విద్యుత్తు తీగల మరమ్మతుల నిమిత్తం గురువారం ఉదయం 9.30 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు పలు ప్రాంతాల్లో విద్యుత్తు సరఫరా నిలిపివేస్తున్నట్లు జోన్-1 డీఈఈ పోలాకి శ్రీనివాసరావు ఓ ప్రకటనలో తెలిపారు. గణేశ్‌బాబు ఆసుపత్రి, ఉడా కాంప్లెక్స్, శ్రీప్రకాశ్ విద్యానికేతన్ పాఠశాల, న్యాయ కళాశాల, గోదావరి ల్యాబ్స్ ప్రాంతాల్లో విద్యుత్తు ఉండదని పేర్కొన్నారు.

వైభవంగా కార్తిక పౌర్ణమి పూజలు

నక్కవానిపాలెం శివాలయం ఎదుట జ్వాలాతోరణం

రెడ్డికంచరపాలెం..

మురళీనగర్‌లో...

ఇసుక కొండ సత్యనారాయణ సన్నిధిలో..

జగన్నాథపురంలో...

మాధవధార, న్యూస్‌టుడే: కార్తిక పౌర్ణమి పర్వదినాన్ని పురస్కరించుకుని నియోజకవర్గంలోని శివాలయాల్లో బుధవారం జ్వాలా తోరణాలు వెలిగించారు. మాధవధార, పంజాబు హోటల్ వద్ద వెలసిన మల్లికార్జునస్వామి, కాశీ విశ్వేశ్వరస్వామి శివాలయాలు భక్తులతో కిక్కిరిసిపోయాయి.

అల్లిపురం సమీప డీబీకేకాలనీలో...

స్వామికి ప్రత్యేక అలంకరణ

గురుద్వారా, న్యూస్‌టుడే: నక్కవానిపాలెం ఉమానీలకంఠేశ్వరస్వామి ఆలయంలో జ్వాలా తోరణం వెలిగించారు.

అక్కయ్యపాలెం, న్యూస్‌టుడే: జగన్నాథపురంలోని మూడుగుడుల సముదాయం వద్ద జ్వాలా తోరణం వేడుకలు నిర్వహించారు.

వన్‌టౌన్, న్యూస్‌టుడే : పాతనగరం మెయిన్‌రోడ్డులోని ఆంజనేయ స్వామి ఆలయంలో మన్యుసూక్త హోమం నిర్వహించారు.

హోమంలో పాల్గొన్న భక్తులు

వన్‌టౌన్, న్యూస్‌టుడే: ఇసుకకొండపై కొలువైన రమాసహిత సత్యనారాయణస్వామి ఆలయంలో సామూహిక వ్రతాలు జరిగాయి. ఎమ్మెల్యేలు వంశీకృష్ణ, గణబాబు, డిప్యూటీ మేయర్ గోవిందరాజు స్వామిని దర్శించుకున్నారు.

కంచరపాలెం, న్యూస్‌టుడే: రెడ్డికంచరపాలెం విఘ్నేశ్వర ఉమారామలింగేశ్వర ఆలయంలో మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని కార్తిక దీపాలు వెలిగించారు.

మురళీనగర్, న్యూస్‌టుడే: ఉమారామలింగేశ్వరుడి ఆలయంలో అమ్మవారికి క్షీరాభిషేకం, ఈశ్వరుడికి ప్రత్యేక అర్చనలు చేశారు.

అల్లిపురం, న్యూస్‌టుడే: డీబీకేకాలనీ లక్ష్మీ వరసిద్ధి వినాయక, భవానీ శంకర ఆలయంలో జ్వాలాతోరణం నిర్వహించారు.

మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి

జ్ఞానాపురం, న్యూస్‌టుడే : మహిళాలు అన్ని రంగాల్లో ప్రతిభ చూపి, గుర్తింపు తెచ్చుకోవాలని సెంచూరియన్ వర్సిటీ కులపతి ఆచార్య జీఎస్ఎన్.రాజు పేర్కొన్నారు. బుధవారం సెయింట్ జోసెఫ్ మహిళా కళాశాలలో డిగ్రీ విద్యార్థుల గ్రాడ్యుయేషన్ డే వేడుకలు నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన ఆచార్య జీఎస్ఎన్.రాజు చేతుల మీదుగా పట్టభద్రులైన 200 మంది విద్యార్థినులకు పట్టాలు, బంగారు పతకాలు ప్రదానం చేశారు. కళాశాల ప్రిన్సిపల్ సిస్టర్ షైజీ, అధ్యాపకులు టి.భాస్కరసుధ, వి.సోనీ, కె.సుజాత, సిస్టర్ రోజ్, హేమ పాల్గొన్నారు.

పట్టా అందిస్తున్న కులపతి జీఎస్ఎన్.రాజు

రాష్ట్రస్థాయి పోటీల్లో ప్రతిభ

విశాఖ క్రీడలు, న్యూస్‌టుడే : నగరంలోని శివాజీపాలెం స్కేటింగ్ రింక్ వద్ద జరిగిన రాష్ట్రస్థాయి ఆర్టిస్టిక్ స్కేటింగ్ పోటీల్లో నగర క్రీడాకారుడు ఎ.వినీత్ ప్రతిభ చూపి, మూడు స్వర్ణ పతకాలు గెలుపొందాడు. 12-15 ఏళ్ల బాలుర విభాగం ఇన్‌లైన్ ఫ్రీ స్కేటింగ్‌లో, పెయిర్ స్కేటింగ్‌లో, షో గ్రూపులో సత్తా చాటాడు.

నేడు ఐఎన్ఎస్ ఇక్షక్ ప్రారంభం

సింధియా, న్యూస్‌టుడే : భారత నౌకాదళానికి చెందిన తొలి భారీ హైడ్రోగ్రాఫిక్ సర్వే నౌక 'ఐఎన్ఎస్ ఇక్షక్'ను గురువారం ప్రారంభించనున్నారు. ఈ మేరకు కొచ్చిలో నౌకాదళ యంత్రాంగం భారీ సన్నాహాలను చేస్తున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నేవీ అడ్మిరల్ దినేష్ కె.త్రిపాఠి హాజరు కానున్నారు. కోల్‌కతాలోని గార్డెన్‌రీచ్ షిప్‌బిల్డింగ్ అండ్ ఇంజినీర్స్ సంస్థ దీనిని నిర్మించింది.

త్వరితగతిన అభివృద్ధి పనులు

ఇంజినీరింగ్ అధికారులతో మాట్లాడుతున్న మేయర్ శ్రీనివాసరావు

కార్పొరేషన్, న్యూస్‌టుడే : నగరంలో చేపట్టిన అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేయాలని మేయర్ పీలా శ్రీనివాసరావు ఆదేశించారు. బుధవారం ఆయన జీవీఎంసీ ప్రధాన కార్యాలయంలో ఇంజినీరింగ్ అధికారులతో సమావేశమయ్యారు. భాగస్వామ్య సదస్సు నేపథ్యంలో చేపడుతున్న పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించేలా ఇంజినీరింగ్ అధికారుల పర్యవేక్షణ ఉండాలన్నారు. అలాగే వార్డుల్లో మంజూరైన పనులను గుత్తేదారులు పట్టించుకోవడం లేదని, కొన్ని పనులు ఇంకా ప్రారంభించలేదన్నారు. ఈ అంశంపై అధికారులు దృష్టి సారించాలన్నారు. స్థాయీ సంఘం, కౌన్సిల్ ఆమోదం పొందిన పనులకు టెండర్లు ఖరారు చేయాలని సూచించారు. సమావేశంలో ప్రధాన ఇంజినీర్ సత్యనారాయణరాజు తదితరులు పాల్గొన్నారు.

సీఎంతో చర్చించాక పట్టాల పంపిణీ

ఈనాడు–విశాఖపట్నం: ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడితో చర్చించిన తర్వాత ఇళ్ల పట్టాలు పంపిణీ చేద్దామని జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి డోలా శ్రీబాల వీరాంజనేయస్వామి అన్నారు. నగరంలో ఇప్పటి వరకు 12వేల దరఖాస్తులు పరిశీలించి అర్హుల జాబితా సిద్ధం చేశామని జిల్లా కలెక్టర్ హరేంధిర ప్రసాద్ ఇన్‌ఛార్జి మంత్రి దృష్టికి తీసుకెళ్లగా పై విధంగా స్పందించారు. బుధవారం సర్క్యూట్ హౌస్‌లో నగరంలోని ఎమ్మెల్యేలు, అధికారులతో ఆయన సమావేశమయ్యారు. నియోజకవర్గాల వారీగా సమస్యలను ఎమ్మెల్యేల నుంచి అడిగి తెలుసుకున్నారు. ఉత్తర నియోజకవర్గంలో రెండు ఎకరాల ప్రభుత్వ భూమిని రక్షించే విషయంలో ప్రభుత్వ న్యాయవాదుల నుంచి అనుకున్న సహకారం లభించడం లేదని ఎమ్మెల్యే విష్ణుకుమార్‌రాజు ఫిర్యాదు చేశారు. దీనిపై స్పందించిన మంత్రి వెంటనే చర్యలు తీసుకోవాలని కలెక్టర్‌ను ఆదేశించారు. దక్షిణ నియోజకవర్గ ఎమ్మెల్యే వంశీకృష్ణ పలు సమస్యలు ప్రస్తావించి పరిష్కారం కోరారు.

మత్స్యకార మహిళల శ్రమను గుర్తించాలి

మాట్లాడుతున్న సంఘం జాతీయ అధ్యక్షుడు కనకారావు

అల్లిపురం, న్యూస్‌టుడే : మత్స్యకార మహిళల శ్రమను ప్రభుత్వాలు గుర్తించాలని కాన్ఫడరేషన్ ఆఫ్ ఫ్రీ ట్రేడ్ యూనియన్స్ ఆఫ్ ఇండియా (సీఎఫ్‌టీయూఐ) జాతీయ అధ్యక్షుడు కె.కనకారావు పేర్కొన్నారు. అంతర్జాతీయ మత్స్యకార మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని బుధవారం డాబాగార్డెన్స్ సమీప వీజేఎఫ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. మత్స్య సంపదను శుద్ధి చేయడంతో పాటు, వాణిజ్య కార్యకలాపాల్లో 90 శాతం మహిళలే ప్రధాన పాత్ర పోషిస్తున్నా... ప్రభుత్వాలు పట్టించుకోవడం లేదన్నారు. వారికి తగిన న్యాయం చేసే వరకు పోరాటాలు చేస్తామన్నారు. కార్యక్రమంలో ఏపీ ఫిష్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షురాలు కె.లక్ష్మి, ఇతర సభ్యులు పాల్గొన్నారు.

అయ్యప్ప మాలధారణ భక్తులకు భిక్ష ఏర్పాటు

సీతంపేట, న్యూస్‌టుడే: కార్తిక పౌర్ణమి సందర్భంగా సీతంపేటలోని దుర్గా గణపతి ఆలయం ప్రాంగణంలో అయ్యప్ప మాలధారణ భక్తులకు బుధవారం రాత్రి భిక్ష ఏర్పాటు చేశారు. 25వ వార్డు కార్పొరేటర్ సారిపిల్లి గోవింద్ భిక్షన ప్రారంభించి భక్తులకు వడ్డించారు. గురుస్వాములు ఎల్‌కే రాజు, సారిపిల్లి రాజు, బొర రమణ, వారాధి శ్రీనివాస్ పాల్గొన్నారు.

అక్రమాలపై విచారణకు డిమాండ్

కార్పొరేషన్, న్యూస్‌టుడే: జిల్లా కేంద్ర సహకార బ్యాంకులో అక్రమాలపై పూర్తిస్థాయిలో విచారణ జరిపించాలని జనసేన కార్పొరేటర్ పీతల మూర్తియాదవ్ కోరారు. ఈ మేరకు ఆయన బుధవారం ఆప్కాబ్‌తో పాటు, ఇతర శాఖల అధికారులకు ఫిర్యాదు చేశారు.

భాగల్పూర్- బెంగళూరు ప్రత్యేక రైలు

రైల్వేస్టేషన్, న్యూస్‌టుడే : భాగల్పూర్- బెంగళూరు మధ్య వన్ వే అన్ రిజర్వ్‌డ్ ప్రత్యేక రైలు(03403) ఏర్పాటు చేస్తున్నట్లు వాల్తేర్ సీనియర్ డీసీఎం కె.పవన్‌కుమార్ తెలిపారు. ఈనెల 7న రాత్రి 10:30 గంటలకు భాగల్పూర్‌లో బయలుదేరే రైలు 9న రాత్రి 10:30 గంటలకు బెంగళూరు చేరుతుంది.

పెండింగ్ కేసులను త్వరితగతిన పరిష్కరించాలి

మాధవధార, న్యూస్‌టుడే: రౌడీషీటర్లపై నిరంతరం నిఘా పెట్టాలని, అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడకుండా ఎప్పటికప్పుడు చర్యలు తీసుకోవాలని జోన్-2 డీసీపీ మేరీ ప్రశాంతి పేర్కొన్నారు. ఎయిర్‌పోర్టు పోలీస్‌స్టేషన్‌ను బుధవారం ఆమె సందర్శించారు. ఈనెల 14, 15 తేదీల్లో నగరంలో జరగనున్న భాగస్వామ్య సదస్సుకు కేంద్ర, రాష్ట్ర మంత్రులు, దేశ, విదేశాలకు చెందిన వివిధ సంస్థల ప్రతినిధులు వస్తున్నారని వారందరికీ ఎయిర్‌పోర్టులో తీసుకోవాల్సిన భద్రత పట్ల అప్రమత్తంగా ఉండాలని తెలియజేశారు. కార్యక్రమంలో వెస్ట్ ఏసీపీ పృథ్వీతేజ్, సీఐ వి.శంకర్‌నారాయణ, ఎస్సైలు పాల్గొన్నారు.

స్టేషన్ అధికారులతో మాట్లాడుతున్న డీసీపీ మేరీ ప్రశాంతి

పోర్టు సెక్రటరీ వేణుగోపాల్‌కు అభినందన

కంచరపాలెం, వన్‌టౌన్, న్యూస్‌టుడే: విశాఖ పోర్టు ట్రస్టు సెక్రటరీ వేణుగోపాల్‌ను ఏయూ పూర్వ విద్యార్థుల సంఘం ప్రతినిధులు బుధవారం అభినందించారు. పదోన్నతిపై విశాఖ పోర్టు నుంచి పరదీప్ పోర్టు డిప్యూటీ ఛైర్మన్‌గా వెళ్తున్న సందర్భంగా అతడికి శుభాకాంక్షలు తెలిపారు. * పోర్టు పోల్ కలాసీల సంఘం గౌరవ అధ్యక్షుడు సమయం హేమంత్ కుమార్ ఆధ్వర్యంలో సత్కరించారు.

వేణుగోపాల్‌ను అభినందిస్తున్న ఎస్.వి.రమణ తదితరులు

గోడపత్రిక ఆవిష్కరిస్తున్న కలెక్టర్ హరేంధిప్రసాద్, తదితరులు

17 నుంచి కుష్ఠువ్యాధి సర్వే

జగదాంబకూడలి, న్యూస్‌టుడే : జిల్లాలో ఈనెల 17 నుంచి 30 వరకు కుష్ఠువ్యాధిని గుర్తించే సర్వే నిర్వహిస్తామని కలెక్టర్ హరేంధిరప్రసాద్ తెలిపారు. బుధవారం కలెక్టరేట్‌లో జరిగిన కార్యక్రమంలో సర్వే ప్రచార గోడపత్రిక ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... అన్ని పట్టణ, గ్రామీణ ఆరోగ్య కేంద్రాల పరిధిలో ఆశా కార్యకర్తలు, వాలంటీర్లు ఇంటింటికీ వెళ్లి పూర్తిస్థాయిలో సర్వే నిర్వహించి, వివరాలు నమోదు చేయాలన్నారు. జిల్లా కుష్ఠు నియంత్రణ అధికారి ఆర్.రమేష్ తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన డీపీపీఎల్ క్రికెట్ పోటీలు

విశాఖ క్రీడలు, అక్కయ్యపాలెం, న్యూస్‌టుడే: డాన్‌ప్రసాద్ ప్రీమియర్ లీగ్ (డీపీపీఎల్) క్రికెట్ పోటీలు బుధవారం పోర్టు స్టేడియంలో ముగిశాయి. మహేష్ లెజెండ్స్ విజేతగా, కేవీఆర్ టైటాన్స్ ద్వితీయ స్థానంలో నిలిచాయి. బెస్ట్ బ్యాటర్‌గా పి.సాయి, బెస్ట్ బౌలర్‌గా బి.మనోహర్, మ్యాన్ ఆఫ్ ద సిరీస్‌గా వినయ్‌కుమార్ ఎంపికయ్యారు. విజేతలకు నగదు, ట్రోఫీలను అందించారు. ముఖ్యఅతిథిగా విశాఖ తెదేపా అధ్యక్షుడు గండి బాబ్జీ హాజరయ్యారు. నిర్వాహకులు ఆనంద్, నాయకులు కుట్టా కార్తీక్, అప్పారావు, వాసు పాల్గొన్నారు.

విజేత జట్టుకు చెక్కు, ట్రోఫీ అందజేస్తున్న విశాఖ తెదేపా అధ్యక్షుడు గండిబాబ్జీ, తదితరులు

శ్రీ కనకమహాలక్ష్మి అమ్మవారి దేవస్థానం

బురుజుపేట, విశాఖపట్నం
ఆర్.సి.నెం.3/1076/2025, తేది.05-11-2025

మార్గశిరమాసం ఉత్సవ ప్రత్యేక పనులు & మెయింటినెన్స్ - 2025 మరియు ఇతర పనులు

ఇ-ప్రొక్యూర్‌మెంట్ & షార్ట్ టెండర్ నోటీసు / ఇ-ప్రొక్యూర్‌మెంట్ ఆన్‌లైన్ టెండర్స్

శ్రీ కనకమహాలక్ష్మి అమ్మవారి దేవస్థానము దత్తత దేవాలయము అయిన శ్రీ సీతారామచంద్రస్వామి వారి దేవస్థానమునకు చెందిన అనకాపల్లిలో గల పూల్‌బాగ్ నందు 1.సెక్యూరిటీ గార్డులు సప్లయి చేయుట (షిఫ్ట్ పద్ధతిపై) 1 సంవత్సర కాలమునకు (మొదలగు పనులకు గాను tender.apeprocurement.gov.in నందు టెండర్లు పిలుపబడినవి.

షార్ట్ టెండర్ / కొటేషన్ ప్రకటన

శ్రీ కనకమహాలక్ష్మి అమ్మవారి దేవస్థానం మార్గశిరమాసోత్సవములు 2025 సందర్భముగా ఈ క్రింది పనులకు సీల్డ్ టెండర్లు/కొటేషన్లు పిలువబడినవి.

వ. నెం.	పని వివరములు షెడ్యూల్ ఫార్మ్‌లో తెలిపిన విధముగా	ధరావత్తు	టెండర్ షెడ్యూలు ఖరీదు	పని పూర్తి చేయుకాలం & నిర్వహణ	అర్హత
1.	పారిశుద్ధ్య పనులు చేయుటకు లేబర్ సప్లయి చేయుట ఒక సంవత్సర కాలమునకు (షెడ్యూల్లో తెలిపిన ప్రకారంగా)	5,000/-	1,000/-	1 సంవత్సరం కాలమునకు	గుర్తింపు గల సంస్థ
2.	పబ్లిసిటీ ఫ్లెక్సీ హోర్డింగులు & బ్యానర్స్	5,000/-	500/-	45 రోజులు	అనుభవం గల సంస్థ
3.	శానిటరీ మెటీరియల్ సప్లయి చేయుట	5,000/-	500/-	1 సంవత్సరం కాలమునకు	రిజిస్టర్ సంస్థ
4.	దేవాలయములో జరుగు ఉత్సవముల మరియు ఇతర పనులు సందర్భముగా షామియానా కుర్చీలు, బల్లలు మరియు ఇతర సామాగ్రి అద్దె ప్రాతిపదికన సంవత్సర కాలమునకు సప్లయి చేయుట	12,000/-	1,500/-	1 సంవత్సరం కాలమునకు	రిజిస్టర్ సంస్థ
5.	ఫొటోలు తీయుట (అధికారులు చెప్పిన ప్రకారం)	3,000/-	500/-	30 రోజులు	ఫొటో స్టూడియో అనుభవం కలవారు
6.	దేవస్థానం అవసరం నిమిత్తం ఎలక్ట్రికల్ సామాన్లు సప్లయి చేయుటకు షెడ్యూల్‌లో తెలిపిన ప్రకారంగా	5,000/-	1,000/-	1 సంవత్సర కాలమునకు	గుర్తింపు గల సంస్థ
7.	వన్‌టౌన్ శివాలయం వార్డ్ గాజుల వారి వీధి టౌన్ సర్వే నెం.143 చుట్టూ కాంపౌండ్ వాల్ కలిగిన 157.70 చ॥గ॥లు గల ఖాళీ స్థలం లీజు ప్రాతిపదికమున (11 సంవత్సరములు కాలమునకు)	1,00,000/-	1,000/-	11 సంవత్సరముల కాలమునకు	మద్యం, మాంసంది వ్యాపారములు తప్ప ఇతర వ్యాపార సంస్థల నందు అనుభవం గలవారు
8.	శ్రీ సీతారామచంద్రస్వామి వారి దేవస్థాన ప్రాంగణం నందు అంబికా బాగ్, జగదాంబ జంక్షన్ నందు విశాఖపట్నం టౌన్ సర్వే నెం.106 బ్లాక్ నెం.2లో 866.66 చ॥గ॥ గల ఖాళీ స్థలం లీజు ప్రాతిపదికమున (11 సంవత్సరములు కాలమునకు	8,00,000/-	2,000/-	11 సంవత్సరముల కాలమునకు	మద్యం, మాంసంది వ్యాపారములు తప్ప ఇతర వ్యాపార సంస్థల నందు అనుభవం గలవారు
9.	శ్రీ అమ్మవారి ఆలయంలో మార్గశిరమాసోత్సవము నెల రోజులు షామియానా కుర్చీలు, బల్లలు మరియు ఇతర సామాగ్రి అద్దె ప్రాతిపదికన నెల రోజులు సప్లయి చేయుట	5,000/-	1,000/-	30 రోజులు	రిజిస్టర్ సంస్థ
10.	ప్రసాదములు తయారు చేయుట వంట మనుషులు ఏర్పాటు ప్యాకింగ్ చేయుట మరియు కౌంటర్లకు మోయుటకు లేబర్ సప్లయి చేయుట (షెడ్యూల్లో తెలిపిన ప్రకారంగా)	10,000/-	3,000/-	40 రోజులు	దేవస్థానముల నందు మరియు కేటరింగ్ సంస్థ యందు అనుభవం గలవారు
11	శ్రీ అమ్మవారి దేవస్థానం మార్గశిరమాస మహోత్సవమునకు చేయవలసిన స్టెయిన్‌లెస్ క్యూలైన్స్ మార్పులు చేయుటకు మరియు MS Iron Welding పనులు మరియు సివిల్ పనులు చేయుటకు అవసరమగు Welders & Helpers and Mazdoors (Machineతో సహా) సప్లయి చేయుటకు (షెడ్యూల్లో తెలిపిన ప్రకారంగా)	3,000/-	1,000/-	30 రోజులు	అనుభవం గల సంస్థ
12	శ్రీ అమ్మవారి ఆలయంలో షెడ్ నిర్మాణం నిమిత్తం జి.ఐ.షీట్ MS Iron Welding గల రేకులు 50 షీట్స్ సప్లయి చేయుటకుగాను (షెడ్యూల్లో తెలిపిన ప్రకారంగా)	3,000/-	1,000/-	30 రోజులు	అనుభవం గల సంస్థ

గమనిక : పై వ.నెం.1 e-procurement 1 నుండి 12 వరకు గలవి టెండర్/కొటేషన్ సప్లయి షెడ్యూల్స్ నందు తెలిపిన ప్రకారం.

నిబంధనలు: 1. టెండర్ షెడ్యూల్ కొరకు ధరఖాస్తు తేది.06-11-2025 నుండి 08-11-2025 సాయంత్రం 5.00 గం.ల వరకు స్వీకరించబడును మరల తేది.10-11-2025 నుండి 12-11-2025 సాయంత్రం 5.00 గం.ల వరకు షెడ్యూల్‌లు ఇవ్వబడును. తేది:13-11-2025 ఉదయం 10.00 గంటల నుండి మ.2.00 గంటల వరకు సీల్డ్ టెండర్లు, టెండర్ బాక్సులో వేయవలెను. అదే రోజు మధ్యాహ్నం 3.00 గంటలకు టెండర్లు తెరవబడును. పై పనులను రద్దు చేయుటకు మరియు ఆమోదించుటకు గాను శ్రీ యుత కార్యనిర్వహణాధికారి వార్కి పూర్తి అధికారము కలదు. ఇతర వివరములకు దేవస్థానము కార్యాలయము పనిచేయు వేళలలో సంప్రదించవలెను. ఫోన్ నెం. 9704778288.

శ్రీమతి కె. శోభారాణి
ఉప కమీషనరు & కార్యనిర్వహణాధికారి

రహదారి సమస్య పరిష్కారానికి చర్యలు

మురళీనగర్, న్యూస్‌టుడే: జీవీఎంసీ 50వ వార్డు పరిధి సాయిరాంనగర్, సత్యానగర్ ప్రాంతాల్లో గత మూడు దశాబ్దాలుగా అపరిష్కృతంగా ఉన్న రహదారి సమస్యను ఉత్తరం ఎమ్మెల్యే పి.విష్ణుకుమార్‌రాజు, వీఎంఆర్‌డీ ఛైర్మన్ ఎం.ప్రణవ్‌గోపాల్ బుధవారం పరిశీలించారు. సమస్యను వీలైనంత తొందరగా పరిష్కరించాలని అధికారులకు సూచించారు. కార్యక్రమంలో వార్డు తెదేపా అధ్యక్షుడు ఎస్.వరప్రసాద్, మన్యపురి శ్రీనివాసరావు, సీనియర్ తెదేపా సభ్యుడు యడ్ల మరియదాసు, భాజపా నాయకులు వెంకట్రావు, ఎస్.రామకృష్ణ, గ్రామ అధ్యక్షులు రామారావు తదితరులు పాల్గొన్నారు.

స్థానికులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే విష్ణుకుమార్‌రాజు

12 కేజీల గంజాయి స్వాధీనం

మాధవధార, న్యూస్‌టుడే: మర్రిపాలెం రైల్వేస్టేషన్ మీదుగా గంజాయిని అక్రమంగా రవాణా చేసేందుకు యత్నించిన ఇద్దరు యువకులు, ఒక మహిళను టాస్క్‌ఫోర్స్ పోలీసులు పట్టుకొని ఎయిర్‌పోర్టు పోలీసులకు అప్పగించారు. వీరి నుంచి 12 కేజీల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. ఎయిర్‌పోర్టు పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. జి.మాడుగులకు చెందిన బోయి బంగారు దొర(26), సిరికి శివశంకర్(25) ఏజెన్సీ ప్రాంతంలో గంజాయి కొనుగోలు చేసి పలువురికి విక్రయిస్తుంటారు. బెంగుళూరుకు చెందిన మరగతం(33) అనే మహిళకు గంజాయి కావాలని చెప్పడంతో వీరు జి.మాడుగుల నుంచి గంజాయిని కొనుగోలు చేసి ద్విచక్రవాహనంపై మర్రిపాలెం రైల్వేస్టేషన్ వద్దకు వచ్చి, అక్కడ వేచి ఉన్న మరగతానికి ఇస్తుండగా అప్పటికే అక్కడ ఉన్న టాస్క్‌ఫోర్స్ పోలీసులు వీరిని పట్టుకున్నారు. బ్యాగును పరిశీలించగా అందులో గంజాయి ఉన్నట్లుగా గుర్తించారు. వెంటనే ముగ్గురిని అదుపులోకి తీసుకొని ఎయిర్‌పోర్టు పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. వీరు గతంలో కూడా ఆ మహిళకు 6 కిలోల గంజాయి విక్రయించారని ఈసారి 12 కేజీలు అడగడంతో తీసుకొచ్చినట్లు పోలీసులు తెలిపారు. ముగ్గురుపై కేసు నమోదు చేసి న్యాయస్థానంలో హాజరుపరిచి రిమాండ్‌కు తరలించారు.

డిసెంబరు 31 నుంచి సిటూ మహాసభలు

సన్నాహకంగా డప్పులు వాయిస్తున్న సిటూ నాయకులు

అల్లిపురం, న్యూస్‌టుడే: డిసెంబరు 31 నుంచి జనవరి 4 వరకు సీఐటీయూ అఖిల భారత మహాసభలు నిర్వహించనున్నట్టు నాయకుడు సీహెచ్.నర్సింగరావు పేర్కొన్నారు. బుధవారం అల్లూరి విజ్ఞాన కేంద్రంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఏయూ కన్వెన్షన్ హాల్లో జరిగే మహాసభలకు వివిధ రాష్ట్రాల నుంచి సిటూ ప్రతినిధులు పాల్గొంటారని తెలిపారు. కార్యక్రమంలో సిటూ సభ్యులు కుమార్, రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

11 వరకు శ్రీమద్భాగవత సప్తాహం

అల్లిపురం, న్యూస్‌టుడే: ఆరిలోవ శిర్డీ సాయి సంస్థాన్‌లో బుధవారం నుంచి 11వ తేదీ వరకు శ్రీమద్భాగవత సప్తాహం నిర్వహిస్తున్నట్టు జాతీయ గీతా ప్రచార సమితి వ్యవస్థాపకులు ఆర్.వెంకటేశ్వర్లు తెలిపారు. బుధవారం డాబాగార్డెన్స్ దరి వీజేఎఫ్‌లో సమితి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రోజూ సాయంత్రం 5 గంటల నుంచి 7 గంటల వరకు సప్తాహ కార్యక్రమాలు జరుగుతాయని, భక్తులు హాజరుకావాలన్నారు. సభ్యులు సుబ్బారెడ్డి, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న సమితి వ్యవస్థాపకులు వెంకటేశ్వర్లు

పేదలకు దుస్తుల పంపిణీ

దుస్తులు అందించిన నిర్వాహకులు

వన్‌టౌన్, న్యూస్‌టుడే : సమాజంలో పేదలకు ప్రతి ఒక్కరూ చేయూత ఇవ్వాలని వక్తలు పిలుపునిచ్చారు. ఏపీ వర్కింగ్ జర్నలిస్టుల సమాఖ్య ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా బుధవారం పాతనగరంలోని స్వామి వివేకానంద సేవా సంస్థ ఆవరణలో పేదలకు దుస్తులు పంపిణీ చేసి, అన్నదానం చేశారు. సంస్థ గౌరవ అధ్యక్షులు డాక్టర్ జహీర్ అహ్మద్, సమాఖ్య నాయకులు శ్రీనుబాబు, నారాయణ, శ్రీనివాస్, రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఆయిల్ రాయితీకి విన్నపం

వన్‌టౌన్, న్యూస్‌టుడే : ప్రస్తుతం బోటు ఆపరేటర్లకు ఇస్తున్న ఆయిల్ రాయితీ లీటర్‌కు రూ.9 నుంచి రూ.12కు పెంచాలని ఏపీ మరపడవల ఆపరేటర్ల సంఘం అధ్యక్ష, కార్యదర్శులు మైలపల్లి లక్ష్మణరావు, మున్న బాలాజీ కోరారు. బుధవారం వారు దక్షిణం తెదేపా ఇన్‌ఛార్జి సీతంరాజు సుధాకర్ నేతృత్వంలో గవర్నర్ బంగ్లాలో జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి డోల శ్రీబాల వీరాంజనేయస్వామిని కలిసి వినతిపత్రం అందజేశారు. చేపలరేవులో అగ్ని ప్రమాదానికి గురైన 13 బోట్లకు పరిహారం చెల్లించాలని, గత నెల నుంచి ఆగిపోయిన ఆయిల్ కార్డులను పునరుద్ధరించాలని కోరారు.

మంత్రికి వినతి అందిస్తున్న బోటు ఆపరేటర్ల సంఘం నాయకులు

(c) eenadu

గాజువాక

• గాజువాక • విశాఖ పశ్చిమం

భాగల్పూర్- బెంగళూరు ప్రత్యేక రైలు

రైల్వేస్టేషన్: భాగల్పూర్- ఎస్ఎంవీటీ బెంగళూరు మధ్య వన్ వే అన్ రిజర్వ్‌డ్ ప్రత్యేక రైలు(03403) ఏర్పాటు చేస్తున్నట్లు వాల్తేర్ సీనియర్ డీసీఎం కె. పవన్‌కుమార్ తెలిపారు. ఈనెల 7వ తేదీ (శుక్రవారం) రాత్రి 10:30 గంటలకు భాగల్పూర్‌లో బయలుదేరే రైలు 9వ తేదీ(ఆదివారం) తెల్లవారుజాము 2:20 గంటలకు దువ్వాడ చేరుకుని, అక్కడ 02:22 గంటలకు బయలుదేరి అదే రోజు రాత్రి 10:30 గంటలకు బెంగళూరు చేరుతుంది.

ఉక్కునగరంలో ఘనంగా బుద్ధపూర్ణిమ

ఉక్కునగరం(స్టీల్ సెక్టారు–3), న్యూస్‌టుడే : కార్తిక పౌర్ణమి సందర్భంగా ఉక్కునగరంలోని బుద్ధవిహార్‌లో బుద్ధప్రతిమ వద్ద క్యాండిల్స్ వెలిగించి ధ్యానం చేశారు. అనంతరం పలువురు మాట్లాడుతూ.. ఈ కార్తిక పౌర్ణమి రోజున బుద్ధుడు 60 మంది శిష్యులను ఒక చోట చేర్చి వారికి కర్తవ్య బోధ చేశాడని తెలిపారు. కార్యక్రమంలో మాటూరి శ్రీనివాసరావు, కె.వి.రమణ, ఎం.కృష్ణారావు, చినదేవుడు, కొండయ్య తదితరులు పాల్గొన్నారు.

చెకుముకి ట్యాలెంట్ పరీక్షల్లో ప్రతిభ

అగనంపూడి, న్యూస్‌టుడే: జన విజ్ఞాన వేదిక మండల స్థాయిలో నిర్వహించిన చెకుముకి సైన్స్ పరీక్షల్లో ఏబీఎస్ పబ్లిక్ స్కూల్ విద్యార్థులు ప్రతిభ కనబరిచారు. పదో తరగతి విద్యార్థి కె.సిద్ధార్థ, తొమ్మిదో తరగతి విద్యార్థిని జి.హిమవర్షిణి, ఎనిమిదో తరగతి విద్యార్థి శివ గురజార్ మంచి మార్కులు సాధించి జిల్లా స్థాయికి ఎంపికయ్యారు. పాఠశాల వ్యవస్థాపకులు పీఎం కొండయ్య, ప్రిన్సిపల్ పద్మజా దీపక్, డైరెక్టర్ దీపక్, గణిత ఉపాధ్యాయులు ఎం.సునీల్‌కుమార్‌లు విద్యార్థులను అభినందించారు.

ప్రతిభ కనబరిచిన విద్యార్థులను అభినందిస్తున్న కొండయ్య, పద్మజాదీపక్

మేమున్నాం.. మీకు తోడుగా

సమయం: ఉ॥ 10 నుంచి మ॥ ఒంటి గంట మధ్య

గాజువాక: 98494 65088

పశ్చిమం (గోపాలపట్నం): 95428 96869

అధ్వానంగా పరిసరాలు

గాజువాక, పెదగంట్యాడ, న్యూస్‌టుడే :

?: ద్వారపురి శివారుకాలనీలో కాలువలు సరిగ్గా లేక మురుగు నీరు రోడ్లపై పారుతోంది. – జగన్నాథరావు, కూర్మన్నపాలెం

✔: సిబ్బందిని పంపి సరిచేస్తాం. – కిరణ్‌కుమార్, ఏఎంఓహెచ్

?: తోటలో రామమందిర్-చర్చి రోడ్డులో అనధికార కేబుల్ నెట్‌వర్క్ తీగల వల్ల రోజు వారీ చెత్త బళ్లు రాలేపోతున్నాయి. –సుబ్రహ్మణ్యం, తోకాడ ✔: అవసరమైన చర్యలు తీసుకుంటాం. –శేషాద్రి, జెడ్సీ

గోపాలపట్నం, న్యూస్‌టుడే: ?: జీవీఎంసీ 89వ వార్డు సాయినగర్‌లో కాలువలో పూడికలు తీయడం లేదు. – రాజేశ్వరి, సాయినగర్ ✔: ప్రత్యేక పారిశుద్ధ్య పనులు చేపడతాం. – గోపి, శానిటరీ ఇన్‌స్పెక్టర్

?: జీవీఎంసీ 90వ వార్డు కాకానినగర్ ప్రధాన రహదారిలో వీధిదీపాల నిర్వహణ అధ్వానంగా ఉంది. – శంకరరావు, కాకానినగర్ ✔: వీధిదీపాల మరమ్మతులు చేపడతాం. – గోవిందరావు, విద్యుత్ నిర్వాహకులు

వీధి రోడ్లకు మోక్షం

స్పందనకు వందనం

నెల్లిముక్కు (పెదగంట్యాడ), న్యూస్‌టుడే : జీవీఎంసీ 75వ వార్డు ఉక్కు నిర్వాసితకాలనీలో అధ్వానంగా ఉన్న వీధిరోడ్లకు ఎట్టకేలకు మోక్షం కలిగింది. 'ఈనాడు'లో రహదారుల దుస్థితిపై వచ్చిన వార్తలకు జీవీఎంసీ ఇంజినీరింగ్ అధికారులు స్పందించారు. నాలుగుచోట్ల సీసీరోడ్లకు సుమారు రూ.15 లక్షలు మంజూరు కావడంతో పనులు చకచక జరుగుతున్నాయి.

సమాధి 'రాళ్లు'.. దొరకని ఆనవాళ్లు..!

యారాడ తీరంలో గల్లంతైతే ఇక అంతే సంగతులు..

న్యూస్‌టుడే, గాజువాక

★ ఈనెల 19న ఇద్దరు యువకులు యారాడ తీరంలో స్నానానికి దిగి బలమైన కెరటాలు ఈడ్చుకుపోయి ఆ కుటుంబాల్లో విషాదం మిగిలింది. నేటికీ వారి ఆచూకీ లభించలేదు.

★ వీరిద్దరే కాదు.. 2022 నుంచి 2025 వరకు మొత్తం 11 మంది ఈ తీరంలో గల్లంతు కాగా.. ఒకరిద్దరే తీరానికి కొట్టుకువచ్చారు.

... యారాడలో అందాల తీరమే కాదు.. విషాద గాథలు కూడా ఉన్నాయి. ఈ తీరంలో ఎవరైనా గల్లంతైతే వారు తీరానికి కొట్టుకు రావడం చాలా కష్టం. మిగతా తీరాల్లో ఈ పరిస్థితి ఉండదు. ఇటు భీమిలి నుంచి అటు బీచ్ వరకూ సముద్రం సమాంతరంగా ఉంటుంది. ఒడిశా కెరటాలకు కొట్టుకుపోయినా మృతదేహాలు ఒకటిరెండు రోజుల్లో కొట్టుకు వస్తాయి. ఇక్కడ ఆ పరిస్థితి ఉండదు.

యారాడ తీరంలో రాళ్ల గుట్టలు

ఇక్కడ ప్రమాదాలు కూడా ఎక్కువే..: యారాడ బీచ్ మూడు కొండల నడుమ ఉంటుంది. తీరంలో గంభీరమైన నీటి ప్రవాహాలు (రిప్ కరెంట్స్) ఉంటాయి. అటు.. ఇటు కొండలు ఉండటం వల్ల మధ్యలో బీచ్ గోతిలా ఉంటుంది. దీంతో ప్రమాదాలకు ఆస్కారం ఎక్కువ. 2022 నుంచి ఇప్పటి వరకు 210 మందిని మెరైన్ పోలీసులు, లైఫ్‌గార్డులు రక్షించారంటే ఇక్కడ ప్రమాద తీవ్రత అర్థం చేసుకోవచ్చు. అయితే కొట్టుకుపోయిన వారు రావడం కూడా కష్టమే.

కొండరాళ్లే కారణం..: ఇక్కడ బీచ్ సమాంతరంగా ఉండదు. ఇక్కడ కొండలు, రాళ్లు ఉండటమే దీనికి కారణం. తుపానుల సమయంలో మాదిరిగా అలల కల్లోల పరిస్థితులు సాధారణ సమయంలోనూ కనిపిస్తాయి. దీనివల్ల గల్లంతైన వారు సముద్రంలో ఇంకా వెనక్కు వెళ్లిపోతారు. ఇటు వైపు కొట్టుకువచ్చే పరిస్థితి తక్కువ. ఒక వేళ కొన్ని మృతదేహాలు కొట్టుకువచ్చిన కొండరాళ్ల కింద ఉన్న ఖాళీల్లోకి వెళ్లిపోతే ఇక వెతకటం కష్టం. వారిని గుర్తించటం కూడా సాధ్యం కావడం లేదని న్యూపోర్టు సీఐ కామేశ్వరరావు తెలిపారు.

ఏడాది	గల్లంతైన వారు
2022	1
2023	4
2024	2
2025	4

తీరంలో పోలీసు పహారా

రైతులకు న్యాయం చేయాలని వినతి

కలెక్టర్ హరేంధిరప్రసాద్‌కి వినతిపత్రం అందజేస్తున్న రైతులు, పక్కన ఎమ్మెల్యే గణబాబు

గోపాలపట్నం (కొత్తపాలెం), న్యూస్‌టుడే: జీవీఎంసీ 89వ వార్డు కొత్తపాలెం శివారులోని రైల్వే మూడోలైను పనులు ప్రారంభం కానున్నాయి. ఇందులో భూములు కోల్పోతున్న రైతులకు ప్రభుత్వ భూములుగా పరిగణిస్తూ.. ఇటీవల రైల్వేశాఖ నోటీసులు జారీచేసింది. దీంతో ఆందోళన చెందిన రైతులు పశ్చిమ ఎమ్మెల్యే పి.గణబాబును ఆశ్రయించారు. ఈ మేరకు రైతులకు న్యాయం చేయాలని కోరుతూ.. ఆయన ఆధ్వర్యంలో కలెక్టర్ హరేంధిర ప్రసాద్‌కు రైతులు వినతిపత్రాన్ని బుధవారం అందజేశారు.

తాజా కూరగాయలు విక్రయించాలి

గోపాలపట్నం, న్యూస్‌టుడే : విశాఖ వ్యవసాయ, మార్కెట్ శాఖ డైరెక్టర్ నాగులపల్లి లత బుధవారం గోపాలపట్నం రైతుబజార్‌ను సందర్శించారు. రైతులు, డ్వాక్రా దుకాణాలను పరిశీలించారు. సూపర్‌బజార్ల ధరలపై ఆరా తీశారు. కూరగాయల నాణ్యత లేకపోవడంతో అసంతృప్తి వ్యక్తం చేశారు. తాజా కూరగాయలను విక్రయించాలని అన్నారు.

ఏసీబీ దాడులు.. పట్టాదారుల పడిగాపులు

పెదగంట్యాడ, న్యూస్‌టుడే : పెదగంట్యాడ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో బుధవారం ఏసీబీ దాడుల నేపథ్యంలో పట్టాదారులు పడిగాపులుపడ్డారు. ఉదయం నుంచి రాత్రి వరకు సోదాలు జరుగుతూనే ఉన్నాయి. ఏమి జరుగుతుందో చెప్పేవారు లేక నిర్వీర్యంగా నిరాశతో వెళ్లిపోయారు.

పెదగంట్యాడ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం వద్ద పట్టాదారుల పడిగాపులు

నేడు ఐఎన్ఎస్ ఇక్షక్ ప్రారంభం

ప్రారంభం కానున్న నేవీ భారీ సర్వే నౌక ఐఎన్ఎస్ ఇక్షక్

సింధియా, న్యూస్‌టుడే : భారత నౌకాదళానికి చెందిన తొలి భారీ హైడ్రోగ్రాఫిక్ సర్వే నౌక 'ఐఎన్ఎస్ ఇక్షక్'ను గురువారం ప్రారంభించనున్నారు. ఈ మేరకు కొచ్చిలో నౌకాదళ యంత్రాంగం భారీ సన్నాహాలను చేస్తున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నేవీ అడ్మిరల్ దినేష్ కె.త్రిపాఠి హాజరు కానున్నారు. కోల్‌కతాలోని గార్డెన్‌రీచ్ షిప్‌బిల్డింగ్ అండ్ ఇంజినీర్స్ సంస్థ దీనిని నిర్మించింది.

చక్కని బొమ్మలు.. దక్కిన బహుమతులు

'ఈనాడు-ఈటీవీ' ఆధ్వర్యంలో ప్రతిభా పాటవ పోటీలు

గాజువాక, న్యూస్‌టుడే: 'ఈనాడు-ఈటీవీ' ఆధ్వర్యంలో గాజువాక శ్రీసూర్యతేజ్ పాఠశాలలో బుధవారం విద్యార్థులకు ప్రతిభ పాటవ పోటీలు నిర్వహించారు. 'నాకు ఇష్టమైన పండగ..' అన్న అంశంపై నిర్వహించిన చిత్రలేఖన పోటీల్లో బాలబాలికలు ఉత్సాహంగా పాల్గొన్నారు. విజేతలుగా నిలిచిన ఎం.జస్నివి, వర్షశ్రీ, శరణ్యలకు పాఠశాల హెచ్ఎం పి.సౌజన్య, ఉపాధ్యాయులు సోమినాయుడు, ప్రభ చేతుల మీదుగా బహుమతులు, ప్రశంసా పత్రాలను అందజేశారు.

విజేతలకు బహుమతులు అందజేస్తున్న శ్రీసూర్యతేజ్ పాఠశాల ప్రతినిధులు, చిత్రలేఖన పోటీల్లో పాల్గొన్న విద్యార్థులు

కణితి రైల్వే బ్రిడ్జి రోడ్డు మూసివేత

గాజువాక, ఉక్కునగరం, న్యూస్‌టుడే : గాజువాక జగ్గుసెంటర్ నుంచి స్టీల్‌ప్లాంటుకు వెళ్లే కణితిరోడ్డు రైల్వే అండర్ ప్యాసేజ్ వద్ద రైల్వేబ్రిడ్జి నిర్మాణం కారణంగా ఈనెల 7 నుంచి ఈ మార్గంలో తాత్కాలికంగా రాకపోకలను నిలుపుదల చేస్తున్నట్లు స్టీల్‌ప్లాంటు ట్రాఫిక్ పోలీసులు ఒక ప్రకటనలో తెలిపారు. పెద్ద యంత్రాలతో పనులు యుద్ధప్రాతిపదికన జరుగుతాయని, ఇటుగా రాకపోకలు సాగించే ఉక్కు కార్మికులు, ఫార్మా సిబ్బంది, ఇతరులు శ్రీనగర్, వడ్లపూడి రైల్వేక్వార్టర్స్ మీదుగా వెళ్లాల్సి ఉంటుందని పేర్కొన్నారు.

వరల్డ్ మీట్‌కు జేసీఐ ప్రతినిధులు

గాజువాక, న్యూస్‌టుడే: ట్యునీషియాలో జరుగుతున్న జేసీఐ వరల్డ్ కాంగ్రెస్ గ్లోబల్ స్థాయి సమావేశానికి గాజువాకకు చెందిన జేసీఐ జోన్-4 వైస్ ప్రెసిడెంట్ బి.దిలీప్‌కుమార్ బుధవారం హాజరయ్యారు. ఇంటర్నేషనల్ నెట్‌వర్క్ కార్యక్రమాలు, భవిష్యత్తు కార్యాచరణపై పలు కీలక నిర్ణయాలు తీసుకున్నట్లు ఆయన ఒక ప్రకటనలో తెలిపారు. జోన్-4 ప్రతినిధులు కేవీ రావు, సిష్టా, తదితరులు పాల్గొన్నారు.

జాతీయ రహదారిపై వ్యాను బోల్తా

అక్కిరెడ్డిపాలెం(నాతయ్యపాలెం), న్యూస్‌టుడే : విశాఖ డెయిరీ ధర్మకాటా సమీపంలో సేవా మార్గంలో వ్యాను బోల్తా పడింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. బీహెచ్‌పీవీ నుంచి శీలానగర్ వైపు సేవా మార్గంలో వ్యాను వేగంగా వస్తుంది. ధర్మకాటా సమీపంలో వ్యాను అదుపు తప్పి ఒక్కసారిగా బోల్తా పడింది. వ్యానులో డ్రైవర్ మాత్రమే ఉన్నాడు. అయితే ఎటువంటి గాయాలు కాలేదు. వ్యాను నుంచి ఆయిల్ లీకై రోడ్డు మీద పడింది. దీంతో పోలీసులు సేవా మార్గాన్ని ఆపేసి ప్రధాన రహదారి నుంచి రాకపోకలకు అనుమతి ఇచ్చారు. వ్యాను తొలగించేందుకు ఏర్పాట్లు చేశారు.

బోల్తా పడిన వ్యాను

మాదకద్రవ్యాలతో సమాజానికి పెనుముప్పు

కూర్మన్నపాలెం(దువ్వాడ), న్యూస్‌టుడే: మాదకద్రవ్యాల వినియోగం వల్ల సమాజానికి పెనుముప్పు పొంచి ఉందని గాజువాక క్రైం సీఐ కె.శ్రీనివాసరావు అన్నారు. బుధవారం దువ్వాడ విజ్ఞాన్ ఇంజినీరింగ్ కళాశాలలో ఎన్ఎస్ఎస్ విభాగం, స్టూడెంట్ యాక్టివిటీ కౌన్సిల్ సంయుక్తంగా 'క్రై ఇష్యూస్-2025' పేరుతో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం సీఐ, ఎస్సై నర్సింహరావులను ప్రిన్సిపల్ జె.సుధాకర్, రెక్టార్ వి.మధుసూదనరావులు సత్కరించారు. ఎన్ఎస్ఎస్ అధికారి పి.సన్యాసిరావు, స్టూడెంట్స్ డీన్ శివరామకృష్ణ, అసోసియేట్ డీన్ డి.స్రవంతి తదితరులు పాల్గొన్నారు.

సీఐ శ్రీనివాసరావును సత్కరిస్తున్న విజ్ఞాన్ ఇంజినీరింగ్ కళాశాల ప్రిన్సిపల్ సుధాకర్, రెక్టార్ మధుసూదనరావు

ముఖ్యమంత్రి సహాయనిధి అందజేత

కరాస, న్యూస్‌టుడే : జీవీఎంసీ 57వ వార్డు సుభాస్‌నగర్‌లో ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి మంజూరైన రూ.1,46,844 చెక్కులను కొంతకాలంగా అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న స్థానికులకు బుధవారం ఎమ్మెల్యే గణబాబు అందజేశారు. గవర కార్పొరేషన్ డైరెక్టర్ పెంటకోట అజయ్‌బాబు, వార్డు కార్పొరేటర్ ముద్రవాణి నానాజీ, తెదేపా నాయకులు సోమేష్, దివ్య, ప్రయాంక, ప్రమీల తదితరులు పాల్గొన్నారు.

✦ సింధియా(జవహర్‌నగర్), న్యూస్‌టుడే: జీవీఎంసీ 58, 59, 60 వార్డుల్లో ఎమ్మెల్యే గణబాబు పర్యటించి సీఎం సహాయ నిధి నుంచి మంజూరైన నిధి పత్రాలను అందజేశారు. రామస్వామి ఉమాపతికి రూ.74,605, బొల్లాప్రగడ త్రినాథరావుకి రూ.1,57,978, డోక్లా ధనుశ్రీకి రూ.30వేలు, దండ్రు రమేష్‌కి రూ.52,660 అందజేశారు.

ముఖ్యమంత్రి సహాయనిధి పత్రాలు అందజేస్తున్న పశ్చిమ ఎమ్మెల్యే గణబాబు, కూటమి నాయకులు

సీఎంతో చర్చించాక పట్టాల పంపిణీ

ఎమ్మెల్యేల సమావేశంలో మంత్రి డీబీవీ స్వామి

ఈనాడు–విశాఖపట్నం: ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడితో చర్చించిన తర్వాత ఇళ్ల పట్టాలు పంపిణీ చేద్దామని జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి డోలా శ్రీబాల వీరాంజనేయ స్వామి అన్నారు. నగరంలో ఇప్పటి వరకు 12వేల దరఖాస్తులు పరిశీలించి అర్హుల జాబితా సిద్ధం చేశామని జిల్లా కలెక్టర్ హరేంధిర ప్రసాద్ ఇన్‌ఛార్జి మంత్రి దృష్టికి తీసుకెళ్లగా పై విధంగా స్పందించారు. బుధవారం సర్క్యూట్ హౌస్‌లో నగరంలోని ఎమ్మెల్యేలు, అధికారులతో ఆయన సమావేశమయ్యారు. నియోజకవర్గాల వారీగా సమస్యలను ఎమ్మెల్యేల నుంచి అడిగి తెలుసుకున్నారు. భారీ సభ నిర్వహించి సీఎం చేతుల మీదుగా పట్టాలు పంపిణీ చేయాలని తూర్పు ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబు ప్రతిపాదించారు. భాగస్వామ్య సదస్సు ముగిసిన రెండు, మూడు రోజుల తర్వాత అదే వేదిక నుంచి పట్టాలు పంపిణీ చేయాలని కోరారు. ఉత్తర నియోజకవర్గంలో రెండు ఎకరాల ప్రభుత్వ భూమిని రక్షించే విషయంలో ప్రభుత్వ న్యాయవాదుల నుంచి అనుకున్న సహకారం లభించడం లేదని ఎమ్మెల్యే విష్ణుకుమార్‌రాజు ఫిర్యాదు చేశారు. దీనిపై స్పందించిన మంత్రి వెంటనే చర్యలు తీసుకోవాలని కలెక్టర్‌ను ఆదేశించారు.

వడ్లపూడిలోని బ్రహ్మసూత్రలింగేశ్వర ఆలయంలో జ్వాలాతోరణం

వాంబే కాలనీలో పూజలు

గోపాలపట్నం సుసర్లకాలనీలో జ్వాలాతోరణం

శివాలయాల్లో కార్తిక శోభ

గాజువాక, పెదగంట్యాడ, ఉక్కునగరం, కూర్మన్నపాలెం, అక్కిరెడ్డిపాలెం, సింధియా, గోపాలపట్నం, న్యూస్‌టుడే : పవిత్ర కార్తిక పౌర్ణమి సందర్భంగా గాజువాక, పశ్చిమ శివాలయాలు భక్తులతో కిటకిటలాడాయి. పలుచోట్ల జ్వాలా తోరణం నిర్వహించారు. భక్తులు పల్లకీ సేవలో పాల్గొన్నారు. ఆలయ కమిటీలు భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకొని ప్రత్యేక ఏర్పాట్లు చేశాయి. రెండు నియోజకవర్గాల్లో జరిగిన కార్యక్రమాలు ఒకసారి పరిశీలిద్దాం.

ఉక్కునగరం సెక్టార్-6లో ప్రత్యేక పూజల్లో పాల్గొన్న సౌత్ ఏసీపీ వై.శ్రీనివాసరావు దంపతులు

గిరి ప్రదక్షిణలో పాల్గొన్న భక్తులు

శీలానగర్ ఎస్టీబీఎల్ ప్రాంగణంలో పల్లకీ సేవ

ములగాడ కాలనీలో..

నేడు ఉచిత వైద్య శిబిరం

సింధియా, న్యూస్‌టుడే : జీవీఎంసీ 61వ వార్డు మల్కాపురం రెడ్డి సామాజిక సంఘం ఆధ్వర్యంలో నేడు ఉచిత వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు సంఘ అధ్యక్షులు కాకి పోలిరెడ్డి తెలిపారు. ఈ ఉచిత శిబిరంలో సెయింట్ ఆన్స్ ఆసుపత్రి వైద్యులు రోగులకు వైద్య సేవలను అందిస్తారని పేర్కొన్నారు. శిబిరంలో ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు వైద్య సేవలు కొనసాగుతాయని వెల్లడించారు. వైద్య శిబిరం స్థానిక రామాలయం ఆవరణలో జరుగుతుందన్నారు.

సిమెంట్ యూనిట్ వద్దంటూ ప్రచారం

సింధియా, న్యూస్‌టుడే: అదానీ సిమెంటు యూనిట్ ఏర్పాటు తగదంటూ బుధవారం నెహ్రూనగర్ లేబర్ జంక్షన్ వద్ద సీపీఎం కార్యకర్తలు ఆటో ప్రచారం చేపట్టారు. సీపీఎం జోన్ కార్యదర్శి పి.పైడిరాజు అధ్యక్షత వహించి మాట్లాడారు. గాజువాక, పశ్చిమ నియోజకవర్గాల ఎమ్మెల్యేలు సిమెంటు కంపెనీ సమస్యను ప్రజా సమస్యగా భావించి సీఎం దృష్టికి తీసుకెళ్లాలని కోరారు. ప్రచారంలో పార్టీ జోన్ నాయకులు ఆర్.లక్ష్మణమూర్తి పాల్గొన్నారు.

నెహ్రూనగర్ లేబర్ జంక్షన్‌లో సీపీఎం కార్యకర్తల ప్రచారం

CHANGE OF NAME

I, **MOHIT KUMAR JAIN** (New Name), S/o GYANCHANDJAIN previously called **MOHIT JAIN** (Old Name) , Resident of D.No.31-33-46/25, White Cube Apts, Neelammavepachettu, M G M High School, Allipuram, Visakhapatnam, Andhra Pradesh-530020, Now change my name from **MOHIT JAIN** (Old Name) to **MOHIT KUMAR JAIN** (New Name). Hence forth I will be called as **MOHIT KUMAR JAIN** (New Name) for all purpose.

క్రీడాకారులకు అభినందన

పెదగంట్యాడ, న్యూస్‌టుడే : గుజరాత్‌లోని సూరత్‌లో గత నెల 24 నుంచి 31 వరకూ నిర్వహించిన జాతీయ స్థాయి కుడో క్రీడా పోటీల్లో పతకాలు సాధించిన విద్యార్థులకు బుధవారం కల్చర్ ఫౌండేషన్ ట్రైనింగ్ సెంటర్లో అభినందన సభ నిర్వహించారు. సీఐ కామేశ్వరరావు విద్యార్థులను అభినందించారు. రాష్ట్ర కుడో సంఘం గౌరవాధ్యక్షుడు కరణంరెడ్డి నర్సింగరావు, కోచ్ రమణ, టీం మేనేజర్ బల రామకోటిరెడ్డి, సభ్యులు అల్లూరి శశిధర్, కిరణ్ కిషోర్, రవిబాబు, అనురాధ, కల్చర్ ఫౌండేషన్ ప్రతినిధి పేర్ల అప్పారావు, తదితరులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న న్యూపోర్టు సీఐ కామేశ్వరరావు, చిత్రంలో కేఎన్ఆర్, పలువురు కోచ్‌లు

భద్రతా లోపాలపై చర్యలు తీసుకోవాలి

ఉక్కునగరం(స్టీల్ సెక్టారు–3), న్యూస్‌టుడే : విశాఖ ఉక్కులోని భద్రతా లోపాలపై తక్షణమే చర్యలు తీసుకోవాలని కోరుతూ సిటూ నాయకులు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర జాయింట్ చీఫ్ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ జె.శివశంకర్‌రెడ్డిని బుధవారం కర్మాగారంలో కలసి వినతి పత్రం సమర్పించారు. కార్యక్రమంలో యు.రామస్వామి, జె.అయోధ్యరామ్, బి.అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

జాయింట్ చీఫ్ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ శివశంకర్‌రెడ్డికి వినతి పత్రం అందజేస్తున్న సిటూ నాయకులు

పబ్లిక్ నోటీస్

ఇందుమూలంగా యావన్మంది ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా నా క్లయింట్ విశాఖపట్నం, శనివాడ, అగనంపూడి గ్రామం కాపురస్తులైన శిబాని పాడి ఈ క్రింది ఉదహరించిన షెడ్యూల్ ఆస్తిని విశాఖపట్నం, ఉక్కునగరం వాస్తవ్యులైన బోరుగడ్డ లక్ష్మయ్య గారి కుమార్తె అయిన బోరుగడ్డ రజనీదేవి గారి వద్ద నుండి క్రయం పొందడానికి నిర్ణయించుకున్నారు.

కావున ఈ క్రయం విషయమై జనులు ఎవరికైనా ఎటువంటి క్లైమ్‌లు, జప్తులు, తనఖాలు మరియు ఎటువంటి అభ్యంతరములు ఉన్నయెడల ఈ దినం నుండి 7 రోజులలోగా ఈ క్రింది ఉదహరించిన న్యాయవాదిగారిని సరైన ఆధారాలతో సంప్రదించగలరు. తదుపరి వచ్చు అభ్యంతరములు మా క్లయింట్‌కు బంధింపజాలవు.

షెడ్యూలు ఆస్తి

విశాఖపట్నం, సబ్బవరం సబురి॥ అగనంపూడి గ్రామం తాలూకా జి॥ పట్టా తా॥ పల్లం Survey No's. 16/1 to 6, 18/1B to 5, 19/C, Survey No's. 27/31 to 48ర్లలో చేరిన NH-5 Roadకి దక్షిణ దిశగా గల డోర్ నెం: 3-84దరిగా గల ప్లాటు నెం. 66రు స్థలంకు హద్దులు: తూర్పు: పువ్వాడ వెంకటేశ్వరరావు అమ్మిన భూమి, దక్షిణం: ప్లాటు నెం: 68రు స్థలం, పడమర: ప్లాటు నెం: 65, 67ర్లు స్థలాలు, ఉత్తరం: అ॥ 24లు వెడల్పు గల రోడ్డు.

M.S. NAGESH B.Com., BL
Advocate & Notary
#31-23-36, Kurmannapalem,
Visakhapatnam-46
Cell: 9246672990

దుమ్ము.. దుమారం..!

మల్కాపురం, న్యూస్‌టుడే : మారుతీ కూడలి నుంచి కాన్వెంట్ వైపుగా వెళ్లే రహదారిలో భారీ వాహనాలతో దుమ్ము ఆ ప్రాంతాన్ని కమ్మేస్తోంది. ముందు ఓ భారీ వాహనం వెళ్తుంటే.. ఇక వెనుక ఉన్న ద్విచక్ర వాహనదారులు కళ్లు మూసుకోవాల్సిందే. సమస్య పరిష్కరించవలసిన అవసరం ఉంది.

గాల్లో దట్టంగా లేస్తున్న దుమ్ములోనే ప్రయాణం

ఫోకస్ బాబోయ్... గోతులు

గాజువాక, న్యూస్‌టుడే: జాతీయ రహదారి పాత గాజువాక పంతులుగారి మేడవద్ద దారిమధ్యలో గోతులు వాహనచోదకులకు చుక్కలు చూపిస్తున్నాయి. నిత్యం వాహనాల తాకిడితో ఒకటే రద్దీగా ఉండే హైవేలో గజానికో గొయ్యి కనిపిస్తోంది. పెద్ద పెద్దగోతులు గాజువాక వచ్చే వారికి పరీక్ష పెడుతున్నాయి.

జాతీయ రహదారి పంతులుగారి మేడ వద్ద ప్రమాదకరంగా గోతులు

పైపైనే పూతలు..

దర్పణం

గోపాలపట్నం, న్యూస్‌టుడే: ఇటీవల కురిసిన వర్షాలకు గోపాలపట్నం నుంచి ఎన్ఏడీకూడలి, కరాస వరకు బీఆర్టీఎస్ రోడ్డులో గోతులు పడ్డాయి. ఎన్ఏడీకూడలి, బాజీకూడలి, గోపాలపట్నం పెట్రోల్‌బంకు కూడలి, ఆర్.ఆర్.వి.పురం కూడలి వరకు ఉన్న బీఆర్టీఎస్‌రోడ్డులో ఏర్పడిన గోతులను పూడ్చివేశారు. అయితే గోతుల మరమ్మతులు పైపైనే చేపట్టారని పలువురు ఆరోపిస్తున్నారు.

గోపాలపట్నం బీఆర్టీఎస్‌రోడ్డులో తాత్కాలిక పనులు

తవ్వకాల పనులు గాడిన పడేనా?

న్యూస్‌టుడే, సింధియా: జీవీఎంసీ 58వ వార్డు ఏదురువానిపాలెం శివారులో ఇటీవల చేపట్టిన భూగర్భ విద్యుత్తు తీగల పనులు గాడిన పడలేదు. తవ్వకాలు చేపట్టి భూగర్భ విద్యుత్తు తీగలు ఏర్పాటు చేసినా తిరిగి తవ్విన గోతులను అరకొరగా పూడ్చి వదిలేశారు. సరైన దీపాలు కూడా లేకపోవడం వల్ల ద్విచక్ర వాహనదారులు గోతుల్లో పడి గాయాలపాలవుతున్నారు. పూర్తిస్థాయిలో పూడ్చవలసిన అవసరం ఉంది.

ఏదురువానిపాలెం శివారులో గొయ్యిని పూడ్చని వైనం

ఆకాశంలో అఖండ దీపం

ఎస్.కోట మండలంలోని రాజీపేట శంబలనగరిలో ఆకాశదీపం వెలుగులు నింపింది. బుధవారం 18 మంది యువతులు తలపై దీపాలను పెట్టుకొని ప్రదక్షిణ చేసి, హారతిచ్చారు. సాయంత్రం 6 గంటలకు మంత్రి అచ్చెన్నాయుడు 45 అడుగుల ఎత్తులో ఉన్న అఖండ దీపాన్ని వెలిగించారు. – న్యూస్‌టుడే, ఎస్.కోట

జ్వాలై వెలగాలి.. జగమంతా మురవాలి

కార్తిక పౌర్ణమి సందర్భంగా విజయనగరంలోని అన్ని ఆలయాల్లో బుధవారం రాత్రి ప్రత్యేక పూజలు జరిగాయి. జ్వాలా తోరణం, దీపార్చన, సహస్ర దీపార్చన సేవలు ఆధ్యాత్మికతను నింపాయి.

శివాలయం వీధిలో జ్వాలా తోరణం సేవ వేడుకగా సాగింది. వందలాది మంది భక్తులు, మాలధారులు పాల్గొన్నారు. – న్యూస్‌టుడే, కంటోన్మెంట్

కలల కొలువుకు క్యాంపస్ మార్గం

ఇంజినీరింగ్ కళాశాలల్లో కొలువుల సందడి ప్రారంభమైంది. ఇప్పటికే కొన్ని కంపెనీలు ప్రాంగణ నియామక ప్రక్రియను నిర్వహించాయి. ఎంపికల కోసం మరికొన్ని సంస్థలు సమాచారం ఇచ్చాయి. గతేడాదితో పోల్చితే ఈసారి రెండు నెలలు ఆలస్యమైనా ఉద్యోగాల సంఖ్య మాత్రం ఎక్కువగా కనిపిస్తోంది. నవంబరు, డిసెంబరులో మరింత మందికి అవకాశాలు వస్తాయని భావిస్తున్నారు. ఈమేరకు యాజమాన్యాలు శిక్షణ అందిస్తున్నాయి. పరిశ్రమలకు అవసరమైన నైపుణ్యాలు పెంపొందించి, మాక్‌ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్నాయి.

ఎంపికలు ఇలా..

- జేఎన్‌టీయూలో 7 కంపెనీలు ఎంపికలు పూర్తి చేశాయి. 63 మందికి అవకాశాలు లభించాయి. ఏడాదికి రూ.6 లక్షల సరాసరి ప్యాకేజీ దక్కింది. క్యూస్పైడర్స్, వేదా ఐఏటీ మౌఖిక పరీక్షలు నిర్వహించాల్సి ఉంది. మెకానికల్ వారికి అమిస్ ఇంజినీర్స్, ఈసీఈ/సీఎస్సీకి పెన్నెంట్ టెక్నాలజీ, మెటలర్జీకి జయరాజ్ స్టీల్స్, అశోక్ లేలాండ్ కంపెనీలు అవకాశం కల్పించేందుకు సిద్ధంగా ఉన్నాయి.
- ఎంవీజీఆర్‌కు 12 కంపెనీలు వచ్చాయి. 119 మందికి కొలువులిచ్చాయి. మరో ఏడు ఫలితాలు వెల్లడించాల్సి ఉంది. అత్యధికంగా రూ.12 లక్షల ప్యాకేజీ దక్కింది.
- లెండిలో 12 కంపెనీలు ముఖాముఖి నిర్వహించాయి. మరో 40 సంస్థలు వరుసలో ఉన్నాయని ప్రాంగణ నియామక అధికారి ప్రకాష్‌బాబు తెలిపారు. జేమెన్ గ్రూపు గరిష్ఠంగా రూ.8 లక్షల వార్షిక వేతనం ఇస్తోంది.
- సీతం కళాశాలలో ఇప్పటివరకు 9 కంపెనీలు పాల్గొన్నాయి. 16 మందిని తీసుకున్నాయి.

పేరు: వల్లి హేమలత
బ్రాంచి: సీఎస్సీ(ఏఐఎంఎల్)
కళాశాల: ఎంవీజీఆర్ ఇంజినీరింగ్ కళాశాల
ఎంపికైన సంస్థ: సిస్కో (ఇంటర్న్‌షిప్)
భృతి: నెలకు రూ.లక్ష



ప్రాంగణ ఎంపికల్లో ఇంజినీరింగ్ విద్యార్థులు

పేరు: యు.గుణశేఖర్
కళాశాల: లెండి ఇంజినీరింగ్
బ్రాంచి: సీఎస్సీ
ఎంపికైన కంపెనీ: జేమెన్ గ్రూపు
ప్యాకేజీ: రూ.8 లక్షలు

జేఎన్‌టీయూలో..

సంవత్సరం	ఎంపికలు
2020-21	173
2021-22	265
2022-23	174
2023-24	120
2024-25	64

ఏఐపై అవగాహన అవసరం..

కోర్ బ్రాంచులకు డిమాండు కనిపిస్తోంది. కొన్ని సంస్థలు ఇంటర్న్‌షిప్‌కు పెద్ద మొత్తంలో భృతి ఇస్తున్నాయి. సాంకేతిక, ఆప్టిట్యూడ్ రీజనింగ్, భావ వ్యక్తీకరణ నైపుణ్యాలపై ప్రశ్నలు సంధిస్తున్నారు. ఇంటర్న్‌షిప్ కూడా చూస్తారు. పైథాన్, జావా కోడింగ్ లాంగ్వేజ్‌లు, ఏఐపై అవగాహన తప్పనిసరి. ఐటీ, కోర్ విభాగాల్లో సాంకేతిక నైపుణ్యాలు బాగుండాలి. మేథమెటికల్ ఎబిలిటీ, లాజికల్ థింకింగ్, ఎనలిటికల్ స్కిల్స్, ప్రాజెక్టు మేనేజ్‌మెంట్, టీం వర్క్(బృందపని)ను చూస్తారు. ఏడబ్ల్యూ క్లౌడ్ సర్టిఫికేషన్, సిస్కో నెట్‌కేడ్ సర్టిఫికేషన్, డేటాబేస్ స్పెషలైజేషన్ కోర్సుల్లో కృత్రిమమేధ, మెషిన్‌లెర్నింగ్, సైబర్ సెక్యూరిటీ, ఐవోటీ, క్లౌడ్ కంప్యూటింగ్, బిగ్‌డేటా లాంటి వాటిపై పట్టు ఉండాలి.

– డా.వకుల, ప్రాంగణ నియామక అధికారిణి, జేఎన్‌టీయూ విజయనగరం

– న్యూస్‌టుడే, విజయనగరం విద్యావిభాగం

కూరగాయల విక్రేత.. ఓ పంచాయతీ సర్పంచి

కాలీఫ్లవర్ విక్రయిస్తున్న సర్పంచి లక్ష్మి

కాలీఫ్లవర్ విక్రయిస్తున్న ఈ మహిళ ఓ పంచాయతీ సర్పంచి. వార్డు మెంబరు పదవి ఉంటేనే చెలరేగిపోతున్న ఈ రోజుల్లో ఎటువంటి గర్వం లేకుండా.. ఓవైపు తన విధులు నిర్వహిస్తూనే.. తనకు ఇష్టమైన పనులు చేసుకుంటున్నారు కొత్తవలస మండలం దేశపాత్రునిపాలెం పంచాయతీకి చెందిన **దలాయి లక్ష్మి**. 2021 ఫిబ్రవరిలో జరిగిన ఎన్నికల్లో(ఎస్సీ కేటగిరీ- రిజర్వ్) గెలుపొందారు. ఇక్కడ 12 వార్డుల్లో 3,100 మంది వరకు ఓటర్లున్నారు. లక్ష్మి ప్రాథమిక విద్య మాత్రమే అభ్యసించారు. పంచాయతీ సమావేశాలు, గ్రామ సభల్లో విధిగా పాల్గొంటూ, అభివృద్ధికి కృషి చేస్తున్నారు. కొత్తవలసలో మంగళవారం, పెందుర్తిలో బుధవారం, చినముసిడివాడలో శుక్రవారం జరిగే సంతల్లో ఈమె కూరగాయలు అమ్ముతుంటారు. భర్త అప్పలరాజు దూరప్రాంతాల నుంచి రైతుల వద్ద కొని ఆటోలో మార్కెట్‌కు తీసుకొస్తుంటారు. వేసవిలో మామిడి విక్రయాలు అమ్ముతుంటామని లక్ష్మి తెలిపారు. – న్యూస్‌టుడే, కొత్తవలస

ఒక చేయి లేకున్నా.. ఇంకోటి రాకెట్‌లా!!

న్యూస్‌టుడే, విజయనగరం క్రీడావిభాగం

నాలుగేళ్ల వయసులోనే రోడ్డు ప్రమాదం.. అప్పుడే ఓ చేతిని కోల్పోయాడు.. అయినా పట్టు వదల్లేదు.. క్రమశిక్షణ.. అంకితభావంతో చదువు పూర్తిచేశాడు.. ఇదే సమయంలో ఏదో ఒకటి సాధించాలనే తపనతో బ్యాడ్మింటన్‌లో అడుగు పెట్టాడు. పారా క్రీడాకారుడిగా రాణిస్తూ అనేక పతకాలు సాధించాడు.. క్రీడా కోటాలో రైల్వే కొలువు పొందాడు.. ఓ వైపు ఉద్యోగం చేస్తూనే.. మరోవైపు తనకు ఇష్టమైన ఆటలో ప్రతిభ చూపుతున్నాడు కొత్తవలస మండలం కంటకాపల్లి ప్రాంతానికి చెందిన యాళ్ల సత్తిబాబు.

సాధన చేస్తున్న సత్తిబాబు

- 2010లో పారా క్రీడాకారుడిగా ప్రస్థానం ప్రారంభించాడు
- ఇప్పటివరకు జాతీయస్థాయిలో 6 స్వర్ణాలు, నాలుగు రజతాలు, ఏడు కాంస్య పతకాలు పొందాడు.
- 2015లో ఇంగ్లాండ్‌లో జరిగిన మీట్‌లో తానేంటో నిరూపించి, అందరినీ ఆకట్టుకున్నాడు.
- 2014లో తొలి ప్రయత్నంలోనే రైల్వే కొలువు సాధించాడు. అనంతరం టోర్నీల్లో పాల్గొంటున్నాడు.
- ఏలూరు, విశాఖ, విజయవాడలో జరిగిన రాష్ట్రస్థాయి మీట్‌లతో ప్రతిభ చూపాడు.
- తల్లిదండ్రులు చిన్న, రాము కూలీలు. సోదరుడు, సోదరి ఉన్నారు.
- ఎలాంటి లోపం ఉన్నా సాధించాలనే తపన ఉంటే విజయం సొంతమవుతుందని చెబుతున్నాడు మన సత్తిబాబు.

- తాజాగా విశాఖలో ఎన్టీఆర్ ట్రస్టు ఆధ్వర్యంలో జరిగిన తలసీమియా రన్‌లో పాల్గొని నారా భువనేశ్వరి, పలువురి ప్రముఖుల నుంచి మన్ననలు అందుకున్నాడు.

నారా భువనేశ్వరి చేతులమీదుగా ప్రశంసాపత్రం అందుకుంటూ..

- 2014లో ఒడిశాలో జరిగిన ఆల్ ఇండియా సూపర్ సిక్స్ టోర్నీలో సింగిల్స్‌లో విజేతగా నిలిచాడు.
- 2015లో బెంగళూరులో నిర్వహించిన జాతీయ పారా మీట్‌లో స్వర్ణం, అదే ఏడాది ఒడిశాలో జరిగిన బిగ్-8 సూపర్ సిరీస్‌లో 3వ స్థానం, 2017లో(హైదరాబాద్) 17వ జాతీయ పారా పోటీల్లో స్వర్ణం, 2019లో(ఏలూరు) స్టేట్ పారా స్పోర్ట్స్‌లో రెండు స్వర్ణాలు దక్కించుకున్నాడు.

క్ష.. అడుగు పెట్టింది అనిశా

భోగాపురంలో రాత్రి వరకు కొనసాగిన తనిఖీలు

భోగాపురం/డెంకాడ, న్యూస్‌టుడే: భోగాపురం సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయంలో అనిశా అధికారులు బుధవారం ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. మధ్యాహ్నం 12 గంటల సమయంలో డీఎస్పీ ఎన్.రమ్య ఆధ్వర్యంలో బృంద సభ్యులు చేరుకున్నారు. సిబ్బంది, రిజిస్ట్రేషన్ కోసం వచ్చినవారితో మాట్లాడారు. రిజిస్టర్ పుస్తకాలు, ఇతర దస్త్రాలను పరిశీలించారు. రిజిస్ట్రేషన్ ప్రక్రియలో అవినీతి జరుగుతోందన్న ఫిర్యాదుల నేపథ్యంలో ఈ తనిఖీలు చేపట్టినట్లు సమాచారం. ఇటీవల కాలంలో భూముల అమ్మకాలు, కొనుగోలుకు సంబంధించిన దస్త్రాల మార్పులు, చేర్పులు, ఆయా ప్రాంతాలను బట్టి ధరల వివరాలను తెలుసుకున్నారు. రాత్రి 9 గంటల వరకు తనిఖీలు కొనసాగాయి. రికార్డులు, పత్రాలు, డేటాను స్వాధీనం చేసుకున్నట్లు సమాచారం. ఈ సోదాలతో డాక్యుమెంటు రైటర్లు తమ గదులకు తలుపులు వేసి వెళ్లిపోయారు.

కార్యాలయంలో దస్త్రాలు పరిశీలిస్తున్న అనిశా డీఎస్పీ రమ్య, అధికారి

వేగం ఆగనంటోంది.. ప్రాణం నిలవనంటోంది!

న్యూస్‌టుడే, విజయనగరం నేరవార్తా విభాగం

- నెల రోజుల కిందట విజయనగరంలోని రంజనీ థియేటర్ సమీపంలో వేగంగా వెళ్తున్న ద్విచక్ర వాహన చోదకుడు ఓ మహిళను ఢీకొన్నాడు. దీంతో ఆమెకు తీవ్ర గాయాలయ్యాయి.
- పూల్‌బాగ్ రోడ్డు, గొట్లాం బైపాస్, బొండపల్లి, అంబటివలస, మధుపాడ, రాజాపులోవ- కందివలస తదితర మార్గాల్లో నెలకు 7 నుంచి 10 ఇలాంటి ప్రమాదాలు జరుగుతున్నాయి.

కేవలం విజయనగరంలోనే కాదు.. జిల్లాలో అన్నిచోట్లా ఇదే పరిస్థితి కనిపిస్తోంది. నిర్లక్ష్యం, అతివేగం, అప్రమత్తంగా లేకపోవడం, రోడ్డు నిబంధనలు పాటించకపోవడం, మైనర్ డ్రైవింగ్ తదితర కారణాలతో అమాయకుల ప్రాణాలు గాల్లో కలిసిపోతున్నాయి. అయినప్పటికీ చర్యలు కానరావడం లేదు.

తీసుకోవాల్సిన జాగ్రత్తలివీ..

- హడావుడి ప్రయాణాలు వద్దు
- రాత్రి వేళల్లో రాకపోకలు సాగించకపోవడం మంచిది
- శిరస్త్రాణం, సీట్ బెల్ట్ తప్పనిసరి
- దూర ప్రాంతాలైతే ఆర్టీసీ, రైలు సేవలను సద్వినియోగం చేసుకోవాలి.

కారణాలివీ..

- మద్యం తాగి నడపడం
- అతివేగం, ట్రిపుల్ రైడింగ్
- దూర ప్రయాణం
- నిద్ర ముంచుకొస్తున్నా విశ్రాంతి లేకుండా వెళ్లడం
- నిబంధనలు పాటించకపోవడం

నిఘా ఎక్కడ..

రద్దీ, ప్రమాదాలకు గల కారణాలను తెలుసుకునేందుకు సీసీ కెమెరాల పాత్ర కీలకం. ప్రధాన రహదారుల నుంచి హైవేల వరకు వీటిని ఏర్పాటు చేశారు. నిర్వహణ లేకపోవడంతో చాలావరకు పనిచేయడం లేదు. ఇటీవల రంజనీ థియేటర్ వద్ద జరిగిన ఘటనకు సంబంధించి కారణాలు తెలుసుకునేందుకు నానా అవస్థలు పడ్డారు. ప్రస్తుతం జిల్లా కేంద్రంలోనే 1000 వరకు సీసీలున్నాయి. ఇందులో ఎన్ని పనిచేస్తున్నాయో కూడా తెలియడం లేదు.

ప్రత్యేక అవగాహన..

పోలీసులతో పాటు అన్ని విభాగాల వారు ప్రత్యేకంగా దృష్టిసారిస్తున్నారు. మైనర్ల డ్రైవింగ్‌పై కఠిన చర్యలు తీసుకుంటున్నాం. వాహన యజమానులపై కేసులు పెడుతున్నాం. ఆదరాబాదరా ప్రయాణాలు వద్దు. నిర్లక్ష్యంతోనే ప్రాణాలు కోల్పోతున్నారు. చోదకులకు అవగాహన కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నాం. – డి.మణికుమార్, రవాణాశాఖ ఉప కమిషనర్

వాహనాల వారీగా గత నాలుగేళ్లలో



నదుల రూపాలు.. నిత్య పూజలు

ఎస్.కోట మండలంలోని రాజీపేటలో ఉన్న శంబలనగరి ఆశ్రమంలో ప్రతిష్ఠించిన శక్తిపీఠం ప్రసిద్ధి చెందింది. గంగా, బ్రహ్మపుత్ర, గోదావరి, కృష్ణ, కావేరి, తుంగభద్ర, నర్మద తదితర నదుల నుంచి రాళ్లను తెచ్చి ఇక్కడ శక్తిపీఠంగా మలిచారు. మూలాధారం, స్వాధిష్ఠానం, మణిపూరక, అనాహత, విశుద్ధి, ఆజ్ఞ, సహస్ర చక్రాల పేర్లతో పిలుస్తూ నిత్య పూజలు చేస్తున్నారు. ఇక్కడకు వచ్చే భక్తులంతా వీటిని తాకుతూ మౌనం పాటిస్తారు. – న్యూస్‌టుడే, శృంగవరపుకోట

11 నుంచి ఉద్యోగులకు క్రీడా పోటీలు

విజయనగరం క్రీడా విభాగం, న్యూస్‌టుడే: సివిల్ సర్వీసెస్ ఉద్యోగుల జిల్లా స్థాయి క్రీడా పోటీలకు క్రీడాశాఖ తేదీలు ఖరారు చేసింది. డీఎస్‌డీవో వెంకటేశ్వరరావు బుధవారం వివరాలు వెల్లడించారు. విజ్జీ మైదానంలో ఈ నెల 11న అథ్లెటిక్స్, బ్యాడ్మింటన్, బాస్కెట్‌బాల్, ఫుట్‌బాల్, ఖోఖో, హాకీ, కబడ్డీ, వాలీబాల్, కంటోన్మెంట్ స్విమ్మింగ్ పూల్‌లో ఈత పోటీలు ఉంటాయన్నారు. 12న రాజీవ్ మైదానంలో క్యారమ్స్, చదరంగం, క్రికెట్, పవర్ లిఫ్టింగ్, టేబుల్ టెన్నిస్, యోగా, రెజ్లింగ్ పోటీలు, విజ్జీ మైదానంలో టెన్నిస్ నిర్వహిస్తామన్నారు.

వెలుగుల ఊయల.. ఊపిరి పోసేలా

న్యూస్‌టుడే, వైద్యవిభాగం, పార్వతీపురం పట్టణం

తల్లిదండ్రుల జీవనశైలి.. ఆహారపు అలవాట్లు.. పౌష్టికాహార లోపం.. వెంటాడుతున్న రోగాలు.. తదితర కారణాలు పుట్టే బిడ్డలపై ప్రభావం చూపుతున్నాయి. దీంతో నవజాత శిశువులు ఇబ్బంది పడుతున్నారు. తక్కువ బరువుండడం, స్పందన లేకపోవడం తదితర సమస్యలు కనిపిస్తున్నాయి. వీరికి అండగా నిలిచేందుకు ఎస్ఎన్‌సీయూ విభాగాలు అండగా నిలిస్తున్నాయి. విజయనగరంలోని ఘోష, పార్వతీపురంలోని జిల్లా ఆసుపత్రిలో అందుబాటులో ఉన్నాయి.

అందుబాటులోని పరికరాలు..

- బేబీ వార్మర్లు(తగిన వేడిని అందిస్తాయి)- 52
- సి-పాస్‌లు(బిడ్డకు ఊపిరినిస్తాయి)- 13
- వెంటిలేటర్లు(అత్యవసర సేవ)- 10
- ఫొటోథెరపీ(పచ్చకామెర్లను పారదోలేవి)- 24
- సిరంజ్ పంప్స్, ఇన్‌ఫ్యూజ్ పంప్స్(మందులు అందించేవి)- 20, 23
- పల్స్ ఆక్సీమీటర్(స్థితిగతులు తెలుసుకునేందుకు)- 44
- మొబైల్ ఎక్సరే(సమస్యలు గుర్తిస్తాయి)- 24
- ఇంక్యుబేటర్(అత్యాధునిక సేవ)- 11

ఏళ్లుగా..

ఘోషలో 2012 నుంచి ఉచిత సేవలు కొనసాగుతున్నాయి. ప్రస్తుతం 20 పడకలున్నాయి. అత్యాధునిక పరికరాలతో వైద్యం అందిస్తున్నారు. ప్రతినెలా సుమారు 150 మంది పిల్లలు చికిత్స పొందుతున్నారు. ప్రైవేటుగా అయితే రూ.వేలల్లోనే ముట్టజెప్పాల్సిన పరిస్థితి. మన్యంలో 2010లోనే ప్రారంభించారు. ఏటా 1400 మంది చేరుతున్నారు. రోజుకు 12 మందికి చికిత్స అందించేలా ఏర్పాట్లున్నాయి.

సంవత్సరం	కేసులు
2024	3200
2025	2260

(జనవరి-అక్టోబర్)

విజయనగరంలోని విభాగంలో సేవలు

24 గంటలూ వైద్యం..

'ఘోషాలోని విభాగంలో ఒక ప్రొఫెసర్, ఒక అసోసియేట్, ముగ్గురు అసిస్టెంట్లు, ఇద్దరు ఎంబీబీఎస్‌లు, 14 మంది స్టాఫ్ నర్సులు, ముగ్గురు సెక్యూరిటీ గార్డులు, ఒక డేటా ఎంట్రీ ఆపరేటర్, ఒక ల్యాబ్ టెక్నీషియన్ 24 గంటలూ అందుబాటులో ఉంటారు. ఏడాదికి 2 వేల వరకు కేసులను చూస్తుంటాం. ఇతర ప్రాంతాల నుంచి సైతం వస్తున్నారు. సద్వినియోగం చేసుకోవాలి' అని **ఎస్ఎన్‌సీయూ పర్యవేక్షణాధికారి దీపక్ కుమార్** తెలిపారు. మన్యం యూనిట్‌లోనూ ఇదే తరహా సేవలున్నాయని పర్యవేక్షకురాలు **నాగశివజ్యోతి** వెల్లడించారు.

నియోనాటల్ వాహనం..

- లంగ్స్ మెచ్యూరిటీ కోసం రూ.10 వేల ఖరీదైన ఇంజెక్షన్ వేస్తారు
- పుట్టినప్పటి నుంచి కోలుకునేంత వరకు బిడ్డను ఉంచొచ్చు. ఏడాది వరకు వైద్యులు పర్యవేక్షిస్తారు
- ఆరు నెలల కింద 10కేఎల్ సెంట్రల్ ఆక్సిజన్ సిస్టమ్ యూనిట్‌ను ప్రారంభించారు.
- అత్యవసరమైతే తరలించేందుకు నియోనాటల్ వాహనం కూడా ఉంది.

వీరికి సేవలు..

- బరువు తక్కువ పుట్టడం
- నెలలు నిండకపోవడం
- శ్వాస తీసుకోవడంలో ఇబ్బందులు
- హృద్రోగ సమస్యలు
- వినికిడి లోపం
- చూపు మందగించడం
- రక్తహీనత
- పౌష్టికాహార లోపం

కోతులు.. కదళీఫలం కనువిందుకే..

గంట్యాడ మండలంలోని తాటిపూడి జలాశయానికి అవతల ఒడ్డునున్న గిరి వినాయక ఎకో టూరిజం కేంద్రం అటవీశాఖ పర్యవేక్షణలో ఉంది. పర్యాటకులు, పిల్లలకు ఆహ్లాదం పంచేందుకు సహజత్వం ఉట్టిపడేలా బొమ్మలను ఏర్పాటు చేశారు. అరటిపండుపై అయిదు కోతులు ఉన్న ఫైబర్ బొమ్మ పర్యాటకులను విశేషంగా ఆకట్టుకుంటోంది. – న్యూస్‌టుడే, గంట్యాడ(తాటిపూడి)

చెరువులకు రూపునిచ్చేలా..

అభివృద్ధికి రూ.55 కోట్లు

న్యూస్‌టుడే, విజయనగరం అయ్యన్నపేట

విజయనగరం డివిజన్ పరిధిలో చెరువుల అభివృద్ధికి నీటిపారుదల శాఖ అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. పీఎంకేఎస్‌వై-హెచ్‌కేకేపీ-ఆర్ఆర్ఆర్ పథకం కింద ఇప్పటికే 109 చోట్ల గుర్తించారు. అంచనాలు రూపొందించి, ఉన్నతాధికారులకు ప్రతిపాదనలు పంపించారు. అనుమతులు రాగానే కేంద్రం నుంచి 60 శాతం, రాష్ట్ర ప్రభుత్వం నుంచి 40 శాతం నిధులు మంజూరు కానున్నాయి. రూ.55.47 కోట్ల మేర ఖర్చు చేయనున్నట్లు ఈఈ వెంకటరమణ తెలిపారు. ఈమేరకు కలెక్టర్ సూచనలు చేశారన్నారు.

ఆర్ఆర్ఆర్ అంటే.. ... రిపేర్, రెనోవేషన్ అండ్ రీస్టోరేషన్ ఆఫ్ వాటర్ బాడీస్ పథకం కింద మరమ్మతులు చేయనున్నారు. అవసరమైన చోట పునరుద్ధరణ పనులు చేపడతారు. ముఖ్యంగా వ్యవసాయానికి అనుగుణంగా తీర్చిదిద్దుతారు. ఆయకట్టు పెంపే లక్ష్యంగా ముందుకెళ్లనున్నారు. అందులో భాగంగా నిల్వ సామర్థ్యం పెరిగేలా లోతుగా తవ్వుతారు. భూగర్భ జలాల పెంపు, లభ్యత, వ్యవసాయ ఉత్పాదకత అంశాలపై సైతం దృష్టిసారిస్తారు. డివిజన్ పరిధిలోని ఆరు నియోజకవర్గాల్లో ఉన్న 20 మండలాల పరిధిలో పనులు జరుగుతాయని ఈఈ వెల్లడించారు. మరో మూడు నెలల్లో ప్రారంభమయ్యే అవకాశం ఉందన్నారు.

నిధుల కేటాయింపు ఇలా..

నియోజకవర్గం	చెరువులు	రూ.కోట్లలో
ఎస్.కోట	33	19.00
సాలూరు	9	2.64
గజపతినగరం	38	18.85
విజయనగరం	3	2.63
నెల్లిమర్ల	12	5.17
చీపురుపల్లి	14	7.18

ప్రతిభ.. విమానంలో ఎగిరేంత

దిల్లీలో ఈనెల 6 నుంచి 8 వరకు మూడు రోజుల పాటు జరిగే సైన్స్ ఎక్స్‌పో సందర్శనకు జిల్లా నుంచి పతివాడ భానుప్రసాద్(తొమ్మిదో తరగతి, ఆదర్శ పాఠశాల, అక్కివరం), తెర్లంగి సంజన(తొమ్మిదో తరగతి, వియ్యంపేట గురుకులం) బయలుదేరారు. నాసా, ఇస్రో శాస్త్రవేత్తలను కలుసుకుని, సైన్స్ కేంద్రంను సందర్శిస్తారు. ఇండో-రష్యన్ కేంద్రాన్ని సైతం చూస్తారని డీఈవో మాణిక్యం నాయుడు తెలిపారు. సైన్స్ ప్రదర్శనల్లో కనబర్చిన ప్రతిభ ఆధారంగా వీరిని ఎంపిక చేశామని చెప్పారు. బుధవారం విమానంలో వెళ్లారన్నారు.

– న్యూస్‌టుడే, విద్యావిభాగం, కొత్తవలస

సందర్భమేదైనా ఈనాడు ను చేసుకోండి వేదిక
మీ బంధుమిత్రులు, కుటుంబ సభ్యులు, శ్రేయోభిలాషులకు
ఈనాడు లో ప్రకటనల ద్వారా తెలియజేయండి

వేడుక ఏదైనా.. ఈనాడు ను చేసుకోండి వేదిక
ఈనాడు యాడ్స్ ద్వారా తెలియజేయండి
ప్రకటనల కొరకు సంప్రదించండి
9000866020, 8008597609

7న ఉద్యోగ మేళా

విజయనగరం మయూరి కూడలి, న్యూస్‌టుడే: విజయనగరం ఏజీఎల్ డిగ్రీ కళాశాలలో ఈ నెల 7న ఉద్యోగ మేళా నిర్వహించనున్నట్లు నైపుణ్యాభివృద్ధి సంస్థ జిల్లా ప్రబంధకుడు ప్రశాంత్ కుమార్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ మేళాలో 12 బహుళజాతి సంస్థలు పాల్గొంటాయన్నారు. పది, ఇంటర్, ఐటీఐ, డిప్లొమా, డిగ్రీ, బి-టెక్, పీజీ ఉత్తీర్ణత సాధించిన 18 నుంచి 35 ఏళ్లలోపు వారు అర్హులన్నారు. ముందుగా అభ్యర్థులు తమ వివరాలను నైపుణ్యం వెబ్‌సైట్‌లో నమోదు చేసుకోవాలన్నారు.

8న వెయిట్ లిఫ్టింగ్ ఎంపికలు

నెల్లిమర్ల, న్యూస్‌టుడే: రాష్ట్రస్థాయి వెయిట్‌లిఫ్టింగ్‌లో పాల్గొనేందుకు ఈ నెల 8న మండలంలోని కొండవెలగాడలో జిల్లాస్థాయి పోటీలు నిర్వహిస్తున్నట్లు సంఘం జిల్లా కార్యదర్శి చల్లా రాము బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఉదయం 8 గంటలకు ఎంపికలు ప్రారంభమవుతాయని, ఆసక్తి గల క్రీడాకారులు ఇండియన్ వెయిట్‌లిఫ్టింగ్ ఫెడరేషన్ జారీ చేసిన గుర్తింపు కార్డు, ఆధార్, జనన ధ్రువీకరణ పత్రంతో హాజరు కావాలన్నారు. వివరాలకు 93701 98471 నంబరును సంప్రదించాలని కోరారు.

విద్యార్థులూ.. పొందండి ఉపకారం

విజయనగరం మయూరి కూడలి, న్యూస్‌టుడే: బీసీ, ఈబీసీ, సంచార జాతులకు చెందిన విద్యార్థుల నుంచి పీఎం యశస్వి ఉపకార వేతనాలకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు బీసీ సంక్షేమశాఖ సాధికారిత అధికారిణి జ్యోతిశ్రీ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. 9వ తరగతి, జూనియర్ ఇంటర్ చదువుతున్నవారు అర్హులన్నారు. తల్లిదండ్రుల వార్షిక ఆదాయం రూ.2.5 లక్షలకు మించకూడదన్నారు. అభ్యర్థులు ఈ నెల 15లోగా http://yet.nta.ac.in వెబ్‌సైట్‌లో నమోదు చేసుకోవాలని తెలిపారు. వివరాలకు 78930 02013 నంబరును సంప్రదించాలన్నారు.

వెంకన్న కల్యాణం.. ఊరంతా వైభోగం

సీతంపేట, న్యూస్‌టుడే: తితిదే శ్రీనివాస కల్యాణం ప్రాజెక్టు ఆధ్వర్యంలో సీతంపేట బాలుర ఆశ్రమ ఉన్నత పాఠశాల మైదానంలో బుధవారం శ్రీనివాసుని కల్యాణోత్సవం నిర్వహించారు. తితిదే వేదపండితుడు కృష్ణ స్వామి ఆధ్వర్యంలో అర్చక బృందం స్వామివారికి ఈ క్రతువు జరిపించింది. ఎమ్మెల్యే నిమ్మక జయకృష్ణ దంపతులు పట్టువస్త్రాలు సమర్పించి, స్వామి ఆశీస్సులు పొందారు. కల్యాణానికి ముందు హరికథ, అన్నమాచార్య సంకీర్తనలు ఆకట్టుకున్నాయి. ఏఎంసీ అధ్యక్షురాలు బి.సంధ్యారాణి, తెదేపా పాలకొండ నియోజకవర్గం ఇన్‌ఛార్జి పి. భూదేవి, కూటమి నాయకులు, అధికారులు, తితిదే సిబ్బంది పాల్గొన్నారు.

హోమం జరిపిస్తున్న తితిదే అర్చక బృందం

పాలకావళ్లు.. పౌర్ణమి వెలుగులు

అరటి దవ్వలతో అయ్యప్పస్వామి మండపం అలంకరణ

కార్తిక పౌర్ణమి సందర్భంగా అయ్యప్ప స్వామికి క్షీరాభిషేకం చేసేందుకు భక్తులు పాలకావళ్లతో బుధవారం సాలూరులో పెద్దఎత్తున ఊరేగింపు నిర్వహించారు. అయ్యప్ప స్వామి ఆలయం నుంచి ప్రారంభమైన తిరువీధి మహోత్సవం ప్రధాన రహదారి, కోటవీధి మీదుగా సాగింది. సుమారు రెండు వేలమంది స్వాములు పాల్గొన్నారు. అయ్యప్ప శరణు ఘోషతో పట్టణం మారుమోగింది. స్వామివారికి రెండువేల లీటర్ల పాలతో అభిషేకం చేశారు. – న్యూస్‌టుడే, సాలూరు

ఊరేగింపులో స్వామి భక్తులు

బాలికా నేర్చుకో.. భవిత అందుకో

విజయనగరం జిల్లాలో కేజీబీవీలు: 26
అర్హులు: తొమ్మిది నుంచి ఇంటర్ ద్వితీయ ఏడాది విద్యార్థినులు
కోర్సు వ్యవధి: గరిష్ఠంగా నాలుగేళ్లు
ప్రస్తుతం శిక్షణ పొందుతున్నవారు: సుమారు 4 వేల మంది

న్యూస్‌టుడే– చీపురుపల్లి

కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాల్లోని విద్యార్థినులకు నాణ్యమైన బోధనతో పాటు భవితకు బాటలు వేసేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది. దీనిలో భాగంగా సమగ్ర శిక్షా ఆధ్వర్యంలో వృత్తి శిక్షణలు ఇస్తున్నారు. స్వయం ఉపాధి దిశగా ముందుకు సాగి, జీవితంలో ఆర్థిక స్వావలంబన సాధించేలా విద్యార్థి దశ నుంచే సన్నద్ధం చేస్తున్నారు. బాలికలూ కోర్సులు నేర్చుకోవడానికి ఆసక్తి కనబరుస్తున్నారు.

కేజీబీవీల్లో వృత్తి శిక్షణకు ప్రత్యేక తర్ఫీదు
గరివిడి కేజీబీవీ: బ్యూటీ అండ్ వెల్‌నెస్ శిక్షణ

ఒక్కో కేజీబీలో ఒక్కో కోర్సు..

● చీపురుపల్లి: ఐటీఈఎస్ ● గరివిడి: బ్యూటీ అండ్ వెల్‌నెస్ ● మెరకముడిదాం: పర్యాటక, హోటల్ మేనేజ్‌మెంట్ ● గుర్ల: టైలరింగ్ ● డెంకాడ: ఫుడ్ అండ్ బేవరేజెస్ ఇలా ఒక్కో కేజీబీవీలో ఒక్కో కోర్సులో శిక్షణ ఇస్తున్నారు. ప్రత్యేక శిక్షకులను నియమించారు. వారికి తొమ్మిదో తరగతి నుంచి ఇంటర్ వరకు నాలుగు తరగతులు నాలుగు లెవెల్స్‌గా విభజించారు. పదో తరగతి, ఇంటర్ ద్వితీయ ఏడాదిలో పబ్లిక్‌తో పాటు వృత్తి విద్యా కోర్సులకు సంబంధించిన పరీక్షలు నిర్వహిస్తారు. ఉత్తీర్ణత ధ్రువపత్రాలను ప్రభుత్వం అందజేస్తుంది. సెలవుల్లో బయట సంస్థల్లో ఇంటర్న్‌షిప్‌లు కల్పిస్తారు. స్టైపండ్ ఇచ్చేలా చూస్తారు.

స్వయం ఉపాధికి ఊతం..

విద్యార్థినులు చదువుకునే సమయంలో పొందిన వృత్తి విద్య ధ్రువపత్రాలు రానున్న రోజుల్లో ప్రభుత్వ, ప్రైవేటు రంగాల్లో ఉద్యోగాలకు ఉపయోగపడతాయి. ప్రభుత్వం స్వయం ఉపాధి యూనిట్లకు రాయితీపై రుణాలు ఇస్తున్న నేపథ్యంలో విద్యార్థినులకు ఈ కోర్సులు ఉపయోగకరమని శిక్షకులు అంటున్నారు. శిక్షణకు అవసరమైన అన్ని పరికరాలు, యంత్రాలు సమగ్ర శిక్షా ద్వారా ఇటీవల కేజీబీవీలకు సరఫరా చేసినట్లు ఏపీసీ ఎ.రామారావు తెలిపారు.

సాధించేలా శోధించాం..

చీపురుపల్లి, న్యూస్‌టుడే: 'వికసిత్ భారత్ బిల్డథాన్' కార్యక్రమంలో భాగంగా జాతీయ స్థాయిలో విద్యాశాఖ నిర్వహించిన స్కూల్ ఇన్నోవేషన్ మారథాన్ కార్యక్రమానికి చీపురుపల్లి జడ్పీ బాలుర ఉన్నత పాఠశాల విద్యార్థులు పది ప్రాజెక్టులను రూపొందించి పంపారు. పాఠశాలలో ఉన్న ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ ప్రయోగశాలలో సాధన చేస్తున్న విద్యార్థులకు ఇటీవల నాలుగు వారాల పాటు కోర్సు నిర్వహించారు. అందులో విద్యార్థులకు స్థానిక సమస్యలను గుర్తించి.. వాటి పరిష్కారానికి ఏఐ ద్వారా ప్రాజెక్టులు రూపొందించాలని నిర్వాహకులు సూచించారు. యువత సమస్యలకు పరిష్కారం, న్యాయ సహాయం, రహదారి ప్రమాదాలు గుర్తింపు, ఉద్యోగ అవకాశాలు, నవజాతి శిశువుల ఆరోగ్యం, ఆహార భద్రత లోపాల నివారణ, ప్లాస్టిక్ నియంత్రణ తదితర అంశాలపై 20 మంది విద్యార్థులు ప్రాజెక్టులు రూపొందించి వెబ్‌సైట్‌లో పంపారు. పరిశీలించి ఉత్తమ ప్రాజెక్టులను ఎంపిక చేస్తామని ఏఐ ల్యాబ్ గైడ్ ఉపాధ్యాయుడు ఏవీఆర్డీ ప్రసాద్ తెలిపారు.

IN THE HONOURABLE COURT OF THE Vth ADDL. WOMENS COURT AT VIZIANAGARAM
E.P. NO:08/2021 ARC 163/2018

BETWEEN:
M/s Shriram Finance Ltd. having its Registered office at 123 Angappa street Chennai and having to administrative office 3-6-478, 4 floor Anand Estates Liberty Road Himmayathnagar. Hyderabad, represented by its GPA Mrs. Paravarish. ....DHR
AND
K. Subrahmanyam others ...JDRs
To
R1. K.Subrahmanyam aged about 40 years K.Parameswara Rao D.No 12-13-34, Jagadamba Nagar, Poolbgh. Vizianagaram Dist-535001
R2. Ch Mouli Virdhulasa D/o Jagannadha Rao, aged about 37 years F.No.2-123/c, Jammu, Vizianagaram Dist-535001.
R3. Smt.P.Parvathi W/o P.Satyanarayana aged about 42 years R/o D.No.12-13-34. Jagadamba Nagar, Poolbgh. Vizianagaram Dist 535001
R4. K.V.Koteswara rao S/o Parameswara Rao, R/o D.NO.19-9/2-792, aged about 40 years Municipal Ward, Vizianagaram Dist-535001.

వేలం ప్రకటన

ఇందుమూలంగా యావన్మందికి తెలియజేయునది ఏమనగా, ఈ దిగువ షెడ్యూలు ఆస్తిని పై నెంబరు అమలులో అవార్డు సొమ్ము, వడ్డీ మరియు ఇతర ఖర్చులు రాబట్టే నిమిత్తం పైన ఉదహరించిన న్యాయస్థానంలో తేది 26-11-2025 ఉదయం గం॥ 10.30 ని॥ల నుండి సాయంత్రం 5 గం॥ల మధ్య కాలంలో బహిరంగంగా వేలం వేయబడును. కావున కావలసినవారు ఆ సమయంలో వేలంలో పాల్గొన వచ్చునని ఇందుమూలంగా తెలియపర్చడమైనది.

NOTICE

ITEM (Property covered under document No 4699/2010)
Vizianagaram District, Vizianagaram Sub-Division, Vizianagaram Mandalam, Sarike Gram Panchayat and Village accounts, Hanuman Nager, Area Coverd Survey No.: 208/2, Plot No-3 Extent: 267.Sq.Yds Bounded by: North: 33 Feet Layout Road, South : Plot No.93, East : Plot No.73, West : Plot No.: F.
DHR value : 9,25,309/- Amine Value :10,68,000/-
JDR Value not furnished. Market Value :
Further Hearing date : 03-12-2025
G.TIRUPATHI RAO, Advocate
D.No:27-5-11,Dasannapeta, Vizianagaram district Cell : 9502115202

రండి.. రండి.. దయచేయండి

నేటినుంచి ఆహ్వాన నాటిక పోటీలు

విజయనగరం కంటోన్మెంట్, న్యూస్‌టుడే: నటరత్న నాటక పరిషత్తు ఆధ్వర్యంలో అమరావతి అభినయ, విజయనగరం నాటకశాల సంయుక్త నిర్వహణలో 9వ తెలుగు రాష్ట్రాల ఆహ్వాన నాటిక పోటీలు గురువారం నుంచి నిర్వహించనున్నట్లు పరిషత్తు అధ్యక్ష, కార్యదర్శులు అభినయ శ్రీనివాస్, గెద్ద వరప్రసాద్ తెలిపారు. మూడు రోజుల పాటు నగరంలోని గురజాడ కళాభారతిలో ఇవి జరుగుతాయన్నారు. ఈ మేరకు కొత్తపేట మండపం సమీపంలోని ఆర్యసోమయాజులు స్మారక భవనంలో బుధవారం ఆహ్వాన పత్రికలు ఆవిష్కరించారు.

ప్రదర్శనలు ఇలా.. 6.11.25: సాయంత్రం 6.30 గంటలకు విశాఖపట్నం చైతన్య కళాస్రవంతి సంస్థ 'అసత్యం', రాత్రి 8 గంటలకు విజయనగరం నాటకశాల సంస్థ 'సూత్రం' నాటికల ప్రదర్శన ● 7వ తేదీ హైదరాబాద్ సిరిమువ్వ కల్చరల్ అసోసియేషన్ 'గేమ్', గుంటూరు జిల్లా కట్రపాడు ఉషోదయ కళానికేతన్ 'కిడ్నాప్' నాటికలు. ● 8వ తేదీన కరీంనగర్ చైతన్య కళాభారతి 'స్వప్నం రాల్చిన అమృతం', గోవాడ క్రియేషన్స్ 'అమ్మ చెక్కిన బొమ్మ' నాటికల ప్రదర్శన.

మొంథా ముంచినా.. మా పేర్లు తేల్చేశారు!

అర్హత ఉన్నా సాయం అందలేదని వేదన

న్యూస్‌టుడే– సంతకవిటి

మొంథా తుపాను సమయంలో ఉపాధి కోల్పోయిన చేనేత కార్మికుల కుటుంబాలకు రాష్ట్ర ప్రభుత్వం పంపిణీ చేసిన నిత్యావసర సరకులు అర్హులందరికీ అందలేదు. అర్హత ఉన్నా.. లబ్ధికి దూరమయ్యామని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కనీసం జాబితాలు తెలపకుండా ఎలా పంపిణీ చేశారో తెలియడంలేదని వాపోతున్నారు.

ఈయన సంతకవిటి గ్రామానికి చెందిన చేనేత కార్మికుడు కొనపల మహేశ్వరరావు. మందరాడ సొసైటీలో సభ్యత్వం ఉంది. వరద సహాయం అందలేదని చెబుతున్నారు. ఈ గ్రామంలోని 20 చేనేత కుటుంబాలకూ సరకులు ఇవ్వలేదు.

విజయనగరం జిల్లాలో చేనేత మగ్గం ఉన్న కుటుంబాలు 1300లకు పైగా ఉన్నాయి. ఇటీవల ప్రభుత్వం ఇచ్చిన వరద సహాయం 685 కుటుంబాలకు మాత్రమే చేనేత జౌళి శాఖ అందించింది. మిగిలిన వారికి ఇవ్వకపోవడంతో అధికారుల తీరుపై అంతా విమర్శలు గుప్పిస్తున్నారు.

● సంతకవిటి మండలం మందరాడలో 70 కుటుంబాలకు గాను 60 మందికి మాత్రమే సాయం అందించారు. ● కాకరాపల్లిలో 20 కుటుంబాలకు, మామిడిపల్లిలో 15, సురవరంలో 10, మండవకురిటిలో 18 కుటుంబాలకు సరకులు అందించలేదు. ● రాజాం, గుర్ల మండలాల్లోని పలు గ్రామాల్లోనూ ఇదే పరిస్థితి.

జాబితా పంపిస్తాం..

ప్రభుత్వం పంపిన జాబితా ప్రకారమే మొంథా తుపాను సమయంలో భృతిని కోల్పోయిన చేనేత కార్మిక కుటుంబాలకు ఆరు రకాల నిత్యావసర సరకులు అందించాం. అర్హులకు అందలేదని ఫిర్యాదులు వచ్చాయి. వివరాలు సేకరించి ప్రభుత్వానికి పంపిస్తాం. – మురళీ, చేనేత జౌళిశాఖ ఏడీ

నేడు జడ్పీ సమావేశం

విజయనగరం అర్బన్, న్యూస్‌టుడే: జిల్లా పరిషత్తు సర్వసభ్య సమావేశం గురువారం నిర్వహించనున్నట్లు సీఈవో బి.వి.సత్యనారాయణ ఒక ప్రకటనలో తెలిపారు. ఛైర్మన్ మజ్జి శ్రీనివాసరావు అధ్యక్షతన ఉదయం 11 గంటలకు సమావేశం ప్రారంభమవుతుందని. . సభ్యులు, అధికారులు హాజరుకావాలని కోరారు.

వినతులు పెండింగ్‌లో ఉంచొద్దు

విజయనగరం అర్బన్, న్యూస్‌టుడే: రెవెన్యూ సేవల కోసం అందిన వినతులు పెండింగ్‌లో ఉంటే సహించేది లేదని కలెక్టర్ రాంసుందర్ రెడ్డి స్పష్టం చేశారు. దరఖాస్తులను గడువులోగా పరిష్కరించాలని ఆదేశించారు. కలెక్టరేట్ సమావేశమందిరంలో బుధవారం రెవెన్యూ అధికారులతో నిర్వహించిన సమీక్షలో మాట్లాడుతూ ఇకపై డివిజన్ స్థాయిలో సమీక్షిస్తామన్నారు.

విజ్ఞాన పోటీ.. ప్రతిభలో మేమే మేటి

విజయనగరం అర్బన్, న్యూస్‌టుడే: జిల్లా స్థాయి సైన్స్ పోటీలు బుధవారం కస్పా ఉన్నత పాఠశాలలో నిర్వహించారు. పోటీల్లో 60 మంది విద్యార్థులు పాల్గొన్నారు. వీరిలో బొండపల్లి జడ్పీహెచ్‌ఎస్ విద్యార్థులు ప్రదర్శించిన 'హైజీన్ ఫర్ ఆల్' ప్రాజెక్టు రాష్ట్రస్థాయికి ఎంపికైంది. షికారుగంజి ఏపీ ఆదర్శ పాఠశాల, రామచంద్రాపురం జడ్పీహెచ్‌ఎస్ విద్యార్థుల ప్రదర్శనలు ద్వితీయ, తృతీయస్థానంలో నిలిచాయి. విద్యార్థులను డీఈవో యు.మాణిక్యం నాయుడు, జిల్లా సైన్స్ అధికారి టి.రాజేష్ అభినందించారు.

విద్యార్థులను అభినందిస్తున్న డీఈవో

VIZIANAGARAM MUNICIPAL CORPORATION
e-Proc.short NIT No.1269/36/E/TO/2025-26, Dt.04-11-2025.
Repairs of Compactors & Tractors under General Fund, Est Cost Rs. 6.13Lakhs.

Download Start Date & Time	Dt.06-11-2025 from 3.30 P.M.
Download end Date & Time	Dt.14-11-2025 upto 3.30 P.M.
Bid Submission Closing Date&Time	Dt.14-11-2025 upto 4.00 P.M.
Bid Opening Date & Time	Dt.14-11-2025 upto 4.30 P.M.

Contact Nos. 9849908295, 9849907020. Further details can be seen at www.apeprocurement.gov.in .
COMMISSIONER

భక్తుడిగా వెళ్లి.. బంగారం చోరీ

బొబ్బిలి గ్రామీణం, న్యూస్‌టుడే: భక్తుడిగా ఆలయానికి వెళ్లిన ఓ దుండగుడు.. ఏకంగా అమ్మవారి ఆభరణాలే దొంగిలించాడు. ఈ ఘటన బొబ్బిలి మండలంలో చోటుచేసుకుంది. పోలీసుల వివరాల ప్రకారం. . బుధవారం ఉదయం 11 గంటల సమయంలో గుర్తు తెలియని వ్యక్తి పిరిడిలోని రమణ ఆశ్రమం శాంకరి పీఠం గణేశ జ్ఞాన మందిరంలోకి వచ్చి మంత్రాలు చదవడం ప్రారంభించాడు. పూజలు ముగించినవారు బయటకు వెళ్లిపోయారు. ఆ సమయంలో సదరు వ్యక్తి అమ్మవారి మెడలో మూడు తులాల బంగారు గొలుసు, శతమానాలు దొంగిలించి పరారయ్యాడు.

కానిస్టేబుల్ సుమతికి సత్కారం

వంగర, న్యూస్‌టుడే: వంగర మండలం తలగాం గ్రామానికి చెందిన కిమిడి సుమతి పశ్చిమ బెంగాల్ రైల్వే కానిస్టేబుల్‌గా విధులు నిర్వర్తిస్తోంది. ఇటీవల రైల్వేశాఖ మంత్రి అశ్వినీవైష్ణవ్ చేతుల మీదుగా "లైఫ్ సేవింగ్" అవార్డు అందుకున్న ఆమెపై ఇటీవల 'ఈనాడు'లో ప్రత్యేక కథనం ప్రచురితమవడంతో ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు అభినందించారు. బుధవారం స్వగ్రామం వచ్చిన ఆమెను శ్రీకాకుళం జిల్లా రణస్థలంలో నిన తన కార్యాలయంలో ఎంపీ సత్కరించారు.

యువతిని సత్కరిస్తున్న ఎంపీ కలిశెట్టి

చికెన్ ధరలు

రకం	(బ్యాగ్)లైవ్	డ్రెస్డ్	స్కిన్‌లెస్
బ్రాయిలర్	125	220	230

ఫిర్యాదుదారులతో మర్యాదగా మెలగాలి : ఎస్పీ

విజయనగరం నేరవార్తా విభాగం, న్యూస్‌టుడే: పోలీసు స్టేషన్‌కు వచ్చే బాధితులు, ఫిర్యాదుదారులతో మర్యాదగా ప్రవర్తించాలని, వారు ఏ కారణంతో పోలీసు స్టేషన్‌కు వచ్చారో తెలుసుకుని, ఫిర్యాదులు, చెప్పే విషయాలను శ్రద్ధగా వినాలని ఎస్పీ ఏఆర్ దామోదర్ సూచించారు. జిల్లాలోని వివిధ పోలీసు స్టేషన్లలో రిసెప్షన్ కానిస్టేబుళ్లుగా విధులు నిర్వహిస్తున్న వారితో బుధవారం జూమ్ కాన్ఫరెన్సు నిర్వహించి, దిశానిర్దేశం చేశారు. పదేపదే స్టేషన్ల చుట్టూ తిప్పకూడదన్నారు. ఫిర్యాదుపై కచ్చితంగా రసీదు ఇచ్చి పంపించాలన్నారు. అదనపు ఎస్పీ పి.సౌమ్యలత, తదితరులు పాల్గొన్నారు.

కెనరా బ్యాంక్ Canara Bank (భారత ప్రభుత్వరంగ సంస్థ) సిండికేట్ Syndicate
ప్రాంతీయ కార్యాలయం : విజయనగరం
రికవరీ సెక్షన్, పాత బాలాజీ జంక్షన్, రింగ్ రోడ్డు, విజయనగరం-535002, ఆంధ్రప్రదేశ్.

స్థిరాస్తుల అమ్మకానికి వేలం అమ్మకం ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 లోని రూలు 8(6) నిబంధనలతో చదవబడు సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్టు 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకానికి ఇ-వేలం అమ్మకం ప్రకటన.

ఇ-వేలం తేది & సమయం: 25-11-2025 ఉ॥ 03:00 గం.ల నుండి సా॥ 04:00 గం.ల వరకు

కెనరా బ్యాంక్, రాజాం బ్రాంచ్, ఫోన్: 94949 75737 / 98482 62049

రిజర్వు ధర: రూ. 25,80,000/- ధరావత్తు సొమ్ము: రూ. 2,58,000/-

కెనరా బ్యాంక్, పూల్‌బాగ్ బ్రాంచ్, ఫోన్: 83310 15676 / 98852 81085

రిజర్వు ధర: రూ. 13,99,000/- ధరావత్తు సొమ్ము: రూ. 1,39,900/-

అమ్మకానికి సంబంధించిన సవివరమైన నియమ నిబంధనల కొరకు కెనరా బ్యాంక్ వెబ్‌సైట్ www.canarabank.com ... https://www.baanknet.com హెల్ప్‌డెస్క్: 8291220220, ఇ-మెయిల్: support.baanknet@psballiance.com

తేది: 04.11.2025, ప్రదేశం: విజయనగరం సం/- అధీకృత అధికారి, కెనరా బ్యాంక్

లైంగిక వేధింపులన్నాడు.. రూ.లక్షలు దోచేశాడు!

సైబర్ నేరగాడి ఉచ్చులో ఉపాధ్యాయుడు

బొబ్బిలి, న్యూస్‌టుడే: 'మీరు లైంగిక వేధింపుల కేసుల్లో ఇరుక్కున్నారు. మానవ అక్రమ రవాణాలో కూడా మీరు ప్రధాన నిందితులు. ఆన్‌లైన్‌లో ఎఫ్ఐఆర్ నమోదైంది. అరెస్టుకు సిద్ధంగా ఉండండి...' అంటూ బొబ్బిలి పట్టణంలోని ఓ ఉపాధ్యాయుడిని సైబర్ నేరగాడు ఫోన్‌లో బెదిరించాడు. నాకు సంబంధం లేదని ఎంతగా చెప్పినా వినకుండా భయపెట్టాడు. మీరు ప్రభుత్వ ఉద్యోగంలో ఉన్నారు.. కేసుల్లో ఎలాంటి శిక్షలు ఉంటాయో తెలియదా? అంటూ గర్జించాడు. తప్పు చేయకపోయినా పరువు పోతుందని ఆ మాస్టారు తలవంచారు. ఆ బలహీనతను అలుసుగా చేసుకుని దఫదఫాలుగా రూ.22.80 లక్షలు మళ్లించేశాడు. ఈ ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. సెప్టెంబరు 11న సైబర్ నేరగాడు తొలి ఫోన్ కాల్ చేశాడు. కేసుల నుంచి బయట పడాలంటే కొంత ఖర్చవుతుందని నమ్మబలికాడు. తొలుత రూ.80 వేలు.. తర్వాత రూ.3 లక్షలు.. ఇలా రూ.22.80 లక్షల వరకు పలు రకాల ఖాతాల్లోకి నగదు వేయించుకున్నాడు. అక్టోబరు 20 వరకు ఇది కొనసాగింది. ఇంకా డిమాండ్ చేస్తుండడంతో తేరుకున్న మాస్టారు పది రోజుల కిందట పోలీసులను ఆశ్రయించారు. ఈ విషయమై సీఐ సతీష్ కుమార్ మాట్లాడుతూ. . కేసు నమోదు చేసి అన్ని కోణాల్లో దర్యాప్తు చేస్తున్నామన్నారు.

నాడు తమ్ముడు... నేడు అన్న

రోడ్డు ప్రమాదంలో కబళించిన మృత్యువు

విజయనగరం నేరవార్తా విభాగం, న్యూస్‌టుడే: ఆ కుటుంబాన్ని రోడ్డు ప్రమాద రూపంలో మృత్యువు వెంటాడింది. అయిదేళ్ల వ్యవధిలో అన్నదమ్ములిద్దరూ దుర్మరణం పాలయ్యారు. ఇద్దరు మగ బిడ్డలూ దూరమై ఆ దంపతులు కన్నీరుమున్నీరవుతున్నారు. నగరంలోని పూల్‌బాగ్ ప్రాంతానికి చెందిన కార్పెంటర్ గౌరీశంకర్, రమాదేవి దంపతులకు ముగ్గురు సంతానం. అందులో పెద్ద కుమారుడు అభి అలియాస్ ఆకాష్. రెండో సంతానం అమ్మాయి కారుణ్య. మూడో బిడ్డ అహ్లాద్. అభి పాలిటెక్నిక్ చదువుతున్నాడు. మంగళవారం స్నేహితులతో కలిసి ఫొటో షూట్ కోసం గొట్లాం వైపు ద్విచక్ర వాహనంపై వెళ్తుండగా మరో ద్విచక్ర వాహనం ఢీకొని తీవ్రంగా గాయపడ్డాడు. ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతూ బుధవారం మృతి చెందాడు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు బొండపల్లి ఎస్సై యు.మహేష్ తెలిపారు. అయిదేళ్ల కిందట ఇంటి దగ్గరలోనే పూల్‌బాగ్ కూడలిలో రోడ్డు దాటుతున్న అభి తమ్ముడు అహ్లాద్(5)ను గుర్తుతెలియని వాహనం ఢీకొట్టింది. తీవ్రంగా గాయపడిన అహ్లాద్ ఇలానే చికిత్స పొందుతూ చనిపోయాడు.

ఆకాష్ (పాతచిత్రం)

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు సంప్రదించండి
Cell: 80085 97609
ఈనాడు పత్రిక కోసం సంప్రదించండి
Cell: 80081 11237

EENADU Classifieds

BUSINESS SERVICES
BUSINESS OFFER
మీకు మీరే బాస్! ఎలాంటి ఇన్వెస్ట్‌మెంట్ లేకుండా ఖాళీ సమయంలో వెల్‌నెస్ ఇండస్ట్రీలో బిజినెస్ చేస్తూ మంచి ఆదాయం అవకాశం మేము ఇస్తాము 9014039992

REAL ESTATE
PLOT FOR SALE
ఆఫర్... ఆఫర్ సేల్స్. గజంపై రూ॥ 500/- గొప్ప తగ్గింపు. VZM-VSP NH-26కు ప్రక్కన చెల్లూరు జం॥కు చేరువలో రాయపూర్ హైవేకు ప్రక్కన ఇంటి స్థలముల & 4 ఊర్లకు మధ్యలో VMRDA అప్రూవుడ్‌తో, గేటెడ్ కమ్యూనిటీ లేఅవుట్‌లో 70% బ్యాంక్‌లోన్ సౌకర్యంతో ప్లాట్లు అమ్మకమునకు కలవు. సంప్ర॥ విజయ. ✆ 9502911068.

ప్రకటన చిన్నదైనా స్పందన అతివేగం ఈనాడు క్లాసిఫైడ్స్ 5 లైన్ల ప్రకటన కేవలం 315 /- (GST 5% అదనం) మాత్రమే సంప్రదించండి: 8008597609

పంచాయితీ అప్రూవల్ 30x50 సైజ్ బిట్స్ చ॥గ॥ 5500 పార్వతీపురం మం॥ నర్సిపురం గ్రామ పంచాయితీ కారాడవలసలో సైట్స్ సేల్ ✆ 8331852489.

JOBS
వైజాగ్, SKLM, VZM జిల్లాలో ప్రముఖ సంస్థలకు స్కూల్స్‌కు అవుట్ సోర్సింగ్ & కాంట్రాక్ట్ బేస్ ద్వారా పనిచేయుటకు అటెండర్స్, రికార్డ్ అసిస్టెంట్, జూనియర్ అసిస్టెంట్, బీట్ ఆఫీసర్స్, మండల & జిల్లా కోఆర్డినేటర్లు, సెక్షన్ ఇన్‌ఛార్జ్ కావలెను. 10th, ఇంటర్ ఏని(డిగ్రీ, పీజీ) MBA, MCA చేసినవారు M/F కావలెను. జీతం:20k to 40K ✆8019264343.

ప్రైవేట్ బ్యాంక్స్ హాస్పిటల్స్ పర్మినెంట్ & కాంట్రాక్ట్/ఔట్ సోర్సింగ్ పద్దతిలో DEO's కంప్యూటర్ ఆపరేటర్స్ PO's ఆపరేటర్స్ బ్యాంకింగ్ క్లర్స్ సూపర్‌వైజర్స్ ఆటెండర్స్ జూ॥ రికార్డ్ Asst. GNM ANM 10th ఇంటర్ ఏనీ డిగ్రీ B.Tech PG వారు కావలెను. జీ:20 to 60k వ:18 to 42 M/F ఇంటర్వ్యూ 6,7, 8 VSP ✆ 9030022830.

ఉచిత శిక్షణ, భోజనం& వసతి సౌకర్యం & ఉద్యోగావకాశాలు గాజువాకలో, అర్హత: ITI, డిప్లొమో పాస్ (పురుషులు మాత్రమే) ✆ 9573366611, 9959617457.

Tea Juices Soda చేయుటకు Boys కావలెను. వసతి, భోజనము, మంచి జీతము కలదు. ద్వారకానగర్. Ct: 8500711637.

అవుట్‌సోర్సింగ్ పద్ధతిలో పనిచేయుటకు సూపర్‌వైజర్స్, కంప్యూటర్ ఆపరేటర్స్, సెక్యూరిటీ, క్లర్క్స్, అటెండర్స్, ఫైర్&సేఫ్టీ, హెల్పర్స్. Qlf: 10th-డిగ్రీ, ITI, B.టెక్, MBA. జీ॥ 18K-28K. 9573635594, 9121044796

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్పు, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

బొబ్బిలి

• బొబ్బిలి • రాజాం • గజపతినగరం • చీపురుపల్లి

విద్యార్థులు ఇష్టపడి చదవాలి

సూచనలిస్తున్న డీఈవో మాణిక్యంనాయుడు

రేగిడి, న్యూస్‌టుడే: విద్యార్థుల ఉన్నత భవిష్యత్తుకు పదో తరగతి పరీక్షలే మొదటి మెట్టని డీఈవో మాణిక్యంనాయుడు అన్నారు. బుధవారం లక్ష్మీపురం ఉన్నత పాఠశాలను సందర్శించారు. విద్యార్థులతో మాట్లాడారు. సమయపాలన, ఇష్టపడి చదవడం అలవాటుగా మార్చుకోవాలన్నారు. అప్పాపురం ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయులకు పలు సూచనలు చేశారు. ఎంపీడీవో శ్యామలాకుమారి, హెచ్‌ఎం కామేశ్వరరావు పాల్గొన్నారు. ★ రాజాం: రాజాం ప్రభుత్వ ఉన్నత పాఠశాలను డీఈవో తనిఖీ చేశారు. విద్యార్థులతో మాట్లాడారు. హెచ్‌ఎం వెంకటరావు ఉన్నారు.

9న టేబుల్ టెన్నిస్ జట్ల ఎంపిక

గరివిడి, న్యూస్‌టుడే: విశాఖలో ఈనెల 17 నుంచి మూడు రోజులపాటు జరగనున్న రాష్ట్రస్థాయి బాలబాలికల టేబుల్ టెన్నిస్ పోటీలకు జిల్లా జట్ల ఎంపిక ఈనెల 9న గరివిడిలో జరగనుంది. శ్రీచైతన్య పాఠశాల ప్రాంగణంలో పోటీలు ఉంటాయని ఆ అసోసియేషన్ జిల్లా కార్యదర్శి పి.కృష్ణమూర్తి బుధవారం తెలిపారు. అండర్-11, 13, 15, 17, 19 జట్లతో పాటు టీమ్ ఈవెంట్స్ విభాగంలో అండర్-15 బాలబాలికలు, సీనియర్స్ విభాగం జట్టు ఎంపిక ఉంటుందన్నారు. వివరాలకు 94411 41122 నంబరును సంప్రదించాలన్నారు.

తెరపై ఈనాడు

★ ఎస్వీసీ సీతారామా: **మాస్ జాతర**
★ ఎస్వీసీ సీతారామా మినీ: **కె-ర్యాంప్**
★ ఎస్వీసీ అప్సర: **బాహుబలి ది ఎపిక్**
– న్యూస్‌టుడే, రాజాం ★ లక్ష్మీ: **బైసన్**
★ వాసవి: **మాస్ జాతర** ★ టీబీఆర్ స్క్రీన్-1: **బాహుబలి ది ఎపిక్** ★ టీబీఆర్ స్క్రీన్-2: **కె ర్యాంపు**
– న్యూస్‌టుడే, బొబ్బిలి

స్వదేశీ వస్తువులను ప్రోత్సహించాలి

గోడకు స్టిక్కర్లు అతికిస్తున్న భాజపా నాయకులు

వంగర, న్యూస్‌టుడే: స్వదేశీ వస్తువులను ప్రోత్సహించాలని జిల్లా భాజపా అధ్యక్షుడు రాజేష్‌వర్మ పిలుపునిచ్చారు. బుధవారం శివ్వాం, వంగర గ్రామాల్లో పర్యటించారు. స్వదేశీ మంత్రంతో భారత ఆర్థిక వ్యవస్థను పటిష్ఠం చేయాలన్నారు. ఇంటింటికీ తిరిగి ప్రచారం చేశారు. నాయకులు కె.నారాయణరావు, వై.స్మిత, మాచర్ల శ్రీకాంత్, చిన్నంనాయుడు పాల్గొన్నారు.

రహదారి నిర్మాణానికి అనుమతులు

బొబ్బిలి, న్యూస్‌టుడే: గత ప్రభుత్వ నిర్వాకంతో బొబ్బిలి పట్టణంలోని జగనన్న కాలనీ, టిడ్కో సముదాయాల్లోని సుమారు 8 వేల గృహాలకు వెళ్లేందుకు మార్గం లేకుండాపోయింది. ఇళ్ల నిర్మాణం చేపట్టినవారు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. దీంతో కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకుంది. పారిశ్రామికవాడ నుంచి సముదాయాలకు రహదారి ఏర్పాటు చేసేందుకు అనుమతులు తీసుకున్నారు. మధ్యలో సాలూరు రైల్వే లైను ఉండడంతో రైల్వే అధికారుల అనుమతులు తప్పనిసరయ్యాయి. వారికి నివేదించడంతో ఎట్టకేలకు సమ్మతించారు. ట్రాకును అనుసరించి ఇరువైపులా రైల్వే ఇంజినీర్లు రోడ్డు వేయనున్నారు. వ్యయాన్ని రాష్ట్ర ప్రభుత్వం భరించాలి. ఇది పూర్తయ్యాక మిగిలిన మార్గం గృహనిర్మాణ శాఖ అధికారులు చేపట్టాలి. టెండర్లు పిలిచామని టిడ్కో ఏఈ నవీన్ తెలిపారు.

ధాన్యం కొనుగోళ్లకు ఏర్పాట్లు షురూ..!

న్యూస్‌టుడే– రేగిడి

• క్లస్టర్లుగా ఆర్‌ఎస్‌కేలు
• 8 నుంచి ప్రారంభం

ఖరీఫ్ వరి పంట రైతుల చేతికి అందనున్న నేపథ్యంలో అధికారులు ధాన్యం కొనుగోళ్లకు ఏర్పాట్లు చేస్తున్నారు. రైతుసేవా కేంద్రాలను క్లస్టర్ విధానంలో విభజించారు. వాటికి అనుగుణంగా మిల్లులను కేటాయించారు. అవసరమైన సిబ్బందిని నియమించారు. నవంబరు రెండోవారం తర్వాత పంట కేంద్రాలకు వస్తుందని భావిస్తున్నారు.

చాటాయివలస ఆర్‌ఎస్‌కేలో కొనుగోలు కేంద్రం

మండలం	పంట విస్తీర్ణం ఎకరాల్లో	దిగుబడి అంచనా (టన్నుల్లో)	అవసరాలు పోగా కేంద్రాలకు వచ్చేవి (టన్నుల్లో)
రేగిడి	17,451	41,882	37,694
రాజాం	12,292	29,500	26,550
సంతకవిటి	21,361	51,266	46,140
వంగర	9,449	22,776	20,000

17 శాతం తేమకు అనుమతి..

రైతుల నుంచి ధాన్యం కొనుగోళ్లకు అధికారులు నిబంధనలు సూచించారు. తేమ 17 శాతం వరకు.. సేంద్రియ, అసేంద్రియ పదార్థాలు ఒక శాతం.. రాళ్లు, తాలుగింజలు, ఇతరత్రా 5 శాతం వరకు అనుమతిస్తారు. ఈ ఏడాది వరి మద్దతు ధర ఇప్పటికే ప్రకటించారు. క్వింటా ఏ గ్రేడ్ రకానికి రూ.2,389.. సాధారణ రకానికి రూ.2,369 చెల్లిస్తారు. కేంద్రాల ద్వారా రైతులకు గోనెసంచులు అందజేస్తారు. రేగిడి, రాజాం, వంగర, సంతకవిటి మండలాల్లో ఈ ఏడాది వరి అంచనా ప్రకారం 1,45,424 టన్నులు ఉత్పత్తి అవుతుందని, తిండి అవసరాలు పోనూ గరిష్ఠంగా 1,30,384 టన్నులు కొనుగోలు కేంద్రాలకు వచ్చే అవకాశం ఉందని ఏడీ చంద్రరావు తెలిపారు. ఈనెల 8వ తేదీ నుంచి కొనుగోళ్లు ప్రారంభించనున్నట్లు పేర్కొన్నారు.

ఇబ్బందులు పరిష్కరిస్తాం..

ధాన్యం కొనుగోళ్లకు సంబంధించి ఏర్పాట్లు కొలిక్కి వచ్చాయి. సిబ్బందికి శిక్షణ ప్రారంభించాం. క్షేత్రస్థాయి అధికారులకు సూచనలు చేశాం. అన్ని మిల్లులు, ఆర్‌ఎస్‌కేలను సందర్శించి.. ఎలాంటి ఇబ్బంది ఉన్నా ముందుగానే పరిష్కరిస్తాం.

– బి.శాంతి, డీఎం, పౌరసరఫరాలు

• రాజాం నియోజకవర్గంలోని ఆర్‌ఎస్‌కేలు : 65 • క్లస్టర్ కొనుగోలు కేంద్రాలు.. రేగిడి: 12 రాజాం: 9 సంతకవిటి: 18 వంగర: 9

విద్యార్థినుల భద్రతకు ప్రాధాన్యం

రాజాం, న్యూస్‌టుడే: విద్యార్థినుల భద్రతకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని ఎమ్మెల్యే కోండ్రు మురళీమోహన్ అన్నారు. బుధవారం రాజాం పట్టణంలోని బాలికోన్నత పాఠశాలలో, రేగిడి మండలం లక్ష్మీపురంలో నిర్మించిన బాలికల వసతి గృహాలను ప్రారంభించారు. 2026-17లో చంద్రబాబు నిధులు మంజూరు చేశారని, మళ్లీ కూటమి ప్రభుత్వంలోనే భవనాలను ప్రారంభించామన్నారు. పట్టణంలోని కొండంపేటలో రహదారి, కాలువల పనులకు భూమిపూజ చేశారు. డీఈవో యు.మాణిక్యం నాయుడు, ఏపీడీ రామారావు, నాయకులు గురవాన నారాయణరావు, డి.శ్రీనివాసరావు, పి.లక్ష్మణరావు, నంది సూర్యప్రకాశరావు, టంకాల కన్నం నాయుడు, గౌరునాయుడు తదితరులు పాల్గొన్నారు.

వేతనదారుల సంఖ్య పెంచాలి

జన్నివలసలో పనులు పరిశీలిస్తున్న డ్వామా పీడీ

రామభద్రపురం, న్యూస్‌టుడే: గ్రామాల్లో ఉపాధిహామీ పనులు చేపట్టాలని డ్వామా పీడీ శారదాదేవి అన్నారు. బుధవారం కొట్టక్కి, జన్నివలస, నర్సాపురం గ్రామాల్లో పనులను పరిశీలించారు. వేతనదారులు తక్కువగా ఉండటంతో అసంతృప్తి వ్యక్తం చేశారు. వేతనదారుల సంఖ్య పెంచాలని సూచించారు. మండలంలో ప్రస్తుతం 380 మంది పనులు చేస్తున్నారని.. రోజూ 3 వేల మందికి పనులు కల్పించాలని ఏపీవో త్రినాథరావును ఆదేశించారు. ఎంపీడీవో రత్నం తదితరులు పాల్గొన్నారు.

విధుల్లో అలసత్వం తగదు.. గజపతినగరం: సచివాలయ సిబ్బంది విధుల్లో అలసత్వం వహిస్తే చర్యలు తప్పవని ఎంపీడీవో కల్యాణి అన్నారు. బుధవారం సీతారాంపురం సచివాలయం తనిఖీ చేశారు. సిబ్బంది హాజరు, పనితీరు పరిశీలించారు. పాఠశాలల్లో మధ్యాహ్న భోజనం, అంగన్‌వాడీలో చిన్నారులకు అందిస్తున్న పోషకాహారం తదితర విషయాలపై ఆరా తీశారు. గ్రామ కార్యదర్శి సుజాత తదితరులు పాల్గొన్నారు.

పారాది కాజ్‌వేకు మరమ్మతులు

బొబ్బిలి గ్రామీణం, న్యూస్‌టుడే: బొబ్బిలి మండలం పారాది వద్ద కాజ్‌వే మరమ్మతులను గుర్తించారు. తుపాను కారణంగా కురిసిన వర్షాలకు వారం రోజులపాటు నీరు ప్రవహించడంతో కొంతమేర కాజ్‌వే దెబ్బతింది. పాత వంతెన మీదుగా బస్సులు, చిన్న వాహనాలు మాత్రమే వదులుతున్నారు. భారీ వాహనాలు తెర్లాం, రామభద్రపురం మీదుగా మళ్లించారు. బొబ్బిలి- తెర్లాం దారి పాడవడంతో కారాడ వద్ద వాహనాలు కూరుకుపోతున్నాయి. నదిలో నీరు తగ్గితే కాజ్‌వేకు మరమ్మతులు చేస్తామని ఏఈ రాజు తెలిపారు.

విద్యాలయం.. సమస్యలతో సతమతం

రాజాం పట్టణం పరిధిలోని సారథి రహదారిలో ఉన్న బాలికల జూనియర్ కళాశాల, ఉన్నత పాఠశాల పరిసరాలు అధ్వానంగా తయారయ్యాయి. గేటు ముందు దారి బురదమయమైంది. విద్యార్థులు, ఉపాధ్యాయులు రాకపోకలకు ఇబ్బందులు పడుతున్నారు. వర్షం పడితే మరిన్ని ఇక్కట్లు ఎదుర్కోవాల్సి వస్తోందని, అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. విషయం కళాశాల ప్రిన్సిపల్ జగన్నాథరావు వద్ద ప్రస్తావించగా.. చర్యలు తీసుకుంటామని తెలిపారు. – న్యూస్‌టుడే, రాజాం పట్టణం

వాహనాలు దిగిపోతున్నాయ్..!

బాడంగిలోని ప్రధాన రహదారి అధ్వానంగా తయారైంది. నిత్యం వాహనాలు గోతుల్లో కూరుకుపోతున్నాయి. బుధవారం గోతుల్లో వెట్ మిక్స్ వేస్తుండగా వచ్చిన లారీ కూరుకుపోయింది. త్వరలో పనులు మొదలుపెడతారని అధికారులు చెబుతున్నారు. రహదారుల అధికారి ఈఈ రామచంద్ర, ఎస్ఈ కాంతిమతి బుధవారం బాడంగి, రామభద్రపురం రహదారులను పరిశీలించారు. – న్యూస్‌టుడే, బాడంగి

ప్రహరీ పూర్తయ్యేదెన్నడో..?

చీపురుపల్లి మండలం గచ్చులవలస ప్రాథమిక పాఠశాలలో గతంలో ఉపాధి నిధులతో చేపట్టిన ప్రహరీ నేటికీ పూర్తికాలేదు. చుట్టూ ఇనుప ఊచలు వేసి వదిలేశారు. పాఠశాల పక్కనే చెరువు ఉంది. ప్రహరీ పూర్తయితే పిల్లలకు కొంతమేర భద్రత ఉంటుందని తల్లిదండ్రులు కోరుతున్నారు. విషయం ఎంఈవో వద్ద ప్రస్తావించగా.. సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి, నిర్మాణం పూర్తిచేసేలా చర్యలు తీసుకుంటామన్నారు. – న్యూస్‌టుడే, చీపురుపల్లి గ్రామీణం

చీపురుపల్లిలో జ్వాలా తోరణం

నీలకంఠేశ్వర స్వామిని దర్శించుకుంటున్న భక్తులు

రేగిడి దత్తపీఠం ఆవరణలో సహస్ర దీపాలంకరణ

జ్వాలా తోరణం.. భక్తజన పరవశం

న్యూస్‌టుడే, బృందం: కార్తిక పౌర్ణమి సందర్భంగా బుధవారం భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. జ్వాలా తోరణాలు వెలిగించారు. వాటి కింద నుంచి స్వామివారిని పల్లకిలో మూడుసార్లు తిప్పారు. శివ నామ స్మరణతో పులకించారు. ★ రామభద్రపురం మండల కేంద్రంలో అయ్యప్పస్వామి విగ్రహాలను ఊరేగించారు.

అయ్యప్పస్వామిని పల్లకిలో ఊరేగిస్తున్న భక్తులు

వాలీబాల్ పోటీల్లో ప్రతిభ.. దత్తిరాజేరు: కె.కొత్తవలస బీసీ బాలుర వసతి బడిన విద్యాలయం విద్యార్థి కొసిరెడ్డి అరవింద్ తూర్పుగోదావరి జిల్లా కొవ్వూరులో మూడు రోజులపాటు జరిగిన రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీల్లో బంగారు పతకం సాధించాడు. ప్రిన్సిపల్ సీతారాం, ఉపాధ్యాయులు అభినందించారు.

45 హెక్టార్లలో వరి పంటకు నష్టం.. గజపతినగరం: తుపాను ప్రభావంతో గజపతినగరం డివిజన్ పరిధిలో 45 హెక్టార్లలో వరి పంటకు నష్టం వాటిల్లిందని సహాయ వ్యవసాయ సంచాలకురాలు ఎ.నిర్మలజ్యోతి తెలిపారు.

మానవత్వం చాటుకున్న ఎమ్మెల్యే

రాజాం, న్యూస్‌టుడే: రాజాం పట్టణంలోని పాలకొండ రహదారిలో టైర్ల దుకాణం వద్ద లగేజీ వాహనం నుంచి టైర్లు దించుతుండగా.. ఒకటి అదుపు తప్పి రహదారిపైకి వచ్చింది. అదే సమయంలో ద్విచక్రవాహనంపై వెళ్తున్న పట్టణానికి చెందిన వెంకటరమణకు తగిలింది. ఆయన డివైడర్‌పై పడిపోవడంతో గాయాలయ్యాయి. అటుగా వెళ్తున్న ఎమ్మెల్యే కోండ్రు మురళీమోహన్ కాన్వాయ్ ఆపి, బాధితుడిని రాజాం ప్రభుత్వాసుపత్రికి తరలించారు.

అయ్యప్ప దీక్షాధారుల సమ్మేళనం

గజపతినగరం, న్యూస్‌టుడే: గజపతినగరం నియోజకవర్గంలో అయ్యప్ప దీక్ష చేస్తున్న భక్తుల సమ్మేళనం గురువారం సాయంత్రం గజపతినగరం మార్కెట్ కమిటీ ఆవరణలో జరగనుంది. మంత్రి కొండపల్లి శ్రీనివాస్ బుధవారం పూజా స్థలం, వసతి, భోజన ఏర్పాట్లను పరిశీలించారు. కార్యక్రమం సక్రమంగా జరిగేలా చూడాలని నాయకులు పీవీవీ గోపాలరాజు, బంగారునాయుడు, ప్రదీప్‌కుమార్ తదితరులకు సూచించారు.

మైదానం బాగుచేస్తాం.. రాజాం, న్యూస్‌టుడే: రాజాం ప్రభుత్వ డిగ్రీ, జూనియర్ కళాశాలల మైదానం అధ్వానంగా మారింది. దీన్ని మెరుగుపర్చేందుకు ఓల్డ్ ఫ్రెండ్స్ అసోసియేషన్ ముందుకొచ్చింది. బుధవారం 30 ట్రాక్టర్ల బిల్డింగ్ డెస్ట్ తీసుకొచ్చి ప్రాంగణంలో నింపారు. సమస్య పూర్తిగా పరిష్కరిస్తామని అధ్యక్ష, కార్యదర్శులు కె.సాయిప్రశాంత్‌కుమార్, బీవీ అచ్యుత్‌కుమార్ పేర్కొన్నారు.

అతిసారంపై అవగాహన ర్యాలీ

ప్లకార్డులతో విద్యార్థులు, అధికారులు

రామభద్రపురం, న్యూస్‌టుడే: రామభద్రపురం మండలం నాయుడువలసలో సర్పంచి నడిమింటి లక్ష్మి, ఇన్‌ఛార్జి హెచ్‌ఎం జేసీ రాజు ఆధ్వర్యంలో బుధవారం అతిసారంపై ప్రజలకు అవగాహన కల్పించారు. విద్యార్థులతో ర్యాలీ నిర్వహించారు. పరిసరాలు శుభ్రంగా ఉంచుకోవాలని, రక్షితనీరు తాగాలని, చేతులు శుభ్రం చేసుకోవాలని నినాదాలు చేశారు.

ఆదుకోండి సారూ..!

రాజాం, న్యూస్‌టుడే: రాజాం పట్టణంలోని సారథి గ్రామానికి చెందిన కె.సంతోషి దివ్యాంగురాలు. కదలలేని పరిస్థితి. బుధవారం రాజాంలో ఓ కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్యే కోండ్రు మురళీమోహన్‌కు తన బాధ వినిపించింది. మూడు చక్రాల సైకిల్ మంజూరు చేయించాలని అభ్యర్థించింది. సైకిల్ అందజేస్తామని ఆయన హామీ ఇచ్చారు.

ఎంపీడీవో బాధ్యతల స్వీకరణ

దత్తిరాజేరు: దత్తిరాజేరు ఎంపీడీవోగా కొవ్వాడ కిశోర్ కుమార్ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. జిల్లా కేంద్రంలోని డీపీఆర్‌సీ విభాగం నుంచి డిప్యుటేషన్‌పై వచ్చారు. ఇక్కడ ఎంపీడీవోగా పనిచేసిన రాజేంద్రప్రసాద్ డిప్యుటేషన్‌పై డీపీఆర్‌సీ వెళ్లారు.

కోళ్ల ఫారాన్ని పరిశీలించిన జేడీ

దత్తిరాజేరు: కోమటిపల్లి రెవెన్యూ పరిధిలోని కోళ్ల ఫారాన్ని పశుసంవర్ధక శాఖ జేడీ మురళీకృష్ణ బుధవారం పరిశీలించారు. తన ఇంటి సమీపంలో ఫారం ఉండడం వల్ల దుర్వాసన భరించలేకపోతున్నామని ఎం.అప్పలనాయుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు పరిశీలించామన్నారు.

రోడ్డు ప్రమాదంలో ఒకరికి గాయాలు

వంగర: వంగర మండలం తలగాం గ్రామానికి చెందిన సంకిలి రవి బుధవారం ఉదయం తలగాం నుంచి శ్రీకాకుళం వెళ్తుండగా.. అరసాడ- కోడిశ ప్రధాన రహదారిలో ద్విచక్రవాహనం అదుపుతప్పి పడిపోయాడు. తల, చేతులపై గాయాలయ్యాయి. తీవ్ర రక్తస్రావం కావడంతో రాజాం ప్రాంతీయాసుపత్రికి తరలించారు. రహదారికి ఇరువైపులా పనికిరాని మొక్కలు పెరగడం, పొగ మంచు దట్టంగా ఉండటంతో ప్రమాదం జరిగినట్లు చెబుతున్నారు.

వైకాపాలో చేరిక

బొబ్బిలి: కోమటపల్లిలో 100 కుటుంబాలు బుధవారం కూటమి నుంచి వైకాపాలో చేరాయి. డీసీఎంఎస్ మాజీ డైరెక్టర్ గొట్టాపు సూర్యనారాయణ, మాజీ సర్పంచి అప్పారావు సమక్షంలో మాజీ ఎమ్మెల్యే శంబంగి వారిని పార్టీలోకి ఆహ్వానించారు. గ్రామంలో తాగునీటి సమస్య పరిష్కారానికి కృషి చేయాలని కోరారు.

నదిలో స్నానానికి దిగి మహిళ మృతి

బాడంగి, న్యూస్‌టుడే: నదిలో స్నానానికి దిగి మహిళ మృతిచెందిన ఘటన బాడంగి మండలంలో చోటుచేసుకుంది. పోలీసుల వివరాల ప్రకారం.. ఆనవరం గ్రామానికి చెందిన ఎ.సంతోషి (32) కార్తిక పౌర్ణమి సందర్భంగా సాయంత్రం 5 గంటల సమయంలో పిల్లలు ఇద్దరిని తీసుకుని వేగావతి నదిలో స్నానానికి వెళ్లింది. పిల్లల్ని ఒడ్డున పెట్టి ఆమె నదిలో దిగింది. ప్రవాహం ఎక్కువగా ఉండటంతో కొట్టుకుపోయింది. చుట్టపక్కలవారు గమనించి ఒడ్డుకు చేర్చి, బాడంగి సీహెచ్‌సీకి తరలించారు. అప్పటికే ఆమె మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. భర్త అనంతకుమార్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశామని హెచ్‌సీ ఉమామహేశ్వరరావు చెప్పారు. దర్యాప్తు చేస్తున్నామన్నారు.

రాష్ట్రస్థాయి పోటీల్లో సత్తా

చదరంగం పోటీలకు ఎంపికైన కోమటిపల్లి విద్యార్థులు

బొబ్బిలి గ్రామీణం, న్యూస్‌టుడే: బొబ్బిలి మండలం కోమటిపల్లి ఉన్నత పాఠశాల విద్యార్థులు షేక్ ఇమ్రాన్, చోడి సంధ్య అండర్-19 విభాగంలో రాష్ట్రస్థాయి చదరంగం పోటీలకు ఎంపికయ్యారని హెచ్‌ఎం రామ్మోహనరావు తెలిపారు. ★ గరివిడి, గజపతినగరం, గంట్యాడ, బాడంగి: కొండపాలెం ఉన్నత పాఠశాల విద్యార్థిని జి.ఉషశ్రీ అండర్-14 విభాగంలో కబడ్డీ పోటీలకు, గంట్యాడ మండల కేంద్రంలోని సాంఘిక సంక్షేమశాఖ వసతిగృహం విద్యార్థి కె.పవన్‌కుమార్ క్రికెట్‌కు, గంగచోళ్లపెంట ఉన్నత పాఠశాల విద్యార్థులు టి.పూర్ణిమ, దీక్షిత, గౌరిశ్రీ, వినయ్, చందు, జయంతి, బాడంగి ఉన్నత పాఠశాల విద్యార్థులు పి.లవకుమార్, కె.రమ్య, ఎం.ప్రసన్న బేస్‌బాల్ రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారని ఆయా పాఠశాలల హెచ్‌ఎంలు తెలిపారు.

ఏకగ్రీవంగా క్షేత్ర సహాయకుల సంఘ ఎన్నిక.. మెంటాడ: మెంటాడ మండల క్షేత్రసహాయకుల సంఘ ఎన్నిక ఏకగ్రీవంగా బుధవారం జరిగింది. మండలాధ్యక్షుడు ఎస్.గౌరినాయుడు, ఉపాధ్యక్షుడు జి.ఈశ్వరరావు, కోశాధికారి ఎ.రామారావు, కార్యవర్గ సభ్యులు ఎల్.పోలినాయుడు, ఆర్.లక్ష్మి తదితరులను సంఘ సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.



విజయనగరం

పెండింగ్ సమస్యలు సత్వరమే పరిష్కరించాలి

డెంకాడ, పూసపాటిరేగ, న్యూస్‌టుడే: పెండింగ్‌లో ఉన్న సమస్యలను సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ ఎస్.రాంసుందర్‌రెడ్డి రెవెన్యూ అధికారులను ఆదేశించారు. బుధవారం డెంకాడ తహసీల్దారు కార్యాలయాన్ని సందర్శించి దస్త్రాలు తనిఖీ చేశారు. అర్జీలను ఎప్పటికప్పుడు పరిష్కరించి, పెండింగ్ లేకుండా చూడాలని తహసీల్దారు రాజారావును ఆదేశించారు. ప్రజలకు అందిస్తున్న ఆన్‌లైన్ సేవలపై ఆరా తీశారు. ★ పూసపాటిరేగ మండల కేంద్రంలోని పలు కార్యాలయాల్లో తనిఖీలు నిర్వహించారు. ఎంపీడీవో కార్యాలయంలో అధికారులు అందుబాటులో లేకపోవడంతో ఆగ్రహం వ్యక్తం చేశారు. డిప్యూటీ తహసీల్దార్ సంజీవ్‌కుమార్‌కు పలు సూచనలు చేశారు.

తెరపై ఈనాడు

★ ఎస్వీఎస్: డ్యూడ్ ★ శ్రీకృష్ణ : బాహుబలి ★ ఆదిత్య : కర్మణ్యే వాధి కారస్తే ★ లీలామహల్: బైసన్ ★ రంజనీ స్క్రీన్-1: బాహుబలి ★ శివరంజనీ స్క్రీన్-2: మాస్ జాతర ★ హిమగిరి: మాస్ జాతర ★ సప్తగిరి: కె-ర్యాంప్ – న్యూస్‌టుడే, కంటోన్మెంట్

పొలిమేరలో మంచుతెర

మయూరి కూడలి: శీతాకాలం ప్రారంభంలోనే నగర పొలిమేరలు మంచు దుప్పటి కప్పుకొంటున్నాయి. పినవేమలి నుంచి పెదవేమలి, విజయనగరం మార్గంలో బుధవారం ఉదయం దట్టంగా మంచు కురిసింది. 7 దాటినా దారులు కనిపించని పరిస్థితి. వాహన వెలుగుల్లోనే రాకపోకలు సాగాయి.

మేమున్నాం.. మీకు తోడుగా (10 AM TO 1 PM)

విజయనగరం పట్టణం	80089 02900
విజయనగరం గ్రామీణం	80085 74317
ఎస్.కోట	8008574326
భోగాపురం	70959 54646

?: గుంకలాం శివారుల్లో వీధి దీపాలు వెలగక ఇబ్బంది పడుతున్నాం. - స్థానికులు ★ వెలిగేలా చర్యలు తీసుకుంటాం - శంకరరావు, పంచాయతీ కార్యదర్శి –న్యూస్‌టుడే, విజయనగరం గ్రామీణం

?: పినవేమలిలోని చెత్త సంపద తయారీ కేంద్రం నిరుపయోగంగా ఉంది. - స్థానికులు ★ పరిశీలించి అందుబాటులోకి తీసుకొస్తాం. - శ్రీనివాసరావు, ఈవోపీఆర్డీ - విజయనగరం గ్రామీణం

?: అలకనందకాలనీలో పందుల సంచారం ఎక్కువగా ఉంది. - స్థానికులు ★ నివారణకు చర్యలు తీసుకుంటాం. - పి.నల్లనయ్య, కమిషనరు. – న్యూస్‌టుడే, విజయనగరం పట్టణం

క్రమశిక్షణ అవసరం.. భోగాపురం: విద్యార్థులు క్రమశిక్షణతో కూడిన విద్యను అవలంబించాలని డీఎస్పీ గోవిందరావు అన్నారు. బుధవారం ముక్కాం జడ్పీ ఉన్నత పాఠశాలలో అవగాహన సదస్సు నిర్వహించారు. బాల్య వివాహాల నిషేధ, పోక్సో చట్టాలపై వివరించారు. చరవాణుల వినియోగానికి దూరంగా ఉండాలని సూచించారు. సీఐ దుర్గాప్రసాద్, ప్రధానోపాధ్యాయిని నళిని, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఖర్చు రూ.28 కోట్లు చెత్త కదిలితే ఒట్టు!

ఇదీ నగరంలో దుస్థితి

న్యూస్‌టుడే, విజయనగరం పట్టణం

నగర పాలక సంస్థకు ఏటా రూ.65 కోట్ల వరకు వివిధ రూపాల్లో ఆదాయం వస్తుంటే.. అందులో కేవలం పారిశుద్ధ్య నిర్వహణకే రూ.28 కోట్లు ఖర్చుచేస్తున్నారు. అయినా నగర వీధులను చెత్త వీడడం లేదు. దీంతో దోమల బెడద పెరిగిపోతోందని నివాసితులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పందుల సంచారం పెరిగింది. ఇప్పటికీ పాడైన డంపర్ బిన్లు పదుల సంఖ్యలో ఉన్నాయి.

జొన్నగుడ్డి పాఠశాల ప్రాంతంలో పాడైన డంపర్ బిన్ చుట్టూ పేరుకుపోయిన చెత్త

సిబ్బంది ఉన్నా..

ఇటీవల అదనంగా 45 మంది పారిశుద్ధ్య కార్మికులను గుత్తేదారు ద్వారా తీసుకున్నారు. ప్రస్తుతం ఒప్పంద, రెగ్యులర్ కార్మికులు, కొత్తగా తీసుకున్న వారితో కలిపితే 660 మంది ఉన్నారు. రెగ్యులర్, ఒప్పంద కార్మికుల్లో కూడా బదిలీ వర్కర్లను పెట్టుకున్నవారు 70 మంది వరకు ఉన్నట్టు చెబుతున్నారు. దీంతో విధులు నిర్వహిస్తున్న వారిపై పనిభారం పడుతోంది.

పన్ను ఎత్తేసినా ఆగని పంపకాలు!

చెత్త పన్ను ఎత్తివేసినా పలుచోట్ల కొందరు సిబ్బంది హోటళ్లు, ఆసుపత్రులు, పెద్ద దుకాణాలు, లాడ్జీల నుంచి రోజువారీ, నెలవారీ మామూళ్లు వసూలు చేస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. వాటిని పైస్థాయి వరకు పంపకం చేసుకుంటున్నారనే విమర్శలున్నాయి.

నగర విస్తీర్ణం	51.62 చ.కి.మీ.
డివిజన్లు	50
రోజూ ఉత్పత్తయ్యే చెత్త	120 మెట్రిక్ టన్నులు
కాలువల విస్తీర్ణం	507.28 కి.మీ.

ఇదీ పరిస్థితి...

★ బొగ్గుల దిబ్బ రైల్వేస్టేషన్‌కు వెళ్లే దారి, వైఎస్సార్ నగర్ మార్గంలోని రైల్వే వంతెన దాటిన తర్వాత, జొన్నగుడ్డి పాఠశాల సమీపంలో చెత్త పేరుకుపోయి కనిపిస్తోంది.

★ ప్రధాన కాలువలు మినహాయించి.. వీధుల్లోనివి పూర్తిస్థాయిలో శుభ్రం చేయడం లేదని ప్రజలు చెబుతున్నారు.

★ అధికారులు, శానిటేషన్ కార్యదర్శులు, మేస్త్రీలు, సూపర్ వైజర్లు క్షేత్ర స్థాయిలో పర్యవేక్షణ పెంచాల్సిన అవసరం ఉంది.

క్షేత్రస్థాయిలో పర్యటిస్తున్నాం

నగరంలో పారిశుద్ధ్య పనులపై పర్యవేక్షణ పెంచుతాం. నిత్యం క్షేత్రస్థాయిలో పర్యటించి లోపాలు సరిదిద్దుతున్నాం. నిర్లక్ష్యాన్ని ఉపేక్షించం. ఫిర్యాదు వస్తే తక్షణం చర్యలు తీసుకుంటాం. పందుల కోసం శివారు ప్రాంతాల్లో షెడ్ల ఏర్పాటుకు రెవెన్యూ యంత్రాంగంతో కలిసి చర్యలు తీసుకుంటున్నాం.

– పి.నల్లనయ్య, కమిషనరు, నగర పాలక సంస్థ

అదిరే చిత్రాలు.. అందుకున్నారు బహుమతులు

విజయనగరం రింగురోడ్డు ఫోర్టుసిటీ పాఠశాలలో బుధవారం 'ఈనాడు-ఈటీవీ' ఆధ్వర్యంలో జరిగిన ప్రతిభాపాటవ పోటీల్లో 8, 9, 10 తరగతుల విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. 'మీకు ఇష్టమైన పండగ' అంశంపై నిర్వహించిన చిత్రలేఖన పోటీల్లో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచిన ఎం.మోక్ష (ఎనిమిదో తరగతి), ఎన్.నిహారిక(ఏడో తరగతి), ఎం.పర్నిక(ఏడో తరగతి)లకు ప్రధానాచారిణి రోయినా ఖాన్, డైరెక్టర్ టీఏఎన్ రాజు, చిత్రలేఖన ఉపాధ్యాయులు సింహాచలం, నాయుడు బహుమతులు, ప్రశంసాపత్రాలు అందజేసి అభినందించారు.

- న్యూస్‌టుడే, విజయనగరం విద్యావిభాగం

రోడ్డుపై నీరు.. అవస్థలు కనరు

ఎస్.కోట పట్టణంలోని పుణ్యగిరి వద్ద కొండ పైనుంచి వచ్చే నీరు రోడ్డుపై పారుతోంది. దీంతో రహదారి పాడవుతోంది. దీనికి తోడు ప్రభుత్వ డిగ్రీ కళాశాల, ఉమా కోటిలింగేశ్వర, వేంకటేశ్వర స్వామి దేవాలయాలు ఈ మార్గంలోనే ఉండడంతో ఇక్కట్లు తప్పడం లేదు. వాహనాలు వెళ్లేటప్పుడు భక్తుల మీదకు నీరు తుళ్లుతోందని వాపోతున్నారు. పంచాయతీరాజ్ జేఈ బీవీ సత్యనారాయణ మాట్లాడుతూ పరిశీలించి చర్యలు తీసుకుంటామన్నారు. – న్యూస్‌టుడే, శృంగవరపుకోట

శునకం.. భయానకం..!

నెల్లిమర్ల నగర పంచాయతీలో శునకాలు స్వైరవిహారం చేస్తున్నాయి. గుంపులుగా తిరుగుతూ వాహనాలను వెంబడిస్తున్నాయి. దీంతో ప్రధాన రహదారిపై ప్రయాణం చేయాలంటేనే ప్రజలు వణుకుతున్నారు. పలుమార్లు ప్రమాదాలు చోటు చేసుకున్నాయని నగరవాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కమిషనర్ జి.జయరామ్ మాట్లాడుతూ శునకాల సంతానోత్పత్తి నియంత్రణకు చర్యలు చేపడతామన్నారు. – న్యూస్‌టుడే, నెల్లిమర్ల

కోనేరు.. పట్టించుకునే వారెవరు?

కొత్తవలస పట్టణంలోని కోనేరు అధ్వానంగా తయారైంది. దీన్ని గతంలో మంచినీటి కోసం ఉపయోగించేవారు. కార్తిక మాసం, ఇతర మంచి రోజుల్లో స్నానాలు, దీపాలు వదిలేవారు. క్రమంగా నిర్వహణ కొరవడి కోనేరు చుట్టూ తుప్పలు పెరిగిపోయాయి. ప్లాస్టిక్ వ్యర్థాలతో నిండిపోయి వినియోగించలేని పరిస్థితి. గేటు తీసి వదిలేయడంతో మందుబాబులకు అడ్డాగా మారింది. పంచాయతీ కార్యదర్శి బి.శైలజ మాట్లాడుతూ కోనేరు శుభ్రం చేయిస్తామని చెప్పారు. – న్యూస్‌టుడే, కొత్తవలస

అలంకార ప్రాయం.. అందని జలం

కొత్తవలస మండలం గొల్లలపాలెం పంచాయతీలో ఏర్పాటు చేసిన ఓవర్ హెడ్ ట్యాంకు అలంకారప్రాయంగా మారింది. జల్‌జీవన్ మిషన్‌లో 2022లో దీన్ని నిర్మించారు. అప్పట్లో నిధులు చాలక పంపింగ్ మెయిన్, పైప్‌లైను అనుసంధానం చేయలేదు. చేసేది లేక డైరెక్ట్ పంపింగ్ ద్వారా నీరు సరఫరా చేస్తున్నారు. విద్యుత్తు లేనప్పుడు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. దీనిపై ఎంపీడీవో ఎన్.గోపమ్మ మాట్లాడుతూ రాయపూర్-విశాఖపట్నం జాతీయ రహదారిలో భాగంగా పోతుందన్న ఉద్దేశంతో ఆపామని, అలైన్‌మెంట్ మారితే నిధులు మంజూరు చేస్తామన్నారు. – న్యూస్‌టుడే, కొత్తవలస

నిబంధనలు బేఖాతరు.. ఆక్రమణ ఆపరు

కొత్తవలస, న్యూస్‌టుడే: విశాఖపట్నం-అరకు జాతీయ రహదారిని ఆనుకొని చింతలపాలెం రెవెన్యూలోని మంగళపాలెంకు సమీపంలో రోడ్డు పక్కన చేపట్టిన ఆక్రమణ ఆగడం లేదు. ఆదివారం రాత్రి ఇక్కడి భూమిలో కంకర వేసి జేసీబీతో చదును చేశారు. దీనిపై ఈనాడులో ఈనెల 4న వార్త రావడంతో స్పందించిన ఎంఆర్ఐ క్షేత్రస్థాయిలో పరిశీలించి, ఆ భూమి ర.భ.శాఖకు చెందినదిగా నిర్ధారించారు. ఆపాలని హెచ్చరించారు. అయినా నిబంధనలు ఉల్లంఘిస్తూ మంగళవారం రాత్రి మళ్లీ పనులు చేపట్టారు.

ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రసవాలు పెంచాలి

రికార్డులు పరిశీలిస్తున్న డీఎంహెచ్‌వో

డెంకాడ, న్యూస్‌టుడే: ప్రభుత్వ ఆసుపత్రులు, పీహెచ్‌సీల్లో ప్రసవాల సంఖ్య పెంచాలని జిల్లా వైద్య, ఆరోగ్యశాఖాధికారిణి జీవనరాణి వైద్యాధికారులను ఆదేశించారు. బుధవారం డెంకాడ ప్రాథమిక ఆరోగ్యకేంద్రాన్ని సందర్శించారు. అన్ని గదులను పరిశీలించి, రికార్డులు తనిఖీ చేశారు. ఆమె మాట్లాడుతూ మాతా శిశు సంరక్షణ కార్యక్రమాల్లో శ్రద్ధ వహించాలని, గర్భిణుల ఆరోగ్య పరిస్థితిపై ఎప్పటికప్పుడు పరీక్షలు చేసి చికిత్స అందించాలన్నారు. డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేటర్ అనిల్‌కుమార్, సీనియర్ సహాయకుడు దుర్గారావు, ఫార్మసిస్ట్ అప్పలనాయుడు, స్టాఫ్‌నర్సు మీనాకుమారి, ల్యాబ్ టెక్నీషియన్ గోవింద్ ఉన్నారు.

శంబలనగరి.. ఆధ్యాత్మిక ఝరి

అఖండ దీపాన్ని వెలిగించిన మంత్రి అచ్చెన్నాయుడు దంపతులు

గాయత్రీ అమ్మవారి పల్లకీ మోస్తున్న మహిళలు

శృంగవరపుకోట, న్యూస్‌టుడే: ఎస్.కోట మండలం రాజీపేటలోని శంబలనగరిలో బుధవారం కార్తిక పౌర్ణమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. గాయత్రీమాత, సూర్యభగవానుడికి ధూపంతో ప్రత్యేక పూజలు, ధ్యానం అమ్మ ఆధ్వర్యంలో మహిళలు గాయత్రీమాత, తులసిమాత, గోమాత విగ్రహాలను పల్లకీలో ఉంచి మందిరం చుట్టూ ప్రదక్షిణలు చేశారు. సాయంత్రం రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు దంపతులు అఖండ దీపాన్ని వెలిగించారు. కార్యక్రమం తిలకించేందుకు భారీ ఎత్తున భక్తులు తరలివచ్చారు. ఎమ్మెల్యే లలితకుమారి, ఎమ్మెల్సీలు ఇందుకూరి రఘురాజు, గాదె శ్రీనివాసుల నాయుడు, డీసీఎంఎస్ ఛైర్మన్ గొంప కృష్ణ, భాజపా జిల్లా అధ్యక్షుడు ఉప్పలపాటి రాజేష్‌వర్మ, ఎంపీపీ సోమేశ్వరరావు, మండల ఉపాధ్యక్షురాలు సుబ్బలక్ష్మి, సర్పంచి రమణ, ఆశ్రమ ప్రతినిధులు ఎస్.రమేష్, కె.సదాశివరావు, జి.సాంబశివరావు, కిషోర్ పాల్గొన్నారు.

అఖండదీపం వెలిగించడానికి కాగడా అందిస్తున్న మంత్రి అచ్చెన్నాయుడు

అందరి సహకారంతో నగర క్రమబద్ధీకరణ

విజయనగరం పట్టణం: కాలువల్లో వ్యర్థాలు వేయవద్దని హెచ్చరించినా చిరు వ్యాపారులు మారడం లేదని కమిషనర్ పి.నల్లనయ్య అన్నారు. ఇక మీదట అపరాధ రుసుము విధిస్తామన్నారు. నగర క్రమబద్ధీకరణకు ప్రజలంతా సహకరించాలన్నారు.

7న సామూహిక గీతాలాపన

కొత్తవలస: 'వందే మాతరం' ఆవిర్భవించి 150 ఏళ్లు పూర్తయిన సందర్భంగా సామూహికంగా గీతాన్ని ఆలపించాలని రాష్ట్ర భాషా, సంస్కృతి శాఖ ముఖ్య కార్యనిర్వాహణాధికారి ఆర్.మల్లికార్జునరావు పేర్కొన్నారు. ఈ మేరకు 7న ఉదయం 10గంటలకు అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, విద్యాలయాల్లో కార్యక్రమం చేపట్టాలని ఎంపీడీవో ఎస్.రమణయ్య కోరారు.

నీలకంఠుడికి నిత్యాభిషేకం

విజయనగరంలోని బాబామెట్ట డబుల్ కాలనీలో శ్రీమల్లికార్జున స్వామి గంగమ్మ ఒడిలోనే నిత్యం పూజలు అందుకుంటున్నాడు. 15 ఏళ్ల క్రితం ఇది చిన్న గెడ్డ ఒడ్డున ఉండేది. రామానాయుడు గెడ్డ విశాలమై శివుని తాకుతూ నీరు ప్రవహిస్తూ భక్తులను ఇలా ఆకట్టుకుంటోంది. – న్యూస్‌టుడే, కంటోన్మెంట్

లోకేశ్‌తో మాటామంతి

విజయనగరం అర్బన్, కొత్తవలస: జిల్లా తెదేపా సీనియర్ నాయకుడు, విశాఖ డెయిరీ పరిశీలకుడు ఎస్.రవికిరణ్ బుధవారం జాతీయ ప్రధాన కార్యదర్శి లోకేశ్‌ను మంగళగిరి పార్టీ కార్యాలయంలో కలిశారు. ఇక్కడి రాజకీయ పరిస్థితులను ఆయన ముందుంచారు. నెల్లిమర్ల మండలాధ్యక్షుడు కె.ఆనంద్‌కుమార్ ఉన్నారు. ★ చింతలపాలెం సర్పంచి ఎం.సీతారామపాత్రుడు మంత్రిని కలిసి పెండింగ్ బిల్లులు, రెవెన్యూ సమస్యల్ని విన్నవించారు.

సమస్యల పరిష్కారానికి వినతి

విజయనగరం అర్బన్, న్యూస్‌టుడే: ఎమ్మెల్యే అదితి గజపతిరాజు బుధవారం కలెక్టర్ ఎస్.రాంసుందర్‌రెడ్డిని ఛాంబర్లో కలిశారు. నియోజకవర్గ పరిధిలో వివిధ సమస్యలు, అభివృద్ధి కార్యక్రమాలపై చర్చించారు.

అబ్దుల్ రవూఫ్, కె.ఎర్నినాయుడు, కె.దయానంద్, ఆర్.బాలకృష్ణ పాల్గొన్నారు.

ప్రధాని దృష్టికి జిందాల్ సమస్య

ఎస్.కోట: తమ సమస్యలు పరిష్కరించడంలో రాష్ట్ర ప్రభుత్వం, జిందాల్ యాజమాన్యం విఫలమైందని, దీన్ని పోస్టుకార్డుల ద్వారా ప్రధాని మోదీకి తెలియజేస్తామని నిర్వాసితులన్నారు. బుధవారం రాసిన పోస్టుకార్డులతో నిరసన తెలిపారు. ★ జిందాల్ భూముల్లో ఏర్పాటు చేస్తున్న ఎంఎస్ఎంఈ పార్కుకు తాటిపూడి నీరిచ్చేందుకు ప్రయత్నాలు చేస్తున్నారని, దీనివల్ల రైతులు నష్టపోతారని ఎమ్మెల్సీ రఘురాజు అన్నారు. బుధవారం బొడ్డవరలో మాట్లాడారు.

వారానికోసారి సమావేశాలు నిర్వహించాలి

మాట్లాడుతున్న ఎమ్మెల్యే లోకం నాగమాధవి

భోగాపురం/డెంకాడ, న్యూస్‌టుడే: జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకం అమలు, వచ్చే ఏడాది చేపట్టే కార్యాచరణ ప్రణాళికపై ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బుధవారం ఎంపీడీవోలు, ఉపాధి హామీ ఏపీవోలు, ఇతర అధికారులతో సమావేశం నిర్వహించారు. ఎమ్మెల్యే నాగమాధవి మాట్లాడుతూ ఉపాధి, గ్రామాల్లో మౌలిక సదుపాయాల కల్పనలో ఈ పథకం ప్రాముఖ్యతను వివరించారు. వచ్చే ఏడాదికి అవసరమైన పనుల గుర్తింపు, చేపట్టనున్నవి, వేతనదారుల నియామకం, వేతనాల పంపిణీ తదితరాలపై సమీక్షించారు. వారానికోసారి సమావేశాలు నిర్వహించి పురోగతి నివేదిక కార్యాలయానికి అందజేయాలని సూచించారు.

నియామకపత్రం అందజేత

వేపాడ: బొద్దాంకు చెందిన పి.ఈశ్వరరావు ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ ఏపీ ఈసీ మెంబర్‌గా, సంఘం తెలంగాణ అధ్యక్షుడు ఉప్పల శ్రీనివాసరావు, ఏపీ ఆర్య వైశ్య కార్పొరేషన్ ఛైర్మన్ డి.రాకేష్ చేతులమీదుగా విజయవాడలో నియామక పత్రం అందుకున్నారు.

అభివృద్ధికి సహకరించాలని వినతి

విజయనగరం అర్బన్: సొసైటీకి నిర్దేశించిన డిపాజిట్లు వేయిస్తామని, అభివృద్ధికి సహకరించాలని గాజులరేగ పీఏసీఎస్ సభ్యులు కోరారు. ఛైర్మన్ కె.వెంకటరావు, సభ్యులు బుధవారం డీసీసీబీలో ఛైర్మన్ కిమిడి నాగార్జునతో సమావేశమయ్యారు. ఇప్పటికే రూ.5లక్షల డిపాజిట్లు వేసేందుకు కొందరు హామీ ఇచ్చారని, చిరు వ్యాపారులు, ఎస్టీయేతర రుణాలు మంజూరు చేయాలన్నారు.

మైనర్లకు కౌన్సెలింగ్

విజయనగరం నేరవార్తా విభాగం, న్యూస్‌టుడే: వద్దని వారించినా వాహనాలు నడుపుతున్న మైనర్లకు ట్రాఫిక్ పోలీసు స్టేషన్‌లో సీఐ సూరినాయుడు కౌన్సెలింగ్ ఇచ్చారు. ప్రమాదం బారిన పడితే ఎదురయ్యే సమస్యలు వివరించారు. కొంతమంది వాహన డ్రైవింగ్ సరదాగా తీసుకుంటున్నారని, లైసెన్స్, ఇతర పత్రాలు లేకుండా నడిపితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఎస్సై భాస్కరరావు పాల్గొన్నారు.

14 నుంచి గ్రంథాలయ వారోత్సవాలు

అయ్యన్నపేట: గ్రంథాలయాల ఆవశ్యకత తెలియజేసేలా ఈ నెల 14 నుంచి వారోత్సవాలను నిర్వహించనున్నట్లు జిల్లా గ్రంథాలయ సేవా సంఘం గౌరవాధ్యక్షుడు నాలుగెస్సల రాజు చెప్పారు. సంఘ కార్యాలయంలో కార్యాచరణపై చర్చించారు. సంఘ వ్యవస్థాపకుడు

లబ్ధిదారులకు ఆటోల పంపిణీ

వేపాడ, న్యూస్‌టుడే: పీఎంఈజీపీ పథకం ద్వారా మండలంలో ముగ్గురికి మంజూరైన ఆటోలను ఎమ్మెల్యే లలితకుమారి అందజేశారు. చామలాపల్లికి చెందిన ఎం.వెంకటేష్, కొండగంగుబూడికి చెందిన కె.రమణ, చినగుడిపాలకు చెందిన ముసలినాయుడుకు రూ.3.15 లక్షల రుణానికి గానూ, రూ.1.05లక్షల రాయితీతో మంజూరైనట్లు వెలుగు ఏపీఎం సూర్యనారాయణ చెప్పారు.

అంతర వర్సిటీ పోటీలకు ఎంపిక

ఎస్.కోట: డా.వరలక్ష్మి వ్యాయామ కళాశాల విద్యార్థిని వి.యమున ఈనెల 9 నుంచి మధ్యప్రదేశ్‌లో జరిగే అంతర్ విశ్వవిద్యాలయాల జూడో పోటీలకు ఎంపికైంది. అంతర్ కళాశాలల పోటీల్లో ప్రతిభ చూపినట్లు నిర్వాహకులు తెలిపారు. బుధవారం ఆమెను యాజమాన్యం ప్రతినిధులు రాజేంద్రప్రసాద్, డా.వరలక్ష్మి, ప్రిన్సిపల్ డా.భార్గవ్‌రామ్ అభినందించారు.

రాష్ట్రస్థాయికి.. లక్కవరపుకోట: ఎల్.కోట మండలం చందులూరు జడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థి సీహెచ్.దేవేందర్ అండర్-17లో రాష్ట్రస్థాయి క్రికెట్ పోటీలకు ఎంపికైనట్లు పీడీ పి.శ్రీరాములు తెలిపారు. విజయనగరం క్రికెట్ జట్టు తరఫున పాల్గొంటాడన్నారు. హెచ్‌ఎం ఎస్.శివరామకృష్ణ, ఉపాధ్యాయులు చిన్నంనాయుడు, మహేశ్వరరావు అభినందించారు.

కనులవిందుగా.. పున్నమి వేడుక

రింగురోడ్డు పశుపతినాథేశ్వర ఆలయంలో జ్వాలా తోరణం..



జామి: శివయ్యకు జలాభిషేకం

కార్తిక పౌర్ణమి సందర్భంగా పలు ఆలయాలు బుధవారం రాత్రి దీపాలంకరణలతో వెలుగులు పంచాయి. జ్వాల తోరణం, సహస్ర దీపాలంకరణ సేవలు జరిగాయి. నగరంలోని తిరుమల తిరుపతి దేవస్థానం కల్యాణ మండపంలో వేంకటేశ్వరస్వామి ఆలయం దీపాల నడుమ కనువిందు చేసింది. భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. – న్యూస్‌టుడే, కంటోన్మెంట్, కొత్తవలస, జామి, నెలిమర్ల

కొత్తవలసలో..

గోరింటాకు పూజలో సిటీబస్టాండ్ కనకమహాలక్ష్మి

బహిరంగ ప్రకటన

నా క్లయింట్ అయిన విజయనగరం, కంటోన్మెంట్ డోర్ నెం. 1-3-9 కాపురస్తులు బ్రహ్మాదేవా సత్యన్నారాయణ గారి కుమారుడు రామకృష్ణ ఇచ్చిన భోగాట్టపై ఈ బహిరంగ ప్రకటన జారీ చేయడం అయినది.

పిల్ల వేణుగోపాలరావు, విజయలక్ష్మిల ద్వారా విజయనగరం, బూర్లిపేట, గవరవీధిలో చేరిన T.S. No. 141 & D.No. 5-13-27 కలిగిన ఆస్థిని క్రయ పురోణి ద్వారా పొంది సదరు ఆసామీలు క్రయచీటి చేయనందున విజయనగరం సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో O.S. 115/25 నెంబరు గల దావా దాఖలు చేసి సదరు దావా తేలే వరకు పై తెలిపిన ఆస్థి విషయంపై క్రయ విక్రయములు జరగకుండా I.A. 657/25 నెంబర్ గల పిటిషన్‌లో మధ్యంతర ఉత్తర్వులు పొంది యున్నారు. పై విషయములు మభ్యపరచి పిల్ల వేణుగోపాలరావు, విజయలక్ష్మి, చంద్ర మోహన్‌లు పై ఆస్థిని అమ్మజూపుటకు ప్రయత్నించుచున్నారు అని తెలియవచ్చినది.

కాబట్టి యావన్మందికి తెలియజేయునది ఏమనగా పై తెలిపిన ఆస్థి విషయంపై పిల్ల వేణుగోపాలరావు వగైరాల వలన కాని వారి ఆర్డరు పొందిన వారి ద్వారా గాని ఎట్టి క్రయ విక్రయంలు జరిపించినచో నా క్లయింట్ హక్కులకు నష్టం కలుగదని మరియు అట్టి వ్యక్తులు ఆర్థికంగా నష్టపోవుదురు అని మరియు వారికి ఎట్టి హక్కులు కలగవని తెలియజేయడం అయినది.

CH. RAMBABU
Advocate, Vizianagaram

ఇసుక తవ్వకాలపై రాజుకున్న వివాదం

సర్పంచి లక్ష్మితో వాదిస్తున్న స్థానికుడు

జామి, న్యూస్‌టుడే: జామి సమీపంలోని గోస్తనీ నదిలో ఇసుక తవ్వకాలపై బుధవారం వివాదం రాజుకుంది. స్థానికులు ఇళ్ల నిర్మాణం కోసం ఇసుక తవ్వి పోగుచేసుకున్నారు. దాన్ని రోడ్ల నిర్మాణం కోసం పంచాయతీ అధికారులు తీసుకెళ్లేందుకు ప్రయత్నించడంతో అడ్డుకున్నారు. మాజీ సర్పంచి త్రివేణి, భాజపా మండలాధ్యక్షురాలు ఆదిలక్ష్మి మద్దతు తెలిపారు. ప్రస్తుత సర్పంచి చిప్పాడ లక్ష్మి చేరుకుని అభివృద్ధి పనులకు ఇసుక అవసరమని వారితో వాదనకు దిగారు. ఇలా అయితే రోడ్లు నిర్మించేదెలాగన్నారు. కలెక్టరుకు ఫిర్యాదు చేస్తామన్నారు.

ఆదరణ-3 అమలుకు చర్యలు

మంత్రి సబితకు పుష్పగుచ్ఛం ఇస్తున్న రత్నాజీ

కొత్తవలస, న్యూస్‌టుడే: ఆదరణ-3 పథకాన్ని మరింత సమర్థంగా అమలు చేసేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టినట్లు దాసరి కార్పొరేషన్ రాష్ట్ర ఛైర్మన్ పి.వి.రత్నాజీ చెప్పారు. సూచనలు, సలహాలు, విధి విధానాల కోసం బీసీ కార్పొరేషన్ భవన్‌లో మంత్రి సబిత, కమిషనర్ సత్యనారాయణ నిర్వహించిన సమావేశంలో పాల్గొన్నారు. దాసరి కార్పొరేషన్‌కి కుల వృత్తి లేనందున వ్యాపారాలు చేసుకోవడానికి గత తెదేపా హయాంలో 90శాతం రాయితీతో రూ.30 వేలు రుణం ఇచ్చేవారని, ఆ మొత్తాన్ని పెంచాలని మంత్రిని కోరామన్నారు. దాసర్లకు 200 యూనిట్లు ఉచిత విద్యుత్తు విధానం పునరుద్ధరించాలని కోరినట్లు తెలిపారు.

శ్రద్ధాంజలి



మాకు ఆత్మీయ అనురాగాలు పంచిన నీ జ్ఞాపకాలు మా మదిలో పదిలం. మా నుండి దూరమైనందుకు చింతిస్తూ.. నీ పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని భగవంతుని ప్రార్థిస్తూ అశ్రునయనాలతో....

కోట నిఖిల్ వెంకట సత్యం
అలమండ గ్రామం, జామి మండలం, విజయనగరం జిల్లా
జననం: 31.08.2000, మరణం: 17.10.2025

V. సోమసుందరి బాయ్ (అమ్మమ్మ)
M. కళ్యాణి (పెద్దమ్మ)
M. సందీప్‌రెడ్డి (అన్నయ్య)
M. వెంకట కిషోర్‌రెడ్డి (అన్నయ్య)
తిరుపతిరావు (మేనమామ)
ప్రియ బాంధవి (అత్త), ప్రణతి (మరదలు)

స్పాట్ అడ్మిషన్లు

పారామెడికల్ కోర్సులు శిక్షణ పొందిన వెంటనే ఉద్యోగాలు, స్కాలర్‌షిప్‌తో ఉచిత శిక్షణ

1	DMLT	Lab Technician 2 Years
2	DANS	Diploma Anasthesia
3	DMST	OT Asst. Operation Theatre Technician
4	DRGA	Radiology
5	DMPHA (Male)	Health Asst. 2 Years

Original Certificates తీసుకొని తేది: 6.11.2025, 7.11.2025 ఉదయం 11.00 గం॥ ల నుండి మధ్యాహ్నం 3.00 గం॥ల లోపల రాగలరు.

గమనిక: మేనేజ్‌మెంట్ సీట్స్ సం॥ నకు 20 వేలు మాత్రమే
అర్హత: ఇంటర్ పాస్ (ANY GROUP)

లక్ష్మి స్కూల్ ఆఫ్ నర్సింగ్
RTO ఆఫీస్ దగ్గర, K.L. పురం, విజయనగరం, సెల్: 9440540314

(c) eenadu

పరుగులు తీయ్.. పతకం నీదేనోయ్!

పెదవేగి గురుకుల బాలుర పాఠశాలలో ఎస్‌జీఎఫ్ ఆధ్వర్యాన ఉమ్మడి జిల్లా జట్ల అథ్లెటిక్స్ పోటీలు అట్టహాసంగా నిర్వహించారు. సుమారు 460 మంది క్రీడాకారులు పాల్గొని ప్రతిభ కనబరిచారు. పరుగు పోటీల్లో విద్యార్థులు నువ్వానేనా అన్నట్లు తలపడ్డారు. ప్రధానోపాధ్యాయుడు ఎం.రమేశ్‌బాబు, ఎస్‌జీఎఫ్ ఉమ్మడి జిల్లా కార్యదర్శి కె.జయరాజు పర్యవేక్షించారు. - **న్యూస్‌టుడే, పెదవేగి (పెదపాడు)**

11 నుంచి ప్రభుత్వ సివిల్ సర్వీస్ ఉద్యోగుల ఆటల పోటీలు

భీమవరం పట్టణం, న్యూస్‌టుడే: ప్రభుత్వ సివిల్ సర్వీస్ ఉద్యోగులకు(మహిళలు, పురుషులు) క్రీడాంశాల్లో పోటీలు నిర్వహిస్తున్నట్లు జిల్లా క్రీడాభివృద్ధి అధికారి ఎన్.మోహనదాస్ తెలిపారు. భీమవరంలోని డీఎన్నార్ కళాశాల ఆవరణలోని గన్నాబత్తుల క్రీడా మైదానంలో ఈ నెల 11న అథ్లెటిక్స్, బ్యాడ్మింటన్, బాస్కెట్‌బాల్, క్యారమ్స్, చదరంగం, ఫుట్‌బాల్, ఖోఖో, బెస్ట్ ఫిజిక్, హాకీ, కబడ్డీ, టెన్నిస్, పవర్ లిఫ్టింగ్, వెయిట్ లిఫ్టింగ్, టేబుల్ టెన్నిస్, వాలీబాల్, రెజ్లింగ్, స్విమ్మింగ్ విభాగాల్లో పోటీలు ఉంటాయన్నారు. 12న క్రికెట్, యోగా, మ్యూజిక్, డ్యాన్స్, షార్ట్‌ప్లే పోటీలు ఉంటాయన్నారు. జిల్లా స్థాయిలో ఎంపికైన వారు ఈ నెల 19 నుంచి 22 వరకు జరిగే రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొంటారన్నారు. పోటీల్లో పాల్గొనదలచిన ఉద్యోగులు సంబంధిత ధ్రువపత్రాలు, సీఎఫ్ఎంఎస్ ఐడీతో పోటీలు జరుగు తేదీల్లో ఉదయం 9 గంటలకు హాజరవ్వాలని ఒక ప్రకటనలో తెలిపారు.

శీతగాలి... చంటోడు జాగ్రత్త

- చిన్నారులను వేధిస్తోన్న న్యుమోనియా
- చలికాలం ప్రారంభంతో పెరుగుతున్న కేసులు

భీమవరం పట్టణం, న్యూస్‌టుడే: చలి మొదలైంది.. న్యుమోనియా విజృంభిస్తోంది. అప్పుడే పుట్టిన నవజాత శిశువు నుంచి చిన్నారులు న్యుమోనియా బారిన పడుతున్నారు. రోగనిరోధక శక్తి బలహీనంగా ఉన్న పిల్లలపై ప్రభావం ఎక్కువగా ఉందని వైద్యులు చెబుతున్నారు.

పిల్లలకు వ్యాధి సోకినప్పుడు వారి ఊపిరితిత్తులు ఉబ్బి, ద్రవం, చీముతో నిండి శ్వాస తీసుకోవడం చాలా కష్టమవుతుంది. దగ్గు ఉంటుంది. 6 నెలలలోపు చిన్నారులైతే తీవ్ర ఇబ్బంది పడతారు. అయిదేళ్ల లోపు వారు ఎక్కువగా ఈ తరహా వ్యాధితో ఇబ్బందిపడతారు.

భీమవరం: చిన్నారికి చికిత్స అందిస్తున్న వైద్యుడు, సిబ్బంది

అందుబాటులో సేవలు

ఆస్తమా, ఇతర శ్వాసకోస వ్యాధుల బారిన పడిన పిల్లలకు అవసరమైన వైద్యం జిల్లాలోని ప్రభుత్వ ఆసుపత్రుల్లో అందుబాటులో ఉందని ప్రాంతీయ ఆసుపత్రుల పర్యవేక్షణ అధికారి పి.సూర్యనారాయణ తెలిపారు. అన్నిచోట్లా చిన్నపిల్లల వైద్య నిపుణులు ఉన్నారని, జిల్లా, ప్రాంతీయ ఆసుపత్రుల్లో ఇద్దరుచొప్పున అందుబాటులో ఉన్నారన్నారు. ఆక్సిజన్, యాంటీబయోటిక్స్, ఔషధాలు అందుబాటులో ఉన్నాయని, ఎలాంటి ఇబ్బంది ఉన్నా అశ్రద్ధ చేయకుండా వైద్య చికిత్స చేయించాలన్నారు.

ఇలా చేయండి

సాధారణంగా వాతావరణం ఒక సీజన్ నుంచి మరో సీజన్‌కు మారుతున్నప్పుడు శరీరం ఓ రకమైన ఒత్తిడిని ఎదుర్కొంటుంది. చలి కాలం ఆరంభంలో జలుబు, దగ్గు, ఫ్లూ, న్యుమోనియా బారిన పడేవారి సంఖ్య ఎక్కువగా ఉంటుంది. బయటకు వెళ్లినప్పుడు మాస్కులు ధరించాలి. తరచూ చేతులు శుభ్రం చేసుకోవాలి.

పరిశీలిస్తే..

జిల్లాలో ఆసుపత్రులు	సంఖ్య	ఓపీ	న్యుమోనియా, ఇతర వ్యాధులతో రోజూ ఇబ్బంది పడేవారు
సామాజిక ఆరోగ్య కేంద్రాలు	3	35-40	12
ప్రాంతీయ	4	130-145	38-44
జిల్లా ఆసుపత్రి	1	55-63	18-24

ఎంచుకో.. నేర్చుకో

- మనమిత్రలో 9 రకాల మెప్మా సేవలు
- మహిళలకు ప్రజ్ఞ ద్వారా ఉచిత శిక్షణ

ఈనాడు డిజిటల్, భీమవరం, తణుకు, న్యూస్‌టుడే: మహిళా సంఘాల్లో జరుగుతున్న మోసాలకు అడ్డుకట్ట వేసేందుకు ప్రభుత్వం ఎన్నో చర్యలు చేపడుతోంది. ఆయా సేవలన్నీ ఇప్పటికే యాప్‌ల రూపంలోకి తేవడంతో పాటు పట్టణ స్వయం సహాయ సంఘ సభ్యులకు మెప్మా ద్వారా అందే తొమ్మిది రకాల సేవలను మనమిత్ర యాప్‌లోనూ అందుబాటులోకి తెచ్చింది. ఫలితంగా సభ్యులకు కచ్చిత సమాచారం తెలుస్తోంది.

మహిళా సంఘంలో తీసుకున్న అప్పును సభ్యులు చెల్లిస్తున్నా కొందరు పక్కదారి పట్టిస్తున్నారు. బ్యాంకులు నోటీసులిస్తేనో, ఎవరైనా చెబితేనో కాని తెలియడం లేదు. కట్టినదానికి లెక్కాపత్రాలు లేక సభ్యులు ఇబ్బందులు పడుతున్నారు. ఇకపై ఆ సమస్యలు తీరనున్నాయి. తమ పొదుపు సంఘానికి సంబంధించిన సమాచారాన్ని ఎప్పుడు కావాలంటే అప్పుడు తెలుసుకునేలా ప్రభుత్వం చర్యలు చేపట్టింది. తీసుకున్న రుణం, చెల్లింపులు, పొదుపు, అప్పు, సంఘానికి సంబంధించిన ఆడిట్ నివేదిక తెలుసుకోవచ్చు. అవసరమైతే వాటిని పీడీఎఫ్ ద్వారా డౌన్‌లోడ్ చేసుకొనే అవకాశం కల్పించారు.

12 రకాల కోర్సులు

మహిళలకు డిజిటల్, వ్యక్తిగత సామర్థ్యాలను పెంపొందించేలా ప్రజ్ఞ వర్చువల్ ట్రైనింగ్ ద్వారా 12 రకాల కోర్సులను ఉచితంగా అందుబాటులోకి తెచ్చింది. జిల్లాలో 77వేల మంది శిక్షణ తీసుకునేలా ప్రభుత్వం లక్ష్యం నిర్దేశించింది.. తమ అభిరుచులకు అనుగుణంగా ఇంటి దగ్గరే ఉండి నేర్చుకునేలా కోర్సుల వీడియోలను అందుబాటులో ఉంచారు. తెలుగు, ఆంగ్ల మాధ్యమాల్లో అంతర్జాలం వినియోగం, టైపింగ్, సైబర్ నేరాలు, ఇతరత్రా కోర్సులున్నాయి. ఒకటి పూర్తయిన తర్వాత వచ్చిన మార్కులతో ధ్రువపత్రం కూడా పొందొచ్చు.

మెప్మా గ్రూపులు 9,518
సభ్యులు 95 వేలు
నమోదు చేసుకున్న వారు 12 వేలు

ఇలా తెలుసుకోవచ్చు

95523 00009 నంబరుకు హాయ్ అని పంపితే మనమిత్ర అందించే సేవలు వస్తాయి. వాటిలో మెప్మా సేవలు ఎంపిక చేసుకోవాలి. తర్వాత మెప్మా ద్వారా అమలవుతున్న తొమ్మిది అంశాలను చూపుతుంది. ఏ అంశం కావాలో ఎంపిక చేసుకోవాలి. చరవాణి సంఖ్య నమోదు చేసి నిర్ధారణ చేయాలి. తర్వాత ఎంచుకున్న సేవల ప్రకారం సందేశం వస్తుంది.

- మనమిత్ర సేవలపై, ప్రజ్ఞ కోర్సులపై మెప్మా ఆధ్వర్యంలో ఇప్పటికే సభ్యులకు అవగాహన కల్పిస్తున్నామని పీడీ హెప్సిబా తెలిపారు.

శివోహం.. జ్యోతి స్వరూపం!

స్వామి సన్నిధిలో అఖండ జ్యోతి

ఆచంట, న్యూస్‌టుడే: కార్తిక పౌర్ణమి సందర్భంగా ఆచంట ఉమా రామలింగేశ్వరస్వామి ఆలయ ప్రాంగణంలో బుధవారం రాత్రి అఖండ జ్యోతి వెలిగించారు. ఈ సమయంలో శివనామ స్మరణతో ఆచంటేశ్వర క్షేత్రం మారుమోగింది. దేశంలో అరుణాచలం, శ్రీశైలం క్షేత్రాల తరువాత ఆచంటలో మాత్రమే కృత్తిక నక్షత్ర హోమ సహిత అఖండ జ్యోతిని ఏటా కార్తిక పౌర్ణమి రోజుల వెలిగిస్తారు. ఇది మకర సంక్రాంతి వరకు శోభాయమానంగా వెలుగుతూనే ఉంటుంది. భక్తులు మూడు మాసాల పాటు ఈ జ్యోతిని దర్శించుకుని ఆవు నెయ్యి సమర్పిస్తారు. దాదాపు 150 ఏళ్ల నుంచి ఈ ఆనవాయితీ కొనసాగుతోందని పండితులు చెబుతున్నారు.

జ్వాలాతోరణం.. పాపహరణం

ద్వారకాతిరుమల : ద్వారకాతిరుమల క్షేత్రపాలకుడు భ్రమరాంబమల్లేశ్వర స్వామి ఆలయంలో జ్వాలా తోరణ మహోత్సవం బుధవారం రాత్రి నేత్రపర్వంగా సాగింది.

ఇదిగో జాతీయహారం

- భూసమస్యల పరిష్కారంతో రహదారుల పనులకు మార్గం

ఈనాడు-ఏలూరు: జిల్లా మీదుగా వెళ్లనున్న పలు జాతీయ రహదారుల నిర్మాణానికి మార్గం సుగమవుతోంది. ఇప్పటికే అవసరమైన భూములు గుర్తించి సేకరించినా కొన్ని సర్వే నంబర్లలో భూ వివాదాలు తలెత్తాయి. దీంతో ఆయా ప్రాంతాల్లో పనులు నిలిచిపోయాయి. కుటుంబ వివాదాలతో కొందరి నుంచి భూములను సేకరించలేకపోయారు.. కొందరేమో ప్రతిపాదిత పరిహారం కన్నా ఎక్కువ చెల్లించాలని కోర్టుల్లో కేసులు వేశారు. ఇవన్నీ ప్రస్తుతం పరిష్కారమయ్యాయి. ఒకటి రెండు చోట్ల మాత్రమే చిన్న చిన్న వివాదాలు ఉన్నాయి. వాటిని సాధ్యమైనంత త్వరగా పరిష్కరించి ఈఏడాది చివరికల్లా జిల్లాలో రహదారుల నిర్మాణ పనులను పూర్తి చేయాలని ఎన్‌హెచ్ అధికారులకు లక్ష్యాన్ని నిర్దేశించారు. ప్రారంభం కాని చోట్ల వెంటనే మొదలు పెట్టాలని సూచించారు.

ఎన్‌హెచ్ 216 హెచ్ > పెడన-లక్ష్మీపురం

మండలం : నూజివీడు
ఎన్ని గ్రామాల మీదుగా 9

దీని నిర్మాణానికి 397.48 ఎకరాలు అవసరం. భూమిని గుర్తించి ఎన్‌హెచ్ అధికారులకు 3ఎ ప్రతిపాదనలు పంపారు. దాన్ని అనుసరించి గెజిట్ నోటిఫికేషన్ జారీ చేయాలి.

అమరావతి ఓఆర్ఆర్

ఆరిగిపల్లి 11

1375.79 ఎకరాల భూమి అవసరం. ఇప్పటికే 3ఎ ప్రతిపాదనలు అమరావతిలోని ఎన్‌హెచ్ అధికారులకు పంపారు.

ఎన్‌హెచ్ 165 > పామర్రు-ఆకివీడు

కైకలూరు, ముదినేపల్లి, మండవల్లి 21

198.2 ఎకరాల భూమి సేకరించి ఎన్‌హెచ్ అధికారులకు అప్పగించారు. రహదారి పనులు పురోగతిలో ఉన్నాయి. కైకలూరు వద్ద ఆర్వోబీ ఒకటి పెండింగ్‌లో ఉంది. దీనిపై కోర్టు వివాదం ఉంది. గత నెల 17న కౌంటర్ దాఖలు చేశారు. దీన్ని పూర్తి చేయించి పనులు సాధ్యమైనంత త్వరగా పూర్తి చేయాలని ఎన్‌హెచ్ అధికారులను ఆదేశించారు.

ఎన్‌హెచ్ 365 బీజీ > ఖమ్మం-దేవరపల్లి గ్రీన్‌ఫీల్డ్ హైవే

చింతలపూడి, టి.నరసాపురం, జంగారెడ్డిగూడెం, కొయ్యలగూడెం 27

రహదారి నిర్మాణానికి 1151.66 ఎకరాలు అవసరం కాగా భూసేకరణ చేసి ఎన్‌హెచ్ అధికారులకు అప్పగించారు. గుత్తేదారు పనులు చేస్తున్నారు. అవి తుది దశలో ఉన్నాయి. అయితే దీని పరిధిలో కొందరు రైతులకు పరిహారం చెల్లింపు విషయంలో సమస్యలు రావటంతో వాటిని పరిష్కరించారు. కోర్టు వివాదాలు పరిష్కారమయ్యాయి. ఈఏడాది డిసెంబరు నాటికి పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు.

ఎన్‌హెచ్ 365 బీబీ > జీలుగుమిల్లి-పట్టిసీమ

జీలుగుమిల్లి, బుట్టాయగూడెం, పోలవరం 12

214.17 ఎకరాలు అవసరం. దీనిలో 42.35 హెక్టార్లు పట్టా భూమి కాగా మిగిలింది 1 ఆఫ్ 70 భూములు. వారికి ఇంకా నష్టపరిహారం చెల్లించాల్సి ఉంది. పరిహారం చెల్లించగానే భూములను ఎన్‌హెచ్ అధికారులకు స్వాధీనం చేయాలని నిర్ణయం తీసుకున్నారు.

పిట్టా... నిను చూసేదెట్టా..

పక్షుల కేంద్రానికి దారేదీ?

ఆటపాక(కైకలూరు), న్యూస్‌టుడే: మొంథా తుపాను ప్రభావం ఆటపాక పక్షుల కేంద్రంపై తీవ్ర ప్రభావం చూపింది. ఈ కేంద్రానికి చేరుకునేందుకు భారీ చెరువు గట్టునే ఎర్రమట్టితో శాశ్వత రోడ్డు మార్గం ఏర్పాటు చేశారు. బోటు షికారు, పక్షుల మ్యూజియానికి వెళ్లేందుకు ఇదే ప్రధాన మార్గం. తుపాను ఈదురు గాలులకు ఏర్పడిన అలలు ఈ రోడ్డును ధ్వంసం చేశాయి. సుమారు అర కిలోమీటరు పొడవు ఉంటే ఈ రోడ్డు ఎక్కడికక్కడ అంచులు విరిగి చెరువులో పడిపోయాయి. దీని చెంతన ఏమాత్రం అజాగ్రత్తగా నడిచినా సందర్శకులు చెరువులో పడిపోయే దుస్థితి నెలకొంది. అటవీశాఖ డీఆర్వో రంజిత్ కుమార్‌ను సంప్రదించగా.. రోడ్డు మరమ్మతుల కోసం ఉన్నతాధికారులకు నివేదించామని, అనుకూల పరిస్థితి రాగానే బోటు షికారు ప్రారంభిస్తామన్నారు.

పీఎం స్వనిధి దరఖాస్తుల స్వీకరణ

భీమవరం పట్టణం, న్యూస్‌టుడే: వీధి విక్రయదారులకు రుణాలు మంజూరు చేసేందుకు దరఖాస్తులను ఈ నెల 3 నుంచి డిసెంబరు 2 వరకు స్వీకరిస్తామని మెప్మా తాత్కాలిక పీడీ జి.హెప్సిబా తెలిపారు. స్వనిధి సంకల్ప అభియాన్ కార్యక్రమ వివరాలను ఆయా పట్టణాల్లో నిర్ణయించిన తేదీల్లో ఇకపై నిర్వహించాలని మిషన్ డైరెక్టర్ ఆదేశాలిచ్చారని బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.

సోమేశ్వరా.. పాహిమాం

పంచారామక్షేత్రం భీమవరం సోమేశ్వర జనార్దనస్వామి ఆలయం బుధవారం భక్తులతో కిటకిటలాడింది. తెల్లవారుజాము నుంచి స్వామికి అభిషేకాలు నిర్వహించారు. రాత్రి స్వామిని జీడిపప్పు, డ్రై ఫ్రూట్స్‌తో అలంకరించారు.
- **న్యూస్‌టుడే, భీమవరం ఆధ్యాత్మికం**

సొమ్ములొస్తే గమ్మున ఖాళీ

- టిడ్కో ఇళ్లు అప్పగించకున్నా వాయిదాలు కట్టాలట
- ఖాతాలను ఖాళీ చేస్తున్న బ్యాంకులు

ఈనాడు డిజిటల్, భీమవరం, తణుకు, పాలకొల్లు మార్కెట్, న్యూస్‌టుడే: గత వైకాపా ప్రభుత్వ నిర్లక్ష్యం టిడ్కో లబ్ధిదారులకు శాపంగా మారింది. మొన్నటి వరకు ఉన్న ఇంటికి అద్దె కట్టలేక, చేసిన అప్పులకు వడ్డీ చెల్లించలేక, బ్యాంకు అధికారుల నుంచి కిస్తీలు కట్టాలంటూ వచ్చే ఒత్తిడితో సతమతమైన లబ్ధిదారులను తాజాగా మరో సమస్య వేధిస్తోంది. ప్రభుత్వ, ఇతర సొమ్ములు బ్యాంకు ఖాతాలో పడితే వాటిని రుణాలుగా జమ చేసుకోవడంతో ఏం చేయాలో పాలుపోని పరిస్థితి నెలకొంది.

పాలకొల్లు టిడ్కో గృహాల్లో ఒక ఫ్లాట్ మంజూరు చేశారు. తాళం ఇవ్వకుండానే బ్యాంకు రుణం పేరుతో వాయిదాలు కట్టమంటున్నారు. నా బ్యాంకు ఖాతాలో పడిన గ్యాస్ రాయితీ.. ఇతరత్రా డబ్బులు రూ.40 వేల వరకు జమ చేసుకున్నారు. తల్లికి వందనం సొమ్ములు అయితే వాటిలో సగమే ఇచ్చారు. - గొట్టుపల్లి నాగలక్ష్మి, 13వ వార్డు

భీమవరంలో ఇల్లు వచ్చిందన్నారు. అది ఎక్కడో తెలియదు. రుణం మంజూరైందని చెప్పారు. అది ఎంత వచ్చిందో తెలియదు. ఇప్పుడేమో బ్యాంకు ఖాతాలో దాచుకున్న సొమ్ములను జమ చేసుకుంటున్నారు. - గుడాల చిన్ని, నాలుగో వార్డు

గతంలో తెదేపా చేపట్టిన టిడ్కో గృహాల నిర్మాణాలు సాఫీగా జరుగుతుండగా 2019లో ప్రభుత్వం మారడంతో నిలిచిపోయాయి. వైకాపా ప్రభుత్వం వాటివైపు కన్నెత్తి కూడా చూడలేదు. నిబంధనల మేరకు 16 నెలలకే పూర్తిచేసి అప్పగించాల్సి ఉండగా.. పూర్తి కాకుండానే అధికారులు కొన్ని నిర్మాణాలు పూర్తయినట్లు బ్యాంకులకు సమాచారం ఇవ్వడంతో రుణాలు (లోన్లు) చెల్లించాలని లబ్ధిదారులపై ఒత్తిడి పెంచారు. గడువు మించిపోవడంతో వారి ఖాతాల్లో సొమ్మును బ్యాంకు వారు జమ చేసుకుంటున్నారు.

మున్సిపాలిటీ	ఇళ్ల కేటాయింపు	అప్పగించినవి
భీమవరం	8,352	1,984
తణుకు	912	0
తాడేపల్లిగూడెం	5,376	3,232
పాలకొల్లు	6,432	2,592

తెలియకపోవడంతో...

వృద్ధులకు, నిరక్షరాస్యులకు బ్యాంకు ఖాతాపై అవగాహన ఉండదు. ఉపాధి నిమిత్తం ఇతర ప్రాంతాలకు వెళ్లిన కుటుంబ పెద్ద, పిల్లలు వారు తల్లిదండ్రులకు, భార్య ఖాతాలో సొమ్ములు వేస్తే వాటిని రుణాలుగా జమ చేసుకోవడంతో స్థానికంగా ఇబ్బందులు పడుతున్నారు. స్వయం సహాయక రుణాలు మంజూరై ఖాతాలో పడిన వెంటనే ఖాళీ అవుతున్నాయి.

చెరువే.. రోడ్డుపైకొచ్చిందా!

ఆకివీడు రైల్వే స్టేషన్‌కు వెళ్లేందుకు సిద్దాపురం మార్గంలోని రైల్వే గేటు పక్కనుంచి ఉన్న రహదారి ఇది. స్టేషన్ దగ్గరగా ఉంటుందని కాలినడక వెళ్లే ప్రయాణికులు, ద్విచక్రవాహన చోదకులు ఇటుగానే ఎక్కువ రాకపోకలు సాగిస్తుంటారు. అయితే పలు చోట్ల భారీ గోతులు ఏర్పడ్డాయి. వాటిలో వర్షపు నీరు చేరి చెరువులను తలపిస్తున్నాయి. నీరు బయటకు వెళ్లే మార్గం లేకపోవడంతో రోజుల తరబడి నిల్వ ఉండి రోడ్డు పూర్తిగా ధ్వంసమైంది. నిత్యం స్టేషన్‌కు వెళ్లే ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. - న్యూస్‌టుడే, ఆకివీడు

నాలుగో వంతు.. ఈ-కేవైసీకి దూరం!

నమోదైన ఉపాధి శ్రామికులు 75 శాతమే

పెనుమంట్ర, న్యూస్‌టుడే: ఉపాధిహామీ పథకంలో పారదర్శకతను పెంచే దిశగా చేపట్టిన శ్రామికుల ఈ-కేవైసీ ప్రక్రియ శత శాతానికి దరి చేరలేదు. జిల్లాలో ఇప్పటికీ 66,359 మంది శ్రామికులు ఈ-కేవైసీ చేయించుకోలేదు. 20 మండలాల్లో మొత్తం 2,62,02 మంది శ్రామికులు ఉండగా 1,95,848 మంది (75.32 శాతం) ఈ-కేవైసీ చేయించుకున్నారు. దీనికి ప్రభుత్వం ఇచ్చిన గడువు గత నెల 26వ తేదీతో ముగిసింది. గతంలో జాబ్ కార్డులు పొందిన వారి ఇళ్లకు సిబ్బంది వెళ్లినా వారు అందుబాటులో లేకపోవడం, ఆధార్ అనుసంధానం, ఇతర సాంకేతిక సమస్యలే దీనికి కారణమని అధికారులు చెబుతున్నారు. ఉపాధి హామీ పథకంలో పని చేసిన వారికి వేతనాలు బ్యాంకు ఖాతాకు జమకావాలంటే ఈ-కేవైసీ తప్పనిసరి.

- జిల్లాలో అత్యధికంగా ఆచంట మండలంలో 11,630 మందికి (86.26 శాతం) ఈ-కేవైసీ పూర్తయింది. రెండు, మూడు స్థానాల్లో అత్తిలి (81.68), పాలకోడేరు(81,66) మండలాలు ఉన్నాయి. భీమవరం మండలం 8,976 మంది (60.16 శాతం)తో చివరి స్థానంలో నిలిచింది.

'వాసవీ పెనుగొండ' పేరుపై అభిప్రాయ సేకరణ

మాట్లాడుతున్న ఎమ్మెల్యే పితాని

పెనుగొండ, న్యూస్‌టుడే: పెనుగొండ పంచాయతీ పేరును 'వాసవీ పెనుగొండ'గా మార్పు చేయాలని ప్రభుత్వం నిర్ణయించిందని.. ఈ అంశంపై ప్రజలు, వివిధ పార్టీలు, సంస్థల ప్రతినిధులు అభిప్రాయాలు తెలుసుకుని ముఖ్యమంత్రి చంద్రబాబు దృష్టికి తీసుకువెళ్తామని ఆచంట ఎమ్మెల్యే పితాని సత్యనారాయణ తెలిపారు. ఈ అంశంపై బుధవారం ఎన్ఆర్‌కే విల్లాలో నిర్వహించిన అఖిలపక్ష సమావేశంలో ఆయన మాట్లాడారు. వివాదాలకు తావులేకుండా అభిప్రాయాలు వెల్లడించాలని కోరారు. దీనిపై తెదేపా, జనసేన, భాజపా, సీపీఎం నాయకులతో పాటు పెనుగొండకు చెందిన ప్రముఖులు భిన్నాభిప్రాయాలు వ్యక్తం చేశారు. సీపీఎం మండల కార్యదర్శి షేక్ పాదుషా మాట్లాడుతూ పార్టీ నాయకులతో చర్చించి రెండు రోజుల్లో తమ అభిప్రాయం వెల్లడిస్తామన్నారు. తెదేపా, భాజపా నాయకులు మాట్లాడుతూ ప్రభుత్వం, ఎమ్మెల్యే పితాని సత్యనారాయణ నిర్ణయానికి కట్టుబడి ఉంటామన్నారు. పలువురు 'వాసవీ పెనుగొండ' పేరుపై సానుకూలత వ్యక్తం చేయగా మరికొందరు 'నగరేశ్వరపురం' అనే పేరును సూచించారు. సర్పంచి నక్కా శ్యామలా సోని, ఎస్వీకేపీ విద్యాసంస్థల సెక్రటరీ, కరస్పాండెంట్ కలిదిండి రామచంద్రరాజు, తెదేపా, భాజపా, జనసేన మండల అధ్యక్షులు గుత్తుల లోకేశ్, దొడ్డిపట్ల నాగూర్, కొండవీటి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

కళాకారుల పురిటి గడ్డ పాలకొల్లు

సంస్థ సభ్యులతో మంత్రి నిమ్మల

పాలకొల్లు సాంస్కృతికం, న్యూస్‌టుడే: కళాకారుల పురిటి గడ్డగా గుర్తింపు పొందిన పాలకొల్లులో చలన చిత్ర శిక్షణ సంస్థను అందుబాటులోకి తీసుకురావడం పట్టణ ఖ్యాతి మరింత పెరుగుతుందని రాష్ట్ర జల వనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు అన్నారు. పాలకొల్లు పూలపల్లి బైపాస్ రోడ్డులో 'అల్లూరి సీతారామరాజు జాతీయ చలన చిత్ర సంస్థ' ప్రారంభోత్సవం బుధవారం ఘనంగా జరిగింది. మంత్రి నిమ్మలతో పాటు రాజ్యసభ సభ్యుడు పాకా సత్యనారాయణ, సంస్థ గౌరవ సలహాదారుడు, మాజీ ఎంపీ చేగొండి వెంకట హరిరామజోగయ్య, మాజీ ఎమ్మెల్సీ అంగర రామమోహన్ తదితరులు ఈ వేడుకలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిమ్మల మాట్లాడుతూ పాలకొల్లుకు చెందిన ఎంతో మంది కళాకారులు సినీ రంగంలో రాణించారన్నారు. ఎంపీ పాకా సత్యనారాయణ మాట్లాడుతూ సినీ రంగంపై ఆసక్తి ఉన్నవారు శిక్షణ పొందేందుకు ఈ కేంద్రం దోహదపడుతుందన్నారు. మాజీ ఎంపీ చేగొండి మాట్లాడుతూ ఔత్సాహిక కళాకారులకు ఇది చక్కటి వేదికగా నిలుస్తుందన్నారు. సంస్థ అధ్యక్షుడు ముత్యాల శ్రీనివాస్ మాట్లాడుతూ వచ్చే జనవరి నుంచి ఈ కేంద్రంలో శిక్షణ కార్యక్రమాలు ప్రారంభమవుతాయన్నారు. సినీ దర్శకుడు రాజా వన్నెంరెడ్డి, నటుడు సారిక రామచంద్రరావు, గౌరవాధ్యక్షుడు గొట్టుముక్కల గాంధీభగవాన్‌రాజు, కేసీపీఎస్ వర్మ, ఉన్నమట్ల కబర్ధి, రామభద్రరాజు, విటాకుల రమణ, అల్లూరి పద్మ తదితరులు పాల్గొన్నారు.

(c) eenadu

శక్తి సమేతం.. దుర్గా లక్ష్మణేశ్వరం

ఆలయ ప్రాంగణం

నరసాపురం, గ్రామీణ, న్యూస్‌టుడే: నరసాపురం మండలం లక్ష్మణేశ్వరం శక్తి సమేత శైవక్షేత్రంగా గుర్తింపు పొందింది. ఇక్కడ కొలువైన దుర్గా లక్ష్మణేశ్వర స్వామిని కార్తిక మాసంలో వేలాది మంది భక్తులు దర్శించుకుని అభిషేకాలు చేయించుకుంటారు. మహా శివరాత్రి రోజున ఇక్కడ నిర్వహించే రథోత్సవాన్ని తిలకించేందుకు ఉభయ తెలుగు రాష్ట్రాల్లో పలు ప్రాంతాల నుంచి భక్తులు వస్తారు.

లక్ష్మణుడు ప్రతిష్ఠించిన శివలింగం.. స్థల పురాణం ప్రకారం.. త్రేతాయుగంలో రావణబ్రహ్మ సంహారం అనంతరం రామ లక్ష్మణులు బ్రహ్మహత్యా పాతకం నుంచి విముక్తులయ్యేందుకు వశిష్ఠ మహర్షి సూచనలతో ముంజేతికి కంకణాలు ధరించి దేశ సంచారం చేశారు. లక్ష్మణుడి చేతి కంకణం ఈ ప్రాంతంలో జారి పడింది. దీంతో లక్ష్మణుడు సమీపాన ఉన్న వశిష్ఠ గోదావరిలో పుణ్యస్నానం ఆచరించి శక్తి సమేత శివలింగం ప్రతిష్ఠించారు. ఇక్కడ స్వామిని దుర్గా లక్ష్మణేశ్వర స్వామిగా పూజిస్తున్నారు. కాలక్రమంలో ఈ గ్రామం పేరు లక్ష్మణేశ్వరంగా వాడుకలోకి వచ్చింది.

కార్తికం.. దర్శనీయం

దోషాల నివారణ.. లక్ష్మణేశ్వర స్వామిని దర్శించుకుంటే ఏలిన నాటి శని, ఇతర గ్రహదోషాలు తొలగిపోయి శుభాలు చేకూరతాయని భక్తుల నమ్మకం. అందుకే ఒక పర్యాయం స్వామిని దర్శించుకున్న వారు తమ సమస్యలు తొలగిన తరువాత మరోసారి క్షేత్రానికి వచ్చి మొక్కులు తీర్చుకుంటారు. ఈ ఆలయంలో నిత్యం త్రికాల పూజలు జరుగుతాయి. స్వామిని వేకువజాము నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు, మధ్యాహ్నం 3 నుంచి రాత్రి 8 గంటల వరకు దర్శించుకోవచ్చు.

ఇలా చేరుకోవచ్చు.. నరసాపురం పట్టణానికి సుమారు ఐదు కిలోమీటర్ల దూరంలో ఉన్న ఈ క్షేత్రానికి ఆర్టీసీ బస్సులు, ప్రయివేటు వాహనాలు, ఆటోల్లో చేరుకోవచ్చు.

ఎంపికైన బాలికలతో నిర్వాహకులు

కబడ్డీ జిల్లా జట్ల ఎంపిక

తణుకు, న్యూస్‌టుడే: జిల్లా సబ్ జూనియర్ బాలుర, బాలికల కబడ్డీ జట్ల ఎంపికలు బుధవారం తణుకులో నిర్వహించినట్లు జిల్లా కబడ్డీ అసోసియేషన్ కార్యదర్శి యలమరెడ్డి శ్రీకాంత్ తెలిపారు. ఈ సందర్భంగా జిల్లాలోని వివిధ ప్రాంతాలకు చెందిన 200 మందికి పైగా క్రీడాకారులు పాల్గొనగా 12 మంది బాలురు, 12 మంది బాలికలతో జిల్లా జట్లను ఎంపిక చేశామన్నారు. వీరంతా ఈ నెల 7 నుంచి 10వ తేదీ వరకు కర్నూలులో నిర్వహించే రాష్ట్ర స్థాయి సబ్ జూనియర్ కబడ్డీ పోటీల్లో పాల్గొంటారని వివరించారు. ఈ పోటీలను సీనియర్ కబడ్డీ ప్లేయర్ పి.శ్రీను, జి.శ్రీకాంత్, అభిలాష్, సన్నీ, సాగర్ పర్యవేక్షించారు. కూటమి నాయకులు పాల్గొన్నారు..

8 నుంచి జాతీయ స్థాయి టెన్నిస్ టోర్నీ

కరపత్రాలు ఆవిష్కరిస్తున్న గాంధీ భగవాన్‌రాజు, సభ్యులు

పాలకొల్లు, న్యూస్‌టుడే: పాలకొల్లు కాస్మో స్పోర్ట్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఈ నెల 8 నుంచి జాతీయ స్థాయి సీనియర్ ర్యాంకింగ్ టెన్నిస్ టోర్నమెంట్‌ను నిర్వహిస్తున్నట్లు ఆ క్లబ్ అధ్యక్షుడు గొట్టుముక్కల గాంధీభగవాన్‌రాజు తెలిపారు. పాలకొల్లులో బుధవారం నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన ఈ వివరాలు వెల్లడించారు. జాతీయ స్థాయి పోటీల్లో రాణించిన పలు రాష్ట్రాల క్రీడాకారులు 200 మంది వరకు ఈ టోర్నీలో పాల్గొంటారని తెలిపారు. క్లబ్ వ్యవస్థాపక అధ్యక్షుడు బుద్ధావతారం రాజు పేరిట ఈ పోటీలు జరుగుతాయన్నారు. పాలకొల్లు కాస్మో క్లబ్‌తో పాటు స్థానిక టౌన్ హాలు, నరసాపురం ఆఫీసర్స్ క్లబ్ ప్రాంగణాల్లో వివిధ విభాగాల పోటీలను నిర్వహిస్తామన్నారు. అనంతరం పోటీలకు సంబంధించిన కరపత్రాలను క్లబ్ సభ్యులతో కలిసి ఆవిష్కరించారు.

గెలుస్తాం.. నిలుస్తాం..

రగ్బీలో రాష్ట్రస్థాయి పోటీలకు విద్యార్థినులు

క్రీడాకారుల శక్తి సామర్థ్యాలపై జరిగేదే రగ్బీ క్రీడ. జంగారెడ్డిగూడెంలో ఈ నెల 4న జరిగిన స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ జిల్లా స్థాయి రగ్బీ పోటీల్లో విద్యార్థినులు రాణించి రాష్ట్రస్థాయికి ఎంపికయ్యారు. ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా వ్యాప్తంగా అండర్ 14, 17 విభాగాలలో బాలబాలికలు 48 మంది ఎంపికయ్యారు. వీరంతా ఈ నెల 7 నుంచి 9 వరకు గన్నవరంలో జరగనున్న రాష్ట్ర పోటీల్లో ఆడనున్నారు. ఈ పోటీల్లో ప్రతిభ చూపడమే తమ ప్రధాన లక్ష్యంగా వీరంతా చెబుతున్నారు. రగ్బీలో ఎంపికైన క్రీడాకారిణులు కొందరి ఆకాంక్షలు ఇలా ఉన్నాయి.

- న్యూస్‌టుడే, జంగారెడ్డిగూడెం

తొలి ప్రయత్నంలోనే..

నాకు గతంలో రగ్బీ ఆట అంతగా తెలియదు. ఈ ఏడాది ప్రారంభం నుంచి మా పీడీలు ఇందులో శిక్షణ ఇచ్చారు. కేవలం కొద్ది నెలల సాధనతో, తొలి ప్రయత్నంలోనే నేను జిల్లాస్థాయి పోటీల్లో రాణించడంతోపాటు అండర్ 17 విభాగంలో రాష్ట్రస్థాయికి ఎంపికయ్యా. నన్ను మా అమ్మ లక్ష్మి కష్టపడి చదివిస్తున్నారు. బాగా చదువుతూ ఆటల్లో రాణించి మంచి ఉద్యోగం సాధిస్తా. - జంపెల్లి నందు

గుర్తింపు తెచ్చుకుంటా..

రగ్బీ ఆట చాలా ఆసక్తిగా ఉంటుంది. శారీరక దారుఢ్యంతోపాటు నేర్పు అవసరం. ఈ క్రీడలో రాష్ట్రస్థాయికి ఎంపికవ్వడం ఆనందంగా ఉంది. ఈ క్రీడలో జాతీయ స్థాయిలో ప్రతిభ చూపి గుర్తింపు తెచ్చుకుంటా. - బిట్రా లక్ష్మి

కబడ్డీలోనూ ప్రవేశం..

కబడ్డీలోను నేను జిల్లా స్థాయి వరకు ఆడా. రగ్బీలో మంచి సాధన చేయడం వల్ల జిల్లా స్థాయిలో ప్రతిభ చూపగలిగా. గన్నవరంలో జరిగే రాష్ట్రస్థాయి పోటీలకు అండర్ 14 విభాగంలో ఎంపికవడం చాలా సంతోషంగా ఉంది. ఇక్కడ కూడా బాగా ఆడి గుర్తింపు తెచ్చుకుంటా. గెలుస్తామన్న నమ్మకం ఉంది. - వి.దివ్య

పాఠశాలకు గుర్తింపు తెస్తా..

రగ్బీలో జాతీయ క్రీడాకారిణి కావడమే నా లక్ష్యం. ఖోఖో, అథ్లెటిక్స్‌లో పోటీల్లోనూ పతకాలు వచ్చాయి. రాష్ట్ర పోటీల్లోనూ ప్రతిభ చూపి పాఠశాలకు మంచి గుర్తింపు తెస్తా. జడ్పీ ఉన్నత పాఠశాలలో 8వ తరగతి చదువుతున్నా. - మడకం మైత్రి

ఎంపీ పాకా సత్యనారాయణకు వినతిపత్రం ఇస్తున్న పీఆర్టీయూ ప్రతినిధులు

టెట్ నుంచి మినహాయించండి

భీమవరం పట్టణం, న్యూస్‌టుడే: టెట్ నుంచి ఉపాధ్యాయులను మినహాయించాలని పీఆర్టీయూ జిల్లా ప్రతినిధులు కోరారు. ఈ మేరకు రాజ్యసభ సభ్యుడు పాకా వెంకట సత్యనారాయణను భీమవరంలో బుధవారం కలిసి వినతిపత్రం ఇచ్చారు. 2010కి ముందు నియమితులైన వారిని టెట్ నుంచి మినహాయించేలా రాజ్యసభలో గళం వినిపించాలని కోరారు. ఎం.వి.సత్యనారాయణ, చలం, శ్రీనివాస్, కుమార్, జె.శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

వందేళ్ల పండగ.. ప్రపంచ రికార్డుకు ఏర్పాట్లు

భీమవరం పట్టణం, న్యూస్‌టుడే: హాకీ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఇండియన్ హాకీ వందేళ్ల పండగను ఈ నెల 7న దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా భీమవరంలో రెండు మ్యాచ్‌లు నిర్వహిస్తున్నారు. ఇలా దేశ వ్యాప్తంగా ఒకరోజు 1000 మ్యాచ్‌లు ఆడి ప్రపంచ రికార్డు స్థాపించాలనే పట్టుదలతో క్రీడాకారులు ఉన్నారు. ఇందుకు జిల్లా హాకీ అసోసియేషన్ ఆధ్వర్యంలో సన్నాహక ఏర్పాట్లు చేపట్టామని అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు ఆనందరాజు, కార్యదర్శి భరత్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.

నేడు కౌశలం మాక్ టెస్ట్

భీమవరం వన్‌టౌన్, న్యూస్‌టుడే: కౌశలం మాక్ టెస్ట్‌కు జిల్లాలోని అన్ని సచివాలయాల్లో వెబ్ కెమెరాల ఏర్పాటును పూర్తి చేసినట్లు కలెక్టర్ నాగరాణి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. కౌశలం సర్వేలో పీజీ, ప్రొఫెషనల్ కోర్సు దరఖాస్తు చేసుకున్న వారిలో ఎంపిక చేసిన 1,09,347 మందికి జిల్లాలోని 535 గ్రామ, వార్డు సచివాలయాల్లో గురువారం వెబ్ కెమెరాల ద్వారా మాక్ టెస్ట్ నిర్వహించనున్నామన్నారు. అనంతరం ప్రభుత్వ సూచనల ప్రకారం వారికి ఉపాధి కల్పన కోసం కృషి చేస్తామన్నారు.

లింగ నిర్ధారణ పరీక్షలు చేస్తే ఉపేక్షించేది లేదు: కలెక్టర్

మాట్లాడుతున్న నాగరాణి

భీమవరం కలెక్టరేట్, న్యూస్‌టుడే: గర్భస్థ శిశువు లింగ నిర్ధారణ పరీక్షలను ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించేది లేదని కలెక్టర్ చదలవాడ నాగరాణి అన్నారు. బుధవారం కలెక్టరేట్‌లో లింగ నిర్ధారణ నివారణ చట్టం అమలుపై సంబంధిత కమిటీ సభ్యులతో సమీక్ష నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ.. లింగ నిర్ధారణ పరీక్షలు చేసినట్లు తెలిస్తే కఠిన చర్యలు తీసుకుంటున్నామన్నారు. వైద్యారోగ్య శాఖాధికారులు స్కానింగ్ సెంటర్లపై డెకాయ్ ఆపరేషన్లను విస్తృతంగా నిర్వహించాలని ఆదేశించారు. భీమవరం, నరసాపురం డివిజన్లలో 30 డెకాయ్ ఆపరేషన్లు నిర్వహించినట్లు తెలిపారు. జులై 2025 నుంచి అక్టోబర్ వరకు 178 సాధారణ తనిఖీలు నిర్వహించామన్నారు.

మాతా శిశు మరణాలపై సమీక్ష.. భీమవరం వన్‌టౌన్, న్యూస్‌టుడే: జిల్లాలో ఎట్టి పరిస్థితుల్లోనూ మాతా శిశు మరణాలు జరగకూడదనే లక్ష్యంతో పని చేయాలని కలెక్టర్ నాగరాణి ఆదేశించారు. కలెక్టరేట్‌లోని వశిష్ఠ సమావేశ మందిరంలో మాతా శిశు మరణాలపై సంబంధిత కమిటీ సభ్యులతో బుధవారం సమీక్ష నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ.. ప్రతి నెల ఒక మరణం నమోదు కావడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. మాతా శిశు మరణాలకు కారణమైన ప్రైవేటు ఆసుపత్రులపై ఏం చర్యలు తీసుకున్నారని వైద్యారోగ్య శాఖ అధికారిని ప్రశ్నించారు. జిల్లాలో మాతా శిశు మరణాలు జీరో శాతం ఉండేలా పని చేయాలన్నారు. సమావేశంలో జిల్లా కమిటీ కన్వీనర్, వైద్యారోగ్య శాఖ అధికారి బి.గీతాబాయి, సభ్యులు డీసీహెచ్ఎస్ పి.సూర్యానారాయణ, డీఐవో దేవ సుధాలక్ష్మి, భీమవరం ఏరియా ఆసుపత్రి గైనకాలజిస్టు మాధవి కల్యాణి తదితరులు పాల్గొన్నారు.

బోధనేతర సిబ్బందిని భర్తీ చేయండి

మంత్రి లోకేశ్‌కు సమస్యలు వివరిస్తున్న చైర్‌పర్సన్ పద్మశ్రీ

ఏలూరు వన్‌టౌన్, న్యూస్‌టుడే: అమరావతిలో మంత్రి నారా లోకేశ్‌ను జడ్పీ ఛైర్‌పర్సన్ ఘంటా పద్మశ్రీ బుధవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా స్థానిక సమస్యలు, అభివృద్ధి అంశాలను మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. పద్మశ్రీ మాట్లాడుతూ.. ఉమ్మడి జిల్లాలో 369 జడ్పీ ఉన్నత పాఠశాలలున్నాయని, 196 పోస్టుల మాత్రమే బోధనేతర సిబ్బంది ఉన్నారన్నారు. మిగతా బడుల్లో సిబ్బంది లేకపోవడంతో ఉపాధ్యాయులే ఆ పనులు చేస్తున్నారన్నారు. ఆ ప్రభావం బోధనపై పడుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. సమస్య పరిష్కారానికి 173 జూనియర్, 12 సీనియర్ సహాయకులు, నాలుగు పరిపాలనాధికారుల పోస్టులు మంజూరు చేయాలన్నారు. ప్రస్తుతం జడ్పీ కాక 189 నైట్ వాచ్‌మెన్, గార్డెనర్ పోస్టులను సరెండర్ చేయడానికి జడ్పీ సిద్ధంగా ఉందని ఆమె పేర్కొన్నారు.

మూడు చక్రాల మోటార్ వాహనాలకు దరఖాస్తుల ఆహ్వానం

భీమవరం వన్‌టౌన్, న్యూస్‌టుడే: విభిన్న ప్రతిభావంతులు మూడు చక్రాల మోటారు వాహనాల కోసం www.apdascac.ap.gov.in వెబ్‌సైట్‌లో ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని విభిన్న ప్రతిభావంతులు, వయోవృద్ధుల సహాయ సంస్థ జిల్లా మేనేజర్ బి.రామ్‌కుమార్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసి.. సంబంధిత ధ్రువపత్రాలను ఈనెల 25వ తేదీలోగా తమ కార్యాలయంలో అందజేయాలన్నారు. జిల్లా కమిటీ ద్వారా లబ్ధిదారుల ఎంపిక ఉంటుందన్నారు.

కుళ్లిన గుడ్డుతో మధ్యాహ్న భోజనం వంట

గమనించి పారేసిన వైనం



కాళ్ల, న్యూస్‌టుడే: ఉపాధ్యాయుల నిర్లక్ష్యం విద్యార్థుల పాలిట శాపంగా మారింది. కాళ్ల జడ్పీ ఉన్నత పాఠశాలలో బుధవారం మధ్యాహ్న భోజన పథకంలో కుళ్లిన గుడ్లను వండి వడ్డించే యత్నం చేశారు. విద్యార్థుల తల్లిదండ్రుల కథనం ప్రకారం.. పాఠశాలలో సుమారు 450 మంది విద్యార్థులున్నారు. మెనూ ప్రకారం ఉపాధ్యాయులు అందించిన గుడ్లు కొన్ని కుళ్లిపోయాయి. నిర్వాహకులు ఉపాధ్యాయులకు చెప్పినా.. పట్టించుకోకపోవడంతో వాటిని వండే సమయంలో కుళ్లిన గుడ్డు కూర రంగుమారి దుర్వాసన రావడంతో విద్యాశాఖ సిబ్బంది గమనించి వాటిని తీసి పారేశారు. దీంతో ప్రమాదం తప్పింది. విషయం తెలుసుకున్న తల్లిదండ్రులు యాజమాన్యంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. కొద్ది రోజులుగా ఇదే పరిస్థితి రావడంతో గ్రామ పెద్దలు హెచ్చరించినా.. తీరు మారలేదని, పిల్లలకు జరగరానిది ఏదైనా జరిగితే ఎవరు బాధ్యత వ్యవహరిస్తారని ప్రశ్నించారు. ప్రభుత్వం రూ.కోట్లు వెచ్చించి విద్యార్థులకు సౌకర్యాలు కల్పిస్తుంటే. ఇలా నిర్లక్ష్యంగా వ్యవహరించడం సరికాదన్నారు. ఉన్నతాధికారులు స్పందించి సమగ్ర విచారణ చేపట్టి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ విషయమై ఎంఈవో శ్రీనివాసరావు మాట్లాడుతూ. వెంటనే విచారణ చేపట్టి చర్యలు తీసుకుంటామని, మరోసారి ఇటువంటి సంఘటన పునరావృతం కాకుండా చూస్తానన్నారు.

అడ్డంగా నిలిపేస్తాం.. అవస్థలు పెట్టేస్తాం..

పోలీసు వారి హెచ్చరిక బోర్డు ఎదురుగా నిలిపిన వాహనాలు

భీమవరం మావుళ్లమ్మ ఆలయం కార్తిక మాసం సందర్భంగా కిటకిటలాడుతోంది. ఆలయం బయట భక్తులు వెళ్లే దారికి అడ్డంగా వాహనాలు నిలిపితే రూ.1000 జరిమానా విధిస్తామని పోలీసులు బోర్డు పెట్టారు. అయినా వాహన చోదకులు ఏమాత్రం పట్టించుకోకుండా అక్కడే నిలుపుతున్నారు. భోజనాలు చేసేందుకు టోకెన్ తీసుకునే భక్తులు వరుసలో ఉన్నా.. అడ్డదిడ్డంగా వాహనాలు ఉండటంతో ప్రమాదాలకు తావిస్తోందని భక్తులు వాపోతున్నారు. వాహనాలను క్రమబద్ధీకరించేలా కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలని కోరుతున్నారు. వెంటనే పరిశీలించి చర్యలు తీసుకుంటామని సీఐ ఎం.నాగరాజు తెలిపారు. - న్యూస్‌టుడే, భీమవరం పట్టణం

ఆలయం వద్ద ట్రాఫిక్ ఇబ్బందులు

అభివృద్ధిలో ఇక ముందడుగు

మేనేజ్‌మెంట్ అథారిటీతో కొల్లేరుకు మంచి రోజులు

కైకలూరు, మండవల్లి, న్యూస్‌టుడే: ఆసియా ఖండంలోనే అతిపెద్ద మంచినీటి సరస్సు కొల్లేరుకు మంచి రోజులు రానున్నాయి. పూర్వవైభవం తీసుకురావడంతో పాటు పర్యాటక రంగ అభివృద్ధికి వడివడిగా అడుగులు పడనున్నాయి. నిర్ణయాలు వేగంగా తీసుకుని సమస్యలు సత్వరం పరిష్కరించేందుకు 42 ఏళ్ల తర్వాత రాష్ట్ర ప్రభుత్వం మేనేజ్‌మెంట్ అథారిటీని నియమించింది. దీనిని ఖరారు చేస్తూ అటవీశాఖ ముఖ్య కార్యదర్శి కాంతిలాల్ దండే ఉత్తర్వులు జారీ చేశారు.

పూర్తి స్థాయి పర్యవేక్షణ 2006 ఆపరేషన్ అనంతరం ఆక్రమణలు పెరిగి వ్యర్థ, ఉప్పు నీటితో కొల్లేరు కాలుష్య కాసారంగా మారింది. నల్లజాతి మత్స్య సంపద అంతరించే దశకు చేరుకుంది. దీంతో విదేశీ పక్షులకు అనుకున్న స్థాయిలో ఆహారం దొరకడం లేదు. కొల్లేరును పరిరక్షించాల్సిన ఆయా శాఖలు తమ పరిధి కాదంటూ తప్పించుకుంటూ నామమాత్రపు చర్యలతో సరిపెడుతున్నాయి. అయితే ప్రభుత్వ తాజా నిర్ణయంతో ఈ సమస్యకు పరిష్కారం లభించనుంది.

వేర్వేరు శాఖల అధికారులతో.. ప్రభుత్వ ప్రత్యేక కార్యదర్శి ఛైర్మన్‌గా ఉండే అథారిటీకి స్పెషల్ చీఫ్ సెక్రటరీ వైస్ ఛైర్మన్‌గా వ్యవహరిస్తారు. రెవెన్యూ, మత్స్య, వ్యవసాయ, పంచాయతీరాజ్, జల వనరుల శాఖల ముఖ్య కార్యదర్శులు, అటవీ దళాల అధిపతి, వన్యప్రాణి విభాగం పీసీసీఎఫ్ సహా ఏలూరు, పశ్చిమగోదావరి, కృష్ణా జిల్లాల కలెక్టర్లు కలిపి మొత్తం 26 మందిని సభ్యులుగా చేర్చారు.

2023లోనే ఆదేశాలు ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన కొల్లేరు సంరక్షణపై దేశ అత్యున్నత న్యాయస్థానంలో అనేక కేసులు ఉన్నాయి. 5 కాంటూరు వరకు సరస్సు రక్షణకు ప్రత్యేక అథారిటీని నియమించాలని జాతీయ వైల్డ్‌లైఫ్ బోర్డు 2023లోనే రాష్ట్ర ప్రభుత్వానికి ఆదేశాలు ఇచ్చింది. అప్పటి ప్రభుత్వం దృష్టి సారించక పోవడంతో కమిటీ ఏర్పాటు సాధ్యపడలేదు. కూటమి ప్రభుత్వ ఇటీవల అథారిటీని ఏర్పాటు చేయడంతో కొల్లేరు అభివృద్ధిపై ఆశలు చిగురించాయి.

మూడు నెలలకు ఒకసారి సమీక్ష ఈ అథారిటీలోని సభ్యులు ప్రతి మూడు నెలలకొకసారి సమీక్ష నిర్వహిస్తారు. కొల్లేరు జీవ వైవిధ్యాన్ని కాపాడటం, ఎకో టూరిజం ప్రోత్సాహం, సరస్సు సంరక్షణ, పర్యావరణ పరిరక్షణ, సమగ్రాభివృద్ధి కోసం అంతర్జాతీయ సంస్థలతో కలిసి పనిచేస్తుంది. దీంతో కొల్లేరు పర్యాటక రంగం అభివృద్ధితోపాటు దీన్నే నమ్ముకున్న పక్షులు, మత్స్యకారులకు మేలు జరుగుతుందని హర్షం వ్యక్తం చేస్తున్నారు.

గొంతు కోసుకొని ఆత్మహత్యాయత్నం

మాదాపూర్, న్యూస్‌టుడే: కుటుంబ కలహాలతో కత్తితో గొంతు కోసుకొని ఓ వ్యక్తి ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన ఘటన మాదాపూర్ పోలీసు స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. ఇన్‌స్పెక్టర్ కృష్ణమోహన్ కథనం ప్రకారం.. తాడేపల్లిగూడెం కొబ్బరితోట ఈవీఎం హైస్కూల్ ప్రాంతానికి చెందిన ముసునూరి దుర్గాప్రసాద్‌కు నాలుగు నెలల క్రితం వివాహమయింది. కొద్ది రోజులుగా ఇంట్లో గొడవలు జరుగుతున్నాయి. స్నేహితుల వద్దకు వెళ్లి నాలుగు రోజులు ఉండి వస్తానని చెప్పి.. బుధవారం హైదరాబాద్ వెళ్లాడు. మధ్యాహ్నం 1:30 ప్రాంతంలో పట్టణంలోని దుర్గం చెరువు మెట్రో స్టేషన్ చేరుకున్నాడు. స్థానికంగా ఓ టిఫిన్ సెంటర్‌లో అల్పాహారం కోసం వెళ్లి.. అక్కడ ఉన్న కత్తితో గొంతు కోసుకున్నాడు. స్థానికుల సమాచారంతో ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు ఆసుపత్రికి తరలించారు. గొంతు వద్ద నరాలు తెగడంతో పరిస్థితి విషమంగా ఉందని వైద్యులు తెలిపారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉందని పోలీసులు పేర్కొన్నారు.

అంతర్రాష్ట్ర దొంగ అరెస్టు

కుక్కునూరు, న్యూస్‌టుడే: కుక్కునూరు పోలీసులు అంతర్రాష్ట్ర దొంగను బుధవారం పట్టుకున్నారు. ఎస్సై రాజారెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. చీరవల్లి చెరువుకట్టపై ఉన్న పేరంటాలమ్మ ఆలయంలో సోమవారం చోరీ జరిగిన విషయం తెలిసిందే. ఆ కేసు దర్యాప్తులో భాగంగా పోలీసులు వేలేరుపాడు మండలం కమ్మరిగూడేనికి చెందిన కారం సాంబయ్యను నేరస్థుడిగా గుర్తించి అరెస్టు చేశారు. పోలీసు విచారణలో ఆయనపై ఆంధ్రా-తెలంగాణ రాష్ట్రాల్లోని పలు మండలాల్లో కేసులు ఉన్నట్లు గుర్తించారు. తాము పట్టుకున్న వ్యక్తి అంతర్రాష్ట్ర నేరగాడనే విషయం పోలీసులకు తెలియదు. ఇప్పటివరకూ ఆయనపై కుక్కునూరు పోలీసు స్టేషన్‌లో ఒకటి, వేలేరుపాడు స్టేషన్‌లో రెండు, జీలుగుమిల్లిలో ఒక కేసు నమోదై ఉన్నాయి. ఇవిగాక అల్లూరి జిల్లా కూనవరంలో ఒకటి, తెలంగాణ రాష్ట్రం దమ్మపేటలో మూడు కేసులు ఉన్నట్లు పోలీసులు వివరించారు.

చోరీ కేసులో ఏడుగురి.. అత్తిలి గ్రామీణం, తణుకు గ్రామీణం, న్యూస్‌టుడే: ఇత్తడి సామగ్రి చోరీ కేసులో ఏడుగురు వ్యక్తులను బుధవారం అరెస్టు చేసినట్లు తణుకు రూరల్ ఎస్సై కె.చంద్రశేఖర్ తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం.. వెంకటరాయపురం ఆంధ్రా షుగర్స్ పరిశ్రమలోని మెకానికల్ విభాగంలో 281 కేజీల ఇత్తడి సామగ్రి చోరీకి గురైనట్లు సెప్టెంబరు 29న పోలీసులు కేసు నమోదు చేశారు. దర్యాప్తు చేసి దొంగతనానికి పాల్పడిన చొప్పర్ల పండు, మీసాల రామాంజనేయులు, సప్పిడి సత్యనారాయణ, ర్యాలీ సురేశ్, కట్టా సత్యనారాయణ, వెలిగట్ల శ్రీను, కొటారి శ్రీనివాస్‌లను అరెస్టు చేశారు. కేసు ఛేదనలో సహకరించిన కానిస్టేబుళ్లు అన్వర్, మలకా శ్రీను, రవీంద్ర, మహేష్, బస్కీలను ఆయన అభినందించారు.

ఇఫ్టూ రాష్ట్ర కార్యవర్గం ఎన్నిక

పోలారి, వెంకటేశ్వర్లు

ఏలూరు వన్‌టౌన్, న్యూస్‌టుడే: నగరంలో మూడ్రోజుల పాటు కొనసాగిన ఇఫ్టూ రాష్ట్ర రాజకీయ తరగతులు, జనరల్ కౌన్సిల్ సమావేశాలు విజయవంతమైనట్లు ఆ సంఘ రాష్ట్ర సహాయ కార్యదర్శి యూవీ, ఉపాధ్యక్షుడు కేవీ రమణ తెలిపారు. స్థానిక ఇఫ్టూ జిల్లా కార్యాలయంలో బుధవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. అనంతరం రాష్ట్ర కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా కె.పోలారి, ప్రధాన కార్యదర్శిగా ఎం.వెంకటేశ్వర్లు, సహాయ కార్యదర్శిగా బద్దా వెంకట్రావు, సభ్యులుగా సోమయ్య, గ్రీష్మకుమార్‌ను నియమితులయ్యారు.

పంచాయతీల ఆదాయ వనరులు పెంచండి

ఏలూరు వన్‌టౌన్, న్యూస్‌టుడే: గ్రామ పంచాయతీల్లో సొంత ఆదాయ వనరులు పెంపొందించేలా పంచాయతీరాజ్ శాఖాధికారులు పని చేయాలని జడ్పీ సీఈవో ఎం.శ్రీహరి పిలుపునిచ్చారు. స్థానిక జిల్లా పంచాయతీ వనరుల కేంద్రంలో సొంత ఆదాయ వనరుల పెంపుపై బుధవారం శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. సీఈవో మాట్లాడుతూ.. గ్రామ పంచాయతీలు స్థానిక ప్రభుత్వాలని.. కేవలం ఇంటి, కుళాయి పన్నులు ఒకటే ఆదాయ మార్గం కాదన్నారు. ఇతర ఆదాయ వనరులను సృష్టించేలా చొరవ చూపాలని సూచించారు. ఈ నెల 11, 12 తేదీల్లో సర్పంచులు, కార్యదర్శులకు శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నట్లు జిల్లా శిక్షణ కేంద్రం మేనేజర్ జి.ప్రసంగిరాజు తెలిపారు.

బ్రాయిలర్ ధరలు (కృష్ణాజిల్లా) (కేజీ 1 కి రూపాయల్లో)

వెన్‌కాబ్ ఫారం ధర -109 లైవ్ ధర 134 చికెన్ విత్ స్కిన్ - 197, చికెన్ స్కిన్‌లెస్ - 224. అమలాపురం పౌల్ట్రీ ఫార్మర్స్ & బ్రీడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్: బ్రాయిలర్ ఫారం ధర - 109, ట్వింగ్ ధర - 130, 139, 150 చికెన్ విత్ స్కిన్ - 250 చికెన్ స్కిన్‌లెస్ - 260.

ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యే లక్ష్యం

మాట్లాడుతున్న శ్రీమన్నారాయణ

ఆగిరిపల్లి, న్యూస్‌టుడే: ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న పేద విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడమే ప్రభుత్వ లక్ష్యమని ఎస్‌సీఈఆర్టీ ప్రొఫెసర్ శ్రీమన్నారాయణ తెలిపారు. మెగా డీఎస్సీ 2025లో ఉపాధ్యాయ కొలువులు సాధించిన వారికి రాష్ట్ర వ్యాప్త శిక్షణ కార్యక్రమం ఆగిరిపల్లి మండలం తోటపల్లిలోని హీల్ పాఠశాలలో బుధవారం ప్రారంభమైంది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... కృత్యాధార బోధనతో విద్యార్థుల్లో చదువుపై ఆసక్తిని పెంచాలని సూచించారు. కార్యక్రమంలో సమగ్ర శిక్షా ఏఎంవో రెడ్డి రామారావు, ఎస్‌సీఈఆర్టీ ప్రొఫెసర్ బి.వి.రామకృష్ణ, కోఆర్డినేటర్ రంగయ్య రూపవత్, కోర్సు కోఆర్డినేటర్లు కె.ఆనంద్ కుమార్, బీవీఎస్ సుబ్బారావులు పాల్గొన్నారు.

రుమటాలజిస్ట్ చెన్నై నుండి రాక

డా॥ కవిత M.D, DNB, D.M., SCE (Rheumatology)

కీళ్ళ వాతం, ఆర్థరైటిస్, గౌట్, SLE మొ॥ వ్యాధుల చికిత్సా నిపుణులు

డాక్టరు గారు తేది: 8-11-2025 (శనివారం) విచ్చేయుచున్నారు

అపాయింట్‌మెంట్ కొరకు: 98854 22345, 96662 61803, 08816-223728

అభిరామ్ హాస్పిటల్స్ వాటర్ ట్యాంక్ దగ్గర, జె.పి.రోడ్, భీమవరం

తణుకు పురపాలక సంఘం

టెండరు నోటీసు

ఆర్.ఓ.సి.నెం. TNK Mplty/1684/38/2025/ఇ1 తేది: 04-11-2025

తణుకు పురపాలక సంఘ పరిధిలో EUDA నిధులతో చేపట్టిన రూ. 203.80 లక్షలు విలువగల 7 నెం.ల డ్రెయిన్ల పనులకు ఇ-ప్రొక్యూర్‌మెంట్ ద్వారా టెండర్లు పిలువబడుచున్నవి. సంబంధిత వివరములకు www.apeprocurement.gov.in వెబ్‌సైటు నందు ది. 07-11-2025వ తేది నుండి చూడవచ్చును.

సం/- **కమిషనరు**

తణుకు పురపాలక సంఘం

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం - మత్స్యశాఖ, పశ్చిమగోదావరి జిల్లా

టెండర్ ప్రకటన

జిల్లా మత్స్య శాఖ అధికారి, పశ్చిమగోదావరి భీమవరం వారికి PMMSY పథకం క్రింద 2025 సంవత్సరానికిగానూ తెలిపిన వాటిని సరఫరా చేయుటకు ఉత్పత్తిదారులు / డీలర్ నుండి సీల్డ్ టెండర్ కొటేషన్స్ కోరడమైనది.

1. 2వీలర్ విత్ ఐస్ బాక్స్ (మోపెడ్), 2. 3వీలర్ విత్ ఐస్ బాక్స్ (ఆటో)
3. సాంప్రదాయ మత్స్యకారులకు పడవలు (భర్తీ) మరియు వలలు అందించడం.
   I. పడవ, II. ఇంజిన్, III. వల
4. ఇన్సులేటెడ్ వాహనాలు (4 Wheeler)
5. బ్రతికిఉన్న చేపలను తరలించు వాహనం 4 (wheeler)

పై తెలిపిన వాటి టెండర్ పూర్తి వివరాలకై కార్యాలయపు పనివేళలలో ది. 06-11-2025 నుండి ది. 12-11-2025 లోపు పొందవచ్చును. సదరు పైన తెలిపిన తేదీలలో వచ్చు టెండర్ కొటేషన్స్ మాత్రమే అనుమతించబడును. వివరములకై సంప్రదించు ఫోన్ నెం. 98850 96995, 94408 14728.

సం/- **సంయుక్త కలెక్టర్ / చైర్మన్ / జిల్లా కలెక్టర్**

జిల్లా కొనుగోలు కమిటీ, పశ్చిమగోదావరి జిల్లా, భీమవరం

THE ANDHRA SUGARS LIMITED

REGISTERED OFFICE: VENKATARAYAPURAM, TANUKU - 534215 (A.P.)
PHONE: 08819-224911 Email: info.tnk@theandhrasugars.com
Website: www.theandhrasugars.com CIN: L15420AP1947PLC000326

Extract of Standalone/Consolidated Un-audited Financial Results for the Quarter / Half Year Ended 30-09-2025

(As per Regulation 33 read with Regulation 47(1) of SEBI (LODR) Regulations, 2015

The Un Audited Standalone & Consolidated Financial Results of the Company for the Quarter / Half Year ended September 30, 2025 have been reviewed and recommended by the Audit Committee and were approved by the Board of Directors of the Company at their meetings held on 5th November, 2025. The Financial Results along with the Limited Review Reports have been posted on the Company's website at www.theandhrasugars.com and can be accessed by scanning the QR Code.

For and on behalf of the Board of Directors

P. NARENDRANATH CHOWDARY
Chairman & Managing Director
DIN : 00015764

Place : Tanuku
Date : 05-11-2025

92.7 FM Rajamahendravaram

ఈఎఫ్ఎమ్ కార్యక్రమాలు

సోమవారం నుంచి శుక్రవారం

కార్యక్రమము	ప్రసార వేళలు
ఉషోదయం	ఉ॥ 5 - ఉ॥ 7
ఈ-మార్నింగ్స్	ఉ॥ 7 - ఉ॥ 11
నువ్వా నేనా	ఉ॥ 11 - మ॥ 2
సత్యభామ	మ॥ 2 - సా॥ 5
లైట్ తీస్కో	సా॥ 5 - రా॥ 9
సరదాగా కాసేపు	రా॥ 9 - రా॥ 12
బ్యాక్ టు బ్యాక్ సాంగ్స్	రా॥ 12 - తె॥ 5

/Eenadufm

For Advertising on Eenadu FM Contact 9000180626, 9989993175

EENADU Classifieds

BUSINESS SERVICES

బంగారం బ్యాంకులలో/ ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈరోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్). Ph: 8142292071.

ఏలూరు శనివారపుపేట శ్రీరామ్‌నగర్ 11వ రోడ్ శ్రీ సాయిబాబా గుడిలో చేయుటకు 4 హారతులు, అభిషేకం వచ్చిన అర్చకులు కావలెను. ✆ 94406 79383.

TOURS AND TRAVELS

ఇండియన్ రైల్వేస్- తమిళనాడు & కేరళలో పవిత్ర ఆలయాలైన అరుణాచలం, తిరుచ్చి, తంజావూర్, రామేశ్వరం, మధురై, కన్యాకుమారి, తిరువనంతపురం, గురువాయూర్, కొచ్చిన్‌కు ప్రత్యేక పర్యాటక రైలు. నవంబర్ 16 న, Rs. 19,950/- నుండి మొదలు. మరిన్ని వివరాలకు 9355021516 లో మరియు tourtimes.in ను సందర్శించండి.

REAL ESTATE

LAND FOR SALE

450ఎకరాల్లో ★అవకాడో ★ ఫామ్‌ల్యాండ్‌లో 11సెంట్లు ★6 లక్షలకే ★5వసంవత్సరం నుండి సంవత్సరానికి 2 లక్షలు ఆదాయం పొందండి ✆ 9133574455

JOBS

Wanted English Speaking teachers for 10th Maths. English Speaking teachers for Lower Classes. Rs:15000/- Per month. AYEM High School, Kombotlapalem ✆ 83416 28723.

రామకృష్ణ గ్రూప్ Hyd. శ్రీమంతుల ఇండ్లలో వృద్ధులు/పేషెంట్ల సేవకు ఇంటిపని, వంటపని, బేబికేర్ కొరకు స్త్రీ/పు కావలెను. బో+వ+ జీతం: 16-18K ✆ 9704051122, 9010680011.

ఏలూరు బ్రాంచ్‌లో పనిచేయుటకు స్త్రీ/పు సేల్స్ మేనేజర్స్ కావలెను. విద్యార్హత డిగ్రీ, శాలరీ నెలకు 30000/- + ఇన్సెంటివ్స్. కాంటాక్ట్: 90632 40898.

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతి స్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తా పత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనలద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలు చేసే ప్రకటన కర్తను బ్లాక్-లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

నెక్ సూచించిన కోడిగ్రుడ్ల ధర

★ For the Information of Trade & Industry
★ గోదావరి జోన్ ప్లాస్టిక్ ట్రేలో సరఫరా చేసే ఫారం గేటు గ్రుడ్డు ధర రూ. 5.90 పై॥
తణుకు ఆఫీసు: 08819-224254

భీమవరం
•భీమవరం •ఉండి

నేడు విద్యుత్తు సరఫరా నిలిపివేత

కాళ్ల, న్యూస్‌టుడే: పెదఅమిరం విద్యుత్తు ఉప కేంద్రం పరిధిలో మరమ్మతుల నిమిత్తం గురువారం విద్యుత్తు సరఫరా నిలిపివేయనున్నట్లు ఏఈ వెంకటేశ్వరరావు బుధవారం రాత్రి ఒక ప్రకటనలో తెలిపారు. గురువారం ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు పెదఅమిరం, కోపల్లె, వేంపాడు గ్రామాలతో పాటు పరిశ్రమలకు సరఫరా ఉండదన్నారు.

కేంద్ర ప్రభుత్వ పథకాలపై అవగాహన

భీమవరం పట్టణం, న్యూస్‌టుడే: కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలపై షెడ్యూల్డ్ కులాల అభ్యర్థులకు అవగాహన సదస్సును భీమవరం పురపాలక సంఘ కార్యాలయంలో బుధవారం నిర్వహించారు. వ్యవసాయ, పరిశ్రమల, మత్స్య శాఖలకు చెందిన అధికారులు పాల్గొన్నారు. ప్రభుత్వ పథకాలు సద్వినియోగంపై అవగాహన కల్పించారని ఎస్సీ కార్పొరేషన్ ఇ.డి ఎం.ముక్కంటి తెలిపారు.

బాధిత మహిళలకు అండగా ఉండాలి

విస్సాకోడేరు(పాలకోడేరు), న్యూస్‌టుడే: గృహ హింస, లైంగిక వేధింపులు, దాడులకు గురైన మహిళలకు సత్వరమే సహాయం అందించి.. అండగా ఉండాలని రాష్ట్ర మహిళా కమిషన్ సభ్యురాలు బి.వినీత అధికారులకు సూచించారు. బుధవారం ఆమె పాలకోడేరు మండలం విస్సాకోడేరులోని సఖి ఒన్‌స్టాప్ సెంటర్‌ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. దస్త్రాలు పరిశీలించారు. ప్రస్తుతం కేంద్రంలో వసతి పొందుతున్న పలువురు యువతులు, మహిళలతో మాట్లాడి సమస్యను అడిగి తెలుసుకున్నారు. బాధిత మహిళలకు పూర్తిస్థాయిలో న్యాయం చేయాలని, ప్రభుత్వం నుంచి వచ్చే పరిహారం మంజూరుకు ఎప్పటికప్పుడు చర్యలు తీసుకోవాలని కార్యాలయ పరిపాలనాధికారిణి ధనలక్ష్మికి సూచించారు. ఐసీడీఎస్ ఆకివీడు సీడీపీవో వాణివిజయరత్నం, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా..

భీమవరం పట్టణం:	80085 74471	10 AM to 1 PM	
భీమవరం మండలం:	80085 74533	ఆకివీడు:	800085 74525
పాలకోడేరు :	80085 74467	ఉండి:	80085 74526
వీరవాసరం:	80085 74475	కాళ్ల	94401 04042

వీరవాసరం, న్యూస్‌టుడే: ? వీరవాసరం పీర్ల పంజా వద్ద వర్షపు నీరు నిలుస్తోంది. ఇక్కడున్న కుళాయి నీరు కూడా ఎటూ వెళ్లే మార్గం లేకపోవడంతో రాకపోకలకు ఇబ్బంది పడుతున్నాం. - బ్రహ్మం
✔ వెంటనే కచ్చా డ్రెయిన్ తవ్విస్తా. - కె.లక్ష్మి, పంచాయతీ కార్యదర్శి
? వీరవాసరం తూర్పు చెరువు సెంటర్‌లో వడ్డిగూడెం రహదారిలో ఆటోలు, ద్విచక్ర వాహనాలు నిలపడంతో రాకపోకలకు ఇబ్బందులు పడుతున్నాం. - రాము, స్థానికుడు
✔ చర్యలు తీసుకుంటాం. - ఎం.రాజ్‌కుమార్, ఎస్సై
భీమవరం పట్టణం, న్యూస్‌టుడే: ? శ్రీరామపురం నుంచి బలుసుమూడి వెళ్లే దారిలోని ప్రధాన డ్రెయిన్‌లో వ్యర్థాలు తొలగించాలి. దుర్వాసనతో ఇబ్బంది పడుతున్నాం. - రామారావు, స్థానికుడు
? రెండో పట్టణం శ్రీరామపురం ప్రధాన వీధి, పెద్దదారి వీధిలో ఇంటింటా చెత్త సేకరణ చేయడం లేదు. - శ్రీను, స్థానికుడు
✔ ఎప్పటి చెత్తను అప్పుడే తొలగించేలా చర్యలు తీసుకుంటాం. - ఎ.రాంబాబు, పురపాలక సహాయ కమిషనర్
ఉండి, న్యూస్‌టుడే: ? ఉండి నుంచి గణపవరం వెళ్లే రాష్ట్రీయ రహదారిలో గుంతల సమస్య తీవ్రంగా వేధిస్తోంది. ఈ మార్గంలో రాకపోకలకు ఇబ్బందులు పడుతున్నాం. - వెంకటేశ్వరరావు, పాములపర్రు
✔ అవసరమైన ప్రతిపాదనలు పంపించాం. వర్షాలు తగ్గిన వెంటనే పనులు చేయిస్తాం. - కె.శ్రీహరిరాజు, ఆర్‌అండ్‌బీ ఏఈ
కాళ్ల, న్యూస్‌టుడే: ? మా గ్రామానికి వెళ్లే దారిలో కాళ్ల పంచాయతీ చెత్త డంప్ చేయడంతో భరించలేని దుర్వాసన వెదజల్లుతోంది. - రామారావు, దొడ్డనపూడి
✔ ఆ ప్రాంతం కాళ్ల పరిధిలోకి వస్తుంది. అధికారులకు సమాచారం ఇస్తాం. - పోలయ్య, పంచాయతీ కార్యదర్శి
ఆకివీడు, న్యూస్‌టుడే: ? ఆకివీడు ఉన్నత పాఠశాల సమీప నివాసాలకు కొన్ని రోజులుగా కుళాయి ద్వారా కలుషిత నీరు సరఫరా అవుతోంది. - కొప్పుల రవికుమార్, స్థానికుడు
✔ పైప్‌లైన్ లీకేజీ ఉందేమో పరిశీలించి మరమ్మతులు చేయిస్తాం. - వెంకటేశ్వరరావు, మేనేజర్, ఆకివీడు నగర పంచాయతీ

వెలిగిన వీధి దీపాలు.. ఉండి, న్యూస్‌టుడే: ఉండి బాలాజీరావుపేటలో ఎట్టకేలకు వీధి దీపాలు వెలిగాయి. ఈనెల 4న 'మేమున్నాం.. మీకు తోడుగా' శీర్షికన 'ఈనాడు'లో ప్రచురితమైన సమస్యపై పంచాయతీ ఇన్‌ఛార్జి కార్యదర్శి అప్పారావు స్పందించారు. బాలాజీరావుపేటలో వివిధ ప్రాంతాలను పరిశీలించి వెలగని దీపాలను సరిదిద్ది పనులు చేయించారు.

స్పందనకు వందనం

మట్టి తొలగింపు.. ఉండి, న్యూస్‌టుడే: ఉండి-గణపవరం మార్గంలో అడ్డపర్రు పుంత వద్ద డ్రెయిన్లలో అవరోధాల తొలగింపు పనులు చేపట్టారు. ఈనెల 3న 'మేమున్నాం.. మీకు తోడుగా' శీర్షికన 'ఈనాడు'లో ప్రచురితమైన సమస్యకు ఆర్‌అండ్‌బీ ఏఈ కె.శ్రీహరిరాజు స్పందించారు. అడ్డపర్రు పుంత రహదారి అంచుల్లో పేరుకుపోయిన మట్టి, ఇతర వ్యర్థాల తొలగింపు పనులు చేయించారు.

నీళ్లన్నీ రోడ్ల పాలు!

• వృథాతో పాటు కలుషితం • ప్రజారోగ్యంపై ప్రభావం

భీమవరం పట్టణం, న్యూస్‌టుడే: జిల్లా కేంద్రమైన భీమవరంలో పైపులైన్ల మరమ్మతులతో నీరు వృథా అవుతోంది. రహదారులూ.. ఛిద్రమవుతున్నాయి. రోజూ ఏదొక చోట పైపులైన్ల మరమ్మతులు పనులు చేస్తారు. అలాగని సమస్యకు ఎక్కడా శాశ్వత పరిష్కారం ఉండదు.

ఫలితంగా నీటి వృథాతో పాటు కలుషితమై తాగడానికి పనికి రావడంలేదని హౌసింగ్ బోర్డు కాలనీకి చెందిన కె.బాల, చినరంగనిపాలెనికి చెందిన బి.సూరిబాబు అన్నారు. అధికారులకు ఫిర్యాదు చేసిన పట్టించుకోవడం లేదన్నారు.

వార్డులు: 39	నీటి వృథా దాదాపు 2 ఎంఎల్‌డీ
నిత్యం నీటి సరఫరా 19 ఎంఎల్‌డీ	పైపులైన మరమ్మతులు ఉన్నవి దాదాపు 14 ప్రాంతాలు

ఇది ఎన్‌పీసీఐ గోదాములు ఎదురుగా ఉన్న పరిస్థితి. ఇక్కడ పైపులైను లీకేజీతో నీరు రహదారంతా చేరింది. దారిపై భారీగా ఉన్న గుంతల్లో నీరుండటంతో వాహన చోదకులకు కనిపించపోవడంతో పడిపోతున్నారు. నెలలో రెండు ప్రమాదాలు ఇక్కడ జరుగుతున్నాయి. గత నెలలో ఓ యువకుడిని లారీ ఢీకొట్టడంతో దుర్మరణం చెందాడు.

విస్సాకోడేరు వంతెన దగ్గర్నుంచి పెట్రోలు బంకు వరకు జాతీయరహదారి పక్కన కాలువ ఉన్నంతగా నీళ్లు నిలిచాయి. ఇవన్నీ పైపులైను లీకేజీతో చేరాయి. నీటి సరఫరా ఆగిన తర్వాత ఈ నీళ్లు మళ్లీ పైపులోకి చేరుతున్నాయి. వీటి సరఫరాతో రంగుమారిన నీళ్లు వస్తున్నాయని ప్రజలు ఆరోపిస్తున్నారు.

ఏడాది పొడవునా.. నర్సయ్యఅగ్రహారం, చినరంగనిపాలెం, మున్సిపల్ ఎంప్లాయీస్ కాలనీ తదితర ప్రాంతాల్లో లీకేజీలతో నీరు వృథా అవుతోంది. పట్టణం మధ్యలోని పలు ప్రాంతాలకు నీరందని పరిస్థితి ఉంది. ఇందుకు నీళ్లన్నీ రహదారుల పాలు కావడమే కారణమంటున్నారు. ఈ విషయమై పురపాలక ఎం.ఇ పి.త్రినాథరావు మాట్లాడుతూ.. పైపులైన్ల మరమ్మతులు చేయిస్తామన్నారు. పాత పైపులైన్ల నుంచి అమృత్ పైపులకు కనెక్షన్లు ఇస్తున్నామన్నారు. పైపులైన్లకు చేయించి.. వెంటనే అక్కడ గుంతలు లేకుండా చర్యలు తీసుకుంటామన్నారు.

స్వదేశీ వస్తువుల వినియోగంతో దేశాభివృద్ధి

వీరవాసరం, న్యూస్‌టుడే: దేశం బలమైన ఆర్థిక శక్తిగా ఎదగాలంటే ప్రతి ఒక్కరూ స్వదేశీ వస్తువులను ప్రోత్సహించాలని

చిత్రపటాల వద్ద భాజపా నాయకులు

భాజపా నియోజకవర్గ ఇన్‌ఛార్జి కలిదిండి వినోద్‌వర్మ అన్నారు. కేంద్ర ప్రభుత్వం ఆత్మనిర్భర్ భారత్ కార్యక్రమంలో భాగంగా ప్రవాస్ పేరుతో స్వదేశీ వస్తువులను ప్రోత్సహించాలని నిర్ణయించింది. ఇందులో భాగంగా భాజపా అధిష్ఠానం సూచన మేరకు పార్టీ మండలాధ్యక్షుడు వేండ్ర దివాకర్ అధ్యక్షతన బుధవారం వీరవాసరంలో సమావేశం నిర్వహించారు. అనంతరం దీన్‌దయాళ్ ఉపాధ్యాయ, శ్యామా ప్రసాద్ ముఖర్జీ చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు.

ఉండి, న్యూస్‌టుడే: స్వదేశీ వస్తువులనే వినియోగిద్దామని ఆత్మనిర్భర్ భారత్ సంకల్ప అభియాన్ జిల్లా కన్వీనర్ గాదిరాజు వెంకటేశ్వరరాజు అన్నారు. ఎన్నార్పీఅగ్రహారంలో ప్రతి ఇంటా స్వదేశీ- ఇంటింటా స్వదేశీ మేళా, భాజపా ఆధ్వర్యంలో బుధవారం కరపత్రాలు పంపిణీ చేశారు. వెంకటేశ్వరరాజు మాట్లాడుతూ.. స్వదేశీ వస్తువులు వాడటంతో కలిగే ప్రయోజనాలు తెలియజేసేందుకు కేంద్ర ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. భాజపా మండలాధ్యక్షుడు విక్రమ్ తదితరులు పాల్గొన్నారు.

స్వచ్ఛతపై అవగాహన అవసరం

పాలకొల్లు, న్యూస్‌టుడే: ప్రజలంతా ఆరోగ్యంగా ఉండాలన్నా.. భవిష్యత్తు తరాలు బాగుండాలన్నా యువత స్వచ్ఛతపై అవగాహన పెంపొందించుకోవాలని స్వచ్ఛ ఆంధ్ర జిల్లా కోఆర్డినేటర్ రోహిత్ సూచించారు. పాలకొల్లులోని దాసరి నారాయణరావు మహిళా డిగ్రీకళాశాలలో బుధవారం నిర్వహించిన అవగాహన సదస్సులో ఆయన పాల్గొని మాట్లాడారు. చెత్తతో ఏర్పడుతున్న సమస్యలను యువత తమ కుటుంబీకులు, బంధువులకు తెలియజేయాలన్నారు. తడి, పొడి చెత్తను వేరు చేసి పారిశుద్ధ్య కార్మికులకు విడివిడిగా అందించడం వల్ల కలిగే ప్రయోజనాలు తెలియజేశారు. ప్రిన్సిపల్ శోభారాణి, అధ్యాపకులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న ఎన్ఎస్ఎస్ శిబిరం

ఆకివీడు, న్యూస్‌టుడే: ఆకివీడు శ్రీవిద్యా వికాస్ డిగ్రీ కళాశాల విద్యార్థులు సిద్ధాపురంలో 'ఎన్ఎస్ఎస్' శిబిరాన్ని నిర్వహిస్తున్నారు. బుధవారం గ్రామస్థులకు వీధి కుక్కలపై తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. కళాశాల డైరెక్టర్ కొమ్ముల సుబ్రహ్మణ్యం, అధ్యాపకులు పాల్గొన్నారు.

అవగాహన కల్పిస్తున్న విద్యార్థులు

గుంతలకు మరమ్మతులు

ఈనాడు కథనానికి స్పందన

భీమవరం గునుపూడి, న్యూస్‌టుడే: భీమవరం చిన వంతెన నుంచి రెస్టు హౌస్ రోడ్డుకు వెళ్లే యనమదుర్రు కాలువ గట్టు రహదారిలో గుంతలు పూడ్చి తాత్కాలిక మరమ్మతులు చేయడంతో వాహనదారులు, విద్యార్థులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. గత నెల 30న గురువారం 'ఈనాడు'లో 'ఇటు ప్రయాణం.. అవస్థలమయం!' శీర్షికతో ప్రచురితమైన వార్తకు అధికారులు స్పందించారు. రహదారిలో ఉన్న గుంతలకు తాత్కాలిక మరమ్మతులను పురపాలక ఏఈ వి.మణి పర్యవేక్షించారు.

సద్వినియోగం చేసుకోండి

పాలకోడేరు, న్యూస్‌టుడే: మోగల్లు పశు వైద్యశాల ఆవరణలో గురువారం ఉచిత పశువైద్య శిబిరం నిర్వహించనున్నట్లు మండల పశు వైద్యాధికారిణి హేమ తెలిపారు. పరీక్షలు చేసి అవసరమైన మందులు పంపిణీ అందజేస్తామన్నారు. ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

దీపం ఆగాలంటే విద్యుత్తు పోవాల్సిందే

కాళ్ల, న్యూస్‌టుడే: గ్రామంలో వీధి దీపాలు రాత్రితో పాటు పగలూ వెలుగులు చిమ్ముతున్నాయి.



లంక రోడ్డులో..

విద్యుత్తు అంతరాయం ఏర్పడితే తప్పా వీధి దీపాలు ఆగవని గ్రామస్థులు చెబుతున్నారు. ప్రధాన రహదారితో పాటు శ్మశాన వాటిక, లంక రోడ్డు, పంటకాలువ, పల్లపు వీధి ప్రాంతాల్లో ఇదే పరిస్థితి. ఇప్పటికైనా అధికారులు స్పందించి చర్యలు చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు.

లాభదాయకంగా పశుపోషణ: డీడీ

గణపవరం, న్యూస్‌టుడే: రైతులకు అదనపు ఆదాయ వనరు అయిన పశుపోషణను లాభదాయకంగా మార్చేందుకు కూటమి ప్రభుత్వం కృషి చేస్తోందని పశుసంవర్ధక శాఖ ఉప సంచాలకుడు ఎల్.కె.సుధాకర్ అన్నారు. జల్లికొమ్మర రైతు సేవా కేంద్రంలో బుధవారం నిర్వహించిన మెగా పశువైద్య శిబిరాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. శిబిరానికి తోలుకొచ్చిన పశువులకు గర్భకోశ వ్యాధి పరీక్షలు చేసి మందులు అందజేశారు. ఈ శిబిరంలో లేగదూడల ప్రదర్శన ప్రత్యేకాకర్షణగా నిలిచింది. ఆరోగ్యంగా, అందమైన దూడలను ఎంపిక చేసి రైతులకు బహుమతులు అందజేశారు. ఏడీఏ నాయక్, మండల పశు వైద్యాధికారి మహేశ్, నాయకులు రాంబాబు, మహంకాళి తదితరులు పాల్గొన్నారు.

అవరోధాల తొలగింపు

ఉండి, న్యూస్‌టుడే: పంట కాలువల్లో సాగు నీటి పారుదలకు అవరోధాలు తలెత్తకుండా అన్ని రకాల చర్యలు చేపడుతున్నామని ఉండి డీసీ ఛైర్మన్ తోట ఫణి బాబు తెలిపారు. స్థానిక పాత సినిమా హాలు కూడలిలో పంట కాలువలో అడ్డుగా నిలిచిన తూడు, గుర్రపు డెక్కను పొక్లెయిన్‌తో తొలగించే పనులు బుధవారం చేపట్టారు. డీసీ వైస్ ఛైర్మన్ సాయిలచ్చిరాజు, తెదేపా మండల, గ్రామ అధ్యక్షులు నాగరాజు, బుజ్జిలతో కలిసి ప్రారంభించి ఆయన మాట్లాడారు. రబీ సీజన్‌కు శివారు ప్రాంతాలకు నీరు ప్రవహించేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు.

అన్ని ప్రాంతాలకూ స్వచ్ఛ జలాలు

'న్యూస్‌టుడే'తో ఆర్‌డబ్ల్యూఎస్ డీఈఈ శ్రీనివాసరావు

ఉండి, న్యూస్‌టుడే: 'గ్రామీణ ప్రాంతాల్లో అన్నిచోట్లా పూర్తిస్థాయిలో శుద్ధి చేసిన తరువాతే కుళాయిలకు తాగునీరు సరఫరా చేసేలా చర్యలు తీసుకుంటున్నాం. వర్షాల్లో కాచి చల్లార్చిన నీరు తాగాలని ప్రజలకు సూచిస్తున్నాం. ఫిల్టర్‌బెడ్లు నిర్దేశిత గడువు లోపు శుద్ధి చేయిస్తున్నాం. మైక్రోఫిల్టర్లు అందుబాటులోకి వచ్చిన చోట్ల సురక్షిత జలాలు అందిస్తున్నాం.' అని ఆర్‌డబ్ల్యూఎస్ భీమవరం డీఈఈ తానింకి శ్రీనివాసరావు తెలిపారు. బుధవారం ఆయన 'న్యూస్‌టుడే'తో మాట్లాడారు.

? **న్యూస్‌టుడే:** మీ పరిధిలో పీడబ్ల్యూఎస్ పథకాలు ఎన్ని వినియోగంలో ఉన్నాయి.

» **డీఈఈ:** ఉండిలో 94, భీమవరంలో 62 పథకాలు వినియోగంలో ఉన్నాయి.

? ఎన్ని పనులు జరుగుతున్నాయి. హౌసింగ్ కాలనీల్లో శాశ్వత మంచి నీటి పనుల ప్రగతి ఏమిటి?

» 208 రిట్రో ఫిట్టింగ్ పనులకు రూ.51.42 కోట్లు మంజూరయ్యాయి. వీటిలో రూ.22.75 కోట్ల విలువైన 87 పనులు పూర్తయ్యాయి. 117 పురోభివృద్ధిలో ఉన్నాయి. హౌసింగ్ కాలనీల్లో శాశ్వత నీటి సరఫరా కోసం రూ.16.62 కోట్ల విలువైన 61 పనులు మంజూరయ్యాయి. వాటిలో 40 పూర్తయ్యాయి. 10 పురోభివృద్ధిలో ఉన్నాయి.

? నీరు క్లోరినేషన్ చేసేందుకు సిబ్బందికి అవగాహన కల్పిస్తున్నారా..?

» ఉండిలో దాతల సహకారంతో అత్యధికంగా 66, భీమవరంలో 25 మైక్రో ఫిల్టర్లు అందుబాటులోకి వచ్చాయి. బ్యాక్టీరియా రహిత మంచినీరు అందించేందుకు గ్రామాల్లో ఫిల్టరైజేషన్, క్లోరినేషన్ అంశాలపై సిబ్బందికి అవగాహన కల్పిస్తున్నాం. శుద్ధి చేసిన నీటినే కుళాయిలకు సరఫరా చేయిస్తున్నాం. కాచి చల్లార్చిన నీరు తాగాలని టాంటాంల ద్వారా ప్రజలను చైతన్యపరుస్తున్నాం.

తీరంలో గస్తీ ముమ్మరం

మొగల్తూరు, న్యూస్‌టుడే: నరసాపురం, మొగల్తూరు మండలాల్లో సముద్రతీరంలో పోలీసు, మెరైన్ పోలీసు సిబ్బంది బుధవారం గస్తీ ముమ్మరం చేశారు. బీచ్‌లో స్నానాలు చేస్తూ పర్యాటకులు ప్రమాదాల బారిన పడకుండా చేపట్టిన ముందస్తు చర్యల్లో భాగంగా గస్తీ నిర్వహించారు. మెరైన్ సీఐ ఎ.నవీన్‌నరసింహమూర్తి, ఎస్సై సోమశేఖర్‌రెడ్డి, మొగల్తూరు ఎస్సై జి.వాసు, సిబ్బంది పాల్గొన్నారు.

సిబ్బందికి సూచనలు చేస్తున్న సీఐ, ఎస్సైలు

చక్రాల కుర్చీ బహూకరణ

భీమవరం పట్టణం, న్యూస్‌టుడే: భీమవరం ప్రాంతీయ ఆసుపత్రికి స్థానిక బ్యాంకు కాలనీకి చెందిన కొట్టి వెంకట ఆదినారాయణ బుధవారం వీల్‌ఛైర్ అందజేశారు. కార్యక్రమంలో ఆసుపత్రి పర్యవేక్షకుడు లక్ష్మణ్ జీతానంద్, ప్రసాద్, విష్ణు తదితరులు పాల్గొన్నారు.

కొట్టి గాయపరిచిన ఘటనపై కేసు

ఉండి, న్యూస్‌టుడే: కలిగొట్లలో ఓ వ్యక్తిపై దాడి చేసిన ఘటనపై బుధవారం కేసు నమోదైంది. పోలీసుల కథనం ప్రకారం.. గ్రామంలోని పశువుల చెరువు గట్టుపై పైడి చందు, మురళీ మరో ఇద్దరు స్నేహితులు గత నెల 15న ఘర్షణ పడుతున్నారు. గొడవ ఎందుకు పడుతున్నారని అడిగినందుకు బగాతి రమేశ్‌ను చందు నిందించి, గాయపరిచాడు. దీనిపై బాధితుడి ఫిర్యాదుపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై నసీరుల్లా తెలిపారు.

పరస్పర ఫిర్యాదులపై.. కాళ్ల, న్యూస్‌టుడే: అన్నదమ్ముల మధ్య జరిగిన ఘర్షణపై ఇరు పక్షాలపై కేసులు నమోదు చేసినట్లు ఎస్సై శ్రీనివాసరావు తెలిపారు. కాళ్ల మండలం ఆనందపురం గ్రామానికి చెందిన బొడ్డు వెంకటేశ్వరరావు అనారోగ్యంతో బాధపడుతున్నారు. తన చికిత్స నిమిత్తం కుమారులు డబ్బులు ఇవ్వడంలేదని స్థానిక పెద్దల సమక్షంలో పంచాయితీ పెట్టారు. మాట్లాడుతుండగా.. అన్నదమ్ములైన శివరామకృష్ణ, రాంబాబు ఒకరినొకరు గొడవపడి కొట్టుకున్నారు. ఇద్దరి ఫిర్యాదులపై బుధవారం రాత్రి కేసు నమోదు చేసినట్లు ఎస్సై వివరించారు.

మద్యం దుకాణం వద్ద ఘర్షణ

ఆకివీడు, న్యూస్‌టుడే: ఆకివీడు సమతానగర్‌కు చెందిన గండేటి మణికంఠ మంగళవారం రాత్రి సిద్ధాపురం రోడ్డులోని మద్యం దుకాణం వద్ద మద్యం తాగుతున్నారు. ఆ సమయంలో అదే ప్రాంతానికి చెందిన పెద్దులు దుకాణం వద్ద ముగ్గురు వ్యక్తులతో గొడవ పడుతున్నాడు. జోక్యం చేసుకుని గొడవను ఆపడానికి యత్నించిన మణికంఠను పెద్దులు పగిలిన కూల్‌డ్రింక్ సీసాతో పొడిచాడు. గాయపడ్డ మణికంఠను స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో చేర్పించారు. ఆసుపత్రి నుంచి వచ్చిన సమాచారం మేరకు బుధవారం కేసు నమోదు చేసినట్లు ఏఎస్సై బి.సత్యనారాయణ తెలిపారు.

సోమేశ్వరాలయం ఎదుట నంది స్తూపం చుట్టూ కార్తిక దీపాలు

కాళ్లకూరు వేంకటేశ్వరస్వామి ఆలయంలో..

పెదకాపవరంలో..

శైవక్షేత్రాల్లో.. కార్తిక కళ

భీమవరం ఆధ్యాత్మికం, కాళ్ల, ఉండి, ఆకివీడు, పాలకోడేరు, న్యూస్‌టుడే: భీమవరం, ఉండి నియోజకవర్గాల్లో కార్తిక పౌర్ణమిని పురస్కరించుకొని శైవ క్షేత్రాల్లో జ్వాలాతోరణ పూజలు బుధవారం రాత్రి ఘనంగా నిర్వహించారు. ★ భీమవరం సోమేశ్వరజనార్దనస్వామిని సుమారు 14 వేల మంది భక్తులు దర్శించుకున్నట్లు ఆలయాధికారులు తెలిపారు. శ్రీరామపురం కూడలిలోని జగన్మాత కనకదుర్గమ్మ ఆలయ ప్రాంగణంలో నేత్రపర్వంగా అనంత దీపోత్సవం నిర్వహించారు. ప్రభుత్వాసుపత్రి ఎదుట ఉన్న సీతారామలింగేశ్వరస్వామి ఆలయంలో జ్వాలాతోరణం వెలిగించారు. మావుళ్లమ్మ సన్నిధిలో చండీ హోమం నిర్వహించారు. ★ కాళ్లకూరు వేంకటేశ్వరస్వామి ఆలయంలో కార్తిక దీపోత్సవం నిర్వహించారు.

సోమేశ్వరస్వామి అంతరాలయంలో భక్తుల రద్దీ

శ్రీరామపురం కూడలిలోని కనకదుర్గమ్మ గుడిలో దీపోత్సవం

★ ఎన్నార్పీఅగ్రహారంలోని పార్వతీ సమేత విశ్వేశ్వరస్వామి ఆలయ ప్రాంగణంలో దీపోత్సవం చేశారు. ఉండి రాజులపేటలోని చెన్నమల్లేశ్వరస్వామి ఆలయంలో జ్వాలాతోరణానికి భక్తులు పెద్దసంఖ్యలో తరలివచ్చారు.

రాష్ట్రీయ రహదారికి మోక్షం

కాళ్ల, న్యూస్‌టుడే: కాళ్ల మండలం పరిధిలోని పెదఅమిరం నుంచి ఏలూరుపాడు వరకూ సుమారు 15 కిలోమీటర్ల మేర ఉన్న రాష్ట్రీయ రహదారికి బుధవారం మరమ్మతులు చేపట్టారు. ఇటీవల కురిసిన వర్షాలకు దారి పొడవునా.. భారీ గుంతలు ఏర్పడి ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. గమనించిన ఉప సభాపతి కనుమూరు రఘురామకృష్ణరాజు తక్షణమే మరమ్మతులు చేపట్టాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఈ మేరకు స్థానిక డీసీ ఛైర్మన్ తోట ఫణిబాబు పనులను పర్యవేక్షించారు.

పనులు పర్యవేక్షిస్తున్న నాయకులు

అండలూరు విద్యార్థుల ప్రతిభ

వీరవాసరం, న్యూస్‌టుడే: ఇటీవల పెదవేగిలో జరిగిన ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా సాఫ్ట్ బాల్, బేస్ బాల్ జిల్లా స్థాయి ఎంపిక పోటీల్లో అండలూరు జడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులు ప్రతిభ చాటినట్లు ప్రధానోపాధ్యాయుడు ఎం.ఎన్.వి.పెద్దిరాజు తెలిపారు. బుధవారం పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో వ్యాయామ ఉపాధ్యాయుడు పి.శ్రీనివాసరావు మాట్లాడారు. అండర్-14 విభాగంలో షిలారీ బీబీ(సాఫ్ట్ బాల్), అండర్-17 విభాగంలో అభినాశ్ (బేస్‌బాల్) జిల్లా జట్లకు ఎంపికయ్యారన్నారు. త్వరలో పులివెందుల, అహోబిలంలో జరిగే రాష్ట్ర స్థాయి పోటీల్లో తమ పాఠశాల విద్యార్థులు పాల్గొంటారన్నారు. అనంతరం రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులను ఉపాధ్యాయులు అభినందించారు. పాఠశాల విద్యా కమిటీ ఛైర్మన్ తమ్మినీడి రమాదేవి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఎంపికైన వారితో ఉపాధ్యాయులు

రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక

వీరవాసరం, న్యూస్‌టుడే: రాష్ట్ర స్థాయి నెట్‌బాల్ పోటీలకు తోలేరు జడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులు ఎంపికైనట్లు ప్రధానోపాధ్యాయుడు జి.కిశోర్‌కుమార్ తెలిపారు. ఇటీవల గొరగనమూడి జడ్పీ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన ఎంపిక పోటీల్లో పాఠశాలకు చెందిన కడలి దుర్గాగణేష్, పవన్, మేక సంతోష్, వాసంశెట్టి ఇందుజ, వీరవల్లి లావణ్య, జక్కంశెట్టి భవ్యశ్రీ అండర్-17 విభాగంలో ఎంపికైనట్లు వ్యాయామ ఉపాధ్యాయుడు పూడి శ్రీనివాస్ తెలిపారు. అండర్-14 విభాగంలో పెచ్చెట్టి బిందుశ్రీ మంజు, కప్పల శిరీష, కోడి చాందిని, జుత్తిగ చరిష్మా ఎంపికయ్యారన్నారు. బుధవారం పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమంలో ఎంపికైన విద్యార్థులను ఉపాధ్యాయులు, సిబ్బంది అభినందించారు.

యూనియన్ బ్యాంక్ Union Bank of India
అసెట్ రికవరీ బ్రాంచ్ (79170)
స్వాధీనత ప్రకటన (స్థిరాస్తి కొరకు)
[illegible]
తేది : 03-11-2025
స్థలం : విజయవాడ
యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, అసెట్ రికవరీ బ్రాంచ్, విజయవాడ.

యూనియన్ బ్యాంక్ Union Bank of India
అసెట్ రికవరీ బ్రాంచ్ (79170)
స్వాధీనత ప్రకటన (స్థిరాస్తి కొరకు)
[illegible]
తేది : 03-11-2025
స్థలం : విజయవాడ
సం/- అధీకృత అధికారి
యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, అసెట్ రికవరీ బ్రాంచ్, విజయవాడ.

(c) eenadu

నరసాపురం
• నరసాపురం • పాలకొల్లు • ఆచంట

తీరంలో గస్తీ ముమ్మరం

సిబ్బందికి సూచనలు చేస్తున్న సీఐ, ఎస్సైలు

మొగల్తూరు, న్యూస్‌టుడే: నరసాపురం, మొగల్తూరు మండలాల్లో సముద్రతీరంలో పోలీసు, మెరైన్ పోలీసు సిబ్బంది బుధవారం గస్తీ ముమ్మరం చేశారు. బీచ్‌ల్లో స్నానాలు చేస్తూ పర్యాటకులు ప్రమాదాల బారిన పడకుండా చేపట్టిన ముందస్తు చర్యల్లో భాగంగా గస్తీ నిర్వహించారు. మెరైన్ సీఐ ఎ.వి.ఎన్.నరసింహమూర్తి, ఎస్సై సోమశేఖర్‌రెడ్డి, మొగల్తూరు ఎస్సై జి.వాసు, సిబ్బంది పాల్గొన్నారు.

స్వచ్ఛత పాటిస్తే సంపూర్ణ ఆరోగ్యం

పాలకొల్లు, న్యూస్‌టుడే: ప్రజలంతా ఆరోగ్యంగా ఉండాలన్నా, భవిష్యత్తు తరాలు బాగుండాలన్నా యువత స్వచ్ఛతపై అవగాహన పెంపొందించుకోవాలని స్వచ్ఛ ఆంధ్రా జిల్లా కోఆర్డినేటర్ రోహిత్ సూచించారు. పాలకొల్లులోని దాసరి నారాయణరావు మహిళా డిగ్రీకళాశాలలో బుధవారం నిర్వహించిన అవగాహన సదస్సులో ఆయన పాల్గొని మాట్లాడారు. చెత్తతో ఏర్పడుతున్న సమస్యలను యువత తమ కుటుంబీకులు, బంధువులకు తెలియజేయాలన్నారు. తడి, పొడి చెత్తను వేరు చేసి పారిశుద్ధ్య కార్మికులకు విడివిడిగా అందించడం వల్ల కలిగే ప్రయోజనాలు తెలియజేశారు. ప్రిన్సిపల్ శోభారాణి, అధ్యాపకులు పాల్గొన్నారు.

కార్తిక జ్యోతులు.. పున్నమి కాంతులు

సిద్ధాంతం: గోదావరిలో పుణ్యస్నానాలు ఆచరిస్తున్న భక్తులు

పెనుగొండ, గ్రామీణ, పెనుమంట్ర, న్యూస్‌టుడే: కార్తిక పౌర్ణమి సందర్భంగా అన్ని ప్రాంతాల్లో శివాలయాలు భక్తులతో కిటకిటలాడాయి. బుధవారం తెల్లవారుజాము నుంచే భక్తులు గోదావరి నదిలో, పంట కాలువల్లో పుణ్య స్నానాలు ఆచరించి కార్తిక దీపాలు వదిలారు. పెనుగొండలోని నగరేశ్వర, మహిషాసుర మర్దని, వాసవీ కన్యకాపరమేశ్వరి ఆలయ ఆవరణలో జ్వాలా తోరణం వెలిగించారు. వాసవీశాంతిధాంలో ద్వాదశ జ్యోతిర్లింగ సహిత నగరేశ్వరస్వామి అర్ధనారీశ్వర అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. నత్తారామేశ్వరంలోని రామేశ్వరస్వామి, జుత్తిగలోని ఉమావాసుకీ రవి సోమేశ్వరస్వామి ఆలయాల్లో జ్వాలాతోరణం, జ్యోతిర్లింగార్చనలు కనుల పండువగా జరిగాయి.

ఆచంట, న్యూస్‌టుడే: ఆచంటలో రామలింగేశ్వర ఆలయానికి భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి బ్రాహ్మణులకు దీప దానాలు చేశారు. ఆలయం వెనుక ఉన్న రామగుండం చెరువు వద్ద మహిళలు కార్తిక దీపాలు వెలిగించారు.

బసవేశ్వరునికి అభిషేకాలు

పాలకొల్లు ఆధ్యాత్మికం, న్యూస్‌టుడే: పంచారామ క్షేత్రం పాలకొల్లు క్షీరారామలింగేశ్వరస్వామి ఆలయంలో తెల్లవారుజామున అభిషేకాలు చేశారు.

యలమంచిలి, న్యూస్‌టుడే: యలమంచిలిలో వైష్ణవాలయం వద్ద దీపోత్సవం వైభవంగా జరిగింది. సాయంత్రం జ్వాలా తోరణం వెలిగించారు.

ఆచంట: రామేశ్వరస్వామి ఆలయంలో భక్తుల రద్దీ

పెనుగొండ: లింగాల వీధిలో దీపాలంకరణ

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM

నరసాపురం: 80085 74504	ఆచంట: 90631 44737
పాలకొల్లు: 80085 74510	పెనుగొండ: 80085 74469
పోడూరు: 90631 44741	పెనుమంట్ర: 91212 29087

నరసాపురం గ్రామీణ, న్యూస్‌టుడే: ? గ్రామంలో డ్రెయినేజీ వ్యవస్థ లేకపోవడంతో మురుగు రోడ్లపైకి చేరి దుర్వాసన వస్తోంది. - సీతారామయ్య, కొప్పర్రు
✔ సమస్య పరిష్కారానికి చర్యలు చేపట్టాల్సిందిగా గ్రామ కార్యదర్శికి సూచిస్తాం. - కె.నాగేంద్రకుమార్, పంచాయతీ విస్తరణాధికారి

నరసాపురం పట్టణం, న్యూస్‌టుడే: ? పట్టణంలోని టేలర్ పేటలో చెత్తను సక్రమంగా తొలగించటం లేదు. దుర్వాసన, దోమల బెడద ఎక్కువగా ఉంది. - డి. రాంబాబు, నరసాపురం
✔ చెత్త తరలించేలా చర్యలు తీసుకుంటాం. - అంజయ్య, పురపాలక కమిషనర్

పెనుగొండ, న్యూస్‌టుడే: ? మునమర్రులోని పలు ప్రాంతాల్లో మురుగు నిలిచిపోయి దోమలు విజృంభిస్తున్నాయి. కె.జగన్నాథం
✔.దోమల నివారణ మందు పిచికారీ చేయిస్తాం. - టి.సూర్యనారాయణమూర్తి, ఎంపీడీవో

గోదావరి మాతకు పంచ హారతులు

పెనుగొండ గ్రామీణ, న్యూస్‌టుడే: సిద్ధాంతంలో పుష్కర రేవు వద్ద బుధవారం రాత్రి హిందూ ధర్మ పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో గోదావరి మాతకు పంచ హారతులు ఇచ్చారు. ఈ సందర్భంగా సమితి సభ్యులు మాట్లాడుతూ ప్రకృతితో మమేకమై జీవించే సంస్కృతి మనదని, పర్యావరణ పరిరక్షణలో భాగంగా జల వనరులను కాపాడుకోవడం ప్రతిఒక్కరి బాధ్యతని పేర్కొన్నారు.

సామూహికంగా సత్యదేవుని వ్రతాలు

నరసాపురం పట్టణం, న్యూస్‌టుడే: కార్తిక పౌర్ణమి సందర్భంగా నరసాపురం పట్టణంలోని రాజగోపాల స్వామి ఆలయంలో అర్చకుడు అంగర శ్రీధర్ ఆధ్వర్యంలో బుధవారం ఉదయం భక్తులతో సామూహికంగా సత్యనారాయణ స్వామి వ్రతాలు చేయించారు. దాదాపు 800 మంది పాల్గొన్నారని ఆలయ ఛైర్మన్ రామవరపు శ్రీరామ్ తెలిపారు.

నేత్రపర్వం.. పాండురంగ స్వామి కల్యాణం

మొగల్తూరు, న్యూస్‌టుడే: కేపీపాలెంసౌత్ బీచ్‌లో ఉన్న రుక్మాబాయి సమేత పాండురంగస్వామి ఆలయంలో కల్యాణ మహోత్సవాన్ని బుధవారం రాత్రి వైభవంగా నిర్వహించారు. అనంతరం సాగర తీరంలో హారతి ఇచ్చారు. ప్రభుత్వ విప్ బొమ్మిడి నాయకర్, డీసీఎంఎస్ ఛైర్మన్ చాగంటి చిన్న, ఆర్డీవో దాసి రాజు, డీఎస్పీ జి.శ్రీవేదఅరవింద తదితరులు హాజరై కల్యాణ వేడుకను తిలకించారు.

ఏళ్ల తరబడి ఎదురుచూపులే!

నిరుపయోగంగా ప్రభుత్వ భవనాలు

నరసాపురం గ్రామీణ, పెనుగొండ గ్రామీణ, పెనుమంట్ర, న్యూస్‌టుడే

గ్రామీణ ప్రాంతాల్లో రూ. లక్షలు వెచ్చించి నిర్మించిన పలు ప్రభుత్వ శాఖ భవనాలు నిరుపయోగంగా మారాయి. గత వైకాపా ప్రభుత్వ విధానాలు, నిధులు సకాలంలో మంజూరు చేయకపోవడమే ఈ పరిస్థితికి కారణమనే విమర్శలు ఉన్నాయి. 2014లో అప్పటి తెదేపా ప్రభుత్వ హయాంలో గ్రామాల్లో డ్వాక్రా స్వయం సహాయక సమాఖ్యల కార్యకలాపాలు నిర్వహించుకునేందుకు భవన నిర్మాణాలు చేపట్టారు. నరసాపురం మండలంలో గొంది, సీతారాంపురం నార్త్, పాత నవరసపురం, లిఖితపూడి, రాజుగారితోట, సరిపల్లి, లక్ష్మణేశ్వరం, దర్బరేవు తదితర గ్రామాల్లో నిర్మించిన ఈ భవనాలను 2019లో అధికారంలోకి వచ్చిన వైకాపా ప్రభుత్వం స్వాధీనం చేసుకుని గ్రామ సచివాలయాలుగా మార్పు చేసింది. తరువాత రెండేళ్లకు కొత్త భవనాలు నిర్మించి సచివాలయాలను వాటిలోకి తరలించారు. అప్పటి నుంచి గ్రామ సమాఖ్య భవనాలు ఖాళీగా దర్శనమిస్తున్నాయి. ఎలాంటి నిర్వహణ లేకపోవడంతో వీటిలో కొన్ని క్రమంగా శిథిలావస్థకు చేరుతున్నాయి.

పెనుగొండ మండలం దేవలో అసంపూర్తిగా సచివాలయ భవనం

పెనుగొండ మండలంలో... వైకాపా ప్రభుత్వ హయాంలో పెనుగొండ మండలంలో 18 గ్రామ సచివాలయాల నిర్మాణాలు చేపట్టారు. వాటిలో నాలుగు మాత్రమే పూర్తయ్యాయి. మిగిలినవి వివిధ దశల్లో ఉన్నాయి. బిల్లుల చెల్లింపుల్లో జాప్యం కారణంగా గుత్తేదారులు పనులు నిలిపేశారు. తామరాడ, ఇలపర్రు, నడిపూడి గ్రామాల్లోనూ వివిధ ప్రభుత్వ శాఖల భవనాలు నిరుపయోగంగా దర్శనమిస్తున్నాయి.

పెనుమంట్ర మండలం నెగ్గిపూడిలో రూ. 1.2 కోట్ల వ్యయంతో సమీకృత ఆక్వా ప్రయోగశాల భవనం ఇది. 2020 అక్టోబరులో పనులు చేపట్టగా గతేడాది మార్చి 15న (సాధారణ ఎన్నికలకు ముందు) హడావుడిగా భవనాన్ని ప్రారంభించారు. అప్పటి నుంచి ఇది అలంకార ప్రాయంగా మిగిలింది. ఈ ప్రయోగశాలలో భూసార పరీక్షలతో పాటు విత్తనాలు, ఎరువులు, పురుగుల మందులకు సంబంధించిన నిర్ధారణ పరీక్షలు చేయించుకోవచ్చు. వ్యాపారులు నకిలీలతో మోసం చేస్తే ఈ ప్రయోగశాల నివేదిక ఆధారంగా సాగుదారులు నష్టపరిహారం పొందే అవకాశం ఉంటుంది.

విజేతలకు బహుమతులు అందిస్తున్న ఉపాధ్యాయులు

చదువుతో పాటు కళలు అవసరం

ఈనాడు ఆధ్వర్యంలో ప్రతిభా పాటవ పోటీలు

పాలకొల్లు మార్కెట్, న్యూస్‌టుడే: విద్యార్థులు చదువుతో పాటు కళల్లోనూ రాణించాలని ఉపాధ్యాయులు సూచించారు. పాలకొల్లు ఏవీఎస్ఎన్ఎం ఉన్నత పాఠశాలలో 'ఈనాడు' ఆధ్వర్యంలో ప్రతిభా పాటవ పోటీలను బుధవారం నిర్వహించారు. 'మీకు ఇష్టమైన పండగ' అనే అంశంపై చిత్ర లేఖన పోటీలు నిర్వహించగా విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని ప్రతిభ చాటుకున్నారు. ఈ పోటీల్లో జె. శరణ్య (9వ తరగతి), షేక్ రాబియ్యా (8వ తరగతి), ఎస్. దేవకి(7వ తరగతి)లు వరుసగా ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచారు. విజేతలకు ఉపాధ్యాయులు జి. సుధరాణి, తానేటి చినబాబు, రాంజీ అంబేడ్కర్‌లు బహుమతులు, ప్రశంసా పత్రాలు అందజేశారు.

రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక

పాలకొల్లు గ్రామీణ, న్యూస్‌టుడే: పాలకొల్లు మండలం చింతపర్రు జడ్పీ ఉన్నత పాఠశాలకు చెందిన 8వ తరగతి విద్యార్థిని వీరి అభినందన రాష్ట్రస్థాయి సాఫ్ట్‌బాల్ పోటీలకు ఎంపికైనట్లు ప్రధానోపాధ్యాయుడు డి. శ్రీనివాస్ తెలిపారు. ఇటీవల ఏలూరు జిల్లా పెదవేగిలోని బీఆర్ అంబేడ్కర్ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల ప్రాంగణంలో అండర్ -14 ఎంపిక పోటీల్లో ఆమె ప్రతిభ చూపి జిల్లా జట్టులో స్థానం పొందినట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా సర్పంచి గుమ్మాపు పెద్దిరా, ఉపాధ్యాయులు ఆమెకు అభినందనలు తెలిపారు.

భాజపా బలోపేతానికి కృషి

నరసాపురం, న్యూస్‌టుడే: భాజపాను సంస్థాగతంగా బలోపేతం చేసేలా కృషి చేద్దామని ఆ పార్టీ కృష్ణా జిల్లా ఇన్‌ఛార్జి ఉన్నమట్ల కబర్ధి పిలుపునిచ్చారు. భాజపా పట్టణ శాఖ అధ్యక్షుడు రావూరి ప్రసాద్ అధ్యక్షతన నరసాపురంలో బుధవారం నిర్వహించిన పార్టీ సమావేశంలో ఆయన మాట్లాడారు. వందేమాతర గీతం విశిష్టతపై ఈ నెల 7 నుంచి పాఠశాలల విద్యార్థులకు అవగాహన కల్పించేందుకు ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిద్దామని పార్టీ కన్వీనర్ గునిశెట్టి శ్రీనివాసు సూచించారు. నాయకులు గుడాల ఈశ్వరచంద్ర, మోచర్ల శిరీష, కొప్పర్తి నరేంద్ర తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న కబర్ధి

రాజ్యసభ సభ్యుడి పర్యటన

యలమంచిలి, న్యూస్‌టుడే: రాజ్యసభ సభ్యుడు పాకా సత్యనారాయణ యలమంచిలి మండలంలో బుధవారం పర్యటించారు. మేడపాడులోని భాజపా నాయకుడు వీరాజీ స్వగృహానికి వచ్చిన ఆయనకు స్థానిక నాయకులు స్వాగతం పలికారు. అనంతరం పార్టీ అంశాలు, అభివృద్ధి, సంక్షేమం కార్యక్రమాలపై ఆయన చర్చించారు. అనంతరం దొడ్డిపట్లలో అసంపూర్తిగా నిలిచిపోయిన కల్యాణమండపాన్ని పరిశీలించారు. నార్నిమెరక పరిధిలోని గమళ్లపెంట పాకా స్వగ్రామం కావడంతో స్థానికులు ఆయనతో పాటు ఎమ్మెల్సీ బొర్రా గోపీమూర్తిని సత్కరించారు. నాయకులు తోలేటి చంటి, డి.నరసింహకుమార్, నామన శ్రీనివాస్, భాజపా జిల్లా అధ్యక్షురాలు పద్మవర్మ తదితరులు పాల్గొన్నారు.

సత్యనారాయణతో భాజపా నాయకులు

చదువులో రాణిస్తే ఉన్నతి

మొగల్తూరు, న్యూస్‌టుడే: విద్యార్థులు చదువులో రాణించి ఉన్నత స్థాయికి ఎదగడంతో పాటు కుటుంబానికి అండగా నిలవాలని నరసాపురం ఆర్డీవో దాసి రాజు సూచించారు. మండలంలోని శేరేపాలెం, మొగల్తూరు, కేపీపాలెంలలో పోలింగ్ కేంద్రాలకు ఎంపిక చేసేందుకు అందుబాటులో ఉన్న పాఠశాలలు, ఇతర భవనాలను ఆయన బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో మాట్లాడారు. తహసీల్దారు కె. రాజకిశోర్, పలు శాఖల అధికారులు పాల్గొన్నారు.

14న మండల పరిషత్తు సమావేశం

పోడూరు, న్యూస్‌టుడే: పోడూరు మండల పరిషత్తు సర్వసభ్య సమావేశాన్ని ఈ నెల 14న మధ్యాహ్నం 2 గంటలకు నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో బీఎస్ఎల్ మంగాకుమారి తెలిపారు. ఎంపీపీ సబ్బితి సుమంగళి అధ్యక్షతన జరిగే ఈ సమావేశానికి ఎంపీటీసీ సభ్యులు, సర్పంచులు, ప్రజా ప్రతినిధులు, అన్నిశాఖల మండల అధికారులు విధిగా హాజరుకావాలన్నారు.

ఆలయ ఈవోకు ఉద్యోగోన్నతి

నరసాపురం పట్టణం, న్యూస్‌టుడే: నరసాపురం పట్టణంలోని రాజగోపాలస్వామి ఆలయ ఈవోగా పనిచేస్తున్న కె. రామచంద్రరావు గ్రేడ్ 2 ఈవోగా పదోన్నతి పొందారు. ఈ మేరకు దేవాదాయ శాఖ ఉన్నతాధికారులు నుంచి బుధవారం ఉత్తర్వులు జారీ చేసినట్లు ఆయన తెలిపారు.

గోదావరిలో మునిగి మృతి

ఆచంట, న్యూస్‌టుడే: వశిష్ఠ గోదావరిలో గల్లంతైన వ్యక్తి మృతి చెందారు. పోలీసుల కథనం ప్రకారం. ఆచంట మండలం కరుగోరుమిల్లి పరిధి నల్లివారిపేటకు చెందిన ఇంజేటి పెద్దిరాజు(55) బుధవారం మధ్యాహ్నం పశువులను కడిగేందుకు కరుగోరుమిల్లి వద్ద గోదావరిలోకి దిగారు. ఆయన ప్రమాదవశాత్తూ నదిలో మునిగి కొట్టుకుపోయారు. నదిలో గాలించగా కొద్దిదూరంలో పెద్దిరాజు మృతదేహం లభ్యమైంది. పెద్దిరాజు వ్యవసాయంతో పాటు రెండు పశువులను మేపుతూ కుటుంబాన్ని పోషించుకుంటున్నారు. ఈ ఘటనపై అతడి కుమారుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.

దాడికి పాల్పడిన 10 మందిపై కేసు

పోడూరు, న్యూస్‌టుడే: వద్దిపర్రుకు చెందిన పరుచూరి సూరిబాబు, అతడి కుటుంబ సభ్యులపై కర్రలతో దాడికి పాల్పడిన 10 మందిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై సుధాకరరెడ్డి బుధవారం విలేకరులకు తెలిపారు. స్థానికులు చిలకలపూడి మసేనురావు, అతడి భార్య సరోజిని, కుమారుడు కేశవ్, కుటుంబ సభ్యులు కొల్లా ప్రసాద్, శ్రీనివాస్, లక్ష్మితో పాటు మరో అయిదుగురిపై కేసు నమోదు చేసినట్లు చెప్పారు.

కనీస వసతులూ కరవే!

పెనుగొండ గ్రామీణ, న్యూస్‌టుడే: దేవ గ్రామంలోని పేదల కాలనీలో కనీస వసతులు లేక నివాసితులు ఇబ్బందులు పడుతున్నారు. ఈ కాలనీలో 35 కుటుంబాలు నివాసం ఉంటున్నాయి. రహదారులు, డ్రెయినేజీ వ్యవస్థ లేకపోవడంతో వర్షాలు కురిసినప్పుడు కాలనీలో ఇళ్ల చుట్టూ నీరు నిలిచిపోతోందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రోజుల తరబడి మురుగు నిలిచిపోవడంతో దోమల బెడద పెరిగి అనారోగ్యాలకు గురవుతున్నామని చెబుతున్నారు. అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి కాలనీలో మౌలిక వసతులు కల్పించాలని కోరుతున్నారు. ఈ అంశంపై పంచాయతీ కార్యదర్శి వెంకటేశ్వరరావు స్పందిస్తూ కాలనీల్లో సమస్యలను ఉన్నతాధికారులు నివేదించినట్లు చెప్పారు.

అదుపుతప్పితే అంతే..!

పాలకొల్లు, న్యూస్‌టుడే: కాలువలపై నిర్మించిన వంతెన అప్రోచ్ ఎత్తుగా ఉన్న ప్రాంతాల్లో రక్షణ గోడ లేకపోతే ప్రయాణం ఎంత ప్రమాదమో ఈ చిత్రం చూస్తే అర్థమవుతుంది. యలమంచిలి మండలం లక్ష్మీపాలెం గ్రామానికి ఏటిగట్టు దగ్గర ఉన్న బ్యాంకు కెనాల్ దాటి వెళ్లడానికి వంతెన నిర్మించారు. ఇక్కడ ఎత్తుగా ఉన్న అప్రోచ్‌పైకి ఎక్కి మలుపు తిరిగి వంతెన దాటాల్సిన పరిస్థితి. ద్విచక్రవాహనాలు, ఆటోలు వేగంగా వెళ్లి అదే స్థాయిలో మలుపు తిరగడం ఆందోళనకరంగా మారింది. వాహనం ఏ మాత్రం అదుపుతప్పినా నేరుగా 20 అడుగుల లోతులో ఉన్న కాలువలోకి పడిపోయే ప్రమాదముందని స్థానికులు చెబుతున్నారు.

బ్యాంకు కెనాల్ అప్రోచ్‌కు రక్షణ గోడ లేని ప్రాంతం

వానొస్తే.. అవస్థే!

పాలకొల్లు మార్కెట్, న్యూస్‌టుడే: పాలకొల్లు పట్టణంలో బుధవారం కొద్దిసేపు కురిసిన వర్షానికి రహదారులు జలమయమయ్యాయి. మండెల వారివీధి, కర్ణాలవారి వీధి తదితర ప్రాంతాల్లో డ్రెయిన్లలో మురుగు రహదారిపైకి చేరింది. స్థానికులు మురుగులో రాకపోకలకు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. పాలకొల్లు లాకుల కూడలి వద్ద ఏర్పడిన గుంతల్లో వాన నీరు చేరడంతో వాహన చోదకులు ప్రమాదాల బారినపడుతున్నారు.

మండెలవారి వీధిలో నిలిచిన వాననీరు

పేదలకు వరం సీఎం సహాయ నిధి

పోడూరు, న్యూస్‌టుడే: ఎన్టీఆర్ ఆరోగ్య సేవల పథకం వర్తించని పేద రోగులకు సీఎం సహాయ నిధి వరం లాంటిదని ఆచంట ఎమ్మెల్యే పితాని సత్యనారాయణ అన్నారు. కొమ్ముచిక్కాలలో బుధవారం నిర్వహించిన కార్యక్రమంలో ఆయన పాల్గొని పోడూరు, పెనుమంట్ర, ఆచంట, పెనుగొండ మండలాలకు చెందిన లబ్ధిదారులకు సీఎం సహాయ నిధి చెక్కులు అందజేసి మాట్లాడారు. ముఖ్యమంత్రి చంద్రబాబు పేదల సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తున్నారన్నారు. అనంతరం 45 మందికి రూ.17.69 లక్షల విలువైన చెక్కులు అందజేశారు. తెదేపా పోడూరు మండల అధ్యక్షుడు రుద్రరాజు రమేశ్‌రాజు, కవిటం సొసైటీ అధ్యక్షుడు ఊడిగ శ్రీనివాసరావు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

చెక్కు అందజేస్తున్న ఎమ్మెల్యే పితాని

ప్రజల మన్ననలు పొందాలి..

పెనుగొండ, న్యూస్‌టుడే: గ్రామాల్లో సమస్యలు పరిష్కరించి ప్రజల మన్ననలు పొందాలని ఆచంట ఎమ్మెల్యే పితాని సత్యనారాయణ తెలిపారు. బుధవారం స్థానిక ఎన్ఆర్‌కే విల్లాలో కూటమి నాయకులు, కార్యకర్తలతో నిర్వహించిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ప్రజా సమస్యలు తెలుసుకుని వాటి పరిష్కారానికి కృషి చేయాలని వివరించారు. సర్పంచి నక్కా శ్యామలాసోని, పెనుగొండ సొసైటీ ఛైర్మన్ నక్కా వేదవ్యాసశాస్త్రి, తెదేపా, భాజపా, జనసేన మండల అధ్యక్షులు గుత్తుల లోకేశ్, దొడ్డిపట్ల నాగూర్, కొండవీటి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

చేనేత కార్మికులకు అండగా ప్రభుత్వం

పాలకొల్లు గ్రామీణ, న్యూస్‌టుడే: రాష్ట్రంలో చేనేత కార్మిక కుటుంబాలకు ప్రభుత్వ అన్ని విధాలా అండగా నిలుస్తోందని రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు అన్నారు. పాలకొల్లు మండలం చింతపర్రు గ్రామంలో చేనేత కుటుంబాలకు ఆయన బుధవారం కూటమి నాయకులతో కలిసి బియ్యం, నిత్యావసర సరకులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తుపాను ప్రభావంతో ఉపాధి కోల్పోయిన చేనేత కార్మిక కుటుంబాలను ఆదుకునేలా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్‌లు మంత్రివర్గ సమావేశంలో చర్చించి నిర్ణయం తీసుకున్నారన్నారు. మాజీ ఎమ్మెల్సీ అంగర రామమోహన్, సర్పంచి గుమ్మాపు పెద్దిరాజు, పాములు రజనీకుమార్ తదితరులు పాల్గొన్నారు.

నిత్యావసర సరకులు అందిస్తున్న మంత్రి నిమ్మల

యలమంచిలి, న్యూస్‌టుడే: విపత్తుల వేళ పేదలను ఆదుకునేది కూటమి ప్రభుత్వం మాత్రమేనని పలువురు నాయకులు అన్నారు. యలమంచిలి, వైవీ లంకగ్రామాల్లో తుపాను బాధితులుగా ఉన్న మత్స్యకార కుటుంబాలకు బియ్యం, నిత్యావసర సరకులను నాయకులు బుధవారం పంపిణీ చేశారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న తెదేపా మండలాధ్యక్షుడు మామిడిశెట్టి పెద్దిరాజు, నాయకులు బొప్పన హరికిశోర్, తమ్మినీడి శ్రీనివాస్, ఉన్నమట్ల ప్రేమ్‌కుమార్, కాసా సత్య, బర్రే ప్రసాద్, చిలుకూరి శ్రీనివాస్ పాల్గొన్నారు.

మత్స్యకారులకు లబ్ధి చేకూర్చండి

నరసాపురం, న్యూస్‌టుడే: చేపల వేట నుంచి ఇతర వృత్తుల్లోకి మళ్లిన మత్స్యకారులకు ప్రభుత్వం కొత్తగా అమలు చేయనున్న ఆదరణ 3.0 పథకం ద్వారా లబ్ధి చేకూర్చాలని మత్స్యకార కార్పొరేషన్ ఛైర్మన్ కొల్లు పెద్దిరాజు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. అమరావతిలో బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత, ప్రభుత్వ కార్యదర్శులతో బుధవారం నిర్వహించిన సమావేశంలో ఈ మేరకు పలు ప్రతిపాదనలు చేసినట్లు ఆయన పేర్కొన్నారు.

పంపిణీలో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు

నరసాపురం, మొగల్తూరు, న్యూస్‌టుడే: తుపాను బాధితులకు ప్రభుత్వం అందించిన బియ్యం, నిత్యావసర సరకుల పంపిణీ నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని నరసాపురం ఎస్సై ఐవీవీ సత్యనారాయణ హెచ్చరించారు. పట్టణంలో పలు రేషన్ దుకాణాలను ఆయన బుధవారం సందర్శించి సరకుల పంపిణీ తీరును పరిశీలించారు. లబ్ధిదారులు నిత్యావసర సరకులను వెంటనే చౌకడిపోల నుంచి తీసుకోవాలని మొగల్తూరు తహసీల్దారు కె. రాజకిశోర్ సూచించారు.

శిబిరాన్ని ప్రారంభించిన సీఐలు

సేవలు అభినందనీయం

పాలకొల్లు సాంస్కృతికం, న్యూస్‌టుడే: పాలకొల్లులో ఆర్అండ్ఆర్ ఫ్రెండ్స్ సేవా సమితి ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని పట్టణ సీఐ కె. రజనీకుమార్ బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వచ్ఛంద సంస్థలు, సమితులు అందిస్తున్న సేవలతో ఎంతోమందికి మేలు చేకూరుతుందన్నారు. అనంతరం పలువురు యువకులు రక్తదానం చేశారు. గ్రామీణ సీఐ జి. శ్రీనివాస్, తులా రామలింగేశ్వరరావు సభ్యులు పాల్గొన్నారు.

బీసీలకు రాజకీయ రిజర్వేషన్లు కల్పించాలి

పాలకొల్లు మార్కెట్, న్యూస్‌టుడే: చట్టసభల్లో బీసీలకు రాజకీయ రిజర్వేషన్లు కల్పించాలని, కులగణన ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించాలని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ముద్దాడ గణేశ్ భవాని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. పాలకొల్లులో ఆర్. కృష్ణయ్య జాతీయ బీసీ సంక్షేమ సంఘం నియోజకవర్గ సమావేశం బుధవారం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బలహీనవర్గాలకు ఏ పార్టీ సముచిత స్థానం కల్పించడం లేదన్నారు. అనంతరం సంఘం మహిళా విభాగం నియోజకవర్గ ప్రధాన కార్యదర్శిగా పాలవలస నాగవిజయలక్ష్మిని నియమించినట్లు ప్రకటించారు. నాయకులు కోరుకొండ సుబ్బారావు, వింజరపు శంకరం, ముదపాక రాజా, నాగులకొండ మంగదేవి తదితరులు పాల్గొన్నారు.

కలప తరలింపుపై అభ్యంతరం

నరసాపురం గ్రామీణ, న్యూస్‌టుడే: సీతారాంపురం సౌత్‌లోని రామన్నపాలెం పంట కాలువను ఆనుకుని ఉన్న వృక్షాలు ఇటీవల తుపాను ప్రభావంతో కూలిపోయాయి. వీటిని బుధవారం యంత్రాలతో ముక్కలుగా నరికి ట్రాక్టర్లపై ఎగుమతి చేసి తరలించేందుకు సిద్ధమవుతుండగా కూటమి నాయకులు కొండేటి వెంటేశ్వరస్వామి (త్రినాథ్), మారుబోయిన శ్రీనివాస్, రావి వీరాస్వామి, కూనపరెడ్డి ఏసు తదితరులు చెట్ల అభ్యంతరం చెప్పి అడ్డుకున్నారు. వారు మాట్లాడుతూ కూలిన చెట్ల కలపకు బహిరంగ వేలం నిర్వహించాలంటే ముందుగా వివరాలను పంచాయతీ కార్యాలయం వద్ద నోటీసు బోర్డులో ఉంచాలన్నారు. కానీ అధికారులు నిబంధనలు పాటించకుండా కలపను ఏకపక్షంగా ఎవరికో కట్టబెట్టారని ఆరోపించారు. రాజకీయ జోక్యంతోనే ఈ విధంగా వ్యవహరించారని ధ్వజమెత్తారు. తుపానుకు నేలకూలిన చెట్లను తరలించుకొనేందుకు నిబంధనల మేరకు ఈ నెల 4న జలవనరులశాఖ కార్యాలయంలో బహిరంగ వేలం నిర్వహించినట్లు ఆ శాఖ ఏఈఆర్. శ్రీనివాసరావు తెలిపారు.

వాహనాలను అడ్డుకున్న కూటమి నాయకులు

లాభదాయకంగా పశుపోషణ: డీడీ

గణపవరం, న్యూస్‌టుడే: రైతులకు అదనపు ఆదాయ వనరు అయిన పశుపోషణను లాభదాయకంగా మార్చేందుకు కూటమి ప్రభుత్వం కృషి చేస్తోందని పశుసంవర్ధక శాఖ ఉప సంచాలకుడు ఎల్. కె. సుధాకర్ అన్నారు. జల్లికొమ్మర రైతు సేవా కేంద్రంలో బుధవారం నిర్వహించిన మెగా పశువైద్య శిబిరాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. శిబిరానికి తోలుకొచ్చిన పశువులకు గర్భకోశ వ్యాధి పరీక్షలు చేసి మందులు అందజేశారు. ఈ శిబిరంలో లేగదూడల ప్రదర్శన ప్రత్యేకాకర్షణగా నిలిచింది. ఆరోగ్యంగా, అందమైన దూడలను ఎంపిక చేసి రైతులకు బహుమతులు అందజేశారు. ఏడీఏ నాయక్, మండల పశు వైద్యాధికారి మహేశ్, నాయకులు రాంబాబు, మహంకాళి తదితరులు పాల్గొన్నారు.

కానరాని ప్రథమ చికిత్స కిట్లు

నరసాపురం పట్టణం, పాలకొల్లు మార్కెట్, న్యూస్‌టుడే: బస్సుల్లో తప్పనిసరిగా ఉండాల్సిన ప్రథమ చికిత్స కిట్లు కనిపించడం లేదు. పలు ఆర్టీసీ డిపోల పరిధిలో బస్సులను 'న్యూస్‌టుడే' పరిశీలించగా వాటి జాడ లేదు. ఇటీవల సంభవించిన వరుస ప్రమాదాలతో ప్రజలు ఆందోళన చెందుతున్నారు. ఇలాంటి పరిస్థితుల్లోనూ కనీసం ప్రథమ చికిత్స పరికరాలను బస్సుల్లో అందుబాటులో ఉంచకపోవడంపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. నరసాపురం డిపోలో కనీసం ఒక్క బస్సులో కూడా పరికరాలు లేకుండా ఖాళీ పెట్టెలను ఉంచారు.

ఖాళీగా ఉన్న పెట్టె

స్వచ్ఛంద సంస్థ ఇచ్చినా.. ఇటీవల నరసాపురం డిపోలో సుమారు 70 బస్సులకు పాలకొల్లుకు చెందిన ఒక స్వచ్ఛంద సంస్థ 70 ప్రాథమిక చికిత్స కిట్లను ఉచితంగా అందించింది. కానీ వాటిని బస్సుల్లో ఉంచలేదు. ఈ అంశంపై డిపో మేనేజర్ సుబ్బన్నరెడ్డిని 'న్యూస్‌టుడే' సంప్రదించగా పరిశీలించి అన్ని బస్సుల్లో ప్రాథమిక చికిత్స కిట్లను అంటుబాటులోకి ఉంచేలా చర్యలు తీసుకుంటామని చెప్పారు.

(c) eenadu

తాడేపల్లిగూడెం
• తాడేపల్లిగూడెం • తణుకు

మూతలు లేని సామగ్రిలో నీటిని పరిశీలిస్తున్న అధికారులు

నిల్వ నీటిలో దోమల వృద్ధి

అత్తిలి గ్రామీణం, న్యూస్‌టుడే: అత్తిలి రైల్వే స్టేషన్ రోడ్డులో బుధవారం సబ్ యూనిట్ అధికారి జి.వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో ఫ్రైడే - డ్రైడే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా నిరుపయోగంగా ఉన్న సామగ్రిలో నిల్వ ఉన్న నీటిని ఆయన పరిశీలించారు. నిల్వ ఉన్న నీటిలో దోమలు వృద్ధి చెందుతాయని తెలిపారు. నిల్వ చేసుకునే పాత్రలపై మూతలు ఉంచాలన్నారు. డ్రెయిన్లలో చెత్త వేయొద్దని, శుభ్రత పాటించాలని సూచించారు. కార్యక్రమంలో అత్తిలి పీహెచ్‌సీ వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

పాఠశాలల్లో సమ్మెటివ్ పరీక్షలు

ఇరగవరం, న్యూస్‌టుడే: మండలంలోని ప్రభుత్వ పాఠశాలల్లో ఈ నెల 10 నుంచి సమ్మెటివ్-1 పరీక్షలు నిర్వహిస్తున్నట్లు మండల విద్యాశాఖాధికారి ఎస్.శ్రీనివాసరావు బుధవారం తెలిపారు. 6 నుంచి 10వ తరగతి చదివే విద్యార్థులకు ఈ నెల 10 నుంచి, ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు 11 నుంచి ప్రారంభమవుతాయని వివరించారు.

నిర్లక్ష్యం.. కాకూడదు ప్రమాదం

తణుకు, న్యూస్‌టుడే: ప్రమాదమని తెలిసినా కొంత మంది నిర్లక్ష్య ధోరణి వీడటంలేదు. బుధవారం తణుకులో అరటిగెలల లోడుతో వెళ్తున్న వాహనంపై కూలీలు నిర్లక్ష్యంగా కూర్చుని ప్రయాణించడాన్ని 'న్యూస్‌టుడే' క్లిక్‌మనిపించింది. ఇటువంటి ప్రయాణాలతో తరచూ ప్రమాదాలు జరుగుతున్నా వీటిని పర్యవేక్షించాల్సిన అధికారులు పట్టించుకోవడం లేదు. ప్రమాదాలను అరికట్టేలా అధికారులు చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

ప్రథమ చికిత్స కిట్టు.. మందులుంటే ఒట్టు

తణుకు, తాడేపల్లిగూడెం వన్‌టౌన్, న్యూస్‌టుడే: ఆర్టీసీ బస్సుల్లో ప్రథమ చికిత్స పెట్టెలు(ఫస్ట్ ఎయిడ్) అలంకారప్రాయంగా మారాయి. ఆర్టీసీ బస్సు ప్రయాణం సురక్షితం అని చెబుతున్న అధికారులు ప్రయాణికుల భద్రతను మాత్రం గాలికొదిలేశారు. వారికి కల్పించాల్సిన సదుపాయాలపై మిన్నకుంటున్నారు. నిత్యం పర్యవేక్షించాల్సిన అధికారుల పర్యవేక్షణ నానాటికీ తీసికట్టుగా మారుతోంది. మోటారు వాహనాల చట్టం ప్రకారం ఆర్టీసీ, విద్యాసంస్థల బస్సుల్లో ప్రథమ చికిత్స పెట్టెలు కచ్చితంగా ఉండాలి. కానీ అధికశాతం ఆర్టీసీ బస్సుల్లో సామగ్రి కనిపించడం లేదు. దీంతో ప్రయాణికులు గాయపడితే సమీపంలోని ఆసుపత్రికి వెళ్లే వరకు చికిత్స అందడటంలేదని ప్రయాణికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

తణుకు డిపో బస్సులో అలంకారంగా పెట్టె

ఖాళీగా.. తణుకు, తాడేపల్లిగూడెం డిపోలకు చెందిన బస్సులను బుధవారం 'న్యూస్‌టుడే' పరిశీలించగా చాలా వరకు పెట్టెలు ఖాళీగా దర్శనమిస్తున్నాయి. మరి కొన్ని బస్సుల్లో వీటి ఊసేలేదు. ప్రయాణికులకు చిన్నపాటి గాయాలైతే వెంటనే కండక్టరు ప్రథమ చికిత్స పెట్టెలోని మందులు, బ్యాండేజీ తీసుకుని చికిత్స చేయాలి. ఇందుకు వారికి శిక్షణ కూడా ఇస్తుంటారు. బస్సు బయలుదేరే ముందు ప్రథమ చికిత్స పెట్టెలో ఆ సామగ్రి ఉందా లేదా అని పరిశీలించుకోవాల్సి ఉంటుంది. కానీ అటు వైపు చూడటమే మానేశారు.

రోజుకు 25 వేల మంది ప్రయాణం.. తణుకు డిపోకు 70, తాడేపల్లిగూడేనికి 60 బస్సులు ఉండగా నిత్యం భీమవరం, ఏలూరు, నరసాపురం, నిడదవోలు, రాజమహేంద్రవరం, విజయవాడ, విశాఖపట్నం, హైదరాబాదు, తిరుపతి, సింధనూరు తదితర ప్రాంతాలకు రాకపోకలు సాగిస్తుంటాయి. దాదాపుగా 25 వేల మందిని వారి గమ్యస్థానాలకు చేరుస్తుంటాయి. రోజుకు గూడెం డిపోకు రూ.9 లక్షలు, తణుకు రూ.10 లక్షల వరకు ఆదాయం వస్తుంది. మౌలిక సదుపాయాలు మాత్రం కల్పించడం లేదు. చాలా బస్సులు పాతవి కావడంతో ఇనుప రేకులు గీసుకుని రక్తం కారుతున్నాయి.

ఇవీ ఉండాల్సినవి.. అయోడిన్, యాంటీ సెప్టిక్ క్రీం, దూది, కత్తెర, కాటన్ బ్యాండేజ్, గాయాలకు ఎలాస్టిక్, వాటర్‌ప్రూఫ్ ప్లాస్టర్.

★ ప్రతి బస్సును పరిశీలించి చర్యలు తీసుకుంటామని ఆర్టీసీ తణుకు, తాడేపల్లిగూడెం డిపోల మేనేజర్లు ఎస్.గిరిధర్ కుమార్, పి.దానమ్మ తెలిపారు.

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM

తాడేపల్లిగూడెం	: 99488 53114
తణుకు	: 85558 50851
తణుకు గ్రామీణం	: 63005 79402
అత్తిలి	: 91548 46774

తాడేపల్లిగూడెం వన్‌టౌన్, న్యూస్‌టుడే: ? రాకెట్ పార్క్ పక్క రోడ్డు దీర్ఘకాలంగా నిర్మాణం చేపట్టక పోవడంతో స్థానికులు రాకపోకలకు ఇబ్బందులు పడుతున్నారు. **-ఏడుకొండలు, స్థానికుడు**

✔ రహదారి నిర్మాణ పనులు చేపట్టేలా చర్యలు చేపడతాం. **- ఎం.ఏసుబాబు, పురపాలక కమిషనర్**

? తాడేపల్లిగూడెం శేషమహల్ రోడ్డులోని చిన ఆంజనేయస్వామి ఆలయం వెనుక మురుగు బోదెలో వ్యర్థాలు పేరుకుని నీరు నిల్వ ఉండటంతో పరిసరాలు కాలుష్యం అవుతున్నాయి. **- వెంకన్న**

✔ వ్యర్థాలు తొలగించి నీరు సాఫీగా ముందుకు సాగేలా చర్యలు చేపడతాం. **- సోమేశ్వరరావు, శానిటరీ ఇన్‌స్పెక్టర్**

వాసవీ జాగృతి క్లబ్ నూతన కార్యవర్గం ఎన్నిక

తాడేపల్లిగూడెం వన్‌టౌన్, న్యూస్‌టుడే: వాసవీ ఇంటర్నేషనల్ తాడేపల్లిగూడెం వాసవీ జాగృతి క్లబ్ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారం బుధవారం పట్టణంలోని వేణుగోపాల్ ఫంక్షన్ హాలులో నిర్వహించారు. క్లబ్ అధ్యక్షుడిగా మండ పవన్, కార్యదర్శిగా మద్దుల కృష్ణమోహన్, కోశాధికారిగా మండ జ్ఞానేష్ ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా వారిని వాసవీ జాగృతి ఇంటర్నేషనల్ ఎగ్జిక్యూటివ్ ఉపాధ్యక్షుడు ఆర్యన్ నాగసూరి మురళీ మోహనరావు, గవర్నర్ శ్రీకాకుళపు కాళీకృష్ణ ప్రత్యేకంగా అభినందించారు. కార్యక్రమంలో ఏపీ ఆర్యవైశ్య కార్పొరేషన్ డైరెక్టర్ పద్మనాభుని మురళీ మోహనరావు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు సూచనలిస్తున్న గంగాధర్

నషాముక్త్ అభియాన్‌పై అవగాహన

ఎల్.అగ్రహారం(తాడేపల్లిగూడెం వన్‌టౌన్), న్యూస్‌టుడే: నషాముక్త్ అభియాన్‌పై అవగాహన కార్యక్రమాన్ని తాడేపల్లిగూడెం దేవీ ఎడ్యుకేషన్ సొసైటీ ఆధ్వర్యంలో బుధవారం మండలంలోని ఎల్.అగ్రహారం జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో నిర్వహించారు. ఈ సందర్భంగా మానసిక వికాస నిపుణుడు గంగాధర్ మాట్లాడుతూ విద్యార్థులు మాదక ద్రవ్యాల వినియోగానికి దూరంగా ఉండాలని సూచించారు. అనంతరం విద్యార్థులతో హాస్య యోగా చేయించారు. కార్యక్రమంలో పాఠశాల ఇన్‌ఛార్జి ప్రధానోపాధ్యాయురాలు హేమలత, దేవీ ఎడ్యుకేషనల్ సొసైటీ వై.కృష్ణవేణి, పార్ల వెంకటేశ్వరరావు, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

విజేతలతో ఉపాధ్యాయులు

చిత్రం.. అబ్బురం

తణుకు, న్యూస్‌టుడే: 'ప్రకృతి అందాలు' అనే అంశంపై స్థానిక ఎస్‌సీఐఎం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో బుధవారం 'ఈనాడు' ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రతిభా పాటవ పోటీల్లో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. పర్వతాలు, నదులు, చెట్లు, పక్షుల అందాలను చిత్ర రూపంలో మలిచి ప్రతిభ చాటారు. ఈ పోటీల్లో వి.బోసు, ఎం.నవీన్ బాబు, సీహెచ్.ప్రకాశ్ వరుసగా ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచారు. విజేతలకు కళాశాల ఇన్‌ఛార్జి ప్రిన్సిపల్ ఎల్.శ్రీనివాసు బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో అధ్యాపకులు పి.జగన్‌మోహన్‌రావు, ఎన్.సుజాత పాల్గొన్నారు.

చిత్రాలు గీస్తున్న విద్యార్థినులు

సంక్రాంతి నాటికి అందుబాటులోకి తెస్తాం: బొలిశెట్టి

పనులను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే శ్రీనివాస్

సుబ్బారావుపేట(తాడేపల్లిగూడెం వన్‌టౌన్), న్యూస్‌టుడే: తాడేపల్లిగూడెం జడ్పీ ఉన్నత పాఠశాల మైదానాన్ని దాతల సహకారంతో అభివృద్ధి చేస్తున్నామని, సంక్రాంతి నాటికి పనులు పూర్తిచేసి అందుబాటులోకి తీసుకొస్తామని ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ తెలిపారు. బుధవారం కడకట్లలోని ఈత కొలను, జడ్పీ ఉన్నత పాఠశాల మైదానంలో అభివృద్ధి పనులను కూటమి నాయకులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కబడ్డీ, ఖోఖో, వాలీబాల్, వ్యాయామశాల, షటిల్ కోర్టు, నడకబాట తదితరాలను నిర్మిస్తున్నామన్నారు. కళాకారులకు పుట్టినిల్లు అయిన తాడేపల్లిగూడెంలో కళాకేంద్రం నిర్మిస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో నాయకులు పాలూరి వెంకటేశ్వరరావు, వర్తనపల్లి కాశీ, ఎన్.వి.సత్యనారాయణ, కూచిపూడి అనిల్ కుమార్, దువ్వ శ్రీను, చాపల రమేశ్ తదితరులు పాల్గొన్నారు. ★ జాతీయ రహదారిపై ప్రమాదానికి గురైన అమృతపురం గ్రామానికి చెందిన రుద్ర ఏసుకు ఎమ్మెల్యే తన సొంత నిధుల నుంచి రూ.10 వేలు ఆర్థిక సహాయం అందించారు.

ఎర్రజెండా ముద్దుబిడ్డ బాబూరావు

చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న నాయకులు

బ్రహ్మానందరెడ్డి మార్కెట్(తాడేపల్లిగూడెం వన్‌టౌన్), న్యూస్‌టుడే: ఎర్రజెండా ముద్దుబిడ్డ చింతకాయల బాబూరావు అని తాడేపల్లిగూడెం బ్రహ్మానందరెడ్డి మార్కెట్ ఉల్లిపాయల యూనియన్ నాయకులు అన్నారు. బుధవారం సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు చింతకాయల బాబూరావు వర్ధంతి సభను చల్లా చంద్రరావు అధ్యక్షతన నిర్వహించారు. ముందుగా ఆయన చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో యూనియన్ గౌరవాధ్యక్షుడు సిరపరపు రంగారావు, అధ్యక్షుడు చల్లా చంద్రరావులు, కరక వెంకట్రావు, సిరపరపు గణేష్, బేతా అప్పారావు, సలమూరి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు. ★ ఇటుకులగుంటలో సీపీఎం ఆధ్వర్యంలో బాబూరావు సంతాప సభను పార్టీ మండల కన్వీనర్ పాలుపురి సత్యనారాయణ ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు.

15న ఉచిత ఉపకరణాల నిర్ధారణ శిబిరం

తాడేపల్లిగూడెం వన్‌టౌన్, న్యూస్‌టుడే: నియోజకవర్గంలో 1 నుంచి 12 తరగతులు చదువుతున్న దివ్యాంగులకు ఉచిత ఉపకరణాల నిర్ధారణ శిబిరాలను సమగ్రా శిక్షా ఆధ్వర్యంలో నిర్వహిస్తామని అదనపు ప్రాజెక్టు సమన్వయకర్త పి.శ్యామ్ సుందర్ తెలిపారు. ఈ నెల 15న పెంటపాడు పోస్ట్‌బేసిక్ స్కూల్‌లో నిర్వహిస్తామని వివరించారు.

లాభదాయకంగా పశుపోషణ: డీడీ

గణపవరం, న్యూస్‌టుడే: రైతులకు అదనపు ఆదాయ వనరు అయిన పశుపోషణను లాభదాయకంగా మార్చేందుకు కూటమి ప్రభుత్వం కృషి చేస్తోందని పశుసంవర్ధక శాఖ ఉప సంచాలకుడు ఎల్.కె.సుధాకర్ అన్నారు. జల్లికొమ్మర రైతు సేవా కేంద్రంలో బుధవారం నిర్వహించిన మెగా పశువైద్య శిబిరాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు.

తుపాను బాధితులందరికీ న్యాయం చేశాం

బాధితులకు నిత్యావసరాలు అందిస్తున్న బాబీ తదితరులు

మీనవల్లూరు(తాడేపల్లిగూడెం వన్‌టౌన్), న్యూస్‌టుడే: పెంటపాడు మండలంలో తుపాను బాధితులందరికీ న్యాయం చేశామని జనసేన మండల అధ్యక్షుడు పుల్లా బాబీ అన్నారు. మండలంలోని మీనవల్లూరులో బుధవారం ఆయన ఆధ్వర్యంలో తుపాను బాధితులు 135 మందికి నిత్యావసరాలు అందజేశారు. కార్యక్రమంలో కసిరెడ్డి మధులత, ఇమ్మంది శ్రీను, కూటమి నాయకులు పాల్గొన్నారు.

క్రీడా వికాసం.. భవిత ఉల్లాసం

గణేష్‌నగర్, కడకట్ల(తాడేపల్లిగూడెం వన్‌టౌన్), న్యూస్‌టుడే: తాడేపల్లిగూడెం పట్టణంలో గత ప్రభుత్వం నిర్లక్ష్యానికి గురైన నిర్మాణాలు ప్రగతి చిహ్నాలుగా మారుతున్నాయి. తెదేపా ప్రభుత్వ హయాంలో ప్రారంభించిన ఇండోర్ స్టేడియం, ఈతకొలను నిర్మాణ పనులను వైకాపా అధికారంలోకి వచ్చాక పట్టించుకోలేదు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ ఆయా పనులు పూర్తయ్యేందుకు తన సొంత నిధులు రూ.30 లక్షలు వెచ్చించగా.. ఆయన స్నేహితులు, దాతలు రూ.1.05 కోట్లు సమకూర్చారు. త్వరలో ఇవి అందుబాటులోకి రానున్న నేపథ్యంలో క్రీడాకారులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

ఇండోర్ స్టేడియం.. ఇండోర్ స్టేడియం నిర్మాణానికి 2017లో గణేశ్ నగర్‌లో రూ.2 కోట్లు అంచనా వ్యయంతో శంకుస్థాపన చేశారు. దాదాపు 80 శాతం పనులు పూర్తయ్యాక 2019 ఎన్నికల్లో అధికారంలోకి వచ్చిన వైకాపా ప్రభుత్వం అయిదేళ్ల పాటు ఉద్దేశపూర్వకంగా వీటిని నిలిపివేసింది. దీంతో పిచ్చిమొక్కలు మొలిచి అసాంఘిక కార్యకలాపాలకు నిలయంగా మారింది. ఎమ్మెల్యే చొరవతో పనులు తుది దశకు చేరాయి.

ఈతకొలను.. కడకట్ల ద్వారకా నగర్‌లో 2018లో రూ.1.35 కోట్లతో ఈత కొలను నిర్మాణ పనులు ప్రారంభమయ్యాయి. 75 శాతం పనులు పూర్తయ్యాక వైకాపా ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది. స్థానికులు ప్రభుత్వానికి ఎన్ని సార్లు విన్నవించుకున్నా పట్టించుకోలేదు. ఈ క్రమంలో ఎమ్మెల్యే ప్రత్యేక శ్రద్ధ పెట్టడంతో పనులు పూర్తి చేసుకుని ప్రారంభానికి సిద్ధమైంది. పట్టణంలో ఒకేసారి రెండు క్రీడా వేదికలు అందుబాటులోకి వస్తుండటంతో విద్యార్థులకు చదువుతో పాటు క్రీడలకు ఊతం ఇచ్చినట్లయింది.

ఆటల నిలయం.. దాతల సాయం

తాడేపల్లిగూడెంలోని తేతలి సత్యనారాయణమూర్తి జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల మైదానంలో పలు అభివృద్ధి కార్యక్రమాలు జోరుగా సాగుతున్నాయి. విద్యార్థుల క్రీడా వికాసానికి దోహదపడేలా మైదానాన్ని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దుతున్నారు. ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్, పూర్వ విద్యార్థులు, దాతల సహకారంతో రూ.2 కోట్ల విలువైన పనులు చేస్తున్నారు. వాలీబాల్, బాస్కెట్‌బాల్, కబడ్డీ, ఖోఖో, లాంగ్ జంప్, హైజంప్, షటిల్, పుట్‌బాల్ కోర్టులు, బాక్స్‌క్రికెట్, వాకింగ్ ట్రాక్, కళావేదిక, ఫౌంటెన్, ఓపెన్ జిమ్‌లను నిర్మిస్తున్నారు. ఆర్వో ప్లాంట్ సైతం సమకూర్చారు. లోతట్టుగా ఉన్న మైదానాన్ని 1,100 లారీల గ్రావెల్, మట్టితో ఎత్తుచేసి, అండర్ గ్రౌండ్ డ్రెయినేజీ వ్యవస్థను ఏర్పాటు చేశామని ప్రధానోపాధ్యాయుడు మైనం సత్యనారాయణ తెలిపారు. అన్ని తరగతి గదులకూ నిఘా కెమెరాలను అమర్చామని చెప్పారు.

- ఈనాడు, తాడేపల్లిగూడెం

వాలీబాల్ ఆడుతున్న క్రీడాకారులు

ఖోఖో ఆడుతూ..

పత్రికా ప్రకటన

మహారాజశ్రీ తా॥గూడెం ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
O.S.No. 357/2025

Between:
మైలవరపు వీరవెంకట నాగ మణికంఠ ... వాది
మరియు
తాటికొండ @ కూచిపూడి ప్రసన్న లక్ష్మీ రమ్యకుమారి, W/o. కూచిపూడి శివ, D/o. తాటికొండ శ్రీనివాసరావు, వయస్సు 29, సత్యవతినగర్, తాడేపల్లిగూడె-1, ప॥గో॥జిల్లా, ఆంధ్రప్రదేశ్ ... ప్రతివాది

పై నెంబరు దావాలో ప్రతివాదికి దావా సమన్లు ఎన్నిసార్లు పంపిననూ సదరు దావా సంగతులు తెలిసియుండి సదరు సమన్లు తీసుకొనకుండా Evade చేయుచున్నందున Substituted Service ద్వారా అమలు జరుపుటకు ఉత్తర్వులు ఇచ్చి ది. 18-11-2025 తేదీకి వాయిదా వేసియున్నారు. కావున మీరు సదరు వాయిదా రోజున ఉదయం గం. 10.30 ని॥లకు లగాయితూ పై కోర్టు వారి ఎదుట స్వయంగా గానీ, మీ వకీలు ద్వారా గానీ కోర్టులో హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకోవలెను. లేనియెడల మీ పరోక్షమందు పై నెంబరు దావా తీర్మానించబడునని ఇందుమూలముగా తెలియచేయటమైనది.

శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం
Sd/- Kothapalli Prasad
టి.పి.గూడెం Advocate, Pentapadu
05-11-2025 Cell: 99634 14172

పత్రికా ప్రకటన

మహారాజశ్రీ తా॥గూడెం ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
I.A.No. 959/2025 in
O.S.No. 357/2025

Between:
మైలవరపు వీరవెంకట నాగ మణికంఠ ... పిటీషనర్/వాది
మరియు
తాటికొండ @ కూచిపూడి ప్రసన్న లక్ష్మీ రమ్యకుమారి, W/o. కూచిపూడి శివ, D/o. తాటికొండ శ్రీనివాసరావు, వయస్సు 29, సత్యవతినగర్, తాడేపల్లిగూడె-1, ప॥గో॥జిల్లా, ఆంధ్రప్రదేశ్ ... రెస్పాండెంటు/ప్రతివాది

పై నెంబరు దావాలో పిటీషనరు/వాది గారు శ్రీ కోర్టు వారి ద్వారా మిమ్ములను కోర్టు వారి ఎదుట హాజరుకావాలని పలుమార్లు కోర్టు వారి ద్వారా నోటీసులు పంపినప్పటికినీ, మీరు నోటీసులు తీసుకొనకుండా ఉద్దేశ్యపూర్వకంగా కాలయాపన చేయుచున్నారని కావున శ్రీ కోర్టు వారు మీ హాజరు నిమిత్తం ది. 18-11-2025 సం॥ తేదీ నాటికి వాయిదా వేసియున్నారు. మీరు ఆరోజు ఉదయం గం. 10.30 ని॥లకు లగాయితూ పై కోర్టు వారి ఎదుట స్వయంగా గానీ, మీ వకీలు ద్వారా గానీ కోర్టులో హాజరై మీ ఆక్షేపణలు తెలియజేసుకోవలయును. లేనియెడల పై దావాను మీ పరోక్షమున తీర్మానించబడునని ఇందుమూలముగా తెలియచేయటమైనది.

శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం
Sd/- Kothapalli Prasad
టి.పి.గూడెం Advocate, Pentapadu
05-11-2025 Cell: 99634 14172

న్యూజిలాండ్ పర్యటనలో రాధాకృష్ణ

స్వాగతం పలుకుతున్న ప్రవాసాంధ్రులు

తణుకు, న్యూస్‌టుడే: తణుకు ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణ న్యూజిలాండ్ పర్యటనకు వెళ్లినట్లు పార్టీ కార్యాలయం ప్రకటన విడుదల చేసింది. బుధవారం ఉదయం ఆయన న్యూజిలాండ్ ఎయిర్‌పోర్టుకు చేరుకోగా ప్రవాసాంధ్రులు మద్దుకూరి దిలీప్, గోరంటాల అశోక్, నిమ్మగడ్డ జితేంద్ర, గారపాటి మమత తదితరులు ఆయనకు ఘనంగా స్వాగతం పలికారని తెలిపారు. ఈ నెల 8న తెలుగు అసోసియేషన్ (మాట) ఆధ్వర్యంలో నిర్వహించే కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొంటారని, 9న తెదేపా న్యూజిలాండ్ విభాగం ఆధ్వర్యంలో జరిగే సమావేశాల్లో ప్రసంగిస్తారని వివరించారు.

17న శెట్టిబలిజ వన సమారాధన

అత్తిలి గ్రామీణం, న్యూస్‌టుడే: అత్తిలి మండల శెట్టిబలిజ కులస్థుల కార్తిక వన సమారాధన ఈ నెల 17న నిర్వహించనున్నట్లు సంఘ మండల అధ్యక్షుడు కడలి రామాంజనేయులు తెలిపారు. బుధవారం అత్తిలి మట్టపర్తిగరువు కమ్యూనిటీ భవనంలో సంఘ సమావేశం నిర్వహించారు. వనసమారాధనకు మండలంలోని అన్ని గ్రామాల నుంచి శెట్టిబలిజ కులస్థులు తప్పక హాజరుకావాలన్నారు. మండలంలోని అన్ని గ్రామాల నుంచి కులపెద్దలు హాజరయ్యారు.

అంగన్‌వాడీ కేంద్రం శుభ్రం

కొమ్ముగూడెం(తాడేపల్లిగూడెం వన్‌టౌన్), న్యూస్‌టుడే: తాడేపల్లిగూడెం మండలం కొమ్ముగూడెంలో శశి కళాశాల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న జాతీయ సేవా పథకం(ఎన్‌ఎస్ఎస్) శిబిరం బుధవారం రెండో రోజుకు చేరుకుంది. విద్యార్థులు గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రాన్ని శుభ్రం చేసి రంగులు వేశారు. ఈ సందర్భంగా ప్రజలకు శుభ్రతపై అవగాహన కల్పించారు. పర్యావరణ పరిరక్షణపై చక్కటి చిత్రాలు వేశారు. కార్యక్రమంలో కళాశాల ఎన్ఎస్ఎస్ కార్యక్రమ అధికారి షేక్‌సల్మాన్ బాషా, విద్యార్థులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

వీరంపాలెంలో స్ఫటికలింగం

అత్తిలి: ఉమాసిద్ధేశ్వర ఆలయ ప్రాంగణంలో జ్వాలాతోరణం

తాడేపల్లిగూడెం: శివాలయం వద్ద కాలువలో దీపాలు వదులుతున్న భక్తులు

శంకరమఠంలో..

కంతేరులో సోమేశ్వరస్వామికి అభిషేకాలు

హర హర మహాదేవ.. శంభో శంకర

తణుకు, న్యూస్‌టుడే: కార్తిక మాసం పురస్కరించుకుని బుధవారం పైడిపర్రు శివాలయంలో భద్రకాళీ సమేత వీరభద్రేశ్వర స్వామికి విశేష పూజలు చేశారు. క్షీరాభిషేకం నిర్వహించారు. అనంతరం గ్రామంలో పల్లకి సేవ చేసి జ్వాలాతోరణం వెలిగించారు. జ్యోతిర్లింగార్చనలో మహిళలు, యువతులు పాల్గొన్నారు.

అత్తిలి గ్రామీణం, న్యూస్‌టుడే: అత్తిలి మండలంలోని అత్తిలి, పాలూరు, కొమ్మర, ఈడూరు, మంచిలి, ఉనికిలి, ఆరవల్లి, స్కిన్నెరపురం గ్రామాల్లోని శివాలయాలు భక్తుల శివనామస్మరణతో మార్మోగాయి. అత్తిలిలో ప్రసిద్ధి చెందిన ఉమాసిద్ధేశ్వరస్వామికి భక్తులు రుద్రాభిషేకం, అమ్మవారికి కుంకుమ పూజలు చేశారు. ఆలయ ప్రాంగణంలోని సూర్యభగవానునికి అభిషేకాలు, అర్చనలు చేశారు. జ్వాలా తోరణ మహోత్సవం ఘనంగా నిర్వహించారు.

★ ఈడూరులో కొలువైన వరాల వేంకటేశ్వరుడికి సహస్ర దీపాలంకరణ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ శిఖరంపై 15 కేజీల హారతి కర్పూరంతో శిఖర హారతిని ఆలయ అర్చకులు వాడపల్లి శేఖరాచార్యులు వెలిగించారు.

ఇరగవరం, న్యూస్‌టుడే: ఇరగవరం మండలం కత్తవపాడులో బాల త్రిపుర సుందరి సమేత సోమేశ్వరస్వామి, రేలంగి పార్వతీ సమేత తాటకేశ్వర, ఇరగవరం పాలేశ్వర, కంతేరు సోమేశ్వర స్వామి ఆలయాల్లో మహిళలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. రేలంగి ధన ధాన్యలక్ష్మి ఆలయ వార్షికోత్సవం సందర్భంగా లక్ష తులసి పత్రి పూజ చేసి భక్తులకు తీర్థ ప్రసాదాలు అందించారు.

పైడిపర్రు: వీరభద్రస్వామి ఆలయం వద్ద జ్యోతిర్లింగార్చన

తాడేపల్లిగూడెం వన్‌టౌన్, న్యూస్‌టుడే: తాడేపల్లిగూడెం మండలం వీరంపాలెం ఆధ్యాత్మిక పీఠంలో దీపోత్సవం నిర్వహించారు. ముందుగా స్ఫటిక లింగ దర్శనంలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఎమ్మెల్సీ గోపీమూర్తి స్వామిని దర్శించుకుని పూజలు నిర్వహించారు. తాడేపల్లిగూడెంలోని ఏలూరు రోడ్డులోని శంకరమఠంలో స్ఫటిక లింగాన్ని భక్తులు దర్శించుకున్నారు. పెద్ద శివాలయం వద్ద వైభవంగా జ్వాలాతోరణం నిర్వహించారు. పెంటపాడు మండలంలో పెంటపాడు, పడమరవిప్పర్రు, అలంపురం, దర్శిపర్రు, రాచర్ల, ప్రత్తిపాడు, పడమరవిప్పర్రు, పరిమెళ్ల గ్రామాల్లోని శివాలయాల్లో భక్తులు కార్తిక దీపాలు వెలిగించారు. పలు ఆలయాల వద్ద జ్వాలాతోరణాలు వెలిగించారు. కొన్నిచోట్ల భక్తులకు అన్న ప్రసాదాలు అందజేశారు.

ఘనంగా గౌరీదేవి ఉత్సవాలు.. పెంటపాడు(తాడేపల్లిగూడెం వన్‌టౌన్), న్యూస్‌టుడే: పెంటపాడు వెలమపేటలోని గౌరీదేవి అమ్మవారి ఉత్సవాలు ఘనంగా కొనసాగుతున్నాయి. బుధవారం అమ్మవారిని మాజీ మంత్రి కొట్టు సత్యనారాయణ దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

(c) eenadu

ఈనాడు వైఎస్సార్ కడప

గురువారం నవంబరు 6, 2025

గంధం.. మొదలు ఉరుసు మహోత్సవం

దర్గాలో ప్రత్యేక ప్రార్థనలు చేస్తున్న ప్రముఖ సంగీత దర్శకుడు ఏఆర్.రెహమాన్.. పీఠాధిపతి ఆరిఫుల్లా హుస్సేనీ

కడప చిన్నచౌకు, బిల్టప్, న్యూస్‌టుడే: కడప అమీన్ పీర్(పెద్ద దర్గా) ఉరుసులో భాగంగా బుధవారం గంధోత్సవాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. తొలుత వాయిద్యాల మధ్య దర్గా పీఠాధిపతి ఆరిఫుల్లా హుస్సేని ఆధ్వర్యంలో మలంగ్‌షాను పీరి స్థానంలో కూర్చోబెట్టి భక్తిశ్రద్ధలతో సీల్ వేశారు. అనంతరం పీఠాధిపతి నివాసం నుంచి గంధాన్ని పండితులు, భక్త శిష్య గణం ఊరేగింపుగా తీసుకొచ్చారు. భక్తిశ్రద్ధలతో గంధం, పూలచాదర్ సమర్పించారు. ప్రముఖ సంగీత దర్శకుడు ఏఆర్. రెహమాన్ పాల్గొన్నారు. దేశ నలుమూలల నుంచి తరలివచ్చిన భక్తులతో పెద్ద దర్గా పరిసరాలు కిక్కిరిశాయి.

రఘువంశ తిలకుడై.. రాముడై.. రమణుడై

ప్రత్యే అలంకరణలో సీతారాములు

కూచిపూడి నృత్యం చేస్తున్న చిన్నారులు

ఒంటిమిట్ట, న్యూస్‌టుడే: కార్తిక పౌర్ణమిని పురస్కరించుకుని ఒంటిమిట్ట కోదండ రామాలయంలో సీతారాముల కల్యాణం బుధవారం ఆద్యంతం మనోహరంగా సాగింది. తొలుత సీతమ్మ, జగదభిరాముడిని పట్టువస్త్రాలు, పుష్పమాలికలు, ఆభరణాలతో సుందరంగా అలంకరించారు. అనంతరం మంత్రోచ్ఛరణలు, మంగళవాయిద్యాల మధ్య కల్యాణ క్రతువును అర్చకులు నేత్రపర్వంగా నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో తరలిరావడంతో రామయ్య క్షేత్రంలో కోలాహలం నెలకొంది.

పురుషోత్తముడికి నృత్య నీరాజనం: కల్యాణ వేదిక ప్రాంగణంలో చిన్నారులు చేసిన కూచిపూడి నృత్య ప్రదర్శన ఆకట్టుకుంది. కొత్త మాధవరానికి చెందిన సౌమ్య ఆధ్వర్యంలో జోషిక, సహస్ర, కౌసిక్, గాయత్రీ వేదమయిలు తమ నృత్యంతో పురుషోత్తముడికి నీరాజనం పలికారు.

దైవాధీనం.. చేశారు పరాధీనం!

● ఆ తహసీల్దార్ హయాంలోనే భూదందాలు ● క్షేత్రస్థాయిలో వెలుగులోకి వస్తున్న అక్రమాలు

ఈనాడు, కడప: దీపం ఉన్నప్పుడే ఇల్లు చక్కబెట్టుకోవాలనే చందాన ఆ ప్రభుత్వ అధికారి వ్యవహరించారు. ఉద్యోగ విరమణకు గడువు సమీపిస్తుండటంతో అందిన కాడికి దండుకోవాలని బరితెగించారు. బ్రహ్మంగారి మఠం మండలంలోని భూములను పప్పుబెల్లాల్లా పంచి పెట్టారు. ఆక్రమణదారులతో అంటకాగి ఇష్టారీతిన రాసిచ్చారు. సదరు వివరాలను ఆన్‌లైన్‌లోనూ నమోదు చేశారు.

నకిలీ పత్రాలు సృష్టించారు

మైదుకూరు పట్టణంలో నివాసం ఉండే కె.బాల నరసింహులు అనే వ్యక్తి పేరుతో రేకలకుంట రెవెన్యూ గ్రామంలో భూమి ఉన్నట్లు ఫోర్జరీ దస్త్రాలు తయారు చేశారు. హుబ్లీ- కృష్ణపట్నం జాతీయ రహదారి(67) భూసేకరణ సమయంలో ఈ పత్రాలను తెరపైకి తెచ్చి పరిహారం పొందడానికి ప్రయత్నాలు చేశారు. వాస్తవానికి సదరు సర్వే నంబరులో 0.33 సెంట్ల ప్రభుత్వ భూమి మాత్రమే ఉంది.

వైకాపా నేతలు కాజేశారు

మండలంలో 665.54 ఎకరాల భూములకు అక్రమంగా డీకేటీ పట్టాలిచ్చారంటూ గతంలో అధికారులు గుర్తించారు. 2013 మార్చి 12న అప్పటి జేసీ నిర్మల రద్దు చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ భూములను వైకాపా హయాంలో ఆ పార్టీ నేతలు కొందరు తిరిగి కాజేశారు.

ఊరూరా పాగా వేశారు

ఓ వ్యక్తి మండలంలోని ప్రతి రెవెన్యూ గ్రామంలోనూ ఫోర్జరీ డీకేటీ పట్టాలు తీసుకున్నారు. ఒక గ్రామంలో తీసుకుంటే మరోసారి తీసుకోవడానికి నిబంధనలు వర్తించకపోవడంతో నకిలీ పత్రాలతో పాగా వేశారు.

రెవెన్యూ గ్రామం.. నకిలీ పత్రాలతో పొందిన భూ విస్తీర్ణం(ఎకరాలు)	
మల్లెపల్లె	465.21
ముడమాల	926.16
గుండాపురం	494.64
దిగువ నేలటూరు	1,468.29
డి.అగ్రహారం	408.18
డి.నరసింహాపురం	44.53
దిరసవంచ	1,551.84
ఎగువ నేలటూరు	447.81
నాగిశెట్టిపల్లి	622.19
రేకలకుంట	1190.94
సోమిరెడ్డిపల్లె	2162.59
పలుగురాళ్లపల్లె	1691.67
పాపిరెడ్డిపల్లి	1124.97
జి.నరసింహాపురం	300.80
టి.చౌదరివారిపల్లె	814.81
గొడ్లవీడు	379.03
జంగంరాజుపల్లె	261.62
డి.లింగంపల్లి	345.15
మొత్తం	14,700.43

బి.మఠం మండలం సోమిరెడ్డిపల్లెలో వివరాలు తెలుసుకుంటున్న సిబ్బంది

విచారణ చేపట్టిన బృందాలు

2022లో దైవాధీనం అనే తహసీల్దార్ బి.మఠం తహసీల్దార్‌గా విధులు నిర్వహించారు. ఈయన హయాంలో ఆ మండలంలో భారీగా భూ అక్రమాలు చోటుచేసుకున్నాయి. ప్రభుత్వ భూములు పరాధీనమయ్యాయి. 2013లో ఆక్రమణకు గురైన 655 ఎకరాలను కూడా వైకాపా నేతలకు తిరిగి ఆయన కట్టబెట్టేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రభుత్వ భూముల ఆక్రమణపై ఫిర్యాదులు వెల్లువెత్తాయి. మైదుకూరు ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ కూడా విషయాన్ని సీఎం చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లారు. సమగ్ర విచారణకు ఆదేశించడంతో అధికారులు కదిలారు. మొత్తం 60 మంది 20 బృందాలుగా ఏర్పడి మండల వ్యాప్తంగా సర్వే చేపట్టారు. మొదటి దశలో 4,833 ఎకరాలను పరులపాటు చేసినట్లు గుర్తించగా.. రెండో దశలో ఆ విస్తీర్ణం 9867.32 ఎకరాలుగా ఉన్నట్లు నివేదిక ఇచ్చారు. సర్వే నంబరు, విస్తీర్ణం, కాజేసిన వ్యక్తి వివరాలతో జాబితాను రూపొందించారు.

కెవ్వు.. కేకో కేక

పుట్టిన రోజులు.. కొన్ని పర్వదినాల్లో కేకులు కోయడం ఆనవాయితీ. సాధారణంగా కిలో.. లేదంటే ఓ అయిదారు కిలోల బరువు తూగే కేకులను తయారు చేయించి కోస్తుంటారు. మైదుకూరు పురపాలక పరిధి ధరణితిమ్మాయపల్లెలో మాత్రం అందుకు భిన్నంగా సాగింది. అవధూత కొండయ్య స్వామి పుట్టినరోజును భక్తులు బుధవారం వేడుకగా నిర్వహించారు. ఇందుకు గాను ఇక్కడి ఊశయ్య ఆశ్రమానికి భక్తులు పరువులను తలపించేలా పెద్ద పరిమాణంలోని కేకులను తీసుకొచ్చారు. వీటిని కొండయ్య స్వామితో కోయించి పంచి పెట్టారు. గత ఇరవై ఏళ్లుగా ఏటా ఇలా పుట్టిన రోజు వేడుకలను నిర్వహించడం ఆనవాయితీగా వస్తోంది. **- న్యూస్‌టుడే, మైదుకూరు**

బస్సు.. జెండా ఊపారు

జెండా ఊపి ఆర్టీసీ బస్సు సర్వీసు ప్రారంభిస్తున్న కలెక్టర్ శ్రీధర్, కడప ఎమ్మెల్యే మాధవి.. చిత్రంలో శ్రీనివాసరెడ్డి, వైద్యాధికారులు

సర్వజన ఆసుపత్రి(కడప), న్యూస్‌టుడే: జిల్లా ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందిస్తున్న రిమ్స్‌ను మరింత అభివృద్ధి పథంలో నడిపించాల్సిన బాధ్యత అందరిపై ఉందని ఆసుపత్రి అభివృద్ధి కమిటీ ఛైర్మన్, కలెక్టర్ శ్రీధర్ అన్నారు. కడప రిమ్స్ హెచ్‌డీఎస్ సమావేశం ప్రభుత్వ వైద్య కళాశాలలో బుధవారం నిర్వహించారు. కడప ఎమ్మెల్యే మాధవి, నగర కమిషనర్ మనోజ్‌కుమార్‌రెడ్డి, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ నాగరాజు హాజరై మాట్లాడారు. రోగుల నుంచి డబ్బులు వసూలు చేస్తే ఉపేక్షించేది లేదన్నారు. మెరుగైన వైద్యం అందించి సర్వజన ఆసుపత్రిని మెడికల్ హబ్‌గా తీర్చిదిద్దాలని సూచించారు. రూ. 3.5 కోట్లతో అవసరమైన వైద్య పరికరాల కొనుగోలుకు ఆమోదం తెలిపారు. అనంతనం పాత బస్టాండ్ నుంచి రిమ్స్ ఆసుపత్రికి ఆర్టీసీ బస్సు సేవలను జెండా ఊపి ప్రారంభించారు.

హతవిధీ.. దూదీ లేదు



డిపో	ఆర్టీసీ బస్సులు	అద్దెవి
కడప	100	49
పులివెందుల	78	33
బద్వేలు	48	19
జమ్మలమడుగు	47	36
మైదుకూరు	32	26
ప్రొద్దుటూరు	85	62
మొత్తం	390	225

కడప చిన్నచౌకు, న్యూస్‌టుడే: ప్రజలను గమ్యస్థానాలకు చేర్చడంలో ఆర్టీసీ రయ్‌న దూసుకుపోతోంది. కూటమి ప్రభుత్వం స్త్రీశక్తి పథకం అమలు ప్రారంభించిన తర్వాత బస్సుల్లో ప్రయాణించే మహిళల సంఖ్య గణనీయంగా పెరిగింది. బస్సులన్నీ ప్రయాణికులతో కిటకిటలాడుతూ రాకపోకలు సాగిస్తున్నాయి. ఇంతవరకు బాగానే ఉంది. ప్రయాణ సమయంలో ఏదేని ఇబ్బంది తలెత్తితే.. రోడ్లపై చిన్నపాటి ప్రమాదాలు చోటు చేసుకుంటే వెంటనే ప్రథమ చికిత్స అందించేందుకు అవసరమైన పరికరాలు వీటిలో కానరావడం లేదు. అమలు తీరును పరిశీలిస్తే బస్సుల్లో ప్రథమ చికిత్స పెట్టెలుంటాయనే విషయాన్నే ఆర్టీసీ అధికారులు మరిచినట్లు కనిపిస్తోంది. ఆర్టీసీ బస్సుల్లో డ్రైవర్ సీటు వెనుక ప్రథమ చికిత్స పెట్టె ఉండాలి. ఏదైనా ప్రమాదం చోటుచేసుకుంటే ప్రథమ చికిత్స చేసేందుకు ఆ పెట్టెలో బ్యాండేజ్, దూది, ఆయింట్‌మెంట్, మాత్రలు ఉంచాలని మోటారు వాహన చట్టం పేర్కొంటోంది. చాలా బస్సుల్లో వీటి జాడే లేదు.

● జిల్లాలో మొత్తం ఆరు ఆర్టీసీ డిపోలున్నాయి.

● బస్సులు నిత్యం 2,24,143 కి.మీ తిరుగుతున్నాయి.

● ప్రతిరోజూ 3.26 లక్షల మంది ప్రయాణిస్తున్నారు.

● నలభై శాతం బస్సుల్లో పెట్టెలున్నప్పటికీ కాలం చెల్లిన మందులు కనిపిస్తున్నాయి.

● రోజుకు రూ. 80 లక్షల నుంచి రూ. కోటి వరకు ఆదాయం సమకూరుతోంది.

● అన్ని డిపోల పరిధిలో మొత్తం 615 బస్సులుండగా.. దాదాపు 60 శాతం వాటిల్లో ప్రథమ చికిత్స పెట్టెలు లేవు.

బస్సులో కనిపించని ప్రథమ చికిత్స పెట్టె

ఆర్‌ఎం ఏమన్నారంటే..

బస్సుల్లో ప్రథమ చికిత్స పెట్టెల విషయమై ఆర్టీసీ ఆర్‌ఎం గోపాల్‌రెడ్డిని 'న్యూస్‌టుడే' వివరణ కోరింది. అన్ని బస్సుల్లో ఉన్న ప్రథమ చికిత్స పెట్టెలను పరిశీలిస్తామన్నారు. కాలం చెల్లిన మందులుంటే తొలగించి కొత్తవి ఏర్పాటు చేస్తామని తెలిపారు.

స్వామికి గంగమ్మ 'నిత్యపూజ'

కొద్దిరోజులుగా కురుస్తున్న వర్షాలతో జిల్లాలోని ప్రముఖ శైవ క్షేత్రమైన నిత్యపూజస్వామి కోవెలలో జలపాతం కనువిందు చేస్తోంది. కొండ నుంచి వరద నీరు కిందికి వేగంగా దూకుతూ గుండంలోకి చేరుతోంది. ఈ జలపాతం భక్తులకు కనువిందు చేస్తోంది. కార్తిక మాసాన్ని పురస్కరించుకుని భక్తులు ఇక్కడి నీటి గుండంలో స్నానాలు ఆచరిస్తున్నారు. **- న్యూస్‌టుడే, సిద్దవటం**

విద్యుత్తు ఉపకేంద్రాల్లో ఈవీ ఛార్జింగ్ స్టేషన్లు

తిరుపతి, న్యూస్‌టుడే: ఏపీఎస్పీడీసీఎల్ పరిధిలోని జాతీయ రహదారుల వెంట ఈవీ ఛార్జింగ్ స్టేషన్లు ఏర్పాటు చేసే అంశాన్ని పరిశీలిస్తున్నట్లు ఆ సంస్థ సీఎండీ శివశంకర్ లోతేటి తెలిపారు. తిరుపతిలోని డిస్కం కార్యాలయం నుంచి డైరెక్టర్లు ఆయూబ్‌ఖాన్, గురవయ్య, రామ్మోహన్‌తో కలిసి తొమ్మిది జిల్లాల ఎస్ఈలతో ఆయన బుధవారం టెలి కాన్ఫరెన్స్ నిర్వహించారు. డిస్కం పరిధిలోని జిల్లాల్లో జాతీయ రహదారి పక్కన ఉన్న ఉప కేంద్రాల ప్రాంగణంలో ఈవీ ఛార్జింగ్ స్టేషన్ల ఏర్పాటుకు అనువైన ప్రాంతాలను గుర్తించాలని ఆదేశించారు. ఒక్కో జిల్లాలో వంద మంది ఉద్యోగులను ఎంపిక చేసి వారి గృహాలకు ప్రీపెయిడ్ స్మార్ట్ మీటర్లను ప్రయోగాత్మకంగా అమర్చడం ద్వారా పనితీరు అధ్యయనం చేయాలని సూచించారు.

అక్రమాన్ని కూల్చారు

ఫిర్యాదు.. అక్రమాన్ని కూల్చారు

జమ్మలమడుగు గ్రామీణ, న్యూస్‌టుడే: వైకాపా హయాంలో జమ్మలమడుగు నియోజకవర్గంలో కొందరు భూబకాసురుల అవతారమెత్తారు. ప్రభుత్వ భూములు, స్థలాలను ఇష్టారీతిన ఆక్రమించుకున్నారు. కొన్నింటిలో ఎలాంటి అనుమతులు లేకుండానే నిర్మాణాలు చేపట్టారు. వీటిపై ఫిర్యాదులు వెల్లువెత్తుతుండటంతో ప్రస్తుత కూటమి ప్రభుత్వం చర్యలు చేపడుతోంది. అందులో భాగంగా మండల పరిధిలోని పి.బొమ్మెపల్లెలో ఓ షెడ్డును అధికారులు బుధవారం కూల్చివేశారు. ఆ గ్రామానికి చెందిన ఓ వైకాపా నేత 221, 363 సర్వే నంబరులో సుమారు 2.5 ఎకరాల ప్రభుత్వ భూమిని ఆక్రమించి నిమ్మ మొక్కలు నాటారు. కోళ్ల ఫారం షెడ్డు నిర్మించారు. అందిన ఫిర్యాదు మేరకు విచారణ చేపట్టిన తహసీల్దార్ శ్రీనివాసులరెడ్డి సిబ్బందితో విచారణ చేయించారు. ఆక్రమణలు నిజమని తేలడంతో సంబంధిత వ్యక్తికి నోటీసులు జారీ చేశారు. స్పందించకపోవడంతో ప్రభుత్వ స్థలంలో అక్రమంగా సాగు చేసిన నిమ్మ తోట తొలగించారు. కోళ్ల ఫారం షెడ్డును కూల్చివేశారు.

సెంచరీలు బాదేశారు

కడప క్రీడలు, న్యూస్‌టుడే: కడప వైఎస్సార్ స్టేడియంలో నిర్వహిస్తున్న ఏసీఏ సౌత్ జోన్ అండర్-14 మల్టీ డే క్రికెట్ టోర్నమెంట్ రెండో రౌండ్ పోటీలు డ్రా గా ముగిశాయి. చిత్తూరు, అనంతపురం జట్లు తొలి ఇన్నింగ్స్ ఆధిక్యాన్ని సాధించి వారి ఖాతాల్లో మూడేసి పాయింట్లు జమ చేసుకున్నాయి. రెండో రౌండ్ మ్యాచ్‌లో మూడు సెంచరీలు నమోదయ్యాయి.

● నెల్లూరు జట్టు 6 వికెట్ల నష్టానికి 184 పరుగుల ఓవర్ నైట్ స్కోర్‌తో రెండో రోజైన బుధవారం బ్యాటింగ్ ఆరంభించింది. 66.1 ఓవర్లలో 226 పరుగులు చేసి ఆలౌట్ అయ్యింది. చిత్తూరు బౌలర్లలో తరుణ్‌కుమార్‌రెడ్డి 4, రిక్షన్ సాయి 3 వికెట్లు తీసుకున్నారు. ఆపై చిత్తూరు జట్టు బ్యాటింగ్‌కు దిగి 75 ఓవర్లలో 6 వికెట్లు కోల్పోయి 325 పరుగులు చేసి తన మొదటి ఇన్నింగ్స్ డిక్లేర్ చేసింది. జట్టులో ప్రణవ్ గోవర్ధన్ 151, మణిదీప్ 90 పరుగులు చేశారు. నెల్లూరు జట్టు తన రెండో ఇన్నింగ్స్ ముగిసే సమయానికి 4 ఓవర్లలో 2 వికెట్లు కోల్పోయి 26 పరుగులు చేసింది. మ్యాచ్ డ్రాగా ముగిసింది.

● కేఓఆర్‌ఎం క్రికెట్ మైదానంలో బ్యాటింగ్ ఆరంభించిన అనంతపురం జట్టు 72 ఓవర్లలో 6 వికెట్ల నష్టానికి 268 పరుగుల వద్ద తొలి ఇన్నింగ్స్ డిక్లేర్ చేసింది. ముఖేష్ మోక్షజ్ఞ 138, హేమచందర్ నాయక్ 113 పరుగులు చేశారు. కర్నూలు జట్టు బ్యాటింగ్‌కు దిగి 72 ఓవర్లలో 4 వికెట్లు కోల్పోయి 189 పరుగులు చేసి తన తొలి ఇన్నింగ్స్ డిక్లేర్ చేసింది. అనంతపురం జట్టు తన రెండో ఇన్నింగ్స్ ఆరంభించి మ్యాచ్ ముగిసే సమయానికి 3 వికెట్లు కోల్పోయి 13 పరుగులు చేసింది. మ్యాచ్ డ్రాగా ముగిసింది.

ప్రణవ్ గోవర్ధన్(151)

ముఖేష్ మోక్షజ్ఞ(138)

హేమచందర్ నాయక్(113)

కైలాస వాసికి కార్తిక హారతి

ప్రొద్దుటూరు: ముక్తిరామలింగేశ్వర స్వామి దేవస్థానం ఆవరణంలో దీపాలు వెలిగిస్తున్న భక్తులు

మైదుకూరు: మాధవరాయ స్వామి ఆలయంలో మరకత లింగం

కడప: మృత్యుంజయకుంట శివాలయంలో కార్తిక దీపాలు వెలిగిస్తున్న మహిళలు

న్యూస్‌టుడే యంత్రాంగం: పవిత్ర కార్తిక పౌర్ణమి వేళ ఆలయాల్లో ఆధ్యాత్మిక చింతన వెల్లివిరిసింది. శివ, కేశవుల సన్నిధికి బుధవారం వేకువజామున, సాయంత్రం వేళల్లో భక్తులు అధిక సంఖ్యలో చేరుకుని భక్తిశ్రద్ధలతో దీపాలు వెలిగించారు. ప్రత్యేక పూజలు చేసి ఇష్ట దైవాన్ని దర్శించుకున్నారు. కాయకర్పూరం సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. జ్వాలా తోరణం వెలుగుల్లో ఆలయాలు దేదీప్యమానంగా ప్రకాశించాయి.

22 కేంద్రాల్లో ధాన్యం కొనుగోలు

జిల్లా సచివాలయం, న్యూస్‌టుడే: జిల్లాలో వరి ధాన్యం కొనుగోలుకు కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు సంయుక్త కలెక్టర్ అదితిసింగ్ బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. సాధారణ రకానికి క్వింటాకు రూ. 2,369, ఏ గ్రేడ్‌కు రూ. 2,389 మద్దతు ధర ఇవ్వనున్నట్లు పేర్కొన్నారు. వరి పండించే రైతులు దళారుల బారిన పడి మోసపోకుండా ప్రభుత్వం నిర్ణయించిన మద్దతు ధరకు ఈ కేంద్రాల్లో విక్రయించుకోవాలని సూచించారు.

● **ఎక్కడెక్కడంటే...:** బి.కోడూరు, బ్రహ్మంగారిమఠం, చక్రాయపేట, చాపాడు, చెన్నూరు, చింతకొమ్మదిన్నె, దువ్వూరు, జమ్మలమడుగు, కడప, కమలాపురం, పెండ్లిమర్రి, ఖాజీపేట, పోరుమామిళ్ల, ప్రొద్దుటూరు, రాజుపాలెం, మైదుకూరు, సిద్దవటం, కాశీనాయన, వల్లూరు, వేంపల్లె, ఒంటిమిట్ట, ఎర్రగుంట్ల.

క్రీడకు వికాసమెప్పుడు!

జమ్మలమడుగు, ప్రొద్దుటూరు గ్రామీణ- న్యూస్‌టుడే: కూటమి ప్రభుత్వం ఆటలకు ఎంతో ప్రాధాన్యమిస్తోంది. ప్రభుత్వం ఏర్పడగానే ఉద్యోగాల్లో క్రీడాకారులకు అమలు చేస్తున్న కోటాను 2 నుంచి 3 శాతానికి పెంచింది. అంతకు ముందు తెదేపా ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు ప్రతి నియోజకవర్గంలో ఎన్టీఆర్ క్రీడా వికాస కేంద్రాల(కేవీకే)కు రూ. 2.50 కోట్ల వరకు నిధులు కేటాయించి నిర్మాణాలు చేపట్టింది. 2019లో వైకాపా అధికారంలోకి వచ్చిన తర్వాత నిధుల లేమితో పనులు ఆగిపోయాయి. పులివెందులలో తప్ప పూర్తైన చోట కూడా ప్రారంభోత్సవాలకు నోచుకోలేదు.

నిరుపయోగంగా క్రీడా వికాస కేంద్రాలు

జమ్మలమడుగులో నిర్వహణకు నోచని పోటీలు

జమ్మలమడుగులోని పీఆర్ ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో వినియోగానికి నోచని క్రీడా వికాస కేంద్రం

● **ప్రారంభిస్తే ప్రయోజనం:** క్రీడా వికాస కేంద్రాలన్నీ ప్రారంభమైతే ప్రతి కేంద్రంలో ఇద్దరు శిక్షకులతో పాటు, 200 మీటర్ల పరుగు ట్రాక్, వాలీబాల్, ఫుట్‌బాల్, ఖోఖో, ఇండోర్‌లో షటిల్, టేబుల్ టెన్నిస్, వ్యాయామశాలలు అందుబాటులోకి వస్తాయి.

● **అన్నిచోట్లా నిరుత్సాహం:** ● జమ్మలమడుగులోని పీఆర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల మైదానంలో రూ. 1.50 కోట్లతో నిర్మించిన క్రీడా వికాస కేంద్రం నిరుపయోగంగా ఉంది. ఒక వాచ్‌మెన్‌ను మాత్రం నియమించారు. షటిల్ బ్యాడ్మింటన్, వాలీబాల్, సాఫ్ట్‌బాల్, క్రికెట్, ఖోఖో తదితర క్రీడాకారులు ఎక్కువ. ప్రారంభించినా క్రీడలకు అవకాశం కల్పించకపోవడంతో ఔత్సాహికులు నిరాశ వ్యక్తం చేస్తున్నారు.

● కడప, ప్రొద్దుటూరు, పోరుమామిళ్ల, కమలాపురంలో కేవీకే నిర్మాణ పనులు పూర్తికాలేదు. పిల్లర్ల దశలో ఆగిపోవడంతో అక్కడ పిచ్చిమొక్కలు పెరిగిపోయాయి. ● రాజంపేట, రైల్వే కోడూరులోనూ నిర్మాణ పనులు పూర్తి కావల్సి ఉంది. ● పులివెందుల, వేంపల్లె, జమ్మలమడుగులో నిర్మాణ పనులు పూర్తయ్యాయి.

● **నిధులకు అవకాశం:** ఈ విషయమై డీఎస్‌డీవో గౌస్‌బాషా మాట్లాడుతూ.. అసంపూర్తిగా ఉన్న కేవీకేల నిర్మాణాల వివరాలను సేకరించి ఉన్నతాధికారులకు నివేదిక పంపించామన్నారు. శాప్ ఇంజినీర్లు కూడా పరిశీలించినట్లు చెప్పారు. అక్కడి పరిస్థితుల మేరకు ఒక్కో కేవీకేకు రూ.50 లక్షల నుంచి రూ.60 లక్షల వరకు నిధులు విడుదల చేసే అవకాశం ఉందని తెలిపారు.

ecoren WALK-IN INTERVIEWS

Ecoren Energy is looking for experienced professionals for Wind and Solar Power Projects in Kurnool, Anantapur and Kadapa.

: Positions :

Civil Engineers, Electrical Engineers, Site Managers

: Experience :

2–12 years in Wind/Solar Project Execution

Interview Dates :

08th November 2025 — 09:00 AM to 06:00 PM

09th November 2025 — 09:00 AM to 01:00 PM

Venue : HOTEL ALEXANDER, Saptagiri Circle, Anantapur

Contact : 7331122450, Email: hr@ecorenenergy.com

సందర్భమేదైనా ఈనాడు ను చేసుకోండి వేదిక

మీ బంధుమిత్రులు, కుటుంబ సభ్యులు, శ్రేయోభిలాషులకు ఈనాడులో ప్రకటనల ద్వారా తెలియజేయండి

ప్రకటనల కొరకు సంప్రదించండి : 99899 97626

(c) eenadu

గండిలో ముగిసిన పవిత్రోత్సవాలు

ప్రత్యేకాలంకరణలో ఉత్సవ విగ్రహాలు

చక్రాయపేట, న్యూస్‌టుడే: గండిక్షేత్రంలో పవిత్రోత్సవాలు బుధవారం ఘనంగా ముగిశాయి. ఈ ఉత్సవాలు రామానుజాచార్యులు శిష్యబృందంతో వేద పారాయణదారుడు రామ్మోహన్‌శర్మ, అర్చకులు కేసరి, రాజారమేష్ నేతృత్వంలో చేపట్టారు. వివిధ పూజా కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ సహాయ కమిషనర్ వెంకటసుబ్బయ్య, ఆలయ మాజీ ఛైర్మన్ వెంకటస్వామి, పాలక మండలి సభ్యులు, ఆలయ సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

మౌలిక వసతుల కల్పనలో విఫలం

మారుతీనగర్: పన్నులు కడుతున్నా ప్రజలకు మౌలిక వసతులు కల్పించడంలో నగరపాలక అధికారులు తీవ్రంగా విఫలమయ్యారని సమస్యలు పరిష్కరించాలని డిమాండు చేస్తూ ఈ నెల 10న నగరపాలక కార్యాలయం వద్ద ఆందోళన చేస్తున్నట్లు సీపీఐ నగర సహాయ కార్యదర్శి మద్దిలేటి పేర్కొన్నారు. స్థానిక సమస్యలపై బుధవారం భగత్‌సింగ్‌నగర్ కాలనీలో పర్యటించి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. నాయకులు మల్లికార్జున, దేవి, భూదేవి, శ్రీను, రెడ్డెమ్మ, రమాదేవి పాల్గొన్నారు.

అందుకున్నాం.. సాధించాం

బీసీ సంక్షేమశాఖ సహకారంతో ఉపాధ్యాయ కొలువులు

శిక్షణ పొందుతున్న అభ్యర్థులు (పాత చిత్రం)

జిల్లా సచివాలయం, న్యూస్‌టుడే: బీసీ సంక్షేమశాఖ సహకారంతో నిర్వహించిన ఉచిత డీఎస్సీ శిక్షణతో పలువురు నిరుద్యోగులు ఉపాధ్యాయులుగా ఎంపికయ్యారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే మెగా డీఎస్సీ ప్రకటించింది. ఈ నేపథ్యంలో జిల్లాలోని నిరుద్యోగ యువతకు బీసీ సంక్షేమశాఖ ఆన్‌లైన్, ఆఫ్‌లైన్‌లో డీఎస్సీలో ఉచిత శిక్షణ ఇచ్చింది. గతేడాది నవంబర్ 26వ తేదీ నుంచి కడప బీసీ భవన్‌లో 60 రోజుల పాటు 54 మందికి ఆఫ్‌లైన్‌లోనూ, మరో 240 మందికి ఆన్‌లైన్‌లో శిక్షణ ఇచ్చింది. ఇందులో 14 మంది ఉపాధ్యాయులుగా ఎంపికయ్యారు.

ప్రభుత్వానికి రుణపడి ఉంటా

రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన కోచింగ్ నా జీవితాన్ని మలుపుతిప్పింది. ఇంగ్లిష్ స్కూల్ అసిస్టెంట్ విభాగంలో 9వర్యాంకు రావడానికి ఎంతో దోహదపడింది. బీసీ సంక్షేమశాఖ సహకారంతో ఉచితంగా కోచింగ్ తీసుకున్నాను. ప్రభుత్వానికి రుణపడి ఉంటాను.

- విట్టా అశోక్, స్కూల్ అసిస్టెంట్, రవీంద్రనగర్

జీవితాన్ని మార్చేసింది

మిత్రుడి సహకారంతో బీసీ సంక్షేమశాఖ ఉచిత కోచింగ్ తీసుకున్నాను. ఇదే నా జీవితాన్ని మార్చేసింది. డీఎస్సీలో 25వ ర్యాంకు సాధించా. నా భవిష్యత్తుకు బంగారు బాట వేసి సీఎం చంద్రబాబు, మంత్రి లోకేష్‌కు కృతజ్ఞతలు తెలుపుతున్నాను.

- రామాంజుల నాయక్, జమ్మలమడుగు

యువతకు ప్రోత్సాహం

కూటమి ప్రభుత్వం నిరుద్యోగులకు ఎంతో ప్రోత్సాహం అందించింది. రూ.వేలు ఖర్చు పెట్టి కోచింగ్‌కు వెళ్లలేని మాలాంటి పేదలకు ప్రభుత్వం బీసీ సంక్షేమశాఖ డీఎస్సీలో ఉచిత శిక్షణ ఇచ్చింది. 60 రోజుల పాటు తీసుకున్న కోచింగ్ తీసుకున్నాను. డీఎస్సీలో స్కూల్ అసిస్టెంట్ సోషల్ స్టడీస్‌లో జిల్లా స్థాయిలో అయిదో ర్యాంకు సాధించాను.

- సత్యనారాయణ, వేపరాల, మైలవరం మండలం

క్రీడా కోటాలో అవకాశం

ప్రభుత్వం ఇచ్చిన ఉచిత కోచింగ్ ఎంతో ఉపయుక్తంగా మారింది. కూటమి ప్రభుత్వం క్రీడాకారులకు మూడుశాతం రిజర్వేషన్లు కల్పించి ఉద్యోగం పొందే అవకాశాన్ని కల్పించింది. దీంతో స్పోర్ట్స్ కోటాలో నాకు ఉపాధ్యాయురాలిగా అవకాశం లభించింది.

- వాణి, కొండాపురం

పేదలకు ఎంతో ఉపయుక్తం

బీసీ సంక్షేమశాఖ సహకారంతో ఉచితంగా డీఎస్సీ ఉచిత తీసుకున్నాను. అక్కడ అధ్యాపకుల సూచనలు నాకు ఎంతో మేలు చేశాయి. డీఎస్సీలో తెలుగు స్కూల్ అసిస్టెంట్‌లో 11వ ర్యాంకు సాధించాను. కూటమి ప్రభుత్వం ఇచ్చిన శిక్షణ పేదలకు ఉపయుక్తంగా ఉంది.

- బాలకొండయ్య, బలిజపల్లె, కడప

అవగాహనతోనే అల్లరి మూకలకు అడ్డుకట్ట

చెన్నూరులో మాక్‌డ్రిల్ నిర్వహిస్తున్న పోలీసులు

చెన్నూరు, న్యూస్‌టుడే: శాంతి భద్రతలకు విఘాతం కల్గించే అల్లరి మూకలను ఎదుర్కొనేందుకు పోలీసులు సంసిద్ధంగా ఉండాలని అడిషనల్ ఎస్పీ(అడ్మిన్) ప్రకాశ్‌బాబు అన్నారు. బుధవారం చెన్నూరు గ్రామంలోని పాతబస్టాండ్ కూడలిలో మాక్‌డ్రిల్‌లో నిర్వహించారు. కార్యక్రమంలో ఆర్.ఐ సోమశేఖర్ నాయక్, సీఐ కృష్ణారెడ్డి, శ్రీశైలరెడ్డి, టైటాస్, ఏఎస్సై శంకర్‌నాయక్, సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.

పరీక్ష వాయిదా వేయాలని వినతి

కడప విద్య: పాఠశాలల్లో నవంబరు 14న సమ్మేటివ్ అసెస్‌మెంట్ పరీక్షను వాయిదా వేయాలని ఎస్టీయూ రాష్ట్ర అధ్యక్షుడు రామాంజనేయులు పేర్కొన్నారు. సమ్మేటివ్ అసెస్‌మెంట్ పరీక్షలు నవంబరు 10 నుంచి 19వ తేదీ వరకూ నిర్వహించాలని విద్యాశాఖ షెడ్యూల్ విడుదల చేసిందన్నారు. బాలల దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు ఆటల పోటీలు, బాలల దినోత్సవ కార్యక్రమాలతో పండగ వాతావరణం ఉంటుందని పరీక్ష వాయిదా వేయాలని డిమాండ్ చేశారు.

30లోపు ఎన్‌పీవైఏడీకి దరఖాస్తు చేసుకోవాలి

కడప ఏడురోడ్లు, న్యూస్‌టుడే: ఎన్‌పీవైఏడీ ద్వారా ఆర్థిక సాయం కోసం యన్‌జీఓ దర్పన్ పోర్టల్‌లో నమోదు చేసుకున్న సంస్థలు మాత్రమే ఈ నెల 30లోపు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవచ్చని స్టెప్ సీఈవో జోయెల్ విజయ కుమార్ తెలిపారు. https://youth.yas.gov.in/scheme/npyad/ngoogin పోర్టల్‌లో దరఖాస్తు చేసుకోవచ్చన్నారు.

రాష్ట్రం సర్వనాశనం కావాలన్నదే జగన్ ఆకాంక్ష

- మద్యం, వివేకా కేసులో జైలుకెళ్లడం ఖాయం
- భాజపా ఎమ్మెల్యే ఆదినారాయణరెడ్డి వ్యాఖ్యలు

మాట్లాడుతున్న ఎమ్మెల్యే ఆదినారాయణరెడ్డి

భవానీపురం - న్యూస్‌టుడే: 'రాష్ట్రం సర్వనాశనం కావాలన్నదే జగన్ ఆకాంక్ష. అతనికి పదవి, డబ్బులు ఉంటే చాలు.. ధర్మం, న్యాయం అవసరం లేదు. రాష్ట్రంలో కూటమి బలం క్రమంగా పెరుగుతోంది. జగన్ బలం తగ్గుతోంది. పులివెందుల జడ్పీటీసీ ఎన్నికల్లో వైకాపాను ప్రజలు తరిమికొట్టారు.' అని భాజపా ఎమ్మెల్యే ఆదినారాయణ రెడ్డి విమర్శించారు. బుధవారం విజయవాడలోని భాజపా రాష్ట్ర కార్యాలయంలో ఆయన మీడియా సమావేశంలో మాట్లాడారు. 'మద్యం, వివేకానందరెడ్డి హత్య కేసుల్లో జగన్ పాత్ర త్వరలో బయటపడుతుంది. అరెస్టు కావడం ఖాయం. పులివెందుల జడ్పీటీసీ ఎన్నికల్లో వైకాపాను ప్రజలు తరిమికొట్టారు. జగన్, భారతీరెడ్డిలు ఏ దారుణానికైనా పాల్పడతారు. ఆమె రూ. 400 కోట్లు విలువైన బంగారాన్ని కొనుగోలు చేశారు. వివేకానందరెడ్డిని చంపించింది వీళ్లే. అసలు దోషులు త్వరలో బయటకు వస్తార'ని వ్యాఖ్యానించారు.

కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సూపర్ సిక్స్ సూపర్ హిట్ అయిందన్నారు. త్వరలో జగన్‌కు సూపర్ చెక్ పెట్టబోతున్నామని, అతడిని వేటాడతామని, అధోగతి తప్పదని హెచ్చరించారు. డైనోసార్ మాదిరిగా జగన్ అంతరించిపోవడం ఖాయమన్నారు.

అధికారంలో ఉన్నప్పుడు భారతీరెడ్డి రాజ్యాంగం

'జగన్ అధికారంలో ఉన్నప్పుడు భారతీ రాజ్యాంగాన్ని అమలు చేశారు. నాదే రాజ్యాంగం, నాదే రాజ్యం అన్నట్లు ప్రవర్తించారు. కాశీబుగ్గ, సింహాచలంలో భక్తులు చనిపోతే ప్రభుత్వ వైఫల్యంగా సాక్షిలో ప్రచురించి బురదజల్లారు. జగన్ లాంటి వ్యక్తి రాజకీయాల్లో ఉండకూడదు. పూర్తిగా తరిమికొట్టాలి. మేకపాటి రాజమోహన్‌రెడ్డి వ్యాఖ్యలు విన్నైనా వైకాపా నాయకులు సిగ్గు తెచ్చుకోవాలి. రానున్న రోజుల్లో అమరావతి, పోలవరం ప్రాజెక్టుల నిర్మాణం పూర్తవుతాయి.' అని వివరించారు. కేంద్రం ఎంపిక చేసిన ఆరు రాష్ట్రాల్లో ఏపీ కూడా ఉందని, రాష్ట్రంలోని ప్రాజెక్టులకు రూ.65 వేల కోట్లు నిధులు కేటాయించనున్నారని తెలిపారు. రాష్ట్రంలో నాలుగు విమానాశ్రయాలు, సాగరమాల కింద నాలుగు పోర్టులు రానున్నాయని వెల్లడించారు. మిగతా రాష్ట్రాల కంటే ఎక్కువగా గృహాలను మంజూరు చేశారన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కలిసికట్టుగా పోటీ చేసి సత్తాచాటుతామని తెలిపారు.

నేటి యువతరానికి ఆదర్శం బుడ్డా వెంగళరెడ్డి: ప్రిన్సిపల్

మాట్లాడుతున్న కళాశాల ప్రిన్సిపల్ సలీంబాషా

కడప విద్య, న్యూస్‌టుడే : మహాదాత బుడ్డా వెంగళరెడ్డి జీవితం నేటి యువతరానికి ఆదర్శనీయమని ఎస్‌కేఆర్ అండ్ ఎస్‌కేఆర్ మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సలీంబాషా పేర్కొన్నారు. స్థానిక కళాశాల ఆవరణలో బుధవారం బుడ్డా జీవితంపై రూపొందించిన వీడియోను ప్రదర్శించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ మాట్లాడుతూ... 1866లో సంభవించిన కరవులో తిండి లేక రాయలసీమలో వేలాది మంది ఆకలి చావులకు గురయ్యారన్నారు. ఈ సమయంలో వెంగళరెడ్డి కరవుపోయే వరకూ వేలాది మందికి అంబలిపోసి ఆదుకున్నారని కొనియాడారు. ఆయన సేవలను గుర్తించి మద్రాసు గవర్నర్ విక్టోరియా మహారాణి బంగారు పతకాన్ని అందజేసి సత్కరించారని గుర్తు చేశారు. కర్నూలు సిల్వర్‌జూబ్లీ కళాశాల సీనియర్ చరిత్ర అధ్యాపకుడు డాక్టర్ ప్రసాద్‌రెడ్డి మాట్లాడుతూ.. ఉయ్యాలవాడ నరసింహారెడ్డి త్యాగం, బుడ్డా వెంగళరెడ్డి దాతృత్వాన్ని కొనియాడారు. కార్యక్రమంలో అధ్యాపకులు గురుమోహన్‌రెడ్డి, సుబ్బారెడ్డి, బాలగొండ గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

కేంద్ర పథకాలపై ప్రచారం అవసరం

పోరుమామిళ్లలో శ్రీశైలం ట్రస్టు బోర్డు ఛైర్మన్ సన్మానిస్తున్న భాజపా నాయకులు

పోరుమామిళ్ల, న్యూస్‌టుడే: కేంద్రం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలపై ప్రజలకు విస్తృతంగా అవగాహన కల్పించాలని శ్రీశైలం ట్రస్టు బోర్డు ఛైర్మన్ పోతుగంటి. రమేష్‌నాయుడు అన్నారు. పట్టణంలోని మహబూబ్‌నగర్ కాలనీలో స్వదేశీ వస్తువుల వినియోగంపై అవగాహన కల్పించారు. గోడ పత్రాలు విడుదల చేశారు. విదేశీ వస్తువుల వినియోగాన్ని తగ్గించాలని తెలిపారు. ఏఎంసీ ఛైర్‌పర్సన్ నారిశెట్టి సుప్రజ, నాయకులు నాగేంద్ర, పండరి, వెంకటరమణాచారి, శ్రీశైలం ట్రస్టుబోర్డు ఛైర్మన్ రమేష్‌నాయుడును సన్మానించారు.

యువకుడిని కాపాడిన పోలీసులు

రైలు పట్టాల వద్ద యువకుడికి కౌన్సెలింగ్ ఇస్తున్న పోలీసులు

వల్లూరు: ఆత్మహత్య చేసుకునేందుకు సిద్ధమైన యువకుడిని పోలీసులు బుధవారం సాయంత్రం కాపాడారు. పోలీసుల కథనం మేరకు.. వల్లూరుకు చెందిన రసూల్ కూలీ పనులు చేస్తూ జీవించే వాడు. ఈ నేపథ్యంలో కుటుంబ సమస్యలతో ఇంటి నుంచి వెళ్లిపోయాడు. ఈ విషయాన్ని కుటుంబ సభ్యులు పోలీసులకు తెలిపారు. కార్తిక దీపోత్సవానికి పుష్పగిరిలో బందోబస్తు నిర్వహిస్తున్న ఎస్ఐ పెద్దఓబన్న చాకచక్యంతో వ్యవహరించి సిబ్బందిని అప్రమత్తం చేశారు. గంగాయపల్లె రైల్వేస్టేషన్ సమీపంలో రైలు పట్టాలపై ఉన్నట్లుగా గుర్తించి యువకుడిని పోలీసులు కాపాడారు. అనంతరం రసూల్‌కు కౌన్సెలింగ్ చేసి కుటుంబ సభ్యులకు అప్పగించారు. సకాలంలో స్పందించి ప్రాణాన్ని కాపాడిన పోలీసు సిబ్బంది అంజిప్రసాదు, సురేంద్రలకు కృతజ్ఞతలు తెలిపారు.

తిమ్మాయపల్లెలో భక్తుల సందడి

మైదుకూరు, న్యూస్‌టుడే : మైదుకూరు పురపాలక ధరణి తిమ్మాయపల్లెలోని ఊశయ్య ఆశ్రమంలో బుధవారం అవధూత కొండయ్యస్వామి పుట్టినరోజు వేడుకలను భక్తులు వైభవంగా నిర్వహించారు. ఉమ్మడి రాష్ట్రంతోపాటు పొరుగు రాష్ట్రాల నుంచి పెద్దఎత్తున తరలివచ్చిన భక్తులతో సందడిగా మారింది. తప్పెట్లు, డప్పుల మేళాల వాయిద్యాల మధ్య ఊరేగింపుగా కేకును తీసుకొచ్చారు. ప్రత్యేక ప్రార్థన అనంతరం భక్తుల ఓం నమో నారాయణ నినాదాల మధ్య పుట్టినరోజు కేకును కొండయ్య స్వామి కోశారు. కొందరు భక్తులు పుట్టినరోజు కేకులను స్వామికి సమర్పించారు. అర్బన్ సీఐ కె.రమణారెడ్డి, ఎస్ఐ చిరంజీవి, సుబ్బారావు సిబ్బందితో బందోబస్తు నిర్వహించారు.

భక్తులకు కేకును పంపిణీ చేస్తున్న అవధూత కొండయ్య స్వామి

ఉత్సాహంగా అథ్లెటిక్స్ జిల్లాస్థాయి ఎంపికలు

పరుగు పోటీలో పాల్గొన్న బాలికలు

కడప క్రీడలు, న్యూస్‌టుడే : స్కూల్ గేమ్స్‌లో భాగంగా బుధవారం వైఎస్సార్ క్రీడా పాఠశాలలో నిర్వహించిన అథ్లెటిక్స్ జిల్లా స్థాయి ఎంపికలు జరిగాయి. ఎస్జీఎఫ్ సెక్రటరీలు చంద్రావతి, శ్రీకాంత్‌రెడ్డి పర్యవేక్షణలో చేపట్టారు. సెలెక్షన్ కమిటీ సభ్యులుగా వ్యాయామ ఉపాధ్యాయులు రాయుడు, మహేశ్వర్‌రెడ్డి, నాగరాజారెడ్డి, సతీష్‌రెడ్డి, నాగేశ్వరరావు, చరణ్‌రెడ్డి వ్యవహరించారు. ఉమ్మడి జిల్లాలోని ఆరు డివిజన్ల నుంచి బాలబాలికలు జిల్లాస్థాయి ఎంపికలకు హాజరయ్యారు. అథ్లెటిక్స్‌లో 100, 200, 400, 600 మీటర్ల పరుగు పోటీలతో పాటు షాట్‌పుట్, లాంగ్‌జంప్, హైజంప్, డిస్కస్, 80 మీటర్ల హర్డిల్స్ విభాగాల్లో జిల్లాస్థాయి ఎంపికలను చేపట్టారు. ఎంపికైన వారు ఈ నెల 8, 9 తేదీల్లో శ్రీకాకుళంలోని పలాస జడ్పీహెచ్ఎస్‌లో జరిగే రాష్ట్రస్థాయి పోటీల్లో ఆడనున్నారు.

దళిత యువత కావాలి వ్యాపారవేత్తలు

మాట్లాడుతున్న ఎస్సీ కార్పొరేషన్ ఈడీ రాజ్యలక్ష్మి.. చిత్రంలో రాష్ట్ర డైరెక్టర్లు మల్లేష్, దీప్తి, అధికారులు

జిల్లా సచివాలయం, న్యూస్‌టుడే: జిల్లాలోని దళిత యువత పారిశ్రామికవేత్తలుగా ఎదిగి ఇతరులకు ఉపాధి చూపాలని ఎస్సీ కార్పొరేషన్ ఈడీ డాక్టర్ రాజ్యలక్ష్మి ఆకాంక్షించారు. పారిశ్రామిక అవకాశాలపై నిరుద్యోగ యువతకు కడప కలెక్టరేట్‌లోని సభా భవనంలో బుధవారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... నైపుణ్యం, ఆసక్తి ఆధారంగా ముందుకు సాగాలని సూచించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కల్పిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకుని పారిశ్రామికవేత్తలుగా ఎదగాలని చెప్పారు. అనంతరం పలు అంశాలపై శిక్షకులు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఎస్సీ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్లు గన్నెపాటి మల్లేష్, అనితాదీప్తి, పరిశ్రమల శాఖ జీఎం చాంద్ బాషా, ఎల్డీఎం జనార్దన్, వివిధ బ్యాంకు శాఖల అధికారులు పాల్గొన్నారు.

హత్య కేసులో తండ్రీ కుమార్తెకు జీవిత ఖైదు

జమ్మలమడుగు, న్యూస్‌టుడే: జమ్మలమడుగు పట్టణంలో 2017 జనవరి 19వ తేదీన జరిగిన హత్య కేసులో తండ్రీకూతురుకు కడప కోర్టు జీవిత ఖైదు విధించినట్లు పట్టణ సీఐ నరేష్ బాబు తెలిపారు. బుధవారం ఆయన వివరాలు వెల్లడించారు. బీసీ కాలనీలో ఉంటున్న మునగాల రవి (35) డిష్ ఆపరేటర్‌గా పని చేస్తుండేవాడని చెప్పారు. మాధవి అనే మహిళకు రూ.5 లక్షలు అప్పు ఇవ్వగా, తన డబ్బులు తిరిగి కట్టాలని డిమాండ్ చేయగా ఆయనపై ఆమె కక్ష పెంచుకున్నట్లు చెప్పారు. స్థానిక నాగులకట్ట వీధిలోని ఎస్సీ వసతి గృహం వద్ద తండ్రి లక్కిరెడ్డి సూర్యనారాయణరెడ్డితో కలిసి ఇనుప రాడ్లు, కర్రలు, రాళ్లతో అతన్ని కొట్టి తీవ్రంగా గాయపరచగా చనిపోయాడన్నారు. రవి భార్య పద్మావతి ఫిర్యాదు మేరకు అప్పటి ఎస్ఐ నాగరాజు కేసు నమోదు చేసుకున్నారన్నారు. అప్పటి జమ్మలమడుగు డీఎస్పీ సర్కార్ విచారణ చేపట్టి అదే ఏడాది జనవరి 30వ తేదీన ఇద్దరు నిందితులను అరెస్టు చేసి రిమాండుకు పంపించారని పేర్కొన్నారు. పూర్తి విచారణ అనంతరం కడప ఎస్సీ, ఎస్టీ - నాల్గో ఏడీజే కోర్టులో వాదనలు జరిగాయన్నారు. నేరం నిరూపణ కావడంతో న్యాయమూర్తి దీనబాబు ఆ ఇద్దరికి జీవితఖైదు, రూ.వెయ్యి జరిమానా విధించారన్నారు.

మనస్తాపంతో మహిళ ఆత్మహత్య

గాయత్రి (పాత చిత్రం)

బత్తలపల్లి: భర్త మద్యానికి బానిసై కుటుంబాన్ని పట్టించుకోవడం లేదనే మనస్తాపంతో భార్య ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్న ఘటన శ్రీసత్యసాయి జిల్లా బత్తలపల్లి మండలంలోని ఈదులముష్టూరులో చోటు చేసుకుంది. పోలీసుల వివరాల మేరకు.. సింహాద్రిపురం మండలం నిడివేలగల గ్రామానికి చెందిన నిర్మల, సోమయ్యల కుమార్తె గాయత్రిని బత్తలపల్లి మండలం ఈదులముష్టూరుకు చెందిన నరసింహులు కుమారుడు హరిప్రసాద్‌కు ఇచ్చి వివాహం చేశారు. వీరికి ఇద్దరు కుమారులున్నారు. హరిప్రసాద్ రోజూ మద్యం తాగి రావడం, కుటుంబాన్ని పట్టించుకోకపోవడంతో విరక్తి చెందిన ఆమె బుధవారం ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకుంది. ఆమె తల్లి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ సోమశేఖర్ తెలిపారు.

ఎలుగుబంటి దాడిలో ఒకరికి తీవ్ర గాయాలు

సిద్దవటం: మండలంలోని చలమారెడ్డిపల్లె గ్రామానికి చెందిన గోపాలయ్యపై ఎలుగుబంటి దాడి చేసింది. మంగళవారం సాయంత్రం ఆయన సమీపంలో ఉన్న లంకమల అభయారణ్యంలోకి వెళ్లారు. ఒక్కసారిగా ఎలుగుబంటి వచ్చి అయనపై దాడి చేసింది. దాన్ని నుంచి బయట పడి ఇంటికి పరుగులు తీశారు. తీవ్రంగా గాయపడిన ఆయన్ను కడపలోని సర్వజన ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. బుధవారం అటవీ సిబ్బంది ఆసుపత్రికి వెళ్లి ఆయన్ను పరామర్శించారు.

వాలీబాల్, హ్యాండ్‌బాల్ పోటీల్లో ప్రతిభ

ట్రోఫీ అందుకుంటున్న వాలీబాల్ బాలికల జట్టు

బహుమతి అందుకుంటున్న హ్యాండ్‌బాల్ బాలుర జట్టు

కడప క్రీడలు, న్యూస్‌టుడే : స్కూల్‌గేమ్స్‌లో భాగంగా వాలీబాల్, హ్యాండ్‌బాల్ రాష్ట్రస్థాయి పోటీల్లో ఉమ్మడి జిల్లా బాలబాలికల జట్లు సత్తా చాటినట్లు ఎస్జీఎఫ్ సెక్రటరీలు చంద్రావతి, శ్రీకాంత్‌రెడ్డి తెలిపారు. అక్టోబరు 31, నవంబరు 1, 2 తేదీల్లో తూర్పుగోదావరి జిల్లా కొవ్వూరులో జరిగిన రాష్ట్రస్థాయి వాలీబాల్ అండర్-17 బాలికల విభాగంలో కడప జట్టు మూడో స్థానంలో నిలిచింది. అలాగే గుంటూరు జిల్లా తెనాలిలో ఈ నెల 3 నుంచి 5వ తేదీ వరకు జరిగిన హ్యాండ్‌బాల్ అండర్-17 బాలుర విభాగంలో ఉమ్మడి జిల్లా జట్టుకు తృతీయ స్థానం లభించినట్లు వారు తెలిపారు. ఈ మేరకు వారిని అభినందించారు.

18 నుంచి నిరవధిక దీక్షలు

కడప చిన్నచౌకు: పెండింగ్‌లో ఉన్న ఆర్టీసీ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించకుంటే ఈ నెల 18 నుంచి ఆర్టీసీ ఆర్ఎం కార్యాలయం ఎదుట ఎన్ఎంయూ ఆధ్వర్యంలో నిరవధిక రిలే నిరాహారదీక్షలు నిర్వహిస్తున్నట్లు ఆర్టీసీ ఎన్ఎంయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు శివారెడ్డి తెలిపారు. ఈ మేరకు కడప ఆర్టీసీ కార్యాలయం వద్ద బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. ఆర్టీసీ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని ఇటీవల మూడు సార్లు అధికారులకు వినతిపత్రాలు అందజేశామన్నారు. ఇప్పటి వరకు సమస్యలను పరిష్కరించలేదన్నారు. అధికారులు కనీసం యూనియన్ నాయకులను పిలిచి ఎలాంటి చర్చలు నిర్వహించకపోవడం విడ్డూరంగా ఉందన్నారు. బస్సులను పెంచకపోవడంతో ప్రయాణికులతో సమస్యలు తప్పడం లేదన్నారు. అధికారులు ఉద్యోగులను వేధింపులకు గురి చేస్తున్నారని చెప్పారు. అధికారులు చొరవ చూపి సమస్యలు పరిష్కరించకుంటే ఈ నెల 18 నుంచి దీక్షలు తప్పవన్నారు. ఎన్ఎంయూ జిల్లా కార్యదర్శి సుధాకర్ పలువురు నాయకులున్నారు.

ఆన్‌లైన్ క్రికెట్ బెట్టింగ్ ముఠా అరెస్ట్

- రూ.6.28 లక్షల నగదు స్వాధీనం
- ఇద్దరు ప్రధాన నిందితుల కోసం గాలింపు

వివరాలు వెల్లడిస్తున్న ఎస్పీ నచికేత్ విశ్వనాథ్, చిత్రంలో అదనపు ఎస్పీ ప్రకాష్‌బాబు, డీఎస్పీ భావన, సీఐలు సదాశివయ్య, నాగభూషణం

కడప నేరవార్తలు, న్యూస్‌టుడే: ప్రొద్దుటూరు పోలీసులు నిఘా ఉంచి ఆన్‌లైన్ క్రికెట్ బెట్టింగ్ నిర్వహిస్తున్న ఆరుగురు ముఠా సభ్యులను అరెస్టు చేశారు. ఇందుకు సంబంధించిన వివరాలు ఎస్పీ నచికేత్ విశ్వనాథ్ బుధవారం వెల్లడించారు. ● ప్రొద్దుటూరు మండలం లింగాపురం గ్రామానికి చెందిన వీరశంకర్, ఆర్ల చెన్నకృష్ణ, పోరుమామిళ్లకు చెందిన చంద్రలు బెంగళూరు కేంద్రంగా ఆన్‌లైన్ క్రికెట్ బెట్టింగ్ నిర్వహిస్తున్నారు. ఈ నేపథ్యంలో చాపాడు మండలం చిన్నగురవలూరుకు చెందిన జగన్‌కు తమ ఆన్‌లైన్ ట్రేడింగ్ కోసం కరెంటు ఖాతాలు తెరిపించాలన్నారు. ఈ మేరకు జగన్ అతనికి తెలిసిన వారి ద్వారా వివిధ బ్యాంకుల్లో ఖాతాలను తెరిపించాడు. కొన్ని ఖాతాలు ఫ్రీజ్ కావడంతో మరికొన్ని ఖాతాలు తెరిపించాలని లేకుంటే చంపేస్తామని జగన్‌ను బెదిరించారు. అయినా ఒప్పుకోకపోవడంతో అతనిపై దాడి చేసి ఏటీఎం కార్డు లాక్కున్నారు. దీంతో జగన్ ప్రొద్దుటూరు రెండో పట్టణ ఠాణాలో ఫిర్యాదు చేయగా పోలీసులు ఆ దిశగా కేసు దర్యాప్తు చేశారు. ● లింగాపురానికి చెందిన వీరశంకర్, ఆర్లచెన్నకృష్ణ, చంద్రలు రాయల్‌బుక్365.కామ్.ఇన్ అనే వెబ్‌సైట్ ద్వారా బెట్టింగ్ లావాదేవీలు నిర్వహిస్తున్నారు. బెట్టింగ్ నిర్వహణ కోసం బ్యాంకు ఖాతాలు అవసరం కాగా వీరికి తెలిసిన వారైన ప్రొద్దుటూరు వైఎంఆర్ కాలనీకి చెందిన నరేంద్ర, ఈశ్వర్‌రెడ్డినగర్‌కు చెందిన మేరువ హరి, నెహ్రూరోడ్డుకు చెందిన ఇల్లూరి సుధీర్‌కుమార్‌రెడ్డి, మోడమ్‌పల్లెకు చెందిన కృష్ణారెడ్డి, దొరసానిపల్లెకు చెందిన రవితేజ అనే వారి ద్వారా వారికి తెలిసిన వారితో 28 ఖాతాలు తెరిపించారు. వాటిలో 18 కరెంటు ఖాతాలు, 10 సేవింగ్ ఖాతాలున్నాయి. ఖాతాలు తెరిచిన వారికి నెలకు రూ.5వేలు ఇచ్చేవారు. క్రికెట్ బెట్టింగ్‌కు సంబంధించిన లావాదేవీలను ఎవరికీ అనుమానం రాకుండా వీరి ఖాతాల్లో జమ చేసి వీరు డ్రా చేసుకునేవారు. ఇలా క్రికెట్ బెట్టింగ్‌కు సంబంధించి బ్యాంకులో ఉన్న రూ.8.7 లక్షలను పోలీసులు ఫ్రీజ్ చేశారు. అలానే అనుమానాస్పద లావాదేవీలను, బ్యాంకు ఖాతాలను ఫ్రీజ్ చేయమని బ్యాంకు వారిని కోరారు. ఈ ముఠా భారత్-దక్షిణాఫ్రికా మధ్య జరిగిన మహిళా ప్రపంచకప్ ఫైనల్ క్రికెట్ పోటీలో బెట్టింగ్ నిర్వహిస్తున్నట్లు సమాచారం రావడంతో ప్రొద్దుటూరు పోలీసులు వెళ్లి దాడులు చేసి ఆరుగురిని అరెస్టు చేసి వారి నుంచి రూ.6.28 లక్షల నగదు, ఎనిమిది సెల్‌ఫోన్లు, నాలుగు పాస్‌పుస్తకాలను స్వాధీనం చేసుకున్నారు. అందరిపై కేసులు నమోదు చేస్తామన్నారు. కీలకమైన నిందితులు వీరశంకర్, చంద్రలు పరారీలో ఉన్నారు. కేసు ఛేదించిన ప్రొద్దుటూరు పోలీసులను ఎస్పీ అభినందించారు. సమావేశంలో అదనపు ఎస్పీ ప్రకాష్‌బాబు, ప్రొద్దుటూరు డీఎస్పీ భావన, సీఐలు సదాశివయ్య, నాగభూషణం, ఎస్సైలు ధనుంజయుడు, రాఘవేంద్రా రెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

ఇద్దరు పంచాయతీ కార్యదర్శుల సస్పెన్షన్

ప్రొద్దుటూరు గ్రామీణ, న్యూస్‌టుడే: మండలంలోని గోపవరం, సోములవారి పల్లె గ్రామ పంచాయతీ పరిధిలో స్వర్ణ పంచాయతీ పోర్టల్‌లో వందల కొద్ది ఇంటి పన్నులకు అనుసంధానం ఆధార్‌తోపాటు చరవాణి సంఖ్యల నమోదు అస్తవ్యస్తంగా ఉండటంతో బాధ్యులైన కార్యదర్శులు రామకృష్ణ, రాజేంద్రప్రసాదు రెడ్డిని రాష్ట్ర పంచాయతీ శాఖ డిప్యూటీ కమిషనరు నాగార్జున సాగర్ సస్పెన్షన్ చేశారు. బుధవారం రాత్రి వేర్వేరుగా జారీ చేసిన ఉత్తర్వుల్లో ఆయన పేర్కొన్నారు. గోపవరం పంచాయతీలో వెయ్యి ఇంటి పన్నులకు సంబంధించి చరవాణిల సంఖ్యల దాదాపు ఒకేవిధంగా ఉన్నాయని ఆన్‌లైన్‌లో ఆ శాఖ ఉన్నతాధికారులు గుర్తించారు. దీంతో అప్రమత్తమైన ఇద్దరు పంచాయతీ కార్యదర్శులు తమ తప్పిదాలను కొంత మేరకు దిద్దుబాటు చేసుకున్నారు. కానీ గత నెల 31 తేదీ నాటికి ప్రామాణికంగా తీసుకోవడంతో సవరణలు అప్‌డేట్ కాలేదని సిబ్బంది చెబుతున్నారు. స్వల్ప వ్యవధిలో స్వర్ణ పంచాయతీ పోర్టల్‌లో ఇంటి పన్నుల నమోదుకు గడవు విధించడంతో పని ఒత్తిడి, నిర్లక్ష్యంతో క్షేత్రస్థాయిలో పర్యటనకు వెళ్లకుండా వందల కొద్ది చరవాణి సంఖ్యలను ఆన్‌లైన్‌లో నిక్షిప్తం చేశారు. దీంతో విధి నిర్వహణలో నిర్లక్ష్యంగా వ్యవహరించినందుకు గోపవరం, సోములవారిపల్లె కార్యదర్శులు రామకృష్ణ, రాజేంద్రప్రసాద్‌రెడ్డిపై సస్పెన్షన్ వేటుపడింది.

అంకాలమ్మ గూడూరు వీహెచ్‌ఏ..

సింహాద్రిపురం, న్యూస్‌టుడే: అంకాలమ్మగూడూరు వీహెచ్‌ఏ ప్రవీణ్ కుమార్‌రెడ్డిని సస్పెండ్ చేసినట్లు కలెక్టరు చెరుకూరి శ్రీధర్ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ నెల 151 మంది లబ్ధిదారులకు పంపిణీ చేయాల్సిన ఎన్టీఆర్ భరోసా ఫించన్లకు సంబంధించిన రూ.6,25,000ల మొత్తాన్ని తీసుకొని కనిపించకుండా పోయాడు. ఈ ఘటనపై ఇప్పటికే కేసునమోదు కావటంతో పోలీసులు వీహెచ్‌ఏ కోసం గాలింపు చర్యలు చేపట్టారు.

EENADU eClassifieds

EDUCATION

ప్రొద్దుటూరు, అమ్మవారి శాల ... 9030057777, 7842604346.

కడప & ప్రొద్దుటూరులో గల కాలేజీలో మెడికల్ డిప్లొమా కోర్సులు DMLT, DOA, DOM, DECG, DRGA, DMST (అనస్థీషియా డిప్లొమా టెక్నీషియన్), DMIT-(CT/MRT టెక్నీషియన్), DMPHA (M) ... Cell : 7416623777, 7416523777. ... 11-2025.

FACULTY/ TEACHERS

Wanted Teachers: Pre-Primary & Primary (All Subjects). Qua: Any Degree. Receptionist(Lady), Driver. 8074876926, 8074511299.

Wanted Teachers Primary-English, Mother Teachers, Non-Teaching Staff-Building Incharge. Kadapa: 9969947823.

TO LET

3BHK - నెలకు 14000/-, D.No. 20/663-5-9,10 ... ప్రొద్దుటూరు. సెల్: 8121779667.

SECURITY GUARDS

కడప, పులివెందులలోని ... సెక్యూరిటీ గార్డ్స్ కావలెను. డ్యూటీ 12 గంటలు, జీతం: 10,000, ఫోన్: 7997661292.

ఈనాడు క్లాసిఫైడ్స్ 5 లైన్ల ప్రకటన రూ. 350/- మాత్రమే
Contact: KDP: 9989997626 8008514248 PDTR: 8008597620

JOBS

కడప NGO, ... Educators ... Timings: 9-2&4.30-8.30, జీతం: 5000-9000, సంప్రదించండి: 9032269123.

కడప మారుతీనగర్ ... (Tally) ... జీతం:15000 నుండి 30000/- ... 9246941444.

ప్రొద్దుటూరు
• ప్రొద్దుటూరు • జమ్మలమడుగు • బద్వేలు • మైదుకూరు

తిరుమలనాథస్వామి ఆలయంలో ఎమ్మెల్యే పూజలు

పూజలు నిర్వహిస్తున్న ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్

మైదుకూరు, న్యూస్‌టుడే : కార్తిక పౌర్ణమి సందర్భంగా పురపాలక పరిధి ఎల్లంపల్లె సమీప తిరుమలనాథస్వామి ఆలయంలో ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. గిరి ప్రదక్షిణలో పాల్గొని ఎమ్మెల్యే స్వామి వారి పల్లకిని మోశారు. భక్తులు ఇబ్బందులు ఎదుర్కోకుండా రోడ్డు, విద్యుత్తు దీపాల ఏర్పాటుకు ఎమ్మెల్యే హామీ ఇచ్చారు.

భాజపా బలోపేతానికి పిలుపు

మాట్లాడుతున్న భాజపా జిల్లా అధ్యక్షుడు జంగటి వెంకట సుబ్బారెడ్డి

రాజుపాళెం, న్యూస్‌టుడే: కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి భాజపా బలోపేతానికి కృషి చేయాలని భాజపా జిల్లా అధ్యక్షుడు జంగటి వెంకట సుబ్బారెడ్డి కార్యకర్తలకు పిలుపు నిచ్చారు. బుధవారం మండలంలోని వెల్లాల గ్రామంలో అయన సంజీవరాయ స్వామిని దర్శించి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం క్రియాశీలక సభ్యులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. భాజపా జిల్లా ప్రధాన కార్యదర్శి కోనేటి కృష్ణప్రదీప్‌రెడ్డి, మండల అధ్యక్షుడు ముల్లా అస్మద్ తదితరులు పాల్గొన్నారు.

నేడు పురపాలక కౌన్సిల్ సమావేశం

మైదుకూరు, న్యూస్‌టుడే : మైదుకూరు పురపాలక కౌన్సిల్ సమావేశం గురువారం నిర్వహిస్తున్నట్లు కమిషనర్ వై.రంగస్వామి తెలిపారు. సమావేశానికి ఎమ్మెల్యే పుట్టా పాల్గొననున్నారు.

అభివృద్ధిని అడ్డుకుంటే సహించం

ప్రొద్దుటూరు వైద్యం, న్యూస్‌టుడే: ప్రొద్దుటూరులో జరుగుతున్న అభివృద్ధి పనులను అడ్డుకుంటే సహించేది లేదని ఎమ్మెల్యే నంద్యాల వరదరాజులురెడ్డి అన్నారు. స్థానిక తెదేపా కార్యాలయంలో బుధవారం ఎమ్మెల్యే తెదేపా రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి ముక్తియార్, వాల్మీకి కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ నల్లబోతుల నాగరాజుతో కలిసి విలేకరుల సమావేశంలో మాట్లాడారు. స్థానిక వాసవి కూడలి నుంచి రిలయన్స్ పెట్రోల్ బంకు వరకు చేపడుతున్న రోడ్డు విస్తరణలో భాగంగా పలువురి అక్రమ కట్టడాలను తొలగించాల్సి వస్తోందన్నారు. మాజీ ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాదురెడ్డి వైకాపా సానుభూతి పరుల కట్టడాలు తొలగిస్తున్నారంటూ తెదేపాపై బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారన్నారు. ఆ వ్యక్తి జీ ప్లస్ 2 గోదాముకు అనుమతి తీసుకుని జీ ప్లస్ 5 కళాశాల నిర్మించారన్నారు. గత వైకాపా ప్రభుత్వంలో లంచాలు తీసుకుని అనుమతులు ఇచ్చారని ఆరోపించారు. అసాంఘిక కార్యకలాపాలతో ప్రొద్దుటూరు ప్రజలను దోచుకుని ప్రస్తుతం ఎగ్జిబిషన్ విషయంలో దీక్షల పేరుతో నాటకాలాడుతున్నారని ఆరోపించారు. గతంలో ఎగ్జిబిషన్ నిర్వహించిన వైకాపా నాయకులు కట్టాల్సిన బకాయిలు వసూలు చేయాలన్నారు. గతంలో బకాయిలున్న వైకాపా నాయకులు తిరిగి వేలంలో పాల్గొంటున్నారన్నారు. ప్రజలను తప్పుదోవ పట్టించే చర్యలు మానుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు ఈవీ.సుధాకర్‌రెడ్డి, రాఘవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎమ్మెల్యే వరదరాజులురెడ్డి, నాయకులు ముక్తియార్, నాగరాజు

కార్తికం.. భక్తజన పరవశం

వెల్లాలలోని భీమలింగేశ్వర స్వామి ఆలయంలో జ్వాలా తోరణం వెలిగిస్తున్న భక్తులు

హరహర మహాదేవ శంభో శంకర అంటూ పరమ శివున్ని మనసారా ప్రార్థిస్తూ భక్తజనం పరవశించారు. బుధవారం కార్తిక పౌర్ణమిని పురస్కరించుకుని ప్రొద్దుటూరు, జమ్మలమడుగు, బద్వేలు, మైదుకూరు నియోజకవర్గాల్లోని పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లోని శైవ క్షేత్రాల్లో ఆధ్యాత్మిక శోభ సంతరించుకుంది. పంచామృత అభిషేకాలు నిర్వహించి పులకించారు. శివలింగాలను శోభాయమానంగా పూలతో అలంకరించారు. ఆలయాల్లో రాత్రి జ్వాలా తోరణం కనుల పండువగా సాగింది. ఆలయ అర్చకులు పండగ ప్రాధాన్యాన్ని వివరించారు. మంటల కింద నుంచి శివపార్వతుల పల్లకిని మూడుసార్లు తీసుకెళ్లారు. వాసవీ కన్యకా పరమేశ్వరీదేవి ఆలయాల్లో ఆర్యవైశ్య మహిళలు గౌరీమాతను ప్రతిష్ఠించి ప్రత్యేక పూజలు చేశారు. శివనామస్మరణతో ఆలయాలు మారుమోగాయి.

-న్యూస్‌టుడే, బృందం

బద్వేలు ఓంకారేశ్వరాలయంలో కొలువు తీరిన రుద్రుడు

చాపాడు: అల్లాడుపల్లెలో జ్వాలాతోరణం వెలిగిస్తున్న అర్చకులు

రాజరాజేశ్వరీ దేవికి గాజుల అలంకరణ →

కన్యతీర్థానికి తరలివచ్చిన భక్తులు

వీరబ్రహ్మేంద్రస్వామి మఠం ఆవరణలో దీపాలు వెలిగిస్తున్న మహిళలు

సీఎం సహాయ నిధి చెక్కుల పంపిణీ

బాధితులకు చెక్కులు పంపిణీ చేస్తున్న మాజీ ఎమ్మెల్యే విజయమ్మ

బద్వేలు, న్యూస్‌టుడే: అనారోగ్యంతో బాధపడుతున్న వారికి సీఎం సహాయనిధి చెక్కులు ఎంతో ఉపయోగపడుతున్నాయని మాజీ ఎమ్మెల్యే విజయమ్మ, బద్వేలు తెదేపా నియోజకవర్గ ఇన్‌ఛార్జి రితేష్‌రెడ్డి అన్నారు. బుధవారం తెదేపా కార్యాలయంలో రూ.13.92 లక్షల విలువైన సీఎం సహాయ నిధి చెక్కులను బాధితులకు వారు పంపిణీ చేశారు. కాశినాయన మండలం నరసాపురానికి చెందిన కిడ్నీ బాధితుడు నన్నేబాయ్ ఆరోగ్యం బాగుకు ప్రత్యేక శ్రద్ధ తీసుకుని అన్ని విధాలా ఆదుకుంటామన్నారు.

ప్రకృతిని కాపాడుకుంటేనే ఆరోగ్యం

ప్రొద్దుటూరు, న్యూస్‌టుడే: ప్రకృతిని కాపాడుకోవాలి. ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి ప్రకృతిని అభివృద్ధి చేసుకోవాలని డీఎఫ్‌వో వినీత్‌కుమార్ సూచించారు. బుధవారం రాజీవ్‌గాంధీ జాతీయ పార్కులో కార్తిక వన వారోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా డీఎఫ్‌వో మొక్కలు నాటి నీరు పోశారు. ప్రకృతిపై పీఈటీ కోనేటి సుధాకర్‌రెడ్డి, బుల్లితెర నటి, వ్యాఖ్యాత రూపాదేవి రాయల్ ఆలపించిన పాటలు అలరించాయి. ఫ్లయింగ్ స్క్వాడ్ ఎఫ్ఆర్వో రామ్లానాయక్, ఎఫ్ఆర్వో హేమాంజలి, ఎఫ్‌బీవో హరినాథ్‌రాజు, తిరుపాల్, రమాదేవి, కబీర్, ఆర్జీపీఈ అధ్యాపకుడు గంగాధర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రైతును ముంచిన మొంథా

ప్రొద్దుటూరు వ్యవసాయ డివిజన్‌లో వరి పంటకు తీవ్ర నష్టం

-న్యూస్‌టుడే, జమ్మలమడుగు

మొంథా రైతులను ముంచేసింది. ఎంతో శ్రమించి పండించిన పంటలను మింగేసింది. కుందూ పరివాహక గ్రామాల్లో ఎక్కువ శాతం పంటలు దెబ్బతిన్నాయి. ప్రధానంగా వరి పంట నేలకొరగడంతో రైతుల పరిస్థితి దయనీయంగా మారింది. గత వారంలో ఏకధాటిగా కురిసిన మొంథా తుపాను వల్ల జరిగిన నష్టాన్ని ఉన్నతాధికారులకు సమర్పించే పనిలో నిమగ్నమయ్యారు.

దెబ్బతిన్న వరి పంటను పరిశీలిస్తున్న ప్రొద్దుటూరు ఏడీఏ అనిత

మొంథా తుపాను వల్ల జమ్మలమడుగు మండలం ధర్మాపురంలో నేలకొరిగిన వరి పంట

ప్రొద్దుటూరు వ్యవసాయ డివిజన్‌లో కుందూ పరివాహక ప్రాంతంలో ఉన్న పెద్దముడియం మండలంలో ఎక్కువగా నష్టం జరిగింది. మొంథా తుపానుతో పాటు కుందూ నది పొంగడం వల్ల నష్ట తీవ్రత పెరిగిందని రైతులు వాపోతున్నారు.

కుదేలైన పెద్దముడియం

85.37 హెక్టార్లలో నష్టం జరగ్గా అందులో వరి పంట 68.23 హెక్టార్లలో దెబ్బతింది. జమ్మలమడుగు మండలంలో 38.37 హెక్టార్లలో వరి పంట, 3.8 హెక్టార్లలో వేరుసెనగ నీట మునిగింది. ప్రొద్దుటూరు మండలంలో నీటమునిగిన మొత్తం పంటల్లో ఎక్కువగా వరి 26.03 హెక్టార్లలో ఉంది. పోరుమామిళ్లలో ఎక్కువగా వరి పంట 114.60 హెక్టార్లలో నేల వాలింది. కాశినాయన మండలంలో నష్టపోయిన పంటలో ఎక్కువగా 166.91 హెక్టార్లలో పత్తి నీట మునిగింది. ఒక్కో హెక్టారుకు రూ.15 వేల నష్ట పరిహారం వచ్చే అవకాశం ఉందని వ్యవసాయశాఖ అధికారులు చెబుతున్నారు. పూర్తిస్థాయిలో నష్టం జరిగిన పంటల వివరాలను సేకరించామని, వాటి వివరాలను ఆన్‌లైన్ ద్వారా ప్రభుత్వానికి నివేదిక పంపిస్తామని ప్రొద్దుటూరు వ్యవసాయ డివిజన్ ఏడీఏ అనిత తెలిపారు.

వ్యవసాయ డివిజన్‌లో దెబ్బతిన్న పంటల వివరాలు

మండలం	నష్టపోయిన రైతులు	దెబ్బతిన్న పంటలు (హెక్టార్లలో)
జమ్మలమడుగు	118	42.22
ప్రొద్దుటూరు	021	26.44
పెద్దముడియం	93	85.37
ఎర్రగుంట్ల	540	300.24
బద్వేలు	45	19.15
పోరుమామిళ్ల	241	120.84
కాశినాయన	377	190.14

చిత్రలేఖనంలో విద్యార్థుల ప్రతిభ

ప్రొద్దుటూరు విద్య, న్యూస్‌టుడే: 'ఈనాడు' ఆధ్వర్యంలో ప్రతిభా పాటవ పోటీల్లో భాగంగా బుధవారం 'మీకు ఇష్టమైన పండగ' అనే అంశంపై చిత్రలేఖనం పోటీలు నిర్వహించారు. విద్యార్థులు ఆసక్తిగా పాల్గొన్నారు. ఈ పోటీల్లో ప్రొద్దుటూరులోని విద్యాధరి పాఠశాల విద్యార్థులు నాగహైందవి (8వ తరగతి), సాహితి (9వ తరగతి), నాగవర్షిత (7వ తరగతి) విద్యార్థులు వరుస విజేతలుగా నిలిచారు. వీరికి కరస్పాండెంట్ హేమలత, హెచ్‌ఎం ప్రియాంక బహుమతులు ప్రదానం చేశారు. ✶ ప్రొద్దుటూరు పట్టణం శ్రీవిద్య జూనియర్ కళాశాలలో 'ప్రకృతి అందాలు' అనే అంశంపై చిత్రలేఖనం పోటీలు జరిగాయి. వీరిలో అఫ్రోజ్ (బైపీసీ), పల్లవి (బైపీసీ), అక్షయతేజ (సీనియర్ బైపీసీ) వరుస విజేతలుగా నిలిచారు. వారికి కళాశాల డైరెక్టర్ రామ్మోహన్ బహుమతులు అందజేశారు.

విద్యార్థులకు బహుమతులు అందజేస్తున్న ప్రొద్దుటూరులోని విద్యాధరి పాఠశాల కరస్పాండెంట్ హేమలత, హెచ్‌ఎం ప్రియాంక

ప్రొద్దుటూరులోని శ్రీవిద్య జూనియర్ కళాశాలలో విద్యార్థులకు బహుమతులు అందజేస్తున్న డైరెక్టర్ రామ్మోహన్

ఇసుక తవ్వుతున్న పొక్లెయిన్ సీజ్

ప్రొద్దుటూరు వైద్యం, న్యూస్‌టుడే: పెన్నానదిలో అక్రమంగా ఇసుక తవ్వుతున్న పొక్లెయిన్‌ని ప్రొద్దుటూరు గ్రామీణ ఠాణా పోలీసులు సీజ్ చేశారు. రామాపురానికి చెందిన కొందరు వ్యక్తులు జేసీబీతో అక్రమ ఇసుకతోడి ట్రాక్టర్లతో తరలిస్తున్నారని ఫిర్యాదు అందడంతో పోలీసులు దాడిచేసి పొక్లెయిన్‌ని స్వాధీనం చేసుకుని రెవెన్యూ అధికారులకు అప్పగించినట్లు పోలీసులు తెలిపారు.

పోలీసుల అదుపులో నిందితుడు?

ప్రొద్దుటూరు వైద్యం, న్యూస్‌టుడే: ప్రొద్దుటూరు పట్టణం బంగారం దుకాణాల్లో ఇటీవల చోరీకి పాల్పడిన దొంగ పోలీసులకు చిక్కినట్లు తెలుస్తోంది. వేర్వేరు బంగారం వస్తువుల తయారీ దుకాణాల్లో ఇటీవల పట్టపగలే చోరీలు జరిగాయి. కడపకు చెందిన అనుమానిత వ్యక్తిని అదుపులోకి తీసుకుని లోతుగా విచారిస్తున్నారు.

దేశీయ వస్తువులను ప్రోత్సహిద్దాం

ప్రొద్దుటూరు వైద్యం, న్యూస్‌టుడే: స్థానిక సినీహబ్ సమీపంలోని భాజపా కార్యాలయంలో పట్టణాధ్యక్షుడు-2 పాలెం రెడ్డి కిరణ్ ఆధ్వర్యంలో ఆత్మనిర్భర్ భారత్ సంకల్ప అభియాన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా భాజపా నాయకులు సీవీ.జయలక్ష్మి, పర్లపాడు గౌరీ శంకర్, బి.జయలక్ష్మి మాట్లాడుతూ..స్వదేశీ వస్తువులను ప్రోత్సహించి భారత ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేద్దామన్నారు.

ఎగ్జిబిషన్ బకాయిలు వసూలుకు డిమాండ్

ప్రొద్దుటూరు పట్టణం, న్యూస్‌టుడే: ఎగ్జిబిషన్ బకాయిలు వసూలు చేయాలని డిమాండ్ చేస్తూ ప్రొద్దుటూరు పురపాలక సంఘ కార్యాలయం ఎదుట మాజీ ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాదురెడ్డి బుధవారం రిలేనిరాహార దీక్షలు చేశారు. అనిబిసెంటు మైదానంలో ఏర్పాటు చేసిన ఎగ్జిబిషన్ నిర్వాహకుడు రూ.కోటి బకాయిలను నేటి వరకు పురపాలకకు చెల్లించనందుకు దీక్షను ప్రారంభించానని ఆయన చెప్పారు. ✶ దొరసానిపల్లె సర్పంచి ఈశ్వరమ్మ, భర్త మునివరన్‌లు కుటుంబ సభ్యులతో కలిసి మాజీ ఎమ్మెల్యే ఏర్పాటు చేసిన శిబిరం వద్దకు వచ్చారు. తాను క్రికెట్ బెట్టింగ్ నిర్వహిస్తున్నానని మీరు ఆరోపించడం సబబుకాదన్నారు.

ప్రొద్దుటూరులో నూతన జూదాలు : ప్రొద్దుటూరు: ఎమ్మెల్యే నంద్యాల వరదరాజులురెడ్డి నాయకత్వంలో ఆయన కుమారుడు కొండారెడ్డి సహకారంతో ప్రొద్దుటూరులో జూదాలు, అసాంఘిక కార్యకలాపాలు విచ్చలవిడిగా సాగుతున్నాయని మాజీ ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాదురెడ్డి ఆరోపించారు. బుధవారం ఆయన విలేకర్లతో మాట్లాడారు.

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు
Cell: 99899 97626
ఈనాడు పత్రిక కోసం సంప్రదించండి
Cell: 91771 11468

ఆదమరిస్తే.. అంతేసంగతులు

చిన్నపాటి నిర్లక్ష్యమే ఒక్కోసారి ప్రాణాలమీదకు తెస్తుంది. కడప-కర్నూలు జాతీయ రహదారిపై అట్ట పెట్టెలతో వెళుతున్న ఓ ఆటోలో ఓ యువకుడు చరవాణి చూస్తూ వెనకాల అంచున కూర్చున్నాడు. ఇలాంటి నిర్లక్ష్యం ఒక్క క్షణంలోనే ప్రాణాన్ని తీస్తుందంటూ చూపరులు అంటున్నారు. ఏ మాత్రం పట్టు తప్పినా కిందపడే ప్రమాదముంది.

-న్యూస్‌టుడే, ఖాజీపేట

అంధకారంలో పెద్దశెట్టిపల్లె

మైదుకూరు, న్యూస్‌టుడే : మండలంలోని పెద్దశెట్టిపల్లెలో రెండురోజులుగా అంధకారం నెలకొంది. మంగళవారం ఉదయం విద్యుత్తు నియంత్రిక కాలిపోవడంతో సరఫరా ఆగిపోయింది. ఫిర్యాదు చేసినా అధికారులు స్పందించలేదని గ్రామస్థులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయమై ఏఈ రామభద్రయ్యను వివరణ కోరగా వర్షంతో ఏర్పడిన బురదతో విద్యుత్తు నియంత్రిక కిందకు దింపడం సమస్య ఏర్పడినట్లు తెలిపారు. గురువారం విద్యుత్తు సరఫరా పునరుద్ధరణకు చర్యలు తీసుకుంటామని తెలిపారు.

మందేశ్వరునికి వెండి జటాజూటం సమర్పణ

కొత్తపేట, న్యూస్‌టుడే: డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా మందపల్లిలోని మందేశ్వరస్వామికి ప్రొద్దుటూరుకు చెందిన చిన్నె శ్రీనివాస్, లక్ష్మీ దంపతులు బుధవారం 3.18 కేజీల వెండి జటాజూటం సమర్పించారు. ఈ సందర్భంగా దాతలను ఆలయ మాజీ ఛైర్మన్ చింతం విజయ్‌కృష్ణ, సిద్ధంశెట్టి వీరవెంకటసత్యనారాయణ, ధరణాల రామకృష్ణ, గ్రంధి చంద్రరావు తదితరులు సత్కరించారు.

వెండి జటాజూటం

ఎంఈవో కార్యాలయం ప్రారంభం

ప్రొద్దుటూరు గ్రామీణ, న్యూస్‌టుడే: స్థానిక ఎంపీడీవో భవనం ఆవరణలో ఎస్ఎస్ఏ నిధులతో ఏర్పాటు చేసిన మండల విద్యాశాఖ కార్యాలయాన్ని ఎమ్మెల్యే వరదరాజులురెడ్డి బుధవారం ప్రారంభించారు. సొంత గదులు లేక ఎంఈవోలు, సిబ్బందితోపాటు ఉపాధ్యాయుల సమీక్ష సమావేశాలకు ఎదుర్కొంటున్న ఇబ్బందులు తొలగిపోవడంపై హర్షం వ్యక్తం చేశారు. మెరుగైన సౌకర్యాలు అందుబాటులోకి వచ్చినట్లు తెలిపారు. ఎస్ఎస్ఏ ఏపీసీ నిత్యానందరాజు, ఈఈ గురివిరెడ్డి, ఎంఈవో- 1, 2 సావిత్రి, శోభారాణి, మాజీ ఎమ్మెల్సీ పుల్లయ్య, తెదేపా నాయకులు పాల్గొన్నారు.

రక్షణ చట్టాలు అమలు చేయాలని డిమాండ్

నిరసన తెలియజేస్తున్న రాష్ట్ర మాలమహానాడు జాతీయ అధ్యక్షుడు ఇమ్మానుయేలు, సభ్యులు

జమ్మలమడుగు, న్యూస్‌టుడే: దళిత, బడుగు, బలహీన వర్గాల కోసం డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ రాజ్యాంగంలో రచించిన రక్షణ చట్టాలను వెంటనే అమలు చేయాలని రాష్ట్ర మాల మహానాడు జాతీయ అధ్యక్షుడు ఇమ్మానుయేలు డిమాండ్ చేశారు. బుధవారం స్థానిక పాత బస్టాండ్‌లోని అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అక్కడే నిరసన తెలియజేసి ఆర్డీవో కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు. ఆర్డీవో కార్యాలయంలో పరిపాలనా అధికారి అక్బల్ బాషాకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జమ్మలమడుగు డివిజన్‌లో ప్రతి నెలా పౌర హక్కుల దినోత్సవం జరపాలని ఆర్డీవోకు విన్నవించినా స్పందించలేదన్నారు. రాష్ట్ర మాలమహానాడు రాష్ట్ర అధ్యక్షుడు తాళ్లపాక వినోద్ కుమార్, సభ్యులు వెంకట రమణ, మురళి, ప్రసాద్, పుల్లయ్య, సాగర్, ఏసు రత్నం, శేఖర్, చక్రవర్తి తదితరులు పాల్గొన్నారు.

తొలగించిన రాళ్ల కుప్పలు.. సులభంగా రాకపోకలు

స్పందనకు వందనం

జమ్మలమడుగు గ్రామీణ, న్యూస్‌టుడే: గుత్తేదారుల నిర్లక్ష్యంతో స్థానిక మండల మహిళా సమాఖ్య భవనం ఎదురుగా వ్యర్థాలు, మట్టి, రాళ్లకుప్పలు అడ్డుగా ఉండేవి. గ్రామీణ ప్రాంత మహిళలు కార్యాలయానికి రావడానికి ఇబ్బందులు పడేవారు. ఈ సమస్యపై 'ఈనాడు'లో బుధవారం 'తీయలేనంత 'నిర్లక్ష్యం" అన్న శీర్షికన కథనం ప్రచురితమైంది. స్పందించిన గుత్తేదారులు వెంటనే జేసీబీ యంత్రంతో కార్యాలయం ఎదురుగా ఉన్న వ్యర్థాలను తొలగించి శుభ్రం చేయించారు.

ఆగిన ఇళ్లు.. పేదల కన్నీళ్లు

✤ పక్కా గృహాలు పూర్తికాక ఆవేదన
✤ మైదుకూరు పురపాలకకు 243 మంజూరు

-న్యూస్‌టుడే, చాపాడు

గత నాలుగేళ్లుగా నిర్మాణంలో ఆగిపోయిన పక్కాగృహాలు త్వరితగతిన పూర్తి చేసుకోవాలని గృహనిర్మాణ శాఖాధికారులు చెపుతున్నారు. అర్థాంతరంగా ఆగిపోయిన వాటికి రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీ, ఎస్టీ, బీసీ లబ్ధిదారులకు ఆర్థికంగా వెసులుబాటు కల్పిస్తూ అదనంగా రూ.50 వేలు అందిస్తోంది. మైదుకూరు డివిజన్ పరిధిలో జగనన్న కాలనీలతో కలిపి 2,441 నిర్మాణాలు పలు దశల్లో ఆగిపోయాయి. వాటిని త్వరగా పూర్తి చేసుకోకపోతే తర్వాత బిల్లులు రాకుండా రద్దయ్యే అవకాశముందని అధికారులు హెచ్చరిస్తున్నారు. కొత్తగా ఇళ్లు కావాలని నియోజకవర్గ వ్యాప్తంగా 8,636 దరఖాస్తులు వచ్చినట్లు డీఈ రమేష్‌బాబు తెలిపారు. తాజాగా పురపాలక పరిధిలో 243 ఇళ్లు మంజూరైనట్లు డీఈ చెప్పారు. కేంద్రం 60శాతం, రాష్ట్ర ప్రభుత్వం నుంచి 40 శాతం చొప్పున ఇంటి నిర్మాణానికి మొత్తం రూ.2.5 లక్షలు వస్తుందన్నారు. త్వరలో గ్రామీణ ప్రాంతాలకు కొత్త ఇళ్లు మంజూరవుతాయని డీఈ వివరించారు.

మైదుకూరు డివిజన్ పరిధిలో గత నాలుగేళ్లలో పక్కాగృహాల నిర్మాణ వివరాలు..

మండలం	మంజూరు	నిర్మాణాల్లో ఆగినవి	పూర్తయినవి
మైదుకూరు	4,391	1,679	2,712
దువ్వూరు	889	191	698
ఖాజీపేట	879	202	677
బ్రహ్మంగారిమఠం	824	265	559
చాపాడు	856	104	752

లక్ష్మీపేటలో నిలిచిపోయిన పక్కాగృహాల నిర్మాణాలు

చాపాడు, న్యూస్‌టుడే: అక్టోబరు 11న బాలికా దినోత్సవం సందర్భంగా నిర్వహించిన పలు పోటీల్లో విజేతలకు బహుమతులు ప్రదానం చేస్తున్నట్లు సీడీపీవో ముంతాజ్ బేగం తెలిపారు. బుధవారం చాపాడులోని గూడూరు అప్పయ్యగారి జడ్పీ ఉన్నత పాఠశాలలో ఎంఈవోలు రవిశంకర్, వంశీకృష్ణ, సూపర్వైజరు సుబ్బరత్నమ్మ విద్యార్థినులకు బహుమతులు అందించారు. విజేతల్లో నాగఅంకిత(లక్ష్మీపేట), స్వాతి (జీఏఎస్, చాపాడు), శుభహేమ (అన్నవరం), శివచందన (నరహరిపురం), సువర్చల (అయ్యావారిపల్లె), సానియా (ఉర్దూ చాపాడు) మానస (కేజీబీవీ), వైష్ణవి (చిన్నగురువలూరు), ప్రణతి (చియ్యపాడు) ఉన్నారు.

విజేతలకు బహుమతుల ప్రదానం

మహారాజశ్రీ బద్వేలు సీనియర్ సివిల్ జడ్జి గారి కోర్టు
I.P.No. 5/2025

సరిటాల అబ్దుల్లా, తండ్రి బదుల్లా, వయస్సు 26 సంవత్సరాలు, ముస్లిం, డోర్ నెం : 6/2/338, సుమిత్రనగర్, బద్వేలు మున్సిపాలిటీ, కడప జిల్లా. - పిటీషనర్

Vs

1) ముత్తులూరు ఓబులేసు, తండ్రి నారాయణ, హిందూ, వయస్సు 36 సంవత్సరాలు, R/at D.No. 4/117, ఇందిరానగర్, దువ్వూరు (V & M), కడప జిల్లా, ఇంకా 22 మంది I.P పిటీషను దాఖలు కలవు. - రెస్పాండెంట్లు

పబ్లిక్ నోటీసు

పైన తెలిపిన పిటీషనరు తనను ఇన్‌సాల్వెంట్‌గా డిక్లేర్ చేయమని కోరుచూ రాజశ్రీ అడిషనల్ సీనియర్ సివిల్ జడ్జి కమ్ ఫాస్ట్ ట్రాక్ వారి కోర్టు, బద్వేలులో I.P. No. 5/2025 గా పిటీషను దాఖలు చేసి ఉన్నాడు. గనుక రెస్పాండెంట్స్ మరియు ఇతరులకు ఏమైనా ఆక్షేపణలు ఉన్నయెడల పై కోర్టు వారి ఎదుట 10.11.2025వ తేదీ ఉదయం 10.30 నిIIలకు హాజరై ఆక్షేపణలు తెలుపుకోవలెను. లేనంతట మీ పరోక్షము నందు తీర్మానించబడును.

వాయిదా తేదీ : 10.11.2025
కె.రవిచంద్ర, ఎస్.రవికుమార్, పి.రేవంత్, అడ్వకేట్స్, బద్వేలు.

(c) eenadu

కడప

• కడప • పులివెందుల • కమలాపురం

పరిసరాల పరిశుభ్రత తప్పనిసరి

ర్యాలీ చేస్తున్న డిగ్రీ కళాశాల విద్యార్థినులు, అధ్యాపకులు

కడప విద్య, న్యూస్‌టుడే : పరిసరాల పరిశుభ్రత అందరి బాధ్యతని ఎస్‌కేఆర్ అండ్ ఎస్‌కేఆర్ మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సలీం బాషా అన్నారు. స్థానిక కళాశాల ఆవరణలో బుధవారం ఎన్ఎస్ఎస్ యూనిట్ 2 ప్రోగ్రాం అధికారి శచీదేవి ఆధ్వర్యంలో స్వచ్ఛభారత్‌పై ప్రత్యేక శిబిరం నిర్వహించారు. కళాశాల ఆవరణను విద్యార్థినులు శుభ్రం చేశారు.

సమాజహితమే యువత అభిమతం

పులివెందుల, న్యూస్‌టుడే: ప్రతి ఒక్కరూ సేవ చేయాలని పులివెందుల డీఎస్పీ మురళీనాయక్ అన్నారు. బుధవారం స్థానిక మహిళా డిగ్రీ కళాశాలలో ఎన్ఎస్ఎస్ క్యాంపు ముగింపు సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ బి.శ్రీనివాసులు, కోఆర్డినేటర్ శ్రీనిత, జనవిజ్ఞాన వేదిక కన్వీనర్ సనావుల్లా, తదితరులు పాల్గొన్నారు.

ప్రశంసాపత్రాలు అందుకున్న విద్యార్థులతో డీఎస్పీ మురళీనాయక్

మృత్యుంజయకుంట శివాలయంలో

బాలాజీ ఆలయంలో శివపార్వతులు

మోక్షంపేట శివాలయంలో

రవీంద్రనగర్ రామాంజనేయస్వామి ఆలయంలో

సింహాద్రిపురం: భానుకోట సోమేశ్వరస్వామి

కమలాపురం: దీపాలు వెలిగిస్తున్న భక్తులు

కార్తికం.. దేదీప్యం

కార్తిక పౌర్ణమి సందర్భంగా శివ, కేశవుల సన్నిధికి బుధవారం వేకువజామున, సాయంత్రం భక్తులు చేరుకొని భక్తిశ్రద్ధలతో దీపాలను వెలిగించారు. ప్రత్యేక పూజలు చేసి ఇష్టదైవాన్ని దర్శించారు. కడప, పులివెందుల, కమలాపురం నియోజకవర్గాలు, ఒంటిమిట్ట, సిద్దవటం ఆలయాల్లో కార్తిక దీపాలు దేదీప్యమానంగా ప్రకాశించాయి. అన్నదాన కార్యక్రమాలు చేపట్టారు. పుష్పగిరిలో జరిగిన కార్యక్రమంలో కడప సీనియర్ సివిల్‌కోర్టు న్యాయమూర్తి ప్రత్యూషకుమారి, భక్తులు పాల్గొన్నారు. **- న్యూస్‌టుడే, కడప క్లస్టర్ బృందం**

రాజరాజేశ్వరిదేవి ఆలయంలో వెలిగించిన దీపాలు

పొలతలలో జ్వాలా తోరణం వెలిగిస్తున్న అర్చకులు, నిర్వాహకులు

పుష్పగిరిలో పూజలు చేస్తున్న సివిల్‌కోర్టు న్యాయమూర్తి ప్రత్యూషకుమారి

మృత్యుంజయకుంట శివాలయంలో భక్తులు

ఆలయ నిర్మాణానికి భూమి పూజ

పూజలో పాల్గొన్న బీటెక్ రవి

తొండూరు, న్యూస్‌టుడే : మండల పరిధిలోని భద్రంపల్లె గ్రామంలో రూ.40 లక్షల వ్యయంతో రామాలయం నిర్మాణానికి బుధవారం భూమిపూజ నిర్వహించారు. కార్యక్రమానికి తెదేపా పులివెందుల నియోజకవర్గ ఇన్‌ఛార్జి బీటెక్ రవి హాజరయ్యారు. అనంతరం ప్రజలతో మాట్లాడారు. కార్యక్రమంలో తెదేపా మండలాధ్యక్షుడు శివమోహన్‌రెడ్డి, నాయకులు నాగేశ్వర్‌రెడ్డి, శ్యాంసుందర్‌రెడ్డి, సోమేశ్వర్‌రెడ్డి, కంచిరెడ్డి, పెద్దనారాయణ, పరమేశ్వర, ఆంజనేయులు, తదితరులు పాల్గొన్నారు.

మృత్యుంజయకుంట శివాలయంలో అన్నదానం

మృత్యుంజయకుంట శివాలయంలో అన్నదానం చేస్తున్న ఎమ్మెల్యే మాధవి, తెదేపా జిల్లా అధ్యక్షుడు శ్రీనివాసరెడ్డి

అరవిందనగర్(కడప), మారుతీనగర్, న్యూస్‌టుడే: కడప నగరంలోని హౌసింగ్‌బోర్డు కాలనీలోని కోదండరామాలయంలో తెదేపా జిల్లా అధ్యక్షుడు శ్రీనివాసరెడ్డి అయ్యప్పస్వాములకు అన్నదానం చేశారు. బుధవారం ఆయన తొలుత అయ్యప్పస్వామికి అభిషేకం, ప్రత్యేక పూజలు చేపట్టారు. అనంతరం భక్తులకు అన్నప్రసాద వితరణ చేశారు. మృత్యుంజయకుంట శివాలయంలో ఎమ్మెల్యే మాధవి, తెదేపా జిల్లా అధ్యక్షుడు శ్రీనివాసరెడ్డి కార్తికదీపోత్సవంలో పాల్గొని అన్నదానం చేశారు.

ఆలంఖాన్‌పల్లెలో వైద్యసిబ్బంది పర్యటన

స్పందనకు వందనం

కడప చిన్నచౌకు : కడప ఆలంఖాన్‌పల్లెలో బుధవారం వైద్యసిబ్బంది పర్యటించారు. 'ఈనాడు'లో ఈ నెల 5న 'ఆలంఖాన్‌పల్లె..వానొస్తే తల్లడిల్లి' అనే కథనం ప్రచురితమైంది. స్పందించిన యూపీహెచ్‌సీ సిబ్బంది, ఆశా కార్యకర్త, స్థానిక సచివాలయ సిబ్బంది పర్యటించారు. ఇంటింటికి వెళ్లి ఎవరికైన జర్వాలున్నాయా అని ఆరా తీశారు. వీధుల్లో పారిశుద్ధ్య పనులు చేయించారు. వ్యాధులపై ప్రజలకు అవగాహన కల్పించారు.

పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత

లింగాల, న్యూస్‌టుడే: మొక్కలు నాటి కాలుష్యాన్ని నిర్మూలిద్దామని పర్యావరణ పరిరక్షణ సమితి అధ్యక్షుడు రమణారెడ్డి అన్నారు. బుధవారం పార్నపల్లె, లింగాల ఉన్నత పాఠశాల, వెలిదండ్ల, లోపట్నూతల, లింగాల ఆలయాల వద్ద శ్రీగంధం మొక్కలు నాటారు.

మార్కెట్ ఆదాయం పెంపునకు కృషి

వేంపల్లె: మార్కెట్ కమిటీ ఆదాయం పెంపునకు సిబ్బంది కృషి చేయాలని పులివెందుల నియోజకవర్గ జనసేన పార్టీ ఇన్‌ఛార్జి హరీష్ కోరారు. మార్కెట్ కమిటీ డైరెక్టర్ చొక్కం మల్లికార్జునతో కలిసి స్థానిక వ్యవసాయమార్కెట్ తనిఖీ కేంద్రాన్ని పరిశీలించారు. రైతులకు సంబంధించిన ఎలాంటి సమస్యలున్నా సిబ్బంది మార్కెట్ కమిటీ డైరెక్టర్లకు సమాచారం అందించాలన్నారు.

ప్రైవేటీకరణతో పేదలకు వైద్యం దూరం

పులివెందుల, న్యూస్‌టుడే: పులివెందుల అభివృద్ధిపై కూటమి ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదని, వైద్య కళాశాల తరలిపోకుండా ఆపాలని ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి అన్నారు. స్థానిక మారుతీ థియేటర్ సమీపంలో నీటిశుద్ధి కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. అనంతరం విలేకరులతో మాట్లాడారు. పులివెందుల వైద్య కళాశాల నుంచి అత్యాధునిక పరికరాలను మంగళవారం ఇతర ప్రాంతాలకు తరలించడంపై అసహనం వ్యక్తం చేశారు.

రైతుబజారులో కూరగాయల ధరలు

కడప వ్యవసాయం, న్యూస్‌టుడే: రైతుబజారులో కూరగాయల ధరలు కిలో (నిన్నటివి) ఇలా.. బంగాళదుంప-45, క్యాబేజి-20, క్యారెట్-75, బీన్స్-90, బీట్‌రూట్-50, కీర-30, దోస-40, దొండకాయలు-45, ముల్లంగి-48, అల్లం-60, 80, కాలీఫ్లవర్-55, క్యాప్సికం-70, టమాట-18,20, మిరపకాయలు 25, వంకాయలు-55, బెండకాయలు-40, బీర-50, కాకర- 50, మటిక్కాయ-50, చిక్కుడు-50, అలసందకాయలు-50, అనపకాయలు-55, ఉల్లిపాయలు-20, 25, మునగకాయలు-60

పోషకాహార నిలయాలుగా అంగన్‌వాడీ కేంద్రాలు

అంగన్‌వాడీ కేంద్రంలో చిన్నారి ఎత్తును కొలుస్తున్న ఐసీడీఎస్ పీడీ రమాదేవి

అరవిందనగర్ (కడప), న్యూస్‌టుడే: అంగన్‌వాడీ కేంద్రాలన్నీ పూర్వ ప్రాథమిక విద్యతో పాటు పౌష్టికాహార కేంద్రాలుగా ఉండాలని స్త్రీ శిశు సంక్షేమశాఖ జిల్లా పీడీ రమాదేవి సూచించారు. కడప ఐసీడీఎస్ అర్బన్‌ప్రాజెక్టు పరిధిలోని సరోజినీనగర్, పుట్లంపల్లె యానాది కాలనీల్లోని అంగన్‌వాడీ కేంద్రాలను బుధవారం ఆమె ఆకస్మికంగా తనిఖీ చేశారు. దస్త్రాలను పరిశీలించి గర్భిణులు, బాలింతలతో మాట్లాడారు. చిన్నారుల ఎత్తు, బరువు కొలతలతో పాటు ఎత్తుకు తగ్గ బరువు ఉన్నారా లేదా అని ఆరాతీశారు. కార్యక్రమంలో ఏసీడీపీవో శోభారాణి, సూపర్‌వైజర్ తదితరులు పాల్గొన్నారు.

గోపూజతో సర్వదేవతలను పూజించిన ఫలితం

కార్తిక మాస విశిష్టతను వివరిస్తున్న తులసిరెడ్డి

వీరపునాయునిపల్లె, న్యూస్‌టుడే: గోశాలలో ఆవు చుట్టూ తిరిగితే సర్వదేవతలను పూజించిన ఫలితం దక్కుతుందని మాజీ ఎంపీ తులసిరెడ్డి అన్నారు. కార్తిక పౌర్ణమి సందర్భంగా మండలంలోని సంగాలపల్లె శివకృష్ణగోశాలలో నిర్వహించిన సమావేశానికి హాజరయ్యారు. కార్తిక మాస విశిష్టత, స్కంధపురాణాన్ని వివరించారు. కార్యక్రమంలో గోశాల నిర్వాహకులు కల్లూరు రాజశేఖరరెడ్డి దంపతులు, అధికసంఖ్యలో భక్తులు హాజరయ్యారు.

400 మందితో బందోబస్తు

కడప నేరవార్తలు, న్యూస్‌టుడే: కడప పెద్దదర్గా ఉరుసు సందర్భంగా 400 మంది పోలీసులు, 200 సీసీ కెమెరాలతో బందోబస్తు ఏర్పాటు చేసినట్లు ఎస్పీ నచికేత్ విశ్వనాథ్ తెలిపారు. ఎస్పీతో పాటు డీఎస్పీ వెంకటేశ్వర్లు దర్గా పరిసరాలను బుధవారం పరిశీలించారు. నిర్వాహకులతో చర్చించారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా చూడాలని పోలీసులను ఆదేశించారు. ఎస్పీ వెంట ఎస్‌బీ డీఎస్పీ సుధాకర్, రెండో పట్టణ సీఐ సుబ్బారావు, ఎస్సైలు, సిబ్బంది ఉన్నారు.

మోతాదుకు మించి ఎరువులు వాడొద్దు

లింగాల : రసాయన ఎరువులు మోతాదుకు మించి వాడటంతో పెట్టుబడుల భారం పెరుగుతుందని శాస్త్రవేత్తల సలహా మేరకు వినియోగించాలని వ్యవసాయాధికారి రమేష్ పేర్కొన్నారు. లింగాల వ్యవసాయ సహకార పరపతి సంఘంలో ఛైర్మన్ కర్ణ నవీన్‌కుమార్‌రెడ్డితో కలిసి బుధవారం ఎరువుల విక్రయాలను ప్రారంభించారు.

నీరు తొలగించాలని నిరసన

కమలాపురం, న్యూస్‌టుడే: మండలంలోని సి.గోప్లాపురం గ్రామానికి వెళ్లే దారిలో ఉన్న రైల్వే అండర్ బ్రిడ్జి కింద భారీగా నీరు చేరడంతో వారం రోజులుగా రాకపోకలకు ఇబ్బందులు పడుతున్నామని గ్రామస్థులు తెలిపారు. వెంటనే అధికారులు స్పందించి నీటిని తొలగించి దారి సౌకర్యం కల్పించాలని బుధవారం వారు నీటిలో నిల్చొని నిరసన తెలిపారు. వర్షాలకు అండర్ బ్రిడ్జి కింద నీరు చేరడంతో ట్రాక్‌పై నుంచి ప్రమాదకరంగా విద్యార్థులు, వృద్ధులు వెళ్తున్నారని వాపోయారు.

నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్

మారుతీనగర్, న్యూస్‌టుడే: తుపాన్ కారణంగా నగరంలోని పలు ఎస్సీ, ఎస్టీ కాలనీల్లో నష్టపోయిన వారికి కనీసం రూ.20 వేల నష్టపరిహారం చెల్లించాలని కుల వివక్ష వ్యతిరేక పోరాట సమితి జిల్లా అధ్యక్షుడు రఘు డిమాండ్ చేశారు. స్థానిక జిల్లా కార్యాలయంలో బుధవారం విలేకరులతో మాట్లాడారు.

భాజపా బలోపేతానికి చర్యలు

తొండూరు, న్యూస్‌టుడే : గ్రామస్థాయిలో భాజపాను బలోపేతం చేయాలని ఆ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి గాలి హరిప్రసాద్ అన్నారు. బుధవారం మండల అధ్యక్షుడు ఓబుల్‌రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన కార్యకర్తల సమావేశం జరిగింది. వచ్చే స్థానిక ఎన్నికలకు సిద్ధం కావాలన్నారు. సమావేశంలో భాజపా రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు రమణారెడ్డి, అప్పయ్య నాయుడు, గోవర్ధన్, విష్ణు, తదితరులు పాల్గొన్నారు.

శ్మశానవాటిక చూపించాలని గ్రామస్థుల ఆందోళన

రెవెన్యూ అధికారులతో మాట్లాడుతున్న గ్రామస్థులు

కమలాపురం, న్యూస్‌టుడే: శ్మశానస్థలం చూపించాలని మృతదేహంతో గ్రామస్థుల నిరసన తెలిపిన ఘటన కమలాపురం మండలంలో చోటుచేసుకుంది. వివరాలు.. ఈడిగపల్లె సగం కొండాయపల్లె పంచాయతీ, మరికొంత పెద్దచెప్పలి పంచాయతీలోకి వస్తుంది. పెద్దచెప్పలి పంచాయతీలోని యాదవ కుటుంబాలకు చెందిన వారికి గతంలో ఊరి సమీపంలో స్థలం ఉండటంతో అక్కడే అంత్యక్రియలు నిర్వహించేవారు. ఆ స్థలాన్ని ఓ నాయకుడు పట్టా చేయించుకుని పంటలు సాగు చేయడంతో అక్కడ శవాలు పూడ్చేందుకు అనుమతించలేదు. దీంతో మరో నాయకుడు గ్రామం సమీపంలోని పట్టా భూమిలో అంత్యక్రియలు చేసుకునేందుకు అనుమతిచ్చారు. అయితే తనకు డబ్బులు ఇవ్వకుంటే అంత్యక్రియలకు ఒప్పుకోమని చెప్పారు. ఈ క్రమంలో ఊరి సమీపంలో ఉన్న మరో ప్రభుత్వ భూమిలో అంత్యక్రియలకు స్థలం చూపించారు. అయితే ఆ స్థలంలో చాలా కాలంగా గడ్డివాములు వేసుకుంటున్నామని కొందరు చెప్పారు. ఈ నేపథ్యంలో బుధవారం ఈడిగపల్లెకు చెందిన వృద్ధురాలు నాగమ్మ మృతి చెందడంతో అంత్యక్రియలకు ఆటంకం ఏర్పడింది. దీంతో కుటుంబసభ్యులు, బంధువులు ఆందోళన చేశారు. విషయం తెలుసుకున్న తహసీల్దార్ శివరామిరెడ్డి గ్రామానికి చేరుకున్నారు. పట్టా స్థలం యజమానితో మాట్లాడానని అక్కడ ఇప్పుడు అంత్యక్రియలు చేసుకోవాలని చెప్పడంతో సాయంత్రం అంత్యక్రియలు పూర్తి చేశారు.

వివాదాస్పద స్థలం పరిశీలన

సిద్దవటం, న్యూస్‌టుడే : మాధవరం-1లో వివాదాస్పదంగా మారిన చేనేత క్లస్టరు స్థలాన్ని బుధవారం హ్యాండ్‌లూమ్ టెక్స్‌టైల్ ఏడీ పిచ్చేశ్వరరావు పరిశీలించారు. స్థానికంగా క్లస్టరుకు చెందిన 2.85 ఎకరాల స్థలంలో అర ఎకరాను కొందరు అన్యాక్రాంతం చేసి యంత్రంతో చదును చేసే ప్రయత్నం చేయగా చేనేత కార్మికులు వచ్చి అడ్డుకున్నారు. ఇరువురి మధ్య తీవ్ర వాగ్వాదం చోటుచేసుకుంది. అనంతరం చేనేత కార్మికులు ఏడీ పిచ్చేశ్వరరావుకు సమాచారం ఇవ్వగా ఆయన వచ్చి స్థలాన్ని పరిశీలించారు. ఈ ఘటనపై ఆయన తహసీల్దారుకు ఫిర్యాదు చేయగా ఇన్‌ఛార్జి వీఆర్‌వో కేశవులు వచ్చి స్థలాన్ని పరిశీలించారు.

శిథిల వంతెన... ప్రమాదపుటంచున

ప్రమాదకరంగా ఉన్న వంతెనపై ప్రయాణిస్తున్న వాహనాలు

సిద్దవటం, న్యూస్‌టుడే : కడప-అమరావతి మార్గంలోని భాకరాపేట సమీపంలోని వంతెన (కల్వర్టు) శిథిలావస్థకు చేరి ప్రమాదకరంగా మారింది. ఆంగ్లేయుల కాలంలో నిర్మించిన ఈ లోలెవెల్ వంతెన ఇరుకుగా ఉండటంతో పాటు దెబ్బతినడంతో కూలిపోయే ప్రమాదం ఉందని చోదకులు భయాందోళన చెందుతున్నారు. ఇప్పటికే ఇక్కడ పలు ప్రమాదాలు చోటుచేసుకున్నాయి. దీంతో రాకపోకలు సాగించేందుకు ప్రయాణికులు ఆందోళన చెందుతున్నారు.

రాకపోకలు ఎక్కువే..

సిద్దవటం మండలంలోని భాకరాపేట- బెటాలియన్ మార్గంలో ఉన్న లోలెవెల్ వంతెన (కల్వర్టు)పై నెల్లూరు, అమరావతి, బెంగళూరు, చెన్నై, హైదరాబాదు, మరికొన్ని దూర ప్రాంతాలకు వాహనాల రాకపోకలు సాగుతున్నాయి. ఆంగ్లేయుల కాలంలో నిర్మించిన ఈ వంతెన కొన్నేళ్ల కిందటే శిథిలావస్థకు చేరింది. వర్షాకాలం వస్తే కొండప్రాంతాల నుంచి వరద నీరు ఉద్ధృతంగా ప్రవహిస్తూ ఈ వంతెన మీదుగా వెళ్లి సిద్దవటం పెన్నానదిలో కలుస్తున్నాయి. అసలే వంతెన నిర్మాణాలు దెబ్బతిని శిథిలావస్థలో ఉండగా భవిష్యత్తులో వరదనీటి తాకిడికి కూలిపోయే ప్రమాదం ఉంది. గతంలో వచ్చిన వరద నీటి ఉద్ధృతికి దారి కోతకు గురైంది. అధికారులు తాత్కాలిక మరమ్మతులు చేసి సరిపెట్టారు. ప్రస్తుతం వంతెన ప్రమాదపుటంచున ఉంది.

మరమ్మతులకు నిధులు మంజూరు

భాకరాపేట సమీపంలోని వంతెన వద్ద ప్రమాదాలు జరగకుండా తాత్కాలిక పనులు చేపట్టేందుకు నిధులు మంజూరయ్యారు. టెండరు దశల పూర్తి కాగానే పనులు నిర్వహించి ప్రమాదాలు జరగకుండా చర్యలు తీసుకుంటాం. **- రామాంజనేయులు, ఆర్‌అండ్‌బీ ఏఈఈ, సిద్దవటం**

ప్రమాదాలు జరుగుతున్నా...

వంతెన వద్ద ఇప్పటికే పలు ప్రమాదాలు జరిగాయి. అసలే తక్కువ వెడల్పుతో ఉన్న ఈ మార్గంలో వాహనాలు ఇక్కడకు రాగానే ఎదురుగా వచ్చే వాహనం దాటుకుని వెళ్లాలంటే కష్టంగా ఉంటోంది. వంతెనకు ఇరువైపులా ఎలాంటి రక్షణ గోడలు లేవు. దీంతో వాహనాలు అదుపు తప్పి కల్వర్టులో పడి చోదకులు గాయపడిన సందర్భాలున్నాయి. వంతెనకు రక్షణ గోడలు లేకపోవడంతో ఏపీఎస్పీ పదకొండో బెటాలియన్ అధికారులు ఇరువైపుల తాత్కాలికంగా ప్రమాదాల నివారణ పనులు చేపట్టారు. అయినా ఇటీవల బద్వేలు నుంచి కడపకు వెళ్తున్న ఆర్టీసీ అద్దె బస్సు వంతెన వద్ద అదుపు తప్పి వంకలో పడింది. ఇప్పటికైనా అధికారులు చర్యలు తీసుకోవాల్సి ఉంది.

కష్టపడితేనే ఉజ్వల భవిష్యత్తు

మాట్లాడుతున్న ప్రదీప్

చింతకొమ్మదిన్నె, న్యూస్‌టుడే : కష్టపడేవారికే ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని వ్యక్తిత్వ వికాస నిపుణుడు, సినీ నిర్మాత, రచయిత, హీరో ప్రదీప్ అన్నారు. మండలంలోని అన్నమాచార్య ఇంజినీరింగ్ కళాశాలలో బుధవారం వ్యక్తిత్వ వికాసంపై విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. కార్యక్రమంలో కళాశాల ఛైర్మన్ చొప్పా గంగిరెడ్డి, ప్రిన్సిపల్ సుధాకర్‌రెడ్డి, అధ్యాపకులు పాల్గొన్నారు.

గృహ నిర్మాణాలు పూర్తి చేయండి

పులివెందుల, న్యూస్‌టుడే: పులివెందులలో గత వైకాపా హయాంలో చేపట్టిన గృహనిర్మాణాలను త్వరగా పూర్తిచేయాలని పులివెందుల కాంగ్రెస్ పార్టీ ఇన్‌ఛార్జి ధ్రువకుమార్‌రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు బుధవారం పులివెందుల జగనన్న హౌసింగ్ కాలనీలో అసంపూర్తి గృహాలను ఆయన పరిశీలించారు.

విలీన పంచాయతీల్లో సమస్యలు పరిష్కరించండి

మారుతీనగర్ : విలీనమైన డివిజన్‌లలో ఎలాంటి అభివృద్ధి జరగలేదని సీపీఎం నగర కార్యదర్శి రామ్మోహన్ విమర్శించారు. స్థానిక జిల్లా కార్యాలయంలో బుధవారం విలేకర్లతో మాట్లాడారు. విలీన పంచాయతీల్లో సమస్యల పరిష్కారానికి ఈ నెల 17న నగరపాలక కార్యాలయం ఎదుట ఆందోళన చేస్తున్నామన్నారు.

(c) eenadu